ఈనాడు
అల్లూరి సీతారామరాజు
ఆదివారం 16 నవంబరు 2025

పర్యాటక ప్రాంతాలు కళకళ

రణజిల్లెడ జలపాతం వద్ద విదేశీయులు

అరకులోయ, పాడేరు, న్యూస్‌టుడే: ఆంధ్రా ఊటీ అరకులోయ శనివారం సందర్శకులతో కళకళలాడింది. ఇక్కడి అందాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు విచ్చేశారు. రష్యాకి చెందిన పర్యాటకులు అరకులోయను సందర్శించారు. రహదారులు కిటకిటలాడాయి. గిరిజన మ్యూజియం, వ్యూపాయింట్, కాఫీ తోటలు, రణజిల్లెడ జలపాతం, మాడగడ సన్‌రైజ్ పాయింట్ సందడిగా మారాయి.

★ పాడేరు సమీప వంజంగి మేఘాల కొండకు తెల్లవారుజామున మంచు వర్షంలోనూ పర్యాటకులు తరలివచ్చారు. మంచుతో కప్పుకొన్న పర్వతాల సౌందర్యాన్ని చరవాణుల్లో బంధించారు.

అరకులోయ @ 7.6 డిగ్రీలు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. శనివారం అరకులోయలో 7.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. డుంబ్రిగుడలో 7.6, హుకుంపేట, ముంచంగిపుట్టులో 8.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.

బోరుమంటున్న దారెల

వారంలో ఐదుగురు శిశువుల మృతి

కుమ్మరిపుట్టులో మృత శిశువుతో గ్రామస్థులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మన్యంలో శిశు మరణాలకు ఈనాటికీ అడ్డుకట్ట పడటం లేదు. తొమ్మిది నెలలు మోసిన తల్లికి గర్భశోకం తప్పడం లేదు. ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీలో వారం రోజుల వ్యవధిలో ఐదు శిశుమరణాలు సంభవించటంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. చిపుకుచింత, తలింబా, కుమ్మరిపుట్టు గ్రామాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయి. కుమ్మరిపుట్టు గ్రామంలో శ్రీకాంత్, రాజేశ్వరి దంపతుల నాలుగు నెలల బాబు పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కామరాజు, ఈశ్వరి దంపతుల నాలుగు నెలల పసిపాప జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. తలింబా గ్రామంలో పూర్ణారావు కుమారుడు, చిరంజీవి కుమార్తె నెల వయసులో మృత్యువాత పడ్డారు. చిపుకుచింత గ్రామంలో మూడు రోజుల క్రితం సంజీవరావు, లక్ష్మీ దంపతుల పసిబిడ్డ చనిపోయింది. శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతూ, ఊపిరి అందక పిల్లలు చనిపోతున్నారని అక్కడి గ్రామస్థులు చెబుతున్నారు. దారెల పంచాయతీలో వరుస శిశుమరణాలపై వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అధ్యయనం చేయాలని కోరుతున్నారు. బాధిత కుటుంబసభ్యులను సర్పంచి, తెదేపా నాయకులు పాండురంగస్వామి పరామర్శించారు.

మంచి ధర దక్కేలా ముందడుగు



పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన మన్యం కాఫీకి మరింత మంచి ధర లభించేలా అధికారులు మార్కెటింగ్ ప్రక్రియను వేగవంతం చేశారు. ప్రస్తుతం మార్కెటింగ్ సీజన్ మొదలవుతున్నందున ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

కొన్ని కార్పొరేట్ సంస్థలతోపాటు గిరిజన సహకార సంస్థ (జీసీసీ), సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) కాఫీ మార్కెటింగ్‌లో కీలకపాత్ర పోషిస్తున్నాయి. జీసీసీ ఏటా రెండు వేల టన్నుల వరకు రైతుల నుంచి సేకరిస్తుంది. పాడేరు ఐటీడీఏ కాఫీ పండ్లతో పాటు శుద్ధి చేసిన గింజలను మరో రెండువేల టన్నుల వరకూ సేకరిస్తుంది. రైతుల నుంచి సేకరించిన పండ్లను చింతపల్లి పల్పింగ్ యూనిట్ ద్వారా శుద్ధిచేసి జాతీయ స్థాయిలో నేరుగా విక్రయిస్తుంది. ఈ నెలాఖరుకు మన్యంవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఒకేసారి దిగుబడి ఆరంభమవుతుంది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా చూడటంతోపాటు కొనుగోళ్ల లక్ష్యాలు గతేడాదికి మించి చేరుకునేలా అధికారులు ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటున్నారు.

మూడు మండలాలకు దూరం

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏజెన్సీలో తోటల్లో 'బెర్రీబోరర్' తెగులు కనిపించింది. అధికారులు తక్షణమే స్పందించి తెగులు అన్ని ప్రాంతాలకు వ్యాపించకుండా అంతటా రైతులను అప్రమత్తం చేశారు. అరకులోయతోపాటు దీనికి సమీపంలోని డుంబ్రిగుడ, అనంతగిరి మండలాల్లో బెర్రీబోరర్ ప్రభావం ఉంటుందని శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడైంది. మార్కెటింగ్‌పై దీని ప్రభావం ఉండకూడదనే ఉద్దేశంతో ఈ ఏడాది ఆయా మండలాల్లో సేకరణ చేపట్టకూడదని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. దిగుబడి అధికంగా ఉన్న చింతపల్లి, గూడెంకొత్తవీధి, జి.మాడుగుల, పాడేరు, పెదబయలు, ముంచంగిపుట్టు, హుకుంపేట మండలాల్లో ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తున్నారు.

సాగు విస్తీర్ణం	2.52 లక్షల ఎకరాలు రైతులు : 2.5 లక్షలు
దిగుబడి అంచనా	18 వేల టన్నులు (ఈ ఆర్థిక సంవత్సరం)
సీజన్ ఆరంభం	నవంబర్ చివరి నుంచి జనవరి ఆఖరు వరకు
మార్కెటింగ్ సంస్థలు	జీసీసీ, పాడేరు ఐటీడీఏ, నాంది, టాటా, విప్రో
మార్కెట్ విలువ	సుమారు రూ. 250 కోట్లు

ధరపై త్వరలో నిర్ణయం

బెర్రీబోరర్ తెగులు ప్రభావమున్న మండలాల్లో ఈ సీజన్‌లో కొనుగోలు చేయకూడదని ప్రాథమికంగా నిర్ణయించాం. త్వరలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో కాఫీ ధరలపై నిర్ణయం తీసుకుంటాం. గతేడాది కంటే అధికంగా కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాం. రైతులు నిర్భయంగా తమ సరకు విక్రయించుకోవచ్చు. – బొంజుబాబు, ఏడీ, ఐటీడీఏ కాఫీ విభాగం

జలంలేని జీవన్

విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఇలా..

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో రక్షిత తాగునీటి కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని మూడేళ్ల క్రితం ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో ఈ పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. గిరి గ్రామాల్లో ఈ పథకాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. డుంబ్రిగుడ మండలంలోని కొర్రా పంచాయతీ పెదపాడు గ్రామంలో మూడేళ్ల క్రితం మోటారు బోరు తవ్వారు. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. నేటికీ మోటారు విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేదు. ట్రాన్స్‌ఫార్మర్‌ను అలాగే వదిలేశారు. ఆ గ్రామంలో ఇప్పటికీ నీటి కష్టాలు వెంటాడుతున్నాయి.

మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ చలపతిరావు తెలిపారు. చరిత్రలో 16 సీట్లు, రాజనీతి శాస్త్రంలో 28, బీకాం జనరల్‌లో 46, సీపీలో 9, గణితంలో 19, భౌతిక శాస్త్రంలో 10 ఖాళీలున్నాయన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించవచ్చని సూచించారు.

HIS COLLEGE OF EDUCATION - Addateegala
Cell: 94417 54292, 89850 76951
(Affiliated to Adikavi Nannaya University, Approved by NCTE) Recognized by Govt. of A.P.
Admission Notification for B.Ed. Under Category - B, Management & Spot Quota 2025-27
Eligibility - Any Bachelor's Degree with 50% marks for OC, BC and 40% marks for SC, ST with or without EdCET-25
Total Intake : 50 College Status: Non Minority
Applications are invited from Eligible Students on or before 20-11-2025

ఒడిశా ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

నేడు మధ్యాహ్నం 12 గంటలకు పాడేరుకు రాక

పాడేరు, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఆదివారం పాడేరు సమీప చింతలవీధి కూడలిలోని భగవాన్ బిర్సాముండా విగ్రహావిష్కరణకు హాజరు కానున్నారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. చింతలవీధి కూడలిలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బహిరంగ సభ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. శనివారం సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఒడిశా ముఖ్యమంత్రి పాడేరు మండలం లగిశపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో చింతలవీధి కూడలిలో బిర్సాముండా విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు.

● మధ్యాహ్నం 3.30 గంటలకు లగిశపల్లి హెలిప్యాడ్‌కు చేరుకుని ఒడిశా తిరుగు ప్రయాణమవుతారని చెప్పారు. ఈ కార్యక్రమం ఎన్‌జీఓ ఆదివాసీ కల్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి.. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని చెప్పారు.

పాడేరు జూనియర్ కళాశాల క్రీడా మైదానంలోని సభావేదిక

ఒడిశా ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాల్లో 24/7 డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పాడేరు వచ్చే అన్ని వాహనాలను క్షుణ్నంగా తనిఖీ చేస్తున్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధం చేయాలన్నారు.

భారీ వాహనాల రాకపోకలు నిషేధం

● ఒడిశా సీఎం పర్యటన నేపథ్యంలో పాడేరు ఘాట్‌రోడ్డులో శనివారం సాయంత్రం 6 నుంచి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు భారీ వాహనాల రాకపోకలను నిషేధించామని ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు. సీఎం పర్యటన ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

అడుగుకో గండం.. దారికో దండం!

మన్యంలో మారుమూల గ్రామాలకు వెళ్లే రహదారులు దారుణంగా తయారయ్యాయి. రాకపోకలు సాగించేందుకు గిరిజనులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. అనంతగిరి మండలం ఎన్.ఆర్.పురం, రొంపల్లి పంచాయతీల పరిధిలోని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరయ్యాయి. రాయిపాడు, చిమిడివలస, బొంగిజ తదితర గ్రామాలకు రోడ్డు నిర్మాణం జరుగుతున్న సమయంలో వర్షాలు పడటంతో గుత్తేదారు పనులు నిలిపేశారు. వర్షాలకు అడుగడుగునా గోతులుపడ్డాయి. పనులు పునః ప్రారంభించి రవాణా కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. – అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

WE ARE HIRING OFFICE STAFF & REAL ESTATE MARKETING TEAMS
OFFICE STAFF REQUIREMENT
BDM -1
Salary 20K to 30K
(Experience Min. 2 years)
Telecallers -5
Salary 10K to 15K
Document Writer -1
Salary - 15K to 25K
Office Boy -1
Salary - 10K to 15K
Car Driver -1
Salary - 15K to 20K
REAL ESTATE MARKETING TEAMS
Team Heads - 5
Salary 25K to 40K
Minimum Team (30 to 50) Members Require
Sr. Managers - 5
Salary 18K to 25K
Minimum Teams - 20 to 30 Members
Sales Executives - 20
Salary 15K to 20K
Field Assistants - 10
Salary 10K to 15K
Yellow Stone Infra
D.No.10-1-9/1, Flat No.502, 5th Floor, Sampath Vinayaka Temple Road, Centro Upstairs, Opp: CMR Jewellery, Visakhapatnam, Cell: 97017 12999

GREEN FIELD SCHOOL
INTERNATIONAL
Vakada, Kakinada, Kakinada Dist., A.P
NURSERY - XII
REQUIRED STAFF
Pre Primary Teachers
Primary Teachers (Grade I-V)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Secondary Teachers (Grade: VI - X)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Senior Secondary Teachers (Grade: XI & XII)
Mathematics, Physics, Biology, Chemistry,Computer Science, Accountancy, Business Studies, Economics, Physical Education
Experience in teaching foundation courses (IIT JEE & NEET)
Activity Teachers
Dance, Music, Art, Swimming Coach (Male / Female), Skating, PET (Male / Female)
Office
Admin Officer, DTP Operator, Receptionist, Floor Co-ordinator, Hostel Warden (Male / Female)
Accommodation & food will be provided to Residential Staff.
Eligibility: Minimum 3 to 5 Years Experience in CBSE Schools
Interested and eligible candidates are invited to send the application through mailbefore 6th December, 2025
CONTACT DETAILS
Email: gfskakinada@gmail.com, Cell: 93 973 67 888, 93 925 31 999

ఫోర్జరీ సంతకాలతో పంచాయతీ నిధుల గోల్‌మాల్

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలు మండలం మావోయిస్టు ప్రభావిత జామిగుడ పంచాయతీలో ఫోర్జరీ సంతకాలతో ఐదేళ్లలో రూ. 31.66 లక్షల నిధులు గోల్‌మాల్ అయినట్లు వార్డుసభ్యులు పాడేరులో జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ పంచాయతీలో 14 గ్రామాలుండగా.. ఏ ఒక్క పనిచేయకుండానే చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి పంచాయతీ కార్యదర్శితో కలిసి సర్పంచి భర్త తెరవాడ వెంకటరావు నిధులు కాజేసినట్లు ఆరోపించారు. పంచాయతీ తీర్మానం చేయకుండానే.. సభ్యుల అనుమతి లేకుండానే నిధులు డ్రా చేశారని చెప్పారు. తక్షణమే స్పందించి విచారణ జరపాలని కోరారు. ఉప సర్పంచి కిల్లో కామేశ్వరరావు, వార్డుసభ్యులు వంతాల రాధమ్మ, పాంగి అచ్యుతరామయ్య, సయరెడ్డి రాంబాబు, వనగం కమలకుమారి, కొట్టకి సిద్ధేశ్వరరావు, చింతల గురుబారి, కిల్లో జిమ్మె తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట

రంపచోడవరం, కొయ్యూరు, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని జీసీసీ మాజీ ఛైర్మన్ ఎంవీవీ ప్రసాద్ అన్నారు. బిర్సాముండా జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 40 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇందులో జిల్లాలోని రంపచోడవరం మండలం పెదగెద్దాడ, కొయ్యూరు మండలం బాలారం పాఠశాలలు ఉన్నాయి. బాలారంలో ఎం.వి.వి.ప్రసాద్ ఎంపీపీ రమేష్‌బాబు, సర్పంచి అప్పన అప్పలనర్సతో కలిసి జ్యోతి వెలిగించి మాట్లాడారు. గత తెదేపా హయాంలోనే ఈ పాఠశాలను మంజూరు చేసి, స్థలం కేటాయించినట్లు పేర్కొన్నారు. పెదగెద్దాడలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ సహాయ అధికారి రమణ రిబ్బన్‌కట్ చేశారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, సర్పంచి ప్రసాద్, ఎంఈవో శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

బాలారంలో తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎంవీవీ ప్రసాద్, ఎంపీపీ రమేష్‌బాబు, సర్పంచి అప్పలనర్స తదితరులు

కుస్తీలో సోములగూడెం బాలిక సత్తా

వరరామచంద్రాపురం: రాష్ట్రస్థాయి పోటీల్లో సోములగూడెం విద్యార్థినులు ముగ్గురు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు. ఈ నెల మొదటి వారం విజయవాడలో జరిగిన అండర్-14, (33కేజీల) విభాగంలో రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థిని మడకం సురేఖ బంగారు పతకం సాధించి జనవరి మొదటి వారంలో దిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.

★ విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి ట్రైబల్ మీట్‌లో ఆరో తరగతి విద్యార్థిని ముచ్చిక హరిణి వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించగా, ఏడో తరగతి విద్యార్థి వంజం అమూల్య చిత్రలేఖనంలో తృతీయ స్థానంలో నిలిచి, బహుమతులు పొందారు.

Estd : 1914 THE ELURU CO-OP URBAN BANK
TECU BANK
ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్
పరిపాలనా కార్యాలయం: 1వ అంతస్తు, డోర్ నెం. 4-1-14, కెనాల్ రోడ్డు, అగ్రహారం, ఏలూరు-534001, ఏలూరు జిల్లా, సెల్: 91333 72519, ఫోన్: 08812 238143
WALK IN INTERVIEW on 17-11-2025
అనుభవజ్ఞులైన బోర్డు ఆఫ్ డైరెక్టర్లు మరియు ప్రొఫెషనల్స్‌చే నిర్వహించబడుతూ బ్యాంకింగ్ రంగంలో 112 సంవత్సరములుగా సేవలు అందించుచున్న (TECU BANK) టెకు బ్యాంక్ ప్రస్తుతం "అనకాపల్లి (అనకాపల్లి జిల్లా)", నందు నూతన శాఖను ప్రారంభించుచున్నాము. ఈ నూతన శాఖలో మేనేజరు, ఆఫీసర్, క్లర్క్ కమ్ క్యాషియర్ మరియు మార్కెటింగ్ అసోసియేట్ హోదాలో పనిచేయడానికి అర్హత కలిగిన అభ్యర్థులు కావలెను. అర్హత వివరాల కోసం www.tecubank.com notification పేజీని చూడగలరు.
అర్హత కలిగి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ది. 17–11–2025వ తేదీ సోమవారం ఉదయం గం. 10.30ల నుండి సాయంత్రం గం. 4.00ల వరకు జరగబోవు ఇంటర్వ్యూలకు తమ ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేట్స్, ఆధార్ కాపీ, పాన్ కాపీతో బ్యాంకు యొక్క అనకాపల్లి శాఖ, డోర్ నెం. 9–1–11, సుంకర వారి వీధి, వెంకటేశ్వర సినిమా థియేటర్ దగ్గర, అనకాపల్లి చిరునామాకు WALK IN INTERVIEW కొరకు హాజరుకాగలరు.
ప్రదేశం: ఏలూరు సం/- యం.అచ్యుతరావు
ది. 14-11-2025 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

'పెట్టుబడుల' ఫలితం.. సరికొత్త చరిత్ర లిఖితం!

★ రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు వివరించిన సీఎం చంద్రబాబు

★ 'భాగస్వామ్య సదస్సు'లో భారీగా ఒప్పందాలు



మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వందల సంఖ్యలో ఒప్పందాలు కుదిరాయి. రూ. లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. భారీ సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు మార్గం ఏర్పడింది. వీటన్నింటికి సీఐఐ భాగస్వామ్య సదస్సు కేంద్రంగా నిలిచింది. గత కొన్ని నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి ఫలితం కళ్లముందు కనిపించింది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో రెండు రోజులు పాటు సాగిన సదస్సుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు తరలివచ్చారు. దేశ, విదేశీ ప్రతినిధులు హాజరయ్యారు.

సదస్సుకు వస్తున్న మహిళా ప్రతినిధులు

★ రాష్ట్ర మంత్రులు పి.నారాయణ, కందుల దుర్గేష్, అచ్చెన్నాయుడు, రవికుమార్, టీజీ.భరత్, పయ్యావుల కేశవ్ ప్లీనరీ సెషన్లతో పాటు ఒప్పందాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి కొలుసు పార్థసారథి మీడియా వ్యవహారాలను పర్యవేక్షించారు.

రాజధాని అమరావతి నమూనాను తిలకిస్తున్న ఎమ్మెల్యేలు వెలగపూడి, గణబాబు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు తదితరులు

★ దేశ, విదేశాల నుంచి తరలివచ్చిన ప్రతినిధులు, అతిథులకు సదస్సు ప్రాంగణంలో కళాకారులు తమ నృత్యాలతో సాదర స్వాగతం పలికారు. దేశ, విదేశీ విద్యా సంస్థల నుంచి ఎంపిక చేసిన 500 మంది విద్యార్థులకు సదస్సు ప్రాంగణంలో చర్చలు ఆలకించే అవకాశం కల్పించారు.

★ ఉదయం 9 గంటలకే ప్రతినిధులు, విద్యార్థులు, ఇతరులు చేరుకోవడంతో సభా ప్రాంగణం రద్దీగా మారింది. వివిధ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, మహిళా పారిశ్రామిక వేత్తలు పలు చర్చల్లో చురుగ్గా పాల్గొన్నారు

★ రెండో రోజు సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు ఆసక్తి చూపారు.

★ ఎంపీలు ఎం.శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో రోబోలు, ఇతర ఆధునిక యంత్రాల పనితీరును పలువురు ఆసక్తిగా తిలకించారు.

★ పోర్టు అతిథి గృహంలో బస చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ కార్యాలయంలో బస చేసిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, వివిధ హోటళ్లలో బస చేసిన పలువురు మంత్రులు, విదేశీయులు ఉదయం 9.30 గంటలకు వేదిక వద్దకు వచ్చారు.

★ దేశ, విదేశాల నుంచి వచ్చిన వారికి రెండో రోజు రుచికరమైన ఆహార పదార్థాలు వండి వడ్డించారు. ప్రతినిధులు, అతిథులు ఒకేసారి భోజనాలకు రావడం, అదే సమయంలో విద్యార్థులు క్యూలో ఉండడంతో పలువురు నిరీక్షించాల్సి వచ్చింది.

★ దీంతో జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఇతర అధికారులు రద్దీని నియంత్రించారు. అతిథులకు, ప్రతినిధులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూశారు.

★ ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి వైవీఎస్ మూర్తి ఆడిటోరియం వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. దాదాపు 4 వేల మందికి పైగా భోజనాలు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మొదలైన భోజనాలు 3.30 గంటల వరకు కొనసాగాయి.

★ రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు సజావుగా ముగియడంతో ప్రభుత్వ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ సదస్సుకు సుమారు రెండు నెలల నుంచి అధికారులు ఏర్పాట్లు చేయడంతో, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు.

★ సదస్సు కోసం కష్టపడి పని చేసిన అధికారులు, ఉద్యోగులు మొత్తం 120 మందిని సీఎం చంద్రబాబు సత్కరించి, అభినందనలు తెలిపారు.

★ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సాయంత్రం వరకు వరుస చర్చల్లో పాల్గొన్నారు. ఓవైపు ప్లీనరీ సెషన్స్‌లో పాల్గొంటూనే, మరోవైపు వివిధ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. సీఎం చంద్రబాబు సదస్సు ప్రాంగణంలో బ్యాటరీ వాహనంలో కలియ తిరిగి, వివిధ స్టాల్స్‌ను సందర్శించారు.

amrutha
FERTILITY & IVF
Sector-10 MVP Colony, Visakhapatnam
సంతాన సాఫల్యత మరియు గైనకాలజీలో 20 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన

Dr. N.V. VASUDHA
MD (Andhra Medical College)
DRM (KIEL, Germany)
Fertility Specialist
Gynecologist
Laparoscopic Surgeon
www.amruthaivf.com
SERVICES AVAILABLE
OVULATION INDUCTION
IUI
IVF / ICSI
TESE / ICSI
SPERM / EGG / EMBRYO FREEZING
SPERM / EGG / EMBRYO DONATION
LASER ASSISTED HATCHING
ANDROLOGY
COMPUTER ASSISTED SEMEN ANALYSIS
SPERM DNA FRAGMENTATION
TESTICULAR BIOPSY
VARICOCELE SURGERY
HYSTEROSCOPY / LAPAROSCOPY
For Appointment : 9216969123 / 9000018618

(c) eenadu

మత్తు ముంచేస్తోంది బ్రో!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

● అనకాపల్లి తాకావీధిలో స్నేహితులుగా ఉన్న ఇద్దరు యువకులు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు విషయం గొడవపడ్డారు. స్థానికులు సర్దిచెప్పడంతో ఇంటికి వెళ్లి వచ్చిన ఆ యువకుడు అంతకు ముందు గొడవపడిన వ్యక్తిని కత్తితో పొడిచాడు. వ్యసనాలకు అలవాటు పడటంతోనే ఇంత దారుణానికి తెగించాడు.

● జిల్లా ఆసుపత్రికి 21 ఏళ్ల యువకుడు చికిత్సకు వచ్చాడు. గంజాయి తాగడానికి అలవాటు పడ్డాడు. ఇతన్ని ఆసుపత్రిలో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

విద్యార్థులు, యువత లక్ష్యంగా గంజాయి అమ్మకాలు చేస్తున్నవారి సంఖ్య పెరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో దీనిపై నిఘా కొరవడింది. దీంతో గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా గంజాయి మాఫియా పేట్రేగిపోయింది. సిగరెట్టు ధర కంటే గంజాయి ప్యాకెట్ ధర తక్కువగా ఉండటం, సులభంగా దొరకడంతో యువత ఆకర్షితులవుతున్నారు. తగాదాలకు దిగుతూ అతిగా ప్రవర్తించి ప్రాణాలను తీసే స్థాయికి దిగజారుతున్నారు. మత్తు మాయలో పడి తగాదాలకు దిగుతూ దాడికి దిగి ప్రాణాలు తీస్తున్నారు. చివరికి హత్యకేసుల్లో ఇరుక్కుంటున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా దాడులు చేయడమే కాకుండా డ్రగ్స్ వల్ల కలిగే

116 ఏడాదిలో గంజాయి రవాణా, వినియోగంపై నమోదైన కేసులు

382 కేసుల్లో అరెస్టయిన నిందితులు

1972 గంజాయిపై సమాచారం తెలియజేయాల్సిన టోల్‌ఫ్రీ నంబర్

యువతలో అవగాహన పెంచేలా కార్యాచరణ

విద్యార్థులు, యువతకు ప్రచారం చేస్తున్నారు. కళాశాల, పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు యువతతో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తు హోంశాఖ మంత్రి అనిత సైకిల్‌యాత్ర ప్రారంభించారు. ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ పిల్లల ప్రవర్తనలో మార్పు, వారు చేస్తున్న స్నేహాలు, అలవాట్లను తల్లిదండ్రులు పరిశీలించాలని వైద్యులు చెబుతున్నారు.

ప్రత్యేక నిఘా పెట్టాం... జిల్లాలో గంజాయి రవాణా, అమ్మకాలు అరికట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను యువత, విద్యార్థులకు వివరిస్తున్నాం. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వొచ్చు. జిల్లాలో అన్ని చోట్ల ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నాం. గంజాయి నిరోధానికి నెలలో జుల ప్రణాళికను రూపొందించాం. **- తుహిన్ సిన్హా, ఎస్పీ**

పిల్లల ప్రవర్తన గమనించాలి... పిల్లల ప్రవర్తన, అలవాట్లు, వారి స్నేహాలపై తల్లిదండ్రులు నిశితంగా పరిశీలించాలి. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన మొదట్లోనే గుర్తించి మాన్పించాలి. పిల్లలు బాగా అలవాటు పడేవరకు తల్లిదండ్రులకు తెలియడం లేదు. గంజాయి అలవాటు పడి శరీర అవయవాలు దెబ్బ తిన్న తరవాత ఆసుపత్రికి వస్తున్నారు. 25ఏళ్ల లోపు యువత ఎక్కువగా ఉంటున్నారు. **- డాక్టర్ షేక్ ఖాజా మొహిద్దీన్, సైకాలజిస్టు, జిల్లా ఆసుపత్రి**



హుకుంపేట ర్యాలీలో కలెక్టర్, అధికారులు, విద్యార్థులు

శుభ్రతతో ఆరోగ్యం

హుకుంపేట, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించి, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. హుకుంపేటలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద నుంచి విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ.. శుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. మరుగుదొడ్లు వినియోగించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి బిల్లులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గన్నేరుపుట్టు గ్రామంలో ఏకలవ్య సంస్థ ఆధ్వర్యంలో పవర్ టిల్లర్లు పంపిణీ చేశారు. చీకుమద్దెల, గన్నేరుపుట్టు పంచాయతీల్లో 16 గ్రామాల రైతులకు రూ. 2 కోట్ల వ్యయంతో టిల్లర్లు పంపిణీ చేశామని తెలిపారు. అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు బిర్సా ముండా

పాడేరు, న్యూస్‌టుడే: బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ, గిరిజన హక్కుల సాధనకు పోరాడిన మహానేత బిర్సా ముండా.. ఆదివాసీలకు ఆదర్శప్రాయుడని గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయ అధికారి రాహుల్ ఖురాన, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ కొనియాడారు. బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో బిర్సా ముండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖురానాకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. గిరిజన, అటవీ హక్కులపై గిరిజనులను బిర్సాముండా చైతన్యపరిచారని తెలిపారు. గిరిజనులందరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని.. అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఐటీడీఏ పీఓ శ్రీపూజ మాట్లాడుతూ.. జన జాతీయ గౌరవ దివస్ ఉత్సవాల్లో దాదాపు 3 వేల కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ.. గిరిజనులుగా పుట్టడం తమ అదృష్టమని తెలిపారు. కూటమి ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ గంగులయ్య, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, ఎంపీపీ రత్నకుమారి, ఐటీడీఏ పరిపాలనాధికారి హేమలత, ఏపీఓ వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు, ఐటీడీఏ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బిర్సా ముండా విగ్రహానికి నివాళులర్పిస్తున్న గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ అధికారి రాహుల్ ఖురానా, ఐటీడీఏ పీఓ శ్రీపూజ

పాల కడలి

మన్యంలో మంచు తీవ్రత అధికమవుతోంది. ఉష్ణోగ్రతలూ తగ్గిపోతున్నాయి. సూర్యోదయ వేళ మంచు కొండల నడుమ పాలకడలిలా.. ప్రకృతి గీసిన చిత్రంలా కనిపిస్తున్న ఈ దృశ్యం గూడెంకొత్తవీధి మండలం రింతాడ సమీపంలోది. **- గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే**

మైనింగ్ డిప్లమో విద్యార్థులకు రష్యాలో ఉద్యోగాలు!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్ డిప్లమో పూర్తిచేసిన వారికి ఉద్యోగాలిచ్చేందుకు రష్యాలోని రుసల్ అల్యూమినియం కంపెనీ ముందుకొచ్చింది. ఆ కంపెనీ ప్రతినిధులు కిసెలెవా ఎకటెరినా, గవ్రాన్స్కయ ఎకరెటినా, గ్రుప్నిట్స్కీ రోమన్‌లు శనివారం నర్సీపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని మైనింగ్ విభాగాన్ని సందర్శించారు. ప్రిన్సిపల్ కె.తాతాజీ, మైనింగ్ హెడ్ కేవీ రమణలతో సమావేశమయ్యారు. ఇక్కడి ప్రయోగశాలలో వసతులు, బోధనా పద్ధతులు, విద్యార్థుల నైపుణ్యాలు అడిగి తెలుసుకున్నారు. తమ కంపెనీలో చేరేందుకు ఆసక్తి కలిగిన వారికి ఇండియాలో మూడు నెలలు, రష్యాలో మూడు నెలల శిక్షణ ఇప్పిస్తామని, శిక్షణ సమయంలో నెలకు రూ. 66 వేల ఉపకార వేతనం ఇస్తామన్నారు. ఉద్యోగంలో చేరిన తరువాత నెలకు రూ. 80 వేల నుంచి రూ. లక్ష వరకు వేతనం ఇస్తామని, ఉచిత వసతి, భోజనం అందజేస్తామని వివరించారు. వారానికి అయిదు రోజులు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థుల నైపుణ్యాలు పెంచేందుకు నర్సీపట్నం కళాశాలలోని ప్రయోగశాలలకు అవసరమైన ఆధునిక పరికరాలను, ఇతర సామగ్రిని సామాజిక బాధ్యత కింద అందజేస్తామని హామీ ఇచ్చారు. నియామకాలన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంటాయని స్పష్టంచేశారు.

నర్సీపట్నంలో మైనింగ్ ల్యాబ్ పరిశీలిస్తున్న రష్యన్ కంపెనీ ప్రతినిధులు

■ కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూగతంలో ఇక్కడ మైనింగ్ కోర్సు పూర్తిచేసిన వారి చిరునామాలు సేకరిస్తామని తెలిపారు. మైనింగ్ ల్యాబ్‌లను సందర్శించి వివిధ రకాల ఖనిజ నమూనాలు పరిశీలించిన రష్యన్ ప్రతినిధులు విద్యార్థులతో మాట్లాడి సందేహాలను నివృత్తి చేశారు. వారి వెంట రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ, నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ సమన్వయకర్త కె.ప్రసన్నలక్ష్మి తదితరులు ఉన్నారు.

పంచాయతీలకు తీపికబురు.. ఆర్థిక సంఘం నిధులు విడుదల

నక్కపల్లి, న్యూస్‌టుడే: పల్లె ప్రగతిలో కీలకమైన పంచాయతీలకు తీపికబురు వచ్చింది. ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం మరోసారి విడుదల చేసింది. త్వరలోనే ఈ నిధులు వాటి ఖాతాలకు చేరనున్నాయి. రెండు నెలల తేడాలోనే ఇవి రావడం విశేషం.

పంచాయతీల అభివృద్ధి, నిర్వహణకు ఆర్థిక సంఘం నిధులు తోడ్పాటుగా నిలుస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వీటి విడుదలపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు, డబ్బులను ఆయా పంచాయతీలే వినియోగించుకునేలా సహకారం అందిస్తోంది. ఈ క్రమంలో గతేడాది డిసెంబరులో 15వ ఆర్థిక సంఘం నుంచి భారీగా నిధులు రాగా, ఈ ఏడాది సెప్టెంబరులో మరోసారి వచ్చాయి. తాజాగా రాష్ట్రానికి సంబంధించి రూ. 548.28 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వగా, ఇందులో జిల్లాకు సంబంధించి దాదాపు రూ. 60 కోట్ల వరకు రానున్నాయి. ఇందులో 20 శాతం మండల, 10 శాతం జిల్లా పరిషత్తు, 70 శాతం పంచాయతీలకు కేటాయించనున్నారు. జిల్లాలో 24 మండలాల పరిధిలో 640 పంచాయతీలుండగా వీటన్నింటికి ఇవి జమచేసేలా ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయింపు జరుగుతుంది. టైడ్ కింద గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది గౌరవ వేతనాలు, విద్యుద్దీపాలు, తాగునీటి నిర్వహణ తదితర వాటికి వీటిని వినియోగించనున్నారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగింపు గడువు దగ్గర పడుతుండటంతో నిధులు త్వరితంగా విడుదల చేశారు. దీనిద్వారా చాలావరకు ఇబ్బందులు తీరనున్నాయి.

నిబంధనల మేరకే ఖర్చు చేయాలి... ఆర్థిక సంఘం ద్వారా వచ్చే నిధులను దేనికి వినియోగించాలనేది స్పష్టమైన సూచనలొస్తాయి. ప్రస్తుతం ఉత్తర్వులు వచ్చాయి. ఇవి ఖాతాలకు జమ కావడానికి కొంత సమయం పడుతుంది. వచ్చిన తర్వాత సర్పంచులు కచ్చితంగా నిబంధనలను పాటించి, దానికి లోబడే ఖర్చు చేయాలి. ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం, శిక్షణ తరగతుల్లో చెబుతుంటారు. **- వి. సందీప్, డీపీఓ**

మరో బ్యాంకు ఖాతా వివరాలివ్వండి

చింతూరు, న్యూస్‌టుడే: చింతూరు ఐటీడీఏ పరిధిలోని పోలవరం నిర్వాసితులు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు (ఏపీజీవీబీ) ఖాతాలు ఇచ్చిన వారు మరో ఏదైనా బ్యాంకు ఖాతా ఉంటే తమ కార్యాలయంలో ఆ వివరాలు అందచేయాలని పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ సరళవందనం కోరారు. పోలవరం ప్రాజెక్టు చింతూరు, కూనవరం, వీఆర్ పురం, యూనిట్ల ప్రత్యేక ఉప కలెక్టర్లతో తన కార్యాలయంలో ఆమె శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీ గ్రామీణ వికాస బ్యాంకు మరో మూడు బ్యాంకులు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో విలీనమైనందున ఏపీజీవీబీ ఖాతాలు ఇచ్చిన నిర్వాసితుల ఖాతాల్లో నగదు జమ చేయడానికి సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రాధాన్య క్రమంలో ఉన్న 32 గ్రామాలకు సంబంధించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ప్రత్యేక ఉప కలెక్టర్లను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులవుతున్న ప్రజలకు సంబంధించిన ఇంటి వ్యయాల బిల్లులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు అన్నీ పూర్తి కావాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక ఉప కలెక్టర్లు చంద్రశేఖర్, బాలకృష్ణారెడ్డి, అదరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక కలెక్టర్ సరళవందనం

ఎటపాక మండలాన్ని తెలంగాణలో కలపండి

ఎటపాక, న్యూస్‌టుడే: ఎటపాక మండలాన్ని తిరిగి తెలంగాణలో కలపాలని కోరుతూ మాజీ ఎంపీ అజ్మీర సీతారామ్ నాయక్‌కు మండల అఖిలపక్ష నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. హన్మకొండలోని ఆయన నివాసంలో వీరంతా కలిశారు. రాష్ట్ర పునర్విభజన అనంతరం పోలవరం ముంపునకు గురవుతున్న భద్రాచలం రూరల్ మండలాన్ని ఎటపాక మండలంగా మార్చి ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారు. నాటి నుంచి మండల ప్రజలకు పరిపాలన సౌలభ్యం లేక జిల్లా, డివిజన్ కేంద్రాలకు వెళ్లాలంటే వందల కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం కోసం తెలంగాణ ప్రాంతాలపై ఆధారపడాల్సి వస్తుందని వాపోయారు. 41.15 కాంటూరులో ఎటపాక లేనందున తిరిగి తెలంగాణలో కలపడానికి కృషిచేయాలని విన్నవించారు. ఈ విషయమై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాసి కేంద్ర ప్రభుత్వ దృష్టి తీసుకెళ్తానని మాజీ ఎంపీ తెలిపారు. మండలంలోని అఖిలపక్ష నాయకులు మూడే సతీష్ కుమార్ నాయక్, పూసం రాఘవయ్య, తానికొండ శ్రీనివాస్, గొల్లపల్లి శివబాబు, అపకా రాంబాబు ఉన్నారు.



మాజీ ఎంపీ సీతారామ్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎటపాక అఖిలపక్ష నాయకులు

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు

గంగవరం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని ఎస్సై బి.వెంకటేష్ వాహనదారులను హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులను శనివారం రంపచోడవరం ఫస్ట్‌క్లాస్ మేజిస్టేట్ కోర్టులో హాజరుపర్చగా మొదటి తప్పుగా రూ. 10వేల చొప్పున జరిమానా విధించారని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, మద్యం తాగి వాహనాలు నడిపినా, దస్త్రాలు సక్రమంగా లేకపోయినా, గంజాయి, నాటుసారా రవాణాకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. హెచ్‌సీ పుండరీనాథ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సమాచారం ఇవ్వనివారిపై చర్యలకు వినతి

చింతూరు, న్యూస్‌టుడే: పోలవరం పరిహారం పొందిన గిరిజనేతుల వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు ద్వారా దరఖాస్తు చేసినప్పటికీ సమాచారం ఇవ్వని వీఆర్‌పురం తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను చింతూరు ఐటీడీఏలో వినతిపత్రం ఇచ్చారు. గిరిజనేతరుల పరిహారాల విషయంలో అధికారులు అవినీతికి పాల్పడ్డారని దీనిపై సీఐడీ విచారణ జరిపించాలని కోరారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

JOBS

అరకు వ్యాలీలో రిసార్ట్/ రెస్టారెంట్ కి సౌత్ ఇండియన్ బ్రేక్ ఫాస్ట్/ బిర్యాని/ పలావ్ చేసే వంటమనుషులు, వెయిటర్స్, బిల్లింగ్ స్టాఫ్ కావలెను. ఫోన్: 9440346269

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీ అభి నోట్‌బుక్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ టూవీలర్ మస్ట్. 9542430666.

రాజమండ్రిలో మాఆఫీస్ నందు పనిచేయుటకు ఆఫీస్ బోయ్ కావలెను. Qualification: Min. 10th, Age: 18-22 Years. Contact Cell: 94949 13128.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

TOURS AND TRAVELS

95 దివ్యదేశములు గంగాసాగర్ కామాఖ్య పంచద్వారకలు, కాశీ నేపాల్ ముక్తినాథ్ సంపూర్ణ యాత్ర రామేశ్వరం కర్ణాటక సాయిచరణ్ ట్రావెల్స్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

అరకులోయ భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో శివపార్వతుల కల్యాణంలో భక్తులు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: కార్తిక బహుళ ఏకాదశి సందర్భంగా అరకులోయ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం కల్యాణ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు.

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టు పొల్లూరు దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం తెల్లవారుజాము నుంచి అర్చకులు అయిన విల్లి కుమార్‌స్వామి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని త్రివేణి సంగమం నుంచి తీసుకువచ్చిన పవిత్ర జలాలతో శివుడికి అభిషేకం చేశారు. మోతుగూడెంకు చెందిన పెరుమళ్ల దేముడు, వెంకటలక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీకి రూ.50 వేలు విలువైన వెండి నాగాభరణం వితరణగా అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణను సత్కరించారు. కమిటీ అధ్యక్షులు సతీష్ రాఘవన్ నాయర్, కార్యదర్శి శివరామకృష్ణ, కోశాధికారి పేపకాయల శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెండి నాగాభరణం అందజేస్తున్న దేముడు దంపతులు

భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగి స్వయంభూ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తికమాస ఏకాదశి సందర్భంగా శనివారం శివమాల ధారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రోచ్ఛరణ నడుమ గణపతి పూజ, శివయ్యకు పలు రకాల ద్రవ్యాలతో ఏకాదశ రుద్రాభిషేకములు, సహస్ర బిల్వార్చన చేశారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది.

జడ్డంగిలో శివమాలధారుల పూజలు

అరకులోయ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న విజయలక్ష్మి, అధ్యాపక సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

పుట్టిన రోజున మొక్కలు నాటుదాం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పుట్టినరోజున అందరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదామని అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భరత్‌కుమార్ నాయక్ అన్నారు. కళాశాల జాతీయ సేవా పథం ఆధ్వర్యంలో పుట్టిన రోజున పదిమొక్కలు నాటదాం కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి, చరిత్ర అధ్యాపకులు విజయలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా కళాశాల ఆవరణలో పది మొక్కలు నాటారు. అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ఈ మంచి ఆలోచనను కొనసాగిద్దామని సూచించారు. ఎన్ఎస్ఎస్ పీఓలు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరామర్శ

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జర్రెల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇటీవల అస్వస్థతకు గురైన విద్యార్థులను జనసేన మండల నాయకులు పరామర్శించారు. పాఠశాలను శనివారం సందర్శించిన నేతలు విద్యార్థులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. వారికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు, నేతలు వీరవెంకట్, ఇమ్మానుయేల్, వీరేంద్ర, అశోక్ పాల్గొన్నారు.

జర్రెలలో విద్యార్థులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

సీపీఐ బలోపేతానికి కృషి

కొయ్యూరు, న్యూస్‌టుడే: సీపీఐ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు సమష్టిగా కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. కొమ్మిక పంచాయతీ కర్ణికపాలెంలో శనివారం దారమల్లేష్ అధ్యక్షతన సీపీఐ మండల సమితి సమావేశం నిర్వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఈనెల 18న మారేడుమిల్లిలో జరిగే గిరిజన సమాఖ్య జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఐ.దేముడు, యు.సూరిబాబు, వి.లక్ష్మి, డి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో రాణించాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయని ఆదిలక్ష్మి అన్నారు. పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు శిక్షణ పొందుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక రూపొందించిన మెంటల్ ఎబిలిటీ పరీక్ష మెటీరియల్‌ను శనివారం విద్యార్థులకు అందజేశారు. జడ్డంగి, లాగరాయి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

పుస్తక పఠనంతో ఎంతో జ్ఞానం

గంగవరం, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో ఎంతో జ్ఞానం సంపాదించవచ్చని ప్రతిఒక్కరు విద్యార్థి స్థాయినుంచే పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గంగవరం గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, పుస్తకపఠనం కార్యక్రమాలు నిర్వహించారు. గంగవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఆర్.సత్యం మూర్తి, గ్రంథాలయాధికారిణి గంగాభవాని పాల్గొన్నారు.

గంగవరం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

డుంబ్రిగుడ: డుంబ్రిగుడలో పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. అధ్యాపకులు కమలాకర్ దీన్ని ప్రారంభించారు. విద్యార్థులు పత్రికలను చదవాలన్నారు. గ్రంథాలయ అధికారిణి సునీత, సుబ్బారావు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో పత్రికలు చదువుతున్న విద్యార్థులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు బ్రాహ్మణ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' బ్రాహ్మణ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 16న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు **9154918858, 8008001616** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

- న్యూస్‌టుడే, విశాఖపట్నం

రైతులకు నువ్వుల విత్తనాల పంపిణీ

రంపచోడవరం, న్యూస్‌టుడే: కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టరు రాజేంద్రప్రసాద్, విస్తరణ శాస్త్రవేత్త ప్రవీణ్‌బాబు ఆధ్వర్యంలో రైతులకు నువ్వుల విత్తనాలను పంపిణీ చేశారు. పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం అధిక దిగుబడిని ఇచ్చే వైఎల్ఎం-146 రకానికి చెందిన నువ్వుల విత్తనాలను రంపచోడవరం, గంగవరం, దేవీపట్నం, రాజవొమ్మంగి మండలాకు చెందిన రైతులకు అందజేశారు. రంప సర్పంచి దేవి, అధికారులు శ్రీనివాస్, మురళీకుమార్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు అందిస్తున్న శాస్త్రవేత్తలు రాజేంద్రప్రసాద్, ప్రవీణ్‌బాబు

పాపికొండలకు పెరిగిన పర్యాటకులు

దేవీపట్నం, న్యూస్‌టుడే: గోదావరి నదిపై పాపికొండల అందాలను తిలకించడానికి పర్యాటకులు సంఖ్య పెరిగింది. గోదావరి ఒడ్డున ఉన్న గండిపోశమ్మ ఆలయం నుంచి శనివారం నాలుగు బోట్లలో 248 మంది పర్యాటకులు పాపికొండల విహారయాత్రకు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పర్యాటకులు తొలుత గండిపోశమ్మ దర్శనం అనంతరం విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. గోదావరిలో నీటి మట్టం తగ్గడంతో అమ్మవారి ఆలయానికి భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

పాపికొండల విహారయాత్రకు వెళ్తున్న సందర్శకులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్డ్	199	224
స్కిన్‌లెస్	226	234

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కొర్రా పంచాయతీ మారుమూల పెదపాడు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నాం. ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచిపోతోంది. – వంతాల సదానంద, స్థానికుడు,

✓: నిధులు మంజూరైన వెంటనే డ్రైనేజీ పనులు చేపడతాం. – విజయ్‌కుమార్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కిలగాడ కూడలి నుంచి దారెల, డింగుడ, తలింబా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిలో దారెల సమీపంలో కల్వర్టు ప్రమాదకరంగా మారింది. మధ్యలో గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. – గణపతిరావు, స్థానికుడు, ✓: మరమ్మతులకు నిధులు కేటాయించాలని జిల్లా అధికారులకు ప్రతిపాదించాం. – పాండురంగస్వామి, సర్పంచి, దారెల

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పాలమామిడి పంచాయతీ కొక్కిరాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో రక్షణ గోడ ఎత్తు తక్కువగా ఉంది. కొన్ని చోట్ల శిథిలావస్థకు చేరుకుంది. నిధులు మంజూరైనా పనులు చేయడంలో ఆలస్యం చేస్తున్నారు. – రామకృష్ణ, పాలమామిడి, ✓: పాఠశాలలో రక్షణ గోడలు ఎత్తుగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. నిధులు విడుదల య్యాయో లేదో పరిశీలించి వెంటనే పనులు ప్రారంభిస్తాం. – నాగశిరీష, ఏటీడబ్ల్యూవో, జి.మాడుగుల

శిథిల భవనంలో బిక్కుబిక్కు!

శిథిలమైన మండల పరిషత్ భవనం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి.. మండల స్థాయిలో కీలకంగా వ్యవహరించే మండల పరిషత్ కార్యాలయం శిథిల భవనంలో కొనసాగుతోంది. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం గోడలు బీటలువారి, పెచ్చులూడి నేలరాలుతోంది. మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీడీఓ, ఇంజినీరు, మండల విద్యాశాఖలు ఉన్న భవనం మేడిపండుచందంగా దర్శనమిస్తోంది. కిటికీలు విరిగిపోయి, తలుపులు, గుమ్మాలు బలహీనమై దర్శనమిస్తున్నాయి. సమావేశ మందిరం కూడా శిథిలావస్థలో దర్శనమిస్తోంది. విద్యాశాఖ గోదాముగా వినియోగిస్తున్న భవనం రేకులు విరిగిపోయాయి. ఏక్షణంలో కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారులు, సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.

పెచ్చులూడుతున్న స్లాబ్

మరమ్మతుల్లో మరుగుదొడ్లు

రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు, ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్‌పర్సన్ వంటి ప్రజాప్రతినిధులు మండల పర్యటన, సమావేశాలు, సభలకు హాజరైనపుడు ప్రతిఒక్కరూ మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శిస్తారు. ఇక్కడ విధులు నిర్వహించే ఉద్యోగులు, సందర్శనకు వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన మరుగుదొడ్లు శిథిలమై మూలకు చేరాయి. ప్రజా పరిపాలనలో కీలకంగా ఉండే మండల పరిషత్ కార్యాలయానికి భవనాలు నిర్మించాలని, నీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారిని కమ్మేసిన మంచు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో శనివారం ఉదయం 516-ఈ జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు కురిసింది. ఉదయం ఎనిమిది గంటలు దాటినా మంచు తెరలు వీడలేదు. పొగమంచు వల్ల వాహనదారులు లైట్లు వెలిగించి రాకపోకలు సాగించారు. రెండు రోజుల నుంచి చలి తీవ్రత పెరగడంతో చిన్నారులు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు.

రహదారిపై కురుస్తున్న పొగమంచు

నేడు రక్షణగిరిపై క్రీస్తు మహోత్సవం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: నగరంలోని జ్ఞానాపురం రక్షణగిరి పుణ్యక్షేత్రంపై ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహించిన మహోత్సవ నవదిన, స్వస్థత ప్రార్థనలు శనివారంతో ముగిశాయి. దీంతో 16వ తేదీన క్రీస్తు మహోత్సవం నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా నుంచి ఆర్‌సీఎం క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

తుప్పలు.. తప్పని పాట్లు

కిలగాడ మలుపులో పెరిగిన తుప్పలు

పాడేరు నుంచి డుడుమ, జోలాపుట్టు వరకు ఉన్న రహదారికి ఇరువైపులా తుప్పలు పెరిగి వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. మలుపుల వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ముంచంగిపుట్టు మండలంలో కిలగాడ, గుమ్మఘాటీలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. బొండ్రుగుడ నుంచి జోలాపుట్టు వరకు ఉన్న మలుపుల్లో తుప్పలు పెరిగి వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కిలగాడ నుంచి దారెల వరకు ఉన్న రహదారిలోనూ ఇదే పరిస్థితి. అధికారులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

చింతపల్లి 516-ఈ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన వేగ నియంత్రికలు

చింతపల్లి, న్యూస్‌టుడే: ఇటీవల జాతీయ రహదారి-516ఈలో పలుచోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా చింతపల్లి- గూడెంకొత్తవీధి మండలాల మధ్య ఉన్న రింతాడ, చింతపల్లి లంబసింగి మధ్య కొంపరి, పెద్దగెడ్డ వంటి ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో హెచ్చరికబోర్డులతోపాటు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు వీలుగా ఇనుప డ్రమ్ములు ఏర్పాటు చేశారు. రాత్రివేళల్లో సైతం ఇవి వాహనదారులకు కనిపించేలా వాటిపై రేడియం స్టిక్కర్లు అమర్చారు. ప్రమాదాల నివారణకు జాతీయ రహదారి విభాగం అధికారులతో కలిసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు.

కాలిబాటే శరణ్యం

ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల సరిహద్దులోని జోలాపుట్టు జలాశయం దిగువన వంతెన నిర్మాణం చేపట్టక సరిహద్దు ప్రాంత ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పదేళ్ల క్రితం అధిక వర్షాలకు జలాశయం దిగువన ఉన్న వంతెన వరద ఉద్ధృతికి కొట్టుకుపోయింది. పాడేరు ఐటీడీఏ సహకారంతో తాత్కాలికంగా కాలిబాట వంతెన నిర్మించారు. వాహనాలు తిరిగేందుకు వీలుగా వంతెన నిర్మించేందుకు అప్పటి ప్రభుత్వం రూ. 5 కోట్లు మంజూరు చేసింది. అధికారుల నిర్లక్ష్యంతో ఈ నిర్మాణం ముందుకు సాగడం లేదు. గత ఏడాది వర్షాలకు మరోసారి వంతెన కొట్టుకుపోయింది. మరమ్మతులు చేపట్టి తాత్కాలికంగా కాలిబాట వంతెన నిర్మించారు. దీని పైనుంచి వాహనాలు తిరిగేందుకు వీలు లేక జలాశయం పైనుంచి రాకపోకలు సాగిస్తున్నాయి. భారీ వాహనాలు తిరగటం వల్ల డ్యాంకు ముప్పు పొంచి ఉంది. వంతెన నిర్మాణం పూర్తి చేయాలని సరిహద్దు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

అరకు సమీపంలో వలిసెపూలు

వలిసె.. మనసు మురిసె!

ఆంధ్రాఊటీ అరకులోయలో వలిసె పూల అందాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. ప్రస్తుతం పర్యాటక సీజన్ నేపథ్యంలో ఇక్కడకు భారీగా సందర్శకులు వస్తున్నారు. ఈ తోటల్లో ఫొటోలు దిగి సందడి చేస్తున్నారు. – అరకులోయ, న్యూస్‌టుడే

స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

రంపచోడవరం, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ సౌజన్యంతో ముద్రించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్‌ను రంపచోడవరంలో ప్రత్యేక ఉపకలెక్టర్ అంబేడ్కర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ మాట్లాడుతూ ఉపకార వేతనానికి ఎంపిక కావడానికి విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు విశ్వనాథ్, యూటీఎఫ్ ప్రతినిధులు సనాతనరావు, విల్సన్‌బాబు, అనిల్‌బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ఎస్‌డీసీ అంబేడ్కర్, మాజీ ఎమ్మెల్యే లక్ష్మణరావు

పోరాటయోధుడు బిర్సా ముండా

రంపచోడవరంలో బిర్సా ముండా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బొజ్జిరెడ్డి తదితరులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజనుల హక్కులు, సంక్షేమానికి ఉద్యమాలు చేసిన మహనీయుడు బిర్సా ముండా అని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బొజ్జిరెడ్డితో పాటు ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఆర్డీవో అంబేడ్కర్, ఐటీడీఏ ఏపీవో డీఎన్వీ రమణ హాజరయ్యారు. దూడేటి కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బన్, ఎంపీపీ శ్రీదేవి, జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

★ ఏజెన్సీలో ఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి పల్లాల లచ్చిరెడ్డి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి కుంజా దూలయ్య ఆధ్వర్యంలో స్థానిక మార్క్స్ ఏంగిల్స్‌భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

మారేడుమిల్లి, చింతూరు, దేవీపట్నం, న్యూస్‌టుడే: మారేడుమిల్లి మండల పరిషత్తు కార్యాలయంలో బిర్సాముండా చిత్రపటానికి ఎంపీపీ సార్ల లలితకుమారి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జడ్పీటీసీ సభ్యుడు బాలాజీబాబు, వైస్ ఎంపీపీ రవికుమార్ పాల్గొన్నారు. చింతూరు డిగ్రీ కళాశాలలో బిర్సా ముండా చరిత్రను ప్రధానాచార్యులు, అధ్యాపకులు వివరించారు. పోతవరంలో ఆదివాసీ జేఏసీ వైస్ ఛైర్మన్ శేఖర్, ఎంపీటీసీ సభ్యుడు జగదీష్ తదితరులు ముండా చిత్రపటానికి నివాళులర్పించారు.

కొయ్యూరు, సీలేరు, చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కొయ్యూరు ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో బాలరామకృష్ణ, రాజేంద్రపాలెంలో సర్పంచి సింహాచలం, కొండగోకిరిలో సర్పంచి మసిలినాయుడు, వైకాపా మండల అధ్యక్షుడు బి.అప్పారావు.. బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పించారు. సీలేరులో ముండా జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ముండా చిత్రపటానికి సర్పంచి దొర్ల నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యుడు పి.సాంబమూర్తి, కార్యదర్శి పరుశురాం, నాయకులు రాము, బాలు, అప్పలరాజు పాల్గొన్నారు. చింతపల్లిలో గిరిజన ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బొడ గంగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆదివాసీ హక్కులు, చట్టాల రక్షణ కోసం బిర్సా ముండా అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ఉపాధ్యాయులు కామేశ్, చంద్రరావు, శ్రీనివాసరావు, చిట్టినాయుడు, కృష్ణ, విజయ పాల్గొన్నారు.

జీనబాడులో..

అనంతగిరి గ్రామీణం, డుంబ్రిగుడ, అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: జీనబాడులో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు సురేష్ నేతృత్వంలో బిర్సా ముండా చిత్రపటానికి నివాళులు అర్పించారు. తెదేపా కార్యదర్శి చంటి, గ్రామ కార్యదర్శి రమ్య పాల్గొన్నారు. డుంబ్రిగుడలో అల్లూరి యూత్ అధ్యక్షుడు సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సంఘ నాయకులు నవసూర్య, రవిరాజు పాల్గొన్నారు. అరకులోయ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ లవరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రపాలెంలో ..

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చింతపల్లి, న్యూస్‌టుడే: జనజాతీయ గౌరవ దివస్, భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన క్రీడాపోటీల్లో చింతపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. విశాఖలోని గీతం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారు. చింతపల్లి పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినులు అండర్-14 విభాగంలో పాడేరు కేంద్రంగా నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమస్థానం సాధించారు. వీరిలో మల్లి శ్రావణి, వంతల ప్రియదర్శిని,

విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయుడు రాజు, పీఈటీ వరలక్ష్మి తదితరులు

గెమ్మెలి చిన్నారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విశాఖలో నిర్వహించిన ఈ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు రాజు, వ్యాయామ ఉపాధ్యాయిని వరలక్ష్మి తెలిపారు. వార్డెన్ సూరతల్లి, ఉపాధ్యాయులు అభినందించారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: లోతుగెడ్డ బాలుర ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కె.రాజు జావెలిన్ త్రో రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధించారని ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి.రమణ తెలిపారు. పాడేరు డీడీ భార్గవి చేతులమీదుగా బహుమతి అందుకున్నారు. ఉపాధ్యాయులు, పీడీ లింగరాజు విద్యార్థిని అభినందించారు.

జావెలిన్ త్రోలో బంగారుపతకం సాధించిన విద్యార్థికి షీల్డ్ అందజేస్తున్న డీడీ భార్గవి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెదబయలు, న్యూస్‌టుడే: కిముడుపల్లి పంచాయతీ వనభరంగి, వంతుర్భ గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్డు, కాలువ నిర్మాణాలకు సర్పంచి శోభారాణి శనివారం శంకుస్థాపన చేశారు. వంతర్భ గ్రామంలో రచ్చబండ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఉప సర్పంచి మత్స్యరాజు, వార్డుసభ్యులు దాసన్న, కృష్ణారావు, అప్పలకొండ, నాయకులు కొర్రా బాబూరావు, తమ్మన్, విశ్వనాథం, త్రినాథ్, బాబీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో సర్పంచి శోభారాణి తదితరులు

పీడీకి సత్కారం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రింతాడ ఉన్నత పాఠశాల వ్యాయామ సంచాలకుడు(పీడీ) పసుపులేటి జ్ఞానేశ్వరరావును ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు సత్కరించారు. ఈ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కె.శ్యామలాదేవి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఈమెకు తర్ఫీదు ఇచ్చిన పీడీని గ్రామస్థులు అభినందించారు. ఉప సర్పంచి సోమేష్‌కుమార్, శరభన్నదొర, హెచ్‌ఎం అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

చింతపల్లి, న్యూస్‌టుడే: పాత్రికేయులు తమ వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవాలని సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీఆర్‌మీడియా అకాడమీ ఆధ్వర్యంలో చింతపల్లిలో పాత్రికేయులకు పునశ్చరణ తరగతులు శనివారం ప్రారంభం అయ్యాయి. ఆంధప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురేష్‌కుమార్ హాజరయ్యారు. ఐజేయూ సెక్రటరీ జనరల్ సోమసుందరం, ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం విభాగం సీనియర్ ప్రొఫెసర్ బాబివర్ధన్ వివిధ అంశాలను వివరించారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి అదృశ్యంపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. ఈనెల 10న పాఠశాలలో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడని తెలిపారు. తంటికొండకు చెందిన ఈ బాలుడి ఆచూకీ కోసం ఉపాధ్యాయులు, బంధువులు ఎంత వెతికినా లభించలేదన్నారు.

శ్రమదానంతో తాగునీటి పైపుల ఏర్పాటు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పర్యాటక ప్రాంతమైన లంబసింగి గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో ఈ గ్రామానికి జల్‌జీవన్ పథకం ద్వారా పైపులు బిగించారు. గుత్తేదారు ఈ పనులు సరిగ్గా పూర్తిగా చేయలేదు. పైపులు అలాగే వదిలేయడంతో పర్యాటకుల వాహనాలు పైపులపై నుంచి వెళ్లి పాడవుతున్నాయి. ఈ విషయంపై పంచాయతీ, మండలస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడంలేదు. దీంతో చేసేదేమీలేక లంబసింగి గ్రామస్థులంతా కలసి శనివారం శ్రమదానంతో తాత్కాలికంగా పైపులు ఏర్పాటు చేసుకుని తాగునీరు వచ్చేలా ఏర్పాటు చేసుకున్నారు.

పైపులు ఏర్పాటుచేస్తున్న లంబసింగి గ్రామస్థులు

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్ అన్నారు. శనివారం ఆయన శివలింగపురం, కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణకు కేంద్రాలు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల విద్యాశాఖాధికారి-2 బీబీ నాగేశ్వరరావు, శివలింగపురం ఇన్‌ఛార్జి హెచ్‌ఎం కొండబాబు, కేజీబీవీ ఎస్‌వో సుశీల, సీఆర్‌పీ సూరాల అబ్బిబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివలింగపురం పాఠశాల ఉపాధ్యాయులతో కమిషనర్

సరిహద్దు వివాదాన్ని పరిష్కరించాలి

పాడేరు: ఆదివాసీ మహిళలను కించపరిచిన ఒడిశా ముఖ్యమంత్రికి బిర్సా ముండా విగ్రహాన్ని ఆవిష్కరించే హక్కు లేదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం విమర్శించారు. శనివారం స్థానిక ఏపీ ఎన్జీవో కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన బిర్సా ముండా జయంతి కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పలనర్సయ్య, కిల్లో సురేంద్రతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఆంధ్రా- ఒడిశా సరిహద్దు వివాదం పరిష్కారంపై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఉమామహేశ్వరరావు, సురేంద్ర, గంగరాజు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయం

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పార్టీ నేతలు, కార్యకర్తలంతా పని చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు చంద్రరావు, పీఏసీఎస్ ఛైర్మన్ సాంబశివరావు పిలుపునిచ్చారు. గాదిగుమ్మిలో తెదేపా మండల అధ్యక్షుడు చంద్రరావు ఆధ్వర్యంలో, కొయ్యూరులోని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి దొరబాబు గృహంలో నేతలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. పార్టీలోని నేతలు వేర్వేరుగా సమావేశాలు నిర్వహించడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.

పశువులకు టీకాలు

పెదబయలు, న్యూస్‌టుడే: కొరవంగి పంచాయతీలో శనివారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 268 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు సిబ్బంది తెలిపారు. పశువైద్య సహాయకులు రామునాయుడు, అప్పలరాజు, గణేష్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో సమస్యల పరిష్కారానికి కృషి

అనంతగిరి, న్యూస్‌టుడే: గుమ్మకోట గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. గుమ్మకోట పంచాయతీలో శనివారం ఆయన పర్యటించారు. గురుకుల పాఠశాలను తనిఖీ చేసి.. విద్యార్థులు, ఉపాధ్యాయులతో వేరువేరుగా మాట్లాడారు. ఉపాధ్యాయులు ఉండేందుకు క్వార్టర్‌లు, క్రీడా మైదానం ఏర్పాటు తదితర విషయాలను ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గుమ్మకోట బస్సు సర్వీసును పాఠశాల సమయానికి అనుగుణంగా నడిపేలా చూడాలని కోరారు. దీనిపై ఆర్టీసీ డీఎంతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. గుమ్మకోట సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. భీమవరం ఆసుపత్రికి వెళ్లి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అనంతరం గ్రామాల్లో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ నీలవేణి, సర్పంచి పాగి అప్పారావు, కొర్రా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వైభవంగా అయ్యప్ప పడిపూజ

సీలేరు, న్యూస్‌టుడే: మన్యం శబరిమలైగా పేరుగాంచిన సీలేరు అయ్యప్ప ఆలయంలో శనివారం పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అఖండ దీపారాధన, గణపతి పూజ, పుణ్యాహవచనం, ధ్వజారోహణం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. చిత్రకొండ, మల్కాన్‌గిరి, డొంకరాయికి చెందిన స్వాములు హాజరయ్యారు.



సీలేరులో విద్యుదీపాలంకరణలో ఆలయం

జోలాపుట్‌లో..

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: జోలాపుట్ అయ్యప్ప పీఠంలో పడిపూజ జరిగింది. గురుస్వామి సమ్మంగి అప్పలసూరిబాబు 36వ పడి సందర్భంగా ఈ పూజ ఏర్పాటు చేశారు. గురుస్వామి దంపతులకు పీఠంస్వాములు, కుటుంబ సభ్యులు పాదాభివందనం చేశారు.

ముగిసిన గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరులో నెలరోజులపాటు నిర్వహించిన గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. గౌరీపరమేశ్వరులను పాడేరు పట్టణంలోని వీధుల్లో ఊరేగించారు. అనంతరం చిలకలగెడ్డ వద్ద ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కొణతాల సతీష్, సేవా సంఘం ప్రతినిధులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

ఊరేగింపులో మహిళలు, భక్తులు

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం

మారేడుమిల్లి, వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ఉపాధిహామీ పథకం ఏపీవో మణికుమారి అన్నారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మారేడుమిల్లిలో కార్యాలయ పరిసరాలతో పాటు, రహదారులను శుభ్రం చేశారు. రేఖపల్లి వైద్యశాల ఆవరణను వైద్యులు నీలోఫర్, స్వర్ణలత ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. ఆవరణలో నాటిన మొక్కలకు నీళ్లు పోశారు. పీహెచ్ఎన్ భద్రకాళి, హెచ్‌వీ సీత పాల్గొన్నారు.

పెదబయలు, జి.మాడుగుల, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ శుభ్రత పాటించాలని పెదబయలు అటవీరేంజ్ అధికారి రవిబాబు అన్నారు. పెదబయలులోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అటవీ సెక్షన్ అధికారి సుజనశ్రీ, బీట్ అధికారులు రుక్మిణి, నీలకంఠం, ప్రధానోపాధ్యాయుడు చిట్టన్న, సిబ్బంది పాల్గొన్నారు. జి.మాడుగులలోని గాంధీనగర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎంపీడీవో డేవిడ్ రాజు పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సర్పంచి రాంబాబు, ఏటీడబ్ల్యూవో నాగశిరీష, సీడీపీవో కె.బి.చంద్రమణిదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సీలేరు, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: చేతుల శుభ్రతతో రోగాలకు దూరంగా ఉండొచ్చని పంచాయతీ కార్యదర్శి పరశురాం అన్నారు. సీలేరు జడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. డుంబ్రిగుడలో ఎంపీపీ ఈశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ మాట్లాడుతూ.. గ్రామాల్లో చెత్తాచెదారాలు లేకుండా చూడాలన్నారు. ఎంపీడీఓ ప్రేమ్‌సాగర్ ఆధ్వర్యాన ర్యాలీ చేపట్టారు. అనంతరం బాలికల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీటీసీ సభ్యురాలు గీత, మండల విద్యాశాఖ అధికారులు సుందర్‌రావు, గెన్ను, విద్యార్థులు పాల్గొన్నారు.

మోతుగూడెం, న్యూస్‌టుడే: సీలేరు కాంప్లెక్స్ మోతుగూడెం ముఖ్య ఇంజినీర్ కార్యాలయం ఆవరణలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఇన్‌ఛార్జి ముఖ్య ఇంజినీర్ చిన కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు బాలకృష్ణ, వరప్రసాద్, జేఏవో కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో పరిసరాలు శుభ్రం చేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది

డుంబ్రిగుడలో విద్యార్థులతో చేతులు శుభ్రం చేయిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ

జి.మాడుగులలో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో డేవిడ్‌రాజు, అధికారులు

(c) eenadu

ఈనాడు అమరావతి గుంటూరు

ఆదివారం నవంబరు 16, 2025

ఎకో పార్క్‌లో మంగళగిరి అటవీశాఖ రేంజ్ కార్యాలయం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి అటవీ శాఖ రేంజ్ కార్యాలయాన్ని మంగళగిరి ఎకో పార్క్‌లో శనివారం ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు గుంటూరులో ఈ కార్యాలయం కొనసాగింది. ఇక్కడ రేంజ్ అధికారితోపాటు డిప్యూటీ రేంజ్ అధికారి, గార్డులు నిరంతరం అందుబాటులో ఉంటారు. దీంతో మంగళగిరి, తెనాలి, తాడికొండ నియోజకవర్గాల పరిధిలోని అటవీ ప్రాంతంపై అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉంటుంది.

ముగిసిన 'ఐడియా అండ్ ఇన్నోవేటివ్ కాంపిటీషన్'

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ నెల 12 నుంచి నిర్వహిస్తున్న 'ఎన్‌సీసీ ఐడియా అండ్ ఇన్నోవేటివ్ జాతీయ కాంపిటీషన్' శనివారంతో ముగిసింది. దేశ వ్యాప్తంగా 25 ఎన్‌సీసీ డైరెక్టరేట్‌ల నుంచి దాదాపు 310 మంది క్యాడెట్లు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రథమ బహుమతిని 'సోలార్ సిస్టమ్'పై ఒడిశా క్యాడెట్లు కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతిని 'స్మార్ట్ స్టాండ్' తయారు చేసిన కర్ణాటక క్యాడెట్లు సొంతం చేసుకున్నారు. తమిళనాడు క్యాడెట్లు తయారు చేసిన 'బ్యాక్టీరియాను తట్టుకునే చొక్కా' ప్రాజెక్టుకు తృతీయ స్థానం లభించింది. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ, తెలంగాణ డైరెక్టర్ శైలాని మాట్లాడుతూ.. 'పోటీల్లో మూడు రోజులు క్యాడెట్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నార'న్నారు. ఎన్‌సీసీ అధికారులు కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్, కల్నల్ శ్రీవాస్తవ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి స్థానం దక్కించుకున్న ఒడిశా జట్టుకు ట్రోఫీ అందిస్తున్న ఏపీ, తెలంగాణ డైరెక్టర్ శైలాని

ఆలోచనల వేదిక.. ఆవిష్కరణల వేడుక

ఈనాడు - అమరావతి

అమరావతిలోని విద్యాలయాల్లో విభిన్న కార్యక్రమాలు

నాలుగు గోడల మధ్య నేర్చుకున్నది నలుగురి మధ్య ప్రదర్శన ఇస్తే.. పదిమందీ దానిని మెచ్చుకుంటే ఆ కిక్కే వేరు. యువ విద్యార్థుల్లో నిబిడీకృతమైన ఆలోచనలకు కొత్తరూపు ఇచ్చి.. సమకాలీన సమస్యలకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం చూపిస్తున్నవారికి అమరావతిలోని విద్యాలయాలు వేదికలవుతున్నాయి. అమరావతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుండడం, దేశ విదేశాల్లోని విద్యార్థులను ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్న నేపథ్యంలో.. వివిధ ప్రాంతాల విద్యార్థులను ఒకేచోటకు తీసుకొచ్చి భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్నాయి.

☛ **గత జులైలో ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో** జాతీయస్థాయి గ్రీన్ సమిట్‌కు దేశ, విదేశాల నుంచి పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, నిపుణులతోపాటు విద్యార్థులు హాజరయ్యారు. గ్రీన్ హైడ్రోజన్ అసోసియేషన్ ఏర్పాటు, అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ సహా అనేక కీలక నిర్ణయాలకు అడుగులు పడ్డాయి. ప్లీనరీ సెషన్స్‌లో ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు వర్ధమాన పరిశోధకులకు అక్కరకొచ్చేవే. అమరావతి లిటరేచర్ ఫెస్ట్‌లో సాహితీ ప్రముఖులు.. విద్యార్థులతో మమేకమయ్యారు.

☛ **కేఎల్ యూనివర్సిటీలో** విద్యార్థుల ఆలోచనలకు

కేఎల్‌యూలో శాటిలైట్ లాంచింగ్

ప్రాణం పోసే దిశగా సమ్యక్-2025 సాగింది. అంతరిక్ష ప్రయోగాలు, వాతావరణ పరిశోధనపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా ఒకేరోజు కేఎల్‌శాట్-2, క్యాన్‌శాట్, కేఎల్‌జాక్ ఉపగ్రహాలు ప్రయోగించి అబ్బురపరిచారు.

☛ **ఆర్వీఆర్‌జేసీ విద్యాలయంలో** ఏపీ పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏఐ హ్యాకథాన్‌లో కీలక ఆవిష్కరణలు తెరపైకి వచ్చాయి. కొత్త స్టార్టప్ ఆలోచనలు, వాటి ఆచరణాత్మక ప్రయోజనాలు, సమాజంపై ప్రభావంపై విద్యార్థులకు యురేకా ఆర్వీఆర్‌జేసీ పోటీలు నిర్వహించారు. డిసెంబరు 22, 23 తేదీల్లో నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్-2025 ఇక్రిశాట్, నాబార్డు, ఆంగ్రూ, ఏఎన్‌యూ తదితర బోధనాసంస్థల సహకారంతో నిర్వహించనున్నారు.

☛ **వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో** సెప్టెంబరులో కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కొరియా సంస్కృతి, సినిమాల ప్రదర్శన విద్యార్థులకు సరికొత్త అనుభూతినిచ్చింది. పండగలు, ఉత్సవాలు, హ్యాక్‌థాన్ పోటీలు సహా ఆర్థిక అంశాలపై అవగాహనకు ఉద్భవ్యా సిరీస్.. ఇలా అనేక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహం నింపాయి.

☛ **విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో** దక్షిణ ప్రాంత కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో 'ఉన్నత విద్య పునర్వ్యవస్థీకరణ ద్వారా భారతదేశానికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తోడ్పాటు అందించడం' అంశంపై నిపుణులు, విద్యావేత్తలు చర్చించారు. మార్చిలో విటోపియా-2025 పేరిట స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫెస్ట్ నిర్వహించనున్నారు.

☛ **వీవీఐటీలో బాలోత్సవ్...** బాలల్లోని సృజనకు పెద్దపీట వేసింది. ఏటా 36 కిలోమీటర్ల మేర సమైక్య నడక పేరుతో దర్గా టు దుర్గా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వచ్చే ఫిబ్రవరిలో థియేటర్స్ డే, మార్చిలో స్పోర్ట్స్ డే నిర్వహించనున్నారు.

☛ **ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో** జాతీయ స్థాయి ఎన్‌సీసీ కేడెట్స్ వైజ్ఞానిక ప్రదర్శనల్లో బ్యాక్టీరియాను తట్టుకునే చొక్కా.. యుద్ధ సమయాల్లో ఉపయోగపడే బుల్లి డ్రోన్ వంటి నూతన ఆవిష్కరణలు యువ ప్రతిభకు తార్కాణంగా నిలిచాయి.

లోపాలపై కన్ను... రక్షణకు దన్ను

ఈనాడు - అమరావతి

రైల్వే డివిజన్‌లో భద్రతపై అధికారుల దృష్టి

రైల్వే భద్రత, సిబ్బంది క్రమశిక్షణపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టారు. డీఆర్‌ఎం సుధేష్ణసేన్ అధికారులు, పర్యవేక్షకులతో ఇటీవల సమావేశమై.. కొన్ని కీలక సూచనలు చేశారు. రాత్రివేళ ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు సిబ్బంది ఎవరైనా మద్యం మత్తులో ఉన్నారా అన్నది ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో నిత్యం సుమారు 90కి పైగా రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గంలో భద్రత పరంగా కొన్ని ఇబ్బందులున్నాయి. ఇటీవల ఓ ప్రత్యేక రైలులో రాజమహేంద్రవరానికి చెందిన మహిళపై అత్యాచారం ఘటనతో అధికారులు అప్రమత్తమయ్యారు. కొన్ని కీలకాంశాలపై దృష్టి పెట్టారు. నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలనలు ఎలా ఉన్నాయన్నది సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు. ఫుట్‌ప్లేట్, లెవెల్ క్రాసింగ్, గేట్లు, క్రూ లాబీలు, స్టేషన్లలో తనిఖీలుంటాయి.

క్రూ అప్రమత్తతపైనా గురి

... క్రూ అప్రమత్తతపైనా అధికారులు గురి పెట్టారు. సిబ్బంది విధులకు ముందు సరైన విశ్రాంతి తీసుకున్నారా లేదా పరిశీలించడం, మత్తులో ఉన్నారా? వేగ పరిమితులు పాటిస్తున్నారా లేదా చూడడం, బ్రీతలైజర్ టెస్టులు, మెడికల్ సర్టిఫికెట్లు కలిగి ఉన్నారా, రైలు బయల్దేరేముందు సరైన అధికారిక అనుమతి పొందారో లేదో నిర్ధారించుకోవాలన్న అంశాలను పరిశీలించనున్నారు.

★ బ్రేక్ పవర్ టెస్టుల నిర్వహణ, విజిలెన్స్ కంట్రోల్ డివైజ్ తనిఖీ చేసుకోవాలని సూచిస్తున్నారు.

★ అగ్ని నిరోధక సాధనాల చెల్లుబాటు, అందుబాటులో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవడం, లోకో క్రూ, గార్డు మధ్య సమాచార మార్పిడి సక్రమంగా ఉందా... లేదా.. అన్నది తనిఖీ చేస్తున్నారు.

★ మార్గమధ్యలో భద్రతపరంగా అనుసరించాల్సిన విధానాల అమలు పైనా అధికారులు దృష్టి పెట్టారు. అసిస్టెంట్ లోకో పైలెట్లు రైలు ఆగే సందర్భాలను సమీక్షిస్తున్నప్పుడు అలర్ట్ వాల్వ్‌ను పట్టి పెట్టడం ద్వారా సిగ్నల్ పాసింగ్ ఎట్ డేంజర్‌ను నివారించడానికి ఉన్న మార్గాలపైనా అధికారులు దిశానిర్దేశం చేస్తున్నారు.

దుర్గగుడిని శుభ్రంగా తీర్చిదిద్దుతాం

ఇంద్రకీలాద్రి: దుర్గగుడిని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి రాజగోపురం ప్రాంగణంలో దేవస్థానం సిబ్బంది, అధికారులతో శనివారం దేవస్థానం పాలకమండలి ఛైర్మన్, ఈవోలు ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. దేవస్థానంలో పని చేసే ప్రతి ఒక్కరూ ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛందంగా కృషి చేయాలని కోరారు. ప్రతి ఉద్యోగి బాధ్యతగా భావించి దుర్గగుడి ప్రతిష్ఠ పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దుర్గగుడి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకరబాబు, శ్రీనివాసరావు, సరిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రజనీప్రియ, డీఈ రవీంద్ర పాల్గొన్నారు.

జీజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో...

పచ్చని కానుక.. స్ఫూర్తి దీపిక

ఒకప్పుడు అధికారులు, నాయకులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపేవారు. కొన్నాళ్లుగా వాటి బదులు వివిధ రకాల ఇన్‌డోర్ మొక్కలు బహూకరించే ట్రెండ్ మొదలైంది. ఇలా వచ్చిన వాటిని ఆయా కార్యాలయాల్లో అందంగా అలంకరిస్తుండడంతో ఆకట్టుకుంటున్నాయి. వీటితో ఆహ్లాదకర వాతావరణంతోపాటు ఒత్తిడి నుంచి కొంత ఉపశమనంగా ఉందని అధికారులు చెబుతున్నారు.

- ఈనాడు గుంటూరు

శ్రమైక జీవన సౌందర్యం

న్యూస్‌టుడే, మిర్చియార్డు

మిర్చి తొడిమల పనిలో వేలాదిమందికి ఉపాధి

గుంటూరు మిర్చి ఘాటు ఎంత ప్రత్యేకమో... ఇక్కడ వేలాదిమంది మహిళలకు జీవనోపాధి దొరకడం అబ్బురపరిచే విషయం. ప్రత్యేకించి మిర్చి తొడిమలు తీసేందుకు వారిని ప్రత్యేకంగా నియమిస్తున్నారు. ఏడాది పొడవునా కుటుంబాలకు ఆర్థికంగా అండ దొరకడంతో పిల్లలను బాగా చదివించుకుంటున్నారు.

★ ఒకప్పుడు ఇక్కడి నుంచి మిరపకాయలను నేరుగా ఇతర రాష్ట్రాలు, విదేశాలకు ఎగుమతి చేసేవారు. దశాబ్దాల క్రితం తొడిమలు తీసిన వాటికి విదేశాల్లో డిమాండ్ పెరగడంతో అదే ఇక్కడ వృత్తిగా పుంజుకుంది.

★ సీజన్‌లో మిర్చియార్డులో.. అన్‌సీజన్‌లో శీతల గోదాముల్లో సరకు లోడింగ్, అన్‌లోడింగ్ పనులతో ఉత్తరాంధ్ర కూలీలు జీవనోపాధి పొందుతున్నారు. ఆ ప్రాంత మహిళలు తొడిమలు తీస్తూ కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నారు.

★ మనరాష్ట్రంతోపాటు బిహార్, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల కూలీలు సైతం ఇక్కడ పని చేస్తున్నారు.

★ ఎక్కువ ఘాటు ఉన్న తేజ రకం మిర్చి తొడిమలు తీస్తే కిలోకు రూ.25 వరకు ఇస్తుంటారు. 334 రకం మిర్చికైతే కిలోకు రూ.15, బాడిగ రకానికి రూ.20 వంతున చెల్లిస్తుంటారు. రోజుకు ఒక్కో మహిళ 25 నుంచి 30 కిలోల మిర్చికి తొడిమలు తీస్తుంటారు.

★ ఈ పనిలో నిత్యం నిమగ్నమయ్యే మహిళలు సుమారుగా 20 వేలమంది. నగర పరిసరాల్లోని కూలీలు సరిపోక సమీప గ్రామాల నుంచి కూడా రప్పిస్తున్నారు. కొందరు వ్యాపారులైతే గ్రామాలకు మిర్చి తీసుకెళ్లి ఇళ్ల వద్దనే తొడిమలు తీయిస్తున్నారు. ఇందుకు రోజుకు రూ.300 నుంచి రూ.500 వరకు ఇస్తున్నారు.

★ యార్డు, గోదాముల్లో తెలుపు, తాలు, తేమ ఉన్న కాయలను ఆరబోసి గ్రేడింగ్ చేసేందుకు మహిళా కూలీల అవసరం ఉంటోంది.

★ ఇటీవల కాలంలో తొడిమలు తీసే యంత్రాలు అందుబాటులోకి రావడంతో అక్కడా మహిళా కూలీల అవసరం ఏర్పడింది. కారం మిల్లుల్లోనూ అధికశాతం వారే.

రాజధానిలో ప్రారంభమైన పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు పనులు

పునాదులు తీస్తున్న యంత్రాలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. 2026 మార్చి 16న అమరజీవి 125వ జయంతి సందర్భంగా ఆవిష్కరణకు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఈ పనులు చేపట్టింది. తుళ్లూరు నుంచి పెదపరిమి వెళ్లే మార్గంలో ఎన్-15 రోడ్డు పక్కన 6.8 ఎకరాల్లో విగ్రహంతో పాటు ఆడిటోరియం, మ్యూజియం, స్మృతివనం నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో యంత్రాలతో పునాదుల కోసం 16 అడుగుల మేర నేలను తవ్వుతున్నారు. చుట్టూ రేకులతో ప్రహరీ నిర్మించారు. స్తంభాలు, తీగలు అమర్చి విద్యుత్తు సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. సెప్టెంబర్ 3న ఈ నిర్మాణ పనులకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు.

తస్మాత్ జాగ్రత్త

అపరిచితుల వీడియో కాల్స్‌పై అప్రమత్తంగా ఉండండి

ఈనాడు - అమరావతి

గుంటూరు నగరానికి చెందిన ఓ యువకుడికి తెలియని నంబరు నుంచి వీడియో కాల్ వచ్చింది. ఆన్సర్ చేయగానే.. దుస్తుల్లేకుండా ఓ అమ్మాయి లైన్లోకి వచ్చి మాటలు కలిపేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో వీడియో కాల్ రికార్డ్ చేసింది. కొంతసేపటి తరువాత వాట్సాప్ కాల్ ద్వారా డబ్బులివ్వాలంటూ కొంత మంది బెదిరింపులకు దిగారు. ఇవ్వకపోతే ఆ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పెడతామంటూ రూ.లక్ష డిమాండ్ చేశారు. చివరకు రూ.10 వేలకు అంగీకరించి వసూలు చేశారు.

సైబర్ నేరగాళ్లు రోజుకో ఎత్తుగడలతో మోసాలకు పాల్పడుతున్న ఉదంతాలు కోకొల్లలు. వివిధ మార్గాల ద్వారా సేకరించిన చరవాణి నంబర్లకు ఫోన్లు చేసి.. వాయిస్ ఆధారంగా వయసు తెలుసుకుంటున్నారు. ప్రాథమికంగా సేకరించిన వివరాలతో.. పక్కా ప్రణాళికతో వల విసురుతున్నారు. సెంటిమెంట్, పరువు, కుటుంబ సభ్యులపై కేసులు పెడతామన్న అంశాలనుప్రస్తావిస్తూ బాధితులను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టేస్తున్నారు. చాలామంది బాధితులు మోసాన్ని బయటకు చెప్పుకోలేకపోతున్నారు. స్నేహితులు, కుటుంబసభ్యుల అండతో కొద్దిమందే పోలీసుస్టేషన్ల వరకు వస్తున్నారు.

ఫిర్యాదు చేయడం ద్వారా అడ్డుకట్ట

ఎస్ఎంఎస్ ద్వారా వేధింపులు, బెదిరింపు సందేశాలు, నకిలీ ఖాతాతో వేరొకరిలా నటించడం, లైంగికంగా వేధించడం, అసభ్యకర చిత్రాలు, వీడియోలు, సందేశాలు పంపడం వంటివి చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ పోలీసులు చెబుతున్నారు.

దేశీయ శనగకు... విదేశీ ముప్పు

దిగుమతుల కారణంగా పడిపోయిన ధర

ఈనాడు - అమరావతి

బహిరంగ మార్కెట్లో ధరలు పతనం కావడంతో శనగ రైతులు విలవిల్లాడుతున్నారు. గత వినాయక చవితికి ఎర్రశనగలు క్వింటాలు ధర రూ.6,500గా ఉండగా.. ప్రస్తుతం రూ.5,500కు పడిపోయింది. ఈ రేటుకు అమ్ముకోలేక రైతులు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. గతేడాది రబీలో సాగైన పంటకు గిట్టుబాటు ధర లేక శీతల గోదాముల్లో నిల్వ చేశారు. ప్రస్తుత రబీలో సాగుకు సమయం ఆసన్నమైనా.. ధర లేక పెట్టుబడుల కోసం అప్పులు చేస్తున్నారు.

విదేశాల నుంచి భారీగా

గతేడాది దిగుబడులు బాగున్నాయి. మార్కెట్లో మందకొడి పరిస్థితులు.. ఆస్ట్రేలియా, కెనడా, టాంజానియా, మయన్మార్ నుంచి పెద్దఎత్తున శనగలు దిగుమతి అవుతుండడంతో ధరలు మరింతగా పతనమయ్యాయి. నాణ్యమైన సరకు క్వింటాకు రూ.5,500 నుంచి రూ.5,600లకే లభిస్తుండడంతో విదేశీ శనగల కొనుగోలుకు వ్యాపారులు మొగ్గు చూపుతున్నారు. దీంతో దేశీయ ఉత్పత్తికి డిమాండ్ తగ్గింది. ఇప్పటికీ దిగుమతులు కొనసాగుతుండడం స్థానిక రైతులకు శరాఘాతంగా మారింది.

సాగుపై సందిగ్ధం

ఎండుమిర్చి ధరలు గతేడాది నిరాశాజనకంగా ఉండడంతో ఎక్కువమంది రైతులు రబీలో శనగ సాగుకు పొలాలను సిద్ధం చేసుకున్నారు. పల్నాడు జిల్లాలోని అచ్చంపేట, క్రోసూరు, రాజుపాలెం, సత్తెనపల్లి తదితర ప్రాంతాలకు బాపట్ల, ప్రకాశం జిల్లాల రైతులొచ్చి భూములను కౌలుకు తీసుకున్నారు. ప్రస్తుత ధరలు చూసి ఈ ఏడాది కూడా నష్టాలు తప్పవేమోనని ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా నవంబరులో సాగు చేస్తేనే దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి. ఇటీవల మొంథా తుపానుకు పొలాలన్నీ నీట మునిగాయి. ఈ నెల 17 నుంచి భారీ వర్షాలు ఉంటాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. భారీ వర్షాలు పడితే వారం రోజులు పొలాల్లోకి వెళ్లే పరిస్థితి ఉండదంటున్నారు.

రబీ సీజన్‌లో శనగ సాగు ఇలా.. విస్తీర్ణం హెక్టార్లలో

జిల్లా	సాధారణం	2023-24	2024-25
గుంటూరు	7,970	10,964	7,321
బాపట్ల	29,820	27,862	16,000
పల్నాడు	11,798	18,145	8,397

మార్కెట్ పోకడలే దెబ్బతీశాయి

వాణిజ్యపంటల్లో పెట్టుబడులు పెరుగుతున్నాయని తక్కువ ఖర్చుతో పండించడానికి అవకాశం ఉన్న శనగను ఎంచుకుంటే మార్కెట్ పోకడలతో కోలుకోలేని విధంగా నష్టపోవాల్సి వస్తోంది. విదేశీ దిగుమతుల కారణంగా స్థానిక మార్కెట్లలో ధరలు తగ్గాయి. రబీలో ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. కేంద్రం వెంటనే దిగుమతులను ఆపేయాలి. గతేడాది పంట ఇంకా గోదాముల్లోనే ఉంది.

– పి.హరిబాబు, చిలకలూరిపేట మండలం

19న పాలిటెక్నిక్ కళాశాలలో తక్షణ ప్రవేశాలు

రాజేంద్రనగర్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో రెండేళ్ల డీఫార్మసీ కోర్సులో ఈ నెల 19న తక్షణ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జె.ఉషారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి కౌన్సెలింగ్ జరిగిన తర్వాత మిగిలిన సీట్లను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ/బైపీసీ, ఇంటర్ ఒకేషనల్ రెగ్యులర్/సప్లమెంటరీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని చెప్పారు. ఒరిజినల్, జిరాక్స్ కాపీలు, రూ.6,300 రుసుము చెల్లించి ప్రవేశాలు పొందవచ్చన్నారు. తక్షణ ప్రవేశాల పొందేవారికి ఎలాంటి ఫీజు రాయితీ, ప్రభుత్వ ఉపకార వేతనాలు లభించవని ఆమె తెలిపారు.

భూమి కావలెను

1 ఎకరం లీజుపై ఎటువంటి వివాదాలు లేని క్లియర్ టైటిల్ మరియు నీటి సౌకర్యం గల స్థలము, మెయిన్ రోడ్డుకు దగ్గరగా లేదా 40 అడుగుల అప్రోచ్ రోడ్డు కలిగినది. బిల్డింగ్ ప్రొడక్ట్స్ తయారీ సంస్థకు గుంటూరు జిల్లాలోని క్రింది ప్రాంతాలలో 10 సంవత్సరాల లీజుపై కావలెను.

1. వడ్డేశ్వరం - మంగళగిరి పరిసర ప్రాంతాలలో
2. మానససరోవర్ పార్క్ పరిసర ప్రాంతాలలో
3. నల్లపాడు రోడ్డు పరిసర ప్రాంతాలలో
4. గుంటూరు - తాడికొండ మధ్య
5. తెనాలి - పెదరావూరు పరిసర ప్రాంతాలలో

ఆసక్తికలవారు **98488 24184** నెంబరులో సంప్రదించగలరు.
Mail id.apparao@a-mix.in

సత్తా చాటి.. కొలువు సాధించి..

మహిళా ఉద్యోగ మేళాకు విశేష స్పందన

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేస్తోంది. మంత్రి నారా లోకేశ్ సహకారంతో ఇటీవల వట్టిచెరుకూరు మండలం వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో 'అపిట' ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థ నిర్వహించిన మహిళా ఉద్యోగ మేళాకు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల వ్యాప్తంగా 13,655 మంది విద్యార్థినులు హాజరుకాగా.. పలువురు కొలువులు సాధించి సత్తా చాటారు. దీంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

హాజరైన విద్యార్థినులు

లక్ష్యం నెరవేరింది: బీటెక్ పూర్తయ్యాక ఉద్యోగం ఎలా సంపాదించాలని ఆందోళన చెందుతున్న నాకు ఉద్యోగం ఎదురొచ్చింది. ప్రభుత్వ చొరవతో చివరి సంవత్సరంలోనే ఉద్యోగం సంపాదించాం.

- రాధిక, హేమమాధురి

ఆనందంగా ఉంది.. ఇన్ఫోసిస్ లాంటి సంస్థలో ఉద్యోగం సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. మహిళల కోసమే ప్రత్యేకంగా ఉద్యోగ మేళా ఏర్పాటు చేయడం బాగుంది. కొలువు సాధించడం జీవితంపై భరోసా ఇచ్చింది.

- నవ్య, ఉమామహేశ్వరి, పూజిత

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our GUNTUR BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT C	50	30,000	15,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
TT V	30	1,00,000	30,00,000
TT C	30	30,000	9,00,000

Please Contact Branch Manager **Mr. R.B.G.TILAK,** for further details. Mobile Nos: **9963998850, 9848598850,** Land Line: **0863 - 2223164.**

విద్యుత్తు చౌర్యంపై కేసులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యంపై విద్యుత్తుశాఖ విజిలెన్స్ విభాగం పర్యవేక్షక ఇంజినీరు సీహెచ్ రమేష్ ఆధ్వర్యంలో అధికారులు శనివారం కాకుమాను సెక్షన్ బోడిపాలెం, గరికపాడు, గార్లపాడు, కొమ్మూరు, కొండపాటూరు, పెద్దపాలెం, తిక్కరాజుపాలెం, వల్లూరు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. మీటర్లు ఉన్నా.. అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసి రూ.10 వేలు అపరాధ రుసుం వసూలు చేశారు. అనుమతించిన లోడ్ కంటే అదనంగా వాడుతున్న 48 మందిపై కేసులు రాసి రూ.1.95 లక్షలు వసూలు చేశారు. తనిఖీల్లో ఆపరేషన్ విభాగ డీఈఈ ఎ.వెంకటేశ్వరరావు, డీపీఈ డీఈఈలు ఎన్.మల్లికార్జునప్రసాద్, కె.రవికుమార్, ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారులకు అదనంగా రూ.19 లక్షలు చెల్లించేశారు..!

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి ఉపఖజానా పరిధిలోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులైన పింఛనుదారుల్లో కొందరికి చెల్లించాల్సిన నగదు కన్నా అదనంగా రూ.19 లక్షలు చెల్లించారు. ఈ తప్పిదాన్ని జిల్లా నుంచి వచ్చిన తనిఖీ అధికారులు గుర్తించి చెప్పే వరకు సంబంధిత ఉద్యోగులు, అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. ఉపఖజానా ఉద్యోగిని 4,600 మంది పింఛనుదారుల్లో కొందరికి అదనంగా నగదు చెల్లించారు. ఈ దస్త్రం వచ్చినప్పుడు ఏటీవో చూసి సరిచేసి ఉంటే పొరపాటుకు తావుండేది కాదు. నిబంధనల ప్రకారం దస్త్రంలో అన్నీ బాగున్నా ముడుపులు, కోరిన సామగ్రి ముట్టచెప్పకపోతే సదరు ఉద్యోగి, అధికారులు కొర్రీ పెట్టడం, తిరస్కరించడం పరిపాటి అయిందని ఉద్యోగులు, పింఛనుదారులు వాపోతున్నారు.

★ పింఛనుదారులు వేలల్లో ఉన్నప్పుడు వారికి నగదు చెల్లింపుల పనిని ఒక్క ఉద్యోగినికే కాకుండా ఇద్దరు లేదా ముగ్గురికి అప్పగించవచ్చు. ఇలా చేయడం వల్ల పొరపాట్లు దొర్లవు. ఇటీవల డివిజనల్ అధికారి కార్యాలయ ఉద్యోగి వద్ద ముడుపులు వసూలు చేసిన ఉపఖజానా ఉద్యోగి గురించి కార్యాలయ అధికారికి తెలిసి పిలిపించారు. ఈ విషయం సహచర ఉద్యోగులకు తెలిసి సదరు అధికారి వద్ద పునరావృతం చేయకుండా చూసుకుంటామని చెప్పి వేటు వేయకుండా జాగ్రత్త పడ్డారు. కానీ మర్నాడు నుంచి మళ్లీ ముడుపులు వసూలు చేస్తున్నట్లు ఉద్యోగులు, పింఛనుదారులు చెప్పి వాపోతున్నారు. దీనిపై ఏటీవో శ్రీరామచంద్రమూర్తిని సంప్రదించగా.. పింఛనుదారుల్లో కొందరికి అదనంగా నగదు చెల్లించినట్లు చెప్పారు. ఈ మొత్తాన్ని వారి నుంచి చలానా ద్వారా వెనక్కి కట్టిస్తున్నట్లు తెలిపారు. లేదంటే మినహాయిస్తామని చెప్పారు.

జాతీయ సుస్థిర మసాలా కార్యక్రమంతో రైతులకు ప్రయోజనం

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జాతీయ సుస్థిర మసాలా కార్యక్రమంలో దేశంలో 25 వేల మంది కంటే ఎక్కువ మంది రైతులను భాగస్వామ్యం చేయడంతో వారికి ప్రయోజనం చేకూరుతుందని వరల్డ్ స్పైసెస్ ఆర్గనైజేషన్(డబ్ల్యూఎస్‌వో) ఛైర్మన్ రామ్‌కుమార్ మీనన్ అన్నారు. గుంటూరులోని ఐటీసీ హోటల్‌లో రెండు రోజులుగా సుగంధ ద్రవ్యాల ఆహార భద్రత, సుస్థిరతను పెంపొందించడానికి అఖిలభారత సుగంధద్రవ్యాల ఎగుమతిదారుల ఫోరమ్ సాంకేతిక భాగస్వామి వరల్డ్ స్పైస్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఎస్‌వో) నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్ 4వ ఎడిషన్ శనివారం ముగిసింది. మెరుగైన ఆహార భద్రత, స్థిరమైన వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థపై సదస్సు దృష్టి సారించింది. ఎఫ్ఎస్ఎస్ఏఐ, వ్యవసాయ మంత్రిత్వశాఖ, సైంటిఫిక్ ప్యానెల్‌లు, ప్రముఖ మసాలా కంపెనీలు, అగ్రి-ఇన్నోవేషన్ సంస్థలు, ఎఫ్‌పీవోల ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. సమ్మతి ఫ్రేమ్ వర్క్‌లను బలోపేతం చేయడం, సుస్థిర పద్ధతులను వేగవంతం చేయడం, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలను పొందేందుకు రైతులకు వీలు కల్పించడం ద్వారా ప్రపంచ సుగంధద్రవ్యాల వ్యాపారంలో భారత్ స్థానాన్ని పెంచడంపై చర్చించారు. పరేష్‌షా దేశీయ వినియోగదారులు, ప్రపంచ మార్కెట్లకు సురక్షితమైన మసాలా దినుసులను నిర్ధారించడంపై పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. సుగంధద్రవ్యాల బోర్డు డైరెక్టరు డాక్టర్ రెమశ్రీ, నాబార్డ్ ఏజీఎం శరత్ బాబు, ఎవరెస్ట్ స్పైసెస్ ఎండీ రాజీవ్‌షా, ఏబీ మౌరి బీయూ హెడ్ ప్రకాష్ నంబూద్రి పరిశ్రమల అభివృద్ధిపై మాట్లాడారు. సమావేశంలో ఐడీహెచ్ ఇండియా ప్రోగ్రామ్స్ డైరెక్టరు జాస్మర్ ధింగ్రా, డాస్ట్ డైరెక్టరు హోమీ చెరియన్, నెడ్‌స్పైస్ ప్రాసెసింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈడీ గణపతి హాజరయ్యారు.

స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం

క్రేన్ రిలీజియస్ ట్రస్టు వారి
శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానము,
సంపత్ నగర్, గుంటూరు.
ఫోన్ నెం.0863 - 2222558

శ్రీ గ్రంధి సుబ్బారావు ధర్మపత్ని లక్ష్మీనరసమ్మ గార్లు

ది.16-11-2025 నుండి ది.26-12-2025 వరకు స్వాములకు అన్న ప్రసాదము (భిక్ష) జరుగును.

ప్రతిరోజు అయ్యప్ప స్వామి, వెంకటేశ్వర స్వామి, శివ స్వామి, భవాని, ఆంజనేయ స్వామి వారి మాలధారణలు జరుగుచున్నవి.
ది.16-11-2025న తెల్లవారు జామున గం॥ 3.33 ని॥ లకు స్వామి వారికి దీక్షా వస్త్రములు ఇవ్వబడును.
గమనిక: స్వామివార్ల, అమ్మవార్ల ఇరుముడులను సమర్పించుటకు ఏర్పాట్లు చేయడమైనది, కనుక భక్తులు ఇరుముడులు ఈ దేవాలయములో సమర్పించుకోవచ్చును.

ఇట్లు: ట్రస్టు ఛైర్మన్ G.V.S.L కాంతారావు, లక్ష్మీ హైమావతి

Space Sponsored by: క్రేన్ బెటల్ నట్ పౌడర్ వర్క్స్, గుంటూరు.

KALYANI ADS

స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం

(c) eenadu

ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు సాంకేతిక సహకారం

గుంటూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విశాఖపట్నం సీఐఐ సదస్సు వేదికగా కళ్లం హరనాథరెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థ భారత పరిశ్రమల సమాఖ్యతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ మొవ్వా ఉమాశంకరరెడ్డి శనివారం తెలిపారు. ఈ ఒప్పందంతో ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ అంశంలో సహకారం అందించేందుకు కళాశాల ఫెసిలిటేషన్ సెంటర్‌గా ఉంటుందని తెలిపారు. అలాగే కళాశాల విద్యార్థులకు ఎంఎస్ఎంఈ సంస్థల్లో వేతనం రూపంలో ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కళాశాల ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ బీఎస్‌బీరెడ్డి, డీన్ డాక్టర్ మాధవరావు, ఎంఎస్ఎంఈ సమన్వయకర్త డాక్టర్ సతీష్‌లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఒప్పంద పత్రాలు చూపుతున్న 'కళ్లం' కళాశాల ప్రతినిధులు

ఆర్వీఆర్ విద్యార్థులకు ఉద్యోగాలు

గుంటూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో రాణించి 77 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె మద్దినేని తెలిపారు. అక్మేగ్రేడ్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించిందన్నారు. విద్యార్థులు బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్‌లుగా రూ.6 నుంచి 8 లక్షల వార్షిక వేతనం అందుకుంటారని పేర్కొన్నారు. వీరికి ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ.18 వేలు స్టైఫండ్‌గా ఇస్తారన్నారు. ఉద్యోగాలు సాధించిన వారిని కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి కొండబోలు కృష్ణప్రసాద్ ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రలు అభినందించారు.

కొలువులు సాధించిన వారితో కళాశాల యాజమాన్యం

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

AP07AQ9934 చేవ్రొలెట్ తవేరా కారు యథాతథా స్థితిలో (2008 మోడల్) అమ్మకానికి కలదు. ఆసక్తిగలవారు 25-11-2025 సాయంత్రం 5 గంటల లోపు, జేకేసీ కాలేజ్ రోడ్‌లోని JC లా కాలేజి ఆఫీస్ నందు తమ ఆఫర్‌ను, సీల్డ్ కొటేషన్ రు. 250 వాపసు రాని రుసుముతో చెల్లించగలరు. ✆: 91338 86604.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

వాటర్, సాఫ్ట్ డ్రింక్స్, మ్యాంగో, షోడా, ORS మొ|| బివేరేజిన్, స్ప్రెసెన్. ఉత్తరాంధ్ర మొత్తానికి సేల్స్ చేయడానికి సిద్ధముగా ఉన్నాము. మాకు ఎటువంటి ఎగ్జిక్యూటివ్స్ గాని/ ASM/ GSM గాని అవసరం లేదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే సంప్ర. 63054 50460.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మా, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

బ్రిక్ కౌంటర్, పెద్ద గ్రైండర్, పెద్ద ఇడ్లీ పాత్ర, పెద్ద పొయ్యిలు, ఇడ్లీ ప్లేట్ ఒక్కొక్కటి వేర 500/- చొప్పున అమ్మబడును. 70139 39155.

BUILDING CONSTRUCTION

MARBLES & GRANITES

కోటి గ్రానైట్స్: నాణ్యమైన గ్రానైట్స్, టైల్స్ తక్కువ ధరలకు. గుంటూరు. 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజి గోడలపై చెమ్మ, లీకేజీ, పగుళ్లు, డాబా లీకేజీలకు గ్యారంటీతో రిపేరింగ్ చేయబడును. 8096113197,9642458892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2,6-1/2,7"&8" అంగుళం బోర్లు & ఫ్లషింగ్ చేయబడును. గుంటూరు. సంప్ర 9666222717, 9948183837.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

మీరు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులయ్యారా? సంప్ర : 7671947251.

HEALTH & CARE

చెన్నై హైదరాబాద్ నరాలకు సంబంధించిన సమస్యల నిపుణులు 16-11-2025న గుంటూరులో వైద్య సేవలు అందిస్తారు. 79814 50441 గుంటూరు.

ACUPUNCTURE

ఆక్యుపంక్చర్ ప్రెషర్ నడుము, మెడ, మోకాళ్ళ నొప్పులకు చికిత్స. గుంటూరు. 9912892096.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

SP పెస్ట్ కంట్రోల్ సురక్షితమైన, వాసనలేని మందు మా ప్రత్యేకత. 2BHK / 3BHK /విల్లాలు ఉత్తమ ధరలు Same day service కోసం ఇప్పుడే సం: 63000 04112.

చెద పురుగుల నివారణ 10సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆: 9030509880, 7702127789.

INDUSTRY

MACHINERY FOR SALE

అతి తక్కువ వాడిన 2021 మోడల్ 80 టన్నుల వేబ్రిడ్జి అమ్మకమునకు కలదు. ✆ 89197 42868.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట. బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్ అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్స్ అమ్మకాలు కొనుగోలు సంప్రదించుట. పవన్ ధరణి కన్సల్టెన్సీ. 89780 56257.

గుంటూరురూరల్, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు పరిసరాల్లో స్థలాలు, ఇళ్లు అమ్మకానికి కలవు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, ఇన్నర్ రింగ్‌రోడ్డు పరిసరాల్లో ఇళ్ల స్థలాలు అమ్మకానికి కలవు. సంప్రః 8919562183.

ఇన్నర్ MRO ఆఫీసు మరియు పోలీస్‌స్టేషన్ దగ్గర 242 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. 94915 41758, 94913 35447.

శ్రీ సాయి రియల్ ఎస్టేట్ గుంటూరు పరిసర ప్రాంతాల్లో ప్లాట్స్, ఇళ్లు అమ్మకానికి కలవు. 9849036272, 8186946260.

అమరావతి-తాడికొండ పరిసరాల్లో స్థలాలు అమ్మకమునకు కలదు. 91775 46316.

గుంటూరు-సత్తెనపల్లి హైవే 4 లైన్ ORR ఆనుకొని స్థలాలు అమ్మకానికి కలవు. 96447 77888, 7036722521.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

అమరావతి రోడ్డు KFC దగ్గర 1150Sft, W/F, 9 సంవత్సరాల పాత అపార్ట్‌మెంట్, 2nd Floor 45 లక్షలు 90308 07472.

BRODIPET

గుంటూరు, 6/18, బ్రాడీపేట, ఫ్రంట్ అపార్ట్‌మెంట్ N/F 100% 2000S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ 1st&5th ఫ్లోర్ అమ్మబడును. Ph:9398272999, 9248713999.

NALLAPADU ROAD

గుంటూరు నల్లపాడు ఏరియాలో టెంపుల్ ప్రక్క అపార్ట్‌మెంట్ నందు అన్ని వసతులతో 1485 sft 3 BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు . ఫోన్ 9492955078

GENERAL

గుంటూరు శ్యామలానగర్‌లో 2BHK Sft1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 9491942233.

గుంటూరు మల్లికార్జునపురం హరిహర ఎన్‌క్లేవ్ నందు 3BHK (2900Sft) నార్త్ ఫేస్, ఫుల్ ఫినిష్డ్, 5 ఫ్లోర్స్, 5 ఫ్లాట్స్, అమ్మకానికి కలవు. ✆: 93915 11135.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్ భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యూపై 3BHK(2300Sft) డ్యూప్లెక్స్, ఈస్ట్ ఫేసింగ్ అమ్మకానికి కలవు. ✆ 94909 60449.

గుంటూరు సిటీ, పట్టాభిపురం, SBI కాలనీ, పద్మావతి రెసిడెన్సీ, 3వ ఫ్లోర్లో 3BHK(EF), లిఫ్ట్ కారు పార్కింగ్ గల ఫ్లాటు అమ్మబడును. సం.89859 70681.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic టవర్స్ నందు 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 89854 09775, 96429 62619.

బ్రాడీపేట 2/17బాలకుటీర్ వద్ద R.V.టవర్స్ నందు 503 Flat, Fully Finished, పడమరఫేస్, Car పార్కింగ్‌తో అమ్మబడును. 99516 51629.

JKC కాలేజి రోడ్ (Opp) Orion హోటల్‌లైన్ రాగాఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ 3BHK (E&W) 1732 Sft గ్రౌండ్,1,2,4 ఫ్లోర్‌లో అమ్మకమునకు కలవు. ✆: 9849082369, 9441902683.

Gnt, వెంకట రమణకాలనీ, 3వలైను ఎక్స్‌టెన్షన్ కృష్ణదీపిక ఎన్‌క్లేవ్‌లో 2 BHK-1040S.Ft. ఫ్లాట్-205, కార్&బైక్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 8688297269.

అమరావతి రోడ్డు BVR కన్వెన్షన్ ఎదురు ప్రశాంతి నగర్ 2వ లైనులో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK లగ్జరీ ఫ్లాట్ అమ్మబడును. ✆ 9493445666.

గుంటూరు, గోరంట్ల, అన్నపూర్ణ నగర్ 2వ లైన్ గిరిధారి గ్రాండ్ 3 ఫ్లోర్, 2 BHK, నార్త్ ఫేస్ 1125 S.Ft. ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 87905 06374.

మంగళగిరి NRI హాస్పిటల్ దగ్గర్లో 10 ఫ్లాట్స్ కలిగిన అపార్ట్‌మెంట్‌లో 3BHK (1900 S.Ft.) ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 98480 82879.

దుగ్గిరాల పెద్దపాలెం 2BHK Flat అమ్మకమునకు కలదు. ✆ 81065 28668.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల సాయిబాబా గుడి రోడ్డు 1400 Sft, 2bhk 215 చ||గ|| కార్ పార్కింగ్ హౌస్ అమ్మకమునకు కలదు. 98495 10021.

గుంటూరు,అమరావతిరోడ్, పోస్టల్ కాలని 114చ||గ|| (18x57) ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. 7032500800, 9849082369.

అమరావతి రోడ్, KFC దగ్గర, 133 గజాల N/F రోడ్డు 30అ||ల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. 90308 07472.

ARUNDELPETA

గుంటూరు, 16/2 అరండల్‌పేట, ఇండిపెండెంట్ హౌస్ 123 చ||గ|| (60' x 18.3) అమ్మకమునకు కలదు. 98661 21632.

గుంటూరు, అరండల్‌పేట 11వ లైన్, 166చ||గ|| N/F ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. 8639822627, 9948430214.

A.T.AGRAHARAM

AT అగ్రహారం, ఇండిపెండెంట్ హౌస్ 275 to 280 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. 9848364240.

BRODIPET

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ||గ||, RCC G+F బిల్డింగ్ అమ్మకం. 63018 95461, 89787 51714.

CHUTTUGUNTA

గుంటూరు, చుట్టుగుంట, ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి కలదు. 85198 97706.

DONKA ROAD

గుంటూరు, డొంకరోడ్డు, ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 83743 09436.

KOTHAPETA

కొత్తపేట, కుగ్గర్ హాస్పిటల్ రోడ్డు, లీలా కార్తికేయ ఎదురు 180 చ||గ||, నార్త్ ఈస్ట్ ఫేస్, పాత ఇల్లు అమ్మకం. 98669 10045, 92811 82204.

LAKSHMI PURAM

2000 sft, 3 bedroom ground floor sale, @ 6/2 Chandramouli Nagar, Guntur, Mr. Satish Ph no: 9959544744

NAGARAM PALEM

శ్రీనివాసరావుపేట 12/4 లైన్‌లో పాత డాబా ఇల్లు అమ్మబడును. మెయిన్ రోడ్‌కు దగ్గరగా 24 గంటలు ఆటో/బస్ సౌకర్యం కలదు. ఉద్యోగస్తులు ఇళ్లు కట్టుకునేందుకు అన్ని విధాలా అనువైన స్థలం. ✆: 93844 94994.

PATNAM BAZAR

గుంటూరు పట్నంబజార్ 7గుండుల సందులో 2వ సందు చివర ఇల్లు, 500 గ||స్థలంలో 8 గదుల ఈస్ట్‌ఫేసింగ్ డాబాఇల్లు అమ్మకానికి కలదు. 9959019201.

SATTENAPALLI

బిల్డింగ్ అమ్మకము

సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ॥గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.

Ph: 93971 66333, 94402 01051, 99660 78933

GENERAL

SVN Colony 8th Lane, Guntur D-64 North Face, Indipendent house (70X50) for sale. 99893 00250, 93475 36222.

గుంటూరు పండరీపురం 4వ లైన్‌లో 30 వేలు అద్దె వచ్చు మూడంతస్తుల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకంనకు కలదు. వివరాలకు సం|| సెల్. 89852 97643.

గుంటూరు లక్ష్మీపురం 3వలైన్ UBI దగ్గర 236 చ||గ|| 5ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్1856 చ||అ|| 3BHK) ఫ్లోర్ వైజ్ / పూర్తి బిల్డింగ్ అమ్మకము ✆ 88866 77515

వెంగళాయపాలెంలో సాయిబాబాగుడి వెనుక 203 చదరపు గజములలో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు ✆ 99660 27658, 80967 00746.

న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్. G+1 అప్రూవ్డ్ ప్లాన్, కో|| 20X45, 30అ||రోడ్డు, N/F, 100చ||గ||, ఫుల్ ఫర్నిష్డ్ 2A.C's, 2గీజర్స్, 5 ఫ్యాన్లు, చిమ్నితో 65 లక్షలు. Ph: 98480 18386.

LAND FOR SALE

GENERAL

6.4 ఎకరాలు అమ్మకం. సంతగుడిపాడు, రొంపిచర్ల మండలం. ఎకరం 16 లక్షలు. Contact: 87903 01586 / 63009 92445

450ఎకరాల్లో ★ అవకాడో ★ పామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★6 లక్షలకే ★5వసంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

బాపట్ల జిల్లా అమర్తలూరు గ్రామం/ మండలంలో 7.5 ఎకరాల మాగాణి పొలం అమ్మబడును. ✆: 8247335468.

పొన్నూరు, జీబీసీ రోడ్ వినాయకుడి గుడి రామా రైస్ మిల్ సమీపంలో ఒక ఎకరం పొలం అమ్మకమునకు కలదు. వివరాలకు Cont: 94415 48434.

గుంటూరు దగ్గరలో కాటూరి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ప్రక్కన NH16కి 450మీ. దూరంలో 5 ఎ||ల కమర్షియల్ పొలము నీటివసతితో అమ్మకం. 94419 41717

PLOT FOR SALE

TADEPALLI

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976

AMARAVATHI ROAD

అమరావతి రోడ్, అన్నపూర్ణ నగర్ రోడ్‌కి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి వీలుగా E/F స్థలం 36X60 = 240 అమ్మకం గజం 47వేలు 90308 07472.

BRODIPET

165చ॥గ॥ తూర్పు ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. బ్రాడీపేట 1/19 వలైన్, గుంటూరు. Cont: 94402 41440.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. సరసమైన ధర. Ph: 9391032238.

MANGALAGIRI

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్‌గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి|| & 70% లోన్ 97014 86924.

OLD GUNTUR

పాత గుంటూరు, బాలాజీ నగర్, 100అ|| రోడ్‌లో ప్లాట్- 9 మెయిన్‌రోడ్ ఫేసింగ్ '0' లైనులో N/F 214-94చ||గ||(36.6x53) స్థలం అమ్మకము. ✆: 98482 18869, 99853 37361.

PATTABHIPURAM

పట్టాభిపురం రవీంద్రనగర్ '0' లైన్ 602.5చ||గ||లు స్థలము తూర్పు ఫేసింగ్ 33అ||ల రోడ్డు 61.7X88 ఆపిల్‌టవర్స్ ఉత్తరంవైపు అమ్మకం. ✆ 7287001111

GENERAL

For sale of 40x60 rectangular 267 Sq Yards west facing cornor bit with South Road also at Venkataramana Colony, Guntur ✆ 9440074770

Guntur Satanapally Mainroad 2000yds P/yd: 38000/-& Vijayawada H/W, Opp.Kamineni Hospital 2900yds P/yd: 49,000/-.9849055557

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, విజాన్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్ముదలచినవారు సంప్ర: 8555863999.

ఫార్మ్‌ల్యాండ్ @ వినుకొండ గజం 1,333/- మాత్రమే. సెంటు భూమి కొనండి 3 మకాడమీయా మొక్కలు ఉచితంగా పొందండి. క్లియర్ టైటిల్ మరియు స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83675 22256.

గుంటూరు-కంకరగుంట గేటు వద్ద గాజుల వారి వీధి, సిమెంట్ వరల ప్రక్కన 100గజాల స్థలం(60x17) తూర్పు ఫేస్ అమ్మకమునకు కలదు. 99489 99895.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గుంటూరు ఈదులపాలెం N.H 5 దగ్గరశ్రీవారి బృందావనంలో 196 చ.గ తూ.ఫే స్థలము అమ్మకమునకు కలదు. ఫోన్: , 9440296077

LEASE/ RENT

GENERAL

Sankarvilas Centre 2500 Sqft. Ground floor & 1st & 2nd Floor for Lease or Sale. Call Dr. Ranga 94402 64541 & Sivaprasad 93465 73583.

LEASE/ SALE

GENERAL

బాపట్ల జిల్లా మార్టూరు హైవేకి 5 KM దూరంలో యద్దనపూడి తార్ రోడ్డు ఆనుకొని ఒక ఎకరం విస్తీర్ణంలో చుట్టూ ప్రహరీతో డీఎడ్ కాలేజ్ నడపబడిన 2 ఫ్లోర్స్ బిల్డింగు అన్ని వసతులతో అమ్మబడును. స్కూల్స్/ కాలేజి/ డైరీ ఫామ్/ గోడౌన్స్ మొ|| వాటికి పనికివచ్చును. 98483 71937.

TO LET

గుంటూరు, రాజేంద్రనగర్, 5వ లైను, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్-101, 3BHK-2600S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆: 99495 96999.

గుంటూరు కోరిటపాడు చైతన్యపురి కాలనీ 3 వీధిలో చైతన్య హోమ్స్‌లో 2nd ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ (SF1) సెమీ ఫర్నిష్డ్ ఫ్లాట్ రెంట్‌కి కలదు ✆ 9866532817

గుంటూరు, బ్రాడీపేట 1వ లైన్ 12-13 మధ్యరోడ్, న్యూహౌస్, 2nd ఫ్లోర్, 2BHK, అద్దెకు కలదు. కార్ పార్కింగ్ కలదు. 70133 00332, 98668 02988.

గుంటూరు అరండల్‌పేట 15/2-3లో ఫస్ట్‌ఫ్లోర్‌లో 3 పెద్దగదులు, 1 చిన్న గది, కిచెన్, అటాచ్డ్ బాత్‌రూమ్ ఫ్యామిలీస్ / ఆఫీసులకు అద్దెకు 98852 22462.

గుంటూరు చంద్రమౌళి నగర్ 5-6 లైన్ల మధ్య గల 2వ అంతస్తులో 2 BHK ఇల్లు అద్దెకు ఇవ్వబడును. అద్దె: 13000. లిఫ్ట్ సౌకర్యం లేదు. 9441420147.

చెరుకుపల్లి కోరి (గుళ్ళపల్లి) సెంటర్లో మెయిన్ రోడ్ (గంగరాజు సెంటర్)లో వున్న ఆంజనేయస్వామి గుడి ఎదుట 2500 S.Ft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర|| 97042 62662.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు చైతన్య స్కూల్ వెనుక, ABటవర్స్, 1stఫ్లోర్, F.No.110, 3BHK, కార్‌పార్కింగ్ గలఫ్లాట్ అద్దెకు. 9949036838, 9866348838.

గుంటూరు, నగరాలు, హిమనీ నగర్ 5/2 వ లైన్ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ (ఫ్యామిలీ) & పెంట్ హౌస్ 1 రూమ్ అద్దెకు కలదు. 9701917849.

COMMERCIAL

గుంటూరు RTC ఆ బస్టాండ్ ఎదురు, 40అ||లు రోడ్‌లో 6 ఫ్లోర్స్ గల బిల్డింగు 17,000 Sft, సెల్లార్ పార్కింగ్ సౌకర్యముతో ఫ్లోర్ వైజ్‌గా లేదా మొత్తముగా అద్దెకు ఇవ్వబడును. బ్యాంక్ / హాస్పిటల్స్ / కార్పొరేట్ ఆఫీసులకు / స్కూల్స్ / ఈ కామర్స్ సంస్థలకు అనుకూలం. ఫైర్ NOC, Pollution NOC కలదు. 85199 93945.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic Towers నందు Commercial Space అద్దెకు / లీజుకు ఇవ్వబడును. ✆ 89854 09775, 96429 62619

గుంటూరు జిల్లా, వట్టి చెరుకూరు గ్రామం, గ్యాస్ కంపెనీ రోడ్‌లో గల 2500 చ||అ|| గోడౌన్ (RCC)&600 చ||గ|| ఖాళీస్థలం అద్దెకు ఇవ్వబడును. 85004 50775.

గుంటూరు, అరండల్‌పేట, 11/1వలైను D.No:6-11-39, 1st Floor Backside Office / Residence అద్దెకు కలదు. Ph.No: 93983 26564, 73828 92714.

తెనాలి బోసు రోడ్డు శుభం గ్రాండ్ ఎదురు, గ్రౌండ్ ఫ్లోర్ 2000, ఫస్ట్ ఫ్లోర్ 1000 చ||అ||, పాత SBI-బోస్‌రోడ్ శాఖ ప్రాంగణం అద్దెకు. ✆: 9347307111.

మహాత్మా గాంధీ ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-1లో (2 రోడ్ కార్నర్ బిట్) 1st ఫ్లోర్ 2 షాప్స్ అద్దెకు ఇవ్వబడును. Just bake (పైన), గోరంట్ల. 8639356174.

మంగళగిరి (OPP) జనసేన ఆఫీసు హైవేఫేసింగ్‌తో 4ఫ్లోర్లు ఒక్కొక్కఫ్లోరు 2000SFt E/F సెల్లార్‌పార్కింగ్‌తో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు. ✆ 98485 20402.

TO.LET

విద్యా సంస్థలకు, ఆఫీసులకు

12000 వేలు చ॥అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును.

దాసరి కమర్షియల్ కాంప్లెక్స్

జె.పి.రోడ్,భీమవరం-2

94408 70986
94403 56099

WANTED

గుంటూరు బ్రాడీపేటలో ఆఫీస్‌కి Rs.5000/- నుండి 10000/- లోపు అద్దెకు కావలెను. Ph No: 94402 61590, 90001 56451.

SECOND SALE

20 అ||ల పాత షిప్పింగ్ కంటైనర్లు - 3 Nos ఆఫీస్/ గోడౌన్స్‌కు అనువైనవి మంచి కండీషన్‌తో విజయవాడలో అమ్మకం ✆ 94850 59999.

JOBS

Wanted Civil Engineer or architect, 1-3 years experience, walk in interview between time: 11am 1pm contact: 80089 96555, kskarch17yahoo.in

YEEZY EATS - Wanted Distributors and Marketing Executives for our instant food Premix Powders. Must have 2 + Years experience in food/ FMCG. Whatsapp - 98883 99919.

EXCELLANT English Speaking Professionals for us Tax filing Co.Knowledge in MS office, Excel, emails & ability to speak with USA Clients over phone. Shifts: 4AM-12PM or 11PM-7AM 1st. Salary: 13K PM Also Monthly bonus 5K-10K. Job: Lakshmipuram, Guntur. Send resumes to taxfiling@taxcooler.com. ✆ 7416532696/8977014334.

off Asst. Male 35Y. MS Off/ Excel/ Bank/ Exp-7Year. Field Staff -2 Exp 10Yrs 9.30 AM-9PM. Sal:18K, Arundelpet, Guntur. 9948084005.

Wanted Accounts Executive to work a reputed company at Guntur. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

Wanted MBA Marketing / Business Development/ Supply Chain management to work a reputed company at Guntur. mini 2 years experience. Contact: 91333 99257.

Wanted Lady Telecallers 1 year experienced. For a Reputed College at Tenali. Contact 98487 94262.

Urgent Requirement QC In-Charge, QC Technicians, Operations Manager, Site Supervisors for concrete Batching Units in Amaravati. Coordinate with MNC Clients for Prestigious projects.Sal: Industry Standards Q:Graduation, Diploma in Civil. ✆ 91601 10560.

Wanted Female J.L., Sub: J.L. in Maths/ Inter. Accommadation Provided. R.K. J.r. College, Guntur. Ph: 94402 08138.

HIRING Marketing Reps for Guntur & Vijayawada! Promote AI-Driven Molecular Diagnotics for infectious diseases. Experience in Sales/ Marketing preferred. Contact: 87902 29995/ 96406 19910.

CIVIL, ITI, Diploma or B.Tech, or any Related Candidates Required for Office & Site Work. Freshers also. ✆: 93473 07111.

LIC Required Part/ Full Time Employees. Earn upto 50K Per Month. Qualification S.S.C. Ph: 91770 43914.

URC NCC Guntur Invites Applications from Candidates Desirous of Serving in the Positions of Billing Operators, Sale Attendants and House Keeping. Kindly Submit the Applications at URC Guntur by 20 Nov 2025. Manager.

Req. Marketing Managers for a reputed Company. Exp. is Must. Attractive Salary + Incentives + TA & DA. 99663 84666.

Technician for Industrial Lifting Eqpts Engine and Mechanical Repairs ITI Preferred ✆ 9440066721/ 9247315197 sales@horizonhyd.com

Opportunity for everyone Marketing Teams/ Managers/ Team Leaders, Calling Operators, Promotors F/P/T Salary (or) Commission work at Narsaraopet, Chil.pet/ Guntur/ Sattenapalli, Pid ✆9398621767

గుంటూరు జిల్లాలోని ప్రముఖ హాస్పిటల్‌కు క్రింది పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు PROలు కావలెను. పర్చూరు, అద్దంకి, చీరాల, బాపట్ల, వేమూరు, రేపల్లె, నరసరావుపేట, వినుకొండ, మాచర్ల, సత్తెనపల్లి, గురజాల, పెద్దకూరపాడు, చిలకలూరిపేట పరిసర ప్రాంతాల్లో కావలెను. సంప్ర: 7796866666.

గుంటూరులో ప్రముఖ నిర్మాణ సంస్థకు అనుభవంగల సివిల్ టెక్నికల్ సూపర్వైజర్లు, అకౌంటెంట్, స్టోర్ కీపర్ కావలెను. లోకల్, బైక్ తప్పనిసరి. 7386333589.

గుంటూరు సిటీలో సెక్యూరిటీ ఆపరేషన్స్ చేసుకోవటానికి అనుభవము కలిగిన Ex-Service Man కావలెను. జీతం: 35K. ✆ 79933 22229.

సోలార్ కంపెనీలో పనిచేయుటకు విజయవాడ & గుంటూరు పరిధిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టెక్నీషియన్స్ కావలెను. పెట్రోల్ అలవెన్స్+ ఇన్సెంటివ్స్ కలవు. టూవీలర్ ఉండవలెను ✆ 7793933878

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

శ్రీ శివ డిజిటల్స్ నందు పనిచేయుటకు ఫోటోషాపు, DTPవచ్చిన సీనియర్స్ Male / Female కావలెను. ఉప్పుబజారు,తెనాలి. ✆: 96181 71384, 98496 20254.

కాకానిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్ కావలెను. 12 Hrs. DUTY. ఆసక్తిగలవారు సంప్ర: శ్రీనివాస్: 8830536175, రవి: 8099941234

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

కొత్తపేటలో హోల్‌సేల్ మెడికల్ షాపులో పనిచేయుటకు రిటైల్ మరియు హోల్సేల్ ఏదైనా అనుభవము కలిగిన స్టాఫ్ కావలెను. ఫ్రెషర్స్ Age: 30 Only gents: Guntur లోకల్ Only. ✆ 99490 20008.

గుంటూరు కొత్తపేటలోని యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ANM, GNM నర్సులు & వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా, భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. ✆: 80195 59657, 99491 25425, 91334 30333.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST&TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

మార్కెటింగ్ స్టాఫ్ : సతీష్ మాడ్యూలర్స్ కొత్తపేట తెనాలిలో మార్కెటింగ్ చేయుటకు టూ వీలర్ ఉన్నవారు సంప్ర. ✆ 73962 23698, 83280 59104.

ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మార్కెటింగ్ చేయుటకు జంట్స్ స్టాఫ్ అర్హతః డిగ్రీ, జీతంః 12 to 15K & టెలికాలర్స్ మహిళలు కావలెను. అర్హత: ఇంటర్, జీతం: 8to12K 62815 33982, 96033 10994.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT/TGT) టీచర్స్ కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. 99085 20110.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్‌బాయ్స్ కావలెను. 81858 26270, 8309792186.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు "రిసెప్షనిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్" కావలెను. వివరాలకు ✆ 95056 68456.

ఇకపై మీ ఇంటి వద్దనే ఉండి హాస్పిటల్ సంబంధించి టెలికాలింగ్ ద్వారా work from home జాబ్ చెయ్యవచ్చు. గుంటూరు. 80193 43834.

గుంటూరు సిటీలోని ఫైన్స్ షాప్ నందు Whatsapp ద్వారా మార్కెటింగ్ చేయుటకు మగ మనిషి కావలెను. అర్హత డిగ్రీ, పనితనాన్ని బట్టి జీతం. 7702856599.

రాజశేఖర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరులో పనిచేయుటకు 1)ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT) 2సం|| ఆటోమెటెడ్ మెషిన్ నందు అనుభవం. 2)PRO's 3)OT టెక్నీషియన్స్ (Min 2సం|| అనుభవము) 4)నర్సింగ్ Male కావలెను. 94907 93946, 83749 99059.

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ ఆల్‌రౌండర్ మాస్టర్స్, వంటమాస్టర్స్, తందూరి అసిస్టెంట్స్, కటర్స్, రెస్టారెంట్ కెప్టెన్స్, చైనీస్ & ఇండియన్ అసిస్టెంట్స్, పార్సిల్ కౌంటర్ సిబ్బంది కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. 4/1, అరండల్‌పేట, గుంటూరు. 99490 77525.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గుంటూరు, లాడ్జి సెంటర్‌లో గల శ్రీనివాస ఫాన్సీ & జనరల్ స్టోర్స్ షాప్‌లో పనిచేయుటకు అనుభవమున్న యువతీ / యువకులు కావలెను. 92468 46815.

రాధాకృష్ణ హోమియో హాస్పిటల్, గుంటూరు, కొత్తపేట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 25yrs, ఇంటర్ చదివిన యువతి కావలెను. 94933 19791.

గుంటూరు ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్, 25 Yrs, రిసెప్షనిస్ట్స్ (F) మరియు కేఫ్ నందు పనిచేయుటకు గర్ల్స్ కావలెను. సం|| 85200 01199.

వినుకొండ మాధవ హాస్పిటల్ నందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 99496 41630.

మల్టీమీడియా, యూట్యూబ్ వర్క్ చేయుటకు వీడియో ఎడిటింగ్ &MS Office తెలిసిన వ్యక్తి కావలెను. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 8019559657, 9949125425, 9133430333.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జిస్, క్లాసు ఇన్‌ఛార్జిస్‌గా పురుషులు కావలెను. జీతముః 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు: 22 నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి వుండాలి. ✆: 89784 80429.

శ్రీ మౌర్య క్యాటరర్స్ నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ (M/F) కావలెను. ✆ 90009 97781.

ప్రముఖ క్లాత్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు సేల్స్ హెల్పర్స్ (మగవారు మాత్రమే) కావలెను. సిటీ లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్రః 98494 14145.

మహానాడు మీడియా, గుంటూరు నందు పనిచేయుటకు 'వీడియో ఎడిటింగ్ లో అనుభవం ఉన్నవారు కావలెను. సంప్రదించండి. Ph: 73372 22004.

మంగళగిరి దగ్గర కన్‌స్ట్రక్షన్ సైట్‌లో సె.గార్డ్స్,సె. సూ.వైజర్స్-3 కావలెను. అర్హత: 10th, 12 గం. డ్యూటీ, మంచి జీతం. ఫ్రీ ఎకామిడేషన్. ✆ 93911 11702.

గుంటూరు సిటీలోని సత్యదయ అసోసియేట్స్ నందు జాబ్ చేయుటకు మండలాల వారిగా స్త్రీ/పురుషులు కావలెను. ✆: 99120 59165.

గుంటూరు పరిసర ప్రాంతాలలో ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు కలెక్షన్‌ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర. 99858 15314,63099 64251

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు టి మాస్టర్, వెయిటర్స్, క్యాషియర్, స్టాల్ మరియు క్లీనింగ్ పనివారు కావలెను. ✆ 63050 54647.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మార్కెటింగ్ ఎంప్లాయీస్ కావలెను. జీతంః 10,000 నుండి 15000+ఇన్‌సెంటివ్స్. ✆: 83282 68208, 70138 73164.

Hyd. LBనగర్‌లోప్రముఖ బ్యాంకునకు చెందిన కలెక్షన్ ఏజెన్సీనందు టెలీకాలింగ్‌చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 63031 09095

గుంటూరు నారాకోడూరు ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డు 8 గ. పది వేలు సె. సూపర్‌వైజర్స్ 8 గ. 13 వేలు, ప్రముఖ బట్టలషాపులో సెక్యూరిటీగా 12 గ. 12 వేలు వయస్సు 50 Y. లోపు, 10th. ✆: 8520977729, 8520977759.

ప్రముఖ కార్పొరేట్ కంపెనీ (హెల్త్ ఇన్సూరెన్స్)లో ఉద్యోగం చేయుటకు M/F సేల్స్ మేనేజర్స్ కావలెను. Salary: 20K టు 30K Qual: డిగ్రీ, 1Yr Sales Exp. పార్ట్ టైం కూడా కలదు. Q:10th, Inter సంప్ర|| 91771 07663.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21) ఎంప్లాయిస్ కావలెను. ✆: 99083 10004.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు ఆసక్తి కల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ గుంటూరు లోకల్ & నాన్‌లోకల్. టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+పెట్రోలు అలవెన్స్ ✆ 90008 05659.

WANTED

CRDA & RERA అప్రూవల్ లేఅవుట్‌లో ప్లాట్స్ అమ్మటానికి అనుభవం కలిగిన మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. బెస్ట్ కమీషన్ + స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు.

CALIBER INFRA,GUNTUR ✆7799751199

WANTED

Lady Gynecologist MS (OBGY)

Padmavathi Hospital

Ramanagaram, CHALLAPALLI.

✆ 98850 51179 (9 Am - 4 Pm)

కావలెను

గుంటూరు లోని మా కంపెనీ గోలి సోడా మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.

సిటీలోని వారికి ప్రాధాన్యత ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.

7/4, అరండల్‌పేట, గుంటూరు. ✆ 7013786366

FACULTY/ TEACHERS

అనంతపురం టౌన్ రఘుసైనిక్ స్కూల్ నందు High School English & Spoken English అనుభవం కల్గిన టీచర్స్ కావలెను. ✆7981045257

ఉప్పుగుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌కి VI to X ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. ✆ 7799988938

DRIVERS

గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు ఆటో గేర్ కార్లు నడుపుటకు అనుభవం గల పెళ్ళి అయిన డ్రైవర్లు కావలెను. జీతం 17500. 90528 94234.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

జనవరి 20 రైలులో 15 రో, గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో|| రామేశ్వరం, మార్చి 22, 16 రో|| కాశీ, ఏప్రిల్ 20, 14 రో|| ముక్తినాధ్, భో. వ. తో. మల్లాది టూర్స్. ✆ 98488 28175.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

•తెనాలి •పొన్నూరు

వరికోత నియమాలపై అవగాహన

పెదకాకాని, న్యూస్‌టుడే: వరికోతలపై రైతులు పాటించాల్సిన నియమాలను 'ఆత్మ' జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి జి.వెంకటేశ్వరరావు వివరించారు. ఉప్పలపాడులోని వరి పొలాలను శనివారం ఆయన పరిశీలించారు. వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఎరువుల లభ్యత, వినియోగం గురించి వివరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి మోహన్‌రావు, ఏరువాక సీనియర్ అసిస్టెంట్ మనోజ్, ఉప సర్పంచి బూషిబాబు, సొసైటీ ఛైర్‌పర్సన్ సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

కాపు కార్తిక వనసమారాధన నేడు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఆదివారం కాపు కార్తిక వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు తోటకూర వెంకటరమణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 800
అత్యల్పం:600
సగటు: 700

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ గంగానమ్మ పేట పాత శివాలయం ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - **చంద్రశేఖర్, తెనాలి.** ✔ రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేస్తాం. సమస్య పరిష్కరిస్తాం. - **బి.జనార్ధనరావు, డీఎస్పీ**

? తెనాలి పట్టణ పాండురంగపేట నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. - **స్థానికులు, పాండురంగపేట.** ✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం.

- **రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్**

స్పందనకు వందనం

◆ తెనాలి పట్టణ ఐతానగర్‌లో నివాస గృహాల మధ్య నిర్వహణ లేని ఖాళీ స్థలంలో నీరు చేరిందని అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించారు. నీటిని తోడించారు. పిచ్చి మొక్కలు తొలగించారు. ◆ తెనాలి పట్టణ గాంధీచౌక్‌లో రోడ్డు వెంబడి నిర్మాణ వ్యర్థాలు పడి ఉన్నాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

◆ తెనాలి పట్టణ నాజరుపేటలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు నుంచి అందిన ఫిర్యాదు మేరకు ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది స్పందించి.. మరమ్మతులు పూర్తి చేశారు.

- **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

? పొన్నూరు పట్టణ పరిధిలోని 31వ వార్డులో సిమెంటు రహదారి నిర్మించండి. రాకపోకలు నిర్వహించడం చాలా ఇబ్బందిగా ఉంది. - **కె.నాగేశ్వరరావు, 30వ వార్డు.** ✔ నిధులు రాగానే రహదారి నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటాం. -**షేక్ హసీనా, సహాయ ఇంజినీరు.** ? పాత పొన్నూరు మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి. - **ఎ.శ్రీనివాస్, పాత పొన్నూరు**

✔ వ్యర్థాలు తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాసులు, ప్రజారోగ్యశాఖాధికారి.** ◆ పట్టణ పరిధి విద్యానగర్‌లో వ్యర్థాలు పేరుకున్నాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. పేరుకుపోయిన వ్యర్థాలను తీయించారు. ◆ 8వ వార్డులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు.

- **న్యూస్‌టుడే, పొన్నూరు**

పేదింటి బిడ్డలు.. హ్యాండ్‌బాల్‌లో మెరికలు

చేబ్రోలు, న్యూస్‌టుడే: చదువు మాత్రమే కాదు ఆటల్లో కూడా రాణించాలని వ్యాయామ ఉపాధ్యాయులు చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకున్నారు.. తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు చూసి పెరిగిన ఆ పిల్లలు హ్యాండ్‌బాల్ క్రీడలో రాణిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఇటీవల జరిగిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ అండర్ 17 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా జట్టు నుంచి నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఎంపికై.. జట్టును గెలిపించడంలో ప్రధాన పాత్ర పోషించారు. బంగారు పతకాలు అందుకున్నారు. జాతీయ స్థాయి పోటీలకు సైతం ఓ విద్యార్థి ఎంపికయ్యాడు.

అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తా.. - ఫిరోజ్ ఖాన్

చేబ్రోలుకు చెందిన ఫిరోజ్‌ఖాన్ తండ్రి గనీబాయ్ తాపీ పని చేస్తారు. తల్లి రోషిణి టైలర్. వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇప్పటికి 5 సార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. ఇటీవల రాష్ట్ర జట్టుకు సైతం ఎంపికయ్యాడు. ఈ నెల 23 నుంచి కర్ణాటకలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొననున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో ఆడి దేశానికి పేరు తీసుకు రావడమే లక్ష్యమని చెబుతున్నాడు.

క్రీడా కోటాలో ఉద్యోగం సాధిస్తా.. - యువకృష్ణ

నారాకోడూరుకు చెందిన ఎ.యువకృష్ణ తండ్రి రమేష్.. తల్లి శ్రావణి కూలి పనులు చేస్తుంటారు. గోల్ కీపర్‌గా రాణిస్తూ 7 సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. క్రీడల్లో రాణించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలనేది తన లక్ష్యమని చెబుతున్నాడు.

దేశ రక్షణలో పనిచేయాలని.. - విజయ్

మాచర్ల మండలం లచ్చంబావికి చెందిన బి.విజయ్ తండ్రి రామకృష్ణ, తల్లి అంజమ్మ కూలి పనులకు వెళ్తుంటారు. చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి గమనించిన తల్లిదండ్రులు అటు వైపుగా ప్రోత్సహించారు. గత 7 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడి తర్ఫీదుతో వివిధ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. ఆర్మీలో చేరి దేశ రక్షకునిగా పని చేయాలనేది లక్ష్యమని చెప్పాడు.

పోలీస్ కావాలనే కల.. చార్లెస్

నరసరావు పేట మండలం ముత్తపల్లికి చెందిన చార్లెస్ వెస్లీ తండ్రి సంతోష్ తల్లి హరిత కూలి పనులు చేస్తుంటారు. తల్లిదండ్రుల బాధలను తీర్చాలని భావించి చిన్నప్పటి నుంచి హ్యాండ్‌బాల్‌పై ఇష్టం పెంచుకున్నాడు. ఇప్పటికి 4 సార్లు రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని సత్తా చాటాడు. పోలీసు ఉన్నతాధికారిగా ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను సంతోషంగా చూసుకుంటానని చెబుతున్నాడు.

స్వామిత్వ ప్రయోజనాలు చేకూర్చేందుకే గ్రామసభలు

రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో స్వరూప

కొల్లిపర, న్యూస్‌టుడే: స్వామిత్వ ప్రయోజనాలు గ్రామస్థులకు చేకూర్చేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు డీఎల్‌పీవో స్వరూప అన్నారు. శిరిపురంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. భూమి యాజమాన్య హక్కులు, సరిహద్దులు, విస్తీర్ణంలో సమస్యలుంటే ఫిర్యాదులు చేయాలని కోరారు. సమస్యలను క్షేత్రస్థాయి సిబ్బంది పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో భార్గవ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఫైనాన్స్ సంస్థలు నిబంధనలు పాటించాలని డీఎస్పీ జనార్దనరావు స్పష్టం చేశారు. రికవరీ ఏజెంట్ల హడావుడిపై ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఈ మేరకు సంబంధితులతో శనివారం తెనాలి సబ్ డివిజన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ముగిసిన అవగాహన సదస్సులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గ్రంథాలయంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు శనివారం ముగిశాయి. సుమారు 500 మంది విద్యార్థులకు గ్రంథాలయ ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ముగింపు సమావేశానికి రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాము ఇక్కడ విద్యనభ్యసించే రోజుల్లో ఎక్కువ సమయం గ్రంథాలయంలోనే గడిపామన్నారు. తాను ఇక్కడి జర్నల్స్ చదివే ఈ ఉద్యోగం సాధించానని చెప్పారు. గ్రంథపాలకుడు ఆచార్య వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్

ప్రజల హృదయాల్లో సూపర్‌స్టార్ కృష్ణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెలుగు చిత్రాలను అంతర్జాతీయ స్థాయికి చేర్చిన కృష్ణ ప్రేక్షకుల హృదయాల్లో సూపర్ స్టార్‌గా నిలిచారని.. ఆయన తెనాలి వాసి కావడం మనందరికీ గర్వకారణమని అభిమాని తాడిబోయిన హరిప్రసాద్ పేర్కొన్నారు. బుర్రిపాలెంను దత్తత తీసుకుని సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్ వివరించారు. సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా తెనాలి బండ్‌పై ఉన్న ఆయన విగ్రహానికి, బుర్రిపాలెం రోడ్డులోని గాంధీ వృద్ధాశ్రమంలో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదలకు, వృద్ధులకు అన్నదానాలు చేశారు. వజ్రాల రామలింగాచారి, కాళిదాసు సత్యం, సాయి, జాకీర్, శ్రీనివాస్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం వద్ద నివాళులు అర్పించిన హరిప్రసాద్, అభిమానులు

పాడి పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోండి

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

పొన్నూరు, న్యూస్‌టుడే: పాడి పశువుల పెంపకంలో రైతులు తప్పనిసరిగా మెళకువలు పాటించాలని ఆత్మ పీడీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బ్రాహ్మణ కోడూరులో పాడి రైతులకు పశువుల పెంపకం, యాజమాన్య పద్ధతులపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. దూడ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని సూచించారు. పశు వైద్యుల సూచనల మేరకు నట్టల నివారణ మందులు వాడాలని చెప్పారు. ఏడీఏ రామకోటేశ్వరి, పశు వైద్యులు పి.శ్రీనివాసరెడ్డి, యాస్మిన్, ఉష, శైలజ, సర్పంచి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'మహిళా మండలి సహకారంతో అనేక సదస్సులు నిర్వహించాం'

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ, సోషల్‌వర్క్ విభాగం విద్యార్థులు తమ అకడమిక్ టూర్‌లో భాగంగా శనివారం విజయవాడలోని వాసవ్య మహిళా మండలిని సందర్శించారు. మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ కీర్తి సంస్థ ఆవిర్భావం.. నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. ఆచార్య సరస్వతి రాజ్ అయ్యర్ మాట్లాడుతూ.. వాసవ్య మహిళా మండలి సహకారంతో అనేక సదస్సులు నిర్వహించామన్నారు. విభాగాధిపతి ఆచార్య త్రిమూర్తిరావు, అధ్యాపకులు రాజకుమార్, రాజశేఖర్, పరిశోధకులు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

పొన్నూరు, న్యూస్‌టుడే: ఈ నెల 2వ తేదీ నుంచి 6 వరకు హిమచల్‌ప్రదేశ్‌లో పవర్ లిఫ్టింగ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సీఎస్‌ఈ-ఏఐఎంఎల్‌లో మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మీ వినయశ్రీ మూడు కేటగిరీల్లో కలిపి 287.5 కిలోల బరువు ఎత్తి బంగారు పతకం కైవసం చేసుకున్నట్లు ఉపకులపతి పి.నాగభూషణ్ శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందించారు.

లక్ష్మీ వినయశ్రీకి పుస్తకం అందిస్తున్న ఉపకులపతి నాగభూషణ్

108 మంది ఉద్యోగాలకు ఎంపిక

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెనాలి ప్రభుత్వ ఐటీఐలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాలో 108 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రావి చిన్న వెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తం 255 మంది హాజరయ్యారని చెప్పారు.

నియామక పత్రాలు అందుకున్న వారితో పర్యవేక్షకులు

పుస్తక పఠనంతో ఎన్నో ప్రయోజనాలు

కొత్తపేట: శాఖా గ్రంథాలయంలో..

చేబ్రోలు: కథల పుస్తకాలు చదువుతున్న చిన్నారులు

తెనాలి: కొలకలూరు గ్రంథాలయంలో..

ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో రెండో రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథపాలకులు, సిబ్బంది పుస్తక పఠన ప్రాధాన్యాన్ని వివరిస్తూ విద్యార్థులతో ప్రదర్శనలు చేయించారు. పలు పోటీలు నిర్వహించారు.

- న్యూస్‌టుడే, బృందం

పెదకాకాని: పుస్తక ప్రదర్శన పరిశీలిస్తున్న సుబ్బరత్నమ్మ తదితరులు

కొల్లిపర: వల్లభాపురంలో పుస్తక ప్రదర్శన

ఎక్కడి వాహనాలు అక్కడే..

గంగానమ్మపేటలో శనివారం మధ్యాహ్నం 1:20 గంటల నుంచి 2 గంటల వరకు ఎక్కడి వాహనాలు అక్కడే నిలవడంతో చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నడిరోడ్డుపై పశువులు పడుకోవడం, ఎదురెదురుగా భారీ వాహనాలు రావడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ మార్గంలో నిత్యం ఇదే పరిస్థితి ఎదురవుతున్నా.. అటు పోలీస్, ఇటు పురపాలక విభాగాల పర్యవేక్షణ ఏమాత్రం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

రహదారి పనులు ప్రారంభం

ఈనాడు కథనానికి స్పందన

పొన్నూరు, న్యూస్‌టుడే: గుంటూరు-బాపట్ల ప్రధాన రహదారిలో చింతలపూడి, ములుకుదురు గ్రామాల్లో రహదారి గోతులమయంగా మారింది. మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.40 లక్షల నిధులు మంజూరు చేసినా.. మరమ్మతులు నిర్వహించడం లేదని ఈ నెల 2వ తేదీన 'గుంతల చింత.. తీరేదెన్నడు?' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో రోడ్డు భవనాల శాఖాధికారులు స్పందించి రహదారి పనులకు మరమ్మతులు ప్రారంభించారు

చింతలపూడి దారికి మరమ్మతులు చేస్తూ..

గణపతికి లక్ష గరికలతో పూజలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కార్తిక మాసం ఉత్పన్న ఏకాదశి సందర్భంగా రత్నగర్భ గణపతికి లక్ష గరికలతో పూజలు చేసిన భక్తుల కోరికలు నెరవేరుతాయని పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి పేర్కొన్నారు. శనివారం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలోని గీతా మందిరంలో గణపతి పూజ నిర్వహించారు. పెనుగొండ వెంకటేశ్వరరావు, ప్రమీలారాణి, రమణయ్య పాల్గొన్నారు.

ఉత్పన్న ఏకాదశి విశిష్టత వివరిస్తున్న పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి

నయనానందకరం.. కార్తిక దీపోత్సవం

అమ్మవారి చిత్రం చుట్టూ దీపాలు వెలిగించిన భక్తులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: రామలింగేశ్వరపేట దుర్గాపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవం నేత్రపర్వంగా సాగింది. అమ్మవారి, శివలింగం, నందీశ్వరుని ఆకృతిలో గీసిన చిత్రాల వద్ద భక్తులు దీపాలు వెలిగించారు.

వైభవంగా ధ్వజ పునఃప్రతిష్ఠ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం ఎరుకలపూడిలోని రామాలయంలో సీతారామచంద్ర స్వామి వారి ధ్వజ పునఃప్రతిష్ఠ వేడుకలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం స్వామివారి ఊరేగింపుతో మొదలైన వేడుకలు శనివారం హోమాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలతో ముగిశాయి. ముళ్లపూడి రంగయ్య, ఇతర ప్రతినిధులు పర్యవేక్షించారు.

వేడుకగా సత్యనారాయణస్వామి వ్రతం

వ్రతంలో భక్తులు

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధి సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని శనివారం అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈవో గద్దె అమరనాథ్ దంపతులు, 122 దంపతులు వ్రత పూజలో పాల్గొన్నారు. ఆలయ ఛైర్మన్ గుంటూరు మోహన్ శ్రీనివాసగుప్తా తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని, న్యూస్‌టుడే: వడ్లమూడిలోని బాలకోటేశ్వరస్వామి (క్వారీ) దేవస్థానంలో శనివారం రాత్రి సామూహిక సత్యనారాయణస్వామి వత్రం వైభవంగా నిర్వహించినట్లు ఈవో బి.నరసింహారావు చెప్పారు.

1008 మంది మహిళలతో దీపోత్సవం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సనాతన ధర్మం విశిష్టతను భక్తులు తెలుసుకోవాలని శరణాగతి గోష్ఠి పీఠాధిపతి నరేంద్ర రామానుజదాసస్వామి పేర్కొన్నారు. హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిర్వహించిన దీపోత్సవంలో ఆయన పాల్గొన్నారు. 1008 మంది మహిళలు దీపాలతో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి బయల్దేరి పాతశివాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు.

కార్తిక దీపాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళలు

సహకార ఉద్యమ స్ఫూర్తితో సేవలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సహకార ఉద్యమ స్ఫూర్తితో తెనాలి సహకార అర్బన్ బ్యాంకును స్థాపించి ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు ఛైర్మన్ మంగమూరి హరిప్రసాదరావు పేర్కొన్నారు. ఆయన శనివారం బ్యాంకులో నిర్వహించిన వారోత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. సహాయ సహకార అధికారి సీహెచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయలక్ష్మి

సామాజిక పరిశుభ్రతపై అవగాహన

తెనాలి: ప్రచార ప్రదర్శనలో ఎంపీడీవో దీప్తి, సర్పంచి రాకేష్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: బహిరంగ మలమూత్ర విసర్జన చేయొద్దని.. చేతులు శుభ్రం చేసుకుని ఆహార పదార్థాలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు సూచించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం స్థానిక జేఎంజే కళాశాలలో వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంహెచ్‌వో ఏసుబాబు ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పలు వార్డుల్లో హోం కంపోస్టు తయారీని పరిశీలించి పలు సూచనలు చేశారు.

ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్ రామఅప్పలనాయుడు, ఎంహెచ్‌వో ఏసుబాబు

వ్యక్తిగత శుభ్రతలో భాగస్వాములు కావాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: వ్యక్తిగత శుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పురపాలక సంఘ కమిషనర్ ఎం.రమేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం పట్టణ పరిధి నేతాజీనగర్‌లోని పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు.

మాట్లాడుతున్న కమిషనర్ ఎం.రమేష్‌బాబు.

ధాన్యం కొనుగోలుకు సిద్ధమవ్వండి

మాట్లాడుతున్న తహసీల్దార్

కొల్లిపర, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలుకు సంసిద్ధం కావాలని తహసీల్దార్ జి.సిద్ధార్థ అధికారులను ఆదేశించారు. శనివారం కొల్లిపర తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ సచివాలయం, వ్యవసాయశాఖ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. యాప్ వినియోగం, ధాన్యం నాణ్యతా ప్రమాణాలు, గోతాల లభ్యత, కొనుగోలు, రవాణా, జీపీఎస్ వినియోగం తదితర అంశాలపై చర్చించారు. రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఏఎస్‌వో మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరంపై దాడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కొలకలూరు పొలాల్లో కోడి పందేలు జరుగుతున్నాయనే సమాచారంతో తెనాలి గ్రామీణ పోలీసులు శనివారం దాడి చేశారు. పోలీసుల రాకను గుర్తించి కోళ్లతో సహా కొంత మంది పారిపోయారు. ఘటనా స్థలిలో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. నిర్వాహకుడైన ఐతానగర్ వాసి, కోళ్లకు కత్తులు కట్టిన అంగలకుదురు వాసిపై కేసు నమోదు చేశారు.

వ్యభిచార ముఠాను పట్టుకున్న పోలీసులు

నంబూరు(పెదకాకాని), న్యూస్‌టుడే: నంబూరులో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పట్టుకున్నట్లు సీఐ నారాయణస్వామి శనివారం తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. గ్రామంలోని విజయభాస్కర్ నగర్‌లోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చింది. పోలీసులు వెళ్లి ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులను అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

Bank of India
Relationship beyond banking

బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోన్, కార్పొరేట్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, #31-23-1ఎ, పి.వి.ఆర్. కాంప్లెక్స్, 1వ అంతస్తు, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ, ఎ.పి.-520004, ఫోన్: 0866-2467762. e-mail: Vijayawada.csd@bankofindia.bank.in

చెంచుపేట బ్రాంచ్ నూతన ప్రాంగణములో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్, లాన్ మరియు ఎసి పనుల కొరకు టెండరు

బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెంచుపేట బ్రాంచి నూతన ప్రాంగణములో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్, లాన్ మరియు ఎసి పనులకి టెండర్లను ఆహ్వానిస్తుంది. వివరణాత్మక నోటిఫికేషన్ మా వెబ్‌సైట్ www.bankofindia.bank.in లో అందుబాటులో ఉన్నది. అప్లికేషన్స్ సమర్పించడానికి చివరితేదీ: 24.11.2025. ఏదైనా సవరణ / అనుబంధం / నోటిఫికేషన్ ఉంటే, అవి వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడతాయి.

సం/- జోనల్ మేనేజర్, విజయవాడ జోన్

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వింజనంపాడు ఎస్సీ కాలనీ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను సర్పంచి నార్నె రాజ్యలక్ష్మి శనివారం పూడ్పించారు. 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా స్థానికులు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా స్పందించి ఈ చర్యలు తీసుకున్నారు.

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణ పరిధిలోని రత్నాలచెరువు (21 వ వార్డు 12వ సచివాలయం) ప్రధాన రహదారి వెంబడి ముళ్ల చెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. సమస్యను 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన కొమ్మలను కార్మికులతో కొట్టించారు.

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: ? లేమల్లెపాడులో తాగునీటి చెరువు కట్టపై గడ్డి విపరీతంగా పెరిగింది. దీని వల్ల ఈగలు, దోమలు, విష సర్పాలు సంచరిస్తున్నాయి. **- సుబ్బారావు**
✔ గడ్డి నివారణ మందు కట్టలపై పిచికారీ చేయిస్తాం.
- పాతూరి శివపార్వతి, సర్పంచి,

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ చొరవతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను తెదేపా నాయకులు శనివారం పంపిణీ చేశారు. అనారోగ్యానికి గురై చికిత్స పొందిన 13వ వార్డుకు చెందిన హుస్సేన్‌పీరా రూ.1.50,906, 17వ వార్డుకు చెందిన కోరుకొండ చైతన్య రూ.40,360, 18వ వార్డుకు చెందిన దుర్గాప్రసాద్‌కు రూ.31,175 విలువైన నగదు చెక్కులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో తాడేపల్లి తెదేపా అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, మాజీ అధ్యక్షుడు ఇట్టా పెంచలయ్య, మాజీ కౌన్సిలర్లు ఇట్టా భాస్కర్, కాటాబత్తుని నిర్మల తదితరులు అందజేశారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం

మంగళగిరి: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతు బజారు వద్ద పర్యావరణ పరిరక్షణ కోరుతూ వినియోగదారుల సౌకర్యార్థం వస్త్ర చేతి సంచులను మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ ఆవిష్కరించారు. ఈ మేరకు యార్డులో ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ ట్రాష్ బిన్ మిషన్‌ను ఆయన ప్రారంభించారు. రూ.5 లేదా రూ.10 విసిరితే వేయడం ద్వారా సంచి అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. నగరపాలక కమిషనర్ అలీంబాషా, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర సంచులు విడుదల చేస్తున్న జవ్వాది కిరణ్‌చంద్, అధికారులు

విద్యాభివృద్ధికి చేయూత

ఈమని(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఈమని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు, విద్యార్థులకు దాత లోకం పూర్ణచంద్రరావు శనివారం ప్రోత్సాహకాలు అందజేశారు. స్కూలులోని కంప్యూటర్ ల్యాబ్ కోసం 10 కుర్చీలను ప్రధానోపాధ్యాయిని ఎ.ఝాన్సీవాణికి అందజేశారు. జిల్లా స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన ముగ్గురు బాలికలకు, రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారిణికి బహుమతులు అందజేశారు.

అరుస్తూ.. కరుస్తూ..

గ్రామాల్లో బెంబేలెత్తిస్తున్న వీధి కుక్కలు

మేడికొండూరు, తాడికొండ, తుళ్లూరు, న్యూస్‌టుడే: తాడికొండ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా గుంపులుగా తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పిల్లలు, పెద్దలపై దాడికి దిగుతున్నాయి. వాటిని నియంత్రించడంలో స్థానిక సంస్థలు చేతులెత్తేస్తున్నాయి. శునకాల్లో సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు చాలా చోట్ల నిలిచిపోయాయి. దీంతో వాటి సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. దాడులు చేసి గాయపరిచినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేస్తున్నారు కానీ మిగిలిన రోజుల్లో వాటి గురించి ఆలోచించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ఉన్న కుక్కల సమస్యపై ప్రభుత్వాలకు పలు ఆదేశాలు జారీ చేసింది. విద్యా సంస్థలు, బస్సు, రైల్వే స్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఆసుపత్రులు, జనసమ్మర్ద బహిరంగ ప్రదేశం తదితర చోట్ల వీధి శునకాలు సంచరించకుండా చూడాలని సూచనలు చేసింది.

• కుక్క కరిచినప్పుడు తక్షణమే సబ్బు నీటితో గాయాన్ని కడగాలి. వెంటనే దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి వెళ్లి యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్(ఏఆర్‌వీ), ధనుర్వాతం రాకుండా టీటీ ఇంజెక్షన్లు చేయించుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

తాడికొండలో గుంపుగా సంచరిస్తూ..

ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఆసుపత్రుల పరిధిలో కుక్క కాటు కేసులు ఇలా..

మండలం	శునకాలు	కేసులు
మేడికొండూరు	600	425
ఫిరంగిపురం	700	178
తాడికొండ	780	220
తుళ్లూరు	985	52

పూర్వ విద్యార్థులకు జ్ఞాపికల బహూకరణ

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించి వివిధ స్థాయిల్లో ఉన్న పూర్వ విద్యార్థులకు శనివారం జ్ఞాపికలను బహూకరించారు. పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ శ్రీకావ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్వ విద్యార్థులను సత్కరించారు. విద్యార్థి దశ నుంచి పలు కంపెనీలకు అధిపతులుగా ఎదగడం ఎంతో గర్వంగా ఉందని పలువురు ఆచార్యులు అన్నారు. ఉపకులపతి డాక్టర్ పార్థసారథివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో ఉద్రిక్తత

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ గ్రామంలోని అక్కదేవత చెరువు భూమిలో ఇరువర్గాలు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలు గ్రామంలో వివాదాలకు తెరతీస్తున్నాయి. ఇటీవల ఆ స్థలంలో అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను శనివారం ఓ వర్గానికి చెందిన వారు తొలగించి నిర్మాణ పనులు చేపట్టడంతో ఉద్రిక్తతకు దారితీసింది. సమాచారం అందుకున్న ఈవోపీఆర్డీ అక్కడకు చేరుకుని పనులు నిలిపివేయాలని కోరినా ఫలితం లేకపోయింది. చెరువు కట్టపై ఉన్న ఇతర నిర్మాణాలను కూడా కూల్చివేస్తే తాము కూడా పనులు నిలిపివేస్తామని మొండికేశారు. దీంతో సీఐ వాసు రంగంలోకి దిగి ఉన్నతాధికారులకు సమాచారమిచ్చి ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ బలగాలను కాపలాగా ఉంచారు.

డిసెంబరు 10న లలిత కళా ఉత్సవం

గుంటూరు పశ్చిమ: లలిత కళలను ప్రోత్సహించడం కోసం బాలకుటీర్ ఆధ్వర్యంలో డిసెంబర్ 10న లలిత కళా ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ మంగాదేవి తెలిపారు. సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రభావతి స్మృతి దినోత్సవం సందర్భంగా లలితకళల్లో ప్రతిభావంతులైన బాలలు, సృజనకర్తలు, బాల సేవా తత్పరులు, మహిళాభ్యున్నతికి విశేష సేవలందిస్తున్న మహిళలకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలు గాత్రం, వాద్య సంగీతంలో వ్యక్తిగతం, బృందంగా ఉంటాయని, వాటితోపాటు చిత్రలేఖనం, కథ, కవిత, లేఖా రచనల్లో పోటీలు ఉంటాయని ఆమె తెలిపారు. వివరాలకు 0863-2232405 నంబరులో సంప్రదించాలన్నారు.

దుగ్గిరాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో..

స్వచ్ఛాంధ్ర సాకారానికి కృషి చేద్దాం

దుగ్గిరాల, పెదనందిపాడు, కాకుమాను: స్వచ్ఛ ఆంధ్రకు కట్టుబడి ఉంటామని ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు శనివారం ప్రతిజ్ఞ చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సర్పంచి బాణావత్ కుమారి, ఎంపీపీ షేక్ జబీన్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ [illegible] రాణి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవోలు శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. పెదనందిపాడులో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపల్ వీర రామయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి పాతూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కాకుమాను మండలం పాండ్రపాడులో ఎంపీడీవో యుగంధర్, డిప్యూటీ ఎంపీడీవో రమేష్ అవగాహన కల్పించారు.

పాండ్రపాడులో మాట్లాడుతున్న ఎంపీడీవో యుగంధర్

గ్రంథాలయాల్ని సద్వినియోగం చేసుకోండి

ఫిరంగిపురం : పుస్తకపఠనంలో విద్యార్థులు

దుగ్గిరాల, మేడికొండూరు, ఫిరంగిపురం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం దుగ్గిరాలలో ఎంపీపీ షేక్ జబీన్, గ్రంథపాలకులు బి.జ్యోతి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. మేడికొండూరు గ్రంథాలయ అధికారిణి సుధారాణి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన జరిగింది. ఫిరంగిపురం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. బాలలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

మేడికొండూరులో..

దుగ్గిరాలలో ఎంపీపీ జబీన్ ఆధ్వర్యంలో..

పీ4 పనుల్లో జాప్యం చేస్తే సహించం

తాడికొండ, న్యూస్‌టుడే: ఇరిగేషన్ చెరువులు, కాలువలు అభివృద్ధి చేసి రైతులకు సాగు నీటిని అందించాలని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఆదేశించారు. తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో ఇరిగేషన్, ఎన్ఎస్పీ కాలువలు, ఆర్అండ్‌బీ, పీ4 అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 పై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఆయా పనుల్లో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని హెచ్చరించారు. సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే విధుల నుంచి తొలగించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. నాగార్జున సాగర్ కుడి కాలువ పరిధిలో ఉన్న బండారుపల్లి, నరుకుళ్లపాడు, పచ్చలతాడిపర్రు మేజర్ కాలువల ద్వారా రైతులకు సాగు నీటిని అందించాలని తెలిపారు. ఆర్అండ్‌బీ రహదారుల మరమ్మతులు, కంతేరు ఎర్రవాగు వంతెన, లాం కొండవీటి వాగు వంతెనపై బ్రిడ్జి నిర్మాణాల నివేదికలను రూపొందించాలన్నారు. తాడికొండ తహసీల్దార్ మెహర్ కుమార్, ఎంపీడీవో సమతావాణి, పీ4 బీసీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ యడ్లపల్లి సాంబశివరావు, నీటి సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి మధుసూదనరావు, సంగం డెయిరీ డైరెక్టర్ కుచ్చెర్ల శివరామయ్య పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థినుల ప్రతిభ

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ఇటీవల తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న 92 మంది విద్యార్థినులు ఇన్ఫోసిస్ సంస్థలో ఉద్యోగాలు సాధించినట్లు ఆ కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి శేఖర్‌లు శనివారం తెలిపారు. ప్రిన్సిపల్ పి.బాబు, సంచాలకులు హరిబాబు, ఉపాధికల్పన అధికారి చంద్రశేఖరరెడ్డిలు ఎంపికైన వారిని అభినందించారు.

ఉద్యోగాలు పొందిన వారితో యాజమాన్యం, అధ్యాపకులు

బాలికలు.. యోగాలో మెరికలు

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ మండలం రావెల గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు యోగాసనాలతో అబ్బుర పరుస్తున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధించారు.

• ఇంటర్ చదువుతున్న మక్కెల అక్షయ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2023 జరిగిన పోటీల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానం దక్కించుకుంది. 2024లో అదే టోర్నీలో బంగారు పతకం సాధించింది. ఇటీవల తిరుమలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిలిచి.. డిసెంబర్ 27న రాంచీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. యోగా శిక్షకురాలిగా స్థిరపడాలనేది తన లక్ష్యమని ఈ బాలిక చెబుతోంది.

• ఇంటర్ విద్యార్థిని బొంతా అనూష స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 2023 యోగా పోటీలలో మొదటి స్థానం దక్కించుకుంది. 2024లో గోల్డ్ మెడల్ సంపాదించింది. తిరుమలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటి రాంచీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమవుతోంది. ఉపాధ్యాయులు, శిక్షకుల ప్రోత్సాహంతోనే యోగాలో రాణిస్తున్నానని ఆమె చెబుతోంది.

ఆరోగ్యకర సమాజానికి కృషి

తుళ్లూరు, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని తయారు చేయవచ్చని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. మల్కాపురంలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీగా ఇంటింటికి తిరిగి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగు నీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్థానికులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మందడం ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యా బోధనపై ఆరా తీశారు. మరుగుదొడ్లను పరిశీలించి పాడైపోయిన వస్తువులను వెంటనే బాగు చేయించాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. కూటమి నాయకులు ధనేకుల వెంకట సుబ్బారావు, యర్రగోపు నాగరాజు, కంతేటి బ్రహ్మయ్య, ఎంపీడీవో కె.శిల్ప, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిద్దలూరు ఆలయంలో చోరీకి పాల్పడిన వ్యక్తుల అరెస్టు

ప్రధాన నిందితుడిపై యాభై కేసులు

గిద్దలూరు పట్టణం: గిద్దలూరు - రాచర్ల రహదారిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన చోరీ కేసులో ప్రధాన నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు మార్కాపురం డీఎస్పీ నాగరాజు తెలిపారు. ఆయన శనివారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వివరాలు తెలిపారు. గుంటూరు జిల్లా అంకిరెడ్డిపాలేనికి చెందిన పాత నేరస్థుడు వడ్డమాను శివారెడ్డి జైలు నుంచి విడుదలై గత నెల 23న ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు - రాచర్ల రహదారిలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు వచ్చి తాళం పగులగొట్టి పది కేజీల వెండి నగలు చోరీ చేశాడు. అనంతరం ఆ వెండి నగలతో పాటు వాటిని కరిగించే యంత్రాన్ని గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన జెట్టిబోయిన ప్రవీణ్, జెట్టిబోయిన ప్రదీప్‌లకు అందజేశాడు. వారు వెంటనే ఆ నగలలో కొన్నింటిని కరిగించారు. ఈ కేసు ఛేదించేందుకు ఒంగోలు సీసీఎస్ సీఐ సుధాకర్, ట్రాఫిక్ సీఐ జగదీష్, గిద్దలూరు సీఐ సురేష్ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు శివారెడ్డి కొత్తపల్లె వద్ద ఉండగా, అతని చరవాణి సిగ్నల్ ఆధారంగా పోలీసులు గుర్తించారు. సీఐ సురేష్ శనివారం సాయంత్రం సిబ్బందితో పాటు దాడిచేసి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జెట్టిబోయిన ప్రవీణ్, ప్రదీప్‌లను కూడా అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 8 కేజీల వెండి నగలు, 3 చరవాణులు, వెండిని కరిగించే యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు శివారెడ్డిపై తాడేపల్లి, పాతగుంటూరు, చీరాల, పత్తిపాడు, బాపట్ల, రేపల్లె, మేదరమెట్ల, బద్వేలు, రాచర్ల తదితర ప్రాంతాల్లో దాదాపు 50 కేసులు నమోదై ఉన్నాయని డీఎస్పీ నాగరాజు తెలిపారు. సమావేశంలో గిద్దలూరు సీఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టపగలే ఇళ్లను దోచేశారు!

మేడికొండూరు: మేడికొండూరు మండలంలో ఒకే రోజు పట్ట పగలు రెండు చోట్ల చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని సిరిపురానికి చెందిన మేకల రత్తయ్య కుటుంబికులు వ్యవసాయం చేస్తుంటారు. పని నిమిత్తం ఇంటికి తాళం వేసి అందరూ పొలం వెళ్లారు. మధ్యాహ్నం వచ్చి చూడగా ఇంటి తాళం పగలకొట్టి బీరువా తెరిచి ఉంది. చూడగా రూ.55 వేలు నగదు, రెండు వెండి పట్టీలు, రెండు జతలు బంగారం చెవి పోగులు, ఒక ఉంగరం మాయమైందని గుర్తించారు. పేరేచర్లకు చెందిన దావల మాణిక్యరావు, అతడి భార్య ఒక ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తుంటారు. ఇంటికి తాళం వేసి దంపతులు ఇద్దరూ పనికి వెళ్లారు. మధ్యాహ్నం మాణిక్యరావు తిరిగి ఇంటికి వచ్చి చూడగా బంగారం వస్తువులు మాయమయ్యాయి. వాటి విలువ రూ.1.55 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. చోరీ జరిగిన రెండు ప్రాంతాలను పోలీసులు, నిపుణులు పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. బాధితులు రత్తయ్య, మాణిక్యరావు ఇద్దరూ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వర్సిటీ భవనంపై నుంచి దూకిన విద్యార్థిని

నెట్‌పై పడడంతో తప్పిన ప్రమాదం

గుంటూరు: యూనివర్సిటీ భవనంపై ఓ విద్యార్థిని దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజధాని పరిధిలోని ఓ యూనివర్సిటీలో విజయవాడకు చెందిన విద్యార్థిని బ్యాచ్‌లర్ డిగ్రీ చదువుతోంది. శుక్రవారం సాయంత్రం 2.30 నుంచి 3 గంటల మధ్యలో వర్సిటీ భవనంలోని నాలుగో అంతస్తు నుంచి కిందికి దూకింది. ఈ క్రమంలో ఫ్లోర్‌కు.. ఫ్లోర్‌కు మధ్య ఉన్న నెట్‌లో పడటంతో ఆమెకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆమెను సురక్షితంగా కిందకి దింపి వర్సిటీ యాజమాన్యం తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, విద్యార్థిని అలా చేయడానికి కారణాలు తెలియాల్సి ఉంది.

మనస్తాపంతో వృద్ధురాలి ఆత్మహత్య

మేడికొండూరు: అనారోగ్య సమస్యలు తట్టుకోలేక ఓ వృద్ధురాలు బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం పాటిబండ్ల చెందిన వృద్ధ దంపతులు గేరా థామస్, మరియమ్మ(74) కొన్నాళ్ల కిందట సిరిపురం వచ్చారు. కూతురు నక్షత్రం ఇంట్లో నివాసం ఉంటున్నారు. మరియమ్మ గత 25 ఏళ్లుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధ పడుతోంది. శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషద్రావకం తాగింది. గమనించిన బంధువులు గుంటూరు సర్వజనాసుపత్రి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మరియమ్మ మృతి చెందింది. కూమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉద్యానం..అధ్వానం

బేతపూడి గ్రామంలోని బాపూజీ నగర్ చిల్డ్రన్స్ పార్కు అధ్వానంగా మారింది. ప్రస్తుతం ఇది ఆకతాయిలకు అడ్డాగా మారింది. రాత్రి వేళలో మద్యం తాగుతూ ప్రాంగణాన్ని అపరిశుభ్రంగా మారుస్తూ.. ఆట వస్తువులు, బల్లలను ధ్వంసం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒంటరిగా మహిళలు ఇటుగా రాకపోకలు సాగించాలంటేనే భయాందోళనలకు గురవుతున్నారు. గతంలోనూ ఈ ప్రాంతంలో గంజాయి తాగుతున్నవారిని పోలీసులు పట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, మంగళగిరి**

పిచ్చి మొక్కలతో చిల్డ్రన్స్ పార్కు

రాకపోకలకు అడ్డంకి

మండలంలోని పేరేచర్ల కూడలిలో పోలీసులు ఏర్పాటు చేసిన అవుట్ పోస్టు రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రాత్రి వేళలో దాన్ని గమనించక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పోలీసులు స్పందించి సరి చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు
-మేడికొండూరు, న్యూస్‌టుడే

విద్యుత్తు విజిలెన్స్ అధికారుల దాడులు

కాకుమాను: విద్యుత్తు అనధికారంగా వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఈఈ ఎస్.ఏ కరీమ్ అన్నారు. మండలంలోని కొమ్మూరు, బోడిపాలెం, గరికపాడు, గార్లపాడు, పెదపాలెం, తిక్కిరాజుపాలెం, వల్లూరు గ్రామాలలో శనివారం విద్యుత్తు శాఖ సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేశారని చెప్పారు. ఈ తనిఖీలలో 114 మంది సిబ్బంది 38 బృందాలుగా ఏర్పడి 3003 సర్వీసులు తనిఖీ జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ కారణాలతో విద్యుత్తు చౌర్యం, అదనపు లోడు వినియోగంపై 45 మంది నుంచి రూ. 2.05 లక్షలు అపరాధ రుసుము వసూలు చేసినట్లు వారు వెల్లడించారు. గుంటూరు పర్యవేక్షక ఇంజనీరు సీఎచ్ రమేష్ ఆధ్వర్యంలో తనిఖీలు చేసినట్లు చెప్పారు. డీఈఈలు వెంకటేశ్వరరావు,మల్లిఖార్జునప్రసాద్, రవికుమార్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న విజిలెన్స్ ఈఈ కరీమ్, తదితరులు

జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటాలి

ఏటీ అగ్రహారం: ఈనెల 18 నుంచి 23 వరకు జరగనున్న జాతీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనబోతున్న ముట్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి పవన్‌దుర్గ, గైడ్ టీచర్ రామాంజనేయులును జిల్లా విద్యాశాఖాధికారిణి రేణుక తన కార్యాలయంలో శనివారం అభినందించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ రాష్ట్రం నుంచి జాతీయ సైన్స్ ప్రదర్శనకు 8 ప్రాజెక్టులను ఎంపిక చేయగా, అందులో ఒకటి జిల్లాకు సంబంధించినది కావడం గర్వకారణమన్నారు. ఎంపికైన సోలార్ స్మార్ట్ హెల్మెట్ ప్రాజెక్టు గురించి వివరాలను విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. జాతీయ ప్రదర్శనలో కూడా మంచి ప్రతిభ కనబరిచి విజయంతో తిరిగి రావాలని కోరారు. గుంటూరు ఉప విద్యాశాఖాధికారి జి.ఏసురత్నం, జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా, విద్యార్థి తండ్రి శివకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థి పవన్‌దుర్గను అభినందిస్తున్న డీఈవో రేణుక

ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి

ప్రత్తిపాడు (కాకుమాను): ప్రత్తిపాడు నుంచి పాతమల్లాయపాలెం వెళ్లే రహదారిలో ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఈదర శంకర్ రెడ్డి(45) ప్రత్తిపాడు నుంచి పాతమల్లాయపాలేనికి ట్రాక్టర్‌లో శనగ విత్తనాల బస్తాలు తీసుకుని వెళ్తున్నాడు. రహదారిలో వినాయకుడి ఆలయం వద్ద ఉన్న చప్టాలో ట్రాక్టర్ అదుపు తప్పింది. దీంతో అక్కడ ఉన్న కాల్వలోకి పడిపోయింది. దీంతో రైతు ఊపిరి అందక అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు క్రేన్ సహాయంతో ట్రాక్టర్‌ను, మృతదేహాన్ని బయటకు తీశారు. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం

పెదనందిపాడు: పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధే తమ ధ్యేయమని అప్పన్న జడ్పీహెచ్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ (పెదనందిపాడు) ఎన్ఆర్ఐ విభాగ అధ్యక్షుడు ఆళ్ల వెంకట్ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన అసోసియేషన్, విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లి నైపుణ్యాలు సాధించాలని సూచించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శివరామకృష్ణయ్య, కార్యదర్శి అప్పారావులు మాట్లాడుతూ పాఠశాల పూర్వ భవనాన్ని మరమ్మతులు చేసేందుకు ఎన్ఆర్ఐలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సైకిల్ షెడ్ నిర్మాణం కూడా త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. ఎంఈవో రమేష్‌బాబు ఆ సంఘం సేవలను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి వెంకట్ ఎన్ఆర్ఐ శాఖ తరఫున రూ. 2 లక్షలు అందించారు. ఆయన్ను అసోసియేషన్ నాయకులు, సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆర్థిక కార్యదర్శి జవహర్‌రాణి, సభ్యులు హనుమంతరావు, నాగరాజు, విజయ భాస్కరరావు, కేఈ సాయిప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఒకేషనల్ రోబోటిక్ విభాగ ఉపాధ్యాయురాలు లిల్లీ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌ను సన్మానిస్తున్న నాయకులు, సభ్యులు

కౌలు రైతులను ఆదుకోవాలి

పెదనందిపాడు: ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలని కౌలు రైతుల సంఘ జిల్లా సహాయ కార్యదర్శి రామారావు అన్నారు. పాలపర్రులో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ తో పాటు పంట రుణాలు మంజూరు చేయాలన్నారు. ❖ మండల కౌలు రైతు సంఘ అధ్యక్షుడుగా ఎన్.శ్రీను, కార్యదర్శిగా మొగలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే ఊరుకోం

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో చిన్నరావూరి రెవెన్యూలో సర్వే నంబరు 328పి డొంక రోడ్డు, జగ్గడిగుంటపాలెం పంచాయతీలో 3.20 ఎకరాలు, కృష్ణాజిల్లా బాపులపాడు మండలం కనుమోలు గ్రామంలోని సర్వే.నం 525పీలో 80 సెంట్లు, గుడివాడ మండలం బిల్లపాడు గ్రామ పంచాయతీ, చిన ఎరుకపాడులో 4.9 ఎకరాలు, ఫిరంగిపురం మండలం అమీనాబాద్‌లో డి.నంబరు 149/పీలో 4.09 ఎకరాల్లో వేసిన లేఅవుట్‌లను సీఆర్డీఏ అధికారులు ధ్వంసం చేశారు. అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విత్తన శుద్ధితో తెగుళ్లకు అడ్డుకట్ట

తుళ్లూరు, న్యూస్‌టుడే: రబీ పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై ఆదివారం పెదపరిమిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లాం వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.మనోజ్ మండల వ్యయసాయ అధికారిణి పి.సంధ్యారాణి, మంగళగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు టి.శ్రీనివాసరావులు హాజరై రైతులకు పలు సూచనలు అందించారు. మినుములో రైజోబియం, శనగలో ట్రైకో డెర్మా విరిడితో విత్తన శుద్ధి చేయటం వల్ల తెగుళ్ల నుంచి పంటను కాపాడుకోచ్చన్నారు.

బిర్సా ముండా జయంతి

ఫిరంగిపురం: స్వాతంత్ర్య సమర యోధుడు, ఆదివాసీ నాయకుడు బిర్సా ముండా జయంతిని వేమవరం ఎంపీపీ పాఠశాలలో శనివారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మిలినేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించి బిర్సా గొప్ప వ్యక్తిగా నిలిచారన్నారు. గ్రామ కార్యదర్శి శౌరీ, ఉపాధ్యాయుడు కమల మోహన్, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ సుబ్బయ్య పాల్గొన్నారు.



(c) eenadu

గుంటూరు తూర్పు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 28, వంగ 47, బెండ 45, పచ్చిమిర్చి 39, కాకర 54, క్యారెట్ 70, క్యాబేజీ 30, బీర 40, దొండ 56, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు 64, దోస 27, పొట్ల 40, చామదుంప 25, మునగ 8, గోంగూర 12, తోటకూర 20, చుక్కకూర 20, కొత్తిమీర 30, బీట్‌రూట్ 44, కీర 29, క్యాప్సికం 65, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 65, సొర 32, అరటి 7. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

? బాలాజీనగర్ నుంచి రాజీవ్‌గృహకల్ప సముదాయానికి వెళ్లే దారిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. - **కిషోర్, మారుతినగర్**

✔ చర్యలు తీసుకుంటాం. - **రవీంద్ర- ట్రాఫిక్ ఎస్.ఐ.**

? కొండయ్యకాలనీలో సైడు కాలువల్లో వ్యర్థాల్ని తొలగించటం లేదు. బయటకు రాలేకపోతున్నాం. - **కోటి, బాలాజీనగర్**

✔ వ్యర్థాలను తొలగించి, బ్లీచింగ్ చల్లుతాం. **-రత్నం, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? పట్నంబజారు పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యాపారులు తగ్గించిన జీఎస్టీ ధరల పట్టికలను ఏర్పాటు లేదు. **-శ్రీను, కొత్తపేట**

✔ వ్యాపారవర్గాలవారు దుకాణాల ఎదుట తగ్గించిన జీఎస్టీ ధరల పట్టిక బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.
-గీతా మాధురి, జాయింట్ కమిషనర్, వాణిజ్యపన్నులశాఖ

? ఏలూరుబజారులో కొందరు స్వీట్స్ తయారీదార్లు బాక్స్‌లతో కలిసి స్వీట్స్ తూకం వేస్తున్నారు. వినియోగదారులు నష్టపోతున్నారు. - **సుధాకర్, ఆనందపేట**

✔ బాక్స్‌లు లేకుండా స్వీట్స్ వరకు తూకం వేసి, ఆ తరువాత ప్యాకింగ్ చేయాలి. నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తాం. - **సునీల్‌రాజు, తూనికలు, కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్**

– న్యూస్‌టుడే, పట్నంబజారు

మూడు రైళ్లు.. ముప్పావుగంట పడిగాపులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే

❖ రైల్వేగేటు మూసేయడంతో భారీగా నిలిచిన వాహనాలు

కొత్తపేట రహదారిలో బారులుతీరిన వాహనాలు

నెహ్రూనగర్ వెళ్లే మార్గంలో....

రైలు గేటు వేస్తే ఐదు, పది నిమిషాల్లో తీస్తారని అందరూ ఆశగా ఎదురుచూశారు. ఒకటి కాదు, రెండు కాదు మూడు రైళ్లు పట్టాలపై అటూ... వెళ్లాయే తప్ప గేటు మాత్రం తీయకపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి నెహ్రూనగర్ రైలుగేటు వద్ద ఈ పరిస్థితి ఏర్పడింది. గేటును ముప్పావు గంట వరకు తీయకపోవడంతో ఆసుపత్రులు, అత్యవసర పనుల మీద వెళ్లాల్సిన వారు నరకయాతన అనుభవించారు. వారాంతంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి ఇళ్లకు తిరుగు పయనమైనవాళ్లు రైలుగేటు వద్ద పడిగాపులు పడాల్సి రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు నుంచి తెనాలి మార్గంలో రైళ్లు వెళుతున్నాయి..వస్తున్నాయి కాని గేటు తీయలేదు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, కొత్తపేట, నాజ్‌కూడలి, రాజాగారితోట, బొంగరాలబీడు, గుంటూరువారితోట, బుచ్చయ్యతోట, నెహ్రూనగర్, సీతానగర్, రాజీవ్‌గాంధీనగర్, చేనేతకాలనీ, వెంకటాద్రిపేట, మోతీలాల్ పరిసర ప్రాంతాలకు చెందిన వేలాదిమంది ఈ రైలుగేటు మీదుగా ప్రయాణిస్తుంటారు. అంతటి ప్రధానమైన మార్గంలో రైలు గేటు వేసి ముప్పావు గంట వరకు తీయకపోవడంతో నెహ్రూనగర్, కొత్తపేట వైపు కిలోమీటర్లకొద్దీ వాహనాలు బారులు తీరాయి. గేటు తీశాక ట్రాఫిక్ జామ్ అవడంతో మరో అరగంటకుపైగా యాతన పడాల్సి వచ్చింది. జ్వరంతో బాధపడుతున్న శ్రీనివాసరావు అనే వాహనచోదకుడు నీరసంతో పడిపోవడంతో అక్కడి వాళ్లు సపర్యలు చేసి ఆటోలో ఇంటికి పంపించాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు. కంటి సమస్యతో బాధపడుతున్న నాగలక్ష్మి ఆసుపత్రికి బయలుదేరి ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడాల్సి వచ్చిందని వాపోయారు.

విద్యార్థులు కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలి

వ్యాస రచన పోటీల్లో విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఎన్.లక్ష్మీ సుభద్ర

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడేతత్వాన్ని అలవర్చుకొని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని గుంటూరు చలమయ్య, సాధు సుబ్రమణ్యం జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఎన్.లక్ష్మీ సుభద్ర అన్నారు. సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య, సాధు సుబ్రమణ్యం జూనియర్ కాలేజీలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో మెరుగైన భారతదేశాన్ని నిర్మించటంలో నా పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జూనియర్ ఇంటర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో పి.ప్రసన్న, ద్వితీయ స్థానంలో వి.షైనీ, తృతీయ స్థానంలో డి.వంశీ నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ లక్ష్మీ సుభద్ర బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లెక్చరర్లు పాండురంగారావు, పద్మ, రమ్య, నాగజ్యోతి పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీవారి కల్యాణం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు తిరుపతిగా పేరుగాంచిన గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

వైభవంగా సత్యనారాయణస్వామి వ్రతం

గర్భాలయంలో ప్రత్యేక అలంకరణలో శ్రీవారు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నెహ్రూనగర్ 2వ వీధిలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం కార్తిక బహుళ ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. అర్చకులు శ్రీభాష్యం లక్ష్మణాచార్యులు గర్భాలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. నిర్వాహకులు పసుపులేటి సాంబశివరావు, సాయికృష్ణ, బాబు, జనార్దనరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

18న బస్టాండులో వేలం

పట్నంబజారు, న్యూస్‌టుడే: గుంటూరు బస్టాండులోని పార్సిల్ కార్యాలయం వద్ద ఈ నెల 18న ఉదయం 11 గంటలకు అక్కడ మిగిలిన వస్తువులకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు.

స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన

ఏటీ అగ్రహారం: నగర పరిధిలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా అవగాహన ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించామని జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. శనివారం వివిధ వార్డుల్లో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత, గృహ పరిశుభ్రత, తడిపొడి చెత్త వేరు చేయడం, దోమల నియంత్రణ తదితర అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమాల్లో నోడల్ అధికారులు, కార్పొరేటర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం

ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీ సీఈవో జ్యోతిబసు, కార్యాలయ సిబ్బంది

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచడం వలన ఆహ్లాదకర వాతావరణంలో విధులు నిర్వహించవచ్చని జిల్లా పరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జడ్పీ కార్యాలయంలో నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చీపుర్లతో జడ్పీ ప్రాంగణాన్ని ఊడ్చి చెత్త, వ్యర్థాలు తొలగించారు. కార్యక్రమంలో జడ్పీ గణాంకాధికారి పి.శామ్యూల్‌పాల్, విభాగాల ఏవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబరు 10న లలిత కళా ఉత్సవం

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: లలిత కళలను ప్రోత్సహించడం కోసం బాలకుటీర్ ఆధ్వర్యంలో డిసెంబర్ 10న లలిత కళా ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ మంగాదేవి తెలిపారు. సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రభావతి స్మృతి దినోత్సవం సందర్భంగా లలితకళల్లో ప్రతిభావంతులైన బాలలు, స్త్రీలకు, బాల సేవా తత్పరులు, మహిళాభ్యున్నతికి విశేష సేవలందిస్తున్న మహిళలకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలు గాత్రం, వాద్య సంగీతంలో వ్యక్తిగతం, బృందంగా ఉంటాయని, చిత్రలేఖనం, కథ, కవిత, లేఖా రచనల్లో కూడా పోటీలు ఉంటాయని ఆమె తెలిపారు. విజేతలకు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. పోటీదారులు ఆన్‌లైన్‌లో మాత్రమే రిజిస్టరు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు గుంటూరులోని శ్యామలనగర్ బ్రాంచిలో, 0863-2232405 నంబరుకు ఫోన్ చేసి సంప్రదించొచ్చని మంగాదేవి సూచించారు.

ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం నేడు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం డీఈవో కార్యాలయం పక్కన ఉన్న రెవెన్యూ భవనంలో జరుగుతుందని జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర, జిల్లా ప్రధాన నాయకులు హాజరవుతున్నారు. గత రెండు సంవత్సరాల్లో జరిగిన రాజకీయ, ఆర్థిక మార్పులు-వాటి ప్రభావం విద్యారంగంపై ఎలా పనిచేసిందో సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. 2025-27 సంవత్సరాలకు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు.

పని భారం ఎక్కువ... సిబ్బంది తక్కువ

న్యూస్‌టుడే – పట్నంబజారు

తూర్పును వీడని ట్రాఫిక్ సమస్యలు


తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీసుస్టేషన్

గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరిగినా... దానికి తగ్గట్టుగా ట్రాఫిక్ సిబ్బంది సంఖ్య పెరగలేదు. శంకర్‌విలాస్ వంతెన పనులు ప్రారంభమైన పుట్టినుంచి తూర్పు విభాగపు పరిధిలో పరిస్థితి తీవ్రంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రి, హోల్‌సేల్ వస్త్ర దుకాణ సముదాయం, ఇతరత్రా వ్యాపార సంస్థలు ఎక్కువగా ఉండటంతో జిల్లా నలుమూలల నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో ఇక్కడికి వస్తుంటారు. శంకర్‌విలాస్ వంతెన పనుల కారణంగా ఏసీ కళాశాల వైపు వాహనాల రాకపోకలను నిలిపివేయడంతో మూడు వంతెనల సెంటర్, బస్టాండ్ సెంటర్, మార్కెట్ సెంటర్, నాజ్ సెంటర్లలో నిత్యం ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఉన్న కొద్దిపాటి సిబ్బంది... ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు బందోబస్తుకు వెళ్లడం, మరికొంతమంది పట్నంబజారువంటి రద్దీ ప్రదేశాల్లో విధులు నిర్వర్తించడం, ఐదారుచోట్ల వాహన తనిఖీలు, రాత్రి వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు నిర్వర్తించడంతో మూడు వంతెనల సెంటర్లను పట్టించుకునేవారు లేరు. ప్రస్తుతం గుంటూరు తూర్పు విభాగపు ట్రాఫిక్ స్టేషన్‌లో ఒక సీఐ, ముగ్గురు ఎస్సైలు, ముగ్గురు ఆర్ఎస్సైలు, ఎనిమిదిమంది ఏఎస్సైలు, 11 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 16 మంది కానిస్టేబుళ్లు, పదిమంది హోంగార్డులు ఉన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో రెండు లక్షలకుపైగా జనాభా ఉంది. సిబ్బంది తక్కువగా ఉండడం, వీరిపై పని భారం పెరగడంతో సమస్య ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వీలు కావడం లేదు. కనీసం 25 మంది కానిస్టేబుళ్లు ఉంటే ఆయా ప్రాంతాల్లో సమర్థంగా చేసేందుకు అవకాశం ఉంటుంది. సిబ్బంది సంఖ్య పెంచాలన్న విన్నపాలు ఇప్పటికీ నెరవేరలేదు. శంకర్‌విలాస్ వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యేవరకు అదనపు సిబ్బందిని కేటాయిస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ

నగరంపాలెం, న్యూస్‌టుడే: ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ అన్నారు. శనివారం జీజీహెచ్ ఆవరణలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆసుపత్రి పరిసర ప్రాంతాలను నర్సింగ్ సిబ్బంది, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ సిబ్బందితో పాటు డాక్టర్ రమణ శుభ్రం చేశారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

చెట్ల కొమ్మల్ని తొలగించరూ...

చౌత్రా సెంటర్ కొత్త మసీదు సెంటర్‌లో ఇటీవల విద్యుత్తు శాఖ అధికారులు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల్ని తొలగించారు. అనంతరం రోడ్డు పక్కన పడేసి వెళ్లిపోయారు. ద్విచక్రవాహనాలవారు వాటిని ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

'ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో జాప్యం'

మాట్లాడుతున్న నీలం నాగేంద్రప్రసాద్

అరండల్‌పేట, న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన దగ్గర నుంచి ప్రతి దశలో జాప్యం జరుగుతోందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు పేర్కొన్నారు. శనివారం అరండల్‌పేటలోని దళిత బహుజన్ ఫ్రంట్(డీబీఎఫ్) రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్ట అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో పలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పోలీసులు, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే డీబీఎఫ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. సమావేశానికి డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూపతి సునీల్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కె.రాజేష్, డీబీఎఫ్ జాతీయ అధ్యక్షుడు కొరివి వినయ్‌కుమార్, సభ్యులు ఐలా మాణిక్యరావు, రావినూతల కమలకుమారి, పొందుగుల ప్రకాష్, డి.చంద్రనాయక్, కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు

ఆలయ ప్రాంగణంలో

శివలింగాకారంలో....

వైభవంగా దీపోత్సవం

ఓం ఆకారంలో..

పట్నంబజారు, న్యూస్‌టుడే: లాలాపేట మేదరబజారులోని శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో శనివారం ఏకాదశి, కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దీపోత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దీపోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు ప్రారంభించారు.

కనులపండువగా జ్యోతిర్లింగార్చన

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి సందర్భంగా శనివారం బుచ్చయ్యతోట ప్రధాన రహదారిలోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో జ్యోతిర్లింగార్చన మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు పవన్‌కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

సామాజిక శుభ్రతపై శ్రద్ధ వహించాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: వ్యక్తిగత శుభ్రతతోపాటు సామాజిక శుభ్రత కూడా అత్యంత ముఖ్యమని జిల్లా పర్యావరణ ఇంజినీర్ ఎండీ నజీనాబేగం అన్నారు. సంగడిగుంటలోని చలమయ్య కాలేజీలో వ్యక్తిగత, సామాజిక శుభ్రత అనే అంశంపై శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శుభ్రమైన ఆహారం తీసుకొని, పరిశుభ్రమైన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల తనిఖీ

శీలంవారివీధిలో పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ షేక్ సజీల

పట్నంబజారు, న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని డిప్యూటీ మేయర్ షేక్ సజీల అన్నారు. 7వ డివిజన్‌లోని శీలంవారి వీధిలో రూ.20 లక్షల వ్యయంతో జరుగుతున్న సి.సి. రోడ్లు, డ్రెయిన్ అభివృద్ధి పనులను శనివారం ఆమె తనిఖీ చేసి మాట్లాడారు. షేక్ షౌకత్, పద్మావతి, సుబానీ తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడబడితే అక్కడ ఇదీ తీరు

లాలాపేటలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వాటిని పారిశుద్ధ్య యంత్రాంగం తొలగించకపోవటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను జీఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని చెప్పారు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

ముురుగు బాధ ఎన్నాళ్లు?

ఆంజనేయకాలనీలో డ్రైనేజి నుంచి మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతో ఇబ్బందిగా మారిందని స్థానికులు వాపోతున్నారు. మురుగునీటి దుర్వాసన భరించలేపోతున్నామని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజి చుట్టూ ఉన్న రోడ్డు పగిలి గుంతలు పడింది. వాహనాలు అందులో పడి ప్రమాదాలకు గురవుతున్నాయని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

సైడు కాలువలు లేక ఇబ్బందులు

నందివెలుగురోడ్డులోని రైల్వేగేటు వద్ద స్థానికులు ఏర్పాటు చేసుకున్న సైడు కాలువ

నందివెలుగురోడ్డులోని రైల్వేగేటు సెంటర్లో సైడు కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ఇళ్ల ఎదుట చిన్నపాటి కాలువలు తవ్వి వ్యర్థపు నీటిని బయటకు పంపుతున్నారు. అధికారులు స్పందించి సైడు కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. **న్యూస్‌టుడే, పట్నంబజారు**

సెల్లార్లలో దుకాణాలు.. రోడ్లపై వాహనాలు

అమలుకు నోచని నిబంధనలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: నగరంలోని సెల్లార్లు వ్యాపార సముదాయాలకు నిలయాలుగా మారుతున్నాయి. నిబంధనల ప్రకారం.. వాటిని పార్కింగ్ అవసరాలకు మాత్రమే వినియోగించాలి. కానీ.. కొంత మంది నిర్వాహకులు నిబంధనలను తోసిరాజని సెల్లార్లను దుకాణాలకు అద్దెకిచ్చి సొమ్ము చేసుకొంటున్నారు. దీనివల్ల వివిధ పనులపై వచ్చేవారు తమ వాహనాలను సెల్లార్ల ఎదుట పార్కింగ్ చేస్తున్నారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోతోంది. నాజ్‌సెంటర్, శీలంవారివీధి, పట్నంబజారు, ఏలూరుబజారు, గంటలమ్మచెట్టువీధి, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. గతంలో ఇక్కడ నగర కమిషనర్‌గా పని చేసిన ప్రవీణ్‌ప్రకాష్ సెల్లార్లలో దుకాణాలు నిర్వహించినవారిపై చర్యలు తీసుకున్నారు. అధికారులెవరైనా తనిఖీలకు వస్తే ఎంతోకొంత సమర్పించుకుని బయటపడుతున్నారు. మరోవైపు ట్రాఫిక్ పోలీసులు నిత్యం వ్యాపార సముదాయాలు, దుకాణాల ఎదుట నిలిపిన వాహనాల ఫొటోలు తీసి చలానాలు రాస్తున్నారు. తమకు పార్కింగ్ సెంటర్లు చూపకుండా చలానాలు రాయడమేమిటని పలువురు వాహనచోదకులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం

నగరంపాలెం, న్యూస్‌టుడే: పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సేవలు అందించడం అభినందనీయమని జీజీహెచ్ ఆర్థోపెడిక్ పూర్వపు విభాగాధిపతి, వైద్యశిబిర కో-ఛైర్మన్ డాక్టర్ జి.వరప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక నల్లపాడు తురకపాలెం రోడ్డులోని జీటీసీఎం అండ్ ఎస్ఎల్‌జీసీటీ క్యాంపస్‌లో సుదర్శనం లివింగ్‌స్టన్ గద్దె ఛారిటబుల్ ట్రస్టు, గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ లివింగ్‌స్టన్ జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వరప్రసాద్ మాట్లాడుతూ పేద వర్గాల ఆరోగ్య పరిరక్షణకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వైద్యశిబిరంలో జనరల్ మెడిసిన్, గైనిక్, ఎముకలు, కంటి, ఈఎన్‌టీ, దంత, ఫిజియోథెరపీ తదితర వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులతోపాటు కళ్లజోళ్లు అందజేశారు. ఎల్‌వీప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ బృందం కంటి పరీక్షలు నిర్వహించింది. సుమారు 600 మందికిపైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యశిబిర ఛైర్మన్ ఎం.బెంజిమెన్ శామ్యూల్, కన్వీనర్ డాక్టర్ వనిత బ్లెస్సింగ్‌టన్, మద్దు ప్రేమజ్యోతిబాబు, వైద్యులు బి.అంజయ్య, వంశీ, శ్యాంప్రియ, అమృత, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్స్ అసోసియేషన్ వన సమారాధన నేడు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పెనుమాకలోని తోటలో నవ్యాంధ్ర ప్రదేశ్ ప్లాస్టిక్స్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్తిక వన సమారాధన నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుడివాడ జయకుమార్ తెలిపారు. శనివారం కాకానిరోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 8 గంటలకు గణపతి పూజ, అభిషేకాలు ఉంటాయన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపండి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న భాస్కర్, వినోద్‌కుమార్, మహర్షి, రాజేష్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 17 నుంచి 21 వరకు నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్, వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సీపీఎం కార్యాలయంలో గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మహర్షి, రాజేష్, మానస, వినోద్, గణేష్, శివ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య పోటీలు

సుధశాన్వి నృత్యప్రదర్శన

హన్వికశ్రీ అభినయం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శ్రీసాయి మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నృత్య పోటీలు జరుగుతున్నాయి. కాజ సత్యవతీదేవి నరసింహారావు మెమోరియల్ బాల కళావేదిక నిర్వహణలో 16వ చిల్డ్రన్స్ డ్యాన్స్ ఒలింపియాడ్ పేరుతో శనివారం రాత్రి కూచిపూడి నృత్య పోటీలు ఆకట్టుకున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు పోటీలకు వచ్చారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన కళాకారులను బాల కళారత్న పురస్కారంతో నిర్వాహకులు సత్కరించారు. సభకు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ భూసుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. అతిథులుగా ఆలయ పాలకమండలి ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, డాక్టర్ పి. నాగశ్రీ హరిత, కాజ శ్యామసుందర రావు, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నాట్యాచార్య డాక్టర్ కాజ వెంకటసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని పురస్కార ప్రదానం చేసారు. పెద్దిరాజు హర్షిత, సుధాశాన్వి, నారా లక్ష్య, గాజుల లోచన శ్రీవర్షిత, గోండి హన్వికశ్రీ, ఆదిరాజు హృతిక, తిరునగరి సుహిత బాలకళారత్న పురస్కారాలందుకున్నారు. కార్యక్రమాన్ని గరికపాటి శిరీష, గన్నె ప్రసన్న పర్యవేక్షించారు.

SUIT SUMMONS

IN THE COURT OF THE SPL. JUDL. MAGISTRATE OF I CLASS FOR MOBILE : GUNTUR

O.S. No. 1286 / 2023

Between:
Mundru Viswanadham. ....Plaintiff
And
Medam Koteswara Rao. ...Defendant

To,
Medam Koteswara Rao, S/o.Peda Venkateswarlu, R/o.Majeti Homes ,Flat No.202,1st line Butchaiah Thota, Guntur-1 City.

పై నెంబరు దావాలో ప్రతివాది కి కోర్టు సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు.కావున పైన ఉదాహరించిన ప్రతివాది **ది.04-12-2025**న **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట మీరు గాని,మీ ప్లీడరు గారు గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది.లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

యమ్.వి.వి.సత్యనారాయణ రాజు, వాది తరపు అడ్వకేట్,
మల్లికార్జునపేట 5వలైను, గుంటూరు, సెల్ : 93473 79593

కనులపండువగా శ్రీవారి కల్యాణం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు తిరుపతిగా పేరుగాంచిన గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి కల్యాణం కనులపండువగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

గుంటూరు పశ్చిమ

ధర వరలు



కృష్ణనగర్ రైతుబజార్‌లో ధరలు (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 37, వంగ(సన్నాలు) 60, బెండ 40, పచ్చిమిర్చి 43, కాకర 58, బీర 50, క్యాప్సికమ్ 25, క్యాబేజీ 28, క్యారెట్ 63, దొండ 60, బంగాళాదుంప 29, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 63, దోస 30, సొర 38, పొట్ల 48, అరటికాయ 7, పెద్దచిక్కుడు 120, చామదుంప 25, మునగ 10, బీట్‌రూట్ 44, కీరదోసకాయ 34, బీన్స్ 65, క్యాప్సికమ్ 62, కొత్తిమీర 30, ఆకుకూరలు 20, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110. - పట్టాభిపురం, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

అరండల్‌పేట ప్రధాన వీధుల్లో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మనోహర్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. శ్రీరామనామక్షేత్ర ప్రాంతంలోని ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వస్తోందని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి వాటిని తొలగించారు. – నగరంపాలెం, న్యూస్‌టుడే

కీలక ప్రాంతాలను పట్టించుకునే వారేరీ..!

అరండల్‌పేట, న్యూస్‌టుడే

గుంటూరు నగరంలో బ్రాడీపేట, అరండల్‌పేటలు కీలక ప్రాంతాలు. ఇవి వాణిజ్య కేంద్రాలు. బ్రాడీపేటలో అనేక విద్యాసంస్థలు, కోచింగ్ కేంద్రాలు, గృహోపకరణ వస్తువుల విక్రయ దుకాణాలు ఉన్నాయి. అరండల్‌పేటలో హోటళ్లు విరివిగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో వివిధ వస్తువుల కొనుగోళ్ల నిమిత్తం జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో ఇక్కడకు వస్తుంటారు. ఇంతటి కీలక ప్రాంతాలను పాలకులు పట్టించుకోవడం లేదు. రాజధాని ప్రాంతంలో గుంటూరు ఉండడంతో శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చెందుతున్నాయి. అదే సమయంలో నగరంలోని బ్రాడీపేట, అరండల్‌పేటల అభివృద్ధిపై మాత్రం ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. రహదారుల పరిస్థితి అంతే. వీధి దీపాలూ అంతంతమాత్రమే.

గుంతలు, గులకరాళ్లు మయమైన అరండల్‌పేట 1/1 అడ్డరోడ్డు

నిర్మాణాలు అస్తవ్యస్తమై..

బ్రాడీపేటలో 7 ప్రధాన వీధులు, 20 వరకు అడ్డ రోడ్లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఎప్పుడో దశాబ్దాల కిందట వేసిన భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, రహదారులు, విద్యుత్తు స్తంభాలు ఇప్పుడు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇటీవల బ్రాడీపేటలో కొన్ని ప్రాంతాల్లో సీసీ రహదారుల నిర్మాణం చేపట్టారు. అవి కూడా నామమాత్రంగానే నిర్మించడం, రహదారులకు ఇరువైపులా గుంతలు తీసి మట్టి అక్కడే వదిలేయడంతో వ్యాపారులు, నివాసితులు ఇళ్లు, దుకాణాల ముందు తాత్కాలికంగా మరమ్మతులు చేసుకున్నారు. ఏ రహదారిలో రాకపోకలు చేయాలన్నా దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రధాన వీధిలో రోడ్డుపైకి మురుగునీరు

రహదారులు గుంతలమయం

అరండల్‌పేటలో దశాబ్దాల కిందట నిర్మించిన మురుగు కాల్వలు, రహదారులే ఉన్నాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు తాత్కాలిక మరమ్మతులే తప్ప.. శాశ్వత నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులపై నీరు చేరుతోంది. 18 ప్రధాన వీధులు గుంతలమయంగా మారిపోయాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. అరండల్‌పేట 1వ ప్రధాన రహదారికి ఇరువైపులా కాల్వలపై ఆక్రమణలు ఏర్పడడంతో మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడుతోంది. దీంతో మురుగు రహదారులపైకి చేరుతోంది. దాదాపు అన్ని వీధుల్లో ఇదే పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా నగరపాలకసంస్థ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అరండల్‌పేట, బ్రాడీపేట ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

డిసెంబరు 10న లలిత కళా ఉత్సవం

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: లలిత కళలను ప్రోత్సహించడం కోసం బాలకుటీర్ ఆధ్వర్యంలో డిసెంబరు 10న లలిత కళా ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ మంగాదేవి తెలిపారు. సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రభావతి స్మృతి దినోత్సవం సందర్భంగా లలితకళల్లో ప్రతిభావంతులైన బాలలు, యువకళాకారులు, బాల సేవా తత్పరులు, మహిళాభ్యున్నతికి విశేష సేవలందిస్తున్న మహిళలకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలు గాత్రం, వాద్య సంగీతంలో వ్యక్తిగతం, బృందంగా ఉంటాయని, వాటితోపాటు చిత్రలేఖనం, కథ, కవిత, లేఖా రచనల్లో కూడా పోటీలు ఉంటాయని ఆమె తెలిపారు. విజేతలకు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. పోటీదారులు ఆన్‌లైన్‌లో మాత్రమే రిజిస్టరు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు గుంటూరులోని శ్యామలనగర్ బ్రాంచిలో, 0863-2232405 నంబరుకు ఫోన్ చేసి సంప్రదించొచ్చని మంగాదేవి సూచించారు.

వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం

నగరంపాలెం, న్యూస్‌టుడే: పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సేవలు అందించడం అభినందనీయమని జీజీహెచ్ పూర్వపు విభాగాధిపతి, వైద్యశిబిర వైస్ చైర్మన్ డాక్టర్ జి.వరప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక నల్లపాడు తురకపాలెం రోడ్డులోని జీటీసీఎం అండ్ ఎస్‌ఎల్‌జీసీటీ క్యాంపస్‌లో సుదర్శనం లివింగ్‌స్టన్ గద్దె ఛారిటబుల్ ట్రస్టు, గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ లివింగ్‌స్టన్ జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వరప్రసాద్ మాట్లాడుతూ పేద వర్గాల ఆరోగ్య పరిరక్షణకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వైద్యశిబిరంలో జనరల్ మెడిసిన్, గైనిక్, ఎముకలు, కంటి, ఈఎన్‌టీ, దంత, ఫిజియోథెరపీ తదితర వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులతోపాటు కళ్లజోళ్లు అందజేశారు. ఎల్‌వీప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ బృందం కంటి పరీక్షలు నిర్వహించింది. సుమారు 600 మందికిపైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యశిబిర ఛైర్మన్ ఎం.బెంజిమెన్ శామ్యూల్, కన్వీనర్ డాక్టర్ వనిత బ్లెస్సింగ్‌టన్, మద్దు ప్రేమజ్యోతిబాబు, వైద్యులు బి.అంజయ్య, వంశీ, శ్యాంప్రియ, అమృత, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రాగా ముగిసిన మ్యాచ్

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-14 బాలుర అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో భాగంగా ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో పశ్చిమగోదావరి-గుంటూరు జట్ల మధ్య గతరెండు రోజుల నుంచి జరుగుతున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. రెండో రోజైన శనివారం బ్యాటింగ్ ప్రారంభించిన గుంటూరు 56.5 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌటైంది. ఈ జట్టులో జి.కుషల్(53) మాత్రమే చెప్పుకోదగ్గ పరుగులు చేశాడు. పశ్చిగోదావరి జట్టులో టి.జైవాన్ష్ 20 పరుగులకు 3 వికెట్లతో రాణించాడు. తొలిరోజు ఆట చివరకు 9 వికెట్లకు 315 చేసిన పశ్చిమగోదావరి అక్కడే డిక్లేర్ చేసింది. దీంతో రెండురోజుల మ్యాచ్‌లో పశ్చిమగోదావరి తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో విజేతగా నిలిచింది.

53 పరుగులు చేసిన కుషల్(గుంటూరు)

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య పోటీలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శ్రీసాయిమంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నృత్యపోటీలు జరుగుతున్నాయి. కాజ సత్యవతీదేవి నరసింహారావు మెమోరియల్ బాల కళావేదిక నిర్వహణలో 16వ చిల్డ్రన్స్ డ్యాన్స్ ఒలింపియాడ్ పేరుతో శనివారం రాత్రి కూచిపూడి నృత్య పోటీలు ఆకట్టుకున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు పోటీలకు వచ్చారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన కళాకారులను బాల కళారత్న పురస్కారంతో నిర్వాహకులు సత్కరించారు. సభకు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ భూసుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. అతిథులుగా ఆలయ పాలకమండలి ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, డాక్టర్ పి. నాగశ్రీహరిత, కాజ శ్యామసుందరరావు, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నాట్యాచార్య డాక్టర్ కాజ వెంకటసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని పురస్కార ప్రదానం చేశారు. పెద్దిరాజు హర్షిత, సుధాశాన్వి, నారా లక్ష్య, గాజుల లోచన శ్రీవర్షిత, గోండి హన్విక్రశ్రీ, ఆదిరాజు హృతిక, తిరునగరి సుహిత బాలకళారత్న పురస్కారాలందుకున్నారు. కార్యక్రమాన్ని గరికపాటి శిరీష, గన్నె ప్రసన్న పర్యవేక్షించారు.

సుధాశాన్వి నృత్యప్రదర్శన

'జగన్ రాజకీయాల్లో ఉంటే రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే'

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: పదోన్నతులు, డబ్బు ఆశ చూపించి వారితో నేరాలు, ఘోరాలు చేయించడంతోపాటు అవి బయట పడగానే వారినే హత్యలు చేయించడం వైఎస్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆరోపించారు. శనివారం జిల్లా తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఐడీ విచారణ హాజరుకు బయలుదేరిన వ్యక్తి మార్గమధ్యలో చనిపోవడం ఏమిటని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి రాజకీయాల్లో కొనసాగితే రాష్ట్ర భవిష్యత్తు అంధకారమేనన్నారు.

గిరిజనుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని గిరిజనుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టర్ బంగ్లా రోడ్డులోని కృషి భవన్‌లో శనివారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జన జాతీయ గౌరవ దినోత్సవం జరిగింది. దేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న గిరిజన నేతల చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జాతి గౌరవం, దేశ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న గిరిజన జాతుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులు, గిరిజన నాయకులు బిర్సా ముండా జయంతిని జన జాతీయ గౌరవ దినోత్సవంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలోనూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అల్లూరి సీతారామరాజు, గాము గంటందొర, బోనంగి పండులాల్, కుడుముల పద్ద బయన్న, గ్రాము మల్లు దొర, హనుమంతప్ప తదితర గిరిజన నేతల త్యాగనిరతిని స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సంఘాల నాయకులు తెలిపిన అంశాల్లో జిల్లా స్థాయిలోనివి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి గిరిధర్, ఈఈ సృజన, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు చంద్రానాయక్, సంజయ్, ఏసుబాబు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా పనులు నిర్వహించండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: నగర ప్రజలు, వాహనచోదకులకు ఇబ్బందులు లేకుండా వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. వంతెన నిర్మాణ పనులను శనివారం సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. సర్వీస్ రోడ్లలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా గుత్తేదారులు పనులు నిర్వహించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిర్మాణ సామగ్రి, పిల్లర్స్ తవ్వకాల్లో వచ్చిన మట్టిని నిర్దేశిత ప్రాంతాల్లోనే నిల్వ చేసుకోవాలని సూచించారు. తాత్కాలిక మురుగు కాలవ నీరు రహదారిపై ప్రవహించకుండా సమీప కాలవలోకి మళ్లించేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

నేడు ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

ఏటీ అగ్రహారం: ఏపీటీఎఫ్ జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం డీఈవో కార్యాలయం పక్కన ఉన్న రెవెన్యూ భవన్‌లో ఆదివారం జరుగుతుందని జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర, జిల్లా ప్రధాన నాయకులు హాజరవుతారన్నారు. గత రెండు సంవత్సరాల్లో జరిగిన రాజకీయ, ఆర్థిక మార్పులు-వాటి ప్రభావం విద్యారంగంపై ఎలా పనిచేసిందో సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. 2025-27సంవత్సరాలకు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు.

18న వ్యాసరచన పోటీలు

ఏటీ అగ్రహారం : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా టీజేపీఎస్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కామేశ్వరశాస్త్రి తెలిపారు. భవిష్యత్తులో కృత్రిమ మేధ పాత్ర, ప్రకృతి ఉత్తమ గురువు అనే అంశాలపై తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో వ్యాసాలు రాయొచ్చని తెలిపారు. ఈ పోటీల్లో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు పాల్గొనడానికి అర్హులని, ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. ఈ సందర్భంగా పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఏమైనా సందేహాలుంటే 9959335914, 9347247009 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మూడు రైళ్లు.. ముప్పావుగంట పడిగాపులు

రైల్వేగేటు మూసేయడంతో భారీగా నిలిచిన వాహనాలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రైలు గేటు వేస్తే ఐదు, పది నిమిషాల్లో తీస్తారని అందరూ ఆశగా ఎదురుచూశారు. ఒకటి కాదు, రెండు కాదు మూడు రైళ్లు పట్టాలపై అటూ... వెళ్లాయే తప్ప గేటు మాత్రం తీయకపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి నెహ్రూనగర్ రైలుగేటు వద్ద ఈ పరిస్థితి ఏర్పడింది. గేటును ముప్పావుగంట వరకు తీయకపోవడంతో ఆసుపత్రులు, అత్యవసర పనుల మీద వెళ్లాల్సిన వారు నరకయాతన అనుభవించారు. వారాంతంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి ఇళ్లకు తిరుగు పయనమైనవాళ్లు రైలుగేటు వద్ద పడిగాపులు పడాల్సి రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు నుంచి తెనాలి మార్గంలో రైళ్లు వెళుతున్నాయి.. వస్తున్నాయి కాని గేటు తీయడం లేదు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, కొత్తపేట, నాజ్‌కూడలి, రాజాగారితోట, బొంగరాలబీడు, గుంటూరువారితోట, బుచ్చయ్యతోట, నెహ్రూనగర్, సీతానగర్, రాజీవ్‌గాంధీనగర్, చేనేతకాలనీ, వెంకటాద్రిపేట, మోతీలాల్ పరిసర ప్రాంతాలకు చెందిన వేలాదిమంది ఈ రైలుగేటు మీదుగా ప్రయాణిస్తుంటారు. అంతటి ప్రధానమైన మార్గంలో రైలు గేటు వేసి ముప్పావు గంట వరకు తీయకపోవడంతో నెహ్రూనగర్, కొత్తపేట వైపు కిలోమీటర్లకొద్దీ వాహనాలు బారులు తీరాయి. గేటు తీశాక ట్రాఫిక్ జామ్ అవడంతో మరో అరగంటకుపైగా యాతన పడాల్సి వచ్చింది. జ్వరంతో బాధపడుతున్న శ్రీనివాసరావు అనే వాహనచోదకుడు నీరసంతో పడిపోవడంతో అక్కడి వాళ్లు సపర్యలు చేసి ఆటోలో ఇంటికి పంపించాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు. కంటి సమస్యతో బాధపడుతున్న నాగలక్ష్మి ఆసుపత్రికి బయలుదేరి ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడాల్సి వచ్చిందని వాపోయారు.

కొత్తపేట రహదారిలో బారులుతీరిన వాహనాలు

మాట్లాడుతున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు, యువత గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను జేసీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివి ఎందరో గొప్పవారయ్యారని తెలిపారు. విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు జరిగాయి. కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ, ఉప గ్రంథపాలకులు కందుల యూన్సీలక్ష్మి పాల్గొన్నారు.

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : ఎన్జీవో కాలనీలోని పట్టాభిపురం గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పి.సత్య శిరీష ఆధ్వర్యంలో శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నం పుస్తకప్రదర్శన ప్రారంభించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు అనిత తదితరులు పాల్గొన్నారు.

వన సమారాధన నేడు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పెనుమాకలోని తోటలో నవ్యాంధ్రప్రదేశ్ ప్లాస్టిక్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్తిక వన సమారాధన నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుడివాడ జయకుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. ఉదయం 8 గంటలకు గణపతి పూజ, అభిషేకాలు ఉంటాయన్నారు.

విజేతలకు అభినందన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాయల్ మ్యూజిక్ అకాడమీ విద్యార్థులు పలువురు ఇటీవల జరిగిన పలు పోటీల్లో రాష్ట్రస్థాయిలో అనేక బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక బృందావన గార్డెన్స్‌లోని సంస్థ కార్యాలయంలో బాలలను అభినందించారు. నంబూరులోని వీవీఐటీయూలో ఇటీవల నిర్వహించిన బాలోత్సవ్‌లో కీబోర్డ్‌లో జూనియర్ విభాగంలో పి.పర్ణికసాయికి మొదటి బహుమతి, యు.అవ్యాన్‌కృష్ణకు ప్రత్యేక బహుమతి, డ్రమ్స్ విభాగంలో ఎన్.కావ్యాంజలికి మొదటి బహుమతి లభించాయి. ఈనెల 9న గుంటూరులోని బాలానంద కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాప్రభ సాంస్కృతిక పోటీల్లో డ్రమ్స్ విభాగంలో ఎన్.కావ్యాంజలి మొదటి బహుమతి, కీబోర్డ్ విభాగంలో కె.అక్షరరెడ్డి ప్రత్యేక బహుమతి గెలుచుకున్నారు. బాలలకు శిక్షణ ఇచ్చిన వనజలక్ష్మి, తిరుపతమ్మ, అంకమ్మరావు, దేవదాసులను అకాడమీ వ్యవస్థాపకుడు ఎన్.కాశీరావు, ప్రిన్సిపల్ ఎన్.రాంబాబు తదితరులు అభినందించారు.

బహుమతులు అందుకున్న వారితో నిర్వాహకులు

ఉన్నత లక్ష్యాన్ని సాధించినప్పుడే ఆత్మ సంతృప్తి

ఏటీ అగ్రహారం: జీవితంలో ఏదయినా ఉన్నతంగా సాధించినప్పుడే ఆత్మసంతృప్తి కలుగుతుందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గడ్డిపాటి అనిల్‌కుమార్ అన్నారు. శనివారం రింగ్ రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో రెండోరోజు జరిగిన స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ విజయం ఎంతోమందికి ప్రేరణ, స్ఫూర్తి అందిస్తుందన్నారు. ఆత్మన్యూనత భావాన్ని విడనాడి ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలన్నారు. తొలుత భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణతో కలిసి స్పోర్ట్స్ మీట్, భాష్యం బ్లూమ్స్ జెండాలను ఆవిష్కరించి క్రీడా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. మరో అతిథి డాక్టర్ గొట్టిపాటి బిందు నర్మద మాట్లాడారు. అనంతరం బహుమతులు అందజేశారు. భాష్యం బ్లూమ్స్ జెడ్ఈవో వరలక్ష్మి, భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్ ప్రిన్సిపల్ గిరిజారాణి పాల్గొన్నారు.

క్రీడా జ్యోతిని అందుకుంటున్న భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ

మధుమేహ నియంత్రణకు కొత్త ఔషధాలు

బ్రాడీపేట: మధుమేహ నియంత్రణకు అనేక కొత్త ఔషధాలు అందుబాటులోకి వస్తున్నాయని డాక్టర్ కొంగర శ్రీకాంత్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం జీటీ రోడ్డులోని ఐఎంఏ సమావేశ మందిరంలో ప్రపంచ మధుమేహ నిరోధక మాసం సందర్భంగా మధుమేహ నియంత్రణలో నూతన ఔషధాల ఆవిష్కరణ.. లాభనష్టాలు అనే అంశంపై మాట్లాడారు. ఐఎంఏ గుంటూరుశాఖ అధ్యక్షుడు డాక్టర్ సేవకుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐఎంఏ ఉపాధ్యక్షుడు మోపర్తి శివప్రసాద్, వైద్యులు సీహెచ్ విశ్వేశ్వరరావు, డీవీ మాధవరావు, జి.బాబురావు, అమరలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీ సీఈవో జ్యోతిబసు, కార్యాలయ సిబ్బంది

సర్వజనాసుపత్రిలో డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ, సిబ్బంది..

మొక్క నాటుతున్న కార్పొరేటర్ అనకాపద్మావతి

పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచడం వలన ఆహ్లాదకర వాతావరణంలో విధులు నిర్వహించవచ్చని జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జడ్పీ కార్యాలయంలో నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చీపుర్లతో జడ్పీ ప్రాంగణాన్ని ఊడ్చి చెత్త, వ్యర్థాలు తొలగించారు. కార్యక్రమంలో జడ్పీ గణాంకాధికారి పి.శామ్యూల్‌పాల్, విభాగాల ఏవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరంపాలెం, న్యూస్‌టుడే: ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ అన్నారు. శనివారం జీజీహెచ్ ఆవరణలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆసుపత్రి పరిసర ప్రాంతాలను నర్సింగ్ సిబ్బంది, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ సిబ్బందితో పాటు డాక్టర్ రమణ శుభ్రం చేశారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: నగర పరిధిలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా అవగాహన ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించామని జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. శనివారం వివిధ వార్డుల్లో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . వ్యక్తిగత పరిశుభ్రత, గృహ పరిశుభ్రత, తడి పొడి చెత్త వేరు చేయడం, దోమల నియంత్రణ తదితర అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమాల్లో నోడల్ అధికారులు, కార్పొరేటర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే : స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులు స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. కలెక్టరేట్ ఆవరణను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో ఖాజావలి, ఏవో పూర్ణచంద్రరావు, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీసీల సమగ్ర కులగణన జరిపించండి

గుంటూరు పశ్చిమ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా సమగ్ర కుల గణన జరిపించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ కోరారు. శనివారం చుట్టగుంటలోని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యాలయంలో క్రాంతికుమార్ మాట్లాడుతూ ఈ అంశంపై ఈనెల 24న గుంటూరు కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బాదినేడి వంశీకృష్ణ, పారేపల్లి మహేష్, కోలా అశోక్, వెంకటేష్, కాశి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యార్థినులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని కమ్మజన సేవా సమితి అధ్యక్షులు మల్లెల హరీంద్రనాథ్‌చౌదరి పేర్కొన్నారు. విద్యార్థినుల వసతిగృహంలోని విద్యార్థినులకు ల్యాప్‌టాప్ టేబుల్స్ అందజేశారు. హరీంద్రనాథ్‌చౌదరి మాట్లాడుతూ విద్యార్థినులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పారిశ్రామికవేత్త దండా బ్రహ్మానందం మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదివి ఆకాశమే హద్దుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో కోశాధికారి కాపూరి రవిచంద్ర, గౌరవ సలహాదారు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్యచౌదరి, సభ్యులు పాల్గొన్నారు. చివరి సంవత్సరం విద్యార్థినులకు గెట్ టుగెదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థినులకు ల్యాప్‌టాప్ టేబుల్స్ అందజేస్తున్న దండా బ్రహ్మానందం, రాయుడు, మల్లెల హరీంద్రనాథ్‌చౌదరి

'ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో జాప్యం'

అరండల్‌పేట: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన దగ్గర నుంచి ప్రతి దశలో జాప్యం జరుగుతోందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు పేర్కొన్నారు. శనివారం అరండల్‌పేటలోని దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్ట అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో పలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పోలీసులు, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే డీబీఎఫ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ అధ్యక్షుడు కొరివి వినయ్‌కుమార్, నాయకులు భూపతి సునీల్, సీనియర్ న్యాయవాది కె.రాజేష్, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నీలం నాగేంద్రప్రసాద్

(c) eenadu

అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో ఆహార పంటలే ముఖ్య పంటలు. వరి, గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలోనే దేశం ప్రధాన వాటాదారుగా ఉంది. వరితోపాటు సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పోషకాహార పంటల సాగులోనూ భారత్ మొదటి స్థానంలో ఉంది. ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడంతోపాటు ఎగుమతుల రూపంలో ఇతర దేశాల ఆకలినీ తీరుస్తోంది. భిన్న వాతావరణ పరిస్థితులు, ప్రాంతాల వారీగా వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న దేశంలో ముఖ్య ఆహార పంటలు, వాటి సాగు అనుకూలతలు, నేలల రకాలు, ఉత్పత్తి పరిమాణాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సంబంధిత పరిశోధనా కేంద్రాల గురించి తెలుసుకోవాలి.

ఆకలిని గెలిచి.. అన్నపూర్ణగా నిలిచి!

ఈనాడు ప్రతిభ
https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ

ఆహార పంటలు

దేశవ్యాప్తంగా మూడు పంటకాలాల్లో రెండు రకాల పంటలు పండుతాయి. అవి ఆహార పంటలు, వాణిజ్య/ఆహారేతర పంటలు. స్వాతంత్ర్యానికి పూర్వం భారత్ ఆహారధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే స్థితి ఉండేది. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, పంచవర్ష ప్రణాళికల కారణంగా ఆకలి బాధలను దాటుకుని ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. అన్నపూర్ణగా నిలిచింది. 1951లో దేశ జనాభా 36 కోట్లు, సాగు యోగ్య భూమి 13 కోట్ల హెక్టార్లు ఉండగా, నేడు (2025 నాటికి) 146 కోట్ల జనాభా, సాగు యోగ్య భూమి సుమారు 11 కోట్ల హెక్టార్లుగా ఉంది. పారిశ్రామిక అవసరాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాల కోసం వ్యవసాయ భూములు తగ్గుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లు ఉన్నాయి. అందుకు అనుగుణంగా వివిధ రకాల ఆహార పంటలను పండిస్తున్నారు. ప్రధాన ఆహారపు పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న. వీటితో పాటు సిరిధాన్యాలుగా వ్యవహరించే జొన్న, రాగి, సజ్జ, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు పండిస్తున్నారు. సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు/ పోషక ధాన్యాలనీ అంటారు.

వరి

వరి పంట సమృద్ధిగా, విశేషంగా పండాలంటే అనువైన శీతోష్ణస్థితి చాలా అవసరం. ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాలువలు మొదలైన నీటిపారుదల పద్ధతులు, వసతులు కల్పిస్తే వరి బాగా పండుతుంది. దేశంలో అధిక శాతం జనాభా ఆహారపంట వరి. దేశవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు. వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. పంట కాలం 120 రోజులు. వర్షపాతం 150 - 200 సెం.మీ.లు, ఉష్ణోగ్రత సగటున 25 డిగ్రీలు అవసరం. రేగడి, ఒండ్రు, ఇసుక పొర నేలలు అనుకూలం.

* వరి ఉత్పత్తిలో భారత్ గతంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉండేది. ప్రస్తుతం (2024-25) 150 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మొదటి స్థానంలోకి వచ్చింది. ఇదే సమయంలో చైనాలో 145.28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

సజ్జ

వర్షపాతం తక్కువ ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తారు. 30-50 సెం.మీల కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా సరిపోతుంది. ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు తట్టుకుంటుంది. సజ్జ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నిస్సార, తేలికపాటి, నల్లరేగడి నేలలు, మెట్ట ప్రాంతాల్లోని ఎర్రనేలలు ఈ పంటకు అనుకూలం. ఇది ఖరీఫ్ పంట, పంట కాలం నాలుగున్నర నెలలు.

రాగులు

వీటిలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రనేలలు, తేలిక రకం నల్లనేలలు, ఇసుక నేలల్లో పండిస్తారు. నీటిపారుదల ఉన్న మాగాణి నేలల్లోనూ పండిస్తారు. 2024-25కి 180 లక్షల టన్నుల ఉత్పత్తితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రాగులు పండిస్తారు. ఇది ఖరీఫ్ పంట. పంట కాలం మూడున్నర నెలలు.

జొన్న

దీన్ని వర్షాధార పంటగా చెప్పొచ్చు. వర్షపాతం 50 సెం.మీ.ల కన్నా తక్కువగా ఉన్న ప్పటికీ, సగటు ఉష్ణోగ్రత 25-35 డిగ్రీలు కావాలి. దక్కన్ పీఠభూమిలోని ప్రజల ప్రధాన ఆహార పంట. జొన్న ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. పంటకాలం నాలుగున్నర నెలలు.

బార్లీ

ఎక్కువగా ఉత్తర భారత్‌లో, ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో పండుతుంది. గోధుమ కన్నా తక్కువ నీటివసతులున్న ప్రాంతాల్లో పండిస్తారు. వర్షపాతం 50-70 సెం.మీ., ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల వరకు అవసరం. ఇది భారతదేశ శీతాకాల పంట (రబీ). తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఈ పంటకు అనుకూలం. పంట కాలం ఐదు నెలలు.

ఓట్స్

ఈ పంటకు వర్షపాతం 80-100 సెం.మీ. వరకు, ఉష్ణోగ్రత 15-25 డిగ్రీల వరకు అవసరం. సాగుకు సారవంతమైన నేలలు కావాలి, ఉష్ణ ప్రాంతాలు అనుకూలం.

గోధుమ

ఇది సమశీతోష్ణ ప్రాంతపు పంట. రబీలో ఉత్తర భారతదేశ ప్రధాన పంట. సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీలు, వర్షపాతం 50-75 సెం.మీ. అవసరం. పంటకాలం ఐదు నెలలు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ 2024-25కి రెండో స్థానం(117.5 మి.మెట్రిక్ టన్నులు)లో ఉండగా, చైనా మొదటి స్థానం (140 మి.మెట్రిక్ టన్నులు)లో ఉంది.

మొక్కజొన్న

ఇది పేదల ఆహార పంట. ప్రధానంగా ఖరీఫ్‌లో సాగవుతుంది. పంట కాలం నాలుగు నెలలు. వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 18-27 డిగ్రీల వరకు అవసరం. ఇసుక రేగడి నేలలు అనుకూలం. నేల ఎంత మెత్తగా ఉంటే పంట దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. 2024-25లో దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 423 లక్షల మెట్రిక్ టన్నులు.

కొర్రలు

ఇవి జొన్నల మాదిరిగా ఉండి, గింజలు చిన్న పరిమాణంలో ఉంటాయి. వర్షాకాలంలో సాగు ప్రారంభిస్తారు. జొన్నలకన్నా తక్కువ వర్షపాతం సరిపోతుంది. 2024లో ప్రపంచ కొర్రల ఉత్పత్తిలో 15 మిలియన్ టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది (నైజీరియా, చైనాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి).

ముఖ్యాంశాలు



* ప్రస్తుతం దేశంలో సాగులో ఉన్న భూమి - 11 కోట్ల హెక్టార్లు. * సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు, పోషక ధాన్యాలు అని కూడా అంటారు. * ప్రపంచ వరి ఉత్పత్తిలో భారత్ స్థానం - ప్రథమ స్థానం. * ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ స్థానం - ద్వితీయ స్థానం. * పేదల ఆహార పంట - మొక్కజొన్న. * జొన్న ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ స్థానం - 5వ స్థానం. * ప్రపంచ సజ్జల ఉత్పత్తిలో భారత్ స్థానం - మొదటి స్థానం. * రాగులు ఎక్కువగా పండించే రాష్ట్రం - కర్ణాటక. * బార్లీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం - ఉత్తర్‌ప్రదేశ్. * కేంద్ర వరి పరిశోధనా కేంద్రం ఉన్న ప్రాంతం - కటక్ (ఒడిశా) * హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో ఉన్న పరిశోధనా కేంద్రం గోధుమ, బార్లీలకు సంబంధించింది. * అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023.

రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

కరెంట్ అఫైర్స్

■ అంతర్జాతీయ టీ-20 క్రికెట్ పోటీల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (64 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు.) జ: అర్షదీప్ సింగ్
■ అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? జ: సెప్టెంబరు 18 (ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019లో ఈ దినోత్సవాన్ని

మాదిరి ప్రశ్నలు

ప్రారంభించింది 'ఎచీవింగ్ ఈక్వల్ పే ఫర్ వర్క్ ఆఫ్ ఈక్వల్ వాల్యూ టు ఎన్స్యూర్ ఉమెన్స్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్, సోషల్ జస్టిస్, అండ్ ఓవరాల్ ఎకనామిక్ గ్రోత్' అనేది 2025 థీమ్.)
■ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రాప్యతను పెంచడం, భారతదేశ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా వ్యవహరించడానికి ఇటీవల ఏ సంస్థకు ఆర్బీఐ తుది అనుమతి ఇచ్చింది? జ: ఫోన్ పే
■ నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన ఏ హిందీ చిత్రం 2026 ఆస్కార్ అవార్డుల ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారత తరఫున అధికారిక ఎంట్రీగా ఎంపికైంది? జ: 'హోమ్ బౌండ్'

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ ఉద్యోగాలు (103)
చివరి తేదీ: 17 నవంబరు, 2025
☛ ఎన్‌ఈఈపీసీఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
చివరితేదీ: 17 నవంబరు, 2025

క్యాంపస్ కొలువు సాధనకో వ్యూహం! జాబ్ స్కిల్స్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు వందలు, వేలల్లో విద్యార్థులు హాజరవుతుంటే ఎంపికయ్యేవారు మాత్రం పదుల సంఖ్యలోనే ఉంటున్నారు. ఆ కొద్దిమంది విజేతల్లో ఒకరుగా నిలవాలంటే ముందుగా సొంత బలాలు బలహీనతలను తెలుసుకోవాలి. అందుబాటులో ఉన్న అవకాశాలను అంచనా వేసుకోవాలి. దాంతోపాటు ఉద్యోగానికి తామే తగిన అభ్యర్థి అని ఇంటర్వ్యూ చేసే సంస్థకు నిరూపించుకోవాలి. దాని కోసం మంచి వ్యూహాన్ని అనుసరించాలి. గతంలో ఎంపికైనవారి అనుభవాలను సేకరించుకోవాలి. వాటి ఆధారంగా తమ నైపుణ్యాలకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అలాంటి స్కిల్స్‌ను పెంపొందించుకునే విధానాలను తెలుసుకోవాలంటూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

తెలుగు జాతి గుండెచప్పుడు ఎన్టీఆర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: 'నందమూరి తారకరామారావు తెలుగు జాతి గుండెచప్పుడు. తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదలకు సంక్షేమ ఫలాలు అందించారు. అన్ని వర్గాలకు రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యం ఇచ్చిన గొప్ప నాయకుడు' అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కొనియాడారు. తెనాలి చినరావూరులో శనివారం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 'ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు, లోకేశ్ నడుస్తున్నారు. రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు. ఎన్టీఆర్ శత జయంతిని దేశంలో ఎక్కడా లేని విధంగా తెనాలిలో ఏడాది పాటు నిర్వహించాం' అని పేర్కొన్నారు. ప్రముఖ రచయిత, చరిత్ర పరిశోధకుడు ముత్తేవి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. చినరావూరు (ఫ్రెండ్స్) కమిటీ ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటు చేసినట్టు వివరించారు. మహమ్మద్ ఖుద్దూస్, కేసన కోటేశ్వరరావు, మంగమూరి హరిబాబు, కొగంటి రోహిత్, శాఖమూరి మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, సులోచన, రాఘవరావు, డాక్టర్ శేషగిరిరావు, చిన్ని, సుజాత, పద్మ, జ్యోతి, పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్, స్థానిక ప్రతినిధులు

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

గోరంట్ల, న్యూస్‌టుడే: వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతతో వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామంలో కలెక్టర్ మొక్కలు నాటి, పరిశుభ్రతపై అవగాహన సభలో ప్రసంగించారు. వ్యర్థాలకు నిత్యావసర సరకులు అందిస్తున్న స్వచ్ఛరథం పనితీరు పరిశీలించారు. అనంతరం ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజుబుల్ క్లీన్‌గా తీర్చిదిద్దేందుకు జిల్లాలో ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టనున్నట్లు తెలిపారు. లాలుపురం గ్రామాన్ని విజిబుల్ క్లీన్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జడ్పీ సీఈవో జ్యోతిబసు, డీపీవో నాగసాయికుమార్, డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ కల్యాణ్‌చక్రవర్తి, గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటి నీరు పోస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (16 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ప్లే స్టోర్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

పళ్ళు వదులుగా ఉండటం, పళ్ళు లేకపోవటంతో విసుగు చెందుతున్నారా??



వారం రోజుల్లో డెంటల్ ఇంప్లాంట్స్‌తో శాశ్వత దంతాలు అమర్చబడును.
డా॥ రంజిత్ కుమార్ పెరవలి
MDS; ORAL & Maxillofacial surgeon
Fellow of International Congress of oral Implantology
Masters & Teacher In International Implant foundation

కాన్ఫిడెంట్జ్
డెంటల్ & ఇంప్లాంట్స్ సెంటర్
విద్యానగర్ మెయిన్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు.
095422 76777

పెట్టుబడులకు గమ్యస్థానం ఏపీ : మన్నవ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ హిట్ అయింది. రెండు రోజుల్లో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం గొప్ప రికార్డు అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ అనేక దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంతో రాష్ట్రం మరో దశలోకి అడుగుపెడుతుందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా అడుగులు ముందుకు పడుతున్నాయన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుందన్నారు.

మంత్రి లోకేశ్‌తో మన్నవ మోహనకృష్ణ

రెడ్‌క్రాస్ రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా పీఆర్సీ రాజు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా గుంటూరు నగరానికి చెందిన పి.రామచంద్రరాజు ఎన్నికయ్యారు. శనివారం విజయవాడ రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకున్నారు. సామాజిక సేవల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన రెడ్‌క్రాస్ జిల్లా వైస్ ఛైర్మన్‌గా, శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరం, ఠాగూర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శిగా, భారతీయ విద్యాభవన్స్ గుంటూరు కేంద్రం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 1990లో వరదల్లో రెడ్‌క్రాస్ వాలంటీర్‌గా తన సేవా ప్రస్థానం ప్రారంభించి 1991లో సభ్యత్వం పొందారు. గుంటూరు జిల్లా కార్యవర్గసభ్యుడిగా రెండు దశాబ్దాల పాటు పనిచేసిన ఆయన 2016 నుంచి జిల్లా వైస్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. కరోనా, లాక్‌డౌన్ కాలంలో వివిధ సేవల ద్వారా జాతీయస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి నాటి రాష్ట్రపతి నుంచి ప్రత్యేక ప్రశంసలు పొందారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును అధునాతన కాంపోనెంట్ సెంటర్‌గా తీర్చిదిద్దారు. రెడ్‌క్రాస్ డయాలసిస్ సెంటర్, రక్తదాన శిబిరాలు, ప్రథమ చికిత్స శిక్షణ శిబిరాల ఏర్పాటు ద్వారా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గవర్నర్ గోల్డ్ మెడల్ పొందారు. 2024లో రెడ్‌క్రాస్ రాష్ట్ర కోశాధికారిగా నియమితులయ్యారు. ఇప్పుడు వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న పీఆర్సీ రాజు

91.9 FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
...విశ్వాసానికి మరోపేరు
CO- SAM (స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్)
9-35, కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ, ఆం.ప్ర.-520007.
ఫోన్ నెం.: 0866-2428160
ఈ-మెయిల్: cs8332@pnb.co.in

అమ్మకపు ప్రకటన నోటీసు

టు
శ్రీ ఎస్ మురళీధర రెడ్డి, తండ్రి: చింతారెడ్డి,
1-65, పెద్ద కోటల, కర్నూరు, లక్ష్మీపురం పోలూరు, కర్నూలు, ఆం.ప్ర-518218
అయ్యా / అమ్మా
రిఫరెన్స్: లోన్ ఖాతా నెం.లు-057010PI00000442
పంజాబ్ నేషనల్ బ్యాంక్, కొత్తపేట, గుంటూరు వారు తేది.21.04.2025, 04.09.2025న జారీ చేసిన నోటీసులను దయచేసి పరిశీలించండి.
సెక్యూరిటీల వివరములు
శ్రీ ఎస్.మురళీధర రెడ్డి తండ్రి: చింతారెడ్డి గారి పేరున, రసీదు నంబర్: 210045593732, తేది.18-03-2023తో మరియు డిపాజిటర్ ఖాతా నంబర్: 2BNF00000074771తో ఉన్న ఎలక్ట్రానిక్ నెగోషియబుల్ వేర్‌హౌస్ రసీదు.
సరుకు: మిరపకాయలు/ఎర్ర మిరపకాయలు (996)
సరుకు నాణ్యత / గ్రేడ్ మొదలైన వాటి వివరణ: మిరపకాయలు / ఎర్ర మిరపకాయలు-QTL/STANDARD
ప్యాకేజీలు/సంచుల సంఖ్య: 356
నికర పరిమాణం మెట్రిక్‌టన్నులు/క్వింటాళ్లు/కేజీలలో: 142.4 క్వింటాళ్లు
డిపాజిట్ చేసేటప్పుడు మార్కెట్ విలువ: రూ.21,36,000/-
గోడౌన్/స్టాక్/లాట్ నంబర్: CHAMBER B 117/ED118/FE122FE
ఈ విషయంలో, మీరు రూ.12,57,456.30 పై. (తేది.30.09.2025 నాటికి పన్నెండు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల యాభై ఆరు రూపాయల ముప్పై పైసలు మాత్రమే) మొత్తం బకాయిలను, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో పాటు, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించాలని, అలాగే ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు తదనంతరం వాటిని సంరక్షించేటప్పుడు దిగువ సంతకందారు భరించిన ప్రస్తుత ఒప్పంద వడ్డీ మరియు ఖర్చులతో సహా, చెల్లించి, పైన పేర్కొన్న ఆస్తులను దిగువ సంతకం వారి నుండి విడుదల చేయించుకోవాలని మీకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది. మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్దేశిత గడువులోపు చెల్లించడంలో విఫలమైతే, బకాయిలను వసూలు చేసుకోవడానికి దిగువసంతకందారు పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించవలసి వస్తుంది.
కాపీ: జ్యోతి స్వరూప కోల్డ్ డివిజన్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.624, ఎన్‌హెచ్-5, అంకిరెడ్డిపాలెం, గుంటూరు, ఆం.ప్ర-522005.
తేది: 14-11-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

బాలిక మెడలో పసుపుతాడు కట్టి అఘాయిత్యం

నిందితుడి తల్లి, అమ్మమ్మ అరెస్టు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాలిక మెడలో బలవంతంగా పసుపుతాడి కట్టి అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి సహకరించిన తల్లి, అమ్మమ్మను గుంటూరు దక్షిణ డివిజన్ డీఎస్పీ భానోదయ అరెస్టు చేశారు. శనివారం డీఎస్పీ వివరాలు వెల్లడించారు. గుంటూరు గ్రామీణ మండలానికి చెందిన పదో తరగతి విద్యార్థిని(16) గత మే నెలలో బంధువుల ఇంట్లో పెళ్లికి ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం వెళ్లింది. అదే వేడుకకు నెల్లూరు నుంచి వచ్చిన గంగపతి బన్నీ (20) ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఆమె ఫోన్ నంబరు సంపాదించి తరచూ ఫోన్ చేసి ప్రేమిస్తున్నానని చెప్పేవాడు. అక్టోబరు 10న సాయంత్రం బాలిక చదువుకుంటున్న పాఠశాల వద్దకు అతను స్నేహితుడితో కలిసి వచ్చాడు. ఆమెను బలవంతంగా నెల్లూరులోని తన ఇంటికి తీసుకెళ్లాడు. అక్టోబరు 15న ఆమె మెడలో పసుపుకొమ్ము తాడు కట్టడంతో భయపడిన ఆమె ఇంటికెళ్లిపోతానని చెప్పింది. మీ ఇద్దరికీ పెళ్లియిందని చెప్పి బన్నీ తల్లి, అమ్మమ్మ ఆమెను అక్కడే ఉంచేశారు. ఆరోజు రాత్రి బన్నీ అత్యాచారానికి పాల్పడ్డాడని బాలిక ఫిర్యాదులో పేర్కొంది. మర్నాడు ఏడుస్తుండడంతో అతను బాలికను ఆమె ఇంటికి తీసుకొచ్చాడు. అప్పటికే కుమార్తె కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక తిరిగొచ్చాక డీఎస్పీ భానోదయకు మరోసారి ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసును పోక్సో కేసుగా మార్చి అక్టోబరు 20న బన్నీని అరెస్టు చేశారు. అత్యాచారానికి సహకరించిన అతని తల్లి, అమ్మమ్మలను శనివారం అరెస్టు చేశారు. నిందితుడి స్నేహితుడిని త్వరలో పట్టుకుంటామని పోలీసులు చెప్పారు.

నిందితుల వివరాలు తెలుపుతున్న డీఎస్పీ భానోదయ

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఇ టి నెం. 56,60/2025-2026, తేదీ. 14-11-2025
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫార్మ్ ద్వారా షార్ట్ టెండర్ పద్ధతిన రిజిస్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఇ.టి.నెం 56,60/2025-2026

మొత్తం పనుల సంఖ్య	:	04
అంచనా మొత్తం	:	1,79,85,000./-
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండర్ బిడ్ కనపడు తేదీ	:	15.11.2025
టెండర్ బిడ్‌లను వేయుటకు ఆఖరు తేదీ	:	24.11.2025
టెండరు బిడ్‌లను తెరచు తేదీ	:	24.11.2025

Sd/- Superintending Engineer (FAC)
Guntur Municipal Corporation

(c) eenadu



శోభాయమానం.. దీపోత్సవం

జ్యోతి వెలిగిస్తున్న నారా రోహిత్, శిరీష, విప్ యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, 'ఈనాడు' యూనిట్ మేనేజర్ కిషోర్ తదితరులు

అఖండ దీపం.. అమేయ తేజం!

వైభవంగా 'ఈటీవీ' లైఫ్, 'ఈటీవీ' ఆంధ్రప్రదేశ్, 'ఈటీవీ' తెలంగాణ కార్తిక దీపోత్సవం

గన్నవరం గ్రామీణం, హనుమాన్ జంక్షన్ - న్యూస్‌టుడే: గగన విహార కేంద్రం గన్నవరం.. దీప కాంతుల ధగధగలతో మెరిసిపోయింది. ఓ వైపు వేద మంత్రాలు... మరోవైపు ఓంకార నాదాలతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా శివ, కేశవుల ఆరాధన మార్మోగింది. 'ఈటీవీ లైఫ్', 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్', 'ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో గన్నవరం జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం సాయంత్రం కార్తిక దీపోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వందల మంది మహిళలు, యువతులు హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ తరలివచ్చారు.

హరహర మహాదేవ

అలరించిన ప్రవచనం

తొలుత వైదిక నిర్వహణకర్త బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణి కుమారశర్మ బృందం గణపతి పూజ నిర్వహించింది. అనంతరం నటుడు నారా రోహిత్, శిరీష దంపతులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు, ఆయన తల్లిదండ్రులు లక్ష్మీసామ్రాజ్యం, రామశేషగిరిరావు, సోదరుడు సతీష్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, తదితరులు జ్యోతి వెలిగించారు. కలువ పూలతో లక్ష్మీ పూజ, వేద స్వస్తి నిర్వహించారు. శాస్త్రోక్తంగా దీపారాధన చేయించి, ఆ వెలుగుల్లో లక్ష్మీదేవిని పూజించారు. ప్రవచనకర్త డాక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి ప్రవచనాలు ఆహుతులను భక్తి పారవశ్యంలో తరింపజేశాయి. జైశ్రీరామ్, మహాలక్ష్మి నమామ్యహం, కార్తిక దామోదర నమో నమః, తదితర నామస్మరణలతో ప్రాంగణం మార్మోగింది.

పరమేశ్వరుడి స్మరణతో..: శ్రీరామ, సీతారామాభ్యో నమః, ఓం నమఃశివాయ, శంభో శంకర, హరహర మహాదేవ అని భక్తులు తన్మయత్వంలో మునిగారు. మహిళలంతా సామూహికంగా దీపోత్సవం నిర్వహించారు. దాదాపు రెండు గంటలు సాగిన మహాక్రతువులో అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు దీపాలు వెలిగించి, పరమశివుడిని పూజించారు. కనుల పండువగా సాగిన ఈ దీపోత్సవం మహా హారతితో ముగిసింది.

కార్తిక మాసం విశిష్టత, దీపోత్సవం ప్రాముఖ్యత, శ్రీరాముడి గొప్పతనం, రామాయణం విశిష్టత గురించి ప్రవచనకర్త వేదాంతం రాజగోపాలచక్రవర్తి వివరించారు. శ్రీరాముడి పితృ వాక్య పరిపాలన, ఏకపత్నీ వ్రతం, త్యాగనిరతితో పాటు... శనివారం ఏకాదశి ప్రాముఖ్యం, ఉపవాసంతో మిగిలిన బియ్యం దానం చేయడం ద్వారా కలిగే పుణ్యం వంటి మరెన్నో ధార్మిక విషయాలను విశదీకరించారు. ప్రతి ఒక్కరూ ధర్మం కోసం, దేశం కోసం పనిచేస్తూ, కృతజ్ఞతగా ఉండాలని సూచించారు.

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 27-11-2025 (1.30pm - 4.30pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

జ్ఞాపికల అందజేత: ఈటీవీ కార్తిక దీపోత్సవానికి సహకరించిన ప్రకటనకర్తలైన వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, 'ఈనాడు' యూనిట్ మేనేజర్ సీహెచ్.కిషోర్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. ఫస్ట్ ఆబ్జెక్ట్ సంస్థ, ఎస్.ఎల్.వి. గ్రూప్- సూర్యనారాయణరాజు, హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్- కాసర్నేని రంగబాబు, ఎన్జీ ఫీడ్స్- గూడపాటి తులసీమోహన్, ప్రైడ్ ప్రోపర్టీస్- పాలడుగు నాని, కామధేను ఫీడ్స్- రజిత, వీవీఐటీ విశ్వవిద్యాలయం- ఐ.జె.వెంకటేశ్వర్లు, పుణ్య ఛారిటీస్-జాస్తి విజయ్‌భూషణ్‌కుమార్, పూజా నువ్వుల నూనె-గోపాలకృష్ణలకు జ్ఞాపికలు అందజేశారు. ఈటీవీ డిప్యూటీ న్యూస్ కో-ఆర్డినేటర్ అమరేశ్వరరావు పర్యవేక్షించారు.

ప్రకటనకర్తలకు జ్ఞాపికలు అందించిన విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, 'ఈనాడు' యూనిట్ మేనేజర్ సీహెచ్.కిషోర్

సీఎం దృష్టికి బెజవాడ-బందరు ఎన్‌హెచ్ వివాదం

త్వరలో డీపీఆర్‌లో మార్పులు జరిగే అవకాశం

విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి

ఈనాడు - అమరావతి: బెజవాడ-బందరు ఎన్‌హెచ్-65 డీపీఆర్ వివాదాన్ని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి ఇటీవల తీసుకువెళ్లారు. తాజాగా ఎన్‌హెచ్, మెట్రో అధికారులు.. ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుతో సమావేశమయ్యారు. విజయవాడ ట్రాఫిక్ సమస్య నేపథ్యంలో బెంజ్ సర్కిల్ నుంచి ఓఆర్ఆర్ మొదలయ్యే చినఓగిరాల వరకు ఒక్క పైవంతెన, అండర్‌పాస్ లేకుండా డీపీఆర్ తయారు చేశారనే అంశంపై ప్రజాప్రతినిధులు అధికారుల అసంతృప్తిని వివరించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆటోనగర్, తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, ఈడుపుగల్లు కూడళ్లలో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యల గురించి వివరించారు. ఆయా ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, పై వంతెనలు లేదా బెంజ్ సర్కిల్ నుంచి అన్ని కూడళ్లు కవర్ చేస్తూ డబుల్ డెక్కర్ పై వంతెన నిర్మించాలని ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు అడిగినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అదే సమయంలో ఓఆర్ఆర్, మెట్రో వస్తున్న నేపథ్యాన్ని వివరించారు.

సాధ్యాసాధ్యాలు చూశాకే ముమ్మందుకు...: ఇరువైపులా సమస్యలు, సాధ్యాసాధ్యాలు విన్న కృష్ణబాబు విషయాన్ని సీఎం దృష్టిలో పెట్టినట్లు తెలుస్తోంది. సీఎం విషయాన్ని పరిశీలించి సాధ్యాసాధ్యాలపై నిపుణులు, ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటారని సమాచారం. కన్సల్టెన్సీ తయారు చేసిన డీపీఆర్ ప్రకారం అంచనా వ్యయం రూ.900 కోట్లు అవుతుంది. కొంత కాలం కిందట కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఈ రహదారి విస్తరణకు రూ.2,600 కోట్లు కేటాయిస్తున్నట్లు స్వయంగా ప్రకటించారు. ఈనేపథ్యంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు కోరిన మార్పులు చేసినా నిధుల సమస్య ఉండదు. దీంతో డీపీఆర్‌లో మార్పులు చేయడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ప్రజాప్రతినిధులు కోరినట్లు అండర్‌పాస్‌లు, పైవంతెనలు లేదా డబుల్ డెక్కర్ పైవంతెన నిర్మిస్తారా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on 21-11-2025 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

ఆత్మీయ నివాళి

జననం 10-Apr-1932
మరణం 6-Nov-2025

కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారు
క్షీర విప్లవ సారథి - ఆంధ్రా కురియన్
కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ (1992-2019), APDDCF, హైదరాబాద్, ఛైర్మన్ (1999-2004),
NDDB, ఆనంద్, డైరెక్టర్ (2000-01)
ఇండియన్ డెయిరీ అసోసియేషన్, న్యూఢిల్లీ వారి ప్రతిష్ఠాత్మక డా॥ కురియన్ అవార్డు గ్రహీత (2012)

" కృష్ణా మిల్క్ యూనియన్ వారి విజయ డెయిరీ విజయ ప్రస్థానం అంటే మండవ జానకిరామయ్య గారి విజయ గీతమే అని చెప్పాలి " (2018) - శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి.

- 1992లో నష్టాల ఊబిలో ఉన్న కృష్ణా మిల్క్ యూనియన్‌ను లాభాల బాట పట్టించి, 2019 నాటికి రూ. 95 కోట్ల మిగులు నిధులు ఏర్పరిచారు.
- 2009-19 మధ్య 10 సం॥ల కాలంలో కొనుగోలు ధరకు అదనంగా, పాల రైతులకు రూ. 395 కోట్ల ప్రోత్సాహ ధర చెల్లించారు.
- అత్యవసర సంచార వైద్యసేవల ఏర్పాటు ద్వారా మూగజీవాలకు, రైతులకు విస్తారమైన సేవలు అందించారు.
- సహకార వ్యవస్థకు స్వయం ప్రతిపత్తి, స్వావలంబన కల్పించిన MACS చట్టాన్ని రైతు ఉద్యమం, న్యాయపోరాటాల ద్వారా పరిరక్షించారు.
- సహకార పాడి పరిశ్రమ అభివృద్ధికి, లక్షలాది సన్న చిన్నకారు రైతులు, నిరుపేదల ఆర్థికాభివృద్ధికి కృషి చేసి, వారి జీవితాలలో వెలుగు నింపారు.

మాకు ప్రేమాభిమానాలు పంచిన ఆత్మీయ బంధువు, పితృ సమానులు,
" ఆంధ్రా కురియన్" శ్రీ మండవ జానకిరామయ్య గారికి హృదయపూర్వక నివాళులు

డా॥ డి.ప్రసాద్, Ex. Veterinary Consultant కృష్ణా మిల్క్ యూనియన్
పాతూరి సీతారామ స్వామి Ex. Director - Finance, కృష్ణా మిల్క్ యూనియన్
CA తుమ్మల రామ మోహనరావు, FCA, Statutory Auditor, కృష్ణా మిల్క్ యూనియన్

25 నుంచి షష్ఠి కల్యాణోత్సవాలు

మోపిదేవి: మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మార్గశిర మాస షష్ఠి కల్యాణ మహోత్సవాలు 25 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాద్ పేర్కొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఈవో, జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జునరావులు శనివారం ఆవిష్కరించారు. 25న స్వామిని పెండ్లి కుమారుని ఉత్సవం, 26న ఉదయం 11 గంటలకు స్వామి దివ్య కల్యాణోత్సవం, 27న వసంతోత్సవం, మహాపూర్ణాహుతి, శేష వాహనంపై గ్రామోత్సవం, రాత్రి 7గంటలకు ద్వాదశ ప్రదక్షిణలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

ప్రతి ధాన్యం గింజ కొంటాం

కంకిపాడు గ్రామీణం: జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొంటామని కలెక్టర్ డి.కె.బాలాజి తెలిపారు. శనివారం మండలంలోని ఉప్పులూరు, పునాదిపాడు గ్రామాల్లో పర్యటించిన ఆయన ఉప్పులూరు రహదారి పక్కన నిల్వ ఉంచిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాల వద్ద పనితీరుపై ఆరాతీశారు. గతంలో ఎదురైన సమస్యలను అడిగి ప్రస్తుతం వాటిని పరిష్కరించామని.. ఇబ్బందులుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అనంతరం పునాదిపాడు గ్రామంలోని ఆర్‌ఎస్‌కే వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రవాణాకు సిద్ధంగా ఉన్న ధాన్యం లారీని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దారు భావన్నారాయణ, ఏవో ఉషారాణి పాల్గొన్నారు.

బుడుగులకు... బువ్వ వండేదెలా?!

- రెండో వారంలోనూ పూర్తవని బియ్యం సరఫరా
- మధ్యాహ్న భోజనానికి ఉపాధ్యాయుల అవస్థలు

" విజయవాడ తూర్పు పరిధిలో వెయ్యి మందిపైగా విద్యార్థులున్న ఓ పాఠశాలలో ఈ నెల 13 వరకు మధ్యాహ్న భోజనానికి వాడే బియ్యం సరఫరా కాలేదు. మొదటి వారంలోనే బియ్యం లేక గత నెల నిల్వ మిగిలిన మరో పాఠశాల నుంచి ఆటోల్లో తెచ్చుకున్నారు. ఆటో కిరాయి, మోత కూలీ.. ఉపాధ్యాయులే చెల్లించారు. రెండు నెలలుగా ఇవే అవస్థలు.

" మోపిదేవి మండలంలో ఓ పాఠశాలలో 300 మందిపైనే విద్యార్థులు ఉన్నారు. ఈనెల 12 దాటినా బియ్యం రాక మరో పాఠశాల నుంచి వాహనాల్లో చేతి చమురు వదిలించుకుని రప్పించుకున్నారు. ఇది ఏ ఒక్క పాఠశాల సమస్యనో కాదు. ఉమ్మడి జిల్లాలో దాదాపు అన్ని పాఠశాలల్లో ఇదేతీరు.

ఈనాడు - అమరావతి

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి పంపిణీ చేసే బియ్యం సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి పాఠశాలలకు ప్రతి నెలా 1, 2 తేదీల్లో రావాల్సిన బియ్యం రెండు వారాలు దాటుతున్నా సరఫరా కావడం లేదు. ఫలితంగా మధ్యాహ్నం భోజన పథకం అమలుకు అవస్థలు పడాల్సిన పరిస్థితి.

ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో బియ్యం నిల్వలు

అసలు ఎందుకిలా...? ఉమ్మడి జిల్లాలో 2,195 పాఠశాలలకు నెలకు 445 టన్నుల బియ్యం సరఫరా చేస్తారు. గతంలో రేషన్ డీలర్లే పాఠశాలలకు బియ్యం సరఫరా చేసేవారు. ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి రేషన్ తీసుకుని నేరుగా పాఠశాలలకు పంపేవారు. పాఠశాలలకు ఇచ్చిన సంచులు తిరిగివ్వడంలో జాప్యం, ఈ బియ్యానికి సైతం డీలర్లకు కమీషన్ ఇవ్వాల్సి రావడం.. ప్రస్తుతం పాఠశాలలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్న నేపథ్యంలో నాణ్యత తారుమారు అవుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం సరఫరా విధానం మార్చింది. ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో స్టేజ్-2 సిబ్బందికి ప్రతి నెలా మొదటి రెండు రోజుల్లో సరఫరా చేసేలా ఏర్పాట్లు చేసింది.

అదనపు భారం... ప్రతి పాఠశాలకు వెళ్లి బియ్యం సరఫరా చేయాల్సి రావడంతో రవాణాకు అదనంగా ఖర్చు కావడం, కొన్ని పాఠశాలలకు లారీలు కూడా వెళ్లే వీల్లేక మోసుకుని వెళ్లాల్సిన పరిస్థితులతో ఆ సిబ్బంది తమ కమీషన్ పెంచాలంటూ బియ్యం సవ్యంగా సరఫరా చేయడం లేదు. దీంతో గత రెండు నెలలుగా 13వ తేదీ దాటుతున్నా పూర్తిగా బియ్యం చేరక ఉపాధ్యాయులకు భారం తప్పట్లేదు. ఈవిషయమై విద్య, పౌర సరఫరాల శాఖల ఉన్నతాధికారులను సంప్రదించగా... సమన్వయంతో ఇబ్బందులు రాకుండా చక్కదిద్దుతామన్నారు.

భూమి కావలెను
1 ఎకరం లీజుపై ఎటువంటి వివాదాలు లేని క్లియర్ టైటిల్ మరియు నీటి సౌకర్యం గల స్థలము, మెయిన్ రోడ్డుకు దగ్గరగా లేదా 40 అడుగుల అప్రోచ్ రోడ్డు కలిగినది, బిల్డింగ్ ప్రొడక్ట్స్ తయారీ సంస్థకు కృష్ణా జిల్లాలోని క్రింది ప్రాంతాలలో 10 సంవత్సరాల లీజుపై కావలెను.
1. భవానీపురం - గొల్లపూడి
2. విజయవాడ ఆటోనగర్ - కానూరు 100 అడుగుల రోడ్డు
3. ఉయ్యూరు పరిసర ప్రాంతాలలో
4. గుడివాడ - హనుమాన్ జంక్షన్ మధ్య
ఆసక్తికలవారు
98488 24184
నెంబరులో సంప్రదించగలరు.
Mail id.apparao@a-mix.in

3 ఏళ్ళలో 3 రెట్లు విలువ పెరిగే
స్థలం అమ్మకం
ఇబ్రహీంపట్నం రింగ్‌కి దగ్గరలో నిమ్రా మెడికల్ కాలేజికి ఎదురుగా హైదరాబాద్ హైవేకి 200 మీ॥ దూరంలో, VTPS ఎంప్లాయీస్ లేఅవుట్‌కి దగ్గరలో, క్యాపిటల్ అమరావతికి బైక్ మీద 10 ని॥ల చేరువలో (ఐకానిక్ వంతెన మీదుగా) ఉన్న 2420 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు.
94942 01245

GREEN FIELD SCHOOL
INTERNATIONAL
Vakada, Kakinada, Kakinada Dist., A.P
NURSERY - XII
REQUIRED STAFF
Pre Primary Teachers
Primary Teachers (Grade I-V)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Secondary Teachers (Grade: VI - X)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Senior Secondary Teachers (Grade: XI & XII)
Mathematics, Physics, Biology, Chemistry, Computer Science, Accountancy, Business Studies, Economics, Physical Education
Experience in teaching foundation courses (IIT JEE & NEET)
Activity Teachers
Dance, Music, Art, Swimming Coach (Male / Female), Skating, PET (Male / Female)
Office
Admin Officer, DTP Operator, Receptionist, Floor Co-ordinator, Hostel Warden (Male / Female)
Accommodation & food will be provided to Residential Staff.
Eligibility: Minimum 3 to 5 Years Experience in CBSE Schools
Interested and eligible candidates are invited to send the application through mailbefore 6th December, 2025
CONTACT DETAILS
Email: gfskakinada@gmail.com, Cell: 93 973 67 888, 93 925 31 999

వైకాపా నేత కొండారెడ్డి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

ఈనాడు - అమరావతి: ఎండీఎంఏ కేసు సమగ్ర దర్యాప్తునకు విజయవాడ పోలీసులు సిద్ధమయ్యారు. మధుసూదన్‌రెడ్డి అలియాస్ మ్యాడీ అరెస్టుతో వచ్చిన కీలక సమాచారం ఆధారంగా ముందుకు పోలీసులు ముందుకు వెళ్లనున్నారు. మూలాలు విశాఖలో ఉండడం, వైకాపా విద్యార్థి నేత కొండారెడ్డి పేరు వెలుగులోకి రావడంతో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వైకాపా నేతను నిందితుడిగా చేర్చారు.

నెల్లూరు కారాగారంలో లోహిత్ విచారణ...: విశాఖకు చెందిన లోహిత్ యాదవ్‌ను రెండు నెలల కిందట ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. లోహిత్ పుట్టినరోజున పార్టీలో వాడేందుకు ఎండీఎంఏ తీసుకెళ్తూ శ్రీవాత్సవ్, హవీలా విజయవాడలో పట్టుబడ్డారు. కొండారెడ్డి బృందంలో లోహిత్ కీలక వ్యక్తి. ఈ పార్టీకి వైకాపా నేత కూడా రావాల్సి ఉంది. విచారణలో మ్యాడీ వెల్లడించిన వివరాల ఆధారంగా నిందితులను మళ్లీ విచారించనున్నారు. ఈమేరకు లోహిత్‌ను నెల్లూరు జైలులో ఒక రోజు కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో సోమవారం విచారించనున్నారు. ఇప్పటికే నిందితుడి కాల్‌డేటా విశ్లేషించారు.

విశాఖలో మూలాలు...: ఈ కేసులో డ్రగ్ వినియోగించే వారంతా విశాఖ నగరం వారే. దీంతో విశాఖలో మూలాలు వెలికి తీసేందుకు ఇంటరాగేషన్‌లో లోహిత్ యాదవ్ చెప్పే వివరాలు కీలకం కానున్నాయి. నిందితుడి కాల్‌డేటాలో పలువురి నెంబర్లు ఉన్నాయి. వీటి గుట్టు బయటకు లాగనున్నారు. ఈ విచారణ ద్వారా మరికొందరి పేర్లు వస్తాయని భావిస్తున్నారు. విశాఖలో వీరి స్నేహితులు దాదాపు 20 మంది వరకు డ్రగ్స్ వాడే వాళ్లమని అరెస్టు చేసిన సమయంలో చేసిన విచారణలో వెల్లడించాడు. విశాఖకు చెందిన మరో స్నేహితుడు స్వరూప్ రాజ్.. మ్యాడీని పరిచయం చేశాడని ఇంటరాగేషన్‌లో చెప్పాడు. దీంతో స్వరూప్‌ను కూడా నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలోకి వెళ్లాడు.

కృష్ణామిల్క్ యూనియన్ విజయ
లక్షా యాభైవేల పాడి రైతు కుటుంబాల సంస్థ



విజయ డెయిరీకి సుదీర్ఘకాలం సేవలందించి
జిల్లా పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మాజీ ఛైర్మన్
కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారికి
శ్రద్ధాంజలి ఘటిస్తూ...
ఛైర్మన్ చలసాని ఆంజనేయులు
పాలకవర్గ సభ్యులు
మరియు సమితి ఉద్యోగ సిబ్బంది

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED DISTRIBUTORS
Milk Bread, Cream Buns, Sweet Buns, Biscuits, Plain Puffs, Cup Cakes, Instant Foods etc.
Attractive Margins upto 30%.
QUALIFICATION
Already having Line Distribution.
AREAS
West Godavari, Krishna & Guntur Districts.
MODEL DAIRY VIJAYAWADA.
95534 65896
95421 51122

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

Full రన్నింగ్ conditionలో ఉన్న Oil Mill అమ్మకం. కృష్ణాజిల్లా, నూజివీడు నందు ఎ.4.64 సెంట్ల భూమి Real Estateకి అనువుగా ఉండి తారురోడ్ Facingలో ఉన్న Oil Mill అమ్మకం. ✆ 81429 40999

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్, FMCG, ఫార్మా, OTT పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

కృష్ణా జిల్లా, పామర్రు, గపార్‌సెంటర్లో హాస్పిటల్స్‌కు, ఫంక్షన్ హాల్స్‌కు అనుకూలమైన G+3 బిల్డింగ్ అమ్మకం. ✆ 94400 36242, 73374 41975.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001: 2015 Certified Co. House hold goods shifting any time any where. ✆ 97043 64389.

SOLAR PRODUCTS

రూ. 2000/-తో సోలార్ విద్యుత్ 30సం.ఫ్రీ కరెంట్. ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. పోరంకి, ఉయ్యూరులో ఆఫీస్‌బాయ్స్ కావలెను. రేడియంట్ సోలార్ ✆ 81431 25777.

BUILDING CONSTRUCTION

Raghava Associates We Do VMC/ APCRDA/LRS /BPS Approvals, Elevations & Structural Designs, Building Contracts. ✆ 98851 12999.

BPS&LRS ద్వారా అనధికార బిల్డింగ్స్ & లేఅవుట్స్ క్రమబద్ధీకరించేందుకు సంప్రదించండి ANCISON ఇన్‌ఫ్రాటెక్ AP ఆర్కిటెక్ట్స్ & ఇంజినీర్స్. 94917 55456

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

WATER PROOFING

Tarun Slab Leakage works ★ 25y exp. ★ 5yrs warranty ★ Bathroom Leakage Grouting Epoxy works. ✆ 9494002285, 9951607504

WOOD

50 సం॥ల వయస్సుగల 650 టేకుచెట్లు అమ్మకమునకు కలవు చుట్టుకొలత 4 నుండి 6 అడుగులు Contact: 98484 70700. నూజివీడు.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

TUITIONS

IIT Foundation and Maths Tution for 8th, 9th, 10th (State & CBSE) Inter (+1, +2) EAPCET B.Tech, B.Sc. ✆ 98858 83128.

HOME TUITIONS

Priya Home Tutions: 6th to 10th (State & Central) and Inter Maths. Specialization in Maths 100% Result. ✆ 93479 28272.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, All Objective సబ్జెక్ట్స్ ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

హోమ్‌ట్యూటర్ కావలెను. (AM/PM) +2 స్టూడెంట్, అకౌంట్స్ స్ట్రీమ్, Feb26 వరకు కేసరపల్లి SLVలో exp. is not a criteria. ✆ 70136 59107 /80960 79887.

FINANCIAL SERVICES

All type of funds: Mortgage (any prop, with/ without income) Projects, subsidy, takeover, startup, Cheq fin for Busi/High Salary. Low int. Ct. 90193 88175.

మీ ఇళ్ళు బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ. 1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్ డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్ బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్ పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★ 25y exp 5yrs Warranty ★ SmellLess ★ Bayers Chemicals (Pest & Other Insects Control) 94940 02285, 9951607504

ప్రియాంక పెస్ట్ & వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ 30 సం॥ అనుభవం, 5 సం॥ గ్యారెంటి, వాసనలేని మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో చెదలు నివారణ. బాత్‌రూమ్ లీకేజికి ఎపాక్సి గ్రౌటింగ్ పెట్టబడును. ✆ 93932 30136

INDUSTRY

భారీపరిశ్రమలోని ఉపయోగించని/ పనికిరాని యంత్ర పరికరాలు కొనబడును. ఏదైనా పరిశ్రమ అమ్మాలని/ కొనాలని ఉన్నా సంప్ర॥ amaravati.hyd26@gmail.com ✆ 94403 78266.

MACHINERY FOR SALE

అతి తక్కువ వాడిన 2021 మోడల్ 80 టన్నుల వేబ్రిడ్జ్ అమ్మకమునకు కలదు. ✆ 89197 42868.

PERSONAL INTEREST COURSES

MUSIC & DANCE CLASSES

Online Music Classes, Online Track (Song) recording, Our Youtube Channel: Cadence & Soul, Contact: 86883 31072.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 99517 51166, 95052 76677

REAL ESTATE

మంచి Investment చేయాలి అనుకుంటున్నారా! అయితే తక్కువ టైంలో ఎక్కువ returns వచ్చే మా రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కంచికచర్ల వెస్ట్ బైపాస్ హైవేను ఆనుకుని 55 ఎకరాల Residential ప్లాట్స్ నందు invest చేసుకోగలరు. Pre Launching ఆఫర్ కలదు. ఫ్యామిలీతో సైట్ విజిట్ ఫ్రీ. ✆ 81848 96999.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 89195 62183.

VJA వెస్ట్ బైపాస్‌కు 7KMలో, ఖమ్మం బైపాస్‌కు 2 KMలో కొత్తూరు తాడేపల్లి పైడూరుపాడు తారురోడ్డుపై W/N 1100 గజాల కమర్షియల్ స్థలము గజం 7000/- మాత్రమే ✆ 93925 61459

Developmentకి స్థలం మరియు సెకండ్ హ్యాండ్ అపార్ట్‌మెంట్స్ మరియు ఖాళీ స్థలాలు కంచికచర్ల బైపాస్‌కు దగ్గరగా వున్నాయి. ✆ 80089 75044.

FLAT FOR SALE

Gannavaram 3BHK Flat for sale. 85Lacs 98666 69123, 2BHK 4Flours Building for Sale. 3.5Cr (Under Construction). 76748 19123

సింగ్‌నగర్ తోటవారివీధి 9వ లైన్ శ్రీలక్ష్మీనరసింహ రెసిడెన్సీ నందు న్యూ 2 BHK ఫ్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును. సంప్ర. ✆ 98662 01239.

VJA సిద్ధార్థనగర్, బ్యాంక్‌కాలనీ, మోడరన్ ఫుడ్స్ దగ్గరలో 2 BHK ఫ్లాట్ 1078 Sft E/F గ్రౌండ్ ఫ్లోర్ కబోర్డ్స్, కారు పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. ✆ 94932 45833, 92464 72339.

VJA రామవరప్పాడు తూర్పు/ పడమర రోడ్లతో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలదు. ✆ 98485 98331.

APARTMENT FOR SALE

విజయవాడ చిట్టినగర్ ఏరియాలో 186 చ.గ. గల G+5 అపార్ట్‌మెంట్ లో ప్రతి ఫ్లోర్ 1350 SFT ఫుల్లీ ఫర్నిచర్, కార్ పార్కింగ్ మరియు లిఫ్ట్ సౌకర్యంతో పూర్తిగా కానీ, లేక విడివిడిగా కాని అమ్మబడును.
✆ 98660 72200

విజయవాడ ITI కాలేజ్ SBI బ్యాంక్ దగ్గర శ్రావణి గ్రూప్ హౌస్ నందు 2 BHK ఫ్లాట్ అమ్మకం. (2 వీలర్ పార్కింగ్) నో బ్రోకర్స్. ✆ 93908 70070.

పటమట, బందరురోడ్డు దగ్గర తూర్పు, ఫుల్లీ ఫర్నిష్డ్, టేక్ ఉడ్ వర్క్ 2 BHK (1200 Sft) ఫ్లాట్ UDS 43గ. RO వాటర్, 75ల ✆ 70938 80857.

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 SQ FEET
UDS 137 YARDS
(INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 & 10X8 BATH ROOMS 4
20X15 KITCHAN
20X15 DINNING HALL
20X15 DRAWING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
CONTACT
gn-fab DOORS&WINDOWS
92464 95788 / 99

ఇబ్రహీంపట్నం, బ్రిలియంట్ స్కూల్‌రోడ్ 3BHK ఫ్లాట్స్ 2450Sft. 2&5 ఫ్లోర్లు 80ల. గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్, 2BHK ఫ్లాట్స్ 1250Sft. 1st ఫ్లోర్ 52ల. అమ్మకం ✆ 94931 21030, 79013 96499

Two BHK for sale, West Facing 1100sft at Patamata, Vijayawada, Car Parking, genuine buyers only Ph: 8179450006

2BHK Apartments For Sale in Eedupugallu With 2Lifts Near To Airport Cost 15Lakhs. ✆ 96426 61177.

New Luxury 3BHK 1800SF.t 52Sq Yds UDS E/F, 3rd Floor With Full Wood work Marvel Heights Mahanadu Road VJA. ✆ 94405 28023.

ముత్యాలంపాడు శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ వారి జంపాని హైట్స్‌లో న్యూ 3BHK డీలక్స్ ఫ్లాట్స్ సేల్. రెడీటు ఆక్యుపై ✆ 90520 66846, 8074815982

పోరంకి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో కబోర్డ్ వర్క్, కార్ పార్కింగ్, CRDA అప్రూవల్‌తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 92464 75466.

4 BHK డీలక్స్ ఫ్లాట్ అమ్మకము
విజయవాడ, గురునానక్ కాలనీ NAC ఫంక్షన్ హాల్ దగ్గర, సుబ్బారావు కాలనీ, 4th క్రాస్ రోడ్డు, శ్రీ రాఘవేంద్ర ఎన్‌క్లేవ్ నందు 4 BHK డీలక్స్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు
✆ 97017 88058

విజయవాడ భారతీనగర్ నందు గృహప్రవేశమునకు సిద్ధముగా 3BHK (3100 SF.t) సెంట్రల్ A/C, 3 కార్ల పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99497 46789.

కానూరు నవతా ట్రాన్స్‌పోర్టు రోడ్డు ఈస్ట్‌ఫేస్ 3BHK సాయినగర్ క్యాపిటల్ ఎమ్‌పైర్ ఎదురుగా శ్రీ సాయి రెసిడెన్సీ నందు 2 ఫ్లోర్ 100% వాస్తు, కార్‌పార్కింగ్‌తో ప్లాట్లు అమ్మకం. 97016 99983

3 BHK PREMIUM FLATS FOR SALE
కరెన్సీనగర్, కనకదుర్గానగర్ కాలనీ, ప్రైమ్ లొకేషన్ 60 అడుగుల మెయిన్ రోడ్డు నందు ఫ్లోర్ ఒక్కటే కేవలం (5) ఐదు ఇండివిడ్యువల్ ఫ్లాట్స్, అల్టిమేట్ ఇంటీరియర్స్‌తో గృహప్రవేశంనకు సిద్ధంగా ఉన్నవి.
✆ 83418 87324

నున్న, విజయవాడ, 2&3 BHK Flats అమ్మకానికి కలవు 1180, 1685 Sq.ft, @ 32, 50 లక్షలు (Neg). Call: 99121 19999

విజయవాడ బందరురోడ్డు బస్‌టెర్మినల్ వద్ద వసిష్ఠ ఎన్‌క్లేవ్‌లో E/F 3BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్ 2050 S.Ft కార్ పార్కింగ్ తో. ✆ 98663 09134.

2BHK 1134 Sft. E/F 2nd ఫ్లోర్ ఫ్లాట్ శ్రీరామ్ టవర్స్ సీతాపురం కాలనీ పోరంకి, విజయవాడ. ✆ 99630 52613.

ఉయ్యూరు పట్టణములో A.G.K నగర్ నందు నివాస గృహాల మధ్య ఓపెన్ ప్లాట్ అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించగలరు. ✆ 77996 17721.

పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్ స్టయిల్ యూనియన్ రోడ్ అజంతా అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ వెస్ట్‌ఫేస్ 2 BHK ఫ్లాట్ UDS: 40 Sq.Yds. రిపేర్లు & కార్ పార్కింగ్ లేని తక్షణ గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకమునకు కలదు. ✆ 96527 77881.

FLAT FOR SALE
2620 Sq.ft 3 BHK
Ready to move
Fully Furnished (2 Floor),
Floor Wise Flat
SRI SESHADRINILAYAM
Near Sentini Hospital, VJA.
PH.9848120049

S.N.పురం (VJA) నర్రావారివీధిలో 2 BHK ఫ్లాట్ L Shape బాల్కనీ, కార్ పార్కింగ్‌తో (52 గ.లు) అమ్మకానికి కలదు. (నో బ్రోకర్స్) ✆ 94401 50109.

VJA మధురానగర్ పసుపుతోట 1st లైన్ గద్దెవారిపార్కు దగ్గర బృందావనం అపార్ట్‌మెంట్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా 3BHK ఫ్లాట్స్అమ్మకం. 96666 54334

కాసా TVS, అశోక్‌నగర్ బందరు రోడ్డుకి ప్రక్కన నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 76800 70510.

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★విఘ్నేష్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

డబ్బులు వడ్డీలకు ఇచ్చి మోసపోకండి. 2BHK ధరకే 3BHK Flat అమ్మకం. నున్నరోడ్డులో అన్ని వసతులతో అమ్మకం. ✆ 81065 28668.

KANURU

Sri Lakshmi Nilayam, NTR Marg, Siri Nagar (Opp.Ria Orthopedic Hospital) Just 10 mins from Benz Circle 2BHK 1100 Sq.ft E/F, Car Parking Living: 950 Sq.ft, Site: 48 Sq.Yds Price: 65Lakhs WhatsApp Only: 76720 96106

3BHK - 1470Sft North, 2BHK- 1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 7702876445

బందరు రోడ్‌కి దగ్గర్లో కానూరు రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రక్కన 2400SFt గల న్యూ 3BH డీలక్స్ ఫ్లాట్స్ గలవు. 89196 79256, 99898 55219

న్యూ 3 BHK ఫ్లాట్స్
కానూరు విజయలక్ష్మి థియేటర్ దగ్గర మైత్రి నగర్‌లో 1895 S.Ft. గల 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి.
99497 16957

3BH తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకానికి కలవు. ★ బల్లెంవారి వీధి, గౌరిశంకర్ నగర్, కానూరు 97017 98726, 89196 79256

కానూరు, మురళీనగర్, బల్లెంవారివీధిలో, E/W, న్యూ 3 BHK (1400 Sft.) ఫ్లాట్స్ కబోర్డ్స్, కారు పార్కింగ్, 56లక్షలు. ✆ 89195 70872/ 96428 47736.

TADIGADAPA

బందరు రోడ్డు సిద్ధార్థ Eng. కాలేజి ఎదురు తాడిగడప పద్మజానగర కాలనీలో న్యూ 3BHK (1800 S.Ft.) అమ్మకం. (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) ✆ 94400 31268

PENAMALURU

నార్త్ ఫేసింగ్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఫర్ సేల్ ఏరియా: 1082 Sq.ft పెనమలూరు బస్సు స్టాండ్- 3 కిలోమీటర్స్ near నాగేంద్ర స్వామి టెంపుల్. ✆ 9611124283.

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్లో 2&3&4 BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

RAMAVARAPPADU

2BHK ఫ్లాట్ అమ్మకం 1100SFt, 2nd ఫ్లోరు లిఫ్టు కార్ పార్కింగ్ సౌ॥లతో మనస్విని హైట్స్, చిన్మయ జ్ఞాన మందిరం దగ్గర రామవరప్పాడు. ✆ 83743 34268

2BHK ఫ్లాట్స్ బల్లెం వారి St Medplus GF 800 plinth ఉత్తరం 22L SF 850 plinth West 25L. ✆ 79957 69538, 92464 93458.

GOLLAPUDI

గొల్లపూడి వస్త్రలత కాలనీ, వెస్ట్ బైపాస్ దగ్గర, గేటెడ్ కమ్యూనిటీలో 2&3 BHK ఫ్లాట్స్ జిమ్, స్విమ్మింగ్ పూల్ సౌకర్యంతో అమ్మకంనకు కలదు. ✆ 92464 72524

SATYANARAYANAPURAM

VJA, సత్యనారాయణపురం, మాచే నూతనంగా నిర్మించిన 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధముగా కలవు. ✆ 94403 57164, 98666 01999.

HOUSE FOR SALE

VJA, బందరురోడ్డుకి దగ్గరలో ఆశోక్‌నగర్‌లోని కాకతీయ బజారు నందు 242 గజాలలో G+1 ఇల్లు అమ్మకం. ✆ 83416 37777, 77027 74977

బందరురోడ్, పోరంకి 150గ. నిర్మించిన బ్రాండ్‌న్యూ ఇండిపెండెంట్ G+1, గోసాల సెంటర్ దగ్గర ఇండిపెండెంట్ హౌస్ 45ల. అమ్మకం. ✆ 9394964999

VJA పెదపులిపాక రోడ్డు యనమలకుదురులో 96 గ॥లలో 2B/R న్యూ G+1 బిల్డింగ్ గృహప్రవేశానికి సిద్ధంగా గలది అమ్మబడును. ✆ 92471 78887.

250గ॥లలో డాబాఇల్లు 2 పోర్షన్స్ క్రింద. పైన 1 పోర్షన్ రేకులషెడ్ గజం 25వేలు మచిలీపట్నం నేషనల్ కాలేజి దగ్గర అమ్మకం ✆ 89785 42665

విజయవాడ ప్రసాదంపాడు బల్లెం వారి వీధిలో పెట్రోల్‌బంక్ దగ్గరలో 135 చ.గ.ల్లో G+2 బిల్డింగ్ ఒకొక్క ఫ్లోర్‌కి 2BHK అమ్మకం. 80740 23492.

నిడమానూరు-పోరంకి రోడ్, నిడమానూరులో (మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్టు) 235 చ.గ.లలో నిర్మించిన G+2 బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ 1BHK+కార్ పార్కింగ్, 2&3 ఫ్లోర్స్ 2BHK హౌసెస్) మొత్తం వెరసి 3300 Sft అమ్మకమునకు కలదు. 98669 11199, 98668 33383.

నెలకు 20,000/-రూ॥ అద్దె వచ్చు 102 గజాలు బిల్డింగ్ విజయవాడ ఖుద్దూస్‌నగర్‌లో అమ్మకమునకు కలదు సంప్ర: 80088 00875

విజయవాడ మాచవరం డౌన్ కాటూరి వారి వీధిలో 262 చ॥గ॥ల వెస్ట్ ఫేస్ G+1 ఇల్లు, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. ✆ 94401 77350.

పోరంకి- నిడమానూరు రోడ్డులో నారాయణపురం కాలనీ, గేటెడ్ కమ్యూనిటీలో పడమర ఫేస్‌తో ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకం. ✆ 91826 60539, 95778 99899.

VJA గవర్నర్‌పేట, పాలపర్తి వారి వీధి, D.No. 27-31-3లో 156 గ॥ G+3 బిల్డింగ్ 4 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకునకు కలదు ✆ 9948114455

RAMAVARAPPADU

రామవరప్పాడు హైవేకి వాక్‌బుల్ డిస్టెన్స్‌లో 220 చ.గ.ల్లో గ్రౌండ్ +1st ఫ్లోరు +పెంట్‌హౌస్ గల ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మకం. ✆ 98487 12347.

GANNAVARAM

Near Gannavaram Airport & Medha Towers, Kesarapalli, SSN Colony, Villa West Face 225 Sq.Yds 2BHK. ✆ 8885502102

LAND FOR SALE

Land for Development/ outright sale for apartments only in Kankipadu Town , Just 750 meters from RTC Bus Stand, Godavarru Main Road Area: 60 Cents/2831 Sq.Yards, Call for More Details: Mr. Srikanth Hyderabad Ph: 7661977789

14 Acres Road side Vari Polam for sale at Vinnakota of Krishna Dist. 45 lacs/ Acre. Call 94409 00565

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 91335 74455

గుడివాడ మండలం కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. ✆ 93462 81147, 83676 38755.

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం 30+15 కలిపి లేక విడివిడిగా 45 ఎకరాల మంచి వ్యవసాయ పొలం NSP మేజర్ కాల్వ ఆనుకొని మొత్తం పైపులైన్లతో అమ్మబడును. ✆ 78425 99975

ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్ట్ భోగాపురం నేషనల్ హైవే ఆనుకొని 2 ఎకరాల 30 సెంట్లు అమ్మకమునకు కలదు. ✆ 63038 38351.

గుంటూరు దగ్గరలో కాటూరి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ప్రక్కన NH 16కి 450 మీ. దూరంలో 5 ఎ॥ల కమర్షియల్ పొలము నీటి వసతితో అమ్మకం. 94419 41717

PLOT FOR SALE

గన్నవరంలో పాలిటెక్నిక్ నుండి హైవేకి వెళ్ళే ఉత్తరం రోడ్డులో 5 ప్లాట్ల తరువాత 3 సెంట్స్ అమ్మకమునకు కలదు. ✆ 73829 02887, 96404 41792

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటి, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: ✆ 85558 63999.

VJA పటమటలంక SBI ప్రక్కరోడ్డు నందు 67 X 41 కొ॥తో పడమర ఫేస్ 307 చ॥గ॥ల స్థలము అమ్మబడును. సంప్ర: 98487 14252

విజయవాడ సిటీ, బెంజిసర్కిల్ 5 మినిట్స్ జర్నీలో ★ మంచి ప్రశాంతమైన వాతావరణంలో ఈస్ట్ & వెస్ట్‌ఫేస్ రెడిటూ కన్‌స్ట్రక్షన్‌కి అనువైన 133 గజాలు ప్లాట్లు కేవలం 30 లక్షలు ఫైనల్ రేటుతో అమ్మకం. ✆ 77320 51576.

బందరురోడ్డు 6 లైన్ హైవేకి దగ్గరలో 100 Ft. ప్రొ. రోడ్డుని ఆనుకొని CRDAప్లాట్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. గజం: కేవలం 18K మాత్రమే. ✆ 94905 14626

ఇబ్రహీంపట్నం రింగ్‌కి దగ్గరలో నిమ్రా మెడికల్ కాలేజికి Oppలో హైదరాబాద్ హైవేకి 200 మీ దూరంలో VTPS ఎంప్లాయిస్ లేఅవుట్‌కి దగ్గరలో క్యాపిటల్ అమరావతికి బైక్ మీద 10 ని.ల చేరువలో (ఐకానిక్ వంతెన మీదుగా) వున్న 2420 చ.గ.ల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94942 01245.

VJA ఆటోనగర్ 5th రోడ్, 3వ క్రాస్‌రోడ్లో క్రాంతి ట్రాన్స్‌పోర్ట్ ప్రక్కన, ప్లాట్ నెం. 208, 1000 చ.గ. స్థలం (కొ 50x 180) అమ్మకము ✆ 93921 11319

తాడిగడప 100 అ॥ రోడ్డు KMV వివాన్ దగ్గర 45x60 కొ॥తో వెస్ట్‌ఫేస్ 300 చ॥గ॥ల లేఅవుట్ ప్లాటు అమ్మకం. ✆ 93966 16555.

సింగ్‌నగర్ లూనాసెంటర్‌లో తక్షణ నిర్మాణానికి అనువైన 15 40 = 66.6 గజాల నార్త్ ఫేస్ ఖాళీస్థలం అమ్మకంనకు కలదు ✆ 93949 64999.

నందిగామ ఇళ్ళ దగ్గర్లో ఓపెన్ ప్లాట్స్ గ:8 వేలు, G.కొండూరు లేఅవుట్ ప్లాట్స్ గ: 11 వేలు, విజయవాడ అంబాపురం గ: 24 వేలు మాట్లాడు కోవచ్చు. ✆ 96182 82731

Guntur Satanapally Mainroad 2000 yds P/yd: 38000/- & Vijayawada H/W, Opp. Kamineni Hospital 2900 yds P/yd: 49,000/-. ✆ 98490 55557

మచిలీపట్నం ఆటోనగర్ ప్రక్కన పోతేపల్లిలో మెయిన్‌రోడ్ ప్రక్కన రైల్వేగేటుకు దగ్గరలో తూర్పు ఉత్తరం ఫేసింగ్‌తో 440చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 90301 62444

VJA పోరంకి 40 అ. రోడ్స్ CRDA గేటెడ్ కమ్యూనిటీలో 174, 220, 330, 500గ. ప్లాట్లు చ.గ. 28,500/- స్పాట్ Reg. బ్యాంక్ లోన్‌తో ✆ 98498 65959

అమరావతి రాజధానిలో 200 అ. ORRకి దగ్గరగా మరియు హరివిల్లువారి అన్ని CRDA వెంచర్లలో 200, 300, 400 గ. డైరెక్ట్‌సేల్. ✆ 92464 73929

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీ సేల్ ✆ 95427 56666.

హరివిల్లు వారి మెగా గేటెడ్ కమ్యూనిటీ గండిగుంట, గన్నవరం, ఆగిరిపల్లి, పరిటాల, మచిలీపట్నం వెంచర్లలో కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 70368 25555.

విజయవాడ- అంబాపురం జగన్మాత ఇండస్ట్రీస్ ప్రక్కన R.S. No.104/2 నందు తూర్పు ఫేస్ 336 చ॥గ॥ల స్థలం అమ్మకం. సంప్ర. ✆ 79894 66969.

విజయవాడ గుణదల VMC లేఅవుట్‌నందు, ప్లాట్ నెం.254, తూర్పు ఫేస్, 40 అ॥రోడ్డు, 120 చ॥గ॥ ప్లాటు అమ్మబడును. ★ చ॥గ॥ 35,000/- ✆ 94406 61789

కంకిపాడు- ఉయ్యూరు CRDA గ॥ 10,000,Non- CRDA గ॥ 5700/- కంచికచర్లలో గ॥ 4500, 6499, CRDA 9499/- ✆ 72073 17577.

4999 to 8999/- CRDA, బైపాస్‌కి 2KM గన్నవరం, కంకిపాడు, మల్లవల్లి, నందిగామ, నున్న కేసరపల్లి, తాడేపల్లిలో 2/3 BH విల్లాస్. ✆ 8374936634

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో ఫ్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. 9963077477.

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

బందరురోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్‌సైడ్ కంకిపాడు దగ్గరలో 810 చ॥గ॥ ప్లాట్ మొత్తం, లేక సగం కానీ అమ్మకం. ✆ 98483 43355.

గుంటూరు-విజయవాడ హైవేలో కాజా టోల్‌గేట్ దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. చ.గ. రూ. 19,999/- లకే బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 93944 44477.

G.కొండూరు మండలము ఆతుకూరు గ్రామం అంగన్‌వాడి కేంద్రము ప్రక్కలైను, P.No.6, 200 చ॥గ॥ స్థలము అమ్మబడును. ✆: 70131 99856, 98666 82037.

గూడవల్లిలో పడమర ఫేస్ స్థలం అమ్మకం CRDA అప్రూవ్ రావ్‌ఫిన్ వేణు వెంచర్‌లో 278 చ॥గ॥ స్థలం ఏలూరు రోడ్‌కి 300మీ॥ దూరంలో రేటు 15 వేలు గజం. ✆ 98661 93232.

కేసరపల్లి - మేధా IT పార్క్ సమీపంలో 2100 చ॥గ॥ లేఅవుట్ స్థలం అమ్మకం. 60 అ॥ రోడ్, IT కంపెనీలు, కమర్షియల్‌కు, ఆఫీస్‌లకు అనుకూలమైనది.
✆ 70366 62888
✆ 89780 66103

తాడిగడప LV ప్రసాద్ హాస్పిటల్ వెనుక గేట్ ప్రక్కన టీచర్స్ కాలనీలో 215 చ॥గ॥ E/F ప్లాట్ అమ్మకము. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. ✆ 99518 35086.

వణుకూరులో 200 గజాలు 12000 గజం & ఉప్పులూరులో 8000 గజం లేఅవుట్ ప్లాట్లు కలవు గజం 6500 నాన్ లేఅవుట్ ప్లాట్లు కలవు. 9908166858

VJA రామవరప్పాడు LP No. 62/2024, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్‌రిజి. ✆ 95531 29369, 97054 33765

అమరావతి ప్రతిపాదిత ఔటర్ రింగ్‌రోడ్‌కు చాలా దగ్గర గల 2 ప్లాట్లు 160 చ॥గ॥లు పరిటాల హైవే దగ్గర 350 చ॥గ॥లు పెరికెలపాడు, MIC కాలేజ్ సమీపంలో గల ప్లాట్స్ అమ్మబడును. (డైరెక్ట్) ✆ 76719 95087

మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్ దగ్గర్లో శ్రీఆదిత్య టౌన్‌షిప్‌లో, N/E కార్నర్ UDA లేఅవుట్ 368 గ.ప్లాట్ అమ్మబడును. సగం కూడా ఓకే. ✆ 95818 26633.

ఎవర్‌గ్రీన్ ఎస్టేట్స్ వారి గేటెడ్ కమ్యూనిటీ, (54 ఎ.) అన్నిరకాల కన్‌క్టివిటీస్, CRDA &RERA ఫ్లాట్స్, VJA-Hyd 6 లైన్, ORR దగ్గర. ✆ 94904 03378

గన్నవరంలోనే 400, 700 గ॥ 16999, అంపాపురం హైవే 11999 మల్లవల్లి దగ్గర 4500, 2/3 BHK 3999/- విల్లాస్ ✆ 93985 76997.

PENAMALURU

పునాదిపాడు సాయిచలపతి-2 ఉడా లేఔట్ 240 గ॥ వెస్ట్ కార్నర్, కంకిపాడు బస్టాండ్ రోడ్ సాయి బాబా ఆలయం దగ్గరలో 248 గ॥ ఈస్ట్, 123 గ॥ వెస్ట్ ప్లాట్స్ అమ్మకం. ✆ 79957 78744

RAMAVARAPPADU

VJA రామవరప్పాడులో 350 ఎకరాల మెగా గేటెడ్ కమ్యూనిటీలో INT. స్కూలు, స్టార్ హోటల్ LP నెంబర్ గల ప్లాట్స్ అమ్మకం. ✆ 70937 56789.

GANNAVARAM

గన్నవరం ఎయిర్‌పోర్ట్ 9KM రైల్వేస్టేషన్ 6 KM పరిధి, పోలవరం కాల్వ ప్రక్కన, 100 అ. రోడ్డుతో, 10, 12,15 సెం. ప్లాట్లు. సెం: 2.5ల ✆ 99636 43786.

NH-5 టోల్‌గేట్ దగ్గరలో గన్నవరంకి 4km దూరంలో పొట్టిపాడు గ్రామంలో అమృతగార్డెన్స్ నందు 234 గజముల లేఅవుట్ ప్లాట్ అమ్మకం. ✆ 88856 12593

TADEPALLI

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడిలో కొత్త బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రక్క రోడ్డులో 200, 400గ. లేఔట్ ప్లాట్లు. గజం: 25000లకే. ✆ 92907 63488

COMMERCIAL SPACE FOR SALE

Above 10,000 S.Ft. Plus House Built in 428 Sq. Y in Commercial Area Close to Bundar Rd & Pantakaluva Rd, P&T Colony-3 Suitable for Commercial Purpose. ✆ 94915 44908

తాడేపల్లి - గుంటూరు నేషనల్ హైవే ఫేసింగ్ 2500 చ.గ.ల్లో 85000 S.Ft. గల G+5 న్యూ కమర్షియల్ కాంప్లెక్స్ అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 93962 03890

LEASE/ RENT

లీజు/ అద్దెకు
విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలని, NH ఆనుకొని Hotel Novotel సర్వీస్ రోడ్‌లో ICICI బ్యాంక్ ప్రక్కన D.No: 54-15-9 సత్యరాజ్ కాంప్లెక్స్ నందు 1800 చ॥అ॥ అన్ని సౌకర్యాలతో వ్యాపార సంస్థలకు, ప్రత్యేకంగా హాస్పిటల్స్‌కు అనువుగా ఉన్నది.
✆ 98482 78888
90520 22862

మచిలీపట్నం ముస్తాఖాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ G/F 2BHK CCTV, Wifiతో అద్దె: 9000. ✆ 94412 50042, 98491 67170.

AGRICULTURE LANDS

విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామ పరిధిలో మంచినీరు సౌకర్యం కలిగి, పామాయిల్ తోటకు అనుకూలంగా ఉన్న 23 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమును కలదు. ✆ 70717 27777.

TO LET

TO-LET 1st Floor, Flat No. A2, 3 BHK, 3 Bath, Car Parking, Ramakrishna Towers, Prakasam Road, Vishnuvardhana Rao Street, Suryaraopet, Vijayawada. Mobile: 98488 85657.

అద్దె కొరకు
విజయవాడ, ఇస్లాంపేట, బ్రెయిన్ వీధి, కృష్ణవేణి ఫ్లాట్ మార్కెట్ దగ్గర, డోర్ నెం. 9-62-9 మొదటి అంతస్తు హౌస్ మరియు ఆఫీసు కొరకు అద్దెకు ఇవ్వబడును.
(30 Feets x 15 Feets, 4 Rooms, Bathroom Facility and Front Balcony)
✆ 98485 98338

Individual house for rent 2bhk, 1 Bhk Penthouse for Bachelor Marutinagar, Eluru Road Vijayawada. ✆ 7799342228

HOUSE FOR RENT
6000 to 7000 sft.
(G+1) built up area in 800 square yards site with 400 square yards vacant area in Seetharamapuram, Barrister street, Opp. BJP Office for rent. Only for Hospital (Independent Consultancy Doctors)
Please Contact
8297149714
9848177638

2BHK Independent House 2nd floor for rent. Near Nalanda School, Beside Trendset Mall, Benzcircle, VJA. ✆ 99497 76210.

గాయత్రినగర్‌లో 3BHK పుల్లీ renovated ఫ్లాట్ 2nd ఫ్లోర్ E/F రెసిడెన్సీ/ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 98854 42812/ 93921 06328.

COMMERCIAL

HYD హైవే 1-3/18-49 1stఫ్లోర్ తుళ్ళూరువారి వీధి విద్యాధరపురములో 4200 S.Ft గల 4 పోర్షన్స్ బ్యాంకులకు కమర్షియల్స్‌కు అద్దెకు ✆ 99514 98811

గవర్నర్‌పేట గోపాలరెడ్డిరోడ్ 27-11-18, G/Fలో 2500 S.Ft ఆఫీసులకు, బ్యాంకులకు, గోడౌన్స్‌కు, స్టాక్ పాయింట్స్‌కు అద్దెకు కలవు ✆ 99514 98811.

కరీంనగర్ నడిబొడ్డున గత 30 సం॥ నుండి శ్రీ బాలాజీ మెస్ (ఆంధ్ర మీల్స్) నడుచుచున్నది లీజ్ పీరియడ్ అయిపోయినందున ఈనెల కాళీ అవుతుంది. ఆసక్తి గలవారు ఈక్రింది Noకి సంప్రదించగలరు: 9866022250

VJA సత్యనారాయణపురం బాబురావుమేడ సెంటర్ సమీపంలో G+3, VSR నెక్సస్ కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్, బ్యాంక్స్, స్కూల్, కాలేజీలకు అద్దెకు కలదు. ✆ 98481 34240.

గాంధీనగర్ డి-మార్ట్ ప్రక్కన అద్దెకు (27 54) 1,458 Sft; ఆఫీస్, C&F, డిస్ట్రిబ్యూటర్స్, ప్రింటింగ్ ప్రెస్ , గోడౌనులకు అనుకులం ✆ 98487 74420

42000 Sq.Ft Godown available for Rent in Telaprolu, 10 kms from Vijayawada Airport Rs: 12 Per Sq.Ft. ✆ 63013 39091.

Commercial Space for rent Governorpet, Opp Buckinghampet Post Office, Rajagopalachari Street, 1st Floor, 2200 S.Ft., 2nd Floor 2000 S.Ft., Suitable for Banks/ Corporate Office, Car parking available. Contact No. 98480 87357.

TO.LET
విద్యా సంస్థలకు, ఆఫీసులకు
12000 వేలు చ॥అ
కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును.
దాసరి కమర్షియల్ కాంప్లెక్సు
జె.పి.రోడ్, భీమవరం-2
94408 70986
94403 56099

Salon Fully Made Up Ready To Occupy in Moghalrajpuram, Vijayawada. ✆ 90004 29220.

1,650 Sft Space (2Nos) For Shops / Office / Medical Agencies / Banks. Near Andhra Hospital Gollapudi ✆ 98491 00767.

Mahanadu-Ballemvari Road Junction 3Floors Complex Each 2300 Sq.Ft Stilt Parking Space for 9 cars, Suits for Hospital, Banks, Office etc. ✆ 95337 76699.

VJA గాంధీనగర్ స్వామివీధి, రాజ్‌యువరాజు థియేటర్ దగ్గర 1,500 S.ft & 800 S.ft గ్రౌండ్‌ఫ్లోర్ C&F గోడౌన్/షాప్స్‌కు అద్దెకు కలవు. ✆92464 72524.

బందరురోడ్‌కి 200 మీ.దూరంలో ఈడుపుగల్లు సెంటర్లో ఇండస్ట్రియల్ పవర్ 70 HP గల 3000 to 10000 Sft. షెడ్లు అద్దెకు. ✆ 97911 93789

మంగళగిరి (OPP) జనసేన ఆఫీసు హైవే ఫేసింగ్‌తో 4 ఫ్లోర్లు ఒక్కొక్క ఫ్లోరు 2000SFt E/F సెల్లార్ పార్కింగ్‌తో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు. ✆ 98485 20402.

విజయవాడ రాయనపాడులో RCC బిల్డింగ్ G+1 3000 + 3000SFT 60KV కరెంట్ గూడ్స్ లిఫ్ట్, 40అడుగుల రోడ్డుతో అద్దెకు కలదు ✆ 9346477774

VJA ఆటోనగర్ 100 ఫీట్‌రోడ్డు కనకదుర్గ ఫైనాన్స్ఎదురుగా (G+1) బిల్డింగ్ 13,000 Sft. లోడింగ్, అన్‌లోడింగ్ వీలుగా గోడౌన్ అద్దెకు . ✆ 84312 51822.

విజయవాడ గురునానక్‌కాలనీలో స్టార్‌బక్స్‌కి ఎదురుగా SBHకాలనీలో (ప్లాట్ నెం. 22) 3,000 చ.అ.లు విస్తీర్ణం ఉన్నబిల్డింగ్ ఆఫీసులకు/ బ్యాంకులకు కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 9848121859.

పటమట వినాయక టెంపుల్ స్ట్రీట్‌నందు 1000 Sft. మరియు 20,000 Sft Rent/ Leaseకి ఇవ్వబడును. Ph No. 88977 46847.

WANTED

సూర్యారావుపేట పరిధిలో హాస్టల్ కొరకు బిల్డింగ్ కావలెను ఇవ్వదలచినవారు సంప్రదించగలరు ✆ 78428 40344

SECOND SALE

20 అ॥ల పాత షిప్పింగ్ కంటైనర్లు- 3 Nos ఆఫీస్ / గోడౌన్‌లకు అనువైనవి మంచి కండీషన్‌తో విజయవాడలో అమ్మకం. ✆ 94850 59999.

JOBS

విజయవాడ MRF షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్ మరియు అకౌంటెంట్ కావలెను. సంప్రదించండి. సెల్: 98666 99991.

విజయవాడలోని ప్రముఖ పౌల్ట్రీ సంస్థలో పనిచేయుటకు మైక్రో బయాలజీ (పౌల్ట్రీ రంగంలో) చేసిన మైక్రో బయాలజిస్ట్ కావలెను. Qly: M.Sc., మైక్రో బయాలజీ, Exp. కనీసం 3 సం॥ అనుభవం. ఈ క్రింద తెలిపిన వాట్సప్ నెంబర్‌కు అప్‌డేటెడ్ బయోడేటా పంపగలరు. 94908 42889.

హోల్‌సేల్ బట్టల షాపులో Tally బిల్లింగ్‌కు జీతం: 15K & లైన్ ట్రావెలింగ్ సేల్స్‌మెన్ జీతం: 30K కావలెను. సంప్ర: బీసెంట్ రోడ్డు, LIC ఆఫీస్ దగ్గర, VJA. ✆ 90307 81287

VJA ప్రముఖ కంపెనీలో సిస్టమ్ వర్క్‌లో అనుభవం గల ఆఫీస్ సూపర్‌వైజర్, Sr. సివిల్ ఇంజనీర్, Sr. మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ✆ 94948 88106.

సోలార్ కంపెనీలో పనిచేయుటకు విజయవాడ & గుంటూరు పరిధిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టెక్నీషియన్స్ కావలెను. పెట్రోల్ అలవెన్స్+ ఇన్సెంటివ్స్ కలవు. టూవీలర్ ఉండవలెను ✆ 7793933878

Teachers for 6 to 10th Telugu, Hindi, English & Social, Study Hours, Spoken English, Computer faculty, Art Craft & Drawing Teachers. ✆ 8074528582.

Wanted Female Telecallers qualification any degree age limit: 25 to 45 years. Salary 10,000/- to 12000/- Working Location Master Minds College, Vijayawada. Contact Cell: 89781 80832.

Wanted Service Field Executive Qly: Inter & above, EXP: 1Year+, Location at Arugolanu, ✆ 90103 90009. Hanuman Junction.

Urgent Requirement QC In-Charge, QC Technicians, Operations Manager, Site Supervisors for concrete Batching Units in Amaravati. Coordinate with MNC Clients for Prestigious projects.Sal: Industry Standards Q:Graduation, Diploma in Civil. ✆ 91601 10560.

Required Telecaller & Marketing Executive. Exp. 0-2 Yrs. Loc: Vijayawada. Qul: Any Degree. ✆ 91103 23437, 70755 91661.

Crown Technology : Required persons M/F. Any Degree, B.Tech, Ai, AutoCAD, HR, QC, Sal 20-30k (Hyd). ✆ 95738 84429, 93467 98460

WANTED PRINCIPAL IDPS Defence Academy, Bapatla. Must have Defence Academy Experience Fluent in English & Telugu, Strong Knowledge of NDA, Indian Airforce, Navy & Army. ✆ 96033 10994.

Hardware and Network Engineers - Should Have Knowledge in Printer Installations and Network Sharing, Preferred Bank AMC Engineers. Con: 92464 75192, 90320 41574. mail: klcps2@gmail.com

Leading Animal Health Care product manufacturer & Exporter looking for 1) Sr. Executive Accounts payables, Qual: MBA Finance or B.Com Exp. 4 to 5 Yrs in Mfg Industry 2) Sr. Executive HR for payroll and statutory exp. 4 to 5 Yrs in Mfg Industry. Contact: 74168 28666.

MORE CLASSIFIEDS ON PAGES 12

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

కృత్రిమ మేధతోనే భవిష్యత్తు

విజేతలతో కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: భవిష్యత్తు అంతా కృత్రిమ మేధ(ఏఐ)దేనని విద్యార్థులు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో మూడో నెల ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా శనివారం స్థానిక ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కృత్రిమ మేధ ప్రయోజనాలను వివరించారు. బి. మహేశ్వరి(ప్రథమ), ఆర్. వసుంధర రాముడు(ద్వితీయ), కె. శ్రీవల్లి(తృతీయ) స్థానాలు సాధించారు. అనంతరం కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

నాలుగు గ్రామాలకు రక్షిత జలం

ఎంపీ బాలశౌరి చొరవతో పనులు

వడ్లమన్నాడు ఫిల్టర్‌బెడ్‌కు మరమ్మతులు

వడ్లమన్నాడు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని నాలుగు గ్రామాల్లో రూ.64 లక్షలతో మంచి నీటి పథకాలకు మరమ్మతులు నిర్వహిస్తున్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి కేటాయించిన నిధులతో పనులు చేపట్టారు. ఇవి పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు మంచినీరు సరఫరా జరగనుంది. రూ.30 లక్షలతో మేజర్ పంచాయతీలైన గుడ్లవల్లేరు పథకంలో 3వ ఫిల్టర్‌బెడ్, రూ.15 లక్షలతో కట్టవానిచెర్వు 2వ ఫిల్టర్‌ను, రూ.10 లక్షలతో విన్నకోటలోని ఒకటో ఫిల్టర్‌ను, రూ.9 లక్షలతో వడ్లమన్నాడులోని ఒకటో ఫిల్టర్‌కు మరమ్మతులు చేస్తున్నారు. గత కొంతకాలంగా ఇవి మరమ్మతులకు నోచుకోక రంగుమారిన నీరు వస్తోంది. దీంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మండల పర్యటన సమయంలో ఆయా గ్రామ కూటమి నేతలు మంచి నీటి పథకాల దుస్థితిని వివరించారు. దీంతో ఎంపీ స్పందించి తన కోటా నుంచి ఈ నిధులు కేటాయించారు. టెండర్ల ద్వారా పనులు నిర్వహిస్తున్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ నగేశ్ వీటిని పర్యవేక్షిస్తున్నారు.

రామలింగేశ్వరుడికి నవధాన్యాలతో అభిషేకం

ప్రసన్న గణపతి ఆలయం వద్ద దీపోత్సవం

నాగాయలంక, న్యూస్‌టుడే: స్థానిక శ్రీరామ పాదక్షేత్రం పుష్కర్ ఘాట్ ఒడ్డున కొలువై ఉన్న గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం [illegible] ఆధ్వర్యంలో భక్తులు రామలింగేశ్వరుడికి 108 కిలోల నవ ధాన్యాలతో అభిషేకించారు. అనంతరం దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రసన్న గణపతి ఆలయ ప్రాంగణం, శ్రీ సాయి బాబా ఆలయ మందిరంలో దీపోత్సవం నిర్వహించారు.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా దివిసీమ

మోపిదేవి, న్యూస్‌టుడే: అవనిగడ్డ నియోజకవర్గం త్వరలో పర్యాటక ప్రాంతంగా ప్రాధాన్యం సంతరించుకోనుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మోపిదేవి వద్ద దివిసీమ ముఖద్వారం వద్ద ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షతో తీర్చిదిద్దిన 'బలవ దివిసీమ పార్క్'ను ఆయన శనివారం సందర్శించి మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి సాయిబాబు, [illegible] డీఈ గణపతి, ఏఈఈలు రవితేజ, ఈవో అనిత తదితరులు పాల్గొన్నారు.

చూసిన కనులదే భాగ్యం

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడి నాట్యాచార్యుల ఇలవేల్పు అయిన బాలాత్రిపురసుందరిదేవిని శనివారం గాజులతో అలంకరించారు. రామలింగేశ్వరస్వామికి అన్నాభిషేకం చేశారు.

AKKINENI NAGESWARA RAO COLLEGE
(Autonomous & Affiliated to Krishna University, Re-accredited by NAAC at "A" Grade)
GUDIVADA, Krishna Dist., Ph: 08674-242145

SPOT/CATEGORY "B" ADMISSIONS INTO
B.Sc. (Maths), B.Sc. (Physics), B.Sc. (Chemistry), B.Sc.(Statistics), B.Sc.(Computer Science), B.A.(Economics), B.Com., & B.Com. (Computer Applications) Courses

Eligible candidates can obtain the application form and detailed information from the college office or can be downloaded from our college website for seeking admission into UG Programmes under Spot Admissions for leftover vacancies / Not reported / Dropouts / Cancelled seats and 30% of Category "B" seats in our college for the Year 2025-26 as per the following **Schedule:**
Eligibility: ➤ As per the Guidelines of the APSCHE
➤ Commencement of issue of application forms: **17-11-2025**
➤ Last date for submission of filled in application: **20-11-2025**
➤ Publication of Merit list: **21-11-2025**
➤ Application & Registration fee: Rs.100/-

K.S. Appa Rao, M.S.W. — Secretary & Correspondent
Dr. P.J.S. Kumar — Principal

కమ్మ మహాజన సంఘం
బైపాస్‌రోడ్, శాంతినగర్, గుడివాడ.

కమ్మ మహాజన సంఘం వారి ఆత్మీయ ఆహ్వానము
కమ్మ మహాజన సంఘం కార్తీక వన సమారాధన-2025
విద్యా పారితోషిక పురస్కారములు

ది: 16-11-2025 ఆదివారం

సమయం: ఉ. 10.00 గం॥ల నుండి సా॥ 4-00 గం॥లు వరకు
వేదిక: గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు

నిర్వహించే కమ్మ మహాజన కార్తీక వన సమారాధనకు, గుడివాడ పట్టణ పరసరప్రాంత కమ్మ వారందరూ సకుటుంబ సమేతంగా విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా ప్రార్థన

ముఖ్య అతిథులు
శ్రీ వెనిగండ్ల రాము గారు — గుడివాడ శాసనసభ్యులు
శ్రీ కామినేని శ్రీనివాస్ గారు — కైకలూరు శాసనసభ్యులు
శ్రీ రావి వెంకటేశ్వరరావు గారు — ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్

విశిష్ట అతిథులు
శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు గారు — మాజీ మంత్రివర్యులు
శ్రీ పొట్లూరి శ్రీనివాసనరేంద్ర గారు — ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గ్రోవెల్ ఫీడ్స్

సాంస్కృతిక, వినోద కార్యక్రమములు జరుగును.

ఇట్లు
కమ్మ మహాజన సంఘం, గుడివాడ

వారధి కట్టే సారథి ఎవరు?

కలగా మారిన పాముల లంక వంతెన నిర్మాణం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే

పడవపై ప్రయాణిస్తున్న గ్రామస్థులు (పాత చిత్రం)

తోట్లవల్లూరు-పాములలంక మధ్య కృష్ణా నది పాయపై వంతెన నిర్మాణం శంకుస్థాపనకే పరిమితమయ్యింది. వరదొస్తే పాములలంక గ్రామ ప్రజలు పడవ ప్రయాణం చేయాల్సిందే. ఈ పాయలో ఎప్పుడూ నీరు ఉండదు. దీంతో తాత్కాలికంగా బాటలు ఏర్పాటు చేసుకుని తోట్లవల్లూరుకు బైక్‌లు, ఆటోల్లో రాకపోకలు సాగిస్తుంటారు. వర్షా కాలంలో వరదొస్తే మూడు నుంచి నాలుగు నెలల వరకు పాయలో నీరు ఉంటుంది. తగ్గే వరకు పడవలపై ప్రమాదకర స్థితిలో రాకపోకలు సాగించక తప్పదు. తోట్లవల్లూరు మండల కేంద్రానికి సుమారు రెండున్నర కిలోమీటర్ల దూరాన పాములలంక ఉంది. గ్రామంలో సుమారు 1600 మంది జనాభా ఉన్నారు. కూటమి ప్రభుత్వం వంతెన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

పెరిగిన అంచనా వ్యయం

2014 ఫిబ్రవరి 5న ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.13.5 కోట్ల అంచనాతో వంతెన నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే డీవై దాస్ శంకుస్థాపన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల విడుదలకు జీవో కూడా ఇచ్చాయని దాస్ నాటి సభలో ప్రకటించి వెంటనే నిర్మాణ పనులు చేపడతామన్నారు. 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన ఉప్పులేటి కల్పన ఈ వారధి నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరయ్యాని తెలిపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు పనులు చేపట్టిన గుత్తేదారు.. వైకాపా సర్కారు అధికారంలోకి రాగానే పనులను నిలిపి వేసి సామగ్రి మొత్తం తీసుకుని వెళ్లిపోయాడు. 2019లో గెలిచిన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఈ వంతెనకు రూ.31.50 కోట్లు మంజూరయ్యాయని సభల్లో చెప్పారు. కానీ నిర్మాణానికి అడుగులు వేయలేదు.

వరదొస్తే రాకపోకలు బంద్

వరదొస్తే లంక గ్రామాల ప్రజల జీవనం స్తంభించిపోతుంది. నిత్యావసర సరకులకు ఇబ్బంది పడుతుంటారు. రాత్రి వేళ ఏదైనా అనారోగ్య సమస్య ఎదురైతే దేవుడిపై భారం వేయకతప్పదని గ్రామస్థులు అంటున్నారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను తరలించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులు పడవ ప్రయాణం వల్ల ఆలస్యంగా వస్తుంటారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న రఘుబాబు, శకుంతల దంపతులు

కోడూరు(అవనిగడ్డ), న్యూస్‌టుడే: కోడూరులో శివరామకృష్ణ క్షేత్ర దేవాలయ నిర్మాణానికి కోడూరు నుంచి వ్యాపారం నిమిత్తం విజయవాడ వెళ్లి స్థిరపడిన తటవర్తి రఘుబాబు, శకుంతల దంపతులు రూ.1,01,116లు శనివారం కమిటీ సభ్యులకు అందించారు. సభ్యులు వెంకటసుబ్బారావు, హరినాథ్‌బాబు, శివరామకృష్ణ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మందిర పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

చల్లపల్లి, న్యూస్‌టుడే: స్థానిక శ్రీలక్ష్మీ విఘ్నేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ ఆలయానికి రావెళ్ల కృష్ణ సేవా సమితి ఛైర్మన్ ఉదయ్‌కుమార్ ఇచ్చిన రూ.15 వేలు విరాళాన్ని ట్రస్ట్ ఛైర్మన్ దిలీప్‌కుమార్ ద్వారా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు అందించారు.

స్వామి సేవలో ఖమ్మం జిల్లా జడ్జి

మోపిదేవి: ఖమ్మం జిల్లా జడ్జి జి.రాజగోపాల్ దంపతులు శనివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించి పూజలు నిర్వహించారు. నాగపుట్టలో పాలు పోశారు. అనంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించారు. ఆలయ పర్యవేక్షకుడు అచ్యుత మధుసూదనరావు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందించి శేషవస్త్రాలతో సత్కరించారు.

వెండి నాగహారతి అందజేత

వేమవరం(గుడ్లవల్లేరు): వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థానానికి శనివారం గూడూరుకు చెందిన పోతన వెంకటసునీల కుటుంబీకులు రూ.33,200 విలువైన 200 గ్రాముల వెండి నాగ హారతిని ఆలయ ఛైర్మన్ ఈడే మోహన్ ద్వారా అందజేశారు. సభ్యులు రవీంద్రబాబు, కళ్లేపల్లి సుగుణశేఖర్, నాగేంద్రరావు, శేఖర్ పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

నిస్వార్థమైన ప్రజా సేవతో, మొవ్వ గ్రామాభివృద్ధికి అహర్నిశలు పాటుబడిన శ్రీ మండవ జానకిరామయ్య గారి మరణం మాకు తీరని లోటు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ..

కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారు
కృష్ణా జిల్లా మిల్క్ యూనియన్ మాజీ చైర్మన్ ఆంధ్రా కురియన్
మరణం: 06-11-2025

మండవ రత్నగిరిరావు — PACS అధ్యక్షులు, మొవ్వ
జొన్నలగడ్డ సత్యనారాయణ — PACS సెక్రటరీ, మొవ్వ
డైరెక్టర్స్ మరియు కార్యాలయ సిబ్బంది
శ్రీ వేణుగోపాల స్వామి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, మొవ్వ

వేకువలో..

అలంకరణలో కాశీవిశ్వేశ్వరుడు

అవనిగడ్డ: గీతామందిరంలో హోమం చేస్తున్న భక్తులు

ఉత్సాహంగా వన సమారాధనలు

న్యూస్‌టుడే బృందం: కార్తిక మాసం ముగింపు దశకు చేరుకోవడంతో గుడివాడ, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో శనివారం అన్నసమారాధనలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అవనిగడ్డ గ్రామీణ పులిగడ్డలో జలవనరుల శాఖ అతిథిగృహ ప్రాంగణంలోని ఉసిరి వనంలో ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్తిక వనసమారాధనలు ఐక్యతకు దోహదపడతాయని చెప్పారు. అలాగే ఇక్కడ ఉసిరి వనంలో పలువురు దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు.

నేడు కాపు సామాజిక వర్గం ఆధ్వర్యంలో..

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ కాపు సామాజికవర్గ వనసమారాధన 16వ తేదీన [illegible] సమీప రైల్వేగేటు వద్ద గల [illegible] నిర్వహిస్తున్నట్లు కాపు సంఘ నేతలు శాయన గాంధీ, పంచకర్ల వెంకట్, శివాజీ, రాజేషు తెలిపారు.

నాగాయలంక: శ్రీరామపాద క్షేత్రంలో దంపతుల పూజలు

పులిగడ్డ: అధికారులతో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

శ్రద్ధాంజలి

మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మంచి మనిషి, మొవ్వ గ్రామ పంచాయతీ అభివృద్ధికి మీరు చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిది, మరపురానిది.. మీరు భౌతికంగా మా మధ్య లేకపోయినా మీరు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

మరణం 06-11-2025
కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారు
కృష్ణా జిల్లా మిల్క్ యూనియన్ మాజీ చైర్మన్, ఆంధ్రా కురియన్

తూము పూర్ణచంద్రరావు — సర్పంచ్, గ్రామ పంచాయతీ
కె.వి.సోమేశ్వరరావు — పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గ్రేడ్-1
మండవ రామ్మోహనరావు, ఉప సర్పంచ్

నలగుళ్ళ అలివేలమ్మ, మెంబరు
ఈడే నాగబాబు, మెంబరు
కాకాని రజనిశ్రీ, మెంబరు
మండవ వెంకట్రావు, మెంబరు
మండవ బేబి సరోజిని, మెంబరు
మెరుగుమాల రుక్మిణి, మెంబరు
గండి అంజుల, మెంబరు
చేబ్రోలు రవి, మెంబరు
గుర్విందపల్లి మౌనిక, మెంబరు
గుర్విందపల్లి రవితేజ, మెంబరు
వేములపల్లి సుధాకర్, మెంబరు
మరియు కార్యాలయ సిబ్బంది

గ్రామ పంచాయతీ మొవ్వ

ఘంటసాల: పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎంపీపీ రజనీకుమారి

పామర్రులో..

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

న్యూస్‌టుడే బృందం: గుడివాడ, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. రెండో రోజు శనివారం అంగలూరు, గుడ్లవల్లేరు శాఖ గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనలు, వివిధ పోటీలు నిర్వహించారు. కొన్నిచోట్ల విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించారు.

తాగునీరు అందించేందుకు చర్యలు

పామర్రు, న్యూస్‌టుడే: చల్లపల్లి రోడ్డులోని అంజనాపురి కాలనీకి తాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. శనివారం కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.6.50 లక్షలతో చేపట్టిన పైప్‌లైన్ పనులను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు.

బ్యాంకింగ్ వ్యవస్థపై సదస్సు

ఘంటసాల: బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ గంగవరపు శ్రీనివాస్ దయాళ్ తెలిపారు. శనివారం స్థానిక సప్తగిరి గ్రామీణ బ్యాంకు వద్ద వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు 'అవినీతి వ్యతిరేక వారోత్సవాలు' సందర్భంగా అవగాహన కల్పించారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

గుడివాడ, న్యూస్‌టుడే: పట్టణంలోని టిడ్కో కాలనీ లబ్ధిదారుల కోసం నిర్వహించిన స్పెషల్ గ్రీవెన్స్‌లో 102 అర్జీలు వచ్చాయని పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్ తెలిపారు. స్థానిక పురపాలక కౌన్సిల్ హాలులో శనివారం వినతులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారులంతా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

ద్విచక్ర వాహనాల చోరీ

గుడివాడ: పట్టణంలో పలుచోట్ల మూడు ద్విచక్ర వాహనాలు చోరీకి గురైన ఘటనపై వన్ టౌన్, టూటౌన్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఇటీవల రోగులను పరామర్శించేందుకు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన నందివాడ మండలం వెన్ననపూడికి చెందిన బొడ్డు సందీప్, పెదపారుపూడి మండలం భూషణగుళ్లకు చెందిన చిట్టిబాబులు తమ ద్విచక్ర వాహనాలు అక్కడ ఉంచారు. అనంతరం వచ్చి చూడగా వాహనాలు లేవు. అలాగే ఆర్టీసీ బస్టాండు వద్ద ఆగస్టు 8న గుడివాడ శ్రీరామపురానికి చెందిన చౌదరి పవన్‌చంద్ బైక్ చోరీకి గురైంది. బాధితుల ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆలయాల ఈవోగా ప్రసాద్

మంటాడ(పమిడిముక్కల): మంటాడలోని వైకుంఠ వేంకటేశ్వరస్వామి, కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాల కార్యనిర్వహణాధికారిగా విడిడి ప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఉయ్యూరు గ్రూపు దేవాలయాల ఈవోగా ఉన్నారు. హరిదుర్గాప్రసాద్ ఇంతవరకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు.

కె.కొత్తపాలెం తెదేపా అధ్యక్షుడిగా చందన

కె.కొత్తపాలెం(మోపిదేవి): కె.కొత్తపాలెం తెదేపా అధ్యక్షుడిగా మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు చందన రంగారావును ఏకగ్రీవంగా ఎంపిక చేశామని పార్టీ మండల అధ్యక్షుడు నడకుదిటి జనార్దనరావు తెలిపారు. ఉపాధ్యక్షులుగా కొక్కిలిగడ్డ నాగమల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పడమటి వెంకటేశ్వరరావులను నియమించారు.

భక్తితో హోమం

చల్లపల్లి: చల్లపల్లి పడమర వీధిలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హోమం నిర్వహించారు. ఆలయ ధ్వజస్తంభానికి కొత్త ఇత్తడి తొడుగు అమర్చారు. వీరబ్రహ్మేంద్ర స్వామి-గోవిందమాంబల శాంతికల్యాణం ఘనంగా నిర్వహించారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడలో ఓ చోటా నేత అక్రమ రిజిస్ట్రేషన్‌పై వన్‌టౌన్ పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. పట్టణంలోని నైజాంపేటకు చెందిన సదరు నాయకుడు సుమారు నాలుగు సెంట్ల స్థలాన్ని ఇంటి పన్ను రసీదులను చూపి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, అధికారులను తప్పుదోవ పట్టించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

అనధికార లేఔట్‌ల ధ్వంసం

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో చిన్నరావూరి రెవెన్యూలో సర్వే నంబరు 328పి, డొంక రోడ్డు, జగ్గడిగుంటపాలెం పంచాయతీలో 3.20 ఎకరాలు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం కనుమోలు గ్రామంలోని సర్వే.నం 525పిలో 80 సెంట్లు, గుడివాడ మండలం బిల్లపాడు గ్రామ పంచాయతీ, చిన ఎరుకపాడులో 4.9 ఎకరాలు, ఫిరంగిపురం మండలం అమీనాబాద్‌లో డి.నంబరు 149/పిలో 4.09 ఎకరాల్లో వేసిన లేఅౌట్‌లను సీఆర్డీఏ అధికారులు ధ్వంసం చేశారు.

అయ్యప్పస్వాముల ఇరుముళ్లు

పెదపారుపూడి: యలమర్రు వేణుగోపాల స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముళ్ల కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పాల్గొని పూజలు చేశారు. అనంతరం అప్పికట్ల గ్రామంలో సాయిల ప్రమీలారాణికి 30,028, జువ్వనపూడిలో చిలకా అంకమ్మకు రూ.28,800 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు.

సమాజ హిత సాహిత్యానికి ప్రజాదరణ

నాగాయలంక, న్యూస్‌టుడే: సమాజ హిత సాహిత్యానికి ప్రజాదరణ ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. నాగాయలంకలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జి.సూర్యనారాయణ రచించిన మట్టి మనిషి కవితా సంపుటిని బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఉన్నంత సాహిత్యం.. ఆంధ్రాలో నేడు రావడం లేదని నిర్వేదాన్ని వ్యక్తం చేశారు. ప్రజాకవి అందెశ్రీకి అక్షర జ్ఞానం లేకపోయినా వాగ్దేవి ఆయన నాలుకపై అపారమైన ప్రజా సాహిత్య సంపద సృష్టించిందన్నారు. దివిసీమ కవులు డా.గుడిసేవ విష్ణుప్రసాద్, నడకుదిటి రాధాకృష్ణమూర్తిలు మట్టి మనిషి కవితలను విశ్లేషించారు. పుస్తకదాత ఏఎంసీ ఛైర్మన్ మండవ బాలవర్ధిరావును ఎమ్మెల్యే సత్కరించారు. తొలుత ఎమ్మెల్యే కంప్యూటర్లను ప్రారంభించి పుస్తక ప్రదర్శనను వీక్షించారు. కవి అందెశ్రీ మృతికి కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. సంస్థ జిల్లా కార్యదర్శి వి.రవికుమార్, సాయిబాబు, చంద్రశేఖర్, కృష్ణప్రసాద్, వీరాంజనేయప్రసాద్, నాగాంజనేయులు, రామకృష్ణతో పాటు పలువురు కవులు ప్రజలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోండి

వల్లూరుపాలెం(తోట్లవల్లూరు): అధిక వర్షాలు, కృష్ణా నదికి వరదలు, మొంథా తుపాను ప్రభావంతో లంకల్లో ఉద్యాన పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకుంటామని కూటమి ప్రభుత్వం భరోసా ఇవ్వలేక పోయిందని వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ విమర్శించారు. మండలంలోని వల్లూరుపాలెంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ నిర్వహించారు.

శ్రద్ధాంజలి

ఆంధ్రప్రదేశ్ క్షీర విప్లవసారధి, రైతుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు, విద్యాప్రదాత, మొవ్వ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు ఎనలేని కృషిచేసిన నిత్య కృషీవలుడు, ఆంధ్రకురియన్ అవార్డు గ్రహీత శ్రీ మండవ జానకిరామయ్య గారి మరణం మాకు తీరని లోటు... వారి పవిత్ర ఆత్మకు సద్గతి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ...

కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారు
కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ మాజీ చైర్మన్, ఆంధ్రా కురియన్
జననం: 10-04-1932 - మరణం: 06-11-2025

వర్ల కుమార్‌రాజా — శాసనసభ్యులు, పామర్రు నియోజకవర్గం

లింగమనేని రామలింగేశ్వరరావు డైరెక్టర్: AP స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్	తాతినేని పూర్ణచంద్రరావు నీటిసంఘం అధ్యక్షులు, బార్లపూడి	మండవ వెంకటేశ్వరరావు నీటిసంఘం అధ్యక్షులు, మొవ్వ
మండవ రామ్మోహనరావు ఉపసర్పంచ్, మొవ్వ	మండవ వెంకట్రావు మొవ్వ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్	కొల్లి నాగమల్లి కోటేశ్వరరావు విశ్రాంత RM, ఆంధ్రాబ్యాంక్, మొవ్వ
మండవ సత్యనారాయణ మేనేజింగ్ పార్టనర్ అశోక్ ఇంటర్నేషనల్, కాకినాడ.	తాతినేని రామదాసు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మొవ్వ	మండవ వెంకటేశ్వరరావు విశ్రాంత SE; A.P.S.E.B, విజయవాడ
మండవ కోటేశ్వరరావు మొవ్వ పాలసేకరణ కేంద్రం అధ్యక్షులు	మండవ కృష్ణారావు విశ్రాంత రైల్వే ఛీఫ్‌ఇంజనీర్, విజయవాడ	తాతినేని శరత్‌కుమార్ మొవ్వ PACS మాజీ అధ్యక్షులు
మండవ శ్రీరామకృష్ణ విశ్రాంత GM; BHPV, విశాఖపట్నం	గుత్తా కృష్ణారావు మొవ్వ	మండవ రమేష్ S/o బసవ విశ్వేశ్వరరావు, హైదరాబాద్
మండవ రాజేష్ U.S.A S/o బసవవిశ్వేశ్వరరావు	మండవ బలరాం S/o కోటేశ్వరరావు, హైదరాబాద్	మండవ రాంబాబు ఫెర్టిలైజర్ డీలర్, మొవ్వ.
నందిపాటి వెంకట నాగరమేష్ మొవ్వ వర్తక సంఘం అధ్యక్షులు	చిట్టూరి నాగేశ్వరరావు విశ్రాంత సూపరింటెండెంట్ RJD ఆఫీస్, రాజమండ్రి	నంబూరు జగదీష్ శ్రీ పావనాస్ జనరల్ & బుక్‌షాప్, మొవ్వ
ఈడుపుగంటి సురేష్ - మండవ లక్ష్మీ నీలవేణి, విశ్రాంత HM	మండవ వాసు, M.A., B.Ed. మాస్టార్	తాతినేని వెంకటేశ్వరరావు (రమేష్) విజయవాడ
మండవ సుందరరావు S/o కోటయ్య, విజయవాడ	శ్రీ సాయిబాబా కేబుల్ & ఇంటర్‌నెట్ సర్వీస్, మొవ్వ	కాజ చిన్నవెంకటేశ్వరరావు కూచిపూడి
మండవ వెంకటేశ్వరరావు S/o భాస్కరరావు, మొవ్వ	మండవ దినకర్ - నాగలక్ష్మి మొవ్వ	కిలారపు మంగమ్మ మాజీ MPP, మొవ్వ
మండవ సురేష్ AS రావునగర్, హైదరాబాద్	మండవ చైతన్యకుమార్ అనుభవ హోమ్‌ఫుడ్స్, మొవ్వ	మండవ వెంకటేశ్వరరావు S/o టీచర్ వెంకటకృష్ణారావు, మొవ్వ
నిమ్మగడ్డ రంగారావు S.V.S. ఫైనాన్షియర్స్, విజయవాడ	సంకుల గోపి సంగం డెయిరీ ఏజెంట్, మొవ్వ	సంకుల సురేష్, సంకుల దుర్గారావు, మొవ్వ
శీలం బాబురావు మొవ్వ మండల TDP కార్యదర్శి	నందిపాటి వెంకటేశ్వరరావు (ఏడుకొండలు), మొవ్వ	కొండేటి అర్జున్‌రావు ఎలక్ట్రీషియన్, మొవ్వ
మీర్జా గవహర్ అలీ హైదర్ కన్‌స్ట్రక్షన్స్, మొవ్వ	నర్రా నారాయణరావు క్షేత్రయ్య కళ్యాణమండపం, మొవ్వ	గోవాడ మోహనరావు సెంట్రింగ్ మేస్త్రి, మొవ్వ

EENADU e Classifieds

JOBS

WANTED
- TELECALLERS (Work form home and office)
- FIELD OFFICERS (Two Wheeler Must)
- CAR DRIVER
Fixed salary (15k above)
PROPERTY EXPERTS Vijayawada, Brts road.
✆ 8233992339

WANTED Lady Gynecologist MS (OBGY) Padmavathi Hospital Ramanagaram, CHALLAPALLI.
✆ 98850 51179 (9 Am - 4 Pm)

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

VJA శ్రీరామయ్య మెన్‌లో పని చేయడానికి కూరగాయల కట్టింగ్ మాస్టర్స్, (6 am - 6 Pm 17,500 Rs.) సప్లయర్లు జెంట్స్ (10 am - 6 Pm , 11,500 Rs.) కావలెను. ✆ 98844 94628, 92464 01797

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

విజయవాడ సూర్యారావుపేటలోని సాగర్ ENT హాస్పిటల్‌కు నర్సులు, ఆపరేషన్ థియేటర్ బాయ్స్, ఫార్మసిస్ట్, రిసెప్షనిస్ట్ కావలెను. ✆ 91772 95201.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

VJA మొగల్‌రాజ్‌పురంలో ప్రముఖ స్వీట్ షాపులో పనిచేయుటకు సేల్స్ సూపర్‌వైజర్స్, స్టోర్స్ సూపర్‌వైజర్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ✆ 9177817557

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

హైదరాబాద్‌లో ఇంట్లో 3 సం॥ పాపని చూసుకొనుటకు ఆడ పని మనిషి కావలెను. సంప్ర ✆ 7989544021, 9490682727.

గాంధీనగర్‌లో గల Pharmaceutical C&F నందు పనిచేయుటకు మెడికల్ హోల్‌సేల్ లేక C&F నందు అనుభవం కల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 62816 21081.

గుడివాడలో ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి ✆ 93912 15694, 95424 32999.

హోండా బైక్ షోరూంలో సింగ్‌నగర్ & గాంధీనగర్ మరియు భవానీపురంలో పనిచేయుటకు టెలికాలర్స్ (F) ఫ్రెషర్స్/ డిగ్రీ లేక డిప్లమా ★ హెల్పర్స్ ★ వాటర్ వాషింగ్ బాయ్స్ ★ మెకానిక్స్ ★ ఆటోమొబైల్ షోరూంలో పనిచేసిన అనుభవం గల వారికి ప్రాధాన్యత. ✆ 97032 18824/ 25

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు వర్క్‌చేయుటకు 2 సం. అనుభవం గల అకౌంటెంట్ (M) (బెంజ్‌సర్కిల్ చుట్టు ప్రక్కల వారికి ప్రాధాన్యత కలదు) ★ ఆఫీస్ అసిస్టెంట్స్ (M/F) ★ సైట్ సూపర్‌వైజర్స్ (M) (Qul: ఏదైనా డిగ్రీ, MBA) ★మార్కెటింగ్ (M)- 2 కావలెను. 80965 56789

పటమట NTR సర్కిల్ దగ్గర, APSTRC లాజిస్టిక్స్‌నందు కంప్యూటర్‌లో అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) & హెల్పర్ కావలెను. ✆ 98851 18714

అలంకార్ థియేటర్ దగ్గర సైట్‌కి సె.గార్డ్స్, 12 గం. డ్యూటీ, జీతం: 15K & తుళ్ళూరులో సె. సూ.వైజర్స్-3 (ఎకామిడేషన్ ఫ్రీ) కావలెను. ✆ 93911 11702.

ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థకు సివిల్ ఆటోక్యాడ్ అనుభవం కలిగిన వారు వెంటనే సంప్రదించండి. (1-4 Year Exp.) విజయవాడ ✆ 94917 55456

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A: 25-30Y, Sal:18-25K Qul: డిగ్రీ ✆ 9949558181,8121558181

Hyd. LBనగర్‌లో ప్రముఖ బ్యాంకుకు చెందిన కలెక్షన్ ఏజెన్సీనందు టెలికాలింగ్ చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 63031 09095

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీనందు ఆసక్తి కల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కృష్ణా లోకల్ & నాన్‌లోకల్, టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+ పెట్రోలు అలవెన్స్ ✆ 90008 05659.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

వర్కర్స్ పోస్టుకు పురుషులు మరియు మహిళలు అవసరం. 10వ తరగతి పాసైనవారు. మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారివీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్రదించండి. ఫోన్: 9603788881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా. 5 గం.లకు.

VJAలో డాక్యుమెంట్ రైటర్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీష్ అను కీబోర్డు (పేజ్‌మేకర్)వచ్చిన టైపిస్ట్ (M) 10th/ఇంటర్ ఆఫీస్‌బాయ్ కావలెను ✆7032060786

VJA అమ్మ కళ్యాణమండపం దగ్గర్లో ఇంజినీరుగారి కారు నడుపుటకు 10సం. అనుభవం ఉన్న డ్రైవరు కావలెను. దగ్గర్లో వారికి ప్రాధాన్యత. ✆9848527537

విజయవాడలో ఆటోమొబైల్ ఫైనాన్స్ కంపెనీలో ఫైనాన్స్ కలెక్షన్ చేయుటకు టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్సు గల మేల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 92478 64544

సీసీ టీవీ కెమెరాలు ఫిట్టింగ్, కాన్ఫిగరేషన్ & ఇనస్టలేషన్ ట్రైనింగ్ కోర్స్ కేవలం 15 రోజులు మాత్రమే ఆసక్తిగల వారికి కోర్స్ తరువాత ప్లేస్‌మెంట్ ఇవ్వబడును CCTV టెక్నీషియన్స్ కావలెను. అనుభవం అవసరంలేదు. 2 వీలర్ మస్ట్. ✆ 94942 33533

ఆఫీస్ అసిస్టెంట్స్-2 కన్‌స్ట్రక్షన్ సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ Qul: డిగ్రీ, కారుడ్రైవర్ కావలెను. విజయవాడ. ✆ 90003 33366.

MARKETING/ SALES

సేల్స్ గర్ల్స్ కావలెను-SNపురం/ గాంధీనగర్, విజయవాడలోని నైట్‌వేర్ షాపులకు. అర్హత: 10th- degree, జీతం- 6000-15000. వయసు- 18-30. సెల్- 74163 16386

FACULTY/ TEACHERS

Wanted Teachers to teach 6 to 10 Class (E.M.) Science,Social, Hindi walk in at Sri Bhashitha School-Mopidevi. ✆ 9440727560

Wanted Teachers: Pre Primary, PET, I, II, III Classes. T.T.I.A.A. E.M. High School, Bhavanipuram, VJA. ✆ 96189 70405, 87905 91440.

DRIVERS

VJAలో కారు డ్రైవర్‌గా పనిచేయుటకు 50 సం.లోపు వయస్సు కలిగి కనీసం 5 సం.లు డ్రైవింగ్ అనుభవంతోపాటు లైసెన్స్ ఉన్నవారు సంప్రదించగలరు. ✆ 81798 68999.

భవానీపురంలో డాక్టర్‌గారి వద్ద కార్ డ్రైవర్‌గా పనిచేయుటకు 40 సం.లోపు వయస్సు కలిగి కనీసం 5 సం.లు డ్రైవింగ్ అనుభవంతోపాటు లైసెన్స్ ఉన్నవారు కావలెను. సంప్ర ✆ 99482 10190.

ACCOUNTING

విజయవాడ MGరోడ్‌లోని వెంకటగణేష్ ఎంటర్‌ప్రైజ్ హార్డ్‌వేర్ స్టోర్‌నందు Tally నాలెడ్జి అనుభవం గల అకౌంటెంట్ (M) కావలెను. ✆ 98481 29736

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

జనవరి 20 రైలులో 15 రో, గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో॥ రామేశ్వరం, మార్చి 22, 16 రో॥ కాశీ, ఏప్రిల్ 20, 14 రో॥ ముక్తినాథ్, భో. వ. తో. మల్లాది టూర్స్. ✆ 98488 28175.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED ₹1025/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టీ. 5% అదనం

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

స్వచ్ఛతా కార్యక్రమంలో కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందామని కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ కార్యాలయాల వద్ద పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. చెత్తాచెదారాలను కలెక్టర్‌తో పాటు అధికారులు, సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మూడో శనివారం ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని శుభ్రం చేసే లక్ష్యంలో భాగంగా గత వారం పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో పనులు చేపట్టామని చెబుతూ.. ఇదే స్ఫూర్తి కొనసాగాలన్నారు. డీఆర్వో చంద్రశేఖరరావు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ☛ కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో ఆర్ట్స్, సైన్స్ కళాశాల, ప్రాంగణం, పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి డా.రామశేఖరరెడ్డి, ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డా.శ్రావణి, ఒప్పంద సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్(మచిలీపట్నం), చల్లపల్లి, న్యూస్‌టుడే: కలెక్టర్ బాలాజీ పిలుపు మేరకు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తగా రోజూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు చల్లపల్లి నుంచి సైకిల్‌పై కలెక్టరేట్(22 కి.మీ.)కు వెళ్లి ప్రశంసలు అందుకున్నారు.

సైకిల్‌పై కలెక్టరేట్‌కు వెళుతున్న వెంకటేశ్వరరావు

పుస్తక పఠనంతో ఉత్తమ వ్యక్తిత్వం

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో ఉత్తమ వ్యక్తిత్వం అలవడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి పీవీజే రామారావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నగరంలోని జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు వెళ్లేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఉప గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, భారతీయ సాహిత్య పరిషత్తు ప్రతినిధులు కారుమూరి రాజేంద్రప్రసాదు, ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. నగరంలోని చింతగుంటపాలెం, హౌసింగ్ బోర్డు కాలనీ, చిలకలపూడి తదితర గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గూడూరు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను జడ్పీటీసీ సభ్యులు వేముల సురేష్ రంగబాబు ప్రారంభించారు.

పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న డీఈవో రామారావు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (16 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు భత్యాలు మంజూరు

మోపిదేవి, అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం.. భత్యాలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీనివల్ల కృష్ణా జిల్లాలో 852 మందికి లబ్ధి చేకూరనుంది. స్టయిఫండ్, ఎస్కార్ట్, రవాణా, హెచ్‌బీఈ భత్యాలను మంజూరు చేసింది. శారీరక, మానసిక, ఇతర వైకల్యాలున్న పిల్లలకు ఇవి వర్తిస్తాయి. ఆయా పిల్లల బ్యాంకు ఖాతాలకు నిధులు జమ అవుతాయి. 2025-26 విద్యా సంవత్సరంలో తొలి విడత కింద కూటమి ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసింది. మోపిదేవి మండలంలో 43 మంది లబ్ధి పొందనున్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : కృష్ణా జిల్లా ఆక్వాటిక్ సంఘం ఆధ్వర్యంలో 16న విజయవాడలోని గాంధీనగర్ వీఎంసీ సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్‌లో తొలి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ గ్రూపు- 4, గ్రూపు- 5 బాల, బాలికల స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని సంఘ కార్యదర్శి వెనిగళ్ల వినోద్ తెలిపారు. గ్రూపు- 4లో 100 మీటర్ల ఫ్రీ స్టైల్, బటర్ ఫ్లై, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్, 100 మీటర్ల వ్యక్తిగత మెడ్లె, గ్రూపు- 5లో 50 మీటర్ల ఫ్రీ స్టైల్, బటర్ ఫ్లై, బ్రెస్ట్ స్ట్రోక్, బ్యాక్ స్ట్రోక్ అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు ఫోన్ 95816 93046 నంబరుపై సంప్రదించాలని కోరారు.

జిల్లాల జూడో జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : కండ్రికలోని ఏఆర్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాంగణంలో 16న ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సీనియర్ (స్త్రీ, పురుషుల) జూడో జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఆయా జిల్లాల కార్యదర్శులు ఎన్.పవన్ సందీప్, వెంకట్ నామిశెట్టి తెలిపారు. 15 ఏళ్లు నిండిన జుడోకాలు పోటీల్లో తలపడేందుకు అర్హులన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22, 23 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్స్ జూడో ఛాంపియన్‌షిప్‌లో ఆయా జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు వయసు ధ్రువపత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో అకాడమీలో హాజరు కావాలని సూచించారు. వివరాలకు ఫోన్ 83338 23118, 73862 25278 నంబర్లలో సంప్రదించాలని చెప్పారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే : ఉయ్యూరు మండలం చిన ఓగిరాల, కాటూరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. కార్యక్రమంలో జబర్లపూడి సర్పంచి సూరపనేని శేష వరప్రసాద్, చిన ఓగిరాల పీఏసీఎస్ ఛైర్మన్ పాలడుగు రామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు యెనిగళ్ల వెంకట కుటుంబరావు, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఏఓ నిస్సిగ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషాభివృద్ధికి వెంకటకృష్ణారావు కృషి చిరస్మరణీయం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు మహాసభలు మొట్టమొదటిగా నిర్వహించిన ఘనత తన తండ్రి వెంకట కృష్ణారావుకే దక్కుతుందన్నారు. మచిలీపట్నంలోని జిల్లా గ్రంథాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన మండలి వెంకటకృష్ణారావు శతజయంతి పురస్కారాల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లేలా వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. తెలుగుభాషాభివృద్ధికి దివంగత మండలి వెంకటకృష్ణారావు చేసిన కృషి చిరస్మరణీయమని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. అనంతరం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కృష్ణావర్సిటీ రెక్టార్ బసవేశ్వరరావు, కవి చింతలపాటి మురళీకృష్ణ, మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పి.శ్రీరామ్, తెలుగు భాష వికాస సమితి సమన్వయకర్త డీఆర్‌బీ ప్రసాద్, నాట్యాచార్యుడు ఏలేశ్వరపు పూర్ణచంద్రరావులకు మండలి వెంకట కృష్ణారావు పురస్కారాలు అందించి సత్కరించారు.

గుత్తికొండ సుబ్బారావుకు మండలి వెంకటకృష్ణారావు శతజయంతి పురస్కారం అందజేస్తున్న బుద్ధప్రసాద్, బండి రామకృష్ణ తదితరులు

లక్ష్మణయతీంద్రుల కావ్యాలు.. అనుశీలన గ్రంథావిష్కరణ.. ప్రముఖ కవి చింతలపాటి మురళీకృష్ణ రచించిన లక్ష్మణయతీంద్రుల కావ్యాలు.. అనుశీలన అనే గ్రంథాన్ని ముఖ్య అతిథి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్విక, సామాజిక సాంస్కృతిక, సాహిత్య రంగాలను భక్తితత్వంతో మేళవించిన మహనీయులు లక్ష్మణయతీంద్రులు అని అన్నారు. శ్రీకృష్ణాశ్రమ నిర్వాహకుడిగా ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా భజన సంప్రదాయాన్ని ప్రచారం చేశారన్నారు. కార్యక్రమంలో భారతీయ సాహిత్య పరిషత్తు అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి ముదిగొండ శాస్త్రి, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, కృష్ణా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎన్.ఉష, హసీమ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియ సంఘాలను ఏకం చేద్దాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బీసీల్లో యాదవ, గౌడ తర్వాత సింహభాగం అగ్నికుల క్షత్రియులదేనని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు పేర్కొన్నారు. ఆయా సంఘాలు, గ్రూపులను ఏకతాటిపై తీసుకువచ్చి రాష్ట్ర స్థాయిలో బలమైన సంఘాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. శనివారం మహాత్మా గాంధీ రోడ్డులోని అమరావతి కన్వెన్షన్ హాలులో అగ్ని, వన్నియకుల క్షత్రియుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర మాజీ మంత్రి అన్బుమణి రాందాస్.. సంఘం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచించారు. అప్పుడే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను, డిమాండ్ చేసి తీసుకునేందుకు వీలుంటుందని చెప్పారు. పాపారావు మాట్లాడుతూ.. అన్ని సంఘాలను కలిపి ఒకటిగా చేయాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అందరం కలిసి ఒక ఐకాసగా ఏర్పడాల్సిన అవసరం ఉందని వివరించారు. పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, ఒకే సంఘంగా ఏర్పడి కుల రక్షణకు పోరాటం చేద్దామని ఏకగ్రీవంగా ఆమోదించారు. అన్బుమణి రాందాస్ దంపతులను సన్మానించారు. అగ్నికుల క్షత్రియ సంఘం నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు ప్రసాద్, సుబ్బారావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సహకార సొసైటీల బలోపేతానికి చర్యలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం శనివారం మహాత్మాగాంధీరోడ్డులోని కేడీసీసీ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్స్ (నాఫ్స్‌కాబ్) ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ఛైర్మన్, కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావుతో సమావేశమయ్యారు. సహకార సొసైటీల బలోపేతంపై చర్చించారు. రాష్ట్రంలోని సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయనకు వివరించారు. ప్రస్తుతం సీఎంఏ నిబంధనల ప్రకారం రూ.40లక్షల క్రెడిట్ లిమిట్‌ను మరింతగా పెంచితే వ్యవస్థ బలపడుతుందని వివరించారు. రైతుల పంట రుణాలపై నాబార్డు నుంచి వచ్చే పరిమితిని తగ్గించకుండా దాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యుత్తమ పనితీరుతో గుర్తింపు పొందిన కరీంనగర్ డీసీసీబీని సందర్శించాలని నెట్టెంను ఆహ్వానించారు. రెండు సంస్థల మధ్య సహకార రంగం అభివృద్ధికి సంబంధించిన అనుభవాలు, ఉత్తమ పద్ధతుల మార్పిడి, పరస్పర సహకారంపై చర్చిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్‌మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ నిర్వాసితులకు న్యాయం చేయండి

మాట్లాడుతున్న శోభనాద్రీశ్వరరావు, పక్కన మహదేవ్, వేదవతీదేవి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణకు ప్లాట్లు, స్థలాలు, భూములు, ఇళ్లు ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వం న్యాయం చేయడం లేదని.. ఇప్పటికైనా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఆంధ్రా ఉద్యమాల ఐక్యవేదిక కన్వీనర్ మహదేవ్ అన్నారు. గన్నవరం పట్టణ శివారులో అల్లాపురం ప్లాట్ల ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధి ఉప్పల వేదవతీదేవి అధ్యక్షతన విమానాశ్రయ నిర్వాసితుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితులంతా మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారని.. వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పరిష్కరించని పక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్

గుడివాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కళాశాలల విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వెంకటేశ్వరా ఫంక్షన్ హాలులో నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా మంత్రి నారా లోకేశ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని కోరారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదని దీనివల్ల పేద విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. వసతిగృహాల్లో వసతుల కొరత ఉందని, విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు లేవన్నారు. పేదలకు ఉన్నత విద్యను దూరం చేసే విధంగా గత వైకాపా ప్రభుత్వం జీవో 77ను తీసుకువస్తే కూటమి సర్కారు నేటి వరకు దానిని రద్దు చేయకపోవడం విచారకరమన్నారు. సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాధిక్ అధ్యక్షత వహించగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, సహాయ కార్యదర్శులు కుళాయిస్వామి, ఎస్.షాబీర్ బాషా, నాగభూషణం, కోశాధికారి రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, శివకుమార్, కార్తీక్, ఏయూ కార్యదర్శి అభిషేక్ నాయకులు వికాస్, బాషా తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న విద్యార్థి సంఘ నాయకులు

24 గంటల్లో ధాన్యం సొమ్ము చెల్లింపు

చోరగుడి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: ఇటీవల తుపానుకు పైరు పడిపోవడంతో దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందని, తేమ కారణంగా తగిన ధర కూడా పలకడం లేదని రైతులు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాకు తమగోడు వినిపించారు. చోరగుడి రైతుసేవా కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే సందర్శించారు. పడిపోయిన పైరుకు ప్రభుత్వం కొంత పరిహారం అందిస్తుందని, ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లో సొమ్ము చెల్లిస్తోందన్నారు. అనంతరం పమిడిముక్కల, కృష్ణాపురంలో ఇద్దరు లబ్ధిదారులకు రూ.66154 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు.

తేమ పరీక్షను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పేదల వైద్యుడు కన్నుమూత

డాక్టర్ రాధాకృష్ణ (పాత చిత్రం)

సింధనూరు, న్యూస్‌టుడే: కర్ణాటకలోని సింధనూరు తాలూకా తెలుగు ప్రముఖుడు, పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ దండమూడి రాధాకృష్ణ (84)శనివారం సాయంత్రం హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. డాక్టర్ రాధాకృష్ణ మృతదేహాన్ని ఆదివారం ఉదయానికి సింధనూరుకు తీసుకు వస్తున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. డాక్టర్ రాధాకృష్ణకు భార్య శిరోమణి, కుమారుడు డాక్టర్ సుధీర్, కుమార్తెలు డాక్టర్ సుజాత, సునీత ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా మెట్లపల్లి నుంచి కర్ణాటకకు వచ్చిన ఆయన కలబురిగిలో ఎంబీబీఎస్ వైద్య పట్టా పుచ్చుకున్నారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆయనకు సహాధ్యాయి..

ఇసుక క్వారీపై పోలీసుల దాడి

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

పెనమలూరు, న్యూస్‌టుడే: ఇసుక తవ్వకాలపై నిషేధం ఉన్న యనమలకుదురు ఇసుక క్వారీలో కొంతకాలంగా సాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలకు పెనమలూరు పోలీసులు బ్రేక్ వేశారు. శనివారం మధ్యాహ్నం ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి నదిలో ఇసుకను నింపుతున్న 11 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం స్టేషన్‌కు తరలించారు. ఈ క్వారీలో ఇసుక తవ్వకాలపై నిషేధం ఉండడంతో 15 ఏళ్లగా తెరవడం లేదు. అయితే కొన్ని నెలలుగా ఈ క్వారీలో అక్రమ రవాణాదారులు నిత్యం ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. దీనిపై గ్రామస్థులు నేరుగా జిల్లా ఎస్పీ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. శనివారం రాత్రి వరకూ కేసు నమోదు చేయలేదు. స్వాధీనం చేసుకొన్న ట్రాక్టర్ల యజమానులు యనమలకుదురుకు చెందిన వారిగా తెలుస్తోంది.

చీఫ్ జస్టిస్‌కు స్వాగతం పలికిన జేసీ, సీపీ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపర్తి పర్యటన ముగించుకుని నగరంలోని నోవాటెల్ హోటల్‌కు వచ్చారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ అధికారులు గౌరవ వందనం చేశారు.

జస్టిస్ బి.ఆర్.గవాయ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జేసీ ఇలక్కియా తదితరులు

కేయూలో ప్రాంగణ ఎంపికలు

మాట్లాడుతున్న రెక్టార్ బసవేశ్వరరావు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయంలో శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. క్యాంపస్ టు కెరీర్ పేరుతో గ్లోబల్ క్వెస్ట్ టెక్నాలజీస్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు మాట్లాడుతూ ఎంపిక, శిక్షణ, ఉపాధి లక్ష్యాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్, బీఫార్మసీ విభాగాలకు చెందిన కొందరు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.ఉష, ఇంజినీరింగ్ డీన్ సుందరకృష్ణ, గ్లోబల్ క్వెస్ట్ ఎండీ నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బుద్దాలపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మద్యానికి బానిసై అనారోగ్యానికి గురైన వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మచిలీపట్నం మండలం బుద్దాలపాలెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మందా వెంకన్నకు(44) వివాహమైన ఏడాదిలోనే భార్య విడాకులు తీసుకుంది. దీంతో కొన్నేళ్ల నుంచి ఒంటరిగానే ఉంటున్నాడు. మద్యానికి బానిసైన అతడు తీవ్ర అనారోగ్యానికి గురవడంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల కిందట తొలుత మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి.. అక్కడి నుంచి విజయవాడ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందే సమయంలో వైద్యులపై దురుసుగా ప్రవర్తించడంతో వారు ఇంటికి పంపారు. శనివారం ఉదయం వెంకన్న మతిస్థిమితం కోల్పోయినట్లుగా ప్రవర్తిస్తూ.. ఇంటికి సమీపంలోని బావిలో దూకగా చుట్టుపక్కల వారు రక్షించారు. అనంతరం అతడి తల్లి పక్కింటికి వెళ్లిన సమయంలో ఇంటిలోకి వెళ్లి చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి కిందకు దించి.. మచిలీపట్నం ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే వెంకన్న మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మచిలీపట్నం రూరల్ ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగుడ్లు ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

చౌక బియ్యం పట్టివేత

అధికారులు స్వాధీనం చేసుకొన్న బియ్యం బస్తాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: చౌక బియ్యం అక్రమంగా నిల్వ చేసిన గోదాముపై పౌర సరఫరాల శాఖ డైరెక్టర్, ఆర్.గోవిందరావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జి.మోహన్‌బాబు పెనమలూరు రెవెన్యూ అధికారులతో కలిసి శనివారం దాడి చేసి తనిఖీలు చేశారు. గంగూరులోని గోదాములో చౌక బియ్యాన్ని నిల్వ చేయడం, వీటిని తిరిగి వేరే సంచుల్లోకి మార్చుతూ అక్రమ రవాణా చేస్తున్నారనే ఫిర్యాదులపై అధికారులు స్పందించి దాడులు చేశారు. గోదాములో 42 క్వింటాళ్ల రంగు మారిన పీడీఎస్ బియ్యం, 57 కొత్త, 60 పాత ఖాళీ సంచులు, ప్యాకింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. కొంత బియ్యం నేలపై గుట్టలుగా ఉండడంతో బియ్యం మార్పిడి చేస్తున్నట్లు గుర్తించారు. రంగు మారిన బియ్యంపై గోదాము నిర్వహిస్తున్న పోరంకికి చెందిన దేసు సాంబశివరావును అనే వ్యక్తి ప్రశ్నించగా.. గతంలో తాను పబ్లిక్ ఆక్షన్‌లో బియ్యాన్ని కొనుగోలు చేశానని చెప్పడంతో అధికారులు అందుకు తగ్గ ఆధారాలు చూపాలని చెప్పారు. సరైన సమాధానం లేకపోవడంతో అధికారులు బియ్యంతో పాటు ప్యాకింగ్ యంత్రం, సంచులను సీజ్ చేశారు. తహసీల్దారు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా సాంబశివరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మినుము సాగు పద్ధతులపై అవగాహన

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: మినుము పంటలో పెట్టుబడులు తగ్గించి సేంద్రియ ఎరువులతో పండించే పద్ధతిని రైతులు అలవర్చుకోవాలనని కృషి విజ్ఞాన కేంద్ర ఘంటసాల సమన్వయకర్త డాక్టర్ సుధారాణి పేర్కొన్నారు. శనివారం పెదప్రోలులో మినుము సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు పోటీపడి పురుగుమందులను పిచికారీ చేయవద్దని కోరారు. శాస్త్రవేత్తలు రేవతి, సర్పంచి ఏసుబాబు, సహకార సంఘ ఛైర్‌పర్సన్ నాదెళ్ల శరశ్చంద్రబాబు, రామకృష్ణ, రాజేష్, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

సండే మార్కెట్

అరుదైన పుస్తకం.. ఆదివారమే లభ్యం

మీ చిన్నారులకు రంగు రంగుల బొమ్మల పుస్తకాలు కావాలా? మీ బామ్మ, తాతలకు పౌరాణిక పుస్తకాలు... మీ అబ్బాయికి పోటీ పరీక్షలకు.. మీ శ్రీమతికి వంటల పుస్తకాలు... ఇలా ఏవీ కావాలన్నా దొరుకుతాయి. ఇది ఎక్కడో కాదు.. ప్రతి ఆదివారం విజయవాడలో నిర్వహించే సండే మార్కెట్‌కు వస్తే సరి. సాధారణంగా ఆదివారం చాలా వరకు దుకాణాలు మూసివేస్తారు. కానీ గాంధీనగర్‌లో ఒక చోట మాత్రం సందడిగా ఉంటుంది. పిల్లలు, పెద్దలు, విద్యార్థులకు అందరికీ ఉపయోగపడే.. అరుదైన పుస్తకాలు గుట్టలుగా పోసి అమ్ముతారు. ఐలాపురం హోటల్ పరిసరాల్లోని ఫుట్‌పాత్‌లపై దొరుకుతాయి. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై.. రాత్రి 9 వరకు అమ్మకాలు కొనసాగుతాయి.

అన్ని వర్గాల వారికీ.. ఆధ్యాత్మికం, పోటీ పరీక్షలు, వివిధ తరగతుల పాఠ్య పుస్తకాలు, ఇంజినీరింగ్, వైద్య విద్య, పిల్లల పుస్తకాలు, కథలు, నవలలు.. ఇలా అన్ని వర్గాల వారికి ఉంటాయి. పాతవే కదా అని కొట్టిపారేయకండి. ఎక్కడా దొరకనివి ఇక్కడే లభిస్తాయి. బేరమాడితే సగం కన్నా తక్కువ ధరకే వచ్చేస్తాయి. కావాల్సిన వారు.. దూరాభారమైనా విజయవాడ వచ్చి కొనుక్కుంటారు. పాత పాఠ్యాంశాలకు సంబంధించినవీ ఉంటాయి. పదుల సంఖ్యలో తీసుకువెళ్లేవారు ఉన్నారు. పిల్లలు, విద్యార్థులు, యువత.. ఎక్కువ మంది ఇక్కడే కొంటుంటారు.

– గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

సరదాగా రోజంతా.. తిరిగేద్దాం జగమంతా..

★ గిరుల మధ్యలో వందల కి.మీల రైడింగ్ ★ దూరప్రయాణాలకు యువత ఆసక్తి

నగర జీవనంలో చదువులు, ఉద్యోగాలతో ఉక్కిరిబిక్కిరయ్యే యువత.. వారాంతాల్లో తమ నిత్య జీవితాలకు దూరంగా వెళ్లిపోతున్నారు. పచ్చని చెట్లు, కొండలతో నిండి ఉండే అటవీ ప్రాంతాల్లోకి సుదీర్ఘ ప్రయాణాలు చేస్తున్నారు. చరవాణి సిగ్నళ్లు కూడా లేని ప్రాంతాల్లో.. పక్షుల కిలకిలరావాలు.. సెలయేళ్లు, జలపాతాలు, చల్లని గాలుల మధ్యలో.. గడిపి ప్రశాంతంగా తిరిగొస్తున్నారు. అదీ కూడా ఒక బృందంగా ఏర్పడి.. ద్విచక్రవాహనాలపై.. ఈ ప్రయాణాలు చేస్తున్నారు.

రంపచోడవరం జలపాతాలు, కొండల వద్ద...

విజయవాడ నుంచి 240 కిలోమీటర్ల దూరంలోని మారేడుమిల్లికి వెళ్లి అక్కడి నుంచి అరకు వరకు ద్విచక్రవాహనాలపై సరదాగా వెళ్లొస్తున్నారు.. ఈ మొత్తం ప్రయాణం 500 కిలోమీటర్లు ఉంటుంది. నెలకోసారి ఇలాంటి ప్రయాణం చేసినా చాలు. నగర జీవనంలో ఉండే ఒత్తిడి మొత్తం ఎగిరిపోతోందని.. ఈ బృందాల్లోని సభ్యులు చెబుతున్నారు. దీనికోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని.. అంతా కలుస్తున్నారు. వీళ్లందరినీ జాగ్రత్తగా సుదూర ప్రయాణాలకు తీసుకెళ్లే బాధ్యతను.. విజయవాడ అడ్వెంచర్స్ క్లబ్(వీఏసీ),

మధ్యలో ఏ సమస్య వచ్చినా..

ద్విచక్రవాహనాలపై సుదూర ప్రయాణాలు కావడంతో.. ముందుగానే వాహనాలను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. ప్రయాణం మధ్యలో సమస్యలు వచ్చినా అక్కడికక్కడే మరమ్మతులు చేసుకునేలా.. అత్యవసర కిట్ పట్టుకెళ్తున్నారు. ద్విచక్రవాహనాలపై వెళ్లేటప్పుడు అతి వేగం లేకుండా, పక్కా జాగ్రత్తలు, రహదారి నిబంధనలు పాటిస్తూ.. వెళ్లేలా వీరికి దిశానిర్దేశం చేసే అనుభవజ్ఞులైన సభ్యులు వీరి గ్రూపులో కనీసం ఒకరిద్దరు ఉంటారు. యువత కావడంతో.. వారిని చాలా జాగ్రత్తగా గైడ్ చేస్తూ తీసుకెళుతుంటామని.. వీఏసీ నిర్వాహకులు రఘునాథ్ రెడ్డి యునాది చెప్తున్నారు. ప్రస్తుతం కార్లలో కూడా బృందాలుగా విజయవాడ నుంచి సుదూరంలో ఉండే అటవీ ప్రాంతాలకు వెళ్లొస్తున్నారు.

మరికొన్ని బైక్ క్లబ్‌ల నిర్వాహకులు తీసుకుంటున్నారు.

250కి.మి అడవుల్లో నుంచే..

విజయవాడలో తెల్లవారుజామున 5 గంటలకే బయలుదేరుతారు.. దారిమధ్యలో రంపచోడవరం నుంచి అరకు వరకూ మొత్తం కొండలు, అటవీ ప్రాంతం మీదుగానే దారి ఉంటుంది. ఎటుచూసినా.. కొండలు, చెట్లు, జలపాతాలే.. అడవుల్లోనే ఆరు బయట రాత్రి బస, మారేడుమిల్లిలో జలపాతాలు, పచ్చని చెట్ల మధ్య గడుపుతూ.. అక్కడి నుంచి సమీపంలోనే ఉండే గుడిసె హిల్‌స్టేషన్‌లో కొంత సమయం గడపొచ్చు. అరకు నుంచి తిరిగి వచ్చేటప్పుడు విశాఖ వెళ్లి.. జాతీయ రహదారి మీదుగా విజయవాడకు చేరుకుంటారు.

– ఈనాడు, అమరావతి

కానూరు, పోరంకి, న్యూస్‌టుడే

ఎల్బ్రస్ ఎక్కా.. ఎవరెస్టు ఎక్కేస్తా..

పోరంకికి చెందిన అనుమోలు ప్రభాకరరావు 66 సంవత్సరాల 2 నెలల 5 రోజుల వయసులో రష్యాలోని ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించి, చరిత్ర సృష్టించారు. దేశం నుంచి అతిపెద్ద వయసులో ఈ పర్వతాన్ని అధిరోహించిన వ్యక్తిగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. ప్రపంచంలో ఎత్తైన ఏడు శిఖరాలను అధిరోహించాలనే ఆయన సంకల్పాన్ని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారు. ఆఫ్రికా దేశంలోని టాంజానియా వద్ద 5,895 మీటర్ల ఎత్తులోని మౌంట్ కిలిమంజారో అయినా, రష్యాలోని 5,642 మీటర్ల ఎత్తులోని మౌంట్ ఎల్బ్రస్ అయినా, హిమాలయ పర్వత శ్రేణుల్లోని 5,324 మీటర్ల ఎత్తైన మౌంట్ ఎవరెస్టు బేస్ క్యాంపు అయినా తేలిగ్గానే అధిరోహించారు. ప్రతికూల వాతావరణం, ప్రాణాపాయ స్థితులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగారు.

2001 నుంచి.. ప్రభాకరరావు 2001 నుంచి పర్వతారోహణపై దృష్టి సారించారు. నిత్యం ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారు. ఉదయం సైకిల్‌పై వెళ్లి నగరం మొత్తం చుట్టేస్తారు. కృష్ణానదిలో గంటసేపు ఈత కొడతారు. మానసికంగా బలంగా ఉండేందుకు యోగాసనాలు వేస్తారు. 2027 నాటికి ఎవరెస్టు శిఖరం అధిరోహణే తన లక్ష్యమని అనుమోలు వివరించారు.

'కూత'కూ ఉందో లెక్క..

ఆ ప్రాంతంలో కూత వినిపిస్తేనే సమయం ఎంత అయ్యిందో తెలుస్తుంది. ఆ సమయానికి అనుగుణంగా దైనందిన కార్యకలాపాలను స్థానికులు చేసుకుంటారు. ఆలనాటి జ్ఞాపకాలు నేడు మధురానుభూతిని పంచుతున్నాయి. ఇంతకీ విషయం ఏంటంటే.. 1969లో జనసంచారం అంతంతమాత్రంగానే ఉండేది. ఆ ప్రాంతంలో పాలఫ్యాక్టరీ(విజయ డెయిరీ) నూతన భవన నిర్మాణం చేసి ప్రారంభించారు. దానికి ఎదురుగా భీమనవారిపేట కొండ ప్రాంతంలో పాకలు, రేకుల షెడ్లు, అక్కడక్కడా భవనాలు ఉండేవి. ఫ్యాక్టరీలో పని చేసే ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు వాటిల్లో నివసించే వారు. సమయం ఎంత అయ్యిందో తెలుసుకోవాలంటే పాల ఫ్యాక్టరీ సైరన్ పైనే ఆధారపడి తమ కార్యకలాపాలు సాగించేవారు. ఉదయం 8, మధ్యాహ్నం 1, 2 గంటలకు, సాయంత్రం 4, అర్ధరాత్రి 12 గంటలకు సైరన్ మోగుతుంది. ఆ సైరన్ 3 మార్లు వెంట వెంటనే మోగితే ఒకరు చనిపోయినట్లు నిర్ధారణకు వచ్చేవారు. ఫ్యాక్టరీలో కొండ ప్రాంతంలో నివసించే ప్రజలు ఎవరు చనిపోయారనే ఆందోళనలతో ఫ్యాక్టరీ వద్దకు పరుగులు తీసేవారు. ఈ సైరన్ ఇప్పటికీ మోగుతుందని స్థానికులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, చిట్టినగర్

విజయవాడ: చిట్టినగర్ సమీపంలోని పాలఫ్యాక్టరీ

ముత్యాలమ్మ చెట్టుకు మూడు వందల ఏళ్లు!

కంచికచర్ల మండలం గండేపల్లి పేరెత్తగానే వెంటనే గుర్తుకు వచ్చేది గ్రామంలో ఉన్న భారీ రావి వృక్షం. ఇప్పటి తరానికి ఈ చెట్టు గురించి పూర్తిగా తెలియకపోవచ్చు. దీని వయసు 300 ఏళ్లకు పైగా ఉంటుందని అని స్థానికులు తెలిపారు. ఈ రావి చెట్టును స్థానికులు ముత్యాలమ్మ చెట్టుగా పిలుస్తారు. ఈ వృక్షం సుమారు 20 సెంట్ల స్థలంలో శాఖోపశాఖలుగా విస్తరించి ఉంది. దీని కింద ముత్యాలమ్మ విగ్రహం ఉండడంతో నిత్యం ఇక్కడ పూజలు నిర్వహిస్తుంటారు. చెట్టు పూర్వ వైభవాన్ని కాపాడడంతో పాటు అమ్మవారి పూజల నిమిత్తం స్థానిక సెంటినీ కర్పూరం సుమారు రూ.15 లక్షలు వెచ్చించి చుట్టూ ఇనుప గ్రిల్స్, గేట్లు, నాప బండలు, ప్రహరీ ఏర్పాటు చేసింది. అభివృద్ధి పనుల్లో భాగంగా కిందకు వాలి ఉన్న కొమ్మలను సైతం తొలగించకుండా వాటికి రక్షణగా ఏర్పాట్లు చేస్తూ పనులు నిర్వహించారు. తరతరాలుగా తమ గ్రామ దేవత కొలువై ఉన్న ప్రాంతంగా ఈ చెట్టును కాపాడుకుంటున్నామని స్థానికులు తెలిపారు.

– గండేపల్లి(కంచికచర్ల), న్యూస్‌టుడే

దాచుకున్నారు కానీ.. తీసుకోరేం మరి?

పదేళ్లుగా ఖాతాల్లో పేరుకున్న నగదు రూ.258.96 కోట్లు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

చదువుకునే రోజుల్లో బ్యాంకు ఖాతా తెరిచి అందులో కొంత నగదు దాచుకుని మరిచిపోయిన వారు కొందరైతే.. వ్యాపార, వర్తక అవసరాలకు రెండు లేదా మూడు ఖాతాలు ప్రారంభించి వాటిలో కొన్నింటిని మరిచిపోయారు. ఇలా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 11.10 లక్షలకు పైగా ఖాతాలు పదేళ్లకు పైనుంచి ఎలాంటి లావాదేవీలు చేయకుండా నిస్తేజంగా ఉన్నట్టు ఆర్‌బీఐ గుర్తించింది. వీటికి సంబంధించి కృష్ణా జిల్లాలో రూ.113.48 కోట్లు, ఎన్టీఆర్ జిల్లాలో రూ.145.48 కోట్ల నగదు ఆయా బ్యాంకుల్లో పేరుకుపోయింది. ఈ సొమ్మును ఖాతాదారులకు తిరిగి ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి.

అవగాహన కల్పిస్తున్న బ్యాంకర్లు

ఖాతాల్లో నగదు మరచిపోయిన ఖాతాదారులకు బ్యాంకు అధికారులే ఫోన్ చేయడం, మెసేజ్‌లు పంపించడం చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది, పోస్టు ద్వారా సమాచారం చేరవేస్తూ డబ్బులు తీసుకెళ్లమంటున్నారు. జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో అన్ని బ్యాంకులు అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్(డీఈఏఎఫ్)పై ఖాతాదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాయి. వ్యక్తి

గత ఖాతాలే కాదు కొన్ని ప్రభుత్వ శాఖల ఖాతాల్లో రూ. లక్షల్లో నగదు పేరుకుపోయిన విషయాన్ని బ్యాంకు అధికారులు తెలియజేస్తే ఆయా శాఖల అధికారులు నోరెళ్లబెడుతున్నారు. ఇటీవల కృష్ణా జిల్లా గృహ నిర్మాణ శాఖ ఖాతాలో రూ.30 లక్షలు వెనక్కి ఇచ్చారు.

డిసెంబరు నాటికి..

ఖాతాదారులు గతంలో ఏ అవసరం కోసం ఖాతా ప్రారంభించారో దానికి సంబంధించిన పత్రాలు పట్టుకెళ్తే అవే ఆధారాలుగా భావించి బ్యాంకులు డబ్బులు వెనక్కి ఇస్తున్నాయి. కొన్ని ఖాతాల్లో రూ.10-20 లక్షల్లో నగదు ఉంటే.. ఇంకొన్ని శూన్యంగా ఉన్నాయి. డిసెంబరు నాటికి ఈ ఖాతాలను పరిష్కరించాలని ఆర్‌బీఐ నిర్దేశించింది.

చనిపోయిన ఖాతాదారుల వారసుల మధ్య డబ్బుల పంపకం విషయంలో వివాదాలు ఉన్నప్పుడు వారి ఖాతాల్లోనే ఉంది. ఇలాంటి ఖాతాదారు చనిపోతే మరణ ధ్రువపత్రంతో పాటు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అందజేయాలి. డబ్బులు తీసుకునేవారి నుంచి కేవైసీ చేయించుకొని వారి ఆధార్, పాన్, ఓటర్ ఐడీ నకలు తీసుకుంటున్నారు.

మంచి అవకాశం

'ఈ ఖాతాల్ని 2025 ఆగస్టు 31కి ముందు పదేళ్లకు పైగా లావాదేవీలు జరపని. ఖాతాదారులు సొమ్ము పొందేందుకు ఇదే మంచి అవకాశం. సద్వినియోగం చేసుకోవాలి' అని కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల లీడ్ బ్యాంకు మేనేజర్లు రవీంద్రరెడ్డి, కె.ప్రియాంకలు కోరారు.

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో.. (రూ.కోట్లలో)

ఖాతా	ఎన్ని	నగదు
వ్యక్తిగత	10,69,699	193.91
వర్తక, వ్యాపార సంస్థలు	30,374	52.33
ప్రభుత్వ శాఖలు	10,383	12.72

ఈలలు.. కేకలు.. తెరమరుగు

ఈనాడు, అమరావతి

ఒకప్పుడు వెలుగులీనిన వెండితెర.. వెలవెలబోతోంది. సినీనటుల కటౌట్లతో కళకళలాడిన థియేటర్లు కల్యాణ మండపాలుగా మారిపోతున్నాయి. సినిమా వస్తే తోరణాలతో అలంకరించి హౌస్‌ఫుల్ బోర్డులు పెట్టే స్థాయి నుంచి పాడుపడిన గోదాముల్లా తయారయ్యాయి. పెరిగిన నిర్వహణ భారం.. సామాజిక మాధ్యమాల ప్రభావం.. ఓటీటీల రాకతో గడ్డుకాలం వచ్చింది.

232 నుంచి 70కి..

సినీ పరిశ్రమలో ఎందరో మహానుభావులకు కృష్ణా పురిటిగడ్డ. అంతటి ఘన చరిత్ర ఉన్న ఈ ప్రాంతంలో థియేటర్ల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. 1990లో ఉమ్మడి జిల్లాలో 232 థియేటర్లు ఉండగా.. ఒక్క విజయవాడలోనే 52 ఉండేవి. 2010 నుంచి థియేటర్లు మూత పడటం మొదలైంది. 15 ఏళ్లలో 70కి పడిపోయింది. విజయవాడలో ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లు మినహాయించి 28 ఉన్నాయి. పంచాయతీ యూనిట్‌గా ఉండే సీక్లాస్ థియేటర్లు సైతం 100 నుంచి 8కి పడిపోయాయి. అవి కూడా భారంగా నడుస్తున్నాయి.

నిర్వహణ భారంతో..

ప్రస్తుతం ఓటీటీలు, సామాజిక మాధ్యమాల ప్రభావంతో థియేటర్‌కు వెళ్లడం, పెట్రోల్, పార్కింగ్, ఇంటర్వెల్ ఖర్చులను ప్రేక్షకులు వృథాగా భావిస్తున్నారు. ఓటీటీలో సమయం దొరికినప్పుడు సినిమా చూడొచ్చన్న భావన పెరిగింది. దీంతో థియేటర్లకు వెళ్లడం తగ్గించారు. పండగల సమయాల్లో తప్ప మిగిలిన సమయాల్లో సినిమాహాలు నిర్వహణ భారంగా మారింది. విద్యుత్తు ఛార్జీలు, ఇతర ఖర్చులు కలిపి నెలకు రూ.2 లక్షల వరకు అవుతోంది. దీంతో ఇక్కట్లు పడుతున్నారు.

ఏఐ ఉందిగా.. భయం లేదుగా..!

డిజిటల్ అరెస్టుల కట్టడికి ప్రత్యేక వ్యవస్థ రూపకల్పన

దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు ఆందోళనకర స్థాయిలో పెరిగాయి. దాదాపు రూ.3 వేల కోట్లకు పైగా సొమ్మును బాధితులు పోగొట్టుకున్నారు. మోసగాళ్లు డీఆర్‌ఐ, పోలీసు, సీబీఐ, తదితర ఏజెన్సీల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుంటున్నారు.

– ఈనాడు, అమరావతి



స్పందించిన సుప్రీంకోర్టు

ఇటీవల ఈ మోసాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం సుమోటోగా తీసుకున్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటువంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలనీ, ఉక్కు చేతులతో అడ్డుకట్ట వేయాలని అభిప్రాయపడింది. డిజిటల్ అరెస్టు కేసుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ఏఐ సాయంతో వీటికి చెక్ చెప్పేందుకు నడుం బిగించారు.

ఆ సమయం కీలకం..

మోసగాళ్లు చెప్పిన ఖాతాలకు నగదు బదిలీ చేసేందుకు బాధితులు బ్యాంకులకు వెళ్తున్నారు. దీంతో అక్కడే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు ఐటీ నిపుణులతో సాంకేతికతను అభివృద్ధి చేయిస్తున్నారు. ఇది చివరి దశకు చేరుకుంది. రెండు నెలల్లో ఇది పూర్తిగా వినియోగంలోకి వస్తుందని అంచనా. మోసగాళ్లు డబ్బులు బదిలీ చేసేందుకు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారు. బ్యాంకులకు వెళ్లిన సమయం చాలా కీలకం. కొద్దిగా విచక్షణతో ఆలోచించేలా ఈ వ్యవస్థ తోడ్పడనుంది.

ఆందోళన పసిగట్టేలా..

* నగదు బదిలీ చేసేందుకు వచ్చే వారిని ఇప్పటి వరకు బ్యాంకులో సిబ్బంది అడుగుతున్నారు.
* ఇతర రాష్ట్రాలకు పెద్దమొత్తంలో నగదు బదిలీ చేసే వారిని గుర్తించి ప్రశ్నిస్తున్నారు.
* ఎవరికి పంపిస్తున్నారు? ఎందుకు బదిలీ చేస్తున్నారు? అని ఒకటికి రెండుసార్లు మాట్లాడి వివరాలు ఆరా తీస్తున్నారు.
* ఇది అన్ని వేళలా సాధ్యం కాని పరిస్థితి.
* దీనికి బదులుగా బ్యాంకులో ప్రత్యేక ఫోన్ ఏర్పాటు చేసి.. ప్రతి ఒక్కరూ దాని వద్దకు వెళ్తే.. ఏఐ సాయంతో రూపొందించిన బాట్‌బాట్ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబడుతుంది.
* నగదు పంపాల్సిన బ్రాంచి ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్.. ఏ అవసరం కోసం పంపుతున్నారు? మిమ్మల్ని ఎవరైనా ఒత్తిడి చేస్తున్నారా? ఏదైనా అపదలో ఉన్నారా? అని అడుగుతుంది.
* బాధితుడి భావోద్వేగాలను పసిగట్టేలా ప్రోగ్రామింగ్ రూపొందిస్తున్నారు. ప్రశ్నలు పూర్తయ్యాక సమాధానాలను బట్టి స్కోర్ ఇస్తుంది.
* దాని ఆధారంగా అవసరమైతే ఆ వ్యక్తిని కౌన్సిలింగ్ చేసి.. నిజంగా డిజిటల్ అరెస్టు బారిన పడితే లావాదేవీ జరగకుండా చూస్తారు.
* తద్వారా నగదు బదిలీ ఆగే అవకాశం ఉంటుంది.

అక్కన్న మాదన్న గుహలు.. అరుదైన చరితకు నెలవులు

ఇంద్రకీలాద్రి దిగువన కనకదుర్గానగర్ సమీపంలోని అక్కన్న, మాదన్న గుహలు.. చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఈ ప్రాంతంలో 'ఉత్పత్తి పిడుగు' అనే శాసనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూర్వం గోల్కొండ తానీషా పాలనలో మంత్రులుగా ఉన్న అక్కన్న, మాదన్న ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ గుహలను విడిదిగా చేసుకున్నారని చరిత్రకారులు చెబుతున్నారు. ఇంద్రకీలాద్రిపై అర్జునుడి తపస్సును భగ్నం చేసేందుకు కిరాతకుడు రూపంలో శివుడు వచ్చిన క్రమంలో వారి మధ్య జరిగిన వివాదాన్ని 'కిరాతార్జునీయం' పేరుతో శాసన రూపంలో నిక్షిప్తం చేశారు. విష్ణుకుండినులు, శాతవాహన మహారాజులు సైతం వీటిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నారు. 8వ శతాబ్దానికి చెందిన లిపితో 'ఉత్పత్తి పిడుగు' అనే శాసనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పక్కన గుహలను తొలచడానికి వాడిన ఉలిని బిగించిన గద లాంటి పరికరం ఉందని పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డి తెలిపారు. ఉత్పత్తి పిడుగు అంటే కొండల్ని తొలిచే ఒక శిల్పుల సంస్థ అని పేర్కొన్నారు.

– ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే



'ఉత్పత్తి పిడుగు' శాసనం

ఇనుముడించిన కళ

బందరు రోడ్డు పోలీసు కంట్రోల్‌రూం కూడలి వద్ద గతంలో ఏర్పాటు చేసిన స్క్రాప్ పార్కుకు నూతన సొబగులు అద్దారు. ఇనుప వ్యర్థాలతో తయారు చేసిన తూనీగ, డైనోసార్, లేళ్లు, కొంగల బొమ్మలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. పండిట్ నెహ్రూ బస్టాండు, రైల్వేస్టేషన్‌కు ఈ స్క్రాప్ పార్కు దగ్గరగా ఉండడంతో అందరూ చూసి సెల్ఫీలు తీసుకుంటున్నారు.

-ఈనాడు, అమరావతి

తూనీగ

జింక, కొంగ



డైనోసార్

అంజికి ప్రేమతో..

ప్రస్తుత ఆధునిక సమాజంలో కుటుంబ సభ్యులను కోల్పోతేనే కొన్నేళ్లకు మర్చిపోతున్నారు. కానీ కృష్ణా జిల్లా బాపులపాడు మండలం అంపాపురం గ్రామానికి చెందిన సుంకర జ్ఞానప్రకాశరావు కుటుంబం మాత్రం పెంపుడు కుక్క మరణించి ఏళ్లు గడుస్తున్నా కూడా మరవకుండా ఏటా దాని వర్ధంతి నిర్వహిస్తున్నారు. అంజి అనే పేరు గల శునకాన్ని వీరు ఎంతో ఇష్టంగా, కన్నబిడ్డ మాదిరిగా పెంచుకున్నారు. తమ కుటుంబంలో ఓ సభ్యుడిగా భావించి అల్లారుముద్దుగా పోషించారు. ఎనిమిదేళ్ల కిందట అది చనిపోయింది. దానిపై ఉన్న మమకారంతో క్రమం తప్పకుండా ఏటా వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పైగా దాని జ్ఞాపకాలు పదిలం చేసుకుంటూ కాంస్య విగ్రహం తయారు చేయించుకుని మరీ తన ఇంటి ప్రాంగణంలో ప్రతిష్ఠ చేసుకున్నారు. మనుషులకే చనిపోయిన తర్వాత రెండేళ్లకు వర్ధంతి నిర్వహించడం అరుదుగా మారిపోతున్న ప్రస్తుత ఆధునిక కాలంలో ఓ శునకానికి శాస్త్రోక్తంగా పూజలు చేసి, బంధువులకు, గ్రామస్థులకు ఏటా విందు ఏర్పాటు చేయడం అరుదుగానే భావించాలి.

– హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

వయసు 50.. పతకాలు 200

ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది.. గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరనడానికి ఉదాహరణగా గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని మత్తి అరుణ నిలిచారు. పెడన మండలం చెన్నూరు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సమయంలో ఆమె ప్రారంభించిన కబడ్డీ కూత.. చెన్నైలో ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించిన ఆసియా మాస్టర్ అథ్లెటిక్ పోటీల వరకు అనేక పతకాల మోత మోగించింది.

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

అరుణ వయసు 50 ఏళ్లు దాటినా ఇప్పటికీ వివిధ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధిస్తూ.. విద్యార్థులను సైతం వివిధ క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తోంది. 2002లో చల్లపల్లి మండలం కొత్త మాజేరులో వ్యాయామ ఉపాధ్యాయినిగా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఆమె.. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్నారు. అరుణ శిక్షణలో అనేక మంది విద్యార్థులు కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్ తదితర విభాగాల్లో రాష్ట్రస్థాయిలో, సైకిల్ పోలో, టెన్నిస్‌బాల్ క్రికెట్, ఫెన్సింగ్ క్రీడల్లో జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. ఎక్కడ పనిచేస్తే అక్కడ ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌లు ఏర్పాటు చేయించారు.



అరుణ

వివిధ దేశాల క్రీడాకారులతో కలిసి.. కబడ్డీతో పాటు పరుగు, లాంగ్‌జంప్, హైజంప్‌లో కూడా అరుణ ప్రావీణ్యం సాధించి అనేక పతకాలు సాధించింది. ఇటీవల బెంగళూరులో నిర్వహించిన జాతీయస్థాయి వెటరన్ అథ్లెటిక్ పోటీల్లో పరుగు, లాంగ్ జంప్, హైజంప్‌లో 50ప్లస్ విభాగంలో పోటీపడి బంగారు పతకాలు సాధించారు. తాజాగా చెన్నైలో నిర్వహించిన 23వ ఆసియా మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో దేశం తరఫున వివిధ క్రీడాకారులతో కలిసి పాల్గొన్నారు.

ఆసియా మాస్టర్ అథ్లెటిక్ పరుగు పోటీలో పాల్గొన్న అరుణ (2వ నంబర్)

@150 పసిడి

శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాల క్రీడాకారులతో కలిసి 100 మీటర్ల పరుగు పోటీలో తలపడ్డారు. ఇప్పటి వరకు 200కు పైగా పతకాలు సాధించగా వాటిలో బంగారు పతకాలు 150కి పైగా ఉన్నాయంటే ఆమె ప్రతిభ, క్రీడలపై ఉన్న ఆసక్తి అర్థం చేసుకోవచ్చు. 'శరీరం సహకరించినంత వరకు క్రీడలను వదిలేదిలేదని, తాను తీర్చిదిద్దిన విద్యార్థులు ఎంతో మంది ఉత్తమ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు వివిధ హోదాల్లో స్థిరపడటం గొప్ప సంతృప్తినిస్తోంది'అని అరుణ తెలిపారు.

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

18న విద్యుత్తు అదాలత్

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 18న విద్యుత్తు అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మచిలీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.గోవిందరావు తెలిపారు. పోతేపల్లి జ్యూయలరీ పార్కులోని అసోసియేషన్ హాలులో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ ఛైర్మన్, విశ్రాంత జడ్జి ఎన్.విక్టర్‌ఇమ్మాన్యుయేల్, ఫోరం సభ్యులు, విద్యుత్తు అధికారులు పాల్గొంటారన్నారు. వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించి.. సమస్యలను పరిష్కరించుకోవాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ భవనాలకు నిధుల మంజూరు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో ఆరు అంగన్‌వాడీ భవనాలకు నిధులు మంజూరైనట్లు పీఆర్ ఏఈ ధర్మయ్య తెలిపారు. బల్లిపర్రు రూ.10 లక్షలు, ఉరివి శివారు గాయంపాడు రూ.10 లక్షలు, కొంకేపూడి రూ.8 లక్షలు, ఈదుమూడి రూ.8 లక్షలు, మడక రూ.8 లక్షలు, చోడవరం రూ.5 లక్షల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. టెండర్లు పిలిచినట్లు కరారు కాగానే పనులు ప్రారంభిస్తారని వివరించారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

కృత్తివెన్ను: మాట్లం గ్రామంలో వినాయకుని నూతన ఆలయ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. 100 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన వినాయకుని ఆలయాన్ని ఈ నెల 3న తొలగించిన విషయం తెలిసిందే.

అనధికార లేఅవుట్ల ధ్వంసం

పెడన: పట్టణంలో అనధికారికంగా వెలసిన రెండు లేఅవుట్లను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం ధ్వంసం చేయించారు. స్థానిక 1వ వార్డు పైడమ్మ చెరువు సమీపంలో 38 సెంట్ల స్థలాన్ని ప్లాట్లుగా విభజించేందుకు సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం అందుకున్న ఇన్‌ఛార్జి టీపీవో బండి కిరణ్ ప్లానింగ్ కార్యదర్శులతో కలిసి తీయించారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఉయ్యూరు కందుల S/o.చింతయ్య, డోర్ నెం. 3-159-10 బోడదిబ్బలు, పెడన పట్టణం, కృష్ణా జిల్లా, వారి పేరున సంబంధించిన పెడన పట్టణం డోర్ నెం: 3/113-1(ఏ)లో సర్వే నెం. 618/5ను నందు 172.3 చ॥గ॥ స్థలము అందుగల డాబా గృహము కలదు. సదరు ఆస్తి డాక్యుమెంట్ నెం: 223/2002గా ది. 09-03-2002గా రిజిస్టర్ కాబడినది. ఈ ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు చోడిదిక్కులలో గల ఇంటి నుండి ఫోటోస్టాట్ నిమిత్తం పెడన బస్టాండ్ సెంటర్‌కు వెళుతుండగా దారిలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలుపగలరు. సెల్: 81212 59560

భూములకు హద్దులు.. అర్హులకు హక్కులు

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

గ్రామాల్లో వారసత్వంగా వస్తున్న ఆస్తులకు సంబంధించి చాలా మందికి దస్తావేజులు లేక రిజిస్ట్రేషన్లు జరగక ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. హక్కుదారులుగా ఉండాల్సిన వారు కేవలం అనుభవదారులుగా ఉంటున్న విషయాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టింది. అలాంటివారిని గుర్తించి భూమిపై హక్కు పత్రాలు అందించేందుకు 2021లోనే స్వామిత్వ సర్వే చేపట్టింది. వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రక్రియ అసంపూర్తిగా ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం వేగవంతం చేయడంతో పాటు వచ్చే ఏడాది మార్చి నాటికి హక్కు పత్రాలు అందించాలని ఆదేశించడంతో ఆ దిశగా అధికారులు కార్యాచరణ చేపట్టారు.

58 గ్రామాలు ఎంపిక..

కూటమి ప్రభుత్వం స్వామిత్వ సర్వే రెండవ విడత కార్యక్రమంలో భాగంగా బందరు, పెడన నియోజకవర్గాల్లో 58 గ్రామాలు ఎంపిక చేశారు. వీటిలో బందరు మండలంలో 15, గూడూరు 16, పెడన 11, బంటుమిల్లి 11, కృత్తివెన్ను మండలంలో 5 పంచాయతీలు ఉన్నాయి. భూముల రీసర్వేలో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్‌తో ఆర్థోరెక్టిఫై ఇమేజ్ (ఓఆర్ఐ), గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్ తదితర ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే వివిధ పంచాయతీల్లో ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

సర్వేచేస్తున్న సిబ్బంది (పాతచిత్రం)

అభ్యంతరాల స్వీకరణ

కూటమి ప్రభుత్వం ప్రక్రియను వేగవంతం చేసి వచ్చే ఏడాది మార్చి నాటికి అర్హులందరికీ హక్కు పత్రాలు అందించేందుకు చర్యలు చేపట్టింది.

స్వామిత్వ సర్వేపై గ్రామసభల నిర్వహణ

ప్రక్రియలన్నీ పూర్తయిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుసుకునేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. పెడన మండలం పుల్లపాడు, లంకలకలవగుంట, గురివిందగుంట, పెనుమల్లి, కమలాపురం, బందరు మండలంలోని పల్లెతుమ్మలపాలెం, పోలాటితిప్ప, గరాలదిబ్బ తదితర గ్రామాలతో పాటు గూడూరు మండలం కల్పటం, జక్కంచర్ల, లేళ్లగరువు, గంగ్రం, ఆర్వీపల్లి, గురిజేపల్లి, కోకనారాయణపాలెం, కంచాకోడూరు ఇలా రెండు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. నివాసం ఉంటున్న భూములకు హద్దులతో పాటు వివిధ అంశాలను సభల్లో వివరించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారు. ఆయా గ్రామాల ప్రజలు పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి నిర్దేశించిన సమయంలో నిర్వహించే గ్రామసభలకు హాజరుకావాలని మచిలీపట్నం డీఎల్‌పీవో రజావుల్లా కోరారు.

శస్త్రచికిత్స ప్రసవాలు గణనీయంగా తగ్గించాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: శస్త్రచికిత్స ప్రసవాలు గణనీయంగా తగ్గించాలని మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆశాలత అన్నారు. ప్రభుత్వం వివిధ సంస్థలతో కలిసి ఆసుపత్రిలో నాలుగు రోజులుగా ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలు శనివారం ముగిశాయి. శిక్షణలో పాల్గొన్న వారికి ఆమె ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. డీఎంహెచ్‌వో యుగంధర్, ఆసుపత్రి ఆర్ఎంవో నిరంజన్, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శిక్షకుడు జి.నాగేంద్ర వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

కలంకారీ పరిశ్రమ సందర్శన

పెడన, న్యూస్‌టుడే: ముంబయికి చెందిన సశ్మిర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ అండ్ టెక్స్‌టైల్స్ విద్యార్థులు శనివారం కలంకారీ పరిశ్రమను సందర్శించారు. కలంకారీ హస్త కళలు రూపుదిద్దుకునే ప్రక్రియను పరిశీలించారు. భారతదేశంలో పురాతన హస్తకళగా ప్రసిద్ధి చెందిన ఈ పరిశ్రమ ఆవిర్భావం, పెడనలో స్థిరపడడానికి దారితీసిన కారణాలు తదితర అంశాలను అధ్యయనం చేశారు. ఈ హస్తకళకు జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్(జీఐ) ఉందని తెలుసుకుని ఇక్కడికి వచ్చామని విద్యార్థులు చెప్పారు. పరిశ్రమలో ప్రింటింగ్, బాయిలింగ్ ప్రక్రియలను తెలుసుకున్నారు.

కలంకారీ ప్రింటింగ్ చిత్రాలు తీసుకుంటున్న విద్యార్థినులు

వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. No. 99/2012 in O.S.No. 144/2002

Between :
Bolla Seeta Ramanjaneya Prasada Rao .... D.Hr

AND

1) Bolla Ganapathi, S/o.Nageswara Rao, R/o.Machavaram, Machilipatnam.
2) Bolla Sitamahalakshmi, W/o. Venkateswara Rao, R/o. Machavaram, Machilipatnam.
3) Bolla Sreedevi, W/o. Venkateswara Rao, D/o. Nageswara Rao, R/o. Machavaram, Machilipatnam.
4) Bolla Krishnaveni, W/o. Ramesh, D/o. Nageswara Rao, D. No. 21-13-11, Nethaji Road, Madhura Nagar, Vijayawada ... J. Drs

పై నెంబరున D.Hr యొక్క డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J.Drs యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 03-12-2025న ఉదయం గం. 10.30 ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును అని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వేలం వేయు షెడ్యూలు ఆస్తి వివరం: కృష్ణా జిల్లా, బంటుమిల్లి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, నాగేశ్వరరావుపేట గ్రామ పంచాయితీ, ముల్లపర్రు గ్రామంలోని R.S. No. 17/2నందు గల పూరా య. 2.84 సెంట్లలోని య. 1.84 సెంట్ల భూమికి గల **హద్దులు: తూర్పు:** సూరపనేని పద్మజ, **దక్షిణం:** తుమ్మల నగేష్‌బాబు, **పడమర:** చలసాని రాజేశ్వరి, **ఉత్తరం:** సూరపనేని పద్మజ.

D.Hr విలువ: Rs. 20,24,000/–
అమీనా విలువ: Rs. 28,00,000/–
మార్కెట్ విలువ: Rs. 20,24,000/–
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం తేదీ: 03–12–2025

పామర్తి వీర వెంకటేశ్వరరావు
D.Hr తరపున న్యాయవాది
మచిలీపట్నం, Cell: 94925 54173

గ్రామాల అభివృద్ధికి కృషి

గూడూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడంతోపాటు ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాదు అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం ఆయన ప్రారంభించారు. లేళ్లగరువులో నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించడంతో పాటు కంకటావ నుంచి షాఅబ్దుల్లాపాలెం వరకు రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా మండలంలోని ఆరు ఆరోగ్యకేంద్రాల భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. తొలుత కంకటావ గ్రామంలోని శ్రీఉమామహేశ్వర, వేణుగోపాల, వేంకటాచలస్వామి ఆలయ ధర్మకర్తలమండలి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయ ఛైర్మన్ తోట విష్ణుమూర్తి, సభ్యులను అభినందించారు. పెడన ఏఎంసీ ఛైర్మన్ భీముని అనంతలక్ష్మి, డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి, సర్పంచి మద్దాల వీర వెంకటమోహనరావు, కూటమి నాయకులు దాసరి ఉమాసాయిరామ్, వాకా శ్రీనివాసరావు, పుప్పాల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తలమండలి సభ్యులతో ఎమ్మెల్యే కాగిత

ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

కమిటీ సభ్యులను అభినందిస్తున్న డీసీఎంఎస్ ఛైర్మన్ బండిరామకృష్ణ

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని విశ్వేశ్వర, వేంకటాచలస్వామి ఆలయ(జోడుగుడులు) ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్‌గా దేవనూరి వీరబాబు, సభ్యులు అద్దేపల్లి విశ్వేశ్వరశాస్త్రి, చింతా శ్రీనివాసరావు, సూరగాని నాగమణి, తోట పవన్ నాగ వెంకట దుర్గాప్రసాద్, జన్ను వెంకటేశ్వరరావు, దింటకుర్తి వరప్రసాద్, కొండపర్తి రామాచార్యులచే ఆలయ ఈవో తిక్కిశెట్టి వీరవెంకటమోహనరావు ప్రమాణ స్వీకారం చేయించారు. డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, తెదేపా రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య), మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోట మర్రి బాబాప్రసాదు తదితరులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ధర్మకర్తల మండలి కృషిచేయాలన్నారు. గడ్డం రాజు, దింటకుర్తి సుధాకర్, అన్నం ఆనంద్, పల్లపాటి సుబ్రహ్మణ్యం, ఆళ్ల మాధవ, బత్తిన దాసు తదితరులు పాల్గొన్నారు.

వేంకటాచల ఆలయ ఛైర్మన్‌గా ..

చిన్నాపురం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం మండలం చిన్నాపురం వేంకటాచల దేవస్థానం ఛైర్మన్‌గా పెరవలి సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు 8 మంది కార్యవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. తెదేపా మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, సర్పంచి గోపాలరావు నూతన ఛైర్మన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు చలమలశెట్టి వెంకటరమణరావు, కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు పినిశెట్టి నిరంజన్‌రావు, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి తలారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు

ఎస్ఎన్ గొల్లపాలెంలో ఉమా సమేత సోమేశ్వరస్వామి

మచిలీపట్నంరూరల్, న్యూస్‌టుడే: కార్తిక మాసోత్సవాల్లో భాగంగా ఎస్ఎన్ గొల్లపాలెం ఉమా సమేత సోమేశ్వరస్వామి, మంగినపూడిలో నగరేశ్వరస్వామి, తపసిపూడిలో పార్వతీ సమేత నాగేశ్వరస్వామి, పోతేపల్లిలో విజయకనకదుర్గ మల్లేశ్వరస్వామి వార్లకు శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

సుల్తానగరం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం మండలం సుల్తానగరంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో రమా సహిత సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు శనివారం నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మట్టా వెంకటేశ్వరరావు దంపతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేలం వాయిదా

పెడన, న్యూస్‌టుడే: డిసెంబరు 4 నుంచి 14 వరకు జరగనున్న పైడమ్మ తల్లి ఉత్సవాల్లో వివిధ హక్కులను గుత్తేదారులకు అప్పగించేందుకు దేవస్థాన అధికారులు శనివారం వేలం నిర్వహించారు. అయితే గతేడాది కంటే తక్కువ పాట మొత్తం రావడంతో వాయిదా వేశామని ఈవో గోవాడ కృష్ణారావు చెప్పారు.

పోలీసు బందోబస్తు: వేలంలో శాంతి భద్రతల సమస్య ఏర్పడే అవకాశం ఉందన్న ముందస్తు సమాచారంతో రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

వైకాపా సంతకాల సేకరణ

పెడన, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ప్రైవేటీకరణ చేయాలన్న ప్రతిపాదనను వైకాపా తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఉప్పాల రాము అన్నారు. ప్రైవేటీకరణను నిరసిస్తూ ఆ పార్టీ చేపట్టిన రచ్చబండ, కోటి సంతకాల కార్యక్రమం శనివారం స్థానిక 7, 8, 9 వార్డుల్లో నిర్వహించారు.

ఉత్తమ పారిశ్రామిక వేత్తగా పెడన మహిళ

కేఎల్‌యూ వైస్ ఛాన్సలర్ నుంచి అవార్డు అందుకున్న మల్లిక

పెడన, న్యూస్‌టుడే: పెడనకు చెందిన బొడ్డు మల్లిక కలంకారీ రంగంలో ఉత్తమ పారిశ్రామిక వేత్త పురస్కారాన్ని అందుకున్నారు. వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో బెస్ట్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డును వైస్ ఛాన్సలర్ డా. జీపీఎస్ వర్మ ఆమెకు అందజేశారు. 2014లో కేఎల్‌యూలో ఇంజినీరింగ్ పూర్తిచేసిన మల్లిక కొంతకాలం టీసీఎస్‌లో పనిచేశారు. ఆ తర్వాత సామాజి మాధ్యమాల వేదికగా కలంకారీ వస్త్ర వ్యాపార రంగంలో రాణిస్తున్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

మచిలీపట్నం (0055) బ్రాంచ్, డి.నెం.17-231-1, జిల్లా కోర్టు సెంటర్, సాయిబాబా గుడి దగ్గర, మచిలీపట్నం - 521001. ఫోన్.: 08672 - 223047, E-mail ID: iob0055@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, మచిలీపట్నం బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు చెల్లించవలసిన బకాయి మొత్తము తేది.11.11.2025 నాటికి రూ.1,25,79,956/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఐదు లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, మచిలీపట్నం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.03-12-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్థుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ ఉషోదయ పాలిమర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు : కుమారి యెలిపే ఉషారాణి, తండ్రి : వై. అర్జునరావు, ఆర్.ఎస్.నెం. 73/11, 73/3, సమీప డోర్ నెం. 1/53, చిరివేళ్ళ పాలెం గ్రామం, మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521001. చిరునామా -2: మెస్సర్స్ ఉషోదయ పాలిమర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు: కుమారి యెలిపే ఉషారాణి, ప్లాట్ నెం.16, ఇండస్ట్రియల్ పార్క్ ఎక్స్‌టెన్షన్, పోతేపల్లి గ్రామం, మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521001. ఋణగ్రహీత / తనఖాదారు : కుమారి యెలిపే ఉషారాణి, తండ్రి: వై. అర్జునరావు, డోర్ నెం.4-85, ఇండస్ట్రియల్ ఎస్టేట్, వట్లూరు గ్రామం, పెదపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534437.

NPA తేది. 27.06.2014 | డిమాండ్ నోటీసు తేది : 05.02.2024

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.1,03,08,351/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 10-06-2024

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.1,05,61,496/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్ – 521001, కృష్ణాజిల్లా, మచిలీపట్నం, చిరివేళ్ళ పాలెం గ్రామం, వార్డు నెం.1, సమీప డోర్ నెం.1/53, ఆర్.ఎస్.నెం. 73/11, 73/3 వద్ద 1353 చ॥గ॥ల విస్తీర్ణం గల కమర్షియల్ స్థలం మరియు సూపర్ నిర్మాణంతో గల ఫ్యాక్టరీ భవనం యావత్తు ఆస్తి కుమారి యెలిపే ఉషారాణి, తండ్రి : వై. అర్జునరావు గారి పేరున కలదు. స్థలం హద్దులు : ఉత్తరం: శ్రీ చిరివేళ్ళ వెంకటేశ్వరరావు & ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ చిరివేళ్ళ లక్ష్మీపతి గారి భూమి, తూర్పు : చిరివేళ్ళ వెంకటేశ్వరరావు గారి భూమి, పడమర : పంచాయితీ రోడ్డు.

రిజర్వుధర: రూ.34,16,000/- | ధరావత్తు ధర : రూ.3,41,600/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

వేలం తేది మరియు సమయం: తేది.03-12-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 03-12-2025, మధ్యాహ్నం 01.00 గంటలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని తేది.13-11-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:13-11-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.03-12-2025, మ॥ 01.00 గం॥ వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, మచిలీపట్నం (0055) బ్రాంచ్, డి.నెం.17-231-1, జిల్లా కోర్టు సెంటర్, సాయిబాబా గుడి దగ్గర, మచిలీపట్నం - 521001. ఫోన్ : 08672 - 223047, మొబైల్ : 73050 50055 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి – 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 12-11-2025, ప్రదేశం : మచిలీపట్నం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్





EENADU eClassifieds

JOBS

WANTED
❖ TELECALLERS (Work form home and office)
❖ FIELD OFFICERS (Two Wheeler Must)
❖ CAR DRIVER
Fixed salary (15k above)
PROPERTY EXPERTS
Vijayawada, Brts road.
✆ 8233992339

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

VJA శ్రీరామయ్య మెస్‌లో పని చేయడానికి కూరగాయల కట్టింగ్ మాస్టర్స్, (6 am - 6 Pm 17,500 Rs.) సప్లయర్లు జెంట్స్ (10 am - 6 Pm , 11,500 Rs.) కావలెను. ✆ 98844 94628, 92464 01797

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

విజయవాడ సూర్యారావుపేటలోని సాగర్ ENT హాస్పిటల్‌కు నర్సులు, ఆపరేషన్ థియేటర్ బాయ్స్, పార్మసిస్ట్, రిసెప్షనిస్ట్ కావలెను. ✆ 91772 95201.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

VJA మొగల్‌రాజ్‌పురంలో ప్రముఖ స్వీట్ షాపులో పనిచేయుటకు సేల్స్ సూపర్‌వైజర్స్, స్టోర్స్ సూపర్‌వైజర్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ✆ 9177817557

త్రినేత్ర హోంకేర్‌లో వృద్దులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

హైదరాబాద్‌లో ఇంట్లో 3 సం॥ పాపని చూసుకొనుటకు ఆడ పని మనిషి కావలెను. సంప్ర॥ ✆ 7989544021, 9490682727.

గాంధీనగర్‌లో గల Pharmaceutical C&F నందు పనిచేయుటకు మెడికల్ హోల్‌సేల్ లేక C&F నందు అనుభవం కల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 62816 21081.

గుడివాడలో ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి ✆ 93912 15694, 95424 32999.

హోండా బైక్ షోరూంలో సింగ్‌నగర్ & గాంధీనగర్ మరియు భవానీపురంలో పనిచేయుటకు టెలీకాలర్స్ (F) ఫ్రెషర్స్/ డిగ్రీ లేక డిప్లమా ★ హెల్పర్స్ ★ వాటర్ వాషింగ్ బాయ్స్ ★ మెకానిక్స్ ★ ఆటోమొబైల్ షోరూంలో పనిచేసిన అనుభవం గల వారికి ప్రాధాన్యత. ✆ 97032 18824/ 25

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు వర్క్‌చేయుటకు 2 సం. అనుభవం గల అకౌంటెంట్ (M) (బెంజ్‌సర్కిల్ చుట్టు ప్రక్కల వారికి ప్రాధాన్యత కలదు) ★ ఆఫీస్ అసిస్టెంట్స్ (M/F) ★ సైట్ సూపర్‌వైజర్స్ (M) (Qul: ఏదైనా డిగ్రీ, MBA) ★మార్కెటింగ్ (M)- 2 కావలెను. 80965 56789

పటమట NTR సర్కిల్ దగ్గర, APSTRC లాజిస్టిక్స్‌నందు కంప్యూటర్‌లో అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) & హెల్పర్ కావలెను. ✆ 98851 18714

అలంకార్ థియేటర్ దగ్గర సైట్‌కి సె.గార్డ్స్, 12 గం. డ్యూటీ, జీతం: 15K & తుళ్ళూరులో సె. సూ.వైజర్స్-3 (ఎకామిడేషన్ ఫ్రీ) కావలెను. ✆ 93911 11702.

ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థకు సివిల్ ఆటోక్యాడ్ అనుభవం కలిగిన వారు వెంటనే సంప్రదించండి. (1-4 Year Exp.) విజయవాడ ✆ 94917 55456

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A: 25-30Y, Sal:18-25K Qul: డిగ్రీ ✆ 9949558181,8121558181

Hyd. LBనగర్‌లో ప్రముఖ బ్యాంకునకు చెందిన కలెక్షన్ ఏజెన్సీనందు టెలీకాలింగ్ చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 63031 09095

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీనందు ఆసక్తి కల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కృష్ణా లోకల్ & నాన్‌లోకల్, టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+ పెట్రోలు అలవెన్స్ ✆ 90008 05659.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

WANTED
Lady Gynecologist
MS (OBGY)
Padmavathi Hospital
Ramanagaram, CHALLAPALLI.
✆ 98850 51179
(9 Am - 4 Pm)

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

వర్కర్స్ పోస్టుకు పురుషులు మరియు మహిళలు అవసరం. 10వ తరగతి పాసైనవారు, మన్‌ఫోర్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారివీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్రదించండి. ఫోన్: 9603788881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా. 5 గం.లకు.

VJAలో డాక్యుమెంట్ రైటర్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీష్ అను కీబోర్డు (పేజ్‌మేకర్)వచ్చిన టైపిస్ట్ (M) 10th/ఇంటర్ ఆఫీస్‌బాయ్ కావలెను ✆7032060786

VJA అమ్మ కళ్యాణమండపం దగ్గర్లో ఇంజినీరుగారి కారు నడుపుటకు 10సం. అనుభవం ఉన్న డ్రైవరు కావలెను. దగ్గర్లో వారికి ప్రాధాన్యత. ✆9848527537

విజయవాడలో ఆటోమొబైల్ ఫైనాన్స్ కంపెనీలో ఫైనాన్స్ కలెక్షన్ చేయుటకు టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్సు గల మేల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 92478 64544

సీసీ టీవీ కెమెరాలు ఫిట్టింగ్, కాన్ఫిగురేషన్ & ఇనస్టలేషన్ ట్రైనింగ్ కోర్స్ కేవలం 15 రోజులు మాత్రమే ఆసక్తిగల వారికి కోర్స్ తరువాత ప్లేస్‌మెంట్ ఇవ్వబడును CCTV టెక్నీషియన్స్ కావలెను. అనుభవం అవసరంలేదు. 2 వీలర్ మస్ట్. ✆ 94942 33533

ఆఫీస్ అసిస్టెంట్స్-2 కన్‌స్ట్రక్షన్ సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ Qul: డిగ్రీ, కారుడ్రైవర్ కావలెను. విజయవాడ. ✆ 90003 33366.

MARKETING/ SALES

సేల్స్ గర్ల్స్ కావలెను-SNపురం/ గాంధీనగర్, విజయవాడలోని నైట్‌వేర్ షాపులకు. అర్హత: 10th- degree, జీతం- 6000-15000. వయసు- 18-30. సెల్- 74163 16386

FACULTY/ TEACHERS

Wanted Teachers to teach 6 to 10 Class (E.M.) Science,Social, Hindi walk in at Sri Bhashitha School-Mopidevi. ✆ 9440727560

Wanted Teachers: Pre Primary, PET, I, II, III Classes. T.T.I.A.A. E.M. High School, Bhavanipuram, VJA. ✆ 96189 70405, 87905 91440.

DRIVERS

VJAలో కారు డ్రైవర్‌గా పనిచేయుటకు 50 సం.లోపు వయస్సు కలిగి కనీసం 5 సం.లు డ్రైవింగ్ అనుభవంతోపాటు లైసెన్స్ ఉన్నవారు సంప్రదించగలరు. ✆ 81798 68999.

భవానీపురంలో డాక్టర్‌గారి వద్ద కార్ డ్రైవర్‌గా పనిచేయుటకు 40 సం.లోపు వయస్సు కలిగి కనీసం 5 సం.లు డ్రైవింగ్ అనుభవంతోపాటు లైసెన్స్ ఉన్నవారు కావలెను. సంప్ర ✆ 99482 10190.

ACCOUNTING

విజయవాడ MGరోడ్‌లోని వెంకటగణేష్ ఎంటర్‌ప్రైజ్ హార్డ్‌వేర్ స్టోర్‌నందు Tally నాలెడ్జి అనుభవం గల అకౌంటెంట్ (M) కావలెను. ✆ 98481 29736

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

జనవరి 20 రైలులో 15 రో, గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో॥ రామేశ్వరం, మార్చి 22, 16 రో॥ కాశీ, ఏప్రిల్ 20, 14 రో॥ ముక్తినాథ్, భో. వ. తో. మల్లాది టూర్స్. ✆ 98488 28175.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED
₹1025/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందామని కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు సూచించారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ కార్యాలయాల వద్ద పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. చెత్తాచెదారాలను కలెక్టర్‌తో పాటు అధికారులు, సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మూడో శనివారం ఒక ప్రముఖ కార్యాలయాన్ని శుభ్రం చేసే లక్ష్యంలో భాగంగా గత వారం పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో పనులు చేపట్టామని చెప్పారు. ఇదే స్ఫూర్తి కొనసాగాలన్నారు. డీఆర్వో చంద్రశేఖరరావు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో ఆర్ట్స్, సైన్స్ కళాశాల, ప్రాంగణం, పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి డా.రామశేఖరరెడ్డి, ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డా.శ్రావణి, ఇమ్మంది సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా కార్యక్రమంలో కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), చల్లపల్లి, న్యూస్‌టుడే: కలెక్టర్ బాలాజీ పిలుపు మేరకు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తగా రోజూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు చల్లపల్లి నుంచి సైకిల్‌పై కలెక్టరేట్(22 కి.మీ.)కు వెళ్లి ప్రశంసలు అందుకున్నారు.

సైకిల్‌పై కలెక్టరేట్‌కు వెళుతున్న వెంకటేశ్వరరావు

పుస్తక పఠనంతో ఉత్తమ వ్యక్తిత్వం

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో ఉత్తమ వ్యక్తిత్వం అలవడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి పీవీజే రామారావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నగరంలోని జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు వెళ్లేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఏర్పాటుచేసిన పోటీలు నిర్వహించారు. ఉప గ్రంథాలయ అధికారి వీర వెంకటరావు, భారతీయ సాహిత్య పరిషత్తు ప్రతినిధులు కారుమూరి రాజేంద్రప్రసాద్, ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. నగరంలోని చింతగుంటపాలెం, హౌసింగ్ బోర్డు కాలనీ, చిలకలపూడి తదితర గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గూడూరు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను జడ్పీటీసీ సభ్యులు వేముల సురేష్ రంగబాబు ప్రారంభించారు.

పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న డీఈవో రామారావు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

తెలుగు భాషాభివృద్ధికి వెంకటకృష్ణారావు కృషి చిరస్మరణీయం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు మహాసభలు మొట్టమొదటిగా నిర్వహించిన ఘనత తన తండ్రి వెంకట కృష్ణారావుకే దక్కుతుందన్నారు. మచిలీపట్నంలోని జిల్లా గ్రంథాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన మండలి వెంకటకృష్ణారావు శతజయంతి పురస్కారాల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లేలా వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. తెలుగుభాషాభివృద్ధికి దివంగత మండలి వెంకటకృష్ణారావు చేసిన కృషి చిరస్మరణీయమని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. అనంతరం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కృష్ణావర్సిటీ రెక్టార్ బసవేశ్వరరావు, కవి చింతలపాటి మురళీకృష్ణ, మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పి.శ్రీరామ్, తెలుగు భాష వికాస సమితి సమన్వయకర్త డీఆర్‌బీ ప్రసాద్, నాట్యాచార్యుడు ఏలేశ్వరపు పూర్ణచంద్రరావులకు మండలి వెంకట కృష్ణారావు పురస్కారాలు అందించి సత్కరించారు.

గుత్తికొండ సుబ్బారావుకు మండలి వెంకటకృష్ణారావు శతజయంతి పురస్కారం అందజేస్తున్న బుద్ధప్రసాద్, బండి రామకృష్ణ తదితరులు

లక్ష్మణయతీంద్రుల కావ్యాలు.. అనుశీలన గ్రంథావిష్కరణ.. ప్రముఖ కవి చింతలపాటి మురళీకృష్ణ రచించిన లక్ష్మణయతీంద్రుల కావ్యాలు.. అనుశీలన అనే గ్రంథాన్ని ముఖ్య అతిథి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్విక, సామాజిక సాంస్కృతిక, సాహిత్య రంగాలను భక్తితత్వంతో మేళవించిన మహనీయులు లక్ష్మణయతీంద్రులు అని అన్నారు. శ్రీకృష్ణాశ్రమ నిర్వాహకుడిగా ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా భజన సంప్రదాయాన్ని ప్రచారం చేశారన్నారు. కార్యక్రమంలో భారతీయ సాహిత్య పరిషత్తు అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి ముదిగొండ శాస్త్రి, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, కృష్ణా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎన్.ఉష, హసీమ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియ సంఘాలను ఏకం చేద్దాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బీసీల్లో యాదవ, గౌడ తర్వాత సింహభాగం అగ్నికుల క్షత్రియులదేనని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు పేర్కొన్నారు. ఆయా సంఘాలు, గ్రూపులను ఏకతాటిపై తీసుకువచ్చి రాష్ట్ర స్థాయిలో బలమైన సంఘాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. శనివారం మహాత్మా గాంధీ రోడ్డులోని అమరావతి కన్వెన్షన్ హాలులో అగ్ని, వన్నియకుల క్షత్రియుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర మాజీ మంత్రి అన్బుమణి రాందాస్.. సంఘం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచించారు. అప్పుడే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను, డిమాండ్ చేసి తీసుకునేందుకు వీలుంటుందని చెప్పారు. పాపారావు మాట్లాడుతూ.. అన్ని సంఘాలను కలిపి ఒకటిగా చేయాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అందరం కలిసి ఒక ఐకాసగా ఏర్పడాల్సిన అవసరం ఉందని వివరించారు. పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, ఒకే సంఘంగా ఏర్పడి కుల రక్షణకు పోరాటం చేద్దామని ఏకగ్రీవంగా ఆమోదించారు. అన్బుమణి రాందాస్ దంపతులను సన్మానించారు. అగ్నికుల క్షత్రియ సంఘం నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు ప్రసాద్, సుబ్బారావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి చర్యలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం శనివారం మహాత్మాగాంధీరోడ్డులోని కేడీసీసీ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్స్ (నాఫ్స్‌కాబ్) ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ఛైర్మన్, కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావుతో సమావేశమయ్యారు. సహకార సొసైటీల బలోపేతంపై చర్చించారు. రాష్ట్రంలోని సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయనకు వివరించారు. ప్రస్తుతం సీఎంఏ నిబంధనల ప్రకారం రూ.40లక్షల క్రెడిట్ లిమిట్‌ను మరింతగా పెంచితే వ్యవస్థ బలపడుతుందని వివరించారు. రైతుల పంట రుణాలపై నాబార్డు నుంచి వచ్చే పరిమితిని తగ్గించకుండా దాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యుత్తమ పనితీరుతో గుర్తింపు పొందిన కరీంనగర్ డీసీసీబీని సందర్శించాలని నెట్టెంను ఆహ్వానించారు. రెండు సంస్థల మధ్య సహకార రంగం అభివృద్ధికి సంబంధించిన అనుభవాలు, ఉత్తమ పద్ధతుల మార్పిడి, పరస్పర సహకారంపై చర్చిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్‌మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ నినాదం.. అందరి విధానం కావాలి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: స్వచ్ఛ నినాదం అందరి విధానం కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. బందరు, పెడన నియోజకవర్గాల్లో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మచిలీపట్నంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో యుగంధర్.. ఉద్యోగులతో కలిసి కార్యాలయ ప్రాంగణంలో చెత్త, పిచ్చిమొక్కలు తొలగించారు. ఉద్యోగులంతా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించడంతో పాటు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు.

వన్నారుకానూరు(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం మండలం వన్నారు కానూరులో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో పెదకానూరు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలను శుభ్రం చేశారు.

పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో యుగంధర్

చదువుతోనే ఉన్నత భవిష్యత్తు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: చిన్నారులంతా చక్కగా చదవాలని, చదువుతోనే భవిష్యత్తు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్‌లో నిర్వహించిన అవార్డ్స్ డే, బాలోత్సవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గతేడాది పది పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు నగదు పురస్కారాలు అందజేశారు.


చిన్నారుల నృత్య ప్రదర్శన

కార్యక్రమంలో మచిలీపట్నం ఉప విద్యాశాఖాధికారి బి.ఎస్.సి.శేఖర్‌సింగ్, ఎంఈవో ముబీనా బాను, ఎంఈవో-2 ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశ్నించడంతోనే అవినీతికి అడ్డుకట్ట

నినాదాలు చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రశ్నించడం ద్వారానే అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని యూనియన్ బ్యాంకు ప్రాంతీయ మేనేజరు కె.వెంకట్రావు అన్నారు. యూనియన్ బ్యాంకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాల్లో భాగంగా పట్టాభిగ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి నిర్మూలనకు అందరూ సమష్టిగా కృషిచేయాలన్నారు. అవినీతిపై పోరాడదాం.. దేశాన్ని కాపాడుకుందాం అంటూ ఉద్యోగులు నినదించారు. యూనియన్ బ్యాంకు విజిలెన్స్ విభాగం చీఫ్ మేనేజరు వెంకటరాజు, అధికారులు రామలింగారెడ్డి, దాస్, పట్టాభిగ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ స్వర్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల కోసం బిర్సాముండా కృషి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: గిరిజన హక్కుల కోసం బిర్సాముండా అలుపెరగని కృషి చేశారని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సాముండా జయంతిని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కుల కోసం తపించిన బిర్సాముండా జయంతిని జన్ జాతీయ గౌరవ్ దివస్‌గా దేశ వ్యాప్తంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఆయన స్ఫూర్తితో గిరిజనులు ఉత్తమ భవితను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, గిరిజన సంక్షేమశాఖాధికారి ఫణిధూర్జటి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం.నాగిరెడ్డి, అధికారులు, కార్యాలయం సిబ్బంది బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పించారు.

చీఫ్ జస్టిస్‌కు స్వాగతం పలికిన జేసీ, సీపీ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపర్తి పర్యటన ముగించుకుని నగరంలోని నోవాటెల్ హోటల్‌కు వచ్చారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ అధికారులు గౌరవ వందనం చేశారు.

జస్టిస్ బి.ఆర్.గవాయ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జేసీ ఇలక్కియా తదితరులు

కేయూలో ప్రాంగణ ఎంపికలు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయంలో శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. క్యాంపస్ టు కెరీర్ పేరుతో గ్లోబల్ క్వెస్ట్ టెక్నాలజీస్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు మాట్లాడుతూ ఎంపిక, శిక్షణ, ఉపాధి లక్ష్యాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్, బీఫార్మసీ విభాగాలకు చెందిన కొందరు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.ఉష, ఇంజినీరింగ్ డీన్ సుందరకృష్ణ, గ్లోబల్ క్వెస్ట్ ఎండీ నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెక్టార్ బసవేశ్వరరావు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

ప్రమాణ స్వీకారోత్సవ సభ విజయవంతానికి పిలుపు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం నిర్వహించే ప్రమాణ స్వీకారోత్సవ సభలో నాయకులు, కార్యకర్తలతో పాటు తెలుగు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలుగు మహిళా నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఖొజ్జిల్లిపేట నాగేశ్వరస్వామి ఆలయ ఛైర్‌పర్సన్ లంకిశెట్టి నీరజ, పాలపర్తి పద్మజ, వసంతకుమారి తదితరులు మాట్లాడుతూ నియోజవర్గంలోని వివిధ స్థాయిల తెదేపా కమిటీలు, అనుబంధ సంఘాల ప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందన్నారు. బస్టాండ్ కూడలి నుంచి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలంతా పసుపు చీరలు ధరించి హాజరు కావాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు మహిళా నాయకులు

మద్దతు ధరలపై అవగాహన కల్పించాలి

పెడన, న్యూస్‌టుడే: వివిధ పంటల మద్దతు ధరలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అనంతలక్ష్మి ఆదేశించారు. స్థానిక మార్కెట్ కమిటీలో శనివారం మద్దతు ధరల పోస్టర్‌ను కమిటీ సభ్యులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ధాన్యం ఇతర పంటలను ప్రభుత్వ కేంద్రాల్లో మాత్రమే రైతులు విక్రయించేలా చైతన్య పర్చాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి మురళీకృష్ణ, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు భత్యాలు మంజూరు

మోపిదేవి, అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం.. భత్యాలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీనివల్ల కృష్ణా జిల్లాలో 852 మందికి లబ్ధి చేకూరనుంది. స్టయిఫండ్, ఎస్కార్ట్, రవాణా, హెచ్‌బీఈ భత్యాలను మంజూరు చేసింది. శారీరక, మానసిక, ఇతర వైకల్యాలున్న పిల్లలకు ఇవి వర్తిస్తాయి. ఆయా పిల్లల బ్యాంకు ఖాతాలకు నిధులు జమ అవుతాయి. 2025-26 విద్యా సంవత్సరంలో తొలి విడత కింద కూటమి ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసింది. మోపిదేవి మండలంలో 43 మంది లబ్ధి పొందనున్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : కృష్ణా జిల్లా ఆక్వాటిక్ సంఘం ఆధ్వర్యంలో 16న విజయవాడలోని గాంధీనగర్ వీఎంసీ సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్‌లో తొలి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ గ్రూపు- 4, గ్రూపు- 5 బాల, బాలికల స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని సంఘ కార్యదర్శి వెనిగళ్ల వినోద్ తెలిపారు. గ్రూపు- 4లో 100 మీటర్ల ఫ్రీ స్టైల్, బటర్ ఫ్లై, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్, 100 మీటర్ల వ్యక్తిగత మెడ్లే, గ్రూపు- 5లో 50 మీటర్ల ఫ్రీ స్టైల్, బటర్ ఫ్లై, బ్రెస్ట్ స్ట్రోక్, బ్యాక్ స్ట్రోక్ అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు ఫోన్ 95816 93046 నంబరుపై సంప్రదించాలని కోరారు.

జిల్లాల జూడో జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : కండ్రికలోని ఏఆర్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాంగణంలో 16న ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సీనియర్ (స్త్రీ, పురుషుల) జూడో జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఆయా జిల్లాల కార్యదర్శులు ఎన్.పవన్ సందీప్, వెంకట్ నామిశెట్టి తెలిపారు. 15 ఏళ్లు నిండిన జూడోకాలు పోటీల్లో తలపడేందుకు అర్హులన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22, 23 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్స్ జూడో ఛాంపియన్‌షిప్‌లో ఆయా జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు వయసు ధ్రువపత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో అకాడమీలో హాజరు కావాలని సూచించారు. వివరాలకు ఫోన్ 83338 23118, 73862 25278 నంబర్లలో సంప్రదించాలని చెప్పారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే : ఉయ్యూరు మండలం చిన ఓగిరాల, కాటూరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. కార్యక్రమంలో జబర్లపూడి సర్పంచి సూరపనేని శేష వరప్రసాద్, చిన ఓగిరాల పీఏసీఎస్ ఛైర్మన్ పాలడుగు రామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు యెనిగళ్ల వెంకట కుటుంబరావు, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఏఓ నిస్సిగ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రికి ఘన నివాళి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: మాల్యాద్రి సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. సుధాగోల్డ్‌కవరింగ్ ఇండస్ట్రీస్ అధినేత సాధు మాల్యాద్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా పోతేపల్లి జ్యూయలరీ పార్కు ప్రాంగణంలో శనివారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యూయలరీ పార్కు అసోసియేషన్ అధ్యక్షులు పెద్దేటి వెంకటసుబ్బారావు, గౌరవ అధ్యక్షుడు చలమలశెట్టి నరసింహారావు, కార్యదర్శి అంకెం జితేంద్ర తదితరులు పాల్గొని మాల్యాద్రి సేవలను కొనియాడారు. వ్యాపారవేత్తగానే కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కుటుంబ సభ్యులు సాధు మురళి, కృష్ణ తదితరులు పాల్గొని మాల్యాద్రి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బుద్దాలపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మద్యానికి బానిసై అనారోగ్యానికి గురైన వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మచిలీపట్నం మండలం బుద్దాలపాలెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మందా వెంకన్నకు(44) వివాహమైన ఏడాదిలోనే భార్య విడాకులు తీసుకుంది. దీంతో కొన్నేళ్ల నుంచి ఒంటరిగానే ఉంటున్నాడు. మద్యానికి బానిసైన అతడు తీవ్ర అనారోగ్యానికి గురవడంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల కిందట తొలుత మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి.. అక్కడి నుంచి విజయవాడ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందే సమయంలో వైద్యులపై దురుసుగా ప్రవర్తించడంతో వారు ఇంటికి పంపారు. శనివారం ఉదయం వెంకన్న మతిస్థిమితం కోల్పోయినట్లుగా ప్రవర్తిస్తూ.. ఇంటికి సమీపంలోని బావిలో దూకగా చుట్టుపక్కల వారు రక్షించారు. అనంతరం అతడి తల్లి పక్కింటికి వెళ్లిన సమయంలో ఇంటిలోకి వెళ్లి చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి కిందకు దించి.. మచిలీపట్నం ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే వెంకన్న మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మచిలీపట్నం రూరల్ ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

91.9FM Vijayawada Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ

లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురైన పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. శనివారం కంకిపాడుకు చెందిన బెజవాడ రాంబాబు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెదేపా నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కార్యాలయం నుంచి రాంబాబు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేయగా శనివారం రూ.2 లక్షల చెక్కు మంజూరైంది. ఆ చెక్కును లబ్ధిదారు కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే బోడే అందజేశారు. కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, చిట్టూరి నాగేశ్వరరావు, తిరుపతిరావు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

దాత సాయం అభినందనీయం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు దాత అండగా నిలవడం అభినందనీయమని రేమల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లూథర్‌పాల్ పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్‌లో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా శిక్షకురాలిని నియమించారు. ఆమెకు నెలకు రూ.6 వేలు చొప్పున గౌరవ వేతనం ఇచ్చేందుకు దాత యనమదల భీమశంకర శ్రీనివాసరావును పాఠశాల అభివృద్ధి కమిటీ సలహాదారు కలపాల రాధాకృష్ణ అంగీకరింపజేశారు. అక్టోబరు నుంచి ఏప్రిల్ వరకు 7 నెలల పాటు రూ.6 వేల చొప్పున ఈ విధంగా అందజేయనున్నామని చెప్పిన రాధాకృష్ణ, తొలి నెల వేతనాన్ని శనివారం అందజేశారు.

ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు దంపతులు

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సాయం

నున్న, న్యూస్‌టుడే: నున్న మంచినీటి చెరువు కట్టపై వేంచేసిన కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి వారి ఆలయ పునఃనిర్మాణానికి, అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శనివారం ఆయన సతీమణి జ్ఞానేశ్వరితో కలిసి ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్థులు బొంతు శ్రీనివాస్‌రెడ్డి, బాలశేఖర్‌రెడ్డి, యర్కారెడ్డి రామిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు.. దోమలకు ఆవాసాలు

కానూరు, న్యూస్‌టుడే

కానూరు సర్కిల్ పరిధిలోని పిన్నమనేని టీచర్స్ కాలనీ, తులసీనగర్, మన కల్యాణ రోడ్డులోని పలు సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పిన్నమనేని టీచర్స్ కాలనీలో కొన్ని రోడ్లు వేశారు. ముప్పవరపు వీరయ్య వీధి, వై.సత్యం వీధితోపాటు తులసీనగర్ నగర్ నుంచి సనత్‌నగర్ వెళ్లే రోడ్డు కూడా వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ రోడ్లు గోతులమయంగా మారి ప్రయాణికులను ఇబ్బందికి గురి చేస్తున్నాయి. వరలక్ష్మీపురం కాలనీలో కూడా రోడ్లు వేయాలని ప్రజలు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

మురుగు నిలిచి ఇక్కట్లు

మన కల్యాణ వేదిక రోడ్డులోని పలు ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి విష పురుగులకు నిలయాలుగా మారుతున్నాయి. వీటిని చదును చేసుకోవాల్సిన స్థలాల యజమానులు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. దీంతో స్థానిక నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. విపరీతంగా దోమలు పెరిగి అనారోగ్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. ☛ ఖాళీ స్థలాల్లో మురుగు, వర్షపు నీరు రోజులు తరబడి నిలిచి దోమలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయా ప్రాంతాల నివాసితులు కోరుతున్నారు.

నాచు పట్టిన నీరు

ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి చేస్తున్నాం

కానూరులోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సహకారంతో రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తున్నాం. కొన్ని ప్రాంతాల్లో పనులు చేపట్టాల్సి ఉంది. నిధులు రాగానే ప్రాధాన్య క్రమంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తాం. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం. దోమల నివారణకు నిత్యం ఫాగింగ్ చేయిస్తున్నాం.

- షేక్ నజీర్, కమిషనర్, తాడిగడప పురపాలక సంఘం.

రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా కొడాలి

సత్యనారాయణ, సభ్యులను అభినందిస్తున్న తహసీల్దారు గోపాలకృష్ణ తదితరులు

పెనమలూరు, న్యూస్‌టుడే: మండల రేషన్ డీలర్ల సంఘానికి నూతన పాలకవర్గం ఏర్పాటైంది. శనివారం సంఘం ఎన్నిక నిర్వహించగా.. అధ్యక్షుడిగా కొడాలి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ నీలోఫర్, లుక్కా అరుణ్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా గంటా వెంకట మయూరి, సభ్యులుగా రేటూరి నాగకల్యాణి, యడ్లపల్లి సుధాకర్, మల్లిపెద్ది రామకృష్ణ, వెలగపూడి ఫణికుమార్, రావూరి విజయకుమార్, రఫీఉల్లా, జోజిబాబు ఎన్నికయ్యారు. వారిని తహసీల్దారు గోపాలకృష్ణ తదితరులు అభినందించారు.

వేంకటేశ్వరునికి సహస్ర దీపార్చన

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఆఖరి శనివారాన్ని పురస్కరించుకుని హనుమాన్‌జంక్షన్‌లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సహస్ర దీపార్చన నిర్వహించారు. భారీగా భక్తులు పాల్గొన్నారు.

కార్తిక వనసమారాధన నేడు

గన్నవరం గ్రామీణం, : గన్నవరం మండలం దావాజీగూడెంలోని ఎస్వీఆర్ గార్డెన్స్‌లో ఆదివారం కార్తిక వనసమారాధన నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ పరిషత్తు నియోజకవర్గ అధ్యక్షుడు కేవీఆర్ కిశోర్ ఓ ప్రకటనలో తెలిపారు.

కంకిపాడు : గేయాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు

పెనమలూరులో..

ముదునూరులో కుర్చీలాట

పుస్తక పఠనం దినచర్యలో ఓ భాగం

పుస్తక పఠనం ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల వ్యాప్తంగా గ్రంథాలయాల్లో శనివారం నిర్వహించిన పుస్తక ప్రదర్శన చిన్నారులను ఆకట్టుకొంది. పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే బృందం**

ఉయ్యూరులో..

వీరవల్లిలో..

గన్నవరం ప్రథమశ్రేణి గ్రంథాలయంలో..

శుభ్రత పాటిద్దాం.. ఆరోగ్యంగా జీవిద్దాం..

రామవరప్పాడు, పోరంకి, చిన ఓగిరాల (ఉయ్యూరుగ్రామీణం), న్యూస్‌టుడే: ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ రూరల్ మండలం గూడవల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో జేసీ పాల్గొని, పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త వేరుచేసి సామాజిక బాధ్యతగా ముందడుగు వేస్తున్న మహిళలకు ఆమె ధ్రువపత్రాలు అందజేశారు. డీపీవో పి.లావణ్య కుమారి, డీఎంహెచ్‌వో సుహాసిని, సర్పంచి సముద్రవేణి, పంచాయతీ కార్యదర్శి చింతలమ్మ తదితరులు పాల్గొన్నారు. ● ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతపై కూడా దృష్టి సారించాలని తాడిగడప పురపాలిక కమిషనర్ షేక్ నజీర్ అన్నారు. శనివారం పోరంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బందరు రోడ్డులో అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ సుహాసిని, ప్రజారోగ్య కార్మికులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ నజీర్, పక్కన ప్రభాకరరావు, కిరణ్‌కుమార్ తదితరులు

చిన ఓగిరాలలో..

అధికారులతో కలిసి మొక్క నాటుతున్న ఎన్టీఆర్ జిల్లా జేసీ ఇలక్కియా

విద్యార్థులకు వైద్య పరీక్షలు

పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి గోపిచంద్

ఉయ్యూరు, న్యూస్‌టుడే: వసతి గృహాల్లోని విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపిచంద్ తెలిపారు. ఉయ్యూరులో ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులను పరీక్షించి మందులు అందజేశారు. జాగ్రత్తలు తీసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు సూచించారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం పట్టణ శివారు దావాజీగూడెం సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

క్రీడా పోటీల్లో ప్రతిభ

గన్నవరం వీఎస్ సెయింట్ జాన్స్ హైస్కూల్ విద్యార్థులు రోలర్ స్కేటింగ్, స్విమ్మింగ్ పోటీల్లో సత్తాచాటారు. పాఠశాలకు చెందిన సుప్రియ రోలర్ స్కేటింగ్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ సంతోష్ తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఈత పోటీల్లో రామచంద్రరావు అనే విద్యార్థి పలు పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. విజేతలను శనివారం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.
Appendix – IV –A
[See Provison to rule 8(6) R/w 9(1)]
స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.20-12-2025
రిజర్వు ధర: రూ.34,12,000/- ధరావత్తు: రూ.3,41,200/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఈ-వేలం తేదీ & సమయం: 20-12-2025 ఉ॥ గం॥ 11.00 ల నుండి సా॥ గం॥ 05.00 ల వరకు
A/c No:30733231487, IFSC Code: SBIN0011098, Name of the Bank, SBI, SARC, (RACPC-1, Vijayawada, NTR District) https://www.baanknet.com
M/s PSB Alliance PVT Ltd., +91 8291220220 https://www.baanknet.com
M/s.Sarah Associates:9849189726 & 7396223738
తేది : 15-11-2025 సం/- అధీకృత అధికారి భారతీయ స్టేట్ బ్యాంక్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.
Appendix – IV –A
[See Provison to rule 8(6) R/w 9(1)]
స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.23-12-2025
రిజర్వు ధర: రూ.20,70,000/- ధరావత్తు: రూ.2,07,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఈ-వేలం తేదీ & సమయం: 23-12-2025 ఉ॥ గం॥ 11.00 ల నుండి సా॥ గం॥ 4.00 ల వరకు
A/c No:30733231487, IFSC Code: SBIN0011098, Name of the Bank, SBI, SARC, (RACPC-1, Vijayawada, NTR District) https://www.baanknet.com
M/s PSB Alliance PVT Ltd., +91 8291220220 https://www.baanknet.com
M/s.PRS Associates, 7013439314
తేది : 15-11-2025 సం/- అధీకృత అధికారి భారతీయ స్టేట్ బ్యాంక్

WANTED TEACHERS
Walk in Interview 17th, 18th & 19th Nov-2025
KINDER GARTEN LKG & UKG Montessori Trained / B.Ed. / Degree / P.G. / Fresher or Experienced
I TO III CLASSES Eng., Sci., Soc.,
IV - V CLASSES Eng., Maths, Sci., Soc., Computer Science
VI TO VII CLASSES Maths, Sci., Soc., Computer Science
VIII TO X CLASSES Hindi, P.S., N.S.,
Qualification : B.Ed. / Degree / P.G. / Fresher or Experienced
Vivekananda English Medium School
S.E.R. Center, PRASADAMPADU, VIJAYAWADA-8
✆ 93939 36488, 93963 61666

అమృతమూర్తికి అశ్రునివాళి
స్వర్గీయ మండవ జానకిరామయ్య గారు
కృష్ణా మిల్క్ యూనియన్ మాజీ ఛైర్మన్
స్వర్గ సీతారామారావు

శ్రద్ధాంజలి
కీ.శే. మండవ జానకిరామయ్య గారు
జననం: 10-04-1932 - మరణం: 06-11-2025

నూతన వెంచర్ ప్రారంభోత్సవ ఆహ్వానం
DREAM CITY @ NEPPALI
ఆదివారం 16-11-2025 ఉ. 10-30 ని.లకు
వేదిక: నెప్పల్లి గ్రామం, కంకిపాడు (మం), కృష్ణా జిల్లా
మార్కెటింగ్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు కస్టమర్లకు మా ఆహ్వానం
ప్రారంభకులు శ్రీ బోడే ప్రసాద్ గారు పెనమలూరు శాసనసభ్యులు
SUVARNAKUTEER DEVELOPERS PVT LTD
AN ISO 9001:2015 CERTIFIED
ఫ్లాట్ నెం: 100, నవమల్లిక, 4th ఫ్లోర్, 4వ రోడ్డు, టీచర్స్ కాలనీ, విజయవాడ. ✆ 97804 49999, 97805 59999

అమృతమూర్తికి అశ్రునివాళి
జననం 13-07-1944 మరణం 06-11-2025
శ్రీ తలశిల హరినాథబాబు గారు పెనమలూరు
భార్య: తలశిల శ్రీరావమ్మ
పెద్దకర్మ: ది. 16-11-2025 ఆదివారం పెనమలూరు సెంటర్‌లో KKR ఆలపాటి గార్డెన్స్ నందు జరుగును.

EENADU Classifieds

JOBS

WANTED
❖ TELECALLERS (Work form home and office)
❖ FIELD OFFICERS (Two Wheeler Must)
❖ CAR DRIVER
Fixed salary (15k above)
PROPERTY EXPERTS
Vijayawada, Brts road.
✆ 8233992339

WANTED
Lady Gynecologist MS (OBGY)
Padmavathi Hospital
Ramanagaram, CHALLAPALLI.
✆ 98850 51179
(9 Am - 4 Pm)

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

VJA శ్రీరామయ్య మెస్‌లో పని చేయడానికి కూరగాయల కట్టింగ్ మాస్టర్స్, (6 am - 6 Pm 17,500 Rs.) సప్లయర్లు జెంట్స్ (10 am - 6 Pm , 11,500 Rs.) కావలెను. ✆ 98844 94628, 92464 01797

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

విజయవాడ సూర్యారావుపేటలోని సాగర్ ENT హస్పిటల్‌కు నర్సులు, ఆపరేషన్ థియేటర్ బాయ్స్, ఫార్మసిస్ట్, రిసెప్షనిస్ట్ కావలెను. ✆ 91772 95201.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

VJA మొగల్రాజ్‌పురంలో ప్రముఖ స్వీట్ షాపులో పనిచేయుటకు సేల్స్ సూపర్‌వైజర్స్, స్టోర్స్ సూపర్‌వైజర్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ✆ 9177817557

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

హైదరాబాద్‌లో ఇంట్లో 3 సం॥ పాపని చూసుకొనుటకు ఆడ పని మనిషి కావలెను. సంప్ర ✆ 7989544021, 9490682727.

గాంధీనగర్‌లో గల Pharmaceutical C&F నందు పనిచేయుటకు మెడికల్ హోల్‌సేల్ లేక C&F నందు అనుభవం కల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 62816 21081.

గుడివాడలో ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి ✆ 93912 15694, 95424 32999.

హోండా బైక్ షోరూంలో సింగ్‌నగర్ & గాంధీనగర్ మరియు భవానీపురంలో పనిచేయుటకు టెలీకాలర్స్ (F) ఫ్రెషర్స్/ డిగ్రీ లేక డిప్లమా ★ హెల్పర్స్ ★ వాటర్ వాషింగ్ బాయ్స్ ★ మెకానిక్స్ ★ ఆటోమొబైల్ షోరూంలో పనిచేసిన అనుభవం గల వారికి ప్రాధాన్యత. ✆ 97032 18824/ 25

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు వర్క్‌చేయుటకు 2 సం. అనుభవం గల అకౌంటెంట్ (M) (బెంజ్‌సర్కిల్ చుట్టు ప్రక్కల వారికి ప్రాధాన్యత కలదు) ★ ఆఫీస్ అసిస్టెంట్స్ (M/F) ★ సైట్ సూపర్‌వైజర్స్ (M) (Qul: ఏదైనా డిగ్రీ, MBA) ★మార్కెటింగ్ (M)-2 కావలెను. 80965 56789

పటమట NTR సర్కిల్ దగ్గర, APSTRC లాజిస్టిక్స్‌నందు కంప్యూటర్‌లో అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) & హెల్పర్ కావలెను. ✆ 98851 18714

అలంకార్ థియేటర్ దగ్గర సైట్‌కి సె.గార్డ్స్, 12 గం. డ్యూటీ, జీతం: 15K & తుళ్ళూరులో సె. సూ.వైజర్స్-3 (ఎకామిడేషన్ ఫ్రీ) కావలెను. ✆ 93911 11702.

ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థకు సివిల్ ఆటోక్యాడ్ అనుభవం కలిగిన వారు వెంటనే సంప్రదించండి. (1-4 Year Exp.) విజయవాడ ✆ 94917 55456

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A: 25-30Y, Sal:18-25K Qul: డిగ్రీ ✆ 9949558181,8121558181

Hyd. LBనగర్‌లో ప్రముఖ బ్యాంకునకు చెందిన కలెక్షన్ ఏజెన్సీనందు టెలికాలింగ్ చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 63031 09095

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీనందు ఆసక్తి కల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కృష్ణా లోకల్ & నాన్‌లోకల్, టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+ పెట్రోలు అలవెన్స్ ✆ 90008 05659.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

వర్కర్స్ పోస్టుకు పురుషులు మరియు మహిళలు అవసరం. 10వ తరగతి పాసైనవారు, మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారివీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్రదించండి. ఫోన్: 9603788881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా. 5 గం.లకు.

VJAలో డాక్యుమెంట్ రైటర్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీష్ అను కీబోర్డు (పేజ్‌మేకర్)వచ్చిన టైపిస్ట్ (M) 10th/ఇంటర్ ఆఫీస్‌బాయ్ కావలెను ✆7032060786

VJA అమ్మ కళ్యాణమండపం దగ్గర్లో ఇంజినీరుగారి కారు నడుపుటకు 10సం. అనుభవం ఉన్న డ్రైవరు కావలెను. దగ్గర్లో వారికి ప్రాధాన్యత. ✆9848527537

విజయవాడలో ఆటోమొబైల్ ఫైనాన్స్ కంపెనీలో ఫైనాన్స్ కలెక్షన్ చేయుటకు టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్సు గల మేల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 92478 64544

సీసీ టీవీ కెమెరాలు ఫిట్టింగ్, కాన్ఫిగరేషన్ & ఇనస్టలేషన్ ట్రైనింగ్ కోర్స్ కేవలం 15 రోజులు మాత్రమే ఆసక్తిగల వారికి కోర్స్ తరువాత ప్లేస్‌మెంట్ ఇవ్వబడును CCTV టెక్నీషియన్స్ కావలెను. అనుభవం అవసరంలేదు. 2 వీలర్ మస్ట్. ✆ 94942 33533

ఆఫీస్ అసిస్టెంట్స్-2 కన్‌స్ట్రక్షన్ సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ Qul: డిగ్రీ, కారుడ్రైవర్ కావలెను. విజయవాడ. ✆ 90003 33366.

MARKETING/ SALES

సేల్స్ గర్ల్స్ కావలెను-SNపురం/ గాంధీనగర్, విజయవాడలోని నైట్‌వేర్ షాపులకు. అర్హత: 10th- degree, జీతం- 6000-15000. వయసు- 18-30. సెల్- 74163 16386

FACULTY/ TEACHERS

Wanted Teachers to teach 6 to 10 Class (E.M.) Science,Social, Hindi walk in at Sri Bhashitha School-Mopidevi. ✆ 9440727560

Wanted Teachers: Pre Primary, PET, I, II, III Classes. T.T.I.A.A. E.M. High School, Bhavanipuram, VJA. ✆ 96189 70405, 87905 91440.

DRIVERS

VJAలో కారు డ్రైవర్‌గా పనిచేయుటకు 50 సం.లోపు వయస్సు కలిగి కనీసం 5 సం.లు డ్రైవింగ్ అనుభవంతోపాటు లైసెన్స్ ఉన్నవారు సంప్రదించగలరు. ✆ 81798 68999.

భవానీపురంలో డాక్టర్‌గారి వద్ద కార్ డ్రైవర్‌గా పనిచేయుటకు 40 సం.లోపు వయస్సు కలిగి కనీసం 5 సం.లు డ్రైవింగ్ అనుభవంతోపాటు లైసెన్స్ ఉన్నవారు కావలెను. సంప్ర ✆ 99482 10190.

ACCOUNTING

విజయవాడ MGరోడ్‌లోని వెంకటగణేష్ ఎంటర్‌ప్రైజ్ హార్డ్‌వేర్ స్టోర్‌నందు Tally నాలెడ్జి అనుభవం గల అకౌంటెంట్ (M) కావలెను. ✆ 98481 29736

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

జనవరి 20 రైలులో 15 రో, గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో॥ రామేశ్వరం, మార్చి 22, 16 రో॥ కాశీ, ఏప్రిల్ 20, 14 రో॥ ముక్తినాథ్, భో. వ. తో. మల్లాది టూర్స్. ✆ 98488 28175.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED
₹1025/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

స్వచ్ఛతా కార్యక్రమంలో కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందామని కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ కార్యాలయాల వద్ద పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. చెత్తాచెదారాలను కలెక్టర్‌తో పాటు అధికారులు, సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మూడో శనివారం ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని శుభ్రం చేసే లక్ష్యంలో భాగంగా గత వారం పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో పనులు చేపట్టామని చెబుతూ.. ఇదే స్ఫూర్తి కొనసాగాలన్నారు. డీఆర్వో చంద్రశేఖరరావు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ☛ కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎస్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో ఆర్ట్స్, సైన్స్ కళాశాల, ప్రాంగణం, పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి డా.రామశేఖరరెడ్డి, ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డా.శ్రావణి, ఒప్పంద సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైకిల్‌పై కలెక్టరేట్‌కు వెళుతున్న వెంకటేశ్వరరావు

కలెక్టరేట్(మచిలీపట్నం), చల్లపల్లి, న్యూస్‌టుడే: కలెక్టర్ బాలాజీ పిలుపు మేరకు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తగా రోజూ సేవ కార్యక్రమాల్లో పాల్గొంటున్న డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు చల్లపల్లి నుంచి సైకిల్‌పై కలెక్టరేట్(22 కి.మీ.)కు వెళ్లి ప్రశంసలు అందుకున్నారు.

పుస్తక పఠనంతో ఉత్తమ వ్యక్తిత్వం

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో ఉత్తమ వ్యక్తిత్వం అలవడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి పీవీజే రామారావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నగరంలోని జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు వెళ్లేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఉప గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, భారతీయ సాహిత్య పరిషత్తు ప్రతినిధులు కారుమూరి రాజేంద్రప్రసాదు, ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. నగరంలోని చింతగుంటపాలెం, హౌసింగ్ బోర్డు కాలనీ, చిలకలపూడి తదితర గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గూడూరు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను జడ్పీటీసీ సభ్యులు వేముల సురేష్ రంగబాబు ప్రారంభించారు.

పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న డీఈవో రామారావు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

తెలుగు భాషాభివృద్ధికి వెంకటకృష్ణారావు కృషి చిరస్మరణీయం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు మహాసభలు మొట్టమొదటిగా నిర్వహించిన ఘనత తన తండ్రి వెంకట కృష్ణారావుకే దక్కుతుందన్నారు. మచిలీపట్నంలోని జిల్లా గ్రంథాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన మండలి వెంకటకృష్ణారావు శతజయంతి పురస్కారాల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లేలా వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. తెలుగుభాషాభివృద్ధికి దివంగత మండలి వెంకటకృష్ణారావు చేసిన కృషి చిరస్మరణీయమని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. అనంతరం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కృష్ణావర్సిటీ రెక్టార్ బసవేశ్వరరావు, కవి చింతలపాటి మురళీకృష్ణ, మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పి.శ్రీరామ్, తెలుగు భాష వికాస సమితి సమన్వయకర్త డీఆర్బీ ప్రసాద్, నాట్యాచార్యుడు ఏలేశ్వరపు పూర్ణచంద్రరావులకు మండలి వెంకట కృష్ణారావు పురస్కారాలు అందించి సత్కరించారు.

లక్ష్మణయతీంద్రుల కావ్యాలు.. అనుశీలన గ్రంథావిష్కరణ.. ప్రముఖ కవి చింతలపాటి మురళీకృష్ణ రచించిన లక్ష్మణయతీంద్రుల కావ్యాలు.. అనుశీలన అనే గ్రంథాన్ని ముఖ్య అతిథి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్విక, సామాజిక సాంస్కృతిక, సాహిత్య రంగాలను భక్తితత్వంతో మేళవించిన మహనీయులు లక్ష్మణయతీంద్రులు అని అన్నారు. శ్రీకృష్ణప్రేమ నిర్వాహకుడిగా ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా భజన సంప్రదాయాన్ని ప్రచారం చేశారన్నారు. కార్యక్రమంలో భారతీయ సాహిత్య పరిషత్తు అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి ముదిగొండ శాస్త్రి, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, కృష్ణా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎన్.ఉష, హసీమ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తికొండ సుబ్బారావుకు మండలి వెంకటకృష్ణారావు శతజయంతి పురస్కారం అందజేస్తున్న బుద్ధప్రసాద్, బండి రామకృష్ణ తదితరులు

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: ఉయ్యూరు మండలం చిన ఓగిరాల, కాటూరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ సర్పంచి సూరపనేని శ్రీ వరప్రసాద్, చిన ఓగిరాల పీఏసీఎస్ ఛైర్మన్ పొలమటి రామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు యెనిగళ్ల వెంకట కుటుంబరావు, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఏఓ నిస్సీగ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం హనుమాన్‌జంక్షన్‌లో ప్రచారం నిర్వహించారు. తాలూకా జంక్షన్ కూడలిలో కార్మిక నాయకులు బేతా శ్రీనివాసరావు, సురేశ్, నల్లి అంజనేయులు, నాగరాజు ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు.

శాస్త్ర పరిశోధనలు అవసరం

రామవరప్పాడు: విద్యార్థులను పరిపూర్ణులుగా తీర్చిదిద్దాలంటే అధ్యాపకులకు శాస్త్ర పరిశోధనలు, దర్యాప్తు సూక్ష్మ జ్ఞానం, నూతన బోధనా పద్ధతులు అవసరమని ఎస్ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్ అన్నారు. ఎనికేపాడులోని ఎస్ఆర్కే కళాశాలలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న 'ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' శనివారంతో ముగిసింది. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ శిక్షణలో ఏఐ, మిషన్ లెర్నింగ్, బయాలజీ తదితర అంశాల్లో ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఐఐటీలు, సెంట్రల్ యూనివర్సిటీలు, విదేశీ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు పాల్గొని జ్ఞానం పంచుకున్నారు.

ఉద్యోగాలకు 19 మంది ఎంపిక

పెనమలూరు: ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ టెక్నాలజీ(ఏపీటీఏ) ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన 19 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వారికి రూ.3.60 లక్షల వార్షిక వేతనం ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ కడియాల రవి, డైరెక్టర్ డీకేకే రవిప్రసాద్ శనివారం తెలిపారు. ఉద్యోగావకాశాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

పోలీస్‌స్టేషన్లలో వంశీ హాజరు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శనివారం వీరవల్లి, హనుమాన్‌జంక్షన్ పోలీస్‌స్టేషన్లలో హాజరయ్యారు. వివిధ కేసుల్లో అరెస్టయి, బెయిల్‌పై విడుదలైన వంశీ, కోర్టు షరతుల మేరకు వారానికోసారి హాజరై సంతకాలు చేయాల్సి ఉండటంతో, ఈ శనివారం కూడా రెండు పోలీస్‌స్టేషన్లలో హాజరయ్యారు.

చిరస్మరణీయుడు బిర్సా ముండా

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. చిత్రపటానికి ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముండా 25 ఏళ్ల లోపే బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.

బిర్సా ముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో శేషగిరిరావు, సిబ్బంది

ఘనంగా సత్యనారాయణ స్వామివ్రతం

యనమలకుదురు: యనమలకుదురులోని విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తిక మాస ఏకాదశిని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచారించారు. శనివారం అర్చకులు గోపాల్ నేతృత్వంలో శాస్త్రోక్తంగా వ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో చిగురుపాటి సాంబశివరావు, రాజారావు, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవం.. బిల్వార్చన

యనమలకుదురు: యనమలకుదురు శ్రీరామలింగేశ్వరుడికి కార్తికమాసం సందర్భంగా బిల్వార్చన పూజ నిర్వహించారు. శనివారం ఉదయం స్వామి వారికి అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి దాత సంగా నరసింహారావు, అర్చకుడు జీఆర్‌వీ సాగర్, ఈవో భవానీ పాల్గొన్నారు.

అలంకరణలో స్వామివారు

విమానాశ్రయ నిర్వాసితులకు న్యాయం చేయండి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణకు ప్లాట్లు, స్థలాలు, భూములు, ఇళ్లు ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వం న్యాయం చేయడం లేదని.. ఇప్పటికైనా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఆంధ్రా ఉద్యమాల ఐక్యవేదిక కన్వీనర్ మహదేవ్ అన్నారు. గన్నవరం పట్టణ శివారులో అల్లాపురం ప్లాట్ల ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధి ఉప్పల వేదవతీదేవి అధ్యక్షతన విమానాశ్రయ నిర్వాసితుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితులంతా మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారని.. వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పరిష్కరించని పక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న శోభనాద్రీశ్వరరావు, పక్కన మహదేవ్, వేదవతీదేవి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్

గుడివాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కళాశాలల విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండెల నాసర్‌జీ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వెంకటేశ్వరా ఫంక్షన్ హాలులో నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా మంత్రి నారా లోకేశ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని కోరారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదని దీనివల్ల పేద విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. వసతిగృహాల్లో వసతుల కొరత ఉందని, విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు లేవన్నారు. పేదలకు ఉన్నత విద్యను దూరం చేసే విధంగా గత వైకాపా ప్రభుత్వం జీవో 77ను తీసుకువస్తే కూటమి సర్కారు నేటి వరకు దానిని రద్దు చేయకపోవడం విచారకరమన్నారు. సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాధిక్ అధ్యక్షత వహించగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, సహాయ కార్యదర్శులు కుళాయిస్వామి, ఎస్.షాబీర్ బాషా, నాగభూషణం, కోశాధికారి రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, శివకుమార్, కార్తీక్, ఏయూ కార్యదర్శి అభిషేక్ నాయకులు వికాస్, బాషా తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న విద్యార్థి సంఘ నాయకులు

సర్పంచి మృతికి నివాళి

దావులూరు: మండలంలోని దావులూరు సర్పంచి కొప్పుల లక్ష్మి (52) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. శనివారం జరిగిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ యలమంచిలి రాజేంద్రప్రసాద్, తెదేపా నాయకులు జంపన వెంకటేశ్వరరావు, జల్లే కోటేశ్వరరావు, నత్తా నాంచారయ్య పాల్గొని నివాళులర్పించారు.

కదిలిన ధాన్యం రథాలు

కంకిపాడు: ప్రొద్దుటూరు, పునాదిపాడులోని సేకరణ కేంద్రాల ద్వారా సేకరించిన ఖరీఫ్ ధాన్యాన్ని మిల్లులకు పంపే ప్రక్రియకు శనివారం శ్రీకారం చుట్టారు. మొదటి లోడుతో కూడిన వాహనాలకు పూజలు చేశారు. వీటిలో ఆయా పీఏసీఎస్‌ల అధ్యక్షులు ఈడా వెంకట కృష్ణారావు, యార్లగడ్డ సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : సేకరించిన ధాన్యం మొదటి లోడు మిల్లుకు పంపుతున్న పీఏసీఎస్ ప్రతినిధులు

పేదల వైద్యుడు కన్నుమూత


డాక్టర్ రాధాకృష్ణ (పాత చిత్రం)

సింధనూరు, న్యూస్‌టుడే: కర్ణాటకలోని సింధనూరు తాలూకా తెలుగు ప్రముఖుడు, పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ దండమూడి రాధాకృష్ణ (84)శనివారం సాయంత్రం హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. డాక్టర్ రాధాకృష్ణ మృతదేహాన్ని ఆదివారం ఉదయానికి సింధనూరుకు తీసుకు వస్తున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. డాక్టర్ రాధాకృష్ణకు భార్య శిరోమణి, కుమారుడు డాక్టర్ సుధీర్, కుమార్తెలు డాక్టర్ సుజాత, సునీత ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా మెట్లపల్లి నుంచి కర్ణాటకకు వచ్చిన ఆయన కలబురిగిలో ఎంబీబీఎస్ వైద్య పట్టా పుచ్చుకున్నారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆయనకు సహాధ్యాయి..

ఇసుక క్వారీపై పోలీసుల దాడి

11 ట్రాక్టర్లు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

పెనమలూరు, న్యూస్‌టుడే: ఇసుక తవ్వకాలపై నిషేధం ఉన్న యనమలకుదురు ఇసుక క్వారీలో కొంతకాలంగా సాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలకు పెనమలూరు పోలీసులు బ్రేక్ వేశారు. శనివారం మధ్యాహ్నం ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి నదిలో ఇసుకను నింపుతున్న 11 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం స్టేషన్‌కు తరలించారు. ఈ క్వారీలో ఇసుక తవ్వకాలపై నిషేధం ఉండడంతో 15 ఏళ్లగా తెరవడం లేదు. అయితే కొన్ని నెలలుగా ఈ క్వారీలో అక్రమ రవాణాదారులు నిత్యం ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. దీనిపై గ్రామస్థులు నేరుగా జిల్లా ఎస్పీ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. శనివారం రాత్రి వరకూ కేసు నమోదు చేయలేదు. స్వాధీనం చేసుకొన్న ట్రాక్టర్ల యజమానులు యనమలకుదురుకు చెందిన వారిగా తెలుస్తోంది.

చీఫ్ జస్టిస్‌కు స్వాగతం పలికిన జేసీ, సీపీ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపర్తి పర్యటన ముగించుకుని నగరంలోని నోవాటెల్ హోటల్‌కు వచ్చారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ అధికారులు గౌరవ వందనం చేశారు.

జస్టిస్ బి.ఆర్.గవాయ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జేసీ ఇలక్కియా తదితరులు

కేయూలో ప్రాంగణ ఎంపికలు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయంలో శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. క్యాంపస్ టు కెరీర్ పేరుతో గ్లోబల్ క్వెస్ట్ టెక్నాలజీస్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు మాట్లాడుతూ ఎంపిక, శిక్షణ, ఉపాధి లక్ష్యాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్, బీఫార్మసీ విభాగాలకు చెందిన కొందరు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.ఉష, ఇంజినీరింగ్ డీన్ సుందరకృష్ణ, గ్లోబల్ క్వెస్ట్ ఎండీ నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెక్టార్ బసవేశ్వరరావు

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బుద్ధాలపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మద్యానికి బానిసై అనారోగ్యానికి గురైన వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మచిలీపట్నం మండలం బుద్ధాలపాలెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మందా వెంకన్నకు(44) వివాహమైన ఏడాదిలోనే భార్య విడాకులు తీసుకుంది. దీంతో కొన్నేళ్ల నుంచి ఒంటరిగానే ఉంటున్నాడు. మద్యానికి బానిసైన అతడు తీవ్ర అనారోగ్యానికి గురవడంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల కిందట తొలుత మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి.. అక్కడి నుంచి విజయవాడ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందే సమయంలో వైద్యులపై దురుసుగా ప్రవర్తించడంతో వారు ఇంటికి పంపారు. శనివారం ఉదయం వెంకన్న మతిస్థిమితం కోల్పోయినట్లుగా ప్రవర్తిస్తూ.. ఇంటికి సమీపంలోని బావిలో దూకగా చుట్టుపక్కల వారు రక్షించారు. అనంతరం అతడి తల్లి పక్కింటికి వెళ్లిన సమయంలో ఇంటిలోకి వెళ్లి చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి కిందకు దించి.. మచిలీపట్నం ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే వెంకన్న మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మచిలీపట్నం రూరల్ ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

చౌక బియ్యం పట్టివేత

పెనమలూరు, న్యూస్‌టుడే: చౌక బియ్యం అక్రమంగా నిల్వ చేసిన గోదాముపై పౌర సరఫరాల శాఖ డైరెక్టర్, ఆర్.గోవిందరావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జి.మోహన్‌బాబు పెనమలూరు రెవెన్యూ అధికారులతో కలిసి శనివారం దాడి చేసి తనిఖీలు చేశారు. గంగూరులోని గోదాములో చౌక బియ్యాన్ని నిల్వ చేయడం, వీటిని తిరిగి వేరే సంచుల్లోకి మార్చుతూ అక్రమ రవాణా చేస్తున్నారనే ఫిర్యాదులపై అధికారులు స్పందించి దాడులు చేశారు. గోదాములో 42 క్వింటాళ్ల రంగు మారిన పీడీఎస్ బియ్యం, 57 కొత్త, 60 పాత ఖాళీ సంచులు, ప్యాకింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. కొంత బియ్యం నేలపై గుట్టలుగా ఉండడంతో బియ్యం మార్పిడి చేస్తున్నట్లు గుర్తించారు. రంగు మారిన బియ్యంపై గోదాము నిర్వహిస్తున్న పోరంకికి చెందిన దేసు సాంబశివరావును అనే వ్యక్తి ప్రశ్నించగా.. గతంలో తాను పబ్లిక్ ఆక్షన్‌లో బియ్యాన్ని కొనుగోలు చేశానని చెప్పడంతో అధికారులు అందుకు తగ్గ ఆధారాలు చూపాలని చెప్పారు. సరైన సమాధానం లేకపోవడంతో అధికారులు బియ్యంతో పాటు ప్యాకింగ్ యంత్రం, సంచులను సీజ్ చేశారు. తహసీల్దారు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా సాంబశివరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధికారులు స్వాధీనం చేసుకొన్న బియ్యం బస్తాలు

మినుము సాగు పద్ధతులపై అవగాహన

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: మినుము పంటలో పెట్టుబడులు తగ్గించి సేంద్రియ ఎరువులతో పండించే పద్ధతిని రైతులు అలవర్చుకోవాలని కృషి విజ్ఞాన కేంద్ర ఘంటసాల సమన్వయకర్త డాక్టర్ సుధారాణి పేర్కొన్నారు. శనివారం పెదప్రోలులో మినుము సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు పోటీపడి పురుగుమందులను పిచికారీ చేయవద్దని కోరారు. శాస్త్రవేత్తలు రేవతి, సర్పంచి ఏసుబాబు, సహకార సంఘ ఛైర్‌పర్సన్ నాదెళ్ల శరశ్చంద్రబాబు, రామకృష్ణ, రాజేష్, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

(c) eenadu



శోభాయమానం.. దీపోత్సవం

జ్యోతి వెలిగిస్తున్న నారా రోహిత్, శిరీష, విప్ యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, 'ఈనాడు' యూనిట్ మేనేజర్ కిషోర్ తదితరులు

అఖండ దీపం.. అమేయ తేజం!

వైభవంగా 'ఈటీవీ' లైఫ్, 'ఈటీవీ' ఆంధ్రప్రదేశ్, 'ఈటీవీ' తెలంగాణ కార్తిక దీపోత్సవం

గన్నవరం గ్రామీణం, హనుమాన్ జంక్షన్ - న్యూస్‌టుడే: గగన విహార కేంద్రం గన్నవరం.. దీప కాంతుల ధగధగలతో మెరిసిపోయింది. ఓ వైపు వేద మంత్రాలు... మరోవైపు ఓంకార నాదాలతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా శివ, కేశవుల ఆరాధన మార్మోగింది. 'ఈటీవీ లైఫ్', 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్', 'ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో గన్నవరం జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం సాయంత్రం కార్తిక దీపోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వందల మంది మహిళలు, యువతులు హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ తరలివచ్చారు.

హరహర మహాదేవ

అలరించిన ప్రవచనం

తొలుత వైదిక నిర్వహణకర్త బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణి కుమారశర్మ బృందం గణపతి పూజ నిర్వహించింది. అనంతరం నటుడు నారా రోహిత్, శిరీష దంపతులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు, ఆయన తల్లిదండ్రులు లక్ష్మీసామ్రాజ్యం, రామశేషగిరిరావు, సోదరుడు సతీష్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, తదితరులు జ్యోతి వెలిగించారు. కలువ పూలతో లక్ష్మీ పూజ, వేద స్వస్తి నిర్వహించారు. శాస్త్రోక్తంగా దీపారాధన చేయించి, ఆ వెలుగుల్లో లక్ష్మీదేవిని పూజించారు. ప్రవచనకర్త డాక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి ప్రవచనాలు ఆహుతులను భక్తి పారవశ్యంలో తరింపజేశాయి. జైశ్రీరామ్, మహాలక్ష్మి నమామ్యహం, కార్తిక దామోదర నమో నమః, తదితర నామస్మరణలతో ప్రాంగణం మార్మోగింది.

పరమేశ్వరుడి స్మరణతో..: శ్రీరామ, సీతారామాభ్యో నమః, ఓం నమఃశివాయ, శంభో శంకర, హరహర మహాదేవ అని భక్తులు తన్మయత్వంలో మునిగారు. మహిళలంతా సామూహికంగా దీపోత్సవం నిర్వహించారు. దాదాపు రెండు గంటలు సాగిన మహాక్రతువులో అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు దీపాలు వెలిగించి, పరమశివుడిని పూజించారు. కనుల పండువగా సాగిన ఈ దీపోత్సవం మహా హారతితో ముగిసింది.

కార్తిక మాసం విశిష్టత, దీపోత్సవం ప్రాముఖ్యత, శ్రీరాముడి గొప్పతనం, రామాయణం విశిష్టత గురించి ప్రవచనకర్త వేదాంతం రాజగోపాలచక్రవర్తి వివరించారు. శ్రీరాముడి పితృ వాక్య పరిపాలన, ఏకపత్నీ వ్రతం, త్యాగనిరతితో పాటు... శనివారం ఏకాదశి ప్రాముఖ్యం, ఉపవాసంతో మిగిలిన బియ్యం దానం చేయడం ద్వారా కలిగే పుణ్యం వంటి మరెన్నో ధార్మిక విషయాలను విశదీకరించారు. ప్రతి ఒక్కరూ ధర్మం కోసం, దేశం కోసం పనిచేస్తూ, కృతజ్ఞతగా ఉండాలని సూచించారు.

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 27-11-2025 (1.30pm - 4.30pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

జ్ఞాపికల అందజేత: ఈటీవీ కార్తిక దీపోత్సవానికి సహకరించిన ప్రకటనకర్తలైన వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, 'ఈనాడు' యూనిట్ మేనేజర్ సీహెచ్.కిషోర్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. ఫస్ట్ ఆబ్జెక్ట్ సంస్థ, ఎస్.ఎల్.వి. గ్రూప్- సూర్యనారాయణరాజు, హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్- కాసర్నేని రంగబాబు, ఎన్జీ ఫీడ్స్- గూడపాటి తులసీమోహన్, ప్రైడ్ ప్రోపర్టీస్- పాలడుగు నాని, కామధేను ఫీడ్స్- రజిత, వీవీఐటీ విశ్వవిద్యాలయం- ఐ.జె. వెంకటేశ్వర్లు, పుణ్య చారిటీస్-జాస్తి విజయ్‌భూషణ్‌కుమార్, పూజా నువ్వుల నూనె-గోపాలకృష్ణలకు జ్ఞాపికలు అందజేశారు. ఈటీవీ డిప్యూటీ న్యూస్ కో-ఆర్డినేటర్ అమరేశ్వరరావు పర్యవేక్షించారు.

ప్రకటనకర్తలకు జ్ఞాపికలు అందించిన విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, 'ఈనాడు' యూనిట్ మేనేజర్ సీహెచ్.కిషోర్

దుర్గగుడిని శుభ్రంగా తీర్చిదిద్దుతాం

ఇంద్రకీలాద్రి: దుర్గగుడిని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి రాజగోపురం ప్రాంగణంలో దేవస్థానం సిబ్బంది, అధికారులతో శనివారం దేవస్థానం పాలకమండలి ఛైర్మన్, ఈవోలు ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవస్థానంలో పని చేసే ప్రతి ఒక్కరూ ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛందంగా కృషి చేయాలని కోరారు. ప్రతి ఉద్యోగి బాధ్యతగా భావించి దుర్గగుడి ప్రతిష్ఠ పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దుర్గగుడి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకరబాబు, శ్రీనివాసరావు, సరిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రజనీప్రియ, డీఈ రవీంద్ర పాల్గొన్నారు.

ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్

సీఎం దృష్టికి బెజవాడ-బందరు ఎన్‌హెచ్ వివాదం

త్వరలో డీపీఆర్‌లో మార్పులు జరిగే అవకాశం

విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి

ఈనాడు - అమరావతి: బెజవాడ-బందరు ఎన్‌హెచ్-65 డీపీఆర్ వివాదాన్ని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి ఇటీవల తీసుకువెళ్లారు. తాజాగా ఎన్‌హెచ్, మెట్రో అధికారులు.. ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుతో సమావేశమయ్యారు. విజయవాడ ట్రాఫిక్ సమస్య నేపథ్యంలో బెంజ్ సర్కిల్ నుంచి ఓఆర్‌ఆర్ మొదలయ్యే చినఓగిరాల వరకు ఒక్క పైవంతెన, అండర్‌పాస్ లేకుండా డీపీఆర్ తయారు చేశారనే అంశంపై ప్రజాప్రతినిధులు అధికారుల అసంతృప్తిని వివరించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆటోనగర్, తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, ఈడుపుగల్లు కూడళ్లలో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యల గురించి వివరించారు. ఆయా ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, పై వంతెనలు లేదా బెంజ్ సర్కిల్ నుంచి అన్ని కూడళ్లు కవర్ చేస్తూ డబుల్ డెక్కర్ పై వంతెన నిర్మించాలని ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు అడిగినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అదే సమయంలో ఓఆర్‌ఆర్, మెట్రో వస్తున్న నేపథ్యాన్ని వివరించారు.

సాధ్యాసాధ్యాలు చూశాకే ముందుకు...: ఇరువైపులా సమస్యలు, సాధ్యాసాధ్యాలు విన్న కృష్ణబాబు విషయాన్ని సీఎం దృష్టిలో పెట్టినట్లు తెలుస్తోంది. సీఎం విషయాన్ని పరిశీలించి సాధ్యాసాధ్యాలపై నిపుణులు, ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటారని సమాచారం. కన్సల్టెన్సీ తయారు చేసిన డీపీఆర్ ప్రకారం అంచనా వ్యయం రూ.900 కోట్లు అవుతుంది. కొంత కాలం కిందట కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఈ రహదారి విస్తరణకు రూ.2,600 కోట్లు కేటాయిస్తున్నట్లు స్వయంగా ప్రకటించారు. ఈనేపథ్యంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు కోరిన మార్పులు చేసినా నిధుల సమస్య ఉండదు. దీంతో డీపీఆర్‌లో మార్పులు చేయడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ప్రజాప్రతినిధులు కోరినట్లు అండర్‌పాస్‌లు, పైవంతెనలు లేదా డబుల్ డెక్కర్ పైవంతెన నిర్మిస్తారా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on 21-11-2025 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

ఆత్మీయ నివాళి

జననం 10-Apr-1932

మరణం 6-Nov-2025

కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారు

క్షీర విప్లవ సారథి - ఆంధ్రా కురియన్

కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ (1992-2019), APDDCF, హైదరాబాద్, ఛైర్మన్ (1999-2004), NDDB, ఆనంద్, డైరెక్టర్ (2000-01)

ఇండియన్ డెయిరీ అసోసియేషన్, న్యూఢిల్లీ వారి ప్రతిష్ఠాత్మక డా॥ కురియన్ అవార్డు గ్రహీత (2012)

" కృష్ణా మిల్క్ యూనియన్ వారి విజయ డెయిరీ విజయ ప్రస్థానం అంటే మండవ జానకిరామయ్య గారి విజయ గీతమే అని చెప్పాలి " (2018) - శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి.

- 1992లో నష్టాల ఊబిలో ఉన్న కృష్ణా మిల్క్ యూనియన్‌ను లాభాల బాట పట్టించి, 2019 నాటికి రూ. 95 కోట్ల మిగులు నిధులు ఏర్పరిచారు.
- 2009-19 మధ్య 10 సం॥ల కాలంలో కొనుగోలు ధరకు అదనంగా, పాల రైతులకు రూ. 395 కోట్ల ప్రోత్సాహ ధర చెల్లించారు.
- అత్యవసర సంచార వైద్యసేవల ఏర్పాటు ద్వారా మూగజీవాలకు, రైతులకు విస్తారమైన సేవలు అందించారు.
- సహకార వ్యవస్థకు స్వయం ప్రతిపత్తి, స్వావలంబన కల్పించిన MACS చట్టాన్ని రైతు ఉద్యమం, న్యాయపోరాటాల ద్వారా పరిరక్షించారు.
- సహకార పాడి పరిశ్రమ అభివృద్ధికి, లక్షలాది సన్న చిన్నకారు రైతులు, నిరుపేదల ఆర్థికాభివృద్ధికి కృషి చేసి, వారి జీవితాలలో వెలుగు నింపారు.

మాకు ప్రేమాభిమానాలు పంచిన ఆత్మీయ బంధువు, పితృ సమానులు,

" ఆంధ్రా కురియన్" శ్రీ మండవ జానకిరామయ్య గారికి హృదయపూర్వక నివాళులు

డా॥ డి.ప్రసాద్, Ex. Veterinary Consultant కృష్ణా మిల్క్ యూనియన్

పాతూరి సీతారామ స్వామి Ex. Director - Finance, కృష్ణా మిల్క్ యూనియన్

CA తుమ్మల రామ మోహనరావు, FCA, Statutory Auditor, కృష్ణా మిల్క్ యూనియన్

నేడూ విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట: సెలవు రోజైనా ఆదివారం జిల్లాలోని అన్ని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని ఎస్ఈ యు. హనుమయ్య తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బిల్లులు చెల్లించాలని కోరారు. ఏపీసీపీడీసీఎల్ కస్టమర్ యాప్ తదితరాల్లో చెల్లించవచ్చని తెలిపారు.

భూమి కావలెను

1 ఎకరం లీజుపై ఎటువంటి వివాదాలు లేని క్లియర్ టైటిల్ మరియు నీటి సౌకర్యం గల స్థలము, మెయిన్ రోడ్డుకు దగ్గరగా లేదా 40 అడుగుల అప్రోచ్ రోడ్డు కలిగినది, బిల్డింగ్ ప్రొడక్ట్స్ తయారీ సంస్థకు కృష్ణా జిల్లాలోని క్రింది ప్రాంతాలలో 10 సంవత్సరాల లీజుపై కావలెను.

1. భవానీపురం - గొల్లపూడి
2. విజయవాడ ఆటోనగర్ - కానూరు 100 అడుగుల రోడ్డు
3. ఉయ్యూరు పరిసర ప్రాంతాలలో
4. గుడివాడ - హనుమాన్ జంక్షన్ మధ్య

ఆసక్తికలవారు

98488 24184

నెంబరులో సంప్రదించగలరు.

Mail id.apparao@a-mix.in

బుడుగులకు... బువ్వ వండేదెలా?!

● రెండో వారంలోనూ పూర్తవని బియ్యం సరఫరా ● మధ్యాహ్న భోజనానికి ఉపాధ్యాయుల అవస్థలు

" విజయవాడ తూర్పు పరిధిలో వెయ్యి మందిపైగా విద్యార్థులున్న ఓ పాఠశాలలో ఈ నెల 13 వరకు మధ్యాహ్న భోజనానికి వాడే బియ్యం సరఫరా కాలేదు. మొదటి వారంలోనే బియ్యం లేక గత నెల నిల్వ మిగిలిన మరో పాఠశాల నుంచి ఆటోల్లో తెచ్చుకున్నారు. ఆటో కిరాయి, మోత కూలీ.. ఉపాధ్యాయులే చెల్లించారు. రెండు నెలలుగా ఇవే అవస్థలు.

" మోపిదేవి మండలంలో ఓ పాఠశాలలో 300 మందిపైనే విద్యార్థులు ఉన్నారు. ఈనెల 12 దాటినా బియ్యం రాక మరో పాఠశాల నుంచి వాహనాల్లో చేతి చమురు వదిలించుకుని రప్పించుకున్నారు. ఇది ఏ ఒక్క పాఠశాల సమస్యనో కాదు. ఉమ్మడి జిల్లాలో దాదాపు అన్ని పాఠశాలల్లో ఇదేతీరు.

ఈనాడు - అమరావతి

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి పంపిణీ చేసే బియ్యం సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి పాఠశాలలకు ప్రతి నెలా 1, 2 తేదీల్లో రావాల్సిన బియ్యం రెండు వారాలు దాటుతున్నా సరఫరా కావడం లేదు. ఫలితంగా మధ్యాహ్నం భోజన పథకం అమలుకు అవస్థలు పడాల్సిన పరిస్థితి.

ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో బియ్యం నిల్వలు

అసలు ఎందుకిలా...? ఉమ్మడి జిల్లాలో 2,195 పాఠశాలలకు నెలకు 445 టన్నుల బియ్యం సరఫరా చేస్తారు. గతంలో రేషన్ డీలర్లే పాఠశాలలకు బియ్యం సరఫరా చేసేవారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ తీసుకుని నేరుగా పాఠశాలలకు పంపేవారు. పాఠశాలలకు ఇచ్చిన సంచులు తిరిగివ్వడంలో జాప్యం, ఈ బియ్యానికి సైతం డీలర్లకు కమీషన్ ఇవ్వాల్సి రావడం.. ప్రస్తుతం పాఠశాలలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్న నేపథ్యంలో నాణ్యత తారుమారు అవుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం సరఫరా విధానం మార్చింది. ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో స్టేజ్-2 సిబ్బందికి ప్రతి నెలా మొదటి రెండు రోజుల్లో సరఫరా చేసేలా ఏర్పాట్లు చేసింది.

అదనపు భారం...

ప్రతి పాఠశాలకు వెళ్లి బియ్యం సరఫరా చేయాల్సి రావడంతో రవాణాకు అదనంగా ఖర్చు కావడం, కొన్ని పాఠశాలలకు లారీలు కూడా వెళ్లే వీల్లేక మోసుకుని వెళ్లాల్సిన పరిస్థితులతో ఆ సిబ్బంది తమ కమీషన్ పెంచాలంటూ బియ్యం సవ్యంగా సరఫరా చేయడం లేదు. దీంతో గత రెండు నెలలుగా 13వ తేదీ దాటుతున్నా పూర్తిగా బియ్యం చేరక ఉపాధ్యాయులకు భారం తప్పట్లేదు. ఈవిషయమై విద్య, పౌర సరఫరాల శాఖల ఉన్నతాధికారులను సంప్రదించగా... సమన్వయంతో ఇబ్బందులు రాకుండా చక్కదిద్దుతామన్నారు.

3 ఏళ్ళలో 3 రెట్లు విలువ పెరిగే

స్థలం అమ్మకం

ఇబ్రహీంపట్నం రింగ్‌కి దగ్గరలో నిమ్రా మెడికల్ కాలేజికి ఎదురుగా హైదరాబాద్ హైవేకి 200 మీ॥ దూరంలో, VTPS ఎంప్లాయీస్ లేఅవుట్‌కి దగ్గరలో, క్యాపిటల్ అమరావతికి బైక్ మీద 10 ని॥ల చేరువలో (ఐకానిక్ వంతెన మీదుగా) ఉన్న 2420 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు.

94942 01245

GREEN FIELD SCHOOL
INTERNATIONAL
Vakada, Kakinada, Kakinada Dist., A.P
NURSERY - XII
REQUIRED STAFF

Pre Primary Teachers

Primary Teachers (Grade I-V)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science

Secondary Teachers (Grade: VI - X)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science

Senior Secondary Teachers (Grade: XI & XII)
Mathematics, Physics, Biology, Chemistry, Computer Science, Accountancy, Business Studies, Economics, Physical Education
Experience in teaching foundation courses (IIT JEE & NEET)

Activity Teachers
Dance, Music, Art, Swimming Coach (Male / Female), Skating, PET (Male / Female)

Office
Admin Officer, DTP Operator, Receptionist, Floor Co-ordinator, Hostel Warden (Male / Female)
Accommodation & food will be provided to Residential Staff.

Eligibility: Minimum 3 to 5 Years Experience in CBSE Schools

Interested and eligible candidates are invited to send the application through mailbefore 6th December, 2025

CONTACT DETAILS
Email: gfskakinada@gmail.com, Cell: 93 973 67 888, 93 925 31 999

వైకాపా నేత కొండారెడ్డి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

ఈనాడు - అమరావతి: ఎండీఎంఏ కేసు సమగ్ర దర్యాప్తునకు విజయవాడ పోలీసులు సిద్ధమయ్యారు. మధుసూదన్‌రెడ్డి అలియాస్ మ్యాడీ అరెస్టుతో వచ్చిన కీలక సమాచారం ఆధారంగా ముందుకు పోలీసులు ముందుకు వెళ్లనున్నారు. మూలాలు విశాఖలో ఉండడం, వైకాపా విద్యార్థి నేత కొండారెడ్డి పేరు వెలుగులోకి రావడంతో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వైకాపా నేతను నిందితుడిగా చేర్చారు.

నెల్లూరు కారాగారంలో లోహిత్ విచారణ...: విశాఖకు చెందిన లోహిత్ యాదవ్‌ను రెండు నెలల కిందట ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. లోహిత్ పుట్టినరోజున పార్టీలో వాడేందుకు ఎండీఎంఏ తీసుకెళ్తూ శ్రీవాత్సవ్, హవీలా విజయవాడలో పట్టుబడ్డారు. కొండారెడ్డి బృందంలో లోహిత్ కీలక వ్యక్తి. ఈ పార్టీకి వైకాపా నేత కూడా రావాల్సి ఉంది. విచారణలో మ్యాడీ వెల్లడించిన వివరాల ఆధారంగా నిందితులను మళ్లీ విచారించనున్నారు. ఈమేరకు లోహిత్‌ను నెల్లూరు జైలులో ఒక రోజు కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో సోమవారం విచారించనున్నారు. ఇప్పటికే నిందితుడి కాల్‌డేటా విశ్లేషించారు.

విశాఖలో మూలాలు...: ఈ కేసులో డ్రగ్ వినియోగించే వారంతా విశాఖ నగరం వారే. దీంతో విశాఖలో మూలాలు వెలికి తీసేందుకు ఇంటరాగేషన్‌లో లోహిత్ యాదవ్ చెప్పే వివరాలు కీలకం కానున్నాయి. నిందితుడి కాల్‌డేటాలో పలువురి నెంబర్లు ఉన్నాయి. వీటి గుట్టు బయటకు లాగనున్నారు. ఈ విచారణ ద్వారా మరికొందరి పేర్లు వస్తాయని భావిస్తున్నారు. విశాఖలో వీరి స్నేహితులు దాదాపు 20 మంది వరకు డ్రగ్స్ వాడే వాళ్లమని అరెస్టు చేసిన సమయంలో చేసిన విచారణలో వెల్లడించాడు. విశాఖకు చెందిన మరో స్నేహితుడు స్వరూప్ రాజ్.. మ్యాడీని పరిచయం చేశాడని ఇంటరాగేషన్‌లో చెప్పాడు. దీంతో స్వరూప్‌ను కూడా నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలోకి వెళ్లాడు.

కృష్ణామిల్క్ యూనియన్ విజయ

లక్షా యాభైవేల పాడి రైతు కుటుంబాల సంస్థ

విజయ డెయిరీకి సుదీర్ఘకాలం సేవలందించి

జిల్లా పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మాజీ ఛైర్మన్

కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారికి

శ్రద్ధాంజలి ఘటిస్తూ...

ఛైర్మన్ చలసాని ఆంజనేయులు

పాలకవర్గ సభ్యులు

మరియు సమితి ఉద్యోగ సిబ్బంది

adventure

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED DISTRIBUTORS
Milk Bread, Cream Buns, Sweet Buns, Biscuits, Plain Puffs, Cup Cakes, Instant Foods etc.
Attractive Margins upto 30%.
QUALIFICATION
Already having Line Distribution.
AREAS
West Godavari, Krishna & Guntur Districts.
MODEL DAIRY VIJAYAWADA.
95534 65896
95421 51122

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

Full రన్నింగ్ conditionలో ఉన్న Oil Mill అమ్మకం. కృష్ణాజిల్లా, నూజివీడు నందు ఎ.4.64 సెంట్ల భూమి Real Estateకి అనువుగా ఉండి తారురోడ్ Facingలో ఉన్న Oil Mill అమ్మకం. ✆ 81429 40999

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్, FMCG, ఫార్మ, OTT పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

కృష్ణా జిల్లా, పామర్రు, గపార్‌సెంటర్లో హాస్పిటల్స్‌కు, ఫంక్షన్ హాల్స్‌కు అనుకూలమైన G+3 బిల్డింగ్ అమ్మకం. ✆ 94400 36242, 73374 41975.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001: 2015 Certified Co. House hold goods shifting any time any where. ✆ 97043 64389.

SOLAR PRODUCTS

రూ. 2000/-తో సోలార్ విద్యుత్ 30సం.ఫ్రీగా కరెంట్. ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. పోరంకి, ఉయ్యూరులో ఆఫీస్‌బాయ్స్ కావలెను. రేడియంట్ సోలార్ ✆ 81431 25777.

BUILDING CONSTRUCTION

Raghava Associates We Do VMC/ APCRDA/LRS /BPS Approvals, Elevations & Structural Designs, Building Contracts. ✆ 98851 12999.

BPS&LRS ద్వారా అనధికార బిల్డింగ్స్ & లేఅవుట్స్ క్రమబద్ధీకరించేందుకు సంప్రదించండి ANCISON ఇన్‌ఫ్రాటెక్ AP ఆర్కిటెక్ట్స్ & ఇంజినీర్స్. 94917 55456

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

WATER PROOFING

Tarun Slab Leakage works ★ 25y exp. ★ 5yrs warranty ★ Bathroom Leakage Grouting Epoxy works. ✆ 9494002285, 9951607504

WOOD

50 సం॥ల వయస్సుగల 650 టేకుచెట్లు అమ్మకమునకు కలవు చుట్టుకొలత 4 నుండి 6 అడుగులు Contact: 98484 70700. నూజివీడు.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

TUITIONS

IIT Foundation and Maths Tution for 8th, 9th, 10th (State & CBSE) Inter (+1, +2) EAPCET B.Tech, B.Sc. ✆ 98858 83128.

HOME TUITIONS

Priya Home Tutions: 6th to 10th (State & Central) and Inter Maths. Specialization in Maths 100% Result. ✆ 93479 28272.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, All Objective సబ్జెక్ట్స్ ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

హోమ్‌ట్యూటర్ కావలెను. (AM/PM) +2 స్టూడెంట్, అకౌంట్స్ స్ట్రీమ్, Feb26 వరకు కేసరపల్లి SLVలో exp. is not a criteria. ✆ 70136 59107 /80960 79887.

FINANCIAL SERVICES

All type of funds: Mortgage (any prop, with/ without income) Projects, subsidy, takeover, startup, Cheq fin for Busi/High Salary. Low int. Ct. 90193 88175.

మీ ఇళ్లు బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ. 1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్ డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్ బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్ పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★ 25y exp 5yrs Warranty ★ SmellLess ★ Bayers Chemicals (Pest & Other Insects Control) 94940 02285, 9951607504

ప్రియాంక పెస్ట్ & వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ 30 సం॥ అనుభవం, 5 సం॥ గ్యారెంటీ, వాసనలేని మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో చెదలు నివారణ. బాత్‌రూమ్ లీకేజీకి ఎపాక్సి గ్రౌటింగ్ పెట్టబడును. ✆ 93932 30136

INDUSTRY

భారీపరిశ్రమలోని ఉపయోగించని/ పనికిరాని యంత్ర పరికరాలు కొనబడును. ఏదైనా పరిశ్రమ అమ్మాలని/ కొనాలని ఉన్నా సంప్ర॥ amaravati.hyd26@gmail.com ✆ 94403 78266.

MACHINERY FOR SALE

అతి తక్కువ వాడిన 2021 మోడల్ 80 టన్నుల వేబ్రిడ్జి అమ్మకమునకు కలదు. ✆ 89197 42868.

PERSONAL INTEREST COURSES

MUSIC & DANCE CLASSES

Online Music Classes, Online Track (Song) recording, Our Youtube Channel: Cadence & Soul, Contact: 86883 31072.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 99517 51166, 95052 76677

REAL ESTATE

మంచి Investment చేయాలి అనుకుంటున్నారా! అయితే తక్కువ టైంలో ఎక్కువ returns వచ్చే మా రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కంచికచర్ల వెస్ట్ బైపాస్ హైవేను ఆనుకుని 55 ఎకరాల Residential ప్లాట్స్ నందు invest చేసుకోగలరు. Pre Launching ఆఫర్ కలదు. ఫ్యామిలీతో సైట్ విజిట్ ఫ్రీ. ✆ 81848 96999.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 89195 62183.

VJA వెస్ట్ బైపాస్‌కు 7KMలో, ఖమ్మం బైపాస్‌కు 2 KMలో కొత్తూరు తాడేపల్లి పైడూరుపాడు తారురోడ్డుపై W/N 1100 గజాల కమర్షియల్ స్థలము గజం 7000/- మాత్రమే ✆ 93925 61459

Developmentకి స్థలం మరియు సెకండ్ హ్యాండ్ అపార్ట్‌మెంట్స్ మరియు ఖాళీ స్థలాలు కంచికచర్ల బైపాస్‌కు దగ్గరగా వున్నాయి. ✆ 80089 75044.

FLAT FOR SALE

Gannavaram 3BHK Flat for sale. 85Lacs 98666 69123, 2BHK 4Flours Building for Sale. 3.5Cr (Under Construction). 76748 19123

సింగ్‌నగర్ తోటవారివీధి 9వ లైన్ శ్రీలక్ష్మీనరసింహ రెసిడెన్సీ నందు న్యూ 2 BHK ఫ్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును. సంప్ర. ✆ 98662 01239.

VJA సిద్ధార్థనగర్, బ్యాంక్‌కాలనీ, మోడరన్ ఫుడ్స్ దగ్గరలో 2 BHK ఫ్లాట్ 1078 Sft E/F గ్రౌండ్ ఫ్లోర్ కబోర్డ్స్, కారు పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. ✆ 94932 45833, 92464 72339.

VJA రామవరప్పాడు తూర్పు/ పడమర రోడ్లతో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలదు. ✆ 98485 98331.

APARTMENT FOR SALE

విజయవాడ చిట్టినగర్ ఏరియాలో 186 చ.గ. గల G+5 అపార్ట్‌మెంట్ లో ప్రతి ఫ్లోర్ 1350 SFT ఫుల్లీ ఫర్నీచర్, కార్ పార్కింగ్ మరియు లిఫ్ట్ సౌకర్యంతో పూర్తిగా కానీ, లేక విడివిడిగా కాని అమ్మబడును.
98660 72200

విజయవాడ ITI కాలేజ్ SBI బ్యాంక్ దగ్గర శ్రావణి గ్రూప్ హౌస్ నందు 2 BHK ఫ్లాట్ అమ్మకం. (2 వీలర్ పార్కింగ్) నో బ్రోకర్స్. ✆ 93908 70070.

పటమట, బందరురోడ్డు దగ్గర తూర్పు, ఫుల్లీ ఫర్నిష్డ్, టేక్ ఉడ్ వర్క్ 2 BHK (1200 Sft) ఫ్లాట్ UDS 43గ. RO వాటర్, 75ల ✆ 70938 80857.

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 SQ FEET
UDS 137 YARDS
(INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 & 10X8 BATH ROOMS 4
20X15 KITCHAN
20X15 DINNING HALL
20X15 DRAWING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
CONTACT
gn-fab DOORS&WINDOWS
92464 95788 / 99

ఇబ్రహీంపట్నం, బ్రిలియంట్ స్కూల్‌రోడ్ 3BHK ఫ్లాట్స్ 2450Sft. 2&5 ఫ్లోర్లు 80ల. గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్, 2BHK ఫ్లాట్స్ 1250Sft. 1st ఫ్లోర్ 52ల. అమ్మకం ✆ 94931 21030, 79013 96499

Two BHK for sale, West Facing 1100sft at Patamata, Vijayawada, Car Parking, genuine buyers only Ph: 8179450006

2BHK Apartments For Sale in Eedupugallu With 2Lifts Near To Airport Cost 15Lakhs. ✆ 96426 61177.

New Luxury 3BHK 1800SF.t 52Sq Yds UDS E/F, 3rd Floor With Full Wood work Marvel Heights Mahanadu Road VJA. ✆ 94405 28023.

ముత్యాలంపాడు శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ వారి జంపాని హైట్స్‌లో న్యూ 3BHK డీలక్స్ ఫ్లాట్స్ సేల్. రెడీటు ఆక్యుపై ✆ 90520 66846, 8074815982

EENADU Classifieds

పోరంకి టెలిఫోన్ ఎక్స్చేంజ్ రోడ్డులో కబోర్డ్ వర్క్, కార్ పార్కింగ్, CRDA అప్రూవల్‌తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 92464 75466.

4 BHK డీలక్స్ ఫ్లాట్ అమ్మకము
విజయవాడ, గురునానక్ కాలనీ NAC ఫంక్షన్ హాల్ దగ్గర, సుబ్బారావు కాలనీ, 4th క్రాస్ రోడ్డు, శ్రీ రాఘవేంద్ర ఎన్‌క్లేవ్ నందు 4 BHK డీలక్స్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు
✆ 97017 88058

విజయవాడ భారతీనగర్ నందు గృహప్రవేశమునకు సిద్ధముగా 3BHK (3100 SF.t) సెంట్రల్ A/C, 3 కార్ల పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99497 46789.

కానూరు నవతా ట్రాన్స్‌పోర్టు రోడ్డు ఈస్ట్‌ఫేస్ 3BHK సాయినగర్ క్యాపిటల్ ఎమ్‌పైర్ ఎదురుగా శ్రీ సాయి రెసిడెన్సీ నందు 2 ఫ్లోర్ 100% వాస్తు, కార్‌పార్కింగ్‌తో ప్లాట్లు అమ్మకం. 97016 99983

3 BHK PREMIUM FLATS FOR SALE
కరెన్సీనగర్, కనకదుర్గానగర్ కాలనీ, ప్రైమ్ లొకేషన్ 60 అడుగుల మెయిన్ రోడ్డు నందు ఫ్లోర్ ఒక్కటే కేవలం (5) ఐదు ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అల్టిమేట్ ఇంటీరియర్స్‌తో గృహప్రవేశంనకు సిద్ధంగా ఉన్నవి.
✆ 83418 87324

నున్న, విజయవాడ, 2&3 BHK Flats అమ్మకానికి కలవు 1180, 1685 Sq.ft, @ 32, 50 లక్షలు (Neg). Call: 99121 19999

విజయవాడ బందరురోడ్డు బస్‌టెర్మినల్ వద్ద వసిష్ఠ ఎన్‌క్లేవ్‌లో E/F 3BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్ 2050 S.Ft కార్ పార్కింగ్ తో. ✆ 98663 09134.

2BHK 1134 Sft. E/F 2nd ఫ్లోర్ ఫ్లాట్ శ్రీరామ్ టవర్స్ సీతాపురం కాలనీ పోరంకి, విజయవాడ. ✆ 99630 52613.

ఉయ్యూరు పట్టణములో A.G.K నగర్ నందు నివాస గృహాల మధ్య ఓపెన్ ప్లాట్ అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించగలరు. ✆ 77996 17721.

పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్ స్టయిల్ యూనియన్ రోడ్ అజంతా అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ వెస్ట్‌ఫేస్ 2 BHK ఫ్లాట్ UDS: 40 Sq.Yds. రిపేర్లు & కార్ పార్కింగ్ లేని తక్షణ గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకమునకు కలదు. ✆ 96527 77881.

FLAT FOR SALE
2620 Sq.ft 3 BHK
Ready to move
Fully Furnished (2 Floor), Floor Wise Flat
SRI SESHADRINILAYAM
Near Sentini Hospital, VJA.
PH.9848120049

S.N.పురం (VJA) నర్రావారివీధిలో 2 BHK ఫ్లాట్ L Shape బాల్కనీ, కార్ పార్కింగ్‌తో (52 గ.లు) అమ్మకానికి కలదు. (నో బ్రోకర్స్) ✆ 94401 50109.

VJA మధురానగర్ పసుపుతోట 1st లైన్ గద్దెవారిపార్కు దగ్గర బృందావనం అపార్ట్‌మెంట్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా 3BHK ఫ్లాట్స్అమ్మకం. 96666 54334

కాసా TVS, అశోక్‌నగర్ బందరు రోడ్డుకి ప్రక్కన నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 76800 70510.

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★విఫ్నేష్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

డబ్బులు వడ్డీలకు ఇచ్చి మోసపోకండి. 2BHK ధరకే 3BHK Flat అమ్మకం. నున్నరోడ్డులో అన్ని వసతులతో అమ్మకం. ✆ 81065 28668.

KANURU

Sri Lakshmi Nilayam, NTR Marg, Siri Nagar (Opp.Ria Orthopedic Hospital) Just 10 mins from Benz Circle 2BHK 1100 Sq.ft E/F, Car Parking Living: 950 Sq.ft, Site: 48 Sq.Yds Price: 65Lakhs WhatsApp Only: 76720 96106

3BHK - 1470Sft North, 2BHK- 1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 7702876445

బందరు రోడ్‌కి దగ్గర్లో కానూరు రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రక్కన 2400SFt గల న్యూ 3BH డీలక్స్ ఫ్లాట్స్ గలవు. 89196 79256, 99898 55219

న్యూ 3 BHK ఫ్లాట్స్
కానూరు విజయలక్ష్మి థియేటర్ దగ్గర మైత్రి నగర్‌లో 1895 S.Ft. గల 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి.
99497 16957

3BH తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకానికి కలవు. ★ బల్లెంవారి వీధి, గౌరిశంకర్ నగర్, కానూరు 97017 98726, 89196 79256

కానూరు, మురళీనగర్, బల్లెంవారివీధిలో, E/W, న్యూ 3 BHK (1400 Sft.) ఫ్లాట్స్ కబోర్డ్స్ కారు పార్కింగ్, 56లక్షలు. ✆ 89195 70872/ 96428 47736.

TADIGADAPA

బందరు రోడ్డు సిద్ధార్థ Eng. కాలేజి ఎదురు తాడిగడప పద్మజానగర్ కాలనీలో న్యూ 3BHK (1800 S.Ft.) అమ్మకం. (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) ✆ 94400 31268

PENAMALURU

నార్త్ ఫేసింగ్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఫర్ సేల్ ఏరియా: 1082 Sq.ft పెనమలూరు బస్సు స్టాండ్- 3 కిలోమీటర్స్ near నాగేంద్ర స్వామి టెంపుల్. ✆ 9611124283.

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్లో 2&3&4 BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

RAMAVARAPPADU

2BHK ఫ్లాట్ అమ్మకం 1100SFt, 2nd ఫ్లోరు లిఫ్టు కార్ పార్కింగ్ సౌ॥లతో మనస్విని హైట్స్, చిన్మయి జ్ఞాన మందిరం దగ్గర రామవరప్పాడు. ✆ 83743 34268

2BHK ఫ్లాట్స్ బల్లెం వారి St Medplus GF 800 plinth ఉత్తరం 22L SF 850 plinth West 25L. ✆ 79957 69538, 92464 93458.

GOLLAPUDI

గొల్లపూడి వస్త్రలత కాలనీ, వెస్ట్ బైపాస్ దగ్గర, గేటెడ్ కమ్యూనిటీలో 2&3 BHK ఫ్లాట్స్ జిమ్, స్విమ్మింగ్ పూల్ సౌకర్యంతో అమ్మకంనకు కలదు. ✆ 92464 72524

SATYANARAYANAPURAM

VJA, సత్యనారాయణపురం, మాచే నూతనంగా నిర్మించిన 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధముగా కలవు. ✆ 94403 57164, 98666 01999.

HOUSE FOR SALE

VJA, బందరురోడ్డుకి దగ్గరలో ఆశోక్‌నగర్‌లోని కాకతీయ బజారు నందు 242 గజాలలో G+1 ఇల్లు అమ్మకం. ✆ 83416 37777, 77027 74977

బందరురోడ్, పోరంకి 150గ. నిర్మించిన బ్రాండ్‌న్యూ ఇండిపెండెంట్ G+1, గోసాల సెంటర్ దగ్గర ఇండిపెండెంట్ హౌస్ 45ల. అమ్మకం. ✆ 9394964999

VJA పెదపులిపాక రోడ్డు యనమలకుదురులో 96 గ॥లలో 2B/R న్యూ G+1 బిల్డింగ్ గృహప్రవేశానికి సిద్ధంగా గలది అమ్మబడును. ✆ 92471 78887.

250గ॥లలో డాబాఇల్లు 2 పోర్షన్స్ క్రింద. పైన 1 పోర్షన్ రేకులషెడ్ గజం 25వేలు మచిలీపట్నం నేషనల్ కాలేజి దగ్గర అమ్మకం ✆ 89785 42665

విజయవాడ ప్రసాదంపాడు బల్లెం వారి వీధిలో పెట్రోల్‌బంక్ దగ్గరలో 135 చ.గ.ల్లో G+2 బిల్డింగ్ ఒకొక్క ఫ్లోర్‌కి 2BHK అమ్మకం. 80740 23492.

నిడమానూరు-పోరంకి రోడ్, నిడమానూరులో (మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్టు) 235 చ.గ.లలో నిర్మించిన G+2 బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ 1BHK+కార్ పార్కింగ్, 2&3 ఫ్లోర్స్ 2BHK హౌసెస్) మొత్తం వెరసి 3300 Sft అమ్మకమునకు కలదు. 98669 11199, 98668 33383.

నెలకు 20,000/-రూ॥ అద్దె వచ్చు 102 గజాలు బిల్డింగ్ విజయవాడ ఖుద్దూస్‌నగర్‌లో అమ్మకమునకు కలదు సంప్ర: 80088 00875

విజయవాడ మాచవరం డౌన్ కాటూరి వారి వీధిలో 262 చ॥గ॥ల వెస్ట్ ఫేస్ G+1 ఇల్లు, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. ✆ 94401 77350.

పోరంకి- నిడమానూరు రోడ్డులో నారాయణపురం కాలనీ, గేటెడ్ కమ్యూనిటీలో పడమర ఫేస్‌తో ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకం. ✆ 91826 60539, 95778 99899.

VJA గవర్నర్‌పేట, పాలపర్తి వారి వీధి, D.No. 27-31-3లో 156 గ॥ G+3 బిల్డింగ్ 4 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు ✆ 9948114455

RAMAVARAPPADU

రామవరప్పాడు హైవేకి వాక్‌బుల్ డిస్టెన్స్‌లో 220 చ.గ.ల్లో గ్రౌండ్ +1st ఫ్లోరు +పెంట్‌హౌస్ గల ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మకం. ✆ 98487 12347.

GANNAVARAM

Near Gannavaram Airport & Medha Towers, Kesarapalli, SSN Colony, Villa West Face 225 Sq.Yds 2BHK. ✆ 8885502102

LAND FOR SALE

Land for Development/ outright sale for apartments only in Kankipadu Town , Just 750 meters from RTC Bus Stand, Godavarru Main Road Area: 60 Cents/2831 Sq.Yards, Call for More Details: Mr. Srikanth Hyderabad Ph: 7661977789

14 Acres Road side Vari Polam for sale at Vinnakota of Krishna Dist. 45 lacs/ Acre. Call 94409 00565

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 91335 74455

గుడివాడ మండలం కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. ✆ 93462 81147, 83676 38755.

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం 30+15 కలిపి లేక విడివిడిగా 45 ఎకరాల మంచి వ్యవసాయ పొలం NSP మేజర్ కాల్వ ఆనుకొని మొత్తం పైపులైన్లతో అమ్మబడును. ✆ 78425 99975

ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్ట్ భోగాపురం నేషనల్ హైవే ఆనుకొని 2 ఎకరాల 30 సెంట్లు అమ్మకమునకు కలదు. ✆ 63038 38351.

గుంటూరు దగ్గరలో కాటూరి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ప్రక్కన NH 16కి 450 మీ. దూరంలో 5 ఎ॥ల కమర్షియల్ పొలము నీటి వసతితో అమ్మకం. 94419 41717

PLOT FOR SALE

గన్నవరంలో పాలిటెక్నిక్ నుండి హైవేకి వెళ్లే ఉత్తరం రోడ్డులో 5 ప్లాట్‌ల తరువాత 3 సెంట్స్ అమ్మకమునకు కలదు. ✆ 73829 02887, 96404 41792

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: ✆ 85558 63999.

VJA పటమటలంక SBI ప్రక్కరోడ్డు నందు 67 X 41 కొ॥తో పడమర ఫేస్ 307 చ॥గ॥ల స్థలము అమ్మబడును. సంప్ర: 98487 14252

విజయవాడ సిటీ, బెంజిసర్కిల్ 5 మినిట్స్ జర్నిలో ★ మంచి ప్రశాంతమైన వాతావరణంలో ఈస్ట్ & వెస్ట్‌ఫేస్ రెడిటూ కన్‌స్ట్రక్షన్‌కి అనువైన 133 గజాలు ప్లాట్లు కేవలం 30 లక్షలు ఫైనల్ రేటుతో అమ్మకం. ✆ 77320 51576.

బందరురోడ్డు 6 లైన్ హైవేకి దగ్గరలో 100 Ft. ఫ్రా. రోడ్డుని ఆనుకొని CRDAప్లాట్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. గజం: కేవలం 18K మాత్రమే. ✆ 94905 14626

ఇబ్రహీంపట్నం రింగ్‌కి దగ్గరలో నిమ్రా మెడికల్ కాలేజికి Oppలో హైదరాబాద్ హైవేకి 200 మీ దూరంలో VTPS ఎంప్లాయిస్ లేఅవుట్‌కి దగ్గరలో క్యాపిటల్ అమరావతికి బైక్ మీద 10 ని.ల చేరువలో (ఐకానిక్ వంతెన మీదుగా) వున్న 2420 చ.గ.ల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94942 01245.

VJA ఆటోనగర్ 5th రోడ్, 3వ క్రాస్‌రోడ్లో క్రాంతి ట్రాన్స్‌పోర్ట్ ప్రక్కన, ప్లాట్ నెం. 208, 1000 చ.గ. స్థలం (కొ 50x 180) అమ్మకము ✆ 93921 11319

తాడిగడప 100 అ॥ రోడ్డు KMV వివాన్ దగ్గర 45x60 కొ॥తో వెస్ట్‌ఫేస్ 300 చ॥గ॥ల లేఅవుట్ ప్లాటు అమ్మకం. ✆ 93966 16555.

సింగ్‌నగర్ లూనాసెంటర్‌లో తక్షణ నిర్మాణానికి అనువైన 15 40 = 66.6 గజాల నార్త్ ఫేస్ ఖాళీస్థలం అమ్మకంనకు కలదు ✆ 93949 64999.

నందిగామ ఇళ్ల దగ్గర్లో ఓపెన్ ప్లాట్స్ గ:8 వేలు, G.కొండూరు లేఅవుట్ ప్లాట్స్ గ: 11 వేలు, విజయవాడ అంబాపురం గ: 24 వేలు మాట్లాడు కోవచ్చు. ✆ 96182 82731

Guntur Satanapally Mainroad 2000 yds P/yd: 38000/- & Vijayawada H/W, Opp. Kamineni Hospital 2900 yds P/yd: 49,000/-. ✆ 98490 55557

మచిలీపట్నం ఆటోనగర్ ప్రక్కన పోతేపల్లిలో మెయిన్‌రోడ్ ప్రక్కన రైల్వేగేటుకు దగ్గరలో తూర్పు ఉత్తరం ఫేసింగ్‌తో 440చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 90301 62444

VJA పోరంకి 40 అ. రోడ్స్ CRDA గేటెడ్ కమ్యూనిటీలో 174, 220, 330, 500గ. ప్లాట్లు చ.గ. 28,500/- స్పాట్ Reg. బ్యాంక్ లోన్‌తో ✆ 98498 65959

అమరావతి రాజధానిలో 200 అ. ORRకి దగ్గరగా మరియు హరివిల్లువారి అన్ని CRDA వెంచర్లలో 200, 300, 400 గ. డైరెక్ట్‌సేల్. ✆ 92464 73929

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీ సేల్ ✆ 95427 56666.

హరివిల్లు వారి మెగా గేటెడ్ కమ్యూనిటీ గండిగుంట, గన్నవరం, ఆగిరిపల్లి, పరిటాల, మచిలీపట్నం వెంచర్‌లలో కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 70368 25555.

విజయవాడ- అంబాపురం జగన్మాత ఇండస్ట్రీస్ ప్రక్కన R.S. No.104/2 నందు తూర్పు ఫేస్ 336 చ॥గ॥ల స్థలం అమ్మకం. సంప్ర. ✆ 79894 66969.

విజయవాడ గుణదల VMC లేఅవుట్‌నందు, ప్లాట్ నెం.254, తూర్పు ఫేస్, 40 అ॥రోడ్డు, 120 చ॥గ॥ ప్లాటు అమ్మబడును. ★ చ॥గ॥ 35,000/- ✆ 94406 61789

కంకిపాడు- ఉయ్యూరు CRDA గ ॥ 10,000,Non- CRDA గ॥ 5700/- కంచికచర్లలో గ॥ 4500, 6499, CRDA 9499/- ✆ 72073 17577.

4999 to 8999/- CRDA, బైపాస్‌కి 2KM గన్నవరం, కంకిపాడు, మల్లవల్లి, నందిగామ, నున్న కేసరపల్లి, తాడేపల్లిలో 2/3 BH విల్లాస్. ✆8374936634

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో ఫ్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. 9963077477.

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

బందరురోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్‌సైడ్ కంకిపాడు దగ్గరలో 810 చ॥గ॥ ప్లాట్ మొత్తం, లేక సగం కానీ అమ్మకం. ✆ 98483 43355.

గుంటూరు-విజయవాడ హైవేలో కాజా టోల్‌గేట్ దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. చ.గ. రూ. 19,999/- లకే బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 93944 44477.

G.కొండూరు మండలము ఆతుకూరు గ్రామం అంగన్‌వాడి కేంద్రము ప్రక్కలైను, P.No.6, 200 చ॥గ॥ స్థలము అమ్మబడును. ✆: 70131 99856, 98666 82037.

గూడవల్లిలో పడమర ఫేస్ స్థలం అమ్మకం CRDA అప్రూవ్ రావ్‌షిన్ వేణు వెంచర్‌లో 278 చ॥గ॥ స్థలం ఏలూరు రోడ్‌కి 300మీ॥ దూరంలో రేటు 15 వేలు గజం. ✆ 98661 93232.

కేసరపల్లి - మేధా IT పార్క్ సమీపంలో 2100 చ॥గ॥ లేఅవుట్ స్థలం అమ్మకం. 60 అ॥ రోడ్, IT కంపెనీలు, కమర్షియల్‌కు, ఆఫీస్‌లకు అనుకూలమైనది.
✆ 70366 62888
✆ 89780 66103

తాడిగడప LV ప్రసాద్ హాస్పిటల్ వెనుక గేట్ ప్రక్కన టీచర్స్ కాలనీలో 215 చ॥గ॥ E/F ప్లాట్ అమ్మకము. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. ✆ 99518 35086.

వణుకూరులో 200 గజాలు 12000 గజం & ఉప్పులూరులో 8000 గజం లేఅవుట్ ప్లాట్లు కలవు గజం 6500 నాన్ లేఅవుట్ ప్లాట్లు కలవు. 9908166858

VJA రామవరప్పాడు LP No. 62/2024, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్‌రిజి. ✆ 95531 29369, 97054 33765

అమరావతి ప్రతిపాదిత ఔటర్ రింగ్‌రోడ్‌కు చాలా దగ్గర గల 2 ప్లాట్లు 160 చ॥గ॥లు పరిటాల హైవే దగ్గర 350 చ॥గ॥లు పెరికెలపాడు, MIC కాలేజ్ సమీపంలో గల ప్లాట్స్ అమ్మబడును. (డైరెక్ట్) ✆ 76719 95087

మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్ దగ్గర్లో శ్రీఆదిత్య టౌన్‌షిప్‌లో, N/E కార్నర్ UDA లేఅవుట్ 368 గ.ప్లాట్ అమ్మబడును. సగం కూడా ఓకే. ✆ 95818 26633.

ఎవర్‌గ్రీన్ ఎస్టేట్స్ వారి గేటెడ్ కమ్యూనిటీ, (54 ఎ.) అన్నిరకాల కనెక్టివిటీస్, CRDA &RERA ప్లాట్స్, VJA-Hyd 6 లైన్, ORR దగ్గర. ✆ 94904 03378

గన్నవరంలోనే 400, 700 గ॥ 16999, అంపాపురం హైవే 11999 మల్లవల్లి దగ్గర 4500, 2/3 BHK 3999/- విల్లాస్ ✆ 93985 76997.

PENAMALURU

పునాదిపాడు సాయిచలపతి-2 ఉడా లేఔట్ 240 గ॥ వెస్ట్ కార్నర్, కంకిపాడు బస్టాండ్ రోడ్ సాయి బాబా ఆలయం దగ్గరలో 248 గ॥ ఈస్ట్, 123 గ॥ వెస్ట్ ప్లాట్స్ అమ్మకం. ✆ 79957 78744

RAMAVARAPPADU

VJA రామవరప్పాడులో 350 ఎకరాల మెగా గేటెడ్ కమ్యూనిటీలో INT. స్కూలు, స్టార్ హోటల్ LP నెంబర్ గల ప్లాట్స్ అమ్మకం. ✆ 70937 56789.

GANNAVARAM

గన్నవరం ఎయిర్‌పోర్ట్ 9KM రైల్వేస్టేషన్ 6 KM పరిధి, పోలవరం కాల్వ ప్రక్కన, 100 అ. రోడ్డుతో, 10, 12,15 సెం. ప్లాట్లు. సెం: 2.5ల ✆ 99636 43786.

NH-5 టోల్‌గేట్ దగ్గరలో గన్నవరంకి 4km దూరంలో పొట్టిపాడు గ్రామంలో అమృతగార్డెన్స్ నందు 234 గజముల లేఅవుట్ ప్లాట్ అమ్మకం. ✆ 88856 12593

TADEPALLI

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడిలో కొత్త బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రక్క రోడ్డులో 200, 400గ. లేఔట్ ప్లాట్లు. గజం: 25000లకే. ✆ 92907 63488

COMMERCIAL SPACE FOR SALE

Above 10,000 S.Ft. Plus House Built in 428 Sq. Y in Commercial Area Close to Bundar Rd & Pantakaluva Rd, P&T Colony-3 Suitable for Commercial Purpose. ✆ 94915 44908

తాడేపల్లి - గుంటూరు నేషనల్ హైవే ఫేసింగ్ 2500 చ.గ.ల్లో 85000 S.Ft. గల G+5 న్యూ కమర్షియల్ కాంప్లెక్స్ అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 93962 03890

LEASE/ RENT

లీజు/ అద్దెకు
విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, NH ఆనుకొని Hotel Novotel సర్వీస్ రోడ్‌లో ICICI బ్యాంక్ ప్రక్కన D.No: 54-15-9 సత్యరాజ్ కాంప్లెక్స్ నందు 1800 చ॥అ॥ అన్ని సౌకర్యాలతో వ్యాపార సంస్థలకు, ప్రత్యేకంగా హాస్పిటల్స్‌కు అనువుగా ఉన్నది.
✆ 98482 78888
90520 22862

మచిలీపట్నం ముస్తాఖాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ G/F 2BHK CCTV, Wifiతో అద్దె: 9000. ✆ 94412 50042, 98491 67170.

AGRICULTURE LANDS

విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామ పరిధిలో మంచినీరు సౌకర్యం కలిగి, పామాయిల్ తోటకు అనుకూలంగా ఉన్న 23 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమును కలదు. ✆ 70717 27777.

TO LET

TO-LET 1st Floor, Flat No. A2, 3 BHK, 3 Bath, Car Parking, Ramakrishna Towers, Prakasam Road, Vishnuvardhana Rao Street, Suryaraopet, Vijayawada. Mobile: 98488 85657.

అద్దె కొరకు
విజయవాడ, ఇస్లాంపేట, బ్రెయిన్ వీధి, కృష్ణవేణి క్లాత్ మార్కెట్ దగ్గర, డోర్ నెం. 9-62-9 మొదటి అంతస్తు హౌస్ మరియు ఆఫీసు కొరకు అద్దెకు ఇవ్వబడును.
(30 Feets x 15 Feets, 4 Rooms, Bathroom Facility and Front Balcony)
✆ 98485 98338

Individual house for rent 2bhk, 1 Bhk Penthouse for Bachelor Marutinagar, Eluru Road Vijayawada. ✆ 7799342228

HOUSE FOR RENT
6000 to 7000 sft.
(G+1) built up area in 800 square yards site with 400 square yards vacant area in Seetharamapuram, Barrister street, Opp. BJP Office for rent. Only for Hospital (Independent Consultancy Doctors)
Please Contact
8297149714
9848177638

2BHK Independent House 2nd floor for rent. Near Nalanda School, Beside Trendset Mall, Benzcircle, VJA. ✆ 99497 76210.

గాయత్రినగర్‌లో 3BHK ఫుల్లీ renovated ఫ్లాట్ 2nd ఫ్లోర్ E/F రెసిడెన్సీ/ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 98854 42812/ 93921 06328.

COMMERCIAL

HYD హైవే 1-3/18-49 1stఫ్లోర్ తుళ్ళూరువారి వీధి విద్యాధరపురములో 4200 S.Ft గల 4 పోర్షన్స్ బ్యాంకులకు కమర్షియల్స్‌కు అద్దెకు ✆ 99514 98811

గవర్నర్‌పేట గోపాలరెడ్డిరోడ్ 27-11-18, G/Fలో 2500 S.Ft ఆఫీసులకు, బ్యాంకులకు, గోడౌన్స్‌కు, స్టాక్ పాయింట్స్‌కు అద్దెకు కలవు ✆ 99514 98811.

కరీంనగర్ నడిబొడ్డున గత 30 సం॥ నుండి శ్రీ బాలాజీ మెస్ (ఆంధ్ర మీల్స్) నడుచుచున్నది లీజ్ పీరియడ్ అయిపోయినందున ఈనెల ఖాళీ అవుతుంది. ఆసక్తి గలవారు ఈక్రింది Noకి సంప్రదించగలరు: 9866022250

VJA సత్యనారాయణపురం బాబురావుమేడ సెంటర్ సమీపంలో G+3, VSR నెక్సస్ కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్, బ్యాంక్స్, స్కూల్, కాలేజీలకు అద్దెకు కలదు. ✆ 98481 34240.

గాంధీనగర్ డి-మార్ట్ ప్రక్కన అద్దెకు (27 54) 1,458 Sft; ఆఫీస్, C&F, డిస్ట్రిబ్యూటర్స్, ప్రింటింగ్ ప్రెస్ , గోడౌనులకు అనుకులం ✆ 98487 74420

42000 Sq.Ft Godown available for Rent in Telaprolu, 10 kms from Vijayawada Airport Rs: 12 Per Sq.Ft. ✆ 63013 39091.

Commercial Space for rent Governorpet, Opp Buckinghampet Post Office, Rajagopalachari Street, 1st Floor, 2200 S.Ft., 2nd Floor 2000 S.Ft., Suitable for Banks/ Corporate Office, Car parking available. Contact No. 98480 87357.

TO.LET
విద్యా సంస్థలకు, ఆఫీసులకు
12000 వేలు చ॥అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును.
దాసరి కమర్షియల్ కాంప్లెక్సు
జె.పి.రోడ్,భీమవరం-2
94408 70986
94403 56099

Salon Fully Made Up Ready To Occupy in Moghalrajpuram, Vijayawada. ✆ 90004 29220.

1,650 Sft Space (2Nos) For Shops / Office / Medical Agencies / Banks. Near Andhra Hospital Gollapudi ✆ 98491 00767.

Mahanadu-Ballemvari Road Junction 3Floors Complex Each 2300 Sq.Ft Stilt Parking Space for 9 cars, Suits for Hospital, Banks, Office etc. ✆ 95337 76699.

VJA గాంధీనగర్ స్వామివీధి, రాజ్‌యువరాజు థియేటర్ దగ్గర 1,500 S.ft & 800 S.ft గ్రౌండ్‌ఫ్లోర్ C&F గోడౌన్/షాప్స్‌కు అద్దెకు కలవు. ✆92464 72524.

బందరురోడ్‌కి 200 మీ.దూరంలో ఈడుపుగల్లు సెంటర్లో ఇండస్ట్రియల్ పవర్ 70 HP గల 3000 to 10000 Sft. షెడ్లు అద్దెకు. ✆ 97911 93789

మంగళగిరి (OPP) జనసేన ఆఫీసు హైవే ఫేసింగ్‌తో 4 ఫ్లోర్లు ఒక్కొక్క ఫ్లోరు 2000SFt E/F సెల్లార్ పార్కింగ్‌తో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు. ✆ 98485 20402.

విజయవాడ రాయనపాడులో RCC బిల్డింగ్ G+1 3000 + 3000SFT 60KV కరెంట్ గూడ్స్ లిఫ్ట్, 40అడుగుల రోడ్డుతో అద్దెకు కలదు ✆ 9346477774

VJA ఆటోనగర్ 100 ఫీట్‌రోడ్డు కనకదుర్గ ఫైనాన్స్‌ఎదురుగా (G+1) బిల్డింగ్ 13,000 Sft. లోడింగు, అన్‌లోడింగ్ వీలుగా గోడౌన్ అద్దెకు . ✆ 84312 51822.

విజయవాడ గురునానక్‌కాలనీలో స్టార్‌బక్స్‌కి ఎదురుగా SBHకాలనీలో (ప్లాట్ నెం. 22) 3,000 చ.అ.లు విస్తీర్ణం ఉన్నబిల్డింగ్ ఆఫీసులకు/ బ్యాంకులకు కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 9848121859.

పటమట వినాయక టెంపుల్ స్ట్రీట్‌నందు 1000 Sft. మరియు 20,000 Sft Rent/ Leaseకి ఇవ్వబడును. Ph No. 88977 46847.

WANTED

సూర్యారావుపేట పరిధిలో హాస్టల్ కొరకు బిల్డింగ్ కావలెను ఇవ్వదలచినవారు సంప్రదించగలరు ✆ 78428 40344

SECOND SALE

20 అ॥ల పాత షిప్పింగ్ కంటైనర్లు- 3 Nos ఆఫీస్ / గోడౌన్‌లకు అనువైనవి మంచి కండీషన్‌తో విజయవాడలో అమ్మకం. ✆ 94850 59999.

JOBS

విజయవాడ MRF షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్ మరియు అకౌంటెంట్ కావలెను. సంప్రదించండి. సెల్: 98666 99991.

విజయవాడలోని ప్రముఖ పౌల్ట్రీ సంస్థలో పనిచేయుటకు మైక్రో బయాలజీ (పౌల్ట్రీ రంగంలో) చేసిన మైక్రో బయాలజిస్ట్ కావలెను. Qly: M.Sc., మైక్రో బయాలజీ, Exp. కనీసం 3 సం॥ అనుభవం. ఈ క్రింద తెలిపిన వాట్సాప్ నెంబర్‌కు అప్‌డేటెడ్ బయోడేటా పంపగలరు. 94908 42889.

హోల్‌సేల్ బట్టల షాపులో Tally బిల్లింగ్‌కు జీతం: 15K & లైన్ ట్రావెలింగ్ సేల్స్‌మెన్ జీతం: 30K కావలెను. సంప్ర: బీసెంట్ రోడ్డు, LIC ఆఫీస్ దగ్గర, VJA. ✆ 90307 81287

VJA ప్రముఖ కంపెనీలో సిస్టమ్ వర్క్‌లో అనుభవం గల ఆఫీస్ సూపర్‌వైజర్, Sr. సివిల్ ఇంజనీర్, Sr. మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ✆ 94948 88106.

సోలార్ కంపెనీలో పనిచేయుటకు విజయవాడ & గుంటూరు పరిధిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టెక్నీషియన్స్ కావలెను. పెట్రోల్ అలవెన్స్+ ఇన్సెంటివ్స్ కలవు. టూవీలర్ ఉండవలెను ✆ 7793933878

Teachers for 6 to 10th Telugu, Hindi, English & Social, Study Hours, Spoken English, Computer faculty, Art Craft & Drawing Teachers. ✆ 8074528582.

Wanted Female Telecallers qualification any degree age limit: 25 to 45 years. Salary 10,000/- to 12000/- Working Location Master Minds College, Vijayawada. Contact Cell: 89781 80832.

Wanted Service Field Executive Qly: Inter & above, EXP: 1Year+, Location at Arugolanu, ✆ 90103 90009. Hanuman Junction.

Urgent Requirement QC In-Charge, QC Technicians, Operations Manager, Site Supervisors for concrete Batching Units in Amaravati. Coordinate with MNC Clients for Prestigious projects.Sal: Industry Standards Q:Graduation, Diploma in Civil. ✆ 91601 10560.

Required Telecaller & Marketing Executive. Exp. 0-2 Yrs. Loc: Vijayawada. Qul: Any Degree. ✆ 91103 23437, 70755 91661.

Crown Technology : Required persons M/F. Any Degree, B.Tech, Ai, AutoCAD, HR, QC, Sal 20-30k (Hyd). ✆ 95738 84429, 93467 98460

WANTED PRINCIPAL IDPS Defence Academy, Bapatla. Must have Defence Academy Experience Fluent in English & Telugu, Strong Knowledge of NDA, Indian Airforce, Navy & Army. ✆ 96033 10994.

Hardware and Network Engineers - Should Have Knowledge in Printer Installations and Network Sharing, Preferred Bank AMC Engineers. Con: 92464 75192, 90320 41574. mail: klcps2@gmail.com

Leading Animal Health Care product manufacturer & Exporter looking for 1) Sr. Executive Accounts payables, Qual: MBA Finance or B.Com Exp. 4 to 5 Yrs in Mfg Industry 2) Sr. Executive HR for payroll and statutory exp. 4 to 5 Yrs in Mfg Industry. Contact: 74168 28666.

MORE CLASSIFIEDS ON PAGES 12

(c) eenadu

తిరువూరు
• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కొండపల్లి: 8008574656, జి.కొండూరు: 9063144762

? కొండపల్లి పంచాయతీ రోడ్డులో చెత్త తరలించే వాహనాలు రావడం లేదు. సిబ్బందిని ప్రశ్నిస్తే ఆరు పంపుల కూడలి వద్దకు వెళ్లి వేయాలని చెబుతున్నారు. - బాజీ, స్థానికుడు
✔ ఆ రహదారి నుంచి చెత్త తరలించే వాహనాలు వస్తాయి. చెత్తను సేకరించాలని సిబ్బందికి సూచిస్తాం. - శ్రీను, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు - న్యూస్‌టుడే, కొండపల్లి
? స్థానిక మీసీ బాలికల వసతి గృహం సమీపంలో కాలువలో మురుగు నిలిచి దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నాం. - పి.రవికుమార్, గ్రామస్థుడు
✔ సమస్య తెలిసింది. సిబ్బందితో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి దోమల నివారణ చేపడతాం. - బసవలింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

◆ ఆత్కూరు గ్రామంలో హిందూ శ్మశాన వాటికలో పంచాయతీ బోరు మరమ్మతులకు గురై కర్మకాండలకు నీటి సరఫరా లేక అవస్థలు పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను ఈ నెల 7వ తేదీన 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ప్రచురించగా కార్యదర్శి స్పందించారు. సిబ్బందితో బోరు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా పునరుద్ధరించారు.

◆ పట్టణంలోని 13వ వార్డులోని మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని స్థానికుడు ప్రకాశ్‌రావు మేమున్నాం మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదుపై శానిటరీ అధికారులు స్పందించారు. కార్మికులను పంపి వ్యర్థాలు తీయించారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు, తిరువూరు టౌన్

బాలికల విద్యకు ప్రోత్సాహం

కొండపల్లి, న్యూస్‌టుడే: బాలికల విద్యను ప్రభుత్వం ఎంతోగానో ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అన్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొండపల్లి బాలికోన్నత పాఠశాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అవసరమైన వసతుల గురించి ఉపాధ్యాయులు ఆయనకు వివరించారు. అసంపూర్తిగా ఉన్న సౌకర్యాలతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అత్యధిక మంది బాలికలు కలిగిన పాఠశాలకు వసతుల కల్పన విషయంలో ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పురపాలిక అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులకు వసతుల విషయమై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఛైర్పర్సన్ చిట్టిబాబు, జనసేన నాయకులు రామ్మోహనరావు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించేందుకు కృషి

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయాన్ని నూజివీడు రోడ్‌లో గల నూతన ప్రాంగణంలో ఆ బ్యాంకు జనరల్ మేనేజరు సీఎస్ భాస్కర్, ఎంపీ తిలక్‌లు శనివారం ప్రారంభించారు. వినియోగదారులకు మెరుగైన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు నూతన ప్రాంగణానికి మార్పినట్లు పేర్కొన్నారు. బ్రాంచ్ మేనేజర్ సుధీర్ బాబు, స్థానికులు రాయల జనపేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలియజేయండి

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌లో 2025 ఏడాదికి గాను ఈ పంట నమోదు చేసుకున్న రైతుల ముసాయిదా జాబితాను ఈ నెల 14 నుంచి 17 వరకు రైతు సేవాకేంద్రాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు మండల వ్యవసాయాధికారి సూరిబాబు శనివారం తెలిపారు. అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

పూత ఆలస్యం.. రైతు నైరాశ్యం

అధిక వర్షాల దెబ్బతో ఇబ్బందులు

మైలవరం, న్యూస్‌టుడే: అధిక వర్షాలు మామిడి పూతల్ని దెబ్బతీశాయి. ముందస్తుగా పూతలొచ్చే తోటల్లోనూ, ఇప్పటికే పిందె దశకు రావాల్సి ఉన్నా, ఆరకొరగా కన్పిస్తున్నాయి. సగానికి పైగా తోటల్లో కనీసం చూద్దామంటే మొగ్గలు కూడా కనిపించడం లేదు. అసలే మామిడితో నష్టాల బాట పడుతున్న రైతులకు, ఆదిలోనే పూతల ఆలస్యం నైరాశ్యాన్ని నింపుతోంది.

నామమాత్రమే.. పిందెలు..

నియోజకవర్గంలోని మైలవరం, రెడ్డిగూడెం, జి.కొండూరు మండలాల్లోనే మామిడి అధికంగా సాగవుతోంది. సుమారు 20 వేల ఎకరాలకు పైగా సాగవుతుండగా, అందులో రెడ్డిగూడెం మండలంలో ప్రతి ఏటా ముందస్తుగా కాయలు మార్కెట్‌కు వస్తాయి. కానీ ఈ ఏడాది అందుకు భిన్నంగా అక్కడ సైతం ఇంకా పిందె కట్టుకు నోచడంలేదు. అక్కడక్కడ తోటల్లోనే పిందెలున్నాయని రైతులు చెబుతున్నారు. మిగతా రెండు మండలాల్లో అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. దాంతో ఇప్పటికే పావలవంతు తోటల్లోనూ పూర్తిస్థాయిలో పూతలేదని చెబుతున్నారు. రెడ్డిగూడెం మండలంలోని పలు మెరక ప్రాంతాల్లో చిన్న పరిమాణంలో పిందెకట్టు కన్పిస్తోందని అంటున్నారు.

పలచగా పూతలొచ్చిన మామిడి చెట్టు

నామమాత్రంగా పూతలున్నాయి.

తేమ శాతం అధికమై..

సాధారణంగా అక్టోబరు నుంచే పూతలు మొదలయ్యే తోటల్లోనూ ఆలస్యమయ్యాయి. రెండు నెలల పాటు ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలతో తేమశాతం అధికమై పూతల

మూడు దఫాలుగా పిచికారీ

తోటల్లో పూతల కోసం ఇప్పటికే రైతులు మూణ్నాలుగు సార్లు రసాయన మందులను పిచికారీ చేశారు. అందుకు ఎకరానికి సుమారు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. అయినా ఆశించిన స్థాయిలో పూతలేదని, ప్రస్తుతం మంచు పడుతున్న నేపథ్యంలో తేమ మరింత పెరుగుతుందని కలవరపడుతున్నారు. అదే జరిగితే పూతంతా బూజు పడుతుందని, కాయగా మారే అవకాశాలు తక్కువగా ఉంటాయని ఆందోళన చెందుతున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: నరుకుళ్లపాడు, అన్నేరావుపేట పంచాయతీల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ జి.సుశీలాదేవి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటుచేసే కేంద్రాల్లో రైతులు ధాన్యం అమ్ముకుని మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్డిగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, నరుకుళ్లపాడు సర్పంచి ఎన్.అప్పిరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు వేములపాటి రెడ్డి, ఆర్‌ఐ జి.పుల్లయ్య, వీఆర్వోలు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

రైతులు నేరుగా అమ్ముకోవచ్చు

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఈనెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రారంభించనున్నట్లు ఏఎంసీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. రైతులు పత్తిని మార్కెట్ యార్డ్‌లో నేరుగా అమ్ముకోవచ్చని సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కొదూరు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలోని కొదూరు పీఏసీఎస్‌లో సహాయకుడైన కర్నాటి రామిరెడ్డి అనారోగ్యంతో చనిపోగా సహకార సంఘం నుంచి వసూలైన రూ.10వేలను మట్టి ఖర్చుల కోసం అతని కుటుంబ సభ్యులకు శనివారం అందజేసినట్లు సంఘం అధ్యక్షుడు వై.కృష్ణారావు తెలిపారు. సీఈవో జి.జమలారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సీఐఐ సదస్సు దోహదం

గంపలగూడెం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. విశాఖలో జరుగుతున్న సదస్సులో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూస్‌టుడేతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పడానికి విశాఖ సదస్సు నిదర్శనమన్నారు.

మంత్రి నాదెండ్ల మనోహర్‌తో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

ఆలయంలో విశేష పూజలు

తిరువూరు, న్యూస్‌టుడే: పాత తిరువూరులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటాచలస్వామి ఆలయంలో శనివారం ఆర్జకులు డి.వేణుగోపాలకృష్ణమాచార్యులు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం దేవతామూర్తుల మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకాలు పుష్పాలతో అలంకరణ చేయగా భక్తులు దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

ఆదర్శప్రాయుడు బిర్సా ముండా

జి.కొండూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమర యోధుడు ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా జయంతిని చెవుటూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన త్యాగాన్ని, ధైర్య సాహసాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. హెచ్‌ఎం ఎ రమాదేవి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, వాసు, కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరులో.. బిర్సా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఊటుకూరు, పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయంలో ప్రిన్సిపల్ సీహెచ్.కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు బిర్సా చిత్రపటానికి నివాళులర్పించారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో టి.సరస్వతి ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగులు బిర్సా ముండా చిత్రపటానికి నివా

గంపలగూడెంలో మండల పరిషత్ అధికారులు, ఉద్యోగులు

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: సైబర్, డిజిటల్ అరెస్టు మోసాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా అప్రమత్తంగా ఉండాలని తిరువూరు ఎస్సై కె. సత్యనారాయణ సూచించారు. తిరువూరు మండలం ముష్టికుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలపై శనివారం అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైనపుడు హెల్ప్‌లైన్ నంబరు 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. బాలికలు కూడా మంచి, చెడు స్పర్శపై అవగాహనతో ఉండాలన్నారు. బాలికలతో అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తిస్తే పోక్సో కేసులు నమోదు చేస్తామన్నారు. ఏఎస్సై వై.సీతామహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరు: ముష్టికుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో..

చరవాణికి బానిస కావద్దు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: చరవాణికి బానిసలై విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని ట్రైనీ ఎస్సై ఉమామహేశ్వర రెడ్డి అన్నారు. శనివారం స్థానిక వికాస్ టెక్నో పాఠశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన సైబర్ నేరాల నివారణ గురించి వివరించారు. వికాస్ విద్యాసంస్థల డైరెక్టర్ నరెడ్ల వేమన కుమారి, ప్రిన్సిపల్ గోపి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఛార్జి చెన్నకేశవ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రతిభాపాటవ పోటీలు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో శనివారం స్థానిక లిటిల్ స్టార్ పాఠశాలలో జరిగిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో పి.వి.ఎస్ మణికంఠ (9వ), ఈ లోహిత (8వ), ఎస్ రేణుశ్రీ 8వ తరగతుల విద్యార్థులు ప్రతిభ చూపి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ వైవీ నరసింహారావు, ప్రిన్సిపల్ కె సరోజ కుమారి బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కే పర్వీన్ సుల్తానా, జి కళ్యాణి, జి కృష్ణారావు, ఆర్ రాధ పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ కె సరోజ కుమారి, ఉపాధ్యాయులు

శ్రీనివాసా.. పాహిమాం

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెనుగొలను సమీప మెట్టగుట్టలోని గజలక్ష్మీ సమేత శేషాచల శ్రీనివాసస్వామి ఆలయంలో మూలవిరాట్‌ను శనివారం ప్రధానార్చకులు శ్యామ్‌సుందరశ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో శోభాయమానంగా అలంకరించారు. వివిధ గ్రామాల భక్తులు దర్శించుకుని పాల పొంగళ్లతో మొక్కులు చెల్లించారు. గుడి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వెంకట్రావు, సభ్యులు పాల్గొన్నారు.

మెట్టగుట్టలో పూజలందుకున్న శ్రీనివాసస్వామి

శ్మశానవాటిక అభివృద్ధికి చర్యలు

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: మూలపాడు ఎస్సీ శ్మశాన వాటిక అభివృద్ధికి దశలవారీగా చర్యలు తీసుకోనున్నట్లు పంచాయతీరాజ్‌శాఖ డీఈ వెంకన్న తెలిపారు. ఆయన ఏఈ సాంబశివరావుతో కలిసి శనివారం మూలపాడు శ్మశానవాటికను పరిశీలించారు. అనంతరం వాటిక అభివృద్ధి కమిటీతో మాట్లాడుతూ.. నాలుగు ప్రభుత్వశాఖల నిధులతో పాటు దాతల సహకారంతో శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించేందుకు అంచనాలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఉపాధిహామీ నిధులతో శ్మశానవాటికను మెరక చేయడంతో పాటు ప్రహరీ, రెండు గదులు నిర్మిస్తామన్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో బోరు పంపు, స్నానాలు చేయడానికి పంపుల ఏర్పాటుకు అంచనాలు వేస్తామన్నారు. మిగిలిన పనులు కలెక్టరు ప్రత్యేక అభివృద్ధి గ్రాంటు నుంచి మంజూరు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో శ్మశాన అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చింతపల్లి దాస్, సభ్యులు రమేష్, ఇస్సాక్ పాల్గొన్నారు.

శ్మశానవాటికను పరిశీలిస్తున్న డీఈ వెంకన్న, ఏఈ సాంబశివరావులు

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య అన్నారు. శుక్రవారం విస్సన్నపేట యూటీఎఫ్ కార్యాలయంలో విస్సన్నపేట మండల శాఖ నూతన కౌన్సిల్ ఎన్నిక జరిగింది. సంఘం అధ్యక్షుడిగా చాట్ల చంటిబాబు, ప్రధాన కార్యదర్శిగా ఆకుల మురళి, గౌరవ అధ్యక్షుడిగా బి.వి. రామారావు, సహాధ్యక్షులుగా ఈ.నాగేశ్వరరావు, ఎన్.అనురాధ, కోశాధికారిగా కె.రాజశేఖర్, జిల్లా కౌన్సిలర్లుగా పి.రామకృష్ణా రెడ్డి, కట్టా.రవిబాబు, కె.చైతన్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, ఏలూరు జిల్లా కార్యదర్శి పి.వీరకోటి, నాయకులు కె రంగా, వి వెంకటేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సుందరయ్య

అన్నదాతలూ..సందేహాలు తీర్చుకోండి

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో మాధురి

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : తిరువూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో మాధురి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్ల విషయంలో సందేహాలుంటే సంబంధిత అధికారులతో మాట్లాడాలన్నారు. అనంతరం బైపాస్ రోడ్డులో రిలయన్స్ పెట్రోల్ బంకులోని భద్రతా ప్రమాణాలు, ఇంధన కొలత, నాణ్యత, ధరల ప్రదర్శన, బిల్లు చెల్లింపుల విధానాలను పరిశీలించారు. తదుపరి శ్రీ వేంకటేశ్వర పిక్చర్ ప్యాలస్‌ను తనిఖీ చేశారు. రెవెన్యూ అధికారులు ఆమె వెంట ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
వెల్వడం శాఖ, ఫోన్ : 88866 44178
బంగారు నగల వేలం ప్రకటన
ఈ దిగువ పేర్కొన్న ఖాతాదారులు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి గడువు తీరిననూ, నోటీసులు పంపిననూ ఋణము తీర్చనందువలన ది 01-12-2025 సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలం పాటలో పాల్గొనదలచినవారు పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్చుటకు గాని, నిలుపుటకు గాని, రద్దు పరచుటకు గాని బ్రాంచి మేనేజరుకు సర్వాధికారములు కలవు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరనియెడల ఈ క్రింది తెలుపబడిన వారిపై కోర్టు ద్వారా చర్య తీసుకొనబడును.

క్రమ సంఖ్య	ఖాతా నెంబరు	పేరు / చిరునామా	మొత్తం బరువు గ్రాముల్లో
1)	50060307734	నల్లమోతు లక్ష్మి, W/o. నాగరాజు వెల్వడం, మైలవరం (మం.)	15.5

సం/- బ్రాంచ్ మేనేజర్
తేది: 16-11-2025 ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, వెల్వడం శాఖ

నెమలి కృష్ణాలయానికి విరాళం

నెమలి (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి దేవస్థానానికి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణానికి చెందిన కె.నగేష్, రాధ దంపతులు శనివారం రూ.50,121 విరాళం అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సంధ్య తెలిపారు. తమ విరాళాన్ని ఆలయంలోని గోవుల గ్రాసం కోసం వినియోగించాలని కోరినట్లు చెప్పారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టును దర్శించుకున్న దాతలకు ఆలయ అధికారులు ప్రసాదాలు, చిత్రపటం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

దాతలకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న సహాయ కమిషనర్ సంధ్య

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

మైలవరం, న్యూస్‌టుడే: కళాశాల స్థాయిలోనే ఇంటర్న్‌షిప్ ద్వారా ఇస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ఇన్‌ఛార్జి డీఐఈవో ఎస్.సరళ కుమారి పేర్కొన్నారు. కళాశాలలో వృత్తివిద్యా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు పలు గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్న ఇంటర్న్‌షిప్ శిక్షణను శనివారం ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ వ్యవహారాలు, కార్యకలాపాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రంథాలయాధికారి హైమావతి, ఒకేషనల్ సిబ్బంది రాధాకృష్ణ, నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఇన్‌ఛార్జి డీఐఈవో సరళ కుమారి

యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

మైలవరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడుల సాధనకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గడిచిన 18 నెలల్లో సుమారు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల సాధనకు కృషి చేసినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇల్లా రవి, కళాశాల దాత హనిమిరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు. జాబ్‌మేళాలో 157 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. మరో 48 మంది తదుపరి ముఖాముఖీలకు ఎంపికైనట్లు చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

బహిరంగ ప్రకటన
నా క్లయింటు అయిన తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, గాంధీనగర్, ధర్నాచౌక్, ఇందిరా పార్క్ దగ్గర పార్క్‌వ్యూ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 305 కాపురస్తురాలు సొంగా శాంతిభూషణ్ గారి భార్య పరసా జ్యోతి గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు దాఖలా అస్తిని నాక్లయింటు ది. 28-02-2015వ తేదీన ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రారు వారి కార్యాలయములో విక్రయ దస్తావేజు నెం. 1118/2015గా రిజిస్టర్ చేయించుకొన్న మూలకంగా ఆస్తిని పొందియున్నారు. ఇందుతోపాటు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు నెం. 3165/2004, 4707/2003ను పొంది, సదరు షెడ్యూలాస్తిని ఆమె సంపూర్ణ స్వాధీన అనుభవ హక్కు భుక్తములో అనుభవించుచున్నంతలో, ఒరిజినల్ డాక్యుమెంట్లను తీసుకొని ది. 10-11-2025న తన షెడ్యూలాస్తి స్థలాన్ని చూచుకొనుటకు వెళ్లి, అక్కడి నుండి మరల తిరిగి ఇబ్రహీంపట్నం బస్టాండ్ సెంటర్లోని జిరాక్సునందు డాక్యుమెంట్లను జిరాక్సు తీయించుటకు ప్రయత్నించగా సదరు ఒరిజినల్ విక్రయ దస్తావేజు మరియు లింకు డాక్యుమెంట్లు కనపడలేదు. ఎంతవెదికినా, దారిలో విచారించినా ఈరోజు వరకు దొరకలేదు.
కావున నా క్లయింటు తరపున ఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా.. ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెంబరు 1118/2015, తేది: 28-02-2015 మరియు ఇందుకు సంబంధించిన లింకు డాక్యుమెంట్ నెంబర్లు 3165/2004, 4707/2003లు ఎవరికైననూ దొరికిన యెడల దిగువ అడ్రసులకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను. అటులగాక సదరు దస్తావేజులపై ఎటువంటి లావాదేవీలు జరిపినగాని అవి అన్నియు నా క్లయింటును బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూలు: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రారు వారి యిలాకా, ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఇబ్రహీంపట్నం గ్రామ ఆర్.యస్. నెం. 81/1రు దాఖలా, పైవిధముగా మాకు సంక్రమించి, మా స్వాధీన హక్కు భుక్తములలో యుండియున్న చ.గ. 1113.2లులో పడమర భాగం చ.గ. 556.6లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. తూర్పు: తాడికొండ రోజ మహేశ్వరి వగైరాల తాలూకు ఆస్తి హద్దు - అ. 90.0లు, దక్షిణం: రోడ్డు అ॥ 53.5లు, పడమర: యద్దనపూడి జయకర్ గారి స్థలం హద్దు - అ. 90.0లు, ఉత్తరం: కొడాలి లింగయ్య వగైరా స్థలం హద్దు - అ. 53.9లు. యీ నాలుగు హద్దులు మధ్య చ.గ. 556.6లు లేక చ.మీ. 465.38ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మాత్రం.
నా క్లయింటు అడ్రస్: పరసా జ్యోతి, భర్త: సొంగా శాంతి భూషణ్ 1-2-608/80/305. పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్స్, ఇందిరా పార్క్, లోయర్ ట్యాంక్ బండ్, గాంధీ నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం, సెల్ నెం: 91773 19965
ఇట్లు: వనమా రవిబాబు, న్యాయవాది
గాంధీనగర్, విజయవాడ, సెల్ నెం: 98481 65946.

ఇరుముడి ప్రియనే.. శరణం అయ్యప్ప

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రాఘవాపురం పద్దమ్మతల్లి దేవాలయంలో శనివారం అయ్యప్పస్వామి దీక్షాధారుల ఇరుముడుల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. కాళంగి వెంకట కృష్ణ గురుస్వామి ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులు కట్టారు. 44 మంది దీక్షాధారులు శబరిమలలో స్వామిని దర్శించుకునేందుకు బస్సులో తరలివెళ్లారు. ఈ సందర్భంగా దేవాలయం వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఆలయంలో ఇరుముడి కట్టించుకుంటున్న దీక్షాధారులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మైలవరం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రతపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించారు. శివహరి ప్రసాద్, ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: తిరువూరు డివిజన్ అభివృద్ధి అధికారిణి ఏ వెంకటరమణ రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల్లో వ్యక్తిగత పరిశుభ్రత-సమాజ పరిశుభ్రతపై విద్యార్థులకు వివరించారు. ఎంపీడీవో టి.కె.వి.రమణ, హెచ్‌ఎం ధర్మశీల పాల్గొన్నారు.

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లమందలలో ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, పోలిశెట్టిపాడులో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వి.మునియ్య, సర్పంచి బి.చిట్టిబాబు, రామచంద్రాపురంలో తెదేపా మండల మాజీ అధ్యక్షుడు జి.కృష్ణారెడ్డి ఆయా గ్రామాల్లో సచివాలయాల ఉద్యోగులు, అంగన్‌వాడీలు ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వచ్ఛ కార్యక్రమాలపై ప్రతిజ్ఞ, ప్రదర్శనలు చేశారు.

వినగడప(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని వినగడపలో శనివారం ఎంపీడీవో టి.సరస్వతి ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

కొండపల్లి, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని ఎన్టీటీపీఎస్ ముఖ్య ఇంజినీర్ శివ రామాంజనేయులు అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని సంస్థ ఆధ్వర్యంలో డీఏవీ పాఠశాలలో నిర్వహించారు.

మైలవరం: అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

గంపలగూడెం: వినగడపలో అధికారులు విద్యార్థుల ప్రదర్శన

రెడ్డిగూడెం: సూచనలిస్తున్న వెంకటరమణ

పుస్తక పఠనం ఎంతో మేలు

మైలవరం, న్యూస్‌టుడే: పుస్తకాలను చదవడం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని సంపాదించవచ్చని ఎంఈఓ ఎల్.బాలు సూచించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

గంపలగూడెంలో కథలు రాస్తున్న చిన్నారులు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని గంపలగూడెం, పెనుగొలను గ్రంథాలయాల్లో శనివారం పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. గంపలగూడెంలో విద్యార్థులకు కథలు, చేతిరాత పోటీలు పెట్టారు. ఎంఈవో నరసింహారావు గ్రంథాలయ నిర్వాహకులు వి.జ్యోత్స్నయి, టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: జ్ఞాన సముపార్జనకు ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాధికారిణి విజయకృష్ణ సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన చేపట్టారు.

22వ వర్ధంతి | 11 వ వర్ధంతి

మరణం :16-11-2004
కీ॥శే॥ కామ్రేడ్ బుద్ధి వెంకట రామయ్య గారు

మంచితనం, మానవత్వంతో జీవించారు. ప్రేమానురాగాలతో మమ్ములను పెంచారు. మీ మృతి మాకు తీరని లోటు, మీ ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ, అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాము.

జననం :1920 మరణం : 09-06-2014
బుద్ధి వెంకట సుబ్బమ్మ
W/o కీ॥శే॥ కామ్రేడ్ బుద్ధి వెంకటరామయ్యగారు

ఇట్లు
కూతుళ్ళు, అల్లుళ్ళు, మనవళ్ళు, మనవరాళ్ళు, ముని మనవలు, ముని మనవరాళ్ళు

నందిగామ

● నందిగామ ● జగ్గయ్యపేట

మురుగు పోదు.. సమస్య తీరదు

వత్సవాయి మండలం డబ్బాకుపల్లిలో మురుగు కాలువల్లో పూడిక నెలకుని మురుగు ముందుకు సాగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చీకటి పడితే దోమలు ఇళ్లల్లోకి దూరి కుట్టి బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి.. కాలువల్లో పూడిక తొలగించే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - వత్సవాయి, న్యూస్‌టుడే

ఉద్యోగులకు సమయపాలన తప్పనిసరి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని మాగల్లు గ్రామ సచివాలయాన్ని శనివారం ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల బయోమెట్రిక్ హాజరు నమోదు పరిశీలించారు. ఉద్యోగులు చేయాల్సిన సర్వేపై సమీక్షించారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. మాగల్లు అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, చిన్నారుల హాజరుపట్టీ, పరిసరాల పరిశుభ్రత, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారాన్ని తనిఖీ చేశారు. మరుగుదొడ్ల పరిశుభ్రత పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రవి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

పెద్దాపురంలో జయంతి వెళ్లే రహదారిలో మురుగు పారడం లేదని 'మేమున్నాం..మీకు తోడుగా..' ద్వారా పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులను పంపి కాలువలో వ్యర్థాలు తొలగింపజేశారు. ★ జుజ్జూరు పాత బీసీకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని బి.వీరబాబు పంచాయతీ కార్యదర్శి మీర్జావలి దృష్టికి తెచ్చారు. ఆయన మరమ్మతులు చేయించి దీపాలు వెలిగేలా చేశారు. -వీరులపాడు, న్యూస్‌టుడే

☛ చందర్లపాడులో రెడ్డి బజారు బొబ్బిళ్లపాడు రోడ్డులో రెండేసి చొప్పున, పడమర బజారులో మూడు వీధి దీపాలు వెలగడం లేదని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి సాయిరాంకు స్థానికులు సూచించారు. ఆయన స్పందించి దీపాలను ఏర్పాటు చేయించారు. ★ స్థానిక రెడ్డి బజారు, ఎస్సీ కాలనీ, ఉర్దూచెరువులోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు పూడుకుపోయని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కాలువలను పూడిక తీయించారు. -చందర్లపాడు, న్యూస్‌టుడే

హద్దు మీరిన ఆక్రమణదారులు

బస్సుషెల్టర్ కూల్చివేసి.. దుకాణ సముదాయ నిర్మాణానికి యత్నం

కలెక్టర్ ఆదేశాలతో అడ్డుకున్న అధికారులు

బస్‌షెల్టర్ స్థానంలో నిర్మిస్తున్న దుకాణ సముదాయం

కీసర (కంచికచర్ల), న్యూస్‌టుడే: అధికారుల నిర్లక్ష్యం కారణంగా జాతీయ రహదారి ఆక్రమణకు గురవుతుండటంతో స్థానికులు విస్తుపోతున్నారు. కీసర వస్త్ర టోల్ ప్లాజా సమీపంలో 2004లో జాతీయ రహదారుల శాఖ అధికారులు రెండు బస్ షెల్టర్లు నిర్మించారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారిలో ఉన్న బస్ షెల్టరును ప్రైవేటు వ్యక్తులు వినియోగించుకుంటున్నారు. టోల్‌ప్లాజా జంక్షన్ వద్ద రహదారి ఆక్రమణలకు గురై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా హైవే అధికారులు పట్టించుకోవడం లేదు.

★ హైవే అధికారుల నిర్లక్ష్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకున్న స్థానికంగా ఉన్న కొందరు నేతలు, బస్ షెల్టరు పక్కనే ఉన్న ఆలయానికి ఆదాయం కోసమనే సాకుతో వాణిజ్య దుకాణ సముదాయాన్ని నిర్మించేందుకు సిద్ధమయ్యారు. గత నెల 29న బస్ షెల్టరును కూల్చివేస్తుండగా హైవే అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.

ప్రేక్షకపాత్ర వహించిన పోలీసులు

పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, కూల్చివేత వెనుక నాయకుల పాత్ర ఉండటంతో మిన్నకున్నారు. దీంతో బస్ షెల్టరు కూల్చివేసి, అక్కడ దుకాణ సముదాయ నిర్మాణం ప్రారంభించారు. ఘటనపై హైవే ఉన్నతాధికారులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా.. ఆయన స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీంతో కలిసిన పోలీస్, రెవెన్యూ అధికారులు దుకాణ సముదాయ నిర్మాణాన్ని నిలిపివేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆక్రమణలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ, న్యూస్‌టుడే : ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం స్థానిక తన నివాసంలో మైనార్టీ సెల్ నాయకులతో కలిసి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఇమామ్‌లు, మౌజమ్‌ల గౌరవ వేతనాలకు రూ.90 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. తెదేపా మైనార్టీ విభాగం నాయకులు షేక్ ఖాజా, ఇమాంజాని, సైదా, రబ్బాని పాల్గొన్నారు.

ఆలయ పాలకవర్గ ప్రమాణస్వీకారం

ఆలయంలో ఛైర్మన్ వెంకన్న, కమిటీ సభ్యులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ సీతా రామాంజనేయస్వామి దేవాలయ నూతన పాలకవర్గ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాలయ ఛైర్మన్ మాకాసాని వెంకటేశ్వరరావు (వెంకన్న గురుస్వామి), సభ్యులుగా దివి వెంకట రత్నమాచార్యులు, దివి సీతారామాచార్యులు, కాసర్ల ఏడుకొండలు, కేతేపల్లి ప్రతిమ, మేకపోతుల శ్రీలక్ష్మి, జద్దు నాగ దుర్గాభవాని, మనబోతుల తేజ, అన్నవరపు నాగజ్యోతి, కొమరగిరి వెంకటరావమ్మతో దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ పవన్ కల్యాణ్, ఈవో నరసింహమూర్తి ప్రమాణం చేయించారు. నూతన కమిటీ సభ్యులను ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఘనంగా సన్మానించారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు వెంకన్నను ఘనంగా సత్కరించారు. తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ ఏచూరి రత్నకుమారి, తెదేపా నాయకులు శర్మ శ్రీనివాసరావు, మనబోతుల శ్రీరామ్, గోపు పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి జెన్నర్, అమ్మినేని జ్వాలాప్రసాద్, సీతారామయ్య పాల్గొన్నారు.

నిర్వహణ లేక నిరుపయోగంగా..

వృథాగా ఆటోలు, రిక్షా

మండలంలోని లింగాలపాడులో చెత్త తరలించడానికి ఇచ్చిన ఈ-ఆటోలు, రిక్షాలు మూలన చేరాయి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా గతంలో పంచాయతీలో చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించడానికి వీటిని ఇచ్చారు. నిర్వహణ లేక ఇలా వృథాగా మారాయి. వాహనాలకు మరమ్మతులు చేయించి వినియోగించాలని ప్రజలు కోరుతున్నారు. -నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

రూ.1.68 కోట్ల వినియోగానికి కౌన్సిల్ ఆమోదం

సమావేశంలో ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి, కమిషనర్ లోవరాజు, కౌన్సిలర్లు

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ పాత బస్టాండు బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి మంజూరైన టైడ్ నిధులు రూ.కోటి, అన్‌టైడ్ నిధులు రూ.68 లక్షలు ఖర్చు పెట్టడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆరో వార్డు కౌన్సిలర్ యాకూబ్ అలీ మాట్లాడుతూ నందిగామకు కృష్ణానది నీటిని తెచ్చే తాగునీటి పైపులైన్ విస్తరణ పనులు జాప్యం అవుతున్నాయని, మునేరు వరదకు తాగునీటి సరఫరా నిలిచి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. ఈ పనులు టెండర్ల దశలో ఉన్నాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ లోవరాజు, కౌన్సిలర్లు అచ్చి దివ, జాఫర్, పాకాలపాటి కిరణ్, ఖాలిక్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో పత్తి విక్రయించవచ్చు

నందిగామ, న్యూస్‌టుడే : రైతులు పత్తిని గుంటూరుకు వెళ్లకుండా తిరుమలగిరిలోని సాంబశివ కాటన్‌మిల్లులో విక్రయించుకోవచ్చని ఏఎంసీ వైస్ ఛైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ శనివారం తెలిపారు. స్థానిక ఏఎంసీలో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించినా సాంకేతిక కారణాలతో కొనడం లేదని అన్నారు. ఎమ్మెల్యే సౌమ్య చొరవతో తిరుమలగిరిలో అమ్మే వెసులుబాటు కల్పించారని చెప్పారు.

పరిశుభ్రతతో ఆరోగ్యకర జీవితం

పరిటాల (కంచికచర్ల), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా సామాజిక పరిశుభ్రతపై పరిటాలలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

జారి పడుతున్నా జాలి చూపరా?

జాతీయ రహదారిపై ఇసుక

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై పాత కంచల క్రాస్‌రోడ్డు వద్ద ఇసుక పేరుకుని ద్విచక్ర వాహన చోదకులకు ప్రమాదకరంగా మారింది. పాత కంచల వద్ద మునేటి నుంచి నిత్యం టిప్పర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ సమయంలో జారిపడిన ఇసుక జాతీయ రహదారిపై పేరుకుంది. ఇసుకను తొలగించక ద్విచక్ర వాహన చోదకులు జారి పడుతున్నారు. నిత్యం విజయవాడ వైపు నుంచి నందిగామ వైపు వందలాది మంది ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. ఎన్‌హెచ్- 65 అధికారులు స్పందించి ఇసుకను తొలగించాలని వారంతా కోరుతున్నారు. - నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ఘన వ్యర్థాల నిర్వహణకు తోడ్పాటు అందిస్తాం

ప్రతిజ్ఞ చేస్తున్న పట్టాభి, శ్రీరాంతాతయ్య, రాఘవేంద్ర తదితరులు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేటలో శనివారం పర్యటించిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి పలు వరాలను ప్రకటించారు. ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛాంధ్ర ప్రదర్శన, ఎన్టీఆర్ కూడలిలో జరిగిన ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్‌హాల్లో పాలకవర్గం, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తన దృష్టికి తెచ్చిన సమస్యలపై స్పందిస్తూ రూ.3 కోట్ల స్వచ్ఛాంధ్ర మిషన్ నిధులతో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని మంజూరు చేసినట్లు ప్రకటించారు. చెత్త సేకరణకు 10 ఎలక్ట్రికల్ ఆటోలను అందజేస్తామన్నారు. 50 శాతం రాయితీతో రెండు కాంపాక్టర్లను ఇస్తామని చెబుతూ జగ్గయ్యపేట కంపోస్ట్‌యార్డును ఉద్యానంగా తీర్చిదిద్దాలని సూచించారు..

నెట్టెం రఘురాంతో భేటీ: జగ్గయ్యపేటలో పర్యటించిన పట్టాభి మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాంతో భేటీ అయ్యారు. జగ్గయ్యపేట ప్రాంతంలో స్వచ్ఛాంధ్ర కార్యాచరణపై చర్చించారు.

నిర్మించారు.. ఇలా వదిలేశారు

నిరుపయోగంగా గదులు

మండలంలోని లింగాలపాడులో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన గ్రామ సంత నిరుపయోగంగా మారింది. వైకాపా ప్రభుత్వంలో రూ.9 లక్షలతో గ్రామసంత దుకాణ సముదాయం నిర్మించారు. గ్రామంలో పండించిన కూరగాయలు, వ్యవసాయ ఉత్పత్తులు ఇక్కడ అమ్మేందుకు ఏడు గదులు, భవనం నిర్మించారు. 2023లో దీన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు ఇక్కడ సంత నిర్వహించలేదు. భవనం, గదులు నిరుపయోగంగా మారాయి. వీటిని వినియోగంలోకి తేవాలని స్థానిక రైతులు కోరుతున్నారు. - నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

నేడు తిరుపతమ్మకు గాజుల అలంకరణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : పెనుగంచిప్రోలు తిరుపతమ్మకు 16న గాజుల అలంకరణ చేస్తున్నామని ఈవో శనివారం తెలిపారు. అమ్మవారిని భక్తులు దర్శించుకోవాలని కోరారు.

పాఠశాలకు వస్తు సామగ్రి బహూకరణ

వీరులపాడు : దొడ్డ దేవరపాడు మండల పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాలకు కంప్యూటర్ టేబుల్, ఐరన్ బీరువా, 10 కుర్చీలు, 5 టేబుల్స్, మైక్‌సెట్, సౌండ్ బాక్సులు బహూకరించినట్లు విద్యాకమిటీ ఛైర్మన్ స్వర్గం శ్రీహరి శనివారం తెలిపారు. స్వర్గం నరసింహారావు, మసనం లక్ష్మీనారాయణ, స్వర్గం వెంకటేశ్వరరావు తదితరులను ఆయన అభినందించారు.

విజేతలకు బహుమతులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ లోవరాజు ధ్రువపత్రాలు, బహుమతులు పంపిణీ చేశారు. పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాజు, ప్రిన్సిపల్ రమేష్ పవారి, పారిశుద్ధ్య విభాగ అధికారి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లభాషతో మెరుగైన ఉద్యోగావకాశాలు

పరిటాల (కంచికచర్ల), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ కమ్యూనికేషన్ నైపుణ్యాలు మెరుగు పరుచుకున్నప్పుడే భవిష్యత్తులో రాణిస్తారని అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.రామమోహనరావు అన్నారు. కళాశాలలో శనివారం కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం నిర్వహించారు. పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆంగ్లభాష నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పేందుకు ఈ కోర్సును ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.శశిధర్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌లతో ఉజ్వల భవిష్యత్తు

కంచికచర్ల, న్యూస్‌టుడే : మారుతున్న సాంకేతికతపై అవగాహన కలిగి ఉంటే అధ్యాపకులు విద్యార్థులకు ఉత్తమ బోధన చేయగలుగుతారని మిక్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.టి.వంశీ కిరణ్ అన్నారు. కళాశాలలో 'ఏఐ మీట్స్ క్వాంటమ్ కంప్యూటింగ్- ట్రాన్స్‌ఫార్మింగ్ అకాడమిక్ పారడైమ్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న ఏఐసీటీఈ- అటల్ అధ్యాపక శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డా.డి.ప్రసాద్, కో- కోఆర్డినేటర్ డా.జి.సాయి చైతన్య కుమార్, సీఈవో డి.పాండు రంగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సినీనటుడు కృష్ణ వర్ధంతి

కంచికచర్ల : సూపర్‌స్టార్ కృష్ణ తృతీయ వర్ధంతి సందర్భంగా శనివారం కంచికచర్ల నెహ్రూ సెంటర్‌లో కృష్ణ చిత్రపటానికి అభిమానులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. నంబూరి నాగేశ్వరరావు, దాసరి రాము, బచ్చు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన

నందిగామ గ్రామీణం : మండలంలోని మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ప్రసాదరావు ఆధ్వర్యంలో స్థానిక సీహెచ్‌వో వర్షిణి, ఆరోగ్య కార్యకర్తలు విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని మాధవీలత, పంచాయతీ కార్యదర్శి రవి పాల్గొన్నారు.

తోటి కార్మికుడికి బాసటగా...

జుజ్జూరు (వీరులపాడు) : తోటి కార్మికుడు ఆపదలో ఉన్నాడని జయహో రవాణా సారథి లారీ డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ సభ్యులు అతనికి బాసటగా నిలిచారు. మండల పరిధి జుజ్జూరు గ్రామానికి చెందిన మంజుల వీరబాబు లారీ క్లీనర్. 9న తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ సమీపంలో వంట చేస్తుండగా గ్యాస్ బండ పేలి ప్రమాదానికి గురయ్యాడు. యూనియన్ సభ్యులు బాధితుడికి రూ.6 వేలు నగదు, నిత్యావసర సరకులు శనివారం అందజేశారు. సంఘ అధ్యక్షుడు బండారుపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి లంకా మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేటకు చెందిన గుండా వెంకాయమ్మ, బరిగెల భాగ్యత్రివేణిలకు వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.28 లక్షల విలువైన చెక్కును శనివారం జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను అందజేశారు. అనారోగ్య బాధితులు కూటమి ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భావితరాలు గర్వించేలా స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్ర

జగ్గయ్యపేట: భావితరాలవారు గర్వించే విధంగా కూటమి ప్రభుత్వం సంకల్పించిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తోందని, ప్రతి ఒక్కరూ ఈ స్ఫూర్తి అందుకోవాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యతో కలిసి శనివారం జగ్గయ్యపేటలో విస్తృతంగా పర్యటించిన ఆయన బాలుర హైస్కూల్లో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రసంగించారు. అన్నివర్గాల ప్రజల భాగస్వామ్యంతో సాకారమవుతున్న ఈ బృహత్తర కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలవబోతుందన్నారు. ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య మాట్లాడుతూ పచ్చదనం, పారిశుద్ధ్యంతో పాటు ఆధునిక సాంకేతికతతో సాకారమవుతున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అనేక సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణ, తహసీల్దార్ మనోహర్, ప్రధానోపాధ్యాయుడు పీవీ నాగేశ్వరరావు, పీఈటీ ఎం.శ్రీనివాసరావు, డీఈ శివకోటేశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అండర్-19 రాష్ట్ర క్రికెట్ జట్టు కెప్టెన్‌గా రాజేష్

జగ్గయ్యపేట: అండర్-19 రాష్ట్ర క్రికెట్ జట్టు కెప్టెన్‌గా జగ్గయ్యపేటకు చెందిన బౌలర్ ఎన్.రాజేష్ ఎంపికైనట్లు కేడీసీఏ కోచ్ రాజేంద్ర తెలిపారు. అండర్-19 బిహార్ ట్రోఫీకి గత ఏడాది బౌలర్‌గా ఎంపికైన రాజేష్ అత్యధికంగా 34 వికెట్లు తీసి.. సెలక్టర్లను ఆకర్షించిన నేపథ్యంలో ఈ ఏడాది కెప్టెన్‌గా అవకాశం లభించింది. ఆదివారం నుంచి ఝార్ఖండ్‌లో జరిగే టోర్నమెంట్‌లో రాజేష్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం

వ్రతం చేస్తున్న దంపతులు

వత్సవాయి న్యూస్‌టుడే : వత్సవాయి మండలం లింగాలలో కార్తిక మాసం సందర్భంగా శనివారం లింగాల మునేటి ఒడ్డున గల గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. వ్రతంలో 161 మంది దంపతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్దన్ హాజరయ్యారు. వ్రతంలో పాల్గొన్న దంపతులకు ఆలయం తరఫున నూతన వస్త్రాలు బహూకరించారు. అన్నదానం నిర్వహించారు.

కార్తిక వన సమారాధనలు

నందిగామ : నందిగామ మునేటి ఒడ్డున అమ్మ గార్డెన్‌లో శనివారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు కార్తిక వన సమారాధన నిర్వహించారు. బెజవాడ సంఘ అధ్యక్షుడు ఏకే బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు న్యాయవాదులను సన్మానించారు. సహపంక్తి భోజనాలు చేశారు. స్థానిక సంఘ అధ్యక్షుడు నంద్రు బాబూ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, ఎస్‌కే ఆజాద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మునేటి తీరాన మామిడితోటలో శనివారం విశ్వ బ్రాహ్మణ సంఘం కార్తిక వన సమారాధన నిర్వహించారు. ఉసిరిచెట్టు కింద దంపతులు సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. సహపంక్తి భోజనాలు చేశారు.

పోక్సో కేసు నమోదు

కంచికచర్ల, న్యూస్‌టుడే : బాలికకు మాయ మాటలు చెప్పి గర్భవతిని చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదైంది. ఎస్సై పి.విశ్వనాథ్ వివరాల ప్రకారం.. మండలంలో ఓ గ్రామానికి చెందిన బాలికను ఉప్పుతల శ్రీనివాస్ మాయ మాటలతో శారీరకంగా లోబరుచుకున్నాడు. బాలిక గర్భం దాల్చడంతో గుర్తించిన తల్లి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశారు.

ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ

జగ్గయ్యపేట : ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య శనివారం సాయంత్రం స్థానిక ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రత్యేక కార్యాచరణ కాలపట్టిక అనుసరించి ఆయన ఆసుపత్రిని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశమై అవసరమైన ఇతర సదుపాయాలు, వనరుల గురించి సమీక్షించారు.

సమాజాభివృద్ధిలో గ్రంథాలయాలది కీలకపాత్ర

కంచికచర్ల, న్యూస్‌టుడే : పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని, సమాజాభివృద్ధిలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తాయని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు ఎండీ అలీమ్ అన్నారు. కంచికచర్ల శాఖ గ్రంథాలయాధికారి వి.అమరేశ్వరి ఆధ్వర్యంలో రెండో రోజు గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

★ నందిగామ : నందిగామ శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకుడు రామచంద్రుడు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : జగ్గయ్యపేటలోని గ్రేడ్-1 గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనను సాహితీవేత్తలు వి.శ్రీనివాసరావు, దోసపాటి నాగేశ్వరరావు, సరికొండ నరసింహరాజు, అధ్యాపకులు అబ్బాస్‌అలీ, బత్తులబ్రహ్మయ్య, అద్దంకి సుధాకర్, పరసా శ్రీనివాసరావు ప్రారంభించారు.

వైభవంగా కోటి దీపోత్సవం

జగ్గయ్యపేట: చంద్రమౌళీశ్వరాలయంలో శాంతి కల్యాణం

నందిగామ గ్రామీణం: మండలంలోని లింగాలపాడు లక్ష్మీ పేరంటాలు అమ్మవారి ఆలయ ఆవరణలో శుక్రవారం రాత్రి కోటి దీపోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. మహిళలు భారీగా తరలివచ్చి కార్తిక దీపాలు వెలిగించారు. దేవాలయ ఈవో, సిబ్బంది పాల్గొన్నారు. గోళ్లమూడి శివాలయంలో శనివారం శంభు లింగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామిని పుష్పాలతో అలంకరించి దీపాలు వెలిగించారు.

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : కార్తికమాస ఏకాదశి పురస్కరించుకుని శనివారం ఆలయాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. పట్టణంలోని నాగలింగేశ్వరాలయంలో అభిషేకాలు, లక్షబిల్వార్చన, విశేష పూజలు జరిగాయి. చంద్రమౌళీశ్వరాలయంలో స్వామివారికి శాంతి కల్యాణం నిర్వహించారు.

ఆటోనగర్ కాలుష్యంపై కొనసాగిన విచారణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట సమీపంలోని ఆటోనగర్‌లో కొన్ని కర్మాగారాలు సృష్టిస్తున్న కాలుష్యంపై గత నెలలో కొందరు లోక్‌అదాలత్‌ను ఆశ్రయించిన నేపథ్యంలో విచారణ శనివారం కూడా కొనసాగింది. భూగర్భ శాస్త్రవేత్త ధరణికోట వెంకటరమణ ఆధ్వర్యంలో ఫిర్యాదుదారులు లోక్‌అదాలత్‌కు హాజరుకాగా..ఏపీఐఐసీ జోనల్‌మేనేజర్, కాలుష్యనియంత్రణ మండలి అధికారులు, కాలుష్యం సృష్టించే కర్మాగారాల ప్రతినిధులు హాజరయ్యారు. కాలుష్యంతో ప్రజలు, ఆటోనగర్‌లోని కార్మికులు, పట్టణ శివారు ప్రాంతవాసులకు కలుగుతున్న ఇబ్బందులను ఫిర్యాదుదారులు వివరించారు. కాలుష్యాన్ని నివారించడంతోపాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు న్యాయమూర్తి వివరణ కోరగా..అధికారులు, కర్మాగారాల వారు పూర్తి వివరాలతో వాటిని సమర్పించేందుకు అవసరమైన గడువు కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వైభవంగా పవిత్రోత్సవాలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ రామాలయంలో పవిత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం పవిత్రాలను ప్రతిష్ఠ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూసార ఆవశ్యకతపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

కంచికచర్ల, న్యూస్‌టుడే : విద్యార్థులు నేల ఆరోగ్యం, స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయాధికారి ఆర్.సురేష్ అన్నారు. పాఠశాల స్థాయి భూసార పరిరక్షణ పథకంలో భాగంగా భూసార పరీక్ష కేంద్రం (గొల్లపూడి) బృందం ఆధ్వర్యంలో కంచికచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పథకంలో భాగంగా పాఠశాలల్లో మట్టి ప్రయోగశాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులు రైతుల నుంచి మట్టి నమూనాలు సేకరించి, విశ్లేషణ చేసి నేల స్థితిగతులను వివరించాలని సూచించారు. భూసార పరీక్ష పద్ధతులను విద్యార్థులకు వివరించారు. వ్యవసాయ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా వాహనాలు స్వాధీనం

నందిగామ, పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : మండలంలోని మునగచర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను శనివారం పోలీసులు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై మోహనరావు వివరాల ప్రకారం. . కంచికచర్ల మండలం కీసర డంపింగ్ యార్డు నుంచి బిల్లులు లేకుండా టిప్పర్లతో హైదరాబాద్‌కు ఇసుకను తరలిస్తున్నారు. అనాసాగరం ఫ్లైఓవర్ దాటగానే పోలీసులు తనిఖీ చేసి.. వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కీసర డంపింగ్ యార్డు నుంచి బిల్లులు లేకుండా టిప్పర్లతో ఇసుకను తరలిస్తూ పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు వద్ద ఇసుకను డంప్ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.

కంచికచర్ల, న్యూస్‌టుడే : వేములపల్లి ఇసుక రీచ్ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక లారీలను శుక్రవారం రాత్రి పట్టుకున్నట్లు నందిగామ గ్రామీణ సీఐ డి.చవాన్ తెలిపారు. లారీలతోపాటు రవాణాకు పాల్పడిన 8 మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

పోయినవి

NTR జిల్లా, జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన శీలం రమణ, భర్త శీలం రాంబాబుకు చెందిన చిల్లకల్లు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 208/5లో 287.2 చ॥గ॥ గల స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు 14-11-2025న బ్యాంకు పని నిమిత్తం చిల్లకల్లు నుండి జగ్గయ్యపేట బ్యాంకు వద్దకు బైక్‌పై వెళ్ళుచుండగా జారిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు. డాక్యుమెంట్ నెంబర్: 1875/2010

శీలం రమణ, చిల్లకల్లు
95534 39428, 95053 83928

విజయవాడ తూర్పు

రాకపోకలు గగనమే

అండర్ పాస్ వద్ద నెలకొన్న పిచ్చిమొక్కలు, పొదలు

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పటమట లంక, ఫకీర్‌గూడెం ప్రాంతాలకు మధ్యలో చెన్నై- కోల్‌కత్తా జాతీయ రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లో వ్యాపార సంస్థలు, బహుళ అంతస్తులు, గృహాలు ఉన్నాయి. నిత్యం అత్యధిక మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. వీరికి ఇబ్బందులు కలగకుండా బెంజి సర్కిల్ మొదటి పై వంతెన నిర్మించినప్పుడు అండర్ పాస్ ఏర్పాటు చేశారు. కొన్ని నెలల తర్వాత రెండో పై వంతెన నిర్మించారు. దీనికి అండర్ పాస్ ఏర్పాటు చేయలేదు. దీని వల్ల పటమట లంక, ఫకీర్‌గూడెం ప్రాంతాల ప్రజల రాకపోకలకు బ్రేక్ పడింది. బెంజి సర్కిల్ నుంచి వెళ్లాల్సి వచ్చేది. సిగ్నల్ ఉండటం, పెద్ద కూడలి కావడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే బందరు కాలువ పక్కన రెండు పై వంతెనల కింద కొంత భాగం ఖాళీ ఉంది. దీని కింద ఈ ప్రాంతాల ప్రజలు, ద్విచక్ర వాహనదారులు మాత్రం రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాలువకు అత్యధికంగా నీరు వచ్చినప్పుడు దీని పైకి ప్రవహిస్తున్నాయి. దీని వల్ల రాకపోకలకు అసౌకర్యం కలుగుతోంది.

☆ మరోవైపు ఫకీర్‌గూడెం వైపు సర్వీస్ రహదారి కొంత మేర పాడైంది. ఇక్కడ ఇరుకుగా మారడం వల్ల రాకపోకలు కొనసాగించే ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీని పక్కనే ఉన్న డ్రెయిన్ శిథిలావస్థకు చేరింది. అదుపు తప్పితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. పటమట లంక వైపు పిచ్చిమొక్కలు, పొదలు ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరిస్తే ఈ ప్రాంతాల ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

క్యాన్సర్ ఉచిత పరీక్షలు సద్వినియోగం చేసుకోండి

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో మహిళలకు ఉచితంగా నిర్వహించే క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శనివారం పటమటలోని కనకమేడల రవీంద్ర కుమార్ కల్యాణ మండపంలో 35 ఏళ్లు దాటిన స్వయం సహాయక బృందాల మహిళలకు ఏర్పాటు చేసిన వైద్య, క్యాన్సర్ పరీక్షల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో స్వయం సంఘాల మహిళలకు 20 వరకు ఆరోగ్య శిబిరాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ సురేంద్ర, సీడీవోలు ఉమా మహేశ్వరి, జగదీశ్వరి, టీఈ సుజాత, స్థానిక డివిజన్ తెదేపా అధ్యక్షుడు ఎన్.రాజేష్, సీవోలు, ఆర్పీలు పాల్గొన్నారు.

సాహసోపేత విన్యాసం.. సాధనతో సులభం

★ మల్లఖంబ్‌లో నగర విద్యార్థుల ప్రతిభ ★ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

మొగల్రాజపురం జమ్మిచెట్టు కూడలిలోని బోయపాటి శివరామకృష్ణయ్య నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు స్తంభాన్ని ఆధారం చేసుకుని చేసే మల్లఖంబ్ సాహస క్రీడలో రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఇటీవల గుంటూరు జిల్లా వెనిగండ్లలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి.. బహుమతులు సాధించారు. ఓ విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. గతేడాది పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి బహుమతులు సాధించారు.

నిమిషం పాటు కఠినంగా..

సుమారు 8 అడుగుల ఎత్తులో ఒక స్తంభం ఏర్పాటు చేస్తారు. విద్యార్థులు కాళ్లు ఆధారం చేసుకుని పైకి ఎక్కుతారు. ఆ స్తంభంపై వివిధ రకాల యోగాసనాలు వేయాలి. సోలో, బృంద విభాగాల్లో ప్రదర్శనలు ఇవ్వాలి. పోటీల్లో నిమిషం పాటు సాహసోపేతమైన విన్యాసాలు చేసిన వారిని విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేస్తారు.

పోల్‌పై విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు

మహారాష్ట్ర నుంచి...

మల్ల అంటే మల్ల యోధుడు, ఖంబ్ అంటే స్తంభం అని అర్థం. మహారాష్ట్రలో ఎక్కువగా ఈ క్రీడ ప్రాచుర్యంలో ఉంది. మన రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖ, విజయనగరం జిల్లాల్లో దీనిపై విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఉమ్మడి కృష్ణాలో ఈ క్రీడ అంత ప్రాచుర్యంలో లేదు. వ్యాయామోపాధ్యాయుడు రాజ్‌కుమార్ మహారాష్ట్రలో కొంత కాలం పని చేశారు. ఈ క్రీడను ఇక్కడి విద్యార్థులు కూడా నేర్చుకోవాలనే ఆసక్తితో శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు.

సత్తా చాటుతా



24 నుంచి 27 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలనేది లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రతి రోజు స్తంభంపై ఆసనాలు వేయడం, రోప్ ఎక్కడంపై సాధన చేస్తున్నా. పోటీల్లో ప్రతిభ చూపి.. నగరానికి ఖ్యాతిని తీసుకువస్తా. **- వి.చంద్రకళ, ఏడో తరగతి**

భయం తొలగింది

మల్లఖంబ్ క్రీడ చూసి మొదట భయపడేవాళ్లం. ప్రతి రోజూ సాధన చేయడం వల్ల అది తొలగింది. సులువుగా స్తంభం ఎక్కుతున్నాం. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచాం. **-ఎస్.భావనారెడ్డి 8వ తరగతి, ఎస్.అలేఖ్య 9వ తరగతి**

వైద్యఖర్చులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

లబ్బీపేట (విజయవాడ సిటీ): వివిధ శస్త్రచికిత్సలు చేయించుకున్న ప్రజలకు ఆర్థిక భారం కాకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 19వ డివిజన్ లబ్బీపేట వై.వి.రావు హాస్పిటల్ రోడ్డులో శనివారం 50 మంది లబ్ధిదారులకు రూ.36 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు భాగం సాయిప్రసాద్, కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి ఛైర్మన్ పేరేపి ఈశ్వర్ పాల్గొన్నారు.

అనుమతి లేని కట్టడాల తొలగింపు

నిర్మాణం తొలగిస్తున్న సిబ్బంది

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : అనుమతులు లేకుండా చేపడుతున్న పలు భవన నిర్మాణాలు, కట్టడాలను గుర్తించి పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు శనివారం తొలగించారు. గవర్నరుపేట, సూర్యారావుపేటతో పాటు, తూర్పు పరిధిలోని పటమట, పశ్చిమంలోని పాతబస్తీ తదితర ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ మాట్లాడుతూ కార్పొరేషన్ నుంచి ముందస్తు అనుమతి పొందకుండా నిర్మించే అన్ని అక్రమ కట్టడాలను గుర్తించి అధికారులు, సిబ్బంది సాయంతో తొలగిస్తామని అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లాల జూడో జట్ల ఎంపికలు నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : కండ్రికలోని ఏఆర్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాంగణంలో 16న ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సీనియర్ (స్త్రీ, పురుషుల) జూడో జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఆయా జిల్లాల కార్యదర్శులు ఎన్.పవన్ సందీప్, వెంకట్ నామిశెట్టి తెలిపారు. 15 ఏళ్లు నిండిన జుడోకాలు పోటీల్లో తలపడేందుకు అర్హులన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22, 23 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్స్ జూడో ఛాంపియన్‌షిప్‌లో ఆయా జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు వయసు ధ్రువపత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో అకాడమీలో హాజరు కావాలని సూచించారు. వివరాలకు ఫోన్ 83338 23118, 73862 25278 నంబర్లలో సంప్రదించాలని చెప్పారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : కృష్ణా జిల్లా ఆక్వాటిక్ సంఘం ఆధ్వర్యంలో 16న విజయవాడలోని గాంధీనగర్ వీఎంసీ సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్‌లో తొలి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ గ్రూపు- 4, గ్రూపు- 5 బాల, బాలికల స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని సంఘ కార్యదర్శి వెనిగళ్ల వినోద్ తెలిపారు.

సమగ్ర కులగణన చేయాల్సిందే

ఐక్యత చాటుతున్న బీసీ సంక్షేమ సంఘ నాయకులు మూర్తి, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, మహేశ్వరరావు తదితరులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టబద్ధ రిజర్వేషన్లు అమలు చేసేందుకు డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కులగణన నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీవీఎస్ఎన్ మూర్తి అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా సమావేశాన్ని మొగల్రాజపురంలోని జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ జనగణ, వర్గీకరణలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచినట్లేనని ఆరోపించారు. దీనిపై సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు హైకోర్టులో ప్రజా ప్రయోజనం వ్యాజ్యం వేశారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు చట్టసభల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టా సుబ్బారావు, బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సోము మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మరీదు రాంబాబు, నగర అధ్యక్షుడు చిప్పాడ చందూ, ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొర్ల గోవింద్, మేకా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న జంషిత్ ఖాన్‌కు మంజూరైన రూ. 6 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని భవానీపురంలోని ఎమ్మెల్యే సుజనాచౌదరి కార్యాలయంలో శనివారం అందజేశారు. అనారోగ్య బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, తెదేపా నాయకులు వెంకటసుబ్బయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో పసిడి పతకాల విజేతకు అభినందనలు

హష్వితతో రమేష్, బాబూరావు, కృష్ణారెడ్డి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న పి.హష్విత రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో నాలుగు పసిడి పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ తెలిపారు. కాకినాడలో 1 నుంచి 5 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో హష్విత జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రింక్- 7, రింక్- 5, రోడ్- 4, రోడ్- 3 పోటీల్లో ప్రథమ స్థానాల్లో నిలిచిందని పేర్కొన్నారు. వచ్చే నెలలో విశాఖలో జరిగే జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే రాష్ట్ర జట్టులో స్థానం సాధించిందని వివరించారు. శనివారం కళాశాలలో కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ రాజేష్ సి.జంపాల, వ్యాయామ విద్యా విభాగాధిపతి టీవీబీ కృష్ణారెడ్డి స్కేటర్‌ని అభినందించారు.

దిల్లీ పేలుళ్ల కుట్రదారులను ఉరి తీయాలి

కార్యాలయంలో కంపానియన్ షిప్ ప్రతినిధులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : దిల్లీలో ఇటీవల జరిగిన కారు బాంబుదాడి.. దేశ సార్వభౌమత్వంపై చేసిన దాడి అని, ఈ కుట్ర చేసిన ప్రతి ఒక్కరిని ఉరి తీయాలని కంపానియన్ షిప్ సంస్థ వ్యవస్థాపకులు షబ్బీర్, సిరాజ్, డైరెక్టర్ ఇంతియాజ్, నజీబ్ తెలిపారు. దాడిని నిరసిస్తూ లబ్బీపేటలోని సంస్థ కార్యాలయంలో కొద్దిసేపు నిరసన తెలిపారు.

ఉగ్రదాడిని ఖండించిన ముస్లిం జేఏసీ

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : దేశంలో పెరుగుతున్న ఉగ్రవాద దాడులను ముస్లిం ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ ఖండించారు. ఈ సందర్భంగా లబ్బీపేటలోని కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదానికి కులం, జాతి ఉండదని, దేశ శాంతి భద్రతలను విఘాతం కలిగించేవారు ఏ మతానికి చెందిన వారైనా.. వారికి కఠిన శిక్ష అమలు చేయాలని సూచించారు. దేశ భద్రత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు.

కామర్స్ చదివిన వారికి ఉపాధి అవకాశాలు

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న వినయరంజన్ తదితరులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ప్రస్తుతం, రానున్న రోజుల్లోనూ కామర్స్ చదివిన వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు పి.వినయరంజన్ అన్నారు. ఎంజీరోడ్డులోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో శనివారం ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో సీఎంఏ ప్రతిభ పరీక్ష నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ రంజన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు హాజరైతే ప్రతిభను మెరుగుపరచుకునే అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో మాజీ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు, మోడరన్ అకాడమీ ఛైర్మన్ సుంకర పాపారావు, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ సభ్యుడు కె.పాండు రంగారావు, విజయవాడ చాప్టర్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఛైర్మన్ సీతారామస్వామి, కార్యదర్శి సుంకర నాగపూర్ణిమ తదితరులు పాల్గొన్నారు. పరీక్షకు నగరంతో పాటు జిల్లాలోని విద్యార్థులు హాజరయ్యారు.

WANTED TEACHERS
Walk in Interview 17th, 18th & 19th Nov-2025
KINDER GARTEN LKG & UKG
Montessori Trained / B.Ed. / Degree / P.G. / Fresher or Experienced
I TO III CLASSES
Eng., Sci., Soc.,
IV - V CLASSES
Eng., Maths, Sci., Soc., Computer Science
VI TO VII CLASSES
Maths, Sci., Soc., Computer Science
VIII TO X CLASSES
Hindi, P.S., N.S.,
Qualification : B.Ed. / Degree / P.G. / Fresher or Experienced
Vidya + Vinayam + Vivekam = Vijayam
Vivekananda English Medium School
Recognised by Govt. of AP. The Concept School...
S.E.R. Center, PRASADAMPADU, VIJAYAWADA-8
✆ 93939 36488, 93963 61666

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందనకు వందనం

✦ 3వ డివిజన్ గుణదల ఈఎస్ఐ రోడ్డులో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి అన్నపూర్ణ 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమ లార్వా పరీక్షలు చేయించి మందులు పిచికారీ చేయించారు. ✦ 4వ డివిజన్ గురునానక్ కాలనీ, కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి హరిశ్చంద్ర ప్రసాద్ ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ✦ 12వ చౌదరి పేట అయ్యప్ప నగర్‌లో 12-52/112 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి రామకృష్ణ ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.

–న్యూస్‌టుడే, కరెన్సీనగర్

అదుపు తప్పితే ప్రమాదమే..

సర్వీస్ రహదారిపై గుంతలు

అత్యధిక మంది రాకపోకలు కొనసాగించే ప్రధాన రహదారులపై గుంతలు పూడ్చకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై బెంజి సర్కిల్ వద్ద రహదారి కోతకు గురైంది. రాత్రివేళ ఇది గమనించక ద్విచక్ర వాహనదారులు పడిపోతున్నారు. స్క్రూ బ్రిడ్జి వైపు వెళ్లే బెంజి సర్కిల్ సర్వీస్ రోడ్డుపై గుంతలు ఉన్నాయి. పై వంతెన కింద ఉన్న చెట్లకు నీరు పెట్టినప్పుడు అవి వచ్చి గుంతల్లో నిలుస్తున్నాయి. దీని వల్ల ఆంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తులు, అటుగా రాకపోకలు కొనసాగించే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**

యువతకు బిర్సా ముండా ధైర్య సాహసాలు స్ఫూర్తి

చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గురునాథం తదితరులు..

పటమట, న్యూస్‌టుడే : గిరిజనుల అభివృద్ధికి ఎంపీ కేశినేని శివనాథ్ ఎ.కొండూరులో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.ఫణి ధూర్జటి తెలిపారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు బిర్సా ముండా జయంతి నిర్వహించారు. ఆయన చిత్రానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. తెదేపా నాయకుడు మాదిగాని గురునాథం మాట్లాడుతూ బిర్సా ముండా ఆదివాసీల హక్కుల సాధనకు పోరాడి వారికి ఆరాధ్యదైవంగా మారారని చెప్పారు. ఆయన ధైర్య సాహసాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. గిరిజన విద్యావేత్త జ్యోతిరావ్ నాయక్, నాయకులు బొప్పన భవకుమార్, రమాదేవి, సర్వేపల్లి సుదర్శనం, తిమ్మసత్తి నాగేశ్వరరావు, రవి నాయక్ పాల్గొన్నారు.

పోరాటాలు స్ఫూర్తిదాయకం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ) : బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా బిర్సా ముండా చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధనకు యువత పాటు పడాలని జనశిక్షణ సంస్థాన్ ఛైర్‌పర్సన్ ఎన్.విద్యాకన్నా అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని శనివారం మొగల్రాజపురంలోని కార్యాలయంలో నిర్వహించారు. సీనియర్ రిసోర్స్ పర్సన్ పి.వరలక్ష్మి, కార్యక్రమాల అధికారి డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

17న లక్ష దీపోత్సవం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న నారాయణరావు, సతీష్‌కుమార్, సాంబశివరావు తదితరులు

లబ్బీపేట (విజయవాడ సిటీ): కార్తిక మాసాన్ని పురస్కరించుకుని 17న (సోమవారం) ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సంతోషిమాత సేవా కమిటీ, జయహో భారతీయం, వెంకట రామా సప్లయర్స్ సంస్థల ఆధ్వర్యంలో అజిత్‌సింగ్‌నగర్‌లోని బసవ పున్నయ్య స్టేడియంలో లక్ష దీపోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను లబ్బీపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఆవిష్కరించారు. జయహో భారతీయం గౌరవాధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, సంతోషిమాత అధ్యక్షుడు ముక్కా సతీష్ కుమార్ మాట్లాడుతూ భక్తులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ ప్రతినిధులు గుమ్మా సాంబశివరావు, లలితా, గాయత్రి లక్ష్మీ, సైకా రాము, మురళీ తదితరులు పాల్గొన్నారు.

పాల సేకరణ కేంద్రాల్లో స్వచ్ఛాంధ్ర

చిట్టినగర్, న్యూస్‌టుడే: కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాల సేకరణ కేంద్రాల్లో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించినట్లు ఆ సంస్థ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. పరిశుభ్రత వల్ల ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.

స్వచ్ఛతతో ఆరోగ్యం

సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఈవో సుబ్బారావు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ఇంటి పరిసరాలతో పాటు విధులు నిర్వహించే కార్యాలయ ప్రాంగణాలు, సామాజిక స్థలాలు స్వచ్ఛంగా ఉంటేనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు అన్నారు. ఎంజీరోడ్డులోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో సిబ్బందితో కలిసి వ్యర్థాలను సేకరించారు. చీపుర్లతో ఊడ్చి పరిశుభ్రం చేశారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత అశోక్‌రెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ మొగల్రాజపురానికి చెందిన దాత వై.అశోక్‌రెడ్డి రూ.1,00,116 విరాళం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఏఈవో వెంకటరెడ్డి వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

విజయవాడ వైద్యం : చేతులు కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వ్యక్తిగత- సామూహిక పరిశుభ్రత కిందకు వస్తుందని.. ప్రతి ఒక్కరూ ఈ నియమాన్ని పాటిస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.ఏడుకొండలరావు. శనివారం కళాశాలలోని ఆడిటోరియంలో విద్యార్థులు, సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.
Appendix – IV –A
[See Provison to rule 8(6) R/w 9(1)]
స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.20-12-2025
రిజర్వు ధర: రూ.64,68,000/- ధరావత్తు:రూ.6,46,800/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేది & సమయము: 20-12-2025 ఉ. గం 11.00 ని నుండి సా. గం. 05.00 ని వరకు
A/c No:30733231487, IFSC Code: SBIN0011098, Name of the Bank, SBI, SARC, (RACPC-1, Vijayawada, NTR District) https://www.baanknet.com
M/s PSB Alliance PVT Ltd., +91 8291220220, https://www.baanknet.com
sbi.05252@sbi.co.in
M/s.Sarah Associates:9849189726 & 7396223738
తేది : 15-11-2025

సత్యజ్యోతి మృతి క్రీడా రంగానికి తీరని లోటు

విజయవాడ క్రీడలు : రాష్ట్రానికి చెందిన జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టర్ టి.సత్యజ్యోతి (27) ఆకస్మిక మృతి క్రీడా రంగానికి తీరని లోటని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. పలు జాతీయ స్థాయి పోటీల్లో ఎన్నో పతకాలు సాధించి.. తెలుగు వారి సత్తా చాటిన సత్యజ్యోతి శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిందనే వార్త తీవ్రంగా కలచి వేసిందన్నారు. దేశానికి పతకాలు సాధించాలనే కృషి, పట్టుదల ఉన్న గొప్ప లిఫ్టర్‌ను కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆమె మృతికి సంతాపం తెలుపుతూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విద్యార్థుల సేవాభావం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు వివిధ నిత్యావసరాలు సేకరించారు. శనివారం వాటిని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యదర్శికి అందజేసినట్లు ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ పశ్చిమ

జిల్లాల జూడో జట్ల ఎంపికలు

విజయవాడ (క్రీడలు): కంకిపాడులోని ఏబీఆర్ స్పోర్ట్స్ ఎమ్యూజ్‌మెంట్ సొసైటీ ప్రాంగణంలో 16న ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సీనియర్ (స్త్రీ, పురుషుల) జూడో జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఆయా జిల్లాల కార్యదర్శులు ఎన్.పవన్ సందీప్, వెంకట్ నామిశెట్టి తెలిపారు. 15 ఏళ్లు నిండిన జూడోకాలు పోటీల్లో తలపడేందుకు అర్హులన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22, 23 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్స్ జూడో ఛాంపియన్‌షిప్‌లో ఆయా జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ నేడు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా ఆక్వాటిక్ సంఘం ఆధ్వర్యంలో 16న విజయవాడలోని గాంధీనగర్ వీఎంసీ సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్‌లో తొలి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ (గ్రూపు-4, గ్రూపు-5 బాల, బాలికల స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని సంఘ కార్యదర్శి వెనిగళ్ల వినోద్ తెలిపారు. గ్రూపు-4లో 100 మీటర్ల ఫ్రీ స్టైల్, బటర్ ఫ్లై, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్, 100 మీటర్ల వ్యక్తిగత మెడ్లే, గ్రూపు-5లో 50 మీటర్ల ఫ్రీ స్టైల్, బటర్ ఫ్లై, బ్రెస్ట్ స్ట్రోక్, బ్యాక్ స్ట్రోక్ అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు ఫోన్ 95816 93046 నంబరుపై సంప్రదించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ బంకా రామకృష్ణ వీధిలో మురుగు కాలువల్లో పదిరోజులుగా పూడిక తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు.

★ పాతరాజరాజేశ్వరిపేట మణికంఠ మందుల దుకాణం వద్ద యూజీడీ పొంగి పొర్లుతుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో శుభ్రం చేయించారు.

★ పాతశివాలయం వీధిలో మురుగు కాలువలు నిండి రోడ్డుపై పొంగి పొర్లుతున్నాయని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? పాత శివాలయం వీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. - సీతాకుమారి, స్థానికురాలు ✓ పరిశీలించి వాటిని పడతాం. - సోమశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్

? చిట్టినగర్ కూడలిలో వేగ నిరోధకాలు లేక వాహనదారులు వేగంతో రాకపోకలు సాగిస్తున్నారు. - రవి, స్థానికుడు. ✓ పరిశీలిస్తాం. - శ్రీనివాస్, సర్కిల్-1 ఈఈ - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

కంకర తొలగించారు

లంబాడీపేటలోని అడ్డ రోడ్డు, తాజ్‌సోట్ రాములు వీధి ప్రాంతంలో రోడ్డు మధ్యలో కంకర గుట్ట వల్ల వాహన చోదకులు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో ఈనెల 14న 'ఈనాడు' విజయవాడ పశ్చిమ 'పేజీలో' 'దారంతా కంకర. అధికారులు చూడరా' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. దీనికి ఇంజినీరింగ్ విభాగం అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డుగా ఉన్న కంకర తొలగించడంతో స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, చిట్టినగర్

ఎల్‌ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న జంపని బాన్సీ మంజులాకు రూ.6 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని భవానీపురంలోని ఎమ్మెల్యే సుజనాచౌదరి కార్యాలయంలో శనివారం అందజేశారు. కార్యాలయ కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్, తెదేపా నాయకులు వెంకటసుబ్బయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పాల సేకరణ కేంద్రాల్లో స్వచ్ఛాంధ్ర

చిట్టినగర్, న్యూస్‌టుడే: కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాల సేకరణ కేంద్రాల్లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించినట్లు ఆ సంస్థ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పరిశుభ్రతపై శనివారం సంస్థ ప్రతినిధులు గోడ పత్రికల ద్వారా గ్రామస్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయకుండా అలవాటు చేసుకోవాలని సూచించినట్లు వివరించారు. పరిశుభ్రత వల్ల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.

17న లక్ష దీపోత్సవం

విజయవాడ సిటీ: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని 17న ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సంతోషిమాత సేవా కమిటీ, జయహో భారతీయం, వెంకట రామా స్వరూప సంస్థల ఆధ్వర్యంలో ఆటోనగర్‌గేట్‌లోని బసవ పున్నయ్య స్టేడియంలో లక్ష దీపోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. గోళ్ల నారాయణరావు, సంతోషిమాత అధ్యక్షుడు ముక్కా సతీష్ మాట్లాడుతూ భక్తులు హాజరు కావాలని కోరారు.

టాటా ఇన్నోవేషన్ హబ్‌తో ఒప్పందం

ఒప్పంద పత్రాలతో టాటా ఇన్నోవేషన్ హబ్, కేబీఎన్ కళాశాల ప్రతినిధులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు టాటా ఇన్నోవేషన్ హబ్‌తో కేబీఎన్ కళాశాల అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. నిధులు ఏర్పాటు, మార్గదర్శకత్వం, ఇంక్యూబేషన్ నెట్‌వర్క్‌లను అందుబాటులోకి తేవడం, హ్యాక్‌థాన్‌లు, స్టార్టప్ బూట్ క్యాంపుల నిర్వహణ తదితర అంశాల్లో రెండు సంస్థలు కలిసి పని చేస్తాయని వివరించారు. ఇంటర్మీడియేట్ నుంచి పీజీ వరకు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వ్యాపార రంగంలో సమగ్రమైన వ్యవస్థను నిర్మాణం చేసే దిశగా పని చేయనున్నట్లు చెప్పారు.

ఆలోచనలే యువ కిరణాలు..!

కొత్తపేట కేబీఎన్ కళాశాల విద్యార్థుల మదిలో మెదిలిన ఆలోచనలకు కృత్రిమ మేధ జోడించి రూపొందించిన నూతన ఆవిష్కరణలు సమాజ అవసరాలకు బాసటగా నిలిస్తున్నాయి. వివిధ తరగతులు చదువుతున్న విద్యార్థులు పలు రకాల ఆవిష్కరణలు చేశారు. వాటి గురించి తెలుసుకుందాం.. - చిట్టినగర్, న్యూస్‌టుడే

బ్రిడ్జి కమ్యూనికేషన్ యాప్

ప్రత్యేక అవసరాల గల వ్యక్తులు తమకు కావాల్సిన దాని గురించి చెప్పలేరు. వారి కోసం బ్రిడ్జి కమ్యూనికేషన్ అనే యాప్‌ను బీసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు **రామలక్ష్మి, కీర్తి, దివ్య** ఆవిష్కరించారు. దీని ద్వారా వస్తువు, ఏదైనా విషయం, సమాచారం రాబట్టాలంటే, తెలుసుకోవాలంటే ఈ యాప్ క్లిక్ చేయాలి. దానిలో ఏది కావాలో టైపింగ్ చేస్తే రికార్డు అవుతుంది. తద్వారా వాయిస్ అవతలి వారికి వినిపించి అది ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఏదైనా ధర తెలుసుకోవాలన్నా ఈ యాప్ ద్వారా తెలుసుకునే సదవకాశం కల్పించారు.

క్యాంపస్ బాట్ ప్రాజెక్టు

మంచి కళాశాల, విశ్వవిద్యాలయం ఎంచుకోవాలంటే వెబ్‌సైట్‌లోకి వెళ్లి చూసుకోవాలి. అది అందరికీ సాధ్యపడదు. అయినప్పటికీ సులువుగా దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ ఎక్కడ చదివించాలన్నా ఆ విద్యాసంస్థల గురించి తెలుసుకునేందుకు బీఎస్సీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు **గాయత్రి, హిరణ్మయి, దేవకి** క్యాంపస్ బాట్ అనే వెబ్‌సైట్‌ను పైథాన్, జావా స్క్రిప్ట్‌తో రూపొందించారు. దీని వల్ల విద్యాసంస్థల, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య సంభాషణ సులువుగా వేగంగా పని చేస్తుంది.

పరీక్షల్లో కాపీ విధానానికి చెక్

విద్యార్థులు పరీక్షల్లో కాపీయింగ్ ఇన్విజిలేటర్లకు ఒక పెద్ద సమస్య. దీని వల్ల విద్యా నైతికత, నాణ్యమైన మూల్యాంకనాన్ని దెబ్బ తీస్తుంది. ఈ నేపథ్యంలో 'ఆటోమేటెడ్ స్లిప్ డిటెక్షన్ అండ్ అలెర్ట్ సిస్టమ్' అనే ప్రాజెక్టును బీఎస్సీ ఫైనలియర్ విద్యార్థులు **యెండూరి హిమసాయిశ్రీ, చేబోలు తేజ వెంకట గోదాదేవి, పిట్ల విజయలక్ష్మిలు** ఆవిష్కరించారు. పైథాన్ ప్రోగ్రామింగ్‌లో యాప్‌ను రూపొందించారు. పరీక్ష గదుల్లో కెమెరాలు అమర్చి దానికి ఈ ప్రోగ్రామింగ్ అనుసంధానం చేస్తే ఆటోమేటిక్‌గా కాపీ రాసే ప్రయత్నాన్ని గుర్తించి నిర్వాహకులకు సందేశం పంపుతుంది. దీని వల్ల పరీక్షల భద్రత పెరుగుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని కళాశాల్లో ప్రభుత్వాలు పరీక్షల సమయంలో ఈ సిస్టమ్ అమలు చేస్తే విద్యార్థులు నాణ్యత ప్రమాణాలతో పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుంది.

సస్పెక్ట్ షీటర్, మరో ఇద్దరు అరెస్టు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఓ వ్యక్తిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడిన కేసులో సస్పెక్ట్ షీటర్‌తో పాటు మరో ఇద్దరిని కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. అంబాపురానికి చెందిన వడ్డే శ్యామ్ ఆనందకుమార్ డ్రైవర్. అదే గ్రామానికి చెందిన మేరుగుల కిరణ్ అజ్మీరుకు 2న కాలకృత్యాల కోసం వెళ్లిన సమయంలో కొత్తపేట పోలీస్ స్టేషన్ సస్పెక్ట్ షీటర్‌తో పాటు దొప్పలపూడి సుధీర్ అలియాస్ నాని(26), చోడవరపు ప్రవీణ్ అలియాస్ తల్లి(37) కలిసి దారుణంగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డారు. వారి నుంచి తప్పించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈమేరకు దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను ఈనెల 14న అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో నందిగామ సబ్ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సస్పెక్ట్ షీటర్‌పై దోపిడీ, దొంగతనాలు, దౌర్జన్యాలు వంటి పలు కేసులు ఉన్నాయన్నారు.

దాత అశోక్‌రెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

దాత ప్రభాకరరెడ్డికి అమ్మవారి చిత్రపటం ఇస్తున్న సూపరింటెండెంట్ జగదీష్

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు దాతలు రూ.2,00,116 విరాళాన్ని శనివారం అందజేశారు. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన దాత వై.అశోక్‌రెడ్డి రూ.1,00,116, సికింద్రాబాద్ తార్నాకకు చెందిన డి.ప్రభాకరరెడ్డి రూ.లక్ష విరాళాలను వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఏఈవో వెంకటరెడ్డి, సూపరింటెండెంట్ జగదీష్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

శిశు సంరక్షణలో జాగ్రత్తలు తప్పనిసరి

జ్యోతి వెలిగిస్తున్న ప్రిన్సిపల్ డా. ఏడుకొండలరావు

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: నవజాత శిశు అవగాహన వారోత్సవాలు విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రిలో శనివారం ప్రారంభం అయ్యాయి. ఆసుపత్రిలో పీడియాట్రిక్ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఏ.ఏడుకొండలరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. నవజాత శిశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సైకియాట్రీ విభాగాధిపతి డా.రాఘవరావు, పీడియాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.సునీత, అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఇందిర, ఆర్ఎంఓ డా.మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా సహస్ర లింగార్చన

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరాలయ ప్రాంగణంలో రుత్వికులు సహస్ర లింగార్చనను కనుల పండువగా శనివారం నిర్వహించారు. మల్లేశ్వర స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర దీపాలంకృత స్టాండ్‌లో ఆదిదంపతులకు ఊంజల్ సేవ, దీపార్చనలను భక్తుల సమక్షంలో చేశారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు మల్లన్నకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ పాల్గొన్నారు.

☛ కార్తికమాసాన్ని పురస్కరించుకొని పాతబస్తీలోని శివాలయాల్లో భక్తుల సందడి శనివారం నెలకొంది. శ్రీభ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అమ్మవారిని సంతాన లక్ష్మీదేవిగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో మహిళలు కుంకుమార్చన చేశారు. విజయేశ్వరాలయం, వసంత మల్లికార్జున స్వామి ఆలయల్లో భక్తులు శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఈవో నటరాజన్ షణ్ముఖం, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

క్రతువు నిర్వహిస్తున్న రుత్వికులు

విజయేశ్వరాలయంలో..

అనుమతి లేని కట్టడాల తొలగింపు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : అనుమతులు లేకుండా చేపడుతున్న పలు భవన నిర్మాణాలు, కట్టడాలను గుర్తించి పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు శనివారం తొలగించారు. గవర్నరుపేట, సూర్యారావుపేటతో పాటు, తూర్పు పరిధిలోని పటమట, పశ్చిమంలోని పాతబస్తీ తదితర ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్ మాట్లాడుతూ కార్పొరేషన్ నుంచి తగిన ముందస్తు అనుమతి పొందకుండా నిర్మించే అన్ని అక్రమ కట్టడాలను గుర్తించి అధికారులు, సిబ్బంది సాయంతో తొలగిస్తామని అన్నారు.

పరిసరాల శుభ్రతతో స్వచ్ఛాంధ్ర

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యమని 38వ డివిజన్ కార్పొరేటరు రహంతున్నీసా అన్నారు. శనివారం కుమ్మరిపాలెం సెంటరులోని సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు, పారిశుద్ధ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రదర్శనను కార్పొరేటరు రహంతున్నీసా ప్రారంభించి మాట్లాడారు. పరిశుభ్రత, ప్రజారోగ్యం ప్రధానమైన అంశాలుగా గుర్తు పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో విద్యార్థులు, కార్పొరేటరు రహంతున్నీసా

చిట్టినగర్: విద్యార్థులతో చేతులు కడిగిస్తూ..

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొత్తపేట షేక్.రాజా సాహెబ్ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డా.సారమ్మ తెలిపారు. శనివారం ఆసుపత్రి ఆవరణలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్.వి. లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కార్పొరేటర్ సత్యబాబు అన్నారు. 50వ డివిజన్‌లోని ఆర్‌సీఎం పాఠశాలలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఆహారం తీసుకునే ముందు రెండు చేతులు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. రోడ్లపై, కాలువల్లో చెత్త వేయకూడదని, చెత్త బుట్టలో పడేసే విధంగా అలవాటు చేసుకోవాలని చెప్పారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ అధికారి రవిశంకర్, శానిటరీ కార్యదర్శి అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని రూతు తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్: ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపరింటెండెంట్ డా.సారమ్మ

స్కేటింగ్‌లో పసిడి పతకాల విజేతకు అభినందన

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న పి.హన్షిత రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో నాలుగు పసిడి పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ తెలిపారు. కాకినాడలో 1 నుంచి 5 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో హన్షిత జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రింక్- 7, రింక్- 5, రోడ్- 4, రోడ్- 3 పోటీల్లో ప్రథమ స్థానాల్లో నిలిచిందని పేర్కొన్నారు. వచ్చే నెలలో విశాఖలో జరిగే జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే రాష్ట్ర జట్టులో స్థానం సాధించిందని వివరించారు. శనివారం కళాశాలలో కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ రాజేష్ సి.జంపాల, వ్యాయామ విద్యా విభాగాధిపతి టీవీబీ కృష్ణారెడ్డి స్కేటర్‌ని అభినందించారు.

భవనం శిథిలం.. వసతులు అధ్వానం..

జీర్ణావస్థకు ఫ్లోరింగ్

విద్యాధరపురం, న్యూస్‌టుడే

గట్టువెనక ప్రాంతంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనం పునరుద్ధరణకు నోచుకోకపోవడం లేదు. ఎంతో మంది విద్యార్థులకు నివాసంగా మారిన భవనం నేడు శిథిలస్థితిలో ఉంది. వైకాపా పాలనలో సంక్షేమ హాస్టల్ భవనం గురించి పట్టించుకోవడం లేదన్న ఆవేదన విద్యార్థుల్లో ఉంది. ఫ్లోరింగ్ శిథిలమై.. పిచ్చిమొక్కలు మొలిచి పరిస్థితి అధ్వానంగా తయారైంది. జీర్ణావస్థలో ఉన్న ఈ భవనాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో నిరుద్యోగ యువత శిక్షణకు వినియోగిస్తున్నారు. వారికి గడువు నవంబరు 14తో ముగిసింది.

☛ గత ఏడాది వచ్చిన వరదలతో పరిస్థితి మరింత భయానకంగా మారింది. ఇక్కడ వాచ్‌మెన్ బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి.

☛ వసతి గృహంలో గతంలో రాష్ట్రం నలుమూలల నుంచి ఎస్సీ విద్యార్థులు ఆశ్రయం పొందేవారు. అప్పటి తెదేపా హయాంలో ప్రజాప్రతినిధులు భవనం పునరుద్ధరణ కోసం ఇక్కడ ఆశ్రయం పొందుతున్న 120 మంది విద్యార్థులను ఇతర వసతి గృహాల్లో సర్దుబాటు చేశారు. భవనాన్ని తొలగించే సమయానికి ఎన్నికల నిబంధనలు రావడం తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తిరిగి పనులు ప్రారంభిస్తారని అనుకున్న తరుణంలో అసలు దాన్ని పట్టించుకోలేదు.

☛ ఇంటరు నుంచి పీజీ చదివే విద్యార్థులు గతంలో ఇక్కడ ఆశ్రయం పొందేవారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు వసతి గృహాన్ని పర్యవేక్షించారు. సంబంధిత అధికారులు హాస్టల్ భవన పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

బిహార్‌లో గెలుపు.. భాజపా సంబరాలు

మిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ఎన్ని రాజకీయ కుతంత్రాలు చేసినా బిహార్‌లో ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. చిట్టినగర్ మండల అధ్యక్షుడు దేవిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో సంబరాలు శనివారం నిర్వహించారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి, సుపరిపాలనకు ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.శివకుమార్ పట్నాయక్, దుర్గగుడి ధర్మకర్త అవ్వారు బుల్లబ్బాయి, విజయకుమారి, కూర్మారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సినిమాలు

★ **సంతాన ప్రాప్తిరస్తు:** జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల) లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ★ **కాంత:** అలంకార్, జీ-3(రాజ్-యువరాజ్), మిరాజ్ ★ **జిగిరిస్:** స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు) ★ **దిగ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు) ★ **కాంత, ది గర్ల్ ఫ్రెండ్, మాస్ జాతర, కె-ర్యాంప్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), రాజకుమారి, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ★ **సీతా ప్రణయం కృష్ణతో:** పవర్ వన్ మాల్(కానూరు) - **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

అనాథ రక్షకనే శరణమయ్యప్ప

చిట్టినగర్, న్యూస్‌టుడే: భక్తి పారవశ్యంతో అయ్యప్ప పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్పలు, భవానీలు ప్రత్యేక పూజలు చేసి తరించారు. రాజీవ్‌శర్మ నగర్‌లోని సౌమ్య థియేటర్ వద్ద వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్త బృందం గురుస్వామి చొక్కర గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పడి పూజ సాగింది. 18 మెట్లు కర్పూర హారతితో పూజలు చేశారు. అయ్యప్ప నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. అనంతరం స్వాములు భిక్ష స్వీకరించారు.

పూజ చేస్తున్న గురుస్వామి గోపాలకృష్ణ

ఏ బండి.. ఏ వైపో..!

చిట్టినగర్, న్యూస్‌టుడే

అడ్డదిడ్డంగా వాహనాల రాకపోకలు

చిట్టినగర్ కూడలి నిత్యం ట్రాఫిక్ వలయంలో చిక్కుకోవడంతో ప్రయాణికులు, చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోడ్ల కూడలి కావడంతో ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగింది. దీనికి తోడు నియంత్రించే ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోకపోవడంతో అవస్థలు తప్పడం లేదని వాహన చోదకులు వాపోతున్నారు. శనివారం ఉదయం 9 గంటల సమయంలో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపించింది. క్రమబద్ధీకరించేందుకు ఒక్క ట్రాఫిక్ పోలీసు కూడా అక్కడ కనిపించలేదు. వాహన చోదకులు ఇష్టానుసారంగా రాకపోకలు సాగించడం వల్ల ముందుకు సాగని పరిస్థితి. తద్వారా ఆర్టీసీ బస్సులు, పాఠశాలకు చెందిన బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాలు, కార్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

రోజు తిరిగే కార్లు, బస్సులు	450
ద్విచక్ర వాహనాలు	2000
ప్రైవేట్ వాహనాలు	1000

☛ నగరంలో నుంచి ఎర్రకట్ట నుంచి సొరంగం వైపు, కొత్తపేట నుంచి చిట్టినగర్ మీదుగా సొరంగం, పాల ఫ్యాక్టరీ వైపు వచ్చే వాహన చోదకులకు తీవ్ర అవస్థలు తప్పడం లేదు.

☛ ట్రాఫిక్ సిగ్నల్స్ అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. వాటిని క్రమబద్ధీకరించాలని పలువురు వాహన చోదకులు కోరుతున్నారు. సంబంధించిన అధికారులు చొరవ తీసుకుని ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేసే విధంగా, నిత్యం పోలీసులు ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.

న్యాయవాదులకు భద్రత కల్పించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: న్యాయవాదులపై దాడులు అరికట్టి, రక్షణ కల్పించాలని ఆంధ్రా లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రాజారామ్ కోరారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసాంఘిక శక్తుల నుంచి న్యాయవాదులకు బెదిరింపులు వస్తున్నా.. పట్టించుకోవడం లేదని, కొన్నిసార్లు న్యాయవాదులు ఇచ్చే ఫిర్యాదులను కూడా పోలీసులు తీసుకోవడం లేదని ఆరోపించారు. త్వరలో నిర్వహించే బార్ కౌన్సిల్ ఎన్నికలకు అసోసియేషన్ తరపున పోటీ నిలబెడతామని తెలిపారు.

సిటీ బస్ పోర్ట్ వద్ద దేవస్థానం బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

తెనాలి పల్లె వెలుగు బస్సు వద్ద మహిళల రద్దీ

అటు భక్తులు.. ఇటు ప్రజలు

రాష్ట్రం నలుమూలల నుంచి కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు సకాలంలో బస్సులు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిటీ బస్ పోర్ట్ వద్ద గంటల తరబడి వేచి ఉన్నా దేవస్థానం బస్సులు రావడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు ఎక్కుదామంటే గుడి వరకు ఎక్కించుకోమని, ఆటోల్లో వెళ్లాలని ఆర్టీసీ వాహనచోదకులు చెప్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, విజయవాడ బస్ స్టేషన్**

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

భవానీపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో దంపతులు గాయపడినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. ఊర్మిళానగర్‌లో బి.శ్రీనివాసరెడ్డి, కృష్ణవేణి దంపతులు నివాసం ఉంటున్నారు. ఈనెల 11వ తేదీ ఉదయం ద్విచక్ర వాహనంపై ఊర్మిళానగర్ రోడ్డులో వెళ్తుండగా కేసరి రమణారెడ్డి అనే వ్యక్తి ఫోన్‌లో మాట్లాడుతూ ఆటో నడుపుతూ వారిద్దరినీ ఢీకొట్టాడు. దీంతో శ్రీనివాసరెడ్డి రోడ్డుపై పడిపోగా, కృష్ణవేణి కాలువలో పడిపోయింది. స్థానికులు గుర్తించి వారిద్దరినీ సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భారతీయ స్టేట్‌బ్యాంక్

9-42-104, కె.బి.యన్. కాలేజి క్యాంపస్, చిట్టినగర్ బ్రాంచి, విజయవాడ, యన్.టి.ఆర్ జిల్లా. సెల్: 8688492465

బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి గడువు తీరినను నోటీసులు పంపినను ఋణము తీర్చనందువలన ది.29-11-2025 శనివారం సాయంత్రం 4 గం॥లకు బ్యాంకు ఆవరణలో వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలంలో పాటలో పాల్గొనదలచినవారు ది.29-11-2025 శుక్రవారం సా॥ 4 గం॥లోపు రూ.10,000/- ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్చుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, రద్దు చేయుటకు గాని, బ్యాంక్ మేనేజర్ గారికి సర్వాధికారము కలదు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరనియెడల ఈ క్రింది తెలుపబడిన వారిపై కోర్టు ద్వారా చర్యతీసుకొనబడును.

క్ర సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు / చిరునామా	స్థూల బరువు గ్రాములలో
1	44083457587	శ్రీ మద్దు పురుషోత్తమ్‌దాసు, తండ్రి: యం రాజేశ్వామ్‌దాస్ డి నెం.5-7/8-66, 8వ లైను, జమ్ములమ్మగుడి వీధి, కెయల్ రావు నగర్, విజయవాడ-520 001.	గ్రాస్: 17.50

తేది: 15-11-2025 ప్రదేశం: విజయవాడ సం/- బ్రాంచి మేనేజర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్టినగర్ బ్రాంచి

(c) eenadu

విజయవాడ మధ్య

సహస్ర దీపాలంకరణ

గవర్నర్‌పేట, మధురానగర్, న్యూస్‌టుడే : కార్తికమాసం సందర్భంగా కాశీ విశ్వేశ్వరుడిని సహస్ర దీపాలతో కనుల పండువగా అలంకరించారు. గవర్నర్‌పేటలోని కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానంలో అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి దీపాలు వెలిగించారు. భక్తిశ్రద్ధలతో స్వామిని పూజించారు. ఈవో యడ్లపల్లి సీతారామయ్య నేతృత్వంలో తీర్థప్రసాదాలు అందించారు. ★ రామకృష్ణాపురం కోదండరాజు వీధిలో శివక్షేత్ర బృందం ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం నిర్వహించారు. అర్చకులు లక్ష్మణరావు శ్రీనివాస శర్మ లోక కల్యాణార్థం శ్రీచక్ర నవావర్ణార్చన, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం తదితర పూజలు చేశారు. క్షేత్రంలో మధుసూదనరావు, పార్వతి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐలు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఎస్వీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌పేట కాశీవిశ్వేశ్వర ఆలయంలో దీపాలు

వైభవం.. లక్ష దీపోత్సవం

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : శత సహస్ర దీపార్చన సేవా మండలి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సత్యనారాయణపురం శివవిద్యా మందిర్ ప్రాంగణంలో లక్ష దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్తిక దీపాలు వెలిగించండి.. అజ్ఞాన అంధకారాన్ని తొలగించండి అనే నినాదంతో గత 17 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండలి కార్యదర్శి నాగలింగం శివాజీ తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుగుతాయని వివరించారు. ఆధ్యాత్మిక వేత్త యాబలూరి లోకనాథశర్మ, భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, వి.శివాజీ, రవిశంకర నారాయణ, కె.గణేష్ పాల్గొన్నారు.

అలరించిన గాత్ర కచేరి

పాడుతున్న అర్చన, సమన్వి

విజయవాడ సాంస్కృతికం: సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా శనివారం గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో లతాంగి సోదరీమణులైన అర్చన, సమన్విల గాత్ర యుగళ వేదిక శ్రోతలను అలరించింది. కేదారగౌళ వర్ణంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం.. ఆద్యంతం ఆకట్టుకుంది. వయొలిన్‌తో గాయత్రి, మృదంగంతో అరవింద్ సహకారం అందించారు. సమితి అధ్యక్షుడు గోవిందం మన్నం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

మహిళలకు ఉచిత వైద్యం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : నగరంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సఖి సురక్ష కార్యక్రమంలో భాగంగా సర్కిల్-2 పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు గవర్నర్‌పేటలోని ఐవీ ప్యాలెస్‌లో శిబిరం నిర్వహించారు. తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి ప్రారంభించారు. నవంబరు 21 వరకు కొనసాగుతుందని, స్వయం సహాయక సంఘాల సభ్యులు వినియోగించుకోవాలని కోరారు. థైరాయిడ్, హిమోగ్లోబిన్, మూడు రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ఎంజే నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వావిలాల రఘునాథశర్మ ఆధ్వర్యంలో అజిత్‌సింగ్‌నగర్‌లోని విద్యుత్తు ఉపకేంద్రం ప్రాంగణంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు, విద్యుత్తు సిబ్బంది వినియోగించుకున్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్, జ్వరాలు, ఎముకలు, కళ్లు, నరాలు, కండరాల వ్యాధులకు వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

నిర్మాతలకు అండగా నిలిచిన కృష్ణ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : భారతీయ చలన చిత్ర చరిత్రలో సూపర్‌స్టార్ కృష్ణ తనకంటూ ప్రత్యేకమైన అధ్యాయాన్ని సృష్టించుకున్నారని సూపర్‌స్టార్ కృష్ణ-మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.సుదాస్వామి పేర్కొన్నారు. శనివారం లెనిన్‌కూడలిలోని శిర్డీసాయిబాబా, నాగమానసాదేవి మందిరంలో కృష్ణ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలుగు సినిమాకు ఆధునిక సాంకేతికతను పరిచయం చేశారని చెప్పారు. నిర్మాతలకు అండగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

అందరి చూపు.. స్వచ్ఛత వైపు..

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నగరంలో ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశం మేరకు ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లు, ఏసీపీ, ఏడీసీపీ, డీసీపీ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. పోలీస్‌స్టేషన్లలో దుమ్ము, బూజు దులిపి శుభ్రం చేశారు. ★ 23వ డివిజన్ సూర్యారావుపేట గోపాలరెడ్డి రోడ్డులో కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి పారిశుద్ధ్య సిబ్బందితో పరిశుభ్రత పాటిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఓవర్‌హెడ్ ట్యాంక్ పూడిక తీయించారు, ముదునూరి పారేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ స్పెషల్ ఆఫీసర్ గిరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ★ పాయకాపురం : పరిసరాల పరిశుభ్రత అందరూ పాటిస్తే సత్ఫలితాలుంటాయని తెదేపా 61వ డివిజన్ అధ్యక్షుడు ఆకుల సూర్యప్రకాష్ అన్నారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. శానిటరీ అధికారి శ్రీనివాసరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మాచవరం : మాచవరంలోని శ్రీదాసాంజనేయస్వామి దేవస్థానం, పరిసరాలను ఈవో పి.లోకేశ్వరి, పాలక మండలి చైర్మన్ సోడిశెట్టి కృష్ణప్రసాద్, ఇతర సభ్యులు శుభ్రం చేశారు. సీతారాంపురం : స్థానిక 25వ డివిజన్ దుర్గాపురం రైవస్ కాలువ గట్టున తెదేపా డివిజన్ అధ్యక్షుడు మాచర్ల గోపీనాథ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. విజయ్యస్త సూపర్ బజార్ డైరెక్టర్ దొంగల అంజనేయులు, నాయకులు బెవర దుర్గారావు, కాశీదాసు, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలరెడ్డిరోడ్డులో ప్రతిజ్ఞ చేయిస్తున్న బాలస్వామి

మాచవరంలో అంజన్న దేవాలయాన్ని శుభ్రం చేస్తున్న కృష్ణప్రసాద్, లోకేశ్వరి తదితరులు

సామాజిక శుభ్రత ఎంతో అవసరం

ర్యాలీ ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : వ్యక్తిగత శుభ్రత.. మన ఆరోగ్యానికి, సామాజిక శుభ్రత.. సమాజ అభివృద్ధికి దోహదపడతాయని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం వాంబేకాలనీలోని 'సీ' బ్లాక్ వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. శుభ్రతపై సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని సూచించారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య శిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవనం పైనుంచి దూకిన విద్యార్థిని

గుంటూరు, న్యూస్‌టుడే : భవనం పై నుంచి ఓ విద్యార్థిని దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజధాని పరిధిలోని ఓ యూనివర్సిటీలో విజయవాడకు చెందిన విద్యార్థిని బ్యాచ్‌లర్ డిగ్రీ చదువుతోంది. శుక్రవారం సాయంత్రం 2.30 నుంచి 3 గంటల మధ్యలో వర్సిటీ భవనంలోని నాలుగో అంతస్తు నుంచి కిందికి దూకింది. ఈ క్రమంలో ఫ్లోర్‌కు.. ఫ్లోర్‌కు మధ్య ఉన్న నెట్‌లో పడటంతో ఆమెకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆమెను సురక్షితంగా కిందకి దింపి వర్సిటీ యాజమాన్యం తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, విద్యార్థిని అలా చేయడానికి కారణాలు తెలియాల్సి ఉంది.

మహాసభల విజయవంతానికి పిలుపు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : తిరుపతిలో డిసెంబరు 12, 13, 14 తేదీల్లో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.రామ్మోహన్, కె.ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. శనివారం బాలోత్సవ్ భవన్‌లో కార్యక్రమ గోడపత్రికలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. మహాసభల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల మెస్ ఛార్జీలు, ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడం మానుకోవాలని కోరారు. నాయకులు వెంకటేశ్వరరావు, ప్రణీత, షణ్ముఖ, కుమార్‌స్వామి, యశస్విని తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తిగా జాతీయ సదస్సు

మాచవరం, న్యూస్‌టుడే : స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు 'ఏఐ, ఎంఎల్'పై నిర్వహించిన జాతీయ సదస్సు శనివారం ముగిసిందని ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నుంచి పి.అనిల్ గౌరవ విచ్చేసి ప్రేరణాత్మక ప్రసంగం చేశారని పేర్కొన్నారు. విద్యార్థులకు మౌఖిక, పత్రసమర్పణ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

న్యాయవాదులకు భద్రత కల్పించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే : న్యాయవాదులపై దాడులు అరికట్టి, రక్షణ కల్పించాలని ఆంధ్రా లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రాజారామ్ కోరారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసాంఘిక శక్తుల నుంచి న్యాయవాదులకు బెదిరింపులు వస్తున్నా.. పట్టించుకోవడం లేదని, కొన్నిసార్లు న్యాయవాదులు ఇచ్చే ఫిర్యాదులను కూడా పోలీసులు తీసుకోవడం లేదని ఆరోపించారు. కొన్ని ఘటనల్లో తిరిగి అక్రమ కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలో నిర్వహించే బార్ కౌన్సిల్ ఎన్నికలకు అసోసియేషన్ తరపున పోటీ నిలబెడతామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రూ.1.25 లక్షల డిపాజిట్ చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడం సరికాదన్నారు. రూ.2వేలు మాత్రమే రుసుము చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు.

కొల్లూరికి ఘన నివాళి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : దివంగత ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకుడు కొల్లూరి సమాజ మార్పు కోసం.. అక్షరమే ఆయుధంగా పోరాడిన సాహితీవేత్త అని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయరాజు అన్నారు. శనివారం ప్రజాశక్తి నగర్‌లోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో కొల్లూరి సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఎక్స్ రే కార్యవర్గ సభ్యులు గోపు రాము, సీతారామారావు, గుర్రం ఏడుకొండలు, ఆనంద్, మల్లిక, సుజాత తదితరులు కొల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు.

WANTED TEACHERS

Walk in Interview 17th, 18th & 19th Nov-2025

KINDER GARTEN LKG & UKG — Montessori Trained / B.Ed. / Degree / P.G. / Fresher or Experienced

I TO III CLASSES — Eng., Sci., Soc.,

IV - V CLASSES — Eng., Maths, Sci., Soc., Computer Science

VI TO VII CLASSES — Maths, Sci., Soc., Computer Science

VIII TO X CLASSES — Hindi, P.S., N.S.,

Qualification : B.Ed. / Degree / P.G. / Fresher or Experienced

Vidya + Vinayam + Vivekam = Vijayam

Vivekananda English Medium School

Recognised by Govt. of AP. The Concept School...

S.E.R. Center, PRASADAMPADU, VIJAYAWADA-8

✆ 93939 36488, 93963 61666

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.

Appendix – IV –A
[See Provison to rule 8(6) R/w 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.23-12-2025

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు రూల్ 8(6) ఆర్/డబ్ల్యూ రూల్ 9(1) ప్రకారం

భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు ప్రకారం దిగువ ఋణ ఖాతాలలో **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే"** అనే నిబంధనపై బ్యాంక్ బకాయిలను మరియు వడ్డీను వసూలు చేయటానికి విక్రయించే హక్కుతో దిగువ ఆస్థిని స్వాధీనం చేసుకున్నారు. కావున బకాయిలను తిరిగి చెల్లించటంలో విఫలమైన తరువాత దిగువ అధీకృత అధికారి పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద ఇవ్వబడిన అధికారాన్ని ఉపయోగించి సదరు ఆస్థిని విక్రయించడం ద్వారా బ్యాంకు బకాయిలను రాబట్టుకొనుటకు ప్రతిపాదిస్తున్నారు. https://www.baanknet.com వెబ్ పోర్టల్‌లో పేర్కొన్న ఇ-వేలం ఫ్లాట్‌ఫాం ద్వారా దిగువ సంతకం చేసిన వ్యక్తి ద్వారా అమ్మకం జరుగుతుంది.

ఋణగ్రహీత(ల) పేరు: 1. శ్రీ షేక్ షఫీ, తండ్రి: యస్‌కె గాలిబ్, 2. శ్రీమతి షేక్ మున్ని బేగం, భర్త: షేక్ షఫీ
హోమ్ లోన్ అకౌంట్ నెంబర్లు: 38309087834, 38309085009, టాప్‌అప్: 38309103245, సురక్ష అకౌంట్ నెంబర్లు: 38309250268, 38309282950
బకాయి మొత్తం: ది.17-01-2025 నాటికి రూ.54,24,629/- (అక్షరాల యాభైనాలుగులక్షల ఇరవైనాలుగువేల ఆరువందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) & ది.13-11-2025 నాటికి రూ.58,72,583/- (అక్షరాల యాభైఎనిమిదిలక్షల డెభ్భైరెండువేల ఐదువందల ఎనభైమూడు రూపాయలు మాత్రమే)
స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ షేక్ షఫీ, తండ్రి: యస్‌కె గాలిబ్
స్థిరాస్తి వివరము: యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, ముత్యాలంపాడు ఏరియా, డోర్ నెం.43-140-9, కొత్త అసెస్‌మెంట్ నెం.140439, పాత అసెస్‌మెంట్ నెం.18698/13ఎ, ప్లాట్ నెం.3543బి, బ్లాక్ నెం.140, ఆర్‌యస్ నెం.17 పార్టు లోని 66.1/2 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన ఆర్‌సిసి భవనము శ్రీ షేక్ షఫీ, తండ్రి: యస్‌కె గాలిబ్ గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.6074/2010, తేది:02-12-2010, విజయవాడ యస్ఆర్ఒ, యన్‌టిఆర్ జిల్లా. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.3542 లోని ఆస్థి-40 అడుగులు, దక్షిణం: మునిసిపల్ రోడ్డు-15 అడుగులు, పడమర: ప్లాట్ నెం.3543బి లోని ఆస్థి-40 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం.3552 లోని ఆస్థి-15 అడుగులు.

రిజర్వు ధర: రూ.40,06,000/- ధరావత్తు: రూ.4,00,600/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 23-12-2025 ఉ॥ గం॥ 11.00 ల నుండి సా॥ గం॥ 05.00 ల వరకు

సొమ్మును సమర్పించుటకు A/c No:30733231487, IFSC Code: SBIN0011098, Name of the Bank, SBI, SARC, (RACPC-1, Vijayawada, NTR District) వెబ్‌పోర్టల్ https://www.baanknet.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://www.baanknet.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను.
తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా M/s PSB Alliance PVT Ltd., టోల్ ఫ్రీ నెం: +91 8291220220 వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్థుల తనిఖీ కొరకు (చీఫ్ మేనేజర్-SAM), మొబైల్ నెం.9424690028, ఇ-మెయిల్ ఐడి: sbi.05252@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సీ: M/s.DRS Associates, మొబైల్ నెం:9014758586 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును. నియమ నిబంధనలు వర్తిస్తాయి.

ప్రదేశం: విజయవాడ
తేది : 15-11-2025
సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.

Appendix – IV –A
[See Provison to rule 8(6) R/w 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.23-12-2025

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు రూల్ 8(6) ఆర్/డబ్ల్యూ రూల్ 9(1) ప్రకారం

భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు ప్రకారం దిగువ ఋణ ఖాతాలలో **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే"** అనే నిబంధనపై బ్యాంక్ బకాయిలను మరియు వడ్డీను వసూలు చేయటానికి విక్రయించే హక్కుతో దిగువ ఆస్థిని స్వాధీనం చేసుకున్నారు. కావున బకాయిలను తిరిగి చెల్లించటంలో విఫలమైన తరువాత దిగువ అధీకృత అధికారి పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద ఇవ్వబడిన అధికారాన్ని ఉపయోగించి సదరు ఆస్థిని విక్రయించడం ద్వారా బ్యాంకు బకాయిలను రాబట్టుకొనుటకు ప్రతిపాదిస్తున్నారు. https://www.baanknet.com వెబ్ పోర్టల్‌లో పేర్కొన్న ఇ-వేలం ఫ్లాట్‌ఫాం ద్వారా దిగువ సంతకం చేసిన వ్యక్తి ద్వారా అమ్మకం జరుగుతుంది.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ సయ్యద్ సలీమ్ బాషా, తండ్రి: వలి బాషా
5-674, కొప్పురావు కాలని, 3వ లైను, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.
హోమ్ లోన్ అకౌంట్ నెంబర్లు: 41904325983, 41912997718
బకాయి మొత్తం: ది.12-05-2025 నాటికి రూ.44,78,762/- (అక్షరాల నలభైనాలుగులక్షల డెభ్భైఎనిమిదివేల ఏడువందల అరవైరెండు రూపాయలు మాత్రమే) & ది.13-11-2025 నాటికి రూ.47,12,701/- (అక్షరాల నలభైఏడులక్షల పన్నెండువేల ఏడువందల ఒక్క రూపాయలు మాత్రమే)
స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ సయ్యద్ సలీమ్ బాషా
స్థిరాస్తి వివరము: యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, ముత్యాలంపాడు, ఆర్‌యస్ నెం.17/1, డోర్ నెం.42-60-7, బ్లాక్ నెం.59, ప్లాట్ నెం.1497 పార్టు మునిసిపల్ వార్డు నెం.54, పాత అసెస్‌మెంట్ నెం.133484, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1073056963 లోని 66.66 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన ఆర్‌సిసి భవనము శ్రీ సయ్యద్ సలీమ్ బాషా, తండ్రి: వలి బాషా గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.5761/2023, తేది:11-05-2023, విజయవాడ జెయస్ఆర్ఒ, యన్‌టిఆర్ జిల్లా. భవనము హద్దులు: తూర్పు: పిరట్ల వేణుగోపాల్ గారి ఆస్థి, దక్షిణం: మునిసిపల్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.1498, ఉత్తరం: ప్లాట్ నెం.1482.

రిజర్వు ధర: రూ.40,93,000/- ధరావత్తు: రూ.4,09,300/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 23-12-2025 ఉ॥ గం॥ 11.00 ల నుండి సా॥ గం॥ 05.00 ల వరకు

సొమ్మును సమర్పించుటకు A/c No:30733231487, IFSC Code: SBIN0011098, Name of the Bank, SBI, SARC, (RACPC-1, Vijayawada, NTR District) వెబ్‌పోర్టల్ https://www.baanknet.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://www.baanknet.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను.
తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా M/s PSB Alliance PVT Ltd., టోల్ ఫ్రీ నెం: +91 8291220220 వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్థుల తనిఖీ కొరకు (చీఫ్ మేనేజర్-SAM), మొబైల్ నెం.9424690028, ఇ-మెయిల్ ఐడి: sbi.05252@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సీ: M/s.DRS Associates, మొబైల్ నెం:9014758586 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును. నియమ నిబంధనలు వర్తిస్తాయి.

ప్రదేశం: విజయవాడ
తేది : 15-11-2025
సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

చట్టాలపై అవగాహన

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మహాత్మాగాంధీరోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శనను మాజీ ఎమ్మెల్సీ టి.డి.జనార్దన్ ప్రారంభించారు. అరుదైన పుస్తకాలు, తాళపత్ర గ్రంథాలను పరిశీలించారు. భద్రపరిచిన పాత దినపత్రికలు తనకు ఎన్టీఆర్ జీవితచరిత్ర రాసేందుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వారోత్సవాల సందర్భంగా పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి తెలిపారు. హైకోర్టు న్యాయవాది అయ్యప్ప చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. వినియోగదారుల రక్షణ చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, సమాచార హక్కు చట్టం, పోక్సో యాక్ట్‌పై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు వివరిస్తున్న న్యాయవాది అయ్యప్ప

గిరిజనులకు ప్రాధాన్యం ఇవ్వండి

మాట్లాడుతున్న వంశీకృష్ణ. చిత్రంలో నవీన్, మోహన్‌కుమార్, భాగ్యారావు, శ్రీనివాసరావు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో అన్ని విధాలా వెనుకబడి ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు అన్ని పార్టీలు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలని ఆదివాసీ మేధావుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల వంశీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మైదాన ప్రాంత, ఆదివాసీ శంఖారావం ముగింపు సదస్సులో ఆయన మాట్లాడారు. 1952 సంవత్సరం నుంచి కేవలం అల్లూరి సీతారామరాజు జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లా, ఏలూరు జిల్లాలోని గిరిజనులు మాత్రమే రాజకీయ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని చెప్పారు. మిగిలిన మైదాన ప్రాంత గిరిజనులు చట్టసభల మెట్లు ఎక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మానుపాటి నవీన్ మాట్లాడుతూ.. నామినేటెడ్ పదవుల్లో మైదాన ప్రాంత గిజజనులకు అవకాశం కల్పించాలని కోరారు. ఎరుకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎస్.మోహన్‌కుమార్ మాట్లాడుతూ.. రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ మాట్లాడుతూ.. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోవడంతో రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. వివిధ సంఘాల నాయకులు మేళం భాగ్యారావు, వేలూర్పి శ్రీనివాసరావు, పేరుపోగు వెంకటేశ్వరరావు, పి.లక్ష్మయ్య, డి.శ్రీనివాసరావు, దేవరకొండ ప్రసాద్, మేడా వెంకట్రావు, బి.ప్రకాష్, షేక్ ఇంతియాజ్, రాజేష్ పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.

Appendix – IV –A
[See Provison to rule 8(6) R/w 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది: 23-12-2025

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు రూల్ 8(6) ఆర్/డబ్ల్యూ రూల్ 9(1) ప్రకారం

భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు ప్రకారం దిగువ ఋణ ఖాతాలలో **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే"** అనే నిబంధనపై బ్యాంక్ బకాయిలను మరియు వడ్డీను వసూలు చేయటానికి విక్రయించే హక్కుతో దిగువ ఆస్థిని స్వాధీనం చేసుకున్నారు. కావున బకాయిలను తిరిగి చెల్లించటంలో విఫలమైన తరువాత దిగువ అధీకృత అధికారి పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద ఇవ్వబడిన అధికారాన్ని ఉపయోగించి సదరు ఆస్థిని విక్రయించడం ద్వారా బ్యాంకు బకాయిలను రాబట్టుకొనుటకు ప్రతిపాదిస్తున్నారు. https://www.baanknet.com వెబ్ పోర్టల్‌లో పేర్కొన్న ఇ-వేలం ఫ్లాట్‌ఫాం ద్వారా దిగువ సంతకం చేసిన వ్యక్తి ద్వారా అమ్మకం జరుగుతుంది.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ వెలివెల అర్జునరావు, తండ్రి: వెంకయ్య
బకాయి మొత్తం: ది.05-06-2025 నాటికి రూ.77,07,162/- (అక్షరాల డెభ్భైఏడులక్షల ఏడువేల నూటఅరవైరెండు రూపాయలు మాత్రమే) & ది.14-11-2025 నాటికి రూ.80,06,206/- (అక్షరాల ఎనభైలక్షల ఆరువేల రెండువందల ఆరు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు. డిమాండ్ నోటీసు తేది: 04-06-2025
స్థిరాస్తి యజమాని పేరు: వెలివెల అర్జునరావు, తండ్రి: వెంకయ్య
స్థిరాస్తి వివరము: యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, పాయకాపురం, ఆర్‌యస్ నెం.51/1, మునిసిపల్ వార్డు నెం.18, పాత అసెస్‌మెంట్ నెం.43876, కొత్త అసెస్‌మెంట్ నెం.154730, డోర్ నెం.77-87/1-38 లోని 134.5 (123.13 చ॥గ॥లు + 11.27 చ॥గ॥లు) చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన భవనము యొక్క ప్లింత్ ఏరియా 1170 చ॥అడుగులు శ్రీ వెలివెల అర్జునరావు, తండ్రి: వెంకయ్య గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.2453/2022, తేది:02-03-2022, విజయవాడ జెయస్ఆర్ఒ, కృష్ణా జిల్లా.
ఐటమ్ 1: 123.13 చ॥గ॥లునకు హద్దులు: తూర్పు: 2వ ఐటమ్ యొక్క ఉమ్మడి దారి-25.4 చ॥అ॥లు, దక్షిణం: మేడిశెట్టి సూర్యనారాయణ యొక్క ఆస్థి-43.9 చ॥అ॥లు,, పడమర: తాడికొండ ఉమామహేశ్వరరావు & కీసర నరసింహారావు గార్ల కొంత విస్తీర్ణం-25.4 చ॥అ॥లు, ఉత్తరం: కటారి ఉషారాణి గారి ఆస్థి-43.9 చ॥అ॥లు.
ఐటమ్ 2: 11.27 చ॥గ॥ల ఉమ్మడిదారినకు హద్దులు: తూర్పు: కీసర సామ్రాజ్యం గారి ఆస్థి-50.9 చ॥అ॥లు, దక్షిణం: మేడిశెట్టి సూర్యనారాయణ యొక్క ఆస్థి-4.0 చ॥అ॥లు, పడమర: పీరూరి రమాదేవి, కటారి ఉషారాణి గార్ల ఆస్థి-50.9 చ॥అ॥లు, ఉత్తరం: ఉమ్మడి దారి-4.0 చ॥అ॥లు.

రిజర్వు ధర: రూ.52,02,000/- ధరావత్తు: రూ.5,20,200/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 23-12-2025 ఉ॥ గం॥ 11.00 ల నుండి సా॥ గం॥ 4.00 ల వరకు

సొమ్మును సమర్పించుటకు A/c No:30733231487, IFSC Code: SBIN0011098, Name of the Bank, SBI, SARC, (RACPC-1, Vijayawada, NTR District) వెబ్‌పోర్టల్ https://www.baanknet.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://www.baanknet.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను.
తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా M/s PSB Alliance PVT Ltd., టోల్ ఫ్రీ నెం: +91 8291220220 వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్థుల తనిఖీ కొరకు ఆథరైజ్డ్ ఆఫీసర్, SBI, HLC-1, యం.జి. రోడ్, విజయవాడ, మొబైల్ నెం.9424690028, ఇ-మెయిల్ ఐడి: sbi.05252@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సీ: M/s.PRS Associates, మొబైల్ నెం:7013439314 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును. నియమ నిబంధనలు వర్తిస్తాయి.

ప్రదేశం : విజయవాడ
తేది : 15-11-2025
సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

గంజాయితో దొరికిన యూట్యూబర్

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడకు చెందిన ఓ.త్రినాథ్‌రెడ్డి అనే వ్యక్తిని రెండు కిలోల గంజాయితో శనివారం అరెస్టు చేసినట్లు అనకాపల్లి జిల్లా నర్సీపట్నం గ్రామీణ ఎస్సై రాజారావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం... గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి సమాచారం అందడంతో మధ్యవర్తుల సమక్షంలో పోలీసు సిబ్బంది నెల్లిమెట్ట కూడలి వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో స్కూటర్‌పై చింతపల్లి నుంచి నర్సీపట్నం వైపు వస్తున్న ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా వెంటాడి పట్టుకున్నట్లు వివరించారు. అతని చేతి సంచిని తనిఖీ చేసినప్పుడు రెండు కిలోల గంజాయి దొరికిందని, నిందితుడు ఓ యూ-ట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడని ఎస్సై వివరించారు. మైత్రీ ఫౌండేషన్ పేరు మీద పేదలకు సాయం చేస్తానని ప్రచారం చేసుకుంటూ అరకులోయ పరిసరాల్లో గంజాయి రుచి చూస్తానని చెప్పి కొద్ది కొద్దిగా సేకరించుకుని అందులో మిగిలినది తాగడానికి తెచ్చుకుంటూ పోలీసులకు దొరికిపోయాడని వివరించారు. అతని నుంచి గంజాయి, స్కూటర్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

స్మృతివనంలో సమస్యల పరిష్కారానికి వినతి

సూర్యారావుపేట: స్వరాజ్య మైదానంలోని స్మృతివనాన్ని సక్రమంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, కార్యనిర్వాహక కార్యదర్శి బుట్టి రాయప్పల తదితరులతో స్మృతివనాన్ని సందర్శించారు. పారిశుద్ధ్య, సెక్యూరిటీ సిబ్బంది చాలా తక్కువ మంది ఉన్నారని, వాటర్ ఫౌంటెన్ నిర్వహణకు సిబ్బంది అసలు లేరని పేర్కొన్నారు. ఫుడ్‌కోర్టు, మినీ థియేటర్, కల్యాణ మండపం నిర్వహణ సరిగా లేదని చెప్పారు. వీటిని పరిష్కరించాలని అధికారులకు విన్నవించారు.

ఆటో కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్

శ్రీనివాసరావు, పోలారీ, కార్మికుల నినాదాలు

గాంధీనగర్: ఆటో మోటారు డ్రైవర్లకు ఏడాదికి రూ.15వేలు చెల్లిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఇఫ్టూ ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు శ్రీనివాసరావు కోరారు. శనివారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం మొత్తంలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని కోరారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.పోలారీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రెండు లక్షల కోట్లు అప్పులు చేసిందని, కార్పొరేట్లకు వేల ఎకరాలు కట్టబెడుతోందని మండిపడ్డారు. ఆటో కార్మికులపై అధిక పెనాల్టీలు విధించడం సరికాదని పేర్కొన్నారు. జీవో నంబరు 21ని రద్దు చేసి.. అన్ని పెనాల్టీలను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద సెటిల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మునిశంకర్, పెద్దిరాజు, రఫిఖాన్, శ్రీధర్‌బాబు, వై.అప్పారావు, సూరిబాబు, అలీ తదితరులు పాల్గొన్నారు.

నూతన వెంచర్

ప్రారంభోత్సవ ఆహ్వానము

DREAM CITY @ NEPPALI

ఆదివారం 16-11-2025 ఉ. 10-30 ని.లకు

వేదిక

నెప్పల్లి గ్రామం, కంకిపాడు (మం), కృష్ణా జిల్లా

మార్కెటింగ్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు కస్టమర్లకు మా ఆహ్వానం



ప్రారంభకులు

శ్రీ బోడే ప్రసాద్ గారు

పెనమలూరు శాసనసభ్యులు

SUVARNAKUTEER DEVELOPERS PVT LTD

తరతరాలకు... చెరగనిది

AN ISO 9001:2015 CERTIFIED

ఫ్లాట్ నెం: 100, నవమల్లిక, 4th ఫ్లోర్, 4వ రోడ్డు, టీచర్స్ కాలనీ, ఫన్‌టైమ్ దగ్గర, పటమట, విజయవాడ. ✆ 97804 49999, 97805 59999

EENADU Classifieds

JOBS

WANTED
* TELECALLERS (Work form home and office)
* FIELD OFFICERS (Two Wheeler Must)
* CAR DRIVER
Fixed salary (15k above)
PROPERTY EXPERTS Vijayawada, Brts road.
✆ 8233992339

WANTED
Lady Gynecologist MS (OBGY)
Padmavathi Hospital
Ramanagaram, CHALLAPALLI.
✆ 98850 51179 (9 Am - 4 Pm)

MARKETING/ SALES

FACULTY/ TEACHERS

Wanted Teachers to teach 6 to 10 Class (E.M.) Science, Social, Hindi walk in at Sri Bhashitha School-Mopidevi. ✆ 9440727560

Wanted Teachers: Pre Primary, PET, I, II, III Classes. T.T.I.A.A. E.M. High School, Bhavanipuram, VJA. ✆ 96189 70405, 87905 91440.

DRIVERS

ACCOUNTING

TOURS AND TRAVELS

www.tourtimes.in

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED
₹1025/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

బడి పిల్లలూ జరభద్రం!

ట్రాఫిక్‌లో చిక్కుకున్న విద్యార్థులు

నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రధాన కూడళ్లు, రహదారుల్లో ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ సరిగా లేకపోవడంతో వేగంగా వెళ్లే వాహనాల మధ్య బడిపిల్లలు రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఆ సమయంలో అటు వాహనదారులు.. ఇటు బడిపిల్లలు ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. ట్రాఫిక్ పోలీసులు పాఠశాలలు వదిలే సమయంలో ట్రాఫిక్ నియంత్రణ చేస్తే బడిపిల్లలు సజావుగా ఇంటికి చేరుకోవచ్చు. నగరంలో మొగల్రాజపురం జమ్మిచెట్టు సెంటర్‌లో నాలుగు వైపుల నుంచి వాహనాలు రద్దీ ఉన్న సమయంలో పాఠశాల విద్యార్థులు రహదారి దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారు. -ఈనాడు, అమరావతి

కార్తికం.. శివోహం

సత్యనారాయణపురం విజయ్ విహార్ పాఠశాలలో శతసహస్ర దీపార్చన సేవా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తిక దీపోత్సవంలో.. శివలింగాకారంలో దీపాల వెలుగులు. - ఈనాడు, అమరావతి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్‌గా రామచంద్రరాజు

గాంధీనగర్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా గుంటూరు నగరానికి చెందిన పి.రామచంద్రరాజు ఎన్నికయ్యారు. శనివారం విజయవాడలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఆయన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థి సంఘ నాయకుడిగా కళాశాల స్థాయి నుంచే ఆయన సామాజిక సేవలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందారు. వెంకటేశ్వర విజ్ఞాన మందిర్ ఠాగూర్ మెమోరియల్ ట్రస్టు కార్యదర్శిగా, భారతీయ విద్యా భవన్స్ గుంటూరు కేంద్ర సెక్రటరీగా వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. రెడ్ క్రాస్ గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులుగా రెండు దశాబ్దాల పాటు సేవలు అందించారు. 2016 నుంచి జిల్లా వైస్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు.

అగ్నికుల క్షత్రియ సంఘాలను ఏకం చేద్దాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బీసీల్లో యాదవ, గౌడ తర్వాత సింహభాగం అగ్నికుల క్షత్రియులదేనని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు పేర్కొన్నారు. ఆయా సంఘాలు, గ్రూపులను ఏకతాటిపై తీసుకువచ్చి రాష్ట్ర స్థాయిలో బలమైన సంఘాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. శనివారం మహాత్మా గాంధీ రోడ్డులోని అమరావతి కన్వెన్షన్ హాలులో అగ్ని, వన్నియకుల క్షత్రియుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర మాజీ మంత్రి అన్బుమణి రాందాస్.. సంఘం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచించారు. అప్పుడే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను, డిమాండ్ చేసి తీసుకునేందుకు వీలుంటుందని చెప్పారు. పాపారావు మాట్లాడుతూ.. అన్ని సంఘాలను కలిపి ఒకటిగా చేయాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఇదే ప్రతి ఒక్కరి ఎజెండా కావాలని సూచించారు. తమ కులంలో రాష్ట్రం నలుమూలలా అనేక మంది నాయకులు, మేధావులు ఉన్నారని.. వారంతా సంఘం బలోపేతానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. అందరం కలిసి ఒక ఐకాసగా ఏర్పడాల్సిన అవసరం ఉందని వివరించారు. యువతకు ప్రాధాన్యం ఇద్దామని సభను కోరారు. పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, ఒకే సంఘంగా ఏర్పడి కుల రక్షణకు పోరాటం చేద్దామని ఏకగ్రీవంగా ఆమోదించారు. అన్బుమణి రాందాస్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ సంఘం నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు బర్రె ప్రసాద్, కొక్కిలిగడ్డ సుబ్బారావు, అవనిగడ్డ నాగయ్య, కోదండ కృష్ణ, నాయక్ సాంబశివరావు, సీఆర్ రాజన్, పీతా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాపారావు. వేదికపై ప్రసాద్, సుబ్బారావు, నాగయ్య, కోదండ కృష్ణ తదితరులు

నందిగామకు శాశ్వత తాగునీటి పథకం

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామకు ఆసియా మౌలిక వసతుల అభివృద్ధి బ్యాంకు నిధులు రూ.106 కోట్లతో శాశ్వత తాగునీటి పథకం నిర్మిస్తున్నామని ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు తెలిపారు. శనివారం ఆయన, సీఈ ఎ.సుధాకర్, ఎస్ఈ డి.శ్రీనివాసరావు, ఈఈ వెంకటేశ్వరరెడ్డి చందర్లపాడు మండలం గుడిమెట్ల వద్ద కృష్ణానది ఒడ్డున నిర్మించే ఇంటెక్ వెల్ నిర్మాణ పనులు, అనాసాగరం వద్ద ట్యాంకు నిర్మాణాన్ని పరిశీలించారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యను కలిసి దీనిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి టెండర్లు ఖరారు చేశారని, వచ్చేనెలలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఇది అమల్లోకి వస్తే నందిగామకు 30 ఏళ్ల వరకు నీటి కొరత రాదన్నారు. నిత్యం ఒక్కొక్కరికి 135 లీటర్ల నీటిని ఇస్తామని చెప్పారు. ప్రజారోగ్య శాఖ డీఈ కృష్ణబాబు, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, ఏఈ ఫణి శ్రీనివాస్, తెదేపా నాయకులు ఏచూరి రాము, అమ్మినేని జ్వాలా ప్రసాద్, కత్రోజు శ్రీనివాసాచారి, భాజపా నాయకుడు తొర్లికొండ సీతారామయ్య పాల్గొన్నారు.

కృష్ణానది వద్ద చర్చిస్తున్న చీఫ్ ఇంజినీర్ ప్రభాకరరావు, సీఈ సుధాకర్, ఎస్ఈ శ్రీనివాసరావు

చీఫ్ జస్టిస్‌కు స్వాగతం పలికిన జేసీ, సీపీ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపర్తి పర్యటన ముగించుకుని నగరంలోని నోవాటెల్ హోటల్‌కు వచ్చారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ అధికారులు గౌరవ వందనం చేశారు.

జస్టిస్ బి.ఆర్.గవాయికు పుష్పగుచ్ఛం అందిస్తున్న జేసీ ఇలక్కియా తదితరులు

ఆకాశవాణి సంగీత సమ్మేళనం నేడు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 16న ఆకాశవాణి సంగీత సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆకాశవాణి డీడీజీ, కార్యాలయాధిపతి సోమేశ్వరరావు తెలిపారు. శనివారం లబ్బీపేటలోని ఆకాశవాణి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 1952వ సంవత్సరం నుంచి ప్రతి రెండు సంవత్సరాలకు ప్రముఖ సంగీత విద్వాంసులతో శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 67వ సంగీత సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఎం.సుధాకర్‌మోహన్, కార్యక్రమ అనుసంధానకర్త చూండూరు మాణిక్యరావు పాల్గొన్నారు.

విదేశీయుల గోప్యతకు భంగం కలగకుండా నిఘా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : విదేశీయుల భద్రత దృష్ట్యా వారి గోప్యతకు భంగం కలగకుండా పటిష్ఠ నిఘా ఉంచాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు పేర్కొన్నారు. శనివారం తన ఇమ్మిగ్రేషన్ వీసా ఫారినర్స్ రిజిస్ట్రేషన్ అండ్ ట్రాకింగ్ (ఐ.వి.ఎఫ్.ఆర్.టి.)పై పోలీసు అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. విదేశీ పర్యాటకుల రాకపోకలు, వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఇకపై ప్రతి నెలా మూడో శనివారం దీనిపై సమీక్షిస్తామని తెలిపారు. జిల్లా పర్యటన నిమిత్తం వచ్చే విదేశీయులు ఏ హోటల్స్‌లో ఉంటున్నారో తెలుసుకోవాలని చెప్పారు. వారి వివరాలను ఆయా హోటళ్ల నిర్వాహకులు పోర్టల్‌లో నమోదు చేసేలా చూడాలన్నారు. విద్యార్థుల వివరాలను సదరు విద్యాసంస్థల ప్రతినిధులు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే విదేశీయుల గోప్యతకు భంగం కలగకుండా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్ 2025పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీపీలు కె.జి.వి.సరిత, రూరల్ డీసీపీ బి.లక్ష్మీనారాయణ, ఏసీపీలు దుర్గారావు, స్రవంతి రాయ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న సీపీ రాజశేఖరబాబు

సహకార సంఘాల బలోపేతానికి చర్యలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం శనివారం మహాత్మాగాంధీరోడ్డులోని కేడీసీసీ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్స్ (నాఫ్స్‌కాబ్) ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ఛైర్మన్, కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావుతో సమావేశమయ్యారు. సహకార సొసైటీల బలోపేతంపై చర్చించారు. రాష్ట్రంలోని సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయనకు వివరించారు. ప్రస్తుతం సీఎంఏ నిబంధనల ప్రకారం రూ.40 లక్షల క్రెడిట్ లిమిట్‌ను మరింతగా పెంచితే వ్యవస్థ బలపడుతుందని వివరించారు. రైతుల పంట రుణాలపై నాబార్డు నుంచి వచ్చే పరిమితిని తగ్గించకుండా దాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యుత్తమ పనితీరుతో గుర్తింపు పొందిన కరీంనగర్ డీసీసీబీని సందర్శించాలని నెట్టెంను ఆహ్వానించారు. రెండు సంస్థల మధ్య సహకార రంగం అభివృద్ధికి సంబంధించిన అనుభవాలు, ఉత్తమ పద్ధతుల మార్పిడి, పరస్పర సహకారంపై చర్చిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్‌మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రవీందర్‌రావుకు జ్ఞాపిక ఇస్తున్న రఘురాం, శ్యామ్‌మనోహర్

అంతరిక్ష రంగంపై ఆసక్తి కనబరచాలి

మాట్లాడుతున్న ఇస్రో శాస్త్రవేత్త శేషగిరిరావు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : భారత్ అంతరిక్ష రంగంలో దూసుకుపోతున్న తరుణంలో యువత ఈ రంగంలోకి రావడానికి ఆసక్తి కనబరచాలని ప్రముఖ శాస్త్రవేత్త, శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ వి. శేషగిరిరావు అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతరిక్ష రంగంపై ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపగ్రహ సేవలు లేని భూగోళాన్ని ఊహించలేమని, ప్రస్తుతం 12 వేల ఉప గ్రహాలు వివిధ రకాల సేవలు అందిస్తుండగా, వచ్చే నాలుగేళ్లలో ఈ సంఖ్య 68 వేలకు చేరుతుందని వెల్లడించారు. ఫొటోగ్రఫీ నిమిత్తం సుదూర గ్రహాలకు ఇప్పటికే రెండు నానో శాటిలైట్లు (ఇంటర్ ప్లానెటరీ) వెళ్లాయని, శాటిలైట్ డేటా సెంటర్లు రాబోతున్నాయని, కొన్ని దేశాలు చంద్రునిపై జీపీఎస్ దిశగా అడుగులు వేస్తున్నాయని చెప్పారు. శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ (సిస్టం రిలయబిలిటీ) పి. సునీల్ మాట్లాడుతూ స్పేస్ టూరిజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. చంద్రయాన్ 4, 5 దశలు, గగనయాన్, ఆదిత్య మిషన్‌లతో పాటు చంద్ర మండల యాత్ర, అంతరిక్ష కేంద్రం ఏర్పాటు ప్రణాళికలతో భారత దేశం అంతరిక్ష రంగంలో అగ్రగామిగా ఉందని వెల్లడించారు. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ మేకా రమేశ్, కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, భౌతిక శాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఇస్రో శాస్త్రవేత్తలను సత్కరించారు.

బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : బీసీల రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యంగా పని చేస్తామని యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.హనుమంతరావు అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జనాభాలో అత్యధిక శాతం బీసీలు ఉన్నా.. కొన్ని కులాలకే ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటి వరకు రాజకీయ ప్రాధాన్యత లేని ప్రతి కులానికీ ప్రాధాన్యత కల్పించడం, బీసీలు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దామాషా ప్రకారం విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీ ఐక్యవేదిక నాయకులు ఇంటూరి బాబ్జి మాట్లాడుతూ.. హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం సాధిస్తేనే హక్కులు సాధించుకోగలుగుతామని చెప్పారు. దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడిగా నాగిడి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి లలిత్ ప్రజాపతిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రామకృష్ణ, మణికంఠ, రామ్‌ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఐక్యత చాటుతున్న హనుమంతరావు, బాబ్జి, సాంబశివరావు, రామకృష్ణ తదితరులు

నితీశ్‌కుమార్ ముందు చూపుతోనే బిహార్‌లో క్లీన్ స్వీప్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ముందు చూపుతోనే బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి క్లీన్ స్వీప్ చేసిందని తమిళనాడు పీఎంకే పార్టీ అధినేత, మాజీ కేంద్ర మంత్రి అన్బుమణి రాందాస్ పేర్కొన్నారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. బిహార్‌లో 2023 సంవత్సరంలోనే నితీశ్‌కుమార్ జనగణన పూర్తి చేసి రాష్ట్రంలో స్థితిగతులను అంచనా వేశారని తెలిపారు. ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం ఉపాధి కింద రూ.2 లక్షలు ఇచ్చి ప్రజలకు చేరువయ్యారన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ జనగణనలో విఫలమయ్యారని పేర్కొన్నారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో ఏపీ, తెలంగాణలతో పాటు తమిళనాడుకు లాభమని చెప్పారు. డీఎంకే అధికారంలోకి రాక ముందు తమిళనాడు అప్పులు రూ.4 లక్షల కోట్లు ఉందని.. నాలుగున్నరేళ్లలో అది రూ.9 లక్షల కోట్లకు పైగా అయ్యిందన్నారు. తమిళనాడులో మద్యం అమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు ఎక్కువన్నారు. రిజర్వేషన్ల సమస్యపై తమిళనాడులో జైల్‌భరో కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. విజయ్ టి.వి.కె. పార్టీపై మాట్లాడుతూ.. వేచి చూద్దామని, ప్రస్తుతం ఆ పార్టీ హనీమూన్ పిరియడ్‌లో ఉందన్నారు. తాను ఏపీలో అగ్నికుల, వన్నియకుల క్షత్రియులకు ప్రత్యేక రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి మాట్లాడతానని పేర్కొన్నారు. సమావేశంలో అన్బుమణి రాందాస్ సతీమణి సౌమ్య అన్బుమణి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అన్బుమణి రాందాస్

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

'క్రీడల్లో నకిలీ వయసు ధ్రువపత్రాలను అరికట్టాలి'

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : క్రీడల్లో నకిలీ వయసు ధ్రువపత్రాలను అరికట్టాలని శాయ్ విశ్రాంత కబడ్డీ కోచ్ పోతినేని పద్మజా బాల ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియంలోని కబడ్డీ మైదానంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మూడేళ్లుగా జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌ల్లో పాల్గొనే రాష్ట్ర సబ్ జూనియర్, జూనియర్ క్రీడాకారులు నకిలీ పుట్టిన తేదీ ధ్రువపత్రాలతో పాల్గొంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర కబడ్డీ సంఘం వీరిని ప్రోత్సహిస్తే ప్రతిభావంతులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కబడ్డీలో మొదటి సారిగా యూత్ గేమ్స్ నిర్వహించగా.. రాష్ట్రం నుంచి ముగ్గురు క్రీడాకారులు భారత కబడ్డీ జట్టు శిక్షణ శిబిరానికి ఎంపికయ్యారని, ముగ్గురు క్రీడాకారులు నకిలీ పుట్టిన తేదీ ధ్రువపత్రాలతో యూత్ (అండర్-18) విభాగంలో పాల్గొనడం విచారకరమన్నారు. ఈ విషయంపై తగిన ఆధారాలతో శాప్ అధికారులను కలిసి ఫిర్యాదు చేసినా చర్యలు లేవన్నారు. ఆ ఆధారాలను మీడియా ముందు ప్రదర్శించారు. అవనిగడ్డలో జరిగిన ఎస్సీ మైనర్ బాలిక గ్యాంగ్ రేప్‌లో నేరం ఆరోపించబడిన కొండలరావు అనే క్రీడాకారుడు జాతీయ జూనియర్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని.. రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం మన క్రీడల దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. సమస్య పరిష్కరించాల్సిందిగా శాప్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. వీటిపై చర్యలు తీసుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ఆమె చెప్పారు.

☛ ఈ ఆరోపణలపై శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు స్పందిస్తూ తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిచ్చానని 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ఫిర్యాదు పత్రాలు చూపిస్తున్న పద్మజా బాల

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే : నిర్మాణంలో ఉన్న ఓ భవనం వద్ద విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందిన ఘటన విజయవాడ, సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామానికి చెందిన కటికెల ఏసు (22) పదో తరగతి వరకు చదువుకున్నాడు. కాంక్రీట్ పనులు చేస్తుంటాడు. 15 రోజుల క్రితం పనుల నిమిత్తం విజయవాడకు వచ్చాడు. ఈ నెల 13వ తేదీ సాయంత్రం ఇంటికి ఫోన్ చేసి, స్వరాజ్య మైదానంలో కేపీసీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ వారి భవన నిర్మాణ పనుల్లో చేరినట్లు చెప్పారు. అద్దాల రాజేష్ ద్వారా ఆ కంపెనీ పనుల్లో చేరాడు. శనివారం తెల్లవారుజామున భవనం శ్లాబ్‌పై ఫ్లోరింగ్ పని చేస్తుండగా.. విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే చుట్టుపక్కల వారు అతడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మణికంఠ అనే యువకుడు ఏసు తల్లిదండ్రులకు ఫోన్ చేసి వివరాలు చెప్పారు. హుటాహుటిన వారు విజయవాడకు వచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తండ్రి శ్రీను.. కన్నీరుమున్నీరయ్యారు. మంచి ఉద్యోగంలో చేరాడని ఆనందపడ్డామని, ఇంతలోనే ఈ ఘోరం జరిగిపోయిందని విలపించారు. సూర్యారావుపేట పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు కస్టడీలో అద్విక కేసు నిందితులు

లెక్క చూపని డబ్బుపై ఆరా తీసిన సిట్ అధికారులు

విజయవాడ (పటమట), న్యూస్‌టుడే : అద్విక ట్రేడింగ్ మార్కెటింగ్ కంపెనీ మోసం కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న ప్రధాన నిందితులైన తాడేపల్లి ఆదిత్య, అతడి భార్య సుజాత, ఏజంట్ బాలకృష్ణమూర్తిని పోలీసులు శనివారం కస్టడీకి తీసుకున్నారు. మాచవరం పోలీస్ స్టేషన్‌లో వారిని విచారణ చేస్తున్నారు. అద్విక కంపెనీలో పెట్టుబడి పెట్టిన 1150 మంది డిపాజిటర్లు సుమారు రూ.135 కోట్లు నష్టపోయారు. ఈ నగదును ఎటు దారి మళ్లించారనే కోణంలో విచారణ సాగింది. తన దగ్గర రూపాయి కూడా లేదని.. సేకరించిన నగదు మొత్తాన్ని ఏజంట్లు, డిపాజిటర్లకే చెల్లించినట్లు ఆదిత్య పోలీసుల విచారణలో తెలిపినట్లు సమాచారం. ఈ నెల 18 వరకు ఈ ముగ్గురు పోలీసుల అదుపులో ఉంటారు. వారి నుంచి కీలక విషయాలు రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

Bank of India
Relationship beyond banking
బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోన్, కార్పొరేట్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, #31-23-1ఎ, పి.వి.ఆర్. కాంప్లెక్స్, 1వ అంతస్తు, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ, ఎ.పి.-520004, ఫోన్: 0866-2467762. e-mail: Vijayawada.csd@bankofindia.bank.in

భవానీపురం బ్రాంచ్ నూతన ప్రాంగణములో ఇంటీరియర్ ఫర్నీషింగ్, ఎలక్ట్రికల్, లాన్ మరియు ఎసి పనుల కొరకు టెండరు

బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానీపురం బ్రాంచి నూతన ప్రాంగణములో ఇంటీరియర్ ఫర్నీషింగ్, ఎలక్ట్రికల్, లాన్ మరియు ఎసి పనులకి టెండర్లను ఆహ్వానిస్తుంది. వివరణాత్మక నోటిఫికేషన్ మా వెబ్‌సైట్ www.bankofindia.bank.in లో అందుబాటులో ఉన్నది. అప్లికేషన్స్ సమర్పించడానికి చివరితేదీ: 24.11.2025. ఏదైనా సవరణ / అనుబంధం / నోటిఫికేషన్ ఉంటే, అవి వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడతాయి.

సం/- జోనల్ మేనేజర్, విజయవాడ జోన్

పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. బంగారంతో పరారీ

పటమట, న్యూస్‌టుడే : యువతిని పెళ్లి చేసుకుంటానని మభ్యపెట్టి ఆమె వద్ద బంగారం, నగదు తీసుకుని పరారైన వ్యక్తిని కృష్ణలంక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళానికి చెందిన ఓ యువతి అదే ప్రాంతానికి చెందిన వేముల దుర్గారావును ప్రేమించింది. తల్లిదండ్రులు వివాహానికి ఒప్పుకోక పోవడంతో ఇద్దరూ కలిసి శ్రీకాకుళం నుంచి హైదరాబాద్‌కు బస్సులో బయలుదేరారు. ఈ నెల 14న రాత్రి విజయవాడ పీఎన్ బస్‌స్టేషన్‌లో బస్సు ఆగిన సమయంలో యువతి మరుగుదొడ్డికి వెళ్లగా.. బ్యాగ్ తీసుకుని దుర్గారావు పరారయ్యాడు. బ్యాగ్‌లో సుమారు 70 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.20 వేలు నగదు ఉంది. మోసపోయానని గ్రహించిన యువతి ఏడుస్తూ బస్టాండ్‌లో కూర్చుంది. కృష్ణలంక ఎస్సై గిరిధర్ బాబు, కానిస్టేబుల్ నరేష్ ఆమెను గమనించారు. ఆమె వద్దకు వెళ్లి అడుగగా తొలుత జరిగిన విషయం చెప్పలేదు. ఆమెను సముదాయించడంతో విషయం చెప్పింది. సీసీ కెమెరాల ఆధారంగా దుర్గారావు సమీపంలోని లాడ్జికి వెళ్లినట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లి అతన్ని అదుపులోకి తీసుకుని బంగారం, నగదు స్వాధీనం చేసుకుని కృష్ణలంక స్టేషన్‌కు తరలించారు. యువతి తల్లిదండ్రులకు సమాచారం అందించి.. వారు వచ్చాక ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అప్పగించారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

సండే మార్కెట్

అరుదైన పుస్తకం.. ఆదివారమే లభ్యం

మీ చిన్నారులకు రంగు రంగుల బొమ్మల పుస్తకాలు కావా? చౌకగా కావాలా? మీ బామ్మ, తాతలకు పౌరాణిక పుస్తకాలు... మీ అబ్బాయికి పోటీ పరీక్షలు.. మీ శ్రీమతికి వంటల పుస్తకాలు... ఇలా ఏవి కావాలన్నా దొరుకుతాయి. అది ఎక్కడో కాదు.. ప్రతి ఆదివారం విజయవాడలో నిర్వహించే సండే మార్కెట్‌కి వస్తే చాలు. సాధారణంగా ఆదివారం చాలా వరకు దుకాణాలు మూసివేస్తారు. కానీ గాంధీనగర్‌లో ఒక చోట మాత్రం సందడిగా ఉంటుంది. పిల్లలు, పెద్దలు, విద్యార్థులకు అందరికీ ఉపయోగపడే.. అరుదైన పుస్తకాలు గుట్టలుగా పోసి అమ్ముతారు. ఏలూరు రోడ్డు హోటల్ పరిసరాల్లోని ఫుట్‌పాత్‌పై దొరుకుతాయి. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై.. రాత్రి 9 వరకు అమ్మకాలు కొనసాగుతాయి.

అన్ని వయసుల వారికి.. ఆధ్యాత్మికం, పోటీ పరీక్షలు, వివిధ తరగతుల పాఠ్య పుస్తకాలు, ఇంజినీరింగ్, వైద్య విద్య, పిల్లల పుస్తకాలు, కథలు, నవలలు.. ఇలా అన్ని వర్గాల వారికి ఉంటాయి. పాతవే కదా అని కొట్టిపారేయకండి. ఎక్కడా దొరకని పుస్తకాలు ఇక్కడే లభిస్తాయి. బేరమాడితే సగం కన్నా తక్కువ ధరకే వచ్చేస్తాయి. కావాల్సిన వారు.. దూరాభారమైనా విజయవాడ వచ్చి కొనుక్కుంటారు. పాత పాఠ్యాంశాలకు సంబంధించినవి ఉంటాయి. పదుల సంఖ్యలో తీసుకువెళ్లేవారు ఉన్నారు. పిల్లలు, విద్యార్థులు, యువత.. ఎక్కువ మంది ఇక్కడే కొంటుంటారు.

– గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

సరదాగా రోజంతా.. తిరిగేద్దాం జగమంతా..

★ గిరుల మధ్యలో వందల కి.మీల రైడింగ్ ★ దూరప్రయాణాలకు యువత ఆసక్తి

నగర జీవనంలో చదువులు, ఉద్యోగాలతో ఉక్కిరిబిక్కిరయ్యే యువత.. వారాంతాల్లో తమ నిత్య జీవితాలకు దూరంగా వెళ్లాలనుకుంటున్నారు. పచ్చని చెట్లు, కొండలతో నిండి ఉండే అటవీ ప్రాంతాల్లోకి సుదీర్ఘ ప్రయాణాలు చేస్తున్నారు. చరవాణి సిగ్నల్లు కూడా లేని ప్రాంతాల్లో.. పక్షుల కిలకిలారావాలు.. సెలయేళ్లు, జలపాతాలు, వర్షపు చినుకుల మధ్యలో.. గడిపి ప్రశాంతంగా తిరిగొస్తున్నారు. అదీ కూడా ఒక బృందంగా ఏర్పడి ద్విచక్రవాహనాలపై.. ఈ ప్రయాణాలు చేస్తున్నారు.

విజయవాడ నుంచి 240 కిలోమీటర్ల దూరంలోని మారేడుమిల్లికి వెళ్లి అక్కడి నుంచి అరకు వరకు ద్విచక్రవాహనాలపై సరదాగా వెళ్తున్నారు. ఈ మొత్తం ప్రయాణం 500 కిలోమీటర్లు ఉంటుంది. నెలకోసారి ఇలాంటి ప్రయాణం చేసినా చాలు. నగర జీవనంలో ఉండే ఒత్తిడి మొత్తం ఎగిరి పోతుందని.. ఈ బృందాల్లోని సభ్యులు చెబుతున్నారు. దీనికోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని.. అంతా కలుస్తున్నారు. వీళ్లందరిని జాగ్రత్తగా సుదూర ప్రయాణాలకు తీసుకెళ్లే బాధ్యతను.. విజయవాడ అడ్వంచర్ క్లబ్(వీఏసీ)

మధ్యలో ఏ సమస్య వచ్చినా..

ద్విచక్రవాహనాలపై సుదూర ప్రయాణాలు కావడంతో.. ముందుగానే వాహనాలను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. ప్రయాణం మధ్యలో సమస్యలు వస్తే అక్కడికక్కడే [illegible] అత్యవసర కిట్ పట్టుకెళ్తున్నారు. ద్విచక్రవాహనాలపై వెళ్లేటప్పుడు అతి వేగం లేకుండా, పక్కా జాగ్రత్తలు, రహదారి నిబంధనలు పాటిస్తూ.. వెళ్లేలా వీరికి దిశానిర్దేశం చేసే అనుభవజ్ఞులైన సభ్యులు వీరి గ్రూపులో కనీసం ఒకరిద్దరు ఉంటారు. యువత కావడంతో.. వారిని చాలా జాగ్రత్తగా గైడ్ చేస్తూ తీసుకెళుతుంటామని.. వీఏసీ నిర్వాహకులు రఘునాథ్ రెడ్డి [illegible] చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కార్తీకం కూడా బృందాలుగా విజయవాడ నుంచి సుదూరంలో ఉండే అటవీ ప్రాంతాలకు వెళ్తున్నారు.

రంపచోడవరం జలపాతాలు, కొండల వద్ద...

మరికొన్ని బైక్ క్లబ్‌ల నిర్వాహకులు తీసుకుంటున్నారు.

250కి.మీ అడవుల్లో నుంచే..

విజయవాడలో తెల్లవారుజామున 5 గంటలకే బయలుదేరుతారు. దారిమధ్యలో రంపచోడవరం నుంచి అరకు వరకూ మొత్తం కొండలు, అటవీ ప్రాంతం మీదుగానే దారి ఉంటుంది. ఎటుచూసినా.. కొండలు, చెట్లు, జలపాతాలే. అడవుల్లోనే ఆరు బయట రాత్రి బస, మారేడుమిల్లిలో జలపాతాలు, పచ్చని చెట్ల మధ్య గడుపుతూ.. అక్కడి నుంచి సమీపంలోనే ఉండే హిల్‌స్టేషన్‌లో కొంత సమయం గడిపొస్తూ.. అరకు నుంచి తిరిగి విశాఖ వెళ్లి.. జాతీయ రహదారి మీదుగా విజయవాడకు చేరుకుంటారు.

– ఈనాడు, అమరావతి

కానూరు, పోరంకి, న్యూస్‌టుడే



ఎల్బ్రస్ ఎక్కా.. ఎవరెస్టు ఎక్కేస్తా..

పోరంకికి చెందిన అనుమోలు ప్రభాకర రావు 66 సంవత్సరాల 2 నెలల 5 రోజుల వయసులో రష్యాలోని ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించి, చరిత్ర సృష్టించారు. దేశం నుంచి అతిపెద్ద వయసులో ఈ పర్వతాన్ని అధిరోహించిన వ్యక్తిగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. ప్రపంచంలో ఎత్తైన ఏడు శిఖరాలను అధిరోహించాలనే ఆయన సంకల్పాన్ని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారు. ఆఫ్రికా దేశంలోని టాంజానియా వద్ద 5,895 మీటర్ల ఎత్తులోని మౌంట్ కిలిమంజారో అయినా, రష్యాలోని 5,642 మీటర్ల ఎత్తులోని మౌంట్ ఎల్బ్రస్ అయినా, హిమాలయ పర్వత శ్రేణుల్లోని 5,324 మీటర్ల ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంపు అయినా తేలిగ్గానే అధిరోహించారు. ప్రతికూల వాతావరణం, ప్రాణాపాయ స్థితులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగారు.

2001 నుంచి.. ప్రభాకరరావు 2001 నుంచి పర్వతారోహణపై దృష్టి సారించారు. నిత్యం ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారు. ఉదయం సైకిల్‌పై మొత్తం చుట్టేస్తారు. కృష్ణానదిలో గంటసేపు ఈత కొడతారు. మానసికంగా బలంగా ఉండేందుకు యోగాసనాలు వేస్తారు. 2027 నాటికి ఎవరెస్టు శిఖరం అధిరోహించడమే తన లక్ష్యమని అనుమోలు వివరించారు.

'కూత'కూ ఉందో లెక్క..

ఆ ప్రాంతంలో కూత వినిపిస్తే సమయం ఎంత అయ్యిందో తెలుస్తుంది. ఆ సమయానికి అనుగుణంగా దైనందిన కార్యకలాపాలను స్థానికులు చేసుకుంటారు. అలనాటి జ్ఞాపకాలు నేడు మధురానుభూతిని పంచుతున్నాయి. ఇంతకీ విషయం ఏంటంటే.. 1969లో జనసంచారం అంతంతమాత్రంగానే ఉండేది. ఆ ప్రాంతంలో పాలఫ్యాక్టరీ(విజయ డెయిరీ) నూతన భవన నిర్మాణం చేసి ప్రారంభించారు. దానికి ఎదురుగా భీమనవారిపేట కొండ ప్రాంతంలో పాకలు, రేకుల షెడ్లు, అక్కడక్కడ భవనాలు ఉండేవి. ఫ్యాక్టరీలో పని చేసే ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు వాటిల్లో నివసించే వారు. సమయం ఎంత అయ్యిందో తెలుసుకోవాలంటే పాల ఫ్యాక్టరీ సైరన్ పైనే ఆధారపడి తమ కార్యకలాపాలు సాగించేవారు. ఉదయం 8, మధ్యాహ్నం 1, 2 గంటలకు, సాయంత్రం 4, అర్ధరాత్రి 12 గంటలకు సైరన్ మోగుతుంది. ఆ సైరన్ 3 మార్లు వెంట వెంటనే మోగితే ఒకరు చనిపోయినట్లు నిర్ధారణకు వచ్చేవారు. ఫ్యాక్టరీలో కొండ ప్రాంతంలో నివసించే ప్రజలు ఎవరు చనిపోయారనే ఆందోళనలతో ఫ్యాక్టరీ వద్దకు పరుగులు తీసేవారు. ఈ సైరన్ ఇప్పటికీ మోగుతుందని స్థానికులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, చిట్టినగర్



విజయవాడ: చిట్టినగర్ సమీపంలోని పాలఫ్యాక్టరీ

ముత్యాలమ్మ చెట్టుకు మూడు వందల ఏళ్లు!

కంచికచర్ల మండలం గండేపల్లి పేరెత్తగానే వెంటనే గుర్తుకు వచ్చేది గ్రామంలో ఉన్న భారీ రావి వృక్షం. ఇప్పటి తరానికి దాని గురించి పూర్తిగా తెలియకపోవచ్చు. దీని వయసు 300 ఏళ్లకు పైగా ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ రావి చెట్టును స్థానికులు ముత్యాలమ్మ చెట్టుగా పిలుస్తారు. ఈ వృక్షం సుమారు 20 సెంట్ల స్థలంలో శాఖోపశాఖలుగా విస్తరించి ఉంది. దీని కింద ముత్యాలమ్మ విగ్రహం ఉండడంతో నిత్యం ఇక్కడ పూజలు నిర్వహిస్తుంటారు. చెట్టు పూర్వ వైభవాన్ని కాపాడడంతో పాటు అమ్మవారి పూజల నిమిత్తం స్థానిక సెంటినీ కర్మాగారం సుమారు రూ.15 లక్షలు వెచ్చించి చుట్టూ ఇనుప గ్రిల్స్, గేట్లు, నాప బండలు, ప్రహరీ ఏర్పాటు చేసింది. అభివృద్ధి పనుల్లో భాగంగా కిందకు వాలి ఉన్న కొమ్మలను సైతం తొలగించకుండా వాటికి రక్షణగా ఏర్పాట్లు చేస్తూ పనులు నిర్వహించారు. తరతరాలుగా తమ గ్రామ దేవత కొలువై ఉన్న ప్రాంతంగా ఈ చెట్టును కాపాడుకుంటున్నామని స్థానికులు తెలిపారు.

– గండేపల్లి(కంచికచర్ల), న్యూస్‌టుడే

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

దాచుకున్నారు కానీ.. తీసుకోరేం మరి?

పదేళ్లుగా ఖాతాల్లో పేరుకున్న నగదు రూ.258.96 కోట్లు

చదువుకునే రోజుల్లో బ్యాంకు ఖాతా తెరచి అందులో కొంత నగదు దాచుకుని మరిచిపోయిన వారు కొందరైతే.. వ్యాపార, వర్తక అవసరాలకు రెండు లేదా మూడు ఖాతాలు ప్రారంభించి పట్టించుకోనివారు మరికొందరు. ఇలా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 11.10 లక్షలకు పైగా ఖాతాలు పదేళ్లకు పైనుంచి ఎలాంటి లావాదేవీలు చేయకుండా నిస్తేజంగా ఉన్నట్టు ఆర్‌బీఐ గుర్తించింది. వీటికి సంబంధించి కృష్ణా జిల్లాలో రూ.113.48 కోట్లు, ఎన్టీఆర్ జిల్లాలో రూ.145.48 కోట్ల నగదు ఆయా బ్యాంకుల్లో పేరుకుపోయింది. ఈ సొమ్మును ఖాతాదారులకు తిరిగి ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి.

అవగాహన కల్పిస్తున్న బ్యాంకర్లు

ఖాతాల్లో నగదు మరచిపోయిన ఖాతాదారులకు బ్యాంకుల అధికారులే ఫోన్ చేయడం, మెసేజ్‌లు పంపించడం చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది, పోస్టు ద్వారా సమాచారం చేరవేస్తూ డబ్బులు తీసుకెళ్లమంటున్నారు. జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో అన్ని బ్యాంకులు అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్(డీఈఏఎఫ్)పై ఖాతాదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాయి. వ్యక్తిగత ఖాతాలే కాదు కొన్ని ప్రభుత్వ శాఖల ఖాతాల్లో రూ.లక్షల్లో నగదు పేరుకుపోయిన విషయాన్ని బ్యాంకు అధికారులు తెలియజేస్తే ఆయా శాఖల అధికారులు నోరెళ్లబెడుతున్నారు. ఇటీవల కృష్ణా జిల్లా గృహ నిర్మాణ శాఖ ఖాతాలో రూ.30 లక్షలు వెనక్కి ఇచ్చారు.

డిసెంబరు నాటికి..

- ఖాతాదారులు గతంలో ఏ అవసరాల కోసం ఖాతా ప్రారంభించారో దానికి సంబంధించిన పత్రాలు పట్టుకెళితే అవే ఆధారాలుగా భావించి బ్యాంకులు డబ్బులు వెనక్కి ఇస్తున్నాయి. కొన్ని ఖాతాల్లో రూ.10-20 లక్షల్లో నగదు ఉంటే.. ఇంకొన్ని శూన్యంగా ఉన్నాయి. డిసెంబరు నాటికి ఈ ఖాతాలను పరిష్కరించాలని ఆర్‌బీఐ నిర్దేశించింది.
- చనిపోయిన ఖాతాదారుల వారసుల మధ్య డబ్బుల పంపకం విషయంలో విభేదాలు వచ్చిన నగదు ఈ ఖాతాల్లోనూ ఉంది. ఇలాంటి ఖాతాదారు చనిపోతే మరణ ధ్రువపత్రంతో పాటు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అందజేయాలి. డబ్బులు తీసుకునేవారి నుంచి కేవైసీ చేయించుకొని వారి ఆధార్, పాన్, ఓటర్ ఐడీ నకలు తీసుకుంటున్నారు.

మంచి అవకాశం

- 'ఈ ఖాతాలన్నీ 2025 ఆగస్టు 31కి ముందు పదేళ్లకు పైగా లావాదేవీలు జరపనివి. ఖాతాదారులు సొమ్ము పొందేందుకు ఇదే మంచి అవకాశం. సద్వినియోగం చేసుకోవాలి' అని కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల లీడ్ బ్యాంకు మేనేజర్లు రవీంద్రరెడ్డి, కె.ప్రియాంకలు కోరారు.

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో.. (రూ.కోట్లలో)

ఖాతా	ఎన్ని	నగదు
వ్యక్తిగత	10,69,699	193.91
వర్తక, వ్యాపార సంస్థలు	30,374	52.33
ప్రభుత్వ శాఖలు	10,383	12.72

ఈనాడు, అమరావతి

ఈలలు.. కేకలు.. తెరమరుగు

ఒకప్పుడు వెలుగులీనిన వెండితెర.. వెలవెలబోతోంది. సినీనటుల కటౌట్లతో కళకళలాడిన థియేటర్లు కల్యాణ మండపాలుగా మారిపోతున్నాయి. సినిమా వస్తే తోరణాలతో అలంకరించి హౌస్‌ఫుల్ బోర్డులు పెట్టే స్థాయి నుంచి పాడుపడిన గోదాముల్లా తయారయ్యాయి. పెరిగిన నిర్వహణ భారం.. సామాజిక మాధ్యమాల ప్రభావం.. ఓటీటీల రాకతో గడ్డుకాలం వచ్చింది.

232 నుంచి 70కి..

సినీ పరిశ్రమలో ఎందరో మహానుభావులకు కృష్ణా పురిటిగడ్డ. అంతటి ఘన చరిత్ర ఉన్న ఈ ప్రాంతంలో థియేటర్ల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. 1990లో ఉమ్మడి జిల్లాలో 232 థియేటర్లు ఉండగా.. ఒక్క విజయవాడలోనే 52 ఉండేవి. 2010 నుంచి థియేటర్లు మూతపడటం మొదలైంది. 15 ఏళ్లలో 70కి పడిపోయింది. విజయవాడలో ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లు మినహాయించి 28 ఉన్నాయి. పంచాయతీ యూనిట్‌గా ఉండే సీక్లాస్ థియేటర్లు సైతం 100 నుంచి 8కి పడిపోయాయి. అవి కూడా భారంగా నడుస్తున్నాయి.

నిర్వహణ భారంతో..

ప్రస్తుతం ఓటీటీలు, సామాజిక మాధ్యమాల ప్రభావంతో థియేటర్‌కు వెళ్లడం, పెట్రోల్, పార్కింగ్, ఇంటర్వెల్ ఖర్చులను ప్రేక్షకులు వృథాగా భావిస్తున్నారు. ఓటీటీలో సమయం దొరికినప్పుడు సినిమా చూడొచ్చన్న భావన పెరిగింది. దీంతో థియేటర్లకు వెళ్లడం తగ్గించారు. పండగల సమయాల్లో తప్ప మిగిలిన సమయాల్లో సినిమాహాలు నిర్వహణ భారంగా మారింది. విద్యుత్తు ఛార్జీలు, ఇతర ఖర్చులు కలిపి నెలకు రూ.2 లక్షల వరకు అవుతోంది. దీంతో ఇక్కట్లు పడుతున్నారు.

ఏఐ ఉందిగా.. భయం లేదుగా..!

డిజిటల్ అరెస్టుల కట్టడికి ప్రత్యేక వ్యవస్థ రూపకల్పన

దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు ఆందోళనకర స్థాయిలో పెరిగాయి. దాదాపు రూ.3 వేల కోట్లకు పైగా సొమ్మును బాధితులు పోగొట్టుకున్నారు. మోసగాళ్లు డీఆర్ఐ, పోలీసు, సీబీఐ, తదితర ఏజెన్సీల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుంటున్నారు.

– ఈనాడు, అమరావతి

స్పందించిన సుప్రీంకోర్టు

ఇటీవల ఈ మోసాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం సుమోటోగా తీసుకున్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటువంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలనీ, ఉక్కు చేతులతో అడ్డుకట్ట వేయాలని అభిప్రాయపడింది. డిజిటల్ అరెస్టు కేసుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ఏఐ సాయంతో వీటికి చెక్ చెప్పేందుకు నడుం బిగించారు.

ఆ సమయం కీలకం..

మోసగాళ్లు చెప్పిన ఖాతాలకు నగదు బదిలీ చేసేందుకు బాధితులు బ్యాంకులకు వెళ్తున్నారు. దీంతో అక్కడే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు ఐటీ నిపుణులతో సాంకేతికతను అభివృద్ధి చేయిస్తున్నారు. ఇది చివరి దశకు చేరుకుంది. రెండు నెలల్లో ఇది పూర్తిగా వినియోగంలోకి వస్తుందని అంచనా. మోసగాళ్లు డబ్బులు బదిలీ చేసేందుకు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారు. బ్యాంకులకు వెళ్లిన సమయం చాలా కీలకం. కొద్దిగా విచక్షణతో ఆలోచించేలా ఈ వ్యవస్థ తోడ్పడనుంది.

ఆందోళన పసిగట్టేలా..

- నగదు బదిలీ చేసేందుకు వచ్చే వారిని ఇప్పటి వరకు బ్యాంకులో సిబ్బంది అడుగుతున్నారు.
- ఇతర రాష్ట్రాలకు పెద్దమొత్తంలో నగదు బదిలీ చేసే వారిని గుర్తించి ప్రశ్నిస్తున్నారు.
- ఎవరికి పంపిస్తున్నారు? ఎందుకు బదిలీ చేస్తున్నారు? అని ఒకటికి రెండుసార్లు మాట్లాడి వివరాలు ఆరా తీస్తున్నారు.
- ఇది అన్ని వేళలా సాధ్యం కాని పరిస్థితి.
- దీనికి బదులుగా బ్యాంకులో ప్రత్యేక ఫోన్ ఏర్పాటు చేసి. ప్రతి ఒక్కరూ దాని వద్దకు వెళ్తే.. ఏఐ సాయంతో రూపొందించిన చాట్‌బాట్ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబడుతుంది.
- నగదు పంపాల్సిన బ్రాంచి ఐఎఫ్ఎస్‌సీ కోడ్.. ఏ అవసరం కోసం పంపుతున్నారు? మిమ్మల్ని ఎవరైనా ఒత్తిడి చేస్తున్నారా? ఏదైనా అపదలో ఉన్నారా? అని అడుగుతుంది.
- బాధితుడి భావోద్వేగాలను పసిగట్టేలా ప్రోగ్రామింగ్ రూపొందిస్తున్నారు. ప్రశ్నలు పూర్తయ్యాక సమాధానాలను బట్టి స్కోర్ ఇస్తుంది.
- దాని ఆధారంగా అవసరమైతే ఆ వ్యక్తిని కౌన్సిలింగ్ చేసి.. నిజంగా డిజిటల్ అరెస్టు బారిన పడితే లావాదేవీ జరగకుండా చూస్తారు.
- తద్వారా నగదు బదిలీ ఆగే అవకాశం ఉంటుంది.

అక్కన్న మాదన్న గుహలు..

అరుదైన చరితకు నెలవులు

ఇంద్రకీలాద్రి దిగువన కనకదుర్గానగర్ సమీపంలోని అక్కన్న, మాదన్న గుహలు.. చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఈ ప్రాంతంలో 'ఉత్పత్తి పిడుగు' అనే శాసనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూర్వం గోల్కొండ తానీషా పాలనలో మంత్రులుగా ఉన్న అక్కన్న, మాదన్న ఈ ప్రాంతానికి వచ్చినపుడు ఈ గుహలను విడిదిగా చేసుకున్నారని చరిత్రకారులు చెబుతున్నారు. ఇంద్రకీలాద్రిపై అర్జునుడి తపస్సును భగ్నం చేసేందుకు కిరాతకుడు రూపంలో శివుడు వచ్చిన క్రమంలో వారి మధ్య జరిగిన వివాదాన్ని 'కిరాతార్జునీయం' పేరుతో శాసన రూపంలో నిక్షిప్తం చేశారు. విష్ణుకుండినులు, శాతవాహన మహారాజులు సైతం వీటిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నారు. 8వ శతాబ్దానికి చెందిన లిపితో 'ఉత్పత్తి పిడుగు' అనే శాసనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పక్కన గుహలను తొలచడానికి వాడిన ఉలిని బిగించిన గద లాంటి పరికరం ఉందని పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డి తెలిపారు. ఉత్పత్తి పిడుగు అంటే కొండల్ని తొలిచే ఒక శిల్పుల సంస్థ అని పేర్కొన్నారు.



'ఉత్పత్తి పిడుగు' శాసనం

– ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

బందరు రోడ్డు పోలీసు కంట్రోల్‌రూం కూడలి వద్ద గతంలో ఏర్పాటు చేసిన స్క్రాప్ పార్కుకు నూతన సొబగులు అద్దారు. ఇనుప వ్యర్థాలతో తయారు చేసిన తూనీగ, డైనోసార్, లేళ్లు, కొంగల బొమ్మలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. పండిట్ నెహ్రూ బస్టాండు, రైల్వేస్టేషన్‌కు ఈ స్క్రాప్ పార్కు దగ్గరగా ఉండడంతో అందరూ చూసి సెల్ఫీలు తీసుకుంటున్నారు.

-ఈనాడు, అమరావతి

ఇనుముడించిన కళ

తూనీగ

జింక, కొంగ

డైనోసార్

ప్రస్తుత ఆధునిక సమాజంలో కుటుంబ సభ్యులను కోల్పోతేనే కొన్నేళ్లకు మర్చిపోతున్నారు. కానీ కృష్ణా జిల్లా బాపులపాడు మండలం అంపాపురం గ్రామానికి చెందిన సుంకర జ్ఞానప్రకాశరావు కుటుంబం మాత్రం పెంపుడు కుక్క మరణించి ఏళ్లు గడుస్తున్నా కూడా మరవకుండా ఏటా దాని వర్ధంతి నిర్వహిస్తున్నారు. అంజి అనే పేరు గల శునకాన్ని వీరు ఎంతో ఇష్టంగా, కన్నబిడ్డ మాదిరిగా పెంచుకున్నారు. తమ కుటుంబంలో ఓ సభ్యుడిగా భావించి అల్లారు ముద్దుగా పోషించారు. ఎనిమిదేళ్ల కిందట అది చనిపోయింది. దానిపై ఉన్న మమకారంతో క్రమం తప్పకుండా ఏటా వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పైగా దాని జ్ఞాపకాలు పదిలం చేసుకుంటూ కాంస్య విగ్రహం తయారు చేయించుకుని మరీ తన ఇంటి ప్రాంగణంలో ప్రతిష్ఠ చేసుకున్నారు. మనుషులకే చనిపోయిన తర్వాత రెండేళ్లకు వర్ధంతి నిర్వహించడం అరుదుగా మారిపోతున్న ప్రస్తుత ఆధునిక కాలంలో ఓ శునకానికి శాస్త్రోక్తంగా పూజలు చేసి, బంధువులకు, గ్రామస్థులకు ఏటా విందు ఏర్పాటు చేయడం అరుదుగానే భావించాలి.

అంజికి ప్రేమతో..

– హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది.. గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరనడానికి ఉదాహరణగా గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని మత్తి అరుణ నిలిచారు. పెడన మండలం చెన్నూరు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సమయంలో ఆమె ప్రారంభించిన కబడ్డీ కూత.. చెన్నైలో ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించిన ఆసియా మాస్టర్ అథ్లెటిక్ పోటీల వరకు అనేక పతకాల మోత మోగించింది.

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

వయసు 50.. పతకాలు 200

అరుణ వయసు 50 ఏళ్లు దాటినా ఇప్పటికీ వివిధ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధిస్తూ.. విద్యార్థులను సైతం వివిధ క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తోంది. 2002లో చల్లపల్లి మండలం కొత్త మాజేరులో వ్యాయామ ఉపాధ్యాయినిగా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఆమె.. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్నారు. అరుణ శిక్షణలో అనేక మంది విద్యార్థులు కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్ తదితర విభాగాల్లో రాష్ట్రస్థాయిలో, సైకిల్ పోలో, టెన్నిస్‌బాల్ క్రికెట్, ఫెన్సింగ్ క్రీడల్లో జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. ఎక్కడ పనిచేస్తే అక్కడ ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌లు ఏర్పాటు చేయించారు.

అరుణ

వివిధ దేశాల క్రీడాకారులతో కలిసి.. కబడ్డీతో పాటు పరుగు, లాంగ్‌జంప్, హైజంప్‌లో కూడా అరుణ ప్రావీణ్యం సాధించి అనేక పతకాలు సాధించింది. ఇటీవల బెంగళూరులో నిర్వహించిన జాతీయస్థాయి వెటరన్ అథ్లెటిక్ పోటీల్లో పరుగు, లాంగ్ జంప్, హైజంప్‌లో 50ప్లస్ విభాగంలో పోటీపడి బంగారు పతకాలు సాధించారు. తాజాగా చెన్నైలో నిర్వహించిన 23వ ఆసియా మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో దేశం తరఫున వివిధ క్రీడాకారులతో కలిసి పాల్గొన్నారు.

ఆసియా మాస్టర్ అథ్లెటిక్ పరుగు పోటీలో పాల్గొన్న అరుణ (2వ నంబర్)

పసిడి @150

శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాల క్రీడాకారులతో కలిసి 100 మీటర్ల పరుగు పోటీలో తలపడ్డారు. ఇప్పటి వరకు 200కు పైగా పతకాలు సాధించగా వాటిలో బంగారు పతకాలు 150కి పైగా ఉన్నాయంటే ఆమె ప్రతిభ, క్రీడలపై ఉన్న ఆసక్తి అర్థం చేసుకోవచ్చు. 'శరీరం సహకరించినంత వరకు క్రీడలను వదిలేదిలేదని, తాను తీర్చిదిద్దిన విద్యార్థులు ఎంతో మంది ఉత్తమ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు వివిధ హోదాల్లో స్థిరపడటం గొప్ప సంతృప్తినిస్తోంది'అని అరుణ తెలిపారు.

(c) eenadu

త్రినేత్రం.. జ్యోతిస్వరూపం

అనకాపల్లి చినరాజుపేట చౌడేశ్వరి ఆలయంలో శనివారం రాత్రి దీపాలంకరణ సేవ జరిగింది. కోలాటం, నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయ ప్రాంగణంతో పాటు వీధి అంతా దీపాలంకరణ సేవ నిర్వహించారు.
- న్యూస్‌టుడే, కొత్తూరు (అనకాపల్లి)

పర్యాటకం కళకళ



అరకులోయ, పాడేరు, న్యూస్‌టుడే: ఆంధ్రా ఊటీ అరకులోయ శనివారం సందర్శకులతో కళకళలాడింది. ఇక్కడి అందాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు విచ్చేశారు. రష్యాకి చెందిన పర్యాటకులు అరకులోయను సందర్శించారు. రహదారులు కిటకిటలాడాయి. గిరిజన మ్యూజియం, వ్యూపాయింట్, కాఫీ తోటలు, రణజిల్లెడ జలపాతం, మాడగడ సన్‌రైజ్ పాయింట్ తదితరాలు సందడిగా మారాయి.

★ పాడేరు సమీప వంజంగి మేఘాలకొండ శనివారం పర్యాటకులతో రద్దీగా మారింది. తెల్లవారుజామున మంచు వర్షంలోనూ పర్యాటకులు తరలివచ్చారు. మంచుతో కప్పుకొన్న కొండలు, మేఘాల దుప్పటి మధ్య కనిపించిన పర్వత సౌందర్యాన్ని చరవాణుల్లో బంధించారు.

మత్తు ముంచేస్తుంది బ్రో!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

● అనకాపల్లి తాకాశివీధిలో స్నేహితులుగా ఉన్న ఇద్దరు యువకులు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు విషయం గొడవపడ్డారు. స్థానికులు నచ్చజెప్పడంతో ఇంటికి వెళ్లి వచ్చిన ఆ యువకుడు అంతకు ముందు గొడవపడిన వ్యక్తిని కత్తితో పొడిచాడు. వ్యసనాలకు అలవాటు పడటంతోనే ఇంత ఘాతుకానికి తెగించాడు.

● జిల్లా ఆసుపత్రికి 21 ఏళ్ల యువకుడు చికిత్సకు వచ్చాడు. గంజాయి తాగడానికి అలవాటు పడ్డాడు. ఇతన్ని ఆసుపత్రిలో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

విద్యార్థులు, యువత లక్ష్యంగా గంజాయి అమ్మకాలు చేస్తున్నవారి సంఖ్య పెరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో దీనిపై నిఘా కొరవడింది. దీంతో గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా గంజాయి మాఫియా పేట్రేగిపోయింది. సిగరెట్టు ధర కంటే గంజాయి ప్యాకెట్ ధర తక్కువగా ఉండటం, సులభంగా దొరకడంతో యువత ఆకర్షితులవుతున్నారు. తగాదాలకు దిగుతూ అతిగా ప్రవర్తించి ప్రాణాలను తీసే స్థాయికి దిగజారుతున్నారు. మత్తు మాయలో పడి తగాదాలకు దిగుతూ దాడికి దిగి ప్రాణాలు తీస్తున్నారు. చివరికి హత్యకేసుల్లో ఇరుక్కుంటున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా దాడులు చేయడమే కాకుండా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు, యువతకు ప్రచారం చేస్తున్నారు. కళాశాల, పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు యవతతో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ హోంశాఖ మంత్రి అనిత సైకిల్‌యాత్ర ప్రారంభించారు. ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ పిల్లల ప్రవర్తనలో మార్పు, వారు చేస్తున్న స్నేహాలు, అలవాట్లను తల్లిదండ్రులు పరిశీలించాలని వైద్యులు చెబుతున్నారు.

116 ఏడాదిలో గంజాయి రవాణా, వినియోగంపై నమోదైన కేసులు

382 కేసుల్లో అరెస్టయిన నిందితులు

1972 గంజాయిపై సమాచారం తెలియజేయాల్సిన టోల్‌ఫ్రీ నంబర్

యువతలో అవగాహన పెంచేలా కార్యాచరణ

ప్రత్యేక నిఘా పెట్టాం... జిల్లాలో గంజాయి రవాణా, అమ్మకాలు అరికట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను యువత, విద్యార్థులకు వివరిస్తున్నాం. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వొచ్చు. జిల్లాలో అన్ని చోట్ల ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నాం. గంజాయి నిరోధానికి నెలరోజుల ప్రణాళికను రూపొందించాం. **- తుహిన్ సిన్హా, ఎస్పీ**



పిల్లల ప్రవర్తన గమనించాలి... పిల్లల ప్రవర్తన, అలవాట్లు, వారి స్నేహాలపై తల్లిదండ్రులు నిత్యం పరిశీలించాలి. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన మొదట్లోనే గుర్తించి మాన్పించాలి. పిల్లలు బాగా అలవాటు పడేంతవరకు తల్లిదండ్రులకు తెలియడం లేదు. గంజాయికి అలవాటు పడి శరీర అవయవాలు దెబ్బతిన్న తరవాత ఆసుపత్రికి వస్తున్నారు. 25ఏళ్ల లోపు యువత ఎక్కువగా ఉంటున్నారు. **– డాక్టర్ షేక్ ఖాజా మొహిద్దీన్, సైకాలజిస్టు, జిల్లా ఆసుపత్రి**

అరకులోయ @ 7.6 డిగ్రీలు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. శనివారం అరకులోయలో 7.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. డుంబ్రిగుడలో 7.6, హుకుంపేట, ముంచంగిపుట్టులో 8.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.

GREEN FIELD SCHOOL
INTERNATIONAL
Vakada, Kakinada, Kakinada Dist., A.P
NURSERY - XII
REQUIRED STAFF
Pre Primary Teachers
Primary Teachers (Grade I-V)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Secondary Teachers (Grade: VI - X)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Senior Secondary Teachers (Grade: XI & XII)
Mathematics, Physics, Biology, Chemistry,Computer Science, Accountancy, Business Studies, Economics, Physical Education
Experience in teaching foundation courses (IIT JEE & NEET)
Activity Teachers
Dance, Music, Art, Swimming Coach (Male / Female), Skating, PET (Male / Female)
Office
Admin Officer, DTP Operator, Receptionist, Floor Co-ordinator, Hostel Warden (Male / Female)
Accommodation & food will be provided to Residential Staff.
Eligibility: Minimum 3 to 5 Years Experience in CBSE Schools
Interested and eligible candidates are invited to send the application through mailbefore 6th December, 2025
CONTACT DETAILS
Email: gfskakinada@gmail.com, Cell: 93 973 67 888, 93 925 31 999

WE ARE HIRING OFFICE STAFF & REAL ESTATE MARKETING TEAMS
YELLOW STONE INFRA
OFFICE STAFF REQUIREMENT
BDM -1
Salary 20K to 30K
(Experience Min. 2 years)
Telecallers -5
Salary 10K to 15K
Document Writer -1
Salary - 15K to 25K
Office Boy -1
Salary - 10K to 15K
Car Driver -1
Salary - 15K to 20K
REAL ESTATE MARKETING TEAMS
Team Heads - 5
Salary 25K to 40K
Minimum Team (30 to 50) Members Require
Sr. Managers - 5
Salary 18K to 25K
Minimum Teams - 20 to 30 Members
Sales Executives - 20
Salary 15K to 20K
Field Assistants - 10
Salary 10K to 15K
Yellow Stone Infra
D.No.10-1-9/1, Flat No.502, 5th Floor, Sampath Vinayaka Temple Road, Centro Upstairs, Opp: CMR Jewellery, Visakhapatnam, Cell: 97017 12999

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు బ్రాహ్మణ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

■ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' బ్రాహ్మణ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతోంది.

■ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(ఆదివారం, నవంబరు 16న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

■ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

మైనింగ్ డిప్లమో విద్యార్థులకు రష్యాలో ఉద్యోగాలు!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్ డిప్లమో పూర్తిచేసిన వారికి ఉద్యోగాలిచ్చేందుకు రష్యాలోని రుసల్ అల్యూమినియం కంపెనీ ముందుకొచ్చింది. ఆ కంపెనీ ప్రతినిధులు కిసెలెవా ఎకటెరినా, గవ్రాన్స్కాయ ఎకరెటినా, గ్రుప్పిట్స్కి రోమన్‌లు శనివారం నర్సీపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని మైనింగ్ విభాగాన్ని సందర్శించారు. ప్రిన్సిపల్ కె.తాతాజీ, మైనింగ్ హెడ్ కేవీ రమణలతో సమావేశమయ్యారు. ఇక్కడి ప్రయోగశాలలో వసతులు, బోధనా పద్ధతులు, విద్యార్థుల నైపుణ్యాలు అడిగి తెలుసుకున్నారు. తమ కంపెనీలో చేరేందుకు ఆసక్తి కలిగిన వారికి ఇండియాలో మూడు నెలలు, రష్యాలో మూడు నెలల శిక్షణ ఇప్పిస్తామని, శిక్షణ సమయంలో నెలకు రూ. 66 వేల ఉపకార వేతనం ఇస్తామన్నారు. ఉద్యోగంలో చేరిన తరువాత నెలకు రూ. 80 వేల నుంచి రూ. లక్ష వరకు వేతనం ఇస్తామని, ఉచిత వసతి, భోజనం అందజేస్తామని వివరించారు. వారానికి అయిదు రోజులు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థుల నైపుణ్యాలు పెంచేందుకు నర్సీపట్నం కళాశాలలోని ప్రయోగశాలలకు అవసరమైన ఆధునిక పరికరాలను, ఇతర సామగ్రిని సామాజిక బాధ్యత కింద అందజేస్తామని హామీ ఇచ్చారు. నియామకాలన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంటాయని స్పష్టంచేశారు.

నర్సీపట్నంలో మైనింగ్ ల్యాబ్ పరిశీలిస్తున్న రష్యన్ కంపెనీ ప్రతినిధులు

■ కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ గతంలో ఇక్కడ మైనింగ్ కోర్సు పూర్తిచేసిన వారి చిరునామాలు సేకరిస్తామని తెలిపారు. మైనింగ్ ల్యాబ్‌లను సందర్శించి వివిధ రకాల ఖనిజ నమూనాలు పరిశీలించిన రష్యన్ ప్రతినిధులు విద్యార్థులతో మాట్లాడి సందేహాలను నివృత్తి చేశారు. వారి వెంట రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ, నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ సమన్వయకర్త కె.ప్రసన్నలక్ష్మి తదితరులు ఉన్నారు.

పంచాయతీలకు తీపికబురు.. ఆర్థిక సంఘం నిధులు విడుదల

నక్కపల్లి, న్యూస్‌టుడే: పల్లె ప్రగతిలో కీలకమైన పంచాయతీలకు తీపికబురు వచ్చింది. ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం మరోసారి విడుదల చేసింది. త్వరలోనే ఈ నిధులు వాటి ఖాతాలకు చేరనున్నాయి. రెండు నెలల తేడాలోనే ఇవి రావడం విశేషం.

పంచాయతీల అభివృద్ధి, నిర్వహణకు ఆర్థిక సంఘం నిధులు తోడ్పాటుగా నిలుస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వీటి విడుదలపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు, డబ్బులను ఆయా పంచాయతీలే వినియోగించుకునేలా సహకారం అందిస్తోంది. ఈ క్రమంలో గతేడాది డిసెంబరులో 15వ ఆర్థిక సంఘం నుంచి భారీగా నిధులు రాగా, ఈ ఏడాది సెప్టెంబరులో మరోసారి వచ్చాయి. తాజాగా రాష్ట్రానికి సంబంధించి రూ. 548.28 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వగా, ఇందులో జిల్లాకు సంబంధించి దాదాపు రూ. 60 కోట్ల వరకు రానున్నాయి. ఇందులో 20 శాతం మండల, 10 శాతం జిల్లా పరిషత్తు, 70 శాతం పంచాయతీలకు కేటాయించనున్నారు. జిల్లాలో 24 మండలాల పరిధిలో 640 పంచాయతీలుండగా వీటన్నింటికి ఇవి జమచేసేలా ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు జరుగుతుంది. టైడ్ కింద గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది గౌరవ వేతనాలు, విద్యుద్దీపాలు, తాగునీటి నిర్వహణ తదితర వాటికి వీటిని వినియోగించనున్నారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగింపు గడువు దగ్గర పడుతుండటంతో నిధులు త్వరితంగా విడుదల చేశారు. దీనిద్వారా చాలావరకు ఇబ్బందులు తీరనున్నాయి.

నిబంధనల మేరకే ఖర్చు చేయాలి... ఆర్థిక సంఘం ద్వారా వచ్చే నిధులను దేనికి వినియోగించాలనేది స్పష్టమైన సూచనలొస్తాయి. ప్రస్తుతం ఉత్తర్వులు వచ్చాయి. ఇవి ఖాతాలకు జమ కావడానికి కొంత సమయం పడుతుంది. వచ్చిన తర్వాత సర్పంచులు కచ్చితంగా నిబంధనలను పాటించి, దానికి లోబడే ఖర్చు చేయాలి. ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం, శిక్షణ తరగతుల్లో చెబుతుంటారు. – వి. సందీప్, డీపీఓ



Estd : 1914 THE ELURU CO-OP URBAN BANK
TECU BANK
ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్
పరిపాలనా కార్యాలయం: iv అంతస్తు, డోర్ నెం. 4-1-14, కెనాల్ రోడ్డు, అగ్రహారం, ఏలూరు-534001, ఏలూరు జిల్లా, సెల్: 91333 72519, ఫోన్: 08812 238143
WALK IN INTERVIEW on 17-11-2025
అనుభవజ్ఞులైన బోర్డు ఆఫ్ డైరెక్టర్లు మరియు ప్రొఫెషనల్స్‌చే నిర్వహించబడుతూ బ్యాంకింగ్ రంగంలో 112 సంవత్సరములుగా సేవలు అందించుచున్న (TECU BANK) టెకు బ్యాంక్ ప్రస్తుతం "అనకాపల్లి (అనకాపల్లి జిల్లా)", నందు నూతన శాఖను ప్రారంభించుచున్నాము. ఈ నూతన శాఖలో మేనేజరు, ఆఫీసర్, క్లర్క్ కమ్ క్యాషియర్ మరియు మార్కెటింగ్ అసోసియేట్ హోదాలో పనిచేయడానికి అర్హత కలిగిన అభ్యర్థులు కావలెను. అర్హత వివరాల కోసం www.tecubank.com notification పేజీని చూడగలరు.
అర్హత కలిగి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ది. 17-11-2025వ తేదీ సోమవారం ఉదయం గం. 10.30ల నుండి సాయంత్రం గం. 4.00ల వరకు జరగబోవు ఇంటర్వ్యూలకు తమ ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేట్స్, ఆధార్ కాపీ, పాన్ కాపీతో బ్యాంకు యొక్క అనకాపల్లి శాఖ, డోర్ నెం. 9-1-11, సుంకర వారి వీధి, వెంకటేశ్వర సినిమా థియేటర్ దగ్గర, అనకాపల్లి చిరునామాకు WALK IN INTERVIEW కొరకు హాజరుకాగలరు.
ప్రదేశం: ఏలూరు సం/- యం.అచ్యుతరావు
ది. 14-11-2025 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

'పెట్టుబడుల' ఫలితం.. సరికొత్త చరిత్ర లిఖితం!

న్యూస్‌టుడే, విశాఖపట్నం

వందల సంఖ్యలో ఒప్పందాలు కుదిరాయి. రూ. లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. భారీ సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు మార్గం ఏర్పడింది. వీటన్నింటికి సీఐఐ భాగస్వామ్య సదస్సు కేంద్రంగా నిలిచింది. కొన్ని నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి ఫలితం కళ్లముందు కనిపించింది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో రెండు రోజులు పాటు సాగిన సదస్సుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు తరలివచ్చారు. దేశ, విదేశీ ప్రతినిధులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న వనరులపై ఆసక్తి చూపారు. మొత్తంగా రానున్న రోజుల్లో పారిశ్రామిక రంగంలో రాష్ట్రం దశ.. దిశ మారనుంది

★ రాష్ట్ర మంత్రులు పి.నారాయణ, కందుల దుర్గేష్, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, టీజీ.భరత్, పయ్యావుల కేశవ్ తదితరులు ప్లీనరీ సెషన్లతో పాటు ఒప్పందాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి కొలుసు పార్థసారథి మీడియా వ్యవహారాలను పర్యవేక్షించారు.

★ దేశ, విదేశాల నుంచి తరలివచ్చిన ప్రతినిధులు, అతిథులకు సదస్సు ప్రాంగణంలో కళాకారులు తమ నృత్యాలతో సాదర స్వాగతం పలికారు. దేశ, విదేశీ విద్యా సంస్థల నుంచి ఎంపిక చేసిన 500 మంది విద్యార్థులకు సదస్సు ప్రాంగణంలో చర్చలు ఆలకించే అవకాశం కల్పించారు.

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

★ ఉదయం 9 గంటలకే ప్రతినిధులు, విద్యార్థులు, ఇతరులు చేరుకోవడంతో సభా ప్రాంగణం రద్దీగా మారింది. వివిధ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, మహిళా పారిశ్రామిక వేత్తలు పలు చర్చల్లో చురుగ్గా పాల్గొన్నారు

★ రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు వివరించిన సీఎం చంద్రబాబు

★ 'భాగస్వామ్య సదస్సు'లో భారీగా ఒప్పందాలు

సదస్సుకు వస్తున్న మహిళా ప్రతినిధులు

★ రెండో రోజు సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు ఆసక్తి చూపారు.

★ ఎంపీలు ఎం.శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో రోబోలు, ఇతర ఆధునిక యంత్రాల పనితీరును పలువురు ఆసక్తిగా తిలకించారు.



మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

★ పోర్టు అతిథి గృహంలో బస చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ కార్యాలయంలో బస చేసిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, వివిధ హోటళ్లలో బస చేసిన పలువురు మంత్రులు, విదేశీయులు ఉదయం 9.30 గంటలకు వేదిక వద్దకు వచ్చారు.

★ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సాయంత్రం వరకు వరుస చర్చల్లో పాల్గొన్నారు. ఓవైపు ప్లీనరీ సెషన్స్‌లో పాల్గొంటూనే, మరోవైపు వివిధ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. సీఎం చంద్రబాబు సదస్సు ప్రాంగణంలో బ్యాటరీ వాహనంలో కలియ తిరిగి, వివిధ స్టాల్స్‌ను సందర్శించారు.

★ రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు సజావుగా ముగియడంతో ప్రభుత్వ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ సదస్సుకు సుమారు రెండు నెలల నుంచి అధికారులు ఏర్పాట్లు చేయడంతో, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు.

★ సదస్సు కోసం కష్టపడి పని చేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది.. మొత్తం 120 మందిని సీఎం చంద్రబాబు సత్కరించి, అభినందనలు తెలిపారు.

amrutha
FERTILITY & IVF
Sector-10 MVP Colony, Visakhapatnam

Dr. N.V. VASUDHA
MD (Andhra Medical College)
DRM (KIEL, Germany)
Fertility Specialist
Gynecologist
Laparoscopic Surgeon
www.amruthaivf.com
SERVICES AVAILABLE
♦ OVULATION INDUCTION
♦ IUI
♦ IVF / ICSI
♦ TESE / ICSI
♦ SPERM / EGG / EMBRYO FREEZING
♦ SPERM / EGG / EMBRYO DONATION
♦ LASER ASSISTED HATCHING
♦ ANDROLOGY
♦ COMPUTER ASSISTED SEMEN ANALYSIS
♦ SPERM DNA FRAGMENTATION
♦ TESTICULAR BIOPSY
♦ VARICOCELE SURGERY
HYSTEROSCOPY / LAPAROSCOPY
For Appointment : 9216969123 | 9000018618

పాతాళగంగ.. పైకి ఉబకంగ!

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా కేవలం ఉపాధి కల్పించడమే కాకుండా, భూగర్భ జలాలనూ ఒడిసి పడుతున్నారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో నీటి నిల్వలు గణనీయంగా పెరగడం ఈ పనుల సత్ఫలితాలను సూచిస్తోంది. మొదట్లో ఉపాధి హామీ పనుల్లో కేవలం చెరువులు, కాలువల పూడికతీతలకే ప్రాధాన్యమిచ్చారు. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి ద్వారా భూగర్భ జలాల పెంపు, గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం కల్పించారు. గతంలో 200 అడుగుల లోతుకు వెళ్లే ప్రాంతాల్లో ఇప్పుడు కేవలం 60-70 అడుగుల్లోనే నీరు వస్తుండటం విశేషం. ముఖ్యంగా గడిచిన రెండు, మూడేళ్లలో చేపట్టిన వివిధ రకాల పనులతో నీటి నిల్వల స్థాయి బాగా పెరిగింది. దీనిపై జిల్లా అధికారులు సమగ్ర నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపించారు. ఈ మూడేళ్లలో ఇంతవరకు 13 వేలకుపైగా నీటి సంరక్షణ పనులు చేయగా, ఇందుకోసం రూ. 545 కోట్లు వెచ్చించారు. దీని ద్వారా వేలాది కోట్ల లీటర్ల నీటిని ఒడిసి పట్టారు. ఎస్.రాయవరం మండలం పెట్టుగోళ్లపల్లి, ఎలమంచిలి మండలం పేకాళీపాలెం, మాకవరపాలెం మండలం శెట్టిపాలెం తదితర ప్రాంతాల్లో నీటి నిల్వల స్థాయి గణనీయంగా మెరుగుపడింది.

కొండ ప్రాంతంలో కందకాలతో ఇలా...

పని వివరం	చేసిన పనులు	ఇంకిన నీరు (కోట్ల లీటర్లలో)
చెరువులు	4116	3111
కాలువలు	4738	774
ఫారం పాండ్లు	1070	17
కొండ ఏటవాలు కందకాలు	1975	788
కొండ దిగువ కందకాలు	312	64
రింగ్ కందకాలు	177	18
సరిహద్దు కందకాలు	123	18
ఇంకుడు గుంతలు	505	00.60

నీటి నిల్వలు బాగా పెరిగాయి... కొన్నేళ్ల కిందట మా ప్రాంతంలో భూగర్భ జలాలు చాలా దిగువన ఉండేవి. ఉపాధి ద్వారా నీటి సంరక్షణ పనులు చేయడంతో తక్కువ లోతులోనే నీరు పడుతోంది. దీంతో ప్రస్తుతం నాకున్న పొలంలో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నాను. అధికారులు సైతం వచ్చి ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. **– కామిరెడ్డి అప్పారావు, శెట్టిపాలెం**

పక్కా ప్రణాళికతో.. ఉపాధి హామీ నిధులతో కొన్నేళ్లగా నీటి సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. తద్వారా భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. జిల్లాలో సుమారు 1000 గ్రామాలుంటే ఇందులో ప్రస్తుతం 123 గ్రామాల్లో మాత్రమే 8 నుంచి 20 మీటర్లు దాటిన తర్వాతే నీరు వస్తుంది. మిగిలిన అన్నిచోట్లా ఇంతకంటే తక్కువ లోతునే నీరు లభిస్తోంది. భూగర్భ జల వనరుల శాఖ అధికారులు దీన్ని గుర్తించారు. ప్రస్తుతం గ్రామాల్లో జల సంక్షరణ పనులపై మరింత దృష్టి పెట్టేలా ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఇందుకోసం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. **– ఆర్.పూర్ణిమాదేవి, డ్వామా పీడీ**

ప్రశాంతంగా ప్రజాభిప్రాయ సేకరణ

చోడవరం, న్యూస్‌టుడే: బెన్నవోలు సుద్దకొండపై తవ్వకాల వల్ల ప్రజల ప్రాణాలకు హాని కలగకుండా చూడాలని, స్థానికులకు జీవనోపాధి కల్పిస్తూ పంచాయతీకి ఆదాయం సమకూరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. సుద్దకొండపై తవ్వకాల నిమిత్తం కాలుష్య నియంత్రణ మండలి శనివారం గ్రామంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆర్‌డీఓ ఆయిషా, కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీరు సూర్యకళ హాజరయ్యారు. ఈ గ్రామాన్ని అనుకుని ఉన్న సర్వే నం. 157-1లో 17 హెక్టార్ల విస్తీర్ణంలో 3.60 లక్షల టన్నుల మేర తవ్వేందుకు ప్రజల అభిప్రాయాలు సేకరించేందుకు సభ నిర్వహించారు. స్థానికులకు జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. 2023లో అద్దెకు ఇచ్చి హడావుడిగా ప్రజాభిప్రాయ సేకరణ చేయడంలో ఆంతర్యమేమిటని మాజీ సైనికుడు ప్రశ్నించారు. కాలుష్యంతో ఇబ్బందులేర్పడే ప్రమాదముందని యువకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సుద్దకొండ తవ్వకాలు మాకొద్దు అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. సర్పంచి మూడెడ్ల శంకరరావు, సహకార సంఘం అధ్యక్షుడు మజ్జి గౌరీశంకర్, తహసీల్దారు రామారావు, సీఐ పి.అప్పలరాజు, నాయుడు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న బెన్నవోలు గ్రామస్థులు, మాట్లాడుతున్న అనకాపల్లి ఆర్‌డీఓ

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU CLASSIFIEDS
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
లీగల్ ప్రకటనలు
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

అర్జీలు స్వీకరించి.. భరోసా కల్పించి..!

వివరాలు తెలుసుకుంటున్న మంత్రి నారా లోకేశ్

విశాఖపట్నం, న్యూస్‌టుడే : రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం నగర తెదేపా కార్యాలయంలో 73వ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులను ఆప్యాయంగా పలకరించి, వినతులు స్వీకరించారు. ఆయా సమస్యల వివరాలు తెలుసుకుని, పరిష్కారానికి హామీ ఇచ్చారు. కొంతమంది వ్యక్తులు నకిలీ పత్రాలతో 5.64 ఎకరాల వ్యవసాయ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చిన నడిపల్లి గ్రామానికి చెందిన బి.శ్రీనివాసరావు మంత్రి పిర్యాదు చేశారు. జీవీఎంసీలో ఉద్యోగ అవకాశం కల్పించాలని నీ తోడు సొసైటీ ఫర్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ ప్రతినిధులు మంత్రికి విన్నవించారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తె వైద్య సేవలకు ఆర్థికసాయం చేయాలని నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన కె.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం మర్రిపాలెంలో 3.10 ఎకరాల వ్యవసాయ భూమిని ఆక్రమించారని విశాఖకు చెందిన ఎన్.నరసింహస్వామి వినతి అందించారు. పలువురి సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

గిరిజన అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు

బిర్సా ముండా, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న డీఆర్వో సత్యనారాయణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో శనివారం గిరిజన నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బిర్సాముండా అల్లూరి సీతారామరాజుతో పాటు గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. పురోభివృద్ధి, రక్షణ, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతోందని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సైతం గిరిజన సమాజం పట్ల వ్యక్తిగత అనుబంధం, అపారమైన గౌరవం ఉందన్నారు. గిరిజన నాయకుల కథలు, కళలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళ్లేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి జి.మంగవేణి, ఎన్నిల విభాగం అధికారి వాసునాయుడు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, రమేష్ మూర్తి, ఆంజనేయులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కలెక్టరేట్, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని, ప్రతి ఉద్యోగి తమ కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని డీఆర్వో పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పనులు చేపట్టారు. డీఆర్ఓ మాట్లాడుతూ పరిశుభ్రమైన కార్యాలయాల వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడుతుందన్నారు. అందరూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. కలెక్టరేట్ లోపల, బయట ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఆవరణలో చెత్తాచెదారం తొలగించారు. ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. సీపీఓ రామారావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ వాసునాయుడు, పలు విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పట్టణవాసుల సొంత ఇంటి కల నెరవేర్చేలా..

అనకాపల్లిలో ఇంటి నిర్మాణాలపై పరిశీలన చేస్తున్న గృహనిర్మాణశాఖ అధికారులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: సొంత స్థలం ఉండి పేదలకు ఇంటి నిర్మాణాలు చేసుకోడానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో సమస్య తీరింది. యూఎల్‌బీ (అర్బన్ లోకల్ బాడీ) కింద పట్టణప్రాంతాల్లో నివాసం ఉండి సొంత స్థలాలు ఉన్న వారు ఇళ్ల నిర్మాణాలకు ఈ ఏడాది జనవరిలో దరఖాస్తు చేసుకున్నారు. వీరికి అనుమతులు ఇవ్వడంతో జాప్యం జరిగింది. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వ అనుమతితో సొంత స్థలం ఉండి నిర్మాణాలు చేసుకునే వారికి అనుమతులు జారీచేశారు. అనకాపల్లి పట్టణంలో 94 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో 84 మందికి మంజూరు పత్రాలు అందించారు. మిగిలిన 10 మందికి సాంకేతిక సమస్యలు ఉండడంతో దీన్ని సరిచేసి అనుమతి పత్రాలు అందజేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.1.80 లక్షలు ఇచ్చేవారు. చాలీచాలని నగదుతో నిర్మాణ పనులకు ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం ఇప్పుడు రూ.2.50 లక్షల నగదు అందించేలా చర్యలు చేపట్టారు. దీంతో ఇల్లు కట్టుకోడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. దశల వారీగా ఈ మొత్తాన్ని అందజేస్తారు. దీంతో పట్టణ ప్రాంతాల్లో ఇంటి నిర్మాణాలు జోరందుకోనున్నాయి.

దరఖాస్తులు చేసుకోవచ్చు

ఈ ఏడాది జనవరి నుంచి అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో 94 మంది దరఖాస్తు చేసుకున్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలనుకునే వారు సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చు. రెండునెలల్లో అనుమతులు ఇస్తాం. పీఎం ఆవాస్ 2.0లో దరఖాస్తు చేసుకోవాలి. ఇంటి నిర్మాణాల నగదు పట్టణప్రాంతాల్లోని లబ్ధిదారులకు రూ.1.80 నుంచి రూ.2.50 లక్షలకు పెంచారు. – పింకి, ఏఈ

చంద్రబాబు, లోకేశ్‌లకు ఆత్మీయ వీడ్కోలు

ముఖ్యమంత్రికి వీడ్కోలు పలుకుతున్న అధికారులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : నగరంలో రెండు రోజులపాటు జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేశ్ శనివారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. శనివారం రాత్రి విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుని.. ప్రత్యేక విమానంలో విజయవాడకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలతో వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చేయండి

సీఎంకు బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే బండారు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: అవకాశాలు పుష్కలంగా ఉన్నందున.. మాడుగుల నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సీఎం చంద్రబాబుకు విన్నవించారు. శనివారం విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో సీఎంను ఎమ్మెల్యే కలిశారు. నియోజకవర్గంలో ఉన్న అవకాశాలతో రూపొందించిన బ్రోచర్‌ను ఆయనకు అందించారు. ఇక్కడి అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన ఉపమాక

స్వామివారి సేవలో హెటెరో ఛైర్మన్ పార్థసారథిరెడ్డి

నక్కపల్లి, న్యూస్‌టుడే: గోవిందనామ స్మరణతో ఉపమాక వెంకన్న ఆలయం మార్మోగింది. కార్తికమాసంలో ఏకాదశి.. శనివారం కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి అనేక ప్రాంతాల నుంచి ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, గోపాలాచార్యులు, సాయి గోపాలాచార్యులు, పవన్ తదితరులు నిజరూపానికి, ఉత్సవమూర్తులకు విశేష పూజలు చేశారు. భక్తులు ఆలయానికి వెల్లువలా తరలిరావడంతో కొండపైకి వెళ్లే మెట్లమార్గంతోపాటు, దిగువన భారీ రద్దీ నెలకొంది. దీంతో బయటకు బారులుదీరారు. స్వామివారిని హెటెరో ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు, బండి పార్థసారథిరెడ్డి, డైరెక్టర్లు సాంబిరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు దర్శించుకున్నారు. కోటవురట్ల మండలం దివ్యాంజలి పాఠశాల నుంచి వందల మంది విద్యార్థులు దర్శనానికి వచ్చారు. వీరి గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ప్రధానార్చకులు వీరికి ఆలయ విశిష్టతను వివరించారు.

స్థల సేకరణను అడ్డుకున్న గ్రామస్థులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కరక గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం స్థల సేకరణ కోసం వెళ్లిన సిబ్బందిని గ్రామస్థులు అడ్డుకున్నారు. సర్వే నం. 54లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించి పంచాయతీ భవన నిర్మాణానికి కేటాయించాలని ఇటీవల కొంతమంది తహసీల్దారు లక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ మేరకు వీఆర్వో రాము, సర్వేయర్ జగన్ కలిసి స్థలసేకరణ కోసం వెళ్లారు. పూర్వకాలం నుంచి తమ సాగులో ఉన్న భూమిని ఎలా స్వాధీనం చేసుకుంటారని ఆక్రమణదారులు అడ్డుకున్నారు. శ్మశానవాటిక పక్కనే పంచాయతీ భవనాన్ని నిర్మించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. గ్రామానికి దగ్గరలో అందరికీ అందుబాటులో ఉన్న చోట నిర్మించాలని యన్నంశెట్టి నాయుడు, బొబ్బాది రామకృష్ణ తదితరులు కోరారు. గ్రామకంఠం స్థలాలు, ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన చోట స్థలాన్ని గుర్తించి పంచాయతీ భవనాన్ని నిర్మించాలని సూచించారు.

వినతిపత్రం అందిస్తున్న స్థానికులు

స్థిరాస్తి రంగం అభివృద్ధికి పూర్తి సహకారం

- బిల్డర్లు అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణాలు చేపట్టాలి
- నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్‌లో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు

నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కె.రామ్మోహన్‌నాయుడు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. బీచ్‌రోడ్డు గాదిరాజు ప్యాలెస్‌లో జరుగుతున్న నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్-2025 రెండో రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు స్టాళ్లను సందర్శించారు. భోగాపురం విమానాశ్రయం స్టాల్‌ను చూసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సొంతింటి కల నెరవేర్చడానికి నరెడ్కో తన వంతు తోడ్పాటు అందిస్తోందన్నారు. విశాఖను ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. గూగుల్ వంటి సంస్థలు విశాఖకు రావడం చిన్న విషయం కాదన్నారు. గూగుల్ రాకతో ఉత్తరాంధ్ర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. విమానయానశాఖ మంత్రిగా అవసరమైన అనుమతులు, సహకారం అందించినట్లు చెప్పారు. బిల్డర్లు, రియల్ ఎస్టేట్ సంస్థలు అంతర్జాతీయస్థాయి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. పరిశ్రమలు, స్థిరాస్తి రంగానికి ముఖ్యమంత్రి పూర్తి సహకారం అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా నరెడ్కో ప్రతినిధులు కేంద్రమంత్రికి వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. కార్యక్రమంలో భాగంగా రియల్ అడ్వైజర్ పేరిట ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ జగన్ హయాంలో స్థిరాస్తి రంగం కుదేలైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పుంజుకుందని పేర్కొన్నారు.

★ స్థిరాస్తి రంగం అభివృద్ధికి నరెడ్కో చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. నరెడ్కో ప్రతినిధులు పలుమార్లు తనను కలిసి వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలపై నివేదిక ఇచ్చారన్నారు. తద్వారా రియల్‌ఎస్టేట్ రంగానికి ఉపశమనం కల్పించామన్నారు. ఫలితంగా ఈ రంగం అభివృద్ధి చెందుతోందన్నారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు స్టాల్స్‌ను సందర్శించారు.

కార్యక్రమంలో పి.గన్నవరం, నెల్లిమర్ల ఎమ్మెల్యేలు జి.సత్యనారాయణ, లోకం మాధవి, నరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్, ఉత్తరాంధ్ర అధ్యక్షుడు రమేష్‌బాబు, విశాఖ అధ్యక్షుడు రాజశేఖర్, నరెడ్కో ప్రతినిధులు సుబ్బారావు, వెంకన్నచౌదరి, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

నిర్వాహకులతో మాట్లాడుతున్న మంత్రి పి.నారాయణ

స్టాల్స్ వద్ద సందర్శకులు

విదేశీ బృందాల పోర్టు సందర్శన

పోర్టులో నేపాల్ ప్రతినిధులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : రష్యా, నేపాల్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలు శనివారం విశాఖ పోర్టు అథారిటీ(వీపీఏ)ని సందర్శించాయి. నేపాల్ బృందానికి ఆ దేశ పరిశ్రమలు, వాణిజ్యం, సరఫరాల శాఖ మంత్రి అనిల్‌కుమార్ సిన్హా నాయకత్వం వహించగా, బృందంలో ఆ దేశ పరిశ్రమలు, వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి బిపిన్ ఆచార్య, సరఫరాల మంత్రిత్వశాఖ ప్రతినిధి తరకరాజ్ భట్ట, తదితరులు ఉన్నారు. రష్యా నుంచి వచ్చిన మరో బృందంలో 11 మంది సభ్యులు ఉన్నారు. ఆయా బృందాలకు పోర్టు అధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. పోర్టులో సదుపాయాలు, మౌలిక వసతులు, యాంత్రీకరణ చర్యలు, సరకు ఎగుమతి, దిగుమతి, వ్యాపార కార్యకలాపాలు, పెట్టుబడి అవకాశాలు... తదితర అంశాలపై బృంద సభ్యులు ఆరా తీశారు.

గుంతలో కూరుకుపోయిన లారీ

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం పౌరసరఫరాల గోదాంకు బియ్యం తరలించే లారీ రోడ్డు మధ్యలోని గుంతలో కూరుకుపోయింది. రావికమతం పౌరసరఫరాల గోదాంను గర్నికం సమీపంలో అగ్నిమాపక కేంద్రానికి వెనుక భాగంలో నిర్మించి ఇటీవల ప్రారంభించారు. రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల పరిధిలోని రేషన్ డిపోలకు ఇక్కడి నుంచే బియ్యం, ఇతర నిత్యావసర సరకులను సరఫరా చేస్తున్నారు. శనివారం బియ్యం లోడుతో వచ్చిన లారీ సరకు దింపి తిరిగి వెళ్తున్న క్రమంలో అగ్నిమాపక కేంద్రం బి.ఎన్. రోడ్డుకు మధ్యలోని ఇరుకు రోడ్డులో వెనుక చక్రాలు గొయ్యిలో కూరుకుపోయాయి. కాలువ లేక మేదరి కాలనీ నుంచి వచ్చే వాడుక నీరంతా అగ్నిమాపక కేంద్రానికి వెళ్లే దారిలో నిలిచిపోతోంది. కొంతసేపటి తరవాత పొక్లెయిన్‌ను తీసుకొచ్చి కూరుకుపోయిన లారీని బయటకు తీశారు.

ధర్మశ్రీ సోదరుడు భాజపాలో చేరిక

చోడవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ మాజీ విప్, వైకాపా మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోదరుడు పప్పల వెంకట రమణమూర్తి భాజపాలో చేరారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఇంటిలో.. జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రమణమూర్తి చోడవరం సహకార చక్కెర కర్మాగారంలో పరిపాలనాధికారిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. న్యాయవాదిగా చోడవరం కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నారు. కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైకాపాలో ఆయన పనిచేశారు. భాజపా సిద్ధాంతాలకు ఆకర్షితుడై, ప్రధాని మోదీ పాలన పట్ల సంతృప్తితో పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు.

రమణమూర్తితో కరచాలనం చేస్తున్న మాధవ్

నేర్చుకోవాలనే జిజ్ఞాస ముఖ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ సుబ్బారావు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి నిరంతరం నేర్చుకోవాలనే జిజ్ఞాసను పెంపొందించుకోవాలని దిల్లీ ఐఐటీ ప్రొఫెసర్ పి.ఎం.వి. సుబ్బారావు అన్నారు. పట్టణంలోని శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృజనాత్మక ఉంటే నూతన ఆవిష్కరణలకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. లక్ష్యం బలంగా ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని చెప్పారు. ప్రతి అంశాన్ని విశ్లేషణాత్మక దృష్టితో పరిశీలించాలన్నారు. సాంకేతిక అంశాలపై సమగ్రమైన పట్టు సాధించాలని సూచించారు. విద్యాసంస్థల అధినేత సీహెచ్.వి.కె.నరసింహారావు, సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ కంటిపూడి నరేంద్రబాబు, ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈఎన్‌సీ టెక్నికల్ చీఫ్‌గా రియర్ అడ్మిరల్ గౌతమ్ మార్వాహ

సింధియా, న్యూస్‌టుడే : ఈస్టర్న్ నేవల్ కమాండ్‌కు చీఫ్ స్టాఫ్ (టెక్నికల్) అధికారిగా రియర్ అడ్మిరల్ గౌతమ్ మార్వాహ నియమితులయ్యారు. ఈయన 1992లో ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా నేవీలో చేరారు. ఐఎన్ఎస్ గోమతి, ఐఎన్ఎస్ నిర్ఘాత్, ఐఎన్ఎస్ త్రిశూల్, ఐఎన్ఎస్ తల్వార్ శ్రేణి నౌకల్లో సమర్థంగా విధులు నిర్వహించడంతో ఆయనకు 2021లో విశిష్ట సేవా పతకం కూడా దక్కింది.

కౌన్సెలర్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ కేంద్ర కారాగారంలో నడుస్తున్న డీ-అడిక్షన్ సెంటర్‌లో తాత్కాలిక పద్ధతిలో పని చేయడానికి మనస్తత్వవేత్త/కౌన్సెలర్ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు తెలిపారు. సైకాలజీలో పట్టభద్రులై ఉండి ఇంగ్లిషు, స్థానిక భాషలలో ప్రావీణ్యం కలిగి ఒకటి నుంచి రెండేళ్ల అనుభవం కలిగి ఉండాలన్నారు. వయసు 21 నుంచి 30ఏళ్ల లోపు ఉండాలన్నారు. గుర్తింపు పొందిన సంస్థ నుంచి డీ-అడిక్షన్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 2025 డిసెంబరు 1వ తేదీ లోగా రిక్రూట్‌మెంట్ ఛైర్మన్ కమ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ కోస్తాంధ్ర, ప్రభుత్వ కళాశాల ఎదురుగా, హెచ్‌పీసీఎల్ అవుట్‌లెట్ పక్కన, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్-533103 చిరునామాకు దరఖాస్తులు పంపించాలని సూచించారు.

నేడు రక్షణగిరిపై క్రీస్తు మహోత్సవం

విశ్వాసులు ప్రార్థనలు నిర్వహించే మండపం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : నగరంలోని జ్ఞానాపురం రక్షణగిరి పుణ్యక్షేత్రంపై ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహించిన మహోత్సవ నవదిన, స్వస్థత ప్రార్థనలు శనివారంతో ముగిశాయి. దీంతో 16వ తేదీన క్రీస్తు మహోత్సవం నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా నుంచి ఆర్‌సీఎం క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు. పునీత పేతురు ప్రధాన దేవాలయం విచారణ గురువులు, పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బైబిల్ ఉజ్జీవ సభ జరుగుతుంది. 4.30 గంటలకు క్రీస్తు ప్రభువు మహోత్సవ స్వరూప తేరుతో విశ్వాసులు పురవీధుల్లో ప్రదక్షిణ నిర్వహిస్తారు. విశాఖ అగ్రపీఠాధిపతులు డాక్టర్ ఉడుమల బాల మహోత్సవ సమష్టి దివ్యపూజబలిని అర్పిస్తారు.

ఘాట్‌రోడ్డుపై కూలిన బండరాళ్లు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ- పాడేరు మండలాలకు అనుసంధానంగా నిర్మించిన కోనాం- ఈదులపాలెం ఘాట్‌రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ రోడ్డులోని కోనాం జలాశయం సమీపంలో పెద్దపెద్ద బండరాళ్లు పడ్డాయి. స్థానికులు కొన్ని రాళ్లను పక్కకు తొలగించారు. తరచూ కొండచరియలు విరిగిపడటంతో పాడేరు, చీడికాడ మండలాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వీటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

‘ట్రాక్’లో పెట్టారు.. చాకచక్యంగా పట్టారు..

పోలీసుల అదుపులో నిందితుడు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఆరేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతున్న ఓ నిందితుడు ఎట్టకేలకు శనివారం పోలీసులకు చిక్కాడు. దీనికి సంబంధించి మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లాకు చెందిన బి.జె. కబాసి లారీడ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. 2020 ఫిబ్రవరి 13న కోరమాండల్ కంపెనీలో లోడింగ్ కోసం సంస్థ నాలుగో గేటు వద్ద లారీని పెట్టాడు. కంపెనీ సెక్యూరిటీ గార్డులు లారీని తనిఖీ చేయగా 50 కేజీల గంజాయిని గుర్తించారు. మల్కాపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు రాక తెలుసుకున్న డ్రైవర్ కబాసి పరారయ్యాడు. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు ఒడిశాకు వెళ్లినా.. ఆ సమయంలో స్థానిక పోలీసులు సహకరించకపోవడంతో నిందితుడిని పట్టుకోవడం సాధ్యం కాలేదు. ఇటీవల నగర సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో మన పోలీసులు మళ్లీ అక్కడకు వెళ్లగా.. నిందితుడు దొరకలేదు కానీ.. కుటుంబ సభ్యులు, స్థానికులతో మాట్లాడారు. దీనివల్ల కబాసీ పల్నాడు జిల్లా మాచర్లలో లారీడ్రైవర్‌గా పనిచేస్తున్నట్టు తెలిసింది. పోలీసులు తన కోసం గాలిస్తున్న విషయం తెలుసుకున్న నిందితుడు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తూ గాజువాక వచ్చాడు. శనివారం కోర్టు సమీపంలోకి రాగా.. అప్పటికే అతని చరవాణిని ట్రాక్‌లో ఉంచిన పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసుని సీఐ అప్పారావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయితో చిక్కిన యూట్యూబర్

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడకు చెందిన యూట్యూబర్ ఒ.త్రినాథ్‌రెడ్డిని రెండు కిలోల గంజాయితో శనివారం అరెస్టు చేసినట్లు నర్సీపట్నం గ్రామీణ ఎస్సై రాజారావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం... గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి సమాచారం అందడంతో మధ్యవర్తుల సమక్షంలో పోలీసు సిబ్బంది నెల్లిమెట్ట కూడలి వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో స్కూటర్‌పై చింతపల్లి నుంచి నర్సీపట్నం వైపు వస్తున్న ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా వెంటాడి పట్టుకున్నట్లు వివరించారు. అతని చేతి సంచిని తనిఖీ చేసినప్పుడు రెండు కిలోల గంజాయి దొరికిందని, నిందితుడు ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడని ఎస్సై వివరించారు. మైత్రీ ఫౌండేషన్ పేరు మీద పేదలకు సాయం చేస్తానని ప్రచారం చేసుకుంటూ అరకులోయ పరిసరాల్లో గంజాయి రుచి చూస్తానని చెప్పి కొద్దికొద్దిగా సేకరించుకుని అందులో మిగిలినది తాగడానికి తెచ్చుకుంటూ పోలీసులకు దొరికిపోయాడని వివరించారు. అతని నుంచి గంజాయి, స్కూటర్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

పోలీసులకు పట్టుబడిన యూ-ట్యూబర్ త్రినాథ్‌రెడ్డి

వివాహిత మృతి కేసులో నలుగురి అరెస్టు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ అప్పలరాజు శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చోడవరం లక్ష్మీపురం రోడ్డులో కనకమహాలక్ష్మి లేఅవుట్‌లో పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం కుందరి తిరువాడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పోరెడ్డి ఉమామహేశ్వరరావు, భార్య వీణ నివాసం ఉంటున్నారు. భర్త, ఆయన కుటుంబసభ్యులు వీణను పదేపదే వరకట్న వేధింపులకు గురిచేయడంతో మనస్తాపానికి గురై.. తొమ్మిది పేజీల లేఖ రాసి ఈ నెల 12న ఏడు నెలల వయస్సున్న కుమారుడు వీనస్‌ను తలగాడతో ఊపిరాడకుండా చేసి.. తాను కూడా ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనం రేపింది. అదేరోజు సంఘటన స్థలికి చేరుకొని డీఎస్పీ శ్రావణి, సీఐ అప్పలరాజు, ఎస్సై నాగకార్తిక్ దర్యాప్తు చేపట్టారు. అప్పట్లో వీణ తల్లిదండ్రులు ఉమామహేశ్వరరావుకు కట్నకానుకల రూపంలో రూ.20 లక్షలు నగదు, అయిదు తులాల బంగారం ఇచ్చారు. ఉమామహేశ్వరరావుతోపాటు ఆయన బావ ముదిలి మణికంఠ, సోదరి దోమర రూపావతి, మణికంఠ తల్లి ఎం.విజయమ్మ వేధింపులకు గురిచేసినట్లు దర్యాప్తులో తేలింది. దీనిపై కేసు నమోదు చేసి ఈ నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ పేర్కొన్నారు.

చెరువులో పడి తాపీమేస్త్రి మృతి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చెరువులో జారిపడి తాపీమేస్త్రి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎ.కోడూరు ఏఎస్సై ముకుంద తెలిపిన వివరాల ప్రకారం.. వారాడకు చెందిన బొత్స ముత్యాలు (66) ఈనెల 13న ఉదయం బహిర్భూమి కోసం బయటకు వెళ్లారు. ఒక రోజు గడిచినా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో గాలించారు. శనివారం ఎ.కోడూరు రంగరాజు చెరువులో మృతదేహం బయటపడింది. చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెంది ఉంటాడని కుమారుడు శివ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముత్యాలుకు కుమారుడు, కుమార్తెలున్నారు.

బాలుడి మృతి కేసులో అయిదుగురి అరెస్టు

పోలీసుల అదుపులో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది

మునగపాక, న్యూస్‌టుడే: తిమ్మరాజుపేట డావెన్సీ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థి మృతి కేసులో అయిదుగురిని శనివారం అరెస్టు చేశామని సీఐ ధనుంజయరావు తెలిపారు. ఎలమంచిలికి చెందిన ఎనిమిదేళ్ల బాలుడు జనపరెడ్డి మోక్షిత్ సందీప్ ఈనెల 13న పాఠశాలలో ఈతకొలనులో పడి మృతిచెందిన సంగతి తెలిసిందే. తన కుమారుడి మృతికి కారకులైన పాఠశాల యాజమాన్యం, సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని తల్లి నాగశ్రీలత ఫిర్యాదు మేరకు విచారణ చేసి పాఠశాల ఎండీ కె.సుందరయ్య, డైరెక్టర్ జె.రమణాజీ, బస్సు డ్రైవర్ వి.శివప్రసాదు, ఈతకొలను కోచ్ సీహెచ్.దేముడు, స్విమ్మింగ్ టీచర్ ఎం.యమునను అరెస్టు చేసి కోర్టుకు తరలించామని చెప్పారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్డ్	199	224
స్కిన్‌లెస్	226	234

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: మాస్ జాతర, సత్యనారాయణ స్క్రీన్2: ఆటకథగా శివ, పరమేశ్వర: కాంత, షిర్డిసాయి: గర్ల్‌ఫ్రెండ్, రామచంద్ర: జిగ్రీస్, సత్య నారాయణ స్క్రీన్1: శివ, వెంకటేశ్వరా: లవ్ ఓటీపీ, అచ్యుతాపురం: ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 కాంత, స్క్రీన్-2: గర్ల్‌ఫ్రెండ్

చట్టాలపై అవగాహన అవసరం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: కార్మికులు, విద్యార్థులు న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎలమంచిలి కోర్టు ప్యానెల్ న్యాయవాది నూకరాజు పేర్కొన్నారు. కొనవా నిపాలెంలోని జేబీపీఎల్ పరిశ్రమ, అడ్డరోడ్డులోని హైస్కూల్‌లో శనివారం చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలను తెలుసుకోవడం ద్వారా ఇంటి వద్దనే సమస్యలు పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి వీవీఎస్ ప్రసాద్, వాలంటీర్లు చిరంజీవి, ప్రసాద్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మత్స్యకారుల ఆందోళన

నక్కపల్లి, న్యూస్‌టుడే: బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా రాజయ్యపేట మత్స్యకారులు ఆందోళన కొనసాగుతోంది. వీరి నిరసన శనివారంతో 63వ రోజుకు చేరుకుంది. వీరంతా మాట్లాడుతూ హెటిరో పరిశ్రమతో ఇప్పటికే అన్నివిధాల నష్టపోయామని, ఇప్పుడు బల్క్‌డ్రగ్ వస్తే మనుగడ ఉండదని అన్నారు. ఆందోళనలో ఎం.మహేష్‌బాబు, పి.సత్తియ్య, కోదండరావు, తాతాజీ, యజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జాతీయ మత్స్యకార సంఘం నాయకులు ఈనెల 21న రాజయ్యపేట సందర్శించనున్నారని జాతీయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు వెల్లడించారు. విశాఖలో శనివారం జాతీయ మత్స్యకార సంఘం ఆలిండియా వర్కింగ్ ఛైర్మన్ ప్రభాకరన్‌ను కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. గ్రామ స్థాయిలో పరిస్థితిని తెలుసుకునేందుకు సంఘ నాయకులు నందకుమార్, అశోక్‌సహాని, నగేష్‌బాబు తదితరులు వస్తారని పేర్కొన్నారు.

రైతులకు మేలు చేయడమే లక్ష్యం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థను బలోపేతం చేస్తున్నామని వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు తెలిపారు. మండలకేంద్రంలో స్త్రీశక్తి భవనంలో శనివారం మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ సమావేశం జరిగింది. సంఘం అధ్యక్షురాలు బురాడ రాధ, సీసీలు పాల్గొన్నారు.

గ్రామసభ ఆమోదంతో ఉపాధి పనులు

మునగపాక, న్యూస్‌టుడే: గ్రామసభ ఆమోదం మేరకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనులు చేపట్టనున్నట్లు పీడీ శివ తెలిపారు. మూలపేటలో శనివారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచి బీశెట్టి గంగ అప్పలనాయుడు, జేఈ నాయుడు పాల్గొన్నారు.

వంతెనకు వాజపేయి పేరు పెట్టాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో జలగల మదుం వద్ద వంతెనకు మాజీ ప్రధానమంత్రి వాజపేయి పేరు పెట్టాలని భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు డీఆర్వో సత్యనారాయణకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఆయన విగ్రహాన్ని జలగల మదుం వద్ద ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు రామునాయుడు, భాస్కర్, ఈశ్వర ప్రసాద్, సత్యారావు పాల్గొన్నారు.

డ్రైవర్లకు అవగాహన సదస్సు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ ఎస్సై బి.రామకృష్ణ కోరారు. శనివారం ఎలమంచిలి పట్టణంలో ఆయన ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు.

కశింకోట, న్యూస్‌టుడే: సురక్షిత ప్రయాణానికి శిరస్త్రాణం తప్పనిసరని సీఐ అల్లు స్వామినాయుడు స్పష్టం చేశారు. శనివారం కశింకోట వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు.

చందనాడలో పశు వైద్య శిబిరం

నక్కపల్లి, న్యూస్‌టుడే: చందనాడలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏడీలు మాణిక్యం, వీర్రాజు స్థానిక నాయకులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు పశువుల పునరుత్పత్తి విధానం, యాజమాన్య పద్ధతులు, లింగనిర్ధారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వైద్యులు సాయిశంకర్, వంశీకృష్ణ, భరత్‌కుమార్ పశుగర్భ చికిత్సలు చేశారు. పశుగణాభివృద్ధి సంస్థ సభ్యుడు నల్లల రామకృష్ణ, తళ్ల భార్గవ్, గంటా తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి

కోటవురట్ల, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలపై గిరిజనులకు యువకులు అవగాహన కల్పించాలని సీఫా సంస్థ డైరెక్టర్ శశిప్రభ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువకులకు వివరించారు. గిరిజన గ్రామాల్లోకి వెళ్లి అక్కడి వారికి యువకులంతా అవగాహన కల్పించాలన్నారు. ఆ పథకాలు వారికి అందేలా కృషి చేయాలన్నారు. సీఫా సంస్థ సిబ్బంది త్రిమూర్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆధార్ శిబిరాలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలో ఈనెల 17 నుంచి 26 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు జరగనున్నాయి. 17, 18 తేదీల్లో బొడ్డపాడు, దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, 19న కలిగొట్ల, వాలాబు, 20న వాలాబు, కొత్తపెంట, 21న కాశీపురం, బి.కింతాడ, 22న నాగయ్యపేట, బి.కింతాడ పాఠశాలల్లో ఈశిబిరాలు జరుగుతాయని అధికారులు తెలిపారు.

వాహనాలపై జరిమానా మోత

పట్టణంలో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నెహ్రూచౌక్, పూడిమడక రోడ్డు, జిల్లా ఆసుపత్రి, చిన నాలుగురోడ్ల కూడలి, రింగురోడ్డు, చోడవరం రోడ్డు ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లు ఎదురవుతున్నాయి. వాహనాలను రహదారికి అడ్డంగా నిలిపి వచ్చిపోయే వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. పార్కింగ్ చేయడంతో ఈ సమస్య ఎదురవుతోందని పోలీస్ ఉన్నతాధికారులు గుర్తించారు. నిబంధనలు పాటించకుండా వాహనాలను నిలుపుతున్న వారిపై చర్యలకు ఆదేశాలు జారీచేశారు. అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

ఆటోవాలాకు జరిమానా విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

➤ దీంతో ట్రాఫిక్ పోలీసులు ప్రతి రోజు స్పెషల్‌డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించారు. ఇది వరకు నిబంధనలు పాటించకుండా వాహనాలను స్టేషన్‌కు తరలించి వీటిపై కేసు నమోదు చేశారు. ఇటీవల కాలంలో దీనిపై దృష్టి సారించకపోవడంతో ఈ సమస్య తీవ్రమైంది. ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి, వన్‌వే డౌన్, గాంధీకూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో ఎక్కడికక్కడ వాహనాలను పార్కింగ్ చేయడంతో సమస్య తీవ్రమవుతోంది. దీనిని పరిష్కరించేలా నిబంధనలు పాటించని వాహనదారులకు ఇక నుంచి జరిమానాలు విధించనున్నారు. శనివారం ఒక్కరోజే 31 వాహనాలకు రూ. 1535 చొప్పున రూ. 20,085 నగదు జరిమానా విధించారు.

పరిష్కారానికి చొరవ

అనకాపల్లిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు పార్కింగ్ చేస్తే జరిమానాలు విధిస్తున్నాం. డీసీఎంఎస్ స్థలాన్ని వాహనాల పార్కింగ్‌కు కేటాయించాం. సెల్లార్‌ల్లో వాహనాలు పార్కింగ్ చేసేలా చూస్తాం. – వెంకట నారాయణ, ట్రాఫిక్ సీఐ

సెల్లార్లను వినియోగిస్తే..

అనకాపల్లిలో సెల్లార్లను వినియోగించక వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది ఏర్పడుతోంది. పట్టణంలో ఎక్కడికక్కడ సెల్లార్లను వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. కొన్ని సెల్లార్లలో కట్టడాలు ఉన్నప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కన్నెత్తి చూడడంలేదు. ఈ కారణంగా ఇక్కడికి వచ్చే వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపై నిలిపే పరిస్థితి ఏర్పడుతోంది. వీటి వల్ల ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. సెల్లార్లను వాహనాలు నిలిపేందుకు వీలుగా వినియోగించేలా చర్యలు తీసుకుంటే రోడ్డుపై వాహనాలు లేకుండా పరిస్థితిని నివారించడానికి అవకాశం ఉంటుంది. ఈ సమస్యపై పోలీసు, జీవీఎంసీ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు నిర్మించారు.. కల్వర్టులు వదిలేశారు

రహదారుల నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. బిల్లులు రాని కారణంగా గుత్తేదారు పనులు పూర్తి చేయకుండా వదిలేశారు. దీంతో దశాబ్దాల తరువాత రహదారులు అభివృద్ధి చెందుతున్నాయి, ఇక రాకపోకలకు అవస్థలు ఉండవని భావించిన ప్రజలు ఆశలు నేరవేరడం లేదు. – న్యూస్‌టుడే, ఎస్.రాయవరం

● ఎస్.రాయవరం మండలం వెంకటాపురం-ఉప్పరాపల్లి, పేటసూదిపురం రహదారుల్లో తారు రోడ్డు మాత్రం పూర్తిచేసి, కల్వర్టులు, సీసీ రోడ్ల నిర్మాణం వదిలేశారు. దీంతో ప్రజలకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు.

● ఉప్పరాపల్లి-వెంకటాపురం మధ్య తారురోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.90 లక్షలు మంజూరు చేసింది. గుత్తేదారు రోడ్డు నిర్మాణం పూర్తిచేసి, రెండు చోట్ల కల్వర్టు నిర్మించకుండా వదిలేశారు. దీంతో భారీ వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగించడంలేదు.

● పేటసూదిపురం రహదారి నిర్మాణానికి రూ.70 లక్షలు మంజూరు కాగా, తారురోడ్డు నిర్మాణం పూర్తిచేశారు. మిగిలిన భాగంలో సీసీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. ఈ రహదారి పైనే కల్వర్టు నిర్మించాలి.

● రహదారి కల్వర్టుల నిర్మాణం నిలుపుదలపై పంచాయతీ రాజ్ డీఈఈ కుమార్ రాజాను వివరణ కోరగా రహదారుల బిల్లుల చెల్లింపు ఆలస్యం కావడంతో పనులు ఆగిపోయాయని, త్వరలోనే కల్వర్టులు పూర్తి రహదారులు నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు.

ఉప్పరాపల్లి-వెంకటాపురం రోడ్డులో కల్వర్టు ఇక్కడే నిర్మించాలి

నిరాదరణకు గురైన వారిని ఆశ్రమాలకు చేర్చి..

అనకాపల్లి నుంచి వాహనంలో తీసుకెళ్తున్న పోలీస్ సిబ్బంది

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో మానసిక స్థితి బాగోక, అనారోగ్య సమస్యలతో ఉండి నిరాదరణకు గురైన నలుగురిని విశాఖపట్నంలోని మానసిక ఆసుపత్రికి పోలీసులు శనివారం రాత్రి తరలించారు. పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్, ఎస్సై సంతోష్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు మురళీ, మనోబంధు ఫౌండేషన్ సభ్యులు బాలసురేష్‌తో కలిసి ఈ నలుగురిని ఆసుపత్రిలో చేర్చి మానసిక స్థితి మెరుగుపరిచి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఒకవేళ వీరు నిరాదరణకు గురైతే ఆశ్రమాల్లో చేర్పిస్తామని సీఐ తెలిపారు.

మంత్రి చొరవతో సంతకు మంచిరోజులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: హోం మంత్రి వంగలపూడి అనిత చొరవతో నక్కపల్లి వారపు సంతకు మంచి రోజులు వచ్చాయని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. సంతలో షెడ్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి పలువురు నాయకులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ రైతు బజార్ తరహా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. దీనిలో భాగంగా హెటెరో, డెక్కన్ ద్వారా సీఎస్ఆర్ నిధులు రూ. 50 లక్షలను కలెక్టర్ విడుదల చేశారన్నారు. వీటితో 60 శాశ్వత, రెండు భారీ షెడ్లు నిర్మించనున్నారన్నారు. నాయకులు గింజాల లక్ష్మణరావు, కొప్పిశెట్టి కొండబాబు, వీసం నానాజీ, కొప్పిశెట్టి బుజ్జి, దేవవరపు కొండలరావు, కొప్పిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న నాయకులు

గౌరీపరమేశ్వరుల ఊరేగింపు

అనకాపల్లి/ గ్రామీణం, కశింకోట, న్యూస్‌టుడే: అనకాపల్లి మళ్లవీధిలో గౌరమ్మ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో శనివారం ఊరేగించారు. అనంతరం అనుపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. తెదేపా వార్డు ఇన్‌ఛార్జి బొద్దపు ప్రసాద్, యంద్ర ఆనంద్ కుమార్, కొణతాల గణేష్, ఎస్.భానుచందర్ పాల్గొన్నారు. వేల్పులవీధి కాశీవిశ్వేశ్వర దేవాలయంలో భారతి ఆలపించిన శివలీలలు హరికథ గానం భక్తులను ఆకట్టుకుంది. సిరసపల్లి చింతామణి గణపతి దత్తక్షేత్రంలో కార్తిక ఏకాదశి పురస్కరించుకుని శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో మహిళలు, భక్తులు పాల్గొన్నారు. కశింకోట పూసర్లవీధిలో కూనిశెట్టి చిన్నారావు, జయలక్ష్మి ఆధ్వర్యంలో గౌరీపరమేశ్వరుల ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, నాయకులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

అనకాపల్లిలో గౌరీపరమేశ్వరుల ఊరేగింపు

గాంధీనగరంలో రాట వేస్తున్న మహిళలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: గాంధీనగరం వేంకటేశ్వర ఆలయంలో ఈ నెల 29 నుంచి డిసెంబర్ 8 వరకూ శత చండీయాగం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు శనివారం రాట ఉత్సవం జరిగింది.

17న శివపార్వతుల కల్యాణం

మునగపాక: పాటిపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 17న కల్యాణం వైభవంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా శనివారం పెళ్లి రాట నాటారు. ఈ కార్యక్రమంలో యల్లపు సంజీవరావు, కొయిలాడ రమణ, భోగేశ్వరరావు పాల్గొన్నారు. మునగపాకలో బాలగౌరీపరమేశ్వరుల అనుపోత్సవం శనివారం రాత్రి వైభవంగా జరిగింది. గౌరీపరమేశ్వరుల విగ్రహాన్ని ప్రత్యేకరథం పై నెలకొల్పి గ్రామవీధుల్లో ఊరేగించారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్లలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన చేపట్టారు. కోలాటాలు, నేల డాన్సులు వేస్తూ, స్వామి వారిని పల్లకిలో గ్రామ పురవీధులో ఊరేగించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రేవుపోలవరం సాయిబాబా ఆలయంలో సిద్ధి వినాయక, దత్తాత్రేయ విగ్రహాలను శనివారం ప్రతిష్ఠించారు. అర్చకులు నేమాని సత్య ప్రసాద్, కిశోర్ శర్మ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాతలు మందపాటి సత్యనాయణరాజు, రమాదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి సాయిరాం, పెద్దలు కృష్ణమూర్తి రాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

రాజగోపాలపురంలో రహదారి ప్రమాదకరంగా మారింది. ఊరి మధ్యలో ఉన్న మలుపు వద్ద రోడ్డు పక్కన పెద్దగుంత పడింది. దీంతో వాహన చోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మార్గంలో కుమారపురం, వెంకటనగరం, రత్నాయంపేట గ్రామాలకు నిత్యం రాకపోకలు సాగుతుంటాయి. కుమారపురం నుంచి తుని, పాయకరావుపేట రావాలంటే ఇదే దగ్గర దారి. వాహనచోదకులు మలుపు వద్ద ఉన్న గుంతను గుర్తించకపోవడంతో అదుపు తప్పి బోల్తా పడుతున్నారు. ఆటోలు, ఇతర వాహనాలు ఏమరుపాటుగా ప్రయాణిస్తూ ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే గుంతను పూడ్చించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాయకరావుపేట

శివారు కాలనీల్లో సమస్యల షికారు

పేట పంచాయతీ అభివృద్ధిలో వెనుకబాటుగా ఉంటోంది. కాలనీల్లో వసతుల కల్పన శూన్యంగా మారింది. శివారు కాలనీలు అసౌకర్యాలకు నిలయంగా మారుతున్నాయి. లక్ష్మీనగర్, చక్కానగర్, దేవీనగర్ ప్రాంతాల్లో సమస్యలు తిష్టవేశాయి. మొంథా తుపాను వచ్చి 16 రోజులు దాటుతున్నా ఇంకా ఇళ్ల మధ్య చేరిన మురుగు పోలేదు. ముఖ్యంగా లక్ష్మీనగర్‌లో వీధి రోడ్లు బురదమయంగా మారాయి. ఖాళీస్థలాలు చెరువులను తలపిస్తున్నాయి. కాలనీ నుంచి నీరు పోయేందుకు ఉన్న డ్రైనేజీ ఆక్రమణకు గురైంది. దీనిపై అడ్డుగా షెడ్డు వేశారు. దీన్ని తొలగిస్తే సమస్య పరిష్కారమయ్యే అవకాశముంది. అధికారులకు పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. సమస్య పరిశీలించి వెళ్లారే తప్ప చర్యలు శూన్యం. ఇప్పటికీ కాలనీలో ఇబ్బందులు తప్పడం లేదు. –న్యూస్‌టుడే, పాయకరావుపేట

చేపలు చనిపోతున్నా పట్టించుకోరా?

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేయకుండా కలపడం వల్ల చేపలు భారీగా చనిపోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని పూడిమడకకు చెందిన మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చేపల తాతయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పూడిమడక ఉప్పుటేరులో చనిపోయి తేలిన చేపలను శనివారం పరిశీలించి నిరసనకు దిగారు. చేపలను చనిపోవడంపై కాలుష్య నియంత్రణ మండలి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా నివారణ చర్యలు తీసుకోవడంలేదన్నారు. దీని వల్ల 20 వేల మంది మత్స్యకారులు ఉపాధి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

చనిపోయిన చేపలను చూపిస్తున్న నాయకులు

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

ఎలమంచిలి, అచ్యుతాపురం, మునగపాక, రాంబిల్లి, కశింకోట, న్యూస్‌టుడే: ఎలమంచిలి గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన పుస్తక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని విశ్రాంత పిన్సిపల్ ఆడారి పూరీ జగన్నాథం ప్రారంభించారు. అచ్యుతాపురంలో వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు చిన్నారులను ఆకట్టుకునే పుస్తకాలను ఉంచారు. మునగపాకలో పుస్తక ప్రదర్శనను విశ్రాంత ఉపాధ్యాయుడు తులసీరావు ప్రారంభించారు. దిమిలిలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. తాళ్లపాలెంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పుస్తక ప్రదర్శనను భాజపా నాయకులు రాజు ప్రారంభించారు.

మునగపాకలో..

పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల,: పేటలో 6,7 తరగతుల విద్యార్థులకు క్విజ్, 8, 9, 10 వారికి చదరంగం పోటీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. చినదొడ్డిగల్లు, నక్కపల్లి, కోటవురట్ల గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. స్థానిక అధికారులు కలగా జనార్దన్, గోవింద ఈశ్వరరావు, అప్పలనాయుడు వెల్లడించారు. కోటవురట్లలో విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు.

తాళ్లపాలెంలో చిత్రలేఖనం పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

కొత్తూరు (అనకాపల్లి), ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అనకాపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్, ప్రాంగణంలో డిపో మేనేజర్ హనుమశ్రీ, సహాయ మేనేజర్ గౌరి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అధికారులు, సిబ్బంది, కార్మికులతో సామూహిక ప్రతిజ్ఞ చేశారు. బయ్యవరంలో పరిసరాల పరిశుభ్రతపై ఎంపీడీఓ కొండలరావు అవగాహన కల్పించారు.

శుభ్రం చేస్తున్న డిపో మేనేజర్ హనుమశ్రీ తదితరులు

పాయకరావుపేట, ఎస్.రాయవరం, కోటవురట్ల: పట్టణంలోని చక్కానగర్‌లో పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. మానవహారంగా ఏర్పడ్డారు. పరిసరాల పరిశుభ్రతకు స్థానికులు సహకరించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి కోరారు. ఎస్.రాయవరం, సైతారుపేట గ్రామాల్లో ఎంపీడీఓ మీనా కుమారి అవగాహన కల్పించారు. కొడవటిపూడి జడ్పీ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.

తీరం తరుగుతోంది..

తీర ప్రాంతం కెరటాల తాకిడికి తరిగిపోతోంది. సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతోపాటు తుపానుల సమయంలో రాకాసి అలలు తీరంపై విరుచుకుపడుతున్నాయి. ఫలితంగా ఇసుకతిన్నెలు కోతకు గురవుతున్నాయి. నియోజకవర్గంలోని పాయకరావుపేట మండలం పాల్మన్‌పేట నుంచి ఎస్.రాయవరం వరకు సుమారు 35 కి.మీ. పొడవైన తీరప్రాంతం ఉంది. ఒకప్పుడు ఒడ్డుకు సముద్రానికి మధ్య ఎత్తైన ఇసుక దిబ్బలు రక్షణగా ఉండేవి. హీనపక్షం 100 మీటర్ల దూరం ఉండేది. ప్రస్తుతం సముద్రం రోజురోజుకీ ముందుకు చొచ్చుకు వస్తోంది. కోత తీవ్రంగా మారింది. గత నెలలో వచ్చిన మొంథా తుపాను సమయంలో అలలు ఉద్ధృతికి రాజానగరం, వెంకటనగరం, రాజవరం, గజపతినగరం, పెంటకోట, నక్కపల్లి మండలంలోని బంగారమ్మపేట, రాజయ్యపేట, ఎస్.రాయవరం మండలాల్లోని రేవుపోలవరం తదితర ప్రాంతాల్లో తీరప్రాంతం పెద్దఎత్తున కోతకు గురైంది. మత్స్యకారులు వలలు దాచేందుకు వేసిన పాకలు, తాటాకుల పందిళ్లు కొట్టుకుపోయాయి. తుపాను వచ్చిందంటే చాలు తీరం కోత ఎక్కువవుతోంది. ఇప్పటికే రాజవరం, రత్నాయంపేట తీరప్రాంతాల్లో తీరం ఒడ్డున ఉన్న ప్రైవేటు వ్యక్తులు భూములు కోతకు గురయ్యాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని మత్స్యకారులు పేర్కొంటున్నారు. గాలుల తీవ్రత, కోత తగ్గించేందుకు తీరం వెంబడి సరుగుడు, తాటి వనాలు, మడ మొక్కలు పెంచాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాయకరావుపేట

కోతకు గురైన వెంకటనగరం తీరం

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో దీపాలు పూర్తిగా వెలగడం లేదు. – దాడి కోటి, అనకాపల్లి, ✓: దీపాలను బాగు చేయిస్తాం. – శకుంతల, మార్కెట్ కమిటీ కార్యదర్శి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: గవరపాలెం ఎన్టీఆర్‌కాలనీలో తుప్పలు పెరిగిపోయాయి. – రాపేటి సత్యనారాయణ, అనకాపల్లి, ✓: తుప్పలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – శివ బ్రహ్మజీ, ఏఈ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: పెదపాడు-కశింకోట రోడ్డులో ఒక్క విద్యుత్తు దీపం కూడా లేదు. –శ్రీను, పెదపాడు, ✓: పంచాయతీ అధికారులను సమన్వయం చేసుకొని వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తాం. – భానుప్రకాశ్, ఏఈ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలోని కొమ్మాయి గుండం చెరువు చుట్టూ చెత్త పేరుకుపోయింది. – శాస్త్రి, ఎలమంచిలి, ✓: చెత్త తొలగించి శుభ్రం చేయిస్తాం. – బాకూరి ప్రసాద రాజు, కమిషనర్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని పీహెచ్‌సీ గోడను ఆనుకుని దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. – డి.శ్రీనివాస్, పాయకరావుపేట, ✓: ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. – కె.డేవిడ్, ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని మంగవరం రోడ్డులోని రామాలయం సమీపాన వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలగడం లేదు. చీకటిలో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. – పి.గణేష్, పాయకరావుపేట, ✓: పాడైన దీపాలు మార్పిస్తాం. కొత్తవి ఏర్పాటు చేస్తాం. – కె.డేవిడ్, ఈవో

(c) eenadu

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

DRIVING SCHOOLS

Leo Lady Driving School. 2 & 4 Wheeler in easy tips. Professional Lady Instructor. Pickup & Drop Ph. 9866372668

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUSINESS OFFER

Start Export Business Without Investment, Earn Monthly Good Income. SMS/Whatsapp Address: 98421 16924.

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

Nanoflows AI Software Technologies Ph: 8019358855, 8019658855. Gen AI ఆటోమేషన్స్ ద్వారా మీ సోషల్ మీడియా,డిజిటల్ మార్కెటింగ్, వెబ్‌సైట్లు మరియు యాప్స్‌ను ఆటోమేట్ చేసుకోండి. AIతో 10X వేగంగా మీ గ్రోత్‌ను పెంచుకోండి.

క్లాత్, గుడ్డ సంచులు హోల్‌సేల్‌గా చాలా తక్కువ ధరకే అమ్మబడును. మార్కెటింగ్ చేసుకునేవారికి చాలా మంచిలాభాలు కలుగును. (ప్లాస్టిక్ నివారణ వలన) 8121760605.

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీః అభి నోట్‌బుక్స్ డీలర్‌షిప్ ప్రాంతాలవారిగా ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించండి. 9542430666.

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years Warrantyతో వేయబడును. C: 8074323184.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

SOLAR PRODUCTS

మీ ఇంటికి సొలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్ తక్కువ ధరకే! విద్యుత్ బిల్లులు తగ్గించండి – సబ్సిడీ లభ్యం. Contact: 8885555867, 7993538484

BUILDING CONSTRUCTION

LRS FRESH APPLICATIONS BPS AWARENESS
LICENSED CIVIL ENGINEER
N. SAMPATH REDDY (Regd.)
9908613579
9989966440

Premium Quality Constructions for Duplex, Villas Indp. Houses & Apartments with Modern Interiors. ✆ 9676762671.

VIZAG TDR | BPS
Contact for BPS
PLAN APPROVALS
PILLA BRAHMAJI RAO
Rtd. BUILDING INSPECTOR
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

GAJANAND CEMENT PRODUCTS
❖ COMPOUND WALL (PRECAST)
❖ BENCHES ❖ COVER BLOCK
❖ MANHOLE COVERS
❖ DOOR & WINDOW FRAMES
❖ VENTILATORS
❖ BOUNDARY POLE
7382013413
8200236184

Sahithya Infras(R) an ISO Certi. Co. Indv. విల్లాస్, డూప్లెక్స్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్‌తో 1400/-PerSft. 9346843006.

BPS/ LRS Files Online చేసి approved చేయబడును. Smart City Service. Cont.: 7901087869, 9398934906.

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

ARCHITECT & ENGINEERS

LRS & BPS of Plots & Buildings Undertaken Krishi Engineers having 35 Years of Exp. Call: 6300169329, 9848139088.

WATER PROOFING

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్ః అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర ఉన్న స్పెషల్ కెమికల్ ఫార్ములాతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

27 సం॥ Exp తో పాత, కొత్త వాల్ క్రాక్స్, చెమ్మలు, స్లాబ్, ట్యాంక్, బాత్‌రూమ్‌లీకేజ్, ప్రెజర్ గ్రౌంటింగ్, చెదలు, బొద్దింకలు, పెస్ట్‌కంట్రోల్, గ్యారంటీ 9676276693

శ్రీసాయి వాటర్ ప్రూఫ్ వర్క్స్ గ్యారెంటీతో మీ బాత్‌రూం లీక్స్, వాటర్ ట్యాంక్ లీక్స్, వాల్‌క్రాక్స్, స్లాబ్ లీక్స్ వర్క్ ఫెయిల్ అయితే డబ్బులు వాపస్. ✆ 9701107676.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

TUITIONS

Tuitions Expert Coaching 1)Maths, Phy. & Chem. VI-Xth in S'dhara 2)Inter Chem NEET Classes in Madhavadhara *Home Tuition also Ct. 9989096628, 9949150145, 9966611895.

HOME TUITIONS

Elite Home Tuitions CBSE/ ICSE/ State 1std to10th, Inter +1,+2 All Subjects& Polytechnic best faculty is Provided ✆ 9490769067

FINANCIAL SERVICES

Unsecured Business Loans, 100% Housing Mortgage Takeover, Dairy, Poultry, Industry, PMEGP, Private Finance on Buildings. ✆ 70324 93394.

All type of funds: Mortgage (any prop, with/ without income) Projects, subsidy, takeover, startup, Cheq fin for Busi/High Salary. Low int. Ct. 9019388175.

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396 999 669.

WANTED

FINANCE INVESTMENT
Required Financial Investment Rs.5 to 6 Crores on Profit Sharing basis interested Persons may send a mail to our company
nsealingservices@gmail.com

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution, Safe & Genuine (Govt. Licenced) SPL. in Termite & Cockroach. Coastal Pest Control. ✆ 7416532121, 8121219307.

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ✆ 9246717108.

INDUSTRY

భారీపరిశ్రమలోని ఉపయోగించని/ పనికిరాని యంత్ర పరికరాలు కొనబడును. ఏదైనా పరిశ్రమ అమ్మాలని/ కొనాలని ఉన్నా సంప్ర॥ amaravati.hyd26@gmail.com ✆ 94403 78266.

PERSONAL INTEREST COURSES

MUSIC & DANCE CLASSES

కర్ణాటక సంగీతం గాత్రం, అన్నమాచార్య కీర్తనలు నేర్పబడును. పరీక్షలకు పంపబడును Sarada, NAD Ascent కాలేజీ ముందర. 9492456573

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

శ్రీవైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్, హాస్పిటల్, హోమ్ నర్సింగ్, బేబీకేర్, ఫిజియోథెరపీ, A/C, Non A/C @ MVP/ సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M.పాలెం. నరసింహారెడ్డి: 9676000633

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీవ్యూ', ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9290635086, 9248445591

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసి రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. 8919106992, 9059595022

GVR హోంకేర్: వృద్ధులకు, పేషెంట్స్, బేబికేర్, ఇంటి, వంటపనికి 12గం. 24గం. సేవ చేయుటకు కేర్‌టేకర్స్‌ని మీ ఇంటి వద్దకు పంపగలము. ✆9963822123

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

REAL ESTATE

GENERAL

FLAT FOR SALE
2BHK 1125 sft East facing with all amenities Beside CID OFFICE, PINAPLECOLONY
Contact direct owner
LORVEN INFRA
✆ 9849999852

Buy & Sell VMRDA Approved Plots & Lands in & Around Visakhapatnam. Ct: P. Suresh (RERA Authorised). ✆ 7288055558.

267/550/1300 Sy Yendada/ Madhurawada/Kapuluppada MVP-300 House 3BHK/4BHK (Sea View) Coml.Space Nr BWK. 95530 32796.

విశాఖలో ఫ్లాట్స్/ప్లాట్ కొనాలన్నా లేదా అమ్మాలన్నామరియు ఓపెన్ ప్లాట్స్, కాంపౌండ్ వాల్ నిర్మించాలన్నా. సంప్ర॥ AP RERA ఏజెంట్. 9948477979.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

వైజాగ్, భీమిలి, ఆనందపురం, తగరపువలస, భోగాపురం ఏరియాల్లో ఉడా అప్రూవ్ ప్లాట్లు అమ్మాలన్నా కొనాలన్నా వెంటనే సంప్రదించండి. ✆ 9715971579.

వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కడైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911

AAvinash PROPERTIES
Handpicked property with real values
PREMIUM PLOTS AT PRIME LOCATIONS
R. TALLAVALASA Commercial VMRDA Approved Plotwith 80"ft road facing, behind SASI College 266 sq. yds.
TAGARAPUVALASA Y Jn, Commercial VMRDA Approved Plots, NH-5 facing 183 & 366 sq. yds.
Vzm Road NH facing plots Ready to construct useful for duplex, hostel, commercial purpose etc.
Ph: 9992273747, 9866844433

SRI SURYA CONSTRUCTIONS
GATED COMMUNITY
@ CHINNAMUSHIDIWADA, VISAKHAPATNAM
2 BHK -1135 Sft
3 BHK -1550, 1450 Sft FLATS
Ready to Move
SBI APPROVED PROJECT
CREDAI
3899/- PER SFT.
✆9652 33 4448 | 8358 88 5999

FLAT FOR SALE

AKKAYYAPALEM

2B/R 1060Sft, S, 1100, 2 B/R, E 1400, 3 B/R S @Seetammadara, 1500, 3 B/R Akkayyapalem, 1100 2B/R Yendada. ✆ 7674909589, 8688926789.

1350, 1450, 1662 Sft. North & West facing Flats in Seethammadhara & Akkayyapalem. Contact: 8885926926, 9553894444.

3BHK 1350 Sft, 5 years old, Fully Furnished, 4th Flr with Car Park @ Akkayyapalem. Contact between 4PM-5PM. ✆ 9346842819.

1080 SFt, 2BHK Flat for Sale. Cupboards Ceiling, Car Parking. Abid Nagar, Akkayyapalem, Prakash. Contact: 9393123774.

Akkayyapalem 2BHK 1000 Sft 3 Floor, Ramnagar 1BHK 630 Sft, Beach road East Point Colony, 3bMVP, 3bVIP Road ✆ 9542162799.

New 3 BHK, E/N, 1600 SFt. Dlx. Flat, Woodwork, Ready to Occupy, No GST, NGGO's Colony, Akkayyapalem. ✆ 9618418049, 9246638799.

2B/R 1234 Sft. నరసింహనగర్ రైతుబజార్ 30' Rd., అక్కయ్యపాలెం, 2) సింగిల్ Bed 550 Sft. బర్మకాలని పంపుహౌస్. 9246677044.

ANAKAPALLI

2&3 BHK Deluxe Flats Car Parking, Lift, Generator @ New Colony, SR Hotel Backside, Anakapalli. Booking. 9885657999.

3BHK Dlx 100 Ft. Road Facing Flat Car Park, Lift, Gen. @ Ring Road Nr. Rly. Station, Anakapalli. Work in Progress. 9885657999.

BEACH ROAD

4BHK West UD 112 Sq.Yd. 10 Years Old, 3 Car Parking, 3rd Floor, Near Pandurangapuram Temple. 9652236957, 9030036857.

Premium 3 BHK E/F 1600 Sft Newly Renovated Main Road Opp. Panduranga Swamy Temple, Beach Area ✆ 9246812599, 9246925579.

FLATS FOR SALE
Ready to Occupy
2000 Sft
3 BHK
Chinna Waltair, Near Vuda Park, Beach Road
Cont: 8008153335

Under Construction Semi Commercial Flat for Sale. First Flr. 2000 Sft. East facing at Chinna Waltair Vizag. ✆ 8367413839

2 BHK, 985 Sft-53 Sq.yds UDS flat @ Kirlampudi Layout. Call: 9966451234, 9515285952.

www.hanureddyrealty.com

NRI 3BHK premium flat Nowroji-Rd, Urgent sale Excellent location 1900 sft, S.E. Facing, 100% vastu. ✆ 9666635454

FLAT FOR SALE
EAST POINT COLONY
4100Sft 4BHK DUPLEX FLAT
3 Car Parkings
9849279035

DWARAKANAGAR

720 Sft. Flat S/F, 24 Yrs Old. UDS 30 Sft. in Rama Plaza Rajendranagar Nr. Reddy Hospital @ 50 Lakhs. Lift, Carparking. Contact: 8919698728.

2 BHK 1228 Sft. Premium Flats North Facing Ready to Occupy (No GST) Nr. BVK College, Dwarakanagar. ✆ 9542794669, 9492458777

New 950sft 2bhk EF 3bhk 1250 WF 700sft 1bhk EF with car park lift Gen. etc @ Maduranagr Nr, DWK. ✆ 9246622644, 9063703383

1350 Sft Flat 3rd Flr. Flat No: 301 Sitharama Enclave Opp. Ramatalkies Ladies Gate Srinagar, VSP. 9492214689, 9440614634.

GAJUWAKA

1350 Sft 3BHK Flat, East Facing in Srinagar, Gajuwaka, Beside NH-16 (Rs.50 Lakh) Owners/ Buyers only contact. ✆ 9866123690.

DELUX FLATS FOR SALE
ALL FLATS AS PER VASTU
3 BHK - 1330 Sft
2 BHK - 1135 Sft
@ Pantulu Gari Meda GAJUWAKA-Nr. NH Road
Work in Progress
91210 37765
89196 10262

FLATS FOR SALE
గాజువాకలో 3 బెడ్‌రూం ఫ్లాట్స్ కేవలం 38.49 లక్షలకే
(ఉచిత క్లబ్‌హౌస్ సదుపాయాలు, జనరేటర్, విద్యుత్ మరియు అన్ని సౌకర్యాలు కలిపి)
కొన్ని ఫ్లాట్లు మాత్రమే గృహప్రవేశానికి సిద్ధంగా కలవు
✆77939 31000
70938 14153

2B/R 920 SFt. N/F, 2nd Floor with Cupboards, Lift, Car Parking @ Royal Shelters, Srinagar, Gajuwaka, Vizag. Ph: 8074180096.

3 BHK IN GAJUWAKA
READY TO MOVE
CHINNAGANTYADA
NEAR CMR CENTRAL
✆8977999861

శ్రీహరిపురం కోరమండల్ గేట్ దరి 1000 Sft 36 లక్షలు 6000 Sft గ్రూప్ హౌస్ మొత్తం 2.1Cr. Cell: 9441756359, 9989426554.

JAGADAMBA

3BHK 1420 Sft W/F Road Facing 2nd Floor Sai Lorven Towers Premasamajam Road, Dabagardens, Vizag. ✆ 9848267461.

KOMMADI

Om Enclve new 2BHK 1130 Sft E/W Facing Lift Car Park Ready to Occupy Back Side Vijaym School @Kommadi. ✆ 8247227673.

FLATS FOR SALE
READY TO MOVE IN 2&3 BHK FLATS FOR SALE
@ KOMMADI, MARIKAVALASA
NO GST
✆ 9676854545

FLATS FOR SALE
2 BHK 1125 SFT.
3 BHK 1750 SFT.
Deluxe Flats Near Kommadi jn., Highway facing, Paradesipalem, Opp. Audi Car Service Centre.
Club House & Swimming pool
FEW FLATS AVAILABLE
No GST
✆9848948292
9908512090

3BHK 1750 Sft West Facing Flat with Carpark, Club House at Paradesipalem Nr. Kommadi. ✆ 7659017599, 9705966966.

KURMANNAPALEM

READY TO OCCUPY
3BHK
East & West Facing Flats for Sale
@ AGANAMPUDI
99599 88825
95811 24093

1100 SFt. 2BHK W/F 3rd Floor Teekshan Enclave at Rajeevnagar, Old Sivalayam Kurmannapalem Flat for Sale. ✆ 9291516515.

2BHK 1100 SFt. E/F 4th Floor Cupboards, Lift, Generator Matrusrinagar Kurmannapalem 3 Yrs. Old. 9849272411, 9701347353.

1626 Sq. Feet East Facing, Flat No:511, Narmada Block, Ocean Green, Simonnagar, Kurmannapalem, VSP-46, Cont: 9000577473 with Furnitures also.

MADHURAWADA

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494432404.

3BHK 1775 Sft. S/F, 2BHK, 1125 Sft. S/F & 1065 Sft. N/F Flat Sale at MVV Highway Homes, Madhurawada Cont: 9502782988.

3 BHK - E/FACING
3 BHK, New, East Facing, 1640 Sft. FLAT FOR SALE
(NO OPPOSITE ROW FLATS)
3rd Floor, West Winds (Gated Community), Madhurawada, Club House, Gym, Generator.
9441072750, 8886718428

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY, ROAD OPPOSITE TO ICICI BANK
MADHURAWADA.
3 BHK - 1420 TO 1515 SQ.FT.
NORTH / EAST / SOUTH FACINGS
NO GST - READY TO OCCUPY
OC ISSUED BY GVMC
LAST FEW FLATS
8822882828, 7075425471

2BHK 1000Sft+ 80Sft C.P. G/F 10Yrs. Old, N/F at P.M.Palem, 2nd Bus Stop. Close to Main Rd. Lift, CC Cameras, Generator 7702270515.

1850 Sft 3BHK Deluxe flats For Sale Mithilapuri VUDA Colony Each Floor 1 flat 100% Vasthu Nr. Main Raod. ✆ 8977391434.

3B/R N/F 2000 Sft. @ Annamraju Layout, Kommadi Ready to occupy & 307 Sq.Yds. in Annamraju Layout, North Road Sola. 9959409997.

3BHK, S/F, 4th Flr, 8 yrs Old, fully Furnished, Opp. P.M. Palem Cricket Stadium, Nr Highway, Madhurawada. ✆ 8328305699.

Visakhapatnam, Madurawada: 3BHK E/F, 1360 sft, interiors, amenities at Revallapalem for sale. Nr Srinivasa School, adj.Gayathri Engg.college. ✆ 9490755489/8247754600

Ready to occupy 1750 + 80 Sft 3 BHK Flat E/F Nr. NH-5 Midhilapuri VUDA Colony, Madhurawada. Contact: 9492959596, 9618427958.

FLATS FOR SALE
❖MADHURAWADA ❖KOMMADI ❖P.M. PALEM
❖ 2 BHK-1050 Sft. E/F
❖ 2 BHK-1240 Sft. E/F
❖ 2 BHK-1075 Sft. E/F
❖ 3 BHK-1615 Sft. S/F
❖ 2 BHK-1100 Sft. N/F
Handover Shortly
Direct Owner / Builder
✆6305272331

3BHK సౌత్ ఫేసింగ్ లగ్జరీ ఫ్లాట్ ఫర్ రీసేల్, 2355 sft, పి.ఎం పాలెం మెయిన్ రోడ్, కాల్: 8800771193, 8800771197 ఇమ్మీడియేట్ పొజిషన్.

2B/R 950 Sft. 3 ఫ్లాట్స్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. 1st ఫ్లోర్ E/F, 2nd ఫ్లోర్ W/F, 3rd ఫ్లోర్ E/F. 11 Years Old మిథిలాపురి, మధురవాడ 35L 7842270111.

MVP COLONY

Pedawaltair 3 BHK (1270 Sft. & 1490 Sft.) 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @MVP Sector-1. ✆ 9888859333.

3BHK 2025 Sft E/F DLX Flats 5 Floors Each Floor One Flat @ MVP colony Sec-6 Hand over in 3 Months 7999/- Sft. ✆ 9505026333, 9246671272.

950 Sft 2 BHK MVP Double Rd. Lift & Car Park 30 Yrs Old * 950 Sft 2 BHK G/House, No Lift & Car Park 30 Yrs Old. Siripuram. 9985030820, 7330877718.

FLATS FOR SALE
2100 Sft North East corner Flats For Sale in 60 feet Road,Opp. AUTOBAHN, Lawsons Bay Colony,Near Nandi Temple,Visakhapatnam.
Ph: 80080 14447

FLATS FOR SALE
READY TO OCCUPY
MVP COLONY
3 BHK each Flr. single Flat
2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG
9000922731
9866122731

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph: 9949292699

2BHK Premium Flats 1080 Sft, South & North Facing, Carpark @ Sec-11, MVP Double Road, MVP Colony. Ph: 9618630772

3BHK- 1825 Sft. Fully Furnished Flat with 2 carparking for sale @ MVP Colony, Visakhapatnam. Ph: 9885910896.

MADDILAPALEM

Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 SFt. North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.

New 3BHK with extraordinary Interior for Sale Opp: Krishna College Main Gate Maddilapalem Ph: 7702892529.

MURALINAGAR

2&3 BHK 1100, 1400 Sft. Deluxe Flat. 7 Yrs. Old Madhavadhara Main Road Facing Nr. More Birla Jn., ✆ 9966104129, 9032223911.

Nggos Colony nearby (Murali Nagar) 1650 Sft North Facing 1st Floor Full Interior, 4 Years Old. ✆ 7989319387.

1450 Sft. 3BHK S/F New Flat for sale (Lift, Car Park, Generator) @ Pattabhireddy Gardens, No GST. 9494774074/ 9848042661.

2BR Flat 1120 Sft. C.P, Lift, 1st Fl., W/F, 6Yr. Old Not Used, NewCupBoards, Ceiling, New Royal Paints, Madhavadhara Jn.,8330930708

2 BHK Used Flats for Sale 2nd Floor Lift, Car Parking, Generator, 1210 Sft Madhavadhara, Nr. Lansum Greens. ✆ 9966337778.

3 BHK Flat (1610 Sft) W/F, Lansum Greens, Gated Community, Madhavadhara. Contact: 9491387236 , +91 9704926182

FLAT for SALE
975 Sft - 2BHK, 3rd floor, North east facing, with single bathroom, deluxe flat with modern interior at VS PLAZA, with car parking - Nr Vuda Community Hall, MADHAVADHARA.
✆ 85689 66666
98661 92229

NAD

Vimannagar Lane10 Ram Kailash Apts 100'Rd. Frontage CCTV & C.P. 5Yrs. Old Not Rentedout 3BHK 1800 Sft. E/F, 2BHK 865 Sft. S/F & 820 Sft. N/F on Top Floor @ 4500. 9446139989.

Pre Booking Flat for Sale at NAD Santhinagar, 1700 Sft. East and West facing. Contact: 8367413839.

PENDURTHI

New 2 & 3 BHK Flats for Sale Prasanthinagar, Pendurthi, Lift, Car Parking Puttywalls, Ceiling, Genrator ✆ 9849243243.

3BHK (W/F) 1060Sft + 80Sq.Ft CP 5th Flr Furnished 3Yrs. Old, Nr. Saradapeetam, Chinamushidiwada, 54L (Neg.) 9502100987, 7680013962

New 3BHK 1225 Sft, E/F with Car Parking in Krantinagar Chinnamushidivada. Rs. 49 Lakhs. Contact: 8639398897

2BHK 1085 Sft. N&S Facing Flats at Ganababu Gari Layout Narava. Ready to occupy Per Sft. @ 2,999/- ✆ 9849137000.

పెందుర్తి, చిన్నముషిడివాడ శారదాపీఠం BRTS రోడ్‌కి 1kmలో 1080sft, 4th ఫ్లోర్, W/F, 2BHK Flat కార్ పార్కింగ్‌తో అమ్మకం 32 లక్షలు Final ✆ 70755 53377

RLY. NEW COLONY

SALE
2000 Sft. Commercial space, 5th Floor, Opp. Mourya Hotel, Near Gokul Theatre. Suitable for Port related office. Rental income 60K PM.
✆ 9849427319
9848027042

RUSHIKONDA

FLATS FOR SALE
2 BHK-1150 & 3 BHK-1570 SFT
READY TO OCCUPY
NO GST
Available 2 BHK only
BRINDAVANAM
Beside ISKCON TEMPLE, SAGARNAGAR
Lansum Properties LLP
✆ 98488 55569

2625 Sft. E/F 3BHK each Floor Single Flat Opp. Radison Blue Hotel, Beach Road, Rushikonda. Cont.: 8977810236.

SIRIPURAM

Facor Layout 1590 Sft E/F 15Yr. @ 1.25 Cr. Dasp. Hills 1395 sft, 12yr. @ 99L Rly. New Colny 1159 Sft @ 74 L ✆ 9505054890.

FLAT FOR SALE
2BHK 1057 SFT.
South Facing 5th Floor Flat (30Yrs old) A BLOCK SEASHELLS
Nr.NAVY HOUSE, back-side WALTAIR CLUB
PH :73495 72001

COMMERCIAL FLAT FOR SALE
2985 SFT LUXURIOUS COMMERCIAL FLAT FOR SALE at Siripuram with Ready Rental Income from Reputed Tenant
✆9849188822

4BHK 3500 SFt. Duplex Flat near VIP Road, Sea View. 3 Car Park. ✆ 6302836078.

3 B/R- 1630 sft. W/F 4th Flr. All Rooms Sea View with Cupboards, Lift, Carpark @ Seashell APTS., Siripuram. ✆ 8074180096.

SEETHAMMADHARA

Urgent sale 1975 sft, 3BHK, S/F, 4th flr, 5 yrs old, UDS: 70yrd, Cozy interiors @ TPT colony, nr. Laddu Gopal, Rate: 1.8 Cr, neg., Ct: 7416529693

DELUX FLATS FOR SALE
ALL FLATS AS PER VASTU
All 3 BHK Premium Flats
2200 Sft & 1850 Sft
@ Seethammadhara North Extention Layout
Work in Progress
91210 37765
89196 10262

FLATS FOR SALE
Ready to Occupy
1150 Sft.
New 2 BHK North & South Facing Flats For Sale
Behind Volo offiice, Nr. Children park Seethammadhara,Visakhapatnam
Contact: 91007 58261

FLATS FOR SALE
Ready to Occupy
1240 Sft.
New 2 BHK East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara,Visakhapatnam
Contact: 91007 58261

3 BHK New Delux Flat Sale (Cupboards & Car Park) 1600Sft. Ready to Occupy 5th Flr. E/F, Beautiful Park View, Opp. Sneeper Park, Seethammadhara (NE) ✆ 9849819191.

Sithammadara 3BHK Flat for sale E/F 1450 Sft individual Houses, Flats, Sites also available. Ph : 8121065888, 9014848128.

SUJATHANAGAR

FLATS FOR SALE
1130 SFT, 2 BHK
EAST / WEST FACING
READY TO MOVE 40 L Only
NO GST
AP RERA
VATSA SESHADRI
SESHADRI NAGAR, VEPAGUNTA
✆9885749849

New 2BHK Premium Luxury West Facing 1100 Sft. Flats Sale @ Sft. 3000/- Nr. Jogulamba Bus Stop, Chinamusidiwada. 8143872529.

Continued on Page No's 14 & 15

ULTRA LUXURY FLATS FOR SALE
3 BHK, 1740 Sft., Each Floor only 1 Flat, High end specifications / Fittings. Ready to move
OCCUPANCY CERTIFICATE RECEIVED
Beside Sanketika Engineering College, P.M.Palem, Vizag.
✆ 8897800181
9573533941

Jothee Royale 99
BOOK YOUR DREAM HOME BEFORE THE PRICES GET HIKE
AP RERA APPROVED
99 FLATS 10 FLOORS
1225 Sft to 2080 Sft
ALL 3 BHK LUXURY FLATS
EAST, NORTH AND SOUTH FACINGS AVAILABLE
SITE ADDRESS
JOTHEE THEATRE PREMISES
BESIDE DOLPHIN HOTEL
DABAGARDENS, VIZAG.
✆9290016616
SSR INFRA PROJECTS

ICONICA
VMRDA APPROVED · AP RERA APPROVED
భోగాపురం హైవే ఫేసింగ్ కు ఆనుకొని గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కు దగ్గరలో
రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు
అందుబాటులో కలవు.
BOOK NOW : +91 81481 41616

Your Choice, Your Price ~~5999/-~~
Premium Corner Units ₹ 5499/- sft
Special Selective Units ₹ 4999/- sft
HURRY! Avail Limited Flats only
Premium Gated Community
•MVV• GREEN FIELD
LIVE THE PRIME LIFE
YENDADA
5 ACRES, 4 BLOCKS
2&3 BHK, 550 UNITS
1250 TO 2479 SFT
G+5 Floors Club House with Top Class Amenities
READY TO MOVE
NO GST
✆ 95179 91799

3 BHK FLAT@MADHURAWADA FOR THE PRICE OF 2 BHK@YENDADA
MVV&GV SUNRISE
Nearest to all upcoming IT companies, Malls,Star Hotels & Metro stations
SPECIAL OFFER READY TO OCCUPY NO GST
~~4999/-~~ ₹3799/- sft
Limited period offer! hurry
HURRY! LAST FEW FLATS AVAILABLE
3 BHK FLATS 1595 to 2258 Sft.
RTC Colony, MADHURAWADA
✆ 99486 61600
RERA Regd. No.P03280031929

MVVBUILDERS
From the makers of Prestigious MVV City
MVV GV THE GRAND
Just Pay to BOOK 10%*
Company will pay your interest for 24 Months*
— Andhra's Mega Luxurious Gated Community —
Resort style Lifestyle
*t&c apply
~~5999/-~~ ₹5499/- sft
Block: 2,3,4,5 for Limited Flats Only!
~~6999/-~~ ₹6499/- sft
ICONIC Block-1 for Limited Flats Only!
✆ 99486 61600 / 98489 16600
NEAR CRICKET STADIUM, MADHURAWADA
9.5 Acres | 5 Blocks | Clubhouse 75000 sft | 2&3 BHK | 1390 sft to 2090 sft | 285 mtrs away from NH | 100 ft & 80 ft Road approach

Vaibhav Breeze
@ AGANAMPUDI
Vizag.
Vaibhav Mithra Infra
2 & 3 BHK Flats
Starting from 30 Lakhs
RENTAL GUARANTEE till the possession.
Flat Sizes:
2 BHK - 1050 Sft
3 BHK - 1305 Sft
For Details Contact Ph: 99889 62777, 81423 45687

EENADU Classifieds

FLAT FOR SALE

SUJATHANAGAR

3 BHK, 1800 Sft, East Facing, 3rd Floor, 3 Years Old furnished Teacher Layout, Sujathanagar. ✆ 8328305699

2, 3BHK Deluxe Flats with Car Parking near BRTS Main Road, Purusotapuram. Work in Progress Bank Loans ✆ 9052222246.

930 sft, 2BHK, 32 Lakhs only, Near 2km to Vepagunta Junction. 95th ward, Ground Floor. Ph: 7093550659, 9908851659.

SHEELANAGAR

Deluxe 2&3BHK Ready to Occupy Peaceful Residential Area @ Godavari VUDA Layout, Sheelanagar. ✆ 8297279999.

విశాఖపట్నం: శీలానగర్, వెంకటేశ్వర కాలనీ, రోడ్ నెం.5 1st ఫ్లోర్ 2BHK ఫ్లాట్ అమ్మబడును. Cell: 89889 89222, 98482 12612.

TAGARAPUVALASA

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

YENDADA

2BHK Flat For sale W/F 1010 Sft& Car Park 9Y Old MVV Builders. 40 Sq UDS Prime Location. Near NH Road @45L ✆ 98662 43026

Arilova Near to Health City Group House 1250 Sq.Ft. 3BHK Fully furnished, Car Parking Cont: 9642025007, 9290451372.

Yendada Vaisakhi Sky Park 1400 Sft. to 2100 Sft. 3BHK East West Facings Gated Community. Cont.: 9885744783.

2600 Sft 3 BHK Nr. MK-1 Yendada & 1350/1150, 3 & 2 BHK Flats Nr. Mithilapuri Colony, Madhurawada. ✆ 7989328864, 8498892222.

MK ONE
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS
APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

1120 Sft 2 BHK Flats E&W Facing work in Progress. Nr. NH-5 Vivekanandhanagar, Yendada. ✆ 9492959596, 9618427958.

GENERAL

Resale of 3BHK Flat In Maharanipeta 1490 sft semifurnished marble floored 3sides open in fourth floor with Puja room, sea view, CC camera, security, lift & parking. Call:9051573038

2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapalle Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

2BHK Flat 1160 Sft. Including Parking 5th Floor 9 Years Old South Facing. Neelammavepachetu 52 Lakhs. Ph.: 6301310179.

FLATS FOR SALE
2 BHK, 1200 Sft., E/W FACING at RUSHIKONDA.
3 BHK 1800 Sft., N/F at MITHILAPURI COLONY
SIRI BUILDERS
9397667799
8464912345

FLATS FOR SALE
6 BHK, East Facing, Duplex House with Sea View and Pent House 3700 Sft (Undivided Share 90 Syds) @ Nowroji Road, Maharanipeta, Vizag.
COMMERCIAL
940 Sft (UDS 45 Syds) 4th Floor, East Facing, Kandarapa Complex, Dondaparthi, Dwarakanagar, Visakhapatnam
Sea View 4 BHK and Servent Made Room, 2 Car Parkings, 3028 Sft, Duplex (UDS 336.44 Syds) @ Sagarnagar, Vizag.
3 BHK, 1715 Sft, 2 Car Parkings (UDS 65 Syds), Ground Floor, Opp: Srikanya Theatre, Subbalakshmi Nagar, Dondaparthi, Vizag
90109 92666
89779 99159

FOR SALE
☛1810 Sft. 3 BHK, N/F at MADHAVADHARA
☛1600 Sft. 3 BHK, N/F at PATHA GOPALAPATNAM
☛12,000 Sft. Commercial Building at Dwarakanagar
✆ 8121051119
7416591119

ఫ్లాట్ అమ్మకం
మహారాణి పేట, ఆంథోని నగర్, వీనస్ క్యాస్టల్ మూడవ అంతస్తులో 1240 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం. 2 యొక్క రిజర్వ్ ధర రూ.44,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

3 BHK సీతమ్మధార TPT కోలనీ, సీతంపేట అక్కయ్యపాలెం, NAD కొత్తరోడ్ ఏరియాలలో క్రొత్త ఫ్లాట్స్ సేల్. ✆ 9948446705.

వైజాగ్ పెందుర్తి BRTS రోడ్ దగ్గర 5th ఫ్లోర్ నందు 2BHK Flat 850+80CP sfలో S/F విత్ కబోర్డ్స్‌తో (6Years Old) ఇప్పటివరకు Use చేయలేదు. 32 లక్షలకు అమ్మకమునకు కలదు ✆ 70755 53377

సుజాతనగర్ 80' రోడ్ సమీపంలో సిద్ధంగా ఉన్న 3BHK ఫ్లాట్ అమ్మకం. 1225 చదరపు అడుగులు ప్రతి అంతస్థులో ఒక్క ఫ్లాట్ మాత్రమే. 9848833623.

FLAT FOR SALE
FLAT No.G3, 3BHK, 1559 Sft.
PRIME IMPERIA APARTMENT
H.No.31-58-56/2/4,
Mathru Shri Nagar
Near Dama Convention,
Kurmannapalem
Visakhapatnam
Cell: 98485 89947

HOUSE FOR SALE

BHEEMILI

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. ✆ 9989831259

భీమిలి నేరెళ్లవలసలో 220 గ॥లలో S/E కార్నర్ ఇళ్లు, 182x81=1638 గ॥లు S/F స్థలం అమ్మకం. ✆ 7981188649, 9490375968.

DWARAKANAGAR

174 Sq.Yds. Commercial Stilt+G+2 New Building at Srinagar, Opp. RTC Complex Lane, Vizag. No Brokers. Ph: 8099228855.

GAJUWAKA

Gajuwaka Property for Sale: VUDA Colony, Vinayakanagar 442 Sq.Yards G+2 House (2.50 Cr.) Contact: 9392478947, 9100682263.

AP Housing Board Single Bed Room Houses for Sale Ground Floor & Upstair LIG 66 & 70 Pedagantyada Gajuwaka & Sabbavaram Village Gotivada Site for Sale 286 Sq.yrds. Ph: 9848338408.

గాజువాక శ్రీనగర్ ఏరియాలో 100 చ॥గ॥లో 3 Floors బిల్డింగ్ అమ్మకానికి కలదు. Cont: 9394521999.

JAGADAMBA

Property for sale in SBI Colony, 300SY with house. NW corner. No Agents. ✆ 9000537306, 9922965404

KOTHAVALASA

కొత్తవలస దేశపాత్రునిపాలెం N/F 121 గ.ల్లో కొత్తగా నిర్మించిన G+1 ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకం ✆ 9966218163, 9885223244.

MADHURAWADA

Individual House 66 Sq.Yds. W/F LIG Housing Board Colony, Near Ramalayam, P.M.Palem 2nd Bus Stop. Contact: 7702270515.

MVP COLONY

చినగదిలి Q1 హాస్పటల్ ఎదురుగా 90 చ॥గ॥ ఒక ఫ్లోర్‌కి 2B/R తో 3 ఫ్లోర్లు ఇండిపెండెంట్ ఇల్లు రిజిస్ట్రేషన్‌తో అమ్మకంనకు కలదు. 9440342636.

MURALINAGAR

3000 Sqyards G+1 Building for sale near Ramalayam Temple Two Road corner at Muralinagar. Contact: 9704012866, 7760232232.

N A D

Old House 100 Sqyds (15x60) S/F 15 Ft Rd 100 Mts to Main Rd Opp. Gopalapatnam CMR 75L, Negotiable. ✆ 8309494629, 9966633166

3BHK Independent House 372 Sq.Yds. for Sale or Long Lease at Susarla Colony, Nr. Baji Jn., NAD. 8790472432, 9989926928.

PENDURTHI

Pendurthi - Juthada G+1 & Dplx. Indp. House, N/F, E/N, N/W, W/F, W/S in 160, 100, 111, 85 Syd's Loans availble. ✆ 9440165171, 9398796679.

N/E కార్నర్ 92 Sq.Yds. 1800 Sft. 3BHK డూప్లెక్స్ ఇల్లు దేశపాత్రునిపాలెం BRTS రోడ్డు నుండి 200 మీ॥ 48 ల॥ రి॥ఫ్రీ. 8121359688.

పినగాడి, పెదగాడి, రాంపురంలో ఇళ్ళు, ఇళ్ల స్థలాలు అమ్మబడును, కొనబడును. పెందుర్తి హైవేకి దగ్గరలో ఇళ్ల స్థలాలు కలవు. ✆ 7794988238, 6304405253

SEETHAMMADHARA

House for Sale 1500 Sft. 2 BHK Flat 2nd Floor, BS Layout, No Lift, East Facing & Group House. Ph: 9553512121.

333 Sq.Yds. 3 Floor Building for Sale. East Facing. Seethammadhara Nr. Alluri Seetharamaraju Statue. Ph.: 9848377289.

233 Sqyds North Facing 7 Bed Rooms, 4 Bath Rooms Independent 2 Stored House at Seethammadhara. Cont: 7207134455.

SUJATHANAGAR

HOUSE FOR SALE
సుజాతనగర్ బిఆర్‌టిఎస్ రోడ్డుకి 600 మీటర్లు దూరంలో మూడు ఫ్లోర్లు మరియు పెంట్‌హౌస్, Cupboard Worksతో 87 గజాలలో, North Facing, 2 years old, ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకమునకు కలదు.
✆ 9908855106
8309967256

Papayarajupalem Colony 2 B/R Dlx House 170 Sqyds W/F, Putty, Fully Furnished, 3 Face Power. ✆ 9177743699, 8985650140.

సుజాతనగర్ 3 ఫ్లోర్స్ బిల్డింగ్ 1600 Sft. N/F లిఫ్ట్‌తో ఫ్లోర్‌వైజ్ అమ్మకం. 1280 Sft. N/S/F ఫ్లాట్స్ పెందుర్తి అఖిలేశ్వరి హాస్పటల్ వెనుక. Ph.: 9392994998.

ఇండివిడ్యువల్ హౌస్ ఫర్ సేల్ రాంపురం పినగాడి 111 గ|| సైజస్ 24x40 నార్త్ & వెస్ట్ 2 రోడ్స్‌కార్నర్ వేపగుంట నుంచి 6KM పినగాడి 6 లైన్ నుంచి 1KM. 8332907708

SHEELANAGAR

167.8 Sq.Yds. (30x50) Independent House W/F, SriSatya Nagar (Dockyard Colony) Nr. Sattemmathalli Temple, VSEZ Backgate, Sheelanagar. ✆ 9885815445.

GENERAL

100 Sq.y 2 Floored Building East Facing 1050 Sft & 800 Sft Resale Flats for Sale. ✆ 9441939855.

2BHK 550 SFt. East Facing 1st Floor House for Sale at Golla Kancharapalem, Visakhapatnam. Contact: 9885356801.

రాజమండ్రిలో ఫుల్ కమర్షియల్ 500 గ||లలో బాలాజీపేట మెయిన్‌రోడ్‌కి చేర్చి రోడ్ ఫేసింగ్ 90అ.లు. లోతు 50అ.లు. W/F పెద్ద సైజ్ షోరూం, స్ట్రాంగ్ రెసిడెన్షియల్ బిల్డింగ్, ఖాళీస్థలంతో కలిపిఅమ్మకం ✆ 98852 95590

LAND FOR SALE

ANANDAPURAM

LAND FOR SALE
సింహాచలం - గండిగుండం చెక్ పోస్ట్ దగ్గరలో నేషనల్ హైవే నుంచి 3 కి.మీ. దూరంలో, కొత్తవలస వెళ్లే రోడ్డులో, రామవరం విలేజ్ వద్ద తారు రోడ్డుని ఆనుకొని ఈస్ట్ ఫేసింగ్ 1700 చ.గ భూమి అమ్మకం. గజం ధర 10,000/-
Negotiable
డైరెక్టర్ పార్టీలు మాత్రమే సంప్రదించండి
✆ 6309450722

ఆనందపురం హైవేకి 4KM దూరంలో Google Data Centre కి దగ్గరలో చందాక విలేజ్లో 17 ఎకరాలు అమ్మకానికి ఉంది. Cont.: 9392478947, 9100682263.

ఆనందపురం పూల మార్కెట్ జం॥ నుండి తర్లువాడ వెళ్ళే దారిలో 15సెంట్లు మామిడితోట అమ్మకం. సెంటు ధర:4.50ల|| 9866623569, 9985684795.

BHOGAPURAM

1 Acre 6 Cents Land for Sale. Road Facing, Suitable for Farm House Lingalavalasa, Gajapathinagaram. ✆ 9177737777.

Koperlla Highway Facing 1 Acr 75 Cents of Land for Sale Pass Book and Clear Title No Brokers @ 9246643146.

CHODAVARAM

చోడవరం సిటీ లక్ష్మీనగర్ కరెంట్ ఆఫీస్ పక్క మట్టి రోడ్ ఫేసింగ్, 1.71 ఎకరాల భూమి హౌసింగ్ డెవలప్‌మెంట్ & మార్కెటింగ్ చేయుటకు తగు ఆర్థిక కెపాసిటీ కలిగిన చోడవరం లోకల్ బిల్డర్స్ మాత్రమే. Ct: 9866323041

GAJUWAKA

Gajuwaka Pedagantyada Industrial Land 3600 Sq.Yds. for Sale with Power & 10 Feet wall. Contact: 9392478947, 9100682263.

MVP COLONY

Independent House / Land for Sale Sector 11, MVP Colony Plot Size: 288 Sq.Yds | Built-up: 2600 Sq.Ft (40 x 65) North Facing, 4th House from Main Road. Call: 99868 27897, 98801 56834

YELAMANCHILI

యలమంచిలి దరి కొక్కిరపల్లివిలేజ్‌లో 5 ఎకరాలు D-పట్టా కొబ్బరితోట సోలార్, చుట్టూ కంచె, ఒక రూమ్ అమ్మకంనకు కలదు. 9652820620/ 9951764681

GENERAL

For Sale 1000 Sq Yards of Land on MVP Double Road, Near Petrol Bunk (Back side of Main Road) Contact: 9448075652.

విజయనగరం జిల్లాలో భూమి అమ్మకము కలదు. సంప్రదించవలసిన నెంబర్స్ 9948486127, 9948096199.

ప్రైమ్ కమర్షియల్ ల్యాండ్ ఆరికతోట జంక్షన్, రామభద్రాపురం(బొబ్బిలి సమీపంలో)వద్ద జాతీయ రహదారికి ఆనుకొని 10ఎకరాల (N/F) కమర్షియల్ భూమి అమ్మకం. 9704298889, 7731955599

NH:16 హైవేకి 300 మీటర్ల దూరంలో 8 ఎ, హైవేకి 1 1/2 కి.మీ. దూరంలో 8 ఎ 40 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. C: 9985843846.

వైజాగ్, పద్మనాభం మం॥ సింగవరం 9.63 ఎకరాలు లేఅవుట్ అనుకూలంగా యూకలిప్టస్ మొక్కలతో మెయిన్‌రోడ్ అప్రోచ్ ధరకు ఎకరం 1Cr. 6303838351

PLOT FOR SALE

ANANDAPURAM

Google Data Center, Nr. VMRDA Plots Anandapuram, Tagarapuvalasa & Bhogapuram Highway facing with Loan. ✆ 9494794937.

Google Data Center @Tarluvada (IT-HUB) Premium Plots 40&60 Ft Roads Meni-Rest & Swimming pool, Bank Loan. ✆ 8309646918.

VUDA Plots Nr. Google Data Center Golden investment E/F 166.66 Sq.yds 2 Plots only Rs. 10,000/- Per sqyds. ✆ 7207459199.

15 Cents Plot for sale (1,75,000/- pet Cent) at Pandrangi, Anandapuram. Near Google Data Centre 8639045966.

Anandapuram, Tallavalasa Legend Elite 228 Sq.Yd S/F, Harmony Venture 300 Sq. Yd, S & E corner 400 Sq. Yd E/F ✆ 9440849114.

VUDA 133, 200, 400, 450 SYds. E/W/N/F, 100Mtrs. from NH-16 Neelakundilu, Very close to Google Data Centre. Rs. 16K/Syd. 9502069015.

Anandapuram, Vizag, CMR HillSide, 200 Sq.Yards, East Facing VUDA Plot for Sale ✆ 8008002662, 9394489002.

ఆనందపురం తర్లువాడ డేటాసెంటర్ దగ్గర బాకూరుపాలెం VMRDA వెంచర్‌లో తక్కువ రేట్లకే ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజి. 9490489911, 7981749828

ANAKAPALLI

200 Sqyard Plot for sale at Anakapalli, Kasimkota, VMRDA, RERA, NH Facing. Contact: 9000562466, 6300043281.

ARAKU/PADERU

RESORT PLOTS
Nr.LAMBASINGHI
100 ACRES LAYOUT
VMRDA Approved
650 to 800 Sq.yds &
20,000 Sq.yds Single
Large Plot in Same Venture
9347893977, 9866302039

ATCHYUTAPURAM

220 SY (36x55) North 40ft Rd DTCP Aprvd Ganesh Township Layout Somavaram 2km Before atchutapuram. ✆ 9502534907

DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact: 9923879631

Two adjacent West- Facing Plots 200 Sq. Yds. (each 36'x50') Location: Kranthi Paradise Phase-2, SEZ Rd, Achyutapuram. Serious Inquiries Only. Ph: 9440128283

BEACH ROAD

Pandurangapuram 500 Sq.Yds Plot S/F. 30' Road near to Beach for Sale (No Brokers) Cont: ✆ 9246643146.

BHEEMILI

PLOTS FOR SALE
✧3388 Sq.yds N/W corner (VUDA Approved Plot)
✧444.44 Sq.yds (80x50) N/F (LRS Applied Plot)
at INS KALINGA, BHEEMILI
Contact: 9989156587
98488 77544, 91606 78799

VUDA approved 180 Sq.Yds. (30x55) E/F Near INS Kalinga Bheemili is for Sale. Contact 8367233999, 7997170011.

Excellent Beach View GVMC Layout RERA/ Approval Villa Plots for sale. Bank Loan Available. Ph: 8886621110.

Vuda approved 487 sq.y beside Goldstar layout, Dorathota, Bhimili. Buyers only contact: 96766 84514.

Bheemili 600 Sq.Yds. Sea view Plot VLT Paid, Clear Title and Bank Loan eligible. Contact: 8074507091.

BHOGAPURAM

At Bhogapuram Prime Venture VUDA & RERA Approved Gated Community Project Launch Offer with Life Time Plot Maintainance. ✆ 9701467983.

DTCP PLOTS FOR SALE
ANNAVARAM - Near BHOGAPURAM AIRPORT 3KM
Beach Corridor-0.50 KM
Star Hotels - 0.50 KM
17Plots/ Part or Full
Rs.15000 Sqyd
✆ 9440189147

200 Sq.Yds. at Srikakulam Dist. Dharmavaram (Vill) VMRDA & RERA Gated Project Beach view Facing. 6300043281, 9000562466.

Bhogapuram Nr. Airport Gated Community VMRDA Plots & Villas with Swimming Pool, 100 Ft. Rd. Face 70% Bank Loan 8499911449.

E/F VUDA Plot 201 Sq.yds 5 KM from Highway Nr. Bhogapuram Intl. Airport Excellent VUDA Layout. ✆ 8885512568, 8309275698.

Special offer: VUDA Plots Sq.Yd 11999/- Only. Near Savaravilli, Bhogapuram. Ph: 8309227118, 9291656288.

VMRDA Approved Luxury Villa Plots with All Amenities are for Sale. Near Bhogapuram Highway. Contact: 9394143777.

Bhomata Talluri Township, Polipalli, Bhogapuram Highway Facing 200 S.Y. VUDA Plot # 146 E/F Ct : 9908483664, 9393101741.

Bhogapuram Highway facing VMRDA approved Layout 15 Lakhs. Clear Title Spot Reg. Bank Loan available. ✆ 9912474621.

Pydi Bheemavaram 1080 sq.Yds. VUDA Plot, 3Road Corner & 60 Ft Rd Facing @Brahmaputra Layout, 300 Mtrs to NH. ✆ 9246672533

ఇళ్ళ స్థలాలు అమ్మకం
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో 3జిల్లాల నడుమ ఇళ్ళ స్థలాలు
కేవలం గజం 3999/- మాత్రమే
(ఈ నెల వరకు మాత్రమే)
7095005999

PLOT FOR SALE
SUNRAY BEACH FRONT
1111Sq. Yards
South Facing
Measurement 100x100
at BHOGAPURAM
9849279035

Rs.15999/- చ||గ|| భోగాపురం ఎయిర్‌పోర్ట్, గమ్ సిటీ ఎదురుగా హైవే ఫేసింగ్ లేఔట్లో 208 చ||గ||లు N/W కార్నర్, అప్రూవ్డ్ ప్లాట్ (నో మీడియేటర్స్). ఫోన్: 7893653636

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర హైవే ఫేసింగ్‌తో ఉన్న 1 ఎకరం స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్ Ph: 9440255187, 9121454874.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

భోగాపురం అక్కివరం జం. 535 చ॥గ॥ 3 రోడ్ల కార్నర్ ప్లాట్ E/S/W నేషనల్ హైవేకి 3KM, ఉడా అప్రూవ్డ్, అర్జెంట్ సేల్. ✆ 7032871499.

CHODAVARAM

చోడవరం చావలివారివీధి సుబ్బారావు కళ్యాణ మండపం దగ్గర 390 చ.గ. సెమి కమర్షియల్ సైట్ అమ్మకం ఓనర్స్ మాత్రమే సం|| ✆ 9866768693

GAJUWAKA

SITE FOR SALE
GAJUWAKA
(Removed Old House),
Shankar Nagar Rd No. 3,
Mohini Theatre out Gate
Opposite Road
133.33sq.yds. North Facing
Lakshmikanth Theatre side Road
Cont: 9959351846

KOTHAVALASA

100 sq.yards 6 Lakhs Get 25 Laks in 15 Years at Kothavalasa Limited Plots Available. Contact Lalita: 9494957609

కోహినూర్ హిల్స్ లేఅవుట్ కొత్తవలసలో 1200 గ॥ ప్లాటు (90x120) అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ కొరకు డెవలప్మెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తిగల బిల్డర్స్ సంప్ర॥ 8885611779.

NAD కి 22KM కొత్తవలస జం॥కి 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డుని ఆనుకుని VMRDA లేఅవుట్‌లో గజం 10,999/- కే. 9885186146, 7093317983.

కొత్తవలస జం॥కి 1.5 KM లో & రాయపూర్ హైవేకి 500 మీ॥లో VMRDA అప్రూవల్‌తో వెంటనే కన్‌స్ట్రక్షన్ చేసుకునేలా ఇళ్ళ స్థలాలు 9652635807.

KURMANNAPALEM

స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్‌కి 1KM దూరంలో ఉన్న దేశపాత్రునిపాలెంలో 900గ. స్థలం మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్ అమ్మకం. 9849551282, 9963632244.

కూర్మన్నపాలెం ఉడా ఫేస్2 గ్లోరియా స్కూల్ వెనుక E/F107 S/Y32x30 డైరెక్ట్ పార్టీకు 44లక్షలకు స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 8977282848, 9848496317

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Nidigattu Vuda 400, 660, 1000, 1300 Syds. Private Plots for Sale. Contact: ✆ 8822909999.

167, 200, 267 Sq.Yds. Plots for Sale at Kapuluppada Near Beach & Near TCS. 75% Bank Loan available. 9494794937.

LANKELAPALEM

176 Sq.Yds. N/F in Residential area, Very Near to Lankelapalem Junction and NH-Way. Contact: 9441367511.

MADHURAWADA

167 sq yards, 30X50, north, VUDA, near SBI back, PM Palem for sale. I am owner. Ph: 9347493409

SITE FOR SALE
P.M.PALEM - I.T.PARK CENTERలో 1100 గజాలు అమ్మకంనకు కలదు.
Con: 8074219582
BOYIPALEMలో 1500 గజాలు అమ్మకంనకు కలదు.
WANTED 300 SQ.YDS SITE IN MVP COLONY

Midilapuri Colny 217 SqY. West Road Pottu VUDA Site Sale. 45K Mediator ki 2% Commission Isthamu. ✆ 9182565294.

604 Sq.Yds. E/F 60Ft. Road S/F 33 Ft. Road, 80x65 Iswarya Layout, Near RTC Colony, Madhurawada No Mediators ✆ 8897511222.

PM Palem VUDA Approved 267, 400 Yard (Midhilapuri VUDA Colony 200, 217 Yard) VUDA Site for sale. 8179369758.

PM Palem Commercial 80 Feet Road, 300 Sq., 300 Sq. 2 Bits, Kommadi 311 Sq. I.T. Jn., 630 Sq. Yendada, Nr. M.K. Gold Coast 700 Sq. Con: 9059488899.

Site For sale 191 Sqyards North West Corner Baba College Road Last Busstop, P.M.Palem. Contact: 7013157545, 9248606115.

Madhurawada VUDA Haritha Apartments Opp. 500, 600 Yard (IT SEZ Junction 622 Yard) Kapuluppada VUDA Layout Commercial Site 500 Yard. Con: 8328461652.

VUDA PLOT FOR SALE
☛NORTH EAST CORNER
☛383 SQ.YDS
☛LAKE VIEW LAYOUT
@MADHURAWADA,
Near Registrar Office
✆ 9948333303

MVP COLONY

MVP Colony Sec 5, 167 Sq.yds (30Ftx50Ft), 30Ft Road, North Facing Plot. Watsapp or Call 7989350599 Direct Parties Only.

PENDURTHI

పెందుర్తి దగ్గరలో బస్ రూట్‌ని ఆనుకొని అన్ని సదుపాయాలతో 100 చ॥గ॥ కేవలం 14,00,000/- మాత్రమే. సంప్ర॥ 7386337633.

పెందుర్తి దగ్గర గండిగుండంలో 2 ప్లాట్స్ అమ్మకానికి కలవు. *363 చ॥గ॥ (46x71) *312చ॥గ॥ (40x70) W/F Wattsapp. 8500492109.

పురుషోత్తపురంలో టీచర్స్ లేఅవుట్ నందు తూర్పు ఫేసింగ్ 175 గజాల స్థలం అమ్మకానికి ఉన్నది. సెల్ 9703724446.

పెందుర్తి ప్రశాంతినగర్లో సాయిదివ్య ఉడా లేఅవుట్లో N/F 157 గ॥ 2 బిట్లు, సాయివాహినిలో 200 గ॥ ఉడా బిట్లు N/F, S/F అమ్మకం. Ct: 6281847972.

పెందుర్తి జంక్షన్‌కి 1KM దూరంలో VUDA 30x60=200 S/Yards W/F స్థలం కేవలం 35 లక్షలకే అమ్మబడును. ✆ 7981188649.

RUSHIKONDA

Rushikonda 770 Yds. Radisson Blu Resort Opp. (Tarakarama Layout 183, 600 Yds.) VUDA Site for sale. Ph: 7993756689.

SABBAVARAM

సబ్బవరం 'లా' యూనివర్శిటీ దగ్గర NADజం॥కు 23కి.మీ. పంచాయితీ అప్రూవ్డ్ ల్యాండ్ కన్వర్షన్ బిట్లు E&W/F స్పాట్ రి.జి॥ స్పెషల్ ఆఫర్‌తో 9550666109.

సబ్బవరం మెయిన్ రోడ్, Nr.చిన్నయ్యపాలెం పెట్రోల్ బంక్ ప్రక్కన 302 గజాల సైట్ అమ్మకానికి కలదు. ఫోన్ : 9182117614, 8333843640

184 చ॥గ॥ ఉడా అప్రూవుడ్ ప్లాట్ (శ్రీలక్ష్మి శ్రీనివాసం) అమ్మకంకు కలదు. Nr. సబ్బవరం, గుల్లేపల్లి to కొత్తవలస రోడ్, మొగలిపురం ✆ 7012462472.

SEETHAMMADHARA

300 & 500 Sq.Yds. Semi Commercial E/F sites and 300 SqYds. Site with 3 Floors Building for immediate Sale. ✆ 9347997276.

SUJATHANAGAR

పెందుర్తి సుజాతానగర్ పార్క్ ఎదురుగా ఇల్లు (172.22 చ.గ) అమ్మకమునకు కలదు. మీడియేటర్స్ వద్దు. కొనుగోలు చేయువారు wats app 9490817394

SIMHACHALAM

VUDA Plot 269 Yds (39x62) West Facing 50 Ft Rd Padmavathinagar 100 Mts to BRTS Main Road. ✆ 8309494629, 9966633166.

Dabbanda VMRDA Plots Very Nr. to Adavivaram Jn., 1)1917 Sq.Yds. 2)2286 Sq.Yds. Full/ Part for well developed. 8106588099.

SHEELANAGAR

280 Sq.Yds. @ Sheelanagar, Near KIMS Hospital, East And South Facing Road. Direct Owner. Call: 9491387236

112 Sq.Yds. site sale Cost Rs. 21,000/- Per Sq.Yd & 2 BHK Independent House 49L. with 90% Bank Loan at Dockyard Colony, Nr. Sheelanagar. ✆ 9966722022.

TAGARAPUVALASA

Sale 400 Sq.Y, 770Sq.Y (VUDA approved), 3865 Sq.Y Surrounded by Residential Area Near Tagarapuvalsa. Mob: 9848426532.

Thagarapuvalasa Y Jn, NH facing plots Ready to construct useful for duplex, hostel, commercial etc. ✆ 9992273747

భీమిలి రోడ్డులో 50ఎ. VMRDA Duplex Villas/Plots(33x50) Year Ending Offer:1రూ. Down Payment 9701519395.

YENDADA

267 Sq.Yd. VUDA Plot Yendada East Facing 33 Ft. Road Daspalla Layout Nr. MVV Apartment Sale. Ct.: 9849841915, 9347317700.

Yendada Petrol Bunk Down 267, 534 Sq.d VUDA Approved Site for sale. Contact: 7993756689.

VZM ROAD

Vuda Plots Dakamarri (Nr. Fortune Hills) 167, 200 Syds. N/F, Bank Loan Govt. Value 11,000/- Syd. Selling 13,000/- Syd. ✆9502069015.

Swathi Promoters, MKR Layout Plot No.88. 202 Sqy. W/F Jonnada, Opp. Raghu Eng. College Ct: 9393923672, 9603143052.

GENERAL

House Plots for sale. Sq Yd 7000/- 10 KM to Bhogapuram Airport 2KM to Jonnada Ring Road, GVMC Limits, Bheemili Registration. Vizag District. Contact : 9151318111, 8919189884.

311 Sq.Yds (40'x70') East Facing Plot for Sale at Boyapalem VUDA approved Project. Contact: 9866073053, 9951529004.

VMRDA Approved Plots for Sale. Spot Registration Nr. Bhogapuram Anandapuram Bheemili Kothavalasa. Ph: 8333747577

VMRDA Approved Plots for Sale. Spot Registration Nr. Bhogapuram, Anandapuram, Bheemili, Kothavalasa. Ph: 8333747577.

HOUSE PLOTS FOR SALE
Sq. Yard. Rs. 7000/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
DIRECT OWNER
8009777977

Buy / Sell of Plots / Houses / Flats & Venture plots in Vizag. (8309534441)

306 yds East facing plot Lane 5 Viman nagar Visakhapatnam near national highway. Contact: 8800990254.

VUDA Plots for Sale. 300Sqyd. Sontaym- Anandapuram Per Sqyd.11999/-. *400 Sqyd. Bhogapuram PerSq.yd.12500/- B Srinivas 9059917267

Commercial Site for Sale. 950 Sq.Yards Visakha- Araku Road Srunavarapukota Town. Contact: 9866991890.

Investments at High Interests Finance Plots Sales at Cheaper Rates Contact: 9885410493.

Pithapuram Colony 500, 200 Sqyds, * Sivajipalem 247 Sqyds * East point Colony 500 Sqyd. Akkayyapalem 400 Sqyd. ✆ 9059006423, 9182788373.

VMRDA LP 38/2022 Duvvada Gollalapalem 133, 167, 200 S.Yds. Plots urgent sale. Govt. Bank Loan available. Owner 7729059999.

PLOTS FOR SALE
807.33 Syd. Plot No. 191 & 192, East Facing, VUDA Approved, Adjecent Road 100 Feet, Hindustan Shipyard Layout, Simhachalam, Vizag
282.22 Syd, Plot No. 96, VUDA Approved, Hindustan Shipyard Layout, Simhachalam, Visakhapatnam
510 Syds, South Facing, Adjecent BRTS Road, Darapalem, Mudasarlova, Visakhapatnam
90109 92666
89779 99159

ప్లాటు అమ్మకం
లంకెలపాలెం జంక్షన్ దగ్గరగా, సబ్బవరం రోడ్డు నందు, ఎల్.పి.నెం. 24/2/04 లోని 200 చ॥గ॥ల ఖాళీ స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.57 యొక్క కనీసపు ధర రూ.24,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

ఎండాడ, కొమ్మాది, మధురవాడ, బోయపాలెం, ఆనందపురం ఏరియాలలో కమర్షియల్ & నివాస ప్లాట్స్ కలవు. వుడా LP & ప్రైవేటు ప్లాట్స్. ✆ 9948446705.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

పినగాడికి 6KM లో మెయిన్‌రోడ్‌కి 400 Mts దూరంలో విలేజ్ ఆనుకొని ఇంటిస్థలం చ॥గ॥ 6 వేలకే ఇవ్వబడును. Contact: 8179735533.

పినగాడి దగ్గర్లో 100 Ft. రోడ్‌ని ఆనుకొని కమర్షియల్ ప్లాట్స్ కలవు & వెంటనే ఇల్లు కట్టుకొనుటకు తక్కువ ధరలో స్థలాలు. ✆ 9491884445.

భీమిలి మండలం నిడిగట్టు పంచాయితీ రామయోగి అగ్రహారంలో పడమర ఫేస్ 40 అ|| రోడ్డు గల 267 గ|| (60x40)స్థలం అమ్మకం. ✆: 8919610032.

తర్లువాడ IT హబ్ & గూగుల్ డేటా సెంటర్ దరి ఉడా స్థలాలు. గిడిజాలలో ఉడా N/F, 621, 1242, 2484గ॥ రామవరంలో 16 సెంట్లు. 9885166445

దేవరాపల్లి నుండి కొత్తవలస వెళ్ళే మెయిన్‌రోడ్డుకి 2 కి॥మీ॥ దగ్గర్లో లంకవానిపాలెంలో ప్లాట్లు అమ్మకంకు కలవు. చ॥గ॥ 1625/- మాత్రమే. ఫోన్: 9346842819

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు దగ్గరలో 200 చ||గ|| మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ||గ|| స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో ప్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. 9963077477.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్ట్కు ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

6 లక్షలకు GVMCపరిధి 107చ॥గ॥ స్టీల్‌ప్లాంట్‌కి 4 కి॥మీ॥లో న్యూలేఅవుట్ ప్రారంభంలో 15 బిట్లు ఆఫర్‌గా EMI సదుపాయం కలదు. 7386414017

NH-5 కి దగ్గర అగనంపూడి RHC డొంకాడ కాలనీలో ఉన్న 107 చ॥గ॥ సౌత్ /ఈస్ట్ కార్నర్ Plot. 53 లక్షలు. ✆ 9985341086.

పెందుర్తి to కొత్తవలస సాయిభారతి S/F 200 గ॥ & సాయిధరణి 220 గ॥ దేశపాత్రునిపాలెంలో వుడా L.P. సైట్స్ అమ్మకం. బాబాయ్ రియల్. 9704530187

Farm Plots 6 లక్షలు, VMRDA Plots 20 లక్షలు, Villas 1.4 Cr నుండి కొత్తవలస, భోగాపురంలో కలవు. సెల్: 97015 98389.

చ॥గ॥ UP to 11,999/- ఆనందపురం, భోగాపురం, అక్కివరం, సవరవిల్లి ఏరియాలో VMRDA లేఅవుట్‌లో ప్లాట్స్ & బ్యాంక్‌లోన్. 7995143119.

విశాఖలో ఓపెన్‌ప్లాట్స్ (అచ్యుతాపురం, ఆనందపురం, భోగాపురం) చ॥గ॥ 12వేలు స్టార్ట్, ఎర్రచందనం ప్లాంటేషన్ (భోగాపురం, కొత్తవలస చందనవనము 100చ॥గ॥ 3.5L స్టార్టింగ్) గమనిక: 23 వరకు ఎర్రచందనం ప్లాట్లు బుకింగ్‌పైన ప్రైసెస్ లభించును 8095087431.

స్థలం అమ్మకం
విశాఖపట్నం, వ్యాపగుంట లక్ష్మీపురంలో
150, 200 చ॥గ॥ల స్థలములు
వెస్ట్ ఫేసింగ్‌తో అమ్మకమునకు కలవు.
✧ స్విమ్మింగ్ పూల్
✧ క్లబ్ హౌస్
✧ గేటెడ్ కమ్యూనిటీ
మొదలగు సౌకర్యాలతో
74166 85566

☛ చ॥గ॥ 6,000/- నుండి 12,500/- & 13,000/- నుండి 20,000 వరకు ఉడా ప్లాట్లు కలవు గేటెడ్ కమ్యూనిటీ అన్ని డవలప్‌మెంట్స్ పూర్తిచేసి, 90% బ్యాంకు లోన్‌తో, స్పాట్ రిజిస్ట్రేషన్ L.P. నెంబర్‌తో. ☛ Nr. తగరపువలస, పోతినపల్లి హైవే ఫేస్, ఆనందపురం, భోగాపురం హైవే ఫేస్, పూసపాటిరేగ హైవే ఫేస్, రణస్థలం హైవే ఫేస్
96177 96999
92474 57590

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Space for Sale. 6750 Sft. each 1350 Sft. 5 Floors on 100' Rd. Suit for Hospitals & Showrooms, P.M.Palem. 9121088807.

Akkayyapalem Main Road 1800 Sft. E/F Office Space 4th Floor Opp. to More Super Market (Rate: 11,000/- Per Sft.) ✆ 9440304304.

Commercial Space 1200 & 2350 Sft. 3rd F/L for Sale. Style Union beside DMart Muralinagar, VSP. ✆ 9014171258, 9246622197.

2000 Sft. Ground Floor Commercial Space for Sale. Rental Income 90000 P/Mat Ramatalkies Road, Behind Nexashowroom. Ph.: 9440319804.

KP Infra Comml. Complex 1065 Sft. E/F 2Flr. Shop.306, Opp. M.K. Gold Coast, Yendada Main Road. Sale Ct: 9393923672, 9394639097.

Commercial Land Sale
1400 Sq. yards,
N/F, 80 feet Road,
Last Bus stop,
PM Palem, VIZAG.
✆ 80740 05775

SHOP FOR SALE

GENERAL

Shop in prime area. Opposite Old Eenadu Press, Seethammadhara, Visakhapatnam, for sale. Contact: 7075346918.

LEASE

GENERAL

Commercial Space 2200 Sft for Lease KIMS Hospital Opposite Seethammadara, Vizag. ✆ 9030309030.

LEASE/ RENT

GENERAL

Commercial Space 2 Floors Each 2000 Sft. for Rent/ Lease Seethammadhara Opp. HDFC Bank for Office/ Clinics/ MNC/ Bank. ✆ 9014171258, 9246622197.

RENT / LEASE / SALE
GF 1500 Sft
Commercial space for Offices @ Satya Apartments Opp Varun Bajaj, Dondaparthi Jn.
✆ 9949923818

LEASE / RENT
@ Madhurawada, KOMMADI
Highway Facing
NorthEast Corner
3 Floors - Construction
Each Floor - 1120 sq.ft.
2500 sft. Front vaccent site for parking.
Contact: 81251 72501

Commercial Space for Rent 1850 SFt. 3rd Floor Near Dwarakanagar, Vizag. ✆ 9550131313.

LEASE/ SALE

GENERAL

Restaurant For Sale/Lease Prime Location Siripuram Fully Equipped with Kitchen, AC, Furniture, Interiors and more. Ideal for immediate start of Operations. ✆ 8074464392

CONSULTANCY

GENERAL

Kalinga Properties we deal in clear titled lands in bulk for individual Investors, Companies, Societies, Sports, Trusts, mini Organization's Extra C: 8009777977.

TO LET

ANAKAPALLI

To-Let 2 Bed Room Portion Newly Renovated G/F Budda Surya Rao St, Nidamdoddi, D.No: 14-9-18, AKP. Cont: 8522899512/ 7032702868.

DWARAKANAGAR

2BHK 1st Floor Flat for Rent Near Diamond Park Dwarakanagar for Residential Purpose only. Ph: 9849557120.

GAJUWAKA

To-Let Commercial Building Sft. 7500 3Floors NH-16, Akkireddypalem, BHPV Post, Gajuwaka. ✆ 9848942554, 9849904098.

KURMANNAPALEM

To-Let: 3 BHK, Beside Annapurna Theatre, Kurmannapalem & 4 BHK, Greencity Heights @Vpl Greencity, Vadlapudi. 9848771300.

MVP COLONY

To-Let: 2&3BHK Flats (New) 1100 Sft. & 1650 Sft. Sector-12, MVP Colony. Contact for more details. 9866149975.

3 B/R E/F 2000 Sq.ft 1st Floor Independent House with Lift & Car Parking Sector -2, Main Road, MVP. ✆ 9849578586.

SIRIPURAM

3 BHK 2550 Sft. VIP Towers 4th Floor, Flat No.401, 2 Car Parkings, VIP Road, Siripuram, Vizag. Contact: 9182418680.

GENERAL

At Lawsons Bay Colony, Independent House, Ground Floor, 2 BHK, 1400 Sq.ft, Opp: Delhi Public School, available on rent for Residential/ Commercial. Tel: 9030953632.

3BHK Deluxe Flat at Seetampet, lift+ parking. 22000+1500 Adv 66000. Call: 9948195944

2 BHK Ground Floor in HB Colony for Rent for Brahmins only. Contact: 9818158258.

COMMERCIAL

AKKAYYAPALEM

400, 600, 1800 SqFt. Fully Furnished in B.K. Towers, Akkayyapalem Main Road near NH-5 (Jn.) for Offices, Banks, Real Estate. Contact: 9849166075.

AUTONAGAR

Ground- Floor 7500 Sft Opp: S.S. Parlour beside K.K.Towers Appt. & Part 2600 Sft+ 1400 sft Total: 4000 Sft Ground Floor at 'B'- Block, Autonagar nearby pydithallimma temple for Rent. Contact: 9704012866, 7760232232.

DWARAKANAGAR

3500 Sft. East Facing Commercial Building for Rent in Seethampeta Main Road. Open for Bankers also. Phone: 9494574674.

(c) eenadu

నూతన ప్రాజెక్టులతో 'ఆర్థిక' బలోపేతం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పెట్టుబడిదారులు, బ్యాంకులు ఆర్థికంగా ఏపీని ఆదుకోవాలని ఆర్థికశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ అన్నారు. రెండో రోజు శనివారంవిశాఖపట్నంలోని నొవొటెల్ హోటల్లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రీఇమేజనింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సదస్సులో ఆయన మాట్లాడారు. పెట్టుబడుల ద్వారా వివిధ రంగాలు మరింత బలోపేతమవుతాయన్నారు.

★ ఫైనాన్సింగ్ ద గ్రీన్ ఎనర్జీ- రీన్యూవబుల్, సస్టెనబుల్ అండ్ ఈక్విటబుల్ అంశంపై ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ అథారిటీ ఛైర్మన్ కె.రాజారాం, కేరళ ఆర్థికశాఖ అదనపు ముఖ్య కార్యదర్శి ఆర్.జ్యోతీలాల్ మాట్లాడారు. ★ అనంతరం ఇన్నోవేటివ్ ఫైనాన్సింగ్ మోడల్స్ ఫర్ పీపీపీస్ అంశంపై నిర్వహించిన చర్చలో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ మాట్లాడారు. స్థానిక సంస్థల్లో ప్రాజెక్టుల కోసం బాండ్లు వినియోగిస్తున్నామని, ప్రాజెక్టుల ద్వారా సమకూరిన నిధులతో రుణాలను తీరుస్తున్నామన్నారు. విశాఖలో పరిశ్రమలకు అవసరమైన నీటిని విస్కో (విశాఖపట్నం ఇండస్ట్రియల్ వాటర్ సప్లై కార్పొరేషన్) ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. రూ.450 కోట్ల నిధులను పరిశ్రమల ద్వారా సమకూర్చుకుని, పైపులైన్ల నిర్మాణం చేపట్టామన్నారు. నీటి విక్రయంతో వచ్చే నిధులతో రుణం తీరుస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టులకు ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.556 కోట్ల రుణం ఇవ్వడానికి ముందుకొచ్చిందని, ఆయా నిధులతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ప్రాజెక్టు చేపడతామన్నారు. ఇండియన్ ఇంటర్నేషనల్ బిలియన్ ఎక్స్ఛేంజ్ బిజినెస్ అండ్ ప్రొడక్ట్స్ డెవలప్‌మెంట్ (ఐఎఫ్ఎస్‌సీ) లిమిటెడ్ హెడ్ రంజిత్‌సింగ్, డీఎంఆర్‌సీ ఫైనాన్స్ జీఎం డీఆర్ పద్మనాభన్, ఈఅండ్‌వై ఎల్ఎల్‌పీ సీఈఓ రాజీవ్‌మీమాని, తదితరులు చర్చలో పాల్గొన్నారు.

★ ఇతర అంశాలపై రైతు సాధికార సమితి వైస్ ఛైర్మన్ టి.విజయకుమార్, యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యూఎన్‌డీపీ) ఇండియన్ హెడ్ ఏ.లుసిగి, ఫెడరేషన్ ఆఫ్ యూరోపియన్ బిజినెస్ ఇన్ ఇండియా సెక్రటరీ జనరల్ సోనియా, కేఎఫ్‌డబ్ల్యూ సీనియర్ అర్బన్ సెక్టార్ స్పెషలిస్ట్ కిరణ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. సదస్సులో పాల్గొన్న వారికి మంత్రి కేశవ్, కార్యదర్శి రోనాల్డ్ రోస్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు.



చర్చలో పాల్గొన్న సభ్యులతో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

పాఠ్యాంశంగా బిర్సా ముండా జీవిత చరిత్ర

నేడు పాడేరులో విగ్రహం ఆవిష్కరణ: మాధవ్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: భగవాన్ బిర్సా ముండా జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ తెలిపారు. గిరిజన నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను పురస్కరించుకొని లాసన్స్‌బేకాలనీ భాజపా కార్యాలయంలో శనివారం ఉదయం జాతీయ గౌరవ్ దివస్ పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాధవ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటీష్‌వారిపై బిర్సాముండా చేసిన పోరాటాలు గిరిజనుల్లో చైతన్యం నింపాయన్నారు. ఆయన్ను కేవలం ఒక్క ప్రాంతానికే పరిమితం చేయకూడదని కేంద్ర ప్రభుత్వం భావించిందన్నారు. అందుకే దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఆదివారం పాడేరులో మహాసభ నిర్వహించి బిర్సా ముండా విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. అనంతరం మహాసభకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. మాజీ ఎంపీ జి.వి.ఎల్.నరసింహారావు, రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, శ్రీకాకుళం ఇన్‌ఛార్జి విజయానంద రెడ్డి, భాజపా నాయకులు మురళీమోహన్ రాజు, పూజారి ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పార్టీ శ్రేణులు

స్క్రాప్ దుకాణం దగ్ధం

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెం ప్రాంతంలోని ఓ స్క్రాప్ దుకాణంలో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు రూ.6లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. వివరాలిలా.. ఇండస్ట్రియల్ ఏరియాలో మోహన్‌రెడ్డి అనే వ్యాపారి ఓ ఖాళీ స్థలాన్ని లీజుకు తీసుకుని కొన్నేళ్లుగా స్క్రాప్ వ్యాపారం చేస్తున్నారు. ఉదయం 11.30 గంటల సమయంలో పనిలేరని కట్టుకున్న కూలీలు కాల్చి ఉండలేని కాపర్ తీగలను వేరు చేస్తుండగా అగ్నికీలలు సమీప ప్లాస్టిక్ వ్యర్థాలతోపాటు వ్యర్థాలపై పడి మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు రాంకీ, అనకాపల్లి అగ్నిమాపక శకటాలు చేరుకుని మంటలను అదుపు చేశాయి. పరవాడ సీఐ మల్లికార్జునరావు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

గాజువాకలో పద్మమ్ సిల్వర్ జ్యువెలరీ ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే: సినీ నటి నిధి అగర్వాల్ శనివారం గాజువాకలో సందడి చేశారు. గాజువాకలోని సీఎంఆర్ సెంట్రల్‌లోని మొదటి అంతస్తులో నూతనంగా ఏర్పాటు చేసిన పద్మమ్ సిల్వర్ జ్యువెలరీ ప్రారంభోత్సవానికి ఆమె వచ్చారు. ఈ సందర్భంగా అభిమానులతో సెల్ఫీలు దిగుతూ ఉత్సాహంగా గడిపారు. నాణ్యమైన ఉత్పత్తులు, సరసమైన ధరలకు తమ దుకాణంలో అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, ప్రతినిధులు, కొనుగోలుదారులు, అభిమానులు పాల్గొన్నారు.

రిబ్బను కత్తిరించి ప్రారంభిస్తున్న సినీ నటి నిధి అగర్వాల్, చిత్రంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తదితరులు

రైళ్ల దారి మళ్లింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ముంబయి డివిజన్‌లో వంగని - బద్లాపూర్ స్టేషన్ల మధ్య ఆర్వోబీ పనుల నేపథ్యంలో పలు రైళ్లను దారి మళ్లించి నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 25 వరకు భువనేశ్వర్- సీఎస్‌టీ ముంబయి (11020) కోణార్క్, విశాఖ- లోకమాన్యతిలక్ టెర్మినల్ (18519) రైళ్లను కర్జాత్ జంక్షన్, పన్వేల్, దివా, థానే స్టేషన్ల మీదుగా దారి మళ్లించి నడపనున్నట్లు తెలిపారు. ★ ఈనెల 16 నుంచి 23 వరకు విశాఖ- కిరండూల్ (58501/02) రైళ్లు దంతెవాడ వరకే రాకపోకలు సాగిస్తాయని రైల్వే అధికారులు తెలిపారు.

భద్రత విధులపై ఆరా

జగదాంబకూడలి: సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో శనివారం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, సీపీ శంఖబ్రత బాగ్చీ కలిసి పోలీసుల భద్రత విధులపై ఆరా తీశారు. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

సదస్సు ప్రాంగణంలో డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా, సీపీ శంఖబ్రతబాగ్చీ

ధైర్య సాహసాలకు నిలువెత్తు నిదర్శనం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ధైర్య సాహసాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన స్వాతంత్య్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, భగవాన్ బిర్సా ముండా విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. వీటిని జన జాతీయ గౌరవ దివస్ సందర్భంగా శనివారం రుషికొండలోని ఓ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శించారు. రాష్ట్ర గిరిజనుల జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే పరికరాలు, ఇతర పని ముట్లు ఆకర్షణీయంగా నిలిచాయి.

భగవాన్ బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు విగ్రహాలు

ఆర్టీసీ ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని రవాణా, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖల మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఆయన ద్వారకా బస్‌స్టేషన్‌లో ప్రయాణికులతో మాట్లాడారు. స్త్రీ శక్తి పథకంతో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? సమయానికి బస్సులు వస్తున్నాయా..? బస్‌స్టాండ్లలోని దుకాణాల్లో ఎంఆర్‌పీ ధరలకే విక్రయాలు జరుగుతున్నాయా..?.. ఇలా పలు అంశాలపై మంత్రి ఆరా తీశారు. దంత వైద్యుడు డాక్టర్ సంతోష్ రూ.3.20 లక్షల వ్యయంతో సమకూర్చిన 1620 ప్రథమ చికిత్స కిట్‌లను విజయనగరం జోన్ పరిధిలోని అన్ని బస్సుల్లో ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అర్హులైన 627 మందికి త్వరలోనే పదోన్నతులు కల్పిస్తామన్న మంత్రి, 37 మందికి పదోన్నతి పత్రాలు అందజేశారు. స్త్రీ శక్తి పథకం అమలులో విశాఖ జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఉచిత ప్రయాణ ఛార్జీల నిధులు రూ.400 కోట్లను ఆర్టీసీకి అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.బ్రహ్మానందరెడ్డి, ఆర్ఎం బి.అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ ఎ.గంగాధరరావు, ట్రాఫిక్ మేనేజర్ కె.గంగాధరరావు, వివిధ డిపోల మేనేజర్లు పాల్గొన్నారు.

ప్రయాణికులతో మాట్లాడుతున్న మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి

లక్ష్యాలను చేరుకుంటేనే పూర్తివేతనం

ఉక్కు యాజమాన్య ప్రకటనపై మండిపడుతున్న కార్మిక సంఘాలు

ఉక్కునగరం: విశాఖ ఉక్కు కర్మాగారంలో లక్ష్యాలు చేరుకుంటేనే పూర్తి వేతనం చెల్లించడం జరుగుతుందని శనివారం ఉక్కు యాజమాన్యం ఉత్తర్వులు జారీచేయడం సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. సెప్టెంబరు 2025 వరకూ ఉద్యోగులకు పూర్తివేతనం చెల్లించడం జరిగిందని.. నవంబరు నుంచి లక్ష్యాలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వటం జరుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొనడం ఇప్పుడు విమర్శలకు దారితీస్తోంది. సింటర్‌ప్లాంటు రోజుకు 24000 టన్నుల సింటర్, బ్లాస్ట్ ఫర్నేస్ రోజుకు 19000 టన్నుల హాట్ మెటల్, ఎస్ఎంఎస్ రోజుకు 125 హీట్లు, కోకోవెన్ రోజుకు 370 పుష్షింగ్స్, రోలింగ్ మిల్స్ 13,500 టన్నులు రెడీ ప్రొడక్ట్స్, మార్కెటింగ్ వారికి రోజుకు 15,000 టన్నుల అమ్మకాలు నిర్దేశిస్తూ ఉత్తర్వులు వచ్చాయి. దీనిపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. ఉద్యోగులపై యాజమాన్యం చేస్తున్న దాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చాయి. తక్షణం ఈ ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎయిర్ కార్గో సేవలు పునఃప్రారంభం

కార్గో సేవల ప్రారంభోత్సవంలో ఏజెన్సీ ప్రతినిధులు

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి రామ్మోహన్‌నాయుడు ఆదేశాల మేరకు విశాఖపట్నం విమానాశ్రయంలో అంతర్జాతీయ కార్గో సేవలను స్థానిక పాత టెర్మినల్ భవనంలో శనివారం పునఃప్రారంభించారు. పారిశ్రామిక హబ్‌గా పేరొందిన విశాఖ నుంచి భారీగా ఎగుమతులు, దిగుమతులు జరిగేవి. కొవిడ్ సమయం నుంచి కార్గో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. తిరిగి ఈనెల 17 నుంచి కార్గో సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలు పునఃప్రారంభంపై స్థానిక ఎయిర్‌పోర్టు అడ్వైజర్ కమిటీ సభ్యుడు ఒ.నరేశ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ శ్రీభరత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

EENADU Classifieds

TO LET

COMMERCIAL

DWARAKANAGAR

2800Sft Commercial Space 2nd Flr Pavan Towers Road Facing Opp: Budhil Park Hotel Dwarakanagar. ✆ 9440305360.

GAJUWAKA

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

Rent:Shop 1300 sft, G/F. Sriharipuram on 100ft road, opp.Yarada Park for show-rooms, service centre. ✆ 9246618518, 9246661818

KURMANNAPALEM

Commercial 2 Floors G+1 2200 Sft. Each For Rent Near Dama Convention Phase-7, VUDA Colony, Kurmannapalem. ✆ 7702232229.

MADHURAWADA

TO-LET COMMERCIAL BUILDING

Banks or Clinics or School any Purpose Ready to Occupy 3 Road Corner. Commercial Purpose. P.M.Palem Last Bus Stop. Sai Priya Double Road

Con: 7569615383 9848147534

2600Sft- 8Rooms 2Flr. (Lift) individual/ Total Office/ Clinic/ Beauty Spas/ Any Comml. Madhurawada ✆ 9393101741, 9393923672.

3200 sft commercial space for rent in Ground & 1st floor in prime locality near NH16 Highway of P M Palem 80 feet road with lift and parking. Preferred for Office or Corporates Call or msg: 9059209162

RLY. NEW COLONY

Commercial Space for Rent/Sale 2000Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

GENERAL

Gopalapatnam, Ground Floor, Mainroad, 2000 Sft commercial space for Long Lease, Contact: 9948705849.

A Budget Economy Lodge (Dabagardens) (* 4.2 Rated) in full running condition for lease C: 8897955558, 9652222447.

Navaratna Trade Centre 1589 Sft. Commercial Shop for Rent Shop No.11, Beside Hotel Meghalaya, VSP. Contact: 9182418680.

42000 Sq.Ft Godown available for Rent in Telaprolu, 10kms from Vijayawada Airport Rs: 12 Per Sq.Ft. ✆ 63013 39091.

Commercial Space Ramanagar, Vizag Main Rd, beside Care Hospital. Each Shop 800, 500 Sft. Clinic, Retail Shops & Restaurant. 9963906847, 7093206706

Office Space available for IT, Shipping Companies at Beach Road. Contact: 9848640500.

COMMERCIAL SPACES RENT
IT & ITES, Ultra Dimensions Pvt.Ltd, Each Floor 11000 Sft, 2 & 3 Floor, Plot No. 28 & 3, IT-Gambheeram, IT SEZ, Backside of Tek Wissen Software, Anandapuram
Each Floor 3000 Sft, 1st Floor & 3rd Floor, Vandana Plaza, Main Road, Opp: Gurudwar Bus Stop, Visakhapatnam
3rd Floor, APIIC, Fakirtakya Village, Apparel Export Park, Gajuwaka,
90109 92666 89779 99159

SECOND SALE

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

మిదున్ ఏజెన్సీ కొనబడును. పాత A/Cలు, సెంట్రల్ A/Cలు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్ మెషిన్స్, ఫర్నిచర్, ఆన్‌లైన్ UPSలు కొనబడును. ✆ 6309745364

JOBS

Wanted Graduates any Degree (Freshers) Female Receptionists & Van Drivers, Helpers Commeunityy Pvt. Ltd. ✆6304125392.

Wanted Staff: Front Office Manager, AC Mechanic, Electrician, Hotel Dwaraka Inn Railway Stn Rd Vsp. ✆ 9866302422

Wanted Technicians Electrical Plumbers & Delivery Boys for Handyman App attractive Salary + Incentive. ✆ 7989328864.

Wanted Wash Care Laundry & Dry Cleaning Pickup, Delivery, Marketing Boys, Muralinagar. ✆ 9494563814.

Civil CAD, Excel & Sketchup experienced Female Staff for Naqsha Interiors @ Vizag. Salary + PF. Ph: 8096910470 (Mr. Sheriff).

Design Engg & CAD Engg Req. Vizag Office 2 to 5 Yrs. Exp. (Diploma / B.Tech/ ITI) In Storm / Water / Sewerage Con : 9908176066.

Wanted Tata ACE Drivers & Heavy Vehicle Drivers for International Couriers @ Dwarakanagar. Ph: 9966052040

Wanted ITI (Electrical)Walk-in 17 NOV @ 10am to 7pm Contact : 0891-2794362, 2745335.

Wanted Marketing Executive (Male) for Outdoor Advertising Agency. Contact: 8500002116.

A well Established Organization Required the below Positions in Visakhapatnam Branch. (1) Manager / Manager trainees-5 Posts. (2) Pro's-3 Posts. (3) Backend Managers - 1 Posts. (4) Office Incharges-3 Posts. Eligibility : Working / Retired in Any Dept form any sector. Package : 50,000/- to 1,10,000/- per Month (Negotiable). The above Posts & Packages decide at the Time of Interview with your Previous Experience. Interview on 16-11-2025. ✆ 9573222999/ 6305090508.

Manager with 2-3 Yrs. Exp. in Hotel Industry @ Atchutapuram. Salary 15K to 20K. Food and Accommodation Free. 7702565000.

Wanted Indly CCTV Technicians (Min. 2 Yrs. Exp.), Female Telecallers (2 Yrs. Exp.) Sal+Incentive. ✆ 8985431644.

1.Duty Doctors- 2Nos, Exp-2 to 3Yrs 2.Nursing: GNM, BSC Nursing exp 2 to 3Yrs 3.Marketing Executives: 5Yrs 4.Pharmacist: 2 Nos 3Yrs 5.Billing Executive: 1No 3Yrs DOI: 18 & 19 Nov 25. Contact: 8374188974. VINS Multi Specialty Hospital

MVS Shrishty RMC Pendurti Marketing & Sales Opening (Any Degree) Timming- 9am- 6pm send your resume or Ph: 9956713789

We Want Talented & Passionate Individuals to join us: Models for Catalog Shoots Content Creators - Women's Designer wear Part Time & Full Time Roles. Cont : (Whats app): 6300427695.

Urgent Requirement QC In-Charge, QC Technicians, Operations Manager, Site Supervisors for concrete Batching Units in Amaravati. Coordinate with MNC Clients for Prestigious projects.Sal: Industry Standards Q:Graduation, Diploma in Civil. ✆ 91601 10560.

Security Guards- Must 10th Class Heavy Mechanical Foreman/ Supervisor with 10 Years Experience. Cont: 7036636670.

We are looking for an Account Assistant who has Solid Accounting Knoweldge and hands-on experience managing E-Commerce and Manufacturing Operations. ✆ 9959911173, 8008674318.

WANTED PRINCIPAL IDPS Defence Academy, Bapatla. Must have Defence Academy Experience Fluent in English & Telugu, Strong Knowledge of NDA, Indian Airforce, Navy & Army. ✆ 96033 10994.

Earn Extra Income Part/Full Time Looking For Young & Dynamic People.Contact. 81062 82856.

Vidya Vikas Jr. College Gajuwaka Wanted Marketing Agents and Telecallers Contact: 9912120699, 8884992255.

WANTED
SALES EXECUTIVES
FOR A TECHNOLOGY PRODUCTS DISTRIBUTOR.
Any Graduate with 0-2 yrs Exp.
Contact us on the below for Interview
LAPIS TECHNOLOGIES
LALITHA NAGAR, VIZAG
vsp@lapistechnologies.in
7075766469, 7075766465

WANTED
Jr. Recruiter / Documentation Work - Female Only
Bank based Company
Offering Part Time / Full Time Employments. Age: above 30yrs.
Qlf: 10th / Inter / Any Degree
Salary : 30k to 50k.
Job Location: Vizag.
Kalyani, Nr NAD Kotha Road, Vizag.
Contact HR between 10am to 7pm
83096 55089 / 77803 59852

WANTED
Graphic Designer
Aaya (female)
Office Boy
Hostel Wardens (M&F)
VINEX
1st lane,Dwarakanagar,Vizag
9494153431,9848053431

WANTED Faculty
Computer Science
Data Science
Political Science
Geography
History
Economics
Sociology
VINEX DEGREE COLLEGE
1st lane,Dwarakanagar,Vizag
9494153431,9848053431

WANTED
Novus Constructions, is looking for
CHANNEL PARTNERS
to market a ready to occupy Gated community apartments project in Gajuwaka
Attractive Commissions
Ph:92466 44 336

WALK IN INTERVIEW
ORA MOTORS PVT LTD
2 Wheeler BM (M) TL (M) and Sales Exectivees (M) Front Ofc (F)
Location: Vizag
Qly : 10th and Above, Exp: 1yr
Age: 18 to 45.
INTERVIEW DATE:
17.11.2025, 9 AM to 4 PM
Location: Vizag City, GWK, MDW, Siripuram, Visakhapatnam.
Ph: 9281043702

WANTED
❖ OFFICE ASSISTANT (Female) With Computer Knowledge
❖ MARKETING EXECUTIVES (Male /Female) with 2 wheeler.
walk in 9 am to12 noon
N & N INTERIORS
Opp. HDFC BANK, Seethammadhara
✆ 9333333435

WANTED
Sales Manager (M/F)
For Industrial Products
Communication Skills, English, Telugu & Hindi
Email ID: jayshriramenterprises5@gmail.com
Jayshriram Enterprises
5th Line, Dwaraka Nagar, VISAKHAPATNAM
Mob:7382094570, 9849292691

* RECEPTIONIST
* SUPERVISOR
* ACCOUNTANT
2 Years Experience must in Hotel / Hospitality Line
Mr. Raju
DABAGARDENS, Near Jyothi Theater, Vsp
Call: 89892 79393

WANTED
experienced
* Accountant knowing tally.
* Manager
* Liaison
Contact with bio on Monday Nov. 17th at 11.30 am.
ISKCON, President, Sagar Nagar, Vizag.

WANTED
* OFFICE ASST.
Full Computer Knowledge with TALLY, min. 2 yrs Exp.
Salary:-15000/-
* DESIGNER
Photoshop & Coraldraw with min. 2 yrs Exp.
Salary:-18000/-
ELITE SIGN MAKERS
SEETHAMMAPETA, VSP-16
9848193924
thrinadharaoelite@gmail.com

WANTED IMMEDIATELY
1. BUSINESS DEVELOPMENT EXECUTIVE with 2-5 yrs. experience
2. ADMIN MANAGER with 5-10 yrs. experience
Eligibility: Any Graduate Preferably BBA/MBA
Languages: English, Telugu, Hindi
Salary: 20K-30K + incentives
NIFS, Dwaraka Nagar
Send your resumes to: ceo@nifsindia.com
www.nifsindia.net

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైప్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

పద్మనాభం, విజయనగరం దగ్గర కంపెనీ కోసం Male మెకానిక్, ఎలక్ట్రికల్ డిప్లమో హోల్డర్స్ కావలెను.SunRay Root Farms ✆ 7386268626.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (M/F) వయస్సు: 30 సం॥లు పైబడినవారు. తెలుగు, హిందీ, ఇంగ్లీషు మాట్లాడేవారు కావలెను. 9246234599.

వైజాగ్‌లో ఇంటి పని, వంట పని చేయుటకు ఆడమనిషి కావలెను. జీతం 30 వేలు. సెల్ 9966622394.

ఇంట్లో అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 25 సం.లోపు పనిమనిషి కావలెను. టైమింగ్స్: ఉ.10:00- సా: 6:30. ఫోన్: 8977574803

అరకు వ్యాలీలో రిసార్ట్/ రెస్టారెంట్ కి సౌత్ ఇండియన్ బ్రేక్ ఫాస్ట్/ బిర్యానీ/ పలావ్ చేసే వంటమనుషులు, వెయిటర్స్, బిల్లింగ్ స్టాఫ్ కావలెను. ఫోన్: 9440346269

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైప్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆8919123403.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ప్రారంభించబోవు M.V.P కాలనీ ఆఫీసు కొరకు టీం లీడర్లు మరియు మేనేజర్లు కావలెను. ✆ 9701598389.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను బో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

విశాఖపట్నం డిపోలో మెకానిక్స్‌గా పనిచేయుటకు ఐటిఐ చదివి 1,2 సం॥ అనుభవంగల అభ్యర్థులు కావలెను. 15000/- జీతం PF, ESI. ✆ 98480 78290.

ఆయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: 20,000 to 25,000 + ఇన్సెంటివ్, నో టార్గెట్స్, 2 వీలర్ మస్ట్. ✆ 70932 67891.

మద్దిలపాలెం శ్రీవెంకటేశ్వరస్వామి గుడిలోకి అర్చకులు & కేబుల్ TV కలెక్షన్స్ చేయుటకు బాయ్స్, గర్ల్స్ కావలెను. 9948196818, 8106383880.

శ్రీమంతుల ఇంటిలో ఉండి వృద్ధులకు సేవ చేయటానికి ఆయాలు కావలెను. భోజన, వసతులు ఉచితం. నెలకు 15,000/- జీతం, వైజాగ్, మధురవాడ. సంప్ర॥ 8125781794.

వర్క్‌షాపులో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం: నెలకు 8 వేలు. శ్రీనగర్ గాజువాకలో ఉన్నవారు మాత్రమే ఫోన్ చేయగలరు. Ph: 6303404240.

షాపులో మేల్ కంప్యూటర్ ఆపరేటర్ (M.S. ఆఫీస్ మరియు ఇంగ్లీష్ మస్ట్) మరియు స్టాఫ్ కావలెను. శర్మ స్పోర్ట్స్, డాబాగార్డెన్స్, వైజాగ్. Ph: 8499883388.

ప్రముఖ FMCG మసాలా ప్యాకింగ్ కంపెనీలో విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం ఏరియాలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & సేల్స్ ఆఫీసర్స్ కావలెను. ✆ 7569923461 / 7749730905.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

నేహ కిచెన్ కూర్మన్నపాలెంలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & బాయ్స్, కెప్టెన్స్ మరియు స్టీవార్డ్స్ వెంటనే కావలెను. కాంటాక్ట్: 9133393940, 9703088788.

హైదరాబాద్‌లో ఇంట్లో 3 సం॥ పాపని చూసుకొనుటకు ఆడ పని మనిషి కావలెను. సంప్ర॥ 7989544021, 9490682727.

MS ఆఫీస్, ఎక్సెల్, అకౌంట్స్ నాలెడ్జ్, ఇంగ్లీషు, హిందీలపై పట్టుకలిగిన స్టాఫ్ కావలెను. జీతం॥ 20-25K. సంప్రదించండి 9848187046.

Boys Hostel చూసుకొనుటకు లేడీ గుమస్తా కావలెను. At MVP Colony, Vizag. ✆ 9989054499.

లోన్ మేళా: ఇంటి స్థలం ఇంటిపై లోన్స్ టేక్ ఓవర్ & టాపప్ లోన్స్, బిల్డర్స్ సైట్ కొనడానికి/ కట్టడానికి లోన్స్ చేయించబడును. పార్ట్‌టైం జాబ్స్: వర్క్‌ఫ్రం హోమ్ కలవు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అకౌంటెంట్స్ కావలెను. ✆ 9133036645.

కాపులుప్పాడ మధురవాడ నందలి ప్రభుత్వ సంస్థ నందు స్పోర్ట్స్ డైటీషియన్, న్యూట్రిషన్‌గా పనిచేయుటకు 5 సంవత్సరాల అనుభవం కలిగినవారు కావలెను. సంప్రదించవలసినవారు ✆ 9121100112, 9121100282.

డాబా గార్డెన్స్‌లో పనిచేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలీ కావలెను. భర్తవాచ్‌మెన్ గా,వయస్సు:35-45సం॥లోపు త్రాగుడు అలవాటు ఉండకూడదు. జీతం : 10వేలు+ ఇల్లు+ కరెంట్ ఫ్రీ 9440061147

ప్రముఖ కొరియర్ ఆఫీసులో పనిచేయడానికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన పికప్ & డెలివరీ బాయ్స్ కావలెను. Ph: 88979 55852

MNC లైఫ్ ఇన్సూరెన్స్‌కు Managers కావలెను. M/F, Rtd, Bankers, CA, Doctors, M/F Agents F/P, Sly+Inc. ✆ 9391565225.

అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ సేల్ చేయుటకు డిజిటల్ మార్కెటింగ్ అనుభవం గలవారు (M/F) టెలికాలర్ కావలెను. ఫోన్ : 7075566399

కార్ లోన్స్‌లో పనిచేయడానికి అనుభవంగల లేడీ టెలికాలర్స్ కావలెను, అరుణోదయ అసోసియేట్స్, ఇంటర్/ డిగ్రీ. 9 వేలు+ కమీషన్, రామా టాకీస్. 8919989934

రాజమండ్రి దగ్గర రావులపాలెంలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ఆఫీస్‌లో పనిచేయుటకు లేడీ హెల్పర్ పోస్టులు 5 కలవు. బాదరబందీలేని 40 సం॥ స్త్రీలు కావలెను. జీతం వసతితో ✆ 98669 13553

రోడ్‌పనిమీద అనుభవంకల్గిన డిప్లమో సివిల్ ఇంజినీర్స్ 2, సూపర్‌వైజర్స్ 2 కావలెను. 2 వీలర్ తప్పనిసరి. మంచి జీతం. 9848134590, 9848190945

DCB బ్యాంకులో పని చేయుటకు స్త్రీ టెలికాలర్స్ ప్రోసెసింగ్ మేనేజర్స్ కావలెను. జీ॥ 10 వేలు నుండి 15 వేలు. అర్హత ఏదైనా డిగ్రీ. సెల్ 9985851441.

బ్యాంకింగ్, ఫార్మా కంపెనీ, సాఫ్ట్‌వేర్, జ్యూయలరీ షోరూం, షాపింగ్‌మాల్స్, హాస్పిటల్స్, గోల్డ్ లోన్ కంపెనీస్ స్టాఫ్ కావలెను. జీ: 15K to 40K Q: 10th to డిగ్రీ, బీటెక్, డిప్లొమా, MBA ✆ 8179805919.

FMCG ప్రొడక్ట్స్‌మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల యువకులు కావలెను. గోపాలపట్నం, పెందుర్తి వారికి ప్రాధాన్యత. టూ వీలర్ మస్ట్. జీ:20,000/- +పెట్రోల్ అలవెన్స్. బాలాజీ ఏజెన్సీస్, పెందుర్తి ✆ 6302199981

మేనేజర్లు, వార్డెన్లు, వంటవారు, డాక్టర్లు, నర్సులు, సూపర్వైజర్లు కావలెను. హోటల్/ హాస్పిటల్/ హాస్టల్ /మెస్ అనుభవం ఉన్నవారికి రూం + మీల్స్ ఫ్రీ గోల్డెన్ ఆశ్రమం మారికవలస, Hyd: 9248445592

DTP ఆపరేటర్స్ కావలెను. పేజ్‌మేకర్, ఫోటోషాప్‌లో అనుభవం కలిగి, ప్రింటింగ్ ప్రెస్‌లో. Q:డిగ్రీ, ఇంగ్లీష్ టైపింగ్ వచ్చి. 9390726345, 7799888956.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, హ్యాడ్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

ఆడ వంటమనిషి లాసన్స్‌బే కాలనీ గల ఇంటిలో పనిచేయుటకు కావలెను. చినవాల్తేరు, పెద్దవాల్తేరు, MVP పరిసరప్రాంతంవారు, జీ॥15,000/- 9603279985, 9704476856.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

మహాకేర్ ఫార్మా ప్రొడక్ట్స్ ప్రైలి॥ హోల్‌సేల్, సింహాచలంలో పనిచేయుటకు స్టాఫ్ (F) కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం కలవారికి ప్రాధాన్యత. 8886126813.

FACULTY/ TEACHERS

Wanted Exp. & Qulfd. Teacher 6th to 10th Physics. (Part/ Full Time) Salary: 20,000/- to 25,000/- Sri Krishna School, Maddilapalem. ✆ 8106321819.

Req. Receptionist Sal upto 15,000/- Asst. Teachers & Eve Tutors (5PM-8PM) Mother EM School, Town Kota Rd. 9063628999, 7396382603

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

Wanted Experienced & Trained Lady Teachers to Teach Physics & Maths for MID & High School. Candidates who have studied in English Medium Schools only. Need to appply. Olivet School, VSP. Ph: 0891-2569859, 9848498510.

స్కూల్ స్థాపించాలని ఆశయం ఉన్న 25-45సం॥ ఉత్తమ ఉపాధ్యాయులకు స్కూల్లో పర్కింగ్ పార్ట్‌నర్‌షిప్ ఇవ్వబడును. నో ఇన్వెస్ట్‌మెంట్, నోరిస్క్, గాజువాక 8096767935

DRIVERS

Tata Ace డ్రైవర్స్:- ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల డ్రైవర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9133665544.

ACCOUNTING

Wanted Accountant Experience in Tally Prime, Excel & Typing Skills & Female Office Staff with Good English, Aaron Tech VSKP. ✆ 8886655592/ 38.

Wanted Accounts Assistant (M), Qualification B.Com & Tally & Excel Experience: 0-1 Year. Cont: 8341919183.

Wanted Asst. Accountants (Male). Qlf: B.Com, Good Knowledge in Tally &GST. Working in Visakhapatnam Town.9848521547, 8533899670

మీరు డిగ్రీ చదువుకున్నారా? అకౌంటింగ్‌గా ఉద్యోగం చేయాలనుకుంటున్నారా? అయితే అకౌంటెంట్ ఉద్యోగంలో చేయవలసిన పనులను నేర్చుకోండి. ✆ 9292959527

MEDICAL

Opportunity For Young Doctor's Preferably Couple at Successfully Running 15 Yrs Old Hospital With Residence Facility in Gajuwaka, VSP. on Salary or Revenue Sharing Basis Call or WhatsApp ✆ 7288851780.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ ఆఫీసర్స్ కావలెను. (Male/ Female గాజువాక & వైజాగ్ సిటీ) మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 9396333199.

TOURS AND TRAVELS

95 దివ్యదేశములు గంగాసాగర్ కామాఖ్య పంచద్వారకలు, కాశీ నేపాల్ ముక్తినాథ్ సంపూర్ణ యాత్ర రామేశ్వరం కర్ణాటక సాయిచరణ్ ట్రావెల్స్. ✆ 93983 36779.

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: గోపికల గోవ్రిస్, అక్కా కాదరా శివ, సీతా ప్రయాణం కృష్ణతో, లవ్ ఓటీపీ, మా ఊరి వెంకన్న ఆడి 2: ది గర్ల్ ఫ్రెండ్, సంతాన ప్రాప్తిరస్తు ఆడి 3: కాంత, ఆడి 4: శివ, రోలుగుంట సూరి, జిగిరిస్ బంగార్రాజు: ది వెడ్డింగ్‌షో రాజు: జిగిరి చోడవరం: శ్రీసాయిలక్ష్మి: కాంత సాయిలక్ష్మి: శివ, పూర్ణ: జటాధర

రేపటి నుంచి ఆధార్ శిబిరాలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలో ఈనెల 17 నుంచి 26 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు జరుగుతాయి. 17, 18 తేదీల్లో బొడ్డపాలెం, దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, 19న కలిగొట్ల, వాలాబు, 20న వాలాబు, కొత్తపెంట, 21న కాశీపురం, బి.కింతాడ, 22న నాగయ్యపేట, బి.కింతాడ పాఠశాలల్లో ఈ క్యాంపులు జరుగుతాయని అధికారులు తెలిపారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్థల పరిశీలనలో ఎంపీడీవో అప్పారావు

క్రీడాకారులకు ప్రోత్సాహం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగులలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో కేంతి అప్పారావు తెలిపారు. స్థానిక పార్థసారథి ఆలయం వద్ద వాలీబాల్ కోర్టు ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని శనివారం పరిశీలించారు. త్వరితగతిన దీన్ని అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ సత్యనారాయణ

పల్లె పాలన.. ప్రగతికి సాన

జిల్లాలో 13 స్పెషల్ గ్రేడ్ పంచాయతీలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

పల్లె పాలన ప్రగతి బాట పట్టనుంది. కూటమి ప్రభుత్వం పంచాయతీల వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది. గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. పాలన పరంగా తేలి గ్రామాల అభివృద్ధికి తోడు ఉద్యోగుల పదోన్నతులు, ఖాళీల భర్తీకి మార్గం సుగమం కానుంది. ఇప్పటికే స్పెషల్ గ్రేడ్ పంచాయతీలు ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. త్వరలోనే కొత్త గ్రామ పంచాయతీ వ్యవస్థ పాలన అందుబాటులోకి రానుంది.

ప్రభుత్వం క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి స్వతంత్ర పాలన యూనిట్లుగా పంచాయతీలను ప్రకటించింది. రూర్బన్ పంచాయతీ (స్పెషల్ గ్రేడ్) అలాగే గ్రేడ్ 1, 2, 3 ఇలా నాలుగు విభాగాల ఈ వ్యవస్థ పని చేయనుంది. ఇప్పటికే ఈ గ్రేడులను సూత్రప్రాయంగా ప్రకటించింది. మరింత పరిశీలన అనంతరం ఆ తర్వాత అలాగే కొనసాగుతుంది లేదా కొద్దిగా మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది.

జిల్లాలో ప్రస్తుతం 646 గ్రామాలు ఉన్నాయి. వీటిలో గ్రేడ్-1 (48), గ్రేడ్-2 (39), గ్రేడ్-3 (111), గ్రేడ్-4 (327) చొప్పున ఉన్నాయి. ఇవి ఇప్పుడు నూతన సంస్కరణల్లో భాగంగా రూర్బన్ పంచాయతీలు 13, గ్రేడ్1 - 114, గ్రేడ్2- 162, గ్రేడ్3- 357 చొప్పున ప్రాథమికంగా విభజించారు.

స్పెషల్ గ్రేడ్ కు ఎంపికైన పాయకరావుపేట

పది వేల జనాభా, రూ.కోటి ఆదాయం పైగా ఉన్నవన్నీ స్పెషల్ గ్రేడ్‌గా ఎంపికవుతున్నాయి. నాలుగు వేల నుంచి ఆయిదు వేల జనాభా, రూ.50 లక్షల నుంచి రూ.కోటి ఆదాయం కలిగినవి గ్రేడ్- 1, రెండు నుంచి నాలుగు వేల జనాభా ఉన్నవి గ్రేడ్-2, అలాగే రెండు వేలు లోపు జనాభాతో గ్రేడ్-3 పంచాయతీలు కొత్తగా ఏర్పాటయ్యాయి.

రూర్బన్‌గా పేర్కొంటున్న స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా జిల్లాలో పాయకరావుపేట, చోడవరం, మాడుగుల, పరవాడ, తుమ్మపాల, కొత్తూరు, కశింకోట, మాకవరపాలెం, సబ్బవరం, అచ్యుతాపురం, వేములపూడి, నక్కపల్లి, కోటవురట్ల ప్రాథమికంగా నిర్ణయమయ్యాయి.

కొత్త విధానంలో కార్యదర్శులకు పదోన్నతి కల్పించడం, ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోనున్నారు. ఇక ఎండీలు పంచాయతీల అభివృద్ధి అదికా రులుగా నియమితులవుతారు. మున్సిపాలిటీ తరహాలోనే గ్రామాల్లో టౌన్ ప్లానింగ్ అండ్ కంట్రీ విధానంతో ఇళ్ల ప్లాన్‌లకు అనుమతులు మంజూరవుతాయి. ఈ సంస్కరణలతో పంచాయతీలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజమే ఆశయం

పోలీసు అధికారులతో కలిసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న విజయ్

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: డ్రగ్స్ రహిత సమాజమే కూటమి ప్రభుత్వ ఆశయమని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోలీసు శాఖ నిర్వహిస్తున్న అభ్యుదయ సైకిల్‌యాత్ర శనివారం నర్సీపట్నం అబీద్‌కూడలి నుంచి చెట్టుపల్లి వరకు సాగి వెలం కాయలపాలెం వద్ద అనకాపల్లి పోలీసు సబ్ డివిజన్‌లోకి ప్రవేశించింది. అబీడ్‌కూడలిలో ఏర్పాటైన సభలో పోలీసు అధికారులతో కలిసి విద్యార్థుల చేత విజయ్ ప్రతిజ్ఞ చేయించి మత్తు పదార్థాల వద్దు అని చెప్పండి అని కోరారు. నిరుద్యోగ యువత పోలీసు ఉద్యోగాలకు ఎంపికయ్యేలా శారీరక దృఢత్వ, నమూనా రాత పరీక్షలు నిర్వహించాలని యోచిస్తున్నామని తెలిపారు. ఇందుకు అవసరమైన నిపుణులను కేటాయించాలని పోలీసు అధికారులను కోరారు. సైకిల్ ర్యాలీని జిల్లా అదనపు ఎస్పీ దేవప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు గోవిందరావు, రేవతమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర, జనసేన నాయకుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పిస్తూ కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రోలుగుంట, బోగాపురం, కొత్తకోట ప్రధాన రహదారిలో విద్యార్థులు మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలను వివరిస్తు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోటలో ఆదివారం డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమంలో భాగంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు సీఐ కోటేశ్వరరావు చెప్పారు. డి.ఐ.జి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ యాత్ర ఆదివారం ఉదయం 8 గంటలకు కొత్తకోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకుంటుందన్నారు. అనంతరం రావికమతం, బుచ్చెయ్యపేట మీదుగా చోడవరం వెళ్తుందని చెప్పారు.

రోలుగుంటలో విద్యార్థుల ర్యాలీ

వ్యసనాలతో జీవితాలు నాశనం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి మంచి నడవడికతో ముందుకు సాగాలని ఎస్సై వి.సత్యనారాయణ పేర్కొన్నారు. తెనుగుపూడి డా.బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల విద్యాలయ విద్యార్థులతో శనివారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. వ్యసనాలతో జీవితాలు నాశనమవుతాయని చెప్పారు. అందరిలో మంచిపేరు తెచ్చుకోవాలంటే సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ర్యాగింగ్ వంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

దాత చొరవతో సమకూరిన ఫర్నిచర్

నాతవరం, న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీ డైరెక్టర్, తెదేపా నాయకుడు వెలగా కృష్ణారావు చొరవతో ఇక్కడి కస్తూర్బా విద్యాలయంలో బాలికలకు బల్లలు సమకూరాయి. ఆరు నెలల క్రితం శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు ఇక్కడికి వచ్చినప్పుడు బాలికలు తమకు తరగతి గదుల్లో బల్లలు లేక ఇబ్బంది పడుతున్నట్టు చెప్పారు. ఆయన స్పందించి వీటిని సమకూర్చే బాధ్యతను మార్కెట్ కమిటీ డైరెక్టరు వెలగా కృష్ణారావుకు అప్పగించారు. ఆయన రూ.ఆరు లక్షల వ్యయంతో 40 బల్లలు అందించారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన సేవలందించారని కృష్ణారావును ఉపాధ్యాయులు అభినందించారు.

దాత సమకూర్చిన బల్లలపై విద్యార్థినులు

మార్కెట్ కమిటీ ఆదాయం పెంపునకు ప్రణాళిక

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదాయం పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని సభ్యులు తీర్మానించారు. అన్నవరంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం ఛైర్మన్ అల్లం మాధవి అధ్యక్షతన డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ కార్యకలాపాలను సమీక్షించారు. యార్డులో ఉన్న గోదామును అద్దెకివ్వాలని నిర్ణయించారు. కమిటీ గౌరవాధ్యక్షుడు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు హాజరై పలు సూచనలు చేశారు. ఆవరణలో మొక్కలను నాటారు. ఉపాధ్యక్షుడు గొర్లె సాంబశివరావు, కార్యదర్శి రాంబాబు, డైరెక్టర్లు, భాజపా నియోజకవర్గ సమన్వయకర్త కందర్ప రమణమూర్తి, జనసేన నాయకుడు అల్లం రామ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఛైర్మన్ మాధవి

పాపికొండలకు పెరిగిన పర్యాటకులు

దేవీపట్నం: పాపికొండల అందాలను తిలకించడానికి వచ్చే పర్యాటకులు సంఖ్య పెరిగింది. గండిపోశమ్మ రేవు నుంచి శనివారం 248 మంది విహారయాత్రకు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు.

ప్రమాదం సుమా!

చీడికాడ మండలం కోనాం- బీఎన్ రోడ్డులోని అప్పలరాజుపురం వద్ద తారురోడ్డు ప్రమాదకరంగా ఉంది. రహదారి పక్కన ఉన్న సచివాలయం ఎదుట మైదానాన్ని సిమెంటుతో చదును చేశారు. తారు రోడ్డు అంచు వరకు ఎత్తుగా సిమెంటుతో దీన్ని నిర్మించారు. దీంతో వర్షాలకు బురద కొట్టుకొచ్చింది. కొద్దిరోజులుగా రోడ్డుపై బురద నీరు ఉండటంతో వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. – చీడికాడ, న్యూస్‌టుడే

పొగతో ఉక్కిరిబిక్కిరి

తురువోలు గ్రామంలో సేకరించిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తరలించి చీడికాడ రోడ్డులోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల సమీపంలో వేస్తున్నారు. కుప్పలుగా పోసిన వ్యర్థాలను కాల్చడంతో అంగన్‌వాడీ, పాఠశాలలో పిల్లలు పొగతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. అయినా.. పంచాయతీ పాలకులు, అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ వ్యర్థాలు వేయకుండా చూడాలని కోరుతున్నారు. – చీడికాడ, న్యూస్‌టుడే

నిరుపయోగంగా ట్యాంక్

జమ్మాదేవిపేట గ్రామంలోని మినీ వాటర్ ట్యాంక్‌ను గత కొద్ది సంవత్సరాలుగా నిరుపయోగంగా వదిలేశారు. కుళాయిలు పాడైపోయాయి. ట్యాంకు చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. – మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే

అధ్వానంగా కుళాయిలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సాగరంకాలనీలో పలు కుళాయిలు చెడిపోవడంతో నెలలుగా స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కుళాయి ట్యాప్ లేక ప్లాస్టిక్ పైపు తగిలించి నీరు వాడుకొని, దాన్ని మళ్లీ ముడివేసి వదిలేస్తున్నారు. దీంతో నీరు సరిపోక మిగతావారు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని పట్టించుకోకుండా వదిలేస్తున్న అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే మరమ్మతులు చేసి శుద్ధమైన నీరందించాలని డిమాండ్ చేశారు.

చోడవరం, న్యూస్‌టుడే: ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి రోగులకు ఆహ్లాదకర వాతావరణం కలిగించాలని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు సూచించారు. శనివారం చోడవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టారు. ఆసుపత్రి పరిసరాలను పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి చేపట్టారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచి బండి నూకాలమ్మ, వైద్యాధికారి దినేష్, కె.శ్రీనువాసు, కమిటీ సభ్యులు పప్పు శ్రీను, బొబ్బిలి ఈశ్వరరావు పాల్గొన్నారు.

స్వచ్ఛత బాధ్యత మనందరిది

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పౌరులను ఉద్దేశించి అన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సీపట్నం అబీద్‌కూడలిలో ఏర్పాటైన కార్యక్రమంలో ఆమె వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. డీఎస్పీ శ్రీనివాసరావు, కమిషనర్ సురేంద్ర, ప్రత్యేకాధికారి జయంతి, సీఐ రేవతమ్మ పాల్గొన్నారు.

▼ గొలుగొండ మోడల్ ప్రాథమిక పాఠశాల

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం

ఆవరణలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, పత్యేకాధికారి మూర్తి పాల్గొన్నారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లిలో జరిగిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో డీడీఓ మంజుల వాణి పాల్గొన్నారు. సంపద కేంద్రంతో పాటు పారిశుద్ధ్య పనుల్ని పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మరింత మెరుగుపర్చాలన్నారు. అందరితో ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచి సబ్బవరపు పెంటమ్మ, ఎంపీడీఓ సువర్ణరాజు, డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాదు, ఈఓ అనంత ఉమాదేవి, ఎంఈఓ ఉమ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: పరిశుభ్రత పాటించడమే ఆరోగ్యానికి మూల కారణమని మండల ప్రత్యేకాధికారిణి నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం రోలుగుంటలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆమె సందర్శించారు. తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించారు. ఎంపీడీఓ నాగేశ్వరరావుపాల్గొన్నారు.

చోడవరం ఆసుపత్రి ఆవరణ శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే రాజు

చోడవరం పట్టణం: ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రతిజ్ఞ చేశారు. అధ్యాపకులు అప్పలనాయుడు, నారాయణమూర్తి, మల్లిబాబు, మాల్యాద్రి, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయిస్తున్న పద్మావతి

పుస్తకంతో జీవితానికి వెలుగు

కె.కోటపాడు, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో జ్ఞాపకశక్తి పెరిగి.. జీవిత వికాసానికి దోహదపడుతుందని సర్పంచి దాడి ఎరుకునాయుడు అన్నారు. చౌడువాడ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన జరిగింది. గంథ పాలకురాలు పద్మావతి పాల్గొన్నారు. మాడుగుల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు.

మాకవరపాలెంలో పుస్తక ప్రదర్శన

నర్సీపట్నం అర్బన్, మాకవరపాలెం: నర్సీపట్నం గ్రంథాలయంలో శనివారం 30 మంది కొత్తగా సభ్యత్వాలు తీసుకున్నారు. విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి దమయంతి పర్యవేక్షించారు. గొలుగొండలో గ్రంథాలయ అధికారిణి వరలక్ష్మి ఆధ్వర్యాన చిన్నారులకు చిత్రలేఖన పోటీ నిర్వహించారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. మాకవరపాలెంలో విద్యార్థులు హాజరై పుస్తక పఠనం చేశారు. చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో చిత్రలేఖనం పోటీలు

రావికమతం, చోడవరం పట్టణం, రోలుగుంట: కొత్తకోటలో సభ్యత్వ నమోదు, పుస్తక ప్రదర్శన నిర్వహించారు. చోడవరంలో ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారిని జోగేశ్వరి ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. రోలుగుంటలో స్టార్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు టీవీ శేషగిరిరావు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి బాబూరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు

రావికమతం, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ వసతి గృహాల్లో పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణతో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నట్టు జిల్లా అధికారిణి కె.శ్రీదేవి చెప్పారు. రావికమతం బీసీ బాలికల వసతి గృహాన్ని శనివారం సాయంత్రం ఆమె సందర్శించారు. వసతి గృహంలో సౌకర్యాలు, పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ అందజేశామని, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. రోజూ మైక్రో టెస్ట్‌లు నిర్వహించి వెనుకబడిన వారిని కూడా ముందుకు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టినట్టు చెప్పారు. మెరుగైన ఫలితాలు సాధించడం కోసం వసతి గృహం వార్డెన్లతో పాటు తాను కూడా తనిఖీలు చేస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో 48 బీసీ వసతి గృహాలు ఉండగా వాటిలో 31 వసతి గృహాలకు మరమ్మతులు చేపట్టాల్సి ఉందన్నారు. వసతి గృహాల మరమ్మతులకు రూ.6.60 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. రావికమతం బీసీ బాలికల వసతి గృహం మరమ్మతులకు రూ.30 లక్షలు నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. వసతి గృహం మేట్రిన్ లలిత పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రత్యేక తరగతులు పరిశీలిస్తున్న శ్రీదేవి

వైభవంగా కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరుల కల్యాణం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: బంగారుమెట్ట శివాలయంలో శ్రీకాశీ అన్నపూర్ణవిశ్వేశ్వరస్వామి వార్షిక కల్యాణం శనివారం రాత్రి వైభవంగా జరిగింది. అధికసంఖ్యలో భక్తులు ఈ వేడుకను తిలకించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు.

మాడుగుల గ్రామీణం: జంపెన, మాడుగుల గ్రామాల్లో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. మాడుగులలో సీతారామస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు, సారె ఊరేగింపు, భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. జంపెనలో స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించి నదిలో నిమజ్జనం చేశారు.

చీడికాడ, న్యూస్‌టుడే: తురువోలు బంధల కల్లాలు ముత్యాలమ్మతల్లి గుడి వద్ద శనివారం అన్న సమారాధన నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని.. అన్న ప్రసాదం స్వీకరించారు. తురువోలుతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కె.కోటపాడు: ఎ.కోడూరు శివాలయం గర్భగుడిలో అభిషేకం చేయడానికి మూడు బిందెలు, మకరతోరణంలను కొత్తపెంటకు చెందిని రొంగలి మంగునాయుడు, గజపతినగరానికి చెందిన యర్రా జగ్గారావు వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులకు శనివారం వీటిని అందించారు.

బుచ్చెయ్యపేట: కార్తికమాసం శనివారం ఏకాదశి కావడంతో వడ్డాది వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. మధ్యాహ్నం వరకు కొండపైన భక్తుల రద్దీనెలకొంది. స్వామి కొండకి వెళ్లే మార్గంలో బుచ్చెయ్యపేటలో ఏర్పాటు చేసిన గరుత్మంతుని విగ్రహాన్ని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆవిష్కరించారు.

చౌడువాలో అయ్యప్ప పడిపూజ

బంగారుమెట్టలో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

చౌడువాడలో అయ్యప్ప పడిపూజ

కె.కోటపాడు, రావికమతం, న్యూస్‌టుడే: చౌడువాడ శివాలయం వద్ద అయ్యప్ప పడిపూజ శనివారం రాత్రి జరిగింది. పైడారావు, శరగడం భూలోకనాయుడు, దీవి దత్తు, కుంచా సత్యారావు, గురుస్వాములు పాల్గొన్నారు. శానాపతి అప్పారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజ జరిగింది. రావికమతం మండలం దొండపూడిలో శనివారం అయ్యప్ప భక్తులు పేటతుళ్లి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. గొండుపాలెం జ్ఞానానంద ఆశ్రమ ప్రాంగణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప పడిపూజ జరుగుతుందని గురుస్వామి వెంకటరమణమూర్తి తెలిపారు.

తాగునీటి సదుపాయం కల్పనకు సర్వే

రావికమతం, న్యూస్‌టుడే: గుడ్డిప శివారు గదబపాలెం గిరిజన గ్రామంలో తాగునీటి వసతి కల్పనకు గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులు శనివారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ఇటీవల ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు గుడ్డిప గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా తాగునీటి సమస్యను గిరిజనులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈమేరకు శనివారం జేఈ గదబపాలెం గ్రామానికి వెళ్లి ఇంటింటా సర్వే నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే రాజుకు నివేదిస్తామని జేఈ భగవంతరావు చెప్పారు. మాజీ సర్పంచి గల్లా సత్యారావు, మజ్జి అప్పారావు, పెద్దినాయుడు, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, గల్లా సామి, నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి తాగునీటి సరఫరాపై గ్రామస్థులతో చర్చిస్తున్న జేఈ

బిర్సా పోరాటం చిరస్మరణీయం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదివాసీ హక్కుల కోసం బిర్సా ముండా చేసిన పోరాటం చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం ఐదో షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి అన్నారు. మండలంలోని గొప్పూరులో బిర్సా ముండా 150వ జయంతిని శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. సర్పంచి సోలం రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె.భవాని తదితరులు పాల్గొన్నారు.

నాతవరం, న్యూస్‌టుడే: గిరిజన నేత, అభ్యుదయ వాది బిర్సా ముండా జయంతిని శనివారం రామన్నపాలెం, మాదవరం గ్రామాల్లో నిర్వహించారు. గిరిజన అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారని, ఆయన జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచి సోముల చిన తల్లి పేర్కొన్నారు. రామన్నపాలెంలో ఆటల పోటీలు నిర్వహించారు.

గొప్పూరులో బిర్సాముండాకు నివాళి అర్పిస్తున్న గిరిజనులు

సత్యసాయి సామూహిక వ్రతాలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా పెదనందిపల్లిలో రెండు రోజులుగా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన సత్యసాయి సేవా సమితి సహకారంతో రావాడ శశిభూషణరావు ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నారు. శనివారం సామూహిక సత్యసాయి వ్రతాలు జరిగాయి. సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కొరెడ్డి అప్పలనాయుడు, జోన్ ఇన్‌ఛార్జి రవిశంకర్, జయరెడ్డి రాము, సుదర్శన్ పాత్రో, పెంటారావు, సూరకాల, గోవింద పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక సత్యసాయిబాబా మందిరంలో బాబా శత జయంతి సందర్భంగా పేదలకు నిత్యావసర సరకులను సీఐ అప్పలరాజు శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులకు వైద్యాధికారి దినేష్‌కుమార్ పోషకాహారం అందజేశారు. బొడ్డు లోవరాజు, సత్యసాయి సేవాసమితి కన్వీనర్ శ్రీధర్ రాజు, పాల్గొన్నారు.

వాహనాలపై సత్యసాయి సూక్తుల ప్రచారం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సత్యసాయి సూక్తులతో కూడిన స్టిక్కర్లను వాహనాలపై అతికిస్తూ విస్తృత ప్రచారం కోసం సాయి భక్తులు కృషి చేస్తున్నారు. సమాజంలో ఆధ్యాత్మిక చింతన, పేదల పట్ల దయాగుణం, తోటి వారిని ఆదుకోవడం వంటి సత్ప్రవర్తనలను అందరిలో పెంపొందించేందుకు ఇవి దోహద పడతాయని భక్తులు తెలిపారు. సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా దీనిని చేపడుతున్నామని చెప్పారు. పట్టణంలోని ఆటోలు తదితర పలు వాహనాలకు వీటిని అతికించారు.

చోడవరంలో నిత్యావసరాలు అందిస్తున్న సీఐ అప్పలరాజు

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
కాంత
స్క్రీన్-2
ది గర్ల్‌ఫ్రెండ్

పౌరగ్రంథాలయంలో నేడు సాహిత్య సదస్సు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి సినీయేతర సాహిత్యం పేరిట ఆదివారం సాయంత్రం పౌరగ్రంథాలయంలో ప్రత్యేక సాహితీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విశాఖ రసజ్ఞ వేదిక అధ్యక్షులు డాక్టర్ గండికోట రమారామారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో చెరువాడ సత్యనారాయణ ప్రసంగిస్తారని, సాహితీ ప్రియులు హాజరుకావాలని కోరారు.

సీఎంను కలిసిన వీఎంఆర్డీఏ కమిషనర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల ఆయన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న తేజ్‌భరత్

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలంలోని బల్లిపాలెం-నారపాడు రహదారిపై గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. –మాడిశెట్టి శంకర్‌రావు, బల్లిపాలెం, ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. –పి.పద్మజ, ఎంపీడీవో, సబ్బవరం

?: సబ్బవరం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు వెళ్లే మార్గంలో వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి పాదచారులు, వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. –కె.రామచంద్రరావు, సబ్బవరం, ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. –వి.సూర్యకుమారి, ఎంపీపీ, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: శ్రీనివాసనగర్‌లోని ప్రధాన కాలువలు శుభ్రతకు నోచుకోలేదు. –రాజారావు, శ్రీనివాసనగర్, ✓: కాలువలను వెంటనే శుభ్రం చేయిస్తాం. –వెంకటస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 95వ వార్డు పరిధిలోని రత్నగిరినగర్‌లో 25/1/3 స్తంభానికి ఉన్న వీధిదీపం పది రోజులుగా వెలగక రాత్రివేళ కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. –డి.ఆనందరావు, రత్నగిరినగర్, ✓: మీ ప్రాంతంలో వెలగని వీధిదీపానికి త్వరలో మరమ్మతు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. –సోమేశ్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 95వ వార్డు

వాలిపోయిన స్తంభాలతో భయం.. భయం

ఏ క్షణం కూలిపోతాయోనని స్థానికుల ఆందోళన

వేపగుంట, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నేలకొరిగిన వృక్షాలు, స్తంభాలు తొలగించినా.. సగం వాలిపోయి పడిపోవడానికి సిద్ధంగా ఉన్న వాటిని మాత్రం పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ▮వేపగుంట, నరవ జడ్పీ పాఠశాలల వద్ద రెండు భారీ వృక్షాలు పక్కకు ఒరిగి ఉన్నాయి. అవి ఏ సమయంలో పడిపోతాయోనని విద్యార్థులు, తల్లిదండ్రులు భయపడుతున్నారు. వేపగుంట సమీపంలో ఓ చెట్టు పక్కనున్న పెద్ద ఆధారంగా ఉంది. ఓ క్షణమైనా అది పడిపోతే సమీప వంతెనకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని నిర్వాహకులు అంటున్నారు.

▮పాతగోశాల- గోపాలపట్నం, వేపగుంట-పురుషోత్తపురం రహదారుల్లో కొన్ని చెట్లు బాగా వాలిపోయి ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు. ▮లక్ష్మీనరసింహనగర్ గెడ్డ పక్కన ఓ విద్యుత్ స్తంభం ఏకంగా వాలిపోయి ఓ చెట్టు ఆధారంగా నిలబడి ఉంది. వేపగుంట-పినగాడి మార్గంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా మరో విద్యుత్ స్తంభం సగం వరకు వాలిపోయి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు.

లక్ష్మీనరసింహనగర్ కాలనీ గెడ్డ వద్ద విద్యుత్ స్తంభం ఇలా...

పరిశీలించి చర్యలు తీసుకుంటాం: నేలకొరిగిన చెట్లు, స్తంభాలు తొలగించాం. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న వాటిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో స్థానికులు కూడా సహకరించి సంబంధిత సమాచారం అందిస్తే ప్రమాదకరంగా ఉన్న వాటిని యుద్ధప్రాతిపదికన తొలగిస్తాం. విద్యుత్ స్తంభాల విషయంలో సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తాం. –శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్

వైకాపా నేత కొండారెడ్డి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

ఈనాడు – అమరావతి: ఎండీఎంఏ కేసు సమగ్ర దర్యాప్తుకు విజయవాడ పోలీసులు సిద్ధమయ్యారు. మధుసూదన్‌రెడ్డి అలియాస్ మ్యాడీ అరెస్టుతో వచ్చిన కీలక సమాచారం ఆధారంగా పోలీసులు ముందుకు వెళ్తున్నారు. మూలాలు విశాఖలో ఉండటం, వైకాపా విద్యార్థి నేత కొండారెడ్డి పేరు వెలుగులోకి రావడంతో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వైకాపా నేతను నిందితుడిగా చేర్చారు.

నెల్లూరు కారాగారంలో లోహిత్ విచారణ..: విశాఖకు చెందిన లోహిత్ యాదవ్‌ను రెండు నెలల కిందట ఓ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. లోహిత్ పుట్టినరోజు పార్టీలో వాడేందుకు ఎండీఎంఏ తీసుకెళ్తూ శ్రీవాత్సవ్, హవీలా విజయవాడలో పట్టుబడ్డారు. కొండారెడ్డి బృందంలో లోహిత్ కీలక వ్యక్తి. ఈ పార్టీకి వైకాపా నేత కూడా రావాల్సి ఉంది. విచారణలో మ్యాడీ వెల్లడించిన వివరాల ఆధారంగా నిందితులను మళ్లీ విచారించనున్నారు. ఈమేరకు లోహిత్‌ను నెల్లూరు జైలులో ఒక రోజు కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో సోమవారం విచారించనున్నారు. ఇప్పటికే నిందితుల కాల్‌డేటా విశ్లేషించారు.

విశాఖలో మూలాలు..: ఈ కేసులో డ్రగ్ వినియోగించే వారంతా విశాఖ నగరం వారే. దీంతో విశాఖలో మూలాలు వెలికి తీసేందుకు ఇంటరాగేషన్‌లో లోహిత్ యాదవ్ చెప్పే వివరాలు కీలకం కానున్నాయి. నిందితుడి కాల్‌డేటాలో పలువురి నెంబర్లు ఉన్నాయి. వీటి గుట్టు బయటకు లాగనున్నారు. ఈ విచారణ ద్వారా మరికొందరి పేర్లు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు. విశాఖలో వీరి స్నేహితులు దాదాపు 20 మంది వరకు డ్రగ్స్ వాడేవాళ్లు ఉన్నారని అరెస్టు చేసిన అనంతరం విచారణలో వెల్లడించారు. విశాఖకు చెందిన మరో స్నేహితుడు స్వరూప్ రాజ్.. మ్యాడీని పరిచయం చేశాడని ఇంటరాగేషన్‌లో చెప్పాడు. దీంతో స్వరూప్‌ను కూడా నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలోకి వెళ్లాడు.

బిర్సాముండా స్ఫూర్తి ప్రదాత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: జననాయక్ బిర్సాముండా జయంతిని ఏయూ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం ఆవరణలో బిర్సాముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. బ్రిటీషు వారిపై ఆయన చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూలోని గిరిజన ఉద్యోగులు పాల్గొని బిర్సా ముండా ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు.

బిర్సాముండా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రెక్టార్ కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య రాంబాబు తదితరులు

18న మహిళల భద్రతపై సదస్సు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 18న 'మహిళల భద్రత సాధనలో పరిపాలన మార్గదర్శకం' అంశంపై ఉన్నత స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ.పల్లవి తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు శ్రీరామినేని కోదండరామయ్య సెమినార్ హాల్‌లో సదస్సు జరుగుతుందన్నారు. మహిళల భద్రతకు సంబంధించి జాతీయ వార్షిక నివేదిక సూచీలో విశాఖపట్నం దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం మహిళల భద్రత, పట్టణ పరిపాలనకు ఒక జాతీయ ప్రామాణికంగా నిలిచిందని పేర్కొన్నారు.

ఆచార్య ఎ.పల్లవి

దేవాదాయ శాఖ మంత్రికి ఆహ్వానం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి హాజరుకావాలని ఈఓ కె.శోభారాణి కోరారు. శనివారం ఆమె అమరావతిలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ఆహ్వానపత్రిక అందించి, ఉత్సవ ఏర్పాట్లపై వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు.

మంత్రి రామనారాయణరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఈఓ శోభారాణి

17న కోలాటం పోటీలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం లింగాల తిరుగుడు ఆలయంలో ఈనెల 17న ఉదయం ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయని ఈవో మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న సమారాధన, ఉదయం 9 గంటల నుంచి కోలాటం పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు, ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

నూతన నియామకం

వేపగుంట, న్యూస్‌టుడే: 88వ వార్డు తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జిగా సత్తివానిపాలేనికి చెందిన **ఒమ్మి సత్యం** నియమితులయ్యారు. ఇటీవల జరిగిన గ్రామ, వార్డు కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, పార్టీ పరిశీలకులు కోరాడ రాజబాబు ఒమ్మి సత్యంకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యంను స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు శనివారం అభినందించారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

వేపగుంట, న్యూస్‌టుడే: బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న మోక్షిత అనే బాలికకు శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం రూ.13,500 ఆర్థిక సహాయం అందజేశారు. సంబంధిత మొత్తాన్ని కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు చేతులమీదుగా సంబంధిత కుటుంబానికి అందజేశారు.

సబ్బవరం మండలంలో ఆధార్ శిబిరాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో ఆధార్ క్యాంపుల షెడ్యూలును ఎంపీడీవో పి.పద్మజ వెల్లడించారు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు సబ్బవరం ఆర్కిడ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల, ప్రతిభా విద్యాలయం, గుల్లేపల్లి అక్షర పబ్లిక్ స్కూల్, సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో; 20 నుంచి 22 వరకు సబ్బవరం బ్రిడ్జ్ టిన్స్ విద్యా నికేతన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సన్ రిడ్జ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, బోదువలస రిషి విద్యాలయం; 24 నుంచి 26 వరకు సబ్బవరం ఎస్.కె.ఎం.ఎల్.కళాశాల, గురుకుల పాఠశాల, కస్తూర్బా విద్యాలయం, మదర్ పబ్లిక్ స్కూల్లో ఈ శిబిరాలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు.

అలరించిన 'వినోదాల వల్లరి'

సీతంపేట, న్యూస్‌టుడే: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో క్రియేటివ్ కామెడీ క్లబ్ ఆధ్వర్యంలో 'ప్రత్యేక వినోద వల్లరి' పేరుతో లఘు నాటికలు ప్రదర్శించారు. ముందుగా గాయకులు కొనతా సురేశ్, టి.లక్ష్మీప్రసాద్, వి.రామ్‌కుమార్ భక్తి, పేరడి, హిందీ గీతాలు పాడి అలరించారు. మేడా మస్తాన్ రెడ్డి, సుప్రియ చేసిన రేలంగి-రాజసులోచన సినీ హాస్య గీత నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సత్యదేవుని వ్రతం.. సంకల్ప ఫలప్రదం

ఆలయాల్లో సామూహిక పూజలు

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తిక బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం పెందుర్తి మండలంలోని పలు దేవాలయాల్లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీలు ఏర్పాట్లు పర్యవేక్షించాయి. ▼ పెందుర్తి వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడి సన్నిధిలో ఈ వ్రతాలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో నిర్వహించిన ఈ వ్రత పూజను మేయర్ పీలా శ్రీనివాసరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు కార్తిక దీపారాధన చేశారు. అర్చకులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ▼ పెందుర్తి ప్రశాంతినగర్ స్వయంభూ లింగాల మల్లికార్జున స్వామి దేవాలయంలోనూ ఈ వ్రతాలు జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ▼ పెందుర్తి మండలం సాధూ మఠం సమీప శ్రీరమా సత్యనారాయణ స్వామి దేవాలయం ప్రధానార్చకులు మురళీశర్మ ఆధ్వర్యంలోనూ ఈ వ్రత పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. ▼ పెందుర్తి రాజుచెరువు ప్రాంతంలో జరుగుతున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో భాగంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ఘనంగా జరిగింది. తితిదేకు చెందిన పండితులు కేశవ రత్నాకర్ శర్మ కల్యాణం జరిపించారు.

పెందుర్తి ప్రశాంతినగర్‌లో..

రాంపురంలో రమా సత్యనారాయణ స్వామి

పెందుర్తి రాజుచెరువు వద్ద హిమలింగం

వేంకటాద్రిపై భక్తుల దీపారాధన

జ్యోతి వెలిగించి వ్రత పూజ ప్రారంభిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

అన్నదాన సత్రం నిర్మాణానికి శంకుస్థాపన

కృష్ణానగర్ (వేపగుంట), న్యూస్‌టుడే: కృష్ణానగర్ దుర్గామల్లేశ్వర సహిత అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నపూర్ణేశ్వరి అన్నదాన సత్రం మూడంతస్థుల భవన నిర్మాణ పనులకు శనివారం భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు శనివారం శంకుస్థాపన చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు దొంతుకుర్తి పద్మనాభశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గణపతి పూజ, అనంతరం శంకుస్థాపన చేశారు. యర్రా నాగరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, ముమ్మన దేముడు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం కలిగట్ల సుమిత్రాదేవి, సబ్బవరపు ఈశ్వరరావు, నాగిశెట్టి అప్పారావు పర్యవేక్షణలో సుమారు వెయ్యి మందికి అన్నప్రసాద వితరణ చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఘనంగా అన్న సమారాధన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ గణేశ్‌నగర్‌లోని అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త రమణ ఆధ్వర్యంలో అర్చకులు మణికంఠుడికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం నిర్వహించిన అన్నసమారాధనను పెందుర్తి పీఏసీఎస్ అధ్యక్షుడు అయితి సింహాచలం నాయుడు ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

గాంధీనగర్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు సింహాచలంనాయుడు, తదితరులు

రంగోత్సవ్‌లో విద్యార్థుల ప్రతిభ

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: ముంబైకి చెందిన రంగోత్సవ్ సంస్థ ఆన్‌లైన్‌లో నిర్వహించిన జాతీయ రంగోత్సవ్ పోటీల్లో స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రధానోపాధ్యాయిని కవిత తెలిపారు. పాఠశాల నుంచి 330 మంది విద్యార్థులు పాల్గొనగా 89మంది అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డీన్ రమాదేవి సంబంధిత విద్యార్థులను అభినందించారు.

ప్రశంసాపత్రాలు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

శ్రీనివాసుడికి తోమాల సేవ

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడి సన్నిధిలో శనివారం తోమాల సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు చేపట్టారు. వివిధ వర్ణాల పుష్పాలు, తులసిమాలలతో అలంకరించి సహస్రనామార్చన వేడుకగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కలియుగ దైవాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

విశేష పుష్పాలంకరణలో స్వామివారు

ఘనంగా ఏకాదశి పూజలు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తిక ఏకాదశి పూజలు శనివారం ఘనంగా జరిగాయి. అర్చకులు ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు, స్వర్ణపుష్పార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

పూజలందుకున్న కల్యాణవేంకటేశ్వరస్వామి

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట శివాలయం మెట్టపై గల ఉమామహేశ్వరస్వామి ఆలయంలో కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శివకల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గంట్ల దేముడు, అర్చకులు సోమేశ్వరశర్మ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

వేపగుంట శివాలయం మెట్టపై..

ఆలయ వార్షికోత్సవాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక శిర్డీ సాయి బాబా ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, తదితర నాయకులు బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం పోటీలను అతిథులు ప్రారంభించారు. నిర్వాహకులు మళ్ల కోటేశ్వరరావు విజేతలకు నగదు బహుమతులు అందించారు. అనంతరం ఊరేగింపు, హారతి కార్యక్రమాలు జరిగాయి.

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: లంకెలపాలెం మారుతీ కూడలిలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. తర్వాత వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఊరేగింపు చేపట్టారు. స్థానిక నాయకులు, కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకున్న ఆంజనేయస్వామి

వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రినాథుడి సన్నిధిలో శనివారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో సహస్ర నామార్చన చేపట్టారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పరవాడ, (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.బోనంగి శ్రీభూదేవి సమేత అభయ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన నాగ అప్పారావు, లోవకుమారి దంపతులు రూ.10,116 విరాళంగా అందజేశారు. సంబంధిత మొత్తాన్ని చెక్కు రూపంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బి.రామ గోవింద రావు తదితరులకు అందించారు.

విరాళం అందిస్తున్న నాగఅప్పారావు, లోవకుమారి దంపతులు

23న సత్యసాయి జయంత్యుత్సవం

సబ్బవరం, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి జయంత్యుత్సవం ఈనెల 23న సాయినగర్ కాలనీలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆరోజు ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, జిల్లా సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు అప్పలనాయుడు అతిథులుగా హాజరవుతారన్నారు. నగర సంకీర్తన తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్రాల పంపిణీ, మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం ఊరేగింపు, మంగళహారతి జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పెందుర్తి మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కార్యాలయ ఆవరణలో అధికారులు, సిబ్బంది పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో వ్యర్థాలు తొలగించాక అందరూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు.

పెందుర్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుభ్రత పనులు చేస్తున్న అధికారులు, సిబ్బంది

ముగిసిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న అతిథులు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ ఐకాన్ స్పోర్ట్స్ హబ్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 బాల బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం ముగిశాయి. ఉమ్మడి విశాఖ జిల్లా డీఈఈవో ఉమారాణి అధ్యక్షతన గడచిన రెండు రోజులుగా జరిగిన ఈ పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభావంతులను ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున దిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అనకాపల్లి జిల్లా డీఈవో ఎం.వినోద్‌బాబు తదితర అతిథులు విజేతలకు బహుమతులు అందించి అభినందించారు.

మురుగుతో సహవాసం.. పట్టించుకోని యంత్రాంగం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: రహదారిపై మురుగు నీరు చేరి పది రోజులైనా ఎవరూ పట్టించుకోలేదని జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి ఆరో లేఅవుట్‌లోని ప్రధాన రహదారిపై భూగర్భ మురుగు నీటి వ్యవస్థ మ్యాన్‌హోల్ మరమ్మతులకు గురైంది. అందులో నుంచి బయటకు వస్తున్న మురుగు నీరు రోడ్డుపైకి చేరి దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ▮జీవీఎంసీ 95వ వార్డు పాపయ్యరాజుపాలెం సమీప గొల్లవిల్లివానిపాలెం సాయిసౌధ నగర్-2 కాలనీలో మూడు నెలలుగా కాలువలు శుభ్రం చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీయకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. మట్టి, రాళ్లు పేరుకుపోయి మురుగు ముందుకు కదలక దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నట్లు నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రధాన రహదారిపై నిలిచిన యూజీడీ వ్యర్థ జలాలు

ఘనంగా సాహితీ సమ్మేళనం

పెందుర్తి గ్రంథాలయంలో సత్కారం పొందిన సాహితీవేత్తలతో అతిథులు, నిర్వాహకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం సాహితీ సమ్మేళనం ఘనంగా జరిగింది. గ్రంథాలయాధికారిణి బి.చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులు, రచయితలు రెడ్డి రామకృష్ణ, కోరాడ నరసింహారావు, కేవీఎస్ నరసింహంలను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు సత్కరించారు. తొలుత వారంతా తమ తమ అభిప్రాయాలు వెల్లడించారు. గ్రంథాలయాభివృద్ధి కమిటీ ప్రతినిధులు పి.భూలోకరావు, కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను మండల విద్యాశాఖాధికారి-1 ఎస్.లక్ష్మణరావు ప్రారంభించి పుస్తక పఠనం వల్ల లభించే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వరప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు, గ్రంథాలయాధికారిణి శిరీష, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పరవాడ(సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ శాఖాగ్రంథాలయంలోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. అతిథులు బాలబాలికలనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు సాయంత్రం పూట గ్రంథాలయంలో ఓ గంటసేపు పుస్తకాలు, దినపత్రికలు చదివితే జ్ఞాన సంపద పెరుగుతుందన్నారు. గ్రంథాలయాధికారి కేవీ లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న ఎంఈవో-I లక్ష్మణరావు, గ్రంథాలయాధికారిణి శిరీష, విద్యార్థులు

పరవాడ శాఖా గ్రంథాలయంలో..

(c) eenadu

వరాహాల సొమ్మునూ మెక్కారు!

అధికారులు అభివృద్ధి చేశామని చెబుతున్న స్థలం ఇదే..

మౌలిక వసతుల పేరుతో నిధులు కాజేత

ఈనాడు, అనంతపురం: కాదేది అవినీతికి అనర్హం అని అనంత నగరపాలక సంస్థ అధికారులు నిరూపిస్తున్నారు. పందుల సంచారాన్ని తగ్గించడం కోసం కేటాయించిన నిధుల్ని సైతం మెక్కారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి తాజాగా వెలుగులోకి వచ్చింది. 2023లో పందుల పెంపకందారుల కోసం ఉప్పరపల్లి పరిధిలో 2.5 ఎకరాలు కేటాయించారు. అక్కడ అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనేది ఉద్దేశం. ఈమేరకు నిధుల్ని సైతం నగర పాలక సంస్థ నుంచి కేటాయించారు. కొందరు అధికారులు, పాలకవర్గంలోని కీలక వ్యక్తులు కలిసి సదరు స్థలంలో రోడ్లు, విద్యుత్తు సౌకర్యం కల్పించినట్లు చూపి సొమ్మును జేబులో వేసుకున్నారు.

ఆ అధికారే కీలకం

మౌలిక వసతులు కల్పించాల్సిన స్థలాన్ని ఎక్కడికక్కడ ఎర్రమట్టి కోసం తవ్వేశారు. దీంతో గుంతలు ఏర్పడి స్థలం పనికిరాకుండా పోయింది. 2024 వరకు సుమారు రూ.20 లక్షల విలువైన ఎర్రమట్టిని కొల్లగొట్టారు. అక్రమాలపై కొందరు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అప్పట్లో ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసిన అధికారి కనుసన్నల్లోనే అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. తర్వాత సదరు అధికారి కడప జిల్లాలో కొంత కాలం పనిచేసి మళ్లీ బదిలీపై ఇక్కడికి రావడం గమనార్హం. ఆయన్ను కాపాడేందుకే ఉన్నతాధికారులు అవినీతిపై విచారించకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

- ఈ విషయంగా మున్సిపల్ కమిషనర్ బాలస్వామిని వివరణ కోరగా అవినీతి జరిగినట్లుగా పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు రావడంతో విచారణ చేపట్టాం. అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చేయని పనులకు రూ.20 లక్షలు

- పందుల పెంపకందారులకు కేటాయించిన స్థలాన్ని చదును చేయడానికి రూ.2.15 లక్షలు ఖర్చు చేసినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. గ్రావెల్, బీటీ రోడ్డు వేయడం కోసం రూ.7.36 లక్షలు, ఫెన్సింగ్‌కు రూ.74 వేలు చొప్పున మొత్తంగా రూ.10 లక్షలు వెచ్చించినట్లు చెబుతున్నారు. ఆయా పనులను అనుకూలమైన ముగ్గురు గుత్తేదారులకు అప్పగించారు.
- క్షేత్రస్థాయిలో ఎలాంటి పనులు చేయకుండానే బిల్లులు మంజూరు చేశారు. ప్రస్తుతం సదరు స్థలంలో కంపచెట్లు ఉన్నాయి.
- విద్యుత్తు సౌకర్యం కల్పించామని దస్త్రాల్లో నమోదు చేసి మరో రూ.10 లక్షల వరకు కాజేశారు. ప్రస్తుతం అక్కడ విద్యుత్తు స్తంభాలు, తీగలు కనిపించడం లేదు.
- మొత్తంగా మౌలిక వసతుల పేరిట రూ.20 లక్షల వరకు పక్కదారి పట్టించారు.

ప్రశాంతి నిలయంలో నేటి కార్యక్రమాలు

ఉదయం 8 గంటలకు వేద పఠనంతో ప్రారంభం, 9.30 గంటల నుంచి మహాసమాధి దర్శనం, సాయంత్రం 4.30 గంటలకు వేద పఠనం, 5 గంటలకు అమీద్ అలీఖాన్ సంగీత కచేరీ, 6 గంటల నుంచి మహాసమాధి దర్శనం చేసుకోవచ్చు.

ఎంతో మధురం.. సాయి నామం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రశాంతి నిలయంలో దానా గిలాక్సీ బృందం నిర్వహించిన సంగీత కచేరీ భక్తులను పరవశింపజేసింది. శనివారం సత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆమె ఎంతో మధురంగా సత్యసాయి కీర్తనలు, భక్తిగీతాలాపన చేశారు. సాయిని కీర్తిస్తూ శ్రావ్యంగా ఆలపించారు. అనంతరం దానా గిలాక్సీ బృందాన్ని ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ సతీమణి హిమవాహిని ఘనంగా సత్కరించారు. తరువాత వేలాది మంది భక్తులు మహాసమాధిని దర్శించుకున్నారు.

ఆలపిస్తున్న దానా గిలాక్సీ

చిన్నారులకు సత్యసాయి చిరకాల కానుక!

■ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు బృహత్తర పథకం

ఈనాడు, పుట్టపర్తి: సత్యసాయి శతజయంతి ఉత్సవాలు చిన్నారులకు ఎప్పటికీ గుర్తుండిపోనున్నాయి. సామాజిక అవసరాలను గుర్తించి.. ట్రస్టు ద్వారా పేద బతుకుల బాగుకు ఎన్నో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టి ప్రజల గుండెల్లో కొలువయ్యారు సత్యసాయి. ఆయన చూపిన బాటలోనే పయనిస్తూ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మరో బృహత్తర పథకానికి రూపకల్పన చేసింది.

● ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలికల వివరాలు ఇవ్వాలని మహిళల జాతీయ సేవా సమన్వయకర్త డాక్టర్ శశిబాల ఇటీవల శ్రీసత్యసాయి జిల్లా విద్యాధికారి కిష్టప్పకు లేఖ రాశారు. సెంట్రల్ ట్రస్టు, సత్యసాయి సేవా సంస్థలు శతజయంతి ఉత్సవాల సందర్భంగా విద్య, వైద్య, సామాజిక రంగాల్లో దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక చేస్తున్నాయని, ఇందులో భాగంగా బాలికల కోసం పథకాన్ని రూపకల్పన చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థిక భరోసా..

ఆడపిల్లల ఉత్తమ భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన అమలు చేస్తోంది. బాలికా విద్య, వివాహ ఖర్చులకు ఆర్థిక భద్రత కల్పించడమే పథకం లక్ష్యం. బాలికకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఉన్నత విద్య కోసం బ్యాలెన్స్‌లో 50 శాతం ఉపసంహరించుకోవచ్చు. 21 ఏళ్లు నిండిన తర్వాత పూర్తి మొత్తం వడ్డీతో సహా తీసుకోవచ్చు. ఒకేసారి డిపాజిట్ చేస్తే 18, లేదా 21 ఏళ్ల తర్వాత పెద్దమొత్తంలో చేతికి డబ్బు అందుతుందని సెంట్రల్ ట్రస్టు భావిస్తోంది.

ప్రధాని మోదీ ప్రకటించే అవకాశం!

శ్రీసత్యసాయి జిల్లాలో 3,811 మంది పదేళ్లలోపు బాలికలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు వారి వివరాలను ట్రస్టు నిర్వాహకులకు అందించారు. తపాలా అధికారులు ఆయా పోస్టాఫీసుల్లో బాలికల పేరిట ఖాతాలు తెరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మండల ప్రాతిపదికగా ఆయా పోస్టాఫీసుల్లో బాలికల పేరిట ఒకేసారి కొంత మొత్తాన్ని డిపాజిట్ చేయాలని యోచిస్తున్నారు. ఈ అంశాన్ని ఈనెల 19న పుట్టపర్తిలో జరిగే మహిళా దినోత్సవంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించనున్నట్లు సమాచారం. ఈ పథకం శ్రీసత్యసాయి జిల్లాకే పరిమితమా.. ఉమ్మడి అనంత జిల్లాకు కూడానా? లేదంటే రాయలసీమకు వర్తింపజేస్తారా? అన్న విషయం ఈనెల 19న తెలియనుంది.

ఆశలు చిగురించి..

న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)



అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో పది రోజులుగా టమాటా ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. నిత్యం 2 వేలు టన్నులు పైచిలుకు టమాటాలు మార్కెట్‌కు వస్తున్నాయి. ఇతర మార్కెట్లకు ఎగుమతులు పెరగడం, వ్యాపారులు రావడంతో ధరలు పెరుగుతున్నాయి. ఈనెల 7నుంచి ధరలు పెరుగుతూనే ఉండటం గమనార్హం.

15 కిలోల టమాటా కనిష్ఠ, గరిష్ఠ ధర (రూ.)..

ఈనెల 10న 195 నుంచి 390, 11న 180-420, 12న 195-495, 13న 300-600, 14న 300-444, 15న 360 నుంచి 660 పలికాయి.

ఎన్టీఆర్ వైద్యసేవ ఇన్‌ఛార్జి కోఆర్డినేటర్‌గా గంగాధర్‌రెడ్డి

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లెప్రసీ విభాగం మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న గంగాధర్‌రెడ్డికి ఎన్టీఆర్ వైద్య సేవ ఇన్‌ఛార్జి కోఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు అక్కడ పనిచేస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి ఫారిన్ సర్వీస్ గడువు ముగియటంతో ఆయన మాతృశాఖ డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు వెళ్లిపోయారు. ఈ క్రమంలో నూతనంగా ఎవరినీ నియమించకపోవటంతో కలెక్టర్ ఆనంద్ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా కలెక్టర్‌కు డీఎంహెచ్‌వో ఆయన ఒకరి పేరునే సూచించడంతో ఇన్‌ఛార్జిగా నియమించారు. ఈ పోస్టును తెచ్చుకోవటానికి ఎక్కువ మంది పోటీ పడుతుండటం గమనార్హం. డీఎంహెచ్‌వో శాఖలో పనిచేస్తున్న ఇతర వైద్యులపై మొగ్గుచూపకుండా ఆ వైద్యుడి ఒక్క పేరునే సిఫార్సు చేయటంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. డీఎంహెచ్‌వోను ఈ అంశంపై వివరణ కోరగా ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ ఫారిన్ సర్వీస్ కాలం పూర్తైందని ఈ క్రమంలో ఆయన కలెక్టర్‌కు విషయాన్ని నివేదించారని తెలిపారు. తాను చేస్తానని తెలుపుతూ గంగాధర్‌రెడ్డి లేఖ ఇచ్చారని అదే లేఖను తాను కలెక్టర్‌కు సిఫార్సు చేశానని తెలిపారు.

విభిన్న ప్రయోజనం..

ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనాలు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుస్తోంది. మొదటి నెల నుంచే పింఛన్ రూ.6 వేలకు పెంచారు. తాజాగా విభిన్న ప్రతిభావంతులు స్వశక్తితో ఎక్కడికైనా వెళ్లడానికి రూ.1.20 లక్షల నుంచి రూ.1.30 లక్షల విలువ చేసే మూడు చక్రాల మోటారు వాహనాలు ఉచితంగా అందజేయనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడానికి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

దరఖాస్తు వెబ్‌సైట్: www.apdascac.ap.gov.in
మంజూరు అయ్యే వాహనాలు: 140
అనంతపురం: 80
ఒక్కో నియోజకవర్గానికి: 10
శ్రీసత్యసాయి: 60
ఒక్కో నియోజకవర్గానికి: 10

అర్హులు ఎవరంటే

- 25 నవంబరు 2025 నాటికి 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల్లోపు ఉండాలి.
- 70 శాతం అంతకంటే ఎక్కువ అంగవైకల్యం
- వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షలు
- అనుకూల వాహనం నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు
- ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల ద్వారా ఇప్పటికే మోటరైజ్డ్ వాహనం తన పేరు మీద ఉండకూడదు
- సహాయ ఉపకరణాలతో నడవని వారు అర్హులు కాదు

ఇవీ జతచేయాలి

- వికలాంగుల ధ్రువపత్రం, ఆధార్‌కార్డు, ఎస్ఎస్‌సి సర్టిఫికెట్, కుల (వర్తిస్తే), తాజా ఆదాయ ధ్రువపత్రం, విద్యార్థులు అయితే బోనఫైడ్ సర్టిఫికెట్, స్వయం ఉపాధి వారు అయితే ఉపాధి ధ్రువపత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ఇంతకు ముందు వాహనం పొందలేదని స్వయ ప్రకటన. దరఖాస్తు చివరి తేది: 25 నవంబరు 2025

పారదర్శకంగా ప్రక్రియ

- అర్చన, సహాయ సంచాలకులు

ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉంటుంది. ప్రకటించిన నియమ నిబంధనలు తప్పనిసరి. జేసీ అధ్యక్షత వహించే జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తులు పరిశీలన, ఎంపిక పూర్తి చేస్తాం.

బొమ్మలతో పాఠం.. చిట్టి బుర్రల సృజన వికాసం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం ఫౌండేషన్ పాఠశాలల్లోని పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆటలతో బోధన చేయాలని సూచించారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలకు 'జాదుయి పిటారా' (మాయా పెట్టె) పేరుతో కిట్లను సరఫరా చేసింది. చిన్నారులకు ఆటల ద్వారా బోధన అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. చిన్నారుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచడం, సృజనాత్మక ఆలోచనశక్తి, సంభాషణ నైపుణ్యాలు పెంపొందించడం కోసం మాయా పెట్టెలను ప్రభుత్వం సమగ్రశిక్షా పథకం ద్వారా సరఫరా చేసింది. చిత్రాలు, బొమ్మల ద్వారా బోధిస్తే చక్కగా నేర్చుకొంటారు. పాఠశాలకు వెళ్లాలనే ఆసక్తి పెరుగుతుంది.

ఉపాధ్యాయులకు మాయా పెట్టెపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

975 పాఠశాలలకు కిట్లు

అనంత జిల్లాలోని 975 ప్రాథమిక పాఠశాలలకు ఈకిట్లు చేరాయి. ఒక్కో కిట్టులో 62 రకాల ఆట వస్తువులున్నాయి. రంగురంగుల బొమ్మలు, రంగుల పెన్సిళ్లు, తెలుగు, ఆంగ్లభాషల అక్షరాలు, అంకెలు, పజిల్స్, ఫ్లాష్ కార్డులు, వివిధ బోధనోపకరణాలు ఇందులో ఉన్నాయి. వీటి సాయంతో పిల్లలను ఆటల ద్వారా బోధన సాగించడానికి మాయా పెట్టెను రూపొందించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ఫౌండేషన్, ప్రాథమిక పాఠశాలలకు సరఫరా చేశారు. చిన్నారుల మనసును ఆకట్టుకొని, పాఠాలు నేర్చుకోడానికి ఈ కిట్లు తోడ్పడనున్నాయి.

సమగ్రాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాయి..

- శైలజ, ఏపీసీ, సమగ్రశిక్షా పథకం

కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కిట్లు సరఫరా చేసింది. వాటిని పాఠశాలలకు అందజేశాం. పూర్వప్రాథమిక, 1 ,2 తరగతుల పిల్లలకు ఇందులోని బొమ్మల ద్వారా బోధన అందిస్తారు. పిల్లల్లో ఆసక్తి కలిగించి, వారి సమగ్రాభివృద్ధికి బొమ్మల బోధన తోడ్పడుతుంది.

స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్రపై ప్రత్యేక శ్రద్ధ

జిల్లా సచివాలయం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతంగా జరపడానికి ప్రత్యేక దృష్టి సారించాలని జేసీ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఉద్యోగి తన కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడానికి తగిన శ్రద్ధ చూపాలన్నారు.

బిర్సా ముండా త్యాగం చిరస్మరణీయం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: దేశం కోసమే యావత్తు జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప వ్యక్తి, గిరిజన యోధుడు శ్రీబిర్సా ముండా అని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శనివారం రెవెన్యూ భవన్‌లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సారథ్యంలో జన్ జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆ తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ.. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో బిహార్, ఝార్ఖండ్ అటవీ ప్రాంతాల్లో బ్రిటీషు పాలకులకు వ్యతిరేకంగా అవిరళ పోరాటాలు చేసిన వ్యక్తి బిర్సా ముండా అని గుర్తు చేశారు. పాతికేళ్ల వయసులోనే ఆంగ్లేయుల పాలనపై తిరగబడ్డారన్నారు. గిరిజన, ఆదివాసుల అభ్యున్నతికి యావత్తు జీవితాన్నే త్యాగం చేశారన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు జి.వెంకటప్ప మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన, ఆదివాసీల బాగు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేస్తున్నాయని చెప్పారు. గిరిజన సహకార సంస్థ సభ్యుడు రమేశ్ నాయక్, విజిలెన్స్ కమిటీ సభ్యుడు సాకే చిరంజీవి, డీఆర్ఓ మాలోల, గిరిజన నాయకుడు కేశవనాయక్ పాల్గొన్నారు. ఆ తర్వాత గిరిజన బాలికలు సంప్రదాయ నృత్యంతో ఆకట్టుకున్నారు.

ప్రతిభ వికసించి..

పాఠశాల ఇన్నోవేషన్ మారథాన్-2025 సైన్స్‌ప్రాజెక్టు ప్రదర్శన పోటీల్లో అనంత జిల్లాకు చెందిన విద్యార్థులు రూపొందించిన నమూనా ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. పెద్దపప్పూరు మండలం, చీమలవాగుపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రవళిక, కల్యాణి, షబానా 'సోలార్ బేస్డ్ మెడిసిన్ స్ప్రేయర్' యంత్రాన్ని తయారు చేశారు. సౌరశక్తితో ఈ యంత్రం పని చేస్తుంది. పంటపొలాల్లో క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడానికి రూపొందించారు. ఖర్చు కూడా తక్కువే. పర్యావరణ కాలుష్యం ఉండదు. దేశవ్యాప్తంగా 72 వేల ప్రాజెక్టులు ఆన్‌లైన్‌లో ప్రదర్శించారు. మొదటి దశలో 1000 ప్రాజెక్టులను, రెండో రౌండ్‌లో 100, మూడో రౌండ్‌లో 30 ప్రాజెక్టులను ఎంపిక చేసి జాతీయ స్థాయికి పంపారు. 30 ప్రాజెక్టుల్లో అనంతకు చెందిన నమూనా ఎంపిక కావడం విశేషం.

- న్యూస్‌టుడే, జేఎన్‌టీయూ

లేఖ రాయండి.. బహుమతి అందుకోండి!

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం: గతంలో ఒక ప్రాంతంలో నివసించే వారు మరో ప్రదేశంలోని వారికి ఏదైనా సమాచారం అందించాలంటే ఉత్తరాలే మార్గం. ఇప్పటి ఇంటర్‌నెట్ యుగంలో ఏదైనా సమాచారం క్షణాల్లో లక్షల మైళ్ల దూరంలోని వారికి చేరుతుంది. దీనివల్ల ఉత్తరాలు రాసే అలవాటు కనుమరుగవుతోంది. ఈ నేపథ్యంలో స్వదస్తూరి లేఖల ప్రాశస్త్యాన్ని గుర్తు చేస్తూ తపాలా శాఖ లేఖల పోటీలు నిర్వహిస్తోంది. విజేతలకు బహుమతులు సైతం అందజేయనుంది. ఈ మేరకు జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉత్తరాలను ఆహ్వానిస్తోంది. 'డాయి ఆఖర్' పేరిట పోటీలు నిర్వహిస్తోంది. 'నీ రోల్ మోడల్' అనే అంశంపై లేఖలు రాయాలని తపాలా శాఖ ప్రకటించింది.

నగదు బహుమతులు..

జాతీయ స్థాయిలో విజేతలకు ప్రథమ రూ.50 వేలు, ద్వితీయ రూ.25 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.10 వేల నగదు ప్రోత్సాహకం అందించనున్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ రూ.25, ద్వితీయ రూ.10, తృతీయ స్థానం దక్కించుకున్న వారికి రూ.5 వేల నగదు అందించి ప్రోత్సహిస్తారు.

రెండు విభాగాల్లో నిబంధనలు ఇలా..

రోల్ మోడల్ అనుకుంటున్న వ్యక్తులపై తెలుగు, ఆంగ్లం, హిందీలో ఉత్తరాలు రాయొచ్చు. ఎన్వలప్ విభాగంలో ఏ4 పేపరుపై వెయ్యి పదాలు, ఇన్‌ల్యాండ్ లెటర్ విభాగంలో 500 పదాలు మించకుండా రాయాలి.

- ఏ వయసు వారైనా పోటీల్లో పాల్గొని స్వదస్తూరితో రాయాల్సి ఉంటుంది.
- ఉత్తరంతో పాటు 2025 జనవరి నాటికి వయసు ఎంత.. డిక్లరేషన్ ఫారం, నిర్ధారణ ప్రతిని జత చేయాలి. దరఖాస్తులు డిసెంబరు 8 లోపు జిల్లా తపాలా కార్యాలయానికి చేరాలని తపాలా సూపరింటెండెంట్ అమర్నాథ్ తెలిపారు.

కథలు, కవిత్వ సంకలనాల పుస్తకం ఆవిష్కరణ

అనంతపురం (రుద్రంపేట), న్యూస్‌టుడే: అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా శనివారం ఎన్జీఓ హోమ్‌లో కథలు, కవిత్వ సంకలనాల పుస్తకం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ 'ఎక్కడమ్మా నవ్వు లేనిది' అనే పుస్తకం ఆధునిక మహిళ చరిత్రను తిరిగి రచిస్తుందన్నారు. కవి వేలూరు వెంగన్న, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి సావిత్రి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరిస్తున్న కవులు తదితరులు



(c) eenadu

ఈ-స్టాంపింగ్ ఏజెన్సీలు, వెండర్ల లావాదేవీలపై ఆరా

తపోవనం: ఈ-స్టాంపింగ్ అమ్మకాల్లో కళ్యాణదుర్గంలో చోటుచేసుకున్న అక్రమాల నేపథ్యంలో వెండర్లు, ఏజెన్సీలపై స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అధికారులు నిఘా పెట్టారు. కర్నూలు నుంచి వచ్చిన అధికారుల బృందం రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని ఏజెన్సీలు, వెండర్ల అమ్మకాలపై ఆరా తీశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోకి వచ్చే వెండర్ల అమ్మకాలను సబ్ రిజిస్ట్రార్లు నిశితంగా పరిశీలించారు. స్టాంపు కాగితాల నిల్వలు, అమ్మకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఏజెన్సీల లావాదేవీలను కూడా స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అధికారులు సమగ్రంగా పరిశీలించినట్లు తెలిసింది. ఆ కార్పొరేషన్ ద్వారానే ఈ-స్టాంపింగ్ కాగితాలు సరఫరా చేస్తారు. కళ్యాణదుర్గంలో ఏజెన్సీ నిర్వాహకుడు ఈ-స్టాంపింగ్ అమ్మకాల్లో భారీగా అక్రమాలకు పాల్పడటంతో ప్రత్యేక నిఘా పెట్టారు. అక్రమాలకు పాల్పడిన ఒక ఏజెన్సీని సీజ్ చేసినట్లు తెలిసింది.

తైక్వాండో తూటాలు..

కిక్ కొడితే పతకాలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: వారు కిక్ కొడితే చాలు.. ప్రత్యర్థులు చిత్తుకావాల్సిందే. పోటీలు ఏవైనా తలపడితే పతకాలు వారిని వెతుక్కుంటూ వస్తాయి. యుద్ధకళల్లో ఒక్కటైన తైక్వాండో క్రీడలో రాటుదేలుతున్నారు. ఆత్మరక్షణ కోసం అరంగేట్రం చేసిన ఆ ముగ్గురు క్రీడాకారులు తైక్వాండోలో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడల తైక్వాండో పోటీల్లో స్వర్ణమీనమై మెరిశారు. ఫలితంగా ముగ్గురిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

ఆత్మరక్షణకు తర్ఫీదు పొంది..

అనంతపురం నగరానికి చెందిన ఎం.శ్రీనివాస్‌నాయక్ కూతురు **తేజస్వి** ప్రశాంతి పాఠశాలలో చదువుతూ తైక్వాండో క్రీడను ఆత్మరక్షణ కోసం తర్ఫీదు పొందింది. మూడేళ్లలో మూడు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటింది. పంజాబ్, హరియాణా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో జరిగిన జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించింది. గత ఏడాది అండర్-14 విభాగం పాఠశాల క్రీడల తైక్వాండో పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. అరుణాచల్‌ప్రదేశ్‌లో జరగనున్న జాతీయ పాఠశాల క్రీడలకు ఎంపికైంది.

తైక్వాండో పోటీల ప్రదర్శన

ఏడుసార్లు అర్హత

నగరానికి చెందిన ఎల్.జనార్దన్‌రెడ్డి కుమారుడు **ఎల్.గౌతంకృష్ణారెడ్డి** వరుసగా ఏడోసారి జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు. మధ్యప్రదేశ్, ఔరంగాబాద్, ఉత్తర్‌ప్రదేశ్, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన జాతీయస్థాయి జూనియర్ తైక్వాండో పోటీల్లో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించాడు. సబ్‌జూనియర్, జూనియర్ విభాగాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఏడుసార్లు బంగారు పతకాలు కైవసం చేసుకున్నాడు. అరుణాచల్‌ప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పాఠశాల క్రీడల తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు.

స్వర్ణాలు.. ప్రశంసలు

నగరానికి చెందిన **వి.హరి చరణ్‌తేజ్** వరుసగా మూడోసారి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. గతంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో జరిగిన జాతీయ జూనియర్ తైక్వాండో పోటీలకు ఎంపికై రాణించాడు. గత ఏడాది తిరుపతి, విజయనగరాల్లో జరిగిన పోటీల్లో కూడా స్వర్ణాలు సాధించి ప్రశంసలు అందుకున్నాడు. తాజాగా మరోసారి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ముగ్గురిని తైక్వాండో సంఘం సభ్యులు శాంతరాజ్, రామాంజనేయులు అభినందించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్నికులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 16న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉదయం ఆరు గంటలకు స్వామివారి సాధారణ దర్శనం. ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య స్వర్ణకవచ, అభిషేక పూజలు చేస్తారు. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

వైభవంగా నేమకల్లులో రథోత్సవం

నేమకల్లు ఆంజనేయుడు

ఆలయంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: నేమకల్లు ఆంజనేయస్వామి పూల రథోత్సవం శనివారం రాత్రి వైభవంగా సాగింది. భక్తులు స్వామివారికి ప్రత్యేక జలంతో అభిషేకం నిర్వహించారు. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్, సంతోష్‌కుమార్, ఆధ్వర్యంలో మహామంగళహారతి నిర్వహించారు. పూలరథోత్సవం గ్రామ బొడ్డురాయి వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనాథ్, ఎంపీటీసీ చిక్కన్న, సర్పంచి పరమేష్, మాజీ ధర్మకర్తలు కాశీనాథ్, బసప్ప, శాంతయ్య, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, చంద్రన్న పాల్గొన్నారు.

వైకాపా నాయకుడి కవ్వింపు మాటలు..

ఆగ్రహంతో కార్యాలయంపై తెదేపా కార్యకర్తల దాడి

ధర్నా చేస్తున్న తెదేపా నాయకులు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: నలభై ఏళ్లుగా ఎవడికో.. హైదరాబాద్‌లో నివాసం ఉండేవాడికి హిందూపురం ప్రజలు బానిసలుగా బతుకుతున్నారని, వాడు ఎలాంటి అభివృద్ధి చేయలేదంటూ, బానిస బతుకులు మార్చుకోవాలంటూ వైకాపా సమన్వయకర్త దీపికా భర్త వేణురెడ్డి ఎమ్మెల్యే బాలకృష్ణపై శనివారం మధ్యాహ్నం లేపాక్షి మండలం శిరివరంలో ఓ కార్యక్రమంలో అనుచిత వ్యాఖ్యలు చేయడం వివాదస్పదంగా మారింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడమేగాక, వాటిని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వంద కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన సమయంలో వైకాపా నేత కవ్వింపు మాటలు తెదేపా కార్యకర్తల్లో ఆగ్రహాన్ని రగిల్చాయి. దీంతో కొందరు నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని వైకాపా నియోజకవర్గ కార్యాలయం వద్దకు ప్రశ్నించేందుకు శనివారం సాయంకాలం వెళ్లారు. కార్యాలయం అద్దాలను, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకొన్న వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకొన్నారు. అక్కడ నుంచి ర్యాలీగా ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని బైఠాయించి, ఎమ్మెల్యే బాలకృష్ణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు ఇచ్చారు.

నాయకుల నిరసన

ఎమ్మెల్యే బాలకృష్ణ నేతృత్వంలో హిందూపురం అభివృద్ధి చెందుతుంటే, ఇక తమకు, పార్టీకి పుట్టగతులు ఉండవని, శంకుస్థాపనలపై ప్రజల్లో చర్చ జరగకుండా తప్పుదారి పట్టించేందుకు వైకాపా నాయకుడు వేణురెడ్డి కుట్రలు పన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని తెదేపా నాయకులు మండిపడ్డారు. బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, హిందూపురం ప్రజలను బానిసలు అంటూ మాట్లాడటాన్ని నిరసిస్తూ తెదేపా శ్రేణులు శనివారం రాత్రి అంబేడ్కర్ కూడలిలో నిరసన తెలిపారు. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వేణురెడ్డి గత చరిత్ర ఏమిటో తెలుసుకోవాలని, ఇసుక మాఫియా దందా మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. ఎవరి హయాంలో హిందూపురం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కవ్వింపు చర్యలకు దిగితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

పేదల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తాం

మేరీ వటమట్టమ్, బబ్లూ గంగూలి

దివ్యాంగులను సన్మానించిన టింబక్టు వ్యవస్థాపకులు మేరీ, బబ్లూ గంగూలి

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: టింబక్టు కలెక్టివ్ సంస్థ 35వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం ఉదయం ప్రారంభమైన వేడుకలు శనివారం ఉదయం వరకు కొనసాగాయి. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రముఖుల ప్రసంగాలు, స్టాల్స్ ప్రదర్శన, జానపద, సాంస్కృతిక కళల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు ప్రాచీన కళల ప్రదర్శన పౌరాణిక నాటక ప్రదర్శనలు, తోలు బొమ్మలాట ద్వారా రామాయణ ఘట్టం, చెక్కభజన, కోలాటం, కీలు గుర్రాల నృత్యప్రదర్శన, డప్పు ఉరుముల వాయిద్యాలతో వేడుక నిర్వహించారు. గ్రామంలో ప్రాచీన కళల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. సంస్థ అభ్యున్నతి కోసం పాటుపడిన వారిని టింబక్టు వ్యవస్థాపకులు మేరీ వటమట్టమ్, బబ్లూ గంగూలి ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. 35 ఏళ్ల వార్షికోత్సవ స్ఫూర్తితో సంస్థ అభివృద్ధికి, పేద ప్రజల ప్రగతికి కృషి చేయాలని కోరారు. టింబక్టు కార్యక్రమాల నిర్వహణ ప్రతినిధులు, సభ్యులు, కళల ప్రదర్శన తిలకించేందుకు మండలం నుంచేగాక వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

సంప్రదాయ నృత్య ప్రదర్శన

జాతీయ ఖోఖో పోటీలకు నరేంద్ర

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఆమిద్యాలకు చెందిన నరేంద్ర అండర్- 19 విభాగంలో జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీడీ మారుతీప్రసాద్ శనివారం పేర్కొన్నారు. ఈనె 9 నుంచి 11 వరకు విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపడంతో అధికారులు జాతీయ పోటీలకు ఎంపిక చేశారన్నారు.

ఎరువుల అక్రమ నిల్వల నియంత్రణకు తనిఖీ బృందాలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో రబీ సీజన్‌లో రసాయన ఎరువుల అక్రమ నిల్వల నియంత్రణ, నాణ్యతను పరిశీలించేందుకు అంతర్గత తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఒక డివిజన్ ఏడీఏను మరో డివిజన్‌కు నియమించారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెలాఖరు వరకు తనిఖీలు చేసి, నివేదిక అందజేయాలని జేడీఏ ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా దుకాణాల్లో ఎరువుల నాణ్యత, నిల్వలు, అమ్మకాలు, రిజిస్టర్లు, బిల్లులు, ఇన్వాయిస్, ఇతర ప్రాంతాలకు ఎరువులు తరలించడం, ఎక్కువ ధరలకు అమ్ముకోవడం, అక్రమ నిల్వలు, రైతులకు కాకుండా ఇతర అవసరాలకు వాడకం, మిక్సింగ్ ప్లాంట్లకు తరలించడం, లైసెన్సులు, అక్రమంగా ఎరువులు తరలించడం, అనుమతి లేకుండా ఎరువుల అమ్మకం, బస్తా తూకాలు, డిమాండు లేకున్నా ఎరువులు అంటగట్టడం, తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు ఇవ్వాలని జేడీఏ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కళ్యాణదుర్గం వ్యవసాయ సబ్ డివిజన్‌కు తాడిపత్రి డివిజన్ ఏడీఏ రవి, అనంతపురం డివిజన్‌కు గుత్తి ఏడీఏ వెంకట్రాముడు, రాయదుర్గం డివిజన్‌కు ఉరవకొండ డివిజన్ ఏడీఏ సత్యనారాయణ, ఉరవకొండ డివిజన్‌కు కళ్యాణదుర్గం ఏడీఏ యల్లప్ప, తాడిపత్రి డివిజన్‌కు రాయదుర్గం డివిజన్ ఏడీఏ పద్మజ, గుత్తి డివిజన్‌కు అనంతపురం డివిజన్ ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ నియమించారు.

పరీక్షలా.. తరగతిలో పాఠాలా?

ఆర్ట్స్ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ విద్య సెమిస్టర్ పరీక్షల నిర్వహణపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పరీక్షలు రాస్తున్నట్లుగా లేదని, తరగతిలో పాఠాలు బోధిస్తున్నట్లుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేమన ఎద్దేవా చేశారు. ప్రైవేటు న్యాయ కళాశాల విద్యార్థులకు ఆర్ట్స్ కళాశాలలో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు ఒకరి పక్కన ఒకరు కూర్చొని పరీక్షలు రాయడం దారుణమని, కనీస పర్యవేక్షణ కూడా లేదని, పాఠశాలల్లో పిల్లలకు నిర్వహించే పరీక్షల కంటే దారుణంగా నిర్వహించారని విమర్శించారు. వర్సిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. - న్యూస్‌టుడే, ఎస్కేయూ

సంప్రోక్షణ ప్రాకారోత్సవం

కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సంప్రోక్షణ, ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలోని గోపురాలకు కలశాలను ప్రతిష్ఠించి 16 రోజులు కావడంతో ఆలయాన్ని శుభ్రం చేశారు. హోమగుండాలను తొలగించారు. అనంతరం సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను రథంలో ఉంచి అలంకరించి ఆలయం చుట్టూ తిప్పారు. కార్యక్రమంలో ఆలయం ధర్మకర్త సుగుణమ్మ, ఉపకమిషనర్ విజయరాజు, సహాయ కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వరుడు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గుంతకల్లు

ఆక్రమణ గుర్తించి..

రామగిరి మండల పరిధి ఆర్.కొత్తపల్లిలో గ్రామ కంఠం భూమి కబ్జాకు గురైందని గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో శనివారం సిబ్బంది సర్వే చేపట్టారు. సర్వే నంబరు 261లో 13.31 ఎకరాల భూమి ఉందని ఇందులో 1.5 ఎకరాల భూమిని గత ప్రభుత్వంలో స్థానిక వైకాపా నేత ఆక్రమించి, అప్పటి వీఆర్వో సహకారంతో ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారని గ్రామస్థులు సచివాలయ, రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో సర్వే చేపట్టినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆక్రమణకు గురైన గ్రామకంఠం భూమని స్వాధీనం చేసుకోవాలని వారు ఫిర్యాదు చేశారు. దీనిపై పరిశీలిస్తున్నామని, విచారణ చేసి చర్యలు చేపడతామని తహసీల్దార్ రవికుమార్ పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, రామగిరి

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

సమీక్షిస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి, న్యాయమూర్తి రాజశేఖర్

అనంతపురం(మూడోరోడ్డు), న్యూస్‌టుడే: డిసెంబరు 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. జిల్లా న్యాయసేవాసదన్‌లో శనివారం ఆయన పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి రాజశేఖర్ మాట్లాడుతూ.. ఇప్పటికే కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులతోపాటు ప్రీలిటిగేషన్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించాలన్నారు. పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు తమ పరిధిలోని కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాజీ కాదగిన ఎక్సైజ్ కేసులు, క్రిమినల్ కేసులను పరిష్కరించాలన్నారు. అన్ని రకాల సివిల్ కేసులు, మోటారు ప్రమాద భరిత కేసుల పరిష్కారానికి పాటు పడాలన్నారు. సీఐలు జగదీశ్, భాస్కర్‌గౌడు, ఎస్సైలు రాంబాబు, పుల్లయ్య, వెంకటేశ్వరులు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రేవతి పాల్గొన్నారు.

జాతీయస్థాయి కుస్తీ పోటీలకు లావణ్య

పామిడి, న్యూస్‌టుడే: పామిడి 5వ వార్డులోని ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న దాసరి లావణ్య ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో జయనాయక్ తెలిపారు. శనివారం హెచ్‌ఎం శ్యామల, పీడీ అంపగౌని షణ్ముఖ, ఉపాధ్యాయబృందం విద్యార్థులను అభినందించారు. ఈ పాఠశాల నుంచి యశశ్విని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించగా, అండర్-14 రాష్ట్రస్థాయిలో లావణ్య బంగారు పతకంతోపాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న కుస్తీ కోచ్ రాఘవేంద్ర శిక్షణలో రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఆహార పదార్థాల్లో నాణ్యత లేకుంటే కఠిన చర్యలు

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు కృషి చేస్తామని ఉమ్మడి అనంతపురం జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలరు కె.దేవరాజ్ తెలిపారు. నగరంలోని ఆహార భద్రత, నాణ్యత ప్రమాణాలు అమలుశాఖ కార్యాలయంలో శనివారం సాయంకాలం ఏఎఫ్‌సీ బాధ్యతలు చేపట్టారు. అనంతపురం డివిజన్ ఫుడ్‌సేఫ్టీ అధికారిణి తస్లీమ్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎఫ్‌సీ బాధ్యతలు చేట్టిన కె.దేవరాజ్ జిల్లా కలెక్టరు ఆనంద్, సంయుక్త కలెక్టరు శివనారాయణ శర్మ కార్యాలయాలకు వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆహార భద్రత, నాణ్యత ప్రమాణాలను ఉల్లంఘించిన నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపార నిర్వహణకు అనుమతి తీసుకోవాలని హోటళ్లు, రెస్టారెంట్లు, పలు వ్యాపార సంస్థల నిర్వాహకులకు అవగాహన కలిగిస్తామన్నారు.

18న జిల్లావ్యాప్తంగా ఆందోళనలు: సీపీఐ

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టాలని సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఈనెల 18న జరిగే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ ఆందోళన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రధానిగా 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ కనుసన్నల్లో రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 143 వెనుకబడిన కులాలు ఉండగా, గత స్థానిక ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన సీట్లు తగ్గించడం వల్ల వేల సంఖ్యలో స్థానిక సంస్థల్లో బీసీలు స్థానాలు కోల్పోయారన్నారు.

ఎయిడెడ్ పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: అనంత జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు డీఈవో ప్రసాద్ బాబు తెలిపారు. సెయింట్ మేరీస్ బాలికల ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, ఆర్‌సీఎం ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల్లో ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. సెయింట్ మేరీస్ పాఠశాలలో బయాలజీ, తెలుగు స్కూల్ అసిస్టెంట్లు, హిందీ, తెలుగు లాంగ్వేజీ పండిట్లు, పీటీఈ ఒక్కొక్క పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఆర్‌సీఎం పాఠశాలలో ఎస్జీటీ పోస్టులు 5 భర్తీ చేస్తున్నామన్నారు. ఈనెల 25లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి మండలంలోని చుక్కలూరు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యవసాయ కూలీ మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి గ్రామానికి చెందిన కులశేఖర్(42) వ్యవసాయ కూలీగా జీవనం సాగించేవాడు. శనివారం తెల్లవారుజామున సొంత పనిపై ద్విచక్రవాహనంపై తాడిపత్రికి వచ్చి తిరిగి వెళ్తుండగా చుక్కలూరు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో కులశేఖర్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు.

తలుపుల, న్యూస్‌టుడే: వేపమానిపేట పంచాయతీ గంజివారిపల్లి సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఏఎస్సై గుర్రప్ప కథనం ప్రకారం.. ఈదులకుంట్లపల్లికి చెందిన వెంకటనారాయణ(50) పని నిమిత్తం తలుపులకు వచ్చి తిరిగి వెళ్తుండగా గంజివారిపల్లి వద్ద మర్రిచెట్టు సమీపంలోకి రాగానే పులిగుండ్లపల్లి పంచాయతీ జ్యోతివాండ్లపల్లికి చెందిన వంశీ, పవన్, ఇద్దరు యువకులు ఎదురుగా ద్విచక్రవాహనంలో వచ్చి ఢీకొనడంతో మృత్యువాత పడ్డారు. యువకులిద్దరికీ స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

చెట్టుపై నుంచి పడి కాపరి మృత్యువాత

శీన

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లపల్లికి చెందిన మేకల కాపరి బోయ శీన(49) శనివారం జీవాలకు మేత కోసం చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు జారిపడి దుర్మరణం చెందాడు. శీనకు భార్య చంద్రమ్మ, ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్ద మృతితో తమకు దిక్కెవరని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

FINANCIAL SERVICES

All type of funds: Mortgage (any prop, with/ without income) Projects, subsidy, takeover, startup, Cheq fin for Busi/High Salary. Low int. Ct. 9019388175.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

HOUSE FOR SALE

ATP అనంతటౌన్ షిప్ Opp: శిల్పా లేపాక్షినగర్ నందు 2 BHK ఇల్లు అమ్మకమునకు కలదు. Cell: 8008538019

ATP టౌన్, విద్యుత్‌నగర్-2, హమాలికాలని దగ్గర, ప్లాటు నెం.88, D.No: 12-5-243 నందుకల గ్రౌండ్ మరియు 1వ ఫ్లోరుతో నిర్మితమై, బోర్ మరియు మున్సిపల్ వాటర్ కనెక్షన్ కల్గిన ఇల్లు అమ్మబడును. Cell: 9441078762.

ఇల్లు అమ్మబడును సర్వేనెం. 212/2, డోర్ నెంబర్: 3-444, స్టార్‌స్టీల్స్ ప్రక్కన, సోమనాథ్‌నగర్, తపోవనం సర్కిల్ ATPలో పడమర ఫేస్ 5 సెంట్లలో గల ఇల్లు సెల్: 9441228059

PLOT FOR SALE

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNSగా ర్మెంట్స్‌వెనుక LP No: 149/90, ప్లాట్ నంబర్ 10 తూర్పుఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 9440285259

ఏటీపీ To చెన్నైరోడ్, అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కాలేజి ఎదురుగా ఇటుకలపల్లి దగ్గరక మర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్రైవేట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 9440285259.

ATP Kadiri Rd., Vinsent Depaul School Opp రోడ్ నుంచి 3rd Bit AHUDA అప్రూవ్డ్, North 40ft West 30ft రోడ్, Corner 10 Cents Sale 9581196786.

ATP బైపాస్-హార్మోన్ సిటీ ఆనుకొని రెసిడెన్సియల్ ప్లాట్లు & సాక్షి ప్రెస్ బ్యాక్‌సైడ్ రోడ్డుకి, కమర్షియల్ సైట్ 21 సెంట్లు అమ్మబడును. వాట్సాప్‌కాల్ మాత్రమే. +91 6300772262.

TO LET

ATP కోర్టురోడ్ నందు యూనియన్ బ్యాంక్ వెనుక చైతన్య స్కూలు దగ్గర D.No.8/226. 2BHK Ground Floor తూర్పు వాకిలిగల ఇల్లు బాడుగకు కలదు. Ph No: 9491156796.

JOBS

కదిరి జీ-డిజిటల్ షోరూంలో మేనేజర్‌గా పనిచేయుటకు 10 సం.ల సేల్స్ అనుభవం కలిగిన వ్యక్తులు కావలెను. జీతం: 15K+ ఇన్సెంటివ్ Ph:97058 26033.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

సత్య ఇన్‌స్టిట్యూషన్ (కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్) ATP నందు జిల్లా వ్యాప్తంగా PROలు కావలెను. శ్యాలరీ 18K to 25K PM ✆ 9063995989, 9052482559.

కావలెను: M.G.B Mobiles (మహీంద్రా కార్ షోరూమ్) నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు డిగ్రీ పూర్తి చేసినవారు కావలెను. ఆటోమొబైల్ సేల్స్ నందు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొన్నవచ్చును. సంప్ర: 8333929186.

అనంతపురంలో కీర్తి సోలార్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర|| Cell: 84668 87348.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

కర్ణాటక కొప్పళ జిల్లాలో ఉన్న కోళ్ళ ఫారంలో పని చేయుటకు సూపర్‌వైజర్ మరియు ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఫోన్: 7829928044

గౌస్ ఐరన్ మార్ట్, కమలానగర్, ATPలో పనిచేయుటకు Tally పరిజ్ఞానం & అనుభవం కల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సెల్: 9908989802, 9346588769.

అనంతపురం టౌన్‌లో ప్రముఖ కంపెనీ వస్తువులను డెలివరి చేయడానికి స్త్రీ/ పురుషులు అర్జెంటుగా కావలెను. సంప్రదించండి: 8919076891.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

డీఈవోకు వినతిపత్రం ఇస్తున్న యూటీఎఫ్ ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయండి

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: కన్నడ పాఠశాలల్లో ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్, ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్ పోస్టులను భర్తీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబుకు శనివారం యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవిందరాజ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఇరలప్ప, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయ్యన్న, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పల్లకీసేవ

ఉరవకొండ, కణేకల్లు, కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీవారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు.

శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి

పల్లకిలో ఊరేగుతున్న శ్రీవారు

చండీ హోమం: కణేకల్లులోని కనకదుర్గ ఆలయంలో చండీహోమం ఘనంగా సాగింది. భక్తులు గంగపూజ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. వీరశైవ గురువులు శాంత లింగ, వీరభద్ర, చన్నవీర శివాచార్య స్వాములు హోమాలు నిర్వహించారు. ఆదివారం చండీ హోమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

మోటారు బిగించారు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: దాసంపల్లి గ్రామంలో నీటి పథకానికి సంబంధించిన మోటారును ఎట్టకేలకు అధికారులు ఏర్పాటు చేశారు. ఈనెల 11న 'మోటారు ఎప్పుడు బిగిస్తరు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి శనివారం ఎంపీడీవో ధనుంజయనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్, కార్యదర్శి రవి గ్రామానికి వెళ్లి నీటి బోరును పరిశీలించారు. కొత్త మోటారును కొనుగోలు చేసి బిగించారు. ఎన్నో రోజులుగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారం అయిందని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

డి.హీరేహాళ్: హిర్దేహాళ్‌కు వెళ్లే దారిలోని ఎస్సీ కాలనీలో విద్యుత్తు నియంత్రికకు పక్కన తీగ విషయంపై 'అల్లుకున్న నిర్లక్ష్యం' అనే శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఏఈ సరిలాషన్ శనివారం సిబ్బందితో వెళ్లి తీగను తొలగించారు. నియంత్రికను వేరే ప్రాంతానికి తరలించి ప్రమాదాలు నివారించాలని కాలనీవాసులు కోరగా.. తగు చర్యలు తీసుకుంటామని ఏఈ పేర్కొన్నారు.

నారీశక్తి కుటుంబ ప్రగతికి సోపానం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: మహిళలు మహాశక్తిగా ఎదిగి కుటుంబ ప్రగతికి పాటు పడాలని ఉపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. శనివారం రెవెన్యూ కాలనీలోని సరస్వతి విద్యామందిరంలో నిర్వహించిన 'సప్తశక్తి'లో ఆమెతోపాటు వైద్య అధికారిణి శారద హాజరై మాట్లాడారు. స్వచ్ఛతకు పాటుపడాలని, ఇంటి నుంచే ప్లాస్టిక్ నిషేధం అమలు చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. హెచ్‌ఎం కరణం తిరుమలరావు, ఉపాధ్యాయులు యశోద, నర్మదా, లీలావతి పాల్గొన్నారు.

ఏళ్లనాటి చెత్త.. తీరేనా చింత?

జేసీబీ సాయంతో చెత్త తొలగింపు

న్యూస్‌టుడే, రాయదుర్గం

కంపోస్టు యార్డులో రెండు రోజులుగా నిర్వహిస్తున్న చెత్త పనులతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. దశాబ్దాల చెత్తను జేసీబీలతో తోడుతుండటంతో దుర్వాసనతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. శాంతినగర్, పార్వతినగర్ కాలనీ వాసులు దుర్గంధంతో సతమతమవుతున్నారు.

● కానరాని ముందస్తు చర్యలు

దీనికితోడు దుమ్మూధూళి ఇళ్లపై పారుతుండని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు బయటికి రావాలంటే మాస్కులు ధరించాల్సిన పరిస్థితి నెలకొంది. దుర్వాసన రాకుండా గుత్తేదారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు.

పొంచి ఉన్న వ్యాధుల ముప్పు

వృద్ధుల దుర్వాసనతో శ్వాసకోశవ్యాధులు, చర్మ వ్యాధులు, జ్వరాలు తలెత్తుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పట్టణ శివారులోని 11 ఎకరాల మేర విస్తరించిన కంపోస్టు యార్డులో రైల్వే లైను, హనుమంతప్ప కుంట వైపు నుంచి చెత్తశుద్ధి పనులు చేయకుండా జనావాసాలకు సమీపం నుంచి చేస్తుండటంతో దుర్గంధం నెలకొంది. ఇకనైనా దుర్వాసన వ్యాపించకుండా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నాం

ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసమే చెత్తశుద్ధి కార్యక్రమాన్ని చేపడుతున్నాం. చెత్తపై బ్లీచింగ్ పౌడర్‌ను చల్లుతున్నాం. పక్షం రోజుల్లోగా పార్వతినగర్ వైపున ఉన్న చెత్తశుద్ధి పూర్తవుతుంది. భవిష్యత్తులోనూ చెత్త దుర్గంధం లేకుండా చేస్తున్నాం.. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలి.

- వి.దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్

ఆంజనేయస్వామికి కార్తిక పూజలు

మురడి శ్రీఆంజనేయస్వామి

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: మురడిలో శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో కార్తిక మాసం తుది శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామాంజినేయస్వామి, పవన్ స్వామిలు పేర్కొన్నారు.

మహిళా రైతు సంఘాలు బలోపేతం చేద్దాం

కళ్యాణదుర్గం గ్రామీణం: మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి కృషి చేయాలని వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ నారాయణ పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్‌సీ గోవిందరాజులు, రైతుల సంఘం అధ్యక్షురాలు కేసమ్మ, కార్యదర్శి నాగలక్ష్మీ పాల్గొని మాట్లాడారు.

సురక్ష యాప్ వినియోగించుకోండి

మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మద్యం దుకాణాల వద్ద బాటిళ్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను సురక్ష యాప్ ద్వారా పరీక్షించుకోవచ్చని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య పేర్కొన్నారు. శనివారం ఆబ్కారీ కార్యాలయాన్ని ఆ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్‌తో కలిసి తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నకిలీ మద్యంపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. కర్ణాటక మద్యం రాకుండా మొబైల్ పార్టీ ఆధ్వర్యంలో గస్తీ నిర్వహించాలని చెప్పారు. బెల్ట్‌దుకాణాలు ఉండకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ సోమశేఖర్, ఎస్సై శంకర్‌నారాయణ, హెడ్‌కానిస్టేబుల్ ఇమ్రాన్, కానిస్టేబుళ్లు నరసరాజు, ప్రతాప్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన

స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు విద్యార్థులు, స్థానికులు

కళ్యాణదుర్గం, రాయదుర్గం, విడపనకల్లు, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: వ్యక్తిగత శుభ్రతతోనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని కమిషనర్ వంశీకృష్ణభార్గవ పేర్కొన్నారు. శనివారం బాలికోన్నత పాఠశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర' పై విద్యార్థులకు అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చేతుల శుభ్రతను వైద్య సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ● రాయదుర్గం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన పారిశుద్ధ్య యంత్రాలను రూ.44 లక్షలతో కొనుగోలు చేసినట్లుగా కమిషనరు దివాకర్‌రెడ్డి తెలిపారు. వీధులు, కూడళ్లలోని 26 డస్ట్‌బిన్లకు రూ.4 లక్షలతో మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. ● విడపనకల్లు మండలం ఉండబండలో ఎంపీడీఓ రాధాకృష్ణ, ఈఓఆర్‌డీ సత్యబాబు, ఏఓ భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నాయకులు వన్నూరుస్వామి, రమేష్ పాల్గొన్నారు. ● బొమ్మనహాళ్, ఉద్దేహాళ్, ఉప్పరహాళ్ తదితర గ్రామాల్లో పంచాయతీ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు మానవహారం నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో విజయభాస్కర్, గౌరీ శంకర్, కార్యదర్శిలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం చేయాలని గ్రామస్థుల అభ్యర్థన

శెట్టూరు, న్యూస్‌టుడే: గతంలో అధికారులు అన్యాయం చేశారని, సర్వే నంబరు 172..1లోని 3.16 ఎకరాలను పరిశీలించి విచారణ చేపట్టాలని బాధితులు వాపోయారు. శెట్టూరు మండలం అయ్యగార్లపల్లికి చెందిన పలువురు గ్రామస్థులు భూ సమస్యపై జడ్పీటీసీ సభ్యుడు మంజునాథ్‌తో కలిసి శనివారం తహసీల్దారు ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు. తహసీల్దారు ఈశ్వరమ్మ మాట్లాడుతూ సర్వే చేయించడంతో పాటు రికార్డుల్లో ఏముందో పరిశీలించి ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఆమె వారికి హామీ ఇచ్చారు.

ఆధారాలు చూపుతున్న రైతులు

ఆపదలో ఆదుకుంటాం: ఎమ్మెల్యే కాలవ

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: ఎం.హనుమాపురంలో ఇద్దరు కార్యకర్తలను తెదేపా కోల్పోవడం అత్యంత బాధాకరమని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఎం.హనుమాపురం గ్రామానికి వెళ్లి అనారోగ్యంతో మృతిచెందిన విరుపాక్షరెడ్డి, కెంగప్పలకు నివాళి అర్పించిన సందర్భంగా మాట్లాడారు. బాధిత కుటుంబీకులను ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. రాయదుర్గం మార్కెట్ యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, నాయకులు

తాగునీరు నింపండి మహాప్రభు

వజ్రకరూరు మండలం పందికుంట గ్రామంలో బీసీ కాలనీ- రాగులపాడు దారిలోని ట్యాంకు నిరుపయోగంగా మారింది. గతంలో ఈ ట్యాంకు నీటిని ప్రజలు అవసరాలకు ఉపయోగించుకునేవారు. కొన్నిరోజులుగా ఇందులో నీటిని నింపకపోవడతో ప్రజలు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై కార్యదర్శి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పరిశీలించి ట్యాంకులో నీటిని నింపుతామని హామీ ఇచ్చారు.

- న్యూస్‌టుడే, వజ్రకరూరు

పైపులైన్‌కు మరమ్మతులు పట్టవా?

ఉరవకొండ మండలం నింబగల్లుకు తాగునీటిని అందించే ప్రధాన పైపులైన్ హెచ్చెల్సీ వంతెన వద్ద లీకవుతుండటంతో స్వచ్ఛనీరు వృథాగా పోతుంది. అంతేకాకుండా దారి బురదగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చాలాకాలంగా ఇలాగు ఉన్నా.. కనీసం మరమ్మతులు చేయించే దిశగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇక్కడ వాహనాలు బురదలో ఇరుక్కుంటున్నాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా పెద్ద ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు గుర్తించి పైపులైన్‌కు మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, ఉరవకొండ

ఎన్నాళ్లీ.. ట్రాఫిక్ జామ్

కంబదూరులో వెడల్పు లేని ప్రధాన దారిలో ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలుపుతుండటంతో ప్రతి నిత్యం ట్రాఫిక్ జామ్‌తో ప్రయాణికులు అగచాట్లు పడుతున్నారు. పోలీసులు వాహనాల పార్కింగ్ ఆపగలిగితే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కంబదూరు

ప్రమాదకర తీగలు తొలగించండి

తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్తు తీగలతో ప్రమాదం జరిగితే కాని స్పందించరా? అంటూ కణేకల్లు క్రాసింగువాసులు మారుతిప్రసాద్, పర్వతరెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఈ తీగల వల్ల ఇళ్ల నిర్మాణ పనులకు తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయని, అయినా చేతికందే ఎత్తులో వేలాడుతున్న హెచ్‌టీ లైను విద్యుత్తు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తీగలు తొలగించి లైను మార్పిడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కణేకల్లు

వేడుకగా బిర్సా ముండా జయంతి

నివాళి అర్పిస్తున్న ప్రజలు

వజ్రకరూరు: వజ్రకరూరు మండలం బోడిసానిపల్లితండాలో బిర్సా ముండా జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఎంపీడీఓ శివాజీరెడ్డి బిర్సాముండా ఫొటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచి మోనాలీసా, కార్యదర్శి మల్లయ్య, శివశంకర్ పాల్గొన్నారు.

బెళుగుప్ప: గిరిజన హక్కుల కోసం పోరాడిన బిర్సాముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు మల్లికార్జున పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు

జ్యోతులు, కలశాలతో ప్రజలు

కుందుర్పి: నిజవళ్లిలో మహర్షి వాల్మీకి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. మహర్షి విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు జ్యోతులు, కలశాలతో వాల్మీకి విగ్రహం వరకూ ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహం వద్ద అన్నసంతర్పణం చేశారు. కర్ణాటక గ్రామాల నుంచి పెద్దఎత్తున బంధువులు, కులస్థులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో పంటల నమోదు జాబితా

విడపనకల్లు, కణేకల్లు, కంబదూరు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలంలో పంట నమోదు వివరాల జాబితా సచివాలయాలలో ప్రదర్శనకు పెట్టినట్లు ఏవో పెన్నయ్య పేర్కొన్నారు. అభ్యంతరాలు ఉంటే సంబధిత రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. వీఏఏ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు. ● కణేకల్లు సచివాలయలలో ప్రదర్శించిన ఈ-పంట నమోదు జాబితాలో అభ్యంతరాలుంటే ఈనెల 19లోపు సంబంధిత ఆర్‌ఎస్‌కే సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి సరిచేయించుకోవాలని ఏఓ జగదీష్ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌కేలలో శనివారం ఆయన మాట్లాడారు. ● అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ-పంట నమోదు జాబితాను ప్రదర్శించినట్లు **కంబదూరు** ఏవో మహేష్ పేర్కొన్నారు. ఏవైనా పొరపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ఉరవకొండ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థుల శ్రమదానం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ఇళ్ల పరిసరాలు శుభ్రం చేసుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు, శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాధాకృష్ణ, తిమ్మరాజు, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, సామాజిక శుభ్రతను పాటిస్తే స్వచ్ఛత నెలకొంటుందని ఎంపీడీవో రవిప్రసాద్, ఉప ఎంపీడీవో సతీశ్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానికంగా నిర్వహించిన స్వచ్ఛత దినోత్సవంలో వారు మాట్లాడారు. చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు.

అడవి జంతువుల కట్టడికి చర్యలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: అడవి జంతువులను కట్టడి చేసేందుకు ప్రత్యేక రెస్క్యూ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు అనంతపురం, చిత్తూరు జిల్లాల సర్కిల్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ అధికారిణి యశోదాబాయి తెలిపారు. శనివారం ఓబుళాపురం ఓఎంసీ గనులు పరిశీలించిన తదుపరి రాయదుర్గం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆమె మాట్లాడారు. ఎలుగుబంట్లు, చిరుతలు సంచరించే ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అడవుల్లో పచ్చదనం పెంపునకు మొక్కలు పెంచనున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక అటవీశాఖ జిల్లా అధికారి గురు ప్రభాకర్, డీఆర్వో దామోదర్‌రెడ్డి, బీట్ ఆఫీసర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

పుస్తకాలు పరిశీలిస్తున్న విద్యార్థులు

ఉరవకొండ: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉరవకొండ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది. పుస్తక పఠనంపై విద్యార్థులకు గ్రంథ పాలకుడు ప్రతాప రెడ్డి అవగాహన కల్పించారు.

కళ్యాణదుర్గం: గ్రంథాలయాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ హర్షలత తెలిపారు. శనివారం కళాశాలలో వారోత్సవాలు ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రంథాలయ శాఖాధికారి మహేంద్రరావు, అధ్యాపకులు శైలజారాణి, శ్రీధర్, జ్యోత్స్న, కలీముల్లా, గోపి పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

క్రైం కార్నర్

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం పాల్తూరు వద్ద కూలీల ఆటో బోల్తాపడి పలువురి కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. పాల్తూరు గ్రామానికి చెందిన 14 మంది కూలీలు హావళిగి గ్రామంలో పనులకు వెళ్లి సాయంత్రం తిరిగొస్తుండగా ఆటో బోల్తాపడింది. పలువురు కూలీలు గాయపడగా.. స్థానికులు 108 వాహన సాయంతో ఉరవకొండ ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. శాంతమ్మ తీవ్రంగా గాయపడగా, పరుశురాం, మీనాక్షి, లక్ష్మీ, ప్రమీళ, గంగమ్మ, గుండన్న కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. మరికొంత మంది కూలీలు పాల్తూరు అసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎస్సై జనార్దన్ నాయుడు, ఏఎస్ఐ అశోక్ కుమార్ కూలీల వివరాలు సేకరించారు.

కళ్యాణదుర్గం గ్రామీణం: నారాయణపురం సమీపంలో శనివారం పరిగి నుంచి ద్విచక్రవాహనంపై బళ్లారికి వెళ్తున్న రాజు, భాస్కర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వీరిని 108కు సాయంతో కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురం తీసుకెళ్లారు.

జూదరుల అరెస్టు

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామ శివారులో జూదం ఆడుచున్న 10 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 14,300 వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగస్వామి తెలిపారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

అవీ.. ఇవీ.. అన్నీ..

కణేకల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని తెదేపా మండల కన్వీనర్ వన్నారెడ్డి పేర్కొన్నారు. శనివారం తెదేపా నాయకులు నూతన మండల కన్వీనర్‌ను సత్కరించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ లాలెప్ప, నాయకులు ఆనందరాజు, బసవరాజు, సుదర్శన్, రమేష్, చంద్రశేఖరగుప్త, చాంద్, మాబుసాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి బండల వితరణ

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం బూదగవి సూర్యదేవాలయం అభివృద్ధికి దాతలు తోడ్పాటును అందించారు. ఇందులో భాగంగా శనివారం పామిడి మండలం అక్కజంపల్లి గ్రామానికి చెందిన మనోహర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి రూ. లక్ష విలువైన బండలను అందించినట్లు ఛైర్మన్ చిరంజీవి, ప్రతినిధి మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

కుందుర్పి, న్యూస్‌టుడే: అపిలేపల్లికి చెందిన హనుమంతరాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందగా. సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.65 వేల చెక్కును తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈరన్న శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ కర్తనపర్తి రామాంజినేయులు, నాయకులు వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.

'బలవంతపు భూసేకరణ నిలిపేయాలి'

ఉరవకొండ, న్యూస్‌టుడే: సౌర విద్యుత్తు పరిశ్రమల పేరిట బలవంతపు భూసేకరణను ఆపాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి పేర్కొన్నారు. ఈనెల 27, 28న ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గార్లదిన్నెలో నిర్వహించే రైతుసభకు సంబంధించిన గోడపత్రాలు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

సాదాసీదాగా పంచాయతీ సమావేశం

ఉరవకొండ, న్యూస్‌టుడే: శనివారం సర్పంచి లలితమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సమావేశం సాదాసీదాగా ముగిసింది. అజెండాలో రూపొందించిన ఖర్చు పద్దులపై చర్చించారు. గవిమఠం స్థలాన్ని అద్దెకు తీసుకొని కూరగాయల మార్కెట్టు ఏర్పాటుకు, లత్తవరం రహదారిలో పంచాయతీ స్థలంలో భవన సముదాయ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపే అంశాన్ని ప్రస్తావించారు. సమావేశంలో కార్యదర్శి గౌస్‌సాహెబ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేయండి

కళ్యాణదుర్గం గ్రామీణం: ప్రతి ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలతోపాటు కుష్ఠు లక్షణాలపై విచారణ చేపట్టాలని వైద్యాధికారిణి ప్రత్యూష పేర్కొన్నారు. శనివారం ముద్దినాయనపల్లి పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సీహెచ్‌వో చెన్నమ్మ, సూపర్‌వైజర్లు సురేష్ బాబు, భాగలక్ష్మీ, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

నేటి నుంచి 'అయ్యప్ప'లకు అన్నదానం

ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం నుంచి సంక్రాంతి వరకు నిత్యం మధ్యాహ్నం అన్నదాన(చద్ది) ఏర్పాటు చేసినట్లు ఆలయ అన్నదాన సమితి ప్రతినిధి, పీఆర్ డీఈఈ వెంకటేశులు శనివారం పేర్కొన్నారు. 20 ఏళ్లుగా దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.

20 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

రాయదుర్గం: జిల్లాలో సామాజిక అటవీశాఖ ఆధ్వర్యంలో 20 లక్షల మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లుగా సోషియల్ ఫారెస్టు జిల్లా అధికారి గురుప్రభాకర్ తెలిపారు. జిల్లాలో 26.50 లక్షల మొక్కలు పెంచే లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. కళ్యాణదుర్గం, విడపనకల్ నర్సరీల్లో మొక్కలు పెంచినట్లుగా తెలిపారు.

ఇబ్బందులకు గురిచేయడం తగదు: సీఐటీయూ

మాట్లాడుతున్న నాగేంద్రకుమార్

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరామిరెడ్డి నీటి పథకంలో 18 సంవత్సరాలుగా కార్మికులుగా పని చేస్తున్న వారి జీతాల్లో కోతలు విధిస్తూ బెదిరింపులకు గురిచేయడం హేయమైన చర్యగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం నీటి పథకం పంప్‌హౌస్ వద్ద కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ తాలూకా అధ్యక్షులు రంగనాథ్, యూనియన్ జిల్లా కార్యదర్శి రాము, కోశాధికారి వన్నూరస్వామి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: సీపీఐ

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా హామీలు నెరవేర్చడంతో విఫలమైందని సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున పేర్కొన్నారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పీరా, తేజ, రహీమ్ తదితరులు నాయకులు తిప్పేస్వామి, గౌస్ పాల్గొన్నారు.

Swamy Vivekananda Degree & PG College
Mudigallu Road, Kalyanadurgam
Notification for Category B Seats
Applications are invited from eligible candidates for category B seats (Management) for 4 years degree for 2025-26. Eligibility: Intermediate (10+2) or equivalent exam and above. Last Date to apply : 17-11-2025 to 20-11-2025. Registration Fee Rs 500/-
Contact : Principal 9014219389, 9849038371
E-Mail id : svndc.kld@gmail.com

(c) eenadu

గుంతకల్లు
•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

గుత్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయండి

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని రాయలసీమ విమోచన సమితి నాయకులు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆ సమితి ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. రైల్వేస్టేషన్ 159 సంవత్సరాలు పూర్తిచేసుకున్నా.. నేటికీ ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. కొత్త రైల్వే బుకింగ్ కార్యాలయ నిర్మాణ పనులు మధ్యలోనే నిలిపివేశారని విమర్శించారు. గుత్తి షెడ్డు దేశానికే గర్వకారణమని, ఇందులో 300 ఇంజినీర్లు పనులు చేస్తున్నా తగినంత గుర్తింపు లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నిధులు విడుదల చేసి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని సమితి నాయకులు కోరారు.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరిద్దాం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో డిసెంబర్ 13న నిర్వహించే మెగాలోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరిద్దామని సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథాచారి పేర్కొన్నారు. రాజీకి వీలున్న సివిల్, క్రిమినల్, ఎంవీ, భరణం, ఆబ్కారీ కేసులను అదాలత్‌లో పరిష్కరించేందుకు పోలీసులు, న్యాయవాదులు సహకరించాలని కోరారు. శనివారం ఏడీజే కోర్టులో గుత్తి, పామిడి, పెద్దవడుగూరు పోలీసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుల రాజీతోనే ప్రశాంత జీవనం సాధ్యమన్నారు. రాజీకి ఇరువర్గాలను ఒప్పించాలన్నారు. కక్షిదారులను అదాలత్‌లో కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనంపై చైతన్యవంతులను చేయాలన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి కాశీవిశ్వనాథాచారి

తెలుగుభాషను మరవొద్దు

తాడిపత్రి, న్యూస్‌టుడే: విద్యార్థులు మాతృభాష తెలుగును ఎప్పటికీ మరవరాదని జనప్రియ కవి ఏలూరు వెంగన్న పేర్కొన్నారు. స్థానిక నందలపాడులోని సౌభాగ్య సింధూ అనాథ ఆశ్రమంలో నిర్వహించిన వేమన పద్య పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు శనివారం బహుమతుల ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో చాలామంది పరభాష వ్యామోహంలో పడి మాతృభాషను మరుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అనాథ ఆశ్రమ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయుడు రఘురామిరెడ్డి, సభ్యులు తులసీదాస్, రవీంద్ర తదితులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

రంగనాథుడి ఆలయం..

హంగులకు నోచుకునేనా!

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో ఉన్న బొలికొండ రంగనాథస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలయ పురోగతిపై దృష్టి సారించలేదు. దీంతో అక్కడ సమస్యలు తాండవిస్తున్నాయి. బృహత్తర ప్రణాళికకు నోచుకోవడం లేదు. ఆలయ వార్షిక ఆదాయం సుమారు రూ.50 లక్షల వరకు ఉంటోంది. ఆలయానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు వస్తుంటారు. కాని అధికారులు భక్తులకు ఆ స్థాయిలో సౌకర్యాలు కల్పించడం లేదు. ముఖ్యంగా ఆలయానికి పాలక వర్గం లేకపోవడం, ఆలయాన్ని నియోజకవర్గ నాయకులు పట్టించుకోకపోవడం ప్రధాన సమస్యగా మారింది.

బృహత్తర ప్రణాళికలోని అంశాలు..

ఆలయ బృహత్తర ప్రణాళిక కోసం దేవాలయం ఆదాయం నుంచి 20 శాతం కేటాయిస్తే మరో 80 శాతం ప్రభుత్వం భరిస్తుంది. అభివృద్ధి పనులకు దాదాపు రూ.5 కోట్ల వరకు నిధులు అవసరం అవుతాయని అధికారులు చెబుతున్నారు.

● 10 అడుగుల మేర దిగువకు ఉన్న ఆలయ గర్భగుడి ఎత్తు పెంచాలి. ● నాలుగు వైపులా గాలి గోపురాలు నిర్మించాలి. ● ప్రాకార నిర్మాణం, భక్తులు స్నానాలు చేసే పుష్కరిణిని మరమ్మతు చేయాల్సి ఉంది.

వసతుల లేమితో ఇబ్బందులు..

భక్తులు స్నానాలు చేసేందుకు కుళాయిలు లేవు. తలనీలాలు సమర్పించే భవనం శిథిలావస్థకు చేరుకుంది. భక్తులకు ఇచ్చే అద్దె గదుల పరిస్థితి అంతే. వర్షం అధికంగా కురిస్తే ఆలయ పరిసరాల్లో నీరు నిల్వ ఉంటోంది. తాగునీటి సౌకర్యం లేదు. మరుగుదొడ్లకు నీటి సరఫరా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. భక్తులు సేదతీరేందుకు కనీసం ఉద్యాన పార్కులు లేవు.

చెత్తాచెదారంతో పుష్కరిణి

ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం..

ఆలయ అభివృద్ధి నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ధ్వజ స్తంభం, విమాన గోపురం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. **- శోభ, ఆలయ ఈవో, తొండపాడు**

బుగ్గరామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని పెన్నానది ఒడ్డున ఉన్న బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాస పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని కుంకుమతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.



IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : KADAPA

E.P.No. 369 of 2015 in O.S.No. 148 of 2009

Between

Bommisetty Prasad having died his LRs,
2) Bommisetty Lakshmi Devi, Wife of Late B.Prasad, Hindu, aged about 66 years, presently residing at D.No. 39/271-1-4, Ward No. 39, Kadapa City, YSR District,
3) Bommisetty Siva Shankar, Son of Late B.Prasad, Hindu, aged about 48 years, presently residing at D.No. 39/271-1-4, Ward No. 39, Kadapa City, YSR District,
4) Bommisetty Gowri, Daughter of Late B.Prasad, Hindu, aged about 46 years, presently residing at D.No. 39/271-1-4, Ward No. 39, Kadapa City, YSR District,
5) Bommisetty Gangadhar, Son of Late B.Prasad, Hindu, aged about 45 years, presently residing at D.No. 39/271-1-4, Ward No. 39, Kadapa City, YSR District,
6) Bommisetty Chamundeswari, Daughter of Late B.Prasad, Hindu, aged about 41 years, presently residing at D.No. 39/271-1-4, Ward No. 39, Kadapa City, YSR District.
- Petitioner/D.Hr./Plaintiff

And

Kasab Shameem, Wife of Late Abdul Rahiman, Muslim, aged about 55 years, residing at Door No. 9/293, Madar Saheb Street, Tadipatri, Ananthapur District **(R3)**
Kasab Haroon, Son of Late Abdul Rahiman, Muslim, aged about 22 years, residing at Door No. 9/293, Madar Saheb Street, Tadipatri, Ananthapur District **(R5)**
Kasab Abjal, Son of Late Abdul Rahiman, Muslim, aged about 19 years, residing at Door No. 9/293, Madar Saheb Street, Tadipatri, Ananthapur District **(R6)**
- Respondents/J.Dr.'s/Defendants

ప్రతివాదులు/రెస్పాండెంట్స్ నెం. 3, 5 అండ్ 6కు నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, ప్రతివాదులు /రెస్పాండెంట్స్ నెంబరు 3, 5 అండ్ 6 హాజరు నిమిత్తము తేదీ: **24/11/2025** ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఆర్.సురేష్ కుమార్, అడ్వకేటు, కడప, సెల్: 9866873193.

పెన్షనర్ల సంఘానికి ఆర్థిక సాయం

నగదు అందజేస్తున్న దాత శివశంకర్‌రెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పెన్షనర్ల సంఘానికి శనివారం ఓ దాత ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ యల్లనూరు మండలం పాతపల్లె గ్రామానికి చెందిన రైతు శివశంకర్‌రెడ్డి తన కుమారునికి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చినందుకు రూ.20వేలు అందజేసినట్లు తెలిపారు.

నాయీబ్రాహ్మణ సమావేశ భవనం ప్రారంభం

యాడికి: యాడికిలోని గుత్తి రోడ్డులో నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సమావేశపు భవనాన్ని వైకాపా నాయకులు శనివారం ప్రారంభించారు. మండల కన్వీనర్ సంజీవరాయుడు, వైకాపా సీనియర్ నాయకులు బాల రమేశ్, రమేశ్ నాయుడు, కాసా చంద్రమోహన్, నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామేశుడు, సభ్యులు పాల్గొన్నారు.

దాడి కేసులో నలుగురి అరెస్టు

పుట్లూరు: నెలరోజుల క్రితం కూచివారిపల్లి గ్రామానికి చెందిన జయకృష్ణపై జరిగిన దాడి ఘటనలో నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ సత్యబాబు పేర్కొన్నారు. చైతన్య, తలారి రవి కుమార్, గోగుల సుధాకర్, బండి కరుణాకర్‌లను శుక్రవారం నార్పల-బుక్కరాయసముద్రం మార్గమధ్యలో అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

దొంగతనం కేసులో..

గార్లదిన్నె: యర్రగుంట్ల గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ అనే యువకుడు దొంగతనాల కేసులో నిందితుడిగా ఉన్న విషయం విధితమే. ఈ యువకుడిని శనివారం డ్యాం రోడ్డు పెట్రోలు బంకు సమీపంలో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. గార్లదిన్నె, యర్రగుంట్ల గ్రామాల్లో జరిగిన దొంగతనాల కేసుల్లో నిందితుడిగా గుర్తించారు.

చిన్నారికి కుక్కకాటు

యాడికి, న్యూస్‌టుడే: యాడికిలో ఓ చిన్నారిపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఆసుపత్రి కాలనీకి చెందిన రాజు శనివారం రాత్రి ఇంటి బయట ఆడుకుంటున్నాడు. అక్కడే గుంపులుగా ఉన్న కుక్కలు ఒక్కసారిగా దాడి చేసి కరిచాయి. స్థానికులు గమనించి కాపాడారు. పలుచోట్ల గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రిలో వైద్యం అందించారు.

బాలల హక్కుల రక్షణకు కృషి చేయండి

గుంతకల్లు, న్యూస్‌టుడే: బాలల హక్కులను కాపాడడానికి ప్రతిఒకరూ కృషి చేయాలని గుంతకల్లు జ్యుడిషియల్ మొదటి తరగతి న్యాయమూర్తి జి.మంజుల పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. బాలల రక్షణకు ఉన్న హక్కులు తెలుసుకోవాలని కోరారు. పిల్లలను వేధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలల సంక్షేమానికి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు గోపాలకృష్ణ, బాబా, తాజుద్దీన్, రమేశ్, సుధాకర్, హెచ్‌ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి మంజుల

చట్టాలను కార్మికులే కాపాడుకోవాలి

గుంతకల్లు: ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, వాటిని కార్మికులు కాపాడుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్ పేర్కొన్నారు. కార్మిక చట్టాల్లో ప్రభుత్వ జోక్యాన్ని నిరసిస్తూ ఈనెల 17న కలెక్టరు కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను నాయకులు గుంతకల్లులో ఆవిష్కరించిన సందర్భంగా పలువురు మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, ఒప్పంద కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు జిలాన్, సత్తార్, రఘునాథరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సమాఖ్య నాయకులు

పరిసరాల శుభ్రతపై అవగాహన

గుంతకల్లు, పామిడి, గుత్తి, న్యూస్‌టుడే: **పట్టణ** శుభ్రతకు తల్లిదండ్రులకు తోడ్పాటు ఇవ్వడంతోపాటు ఆరోగ్యాలు కాపాడుకొంటామని విద్యార్థులు నినాదాలు చేశారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జూ.కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి శివప్రసాద్, అధ్యాపకులు సురేశ్, సాయికిరణ్‌లు అల్లీపీరా కాలనీ ప్రజలకు శుభ్రత గురించి తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుస్మితరాజ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

● గుత్తి ఆర్.ఎస్.లో పరిశుభ్రత పురపాలిక అధికారులు ఉద్యోగులు, విద్యార్థులను సమీకరించి పత్తికొండ రోడ్డు నుంచి పులే విగ్రహం వరకు ర్యాలీ తీశారు. కమిషనర్ జబ్బార్‌మియా ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, మెప్మా సిబ్బందితో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పురపాలిక మేనేజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

● స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అనే కార్యక్రమంలో పామిడి ఎంపీడీవో తేజోత్స్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. టీసీ ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో ఆశ్వర్థమ నాయుడు, హెచ్‌ఎం. రామ్‌కుమార్, పట్టణ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎంపీడీవో రత్నాబాయి పేర్కొన్నారు. పెద్దపప్పూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై శనివారం అవగాహన కల్పించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అనంతరం ర్యాలీ నిర్వహించారు.

పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు, అధికారులు

జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 27, 28వ తేదీల్లో గార్లదిన్నెలో జరిగే 13వ రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు తరిమెల నాగరాజు, కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గార్లదిన్నెలోని సీఐటీయూ కార్యాలయం వద్ద శనివారం గోడపత్రికలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈమహాసభలో జిల్లాలోని రైతాంగ సమస్యలపై తీర్మానాలు ఆమోదించడతోపాటు నూతన కమిటీ ఎన్నిక ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చెన్నారెడ్డి, మండల కార్యదర్శి వలి, సభ్యులు నాగార్జునరెడ్డి, రామసుబ్బారెడ్డి, ఓబిలేసు, వెంకటరాముడు, రామాచారి, నాగమ్మ, లక్ష్మీదేవి, రమీజా, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలను విడుదల చేస్తున్న రైతు సంఘం నాయకులు

బాలిక అదృశ్యం.. గంటల వ్యవధిలో గుర్తింపు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బొమ్మలాటపల్లి గ్రామ శివారులో 8 ఏళ్ల బాలిక అదృశ్యం కావడం సంచలనంగా మారింది. అయితే గంటల వ్యవధిలోనే పోలీసులు బాలిక ఆచూకీ కనుగొనడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాలిలా.. గ్రామ శివారులో ఓ ఆలయంలో ప్రధాన అర్చకుడి కుమార్తె శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆలయం వద్ద ఆడుకుంటూ ఉంది. చెన్నంపల్లి గ్రామానికి చెందిన అమరనాథరెడ్డి అనే వ్యక్తి మద్యం మత్తులో బాలికకు మాయమాటలు చెప్పి అపహరించి తన తోటవద్దకు తీసుకెళ్లాడు. తన కుమార్తె కనిపించక పోవడంతో అర్చకులు వెంటనే బుక్కరాయసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా బాలిక ఆచూకీ కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలిక క్షేమంగా ఉందని ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని సీఐ పుల్లయ్య తెలిపారు.

ఎవరైనా ఇబ్బంది పెడితే చెప్పండి

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే విషయాన్ని ఉపాధ్యాయులు, పెద్దలకు తెలియజేయాలని గ్రామీణ పోలీసు స్టేషన్ ఎస్సై గాయత్రి, అధ్యాపకురాలు శశికళ బాలికలకు సూచించారు. పట్టణంలోని కస్తూర్బా బాలికల కళాశాలలో ఐద్వా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఎవరైనా బయటి వ్యక్తులు అనుచితంగా ప్రవర్తిస్తే ధైర్యంగా చెప్పాలని, అప్పుడే పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. ఆకతాయిలు ఇబ్బంది పెడితే 100 నంబరుకు ఫోన్ చేయాలని కోరారు. బాలికలు చరవాణులను ఎక్కువసేపు వినియోగించకూడదని సూచించారు. స్వీయ రక్షణకు చెందిన కరాటేలో శిక్షణ పొందాలని చెప్పారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి రంగమ్మ, వసతి గృహం పర్యవేక్షకురాలు మైమునాబేగం పాల్గొన్నారు.

బాలికలకు సూచనలిస్తున్న ఎస్సై గాయత్రి

కాలువలు కరవు.. రోడ్డెక్కిన మురుగు

లక్షుంపల్లి బీసీ కాలనీలో ఇళ్లనుంచి వస్తున్న మురుగు రోడ్డుపైకి చేరి భరించలేని దుర్వాసనతోపాటు రోడ్డుపై నడవటానికి కష్టతరంగా మారిందని కాలనీ ప్రజలు విచారం వ్యక్తంచేస్తున్నారు. కాలనీలో సరైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైకి చేరుతోంది. కాలువలు ఏర్పాటు చేసి మురుగు రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. **-న్యూస్‌టుడే, పెద్దవడుగూరు**

పుస్తక పఠనం చాలా ముఖ్యం

తాడిపత్రిలో పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: విద్యార్థులు చరవాణులకు బానిసలు కాకుండా ప్రతిరోజూ పలు రకాల పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం అభివృద్ధి చెందుతుందని తెదేపా నాయకుడు, జడ్పీటీసీ సభ్యుడు కదిరెప్ప, పసిపిల్లల వైద్య నిపుణుడు శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. విద్యార్థులతోపాటు పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గొప్ప నాయకుల చరిత్రలను విద్యార్థులు పుస్తక పఠనంతో తెలుసుకోవాలన్నారు. గ్రంథాలయాధికారిణి సుజాత, సిబ్బంది హేమలత, ఆదిలక్ష్మి, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

తాడిపత్రి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి పుస్తకం ఒక మంచి నేస్తంగా చేసుకుని చదవాలని గ్రంథాలయ అధికారి రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న గ్రంథాలంలో వారోత్సవాలు నిర్వహించారు. రెండోరోజు పుస్తకప్రదర్శన నిర్వహించారు.

పెద్దవడుగూరు : పెద్దవడుగూరులోనూ గ్రంథాలయాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, రామమోహన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలను ప్రదర్శించారు.

గుంతకల్లులో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

ప్రైవేటు బస్సుకు తప్పిన పెనుప్రమాదం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సుకు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. ప్రైవేటు ట్రావెల్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తుండగా శనివారం తెల్లవారుజామున మిడుతూరు వద్దకు రాగానే ముందు వెళ్తున్న వాహనాన్ని దాటేక్రమంలో ప్రైవేటు బస్సు పక్కనే క్రేన్‌తోవెళ్లే కంటైనర్ వాహనాన్ని తాకింది. బస్సు ముందుభాగం దెబ్బతిన్నా ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బస్సు యాజమాన్యం వెంటనే ప్రయాణికులను వారు చేరాల్సిన గమ్యానికి మరో వాహనంలో తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఎస్సై ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. బాధితులు ఇచ్చిన వివరాల మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదంలో దెబ్బతిన్న ప్రైవేటు బస్సు

బాల్య వివాహాలను అరికట్టాలి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ అరికట్టేలా కృషి చేయాలని, ఎవరూ ప్రోత్సహించరాదని తాడిపత్రి ఐసీడీఎస్ సీడీపీవో సాజిదాబేగం సూచించారు. మండలంలోని లక్షుంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బాల్యవివాహాలపై గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. సమాజంలో ఆడపిల్లలు ఎదగనివ్వడంతోపాటు ఉన్నత చదువులపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలని చెప్పారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న పలు పథకాలను వివరించారు. ఎంపీటీసీ సభ్యురాలు కమలాక్షి, సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, నాగేశ్వరి, బాలల సంరక్షణ సమితి సభ్యురాలు రమాదేవి, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో సాజిదాబేగం

వేడుకగా వేంకటేశ్వరుడి కల్యాణం

బుక్కరాయసముద్రం, శింగనమల: మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కల్యాణోత్సవం వేడుకగా నిర్వహించారు. గ్రామ తెదేపా నాయకుడు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షంలో స్వామికి కల్యాణం జరిపించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

'నాయకులు, అధికారులు వేధిస్తున్నారు'

శింగనమల, న్యూస్‌టుడే: నా ప్రాణాలకు ఏదైనా జరిగితే అధికార పార్టీ నాయకులు, శింగనమల మండల అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు రమణి అన్నారు. ఆయన సామాజిక మాధ్యమాల్లో పెట్టిన వీడియో వైరలైంది. ఏడాదిన్నర కాలంగా అధికార పార్టీ నాయకులు, కొందరు అధికారులు తనను అర్చకుడిగా తొలగించే ఉద్దేశంతో వేధింపులకు గురి చేస్తున్నారని కన్నీటిపర్యంతం అయ్యారు. ఆలయాల నిర్వహణలో రాజకీయ జోక్యం తగదన్నారు. తన కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

(c) eenadu

అనంతపురం
• అనంతపురం • రాప్తాడు

గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, జడ్పీ సీఈవో శివశంకర్ పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో అధికారులు మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ.. ప్రజలందరూ కలిసికట్టుగా ఉంటూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే గ్రామం, రాష్ట్రం శుభ్రంగా ఉంటుందని వివరించారు. గ్రామాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రతి 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.

నేడు జంగమ కులస్థుల వనభోజన మహోత్సవం

అనంత సాంస్కృతికం: జంగమ కులస్థుల కార్తిక వనభోజన మహోత్సవం ఈ నెల 16 ఆదివారం బుక్కరాయసముద్రం నుంచి దేవరకొండ వెళ్లే దారిలోని తి.తి.దే. కల్యాణమండపంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ గవి మఠం సంస్థాన ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర మహాస్వామి, విడపనకల్లు మండలంలోని కళిహోళ మఠం వీరశివాచార్య మహాస్వామి పాల్గొంటారు. ఇరువురు మఠాధిపతులతోపాటు ఏపీ రాష్ట్ర జంగమ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ చంద్రశేఖర్, ఏపీ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ తుల్జాపూర్ స్వప్న హాజరవుతున్నారన్నారు.

సచివాలయం.. స్పందన తీరు ఆదర్శం

ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామ సచివాలయం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. పనుల నిమిత్తం వచ్చే ప్రజల సమస్యలపై సిబ్బంది వేగంగా స్పందిస్తున్నారు. ముట్టాల గ్రామ సచివాలయం పరిధిలో పాపంపల్లి, ముట్టాల, గొరిదిండ్ల, డీకే తండా గ్రామాలు ఉన్నాయి. ప్రజలు వస్తున్న తీరుని గమనించి సచివాలయంలో కమ్యూనిటీ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ఆరు బయట పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలు నాటి డ్రిప్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. నిత్యం మొక్కలకు నీరు పెట్టడం, చెత్త తొలగించడం పనులు చేస్తున్నారు. కంచె, గేట్ ఏర్పాటు చేయడంతో పశువుల తాకిడి పూర్తిగా పోయింది. ప్రతి కార్యక్రమాన్ని ఫొటోలు తీసి నోటీసు బోర్డులో పెడుతున్నారు. సిబ్బంది పనితీరుపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, ఆత్మకూరు**

స్పందన.. శాశ్వత పరిష్కారం..

నాడు రోడ్డు మొత్తం గుంతలు..

కొన్నేళ్లుగా సప్తగిరి కూడలిలో రాంనగర్‌కు వెళ్లే రోడ్డు కొద్ది భాగం పెద్ద పెద్ద గుంతలతో ఉండేది. దానిలోపల వాహనదారుల చక్రాలు దిగబడి ముందుకు వెళ్లలేక అదుపుతప్పి వాహనదారులు పడిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఆటోవాలాలు ఆ గుంతల్ని తప్పించడానికి తంటాలు పడేవారు. ఇప్పటి వరకు ఆ గోతుల్లో భవన వ్యర్థాలను పోసి మమ అనిపించేవారు. 'ఈనాడు'లో శాశ్వత చర్యలు తీసుకోవాలని చిత్రకథనం ప్రచురించడంతో రెండు రోజులు క్రితం మొత్తం రోడ్డును తీసివేసి కొత్త రోడ్డు వేశారు. - **ఈనాడు అనంతపురం**

రోడ్డు నిర్మాణం పూర్తి..

ఆలయాలకు వెళ్లే మహిళలే లక్ష్యంగా చోరీలు

ఉదయం వేళ అప్రమత్తత తప్పనిసరి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న దొంగలు నగరంలో మళ్లీ రెచ్చిపోతున్నారు. పది రోజుల వ్యవధిలోనే నగరంలో ఇద్దరు మహిళల నుంచి చోరీలు నగలు కాజేశారు. మహిళలు బయటకు రావడానికి ఆందోళన చెందుతున్నారు.

● ప్రస్తుతం కార్తిక మాసం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలకు ఆలయాలకు వెళ్తుంటారనే భావనతో దొంగలు మాటు వేస్తున్నారు. ఒంటరిగా చీకటి ప్రాంతాల్లో కాలినడకన పోయే వారిని అనుసరించి వాళ్ల వద్ద ఉన్న నగలను అపహరిస్తున్నారు.

● పది రోజుల క్రితం కోవూరు నగర్‌కు చెందిన ఓ మహిళ తెల్లవారుజామున మొదటి రోడ్డు శివాలయానికి బయలుదేరి రోడ్డుపైకి వస్తుండగా, ముఖానికి ముసుగు, శిరస్త్రాణం ధరించిన గుర్తు తెలియని ఇద్దరు దొంగలు మహిళ వెనుక వైపు నుంచి మెడలో ఉన్న ఐదు తులాల మాంగళ్యం గొలుసును తెంచుకుని వెళ్లారు. 9 రోజుల క్రితం ఆదర్శ నగర్‌లో కాలినడకన స్థానికంగా గుడికి వెళ్తున్న ఓ భక్తురాలి వెంట, వెనుక నుంచి కాలినడకనే వస్తున్న ఓ దొంగ రెండు తులాల బంగారు గొలుసును అపహరించుకుని ఉడాయించాడు. ఈ రెండు ఘటనల్లోనూ ఆలయాలకు వెళ్లే మహిళలే బాధితులు కావడం గమనార్హం.

నగలతో వెళ్లొద్దు

కార్తిక సోమవారం మహిళా భక్తులు వేకువజామునే సమీప దేవాలయాలకు వెళ్తున్న సమయంలో కనీస జాగ్రత్తలు పాటించాలి. అలా వెళ్లేటప్పుడు విలువైన ఆభరణాలు, నగదు తమతో తీసుకెళ్లకూడదు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే తోడుగా ఎవరినైనా తీసుకెళ్లాలి. జన సంచారం లేని ప్రాంతాలు, చెట్లపొదల మధ్య ఉన్న దారుల్లో కాలినడకన వెళ్లకూడదు. అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు వెంట పడుతున్నట్లు, అనుసరించినట్లుగా గానీ గుర్తిస్తే వెంటనే స్థానిక ప్రజలకు గానీ, పోలీసులకు సమాచారం ఇచ్చేలా ఫోన్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. ఆలయాల్లోకి విలువైన ఆభరణాలు, వస్తువులు తీసుకెళ్లకూడదు. ఇప్పటికే నగరంలో ప్రధాన ఆలయాల వద్ద పోలీసుల నిఘా ఉంచాం. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా తారస పడితే సమాచారం చేరవేయాలి. - **శ్రీనివాసరావు, డీఎస్పీ, అనంతపురం అర్బన్**

మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్‌నగర్ : 8008573000
మూడోరోడ్డు: 8008573002
ఆజాద్‌నగర్: 9652620265

సమస్య: ప్రభుత్వం కొత్త గృహ నిర్మాణాలు మంజూరు చేస్తామంటోంది. అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు. - **రాము, ఆత్మకూరు**

సమాధానం: ఇప్పటికే ఇల్లు లేని వారు దరఖాస్తులు అందజేయగా వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే లబ్ధిదారుల వివరాలను వెల్లడిస్తాం. - **జమీల్ అహ్మద్, హౌసింగ్ ఏఈ, ఆత్మకూరు**

– న్యూస్‌టుడే, ఆత్మకూరు

తన్మయం.. సహస్రనామ పారాయణం

లింగార్చనలో సద్గురు అప్పాస్వామి, అర్చక బృందం

అనంత సాంస్కృతికం: శివకోటి శ్రీపీఠంలో శనివారం జరిగిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు కనువిందు చేశాయి. ఆలయ వ్యవస్థాపకులు, సద్గురు అప్పాస్వామి ఆధ్వర్యంలో ఉదయం ప్రాతఃపూజ అనంతరం 1008 లింగాలతో తీర్చిదిద్దిన శివలింగానికి మహాన్యాసపూర్వక సహస్ర లింగార్చన జరిపారు. అనంతరం లక్ష బిల్వార్చన, మంగళ నీరాజనాలు నిర్వహించారు. 208 మంది సువాసినులు దశ లక్ష లలితా సహస్ర నామ పారాయణం మూడు విడతలుగా నిర్వహించారు. ఆలయ ట్రస్టు కార్యదర్శి అమరనాథ్‌శర్మ, ప్రధాన అర్చకులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అర్చకులు, వేద పాఠశాలల విద్యార్థులు మంగళ నీరాజనాలు నిర్వహించారు. రుగ్వేద సలక్షణ ఘనపాఠి ఇంద్రగంటి సత్యకిషోర్‌శాస్త్రి శివతత్వ ప్రవచనం ఆకట్టుకుంది.

నేడు సహస్ర శంఖారాధన

ఆదివారం 7 గంటలకు సహస్ర శంఖారాధన, శివకామేశ్వర స్వామికి రుద్రాభిషేకం, 1121 శంఖాల సహస్ర శంఖాభిషేకం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

సామూహిక పారాయణం చేస్తున్న మహిళలు

పాండురంగడి పాదస్పర్శ.. భక్తుల పరవశం

అనంత సాంస్కృతికం: రాంనగర్ రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయంలో శనివారం భక్తులు మూలమూర్తుల పాదస్పర్శ చేసుకుని తన్మయులయ్యారు. కార్తిక మాసం ఏకాదశి రోజున భక్తులను గర్భగుడి లోకి అనుమతించి పాదస్పర్శ దర్శనం చేయించడం ఆనవాయితీ. భావసార క్షత్రియ సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతిరావు, ఆనందరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం తెల్లవారుజామున మూలమూర్తులకు పంచామృతాభిషేకంతో ప్రారంభమైంది. ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులను గర్భగుడిలోకి అనుమతించారు.

సంస్కృతి, సంప్రదాయాలను మరవొద్దు

ఉసిరిచెట్టుకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, మహిళలు

రాప్తాడు, న్యూస్‌టుడే: నేటి ఆధునిక కాలంలో మన సంస్కృతి సంప్రదాయాలు, పండగలను మరువకూడదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండల అధికారుల ఆధ్వర్యంలో పండమేరు వెంకట రమణ స్వామి ఉద్యానవనంలో కార్తిక వనభోజన మహోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే, అధికారులు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే, అధికారులు, మహిళలతో కలిసి ఉసిరిచెట్టు నాటి పూజలు చేశారు. అనంతరం అధికారులు, నాయకులు, మహిళలతో కలిసి ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల వల్ల గ్రామాల్లో ఐక్యత ఏర్పడుతుందన్నారు. అంతా కలిసి ఒక చోట చేరి వనభోజనం చేస్తే మానసిక సంతోషం కలుగుతుందన్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ విజయకుమారి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి, కన్వీనర్ కొండప్ప, కార్యదర్శి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

విద్యాశాఖ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర

చెత్త ఊడుస్తున్న డీఈవో ప్రసాద్ బాబు, అధికారులు

అనంతపురం విద్య: పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని డీఈవో ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. విద్యాశాఖాధికారి కార్యాలయం ఆవరణలో శనివారండీఈవోతో పాటు ఏడీలు మునీర్‌ఖాన్, శ్రీనివాసులు, పర్యవేక్షకులు, ఉద్యోగులు చీపుర్లు చేతపట్టి చెత్త శుభ్రం చేశారు.

అనంతపురం(వైద్యం): నివాస స్థలాలతో పాటు మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని, దీంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి, ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ తెలిపారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ, ప్రభుత్వ వైద్యకళాశాలల్లో వేర్వేరుగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు.

తెరపై ఈనాడు

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే : గంగ : సంతాన ప్రాప్తిరస్తు, **గౌరి :** కాంత, **గాయత్రి :** మాస్ జాతర, **గౌతమి :** కె ర్యాంప్, **త్రివేణి :** శివ, **తరంగిణి :** నువ్వొస్తానంటే నేనొద్దంటానా, లవ్ ఓటీపీ, **తేజశ్విని :** గోపి గాళ్ళ గోవా ట్రిప్, జిగ్రిస్, **ఎస్వీ సినిమా :** గతవైభవ, **నీలిమ :** మిరాయ్, **శాంతి :** ది గర్ల్‌ఫ్రెండ్, **సుధా :** సీమంతం.

యంత్రాలు తరలించారు

రుద్రంపేట, న్యూస్‌టుడే: నగర కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణకు వినియోగించే యంత్రాలు ఎక్కడ పడితే అక్కడ వదిలేయడంతో అవి తుప్పు పట్టి వినియోగానికి పనికి రాకుండా పోతున్నాయి. మారుతీనగర్ మొదటి క్రాస్ ఓ ప్రైవేట్ స్కూల్ ఎదురుగా చెత్త సేకరణకు వినియోగించే నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. చెత్త సేకరణ ఒట్టిదేనా? అన్న కథనం ఈనాడులో ఈ నెల 13న ప్రచురితమైంది. స్పందించిన నగర కార్పొరేషన్ అధికారులు యంత్రాలు తరలించారు.

చెట్ల కొమ్మల తొలగింపు..

కమలానగర్ : నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు తీగలు చెట్టు కొమ్మలను తాకుతూ నిప్పురవ్వలు రాజేస్తున్నాయి. స్థానిక ప్రజలు భయాందోళనలతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 13న విద్యుత్తు తీగలు ప్రమాద ఘంటికలు శీర్షికన కథనం రావటంతో అధికారులు స్పందించారు. రెండో రోడ్డు, అరవిందనగర్ ప్రాంతాల్లో ఉన్న చెట్టు తీగలను తొలగించి ప్రమాదం తప్పించారు.

రాళ్ల కుప్పలు.. ప్రమాద ఘంటికలు

ప్రధాన రోడ్డులో నెలల తరబడి రాళ్ల కుప్పలు ఉంటుండటంతో కొద్దిపాటి తప్పిదాలతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ నుంచి గుత్తిరోడ్డులోకి వెళ్లే మార్గం రద్దీగా ఉంటుంది. రాజహంస అపార్ట్‌మెంట్ వద్ద సచివాలయాలకు వెళ్లే దారిలో రాళ్ల కుప్పలుగా పోశారు. ఇల్లు కట్టుకొనే సమయంలో పునాదికి మాత్రమే వాటిని వాడుతారు. రోడ్డు మీదు ఐదు చోట్ల కుప్పలుగా ఉండటంతో రాత్రి వేళల్లో భారీ వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. – **న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

చెత్త తొలగించరూ..

ప్రతి పంచాయతీలోనూ అధికారులు శ్రద్ధ చూపి చెత్తాచెదారాలను తొలగించాల్సి ఉంటుంది. హ్యాబిటేషన్ గ్రామాలకు పంచాయతీ కార్మికులు వెళ్లి శుభ్రం చేస్తున్నట్లు కనిపించడం లేదు. రెండుసార్లయినా చెత్తను తొలగిస్తేనే గ్రామాలు శుభ్రంగా ఉంటాయి. డీకే తండా గ్రామం గొరిదిండ్ల పంచాయతీలో ఉంటుంది. కార్మికులు గొరిదిండ్ల గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకుంటున్నారు. డీకే తండాలో మాత్రం ఎవరూ పర్యటించి శుభ్రం చేయడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. - **న్యూస్‌టుడే, ఆత్మకూరు**

ఆ పనులు పూర్తి అయ్యేది ఏనాడో?

ముట్టాల ప్రాథమిక పాఠశాలకు ఏర్పాటు చేయని గేట్

ఆత్మకూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పనులు ప్రారంభించారు. నిధులను అసంపూర్తిగా ఇవ్వడంతో ఎక్కువ శాతం పనులు పూర్తి కాలేదు. ముట్టాల ప్రాథమిక పాఠశాల ప్రధాన రహదారి పక్కనే ఉంటుంది. ప్రహరీ నిర్మించి గేట్ ఏర్పాటు చేయకుండా వదిలేశారు. సనప ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలను మధ్యలోనే వదిలేశారు. విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన దుస్థితి. తలుపూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోనూ మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉన్నాయి. పురుష ఉపాధ్యాయులు, విద్యార్థులు అన్ని అవసరాలకు ఆరుబయటకే వెళ్లాలి. నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, ఆత్మకూరు**

అసంపూర్తిగా మరుగుదొడ్లు

పొంచి ఉన్న ప్రమాదం

రుద్రంపేట-ఆలమూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి పోతులప్ప స్వామి దేవాలయం కట్ట ఎదురుగా విద్యుత్తు నియంత్రిక చుట్టూ తీగ జాతి మొక్కలు అల్లుకోవడంతో నిప్పు రవ్వలు పడి ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. పోతులప్ప స్వామికి పూజలు చేసేందుకు భక్తులు అక్కడకి తరచుగా విచ్చేస్తుంటారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి విద్యుత్తు నియంత్రికకు అల్లుకొన్న తీగను తొలగించాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, రుద్రంపేట**

అఖిల భారత సహాయ కార్యదర్శి రాజశేఖర రెడ్డిని సన్మానిస్తున్న సంఘం సభ్యులు.

హక్కుల సాధనకు పోరాటం..

అరవిందనగర్: బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగుల పింఛన్ సవరణ, 8వ వేతన కమిటీ సూచనల్లో పింఛనర్ల సమస్యలు చేర్చడం కోసం సంఘం పోరాడుతుందని అఖిల భారత సహాయ కార్యదర్శిగా ఎన్నికైన రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. గడియారం స్తంభం సమీపాన బీఎస్ఎన్ఎల్ జీయం కార్యాలయం ఆవరణ, పింఛనర్ల హాలులో సంఘం జాతీయ స్థాయి పదవి చేపట్టిన రాజశేఖరరెడ్డిని సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రం, కొచ్చిన్‌లో జరిగిన ఆలిండియా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వివరిస్తూ పింఛన్ రీ వాలిడేషన్ రద్దు, వేతన సవరణ తదితర సమస్యల పరిష్కారాలకు సంఘం పోరాటం చేస్తుందన్నారు.

'మిస్టరీని ప్రభుత్వమే తేల్చాలి'

అనంత నగరపాలక: సీఐ సతీష్‌కు సంబంధించి ఆత్మహత్యా, హత్యా? అన్నది ప్రభుత్వమే తేల్చాలని, ప్రభుత్వమే ఈ అఘాయిత్యానికి పాల్పడి మరొకరికి నెత్తిన వేసే దుర్బుద్ధితో ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన వైకాపా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..ప్రభుత్వం హత్య అని భావిస్తే ఇంతవరకు రైల్వే పోలీసు అధికారులు, టీసీలను, ప్రయాణికులను గానీ విచారించలేదన్నారు.

నేడు 'ప్రియరాగాలు' సినీ సంగీత కచేరి

అనంత సాంస్కృతికం: నగరంలోని తి.తి.దే.కల్యాణ మండపం ఎదురుగా రెండో రోడ్డు చివరలోని త్యాగరాయ సంగీత సభలో ఈనెల 16 ఆదివారం ఉదయం 9 నుంచి 5 వరకు 'ప్రియరాగాలు' సీజన్-9 స్టార్ సింగర్స్ మీట్ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పీటీసీ వైస్ ప్రిన్సిపల్ ఆర్ వాసుదేవన్, అనంత ఘంటసాల ఆరాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పాలసముద్రం నాగరాజు, ప్రముఖ సినీగాయని శ్రీప్రియ పాల్గొంటారని అనంతపురం శ్రీచిన్న గోవింద మూవీ మేకర్స్ ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు ఎన్ వెంకటకృష్ణ, తిరుపతి శ్రీవంశీ కళాక్షేత్రం అధ్యక్షుడు జీఎల్ కుమార్ తెలిపారు. సాయంత్రం ఆరు నుంచి రెండు గంటలసేపు ఘంటసాల సంగీత విభావరి జరుగుతుందని తెలిపారు. సమాచారానికి 99855 54280, 78930 63900 చరవాణిలో సంప్రదించాలని సూచించారు.

'రెడ్‌బుక్‌లో భాగంగానే దాడి'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : హిందూపురం వైకాపా కార్యాలయంపై దాడి రెడ్‌బుక్‌లో భాగంగానే జరిగిందని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యానించారు. సీసీ ఫుటేజీ ఆధారంగా దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. నారా లోకేశ్ అరాచకశక్తులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: అంతర్జాలం, ఇతర సామాజిక మాధ్యమాలు ఎన్ని ఉన్నా ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను కచ్చితంగా వినియోగించుకోవాలని డీఆర్‌ఓ మాలోల పేర్కొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను పరిశీలించారు.

కాయగూరల ధరలు

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 25, రెండోరకం 15, ఉల్లిగడ్డలు 25, రెండోరకం 15, బంగాళాదుంపలు 40, మిరపకాయలు 25, బెండకాయలు 25, వంకాయలు 25, ముల్లంగి 35, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళికాయలు 35, క్యాప్సికం 35, చిక్కుడుకాయలు 40, క్యారెట్ 60, బీన్స్ 70, క్యాబేజీ 35

'ఇక్కడ సభలు, సమావేశాలు నిషిద్ధం'

అనంత నేరవార్తలు: అనంతపురం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం, కేఎస్ఆర్ పాఠశాల, జూనియర్ కళాశాల ఎదుట గల రోడ్లపై సభలు, సమావేశాలు నిర్వహించడం నిషిద్ధమని పోలీసులు తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఇతర సంఘాలు పైన సూచించిన ప్రాంతాల్లో సభలు, సమావేశాలు పెట్టడం ప్రజలకు, విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతోందని ఇటీవల పోలీసు శాఖకు ఫిర్యాదులు వెళ్లాయి. జన సమూహాలు కలిసే ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించకూడదని సూచించారు. అన్ని సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

పెద్ద వేర్లు.. ఆగుతున్నాయ్ నీళ్లు!

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి పైపుల్లోకి వేర్లు చొచ్చుకెళుతున్నాయి. తాగునీరు సరఫరాకు అడ్డంకిగా మారుతున్నాయి. నగరపాలక తాగునీటి విభాగం అధికారులు గుర్తించి వాటిని తొలగించి ప్రజలకు తాగునీరు సౌకర్యాన్ని కల్పించే పరిస్థితి ఏర్పడుతోంది. ఒక్కోసారి వాటిని గుర్తించడం నెలల తరబడి జాప్యం అవుతోంది. కొన్ని నివాసాలకు తాగునీరు అందకుండా పోతోంది. కొళాయి పైపుల్లోకి పెద్ద పెద్ద వేర్లు చేరుకుంటున్నాయి.

ఎందుకు వెళతాయంటే?

పైపుకు జాయింట్ వేసే సమయంలో గ్యాప్ ఏర్పడినా, లీకేజీ అయినా వెంట్రుక సైజులో ఉన్న వేరు అందులోకి ప్రవేశిస్తుంది. నిత్యం నీరు నిల్వ ఉండటంతో పైపులో వెళుతూ పెద్దగా అయి పైపుకు పూర్తిగా అడ్డుగా ఏర్పడుతుంది. వెంటనే గుర్తిస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది.

కోవూరునగర్‌లో

కోవూరు నగర్‌లో ఇటీవల తాగునీరు కొన్ని ప్రాంతాలకు రావడం లేదు. సమస్యను కమిషనరు బాలస్వామికి తెలియజేయడంతో సత్వరమే సమస్యను పరిష్కరించాలని ఎస్ఈ రాజశేఖర్‌ను ఆదేశించడంతో సిబ్బందిని పంపారు. కొన్ని రోజుల పాటు పరిశీలించి బుధవారం సిబ్బంది తవ్వగా 20 అడుగుల పొడవుతో పైపులోకి వెళ్లిన వేర్లను బయటకు తీశారు. ఇటీవలే మరో రెండు ప్రాంతాల్లో తొలగించారు.

సాయినగర్‌లో తొలగింపు

సాయినగర్‌లో పైపులోకి వేర్లు వెళ్లాయి. ప్రజలు తాగునీరు రావడంతో లేదని ఫిర్యాదు చేయడంతో స్థానిక తెదేపా కార్పొరేటర్ బాలాంజినేయులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బంది వచ్చి మరమ్మతులు చేయగా వేర్లను గుర్తించి ఇటీవల తొలగించడంతో సరఫరా అయింది.

ఆరునెలల్లో కుక్కల సమస్యకు పరిష్కారం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలో వీధి కుక్కల సమస్యకు వచ్చే ఆరునెలల్లో పరిష్కారం చూపుతామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం నగరం శివారులో ఉన్న డంపింగ్ యార్డులో ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటరును కమిషనరు బాలస్వామితో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైకాపా హయాంలో 4700 కుక్కలకు ఆపరేషన్లు పేరుతో రూ.60 లక్షలు కాజేయాలని బిల్లులు పెడితే కూటమి వచ్చిన తర్వాత రూ.14 లక్షలు మాత్రమే చెల్లించే విధంగా చేసి అవినీతికి అడ్డుకట్ట వేశామన్నారు. ప్రతి డివిజన్‌లో వందశాతం కుక్కలను పట్టుకొని ఆపరేషన్ చేసిన తర్వాత మళ్లీ అదే ప్రాంతంలో వదులుతారన్నారు. డిప్యూటీ కమిషనరు పావని, కార్పొరేటర్లు చలివెందుల బాలాంజినేయులు, బాబా పాల్గొన్నారు.

ఆపరేషన్ థియేటరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కమిషనరు బాలస్వామి

అనంతపురం విద్య: పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించుకోవాలని దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ నగరపాలకోన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

చరవాణుల కోసం వెళ్లి.. ద్విచక్రవాహనాల చోరీ

అనంత నేరవార్తలు: చరవాణులు చోరీ చేయడానికి వెళ్లి.. అది సాధ్యపడక సమీపంలో ఉన్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన నిందితుడిని రెండో పట్టణ పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. అతడి నుంచి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సీఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని పాతూరు నీరుగంటి వీధికి చెందిన చాకలి జగన్ తాగుడు వ్యసనానికి అలవాటు పడి చోరీలు మొదలుపెట్టాడు. గత నెల 7న అర్ధరాత్రి అరవిందనగర్‌లో ఉన్న ప్రభుత్వ బాలికల బీసీ వసతిగృహంలోకి చొరబడి సెల్‌ఫోన్లను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించాడు. పక్కనే ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోకి వెళ్లాడు. ఆసుపత్రి ఆవరణలో నిలిపి ఉంచిన మూడు ద్విచక్ర వాహనాలను ఒక్కొక్కటిగా దొంగలించి, ఆసుపత్రి సమీపంలో కంప చెట్లలో దాచిపెట్టాడు. టూటౌన్ పోలీసులకు సమాచారం అందడంతో నిందితుడిని అరెస్టు చేశారు.

బళ్లారి రోడ్డులోనూ..

నగరంలోని బళ్లారి రోడ్డులో ద్విచక్ర వాహనం చోరీ అయినట్లు మూడో పట్టణ పోలీసులు తెలిపారు. కనగానపల్లికి చెందిన నాగభూషణం నగరానికి వచ్చాడు. పెట్రోలు బంకు వద్ద పార్కింగ్ చేసి వెళ్లాడు. తిరిగి వచ్చి చూడగా వాహనం కనబడలేదు.

(c) eenadu

సత్యదేవా నమో నమః

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రాఘవరాజపురంలోని శ్రీరమా సమేత సత్యనారాయణ స్వామి దేవాలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త వందవాసి రామకృష్ణ ఆధ్వర్యంలో స్మార్థ పురోహితుడు పల్లి నరేంద్రశర్మ నేతృత్వంలో భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించారు. కార్తిక శనివారం ఏకాదశి సందర్భంగా వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సత్యదేవుని వ్రతంలో పాల్గొన్న దంపతులు

రామణీయం.. శిల్ప చాతుర్యం

శిల్ప కళా వైభవాన్ని తిలకిస్తూ.. చరవాణిలో చిత్రీకరిస్తూ...

ఒంటిమిట్ట కోదండ రామాలయం అపురూప కళా వైభవానికీ తలమానికంగా నిలుస్తోంది. రామాయణ ఘట్టాలతో పాటు పలు ఉదంతాలను తెలుపుతూ ఇక్కడ అందంగా మలిచిన శిల్పాలు అనేకం ఉన్నాయి. వీటిలో ప్రధాన ముఖ ద్వారం తూర్పు రాజ గోపురం నుంచి లోపలికి వెళ్లే భక్తులు ఎడమ చేతి వైపున ఉండే ఓ శిల్పాన్ని చూసి ఆశ్చర్యచకితులవుతూ ఆ చాతుర్యానికి ముగ్ధులవుతుంటారు. చేతిని అడ్డు పెట్టి ఒకవైపు చూస్తే ఐరావతం., మరోవైపు కామధేనువు దర్శనమిస్తాయి. భక్తులు వీటిని తిలకిస్తూ స్వీయ చిత్రాలు తీసుకోవడానికి ఉత్సాహం చూపుతుంటారు. - ఈనాడు, కడప, న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

శవాగారంలో రాబందులు

రాజంపేట ఆసుపత్రి పేరు చెబితేనే జనం జడుసుకుంటున్నారు. మృతదేహాలకు శవపరీక్ష చేయించాలంటే ఆసుపత్రి సిబ్బంది బాధితులకు చుక్కలు చూపుతున్నారు. శవాలను భద్రపరచడానికి అవసరమైన బాడీ ఫ్రీజర్లు పనిచేయకపోవడంతో అద్దెకు తెచ్చుకోవాలని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. మృత్యువాత పడిన తమ వారిని తలుచుకుని దుఃఖసాగరంలో మునిగిన బంధువులను రాబందుల్లా పీక్కుతింటూ శవాన్ని అప్పగించడానికి రూ. వేలు వసూలు చేస్తున్నారు. ఈ తతంగాన్ని పట్టించుకునే వారే కరవవడంతో బాధితుల వేదన అరణ్యరోదనగా మారింది.

- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

పోస్టుమార్టం చేయాలంటే చేయి తడపాల్సిందే

శవపరీక్ష కేంద్రం వద్ద సిబ్బంది దందా

సిబ్బందితోనే అసలు ఇబ్బంది

రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, వివిధ కారణాలతో మరణించిన వారి మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రులకు శవపరీక్ష నిమిత్తం తీసుకొస్తారు. శవాలను భద్రపరచేందుకు ఫ్రీజర్లు నాలుగింటిలో ఒక్కటి కూడా పనిచేయడం లేదు. గత నాలుగు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఆసుపత్రిలోని వైద్యుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా, సిబ్బంది మాత్రం ఫ్రీజర్లు అద్దెకు తెచ్చుకోవాలని చెబుతున్నారు. కుటుంబ సభ్యుడు మరణించిన బాధలో ఉన్న వారు ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది పెట్టే ఇబ్బందులతో మరింత క్షోభకు గురవుతున్నారు.

రాజంపేట ఏరియా ఆసుపత్రి పరిధిలోకి రాజంపేట, నందలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, పెనగలూరు మండలాలు వస్తాయి. జాతీయ రహదారి పక్కనే ఉండడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాద మృతుల శవాలను ఇక్కడికి శవపరీక్షకు తీసుకు వస్తుంటారు.

రూ.4 వేల వరకు వసూలు

రాజంపేట ఆసుపత్రి శవాగారంలో బాడీ ఫ్రీజర్లు లేకపోవడంతో బయట నుంచి అద్దెకు తెచ్చుకోవాలని లేదంటే డబ్బులిస్తే తామే తెప్పిస్తామని సిబ్బంది అందిన కాడికి దోచుకుంటున్నారు. మృతదేహాన్ని భద్రపరచాలంటే సాధారణ ఫ్రీజరుకు రూ.రెండు వేలు ఆధునిక ఫ్రీజరుకు రూ.4 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని అప్పగించడానికి వివిధ రకాల సామగ్రి కావాలని బాధితుల నుంచి వేలాది రూపాయలు దండుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో వారికీ ఇందులో భాగముందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి సిబ్బంది తీరుపై సామాన్య ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల ఉదంతాలివి..

- పెనగలూరు మండలం పల్లంపాడు గ్రామానికి చెందిన గండికోట వెంకటేష్ (33) చెయ్యేరులో ప్రమాదవశాత్తు మునిగి చనిపోయాడు. అతని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం రాజంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఒక వైపు భర్త దూరమైన బాధలో భార్య చిన్న బిడ్డతో కన్నీరుమున్నీరుగా విలపిస్తుండగా ఏమాత్రం దయలేకుండా వారి వద్ద డబ్బు వసూలు చేశారు.
- పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద అద్దె ఇంట్లో ఉన్న స్థిరాస్తి వ్యాపారి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భర్త మరణంతో విలపిస్తున్న అతని భార్య రూ.4 వేలు ఇచ్చే వరకు శవపరీక్షకు సిబ్బంది అక్కడి నుంచి కదల్లేదు.
- ఈ నెల 4న పెనగలూరు మండలం సిద్ధవరానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు సుడిగుండంలో చిక్కుకొని మృతిచెందారు. మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెండు బాడీ ఫ్రీజర్లు పనిచేయకపోవడంతో ఆసుపత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రకృతి.. రక్షతి.. రక్షితః

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ నిషాంత్‌కుమార్

కలెక్టర్ నిశాంత్ కుమార్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రకృతిని కాపాడుకుంటే అది మనకు రెట్టింపు లాభాన్ని అందిస్తుందని, ఆ బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి మూడు రోడ్ల కూడలి వరకు మండల స్థాయి అధికారులు, విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మూడురోడ్ల కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తోందన్నారు. వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత ఇతివృత్తంపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడి, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీపీవో రాధమ్మ, తహసీల్దారు క్రాంతికుమార్, ఎంపీడీవో రెడ్డెయ్య, ఈవోపీఆర్డీ ఉషారాణి, ఎంఈవో చక్రేనాయక్, ఏఎంసీ ఛైర్మన్ షఫీనాయక్, పక్కీరయ్య, అధికారులు, పాల్గొన్నారు.

17 నుంచి గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగర శివార్లలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 17 నుంచి గ్రామీణ ప్రాంత మహిళలకు టైలరింగ్ (31 రోజులు), బ్యూటీ పార్లర్ (35 రోజులు) రంగాల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టరు ఆరీఫ్ తెలిపారు. 18 నుంచి 45 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు అర్హులన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఇతర వివరాలకు 9440905478, 9985606866 చరవాణి నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎస్పీడీసీఎల్ ఎస్ఈగా సోమశేఖర్‌రెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: ఎస్పీడీసీఎల్ ఎస్ఈగా ఎ.సోమశేఖర్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఈగా పనిచేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో నెల్లూరులో ఈఈగా పనిచేస్తున్న సోమశేఖర్‌రెడ్డిని ఉద్యోగోన్నతిపై నియమించారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలోని ఎస్పీడీసీఎల్ ఈఈలు, డీఈలు, ఏఈలు కార్యాలయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే ఉద్యోగుల కర్తవ్యమన్నారు. సంస్థ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. నియంత్రికల ఏర్పాటు, వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన సిబ్బందికి సూచించారు.

ఆధార్‌కు అధనం 1947కు ఫోన్ చేద్దాం

ఆధార్ కార్డుల్లోని తప్పుల సవరణ, పేరు, చిరునామాలో మార్పులు, నవీకరణ తదితరాల కోసం జనం ఆధార్ కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధార్‌కు సంబంధించిన వివిధ మార్పులు, చేర్పుల కోసం ఇది వరకు ఉన్న సర్వీసు రుసుం కాస్త పెంచింది. కేంద్రాల నిర్వాహకులు ఈ మేరకు వసూలు చేయాలి. - న్యూస్‌టుడే, లక్కిరెడ్డిపల్లె

- ఆన్‌లైన్లో సంప్రదించొచ్చు
- రెసిడెంట్ యూఐడీఏఐ.ఇన్‌లోకి వెళ్లి లింక్ ద్వారా నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. లేదంటే హెల్ప్ (అట్) యూఐడీఏఐ.జీవోవీ.ఇన్‌కు ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.
- ఫిర్యాదు చేసిన వెంటనే రెఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ద్వారా నివేదికను ట్రాక్ చేసుకోవచ్చు.

కొత్త సర్వీసు ఛార్జీలివి...

- కొత్తగా ఆధార్ నమోదు ఉచితం. డాక్యుమెంటు అప్‌లోడ్ చేయడానికి రూ. 75 ఛార్జీలు ఉంటాయి.
- 5-7, 15-17 ఏళ్ల లోపు వారికి బయోమెట్రిక్ అప్‌డేట్ ఉచితం
- పేరు, చిరునామా, పుట్టిన తేదీ, జెండర్, చరవాణి నంబరు, ఈ మెయిల్ ఐడీ నమోదుకు రూ. 75 ఛార్జీలు ఉంటాయి. 17 ఏళ్ల పైనున్న వారికి బయోమెట్రిక్ అప్‌డేట్ చేయాలంటే రూ.125 వరకు ఛార్జీలు ఉన్నాయి.
- ఆధార్ కార్డు డౌన్‌లోడ్, ప్రింట్‌కు రూ.40 ఛార్జీలు ఉన్నాయి.
- ఆధార్ కేంద్రాల్లో నిర్దేశిత రుసుం కంటే అధికంగా వసూలు చేస్తే 1947 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. బాధ్యులపై చర్యలు చేపడతారు.

గంగోత్రికి జలసిరి.. లాహిరి.. లాహిరి

ఆంధ్రా ఊటీగా పేరొందిన హార్సిలీహిల్స్ ఇటీవల కురిసిన వర్షాలతో జలసిరిని సొంతం చేసుకుంది. 4,230 ఎత్తులో ఉన్న ఈ కొండపై నీటి సమస్యే ప్రధానం. అలాంటిది గంగోత్రి, మానస సరోవరం చెరువులు నిండడంతో అటు పర్యాటకులకు ఇటు జీవజాలానికి పుష్కలంగా నీరు లభిస్తున్నాయి. పచ్చదనం పరుచుకుని ద్విగుణీకృతమైన ప్రకృతి అందాలను ఒళ్లంతా నింపుకుంది. వీటిని వీక్షించడానికి పర్యాటకులు తరలి వస్తున్నారు. గంగోత్రి చెరువు నిండడంతో ఘాట్‌రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తున్న పర్యాటకులు ఇక్కడి ప్రశాంతమైన వాతావరణంలో కాసేపు గడిపి ముందుకు సాగుతున్నారు. మానస సరోవరం చెరువు నిండడంతో బోటింగ్ చిన్నారులకు మంచి అనుభూతిని మిగుల్చుతోంది. ఆ చిత్రాలే ఇవి. - న్యూస్‌టుడే, బి.కొత్తకోట

యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు

మదనపల్లె అర్బన్: విద్యుత్ బిల్లులో యూనిట్‌కు 13 పైసల చొప్పున ఛార్జీలను తగ్గిస్తూ విద్యుత్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబరు నెలలో వినియోగించిన విద్యుత్తుకు సంబంధించి ఈ ఛార్జీలు అమలు కానున్నాయి. గత వైకాపా పాలనలో 'ట్రూఅప్ ఛార్జీ'ల పేరిట బిల్లుల భారం మోపగా ప్రస్తుత కూటమి పాలనలో 'ట్రూ డౌన్' పేరిట ఛార్జీలు తగ్గిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. నవంబరు నెల బిల్లులోనే తగ్గించిన ఛార్జీలను అమలు చేశారు.

కొమ్ములు తిరిగిన బొప్పాయి

కొమ్ములు తిరిగిన బొప్పాయిని మీరెప్పుడైనా చూశారా.. రాజంపేట మండలం మందరం కొత్తపల్లి గ్రామంలోని జనార్దన్ రెడ్డి సాగు చేసిన బొప్పాయి తోటలో ఈ కాయ కనిపించింది. జన్యు పరంగా వచ్చే మార్పుల కారణంగా ఇలాంటి కాయలు వస్తాయని ఉద్యానశాఖ అధికారులు తెలిపారు.

- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

ఆదివాసీ హక్కుల యోధా వందనం

గిరిజన వేషధారణలో ఉన్న విద్యార్థినులను అభినందిస్తున్న డీఆర్వో మధుసూదన్‌రావు, అధికారులు

రాయచోటి, న్యూస్‌టుడే: బ్రిటీషు వలసవాదంపై తిరుగుబావుటా ఎగురవేసిన స్వాతంత్ర్య సమర యోధుడు, ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన యోధుడు బిర్సా ముండా అందరికీ ఆదర్శనమని డీఆర్వో మధుసూదన్‌రావు తెలిపారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు. బిర్సా ముండా, అంబేడ్కర్, సేవాలాల్ మహరాజ్‌ల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జార్ఖండ్ ప్రాంతంలో జన్మించిన ఆయన్ని ఆ ప్రాంత ప్రజలు దేవుడిగా పూజిస్తారన్నారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ వేషధారణలతో వచ్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి తేజశ్విని, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సంస్థలో ఉద్యోగోన్నతులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్తు సరఫరా సంస్థలో పని చేసే ఇంజినీర్లు, జేఏవోలకు ఉద్యోగోన్నతి కల్పించారు. ఏఈల నుంచి డీఈఈలుగా., జేఏవోల నుంచి ఏఏవోలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఆ సంస్థ సీఎండీ ఆదేశాలు జారీ చేశారు.

- **ఇంజినీర్లు:** యర్రగుంట్లలో పనిచేసే ప్రియదర్శన్‌రెడ్డిని అన్నమయ్య జిల్లా కోడూరుకు, కడప ఎస్ఈ కార్యాలయం నుంచి అరుణను కడప మీటర్స్ విభాగానికి, కడప కన్‌స్ట్రక్షన్ నుంచి హరికృష్ణను అన్నమయ్య జిల్లా రాయచోటికి డీఈఈగా ఉద్యోగోన్నతిపై బదిలీ చేశారు.
- **జేఏవో నుంచి ఏఏవోగా..:** ఒంటిమిట్టలో జేఏవో గంగయ్యకు ఏఏవోగా ఉద్యోగోన్నతి కల్పించి రాజంపేటకు పంపారు. రాజంపేట నుంచి రమేష్‌ను మదనపల్లెకు, కడప ఈఆర్వోలో విధులు నిర్వహించే శ్రీనివాసులును ఆళ్లగడ్డకు, కడప ఎంఆర్టీ నుంచి జయప్పకు ఏఏవోగా ఉద్యోగోన్నతిపై ఎస్ఈ కార్యాలయంలో నియమించారు.

సర్వేజనా సుఖినోభవంతు

కుష్ఠు నివారణకు ప్రత్యేక కార్యాచరణ

కుష్ఠు సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: కుష్ఠు నిర్మూలించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అవగాహన సదస్సులు నిర్వహించడం, బాధితులను గుర్తించడం, వారికి సకాలంలో చికిత్సలు అందివ్వడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జిల్లాలో బాధితులకు గుర్తించేందుకు ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి, కుష్ఠు బాధితులను గుర్తించనున్నారు. ఇప్పటికే 1,273 బృందాలను ఏర్పాటు చేసి వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. వీరంతా గ్రామాల్లో పర్యటించి బాధితులను సర్వే చేయనున్నారు. బృందంలో వైద్య సిబ్బందితో పాటు సచివాలయ ఉద్యోగులు ఉంటారు. లక్షణాలు గుర్తిస్తే జిల్లా కుష్ఠు నివారణ విభాగానికి సమాచారం ఇస్తారు. వారిలో భయాన్ని తొలిగించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందుగా అవగాహన కల్పిస్తారు. క్రమం తప్పకుండా వారికి చికిత్స అందిస్తారు.

జిల్లాలో రోగుల వివరాలు

మండలాలు	30
కుష్ఠు బాధితులు	55 మంది
లక్షణాలున్న వారు	271
పింఛను పొందే వారు	280

సిబ్బందికి సహకరించాలి : గ్రామాల్లో సర్వేకు వచ్చే వైద్య సిబ్బందికి సహకరించి అడిగిన సమాచారం ఇవ్వాలి. కుష్ఠు ప్రాణాంతకం కాదు. ప్రాథమిక దశలోనే గుర్తించి, చికిత్స చేసుకుంటే నయం అవుతుంది. వ్యాధి లక్షణాలుంటే ఉచితంగా చికిత్స అందిస్తారు. ప్రభుత్వం ఈ వ్యాధిని పూర్తిగా నివారించేలా చర్యలు చేపడుతోంది.

- రాధిక, జిల్లా కుష్ఠు నివారణాధికారిణి

వెండి తెరపై దసరా సంబరం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: బంగారం వ్యాపారంలో రెండో ముంబయిగా పేరొందిన ప్రొద్దుటూరు.. దసరా ఉత్సవాల నిర్వహణలోనూ మినీ మైసూరుగా ప్రసిద్ధిగాంచింది. ఇక్కడ నిర్వహించే దసరా సంబరాలంటే ఎంతో ప్రసిద్ధి. ఆ వేడుకను పదకొండు రోజుల పాటు కనులపండువగా నిర్వహిస్తుంటారు. ఈ విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని కొందరు యువకులు భావించారు. లఘు (డాక్యుమెంటరీ) చిత్రంగా రూపొందించి వెండి తెరపై ప్రదర్శనకు విడుదల చేశారు.

- ప్రొద్దుటూరుకు చెందిన యువకుడు వలపల ప్రేమ్‌కుమార్ ఇక్కడ అంబరాన్నంటేలా నిర్వహించే దసరా ఉత్సవాలను చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగారు. తాను చూసిన దృశ్యాలు.. విన్న గాథలు ప్రపంచానికి చాటి చెప్పాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు మరికొందరు తోడయ్యారు. దర్శకుడిగా తుమ్మా కృష్ణమురళీ, సంగీత దర్శకుడి యశ్వంత్‌నాగ్ తోడ్పాటుతో 'ప్రొద్దుటూరు దసరా' పేరిట లఘుచిత్రాన్ని నటీనటుల సాయంతో చిత్రీకరించి థియేటర్లలో ప్రదర్శించారు.
- దసరా అంటే ఒక పండగనే కాకుండా పట్టణ వాసుల ఐకత్యకు చిహ్నంగా చూపారు.
- పదకొండు రోజుల పాటు అమ్మవారిశాలలోని కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో చేపట్టే పూజలు, అలంకరణల విశిష్ఠతను వివరించారు.
- పట్టణంలోని సంస్కృతి సంప్రదాయాలు, సందర్శించదగిన ప్రదేశాలు, వస్త్ర, బంగారు వ్యాపారాలు వంటి విశేషాలను కళ్లకు కట్టినట్లు చూపారు. ప్రొద్దుటూరు పేరుతో ఓ పాటనూ చిత్రీకరించారు.



లఘు చిత్రాన్ని రూపొందించిన యువకులు.. నటీనటులు



(c) eenadu

టీడీఎస్ చెల్లింపుల్లో తనిఖీలు తప్పనిసరి

రాయచోటి, న్యూస్‌టుడే: ఏపీ వర్తకులు, సేవల పన్ను చట్టం కింద పన్ను చెల్లింపుదారులకు చెల్లింపులు చేసే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రద్దు చేసిన పన్ను చెల్లింపుదారుల ఖాతాలకు టీడీఎస్ జమ చేయడంతో భారీగా రెవెన్యూ నష్టం జరుగుతోందన్నారు. టీడీఎస్ మినహాయించే ముందు సంబంధిత కాంట్రాక్టర్, సరఫరాదారు జీఎస్‌టీఐఎన్ స్థితిని తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. జీఎస్‌టీఐఎన్ రద్దు చేసిన ఖాతాలకు టీడీఎస్ చెల్లింపులు చేయడంతో ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతోందన్నారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులను విడుదల చేసిన సమయంలో వివిధ శాఖల అధికారులు యాక్టివ్‌గా ఉంటూ పన్ను చెల్లింపుదారులకు మాత్రమే టీడీఎస్ జమ చేయాలని వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ సుమతి తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, వివిధ శాఖలకు చెందిన టీడీఎస్ డిటక్టర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

బోధనా రుసుం వెనక్కివ్వాలని ఆందోళన

● రాజంపేట సబ్ కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ పేరుతో విద్యార్థులకు చేసిన భారీ మోసం వెలుగులోకి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థికి రూ.34,350 నగదును కళాశాల ఖాతాలకు జమ చేసింది. అయితే ఆ కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి ఫీజులు ముందుగానే వసూలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలకు చెల్లించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాకు జమ చేయాల్సి ఉండగా యాజమాన్యం మాత్రం ఈ నిధులు చెల్లించలేదు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి శనివారం కళాశాల వద్ద నిరసన చేశారు. విద్యార్థులు, యాజమాన్యం మధ్య సమస్య పెరగడంతో రాజంపేట మన్నూరు సీఐ ప్రసాద్ బాబు కళాశాలకు చేరుకుని, ఏదైన సమస్య ఉంటే జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేయాలని విద్యార్థులను కోరారు. అదే విధంగా కళాశాల అధికారులు కూడా విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం విద్యార్థులు సబ్ లెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు

మోసం చేశారిలా..

అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కళాశాలలో జరిగే ప్లేస్‌మెంట్‌లో విద్యార్థులు పాల్గొనాలంటే ప్రతి విద్యార్థి రూ.15వేలు నగదు చెల్లించాలని నిబంధన పెట్టారు. ఈ నగదును విద్యార్థులు పూర్తి స్థాయిలో చెల్లించారు. దీనిపై అన్నమాచార్య కళాశాల ప్రిన్సిపల్ నారాయణను వివరణ కోరగా... ప్లేస్‌మెంట్ అధికారిగా పని చేస్తున్న శ్రీనివాసురావు విద్యార్థుల నుంచి నగదు వసూలు చేసి కళాశాల ఖాతాలో జమ చేయకుండా, అతని ఖాతాలో వేసుకున్నారన్నారు. దీనిపై పూర్తి విచారణ చేసి విద్యార్థులకు న్యాయం చేస్తాం అన్నారు.

"కళాశాలకు విద్యార్థులు చెల్లించే ఫీజు గడువు ముగిసిన తర్వాత రోజుకు రూ.50 రూపాయలు అపరాధ రుసుం తీసుకునేవారు. మేము ఏడాదికి ముందే పూర్తి ఫీజు చెల్లించాం. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రీయింబర్స్‌మెంట్ నగదు ఇవ్వకపోతే ఎలా, ఇప్పటికే నాలుగు నెలలు గడిచింది. కళాశాలలో జరిగిన తప్పులకు మాకు ఏమి సంబంధం, వెంటనే మాకు ప్రభుత్వం మంజూరు చేసిన రీయింబర్స్‌మెంట్‌ను మా ఖాతాలకు జమ చేయాలి. విద్యార్థులకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి.

- లీలా వర్ధన్‌రెడ్డి విద్యార్థి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాలు (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాలు (All Caste) వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబసభ్యులు నేడు (ఆదివారం, నవంబర్ 16న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్ ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఉచిత వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ పొందవచ్చు. యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మునగ ఉత్పత్తులకు ప్రపంచ దేశాల్లో డిమాండ్

వీరబల్లి, న్యూస్‌టుడే: మునగ ఉత్పత్తులకు ప్రపంచ దేశాల్లో డిమాండ్ ఉందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఓబీవీ యర్రంరాజుగారిపల్లెలో మునగ సాగును ఆయన శనివారం పరిశీలించారు. మునగాకు ప్రాసెసింగ్ యూనిట్‌ను వీరబల్లి మండల రైతు సమాఖ్య ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభిస్తామన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఆకును పౌడర్‌గా తయారు చేసి అమెరికా, జర్మనీ, ఇంగ్లాండ్ తదితర దేశాలకు ఎగుమతులు చేస్తున్నారు. ఈ పథకం సాగు చేసే రైతులకు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో రెండేళ్లకు రూ.1.17లక్షలు వరకు వస్తుందన్నారు. కార్యక్రమంలో జీవనోపాధుల ప్రాజెక్టు మేనేజరు గంగాధర, ఏపీఎం ఖాదర్‌వలీ, సీసీ గంగాధర్, యూనిట్ పర్సన్ అనిత, ప్రభుత్వ వృత్త సాయ, ఉపాధి, రైతు సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

సాగు పద్ధతిని పరిశీలిస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు

కిడ్నీ రాకెట్ కేసు దర్యాప్తు ముమ్మరం

మదనపల్లె పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే : కిడ్నీ రాకెట్ కేసు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఆరుగురిని అరెస్టు చేసిన పోలీసులు మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. మదనపల్లె డీఎస్పీ మహేంద్ర శనివారం కేసు వివరాలు వెల్లడించారు. మదనపల్లెలోని గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఘటన జరిగిన రోజు రెండు కిడ్నీ శస్త్ర చికిత్సలు జరిగినట్లు విచారణలో వెల్లడైంది. గతంలో చాలా శస్త్ర చికిత్సలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఆసుపత్రి యజమాని డాక్టర్ కె.ఆంజినేయులు, బెంగళూరుకు చెందిన కిడ్నీ శస్త్రచికిత్స నిపుణుడు, పిల్లి పద్మ, సత్య, మృతురాలు యమున స్నేహితుడు సూరిబాబు, డయాలసిస్ మేనేజర్లు బాలరంగడు, మోహరాజ్‌లు సిండికేట్‌గా ఏర్పడి కిడ్నీ రాకెట్ గుట్టు రట్టుకాకుండా నిర్వహించారు. యమున ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటం, అప్పులు ఉండటంతో ఆమె తన కిడ్నీ ఇచ్చేందుకు ఒప్పుకున్నారు. యమునకు కిడ్నీ శస్త్రచికిత్స చేసిన రోజే మరొకరు చేసుకున్నట్లు చేసుకున్నారు. వారికి ఎలాంటి సమస్య తలెత్తలేదని పోలీసులు తెలిపారు. ఆసుపత్రి దస్త్రాలు, సీసీ ఫుటేజీ, నిందితుల సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో సీఐలు మహమ్మద్‌రఫీ, రాజారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్సైలు అన్సర్‌బాషా, రహీముల్లా తదితరులు పాల్గొన్నారు.

నిందితులను చూపుతున్న డీఎస్పీ మహేంద్ర, పోలీస్ అధికారులు

పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, ప్రజలలో సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు పని చేయాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన జిల్లా, మండల స్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నీటితో నిండిన చెరువుల వివరాలు నమోదు చేయాలన్నారు. 80 శాతం, అంతకంటే తక్కువ శాతం నిండినవి ఎంపీడీవోలు, ఏఈలు సమన్వయం చేసుకొని నివేదికలు తయారు చేయాలన్నారు. డ్వామా, నీటి పారుదల శాఖల అధికారులు మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సర్టిఫికెట్లను త్వరగా అందించేలా చూడాలని తహసీల్దార్లను ఆదేశించారు. చెత్త సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌తో సంతృప్తి స్థాయి పెరిగేలా చూడాలన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు దత్తత తీసుకున్న గ్రామాలు, పాఠశాలలను తరచూ సందర్శించాలన్నారు. విద్యార్థులతో రీడింగ్ ప్రాక్టీస్ చేయించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో వివిధ ప్రాధాన్యత ప్రాజెక్టులకు భూసేకరణ, కేటాయింపు, ఆడిట్, రీ సర్వే, గృహ నిర్మాణ, స్వర్ణాంధ్ర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చిన్నమండెంలో నిర్వహించిన సీఎం ప్రజా వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు సత్వరం పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్వో మధుసూదన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

మారుతీనగర్, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక కొండాయపల్లెలోని జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఆకట్టుకుంది. ఇందులో అరుదైన పుస్తకాలను ప్రదర్శించారు. బయట ఎక్కడా దొరకని విలువైన పుస్తకాలు ఇక్కడ చూడగలగిగామని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు తెలిపారు. పోటీ పరీక్షల కోసం ఈ పుస్తకాలను వినియోగించుకోవచ్చని దంత వైద్య నిపుణుడు సుబ్బరాయుడు తెలిపారు. సాయంత్రం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు పుష్పరాజు, ప్రతాపుడు, మంజులవాణి వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పవన్‌కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

18న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

రాయచోటి, కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: యువజన సర్వీసుల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో ఈ నెల 18న రాయచోటిలోని భాస్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-సైన్స్ కళాశాలలో అన్నమయ్య జిల్లాకు సంబంధించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్టెప్ సీఈవో విజయకుమార్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో జానపద నృత్యాలు, జానపద గేయాలు, కవిత్వం, కథారచన, పెయింటింగ్‌తో పాటు సైన్స్ మేళా ప్రదర్శనను చేపడుతున్నామన్నారు. ఆసక్తి గలవారు https:///tinyurl.com/dyfanmy2025 లింక్ ఓపెన్ చేసి వారికి ప్రావీణ్యం గల వాటిలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఒక పోటీలో మాత్రమే పాల్గొనాల్సి ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయిలో విజేతలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 98494 97045 నంబరును కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలన్నారు.

గనుల శాఖ విజిలెన్స్ అధికారుల దాడులు

వేంపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని తాళ్లపల్లె సమీపంలో పర్యావరణ అనుమతులు, న్యాయస్థానం పరిధిలో ఉన్న మైనింగ్‌పై శనివారం రాత్రి కడప గనుల శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రెండు క్రేన్లు, డీజిల్ బంక్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందుగా అందిన సమాచారం మేరకు కడప గనుల శాఖ విజిలెన్స్ ఏడీ కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యంలు తమ సిబ్బందితో కలిసి కడపకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తికి సంబంధించిన మైనింగ్‌పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంలో పలువురు దాడులకు అడ్డు తగిలారు. అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ వారు లెక్క చేయకుండా సదరు మైనింగ్‌లో ముగ్గురాయి తవ్వకాలు ఆపేలా నిర్ణయించారు. ఆ మేరకు ఆ మైనింగ్‌లో ఉన్న రెండు క్రేన్లు, డీజిల్ బంకును అక్కడి నుంచి తొలగించి ట్రాక్టర్లలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అట్టహాసంగా రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలు ప్రారంభం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కె.బుడుగుంటపల్లె వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం అండర్ - 19 రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి 450 మంది క్రీడాకారులు హాజరయ్యారని అండర్ - 19 విభాగం కడప జిల్లా అధ్యక్షుడు వీసీఎస్ వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమోహన్‌రాజు తెలిపారు. ఈనెల 17 వరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ యశోధర, రాష్ట్ర గ్రేడింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పుల్లెల రమేష్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.

బేస్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

● పోలీస్‌స్టేషన్ ఎదుట బాధితుల ఆందోళన

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు.. కలికిరికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రామకృష్ణ కుమారుడు ఎం.వినీత్ (25) కలికిరి క్రాస్ రోడ్డులోని ఓ మొబైల్ దుకాణంలో పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి దుకాణం యజమాని కుమార్తె పుట్టినరోజు సందర్భంగా విందు ఇస్తామనడంతో వినీత్ కూడా వెళ్లాడు. ఈ క్రమంలో యువకుడు అర్ధరాత్రి సత్యాపురం వద్ద మదనపల్లె-తిరుపతి రహదారిపై మృతిచెందినట్లు సమాచారం రావడంతో మృతదేహాన్ని పరిశీలించగా కాళ్లు, చేతులు విరిగిపోయి, శరీరంపై తీవ్రంగా కోసుకుపోయి ఉన్నాయని వివరించారు. తన కుమారుడిని తీసుకెళ్లిన వారే హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులు ఫిర్యాదు తీసుకోకపోవడంతో కలికిరి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. చివరకు విలేకరుల సమక్షంలో బాధితుల నుంచి ఫిర్యాదు తీసుకున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ అనిల్‌కుమార్ చెప్పారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈ ఘటనపై బాధితుల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో కేసు నమోదులో ఆలస్యం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని స్పష్టం చేశారు.

వినీత్ (పాత చిత్రం)

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మదనపల్లె మండలం బసినికొండ బైపాస్‌రోడ్డులో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. బసినికొండలో నివాసముంటున్న శంకర (42) దివ్యాంగుడు. తల్లిదండ్రులు కొన్నేళ్ల కిందట మృతి చెందగా ఇదే ప్రాంతంలో నివాసముంటున్న తమ్ముడు, చెల్లెలు వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం బైపాస్‌రోడ్డులోని సాయి బాబా గుడి వద్ద ఉండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో శంకర అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శంకర (పాత చిత్రం)

రైల్వే ఉద్యోగి ఇంట్లో చోరీ

● రూ.1.85 లక్షల విలువైన ఆభరణాల అపహరణ

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: చిన్నతిప్పసముద్రం రైల్వే క్వార్టర్స్‌లోని రైల్వే ఉద్యోగి ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మదనపల్లె క్రాస్ (సీటీఎం క్రాస్) రైల్వేస్టేషన్ క్వార్టర్స్‌లో నివాసముంటున్న అనిల్‌కుమార్‌యాదవ్ రైల్వే ఉద్యోగిగా పనిచేస్తున్నారు. బిహార్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఈ నెల 7న స్వగ్రామానికి వెళ్లారు. శనివారం తిరిగి రాగా.. ఇంట్లో బీరువా తలుపులు పగులగొట్టి అందులోని రూ.1.85 లక్షల విలువైన 40 గ్రాముల బంగారం ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కళావెంకటరమణ తెలిపారు.

ఖాతాలో నగదు మాయంపై ఫిర్యాదు

చింతపర్తి (వాల్మీకిపురం), న్యూస్‌టుడే : మండలంలోని చింతపర్తికి చెందిన తెదేపా ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగు రైతు మాజీ కార్యదర్శి కలికిరి సుధాకర్‌రెడ్డికి సప్తగిరి గ్రామీణ బ్యాంకులో ఖాతాదారుడిగా ఉన్నారు. శుక్ర, శనివారాల్లో తన ఖాతా నుంచి దాదాపు రూ. రెండు లక్షల నగదు మాయమైనట్లు శనివారం గుర్తించారు. దీంతో బాధితుడు బ్యాంకు మేనేజర్, ఎస్సై చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు.

ట్రావెల్ బస్సు, ట్యాంకర్ ఢీ

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : పీలేరు సమీపంలో శనివారం వేకువజామున లారీని ట్రావెల్ బస్సు ఢీకొంది. హైదరాబాద్ నుంచి రాణిపేటకు యాసిడ్ తరలిస్తున్న లారీని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన అయ్యప్ప భక్తులతో వస్తున్న ట్రావెల్ బస్సు ఢీకొంది. ప్రమాదంతో యాసిడ్ ట్యాంకు రంధ్రం పడింది. దీంతో యాసిడ్ రోడ్డుపై ప్రవహించింది. పీలేరు పోలీసులు, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 35 వేల లీటర్ల యాసిడ్ నేలపాలై రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేశారు.

సహాయక చర్యలు చేపడుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఫొటో కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు ఫొటో కంట్రిబ్యూటర్లుగా ఫొటోలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత : ఇంటర్మీడియెట్ / ఏదైనా డిగ్రీ.

వయస్సు : 30 సంవత్సరాల లోపు.

అభిరుచి : ఫొటోల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కలివిడితనం కలిగి ఉండాలి.

ఫొటో కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు :

◆ రాయచోటి ◆ మదనపల్లె

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన, సొంతంగా డిజిటల్ కెమెరా (డీఎస్ఎల్ఆర్), ద్విచక్ర వాహనం కలిగి ఉండాలి. ఆసక్తి గలవారు **16-11-2025** తేదీ (ఆదివారం) **ఉదయం 9.30 గం॥ల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 9154991003** ఫోన్ నంబరులో సంప్రదించగలరు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం
ఆలంఖాన్‌పల్లె, కడప, Cell: 8008551774.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పలమనేరు, కుప్పం, మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ (PKMUDA)

ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

Roc. No. 47/2024/PKMUDA/MPL తేదీ: 14-11-2025

పలమనేరు, కుప్పం, మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో (PKMUDA) గల పలమనేరు, మదనపల్లె, పుంగనూరు మరియు బి.కొత్తకోట పురపాలక సంఘము లందు అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు పిలువబడమైనది.

వ. నెం.	నిధులు	టెండర్ ఐ.డి.లు	పనుల సంఖ్య	పని అంచనాల మొత్తము Rs in Lakhs
1	PKMUDA funds	864125, 864131, 864139, 864182, 864144, 864147, 864159, 864165, 864176, 864006, 864013, 864010, 864012, 864019, 864020, 864021, 864024, 864025, 864027, 864028, 864094, 864047, 864089, 864104, 864106, 864110, 864113	27	240.64

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ: 15.11.2025: 10.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివరి తేదీ: 29.11.2025: 03.30 PM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేదీ: 29.11.2025: 04.00 PM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు, నిరాకరించుటకు వైస్ ఛైర్‌పర్సన్, పలమనేరు, కుప్పం, మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ (PKMUDA) వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- వైస్ ఛైర్‌పర్సన్, పలమనేరు, కుప్పం, మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ, మదనపల్లె

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

కడపలో రెసిడెన్సియల్, కమర్షియల్ నిర్మాణాలకు ఆసక్తి ఉన్నవారు నిర్మాణ రంగంలో 30 సం॥ అనుభవం Er. M.శ్రీనివాసులు AMIE, BSc, LCE Sr. సివిల్ ఇంజినీర్. 8297757827.

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770 కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్ డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు 0877-2222606 7337556382

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి పెట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజీ) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, వెంటిలేటర్ సదుపాయం. 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా॥ ఆర్. నిరుపమ, MBBS, D.G.O. (24 గం॥లు ఎమర్జెన్సీ, ICU, Cathlab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr.ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Type of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ మరియు మెటర్నిటీ హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877 - 2258183, 94901 09100.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్ ★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నుముక ఇన్ఫెక్షన్ ★ తల, కాళ్లు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు 10-3-206/a2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మబడునవి. 93999 55545.

LEASE/ RENT

2.75 ACRES Comm Land Suitable for School or College or Warehouse, off NH205, 15 Mits from Tirupati. ✆ 94452 53860.

CONSULTANCY

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా, అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

TO LET

COMMERCIAL

కడప పాలెంపాపయ్య వీధిలో మద్రాసు రోడ్డు నుండి 4వ బిల్డింగ్ కార్ పార్కింగ్, 24 గం॥లు నీటి సౌకర్యం కల్గిన G+1+2 ఫ్లోర్స్ (ఒక్కో ఫ్లోర్ 2100 Sqft) గల బిల్డింగ్, హాస్పిటల్స్, బ్యాంక్స్, ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్& కమర్షియల్ అవసరాలకు బాడుగకు ఇవ్వబడును. 9133232320

కడప, 13/110, B.K.M. వీధి, నార్త్ ఫేసింగ్, 51X10, ఏజెన్సీలకు షోరూంలకు అనువైనది. సంప్రదించండి. Ph: 9652505783.

కడప మారుతీనగర్ (నాగార్జున స్కూల్ ప్రక్కన) విద్యాసాగర్ హాస్పిటల్ దగ్గర 4000 Sft బిల్డింగ్‌ను బాడుగకు గాని లీజ్ అమ్మబడును. Cell :7702936190.

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

JOBS

ప్రొద్దుటూరులో పార్ట్‌టైం జాబ్ కలదు. కేవలం యువకులకు మాత్రమే అవకాశం. వివరాలకు: శివ శంకర్. సెల్: 9160854887.

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో వెల్డర్స్ నందు పనిచేయుటకు 2 పోస్టులు Male/Female, జీతం: 12,500 ఇల్లు ఇవ్వబడును. 9845088333, 9010559955

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్లు సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

కడప మరియు చిత్తూరు జిల్లాలో పనిచేయుటకు Sales Person (Male) కావలెను. జీతం: 25-30K+TA, DA. సంప్ర: 83286 75684.

ప్రొద్దుటూరులోని శ్రీ సంగమేశ్వర హైస్కూల్ వారి చక్కటి వసతి కలిగిన హాస్టల్‌కు వార్డెన్స్ కావలెను. Cell : 9440729641, 9059585727.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్దులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీ వసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

బెంగుళూరు వృద్ధాశ్రమునకు వంట మనిషి, ఆయా, వార్డ్ బాయ్ తక్షణమే కావలెను. భోజనము , వసతి ఉచితం. ఫోన్: 7619583088

Wanted Lab-Technician / Male person, Kadapa Local / 10+2DMLT. Cell: 9440280997.

ప్రముఖ కార్పొరేట్ స్కూల్ నందు పని చేయుటకు హైస్కూల్ - ఇంగ్లీషు, బయలాజీ, మ్యాథ్స్ (6 to 10th class) టీచర్స్ కావలెను. సెల్: 8309372572.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

APSRTC బస్టాండ్ కడప CCTVలో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ & టెక్నీషియన్ కావలెను.అనుభవం గల వారికి ప్రాధాన్యత. సం॥ 7569245777,6300831277

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

మాట్లాడుతున్న డీవైఈవో లోకేశ్వరరెడ్డి

ఉపకరణాలు సద్వినియోగం చేసుకోండి

పీలేరు, న్యూస్‌టుడే: భవిత కేంద్రాల్లో ఉన్న విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ప్రభుత్వం పంపిణీ చేసే ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని మదనపల్లె డిప్యూటీ విద్యాశాఖాధికారి వై.లోకేశ్వరరెడ్డి అన్నారు. పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ఉపకరణాలు అందించేందుకు వైద్యులు విద్యార్థులను పరిశీలించారు. శిబిరంలో 64 మంది అర్హులైన పిల్లలను ఎంపిక చేశారు. సహిత విద్య విభాగం జిల్లా అధికారి జనార్దన్, హెచ్‌ఎం ప్రేమకుమారి, జైపాల్‌రెడ్డి, సీఆర్పీలు మురళీధర్‌రాజు, అశోక్‌కుమార్, భవిత కేంద్రాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టణంలో బస్సులు నడపాలని ఆందోళన

నిరసన తెలుపుతున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు పట్టణంలో ఆర్టీసీ సర్వీసులు నడపాలని ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృతతేజ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం డిపో ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. పీలేరు పట్టణం మదనపల్లె మార్గంలో తిరగాల్సిన బస్సులు బళ్లారి-నాయుడుపేట జాతీయ రహదారిపై వెళ్తున్నాయని వాపోయారు. ఈ మేరకు పట్టణంలో సర్వీసులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిపో అసిస్టెంట్ మేనేజర్ ధనంజయులుకు వినతిపత్రం ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574955
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 7989663199

* కొండామర్రిపల్లె గ్రామంలో పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేయించారు. ఇక్కడ చెత్త పేరుకుపోవడంపై మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా ఈ నెల 7న సమస్య ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో తాజ్ మస్తూర్, కార్యదర్శి నవాజ్‌లు చర్యలు తీసుకుంటాం.
* కొత్తవారిపల్లెలో పంచాయతీ అధికారులు పూడిక, మురుగు నిల్వ లేకుండా చర్యలు చేపట్టారు. ఇక్కడ మురుగు ప్రవహిస్తుండటంపై ఈ నెల 10న మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. అధికారులు చర్యలు తీసుకున్నారు.
* బూచేపల్లెలో పశువుల తాగునీటి తొట్టి, సంపు పరిసరాలలో పంచాయతీ అధికారులు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. ఇక్కడ నీటితొట్టి అధ్వానంగా ఉండటంపై మేమున్నాం మీకు తోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు.

?: ఎన్టీఆర్ విగ్రహం నుంచి కొత్తిండ్లకు వెళ్లే మార్గంలోని మలుపు వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ కుక్కలతో ఇబ్బంది పడుతున్నారు. - గౌసిపీర్, ఎన్టీఆర్ వీధి
✓: వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - ప్రమీల, పురపాలక సంఘం కమిషనర్, మదనపల్లె
?: పట్టణంలోని మల్లికార్జున కూడలి నుంచి వ్యవసాయ సహకార బ్యాంకుకు వెళ్లే దారిలో కాలువలు పూడిపోయి మురుగు ప్రవహించడం లేదు. దుర్వాసన వస్తోంది. - ఆంజనేయులు, మదనపల్లె
✓: పారిశుద్ధ్య పనులు చేయించి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం. - శ్రావణి, పురపాలక సంఘం డీఈ, మదనపల్లె
?: రంగారెడ్డికాలనీ పాతస్టోర్ వీధిలో కాలువలో చెత్తాచెదారం ఉండటంతో నీరు ప్రవహించడం లేదు. దుర్వాసన వస్తోంది. సమస్య పరిష్కరించండి. - రెడ్డెమ్మ, రంగారెడ్డికాలనీ
✓: పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - షర్ఫుద్దీన్, కొత్తపల్లె కార్యదర్శి - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

బాలికలు.. క్రీడల్లో మెరికలు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సత్తా చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు మండలం గూడరేవుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అథ్లెటిక్స్ పోటీల్లో రాణిస్తున్నారు. బరిలోకి దిగితే పతకాలు పంట పండిస్తున్నారు. ఇటీవల తిరుపతి, మదనపల్లె ప్రాంతాల్లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. దీంతో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల హెచ్‌ఎం నాగరత్నమ్మ ప్రోత్సాహం, పీఈటీ రాజీ మార్గదర్శకంలో సాధన చేస్తున్నారు.

తొలి ప్రయత్నంలోనే..

తొలి ప్రయత్నంలోనే జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించాను. రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఆడేందుకు అవకాశం దక్కింది. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ రంగంలో సత్తా చాటుతాను. - లక్ష్మీ, పదోతరగతి

దేశం తరఫున ఆడుతా

పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ఆడుతున్నాను. ఇటీవల జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని 100 మీటర్ల పరుగు పందెం పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచాను. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాను. అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం. - సురేఖ, తొమ్మిదోతరగతి

చిన్నప్పటి నుంచే ఇష్టం

చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. పాఠశాల స్థాయి నుంచి ప్రతిభ చాటుతున్నాను. జిల్లా స్థాయి క్రీడల్లో 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఎంపికవుతాను. - పల్లవి, తొమ్మిదో తరగతి

పరుగు పందెం విభాగంలో..

గతేడాది వివిధ స్థాయిల్లో జరిగిన పరుగు పందెం పోటీలో పాల్గొని పతకాలు సాధించాను. జిల్లా స్థాయి పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాను. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా రాణిస్తాను. - పూజిత, పదోతరగతి

ట్రిపుల్ జంప్‌లో సత్తా

ట్రిపుల్ జంప్ ఈవెంట్‌లో ప్రతిభ చాటుతున్నాను. జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో న్యాయవాద వృత్తిలో స్థిరపడతాను. - బిందు, పదోతరగతి

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పీటీఎం: ఆంజనేయస్వామి

తరిగొండ: లక్ష్మీనరసింహస్వామి

పీలేరు, నిమ్మనపల్లె, గుర్రంకొండ, రామసముద్రం, పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే : ఆయా ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రామసముద్రం మండలం చెంబకూరులో ఆర్య వైశ్యుల రామకోటి ఉత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా కోదండరాముడి ఊరేగింపు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పీటీఎంలోని వీరూపాక్షేశ్వరాలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గుర్రంకొండ మండలం తరిగొండలో లక్ష్మీనరసింహస్వామికి వైభవంగా అభిషేక పూజలు నిర్వహించారు. నిమ్మనపల్లె మండలం తవలం పంచాయతీ సుందర అటవీ ప్రాంతంలోని నేలమల్లేశ్వర స్వామి ఆలయం వద్ద ఈ నెల 17న కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఈవో మంజుల తెలిపారు. పీలేరులో ఆదివారం సదుం మార్గం కొత్తపేట వద్ద శ్రీకృష్ణదేవరాయ ప్రాంగణంలో బలిజ కార్తిక వన భోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ పునఃప్రారంభం

పీలేరు గ్రామీణ: పీలేరు మేజర్ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లె సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుంచి నీటి సరఫరాను పునఃప్రారంభించారు. పీలేరు దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ట్యాంకు నిరుపయోగంగా వదిలేశారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి రూ.5 లక్షలు మంజూరు చేశారు. మరమ్మతుల అనంతరం శనివారం ప్రారంభించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి పార్టీ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. మదనపల్లె పట్టణంలోని ఎన్టీఆర్ కల్యాణ మండపంలో శనివారం పురపాలకసంఘం పరిధిలోని 35 వార్డుల్లోని తెదేపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందరు కలిసికట్టుగా పనిచేస్తే పార్టీ గెలుపు ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అలాగే మండల పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. సమావేశంలో పార్టీ పరిశీలకులు గురుమూర్తిగౌడ్, మల్లికార్జునరెడ్డి, మోడెం సిద్ధప్ప, నంద, నవీన్‌చౌదరి, రాటకొండ మధుబాబు, కమలమర్రి కృష్ణ, పులి మహాలక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ పంచాయతీ యాప్‌తోనే పన్ను చెల్లింపులు



మాట్లాడుతున్న డీఎల్‌పీవో నాగరాజు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో నగదు రూపంలో పన్ను వసూలు చేయకూడదని, స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారానే డిజిటల్ చెల్లింపులు జరపాలని డీఎల్‌పీవో నాగరాజు గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. డీఎల్‌పీవో కార్యాలయంలో శనివారం కార్యదర్శులు, పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి మండలంలో డిప్యూటీ ఎంపీడీవో స్వర్ణ పంచాయతీ యాప్ అమలును పర్యవేక్షించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

బిర్సా ముండా జయంతి వేడుకలు

బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : గిరిజన నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలు మదనపల్లెలో ఘనంగా నిర్వహించారు. భాజపా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన బిర్సా ముండా నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర అందరి బాధ్యత

మదనపల్లె పట్టణం, నిమ్మనపల్లె, రామసముద్రం, న్యూస్‌టుడే : మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల వ్యాప్తంగా శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మదనపల్లె పురపాలక సంఘం కార్యాలయంలో మెప్మా ఆర్పీలు, సిబ్బంది కార్యాలయంలో ప్రతిజ్ఞ చేశారు. నిమ్మనపల్లెలో జరిగిన కార్యక్రమంలో డీఎల్‌పీవో నాగరాజు పాల్గొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నతపాఠశాల విద్యార్థులతో ఎంపీడీవో లతీఫ్ ఖాన్ ప్రతిజ్ఞ చేయించారు.

మదనపల్లెలో మెప్మా సిబ్బంది ప్రదర్శన

నిమ్మనపల్లెలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

గోడపత్రాల ఆవిష్కరణ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: ఏపీ సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల కోసం ఖర్చు పెట్టేలా కూటమి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.సలీంబాషా, ఏఐటీయూసీ తంబళ్లపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డిలు డిమాండు చేశారు. ఈ నెల 30న కడపలో జరిగే రాయలసీమ, నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను బి.కొత్తకోటలో శనివారం ఆవిష్కరించారు.

In the Court of the Addl. Senior Civil Judge, Madanapalle

O.E.P. No: 37/2017

O.S. No: 148/2015

డిక్రీహోల్డరు : యం.ఉషారెడ్డి
జె.డి.ఆర్ : బూచిపల్లి శ్యామలమ్మ

బహిరంగ వేలము

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమేమనగా క్రింది కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కనిన కోర్టు నందు 8.12.2025వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలలోపు వేలము జరుపబడును. వేలములో ఎవరైనను పాల్గొనదలచిన వారు కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును. క్రింది కనిన షెడ్యూలు దాఖలా ఆస్తికి E.C 1.10.2007వ తేదీ నుండి 23.5.2025 వరకు దాఖలు చేయడమైనది. E.C ప్రకారము జె.డి.ఆర్ అయిన బి.శ్యామలమ్మ డి.హెచ్.ఆర్ అయిన యం.ఉషారెడ్డి గారికి 4.2.2012వ తేదీన రిజిష్టర్ మార్టిగేజ్ చేసియున్నారు. రిజిష్టర్ మార్టిగేజ్ మినహా వేరే తాకట్లు లేవు. మార్టిగేజ్‌కు లోబడి వేలము కావలయును.

SCHEDULE

Annamayya District (Erstwhile Chittoor District), B.Kothakota, Sub District Mulakalacheruvu Mandal, lands situated at Devalacheruvu Village bearing,

1. Sircar Dry S.No.662-1 paiki Ac.0-12.5 cents or 0.050 Hectors joint,
2. Sircar Dry S.No.671-B paiki Ac.2-01 cents or 0.812 Hectors joint,
3. Sircar Dry S.No.783-2 paiki Ac.0-38 cents or 0.153 Hectors joint,
4. Sircar Dry S.No.747 paiki Ac.0-2.5 cents or 0.010 Hectors joint,
5. Sircar Dry S.No.719-2 paiki Ac.0-4.5 cents or 0.018 Hectors joint,
6. Sircar Dry S.No.722 paiki Ac.0-03 cents or 0.012 Hectors joint,
7. Sircar Dry S.No.772-2 paiki Ac.0-02 cents or 0.008 Hectors joint,
8. Sircar Dry S.No.763-1 paiki Ac.0-01 cents or 0.006 Hectors joint,
9. Sircar Dry S.No.669-A paiki Ac.0-00.75 cents or 0.003 Hectors joint,
10. Sircar Dry S.No.669-B paiki Ac.0-14.75 cents or 0.060 Hectors joint,
11. Sircar Dry S.No.811-A paiki Ac.0-3.25 cents or 0.013 Hectors joint,
12. Sircar Dry S.No.816 paiki Ac.0-83.5 cents or 0.348 Hectors joint,
13. Sircar Dry S.No.808-B paiki Ac.0-28.25 cents or 0.116 Hectors joint.

In all the above Sy.Nos ½ share in total Ac.1.98 cents joint land including H.P.Motor and pump set, Pipe line, Electrical service connection situated in Sy.No:811-B full.

D.Hr Value : Rs.11,00,000/-
Amins Value : Rs.13,90,000/-
J.Dr Value : Not furnished

/By Order of the Court/

Sri M.Chaitanya Kumar, B.A., B.L.,
Sri P.V.Prasad, B.Com., B.L.,
Advocates, Madanapalle.

పుస్తక పఠనంతో మనో వికాసం



వాల్మీకిపురం: పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

మదనపల్లె పట్టణం, పీలేరు గ్రామీణ, కలకడ, వాల్మీకిపురం, కలికిరి, న్యూస్‌టుడే : గ్రంథాలయాలు మనోవికాసానికి కేంద్రాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మదనపల్లె పట్టణం రెడ్డెప్పనాయుడు కాలనీలోని మదనపల్లె జిల్లాశాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. పీలేరు, కలకడ, వాల్మీకిపురం, కలికిరి గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు పాల్గొన్నారు.

సొంత నిధులతో పశువుల షెడ్డు నిర్మాణం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : పట్టణానికి చెందిన సీఎస్‌ఆర్ సంస్థల అధినేత చింతల శ్రీధర్‌రెడ్డి తన సొంత నిధులతో ఆసుపత్రిలోని పశువుల బోనుల వద్ద నూతన షెడ్డును ఏర్పాటు చేయించి ఆసుపత్రికి అప్పగించారు. శనివారం ఈ షెడ్డును ఆసుపత్రి సహాయ సంచాలకులు విశ్వేశ్వరరెడ్డి ప్రారంభించారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

పీలేరు, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ఇళ్ల వద్ద టీవీలకు దూరంగా ఉండి చదువుకుని పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఐసీడీఎస్ అధికారి రాజమ్మ సూచించారు. శనివారం ఆమె పీలేరు ప్రధాన పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. హెచ్‌ఎం జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంకలు, కాలువలు ఆక్రమిస్తే చర్యలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వంకలు, కాలువలు ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు కిశోర్‌కుమార్ హెచ్చరించారు. శనివారం ఆయన వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. సెలవు రోజుల్లో అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. నకిలీ పట్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆర్‌ఐ బాల సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు పాల్గొన్నారు.

దొంగను వెంటాడిన కానిస్టేబుల్‌కు గాయాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : చోరీ చేసిన కారులో దూసుకెళ్తున్న దొంగను ఓ కానిస్టేబుల్ సినీ ఫక్కీలో వెంటాడారు. అతని కాలర్ పట్టుకోవడంతో వాహనం కొంతదూరం ఈడ్చుకుపోగా కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. నిందితుడు కారు వదిలి పరారయ్యాడు. ఈ ఘటన ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లెలో ఓ దుండగుడు కారును చోరీ చేసి, అందులోనే గిద్దలూరు వైపునకు వెళ్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసు యంత్రాంగం గిద్దలూరు పోలీసులను అప్రమత్తం చేసింది. విధుల్లో ఉన్న కానిస్టేబుల్ రసూల్, హోంగార్డు ఖాజా గిద్దలూరులోని ఒంగోలు రహదారిపై శనివారం మధ్యాహ్నం కాపు కాశారు. వారు వాహనాన్ని ఆపగా, నిందితుడు వాహన వేగం తగ్గిస్తున్నట్లు నటించి.. ముందుకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో అప్రమత్తమైన కానిస్టేబుల్ రసూల్ నిందితుడి కాలర్ పట్టుకున్నాడు. ఈ క్రమంలో వాహనం దాదాపు వంద అడుగుల వరకు ఈడ్చుకుపోవడంతో అక్కడ రోడ్డుపై పడిపోయారు. గాయాలు కావడంతో రసూల్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో కారును వదిలేసి దొంగ పరారయ్యాడు. పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మరొకరికి.. : మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కురబలకోట మండలం కొనగివారిపల్లెకు చెందిన కేశవ శనివారం సొంత పని నిమిత్తం ద్విచక్రవాహనంపై అంగళ్లుకు వెళ్లి తిరిగి వస్తుండగా ముదివేడు క్రాస్ వద్ద కారు ఢీకొంది. గాయపడిన అతన్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

సాయినాయక్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు.. గౌస్ అహమ్మద్

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలం గిరిజన గురుకుల బాలుర పాఠశాల, మోడల్ స్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థులు క్రీడా పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్ తెలిపారు. ఈ నెల 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన పోటీల్లో గిరిజన బాలుర సంక్షేమ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి బి.సాయి నాయక్ వాలీబాల్, కబడ్డీ విభాగాల్లో ప్రతిభ చాటారు. ఆదర్శ పాఠశాల విద్యార్థి గౌస్ అహమ్మద్ ఇటీవల సీటీఎంలో నిర్వహించిన అండర్-19 నెట్‌బాల్ జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడనున్నట్లు ఎస్‌జీఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా సెక్రటరీ బాబు, అన్నమయ్య జిల్లా సెక్రటరీ నాగరాజు పేర్కొన్నారు.

శుభస్వీకరణ

జననం 01-06-1952
మరణం 09-11-2025

కీ॥శే॥ శ్రీమతి చెట్టి జయలక్ష్మీ గారు
మదనపల్లి

మంచికి మారుపేరుగా నిలిచి మాకు ఆప్యాయత, అనురాగాలు పంచి, మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన కీ॥శే॥ శ్రీమతి చెట్టి జయలక్ష్మీ గారు 09.11.2025 ఆదివారం స్వర్గస్తులైనారు.

తదుపరి : 17-11-2025 సోమవారం ఉదయం 10.00 గంటలకు బి.కొత్తకోట (మం), గట్టు గ్రామంలోని మా స్వగృహం నందు ఉత్తరక్రియలు, వైకుంఠ సమారాధన జరుగునని తెలియజేయడమైనది.

భర్త : చెట్టి జంగమయ్య
కుమారులు : దీపక్ చెట్టి, బాబ్జి ప్రశాంత్ చెట్టి, డా॥ శైలేంద్ర చెట్టి
మరియు కుటుంబ సభ్యులు

ఆకస్మిక మరణం

జననం : 01-07-1940
మరణం : 15-11-2025

కీ॥శే॥ కె.ఆర్.వెంకటరెడ్డి గారు
రిటైర్డ్ ఎం.ఇ.ఓ., పద్మావతినగర్, పీలేరు.

మా అందరికీ ప్రేమానురాగాలు పంచి, మా కుటుంబ అభివృద్ధికి కృషి చేసి, పీలేరులో ఉపాధ్యాయ వృత్తిలో మండల విద్యాశాఖాధికారిగా రిటైర్డ్ అయిన శ్రీ కె.ఆర్.వెంకటరెడ్డి గారు 15-11-2025 శనివారం రాత్రి 8.30 గం॥లకు స్వర్గస్తులైనారు. తదుపరి 16-11-2025వ తేదీ ఆదివారం మ॥ 2.00 గం॥లకు మా స్వగృహం శ్రీలత హాస్పిటల్, పద్మావతినగర్, పీలేరు నందు అంత్యక్రియలు జరుగునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో... ఇట్లు...

కుమారుడు : కె.వెంకట్రమణారెడ్డి, PCSO., SC Rly., కోడలు : కె.రూప
కుమార్తె : డా॥ ఆర్.శ్రీలత, అల్లుడు : డా॥ ఆర్.రవిశంకర్‌రెడ్డి
మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

ఆర్థిక దోపిడీని అరికట్టండి

జగన్మోహన్ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

రాజంపేట, న్యూస్‌టుడే: అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఆర్థిక దోపిడీపై ప్రత్యేక విచారణ చేపట్టాలని బీఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజుకి శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.15 వేలు వసూలు చేశారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపించాలని కోరారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ ఉషారాణి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఈవోపీఆర్డీ ఉషారాణి తెలిపారు. జాతీయ సేవా పథకంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని చౌటపల్లె ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకునే వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం చాలా తప్పన్నారు. ప్రతి బాలిక క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వర్ల రమేష్, ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని వీఆర్ హైస్కూల్‌లో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై 'సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై శనివారం ప్రతిభా పాటవ పోటీలు (ఉపన్యాసం) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో రేణుశ్రీ (పదోతరగతి), అజయ్ కుమార్(తొమ్మిదో తరగతి), లోకేశ్వర్‌రెడ్డి(ఎనిమిదో తరగతి) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల అకడమిక్ కో- ఆర్డినేటర్ లీల బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజని, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ లీల

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పుల్లంపేట, న్యూస్‌టుడే: బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ అన్నారు. శనివారం పుల్లంపేట మండలంలోని రాజుగారిపల్లెకు చెందిన నాగ సుబ్బారెడ్డికి రూ.67 వేలు, ఓబులవారిపల్లె మండలం లింగారెడ్డిపల్లెకు చెందిన సుబ్బమ్మకు రూ.43 వేలు, గడ్డంవారిపల్లెకు చెందిన అశ్వనికి రూ.40 వేల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాజపా నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులను అందిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, నాయకులు

గ్రంథాలయం.. జీవన పురోగతికి సోపానం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: గ్రంథాలయం... విజ్ఞాన భాండాగారం... సాధారణ వ్యక్తులను అసాధారణంగా మార్చే కేంద్రం. లక్ష్య నిర్దేశకులను విజయ తీరాలకు చేర్చే ఆలయం. ఉన్నతులుగా ఎదిగేందుకు పుస్తక పఠనం కీలకం. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అన్ని గ్రంథాలయాల్లో విద్యార్థులకు విజ్ఞానం, వినోదం పంచేందుకు గ్రంథాలయాలు దోహదపడుతున్నాయి. వైకోట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. అదే విధంగా భగవద్గీత నిర్వాహకులు చిన్నయ్య ఓబులవారిపల్లె గ్రంథాలయంలో గీత నేర్పుతున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

★ ఓబులవారిపల్లె మండలంలో రెండు గ్రంథాలయాలు, రైల్వేకోడూరు, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి మండలకేంద్రాల్లో విజ్ఞాన భాండాగారాలు ఉన్నాయి. వీటన్నిటిలోనూ వారోత్సవాలు జరుగుతున్నాయి. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందిస్తున్నారు.

పఠనాసక్తిని పెంచేలా... విదేశాల్లో పుస్తకాలకు ప్రాధాన్యం ఇస్తారు. పలు దేశాల్లో విద్యార్థులను విజ్ఞాన భాండాగారాలకు పంపించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహిస్తారు. గొప్పవారి జీవిత చరిత్రలను చదవడం, కథలు చదివి జీవితానికి అన్వయించి చెప్పడంలో విదేశీ పాఠశాలలు ముందున్నాయి. విద్యార్థులను సెలవుల్లో సరదాగా తిరగడంతో తల్లిదండ్రులు వదిలేయకుండా గ్రంథాలయాల ఆవశ్యకతను తెలియజేయాలి. విద్యార్థులకు ఆసక్తి ఉన్న పుస్తకాలతో పాటు విజ్ఞాన అంశాల్లో తల్లి దండ్రులు మాదిరి. తమ పిల్లల స్నేహితులు ఇంటికి వచ్చినప్పుడు ఒక మంచి పుస్తకం ఇచ్చి చదివించాలి.

వైకోటలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

సద్వినియోగం చేసుకోవాలి



గ్రంథాలయంలో అన్ని వనరులున్నాయి. మనో వికాసానికి, పరిపూర్ణ వ్యక్తిత్వానికి పుస్తక పఠనం దోహదం చేస్తుంది. గ్రంథాలయాలపై ఆసక్తిని పెంపొందించేందుకు స్థానిక ఉపాధ్యాయులు, రచయితలు, కవుల సహకారం ఉంది. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. - ఎం.సుధాకర్, గ్రంథాలయాధికారి, వై.కోట.

విద్యార్థులకు లాభదాయకం..

గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు చదవడానికి ప్రతి రోజు వెళ్తున్నాను. గ్రంథాలయ వారోత్సవాలు మాలో చైతన్యం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయం ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఎంతో లాభదాయకం. - లక్ష్మీతనూజ, 8వ తరగతి, విద్యార్థి

పుస్తకాలు చదువుతున్నా..



గ్రంథాలయంలో రకరకాల పుస్తకాలున్నా ఆంగ్ల భాషలో సంభాషణపై ఆసక్తి చూపిస్తున్నాను. అలానే వివిధ రకాలైన కథలు, విజ్ఞానం అందించే పుస్తకాలను చదువుతున్నాను. - పి.విరాట్ కోహ్లీ, 8వ తరగతి విద్యార్థి

ప్రతి రోజూ పేపర్ చదువుతా..



ప్రతి రోజు గ్రంథాలయాన్ని సందర్శించి న్యూస్ పేపర్లు చదువుతాను. తెలియని విషయాన్ని అడిగి తెలుసుకుంటాను. - ఎన్.సంజయ్, 8వ తరగత, వైకోట

నేత్రపర్వంగా కోదండరాముడి అభిషేకం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ అభిషేకం క్రతువు ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. రాములోరి సన్నిధిలో శ్రీరామచంద్రమూర్తికి శనివారం సుప్రభాత సమయాన ఆలయ తనిఖీ అధికారి నవీన్ కుమార్ వస్త్రాలు సమర్పించారు.

జగదభిరాముడికి వస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ అధికారులు

మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ర్యాలీలో పాల్గొన్న వాలంటీర్లు

ఓబులవారిపల్లె: మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలని అనంతరాజుపేట ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేశారు. ఓబులవారిపల్లె మండలంలోని కొర్లకుంట గ్రామంలో జాతీయ సేవా పథకం వాలంటీర్లు శనివారం పర్యటించారు. గ్రామంలోని వీధుల్లో మత్తుకు దూరంగా నినాదాలు చేశారు. అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరిచారు. జాతీయ సేవా పథకం నిర్వాహకులు డాక్టర్ నిశ్చల, డాక్టర్ హరి మల్లికార్జున, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభవంగా శివలింగ ప్రతిష్ఠ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్త కోడూరు కాలనీలో శనివారం శివలింగం, నందీశ్వరుడు, నాగ ప్రతిమల ప్రతిష్ఠ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. స్థానిక రామాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన పీఠంపై ఈ ప్రతిమలను నెలకొల్పారు. తిరుమల, తిరుపతి దేవస్థానానికి చెందిన వేద పండితుల ఆధ్వర్యంలో శాంతి హోమం నిర్వహించారు. ప్రతిష్ఠించిన ప్రతిమలకు కలశ స్థాపన, అభిషేకం, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కొత్తకోడూరుకు చెందిన సుబ్రహ్మణ్యం ఆచారి, సాయి, సుదర్శనరెడ్డి, లక్ష్మీనారాయణ, శివరాజు తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

శాంతి హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

17 నుంచి ప్రత్యేక ఆధార్ కేంద్రాలు

సంబేపల్లె, న్యూస్‌టుడే: ఈ నెల 17వ తేది నుంచి 26వ తేది వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు సంబేపల్లె ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో ఎన్ సునీల్ కుమార్ శనివారం తెలిపారు. 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 21వ తేదీ నుంచి 23వ తేద వరకు జడ్పీహెచ్ఎస్ దేవపట్లలో, 24వ తేదీ నుంచి 26 వరకు శెట్టిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థుల ఆధార్‌లో పేరు, పుట్టిన తేదీలను మార్పు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఒంటిమిట్ట రామయ్య సేవలో శ్రీచరణి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని మహిళా క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి శనివారం సందర్శించారు. తల్లిదండ్రులు రేణుక, చంద్రశేకర్ రెడ్డిలతో కలిసి ఆమె విచ్చేశారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణమూర్తులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచ కప్ పోటీల్లో సత్తా చాటేందుకు కృషి చేసిన ఆమెను తితిదే సిబ్బంది అభినందించారు.

మహిళా క్రికెటర్ శ్రీచరణితో అర్చకుడు

సుండుపల్లిలో రక్తదాన శిబిరం నేడు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మానవత ఆధ్వర్యంలో ఆదివారం సుండుపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని మానవత సంఘం జిల్లా కోశాధికారి జె.హరికుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్షుమయ్యనాయుడు, అమ్మూనాయక్‌లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఏపీ ఉద్యోగ పింఛనర్ల సంఘం నియామకం

నూతనంగా ఎన్నికైన ఏపీ ఉద్యోగ పింఛనర్ల అసోసియేషన్ కార్యవర్గం

రాజంపేట, న్యూస్‌టుడే: ఏపీ ఉద్యోగ పింఛనర్ల రాజంపేట తాలూకా సంఘం అధ్యక్షుడిగా పిల్లి పిచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో శనివారం అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. సంఘ అసోసియేట్ అధ్యక్షుడుగా నారాయణరెడ్డి, గౌరవాధ్యక్షులుగా కె.డి.వరప్రసాద్, కె.కృష్ణయ్య, కార్యదర్శిగా పి.ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, వెంకటేశ్వరి, భాస్కర్‌పంతులు, వసంతరాయుడు, ఎస్.రామాంజనేయులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పి.సుబ్బరామయ్య, కె.నరసింహులు, సుశీలమ్మ, సహాయ కార్యదర్శులుగా రమణనాయుడు, వసంతకుమారి, ఎం.నారాయణ, యానాదయ్య, జయచంద్రారెడ్డి, కోశాధికారిగా జి.వి.చలపతి, ఆర్థిక కమిటీ సభ్యులుగా బాబు, ఏసన్న, కమిటీ సభ్యులుగా ఎం.సుబ్రహ్మణ్యం, లక్ష్మీనరసయ్య, కె.చౌడమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

లక్కిరెడ్డిపల్లె: మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో శనివారం లక్కిరెడ్డిపల్లె తాలూకా పింఛన్ సంఘం అధ్యక్షుడుగా వీరబల్లి వెంకటరమణ, జనరల్ సెక్రటరీగా నల్లబల్లి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జాతీయ గుంతల రహదారి

పుల్లంపేట మండల పరిధిలోని జాతీయ రహదారిపై వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పలు చోట్ల రహదారిపై గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో కొత్తగా వాహనాలు అంచనాలు వేయలేక అందులో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలను నివారించేందుకు గుంతలకు మరమ్మతులు చేపట్ట ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పుల్లంపేట

రూ. లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేసి

గాలివీడు మండల పరిధిలోని గోపనపల్లె, ప్యారంపల్లె గ్రామ పంచాయతీలకు అనువుగా గత వైకాపా పాలనలో రెండు గ్రామాల మధ్య విలేజ్ క్లీనిక్, ఆర్బీకే కార్యాలయాలకు భవనాలు నిర్మించారు. అక్కడికి చేరుకోవడానికి సిమెంటు రహదారి కూడా వేశారు. నాటి నుంచి వాటిని ప్రారంభించ కుండా నిరుపయోగంగా వదిలేశారు. నూతన భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని గ్రామస్థులు తెలిపారు. కస్పా సమీపంలోని గ్రామ సచివాలయంలో సిబ్బంది విధులను నిర్వహిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గాలివీడు

విధుల్లో నిర్లక్ష్యం.. నెరవేరని లక్ష్యం

రాయచోటి మండలంలోని చెన్నముక్కపల్లె పంచాయతీలో నిర్మించిన సంపద సృష్టి కేంద్రం కంప చెట్లతో నిండి నిరుపయోగంగా మారింది. రూ. లక్షలు విలువ చేసే పరికరాలు తుప్పుపట్టి పాడైపోయాయి. ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం దిగువ స్థాయి అధికారులు లెక్క చేయడం లేదు. దీంతో మండలంలోని చాలా గ్రామాల్లో సంపద సృష్టి కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి తిరిగి ఈ కేంద్రాలను వినియోగంలోకి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. - రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే:

ఇంటికి చేరని నీరు.. దాహం ఎలా తీరు

రాయచోటి పట్టణంలోని అలీమాబాద్ వీధిలో గత రెండు నెలలుగా పైపులైన్ లీకేజ్‌తో నీరు వృథాగా పోతోంది. ఈ విషయమై అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ లీకేజ్‌తో వీధిలో సరిపడా నీరు సరఫరా కావడం లేదని ఆప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు. - న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

నందలూరు, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు అని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి అన్నారు. శనివారం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నందలూరు మండలంలోని పలు గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపీపీ విధానంతో వైద్య కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

సమయానికి తెరవరు.. సిబ్బంది ఉండరు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయంలోని సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. ఉదయం 10.30 గంటలకు సిబ్బంది హాజరు కావాల్సి ఉండగా 11 గంటలకు కూడా పులపుత్తూరు సచివాలయం తెరుచుకోలేదు. గ్రామాల్లోని ప్రజల సమస్యలు పరిష్కారం అందించాలని నాటి ప్రభుత్వం ఈ వ్యవస్థను తీసుకొచ్చింది. అయితే క్షేత్ర స్థాయిలో మాత్రం సిబ్బంది నీరుగారుస్తున్నారు. ఉదయం 11.20 గంటలకు మహిళ పోలీసు రావడం కొంత సమయానికి వెల్ఫేర్ అసిస్టెంట్ కార్యాలయానికి వచ్చారు. ఆరుగురు సిబ్బంది ఉండాల్సిన కార్యాలయంలో కేవలం ఇద్దరు మాత్రమే ఉండటంతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు వెనక్కు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పులపుత్తూరులో ఉన్నది మహిళ పోలీసు ఒక్కరే

కుష్ఠు గుర్తింపునకు ప్రత్యేక సర్వే

రాయవరం(సుండుపల్లి), న్యూస్‌టుడే: కుష్ఠు బాధితుల గుర్తింపునకు ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే సర్వేను పక్కాగా చేయాలని రాయవరం వైద్యాధికారి శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్ఠు లక్షణాలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో వీరనారాయణచ సీహెచ్‌ఓలు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి సర్వేపై సూచనలిస్తున్న వైద్యాధికారి శేఖర్‌రెడ్డి

వేర్వేరు ఘటనల్లో వేధింపులపై కేసుల నమోదు

సుండుపల్లి, న్యూస్‌టుడే: అదనపు కట్నం వేధింపులపై ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు శనివారం తెలిపారు. బెస్తపల్లెకు చెందిన ఎస్.అర్షియాకు రాయచోటికి చెందిన అబ్దుల్ రహిమాన్‌తో కొంత కాలం కిందట వివాహం అయింది. ఇటీవల అదనపు కట్నం కోసం వేధిస్తుండటంతో ఆమె పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఆమె భర్తతో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.శ్రీనివాసులు చెప్పారు.

● వేధింపులపై ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారు. రాయవరానికి చెందిన ఎస్.యాషిన్‌కు పీలేరుకు చెందిన మహబూబ్ భాషతో కొంత కాలం కిందట వివాహం అయింది. భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తనని వేధింపులకు గురి చేస్తున్నారని ఆమె పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు భర్తతో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై ఎం.శ్రీనివాసులు తెలిపారు.

మాటల్లో దించి.. నగదు అపహరించి

గాలివీడు, న్యూస్‌టుడే: మాటల్లో పెట్టి నగదు అపహరించారని బాధితురాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. స్థానిక రాయచోటి రోడ్డులోని జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో పుష్పావతి దుస్తుల దుకాణంలో ఉండగా గుర్తు తెలియని ఓ వ్యక్తి చేతి రుమాలిని కొన్నారు. ఈ క్రమంలో నగదు పెట్టెలోని రూ.20 వేలు అపహరించాడు. దీంతో ఆమె న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రపై అవగాహన ర్యాలీ

సంబేపల్లె: ర్యాలీలో పాల్గొన్న పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వర నాయుడు, మండల అధికారులు

ఆసుపత్రి ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న చమర్తి జగన్మోహన్‌రాజు, వైద్యాధికారులు

రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజక వర్గాల్లో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాలలోని పలువురు అధికారులు, నాయకులు పాల్గొని మొక్కలు నాటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ చేశారు. అధికారులు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. - న్యూస్‌టుడే, బృందం

రాజంపేట: సామాజిక పరిశుభ్రతపై అధికారుల ర్యాలీ

చిట్వేలిలో చేతులు శుభ్రం చేయిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసులు

రూ.25 లక్షలతో ఆర్యవైశ్య శ్మశాన వాటిక ఆధునికీకరణ

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పరిధిలో ఆధునికీకరించిన శ్మశాన వాటికను శనివారం ఆర్యవైశ్యులు ప్రారంభించారు. సుమారు రూ.25 లక్షల వ్యయంతో ఆర్యవైశ్య యువజన సంఘం శ్మశానవాటికలో శివుని విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు దహన సంస్కారాలు చేసుకోవడానికి అనువుగా వసతులను కల్పించారు. ఆర్యవైశ్య సంఘం, రాఘవేంద్ర వైశ్య, యూత్, వివిధ ఆర్యవైశ్య సంఘాలు, దాతల సహకారంతో ఈ క్రతువును పూర్తి చేసినట్లు ఆర్యవైశ్య యువజన సంఘ నాయకులు తెలిపారు.

శ్మశాన వాటికను ప్రారంభిస్తున్న ఆర్యవైశ్యులు

కారును తప్పించబోయి పక్కకు ఒరిగిన బస్సు

సుండుపల్లి, న్యూస్‌టుడే: కారును తప్పించపోయి ఆర్టీసీ బస్సు పక్కకు ఒరిగిన సంఘటన శనివారం మండల పరిధిలో చోటుచేసుకుంది. రాయచోటి డిపో నుంచి పింఛకు బయలుదేరిన బస్సు అనుంపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించపోయి పక్కనే ఉన్న కాలువలోకి వెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిర పీల్చుకున్నారు. ఈ బస్సులో 40 మంది ప్రయాణిస్తున్నారు. అయితే రహదారులు కోతకు గురవడంతో వాహనదారులు పక్కకు దిగడానికి జంకుతున్నారని అందుకే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికలు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారలకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సుండుపల్లి: అనుంపల్లి సమీపంలో ఒరిగిన ఆర్టీసీ బస్సు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

నేడు బాపట్లకు గవర్నర్ రాక

బాపట్ల, న్యూస్‌టుడే: ఒకరోజు పర్యటన నిమిత్తం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆదివారం బాపట్ల వస్తున్నారని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై శనివారం ఆయన కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. విజయవాడలోని రాజ్‌భవన్ నుంచి రోడ్డు మార్గంలో ఉదయం 11.45 గంటలకు బాపట్ల మండలం కొత్త ఓడరేవులోని గోల్డెన్ శాండ్స్ రిసార్ట్స్‌కు చేరుకుంటారన్నారు. సూర్యలంక బీచ్ రోడ్డులోని అజంతా భ్రమర రిసార్ట్స్‌లో రాత్రి 7.45 గంటలకు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కుమారుడు రాకేష్‌వర్మ వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదిస్తారన్నారు. అనంతరం తిరిగి విజయవాడ వెళ్తారని తెలిపారు. గవర్నర్ పర్యటనకు జేసీ భావన ఇన్‌ఛార్జిగా ఉంటారని వివరించారు. కాన్వాయ్‌కు అవసరమైన వాహనాలు సమకూర్చాలని డీటీవో పరంధామరెడ్డిని ఆదేశించారు. జేసీ భావన, డీఆర్వో గంగాధర్ గౌడ్, డీపీవో ప్రభాకర్, డీఎంహెచ్‌వో విజయమ్మ, పుర కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

రూట్ మ్యాప్ పరిశీలిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ

పటిష్ఠ భద్రత ఏర్పాట్లు

బాపట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బాపట్ల పర్యటనకు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ ఉమామహేశ్వర్ చెప్పారు. గవర్నర్ వచ్చి వెళ్లే మార్గం, రిసెప్షన్ వేదిక, పార్కింగ్ ప్రదేశాలు, బస చేస్తున్న రిసార్టులను ఆయన శనివారం పరిశీలించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కుమారుడు రాకేష్ వర్మ వివాహ రిసెప్షన్‌కు వచ్చేవారిని క్షుణ్ణంగా తనిఖీచేసి లోపలకు పంపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. భద్రతాపరంగా తీసుకోవాల్సిన చర్యలను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, పోలీసు అధికారులకు వివరించారు. డీఎస్పీ రామాంజనేయులు, ఆర్డీవో గ్లోరియా, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, గ్రామీణ సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దాచుకోలేరని.. దోచుకుంటున్నారు!

ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరు మండలం బూతుమల్లికి చెందిన ఎం.హనుమంతరావు అనే రైతు 7.5 ఎకరాల్లో వరి సాగు చేశారు. యంత్రంతో పంట కోసి నూర్పిడి చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో వ్యాపారులకు 75 కిలోల బస్తా ధాన్యాన్ని రూ.1050కు విక్రయించారు. ఇలాంటి పరిస్థితి ఇతనొక్కడిదే కాదు చాలామంది రైతులది. ధాన్యాన్ని నిల్వ చేసుకునే వీలు లేక, ఇతర కారణాలతో అయినకాడికి విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా వ్యాపారులు ధరకు కొనుగోలు చేస్తున్నారు.

బూతుమల్లిలో ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు

బస్తాకు రూ.వందల్లో నష్టం

ప్రభుత్వం ఈ ఏడాది 'ఏ' గ్రేడు ధాన్యం క్వింటాకు రూ.2,389 మద్దతు ధర ప్రకటించింది. ఆ ప్రకారం 75 కిలోల బస్తా ధర రూ.1791 అవుతుంది. ఇక సాధారణ రకానికి రూ.2,369 మద్దతు ధర ఉండగా.. 75 కిలోల బస్తాకు రూ.1776 చొప్పున చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుతం వ్యాపారులు 75 కిలోల బస్తా ధాన్యానికి రూ.1300 నుంచి రూ.1400కు మించి చెల్లించడంలేదు. తద్వారా బస్తాకు రూ.491 నుంచి రూ.391 నష్టపోతున్నారు. కొందరు రైతులు ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోసి ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించడానికి ఎదురు చూస్తున్నారు.

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జమీర్ బాషా మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు వరి కోతలు ప్రారంభం కాలేదని చెప్పారని, అందుకే ఈ నెల 20లోపు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు.

జిల్లాలో సుమారు 1.18 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. వేమూరు, చుండూరు, అమృతలూరు, కొల్లూరు తదితర మండలాల్లో వరి కోతలు చేపట్టారు. పొలాల్లోకి యంత్రాలు వెళ్లే అవకాశమున్న వారు ఒకేసారి కోత, నూర్పిడి పనులు చేస్తున్నారు. అవకాశం లేనివారు సాధారణ పద్ధతిలో వరి కోతలు కోయడానికి సిద్ధమయ్యారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో మద్దతు ధర దక్కడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికలు లేవు.. నిధులు రావు

గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు:	కోల్పోయిన ఆర్థిక సంఘం నిధులు:	పురపాలికకు ఏటా వస్తున్న ఆదాయం:
రూ.16 కోట్లు	రూ.10 కోట్లు	రూ.7 కోట్లు

న్యూస్‌టుడే, బాపట్ల

బాపట్ల పురపాలక సంఘం ఆర్థికంగా దయనీయ స్థితిలో ఉంది. వైకాపా ప్రభుత్వ హయాంలో శివారు గ్రామాలను ఏకపక్షంగా పురపాలికలో విలీనం చేయడంతో ప్రజలు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో 2021 ఫిబ్రవరిలో నిర్వహించాల్సిన ఎన్నికలు ఆగిపోయాయి. ఫలితంగా నాలుగున్నర ఏళ్లుగా పాలకవర్గం లేదు. ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఎన్నికలు జరగనందున కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి.

పురపాలక సంఘానికి ఆస్తి, నీటి పన్ను, వాణిజ్య భవనాల అద్దెలు, భవన నిర్మాణ అనుమతుల రుసుం, లైసెన్స్ ఫీజుల రూపంలో వస్తున్న సాధారణ నిధులు పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ ఖర్చులకే సరిపోతున్నాయి. మౌలిక వసతుల కల్పనకు ఏడాదికి రూ.కోటి కూడా వ్యయం చేయలేని పరిస్థితి నెలకొంది. పైపులైన్లు దెబ్బతిన్నా కొత్తవి ఏర్పాటుకు నిధుల కొరత వేధిస్తోంది.

పైపులైన్ లీకు మరమ్మతులకు తవ్విన గొయ్యి

గత వైకాపా పాలనలో చేసిన పనుల తాలూకా బకాయిలు కొండలా పేరుకుపోయాయి. అధికారులు నిధుల లభ్యతను బట్టి దశల వారీగా చెల్లింపులు చేస్తున్నారు.

మరో పురపాలక ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. శివారు గ్రామాల విలీన ప్రతిపాదనలు ఉపసంహరించి హైకోర్టు వివాదంలో ఉన్న వ్యాజ్యం వెంటనే పరిష్కారమయ్యేలా చేసి పురపాలక ఎన్నికల నిర్వహణకు మంత్రి నారాయణ ప్రతిపాదించి ఏడాది గడిచింది. ఈ విషయంలో ఎలాంటి పురోగతి లేదు. కనీసం ఈసారైనా ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం వస్తే కేంద్రం నుంచి ఆర్థిక సంఘం నిధులు అందే అవకాశం ఉంటుంది.

అక్రమం.. సక్రమం చేసుకుందాం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దాదాపు ఆరేళ్ల అనంతరం బీపీఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్)కు శ్రీకారం చుట్టింది.

ఇంటి ప్లాన్ లేకుండా నిర్మించినవి.. నిబంధనలు పాటించని నిర్మాణాలు జిల్లాలోని చీరాల, అద్దంకి, బాపట్ల, రేపల్లె పట్టణాల్లో ఉన్నాయి. ఇవి బీపీఎస్ పరిధిలోకి రానున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 31లోపు నిర్మాణాలు పూర్తి చేసుకున్న వాటికే ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు వచ్చే ఏడాది మార్చి 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

దరఖాస్తు ఇలా.. దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం www.bps.ap.gov.in వెబ్‌సైట్‌ను రూపొందించింది. ఇందులో స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలు, బిల్డింగ్ ఫొటోలు, నిర్మాణ ప్లాన్, అఫిడవిట్ పత్రాలు అప్‌లోడ్ చేయాలి.

సద్వినియోగం చేసుకోవాలి.. 'ప్రభుత్వం తీసుకొచ్చిన బీపీఎస్‌ను అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలి. సమస్యలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలి' అని చీరాల టీపీవో కాసా శ్రీనివాసులు తెలిపారు.

ఆ కోర్సుల్లో అమ్మాయిలదే హవా!

ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడంలోనూ ముందంజ

ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో వ్యవసాయ, అనుబంధ కోర్సుల్లో అమ్మాయిల హవా కనిపిస్తోంది. మొత్తం సీట్లలో 60 నుంచి 70 శాతం సీట్లు వారే దక్కించుకుంటున్నారు. కష్టపడి కోర్సు పూర్తి చేసి ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ఏజీ బీఎస్సీ, ఏజీ ఇంజినీరింగ్, ఫుడ్‌సైన్స్ బీటెక్ కోర్సుల్లో విద్యార్థినులు రాణిస్తున్నారు. పరిశోధనల్లోనూ సత్తా చాటుతున్నారు.

న్యూస్‌టుడే, బాపట్ల

దక్షిణ భారతదేశంలో రెండో వ్యవసాయ కళాశాల బాపట్లలో 1945 జులై 14న ఏర్పాటైంది. దేశంలోని ప్రముఖ వ్యవసాయ కళాశాలల్లో ఒకటిగా నిలుస్తోంది. ప్రారంభంలో తరగతి గదిలో ఒక్క అమ్మాయి కూడా లేరు. 1950ల్లో ముగ్గురు, నలుగురు విద్యార్థినులే చేరేవారు. 2010 నుంచి అమ్మాయిలు ఎక్కువగా చేరడం ప్రారంభమైంది. క్రమంగా అబ్బాయిలను అధిగమించి 60 నుంచి 62 శాతం సీట్లను వారే దక్కించుకుంటున్నారు. గతేడాది ఏకంగా 70 శాతం సీట్లు వారే పొందారు. ఏజీ బీఎస్సీ తర్వాత ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ కోర్సుల్లోనూ అత్యధిక సీట్లు వారే సాధిస్తున్నారు. ఐసీఏఆర్ నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల్లో ప్రతిభచూపి అత్యధిక జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లు కైవసం చేసుకుంటున్నారు. కోర్సులు పూర్తి చేశాక బ్యాంకింగ్, బోధన, పరిశోధన, వ్యవసాయ రంగాల్లో కొలువులు సాధించి జీవితంలో స్థిరపడుతున్నారు.

వ్యవసాయ కళాశాలలో సీట్ల భర్తీ ఇలా..

సంవత్సరం	అమ్మాయిలు	అబ్బాయిలు	మొత్తం
2023	210	127	337
2024	245	101	346
2025 (ఇప్పటి వరకు)	169	79	248

ఏజీ బీఎస్సీ విద్యార్థినులు

☛ ఉమ్మడి ఏపీలో నాలుగు దశాబ్దాల క్రితం వ్యవసాయ ఇంజినీరింగ్, ఆహార విజ్ఞాన సాంకేతిక శాస్త్ర కళాశాలలు బాపట్లలో స్థాపించారు. ఏజీ బీటెక్, ఫుడ్‌సైన్స్ బీటెక్ కోర్సుల్లో ప్రస్తుతం 65 నుంచి 70 శాతం సీట్లు అమ్మాయిలే సాధించి తరగతుల్లోకి అడుగు పెడుతున్నారు. దశాబ్దం కిందటి వరకు తరగతిలో 30 శాతం ఆడపిల్లలే ఉండేవారు. వ్యవసాయ ఇంజినీర్లు, ఆహార సాంకేతిక నిపుణులుగా ఎదుగుతున్నారు. ఈఏపీసెట్‌లో మంచి ర్యాంకులు సాధించడం ద్వారా ఏజీ బీఎస్సీలో సింహభాగం సీట్లు, తర్వాత ఉపాధి అవకాశాల్ని అమ్మాయిలు అందిపుచ్చుకుంటున్నారని ఏజీ కళాశాల ఏడీ ప్రసూనరాణి తెలిపారు.

స్కాన్ చెయ్.. సమస్య చెప్పెయ్!

ప్రయాణికుల కోసం ఏపీఎస్ ఆర్టీసీ క్యూఆర్ కోడ్ విధానం అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణాల్లో ఎదురయ్యే ఇబ్బందులు, అసౌకర్యాలు, సమస్యలను తెలిపే అవకాశాన్ని కల్పించింది. క్యూఆర్ కోడ్‌లను బస్టాండ్లలో ప్రయాణికులు కూర్చునే ప్రాంతాలు, ప్లాట్‌ఫాంలు, రిజర్వేషన్ కౌంటర్లు, తాగునీటి కుళాయిల వద్ద అధికారులు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు కోడ్‌ను స్కాన్ చేసి అభిప్రాయాలు చెప్పొచ్చు. మొబైల్ ద్వారా స్కాన్ చేయగానే 'ఏపీజీవోజీసర్వే.కామ్' అనే లింక్ ఓపెన్ అవుతుంది. అందులో 'ఆర్టీసీ బస్‌స్టేషన్‌పై సర్వే' అని అయిదు అంశాలుంటాయి. ప్రయాణికులు అందించే సమాచారం నేరుగా సర్వే సైట్‌కు చేరుతుంది. ఆ వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. - పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే

ఇక మాదకద్రవ్యాల్ని గుర్తించడం సులువు

బాపట్ల, న్యూస్‌టుడే: డ్రగ్స్ డిటెక్షన్ కిట్ ద్వారా గంజాయి, హెరాయిన్ ఇతర మాదకద్రవ్యాలను గుర్తించడం సులువని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. ఈగల్ సెల్ జిల్లాకు కేటాయించిన డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తును అంధకారంగా మారుస్తున్న మాదక ద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా అరికట్టాలన్నారు. ఎస్బీ-2 ఇన్‌స్పెక్టర్ రాంబాబు, ఎస్సై వెంకటేష్, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

శీతాకాలం.. న్యూమోనియాతో భద్రం

బాలల్లో లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ వద్దు

నరసరావుపేట, న్యూస్‌టుడే: ఎవరికైనా న్యూమోనియా రావచ్చు.. కాకుంటే పిల్లలకు ప్రాణాంతకంగా మారుతోంది. చలి పులి ముసిరే వేళ ఎక్కువ మంది దీని బారిన పడుతున్నారు. ఆదిలోనే లక్షణాలు గుర్తించి చికిత్స అందిస్తే ఎలాంటి సమస్య ఉండదు. న్యూమోనియాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం సాన్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఆచరణలోకి తెచ్చింది.

పిల్లల ఆరోగ్య వివరాలు ఆరా తీస్తున్న సిబ్బంది

వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు ఈ నెల 13వ తేదీ నుంచి ఇంటింటికి వెళ్లి 0-5 ఏళ్లలోపు పిల్లల ఆరోగ్య పరిస్థితుల్ని ఆరా తీస్తున్నారు. న్యూమోనియా (ఊపిరితిత్తుల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్) లక్షణాలుంటే వెంటనే గుర్తించి చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సాన్స్ కొనసాగనుంది. బాపట్ల జిల్లా వ్యాప్తంగా అయిదేళ్లలోపు పిల్లలు 75,504 మంది ఉన్నారు. వారిని నిశితంగా పరిశీలిస్తున్నారు.

ఇవీ లక్షణాలు .. ✦ జ్వరం ✦ అతివేగంగా శ్వాస తీసుకోవడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. ✦ శ్వాస తీసుకునేటప్పుడు ఛాతి లోపలకు పోవడం. ✦ పాలు, ఆహారం తీసుకోలేకపోవడం. ఆకలి లేకపోవడం.

నివారించవచ్చు.. అవగాహన, టీకాలు, ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత చికిత్సతో న్యూమోనియాను నివారించి పిల్లల్ని కాపాడవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రాంబాబు చెప్పారు. శీతాకాలం నేపథ్యంలో న్యూమోనియా లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా 24 గంటల్లోగా వైద్య సేవలు పొందాలని సూచించారు.

కబడ్డీ.. కబడ్డీ..

వినుకొండలో కబడ్డీ పోటీల సందడి నెలకొంది. శనివారం అంతర్ జిల్లాల అండర్-19 స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆట స్థలంలో నిర్వహించిన పోటీల్లో వివిధ జిల్లాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని విజయం లక్ష్యంగా తలపడ్డారు. - న్యూస్‌టుడే, వినుకొండ

మిరప మొక్కలకు డిమాండ్

వారం రోజుల్లో 50 పైసలకు పైగా పెరుగుదల

ఈనాడు, అమరావతి: జిల్లావ్యాప్తంగా మిరప మొక్కలకు డిమాండ్ పెరిగింది. మొంథా తుపాను తీవ్రతకు లేత దశలో ఉన్న మిరప బాగా దెబ్బతినడంతో రైతులు నర్సరీలకు వస్తున్నారు. మొక్కల లభ్యత తక్కువగా ఉండడంతో ధరలు పెరుగుతున్నాయి. వారం క్రితం మొక్కను 80 పైసలకు విక్రయించిన నర్సరీ యజమానులు ఇప్పుడు రూ.1.25 నుంచి రూ.1.50లు వసూలు చేస్తున్నారు. బాగా డిమాండ్ ఉన్న రెండు రకాల మిర్చి మొక్కలనైతే రూ.2 చొప్పున విక్రయిస్తున్నారు. తుపానుకు పంట దెబ్బతినడం, ఎండుమిర్చి ధరలు క్రమంగా పెరుగుతుండడం, మొక్కజొన్న, అపరాల ధరలు పతనమవుతుండడం, ప్రధానంగా శనగ ధర నేలచూపు చూస్తుండడంతోపాటు కర్ణాటకలో వర్షాలకు మిర్చి పంట దెబ్బతిందన్న సమాచారంతో కొంత మంది రైతులు మిర్చి సాగు వైపు మళ్లుతున్నారు. తుపానుకు ముందు వరకు నర్సరీల్లోని మిర్చి నారుకు పెద్దగా డిమాండ్ లేదు. ఇప్పుడు ముదిరిన మొక్కలు సైతం తీసుకెళ్తున్నారని యజమాని ఒకరు తెలిపారు.

భూమి కావలెను

1 ఎకరం లీజుపై ఎటువంటి వివాదాలు లేని క్లియర్ టైటిల్ మరియు నీటి సౌకర్యం గల స్థలము, మెయిన్ రోడ్డుకు దగ్గరగా లేదా 40 అడుగుల అప్రోచ్ రోడ్డు కలిగినది, బిల్డింగ్ ప్రొడక్ట్స్ తయారీ సంస్థకు గుంటూరు జిల్లాలోని క్రింది ప్రాంతాలలో 10 సంవత్సరాల లీజుపై కావలెను.

1. వడ్డేశ్వరం - మంగళగిరి పరిసర ప్రాంతాలలో
2. మానససరోవర్ పార్క్ పరిసర ప్రాంతాలలో
3. నల్లపాడు రోడ్డు పరిసర ప్రాంతాలలో
4. గుంటూరు - తాడికొండ మధ్య
5. తెనాలి - పెదరావూరు పరిసర ప్రాంతాలలో

ఆసక్తికలవారు 98488 24184 నెంబరులో సంప్రదించగలరు.
Mail id.apparao@a-mix.in

దేశీయ శనగకు... విదేశీ ముప్పు

దిగుమతుల కారణంగా పడిపోయిన ధర

ఈనాడు, అమరావతి

బహిరంగ మార్కెట్లో ధరలు పతనం కావడంతో శనగ రైతులు విలవిల్లాడుతున్నారు. గత వినాయక చవితికి ఎర్రశనగలు క్వింటాలు ధర రూ.6,500గా ఉండగా.. ప్రస్తుతం రూ.5,500కు పడిపోయింది. ఈ రేటుకు అమ్ముకోలేక రైతులు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. గతేడాది రబీలో సాగైన పంటకు గిట్టుబాటు ధర లేక శీతల గోదాముల్లో నిల్వ చేశారు. ప్రస్తుత రబీలో సాగుకు సమయం ఆసన్నమైనా.. ధర లేక పెట్టుబడుల కోసం అప్పులు చేస్తున్నారు.

విదేశాల నుంచి దిగుమతి.. దేశీయంగా గతేడాది దిగుబడులు బాగున్నాయి. మార్కెట్లో మందకొడి పరిస్థితులు.. ఆస్ట్రేలియా, కెనడా, టాంజానియా, మయన్మార్ నుంచి పెద్దఎత్తున ఎర్రశనగలు, తెల్ల శనగల దిగుమతి అవుతుండడంతో ధరలు మరింతగా పతనమయ్యాయి. నాణ్యమైన సరకు క్వింటాకు రూ.5,500 నుంచి రూ.5,600లకే లభిస్తుండడంతో విదేశీ శనగల కొనుగోలుకు వ్యాపారులు మొగ్గు చూపుతున్నారు. ఈ కారణంగా దేశీయ ఉత్పత్తికి డిమాండ్ తగ్గింది. ఇప్పటికీ దిగుమతులు కొనసాగుతుండడం స్థానిక రైతులకు శరాఘాతంగా మారింది.

రబీలో శనగ సాగు ఇలా.... విస్తీర్ణం హెక్టార్లలో

జిల్లా	సాధారణం	2023-24	2024-25
గుంటూరు	7,970	10,964	7,321
బాపట్ల	29,820	27,862	16,000
పల్నాడు	11,798	18,145	8,397

సాగుపై సందిగ్ధం

ఎండుమిర్చి ధరలు గతేడాది నిరాశాజనకంగా ఉండడంతో ఎక్కువమంది రైతులు రబీలో శనగ సాగుకు పొలాలను సిద్ధం చేసుకున్నారు. పల్నాడు జిల్లాలోని అచ్చంపేట, క్రోసూరు, రాజుపాలెం, సత్తెనపల్లి తదితర ప్రాంతాలకు బాపట్ల, ప్రకాశం జిల్లాల రైతులొచ్చి భూములను కౌలుకు తీసుకున్నారు. ప్రస్తుత ధరలు చూసి ఈ ఏడాది కూడా నష్టాలు తప్పవేమోనని ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా నవంబరులో సాగు చేస్తేనే దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి. ఇటీవల మొంథా తుపానుకు పొలాలన్నీ నీట మునిగాయి. ఈ నెల 17 నుంచి భారీ వర్షాలు ఉంటాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. భారీ వర్షాలు పడితే వారం రోజులు పొలాల్లోకి వెళ్లే పరిస్థితి ఉండదని, సాగు ఆలస్యమైతే దిగుబడులపై ప్రభావం ఉంటుందని వాపోతున్నారు.

సివిల్స్‌కు ఉచిత శిక్షణ

నరసరావుపేట, న్యూస్‌టుడే

జిల్లా నుంచి సివిల్స్‌కు ఎంతోమంది యువత సిద్ధమవుతుంటారు. ఇందుకు రూ.లక్షలు ఖర్చుచేసి కొందరు దిల్లీతో పాటు దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో శిక్షణ పొందుతున్నారు. ఆర్థిక స్థోమత లేని చాలామంది ఇంటి వద్దే సిద్ధమవుతున్నారు. ప్రతిభ కలిగిన నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం సదవకాశం కల్పిస్తోంది.

అఖిల భారత స్థాయిలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నారు. నాలుగు నెలలపాటు ఉచిత భోజనం, వసతి, సౌకర్యాలు కల్పించనున్నారు. డిగ్రీ పాసై కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షల లోపు ఉన్న యువకులు అర్హులు.

340 సీట్లు.. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తారు. మూడుచోట్ల కలిపి 340 సీట్లు (ఎస్సీలకు 240, ఎస్టీలకు 100) కేటాయించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉంటుంది. అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి రిజర్వేషన్ ప్రకారం అవకాశం కల్పిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు డిసెంబరు 10 నుంచి 2026 ఏప్రిల్ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

నిరుద్యోగ యువత

దరఖాస్తు ఇలా.. ఔత్సాహికులు ఏపీస్టడీసర్కిల్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పదో తరగతి, డిగ్రీ విద్యార్హత పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

26వ తేదీ వరకు గడువు.. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించేందుకు ఈ నెల 26వ తేదీ వరకు గడువు ఉంది. 28న హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 30న అన్ని జిల్లా కేంద్రాల్లో స్క్రీనింగ్ టెస్టు నిర్వహిస్తారు. మరింత సమాచారం, సందేహాల నివృత్తికి అభ్యర్థులు 94933 43866 చరవాణి నంబర్లో సంప్రదించాలని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి రాజేశ్వరమ్మ సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

బాపట్ల: బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించనున్న సివిల్స్ ఉచిత శిక్షణ కోసం అభ్యర్థులు ఈ నెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి శివలీల అన్నారు. అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలతో బాపట్లలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

పరిసరాల శుభ్రతతోనే సమాజ ఆరోగ్యం

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధికారులు

నగరం, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతో సమాజం ఆరోగ్యంగా ఉంటుందని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. నగరంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మామిడి మొక్క నాటి నీరు పోశారు. పరిసరాల పరిశుభ్రత - మనందరి బాధ్యత అంటూ ఎన్‌సీసీ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు మానవహారంగా ఏర్పడి పరిసరాలు, కళాశాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో అధికారులతో పాటు గ్రామప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, చేతుల పరిశుభ్రతతో కలిగే ప్రయోజనాలపై డిబేట్ ఏర్పాటుచేసి విజేతలకు బహుమతులందించారు. ఎంపీడీవో బొర్రా శ్రీను, తహసీల్దార్ నాంచారయ్య, ఏవో రమేష్, ఎంఈవో వీరాంజనేయరావు, ఎస్సై భార్గవ్, కళాశాల ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం

క్రేన్ రిలీజియస్ ట్రస్టు వారి
శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానము, సంపత్ నగర్, గుంటూరు.
ఫోన్ నెం.0863 - 2222558
శ్రీ గ్రంధి సుబ్బారావు ధర్మపత్ని లక్ష్మీనరసమ్మ గార్లు

ది.16-11-2025 నుండి ది.26-12-2025 వరకు స్వాములకు అన్న ప్రసాదము (భిక్ష) జరుగును.

ప్రతిరోజు అయ్యప్ప స్వామి, వెంకటేశ్వర స్వామి, శివ స్వామి, భవాని, ఆంజనేయ స్వామి వారి మాలధారణలు జరుగుచున్నవి.
ది.16-11-2025న తెల్లవారు జామున గం॥ 3.33 ని॥ లకు స్వామి వారికి దీక్షా వస్త్రములు ఇవ్వబడును.
గమనిక : స్వామివార్ల, అమ్మవార్ల ఇరుముడులను సమర్పించుటకు ఏర్పాట్లు చేయడమైనది, కనుక భక్తులు ఇరుముడులు ఈ దేవాలయములో సమర్పించుకోవచ్చును.

ఇట్లు : ట్రస్టు ఛైర్మన్ G.V.S.L కాంతారావు, లక్ష్మీ హైమావతి
Space Sponsored by : క్రేన్ బిటల్ నట్ పౌడర్ వర్క్స్, గుంటూరు.
KALYANI ADS

స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం

(c) eenadu

పొలం వివాదం.. గొడ్డలితో దాడి

శంఖవరప్పాడు(అద్దంకి): పొలం వివాదంపై జరిగిన దాడిలో వృద్ధుడికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం శంఖవరప్పాడులో చోటుచేసుకుంది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన శ్రీరాములు రెడ్డి(70), ఆయన సోదరుల మధ్య భూ వివాదం నెలకొంది. హద్దులు నిర్ణయించే క్రమంలో శ్రీరాములు రెడ్డి ఆయన తమ్ముడు కుమారుడు సుధాకరరెడ్డి మధ్య వివాదం జరిగింది. మాట మాట పెరిగి చేతిలోని గొడ్డలితో శ్రీరాములు రెడ్డిపై దాడి చేశాడు. గాయపడిన అతడిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం అద్దంకి ఆసుపత్రికి తరలించారు.

పాఠశాల వద్ద విగ్రహ రాజకీయమా!

చావలి (వేమూరు), న్యూస్‌టుడే: వేమూరు మండలం చావలి ప్రాథమిక పాఠశాల వద్ద విగ్రహాల రాజకీయం చర్చనీయాంశంగా మారింది. పాఠశాల ప్రధాన ద్వారం వద్ద వేర్వేరు పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల విగ్రహాలను పెట్టడానికి ఆ పార్టీల వ్యక్తులు పోటాపోటీగా దిమ్మెలు నిర్మించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల విద్యాకమిటీ వారిని ప్రశ్నించగా పాఠశాలకు సంబంధం లేకుండా రహదారి పక్కన ఏర్పాటు చేస్తున్నామని బదులిచ్చారు. ఈ విషయమై విద్యా కమిటీ ఛైర్మన్ వెంకట్రావు సమస్యను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చారు. విగ్రహాల ఏర్పాటు స్థలాన్ని కార్యదర్శి సందర్శించి రెండు విగ్రహాల ఏర్పాటుకు ఉన్నతాధికారుల అనుమతి కావాలని చెప్పడంతో పనులు నిలిపేశారు.

చావలి పాఠశాల వద్ద నిర్మించిన దిమ్మె

జన్ జాతీయ గౌరవ దివస్

వేటపాలెం, న్యూస్‌టుడే: గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం 'జన్ జాతీయ గౌరవ దివస్' పురస్కరించుకుని గిరిజన స్వేచ్ఛ స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులు గిరిజనుల సంప్రదాయాలు ఉట్టిపడేలా నృత్యాలు చేశారు. విజేతలకు జాయింట్ కలెక్టరు వి.భావన బహుమతులు అందజేశారు. జిల్లా ట్రైబల్ అధికారి ప్రకాష్, తహసీల్దార్ గీతారాణి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.ప్రసాద్, ఎంఈవో-2 పురుషోత్తం, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

AP07AQ9934 చేవ్రొలెట్ తవేరా కారు యథాతథా స్థితిలో (2008 మోడల్) అమ్మకానికి కలదు. ఆసక్తిగలవారు 25-11-2025 సాయంత్రం 5 గంటల లోపు, జేకేసీ కాలేజ్ రోడ్‌లోని JC లా కాలేజి ఆఫీస్ నందు తమ ఆఫర్‌ను, సీల్డ్ కొటేషన్ రు. 250 వాపసు రాని రుసుముతో చెల్లించగలరు. ✆: 91338 86604.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటిపద్దే గోల్డ్ జ్యువెలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

వాటర్, సాఫ్ట్ డ్రింక్స్, మ్యాంగో, షోడా, ORS మొ|| బవరేజెస్, ప్రైసెస్. ఉత్తరాంధ్ర మొత్తానికి సేల్స్ చేయడానికి సిద్ధముగా ఉన్నాము. మాకు ఎటువంటి ఎగ్జిక్యూటివ్స్ గాని/ ASM/ GSM గాని అవసరం లేదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే సంప్ర. 63054 50460.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

కర్రీన్ కౌంటర్, పెద్ద గ్రైండర్, పెద్ద ఇడ్లీ పాత్ర, పెద్ద పొయ్యిలు, లక్కీ డ్రాతో ఒక్కొక్కటి వేరు వేరుగా 500/- రూపాయలతో పొందవచ్చు. 70139 39155.

BUILDING CONSTRUCTION

MARBLES & GRANITES

కోటి గ్రానైట్స్: న్యూస్టాక్, ఎక్స్‌పోర్ట్ ఫినిష్, బల్క్ స్టాక్ గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక డిస్కౌంట్ సాయిబాబా రోడ్, గుంటూరు. 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137,9642458892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2,6-1/2,7"&8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర|| 9866222717, 9848183887.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

మీరు పదవ తరగతి మరియు ఇంటర్‌మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్లను పోగొట్టుకున్నారా? ప్రాజెక్ట్ రిపోర్ట్‌లు కావాలంటే సంప్ర : 7671947251.

HEALTH & CARE

చెన్నై హైదరాబాద్ నగరముల నుండి గుండె, మెదడు, నరముల, ఎముకలు, కీళ్ల నొప్పులు వ్యాధులకు మరియు మానసిక సమస్యలకు ప్రముఖ వైద్యులు తేదీ 16-11-2025న ఆర్ డాక్టర్స్ హాస్పిటల్‌కు వచ్చుచున్నారు ముందుగా అపాయింట్మెంట్ తీసుకున్న వారికి మాత్రమే చూడబడును. 79814 50441 గుంటూరు.

ACUPUNCTURE

ఆక్యుపంక్చర్/ ప్రెషర్ ద్వారా నడుం, భుజం, మెడ, కీళ్ల అరుగుదలకు సత్వరచికిత్స. లోకల్ హోమ్ విజిట్స్ చేయబడును డిప్లొమా కోర్సులు నేర్పబడును. అమృత ఆక్యుపంక్చర్&హోమియో, చంద్రమౌళి నగర్, గుంటూరు. కాల్/ వాట్సప్. 9912892096.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

SP పెస్ట్ కంట్రోల్ సురక్షితమైన, వాసనలేని మందు మా ప్రత్యేకత. 2BHK / 3BHK /విల్లాలు ఉత్తమ ధరలు Same day service కోసం ఇప్పుడే సం: 63000 04112.

చెద పురుగుల నివారణ 10సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆: 9030509880, 7702127789.

INDUSTRY

MACHINERY FOR SALE

అతి తక్కువ వాడిన 2021 మోడల్ 80 టన్నుల వేబ్రిడ్జి అమ్మకమునకు కలదు. ✆ 89197 42868.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర|| 8919562183.

కర్లపాలెం MRO ఆఫీసు మరియు పోలీస్‌స్టేషన్‌కి అతి చేరువలో (A) 242 చ||గ||లో డాబా ఇల్లు (తూర్పు) (B) 193 చ||గ|| నివేశన స్థలం (ఈశాన్యం) ఒక్కొటిగా లేదా విడివిడిగా అమ్మకమునకు కలవు. 94915 41758, 94913 35447.

శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు బిల్డింగ్స్ కొన|| అమ్మ|| &లోన్స్‌కు సంప్ర|| చంద్రమౌళినగర్ 7/2,ఎన్టీఆర్ స్టేడియం మెయిన్‌గేటు ఎదురు రోడ్డు. 9849038672, 8186946260.

అమరావతి-ధరణికోట పంచాయితీలో 2 ఎకరములు బిట్లు 4, 6 సెంట్లు, 4 సెంట్లు ఇళ్ళ స్థలములు అమ్మకమునకు కలదు. 91775 46316.

గుంటూరు-సత్తెనపల్లి హైవే, కొత్త 4 లైన్ల ORR ఆనుకొని, నలంద కాలేజి ఎదురు, గేటెడ్ కమ్యూనిటీలో ఇళ్ళ ప్లాట్లు కలవు. 96447 77888, 7036722521.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

అమరావతి రోడ్డు KFC దగ్గర 1150Sft, W/F, 9 సంవత్సరాల పాత అపార్ట్మెంట్, 2nd Floor 45 లక్షలు 90308 07472.

BRODIPET

గుంటూరు, 6/18, బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ N/F 100% వాస్తు, ప్రతి ఫ్లోర్ 2000S.Ft. ఫుల్లీ ఫర్నిచర్డ్, 1st&5th ఫ్లోర్స్ అమ్మబడును. Ph:9396272999, 9248713999.

NALLAPADU ROAD

గుంటూరు నల్లపాడు ఏరియాలో టెంపుల్ ట్రీ పార్కు అపార్టుమెంట్ నందు అన్ని వసతులతో 1485 sft 3 BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు . ఫోన్ 9492955078

GENERAL

గుంటూరు స్తంభాలగరువు Licకాలనీ 2లైన్ శ్రీ రాధాకృష్ణటవర్స్ 2BHK Sft1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9491942233.

గుంటూరు మల్లికార్జునపురం హరిహర ఎన్‌క్లేవ్ నందు 3BHK (2900Sft) నార్త్ ఫేస్, ఫుల్ ఫినిష్డ్ 5 ఫ్లోర్స్, 5 ఫ్లాట్స్, అమ్మకానికి కలవు. ✆: 93915 11135.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్ భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యూపై 3BHK(2300Sft) డ్యూప్లెక్స్, ఈస్ట్ ఫేసింగ్ అమ్మకానికి కలవు. ✆ 94909 60449.

గుంటూరు సిటీ, పట్టాభిపురం, SBI కాలనీ, పద్మావతి రెసిడెన్సీ, 3వ ఫ్లోర్లో 3BHK(EF), లిఫ్ట్ కారు పార్కింగ్ గల ఫ్లాటు అమ్మబడును. సం.89859 70681.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic టవర్స్ నందు 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 89854 09775, 96429 62619.

బ్రాడీపేట 2/17బాలకుటీర్ వద్ద R.V.టవర్స్ నందు 503 Flat, Fully Finished, పడమరఫేస్, Car పార్కింగ్‌తో అమ్మబడును. 99516 51629.

JKC కాలేజి రోడ్ (Opp) Orion హోటల్‌లైన్ రాగాఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ 3BHK (E&W) 1732 Sft గ్రౌండ్,1,2,4 ఫ్లోర్‌లో అమ్మకమునకు కలవు. ✆: 9849082369, 9441902683.

Gnt, వెంకట రమణకాలనీ, 3వలైను ఎక్స్‌టెన్షన్ కృష్ణదీపిక ఎన్‌క్లేవ్‌లో 2 BHK-1040S.Ft. ఫ్లాట్-205, కార్&బైక్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 8688297269.

అమరావతి రోడ్డు BVR కన్వెన్షన్ ఎదురు ప్రశాంతి నగర్ 2వ లైనులో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK లగ్జరీ ఫ్లాట్ అమ్మబడును. ✆ 9493445666.

గుంటూరు, గోరంట్ల, అన్నపూర్ణ నగర్ 2వ లైన్ గిరిధారి గ్రాండ్ 3 ఫ్లోర్, 2 BHK, నార్త్ ఫేస్ 1125 S.Ft. ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 87905 06374.

మంగళగిరి NRI హాస్పిటల్ దగ్గర్లో 10 ఫ్లాట్స్ కల్గిన అపార్ట్‌మెంట్‌లో 3BHK (1900 S.Ft.) ఫ్లాట్ రీజనబుల్ ధరకే అమ్మబడును. ✆ 98480 82879.

డబ్బులు వడ్డీలకు ఇచ్చి మోసపోకండి. 2BHK ధరకే 3BHK Flat అమ్మకం. నున్నరోడ్డులో అన్ని వసతులతో అమ్మకం. ✆ 81065 28668.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల సాయిసోదా అపార్ట్మెంట్ రోడ్డు 1400 Sft, 2bhk 215 చ||గ|| 2కార్ల పార్కింగ్ బ్యాంక్ లోన్ గృహప్రవేశానికి సిద్ధం. 98495 10021.

గుంటూరు,అమరావతిరోడ్, పోస్టల్ కాలని (పార్కుదగ్గర) 114చ||గ|| (18x57) తూర్పు ఫేస్ కరెంట్ గల రేకుల ఇల్లు అమ్మకం. ✆ 7032500800, 9849082369.

అమరావతి రోడ్, KFC దగ్గర, 133 గజాల N/F ఇల్లు 30అ//ల రోడ్, రెండు అంతస్తులు కోటి 35 లక్షలు. 90308 07472.

ARUNDELPETA

గుంటూరు, 16/2 అరండల్‌పేట, మెయిన్ రోడ్డుకి దగ్గరలో నార్త్ ఫేస్ 123 చ||గ|| (60' x 18.3) ఇళ్ళు అమ్మకమునకు కలదు. 98661 21632.

గుంటూరు, అరండల్‌పేట 17వ లైన్, మె||రోడ్ దగ్గర, GF FF & Shop 166చ||గ|| N/F ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం.8639822627, 9948430214.

A.T.AGRAHARAM

AT అగ్రహారం, బోరింగ్ పంపు సెంటర్, రైతు బజార్ ఎదురు, సౌత్‌రోడ్డు, 275 to 280 చ||గ|| స్థలం పాత బిల్డింగ్ అమ్మకం. నోబ్రోకర్స్. 9848364240.

BRODIPET

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ||గ||, RCC G+F బిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ. 25,000/-. 63018 95461, 89787 51714.

CHUTTUGUNTA

గుంటూరు, చుట్టుగుంట, లక్ష్మీనగర్ 3వ లైన్‌లో 102 చ||గ||, 3 పోర్షన్స్, డాబా, ఈస్ట్ ఫేస్ ఇల్లు అమ్మకానికి కలదు. 85198 97706.

DONKA ROAD

గుంటూరు, డొంకరోడ్డు, ఓంకారం గుడి ప్రక్కన 230 చ||గ||, నెలకు 50,000/- అద్దెలు వచ్చే కమర్షియల్ బిల్డింగ్ (G+1 మెయిన్‌రోడ్ ఫేసింగ్) అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. నోబ్రోకర్స్. 83743 09436.

KOTHAPETA

కొత్తపేట, కుగ్లర్ హాస్పిటల్ రోడ్డు, లీలా కార్తికేయ ఎదురు 180 చ||గ||, నార్త్ ఈస్ట్ ఫేస్, పాత ఇల్లు అమ్మకం. 98669 10045, 92811 82204.

LAKSHMI PURAM

2000 sft, 3 bedroom ground floor sale, @ 6/2 Chandramouli Nagar, Guntur, Mr. Satish Ph no: 9959544744

NAGARAM PALEM

శ్రీనివాసరావుపేట 12/4 లైన్‌లో పాత డాబా ఇల్లు అమ్మబడును. మెయిన్ రోడ్‌కు దగ్గరగా 24 గంటలు ఆటో/బస్ సౌకర్యం కలదు. ఉద్యోగస్తులు ఇళ్లు కట్టుకునేందుకు అన్ని విధాలా అనువైన స్థలం. ✆: 93844 94994.

PATNAM BAZAR

గుంటూరు పట్నంబజార్ 7గుండుల సందులో 2వ సందు చివర ఇల్లు, 500 గ||స్థలంలో 8 గదుల ఈస్ట్‌ఫేసింగ్ డాబాఇల్లు అమ్మకానికి కలదు. 9959019201.

SATTENAPALLI

బిల్డింగ్ అమ్మకము

సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ॥గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.

93971 66333 Ph:94402 01051 99660 78933

GENERAL

SVN Colony 8th Lane, Guntur D-64 North Face, Indipendent house (70X50) for sale. 99893 00250, 93475 36222.

గుంటూరు పండరీపురం 4వ లైన్‌లో 30 వేలు అద్దె వచ్చు మూడంతస్తుల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకంనకు కలదు. వివరాలకు సం|| సెల్. 89852 97643.

గుంటూరు లక్ష్మీపురం 3వలైన్ UBI దగ్గర 236 చ||గ|| 5ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్1856 చ||అ|| 3BHK) ఫ్లోర్ వైజ్ / పూర్తి బిల్డింగ్ అమ్మకము ✆ 88866 77515

వెంగళాయపాలెంలో సాయిబాబాగుడి వెనుక 203 చదరపు గజములలో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు ✆ 99660 27658, 80967 00746.

న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్. G+1 అప్రూవ్డ్ ప్లాన్, కో|| 20X45, 30అ||రోడ్డు, N/F, 100చ||గ||, ఫుల్ ఫర్నిష్డ్ 2A.C's, 2గీజర్స్, 5 ఫ్యాన్లు, చిమ్నీతో 65 లక్షలు. Ph: 98480 18386.

LAND FOR SALE

GENERAL

6.4 ఎకరాలు అమ్మకం. సంతగుడిపాడు, రొంపిచర్ల మండలం. ఎకరం 16 లక్షలు. Contact: 87903 01586 / 63009 92445

450ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★6 లక్షలకే ★5సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

బాపట్ల జిల్లా అమర్తలూరు గ్రామం/ మండలంలో 7.5 ఎకరాల మాగాణి పొలం అమ్మబడును. ✆: 8247335468.

పొన్నూరు, జీబీసీ రోడ్ వినాయకుడి గుడి రామా రైస్ మిల్ సమీపంలో ఒక ఎకరం పొలం అమ్మకమునకు కలదు. వివరాలకు Cont: 94415 48434.

గుంటూరు దగ్గరలో కాటూరి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ప్రక్కన NH16కి 450మీ. దూరంలో 5 ఎ||ల కమర్షియల్ పొలము నీటివసతితో అమ్మకం. 94419 41717

PLOT FOR SALE

TADEPALLI

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976

AMARAVATHI ROAD

అమరావతి రోడ్, అన్నపూర్ణ నగర్ రోడ్‌కి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి వీలుగా E/F స్థలం 36X60 = 240 అమ్మకం గజం 47వేలు 90308 07472.

BRODIPET

165చ॥గ॥ తూర్పు ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. బ్రాడీపేట 1/19 వలైన్, గుంటూరు. Cont: 94402 41440.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. సరసమైన ధర. Ph: 9391032238.

MANGALAGIRI

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్‌గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి|| & 70% లోన్ 97014 86924.

OLD GUNTUR

పాత గుంటూరు, బాలాజీ నగర్, 100అ|| రోడ్‌లో ప్లాట్- 9 మెయిన్‌రోడ్ ఫేసింగ్ '0' లైనులో N/F 214-94చ||గ||(36.6x53) స్థలం అమ్మకము. ✆: 98482 18869, 99853 37361.

PATTABHIPURAM

పట్టాభిపురం రవీంద్రనగర్ '0' లైన్ 602.5చ||గ||లు స్థలము తూర్పు ఫేసింగ్ 33అ||ల రోడ్డు 61.7X88 అపిల్‌టవర్స్ ఉత్తరంవైపు అమ్మకం. ✆ 7287001111

GENERAL

For sale of 40x60 rectangular 267 Sq Yards west facing cornor bit with South Road also at Venkataramana Colony, Guntur ✆ 9440074770

Guntur Satanapally Mainroad 2000yds P/yd: 38000/-& Vijayawada H/W, Opp.Kamineni Hospital 2900yds P/yd: 49,000/-.9849055557

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

ఫార్మ్‌ల్యాండ్ @ వినుకొండ గజం 1,333/- మాత్రమే. సెంటు భూమి కొనండి 3 మకాడమీయా మొక్కలు ఉచితంగా పొందండి. క్లియర్ టైటిల్ మరియు స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83675 22256.

గుంటూరు-కంకరగుంట గేటు వద్ద గాజుల వారి వీధి, సిమెంట్ వరల ప్రక్కన 100గజాల స్థలం(60x17) తూర్పు ఫేస్ అమ్మకమునకు కలదు. 99489 99895.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గుంటూరు ఈదులపాలెం N.H 5 దగ్గరశ్రీవారి బృందావనంలో 196 చ.గ తూ.ఫే స్థలము అమ్మకమునకు కలదు. ఫోన్: , 9440296077

LEASE/ RENT

GENERAL

Sankarvilas Centre 2500 Sqft. Ground floor & 1st & 2nd Floor for Lease or Sale. Call Dr. Ranga 94402 64541 & Sivaprasad 93465 73583.

LEASE/ SALE

GENERAL

బాపట్ల జిల్లా మార్టూరు హైవేకి 5 KM దూరంలో యద్దనపూడి తార్ రోడ్డు అనుకొని ఒక ఎకరం విస్తీర్ణంలో చుట్టూ ప్రహరీతో డీఎడ్ కాలేజ్ నడపబడిన 2 ఫ్లోర్స్ బిల్డింగు అన్ని వసతులతో అమ్మబడును. స్కూల్స్/ కాలేజీ/ డైరీ ఫామ్/ గోడౌన్స్ మొ|| వాటికి పనికివచ్చును. 98483 71937.

TO LET

గుంటూరు, రాజేంద్రనగర్, 5వ లైను, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్-101, 3BHK-2600S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆: 99495 96999.

గుంటూరు కోరిటపాడు చైతన్యపురి కాలనీ 3 వీధిలో చైతన్య హోమ్స్‌లో 2nd ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ (SF1) సెమీ ఫర్నిష్డ్ ఫ్లాట్ రెంట్‌కి కలదు ✆ 9866532817

గుంటూరు, బ్రాడీపేట 1వ లైన్ 12-13 మధ్యరోడ్, న్యూహౌస్, 2nd ఫ్లోర్, 2BHK, అద్దెకు కలదు. కార్ పార్కింగ్ కలదు. 70133 00332, 98668 02988.

గుంటూరు అరండల్‌పేట 15/2-3లో ఫస్ట్‌ఫ్లోర్‌లో 3 పెద్దగదులు, 1 చిన్న గది, కిచెన్, అటాచ్డ్ బాత్‌రూమ్ ఫ్యామిలీస్ / ఆఫీసులకు అద్దెకు 98852 22462.

గుంటూరు చంద్రమౌళి నగర్ 5-6 లైన్ల మధ్య గల 2వ అంతస్తులో 2 BHK ఇల్లు అద్దెకు ఇవ్వబడును. అద్దె: 13000. లిఫ్ట్ సౌకర్యం లేదు. 9441420147.

చెరుకుపల్లి కోటి (గుళ్ళపల్లి) సెంటర్లో మెయిన్ రోడ్ (గంగరాజు సెంటర్)లో వున్న ఆంజనేయస్వామి గుడి ఎదుట 2500 S.Ft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర|| 97042 62662.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, చైతన్య స్కూల్ వెనుక, ABటవర్స్, 1stఫ్లోర్, F.No.110, 3BHK, కార్‌పార్కింగ్ గలఫ్లాట్ అద్దెకు. 9949036838, 9866348838.

గుంటూరు, నగరాలు, హిమనీ నగర్ 5/2 వ లైన్ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ (ఫ్యామిలీ) & పెంట్ హౌస్ 1 రూమ్ అద్దెకు కలదు. 9701917849.

COMMERCIAL

గుంటూరు RTC ఆ బస్టాండ్ ఎదురు, 40అ||లు రోడ్‌లో 6 ఫ్లోర్స్ గల బిల్డింగు 17,000 Sft, సెల్లార్ పార్కింగ్ సౌకర్యముతో ఫ్లోర్ వైజ్‌గా లేదా మొత్తముగా అద్దెకు ఇవ్వబడును. బ్యాంక్ / హాస్పిటల్స్ / కార్పొరేట్ ఆఫీసులకు / స్కూల్స్ / ఈ కామర్స్ సంస్థలకు అనుకూలం. ఫైర్ NOC, Pollution NOC కలదు. 85199 93945.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic Towers నందు Commercial Space అద్దెకు / లీజుకు ఇవ్వబడును. ✆ 89854 09775, 96429 62619

గుంటూరు జిల్లా, వట్టి చెరుకూరు గ్రామం, గ్యాస్ కంపెనీ రోడ్‌లో గల 2500 చ||అ|| గోడౌన్ (RCC)&600 చ||గ|| ఖాళీస్థలం అద్దెకు ఇవ్వబడును. 85004 50775.

గుంటూరు, అరండల్‌పేట, 11/1వలైను D.No:6-11-39, 1st Floor Backside Office / Residence అద్దెకు కలదు. Ph.No: 93983 26564, 73828 92714.

తెనాలి బోసు రోడ్డు శుభం గ్రాండ్ ఎదురు, గ్రౌండ్ ఫ్లోర్ 2000, ఫస్ట్ ఫ్లోర్ 1000 చ||అ||. పాత SBI-బోస్‌రోడ్ శాఖ ప్రాంగణం అద్దెకు. ✆: 9347307111.

మహాత్మా గాంధీ ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-1లో (2 రోడ్ కార్నర్ బిట్) 1st ఫ్లోర్ 2 షాప్స్ అద్దెకు ఇవ్వబడును. Just bake (పైన), గోరంట్ల. 8639356174.

మంగళగిరి (OPP) జనసేన ఆఫీసు హైవేఫేసింగ్‌తో 4ఫ్లోర్లు ఒక్కొక్కఫ్లోరు 2000SFt E/F సెల్లార్‌పార్కింగ్‌తో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు. ✆ 98485 20402.

TO.LET

విద్యా సంస్థలకు, ఆఫీసులకు 12000 వేలు చ॥అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును.

దాసరి కమర్షియల్ కాంప్లెక్స్ జె.పి.రోడ్,భీమవరం-2

94408 70986 94403 56099

WANTED

గుంటూరు బ్రాడీపేటలో ఆఫీస్‌కి Rs.5000/- నుండి 10000/- లోపు అద్దెకు కావలెను. Ph No: 94402 61590, 90001 56451.

SECOND SALE

20 అ||ల పాత షిప్పింగ్ కంటైనర్లు - 3 Nos ఆఫీస్/ గోడౌన్స్‌కు అనువైనవి మంచి కండిషన్‌తో విజయవాడలో అమ్మకం ✆ 94850 59999.

JOBS

Wanted Civil Engineer or architect, 1-3 years experience, walk in interview between time: 11am 1pm contact: 80089 96555, kskarch17yahoo.in

YEEZY EATS - Wanted Distributors and Marketing Executives for our instant food Premix Powders. Must have 2 + Years experience in food/ FMCG. Whatsapp - 98883 99919.

EXCELLANT English Speaking Professionals for us Tax filing Co.Knowledge in MS office, Excel, emails & ability to speak with USA Clients over phone. Shifts: 4AM-12PM or 11PM-7AM 1st. Salary: 13K PM Also Monthly bonus 5K-10K. Job: Lakshmipuram, Guntur. Send resumes to taxfiling@taxcooler.com. ✆ 7416532696/8977014334.

off Asst. Male 35Y. MS Off/ Excel/ Bank/ Exp-7Year. Field Staff -2 Exp 10Yrs 9.30 AM-9PM. Sal:18K, Arundelpet, Guntur. 9948084005.

Wanted Accounts Executive to work a reputed company at Guntur. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

Wanted MBA Marketing / Business Development/ Supply Chain management to work a reputed company at Guntur. mini 2 years experience. Contact: 91333 99257.

Wanted Lady Telecallers 1 year experienced. For a Reputed College at Tenali. Contact 98487 94262.

Urgent Requirement QC In-Charge, QC Technicians, Operations Manager, Site Supervisors for concrete Batching Units in Amaravati. Coordinate with MNC Clients for Prestigious projects.Sal: Industry Standards Q:Graduation, Diploma in Civil. ✆ 91601 10560.

Wanted Female J.L., Sub: J.L. in Maths/ Inter. Accommodation Provided. R.K. J.r. College, Guntur. Ph: 94402 08138.

HIRING Marketing Reps for Guntur & Vijayawada! Promote AI-Driven Molecular Diagnostics for infectious diseases. Experience in Sales/ Marketing preferred. Contact: 87902 29995/ 96406 19910.

CIVIL, ITI, Diploma or B.Tech, or any Related Candidates Required for Office & Site Work. Freshers also. ✆: 93473 07111.

LIC Required Part/ Full Time Employees. Earn upto 50K Per Month. Qualification S.S.C. Ph: 91770 43914.

URC NCC Guntur Invites Applications from Candidates Desirous of Serving in the Positions of Billing Operators, Sale Attendants and House Keeping. Kindly Submit the Applications at URC Guntur by 20 Nov 2025. Manager.

Req. Marketing Managers for a reputed Company. Exp. is Must. Attractive Salary + Incentives + TA & DA. 99663 84666.

Technician for Industrial Lifting Eqpts Engine and Mechanical Repairs ITI Preferred ✆ 9440066721/ 9247315197 sales@horizonhyd.com

Opportunity for everyone Marketing Teams/ Managers/ Team Leaders, Calling Operators, Promotors F/P/T Salary (or) Commission work at Narsaraopet, Chil.pet/ Guntur/ Sattenapalli, Pid ✆9398621767

గుంటూరు జిల్లాలోని ప్రముఖ హాస్పిటల్‌కు క్రింది పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు PROలు కావలెను. పర్చూరు, అద్దంకి, చీరాల, బాపట్ల, వేమూరు, రేపల్లె, నరసరావుపేట, వినుకొండ, మాచర్ల, సత్తనపల్లి, గురజాల, పెదకూరపాడు, చిలకలూరిపేట పరిసర ప్రాంతాల్లో కావలెను. సంప్ర: 7796866666.

గుంటూరులో ప్రముఖ నిర్మాణ సంస్థకు అనుభవంగల సివిల్ టెక్నికల్ సూపర్వైజర్లు, అకౌంటెంట్, స్టోర్ కీపర్ కావలెను. లోకల్, బైక్ తప్పనిసరి. 7386333589.

గుంటూరు సిటీలో సెక్యూరిటీ ఆపరేషన్స్ చేసుకోవటానికి అనుభవము కలిగిన Ex-Service Man కావలెను. జీతం: 35K. ✆ 79933 22229.

సోలార్ కంపెనీలో పనిచేయుటకు విజయవాడ & గుంటూరు పరిధిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టెక్నీషియన్స్ కావలెను. పెట్రోల్ అలవెన్స్+ ఇన్సెంటివ్స్ కలవు. టూవీలర్ ఉండవలెను ✆ 7793933878

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

శ్రీ శివ డిజిటల్స్ నందు పనిచేయుటకు ఫోటోషాపు, DTPవచ్చిన సీనియర్స్ Male / Female కావలెను. ఉప్పుబజారు,తెనాలి. ✆: 96181 71384, 98496 20254.

కాకానిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్ కావలెను. 12 Hrs. DUTY. ఆసక్తిగలవారు సంప్ర: శ్రీనివాస్: 8830536175, రవి: 8099941234

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

కొత్తపేటలో హోల్‌సేల్ మెడికల్ షాపులో పనిచేయుటకు రిటైల్ మరియు హోల్సేల్ ఏదైనా అనుభవము కలిగిన స్టాఫ్ కావలెను. ఫ్రెషర్స్ Age: 30 Only gents: Guntur లోకల్ Only. ✆ 99490 20008.

గుంటూరు కొత్తపేటలోని యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ANM, GNM నర్సులు & వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా, భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. ✆: 80195 59657, 99491 25425, 91334 30333.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST&TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

మార్కెటింగ్ స్టాఫ్ : సతీష్ మాడ్యులర్స్ కొత్తపేట తెనాలిలో మార్కెటింగ్ చేయుటకు టూ వీలర్ ఉన్నవారు సంప్ర. ✆ 73962 23698, 83280 59104.

ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మార్కెటింగ్ చేయుటకు జంట్స్ స్టాఫ్ అర్హత: డిగ్రీ, జీతం: 12 to 15K & టెలికాలర్స్ మహిళలు కావలెను. అర్హత: ఇంటర్, జీతం: 8to12K 62815 33982, 96033 10994.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT/TGT) టీచర్స్ కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. 99085 20110.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్‌బాయ్స్ కావలెను. 81858 26270, 8309792186.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు "రిసెప్షనిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్" కావలెను. వివరాలకు ✆ 95056 68456.

ఇకపై మీ ఇంటి వద్దనే ఉండి హాస్పిటల్ సంబంధించి టెలికాలింగ్ ద్వారా work from home జాబ్ చెయ్యవచ్చు. గుంటూరు. 80193 43834.

గుంటూరు సిటీలోని పైప్స్ షాప్ నందు Whatsapp ద్వారా మార్కెటింగ్ చేయుటకు మగ మనిషి కావలెను. అర్హత డిగ్రీ, పనితనాన్ని బట్టి జీతం. 7702856599.

రాజశేఖర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరులో పనిచేయుటకు 1)ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT) 2సం|| ఆటోమెటెడ్ మెషిన్ నందు అనుభవం. 2)PRO's 3)OT టెక్నీషియన్స్ (Min 2సం|| అనుభవము) 4)నర్సింగ్ Male కావలెను. 94907 93946, 83749 99059.

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ ఆల్‌రౌండర్ మాస్టర్స్, వంటమాస్టర్స్, తందూరి అసిస్టెంట్స్, కటర్స్, రెస్టారెంట్ కెప్టెన్స్, చైనీస్ & ఇండియన్ అసిస్టెంట్స్, పార్సిల్ కౌంటర్ సిబ్బంది కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. 4/1, అరండల్‌పేట, గుంటూరు. 99490 77525.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గుంటూరు, లాడ్జి సెంటర్‌లో గల శ్రీనివాస ఫాన్సీ & జనరల్ స్టోర్స్ షాప్‌లో పనిచేయుటకు అనుభవమున్న యువతీ / యువకులు కావలెను. 92468 46815.

రాధాకృష్ణ హోమియో హాస్పిటల్, గుంటూరు, కొత్తపేట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 25yrs, ఇంటర్ చదివిన యువతి కావలెను. 94933 19791.

గుంటూరు ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్, 25 Yrs, రిసెప్షనిస్ట్ (F) మరియు కేఫ్ నందు పనిచేయుటకు గర్ల్స్ కావలెను. సం|| 85200 01199.

వినుకొండ మాధవ హాస్పిటల్ నందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 99496 41630.

మల్టీమీడియా, యూట్యూబ్ వర్క్ చేయుటకు వీడియో ఎడిటింగ్ &MS Office తెలిసిన వ్యక్తి కావలెను. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 8019559657, 9949125425, 9133430333.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్, క్లాసు ఇన్‌ఛార్జీస్‌గా పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు: 22 నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి వుండాలి. ✆: 89784 80429.

శ్రీ మౌర్య క్యాటరర్స్ నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ (M/F) కావలెను. ✆ 90009 97781.

ప్రముఖ క్లాత్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు సేల్స్ హెల్పర్స్ (మగవారు మాత్రమే) కావలెను. సిటీ లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: 98494 14145.

మహానాడు మీడియా, గుంటూరు నందు పనిచేయుటకు 'వీడియో ఎడిటింగ్' లో అనుభవం ఉన్నవారు కావలెను. సంప్రదించండి. Ph: 73372 22004.

మంగళగిరి దగ్గర కన్‌స్ట్రక్షన్ సైట్‌లో సె.గార్డ్స్,సె. సూ.,వైజర్స్-3 కావలెను. అర్హత: 10th, 12 గం. డ్యూటీ, మంచి జీతం. ఫ్రీ ఎకామిడేషన్. ✆ 93911 11702.

గుంటూరు సిటీలోని సత్యదయ అసోసియేట్స్ నందు జాబ్ చేయుటకు మండలాల వారిగా స్త్రీ/పురుషులు కావలెను. ✆: 99120 59165.

గుంటూరు పరిసర ప్రాంతాలలో ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు కలెక్షన్‌ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర. 99858 15314,63099 64251

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు టి మాస్టర్, వెయిటర్స్, క్యాషియర్, స్టాల్ మరియు క్లీనింగ్ పనివారు కావలెను. ✆ 63050 54647.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మార్కెటింగ్ ఎంప్లాయీస్ కావలెను. జీతం: 10,000 నుండి 15000+ఇన్సెంటివ్స్. ✆: 83282 68208, 70138 73164.

Hyd. LBనగర్‌లోప్రముఖ బ్యాంకునకు చెందిన కలెక్షన్ ఏజెన్సీనందు టెలికాలింగ్‌చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 63031 09095

గుంటూరు నారాకోడూరు ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డు 8 గ. పది వేలు సె. సూపర్‌వైజర్స్ 8 గ. 13 వేలు, ప్రముఖ బట్టలషాపులో సెక్యూరిటీగా 12 గ. 12 వేలు వయస్సు 50 Y. లోపు. 10th. ✆: 8520977729, 8520977759.

ప్రముఖ కార్పొరేట్ కంపెనీ (హెల్త్ ఇన్సూరెన్స్)లో ఉద్యోగం చేయుటకు M/F సేల్స్ మేనేజర్స్ కావలెను. Salary: 20K టు 30K Qual: డిగ్రీ, 1Yr Sales Exp. పార్ట్ టైం కూడా కలదు. Q:10th, Inter సంప్ర|| 91771 07663.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21) ఎంప్లాయిస్ కావలెను. ✆: 99083 10004.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు ఆసక్తి కల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ గుంటూరు లోకల్ & నాన్‌లోకల్. టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+పెట్రోల్ అలవెన్స్ ✆ 90008 05659.

WANTED

CRDA & RERA అప్రూవల్ లేఅవుట్‌లో ప్లాట్స్ అమ్మటానికి అనుభవం కలిగిన మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. బెస్ట్ కమీషన్ + స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు.

CALIBER INFRA,GUNTUR ✆7799751199

WANTED

Lady Gynecologist MS (OBGY)

Padmavathi Hospital

Ramanagaram, CHALLAPALLI.

✆ 98850 51179 (9 Am - 4 Pm)

కావలెను

గుంటూరు లోని మా కంపెనీ గోలి సోడా మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.

సిటీలోని వారికి ప్రాధాన్యత ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.

7/4, అరండల్‌పేట, గుంటూరు. ✆7013786366

FACULTY/ TEACHERS

అనంతపురం టౌన్ రఘుసైనిక్ స్కూల్ నందు High School English & Spoken English అనుభవం కల్గిన టీచర్స్ కావలెను. ✆7981045257

ఉప్పుగుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కి VI to X ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. ✆ 7799988938

DRIVERS

గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు ఆటో గేర్ కార్లు నడుపుటకు అనుభవం గల పెళ్లి అయిన డ్రైవర్లు కావలెను. జీతం 17500. 90528 94234.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

జనవరి 20 రైలులో 15 రో, గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో|| రామేశ్వరం, మార్చి 22, 16 రో|| కాశీ, ఏప్రిల్ 20, 14 రో|| ముక్తినాథ్, భో. వ. తో. మల్లాది టూర్స్. ✆ 98488 28175.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

మాట్లాడుతున్న పరీక్షల అధికారి శివకుమార్

నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి చేయండి

అమృతలూరు, న్యూస్‌టుడే: పది పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పరీక్షల విభాగం అధికారి శివకుమార్ అన్నారు. శనివారం ఆయన అమృతలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన గదులు, బల్లలు, కుర్చీలు, తాగునీటి సదుపాయాలు పరిశీలించారు. అనంతరం పదో తరగతికి బోధిస్తున్న ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ప్రధానోపాధ్యాయుడు నిరీక్షణరావు ఉన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక లాభం

సూచనలు చేస్తున్న మేనేజర్ చంద్రశేఖర్

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజర్ ఎస్.చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని పెదలంక గ్రామంలో ఉద్యాన శాఖ, పీఎం ప్రణామ్ కిసాన్ సంగోష్ఠి కార్యక్రమం శనివారం జరిగింది. పెసర్లంక, పెదలంక, చింతమోటు గ్రామాల్లో రైతులు పాల్గొన్నారు. ఉద్యాన పంటలకు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. డాక్టర్ ఉమామహేశ్వరరావు, కల్యాణ్ చక్రవర్తి, ఖలీల్, కె.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: ?: చెరుకుపల్లి పంచాయతీ పరిధి, కస్తూవారిపేట చివర రోడ్డు పక్కనే చెత్త పడేస్తున్నారు. **- సుబ్బయ్య, చెరుకుపల్లి**
✔ చెత్తను తొలగించి బ్లీచింగ్ చల్లిస్తాం. చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. **-మల్లికార్జునరావు, ఈవో, చెరుకుపల్లి**

మురుగు తొలగింపు

పిట్టలవానిపాలెం: బావాజీపాలెం వెళ్లే ప్రధాన రహదారిపై గుంతల్లో మురుగు నిల్వడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను మేమున్నాం.. మీకుతోడుగా శీర్షికన అధికారుల దృష్టికి తీసుకెళ్లగా కార్యదర్శి సుజాత స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో కాల్వలు తీయించి మురుగు పోయేలా చేశారు.

కనులపండువగా సహస్ర దీపార్చన

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని మార్కెట్ రోడ్డు శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సహస్ర దీపార్చన శనివారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి సహస్ర విష్ణుపారాయణం చేశారు. కార్తీక దీపాలు వెలిగించారు.

చిన్న గాయమైనా చికిత్స కష్టమే!

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

ఆర్టీసీ బస్సుల్లో కానరాని ప్రాథమిక చికిత్స పెట్టెలు

ఆర్టీసీ బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. పల్లె వెలుగు బస్సులు కొన్నింట్లో అసలు ప్రథమ చికిత్స పెట్టెలే అమర్చలేదు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కనీసం ప్రాథమిక చికిత్స కూడా చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు వెలుగుచూశాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లోనూ ప్రథమ చికిత్స పెట్టెలు అందుబాటులో ఉంచడం అవశ్యం. చాలాచోట్ల ప్రాథమిక చికిత్స పెట్టెలు అలంకారప్రాయంగా ఉన్నాయి. ఆర్టీసీ బస్సుల్లో డ్రైవరు సీటు వెనుక ఫస్ట్ ఎయిడ్ అనే ఆంగ్ల అక్షరాలతోపాటు ఎరుపు రంగు ప్లస్ గుర్తుతో ఈ పెట్టెలు కనిపిస్తుంటాయి. ఎవరైనా వాటిని తెరిచి చూస్తే బండారం బయటపడుతుంది.

రేపల్లెలోని ఆర్టీసీ బస్సులో చికిత్స పెట్టె లేకుండా ఇలా..

❖ మోటారు వాహనాల చట్టం ప్రకారం ఆర్టీసీ బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు తప్పకుండా ఏర్పాటు చేయాలి. బస్సు డ్రైవరు వెనుక ఈ పెట్టె ఉండాలి. ప్రతిదాంట్లో ప్రథమ చికిత్సకు అవసరమైన కాటన్ బ్యాండేజ్, దూది, వాటర్ ప్రూఫ్ ప్లాస్టర్, టించర్, యాంటీ సెప్టిక్ క్రీం ఉండాలి. ప్రమాదంలో ఎవరైనా గాయపడితే తక్షణం బస్సు సిబ్బంది లేదా తోటి ప్రయాణికులు వీటితో ప్రాథమిక చికిత్స చేయవచ్చు. వీటిని ఎప్పటికప్పుడు పరిశీలించి కాలం చెల్లిన వాటి స్థానంలో కొత్తవి అందుబాటులో ఉంచాలి. అధికారులు సైతం వీటిని పర్యవేక్షిస్తుండాలి. ఈ ప్రక్రియ ఎక్కడా అమలు కావడం లేదు. గత అయిదేళ్లుగా ఇవి పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్న విమర్శ బాహాటంగా వినిపిస్తోంది.

బస్సుల్లో పెరిగిన రద్దీ

❖ స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చాక బస్సుల్లో రద్దీ పెరిగింది. జిల్లాలో ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసి ప్రయాణిస్తున్నాయి. ఊహించని విధంగా ప్రమాదాలు జరిగితే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించే అవకాశం లేదు. జిల్లాలో రేపల్లె, బాపట్ల, చీరాల, అద్దంకి డిపోల్లో 253 ఆర్టీసీ బస్సులున్నాయి. అందులో 85 శాతానికి పైగా ప్రాథమిక చికిత్స పెట్టెలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వీటిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సి ఉంది. పల్లె వెలుగు నుంచి దూరప్రాంతాలు వెళ్లే ఇంద్ర బస్సుల వరకు కిట్లు కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు లేని చోట ఏర్పాటు, ఉన్నవాటిలో మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని త్వరలో అందుబాటులోకి వస్తాయని డిపో మేనేజర్లు చెబుతున్నారు.

అందుబాటులోకి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

బలుసులపాలెం (చెరుకుపల్లి గ్రామీణ): మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చినట్లు ఏవో ఫరూక్ తెలిపారు. మండలంలోని కనగాల, రాజోలు, బలుసులపాలెం, ఆరుంబాక, రాంభొట్లపాలెం రైతు సేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించినట్లు చెప్పారు. ఆయా గ్రామాల్లో సాగు రైతుల వివరాలను, వారు సాగు చేసిన విస్తీర్ణం, వరి రకం, రైతు వివరాలతో కూడిన జాబితాలను రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శనకు ఉంచామన్నారు. రైతులు తమ వివరాలను సరిచూసుకుని ఏమైనా అభ్యంతరాలు ఉంటే వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు, నేతలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు: అమృతలూరు మండలం తురుమెళ్ల, వామనగుంటపాలెం, గోవాడ, మోపర్రు, ప్యాపర్రు, యలవర్రు, ఇంటూరు గ్రామాలకు చెందిన ఏడుగురు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందారు. వీరికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.4,50,702 చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

నగరం: నగరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ కోటేశ్వరరావు ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంవీబీ ప్రసాద్ పేర్కొన్నారు. అనంతరం యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేయాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. సర్కారు పాఠశాలలను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

ఎస్టీయూ కొత్త కమిటీ నియామకం

చుండూరు: చుండూరు మండల ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ నూతన కమిటీ ఎంపిక చేసినట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు. అధ్యక్షునిగా తెనాలి వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కాకుమాను నాగేశ్వరప్రసాద్, ఆర్థిక కార్యదర్శిగా షేక్.జాన్, గౌరవ అధ్యక్షునిగా ఎస్.వెంకటేశ్వర్లను నియమించినట్లు చెప్పారు.


వినోద్‌కుమార్

నాగేశ్వరప్రసాద్

ధర్మ రక్షణ అందరి బాధ్యత

నగరం, న్యూస్‌టుడే: ధర్మరక్షణ కోసం భారత పౌరులంతా కృషి చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ ప్రముఖులు జంజనం హేమశంకరరావు, సీతాపతి, మురళీకృష్ణ అన్నారు. నగరం, బెల్లంవారిపాలెం, పూడివాడ గ్రామాల్లో ధర్మరక్ష దినోత్సవం నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి హిందూ ధర్మ పరిరక్షణ కోసం మనందరం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 20వరకు ధర్మ రక్ష దినోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు.

వేడుకలో పాల్గొన్న భక్తులు

గ్రంథాలయాలతో జ్ఞాన సముపార్జన

పిట్టలవానిపాలెం: ప్రతిరోజూ కొంతసేపు గ్రంథాలయాల్లో గడిపితే పుస్తక పఠనం అలవడి మేధో సంపద పెరుగుతుందని ఎంఈవో శివబాబు అన్నారు. పిట్టలవానిపాలెం శాఖా గ్రంథాలయంలో శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, యువత ఉన్నత స్థానంలో ఉండటానికి గ్రంథాలయాలు ఉపయోగపడతాయన్నారు. చందోలు, మంతెనవారిపాలెం, ఖాజీపాలెం శాఖా గ్రంథాలయాల్లోనూ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయాధికారులు ఎం.శ్రీనివాసరావు, మస్తాన్‌రావు, కె.శ్రీనివాసరావు, పాఠకులు పాల్గొన్నారు.

బాపట్ల: పుస్తక పఠనం జ్ఞానాన్ని ఇస్తుందని ఎంఈవో-2 ప్రసాద్ అన్నారు. శనివారం శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. గ్రంథాలయాధికారి శివాజీ గణేష్, ఆడిటర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రేపల్లె అర్బన్: రేపల్లె గ్రంథాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తహసీల్దారు మోర్ల శ్రీనివాసరావు, కమిషనర్ సాంబశివరావు తిలకించారు. శిథిలావస్థకు చేరిన భవనంలో పడుతున్న ఇబ్బందులను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ దృష్టి తీసుకెళ్లాలని తహసీల్దారు సిబ్బందికి సూచించారు. గ్రంథాలయ భవన నిర్మాణానికి పురపాలక సంఘం స్థలం కేటాయించిందని కమిషనర్ తెలిపారు. కాంప్లెక్స్‌లో నడుస్తున్న గ్రంథాలయానికి మరమ్మతులు చేయించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

భట్టిప్రోలులో పుస్తక ప్రదర్శన

నగరం: ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

వేమూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం వేమూరు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఎంపీడీవో రవికుమారి, ఎంఈవో వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు పాల్గొని పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయ శాఖలో శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులు నీతి కథలు, జాతీయ నాయకుల చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, శాస్త్రవేత్తల పుస్తకాలు ఆసక్తిగా చదివారు. గ్రంథాలయశాఖ అధికారి కలపాల సుభాష్‌చంద్రబోస్, పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు మండలంలోని ఇంటూరు, అమృతలూరు, కూచిపూడి గ్రంథాలయాల్లో శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. రామాయణం, మహాభారత, పురాణ కథలు, నవలలు, జ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచారు. గ్రంథాలయ బాధ్యులు సుధీర్, శ్రీదేవి, రామచంద్రరావు పాల్గొన్నారు.

నగరం, న్యూస్‌టుడే: గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న విలువైన పుస్తకాలు విద్యార్థులకు తెలియచేయాలని పశువైద్యులు విజయసారథి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. మంత్రిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పుస్తక ప్రదర్శనలో పాల్గొన్నారు.

కుష్ఠు బాధితులను గుర్తించాలి

అమృతలూరు, న్యూస్‌టుడే: కుష్ఠువ్యాధి నివారణకు బహుళ ఔషధ చికిత్స అందుబాటులో ఉందని అమృతలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వెంకటలక్ష్మి అన్నారు. ఈనెల 17 నుంచి 30 వరకు ఆశ, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి కుష్ఠువ్యాధిపై అవగాహన, స్పర్శ లేని రాగిరంగు మచ్చలను గుర్తించి అలాంటి వారిని వైద్యశాలకు తరలించి ప్రైవేటు పరీక్షలు, చికిత్సలు అందిస్తారని చెప్పారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం గ్రామంలో వైద్యసిబ్బంది ప్రదర్శన నిర్వహించారు.

ఉచిత పాఠశాలలు కొనసాగించాలంటూ వినతి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉచిత పాఠశాలలు కొనసాగించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిషత్తు సచివాలయాల్లో శనివారం వినతిపత్రం అందించారు. యూనియన్ జిల్లా నాయకురాలు రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత చదువు ఎంతో ఉపయోగమన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న తల్లికి వందనం, సమదుస్తులు వంటివి అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పప్పుల మనోజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఏళ్లుగా అలంకార ప్రాయమే

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో ఏడేళ్లుగా లక్షల విలువైన యంత్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. వీటిలో ఒకటి ప్లాస్టిక్ వ్యర్థాలను ముద్దలా చేసేది, మరోకటి వ్యర్థాల్లోని గాజు పెంకులను వేరు చేస్తుందని చెప్పారు. వీటిని 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.2 లక్షలతో కొనుగోలు చేసింది. అయితే ఏ పంచాయతీకీ కేటాయించకపోవడంతో వృథాగా ఉండిపోతున్నాయి.

పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలి

గ్రామంలో ఉంచిన పైపులు

మరుప్రోలు వారిపాలెం (బాపట్లటౌన్) : మండల పరిధిలోని మరుప్రోలువారిపాలెంలో తాగునీటి పైప్‌లైన్ నిర్మించేందుకు పది నెలల క్రితం పైపులు తెచ్చి సచివాలయ ప్రాంగణంలో ఉంచారు. కొత్త పైప్‌లైన్ వేయకపోవడంతో గ్రామస్థులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి త్వరగా పైప్‌లైన్ వేయాలని వారు కోరుతున్నారు.

పగటి వెలుగులు

పేరలి (బాపట్ల టౌన్) న్యూస్‌టుడే: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో విద్యుత్తు స్తంభాలపై బల్బులు పగలు కూడా వెలుగుతున్నాయి. కొన్ని రోజుల నుంచి గ్రామంలో ఇదే పరిస్థితి. పగలు బల్బులు వెలగకుండ విద్యుత్తు శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రాణసంకటంగా వేగ నియంత్రికలు

రహదారిపై వేగ నియంత్రిక

పిట్టలవానిపాలెం: జాతీయ రహదారి రెడ్డిపాలెం కూడలి నుంచి నిజాంపట్నం వెళ్లే ప్రధాన రహదారిపై పిట్టువారిపాలెం మలుపు వద్ద ఏర్పాటు చేసిన వేగ నియంత్రికలు వాహన చోదకులకు ప్రాణసంకటంగా మారాయి. ఎక్కువ ఎత్తులో ఉండటం, మలుపు వద్ద సూచికలు లేకపోవడంతో చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వీటిని దాటే సమయంలో తరచూ కొందరు ద్విచక్ర వాహనదారులు పడిపోతున్నారు. అధికారులు స్పందించి వేగనియంత్రికల ఎత్తు తగ్గించి, సూచికలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

బండ్లమ్మ ఆలయంలో రాగి యంత్రాలు లభ్యం

రాగి యంత్రాలు, నాణేలు పరిశీలిస్తున్న ఈవో, ఆలయ కమిటీ సభ్యులు

పిట్టలవానిపాలెం: చందోలు శ్రీబండ్లమ్మ ఆలయంలో పాత సిమెంటు పీఠం, సిమెంటు సింహాల ప్రతిమలు తొలగిస్తుండగా రాగి యంత్రాలు, నాణేలు లభించినట్లు ఆలయ ఈవో నరసింహమూర్తి తెలిపారు. సిమెంట్ ప్రతిమలు భిన్నమైనందున వాటి స్థానంలో రాతి పద్మ పీఠం, పంచలోహాల సింహాలు ఏర్పాటు చేయటానికి శనివారం దేవాదాయ శాఖ అనుమతితో తొలగింపు ప్రక్రియ ప్రారంభించామన్నారు. పీఠం అడుగు భాగంలో నిక్షిప్తం చేయబడిన మూడు రాగి యంత్రాలు, 21 స్టీలు నాణేలు లభించాయన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ గోపి, ఆలయ ఛైర్మన్ కలకోట చక్రధర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పోటీలతో సృజన వెలికితీత

బాపట్ల వెస్ట్: ప్రతిభా పాటవ పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనను వెలికితీస్తాయని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పంగులూరి హరిప్రసాద్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సంస్థ ఛైర్మన్ శరత్‌బోస్, ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, డైరెక్టర్లు హరిబాబు తదితరులున్నారు.

నీటి సమస్య తొలగించండి

న్యూస్‌టుడే, ఆర్ట్స్, సైన్స్ కాలేజీ (బాపట్లటౌన్)
పట్టణంలోని ఆర్ట్స్, సైన్స్ కళాశాల పరిసర కాలనీ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీ నీరు రంగుమారి వస్తుండటంతో ఇబ్బందిపడుతున్నారు. ఇందిరానగర్, శ్రీనివాస కాలనీ, రాజీవ్‌నగర్, వైఎస్ఆర్ కాలనీ, విశ్వబ్రాహ్మణ కాలనీల్లో ఈ పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీ నీరు నిత్యం సక్రమంగా కూడా రావడం లేదని వాపోతున్నారు.

రాజీవ్ నగర్ కాలనీలో కుళాయి ఇలా..

తాగటానికి పనికిరావు: రామాంజని, ఇందిరానగర్

మున్సిపల్ నీరు తాగడానికి వీల్లేకుండా ఉంది. రంగు మారి రావడంతో తాగునీరు కొనుగోలు చేస్తున్నాం. కనీసం గృహ అవసరాలకు వాడుకుందామనుకున్నా సక్రమంగా రావడం లేదు. ఒకరోజు సరఫరా చేస్తే మరోరోజు రావడం లేదు. అన్ని కాలనీల్లో నీటి సమస్య ఉంది.

బ్లీచింగ్ చేయడం లేదు: నీలం నాగలక్ష్మి, వి.బి.కాలనీ

పురపాలక సంఘం సరఫరా చేసే నీరు కలుషితంగా ఉంటోంది. బ్లీచింగ్ ప్రక్రియ సరిగా చేయడం లేదు. బయట కొనుగోలు చేసి తాగాలంటే కష్టమవుతోంది. రోజూ మంచినీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

ప్రజలకు అవగాహన కల్పించాలి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అత్యాచార నిరోధక చట్టం, మాన్యువల్ స్కావెంజర్స్ నిరోధక చట్టంపై ఆర్డీవో రామలక్ష్మి శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. వీటిపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. చట్టాల అమలుతీరు, అధికారుల బాధ్యతలు వివరించారు. డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, తహసీల్దార్లు శ్రీనివాసరావు, నాంచారయ్య, వెంకటేశ్వర్లు, కమిషనర్ సాంబశివరావు, ఎంపీడీవోలు, ఎస్జీవోలు పాల్గొన్నారు.

సామాజిక ఐక్యతకు వనసమారాధన దోహదం

మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: సామాజిక ఐక్యతకు వన సమారాధనలు దోహదపడతాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె గరువురోడ్డు కిసాన్‌నగర్ మాగంటివారితోటలో శనివారం కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేపల్లె, వేమూరు నియోజకవర్గాల కార్తిక కమ్మ వన సమారాధన నిర్వహించారు. కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు ముమ్మనేని వెంకటసుబ్బయ్య, దేవినేని మల్లికార్జునరావు, అతిథులు కొత్తపల్లి రమష్‌చంద్ర, బెజవాడ వెంకట్రావు తదితరులు మాట్లాడారు. కాకతీయ కల్చరల్ అసోసియేషన్ రేపల్లె, వేమూరు నియోజకవర్గాల ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన విజయ సోపానం

బాపట్ల, బాపట్ల వెస్ట్: సమయపాలన, శ్రద్ధ విద్యార్థుల విజయ సోపానానికి మార్గాలని జీఎస్టీ సంయుక్త కమిషనర్ పీఆర్ ప్రసాద్ అన్నారు. ఏజీ కళాశాలలో ఏజీ బీఎస్సీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్వహిస్తున్న దీక్షారంభ్‌లో ఆయన శనివారం మాట్లాడారు. మొబైల్ ఫోన్‌ను అవసరమైన మేరకు మాత్రమే వినియోగించాలన్నారు. లక్ష్య సాధనకు అంకితభావంతో కష్టపడి కృషి చేయాలన్నారు. పరిశోధనా నైపుణ్యాలు పెంచుకుని, ఆధునిక సాంకేతికతపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. కళాశాల ఏడీ ప్రసూన రాణి, ఆచార్యులు లాల్ అహమ్మద్ పాల్గొన్నారు.

ఈతకొలనులో పడి యువకుడి మృతి

బాపట్ల: మద్యం మత్తులో యువకుడు ఈతకొలనులో పడి మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. గుంటూరు శ్రీనగర్ కాలనీకి చెందిన తుమ్మలచెరువు వంశీ(25) ఇద్దరు స్నేహితులతో కలిసి వివాహానికి శుక్రవారం బాపట్ల వచ్చాడు. రామ్‌నగర్ సమీపంలో ప్రైవేటు రిసార్ట్స్‌లో బస చేశాడు. అతిగా మద్యం తాగి రిసార్ట్స్ వద్ద స్విమ్మింగ్‌పూల్‌లో ప్రమాదవశాత్తూ మునిగి శనివారం సాయంత్రం మృతి చెందాడు. ఘటనాస్థలాన్ని బాపట్ల గ్రామీణ ఎస్సై శ్రీనివాసరావు పరిశీలించి కేసు నమోదు చేశారు.

పోలీసుల అప్రమత్తతతో బాలికకు రక్షణ

ఒంగోలు నేర విభాగం: గస్తీ సిబ్బంది అప్రమత్తతతో అదృశ్యమైన బాలిక తల్లిదండ్రుల చెంతకు చేరింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఒంగోలు రైల్వే స్టేషన్ నుంచి క్లౌపేట వైపు ఓ బాలిక, యువకుడు నడిచి వెళ్తున్నారు. సదరు బాలిక ముఖానికి మాస్క్ పెట్టుకుని స్కూల్ యూనిఫాంలో ఉండడంతో... అదే సమయంలో అటుగా వెళ్తున్న రెండో పట్టణ బ్లూకోట్స్ సిబ్బంది అనుమానంతో ప్రశ్నించారు. సదరు యువకుడు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో వివరాలు ఆరా తీశారు. సదరు బాలిక అదృశ్యమైనట్లు బాపట్ల జిల్లా చెరుకుపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు తేలింది. విషయం ఉన్నతాధికారులకు తెలియజేసి... బాలిక తల్లిదండ్రులను చెరుకుపల్లి స్టేషన్‌కు పిలిపించి అప్పగించారు.

పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం

వెదుళ్లపల్లి(బాపట్లటౌన్): విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటేనే చదువులో రాణిస్తారని ఎంపీడీవో బాబురావు అన్నారు. మండల పరిధిలోని వెదుళ్లపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర నిర్వహించి విద్యార్థులకు పరిశుభ్రతపై వివరించారు. హెచ్ఎం జయకుమార్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శివశంకర్, శ్రీనివాసరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె అర్బన్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని ప్రిన్సిపల్ రవిచంద్రకుమార్ అన్నారు. రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు దాసు, బాలగురవయ్య పర్యవేక్షించారు.

అమృతలూరు: పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండవచ్చని మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వరావు అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం గోవాడలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎంపీడీవో శేషమాంబ, సర్పంచి విజయలక్ష్మి, ఉప ఎంపీడీవో వినయ్‌బాబు తదితరులు ఉన్నారు.

మరుగుదొడ్లను వినియోగించుకోవాలి

వేమూరు, చుండూరు: స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని వేమూరు మండలం చావలి, చుండూరు మండలం వలివేరులో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ మల విసర్జనను నియంత్రించాలని, అందరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని నినాదాలు చేశారు. చుండూరు మండలం ప్రత్యేకాధికారి షేక్.ఖలీల్, ఎంపీడీవోలు సుదీప, రవికుమార్ పాల్గొన్నారు.

బాపట్ల: పట్టణంలోని తహసీల్దారు కార్యాలయ ఆవరణలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, అధికారులు ఆరడుగులకు పైగా ఎత్తు ఉన్న మొక్క నాటారు. దానిపై నుంచి నీరు పోయటం కష్టమే అంటూ ఎమ్మెల్యే చమత్కరించగా డీఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, పురపాలక కమిషన్ రఘునాథరెడ్డి చిరునవ్వులు చిందించారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో బాబూరావు



వలివేరులో ప్రదర్శన

అమ్మవారికి బంగారు, వెండి ఆభరణాల అందజేత


పార్వతీ అమ్మవారికి బంగారు ఆభరణాన్ని కానుకగా సమర్పిస్తున్న రామలక్ష్మి, గోపీకృష్ణ, సత్యశ్రీ

కొల్లూరు, న్యూస్‌టుడే: పార్వతి అమ్మవారికి బెంగళూరుకు చెందిన బలిజేపల్లి రామలక్ష్మి, ఆమె కుమారుడు గోపీకృష్ణ, కోడలు సత్యశ్రీలు సుమారు రూ.1.75లక్షల బంగారు కంటా (గొలుసు)ను శనివారం కానుకగా సమర్పించారు. వీరి పూర్వీకులు కొల్లూరుకు చెందిన వారు కావడంతో ఇక్కడకు వచ్చి అమ్మవారికి ఆభరణాలు సమర్పించారని అర్చకులు కొమ్మూరు శివప్రసాద్, గాడేపల్లి శివ తెలిపారు. కొల్లూరుకు చెందిన గరికపాటి సాంబశివరావు, లక్ష్మీసరస్వతి దంపతులు అమ్మవారికి రూ.25వేల వెండి జడబిళ్లలను కానుకగా సమర్పించారు.

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

అద్దంకి, మేదరమెట్ల, న్యూస్‌టుడే: అద్దంకి, మేదరమెట్ల పోలీస్‌స్టేషన్ల పరిధిలో మద్యం తాగి వాహనం నడుపుతున్న 20 మందిని శనివారం ఏజేఎఫ్‌సీఎం కోర్టులో హాజరు పరిచినట్లు అద్దంకి సీఐ సుబ్బరాజు, మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. వారందరికీ కలిపి రూ.66 వేల జరిమానాను న్యాయమూర్తి బి.అఖిల విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

✦ కొరిశపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకరిని కోర్టులో హాజరుపరచగా అతడికి రూ.5 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై సురేష్‌బాబు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? కొత్తపేట ఇండియన్ గ్యాస్ గోదాం సమీపంలో వెన్నెల బ్యూటీ పార్లర్ పక్కన మూడు వారాలుగా వీధి దీపం వెలగడం లేదు. **-వై.విజయ్‌కుమార్, స్థానికుడు** ✔ వెంటనే సిబ్బందిని పంపి లైటు ఏర్పాటు చేయిస్తాం. **- టి.వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, కొత్తపేట** – న్యూస్‌టుడే, వేటపాలెం

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచారు

స్పందనకు వందనం

పర్చూరు, న్యూస్‌టుడే : పర్చూరు ఇందిరా కాలనీలోని సైడ్ కాలువల్లో చెత్తాచెదారాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండటంపై ఈనెల 15న 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షిక వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ ఆ ప్రాంతంలో పర్యటించి సైడ్ కాలువల్లో చెత్తా చెదారాలను తొలగించి బ్లీచింగ్ చల్లి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచారు.

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

చీరాల, న్యూస్‌టుడే : పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని ఆర్డీవో చంద్రశేఖర నాయుడు అన్నారు. మానవత సంస్థ ఆధ్వర్యంలో శనివారం చీరాల శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు ఉపయోగపడే రూ.10 వేల విలువైన పుస్తకాలు అందజేశారు. మానవత సంస్థ ప్రతినిధులు బి.హేమంత్‌కుమార్, నాగవీరభద్రాచారి, బ్రహ్మారెడ్డి,వినయ్‌కుమార్, హరినారాయణ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

‘అభివృద్ధికి అడ్డుపడితే జైలుకే’

చీరాల, న్యూస్‌టుడే : నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచాలని తాను నిరంతరం కష్టపడుతుంటే కొందరు అసత్యాలు ప్రచారం చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, అటువంటి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపుతామని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య హెచ్చరించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న చేనేత పార్కును శంకుస్థాపన చేశామన్నారు. ఆటోనగర్ సమస్య పరిష్కరించామని తెలిపారు. పార్టీలో రాజకీయ కక్షలు లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించామని చెప్పారు. అయితే కొందరు వ్యక్తులు అసత్యాల ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి పార్టీ సంక్షేమ నిధి ద్వారా వచ్చిన రూ.5లక్షల చెక్కును ఎమ్మెల్యే కొండయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.

కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

దేశాయిపేట(వేటపాలెం): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఉంటుందని జిల్లా పరిషత్తు ఎంఈవో జ్యోతి, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ అన్నారు. శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా దేశాయిపేట పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. జడ్పీ పాఠశాల విద్యార్థులకు మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

అద్దంకి: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని డిప్యూటీ సీఈవో, నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.బాలమ్మ అన్నారు. తిమ్మాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

బల్లికురవ కూడలిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పర్చూరు, కారంచేడు, మార్టూరు, జె.పంగులూరు: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయా మండలాల అధికారులు సూచించారు. ర్యాలీలు నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రపరిచారు.

ఇంకొల్లు: ఎంపీడీ కార్యాలయంలో జరిగిన స్వచ్ఛాంధ్ర శిక్షణ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమేష్ పాల్గొని రోజుల తరబడి వ్యర్థాలు పేరుకుపోకుండా నిత్యం తొలగించాలని సూచించారు.

బల్లికురవ: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రజలు అవగాహన కలిగి ఉండి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ కార్యాలయాల నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు.

అద్దంకి: మానవహారంగా విద్యార్థులు, అధికారులు

గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

కారంచేడు, పర్చూరు, జె.పంగులూరు, న్యూస్‌టుడే : గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మహిళల పాత్ర కీలకమని ఎంపీడీవోలు కె.నేతాజీ, వి.ప్రద్యుమ్నకుమార్, కె.స్వరూపారాణి అన్నారు. శనివారం ఆయా మండల పరిషత్తు కార్యాలయాల్లో గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుదల, మొక్కల పెంపకంపై మహిళా సంఘాలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. తడి, పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రాలకు తరలించటంతో పాటు పంచాయతీలకు సంపదను సృష్టించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

టిప్పర్లు.. మృత్యు శకటాలు

మేదరమెట్ల, న్యూస్‌టుడే

ప్రధాన రహదారులపై టిప్పర్లు దూసుకెళ్తున్నాయి. అతి వేగం.. అధిక లోడు.. చోదకుల నిర్లక్ష్యం కారణంగా వాహనదారులు, పాదచారుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అద్దంకి సమీపంలోని ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం కోసం మేదరమెట్ల నుంచి అధిక లోడుతో కంకర, మట్టి తరలిస్తున్నారు. అద్దంకి, మార్టూరు మండలాల్లో కూడా క్వారీలు ఎక్కువగా ఉన్నాయి. అక్కడి నుంచి రహదారులు నిర్మిస్తున్న ప్రతి చోటుకు ఈ విధంగానే కంకర, మట్టిని తరలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లపై వెళ్లే టిప్పర్లతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ర.భ. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన రహదారులపై పరిమితికి మించిన లోడుతో రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ఏడేళ్ల జీవితకాలం ఉన్న రోడ్లు రెండేళ్లకే మరమ్మతులకు గురవుతున్నాయి.

ప్రమాదాలు ఇలా..

❖ గతేడాది డిసెంబరులో పర్చూరు పరిధిలో అన్నంబొట్లవారిపాలెం వద్ద టిప్పర్ స్కూటీని ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు.

❖ ఈ ఏడాది ఏప్రిల్‌లో అద్దంకి సమీపంలోని చిన్నకొత్తపల్లి వద్ద ప్రైవేట్ ట్రావెల్ బస్సును మట్టి లోడుతో ఉన్న టిప్పర్ ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న అయిదుగురికి తీవ్రంగా గాయాలయ్యాయి.

❖ ద్విచక్రవాహనాలు, పాదచారులను ఢీకొట్టిన ఘటనలు తరచూ వింటూనే ఉన్నాం.

❖ కొద్ది నెలల క్రితం తిమ్మనపాలెం సమీపంలో టిప్పర్ రోడ్డు పక్కన ఉన్న గొర్రెలను ఢీకొట్టడంతో 15కు పైగా మృతి చెందాయి.

చర్యలు చేపడితేనే నియంత్రణ

మేదరమెట్లలో అధిక లోడుతో పట్టా కప్పకుండా వెళ్తున్న టిప్పర్

జిల్లా సరిహద్దుల్లో తూనిక యంత్రాలను ఏర్పాటు చేసి ప్రతి లారీని తనిఖీ చేయాలి. రాత్రి వేళల్లో పోలీసు, రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలి. ప్రమాదాలు జరిగే కూడళ్లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అధిక మొత్తంలో జరిమానాలు విధించాలి. దీనిపై చీరాల మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అధిక లోడు, పరదాలు కప్పకుండా కంకర, మట్టి తరలిస్తున్న టిప్పర్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని, క్వారీ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

నేటి తరానికి బిర్సాముండా జీవితం ఆదర్శం

జొన్నతాళి(మార్టూరు): నేటి తరం యువతకు స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీ నాయకుడు బిర్సాముండా ఆదర్శప్రాయులని సమగ్రశిక్షా జిల్లా కో-ఆర్డినేటర్ వి.సత్యసాగర్ తెలిపారు. శనివారం బిర్సాముండా జయంతి సందర్భంగా జొన్నతాళి, ద్రోణాదుల గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

తుపాను బాధితులకు చేయూత

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల తుపాను కారణంగా నష్టపోయిన చీరాల ప్రాంతంలోని పలు చేనేత కాలనీలకు స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించాయి. డీకేవీ ఆస్ట్రియా, శాంజినో, అసిస్ట్ సంస్థలు కలిసికట్టుగా శనివారం బియ్యం, కందిపప్పు, నూనె అందించాయి. చీరాల పరిధిలోని చంద్రమౌళి నగర్, భావనారుషిపేట, విఘ్నేశ్వర కాలనీ, మాచర్ల మోహనరావు కాలనీ, రామిరెడ్డినగర్, ఇందిరా కాలనీల్లో 650 కుటుంబాలకు సాయం చేసినట్లు ప్రతినిధులు డి.రాధాదేవి, పీవీ నరసింహారావు, అప్సర తెలిపారు.

ఆర్టీసీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి ఆర్టీసీ డిపో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పి.తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. అద్దంకిలోని డిపో వద్ద ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ... స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్న క్రమంలో ఆర్టీసీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. బస్సుల్లో రద్దీ కారణంగా సిబ్బందిపై పనిభారం పెరిగిందని తెలిపారు. చిన్నపాటి పొరపాట్లకు యాజమాన్యం సిబ్బందిని సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

వరదనీటి మళ్లింపునకు చర్యలు

చీరాల (గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల చిట్టివాద ఆయకట్టులో నిలిచిపోయిన వరద నీటిని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. రెండు వేల ఎకరాల్లో రైతులు అవస్థలు పడుతున్న అంశంపై ఈ నెల 14న ఈనాడులో ఎక్కడ నీరు అక్కడే శీర్షికతో కథనం ప్రచురితమైంది. అధికారులు, నీటి సంఘం ప్రతినిధులు స్పందించారు. వెంటనే పాత చీరాల వద్ద రొంపేరుపై స్తంభించి ఉన్న పాత షట్టర్లను తొలగించి నీటిని మళ్లిస్తున్నారు. అయితే డ్రెయిన్ 2 కింద మొత్తం నాలుగు వేల ఎకరాల ఆయకట్టు ఉండటంతో పాటు కాలువలో గుర్రపు డెక్క ఉండటంతో ప్రవాహం నెమ్మదిగా సాగుతోంది. ఈ సమస్యను ఆర్డీవో చంద్రశేఖరనాయుడు సమీక్షిస్తున్నారు. జలవనరుల శాఖాధికారులను రప్పించి పనుల పురోగతి తెలుసుకుని పలు ఆదేశాలు జారీ చేశారు. వరదనీరు పోయిన తర్వాత వెంటనే కొత్త షట్టర్లు బిగించాలని ఆదేశించారు.

రొంపేరు వద్ద షట్టర్లు తొలగించి నీటిని మళ్లిస్తున్న దృశ్యం

విద్యుత్తు స్తంభాన్ని సరిచేశారు

ఈనాడు స్పందన

కుంకలమర్రు(కారంచేడు), న్యూస్‌టుడే : కుంకలమర్రు సమీపంలోని కొత్త కాలువ ప్రాంతంలో విద్యుత్తు స్తంభం పూర్తిగా ఒరిగిపోవటంపై ఈనెల14న ఈనాడులో 'పడిపోయే వరకు పట్టించుకోరా?' శీర్షికన ప్రచురితమైన కథనానికి కారంచేడు విద్యుత్తుశాఖాధికారులు శనివారం స్పందించారు. ఒరిగిన విద్యుత్తు స్తంభాన్ని అక్కడ నుంచి తొలగించి వేరొక ప్రాంతంలో ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామి వైభవం

వెల్లలచెరువు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: కార్తిక ఉత్పన్న ఏకాదశి సందర్భంగా వెల్లల చెరువు కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూలవిరాట్టును విశేషంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి

కార్తికమాస పూజలు

మల్లేశ్వరస్వామి

బల్లికురవ, న్యూస్‌టుడే: అంబడిపూడిలో కార్తిక బహుళ ఏకాదశి పురస్కరించుకుని పార్వతీ మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తిక వనభోజనాలు ఏర్పాటు చేశారు. వేకువ నుంచి స్వామికి విశేష పూజ, అభిషేకాలు కొనసాగాయి. మధ్యాహ్నం దేవాలయం వద్ద భక్తులకు అన్న సంతర్పణ చేశారు. సాయంత్రం వేళ గ్రామంలో స్వామివారు ఉత్సవమూర్తులుగా భక్తులను కనువిందు చేశారు. భక్తిశ్రద్ధలతో ఈ తంతు ఆనంద కోలాహలంగా సాగింది.

PUBLIC NOTICE

Under the instructions of my Client M/s. Shriram Finance Ltd., Chirala branch issued the following notice to the general Public.

My client intends to grant the loan to the applicant **Pogadadanda Adi Lakshmi D/o. Koteswara Rao, R/o. Pandillapalli village, Vetapalem Mandal, Bapatla District, A.P.** offered the following notice schedule property as a security of the Business Loan granted to the above said person and after scrutinisation of the documents pertaining to the notice schedule property by the way of registered mortgage as such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, disputes etc., shall be informed to my client or to me within 7 days from the date of notice otherwise later objections will not bind my client in this regards.

Schedule: Old Prakasam District - Present Bapatla District - Chirala Sub District - Vetapalem Mandal - Pandillapalli village - Pandillapalli Village Sy. No. 81 - Padillapalli Village 8th Block - Door No. 8-59 - an extent of 394 sq. Yards ACC Roof shed house site bounded by:- **East :** Own Compound wall to Panchayat Road **South :** Own Compound wall to Panchayat Road **West :** Own Compound wall and Property of Pogadadanda Brahman and etc., **North :** Own Compound wall and Property of Abbu Koteswara Rao

Place: Chirala Sd/- **G. SRINIVASULU**
Dt: 14-11-2025 **Advocate Chirala**

PUBLIC NOTICE

Under the instructions of my Client M/s. Shriram Finance Ltd., Chirala branch issued the following notice to the general public.

My client intends to grant the loan to the applicant **Boddu Ankireddy S/o. Subba Reddy, Managing Partner of M/s. Sri Venkateswara Shrimp Hatcheries, R/o. Pandurangapuram, Adavi Panchayat, Bapatla Mandal and District, A.P.** offered the following notice schedule property as a security of the Business Loan granted to the above said person and after scrutinisation of the documents pertaining to the notice schedule property by the way of registered mortgage as such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, disputes etc., shall be informed to my client or to me within 7 days from the date of notice otherwise later objections will not bind my client in this regards.

Schedule: Old Prakasam District - Present Bapatla District - Chinnaganjam Mandal - Ammanabrolu Sub District -Pedaganjam Village - Pedaganjam village Sy. No. 762/1A2 - an extent of Ac. 2-43 cents land bounded by:- **East :** Circar Property **South :** Property of Katam Venkata Rao **West :** Donka **North :** Property of Mettu Srinivasa Murthy

Place: Chirala Sd/- **G. SRINIVASULU**
Dt: 14-11-2025 **Advocate Chirala**

పుస్తక పఠనంతో మేధోశక్తి

అద్దంకి, న్యూస్‌టుడే: పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో కరదీపిక లాంటిదని రచయిత జి.దివాకర్ దత్తు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను అద్దంకి పట్టణంలోని హర్షిణి డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. పుస్తక పఠనానికి ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని సూచించారు.

చినగంజాం: పుస్తకాలు చదువుతున్న విద్యార్థినులు

కారంచేడు: కారంచేడు గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శనలో వైఎన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొని పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు.

చినగంజాం: పుస్తక పఠనంతో మేధోశక్తి పెరుగుతుందని రాజుబంగారుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఆర్ఎస్‌వీ పోతురాజు విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల రెండో రోజైన శనివారం నిర్వహించిన పుస్తక పఠనం కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఆచార్యులు, పాఠకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణమెలా?

సోపిరాల రైల్వే గేటు వద్ద నుంచి పల్లెపాలెం రొంపేరు వంతెన వరకు 4.3 కిలోమీటర్ల మేర ఉన్న రోడ్డు గుంతల మయంగా మారింది. ముఖ్యంగా రైల్వే గేటు ఎదురుగా బేకరి వద్ద నుంచి సుమారు అరకిలోమీటరు పరిధిలో పడ్డ గుంతల కారణంగా ద్విచక్ర వాహన చోదకులు, ప్రజలు నరకయాతన పడుతున్నారు. అధికారులు పరిశీలించి రోడ్డుకు మరమ్మతులు చేసి రాకపోకలను ఇబ్బంది లేకుండా చూడాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, చినగంజాం**

నిలిచిన నీరు...సంచరిస్తున్న విషసర్పాలు

మొంథా తుపాను బీభత్సం సృష్టించి మూడు వారాలు దాటింది. అయినా అప్పుడు కురిసిన వర్షపు నీరు ఇంకా పోలేదు. కొత్తపేట పంచాయతీ గోపాల్ నగర్, వాడరేవు డొంక, చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొణిజేటి చేనేతపురి, వివేకానంద కాలనీ, దేశాయిపేట పంచాయతీ విఘ్నేశ్వర కాలనీ, శరదా కాలనీ, కుందేరు పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిల్వ ఉండడంతో రాత్రుళ్లు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీనికితోడు విషసర్పాలు సైతం సంచరిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా ఆయా పంచాయతీ అధికారులు స్పందించి ఆ నీటిలో బ్లీచింగ్ చల్లించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, వేటపాలెం**

నీటిలో సంచరిస్తున్న పాము

రోడ్డే డంపింగ్‌యార్డు

చెరుకూరు గ్రామ శివారులో బాపట్ల వైపు వెళ్లే మార్గంలో విద్యుత్తు సబ్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో చెత్తాచెదారాలను రోడ్ల వెంబడే పడేస్తున్నారు. ఇక్కడ నివాస గృహాలు ఉండటంతో రోగాల బారినపడే ప్రమాదం ఉందని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. చెత్తాచెదారాలను తొలగించి బ్లీచింగ్ చల్లించడంతో పాటు అక్కడ వేయకుండా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులతో పాటు స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చెరుకూరు(పర్చూరు)

17 నుంచి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యార్థులకు అపార్ ఐడీ తప్పనిసరి చేయడంతో ఆధార్ నవీకరణ చేయించుకునేందుకు విద్యార్థుల సౌకర్యార్థం ఈ నెల 17 నుంచి 26 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.స్వరూపారాణి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

18న అఖండ కర్పూర జ్యోతి

మార్టూరు, న్యూస్‌టుడే : పట్టణంలోని శ్రీ దుర్గామల్లేశ్వరీ స్వామి దేవస్థానంలో 18న అఖండ కర్పూర జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శనివారం దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోజు రాత్రి 7 గంటలకు 3 క్వింటాళ్ల 6 కిలోల అఖండ కర్పూర జ్యోతిని వెలిగించటం జరుగుతుందని చెప్పారు.

అపీ ఇవీ

హనుమాన్ చాలీసా పారాయణం

పర్చూరు, న్యూస్‌టుడే : గ్రామంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేశారు. అనసూర్య భక్త బృందం ఆధ్వర్యంలో మహిళా భక్తులు 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాటు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసింది.

ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి

మేదరమెట్ల, న్యూస్‌టుడే: ద్విచక్రవాహన చోదకులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని కొరిశపాడు ఎస్సై సురేష్‌బాబు అన్నారు. కొరిశపాడు మండలం దైవాలరావూరులో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శిరస్త్రాణం ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దన్నారు. సైబర్ క్రైంపై అప్రమత్తతో వ్యవహరించాలన్నారు.

పశువుల దాణా పంపిణీ

కారంచేడు, న్యూస్‌టుడే : స్థానిక పశు వైద్యశాలలో శనివారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశు పోషకులకు 50శాతం సబ్సిడీతో దాణా పంపిణీ చేశారు. కుంకలమర్రు గ్రామంలో పశువైద్యశాల సిబ్బంది విప్పర్ల జాన్‌వెస్లీ ఆధ్వర్యంలో దాణా అందజేశారు.

నేడు మంత్రి పర్యటన

జె.పంగులూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ఉదయం 10 గంటలకు తూర్పు కొప్పెరపాడులో, 11 గంటలకు రామకూరులో పర్యటిస్తారని పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

దారికి అడ్డుగా రెయిలింగ్.. అన్నదాతల అవస్థలు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: పేరాల, చీరాల, విజయ్‌నగర్ కాలనీ, శాంతినగర్, ఈపూరుపాలెం, సావరపాలెం, బోయినవారిపాలెం రైతులకు పేరాల వాదలో ఆయకట్టు ఉంది. పొలానికి రాకపోకలు సాగించడానికి డ్రెయిన్ 1 పక్కనున్న మట్టి రహదారే శరణ్యం. ఇది కొంత కాలంగా చిల్లచెట్లతో మూసుకుపోయి వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. దీంతో రైతులు హైవే నుంచి కాలినడకన పొలాలకు వెళ్తున్నారు. తుపానుతో నష్టపోయిన రైతులు తిరిగి సాగుపై దృష్టి పెడుతున్న తరుణంలో రహదారికి అడ్డుగా శనివారం ఎన్‌హెచ్ అధికారులు రెయిలింగ్ అమర్చారు. అందరూ వినియోగించే దారి మూసేయడంతో సాగుదారులు అవస్థలు పడుతున్నారు. దీనిపై ఎన్‌హెచ్ 167ఏ ఏఈ నవాజ్ మాట్లాడుతూ..పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. విషయం తెలుసుకున్న డ్రైనేజీ డీఈఈ మల్లికార్జునరావు శనివారం చీరాల నీటి సంఘం అధ్యక్షుడు బెంజిమన్‌తో కలిసి పరిశీలించారు. డ్రెయిన్‌కు నాలుగు చోట్ల రైతులు వినియోగించే దారులు ఉన్నాయని, రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారి వరకు రెయిలింగ్ తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రహదారికి అడ్డుగా రెయిలింగ్

In The Court of the senior civil judge, Addanki
Ep No: 21/2023 OS No: 72/2018

Between: Parimi Yebu ... **DHR**
And
Parimi Pethuru and another ... **JDR**

JDR తాలుకు జప్తు కాబడిన ఆస్తిపై జారీ కాబడిన ఉత్తర్వుల ప్రకారం వేలం జరగవలసిన JDr తాలుకు స్థిరాస్తి వివరం

Bapatla Registration District - Addanki Sub Registration - Addanki Mandal - North Addanki and Addanki Municipality Survey No: 1034/1 - An RCC Building bearing Door No: 9-566 bounded by: **East:** House of Katuri Narasaiah etc, **South:** House of Parimi Yebu (DHR), **West:** Road Leeding to Sanjeeva Nagar, **North:** House of Parimi Hanumantha Rao.

DHR Value: **6,00,000/-**, SRO Value: **11,47,000/-**
Amin Value: **12,00,000/-**
వేలం వాయిదా: 09/12/2025
తదుపరి విచారణ వాయిదా: 16/12/2025

యం.సుభాష్‌బాబు, బి.ఎ, బి.యల్, అడ్వకేట్,
అద్దంకి - 523 201, సెల్: 98855 84603.

అభివృద్ధి పనులు ప్రారంభం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు మేజరు పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం ప్రారంభించారు. ఇస్లాంపేట మూడో వార్డులో రూ.4.20 లక్షల పంచాయతీ నిధులతో నిర్మించిన సీసీ కల్వర్టును తెదేపా మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు ప్రారంభించారు. దశాబ్దంగా మురుగు దిగువకు వెళ్లక ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులకు కల్వర్టు నిర్మాణంతో సమస్య పరిష్కారమైందని హనుమంతరావు అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కల్వర్టు ప్రారంభిస్తున్న హనుమంతరావు

నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి చేయండి

అమృతలూరు, న్యూస్‌టుడే: పది పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పరీక్షల విభాగం అధికారి శివకుమార్ అన్నారు. శనివారం ఆయన అమృతలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన గదులు, బల్లలు, కుర్చీలు, తాగునీటి సదుపాయాలు పరిశీలించారు. అనంతరం పదో తరగతికి బోధిస్తున్న ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ప్రధానోపాధ్యాయుడు నిరీక్షణరావు ఉన్నారు.

మాట్లాడుతున్న పరీక్షల అధికారి శివకుమార్

క్రైం కార్నర్

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

అద్దంకి, న్యూస్‌టుడే: బల్లికురవ మండలం కూకట్లపల్లికి చెందిన కోటిరెడ్డి ద్విచక్రవాహనంపై అద్దంకి నుంచి స్వగ్రామం వెళ్తున్నారు. ఈ క్రమంలోనే బస్టాండ్ సెంటర్ సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడటంతో ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రుడిని 108లో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

◆ అద్దంకి పట్టణంలోని కూకట్ల కన్వెన్షన్ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడిపోవడంతో చోదకుడికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108లో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన వ్యక్తి అద్దంకి పట్టణానికి చెందిన ఎస్కే అబ్దుల్ హమీద్‌గా గుర్తించారు.

అదుపుతప్పి రవాణా ఆటో బోల్తా

మేదరమెట్ల, న్యూస్‌టుడే: అదుపు తప్పి రవాణా ఆటో బోల్తాపడిన ఘటన కొరిశపాడు మండలం మేదరమెట్లలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాచలం నుంచి ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలు గ్రామానికి మొక్కలు తీసుకువెళ్తున్న రవాణా ఆటో మేదరమెట్ల సమీపంలోని జాతీయ రహదారిపై బోల్తాపడింది. ప్రమాదంలో వాహనంలోని మొక్కలు రోడ్డుకు అడ్డుగా పడిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న హైవే పోలీసులు రోడ్డుపై పడి ఉన్న మొక్కలను తొలగించి రవాణాకు అంతరాయం లేకుండా చేశారు. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు.

ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ

వేటపాలెం, న్యూస్‌టుడే: ఓరుగంటి రెడ్డి వీధిలో నివాసం ఉంటున్న విశ్రాంత ఉపాధ్యాయుడు చల్లా బాలసుబ్రహ్మణ్యం పదిరోజుల క్రితం ఇంటికి తాళం వేసి బెంగళూరు వెళ్లాడు. శుక్రవారం ఉదయం ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడంతో చుట్టుపక్కల వారు ఫోను ద్వారా సమాచారం అందించారు. హుటాహుటిన ఆయన వచ్చి ఇంటిలో ఉన్న రూ.5 వేల నుంచి రూ.10 వేల రూపాయల నగదుతో పాటు కుళాయి ట్యాపులు చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జనార్దన్ చెప్పారు.


శ్రద్ధాంజలి

అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి, ప్రేమానురాగాలు పంచి మాకు మంచి భవిష్యత్తును ప్రసాదించి, కుటుంబ ఉన్నతికి కృషిచేసిన మీ మరణం మాకు తీరనిలోటు.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ..

కీ.శే. కాంసాని సాంబశివరావు M.Sc.,
Retd. HOD, Chemistry Dept.
జననం: 30-10-1939 మరణం: 02-11-2025

భార్య: కాంసాని పుష్పావతి
తమ్ముడు: కాంసాని రత్నాకర్ రావు
మరదలు: కాంసాని దేవిమణి
కుమారుడు: కాంసాని వేంకటేశ్వరరావు (బాబు)
కోడలు: కాంసాని శ్రీలక్ష్మి
కుమార్తె: పాములపాటి శ్రీదేవి M.Sc.
అల్లుడు: పాములపాటి వేంకటేశ్వర్ (మున్నా) B.Tech., M.Tech., Ph.D., FIE., MIIChE., MISTE.

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది 16-11-2025 ఆదివారం, ప్లాట్ నెం. 105, R.L. గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్‌మెంట్, విజయవాడ క్లబ్ రోడ్, తాడేపల్లి నందు జరుగును.

(c) eenadu

ఈనాడు ప్రతిభ

https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో ఆహార పంటలే ముఖ్య పంటలు. వరి, గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలోనే దేశం ప్రధాన వాటాదారుగా ఉంది. వరితోపాటు సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పోషకాహార పంటల సాగులోనూ భారత్ మొదటి స్థానంలో ఉంది. ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడంతోపాటు ఎగుమతుల రూపంలో ఇతర దేశాల ఆకలినీ తీరుస్తోంది. భిన్న వాతావరణ పరిస్థితులు, ప్రాంతాల వారీగా వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న దేశంలో ముఖ్య ఆహార పంటలు, వాటి సాగు అనుకూలతలు, నేలల రకాలు, ఉత్పత్తి పరిమాణాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సంబంధిత పరిశోధనా కేంద్రాల గురించి తెలుసుకోవాలి.

ఆకలిని గెలిచి.. అన్నపూర్ణగా నిలిచి!

జనరల్ స్టడీస్ — ఇండియన్ జాగ్రఫీ

ఆహార పంటలు

దేశవ్యాప్తంగా మూడు పంటకాలాల్లో రెండు రకాల పంటలు పండుతాయి. అవి ఆహార పంటలు, వాణిజ్య/ఆహారేతర పంటలు. స్వాతంత్య్రానికి పూర్వం భారత్ ఆహారధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే స్థితి ఉండేది. స్వాతంత్య్రానంతరం ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, పంచవర్ష ప్రణాళికల కారణంగా ఆకలి బాధలను దాటుకుని ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. అన్నపూర్ణగా నిలిచింది. 1951లో దేశ జనాభా 36 కోట్లు, సాగు యోగ్య భూమి 13 కోట్ల హెక్టార్లు ఉండగా, నేడు (2025 నాటికి) 146 కోట్ల జనాభా, సాగు యోగ్య భూమి సుమారు 11 కోట్ల హెక్టార్లుగా ఉంది. పారిశ్రామిక అవసరాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాల కోసం వ్యవసాయ భూములు తగ్గుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లు ఉన్నాయి. అందుకు అనుగుణంగా వివిధ రకాల ఆహార పంటలను పండిస్తున్నారు. ప్రధాన ఆహారపు పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న. వీటితో పాటు సిరిధాన్యాలుగా వ్యవహరించే జొన్న, రాగి, సజ్జ, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు పండిస్తున్నారు. సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు/ పోషక ధాన్యాలనీ అంటారు.

వరి

వరి పంట సమృద్ధిగా, విశేషంగా పండాలంటే అనువైన శీతోష్ణస్థితి చాలా అవసరం. ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాలువలు మొదలైన నీటిపారుదల పద్ధతులు, వసతులు కల్పిస్తే వరి బాగా పండుతుంది. దేశంలో అధిక శాతం జనాభా ఆహారపంట వరి. దేశవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో పండిస్తారు. వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. పంట కాలం 120 రోజులు. వర్షపాతం 150 - 200 సెం.మీ.లు, ఉష్ణోగ్రత సగటున 25 డిగ్రీలు అవసరం. రేగడి, ఒండ్రు, ఇసుక పొర నేలలు అనుకూలం.

* వరి ఉత్పత్తిలో భారత్ గతంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉండేది. ప్రస్తుతం (2024-25) 150 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మొదటి స్థానంలోకి వచ్చింది. అదే సమయంలో చైనాలో 145.28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

జొన్న

దీన్ని వర్షాధార పంటగా చెప్పొచ్చు. వర్షపాతం 50 సెం.మీ.ల కన్నా తక్కువగా ఉన్న ప్రాంతాలు అనుకూలం, సగటు ఉష్ణోగ్రత 25-35 డిగ్రీలు కావాలి. దక్షిణ పీఠభూమిలోని ప్రజల ప్రధాన ఆహార పంట. జొన్న ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. పంటకాలం నాలుగున్నర నెలలు.

సజ్జ

వర్షపాతం తక్కువ ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తారు. 30-50 సెం.మీ.ల కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా సరిపోతుంది. ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు తట్టుకుంటుంది. సజ్జ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నిస్సార, తేలికపాటి, నల్లరేగడి నేలలు, మెట్ట ప్రాంతాల్లోని ఎర్రనేలలు ఈ పంటకు అనుకూలం. ఇది ఖరీఫ్ పంట, పంట కాలం నాలుగున్నర నెలలు.

రాగులు

వీటిలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రనేలలు, తేలిక రకం నల్లనేలలు, ఇసుక నేలల్లో పండిస్తారు. నీటిపారుదల ఉన్న మాగాణి నేలల్లోనూ పండిస్తారు. 2024-25కి 180 లక్షల టన్నుల ఉత్పత్తితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రాగులు పండిస్తారు. ఇది ఖరీఫ్ పంట. పంట కాలం మూడున్నర నెలలు.

బార్లీ

ఎక్కువగా ఉత్తర భారతంలో, ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో పండుతుంది. గోధుమ కన్నా తక్కువ నీటివసతులున్న ప్రాంతాల్లో పండిస్తారు. వర్షపాతం 50-70 సెం.మీ., ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల వరకు అవసరం. ఇది భారతదేశ శీతాకాల పంట (రబీ). తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఈ పంటకు అనుకూలం. పంట కాలం ఐదు నెలలు.

ఓట్స్

ఈ పంటకు వర్షపాతం 80-100 సెం.మీ. వరకు, ఉష్ణోగ్రత 15-25 డిగ్రీల వరకు అవసరం. సాగుకు సారవంతమైన నేలలు కావాలి, ఉష్ణ ప్రాంతాలు అనుకూలం.

గోధుమ

ఇది సమశీతోష్ణ ప్రాంతపు పంట. రబీలో ఉత్తర భారతదేశ ప్రధాన పంట. సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీలు, వర్షపాతం 50-75 సెం.మీ. అవసరం. పంటకాలం ఐదు నెలలు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ 2024-25కి రెండో స్థానం(117.5 మి.మెట్రిక్ టన్నులు)లో ఉండగా, చైనా మొదటి స్థానం (140 మి.మెట్రిక్ టన్నులు)లో ఉంది.

మొక్కజొన్న

ఇది పేదల ఆహార పంట. ప్రధానంగా ఖరీఫ్‌లో సాగవుతుంది. పంట కాలం నాలుగు నెలలు. వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 18-27 డిగ్రీల వరకు అవసరం. ఇసుక రేగడి నేలలు అనుకూలం. నేల ఎంత మెత్తగా ఉంటే పంట దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. 2024-25లో దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 423 లక్షల మెట్రిక్ టన్నులు.

కొర్రలు

ఇవి జొన్నల మాదిరిగా ఉండి, గింజలు చిన్న పరిమాణంలో ఉంటాయి. వర్షాలతో సాగు ప్రారంభిస్తారు. జొన్నలకన్నా తక్కువ వర్షపాతం సరిపోతుంది. 2024లో ప్రపంచ కొర్రల ఉత్పత్తిలో 15 మిలియన్ టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది (నైజీరియా, చైనాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి).

ముఖ్యాంశాలు

* ప్రస్తుతం దేశంలో సాగులో ఉన్న భూమి - 11 కోట్ల హెక్టార్లు. * సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు, పోషక ధాన్యాలు అని కూడా అంటారు. * ప్రపంచ వరి ఉత్పత్తిలో భారత్ స్థానం - ప్రథమ స్థానం. * ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ స్థానం - ద్వితీయ స్థానం. * పేదల ఆహార పంట - మొక్కజొన్న. * జొన్న ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ స్థానం - 5వ స్థానం. * ప్రపంచ సజ్జల ఉత్పత్తిలో భారత్ స్థానం - మొదటి స్థానం. * రాగులు ఎక్కువగా పండించే రాష్ట్రం - కర్ణాటక. * బార్లీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం - ఉత్తరప్రదేశ్. * కేంద్ర వరి పరిశోధనా కేంద్రం ఉన్న ప్రాంతం - కటక్ (ఒడిశా). * హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో ఉన్న పరిశోధనా కేంద్రం గోధుమ, బార్లీలకు సంబంధించింది. * అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023.



రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

కరెంట్ అఫైర్స్

■ అంతర్జాతీయ టీ-20 క్రికెట్ పోటీల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (64 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు.) జ: అర్ష్‌దీప్ సింగ్

■ అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? జ: సెప్టెంబరు 18 (ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది 'ఎచీవింగ్ ఈక్వల్ పే ఫర్ వర్క్ ఆఫ్ ఈక్వల్ వాల్యూ టూ ఎన్స్యూర్ ఉమెన్స్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్, సోషల్ జస్టిస్, అండ్ ఓవరాల్ ఎకనామిక్ గ్రోత్' అనేది 2025 థీమ్.)

మాదిరి ప్రశ్నలు

■ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రాప్యతను పెంచడం, భారతదేశ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా వ్యవహరించడానికి ఇటీవల ఏ సంస్థకు ఆర్‌బీఐ తుది అనుమతిని ఇచ్చింది? జ: ఫోన్ పే

■ నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన ఏ హిందీ చిత్రం 2026 ఆస్కార్ అవార్డులకు ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారత్ తరఫున అధికారిక ఎంట్రీగా ఎంపికైంది? జ: 'హోమ్ బౌండ్'

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ ఉద్యోగాలు (103)
చివరి తేదీ: 17 నవంబరు, 2025

☛ ఎన్ఈఈపీసీఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
చివరితేదీ: 17 నవంబరు, 2025

క్యాంపస్ కొలువు సాధనకో వ్యూహం! — జాబ్ స్కిల్స్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు వందలు, వేలల్లో విద్యార్థులు హాజరవుతుంటే ఎంపికయ్యేవారు మాత్రం పదుల సంఖ్యలోనే ఉంటున్నారు. ఆ కొద్దిమంది విజేతల్లో ఒకరుగా నిలవాలంటే ముందుగా సొంత బలాలు బలహీనతలను తెలుసుకోవాలి. అందుబాటులో ఉన్న అవకాశాలను అంచనా వేసుకోవాలి. దాంతోపాటు ఉద్యోగానికి తామే తగిన అభ్యర్థి అని ఇంటర్వ్యూ చేసే సంస్థకు నిరూపించుకోవాలి. దాని కోసం మంచి వ్యూహాన్ని అనుసరించాలి. గతంలో ఎంపికైనవారి అనుభవాలను సేకరించుకోవాలి. వాటి ఆధారంగా తమ నైపుణ్యాలకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అలాంటి స్కిల్స్‌ను పెంపొందించుకునే విధానాలనూ తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (16 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల: స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయటం చట్టరీత్యా నేరమని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షల నిషేధిత చట్టం అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్లో శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భస్త శిశుమరణాలను వైద్యాధికారులు అరికట్టాలని ఆదేశించారు. సమాజంలో స్త్రీ పురుషుల నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇప్పటివరకు ప్రతి వెయ్యి మంది బాలురు జన్మిస్తే బాలికలు 981 మంది మాత్రమే పుడుతున్నారని తెలిపారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్ట విరుద్ధ పరీక్షలు చేయకుండా డెకాయ్ అపరేషన్లు నిర్వహించాలన్నారు. ఎంటీఆర్ కిట్స్ నిర్వహణపై ఔషధ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. ఆసుపత్రుల్లో బయో మెడికల్ వ్యర్థాలు సురక్షితంగా తొలగించేలా పర్యవేక్షణ అధికారులను నియమించాలని సూచించారు. గుంటూరు వైద్య కళాశాల నుంచి జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న డా. డేవిడ్సన్ సౌందరరాజ్ సొలమన్‌ను కలెక్టర్ సత్కరించారు. డీఎంహెచ్‌వో విజయమ్మ, డీఐవో రత్న మన్మోహన్, డీసీహెచ్ఎస్ పద్మావతి, సమన్వయకర్త ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్ద పీట: ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా చేపట్టాలన్నారు. పబ్లిక్ ప్రాంతాలు, ఆలయాలు, చర్చిలు, మసీదులు, తాగునీటి చెరువులు, మార్కెట్లు, సామాజిక మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. 81 సచివాలయాల భవనాలు పూర్తి కాకపోవటంపై ప్రశ్నించారు. త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

సమగ్రంగా బీసీ కులగణన చేయించాలి

మాట్లాడుతున్న కేసన శంకరరావు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: దామాషా ప్రకారం బీసీలకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన జరిపించాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. రేపల్లె శారద ఐటీఐ కళాశాలలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. బీసీ జన గణన, వర్గీకరణ చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడవడమేనన్నారు. 139 బీసీ కులాల్లో ఎవరు ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా ఎవరికి ఎంత రిజర్వేషన్లు అమలు జరుపుతారని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు మరో అడ్డంకిగా ఉన్న 50 శాతం సుప్రీం కోర్టు పరిమితిని అధిగమించేలా పార్లమెంటులో మరో చట్టం చేయాలని కోరారు. బీసీ కులాల్లోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరగాలంటే విద్య, ఉద్యోగాల్లో ఏవిధంగా ఏబీసీడీ వర్గీకరణ జరిగిందో అలాగే స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు వర్గీకరించి అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు ఆరు నెలల్లో ముగుస్తున్న దృష్ట్యా మొత్తం ప్రక్రియ 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బీసీ నేతలు నాగమల్లేశ్వరరావు, యానాదిరావు, రామకృష్ణ, స్వాములు, సుబ్బారావు ఉన్నారు.

విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు కృషి

ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న డీఈవో పురుషోత్తం

కర్లపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం సూచించారు. కర్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు కేపీ స్కూల్, ఎంపీ రాజుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలను శనివారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఎంఈవో టీయూ మనోరంజని, ప్రధానోపాధ్యాయిని విజయశ్రీ పాల్గొన్నారు.

స్వచ్ఛతతో ప్రగతి

ప్రదర్శనలో ఎమ్మెల్యే నరేంద్రవర్మ, డీఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా తదితరులు

బాపట్ల: స్వచ్ఛత ప్రగతికి చిహ్నమని ఎమ్మెల్యే నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత అధికారులతో కలిసి ప్రదర్శన నిర్వహించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో పెద్దఎత్తున మొక్కలు నాటాలన్నారు. బాపట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు.

ప్రణాళికతో సమయం సద్వినియోగం

బాపట్ల, న్యూస్‌టుడే: రోజువారీ ప్రిపరేషన్ ప్లానింగ్, సమయ నిర్వహణ, ఫోకస్ టెక్నిక్స్‌పై కలెక్టర్ వినోద్‌కుమార్ జూమ్ సమావేశం ద్వారా ప్రసంగించారు. అధికారులు, ఉద్యోగులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, విద్యార్థులు కలెక్టర్ చెప్పిన విషయాలను ఆసక్తిగా విన్నారు. ప్రత్యేక అంశాలపై దృష్టి సారించటం, సమయపాలన, సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రాధాన్యతా అంశాల వారీగా వినియోగంపై కీలక ప్రసంగం చేశారు.

గంజాయి విక్రయం.. ఆరుగురి అరెస్టు

నిందితులతో సీఐ శేషగిరిరావు, ఎస్సై జనార్దన్

చీరాల అర్బన్: గంజాయి విక్రయిస్తున్న కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1250 గ్రాముల గంజాయి, రూ.1000 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎం.శేషగిరిరావు వెల్లడించారు. వేటపాలెం మండలం జబ్బార్ కాలనీలో ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రభాకర్ జెన ఉంటున్నాడు. ఇతడు తరచుగా అక్కడ నుంచి కూలీలను తీసుకొచ్చి ఇక్కడ పనిలో పెడుతుంటాడు. ఈ క్రమంలో ఆ ప్రాంతానికి చెందిన తన స్నేహితుడైన అనిల్ గౌడ వద్ద గంజాయిని ఇక్కడకు తీసుకొచ్చి విక్రయిస్తున్నాడనే సమాచారంతో ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు నిఘా పెట్టారు. ఎస్సై జనార్దన్ తన సిబ్బందితో జబ్బార్ కాలనీ శివారులో ఉన్న సామాజిక అటవీ ప్రాంతంలో దాడి చేయగా గంజాయి విక్రయిస్తున్న జెన, కొనుగోలు చేస్తున్న షేక్ ఇమ్రాన్ బాషా, కఠారి వెంకటేశ్వర్లు, నారాయణ సాహూ, బత్తుల ఉదయ్ కిరణ్, ఆవుల వెంకన్నలను అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు. ఈకేసులో సమాచారం సేకరించి నిందితులను అరెస్ట్ చేసిన సీఐ, ఎస్సైతో పాటు సిబ్బంది జాజీత్, శ్రీను, బలరామయ్య, శ్రీనివాసరెడ్డిలను ఎస్పీ అభినందించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

Public Notice

మా క్లైయింట్ అయిన షేక్ హసన్ అలి తండ్రి యూసుఫ్, నివాసం వలపర్ల (గ్రా), మార్టూరు (మం), బాపట్ల (జిల్లా) వారి నుండి సమాచారం పొంది తెలియజేయునది ఏమనగా...

మా క్లైయింట్‌కు, షేక్ సద్దాం హుస్సేన్ వయసు 25 సం॥లు గల కుమారుడు ఉన్నాడు. సదరు సద్దాము హుస్సేన్ తన తండ్రి మరియు మా యొక్క క్లైయింట్ అయిన షేక్ హసన్ అలి మాట వినకుండా, ఇంటి పట్టున వుండకుండా ఎక్కడెక్కడో తిరుగుతూ అనేక చోట్ల, అనేక మంది వద్ద బాకీలు చేసినాడు. సదరు బాకీదారులు, మా క్లైయింట్ వద్దకు వచ్చి వాళ్ళ పలుకుబడి ఉపయోగించి, వివిధ అధికారుల వద్దకు, మా క్లైయింట్‌ను రప్పించి, మా క్లైయింట్‌కు ఎటువంటి సంబంధము లేకపోయినప్పటికినీ మా క్లైయింట్ మీద వత్తిడి తెచ్చి, భయ పెట్టించి, మా క్లైయింట్ వద్ద నుండి పైకము వసూలు చేసియున్నారు. ఆవిధముగా మా క్లైయింట్ ఆర్థికముగా చితికి పోయివున్నారు. ఇక నుండి మా క్లైయింట్ కుమార్డు అయిన సద్దాము హుస్సేన్ చేసిన బాకీలతో గానీ, అతని ఆర్థిక వ్యవహారాలతో గాని మా క్లైయింట్‌కు ఎటువంటి సంబంధము లేదు. సదరు విషయము మీద పోలీసు సూపరింటెండెంట్ బాపట్ల గారికి ది. 03-11-2025వ తేదీన అర్జీ నెం. బి.పి.టి. 202511035488 దాఖలు చేసియున్నారు. దానికి యస్.పి. గారు సానుకూలముగా స్పందించియున్నారు. మా క్లైయింట్ కుమార్డు చేసిన ఆర్థిక వ్యవహారాల గురించి మా క్లైయింట్‌పై ఎవరైనా ఎలాంటి వత్తిడి తీసుకొచ్చిన, భయ పెట్టించినా, వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకొనసబడునని, అందులకు అయ్యే పరిణామాలకు వారే బాధ్యత వహించవలసి వుంటుంది అని, ఇందుమూలముగా తెలియచేయడమైనది.

సయ్యద్ సనావుల్లా, Ph: 93905 11055,
సాప ఆదినారాయణ, కల్లి మస్తాన్‌రెడ్డి,
న్యాయవాదులు, చిలకలూరిపేట.

పళ్ళ సెట్టు వదులుగా ఉండటం,
పళ్ళు లేకపోవటంతో విసుగు చెందుతున్నారా??

వారం రోజుల్లో డెంటల్ ఇంప్లాంట్స్‌తో
శాశ్వత దంతాలు అమర్చబడును.

డా॥ రంజిత్ కుమార్ పెరవలి
MDS; ORAL & Maxillofacial surgeon
Fellow of International Congress of oral Implantology
Masters & Teacher In International Implant foundation

కాన్ఫిడెంట్జ్
డెంటల్ & ఇంప్లాంట్స్ సెంటర్
విద్యానగర్ మెయిన్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు.
095422 76777

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

కారులో ప్రయాణిస్తూ వ్యక్తి అనుమానాస్పద మృతి

సురేష్‌బాబు (పాత చిత్రం)

యడ్లపాడు: వ్యాపార భాగస్వాములతో కలిసి కారులో వెళుతున్న వ్యక్తి పురుగుమందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు... బాపట్ల జిల్లా చినగంజాం మండలం గోసనపూడికి చెందిన పోద స్వాతి, సురేష్‌బాబు (45) దంపతులు కర్ణాటకలో పదేళ్లుగా ఎరువుల వ్యాపారం చేస్తున్నారు. సురేష్‌బాబు తల్లి లక్ష్మీ గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో ఈమె బాగోగులు చూడటానికి నెల నుంచి అతను అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో తమ వ్యాపార సహచరులు సతీష్, గోవిందరెడ్డి మరో వ్యక్తి గిరీష్‌తో కలిసి ఈనెల 12న కారులో గుంటూరు నుంచి ఇంకొల్లు వెళుతూ సురేష్‌బాబు బోయపాలెం వద్ద అకస్మాత్తుగా పురుగు మందు తాగాడు. వెంటనే అతన్ని సహచరులు కేఎంసీ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. చికిత్స పొందుతూ అతను 13న మృతి చెందాడు. వ్యాపార సంబంధ ఆర్థిక వివాదాల కారణంగా కారులో ప్రయాణించిన వారు తన భర్తకు బలవంతంగా విషమిచ్చి ఉండొచ్చని మృతుడి భార్య స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరామకృష్ణ శనివారం తెలిపారు.

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

ఇ టి నెం. 56,60/2025-2026, తేదీ. 14-11-2025

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకుగాను "ఇ" ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫార్మ్ ద్వారా షార్ట్ టెండర్ పద్ధతిన రిజిస్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్ ఇ.టి.నెం 56,60/2025-2026

మొత్తం పనుల సంఖ్య	: 04
అంచనా మొత్తం	: 1,79,85,000./-
పనుల వివరములు	: రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండర్ బిడ్ కనపడు తేదీ	: 15.11.2025
టెండర్ బిడ్‌లను వేయుటకు ఆఖరు తేదీ	: 24.11.2025
టెండరు బిడ్‌లను తెరచు తేదీ	: 24.11.2025

Sd/- Superintending Engineer (FAC)
Guntur Municipal Corporation

కళలన్నీ ఒక్కటై... చూడముచ్చటై

శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వేదికగా మూడురోజులుగా జరుగుతున్న 'నృత్యవాహిని' అంతర్జాతీయ కల్చరల్ ఎక్స్ఛేంజ్ డ్యాన్స్ ఫెస్టివల్ ముగిసింది. శనివారం రాత్రి వర్సిటీ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ దేశాల, రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు వారి ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. - న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ)

గుజరాత్ కళాకారుల నృత్య ప్రదర్శన

సాంస్కృతిక వేదిక.. నృత్య వేడుక

'నృత్యవాహిని' పేరుతో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో 3 రోజుల పాటు నిర్వహిస్తున్న కల్చరల్ డ్యాన్స్ ఎక్స్ఛేంజ్ ఫెస్టివల్ విద్యార్థుల్లో ఉత్సాహం నింపుతోంది. విభిన్న దేశాల, రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించడం.. ప్రాముఖ్యతను వివరించడం.. నృత్యంలో శిక్షణ ఇస్తూ భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్నారు. ఈ సందర్భంగా వారి అనుభవాలను 'న్యూస్‌టుడే'తో ఇలా పంచుకున్నారు. - న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ)

తప్పనిసరిగా నేర్చుకోవాల్సిందే

థాయ్‌లాండ్‌లో పాఠశాల స్థాయి నుంచే సంప్రదాయ కళలు నేర్చుకోవాలి. మా దేశంలో హిందూ పౌరాణిక కథలను ఎక్కువగా ఇష్టపడతారు. ఖోన్, లఖోన్, ఫోన్, రామ్‌థాయ్, రామ్‌థెపి నృత్యాలను ప్రదర్శిస్తారు. ఖోన్ నృత్యాన్ని ఎక్కువగా ఆదరిస్తారు. నృత్యకళలు కేవలం వినోదం కోసమే కాదు... అవి మా దేశం సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శిస్తాయి. భారతదేశంలో నాకు కూచిపూడి, భరతనాట్యం ఇష్టం. మహిళా వర్సిటీలో మూడురోజులపాటు జరిగే ఈ వర్క్‌షాప్‌లో ఈ కళలపై శిక్షణ తీసుకుంటా.
– క్రైలాస్‌చిట్కుల్, థాయ్‌లాండ్

మంచి అవకాశం..

వర్సిటీలో నిర్వహించే ఈ కల్చరల్ ఫెస్టివల్ ద్వారా వివిధ దేశాల సంస్కృతి, సంప్రదాయ కళలను తెలుసుకునేందుకు మంచి అవకాశం వచ్చింది. ఇప్పటివరకు ఇలాంటి నృత్యాలను ప్రత్యక్షంగా చూడలేదు. శ్రీలంక కాండియన్ నృత్యం గురించి ఆ దేశ నృత్యకారులు చాలా చక్కగా వివరించారు. నేను మహిళా వర్సిటీలో ఎంబీఏ చేస్తూనే నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు చేస్తున్నా.
– నీలవేణి, మహిళా వర్సిటీ

గర్బా నృత్యం గురించి వివరిస్తాం..

గర్బా అనేది దుర్గాదేవికి అంకితమైన భక్తి నృత్యం. మహిషాసురమర్దిని రూపంలో అమ్మవారు రాక్షసుడిని వధించిన సందర్భంగా నవరాత్రి ఉత్సవాల సమయంలో మేము ఈ నృత్యాన్ని రాత్రంతా ప్రదర్శిస్తాం. మహిళా వర్సిటీలో నిర్వహిస్తున్న ఈ ఫెస్ట్‌లో పాల్గొనడం ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నా. వివిధ దేశాల సంస్కృతి, సంప్రదాయ నృత్యాలు, వాటి ప్రాముఖ్యతను తెలుసుకునే వీలు కలిగింది. – ప్రణాళి దత్తాత్రేయపాండే, మహారాష్ట్ర

వారసత్వానికి ప్రతీక 'కాండియన్'

సంప్రదాయ నృత్యాలు మా దేశపు సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తాయి. ముఖ్యంగా కాండియన్, కంట్రి, సబరగముచా వంటి నృత్య రూపాలు శతాబ్దాలుగా శ్రీలంక ప్రజల జీవితంలో భాగమయ్యాయి. వివాహాలు, పండగలు, దేవాలయ ఉత్సవాల్లో ప్రదర్శిస్తారు. యువ కళాకారులను ప్రోత్సహించేందుకు మా దేశంలో శిక్షణా కేంద్రాలు, ప్రాంతీయ నృత్య పాఠశాలలు ఉన్నాయి. విదేశీ ప్రదర్శనలకు అవకాశం ఇస్తారు. నృత్య శిక్షణ తీసుకునే సమయంలో ఉపకార వేతనాలు ఇస్తారు. – కవీష, శ్రీలంక

గ్యాస్ సరఫరా ఎలా జరుగుతోంది..?

ఐవీఆర్ఎస్‌తో అభిప్రాయ సేకరణ

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల ఇళ్లకు గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించింది. సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులు, లోపాలు తెలుసుకోవడానికి ఐవీఆర్ఎస్ ద్వారా వినియోగదారులకు నేరుగా ఫోన్ చేసి అభిప్రాయాలు తెలుసుకుంటోంది.

● గత నెలలో నిర్వహించిన సర్వే ప్రకారం సిలిండర్ సరఫరా సేవలపై వినియోగదారులు చాలా అసంతృప్తితో ఉన్నట్లు తేలింది. ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారని పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. సర్వేపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్‌గౌర్ అధికారులు, గ్యాస్ కంపెనీల ప్రతినిధులు, ఏజెన్సీల నిర్వాహకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజల సంతృప్తి శాతాన్ని పెంచకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అడిగిన కీలక ప్రశ్నలివే..

■ సిలిండర్ల సరఫరాలో డెలివరీ బాయ్స్ అధిక నగదు వసూలు చేస్తున్నారా..? వారి ప్రవర్తన ఎలా ఉంది..? అనే అంశాలపై సర్వే నిర్వహించారు.

■ బాయ్స్ ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారని 70 శాతం మంది ఫిర్యాదు చేశారు.

■ వారి వ్యవహారశైలి, ప్రవర్తన ఫర్వాలేదని 75 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు.

■ అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేదని ఫిర్యాదులందాయి.

■ సంతృప్తి శాతం తక్కువ ఉన్న ప్రాంతాలపై నిఘా పెడతామని డీఎస్‌వో శంకరన్ తెలిపారు.

పెట్టుబడుల సంబరం.. ఉపాధికి అంబరం

విశాఖ సదస్సులో శ్రీసిటీకి అగ్రస్థానం



పరిశ్రమల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

శ్రీసిటీ (వరదయ్యపాళెం), కుప్పం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాక నుంచీ ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిశ్రమలకు వేదికగా మారింది. ఇప్పటికే పలు కీలక పరిశ్రమలు తమ ఉత్పత్తులను ప్రారంభించగా.. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న భాగస్వామ్య సదస్సులో శ్రీసిటీకి అగ్రస్థానం లభించింది. శనివారం ఒక్కరోజే ఐదు పరిశ్రమలను ప్రారంభించగా.. 12 కొత్త కంపెనీలతో ఒప్పందాలు(ఎంవోయూ) కుదిరాయి. పరిశ్రమల స్థాపనకు గమ్యస్థానంగా శ్రీసిటీ నిలుస్తోంది. కొత్త పరిశ్రమలు, ఒప్పందాలతో 1.1 లక్షల ఉద్యోగాల సృష్టికి అవకాశాలు లభించాయి. శ్రీసిటీని దేశంలోనే ఉత్తమ పారిశ్రామిక నగరంగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు.

● 8 వేల ఎకరాల విస్తీర్ణంలో అతిపెద్ద ఏకీకృత వ్యాపార నగరంగా శ్రీసిటీ దాదాపు రూ.45 వేల కోట్ల పెట్టుబడులతో 31 దేశాలకు చెందిన 240 ప్రముఖ ప్రపంచ ప్రసిద్ధి పరిశ్రమలకు నిలయమైంది. 52 శాతం మహిళలకు ఉపాధి కల్పించడం ద్వారా స్త్రీ సిటీగా పేరు దక్కించుకుంది. శ్రీసిటీలో 50 దేశాలకు చెందిన 500 కంపెనీలతో 1.50 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా వృద్ధి చేసేందుకు కృషి చేయాలని శ్రీసిటీ ఎండీ డా. రవీంద్రసన్నారెడ్డికి లక్ష్యాన్ని నిర్దేశించారు.

పాగురుపల్లె @ పరిశ్రమల ఖిల్లా..!

కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలం పాగురుపల్లె పరిసర ప్రాంతం పారిశ్రామిక ప్రగతికి వేదిక కానుంది. రూ. వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సీఎం ఆశయానికి అనుగుణంగా పరిశ్రమలు సాకారమైతే.. ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయి.

అవకాశాలు ఇలా..

ప్రత్యక్షంగా:	4,350 మందికి
పరోక్షంగా:	9,150 మందికి

ఏర్పాటు కానున్నవి..

శ్రీజ డెయిరీ: పాల ఉత్పత్తులు, క్యాటిల్ ప్లాంట్ల ఏర్పాటు
ఏస్ ఇంటర్నేషనల్: ఫుడ్, డెయిరీ
ఎస్‌వీఎఫ్ సోయా పరిశ్రమ: ఆయిల్ ప్రాసెసింగ్
కేటాయించినది: 140 ఎకరాలు
పెట్టుబడులు: రూ.1,130 కోట్లు

అనువైన ప్రాంతం కావడంతో..

● కుప్పం నుంచి పాగురుపల్లె పారిశ్రామికవాడ భూములను ఆనుకొని కర్ణాటక పరిధి కేజీఎఫ్‌కు అంతరాష్ట్ర డబుల్ రోడ్డు వసతి.
● కర్ణాటకలోని మారికుప్పం రైల్వేస్టేషన్ నుంచి పాగురుపల్లె, ద్రవిడ వర్సిటీ మీదుగా కుప్పం వరకు నూతన రైలు మార్గం నిర్మాణం జరుగుతోంది.
● పరిశ్రమల స్థాపనకు అనువైన భూములు ఉండటం.
● కేజీఎఫ్ సమీపంలోని చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే నుంచి పాగురుపల్లె మీదుగా తమిళనాడులోని హొసూరుకు నూతన హైవే నిర్మాణం ప్రభుత్వ పరిశీలనలో ఉండటం.

ఆర్టీసీలో అధునాతన ఆసుపత్రి

బస్టాండులో ఇటీవల ప్రారంభించిన వైద్యశాల

చిత్తూరు (కొంగారెడ్డిపల్లి), న్యూస్‌టుడే: రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు.. విశ్రాంత ఉద్యోగులు.. వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించడానికి చిత్తూరు ఆర్టీసీ బస్టాండులో నూతన ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చారు. గతంలో రామ్‌నగర్ కాలనీలోని పాత భవనంలో ఈ వైద్యశాల ఉండేది. రూ.54 లక్షలు వెచ్చించి కొత్త భవనాన్ని నిర్మించి అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావులు ప్రారంభించారు.

● ఈ ఆసుపత్రి ద్వారా చిత్తూరు డిపో 1, 2, పలమనేరు, పుంగనూరు, కుప్పం, అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె డిపో 1, 2, పీలేరు డిపోలోని వారికి ఇది అందుబాటులోకి ఉంటుంది. సుమారు 15 వేల మందికి ప్రయోజనం చేకూరుతుంది.

అత్యాధునిక సేవలు

ఆధునిక లేబొరేటరీ, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో సేవలను అందించనున్నారు. ఇప్పటికే రోజుకు కనీసం వంద మందికి వైద్య పరీక్షలు చేస్తున్నారు.

అన్ని రకాల పరీక్షలు

అన్ని రకాల రక్త, మూత్ర పరీక్షలు, మధుమేహం, ఇతరాత్ర వైద్య పరీక్షలు చేస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.1.70 లక్షలు విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

వాహనం కదిలితే టోలు తీస్తారు

టోల్‌గేట్ల పద్మవ్యూహంలో వి.కోట

దానమయ్యగారిపల్లె టోల్ గేటు

వి.కోట, న్యూస్‌టుడే: అత్యంత సమీపంలో నాలుగు జాతీయ రహదారులు ఉన్నాయని రాకపోకలకు ఇబ్బంది ఉండదని సంతోషించాలో.. వాటి టోల్ బాదుడుకు చింతించాలో చిత్తూరు జిల్లా వి.కోట మండలవాసులకు అర్థం కావడం లేదు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఈ మండలం టోల్‌గేట్ల పద్మవ్యూహంలో చిక్కుకుంది. ఇక్కడ ఒకటి కాదు రెండు కాదు నలుదిక్కులా నాలుగు టోల్‌ప్లాజాలు ప్రజల టోలు తీస్తున్నాయి. తమ వాహనాలను బయటికి తియ్యాలంటేనే స్థానికులు బెంబేలెత్తుతున్నారు. దానమయ్యగారిపల్లె టోల్‌ప్లాజాలో మాత్రమే వి.కోట మండలానికి చెందిన వారికి పాసులు ఇస్తున్నారు. మిగతా చోట స్థానికేతరులు అనే ఆంక్షలు చూపి పాసులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

స్థానికేతరులంటూ పాస్‌లకు ఆంక్షలు

వి.కోట మండలవాసులు ఇంటి నుంచి బయటకు కారు తీయాలంటే ఇంధనంతో పాటు ఫాస్టాగ్‌లను కూడా నింపుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. టోల్‌పాస్‌లు తీసుకుందామంటే నాలుగు తీసుకోవాల్సిన పరిస్థితి. ఇందులో రెండు టోల్‌ప్లాజాలు కర్ణాటక రాష్ట్రంలో ఉండటంతో స్థానికేతరులని ఆంక్షలు పెడుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

దానమయ్యగారిపల్లె: వి.కోటకు ఐదు కి.మీ దూరంలో పలమనేరు-కుప్పం జాతీయ రహదారిలో ఈ టోల్‌ప్లాజా ఉంది. ఇక్కడ కారుకు రూ.45 వసూలు చేస్తున్నారు.

రామనాథపురం: నూతనంగా ఏర్పాటు చేసిన ఈ టోల్ ప్లాజా మంగళూరు-విల్లుపురం జాతీయ రహదారిపై వి.కోటకు 10 కి.మీ. దూరంలో ఉంది. కారుకు ఇక్కడ రూ.75 టోలు వసూలు చేస్తున్నారు.

ములబాగళ్: ఇది చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో వి.కోటకు 23 కి.మీ. దూరంలో ఉంది. ఇక్కడ కారుకు రూ.90 వసూలు చేస్తున్నారు.

సుందరపాళ్యం: నూతనంగా ఏర్పాటు చేసిన ఈ టోల్‌ప్లాజా చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ మార్గంలో వి.కోటకు 5 కి.మీ. దూరంలో ఉంది. ఇక్కడ రూ.180 కారుకు వసూలు చేస్తున్నారు. సాధారణంగా ప్రతి టోల్‌గేటులో 24 గంటల్లోపు తిరిగి వస్తే సగం టోలు ఛార్జీ ఉంటుంది. ఇక్కడ మాత్రం ఎప్పుడు వెళ్లినా.. వచ్చినా ఒకే ఛార్జీ వసూలు చేయడం గమనార్హం.

గ్రేటర్‌లోకి మరో 10 పంచాయతీలు

తిరుపతి(నగరపాలిక): గ్రేటర్ తిరుపతి పరిధిలో మరో పది గ్రామ పంచాయతీలను విలీనం చేయనున్నారు. ఈ నెల 18న నగరపాలక సంస్థ అధికారులు అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనలు ఆమోదించనున్నారు. అక్టోబర్ 24న తిరుపతి నగర పాలక సంస్థలో 63 గ్రామాలను విలీనం చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. గ్రేటర్ తిరుపతికి అతి చేరువలో ఉన్న గ్రామాల ప్రజలు, రాజకీయ నాయకుల నుంచి వచ్చిన వినతులు దృష్టిలో ఉంచుకొని విలీన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కొత్తగా విలీనమయ్యేవి..

తిరుపతి గ్రామీణ: బ్రాహ్మణపట్టు, కుంట్రపాకం, గాంధీపురం, పెరుమాళ్ళపల్లి, పుదిపట్ల
చంద్రగిరి: రాయలపురం, బుచ్చినాయుడు పల్లె, పిచ్చినాయుడు పల్లె
రేణిగుంట: అత్తూరు
రామచంద్రాపురం: సి.రామాపురం

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

1,423 ఎకరాల్లో పట్టు సాగు విస్తరణ

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు కొత్తగా 1423 ఎకరాల్లో పట్టు సాగు విస్తరించినట్లు జిల్లా పట్టు పరిశ్రమ శాఖ జేడీ పద్మమ్మ తెలిపారు. ప్రభుత్వం ఈ ఏడాది కొత్తగా 3 వేల ఎకరాలు విస్తరించాలని లక్ష్యంగా నిర్ణయించిందన్నారు.

మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై
ఆర్థో స్కోపి & మోకాలు రీప్లేస్‌మెంట్
క్లినిక్ @ చిత్తూరు
Apollo HOSPITALS CHENNAI
లక్షణాలు/పరిస్థితులు:
• మోకాలు & తుంటి కీలు సమస్యలు
• మోకాలు & తుంటి మార్పిడి శస్త్ర చికిత్సలో డాక్టర్ అభిప్రాయం కోరువారు

డా. మదన్ మోహన్ రెడ్డి
MS (Ortho), FRCS (UK), MD (France)
జాయింట్ రీప్లేస్‌మెంట్, ఆర్థోస్కోపి &
రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు
చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్
అపోలో హాస్పిటల్స్, చెన్నై
గురువారం, 20 నవంబర్ 2025
ఉ.11.00 - మ.1.00 గం. వరకు
అపోలో హాస్పిటల్స్
అరగొండ (గ్రా),
తవనంపల్లి (మం),
చిత్తూరు (జిల్లా)
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066 / 98854 15915

చెట్టు.. చీరకట్టు

పలమనేరు, న్యూస్‌టుడే: ఒకప్పుడు పల్లెల్లో చెట్లకు చీరలుకట్టి మొక్కులు తీర్చుకొనేవారు. ఆ చెట్టుకింద గ్రామ దేవతలు ఉంటారని.. చీరలు, సారెలు పెడితే వ్యాధులు ప్రబలకుండా చూస్తారని నమ్మకం. ఈ సంప్రదాయం ఇప్పటికీ యాదమరి మండలం చిల్లగుండ్లపల్లె గ్రామంలో కొనసాగుతోంది. సీజీజీఎం జీలకర్ర లేదా జామూన్ అనే శాస్త్రీయ నామం కలిగిన కృష్ణుడి చెట్టుకు చీరలు కట్టి గ్రామస్థులు పూజలు చేస్తున్నారు. బొంతల గంగమ్మ పేరిట చెట్టుకు మొక్కుకొని ఇంట్లో వాడుకొనే చీరను తీసుకొచ్చి కట్టి కోరికలు కోరుకుంటారు. అవి తీరాక కొబ్బరికాయ కొట్టి పూజలు చేస్తారు.

ప్రేమకు బందీ.. శునకాలకు సమాధి

చాలామంది శునకాలపై అమితమైన ప్రేమను పెంచుకుంటారు. అల్లారుముద్దుగా చూసుకుంటారు. అవి చనిపోతే కొన్ని రోజుల వరకు కోలుకోలేని వారూ ఉంటారు. అలాంటి వ్యక్తుల్లో ఒకరు తిరుపతికి చెందిన జంతు ప్రేమికుడు కరణం హిమ్మత్. మూగజీవాలకు ఆపదంటే వెంటనే స్పందించి ఆదుకుంటారు. ఇతని పెంపుడు శునకాలు సన్నీ, బ్రౌనీ వయసు మీరి కొన్నేళ్ల కిందట చనిపోయాయి. వాటితో జ్ఞాపకాలను మరిచిపోలేక.. తన స్వగ్రామం కార్వేటినగరంలోని తన వ్యవసాయ క్షేత్రంలో రూ.10 లక్షలతో సమాధి నిర్మించారు. ప్రతి నెలా అవి చనిపోయిన రోజు అక్కడికి వెళ్లి సమాధికి పుష్పాలంకరణ చేసి నివాళి అర్పిస్తుంటారు. ప్రస్తుతం తన వద్ద నాలుగు శునకాలు ఉన్నాయని, నిత్యం 10 వీధి శునకాలకు ఆహారం అందిస్తానని హిమ్మత్ తెలిపారు. - న్యూస్‌టుడే, తిరుపతి (నగరపాలిక)

నేటి నుంచి లాసెట్ కౌన్సెలింగ్

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఏపీ లాసెట్, పీజీఎల్‌సెట్-25 రెండవ విడత వెబ్ కౌన్సెలింగ్ ఆదివారం నుంచి ప్రారంభమవుతుందని లాసెట్ కన్వీనర్ సీతాకుమారి పేర్కొన్నారు. 16న నమోదు చేసుకోవాలని, 17నుంచి 21వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్, 19 నుంచి 22వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, 23న ఆప్షన్ల మార్పు, 25న సీట్ అలాట్‌మెంట్ ఉంటుందని చెప్పారు.

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

పంచగవ్యం.. ఎంతో ప్రాశస్త్యం

తిరుపతి మహతి కళాక్షేత్రంలో శనివారం రెండోరోజూ పంచగవ్య జాతీయ వైద్య సదస్సు ఘనంగా జరిగింది. పంచగవ్య వైద్యం గొప్పతనాన్ని వక్తలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వైద్యులకు గౌరవ డాక్టరేట్లు, ధ్రువపత్రాలు అందజేశారు.
- న్యూస్‌టుడే, తిరుపతి(జీవకోన, నగరం)

యూపీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ

చిత్తూరు (జిల్లా పంచాయతీ): యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ కోసం బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమశాఖ అధికారి రబ్బానీబాషా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు విజయవాడలో శిక్షణ ఉంటుందని, అర్హత కలిగిన వారు ఈ నెల 17 నుంచి 25 లోగా కలెక్టరేట్‌లోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. వివరాలకు 9177429494 లేదా 85200 04646 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అమ్మవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నేడు

ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన గజేంద్ర మోక్షం సైకత శిల్పం

తిరుచానూరు, న్యూస్‌టుడే: ఈ నెల 17 నుంచి 9 రోజుల పాటు జరిగే తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలకు తితిదే యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆదివారం 8 గంటలకు ఆలయం ప్రాంగణంలోని ముఖ మండపంలో లక్షకుంకుమార్చన నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి 8.30 గంటలకు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు.

INTERIO BY GODREJ - MATTRESS DISTRIBUTOR
NOW IN CHITTOOR & ANNAMAYYA DIST.
We are now inviting Retailers to join our growing network.

For enquiries, please contact our authorised distributor:
NIZAM TRADERS, MADANAPALLE
8074151465, 8297766557
interio by Godrej

(c) eenadu

మేధోమథనం..
ఆవిష్కరణలకు బీజం
యువశాస్త్రవేత్తల మనోగతం

పరిశోధన గురించి వివరిస్తున్న యువశాస్త్రవేత్త

శ్రీకాళహస్తి, ఏర్పేడు, న్యూస్‌టుడే: సమాజ హితమైన శాస్త్రీయ విద్యను సుసంపన్నం చేయాలన్న దృఢ సంకల్పంతో యువ శాస్త్రవేత్తలు అడుగులు వేస్తున్నారు. జీవ వైవిధ్యానికి సంబంధించి మేధోమథనంతో శాస్త్రవేత్తలు శోధించిన విజ్ఞానాన్ని విస్తృతం చేసేందుకు ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ తనవంతు భాగస్వామ్యం అందిస్తోంది. 91వ వార్షిక సదస్సులకు తిరుపతి ఐసర్ వేదిక కావడం, ఇక్కడి వేడుకల్లో పాల్గొనేందుకు పలు ప్రాంతాల నుంచి వచ్చిన యువ శాస్త్రవేత్తలతో సందడి నెలకొంది. సదస్సుల ద్వారా పొందిన ఆనందం, పంచుకున్న విజ్ఞానం.. తదితర అంశాలు వారి మాటల్లోనే..

శాస్త్రీయ సమ్మేళనంతో సత్ఫలితం

కాలానుగుణంగా విజ్ఞానాన్ని పెంచుకోవాలి. అవసరమైన మెలకువలను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నిర్వహించే సదస్సుల ద్వారా పెంచుకోవచ్చు. భౌతిక, రసాయన, జీవ, గణిత శాస్త్రాల సమ్మేళనం ఇలాంటి సదస్సుల్లో వీలవుతుంది. భౌతికశాస్త్రం ద్వారా పరిశోధనలను గతేడాది తిరువనంతపురంలో చేశా. మళ్లీ ఈ వేదిక ద్వారా మరింత లోతైన పరిశోధన చేయగలనన్న నమ్మకం ఏర్పడింది.

- సుకన్య పోష్, సహాయ ఆచార్యులు, జమ్మూ కశ్మీర్

ఆలోచనలు అందిపుచ్చుకోవచ్చు

పరిశోధన అంటే ఒక్కరు చేసేది కాదు.. అంశం ఒక్కటైనా అందుకు సంబంధించి మరింత మందితో చర్చించాలి. ఒకరి ఆలోచనలు మరొకరు అందిపుచ్చుకున్నప్పుడే శాస్త్రీయతకు అర్థం ఉంటుంది. ఐసర్‌లో నిర్వహించిన సింపోసియాలు, సదస్సులకు భారీగా శాస్త్రవేత్తలు హాజరయ్యారు. నేను చేస్తున్న అంతరిక్ష పరిశోధన అంశాలను అందరితో చర్చించా. మిగిలిన వారి సలహాలు తీసుకోవడంతో మరింత ప్రయోజనకరంగా పరిశోధన తీర్చిదిద్దుకునే అవకాశం లభించింది.

- మౌమంటీ పుదీర్, ఐసర్, పుణె

హ్యూమన్ బ్రెయిన్ సూపర్ కంప్యూటర్

'న్యూరో మాఫి కంప్యూటర్' అనే అంశంపై పరిశోధన చేస్తున్నా. కంప్యూటర్ చేసే పనులన్నీ బ్రెయిన్ చేయగలదు. అందుకు కావాల్సిన సామర్థ్యాలు పెంపొందించుకోవడం, జీవ సంబంధ అంశాలకు అనుగుణంగా వాటిని మరల్చుకోవడం పరిశోధన ప్రధాన లక్ష్యం. ఇందుకోసం ఇక్కడ జరుగుతున్న వార్షిక సదస్సులకు రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

- సత్యప్రసాద్, సహాయ ఆచార్యులు, భువనేశ్వర్

విపత్తుల నుంచి అప్రమత్తతే లక్ష్యం

తుపాన్ల బీభత్సానికి ప్రాణ, ఆస్తి నష్టాలు అంచనాలకు మించిపోతున్నాయి. రాబోయే విపత్తుల నుంచి నష్టాలు వీలైనంత మేర తగ్గించడం ప్రధానాంశంగా పరిశోధనలు సాగిస్తున్నాం. ఇందుకోసం ఎన్‌ఏఆర్ఎల్ వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవడం, ఉపగ్రహాలతో విపత్తులను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడంపై పరిశోధనలు సాగిస్తున్నాం.

- సాయిప్రణతి, సహాయ ఆచార్యులు, తిరుపతి

చిత్తూరు జట్టు

బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లాకు రజతం

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా జట్టు రజతం సాధించిందని కోచ్ గోపీ రెడ్డి తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో శనివారం జరిగిన ఫైనల్లో తూర్పుగోదావరి జట్టుతో తలపడిన చిత్తూరు జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఆటగాళ్లు లిఖితేశ్వర్, మిథున్, ధీరజ్, ప్రణవ్ విశ్వకుమార్, హనీష్ రజత పతకాలు అందుకున్నారని పేర్కొన్నారు.

'భూమన వ్యాఖ్యలు దారుణం'

చిత్తూరు (జిల్లా పంచాయతీ): తితిదే మాజీ ఏవీఎస్వో సతీష్‌కుమార్ ప్రభుత్వ వేధింపులతోనే మృతి చెందాడని తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వ్యాఖ్యానించడం దారుణమని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ శనివారం పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తు కీలక దశలో ఉందని, సతీష్‌కుమార్ సిట్ విచారణలో వైకాపా ప్రముఖుల పేర్లు బయటపెడతారనే అతడిని హత్య చేయించారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పలమనేరు, కుప్పం, మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ (PKMUDA)

ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

Roc. No. 47/2024/PKMUDA/MPL తేదీ: 14-11-2025

పలమనేరు, కుప్పం, మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో (PKMUDA) గల పలమనేరు, మదనపల్లె, పుంగనూరు మరియు బి.కొత్తకోట పురపాలక సంఘము లందు అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు పిలువడమైనది.

వ. నెం.	నిధులు	టెండర్ ఐ.డి.లు	పనుల సంఖ్య	పని అంచనాల మొత్తము Rs in Lakhs
1	PKMUDA funds	864125, 864131, 864139, 864182, 864144, 864147, 864159, 864165, 864176, 864006, 864013, 864010, 864012, 864019, 864020, 864021, 864024, 864025, 864027, 864028, 864094, 864047, 864089, 864104, 864106, 864110, 864113	27	240.64

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ: 15.11.2025: 10.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివరి తేదీ: 29.11.2025: 03.30 PM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేదీ: 29.11.2025: 04.00 PM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు, నిరాకరించుటకు వైస్ ఛైర్‌పర్సన్, **పలమనేరు, కుప్పం, మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ (PKMUDA)** వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- **వైస్ ఛైర్‌పర్సన్,** పలమనేరు, కుప్పం, మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ, మదనపల్లె

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కలెక్టరేట్ శాఖ- 15100, చిత్తూరు- 517001, చిత్తూరు జిల్లా

స్వాధీనతా ప్రకటన(లాంఛనంగా)
రూల్ నెం.8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002(నెం.54 ఆఫ్2002) ("చట్టం") క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్2002 ("రూల్స్")లోని రూల్3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కలెక్టరేట్ శాఖ, చిత్తూరు, చిత్తూరు జిల్లా** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **09.09.2025** తేదిన డిమాండ్ నోటీసు జారీ చేసి, రుణగ్రహీత

శ్రీ ఎన్.ఎస్.కె.గజేంద్రన్, తండ్రి ఎన్.ఎస్. కేశవులు నాయుడు, డి.నెం.19-262/11 ఎంజిఆర్, హసన్‌ఖాన్ వీధి, ఫ్లాట్ నెం.104, ఆర్&ఎస్ క్లాసిక్ హోమ్స్, మిట్టూరు, చిత్తూరు - 517001, చిత్తూరు జిల్లా ఖాతానెం.41822139580 (హోమ్ లోన్)

వారిని సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో **తేది: 09.09.2025** నాటికి నోటీసులో తెలిపిన మొత్తం **రూ.29,15,226.00 (ఇరవై తొమ్మిది లక్షల పదహైదు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే)** లను, తేది 10.09.2025 నాటి నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత బకాయి వున్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువసంతకందారు **11.11.2025** తేదీన స్వాధీనపరచు కున్నారని రుణగ్రహీతకు/ గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **రూ.29,15,226.00 + తేది:10.09.2025** నాటి నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కలెక్టరేట్ శాఖ, చిత్తూరు, చిత్తూరు జిల్లా** వారికి చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13 సబ్‌సెక్షన్ 8 క్రింద రుణగ్రహీత తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనదని గమనించగలరు.

స్థిరాస్తి వివరణ

షెడ్యూలు-ఎ:- చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్ జిల్లా, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్, చిత్తూరు టౌన్, నెం.72 చిత్తూరు గ్రామలెక్కదాఖలా మిట్టూరు, హసన్ ఖాన్ వీధి, సెగ్మెంట్ -2 (ఫారెస్ట్ ఏరియా) సర్వేనెం.632 డి.నెం.19-262/11 ఎం.జి.ఆర్, గల స్థలం యొక్క విస్తీర్ణం 4800 చ.అ. లేదా 533.33 చ.గ. హద్దులు: తూర్పు: ఎం.జయప్రద & కె.జయరామిరెడ్డి స్థలాలు, పడమర: 33అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: పి.గౌరి స్థలం, దక్షిణం: ఎ.వి.నరసింహారెడ్డి & ఎ.రాణెమ్మల స్థలాలు. ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 60అ. లేదా 18.288మీ. ఉత్తరం నుండి దక్షిణం: 80అ. లేదా 24.384 మీ. వెరశి 4800 చ.అ. లేదా 533.33 చ.గ. భూమి పూర్తిగా.

షెడ్యూలు-బి:- (విక్రయ అగ్రిమెంటు ద్వారా కొనుగోలుదారుకు విక్రయదారు విక్రయించిన ఆస్తి) : పైన తెలిపిన ఎ-షెడ్యూలు ఆస్తి 4800 చ.అ. లేదా 533.33 చ.గ.ల విస్తీర్ణంలో 240 చ.అ. లేదా 26.67 చ.గ సరిసమాన భాగము గ్రౌండ్ ఫ్లోరు మరియు అనుభవ హక్కు మరియు కామన్‌ఏరియాలైన మెట్లు వంటివి వాటిలో జాయింట్ వాటా, అపార్ట్‌మెంట్‌లోని స్టిల్ట్ ఏరియా భాగం నందు వున్న అనుబంధ హక్కులు.

షెడ్యూలు-సి:- పైన తెలిపిన షెడ్యూలు-ఎ స్థలంలో ఆర్.& ఎస్ క్లాసిక్ హోమ్స్ పేరుతో నిర్మించిన నిర్మాణంలోని గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం.104 యొక్క విస్తీర్ణం 1105.90 చ.అ. కామన్ ఏరియాతో సహా మరియు ఫ్లాట్ నెం.104, స్టిల్ట్ ఫ్లోర్‌లోని 120 చ.అ. ఒక కార్‌పార్కింగ్‌తో సహా హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై , పడమర: ఫ్లాట్‌నెం.101, ఉత్తరం: లిఫ్ట్ & కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై. పై ఆస్తి **శ్రీ ఎన్.ఎస్.కె.గజేంద్రన్ తండ్రి ఎన్.ఎస్.కేశవులు నాయుడు** పేరున **పత్రంనెం.2732/2023,** తేది: **12.04.2023**గా వున్నది.

ప్రదేశం : చిత్తూరు, సం/- **అధీకృత అధికారి,**
తేది : 11.11.2025 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
ఆర్య వైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల అభ్యుదయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులు తమతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుదాం

చిత్తూరు కలెక్టరేట్: ప్లాస్టిక్ రహితంగా జిల్లాను తీర్చిదిద్దుదామని డీఆర్వో మోహన్‌కుమార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో భాగస్వాములు కండి

చిత్తూరు (నేరవార్తలు): ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని ఎస్పీ తుషార్‌డూడి పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఏఎస్పీ రాజశేఖర్‌రాజు పాల్గొన్నారు.

బిర్సా ముండాకు ఘన నివాళి

చిత్తూరు(జిల్లా పంచాయతీ): స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొంగారెడ్డిపల్లెలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు. మేయర్ అముద, గిరిజన సంక్షేమశాఖాధికారి మూర్తి, విశ్రాంత సమగ్ర శిక్షా అధికారి చిట్టిబాబు పాల్గొన్నారు.

కర్ణాటకలో అదృశ్యం.. కుప్పంలో మృతదేహం?

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని జగనన్న కాలనీలో నిర్మాణ దశలో ఉన్న ఓ ఇంట్లో శనివారం సాయంత్రం కర్ణాటక పోలీసులు సోదాలు చేశారు. ఇంట్లో తవ్వకాలు చేస్తుండగా మనిషి కుళ్లిన వాసన రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. దీంతో కర్ణాటక పోలీసులు తవ్వకాలు ఆపేసి.. కేసు వివరాల కోసం తిరిగి వెళ్లారు. అయితే బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి గత నెల అదృశ్యం కాగా.. అతని భార్య ఫిర్యాదు మేరకు ఈ నెల మొదటి వారంలో కిడ్నాప్ కేసు నమోదు చేశారు. కేసులో భాగంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణలో భాగంగా ఇక్కడికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఆదివారం కర్ణాటక పోలీసుల సమక్షంలో మళ్లీ తవ్వకాలు చేపట్టనున్నట్లు సమాచారం. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అటవీ జంతువులకు ఆవుల బలి

తవణంపల్లె, ఐరాల, న్యూస్‌టుడే: తవణంపల్లె, ఐరాల మండలాల్లో అటవీ ప్రాంతం సమీపంలో అటవీ జంతువుల దాడుల్లో ఆవులు బలవుతున్నాయి. ఘటనలు వరుసగా పునరావృతం కావడంతో గ్రామీణులు ఆందోళన చెందుతున్నారు. శనివారం తవణంపల్లె మండలంలోని వెంగంపల్లె సమీప చింతలకోన దారిలో దేవేంద్రరెడ్డికి చెందిన ఆవు, ఐరాల మండలం పీర్లకొండలో గుండ్లపల్లికి చెందిన సుకుమార్ రెడ్డి ఆవును చిరుత చంపేసిందని బాధితులు చెబుతున్నారు. గుండ్లపల్లిలో డీఆర్వో రికేష్ కుమార్, ఎఫ్‌బీవో లావణ్య ఘటనా స్థలాలను పరిశీలించారు. ఆవులను చంపుతోంది చిరుత అని నిర్ధారించలేమని, అటవీ జంతువులను గుర్తించేందుకు స్పాట్ కెమెరాలు ఏర్పాటు చేస్తామని 'న్యూస్‌టుడే'తో ఎఫ్‌బీవో జబ్బి తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech. Franchise Offer: @ 5L/Dist & Join Our Courses @ 22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 70132 03996/ 70135 44075.

ఆరోగ్యము వ్యాపారము సంపాదన ఈ మూడింటిని అధికముగా గల మా సంస్థ నందు ఏలాంటి పెట్టుబడి లేకుండా పనిచేయుటకు వ్యాపార భాగస్వాములు కావలెను. Ph;79896 36905

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ ఎస్టేట్, గోల్డ్ ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddy gudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

TUITIONS

TUTIONS తిరుపతిలో ఖాదీకాలనీ నుండి ఆన్‌లైన్ (ZOOM) ద్వారా పిల్లలకు హిందీ నేర్పించబడును. Cont: ✆ 94411 88043.

COACHING CENTRES

SRI ACADEMY Coaching for 10th and Inter Maths, Bhavani Nagar, Tirupati. Ph: 92480 03329, 63037 05015.

FINANCIAL SERVICES

All type of funds: Mortgage (any prop, with/ without income) Projects, subsidy, takeover, startup, Cheq fin for Busi/ High Salary. Low int. Ct. 9019388175.

PROFESSIONAL SERVICES

సొసైటీలు - NGOs ఎడ్యుకేషనల్ సొసైటీలు సేవా సంస్థలు గుడి, చర్చి, మసీదు కమిటీలు మహిళామండలి గ్రామసంఘాలు యూత్ అసోసియేషన్స్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్స్ వెల్ఫేర్‌సొసైటీలు సేవా ఫౌండేషన్స్ ట్రస్టులు కొత్తగా డాక్యుమెంటేషన్ రిజిస్ట్రేషన్స్ కొరకు పాతవి రెన్యువల్స్ మిని ట్స్ వ్రాయుటకు ఆడిట్‌ల IT రిటర్న్స్ FCRA ఆన్‌లైన్ సర్వీసులు చేయుటకు సలహా సూచనల కొరకు సంప్ర: శ్రీభాస్కర్ ఏజెన్సీస్ 9100037369

PEOPLE CARE
OLD AGE HOME

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 99517 51166, 95052 76677

REAL ESTATE
GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE
GENERAL

Ready to Occupy New 3 BHK, 2 BHK High Quality Flats. Postal Colony, 2nd Lane, 60 Meters to Main Road. ✆ 77020 86871.

FLAT No:101,1165Sq.ft Saptazaila Evenue, North Facing 3rd Cross, Railway Colony, Tirupati. Cont: ✆ 94900 13022, 89852 75338.

తిరుపతి సదరన్ స్పైస్ రెస్టారెంట్ దగ్గర నూతనముగా నిర్మించిన Serenity 7 Apartment లో 3 BHK ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 76740 81507, 90590 90909.

HOUSE FOR SALE
GENERAL

కూర్పు చంద్రపేట, రాయలు చెరువు రోడ్డు, తిరుపతి నందు 25 అంకణముల తూర్పు ముఖం గల రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 8790029759

తిరుపతి - తుమ్మలగుంట పంచాయతీఆఫీసు సమీపంలో 17అంకణముల రెండు అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 97056 88405, 91823 22151.

LAND FOR SALE
GENERAL

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 km, చెన్నై రోడ్. 9840037133, 9444174822, 7904825478

తిరుపతి, తుమ్మలగుంట, ఉప్పరపల్లి గ్రామం ఆనుకొని 50 సెంట్లు భూమి అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుకూలమైనది అమ్మబడును. ✆ 72078 78246.

PLOT FOR SALE
GENERAL

తిరుపతి, విద్యానగర్ కాలనీలోని తుడా అప్రూవ్ కలిగిన రెండు ప్లాట్లు అమ్మకమునకు కలవు. కొనదలిచిన వారు వెంటనే సంప్రదించగలరు. ✆ 92471 52500.

తడలో నేషనల్ హైవేకి ఆనుకొని పద్మవతి గ్రీన్‌సిటీ లేఅవుట్ నందు ఒక్కొక్కటి 25 అంకణాలు గల 3 ప్లాట్స్ W/F లో అమ్మకం. సంప్రు 8978890079.

తిరుపతి, మంగళం తుడా లేఅవుట్ ఫేస్1లో తూర్పు ముఖము MIG ప్లాట్ అమ్మకమునకు కలదు. Only direct parties. Cont: 91006 79196.

శ్రీకాళహస్తి, తొండమనాడు దగ్గర తుడ అప్రూవల్ ప్లాట్లు పూర్తి డెవలప్‌మెంట్‌తో అన్ని డాక్యుమెంట్లతో అమ్మబడును. Con: 95027 76981.

తిరుపతికి 12km దూరం నార్త్, ఈస్ట్ కార్నర్ TUDA ఫైనల్ అప్రూవల్ ప్లాట్స్ అం॥ తక్కువ ధరకే అమ్మబడును. ✆ 77991 81448, 94943 92069.

గాజులమండ్యం - చెన్నై బైపాస్ దగ్గర ఈస్ట్ ఫేస్ 30x40 & 30x65.33 అం॥టూ 70 అం॥ తుడా అప్రూవ్ ప్లాట్స్ ఉన్నవి. అం॥ Rs. 55,000/- డైరెక్ట్ ఓనర్ మాత్రమే. ✆ 63016 63544.

LEASE/ RENT
GENERAL

G+1, 1600 Sft, Commercial Space, Highway Facing, Available For Rent/ Lease, Suitable For Showrooms, at Ushodaya Colony, Near New Collectorate Office, Tiruchanur, Tirupati. Contact: 9246593399, 9490966593

2.75 ACRES Comm Land Suitable for School or College or Warehouse, off NH205, 15 Mits from Tirupati. ✆ 94452 53860.

CONSULTANCY
GENERAL

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

TO LET

TIRUPATHI - Hare Krishna Road, Opp: SBI Bank, 1st Floor - 800 sqft. N/F Lift, Parking. Rent For Clinics, Office, Commercial. ✆ 63040 94712.

GROUND FLOOR Old Tiruchanur Road, Opp: Ele. DE Office, D.No.19-9-61, B1, Tirupati also 1 Bachelor Room, on the upstairs. ✆ 80742 82118.

TO-LET: 3 BHK Independent House with Car Parking Siripuram Colony, K.T.Road. Contact: ✆ 98490 84948.

తిరుపతి, LIC రోడ్డులోని Ist ఫ్లోర్‌లో 700 Sq.Ft, ఉత్తర ముఖం ఫ్లాట్‌ను కమర్షియల్ పర్పస్‌కు మరియు IIIrd ఫ్లోర్‌లో (హెడ్‌రూమ్) సింగిల్ బెడ్‌రూంను బాడుగకు ఇవ్వబడును. 24hrs వాటర్, బాత్ రూం సౌకర్యం కలదు ✆ 91001 55254, 62815 61213.

తిరుపతి - విద్యానగర్ స్టాఫ్ క్వార్టర్స్ ఎదురుగా 1st ఫ్లోర్ 1700 sft సెల్లార్ 1200 sft ఆఫీస్, హాస్పిటల్/ కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. ✆ 99899 28608.

తిరుపతి పళని థియేటర్ రోడ్డు, మునిరెడ్డి కాంపౌండ్, ఎమినెంట్ స్కూల్ వెనుక 1st ఫ్లోర్ సుమిత్ర నివాసంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు బాడుగకు కలదు. ఫ్యామిలీస్ మాత్రమే. అద్దె: 12000. ✆ 98496 62674.

తిరుపతిలోని, M.R.పల్లి శాంతినగర్‌లో సింగిల్ బెడ్‌రూమ్, కిచెన్, హాలు అన్ని సౌకర్యములతో బ్యాచిలర్స్‌కు, ఆఫీసు పర్పస్‌కు బాడుగకు ఇవ్వబడును. ✆99634 57272.

తిరుపతి బెంగుళూరు హైవేకి East Face 2 BHK Flat సురభి అపార్ట్‌మెంట్ Flat No. 519 ఫుల్లీ ఫర్నీచర్ ఫ్లాటు అద్దెకు ఇవ్వబడును. ✆ 91001 93309.

తిరుపతిలో వివాహ భోజనంబు హోటల్ దగ్గర చిన్న & మంచి కుటుంబాలకు మరియు ఎంప్లాయిస్‌కు 7000/-లకే బాడుగకు ఇవ్వబడును. సం॥ 9177282549.

JOBS

Wanted Showroom incharge for Car Accessories Department in Harsha Toyata in Tirupati, more than 4years Experience in managing team send resume to harshaaccessorieshr@gmail.com, WhatsApp7330775454

MEDICAL REPRESENTATIVES & ASM in Chittoor/ Tirupati/ Madanapalli. B.Sc.,/ B.Pharm/ B.Com/ BA/ BCA, Freshers also. ✆ 99497 57303,80741 65820.

PRE-PRIMARY Teachers and Watchmen Fluency in English is must Salary up to 20K. Watchmen up to 15K RTS Olympiad School, Mangalam, TPT. ✆ 93923 22270, 78931 13557.

WANTED Faculty for Coaching Centre @ Tirupati 1. SSC Arithmetic, 2. English High & Grammar 3. General Studies. Ph: 83329 12328.

Wanted Managers/ Marketing Executives/ Receptionist/ Telecallers for a Reputed Company @ Tirupathi. ✆ 9949622043.

WANTD: Part Time English, Hindi Teachers for Higher and Full Time English Teacher for a Reputed School in Tirupati. Cont: ✆ 99084 98987.

WANTED: Spoken English Teacher and PET Master Add: Karakambadi, Renigunta, Tirupati. ✆ 91005 77855.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో వేబ్రిడ్జ్ నందు పనిచేయుటకు 2 పోస్టులు Male/ Female, జీతం: 12,500 ఇల్లు ఇవ్వబడును. 9845088333, 9010559955

LIC ఏజెంట్ల నియామకాలు: 10పాస్ మగ/ ఆడవారు అర్హులు. నెలవారి కమిషన్ & స్టైపండ్ ఉంటుంది. Ph: 93986 66137, 94907 87807.

ప్రముఖ షేర్ మార్కెట్ కంపెనీ తిరుపతి & గూడూరు బ్రాంచిలలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (Male) కావలెను. అర్హత: ఫ్రెష్ డిగ్రీ ✆ 9848192066

తిరుపతి - శివజ్యోతి నగర్ ఇంటిలోనే ఉంటూ పనిచేయడానికి మహిళా పనిమనిషి కావలెను. జీతం, భోజనం, వసతి ఉంటుంది. Ph: 77098 91965.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+ వ+ మంచి జీతం 82475 00574, 92814 52838

గ్యాస్ స్టౌవ్ మరియు చిమ్నీల షోరూం నందు పనిచేయుటకు అనుభవము కలిగిన సేల్స్‌మెన్ లేడీ/ జెంట్ కావలెను. అన్నమయ్య సర్కిల్, తిరుపతి. ✆ 99494 17341

తిరుపతినందు ఆఫీసులో పని చేయుటకు Female Tele callers కావలెను (పార్ట్/ ఫుల్ టైం) Age: 22-30 yrs. అర్హత: ఏదైనా డిగ్రీ ✆ 8977615691

తిరుపతిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఫార్మసిస్ట్ B ఫార్మసీ (Female) కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత సం॥ 92469 99901.

తిరుపతి, అబ్బన్నకాలనీ నందు ప్రముఖ సర్వీస్ సెంటర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన Front Office Receptionist కావలెను. M/F Q: Inter/ Any Degree ✆ 8686994389

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీ వసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

బెంగుళూరు వృద్ధాశ్రమునకు వంటమనిషి, ఆయా, వార్డ్ బాయ్ తక్షణమే కావలెను. భోజనము , వసతి ఉచితం. ఫోన్: 7619583088

గాయత్రి హాస్పిటల్‌లోని ఇంట్లో పనిచేయుటకు పనిమనిషి కావలెను. D.No.484&485, వి.వి.మహల్ రోడ్డు, లలిత జ్యువెలరీ ప్రక్కన, తిరుపతి. 0877-2253714, 2228082, 78422 89558.

శ్రీచరిత్ హాస్పిటల్స్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (Male) కావలెను. రెడ్డి&రెడ్డి కాలనీ, ఆశాలత హాస్పిటల్ ఎదురుస్ట్రీట్, ICICI బ్యాంక్‌లైన్, తిరుపతి. ✆0877-2222177, 80083 75568.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యాడీలీకు టెలీ కాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95736 91122.

FACULTY/ TEACHERS

ఉప్పుగుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కి VI to X ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. ✆ 7799988938

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

HEALTH & CARE
ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్

Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ
ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
- సంపూర్ణ గుండె చికిత్స
- ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
- పిడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు
- టియం.టి, హోల్టర్
- ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
- పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
- వెంటిలేటర్ సదుపాయం
- 24 గం॥ ఐసియు

ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ
ఎం.బి.బి.ఎస్., డిజిఓ
- స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్
- పిల్లలు లేనివారికి చికిత్స
- నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు
- అల్ట్రాసౌండ్ స్కానింగ్
- ల్యాపరోస్కోపి & క్రయోథెరపి

EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL
ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్
MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి
MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్

డా॥ యం.మమత
MBBS, MD(OBG)
స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
- పక్షవాతం, మూర్ఛ వ్యాధి
- తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
- నరములు, కండరముల జబ్బులు
- మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
- తల, కాళ్లు చేతులు వణుకుట
- మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు

డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్
మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
డా॥ కె.కీర్తన
MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology
పుట్టిన బిడ్డల & చిన్న పిల్లల స్పెషలిస్ట్
- 24 గం॥ల అత్యవసర చికిత్స
- NICU + PICU + నెల తక్కువ, బరువు తక్కువ పిల్లలకు చికిత్స
- వెంటిలేటర్
- CPAP, SURFACTANT వేయుట
- అన్ని రకాల టీకాలు వేయబడును

6303553359

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

EENADU CLASSIFIEDS THE ఈ WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

జాతీయ లోక్‌అదాలత్ విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి

పుత్తూరు, న్యూస్‌టుడే: సబ్‌కోర్టు ఆవరణలో డిసెంబరు 13న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి కోరారు. సబ్‌కోర్టులో పోలీసు అధికారులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజీకి లోబడిన క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించాలని, రాజీ మార్గంలో కేసులు పరిష్కరింపుకోవడం ద్వారా సమయం, ధనం ఆదా అవుతుందనే విషయాన్ని కక్షిదారులకు చెప్పాలని ఆమె సూచించారు.

క్షేత్ర పర్యటన చేయాలి..

కలెక్టరేట్, న్యూస్‌టుడే: మండల ప్రత్యేకాధికారులు ప్రతి బుధ, గురువారాల్లో క్షేత్ర స్థాయి పర్యటన చేయాలని డీఆర్‌వో మోహన్‌కుమార్ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీలు, సచివాలయాల్ని తనిఖీ చేయాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, చిత్తూరు గ్రామీణ: సమస్య: పెరుమాళ్లకండ్రిగ ఎస్సీకాలనీలో మురుగునీటి కాలువల నిర్వహణ అస్తవ్యస్తంగా మారి మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది.
–రాజా, గ్రామస్థుడు

సమాధానం: కాలువలు శుభ్రం చేయించి మురుగు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు తీసుకుంటాం.
–శ్రీనివాసులు, ఎంపీడీవో

సమస్య: చింతలగుంట ఎస్సీ కాలనీలో కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయాయి. –దీప, గ్రామస్థురాలు.

సమాధానం: కాలువలు శుభ్రం చేయించి, బ్లీచింగ్ చల్లిస్తాం. –శ్రీనివాసులు, ఎంపీడీవో

సమస్య: చెర్లోపల్లె పంచాయతీ కమ్మపల్లె గ్రామం మీదుగా వెళ్లే సప్లై ఛానళ్లలో గ్రానైట్ వ్యర్థాలు వేయడంతో ఆక్రమణకు గురైంది. –గోవిందు, గ్రామస్థుడు

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –శ్రీనివాసులు, ఎంపీడీవో

న్యూస్‌టుడే, నింద్ర: సమస్య: కచ్చరవేడు నుంచి పొలాల మీదుగా ఉన్న రోడ్డులో తిప్పాపురం వరకు మట్టి రోడ్డు బురదగా మారడంతో పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. –శ్రీనివాసులునాయుడు, మాజీ సర్పంచి

సమాధానం: రోడ్డుకి అడ్డంకిగా ఉన్న పట్టాదారు రైతులతో స్థానిక రైతులు ఒప్పించి దారి కోసం కొంత భూమిని పంచాయతీకి అప్పగించేలా చొరవ తీసుకుంటే అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం.
–వీరభద్రయ్య, ఏఈ, పీఆర్ శాఖ

ప్రతిజ్ఞ చేస్తున్న మేయర్, కమిషనర్, చుడా ఛైర్‌పర్సన్ తదితరులు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి: మేయర్

చిత్తూరు నగరం, కొంగారెడ్డిపల్లి, న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని మేయర్ అముద అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ మూత్రశాలలను శనివారం ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా పెట్టుకుంటే వ్యాధుల నుంచి బయట పడవచ్చన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పారిశుద్ధ్యం పెంపునకు చర్యలు చేపట్టామని తెలిపారు. అనంతరం కేశవరెడ్డి పాఠశాలలో వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. పరిశుభ్రత పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ నరసింహ ప్రసాద్, ఆర్టీసీ రెండో డిపో మేనేజర్ రూపశ్రీ, ఎంహెచ్‌వో లోకేష్ పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషిచేయాలి

ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను సత్కరిస్తున్న కమిషనర్ నాగేశ్వరరావు

పుత్తూరు, న్యూస్‌టుడే: నూతన మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు శనివారం తిరుపతిలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో నిధులు సక్రమంగా ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేసి చూపాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలన్నారు. రానున్న వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

మార్కెటింగ్ శాఖ ఆదాయం రూ.6.30 కోట్లు.. చిత్తూరు(మిట్టూరు): జిల్లా మార్కెటింగ్ శాఖకు ఆదాయం ఇప్పటి వరకు రూ.6.30 కోట్లు సమకూరిందని ఇన్‌ఛార్జి జేడీ సుధాకర్ శనివారం తెలిపారు. జిల్లాలో 10 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయని, ఈ ఏడాది కమిటీల ఆదాయం లక్ష్యం రూ.10.39 కోట్లుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పంట ఉత్పత్తుల నుంచి సెస్ వసూళ్ల ద్వారా కమిటీలకు ఆదాయం సమకూరుతుందని చెప్పారు.

'ప్రాణం ఉన్నంత వరకు వైకాపాలోనే'.. పాలసముద్రం: ప్రాణం ఉన్నంత వరకు మాజీ సీఎం జగన్‌కు అండగా నిలుస్తామని, వైకాపాలోనే కొనసాగుతానని ఎంపీపీ శ్యామల శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తన భర్త భాజపాలో చేరిక ఆయన సొంత విషయమన్నారు.

ఇళ్లు కావాల్సిన వారు పేర్లు నమోదు చేసుకోవాలి.. గుడిపాల: పక్కా ఇళ్లు కావాల్సిన లబ్ధిదారులు ఈ నెలాఖరులోగా స్థానిక సచివాలయాల్లో తమ పేరు నమోదు చేసుకోవాలని గృహ నిర్మాణశాఖ పీడీ సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం వసంతాపురం, తిమ్మయ్యపల్లె, బొజ్జావారిపల్లె గ్రామాల్లో పీఎంఏవై అవాస్ ప్లస్ 2.0 పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల స్థలాలను పరిశీలించారు. డీఈఈ శ్రీధర్, ఏఈ గణేష్ పాల్గొన్నారు.

మేం సిద్ధం..

- స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సన్నద్ధత
- ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు
- నగరంలో పరిశుభ్రత పెంపునకు చర్యలు

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

చిత్తూరు నగరంలో పారిశుద్ధ్యం పెంపుదలకు నగరపాలక సంస్థ చర్యలు ముమ్మరం చేసింది. ఈ ఏడాది ఉత్తమ ర్యాంకు లక్ష్యంగా సిబ్బంది కృషి చేస్తున్నారు. గత అనుభవాల దృష్ట్యా పొరపాట్లు సరిదిద్దుకుని తప్పిదాలకు తావులేకుండా వంద శాతం పారిశుద్ధ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. మంచి ర్యాంకు సాధించి నగరాన్ని అగ్రపథాన నిలపాలని నిర్విరామంగా శ్రమిస్తున్నారు. తదనుగుణంగా కార్యాచరణ రూపొందించి దానిని ముందుకు సాగుతున్నారు.

డ్రెయిన్లలో పూడిక తొలగిస్తున్న కార్మికులు

ప్రణాళిక ఇలా.. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ప్రధానంగా పరిశుభ్రతపైనే ఉండనుంది. ఈ సర్వేలో స్వచ్ఛత ప్రామాణ్యత ఉవ్వనున్నారు. చిత్తూరు నగర పరిధిలో నిత్యం ఐదింటా 65 టన్నుల చెత్త, ఇతర వ్యర్థాలు పారిశుద్ధ్య సిబ్బంది సేకరించి నగర కంపోస్టు యార్డుకు తరలిస్తున్నారు. ఇందుకు పొరుగు సేవలు, శాశ్వత పద్ధతిపై 500 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతి ఆవాసానికి ఇద్దరు నుంచి ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులని నియమించారు. తమకు కేటాయించిన ఆవాసాల్లో కార్మికులు ఉదయం చెత్త సేకరణ, మధ్యాహ్నం రోడ్లు, కాలువలు శుభ్రం చేస్తున్నారు. డివిజన్ వారీగా కేటాయించిన ఆవాసాల్లో కార్మికుల్ని నియమించడం ద్వారా విధుల్లో బాధ్యత, జవాబుదారీతనం పెరిగింది. ప్రతి ఆవాసం, వీధుల్ని జల్లెడ పట్టి చెత్త, వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు కార్మికులు తొలగింపజేస్తున్నారు.

చెత్త సేకరణలో మార్పులు.. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో కీలక మార్పులు తెచ్చారు. ప్రతి రెండు డివిజన్లకు ఒక పారిశుద్ధ్య మేస్త్రీ, ఒక ట్రాక్టర్, డంపర్ ప్లేసర్, టిప్పర్లు కేటాయించారు. చెత్త సేకరణ, బల్క్ పాయింట్ల సంఖ్య పెంచారు. వాణిజ్య ప్రాంతాల్లో ప్రతి దుకాణానికి రెండు చెత్తబుట్టలు ఇచ్చారు. చెత్త సేకరణకు 150 తోపుడు బండ్లు పెట్టారు. పారిశుద్ధ్య కార్మికుల పనితీరు పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఓ బృందాన్ని నియమించారు. తమ నివాస, వాణిజ్య సముదాయాలను శుభ్రంగా పెట్టుకోవాలని ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రధాన కూడళ్లు, వాణిజ్య సముదాయాలు, వర్తక దుకాణాలు, ప్రధాన వీధులు శుభ్రంగా పెట్టుకోవడానికి సంబంధిత ప్రాంతాల వారికి ఆదేశాలు ఇచ్చారు. వాణిజ్య దుకాణాల్లో ప్లాస్టిక్ చేతిసంచుల వినియోగ నిషేధంపై కచ్చితమైన చర్యలు చేపట్టారు. నగర శివారు ప్రాంతాల్లోని విలీన పంచాయతీల్లో పారిశుద్ధ్య పనుల్ని మరింత మెరుగు పరచాల్సి ఉంది.

డివిజన్లు: 50
జనాభా: 2.02 లక్షలు

గత ర్యాంకులు

సంవత్సరం	రాష్ట్ర స్థాయి	జాతీయ స్థాయి
2017	=	71
2018	5	95
2019	8	112
2020	2231 మార్కులు	=
2021	11	137
2022	8	153
2023	9	143
2024	8	273

ఉత్తమ ర్యాంకు సాధనే లక్ష్యం..

వచ్చే ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు లక్ష్యంగా పారిశుద్ధ్య పనులపై ఇప్పటినుంచే దృష్టి సారించాం. పారిశుద్ధ్య మేస్త్రీలు, పర్యావరణ కార్యదర్శుల పర్యవేక్షణలో నిత్యం నిర్ణీత ఆవాసాల్లో వంద శాతం పారిశుద్ధ్య పనులు జరిగేలా చర్యలు చేపట్టాం. **-నరసింహా ప్రసాద్, కమిషనర్, నగరపాలక సంస్థ**

19న పైపల్లెలో ప్రత్యేక విద్యుత్తు అదాలత్

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యల పరిష్కారానికి ఈ నెల 19న ఐరాల మండలం పైపల్లె సబ్-డివిజన్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహించనున్నామని చిత్తూరు అర్బన్ ఈఈ మునిచంద్ర శనివారం తెలిపారు. చిత్తూరు టౌన్, బంగారుపాళ్యం, రెడ్డిగుంట, పైపల్లె సబ్-డివిజన్‌లోని సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు తమ సమస్యలు లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే ఈ అదాలత్‌కు విశ్రాంత న్యాయమూర్తి, శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యుడు మధుకుమార్, సభ్యులు హాజరవుతారన్నారు. వినియోగదారులు తమ సమస్యలు విన్నవించి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

కూలితే.. ప్రమాదమే

పెనుమూరు-చిత్తూరు మార్గంలో సింగిల్‌విండో కార్యాలయం ముందు భాగంలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. దీని చుట్టూ ఉన్న మట్టిని చాలావరకు తొలగించారు. సింగిల్‌విండో కార్యాలయానికి ప్రహరీ, వాణిజ్య సముదాయం నిర్మించాలన్న ఉద్దేశంతో ఇక్కడ పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో స్తంభం చుట్టూ ఉన్న మట్టి తొలగించారు. భారీ వర్షం పడితే మట్టి కరిగి స్తంభం కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సింగిల్‌విండో సీఈవో మురుగన్ మాట్లాడుతూ స్తంభం మార్పుచేయాలని విద్యుత్తు సిబ్బందిని కోరగా వారు అంగీకరించారని చెప్పారు. **-న్యూస్‌టుడే, పెనుమూరు**

రాంగ్ రూట్.. ప్రమాదాలకు రైట్‌రైట్

బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిలో నిత్యం కొన్ని వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.. వీటి వేగం 120 కిమీ ఉంటుంది. హైవే కావడంతో వేగంగా వెళ్లే వాహనదారులకు ఎదురుగా.. ఉన్నపళంగా.. రాంగ్‌రూట్‌లో వాహనాలు వచ్చి వారి గుండె ఆగేంత పనిచేస్తున్నాయి. ఏమాత్రం ఆ క్షణం పక్కకు చూసి వాహనం నడిపినా ప్రమాదాల బారిన పడాల్సిందే. చిత్తూరు నుంచి బంగారుపాళ్యం వెళ్లే మార్గంలో వేగంగా దూసుకెళ్తున్న వాహనాలకు రాంగ్ రూటులో దూసుకొస్తున్న ఓ ట్రాక్టర్‌తో వాహన చోదకులు ఇబ్బందులు పడుతూ కనిపించారు. **-ఈనాడు, చిత్తూరు**

నోటీసులు అందిస్తున్న వార్డు సచివాలయ కార్యదర్శులు

శునకాలు ప్రవేశించకుండా జాగ్రత్తలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వివిధ సంస్థల ప్రాంగణాల్లో వీధి శునకాలు ప్రవేశించకుండా ఏర్పాట్లు చేసుకోవాలని కోరుతూ సంబంధిత సంస్థలకు వార్డు సచివాలయ కార్యదర్శులు శనివారం నోటీసులు అందజేశారు. విద్యా సంస్థలు, ఆస్పత్రులు, బస్సు డిపోలు, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లోని సదరు అధికారులకు సూచనలు చేశారు. ఫెన్సింగ్, గేట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

విజేతలతో బీఎస్ కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్‌మౌలా, అధ్యాపకులు

కృష్ణవేణి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరిత, అధ్యాపకులతో విజేతలు

ఉపన్యసించి.. చక్కగా రాణించి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చక్కటి ప్రసంగాలతో అందరినీ ఆకట్టుకుని బహుమతులు సాధించాలని బీఎస్ కణ్ణన్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్‌మౌలా కోరారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలో భాగంగా బీఎస్ కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. బీఆర్ పద్మభూషణ్, ఎస్.షఫీయా, కె.అక్షయ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● నగరంలోని కృష్ణవేణి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపన్యాసం పోటీలో ఇంటర్ విద్యార్థులు పి.చాముండేశ్వరి, ఎం.అర్చన, ఎ.భానుప్రియ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ సరిత బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెదడుకు పదును పెట్టి... బహుమతులు సాధించి

పుత్తూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఈశ్వరి, రోస్‌మేరీ, తమిళసెల్వి విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ పద్మావతి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు సుజిత, నందిని, వాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ పద్మావతి

మాతాశిశు సంరక్షణపై దృష్టి పెట్టండి

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసూతి సేవలు మెరుగు పరిచి మాతాశిశు సంరక్షణపై దృష్టి పెట్టాలని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటప్రసాద్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం ఆశా నోడల్ అధికారుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రసవానంతరం వ్యాధి నిరోధక టీకా క్రమంగా వేయించాలన్నారు. ఎన్‌సీడీ 4.0 సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, ఇంటింటికీ వెళ్లి అనారోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించాలన్నారు. జిల్లా గణాంకాల అధికారి జార్జి, శ్రీవాణి, రోజారాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

శ్రీరంగరాజపురం: కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని, గత ప్రభుత్వంలా ప్రజల జీవితాలతో ఆడుకోదని ఎమ్మెల్యే వి.ఎం.థామస్ అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చెత్త తొలగించారు. జడ్పీ నిధులతో మంజూరైన ఈ-ఆటోలను పలు పంచాయతీలకు అందజేశారు. నియోజకవర్గంలో అప్‌గ్రేడ్ అయిన 48మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు నియామక పత్రాలు అందించారు. వెలుగు కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మెదవాడలో తుపాను కారణంగా ఇల్లు కూలిపోయిన బధితురాలు సుబ్బమ్మకు ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ నుంచి రూ.50 వేల చెక్కు అందజేశారు. భాజపా నియోజకవర్గ బాధ్యుడు రాజేంద్రన్, కార్వేటినగరం, జీడీనెల్లూరు సీడీపీవోలు శోభారాణి, పద్మసునంద, ఎంపీడీవో వనజ, తహసీల్దార్ లోకనాథ పిళ్లై, తెదేపా మండల అధ్యక్షుడు జయశంకర్‌నాయుడు పాల్గొన్నారు. **కార్వేటినగరం:** మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటామని ఎమ్మెల్యే థామస్ అన్నారు. పెద్దహరిజనవాడలో తుపాను ప్రభావంతో ఇల్లు కోల్పోయిన చిన్నక్కకు రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని ఆయన పంపిణీ చేశారు. సురేంద్రనగరం, కేఎంపురంలో ఇల్లు కోల్పోయిన వారికి రూ.50 వేలు చొప్పున చెక్కులు అందజేశారు. తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్‌రాజు, తెదేపా మండల అధ్యక్షుడు చెంగల్రాయులు యాదవ్ పాల్గొన్నారు.

కార్వేటినగరం.. చిన్నక్కకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే థామస్

పుస్తకం.. విజ్ఞాన సంపద

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: పుస్తకం విజ్ఞాన సంపదని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌వీఆర్‌ఎస్ఎస్ శర్మ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులకు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలతో పాటు సాహితీ ప్రచురణలు, సైన్స్, జీవిత చరిత్రలు, ఆధ్యాత్మిక గ్రంథాలు వేలాదిగా ఉన్నాయని చెప్పారు. మాజీ కౌన్సిలర్ పార్థసారథినాయుడు, ఉప గ్రంథాలయాధికారి గజేంద్రబాబు, మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవడం ద్వారా విజ్ఞానం పెంచుకోవచ్చని ఎంఈవో తిరుమలరాజు పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో పుస్తక పఠనం నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి మీనాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నగరి, న్యూస్‌టుడే:** స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. పలు పాఠశాలల విద్యార్థులు తరలివచ్చి పుస్తక పఠనం చేశారు. గ్రంథాలయాధికారి గురుమూర్తి పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న సంస్థ కార్యదర్శి శర్మ, తదితరులు

మోటారు పైపుల చోరీ.. వడమాలపేట, న్యూస్‌టుడే: స్థానిక గుంటకట్ట వీధికి చెందిన శివకుమార్ పొలం వద్ద బోరు మోటారు, వాటర్ లైన్ పైపులను గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి చోరీ చేశారు. శనివారం మోటారు వేయడానికి శివకుమార్ వెళ్లి చూడగా మోటారు లేకపోవడంతో తమకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్సై ధర్మారెడ్డి పేర్కొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION),CHITTOOR
S.O.P.NO.11/2025
Between :
1) P.Leelavathi 2) P.Bhargav
3) P.Kusuma 4) P.Kumari
...Petitioners
And:
Nil ...Respondent
GENERAL NOTICE
Smt P.Leelavathi w/o Late P.M.Raju, 2) P.Bhargav s/o Late P.M.Raju, 3) P.Kusuma d/o Late P.M.Raju and 4) P.Kumari d/o Late P.M.Raju, are all residing at D.No.28-1407/2F, New Balaji Colony, Chittoor Town & District A.P. who was wife of Late P.M.Raju and who was daughters of late P.M.Raju have filed the above petition requesting before this Hon'ble Court to issue Succesion Certificate in their favour permitting them to encash the petition schedule amount the said case is posted on 02-12-2025 for calling objections. If anybody got objections they may appear on 02.12.2025 at 10.30 a.m. either in person or through an Advocate and file objections if any failing which the matter will be decided exparte.
SCHEDULE
Details of Amount to be recovered by the Petitioners
Cheif Executive Officer,Zilla Parishad High School and non-drawal Certificate
VALUATION OF THE PROVIDENT FUND ANNUAL OF ACCOUNT FROM APRIL TO MARCH 2024-25
TOTAL AMOUNT : Rs.5,81,475-00
Sd/- K.MASTHAN VALLI
Cousel for the Petitioner
Place:Chittoor,Date: 14.11.2025

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన మన అందరిపై ఉందని చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత చెప్పారు. శనివారం నిర్వహించే పర్యావరణం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా బీఎస్ కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ సయ్యద్‌మౌలా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గుడిపాల:** తహసీల్దార్ శ్రీనివాసులు.. కార్యాలయం చుట్టూ పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రపరిచారు. **యాదమరి:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే మురళీమోహన్ పిలుపునిచ్చారు. బండివాండ్లవూరులో స్వచ్ఛతా హీ సేవలో పాల్గొని మొక్క నాటారు. సీసీరోడ్లు వేయించాలన్న స్థానికుల విన్నపం మేరకు త్వరలో మంజూరు చేయిస్తామని హామీనిచ్చారు. **కాణిపాకం:** పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వరసిద్ధి వినాయకస్వామి ఆలయ ఈవో పెంచల కిషోర్ తెలిపారు. మాడవీధుల్లో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఏఈవోలు ధనుంజయ, ఎస్వీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. **పుత్తూరు:** వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ రవిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ చంద్రమౌళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **బంగారుపాళ్యం:** స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది. గ్రంథాలయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ● స్థానిక ఆస్పత్రిలో వైద్యసిబ్బంది శ్రమదానం చేశారు. వైద్యాధికారిణి శిరీష పాల్గొన్నారు.

మొక్క నాటేందుకు గుంత తీస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

పాఠశాలలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: రాంనగర్ కాలనీలోని హార్వర్డ్ పాఠశాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టారు. ప్రిన్సిపల్ భాస్కర్, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

భవిష్యత్తు 3డీ ప్రింటింగ్ టెక్నాలజీదే

పూతలపట్టు, న్యూస్‌టుడే: భవిష్యత్తులో పరిశ్రమలు, నిర్మాణ విధానాలు, వినియోగం తదితర అంశాలకు సంబంధించి 3డీ ప్రింటింగ్ టెక్నాలజీదేనని త్యాగరాజ ఇన్‌స్టిట్యూట్ సీఈవో ఆచార్య కరుణాకరన్ తెలిపారు. పి.కొత్తకోటలోని వేము ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ అటల్ అకాడమీ ఆధ్వర్యంలో వారం రోజులుగా '3డీ ప్రింటింగ్, పోస్ట్ ప్రాసెసింగ్ టెక్నిక్స్'పై నిర్వహించిన కార్యక్రమం శనివారం ముగిసింది. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపల్ నవీన్ కిలారీ, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

గో సంరక్షణ పథకానికి విరాళం

కాణిపాకం: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయ గో సంరక్షణ పథకానికి చిత్తూరు నగర వాస్తవ్యులు భవ్యశ్రీ రూ.లక్ష చెక్కును ఆలయ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబుకు శనివారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

విరాళం అందజేస్తున్న భవ్యశ్రీ కుటుంబ సభ్యులు

యువతి అదృశ్యం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి(30) అదృశ్యంపై కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. రెండ్రోజుల నుంచి కనిపించక పోవడంతో యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.



ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ

ఆకలిని గెలిచి.. అన్నపూర్ణగా నిలిచి!

అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో ఆహార పంటలే ముఖ్య పంటలు. వరి, గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలోనే దేశం ప్రధాన వాటాదారుగా ఉంది. వరితోపాటు సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పోషకాహార పంటల సాగులోనూ భారత్ మొదటి స్థానంలో ఉంది. ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడంతోపాటు ఎగుమతుల రూపంలో ఇతర దేశాల ఆకలినీ తీరుస్తోంది. భిన్న వాతావరణ పరిస్థితులు, ప్రాంతాల వారీగా వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న దేశంలో ముఖ్య ఆహార పంటలు, వాటి సాగు అనుకూలతలు, నేలల రకాలు, ఉత్పత్తి పరిమాణాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సంబంధిత పరిశోధనా కేంద్రాల గురించి తెలుసుకోవాలి.

ఆహార పంటలు

దేశవ్యాప్తంగా మూడు పంటకాలాల్లో రెండు రకాల పంటలు పండుతాయి. అవి ఆహార పంటలు, వాణిజ్య/ఆహారేతర పంటలు. స్వాతంత్ర్యానికి పూర్వం భారత్ ఆహారధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే స్థితి ఉండేది. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, పంచవర్ష ప్రణాళికల కారణంగా ఆకలి బాధలను దాటుకుని ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. అన్నపూర్ణగా నిలిచింది. 1951లో దేశ జనాభా 36 కోట్లు, సాగు యోగ్య భూమి 13 కోట్ల హెక్టార్లు ఉండగా, నేడు (2025 నాటికి) 146 కోట్ల జనాభా, సాగు యోగ్య భూమి సుమారు 11 కోట్ల హెక్టార్లుగా ఉంది. పారిశ్రామిక అవసరాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాల కోసం వ్యవసాయ భూములు తగ్గుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లు ఉన్నాయి. అందుకు అనుగుణంగా వివిధ రకాల ఆహార పంటలను పండిస్తున్నారు. ప్రధాన ఆహారపు పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న. వీటితో పాటు సిరిధాన్యాలుగా వ్యవహరించే జొన్న, రాగి, సజ్జ, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు పండిస్తున్నారు. సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు/ పోషక ధాన్యాలనీ అంటారు.

వరి

వరి పంట సమృద్ధిగా, విశేషంగా పండాలంటే అనువైన శీతోష్ణస్థితి చాలా అవసరం. ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాలువలు మొదలైన నీటిపారుదల పద్ధతులు, వసతులు కల్పిస్తే వరి బాగా పండుతుంది. దేశంలో అధిక శాతం జనాభా ఆహారపంట వరి. దేశవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు. వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. పంట కాలం 120 రోజులు. వర్షపాతం 150 - 200 సెం.మీ.లు, ఉష్ణోగ్రత సగటున 25 డిగ్రీలు అవసరం. రేగడి, ఒండ్రు, ఇసుక పొర నేలలు అనుకూలం.

* వరి ఉత్పత్తిలో భారత్ గతంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉండేది. ప్రస్తుతం (2024-25) 150 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మొదటి స్థానంలోకి వచ్చింది. ఇదే సమయంలో చైనాలో 145.28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

సజ్జ

వర్షపాతం తక్కువ ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తారు. 30-50 సెం.మీల కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా సరిపోతుంది. ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు తట్టుకుంటుంది. సజ్జ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నిస్సార, తేలికపాటి, నల్లరేగడి నేలలు, మెట్ట ప్రాంతాల్లోని ఎర్రనేలలు ఈ పంటకు అనుకూలం. ఇది ఖరీఫ్ పంట, పంట కాలం నాలుగున్నర నెలలు.

రాగులు

వీటిలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రనేలలు, తేలిక రకం నల్లనేలలు, ఇసుక నేలల్లో పండిస్తారు. నీటిపారుదల ఉన్న మాగాణి నేలల్లోనూ పండిస్తారు. 2024-25కి 180 లక్షల టన్నుల ఉత్పత్తితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రాగులు పండిస్తారు. ఇది ఖరీఫ్ పంట. పంట కాలం మూడున్నర నెలలు.

జొన్న

దీన్ని వర్షాధార పంటగా చెప్పొచ్చు. వర్షపాతం 50 సెం.మీ.ల కన్నా తక్కువగా ఉన్నప్పటికీ, సగటు ఉష్ణోగ్రత 25-35 డిగ్రీలు కావాలి. దక్కన్ పీఠభూమిలోని ప్రజల ప్రధాన ఆహార పంట. జొన్న ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. పంటకాలం నాలుగున్నర నెలలు.

బార్లీ

ఎక్కువగా ఉత్తర భారత్‌లో, ముఖ్యంగా ఉత్తర్ ప్రదేశ్‌లో పండుతుంది. గోధుమ కన్నా తక్కువ నీటివసతులున్న ప్రాంతాల్లో పండిస్తారు. వర్షపాతం 50-70 సెం.మీ., ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల వరకు అవసరం. ఇది భారతదేశ శీతాకాల పంట (రబీ). తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఈ పంటకు అనుకూలం. పంట కాలం ఐదు నెలలు.

ఓట్స్

ఈ పంటకు వర్షపాతం 80-100 సెం.మీ. వరకు, ఉష్ణోగ్రత 15-25 డిగ్రీల వరకు అవసరం. సాగుకు సారవంతమైన నేలలు కావాలి, ఉష్ణ ప్రాంతాలు అనుకూలం.

గోధుమ

ఇది సమశీతోష్ణ ప్రాంతపు పంట. రబీలో ఉత్తర భారతదేశ ప్రధాన పంట. సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీలు, వర్షపాతం 50-75 సెం.మీ. అవసరం. పంటకాలం ఐదు నెలలు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ 2024-25కి రెండో స్థానం(117.5 మి.మెట్రిక్ టన్నులు)లో ఉండగా, చైనా మొదటి స్థానం (140 మి.మెట్రిక్ టన్నులు)లో ఉంది.

మొక్కజొన్న

ఇది పేదల ఆహార పంట. ప్రధానంగా ఖరీఫ్‌లో సాగవుతుంది. పంట కాలం నాలుగు నెలలు. వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 18-27 డిగ్రీల వరకు అవసరం. ఇసుక రేగడి నేలలు అనుకూలం. నేల ఎంత మెత్తగా ఉంటే పంట దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. 2024-25లో దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 423 లక్షల మెట్రిక్ టన్నులు.

కొర్రలు

ఇవి జొన్నల మాదిరిగా ఉండి, గింజలు చిన్న పరిమాణంలో ఉంటాయి. వర్షాకాలంలో సాగు ప్రారంభిస్తారు. జొన్నలకన్నా తక్కువ వర్షపాతం సరిపోతుంది. 2024లో ప్రపంచ కొర్రల ఉత్పత్తిలో 15 మిలియన్ టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది (నైజీరియా, చైనాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి).

ముఖ్యాంశాలు

* ప్రస్తుతం దేశంలో సాగులో ఉన్న భూమి - 11 కోట్ల హెక్టార్లు. * సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు, పోషక ధాన్యాలు అని కూడా అంటారు.
* ప్రపంచ వరి ఉత్పత్తిలో భారత్ స్థానం - ప్రథమ స్థానం. * ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ స్థానం - ద్వితీయ స్థానం. * పేదల ఆహార పంట - మొక్కజొన్న. * జొన్న ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ స్థానం - 5వ స్థానం. * ప్రపంచ సజ్జల ఉత్పత్తిలో భారత్ స్థానం - మొదటి స్థానం. * రాగులు ఎక్కువగా పండించే రాష్ట్రం - కర్ణాటక. * బార్లీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం - ఉత్తర్‌ప్రదేశ్. * కేంద్ర వరి పరిశోధనా కేంద్రం ఉన్న ప్రాంతం - కటక్ (ఒడిశా) * హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో ఉన్న పరిశోధనా కేంద్రం గోధుమ, బార్లీలకు సంబంధించింది. * అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023.



రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

కరెంట్ అఫైర్స్

■ అంతర్జాతీయ టీ-20 క్రికెట్ పోటీల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (64 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు.) జ: అర్ష్‌దీప్ సింగ్

■ అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? జ: సెప్టెంబరు 18 (ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019లో ఈ దినోత్సవాన్ని

మాదిరి ప్రశ్నలు

ప్రారంభించింది 'ఎచీవింగ్ ఈక్వల్ పే ఫర్ వర్క్ ఆఫ్ ఈక్వల్ వాల్యూ టూ ఎన్స్యూర్ ఉమెన్స్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్, సోషల్ జస్టిస్, అండ్ ఓవరాల్ ఎకనామిక్ గ్రోత్' అనేది 2025 థీమ్.)

■ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రాప్యతను పెంచడం, భారతదేశ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా వ్యవహరించడానికి ఇటీవల ఏ సంస్థకు ఆర్‌బీఐ తుది అనుమతిని ఇచ్చింది? జ: ఫోన్ పే

■ నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన ఏ హిందీ చిత్రం 2026 ఆస్కార్ అవార్డులకు ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారత్ తరఫున అధికారిక ఎంట్రీగా ఎంపికైంది? జ: 'హోమ్ బౌండ్'

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ ఉద్యోగాలు (103)
చివరి తేదీ: 17 నవంబరు, 2025

☛ ఎన్ఈఈపీసీఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
చివరితేదీ: 17 నవంబరు, 2025

క్యాంపస్ కొలువు సాధనకో వ్యూహం! — జాబ్ స్కిల్స్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు వందలు, వేలల్లో విద్యార్థులు హాజరవుతుంటే ఎంపికయ్యేవారు మాత్రం పదుల సంఖ్యలోనే ఉంటున్నారు. ఆ కొద్దిమంది విజేతల్లో ఒకరుగా నిలవాలంటే ముందుగా సొంత బలాలు బలహీనతలను తెలుసుకోవాలి. అందుబాటులో ఉన్న అవకాశాలను అంచనా వేసుకోవాలి. దాంతోపాటు ఉద్యోగానికి తామే తగిన అభ్యర్థి అని ఇంటర్వ్యూ చేసే సంస్థకు నిరూపించుకోవాలి. దాని కోసం మంచి వ్యూహాన్ని అనుసరించాలి. గతంలో ఎంపికైనవారి అనుభవాలను సేకరించుకోవాలి. వాటి ఆధారంగా తమ నైపుణ్యాలకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అలాంటి స్కిల్స్‌ను పెంపొందించుకునే విధానాలనూ తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

గోమాత బతికితేనే దేశం బాగుంటుంది

సదస్సుకు వస్తున్న మహారాష్ట్ర మహిళలు

⏭ గోసేవను తల్లిదండ్రుల సేవగా చూడాలి ⏭ జగద్గురు పిపద్వారాచార్య బలరామ్ దేవాచార్య మహరాజ్ ⏭ తిరుపతిలో కొనసాగుతున్న 13వ పంచగవ్య వైద్య మహాసమ్మేళనం



మాట్లాడుతున్న జగద్గురు పిపద్వారాచార్య బలరామ్ దేవాచార్య మహరాజ్

ఈనాడు డిజిటల్, తిరుపతి; తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: 'భారత సనాతన ధర్మంలో భాగమైన గోమాత బతికితేనే దేశం బాగుంటుందన్న విషయాన్ని పాలకులు గుర్తుపెట్టుకోవాలని జగద్గురు పిపద్వారాచార్య బలరామ్ దేవాచార్య మహరాజ్ పేర్కొన్నారు. తల్లిదండ్రులను ఏ విధంగా చూసుకుంటున్నామో.. గోమాతలను సైతం అలాగే చూడాలని సూచించారు. పంచగవ్య విద్యాపీఠం, పంచగవ్య డాక్టర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న 13వ జాతీయ పంచగవ్య వైద్య మహాసమ్మేళనానికి శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'గోవు మన జీవన విధానమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. పంచగవ్య విద్యాపీఠంలో పీజీ, డాక్టరేట్లు చేస్తున్న వారందరూ గోసంరక్షణకు కృషి చేయాలి' అని పిపద్వార్చార్య బలరామ్ దేవాచార్య మహరాజ్ వివరించారు. సదస్సుకు అఖిల భారత గోసేవ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలకృష్ణగురుస్వామి, జాతీయ సమ్మేళనం సంయుక్త కార్యదర్శి గొంది యూన్సీలక్ష్మి, రాయలసీమ ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ డాక్టర్ వి.కృష్ణవేణి, మహారాష్ట్ర హైకోర్టు న్యాయవాది రాజు గుప్తా, పంచగవ్య విద్యాపీఠం వీసీ కపిల్ కుమార్, గురుకులపతి గవ్యసిద్ధాచార్య నిరంజన్ వర్మ, జాతీయ సాంస్కృతిక యూనివర్సిటీ ప్రొఫెసర్ చక్రవర్తి రాఘవన్, హైదరాబాద్ ప్రకృతి వైద్య నిపుణులు మురళీధరరావు, డాక్టర్ ముఖేష్ మీనా, గ్రాకా హాజరయ్యారు.

చట్టాలను సవరించాలి..



భారత్‌లో గోసంరక్షణలో పంచగవ్య విద్యాపీఠం కృషి ప్రశంసనీయం. వీరి ప్రభావంతో మాంసాహారం మానేసి శాఖాహారిగా మారా. వీరు అవలంబిస్తున్న వైద్యవిధానంపై పరిశోధన చేశా. హిందుస్థాన్‌లో గోవుల విషయంలో అనుసరిస్తున్న పద్ధతులు వేరుగా ఉన్నాయి. చట్టాలను సవరిస్తే 90 శాతం సమస్యలు పరిష్కారమవుతాయి. **- కపిల్ కుమార్, ప్రొ-వీసీ పంచగవ్య విద్యాపీఠం, బెల్జియం**

20 ఏళ్లుగా పరిశోధనలు

గో ఆధారిత పంచగవ్య విజ్ఞానం చాలా మెరుగైంది. మహర్షులు తమ జీవితాలను పణంగా పెట్టి అనుసరించిన వైద్యవిధానాలపై విద్యాపీఠం నిర్వాహకులు సుమారు 20 ఏళ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. భారతీయ వైద్యవిధానంలో కారణాలు తెలియని అనేక రుగ్మతలకు ఇది మార్గం చూపుతుంది. **- డాక్టర్ వి.కృష్ణవేణి, రాయలసీమ ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్, ఏపీ**

శిక్షణ పొందుతున్నా..



పంచగవ్య వైద్యం గురించి తెలుసుకుని ఇందులో శిక్షణ పొందుతున్నా. శిక్షణ సమయంలో పంచగవ్య చికిత్స ద్వారా అనేక జబ్బులను దూరం చేయవచ్చని తెలుసుకున్నా. ఈ వైద్యాన్ని ఫ్రాన్స్ ప్రజలకు పరిచయం చేసేందుకు నా వంతు కృషి చేస్తా. భారతీయ ప్రజలు పంచగవ్య వైద్యం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందుతున్నట్లు తెలుసుకుని ఆనందపడ్డా. **- గ్రాకా, స్విట్జర్లాండ్**

అందరికీ పరిచయం చేస్తా..

ఆయుర్వేద వైద్యుడైన నేను పంచగవ్య గురించి తెలుసుకుని తిరుపతిలో జరుగుతున్న జాతీయ సదస్సుకు హాజరయ్యా. పంచగవ్య వైద్యం ద్వారా అనేక ప్రయోజనాలున్న విషయం అర్థమైంది. ఇకపై దీన్ని అందరికీ పరిచయం చేసేందుకు కృషి చేస్తా. **- డాక్టర్ ముఖేష్ మీనా, స్విట్జర్లాండ్**

ప్రత్యేక పాలసీ ప్రకటించాలి

గోసంరక్షణకు దేశవ్యాప్తంగా ఒకే చట్టం ఉండేలా కేంద్రం ప్రత్యేక పాలసీని ప్రకటించాలి. గోవులను కాపాడేందుకు వివిధ రాష్ట్రాల్లో ఉన్న చట్టాల గురించి గోశాలల నిర్వాహకులకు, అధికారులకు సరిగా తెలియకపోవడం విచారకరం. దేశవ్యాప్తంగా అపహరణకు గురవుతున్న గోవుల అంశంలో విద్యాపీఠం కేంద్రంగా పోరాడుతున్నాం. **- రాజుగుప్తా, విద్యాపీఠం న్యాయ సలహాదారు, మహారాష్ట్ర హైకోర్టు న్యాయవాది**

జిల్లా వార్తలు

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 66,709 మంది దర్శించుకున్నారు. రూ.4.03 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

18 వేల టోకెన్ల జారీ .. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం 18 వేల టోకెన్లు జారీ చేశారు. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు ఇచ్చారు.

వరసిద్ధుడి దర్శనానికి నాలుగు గంటలు

కాణిపాకం, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయకస్వామి వారి దర్శనానికి భక్తులు ఆలయానికి శనివారం పోటెత్తారు. ఉదయం నుంచి క్యూలైన్లలో బారులు తీరారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులకు కావాల్సిన వసతులను ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పరిశోధనల ఫలితాల వేడుక



ప్రసంగిస్తున్న ఐఐటీ ప్రొఫెసర్ సురేష్ జైన్

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్(ఐఏఎస్ఈ) 91వ వార్షికోత్సవ వేడుకలు తిరుపతి ఐసర్ వేదికగా వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు శనివారం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐఐటీ, ఐసర్, ఎన్ఐఎస్ఈఆర్‌కు చెందిన ఆచార్యులు వివిధ రకాల పరిశోధనలను వివరించారు. గణితంలోని సవాళ్లతోపాటు ఆటోమార్ఫింగ్ రూపాల అంచనాలు, ఖగోళ శాస్త్రం, గెలాక్సీ, వరదలు, వర్షపాతాలు, స్థిరమైన రవాణా వ్యవస్థ వంటి వాటిని సెమినార్ల రూపంలో తెలిపారు. న్యూరల్ సర్క్యూట్‌ల కోసం పోలరైజేషన్ ఇంజినీరింగ్ విభాగం అధిక ఉష్ణోగ్రత, ఎలక్ట్రానిక్ సహసంబంధం అయస్కాంతాలలో అసాధారణ నిర్మాణ, పునఃనిర్మాణం వంటి పరిశోధన ఫలితాలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, యువశాస్త్ర వేత్తలు, పరిశోధకులతో ఐసర్ ప్రాంగణం సందడిగా మారింది.

నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణం వద్దని మహిళల నిరసన

మద్యం దుకాణం వద్దని నిరసన తెలియజేస్తున్న మహిళలు

పుత్తూరు, న్యూస్‌టుడే: తిరుపతి-అరక్కోణం రోడ్డులో రామానాయుడు కాలనీలో ఏర్పాటు చేయనున్న మద్యం దుకాణం వద్దని, మరో చోటకు మార్చుకోవాలని స్థానిక మహిళలు శనివారం దుకాణం ఎదుట భైఠాయించి నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ నిత్యం తమ పిల్లలను పాఠశాలలకు ఇక్కడే బస్సులు ఎక్కిస్తుంటామని, మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తప్పవన్నారు. డీఎస్పీ రవికుమార్, సీఐ శేఖర్‌రెడ్డి వచ్చి.. దుకాణానికి ప్రభుత్వం లైసెన్సు ఇచ్చిందని, మార్చుకునేందుకు జీవో ఇచ్చిందన్నారు. అడ్డుకోవడం తగదని నచ్చజెప్పే యత్నం చేసినా మహిళలు ససేమిరా అనడంతో విషయాన్ని ఎక్సైజ్ సీఐ మురళీమోహన్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చినా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ డీవీస్వామి వచ్చి మహిళలతో మాట్లాడారు. దుకాణం ఏర్పాటుకు మహిళలు నిరాకరించారు. దీంతో గౌడ సంఘ నాయకులతో మరోచోటకు మార్చుకోవడానికి అవకాశం ఇస్తామని, అందుకు తాను సిఫార్సు చేస్తానని, దస్త్రం సిద్ధం చేసుకోవాలని చెప్పారు. దీనిపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయండి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్న ప్రజలతో సఖ్యతగా మెలిగి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేయాలని జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు ఉద్యోగులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న జిల్లా, మండల పరిషత్ కార్యాలయాలు, జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని జూనియర్ అసిస్టెంట్లతో శనివారం ఆయన సమావేశమయ్యారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. సీనియారిటీ జాబితా, రోస్టర్ పాయింట్ల ఆధారంగా ఉద్యోగోన్నతులు కల్పిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలోని 65 మండలాల కార్యాలయాలు, జడ్పీలోని జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అటవీ భూముల కేసులో ముగ్గురి అరెస్టు

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని వానెల్లూరు రెవెన్యూలో అటవీ శాఖకు చెందిన 300 ఎకరాల భూములను అక్రమంగా కొందరికి కట్టబెట్టిన అప్పటి తహసీల్దార్ రామాంజనేయులు, ఏడుగురు రెవెన్యూ సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణను పుత్తూరు డీఎస్పీ రవికుమార్‌కు అప్పగించారు. అటవీ భూములను పొందిన చెన్నైకు చెందిన ఆశా సురేష్, శ్రీధరన్‌లను గురువారం అరెస్టు చేశామని, వేలూరుకు చెందిన విజయన్(జీపీఏ హోల్డర్)ను శుక్రవారం అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు పుత్తూరు డీఎస్పీ రవికుమార్ తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం రెండు బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు. త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు.

శ్రీవారి ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

సమావేశంలో ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాల కోసం భూసేకరణకు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఉత్తరాలు రాయాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పేర్కొన్నారు. తితిదే పరిపాలనా భవనంలో శనివారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. తిరుపతి రైల్వేస్టేషన్, బస్టాండ్‌ల నుంచి శ్రీవారి మెట్టుకు భక్తుల వెళ్లేందుకు ప్రైవేట్ వాహనదారులు భక్తుల నుంచి అధికంగా వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై చర్యలు చేపట్టాలని విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు. తిరుమలలో భక్తులు వివిధ ప్రాంతాలకు సకాలంలో చేరుకునేలా ఉచిత బస్సులను పెంచాలని సూచించారు. జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో కె.వి.మురళీకృష్ణ, ఎఫ్ఏఅండ్‌సీఏవో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొని విద్యార్థి దుర్మరణం

చంద్రగిరి: ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొని ఓ విద్యార్థి దుర్మరణం చెందిన సంఘటన పూతలపట్టు-నాయుడుపేట జాతీయమార్గం ఎం.కొత్తపల్లి వద్ద చోటుచేసుకుంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం అనుకూరపల్లి హరిజనవాడకు చెందిన లక్ష్మీకాంత్(20) తిరుపతిలోని తన చిన్నాన్న ఇంట్లో ఉంటూ వేము ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. శనివారం కళాశాలకు చేరుకుని పరీక్షలు రాసిన తర్వాత సాయంత్రం కళాశాల నుంచి తన ద్విచక్ర వాహనంపై తిరుపతికి వస్తున్నాడు. ఎం.కొత్తపల్లి వద్ద ముందు వెళ్తున్న లారీ అకస్మాత్తుగా రోడ్డుకు ఎడమ వైపునకు రావడంతో వెనుక వస్తున్న లక్ష్మీకాంత్ ఢీకొన్నారు. తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీఎస్ ఆర్టీసీకి సహకరించండి

చిత్తూరు (కొంగారెడ్డిపల్లి), న్యూస్‌టుడే: శబరిమల యాత్ర సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీకి సహకరించాలని ఆర్టీసీ అధికారులు శనివారం.. కేరళలోని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షులు ప్రశాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి ప్రసాదం అందించి విన్నవించారు. శబరిమలకు భక్తుల సంఖ్య పెరగనుందని భక్తులతో పాటు ఆర్టీసీకి సహకరించాలని కోరారు. తమ బస్సులకు పార్కింగ్ స్థలం కేటాయించాలని, సిబ్బందికి క్రూ రెస్ట్‌రూమ్‌ల విషయంలోనూ సహకరించాలన్నారు. దీనిపై దేవస్థానం బోర్డు అధ్యక్షులు సానుకూలంగా స్పందించడంతో ఆర్టీసీ అధికారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. చిత్తూరు డీపీటీవో రాము, ప్రధాన కార్యాలయ చీఫ్ మార్కెటింగ్ మేనేజరు విజయగీత, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరు జాన్ సుకుమార్, అన్నమయ్య డీటీపీవో కార్యాలయ ట్రాఫిక్ సహాయ మేనేజరు హరికృష్ణ పాల్గొన్నారు.

ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షులు ప్రశాంత్‌ను కలిసిన డీపీటీవో రాము, సీఎంఎం విజయగీత

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

హాయ్ జయంత్.. వినాయక్..!

రామకుప్పం మండలంలోని ననియాల ఎలిఫెంట్ క్యాంపులోని కుంకీ ఏనుగులు జయంత్, వినాయక్ చిత్రాలను ఇంటి గోడపై ఓ చిత్రకారుడు పెయింటింగ్ వేశారు. ఈ దృశ్యం మండలంలోని ముద్దనపల్లె రక్షిత మంచి నీటి పథకం ట్యాంకు పక్కన ననియాల వెళ్లే దారిలో కనిపిస్తుంది. ప్రభుత్వ నిబంధనలతో సుందరీకరణ పనుల్లో భాగంగా ఈ చిత్రాలు గీయించినట్లు ఎంపీడీవో లక్ష్మీకాంత్ తెలిపారు. - న్యూస్‌టుడే, కుప్పం, రామకుప్పం

వార్షిక క్రీడోత్సవాలు

శాంతిపురం: మండల పరిధిలోని పరమహంస యోగానంద విద్యాలయంలో శనివారం వార్షిక క్రీడోత్సవాలను నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

మంచి ఫలితాలు సాధించాలి

కల్లూరు, రొంపిచెర్ల: రాజీవ్ పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తిరుపతి డివిజన్ డీఈవో ఇందిరా దేవి సూచించారు. శనివారం కల్లూరు, రొంపిచెర్లలోని పాఠశాలలు సందర్శించి పదో తరగతి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని అయ్యా కణ్ణ వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. - సుబేదార్, పలమనేరు

సమాధానం: సిబ్బందిని పంపి శుభ్రత పనులు చేయిస్తాం. -ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

ఆస్తిపన్ను వసూళ్లకు హడావుడి

పుంగనూరు, న్యూస్‌టుడే: పురపాలిక సంఘాలు ఆస్తి, నీటి పన్ను వసూళ్లపై దృష్టి సారించారు. మార్చి నెలాఖరులోగా వందశాతం వసూళ్లు చేయడానికి లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. పురపాలికల్లో ఏ పనులు చేపట్టాలన్నా ప్రజలు చెల్లించే పన్నులే ప్రధాన ఆదాయ వనరు. రహదారులు, కాలువలు, పార్కులు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం వంటి పనులు ప్రజలు చెల్లించే పన్ను మొత్తాలతోనే చేస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్నుల వసూళ్లపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ఆస్తిపన్ను, నీటిపన్ను వసూళ్లపై పురపాలికలు, కార్పొరేషన్లు చర్యలు చేపట్టాయి.

చైతన్యపరుస్తూ..

ఎప్పటికప్పుడు పన్నులు చెల్లిస్తే కలిగే ప్రయోజనాలను పన్ను చెల్లింపుదారులకు వివరిస్తున్నారు. ప్రజలను చైతన్యపరచడంపై అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. జిల్లాలోని చిత్తూరు పురపాలిక కార్పొరేషన్‌తో పాటు నగరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు పురపాలికల్లో పన్నుల వసూళ్లు చేస్తున్నారు. జిల్లాలోని పురపాలికల్లో లక్ష్యాలను సాధించడానికే పట్టుదలతో అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారు.

పెనుభారంగా నిర్మాణాలు

నగరాలు, పట్టణాల్లో భవన నిర్మాణాలు చేపట్టాలంటే ప్రజలు భయపడుతున్నారు. ప్లాను మంజూరుకు భారీగా రుసుములు చెల్లించాల్సి వస్తోంది. తర్వాత ఆస్తిపన్ను రూపంలో ఏటా చెల్లించాలి. నాలుగేళ్ల కిందటి వరకు వార్షిక అద్దె విలువ ఆధారంగా పన్ను నిర్ణయించే వారు. దీన్ని రిజిస్ట్రేషన్ విలువ విధానంలోకి(క్యాపిటల్ వ్యాల్యూ సిస్టమ్)మార్చడంతో మరింత భారమైంది. ఆస్తి విలువను పన్నుల విధింపునకు ప్రాతిపదికగా తీసుకుంటుండటంతో ఏటా భారం తప్పడం లేదు. ఏదాది పన్ను ముందస్తుగా ఆర్థిక సంవత్సరం మొదట్లో చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తారు. ప్రస్తుతం పన్నుల వసూళ్లపై ఒత్తిడి పెంచారు.

పన్ను వసూళ్ల కోసం ఇంటింటికి వెళ్తున్న పురపాలక సిబ్బంది

వివరాలిలా..

పురపాలిక, కార్పొరేషన్	అసెస్‌మెంట్లు	ఆస్తిపన్ను లక్ష్యం రూ.కోట్లలో	వసూళ్లు రూ.కోట్లలో
చిత్తూరు	43,019	30.90	12.55
పుంగనూరు	12,661	6.11	2.79
కుప్పం	12,008	6.29	2.06
నగరి	14,208	4.88	1.76
పలమనేరు	12,626	4.75	2.18

త్వరలో రోడ్డు విస్తరణ పనులు

రాయలపేటలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: రాయలపేట పంచాయతీ కేంద్రంలో త్వరలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఇరుకైన రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికుల ఆమోదంతో పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. రోడ్డు విస్తరణకు ప్రభుత్వం రూ.4.46కోట్లు మంజూరు చేసిందన్నారు. విస్తరణ కారణంగా స్థలాలు కోల్పోయేవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. భవిష్యత్తు తరాలకు అందరూ సహకరించాలని సూచించారు. నాయకులు సోమురాజు, బాలసుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణశెట్టి, చంద్రశేఖర్ పాల్గొన్నారు. **పలమనేరు:** పరిశుభ్ర పలమనేరు నినాదానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది ర్యాలీ చేపట్టారు.

వ్యక్తిగత శుభ్రత అవసరం

కల్లూరు: ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

కల్లూరు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రత పాటించాలని లేకుంటే అంటు వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని మండలంలోని కేవీపల్లి నందనం ప్రభుత్వ జూనియర్ ఇంటర కళాశాల ప్రిన్సిపల్ తులసీరామ్ సూచించారు. శనివారం కళాశాలలో స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు. **పలమనేరు:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. **పుంగనూరు గ్రామీణ:** వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

మాకు అన్యాయం చేయొద్దు.. కుప్పం పట్టణం: ఆంధ్రాలో ఎలాంటి పర్మిట్లు లేకపోయినా తమిళనాడు వాహనాలు కుప్పం వస్తుండటంతో తమకు నష్టం కలుగుతోందని కుప్పం ట్యాక్సీ సంఘం నాయకులు కుప్పం పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు.

వైభవంగా తెప్పోత్సవం

పుంగనూరు, న్యూస్‌టుడే: నెక్కుంది సమీపంలోని అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో సర్వఏకాదశి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోనేరులో స్వామివారి తెప్పోత్సవం నిర్వహించారు.

ప్రత్యేకాలంకారంలో ప్రసన్న పార్వతీదేవి

కందూరులో కార్తిక దీపోత్సవాలు

సోమల, న్యూస్‌టుడే: ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని కందూరులో వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి బజారువీధి పొడవునా ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో లక్షదీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర గ్రామాల భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బజారువీధిలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వేణుగోపాలస్వామి ఆలయంలో.. చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ఏకాదశి పూజలు నిర్వహించారు. అర్చకులు వశిష్ఠాచార్యులు కుటుంబ సభ్యులు, శీలం అంజప్ప ఆలయంలో నిత్యపూజకు అవసరమైన పంచలోహ పాత్రలు వస్తువులను విరాళంగా ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో సంప్రోక్షణ.. పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక కల్యాణ వెంకటరమణస్వామి పుష్కరిణిలో శనివారం మహాసంప్రోక్షణ పూజలు నిర్వహించారు. సోమవారం ఇక్కడ కోటి దీపోత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పలు గ్రామాల్లో నెల కొన్న సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ప్రచురితం కావడంతో స్పందించిన ఎంపీడీవో అప్పాజీ పరిష్కరించారు. ఈ నెల 6న ఏఎస్ కండ్, 7న పట్లపల్లె, 8న బాలాజీ నగర్, 10న పూజనగానిపల్లె-ఎన్ఆర్ తండా ప్రాంతాల్లో కాలువలు, ట్యాంకులు, రోడ్లు మరమ్మతు పనులు చేపట్టారు. **కల్లూరు:** ఎల్లంకివారిపల్లెలోని ప్రధాన బస్టాండు ప్రాంతం, గ్రామం నుంచి మంగళంపేటకు వెళ్లే మార్గం ప్రధాన మలుపు వద్ద ఉన్న చెత్తను శనివారం తొలగించారు. **పలమనేరు:** పట్టణంలోని విద్యానగర్‌లో మున్సిపల్ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పరిసరాల అపరిశుభ్రతపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త రావడంతో అధికారులు స్పందించారు.

పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

పలమనేరు, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పలమనేరు శాఖ గ్రంథాలయ అధికారి హేమకుమార్ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో ప్రజాసమస్యల పరిష్కారానికి తెదేపా శ్రేణులు చొరవ చూపాలని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గొనివారి శ్రీనివాసులు కోరారు. శనివారం మొరసనపల్లె, తుమ్మిశి, నడింపల్లె, చిన్నారిదొడ్డి పంచాయతీల్లో తెదేపా సమన్వయ కమిటీల సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉదయ్‌కుమార్, మంజునాథ్, మాజీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని పరాల్యపల్లె, బైరుగానిపల్లె, బేవనపల్లె లే-అవుట్ల పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.6.74 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. అమరావతి కాలనీలో శనివారం ట్యాంకు నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటు, డీకేపల్లి చెరువు నుంచి నూతన పైపుల ఏర్పాటుకు పూజలు చేశారు. అలాగే ఆర్టీసీ బస్టాండు కూడలిలోని జమిందారు పార్కు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రూ.9.50 కోట్లతో పార్కు అభివృద్ధితో పాటు వాకింగ్ ట్రాక్, విద్యుత్తు దీపాలు, పిల్లలు ఆడుకునేందుకు మైదానం, క్రీడా పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పుర ఛైర్మన్ సెల్వరాజ్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

పఠనాసక్తి పెంచుకోవాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పఠనాసక్తిని పెంపొందించుకోవాలని ఏఎంసీ ఛైర్మన్ సమీపతి యాదవ్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. నాయకుడు మోహన్‌రెడ్డి, గ్రంథాలయాధికారి తులసీనాయక్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వెంకటపతి పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనలో సాహితీ ప్రియులు, విద్యార్థులు

నీరు సరఫరా చేయరా..?

ఒంటిపల్లె గ్రామంలో పశువుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్టెకు నీరు సరఫరా కాక నిరుపయోగంగా మారింది. పంచాయతీ పాలకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని పాడి రైతులు కోరుతున్నారు. - గుడుపల్లె, న్యూస్‌టుడే:

పొంచి ఉన్న ప్రమాదం

మండల పరిధి ఏటవాకిలి ఎస్సీ కాలనీ సమీపంలో రోడ్డుపై గుంత ప్రమాదకరంగా మారింది. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో అప్పాజీని వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడుతామన్నారు.
- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

అడుగు వేయలేక అవస్థలు

మండలంలోని 102ఇ.రామిరెడ్డిగారిపల్లె, ఎర్రపాపిరెడ్డిగారిపల్లె పంచాయతీ బెస్తపల్లె సమీపంలో రైల్వే బ్రిడ్జి ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. కంకర తేలి ఉండటంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. - న్యూస్‌టుడే, కల్లూరు

మలుపులు ప్రమాదాలకు పిలుపులు

కుప్పం నుంచి గుడుపల్లెకు వెళ్లే ప్రధాన రహదారిలో పలుచోట్ల ప్రమాదకర మలుపులు ఉన్నాయి. ఇక్కడ తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డుకిరువైపులా ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు ఉండటంతో ఈ పరిస్థితి ఉంటోందని వాహన చోదకులు వాపోతున్నారు. ఏడాది కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృత్యువాత పడగా.. పలువురు గాయపడ్డారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుడుపల్లె

ప్రైవేటీకరణ తగదు

పుంగనూరు: పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడానికి దోహదపడే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం తగదని పురపాలక ఛైర్మన్ అలీంబాషా అన్నారు. శనివారం పట్టణంలో పూర్తయిన కోటి సంతకాల ఉద్యమ ప్రతులను నాయకులు ఆయనకు అందించారు.

17 నుంచి ఇంటింటి సర్వే

పలమనేరు, న్యూస్‌టుడే: కొలమాసనపల్లెలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపు కోసం ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు వైద్యాధికారి డాక్టర్ సుధారాణి తెలిపారు. శనివారం ఆసుపత్రి ఆవరణలో గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ నెల 17 నుంచి 30 వరకు సర్వే ఉంటుందన్నారు. సూపర్‌వైజర్ మధు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

హద్దుమీరితే చర్యలు తప్పవు

వి.కోట: తెదేపా క్రమశిక్షణకు మారుపేరని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కొందరు సర్పంచి అభ్యర్థి నేనంటే నేనని సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు చేస్తున్నారని.. ఎన్నికల సమయంలో రిజర్వేషన్‌కు అనుగుణంగా పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తుందన్నారు.

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామచంద్రనాయుడు

టమాటా పంట ధ్వంసం

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని కమ్మపల్లె, రెడ్డివారిపల్లె పంచాయతీల్లో పంట పొలాలపై శుక్రవారం రాత్రి ఏనుగుల గుంపు బీభత్సం సృష్టించింది. పలువురి రైతులకు చెందిన టమాటా, వేరుశనగ, మామిడి తదితర పంటలను నాశనం చేశాయి.

గుడుపల్లెలో ఒంటరి ఏనుగు సంచారం

ఓఎన్.కొత్తూరు(గుడుపల్లె): గుడుపల్లె మండలం ఓఎన్.కొత్తూరు పంచాయతీ కొండసముద్రం గ్రామ పరిసరాల్లో శనివారం ఓ ఒంటరి ఏనుగు సంచారంతో రైతులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న నడుమూరు బీట్ అధికారి గోవిందు సిబ్బందితో కలిసి ఏనుగును అటవీ ప్రాంతం వైపు మళ్లించేందుకు ప్రయత్నాలు చేపట్టారు.

వి.కోట విద్యార్థి ప్రతిభ



వి.కోట, న్యూస్‌టుడే: అండర్-17 అంతర్జాతీయ స్టూడెంట్స్ క్రికెట్ ఒలంపిక్స్‌కు వి.కోటకు చెందిన కార్తిక్ ఎంపికయ్యాడు. కార్తిక్ బెంగళూరులోని ఓ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందాడు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన జాతీయ క్రికెట్ ఒలింపిక్స్‌కు ఎంపికై ఉత్తమ ప్రతిభ చూపడంతో అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. దేశంలో 17 మంది విద్యార్థులు ఎంపిక కాగా. . తెలుగు రాష్ట్రాల నుంచి కార్తిక్ ఎంపికకావడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో కార్తిక్‌ను పుర ప్రముఖులు అభినందించారు.

వినియోగంలోకి తేవాలి.. చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీడీవో లీలామాధవి తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులకు శుభ్రత, పచ్చదనంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈవోపీఆర్డీ కృష్ణవేణి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇక్కడ ఉంచరు.. అక్కడ సహకరించరు..!

రాళ్లే హెచ్చరికలు

కృష్ణగిరి-పలమనేరు జాతీయ రహదారిలో సుందరీకరణ పనుల్లో భాగంగా కుప్పం స్వాగత ఆర్చిని నిర్మించేందుకు కడా, పురపాలిక అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం రోడ్డుకు ఇరువైపులా పెద్ద గుంతలు తవ్వారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో గుంతలు ఉన్నాయనే హెచ్చరిక బోర్డులకు బదులుగా రాళ్లు ఉంచడం గమనార్హం. రాత్రివేళ రాకపోకలు సాగించే వాహనాలకు ఈ సూచికలు కనిపించక ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనచోదకులు వాపోతున్నారు. పైగా ఇక్కడ వీధిదీపాలు లేకపోవడం మరో సమస్య. ప్రమాద నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

రోడ్డు ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన బారికేడ్లు ఓ చోట రైతుల ధాన్యానికి రక్షణగా.. మరో చోట బారికేడ్లు లేక ప్రమాద హెచ్చరికగా రాళ్లు పెట్టిన దృశ్యాలు కుప్పం, పలమనేరు ప్రాంతాల్లో దర్శనమిస్తున్నాయి.

ఇందుకు ఉపయోగపడుతోంది..!

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలను అదుపు చేయడానికి అధికారులు బారికేడ్లను తీసుకొచ్చారు. పర్యటన తర్వాత బారికేడ్లను అక్కడే వదిలేయడంతో రోడ్డుపై ఆరబోసిన ధాన్యానికి రక్షణగా ఉపయోగపడుతున్నాయి. మండలంలోని చిన్నకుంట వద్ద సగం రోడ్డుపైన వరి ఆరబెట్టుకోవడంతో రాకపోకలకు కూడా అంతరాయం కలుగుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పలమనేరు

రోడ్డు ప్రమాదంలో ఆకులకొత్తూరు వాసి మృతి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కర్ణాటకలోని శ్రీనివాసపురం సమీపం హరికేరి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బైరెడ్డిపల్లె మండలం ఆకులకొత్తూరుకు చెందిన సుబ్రహ్మణ్యం(35) మృతి చెందారు. సుబ్రహ్మణ్యం కర్ణాటకలోని చింతామణి వద్ద ఓ కోళ్ల పరిశ్రమలో ఇన్‌ఛార్జిగా పని చేస్తున్నారు. స్వగ్రామం నుంచి శుక్రవారం ద్విచక్ర వాహనంపై చింతామణికి వెళ్తుండగా హరికేరి వద్ద ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో అక్కడికక్కడే మృతి చెందారు.

సుబ్రహ్మణ్యం (పాతచిత్రం)

మతిస్థిమితం లేని వ్యక్తి..

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన ఘటన పెద్దపంజాణి మండలం తులసమ్మ గుడి సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్సై మారెప్ప వివరాల మేరకు... పలమనేరు-పుంగనూరు మార్గంలో మతిస్థిమితం లేని వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగా మృతి చెందారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కుప్పం పట్టణం: కుప్పం రైల్వేస్టేషన్ సమీపంలోని దళవాయికొత్తపల్లె రైల్వేగేట్ వద్ద రైలు కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల మేరకు.. దళవాయికొత్తపల్లె రైల్వేగేట్ వద్ద శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి(ముఖం పూర్తిగా దెబ్బతిన్న) మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి వద్ద ఉన్న ఫొటో ఆధారంగా వివరాలు సేకరించినట్లు చెప్పారు. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా సిగరమాగనపల్లికి చెందిన మురుగేష్(45)గా గుర్తించినట్లు వివరించారు. కుటుంబ సమస్యల కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మురుగేష్ (పాత చిత్రం)

ఇరువర్గాల ఘర్షణ

పుంగనూరు గ్రామీణ: భూ తగాదాలతో ఇరువర్గాలు ఘర్షణ పడి దాడి చేసుకున్న ఘటన చౌడేపల్లె మండలం మిట్టూరులో జరిగింది. గ్రామానికి చెందిన గంగులప్ప పొలంలో కొంతభాగం అన్న నరసింహులు ఆక్రమించాడు. ప్రశ్నించిన గంగులప్పపై దాడి చేశాడు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

శాంతిపురం, న్యూస్‌టుడే: రాళ్లబూదుగూరు పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ తుషార్ డూడి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, దర్యాప్తు దస్త్రాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ పనితీరును తెలుసుకున్నారు. గ్రామీణ సీఐ మల్లేష్‌యాదవ్, ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

'మెడికల్ మాఫియాను అరికట్టాలి'

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో జరుగుతున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట దళిత సంఘాల నాయకులు శనివారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. నాయకులు నరసింహులు, చిన్నరాయుడు, వెంకట్రమణ, మణి, రవన్న పాల్గొన్నారు.

(c) eenadu

భజగోవిందం.. జగదానందం

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి ఏడు శనివారాల నోము ఆచరించే భక్తజనంతో కిటకిటలాడింది. స్వామివారి మూలవిరాట్టు, ఆరుబయట విమాన వేంకటేశ్వరస్వామి, క్షేత్రపాలకుడు విశ్వేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వివిధ రుసుముల ద్వారా రూ.60,26,448 ఆదాయం లభించిందని ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

సంద్రం.. జీవన బంధం

ప్రకృతిలో ఎన్నో అందాలు.. కొన్ని మనసును మైమరపింపజేస్తాయి. కాకినాడ సాగర తీరంలో శనివారం సూర్యోదయం వేళ ఆకాశం బంగారు వర్ణంలో కాంతులీనింది. అందులో ఒక వైపు వేటకు చేపలు వేటాడుతున్న మత్స్యకారులు, పక్కనే ఆహార అన్వేషణ సాగిస్తున్న పక్షులు, దూరంగా ఓడల రాకపోకలు ఇలా.. తెల్లవారుతూనే జీవుల దినచర్య ప్రారంభమైంది. -న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)

గుట్టలు వేసి.. గుటుక్కు మింగి

ఆగని ఇసుక అక్రమాలు

న్యూస్‌టుడే, రాజోలు, మామిడికుదురు

తెల్లవారక ముందే చీకటి మాటున వశిష్ఠ నదిలోంచి ఇసుక తోడేస్తున్నారు. రాత్రంతా ఒడ్డున గుట్టలు వేసి ఉదయానికల్లా గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్లపై తరలించేస్తున్నారు. తర్వాత ఆ ప్రాంతంలో ఎలాంటి ఆధారాలూ కనిపించవు. రాజోలు నియోజకవర్గంలోని సోంపల్లి సహా దిండి, సఖినేటిపల్లి రీచ్‌లు ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ తరలింపునకు అడ్డాగా మారాయి. అక్రమార్కులు రూ.లక్షల్లో లాభాలు ఆర్జిస్తున్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రాజోలు మండలం సోంపల్లి రేవులో ఇసుక ట్రాక్టర్ల రద్దీ

అక్రమాలు ఇలా..	
ఒక్కో రీచ్‌లో తరలింపు: 60- 80 ట్రాక్టర్లు	ప్రతి ట్రాక్టర్‌కు వసూలు: రూ.450 - రూ.600

టాస్క్‌ఫోర్స్ ఏం చేస్తోంది..?

వశిష్ఠ నదీ పాయలో ఇసుక తవ్వకాలు, తరలింపులకు అధికారికంగా ఏవిధమైన అనుమతులు లేవు. రోజూ యథేచ్ఛగా సాగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులతో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ ఏం చేస్తోందన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇసుక దందా కింద నుంచి పై వరకు అందరికీ వాటాలు ఇస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా ఉన్నతాధికారులు సైతం వీటిపై దృష్టి పెట్టడం లేదన్న ప్రచారం సాగుతోంది. ఈ అక్రమాలను రాజోలు తహసీల్దార్ సీహెచ్ భాస్కర్, ఎస్సై బి.రాజేష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. సోంపల్లి రీచ్ నుంచి అక్రమంగా ఇసుక తరలింపుపై చర్యలు తీసుకుంటామన్నారు. అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

తాడుకు పరిశ్రమ చేదోడు

న్యూస్‌టుడే, అంబాజీపేట

కోనసీమలో ప్రస్తుతం కొబ్బరి అనుబంధ పరిశ్రమలు అరకొరగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ముడి సరకు ఆధారిత జియోటెక్స్‌టైల్స్ మ్యాట్‌ల తయారీకి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. ఇటీవల బ్యాంకర్లు, క్వాయర్ బోర్డు అధికారులు, మాచవరంలోని కొబ్బరిపీచు పరిశ్రమ ప్రతినిధులు కోటేశ్వరరావు, మణికంఠలతో కలెక్టర్ మహేష్‌కుమార్ సమావేశం నిర్వహించి వీటి తయారీపై సమీక్షించారు.

- మాచవరంలో జియో టెక్స్‌టైల్స్ ఉత్పత్తికి ఏర్పాట్లు
- కొబ్బరి తాళ్లకు ఏర్పడనున్న గిరాకీ

ఎన్నో ఉపయోగాలు

డొక్క నుంచి కొబ్బరి తాళ్లు, వాటితో జియోటెక్స్‌టైల్స్ మ్యాట్‌లను తయారు చేస్తారు. నీటి సుడుల వద్ద మట్టి క్షయం నివారణ, రహదారులు, పంట కాలువల పటిష్ఠత కోసం వీటిని వినియోగిస్తారు. జిల్లాలో కాలువలు, డ్రెయిన్లు, ఏటిగట్లు, రహదారుల నిర్మాణంలో కీలక భూమిక పోషించనున్నాయి. వీటిని వినియోగిస్తే రహదారులు, కాలువగట్లు కిందకు జారిపోకుండా ఉంటాయి. గ్రామీణ రహదారులు నిర్మించే సమయంలో 5 శాతం రహదారులకు జియోటెక్స్‌టైల్స్ వినియోగించాలని కేంద్రం ప్రభుత్వం సూచించింది.

కొబ్బరితాడుతో జియోటెక్స్‌టైల్స్ మ్యాట్‌లు తయారీయంత్రం

జిల్లాలో కొబ్బరి విస్తీర్ణం 1.26 లక్షల ఎకరాలు
వర్జిన్ కోకోనట్ ఆయిల్ పరిశ్రమ- 1
కొబ్బరిపీచు పరిశ్రమలు- 15
దొక్కతాడు పరిశ్రమలు- 510

‘శ్రీరాజరాజేశ్వరీ క్వాయర్ పరిశ్రమలో జియో టెక్స్‌టైల్స్ (భూవస్త్రం) తయారీకి ప్రణాళిక ఉంది. దీనివల్ల మరింత మందికి ఉపాధి దొరుకుతుంది. సాంకేతిక అంశాలపై అధ్యాయనం చేసి నివేదిక ఇస్తాం.’ అని క్వాయర్ బోర్డు అధికారి పవన్‌కిరణ్ అన్నారు.

ఏదీ పర్యాటక వైభవం

ఆదుర్రు బౌద్ధ స్తూపాల అభివృద్ధిపై ప్రభుత్వానికి నివేదిక

న్యూస్‌టుడే, మామిడికుదురు

ఆదుర్రులోని ఆది బౌద్ధ స్తూపం

వైనతేయ నది తీరంలోని మామిడికుదురు మండలం ఆదుర్రులో నిర్మించిన బౌద్ధస్తూపానికి చారిత్రక ప్రాధాన్యం ఉంది. దాదాపు 2,400 ఏళ్ల క్రితం అశోకచక్రవర్తి కుమార్తె సంఘమిత్ర.. సోదరుడు మహేంద్రుడితో కలిసి దీనిని నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయి. ఇక్కడి ప్రధాన స్తూపం, చుట్టూ ఉప స్తూపాలు, చైత్యాలు, ప్రార్థనా మందిరాలను దర్శించడానికి పూర్వం ఓడలపై భిక్షువులు వచ్చేవారు. మామిడికుదురు మండల కేంద్రం నుంచి 7, అమలాపురానికి 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చారిత్రక ప్రదేశాన్ని కేంద్ర పురావస్తు శాఖ తన ఆధీనంలోకి తీసుకుంది. 1923లో తవ్వకాలు చేపట్టి ఈ కట్టడాలను వెలుగులోకి తీసుకొచ్చింది. తర్వాత అభివృద్ధికి నోచుకోలేదు.

ఏటా ప్రత్యేక కార్యక్రమాలు

ఏటా బుద్ధ పూర్ణిమ, బౌద్ధ సాంస్కృతిక వారోత్సవాల సమయంలో భిక్షువులు పెద్దఎత్తున చేరుకుంటారు. పలు సందర్భాల్లో ప్రార్థనల నిమిత్తం విదేశాల నుంచి వస్తుంటారు. తాజాగా ఆదుర్రు ఆది బౌద్ధ స్తూపం అభివృద్ధికి ప్రతిపాదనలు, చేపట్టాల్సిన మౌలిక సౌకర్యాలకు సంబంధించిన నివేదికను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రభుత్వానికి అందజేశారు. నిధులు మంజూరయ్యేలా కృషి చేసి పర్యాటకంగా అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.

పండ్ల ముక్కల ఫలహారం

బాక్సుల్లో పెట్టి విక్రయం

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

రోజూ తీసుకునే ఆహారంలో పండ్లు, ఎండు ఫలాలు ఉండాలని చాలా మంది కోరుకుంటున్నారు. వాటిని కొని, కోసుకుని తినే సమయం ఉండక దీనిని చాలా మంది ఆచరణలో పెట్టలేకపోతున్నారు. ఇలాంటి వారికి వాటిని అందించి కొందరు ఉపాధి పొందుతున్నారు. పండ్ల ముక్కలు బాక్సుల్లో నింపి ఇంటికే అందిస్తున్నారు. ప్రైవేటు కార్యాలయాలకు చేరవేస్తున్నారు. ఒకప్పుడు నగరాలకు పరిమితమైన ఈ సంస్కృతి ఇప్పుడు అమలాపురం పట్టణంతోపాటు పల్లెల్లోకి విస్తరించింది. పిల్లలు, మహిళలు, వృద్ధులు ఇలా అన్ని వయసుల వారు విటమిన్లు, పోషకాలు కలిగిన పండ్ల ముక్కలు ఉండే బాక్సులు కొనుగోలు చేస్తున్నారు. సీజనల్‌గా దొరికే పండ్లతోపాటు పల్లీలు, మొక్కజొన్న, ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ వంటి ఆరు నుంచి ఎనిమిది రకాలను ఓ బాక్సులో అమర్చి అందిస్తున్నారు. అమలాపురం పట్టణంతోపాటు చుట్టుపక్కల మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల పరిధిలో చేరవేస్తున్నారు.

అమలాపురంలో సరఫరా చేసే వివిధ రకాల పండ్ల బాక్సులు

ఉదయం.. సాయంత్రం..

ఉదయం, సాయంత్రం వీటిని డెలివరీ చేస్తున్నారు. ఆదివారంతోపాటు పండగ వేళల్లో ఈ సేవలు అందుబాటులో ఉండవని ముందే చెప్తున్నారు. నెలవారీ ప్యాకేజీలూ అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రధానంగా ఉద్యోగ, వ్యాపారాల్లో బిజీగా గడిపేవారు వీటిపై ఆసక్తి చూపుతున్నారు. పిల్లలకు స్నాక్స్‌గా వీటిని పంపేవారూ ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ కార్యాలయ తీరిక వేళల్లో తింటున్నారు. నూనె పదార్థాలతో చేసిన అల్పాహారం కంటే పండ్లు, ఎండు ఫలాలు ఆరోగ్యానికి మేలని భావించేవారు వీటిని కొనుగోలు చేస్తున్నారు.



వాళ్లంతా ఎవరు..?

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పేద కుటుంబాలు రేషన్ సరకులు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టింది. కార్డులోని ప్రతి సభ్యుడు ఈ-కేవైసీ పూర్తి చేయాలని నిబంధన పెట్టారు. జిల్లాలో నేటికీ ఈ ప్రక్రియ పూర్తి కాలేదు. వేల సంఖ్యలో ఇంకా ముందుకు రావడం లేదు. ప్రతినెలా 90-92 శాతం మంది మాత్రమే రేషన్ తీసుకుంటున్నారు. ఇలాంటి వారి కార్డులను రద్దు చేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారు.

ముమ్మిడివరంలో ఈ-కేవైసీ నమోదు

పథకాలకు కార్డులు అవసరమని..

ఆరోగ్య శ్రీ, ఫీజు రీ యింబర్స్‌మెంట్, ఇతర ప్రయోజనాలు, ప్రభుత్వ పథకాలకు తెలుపు రేషన్ కార్డు అవసరమని గతంలో అనర్హులు వీటిని పొందారు. ఇందులో ఆదాయపన్ను చెల్లిస్తున్నవారు, ఉద్యోగులు ఉన్నారు. ప్రస్తుతం ఈకేవైసీకి రాని వారిలో వీరే ఎక్కువ మంది ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ-కేవైసీ ప్రక్రియ చేయడానికి ప్రభుత్వం గత డిసెంబరు నుంచి కార్యాచరణ చేపట్టింది. ఇంకా 58 వేలకు పైగా సభ్యులు దీనికి దూరంగా ఉన్నారు. నెలాఖరులోగా స్మార్ట్ కార్డులు తీసుకోవాలని డీఎస్‌ఓ ఎ.ఉదయభాస్కర్ కోరారు. ఈ-కేవైసీ చేయించుకోని, గత ఆరు నెలలుగా రేషన్ సరకులు తీసుకోని వారి గుర్తింపు ప్రక్రియ జరుగుతోందన్నారు.

ఎవరై ఉండవచ్చు..
- మృతులు
- వలస వెళ్లినవారు
- అనర్హులు

ఈ-కేవైసీ చేసుకోరు.. రేషన్ తీసుకోరు

జిల్లాలోని రేషన్ కార్డుల్లో సభ్యులు	15,36,798
ఈ-కేవైసీ చేయించుకున్న వారు	14,38,815
ఇంకా పూర్తిచేసుకోని వారు	58,261

జిల్లాలో వివరాలు

జిల్లాలో రేషన్ కార్డులు	పంపిణీ చేసిన స్మార్ట్ కార్డులు	ఇంకా అందజేయాల్సినవి	అక్టోబరులో సరుకులు తీసుకున్నవారు	తీసుకోని వారు..
5,36,573	4,93,819	38,111	4,85,288	51,285

తప్పుల సవరణతో.. తిప్పలు దూరం

న్యూస్‌టుడే, మండపేట, రామచంద్రపురం

పురపాలక సంఘాల పరిధిలో ఆస్తి పన్ను డిమాండ్ నోటీసుల్లో తప్పులను సరిదిద్దుకోవడానికి పురపాలక పరిపాలన శాఖ ఉన్నతాధికారులు అనుమతులు జారీచేశారు. ఇటీవల ఆస్తి పన్నుల వివరాలను పూర్తిగా ఆన్‌లైన్ చేశారు. ఈ క్రమంలో పలు తప్పులు చోటుచేసుకున్నాయి. వీటి కారణంగా పలురకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని పన్ను చెల్లింపుదారులు ఫిర్యాదులు చేయడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

సవరణలకు అర్జీ ఇలా..

రిజిస్టర్డ్ సేల్‌డీడ్ కాపీలో యజమాని పేరు స్పష్టంగా ఉండాలి. ఆధార్‌కార్డు లేదా పాన్‌కార్డు సరైన పేరుతో ఉండాలి. ఆస్తి చిరునామా నిర్ధారణకు విద్యుత్తు లేదా నీటి పన్ను బిల్లు, గతంలోని ఆస్తిపన్ను రసీదు జతచేసి సమీపంలోని వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆయా పత్రాలను పరిశీలించి కొత్త ఆస్తి పన్ను బిల్లు జారీ చేస్తారు. ఈ ప్రక్రియకు 7 నుంచి 15 రోజులు పడుతుంది. తమ దరఖాస్తు ఏ స్థితిలో ఉందో సీడీఎంఏ పోర్టల్‌లో పరిశీలించుకోవచ్చు.

మండపేటలో ఇంటి యజమానుల వివరాలు పరిశీలిస్తున్న సచివాలయ ఉద్యోగి

ఇవీ దోషాలు

- పేర్లలో అక్షర దోషాలు
- పూర్తి పేరు లేకపోవడం
- ఇంటి నంబరులోని అంకెల్లో తప్పులు
- చిరునామాలో పొరపాట్లు

జిల్లాలో గణాంకాలు..

పట్టణం	అసెస్‌మెంట్లు
అమలాపురం	17,465
మండపేట	15,463
రామచంద్రపురం	13,682
ముమ్మిడివరం	8,278

ఉచితంగా తప్పుల సవరణ

సరైన పత్రాలతో వార్డు సచివాలయాల్లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. పత్రాలు పరిశీలించి అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో సరిచేసి కొత్త వివరాలతో డిమాండ్ నోటీసులు జారీచేస్తాం.
-నాగనరసింహారావు, మున్సిపల్ ఆర్డీ, రాజమహేంద్రవరం

జిల్లాల వారీగానే ఐ.ఎ.బి. సమావేశాలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: రబీ సాగునీటి లభ్యతపై జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు గణన చేసి ఉన్నతాధికారులకు వివరాలు అందజేశారు. గోదావరి డెల్టా పరిధిలో నూరుశాతం ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు లెక్కలు కట్టిన విషయం తెలిసిందే. ఈ వివరాలను ఐ.ఎ.బి.(ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు(సాగునీటి సలహామండలి) సమావేశాలు ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో రైతులకు వెల్లడించాల్సి ఉంది. ఇందులో భాగంగా ఈ నెల 18న కాకినాడ, 20న అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారని జలవనరులశాఖ ధవళేశ్వరం సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు కె.గోపీనాథ్ వెల్లడించారు. తూర్పుగోదావరికి సంబంధించి తేదీ త్వరలో ప్రకటిస్తామని ఆయన శనివారం తెలిపారు.

మాట్లాడుతున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, చిత్రంలో కాపు నాయకులు

కార్తిక వనసమారాధన సందడి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కాపులు ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ, రాజకీయ రంగాల్లో పేరు తెచ్చుకోవాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. అమలాపురంలో గండువీధి కాపు కల్యాణ మండపంలో తెలగా అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో కాపు కార్తిక వనసమారాధన శనివారం నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జనసేన పార్టీ నాయకులు నల్లా శ్రీధర్, కల్వకొలను తాతాజీ, భాజపా నాయకులు నల్లా పవన్‌కుమార్ తదితరులు ఉసిరిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి కాపు సామాజిక వర్గీయులు తరలివచ్చారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ సంఘీయులు ఐక్యంగా ఉండి ఇతర కులాలను గౌరవించాలన్నారు. ఏపీ ప్రత్యేక రక్షణ దళం కమాండెంట్ కొండ నరసింహారావు దంపతులు శంఖం పూరించి ఉత్సాహపరిచారు.

కళ్లుచూసి కనిపెట్టేస్తారు

నేత్ర పరీక్షతో చక్కెర వ్యాధి గుర్తించే ఫండస్ కెమెరా

న్యూస్‌టుడే, యానాం

వైద్య పరీక్ష చేస్తున్న డాక్టర్ అనూష

మధుమేహాన్ని ఖచ్చితత్వంతో నిర్ధారించేందుకు ఉపయోగపడే అత్యాధునిక యంత్రం ఫండస్ కెమెరా యానాం ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులోకి వచ్చింది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ సహాయంతో పనిచేసే ఈ యంత్రం ద్వారా ఒక్కొక్కరికి వైద్య పరీక్షల నిర్వహణకు 20 నిమిషాలు పడుతుంది. సుమారు రూ.3 లక్షలు విలువ చేసే ఈ కెమెరా సహకారంతో కంటి నరాలలో రక్తప్రవాహంలో లోపాల్ని, చక్కెర వ్యాధి, నీటికాసులు, కేంద్ర నాడీవ్యవస్థలో లోపాలను గుర్తించవచ్చని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ టి.రవి శంకర్ తెలిపారు. నేత్ర పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే రోగులను డాక్టర్ అనూష ఈ యంత్రాన్ని ఉపయోగించి పరీక్షిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ పరీక్షలకు రూ.1500 నుంచి 2వేల వరకు ఖర్చవుతుందని, ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా సేవలు అందిస్తున్నామని చెప్పారు. పరీక్ష ఫలితాన్ని సెల్‌ఫోన్‌కు పంపిస్తామన్నారు.

ఆనగార్లంక గ్రామంలోకి గోదావరి నదీపాయలో దిగి వెళుతున్న స్థానికులు

బాట లేదు.. దాటలేరు..

పి.గన్నవరం, న్యూస్‌టుడే: గోదావరి వరదల సీజన్ ఈసారి ఆలస్యంగా ముగిసింది. ఈ ప్రభావం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ నదీపాయల్లో ఇంకా కొనసాగుతోంది. వాస్తవానికి 15 రోజుల క్రితమే ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి విడిచిపెట్టే జలాలు అత్యంత కనిష్ఠ స్థాయికి చేరుకోవాలి. అలా జరిగితే రేవుల్లో లంక గ్రామాల ప్రజలు తాత్కాలిక బాటలు వేసుకుని రాకపోకలు సాగించేందుకు వీలుంటుంది. ప్రస్తుతం మొల, మొకాలిలోతు నీరు ప్రవహిస్తోంది. ఈ కారణంగా ప్రజలు, విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి శనివారం 65,139 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెట్టారు. గత ఏడాది ఇదేరోజు సముద్రంలోకి 13,758 క్యూసెక్కులు విడిచిపెట్టారు. బ్యారేజీ నుంచి విడిచి పెడుతున్న నీరు అత్యంత నామమాత్రపు స్థాయికి చేరుకుంటేగాని తాత్కాలిక బాటలు వేసుకునేందుకు వీలుపడదు. దీంతో గోదావరి మధ్యలోని బూరుగులంక, పెదమల్లంక, ఆనగార్లంక రేవుల్లో లంకగ్రామాల ప్రజలు రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నారు.

మురుగు తొలగేలా.. మరింత నీరు నిలిచేలా..

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: దాళ్వాకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ ఎగువన గోదావరిలో పేరుకుపోయిన బురద, మట్టిని దిగువకు పంపేందుకు శనివారం ఉదయం బొబ్బర్లంక వద్ద మధ్యడెల్టా స్కవర్ స్లూయిస్‌ను తెరిచారు. ముందుగా గోదావరి ప్రధాన పనుల విభాగపు డిప్యూటీ డీఈ ఆనంద్‌బాబు గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసి 3.5 మీటర్ల మేర స్పిల్‌వే గేట్లను ఎత్తారు. దీంతో బురద, మట్టితో కూడిన నీరు అతివేగంగా దిగువకు కడలివైపు పరవళ్లు తొక్కింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4,811 క్యూసెక్కులను అధిక ఉద్ధృతితో సముద్రంలోకి విడిచిపెట్టామన్నారు. తూర్పు, పశ్చిమ, మధ్యడెల్టాల పరిధిలో నిర్దేశించిన ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరు అందించాలంటే ఈ కార్యక్రమం ఏటా చేయాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌వర్క్స్ ఏఈలు ఆర్.సునీల్‌బాబు, రాధాకృష్ణ, సర్పంచి నరాలశెట్టి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆదివారం తూర్పుడెల్టా ధవళేశ్వరం వద్ద ఈ కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

భారత ప్రభుత్వ ప్రోత్సాహంతో జాతీయ అభివృద్ధి సంస్థ
గోల్డ్ అప్రైజర్ శిక్షణా కార్యక్రమం
తేది: 22-11-2025 నుండి 29-11-2025 వరకు
సమయం: ఉ॥ 10 గం॥ నుండి మ॥ 2 గం॥ల వరకు
ప్రదేశం: గుండువారి వీధి, మార్కెండయస్వామి గుడి వెనుక, సువర్ణవర్తక సంఘం కళ్యాణ మండపం, రాజమండ్రి
కనీస అర్హత: వయోపరిమితి లేదు, స్త్రీలు, పురుషులు అర్హులు. బ్యాంకులలో, నగల షాపులలో ఉపాధి అవకాశాలు, తాకట్టు దుకాణాలు పెట్టవచ్చును.
●కోర్సులో పాల్గొన్న వారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిత సర్టిఫికెట్ ఇవ్వబడును.
ఫీజు మరియు తదితర వివరాలకు: సం॥ 81792 47780

GREEN FIELD SCHOOL
INTERNATIONAL
Vakada, Kakinada, Kakinada Dist., A.P
NURSERY - XII
REQUIRED STAFF
Pre Primary Teachers
Primary Teachers (Grade I-V)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Secondary Teachers (Grade: VI - X)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Senior Secondary Teachers (Grade: XI & XII)
Mathematics, Physics, Biology, Chemistry,Computer Science, Accountancy, Business Studies, Economics, Physical Education
Experience in teaching foundation courses (IIT JEE & NEET)
Activity Teachers
Dance, Music, Art, Swimming Coach (Male / Female), Skating, PET (Male / Female)
Office
Admin Officer, DTP Operator, Receptionist, Floor Co-ordinator, Hostel Warden (Male / Female)
Accommodation & food will be provided to Residential Staff.
Eligibility: Minimum 3 to 5 Years Experience in CBSE Schools
Interested and eligible candidates are invited to send the application through mailbefore 6th December, 2025
CONTACT DETAILS
Email: gfskakinada@gmail.com, Cell: 93 973 67 888, 93 925 31 999

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా | గాల్‌బ్లాడర్ | గర్భాశయం | బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

FOR SALE

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామంనకు చేరువలో హైవేకి 2km దూరంలో వ్యవసాయ క్షేత్రంనందు 50 టేకు చెట్లు అమ్మకమునకు కలవు. ✆ 95536 61464

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 Nos. Bolero Neos, 1 No. Scorpio, 2 Nos. Tata Electric Cars & 1 No. Maruti Tours Car for Sale. M: 9293107575, 7386109141.

BUSINESS SERVICES

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 94933 38823.

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddy gudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

[illegible]

WOOD

50 సం॥ల వయస్సుగల 650 టేకుచెట్లు అమ్మకమునకు కలవు [illegible] Contact Cell: 98484 70700. [illegible]

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

HOME TUITIONS

రాజమండ్రిలో హైస్కూల్ విద్యార్థికి ఇంటి వద్దకు వచ్చి బోధించుటకు తెలుగు పండిట్ కావలెను. Contact: Cell: ✆ 95150 53174.

FINANCIAL SERVICES

అన్ని రకముల లోన్స్ చేయించ బడును నో CIBIL ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పించబడును. బంగారం విడిపించుకొనుటకు డబ్బులు ఇప్పించబడును. 96663 99944

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60 Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కడైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911

గురజానపల్లిలో ఎ.1.20 సెంట్లు & జి.వేమవరంలో ఎ.1.20 సెంట్లు మామిడి తోటలు మరియు చిత్రాడలో 436గజాల జన చైతన్య స్థలం అమ్మకంనకు కలదు. ✆ 94401 77026.

షాపింగ్ కాంప్లెక్స్ & హౌస్ అమ్మకమునకు కలవు
పెద్దాపురం మండలం, దివిలి మెయిన్ రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును
98660 22884

FLAT FOR SALE

AMALAPURAM

3BHK East & West SV Residency, Near Red bridge RDO Office, NTR Marg, Amalapuram Cont: ✆ 9849530316.

KAKINADA CITY

West facing 750 Sft. Flat with wood work and ceiling cost 28.00 Lakhs in Vijay towers, near Sagar Public School, Seven hills Road, Kkd. Cell: 88852 00052.

FLAT FOR SALE
3 BHK FLAT 301, 4th Floor With TEAK WOOD & ROSE WOOD Cup Boards, Doors and Windows
Sri Rangarayanim Residency, Bhanugudi Oppsit SP Office, Kakinada.
Cell: 97056 18777, 98497 31220

కాకినాడ, విద్యుత్నగర్ చెర్రీ రాజేశ్వరినగర్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 బెడ్రూమ్ తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మకం. Contact: ✆ 81067 06066.

రెడీటు ఆక్యుపై కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్‌స్ట్రీట్ 1800sft E&S ఫేసింగ్, సెమీ డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకం. ✆ 99890 32029, 96403 29999

కాకినాడ భానుగుడి దగ్గర కొండయ్య పాలెంలో 3BHK ఇండివిడ్యువల్, రెడీ టు ఆక్యుపై గ్రౌండ్ & 1st ఫ్లోర్ 2 ఫ్లాట్స్, సెమీ కమర్షియల్ అమ్మకమునకు కలవు. ✆ 99899 41785

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.6లో [illegible] ✆ 99853 22233, 93973 22233.

రెడీటు ఆక్యుపై KKD, [illegible] 3BHK [illegible] 9989095805, 8688860420

KKD, APSP 2nd గేట్ [illegible] 3BHK & 2BHK [illegible] ✆ 9848266054.

KAKINADA RURAL

కాకినాడ, సర్పవరం IOC [illegible] RERA [illegible] ✆ 77320 09999.

RAJAMAHENDRAVARAM CITY

2 BHK, 1100 Sft, East Facing Flat For sale. Lift, Car Parking, Beside GSL Medical College, Close to Highway. Ph: 9441467091.

Spacious 2340 Sft 2BHK W/F New Flat Sale in Sangeetha Venkata reddy Street Jn., Road Rajah mundry. Ph: 9848291111.

★★★రాజమండ్రిలో 50 గజాల హౌస్ 26 లక్షలకే మరియు GSL బొమ్మూరులో గజం 12,499/-, ఎయిర్‌పోర్ట్ దగ్గర 9499/- మాత్రమే. ✆ 97044 25384

3 BHK ఫర్నిష్డ్, 1240Sft ఫ్లాట్, 3rd ఫ్లోర్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. RJY మోరంపూడి జంక్షన్, భవ్య ట్రినిటీ అపార్ట్‌మెంట్. ✆ 8639916991, 9154989444.

RJY, గాంధీపురం మేడూరి సత్యనారాయణ వీధిలో ఐశ్వర్య అపార్ట్‌మెంట్స్‌లో 2nd ఫ్లోర్‌లో 2 bhk N/F ఫ్లాట్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్, Ct. 8885019329

FLAT FOR SALE
READY TO MOVE
New 4 BHK 5220 Sft
EAST FACING
5th FLOOR
Model Colony, VI Puram Rajahmundry
95509 96143, 90302 47775

GENERAL

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

AVR Vihar, Flat 304, WF, 3rd Flr. Beside Harshavardhana School, Sambhunagar, RJY, Cont: 93470 77721, 81430 55661.

డబ్బులు వడ్డీలకు ఇచ్చి మోసపోకండి. 2 BHK ధరకే 3 BHK Flat అమ్మకం. నున్నరోడ్డులో అన్ని వసతులతో అమ్మకం. ✆ 81065 28668.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఉచిత నిర్మాణం
అతి సుందరంగా రూపుదిద్దుకుంటున్న NH-16 మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఉచితంగా 2BHK వ్యక్తిగత ఇల్లు అనకాపల్లి, కశింకోట నందు విశాఖ
Cont.: 9912201199

AMALAPURAM

HIG-16, 313.33 చ॥గ॥ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ & ఏర్పంతెన మెయిన్‌రోడ్ ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ AP హౌసింగ్ బోర్డు కాలనీ, అమలాపురం నందు అమ్మకమునకు కలదు. ✆ 99630 66783.

KAKINADA CITY

కాకినాడ అశోక్‌నగర్ బ్యాంక్ కాలనీ వెనుక దుర్గా టెంపుల్ వీధిలో శ్రీనివాస నిలయంలో 200 గజముల ఇల్లు అమ్మకమునకు కలదు. ఫోన్ : 9502943464

కాకినాడ, వలసపాకల శుశ్రుత హాస్పిటల్ వీధిలో ఈస్ట్ ఫేసింగ్ 311 చ॥గ॥లు గల 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

కాకినాడ, గొడారిగుంట, దుర్గమ్మ తాడి, BC కాలనీలో D.No. 70-19-14, 80 గజాల్లో N/F హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 96521 34707

కాకినాడ అచ్చంపేట జంక్షన్
నన్నయ్య యూనివర్సిటీ 6 లైన్స్ రోడ్ ప్రైమ్ ఏరియాలో
గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్ నందు
183 చ॥గ॥లలో 2BHK బిల్డింగ్స్ & 3BHK విల్లాస్
80% బ్యాంక్ లోన్.
96767 17778
96031 94449

KAKINADA RURAL

కాకినాడ, రామేశ్వరం [illegible] ✆ 98484 84843, 7780745490.

KKD(R), కొవ్వాడ [illegible] ✆ 98490 15134, 90594 71096.

కాకినాడ రూరల్, [illegible] ✆ 98494 20475.

ప్రతిష్ఠ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ కారు పార్కింగ్‌తో
ఈస్ట్ ఫేసింగ్ 2 BHK 180 గజములలో, నార్త్ ఫేసింగ్ 2 BHK 140 గజములలో, శుభాకరితేజ స్కూల్ దగ్గరలో సర్పవరం, కాకినాడ
90108 87333

RAJAMAHENDRAVARAM CITY

★★★ రాజమండ్రి, లాలాచెరువు హౌసింగ్‌బోర్డ్ కాలనీలో MIG NH58 1km 35x68=265 yards E/F old house sale. ✆ 90301 00536

E/F బిల్డింగ్ అమ్మకం. 62 చ॥గ॥ల్లో 3 పోర్షన్లు, రాజమండ్రి స్టేడియం రోడ్, కోటక్ మహీంద్ర బ్యాంక్ పక్క వీధి, ధనలక్ష్మి సైకిల్ షాప్ పక్క సందులో బ్యాంక్‌లోన్ సౌకర్యం ✆ 98497 26896

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ॥గ॥ల్లో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. Contact: ✆ 98492 45886.

GROUP HOUSE FOR SALE
రాజానగరానికి 1km దూరంలో ADB రోడ్ సాక్షి దగ్గర, భవాని గార్డెన్స్, వెంకన్నపేట నందు 3 East, 2 West ఫేసింగ్ 2 BHK గల గ్రూప్ హౌస్ అమ్మకమునకు కలదు. (Direct Parties Only)
Cell: 77990 81666

LAND FOR SALE

KAKINADA RURAL

1.15ఎ॥ కాకినాడ, కరప, వేములవాడలో రామచంద్రపురం హైవేకు, లేఅవుట్‌నకు, ఇళ్లకు అనుకుని గల పొలం అమ్మకం నో బ్రోకర్స్ ✆ 93999 34499.

KOTHAPETA

పలివెల పరిధి ఇంద్రిగలో స.నెం.747/6, 748/10, 749/9 1.62 ఎ॥లు, 749/5, 749/6లో 0.34 మాగాణి భూమి పూర్తి డాక్యుమెంట్‌తో అమ్మకం. ✆ 98482 80204

RAJAMAHENDRAVARAM RURAL

పుణ్యక్షేత్రం దగ్గర, జి.ఎర్రంపాలెం గ్రామంలో, ద్వారపూడికి వెళ్లే రోడ్డు దగ్గరలో నర్సరీకి ఎదురుగా 2 ఎకరాల 30 సెంట్లు గ్రామంలో పొలం అమ్మబడును. ✆ 81216 00573.

GENERAL

పొలం అమ్మబడును
7.44 ఎకరములు
బిల్లానందూరు గ్రామం కోటనందూరు మండలం (తుని దగ్గర) కాకినాడ జిల్లా ఈస్ట్ గోదావరి నందు అమ్మకానికి కలదు.
9866558846
9550783573

6400 sq.yards with 2 roads facing highway in Nidadavole for commercial purposes. Ph.no: 8978378537

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

నల్లజర్ల మం, గుండేపల్లి పరిధిలో క్లియర్‌టైటిల్ 3 బోర్ వెల్స్ నీటి వసతి 4 సం॥ వయస్సు గల పామాయిల్ తోటభూమి 11.50ఎ॥ & సం॥ వయస్సు గల పామాయిల్ తోట భూమి 1.50ఎ మొత్తం 13ఎ॥ అమ్మకం. ✆ 9908508858, 7382988232

స్థలం అమ్మకం
కాకినాడ జిల్లా, అన్నవరం బైపాస్ రోడ్, శ్రీ సత్యనారాయణస్వామి నమూనా ఆలయం దగ్గరలో 4 ఎకరముల భూమి అమ్మబడును.
Cont: 98491 22371
96031 10500

PLOT FOR SALE

KAKINADA CITY

321sq.yds 40x70 W/F Commercial property for Hospitals, Shops, Offices. Pratap Nagar, Kkd for Sale. No Brokers 93999 34499.

మన కాకినాడకు అతి చేరువలో మెడికవర్ హాస్పిటల్ దగ్గరలో
145 చ॥గ॥ల ఇంటి స్థలం కేవలం 9,90,000/- లకు మాత్రమే
కార్తీకమాసం సందర్భంగా రిజిస్ట్రేషన్ ఛార్జెస్ ఫ్రీ
స్పాట్ రిజిస్ట్రేషన్
96031 94449

560 Sq.Yds plot for sale in Chollangi: Besides Yanam KKD Road; Contact Cell: 9391711101

407 Sq.Yds. East Facing at Panasapadu (Vi) Nr. Sarpavaram. Brahmin Colony Nr. Vinayaka Temple Contact: 9848020990.

Shubham County Premium Layout 259 Sq.Yds West Facing Turangi Village Price @ 26K Per Sq.Yd Singa Infra ✆ 9100951269.

400 చ॥గ॥ సామర్లకోట డబుల్ రోడ్డుకు ఆనుకుని ఐడల్ కాలేజ్ ఇంద్రంపాలెం లాకుల వద్ద * ఇల్లు కూడా అమ్మకంనకు కలదు. ✆ 9490952819.

కాకినాడ, తిమ్మాపురం పోలీస్ స్టేషన్ దగ్గర్లో సతీష్‌చంద్ర మార్గ్ 4వ లైన్‌నందు 333 చ॥గ॥ W/F కాంపౌండ్ వాల్‌తో గల స్థలం అమ్మకం. ✆ 88977 67822

కాకినాడ - సర్పవరం భావనారాయణ స్వామి టెంపుల్ దగ్గర, పోస్టల్ కాలనీ 200 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. సంప్ర॥ 98665 16633.

PITAPURAM

PLOTS FOR SALE
చేబ్రోలు Y జం. 431 చ.గ & 464 చ.గ. (2 ప్లాట్స్) ఈస్ట్ ఫేసింగ్ , కాకినాడ - కత్తిపూడి NH 216 రోడ్ ఫేసింగ్
లొకేషన్: https://tinyurl.com/2nrdxyvk
9849137721
9849512534

RAJAMAHENDRAVARAM CITY

RJY, JN Road Facing Commercial South facing 400 syds Site for sale direct parties only. ✆ 9951015578

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర రెడీ టు కన్‌స్ట్రక్షన్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

రాజమండ్రి కోరుకొండ రోడ్ P&T కాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ॥గ॥ స్థలం & లక్ష్మీవరపు పేటలో 3 BHK ఫ్లాట్ 1460 Sft అమ్మకము. Cont: 94942 33889

RJY, వెంకటేశ్వరనగర్ N/E 300 చ॥గ॥. మున్సిపల్ కాలనీ 266 చ॥గ॥ నార్త్/F స్థలం అమ్మకం. Contact Cell: 89776 17777.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో DBV.రాజు టౌన్‌షిప్‌లో ఈశాన్యం ఎంట్రన్స్ 20x7, E/W 40, S/N 53 - 250 గజాల స్థలం అమ్మకం. గజం: 18,000. ✆ 88974 05165.

రాజమండ్రి, దివాన్‌చెరువు సువర్ణభూమి గేటెడ్ కమ్యూనిటీ లేఔట్ నియర్ BVC ఇంజినీరింగ్ కాలేజ్ N/W కార్నర్, 534 యార్డ్స్ అమ్మకం. ✆ 9491961844

రాజమండ్రి, బొమ్మూరు AMG దగ్గర్లో తక్షణ ఇంటి నిర్మాణం అనువుగా రుడా అప్రూవల్ ప్లాట్స్ అమ్మకం కలవు. లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 9640422999.

రాజమండ్రి, కొంతమూరు చందన రమేష్ లేఅవుట్‌లో 180 గజాల 34x49 కొలతలతో స్థలం అమ్మకం మరియు అద్దెకు డాబాపోర్షన్ కలదు. ✆ 90599 33495, 92480 99184

GENERAL

Rajahmundry Prakashnagar Nr. Mugdha Mall 940 Sq.Yds. E/S Corner Comml., 2)2.50 Acr Land Opp. GIET College. Ct.: 8106538099.

స్థలం అమ్మకం
కోనసీమ జిల్లా, అల్లవరం గ్రామం, దేవగుప్తం రోడ్డు, 3726.80 చ॥గ॥లు మరియు 5033.6 చ॥గ॥ల స్థలాలు వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

తాళ్లపూడి, ఆంధ్రాబ్యాంక్ రోడ్ సూర్య ఇ.మీ. స్కూల్ ఎదురుగా 139/ 125.66/ 173.94/ 122.44/ 143.11 గ॥ స్థలం అమ్మకం. ✆ 83090 25067.

స్థలము అమ్మబడును
రాజమండ్రి, జాంపేట, దానవాయిపేటరోడ్‌లో ఆనంద్ రీజెన్సీ హోటల్ పక్కన 2691.35 స్క్వేర్‌యార్డ్స్ స్థలము అమ్మకమునకు కలదు. కమర్షియల్ కాంప్లెక్స్, రెసిడెన్షియల్ కాంప్లెక్స్, హాస్పిటల్స్, హోటల్స్‌కు అనువైన స్థలము అమ్మబడును.
సంప్రదించండి:
98494 89958
80084 61919

[illegible] ✆ 97049 20412, 97019 41083.

[illegible] No.9లో న్యూ లైఫ్ పబ్లిక్ స్కూల్ దగ్గర N/F 200 చ॥గ॥లు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. Contact ✆ 98484 47789.

ఆర్థిక రాజధాని వైజాగ్ గూగుల్ వంటి కంపెనీలకు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర VMRDA అప్రూవ్డ్ వెంచర్స్ 70% లోన్ స్థలములు కలవు. ✆ 8328077728, 7780541116.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్డ్ 70% లోన్ 133 గ॥ నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

VJA హరివిల్లు క్వాలిటీ డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీసేల్ ✆ 95427 56666.

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు దగ్గరలో 200 చ॥గ॥ మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ॥గ॥ స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

గోకవరం LIC ఆఫీసు ఎదురుగా వున్న టీచర్స్ కాలనీలోని రవీంద్రనాథ్ గారి ఇంటి వెనుక గల 251 గజాల స్థలము అమ్మబడును. ✆: 94409 22063.

266 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. 'ఆదిత్య గ్రీన్‌సిటీ' పెద్దాపురం, పాత పెద్దాపురం రోడ్, ప్లాట్‌నెం.159, E/F, 60 అడుగుల రోడ్ ఫ్రంట్, ఆసక్తి ఉన్నవారు సంప్ర: 99666 98999.

కాకినాడ, చీడిగ S.B. వెంచర్స్ నందు 300 చ॥గ॥ W/S కార్నర్ బిట్ పండూరు లక్ష్మి వెంచర్స్‌లో డిటిసిపి లేఔట్‌లో 153 చ॥గజాల W/N కార్నర్ స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర: 9866516633.

TO LET

TO-LET for 3 BHK Flat with Teak & Rose Wood Doors & Cup Boards Sri Rangarayanim Residency, Bhanugudi Opp. SP Office, Kkd. ✆ 97056 18777, 98488 36987.

రాజమండ్రి JNరోడ్ వాకర్స్‌రోడ్ 1st వీధి JMK రెసిడెన్సీలో అద్దెకు. 3BHK లగ్జరీ ఫ్లాట్, పూజగది, లిఫ్ట్, జనరేటర్ మున్సిపల్ వాటర్ ✆ 93955 32032.

Kkd, భానుగుడి, శ్రీరామ్‌నగర్ పోస్టాఫీసు ప్రక్కన శ్రీ సూర్యా అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ అద్దెకు కలదు. వెజిటేరియన్స్‌కి మాత్రమే. ✆ 8688077994

కాకినాడ, నాగమల్లితోట జంక్షన్ s.v.రంగారావు విగ్రహం దగ్గర భాగ్యనగర్ గ్యాస్ ఆఫీస్ ఎదురుగా వెంకట్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్, 3 BHK Flat అద్దెకు కలదు. ✆ 92481 45599.

కాకినాడ, GGH పక్కన, క్రైస్ట్ చర్చ్ ఎదురుగా వెంపటవారి వీధి, డో.నెం. 23-2-4/3, గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్‌కి, 1st ఫ్లోర్ రెసిడెన్స్‌కి కలిపి బిల్డింగ్ అద్దెకు. Contact: 99634 08787.

COMMERCIAL

GANESH CHOWK, Tanuku 8000 sft Commercial space for Rent. Suitable for Banks, Showroom, Hospital, Play School. ✆ 91775 92229, 90146 52433.

Kakinada Mainroad Masjid Centre East facing G+2 (3 Floors) Shop for Rent. Cont. Cell: 98484 72442.

రాజమండ్రి, లలితానగర్, L.B.శాస్త్రి రోడ్‌లో 2 అంతస్తుల ఇండివిడ్యువల్ బిల్డింగ్, ఆఫీసులు, డెంటల్ హాస్పిటల్, ప్లే స్కూల్, కోచింగ్ సెంటర్లకు అనువైనది విశాల పార్కింగ్‌తో అద్దెకు. ✆ 7382981111.

హాస్పిటల్/ కమర్షియల్‌కు Rjy, దానవాయిపేట, మున్సిపల్ కమిషనర్ గారి బంగ్లా ప్రక్కన, వకుళ చిల్డ్రన్స్ హాస్పిటల్ క్యాంపస్, II ఫ్లోర్, 3500 sft, BED Liftతో అద్దెకు కలదు. సెల్: 98481 83919.

Rjy, లాలాచెరువు, భారత్ పెట్రోల్ బంక్ ఎదుట వీధిలో ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్, 1st ఫ్లోర్, 3.5 BHK రెసిడెన్షియల్/ ఆఫీస్‌లకు అద్దెకు. ✆ 79896 43529.

కాకినాడ, విద్యుత్నగర్ వినాయకుని గుడి ఎదురుగా IVR Magnam నందు 1830x2=3660 Sft., 1st ఫ్లోర్ అద్దెకు కలదు. ఆఫీస్, ఎగ్జిక్యూటివ్స్ కొరకు, బ్యాంకులకు. Cont: I.సురేష్, 98495 32758.

రాజమండ్రికి 7 Km దూరంలో పుణ్యక్షేత్రం నుండి సంపతనగరం వెళ్ళే రోడ్‌లో E/F (86x65) 5600 చ॥అ॥ ఇండస్ట్రియల్ షెడ్ అద్దెకు కలదు. ✆ 93944 08899.

అమలాపురం, B.V.R's ఎస్టేట్స్, ఎర్రవంతెన నుండి చల్లపల్లి రోడ్‌కి 500 మీటర్ల దగ్గరలో కమర్షియల్ ఖాళీస్థలములు, గొడౌన్స్, షాపులు రెడీ టు ఆక్యుపై కలవు. ✆ 98495 30316, 98491 35558.

కాకినాడ, శాంతినగర్, [illegible] ✆ 98484 84843.

[illegible] ✆ 88977 67822.

రాజమండ్రి హుకుంపేట జంక్షన్‌లో హైవేకి ఆనుకొని 2500 Sft. గల షోరూమ్ అద్దెకు ఇవ్వబడును. అన్ని సదుపాయాలతో. Cont. Cell: 72075 99660.

JOBS

WANTED TEACHERS to teach 1st to 10th all Subjects (E.M), Attractive Salary & PF. Attend the Interview on 17-11-2025 to 20-11-2025. Cont: Bala Manikanta EM School, Dwarapudi, Cell: 94946 56142.

WANTED STAFF Ravindra High School. Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

WANTED COMPUTER Operator female (MS Office, MS Excel) with speed Typing in English at Amalapuram. Salary upto 18K. ✆ 96184 66665.

Wanted Teachers and Office Assistants Hr Maths, Hr Hindi Graduates, Kakinada. ✆ 95428 61713.

Job Awarness Program Chiefguest TCS Manager Placement Assistance. Qua: 10th to PG ✆ 8885607242

Walk in interview
ORA MOTORS PVT LTD
2 Wheeler Sales Front Office (F) and Sales Executives (M) Mechanics and Water wash Boy
Qly: 10th and Above, Exp: 1yr Age: 18 to 45.
Interview Date
17.11.2025, 9 AM to 4 PM
Location: OPPSITE MAYURI THEATER, Suryanarayana Puram, Kakinada.
Ph: 9281043702, 7731929492

ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి అనుభవం కలిగిన Sr. Accountant (Tally, Gst) & Security Guard (Male) పెద్దాపురం, సామర్లకోట లోకల్ వారు కావలెను. Cont. Cell: 94923 07699.

రామకృష్ణ గ్రూప్, HYD, VJAకు అనుభవం కల్గిన బైక్ మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA, ✆ 94413 81122.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

మారేడుమిల్లిలో రిసార్ట్ నందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్, క్లీనింగ్, కుకింగ్, సూపర్‌వైజింగ్ సిబ్బంది కావలెను. భోజనం వసతి కలదు. సంప్ర: 8878123999.

కాకినాడలో బ్రాహ్మిన్స్ ఇంటిలో ఉంటూ వెజిటేరియన్ వంట, ఇంటిపని చేయు ఏ బాదరబందీ లేని 35 సం॥లలోపు బ్రాహ్మిన్స్ స్త్రీ కావలెను. Cont. Cell: 98494 11285.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణీలకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్ ✆ 96035 93843

రామకృష్ణ గ్రూప్, VJA, HYD. న్యూడిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA, ✆ 95736 91122.

రత్నగిరి డెవలపర్స్, కాకినాడ
నందు పనిచేయుటకు
ఉత్సాహవంతులైన యువకులు (M) కావలెను.
Property Manager - 10 No's
Property Advisors - 30 No's
జీతం: ఫిక్స్‌డ్ శాలరీ
రూ.15,000/- నుండి 30,000 వరకు
అర్హత: ఏదైనా డిగ్రీ, వయస్సు: 21 సం॥ నుండి 35 సం॥, యువకులకు అవకాశం.
అడ్రస్: రత్నగిరి డెవలపర్స్
Opp: SP ఆఫీస్ ఎదురు వీధి, SBI ప్రక్కన, వెంకట పద్మ హైట్స్, 2వ అంతస్తు, మాధవనగర్ - కాకినాడ.
Resume Send What'sapp
72868 02999
72868 07999

రామకృష్ణ గ్రూప్, VJA. ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+ వ+ మంచి జీతం. ✆ 90631 72246, 82475 00792

హైదరాబాద్‌లో తెలుగు మాట్లాడే వాళ్ళు ఇంట్లో ఉండి వంట ఇంకా చిన్న పనులు చేయుటకు మనిషి కావలెను. హిందుస్ ప్రిఫర్డ్ శాలరీ: 23000. Contact Cell: 970 425 5514.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు కోఆపరేటివ్ అకౌంట్స్‌లో అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆ 99898 76799.

అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: 20,000 to 25,000 + ఇన్సెంటివ్, నో టార్గెట్స్, 2 వీలర్ మస్ట్. ✆ 73826 65577.

రాజమండ్రిలో BEPL సోలార్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & లైసోనింగ్ కొరకు 2 వీలర్ ఉన్నవారు కావలెను. ✆ 79935 94455, 76809 99871.

కాకినాడ, ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్/ ఇన్‌స్పెక్టర్‌గా పని చేయుటకు కనీసం 4-5 సం॥ అనుభవం ఉన్నవారు కావలెను. మాజీ సైనిక ఉద్యోగులకు ప్రాధాన్యత. సంప్రదించండి సెల్: 80085 77055.

రాజమండ్రిలో మాఆఫీస్ నందు పనిచేయుటకు ఆఫీస్ బోయ్ కావలెను. Qualification: Min. 10th, Age: 18-22 Years. Contact Cell: 94949 13128.

రాజమండ్రి డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ శిక్షణ & ఉద్యోగావకాశాలు, ✆ 96661 20044.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు 10th చదివిన బోయ్స్ కావలెను. ESI + PF కూడా ఇవ్వబడును. Cont Cell: 94947 11544, 97017 30347.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

హైదరాబాద్‌లో ఇంట్లో 3 సం॥ పాపని చూసుకొనుటకు ఆడ పని మనిషి కావలెను. సంప్ర: Contact: Cell: 79895 44021, 94906 82727.

కాకినాడలో జ్యూయలర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్‌బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం ✆ 88855 92495

కాకినాడ మరియు రాజమండ్రి ఏదర్ ఎలక్ట్రికల్ టూ వీలర్ షోరూంనందు సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. మెకానిక్స్ కూడా కావలెను. ✆ 8008884256.

రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆ 8125976176, 9966005533

యేరుకొండ సౌండ్ సిస్టమ్స్ (Rjy)లోకి సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్, సౌండ్ ఇంజనీర్, టెక్నీషియన్ కావలెను. అనుభవం ఉన్న వాళ్ళకి ప్రాధాన్యత: 9848832038

Male: టీమ్ లీడర్స్, మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు ప్రముఖ ఆక్వాకల్చర్ కంపెనీ కోసం కావలెను. మంచి జీతం+TA. ఫోన్: 7993273886

హెర్బల్ లైఫ్ ఆఫీస్‌నందు టెలికాలింగ్ చేయుటకు యువతులు కావలెను. వయస్సు: 20 to 50 జీతం: 10K to 15K. Q: 10th to డిగ్రీ ✆ 9505642689.

PACE Council వారి మోడల్ ఎంసెట్ మోడల్ నీట్ పరీక్షలు నిర్వహించుటకు మండలాల వారీగా కోఆర్డినేటర్లు కావలెను. ✆ 93901 47316, 89784 02238

తణుకు హోటల్‌లో క్యాషియర్ & సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు 10th క్లాస్ చదివిన స్త్రీ/పురుషులు (వయస్సు 20 సం. పైన) కావలెను. సెల్: 98665 36939.

తణుకులో షాపునందు గుమస్తాగా పనిచేయుటకు కావలెను. ఫ్యామిలీ (కుటుంబం)తో ఉండుటకు వసతి కలదు. 40 సం॥ పైన వార్కి ప్రాధాన్యత. ✆ 98660 98144.

WANTED
A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES
AREA MANAGER
FOR SELLING MOTOR INSURANCE
CTC Rs.3.5-4.5 LACS/ANNUM
PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE.
LOCATION
AMALAPURAM, KAKINADA
send your RESUME to
resume@skiretail.in
✆ 9840335849
Ski Retail Capital limited
No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

KKD: Reputed Banksలో Managersగా. Salary, Incentives, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

కాకినాడ, అశోక్‌నగర్‌లో గల ఫంక్షన్ హాలు నందు పని చేయుటకు వాచ్‌మెన్ మరియు సూపర్‌వైజర్ కావలెను. ✆ 96429 20999, 99088 35100.

అన్నవరంలోగల పెట్రోల్‌బంక్ నందు క్లీనింగ్ చేయుటకు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆడ మనిషి కావలెను. ✆ 96429 20999, 99088 35100

కావలెను
రాజమండ్రిలో URHOM ప్రముఖ ఇంటీరియర్ షోరూమ్ నందు పనిచేయుటకు
✦ Tally మరియు అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్ -2
✦ డెకరేటివ్ లైటింగ్ సేల్స్‌లో అనుభవం గల అభ్యర్థులు
✦ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) (ఫర్నిచర్ సేల్స్‌లో 3 సం॥లు అనుభవం కలిగి ఉండాలి)
✦ సూపర్‌వైజర్స్ (మాడ్యులర్ కప్‌బోర్డ్స్‌లో అనుభవం కలిగి ఉండాలి)
✦ డ్రైవర్స్
✦ హౌస్‌కీపింగ్ లేడీస్
✦ హెల్పర్స్ ✦ బాయ్స్
కావలెను.
Cont:
99496 69777

HYD, LB నగర్‌లో ప్రముఖ బ్యాంకునకు చెందిన కలెక్షన్ ఏజెన్సీనందు టెలికాలింగ్ చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 79934 77038.

విజయవాడలో ఇంట్లో వంటపని చేయుటకు 35 సం॥ దాటిన ఆడ పనిమనిషి కావలెను వసతి & జీతము ఇవ్వబడును. Cont: 96429 62619.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ+ జీ. ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 96769 01122.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు ఆసక్తికల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ ఈస్ట్ గోదావరి లోకల్ & నాన్‌లోకల్ టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+పెట్రోలు అలవెన్సు. ✆ 90008 05659.

MARKETING/ SALES

ప్రముఖ MNC లో మేనేజర్‌గా పనిచేయుటకు డిగ్రీ బైక్ కలిగిన వారు సంప్రదించండి. +9191218 56488 రాజమండ్రి.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.15,000/-, 40 సంవత్సరాల లోపు వారు మాత్రమే. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

రాజమండ్రి కాకినాడ పరిసర ప్రాంతములలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 16,000/-. Cont: 80990 93344, 93475 64858.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2 SL, 3 AC, 2 AC, 1 AC కలవు. వివరాలకు. 93550 21516. www.tourtimes.in

జనవరి 20 రైలులో 15 రో. గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో॥ రామేశ్వరం, మార్చి 22, 16 రో॥ కాశీ, ఏప్రిల్ 20, 14 రో॥ ముక్తినాద్, భో. వ. తో. మల్లాది టూర్స్. ✆ 98488 28175.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-20 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గవర కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గవర కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు గవర కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అమలాపురంలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, సంఘ నాయకులు

నేడు శెట్టిబలిజల వనసమారాధన

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కొంకాపల్లి సత్తెమ్మతల్లి ఆలయం దగ్గర ఆదివారం నిర్వహించబోయే శెట్టిబలిజల కార్తిక వనసమారాధనకు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కోరారు. శనివారం ఆలయం వద్ద మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, సంఘ నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సంఘీయుల ఉద్ధరణ కోసం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్(ఎస్ఏఎఫ్) స్థాపించామన్నారు. అట్టడుగున ఉన్న సంఘీయులను ఆదుకునేందుకు రూ. కోటి ప్రకటించినట్లు చెప్పారు. వచ్చే సోమవారం నాటికి ఎస్ఏఎఫ్ ఖాతాలో ఆ నగదు జమ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వచ్చిన వారందరూ క్రమశిక్షణతో మెలగాలని కోరారు. వాసంశెట్టి సత్యం, దొంగ శ్రీనివాస్, గుత్తుల సాయి, పలివెల శ్రీను, శెట్టిబలిజ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	111-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం చేస్తున్న శిక్షణ కలెక్టర్ మనీషా

బిర్సాముండా త్యాగం ప్రతి తరానికీ ఆదర్శం

శంఖవరం: గిరిజన హక్కుల యోధుడు బిర్సాముండా ప్రతి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని కాకినాడ జిల్లా ట్రైనీ కలెక్టర్ మనీషా అన్నారు. పెదమల్లాపురంలో శనివారం బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆదివాసీల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. 'మనభూమి- మన హక్కు' నినాదంతో పోరాడిన యోధుడన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంలోనే గిరిజన హక్కులను చట్టాలుగా మార్చేందుకు ఆయన చేసినకృషి అభినందనీయమన్నారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ.. ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో 5 మండలాల్లో ఉన్న 59 గిరిజన గ్రామాలను కలిపి పెదమల్లాపురం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని గిరిజనులు ఆమెకు అందజేశారు. గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం చేశారు. గిరిజనులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆమె తిలకించారు. డీటీవో నాగ మల్లేశ్వరరావు, బచ్చలగంగ, నాయకులు జర్తా ముసలయ్య, సింహచలం, బాలరాజు, సర్పంచి నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ

ఆకలిని గెలిచి.. అన్నపూర్ణగా నిలిచి!

అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో ఆహార పంటలే ముఖ్య పంటలు. వరి, గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలోనే దేశం ప్రధాన వాటాదారుగా ఉంది. వరితోపాటు సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పోషకాహార పంటల సాగులోనూ భారత్ మొదటి స్థానంలో ఉంది. ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడంతోపాటు ఎగుమతుల రూపంలో ఇతర దేశాల ఆకలిని తీరుస్తోంది. భిన్న వాతావరణ పరిస్థితులు, ప్రాంతాల వారీగా వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న దేశంలో ముఖ్య ఆహార పంటలు, వాటి సాగు అనుకూలతలు, నేలల రకాలు, ఉత్పత్తి పరిమాణాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సంబంధిత పరిశోధనా కేంద్రాల గురించి తెలుసుకోవాలి.

ఆహార పంటలు

దేశవ్యాప్తంగా మూడు పంటకాలాల్లో రెండు రకాల పంటలు పండుతాయి. అవి ఆహార పంటలు, వాణిజ్య/ఆహారేతర పంటలు. స్వాతంత్ర్యానికి పూర్వం భారత్ ఆహారధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే స్థితి ఉండేది. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, పంచవర్ష ప్రణాళికల కారణంగా ఆకలి బాధలను దాటుకుని ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. అన్నపూర్ణగా నిలిచింది. 1951లో దేశ జనాభా 36 కోట్లు, సాగు యోగ్య భూమి 13 కోట్ల హెక్టార్లు ఉండగా, నేడు (2025 నాటికి) 146 కోట్ల జనాభా, సాగు యోగ్య భూమి సుమారు 11 కోట్ల హెక్టార్లుగా ఉంది. పారిశ్రామిక అవసరాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాల కోసం వ్యవసాయ భూములు తగ్గుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లు ఉన్నాయి. అందుకు అనుగుణంగా వివిధ రకాల ఆహార పంటలను పండిస్తున్నారు. ప్రధాన ఆహారపు పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న. వీటితో పాటు సిరిధాన్యాలుగా వ్యవహరించే జొన్న, రాగి, సజ్జ, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు పండిస్తున్నారు. సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు/ పోషక ధాన్యాలనీ అంటారు.

వరి

వరి పంట సమృద్ధిగా, విశేషంగా పండాలంటే అనువైన శీతోష్ణస్థితి చాలా అవసరం. ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాలువలు మొదలైన నీటిపారుదల పద్ధతులు, వసతులు కల్పిస్తే వరి బాగా పండుతుంది. దేశంలో అధిక శాతం జనాభా ఆహారపంట వరి. దేశవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు. వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. పంట కాలం 120 రోజులు. వర్షపాతం 150 - 200 సెం.మీ.లు, ఉష్ణోగ్రత సగటున 25 డిగ్రీలు అవసరం. రేగడి, ఒండ్రు, ఇసుక పొర నేలలు అనుకూలం.

* వరి ఉత్పత్తిలో భారత్ గతంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉండేది. ప్రస్తుతం (2024-25) 150 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మొదటి స్థానంలోకి వచ్చింది. ఇదే సమయంలో చైనాలో 145.28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

జొన్న

దీన్ని వర్షాధార పంటగా చెప్పొచ్చు. వర్షపాతం 50 సెం.మీ.ల కన్నా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో, సగటు ఉష్ణోగ్రత 25-35 డిగ్రీలు కావాలి. దక్కన్ పీఠభూమిలోని ప్రజల ప్రధాన ఆహార పంట. జొన్న ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. పంటకాలం నాలుగున్నర నెలలు.

బార్లీ

ఎక్కువగా ఉత్తర భారతదేశంలో, ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో పండుతుంది. గోధుమ కన్నా తక్కువ నీటివసతులున్న ప్రాంతాల్లో పండిస్తారు. వర్షపాతం 50-70 సెం.మీ., ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల వరకు అవసరం. ఇది భారతదేశ శీతాకాల పంట (రబీ). తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఈ పంటకు అనుకూలం. పంట కాలం ఐదు నెలలు.

ఓట్స్

ఈ పంటకు వర్షపాతం 80-100 సెం.మీ. వరకు, ఉష్ణోగ్రత 15-25 డిగ్రీల వరకు అవసరం. సాగుకు సారవంతమైన నేలలు కావాలి, ఉష్ణ ప్రాంతాలు అనుకూలం.

సజ్జ

వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తారు. 30-50 సెం.మీ.ల కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా సరిపోతుంది. ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు తట్టుకుంటుంది. సజ్జ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నిస్సార, తేలికపాటి, నల్లరేగడి నేలలు, మెట్ట ప్రాంతాల్లోని ఎర్రనేలలు ఈ పంటకు అనుకూలం. ఇది ఖరీఫ్ పంట, పంట కాలం నాలుగున్నర నెలలు.

రాగులు

వీటిలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రనేలలు, తేలిక రకం నల్లనేలలు, ఇసుక నేలల్లో పండిస్తారు. నీటిపారుదల ఉన్న మాగాణి నేలల్లోనూ పండిస్తారు. 2024-25లో 180 లక్షల టన్నుల ఉత్పత్తితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రాగులు పండిస్తారు. ఇది ఖరీఫ్ పంట. పంట కాలం మూడున్నర నెలలు.

గోధుమ

ఇది సమశీతోష్ణ ప్రాంతపు పంట. రబీలో ఉత్తర భారతదేశ ప్రధాన పంట. సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీలు, వర్షపాతం 50-75 సెం.మీ. అవసరం. పంటకాలం ఐదు నెలలు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ 2024-25కి రెండో స్థానం(117.5 మి.మెట్రిక్ టన్నులు)లో ఉండగా, చైనా మొదటి స్థానం (140 మి.మెట్రిక్ టన్నులు)లో ఉంది.

మొక్కజొన్న

ఇది పేదల ఆహార పంట. ప్రధానంగా ఖరీఫ్‌లో సాగవుతుంది. పంట కాలం నాలుగు నెలలు. వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 18-27 డిగ్రీల వరకు అవసరం. ఇసుక రేగడి నేలలు అనుకూలం. నేల ఎంత మెత్తగా ఉంటే పంట దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. 2024-25లో దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 423 లక్షల మెట్రిక్ టన్నులు.

కొర్రలు

ఇవి జొన్నల మాదిరిగా ఉండి, గింజలు చిన్న పరిమాణంలో ఉంటాయి. వర్షాకాలంలో సాగు ప్రారంభిస్తారు. జొన్నలకన్నా తక్కువ వర్షపాతం సరిపోతుంది. 2024లో ప్రపంచ కొర్రల ఉత్పత్తిలో 15 మిలియన్ టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది (నైజీరియా, చైనాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి).

ముఖ్యాంశాలు



* ప్రస్తుతం దేశంలో సాగులో ఉన్న భూమి - 11 కోట్ల హెక్టార్లు. * సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు, పోషక ధాన్యాలు అని కూడా అంటారు.
* ప్రపంచ వరి ఉత్పత్తిలో భారత్ స్థానం - ప్రథమ స్థానం. * ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ స్థానం - ద్వితీయ స్థానం. * పేదల ఆహార పంట - మొక్కజొన్న. * జొన్న ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ స్థానం - 5వ స్థానం. * ప్రపంచ సజ్జల ఉత్పత్తిలో భారత్ స్థానం - మొదటి స్థానం. * రాగులు ఎక్కువగా పండించే రాష్ట్రం - కర్ణాటక. * బార్లీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం - ఉత్తర్‌ప్రదేశ్. * కేంద్ర వరి పరిశోధనా కేంద్రం ఉన్న ప్రాంతం - కటక్ (ఒడిశా) * హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో ఉన్న పరిశోధనా కేంద్రం గోధుమ, బార్లీలకు సంబంధించింది. * అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023.

రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

కరెంట్ అఫైర్స్

■ అంతర్జాతీయ టీ-20 క్రికెట్ పోటీల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (64 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు.) **జ:** అర్ష్‌దీప్ సింగ్

■ అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? **జ:** సెప్టెంబరు 18 (ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019లో ఈ దినోత్సవాన్ని

మాదిరి ప్రశ్నలు

ప్రారంభించింది 'ఎచీవింగ్ ఈక్వల్ పే ఫర్ వర్క్ ఆఫ్ ఈక్వల్ వాల్యూ టూ ఎన్స్యూర్ ఉమెన్స్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్, సోషల్ జస్టిస్, అండ్ ఓవరాల్ ఎకనామిక్ గ్రోత్' అనేది 2025 థీమ్.)

■ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రాప్యతను పెంచడం, భారతదేశ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా వ్యవహరించడానికి ఇటీవల ఏ సంస్థకు ఆర్‌బీఐ తుది అనుమతిని ఇచ్చింది? **జ:** ఫోన్ పే

■ నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన ఏ హిందీ చిత్రం 2026 ఆస్కార్ అవార్డులకు ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారత్ తరపున అధికారిక ఎంట్రీగా ఎంపికైంది? **జ:** 'హోమ్ బౌండ్'

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ ఉద్యోగాలు (103)
చివరి తేదీ: 17 నవంబరు, 2025

☛ ఎన్ఈఈపీసీఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
చివరితేదీ: 17 నవంబరు, 2025

క్యాంపస్ కొలువు సాధనకో వ్యూహం!

జాబ్ స్కిల్స్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు వందలు, వేలల్లో విద్యార్థులు హాజరవుతుంటే ఎంపికయ్యేవారు మాత్రం పదుల సంఖ్యలోనే ఉంటున్నారు. ఆ కొద్దిమంది విజేతల్లో ఒకరుగా నిలవాలంటే ముందుగా సొంత బలాలు బలహీనతలను తెలుసుకోవాలి. అందుబాటులో ఉన్న అవకాశాలను అంచనా వేసుకోవాలి. దాంతోపాటు ఉద్యోగానికి తామే తగిన అభ్యర్థి అని ఇంటర్వ్యూ చేసే సంస్థకు నిరూపించుకోవాలి. దాని కోసం మంచి వ్యూహాన్ని అనుసరించాలి. గతంలో ఎంపికైనవారి అనుభవాలను సేకరించుకోవాలి. వాటి ఆధారంగా తమ నైపుణ్యాలకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అలాంటి స్కిల్స్‌ను పెంపొందించుకునే విధానాలనూ తెలుసుకోవాలంటే **క్యూఆర్ కోడ్** స్కాన్ చేయండి.

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda
జోనల్ ఆఫీస్-హైదరాబాద్: 3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ MLA క్వార్టర్స్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029. ఫోన్: 040-23287211 / 244 / 262.

లీజుకు ఆవరణ సేకరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్ చెరువు లో తమ బ్రాంచిను ఏర్పాటు చేయడానికి బ్యాంక్ అవసరాలకు అనుగుణంగా తగినంత విద్యుత్ సహా అన్ని సౌకర్యాలతో కూడిన, **1800-1930 చదరపు అడుగుల** ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని భవనం కోసం యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల నుండి ఆఫర్లను బ్యాంక్ వారు ఆహ్వానిస్తున్నారు. ఈ ఆవరణలు వెంటనే లేదా మూడు నెలల లోపు స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఆసక్తి గలవారు తమ ఆఫర్లను "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని సూచించిన రెండు వేర్వేరు సీల్డ్ కవర్లలో పైన పేర్కొన్న చిరునామాకు **ది.01.12.2025** లోపు పంపాలి. ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ విభాగాలకు చెందిన భవనాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పూర్తి వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ **www.bankofbaroda.com** లోని టెండర్స్ సెక్షన్‌ను సందర్శించండి. ఎటువంటి కారణం చెప్పకుండా ఏ ఆఫర్‌నైనా అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంక్‌కు ఉంది.
దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ & సమయం: 01.12.2025, మధ్యాహ్నం 03:00 గంటల వరకు.
తేదీ: 16-11-2025, స్థలం: హైదరాబాద్ — జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

పెద్దలతో గౌరవంగా మెలగాలి

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య

కొత్తపేట, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, పెద్దల పట్ల విద్యార్థులు గౌరవభావంతో మెలగాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య అన్నారు. కొత్తపేట జూనియర్ కళాశాలలో 1973-75 మధ్య చదువుకున్న విద్యార్థులు స్వర్ణోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. మరో ముఖ్య అతిథి, కళాశాల పూర్వ విద్యార్థి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాల స్వర్ణోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ చదువుకున్న ఎంతోమంది నేడు ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి సేవలు అందించడం గర్వకారణంగా ఉందన్నారు. ముందుగా ఏపీజే అబ్దుల్‌కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పూర్వ విద్యార్థి, పారిశ్రామికవేత్త కుంపట్ల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్‌కలాం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జస్టిస్ ఎన్.జయసూర్య, ఎమ్మెల్యే సత్యానందరావు తదితరులు

ఎంపీ పురందేశ్వరికి ప్రజాబంధు పురస్కారం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రాజకీయాల్లో విశిష్ట సేవలందించే నాయకులకు రామచంద్రపురంలోని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డా.జి.వి.రావు అందించే ప్రజాబంధు పురస్కారాన్ని శనివారం రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరికి ఆమె స్వగృహంలో అందించారు. ఈ సందర్భంగా జి.వి.రావు రామచంద్రపురంలో విలేకరులతో మాట్లాడారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, రాజమహేంద్రవరం ఎంపీగా, భాజపా అగ్ర నాయకురాలిగా ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి మోడరన్ ఫౌండేషన్ తరపున అనకాపల్లి భాజపా ఇన్‌ఛార్జి కర్రి చిట్టిబాబు సమక్షంలో పురస్కారం అందించామన్నారు. ఫౌండేషన్ ద్వారా త్వరలో ప్రారంభించే యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ హ్యూమానిటీ క్లబ్ వివరాలను ఆమెకు వెల్లడించామన్నారు.

ఎంపీ పురందేశ్వరికి పురస్కారం అందిస్తున్న జి.వి.రావు

కానిస్టేబుల్ బ్లెస్సన్ సోదరునికి ప్రభుత్వ ఉద్యోగం

ఆలమూరు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో భాగంగా హైదరాబాద్ వెళ్తూ మార్గమధ్యలో జరిగిన ప్రమాదంలో ఆలమూరు ఎస్సై అశోక్, ఆత్రేయపురం స్టేషన్ కానిస్టేబుల్ బ్లెస్సన్‌లు ఇటీవల మృతిచెందిన విషయం విదితమే. కారుణ్య నియామకాల్లో భాగంగా కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ సోదరుడు సుంకర అలెక్స్‌ను రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వుల కాపీని శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందజేశారు. బ్లెస్సన్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.

భీమేశ్వరాలయంలో ఫ్రాన్స్ రాయబారి పూజలు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ఫ్రాన్స్ రాయబారి థియోరీ మాథ్యూ దంపతులు శనివారం ద్రాక్షారామలోని భీమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ ఈవో, అర్చకులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారితో పాటు మాణిక్యాంబ అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లుచేశారు. అనంతరం వేదాశీర్వచనం అందించగా వారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాముఖ్యతను ఈవో, సహాయ కమిషనరు ఏవీ దుర్గాభవాని వారికి వివరించారు.

రాయబారి థియోరీ మాథ్యూతో ఈవో, అర్చకుడు

నిబంధనలు పాటించని బస్సులు సీజ్ చేస్తాం: డీటీవో

రావులపాలెం పట్టణం, గ్రామీణం న్యూస్‌టుడే: చట్టప్రకారం నిబంధనలు పాటించకపోతే బస్సులను సీజ్ చేసి ఫిట్‌నెస్ రద్దు చేస్తామని జిల్లా రవాణాశాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు హెచ్చరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం వద్ద జాతీయ రహదారిపై శనివారం పలు ట్రావెల్ బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని గనిశ్రీ ట్రావెల్స్‌కు చెందిన బస్సును సీజ్ చేసి రూ.3.70 లక్షల జరిమానా, పలు పత్రాలు లేకుండా నడుపుతున్న 12 బస్సులకు రూ.23 వేలు అపరాధ రుసుము విధించినట్లు డీటీవో పేర్కొన్నారు.

వాహనంలో యానాం సీఐ నృత్యం

సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు

యానాం, న్యూస్‌టుడే: యానాం సీఐ ఎస్. అడలరసన్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఓ కేసులో నిందితుడిని పుదుచ్చేరి సెంట్రల్ జైలుకు అప్పగించి గురువారం సాయంత్రం పోలీసు వ్యాన్‌లో ఆయన యానాం బయలుదేరారు. వాహనంలో ఉండగా చేతిలో గ్లాస్ పట్టుకుని సినిమా పాటకు స్టెప్పులు వేస్తూ వీడియో తీయించారు. దానిని సామాజిక మాధ్యమంలో పెట్టారు. అది బయటకు వెళ్లడంతో కల్లు తాగి సీఐ పోలీస్ వ్యాన్‌లో చిందులేశారంటూ పుదుచ్చేరి టీవీ ఛానెళ్లలో కథనాలు ప్రసారమయ్యాయి. దీనిపై ప్రాథమిక విచారణ అనంతరం ఐజీపీ డాక్టర్ అజిత్ కుమార్‌సింగ్లా సీఐను సస్పెండ్ చేస్తూ శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆయన కేరళలోని మాహే పోలీస్ ఎస్పీ వద్ద రిపోర్టు చేయాలని అందులో పేర్కొన్నారు. సీఐతో పాటు అదే వాహనంలో ప్రయాణించిన ఎస్సై, మరో నలుగురు పోలీసులు తమపై ఏం చర్యలు తీసుకుంటారోనని ఆందోళన చెందుతున్నారు.



వాహనంలో గ్లాస్ పట్టుకున్న సీఐ

డెంగీ జ్వరాలపై పరిశీలన

మామిడికుదురు, న్యూస్‌టుడే: పెదపట్నంలంక పరిధి ధనమ్మపేటలో డెంగీ లక్షణాలతో ఒకరికి జ్వరం సోకడంతో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. జిల్లా మలేరియా నివారణ అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, రాజోలు విభాగం అధికారి వై.ఆదినారాయణ అక్కడి పరిసరాలను శనివారం పరిశీలించారు. మురుగు నీటిలో గుర్తించిన దోమల లార్వాలను పరిశీలిస్తున్నారు. ఎబెట్ ద్రావణాన్ని పిచికారీ చేయించడంతో పాటు దోమల నిర్మూలనకు పాటురేవులోని ముంపు నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ దంగేటి వెంకట పద్మనాభం, తండ్రి : శ్రీ డి. చంద్ర శేఖర్, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.జి-4, సాగర్ అపార్ట్‌మెంట్, మోబర్లీ పేట, అమలాపురం, తూర్పుగోదావరిజిల్లా. మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.5-3-17, కూచిమంచి వారి అగ్రహారం, బసవ సింహాద్రి కాంప్లెక్స్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. శ్రీ నారగాని సూరిబాబు (హామీదారు), తండ్రి: శ్రీ నారగాని పకీరు (లేటు), డి.నెం.30-5-25, పడమర వీధి, పంగాయగూడెం సెంటర్ దగ్గర, కొబ్బరితోట, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534001. డిమాండ్ నోటీసు తేది: 01-12-2021
[illegible]
రిజర్వు ధర : రూ.3,76,00,000/- ధరావత్తు : రూ.37,60,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేది : 22-12-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ వరకు
[illegible]
తేది:10-11-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు
అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్థు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్, విశాఖపట్నం-530003.
మొబైల్ నెం.: 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 17-12-2025
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు
బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 17.12.2025, మధ్యాహ్నం గం॥ 03.00ల లోపు
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు : దోమ మహతి & తిరుమణి రామారావు
ఖాతా నెం.591900NC00001277
బ్రాంచ్ ఆఫీస్ : 591900 - పేరూరు — డిమాండ్ నోటీసు తేది : 15-05-2025
బకాయి మొత్తం: తేది.30-06-2025 నాటికి బకాయి రూ.30,83,984.63 పై. + తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్వాధీనతా తేది: 17.09.2025 — స్వాధీనతా స్వభావం: లాంఛనాత్మక స్వాధీనత
[illegible]
రిజర్వు ధర: రూ.56,98,000/- ధరావత్తు: రూ.5,69,000/-
[illegible]
తేది : 10-11-2025 ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

బిల్లులు నమోదు చేయండి

ఆలమూరు, న్యూస్‌టుడే: పాఠశాలలకు మంజూరైన నిధులకు సంబంధించి బిల్లులను వెంటనే అప్లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సమగ్రశిక్షా అకడమిక్ మానటరింగ్ అధికారి పి.రాంబాబు సూచించారు. ఆలమూరు ఎంఈవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం శనివారం ఎంఈవో బి.అప్పాజీ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎంవో మాట్లాడుతూ వివిధ నిధులకు సంబంధించిన బిల్లులను పీఎంశ్రీ యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. లీడర్‌షిప్ ట్రైనింగ్ పొందిన ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్ కోర్సును లీప్ యాప్ ద్వారా పూర్తి చేయాలన్నారు. ఎంఈవో-2 రాజు పాల్గొన్నారు.

కాలువ, ఏటిగట్ల సుందరీకరణకు చర్యలు

మలికిపురం, న్యూస్‌టుడే: కాలువ, ఏటిగట్ల వెంబడి సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సూచించారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన చర్చించారు. మొదటి దశలో టేకిశెట్టిపాలెం నుంచి సఖినేటిపల్లిలంక వరకు గన్నవరం ప్రధాన కాలువగట్టు పక్కన పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. అంతర్వేది ఆలయ ఉత్సవాలను రాష్ట్ర పండగగా ప్రకటించేలా ప్రభుత్వం దృష్టికి తేవడానికి కృషి చేద్దామన్నారు. డీఈఈ రవి, ఏఈలు రమేశ్‌బాబు, టి.నారాయణమూర్తి, సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, డీసీ అధ్యక్షుడు పినిశెట్టి బుజ్జి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడు

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884
ఉ॥ 10 - మ॥ 1

స్పందనకు వందనం

వ్యర్థాల తొలగింపు

ఆత్రేయపురం: నార్కెడమిల్లిలో పలు చోట్ల చెత్త పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి పాలా నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించగా ఆ ప్రాంతంలో శుభ్రం చేయించారు.

వీధి దీపాలు వెలిగాయి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వెలిచేరులో పలుచోట్ల వీధి దీపాలు వెలగక గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి వేముల శ్రీనివాస్ వద్ద ప్రస్తావించగా ఆ శాఖ సిబ్బందితో కొత్త దీపాలు వేయించారు.

మురుగు తొలగించారు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం లక్ష్మీపోలవరంలోని కాలనీలో డ్రెయిన్లు లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి సబితకు తెలియజేయగా సిబ్బందితో పనులు చేయించారు.

డ్రెయినేజీ శుభ్రం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం కొమరాజులంకలోని డ్రెయిన్ పూడిపోవడంతో నీరు పారక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకెళ్లి వెళ్లడంతో సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

మలికిపురం, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వర్షాలతో నీరు నిల్వ ఉండిపోయి, చెత్తా చెదారంతో దోమలు పెరుగుతున్న సమస్యను పంచాయతీ సర్పంచి గెడ్డం రాజ్యలక్ష్మి, కార్యదర్శి తాడి ఏసుబాబు దృష్టికి తేగా స్పందించిన వారు పనులు చేయించారు.

జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు అర్హత

కొత్తపేట, న్యూస్‌టుడే: వానపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థిని పలివెల లావణ్య జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ముద్రగడ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో వీరాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటినట్లు చెప్పారు. ఈ నెల 26 నుంచి 30 వరకు జమ్మూకశ్మీర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థిని సర్పంచి పల్లి భీమారావు, విద్యాకమిటీ ఛైర్మన్ ఎ.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న సర్పంచి, ఉపాధ్యాయులు

వ్యక్తిగత పరిశుభ్రతే సమాజానికి రక్ష

మాచవరం సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతే సమాజ శుభ్రత అని నినదిస్తూ శనివారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి నాలుగు రహదారుల కూడలి వరకు ఈ ప్రదర్శన సాగింది. ఎంపీడీవో బి.మమత, ఉప సర్పంచి మట్టపర్తి సాంబశివరావు, కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణ, వార్డు సభ్యుడు గోసంగి సత్యనారాయణ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

ప్రమాదకరంగా పడవ ప్రయాణం

రాజోలు మండలం సోంపల్లి నుంచి పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం అబ్బిరాజుపాలెం వరకు వశిష్ఠ గోదావరిలో పడవ ప్రయాణం ప్రమాదకరంగా మారుతోంది. ఈ రేవులో పంటు ఏర్పాటు చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ఇంజిన్ పడవలను నడుపుతున్నారు. పరిమితికి మించి ద్విచక్ర వాహనాలతో పాటు ప్రయాణికులను తరలిస్తున్నారు. కనీసం లైఫ్‌జాకెట్లు కూడా లేవు. ఇటీవల అనుమతులు లేని కారణంగా ఈ రేవును అధికారులు మూసివేసినా మళ్లీ కొనసాగించడం గమనార్హం. సురక్షిత ప్రయాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అయినవిల్లి, న్యూస్‌టుడే: సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో డబ్బులు చెల్లించేవిధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వర్రే శ్రీనివాస్ అన్నారు. శనివారం నేదునూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏవో శోభ, స్థానిక ఎంపీటీసీ సభ్యులు కళ్లేపల్లి వెంకటసుబ్బరాజు, ఇండిగుల వెంకటరామయ్య పాల్గొన్నారు.

రథం రోడ్డుకు మోక్షం

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది దేవస్థానంలో రథం రోడ్డుకు మోక్షం కలిగింది. ఈ మార్గంలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో రథోత్సవం జరుగుతుంది. ఉత్సవాల పది రోజుల పాటు లక్షలాది మంది భక్తులు ప్రయాణిస్తారు. నిత్యం స్థానికులు తిరుగుతూ ఉంటారు. ఇంత ప్రాధాన్యం ఉన్న ఈ రోడ్డు గుంతలు పడి లోతట్టుగా మారడంతో వర్షం వచ్చినప్పుడు ముంపునకు గురవుతుంది. దీంతో కూటమి ప్రభుత్వం బీటీరోడ్డు నిర్మాణానికి రూ.87 లక్షలు మంజూరు చేసింది. సోమవారం భూమిపూజ చేయడానికి ర.భ.శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

కార్తికం.. భక్తజన నీరాజనం

బాలబాలాజీ

మామిడికుదురు, కొత్తపేట, ఆలమూరు, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి సందర్భంగా శనివారం అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయం వేలాది మంది భక్తజనంతో కిటకిటలాడింది. ఏడు ప్రదక్షిణలు చేసి దర్శనాలు చేసుకున్నారు. అర్చకులు స్వామివారి మూలవిరాట్టుకు విశేషార్చనలు చేసి నీరాజనం సమర్పించారు. పశ్చిమగోదావరి జిల్లా గణపవరానికి చెందిన వాసిరెడ్డి శ్రీనివాస్, దుర్గాప్రసన్నకుమార్, మౌనిక భాగ్యలక్ష్మి, ఉండి మండలం కలిగొట్లకు చెందిన తోట రామకృష్ణ, రమాదేవి సమర్పించిన రూ.1.40 లక్షలతో అన్నదానం జరిగింది. దాతలకు ఏసీ ఎం.సత్యనారాయణరాజు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

మందేశ్వరునికి తైలాభిషేకాలు

✦ మందపల్లిలో వేంచేసిన మందేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు నిర్వహించారు. తైలాభిషేకాల ద్వారా రూ1,39,955, అన్నప్రసాదం ద్వారా రూ.31,363 మొత్తం రూ.1,71,318 ఆదాయం వచ్చినట్లు సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు.

తైలాభిషేకాల్లో పాల్గొన్న భక్తులు

ఆక్రమణలకు అడ్డేది?

– న్యూస్‌టుడే, రాజోలు, అంబాజీపేట

ప్రధాన రహదారుల పక్కన ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. వీటిని నిరోధించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. కూడళ్లు, కాలువల పక్కన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అనధికారికంగా దుకాణాలు నిర్మిస్తున్నారు. వీటికి విద్యుత్తు, కొళాయి కనెక్షన్లు సైతం ఇచ్చేస్తున్నారు. వీటితో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడాలని అంతా కోరుతున్నారు.

ఎక్కడెక్కడ అంటే..

✦ రాజోలు గాంధీబొమ్మ కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు, డైలీ మార్కెట్ వద్ద ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడంతో రోడ్డు ఇరుగ్గా మారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.

✦ రాజోలు మండలం ములికిపల్లి కూడలిలో ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణాలు వెలిశాయి. నిత్యం ఓఎన్జీసీకి చెందిన భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

✦ పొదలాడ లాకుల వద్ద ప్రధాన రహదారిని ఆనుకుని ఇటీవల దుకాణాలు ప్రత్యక్షమయ్యాయి. వీటికి పంచాయతీ అనుమతులు లేకుండానే విద్యుత్తు శాఖ మీటర్లను ఏర్పాటు చేయడం గమనార్హం.

✦ మలికిపురం మండలం లక్కవరం, విశ్వేశ్వరాయపురం, మలికిపురం, సఖినేటిపల్లి మండలం టేకిశెట్టిపాలెం, అంతర్వేదిపాలెంలో రోడ్డు పక్కన రెండు వైపులా పలు దుకాణాలు వెలిశాయి.

✦ అంబాజీపేట మండలం కమునూరిపాలెం నుంచి ముక్కామల కూడలి వరకు ఇరువైపులా రహదారులు భవనాల శాఖ, జల వనరులశాఖ భారీ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి.

✦ కె.పెదపూడి నుంచి పుల్లేటికుర్రు వెళ్లే రహదారి చెంతన పంటకాలువలపై కొంతమంది బడ్డీలు పెట్టి ఆక్రమించేశారు.

ములికిపల్లి కూడలిలో రోడ్డు పక్కన వెలిసిన దుకాణాలు

చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి భవనాలు, దుకాణదారులకు పంచాయతీ ద్వారా నోటీసులు ఇస్తాం. కార్యదర్శులు అందరికీ దీనిపై అవగాహన కల్పిస్తాం. ఆక్రమణలను అరికడతాం. – పి.బొజ్జిరాజు, డీఎల్‌పీవో, అమలాపురం

చెక్కల వంతెనకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

మామిడికుదురు మండలం గోగన్నమఠంలో ఉప్పుటేరుపై చెక్కల వంతెన ఇటీవల తుపాను గాలుల కారణంగా ఛిద్రం కావడంతో రేవు ప్రయాణం చేసే స్థానిక గ్రామాల ప్రజలు తీవ్ర యాతనకు గురయ్యారు. దీనిపై 'చెక్కల వంతెన ఛిద్రమై.. గట్టు కుంగి' శీర్షికన అక్టోబరు 31న ప్రచురితమైన కథనానికి సర్పంచి అల్లు విజయలక్ష్మి స్పందించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా పునరుద్ధరించారు. ఇక్కడ శాశ్వత వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

20 నుంచి మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత శిక్షణ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఔత్సాహిక యువతకు ఈ నెల 20 నుంచి మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షకుడు టి.అబ్బులు శనివారం వెల్లడించారు. దీనికి సంబంధించిన గోడపత్రికలను వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆవిష్కరించారు. ఆత్రేయపురం అల్లూరి సీతారామరాజు పార్కులో శిక్షణ ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9989383418లో సంప్రదించాలన్నారు.

ఆలమూరులో జనార్దనస్వామికి శాంతికల్యాణం

ఆలమూరులోని శ్రీదేవి, భూదేవి సమేత జనార్దనస్వామి శాంతికల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. కొత్తపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ దంపతుల చేతుల మీదుగా కల్యాణం, పూజా కార్యక్రమాలు, విగ్రహ ప్రతిష్ఠాపన జరిగాయి. ఆలయ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్రకుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రహదారి కుంగి.. నెర్రలు తీసి

మామిడికుదురు నుంచి గోగన్నమఠం వరకు 7.6 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధికి గత నవంబరులో రూ.2.01 కోట్లతో పనులు చేశారు. మాకనపాలెం, కొమరాడ నుంచి మగటపల్లి వరకు పలు చోట్ల నెర్రలు తీసింది. భారీ వాహనాల రాకపోకలతో దుస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ఏఈఈ సురేష్ మాట్లాడుతూ రహదారిని సరిచేస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

కూలిన చెట్లు.. నీటిపారుదలకు ఆటంకం

ముక్తేశ్వరం ప్రధాన పంటకాలువలో తొత్తరమూడి, మడుపల్లి, శానపల్లిలంక గ్రామాల వద్ద చెట్లు పడిపోవడంతో రబీ పంట సమయంలో సాగునీటి పారుదలకు ఆటంకం తప్పదని పలువురు రైతులు వాపోతున్నారు. జలవనరుల శాఖ అధికారులు స్పందించి తక్షణం వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

ప్రహరీ లేక.. బరకమే అడ్డుగా..

అంబాజీపేట మండలం గంగలకుర్రు ప్రాథమిక పాఠశాలకు నాడు-నేడు పథకంలో భాగంగా ప్రహరీ నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయి. గత అయిదేళ్లు దీన్ని ఎవరూ పట్టించుకోలేదు. అప్పటి నుంచి ఇలా బరకం అడ్డుగా కట్టి ఉంచారు. దీనిపై ఎంఈవో మోకా ప్రకాష్‌ను వివరణ కోరగా ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

పేరుకుపోయిన తూడు

పేరవరం ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పంటకాలువ తూడుతో నిండిపోయింది. దీంతో శివారు భూములకు నీరందని పరిస్థితి ఏర్పడింది. రానున్న దాళ్వాకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు చెత్తాచెదారం తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ ఏఈ వెన్నా సాయిమాధవ ప్రసన్న వద్ద ప్రస్తావించగా పనులు చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

మీనం అదుర్స్

కచ్చిడీ చేపలు

కోనాంతో ఉప్పాడ మత్స్యకారుడు

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: అంతర్వేది తీరంలో మత్స్యకారుల వలలకు అరుదైన మీనాలు చిక్కాయి. వీటిని శనివారం అంతర్వేదిపల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌కు తీసుకొచ్చి విక్రయించగా మంచి ధర లభించింది. కోనాం కిలో రూ.600, కవర్లు కిలో రూ.70, బొంబేడెక్ కిలో రూ.65 వరకు పలికాయి. వీటితో పాటు గోల్డ్‌ఫిష్(కచ్చిడి చేపలు) లభ్యంకాగా 13 చేపలను రూ.52 వేలకు వ్యాపారులు కొనుగోలు చేశారు.

ప్రతిఒక్కరూ స్వచ్ఛత పాటించాలి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. రావులపాలెం మండలం ఊబలంక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.

మెర్లపాలెంలో మూడు తాటాకిళ్లు దగ్ధం

మెర్లపాలెం(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండలం మెర్లపాలెంలో శనివారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం సంభవించి మూడు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. ములగలేటి సంతోషం, ములగలేటి వెంకన్న, కొమ్మర సుబ్బలక్ష్మి కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. రూ.1.25 లక్షల నగదుతో పాటు మోటారు సైకిళ్లు, ఇతర సామగ్రి బూడిదయ్యాయి. రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం ఉంటుందని అంచనా వేస్తున్నారు. బాధితులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. ఆర్థిక సాయంతో పాటు బియ్యం, ఇతర నిత్యావసర సరకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మెర్ల శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం

మలికిపురం, న్యూస్‌టుడే: విశ్వేశ్వరాయపురంలోని మేరీమాత వృద్ధాశ్రమానికి లక్కవరం గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త ముదునూరి ప్రసాదరాజు తన తల్లిదండ్రులు గుర్రాజు, వెంకటనరసమ్మల జ్ఞాపకార్థం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. దాతను ఆశ్రమ నిర్వాహకులు సత్కరించారు. లక్కవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాలకృష్ణరాజు పాల్గొన్నారు.

ఘనంగా వన సమారాధన

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేట మండల శెట్టిబలిజ, యువజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్‌ఎస్‌బీసీ కన్వెన్షన్ హాలులో శెట్టిబలిజ కార్తిక వనససమారాధన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి దంపతులు హాజరయ్యారు. ముందుగా ఉసిరిచెట్టు వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, పాలిక శ్రీను, వాసంశెట్టి సత్యనారాయణ, కుడుపూడి పార్థసారధి, పలివెల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు

బాధిత కుటుంబానికి చేయూత

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా చెట్టు విరిగిపడి తీవ్ర గాయాలతో కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మామిడికుదురు మండలం పాశర్లపూడికి చెందిన కొల్లు దుర్గాప్రసాద్‌ను పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శనివారం పరామర్శించారు. అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.2.50 లక్షల ఆర్థికసాయం చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నగరం గ్రామానికి చెందిన ప్రవీణ్‌కు రూ.2.50 లక్షల చెక్కు అందించారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

ప్రతిభకు కొదవలేదు.. పేదరికం అడ్డురాదు

– న్యూస్‌టుడే, అయినవిల్లి

వారంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన బాలికలు. చదువుతో పాటు ఆటపాటల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన పలు పోటీల్లో సత్తా చాటుతున్నారు. అరకొర సదుపాయాల నడుమ ఉదయం, సాయంత్రం వేళల్లో క్రమం తప్పకుండా సాధన చేస్తున్నారు. ప్రతికూలతలను అనుకూలంగా మార్చుకుని వివిధ అంశాల్లో రాణిస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ముందడుగు వేస్తున్నారు.

✦ నా పేరు కుడిపూడి విష్ణుప్రియ. ముక్తేశ్వరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాను. తండ్రి వెంకటేశ్వరరావు కార్మికుడు. తల్లి వరలక్ష్మి గృహిణి. వాలీబాల్ అంటే మక్కువ. గత నెలలో కొవ్వూరులో జరిగిన స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాను. పశువైద్యురాలు కావాలన్నదే లక్ష్యం.

✦ నా పేరు అడపా పావని సత్యఅనంతలక్ష్మి. అయినవిల్లి మండలం నల్లచెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాను. తండ్రి దుర్గారావు సాధారణ రైతు, తల్లి నాగమణి గృహిణి. ఈ ఏడాది అక్టోబరు 10న రాజమహేంద్రవరంలో జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో 75 కేజీల విభాగంలో విజయం సాధించాను. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం. ఆ దిశగా సాధన చేస్తున్నాను.

✦ నా పేరు అప్పారి వేదవల్లి. ముక్తేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. చిన్ననాటి నుంచి ఆటలంటే మక్కువ. ఆరోతరగతి నుంచి నెట్‌బాల్ ఆడుతున్నాను. తండ్రి రవికుమార్ చిరుద్యోగి. తల్లి అరుణ గృహిణి. డివిజన్ స్థాయిలో జరిగిన పోటీల్లో విజయం సాధించి ఈ నెలలో విజయవాడలో జరిగిన రాష్ట్రసాయి నెట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నాను. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు పేరుప్రఖ్యాతులు తేవాలన్నదే లక్ష్యం.

(c) eenadu

అనువైన వరి రకాలు సాగు చేయాలి

ముమ్మిడివరం: రబీ సీజన్‌లో అనువైన వరి వంగడాలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయ సాంకేతిక సంఘ (ఏరువాక) కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.ఎం.నందకిశోర్ ఓ ప్రకటనలో సూచించారు. జిల్లాలో 1.67 లక్షల ఎకరాల్లో రబీ సాగు జరగనుందని.. రైతులు స్వల్పకాలిక వరి వంగడాలను సాగు చేయాలన్నారు. ఎంటీయూ 1121, 1426, 1293, 1282 వంటి సన్న రకాలను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో పాటు.. పైరు తెగుళ్లు, చీడపీడలను తట్టుకుంటాయన్నారు. డిసెంబరు 15లోగా రబీ నారుమళ్లు పూర్తి చేయాలని.. ఎదజల్లే పద్ధతిని పాటించే వారు డిసెంబరు 30 నాటికి ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. సార్వాలో పండించిన రకాలను దాళ్వాలో విత్తనాలుగా వేయాల్సి వస్తే నిద్రావస్థను తొలగించాలన్నారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాట - 34, వంకాయలు నలుపు - 70, వంకాయలు తెలుపు - 50, బెండకాయలు - 56, పచ్చిమిర్చి - 40, కాకరకాయ - 42, బీరకాయలు - 58, క్యాబేజీ - 34, క్యారెట్ - 60, దొండకాయలు - 58, బంగాళదుంపలు - 25, ఉల్లిపాయలు - 26, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 35, చిక్కుడుకాయలు -95, చేమదుంపలు - 43, కంద - 55, బీట్‌రూట్- 54, కీరదోసకాయలు -39, అల్లం - 82, క్యాప్సికం -90, చిలకడదుంపలు - 50, గుమ్మడి -30, ముల్లంగి - 45, ఉసిరి -80, నిమ్మకాయలు -30. ★ ఒక్కొక్కటి ధర: ఆనపకాయ -30, పొట్లకాయ -25, అరటికాయ -6, ఆకుకూరలు కట్ట -10, కొత్తిమీర కట్ట -30, కొబ్బరికాయ - 25.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948

అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166

కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

అమలాపురం కబేళా పక్క సందులో చెత్త ఎత్తుతున్న సిబ్బంది

సమస్య: అమలాపురం కబేళా పక్క సందులోని ఖాళీస్థలంలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. చుట్టుపక్కల ప్రాంతాల వారు చెత్త వేస్తుండటంతో డంపింగ్‌యార్డులా మారింది. –శేషు, స్థానికుడు.

సమస్య: ఎస్ఎస్ నాయుడు స్మార్ట్‌సిటీ రోడ్డులో పిచ్చిమొక్కలు పడుశారు. వీటిని తొలగించి శుభ్రం చేయాలి. –నాయుడు, స్థానికుడు

సమస్య: మంచినీటి సందులో రోడ్డు చివర చుట్టుపక్కల ప్రాంతాల వారు చెత్త వేస్తున్నారు. – గిరిష్, స్థానికుడు

సమస్య: గొల్లగూడెం బైపాస్ రోడ్డు మురుగుకాలువలో చెత్త, ప్లాస్టిక్‌వ్యర్థాలు పేరుకుపోయాయి. –శ్రీను, వ్యాపారి

పరిష్కారం: స్థానిక కబేళా పక్క సందు, స్మార్ట్‌సిటీ, మంచినీటి సందు, గొల్లగూడెం బైపాస్‌రోడ్డు సమస్యలపై సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగించారు. రోడ్లపై, మురుగు కాలువలలో చెత్తవేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

–న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

అమలాపురం పట్టణంలో ఎక్కడికక్కడ అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోంది. దీంతో నిర్మాణదారులు పురపాలక సంఘ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు భద్రతా ప్రమాణాలను తుంగలో తొక్కుతున్నారు. కూల్చివేతకు వెళ్లిన సిబ్బంది, అధికారులతో నాయకులు, సంబంధిత యజమానులు వాగ్వాదానికి దిగి అడ్డుకుంటున్నారు.

నిబంధనలు అమలు ఎక్కడ..?

పట్టణంలో 300 చ.మీటర్లలోపు స్థలంలో కేవలం జీ+2 నిర్మాణాలకు మాత్రమే అనుమతి ఉంది. అందులోనే పార్కింగ్, సెట్‌బ్యాక్ (చుట్టూ ఖాళీ స్థలం), అగ్నిమాపక రక్షణ చర్యలు తదితర నిబంధనలను లోబడి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి. వాణిజ్య సముదాయం, 300 చ.మీటర్లకు పైబడిన స్థలంలో నిర్మాణం చేపట్టాలంటే ముందుగా పురపాలక సంఘం నుంచి తనఖా ప్లాన్ పొందాలి. అనంతరం ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఏపీడీపీఎంఎస్)లో నిర్ణీత రుసుం చెల్లించి ఆన్‌లైన్‌లో అనుమతి కోసం దరఖాస్తు చేయాలి. అక్కడి నుంచి అనుమతి వస్తే స్థానిక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే నిర్మాణానికి అనుమతి ఇస్తారు.

భూపయ్యఅగ్రహారంలో నిర్మాణం కూల్చివేతకు వెళ్లిన సిబ్బంది అడ్డగింత

ఉల్లంఘన ఇలా..

● దరఖాస్తుదారుడు ఆన్‌లైన్‌లో పొందుపరిచిన అంశాలకు క్షేత్రస్థాయిలో పరిస్థితికి పొంతన ఉండటం లేదు. సచివాలయ కార్యదర్శులు, అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడంతో పట్టణంలో 300 చ.మీ స్థలంలోనే నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి.

● పట్టణ ప్రధాన రహదారి నుంచి 5 అడుగుల దూరం విడిచిపెట్టాలని నిబంధనలు ఉన్నా ఏమాత్రం లెక్క చేయడం లేదు. కొన్ని వాణిజ్య సముదాయాలకు సెల్లారు ఉండటం లేదు. వాహనాలు రహదారుల మీదనే పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి.

117 భవనాల గుర్తింపు

అనుమతులు లేకుండా 70, నిబంధనలు ఉల్లంఘించి నిర్మించినవి 47 భవనాలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు గుర్తించారు. వారికి తాఖీదులు అందించారు. వీరిపై ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఛార్జి షీట్లు నమోదు చేశారు. దుడ్డివారి అగ్రహారం, భూపయ్యఅగ్రహారంలో ఏఎస్ఎన్ కళాశాల తదితర ప్రాంతాల్లో జి+2, జి+3 నిర్మాణానికి అనుమతి పొంది అదనంగా మరో మూడు అంతస్తులు నిర్మిస్తున్న భవనాలను గుర్తించినట్లు అధికారులు చెప్పారు.

సూర్యనగర్‌లో అనుమతిలేని నిర్మాణం కూల్చివేత

కఠిన చర్యలు తప్పవు

భవన నిర్మాణాలు, లేఅవుట్లు ఏర్పాటులో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. పట్టణంలో అక్రమ లేఅవుట్లు, అక్రమ నిర్మాణాలు గుర్తించి 220 మందికి నోటీసులు అందించాం. నిబంధనలు ఉల్లంఘించిన 117 మందిపై ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాం. ఈ ఏడాది ఆగస్టు 31లోపు నిర్మించిన భవనాలను బీపీఎస్‌లో క్రమబద్ధీకరించుకోవచ్చు. –రాణి సంయుక్త, మున్సిపల్ పట్టణ ప్రణాళికాధికారిణి, అమలాపురం.

కేసుల విచారణలో పురోగతి సాధించాలి

మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ మీనా

అమలాపురం పట్టణం: కేసుల విచారణలో పురోగతి సాధించాలని కోర్టు కానిస్టేబుళ్లు పనితీరులో మెరుగుపడాలని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ మీనా కోర్టు కానిస్టేబుళ్లు, పోలీస్ అధికారులతో శనివారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏఎస్పీ ఏవీ పుల్లారావు, డీసీఆర్బీ సీఐ మురళీకృష్ణ, సీఐ తమ్మయ్యయాదవ్, కోర్టు మానిటరింగ్ ఎస్సై వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

కిరణ్‌రామ చైతన్య

యానాం: గుజరాత్ రాష్ట్రం సోమనాథ్‌లో ఈ నెల 25 నుంచి 29 వరకు జరిగే 69వ జాతీయ స్కూల్ గేమ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు పాల్గొనే పుదుచ్చేరి జట్టుకు ఎస్వీఏపీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి వంగా కిరణ్‌రామ చైతన్య ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ జి.రత్నప్రభ, పీడీ పాలిక ప్రసాద్ తెలిపారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ఐ.పోలవరం: మురమళ్లలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ నిత్యాన్నదాన ట్రస్టుకు గ్రామానికి చెందిన గోకవరపు రామకృష్ణ దంపతులు శనివారం రూ.10,116 అందజేశారు. దాతను ఆలయ ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ అభినందించారు.

సందడిగా కార్తిక వనసమారాధన

అమలాపురం పట్టణం: స్థానిక గండువీధి కాపు కళ్యాణ మండపంలో శనివారం సందడి వాతావరణం నెలకొంది. తెలగా అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు కార్తిక వనసమారాధనకు భారీగా సంఖ్యలో హాజరయ్యారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు మాట్లాడుతూ కాపు జాతి ఐక్యమత్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కాపు నాయకులు, పెద్దలు, మహిళలు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఉత్సాహంగా గడిపారు. సంగీతవిభావరి వద్ద యువకులు, పిల్లలు ఆటపాటలతో గడిపారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ చిక్కాల గణేష్, యల్లా నాగ సతీష్, నల్లా విష్ణు, గంధం పల్లంరాజు, బండిగుప్తాపు రంగా, యేడిద శ్రీను, బొర్రా వెంకటేశ్వరరావు, ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు.



ఉసిరి చెట్టు వద్ద కాపు నాయకులు

సంగీత విభావరి వద్ద సందడి

వైభవంగా వెంకన్న తిరుచ్చిసేవ

అమలాపురం గ్రామీణం: బండారులంకలోని పద్మావతి అలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి వారికి కార్తికమాసం ఏకాదశి శనివారం సందర్భంగా తిరుచ్చి సేవను నిర్వహించారు. తొలుత స్వామివారి ఊరేగింపు గ్రామంలోని పలు వీధుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. చిన్నారులు బోనాల ప్రదర్శన, శక్తివేషాలు, గరగనృత్యాలు, మహిళల కోలాటం, కేరళ వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నసమారాధన జరిగింది.

అమలాపురం పట్టణం: కార్తిక ఏకాదశి శనివారం సందర్భంగా అమలాపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంల్లో అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయాన్ని పూలు, విద్యుత్తుదీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పంచాయతీ పల్లిపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. కార్తిక మాసంలో చివరి శనివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు.

బండారులంకలో బోనాతో చిన్నారులు

పల్లిపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు

లక్ష తులసి పూజ

ఉప్పలగుప్తం: పెదగాడవిల్లిలోని సీతారామ స్వామి ఆలయంలో అర్చకుడు పెద్దింటి వెంకట రామ కృష్ణాచార్యులు ఆధ్వర్యంలో శనివారం లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన జరిగింది.

సత్యదేవుని పాదయాత్ర

యానాం: కాట్రేనికోన మండలంలోని వివిధ మత్స్యకార గ్రామాల నుంచి అన్నవరం సత్యదేవుని ఆలయానికి వెయ్యి మంది భక్తులు నిర్వహిస్తున్న పాదయాత్ర శుక్రవారం రాత్రి యానాం చేరుకుంది. స్థానిక బెజవాడ గార్డెన్ కల్యాణ మండపంలో బస చేసిన యాత్రికులకు పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు రాత్రి భోజనాలు, శనివారం ఉదయం అల్పాహారం సమకూర్చారు.

యానాంలో యాత్ర ప్రారంభం

పూడ్చకపోతే ప్రమాదమే..!

కాట్రేనికోన మండలంలో మొల్లేటిమొగ, కొత్తపాలెం వెళ్లే రోడ్డు మొదటి వంతెన పక్కన తాగునీటి పైపులైపు నిమిత్తం తవ్విన గుంతను పూడ్చకుండా వదిలేశారు. ఆ ప్రాంతంలో ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ వంతెన పక్కన పైపులైను నిమిత్తం గతంలో గుంత తవ్వారు. పనులు పూర్తయినా గుంతను పూడ్చలేదు. అధికారులు స్పందించి గుంతను పూడ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కాట్రేనికోన

ఇంకెప్పుడు ప్రారంభిస్తారు..

ఉప్పలగుప్తం మండలం కిత్తనచెరువు గ్రామం పాతాళదిబ్బ ప్రాంతంలో జలజీవన్ మిషన్ పథకంలో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించారు. చిన్నపాటి పనులు మినహా నిర్మాణం పూర్తిచేశారు. ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సమస్యలు వెంటాడుతున్నాయి. అధికారులు ట్యాంకును ప్రారంభించి పూర్తిస్థాయిలో తాగునీరు అందించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సురేష్‌ను అడుగగా గుత్తేదారుకు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

– న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

తూడు తొలగించరూ..!

కాట్రేనికోన మండలంలో కందికుప్ప- బొజ్జావారిపేట పంటకాలువలో తూడు, గుర్రపుడెక్క ఏపుగా పెరిగింది. దీంతో నీరు కదలని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి కాలువలో గుర్రపుడెక్కను తొలగించాలని అన్నదాతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

పాఠశాల చుట్టూ నీరు

కాట్రేనికోన మండలం పల్లంకుర్రు శివారు మొల్లేటిమొగ ప్రాథమిక పాఠశాల చుట్టూ నిత్యం నీరు ఉంటుంది. ఇక్కడ 57 మంది విద్యార్థులు చదువుతున్నారు. రెండో విడత నాడు-నేడులో కొన్ని పనులు చేపట్టారు. అమావాస్య, పౌర్ణమి సమయంలో మరింతనీరు చేరుతుంది. ఉప్పునీటి ప్రభావానికి పాఠశాల గోడలు దెబ్బతింటున్నాయి. గోడలకు రక్షణగా ప్రహరీ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రహరీ లేక పశువులతో పాటు ఆకతాయిలు లోపలికి ప్రవేశిస్తున్నారు. మరుగుదొడ్డి తలుపు పగలగొట్టారు. అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కాట్రేనికోన

విద్యార్థినులకు సూచనలు చేస్తున్న డీఈవో సలీం బాషా

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన వికాసానికి, జ్ఞాన సముపార్జనకి పట్టుకొమ్మలని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా సూచించారు. అమలాపురంలోని ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో అధికారి జీవీఆర్ఎస్ వర్మ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు రెండవ రోజు శనివారం నిర్వహించారు. జడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులు పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఎంఈవో దుర్గాదేవి, పోలిశెట్టి సత్యనారాయణమూర్తి, ఆకుల భవాని, భీమశంకరం, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం భీమనపల్లి, ఉప్పలగుప్తంలోని గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 సత్తి సత్యకృష్ణ, సీఎస్ఎం కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ, అద్దంకి అమరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు

రైతుబజార్‌ను పరిశీలిస్తున్న ఉదయ్‌భాస్కర్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: రైతుబజార్‌లో బోర్డుపై ప్రదర్శించిన ధరల కన్నా ఎక్కువకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ్‌భాస్కర్ హెచ్చరించారు. కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఉదయ్‌భాస్కర్ అమలాపురం పట్టణం రైతుబజార్‌లో శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు, వినియోగదారులతో ఇటీవల పలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఫిర్యాదులు, ధరల గురించి చర్చించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు అన్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్లలో రూ.1.71 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శనివారం బుచ్చిబాబు శంకుస్థాపనలు చేశారు. సాగిరాజు సూరిబాబురాజు, గుత్తుల సాయి, ఏలూరి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రాన్స్ రాయబారితో ఎమ్మెల్యే గొల్లపల్లి, భారతీయ ఫ్రెంచి పౌరులు

ఫ్రాన్స్ రాయబారిని కలిసిన ఎమ్మెల్యే

యానాం, న్యూస్‌టుడే: యానాంలో ఫ్రెంచి చలన చిత్రోత్సవం ప్రారంభించేందుకు వచ్చి కాకినాడలోని హోటల్‌లో బసచేసిన ఫ్రాన్స్ రాయబారి థియెరీ మ్యాథ్యూ బృందాన్ని యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులు, ఉద్యోగులు ఫ్రెంచి భాష నేర్చుకోవడానికి స్థానికంగా గ్రంథాలయం నెలకొల్పాలని, బోధనా సదుపాయం కల్పించాలని కోరారు. డాక్టర్ నల్లం వెంకటరామయ్య, అలయెన్స్ ఫ్రాన్సిస్ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ నల్లం, సాదనాల బాబు, శేరు ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్, డీఈవో

వ్యక్తిగత శుభ్రత అవసరం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ కోరారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అమలాపురం వెత్సావారి అగ్రహారం మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో శనివారం వ్యక్తిగత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం గణ సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, డీఈవో షేక్ సలీం భాషా, తహసీల్దారు వాసా దివాకర్, కౌన్సిలర్ పిండి అమరావతి అవగాహన కల్పించారు.

★ శుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరమైన సమాజం ఉంటుందని జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా అన్నారు. ఎస్పీ కార్యాలయం, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ సిబ్బంది స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలు, చెత్త తొలగించి పరిశుభ్రం చేశారు.

స్వచ్ఛాంధ్రలో భాగస్వాములు కావాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని డీఆర్వో కె.మాధవి పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిసరాలను సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. అనంతరం సిబ్బందిచే స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

పశువుల దాణా పంపిణీ

అమలాపురం గ్రామీణం: వన్నెచింతలపూడి పీఏసీఎస్‌లో పశువుల దాణాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా సహకార అధికారి రాధాకృష్ణ, పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకుడు డాక్టర్ కర్నీడి మూర్తి మాట్లాడుతూ ప్రైవేటు కంటే తక్కువ ధరకు దాణాను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ విజయారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు రాంబాబురాజు, పశువైద్యురాలు పూర్ణిమ, సర్పంచి రాజారత్ననాగవాణి తదితరులు పాల్గొన్నారు.

చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న అధికారులు

బిర్సా ముండాకు నివాళి

అమలాపురం కలెక్టరేట్: గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు భగవాన్ బిర్సా ముండా అని డీఆర్వో కె.మాధవి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.

బాలిక అదృశ్యం

అమలాపురం పట్టణం: అయినవిల్లి మండలం ముక్తేశ్వరానికి చెందిన బాలిక (17) కనిపించడం లేదని తండ్రి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. అమలాపురంలోని డిగ్రీ కళాశాలలో బి.కాం మొదటి సంవత్సరం చదువుతున్న ఆమె ఉదయం కళాశాలకు బయలుదేరి తిరిగి రాలేదన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్సై కిషోర్‌బాబు తెలిపారు.

చెయ్యేరులో అవగాహన ర్యాలీ

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతని ఎంపీడీవో వెంకటచలం పేర్కొన్నారు. శనివారం మండలంలో పలుచోట్ల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెల్లి సురేష్, గిడ్డి చంటి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే లక్ష్యాల సాధన

యానాం, న్యూస్‌టుడే: ఐకమత్యంతోనే రాజకీయ లక్ష్యాల్ని సాధించగలమని వక్తలు పేర్కొన్నారు. శనివారం యానాం ఐక్య శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు చీకట్ల సత్యనారాయణ నేతృత్వంలో కార్తిక వనసమారాధన నిర్వహించారు. యానాంతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన శెట్టిబలిజలు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. శెట్టిబలిజ సామాజిక కల్యాణ మండపం నిర్మాణం కోసం సమకూర్చిన స్థలం డాక్యుమెంట్లను ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కమిటీ పెద్దలకు అందజేశారు. శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, పిల్లి సూర్యప్రకాష్, పితాని బాలకృష్ణ, గుత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.

కమిటీ పెద్దలకు స్థలం దస్త్రాలు అందజేస్తున్న మల్లాడి

శ్రద్ధాంజలి

అందరినీ చిరునవ్వుతో, ఆప్యాయంగా పలకరించే మంచిమనిషి శ్రీమతి యర్రంశెట్టి సూర్యవతి గారి మృతికి చింతిస్తూ..

శ్రీమతి యర్రంశెట్టి సూర్యావతి గారు అమలాపురం

యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, ది. ఛాంబర్ ఆఫ్ కామర్స్, ముమ్మిడివరం

మట్ట రాంబాబు, Ex. సర్పంచ్, ముమ్మిడివరం

గుడిమెట్ల సుబ్బారెడ్డి, తాడి వెంకటరెడ్డి, T.T.R.నగర్

రంబాల గోవిందరాజులు (నాని), గోళ్ళ వారి బియ్యం షాపు

కోటేశ్వరరావు మెడికల్ & జనరల్ స్టోర్స్, Dr. శివకుమార్ గారి హాస్పిటల్ ఎదురుగా

రవీంద్ర ప్రైమరీ & హైస్కూల్ (E.M), ముమ్మిడివరం

శ్రీ వీరరంగ సాయి స్వీట్‌స్టాల్, సూరవరపు బాబూరావు & సన్స్, ముమ్మిడివరం

(c) eenadu

మండపేట
•మండపేట •రామచంద్రపురం

పీఎం స్వానిధితో అభివృద్ధి చెందాలి

మండపేట, న్యూస్‌టుడే: పీఎం స్వానిధి పథకాన్ని ఉపయోగించుకుని వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద 108 మంది వీధి వ్యాపారులకు రూ.27,95,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మెప్మా ద్వారా ఏర్పాటైన సంఘంలో 10 మందికి రూ.1,50,000 విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, కౌన్సిలర్ కాశీవిశ్వనాథం, మున్సిపల్ కమిషనర్ రంగారావు, మెప్మా అధికారులు, టీపీఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

మండపేట, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. పట్టణ, వార్డు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులుగా నియమితులైన వారితో శనివారం తెదేపా కార్యాలయంలో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. కేక్ కోసి వారికి తినిపించారు. ఇటీవల మృతిచెందిన సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్, న్యాయవాది వేగుళ్ల రామ్మోహన్ కుమార్‌కు నివాళి అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు మత్సా నాగు, మండల అధ్యక్షుడు కర్రి తాతారావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ: 10 - మ: 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ: 80085 74192 ద్వారపూడి: 91543 96553

మురుగు పారుదలకు చర్యలు..

సమస్య: మండపేట మండలం ఇప్పనపాడు లింగరాజుపేట వీధి డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడంలేదు.
- ఎం.వీరబాబు, ఇప్పనపాడు

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎస్వీ సుబ్బారావుకు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించే పనులు చేయించారు.
– న్యూస్‌టుడే, ద్వారపూడి

తొలగిన పూడిక

స్పందనకు వందనం

రామచంద్రపురం: పట్టణంలోని బందారువారివీధి, సూర్యనగర్‌లను కలిపే కూడలిలోని ప్రధాన మురుగుకాలువలో పేరుకుపోయిన చెత్త, పాలిథిన్, ప్లాస్టిక్ సీసాలు, ఇతరత్రా వ్యర్థాలను శనివారం తొలగించారు. కాలువను ముంచెత్తిన వ్యర్థాలతో మురుగు పారడం లేదని ఈనెల 15న 'పూడిక.. తీసే తీరికలేక..!' శీర్షికన ప్రచురించిన చిత్ర కథనానికి మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు వెంటనే స్పందించారు. శానిటరీ సిబ్బందితో పూడిక తొలగించే పనులు చేయించారు.

తిరగని పంట్లు.. ప్రయాణికుల పాట్లు

● నాలుగు నెలలుగా రేవులోనే కట్టేసిన వైనం

పామర్రు, న్యూస్‌టుడే: కోటిపల్లి-ముక్తేశ్వరం రేవు నాలుగు నెలలుగా మూతపడటంతో పంట్లు నిలిచిపోయాయి. ఆయా ప్రాంతాలకు చేరుకునే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రం అమలాపురానికి చేరుకునే దారిలేక సతమతమవుతున్నారు. కోటిపల్లికి ఆవతల వందల ఎకరాల లంక భూములకు రైతులు వెళ్లి వచ్చేందుకు వీల్లేక అవస్థలెదుర్కొంటున్నారు. ఈ ఏడాది గోదావరి నదికి ప్రమాద హెచ్చరిక స్థాయిలుదాటి వరదనీరు చేరింది. జులైలో వరద ఉద్ధృతికి ముక్తేశ్వరం వైపు గోదావరి నదిలోని తాత్కాలిక మార్గం కొట్టుకుపోవడంతో రాకపోకలను నిలిపివేశారు.

కోటిపల్లి రేవులో నిలిచిన పంట్లు

వ్యయప్రయాసలు..

జిల్లాల విభజన తరువాత రామచంద్రపురం నియోజకవర్గం కోనసీమ జిల్లాలో కలిసింది. జిల్లా కేంద్రం అమలాపురానికి చేరుకోవడానికి కోటిపల్లి రేవు మీదుగానే ఎక్కువ మంది వెళ్తుంటారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమానికి ఎంతోమంది రేవు దాటి వెళ్లి తిరిగి వస్తుంటారు. రేవు దాటితే 25 కి.మీ. దూరంలోనే అమలాపురం ఉంటుంది. రేవులో పంట్లు తిరగకపోవడంతో యానాం మీదుగా వెళ్లేందుకు 60 కి.మీ. దూరం ప్రయాణించాల్సి రావడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. రేవు వద్ద పంట్ల నిర్వహణకు వీలుగా గుత్తేదారులకు అప్పగించి వారి నుంచి నెలకు రూ.7 లక్షలు వసూలు చేస్తున్నా వరదల కారణంగా గత జులై 10 నుంచి పంట్ల రాకపోకలను నిలిపివేశారు.

అనుమతి కోరాం..

కోటిపల్లి-ముక్తేశ్వరం రేవును తెరవడానికి అనుమతి కోరుతూ హెడ్ వర్క్స్ ఈఈకి లేఖ రాశాం. అక్టోబరు 31 వరకూ పంట్లు తిప్పొద్దని గతంలో ఆదేశాలు ఇచ్చారు. గోదావరి మధ్యలో తాత్కాలిక మార్గం వేయడం అనుకూలమా లేదా అనేది వారు పరిశీలిస్తారు. కలెక్టరు, సీఈవో తదితర ఉన్నతాధికారుల అనుమతుల మేరకు వేలం నిర్వహించాలా, నెలవారీ వసూలుతో తిప్పాలా అనే నిర్ణయం ఇంకా తీసుకోలేదు. అయితే డిసెంబరు ఒకటో తేదీ నుంచి తిరగొచ్చని భావిస్తున్నాం.
- ఎన్.శ్రీనివాసరావు, ఎండీవో

వైభవంగా కార్తిక దీపారాధన

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ బోస్ సెంటర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కార్తిక దీపారాధన వైభవంగా నిర్వహించారు. ఆలయంలో కొలువుదీరిన పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏటా కార్తిక నాలుగో శనివారం దీపారాధన నిర్వహిస్తున్నట్లు అర్చకులు కళ్లేపల్లి రమేష్ తెలిపారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. తోటపేట వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ అధినేత సత్తి సుబ్బారెడ్డి, కుటుంబ సభ్యులతో దీపారాధన చేయించారు.

ద్రాక్షారామలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీపోత్సవం

భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యదేవుని వ్రతాలు

రాయవరం: వెదురుపాకలోని శ్రీగీతాజ్ఞాన మందిరం ఆధ్వర్యంలో శనివారం శ్రీరమా సహిత వీరవెంకట సత్యనారాయణస్వామి ఆలయంలో సామూహిక సత్యదేవుని వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తిక ఏకాదశిని పురస్కరించుకుని వేదపండితులు రమణశర్మ, అంగర జనార్దనాచార్యులు ఆధ్వర్యంలో 50 మంది దంపతులు వ్రతాల్లో పాల్గొన్నారు. అనంతరం వనసమారాధనలో భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో మందిరం నిర్వాహకులు సత్తి రామకృష్ణారెడ్డి, తాడి వెంకటరెడ్డి, ధనలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, బులిరెడ్డి, నాగులపల్లి వీరవెంకట సత్యనారాయణ, పడాల శివమణికంఠరెడ్డి, సత్సంగ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సామూహిక సత్యదేవుని వ్రతాల్లో భక్తులు

సహకార బ్యాంకులకు సభ్యులే యజమానులు

సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆంజనేయులు

రామచంద్రపురం: సహకార బ్యాంకులకు సభ్యులే యజమానులని మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ మాజీ ఛైర్మన్ మానం ఆంజనేయులు అన్నారు. రామచంద్రపురంలోని డా.చెలికాని రామారావు స్మారక భవనంలో శనివారం జరిగిన విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు బ్రాంచి సహకార సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సహకార సంఘాల కంటే ముందు సమాజంలో ప్రజల మధ్య సహకారం ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను విశ్లేషించుకుంటూ బ్యాంకులు లావాదేవీలు నిర్వహించాలని సూచించారు. పాలకవర్గ సభ్యులు నిజాయతీతో మెలగాలని, బ్యాంకునకు డిపాజిట్‌దార్ల కన్నా రుణగ్రహీతలే ముఖ్యమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో బ్యాంకు న్యాయ సలహాదారు వి.గోపాలరావు, శాఖ మేనేజర్ ఠాగూర్, సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించండి

మండపేట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాల శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రతి మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో బాగంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే నిషేధిత ప్లాస్టిక్‌ను వాడొద్దని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, వైస్‌ఛైర్మన్ పిల్లి గణేశ్వరరావు, కౌన్సిలర్ కాశిన కాశీవిశ్వనాథం, భాజపా నాయకుడు కోన సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీలో ఎమ్మెల్యే జోగేశ్వరరావు తదితరులు

ద్రాక్షారామ: హసనబాదలో వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత, చేతుల శుభ్రతపై సచివాలయ సిబ్బంది స్థానికులకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయరాదని కోరారు. సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు ఆధ్వర్యంలో కార్మికులు గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.

రామచంద్రపురం: స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర అమలుకు కృషిచేయాలని స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సలాది రమేష్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు వుండవిల్లి శివ తదితరులు కోరారు. రత్నంపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం వారు మొక్కలను నాటారు. దాత గజ్జరపు సూరిబాబు సౌజన్యంతో సమకూర్చిన కుర్చీలను పాఠశాలకు అందించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు, కృత్తివెంటి విద్యా ట్రస్టు ఛైర్మన్ నాయుడు, హెచ్‌ఎంలు పద్మ, ప్రసన్న శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు అందిస్తున్న వుండవల్లి శివ, సలాది రమేష్

అంగర: చేతులు తరచు శుభ్రం చేసుకోవడం ద్వారా వ్యాధులు దరిచేరవని డీఎల్‌డీవో, మండల ప్రత్యేక అధికారి పీవీ విజయలక్ష్మి అన్నారు. అంగరలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్ వద్ద ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహించి, జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భానోజీరావు, డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్, పంచాయతీ అభివృద్ధి అధికారి మోహన్, సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం

సుబ్రహ్మణ్యం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ద్వారపూడి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎంవీఆర్ సుబ్రహ్మణ్యంకు 2026 జనవరి 3, 4, 5 తేదీల్లో గుంటూరులో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం అందింది. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మూడో ప్రపంచ మహాసభలకు ఆహ్వానం అందడంతో హెచ్‌ఎం సవితాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు జి.శివభాస్కర్, గొర్తి సుబ్రహ్మణ్యశర్మ, బండారు రాము తదితరులు శనివారం ఆయనను అభినందించారు.

రీసర్వే లోపాల సవరణకు గ్రామసభలు

అంగర, న్యూస్‌టుడే: ఏపీ భూసర్వే ప్రాజెక్టులో భాగంగా రూపొందించిన భూ రికార్డుల ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణలో లోపాలుంటే సంబంధిత భూయజమానులు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో అఖిల సూచించారు. శనివారం టేకిలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. రీసర్వే ప్రకారం భూముల వివరాలతో కూడిన దస్త్రాలను పంచాయతీ కార్యాలయంలో సందర్శనకు ఉంచామని, తేడాలు ఉంటే తెలపాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎన్.శ్రీనివాస్, తహసీల్దార్ జి.శ్రీనివాస్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ గౌరీదేవి, ఆర్ఐ అజ్జమ్మ, వీఆర్వోలు నాగమణి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పంటబోదె.. నీరు పారదే..?

మండపేట పట్టణంలోని రామచంద్రుడు పంటకాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. తుప్పలు పెరిగిపోయి ప్రవాహానికి అడ్డంగా మారాయి. దోమలు వృద్ధి చెందాయి. నీటి ప్రవాహం సరిగా ఉంటే దోమలు చేరే అవకాశం ఉండదని స్థానికులు చెబుతున్నారు. పంటకాలువలు కట్టేసిన తరవాత మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటామని నీటి పారుదల శాఖ జేఈఈ అజీజ్ తెలిపారు.
– న్యూస్‌టుడే, మండపేట

వ్యర్థాలకు ఎక్కడికక్కడే నిప్పు

మండపేట మండలం తాపేశ్వరం సొసైటీ సమీపంలోని తాపేశ్వరం నుంచి ఇప్పనపాడు వెళ్లే మార్గంలో చెత్తకు నిప్పుపెడుతున్నారు. పంచాయతీ సిబ్బంది ఆ చెత్తను తొలగించకపోవడంతో కొందరు వ్యర్థాలను తగలబెడుతున్నారు. దీని నుంచి వెలువడే పొగతో కళ్లు మండుతున్నాయని, ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించడం లేదని చోదకులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎస్వీ సుబ్బారావును వివరణ కోరగా గుర్తుతెలియని వ్యక్తులు చెత్తకు నిప్పుపెట్టి ఉంటారని, అలా జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

రాయవరం, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు విద్యాభ్యాసానికి ప్రతిబంధకం కాకూడదనే ఉద్దేశంతో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చావలి లక్ష్మీ సుబ్రహ్మణ్యం ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వేమూరి శర్మ చెప్పారు. శనివారం సోమేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10 తరగతుల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు రూ.30 వేల నగదు పురస్కారాలను ఆయన అందించారు. హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్న ట్రస్ట్ ద్వారా రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో 2005 నుంచి జడ్పీ పాఠశాలలో చదువుతున్న వారిని ప్రోత్సహిస్తున్నామని వివరించారు. పూర్వ ఉపాధ్యాయుడు ఎ.సీతారామయ్య సూచనలతో రామచంద్రపురం, యు.కొత్తపల్లి, చెల్లూరు పాఠశాలల విద్యార్థులకు రూ.1.50 లక్షల నగదు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాయి దయామణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తున్న దాత వేమూరి

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న కారు

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

కాజులూరు, న్యూస్‌టుడే: మండలంలోని జగన్నాథగిరి గ్రామంలో విద్యుత్తు స్తంభాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. గొల్లపాలెం పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు తీర్థయాత్రలో భాగంగా అన్నవరం వెళ్లి అక్కడి నుంచి ద్రాక్షారామ వస్తుండగా మార్గంమధ్యలోని జగన్నాథగిరిలో నిద్రమత్తుకు గురైన డ్రైవర్ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్నాడు. కారులో ప్రయాణిస్తున్న అయ్యప్పభక్తులు బొడ్డు నాగేంద్ర, శివతో పాటు రాజేశ్వరి, సంధ్య, చిన్నారులు శరణ్య, వికాస్ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి సురక్షితంగా బైటపడ్డారు. స్థానికుల సహకారంతో వారిని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై ఎస్సై మోహన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన అనంతరం అంబులెన్స్‌లో బాధితులకు చికిత్స

లారీ ఢీకొని వృద్ధుడి దుర్మరణం

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం బాలాంత్రం వద్ద శనివారం రోడ్డు ప్రమాదంలో పంపన భాస్కరరావు (72) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పామర్రు ఎస్సై షేక్ జానీబాషా వివరాల ప్రకారం.. ద్రాక్షారామ వైపు నుంచి యానాం వెళుతున్న పెద్దటిప్పర్ మోటారుసైకిల్‌పై వెనక కూర్చున్న భాస్కరరావును బలంగా ఢీకొంది. బైకు రోడ్డుపై పడిపోగా అతని తలకు తీవ్రగాయమై ప్రమాద స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. వాహనం నడుపుతున్న విత్తనాల శివకు స్వల్పగాయాలు కాగా అతన్ని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించామని, టిప్పర్ డ్రైవర్ పరారవగా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ వివరించారు. ప్రమాదంపై కేసు నమోదుచేసినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంపై ఆలస్యంగా కేసు నమోదు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: వెల్ల వద్ద గత నెల 30న జరిగిన రోడ్డు ప్రమాదంపై ద్రాక్షారామ పోలీసులు శనివారం కేసు నమోదుచేశారు. కరప మండలం కొంగోడుకు చెందిన కోన వీరభద్రరావు రామచంద్రపురం వచ్చి తిరిగి వెళుతుండగా ఎదురుగా వచ్చిన మోటారుసైకిల్ ఢీకొట్టింది. ప్రమాదంలో ఆయనకు తీవ్రగాయాలు కావడంతో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందిన బాధితుడి ఫిర్యాదుతో ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ కేసు నమోదుచేశారు.

వృద్ధులను గౌరవించడం బాధ్యత

రామచంద్రపురం, న్యూస్‌టుడే: సమాజంలో వృద్ధులను గౌరవించడం బాధ్యతగా తీసుకోవాలని రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు చెప్పారు. పాతబస్టాండ్ సెంటర్లో సుఖీభవ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం వృద్ధులకు చట్టంపై అవగాహన, వారి హక్కులు, బాధ్యతలు తదితర అంశాలపై న్యాయమూర్తి అవగాహన కల్పించారు. నిరాదరణ, వేధింపులకు గురయ్యే వృద్ధులు న్యాయ సలహాలు తీసుకోవాలని సూచించారు. ట్రస్టు ఛైర్మన్ నాగిరెడ్డి వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు దొమ్మలపాటి సత్యనారాయణ ఎన్.వి.శేషకుమార్, బండి శ్రీనివాసరావు, మాగాపు అమ్మిరాజు, న్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయమూర్తి వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న ట్రస్టు సభ్యులు

ఏక పత్రం.. విందు భోజనం

పామర్రు, న్యూస్‌టుడే: చిన్ననాటి నుంచి పిల్లలకు ప్రకృతిపై ప్రేమ, సమైక్యత, సమానత్వ భావాలు అలవాటు చేయడానికి కార్తిక వన భోజనాలు, విహారయాత్రలు, క్షేత్ర పర్యటనలు దోహదం చేస్తాయని విశ్రాంత హెచ్‌ఎం పొడగట్లపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. కె.గంగవరం ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం వనభోజనాలు ఏర్పాటుచేశారు. ఉసిరిచెట్టు కింద శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఇటీవల వివిధ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష సహిత విద్య సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పి.శ్రీనివాసు, వి.శ్రీధర్, కె.శ్రీనివాసు, లల్లి, రాఘవకుమారి, బేబీ తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో ఒకే ఆకులో భోజనం చేస్తున్న చిన్నారులు

పారిశుద్ధ్య పనులు పూర్తి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు ఒక కొలిక్కివచ్చాయి. పట్టణవాసులు ఎక్కువగా ఉపయోగించే క్రీడా ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లచెట్లను పూర్తిగా తొలగించడంతో పాటు నడక మార్గంలో గుచ్చుకునేలా ఉన్న రాళ్లను ఏరివేశారు. విద్యా ట్రస్టు బోర్డు ఛైర్మన్ సలాది వెంకప్పనాయుడు ఆధ్వర్యంలో పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు, చైతన్య బాబు చొరవతీసుకుని 10 ఎకరాల క్రీడా ప్రాంగణాన్ని స్థానికులకు సౌకర్యంగా ఉండేలా శుభ్రం చేయించారు. ఆయా పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శనివారం పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.

క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్ శ్రీదేవి



(c) eenadu

కార్తిక ఏకాదశి.. ఆధ్యాత్మికత విరిసి

వ్రతం ఆచరిస్తున్న భక్తులు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని సన్నిధి శనివారం భక్తులతో కిటకిటలాడింది. కార్తికమాసంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శుక్రవారం రాత్రికే కొండపైకి భక్తులు చేరుకున్నారు. రాత్రి 10 గంటలకు వ్రత టికెట్లు విక్రయాలు ప్రారంభించగా అర్ధరాత్రి ఒంటి గంట నుంచి వ్రతాలు, సర్వదర్శనాలు ప్రారంభించారు. తెల్లవారే సరికే వేలమంది భక్తులు వ్రతమాచరించి, స్వామిని దర్శించుకున్నారు. రద్దీ అంతకంతకు పెరిగి మధ్యాహ్నం వరకు కొనసాగింది. అత్యధికంగా 11,647 వ్రతాలు జరిగాయి. కార్తికంలో ఇదే అత్యధికం కావడం విశేషం.

మహిళా ప్రాంగణంలో ఉచిత కోర్సులకు దరఖాస్తులు

బొమ్మూరు: బొమ్మూరు జిల్లా మహిళా ప్రాంగణంలో బ్యూటీషియన్, టైలరింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హ్యాండ్ ఎంబ్రాయడర్ ఉచిత కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌ఛార్జి మేనేజర్ పి. విమల తెలిపారు. హ్యాండ్ ఎంబ్రాయిడర్, టైలరింగ్ కోర్సులకు 18 నుంచి 40 ఏళ్ల లోపు వయసు కలిగి 8వ తరగతి, ఆపైన చదివిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తులు మహిళా ప్రాంగణంలో అందజేయాలని తెలిపారు. వివరాలకు 83339 21340 నంబరును సంప్రదించాలన్నారు.

పచ్చని ప్రకృతిలో.. సంతోషాల పల్లకిలో

వారంతా ప్రభుత్వ ఉద్యోగులు. నిరంతరం విధి నిర్వహణలో ఒత్తిడితో ఉంటారు. శనివారం దివాన్‌చెరువు వద్ద మహాపుష్కరవనంలో ఆడిపాడారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జేసీ మేఘస్వరూప్, ఏఎస్పీ మురళీకృష్ణ, డీఎఫ్‌వో బి. ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, రాజానగరం**

రెక్కలు కట్టుకుని పుస్తక లోకంలో..

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరంలోని గౌతమీ గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, యువతీ యువకులు, పాఠకులు తరలివచ్చారు. పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. **- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం**

ప్రజారోగ్యంపై ప్లాస్టిక్ పడగ

రాజమహేంద్రవరం శివారు హుకుంపేట కల్వర్టు వద్ద కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా వేయడంతో బురదతో కలిసిపోయాయి. దీంతో మురుగు ముందుకు పారట్లేదు. పూడిక తీసేకొద్దీ ఆ వ్యర్థాలు వస్తూనే ఉన్నాయి. సమస్యపై కార్యదర్శి కాశీ మాట్లాడుతూ కాలువల్లో చెత్త వేయడంతో సమస్య నెలకొందన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, బొమ్మూరు**

వారాంతం.. ఆధునిక ఆహ్లాదం

ఆదివారం ప్రత్యేకం

మారిన నగరవాసుల అభిరుచి

న్యూస్‌టుడే, కంబాల చెరువు (రాజమహేంద్రవరం)

ఒకప్పుడు వారాంతమంటే విశ్రాంతి తీసుకునే రోజు. మహా అయితే సినిమాలకు వెళ్లేవారు. గోదావరి ఒడ్డున కూర్చుని నది, ప్రకృతి అందాలను ఆస్వాదించేవారు. మరిపుడో అడుగడుగునా ఆహ్లాదాన్ని అన్వేషించడమే. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా అలవాట్లు మార్చుకుంటున్నారు. ఆదివారం వస్తే కుటుంబ సభ్యులు, స్నేహితులు కొత్త అందాలకు అన్వేషిస్తున్నారు. ఒకప్పుడు బడ్జెట్ చూసుకునే ప్రజలు ఇప్పుడంతా ఆహ్లాదం వైపు అడుగులేస్తున్నారు.

ట్రెండ్‌కు తగ్గట్టుగా..

ఆధునిక జీవనశైలికి అనుగుణంగా నగరంలో పలు వాణిజ్య, పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దుతున్నారు. విలాసవంతమైన హోటళ్లతోపాటు పాత రుచులనే కొత్తగా పరిచయం చేస్తున్నారు. తెల్లవారుజామున బిర్యానీ వంటివాటిని ఆస్వాదిస్తున్నారు. ఏవీఏ రోడ్డు, జేఎన్ రోడ్డు, కంబాలచెరువు తదితర ప్రాంతాల్లోని హోటళ్లలో పబ్ కల్చర్‌ను ఆస్వాదిస్తున్నారు.

సుబ్రహ్మణ్య మైదానంలో ఓపెన్ థియేటర్‌లో సినిమా వీక్షిస్తున్న నగరవాసులు

షాపింగ్.. కెఫేలు..

వారాంతాల్లో షాపింగ్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. దానికి తగ్గట్లుగా నగరంలో 20కిపైగా మాల్స్ ఉండగా అందులో కొన్ని చోట్ల పిల్లలకు ప్లేజోన్‌లు సైతం ఏర్పాటు చేశారు. వారాంతాల్లో మాత్రమే ఏర్పాటయ్యే మార్కెట్లూ ఉన్నాయి. రూఫ్‌టాప్ కెఫేలు, రివర్ వ్యూ రెస్టారెంట్లకు నగరంలో కొదవలేదు. నగరంలోని దానవాయిపేట, ఏవీఏ రోడ్డు, తిలక్‌రోడ్డు, జేఎన్‌రోడ్డు, ప్రకాశంనగర్ తదితర ప్రాంతాల్లో కాఫీ, టీ కెఫేల్లో అందమైన అలంకరణలు చేసి, సెల్ఫీ హబ్‌లుగా మారుస్తున్నారు.

నగరం నుంచి మన్యానికి..

నగరం నుంచి మన్యం ప్రాంతానికి వారాంతాల్లో సుమారు 5-8 వేల మంది వెళ్తున్నారని అంచనా. మంచు సోయగాలు, ప్రకృతి అందాలు, జలపాతాలను వీక్షించేందుకు పోటీపడుతున్నారు. పర్యాటకానికి అనుకూలంగా ఉండే రంపచోడవరం, మారేడుమిల్లి ప్రాంతాలకు కుటుంబ సమేతంగా వెళ్లి అక్కడే వండుకుని తింటున్నారు.

ఘాట్లు.. ఆనవాళ్లు..

రాజమహేంద్రవరం అంటేనే గోదావరి.. నదీ ఒడ్డున కూర్చొంటే ఆ కిక్కే వేరు. కోటిలింగాలఘాట్ నుంచి సరస్వతీ ఘాట్ వరకు వారాంతాల్లో వేలసంఖ్యలో నగరవాసులు ఇక్కడ సేదతీరుతారు. ఘాట్ల వద్ద నిత్యం ఫొటో షూట్లు, రీల్స్ తీస్తున్న యువతే ఎక్కువగా కనిపిస్తారు.

నగరంలోని పుష్కర్‌ఘాట్ వద్ద సందడి

ఉదయం ఫిట్‌నెస్.. సాయంత్రం సాంస్కృతికం..

సమయాభావం కారణంగా మిగతా రోజుల్లో వ్యాయామం కసరత్తులు చేయలేని వారు వారాంతాల్లో మాత్రం దృష్టి పెడుతున్నారు. సాయంత్రాల్లో గోదావరి హారతి, సుబ్రహ్మణ్య మైదానంలో ఓపెన్ థియేటర్‌లో సినిమాలు, ఆనం కళాకేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆస్వాదిస్తున్నారు.

క్రమబద్ధీకరణకు సమయం.. పేదలకు ప్రయోజనం..

దరఖాస్తుల స్వీకరణకు వచ్చే నెలాఖరు వరకు గడువు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: ఆక్రమిత ప్రభుత్వ భూముల్లోని అభ్యంతరం లేని నివాస స్థలాల క్రమబద్ధీకరణతో కూటమి ప్రభుత్వం పేదలకు మేలు చేకూర్చనుంది. ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ పథకం- 2025 కింద జిల్లాలో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు వచ్చే నెల(డిసెంబరు 31) వరకు గడువు ఇచ్చింది. ఇప్పటికే జిల్లాలోని రాజమహేంద్రవరం డివిజన్ నుంచి 668, కొవ్వూరు డివిజన్ నుంచి 128 కలిపి మొత్తం 796 దరఖాస్తులు వచ్చాయి. భూముల క్రమబద్ధీకరణ పథకం అమలు చేసేందుకు నిర్ణయించి ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ప్రభుత్వ జీవో నంబరు 30 ప్రకారం ఆక్రమిత ప్రభుత్వ భూముల్లోని అభ్యంతరం లేని నివాస స్థలాల క్రమబద్ధీకరణకు మీసేవా కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. గడువులోగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను మార్గదర్శకాల మేరకు ఎంపిక చేసి క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట జారీ చేయనున్నారు. పట్టా, కన్వేన్షన్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కు పత్రాలు లబ్ధిదారులు జారీ చేయనుంది. 2019 అక్టోబరు 15ను ప్రామాణిక తేదీగా తీసుకుని ఆ తేదీకి ముందు ఆక్రమణలో ఉన్న భూముల్లోని నివాస స్థలాలను నిబంధనలను అనుసరించి క్రమబద్ధీకరిస్తారు. దరఖాస్తు చేసుకోవాని వారు ఎవరైనా ఉంటే ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అధికారులు సూచిస్తున్నారు.

వేటికి ఎన్నంటే..

● 150 చదరపు గజాల స్థలాల క్రమబద్ధీకరణకు 721 దరఖాస్తులు వచ్చాయి. 300 చ.గ.లకు 60, 450 చ.గ.లకు 8,451 చ.గ.లకు 7 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు

నియోజకవర్గం	సంఖ్య
రాజమహేంద్రవరం అర్బన్	359
రాజమహేంద్రవరం గ్రామీణ	96
అనపర్తి	152
రాజానగరం	44
నిడదవోలు	30
కొవ్వూరు	62
గోపాలపురం	36
గోకవరం	17

స్మార్ట్ ఆలోచనకు.. అవాంతరాలెన్నో..

పంపిణీ కాని 22,939 స్మార్ట్‌రేషన్ కార్డులు



ధవళేశ్వరం(కొంతమూరు), న్యూస్‌టుడే: రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్‌కార్డు విధానాన్ని తీసుకొచ్చింది. రాజమహేంద్రవరం అర్బన్ తోపాటు డివిజన్ పరిధిలో మండలాలలో రెండు నెలలు గడుస్తున్నా నేటికీ పంపిణీ పూర్తి కాలేదు. గత ప్రభుత్వ హయాంలో గృహాల మ్యాపింగ్ ప్రక్రియ సక్రమంగా జరగకపోవడంతో ఒక ప్రాంతంలోని వారికి మరో ప్రాంతంలోని చౌకదుకాణాల్లో కార్డులు ఉండడంతో కార్డుల పంపిణీ గందరగోళంగా మారింది. నేటికీ వేల మందికి అందక ఎదురుచూపులు తప్పట్లేదు. రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో 3,34,472 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయాల్సి ఉండగా 3,11,533 కార్డులను రేషన్ డీలర్లు, సచివాలయ ఉద్యోగుల పంపిణీ చేశారు. ఇంకా 22,939 కార్డులను ఇవ్వాల్సి ఉంది.

ఇవీ ప్రధాన ఇబ్బందులు..

- చాలామంది లబ్ధిదారులకు కార్డులు ఎక్కడ ఇస్తారో తెలియక చౌకదుకాణాలు, సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు.
- మరోవైపు లబ్ధిదారుల వివరాలు తెలియక చాలా కార్డులు డీలర్ల వద్దే మిగిలిపోయాయి.
- మరోవైపు ఈకేవైసీ ప్రక్రియ పూర్తవ్వకపోవడంతో కార్డుల్లో మృతుల వివరాలు, పెళ్లయి అత్తవారింటికి వెళ్లిన వారి పేర్లు అలాగే కొనసాగుతున్నాయి.
- వాటిని తొలగించని కారణంగా ప్రతి నెలా వందల టన్నుల బియ్యం పక్కదారి పడుతోంది.
- ఈకేవైసీ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతోంది. ఇప్పటికే వేలమంది ఈకేవైసీకి దూరంగా ఉన్నారు.

WALK - IN - INTERVIEW
IMMEDIATE RECRUITMENT

PRODUCTION WORKERS 10th/Inter/ ITI Pass or Fail - 10
Asst. TECHNICIANS ITI / Diploma (2years Experience) - 06
PRINT FINISHING HELPERS 10th/Inter/ ITI Pass or Fail - 10
PRODUCTION SUPERVISORS Degree / ITI (2years Experience) - 06
SUPERVISORS (Operations) Degree / MBA (2years Experience) - 06
MARKETING EXECUTIVES Degree / MBA (2years Experience) - 05
FEMALE RECEPTIONIST Inter / Degree (1year Experience) - 04
TELECALLERS (Hindi & English) Inter / Degree (1year Experience) - 04
GRAPHIC DESIGNERS (Seniors & Juniors) Photoshop Experience - 10
OPERATION MANAGERS Degree / MBA (4years Experience) - 05
PLANT/PRODUCTION MANAGERS Degree / MBA (4years Experience) - 06

ఆసక్తి కలిగిన అర్హులైన యువతకు ఉద్యోగ అవకాశం
Interview on 16th November (Sunday)
9 am to 2 pm at Printonica
SRI SIVA RAMA DIGITAL PRESS
Printonica
Opp. Vijaya Theatre Lane, 2nd Left Street, Beside Kolla Veeraswamy Kalyanamandapam, T.Nagar, Rajahmundry. Ph: (0883) 2471141 / 42
HP INTERNATIONAL PRINT AWARD WINNER
Whatsapp - 7416542525
email: printonicajobs@gmail.com

పారిశ్రామిక వీచిక.. ఉపాధి వేదిక

ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక క్లస్టర్లు

ఈనాడు, రాజమహేంద్రవరం: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అంతర్జాతీయ, జాతీయ స్థాయి సంస్థలతో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సీఐఐ సదస్సులో ఒప్పందాలు చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం.. స్థానిక యువతకు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు వనరులు సమకూర్చుతోంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక క్లస్టర్లు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు కృషి చేస్తోంది. ఇప్పటి వరకు రూ.155.87 కోట్లు మంజూరు చేయగా, అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

రాజానగరం మండలం కలవచర్ల, పెద్దాపురంలో ఎంఎస్ఎంఈ కాంప్లెక్స్‌ల ఏర్పాటు చేయనున్నారు. గత తెదేపా హయాంలో కడియం సమీపంలో కాంప్లెక్స్ ఏర్పాటు చేసి, ఔత్సాహికులకు ప్లాట్లు కేటాయించింది. తర్వాత వచ్చిన వైకాపా దానిని రద్దు చేసింది. కలవచర్ల సమీపంలో భూమి కేటాయించి ఎన్నికలకు ముందు హడావుడిగా రెండు సార్లు శంకుస్థాపనలు చేయడం గమనార్హం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం 104.09 ఎకరాల్లో రూ.20.65 కోట్ల యుద్ధప్రాతిపదికన మౌలిక సదుపాయాలు కల్పించి ప్లాట్ల కేటాయింపు దిశగా అడుగులు వేస్తోంది. 85 ప్లాట్లు అభివృద్ధి చేయగా, 38 ప్లాట్లను కేటాయించింది.

రెండు చోట్ల ఎంఎస్ఎంఈ పార్కులు...

● పెద్దాపురంలో 29.87 ఎకరాల్లో మే 13న రూ.13 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం 1.5 కిమీ మేర రహదారులు నిర్మించగా మరో అర కి.మీ మేర నిర్మించాల్సి ఉంది.

ఎఫ్ఎఫ్‌సీ శంకుస్థాపనలో ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, కలెక్టర్ కీర్తి చేకూరి తదితరులు (పాతచిత్రం)

మౌలిక వసతులు కల్పిస్తూ..

దాదాపు ప్రతి నియోజకవర్గంలో ఎఫ్ఎఫ్‌సీలు ఏర్పాటు చేస్తున్నారు. 26 గదులతో కాంప్లెక్స్ నిర్మించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేటాయిస్తారు. ఆ ప్రాంగణంలో అన్ని వసతులు సమకూర్చేందుకు ఒక్కో కేంద్రానికి రూ.9.6 కోట్లు కేటాయించారు.

● ధవళేశ్వరం వద్ద రెండెకరాల్లో రూ.15 కోట్లతో రెండు దశల్లో చేపట్టనున్న పనులకు 11న వర్చువల్‌గా సీఎం చంద్రబాబునాయుడు భూమిపూజ చేశారు.

● నిడదవోలులో రెండెకరాల్లో రూ.13.12 కోట్లతో, గోపాలపురంలో చెరుకుమిల్లిలో 13 ఎకరాల్లో రూ.11.15 కోట్లతో చేపట్టే పనులకు ఒప్పందం జరగాలి.

● అనపర్తి, కొవ్వూరు నియోజకవర్గాల పరిధిలో వీటి ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించాల్సి ఉంది.

గిరిజన విశ్వవిద్యాయం ఏర్పాటుకు కృషి

ఎంపీ పురందేశ్వరి

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), దేవీచౌక్: రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్రం చర్యలు ప్రారంభించిందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2025, జాతీయ గౌరవ వేడుకల ముగింపు శనివారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారిణి కె.ఎన్.జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన యోధుడన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

కలెక్టరేట్‌లో మొక్క నాటుతున్న ఎంపీ పురందేశ్వరి, చిత్రంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జేసీ

రూ.274 కోట్లతో అభివృద్ధి

రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.274 కోట్లు మంజూరయ్యాయని, ప్లాట్‌ఫారాలు, కాలిబాట వంతెనలు, రెండు వైపులా అభివృద్ధి పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టాలని నిర్ణయించినట్లు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. రాజమహేంద్రవరంలోని భాజపా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రైల్వేస్టేషన్ అభివృద్ధికి త్వరలోనే టెండర్లు పిలుస్తారన్నారు. పొగాకు రైతుల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 28, 29న పొగాకు బోర్డు ఛైర్మన్, ఈడీతో రైతులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రాజమహేంద్రవరం గౌతమీ గ్రంథాయలంలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర గ్రంథాలయం రూ.85 లక్షలు మంజూరు చేసిందన్నారు.

భారత ప్రభుత్వ ప్రోత్సాహంతో జాతీయ అభివృద్ధి సంస్థ
గోల్డ్ అప్రైజర్ శిక్షణ కార్యక్రమం
తేది: 22-11-2025 నుండి 29-11-2025 వరకు
సమయం: ఉ॥ 10 గం॥ నుండి మ॥ 2 గం॥ల వరకు
ప్రదేశం: గుండువారి వీధి, మార్కెండయస్వామి గుడి వెనుక, సువర్ణవర్తక సంఘం కళ్యాణ మండపం, రాజమండ్రి
కనీస అర్హత: వయోపరిమితి లేదు, స్త్రీలు, పురుషులు అర్హులు. బ్యాంక్‌లలో, నగల షాపులలో ఉపాధి అవకాశాలు, తాకట్టు దుకాణాలు పెట్టవచ్చును.
●కోర్సులో పాల్గొన్న వారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిక సర్టిఫికెట్ ఇవ్వబడును.
ఫీజు మరియు తదితర వివరాలకు: సం॥ 81792 47780

గేట్లు ఎత్తి.. నీటిని వదిలి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: దాళ్వాకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ ఎగువన గోదావరిలో పేరుకుపోయిన బురద, మట్టిని దిగువకు పంపేందుకు శనివారం ఉదయం బొబ్బర్లంక వద్ద మధ్యడెల్టా స్కవర్ స్లూయిస్‌ను తెరిచారు. ముందుగా గోదావరి ప్రధాన పనుల విభాగపు డిప్యూటీ డీఈ ఆనంద్‌బాబు గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసి 3.5 మీటర్ల మేర స్పిల్‌వే గేట్లను ఎత్తారు. దీంతో బురద, మట్టితో కూడిన నీరు అతివేగంగా దిగవకు కడలివైపు పరవళ్లు తొక్కింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4,811 క్యూసెక్కులను అధిక ఉద్ధృతితో సముద్రంలోకి విడిచిపెట్టామన్నారు. తూర్పు, పశ్చిమ, మధ్యడెల్టాల పరిధిలో నిర్దేశించిన ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరు అందించాలంటే ఈ కార్యక్రమం ఏటా చేయాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌వర్క్స్ ఏఈలు ఆర్.సునీల్‌బాబు, రాధాకృష్ణ, సర్పంచి నరాలశెట్టి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆదివారం తూర్పుడెల్టా ధవళేశ్వరం వద్ద ఈ కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు.

మీనం బహురూపం

కచిడీ @ రూ.28 వేలు

కాకినాడ తీర ప్రాంతంలో మత్స్యకారుల వలలకు పలు రకాల పసందైన చేపలు చిక్కాయి. భారీ కొమ్ముకోణెం చేపలతోపాటు వివిధ రకాలు లభించాయి. అందులో కొన్ని అధిక ధర పలికాయి. బంగారు వర్ణంలో సుమారు 18 కిలోల బరువున్న ఆడ కచిడీ చేప రూ.28 వేలు పలికింది. ఇదే మగ కచిడీ చేప అయితే ధర లక్షల్లో పలుకుతుందని మత్స్యకారులు తెలిపారు. ఇక సుమారు 80 కిలోలకుపైగా బరువున్న సొర చేప రూ.20 వేలకు, టేకు చేపలు రూ.15 వేలు ధర పలికాయి. **-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)**

నాలుగు అడుగుల తోకతో టేకు చేప

జిల్లాల వారీగా ఐ.ఎ.బి. సమావేశాలు

పి.గన్నవరం: రబీ సాగునీటి లభ్యతపై జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు గణన చేసి ఉన్నతాధికారులకు వివరాలు అందజేశారు. గోదావరి డెల్టా పరిధిలో నూరుశాతం ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు లెక్కలు కట్టిన విషయం తెలిసిందే. ఈ వివరాలను ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు (సాగునీటి సలహామండలి) సమావేశాలు ఏర్పాటు చేసి వెల్లడించాల్సి ఉంది. ఇందులో భాగంగా ఈ నెల 18న కాకినాడ, 20న అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారని జలవనరులశాఖ ధవళేశ్వరం సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు కె.గోపీనాథ్ వెల్లడించారు. తూర్పుగోదావరికి సంబంధించి తేదీ త్వరలో ప్రకటిస్తామని ఆయన శనివారం తెలిపారు.

GREEN FIELD SCHOOL
INTERNATIONAL
Vakada, Kakinada, Kakinada Dist., A.P
NURSERY - XII
REQUIRED STAFF
Pre Primary Teachers
Primary Teachers (Grade I-V)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Secondary Teachers (Grade: VI - X)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Senior Secondary Teachers (Grade: XI & XII)
Mathematics, Physics, Biology, Chemistry,Computer Science, Accountancy, Business Studies, Economics, Physical Education
Experience in teaching foundation courses (IIT JEE & NEET)
Activity Teachers
Dance, Music, Art, Swimming Coach (Male / Female), Skating, PET (Male / Female)
Office
Admin Officer, DTP Operator, Receptionist, Floor Co-ordinator, Hostel Warden (Male / Female)
Accommodation & food will be provided to Residential Staff.
Eligibility: Minimum 3 to 5 Years Experience in CBSE Schools
Interested and eligible candidates are invited to send the application through mailbefore 6th December, 2025
CONTACT DETAILS
Email: gfskakinada@gmail.com, Cell: 93 973 67 888, 93 925 31 999

చలి కాలం.. చిన్నారులు జర భద్రం

జిల్లా ప్రభుత్వాసుపత్రుల సమన్వయాధికారిణి పద్మ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: చలి కాలంలో చిన్నారులు తరచూ జలుబు, దగ్గుతో బాధపడుతుంటారు. ఒక్కోసారి శ్వాస తీసుకునేందుకు ఇబ్బందిపడి న్యుమోనియా బారిన పడతారు. శీతాకాలంలో వైద్య సేవలు, సదరం శిబిరాలు, వైద్యుల భర్తీ తదితర అంశాలపై జిల్లా ప్రభుత్వాసుపత్రుల సమన్వయాధికారిణి ఎం.పద్మ 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

నిర్లక్ష్యం వద్దు..

చిన్నారుల్లో శ్వాస సంబంధ సమస్యలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దు. జిల్లాలో అయిదేళ్ల లోపు పిల్లలు 1.27 లక్షల మంది ఉన్నారు. న్యుమోనియాను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు 'సాన్స్' పేరుతో ఫిబ్రవరి 28న ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నాం. వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికీ వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సలహాలందిస్తారు.

ముఖాముఖి

కొత్త పింఛన్లకు శిబిరాలు..

దివ్యాంగులకు పథకాలు అందించాలని సదరం ధ్రువపత్రాలు ఇస్తున్నారు. రాజమహేంద్రవరం సర్వజన ఆసుపత్రిలో ఈఎన్‌టీ, నేత్ర, ఆర్థో, మానసిక సమస్యలు, అనపర్తి ప్రాంతీయ ఆసుపత్రి, కొవ్వూరు సీహెచ్‌సీల్లో నేత్రాలకు సంబంధించి ధ్రువపత్రాలు ఇస్తున్నారు.

త్వరలో ఖాళీల భర్తీ

సర్వీసు కోటాలో పీజీ చదువుతున్న వైద్యులతో త్వరలో కొన్ని ఖాళీలు భర్తీ కానున్నాయి. గతంలో పదోన్నతులు, బదిలీలపై వెళ్లి ఖాళీగా ఉన్న స్థానాలకు ప్రాధాన్యం ఉంటుంది. కొవ్వూరు సీహెచ్‌సీకి పీడియాట్రిషియన్ (చిన్న పిల్లల వైద్యుడు), గైనకాలజిస్టు, అనస్తీషియా నిపుణులు రానున్నారు.

వారికి మళ్లీ పరీక్షలు

ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా దివ్యాంగ పింఛన్లలో అర్హతపై నిర్ధరణ పరీక్షలు చేయించింది. 30,935 మంది పింఛనర్లకుగాను 19,554 మందికి వైద్య నిపుణులు పరీక్షలు చేశారు. ఈ ప్రక్రియలో కొందరు అనర్హులు కావడం, ఫిర్యాదులు చేయడంతో 2231 మందికి మళ్లీ పరీక్షలు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా గాల్‌బ్లాడర్ గర్భాశయం బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

FOR SALE

ప్రత్తిపాడు మండలం, [illegible] గ్రామానికి [illegible] 2km [illegible] 50 వేల చెట్లు అమ్మకమునకు కలదు. ✆ 95536 61464

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 Nos. Bolero Neos, 1 No. Scorpio, 2 Nos. Tata Electric Cars & 1 No. Maruti Tours Car for Sale. M: 9293107575, 7366109141.

BUSINESS SERVICES

[illegible] ✆ 94933 38823.

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k. Learn, Refer, Earn-Life time: ✆ 9908981464

[illegible] 7013203396/ 7013544075.

[illegible] FMCG, [illegible] 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddy gudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

[illegible] ✆ 98693 13553

WOOD

50 సం|| [illegible] 650 [illegible] Contact: Cell: 98484 70700. [illegible]

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc 5k, B.Com CA, BA Hist/Sp Eng 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

HOME TUITIONS

రాజమండ్రిలో [illegible] Contact: Cell: ✆ 95150 53174.

FINANCIAL SERVICES

[illegible] ✆ 96663 99941

PEOPLE CARE

OLD AGE HOME

[illegible] ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

[illegible] 93999 55545.

[illegible] 99886 78222.

[illegible] 94401 77026.

షాపింగ్ కాంప్లెక్స్ & హౌస్ అమ్మకమునకు కలదు [illegible] G+1 [illegible] **98660 22884**

FLAT FOR SALE

AMALAPURAM

3BHK East & West SV Residency, Near Red bridge RDO Office, NTR Marg, Amalapuram Cont: ✆ 9849630316.

KAKINADA CITY

West facing 750 Sft. Flat with wood work and ceiling cost 28.00 Lakhs in Vijay towers, near Sagar Public School, Seven hills Road, Kkd. Cell: 88852 00052.

FLAT FOR SALE
3 BHK FLAT 301, 4th Floor With TEAK WOOD & ROSE WOOD Cup Boards, Doors and Windows
Sri Rangarayanim Residency, Bhanugudi Opposit SP Office, Kakinada.
Cell: 97056 18777, 98497 31220

[illegible] ✆ 81067 06066.

[illegible] ✆ 99890 32029, 96403 29999

[illegible] ✆ 99899 41785

[illegible] ✆ 99853 22233, 93973 22233.

[illegible] 9989095805, 8688860420

[illegible] ✆ 9848266054.

KAKINADA RURAL

[illegible] ✆ 77320 09999.

RAJAMAHENDRAVARAM CITY

2 BHK, 1100 Sft, East Facing Flat For sale. Lift, Car Parking, Beside GSL Medical College, Close to Highway. Ph: 9441467091

Spacious 2340 Sft 2BHK W/F New Flat Sale in Sangeetha Venkata reddy Street Jn., Road Rajah mundry. Ph: 9848291111.

[illegible] GSL [illegible] 12,499/- [illegible] 9499/- [illegible] ✆ 97044 25384

3 BHK ఫ్లాట్స్, 1240Sft [illegible] 8639916991, 9154969444.

RJY, గాంధీపురం [illegible] ✆ 8885019329

FLAT FOR SALE
READY TO MOVE
4 BHK 5220 Sft
EAST FACING 5th FLOOR
Model Colony, VI Puram Rajahmundry
95509 96143, 90302 47775

GENERAL

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469541/ 9848133304

AVR Vihar, Flat 304, WF, 3rd Flr. Beside Harshavardhana School, Sambhunagar, RJY, Cont: 93470 77721, 81430 55661.

[illegible] 3 BHK Flat అమ్మకం [illegible] ✆ 81065 28668.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఉచిత నిర్మాణం [illegible] NH-16 [illegible] 2BHK [illegible] **Cont: 9912201199**

AMALAPURAM

HIG-16, 313.33 చ||గ||ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ & ఎర్రవంతెన మెయిన్‌రోడ్ ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ AP హౌసింగ్ బోర్డు కాలనీ, అమలాపురం నందు అమ్మకమునకు కలదు. ✆ 99630 66783.

KAKINADA CITY

కాకినాడ అశోక్‌నగర్ బ్యాంక్ కాలనీ వెనుక దుర్గా టెంపుల్ వీధిలో శ్రీనివాస నిలయంలో 200 గజముల ఇల్లు అమ్మకమునకు కలదు. ఫోన్ : 9502943464

కాకినాడ, వలసపాకల శుశ్రుత హాస్పిటల్ వీధిలో ఈస్ట్ ఫేసింగ్ 311 చ||గ||లు గల 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

కాకినాడ, గొడారిగుంట, దుర్గమ్మ తాడి, BC కాలనీలో D.No. 70-19-14, 80 గజాల్లో N/F హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 96521 34707

కాకినాడ అచ్చంపేట జంక్షన్ నన్నయ్య యూనివర్సిటీ 6 లైన్స్ రోడ్ ప్రైమ్ ఏరియాలో
గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్ నందు
183 చ||గ||లలో 2BHK బిల్డింగ్స్ & 3BHK విల్లాస్
80% బ్యాంక్ లోన్.
96767 17778
96031 94449

KAKINADA RURAL

కాకినాడ, రామేశ్వరం టపాకాయల లేఅవుట్‌నందు దక్షిణ ఫేసింగ్ 104 చ||గ||లో డూప్లెక్స్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 98484 84843, 7780745490.

KKD(R), కొవ్వాడ సెంటర్ దగ్గర 115 చ||గ|| N/F & 135 చ||గ|| E/Fలో మరియు 60 చ||గ||లలో ఇల్లులు అమ్మకానికి కలవు. ✆ 98490 15134, 90594 71096.

కాకినాడ రూరల్, గంగనాపల్లి, సత్యదేవ గార్డెన్స్, సత్తెమ్మతాడి దగ్గర 243 చ||గ||ల స్థలంలో గల గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ నార్త్ ఫేసింగ్ ఇల్లు అమ్మకము. ✆ 98494 20475.

ప్రపోజ్డ్ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ కారు పార్కింగ్‌తో
ఈస్ట్ ఫేసింగ్ 2 BHK 180 గజములలో,
నార్త్ ఫేసింగ్ 2 BHK 140 గజములలో.
శుభానికేతన్ స్కూల్ దగ్గరలో సర్పవరం, కాకినాడ
90108 87333

RAJAMAHENDRAVARAM CITY

★★★ **రాజమండ్రి, లాలాచెరువు** హౌసింగ్‌బోర్డ్ కాలనీలో MIG NH5కి 1 Km 35x68=265 yards E/F old house sale. ✆ 90301 00536

E/F బిల్డింగ్ అమ్మకం. 62 చ||గ||ల్లో 3 పోర్షన్లు, రాజమండ్రి స్టేడియం రోడ్, కోటక్ మహీంద్ర బ్యాంక్ పక్క వీధి, ధనలక్ష్మి సైకిల్ షాప్ పక్క సందులో బ్యాంక్‌లోన్ సౌకర్యం ✆ 98497 26896

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ||గ||ల్లో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలవు. Contact: ✆ 98492 45886.

GROUP HOUSE FOR SALE
రాజానగరానికి 1km దూరంలో ADB రోడ్ సాక్షి దగ్గర, భవాని గార్డెన్స్, వెంకన్నపేట నందు 3 East, 2 West ఫేసింగ్ 2 BHK గల గ్రూప్ హౌస్ అమ్మకమునకు కలదు. (Direct Parties Only)
Cell: 77990 81666

LAND FOR SALE

KAKINADA RURAL

1.15ఎ|| కాకినాడ, కరప, వేములవాడలో రామచంద్రపురం హైవేకు, లేఅవుట్‌నకు, ఇళ్లకు ఆనుకుని గల పొలం అమ్మకం నో బ్రోకర్స్ ✆ 93999 34499.

KOTHAPETA

పలివెల పరిధి ఇంద్రిగలో స.నెం.747/6, 748/10, 749/9 1.62 ఎ||లు, 749/5, 749/6లో 0.34 మాగాణి భూమి పూర్తి డాక్యుమెంట్‌తో అమ్మకం. ✆ 98482 80204

RAJAMAHENDRAVARAM RURAL

పుణ్యక్షేత్రం దగ్గర, జి.ఎర్రంపాలెం గ్రామంలో, ద్వారపూడికి వెళ్లే రోడ్డు దగ్గరలో నర్సరీకి ఎదురుగా 2 ఎకరాల 30 సెంట్లు గ్రామంలో పొలం అమ్మబడును. ✆ 81216 00573.

GENERAL

పొలం అమ్మబడును
7.44 ఎకరములు
బిల్లానందూరు గ్రామం కోటనందూరు మండలం (తుని దగ్గర) కాకినాడ జిల్లా ఈస్ట్ గోదావరి నందు అమ్మకానికి కలదు.
9866558846
9550783573

6400 sq.yards with 2 roads facing highway in Nidadavole for commercial purposes. Ph.no: 8978378537

450 ఎకరాల్లో ★ **అవకాడో** ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

నల్లజర్ల మం, గుండేపల్లి పరిధిలో క్లియర్‌టైటిల్ 3 బోర్ వెల్స్ నీటి వసతి 4 సం|| వయస్సు గల పామాయిల్ తోటభూమి 11.50ఎ|| & సం|| వయస్సు గల పామాయిల్ తోట భూమి 1.50ఎ మొత్తం 13ఎ|| అమ్మకం. ✆ 9908508858, 7382988232

స్థలం అమ్మకం
కాకినాడ జిల్లా, అన్నవరం బైపాస్ రోడ్, శ్రీ సత్యనారాయణస్వామి నమూనా ఆలయం దగ్గరలో 4 ఎకరముల భూమి అమ్మబడును.
Cont: 98491 22371
96031 10500

PLOT FOR SALE

KAKINADA CITY

321sq.yds 40x70 W/F Commercial property for Hospitals, Shops, Offices. Pratap Nagar, Kkd for Sale. No Brokers 93999 34499.

మన కాకినాడకు అతి చేరువలో మెడికవర్ హాస్పిటల్ దగ్గరలో
145 చ||గ||ల ఇంటి స్థలం కేవలం 9,90,000/- లకు మాత్రమే
కార్తికమాసం సందర్భంగా రిజిస్ట్రేషన్ ఛార్జెస్ ఫ్రీ
స్పాట్ రిజిస్ట్రేషన్
96031 94449

కాకినాడ, దేవాలయం వీధిలో అమృతా జ్యూయలరీ పక్కన, CMR జ్యూయలరీ మాల్ ఎదురుగా 330 చ||గ||ల ప్లాట్ 6 అడుగుల దారితో అమ్మకమునకు కలదు. సంప్ర: 99495 07969.

కాకినాడ, శ్యామ్ ఇనిస్టిట్యూట్ దగ్గర S/F 200, E/F 360, తూరంగి కొవ్వూరు రోడ్ E/F 180, నడకుదురు పెట్రోల్ బంక్ Opp. వీధిలో DTCP W/F 205, E/F 245, N/F 245. ✆ 92466 93388.

కాకినాడ, జగన్నాథపురం, మామిడిపల్లి వారి వీధిలో సెయింట్ ఆన్స్ స్కూల్ వెనుక నార్త్‌ఫేసింగ్ 130 గజాలు స్థలం అమ్మకం. ✆ 98484 84753.

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD Road; Contact Cell: 9391711101

407 Sq.Yds. East Facing at Panasapadu (Vi) Nr. Sarpavaram. Brahmin Colony Nr. Vinayaka Temple Contact: 9848020990.

Shubham County Premium Layout 259 Sq.Yds West Facing Turangi Village Price @ 26K Per Sq.Yd Singa Infra ✆ 9100951269.

400 చ||గ|| సామర్లకోట డబుల్ రోడ్డుకు ఆనుకుని ఐడల్ కాలేజ్ ఇంద్రంపాలెం లాకుల వద్ద * ఇల్లు కూడా అమ్మకంనకు కలదు. ✆ 9490952819.

కాకినాడ, తిమ్మాపురం పోలీస్ స్టేషన్ దగ్గర్లో సతీష్‌చంద్ర మార్గ్ 4వ లైన్‌నందు 333 చ||గ|| W/F కాంపౌండ్ వాల్‌తో గల స్థలం అమ్మకం. ✆ 88977 67822

కాకినాడ - సర్పవరం భావనారాయణ స్వామి టెంపుల్ దగ్గర, పోస్టల్ కాలనీ 200 చ||గ|| స్థలం అమ్మకంనకు కలదు. సంప్ర|| 98665 16633.

PITAPURAM

PLOTS FOR SALE
చేబ్రోలు Y జం. 431 చ.గ & 464 చ.గ. (2 ప్లాట్స్) ఈస్ట్ ఫేసింగ్ , కాకినాడ - కత్తిపూడి NH 216 రోడ్ ఫేసింగ్
లొకేషన్: https://tinyurl.com/2nrdxyvk
✆ 9849137721
9849512534

RAJAMAHENDRAVARAM CITY

RJY, JN Road Facing Commercial South facing 400 syds Site for sale direct parties only. ✆ 9951015578

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర రెడీ టు కన్‌స్ట్రక్షన్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్, ✆ 73969 44459.

రాజమండ్రి కోరుకొండ రోడ్ P&T కాలని పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ||గ|| స్థలం & లక్ష్మీవరపు పేటలో 3 BHK ఫ్లాట్ 1460 Sft అమ్మకము.Cont: 94942 33889

RJY, వెంకటేశ్వరనగర్ N/E 300 చ||గ||. మున్సిపల్ కోలనీ 266 చ||గ|| నార్త్/F స్థలం అమ్మకం. Contact Cell: 89776 17777.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో DBV.రాజు టౌన్‌షిప్‌లో ఈశాన్యం ఎంట్రన్స్ 20x7, E/W 40, S/N 53 = 250 గజాల స్థలం అమ్మకం. గజం: 18,000. ✆ 88974 05165.

రాజమండ్రి, దివాన్‌చెరువు సువర్ణభూమి గేటెడ్ కమ్యూనిటీ లేఔట్ నియర్ BVC ఇంజినీరింగ్ కాలేజ్ N/W కార్నర్, 534 యార్డ్స్ అమ్మకం. ✆ 9491961844

రాజమండ్రి, బొమ్మూరు AMG దగ్గర్లో తక్షణ ఇంటి నిర్మాణం అనువుగా రుడా అప్రూవల్ ప్లాట్స్ అమ్మకం కలవు. లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 9640422999.

రాజమండ్రి, కొంతమూరు చందన రమేష్ లేఅవుట్‌లో 180 గజాల 34x49 కొలతలతో స్థలం అమ్మకం మరియు అద్దెకు డాబాపోర్షన్ కలదు. ✆ 90599 33495, 92480 99184

GENERAL

Rajahmundry Prakashnagar Nr. Mugdha Mall 940 Sq.Yds. E/S Corner Comml., 2)2.50 Acr Land Opp. GIET College. Ct.: 8106588099.

స్థలం అమ్మకం
కోనసీమ జిల్లా, అల్లవరం గ్రామం, దేవగుప్తం రోడ్డు, 3726.80 చ||గ||లు మరియు 5033.6 చ||గ||ల స్థలాలు వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

తాళ్లపూడి, ఆంధ్రాబ్యాంక్ రోడ్ సూర్య ఇ.మీ. స్కూల్ ఎదురుగా 139/ 125.66/ 173.94/ 122.44/ 143.11 గ|| స్థలం అమ్మకం. ✆ 83090 25067.

స్థలము అమ్మబడును
రాజమండ్రి, జాంపేట, దానవాయిపేటరోడ్‌లో ఆనంద్ రీజెన్సీ హోటల్ పక్కన 2691.35 స్క్వేర్‌యార్డ్స్ స్థలము అమ్మకమునకు కలదు.
కమర్షియల్ కాంప్లెక్స్, రెసిడెన్షియల్ కాంప్లెక్స్, హాస్పిటల్స్, హోటల్స్‌కు అనువైన స్థలము అమ్మబడును.
సంప్రదించండి:
98494 89958
80084 61919

తూ||గో|| జిల్లా, తాళ్ళపూడి మండలం, ప్రక్కిలంక గ్రామంలో మెయిన్‌రోడ్డుని ఆనుకొని 308 చ||గ||లు E/F స్థలం అమ్మకం. Cont: 97049 20412, 97019 41083.

కాకినాడ, రాజారాంమోహన్‌నగర్ రోడ్ No.9లో న్యూ లైఫ్ పబ్లిక్ స్కూల్ దగ్గర N/F 200 చ||గ||లు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. Contact ✆ 98484 47789.

ఆర్థిక రాజధాని వైజాగ్ గూగుల్ వంటి కంపెనీలకు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర VMRDA అప్రూవ్డ్ వెంచర్స్ 70% లోన్ స్థలములు కలవు. ✆ 8328077728, 7780541116.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్ 70% లోన్ 133 గ|| నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీసేల్ ✆ 95427 56666.

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు దగ్గరలో 200 చ||గ|| మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ||గ|| స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

గోకవరం LIC ఆఫీసు ఎదురుగా వున్న టీచర్స్ కాలనీలోని రవీంద్రనాథ్ గారి ఇంటి వెనుక గల 251 గజాల స్థలము అమ్మబడును. ✆: 94409 22063.

266 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. 'ఆదిత్య గ్రీన్‌సిటీ' పెద్దాపురం, పాత పెద్దాపురం రోడ్, ప్లాట్‌నెం.159, E/F, 60 అడుగుల రోడ్ ఫ్రంట్, ఆసక్తి ఉన్నవారు సంప్ర: 99666 98999.

కాకినాడ, చిత్రాడ S.B. వెంచర్స్ నందు 300 చ||గ|| W/S కార్నర్ బిట్ పండూరు లక్ష్మీ వెంచర్స్‌లో డిటిసిపి లేఔట్‌లో 153 చ||గజాల W/N కార్నర్ స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర: 9866516633.

TO LET

TO-LET for 3 BHK Flat with Teak & Rose Wood Doors & Cup Boards Sri Rangarayanim Residency, Bhanugudi Opp. SP Office, Kkd. ✆ 97056 18777, 98488 36987.

రాజమండ్రి JNరోడ్ వార్కర్స్‌రోడ్ 1st వీధి JMK రెసిడెన్సీలో అద్దెకు. 3BHK లగ్జరీ ఫ్లాట్, పూజగది, లిఫ్ట్, జనరేటర్ మున్సిపల్ వాటర్ ✆ 93955 32032.

Kkd, భానుగుడి, శ్రీరామ్‌నగర్ పోస్టాఫీసు ప్రక్కన శ్రీ సూర్యా అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ అద్దెకు కలదు. వెజిటేరియన్స్‌కి మాత్రమే. ✆ 8688077994

కాకినాడ, నాగమల్లితోట జంక్షన్ S.V.రంగారావు విగ్రహం దగ్గర భాగ్యనగర్ గ్యాస్ ఆఫీస్ ఎదురుగా వెంకట్ ఎక్సెల్ అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్, 3 BHK Flat అద్దెకు కలదు. ✆ 92481 45599.

కాకినాడ, GGH పక్కన, క్రేగ్ చర్చి ఎదురుగా వెంపటవారి వీధి, డో.నెం. 23-2-4/3, గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్‌కి, 1st ఫ్లోర్ రెసిడెన్స్‌కి కలిపి బిల్డింగ్ అద్దెకు. Contact: 99634 08787.

COMMERCIAL

GANESH CHOWK, Tanuku 8000 sft Commercial space for Rent. Suitable for Banks, Showroom, Hospital, Play School. ✆ 91775 92229, 90146 52433.

Kakinada Mainroad Masjid Centre East facing G+2 (3 Floors) Shop for Rent. Cont. Cell: 98484 72442.

రాజమండ్రి, లలితానగర్, L.B.శాస్త్రి రోడ్‌లో 2 అంతస్తుల ఇండివిడ్యువల్ బిల్డింగ్, ఆఫీస్‌లు, డెంటల్ హాస్పిటల్, ప్లే స్కూల్, కోచింగ్ సెంటర్లకు అనువైనది విశాల పార్కింగ్‌తో అద్దెకు. ✆ 7382981111.

హాస్పిటల్/ కమర్షియల్‌కు Rjy, దానవాయిపేట, మున్సిపల్ కమిషనర్ గారి బంగ్లా ప్రక్కన, పకుళ చిల్డ్రన్స్ హాస్పిటల్ క్యాంపస్, II ఫ్లోర్, 3500 sft, BED Liftతో అద్దెకు కలదు. సెల్: 98481 83919.

Rjy, లాలాచెరువు, భారత్ పెట్రోల్ బంక్ ఎదుట వీధిలో ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్, 1st ఫ్లోర్, 3.5 BHK రెసిడెన్షియల్/ ఆఫీస్‌లకు అద్దెకు. ✆ 79896 43529.

కాకినాడ, విద్యుత్‌నగర్ వినాయకుని గుడి ఎదురుగా IVR Magnam నందు 1830x2=3660 Sft., 1st ఫ్లోర్ అద్దెకు కలదు. ఆఫీస్, ఎగ్జిక్యూటివ్స్ కొరకు, బ్యాంకులకు. Cont: I.సురేష్, 98495 32758.

రాజమండ్రికి 7 Km దూరంలో పుణ్యక్షేత్రం నుండి సంపతనగరం వెళ్ళే రోడ్‌లో E/F (86x65) 5600 చ||అ|| ఇండస్ట్రియల్ షెడ్ అద్దెకు కలదు. ✆ 93944 08899.

అమలాపురం, B.V.R's ఎస్టేట్స్, ఎర్రవంతెన నుండి చల్లపల్లి రోడ్‌కి 500 మీటర్లు దగ్గరలో కమర్షియల్ ఖాళీస్థలములు, గొడౌన్స్, షాపులు రెడీ టు ఆక్యుపై కలవు. ✆ 98495 30316, 98491 35558.

కాకినాడ, శాంతినగర్, పోస్టల్ కాలనీ దగ్గర 1st ఫ్లోర్ 4,500sft, 2వ ఫ్లోర్ 4,500 sftతో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 98484 84843.

కాకినాడ సరస్వనగర్ కరణం గారి జం. విక్టరీబజార్ పైన ఫస్ట్‌ఫ్లోర్ 2,500sft, బాల్కనీతో కలిపి కమర్షియల్ స్పేస్ అద్దెకు. లొకేషన్: HDFC బ్యాంక్‌ఎదురుగా ✆ 88977 67822.

రాజమండ్రి, హుకుంపేట జంక్షన్‌లో హైవేకి ఆనుకొని 2500 Sft. గల షోరూమ్ అద్దెకు ఇవ్వబడును. అన్ని సదుపాయాలతో. Cont. Cell: 72075 99660.

JOBS

WANTED TEACHERS to teach 1st to 10th all Subjects (E.M), Attractive Salary & PF. Attend the Interview on 17-11-2025 to 20-11-2025. Cont: Bala Manikanta EM School, Dwarapudi, Cell: 94946 56142.

WANTED STAFF Ravindra High School. Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

WANTED COMPUTER Operator female (MS Office, MS Excel) with speed Typing in English at Amalapuram. Salary upto 18K. ✆ 96184 66665.

Wanted Teachers and Office Assistants Hr Maths, Hr Hindi Graduates, Kakinada. ✆ 95428 61713.

Job Awarness Program Chiefguest TCS Manager Placement Assistance. Qua: 10th to PG ✆ 8885607242

Walk in interview
ORA MOTORS PVT LTD
2 Wheeler Sales Front Office (F) and Sales Executives (M) Mechanics and Water wash Boy
Qly: 10th and Above, Exp: 1yr Age: 18 to 45.
Interview Date 17.11.2025, 9 AM to 4 PM
Location: OPPSITE MAYURI THEATER, Suryanarayana Puram, Kakinada.
Ph: 9281043702, 7731929492

ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి అనుభవం కలిగిన Sr. Accountant (Tally, Gst) & Security Guard (Male) పెద్దాపురం, సామర్లకోట లోకల్ వారు కావలెను. Cont. Cell: 94923 07699.

రామకృష్ణ గ్రూప్, HYD, VJAకు అనుభవం కల్గిన బైక్ మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA, ✆ 94413 81122.

గవర కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గవర కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గవర కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అమలాపురంలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, సంఘ నాయకులు

నేడు శెట్టిబలిజల వనసమారాధన

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కొంకాపల్లి సత్తెమ్మతల్లి ఆలయం దగ్గర ఆదివారం నిర్వహించబోయే శెట్టిబలిజల కార్తిక వనసమారాధనకు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కోరారు. శనివారం ఆలయం వద్ద మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, సంఘ నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సంఘీయుల ఉద్ధరణ కోసం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్(ఎస్ఏఎఫ్) స్థాపించామన్నారు. అట్టడుగున ఉన్న సంఘీయులను ఆదుకునేందుకు రూ. కోటి ప్రకటించినట్లు చెప్పారు. వచ్చే సోమవారం నాటికి ఎస్ఏఎఫ్ ఖాతాలో ఆ నగదు జమ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వచ్చిన వారందరూ క్రమశిక్షణతో మెలగాలని కోరారు. వాసంశెట్టి సత్యం, దొంగ శ్రీనివాస్, గుత్తుల సాయి, పలివెల శ్రీను, శెట్టిబలిజ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లలో

ఫారంరేటు	111-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్ట్	200-00
స్కిన్‌లెస్	228-00

గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం చేస్తున్న శిక్షణ కలెక్టర్ మనీషా

బిర్సాముండా త్యాగం ప్రతి తరానికీ ఆదర్శం

శంఖవరం: గిరిజన హక్కుల యోధుడు బిర్సాముండా ప్రతి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని కాకినాడ జిల్లా ట్రైనీ కలెక్టర్ మనీషా అన్నారు. పెదమల్లాపురంలో శనివారం బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆదివాసీల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. 'మనభూమి- మన హక్కు' నినాదంతో పోరాడిన యోధుడన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంలోనే గిరిజన హక్కులను చట్టాలుగా మార్చేందుకు ఆయన చేసినకృషి అభినందనీయమన్నారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ.. ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో 5 మండలాల్లో ఉన్న 59 గిరిజన గ్రామాలను కలిపి పెదమల్లాపురం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని గిరిజనులు ఆమెకు అందజేశారు. గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం చేశారు. గిరిజనులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆమె తిలకించారు. డీటీడీవో నాగ మల్లేశ్వరరావు, బచ్చలగంగ, నాయకులు జర్తా ముసలయ్య, సింహాచలం, బాలరాజు, సర్పంచి నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ|| 5 - ఉ|| 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ|| 7 - ఉ|| 9
రాశివాసి	ఉ|| 9 - ఉ|| 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ|| 10 - మ|| 2
ఈవారం అతిథి	మ|| 2 - సా|| 5
టెస్ట్ డ్రైవ్	సా|| 5 - సా|| 7
హ్యాష్ ట్యాగ్	సా|| 7 - రా|| 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా|| 9 - ఉ|| 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

మారేడుమిల్లిలో రిసార్ట్స్ నందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్, క్లీనింగ్, కుకింగ్, సూపర్‌వైజింగ్ సిబ్బంది కావలెను. భోజనం వసతి కలదు. సంప్ర: 8878123999.

కాకినాడలో బ్రాహ్మిన్స్ ఇంటిలో ఉంటూ వెజిటేరియన్ వంట, ఇంటిపని చేయు ఏ బాదరబందీ లేని 35 సం||లలోపు బ్రాహ్మిన్స్ స్త్రీ కావలెను. Cont. Cell: 98494 11285.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణీలకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్ ✆ 96035 93843

రామకృష్ణ గ్రూప్, VJA, HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA, ✆ 95736 91122.

రత్నగిరి డెవలపర్స్, కాకినాడ
నందు పనిచేయుటకు
ఉత్సాహవంతులైన యువకులు (M) కావలెను.
Property Manager - 10 No's
Property Advisors - 30 No's
జీతం: ఫిక్స్‌డ్ శాలరీ రూ.15,000/- నుండి 30,000 వరకు
అర్హత: ఏదైనా డిగ్రీ, వయస్సు: 21 సం|| నుండి 35 సం||, యువకులకు అవకాశం.
అడ్రస్: రత్నగిరి డెవలపర్స్ Opp: SP ఆఫీస్ ఎదురు వీధి, SBI ప్రక్కన, వెంకట పద్మ హైట్స్, 2వ అంతస్తు, మాధవనగర్ - కాకినాడ.
Resume Send What'sapp
72868 02999
72868 07999

రామకృష్ణ గ్రూప్, VJA. ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను భో+ వ+ మంచి జీతం. ✆ 90631 72246, 82475 00792

హైదరాబాద్‌లో తెలుగు మాట్లాడే వాళ్ళు ఇంట్లో ఉండి వంట ఇంకా చిన్న పనులు చేయుటకు మనిషి కావలెను. హిందుస్ ప్రిఫర్డ్ శాలరీ: 23000. Contact Cell: 970 425 5514.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు కోఆపరేటివ్ అకౌంట్స్‌లో అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆ 99898 76799.

అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: 20,000 to 25,000 + ఇన్సెంటివ్, నో టార్గెట్స్. 2 వీలర్ మస్ట్. ✆ 73826 65577.

రాజమండ్రిలో BEPL సోలార్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & లైసోనింగ్ కొరకు 2 వీలర్ ఉన్నవారు కావలెను. ✆ 79935 94455, 76809 99871.

కాకినాడ, ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్/ ఇన్‌స్పెక్టర్‌గా పని చేయుటకు కనీసం 4-5 సం|| అనుభవం ఉన్నవారు కావలెను. మాజీ సైనిక ఉద్యోగులకు ప్రాధాన్యత. సంప్రదించండి సెల్: 80085 77055.

రాజమండ్రిలో మాఆఫీస్ నందు పనిచేయుటకు ఆఫీస్ బోయ్ కావలెను. Qualification: Min. 10th, Age: 18-22 Years. Contact Cell: 94949 13128.

రాజమండ్రి డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ శిక్షణ & ఉద్యోగావకాశాలు, ✆ 96661 20044.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు 10th చదివిన బోయ్స్ కావలెను. ESI + PF కూడా ఇవ్వబడును. Cont Cell: 94947 11544, 97017 30347.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

హైదరాబాద్‌లో ఇంట్లో 3 సం|| పాపని చూసుకొనుటకు ఆడ పని మనిషి కావలెను. సంప్ర: Contact: Cell: 79895 44021, 94906 82727.

కాకినాడలో జ్యూయలర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్‌బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం ✆ 88855 92495

కాకినాడ మరియు రాజమండ్రి ఏడర్ ఎలక్ట్రికల్ టూ వీలర్ షోరూంనందు సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. మెకానిక్స్ కూడా కావలెను. ✆ 8008884256.

రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆ 8125976176, 9966005533

యేరుకొండ సౌండ్ సిస్టమ్స్ (Rjy)లోకి సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్, సౌండ్ ఇంజినీర్, టెక్నీషియన్ కావలెను. అనుభవం ఉన్న వాళ్ళకి ప్రాధాన్యత: 9848832038

Male: టీమ్ లీడర్స్, మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు ప్రముఖ ఆక్వాకల్చర్ కంపెనీ కోసం కావలెను. మంచి జీతం+TA. ఫోన్: 7993273886

హెర్బల్ లైఫ్ ఆఫీస్‌నందు టెలికాలింగ్ చేయుటకు యువతులు కావలెను. వయస్సు: 20 to 50 జీతం: 10K to 15K. Q: 10th to డిగ్రీ ✆ 9505642689.

PACE Council వారి మోడల్ ఎంసెట్ మోడల్ నీట్ పరీక్షలు నిర్వహించుటకు మండలాల వారీగా కోఆర్డినేటర్లు కావలెను. ✆ 93901 47316, 89784 02238

తణుకు హోటల్‌లో క్యాషియర్ & సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు 10th క్లాస్ చదివిన స్త్రీ/పురుషులు (వయస్సు 20 సం. పైన) కావలెను. సెల్: 98665 36939.

తణుకులో షాపునందు గుమస్తాగా పనిచేయుటకు కావలెను. ఫ్యామిలీ (కుటుంబం)తో ఉండుటకు వసతి కలదు. 40 సం|| పైన వార్కి ప్రాధాన్యత. ✆ 98660 98144.

WANTED
A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES
AREA MANAGER FOR SELLING MOTOR INSURANCE
CTC Rs.3.5-4.5 LACS/ANNUM
PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE.
LOCATION AMALAPURAM, KAKINADA
send your RESUME to resume@skiretail.in
✆ 9840335849
Ski Retail Capital limited No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

KKD: Reputed Banksలో Managersగా. Salary, Incentives, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

కాకినాడ, అశోక్‌నగర్‌లో గల ఫంక్షన్ హాలు నందు పని చేయుటకు వాచ్‌మెన్ మరియు సూపర్‌వైజర్ కావలెను. ✆ 96429 20999, 99088 35100.

అన్నవరంలోగల పెట్రోల్‌బంక్ నందు క్లీనింగ్ చేయుటకు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆడ మనిషి కావలెను. ✆ 96429 20999, 99088 35100

కావలెను
రాజమండ్రిలో URHOM ప్రముఖ ఇంటీరియర్ షోరూమ్ నందు పనిచేయుటకు
✦ Tally మరియు అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్ -2
✦ డెకరేటివ్ లైటింగ్ సేల్స్‌లో అనుభవం గల అభ్యర్థులు
✦ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) (ఫర్నిచర్ సేల్స్‌లో 3 సం||లు అనుభవం కలిగి ఉండాలి)
✦ సూపర్‌వైజర్స్ (మాడ్యులర్ కప్‌బోర్డ్స్‌లో అనుభవం కలిగి ఉండాలి)
✦ డ్రైవర్స్
✦ హౌస్‌కీపింగ్ లేడీస్
✦ హెల్పర్స్ ✦ బాయ్స్
కావలెను.
Cont: 99496 69777

HYD, LB నగర్‌లో ప్రముఖ బ్యాంకునకు చెందిన కలెక్షన్ ఏజన్సీనందు టెలికాలింగ్ చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 79934 77038.

విజయవాడలో ఇంట్లో వంటపని చేయుటకు 35 సం|| దాటిన ఆడ పనిమనిషి కావలెను వసతి & జీతము ఇవ్వబడును. Cont: 96429 62619.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ+ జీ. ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 96769 01122.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు ఆసక్తికల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ ఈస్ట్ గోదావరి లోకల్ & నాన్‌లోకల్ టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+పెట్రోలు అలవెన్సు. ✆ 90008 05659.

MARKETING/ SALES

ప్రముఖ MNC లో మేనేజర్‌గా పనిచేయుటకు డిగ్రీ బైక్ కలిగిన వారు సంప్రదించండి. +9191218 56488 రాజమండ్రి.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.15,000/-, 40 సంవత్సరాల లోపు వారు మాత్రమే. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

రాజమండ్రి, కాకినాడ పరిసర ప్రాంతములలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 16,000/-. Cont: 80990 93344, 93475 64858.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2 SL, 3 AC, 2 AC, 1 AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

జనవరి 20 రైలులో 15 రో. గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో|| రామేశ్వరం, మార్చి 22, 16 రో|| కాశీ, ఏప్రిల్ 20, 14 రో|| ముక్తినాథ్, భో. వ. తో. మల్లాడి టూర్స్. ✆ 98488 28175.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-20** పై||
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో ఆహార పంటలే ముఖ్య పంటలు. వరి, గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలోనే దేశం ప్రధాన వాటాదారుగా ఉంది. వరితోపాటు సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పోషకాహార పంటల సాగులోనూ భారత్ మొదటి స్థానంలో ఉంది. ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడంతోపాటు ఎగుమతుల రూపంలో ఇతర దేశాల ఆకలినీ తీరుస్తోంది. భిన్న వాతావరణ పరిస్థితులు, ప్రాంతాల వారీగా వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న దేశంలో ముఖ్య ఆహార పంటలు, వాటి సాగు అనుకూలతలు, నేలల రకాలు, ఉత్పత్తి పరిమాణాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సంబంధిత పరిశోధనా కేంద్రాల గురించి తెలుసుకోవాలి.

ఆకలిని గెలిచి.. అన్నపూర్ణగా నిలిచి!

జనరల్ స్టడీస్ — ఇండియన్ జాగ్రఫీ

ఆహార పంటలు

దేశవ్యాప్తంగా మూడు పంటకాలాల్లో రెండు రకాల పంటలు పండుతాయి. అవి ఆహార పంటలు, వాణిజ్య/ఆహారేతర పంటలు. స్వాతంత్య్రానికి పూర్వం భారత్ ఆహారధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే స్థితి ఉండేది. స్వాతంత్య్రానంతరం ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, పంచ వర్ష ప్రణాళికల కారణంగా ఆకలి బాధలను దాటుకుని ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. అన్నపూర్ణగా నిలిచింది. 1951లో దేశ జనాభా 36 కోట్లు, సాగు యోగ్య భూమి 13 కోట్ల హెక్టార్లు ఉండగా, నేడు (2025 నాటికి) 146 కోట్ల జనాభా, సాగు యోగ్య భూమి సుమారు 11 కోట్ల హెక్టార్లుగా ఉంది. పారిశ్రామిక అవసరాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాల కోసం వ్యవసాయ భూములు తగ్గుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లు ఉన్నాయి. అందుకు అనుగుణంగా వివిధ రకాల ఆహార పంటలను పండిస్తున్నారు. ప్రధాన ఆహారపు పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న. వీటితో పాటు సిరిధాన్యాలుగా వ్యవహరించే జొన్న, రాగి, సజ్జ, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు పండిస్తున్నారు. సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు/ పోషక ధాన్యాలనీ అంటారు.

సజ్జ

వర్షపాతం తక్కువ ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తారు. 30-50 సెం.మీ.ల కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా సరిపోతుంది. ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు తట్టుకుంటుంది. సజ్జ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నిస్సార, తేలికపాటి, నల్లరేగడి నేలలు, మెట్ట ప్రాంతాల్లోని ఎర్రనేలలు ఈ పంటకు అనుకూలం. ఇది ఖరీఫ్ పంట, పంట కాలం నాలుగున్నర నెలలు.

రాగులు

వీటిలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రనేలలు, తేలిక రకం నల్లనేలలు, ఇసుక నేలల్లో పండిస్తారు. నీటిపారుదల ఉన్న మాగాణి నేలల్లోనూ పండిస్తారు. 2024-25కి 180 లక్షల టన్నుల ఉత్పత్తితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రాగులు పండిస్తారు. ఇది ఖరీఫ్ పంట. పంట కాలం మూడున్నర నెలలు.

వరి

వరి పంట సమృద్ధిగా, విశేషంగా పండాలంటే అనువైన శీతోష్ణస్థితి చాలా అవసరం. ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాలువలు మొదలైన నీటిపారుదల వసతులు, వనరులు కల్పిస్తే వరి బాగా పండుతుంది. దేశంలో అధిక శాతం జనాభా ఆహారపంట వరి. దేశవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు. వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. పంట కాలం 120 రోజులు. వర్షపాతం 150 - 200 సెం.మీ.లు, ఉష్ణోగ్రత సగటున 25 డిగ్రీలు అవసరం. రేగడి, ఒండ్రు, ఇసుక పొర నేలలు అనుకూలం.
* వరి ఉత్పత్తిలో భారత్ గతంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉండేది. ప్రస్తుతం (2024-25) 150 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మొదటి స్థానంలోకి వచ్చింది. ఇదే సమయంలో చైనాలో 145.28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

జొన్న

దీన్ని వర్షాధార పంటగా చెప్పొచ్చు. వర్షపాతం 50 సెం.మీ.ల కన్నా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో, సగటు ఉష్ణోగ్రత 25-35 డిగ్రీలు కావాలి. దక్కన్ పీఠభూమిలోని ప్రజల ప్రధాన ఆహార పంట. జొన్న ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. పంటకాలం నాలుగున్నర నెలలు.

బార్లీ

ఎక్కువగా ఉత్తర భారత్‌లో, ముఖ్యంగా ఉత్తర్ ప్రదేశ్‌లో పండుతుంది. గోధుమ కన్నా తక్కువ నీటివసతులున్న ప్రాంతాల్లో పండిస్తారు. వర్షపాతం 50-70 సెం.మీ., ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల వరకు అవసరం. ఇది భారతదేశ శీతాకాల పంట (రబీ). తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఈ పంటకు అనుకూలం. పంట కాలం ఐదు నెలలు.

ఓట్స్

ఈ పంటకు వర్షపాతం 80-100 సెం.మీ. వరకు, ఉష్ణోగ్రత 15-25 డిగ్రీల వరకు అవసరం. సాగుకు సారవంతమైన నేలలు కావాలి, ఉష్ణ ప్రాంతాలు అనుకూలం.

గోధుమ

ఇది సమశీతోష్ణ ప్రాంతపు పంట. రబీలో ఉత్తర భారతదేశ ప్రధాన పంట. సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీలు, వర్షపాతం 50-75 సెం.మీ. అవసరం. పంటకాలం ఐదు నెలలు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ 2024-25కి రెండో స్థానం(117.5 మి.మెట్రిక్ టన్నులు)లో ఉండగా, చైనా మొదటి స్థానం (140 మి.మెట్రిక్ టన్నులు)లో ఉంది.

మొక్కజొన్న

ఇది పేదల ఆహార పంట. ప్రధానంగా ఖరీఫ్‌లో సాగవుతుంది. పంట కాలం నాలుగు నెలలు. వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 18-27 డిగ్రీల వరకు అవసరం. ఇసుక రేగడి నేలలు అనుకూలం. నేల ఎంత మెత్తగా ఉంటే పంట దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. 2024-25లో దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 423 లక్షల మెట్రిక్ టన్నులు.

కొర్రలు

ఇవి జొన్నల మాదిరిగా ఉండి, గింజలు చిన్న పరిమాణంలో ఉంటాయి. వర్షాకాలంలో సాగు ప్రారంభిస్తారు. జొన్నలకన్నా తక్కువ వర్షపాతం సరిపోతుంది. 2024లో ప్రపంచ కొర్రల ఉత్పత్తిలో 15 మిలియన్ టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది (నైజీరియా, చైనాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి).

ముఖ్యాంశాలు



* ప్రస్తుతం దేశంలో సాగులో ఉన్న భూమి - 11 కోట్ల హెక్టార్లు. * సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు, పోషక ధాన్యాలు అని కూడా అంటారు. * ప్రపంచ వరి ఉత్పత్తిలో భారత్ స్థానం - ప్రథమ స్థానం. * ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ స్థానం - ద్వితీయ స్థానం. * పేదల ఆహార పంట - మొక్కజొన్న. * జొన్న ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ స్థానం - 5వ స్థానం. * ప్రపంచ సజ్జల ఉత్పత్తిలో భారత్ స్థానం - మొదటి స్థానం. * రాగులు ఎక్కువగా పండించే రాష్ట్రం - కర్ణాటక. * బార్లీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం - ఉత్తర్‌ప్రదేశ్. * కేంద్ర వరి పరిశోధనా కేంద్రం ఉన్న ప్రాంతం - కటక్ (ఒడిశా) * హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో ఉన్న పరిశోధనా కేంద్రం గోధుమ, బార్లీలకు సంబంధించింది. * అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023.

రచయిత:
డాక్టర్ గోపగోని ఆనంద్

కరెంట్ అఫైర్స్

■ అంతర్జాతీయ టీ-20 క్రికెట్ పోటీల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (64 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు.) **జ:** అర్ష్‌దీప్ సింగ్

■ అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? **జ:** సెప్టెంబరు 18 (ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019లో ఈ దినోత్సవాన్ని

మాదిరి ప్రశ్నలు

ప్రారంభించింది 'ఎచీవింగ్ ఈక్వల్ పే ఫర్ వర్క్ ఆఫ్ ఈక్వల్ వాల్యూ టూ ఎన్స్యూర్ ఉమెన్స్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్, సోషల్ జస్టిస్, అండ్ ఓవరాల్ ఎకనామిక్ గ్రోత్' అనేది 2025 థీమ్.)

■ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రాప్యతను పెంచడం, భారతదేశ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా వ్యవహరించడానికి ఇటీవల ఏ సంస్థకు ఆర్‌బీఐ తుది అనుమతిని ఇచ్చింది? **జ:** ఫోన్ పే

మరింత సమాచారం

■ నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన ఏ హిందీ చిత్రం 2026 ఆస్కార్ అవార్డులకు ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారత్ తరఫున అధికారిక ఎంట్రీగా ఎంపికైంది? **జ:** 'హోమ్ బౌండ్'

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ ఉద్యోగాలు (103)
చివరి తేదీ: 17 నవంబరు, 2025

☛ ఎన్ఈఈపీసీఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
చివరితేదీ: 17 నవంబరు, 2025

క్యాంపస్ కొలువు సాధనకో వ్యూహం! — జాబ్ స్కిల్స్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు వందలు, వేలల్లో విద్యార్థులు హాజరవుతుంటే ఎంపికయ్యేవారు మాత్రం పదుల సంఖ్యలోనే ఉంటున్నారు. ఆ కొద్దిమంది విజేతల్లో ఒకరుగా నిలవాలంటే ముందుగా సొంత బలాలు బలహీనతలను తెలుసుకోవాలి. అందుబాటులో ఉన్న అవకాశాలను అంచనా వేసుకోవాలి. దాంతోపాటు ఉద్యోగానికి తామే తగిన అభ్యర్థి అని ఇంటర్వ్యూ చేసే సంస్థకు నిరూపించుకోవాలి. దాని కోసం మంచి వ్యూహాన్ని అనుసరించాలి. గతంలో ఎంపికైనవారి అనుభవాలను సేకరించుకోవాలి. వాటి ఆధారంగా తమ నైపుణ్యాలకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అలాంటి స్కిల్స్‌ను పెంపొందించుకునే విధానాలనూ తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
జోనల్ ఆఫీస్-హైదరాబాద్: 3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ MLA క్వార్టర్స్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029. ఫోన్: 040-23287211 / 244 / 262.
లీజుకు ఆవరణ సేకరణ కొరకు ప్రకటన
బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్ చెరువు లో తమ బ్రాంచిను ఏర్పాటు చేయడానికి బ్యాంక్ అవసరాలకు అనుగుణంగా తగినంత విద్యుత్ సహా అన్ని సౌకర్యాలతో కూడిన, 1800-1930 చదరపు అడుగుల ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని భవనం కోసం యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల నుండి ఆఫర్లను బ్యాంక్ వారు [illegible] www.bankofbaroda.com [illegible] 01.12.2025 [illegible]
తేది: 16-11-2025, స్థలం: హైదరాబాద్ జనరల్ మేనేజర్, జోనల్ హెడ్, హైదరాబాద్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, [illegible] : 89858 67892
ఇ-వేలం అమ్మకం ప్రకటన
[illegible] నియమాలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ [illegible] బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) [illegible] బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ [illegible] దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల [illegible] మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై [illegible] మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.
[illegible] శ్రీ దంగేటి వెంకట పద్మనాభం [illegible]
రిజర్వు ధర : రూ.3,76,00,000/- ధరావత్తు : రూ.37,60,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 22-12-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
[illegible]
తేది:10-11-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భద్రాద్రి రాముడికి గోటి తలంబ్రాలు

తాళ్లపూడి: మండలంలోని రావూరుపాడులో శ్రీరామా ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో భద్రాద్రి రాముడికి గోటి తలంబ్రాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. స్థానికుడు రేఖపల్లి సత్తిబాబు వరి చేను నుంచి శ్రీరామనామస్మరణతో చేతితో తెంచిన వరికంకుల వడ్లను భక్తులు సేకరించారు. ప్రత్యేక పూజలు అనంతరం మహిళలు, భక్తులు భగద్గీత పఠించారు. సేవాసమితి అధ్యక్షుడు ముళ్లపూడి వీరవెంకటసత్యనారాయణ మాట్లాడుతూ భద్రాచలంలో జరుగు శ్రీసీతారాముల కల్యాణానికి 15 టన్నుల గోటి తలంబ్రాలను సేకరిస్తున్నామన్నారు. 25 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. సేకరించిన ధాన్యాన్ని జంగారెడ్డిగూడెంలోని మద్ది ఆంజనేయ స్వామి ఆలయానికి తీసుకెళ్లి ఒలిచి పాదయాత్రగా స్వామివారి కల్యాణానికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ఉపాధ్యక్షుడు గౌర్లిప్రసాద్, సభ్యులు ప్రసాద్, అమరావతి, శ్రీనివాసు, రామకృష్ణ, సోమరాజు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

రావూరుపాడులో వరికంకులను నుంచి ధాన్యం వేరుచేస్తున్న భక్తులు

సూపరింటెండెంట్ వారి కార్యాలయము, జీ.టీ.జీ.హెచ్, రాజమహేంద్రవరం
టెండర్ నోటీసు
టెండర్ నోటీసు నెం.001/G2/2025 Dt:16-11-2025
సూపరింటెండెంట్, ప్రభుత్వ సమగ్ర బోధనాసుపత్రి రాజమహేంద్రవరం వారు ఈ క్రింది పేర్కొన్న టెండర్లు ఆహ్వానించడమైనది.
సొంత ఖర్చులతో తాత్కాలిక షెడ్ / కంటైనర్లు ఏర్పాటు చేసుకొని ఆసుపత్రి నందు రోగులకు కావలసిన
A. అనుమతించబడిన తినుబండారాలు,
B. టీ, కాఫీ మరియు కూల్ డ్రింక్స్,
C. జిరాక్స్ మరియు స్టేషనరీ,
D. దినసరి అవసరమైన వస్తువులు రెండు సంవత్సరాల కాల పరిమితితో అమ్ముకొనుటకు.
మిగిలిన వివరములు మరియు టెండరు ఫారంల కొరకు తేది. 17-11-2025 నుండి 27-11-2025 వరకు పనిదినములలో ఉదయం 10:30ల నుండి సా॥ 5:00 గం. వరకు సూపరింటెండెంట్ వారి కార్యాలయం ప్రభుత్వ సమగ్ర బోధనాసుపత్రి రాజమహేంద్రవరం వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది.
సం/- సూపరింటెండెంట్, జి.టి.జి.హెచ్, రాజమహేంద్రవరం. సం/- కలెక్టరు మరియు మేజిస్ట్రేట్. తూ॥గో॥ జిల్లా, రాజమహేంద్రవరం

ఖాతాదారుల సేవలో 53 సంవత్సరాలు
यूनियन बैंक Union Bank of India — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రాజమండ్రి బ్రాంచి, T.నగర్, రాజమండ్రి
ఖాతాదారుల విశిష్ట సేవలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ది.16-11-2025 నాటికి 53 వసంతాలు పూర్తిచేసుకొని 54వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా రాజమండ్రి రీజనల్ హెడ్ A.విశ్వేశ్వరరావు గారికి మరియు డిప్యూటి రీజనల్ హెడ్స్ A.మనోజ్‌కుమార్ గారికి మరియు రాజమండ్రి బ్రాంచ్ హెడ్, చీఫ్ మేనేజర్ శ్రీ D.హరికృష్ణ గార్కి మరియు బ్యాంకు సిబ్బందికి మా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.
Sri RK Honda — రోడ్ కం రైల్వే బ్రిడ్జి, కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి, 77996 77996
JUPUDY MURALI KRISHNA B.E. Mg. Partner: J SOFT, ARDRA POWER Rajahmundry, 98481 27039
రెడ్డిబాబు మోటార్స్ RTC కాంప్లెక్స్ రోడ్, రాజమండ్రి
శ్రీ ప్రసాద్ గ్యాస్ కంపెనీ H.P. Gas Dealers, T.Nagar, Rajahmundry
NALAM NARASIMHA RAO Prop: N.S.R.Traders Wholesale Dealers: ITC Ltd., Rangachari Road, Rajahmundry.
మారుతి ఏజెన్సీస్ HUL డిస్ట్రిబ్యూటర్ SVG మార్కెట్, రాజమండ్రి
Pabolu Tradings, మంతెన గార్డెన్స్, రాజమండ్రి డిస్ట్రిబ్యూటర్స్: మైసూర్ శాండిల్, Everest మసాలా ప్రొ: Madhava, 98857 42848

కడియం మొక్కలతో 'తిమ్మక్క'కు బంధం

కడియం, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రానికి చెందిన పర్యావరణ ప్రేమికురాలు, వృక్షమాతగా గుర్తింపు పొందిన సాలుమరద తిమ్మక్క శుక్రవారం మృతిచెందిన విషయం విదితమే. వేలాది మొక్కలను నాటి పర్యావరణ హితానికి కృషి చేసిన ఆమెకు తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీలతో విడదీయరాని బంధం ఉంది. 2021 కరోనా సమయంలో మొక్కల రవాణా లేక వాటిని నాటేందుకు ఆమె ఇబ్బందులు పడగా.. కడియం మండలం కడియపులంక గ్రామానికి చెందిన గౌతమి నర్సరీ యువరైతు మార్గాని వెంకట శేషు వాటిని సేకరించి ఆమెకు పంపేవారు. తిమ్మక్క చేస్తున్న కార్యక్రమాలు నచ్చి ఆమె ఇంటికి సైతం వెళ్లి మొక్కలు అందించానని ఈ సందర్భంగా శేషు గుర్తు చేసుకున్నారు. కర్ణాటకా రాష్ట్రంలో ఏటా అందించే పర్యావరణ అవార్డులకు 2022లో తన తల్లి సత్యకు ఆ పురస్కారాన్ని అందించాలని తిమ్మక్క కోరారన్నారు. దీంతో అప్పటి సీఎం బసవరాజు బొమ్మై తిమ్మక్కతో కలిసి సత్యకు అవార్డు అందించారని శేషు వివరించారు.

తిమ్మక్కకు మొక్కను అందిస్తున్న యువరైతు వెంకట శేషు (పాత చిత్రం)

అనాలయొకు విరాళం అందజేస్తున్న రాజేంద్రప్రసాదు దంపతులు

బుద్ధవిహార్‌కు రూ. 5 లక్షల విరాళం

ఉండ్రాజవరం: ఉండ్రాజవరంలో నిర్మాణంలో ఉన్న బుద్ధవిహార్‌కు స్థానిక మల్లిన రాజేంద్రప్రసాదు, వెంకటలక్ష్మీ నారాయణమ్మ దంపతులు రూ. 5 లక్షల విరాళాన్ని పీఠాధిపతి అనాలయొకు శనివారం అందజేశారు. బుద్ధపూజలో పాల్గొన్నారు. దాతలను అలనయొ అభినందించారు.

ఎంపీ పురందేశ్వరికి ప్రజాబంధు పురస్కారం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రాజకీయాల్లో విశిష్ట సేవలందించే నాయకులకు రామచంద్రపురంలోని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డా. జి.వి.రావు అందించే ప్రజాబంధు పురస్కారాన్ని శనివారం రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరికి ఆమె స్వగృహంలో అందించారు. ఈ సందర్భంగా జి.వి.రావు రామచంద్రపురంలో విలేకరులతో మాట్లాడారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, రాజమహేంద్రవరం ఎంపీగా, భాజపా అగ్ర నాయకురాలిగా ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి మోడరన్ ఫౌండేషన్ తరఫున అనకాపల్లి భాజపా ఇన్‌ఛార్జి కర్రి చిట్టిబాబు సమక్షంలో పురస్కారం అందించామన్నారు. ఫౌండేషన్ ద్వారా త్వరలో ప్రారంభించే యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ హ్యూమానిటీ క్లబ్ వివరాలను ఆమెకు వెల్లడించామన్నారు.

కుమార్తెపై తండ్రి అకృత్యం

● బెదిరిస్తూ మూడేళ్ల పాటు దురాగతం
● బాలిక గర్భం దాల్చడంతో వెలుగులోకి..

పెరవలి, న్యూస్‌టుడే: కన్న తండ్రే కుమార్తెపై అకృత్యానికి ఒడిగట్టిన దారుణ ఘటన పెరవలి మండలంలోని ఓ గ్రామంలో చోటు చేసుకుంది. లారీ చోదకుడిగా పనిచేస్తున్న వ్యక్తి 15 ఏళ్ల కుమార్తెను బెదిరిస్తూ సుమారు మూడేళ్లుగా ఈ దురాగతాన్ని కొనసాగించినట్లు సమాచారం. ఇటీవల ఆ బాలిక గర్భం దాల్చడంతో తల్లికి అసలు విషయం తెలిసి భర్తను నిలదీశారు. ఈ క్రమంలో వారి మధ్య వివాదం చోటు చేసుంది. దీంతో ఆమె కుమార్తెను వెంట బెట్టుకుని పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మార్టేరులో బంధువుల ఇంటికి చేరారు. బంధువుల సూచనల మేరకు ఆమె పెనుమంట్ర పోలీసులను ఆశ్రయించగా అక్కడ జీరో ఎఫ్ఆర్ఐ నమోదు చేసి కేసును పెరవలి స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ కేసు వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పెరవలి ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

వాహనంలో యానాం సీఐ నృత్యం

సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు

యానాం, న్యూస్‌టుడే: యానాం సీఐ ఎస్.అడలరసన్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఓ కేసులో నిందితుడిని పుదుచ్చేరి సెంట్రల్ జైలుకు అప్పగించి గురువారం సాయంత్రం పోలీసు వ్యాన్‌లో ఆయన యానాం బయలుదేరారు. వాహనంలో ఉండగా చేతిలో గ్లాస్ పట్టుకుని సినిమా పాటకు స్టెప్పులు వేస్తూ వీడియో తీయించారు. దానిని సామాజిక మాధ్యమంలో పెట్టారు. అది బయటకు వెళ్లడంతో కల్లు తాగి సీఐ పోలీస్ వ్యాన్‌లో చిందులేశారంటూ పుదుచ్చేరి టీవీ ఛానెళ్లలో కథనాలు ప్రసారమయ్యాయి. దీనిపై ప్రాథమిక విచారణ అనంతరం ఐజీపీ డాక్టర్ అజిత్ కుమార్‌సింగ్లా సీఐను సస్పెండ్ చేస్తూ శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆయన కేరళలోని మాహే పోలీస్ ఎస్పీ వద్ద రిపోర్టు చేయాలని అందులో పేర్కొన్నారు. సీఐతో పాటు అదే వాహనంలో ప్రయాణించిన ఎస్సై, మరో నలుగురు పోలీసులు తమపై ఏం చర్యలు తీసుకుంటారోనని ఆందోళన చెందుతున్నారు.

వాహనంలో గ్లాస్ పట్టుకుని సీఐ

(c) eenadu

రాజమహేంద్రవరం

సత్యసాయి శోభాయాత్ర

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సత్యసాయి గురుకులం విద్యార్థులకు శనివారం 'విలువల కోసం నడక' అనే అంశంపై శోభాయాత్రను నిర్వహించారు. కోటిపల్లి బస్టాండ్ నుంచి పుష్కర ఘాట్ వరకు ఈ యాత్ర సాగింది. గురుకులం కరస్పాండెంట్, ప్రిన్సిపల్ శ్యాంసుందర్, కె.గుర్రయ్యలు మాట్లాడుతూ సత్యసాయి ప్రబోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ అనే మానవతా విలువలు నేటి సమాజానికి అత్యంత అవసరమన్నారు.

22న ఉద్యోగ మేళా

అనపర్తి గ్రామీణం: అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 22న వికాస ఆధ్వర్యంలో జరిగే మెగా ఉద్యోగ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సాయంత్రం మేళాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 ఏళ్ల నుంచి 40 ఏళ్లలోపు వయసుగల వారు అర్హులని, 35 కంపెనీలకు సంబంధించి 1200 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు చెప్పారు.

పీఎం సహాయ నిధి పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీ పురందేశ్వరి

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం భాజపా జిల్లా కార్యాలయంలో శనివారం బిర్సా ముండా జయంతిని నిర్వహించారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, భాజపా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన యోధుడని కొనియాడారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం పీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణారావు, పరిమి రాధాకృష్ణ, ఏపీఆర్ చౌదరి, రజని, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, పడాల నాగరాజు, కందికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బండి చక్రంతో కొలువు బాటలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

రవాణా రంగంలో డ్రైవర్లుగా రాణించాలంటే అత్యుత్తమ శిక్షణ అవసరం. సురక్షితమైన డ్రైవింగ్ విధానాలు, మెలకువలు, రోడ్డు నియమ, నిబంధనలు తెలుసుకోవాల్సి ఉంటుంది. భారీ వాహనాలు నడపాలనే ఆసక్తి ఉన్న యువతకు రాజమహేంద్రవరం డిపోలోని హెవీ వెహికల్ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ ఇప్పటివరకు 13 బ్యాచ్‌ల్లో మొత్తం 226 మంది భారీ వాహన డ్రైవింగ్‌లో శిక్షణ పొందారు. అందులో 70 మంది ఆయా ఆర్టీసీ డిపోల్లోనే ఆన్‌కాల్డ్ డ్రైవర్లుగా ఉపాధి పొందుతున్నారు. మరికొందరు బయట వివిధ సంస్థల్లో డ్రైవర్లుగా స్థిరపడినట్లు ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ ఇన్‌స్ట్రక్టర్ వి.ఎస్.ఎల్.రావు చెబుతున్నారు. ప్రస్తుతం కొత్త బ్యాచ్‌కు శిక్షణ తరగతులు మొదలయ్యాయి. బ్యాచ్‌లో 16 మందికి 32 రోజులపాటు తర్ఫీదు ఇవ్వనున్నారు. ఇందులో ఎనిమిది మంది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చేరగా వీరిలో ముగ్గురు యువతులు కూడా ఉన్నారు.

శిక్షణకు చేరిన కొత్త బ్యాచ్ యువతీ, యువకులతో అధికారులు

నడపడమంటే ఆసక్తి..

నేడు ఎంబీఏ చేశాను. నాకు మొదటి నుంచి డ్రైవింగ్ అంటే ఆసక్తి. ఇక్కడ ట్రైనింగ్ బాగుంటుందని తెలిసి రోజూ కొవ్వూరు నుంచి ఇక్కడకు వస్తున్నా. ప్రమాద రహిత డ్రైవింగ్ విధానాలు, మెలకువలతో పాటు ఇంధన పొదుపు, భద్రతా, రోడ్డు నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. **- జి.మల్లికార్జున గణేష్**

డ్రైవింగ్‌తో పాటు క్రమశిక్షణ..

హెవీ వెహికల్ డ్రైవింగ్ నేర్చుకోవాలని బయట ఎప్పటి నుంచో ప్రయత్నించాను. ఇక్కడ చేరితే నైపుణ్యం సాధించడంతో పాటు సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్సు కూడా ఇస్తారని మిత్రులు చెప్పడంతో చేరాను. డ్రైవింగ్‌తో పాటు క్రమశిక్షణతో కూడా నేర్పిస్తున్నారు. **- శివసుందర్**

ఉపాధి అవకాశాలు మెండు..

రవాణా రంగంలో ఉపాధి అవకాశాలు బాగున్నాయి. డ్రైవింగ్ నేర్చుకోవాలని అనుకున్నా ఆర్థిక పరిస్థితుల కారణంగా కుదరలేదు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇక్కడి స్కూల్‌లో ఉచితంగా నేర్చుకుంటున్నా. సీతానగరం మండలం నుంచి రోజూ వస్తున్నా. **- జి.రాజశేఖర్**

నైపుణ్యం కలిగిన డ్రైవర్లుగా తీర్చిదిద్దుతున్నాం

భారీ వాహనాలు నడపడంలో నైపుణ్యం కలిగిన డ్రైవర్లుగా యువతను ఇక్కడ తయారు చేసి తీర్చిదిద్దుతున్నాం. క్రమశిక్షణతో పాటు భారీ వాహనం నడపడంలో మెలకువలు, ప్రమాద రహిత డ్రైవింగ్ విధానాలు, రోడ్డు నియమ, నిబంధనలు ఇలా అన్ని అంశాల్లో పూర్తిస్థాయిలో శిక్షణ అందిస్తున్నాం. ఇక్కడ శిక్షణ పొందిన వారిలో చాలా మంది ఆయా సంస్థల్లో ఉపాధి అవకాశాలు పొందారు.

- వీఎస్ఎల్.రావు, ఇన్‌స్ట్రక్టర్, ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్

దాతలు ముందుకు రావాలి

టి.నగర్, న్యూస్‌టుడే: పేదలకు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం దాతల ద్వారా రూ.3లక్షలు సేకరించారు. శనివారం ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రులకు అందజేశారు.

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిన్నారి తండ్రి ఆటో డ్రైవర్‌గా పనిచేయడం, వైద్యం అందించేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో వైద్యం గురించి ఆసుపత్రి వర్గాలతో మాట్లాడామన్నారు. నక్కా దేవీ వరప్రసాద్ ద్వారా విషయం తెలుసుకుని సాయం అందిస్తున్నామన్నారు.

నగర పరిశుభ్రత అందరి బాధ్యత..

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: నగర పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. జీఅండ్‌టీ రోడ్డులో శనివారం నిర్వహించిన పరిశుభ్రత ఫొటో ఎగ్జిబిషన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరాన్ని ప్రణాళికా ప్రకారం అభివృద్ధి చేస్తున్నామన్నారు. నగర స్వచ్ఛతలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం, ప్రజలు చేతులు కలిపితేనే స్వచ్ఛ ఉద్యమం విజయవంతం అవుతుందన్నారు. అనంతరం వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందించారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, కార్యదర్శి శైలజావల్లి, ఎంహెచ్‌వో వినూత్న, ఈఈ మాధవి, సీఎంఎం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కనుల నిండుగా.. వీనుల విందుగా

నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

శాస్త్రీయ సంగీతం ఆలపిస్తున్న చిన్నారులు

చిన్నారుల సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జయశంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు శాస్త్రీయ సంగీతం, నృత్య ప్రదర్శనలతో అలరించారు. స్థానిక కళాకారులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు. నగరవాసులు, సాహితీప్రియులు ఆసక్తిగా తిలకించారు.

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

శ్రీవారి ఆలయంలో దీపోత్సవం

శ్రీవారు, శంఖుచక్రాల రూపంలో వెలిగించిన కార్తిక దీపాలు

కార్తిక ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనం కళాకేంద్రం ఆవరణలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా పూజలు జరిగాయి. శనివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే, తితిదే బోర్డు మాజీ సభ్యుడు రౌతు సూర్యప్రకాశరావు, సౌభాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు వాడపల్లి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో భక్తులు శ్రీవారి రూపం, శంఖుచక్రాలు, త్రిశూలం ఆకారంలో ప్రమిదలు అలంకరించి భక్తులు దీపాలు వెలిగించారు.

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక ఆర్యాపురం రెడ్డీలపేట జంక్షన్ వద్ద మురుగు కాలువలు శుభ్రం చేయట్లేదు. కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. దీంతో స్థానిక నివాసితులతోపాటు అటుగా రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు.

- కామేశ్వరరావు, స్థానికుడు

సమస్య: స్థానిక శేషయ్యమెట్ట నన్నయ మున్సిపల్ పాఠశాల సమీపంలోని సులభ్ కాంప్లెక్సు నిర్వహణ సక్రమంగా ఉండట్లేదు. మోటారు మరమ్మతులకు గురై నీటి సౌకర్యం లేక జనం ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత నిర్వాహకులు పట్టించుకోవడం లేదు.

స్పందనకు వందనం

- దుర్గాప్రసాద్, స్థానికుడు

సమాధానం: సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- వినూత్న, ఎంహెచ్‌వో**

సమస్య: స్థానిక వి.ఎల్.పురంలో పలు వీధిరోడ్లు గుంతలమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. కనీసం గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలి. **- రెడ్డి, స్థానికుడు**

సమాధానం: రహదారులకు దశలవారీగా మరమ్మతులు చేపడుతున్నాం.

- ఇంజినీరింగ్ అధికారి, ఆర్ఎంసీ

– న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఈనెల 17వ తేదీ సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.45 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు హుకుంపేట, ఎస్సీ కాలనీ, డీమార్ట్ ప్రాంతం, 100 ఫీట్ రోడ్డు, కోనేరుపేట, వెంకటగిరి, గంగిరెడ్ల కాలనీ, జైహిందనగర్, బాపూజీనగర్, అరవింద్‌నగర్, గణేష్‌నగర్, చైతన్యనగర్, ఆదర్శనగర్, రామకృష్ణానగర్, బాలాజీపేట, నాగిరెడ్డినగర్, కార్తికేయనగర్, సావిత్రినగర్, ఈనాడు కార్యాలయ ప్రాంతం, డీఎస్ఆర్ నగర్, వరలక్ష్మి కాలనీ, జనచైతన్య నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్‌కేవీటీ కళాశాలలో తక్షణ ప్రవేశాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 ఏడాదికి సంబంధించి డిగ్రీ కోర్సుల్లో మూడు దశల్లో ప్రవేశాలు పూర్తిచేసిన తర్వాత కొన్ని సీట్లు మిగిలి ఉన్నాయని, వాటిని స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేస్తామని ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం తెలిపారు. బీఏ స్పెషల్ తెలుగు, స్పెషల్ ఇంగ్లీష్, హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్, కెమిస్ట్రీ తదితర కోర్సుల్లో సీట్లు ఉన్నాయన్నారు. మూడు దశలలో ఏ కళాశాలలో సీటు రాని విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ల కొరకు ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు కళాశాల కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

నియంత్రిక సమీపంలో వ్యర్థాలు

నగరంలోని జాంపేట గాంధీ బొమ్మసెంటర్ నుంచి నందంగనిరాజు జంక్షన్‌కు వెళ్లే రహదారి పక్కనే నియంత్రిక వద్ద చెత్త వేస్తున్నారు. అటుగా వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోటగుమ్మం

తవ్వారు.. వదిలేశారు

రాజమహేంద్రవరం నగరంలో క్వారీమార్కెట్ నుంచి కంబాల చెరువు వెళ్లే దారిలో భూగర్భ కేబుళ్లు వేసి గుంత పూడ్చకుండా అలానే వదిలేశారు. అటుగా వెళ్లే వాహనదారులు గుంతని తప్పించబోయి ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. గుంతను పూడ్చాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోటగుమ్మం

మలుపులో ప్రమాదమే...

నగరంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతమైన మెయిన్ రోడ్ చందా సత్రం వీధి మలుపులో నడిమధ్యన ఉన్న మ్యాన్‌హోల్ గ్రిల్ పూర్తిగా దెబ్బతింది. ఎవరైనా అప్రమత్తంగా లేకుంటే ప్రమాదం బారిన పడతారు. సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే

అల్లుకున్న నిర్లక్ష్యం

రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్-లాలాచెరువు మార్గంలో ట్రాన్స్‌ఫార్మర్‌పై పిచ్చిమొక్కలు మొలిచాయి. మూగ జీవాలు వాటిని తినేందుకు వెళితే ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. పిచ్చి మొక్కలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దేవీచౌక్

తొలగని చెత్త కుప్పలు

రాజమహేంద్రవరం లాలాచెరువు నుంచి క్వారీ మార్కెట్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన చెత్త మేట వేస్తోంది. ఆ మార్గంలో వెళ్లే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే వాటిని తొలగించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, దేవీచౌక్

పుస్తక పఠనంతో జ్ఞానసముపార్జన

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పిల్లలు పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కర్రి రామారెడ్డి సూచించారు. శనివారం ఉదయం గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. పుస్తక పఠనంతోనే విజ్ఞాన సముపార్జన సాధ్యమన్నారు. గ్రంథాలయాధికారిణి జి.శ్రీదేవి, సాహితీవేత్త అరిపిరాల నారాయణరావు మాట్లాడారు. ● సీతంపేట గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన, చిన్నారులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి డి.వెంకటరమణ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో మారిశెట్టి సత్యనారాయణ, బుడ్డిగ గోపాలకృష్ణ, డి.రాజు తదితరులు పాల్గొన్నారు. ● ఇన్నీసుపేట గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాల్లో వీటీ కళాశాల అధ్యాపకులు యార్లగడ్డ ప్రభాకర్, నల్లి రవికుమార్ విద్యార్థులకు పుస్తక పఠనంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. గ్రంథాలయాధికారిణి శ్రీదేవి నిర్వహణలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ● ఆల్కాట్ గార్డెన్స్ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

సీతంపేట గ్రంథాలయ వారోత్సవాల్లో చిన్నారులు

28, 29 తేదీల్లో పీడీఎస్‌యూ రాష్ట్ర సభలు

వి.ఎల్.పురం, శ్యామలా సెంటర్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర మహాసభలు చందాసత్రం వద్ద పార్వతీపరమేశ్వర కల్యాణమండలంలో 28, 29వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కె.భానుప్రసాద్ తెలిపారు. మహాసభల గోడపత్రికలను శనివారం స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ తిరుపాణ్యం, నాయకులు దినేష్‌బాబు, ధార్నేష్, సంతోష్, రోహిత్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

నిరాధార ఆరోపణలు చేయడం తగదు

దేవీచౌక్, న్యూస్‌టుడే: మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌పై నిరాధార ఆరోపణలు చేయడం తగదని తెదేపా నాయకులు హితవు పలికారు. శనివారం రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెదేపా నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, మార్కండేయస్వామి ఆలయం మాజీ ఛైర్మన్ ఇన్నమూరి దీపు మాట్లాడారు. అధికారంలో ఉండగా ఇష్టారాజ్యంగా దోచేసుకుని ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. భరత్ అవినీతి గురించి ఆయనకు సంబంధించిన మనుషులే మాట్లాడుతున్నారన్నారు. కనీసం వాటిని ఖండించే స్థాయిలో కూడా లేరని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నరని మండిపడ్డారు. సమావేశంలో తెదేపా నాయకులు ఉప్పులూరి జానకిరామయ్య, కంటిపూడి శ్రీనివాస్, కడలి రామకృష్ణ, పిల్లి శ్యామ్, ముత్యం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

పశువులతో ప్రమాద ఘంటికలు

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ, కోటగుమ్మం, న్యూస్‌టుడే: నగరంలో రహదారులపై పశువుల సంచారం ప్రాణ సంకటంగా మారింది. వాటిని తప్పించే క్రమంలో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధాన కూడళ్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉంది. నిబంధనల ప్రకారం యజమానులు వాటిని రోడ్లపై యథేచ్ఛగా వదిలేయకూడదు. ఇంటి వద్ద మాత్రమే పెంచాలి. కానీ కొంతమంది ఉదయం పూట రహదారులపై వదిలేస్తున్నారు. గతంలో నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పశువులను తరలించేవారు. పట్టుకొని గోశాలకు పంపించారు. యజమానులు అభ్యర్థనతో తిరిగి వాటిని అప్పగించారు. తిరిగి మళ్లీ పాత సమస్యే నెలకొంది. మున్సిపల్ అధికారులు ఉదాసీనంగా ఉండటంతో అదే అదనుగా వదిలేస్తున్నారు. పశువులను వదిలేసే వారిని గుర్తించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండగా యంత్రాంగం పట్టించుకోవట్లేదు. మెయిన్ రోడ్డు, కోటగుమ్మం, దేవీచౌక్, కంబాల చెరువు, జాంపేట, పుష్కర ఘాట్, గోదావరి బండ్ రోడ్డు, కోటిపల్లి బస్టాండ్, తాడితోట తదితర చోట్ల పశువులు రోడ్డు మధ్యలో ఉంటున్నాయి. దీంతో వేగంగా వచ్చే వాహనాలు ఢీకొని గాయపడుతున్నారు. ఆసుపత్రి పాలవుతున్నారు. కొన్నిసార్లు ట్రాఫిక్ అంతరాయంగా మారుతోంది. వృద్ధులు, పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, మహిళలు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోజూ ఇదే తంతు కొనసాగుతోంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో శనివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు కళాశాల ఆవరణ, తరగతి గదులను శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత కళాశాల వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే, డాక్టర్ జె.సురేష్, డాక్టర్ ఈసూబ్ బాషా, జి.రవితేజ, దుర్గాలక్ష్మి, యాకోబ్ ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం

టి.నగర్, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతకు ప్రతీ ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్డీవో కృష్ణ నాయక్ తెలిపారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నిర్వహించారు. అందులో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఉద్యోగులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ప్రతి నెలా ప్రత్యేక అంశంపై దీనిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పరిశుభ్రత పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సి ఉందన్నారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువతికి గాయాలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: విద్యుత్తు తీగలపై పడిన దుస్తులు తీసేందుకు ప్రయత్నించిన ఓ యువతి విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలైన ఘటన రాజమహేంద్రవరం ప్రకాశంనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడేనికి చెందిన వి.ప్రశాంతి నగరంలోని ఓ ఫార్మసీలో పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఇంటిపై ఉతికిన బట్టలు తీసుకునేందుకు వెళ్లగా అందులో ఒకటి భవనం పక్కనే ఉన్న విద్యుత్తు తీగలపై పడింది. దానికి అందుకునేందుకు పక్కనే ఉన్న ఇనుప ఊచతో ప్రయత్నించగా విద్యుదాఘాతానికి గురై శరీరమంతా కాలిన గాయాలయ్యాయి. ఓ ఆటో డ్రైవర్ స్పందించి ఆమెను జీజీహెచ్‌కు తరలించారు. అక్కడి నుంచి శనివారం మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

ఆలయంలో చోరీ

నగరంలోని స్టేడియంరోడ్డులో ఉన్న లక్ష్మీగణపతి ఆలయంలో శనివారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఆలయంలోని 700 గ్రాముల వెండి వస్తువులు, నాలుగు గ్రాముల బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారని ఆలయ ప్రతినిధులు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదైంది.

రేలారే రేల.. సంతోషాల హేల

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గిరిజన స్వాభిమాన ఉత్సవాలు, జాతీయ గౌరవ దినోత్సవ ముగింపు వేడుకలు కలెక్టరేట్‌లో జరిగాయి. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, వసతిగృహాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, గిరిజన సంప్రదాయ నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గిరిజన గీతాలు, కళారూపాలు అలరించాయి. నగరంలోని గిరిజన బాలికల కళాశాల వసతిగృహం-2కు చెందిన విద్యార్థినుల బృందం 'మా గూడెం దింసా' అంటూ చేసిన నృత్యం ఆకట్టుకుంది. బొమ్మూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల బృందం 'చెంచుబుడ్డి' 'తూర్పు కొండల సూర్యుడు' గీతాలాపనలతో అలరించారు. గిరిజన బాలికల కళాశాల వసతిగృహం-1 విద్యార్థినులు వివిధ ప్రాంతాల గిరిజన సంప్రదాయ వస్త్రధారణతో ఫ్యాషన్ షో, ర్యాంప్ వాక్‌తో పాటు నృత్యప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

వక్తృత్వ పోటీల్లో విజేతలు వీరే..

గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో అయిదో తరగతి విద్యార్థిని ఆర్.రుచిత ప్రథమ స్థానంలో, మూడో తరగతి విద్యార్థినులు ప్రణీత, బి.దీప్తిప్రియలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా బహుమతులు అందించారు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

పుస్తకాలు చిరకాల మిత్రులు

కడియం, అనపర్తి గ్రామీణం, రాజానగరం, న్యూస్‌టుడే: బాల్యదశ నుంచి పుస్తకాలను మిత్రులుగా చేసుకోవాలని సర్పంచి మోసిగంటి సత్యవతి కడియం గ్రంథాలయంలో విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నీతి కథలను వివరించారు. గ్రంథాలయ నిర్వాహకుడు ఎం.వీరలింగం, ఉపాధ్యాయులు అరుణకుమారి, శిరీషాదేవి, మహాలక్ష్మి పాల్గొన్నారు. ● రాజానగరం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి కె.సత్యనారాయణ, అనపర్తిలో గ్రంథాలయాధికారి అభిలాష్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

22న ఉద్యోగ మేళా

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 22న వికాస ఆధ్వర్యంలో జరిగే మెగా ఉద్యోగ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శనివారం అన్నారు. అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో మేళాకు సంబంధించిన గోడపత్రికను పలువురి నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 ఏళ్ల నుంచి 40 ఏళ్లలోపు వయసుగల వారందరూ అర్హులన్నారు. 35 కంపెనీలకు సంబంధించి 1200 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

చెత్తతో చింత

సమస్య: బొమ్మూరు కాళీ కృష్ణనగర్ మూడో వీధిలో చెత్త రెండు రోజుల నుంచి పేరుకుపోయింది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - **శివ, స్థానికుడు**

సమాధానం: చెత్త తీయమని సిబ్బందిని ఆదేశిస్తాం. - **కాశీ, గ్రామకార్యదర్శి, బొమ్మూరు**

- న్యూస్‌టుడే, బొమ్మూరు

అద్దె గదుల్లో అల్లాడుతున్నారు

● సొంత భవనాలకు అంగన్‌వాడీ చిన్నారుల ఎదురుచూపులు

బొమ్మూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. పోషకాహారం అందిస్తూ ఆటపాటల చదువుకు కృషి చేస్తోంది. కాని ఈ కేంద్రాలకు పూర్తి స్థాయి సొంత భవనాలు లేక, ఇరుకు అద్దె భవనాల్లో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.

నిర్వాహకులకూ తప్పని అవస్థలు..

ప్రభుత్వం అద్దె భవనాలకు ప్రతి నెలా గ్రామీణంలో రూ.2 వేలు, అర్బన్‌లో రూ.6 వేలు చెల్లిస్తోంది. గ్రామీణంలో ఇచ్చే అద్దె సరిపోక, ప్రభుత్వం ఇచ్చే అద్దెకు సరిపడా భవనాలు దొరకక నిర్వాహకులు అవస్థలు పడుతున్నారు. అద్దె భవనం సుమారు రూ.4 వేలకు పైగా ఉండటంతో సొంత డబ్బు చెల్లిస్తున్నామని వాపోతున్నారు.

ఆట స్థలమేదీ..?

కొవ్వూరు, రాజానగరం, కోరుకొండ మూడు ప్రాజెక్టుల్లో 251 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటిలో కూడా ఇరుకు గదులు ఉన్నాయి. పిల్లలు ఆడకునేందుకు స్థలం కూడా ఉండటం లేదు. కొన్ని చోట్ల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఉన్నాయి. అద్దెలు చెల్లించలేక నివాస ప్రాంతాలకు కొంచెం దూరంలో ఉంటున్న గదులకు తీసుకుంటున్నారు. ఈ కేంద్రాలకు తల్లిదండ్రులు వాహనాలపై చిన్నారులను తీసుకురావాల్సి వస్తోంది. వంట గదికి దగ్గరగా చిన్నారులను ఉంచుతున్నారు. అద్దె లేని కమ్యూనిటీ హాలు, ప్రభుత్వ భవనాల్లో అరకొర సౌకర్యాల మధ్య చిన్నారులు నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో భవనాల నిర్మాణం చేపట్టాలని చిన్నారుల తల్లిదండ్రులు, సిబ్బంది కోరుతున్నారు.

ప్రాజెక్టు	కేంద్రాలు	సొంతవి	అద్దెవి	అద్దె లేనివి
కొవ్వూరు	223	108	90	25
రాజానగరం	311	136	138	37
కోరుకొండ	228	87	123	18

అద్దె భవనంలో భోజనాలు చేస్తున్న చిన్నారులు

స్థలాలు గుర్తించాం..

రాజానగరం ప్రాజెక్టు పరిధిలో 14 భవనాలు సగం పనుల్లో నిలిచిపోయాయి. నిధులు కొరత వల్ల పనులు జరగలేదు. భవనాల నిర్మాణానికి స్థలాలు గుర్తించాం. అద్దె భవనాల్లో చిన్నారులకు ఆట వస్తువులు పంపేందుకు చర్యలు చేపడతాం.

- సీడీపీవో గౌరమ్మ, రాజానగరం

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఈనెల 17వ తేదీ సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.45 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు హుకుంపేట, ఎస్సీ కాలనీ, డీమార్ట్ ప్రాంతం, 100 ఫీట్ రోడ్డు, కోనేరుపేట, వెంకటగిరి, గంగిరెడ్ల కాలనీ, జైహింద్‌నగర్, బాపూజీనగర్, అరవింద్‌నగర్, గణేష్‌నగర్, చైతన్యనగర్, ఆదర్శనగర్, రామకృష్ణానగర్, బాలాజీపేట, నాగిరెడ్డినగర్, కార్తికేయనగర్, సావిత్రినగర్, ఈనాడు కార్యాలయ ప్రాంతం, డీఎస్ఆర్ నగర్, వరలక్ష్మికాలనీ, జనచైతన్య నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలోని విద్యా కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చక్రద్వారబంధంలో ప్రత్యేక సేవా శిబిరం శనివారం నిర్వహిస్తున్నారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా సోడసాని త్రిమూర్తులు తదితరులు మొక్కలు నాటారు. ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గోపాలకృష్ణ, సుధాకర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ధర్మ మార్గాన నడవాలి

వృద్ధులకు వస్త్రాలు అందిస్తున్న కార్యదర్శి సూర్యనారాయణ

మోరంపూడి, న్యూస్‌టుడే: జన కల్యాణ్ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో పిడింగొయ్యి పంచాయతీ, వెంకటగిరి నగర్‌లో శనివారం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్.సుబ్బరాజు, ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ సహ సంఘ బాలక్ అధ్యక్షత వహించారు. రాజమండ్రి ఇస్కాన్ ఆలయం శ్యామాంగ శ్రీనివాస్ ప్రభు మాట్లాడుతూ అందరూ ధర్మ మార్గాన నడవాలని పిలుపునిచ్చారు. సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా నాయకులు కర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజం చైతన్య వంతం కావాలన్నారు. పిడింగొయ్యి గ్రేడ్-1 పంచాయతీ సెక్రటరీ దాసరి సూర్యనారాయణ సంస్థ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, వృద్ధులకు వస్త్రాలు బహూకరించారు. సంస్థ అధ్యక్షులు రిమ్మలపూడి శ్రీసూర్య రాజ్‌కుమార్, పెద్ద వల్లెపల్లి సుబ్రహ్మణ్యం, నున్న సూరిబాబు, బొప్పన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు సాంకేతికతను అందించాలి

బిక్కవోలు: సాంకేతికతను ఆక్వా రైతులకు అందించడానికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, వారు తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాధించాలని మత్స్య వర్సిటీ ఓఎస్‌డీ డా.సుగుణ అన్నారు. బలభద్రపురంలోని చేపల పరిశోధన కేంద్రంలో జరిగిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఆ వర్సిటీ విస్తరణాధికారి డా.మాధవన్ మాట్లాడుతూ మత్స్య అవసరాలను విశ్లేషించి దానికి అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బలభద్రపురం చేపలకేంద్రం అధికారి డా.ప్రభంజన్ కుమార్ రెడ్డి, పలువురు శాస్త్రవేత్తలు, మత్స్యకారులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందించారు.

శిక్షణ పొందిన రైతులకు ధ్రువపత్రాలు అందిస్తున్న మత్స్య వర్సిటీ ఓఎస్‌డీ సుగుణ

అయ్యప్ప స్వామి విగ్రహపోత

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రతిష్ఠించేందుకు స్వామివారి విగ్రహ పోత కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. దేవాలయం వద్దే పొయ్యి మంచి తదితర ఏర్పాట్లు చేశారు. గ్రామానికి చెందిన కొవ్వూరి సతీష్ కుమార్ రెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి దంపతులు పూజలు చేసి పొయ్యి వెలిగించారు. పలువురు భక్తులు బంగారం, వెండి, రాగి, ఇత్తడి వంటి లోహాలు తీసుకువచ్చి ఈ పంచ లోహ విగ్రహంలో వేశారు. అయిదు కిలోల ఈ విగ్రహం తయారీకి సుమారు 5 గంటల సమయం పట్టింది. ఈ విగ్రహ పోతకు రాజమహేంద్రవరం నుంచి ప్రత్యేక నిపుణులు వచ్చారు.

పూజలు చేస్తున్న భక్తులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గోకవరం: 30 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం గోకవరం మండలం వీర్లంకపల్లి రామకృష్ణ గార్డెన్స్‌లో ఒకేచోటుకు చేరి ఆత్మీయ సమ్మేళనం సాగించారు. కోరుకొండ రాజబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1985లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఫొటోలు దిగుతూ సాయంత్రం వరకు ఆడుతూ పాడుతూ గడిపారు. పి.గోవిందు, సత్తర్, మధు, రామకృష్ణ, వాసవి, పద్మలత, సత్యశ్రీ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

త్యాగశీలి దువ్వూరి సుబ్బమ్మ

కడియం: దేశస్వాతంత్ర్యానికి తనదైన శైలిలో పోరాటం చేసిన దువ్వూరి సుబ్బమ్మ త్యాగాలు చిరస్మరణీయమని ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ కొనియాడారు. దువ్వూరి సుబ్బమ్మ 145వ జయంతిని పురస్కరించుకుని కడియంలో చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి కళాసేవా సమితీ సభ్యుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కడియం గ్రామానికి చెందిన ఆమె స్వాతంత్ర్య సంగ్రామంలో జైలుకెళ్లారన్నారు. నీటి సంఘం అధ్యక్షుడు చిక్కాల ఈశ్వరరావు, నీలకంఠం మాస్టారు, తోరాటి వసంతరావు, చిలుకూరి శ్రీనివాసరావు, బోణం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ సత్యప్రసాద్, సభ్యులు

వనసమారాధనలు సమైక్యతకు చిహ్నాలు

రాజానగరం, న్యూస్‌టుడే: కార్తిక వనసమారాధనలు సమైక్యతకు చిహ్నాలని జిల్లా సంయుక్త కలెక్టర్ మేఘస్వరూప్ అన్నారు. మహాపుష్కరవనంలో జిల్లా అధికారుల వనసమారాధన శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జేసీ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు మరువకుండా ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అటవీ కృష్ణనాయక్, డీఎఫ్ఓ బి.ప్రభాకరరావు మాట్లాడుతూ పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులకు వీటి ద్వారా కొత్తశక్తి లభిస్తుందన్నారు. స్టేట్ సిల్వికల్చరిస్ట్ శ్రీనివాస్, ఎస్‌డీసీ ఎస్.భాస్కర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, డీఎస్‌డీవో వీణాదేవి, హౌసింగ్ పీడీ నాతి బుజ్జి, డీపీఓ శాంతమణి, జిల్లా విజిలెన్స్ అధికారి రత్నకుమారి ఏఎస్పీ మురళీకృష్ణ, డీఆర్‌డీఏ పీడీ వి.వి.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఉద్యోగులు వివిధ రకాల ఆటలు ఆడుతూ, ఊయలు ఊగుతూ ఉత్సాహంగా గడిపారు. ● జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పాఠశాల విద్యార్థులు పుష్కరవనానికి వచ్చారు. వనమంతా సందడిగా కలియ తిరిగారు. ● జిల్లా కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పుష్కరవనంలో వనసమారాధన, సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పీఎంపీ సభ్యులు ఉత్సాహంగా గడిపారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.దేవానందం, ఫస్ట్‌ప్లస్ ఆసుపత్రి అధినేత డా.కళాధర్ రెడ్డి, జాతీయ ప్రధానకార్యదర్శి వి.బి.టి.రాజు, జాతీయ ఉపాధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

క్యారమ్స్ ఆడుతున్న అటవీ శాఖాధికారులు

షష్ఠి ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: బిక్కవోలు గోలింగేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 25 నుంచి డిసెంబరు 2 వరకు కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఆయన శనివారం ఆవిష్కరించారు. ● బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

తాగునీటికి ఇబ్బందులు

ధవళేశ్వరం: ధవళేశ్వరంలోని సాయి ప్రియాంక కాలనీ, ప్రధాన రహదారి, పరిసర ప్రాంతాలు అధ్వానంగా ఉన్నాయి. పలుచోట్ల డ్రెయిన్ల నిర్మాణం కోసం రహదారులు తవ్వడంతో తాగునీటి పైపులైన్లు దెబ్బతిన్నాయి. ఆ సమయంలో తొలగించిన పైపులైన్లను తిరిగి అమర్చలేదు. ఆరు నెలలుగా ఇదే పరిస్థితి. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి కొరత నెలకొంది. రహదారులు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు వాపోతున్నారు.

రేలారే రేల.. సంతోషాల హేల

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గిరిజన స్వాభిమాన ఉత్సవాలు, జాతీయ గౌరవ దినోత్సవ వేడుకల ముగింపు వేడుకలు కలెక్టరేట్‌లో జరిగాయి. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, వసతిగృహాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, గిరిజన సంప్రదాయ నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గిరిజన గీతాలు, కళారూపాలు అలరించాయి. నగరంలోని గిరిజన బాలికల కళాశాల వసతిగృహం-2కు చెందిన విద్యార్థినుల బృందం 'మా గూడెం దింసా' అంటూ చేసిన నృత్యం ఆకట్టుకుంది. బొమ్మూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల బృందం 'చెంచుబుడ్డి' 'తూర్పు కొండల సూర్యుడు' గీతాలాపనలతో అలరించారు. గిరిజన బాలికల కళాశాల వసతిగృహం-1 విద్యార్థినులు వివిధ ప్రాంతాల గిరిజన సంప్రదాయ వస్త్రధారణతో ఫ్యాషన్ షో, ర్యాంప్ వాక్‌తో పాటు నృత్యప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

సత్యసాయి శోభాయాత్ర

శోభాయాత్రలో వివిధ వేషధారణలో చిన్నారులు

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సత్యసాయి గురుకులం విద్యార్థులకు శనివారం 'విలువల కోసం నడక' అనే అంశంపై శోభాయాత్రను నిర్వహించారు. కోటిపల్లి బస్టాండ్ నుంచి పుష్కర ఘాట్ వరకు ఈ యాత్ర సాగింది. గురుకులం కరస్పాండెంట్, ప్రిన్సిపల్ శ్యాంసుందర్, కె.గుర్రయ్యలు మాట్లాడుతూ సత్యసాయి ప్రబోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ అనే మానవతా విలువలు నేటి సమాజానికి అత్యంత అవసరమన్నారు.

సామూహిక సీమంతాలు

గర్భిణులకు చీర, గాజులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, డీసీహెచ్ఎస్ పద్మ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం పరంజ్యోతి సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఎమ్మెల్యే, డీసీహెచ్ఎస్ పద్మ పాల్గొని గర్భిణులకు పూలు, పండ్లు, గాజులు, చీరను అందజేశారు. సేవాసమితి అధ్యక్షురాలు విజయలక్ష్మి సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.తాడిరామగుర్రెడ్డి, పద్మశ్రీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రహదారిని ముంచెత్తుతున్న వ్యర్థాలు

వేమగిరి ముఖ్య కూడళ్లలో పేరుకుపోతున్న వ్యర్థాలతో అవస్థలు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో పారిశుద్ధ్య సిబ్బంది రాక రహదారులు సైతం చెత్తతో దర్శనమిస్తున్నాయని వాపోతున్నారు. స్థానిక కోకాకోలా కంపెనీ వీధిలో వ్యర్థాలను తొలగించాలని పలుమార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా ఫలితం లేదని ఆరోపిస్తున్నారు. వాటికి నిప్పు పెట్టడంతో పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఎంపీడీవో రమేశ్‌ను వివరణ కోరగా సమస్య పరిష్కారించాలని పంచాయతీ అధికారులను ఆదేశిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కడియం

రైట్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాజెక్ట్ ఎక్స్‌పో

రాజానగరం: భూపాలపట్నంలోని రాజమహేంద్రి ఇంజినీరింగ్ కళాశాల(రైట్)లో మూడు రోజులు నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పో శనివారంతో ముగిసింది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), ట్రైనర్ ప్రోగ్రామ్ రీసోర్స్‌పర్సన్ కంభంపాటి రాంబాబు మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సరళమైన ఐఓటీ ఆధారిత ప్రాజెక్టులను ఎలా రూపొందించాలి, ఎలా అమలు చేయాలనే దానిపై మార్గనిర్దేశం చేశారు. సంస్థ ఛైర్మన్ జి.సాయిరాధాకృష్ణ, సెక్రటరీ, కరస్పాండెంట్ అడ్డాల శివ, కోశాధికారి పి.రవికిరణ్, ప్రిన్సిపల్ ఎం.భాస్కర్‌ముత్యాలు, వైస్‌ప్రిన్సిపల్ ఎం.శ్రీధర్ పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఆరోగ్య అధికారి డా.కె. వెంకటేశ్వరరావు మాట్లాడారు. సిబ్బంది శుభ్రతా చర్యలు చేపట్టారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ కేంద్రాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేసి యాప్‌లో అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. జిల్లా నోడల్ ఆఫీసర్ డా.జె.సంధ్య, డీపీఎంఒ డా.శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో వైద్యులు, సిబ్బంది

సమస్యలు పరిష్కరించాలి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల వారీగా నాయకులు, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన ప్రజాసమస్యలను వచ్చే సమావేశం నాటికి పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సాయంత్రం 'క్యాడర్ కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి' కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు సమస్యలపై ఎమ్మెల్యే అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు, లోఓల్టేజీ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖలకు సంబంధించిన పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి రాగా వాటిని పరిష్కరించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌కు సూచించారు. ఏఎంసీ ఛైర్మన్ సూర్యకుమారి, సొసైటీ ఛైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

విజిలెన్స్ వారోత్సవాల్లో వైద్య శిబిరం

మోరంపూడి, న్యూస్‌టుడే: విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మోరంపూడి శాఖలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. బ్యాంకు సిబ్బందికి, ఖాతాదారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏపీజీబీ హెడ్ ఆఫీస్ గుంటూరు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ హరీష్ బేతా హాజరై మాట్లాడారు. రీజనల్ మేనేజర్ జి.శ్రీనివాసరావు, బ్రాంచ్ మేనేజర్ కె.వెంకట సందీప్ పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులనే వినియోగిద్దాం

రంగంపేట: స్వదేశీ వస్తువుల వినియోగానికే ప్రాధాన్యతను ఇద్దామని రంగంపేటలో భాజపా నాయకులు శనివారం ప్రచారం చేశారు. నాయకులు వి.వి.వి.మాణిక్యం, మండవిల్లి గుప్తా, గుత్తుల సుబ్రహ్మణ్యం, సింగన సత్తిబాబు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.

ఆసుపత్రి అభివృద్ధిపై సమావేశం

అనపర్తి గ్రామీణం: అనపర్తి ఏరియా ఆసుపత్రిలో ఏపీఎంఐడీసీ అధికారులతో శనివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశమయ్యారు. ఆసుపత్రికి సంబంధించి 86 వేల అడుగుల ప్రాంగణంలో భవనాల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రి ప్రాంగణంలో రూ.13.75 కోట్లతో 57 వేల చదరపు అడుగులలో భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. 25 వేల చదరపు అడుగుల స్థలంలో భవనాలు మంజూరు కావాలన్నారు. ఏపీఎంఐడీసీ ఈఈ రత్నరాజు, డీసీహెచ్ఎస్ పద్మ పాల్గొన్నారు.

వాహనం నుంచి జారిపడి మహిళకు గాయాలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై జంట వెళ్తుండగా బిక్కవోలు ఆర్.ఎస్.పేట వద్దకు వచ్చేసరికి మహిళ వాహనం పైనుంచి జారి పడిపోయారు. శనివారం ఉదయం ఈ ఘటన జరగగా మహిళకు స్వల్ప గాయాలు అయ్యాయి. అదే రోడ్డున వెళ్తోన్న ఎస్సై రవిచంద్రకుమార్ ఆమెను ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.

బాలిక అదృశ్యంపై కేసు

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం వడిశలేరుకి చెందిన ఓ బాలిక(17) అదృశ్యం అయ్యిందని అందిన ఫిర్యాదుపై శనివారం రంగంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. బ్యాంకు పని నిమిత్తం ఇంటి నుంచి వెళ్లిన బాలిక తిరిగి రాకపోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చోదక ఉపాధి.. శిక్షణతో సమకూరి

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: రవాణా రంగంలో డ్రైవర్లుగా రాణించాలంటే అత్యుత్తమ శిక్షణ అవసరం. సురక్షితమైన డ్రైవింగ్ విధానాలు, మెలకువలు, రోడ్డు నియమ, నిబంధనలు తెలుసుకోవాల్సి ఉంటుంది. భారీ వాహనాలు నడపాలనే ఆసక్తి ఉన్న యువతకు రాజమహేంద్రవరం డిపోలోని హెవీ వెహికల్ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ ఇప్పటివరకు 13 బ్యాచ్‌ల్లో మొత్తం 226 మంది భారీ వాహన డ్రైవింగ్‌లో శిక్షణ పొందారు. అందులో 70 మంది ఆయా ఆర్టీసీ డిపోల్లోనే ఆన్‌కాల్డ్ డ్రైవర్లుగా ఉపాధి పొందుతున్నారు. మరికొందరు బయట వివిధ సంస్థల్లో డ్రైవర్లుగా స్థిరపడినట్లు ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ ఇన్‌స్ట్రక్టర్ వి.ఎస్.ఎల్.రావు చెబుతున్నారు. ప్రస్తుతం కొత్త బ్యాచ్‌కు శిక్షణ తరగతులు మొదలయ్యాయి. బ్యాచ్‌లో 16 మందికి 32 రోజులపాటు తర్ఫీదు ఇవ్వనున్నారు. ఇందులో ఎనిమిది మంది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చేరగా వీరిలో ముగ్గురు యువతులు కూడా ఉన్నారు.

ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్‌లో చేరిన యువతతో అధికారులు

నైపుణ్యం కలిగిన డ్రైవర్లుగా తీర్చిదిద్దుతున్నాం

భారీ వాహనాలు నడపడంలో నైపుణ్యం కలిగిన డ్రైవర్లుగా యువతను ఇక్కడ తయారు చేసి తీర్చిదిద్దుతున్నాం. క్రమశిక్షణతోపాటు భారీ వాహనం నడపడంలో మెలకులవలు, ప్రమాద రహిత డ్రైవింగ్ విధానాలు, రోడ్డు నియమ, నిబంధనలు ఇలా అన్ని అంశాల్లో పూర్తిస్థాయిలో శిక్షణ అందిస్తున్నాం. ఇక్కడ శిక్షణ పొందిన వారిలో చాలా మంది ఆయా సంస్థల్లో ఉపాధి అవకాశాలు పొందారు.

- వీఎస్ఎల్.రావు, ఇన్‌స్ట్రక్టర్, ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్

డ్రైవింగ్‌తో పాటు క్రమశిక్షణ..

హెవీ వెహికల్ డ్రైవింగ్ నేర్చుకోవాలని బయట ఎప్పటి నుంచో ప్రయత్నించాను. ఇక్కడ చేరితే నైపుణ్యం సాధించడంతో పాటు సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్సు కూడా ఇస్తారని మిత్రులు చెప్పడంతో చేరాను. డ్రైవింగ్‌తో పాటు క్రమశిక్షణతో కూడా నేర్పిస్తున్నారు.

- శివసుందర్

ఉపాధి అవకాశాలు మెండు..

రవాణా రంగంలో ఉపాధి అవకాశాలు బాగున్నాయి. డ్రైవింగ్ నేర్చుకోవాలని అనుకున్నా ఆర్థిక పరిస్థితుల కారణంగా కుదరలేదు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇక్కడి స్కూల్‌లో ఉచితంగా నేర్చుకుంటున్నా. సీతానగరం మండలం నుంచి రోజూ వస్తున్నా.

- జి.రాజశేఖర్



(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎమ్మెల్యే మద్దిపాటి

'మా ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి'

గోపాలపురం, న్యూస్‌టుడే: మా ప్రాంత ప్రజలు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరినట్లు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శనివారం తెలిపారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయనను కలిసినట్లు చెప్పారు.

రేపటి నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి: కొవ్వూరు పట్టణంలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 17న మండల పరిషత్తు పాఠశాల (ఔరంగాబాదు), 18న పీఎం ఎంఎం ఉన్నత పాఠశాల, 19న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, 20న ప్రభుత్వ బాలికోన్నత, 21న భాష్యం, 22న హోలీఏంజిల్స్, 24న పీఎస్ఆర్ డీఏవీ, 25న శ్రీఅభ్యాస, 26న శ్రీసద్గురు పాఠశాలల్లో ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ◆ అన్నదేవరపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 17 నుంచి 26వ తేదీ వరకు ఆధార్ నవీకరణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. 5 ఏళ్ల నుంచి 15 ఏళ్ల మధ్య ఉన్నవారంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

దుర్వాసనతో అవస్థలు..

సమస్య: ఆవపాడులో పాత ప్రాథమిక పాఠశాల వీధిలోని డ్రెయిన్ పూడుకుపోవడంతో మురుగు పారడం లేదు. ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - స్థానికులు

సమాధానం: డ్రెయిన్‌కు మరమ్మతులు చేయిస్తాం.
- అనురాధ, పంచాయతీ కార్యదర్శి
- న్యూస్‌టుడే, నల్లజర్ల

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

ధాన్యం తొలగించారు...

ఈనాడు స్పందన

నిడదవోలు: నిడదవోలు నెహ్రూనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఆరబెట్టిన ధాన్యాన్ని శనివారం తొలగించారు. ధాన్యం ఆరబెట్టడంతో ఆసుపత్రికి వెళ్లే రోగులకు ఎదురవుతున్న ఇబ్బందులపై శనివారం 'ఈనాడు'లో 'ఇలాగైతే లోపలికి వెళ్లేదెలా..?' శీర్షికన ప్రచురితమైన చిత్ర కథనానికి స్పందించి ధాన్యాన్ని తొలగించారు.

పదిలమైన ఫలితాలకు ప్రణాళిక

నూరు శాతం ఉత్తీర్ణతకు ప్రత్యేక తరగతులు

న్యూస్‌టుడే, గోపాలపురం, నల్లజర్ల

గతేడాది పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం ఆశించిన స్థాయిలో రాలేదు. ఈ విద్యా సంవత్సరంలోనైనా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండడంతోపాటు నమూనా ప్రశ్నపత్రాలతో సాధన చేయిస్తున్నారు. గణితం, ఆంగ్లం, సైన్సు పాఠ్యాంశాల్లో విద్యార్థులను సంసిద్ధం చేసేందుకు ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ తీసుకుంటున్నారు. మానసిక ప్రశాంతత చేకూర్చే యోగా, ధ్యానం వంటివి చేయిస్తున్నారు.

గోపాలపురం : ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

ఉపాధ్యాయులపై పెరిగిన బాధ్యత..

పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు సంబంధించి విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులపైనా బాధ్యత పెరిగింది. ప్రత్యేక తరగతులతోపాటు విద్యార్థులను ఎ, బి, సి, డి గ్రేడ్‌లుగా విభజించి, సి, డి గ్రేడ్లలో ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కొందరు విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని, అవసరమైన విద్యా సామగ్రి అందిస్తున్నారు.

డివిజన్‌లో ఇలా..

కొవ్వూరు డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాల్లోని 50 పరీక్ష కేంద్రాల్లో 9,300 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాల ఎంపిక, అక్కడ ఉన్న వసతులపై విద్యా శాఖాధికారులు పరిశీలన చేశారు. అవసరమైన చోట వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు.

మండలాల వారీ ఇలా..

పేరు	పరీక్ష కేంద్రాలు	విద్యార్థుల సంఖ్య
చాగల్లు	3	700
దేవరపల్లి	5	1057
గోపాలపురం	5	841
కొవ్వూరు	9	1444
నల్లజర్ల	6	1238
నిడదవోలు	9	1330
పెరవలి	5	898
తాళ్లపూడి	3	517
ఉండ్రాజవరం	5	1275

భాజపా శ్రేణుల సంబరాలు

గోపాలపురం: బిహార్ ఎన్నికల్లో భాజపా కూటమి విజయం సాధించడంతో మండలంలో భాజపా శ్రేణులు శనివారం సంబరాలు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చెరుకుమిల్లి, గోపాలపురంలో బాణసంచా కాల్చి, కేకు కోసి, మిఠాయిలు పంచారు. జుత్తిగ భీష్మారావు, కండిబోయిన వేణు, చాపర్ల శ్రీనివాస్, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మద్దిపాటి సంతాపం

దేవరపల్లి: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు జ్యేష్ఠ వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శనివారం పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆంద్రు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ దంపతులు

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ఉండ్రాజవరం: మండలంలోని వేలివెన్ను మొగ కూడలిలో వరసిద్ధి వినాయకస్వామి ఆలయ నిర్మాణానికి శశి విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, రాధారాణి దంపతులు ఆధ్వర్యంలో శనివారం శంకుస్థాపన చేశారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు

దేవరపల్లి: కార్తిక ఏకాదశిని పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవరపల్లి, పల్లంట్ల, దుద్దుకూరు యర్నగూడెంలోని శివాలయాలను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని స్వామి వారికి అభిషేకాలు చేశారు. యర్నగూడెంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు.

తాళ్లపూడి: మండలంలోని శైవక్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రక్కిలంక అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామిని పుష్పాలతో అలంకరించారు.

అలంకరణలో ప్రక్కిలంక విశ్వేశ్వరస్వామి

చెత్త తొలగక.. దుర్వాసన వీడక

గోపాలపురం బీసీ కాలనీ శివారు వీధిలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. పరిసరాల్లోని వారంతా ఇళ్లలోని చెత్త తీసుకొచ్చి ఇక్కడే వేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది అప్పుడప్పుడు వచ్చి తొలగిస్తున్నారు. అప్పటి వరకు దాన్నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి అనురాధ తెలిపారు.

- న్యూస్‌టుడే, గోపాలపురం

25 నుంచి షష్ఠి ఉత్సవాలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: బిక్కవోలు గోలింగేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 25 నుంచి డిసెంబరు 2 వరకు కుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలిపారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్ సంకల్పాన్ని నెరవేర్చాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : పరిశుభ్రత కోసం వేసే ముందడుగు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సంకల్పాన్ని సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యాచరణలో భాగంగా కొవ్వూరు పట్టణంలోని యానాది కాలనీలోని సామాజిక మరుగుదొడ్ల వద్ద శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే, ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యానాదికాలనీలో సామాజిక భవన నిర్మాణానికి కృషి చేస్తానని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కమిషనర్ స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. స్థానికులు మౌలిక సదుపాయాలు, తాగునీటి ఇబ్బందులు, కుక్కల బెడద తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పురపాలక, సచివాలయ సిబ్బందికి ఆదేశాలిచ్చారు. తెదేపా పట్టణాధ్యక్షుడు అర్జెల్లి రామకృష్ణ, కౌన్సిలర్ మర్రి రాము, పెనుమాక జయరాజు తదితరులు పాల్గొన్నారు. ◆ స్థానిక ఆర్టీసీ డిపో మేనేజరు నాయక్ ఆధ్వర్యంలో 30 మంది ఉద్యోగులు బస్టాండు పరిసరాలను శుభ్రం చేసి పిచ్చిమొక్కలను తొలగించారు. ఉద్యాన ప్రాంగణంలో మొక్కలు నాటి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు.

సచివాలయ కార్యదర్శులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

ఉండ్రాజవరం: మండలంలో గ్రామసభలు, మానవహారం, ప్రదర్శనలు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కె.ఆంజనేయశర్మ, ఏఈలు భవాని, ఏడుకొండలు, సమన్వయకర్త కె.ప్రకాశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతే లక్ష్యం

నల్లజర్ల: పరిసరాలను శుభ్రంగా ఉంచడమే స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యమని ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఎంఈవో సత్యనారాయణ, ఈవోపీఆర్డీ సింహాద్రిరావు, ప్రధానోపాధ్యాయిని కోమలిచిత్ర, పంచాయతీ కార్యదర్శి కిశోర్ పాల్గొన్నారు.

అలవాటుగా మారాలి

చాగల్లు: పరిశుభ్రత అలవాటుగా మారితేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని ఆర్డీవో రాణి సుస్మిత పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. శుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. డివిజన్ పరిధిలోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నార

చాగల్లులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో రాణి సుస్మిత

వజ్రోత్సవాల విజయవంతానికి సహకరించాలి

నిడదవోలు: నిడదవోలు పురపాలక సంఘం ఆవిర్భవించి 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న వజ్రోత్సవ వేడుకల విజయవంతానికి రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపార వర్గాలు, ప్రజలు సహకరించాలని ఛైర్మన్ భూపతి ఆదినారాయణ కోరారు. సంఘ కార్యాలయంలో శనివారం వజ్రోత్సవాల నిర్వహణపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. వజ్రోత్సవాల వేళ పట్టణాభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈమని గ్రీష్మకుమార్ కోరారు. గణపతికూడలి. గణేష్‌చౌక్ కూడలి, సంతమార్కెట్ వద్ద సులభ్ కాంప్లెక్సులు, బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కమిషనర్ తోట కృష్ణవేణి, వైస్‌ఛైర్మన్ షేక్ వజీరుద్దీన్, పట్టణ ప్రజల సంక్షేమ సంఘ అధ్యక్షుడు జువ్వల రాంబాబు పాల్గొన్నారు.

ప్రముఖులకు ఆహ్వాన పత్రాలు..

నిడదవోలు పురపాలక వజ్రోత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర తదితరులకు ఛైర్మన్ ఆదినారాయణ, తదితరులు ఆహ్వాన పత్రాలు అందించారు.

ఒక రోజు ముందు అఖిలపక్ష సమావేశం..

వజ్రోత్సవాల ప్రారంభానికి ఒక రోజు ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం సిగ్గుచేటని వైకాపా పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ కామిశెట్టి వెంకటసత్యనారాయణ విమర్శించారు. పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు మున్సిపల్ వైస్ ఛైర్మన్‌యలగడ బాలరాజు, నాయకులు షేక్ చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పురందేశ్వరికి ఆహ్వానపత్రం అందిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఆదినారాయణ, తదితరులు

ఇక్కడ.. జర భద్రం

ఉండ్రాజవరం మండలంలోని మోర్త-పెరవలి రహదారిలో తాడిపర్రు సమీపంలో కల్వర్టు రక్షణ గోడ కూలిపోయి గుంత దర్శనమిస్తోంది. లోడు వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ద్విచక్ర వాహనాలు తరచూ అదుపుతప్పి గుంతలో పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. స్థానికులు అక్కడ ఎండు కొమ్మలను సూచికగా ఏర్పాటు చేశారు. మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా పరిశీలించి మరమ్మతులు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

అధ్వానంగా శ్మశానవాటిక

పెరవలిలోని ఎస్సీ శ్మశానవాటిక పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా తయారైంది. దీనివల్ల అంత్యక్రియలకు అవస్థలు తప్పడం లేదు. కర్మకాండల నిర్వహణకు వీలులేకుండా ఉంది. శుభ్రం చేయించాలని కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించాలని అధికారులను కోరుతున్నారు. ఈ విషయాన్ని కార్యదర్శి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి పిచ్చి మొక్కల తొలగించి, శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, పెరవలి

పక్కన పెట్టేశారు

కొవ్వూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే బాలింతలు, తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చేందుకు వీలుగా నాలుగేళ్ల కింద అప్పటి జిల్లా ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షుడు వాసవి క్లబ్ తరపున సమకూర్చిన ఛాంబర్ ఇది. ఏడాదిపాటు చక్కగా ఉపయోగపడింది. కరోనా సమయంలో మెట్ల పక్కకు చేర్చారు. ఆ తర్వాత మళ్లీ బయటకు తీయలేదు. దీంతో బాలింతలు, చిన్నారులను తీసుకొచ్చిన తల్లులు పాలు ఇచ్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా ఛాంబర్‌ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. - న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

సంత రోజు అవస్థలే

నిడదవోలులో శనివారం సంత రోజున ట్రాఫిక్ ఇబ్బందులు ఎదువుతున్నాయి. ప్రస్తుతం ఆర్వోబీ నిర్మాణ పనులు జరుగుతుండడంతో వాహనాలు గణపతికూడలి, సంతమార్కెట్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రతి శనివారం సాయంత్రం సంతమార్కెట్ నుంచి గణపతికూడలి వరకు ట్రాఫిక్ నిలిచిపోతుండడంతో వాహనదారులతోపాటు, సంతకు వచ్చిన ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

రోడ్డుపైనే వాడుక నీరు

నిత్యం రద్దీగా ఉండే నిడదవోలు-నరసాపురం ర.భ.శాఖ రహదారిపైకి నిడదవోలు మండలం సమిశ్రగూడెం వద్ద గత కొన్ని నెలలుగా ఇళ్లలో వినియోగించిన నీరు చేరుతుంది. భారీ వాహనాల రాకపోకల సమయంలో ఆ నీరు అటుగా వెళుతున్న ద్విచక్ర వాహనదారులు, పాదచారులపై చిమ్ముతుండడంతో ఇబ్బందిపడుతున్నారు. ఆ ప్రాంతమంతా బురదగా మారుతోంది. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

మొక్క నాటుతున్న సర్పంచి జాన్ విక్టర్‌బాబు తదితరులు

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం

నల్లజర్ల: స్థానిక వైజ్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రకాశరావుపాలెంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవా శిబిరాన్ని సర్పంచి కొత్తూరి జాన్ విక్టర్‌బాబు శనివారం ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సామాజిక సేవలను కొనియాడారు. ఆవపాడు, ప్రకాశరావుపాలెం, నల్లజర్ల, తెలికిచెర్ల, సింగరాజుపాలెం వాసులను భాగస్వామ్యం చేసి మొక్కల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. తొలుత ప్రకాశరావుపాలెంలో మొక్కలు నాటారు. పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కళాశాల కార్యదర్శి ఆకుల త్రిమూర్తి, ప్రిన్సిపల్ అరవింద్‌కుమార్, మురళీధర్, ప్రసాద్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

28, 29 తేదీల్లో పీడీఎస్‌యూ రాష్ట్ర సభలు

వి.ఎల్.పురం, శ్యామలా సెంటర్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర మహాసభలు చందాసత్రం వద్ద పార్వతీపరమేశ్వర కల్యాణమండలంలో 28, 29వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కె.భానుప్రసాద్ తెలిపారు. మహాసభల గోడపత్రికలను శనివారం స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మాదకద్రవ్యాల జోలికెళితే కఠిన శిక్షలు

కొవ్వూరు పట్టణం : యువత మాదకద్రవ్యాల రవాణా, అమ్మకం, వాడకం వంటి కేసుల్లో పట్టుబడితే చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవని ఏఎస్పీ ఎన్‌బీఎం మురళీకృష్ణ అన్నారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలో సీజ్ చేసిన గంజాయి ధ్వంసం చేసే ప్రక్రియలో భాగంగా శనివారం పట్టణంలోని లిటరరీక్లబ్ ఆవరణలో స్టేషన్ల వారీగా తెచ్చిన గంజాయిని తూకం వేసి తిరిగి పంపించారు. 2022 నుంచి 34 కేసుల్లో 4,247 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పర్యావరణ శాఖ అనుమతుల మేరకు కమిటీ ఆధ్వర్యంలో ఆ గంజాయిని ధ్వంసం చేయాల్సి ఉందన్నారు. రాజమహేంద్రవరం నార్త్‌జోన్, కొవ్వూరు డీఎస్పీలు శ్రీకాంత్, జి.దేవకుమార్, పట్టణ, గ్రామీణ సీఐలు పి.విశ్వం, విజయ్‌బాబు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలి

న్యూస్‌టుడే బృందం : చెడు స్నేహాలు, దురలవాట్ల ప్రభావం విద్యార్థులపై పడకుండా వారిని పుస్తక పఠనం, ఇష్టమైన అంశాల్లో రాణించేలా ప్రోత్సహించాలని వక్తలు సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శనలు, పోటీలు నిర్వహించారు. ● కొవ్వూరు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. సినీ గేయ రచయిత మనాశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ గ్రంథాలయానికి వెళ్లడం, క్రీడల్లో రాణించడం వల్ల భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రంథాలయాధికారిణి కె.సుగుణకుమారి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ● తాళ్లపూడిశాఖా గ్రంథాలయంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన, పుస్తక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ● దేవరపల్లి, యర్నగూడెంలోని శాఖ గ్రంథాలయాల్లో విద్యార్థులకు చదరంగం, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీ నిర్వహించారు. ● నల్లజర్ల శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు సుశీల, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లజర్లలో పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

దేవరపల్లిలో చదరంగం ఆడుతూ..

కరెంటు బిల్లుల ట్రూడౌన్

యూనిట్‌కు 13 పైసలు తగ్గనున్న భారం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, నిడదవోలు

విద్యుత్తు బిల్లు రీడింగు తీయడానికి వస్తున్నారంటే భయం.. ఛార్జీల పేరిట ఎడాపెడా భారం మోపిన పరిస్థితిని అందరూ ఎదుర్కొన్నారు. ఇక నుంచి ఏడాదిపాటు ఆ బిల్లుల భారాన్ని కూటమి ప్రభుత్వం కాస్త మేర తగ్గిస్తోంది. ట్రూడౌన్ పేరిట యూనిట్‌పై 13 పైసలు చొప్పున తగ్గించి బిల్లులు చేతికందించనుంది.

గత ఏడాది వినియోగం ఆధారంగా..

గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు వచ్చిన బిల్లుల ఆధారంగా ఈ ఏడాది నవంబరు నుంచి వచ్చే ఏడాది అక్టోబరు వరకు యూనిట్‌కు 13 పైసలు తగ్గించే కార్యాచరణ ప్రారంభమైంది. కనిష్ఠంగా 150 యూనిట్లు చూసుకున్నా రూ.19.50 వరకు తగ్గనుంది.

వాస్తవ లెక్కల సమీక్ష..

విద్యుత్తు కొనుగోలు, సరఫరా ఖర్చు, పంపిణీ నష్టాలు, ఇతర వ్యయాలు కలిపి ఎఫ్ఈపీసీఏ కింద ట్రూఅప్ పేరిట ఇప్పటి వరకు ప్రతి యూనిట్‌కు అదనంగా 40 పైసల వరకు వసూలు చేశారు. గతేడాది జరిగిన కొనుగోళ్లు, వాస్తవ లెక్కలపై సమీక్షించిన ప్రభుత్వం అదనంగా వసూలు చేసిన మొత్తంలో కొంత వినియోగదారులకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. ఈనెల 15వ తేదీ నాటికి విద్యుత్తు మీటర్ల రీడింగు ప్రక్రియ పూర్తవుతుందని, అప్పటికి ట్రూడౌన్‌తో వినియోగదారులకు తగ్గిన బిల్లుల లెక్క వెల్లడవుతుందని సంబంధిత ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు.

మీటరు రీడింగ్ స్కాన్ చేస్తున్న సిబ్బంది

నిడదవోలు విద్యుత్తు డివిజన్‌లో

మొత్తం సర్వీసులు	: 3,22,370
గృహాలు	: 2,52,481
పరిశ్రమలు (కేటగిరి- 3)	: 2191
వ్యాపార సంస్థలు	: 29,714
వ్యవసాయ	: 31,829
ప్రభుత్వ కార్యాలయాలు స్థానిక సంస్థలు	: 6155

సిబ్బందికి సూచనలిస్తున్న అదనపు ఎస్పీ సుబ్బరాజు

బంగారుపాపమ్మ ఉత్సవాల్లో ప్రత్యేక నిఘా

తాళ్లపూడి, న్యూస్‌టుడే: అన్నదేవరపేటలో ఐదు రోజులపాటు జరిగే బంగారుపాపమ్మ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారిని పుష్పాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అదనపు ఎస్పీ ఎ.వి.సుబ్బరాజు ఉత్సవాలను పరిశీలించారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రోన్ కెమెరాలతో ఉత్సవాలను పర్యవేక్షించాలని కమిటీ సభ్యులు, ఎస్సై రామకృష్ణకు సూచించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా పటిష్ఠ బందోబస్తు చేపట్టాలన్నారు. ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు పరివర్తకం, చెరువు వద్ద రక్షణ ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు.

(c) eenadu

పోరాట బాట యువజన కాంగ్రెస్ ఉద్యమ శంఖం పూరించింది. బిహార్లో 'ఓటు చోరీ'కి పాల్పడి భాజపా విజయాన్ని సాధించిందని తప్పుబడుతూ- దేశ వ్యాప్తంగా ప్రజలకు ఈ వాస్తవాన్ని వివరిస్తామంటూ బెంగళూరు ఫ్రీడంపార్కులో శనివారం చేయి చేయి కలిపి ప్రతినబూనిన యువనేతలను చిత్రంలో చూడొచ్చు. (న్యూస్‌టుడే, బెంగళూరు)

చేయిచేయి కలిపి దేశ సమైక్యతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా 'ఏకతా పరుగు' కార్యక్రమానికి హుబ్బళ్లి నగరంలో శనివారం జెండా ఊపుతున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి (న్యూస్‌టుడే, హుబ్బళ్లి)

ఖజానా ఊడ్చేసే చీపురు యంత్రం!

బెంగళూరు (యశ్వంతపురం), న్యూస్‌టుడే : అది అత్యాధునిక యంత్రం కాదు.. దాని విలువ రూ.60 లక్షలకు మించదు. అలాంటి దాన్ని రూ.2 కోట్ల అద్దె చెల్లించేలా మనత వపాలించి పాలకులు బెంగళూరు వీధుల్లో చెత్త ఊడ్చేందుకు రంగప్రవేశం చేయిస్తున్నారు. రాజధాని వీధుల శుభ్రతకు పౌరకార్మికుల స్థానే.. యంత్రాలనే ఎక్కువగా ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 46 స్వీపింగ్ యంత్రాలకు రానున్న ఏడేళ్లలో రూ.613 కోట్లు అద్దెరూపంలో వ్యయం చేస్తారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రహదారులను శుభ్రం చేసే కార్యక్రమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఇలా మంచినీళ్ల ప్రాయంగా నిధులు వెచ్చించదలిచారు. ఒక్కో యంత్రానికి రూ.2 కోట్ల వరకు వెచ్చించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. నిజానికి యంత్ర ధర రూ.60 లక్షలే. ఇష్టానుసారం డబ్బు వెదజల్లుతున్నారనే ఆరోపణలు మిన్నంటాయి. ఎస్.ఎం.కృష్ణ ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో రహదారుల శుభ్రత అవసరాలకు రూ.40 లక్షల చొప్పున వెచ్చించి ఆరు యంత్రాలను కొనుగోలు చేశారు. అనంతరం భాజపా అధికారంలోకి వచ్చాక మరో రెండు కొనుగోలు చేశారు. అవి ఇప్పుడు ఏమయ్యాయో తెలియదు. తాజా నిర్ణయంతో డబ్బు కుమ్మరించి బాడుగ యంత్రాలను వీధుల్లో మెరిపించబోతున్నారు.

నిఘా నేత్రం

రహదారులను శుభ్రం చేసే అత్యంత ఖరీదైన యంత్రాల్లో ఇదీ ఒకటి..

విజయేంద్రకు సత్కార దండ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా అధికారాన్ని చేపట్టి రెండేళ్లయిన నేపథ్యంలో బీవై విజయేంద్రను పార్టీ ప్రధాన కార్యాలయం 'జగన్నాథ భవన్'లో శనివారం సాయంత్రం కీలక నేత[illegible]లంతా సత్కరించారు. మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై, విపక్ష నేత అశోక్, మాజీ మంత్రులు శ్రీరాములు, గోవింద కారజోళ, పార్టీ నాయకులు ఎస్ఎస్ పాటిల్, దొడ్డనగౌడ హెచ్.పాటిల్ తదితరులు ఆయనను సత్కరించి, అభినందించారు. మైసూరులో ముడా అక్రమాలు, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం, ధరల పెంపు, చెరకు రైతులకు మద్దతుగా పోరాటాలతో పాటు, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు తనకు సహకారం ఇచ్చిన నేతలు, కార్యకర్తలకు విజయేంద్ర ఇదే సందర్భంలో కృతజ్ఞతలు తెలిపారు.

విజయేంద్రకు స్మరణిక అందిస్తున్న శ్రీరాములు

బిహార్లో ఓటమి.. రామయ్యకు బలిమి!

- హస్తినలో కర్ణాటకం
- జోరందుకున్న రాజకీయం

ఈనాడు, బెంగళూరు : బిహార్ ఎన్నికల ఫలితాలు వెల్లడైన మరు క్షణమే కన్నడ రాజకీయాలు జోరందుకున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఇదే వేళ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, పలువురు సీనియర్ మంత్రులంతా దిల్లీకి పరుగులెత్తారు. వీరంతా అక్కడ లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీని భేటీ అయినట్లు పార్టీ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు తమ ఆత్మీయ నేతలతో వేర్వేరుగా దిల్లీకి వెళ్లటం, అగ్రనేతలను వేర్వేరుగా కలవడం మరో కీలకాంశం. ఈ రాజకీయ చర్చల అనంతరం పార్టీ సీనియర్ నేత కపిల్‌సిబాల్ రచించిన 'దిల్ సే' 100వ ఎపిసోడ్ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి నేతలంతా హాజరయ్యారు.

అంతా నాటకీయమే..

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉదయమే దిల్లీకి వెళ్లి రాహుల్‌గాంధీ నివాసానికి చేరుకున్నారు. మధ్యాహ్నం ఆయనతో 20 నిమిషాల పాటు వివిధాంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ చర్చల సారాంశం అధికారికంగా వెల్లడి కాకున్నా త్వరలో మంత్రివర్గ విస్తరణ కోసం అనుమతి ఇవ్వాలని సిద్ధు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో చర్చించి ఓ నిర్ణయం తీసుకోవాలని రాహుల్‌గాంధీ సూచించినట్లు తెలిసింది. ఇందుకోసం సోమవారం మరోమారు ముఖ్యమంత్రికి దిల్లీకి పయనమవుతారని తెలిసింది. మరోవైపు మధ్యాహ్నం ఒంటి గంటకు బెంగళూరు నుంచి దిల్లీకి బయలుదేరిన ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్.. రాహుల్‌గాంధీతో సమావేశమయ్యేందుకు ప్రయత్నించినా సమయం కుదరలేదు. నేరుగా ఆయన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు.

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఖర్గే, సిద్ధరామయ్య, డీకే, అశోక్ గెహ్లోత్ తదితరులు

సిద్ధు దూకుడు

బిహార్ ఎన్నికల ఫలితాల తర్వాత సిద్ధరామయ్య దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఆయన శనివారం ఉదయమే దిల్లీకి వెళ్లి- అప్పటికే విదేశాల నుంచి తిరిగి వచ్చిన రాహుల్‌తో మంత్రివర్గ విస్తరణ కోసం ప్రతిపాదన చేయటం ఆయన రాజకీయ వ్యూహానికి అద్దం పడుతోంది. మంత్రివర్గ విస్తరణ చేపడితే తన నాయకత్వానికి కనుచూపు మేరలో ఢోకా లేదన్నది సిద్ధు అంచనా. బిహార్ ఫలితంతో దిగాలు పడిన పార్టీ అధిష్ఠానం.. రాష్ట్ర నాయకత్వాన్ని అంత సులువుగా మార్చదన్న ధీమా సిద్ధులో కనిపించింది. ఇదే అదునుగా మంత్రివర్గ విస్తరణపై ఒత్తిడి తెచ్చేందుకు తన మద్దతుదారులైన సీనియర్ మంత్రులు కేజే జార్జ్, జమీర్ అహ్మద్ తదితరులతో దిల్లీ బాటపట్టారు. ఓబీసీ ఓట్లు దక్కుతాయన్న విశ్వాసంతో ఉండి కూడా బిహార్‌లో ఓడిన కాంగ్రెస్‌కు ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం ఆధారంగా మారింది. ఈ సమయంలో అహింద నాయకులైన సిద్ధును తప్పించే సాహసం చేయదన్న విశ్లేషణలు ఊపందుకున్నాయి.

నాకేమీ తెలియదు..

దిల్లీ పర్యటన ఉద్దేశాలు, చర్చల వివరాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారికంగా వెల్లడించలేదు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందిస్తూ ఆదివారం రాహుల్‌గాంధీ అవకాశం ఇస్తే భేటీ అవుతానన్నారు. ఇదే సందర్భంగా మంత్రివర్గ విస్తరణపై వస్తున్న కథనాల వ్యవహారం నాకేమీ తెలియదన్నారు. ఇదే విషయాన్ని వెళ్లి.. ముఖ్యమంత్రితో అడగాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎప్పుడు, ఎవరితోనైనా చర్చలు జరపవచ్చన్నారు. ఆయనకు ఆ అధికారం ఉందన్నారు. ఏదో వేరే పార్టీ వాళ్లను అడిగినట్లు అడగొద్దని డీకే అన్నారు. ఎప్పుడు ఏం చేయాలో బయటపెట్టాల్సిన అవసరం లేదన్నారు.

తరగని తీవి: హస్తినలో సిద్దు ముందడుగు

రాజకీయ చర్చల్లేవ్

రాహుల్‌గాంధీతో సిద్ధరామయ్య

ఈనాడు, బెంగళూరు : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో రాజకీయ చర్చలేవీ జరపలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. దిల్లీలో కపిల్ సిబల్ పుస్తకావిష్కరణ కార్యక్రమం తర్వాత సిద్ధు విలేకరులతో మాట్లాడుతూ కేవలం బిహార్ ఎన్నికల ఫలితాలపైనే రాహుల్‌తో మాట్లాడానని వివరించారు. మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన విషయం ప్రస్తావించలేదన్నారు. మరోసారి రాహుల్‌గాంధీతో మాట్లాడేందుకు దిల్లీకి వస్తారా అని ప్రశ్నించగా తానింకా ఈ విషయంపై నిర్ణయించుకోలేదన్నారు. రాష్ట్రానికి సంబంధించిన మేకెదాటు, మహదాయి ప్రాజెక్టులకు అనుమతి కోసం సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశం కానున్నట్లు తెలిపారు. ఈ సమయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర జాతీయ నేతలతో చర్చించే అంశం [illegible] లేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హరియాణా పీసీసీ అధ్యక్షుడు రావ్ నరేంద్ర సింగ్, ఆ రాష్ట్ర ఇన్‌ఛార్జి బీకే హరిప్రసాద్‌తో కలిసి సిద్ధు రాహుల్‌తో మాట్లాడారు. బిహార్ ఎన్నికల ఫలితాలెలాగున్నా ఎన్‌డీఏపై పోరు కొనసాగించేందుకు సిద్ధమని ఈ సందర్భంగా ప్రకటించారు. సిద్ధు చెప్పిన ప్రకారం.. రాజకీయ చర్చలేవీ లేకున్నా- మంత్రివర్గంలో చేరేందుకు ఆసక్తి చూపుతున్న సీనియర్ ఎమ్మెల్యేల దండు శనివారం దిల్లీలోని కర్ణాటక భవన్‌లో సందడి చేసింది.

గెలుపుబాట : బళ్లారి నగరపాలికె ఎన్నికలు శనివారం నిర్వహించగా.. మేయర్‌గా గాదెప్ప, ఉపమేయర్‌గా బి.ముబీనా ఎన్నికై.. చూపుతున్న విజయ సంకేతం...

-న్యూస్‌టుడే, బళ్లారి

దాడిలో గాయపడిన ఉద్యోగిని కన్నుమూత

యాదగిరి, న్యూస్‌టుడే : యాదగిరి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో ద్వితీయ శ్రేణి సహాయకురాలిగా పని చేస్తూ దుండగుల దాడికి గురైన అంజలి కంబానూర్ (38) అనే ఉద్యోగిని చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో శనివారం మరణించారు. నవంబరు 12న విధులకు హాజరయ్యేందుకు వెళుతున్న ఆమెను అడ్డగించిన దుండుగులు కత్తులతో దాడి చేసి పరారయ్యారు. కలబురగి జిల్లా శహాబాద్‌కు చెందిన ఆమె భర్త కంబానూర్‌ను దుండగులు రెండు నెలల కిందట హత్య చేయడం ప్రస్తావనార్హం. కారుణ్య పద్ధతిలో కంబానూర్ ఉద్యోగాన్ని అంజలికి ఇచ్చారు. గతంలో ఆమె శహాబాద్ నగరసభకు అధ్యక్షురాలిగానూ సేవలు అందించారు. హత్య కేసుకు సంబంధించి యల్లప్ప, కాశీనాథ, దత్తాత్రేయ, జగదీశ్ అనే నిందితులను అరెస్టు చేశారు.

ఉడుపి బాటలో ప్రమాదం.. ముగ్గురి విషాదాంతం

మంగళూరు, న్యూస్‌టుడే : ఉడుపి శ్రీకృష్ణుడిని దర్శించుకునేందుకు వెళుతున్న సమయంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో బెంగళూరులోని పీణ్యకు చెందిన ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రమ్య (23), రవి (64), నంజమ్మ (75)లు కనుమూయగా.. గాయపడిన కీర్తి, సుశీల, బిందు, ప్రశాంత్‌లను చికిత్స కోసం మంగళూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సిరోడు, అడ్డహొళె జాతీయ రహదారి వద్ద అవైజ్ఞానికంగా నిర్మించిన కూడలితోనే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపించారు.

ట్యాంకర్ ఢీకొని మరో ముగ్గురు..

మంగళూరు, న్యూస్‌టుడే : పణంబూరు సిగ్నల్ వద్ద శనివారం మధ్యాహ్నం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించారు. సిగ్నల్ వద్ద ట్యాంకర్, కారు, ఆటో నిలిచి ఉన్నాయి. వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో ట్యాంకర్ వాటిని ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.

భూదేవి ఒడిలోకి వృక్షమాత

తిమ్మక్క భౌతికకాయం వద్ద పరమేశ్వర్, ఖండ్రే, మునిరత్న, నరేంద్ర స్వామి తదితరులు

బెంగళూరు (రాజజీనగర), న్యూస్‌టుడే : వృక్షమాత, పద్మశ్రీ సాలుమరద తిమ్మక్క (114) భౌతికకాయాన్ని జ్ఞానభారతి కళాగ్రామం ఆవరణలో శనివారం ఖననం చేశారు. ప్రభుత్వ గౌరవ మర్యాదలు, లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ జయనగరలోని ఆసుపత్రిలో కన్నుమూసిన ఆమె భౌతికకాయాన్ని శనివారం మధ్యాహ్నం వరకు రవీంద్ర కళాక్షేత్రలో ఉంచారు. హోం మంత్రి పరమేశ్వర్, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే, వివిధ పార్టీల నాయకులు నరేంద్ర స్వామి, అశోక్, శోభా కరంద్లాజె, మునిరత్న తదితరులు నివాళి అర్పించారు. ఆమెపై కప్పిన జాతీయ పతాకాన్ని తిమ్మక్క దత్తపుత్రుడు ఉమేశ్‌కు హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ అందజేశారు. పర్యావరణ ప్రేమికులు, తిమ్మక్క అభిమానులు, కుదూరు, హులికల్ గ్రామాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

జ్ఞానభారతి కళాగ్రామంలో అధికారిక లాంఛనాలతో వృక్షమాతకు తుది వీడ్కోలు నేపథ్యంలో పోలీస్ నివాళి

వేదికపై చిత్రపటానికి పుష్పార్చన చేస్తున్న కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె, విపక్ష నేత అశోక్

- తిమ్మక్క పేరిట ఇకపై ప్రతి ఏటా పురస్కారాలను ఇస్తామని పర్యావరణశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే వెల్లడించారు. ఆమె 114 ఏళ్లు జీవించిన నేపథ్యంలో రాష్ట్రంలోని 114 చోట్ల మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తామని చెప్పారు. బెళగావిలో కృష్ణ జింకలు మరణించిన ఘటనలో దర్యాప్తునకు ఆదేశించానని తెలిపారు.

కల్తీ నెయ్యి ఆటకట్టు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : కర్ణాటక ప్రత్యేకతల 'నందిని బ్రాండ్' పేరిట నాసిరకం నేతిని తీసుకువస్తున్న నలుగురిని బెంగళూరు కేంద్ర నేర నియంత్రణ దళం (సీసీబీ) పోలీస్ అధికారులు శనివారం అరెస్టు చేశారని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. నిందితులను మహేంద్ర, దీపక్, మునిరాజు, అభి అరసుగా గుర్తించారు. వీరి నుంచి రూ.1.26 కోట్ల విలువైన 8,136 లీటర్ల నెయ్యి, నాలుగు వాహనాలు, నెయ్యి తయారీకి వినియోగిస్తున్న యంత్రాలు, కొబ్బరి నూనె, పామాయిల్ డబ్బాలను జప్తు చేసుకున్నామని ప్రకటించారు. పేదలు, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలోని చిన్న దుకాణాలకు వీరు నెయ్యి స్యాచెట్లు, డబ్బాలను సరఫరా చేసేవారని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని వివరించారు. కర్ణాటక పాల సమాఖ్యలోని జాగృత దళం అధికారులతో కలిసి సరిహద్దుల్లో- తమిళనాడు పరిధిలో పోలీసులు కార్యాచరణ నిర్వహించారని వెల్లడించారు.

జలపాతం ఒడ్డున.. ప్రాణాలు తీసిన సెల్ఫీ

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : కామేనహళ్లి జలపాతం వద్ద సెల్ఫీ తీసుకుంటూ వరుణ్ దేశాయి (19) అనే విద్యార్థి నీటిలో పడి మరణించాడు. బెళగావికి చెందిన బాధితుడు చిక్కమగళూరులోని ఒక ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సెమిస్టరు విద్యార్థి. ఐదుగురు స్నేహితులు మూడు బైకుల్లో మల్లేనహళ్లి సమీపంలోని కామేనహళ్లి జలపాతం వద్దకు శుక్రవారం సాయంత్రం వెళ్లారు. జాగ్రత్తలు తీసుకోకుండా, కొండ చివరకు వచ్చి స్వీయ చిత్రం తీసుకుంటూ వరుణ్ కిందకు పడిపోయాడు. అతని మృతదేహాన్ని శనివారం ఉదయం నీటి నుంచి వెలికి తీశారు. చిక్కమగళూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రయ్యి..మంటూ : బెంగళూరు వలయ వర్తుల 'నైస్' మార్గానికి అనుబంధంగా నిర్మించిన మరో వంతెనను శనివారం ప్రారంభించారు. ట్రాఫిక్ ఇక్కట్లు నివారించడానికి ఈ వంతెన నిర్మించగా.. శనివారం నుంచి దానిపై రాకపోకలకు అనుమతించారు. (న్యూస్‌టుడే, బెంగళూరు)

అగ్రహార వ్యవహారంలో 'ధన్వీర్' విచారణ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : పరప్పన అగ్రహార కారాగారంలో ఖైదీలకు రాజాతిథ్యం కల్పించిన వీడియోలను వైరల్ చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న నటుడు ధన్వీర్‌ను ప్రత్యేక దర్యాప్తు దళం అధికారులు శనివారం విచారించారు. హత్య కేసులో కారాగారంలో విచారణ ఖైదీగా ఉన్న దర్శన్‌కు ధన్వీర్ ఆప్తుడు. అతని చరవాణిని జప్తు చేసుకుని పరిశీలించగా అందులో ఎటువంటి వీడియోలు లేవు. చరవాణి నుంచి తొలగించిన వీడియోలను గుర్తించేందుకు ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపించారు. మరోసారి తాము పిలిచినప్పుడు విచారణకు హాజరు కావాలని సూచించి అతన్ని వెనక్కు పంపించారు.

మసకబారిన పుడమి గడప

ఏనుగులకు దారిస్తూ.. అటు ఇటు ఆగిన జనం, వాహనాలు

అమ్మో.. గడపలోనే దడ పుట్టించే చిరుత!

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : దేశంలో అతి పెద్ద పర్యావరణ, వన్యప్రాణుల ఛాయాచిత్ర ప్రదర్శన 'నేచర్ ఇన్ ఫోకస్' పేరిట బెంగళూరు జయమహల్ ప్యాలెస్‌లో శనివారం ప్రారంభమైంది. ఆదివారం రాత్రి వరకు ప్రదర్శన కొనసాగనుంది. 'మసకబారుతున్న సరిహద్దులు' పేరిట ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాల ప్రదర్శనలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలను ప్రదర్శించారు. ప్రదర్శనలో భాగంగా వైల్డ్ తమిళనాడు, కావేరి- ఎ రివర్ ఆఫ్ లైఫ్ డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యం, అడవుల విస్తీర్ణం తగ్గిపోవడంతో ఎదురవుతున్న సమస్యలపై ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ, పర్యావరణవేత్తలు డాక్టర్ మేవా సింగ్, సుధీర్ శివరామ్, అతిరా పెరించెరి, డాక్టర్ విద్యా ఆత్రేయ, ధృతిమాన్ ముఖర్జీ, రోములస్ విటేకర్, జానకి లెనిన్ తదితరులు ప్రసంగిస్తారని నేచర్‌ఇన్ ఫోకస్ వ్యవస్థాపకుడు రోహిత్ వర్మ తెలిపారు.

కలుషిత నీటిలో నిలబడే.. పూజ చేసుకుంటున్న భక్తురాలు

పల్లెల్లో పులుల దడ

మైసూరు, న్యూస్‌టుడే : అడవి నుంచి 26 పులులు చామరాజనగర, మైసూరు జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు వచ్చాయని డీసీఎఫ్ పరమేశ్ తెలిపారు. వాటిలో ఇప్పటి వరకు ఐదు పులులను బంధించామన్నారు. మిగిలిన వాటిని బంధించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. హెచ్‌డీ కోటె, సరగూరు, నంజనగూడు, హుణసూరు పరిసరాల్లో ప్రజల్లో ఆందోళన మొదలైంది. చుట్టుపక్కల గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. పులుల జాడను గుర్తిస్తే తక్షణమే అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

సందడే సందడి

బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం జీకేవీకే ప్రాంగణంలో నిర్వహిస్తున్న కృషిమేళా వేదిక శనివారం కళకళలాడింది. ప్రభుత్వ సెలవు నేపథ్యంలో ప్రాంగణమంతా రైతులు, విద్యార్థులతో నిండిపోయింది. వివిధ వ్యవసాయ ప్రదర్శనాంశాల వద్ద జన సందడి ఇక్కడ చూడొచ్చు. (న్యూస్‌టుడే, యలహంక)

(c) eenadu

బళ్లారి మేయర్ పీఠంపై గాదెప్ప

ఉప మేయర్‌గా ముబీనా

మేయర్, ఉపమేయర్, నాయకులకు అభినందన మాల

మేయర్‌కు మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యేలు భరత్‌రెడ్డి, నాగేంద్ర తదితరులు

మేయర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పూజారి గాదెప్ప

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 24వ మేయర్‌గా పూజారి గాదెప్ప, ఉపమేయర్‌గా బి.ముబీనాలు ఎన్నికైనట్లు కలబురిగి ప్రాదేశిక కమిషనర్ జెహెరా నసీమ్ తెలిపారు. మేయర్ జనరల్, ఉపమేయర్ జనరల్ మహిళకు రిజర్వేషన్ కేటాయించారు. మేయర్ స్థానానికి పలువురు పోటీపడినా చివరికి కాంగ్రెస్ పార్టీ నుంచి 23వ వార్డు కార్పొరేటర్ పూజారి గాదెప్ప, 3వ వార్డు కార్పొరేటర్ ముండ్లూరు ప్రభంజన్‌కుమార్, 30వ కార్పొరేటర్ ఎన్.ఎం.డి ఆసిఫ్‌బాషాలు శనివారం ఉదయం నామినేషన్ పత్రాలను సహాయ ఎన్నికల అధికారి, ఏడీసీ మహమ్మద్ ఝుబేరకు నగర పాలికె శ్రీకృష్ణదేవరాయ సభాభవనంలో సమర్పించారు. పార్టీ పరిశీలన బృందం సభ్యులు ఆర్.వి.వెంకటేశులు, సూరజ్ హెగ్డే, రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్, ఎమ్మెల్యేలు బి.నాగేంద్ర, నారా భరత్‌రెడ్డి, బుడా అధ్యక్షుడు జె.ఎస్.ఆంజనేయులు చర్చలు జరిపి మేయర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన ముండ్లూరు ప్రభంజన్‌కుమార్, ఎన్.ఎం.డి. ఆసిఫ్‌బాష నుంచి నామినేషన్ పత్రాలు ఉపసంహరించుకున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు శ్రీకృష్ణదేవరాయ సభాభవనంలో ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. ఉపమేయర్‌కు 28వ వార్డు కార్పొరేటర్ బి.ముబీనా, 17వ వార్డు కార్పొరేటర్ కవిత హొన్నప్పలు నామినేషన్ దాఖలు చేయగా, వారిలో కవిత హొన్నత నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు.

ఎన్నిక జరిగింది ఇలా

పార్టీ అధిష్ఠానం ఆదేశాలతో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థిగా పూజారి గాదెప్ప, భాజపా నుంచి మేయర్ అభ్యర్థిగా కోనంకి తిలక్‌కుమార్‌లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉపమేయర్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బి.ముబీనా, భాజపా నుంచి కల్పనలు నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం 44 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో కాంగ్రెస్-26 మంది, ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు మొత్తం కాంగ్రెస్ ఓటర్లు 30 మంది, భాజపా నుంచి 13 మంది కార్పొరేటర్లు, ఎమ్మెల్సీ మొత్తం 14 మంది ఓటర్లు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పూజారి గాదెప్పకు 28, ఉపమేయర్ బి.ముబీనాకు 28 ఓట్లు చొప్పున పడ్డాయి. భాజపా అభ్యర్థి కోనంకి తిలక్‌కుమార్‌కు 13, ఉప మేయర్ అభ్యర్థి కల్పనకు 13 ఓట్లు పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్‌గా పూజారి గాదెప్ప, ఉపమేయర్ బి.ముబీనాలు గెలుపొందినట్లు ప్రకటించారు. లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, భాజపా ఎమ్మెల్సీ ఏచరెడ్డి సతీష్ ఎన్నికకు దూరంగా ఉండిపోయారు.

తటస్థంగా..ప్రభంజన్‌కుమార్

మేయర్ స్థానానికి చివరి వరకు ప్రయత్నించినా ముండ్లూరు ప్రభంజన్‌కుమార్ ఎన్నికలో పాల్గొన్నా కాంగ్రెస్, భాజపాలకు ఓటు వేయకుండా తటస్థంగా ఉండిపోయారు. పార్టీలో నిజమైన కార్యకర్తగా పనిచేస్తున్నాను. గతంలో మేయర్ అవకాశం కల్పిస్తామని పార్టీ నేతలు నాకు భరోసా ఇచ్చారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మేయర్ స్థానానికి నామినేషన్ వేశాను. చివరి క్షణంలో ఒత్తిడి తీసుకుని వచ్చి నామినేషన్ ఉపసంహరించుకునే విధంగా చేశారు. దాంతో ఏ పార్టీకి ఓటు వేయకుండా తటస్థంగా ఉండిపోయినట్లు తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్నికులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 16న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ప్రాథమిక చికిత్సపై అవగాహన ప్రధానం

మాట్లాడుతున్న అధికారి సుభాష్ షిండే, చిత్రంలో ప్రధానాచార్యులు, అధికారులు, అధ్యాపకులు

బళ్లారి, న్యూస్‌టుడే: రోజువారీ జీవితంలో ఆరోగ్య సమస్యలు వస్తాయి. అత్యవసర చికిత్స అందజేయడంపై అందరికీ అవగాహన కల్పించాలని కేంద్ర విపత్తు నిర్వహణ అథారిటీ అధికారి సుభాష్ షిండే అన్నారు. బళ్లారి ప్రభుత్వ బాలికల పదవీ పూర్వ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం నిర్వహించిన ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గుండెపోటు, ఇతర ఆరోగ్య సమస్యలతో ఆపదలో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలో విద్యార్థులకు వివరించి మెలకువలను నేర్పించారు. ఇటీవల వయోపరిమితితో సంబంధం లేకుండా గుండెపోట్లు సంభవిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ హృదయ శ్వాసకోశ పురుజ్జీవనం (సీపీఆర్) గురించి తెలుసుకోవాలన్నారు. ప్రథమ చికిత్స అంశాలను ప్రదర్శించారు. కళాశాల ప్రధానాచార్యులు సులేఖ, జిల్లా ప్రకృతి విపత్తు వైపరీత్యాల నివారణ అధికారి పరమేశ్వర, అధ్యాపకులు మంజునాథరెడ్డి, శ్రీనివాసమూర్తి, శాంతమూర్తి, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

FINANCIAL SERVICES

All type of funds: Manager (any prop, with/ without income) Projects, subsidy, takeover, startuo, Cheq fin for Busi/High Salary. Low int. Ct. 9019388175.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

JOBS

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

కర్ణాటక కొప్పళ జిల్లాలో ఉన్న కోళ్ళ ఫారంలో పని చేయుటకు సూపర్‌వైజర్ మరియు ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఫోన్: 7829928044

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఆధునిక సేద్యానికి చక్కని దారులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగర ప్రజలతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల రైతులను విపరీతంగా ఆకట్టుకుంటున్న బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయ నేతృత్వ 'కృషి మేళా-2025' విశేషంగా ఆకట్టుకుంటోంది. జీకేవీకే ప్రాంగణంలో కొనసాగుతున్న ఈ ప్రదర్శనకు ఆదివారంతో ముగింపు పలుకుతారు. ఈ రెండు రోజుల్లో 19 లక్షల మంది ప్రదర్శనాంశాలను తిలకించారని అధికారులు వివరించారు. శనివారం సెలవు కావడంతో ఐటీ, బీటీ ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు జీకేవీకే ప్రాంగణానికి ఉదయమే పెద్ద సంఖ్యలో కదలివచ్చారు. ఎటుచూసినా సందడి నెలకొంది. ఇష్టమైన పూల మొక్కలు, వాటి విత్తనాలు, సేంద్రియ ఎరువుల తయారీ, ఆధునిక యంత్రాలు, చిరుధాన్యాలు, బేకరీ పదార్థాలు, ఆకట్టుకునే కుందేళ్లు, కోళ్లు, అలంకార చేపలను కొనుగోలు చేశారు. మిద్దె మీద మొక్కలు పెంచడానికి వీలుగా అబివృద్ధి చేసిన విత్తనాల కోసం ఎక్కువ మంది ఆరాతీశారు. పురుగులు, కీటకాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను తిలకించేందుకు ప్రజలు పోటీపడ్డారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రయోగాత్మకంగా చేపట్టిన వివిధ పంటల సాగు వివరాలు తెలుసుకున్నారు. కొత్త విధానాలు ఎంచుకుని ఉత్పత్తులు పెంచుకోవడానికి రైతులు అనేకానేక వివరాలను ప్రత్యేకంగా ఆరాతీశారు. ప్రదర్శన ఆఖరి రోజు- ఆదివారం అనూహ్యంగా రద్దీ నెలకొంటుందని అంచనా వేస్తున్నారు.

ఆధునిక సాంకేతికతతో సేంద్రియ బెల్లం తయార్!

కృషిమేళాకు పోటెత్తిన రైతులు, సామాన్యులు

సేద్యానికి ఆధునిక యంత్రాలు సిద్ధం

పోలీసులు స్నేహితులుగా మెలగాలి

ఇంటి ముందు స్టిక్కర్ అతికించి జనస్నేహి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ, సిబ్బంది

బళ్లారి, న్యూస్‌టుడే: కురుగోడు పోలీసుస్టేషన్ పరిధిలోని 23వ వార్డులో ఇంటింటికి జనస్నేహి కార్యక్రమాన్ని జిల్లా పోలీసు అధికారి డాక్టర్ శోభారాణి ప్రారంభించి ఇంటి ముందు పోలీసుస్టేషన్, సంబంధిత పోలీసు కానిస్టేబుల్, సి.ఐ, ఎస్.ఐ, కంట్రోల్ రూం నంబర్లు ఉండే స్టిక్కర్ అతికించారు. పోలీసులకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి వారి వివరాలు సేకరించి ఇంటి ముందు స్టిక్కర్ అతికించాలన్నారు. ఇంటికి తాళం వేసుకుని వేళ్లే సందర్భంలో సమీపంలోని ఇళ్ల వారితో పాటు సంబంధిత పోలీసుస్టేషన్, మీకు కేటాయించిన పోలీస్ కానిస్టేబుల్‌కు కూడా సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ విధంగా చేయడం వల్ల నేరాలు, చోరీలను తగ్గించవచ్చు. ప్రతి ఒక్కరూ పోలీసులతో సహకరించాలన్నారు. సి.ఐ విశ్వనాథ కె.హిరేగౌడర్ తదితరులు ఎస్పీ వెంట ఉన్నారు.

ట్యాక్సీ డ్రైవరుపై దాడి

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : మైసూరు ప్యాలెస్ సమీపం నుంచి హెణ్ణూరు వరకు ప్రయాణికుడిని తీసుకు వచ్చిన ప్రదీప్ అనే క్యాబ్ డ్రైవరు కత్తి పోట్లకు గురయ్యాడు. బాధితుడు చింతామణికి చెందిన వ్యక్తి. ముందుగా మాట్లాడుకున్న రూ.3500 బాడుగ ఇవ్వాలని కోరగా, నిందితుడు తన వద్ద ఉన్న కత్తితో కడుపు, కళ్లు, చేతులపై పొడిచి పరారయ్యాడు. వెళుతూ కారు కూడా తీసుకువెళ్లాడు. రక్తం మడుగులో పడి ఉన్న బాధితుడ్ని చికిత్స కోసం స్థానికులు ఆసుపత్రిలో చేర్పించారు. నిందితుడు ఆ కారును విక్టోరియా ఆసుపత్రి వద్ద వదిలి పరారయ్యాడు. ప్రదీప్ ఫిర్యాదుతో హెణ్ణూరు ఠాణా పోలీసులు నిందితుని కోసం గాలింపు చేపట్టారు.

భూవ్యాపారి అశ్లీల వ్యవహారం

ప్రముఖ నటి ఫిర్యాదు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : పలు కన్నడ సినిమాల్లో నటించిన ఒక కథానాయకిని వేధించిన ఆరోపణలపై ఏవీఆర్ గ్రూపు వ్యవస్థాపకుడు అరవింద్‌రెడ్డిని నగర పోలీసులు శనివారం అరెస్టు చేశారు. మహారాజ బళ్లారి టస్కర్స్ క్రికెట్ జట్టుకు ఆయన నేతృత్వం వహిస్తున్నాడు. శ్రీలంక నుంచి బెంగళూరుకు చేరుకున్న అతణ్ని అరెస్టు చేశామని పోలీసులు ధ్రువీకరించారు. కన్నడలో 9 చిత్రాల్లో కథానాయికగా నటించిన నటికి- అరవింద్‌కు 2021 నుంచి పరిచయం ఉంది. శ్రీలంకలో లార్డ్స్ క్రికెట్ కప్ వేడుకలను ప్రారంభించేందుకు ఆమెను తనతో తీసుకువెళ్లాడు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య బాంధవ్యం పెరిగింది. అదే ఏడాది చివరి నుంచి నటికి దూరంగా ఉంటూ వచ్చాడు. కొద్ది రోజులుగా ఆమెకు ఫోన్ చేసి బెదిరిస్తున్నాడనేది తాజా ఆరోపణ. 'వివాహం చేసుకుంటానని 2024లో చెప్పాడు. అతనితో వివాహం ఇష్టం లేని నటి నిద్రమాత్రలను ఎక్కువ మోతాదులో తీసుకుని బలవన్మరణానికి ప్రయత్నించింది. ఆ సమయంలో అరవింద్ ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స ఇప్పించాడు. మళ్లీ ఆమెను వేధించడం తీవ్రం చేశాడు' ఈ ఫిర్యాదు నేపథ్యంలోనే అరెస్టు చేసి, విచారణను కొనసాగిస్తున్నారు.

ఓటు చోరీకి అడ్డుకట్ట ఎన్నడు?

ఎన్నికల సంఘాన్ని నిలదీసిన కాంగ్రెస్

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా భాజపా ఓట్ల చోరీకి పాల్పడుతోందని కార్మిక శాఖ మంత్రి సంతోశ్‌లాడ్ ఆరోపించారు. స్వతంత్రంగా వ్యవహరించవలసిన ఎన్నికల కమిషన్‌ను తన గుప్పిట బంధించి, అక్రమ మార్గంలో అధికారాన్ని దక్కించుకుంటోందని దుయ్యబట్టారు. బిహారు ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువ కాంగ్రెస్ సమితి ప్రతినిధులు స్వాతంత్ర్య ఉద్యానవనంలో శనివారం ధర్నాకు దిగారు. ఎన్నికల కమిషన్, భాజపా, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరియాణాలో 25 లక్షలు, మహారాష్ట్రలో 45 లక్షల ఓట్లు అధికంగా చేర్చారని, బిహార్‌లోనూ ఓటరు జాబితా కన్నా, ఎక్కువ మంది ఓటర్లు ఎలా వచ్చారని తమ నాయకుడు రాహుల్‌గాంధీ అడిగిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ నేరుగా బదులివ్వలేదన్నారు. తమకు ఓటు వేయరని తెలిస్తే, వారి పేర్లను తొలగించి, ఆ స్థానంలో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల పేర్లు చేర్చుకుంటున్నారని ఆక్రోశించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ సలీం అహ్మద్, రాజ్యసభ సభ్యుడు జీసీ చంద్రశేఖర, పార్టీ నాయకులు రమేశ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయభాను, మంజునాథ్ తదితరులు ఆందోళనకు నేతృత్వం వహించారు.

పార్టీ పతాకాలను ప్రదర్శిస్తున్న కార్యకర్తలు

నినాదాలు చేస్తున్న సంతోశ్‌లాడ్, సలీం అహ్మద్, చంద్రశేఖర్, రమేశ్ తదితరులు

పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్న కార్యకర్తలు

సాంస్కృతిక కార్యక్రమాలతో ఏకాగ్రత వృద్ధి

కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా ప్రిన్సిపళ్ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్

చెళ్లకెర, న్యూస్‌టుడే: సంగీతం, నృత్యం, నాటకాలు, ఏకపాత్రాభినయం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచి వారు చదువుకోవడానికి సహకరించగలవని జిల్లా ప్రిన్సిపాళ్ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్ పేర్కొన్నారు. శనివారం ఇక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాలూకా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి వాటిలో పాల్గొనడం వల్ల మానసిక వికాసంతో పాటుగా నాయకత్వ లక్షణాలను పెంచుకోవచ్చన్నారు. విద్యార్థులు పుస్తకాలకు మాత్రం పరిమితం కారాదన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజు, జిల్లా ప్రిన్సిపాళ్ల సంఘం కార్యదర్శి వసంత్, అధ్యాపకులు కుమారస్వామి, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యుడు కన్నుమూత

డాక్టర్ రాధాకృష్ణ (దాచిన చిత్రం)

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా తెలుగు ప్రముఖుడు, పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ దండమూడి రాధాకృష్ణ (84) శనివారం సాయంత్రం హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. డాక్టర్ రాధాకృష్ణ మృతదేహాన్ని ఆదివారం ఉదయానికి సింధనూరుకు తీసుకు వస్తున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

- డాక్టర్ రాధాకృష్ణకు భార్య శిరోమణి, కుమార్తెలు డాక్టర్ సుజాత, సునీత ఉన్నారు. వీరు హైదరాబాదులో ఉంటారు. కుమారుడు డా.సుధీర్, కోడలు డా.నాగమణి సింధనూరులోనే వైద్య సేవలు అందిస్తున్నారు.
- సింధనూరులో అసలు వైద్య సదుపాయాలు లేని సమయంలో ఆయన 1971లో పద్మా నర్సింగ్ హోం ప్రారంభించారు. మానవసేవే మాధవ సేవ అంటూ పేదలకు ఉచితంగానే వైద్య సేవలు అందించడమే కాక ఒక్కోసారి ఎదురు పైకం అందించి పంపేవారు. పేదల వైద్యుడిగా డా.రాధాకృష్ణ పేరు గడించారు.
- డాక్టర్ రాధాకృష్ణకు వైద్యంతో పాటు వ్యవసాయంపై కూడా మంచి మక్కువ. తుంగభద్ర నదిని ఆనుకుని సింధనూరు తాలూకా ముక్కుంద గ్రామం వద్ద ఆయన దాదాపు 3000 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతలను ఆయనే స్వయంగా నిర్మించారు.
- సైనిక్ స్కూలుగా పరివర్తనం చెందిన శ్రీకృష్ణదేవరాయ విద్యాసంస్థ స్థాపకుల్లో రాధాకృష్ణ కూడా ఒకరు.
- ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా మెట్లపల్లి నుంచి కర్ణాటకకు వచ్చిన ఆయన కలబురిగిలో ఎంబీబీఎస్ వైద్య పట్టా పుచ్చుకున్నారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆయనకు సహాధ్యాయి.

ధర్మజ్యోతి దేదీప్యమానం!

ధర్మస్థల ప్రవేశద్వారం.. అద్భుత దీపాలంకరణ

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : కార్తిక మాస చివరి శనివారం.. ధర్మస్థలలో లక్షదీపోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీక్షేత్రంతో పాటు.. చుట్టుపక్కల గ్రామాలనూ సర్వాంగ సుందరంగా అలంకరించారు. దీప తోరణాలతో మెరిపించారు. రహదారులు, భవనాలు, దుకాణాలు, కార్యాలయాలు, వస్తు సంగ్రహాలయం, కార్ల ప్రదర్శనాలయం, వృక్షాలకూ దీప తోరణాలు చుట్టేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కదలివచ్చి శ్రీమంజునాథుడిని దర్శించుకుంటున్నారు. వారికి వసతి, భోజన వ్యవస్థ, తాగునీటి సేవలు సవ్యంగా సమకూర్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

పరిసర సౌందర్యం.. ధర్మస్థలానికే తలమానికం

రహదారులు మొత్తం.. కాంతి తోరణాలు

దారి పొడవునా వెలుగులు

చాముండికి మహాపూజ

ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి ఉపకరించే 'శక్తి' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాక.. ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. కార్తిక మాస శుభదినాల్లో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉందని చాముండి బెట్టను చూస్తే ఇట్టే చెప్పేయొచ్చు. శుక్రవారం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు రాగా, శనివారం ఆ రద్దీ మరీ ఎక్కువగా కానవచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గురువారానికి కార్తిక మాసం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఆదివారం రద్దీ కొనసాగుతుందని చాముండి బెట్ట అభివృద్ధి ప్రాధికార ప్రతినిధులు అంచనా వేశారు. రద్దీకి అనుగుణంగా కొండపై ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

-న్యూస్‌టుడే, మైసూరు

సుల్వాడిలో జనాక్రోశం

ఆలయం ముంగిట ధర్నా చేస్తున్న స్థానికులు

చామరాజనగర, న్యూస్‌టుడే : సుల్వాడిలో మారమ్మ దేవాలయంలో విషం కలిపిన ప్రసాదాన్ని వితరణ చేసిన ఆధ్యాత్మికవేత్త ఇమ్మడి మహదేవ స్వామికి బెయిలు ఇవ్వడాన్ని ఖండిస్తూ స్థానికులు ధర్నాకు దిగారు. ఏడేళ్ల కిందట చోటుచేసుకున్న ఘటనలో 17 మంది మరణించగా, 123 మంది అస్వస్థతకు గురయ్యారు. ఆరోగ్యం క్షీణించడంతో బయట చికిత్స చేయించుకునేందుకు న్యాయస్థానం ఏడాది పాటు బెయిలు ఇచ్చింది. నాటి ఘటనలోని బాధితులు, వారి కుటుంబ సభ్యులు సుల్వాడిలోని కిచ్చుగుత్తి మారమ్మ దేవాలయం వద్ద పెట్రోలు క్యాన్లు పెట్టుకుని శుక్రవారం ఆందోళనకు దిగారు. ప్రభుత్వం స్పందించి, సర్వోన్నత న్యాయస్థానం సహకారంతో మహదేవస్వామి బెయిలు రద్దు చేయించాలని నినాదాలు చేశారు.

బాంబు బూచి చూపిన రెని తండ్రి.. కన్నీరు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : పాఠశాలల్లో బాంబులు పెట్టామని ఈ-మెయిల్‌లో బెదిరింపు లేఖలు పంపించిన నిందితురాలి తండ్రిని ఉత్తర విభాగం సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు విచారించారు. నిందితురాలు రెని జోశిల్డాను బాడీ వారెంటుపై ఇప్పటికే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు పోలీసులు తీసుకువెళ్లారు. నిందితురాలి తండ్రి గోల్డ్‌విన్‌ను సుదీర్ఘంగా విచారణ చేశారు. తన కుమారుడు కెనడాలో ఉన్నాడని, తన కుమార్తె ఉద్యోగం పేరిట బెంగళూరులో గదిని అద్దెకు తీసుకుని ఉండేదని ఆయన తెలిపారు. తన కుమార్తె అలా ఎందుకు చేసిందో తనకు ఇప్పటి వరకు తెలియదని కన్నీరు పెట్టారు. మరోవైపు రెని ప్రియుడు దీవిజ్ ప్రభాకర్‌ను విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపించినా స్పందించలేదని పోలీసులు తెలిపారు. విచారణకు హాజరు కాకపోతే, న్యాయస్థానంలో అర్జీ వేసుకుని అతణ్ని అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

మళ్లీ భీమన్నదే గెలుపు

సింధనూరు, న్యూస్‌టుడే: తాలూకా న్యాయవాదుల సంఘానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది కె.భీమనగౌడ మరోసారి విజయం సాధించారు. ఇప్పటికి మూడుసార్లు ఈ పదవిని అలంకరించిన వ్యక్తిగా రికార్డు పొందారు. శుక్రవారం న్యాయవాదుల సంఘానికి ఎన్నికలు జరగ్గా రాత్రి బాగా పొద్దుపోయాక ఫలితాలు అందాయి. శనివారం విజేతల జాబితా విడుదల చేశారు. అధ్యక్షునిగా భీమనగౌడ పంపణ్ణ మేటిపై 160 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఉపాధ్యక్ష పదవి జగదీశ్‌ను వరించింది. జాయింట్ సెక్రటరీ స్థానానికి హీనా అమ్రిన్ ఎంపికయ్యారు.

విజయ సంకేతనం చూపుతున్న కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు

దీపకాంతుల్లో హులిగమ్మ ఆలయం

కార్తిక దీపోత్సవంతో హులిగి హులిగమ్మ ఆలయం శుక్రవారం రాత్రి దేదీప్యమానంగా కనిపించింది. వేలాది భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు. ఆలయ ప్రాంగణం దీపకాంతుల్లో విరాజిల్లింది.

- న్యూస్‌టుడే, గంగావతి

వృక్షమాతకు వేనోళ్ల వందనం

శ్రీరామనగర్: శ్రీవిద్యా నికేతన్ పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న నెక్కంటి ఆదర్శ, విద్యార్థులు

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: సాలుమరద తిమ్మక్క మృతి పట్ల శ్రీరామనగర్ లోని శ్రీవిద్యా నికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె చిత్ర పటానికి శనివారం పూజలు జరిపి నివాళులు అర్పించారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. 2015లో 'మగువిగె ఒందు ససి.... మనెగొందు మర... ఊరిగొందు వన' అన్న సంకల్పంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన లక్ష మొక్కల పంపిణీ కార్యక్రమంలో వృక్ష మాత తిమ్మక్క పాల్గొన్నారని ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. విద్యా సంస్థ ఉపాధ్యక్షుడు నెక్కంటి ఆదర్శ, కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక చిలుకూరి నాగేశ్వర రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోనూ మొక్క నాటి ఆమెకు నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ కరి గూళి, తాలూకా పంచాయతీ మాజీ అధ్యక్షుడు రఫీ, ఉపన్యాసకులు పాల్గొన్నారు.

కంప్లిలో వృక్ష మాత జ్ఞాపకాలు: 2011లో జేసీఐ కంప్లి సోనా ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి వృక్ష మాత సాలుమరద తిమ్మక్క వచ్చారు. ఆ తర్వాత డాక్టర్ రాజ్ కుమార్ జ్ఞాన మందిరానికి దరోజీ బుర్రకథ ఈరమ్మతో కలిసి వచ్చి పిల్లలతో ముచ్చటించారని కంప్లిలో పలువురు గుర్తు చేసుకున్నారు.

హొసపేటె, న్యూస్‌టుడే: పరమపదించిన వృక్షమాత సాలుమరద తిమ్మక్కకు శనివారం వర్సిటీ అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. ప్రపంచంలో ముగ్గురు ప్రముఖ మహిళల్లో సాలుమరద తిమ్మక్క ఒక్కరని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ ఆమె బాటలో నడిచి, ఆమెకి గౌరవం ఇవ్వాలని సూచించారు. ఆమె సాధనను గుర్తించి వర్సిటీ నుంచి ఆమెకు 2010లో నాడోజ పురస్కారం ప్రదానం చేసిందని తెలిపారు. కులసచివుడు గురుబసప్ప, విభాగం ముఖ్యులు, ప్రాధ్యాపకులు పాల్గొని నివాళులర్పించారు.

కంప్లి: దరోజీ బుర్రకథ ఈరమ్మతో పాటు సన్మానం పొందిన తిమ్మక్క (దాచిన చిత్రం)

సాలుమరద తిమ్మక్కకు నివాళులర్పిస్తున్న విశ్వవిద్యాలయ వర్గాలు

సమావేశంలో మాట్లాడుతున్న శాంతిబాయి కట్టిమని, సభ్యులు

22 నుంచి అథ్లెటిక్ క్రీడాపోటీలు

బళ్లారి, న్యూస్‌టుడే: ఈ నెల 22 నుంచి రెండు రోజుల పాటు జిల్లా క్రీడామైదానంలో మాస్టర్స్ (వృద్ధుల) అథ్లెటిక్ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షురాలు శాంతాబాయి కట్టిమని తెలిపారు. శనివారం ఉదయం పత్రికా భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షురాలు మాట్లాడుతూ మాస్టర్స్ అసోసియేషన్ ఆఫ్ బళ్లారి, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ కర్ణాటక సంయుక్తంగా జిల్లా క్రీడామైదానంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అథ్లెటిక్ పోటీలకు 30 పైబడిన వారి నుంచి వందేళ్ల గల క్రీడాకారులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. 100 నుంచి 5వేల మీటర్ల వరకు పరుగు పందెం, తదితర అథ్లెటిక్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ క్రీడాపోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబరు 13 నుంచి రెండు రోజులు పాటు తమిళనాడులో జరిగే దక్షిణభారత క్రీడాపోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.

పిల్లల్ని ఉత్తములుగా తీర్చిదిద్దాలి

బళ్లారి, న్యూస్‌టుడే: పిల్లల్ని భావి పౌరులుగా తీర్చిదిద్దడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కర్తవ్యమని జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, న్యాయసేవా ప్రాధికార సంస్థ, మహిళా శిశు అభివృద్ధిశాఖ, బాలల రక్షణ విభాగం, సంయుక్తంగా స్థానిక కంటోన్మెంట్‌లోని శాంతిధామ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దత్తత కార్యక్రమాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. దేశంలోని ప్రతి బిడ్డకు ప్రేమ, భద్రత, విద్యను అందించాలన్నారు. బాలల హక్కులు, రక్షణ గురించి వివరించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి సుబ్రహ్మదేవి బాలల హక్కులు, పోషణ, విద్య ప్రాముఖ్యాన్ని వివరించారు. బాలల సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు త్రివేణి పత్తార్ మాట్లాడుతూ పిల్లలు స్వేచ్ఛగా, నమ్మకంగా ఎదగడానికి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవడానికి ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో అమూల్య ప్రత్యేక దత్తత సంస్థ 30 రోజుల బిడ్డకు నామకరణం చేశారు. అనంతరం బాలురు, బాలికలు సంస్థ ద్వారా నిర్వహించిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధికారులు వెంకటేష్, గౌసియా, నాగవేణి, గురుబసవరాజ్, హులుగప్పలు తదితరులు పాల్గొన్నారు.

మగబిడ్డకు పేరు పెడుతున్న న్యాయమూర్తి, అధికారులు

విద్యార్థులతో మాట్లాడుతున్న పురురాజ్ సింగ్

వసతి నిలయంలో ఆకస్మిక తనిఖీ

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకా పంచాయతీ నూతన కార్యనిర్వహణ అధికారి పురురాజ్ సింగ్ శుక్రవారం రాత్రి పట్టణంలోని వివిధ వసతి నిలయాలను తనిఖీ చేశారు. ఒక గదిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని పరిశీలించారు. వసతి నిలయాల రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వసతి నిలయంలో సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛతను కాపాడాలని, బాలికలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖాలీద్ అహ్మద్, దీపా అరళికట్టి, మహాలింగప్ప, వసతి నిలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న సంఘం సభ్యులు

వనభోజనోత్సవాలకు భారీ ఏర్పాట్లు

మాన్వి, న్యూస్‌టుడే : స్థానిక కాకతీయ శిక్షణ సంస్థ ప్రాంగణంలో తాలూకా కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో కార్తిక మాస వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేపట్టారు. శనివారం సంఘం అధ్యక్షుడు నెక్కంటి శ్రీనివాస్‌రావు, కార్యదర్శి జి.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పుట్టప్రసాద్, కోశాధికారి ఎన్.మల్లికార్జున, ఎస్.రమేష్ తదితరులు వేదిక ఏర్పాట్లను పర్యవేక్షించారు. 2 వేల మంది హాజరవుతారని అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సత్యనారాయణస్వామి వ్రత పూజతో ప్రారంభమవుతుంది. డాక్టర్ వాణి కుమారి రాజమండ్రి, సాయిపవన్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రవచన ఉంటుంది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తారు. మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, ఎంపీ కుమార్‌నాయక్, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు సభ్యులు తెలిపారు.

తగ్గిన ధాన్యం దిగుబడి

కంప్లి ఏపీఎంసీలో రైతుల ధాన్యం

కంప్లి, న్యూస్‌టుడే: తుంగభద్ర కుడి దిగువ కాలువ పరిధి సణాపుర, కంప్లి, కొట్టాలు, బెళగోడు తదితర గ్రామాల శివార్లలో వరి పంట దిగుబడులు తగ్గాయని రైతులు తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు సోనా మసూరి, ఆర్ఎన్ఆర్, 7715 అనే వరి రకాలను సాగు చేశారు. వాతావరణం అనుకూలించకపోవడం, అధిక వర్షం వల్ల పంట దిగుబడులు తగ్గాయని రైతులు ఆది శేషు, కె.రమేష్, డి.మురారి, గంగణ్ణ, జె.నాయుడు, తిమ్మప్ప తదితరులు తెలిపారు. తెగుళ్ల వల్ల అధిక మందులు వాడడంతో ఎకరానికి సరాసరి రూ.35 వేలు ఖర్చయింది. దిగుబడులు ఎకరానికి 25 నుంచి 35 బస్తాలు వస్తున్నాయి. ధర కూడా అంతంతమాత్రంగానే ఉందని రైతులు వాపోతున్నారు.

కార్యక్రమాన్ని జ్యోతి వెలగించి ప్రారంభిస్తున్న ప్రధాన ఆచార్యులు రజని తదితరులు

సిద్ధం చేసిన వాటిని ప్రదర్శించి, తల్లిదండ్రులకు వివరిస్తున్న విద్యార్థులు

పరిశోధనలతోనే.. విజ్ఞానం సుసంపన్నం

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పరిశోధన, సామాజిక పరిజ్ఞానం పెంచుకోవాలని ప్రధాన ఆచార్యులు రజని విద్యార్థులకు సూచించారు. బళ్లారి నారాయణ ఇ-టెక్నో పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన డిజైన్ స్టూడియో, ఇన్నోవేషన్ ల్యాబ్ ప్రదర్శనను ప్రధాన ఆచార్యులు ప్రారంభించి మాట్లాడారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విజ్ఞానంపై పరిశోధనలు చేయడం, సామాజిక పరిజ్ఞానం పెంచుకోవడం, చిత్రలేఖనం, క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలపై మక్కువ పెంచుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యుడు ఖాజా మొయినుద్దీన్ పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం హుసేన్‌పీరా బాష, ఉప ఆచార్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మూడున్నర దశాబ్దాలుగా సహకార సేవ

డి.ఆర్.ప్రసాద్

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: శ్రీరామనగర్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు డి.ఆర్.ప్రసాద్ మూడున్నర దశాబ్దాలుగా పాల సంఘం నిర్దేశకుడిగా కొనసాగుతున్నారు. 1985-86లో సంఘం ఏర్పడింది. 1987లో మొదటిసారి జరిగిన ఎన్నికల నుంచి ఇప్పటి వరకు ఆయన సంఘం నిర్దేశకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మధ్యలో 1995 నుంచి అయిదేళ్లు ప్రస్తుతం 2013 నుంచి ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్నారు. గతంలో రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం చేపట్టేవారు. ఇప్పుడు పాడి పశువుల పెంపకం తగ్గడం మరోవైపు ప్రైవేటు కంపెనీల వారు పాలకు అధిక ధర ఇవ్వడంతో రైతులు అటు వైపు మొగ్గు చూపుతున్నారు. దాంతో సహకార సంఘాల్లో పాల సేకరణ తగ్గింది. పాల సమాఖ్య నిర్వహణ వ్యయం తగ్గించుకుని పాలకు అధిక ధర చెల్లిస్తే రైతులకు బాగుంటుంది. పాల సంఘాలకు ప్రోత్సాహకంగా ఉంటుందని ప్రసాద్ తెలిపారు.

రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

బళ్లారి: మహిళ,శిశు సంక్షేమశాఖ 2025-26 ఏడాదికి వివిధ పథకాల కింద అర్హులకు రుణాలు మంజూరు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారి రామకృష్ణ తెలిపారు. పూర్తి వివరాలతో దరఖాస్తులను డిసెంబరు 15 లోపు పంపాలి. మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలన్నారు.

మత్స్యకారుల కిట్లు వితరణకు..

బళ్లారి, న్యూస్‌టుడే: మత్స్యశాఖ ఆధ్వర్యంలో కంప్లి, సిరుగుప్ప తాలూకాల దళిత, గిరిజన మత్స్యకారులకు ఉచితంగా చేపలు పట్టడానికి కిట్లు వితరణకు ఆసక్తి గల మత్స్యకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలతో దరఖాస్తులను ఈ నెల 22 లోపు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలని కోరారు.

విద్యార్థి ఉపకార వేతనాలకు..

బళ్లారి: మెట్రిక్ అనంతరం (పీయూసీ మినహా) కోర్సుల్లో విద్యాభ్యాసం చేస్తున్న వెనుకబడిన వర్గాల విద్యార్థులు, వర్గం-1, అలెమారి, విద్యార్థులు ప్రోత్సాహక వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. పూర్తి వివరాలతో దరఖాస్తులను ఈ నెల 25 లోపు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని వెనుకబడిన వర్గాల సంక్షేమశాఖాధికారి తెలిపారు.

హెచ్చెల్సీ కాల్వలో..మృతదేహం

బళ్లారి: నగర శివారులోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సమీపంలోని హెచ్చెల్సీ కాలువ వంతెన వద్ద ఓ గుర్తుతెలియని మృతదేహాన్ని బళ్లారి గ్రామీణ పోలీసులు స్వాధీనం చేసుకుని బీఎంసీఆర్‌సీకి తరలించారు. మృతుడి వయసు సుమారు 45 నుంచి 50 ఏళ్లు, 4.5 అడుగుల ఎత్తు, చేతిపై రాజు అని రాసి ఉంది. మృతుడి సంబంధికులు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు.

17న వాక్‌థాన్ కార్యక్రమం

బళ్లారి, న్యూస్‌టుడే: ఈ నెల 17 సోమవారం ఉదయం 7 గంటలకు జిల్లా ఆసుపత్రి నుంచి వాక్‌థాన్(నడక) కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, జిల్లా ఆసుపత్రి, సమాచారశాఖ, బళ్లారి నగర పాలికె, జిల్లా పోలీసుశాఖ, జిల్లా అంటు వ్యాధుల నివారణశాఖ, బళ్లారి నర్సింగ్ కళాశాల సంయుక్తంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి నాగేంద్రప్రసాద్, ఎస్పీ డాక్టర్ శోభారాణి, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీష్ సుమైర్, బళ్లారి నగర పాలికె కమిషనర్ ముంజునాథ తదితరులు పాల్గొంటారు.

నేడు కుడతినిలో వన భోజనాలు

బళ్లారి, న్యూస్‌టుడే: కుడతిని కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) కుడతిని-కురుగోడు రహదారిలో కుడతిని కమ్మభవనం నిర్మాణానికి భూమిపూజ, అక్కడే కార్తిక మాసం వనబోజనాలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు విఠలాపురం రాము తెలిపారు. ఉదయం 9 గంటలకు సత్యనారాయణస్వామి పూజ, భూమిపూజ కార్యక్రమం ఉంటుంది. ఉదయం 11లకు మహిళ సభ్యులచే విష్ణుసహస్రనామం, భగవద్గీత పారాయణం, ఉదయం 11.30లకు వేదిక కార్యక్రమం ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, ఎమ్మెల్యే ఇ.అన్నపూర్ణ, మంత్రి పయ్యావుల కేశవ, ఎమ్మెల్యేలు మునిరత్నం, పరిటాల సునీతమ్మ, అమిలినేని సురేంద్రబాబు, గద్దె రామమోహన్, గురుజాల జగన్మోహన్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

శాస్త్ర ప్రగతిని బడి పిల్లలకు వివరిస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

బీఐటీఎం విద్యార్థుల వినూత్న కార్యక్రమం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ (బి.ఐ.టి.ఎం) ఐఈఈఈ విభాగం విద్యార్థులు అల్లీపురంలోని కంపలిరాయ గిరిజన ఉన్నత పాఠశాలలో 'ప్రవర్తన, ఔట్ రీచ్ కార్యక్రమం-2025 నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రధాన ఆచార్యులు యడవల్లి బసవరాజ్, అధ్యాపకులు అశ్వథనారాయణలు ప్రారంభించారు. విద్యార్థులు మాట్లాడుతూ గ్రామీణ, వెనకబడిన ప్రాంతాల విద్యార్థులకు సాంకేతిక అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. డిజిటల్ వినియోగం, ఇంటర్నెట్ భద్రత అంశాలను వివరించారు. వివిధ పరిశోధనలు, ఈ-లెర్నింగ్, డిజిటల్ లైబ్రరీ వాడకం, తదతరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి బీఐటీఎం విద్యార్థులు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులు సదావ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలను ప్రోత్సహించడానికి దిక్సూచి పెట్టెలను బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్, ఆచార్యులు అబ్దుల్ లతీఫ్, నాసిర్, అశ్వథనారాయణ, ఉలగనాథన్, విలియం థామస్, బసవరాజ్ బిసలహళ్లి, డా.తాకీఫ్, అన్నపూర్ణ, విద్యార్థులు అనంద, సంచిత్, సబరీష్, గౌతమి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఒకరి అరెస్టు

● రూ.13 లక్షల బంగారు నగలు స్వాధీనం

చెళ్లకెర (చిత్రదుర్గం),న్యూస్‌టుడే: అంతర్రాష్ట్ర చోరీలకు పాల్పడుతున్న నిందితుడికి మొలకాల్మూరు పోలీసులు అరదండాలు వేశారు. అతణ్ని అదుపులోకి తీసుకొని రూ.13 లక్షలు విలువ చేసే 138 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకొన్నట్లు జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు తెలిపారు. శనివారం ఆయన ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో పొరుగున గల అనంతపురం జిల్లా కల్యాణదుర్గానికి చెందిన వడ్డే గంగాధర్‌ను అదుపులోకి తీసుకొన్నామన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 27న తాలూకాలోని రాంపురం గ్రామవాసి యర్రిస్వామి కుటుంబ సభ్యులు పొలంలో పనులు చేయడానికి ఇంటికి తాళం వేసి వెళ్లగా నిందితుడు తాళం పగులగొట్టి అల్మారాలో దాచిన సుమారు 170 గ్రాముల బంగారు నగలు, రూ.20 వేల నగదు దోచుకొని పరారయ్యారు. నిందితుణ్ని కోర్టులో హాజరుపరచగా న్యాయ నిర్బంధానికి పంపారని తెలిపారు.

గంగాధర్



తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

15-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1624.73	1631.19
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,726	2,253
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,526	8,916
నీటి నిల్వ (టి.ఎం.సి)	75.612	98.609

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

మహిళా పోలీసుల పరుగుపందెం

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

గంగావతి, న్యూస్‌టుడే: క్రీడలు విధి నిర్వహణలో ఉండే ఉద్యోగుల మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని కొప్పళ జిల్లా పాలనాధికారి సురేశ్ ఇట్నాళ అన్నారు. ఆయన శనివారం పోలీసుల ఆటల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. పోలీసు శాఖలో ఒత్తిడి అధికంగా ఉంటుందన్నారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడాపోటీలు అనివార్యం అన్నారు. గెలుపోటములు ప్రధానం కాదంటూ ఆటల పోటీల్లో పాలుపంచుకోవడం ముఖ్యం అన్నారు. యోగా, ధ్యానం, నడక వంటివి నిత్యం సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రామ్ అరసిద్ధి, అదనపు ఎస్పీ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

తటాకం తీరాన పేలిన నిరసన తూటా

స్యాంకీ రక్షణకు నడుంబిగించిన భాజపా

స్యాంకీ చెరువు వద్ద నినాదాలు రాసిన అట్టలతో ధర్నా చేస్తున్న భాజపా నాయకులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రాజధాని నగర నడిబొడ్డున విస్తరించిన జలవేణి.. స్యాంకీ చెరువును కాపాడాలంటూ భాజపా నిరసన ప్రదర్శనను నిర్వహించింది. సిల్క్ బోర్డు నుంచి హెబ్బాళ కూడలి వరకు నిర్మించ తలపెట్టిన సొరంగ మార్గం స్యాంకీ చెరువు కింద నుంచి వెళ్లేలా డిజైన్ చేశారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ అశ్వత్థనారాయణ ఆరోపించారు. కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె, విపక్ష నేత ఆర్.అశోక్, మాజీ మంత్రి గోపాలయ్య, పార్టీ నాయకులు హరీశ్, సప్తగిరి గౌడతో పాటు స్థానిక నాయకులు, వివిధ మోర్చాల కార్యకర్తలతో స్యాంకీ చెరువు గట్టున శనివారం ధర్నాకు దిగారు. సొరంగ మార్గం పేరిట లాల్ బాగ్, స్యాంకీ చెరువును నాశనం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అశోక్ దుయ్యబట్టారు. బిహారు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అధికార పార్టీ రూ.400 కోట్లను కర్ణాటక నుంచి పంపించిందని ఆరోపించారు. అధికారాన్ని కట్టబెట్టిన ప్రజల కంట్లో కారం కొట్టి, తమ అధిష్ఠానాన్ని మెప్పించేందుకు నేతలు ప్రయత్నిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. సొరంగ మార్గం ఏర్పాటు చేస్తే స్యాంకీ ఉనికికి భంగం కలుగుతుందని ఆరోపించారు. దీనిపై తాను న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. స్యాంకీ నుంచి సదాశివనగర భాష్యం కూడలి వరకు నిరసన జాతాను నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, స్యాంకీని కాపాడాలంటూ నినాదాలు రాసిన అట్టముక్కలను ప్రదర్శించారు.



ఫలకంపై సంతకం చేస్తున్న మాజీ మంత్రి గోపాలయ్య

చెరువు కింద నుంచి సొరంగం వెళుతుందని శోభ, అశోక్‌లకు పటాన్ని చూపించి వివరిస్తున్న డాక్టర్ అశ్వత్థ నారాయణ

బళ్లారి మేయర్ పీఠంపై గాదెప్ప

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 24వ మేయర్‌గా పూజారి గాదెప్ప, ఉపమేయర్‌గా బి.ముబీనాలు ఎన్నికైనట్లు కలబురిగి ప్రాదేశిక కమిషనర్ జెహెరా నసీమ్ తెలిపారు. మేయర్ జనరల్, ఉపమేయర్ జనరల్ మహిళకు రిజర్వేషన్ కేటాయించారు. మేయర్ స్థానానికి పలువురు పోటీపడినా చివరికి కాంగ్రెస్ పార్టీ నుంచి 23వ వార్డు కార్పొరేటర్ పూజారి గాదెప్ప, 3వ వార్డు కార్పొరేటర్ ముండ్లూరు ప్రభంజన్‌కుమార్, 30వ కార్పొరేటర్ ఎన్.ఎం.డి ఆసిఫ్‌బాషాలు శనివారం ఉదయం నామినేషన్ పత్రాలను సహాయ ఎన్నికల అధికారి, ఏడీసీ మహమ్మద్ ఝుబేరకు నగర పాలికె శ్రీకృష్ణదేవరాయ సభాభవనంలో సమర్పించారు. పార్టీ పరిశీలన బృందం సభ్యులు ఆర్.వి.వెంకటేశులు, సూరజ్ హెగ్డే, రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్, ఎమ్మెల్యేలు బి.నాగేంద్ర, నారా భరత్‌రెడ్డి, బుడా అధ్యక్షుడు జె.ఎస్.ఆంజనేయులు చర్చలు జరిపి మేయర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన ముండ్లూరు ప్రభంజన్‌కుమార్, ఎన్.ఎం.డి. ఆసిఫ్‌బాష నుంచి నామినేషన్ పత్రాలు ఉపసంహరించుకున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు శ్రీకృష్ణదేవరాయ సభాభవనంలో ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. ఉపమేయర్‌కు 28వ వార్డు కార్పొరేటర్ బి.ముబీనా, 17వ వార్డు కార్పొరేటర్ కవిత హొన్నప్పలు నామినేషన్ దాఖలు చేయగా, వారిలో కవిత హొన్నత నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పూజారి గాదెప్పకు 28, ఉపమేయర్ బి.ముబీనాకు 28 ఓట్లు చొప్పున పడ్డాయి. భాజపా అభ్యర్థి కోనంకి తిలక్‌కుమార్‌కు 13, ఉపమేయర్ అభ్యర్థి కల్పనకు 13 ఓట్లు దక్కడంతో గాదెప్ప, ముబీనా విజయం సులువైంది.

మేయర్‌కు మిఠాయి తినిపిస్తున్న ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: © 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! © 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

FINANCIAL SERVICES

All type of funds: Manager (any prop, with/ without income) Projects, subsidy, takeover, star-tuo, Cheq fin for Busi/High Salary. Low int. Ct. 9019388175.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము © 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

JOBS

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. © 85209 80099,85208 74499.

కర్ణాటక కొప్పళ జిల్లాలో ఉన్న కోళ్ళ ఫారంలో పని చేయుటకు సూపర్‌వైజర్ మరియు ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఫోన్: 7829928044

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

డ్రైవరుతో భార్య మాట్లాడిందని..

బాగలకోటె, న్యూస్‌టుడే : తన గూడ్సు ఆటో డ్రైవరు ప్రకాశ్‌తో తన భార్య బోరవ్వ నవ్వుతూ మాట్లాడుతోందని యంకప్ప సహించలేకపోయాడు. భార్యను, ప్రకాశ్‌ను తులసిగేరి సమీపంలోని నిర్జన ప్రదేశానికి పిలిపించుకుని, తన స్నేహితులతో కలిసి వారిపై దాడి చేయించాడు. దాడి ఘటనను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశాడు. బాధితుల ఫిర్యాదుతో యంకప్ప చూరి, పరసప్ప, తులసప్ప, కిరణ, సంగమేశ్‌లతో పాటు పది మందిపై బాగలకోటె ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

విచారణకు పిలిచి.. దాడి

మంగళూరు, న్యూస్‌టుడే : ధర్మస్థలలో వందలాది మృతదేహాలను ఖననం చేసిన ఆరోపణలు చేసిన చిన్నయ్యకు మద్దతుగా నిలిచినందుకు ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్) అధికారులు తనను తీవ్రంగా కొట్టారని సహ కార్యకర్త టి.జయంత్ ఆరోపించారు. బెళ్తంగడిలోని కార్యాలయంలో విచారణకు పిలిపించి, కొట్టడంతో తాను ఉజిరెలోని ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నానని చెప్పారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ గవర్నర్, డీజీపీలకు లేఖలు రాసి ఫిర్యాదు చేశారు. చేయని తప్పులను అంగీకరించాలని దాడి చేసిన సిట్ అధికారులపై చర్యలు తీసుకోకపోతే న్యాయపోరాటం చేస్తానని హెచ్చరించారు.

ప్రమాదంలో చిన్నారి మృతి

యాదగిరి, న్యూస్‌టుడే : సురపుర తాలూకా మంగళూరు గ్రామం వద్ద శనివారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో లక్ష్మి (2) అనే చిన్నారి మరణించింది. రహదారి పక్కన నిలబడి ఉన్న ఆమెపై నుంచి కూడలగి నుంచి సురపురకు వెళుతున్న ఆర్టీసీ బస్సు శనివారం దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మరణించింది. కెంభావి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ట్యాక్సీ డ్రైవరుపై దాడి

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : మైసూరు ప్యాలెస్ సమీపం నుంచి హెణ్ణూరు వరకు ప్రయాణికుడిని తీసుకు వచ్చిన ప్రదీప్ అనే క్యాబ్ డ్రైవరు కత్తి పోట్లకు గురయ్యాడు. బాధితుడు చింతామణికి చెందిన వ్యక్తి. ముందుగా మాట్లాడుకున్న రూ.3500 బాడుగ ఇవ్వాలని కోరగా, నిందితుడు తన వద్ద ఉన్న కత్తితో కడుపు, కళ్లు, చేతులపై పొడిచి పరారయ్యాడు. వెళుతూ కారు కూడా తీసుకువెళ్లాడు. రక్తం మడుగులో పడి ఉన్న బాధితుడ్ని చికిత్స కోసం స్థానికులు ఆసుపత్రిలో చేర్పించారు. నిందితుడు ఆ కారును విక్టోరియా ఆసుపత్రి వద్ద వదిలి పరారయ్యాడు. ప్రదీప్ ఫిర్యాదుతో హెణ్ణూరు ఠాణా పోలీసులు నిందితుని కోసం గాలింపు చేపట్టారు.

లైంగిక సతాయింపులపై ఫిర్యాదు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : తన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఆరోపిస్తూ ఒక ఉద్యోగిని (26) జ్ఞానభారతి ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఆక్టివ్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.ప్రకాశ్ ఆమెను నెలకు రూ.25 వేల వేతనానికి రెండేళ్ల కిందట నియమించుకున్నాడు. రెండు నెలల వేతనం ఇచ్చిన అనంతరం.. ఆర్థిక సమస్య ఉందని చెప్పి, ఆభరణాలు తాకట్టు పెట్టించి రూ.5 లక్షల వరకు తీసుకున్నాడు. భార్య వేధిస్తోందని ఆమెను నమ్మిస్తూ సానుభూతి పొంది, శారీరకంగా లొంగదీసుకున్నాడు. ఆ సమయంలో తీసుకున్న వీడియోలు, ఫొటోలు అడ్డు పెట్టుకుని బెదిరిస్తున్నాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలు కూడా వివాహితే. నిందితుని వేధింపులు తట్టుకోలేక పోలీసులకు ఫిర్యాదు చేసింది.

రోడ్డు ప్రమాదంలో 20 మందికి గాయాలు

హాసన: పుత్తూరు నుంచి మడికేరికి వెళుతున్న ఆర్టీసీ బస్సు అరసికెరె తాలూకా గిజిహళ్లి సమీపాన అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ప్రమాదంలో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు. డ్రైవరు, మరో ఐదుగురి ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉండడంతో శనివారం సాయంత్రం చికిత్స కోసం హాసనలోని సిమ్స్‌లో చేర్పించారు. మిగిలిన వారిని అరసికెరె జేసీ ఆసుపత్రిలో చేర్పించారు. ఎమ్మెల్యే శివలింగేగౌడ బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అరసికెరె గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వ్యాపారిని వంచించి.. దోపిడీ

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : తక్కువ ధరలోనే ఇంటి పట్టాలు ఇప్పిస్తానని నమ్మించి అమర్ నారాయణస్వామి అనే వ్యక్తిపై కత్తితో దాడి చేసి, గొలుసు తెంపుకొని పరారైన జయంత్ (23) అనే నిందితుడ్ని కుంబళగోడు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. వినాయకుని విగ్రహాలు తయారు చేసే పరిశ్రమ పెట్టుకున్న అమర్‌ని స్వామిని సూలికెరె సమీప ప్రాంతానికి గత గురువారం సాయంత్రం తీసుకువెళ్లి నిందితుడు దాడి చేశాడు. ఆయన మెడలోని 100 గ్రాముల గొలుసుతో పరాయ్యాడు. బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా ప్రాణాపాయం తప్పింది. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కార్యాచరణ పూర్తి చేసి నిందితుడ్ని శనివారం అరెస్టు చేశారు. అమర్ వద్ద గతంలో నిందితుడు కొంత కాలం పని చేశాడు. అదే నమ్మకంతో అతని వెంట వెళ్లి దోపిడీకి గురయ్యాడనని పోలీసులు తెలిపారు.

విషాహార ప్రభావంతో ఇద్దరి పరిస్థితి విషమం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : విషం కలిపిన సాంబారు అన్నం తిన్న మద్దెరెడ్డి, మంజునాథ్, సుబ్రహ్మణి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. పొరుగింటి పాపిరెడ్డి తనకు పరిచయం ఉన్న చౌడరెడ్డికి కిరాయి ఇచ్చి వీరు తినే సాంబారులో శుక్రవారం రహస్యంగా విషాన్ని కలిపించాడని గుర్తించారు. మొత్తం ఎనిమిది మంది అస్వస్థతకు గురి కాగా, వారిలో ఐదుగురికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు శనివారం వివరించారు. బాధితుని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో బాగేపల్లి పోలీసులు కార్యాచరణ చేపట్టి పాపిరెడ్డి, చౌడరెడ్డిని ఇప్పటికే అరెస్టు చేశారు.

ఆధునిక సేద్యానికి చక్కని దారులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగర ప్రజలతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల రైతులను విపరీతంగా ఆకట్టుకుంటున్న బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయ నేతృత్వ 'కృషి మేళా-2025' విశేషంగా ఆకట్టుకుంటోంది. జీకేవీకే ప్రాంగణంలో కొనసాగుతున్న ఈ ప్రదర్శనకు ఆదివారంతో ముగింపు పలుకుతారు. ఈ రెండు రోజుల్లో 19 లక్షల మంది ప్రదర్శనాంశాలను తిలకించారని అధికారులు వివరించారు. శనివారం సెలవు కావడంతో ఐటీ, బీటీ ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు జీకేవీకే ప్రాంగణానికి ఉదయమే పెద్ద సంఖ్యలో కదలివచ్చారు. ఎటుచూసినా సందడి నెలకొంది. ఇష్టమైన పూల మొక్కలు, వాటి విత్తనాలు, సేంద్రియ ఎరువుల తయారీ, ఆధునిక యంత్రాలు, చిరుధాన్యాలు, బేకరీ పదార్థాలు, ఆకట్టుకునే కుందేళ్లు, కోళ్లు, అలంకార చేపలను కొనుగోలు చేశారు. మిద్దె మీద మొక్కలు పెంచడానికి వీలుగా అభివృద్ధి చేసిన విత్తనాల కోసం ఎక్కువ మంది ఆరాతీశారు. పురుగులు, కీటకాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను తిలకించేందుకు ప్రజలు పోటీపడ్డారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రయోగాత్మకంగా చేపట్టిన వివిధ పంటల సాగు వివరాలు తెలుసుకున్నారు. కొత్త విధానాలు ఎంచుకుని ఉత్పత్తులు పెంచుకోవడానికి రైతులు అనేకానేక వివరాలను ప్రత్యేకంగా ఆరాతీశారు. ప్రదర్శన ఆఖరి రోజు- ఆదివారం అనూహ్యంగా రద్దీ నెలకొంటుందని అంచనా వేస్తున్నారు.

ఆధునిక సాంకేతికతతో సేంద్రియ బెల్లం తయార్!

కృషిమేళాకు పోటెత్తిన రైతులు, సామాన్యులు

సేద్యానికి ఆధునిక యంత్రాలు సిద్ధం

భూవ్యాపారి అశ్లీల వ్యవహారం

ప్రముఖ నటి ఫిర్యాదు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : పలు కన్నడ సినిమాల్లో నటించిన ఒక కథానాయకిని వేధించిన ఆరోపణలపై ఏవీఆర్ గ్రూపు వ్యవస్థాపకుడు అరవింద్‌రెడ్డిని నగర పోలీసులు శనివారం అరెస్టు చేశారు. మహారాజ బళ్లారి టస్కర్స్ క్రికెట్ జట్టుకు ఆయన నేతృత్వం వహిస్తున్నాడు. శ్రీలంక నుంచి బెంగళూరుకు చేరుకున్న అతన్ని అరెస్టు చేశామని పోలీసులు ధ్రువీకరించారు. కన్నడలో 9 చిత్రాల్లో కథానాయికగా నటించిన నటికి- అరవింద్‌కు 2021 నుంచి పరిచయం ఉంది. శ్రీలంకలో లార్డ్స్ క్రికెట్ కప్ వేడుకలను ప్రారంభించేందుకు ఆమెను తనతో తీసుకువెళ్లాడు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య బాంధవ్యం పెరిగింది. అదే ఏడాది చివరి నుంచి నటికి దూరంగా ఉంటూ వచ్చాడు. కొద్ది రోజులుగా ఆమెకు ఫోన్ చేసి బెదిరిస్తున్నాడనేది తాజా ఆరోపణ. 'వివాహం చేసుకుంటానని 2024లో చెప్పాడు. అతనితో వివాహం ఇష్టం లేని నటి నిద్రమాత్రలను ఎక్కువ మోతాదులో తీసుకుని బలవన్మరణానికి ప్రయత్నించింది. ఆ సమయంలో అరవింద్ ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స ఇప్పించాడు. మళ్లీ ఆమెను వేధించడం తీవ్రం చేశాడు' అనే ఫిర్యాదు నేపథ్యంలోనే అరెస్టు చేసి, విచారణను కొనసాగిస్తున్నారు.

ఓటు చోరీకి అడ్డుకట్ట ఎన్నడు?

ఎన్నికల సంఘాన్ని నిలదీసిన కాంగ్రెస్

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా భాజపా ఓట్ల చోరీకి పాల్పడుతోందని కార్మిక శాఖ మంత్రి సంతోశ్‌లాడ్ ఆరోపించారు. స్వతంత్రంగా వ్యవహరించవలసిన ఎన్నికల కమిషన్‌ను తన గుప్పిట బంధించి, అక్రమ మార్గంలో అధికారాన్ని దక్కించుకుంటోందని దుయ్యబట్టారు. బిహారు ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువ కాంగ్రెస్ సమితి ప్రతినిధులు స్వాతంత్ర్య ఉద్యానవనంలో శనివారం ధర్నాకు దిగారు. ఎన్నికల కమిషన్, భాజపా, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరియాణాలో 25 లక్షలు, మహారాష్ట్రలో 45 లక్షల ఓట్లు అధికంగా చేర్చారని, బిహార్‌లోనూ ఓటరు జాబితా కన్నా, ఎక్కువ మంది ఓటర్లు ఎలా వచ్చారని తమ నాయకుడు రాహుల్‌గాంధీ అడిగిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ నేరుగా బదులివ్వలేదన్నారు. తమకు ఓటు వేయరని తెలిస్తే, వారి పేర్లను తొలగించి, ఆ స్థానంలో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల పేర్లు చేర్చుకుంటున్నారని ఆక్రోశించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ సలీం అహ్మద్, రాజ్యసభ సభ్యుడు జీసీ చంద్రశేఖర్, పార్టీ నాయకులు రమేశ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయభాను, మంజునాథ్ తదితరులు ఆందోళనకు నేతృత్వం వహించారు.

నినాదాలు చేస్తున్న సంతోశ్‌లాడ్, సలీం అహ్మద్, చంద్రశేఖర్, రమేశ్ తదితరులు

పార్టీ పతాకాలను ప్రదర్శిస్తున్న కార్యకర్తలు

పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్న కార్యకర్తలు

ధర్మజ్యోతి దేదీప్యమానం!

ధర్మస్థల ప్రవేశద్వారం.. చక్కని దీపాలంకరణ

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : కార్తిక మాస చివరి శనివారం.. ధర్మస్థలలో లక్షదీపోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీక్షేత్రంతో పాటు.. చుట్టుపక్కల గ్రామాలనూ సర్వాంగ సుందరంగా అలంకరించారు. దీప తోరణాలతో మెరిపించారు. రహదారులు, భవనాలు, దుకాణాలు, కార్యాలయాలు, వస్తు సంగ్రహాలయం, కార్ల ప్రదర్శనాలయం, వృక్షాలకూ దీప తోరణాలు చుట్టేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కదలివచ్చి శ్రీమంజునాథుడిని దర్శించుకుంటున్నారు. వారికి వసతి, భోజన వ్యవస్థ, తాగునీటి సేవలు సవ్యంగా సమకూర్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

పరిసర సౌందర్యం.. ధర్మస్థలానికే తలమానికం

రహదారుల పొడవునా.. కాంతి తోరణాలు

దారి పొడవునా చక్కని అలంకరణ

చాముండికి మహాపూజ

ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి ఉపకరించే 'శక్తి' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాక.. ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. కార్తిక మాస శుభదినాల్లో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉందని చాముండి బెట్టను చూస్తే ఇట్టే చెప్పేయొచ్చు. శుక్రవారం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు రాగా, శనివారం ఆ రద్దీ మరీ ఎక్కువగా కానవచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గురువారానికి కార్తిక మాసం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఆదివారం రద్దీ కొనసాగుతుందని చాముండి బెట్ట అభివృద్ధి ప్రాధికార ప్రతినిధులు అంచనా వేశారు. రద్దీకి అనుగుణంగా కొండపై ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

-న్యూస్‌టుడే, మైసూరు

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	95
క్యారెట్-	105
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	95
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	70
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	160

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	135
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

సుల్వాడిలో జనాక్రోశం

చామరాజనగర, న్యూస్‌టుడే : సుల్వాడిలో మారమ్మ దేవాలయంలో విషం కలిపిన ప్రసాదాన్ని వితరణ చేసిన ఆధ్యాత్మికవేత్త ఇమ్మడి మహదేవస్వామికి బెయిలు ఇవ్వడాన్ని ఖండిస్తూ స్థానికులు ధర్నాకు దిగారు. ఏడేళ్ల కిందట చోటుచేసుకున్న ఘటనలో 17 మంది మరణించగా, 123 మంది అస్వస్థతకు గురయ్యారు. ఆరోగ్యం క్షీణించడంతో బయట చికిత్స చేయించుకునేందుకు న్యాయస్థానం ఏడాది పాటు బెయిలు ఇచ్చింది. నాటి ఘటనలోని బాధితులు, వారి కుటుంబ సభ్యులు సుల్వాడిలోని కిచ్చుగుత్తి మారమ్మ దేవాలయం వద్ద పెట్రోలు క్యాన్లు పెట్టుకుని శుక్రవారం ఆందోళనకు దిగారు. ప్రభుత్వం స్పందించి, సర్వోన్నత న్యాయస్థానం సహకారంతో మహదేవస్వామి బెయిలు రద్దు చేయించాలని నినాదాలు చేశారు.

ఆలయం ముంగిట ధర్నా చేస్తున్న స్థానికులు

బాంబు బూచి చూపిన రెని తండ్రి.. కన్నీరు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : పాఠశాలల్లో బాంబులు పెట్టామని ఈ-మెయిల్‌లో బెదిరింపు లేఖలు పంపించిన నిందితురాలి తండ్రిని ఉత్తర విభాగం సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు విచారించారు. నిందితురాలు రెని జోశిల్దాను బాడీ వారెంటుపై ఇప్పటికే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు పోలీసులు తీసుకువెళ్లారు. నిందితురాలి తండ్రి గోల్డ్‌విన్‌ను సుదీర్ఘంగా విచారణ చేశారు. తన కుమారుడు కెనడాలో ఉన్నాడని, తన కుమార్తె ఉద్యోగం పేరిట బెంగళూరులో గదిని అద్దెకు తీసుకుని ఉండేదని ఆయన తెలిపారు. తన కుమార్తె అలా ఎందుకు చేసిందో తనకు ఇప్పటి వరకు తెలియదని కన్నీరు పెట్టారు. మరోవైపు రెని ప్రియుడు దీవిజ్ ప్రభాకర్‌ను విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపించినా స్పందించలేదని పోలీసులు తెలిపారు. విచారణకు హాజరు కాకపోతే, న్యాయస్థానంలో అర్జీ వేసుకుని అతన్ని అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ధర్మస్థలలో వస్తు ప్రదర్శన ప్రారంభం

జ్ఞానం, విజ్ఞానం, సృజనాత్మకతకు ఈ వస్తు ప్రదర్శన నిదర్శనమని ధర్మాధికారి వీరేంద్రహెగ్గడే పేర్కొన్నారు. ధర్మస్థలలో లక్షదీపోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం వస్తు ప్రదర్శనశాలను ధర్మాధికారి, ఎమ్మెల్యే హరీష్ ప్రారంభించారు. ధర్మస్థల గ్రామాభివృద్ధి సంస్థకు చెందిన సిరి, వైవిధ్య సుందర గ్రామీణ హస్త కళా వస్తువులు, పరిశ్రమలు, దుస్తులు, చిరుధాన్య దుకాణాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ధర్మాధికారి వ్యక్తిగత కార్యదర్శి ఎ.వి.శెట్టి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు

పరిసరాల సంరక్షణపై అవగాహన పెరగాలి

కార్యక్రమంలో పాల్గొన్న రామమూర్తి, యల్లప్పరెడ్డి తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : బాలలు తరగతి గదులకే పరిమితం కాకుండా ప్రకృతి విన్యాసాలతో కొత్త అంశాలను తెలుసుకోనేందుకు ఏర్పాటు చేసిన ఎక్యా వన-(ఫ్రెండ్స్) ఉత్సవాన్ని అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే ప్రారంభించారు. శనివారం నైస్‌రోడ్డులోని ఎక్యా పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరవాది యల్లప్పరెడ్డి, వన్య జీవి అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఉల్లాస్‌కారంత్, మాజీ రాజ్యభ సభ్యుడు, సీఎం ఆర్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు కె.సి.రామమూర్తి, సబితా రామమూర్తి, త్రిషా రామమూర్తి పాల్గొన్నారు.

హోసూరు కబుర్లు

నకిలీ ఓటర్లను తొలగించాలని వినతి

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు జాబితాలో నకిలీ ఓటర్లను తొలగించాలని ఏఐఏడీఎంకే జిల్లా కార్యదర్శి, మాజీ మంత్రి పి.బాలకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం హోసూరు సబ్‌కలెక్టర్ ఆకృతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో 12,793 ఓటర్ల పేర్లు అనుమానాస్పదంగా ఉన్నాయని, వాటిని పరిశీలించి తొలగించాలని కోరారు. ఓటరు జాబితాలను సవరించాలంటే ముఖ్యమంత్రి స్టాలిన్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. బిహార్‌లో వలే ఇక్కడ కూడా మా పార్టీ మన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్‌ను కలిసిన వారిలో అసెంబ్లీ ఇన్‌ఛార్జి కలసపాక్కం ఎమ్మెల్యే పన్నీర్‌శెల్వం, పార్టీ ప్రముఖులు మదన్, హేమనాథ్, తదితరులు ఉన్నారు.

సబ్‌కలెక్టర్ ఆకృతికి వినతిపత్రం అందజేస్తున్న బాలకృష్ణారెడ్డి తదితరులు

వైభవంగా దీపలక్ష్మీ పూజలు

హోసూరు, న్యూస్‌టుడే : కార్తిక దీపోత్సవాల సందర్భంగా హోసూరులోని కుంబేశ్వరస్వామి ఆలయంలో దీప లక్ష్మీ కార్యక్రమం వైభవంగా జరిగింది. మహిళలు సంప్రదాయ దుస్తులతో దేవతలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసి దీపాలు వెలిగించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

దీపాలు వెలిగిస్తున్న మహిళా భక్తులు

జనాభా సేకరణ ప్రారంభం

డెంకణీకోట, న్యూస్‌టుడే : జిల్లాలో మొదటి సారిగా అంచెట్టిలో జనాభా లెక్కల సేకరణను ప్రారంభించారు. ఒక వీధిలో సేకరిస్తున్న వివరాలను సెన్సెస్ డైరెక్టర్ సుందరేశ్ బాబు, కలెక్టర్ దినేశ్‌కుమార్ పరిశీలించారు. జనాభా వివరాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించారు. కార్యక్రమంలో అంచెట్టి తహసీల్దార్ గోకుల్‌నాథన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ నిర్వాహణాధికారులు పాల్గొన్నారు.

వివరాలు పరిశీలిస్తున్న డైరెక్టర్, కలెక్టర్

అదృశ్యమైన మహిళ బావిలో శవమై తేలింది

బర్గూరు (డెంకణీకోట) న్యూస్‌టుడే : బర్గూరు తాలూకా పోచంపల్లి శివారు సంతూరుకు చెందిన వేలు భార్య లక్ష్మి (49) మూడు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఎక్కడ వెతికినా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం ఆమె గ్రామ శివారులోని మురుగన్ ఆలయం వద్ద బావిలో శవమై కనిపించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగుతేజం వెంకటరమణ మృతి

బేరికె, (న్యూస్‌టుడే) : బేరికె గ్రామానికి చెందిన తెలుగు తేజం, ఆదర్శ విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటరమణ (87) అనారోగ్యంతో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం పరిధిలో ఓ కుగ్రామానికి ఆయన కుప్పంలో టీచర్ ట్రైనింగ్ చేసి బేరికె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరారు. ఇక్కడే స్థిరపడిన ఆయన ఉద్యోగ విరమణ తర్వాతా ఆధ్యాత్మిక, సేవాకార్యక్రమాల్లో కొనసాగారు. తెలుగు పండితుడు అత్తిముగం విశ్వనాథ్, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. హోసూరులో జరిగిన అంత్యక్రియల్లో వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది తెలుగు ఉపాధ్యాయులు, తెలుగు బాషాభిమానులు పాల్గొన్నారు.

చిత్రకళా పరిషత్తులో మీనా బజార్

బెంగళూరు (గాంధీనగర) : కళలు, హస్తకళాకృతులు, చేనేత, జీవనశైలి ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాల మీనా బజార్ చిత్రకళా పరిషత్తులో ప్రారంభమైంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు, వ్యాపారులు తమ ప్రాంతంలో ప్రాచుర్యం పొందిన, సంప్రదాయక ఉత్పత్తులను తమ స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. ప్రముఖ వీడియో కంటెంట్ క్రియేటర్ సంతోషి మేఘరాజ్ ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ నెలాఖరు వరకు ప్రదర్శన కొనసాగనుంది.

లోహ విగ్రహాల విభాగంలో సంతోషి మేఘరాజ్

సెమీఫైనల్స్‌కు అంధుల మహిళల జట్టు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : సంప్రసిద్ధి క్రీడాప్రాంగణంలో జరుగుతున్న భారత అంధుల ప్రపంచ కప్ టీ-20 మహిళల క్రికెట్ పోటీల్లో భారత జట్టు సెమీ ఫైనల్‌కు చేరింది. శనివారం జరిగిన ఈ పోటీలో భారత జట్టు తొలి సారిగా బరిలో పాల్గొన్న అమెరికా జట్టుపై విజయం సాధించింది. ఓపెనర్లు సిమ్రాన్‌జిత్ 31 పరుగులు, ఎన్.ఆర్.కావ్యా 21 పరుగులు సాధించి జట్టు విజయానికి కారకులయ్యారు.

ఐదు పాలికెల్లో సామూహిక స్వచ్ఛత పనులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార పరిధిలోని ఐదు నగరపాలికెలు శనివారం అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛత పనులను చేపట్టాయి. ఉదయం ఆరు గంటల నుంచి పారిశుద్ధ్య కార్మికులు ఆయా ప్రాంతాల్లో స్వచ్ఛత పనుల్లో నిమగ్నమయ్యారు. రహదారులు, పాదచారి మార్గాల్లో ఉన్న చెత్తతో పాటు భవన నిర్మాణ వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తదితర వాటిని తొలగించి వాహనాల్లో తరలించారు. రహదారులకు అడ్డంగా ఉన్న కేబుల్ తీగలను తొలగించారు. రహదారి పక్కన ఉన్న మట్టి తొలగించి దాన్ని వాహనాలకు ఎత్తి డంపింగ్ యార్డులకు పంపించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. చిక్కపేట, సిటీ మార్కెట్, గాంధీనగర, చామరాజపేట, బసవనగుడి, విజయనగర, హలసూరు, శివాజీనగర, కె.ఆర్.పురం, మహదేవపుర, బ్యాటరాయనపుర, హెబ్బాళ్, యలహంక, విద్యారణ్యపుర, దాసరహళ్లి, కెజీహళ్లి, మాగడిరోడ్డు తదితర ప్రాంతాల్లో సామూహికంగా కార్మికులు శుభ్రత పనులు చేపట్టారు. ఆయా పాలికె కమిషనర్లు కార్మికులతో కలిసి టీ సేవించారు. అక్కడే కార్మికుల సమస్యలను ఆలకించారు. ఇక నుంచి ప్రతి శనివారం సామూహిక స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టి నగరాన్ని అంటువ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తామని అధికారులు ప్రకటించారు.

గాంధీనగరలో రహదారిని శుభ్రం చేస్తున్న కార్మికులు

పారిశుద్ధ్య కార్మికులతో కలిసి టీ సేవిస్తున్న కమిషనర్ సునీల్‌కుమార్

త్వరలో మధుగిరి జిల్లా ఏర్పాటు

తుమకూరు, న్యూస్‌టుడే : దేశంలోనే అత్యధికంగా 45 డ్రైవింగ్ పరీక్షా కేంద్రం రాష్ట్రంలో నిర్మించనున్నట్లు రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. శనివారం మధుగిరిలో రవాణాశాఖ నూతన కార్యాలయం, వాహనాల డ్రైవింగ్ పరీక్షా కేంద్రం, పట్టు పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయాలను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఇలాంటి కేంద్రాలను నిర్మించలేదని తెలిపారు. 5800 బస్సులను ఇప్పటికే కొనుగోలు చేశామని, మరో 2000 బస్సులను కొనుగోలుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఎమ్మెల్యే రాజణ్ణ వినతి మేరకు మధుగిరి తాలూకాలోని 21 గ్రామాలకు బస్ సౌకర్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజణ్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తుమకూరు పారిశ్రామిక ప్రాంతమైన వసంతనరసాపురం కొడిగేనహళ్లి మార్గంగా కొత్త బస్‌సర్వీస్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. మధుగిరిని జిల్లా కేంద్రంగా ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రవాణాశాఖ ఎండీ అక్రంపాషా, కమీషనర్ ఓంకారేశ్వరి వై.టి తిమ్మయ్య గాయిత్రీదేవి, పురసభ అధ్యక్షుడు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన బస్సును ప్రారంభిస్తున్న మంత్రి రామలింగారెడ్డి, ఎమ్మెల్యే రాజణ్ణ తదితరులు

మైలారలింగేశ్వర క్షేత్రానికి బస్సు ప్రారంభం

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని నాగలమడక హోబళి బి.కె.హళ్లి గ్రామం నుంచి పుణ్యక్షేత్రం మైలారలింగేశ్వర క్షేత్రానికి నూతన బస్సు సర్వీసును శనివారం ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గ్రామమైన బి.కె.హళ్లికి బస్సు సర్వీసులు కావాలని గ్రామస్తులు కోరేవారన్నారు. అనంతరం భక్త కనకదాసు జయంతిలో ఎమ్మెల్యే పాల్గొని కనకదాసు విగ్రహానికి పూజలు చేశారు. కార్యక్రమంలో తుముల్ డైరెక్టర్ చంద్రశేఖరరెడ్డి, గుత్తేదారుడు శంకరరెడ్డి, ఈరారెడ్డి, జి.నరసింహారెడ్డి, రామాంజినప్ప, శేషప్ప, ఆనందప్ప, శివకుమార్, హనుమంతరాయప్ప, నారాయణస్వామి, మంజునాథ, వెంకటాపురం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

అధికారులే విధ్వంసాలకు కారకులు

తుమకూరు : పరిసరాలను సంరక్షించాల్సిన అధికారులే విధ్వంసానికి కారకులు కావడం సిగ్గుచేటుగా ఉందని ఉప లోకాయుక్త, న్యాయమూర్తి బి.వీరప్ప అసంతృప్తి వ్యక్తం చేశారు. తుమకూరు శివారులోని అమలాపురం గ్రామం వద్ద ఉన్న క్రషర్‌ను న్యాయమూర్తి శనివారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. క్రషర్ యజమానులు కొండలు, గుట్టలను తవ్వడంతో పరిసరాలకు హాని ఏర్పడుతోందని మండిపడ్డారు. కొండలను విధ్వంసం చేయడానికి అనుమతి ఎవరిచ్చారని ప్రశ్నించారు. క్రషర్‌లో పనులు చేస్తున్న కార్మికులతో మాట్లాడిన న్యాయమూర్తి ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోవాలన్నారు. [illegible] ఉప లోకాయుక్త పోలీస్ అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పంచాయతీ సభా ప్రాంగణంలో లోకాయుక్తలో నమోదైన కేసులకు సంబంధించి రెండో రోజు విచారణ చేపట్టారు. కొరటగెరె, తుమకూరు తాలూకాల కేసులను విచారించారు. జిల్లాధికారి శుభాకల్యాణ్, సీఈఓ ప్రభు, పోలీస్ అధికారి, కమీషనర్ పాల్గొన్నారు.

క్రషర్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఉపలోకాయుక్త వీరప్ప

సమస్యలు వింటున్న న్యాయమూర్తి వీరప్ప, జిల్లాధికారి శుభాకల్యాణ తదితరులు

తిమ్మక్క చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలి

పావగడ, న్యూస్‌టుడే : విద్యార్థులు విద్యతో పాటు పరిసరాలపై అవగాహన పెంపొందించుకోవాలని, మొక్కలు నాటి సంరక్షించాలని తాలూకా విద్యాశాఖాధికారి రేణుకమ్మ సూచించారు. పట్టణంలోని గురుభవన మైదానంలో సాలుమరద తిమ్మక్క నాటిన వేపచెట్టు వద్ద శమీవృక్ష ట్రస్టు, ఆదర్శ పాఠశాల, కస్తూరిబా వసతి పాఠశాలలు, పాత్రికేయులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సాలుమరద తిమ్మక్క సంతాప సభలో ఆమె మాట్లాడారు. చిరుప్రాయంలోనే భర్తను పోగొట్టుకొని తనకు సంతానం లేకపోయినా మొక్కలనే సంతానంగా భావించి సంరక్షించారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్, సావిత్రమ్మ, శమీవృక్ష సమితి అధ్యక్షుడు సత్యలోకేష్, ఆర్.టి.ఖాన్, ప్రకాశ్‌నాయక, విలేకర్లు హనుమంతరాయప్ప, ఎం.హనుమంతరాయప్ప, మైకేల్ నాడర్, మల్లికార్జున, చంద్రప్ప, రిజ్వానుల్లా, సుజాత, తాడప్ప, సంధ్య, శిల్ప, కల్పన పాల్గొన్నారు.

ముగిసిన అంతర కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు

బెంగళూరు (క్రీడలు): బెంగళూరు నగర విశ్వవిద్యాలయం అంతర కళాశాలల అథ్లెటిక్స్ పురుషుల విభాగంలో కోరమంగలకు చెందిన సెయింట్ ఫ్రాన్సిస్, మహిళల విభాగంలో మౌంట్‌కార్మెల్ కళాశాల జట్లు ఓవర్‌ఆల్ ప్రశస్తిని అందుకున్నాయి. కంఠీరవ క్రీడాప్రాంగణంలో ముగిసిన పోటీలో పురుషుల విభాగంలో మల్లేశ్వరం ఏఈఎస్ కళాశాలకు చెందిన డి.ప్రతీక్, మహిళల గ్రూపులో మౌంట్‌కార్మెల్ కళాశాలకు చెందిన ఎస్.లేఖనాప్రసాద్ అత్యుత్తమ అథ్లెట్స్‌గా వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు. విశ్వవిద్యాలయం ప్రతినిధులు కె.శివశంకర్, మహమ్మద్ సిబ్గతుల్లా, శ్రీనివాసులు, జగదీశయ్య, మహదేవస్వామి, నిర్మలా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

జ్ఞాపికతో మౌంట్‌కార్మెల్ కళాశాల క్రీడాకారిణులు

'అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి'

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార పరిపాలనలో చక్కని పనులు జరుగుతున్నాయని, ప్రజలు కూడా సహకరించాలని జీబీఏ ముఖ్య కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. శనివారం జీబీఏ కేంద్ర కార్యాలయంలో గ్రేటర్ బెంగళూరు ప్రాధికార పాలికె నౌకరుల కన్నడ సంఘం ఏర్పాటు చేసిన రాజ్యోత్సవం వేడుకల్లో వివిధ రంగాల్లో సాధకులకు పునీత్‌రాజ్‌కుమార్ ప్రశస్తి ప్రదానం చేసి, పాలికె అధికారులు, నౌకర్లను సత్కరించారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ డైరెక్టర్ డి.రూపా మౌద్గిల్, విశ్రాంత ఐఏఎస్ అధికారి సి.సోమశేఖర్, పశ్చిమ నగర పాలికె కమిషనర్ కె.వి.రాజేంద్ర, ఉప కమిషనర్ రవీంద్ర, మాజీ మేయర్ జె.హుచ్చప్ప, గ్యారంటీ పథకాల సమితి అధ్యక్షుడు జి.కృష్ణప్ప, నౌకర్ల సంఘం అధ్యక్షుడు అమృత్‌రాజ్, సాయిశంకర్, కన్నడ సాహిత్యపరిషత్ అధ్యక్షుడు ప్రకాష్‌మూర్తి పాల్గొన్నారు. సాధకులు ఎస్.పి.శశికల, కాంతరాజు సురేష్, రూపేష్‌రాజణ్ణ, బి.రామమూర్తి, రంజన్, రాణిశేఖర్, కాంచన ఎస్.రెడ్డి, నాగరాజ్, మోహన్‌రెడ్డి, వినోద్‌కుమార్, రాజు, జి.మధు మహంతేష్, నాగేష్ రామకృష్ణ, శ్రీకాంత్‌గురుమూర్తి, రమేష్, వసంత కుమార్, శంకరరావు, శ్రీనివాసగౌడ, ఆర్.కిశోర్‌లను సత్కరించారు.

మహేశ్వరరావు, ముఖ్యులతో సన్మానితులు

ఐరన్‌మ్యాన్ ప్రపంచ పోటీలకు ఆర్మీ అధికారులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : గోవాలో జరుగుతున్న ఐరన్‌మ్యాన్ పోటీల్లో అత్యుత్తమ సాధనలు చేసిన బెంగళూరు ఏఎస్‌సీ సెంటర్‌కు చెందిన సమాధాన్ బాబా సాహెబ్ థోరట్, మేజర్ ఆదిత్యయాదవ్, మేజర్ ఆదిత్య బిస్వా.. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రపంచ పోటీలకు అర్హత పొందారు. వీరి సాధనలతో ప్రపంచ స్థాయిలో భారత సైనికుల ప్రగతి వెలుగులోకి రానుందని ఆర్మీ సర్వీస్ సెంటర్ కళాశాల ప్రతినిధులు తెలిపారు.

సమాధాన్ బాబాసాహెబ్

ఆదిత్యయాదవ్

ఆదిత్యబిస్వా

వేర్వేరు ఘటనల్లో ముగ్గురి మృతి

ముళబాగిలు, న్యూస్‌టుడే : కోలారు జిల్లాలోని బంగారుపేట ఆనందగిరి సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అలంబాడి గ్రామానికి చెందిన నవీన్ (28)అనే ద్విచక్రవాహనదారుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పనులు ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా ఓ వాహనం ఢీకొనింది. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. ★ నగర శివార్లలోని జాతీయ రహదారిపై కావ్యగ్రాండ్ హోటల్ సమీపంలో జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు. ★ ముళబాగిలు అంబేడ్కర్ నగర్‌కు చెందిన యువకుడు మధు (22) శనివారం గ్రామశివార్లలోని కె.భయ్యపన్నహళ్లి రోడ్డులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మరణానికి కారణం తెలియలేదు. ముళబాగిలు నగర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నేడు కార్తికమాస వనభోజనాలు

గుమ్మడి సాంబశివరావు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : కమ్మవారి సంఘం బెంగళూరు నార్త్ అధ్వర్యంతో కార్తికమాస వనభోజనం కార్యక్రమాన్ని యలహంకలోని నిట్టే మీనాక్షి కళాశాల రహదారి, రేయాన్ అంతర్జాతీయ పాఠశాల ఎదురుగా ఉన్న ప్రత్తిపాటి ఆంజనేయులు తోటలో నిర్వహిస్తున్నట్లు కమ్మవారి సంఘం బెంగళూరు నార్త్ అధ్యక్షుడు గుమ్మడి సాంబశివరావు తెలిపారు. ముఖ్య అతిథులుగా కాంటినెంటల్ కాఫీ ప్రోడక్ట్ లిమిటెడ్ అధ్యక్షుడు చల్లారాజేంద్రప్రసాద్, సినీనటుడు బండ్లగణేశ్, హైదరాబాద్ కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ అధ్యక్షుడు గూడూరు సత్యనారాయణ, తానా మాజీ అధ్యక్షుడు సతీశ్ వేమన, బెంగళూరు రీగల్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ ఉండవల్లి సూరిరాజు, బెంగళూరు టీటీడీ సలహా సమితి అధ్యక్షుడు కనకమేడల వీరాంజనేయులు పాల్గొంటారని వివరించారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 9.30 గంటల వరకు విష్ణు పూజ, సత్యనారాయణస్వామి వ్రతం, 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గాయని లలిత బృందం సంగీతలహరి ఉంటుందన్నారు. 12 గంటలకు ప్రధాన అతిథి చల్లారాజేంద్ర ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2.30 గంటల వరకు వనభోజనం అనంతరం సాంస్కృతిక, ఆటవిడుపు కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు.

జాతీయ చదరంగం పోటీలకు సమర్థ్‌భట్ ఎంపిక

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠ-నాగమంగల మండ్యలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలుర చదరంగం పోటీల్లో చక్కని ప్రతిభ చాటిన ధర్మస్థల ఎస్‌డీఎం ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన **సమర్థ్‌భట్** జాతీయ పోటీలకు అర్హత సాధించాడు. ఏడో తరగతి చదువుతున్న ఈ బాలుడు జాతీయ పోటీలకు ఎన్నికైనందుకు విద్యా సంస్థ యాజమాన్యం, పాఠశాల ముఖ్యోపాధ్యాయినులు, ఉపాధ్యాయులు అభినందించారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : ఉత్తమ గ్రంథాలు, పుస్తకాలను చదవడం ద్వారా సమస్యలను ఎదుర్కొనే యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సాహితీవేత్త రాజశేఖరప్ప తెలిపారు. శనివారం ఇక్కడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, బీఆర్ అంబేడ్కర్ లాంటి నేతలు గ్రంథాలయాలను ఉపయోగించుకొని అపారమైన జ్ఞానాన్ని సంపాదించారన్నారు. రచయితలు అనంద్‌కుమార్, యశోద, గుడ్డదేశ్వరప్ప, స్వామి, జిల్లా గ్రంథాలయ ప్రధాన అధికారి బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటాలకు పుష్పార్చన చేస్తున్న రాజశేఖరప్ప, తదితరులు

కర్ణాటకలో అదృశ్యం.. కుప్పంలో మృతదేహం?

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే : పురపాలిక పరిధిలోని జగనన్న కాలనీలో నిర్మాణ దశలో ఉన్న ఓ ఇంట్లో శనివారం సాయంత్రం కర్ణాటక పోలీసులు సోదాలు చేశారు. ఇంట్లో తవ్వకాలు చేస్తుండగా మనిషి కుళ్లిన వాసన రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. దీంతో కర్ణాటక పోలీసులు తవ్వకాలు ఆపేసి.. కేసు వివరాల కోసం తిరిగి వెళ్లారు. అయితే బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి గత నెల అదృశ్యం కాగా.. అతని భార్య ఫిర్యాదు మేరకు ఈ నెల మొదటి వారంలో కిడ్నాప్ కేసు నమోదు చేశారు. ఆదివారం కర్ణాటక పోలీసుల సమక్షంలో మళ్లీ తవ్వకాలు చేపట్టనున్నట్లు సమాచారం. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యార్థుల సృజనాత్మకతకు ప్రోత్సాహం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : విద్యార్థుల్లోని ప్రతిభ, సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు నారాయణ గ్రూపు విద్యాసంస్థల్లో క్లబ్స్ కల్మినేషన్-2025 ప్రారంభమైంది. ఈ క్లబ్‌ల ద్వారా 13 వేల మంది విద్యార్థులను ఆవిష్కరణల వైపు ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉన్నామని సంస్థ యాజమాన్య ప్రతినిధి డాక్టర్ సింధూర తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి లాంఛనాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పిక్సిల్ పాలెట్టే, సినర్జీ ఎక్స్, ఐడియా వాల్ట్, గ్లోబల్ వాక్స్ పేరిట ఈ క్లబ్‌ల ద్వారా డిజైన్ స్టూడియోలు, చర్చాగోష్ఠులు, ఆవిష్కరణ ప్రయోగశాలలు నిర్వహిస్తామని వివరించారు. ఆయా రంగాల్లో నిపుణులు విద్యార్థులకు మార్గదర్శులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

లాంఛనం వద్ద బోధకులు, విద్యార్థులు

చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచాల్సిన అవసరం ఉందని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శివరాజు తెలిపారు. యలహంకలోని నీలకంఠేశ్వర తెలుగు ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవంతో ఆయన మాట్లాడారు. నేటి బాలలకు చదువుతో పాటు లోకాజ్ఞానంపై అవగాహన కలిగించాలన్నారు. క్యాన్సర్ అవగాహన, మత్తు పదార్థాలు, వ్యక్తిత్వం అభివృద్ధి తదితర అంశాలపై నిర్వహించిన పోటీల విజేతలకు ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు రుద్రరాజు వెంకటరవి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు రెడ్డిరాణి, ట్రస్టు సభ్యులు శ్రీధర్ బి.తిమ్మయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో రుద్రరాజు వెంకటరవి, శివరాజు, రెడ్డిరాణి తదితరులు

విద్యార్థుల ఉజ్వల భవితపై దృష్టి

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : ఎలాంటి ఆధారం లేదని నిరుత్సాహపడకుండా అశ్రమంలో ఉన్న వారందరూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఏసీపీ మేరీ శైలజా పేర్కొన్నారు. హెసరుఘట్టలోనే నిసర్గ గ్రామస్పర్శ ట్రస్టు అశ్రమంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఏటా ఇక్కడి పిల్లలకు అవసరమైన సరకులను అందిస్తామన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకుడు గోపీనాథ్, మేనేజర్ నితిన్, కన్నడ సేన అబ్బిగిరి అధ్యక్షుడు జేమ్స్, పోలీసులు, చిన్నారులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవంలో చిన్నారులు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

నేడు జీవిత బీమా ఉద్యోగుల సమావేశం

రాయచూరు, న్యూస్‌టుడే : జీవిత బీమా ఉద్యోగుల సంఘం 34వ సాధారణ సమావేశాన్ని ఆదివారం రాయచూరు ఎల్ఐసీ విభాగ కార్యాలయంలో నిర్వహిస్తామని సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, గౌరవ అతిథిగా సీనియర్ డివిజినల్ మేనేజర్ ప్రసాద్ బసవరాజ్ హాజరవుతాయన్నారు. రాయచూరు అధ్యక్షుడు ఎం. శరణగౌడ అధ్యక్షత వహిస్తారని వివరించారు. జీవిత బీమా ఉద్యోగుల సంఘం

తిమ్మక్క ఆశయాలు కొనసాగిద్దాం

సాలుమరద తిమ్మక్కకు శనివారం వీర సావర్కర్ యువజన సంఘం శ్రద్ధాంజలి ఘటించింది. రాయచూరు గ్రీన్ సంస్థ అధ్యక్షుడు రాజేంద్ర శివాళె ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. తిమ్మక్క మనకు భౌతికంగా దూరమైనా.. పర్యావరణాన్ని రక్షిస్తూ ఆశయాన్ని కొనసాగిద్దామన్నారు. సంఘం సంస్థాపక అధ్యక్షుడు వినాయకరావ్ ప్రసంగిస్తూ మొక్కలనే బిడ్డలుగా భావించి పెంచి పోషించడం స్ఫూర్తిదాయకమన్నారు. సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు రవి కుమార్ కావలి, ఉపాధ్యక్షుడు చామరాజ్ పాటిల్, ప్రతినిధులు విజయరాజ్, విజయకుమార్, ధనుంజయ, వెంకటేష్ ఉప్పార్ పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, రాయచూరు**

దేవదాసీ పద్ధతిని నిర్మూలిద్దాం

ప్రసంగిస్తున్న చీఫ్ జస్టిస్ విభు బఖ్రు

రాయచూరు, న్యూస్‌టుడే : దేవదాసీ పద్ధతిని నిర్మూలించేందుకు మాధ్యమాలు, పౌరులు భాగస్వామం కావాలని కర్ణాటక ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి విభుబఖ్రు పిలుపునిచ్చారు. రాష్ట్ర, జిల్లా న్యాయసేవల ప్రాధికారలు, జిల్లా యంత్రాంగం, జిల్లా న్యాయవాదుల సంఘం సంయుక్తంగా శనివారం రంగమందిరంలో న్యాయ అక్షరాస్యత కార్యక్రమం, ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. కార్యక్రమాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి మాట్లాడుతూ దేవదాసీ పద్ధతి నిషేధాన్ని అమలు చేయాలని, పరిహారాన్ని చెల్లించాలని, పునర్వసతిని కల్పించాలని, ఆరోగ్యం, విద్యను అందించాలని, ఉద్యోగావకాశాలు చూపించాలని ప్రభుత్వానికి సూచించారు.. మాజీ దేవదాసీల స్థితిగతులను అధ్యయనం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమీక్షను సక్రమంగా చేయాలని అధికారులకు సూచించారు. ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి ఎం.జి.శుకురె కమల్ ఉపన్యసిస్తూ పురాతన కాలంలో కొందరు మహిళలను అలంకరించడాన్ని దేవదాసీ పద్ధతిగా వ్యవహరించే వారని చెబుతూ కాలక్రమేణా మారిపోయిందన్నారు. మహిళలు ప్రశ్నించే మనోభావాన్ని అలవరచుకోవాలని కోరారు. రాష్ట్ర న్యాయసేవల ప్రాధికార కార్య నిర్వాహక అధ్యక్షురాలు, న్యాయమూర్తి అను శివరామన్ మాట్లాడుతూ దేవదాసీల సమస్యలను తెలుసుకునేందుకు జిల్లా యంత్రాంగం, న్యాయసేవల ప్రాధికార ప్రతినిధులు శ్రమిస్తున్నారని మెచ్చుకున్నారు. మహిళా ప్రతినిధి మోక్షమ్మ మాట్లాడుతూ సామాజికరుగ్మత అయిన దేవదాసీ వృత్తిని రూపుమాపేందుకు సంఘటితంగా పోరాటం చేస్తున్నామని వివరించారు. హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కె.ఎస్.భరత్, న్యాయసేవల ప్రాధికార రాష్ట్ర సభ్యుడు శశిధర్‌శెట్టి, జిల్లా జడ్జి మారుతి బగాడే, జిల్లా పాలనాధికారి నితీష్, ఎస్పీ పుట్టమాదయ్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ వేదికను అలంకరించారు. మాజీ దేవదాసీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

హాజరైన మాజీ దేవదాసీలు

సమస్యలు పరిష్కరించాలని వినతి

రాయచూరు : దేవదాసీ మహిళలకు ఇస్తున్న రూ.2 వేల పింఛన్‌ను రూ.5 వేలకు పెంచాలని, ఐదెకరాల ఎకరాల వ్యవసాయ భూమిని మంజూరు చేసేందుకు భూ బ్యాంకును స్థాపించాలని, ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేవదాసీ మహిళా విమోచన సంఘం ప్రతినిధులు ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి విభుబఖ్రుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షురాలు హెచ్.పద్మ, గౌరవాధ్యక్షుడు కె.జి.వీరేశ్, కార్యదర్శి హోళమ్మ నాయకత్వంలో శనివారం జిల్లా అదనపు పాలనాధికారి శివానందకు వినతిపత్రం అందజేశారు.

ఊపందుకున్న వరి ధాన్యం ధర

ఒకే పంట ప్రభావంతో..

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రభుత్వ వ్యవసాయ విపణుల్లో (ఏపీఎంసీలు) వరి ధాన్యం ధర ఊపందుకుంది. తుంగభద్ర కాల్వల పరిధిలో రెండో సాగుకు నీరు సరఫరా చేయబోమని ప్రభుత్వం స్పష్టీకరించడంతో అమాంతంగా ధర పెరిగింది. గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని మొన్నటి వరకు రైతాంగం వాపోయింది. అక్టోబరు ఆరంభంలో తీసుకొచ్చిన వడ్లకు వర్తకులు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.1422, గరిష్ఠ ధర రూ.2382, మాదిరి ధర రూ.2142 చెల్లించారు. ఎక్కువ మంది కనిష్ఠానికే అమ్ముకుని నష్టపోయారు. కేంద్రం ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ.2320, మామూలు రకానికి రూ.2300 ఖరారు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన రేటుతో కొనేందుకు నవంబరు రెండో వారం ప్రారంభం వరకూ వ్యాపారులు ససేమిరా అన్నారు. ఒకే పంట దెబ్బకు ఇప్పుడు దిగొచ్చారు. రాయచూరు గంజ్ మార్కెట్‌లో శనివారం కనీస ధర రూ.1819, గరిష్ఠం రూ.2719, కనిష్ఠం రూ.2559 ధర చెల్లించారు. మిల్లర్లు రూ.2700 చెల్లిస్తున్నారు. ఇంకా పెరిగే అవకాశముందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

గంజ్‌లో రహదారిపై ఆరబోసిన వడ్లు

ధాన్యపు రాశులతో గంజ్ కళకళ

తుంగభద్ర, కృష్ణా నదుల, బోరుబావులు కింద పండించిన ఆర్ఎన్ఆర్, సోనామసూరి వడ్లు 10 రోజులుగా రాయచూరు గంజ్ మార్కెట్‌ను ముంచెత్తింది. ఇందులో ఆర్ఎన్ఆర్ రకం అధికం. కాల్వల కింద సాగైన ధాన్యాన్ని తరలించడం ఇటీవల మొదలైంది. దీంతో గంజ్ షెడ్లు ధాన్యపు రాశులతో నిండిపోతోంది. షెడ్లలో నిల్వ చేసేందుకు స్థలం లేక రహదారి మీద ఆరవేస్తున్నారు. శనివారం 21,561 క్వింటాళ్ల విక్రయాలు జరిగాయి. నవంబరు ఆఖరి వరకు మార్కెట్‌కు పంట రానుంది. రైతులు 90 శాతం మిల్లర్లకు, 10 శాతం మార్కెట్‌లో అమ్ముకోవడం సహజమే.

కొనుగోళ్లపై ఆచితూచి

రెండేళ్ల క్రితం తుంగభద్ర, నారాయణపుర (కృష్ణా) జలాశయాల్లో తగినంత నిల్వ లేనందున ఒకే పంటకు పరిమితమయ్యారు. వ్యాపారులు, మిల్లర్లు ఎగబడి కొనుగోలు చేశారు. క్వింటాల్‌కు రూ.2800కు పైగా చెల్లించారు. ఎగుమతులకు డిమాండ్ లేక నష్టపోయారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ సారి కొనుగోళ్లకు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వడ్ల ధర పెరగడం వల్ల బియ్యం రేటు అధికమవుతుందన్న ఆందోళన సామాన్యుల్లో కన్పిస్తోంది.

కార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్త ఆందోళన

గోడపత్రం ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

రాయచూరు, న్యూస్‌టుడే : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని ఏఐసీసీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైత్రి కృష్ణన్ వెల్లడించారు. శనివారం పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని, కనీస వేతనాన్ని రూ.42 వేలు ఖరారు చేయాలని, పొరుగు సేవల పద్ధతికి స్వస్తి పలకాలన్న ప్రధాన డిమాండ్లపై ఒత్తిడి తెస్తామని వివరించారు. దేశంలో 90 శాతం మంది కార్మికులు కనీస వేతనానికి నోచుకోవడం లేదని, ఉద్యోగ, సామాజిక భద్రత కరవైందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికులు తమ హక్కులపై నిలదీసే పరిస్థితి లేదని, వేతనం పెంచాలని కోరితే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదరించడం దేశ వ్యాప్తంగా నెలకొందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే ప్రక్రియ వేగంగా జరుగుతోందని తెలిపారు. వీటిన్నంటిపై నిరంతర పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా గోడపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అజీజ్ జాగీర్దార్, ప్రతినిధులు జిలానీ పాషా, వెంకటేష్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

కన్నడ మనుగడకు కృషి చేద్దాం

రాయచూరు, న్యూస్‌టుడే : కన్నడలోనే మాట్లాడేందుకు ప్రాధాన్యమిస్తూ.. కర్ణాటకలో నివసిస్తున్న ఇతర రాష్ట్రాల వారికి మన భాషను నేర్పిస్తే కన్నడ మనుగడ సాధ్యమని మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య శివానంద పేర్కొన్నారు. రాయచూరు విశ్వవిద్యాలయం సభా భవన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకొన్నారు. అధ్యక్షత వహించిన ఉపకులపతి ఉపన్యసిస్తూ వ్యవహారాలన్నీ కన్నడలో జరిగేలా వాతావరణాన్ని సృష్టిస్తే భాషాభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. రిజిస్ట్రార్ ఎ.చన్నప్ప ప్రసంగిస్తూ ప్రపంచమే గుర్తించే బెంగళూరులో కన్నడ మాయమవుతోందని విచారం వ్యక్తం చేశారు. విద్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రగతిలో దూసుకుపోతున్నట్లే భాష పురోగతికి విద్యార్థులు కృషి చేయాలని కోరారు. ఉప రిజిస్ట్రార్ వెంకటేశ్, మూలాంకనం రిజిస్ట్రార్ జ్యోతి ధమ్మప్రకాశ్, ఆర్థిక విభాగం అధికారి సుయిమీంద్ర కులకర్ణి, డీన్ పార్వతి, ఆచార్యుడు భాస్కర్, విద్యార్థి సంక్షేమ అధికారి బిరాదార్, సిండికేట్ సభ్యులు చంద్రశేఖర్, అఖిల్ సిద్ధిఖి, పత్రికా సంపాదకుడు సిద్ధనగౌడ పాటిల్ పాల్గొన్నారు.

వేదిక మీద ఉప కులపతి, అధికారులు

తటాకం తీరాన పేలిన నిరసన తూటా

స్యాంకీ రక్షణకు నడుంబిగించిన భాజపా

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రాజధాని నగర నడిబొడ్డున విస్తరించిన జలవేణి.. స్యాంకీ చెరువును కాపాడాలంటూ భాజపా నిరసన ప్రదర్శనను నిర్వహించింది. సిల్కు బోర్డు నుంచి హెబ్బాళ కూడలి వరకు నిర్మించ తలపెట్టిన సొరంగ మార్గం స్యాంకీ చెరువు కింద నుంచి వెళ్లేలా డిజైన్ చేశారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ అశ్వత్థనారాయణ ఆరోపించారు. కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె, విపక్ష నేత ఆర్.అశోక్, మాజీ మంత్రి గోపాలయ్య, పార్టీ నాయకులు హరీశ్, సప్తగిరి గౌడతో పాటు స్థానిక నాయకులు, వివిధ మోర్చాల కార్యకర్తలతో స్యాంకీ చెరువు గట్టున శనివారం ధర్నాకు దిగారు. సొరంగ మార్గం పేరిట లాల్‌బాగ్, స్యాంకీ చెరువును నాశనం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అశోక్ దుయ్యబట్టారు. బిహారు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అధికార పార్టీ రూ.400 కోట్లను కర్ణాటక నుంచి పంపించిందని ఆరోపించారు. అధికారాన్ని కట్టబెట్టిన ప్రజల కంట్లో కారం కొట్టి, తమ అధిష్ఠానాన్ని మెప్పించేందుకు నేతలు ప్రయత్నిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. సొరంగ మార్గం ఏర్పాటు చేస్తే స్యాంకీ ఉనికికి భగం కలుగుతుందని ఆరోపించారు. దీనిపై తాను న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. స్యాంకీ నుంచి సదాశివనగర భాష్యం కూడలి వరకు నిరసన జాతాను నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, స్యాంకీని కాపాడాలంటూ నినాదాలు రాసిన అట్టముక్కలను ప్రదర్శించారు.

స్యాంకీ చెరువు వద్ద నినాదాలు రాసిన అట్టలతో ధర్నా చేస్తున్న భాజపా నాయకులు

అగ్రహార వ్యవహారంలో 'ధన్వీర్' విచారణ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : పరప్పన అగ్రహార కారాగారంలో ఖైదీలకు రాజాతిథ్యం కల్పించిన వీడియోలను వైరల్ చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న నటుడు ధన్వీర్‌ను ప్రత్యేక దర్యాప్తు దళం అధికారులు శనివారం విచారించారు. హత్య కేసులో కారాగారంలో విచారణ ఖైదీగా ఉన్న దర్శన్‌కు ధన్వీర్ ఆప్తుడు. అతని చరవాణిని జప్తు చేసుకుని పరిశీలించగా అందులో ఎటువంటి వీడియోలు లేవు. చరవాణి నుంచి తొలగించిన వీడియోలను గుర్తించేందుకు ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపించారు. మరోసారి తాము పిలిచినప్పుడు విచారణకు హాజరు కావాలని సూచించి అతన్ని వెనక్కు పంపించారు.

లైంగిక సతాయింపులపై ఫిర్యాదు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్): తన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఆరోపిస్తూ ఒక ఉద్యోగిని (26) జ్ఞానభారతి ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఆక్టివ్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.ప్రకాశ్ ఆమెను నెలకు రూ.25 వేల వేతనానికి రెండేళ్ల కిందట నియమించుకున్నాడు. రెండు నెలల వేతనం ఇచ్చిన అనంతరం.. ఆర్థిక సమస్య ఉందని చెప్పి, ఆభరణాలు తాకట్టు పెట్టించి రూ.5 లక్షల వరకు తీసుకున్నాడు. భార్య వేధిస్తోందని ఆమెను నమ్మిస్తూ సానుభూతి పొంది, శారీరకంగా లొంగదీసుకున్నాడు. ఆ సమయంలో తీసుకున్న వీడియోలు, ఫొటోలు అడ్డుపెట్టుకుని బెదిరిస్తున్నాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలు కూడా వివాహితే. నిందితుని వేధింపులు తట్టుకోలేక పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఓటు చోరీకి అడ్డుకట్ట ఎన్నడు?

ఎన్నికల సంఘాన్ని నిలదీసిన కాంగ్రెస్

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా భాజపా ఓట్ల చోరీకి పాల్పడుతోందని కార్మిక శాఖ మంత్రి సంతోశ్‌లాడ్ ఆరోపించారు. స్వతంత్రంగా వ్యవహరించవలసిన ఎన్నికల కమిషన్‌ను తన గుప్పిట బంధించి, అక్రమ మార్గంలో అధికారాన్ని దక్కించుకుంటోందని దుయ్యబట్టారు. బిహారు ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువ కాంగ్రెస్ సమితి ప్రతినిధులు స్వాతంత్ర్య ఉద్యానవనంలో శనివారం ధర్నాకు దిగారు. ఎన్నికల కమిషన్, భాజపా, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరియాణాలో 25 లక్షలు, మహారాష్ట్రలో 45 లక్షల ఓట్లు అధికంగా చేర్చారని, బిహార్‌లోనూ ఓటరు జాబితా కన్నా, ఎక్కువ మంది ఓటర్లు ఎలా వచ్చారని తమ నాయకుడు రాహుల్‌గాంధీ అడిగిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ నేరుగా బదులివ్వలేదన్నారు. తమకు ఓటు వేయరని తెలిస్తే, వారి పేర్లను తొలగించి, ఆ స్థానంలో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల పేర్లు చేర్చుకుంటున్నారని ఆక్రోశించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ సలీం అహ్మద్, రాజ్యసభ సభ్యుడు జీసీ చంద్రశేఖర్, పార్టీ నాయకులు రమేశ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయభాను, మంజునాథ్ తదితరులు ఆందోళనకు నేతృత్వం వహించారు.

నినాదాలు చేస్తున్న సంతోశ్‌లాడ్, సలీం అహ్మద్, చంద్రశేఖర్, రమేశ్ తదితరులు

వనభోజనోత్సవాలకు భారీ ఏర్పాట్లు

మాన్వి, న్యూస్‌టుడే : స్థానిక కాకతీయ శిక్షణ సంస్థ ప్రాంగణంలో తాలూకా కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో కార్తిక మాస వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేపట్టారు. శనివారం సంఘం అధ్యక్షుడు నెక్కింటి శ్రీనివాస్‌రావు, కార్యదర్శి జి.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పుట్టప్రసాద్, కోశాధికారి ఎన్.మల్లికార్జున, ఎస్.రమేష్ తదితరులు వేదిక ఏర్పాట్లను పర్యవేక్షించారు. 2 వేల మంది హాజరవుతారని అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సత్యనారాయణస్వామి వ్రత పూజతో ప్రారంభమవుతుంది. డాక్టర్ వాణి కుమారి రాజమండ్రి, సాయిపవన్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రవచన ఉంటుంది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తారు. మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, ఎంపీ కుమార్‌నాయక్, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు సభ్యులు తెలిపారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న సంఘం సభ్యులు

వసతి నిలయంలో ఆకస్మిక తనిఖీ

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకా పంచాయతీ నూతన కార్యనిర్వహణ అధికారి పురురాజ్ సింగ్ శుక్రవారం రాత్రి పట్టణంలోని వివిధ వసతి నిలయాలను తనిఖీ చేశారు. ఒక గదిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని పరిశీలించారు. వసతి నిలయాల రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వసతి నిలయంలో సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛతను కాపాడాలని, బాలికలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖాలీద్ అహ్మద్, దీపా అరళికట్టి, మహాలింగప్ప, వసతి నిలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న పురురాజ్ సింగ్

వైద్యుడి మృతికి సంతాపం

రాయచూరు, న్యూస్‌టుడే : సింధనూరు తాలూకా తెలుగు ప్రముఖుడు, వైద్యుడు రాధాకృష్ణ మృతి చెందడంపై భాజపా నాయకుడు, ప్రవాసాంధ్రుడు సూర్యదేవర నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాయచూరు, కొప్పళ జిల్లాల్లో వేలాది మందికి వైద్య సేవలు అందించారని కొనియాడారు. రాధాకృష్ణ లేని లోటును ఎవరూ తీర్చలేరన్నారు. ఆయన కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని, ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

ఉడుపి బాటలో ప్రమాదం.. ముగ్గురి విషాదాంతం

మంగళూరు, న్యూస్‌టుడే : ఉడుపి శ్రీకృష్ణుడిని దర్శించుకునేందుకు వెళుతున్న సమయంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో బెంగళూరులోని పీణ్యకు చెందిన ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రమ్య (23), రవి (64), నంజమ్మ (75)లు కనుమూయగా.. గాయపడిన కీర్తి, సుశీల, బిందు, ప్రశాంత్‌లను చికిత్స కోసం మంగళూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సిరోడు, అడ్డహొళె జాతీయ రహదారి వద్ద అవైజ్ఞానికంగా నిర్మించిన కూడలితోనే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపించారు. బంట్వాళ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నకిలీ 'నందిని' నెయ్యి ఆటకట్టు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : కర్ణాటక ప్రత్యేకతల 'నందిని బ్రాండ్' పేరిట నాసిరకం నేతిని తీసుకువస్తున్న నలుగురిని బెంగళూరు కేంద్ర నేర నియంత్రణ దళం (సీసీబీ) పోలీస్ అధికారులు శనివారం అరెస్టు చేశారని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. నిందితులను మహేంద్ర, దీపక్, మునిరాజు, అభి అరసుగా గుర్తించారు. వీరి నుంచి రూ.1.26 కోట్ల విలువైన 8,136 లీటర్ల నెయ్యి, నాలుగు వాహనాలు, నెయ్యి తయారీకి వినియోగిస్తున్న యంత్రాలు, కొబ్బరి నూనె, పామాయిల్ డబ్బాలను జప్తు చేసుకున్నామని ప్రకటించారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలోని చిన్న దుకాణాలకు వీరు నెయ్యి స్యాచెట్లు, డబ్బాలను సరఫరా చేసేవారని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని వివరించారు. కర్ణాటక పాల సమాఖ్యలోని జాగృత దళం అధికారులతో కలిసి సరిహద్దుల్లో- తమిళనాడు పరిధిలో పోలీసులు కార్యాచరణ నిర్వహించారని వెల్లడించారు.



ఈనాడు ఒడిశా

ఆదివారం నవంబరు 16, 2025

బిర్సాముండా జాతికి మార్గదర్శి
సీఎం మోహన్ చరణ్‌మాఝి

బిర్సాముండా విగ్రహం వద్ద సభాపతి సురమా, సీఎం మోహన్ తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంగ్లేయులతో పోరాడి వీరమరణం పొందిన బిర్సాముండా భరతజాతికి ఆదర్శప్రాయుడని, ఈ గిరిజన యోధుడు యువతకు మార్గదర్శి అని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అభివర్ణించారు. శనివారం బిర్సాముండా 150వ జయంత్యుత్సవాలను పురస్కరించుకుని భువనేశ్వర్‌లోని అసెంబ్లీ ఆవరణలో ఆ మహనీయుని విగ్రహం వద్ద ప్రముఖులంతా పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో శాసన సభాపతి సురమాపాఢి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఓటీఈటీ ఫలితాలు వెల్లడి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒడిశా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఓటీఈటీ) ఫలితాలు శనివారం ప్రకటించారు. కటక్‌లోని బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (బీఎస్ఈ) అధ్యక్షుడు శ్రీకాంత్ తరై ఫలితాలు ప్రకటించారు. 48,153 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది సెప్టెంబరు 27న పరీక్ష రాశారు.

పర్యాటక వికాసం ధ్యేయంగా ఉత్సవాలు

వేదికపై ఉపముఖ్యమంత్రి ప్రభాతి, డాక్టర్ పాణిగ్రహి, భాజపా నాయకులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పర్యాటక రంగ వికాసమే ధ్యేయంగా శీతాకాలంలో బలిజాత్ర, ఇతర ఉత్సవాలు అన్ని జిల్లాల్లో చేపడుతున్నట్లు పర్యాటకశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ చెప్పారు. భువనేశ్వర్‌లోని కువఖయి నది ప్రాంతంలో కార్తిక పౌర్ణమి నుంచి ప్రారంభమైన బలిజాత్ర శుక్రవారం ముగిసింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభాతి మాట్లాడుతూ ఉపాధికి బాటలు వేస్తున్న పర్యాటక రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉన్నందున రాష్ట్రంలోని అన్ని ప్రముఖ కేంద్రాలను అభివృద్ధిలోకి తేవాలని నిర్ణయించామన్నారు. బలిజాత్రాలో భువనేశ్వర్‌కి చెందిన హైటెక్ ఆసుపత్రి యంత్రాంగం ఉత్సవ ప్రాంగణంలో తాత్కాలిక చికిత్స కేంద్రం ప్రారంభించి బాధితులకు సేవలు చేసినందుకు ఉపముఖ్యమంత్రి హైటెక్ అధినేత డాక్టర్ తిరుపతి పాణిగ్రహిని అభినందించారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు గోలక్ మహాపాత్ర్, అధికార ప్రతినిధి సుదీప్తకుమార్ రాయ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఓడరేవుల్లో కోస్ట్‌గార్డ్ కేంద్రాలు


ఇక్బాల్‌సింగ్ చౌహాన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పరదీప్, గోపాల్‌పూర్, ధమ్రా ఓడరేవుల్లో కోస్ట్‌గార్డ్ కేంద్రాలు, శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని, దీనికి సంబంధించి ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝికి లిఖితపూర్వకంగా తెలియపరిచినట్లు కోస్ట్‌గార్డ్ ఐజీ ఇక్బాల్‌సింగ్ చౌహాన్ చెప్పారు. శనివారం పరదీప్‌లో చొరబాటుదారులు, స్మగ్లింగ్ నియంత్రణకు సంబంధించి కోస్ట్‌గార్డ్ దళాల పెట్రోలింగ్‌పై మాక్‌డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న చౌహాన్ మాట్లాడుతూ జలమార్గం రక్షణకు కట్టుబడిన కోస్ట్‌గార్డ్ మూడు ప్రధాన ఓడరేవుల పరిధుల్లో గట్టి బందోబస్తు చేస్తుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని సీఎంకు తెలియపరిచామన్నారు.

నిధులిచ్చి.. నియామకాలు మరిచారు

రూ.30 లక్షలిచ్చి మౌనం వహించారు

తెలుగు పీఠంపై శ్రద్ధ చూపని ఆంధ్రప్రదేశ్

గోపాలపూర్, న్యూస్‌టుడే: బ్రహ్మపుర విశ్వవిద్యాలయం (భంజవిహార్)లో తెలుగు పీఠం ఏర్పాటు కలగానే మిగిలింది. విజ్ఞానదాయక సదస్సులు, పరిశోధనలకు భంజవిహార్ నిలయం అవుతుందని సంబరపడిన తెలుగు భాషాభిమానుల ఆశలు కలలుగానే మిగిలిపోయాయి.

సీఎంల సమావేశానికి నాలుగేళ్లు

2021 నవంబరు 9న నాటి ముఖ్యమంత్రులు నవీన్ పట్నాయక్(ఒడిశా), జగన్మోహన్‌రెడ్డి (ఆంధ్రప్రదేశ్)లు భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్ కేంద్రంగా సమావేశమయ్యారు. రెండు ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా నలుగుతున్న సమస్యలపై చర్చించారు. విద్యాపరమైన అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది. ఈ క్రమంలో భంజవిహార్‌లో తెలుగుపీఠం, శ్రీకాకుళంలోని అంబేద్కర్ వర్సిటీలో ఒడియా విభాగం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. తర్వాత కొంత కాలం వరకు రెండు రాష్ట్రాల అధికారులు మౌనం వహించారు. దీనిపై 'న్యూస్‌టుడే' భంజవిహార్ ఉపకులపతి (వీసీ) ఆచార్యిణి గీతాంజలి దాస్ దృష్టికి తెచ్చిన తర్వాత చొరవ తీసుకున్నారు. ఉన్నత విద్యాశాఖ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఒప్పందంలో కదలిక వచ్చింది.

ఆచార్యిణి గీతాంజలిదాస్

నిధులున్నా నిస్సహాయతే..

శనివారం భంజవిహార్ వీసీ గీతాంజలిని మళ్లీ 'న్యూస్‌టుడే' దీనిపై సంప్రదించగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగుపీఠం ఏర్పాటుకు రూ.30 లక్షలు నిధులు కేటాయించినా, ఆచార్యుల నియామకంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. అవి భర్తీ అయ్యే వరకు ఏమీ చేయలేమన్నారు. నిధులున్నా నిస్సహాయంగా ఉన్నామని, ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ అధికారులకు లేఖలు రాశామన్నారు. తమవంతుగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, పొరుగు రాష్ట్రం నుంచి స్పందన లేదని చెప్పారు.

పార్టీ మారడం నవీన్ దృష్టిలో ద్రోహమా?

జయను అభినందించిన మోహన్, సామల్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పార్టీ మారడం ద్రోహమా? అని ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి ప్రతిపక్ష నేత నవీన్ పట్నాయక్‌ను ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛ హక్కు అని, విపక్షనేత దీన్ని ద్రోహంగా ఎలా చెప్పగలుగుతున్నారని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నువాపడ ఉప ఎన్నికలో గెలిచిన జయదోల్కియా శనివారం కుటుంబ సమేతంగా భువనేశ్వర్ వచ్చారు. భాజపా కార్యాలయంలో అభినందన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ బిజద ప్రాంతీయ పార్టీ ఆవిర్భావం వెనక ఎంతోమంది నేతలున్నారు. వారిలో కొందర్ని దూరం చేసిన నవీన్ 'బెయిమాని' (ద్రోహం) చేయలేదా? అంటూ నిలదీశారు. ప్రజల తీర్పును గౌరవించడం, హామీలు నెరవేర్చడంతో, ప్రజలతో మమేకం కావడం భాజపా నమ్మిన ఆదర్శం అని, తాము నువాపడ వాసులకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. జయ తండ్రి రాజేంద్ర డోల్కియా సేవల్ని సీఎం ప్రస్తుతించారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్, గిరిజన సంక్షేమం, విద్యాశాఖ మంత్రి నిత్యానంద గొండ్ తదితర నేతలు పాల్గొన్నారు. జయకు పుష్పగుచ్ఛాలతో స్వాగతించారు. ఈ సందర్భంగా జయ మాట్లాడుతూ తండ్రి రాజేంద్ర ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడం, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయడం తన లక్ష్యాలన్నారు.

దోల్కియాను సన్మానిస్తున్న మోహన్

జగన్నాథుని సన్నిధిలో పూజలు

తర్వాత జయ కుటుంబ సమేతంగా పూరీ వచ్చారు. శ్రీక్షేత్రంలో జగన్నాథుని సన్నిధిలో పూజలు చేశారు. దీనికి ముందురా ఎన్నికల అధికారి నుంచి అసెంబ్లీకి ఎన్నికైనట్లు ధ్రువపత్రం తీసుకున్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

నువాపడ అసెంబ్లీ ఉప ఎన్నికలో విజయం సాధించిన జయ డోల్కియాను మాజీ ముఖ్యమంత్రి, బిజద సారథి నవీన్ పట్నాయక్ అభినందించారు. రాజకీయ పార్టీలకు ఉత్థానపతనాలు సహజమని, ఓటరు దేవుళ్ల తీర్పును గౌరవిస్తున్నామని, బిజద ప్రజల శ్రేయస్సు కోసం నిరంతర సేవలందిస్తుందని శుక్రవారం రాత్రి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు.

రోజూ ప్రమాదాలే... అయినా నిర్లక్ష్యమే..!

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర శివారున లంజిపల్లి బైపాస్ కూడలిలోని 16వ నెంబరు జాతీయ రహదారి మృత్యు మార్గంగా మారింది. కూడలికి అవతలివైపున పలు విద్యాసంస్థలు, జనావాసాలు, హోటళ్లు తదితరాలున్నాయి. నిత్యం వందలాది మంది వాహన చోదకులు ఈ కూడలి వద్ద జాతీయ రహదారికి అటు, ఇటు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో జాతీయ రహదారిపై వేగంగా రాకపోకలు సాగించే భారీ వాహనాలు, రహదారి దాటుతున్న వాహనాలతో ఇక్కడ రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఇటీవల కూడలి దాటుతున్న ఓ కారును లారీ ఢీకొనడంతో ఓ వృద్ధురాలు మృతిచెందారు, తీవ్రంగా గాయపడ్డ మరో మహిళ భువనేశ్వర్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. గతంలో ఈ కూడలిలో ద్విచక్ర వాహనంపై వస్తున్న దంపతులు భారీ వాహనం ఢీకొని ఘటనా స్థలంలోనే కన్నుమూశారు. ఇవి కొన్ని ఘటనలు మాత్రమే.

నిత్యం ప్రమాదాలకు నిలయమైన లంజిపల్లి బైపాస్ కూడలి

ప్లైవంతెన నిర్మించాలంటూ డిమాండు

ప్రమాదాలకు నిలయమైన లంజిపల్లి బైపాస్ కూడలిలో 16వ నెంబరు జాతీయ రహదారిపై ప్లైవంతెన నిర్మించాలని వివిధ సంస్థలు, వ్యక్తులు, స్థానికులు దీర్ఘకాలంగా డిమాండు చేస్తూ వస్తున్నారు. ఇదే డిమాండుతో గంజాం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మనోజ్ పట్నాయక్ ఈ ఏడాది జులైలో స్థానిక హిల్‌పట్నా క్రిస్టియన్ వీధిలోని భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) బ్రహ్మపుర కార్యాలయం బయట ధర్నా నిర్వహించారు. ఆయనతోపాటు పలు సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం పట్నాయక్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేరిట ఓ వినతిపత్రాన్ని కార్యాలయం అధికారులకు అందజేశారు.

వారధి మంజూరైనా.. ప్రారంభం కాని పనులు

లంజిపల్లి కూడలి వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై ప్లైవంతెన మంజూరైందని, రెండు సంస్థలకు వీటి నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు ఎన్‌హెచ్ఏఐ బ్రహ్మపుర పథక సంచాలకుడు, డీజీఎం (సాంకేతిక) ఈ ఏడాది ఆగస్టులో తనకు లేఖ పంపించారని గంజాం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మనోజ్ పట్నాయక్ చెప్పారు. బుధవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ప్లైవంతెన పనులు ప్రారంభించిన ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారన్నారు. ఇంతవరకూ పనులు ప్రారంభం కాలేదన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి ప్లైవంతెన నిర్మాణం పనులు త్వరగా ప్రారంభించాలని ఆయన కోరారు.

జాతీయ రహదారిపై వాహనాల వేగ నియంత్రణకు ఏర్పాటు చేసిన సూచీలు

విజిలెన్స్ వలకు చిక్కిన ఏడీ, కార్యదర్శి

సత్యానంద బెహరా

రమాకాంత మెహర్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీలకు చెల్లించాల్సిన పరిమిత వేతనం (స్టైఫండ్) విడుదల కోసం లంచం తీసుకున్న వస్త్ర పరిశ్రమ సహాయ సంచాలకుడిని విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు చేనేత కార్మికుల సహకార సంస్థ కార్యదర్శి విజిలెన్స్ వలకు చిక్కారు. విజిలెన్స్ వర్గాలు మీడియాకు వెల్లడించిన వివరాల మేరకు. . సోన్‌పూర్ జిల్లా వస్త్ర పరిశ్రమ (టెక్స్‌టైల్స్) సహాయ సంచాలకుడిగా సత్యానంద బెహరా విధులు నిర్వహిస్తున్నారు. చేనేత పారిశ్రామిక రంగం ప్రచార పథకం కింద నైపుణ్య శిక్షణ తీసుకున్న విద్యార్థులకు రోజుకి రూ.200 చొప్పున వేతనాన్ని చెల్లిస్తారు. శిక్షణ అనంతరం దీనిని విడుదల చేసేందుకు బెహరా, సహకార సంస్థ కార్యదర్శి రమాకాంత్ మెహర్ రూ.80 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితులు విజిలెన్స్ అధికారులను ఆశ్రయించగా, వారి సూచన మేరకు తొలి వాయిదా కింద రూ.36 వేల లంచం తీసుకుంటుండగా బెహరాను అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి ఇద్దరిపై సంబల్‌పూర్ విజిలెన్స్ పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. బెహరాకు చెందిన మూడు చోట్ల, మెహర్‌కు చెందిన ఓ చోట సోదాలు నిర్వహిస్తున్నారు.

బావిలో పడిన ఏనుగు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సుమారు రెండేళ్ల వయసున్న ఓ గున్న ఏనుగు ప్రమాదవశాత్తు జారి బావిలో పడిపోయిన ఘటన బొలంగీర్ జిల్లా మురిబాహల్ రేంజ్ పరిధిలో చోటు చేసుకుంది. అటవీ వర్గాల సమాచారం మేరకు.. లాతసాహడ గ్రామ సమీపంలో బావిలో గున్న ఏనుగు పడిపోయింది. సమాచారం అందుకున్న సిబ్బంది దానిని కాపాడే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందుకోసం బావికి సమాంతరంగా జేసీబీ సాయంతో మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో ఓ అటవీ ఉద్యోగికి తీవ్ర గాయాలు కావడంతో ఆయనను కంటాభంజి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏనుగును కాపాడేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

విజయోత్సవాలు

బిహారు ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం, నువాపడ ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి జయ డోల్కియా విజయం నేపథ్యంలో భాజపా నాయకుడు, గంజాం జిల్లా చికిటి ఎమ్మెల్యే మనోరంజన్ ద్యాన్ సామంత్రాయ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి విజయోత్సవాలు నిర్వహించారు. పాత్రపురంలోని ఎమ్మెల్యే నివాస భవనం వద్ద భాజపా కార్యకర్తలు బాణసంచా కాల్చి, నృత్యాలు చేస్తూ సందడి చేసి, అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

సిమిలిపాల్‌లో పులుల లెక్కింపు మొదలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అఖిల భారత పులుల లెక్కింపు-2026ను సిమిలిపాల్‌లో శనివారం ప్రారంభించారు. జాతీయ పులుల సంరక్షణ అథారిటీ(ఎన్టీసీఏ) వర్గాల సమాచారం మేరకు రెండు దశల్లో లెక్కింపు నిర్వహించనున్నారు. మొదటి దశలో సిమిలిపాల్ దక్షిణ డివిజన్ పరిధిలో మొదలైన లెక్కింపు నవంబరు 22 వరకు కొనసాగనుంది. 103 అటవీ బీట్‌లలో సర్వేల కోసం 103 శిక్షణ బృందాలను మోహరింపజేశారు. రెండో దశ కింద లెక్కింపు డిసెంబరు 1 నుంచి మొదలుపెట్టనున్నారు. 1321 గ్రిడ్స్ వ్యాప్తంగా(ఒక్కో గ్రిడ్ 2 చ.కి.మీ.) నిర్వహించిన ఈ సర్వే కోసం మొత్తం 1500 ట్రాప్ కెమెరాలను వినియోగించనున్నారు.

అటవీ ప్రాంతంలో లెక్కింపు చేపడుతున్న బృందం

పిల్లల ఆరోగ్యం.. తల్లిదండ్రుల బాధ్యత

బాలల నృత్యాభినయం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బాలలకు తాజా కాయగూరలు వండి వడ్డించాలని, జంక్‌ఫుడ్‌లకు వారిని దూరంగా ఉంచాలని, పిల్లల ఆరోగ్య సంరక్షణ బాధ్యత తల్లిదండ్రులదేనని అతిథులు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక 'క్రాంతి' సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నగర శివారున ప్రభుత్వ ఐటీఐ ఆవరణలోని ఆడిటోరియంలో 'రెడ్ రోజ్ బాలల ఉత్సవాలు' నిర్వహించింది. నిర్వాహక సంస్థ ఎగ్జిక్యూటివ్ సంచాలకుడు డాక్టర్ దేవానంద దాస్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) ఉప కమిషనర్ కల్యాణి సంఘమిత్ర దేవి, విశ్వహిందూ పరిషత్ గంజాం జిల్లా అధ్యక్షుడు అజిత్ కుమార్ మహాపాత్ర్, ఎంకేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి ఛాతి, క్షయ విభాగం సహాయ ఆచార్యుడు డాక్టర్ ప్రియజిత్ జెనా, మహాన్ సంఘ్ అధ్యక్షుడు సుశాంత సాబత్ తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధి నుంచి బాలల విముక్తి కోసం అంతా దృష్టి పెట్టాలని వారు కోరారు. ఇంతకుముందు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు అతిథులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. తొలుత క్యాన్సర్ బారిన పడ్డ ఆరేళ్ల బాలుడి చేతుల మీదుగా జ్యోతిని వెలిగించి వేడుకలు ప్రారంభించారు. చివరిగా క్రాంతి సంస్థతోపాటు జిల్లాలో వివిధ ప్రాంతాల్లోని సంస్థలకు చెందిన బాలబాలికలు పాల్గొని నృత్యాలతో అలరించారు.

బహుమతులతో వివిధ పోటీల విజేత బాలలు. చిత్రంలో నిర్వాహకులు

బాలలకు విచిత్ర వేషధారణ పోటీలు

స్థానిక ఆంధ్ర మహిళా సమాజం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి బాలలకు విచిత్ర వేషధారణలు, ఇతర పోటీలు నిర్వహించారు. స్థానిక కాపు వీధిలోని సమాజ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విక్టరీ అకాడమీ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ (బ్రహ్మపుర)కు చెందిన బాలబాలికల విచిత్ర వేషధారణలు, నృత్యాలు అలరించాయి. సమాజం అధ్యక్షురాలు మోణింగి కామేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రతినిధులు ఈపరి విమల, ఈపరి శ్రీదేవి, మార్షల్ ఆర్ట్స్ శిక్షకులు బి.సతీష్‌కుమార్ రావు, కైవల్య బడముండి తదితరులు విజేత బాలలకు బహుమతులు అందజేశారు. - న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

రెండు రోజుల్లో 1500 కి.మీ. ప్రయాణం
మణిపూర్ నుంచి ఒడిశా చేరుకున్న అమూర్ గద్ద

శాటిలైట్ ట్రాన్స్‌మీటర్ అమర్చి ఉన్న గద్ద

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అమూర్ జాతికి చెందిన ఓ గద్ద కేవలం రెండు రోజుల్లో 1500 కి.మీ. ప్రయాణించింది. శాటిలైట్ ట్రాన్స్‌మీటర్ అమర్చిన ఈ గద్ద మణిపూర్ నుంచి ఒడిశాకు చేరుకుంది. భారత్ వన్యప్రాణుల సంస్థ (డబ్ల్యూఐఐ)కు చెందిన సీనియర్ శాస్త్రవేత్త సురేష్‌కుమార్ ఈ వివరాలను వెల్లడించారు. ట్రాన్స్‌మీటర్ అమర్చిన మగ గద్ద (అపాపంగ్)ను నవంబరు 11న మణిపూర్ అటవీ ప్రాంతంలో వదిలారు. ఒడిశాలోని బాలేశ్వర్, సతకోషియా, పుల్బాణీ మీదుగా ఎగిరిన గద్దను నవంబరు 13న ఉదయం 11.30లకు కొంధమాల్‌లోని బాలిగూడ ప్రాంతంలో గుర్తించారు. 3.5 గ్రాముల బరువున్న ట్రాన్స్‌మీటర్ అమర్చిన మరో రెండు ఆడ గద్దలను (అహు, అలాంగ్) వదిలినట్లు సురేష్ పేర్కొన్నారు.

భక్తులను దేవుళ్లుగా సేవించాలి

శ్రీక్షేత్ర అధికారులు, పాలకవర్గం ప్రతినిధులతో పాలనాధికారి పాఢి, కలెక్టర్ పరిడాలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: భక్తులు దేవుళ్లతో సమానమని, వారికి సేవలు చేయడం భగవత్ ఆరాధనతో సమానమని, ఈ సత్యాన్ని శ్రీక్షేత్ర సిబ్బంది, సేవాయత్‌లు అలవర్చుకోవాలని పాలనాధికారి అరవింద పాఢి చెప్పారు. శుక్రవారం రాత్రి పూరీ శ్రీక్షేత్ర పాలనా కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించిన పాలనాధికారి పాఢి తూర్పుతీర దివ్యధామం జగన్నాథ సన్నిధి అని, ఇక్కడ విధులు నిర్వహించడం ఒక వరమని తెలిపారు. శ్రీక్షేత్రాభివృద్ధి, నూతన నిర్మాణాలు, సౌకర్యాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చిన నేపథ్యంలో మనమంతా నిష్ఠగా విధులు నిర్వహిద్దామని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ ఆదాయ, వ్యయ నివేదికలు పరిశీలించారు. కార్తికంలో బాధ్యతగా విధులు నిర్వహించిన వారికి యంత్రాంగం అభినందించింది. సమావేశంలో పూరీ జిల్లా పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ, ఎస్పీ ప్రతీక్‌సింగ్, ఇతర అధికారులు, పాలకవర్గం, సేవాయత్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

amrutha FERTILITY & IVF
Sector-10 MVP Colony, Visakhapatnam
సంతాన సాఫల్యత మరియు గైనకాలజీలో 20 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన డా॥ N.V. వసుధ గారి ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతికతతో, ఉన్నత ప్రమాణాలతో స్థాపించిన "అమృత ఫెర్టిలిటీ & ఐ.వి.ఎఫ్."

Dr. N.V. VASUDHA
MD (Andhra Medical College)
DRM (KIEL, Germany)
Fertility Specialist
Gynecologist
Laparoscopic Surgeon
www.amruthaivf.com

SERVICES AVAILABLE
- OVULATION INDUCTION
- IUI
- IVF / ICSI
- TESE / ICSI
- SPERM / EGG / EMBRYO FREEZING
- SPERM / EGG / EMBRYO DONATION
- LASER ASSISTED HATCHING
- ANDROLOGY
  - COMPUTER ASSISTED SEMEN ANALYSIS
  - SPERM DNA FRAGMENTATION
  - TESTICULAR BIOPSY
  - VARICOCELE SURGERY
- HYSTEROSCOPY/ LAPAROSCOPY

For Appointment: 9216969123 / 9000018618

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

(c) eenadu

ప్రాచీన మందిరంలో అష్టధాతు విగ్రహాల చోరీ

నారాయణస్వామి మందిరం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా తారాసింగ్ రాజా పరిధిలో నారాయణపట్నంలోని ప్రాచీన నారాయణ స్వామి మందిరంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దొంగలు పడ్డారు. మందిరంలోని అష్టధాతువులతో తయారైన నాలుగు రాధాకృష్ణ విగ్రహాలు, రెండు నర్సింహ విగ్రహాలు, ఇతర సామగ్రి చోరీ చేశారు. శనివారం సమాచారం అందుకున్న భంజనగర్ ఎస్డీపీఓ దీపక్ కుమార్ మిశ్ర, తారాసింగ్, భంజనగర్ గ్రామాల అధికారులు శుభశ్రీ పూజారి, జీబానంద జెనా సిబ్బందితో మందిరానికి చేరుకుని చోరీ జరిగిన వైనాన్ని పరిశీలించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు సేకరించారు. శ్వాన బృందంతో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. గతంలో ముమునుసర ప్రాంతాన్ని పాలించే భంజ రాజవంశీయులు అప్పట్లో ముమునుసర రాజధాని కట్టారు, దాని పరిసరాల్లోని నారాయణపట్నం తదితర చోట్ల పలు మందిరాలు నిర్మించారు. వీటిలో నారాయణస్వామి మందిరం ఒకటి కావడం గమనార్హం. 1993లో కట్టులోని ప్రాచీన జగన్నాథ మందిరంలో దొంగలు పడి విలువైన ఆభరణాలు చోరీ చేశారు. నేటికీ అవి లభ్యం కాలేదు.

ఆదివాసీల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఆదివాసీల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశగా నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు బ్రహ్మపుర ఎంపీ ప్రదీప్ కుమార్ పాణిగ్రాహి అన్నారు. బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాలు పురస్కరించుకుని గంజాం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం 'జన జాతీయ గౌరవ సంవత్సరం' వేడుకలు ఘనంగా జరిగాయి. చికిటి ఎమ్మెల్యే మనోరంజన్ ద్యాన్ సామంతరాయ్, కలెక్టర్ వి.కీర్తివాసన్, అదనపు కలెక్టర్ సునీల్ కెర్కెటా, సబ్‌కలెక్టర్ అవినాష్ కుమార్, సమితి అధ్యక్షురాలు సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మపుర నగరంలోని వేడుకల్లో పాల్గొన్న బ్రహ్మపుర ఎంపీ, చికిటి ఎమ్మెల్యే, గంజాం పాలనాధికారి తదితరులు

బ్రహ్మపుర నగరంలో బిర్సా ముండా జీవితంపై నృత్య రూపకం ప్రదర్శన

కొరాపుట్: గిరిజన మహాయోధుడు బిర్సాముండాకు నివాళులర్పిస్తున్న హిందుస్థాన్ ఏరోనాటిక్స్ మజ్దూర్ సంఘ సభ్యులు

గొట్టపుబావి మరమ్మతులు.. కంపు నీళ్లే దిక్కు

కాలువ వద్ద మురుగునీటిని సేకరిస్తున్న మహిళలు

జయపురం, న్యూస్‌టుడే: నెల రోజులుగా గ్రామంలో ఉన్న గొట్టపు బావి మరమ్మతులకు గురవ్వడంతో కాలువ నీటిని సేకరించి వాడుతున్నట్లు కొరాపుట్ జిల్లా దసమంతపుర్ సమితి చిరాల పంచాయతీ జనరగుడ గ్రామంలో చోటు చేసుకుంది. వాడుకలకు ఉపయోగించిన కాలువలో మురుగు నీరే తాగుతున్నామని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇంజినీర్ సంజీవ్‌కుమార్‌ను అడగ్గా పంచాయతీ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హ్యూమన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రముఖ గాయకుడు హ్యూమన్ సాగర్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని భువనేశ్వర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రి వైద్యులు శనివారం తెలిపారు. ఆయనను ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచామని, చికిత్సకు శరీరం సహకరించడం లేదని తెలిపారు. మూత్రపిండాలు, కాలేయం పాడవడంతో ఆయన శుక్రవారం రెండోసారి ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. ఆయన కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు విపక్ష నేత నవీన్‌పట్నాయక్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

పైపు విరిగి రహదారిపై నీరు

నవరంగపూర్ జిల్లా పపడహండి సమితి మైదల్‌పూర్‌లో రెండు రోజులుగా మెగా వాటర్ ప్రాజెక్టు పైపు విరిగిపోయి రహదారిపై నీరు ప్రవహిస్తోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నవరంగపూర్

హితకారిణి పాఠశాలకు వందేళ్లు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ మలంచా ప్రాంతంలో ఉన్న హితకారిణి హిందీ పాఠశాల 1925లో నిర్మించారు. ఈ పాఠశాల నిర్మించి వందేళ్లు పూర్తయిందని పాఠశాల కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది.

దేశభక్తి ఉట్టి పడేలా ర్యాలీ

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. గుణుపురం కళాశాల వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్య, క్రీడల శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కలెక్టర్ అశుతోష్ కులకర్ణితో కలిసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. వేలాది మంది ప్రజలు, కళా బృందాలు, మిషన్‌శక్తి మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ అభిషేక్ దిలీప్, మమత గౌడ, శివ ప్రసాద్ గౌడ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న మంత్రి, కలెక్టర్ తదితరులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

కలెక్టర్ కార్యాలయం ఎదుట వినతి పత్రంతో ఒడిశా ఆదివాసీ అధికార మంచ్ సభ్యులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా రాష్ట్రంలో నివసిస్తున్న సుమారు 70 శాతం మంది గిరిజనులు అభివృద్ధిలో వెనకబడి ఉన్నారంటూ శనివారం ఒడిశా ఆదివాసీ అధికార మంచ్ సభ్యులు కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని గవర్నర్ పేరిట 13 డిమాండ్లతో వినతి పత్రాన్ని రెవెన్యూ ఏడీఎం మునీంద్రకు అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దొండపాటి రైత్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద 200 రోజుల పని కల్పించి రూ.600 దినసరి వేతనం ఇవ్వాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. డిమాండ్లు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఆందోళన చేస్తామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సునామ్ మండల్, సభ్యులు ఎం.బంగారి, త్రినాథ్ బెహరా పాల్గొన్నారు.

ఐక్యతా పాదయాత్ర

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రఘురాం మచ్ఛో తదితరులు

కొరాపుట్, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఐక్యతా పాదయాత్రలో కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్, కొరాపుట్ ఎమ్మెల్యే రఘురాం మచ్ఛో, పలు యువ సంఘాల సభ్యులు, నాగరిక సంఘ సభ్యులు పాదయాత్రలో పాల్గొన్నారు.

నిరంతర కృషితో లక్ష్యసాధన

రాయగడ, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే నిర్దిష్ట లక్ష్యం ఏర్పాటు చేసుకుని దానిని సాధించేందుకు నిరంతర కృషి చేయాలని సబ్ కలెక్టర్ రమేష్‌కుమార్ జెనా అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక దీప్తి ఉన్నత పాఠశాల 22వ వార్షికోత్సవ సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు గోపీ ఆనంద్, ప్రిన్సిపల్ గ్రేసీ పాల్గొన్నారు.

సంప్రదాయ నృత్యంలో విద్యార్థులు

మహిళల నైపుణ్యానికి అద్దం పడుతున్న ఉత్పత్తులు

• ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉత్కళ రాష్ట్ర ఉత్పత్తులు గుర్తింపు పొందాయని, స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళల నైపుణ్యానికి ఇవి అద్దం పడతాయని ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ పేర్కొన్నారు. దిల్లీలోని భారత్ మండపంలో 44వ ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ (ఐఐటీఎఫ్)-2025 ప్రారంభం ఒడిశా పెవిలియన్ ఏర్పాటైంది. ఇందులో రాష్ట్రానికి చెందిన ఉత్పత్తులన్నీ ప్రదర్శితమవుతున్నాయి. దీన్ని శుక్రవారం రాత్రి ప్రభాతి ప్రారంభించి రాష్ట్ర ఉత్పత్తుల గురించి వివరించారు. ఎస్‌హెచ్‌జీ మహిళలు అంకురాలు (స్టార్టప్) ఏర్పాటు చేసే స్థాయికి చేరుకున్నారు. కార్యక్రమంలో ఒడిశా భవన్ అధికారులు, దిల్లీలో ఉన్న ఒడియా ప్రముఖులు పాల్గొన్నారు.

ఒడిశా పెవిలియన్ ప్రారంభిస్తున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి

ముఖ్యమంత్రి మాఝికి అభినందన

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: నువాపడ ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి జయఢోలకియా భారీ మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భువనేశ్వర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హాజరైన ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝికి రాష్ట్ర భాజపా ఉపాధ్యక్షుడు కోడూరు నారాయణరావు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కోడూరు నారాయణరావు

న్యాయవాదికి నివాళులు

నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం న్యాయవాదుల సంఘం తరఫున శనివారం దివంగత న్యాయవాది నరసింహ పట్నాయక్‌కు నివాళులర్పించారు. న్యాయవాది మృతికి కోర్టు కాంప్లెక్స్ సమీపంలో ఉన్న న్యాయవాదుల సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు సరోజ్‌కాంత్ అధ్యక్షతన సంతాపం తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిశ్ర, పి.రమేష్ పాత్ర్, మదన్‌మోహన్ నాయక్ పాల్గొన్నారు.

అలరించిన గాత్ర కచేరీ

అనన్య సరళ, అబ్బిజల గానాలాపనలు, పక్క వాద్యాల్లో కళాకారుల సహకారం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక 'శ్రీ త్యాగరాజ భక్త సమితి' ఆధ్వర్యంలో రెండు రోజుల వార్షిక సంగీతోత్సవాల్లో తొలిరోజు శుక్రవారం రాత్రి స్థానిక ప్రకాశం హాల్లో జరిగిన శాస్త్రీయ గాత్ర కచేరీ సంగీతాభిమానుల్ని అలరించింది. విజయవాడకు చెందిన గాయనులు ఎం.అనన్య సరళ, ఎం.అబ్బిజల గానం చేశారు. వయోలిన్‌పై ఎ.వి.కె.ఆదిత్య (విశాఖపట్నం), మృదంగంపై సీహెచ్.చాణిక్య చంద్ర (కవిటి), కంజిరపై సీహెచ్.రవికుమార్ (కవిటి)లు చక్కని సహకారం అందించారు.

విద్యార్థులకు మొక్కలు అందజేత

రాయగడ, న్యూస్‌టుడే: ఉత్కళ మీడియా సంఘం సభ్యులు విద్యార్థులకు మొక్కలు అందజేసి ఇంటివద్ద నాటి సంరక్షించాలని సూచించారు. శనివారం ఆర్ఎస్ఈయూన్యూస్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దయానంద ఖడంగా, మనోజ్‌కుమార్ సాహు, కేశవ పట్నాయక్, న్యాయవాది ప్రదీప్‌దాస్, ప్రధానోపాధ్యాయులు సుందరానికి మిశ్ర పాల్గొన్నారు.

మొక్కలు అందుకున్న విద్యార్థులు, చిత్రంలో నిర్వాహకులు

పంట ధ్వంసం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా కేసియాడి సమితిలోని ఖెజరా గ్రామ పంట పొలాల్లో ఏనుగుల గుంపు ప్రవేశించింది. చేతికొచ్చిన పంటను ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఉచిత కంటి పరీక్షలు..

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా లిడిగాం పంచాయతీ ఝుడిగూడలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉచిత కంటి పరీక్షల శిబిరం జరిగింది. సునేత యోజనలో భాగంగా ఈ శిబిరంలో 35 మందికి పరీక్షలు చేశారు. డా. విజయ్‌కుమార్ ఆచార్య, సీహెచ్‌ఓ బబితా నాయక్ పాల్గొన్నారు.

పుట్‌సిల్‌లో ఈకో రిట్రీట్ ప్రారంభం

కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే రామచంద్ర కడం

కొరాపుట్, జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా సిమిలిగుడ సమితి దుదారి పంచాయతీ పుట్‌సిల్‌లో శనివారం ఈకో రిట్రీట్ ప్రారంభమైంది. ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడా చేతుల మీదుగా పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ పర్యవేక్షణలో ప్రారంభమైంది. కార్యక్రమంలో పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడం, అదనపు పాలనాధికారి తపన్‌కుమార్ నాయక్, బీడీఓ జస్మిన్‌కుమార్ ప్రధాన్, తహసీల్దార్ దేబబ్రత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఆదివాసీ జాతి హక్కుల కోసం ఉద్యమాలు చేసి అమరుడైన భగవాన్ బిర్సా ముండా ఆశయాల స్ఫూర్తితో పనిచేయాలని ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి అన్నారు. బిర్సా 150వ జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని బిజు కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, కాశీనగర్ సమితి అధ్యక్షురాలు బల్ల సాయమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే రూపేష్, గవర తిరుపతిరావు

విజ్ఞానం... వినోదాల సమాహారం ప్లానిటోరియం

ప్లానిటోరియం వద్ద లయన్స్ క్లబ్ సభ్యులతో విద్యార్థులు

రాయగడ, న్యూస్‌టుడే: స్థానిక అపరాజిత లయన్స్ క్లబ్ వారు రైతుల కాలనీకి చెందిన నవజీవన్ ట్రస్ట్‌లో ఉంటున్న 90 మంది విద్యార్థులతో శుక్రవారం భాకురుగుడ గ్రామంలో నాగావళి ప్లానిటోరియంను సందర్శించారు. అందులో సౌర వ్యవస్థ, నక్షత్ర మండలం, గ్రహ సంచారం వంటివి చూసిన విద్యార్థులు విజ్ఞానం...వినోదం రెండూ ఉన్నాయని క్లబ్ అధ్యక్షుడు జి.రామకృష్ణ అన్నారు. ఉపాధ్యక్షురాలు కోరాడ రజిత, మధురవాణి పాల్గొన్నారు.

పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ పాలనాధికారి డా.మహేశ్వర్‌స్వాయిన్ అధ్యక్షతన ఆరోగ్య కమిటీ సమావేశం శనివారం జరిగింది. పొగాకు రహిత పాఠశాలలు, గ్రామాల కోసం జిల్లాలో పొగాకు నియంత్రణ కార్యక్రమాల కోసం అవగాహన కల్పించాలని సమావేశంలో నిర్ణయించారు. దుకాణాల్లో పొగాకు విక్రయిస్తే జరిమానా విధించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సీడీఎంఓ డా. సంతోష్‌కుమార్ పండా, అదనపు ఎస్పీ ఆదిత్యసేన్, డా.నబకిషోర్ బెహరా పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

మందిరంలో అభివృద్ధి పనులు ప్రారంభం

పూజల్లో పాల్గొన్న బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: మొహురి రాజవంశీయులు స్థానిక ఖస్పావీధిలో ప్రతిష్ఠించిన పురాతన గడ జగన్నాథ మందిరంలో బ్రహ్మపుర నియోజకవర్గ అభివృద్ధి నిధులతో అభివృద్ధి పనులకు శనివారం శుభారంభం చేశారు. మందిరం ఆవరణలో వంటశాల, కల్యాణ మండపం నిర్మాణం పనులకు నిర్వహించిన పూజల్లో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ పాల్గొన్నారు. అంతకుముందు ఆయన జగన్నాథ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మా, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
కేవలం 315 /-
(GST 5% అదనం)
మాత్రమే
సంప్రదించండి:
8008597609

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

SVS old age Home VZM AC, Non AC రూమ్స్ డే&నైట్ ఆయా, నర్సింగ్ ఇంటి వద్దకే ఫిజియోథెరపీ సేవలు, రుచికరమైన భోజనం. ✆ 9440435006, 9347978375.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

JOBS

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను శ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

PART TIME

వర్క్ ఫ్రమ్ హోమ్ భోగాపురం విశాఖ, విజయనగరం రియల్ ఎస్టేట్‌లో స్టాఫ్ కావలెను. జీతం 25000/ (రిటైర్డ్ ఉద్యోగులు లేదా గృహిణులు కూడా అర్హులు). ✆ 7799334841

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రాథమిక చికిత్సపై అవగాహన ఉండాలి

కార్యక్రమాన్ని ప్రారంభించిన దీపక్‌కుమార్ పట్నాయక్

కొరాపుట్, న్యూస్‌టుడే: డీఏవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జోనల్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సపై రెండు రోజుల శిబిరాన్ని ప్రధాన అధ్యాపకులు దీపక్ పట్నాయక్ ప్రారంభించారు.

పాఠశాలలో విజ్ఞానమేళా

జయపురం: అంబాగుడ ప్రాంతంలో ఉన్న ఓక ల్యాండ్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం విజ్ఞానమేళా జరిగింది. పాఠశాల అధ్యక్షుడు జయంత్‌కుమార్ సాహు అధ్యక్షతన జరిగిన మేళాలో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జిల్లా వ్యవసాయ శాఖాధికారి జి.వెంకట్‌రెడ్డి, జయపురం ఎమ్మెల్యే ప్రతినిధి భాస్కర్ పట్నాయక్ పాల్గొన్నారు.

8 రోజుల పాపపై విషప్రయోగం

దుస్తులు అందజేస్తున్న పోలీసులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఎనిమిది రోజుల పాపపై విష ప్రయోగం చేసి చంపాలని సొంత అమ్మమ్మ ప్రయత్నించింది. ఈ ఘటన నవంబర్ 1న ఝార్‌గ్రామ్ జిల్లా బెలియాబెడ పరిధిలో జరిగింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. ఆడపిల్ల పుట్టిందని తన అమ్మమ్మ గొంతులో విషం పోసింది. తల్లికి ఈ విషయం తెలియడంతో ఓ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు 11 రోజులు శ్రమించి కాపాడారు. బెలియాబెడ స్టేషన్ పోలీసులు బాలికకు దుస్తులు అందజేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

రామకృష్ణ అజయ్

జయపురం, న్యూస్‌టుడే: ఇంటికి కావాల్సిన సామగ్రిని కొనుగోలు చేసి ఇంటికి వెళుతున్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన జయపురం పట్టణం రైల్వేస్టేషన్ చౌక్ వద్ద జరిగింది. ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ తెలిపిన వివరాల ప్రకారం.. హరిడాపుట్ ప్రాంతానికి చెందిన రామకృష్ణ జానీ(25), అజయ్ ముదులి(25) శుక్రవారం రాత్రి ఇంటికి కావాల్సిన సామగ్రిని కొనుగోలు చేసి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గుర్తు తెలియని వాహనం వీరిని ఢీకొంది. ఉదయం స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

ఫుట్‌బాల్ ఆడుతూ దుర్మరణం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ జిల్లా లాల్‌ఘడ్ పరిధిలో ఉన్న తిలాబోని మైదానంలో శుక్రవారం సాయంత్రం ఫుట్‌బాల్ ఆడుతూ లోభీహ స్నదా(25) కిందకి పడిపోయాడు. వెంటనే ఝార్‌గ్రామ్ మెడికల్ కళాశాల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

బైక్, కారు ఢీకొని విద్యార్థికి గాయాలు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ కెరడ రోడ్డు శేసికల పోలీసుస్టేషన్ జిమిడిపేట సమీపంలో శనివారం కారు, బైక్ ఢీకొని ఇంజినీరింగ్ విద్యార్థి గొంగాడి వంశీ (19) తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని జిమిడిపేట సీహెచ్‌సీలో చికిత్స అందించిన తరువాత మెరుగైన చికిత్స కోసం రాయగడ జిల్లా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు రాయగడ సమితి కంపమల్లిగాం గ్రామానికి చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆయుధ విక్రయదారుల అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కమిషనరేట్ పోలీసులు శనివారం ఇద్దరు ఆయుధ వ్యాపారులను అరెస్టు చేశారు. వారి నుంచి 5 పిస్తోళ్లు, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. కమిషనర్ సురేష్ దేవదత్త సింగ్ విలేకర్లకు తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసులు కొనుగోలుదారుల మాదిరిగా వెళ్లి ఆయుధ విక్రయదారులతో బేరాలు సాగించి కస్టడీలోకి తీసుకున్నారని, పట్టుబడిన ఇద్దరు నిందితులు బిహారుకు చెందినవారని వివరించారు.

చోరీ కేసులో మరో ముగ్గురు...

నవరంగపూర్, న్యూస్‌టుడే: బీడీఓ ప్రభుత్వ క్వార్టర్స్‌తో పాటు మరో మూడు స్థానాల్లో చోరీ కేసులకు సంబంధించి పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితులు తోటసాహికి చెందిన రామయ్య కర్కరా, శ్రీకాంత్ గిరి, కొరాపుట్‌కు చెందిన బాబు రాజ్ ఖరాగా గుర్తించారు. నిందితుల నుంచి నగదు రూ.19 వేలు, ఒక ల్యాప్‌టాప్, రెండు బంగారు గాజులు, వెండి సామగ్రి తదితర ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు శనివారం మీడియా సమావేశంలో ఎస్‌డీపీఓ కృష్ణచంద్రబొత్ర తెలియజేశారు.

హత్య, ఆభరణాల దోపిడీ: ఇద్దరి అరెస్టు

మాట్లాడుతున్న ఎస్పీ. చిత్రంలో స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, అరెస్టయిన నిందితులు (ముఖాలకు ముసుగుల్లో)

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఝార్సుగుడ జిల్లా రెంగాలి ఠాణా పరిధిలోని అట్టాబిర గ్రామంలో ఈ నెల 10న మధ్యాహ్నం ఇంట్లో ఒంటరిగా ఉన్న లోపముద్ర సాహు (76) అనే వృద్ధురాలిని గుర్తు తెలియని వారు హతమార్చి, ఇంట్లోని బంగారం ఆభరణాలు, నగదు చోరీ చేశారు. దర్యాప్తు చేపట్టి నాలుగు రోజుల్లో నిందితుల్ని అరెస్టు చేసినట్లు ఝార్సుగుడ ఎస్పీ రెడ్డి రాఘవేంద్ర గుండాల తెలిపారు. శనివారం బ్రజరాజనగర్ ఎస్డీపీవో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రాఘవేంద్ర ఆ వివరాలు తెలిపారు. వృద్ధురాలు సాహును అదే గ్రామానికి చెందిన మహదేవ్ పాత్ర్ (36) అనే యువకుడు హతమార్చి, బంగారం, నగదు తదితరాలు చోరీ చేశాడని చెప్పారు. బెల్‌పహార్‌లోని బంగారం దుకాణం యజమాని రాజ్‌కుమార్ రే (43) నిందితుడి నుంచి ఆభరణాలు కొనుగోలు చేశాడని పేర్కొన్నారు. వ్యాపారిని కూడా అరెస్టు చేశామని ఆయన తెలిపారు. నిందితుల నుంచి 83 గ్రాముల బరువు గల నాలుగు బంగారం గొలుసులు, జత చేతి గాజులు, ఆరు జతల చెవిదిద్దులు, ఒక బంగారం ఉంగరం, ద్విచక్ర వాహనం, మూడు చరవాణులు స్వాధీనం చేసుకుని, వారిని న్యాయస్థానానికి తరలించామని ఎస్పీ రాఘవేంద్ర వివరించారు.

అత్యాచారం కేసులో యువకుడి అరెస్టు

తరుణ్ పౌజ్దార్

నవరంగపూర్, న్యూస్‌టుడే: కిశోర బాలికపై(14) అత్యాచారం చేసిన కేసులో నవరంగపూర్ జిల్లా రాయ్‌ఘర్ సమితి కుందేయి పోలీసులు యువకుడిని అరెస్టు చేశారు. నిందితుడు సదరు సమితి కెబికంగా గ్రామానికి చెందిన తరుణ్‌పౌజ్దార్‌గా గుర్తించారు. ఠాణాధికారి దుర్గాప్రసాద్ బ్రహ్మ తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 17న తరుణ్ ఉమ్మర్‌కోట్‌కు వెళ్లాడు. స్థానిక బాలికను వివాహం చేసుకుంటానని నమ్మబలికి ఆమెకు శారీరకంగా దగ్గరయ్యాడు. అక్కడ నుంచి బాలికకు సమాచారం ఇవ్వకుండా తిరిగి స్వగ్రామానికి వచ్చేశాడు. ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో బాధితురాలు కుటుంబ సభ్యులకు జరిగిన విషయం తెలియజేసి పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నిందితుడ్ని అరెస్టు చేశారు.

కలెక్టర్ చేతులమీదుగా దత్తత

దంపతులకు శిశువును అందజేస్తున్న కలెక్టర్ మధుమిత

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా శిశు సంరక్షణ పర్యవేక్షణలో ఉన్న మూడు నెలల ఆడ శిశువును పశ్చిమ బెంగాల్ దంపతులకు కలెక్టర్ మధుమిత చేతుల మీదుగా శనివారం దత్తత ఇచ్చారు. నాలుగేళ్ల కిందట దరఖాస్తు చేసుకున్న దంపతుల వివరాలను పరిశీలించిన అధికారులు వారికి దత్తత ఇచ్చేందుకు అంగీకరించారు. ఇప్పటి వరకు 74 మంది శిశువులను దత్తత ఇచ్చినట్లు జిల్లా శిశు సంరక్షణ అధికారి అరుణ్ కుమార్ త్రిపాఠి తెలిపారు. ● కలెక్టర్ కార్యాలయంలోని జిల్లాస్థాయి అధికారులతో రహదారి భద్రతపై సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ప్రమాదాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని, వాటిని తగ్గించేందుకు వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసన్నకుమార్ దాస్, ఎస్‌డీపీవో మాధవానంద నాయక్, పురపాలక కార్యనిర్వాహక అధికారి లక్ష్మణ్ ముర్ము పాల్గొన్నారు.

సున్నాపురంలో 'ఎకో రిట్రీట్' ప్రారంభోత్సవం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా చికిటి సమితిలో సున్నాపురం సాగర తీరాన శనివారం 'ఎకో రిట్రీట్' ప్రారంభోత్సవం జరిగింది. ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడా వర్చువల్ మాధ్యమంలో దీన్ని ప్రారంభించారు. సున్నాపురంలో జరిగిన కార్యక్రమంలో బ్రహ్మపుర ఎంపీ ప్రదీప్ కుమార్ పాణిగ్రహి, చికిటి ఎమ్మెల్యే మనోరంజన్ ద్యాన్ సామంత్రాయ్, గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్, అదనపు జిల్లా పాలనాధికారి ప్రమోద్ కుమార్ పృష్టి, బ్రహ్మపుర సబ్‌కలెక్టరు అవినాష్ కుమార్, పర్యటక శాఖ అధికారి పార్థసారధి హంసదా తదితరులు పాల్గొన్నారు.

మెనోపాజ్ దశపై అవగాహన అవసరం: గవర్నర్

సంచిక ఆవిష్కరిస్తున్న గవర్నరు హరిబాబు, ఇతర ప్రతినిధులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహిళలకు మెనోపాజ్ దశ కీలకమని, శారీరకపరమైన ఇబ్బందులు ఉంటాయని, ఈ పరిస్థితిని అధిగమించడానికి అవగాహన అవసరమని గవర్నరు కంభంపాటి హరిబాబు చెప్పారు. శనివారం సాయంత్రం భువనేశ్వర్‌లో 'ఈస్ట్‌జోన్ మెనోపాజ్ రెండు రోజుల సదస్సు-2025' గవర్నరు ప్రారంభించి మాట్లాడారు. ఈ దశలో ఆహారం, వ్యాయామం, మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. రాష్ట్ర గైనకాలజిస్ట్స్ అసోసియేషన్ సహకారంతో ఈస్ట్‌జోన్ ప్రతినిధులు చేపట్టిన సదస్సులో ఇండియన్ మెనోపాజ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ అనితా షా, ఒడిశా శాఖ అధ్యక్షుడు డాక్టర్ అభయ్‌కుమార్ పట్నాయక్, గైనకాలజిస్టులు డాక్టర్ సుజాత మిశ్ర, డాక్టర్ హెచ్.పి.పట్నాయక్, డా॥మృత్యుంజయ మహాపాత్ర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సంచిక ఆవిష్కరించారు.

దారి లేక అవస్థ.. స్థలం లేక వేదన

పార్వతీపురం పట్టణంలోని పలు వార్డులకు చెందిన ప్రజలు శ్మశానానికి సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారు. శనివారం కుసుమగుడి వీధికి చెందిన ఎస్.వెంకటప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందారు. బంధువులు తుప్పలు, డొంకలు, వాగులు దాటి అతి కష్టంపై మృతదేహంతో చేరినా.. శ్మశానంలో సరైన స్థలం లేక మనో వేదనకు గురయ్యారు. కొన్ని దశాబ్దాలుగా 24, 25, 26, 29 వార్డు ప్రజలు ఎవరైనా చనిపోతే సమీపంలోని శ్మశానంలో దహనం చేసేవారు. కొన్నాళ్లుగా కొంత మంది పూడ్చిపెట్టడంతో స్థల సమస్య ఎదురవుతోందని ఆయా ప్రాంతాలకు చెందిన వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, పురపాలక

106 కిలోల గంజాయి స్వాధీనం

భామిని, న్యూస్‌టుడే: ఒడిశా సరిహద్దుల్లో పార్వతీపురం మన్యం జిల్లా బత్తిలి చెక్‌పోస్టు మీదుగా కారులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బత్తిలి పోలీసులు అరెస్టు చేసినట్లు పాలకొండ డీఎస్పీ రాంబాబు తెలిపారు. విలేకరుల సమావేశంలో శనివారం వివరాలు వెల్లడించారు. వాహనం తనిఖీ చేయగా 53 ప్యాకెట్ల గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరు కేరళ రాష్ట్రానికి చెందిన వారని, సులభంగా డబ్బు సంపాదించాలని ఒడిశాలోని మునిగుడ, రాయగడలో కొంత మంది ద్వారా 53 ప్యాకెట్ల గంజాయిని (సుమారు 106 కిలోలు) రూ.2 లక్షలకు కొనుగోలు చేశారని చెప్పారు. దీనిపై పాలకొండ సీఐ ప్రసాద్, బత్తిలి ఎస్సై అప్పారావు కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు వెల్లడించారు. నిందితుల నుంచి కారు, చరవాణి, రెండు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బత్తిలి ఎస్సై అప్పారావు, పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

ఒడిశా ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

నేటి మధ్యాహ్నం 12 గంటలకు పాడేరు చేరుకోనున్న సీఎం

పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో సభ వేదిక ఏర్పాట్లు

పాడేరు, న్యూస్‌టుడే: ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి ఈ నెల 16న ఆంధ్రప్రదేశ్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు సమీప చింతలవీధి కూడలిలోని భగవాన్ బిర్సాముండా విగ్రహావిష్కరణకు హాజరుకానున్నారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. చింతలవీధి కూడలిలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బహిరంగ సభ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. శనివారం సంబంధిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఒడిశా ముఖ్యమంత్రి పాడేరు మండలం లగిశపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో చింతలవీధి కూడలిలో బిర్సాముండా విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు లగిశపల్లి హెలిపాడ్‌కు చేరుకుని ఒడిశా తిరుగు ప్రయాణమవుతారని చెప్పారు. ఈ కార్యక్రమం ఎన్‌జీఓ ఆదివాసీ కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి.. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని చెప్పారు.

★ ఒడిశా ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాల్లో 24/7 డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పాడేరు పట్టణంలోకి వచ్చే అన్ని వాహనాలను క్షుణ్నంగా తనిఖీ చేస్తున్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధం చేయాలన్నారు.

భారీ వాహనాల రాకపోకలు నిషేధం: సీఎం పర్యటన నేపథ్యంలో పాడేరు ఘాట్‌రోడ్డులో శనివారం సాయంత్రం 6 నుంచి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు భారీ వాహనాల రాకపోకలను నిషేధించామని ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు. సీఎం పర్యటన ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

దారిలేక దొరికేశారు..

● సినీ ఫక్కీలో చిక్కి గంజాయి స్మగ్లర్లు?

స్వాధీనం చేసుకున్న గంజాయి

భామిని, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. మండలంలోని బురుజోల పంచాయతీ కొత్తగూడ సమీపంలో వీరు చిక్కినట్లు తెలుస్తోంది. గురువారం ఒడిశా నుంచి ఇద్దరు వ్యక్తులు కారులో సుమారు 100 నుంచి 120 కేజీల గంజాయిని తరలిస్తుండగా బత్తిలి సమీపంలోని చెక్‌పోస్టు వద్ద వాహనాన్ని పోలీసులు ఆపే ప్రయత్నం చేయగా అతి వేగంతో తప్పించుకున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మనుమకొండ గ్రామానికి చెందిన పత్తిక మన్మథరావును ఢీకొట్టడంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. నిందితుల వాహనాన్ని ఆపేందుకు భామిని వద్ద ఏబీ రహదారికి అడ్డంగా ట్రాక్టర్లను అడ్డు పెట్టడంతో దారిలేక వెనుదిరిగారు. బురుజోల గ్రామం మీదుగా కొత్తగూడ వద్దకు వెళ్లేసరికి అక్కడ నుంచి మార్గం లేక బత్తిలి పోలీసులకు పట్టుబడ్డారని సమాచారం. స్మగ్లర్లు కేరళ వాసులుగా గుర్తించినట్లు తెలుస్తోంది.

మన్యం కలెక్టరుకు అరుదైన గౌరవం

కలెక్టరు ప్రభాకరరెడ్డి

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం కలెక్టరు ప్రభాకరరెడ్డికి గౌరవం లభించింది. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ఈనెల 20, 21వ తేదీల్లో కులు జిల్లా మనాలిలో నిర్వహించనున్న జాతీయ చర్చా కార్యక్రమానికి రెవెన్యూ, భూసర్వే పరిపాలన అభివృద్ధి శాఖకు సంబంధించి కలెక్టరును ఆహ్వానించింది. రాష్ట్ర భూపరిపాలన విభాగంలో జాయింట్ సెక్రటరీగా అనుభవం ఉన్నందున ఆయన మండలి సభ్యులుగా జియోస్పేషియల్ మ్యాపింగ్, డ్రోన్ సర్వేలపై ప్యానల్ చర్చలో పాల్గొననున్నారు.

'ట్రాక్'లో పెట్టారు.. చాకచక్యంగా పట్టారు..

పోలీసులకు చిక్కిన తప్పించుకు తిరుగుతున్న నిందితుడు

పోలీసుల అదుపులో నిందితుడు

సింధియా, న్యూస్‌టుడే: ఆరేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతున్న ఓ నిందితుడు ఎట్టకేలకు శనివారం పోలీసులకు చిక్కాడు. దీనికి సంబంధించి మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లాకు చెందిన బి.జె.కబాసీ లారీడ్రైవర్‌గా పనిచేస్తుండేవాడు. 2020 ఫిబ్రవరి 13న కోరమాండల్ కంపెనీలో లోడింగ్ కోసం సంస్థ నాలుగో గేటు వద్ద లారీని పెట్టాడు. కంపెనీ సెక్యూరిటీ గార్డులు లారీని తనిఖీ చేయగా 50 కిలోల గంజాయిని గుర్తించారు. మల్కాపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల రాక తెలుసుకున్న డ్రైవర్ కబాసీ పరారయ్యాడు. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు ఒడిశా వెళ్లినా.. ఆ సమయంలో స్థానిక పోలీసులు సహకరించకపోవడంతో నిందితుడిని పట్టుకోలేకపోయారు. ఇటీవల నగర సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో విశాఖ పోలీసులు మళ్లీ అక్కడికి వెళ్లి గాలించినా నిందితుడు దొరకలేదు కానీ.. కుటుంబ సభ్యులు, స్థానికులతో మాట్లాడారు. కబాసీ పల్నాడు జిల్లా మాచర్లలో లారీడ్రైవర్‌గా పనిచేస్తున్నట్టు తెలిసింది. పోలీసులు తన కోసం గాలిస్తున్న విషయం తెలుసుకున్న నిందితుడు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తూ గాజువాక వచ్చాడు. శనివారం కోర్టు సమీపంలోకి రాగా.. అప్పటికే ఆయన చరవాణిని ట్రాక్‌లో ఉంచిన పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసుని సీఐ అప్పారావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

చీపురు సిరులు కురిపించేనా..?

– న్యూస్‌టుడే, సారవకోట, మెళియాపుట్టి, హిరమండలం

గిరిజన రైతులు సాగు చేస్తున్న కొండ చీపుర్లు ఆశలు రేకెత్తిస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా వాతావరణం, వర్షాలు అనుకూలంగా ఉండటంతో ఈ ఏడాది ఏపుగా పెరిగాయి. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ప్రాంతంలో సాగు చేసేవారు. అక్కడి ప్రాంతానికి చెందిన కొన్ని గిరిజన కుటుంబాలు వలస వచ్చి జిల్లాలోని పలు గ్రామాల పరిధిలోని కొండ అంచుల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని సాగు ప్రారంభించారు. డిమాండ్, ధర బాగుండటంతో ఇక్కడి గిరిజన కుటుంబాలు కూడా పండించడం మొదలు పెట్టారు. ఏటా సాగు విస్తీర్ణం పెంచుతున్నారు. వర్షాకాలం ప్రారంభంలో నాటితే వేసవిలో పంట చేతికి అందుతుంది. ఒకసారి నాటితే 4, 5 సార్లు దిగుబడి వస్తుంది.

సవరబొంత సమీపంలో కొండ చీపుర్ల సాగు

వందల ఎకరాల్లో సాగు

సారవకోట మండలంలో జగన్నాథపురం, బురుజువాడ, కైవాడ, బొంతు, ఎగువ బురుజువాడ, ఎగువ కుదికిరి, సవరబొంతు, ఆకోట గ్రామాల్లో, మెళియాపుట్టి మండలంలో బందపల్లి, దీనబందుపురం, జాడుపల్లి, కద్దుట, వెంకటాపురం, భరణికోట, బగడ గ్రామాల్లో, హిరమండలం పరిధిలోని లోకొండ, గొరియాపాడు, పూలకొండ, మద్రిగూడ, పెద్దగూడ ఊర్లతో పాటు పాతపట్నం మండలంలోని కొన్ని గ్రామాల్లో వందల ఎకరాల్లో కొండ చీపుర్ల సాగు చేస్తున్నారు.

మద్దతు ధర చెల్లించాలి

రైతులకు చీపుర్ల పంట మార్చిలో చేతికి అందుతుంది. కోతలు అయిన తర్వాత కుప్పలుగా ఉంచుతారు. వాటిల్లో ఎలుకలు చేరి నష్టం కలిగిస్తున్నాయి. పంట చేతికి అందిన వెంటనే జీసీసీ, రైతు సాధికార సంస్థ ద్వారా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తే మేలు జరుగుతుందని రైతులు కోరుతున్నారు.

బాధ్యత తీసుకోవాలి

ఆరుగాలం కష్టపడి పండిస్తున్న చీపుర్లకు గిట్టుబాటు ధర రావడం లేదు. మెళియాపుట్టి మండలంలో కొండరి రైతులు వద్ద గతేడాది పండించినవి నేటికీ ఉండిపోయాయి. ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటే మేలు జరుగుతుంది.
– చౌదరి లక్ష్మీనారాయణ, అధ్యక్షులు, జిల్లా గిరిజన ఐక్యవేదిక

మధ్యవర్తులదే రాజ్యం

కొన్ని గ్రామాలకు చెందిన రైతులు గ్రామాల్లో తిరుగుతూ ఒక్కొక్క చీపురు రూ. 25 నుంచి రూ. 50లకు విక్రయిస్తుంటారు. రెండేళ్ల కిందట ఒక్కొక్క చీపురు ధర రూ. 70 నుంచి రూ. 100 ఉండేది. కిందటి సంవత్సరం ధర బాగా పడిపోయింది. దీంతో చేసేది లేక మధ్యవర్తులకు విక్రయిస్తున్నారు. గతంతో కిలో చీపుర్లు రూ. 80 నుంచి రూ. 90 ఉండగా గతేడాది రూ. 30లకు తగ్గింది. దీంతో పెట్టుబడులు సైతం రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

వివరాలు ఇలా..

మండలం	సాగు చేస్తున్న గ్రామాలు	రైతులు	విస్తీర్ణం (ఎకరాల్లో)
సారవకోట	20	200	100
మెళియాపుట్టి	30	500	200
హిరమండలం	25	450	150

బండి ఇవ్వొద్దు.. బతుకు తీయొద్దు

● రయ్‌మంటున్న మైనర్లు

రోడ్డుమీదకొచ్చారంటే రయ్‌మని శబ్దం రావాల్సిందే.. మధ్యలో ఓ ఎనిమిదంకె వేస్తారు.. ఆ కిక్కు సరిపోకపోతే ముందు టైరును పైకెత్తి వెనక్కి వాలిపోయి విన్యాసాలు చేస్తారు.. ఓస్ ఇంతేనా అని ఎవరైనా అంటే.. హ్యాండిల్‌ను ముప్పు తిప్పలు పెడతారు.. ఎదురుగా ఎవరున్నారు.. ఏ వాహనం వస్తోంది.. పడితే పరిస్థితేంటి.. కుటుంబ ఇబ్బందులు.. ఇవన్నీ మరిచి ప్రమాదం వైపు దూసుకెళ్తున్నారు కొందరు మైనర్లు. ఈక్రమంలో మృత్యువాత పడుతున్నారు. ఇంకొందరు స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, నేరవార్తా విభాగం

జరిమానాల్లో కొన్ని(రూ.లలో)

అంశం	చలానా
మద్యం తాగి నడిపితే	10,000 లైసెన్సు సస్పెండ్, జైలు
లైసెన్సు లేకుంటే	5 వేలు- 10 వేలు
అతివేగం	1000- 2,000
ప్రమాదకర డ్రైవింగ్	1500- 10 వేలు లైసెన్స్ సస్పెండ్, జైలు
రేసింగ్	5 వేలు- 10 వేలు
పరిమితి మించితే	20 వేలు
శిరస్త్రాణం లేకుంటే	1000

● నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థి పరీక్ష కోసం పక్కింటి వ్యక్తి స్కూటీ తీసుకున్నాడు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడ్ని ఢీకొన్నాడు. భయంతో వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. పోలీసులు బండి యజమానిపై కేసు నమోదు చేశారు. బాలుడి కుటుంబ సభ్యులు స్పందించి క్షతగాత్రుడికి రూ.2 లక్షలు ఇచ్చి, రాజీ చేసుకున్నారు.

● గజపతినగరం ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలలు బైక్‌పై దూసుకెళ్తూ గంట స్తంభం వద్ద ఓ వ్యక్తిని ఢీకొట్టారు. అతడు తీవ్రగాయాలపాలైనా పట్టించుకోకుండా అక్కడే వదిలేసి, వెళ్లిపోయారు.

గత రెండేళ్లలో..

సంవత్సరం	కేసులు
2024	3,664
2025	1,539

★ ఈ ఏడాది అక్టోబరు వరకు.

ఇలా ఒకటి.. రెండు కాదు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోజూ 5 నుంచి 10 వరకు మైనర్లపై కేసులు నమోదవుతున్నాయి. అతివేగం, చరవాణి డ్రైవింగ్, చోదక నైపుణ్యాలు లేకపోవడం, మద్యం, గంజాయి మత్తులో పలువురు బాలలు ఎదురుగా వచ్చేవారిని ఢీకొంటున్నారు. దీంతో వారితో పాటు సంబంధిత వాహన యజమానులు సైతం పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

కఠిన చర్యలు..

'గతంలో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించేవాళ్లం. కొన్ని నెలలుగా కేసులు పెడుతున్నాం. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కఠిన చర్యలు తప్పవు. లైసెన్సులు రద్దు చేస్తాం' అని ట్రాఫిక్ విభాగం ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.

మైనర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

సంక్షోభ వసతి గృహాలు..!

● నిర్వహణ లేక అధ్వానంగా పరిసరాలు ● విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నా చర్యలు శూన్యం

★ ఆమదాలవలస బీసీ బాలుర వసతి గృహంలో 90 మంది విద్యార్థులు ఉన్నారు. మరుగుదొడ్ల వద్ద నాచుపట్టి అధ్వానంగా ఉన్నాయి.

★ పాతపట్నం మండలం ప్రహరాజపాలెం గిరిజన ఆశ్రమ వసతిగృహంలో 100 మంది విద్యార్థులు ఉన్నారు. వంటగది ఆవరణ, స్నానాలు చేసే ప్రదేశం నాచు పట్టి దారుణంగా ఉంది.

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే టెక్కలి, మెళియాపుట్టి, పాతపట్నం, కొత్తూరు, ఆమదాలవలస

ఈనాడు న్యూస్‌టుడే పరిశీలన

జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. పరిసరాల్లో తేమ, పనికి రాని మొక్కలు, చెత్త, నాచు పట్టడం, చెదలు కనిపిస్తున్నా కనీస చర్యలు తీసుకోవడం లేదు. శుభ్రత పాటించకపోవడంతో విద్యార్థులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. దోమలు విజృంభిస్తుండటంతో అల్లాడిపోతున్నారు. ఇటీవల కొత్తూరు మండలం కుడుమ బాలుర వసతిగృహంలో ఒకరిని, కంచిలిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో ఓ విద్యార్థిని విషకీటకాలు కాటు వేశాయి. ఈ నేపథ్యంలో కొన్ని వసతి గృహాలను 'ఈనాడు' పరిశీలించగా నిర్వహణ లోపాలు వెలుగులోకి వచ్చాయి.

కానరాని స్వచ్ఛత

ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు, పరిసరాల శుభ్రతకు ప్రతి శుక్రవారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఆ ఒక్కరోజే అధికారులు హడావుడి చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వసతిగృహాల్లో ఉద్యమం తరహాలో చేపడితేనే పరిసరాలు బాగుపడతాయి.

పట్టించుకునే వారేరీ..?

చాలావరకు వసతిగృహాలు ఇన్‌ఛార్జి సంక్షేమాధికారుల పాలనలో నడుస్తుండటంతో పర్యవేక్షణ కొరవడింది. ఎక్కడికక్కడ మరుగుదొడ్లు నాచు పట్టి అధ్వానంగా ఉన్నాయి. పరిసరాల్లో పనికిరాని మొక్కలు దర్శనమిస్తున్నా పట్టించుకోకపోవడంతో విషకీటకాలు పుట్టుకొస్తున్నాయి.

టెక్కలి అయ్యప్పనగర్‌లోని బీసీ బాలుర వసతిగృహంలో 99 మంది విద్యార్థులు ఉన్నారు. దీనికి ఎదురుగా మురుగు నీరు చేరింది. నెల రోజులకు పైగా ఇదే దుస్థితి. మురుగు మధ్యలో ఉన్న బోరు నుంచి విద్యార్థులు స్నానాలు, వాడుక నీటిని వినియోగిస్తున్నారు.

సంక్షేమ శాఖ	వసతి గృహాలు	విద్యార్థులు
బీసీ		
ప్రీమెట్రిక్	63	4,608
పోస్ట్ మెట్రిక్	18	2,245
సాంఘిక		
ప్రీమెట్రిక్	20	1,670
పోస్ట్ మెట్రిక్	11	1,196
గిరిజన		
ఆశ్రమ పాఠశాలలు	29	4,205
పోస్ట్‌మెట్రిక్ వసతిగృహాలు	14	1,568

చర్యలు తీసుకుంటాం..

వసతిగృహాల్లో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించాం. చెత్త, పనికిరాని మొక్కలు, మురుగు లేకుండా చూడాలని స్పష్టం చేశాం. నిబంధనలు పాటించేలా పర్యవేక్షిస్తాం. – స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కలెక్టర్

గంజాయి.. డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

★ 23.5 కిలోల గంజాయి.. 1,620 డ్రగ్స్ మాత్రల స్వాధీనం
★ వివరాలు వెల్లడించిన ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: యువతకు గంజాయి, డ్రగ్స్ మాత్రలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠాను ఏపీ కడప పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.15 లక్షలు విలువ చేసే 23.5 కిలోల గంజాయి రూ.96 వేల విలువ చేసే 1,620 డ్రగ్స్ (మత్తు) మాత్రలు జప్తు చేశారు. అరెస్టయినవారిలో గ్యాంగ్ లీడర్, కడప చిన్నచౌకుకు చెందిన రౌడీషీటర్ సురభి మహేష్ కూడా ఉన్నారు. అరెస్టైన వారిని శనివారం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ సమావేశ మందిరంలో మీడియా ఎదుట హాజరుపరిచారు. సురభి మహేష్‌పై జిల్లాలో పలు కేసులున్నాయి. అతనిపై చిన్నచౌకు ఠాణాలో రౌడీషీట్ కూడా ఉంది. ఇటీవల సురభి మహేష్ అరెస్టై కడప జైలుకు వెళ్లాడు. జైల్లో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇంద్రజిత్ అనే వ్యక్తితో పరిచయమైంది. ఒడిశా నుంచి గంజాయి ఎలా సరఫరా చేయాలో ఆయన నుంచి తెలుసుకున్నాడు. సురభి మహేష్ బయటికి వచ్చాక కడప నిరంజన్ నగర్‌కు చెందిన కాకాని శివకుమార్, సీకే దిన్నె మండలం, మద్దిమడుగుకు చెందిన షేక్ రహంతుల్లా, నర్సరామయ్యగారిపల్లెకు చెందిన సోము శివ ప్రశాంత్, చిన్నచౌకుకు చెందిన షేక్ అబ్దుల్ రజాక్, ఎర్రముక్కపల్లెకు చెందిన పులివీర మణికంఠ, తిలక్‌నగర్‌కు చెందిన షేక్ అల్తాఫ్, అన్నమయ్య కూడలికి చెందిన పఠాన్ మన్సూర్‌ఖాన్, కర్నూలు నగరం, సీతారామనగర్‌కు చెందిన సన్నితి నాగేంద్రలను కలుపుకొని వారికి డబ్బులు ఆశ చూపించి, విలాసవంతమైన జీవితం గడిపేందుకు వారితో గంజాయి, డ్రగ్స్ (మత్తు మాత్రల) వ్యాపారం ప్రారంభించారు. కర్నూలుకు చెందిన మందుల దుకాణ యజమాని నాగేంద్రతో చేతులు కలిపి తక్కువ ధర ఉన్న డ్రగ్స్ (మాత్రలను) ప్యాకెట్ రూ.350 ఉంటే రూ.5 వేలకు విక్రయించాడు. ఒడిశా నుంచి గంజాయి రవాణా చేసి నగరంలో పలు ప్రాంతాల్లో ప్యాకెట్ల రూపంలో విక్రయించేవారు.

పక్కా సమాచారంతో దాడి

కడప రిమ్స్ ఠాణా పరిధిలో గంజాయి విక్రయం ఎక్కువగా జరుగుతోందని పోలీసులకు తెలియడంతో డీఎస్పీ వెంకటేశ్వర్లు, రిమ్స్ సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై సుభాష్‌చంద్రబోస్‌తో పాటు వారి సిబ్బంది నిఘా ఉంచారు. ఈ మేరకు కడప శివారులోని డీటీసీ వద్ద గంజాయి, మత్తు మాత్రలు విక్రయిస్తున్న సురభి మహేష్‌తోపాటు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.15 లక్షల విలువ చేసే 23.5 కిలోల గంజాయి, రూ.96 వేలు విలువ చేసే 1,620 మత్తు మాత్రలను స్వాధీనం చేసుకున్నారు.

వ్యక్తిగత శుభ్రతే వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది: కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజం ఆరోగ్యంగా బాగుండాలంటే ప్రతి ఒక్కరూ పరిసరాలతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని కలెక్టర్ ప్రభాకరరావు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి సూచించారు. శనివారం కురుపాం ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత శుభ్రతే వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుందని, చదువుకునే పిల్లలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలన్నారు. చేతులు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని పేర్కొన్నారు.

కూల్చేయండి.. కాపాడండి..!

ఇచ్ఛాపురం మండల పరిధి లొద్దపుట్టి గ్రామ సమీపంలో అంగన్‌వాడీ కేంద్రానికి ఆనుకుని ఏళ్ల నాటి భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందోనని అంతా ఆందోళన చెందుతున్నారు. సమీపంలోనే జడ్పీ ఉన్నతపాఠశాల ఉంది. కూల్చివేయాలని పలుమార్లు చెప్పినా.. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సురేష్‌ను సంప్రదించగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

మురుగు నిలిచి.. అవస్థలు

ఇచ్ఛాపురం పుర పరిధిలోని పురుషోత్తపురం బృందావనం కాలనీలో రహదారిపై మురుగు నిలిచి ఇబ్బందికరంగా మారింది. స్థానికులు రాకపోకలు చేయలేకపోతున్నారు. కాలువలు నిర్మిస్తే మురుగు అందులోకి వెళ్లి రోడ్డు బాగుంటుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నివాసితులు కోరుతున్నారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్తామని పురుషోత్తపురం తెదేపా నాయకులు గాలి పాపారావు, కె.కృష్ణారావు తెలిపారు.
–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇంటి ముందు నీరు.. ఇబ్బంది చూడు

ఇచ్ఛాపురం పుర పరిధి 20 వార్డు కొండపోలమ్మ కాలనీ రోడ్డులో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. కచ్చారోడ్డు కావడం, వాడుక నీరు రోడ్డుపైకి వదిలేస్తున్నారు. దీంతో ఇళ్ల ముంగిట నీరు నిలిచి ఇబ్బందికరంగా మారింది. ఎగువ నీరంతా పల్లపు ప్రాంతానికి వచ్చేస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై పుర కమిషనర్ నల్లి రమేష్ స్పందిస్తూ, కాలనీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ధూళి కమ్మేస్తోంది..!

సోంపేటలో మరమ్మతుల పేరిట నెలరోజుల కిందట తవ్వి వదిలేసిన సోంపేట ప్రధాన రోడ్డుపై రాకపోకలు కష్టతరంగా మారింది. నిత్యం ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. దుమ్ము, ధూళి చెలరేగడంతో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తొందరలో బీటీ పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్అండ్‌బీ జేఈ విక్రమ్ తెలిపారు.
–న్యూస్‌టుడే, సోంపేట

మూలకు చేరిన ఆర్వో ప్లాంటు..

కంచిలి మండల పరిధి కుంబరినౌగాం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఆర్వో ప్లాంట్ మూలకు చేరింది. ఏడాది గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడంతో 71 మంది విద్యార్థులు ఇంటి నుంచే నీరు తెచ్చుకుంటున్నారు. బాగు చేసి శుద్ధ జలం అందించాలని వారంతా కోరుతున్నారు. పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం దుర్యోధన బెహర వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
–న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

(c) eenadu

తపస్సు భంగిమలో అమ్మవారు

కనులపండువగా కల్యాణోత్సవం

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లాలో ప్రసిద్ధి చెందిన నెల్లయప్పర్-కాంతిమతి అమ్మన్ దేవస్థానంలో శనివారం వేకువ జామున 4.30 నుంచి 5.30 మధ్య తిరుకల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆయిరం కాల్ మండపం(వేయి స్తంభాల మండపం)లో జరిగిన వేడుకను భక్తులు భారీగా తరలివచ్చి తిలకించారు. అనంతరం అమ్మవారు పుష్పపల్లకీలో పట్టణ ప్రవేశం చేశారు. ఉత్సవాలలో మరో ముఖ్యఘట్టమైన అమ్మన్ తపస్సు శుక్రవారం రాత్రి జరిగింది. అమ్మవారు తపస్సు భంగిమలో దర్శనభాగ్యం కల్పించారు. ఈనెల 4 నుంచి ప్రారంభమైన ఐప్పసి తిరుకల్యాణ వేడుకలు శనివారంతో ముగిశాయి.

ప్రత్యేక అలంకరణలో నెల్లయప్పర్, కాంతిమతి అమ్మవారు

జన జాతీయ దివస్, ఝార్ఖండ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి శనివారం రాజ్‌భవన్‌లో నివాళులర్పిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి

–న్యూస్‌టుడే, చెన్నై

రూ.200 పాకెట్ మనీతో.. రూ.10 కోట్ల వ్యాపారం

- అభివృద్ధి చేసిన తూత్తుకుడి యువకుడు
- 'నేకెడ్ నేచర్' బ్రాండ్‌తో చర్మ సంరక్షణ ఉత్పత్తుల విక్రయం

– న్యూస్‌టుడే, ఆర్కేనగర్

భారతదేశంలో చర్మ సంరక్షణ ఉత్పత్తులకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. దానిని గ్రహించిన ఓ యువకుడు వ్యాపారాన్ని మొదలుపెట్టి విజయవంతమయ్యారు. రూ.200 పెట్టుబడితో సహజసిద్ధ పదార్థాలను ఉపయోగించి నేడు రూ.10కోట్ల విలువైన వ్యాపారంగా మార్చి చూపించారు తూత్తుకుడికి చెందిన సూర్య వర్షన్. వ్యాపార విజయ ప్రస్థానాన్ని ఆయన మాటల్లోనే తెలుసుకుందాం..

వంటగది నుంచే ప్రారంభం

నాన్న ఫొటోగ్రాఫర్. ఇంట్లో కంప్యూటర్ ఉండటంతో పాఠశాల నుంచి వచ్చిన తర్వాత దాని దగ్గరే కూర్చునేవాడిని. అమ్మది తూత్తుకుడి. అక్కడ ఉప్పు అధికంగా ఉత్పత్తి అవుతుంది. మాకు అలర్జీ వచ్చినా, గాయమైనా, ఒళ్లు నొప్పులు ఉన్నా వస్త్రంలో ఉప్పువేసి కట్టి కాపడం పెట్టేవారు. ఉప్పులో చాలా ఔషధ గుణాలు ఉన్నాయని అమ్మ చెప్పింది. దాని గురించి ఆన్‌లైన్‌లో చదివి చూశాను. ఉప్పులో ఉన్న మెగ్నీషియం, కాల్షియానికి కండరాల నొప్పిని తగ్గించే సామర్థ్యం ఉందని తెలుసుకున్నాను. అప్పుడే నా పాకెట్ మనీ రూ.200తో మందారం పువ్వు, బార్లీ, వేపాకు.. మూడింటి వాసనలతో కూడిన బాత్ సాల్ట్‌ని మా వంటగదిలో తయారుచేశాను. వాటిని ఎలాంటి రసాయనాలు కలపకుండా తయారు చేయడంతో వాటికి 'నేకెడ్ నేచర్' అని పేరు పెట్టి వెబ్‌సైట్ డిజైన్ చేసి పోస్ట్ చేశాను. ఆన్‌లైన్ బిజినెస్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చేయడం మొదలుపెట్టాను. ఒకరోజు ఓ సిద్ధ వైద్యుడు అరకిలో బాత్ సాల్ట్‌ని తీసుకున్నారు. ఆ తర్వాత తరచూ దానిని కొనుగోలు చేస్తూ వచ్చారు. అలా దాని గురించి చాలామందికి తెలిసి కొనుగోలు చేశారు. ఇంకా వేరే ఉత్పత్తులు లేవా? అని అడిగేవారు. ఆ తర్వాత వేప, కలబంద కలిపి శరీర సబ్బుని తయారుచేసి బంధువులకు ఇచ్చి వాడమని చెప్పాను. వాళ్లు దానిని ఉపయోగించి ఆశ్చర్యపోయారు. ఆపై యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఇచ్చాను. వాళ్లు చేసిన ప్రచారానికి విక్రయాలు వేగం పుంజుకున్నాయి. చాలా మంది వైద్యులే కొనుగోలు చేయడం ప్రారంభించారు. వారానికి రూ.5వేలకుపైగా వ్యాపారం జరిగింది.

ఉత్పత్తులతో వ్యవస్థాపకుడు సూర్య వర్షన్

కష్టమంతా రీల్‌గా చేసి..

చిన్న వయసులో ఇంత పెద్ద అభివృద్ధా అని అందరూ ఆశ్చర్యపోతుంటారు. అనేక సవాళ్లను అధిగమించడంతోనే ఈ విజయాన్ని అందుకోగలిగాను. ఆ కష్టాన్నంతా ఒకే రీల్‌గా చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశాను. అది 18మిలియన్ల వీక్షణలు పొందింది. ఆ రీలే బిజినెస్‌ని మరో అడుగు వేసేలా చేసింది. సెలబ్రెటీలు సైతం ఆ రీల్‌కు లైక్ చేశారు. ఇప్పుడు రూ.10కోట్ల విలువైన వ్యాపారంగా మార్చగలిగాను. ప్రస్తుతం ఏడాదికి రూ.3కోట్లకుపైగా ఆదాయం లభిస్తోంది. దీనిని రూ.30కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాను.

నమ్మకం లేక రుణం ఇవ్వలేదు

ఆపై వ్యాపారం కోసం చెన్నై నుంచి మదురైకి వచ్చి కళాశాలలో బీఎస్సీ బయోటెక్నాలజీలో చేరి వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాను. అప్పుడే హెయిర్ ఆయిల్, లిప్ బామ్, బాడీ క్రీమ్, సీరమ్ తదితర చర్మ సంరక్షణ ఉత్పత్తులు తయారీ మొదలుపెట్టాను. ఇందుకుగాను రుణం కోసం బ్యాంకులకు వెళ్తే చదువుకునే కుర్రాడినని నమ్మకం లేక ఇవ్వలేదు. ఆ తర్వాత మాల్దీవుల నుంచి 12వేల బాటిళ్ల హెయిర్ ఆయిల్ పెద్ద మొత్తంగా ఆర్డర్ రావడంతో ముందుగా అడ్వాన్స్ తీసుకున్నాను. దాని ద్వారా ఒక గదిని అద్దెకు తీసుకొని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నాను. ప్రస్తుతం నా పరిశ్రమలో 70 ఉత్పత్తులు తయారుచేస్తున్నాను. 20మంది పనిచేస్తున్నారు. ఆన్‌లైన్‌లో పెద్ద బిజినెస్ నడుస్తోంది. 2024లో మదురై, చెన్నైలో షోరూం ప్రారంభించాను. దుబాయిలో మాకు అధికంగా వినియోగదారులున్నారు. అక్కడ కూడా షోరూం ప్రారంభించేందుకు పనులు జరుగుతున్నాయి. చాలా మంది సెలబ్రెటీలు కస్టమర్లుగా ఉన్నారు. తదుపరి కొత్తగా 20 ఉత్పత్తులు మార్కెట్లోకి తీసుకురానున్నాం.

వేడంతాంగల్‌లో విహంగాల కనువిందు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: వేడంతాంగల్ పక్షుల అభయారణ్యంలో వలస పక్షులు కనువిందు చేస్తున్నాయి. ప్రపంచ దేశాలలో వాతావరణానికి అనుగుణంగా పక్షులు వలస వెళ్తుంటాయి. తీవ్రమైన చలి, ఉష్ణోగ్రత పక్షుల మనుగడకు అనుకూలించవు. దీంతో అవి భారతదేశం వంటి సమశీతోష్ణ దేశాలకు వచ్చి సంతానోత్పత్తి చేసుకొని వెళ్తుంటాయి. ముఖ్యంగా రాష్ట్రంలో అక్టోబరులో ఈశాన్య రుతుపవనాలు ప్రాంభమైనపుడు విదేశీ పక్షుల రాక ప్రారంభమవుతుంది. అవి ఆవాసాలు ఏర్పాటు చేసుకునేందుకు 15కు పైగా అభయారణ్యాలున్నాయి. ముఖ్యంగా ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక, సైబీరియా, మయన్మార్, రష్యా తదితర దేశాల నుంచి సంతానోత్పత్తి కోసం వేడంతాంగల్‌కు 23 జాతుల పక్షులు వస్తున్నాయి. ఈ క్రమంలో ఈ ఏడాది పలు రకాల పక్షులు వలస వచ్చాయి. ప్రస్తుతం 20 వేల పక్షులు సందర్శకులకు కనువిందు చేస్తున్నాయి. ఇవి చెరువులోని చెట్లపై గూళ్లు నిర్మించుకుని గుడ్లు పెట్టి పొదుగుతున్నాయి.

వేడంతాంగల్‌కు వచ్చిన విదేశీ పక్షులు

చెన్నైలో మరో 115 చోట్ల ఏఐ సిగ్నళ్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: మహానగరంలో మరిన్ని ఏఐ ట్రాఫిక్ సిగ్నళ్లు అందుబాటులోకి రానున్నాయి. చెన్నైలో స్మార్ట్ సిటీ పథకం కింద చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ), గ్రేటర్ చెన్నై పోలీసులు పలు చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా ట్రాఫిక్ రద్దీని గుర్తించి పనిచేసే ఏఐ సిగ్నళ్లు ఇదివరకే 50 ఏర్పాటు చేశారు. ఏఐ సాంకేతికతో కూడిన కెమెరాలను ట్రాఫిక్ కూడళ్లలో ఏర్పాటు చేయడం ద్వారా సూచించిన రోడ్డులో వాహనాలు పెద్దసంఖ్యలో నిలిచిపోతే వాటిని మొదట వెళ్లేలా గ్రీన్ సిగ్నల్ ఎక్కువ సేపు ఉంటుంది. రద్దీ తగ్గిన వెంటనే పక్కనే ఉన్న రోడ్లపై వాహనాలు ఎక్కడ ఎక్కువగా ఆగి ఉన్నాయో అవి వెళ్లేలా గ్రీన్‌సిగ్నల్ పడుతుంది. పోలీసులు లేకుండా పని చేసేలా ఐఏ సాంకేతికత తీసుకొచ్చారు. మరో 115 చోట్ల ఏర్పాటుకు పనులు వేగంగా జరుగుతున్నట్లు గ్రేటర్ చెన్నై ట్రాఫిక్ పోలీసు అధికారి తెలిపారు. వచ్చేనెల అందుబాటులోకి వస్తాయని, తద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

ప్యారిస్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, దాని ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ పరిశోధన కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. శ్రీలంక సముద్ర తీరానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడిందని, అది ఆదివారం వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో ఆదివారం కడలూరు, మైలాడుతురై, తిరువారూరు, నాగపట్టణం, కారైక్కల్‌లో ఒకటి రెండుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, తంజావూరు, పుదుక్కోట్టై, శివగంగై, రామనాథపురం, విళుపురం, పుదుచ్చేరిలో భారీవర్షానికి అవకాశం ఉందని చెప్పింది. సోమవారం కాంచీపురం, విళుపురం, చెంగల్పట్టు, కన్నియాకుమరి, తిరునెల్వేలి, తూత్తుకుడి, పుదుచ్చేరిలో భారీ నుంచి అతిభారీవర్షం, చెన్నై, తిరువళ్లూరు, కడలూరు, మైలాడుతురై, నాగపట్టణం, తిరువారూరు, తంజావూరు, రామనాథపురం, పుదుక్కోట్టై, కారైక్కల్‌లో భారీవర్షం, మంగళవారం చెన్నై, తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం, తిరువణ్ణామలై, రాణిపేట, విళుపురం, కడలూరు, పుదుచ్చేరిలో, 19న కోయంబత్తూరు, నీలగిరి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీవర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. చెన్నైలో ఆదివారం ఆకాశం మేఘావృతమై కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.

గడచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలు

❖ తిరుచ్చెందూర్ (తూత్తుకుడి జిల్లా) - 8 సెం.మీ ❖ ఊత్తు (తిరునెల్వేలి), రాధాపురం (తిరునెల్వేలి), కాయల్పట్టినం (తూత్తుకుడి) - 7 ❖ నాలుముక్కు (తిరునెల్వేలి), కాక్కాచ్చి (తిరునెల్వేలి), కులశేఖరపట్టినం (తూత్తుకుడి) - 6 ❖ మాంజోలై (తిరునెల్వేలి), శ్రీ వైకుంఠం (తూత్తుకుడి) - 5

ధరావతు చెల్లింపు సాధ్యమా?

- రాజకీయ సమావేశాలకు కొత్త మార్గదర్శకాలపై పార్టీల భిన్నాభిప్రాయాలు

సైదాపేట, న్యూస్‌టుడే: కరూరు తొక్కిసలాట ఘటన అనంతరం హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో రాజకీయ సమావేశాలు, రోడ్‌షోలు, ఊరేగింపులకు సంబంధించి కొత్త మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. వాటిని అధ్యయనం చేసిన తర్వాత న్యాయస్థానంలో ప్రభుత్వం సమర్పించనుంది. ఈ సిఫార్సులపై రాజకీయ పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

సిఫార్సులివి..

- ర్యాలీకి 5 రోజుల ముందే అనుమతి తీసుకోవాలి.
- ప్రజలను 2గంటల కంటే ఎక్కువసేపు వేచి ఉంచకూడదు.
- తాగునీరు, పారిశుద్ధ్యం, ఆహారం, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.
- ప్రత్యేక అతిథి వాహనాన్ని ప్రజలు వెంబడించకుండా వాలంటీర్లను నియమించుకోవాలి.
- సమావేశంలో తలెత్తే నష్టాలకు పరిహారం చెల్లించేందుకు ధరావతు మొత్తం ఇవ్వాలి.

అందరికీ ఒకేలా ఉండాలి..

అన్నాడీఎంకే హయాంలో ఎవరు కోరినా అనుమతి సులభంగా లభించేది. డీఎంకే పాలనలో కోర్టుకు వెళ్లాల్సి వస్తోంది. అధికార పార్టీకి మాత్రం ఎక్కడ కోరినా వెంటనే అనుమతి లభిస్తుంది. మిగతా పార్టీలకు ఆ పరిస్థితి లేదు. నిబంధనలు అందరికీ ఒకేలా ఉండాలి. **-జయకుమార్, మాజీ మంత్రి, అన్నాడీఎంకే**

రోడ్‌షోలు నిషేధించాలి..

ధనిక పార్టీలు తమ ఆడంబరాన్ని చాటేందుకు ఇటీవల ఎక్కువగా రోడ్‌షోలు నిర్వహిస్తున్నాయి. ఇవి ఓటర్లను ప్రభావితం చేయటంతో పాటు రాజకీయ సమానత్వాన్ని దెబ్బతీస్తాయి. సామాన్యులకు డబ్బులిచ్చి తీసుకొచ్చి గంటల తరబడి రోడ్ల వెంబడి నిల్చోబెడుతున్నారు. రోడ్‌షోలను పూర్తిగా నిషేధించాలి. **-తిరుమావళవన్, వీసీకే అధ్యక్షుడు**

ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం..

ధరావతు చెల్లిస్తేనే సమావేశాలు నిర్వహించటం కుదురుతుందనటం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. రూ.కోట్లకు పడగెత్తిన డీఎంకేలాంటివి ఇతర పార్టీలు కూడా వారిలాగే ఉంటాయని అనుకోకూడదు. ఆ నిబంధన తొలగించాలి. **-అన్బుమణి రామదాస్, పీఎంకే అధ్యక్షుడు**

ఆమోదయోగ్యం కాదు

చిన్న పార్టీలు ఆందోళనలు, పోరాటాలు చేయాలంటే ధరావతు కట్టే పద్ధతి ఎలా ఆమోదయోగ్యం?. సమావేశాలు, ఆందోళనల్లో ఏమైనా జరిగే సంబంధిత పార్టీ బాధ్యత వహించాలన్నది న్యాయమే. జాతీయ నాయకులు వచ్చేటప్పుడు రోడ్‌షోలు నిర్వహించటం సాధారణమని, వాటికి నిషేధం విధించకూడదు. **-సెల్వపెరుంతగై, టీఎన్‌సీసీ అధ్యక్షుడు**

అమలైతే కోర్టును ఆశ్రయిస్తాం..

ప్రజలు గుమికూడే ప్రాంతాల్లో ఆందోళనకు పోలీసుశాఖ అనుమతివ్వటంలేదు. శ్మశానం దగ్గర చేసుకోమని చెబుతున్నారు. సమావేశాలకు ధరావతు కట్టడం అనేది ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి నిబంధనలు వేరే ఏ రాష్ట్రంలోనూ లేవు. అమల్లోకి వస్తే కోర్టును ఆశ్రయిస్తాం. **-బాలకృష్ణన్, సీపీఎం సీనియర్ నేత**

న్యాయస్థానంలో సమర్పిస్తాం..

న్యాయస్థాన ఆదేశాల మేరకు సమావేశంలో విధివిధానాలు రూపొందించాం. కోర్టులో సమర్పిస్తాం. పరిశీలించి న్యాయస్థానం తగిన నిర్ణయం తీసుకుంటుంది. **-ఆర్‌ఎస్ భారతి, డీఎంకే ఆర్గనైజింగ్ కార్యదర్శి**

ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో 400 ఎంబీబీఎస్ సీట్లు ఖాళీ

- నేడు ప్రత్యేక కౌన్సెలింగ్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలో 5వేలకుపైగా ఎంబీబీఎస్ సీట్లు భర్తీ చేయడానికి మూడు విడతలుగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రస్తుతం 400 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు ఆదివారం(నేడు) ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్ ఫలితాల విడుదలలో జాప్యం కారణంగా కళాశాలలో సీట్లు ఎంచుకోవడానికి విద్యార్థులకు ఇచ్చిన గడువును శనివారం సాయంత్రం ఐదుగంటల వరకు పొడిగించారు. సీట్ల కేటాయింపు ప్రక్రియను 16న ఖరారు చేసి 17న ప్రకటిస్తామని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అడ్మిషన్స్ కమిటీ పేర్కొంది. విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా కేటాయింపు ఉత్తర్వులను డౌన్‌లోడ్ చేసుకొని 20వ తేదీలోపు కళాశాలలో చేరాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాలలపై కమిటీకి ఫిర్యాదు చేయొచ్చని అధికారులు తెలిపారు.

దెబ్బతిన్న పైకప్పు

బాగు చేసిన తర్వాత..

తరగతి గదులకు మరమ్మతులు

- సొంత డబ్బుతో చేయించిన ఉపాధ్యాయులు

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: పాఠశాలలో పాడైన తరగతి గదులను ఉపాధ్యాయులు సొంత డబ్బుతో బాగుచేయించారు. పళ్లిపట్టు బేరివీధిలోని యూనియన్ ప్రాథమిక ప్రధాన పాఠశాలలో రెండు తరగతి గదులు దెబ్బతిన్నాయి. పైకప్పు పెంకులు విరిగిపోయాయి. వర్షాకాలంలో గదిలోకి నీరు చేరి విద్యార్థులు ఇబ్బంది పడేవారు. ప్రధానోపాధ్యాయుడు పి.ఆరుముగం, ఉపాధ్యాయులు ఎం.ఎన్.పళని, డి.ఎస్.హేమలత, సి.డి.సుకుమార్, వి.భారతి, జి.దేవి కలిసి తమ సొంత డబ్బు రూ.1.87 లక్షలు వెచ్చించి కొత్త పైకప్పు, గోడలకు రంగులు, విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేయించారు. మరమ్మతుల అనంతరం గదులను శనివారం ప్రారంభించారు.

అంబులెన్స్ చోదకుల సాయం.. సకాలంలో వృద్ధుడికి వైద్యం

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: ప్రమాదంలో చిక్కుకున్న వృద్ధుడిని ఆస్పత్రికి చేర్చేందుకు అంబులెన్స్ చోదకులు సాయం అందించారు. కేరళలోని కోళికోడ్ జిల్లాకు చెందిన 75ఏళ్ల వృద్ధుడు శుక్రవారం అక్కడి పరిశ్రమలో పనిచేస్తుండగా కంటికి ఇనుపరాడ్డు తగిలింది. తీవ్రగాయాలకు గురవడంతో కోయంబత్తూరులోని ఆరవింద్ కంటి ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సిఫారులు చేశారు. కోళికోడ్ నుంచి వృద్ధుడిని తీసుకుని అంబులెన్స్ కోవై బయలుదేరింది. ఈ సమాచారాన్ని తమిళనాడు అంబులెన్స్ చోదకులకు చెందిన 'ఎమర్జెన్సీ ఎస్కార్ట్' అనే వాట్సప్ గ్రూప్‌లో షేర్ చేశారు. వాళైయారు మీదుగా అత్యవసర వాహనం వస్తున్నట్లు తెలుసుకుని కోవైకు చెందిన అంబులెన్స్ చోదకులు సతీశ్, ప్రభాత్, మణి, మదురై వీరన్, సంతానం, భూపతిరాజా, సదా ముందుగా వెళ్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూశారు. ట్రాఫిక్ పోలీసుల సాయం కూడా తీసుకున్నారు. 185 కి.మీ దూరాన్ని రెండున్నర గంటల్లోనే చేరుకున్నారు. వృద్ధుడిని నిర్ణీత సమయానికి కోయంబత్తూరులోని అరవింద్ కంటి ఆస్పత్రికి చేర్చగా చికిత్స అందిస్తున్నారు. అంబులెన్స్ చోదకులను అందరూ ప్రశంసిస్తున్నారు.

కోవై అంబులెన్స్ చోదకులు

ఆటలకు వృద్ధాప్యం అడ్డుకాదు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తంజావూరు జిల్లా పట్టుకోట సమీపం అనైకాడు గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయిని తిలగవతి అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నారు. 74 ఏళ్ల ఆమె పలు బహుమతులు గెలుచుకున్నారు. చెన్నైలో 23వ వార్షిక ఆసియాస్థాయి సీనియర్ అథ్లెటిక్ పోటీలు ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు జరిగాయి. రిలేలో మొదటిస్థానం, లాంగ్‌జంప్‌లో రెండోస్థానం కైవసం చేసుకున్నారు. గతేడాది సీనియర్ సిటిజన్ల కోసం మదురైలో జరిగిన రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ అథ్లెటిక్ పోటీలో 110 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు, 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకాలు గెలుచుకున్నారు. తిలగవతి మాట్లాడుతూ.. వృద్ధాప్యం కారణంగా కుటుంబసభ్యు లు అనుమతించకపోయినా క్రీడలపై ఆసక్తితో పాల్గొంటున్నానని చెప్పారు. వయసు అనేది కేవలం సంఖ్య మాత్రమేనని, పతకాల సాధనకు వయోపరిమితి లేదని అన్నారు.

గెలుచుకున్న పతకాలు చూపుతున్న తిలగవతి

డిమాండ్ల సాధనకు 17న దిల్లీలో పోరాటం

- అయ్యాకన్ను

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పలు డిమాండ్ల సాధనకు అన్నదాతలు దిల్లీలో పోరాటం చేయనున్నారని జాతీయ దక్షిణ నదుల అనుసంధాన రైతుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాకన్ను తెలిపారు. ఆయన శనివారం నాగపట్టణంలో విలేకరులతో మాట్లాడారు. కావేరిలో నెలవారీ నీటి సరఫరా ఆపేసి నిత్యం తమిళనాడుకు అందించాలని, మేకెదాటు వద్ద ఆనకట్ట నిర్మాణాన్ని నిలిపివేయాలని తదితర ఆరు డిమాండ్లను నెరవేర్చాలని 19న కోవైకు రానున్న ప్రధాని మోదీ పర్యటనలో నల్లజెండాలు ప్రదర్శిస్తామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందించాలని, రైతులకు రుణమాఫీ చేయాలని, వ్యక్తిగత బీమా పథకాన్ని అమలు చేయాలని 17న పెద్దసంఖ్యలో రైతులు తిరుచ్చి నుంచి దిల్లీ వెళ్లి మోదీ నివాసాన్ని ముట్టడించి పోరాటం చేయనున్నామని చెప్పారు.

శుభ్రతా కార్మికులకు ఆహారం

- ప్రారంభించిన సీఎం స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ)లో శుభ్రతా కార్మికులకు ఆహార పథకాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ శనివారం కలైవాణర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు. 31,373 మంది శుభ్రతా కార్మికులు లబ్ధి పొందనున్నారు. ఈ పథకాన్ని డిసెంబరు 6న అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకూ విస్తరించనున్నట్లు ప్రకటించారు. శుభ్రతా కార్మికులకు ఇళ్ల కేటాయింపు అందజేత పథకం కింద వెయ్యి మందికి ఉత్తర్వులను అందించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ... ఎండ, వర్షం, వరద, తుపాను వంటి ఏ విపత్తును ఈ నగరం ఎదుర్కొన్నా దానినుంచి సహజస్థితికి రావడంలో శుభ్రతా కార్మికుల పాత్ర కీలకమన్నారు. వారు చేసేది ఉద్యోగం కాదని, సేవని పేర్కొన్నారు. వారి గౌరవాన్ని కాపాడటం, జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ప్రయోజనాలను కాపాడటమే సామాజిక న్యాయమని తెలిపారు. శుభ్రతా కార్మికులకు భోజన వేళలో రుచి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని వేడి తగ్గకుండా ఇన్సులేటెడ్ థర్మల్ క్యారీయింగ్ బ్యాగ్‌లలో ఉంచి వడ్డిస్తారని తెలిపారు. జీసీసీలోని 200 వార్డుల్లోనూ శుభ్రతా కార్మికుల కోసం ప్రత్యేకంగా 300 చ.అ విస్తీర్ణంలో దుస్తులు మార్చుకునే గది, మరుగుదొడ్డి వంటి వసతులతో విశ్రాంతి గదులను నిర్మించి వాటిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో శుభ్రతా కార్మికుల పిల్లలు చదివి పురోభివృద్ధి సాధించి అధికారులుగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ ప్రియతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

శుభ్రతా కార్మికులకు ఆహారం వడ్డించి రుచి చూస్తున్న ముఖ్యమంత్రి

వైద్య నిలయం.. చెన్నై నగరం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఆధునిక చికిత్స ఆసుపత్రులు, సదుపాయాలతో చెన్నై వైద్య రాజధానిగా పేరందుకుంటోంది. చెన్నై నగర వైద్య ప్రయాణం 1664లో ప్రారంభమైంది. అప్పట్లో సెయింట్‌జార్జ్ కోటలో ఆంగ్లేయ అధికారి ఎడ్వర్డ్ వింటర్ దేశంలో మొట్టమొదటి పాశ్చాత్య ఆస్పత్రి స్థాపించాడు. 1772లో ఆస్పత్రిని కోట నుంచి మార్చేశారు. నేడు అదే ప్రసిద్ధి చెందిన రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆస్పత్రిగా 1842 నుంచి సేవలందిస్తోంది.

ప్రపంచస్థాయి చికిత్సలు..

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆధునాతన చికిత్సలు చెన్నైలోనే అందిస్తున్నారు. రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆస్పత్రి, స్టాన్లీ, కీల్పాక్కం, రాయపేట, ఓమందూర్, ఎగ్మూర్ మాతాశిశు సంక్షేమ ఆస్పత్రి, తిరువల్లికేణి కస్తూరిబా, కలైంజ్ఞర్ సెంటినరీ ఆస్పత్రి, అడయారు క్యాన్సర్ సంస్థ, జాతీయ సిద్ధ వైద్య సంస్థలు ప్రపంచస్థాయి చికిత్సలను ఉచితంగా అందిస్తున్నాయి. ఈ ఆస్పత్రులే చెన్నై వైద్య నగరంగా మారడానికి పునాది వేసి ఎందరో జీవితాల్లో వెలుగులు నింపాయి. పలు ప్రైవేటు ఆస్పత్రులు కూడా ప్రపంచస్థాయి చికిత్సలను ఇతరదేశాలతో పోల్చితే తక్కువ ఖర్చుతో అందిస్తున్నాయి.

మెడ్ స్ట్రీట్..

1835లో మద్రాస్ వైద్యకళాశాల ప్రారంభించినప్పటి నుంచి చెన్నై ఆసియాలోనే ముఖ్యమైన వైద్యవిద్యకు ప్రముఖ కేంద్రంగా మారింది. ఇది ఆసియాలోని పురాతన యూరోపియన్ వైద్యకళాశాలలో ఒకటిగా ఉంది. 1900లో వేలూర్ క్రిస్టియన్ మెడికల్ కాలేజీ, 1954లో అడయారు క్యాన్సర్ సంస్థ స్థాపించారు. చెన్నైలో సుమారు 17,500 ఇన్‌పేషెంట్ ఆస్పత్రి పడకలు ఉన్నాయి. నిత్యం 200మంది వరకు విదేశీ రోగులు చికిత్స పొందుతున్నారు. దేశానికి వచ్చే వైద్య పర్యాటకుల్లో 40 శాతం మంది చెన్నైకి వస్తున్నారు. మహానగరంలో 250కిపైగా ఆధునిక వైద్య ప్రయోగశాలలు ఉన్నాయి. పూందమల్లి రోడ్డు ఆస్పత్రులతో నిండి ఉండటంతో 'మెడ్ స్ట్రీట్' అని కూడా పిలుస్తారు.

ఎగ్మూర్ ప్రభుత్వ మాతాశిశు సంక్షేమ ఆస్పత్రి

రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆస్పత్రి

రికార్డులకు నిలయంగా

- దేశంలో మొట్టమొదటి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స 1990లో స్టాన్లీ ఆస్పత్రిలో జరిగింది.
- పుట్టి ఐదురోజులైన శిశువుకు కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చెన్నైలోని ప్రైవేట్ ఆస్పత్రిలో విజయవంతంగా చేశారు. ఇది ప్రపంచ రికార్డుగా నిలిచింది.
- భారత్‌లోనే అధికంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు రాజీవ్‌గాంధీ ఆస్పత్రిలో చేశారు. మొట్టమొదటి డబుల్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చెన్నైలో జరిగింది. గుండె, కంటి శస్త్రచికిత్సలు, అవయవదానంలో చెన్నై దేశంలోనే అగ్రగామిగా ఉంది.
- మొట్టమొదటిగా 3డీ ప్రింటెడ్ వెన్నెముకను ఉపయోగించి శస్త్రచికిత్స చెన్నైలో జరిగింది.
- దేశ జాతీయ సగటు అవయవదానం 10 లక్షల మందిలో ఒక్కరూ లేరు. చెన్నైలో ఇది 1.2గా ఉంది. అత్యధిక అవయవదానం రేటు కలిగిన నగరం చెన్నై.

(c) eenadu

దంపతులకు కానుక అందజేస్తున్న ఆలయ ఈవో శరవణ రూపన్

వృద్ధ జంటలకు సన్మానం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ తరఫున రాష్ట్రవ్యాప్తంగా 70 ఏళ్లు పూర్తిచేసుకున్న వృద్ధ దంపతులను గౌరవించే పథకాన్ని గత వారం చెన్నైలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కడలూర్ జిల్లా పుదుపాళ్యంలోని రాజగోపాలస్వామి ఆలయంలో వృద్ధ దంపతులను గౌరవించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 5 జంటలకు చీర, దోవతి, గాజులు, పసుపు కుంకుమ సహా 11 వస్తువులను ఆలయ ఈవో శరవణ రూపన్ అందజేసి గౌరవించారు. కార్యక్రమంలో ఆలయ భట్టాచార్యులు ప్రభు, నరసింహన్ తదితరులు పాల్గొన్నారు.

శుభ్రతా కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

అన్బుమణి

సైదాపేట, న్యూస్‌టుడే: శుభ్రతా కార్మికుల డిమాండ్లు నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... డీఎంకే చేసిన ద్రోహంతో వేలాది మంది శుభ్రతా కార్మికులు జీవనోపాధి కోల్పోయి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అయితే వారికి మూడు పూటలా ఆహారం అనే నాటకం ఒకటి ముఖ్యమంత్రి ప్రారంభించారని పేర్కొన్నారు. డీఎంకే ప్రభుత్వ ఈ నాటకాలను ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. విధులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో గత 12 రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా వారిని అరెస్టు చేసి తరిమికొట్టిందని పేర్కొన్నారు. వారి డిమాండ్లు నెరవేరిస్తే ఉచిత ఆహారం వారికి అవసరం లేదన్నారు. రాష్ట్రంలో రూ.1,720 కోట్ల పెట్టుబడితో పాదరక్షల తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసుకున్న దక్షిణ కొరియా కంపెనీ ఒప్పందాన్ని రద్దు చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టిందని తెలిపారు. ఆటోలు, ట్యాక్సీల డ్రైవర్లు సరైన ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారని, చాలా కాలంగా ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు.

క్రీడా విజేతలకు బహుమతులు అందజేత

టీనగర్, న్యూస్‌టుడే: చెన్నైలోని ఎస్‌కేపీడీ బాలుర పాఠశాలలో శుక్రవారం రాత్రి బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ వైద్యుడు, కమ్యూనిటీ సర్వీస్ హెల్త్ డైరెక్టర్ డా. ఎస్. రమేష్‌బాబు, వైద్యురాలు సుజాతా రమేష్ పాల్గొని విజేత విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ సోలేటి లోకయ్యన్ సుదర్శనం, ఎస్‌కేపీడీ బాలుర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఎస్‌కేపీడీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు, నిర్వాహకులు

మహాబలిపురాన్ని సందర్శించిన గవర్నర్

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన మహాబలిపురాన్ని గవర్నర్ ఆర్‌ఎన్ రవి కుటుంబంతో కలిసి శనివారం సందర్శించారు. అక్కడి పురాతన కట్టడాలు, శిల్ప సౌందర్యాన్ని తిలకించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుగా జిల్లా కలెక్టరు స్నేహ, ఎస్పీ షణ్ముగం గవర్నర్‌కు స్వాగతం పలికారు. ఆర్‌ఎన్ రవికి పర్యాటకశాఖ సీనియర్ గైడ్ ఆనంద్ ఆ ప్రాంత చరిత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా మహాబలిపురంలో సుమారు 2 గంటలపాటు దుకాణాలను పోలీసులు మూసివేయించారు.

ఎక్స్‌ప్రెస్ వే పనులకు చట్టపరమైన చిక్కులు

- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై నుంచి బెంగళూరు వరకు 263.4 కిలోమీటర్ల దూరానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్రాష్ట్ర ఎక్స్‌ప్రెస్ వే పనులు పలు ప్రాంతాల్లో ముందుకు సాగకుండా నెలల తరబడి ఆగిపోయాయి. రూ.15వేల కోట్లతో 2019లో ప్రారంభించిన ప్రాజెక్టు పనులు 2023లో పూర్తి కావాల్సి ఉంది. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో 2026 మధ్య కాలానికి పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అరక్కోణం, కాంచీపురం మధ్య 25 కి.మీ దూరానికి పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు చట్టపరమైన సమస్యలు అడ్డంకిగా మారాయి. కట్ట పనులకు అవసరమైన ఫ్లైయాష్ (బూడిద) అధిక ధరను ఎత్తి చూపుతూ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. మొదటి విడతలో ఎన్‌హెచ్‌ఏఐకి అనుకూలంగా ఆర్డర్లు అందినా కాంట్రాక్టరు అప్పీలుకు వెళ్లడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. మార్గంలో దాదాపు 14 కిలోమీటర్ల వరకు పనులు పెండింగులో ఉన్నాయి. ఈ క్రమంలో పనులు తిరిగి ప్రారంభమైతే, వచ్చే ఏడాది జులై నాటికి పూర్తవుతుందని ఎన్‌హెచ్‌ఏఐ కాంచీపురం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.సావిత్రి దేవి పేర్కొన్నారు.

కాంచీపురం, అరక్కోణం మధ్య 'ఎన్‌ఈ-7'లో నిలిచిపోయిన పనులు

ముగిసిన గడువు

ప్రాజెక్టు పనులపై గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్న పలు గడువులు దాటిపోయాయి. ఎక్స్‌ప్రెస్ వేలో దాదాపు 94 కి.మీ తమిళనాడు పరిధిలోకి వస్తుంది. ఇందులో నాలుగు కీలక ప్రాంతాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని గుడిపాల నుంచి తమిళనాడులోని వాలాజాపేట వరకు 2025 అక్టోబరు నాటికి పూర్తి కావాల్సిన 24 కి.మీలో రైల్వే పైవంతెన నిర్మాణం పూర్తి కాలేదు. 300 మీటర్ల పని చేయాల్సి ఉంది. వాలాజాపేట-అరక్కోణం 24.5 కి.మీ మార్గం కూడా అక్టోబరు గడువును దాటేసింది. ఇక్కడ దాదాపు 300 మీటర్లు, రోడ్డు పైవంతెన పనులు చేయాల్సి ఉంది.

3 గంటలు తగ్గనున్న ప్రయాణ సమయం

మూడోది 25.5 కి.మీ అరక్కోణం-కాంచీపురం మార్గం 2026 నాటికి పూర్తి కావాల్సి ఉంది. అది కూడా ప్రస్తుతం ముందుకు సాగలేదు. దీని గడువు జులైకి వాయిదా పడింది. అదేవిధంగా డిసెంబరు నాటికి పూర్తి కావాల్సిన కాంచీపురం-శ్రీపెరుంబుదూరు మార్గంలో 31 కి.మీలో 6 కి.మీ పనులు జరగాలి. నాలుగో మార్గం వచ్చే ఏడాది మే నాటికి పూర్తవుతుందని, అది పూర్తయిన తర్వాత చెన్నై నుంచి బెంగళూరుకు ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్‌వేలో ప్రయాణ సమయం మూడు గంటల వరకు తగ్గుతుందని అధికారుల అంచనా.

సిండికేట్‌గా మారిన మధ్యవర్తులు

ఎన్నూరు థర్మల్ పవర్ స్టేషను నుంచి సేకరించిన ఫ్లైయాష్‌ను మధ్యవర్తుల ముఠా అధిక ధరకు విక్రయిస్తోందని సమాచారం. రోడ్డు కట్టలో మట్టిని భర్తీ చేయడానికి ఉద్దేశించిన బూడిదను ఇప్పుడు ట్రక్కు లోడును రూ.10 వేల వరకు అమ్ముతున్నారని కాంట్రాక్టరు ఆరోపిస్తున్నారు. మూడు గ్రేడ్‌ల ఫ్లైయాష్ ఉంది. టాప్ గ్రేడ్‌ను సిమెంటు పరిశ్రమలకు రూ.550 చొప్పున విక్రయిస్తారు. థర్మల్ ప్లాంటు కాంట్రాక్టుల ద్వారా మధ్యవర్తులకు బదులుగా నేరుగా హైవే కాంట్రాక్టర్లకు విక్రయిస్తే ద్రవ్యోల్బణాన్ని నివారించే వీలుందని హైవే కాంట్రాక్టరు ఆర్. రామారావు చెబుతున్నారు.

తిరమ్ ఇయక్కంతో చక్కని ఫలితాలు

వడపళని, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తిరమ్ ఇయక్కం' అనే అభ్యాస వృద్ధి కార్యక్రమం ద్వారా 3 లక్షల మంది పాఠశాల విద్యార్థులు తమిళం, ఇంగ్లిష్, గణితంలో ప్రాథమిక అభ్యాస ఫలితాల (బేసిక్ లెర్నింగ్ ఎన్‌హాన్స్‌మెంట్)ను సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత మూడు నెలల్లో ప్రతి రోజూ జరిపిన బోధనలతో మంచి ఫలితాలు కనిపించాయని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి బి.చంద్రమోహన్ పేర్కొన్నారు. 3లక్షల మంది విద్యార్థులు ప్రాథమిక అంతరాల నుంచి విద్యలో స్థిరత్వం వైపు విజయవంతంగా అడుగు ముందుకేశారని వివరించారు. ప్రత్యేకంగా రూపొందించిన 90 నిమిషాల థిరాన్ బోధనా మాడ్యూల్స్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల నేతృత్వంలోని అభ్యాసం, రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన నిర్మాణాత్మక విద్యా పర్యవేక్షణ ప్రభావంతో మంచి స్పందన వచ్చిందన్నారు. విద్యార్థులలో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి సమగ్రమైన అభ్యాస పునరుద్ధరణను నిర్ధారించడానికి రెండో దశ ప్రయత్నాలను కూడా ముమ్మరం చేసినట్టు ఆయన చెప్పారు. డిసెంబరు వరకు రోజులో ఒక సబ్జెక్టుకు 90 నిమిషాల పాటు కొనసాగించాలని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. డిసెంబరులో కనిపించే ఫలితాల ఆధారంగా అర్హత కలిగిన విద్యార్థులను 'క్రిటికల్ లెర్నింగ్ ఔట్‌కమ్(సీఎల్‌ఓ)' సెషన్లకు పంపిస్తామని వెల్లడించారు. 2026 ఫిబ్రవరికి అభ్యాసం చివరి దశకు చేరుకుంటుందని, అభ్యాసాల ద్వారా ప్రాథమిక నైపుణ్యాలను పొందడమే కాకుండా గ్రేడ్ స్థాయి సామర్థ్యం వైపునకు కూడా పయనించగలరని పేర్కొన్నారు.

డీఎంకే, టీవీకే కూటముల మధ్యే పోటీ

సైదాపేట, న్యూస్‌టుడే: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, టీవీకే కూటముల మధ్యే పోటీ అని ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... బిహార్ ఎన్నికల ఫలితాలు తమిళనాడులో ప్రతిధ్వనిస్తాయని అనుకోవటం లేదన్నారు. తమిళనాడుకు చెందిన వారే 'సర్' ప్రక్రియలో ఉన్నారని పేర్కొన్నారు. టీవీకేతో కూటమికి తాము యత్నిస్తున్నట్లు చెబుతున్నారని, ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని తెలిపారు. కొన్ని పార్టీలు కూటమి విషయమై తమతో చర్చిస్తున్నాయన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న టీటీవీ దినకరన్

ఆర్డర్ చేసింది ల్యాప్‌టాప్.. వచ్చింది ఛార్జర్!

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: ఈ-కామర్స్ సైట్‌లో ల్యాప్‌టాప్ ఆర్డర్ చేసిన వ్యక్తి వచ్చిన వస్తువులను చూసి దిగ్భ్రాంతి చెందారు. తిరువణ్ణామలై పట్టణానికి చెందిన ప్రభు(46) తన కుమారుడి చదువు కోసం రూ.61 వేల విలువైన ల్యాప్‌టాప్‌ను గత అక్టోబరు 18వ తేదీ ఈ-కామర్స్ సైట్‌లో ఆర్డర్ చేశారు. గత 21వ తేదీ పార్సిల్ వచ్చింది. డబ్బులు చెల్లించి పార్సిల్ తీసుకొని చూడగా అందులో ల్యాప్‌టాప్ కనిపించలేదు. బదులుగా అడాప్టర్, వైర్ ఉన్నాయి. తనకు వెంటనే ల్యాప్‌టాప్ ఇవ్వాలని, లేకుంటే తాను వినియోగదారుల ఫిర్యాదుల కమిషన్‌లో కేసు వేస్తానని ప్రభు సదరు ఈ-కామర్స్ సంస్థకు మెసేజ్ చేశారు.

దొంగగా మారిన ఎన్నికల సంఘం: ఎ.రాజా

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఎస్‌ఐఆర్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ దొంగగా మారిందని డీఎంకే ఎంపీ ఎ.రాజా ఆరోపించారు. తంజావూర్ జిల్లా తిరువిడైమరుదూర్‌లో జరిగిన డీఎంకే శిక్షణ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం 'ఎస్‌ఐఆర్' వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ దొంగగా మారిందన్నారు. డీఎంకే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అణగారిన, వెనుకబడిన వర్గాల ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని, ఉన్నత వర్గాల లబ్ధి కోసం మాత్రమే పనిచేస్తోందని ఆరోపించారు. 2026లో జరిగేవి సాధారణ శాసనసభ ఎన్నికలు కాదని, భారత రాజ్యాంగాన్ని కాపాడే ముఖ్యమైన ఎన్నికలుగా ఉండనున్నాయని తెలిపారు.

వైద్య శిబిరం పరిశీలన

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా పణగుడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నలం కాక్కుం స్టాలిన్ వైద్య శిబిరం జరిగింది. జిల్లా కలెక్టర్ సుకుమార్ అధ్యక్షతన జరిగిన శిబిరంలో శాసనసభాపతి అప్పావు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అప్పావు తెలిపారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డా.విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో అప్పావు తదితరులు

రాష్ట్రంలోనూ ఎన్డీయేదే అధికారం

నయినార్ నాగేంద్రన్

ప్యారిస్, న్యూస్‌టుడే: ఎన్డీయే కూటమి బిహార్ తరహాలో తమిళనాడులోనూ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ అన్నారు. విరుదునగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నకిలీ ఓటర్లను తొలగించడమే సర్ ఉద్దేశమన్నారు. అన్నా యూనివర్సిటీ సర్ కన్నా ఇది ప్రమాదకరం కాదని తెలిపారు. ఆ సర్ ఇప్పుడు జైల్లో ఉన్నారని, మరో సర్ బయట ఉన్నారన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ సర్ కూడా జైలుకి వెళ్తారన్నారు. ఎస్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా కన్నియాకుమరిలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పాల్గొనలేదన్నారు.

డీఎంకేకు వ్యతిరేకంగా అన్నాడీఎంకే నిరసన 17న

సైదాపేట, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) వ్యవహారంలో డీఎంకే తీరుకు వ్యతిరేకంగా 17న(సోమవారం) నిరసన చేపట్టనున్నట్లు అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తెలిపారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. ఎన్నికల కమిషన్ చేపట్టిన 'సర్' ప్రక్రియను ఎలాగైనా అడ్డుకోవాలని డీఎంకే కంకణం కట్టుకుందన్నారు.

శివగంగై జిల్లా సింగంపుణరిలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన పట్టణ పంచాయతీ కార్యాలయం భవనాన్ని శనివారం ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్. కార్యక్రమంలో మంత్రులు తంగం తెన్నరసు, రఘుపతి, పెరియకరుప్పన్, అన్బిల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. – ప్యారిస్, న్యూస్‌టుడే

చదువు నేర్పిన బడి బాగుకు చేయూత

పళనిసామి ✦ పాఠశాలకు నిధులు అందజేస్తూ..

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తన జీవితంలో ఉన్నతస్థానం చేరుకోవడానికి కారణమైన బడి బాగుకు ఓ వ్యాపారవేత్త సాయం అందిస్తున్నారు. తమిళనాడులోని తిరువారూర్ జిల్లా తిరుమకోట్టై ప్రాంతానికి చెందిన పళనిసామి సింగపూర్‌లో వ్యాపారవేత్త. ఆయన చదివిన తిరుమకోట్టైలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో తరగతి గదులు, క్రీడా వేదిక, అత్యవసర సదుపాయాలు కల్పించి అభివృద్ధికి గత ఐదేళ్లుగా తన వంతు సాయం అందిస్తున్నారు. పేద విద్యార్థులకు అవసరమైన సహాయాలు చేస్తున్నారు. ఏటా పాఠశాలలో విద్యా ఉత్సవం పేరిట కార్యక్రమాన్ని నిర్వహించి 10, 12వ తరగతుల్లో మంచి మార్కులు సాధించిన వారికి నగదు రూ.15 వేల వరకు అందిస్తున్నారు. క్రీడల్లో రాణిస్తున్న 60మంది విద్యార్థులకు తలా రూ.1000 చొప్పున ఇస్తున్నారు. పళనిసామి మాట్లాడుతూ.. మాది పేద కుటుంబం. పని కోసం సింగపూర్ వెళ్లిన నాన్న తిరిగి రాలేదు. అమ్మ కష్టపడి చదివించింది. ఆ సమయంలో నాకు వరంగా నిలిచింది ప్రభుత్వ పాఠశాల. చదువుతో తలరాత మారుతుందని ఉపాధ్యాయుడు చెప్పిన మాటలు నన్ను కదిలించాయి. ఆకలితో అలమటిస్తూనే కష్టపడి చదివి వృద్ధిలోకి వచ్చాను. ఈ స్థాయికి చేరుకోవడానికి కారణమైన బడికి నా వంతు సాయం అందించాలనే ఇదంతా చేస్తున్నాను. నన్ను ఆదర్శంగా తీసుకొని ఉన్నతస్థానాలకు రావాలనే కోరికను విద్యార్థుల మనస్సుల్లో నాటుతున్నాను. అందరూ వాళ్లు చదివిన ప్రభుత్వ పాఠశాలను ఇల్లుగా భావించి అభివృద్ధి తోడ్పడాలని కోరారు.

స్వయం సహాయక బృందాలకు రుణాల పంపిణీ

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా రాణిపేట పట్టణం ముత్తుకడ బస్టాండ్ సమీపంలోని ఎస్‌కే కల్యాణ మండపంలో శనివారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని 778 మంది స్వయం సహాయక బృందాల సభ్యులకు రూ.6.80 కోట్ల విలువైన రుణాల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రకళ, ఆర్కాడు ఎమ్మెల్యే జేఎల్ ఈశ్వరప్పన్, సహకార సంఘాల కార్యదర్శి ప్రభాకరన్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చెక్కులు అందజేస్తున్న మంత్రి ఆర్.గాంధీ

కాలువ గట్లు పటిష్ఠం చేయాలి: ఓపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: పరంబికులం- ఆళియారు పథక కాలువలో దెబ్బతిన్న ప్రాంతాలను సరిచేయాలని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్ సెల్వం డిమాండ్ చేశారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... పరంబికులం-ఆళియారు పథక కాలువ మొత్తం పొడవు 146 కి.మీ అని, ప్రస్తుతం సాగుకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా తిరుప్పూరు జిల్లా పొంగలూరు వద్ద ప్రధాన కాలువ గట్టు 15 అడుగుల పొడవు మేర తెగిపోయిందని, దీంతో దగ్గరలోని కొబ్బరి తోటలోకి నీరు ప్రవేశించిందన్నారు. దీంతో 60 వేల కొబ్బరి కాయలు నీటిలో కొట్టుకుపోయినట్లు తెలిసిందని పేర్కొన్నారు. అలాగే అక్కడుండే ఆదిద్రావిడ కాలనీలోకి కూడా నీరు ప్రవేశించిందని చెప్పారు. 60ఏళ్ల నాటి కాలువ పలుచోట్ల మరమ్మతులకు గురైందని, ఆ ప్రాంత ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలూ తీసుకోనట్లు తెలుస్తోందన్నారు. కాలువ గట్లు దెబ్బతినటానికి సరైన నిర్వహణ లేకపోవటమే కారణమని ఆరోపించారు. కావున కాలువ గట్లను పటిష్ఠం చేసి బాధిత రైతులకు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech. Franchise Offer: @ 5L/ Dist & Join Our Courses @ 22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddy gudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 99517 51166, 95052 76677

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

JOBS

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీ వసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

ప్రసంగిస్తున్న అన్నామలై

చిన్న పార్టీగా మారిపోయిన కాంగ్రెస్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: బిహార్‌లానే 2026 ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిలో భాజపా కూటమి విజయం సాధిస్తుందని రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. పుదుచ్చేరిలో భాజపా తరఫున శనివారం జరిగిన పోలింగ్‌బూత్ ఏజెంట్ల శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. బిహార్‌లో భాజపా విజయం సాధించడమే కాక కూటమి పార్టీలను కూడా గెలిపించిందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఓటమి పాలైందన్నారు. ప్రజలు వారిని అంగీకరించలేదన్నారు. కాంగ్రెస్ చిన్న పార్టీగా మారిపోయిందన్నారు. రాహుల్ బాధ్యతలు అందుకున్న తర్వాత కాంగ్రెస్ 95 ఎన్నికలలో ఓటమి పాలైందన్నారు. కాంగ్రెస్ మంచి కోసం మాట్లాడకుండా ప్రతిపక్ష రాజకీయాలు చేస్తోందన్నారు. విజయ్ కూడా కాంగ్రెస్‌లానే ప్రతిపక్ష మనస్తత్వం కలిగి ఉన్నారన్నారు.

వైద్య కళాశాలల నిర్మాణంలో అక్రమాలు

ఈపీఎస్‌పై సీబీఐ కేసు నమోదుకు పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన వ్యవహారమై మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిసామిపై సీబీఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టాలని మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. త్వరలో విచారణకు రానుంది. 2011 నుంచి 2021 వరకు అన్నాడీఎంకే అధికారంలో ఉన్న సమయంలో తిరువళ్లూరు, అరియలూరు, కళ్లకురిచ్చి, నామక్కల్, రామనాథపురం, దిండుక్కల్, నాగపట్టణం, విరుదునగర్, తిరుప్పూర్, కృష్ణగిరి, నీలగిరి జిల్లాల్లో వైద్య కళాశాలలు నిర్మించారు. ఎడప్పాడి పళనిసామి ప్రజాపనుల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన వైద్య కళాశాలలు నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా లేవని, నిర్మాణంలో అక్రమాలు జరిగాయని అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు రాజశేఖర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. 2021 జులైలో ఇచ్చిన ఈ ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేశారు. విచారణ సమయంలో ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసుల తరఫున తెలియజేయడంతో నమోదు చేసుకున్న హైకోర్టు విచారణ ముగించేసింది. ఐదేళ్లు దాటినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని, సీబీఐ దర్యాప్తునకు ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టులో రాజశేఖర్ కొత్తగా పిటిషన్ దాఖలు చేశారు.

ఏమరుపాటుగా ఉంటే ఓటు హక్కు గల్లంతే

విజయ్

చెన్నై, న్యూస్‌టుడే: 'సర్'ను వ్యతిరేకించడంపై వీడియో ద్వారా టీవీకే అధ్యక్షుడు విజయ్ వివరణ ఇచ్చారు. అందులో... కొంచెం ఏమరుపాటుగా ఉంటే అందరి ఓటు హక్కు గల్లంతవుతుందని తెలిపారు. ఓటర్లు అందరికీ ఒకే నెలలో ఎన్యూమరేషన్ ఫారాలు ఎలా అందుతాయని ప్రశ్నించారు. 'సర్' ప్రక్రియతో శ్రామికులు, పేదలు, కూలీలు ఎక్కువగా నష్టపోనున్నారన్నారు. ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇస్తారని పనికి వెళ్లకుండా ఇంట్లో కూర్చోగలరా అని ప్రశ్నించారు. ఈ కారణాలు దృష్ట్యా 'సర్'ను వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు.

సమాలోచనలకు టీవీకేనూ ఆహ్వానించండి

చెన్నై: ఎన్నికల కమిషన్ సమాలోచనలకు టీవీకేనూ ఆహ్వానించాలని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ కోరారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆయన రాసిన లేఖలో... ఇటీవల రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్ నిర్వహించిన అఖిలపక్ష సమావేశాలకు, సమాలోచలనకు టీవీకేను ఆహ్వానించలేదని తెలిపారు. ప్రజాస్వామ్య విధానాలు అనుసరించి ప్రతి పౌరుని గళాన్ని నమోదు చేయాలని టీవీకే భావిస్తోందన్నారు. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని కోరారు.

'సర్'కు వ్యతిరేకంగా నేడు ఆందోళనలు

చెన్నై: రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్)కు వ్యతిరేకంగా తమిళగ వెట్రి కళగం(టీవీకే) ఆదివారం అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు నిర్వహించనుంది. చెన్నైలో శివానంద రోడ్డులో ఆందోళనకు పోలీసులు అనుమతిచ్చారు.

జీవన్మృతుడి అవయవాల దానం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుకోట జిల్లా మన్నార్‌కుడి సమీపం ఇడైయాత్తిమంగళం గ్రామానికి చెందిన ముత్తుపాండియన్ (29) ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆయన గత 11వ తేదీ విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబీకులు ఆయన్ను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ముత్తుపాండియన్ జీవన్మృతి చెందారు. ఆయన కుటుంబీకులు అవయవాలు దానం చేయడానికి ముందుకొచ్చారు. వైద్యులు శస్త్రచికిత్స చేసి అవయవాలను తొలగించారు. వాటిని తంజావూర్, మదురై, తిరుచ్చి, చెన్నైలోని ఆస్పత్రులకు పంపించారు. స్వగ్రామంలో మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

ముత్తుపాండియన్ (పాతచిత్రం)

జెరూసలేం యాత్రకు దరఖాస్తుల ఆహ్వానం

సైదాపేట, న్యూస్‌టుడే: జెరూసలేం యాత్రకు ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దరఖాస్తులు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లోని వెనుకబడిన వర్గాలు, మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయాల్లో ఉచితంగా పొందొచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన పత్రాలు జోడించి కమిషనర్, మైనారిటీ సంక్షేమశాఖ, కలశమహాల్, చేపాక్కం, చెన్నై అనే చిరునామాకు పంపాలి. దరఖాస్తుల డౌన్‌లోడ్, మరిన్ని వివరాలకు www.bcmbcmw.tn.gov.in అనే వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

డీఎంకే కూటమి పార్టీల్లో భిన్నాభిప్రాయాలు

ప్యారిస్, న్యూస్‌టుడే: డీఎంకే కూటమిలోని పార్టీలకు భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయని, అధికారంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నారని, రాబోయేది అన్నాడీఎంకే కాలమని ఆ పార్టీ మాజీ మంత్రి రాజేంద్ర బాలాజీ అన్నారు. రాజపాళెయం శాసనసభ నియోజకవర్గానికి చెందిన నగర, యూనియన్, పట్టపంచాయతీల్లో ఉన్న అన్నాడీఎంకే పోలింగ్ బూత్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొన్న రాజేంద్ర బాలాజీ విలేకరులతో మాట్లాడారు. బిహార్‌లో ఎన్డీయే కూటమి భారీ విజయాన్ని సాధించిందని, తద్వారా దేశానికి కాంగ్రెస్ అవసరం లేదని ప్రజలు సందేశం ఇచ్చారన్నారు. నేడు ఉన్న కాంగ్రెస్ గాంధీ, నెహ్రూ ప్రారంభించిన పార్టీగా లేదని, ఇప్పుడున్న నేతలు దేశానికి ద్రోహం చేసేవారని ఆరోపించారు. విరుదునగర్ జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో అన్నాడీఎంకే కూటమి విజయం సాధిస్తుందన్నారు.

'చేజారిన 20 వేల ఉద్యోగావకాశాలు'

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 20 వేల మంది తమిళుల ఉద్యోగావకాశాలు చేజారాయని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై విమర్శించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, పరిశ్రమలశాఖ మంత్రి గాఢ నిద్రలో ఉన్నారని ఎద్దేవా చేశారు. దీంతో వారు గర్వంగా ప్రకటించిన పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు వెళ్తున్నాయని తెలిపారు. దక్షిణ కొరియా సంస్థ రూ.1720 కోట్లతో 20 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించే విధంగా పాదరక్షల తయారీ పరిశ్రమ నెలకొల్పేందుకు ఒప్పందం కుదుర్చుకుందని పరిశ్రమలశాఖ మంత్రి తెలిపారని, అయితే మూడు నెలల్లోనే పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మార్చేందుకు సంస్థ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణలో వేగంగా వ్యవహరిస్తుంటే తమిళనాడు తన ఉనికిని కోల్పోతుందని ఎద్దేవా చేశారు.

'సర్' కారణంగానే బిహార్‌లో భాజపా గెలుపు

మాణిక్కం ఠాకూర్

చెన్నై, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) కారణంగానే బిహార్‌లో భాజపా గెలిచిందని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి మాణిక్కం ఠాకూర్ ఆరోపించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జేడీ వంటి ప్రతిపక్షాలు 20వేల ఓట్ల ఆధిక్యతతో గెలిచిన నియోజకవర్గాల్లో సుమారు 30వేల ఓటర్లను తొలగించారని, దీనిని ఎన్నికల కమిషన్ ప్రణాళికాయుతంగా చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 'సర్'ను అన్నాడీఎంకే స్వాగతించడం పలు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని, పార్టీకి ఎక్కువ అధికారాలు కావాలని భావించేవారిలో తానూ ఒకడినన్నారు. కూటమి ఏర్పాటు, ఎక్కువ సీట్లు డిమాండ్, అధికారంలో భాగస్వామ్యం వంటి అంశాలపై జాతీయస్థాయి నేతలు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్య వైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైలును ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ముస్తఫా ముస్తఫా ఫస్ట్‌లుక్ విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: ప్రవీణ్ శరవణన్ దర్శకత్వంలో సతీశ్, సురేశ్ రవి, మోనికా, మానస చౌదరి, కరుణాకరన్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'ముస్తఫా ముస్తఫా'. ప్రదీప్ మహదేవన్ నిర్మించిన ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టరును దర్శకులు వెంకట్ ప్రభు, రాజు మురుగన్, సంగీత దర్శకుడు డి.ఇమాన్ విడుదల చేశారు. చిత్రం గురించి దర్శకుడు ప్రవీణ్ శరవణన్ మాట్లాడుతూ... మిత్రుల జీవితం, వారి మధ్య హాస్యం కూడిన సంఘటనలతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. చెన్నైలో 35 రోజుల్లో చిత్రీకరించిన ఈ కథ చెన్నై నగర సహజత్వాన్ని కళ్లకు కడుతుందని పేర్కొన్నారు. చిత్రంలోని పాటలకు జీవీ ప్రకాశ్‌కుమార్, వైశాక్, ఆంటనీ దాసన్, దీప్తి సురేశ్, గానా బాలా తదితరులు తమ గళంతో జీవం పోశారని తెలిపారు.

రాబిన్‌హుడ్ ట్రైలర్...

చెన్నై: కార్తిక్ పళనియప్పన్ దర్శకత్వంలో తొలిసారి కథానాయకుడిగా మొట్టై రాజేంద్రన్ నటించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఇందులో మనోహర్, సతీశ్, ముల్లై తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. 1980లలో గ్రామీణ నేపథ్యంలో కామెడీ కలబోత చిత్రంగా రూపొందింది. అరుప్పుకొట్టై, కారియాపట్టి తదితర గ్రామీణ ప్రాంతాల్లో చిత్రీకరణ చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రైలర్‌ను డైరెక్టర్ హెచ్.వినోద్ విడుదల చేశారు.

మొట్టై రాజేంద్రన్, హెచ్.వినోద్ తదితరులు

రజనీకి నచ్చే వరకు కథ వింటూనే ఉంటాం

చెన్నై: మక్కళ్ నీది మయ్యం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్‌హాసన్ చెన్నై విమానాశ్రయంలో విలేకర్లతో మాట్లాడారు. బిహార్ శాసనసభ ఎన్నికలు భారీ విజయమేనన్నారు. అది విజేతలకు సంతోషమని, అందులో తమకు సందేహం ఉందో? లేదో? పరిశీలించాలని తెలిపారు. రజనీకాంత్ తర్వాతి చిత్రం గురించి మాట్లాడుతూ... రజనీకి నచ్చే వరకు కథ వింటూనే ఉంటామన్నారు. కొత్త దర్శకులకు ఈ చిత్రంలో అవకాశం ఉందని, కథ బాగా ఉండాలని తెలిపారు. రజనీకాంత్‌తో కలిసి నటించడానికి మరో కథను అన్వేషిస్తున్నామని పేర్కొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న కమల్‌హాసన్

సినిమాలతో బిజీగా మారిన చంద్రిక రవి

చెన్నై: నటి, నృత్య కళాకారిణి, నిర్మాత, వ్యాఖ్యాత, సామాజిక కార్యకర్త అంటూ బహుముఖ ప్రజ్ఞ పోషిస్తున్న చంద్రిక రవి 2018లో తమిళంలో విడుదలైన 'ఇరుట్టు అరైయిల్ మురట్టు కుత్తు' చిత్రం ద్వారా తమిళ చిత్రసీమకు పరిచయమయ్యారు. పలు భాషా చిత్రాల్లో నటించిన ఆమె అంతర్జాతీయ స్థాయిలో 10కిపైగా సినిమాల్లోనూ నటించారు. ప్రస్తుతం హాలీవుడ్, భారతీయ చలనచిత్రాల్లో తన ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేపట్టారు. అందులో భాగంగా చెన్నై, అమెరికాలోని లాస్ ఏంజెల్స్ కేంద్రాలుగా ఆమె పనిచేస్తున్నారు. ప్రస్తుతం శామ్ ఆంటన్ దర్శకత్వంలో సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న 'అంకిల్ 123' చిత్రం, సిల్క్ స్మిత బయోగ్రఫీ చిత్రంలోనూ నటిస్తున్నారు. సింగపూర్‌కు చెందిన తమిళ, మలయాళ తల్లిదండ్రులకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో చంద్రిక రవి జన్మించారు.

కళాశాలలకు అక్రమ గుర్తింపు

17 మందిపై కేసు నమోదు

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నా యూనివర్సిటీ పరిధిలో పని చేసే కళాశాలలకు అక్రమంగా గుర్తింపు ఇచ్చిన వ్యవహారంలో వర్సిటీ అధికారులు సహా 17 మందిపై అవినీతి నిరోధక శాఖ(అనిశా) కేసు నమోదు చేసింది. రాష్ట్రంలో అన్నా వర్సిటీ కింద సుమారు 480 కళాశాలలు ఉన్నాయి. ప్రొఫెసర్లు ఒకటికి పైగా కళాశాలల్లో, ఒకే సమయంలో విధులు నిర్వహిస్తున్నట్లు నకిలీ వివరాలు చూపుతున్నట్లు, నిబంధనలు పాటించకుండా లంచం తీసుకుని కళాశాలలకు గుర్తింపు ఇస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. విచారణలో 224 ప్రైవేటు సెల్ఫ్ ఫైనాన్స్ కళాశాలలో 353 మంది ప్రొఫెసర్లు ఒకటికి పైగా చోట్ల పని చేస్తున్నట్లు నకిలీ లెక్కలు చూపినట్లు తెలిసింది. కళాశాలలో మౌలిక సదుపాయాలు తనిఖీ చేయకుండా గుర్తింపు ఇచ్చినట్లు నిర్ధారణైంది. అక్రమాల వ్యవహారమై వర్సిటీ డిప్యూటీ డైరెక్టర్లు చిత్ర, సీలో ఎలిజబెత్, మాజీ రిజిస్ట్రార్ రవికుమార్, ప్రస్తుత రిజిస్ట్రార్ ప్రకాష్ తదితర 17 మందిపై కేసు నమోదు చేశారు.

ఆ ఫలితాల ప్రభావం రాష్ట్రంలో ఉండదేమో?: సీమాన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: బిహార్‌లో ఎన్డీయే కూటమి గెలవడానికి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) కారణమని ఎన్టీకే కోఆర్డినేటర్ సీమాన్ తెలిపారు. ఆయన శనివారం తిరుచ్చి విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నందున బిహార్ ఫలితాలు ప్రభావం చూపుతాయా అనేది వేచి చూడాలన్నారు. సర్‌ను వ్యతిరేకిస్తున్న డీఎంకే దానిని సమర్థించే విధంగా పనిచేస్తోందన్నారు. బిహార్‌లో అధికంగా ముస్లిం ఓట్లు తొలగించారని, తమిళనాడులోనూ అలా చేసే అవకాశాలు ఉన్నాయన్నారు.

పెరుం పిడుగు ముత్తరాయర్ స్మారక తపాలా బిళ్ల విడుదలకు విజ్ఞప్తి

సైదాపేట, న్యూస్‌టుడే: ప్రముఖ తమిళరాజు పెరుంపిడుగు ముత్తరాయర్‌కు నివాళిగా స్మారక తపాలా బిళ్ల విడుదల చేయాలని తమిళనాడు ప్రభుత్వం కేంద్ర మంత్రి కిరణ్ రిజుకు లేఖ రాసింది. ప్రముఖ రాజు ముత్తరాయర్ 8వ శతాబ్దంలో పాలన, వ్యవసాయం, కళలకు విశేష కృషి చేశారన్నారు. అప్పట్లోనే అధునాతన నీటిపారుదల వ్యవస్థల ద్వారా తిరుచ్చిని సంపన్నమైన ధాన్యాగారంగా మార్చారన్నారు.

పరువుహత్య కేసు తీర్పును స్వాగతించిన సీపీఎం

చెన్నై, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా సుభాష్ పరువు హత్యకేసులో తీర్పును సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం స్వాగతించారు. ఆయన తన ప్రకటనలో... అరియలూర్ జిల్లా కొల్లాపురం గ్రామానికి చెందిన దళిత యువతి అనుసూయను ప్రేమించి పెళ్లి చేసుకున్న కృష్ణగిరి జిల్లా అరుణపతి గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన సుభాష్‌ను 2023 ఏప్రిల్ 15న కన్నతండ్రే హత్య చేశాడన్నారు. ఈ కేసులో రెండున్నర ఏళ్ల తర్వాత శుక్రవారం సాయంత్రం కృష్ణగిరి ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందన్నారు. నిందితుడు దండపాణికి మూడు జీవిత ఖైదులు శిక్ష, 10 నెలల కఠిన కారాగారం అందించిందని, బాధితురాలు అనుసూయకు ప్రభుత్వం రూ. 2.5లక్షలు సాయం అందించాలనీ ఆదేశించిందని తెలిపారు.

కష్టపడి చదివితే కలెక్టర్ కావచ్చు

కలెక్టర్ కారులో కూర్చున్న విద్యార్థిని సుతశ, వాహనం పక్కనే నిల్చున్న శివ సౌందరవల్లి

వేలూరు, న్యూస్‌టుడే: ఓ విద్యార్థినిని కలెక్టర్ తన కారులో కూర్చోబెట్టారు. తిరుపత్తూరు సమీపంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 11వ తరగతి విద్యార్థినులకు ఉచిత సైకిళ్ల అందజేత కార్యక్రమం శుక్రవారం జరిగింది. కలెక్టర్ శివ సౌందరవల్లి కూడా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కారులో ఎక్కుతుండగా అదే పాఠశాలకు చెందిన 11వ తరగతి విద్యార్థిని సుతశ వచ్చి పలకరించింది. హౌసింగ్‌బోర్డులో ఉంటున్నామని, చిన్నప్పటి నుంచి కలెక్టర్ కావాలనే ఆశ ఉందని, కారు సీటు తాకొచ్చా అని అడిగింది. చలించిపోయిన కలెక్టర్ కారు నుంచి కిందకు దిగి తన సీట్లో విద్యార్థినిని కూర్చోమని చెప్పారు. బాగా చదివితే తప్పక కలెక్టర్ అవుతావని ధైర్యం నింపారు.

శిక్షణ విమాన బ్లాక్ బాక్స్ స్వాధీనం

బ్లాక్ బాక్స్‌తో వైమానికదళ అధికారులు

మహాబలిపురం, న్యూస్‌టుడే: శిక్షణ విమానం కూలిన ఘటనలో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నారు. చెంగల్పట్టు జిల్లా తిరుపోరూర్ సమీపంలో తాంబరం వైమానికదళానికి చెందిన పిలాటస్-7 అనే శిక్షణ విమానం శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు తాంబరం నుంచి బయల్దేరగా పైలట్ నడిపారు. 2 గంటల సమయంలో విమానంలో సాంకేతిక లోపం ఏర్పడటంతో ల్యాండింగ్‌కు యత్నించగా అనువైన స్థలం దొరకలేదు. తిరుపోరూర్ బైపాస్ రోడ్డులో దింపేందుకు యత్నించిన సమయం లేకపోవడంతో పైలట్, ఆయనతో పయనించిన వారు పారాచూట్ ద్వారా కిందకు దూకేశారు. శిక్షణ విమానం తిరుపోరూర్ సమీప తండలం గ్రామంలో ఇళ్లపై చక్కర్లు కొడుతూ నెమ్మేలి ప్రాంతంలో ప్రైవేట్ ఉప్పు ఉత్పత్తి పరిశ్రమకు సమీపంలోని ఖాళీ స్థలంలో కూలి 15 అడుగుల లోతున కూరుకుపోయింది. శనివారం వైమానిక దళ అధికారులు, పోలీసులు బ్లాక్‌బాక్స్ కోసం గాలించారు. పొక్లెయినర్ ద్వారా తవ్వకాలు జరిపి మధ్యాహ్నం గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. విమాన శకలాలను అక్కడి నుంచి తొలగించారు.

తండ్రిని హత్య చేసిన కుమారుడి అరెస్ట్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ జిల్లా కుంభకోణం సమీపం ఇంజికొల్లై పంచాయతీ ఆండిరుప్పు గ్రామానికి చెందిన సెల్వం(70) విశ్రాంత రవాణాశాఖ ఉద్యోగి. ఆయన భార్య చనిపోవడంతో ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్నారు. సాయంగా కుమారుడు వెంకటేశన్ ఉన్నాడు. వెంకటేశన్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఇదిలా ఉండగా మూడేళ్ల క్రితం అతని భార్య చనిపోవడంతో మనోవేదనకు గురై మద్యానికి బానిసయ్యాడు. ప్రతిరోజూ తాగి వచ్చి తండ్రితో గొడవపడేవాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి మద్యం మత్తులో తండ్రితో గొడవపడిన వెంకటేశన్.. తండ్రి తలపై తీవ్రంగా కొట్టి హత్య చేశాడు. శనివారం ఉదయం మెట్ల పైనుంచి పడి చనిపోయాడని స్థానికులకు చెప్పాడు. శరీరంపై గాయాలు ఉండటంతో ఇరుగుపొరుగువారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేశారు. తానే చంపానని వెంకటేశన్ అంగీకరించడంతో అరెస్ట్ చేశారు.

పరారీలో ఉన్న రౌడీషీటర్...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీపం తిరుమళిసైకి చెందిన జయపాల్ రౌడీషీటర్. ఇతను హత్యకు గురైన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్ అనుచరుడు. పేరుమోసిన రౌడీషీటర్ ఆర్కాడు సురేష్ హత్య కేసులో ప్రధాన నిందితుడు. ఈ క్రమంలో పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్న జయపాల్‌ని పూందమల్లి పోలీసులు వెళ్లవేడులో శనివారం అరెస్టు చేశారు.

హాస్టల్‌లో విద్యార్థులను లైంగికంగా వేధించిన వార్డెన్...

ఆర్కేనగర్: తిరుప్పూర్ జిల్లా కాంగయంలో ప్రభుత్వ మహోన్నత పాఠశాల ఉంది. ఇక్కడ 500 మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల వెనుక బాలబాలికలకు వేర్వేరుగా నాలుగు వసతిగృహాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా కళ్లకురిచ్చికి చెందిన అరవిందన్(23) బాలుర వసతిగృహంలో వార్డెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో 6 నుంచి 8 తరగతుల వరకు చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు వార్డెన్ సెల్‌ఫోన్‌లో అశ్లీల వీడియోలు చూపించి లైంగికంగా వేధించాడు. బాధిత బాలురు పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి విషయాన్ని చెప్పారు. ఆయన ఫిర్యాదు నిమిత్తం పోలీసులు దర్యాప్తు చేపట్టి పోక్సో చట్టం కింద అరవిందన్‌ని అరెస్ట్ చేశారు.

ఉపాధ్యాయురాలిని బెదిరించిన ఉపాధ్యాయుడు...

పోలీసుల అదుపులో మారిసెల్వం

ట్రిప్లికేన్: తేని జిల్లా చిన్నమనూరుకి చెందిన మారిసెల్వం ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుడు. కొన్నేళ్ల క్రితం ఉపాధ్యాయ శిక్షణ పొందే సమయంలో తోటి ఉపాధ్యాయినితో పరిచయం ఏర్పడింది. ఆమె ప్రస్తుతం బోడి ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. ఈ క్రమంలో మారిసెల్వం వివాహమైన ఆమె ఇంటికి తరచూ వెళ్తూ లైంగికంగా, మానసికంగా వేధిస్తున్నాడు. దీంతో ఆమె మారిసెల్వంతో మాట్లాడటం మానేసింది. దీంతో ఆమె గురించి సామాజిక మాధ్యమాల్లో తప్పుగా పోస్టు చేస్తానని బెదిరించాడు. దీంతో మనస్తాపానికి గురైన ఉపాధ్యాయిని ఆత్మహత్యకు యత్నించింది. తర్వాత అక్టోబర్ 10వ తేదీ జిల్లా ఎస్పీ కార్యాలయంలో మారిసెల్వంపై ఫిర్యాదు చేసింది. ఆ మేరకు దర్యాప్తు జరిపిన పోలీసులు నవంబరు 3న కేసు నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మారిసెల్వాన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

నకిలీ దస్తావేజుల తయారీ కేసులో ఇద్దరు...

అరెస్టయిన భారతిరాజా, జహబర్

ప్యారిస్: చెన్నై త్యాగరాయనగర్‌కి చెందిన సుబ్రమణి అనే వ్యక్తికి మడిప్పాక్కంలో సుమారు రూ.2 కోట్ల విలువైన స్థలాన్ని కొందరు నకిలీపత్రాలతో విక్రయించారు. సుబ్రమణి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేశారు. కేకే నగర్‌కి చెందిన రాకేష్, మడిప్పాక్కంకి చెందిన కార్తిక్ తదితరులు వారి స్నేహితులైన వెంకటేశన్, బాలసుందర ఆరుముగం, సాల్మన్‌రాజ్‌లతో కలిసి నకిలీ పత్రాలు తయారు చేసి ప్రియ అనే మహిళ ఆ స్థలానికి వారసురాలిగా చిత్రీకరించి విక్రయించినట్లు తెలిసింది. అనంతరం ప్రియ, బాలసుందర ఆరుముగం, సాల్మన్‌రాజ్, రాకేష్, కార్తీక్, వెంకటేశ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా నకిలీ పత్రాలు తయారు చేసి ఇచ్చిన భారతిరాజా, జహబర్‌లను అరెస్టు చేశారు. జహబర్ ఇలానే చాలామంది వద్ద డబ్బులు తీసుకొని నకిలీ పత్రాలు సృష్టించి ఇచ్చాడని తేలింది. అతని నుంచి నకిలీ పత్రాలు తయారు చేసేందుకు ఉపయోగించే కాగితాలు, ఆధునిక ప్రింటర్లు, నకిలీ స్టాంపులు మొదలైన వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించినట్లు పోలీసులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం మొండిఅమ్మన్ నగర్‌లో పోలీసులు శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. అటుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఆపి సోదా చేశారు. 23 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని దానిపై ఉన్న శివగంగై సమీపం ఉరువాట్టికి చెందిన సూర్య, తూత్తుకుడి జిల్లా అగరానికి చెందిన బాలాజీ, రామనాథపురం జిల్లా మంగళానికి చెందిన పూవలింగాన్ని అరెస్టు చేశారు.

రైల్వే స్టేషన్‌లో ఒకరు...

సేలం: సేలం జిల్లా సూరమంగళం పోలీసులు, రైల్వే భద్రతా దళం కలిసి సేలం రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. అతను కేరళ రాష్ట్రం ఎర్నాకుళానికి చెందిన సర్ఫుద్దీన్ (24)గా తెలిసింది. అతడి వద్ద ఉన్న బ్యాగును పరిశీలించి గంజాయి నుంచి తీసిన నూనె (హాస్ ఆయిల్) స్వాధీనం చేసుకున్నారు. దానిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విజయవాడ నుంచి కేరళకు తరలించేందుకు ప్రయత్నించినట్లు తేలింది. పట్టుబడిన ఆయిల్ విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ.25 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

సహకార సంఘంలో అవకతవకలకు పాల్పడిన ఇద్దరు ఉద్యోగులు...

కోయంబత్తూరు: కోయంబత్తూరు జిల్లా తుడియలూరు వ్యవసాయ సహకార సంఘంలో ఇటీవల ఆడిట్ జరిగింది. 15మంది నకిలీ ఆభరణాలు తాకట్టు పెట్టి సుమారు రూ.3 కోట్లు రుణం తీసుకున్నట్లు గుర్తించారు. దీని గురించి సంఘ అధికారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కోయంబత్తూరు జోనల్ సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ అళగిరి ఆదేశాల మేరకు అధికారులు తుడియలూరు శాఖలో విచారించారు. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగి చార్లెస్, గోల్డ్ అప్రైజర్ కార్తికైరాజ్ ఖాతాదారులతో నకిలీ నగలు తాకట్టు పెట్టించి మోసానికి పాల్పడినట్లు గుర్తించారు. అనంతరం కోయంబత్తూరు ఆర్థిక నేరాల విభాగ పోలీసులు కేసు నమోదు చేసుకుని చార్లెస్, కార్తికైరాజ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

బీఎస్ఎన్ఎల్ రాగి తీగలను చోరీ చేసిన 8 మంది...

విల్లివాక్కం: తిరుచెంగోడు పట్టణంలోని ఈరోడ్ రోడ్డులో బీఎస్ఎన్ఎల్ కార్యాలయానికి ఎదురుగా రాత్రి సమయంలో కొందరు గుంత తవ్వుతుండగా స్థానికులు గమనించారు. ఎందుకు తవ్వుతున్నారని అడగ్గా ఎయిర్‌టెల్ సంస్థకు కేబుళ్లు అమర్చడానికి తవ్వుతున్నట్టు చెప్పారు. అనుమానంతో తిరుచెంగోడు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకొని దర్యాప్తు చేయగా బీఎస్ఎన్ఎల్ సంస్థకు సొంతమైన రాగి తీగలను చోరీ చేయడానికి గుంత తీస్తున్నట్లు గుర్తించారు. వారంతా ధర్మపురి జిల్లాకు చెందిన వారని, అత్తనూర్ ప్రాంతంలో బస చేసి రాగి తీగలను చోరీ చేస్తున్నట్లు తెలిసింది. అప్పటికే రూ.2 లక్షల విలువైన రాగి తీగలను చోరీ చేసి పాత వస్తువుల దుకాణంలో విక్రయించినట్లు తేలింది. దీంతో ధర్మపురి జిల్లా అరూర్ సత్తంపట్టి గ్రామానికి చెందిన మణిగండన్(29), రంజిత్(23), అరుణ్(21), పాపిరెడ్డిప్పట్టి రామాయన్‌హళ్లి ప్రాంతానికి చెందిన దైవం(32), చిన్నదురై(27), మణిగండన్(19), సురేష్(20), మదురైవీరన్(25)లను అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.

ద్విచక్ర వాహనం చోరీకి పాల్పడిన టీవీకే నేత సహా ఇద్దరు...

టీనగర్: తిరునెల్వేలి జిల్లా వీఎం సత్రం ప్రాంతానికి చెందిన ముత్తుకృష్ణన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం తిరునెల్వేలిలోని కొత్త బస్టాండ్ వద్ద చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడి సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు. కాసేపటి తర్వాత ఇద్దరు వ్యక్తులు బైకును నెట్టుకుంటూ బస్టాండ్ లోపలికి రావడాన్ని గమనించారు. వారిని అదుపులోకి తీసుకున్నారు. అందులో ఒకరు తూత్తుకుడికి చెందిన టీవీకే నిర్వాహకుడు ముత్తుకుమార్, మరొకరు నాంగునేరికి చెందిన తంగరాజాగా గుర్తించారు. బైక్‌లో పెట్రోల్ అయిపోవడంతో చోరీ చేసిన చోటే వదిలేయడానికి వచ్చినట్లు వారు తెలిపారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారు.

నగదు, నగల చోరీ

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా కాట్పాడి సమీపం తిరునగర్ ప్రాంతానికి చెందిన రాజ్‌కుమార్ అత్తగారి ఇల్లు స్థానికంగానే ఉంది. ఈ క్రమంలో భార్యాభర్తలు అక్కడకు వెళ్లారు. తిరిగి ఇంటికిరాగా తాళం పగులగొట్టి ఉంది. లోనికెళ్లి చూడగా 36 సవర్ల బంగారు నగలు, రూ.5 వేల నగదు కనిపించలేదు. శనివారం బాధితులు విరుదంపట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కూడంకుళం వద్ద ప్రభుత్వ బస్సు బోల్తా ☛ 27 మందికి గాయాలు

టీనగర్, న్యూస్‌టుడే: తూత్తుక్కుడి జిల్లాలోని తిరుచెందూర్ నుంచి నాగర్‌కోవిల్‌కు సుమారు 60 మందితో ప్రయాణిస్తున్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు శనివారం ఉదయం కూడంకుళం సమీపంలో రోడ్డు పక్కన బోల్తాపడింది. 27 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించేక్రమంలో ఘటన చోటుచేసుకుంది. అగ్నిమాపకదళ సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో చిక్కుకుపోయిన ప్రయాణికులను రక్షించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

రూ.1.06 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

స్వాధీనం చేసుకున్న గంజాయి

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై విమానాశ్రయానికి బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుల వద్ద కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఓ ప్రయాణికుడి వద్ద రూ.1.06 కోట్ల విలువైన 3.03 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశారు.

ఎర్రచందనం...

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని పాత పాపవినాశనం సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం ఎర్రచందనం దుంగలను కొట్టి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను అటవీశాఖ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పారిపోయారు. స్మగ్లర్లు తమిళనాడులోని సేలం జిల్లా యార్కాడుకు చెందిన రమేష్, అశోక్‌గా గుర్తించారు. వారి నుంచి 87 కిలోల 4 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామని అటవీ క్షేత్రాధికారి బి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

తిమింగలం ఎముక...

స్వాధీనం చేసుకున్న ఎముక

మహాబలిపురం: భారత దేశంలో తిమింగలాలు అంతరించిపోతున్న జాతుల జాబితాలో ఉన్నాయి. సముద్రం నుంచి వాటిని పట్టుకొని విక్రయించడం, వాటి శరీర భాగాలను ఎగుమతి చేయడం లేదా దిగుమతి చేసుకోవడం చట్టరీత్యా నేరం. ఇదిలా ఉండగా చెంగల్పట్టు జిల్లా మహాబలిపురానికి చెందిన ఇద్దరు యువకులు తిమింగలం ఎముక పట్టుకొని ఉన్న ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అటవీశాఖ అధికారులు దర్యాప్తు చేసి యువకులను కనిపెట్టి వారిని అదుపులోకి తీసుకుని ఎముకను స్వాధీనం చేసుకున్నారు.

27 గ్రాముల కొకైన్...

ప్యారిస్: చెన్నై యాంటీ నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులకి అందిన సమాచారం మేరకు శనివారం కోయంబేడు బస్టాండు వద్ద గస్తీ చేపట్టారు. అప్పుడు బెంగళూరు నుంచి ప్రైవేటు బస్సులో వచ్చిన నైజీరియాకు చెందిన వ్యక్తి వద్ద సోదా చేసి 27 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు కెలేచ్చి థాంకోడ్‌ని అరెస్టు చేశారు.

పెంపుడు శునకం కరవడంతో యువకుడి మృతి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ నగరం సమీపంలోని కనకపురానికి చెందిన కూలీ నాగరాజ్ కుమారుడు రమేష్(18) రంగంపాలయంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి ఏడాది చదువుతున్నాడు. ఇదిలా ఉండగా రమేష్ ఇంట్లో పెంచుతున్న శునకాన్ని కొన్ని రోజుల క్రితం వీధి కుక్కలు కరిచాయి. దీంతో గాయపడిన పెంపుడు శునకం ఇటీవల రమేష్‌ని కరిచింది. అతను చికిత్స పొందకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు. ఈ క్రమంలో అస్వస్థతకు గురవడంతో కొన్ని రోజుల క్రితం కోవై ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ప్రాణాలు కోల్పోయారు.

క్షయ వ్యాధితో ఖైదీ...

రెడ్‌హిల్స్: చెన్నై దురైపాక్కం కన్నగినగర్‌కి చెందిన ప్రభాకరన్(34) ఇటీవల గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు అరెస్టు చేసి పుళల్ జైల్లో ఉంచారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న అతను చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పుళల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మలేసియాలో చదువుతున్నట్లు యువతి నాటకం

ప్రియుడిని పెళ్లి చేసుకుని గొడవలతో ఆత్మహత్య

☛ మూడేళ్ల తర్వాత విషయం తెలుసుకున్న కుటుంబీకులు

క్రైం కార్నర్

ప్యారిస్, న్యూస్‌టుడే: మలేసియాలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నట్లు కుటుంబాన్ని నమ్మించిన యువతి ప్రియుడిని పెళ్లి చేసుకొని అతనితో గొడవల కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఘటన మదురైలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... మదురై అనుప్పానడి ప్రాంతానికి చెందిన ధర్మరాజ్‌కి ఐదుగురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. ఐదో కుమార్తె దివ్య(28) మూడేళ్ల క్రితం ఎంఎస్సీ చదవడానికి మలేసియా వెళ్తానని ఇంట్లో చెప్పింది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకుంది. మొదట రూ.5 లక్షలు చెల్లించాలని, మదురై నుంచి చెన్నై వెళ్లి, అక్కడి నుంచి విమానంలో మలేసియా వెళ్లాలని తెలపడంతో ఇంట్లో వారు నమ్మారు. ఆ మేరకు రూ.5 లక్షలు, ప్రయాణ ఖర్చులు తదితర వాటికి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని వెళ్లింది. ఇప్పటికీ ఇంట్లో వారు దివ్య మలేసియాలోనే ఉంటోందని అనుకుంటున్నారు. ప్రతినెలా ఆమెకు డబ్బులు పంపుతున్నారు. ఈ క్రమంలో దివ్య మలేసియా వెళ్లలేదని, మదురైలోనే ఉన్నట్లు ప్రకాష్ అనే వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో దిగ్భ్రాంతి చెందారు. దివ్యకు తనతో వివాహమైందని, తమకు రెండేళ్ల కుమార్తె ఉందని, తాము ఊర్లోనే ఉన్నామని, కుటుంబ కలహాలతో దివ్య ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించిందని, ఆమెను కాపాడి మదురై మాట్టుత్తావనిలో ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చినట్లు ప్రకాష్ తెలిపారు. దీంతో ధర్మరాజ్ విచారించగా దివ్య, ప్రకాష్ తిరుప్పరకుండ్రంలో ఉంటున్నట్లు తెలిసింది. అనంతరం ధర్మరాజ్ పోలీసులకి ఫిర్యాదు చేశారు. పోలీసులు ప్రకాష్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రకాష్, దివ్య మధ్య ఏర్పడిన గొడవల కారణంగా దివ్య ఉరేసుకొని ఆత్మహత్యకు యత్నించిందని, చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తేలింది.

బంగారు గొలుసు కోసం మహిళ హత్య

సరస్వతి (పాతచిత్రం)

ఊత్తుకోట, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట సమీపం సూళైమేనికి చెందిన సరస్వతి(55) భర్త సుగునాకరరెడ్డి కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. దీంతో ఆమె ఒంటరిగా జీవిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఆమె రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉండటాన్ని పక్కింట్లో ఉంటున్న కిరణ్‌కుమార్ గమనించి ఊత్తుకోట పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. సరస్వతి మెడలోని 3 సవర్ల బంగారు గొలుసు కనిపించలేదు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన వెంకటేశన్ అనే వ్యక్తిని అరెస్టు చేసి 3 సవర్ల గొలుసు స్వాధీనం చేసుకున్నారు.

బస్సులోంచి కండక్టర్‌ను తోసేసిన విద్యార్థులు

మహాబలిపురం, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా మేట్టుపాళ్యంకు చెందిన పూసామి(45) చెన్నై మెట్రో ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్(ఎంటీసీ)లో కండక్టరుగా పనిచేస్తున్నారు. ఆయన శుక్రవారం సేలయూర్ నుంచి తాంబరానికి తిరుగుతున్న 31-ఏ నెంబరు బస్సులో విధులు నిర్వహించారు. సేలయూర్ ఆది నగర్ వద్ద బస్సు వెళుతుండగా కొంతమంది విద్యార్థులు పుట్‌బోర్డుపై నిలబడి, కిటికీ కమ్మీలు పట్టుకొని వేలాడుతూ ప్రమాదకరంగా పయనించారు. గమనించిన డ్రైవర్ గోవిందసామి బస్సును ఆపేశారు. కండక్టర్ పూసామి పుట్‌బోర్డు లోంచి లోపలకు రావాలని కోరారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు పూసామిని బస్సులోంచి కిందకు తోసేసి పారిపోయారు. ఘటనలో కండక్టర్ గాయపడ్డాడు. సేలయూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

బాలికతో వ్యభిచారం చేయించిన మహిళకు 10 ఏళ్ల జైలు శిక్ష

వేలూరు, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌కు చెందిన ముస్కాన్ (39) అనే మహిళ 2018లో 16ఏళ్ల వయసున్న ఆ దేశానికి చెందిన ఓ బాలికను ఇంటి పని కోసం వేలూరు తీసుకొచ్చింది. ఈ క్రమంలో ముస్కాన్ బాలికను హాస్టల్‌లో ఉంచి వ్యభిచారం చేయించింది. ఓ రోజు బాలిక హాస్టల్ నుంచి తప్పించుకోవడంతో ముస్కాన్ వెతికి పట్టుకుని తీవ్రంగా కొట్టింది. స్థానికులు గమనించి ముస్కాన్ బారి నుంచి బాలికను కాపాడారు. సమాచారం మేరకు వేలూరు నార్త్ పోలీసులు ముస్కాన్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ వేలూరు పోక్సో కోర్టులో సాగుతోంది. ఈ నేపథ్యంలో విచారణ శుక్రవారం ముగిసింది. నేరం రుజువు కావడంతో ముస్కాన్‌కు 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.32 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

మద్ది క్షేత్రం కిటకిట

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మద్ది ఆంజనేయ స్వామి ఆలయం శనివారం భక్తజన సంద్రమైంది. స్వామి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు. ప్రదర్శనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పవనసుతుడికి పంచామృతాభిషేక పూజలు చేశారు. ప్రాంగణంలోని ఉసిరి చెట్టు వద్ద మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు. పలువురు సొంతంగా తయారు చేసిన నైవేద్యాలను స్వామికి సమర్పించారు. సుమారు 5వేల మందికి అన్నప్రసాద వితరణ చేశారు.

లడ్డూలతో లయకారుడు

చాట్రాయి, న్యూస్‌టుడే: మూడు రోజులపాటు నిర్వహించే కార్తిక మాస పూజల సందర్భంగా 24 కిలోల లడ్డూలతో రూపొందించిన మూడు శివ లింగాలు ఆకట్టుకున్నాయి. చాట్రాయి మండలం కోట పాడు శివాలయానికి మోదుగు మూడి మురళీకృష్ణ, శిరీష దంపతులు వీటిని సమర్పించారు.

రేపు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. ఎంట్రీ పాసులు ఒక రోజు ముందుగా అంటే ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో పాలకొల్లు పట్టణంలోని కరిమెరక బాలనాగేశ్వరరావు గ్రౌండ్, రామచంద్ర కన్వెన్షన్ వెనుక, బ్రాడిపేట బైపాస్ రోడ్ వద్ద పంపిణీ చేస్తారు. పరిమిత సంఖ్యలోనే పాసులు ఉంటాయి. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

– ఈనాడు, పాలకొల్లు

నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

సమయం: ఈ నెల 17న (సోమవారం) సాయంత్రం 5 గంటలకు

స్థలం: కరిమెరక బాలనాగేశ్వరరావు గ్రౌండ్, రామచంద్ర కన్వెన్షన్ వెనుక, బ్రాడిపేట బైపాస్ రోడ్, పాలకొల్లు

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 17న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

ప్రమాదకరంగా బాలల డ్రైవింగ్
వినరా చిన్నా.. బండి అంత లేవురా కన్నా

– న్యూస్‌టుడే, ఏలూరు నేరవార్తలు

☛ గతేడాది ఏలూరు మినీ బైపాసులో ఇద్దరు బాలలు ద్విచక్ర వాహనం నడుపుతూ ప్రమాదానికి గురయ్యారు. ఈ దుర్ఘటనలో ఇద్దరూ దుర్మరణం చెందారు. వారి కుటుంబాలు దుఃఖసాగరంలో మునిగిపోయాయి.

☛ గత నెల ద్విచక్ర వాహనాలు నడుపుతున్న సుమారు 50 మంది పిల్లలను ఏలూరు ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఇటీవల పిల్లల డ్రైవింగ్ ప్రమాదకరంగా మారింది. తెలిసీ తెలియని వయసులో.. వచ్చీరాని విధంగా వాహనాలు నడుపుతూ అపాయంలో పడుతున్నారు. ఇతరులనూ ఆపదలోకి నెడుతున్నారు. వీరికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు దృష్టి పెట్టారు.

జిల్లాలో బాలలు, సెల్‌ఫోన్, ట్రిపుల్ రైడింగ్ కేసులిలా..	
2022	4,250
2023	5,400
2024	6,115
2025	5,095

ఇద్దరు.. ముగ్గురేసి.. కొందరు పిల్లలు తమ ద్విచక్ర వాహనాలపై ఇద్దరు, ముగ్గురేసి ప్రమాదకరంగా వెళ్తున్నారు. మరికొందరైతే ఫోన్లలో మాట్లాడుతూ నడిపేస్తున్నారు. రోడ్లపై రయ్‌మంటూ దూసుకెళ్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. 'పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులే కట్టడి చేయాలి. వాహనం నడపాలన్న ఆలోచన, అత్యుత్సాహాన్ని విరమించుకునేలా కౌన్సెలింగ్ ఇవ్వాలి. లేదంటే తల్లిదండ్రులే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. పిల్లలకు వాహనాలిచ్చే తల్లిదండ్రులపైనా కేసులు నమోదు చేస్తాం' అని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ హెచ్చరించారు.

ఏలూరులో ట్రాఫిక్ పోలీసులతో.. ఇతర ప్రాంతాల్లో పోలీసులతో ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయాల్లో నిఘా పెడుతున్నారు. వాహనాలు నడిపే బాలలను అదుపులోకి తీసుకుంటున్నారు. వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి హిత బోధ చేస్తున్నారు. పిల్లలకు వాహనాలిస్తే మీపైనా కేసులు నమోదు చేస్తామని.. పద్దెనిమిదేళ్లు నిండి లైసెన్సులు తీసుకున్నాకే వాహనాలు ఇవ్వాలని సూచిస్తున్నారు.

షెడ్డు షెడ్డుకి.. అంబులెన్సులు ఎండకి

ఎవరైనా కొత్తవాహనం కొనుగోలు చేస్తే వాటిని జాగ్రత్తగా షెడ్డులో నిలుపుతారు. కానీ ఏలూరు సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఇందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న ఆరు షెడ్డుల్లో పాత అంబులెన్సులు, వ్యర్థాలను ఉంచి తాళాలు వేశారు. రూ.లక్షలు విలువచేసే కొత్త అంబులెన్సులను ఆరుబయట వదిలేయడంతో ఎండకు ఎండి, వానకు తడుస్తున్నాయి. **- ఈనాడు, ఏలూరు**

తినమంటారా.. ఆరోగ్యమేనంటారా

యథేచ్ఛగా నిల్వ, గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయం

ఈనాడు-ఏలూరు: ఉభయ జిల్లాల్లో హోటళ్లు.. బేకరీలు, తినుబండారాల తయారీ యూనిట్లు, ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రాలు, పార్లర్లపై ఆహార తనిఖీ అధికారులకు పర్యవేక్షణ లోపించింది. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు గడువు ముగిసిన ఆహార పదార్థాలతో పాటు పాడైపోయినవి ప్రజలకు విక్రయిస్తున్నారు.

ఇటీవల వట్లూరులో విజిలెన్స్ అధికారులు ఓ ఐస్‌క్రీం తయారీ కేంద్రంపై దాడి చేయగా అక్కడ పెద్దమొత్తంలో గడువు మీరిన నిల్వ ఐస్‌క్రీములు భారీగా పట్టుబడ్డాయి. కొన్నింటిపై తయారీ తేదీ లేదు. సరైన ప్యాకింగ్ లేదని గుర్తించారు. నిల్వ, వాడేసిన నూనెలతో చేసిన పదార్థాలు తిని వాంతులు, విరేచనాలు, గ్యాస్ట్రిక్ సమస్యలతో ఆసుపత్రి గుమ్మం తొక్కుతున్న కేసులు రోజూ ఉంటున్నాయని ఏలూరు బోధనాసుపత్రి వర్గాలు తెలిపాయి.

● ఏలూరు శివారు వట్లూరులో ఐస్‌క్రీం తయారీ కేంద్రంలో ఇటీవల నిర్వహించిన విజిలెన్స్ దాడుల్లో పెద్ద మొత్తంలో గడువు తీరిన ఐస్‌క్రీము నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.

● భీమవరంలో పలు రెస్టారెంట్లలో ఆహార తనిఖీ అధికారులు దాడులు చేయగా నిల్వ పదార్థాలు, వాడేసిన నూనెలను గుర్తించారు.

ఏ నూనె అయినా మితంగా వాడుకోవాలి.. ఎక్కువగా వినియోగిస్తే గుండె వ్యాధులు, రక్తపోటుతో పాటు నరాల రుగ్మతలకు దారితీస్తుంది. చిరు తిండ్లు, పిండి వంటల తయారీ కేంద్రాల్లో, హోటళ్లలో నూనె వినియోగం ఎక్కువ. అది మిగులుతుంది. అప్పటికే అందులోని పోషకాలు అయిపోతాయి. తిరిగి దాన్ని పదేపదే వినియోగిస్తే ఫ్రీ రాడికల్స్ ఉత్పత్తి అయి క్యాన్సర్ కారకాలుగా మారతాయి. మిగిలిన నూనెను రెండు సార్లు వాడాలి. అంతకు మించి వాడితే చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఆహార విషతుల్యంగా మారుతుంది. ఎక్కువ సార్లు వినియోగిస్తే నురగ వస్తుంది. జిగురుగా మారుతుంది.

సగటున ఆరేడు కేసులు చూస్తున్నాం..

'ఒకసారి వినియోగించిన నూనెను పదేపదే వాడకూడదు. పరిశ్రమల అవసరాలకు వినియోగించాలి. పదే పదే వినియోగిస్తే గుండె, పక్షవాతం, నరాల సంబంధిత వ్యాధులు వస్తాయి. రోగ నిరోధకశక్తి తగ్గుతుంది. కొందరు వీధి వ్యాపారులు వాడేసిన నూనె బాగా వినియోగిస్తారు. కడుపునొప్పి, గ్యాస్ట్రిక్ సమస్యలతో వస్తున్నవారిని అడిగితే బయట ఆహారం తీసుకున్నామని చెబుతున్న కేసులే ఎక్కువ. సాధ్యమైనంత వరకు స్ట్రీట్ పుడ్స్ తీసుకోవద్దు. ఐస్‌క్రీముల వినియోగ గడువు తర్వాత వాటిల్లో బ్యాక్టీరియా విడుదలై బూజుపడుతుంది. ఇవి తినడం ప్రమాదకరం' అని ఏలూరు జీజీహెచ్ జనరల్ మెడిసిన్ విభాగం వైద్యులు సికిందర్ మోహన్ తెలిపారు.

రండి.. మేం చూసుకుంటాం

● ఆతిథ్యంలో నూతన ఒరవడి
● జిల్లాలో 20 పర్యాటక ప్రాంతాల్లో హోమ్ స్టేలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఆతిథ్య రంగంలో పర్యాటక శాఖ హోమ్‌స్టేలతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. కొన్ని పర్యాటక ప్రాంతాల్లో ఏపీటీడీసీ హోటళ్లు, రిసార్ట్స్ ఉన్నాయి. ఇవి లేని చోట్ల హోమ్ స్టేల ద్వారా చక్కని ఆతిథ్యం అందిస్తారు. ఇందుకు జిల్లాలోని సుమారు 20 పర్యాటక ప్రాంతాల్లో యాత్రికులు, సందర్శకుల కోసం హోమ్ స్టేలను గుర్తిస్తున్నారు. మెరుగైన వసతి సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉన్న ఇళ్లను ఇందుకు ఎంపిక చేస్తారు. యజమానులే వసతితోపాటు భోజన సదుపాయాలు సమకూర్చేలా ఏర్పాటు చేస్తారు.

→ గుంటుపల్లి బౌద్ధారామాల వద్ద పర్యాటకులకు కనీస సదుపాయాలు లేవు. కార్తిక మాసంలో తప్ప ఇతర రోజుల్లో వెళ్లే సాహసం కూడా చేయలేరు. అతిథి గృహం కోసం ప్రతిపాదించినా నిధులు రాలేదు. ఇటువంటి చోట హోమ్‌స్టే కల్పించడం వల్ల పర్యాటకానికి మంచి రోజులే.

పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టు, కొరుటూరు వంటి ప్రదేశాలలో వసతులు కల్పించాల్సి ఉంది. పోలవరంలో ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మాణ దిశగా అడుగులు పడుతున్నాయి. కొల్లేరు, మద్ది ఆంజనేయస్వామి, గోకుల తిరుమల పారిజాతగిరి, ముంజులూరు జలపాతం, గుబ్బలమంగమ్మ ఆలయం, కొల్లేటికోట వంటి చోట్ల కూడా హోమ్‌స్టేలకు అవకాశం కలుగుతుంది.

జిల్లాలో ద్వారకాతిరుమల వంటి పుణ్య క్షేత్రంలో తప్ప మిగిలిన పర్యాటక ప్రదేశాల్లో వసతి సదుపాయాలు మృగ్యం. ఏజెన్సీ, మెట్ట మండలాలు, కొల్లేరు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో హోమ్ స్టేలతో పర్యాటకులకు చక్కని ఆతిథ్యం అందించొచ్చు.

పట్టణాల్లో.. జిల్లాలోని ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, చింతలపూడి పట్టణాల్లో మెప్మా ఆధ్వర్యంలో 35 హోమ్ స్టేలు ఏర్పాటు కానున్నాయి. దీంతో పట్టణాల్లో బస చేసి పరిసర ప్రాంతాల్లోని పర్యాటక ప్రాంతాలకు వెళ్లే అవకాశం కలుగుతుంది.

హోమ్‌స్టేకు ఇష్టపడే ఇళ్ల యజమానులకు ప్రోత్సాహకాలు ఇస్తారు. ఇంటి పన్ను, విద్యుత్తు ఛార్జీలలో రాయితీలు కల్పిస్తారు. రిసెప్షనిస్టు, హౌస్‌కీపింగ్ వంటి ఉద్యోగాలు యువతకు కొత్తగా వస్తాయి. ఆసక్తి ఉన్న గృహ యజమానులు http:// homestays.staging.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయవచ్చు. లేదా. 6309942024 నంబరులోనైనా సంప్రదించొచ్చునని పర్యాటక మేనేజర్ పట్టాభి తెలిపారు.

దాటాలంటే గుండె జారిపోతోంది

కోతకు గురైన మొండికాలువ కాజ్‌వే అప్రోచ్

ప్రమాదకరంగా పెదవాగు వంతెన అనుసంధానం

వేలేరుపాడు మండలంలో వివిధ గ్రామాల మధ్య ఉన్న వంతెనలు, కాజ్‌వేల అనుసంధానాలు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. ఈ ఏడాది జూన్, జులై నెలల్లో కురిసిన భారీ వర్షాలు, గోదావరి వరదలు, పెదవాగు ప్రవాహానికి వసంతవాడ-రుద్రంకోట, వేలేరుపాడు-రుద్రంకోట, బోళ్లపల్లి-యడవల్లి గ్రామాల మధ్యలో గల పెదవాగు, ఎద్దువాగు వంతెన, మొండికాలువ కాజ్‌వే అనుసంధాన దారులు కోతకు గురయ్యాయి. దీంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగించే ఈ రహదారుల్లో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనచోదకులు వాపోతున్నారు. దీనిపై జంగారెడ్డిగూడెం ఆర్అండ్‌బీ డీఈఈ హరికృష్ణ మాట్లాడుతూ.. రహదారుల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని, వారం, పది రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, వేలేరుపాడు**

7 రోజులు.. 72 కేసులు
ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు రూ.7.65 లక్షల జరిమానా

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గత నెల కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యంలో.. రాష్ట్ర వ్యాప్తంగా వాహన తనిఖీ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని కలపర్రు టోల్ గేట్, జంగారెడ్డిగూడెం పట్టణంలో ఆర్టీవోలు ఎస్‌బీ శేఖర్, ఎస్ఎస్ రంగనాయకులు పర్యవేక్షణలో మోటారు వాహన తనిఖీ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వారం రోజుల పాటు ప్రైవేటు ట్రావెల్ బస్సులను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న బస్సులపై 72 కేసులు నమోదు చేశారు. రూ.7,65,230 అపరాధ రుసుము విధించారు. సరైన ధ్రువపత్రాలు చూపని, అత్యవసర ద్వారం, అగ్నిమాపక పరికరాలు, ప్యాసింజర్ జాబితా లేకపోవడం తదితర నిబంధనల ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసినట్లు డీటీసీ షేక్ కరీమ్ తెలిపారు.

అడ్డదారికి నిదర్శనం

బంధువులకు దగ్గర మార్గం.. భక్తులకు దూరం.. దూరం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రొటోకాల్ ఉంటే తప్ప ఆలయ ప్రధాన ద్వారం నుంచి నేరుగా అంతరాలయ దర్శనానికి అనుమతించకూడదు. కానీ ద్వారకా తిరుమల దేవాలయంలో అధికారులు, సిబ్బందికి బంధువులు, స్నేహితులైతే చాలు ఎంత రద్దీ ఉన్నా నేరుగా అంతరాలయ దర్శనానికి పంపిస్తారు. సామాన్య భక్తులు ప్రశ్నిస్తే వారిపై అధికారులు దురుసుగా ప్రవర్తించడం పరిపాటిగా మారింది.

ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని నిత్యం వేలాది మంది దర్శిస్తారు. శని, ఆదివారాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకు కొంత మందిని అంతరాలయ దర్శనానికి అనుమతిస్తున్నారు. ఆలయం వెనుక నుంచి పంపించి తూర్పు వైపు ద్వారం గుండా అంతరాలయంలోకి అనుమతిస్తున్నారు. ప్రొటోకాల్ ఉన్న వీవీఐపీల(ప్రజా ప్రతినిధులు, న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు)ను మాత్రం నేరుగా ప్రధాన ద్వారం(దక్షిణ ద్వారం) గుండా అనుమతిస్తారు. రూ.100, రూ.200 టికెట్లు తీసుకున్న భక్తులు సైతం సామాన్య భక్తులతో పాటు స్వామిని దర్శించుకుంటారు.

సామాన్య భక్తులను ఆపేసి వారి బంధువులను దక్షిణ మార్గం గుండా అంతరాలయంలోకి అనుమతిస్తున్న ఆలయ సిబ్బంది

నేరుగా అంతరాలయంలోకి.. సామాన్య భక్తులను పక్కన పెట్టి దేవస్థానం పొరుగు సేవల నుంచి ఏఈవో స్థాయి ఉద్యోగుల వరకు తమ బంధువులు, స్నేహితులు, అనుచరులను నేరుగా దక్షిణ ద్వారం గుండా అంతరాలయ దర్శనానికి పంపిస్తున్నారు. దీంతో సకాలంలో స్వామి దర్శనం అందక సామాన్య భక్తులు అవస్థలు పడుతున్నారు. ప్రొటోకాల్ విభాగం ఉన్నతాధికారి దగ్గరుండి ఇలాంటి దర్శనాలను ప్రోత్సహించడంపై పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై ఆలయ ఈఈ భాస్కర్ మాట్లాడుతూ ప్రొటోకాల్ ఉంటే తప్ప దక్షిణ ద్వారం గుండా దర్శనానికి అనుమతించకూడదని, ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నమ్మించి.. మిత్రుడి కల్యాణ మండపాన్ని అమ్మేసి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ కుటుంబానికి సన్నిహితంగా ఉంటున్నాడు. వారినే మోసగించి, నకిలీ పత్రాలు సృష్టించి కల్యాణ మండపం అమ్మేసిన ఘటన నగరంలో చోటుచేసుకుంది. నిందితుడిపై ఏలూరు రెండో పట్టణ పోలీసులు శనివారం రాత్రి మోసం కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు.. ఆర్ఆర్ పేటకు చెందిన ఈదర వెంకటరమణ ప్రసాద్ పూర్వీకుల స్థలంలో కల్యాణ మండపం నిర్మించారు. ఆయన వద్ద నగరానికే చెందిన దండు లక్ష్మీపతిరాజు గత 15 ఏళ్లుగా సన్నిహితంగా ఉంటున్నాడు. కల్యాణ మండపంపై రూ.కోటి రుణం ఇప్పిస్తానని నమ్మించి.. పత్రాల నకలు తీసుకున్నాడు. కొన్ని పత్రాలపై వెంకటరమణ ప్రసాద్, ఆయన కుమారుడి సంతకాలూ తీసుకున్నాడు. ఆ తర్వాత హామీ సంతకాల్లేకపోవడంతో బ్యాంకర్లు రుణం ఇవ్వలేదని నమ్మబలికాడు. పత్రాలు వెనక్కి ఇవ్వలేదు. తన కల్యాణ మండపానికి పన్ను చెల్లించేందుకు వెంకటరమణ ప్రసాద్ వెళ్లగా.. ఆ మండపం ప్రభావతి పేరిట ఇటీవలే రిజిస్టర్ అయ్యిందని నగరపాలక సంస్థ సిబ్బంది చెప్పడంతో కంగుతిన్నారు. లక్ష్మీపతిరాజు మోసగించాడని తెలుసుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

హాజరు నమ్మాలా.. డుమ్మానా

ఎప్పుడొస్తున్నారో ఎవరికి ఎరుక | బాధ్యులైన సచివాలయ ఉద్యోగులకు నోటీసులు జారీ

శనివారం హాజరు వివరాలిలా..	
సచివాలయాలు	605
ఉద్యోగుల సంఖ్య	4518
ఉదయం హాజరు	3,354
సాయంత్రం	2,348
సెలవులు పెట్టినవారు	43

ఈనాడు-ఏలూరు: జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు హాజరు నమోదులో చాలా నిర్లక్ష్యంగా ఉంటున్నారు. వారు విధి నిర్వహణకు ఎప్పుడొస్తున్నారో. . ఎప్పుడు బయటకు వెళుతున్నారో దేవునికే ఎరుక. పర్యవేక్షించే యంత్రాంగమే లేకుండా పోయింది. గ్రామాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలి. వారు చుట్టపు చూపుగానైనా సచివాలయాలను తనిఖీ చేసి వారిలో జవాబుదారీతనం తీసుకొచ్చే ప్రయత్నం చేయటం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇదే అదనుగా చాలా మంది ఉద్యోగులు ఉదయం 10-10-30 గంటలకు వచ్చి హాజరు వేసుకుని వెళ్లిపోతున్నారు. తిరిగి సాయంత్రం హాజరు వేసుకునే వారు బహు అరుదు. దీంతో సచివాలయాల్లో పనులు కోసం వచ్చిన ప్రజలు ఉద్యోగులు లేక వెనుదిరుగుతున్నారు.

సాయంత్రం గైర్హాజరు.. గత రెండు, మూడు రోజుల నుంచి జిల్లాలో వారి హాజరు నమోదు శాతాన్ని పరిశీలిస్తే ఉదయం హాజరు వేసుకున్న వారిలో 60 శాతమే సాయంత్రం వేసుకున్నారు. శనివారం ఉదయం 3354 మంది నమోదవగా సాయంత్రానికి ఆ సంఖ్య 2348 మందికి పడిపోయింది. అంటే మిగిలిన వారు సాయంత్రం డుమ్మా కొట్టారనేది స్పష్టమౌతోంది. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు హాజరు విషయంలో చాలా వెసులుబాటు కల్పించింది. దీన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఉదయం హాజరు వేసుకుని మధ్యాహ్నానికే ఇంటిబాట పడుతూ సాయంత్రం నమోదు చేయడం లేదని ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు.

షోకాజ్‌లు, మెమోలు ఇచ్చాం..: 'రెండు పూటలా చాలా మంది హాజరువేసుకోవటం లేదని గుర్తించి ఎంపీడీవోలు, కమిషనర్లను అప్రమత్తం చేశాం. బాధ్యులైన ఉద్యోగులపై చర్యలకు ఆదేశించాం. ఇప్పటికే పెద్ద సంఖ్యలో షోకాజులు, మెమోలిచ్చాం. వారిచ్చిన వివరణ ఆధారంగా చర్యలు తీసుకుంటాం. కలెక్టర్, జడ్పీ సీఈఓ ద్వారా నోటీసులు పంపుతున్నాం' అని గ్రామ, వార్డు సచివాలయాలశాఖ జిల్లా సమన్వయకర్త శ్యాం బాబు తెలిపారు.

భరోసా అందుకో.. భారం దించుకో

అతివలకు అండగా జీఆర్‌సీ ● మండలానికొకటి ఏర్పాటుకు చర్యలు

నూజివీడు, న్యూస్‌టుడే: గృహహింస, వరకట్నం, లైంగిక వేధింపులు వంటి సమస్యలు ఎదుర్కొనే గ్రామీణ మహిళలకు బాసటగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మండలానికి ఒక జెండర్ రిసోర్స్ సెంటర్(జీఆర్‌సీ) ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా అధికారులు తొలి విడతగా కొన్ని మండలాలను ఎంపిక చేశారు.

జిల్లాలో	
స్వయం సహాయక సంఘాలు	41,533
సభ్యులు	4,06,660
మంజూరైన జీఆర్‌సీలు	04

రూ.5 లక్షలు చొప్పున నిధులు.. ఒక్కో కేంద్రం ఏర్పాటు, వసతుల కల్పనకు రూ.5 లక్షలు చొప్పున ప్రభుత్వం కేటాయిస్తుంది. జిల్లాలో పెదపాడు, భీమడోలు, బుట్టాయిగూడెం, కామవరపుకోట మండలాల్లో ఈ కేంద్రాల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. నూజివీడు, కలిదిండి, ఉంగుటూరు, ద్వారకా తిరుమలలో ఏర్పాటుకు అనుమతి రావాల్సి ఉంది.

ప్రతినిధులు ఎంపిక ఇలా..

➤ సంఘాల్లోని సభ్యుల్లో విద్యావంతులు, చురుగ్గా ఉండే, మహిళా సమస్యలపై అవగాహన ఉన్నవారిని ప్రతినిధులుగా తీసుకుని శిక్షణ ఇస్తారు.

➤ గ్రామ సమాఖ్యల నుంచి ముగ్గురు చొప్పున ఎంపిక చేసి గ్రామస్థాయిలో సామాజిక కార్యాచరణ కమిటీలు ఎంపిక చేస్తారు.

➤ గ్రామ కమిటీల నుంచి అయిదుగురు సభ్యులతో మండల స్థాయి కమిటీని నియమిస్తారు.

ఏం చేస్తారంటే.. గృహహింస, వేధింపులు వంటి సమస్యలు పరిష్కరిస్తారు.

➤ బాధితుల్లో ధైర్యం నింపుతారు. తాత్కాలిక వసతి కల్పిస్తారు. న్యాయ సహాయం అందిస్తారు.

➤ బాల్య వివాహాలకు అడ్డుకట్ట, ఆర్థిక సాధికారతపై అవగాహన కల్పిస్తారు. ఈ కేంద్రాలు మహిళల సమస్యలకు అండగా నిలుస్తాయని.. త్వరలో అన్ని మండలాల్లో ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ విజయరాజు తెలిపారు.

మొక్క నాటుదాం.. నీరు పోసి కాపాడుదాం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల శుభ్రతను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతపై కలెక్టరేట్ ఉద్యోగులు, విద్యార్థులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గోదావరి వనంలో పూల మొక్క నాటి నీరు పోశారు. ఆమె మాట్లాడుతూ.. జన్మదినం, వివాహ వార్షికోత్సవం తదితర ముఖ్య రోజుల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, కాపాడుకోవడం అభిరుచిగా మార్చుకోవాలని సూచించారు.

చలి చంపేస్తోంది

కుక్కునూరు, న్యూస్‌టుడే: చలి పెరిగింది. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. రాత్రి 8 నుంచి ఉదయం 7 గంటల వరకూ తీవ్రత కొనసాగుతోంది. చంటిపిల్లలు, వృద్ధులు చలి వాతావరణానికి ఇబ్బంది పడుతున్నారు. పగటిపూట 29 డిగ్రీలకు చేరుకుంటున్న ఉష్ణోగ్రతలు సాయంత్రం 5 అయితే 20 లోపునకు పడిపోతున్నాయి. జిల్లాలోని వాతావరణ కేంద్రాల్లో శుక్రవారం ఉదయం 8.30 నుంచి శనివారం ఉదయం 8.30 గంటల వరకూ జీలుగుమిల్లి మండలం పి.నారాయణపురంలో 16.3 డిగ్రీల కనిష్ఠస్థాయి నమోదైంది. జిల్లాలోని మొత్తం 28కి 17 మండలాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలకు లోపు ఉండటం గమనార్హం.

శుక్రవారం ఉదయం 8.30-శనివారం ఉదయం 8.30 గంటల మధ్య అత్యల్ప ఉష్ణోగ్రతలు (డిగ్రీలలో) ఇలా	
పి.నారాయణపురం	16.3
పోలవరం	16.4
గవరవరం	16.8
వేగివాడ	16.9
ధర్మాజీగూడెం	17.0
తాడువాయి	17.7

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

FOR SALE

దాళ్వా వరి విత్తనములు MTU 1293 PR126 మంచి వరి విత్తనములు అమ్మకమునకు కలవు. M. రాంబాబు, గోపన్నపాలెం. ✆ 94405 80759.

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED DISTRIBUTORS
Milk Bread, Cream Buns, Sweet Buns, Biscuits, Plain Puffs, Cup Cakes, Instant Foods etc.
Attractive Margins upto 30%.
QUALIFICATION
Already having Line Distribution.
AREAS
West Godavari, Krishna & Guntur Districts.
MODEL DAIRY VIJAYAWADA.
95534 65896
95421 51122

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

మీసొంత స్థలములో అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయానికి ఇంజనీరింగ్ వాస్తు, నాణ్యత ప్రమాణాలతో ఇల్లు నిర్మించి ఇవ్వబడును. SP కన్‌స్ట్రక్షన్స్. ✆ 99488 47689.

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

WOOD

50 సం॥ల వయస్సుగల 650 టేకుచెట్లు అమ్మకమునకు కలవు చుట్టుకొలత 4నుండి 6అడుగులు Contact: 98484 70700. నూజివీడు.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్‌కంట్రోల్ ★25సం॥ అనుభవం, 5 సం॥లు గ్యారంటీతో ★వాసనలేని ★ మరలు పడని బేయర్ కెమికల్స్‌తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

PEOPLE CARE

OLD AGE HOME

ఏలూరు విజయ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులు, పేషెంట్స్, మంచంపై ఉన్నవారిని ఆశ్రమంలో చేర్చుకోబడును. వైద్య సదుపాయం కలదు. సంప్ర॥ 96033 38054.

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం మున్సిపల్ ఏరియా దర్గా వీధిలో 400చ.గ. స్థలము అందలి G+1 Slab structure తో సహా మరియు నరసాపురం సబ్ డివిజన్, లక్ష్మణేశ్వరం, గ్రామ పంచాయతి, గంట వారి మేరకలో 195 Sq.yds ఖాళీ స్థలము అమ్మబడును. 9391124928, 8309583917.

FLAT FOR SALE

2BHK Apt, with Car Parking, East Facing, Satyam Residency, Vamsi Krishna Nagar, Bhimavaram-2. Cont: 94901 10868.

ఏలూరు కట్టా సుబ్బారావుతోటలో 103-3BHK, 301-2BHK ఈస్ట్‌ఫేస్ డీలక్స్ ప్లాట్స్ 3 సైడ్ రోడ్స్, డికాలమ్ కబోర్డ్సుతో గృహప్రవేశానికి సిద్ధం. ✆ 84979 33999

ఏలూరుఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమేన్షన్లో 2BHK 1300SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94401 88188. 95539 66666

ఏలూరు ఆశ్రంహాస్పటల్ దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 9440188188, 9553966666

తంగెళ్లమూడిలో 1050 Sq ft E/F, 2BHK (10Yrs Old) 5వ ఫ్లోరు లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌ॥లతో అమ్మకం. 23 లక్షలు. ✆ 98407 45456.

డబ్బులు వడ్డీలకు ఇచ్చి మోసపోకండి. 2BHK ధరకే 3BHK Flat అమ్మకం. సున్నరోడ్డులో అన్ని వసతులతో అమ్మకం. ✆ 81065 28668.

HOUSE FOR SALE

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతిసమీపంలో నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ E, W ఫే. ✆ 95535 11126

ఏలూరు- తూర్పు వీధి యూసఫ్ డాక్టర్ గారి సందులో 812 చ॥గ॥లలోని బిల్డింగ్ ఖాళీ స్థలము అమ్మబడును. ✆ 80748 55616, 94929 16634.

డూప్లెక్స్ బంగ్లా అమ్మకము
ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, చేబ్రోలు గ్రామంలో 2800 చ॥అ॥ విశాలమైన 3 బెడ్‌రూమ్‌లు, అటాచ్డ్ బాత్‌రూమ్స్, పెద్ద హాలు + కిచెన్, స్టోర్‌రూమ్, ఓపెన్ టెర్రస్, బాల్కనీలు, టెట్ హౌస్ ఉన్న అందమైన డూప్లెక్స్ బిల్డింగ్ (బొంబే బిల్డింగ్ అని పిలవబడే) అమ్మకమునకు కలదు. బిల్డింగ్ 8 సెంట్లు, స్థలం 12 సెంట్లు మొత్తం 20 సెంట్లు ఏక మొత్తంగా కాని, విడివిడిగా కాని అమ్మకమునకు కలదు. ఆసక్తిగల వారు సంప్రదించండి. నో బ్రోకర్స్.
Contact: 90598 77538 98202 81371

బిల్డింగ్ అమ్మకం
తణుకు- టీచర్స్ కాలనీలో (K.సావరం) 273 చ॥గ॥లో 3 అంతస్తులు ప్రతి ఫ్లోర్ 1250 చ॥అ॥ల విస్తీర్ణంతో 100% వాస్తు, మే 2025 ప్లాన్‌తో విశాలమైన 7 బెడ్‌రూమ్స్, 3 హాల్స్, 3 కిచెన్లు, హోమ్‌థియేటర్, అన్ని గదులు సీలింగ్, కబోర్డ్స్, 5 కార్లకు పార్కింగ్ సదుపాయాలతో ప్రతి ఫ్లోర్ విడివిడిగా గానీ లేదా బిల్డింగ్ మొత్తంగా అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. సెల్: 81061 70365

LAND FOR SALE

పాలకొల్లు నర్సాపురం రోడ్డులో 3.16 ఎకరములు రొయ్యల చెరువు అమ్మకము. ఎకరం 80 లక్షలు కాంటాక్ట్: 98481 25992.

450ఎకరాల్లో ★అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★6 లక్షలకే ★5వసంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

నల్లజర్ల మం, గుండేపల్లి పరిధిలో క్లియర్‌టైటిల్ 3 బోర్ వెల్స్ నీటి వసతి 4 సం॥ వయస్సు గల పామాయిల్ తోటభూమి 11.50ఎ॥ & సం॥ వయస్సు గల పామాయిల్ తోట భూమి 1.50ఎ మొత్తం 13ఎ॥ అమ్మకం. ✆ 9908508858, 7382988232

ఉంగుటూరు మండలం, నాచుగుంటలో 216 జాతీయ రహదారికి 1 కి.మీ. దూరంలో రెండు బోరుబావులతో కూడిన 9 ఎకరాల వ్యవసాయ భూమి మొత్తంగా గాని, బిట్లుగా గాని అమ్మకానికి కలదు. ✆ 98480 43143

ఏలూరు జిల్లా ఉంగుటూరు మం॥ కాకర్లమూడిలో వరి పొలం ఎ. 1.88 సెం., రావులపర్రులో వరి పొలం ఎ. 1.70 సెం. భూమి అమ్మకం. ✆ 94916 64078.

PLOT FOR SALE

ప్లాటు/స్థలం అమ్మకం
1) ఏలూరు, కత్తెపు వీధిలో 170 చ॥గ॥ల ఖాళీ స్థలం.
2) ఏలూరు, స్వర్ణాంధ్రనగర్, వెంకటాపురం పంచాయితీ, ప్లాటు నెం.57తో గల 286 చ॥గ॥ల స్థలం వేలం ద్వారా అమ్మకం.
98482 49289 91609 49910

ఏలూరు సత్రంపాడు పంచాయతీ దగ్గర 445 చ॥ గజాలు తూర్పు పే॥ DTCP అప్రూవ్డ్ లేఅవుట్ కల్గిన స్థలం అమ్మకమునకు కలదు. ✆ 99123 49440.

ఏలూరు విద్యానగర్ సాయిబాబా గుడి దగ్గరలో తూర్పు ఉత్తరం కార్నర్ బిట్టు 100 చ॥ గ॥ స్థలము అమ్మబడును. కాంటాక్ట్: ✆ 77027 73330.

తాడేపల్లిగూడెం & పరిసర ప్రాంతములోని పెంటపాడు MPDO ఆఫీస్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకము. బ్యాంకు లోను సౌకర్యం. ✆ 85559 22234.

భీమవరం, కొవ్వాడపుంత తూర్పు 35X50 అడుగులు మరియు పడమర 30X63 కొలతలు గల రెండు స్థలములు అమ్మబడును. ఫోన్: 92475 86889.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్డ్ 70% లోన్ 133గ॥ నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

ఏలూరు శాంతినగర్ 4వ రోడ్డు ఆంధ్రాబ్యాంక్ కాలనీ ఎదురుగా 280 చ॥గ॥ ఉత్తరం ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98854 43551.

VJA హరివిల్లు క్వాలిటీ డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీసేల్ ✆ 95427 56666.

ప.గో.జిల్లా వీరవాసరం మండలం రాయకుదురులో సర్వేనెం॥ 587/1, 587/2B, 587/6 లో 2.30 సెంట్లు అమ్మకం. ✆ 98480 34679, 85200 54506.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

ప॥గో॥ జిల్లా భీమవరం భీమనాదంవారి వీధిలో మినీ షిర్డి సాయిబాబా గుడి దగ్గర తూర్పు. దక్షిణ ఫేసింగ్ గల 4.25 సెంట్లు. ఉత్తరం ఫేసింగ్ గల 3.4 సెంట్లు స్థలములు అమ్మకం కలవు ✆ 70759 45019.

ఏలూరు వెంకటాపురం బ్లాక్ II LP 83/86 ప్లాట్ No 17, 257 గ, తంగెళ్ళమూడి నోవా కాలేజ్ వెనుక తూర్పు 562 గ, పంపులచెరువుకి వెనుక ఉత్తరం 167 గ, కొత్తూరు జూట్‌మిల్ స్కూల్ దగ్గర తూర్పు 222 గ, కంద్రికగూడెం గ్యాస్ గొడౌన్ లైన్లో 269 గ DTCP లేఅవుట్‌లోవి అమ్మకము. ✆ 94404 02257.

ఏలూరు రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర నేషనల్ హైవేకు ఆనుకొని DTCP లేఅవుట్‌లో N/E, E/W ఓపెన్ ప్లాట్లు అమ్మకము. ✆ 95814 43333.

TO LET

ఏలూరు పవర్‌పేట రైల్వేస్టేషన్స్, ఓల్డ్ బస్టాండ్, కాలేజీలకు దగ్గరలో కొత్తపేట, సబ్బవరపువారి వీధిలో 3BHK ప్లాట్స్ అద్దె 15 వేలు. ✆ 7386936789.

COMMERCIAL

GANESH CHOWK, Tanuku 8000 sft Commercial space for rent. Suitable for Banks, Showroom, Hospital, Play School. ✆ 91775 92229, 90146 52433.

BANK PREMISES For RENT/LEASE IN BHIMAVARAM- 534202 A.P.
(Kranthi Residency, Juvvalapalem road, near old bus stand)
Carpet Area: Ground/ 1st: 1500Sft + 1000 Sft Extn.
AMENITIES: Power 25KVW. Strong room (9'X 22.5') 24/7 Water & Common Generator
Contact 98491 33003
(5th floor: 1850 sft. Ideal for Offices Etc..)

TO.LET
విద్యా సంస్థలకు, ఆఫీసులకు
12000 వేలు చ॥అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును.
దాసరి కమర్షియల్ కాంప్లెక్సు
జె.పి.రోడ్,భీమవరం-2
94408 70986
94403 56099

JOBS

Wanted Service Field Executive Qly: Inter & above, EXP: 1Year+, Location at Arugolanu, ✆ 90103 90009. Hanuman Junction.

LADY Graduate Teacher with English Medium background to teach 5th class. Brilliant's E.M. School, Eastern Street, Eluru-1. ✆ 94407 11899.

Walk in interview
ORA MOTORS PVT LTD
2 Wheeler Sales Front Ofc (F)
TL (M) and Sales Executives (M)
Qly: 10th and Above, Exp: 1yr, Age: 18 to 45.
Interview date 17.11.2025, 9 AM to 4 PM
Location: Near ASR Stadium, OPP: Gokul TVS ELURU
Ph: 9281043702

ఏలూరు సాయిసుధా ఏజన్సీస్ నందు కోల్గేట్, Zydus కంపెనీలకు పని చేయుటకు సేల్స్‌మేన్ కావలెను. ✆ 94403 21333, 94401 85556.

ఏలూరు నగరంలో ప్రముఖ HP పెట్రోలు బంక్‌లో పార్ట్‌టైమ్ మార్నింగ్/నైట్‌షిఫ్ట్ వర్క్‌చేయుటకు యువతీయువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 93921 80560

ప్రముఖ బ్యాంకింగ్ అనుబంధ సంస్థ యందు పనిచేయుటకు పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ ఉద్యోగస్తులు కావలెను. Q: 10th- PG., 25-65Y. ✆ 90001 43296.

ఏలూరు థైరోకేర్‌లో ఫుల్‌టైమ్ వర్క్ చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ (పురుష అభ్యర్థులు) కావలెను. సంప్రదించండి: ✆ 98485 85654, 70132 22910.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

భీమవరంలోని ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు ఫ్రంట్ ఆఫీస్ స్టాఫ్ కావలెను. Cont: 84988 44844.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషెంట్లసేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషెంట్స్/ పిల్లలను చూసుకునేందుకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రతిసరి. భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

PRO's మార్కెటింగ్ డెవలప్‌మెంట్ టీచర్స్ క్యాంపెయిన్ మేనేజర్స్ PET లు M/F కావలెను. అర్హత అనుభవం గల వార్కి ప్రాధాన్యత. సోమవారం-శనివారం వరకు స్వయంగా సంప్రదించండి. శ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీరామ్‌నగర్ 10 వ రోడ్, ఏలూరు, సెల్: 73968 36142, 80743 46345.

ఏలూరు తంగెళ్ళమూడి పంక్షన్ హాల్‌లో సూపర్‌వైజర్‌గా ఇంటర్ P/F 25లోపు స్త్రీ ఉండిపోయు శుభ్రం కొరకు 30లోపు స్త్రీ జీతం 10K. ✆ 95504 98997.

Male: టీమ్ లీడర్స్, మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు ప్రముఖ ఆర్గానైజర్ కంపెనీ కొరకు కావలెను. మంచి జీతం+TA. ఫోన్: 7993273886

కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మన గ్రోమోర్ సెంటర్, పాలకొల్లు నందు (ఫీల్డ్ సేల్స్ అసోసియేట్) FSAగా ఉద్యోగ అవకాశాలు కలవు. ఇంటర్, డిగ్రీ అర్హత. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 97016 02106/107.

పత్రికా రంగంలో అనుభవం ఉండి తెలుగు టైపింగ్ వచ్చిన అభ్యర్థి (P.A). భీమవరం, నర్సాపురం, లక్ష్మీపురం నందు పీఏ పోస్టుల్‌ సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు తగిన అభ్యర్థులు కావలెను. ✆ 94935 27999.

తణుకు హోటల్‌లో క్యాషియర్ & సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు 10th పైన చదివిన స్త్రీ/పురుషులు (వయస్సు 20 సం. పైన) కావలెను. సెల్: 98665 36939.

తణుకులో షాపునందు గుమస్తాగా పనిచేయుటకు కావలెను. ఫ్యామిలీ (కుటుంబం)తో ఉండుటకు వసతి కలదు. 40 సం॥ పైన వార్కి ప్రాధాన్యత. ✆ 98660 98144.

Hyd, LBనగర్‌లో ప్రముఖ బ్యాంకులకు చెందిన కలెక్షన్ ఏజన్సీయందు టెలీకాలింగ్ చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 7993477038

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు వివిధ వృత్తుల కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

ఏలూరు నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్ నెంబర్ 93818 34436.

విశ్వశాంతి యూనివర్సల్ ఇన్ఫ్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

భీమవరంలో గల ప్రముఖ రిటైల్ స్టోర్‌నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. Contact Cell: 91333 27092

FACULTY/ TEACHERS

WANTED LADY Teachers. Sub: Hindi, Mother Teachers, Q: D.Ed., B.Ed., P.G, Degree. Variant Primary School, R.R.Pet, Eluru. Contact: ✆ 97069 12338.

WEB DESIGNERS & DEVELOPER

Required: Full-Time Software Support Staff Software firm in Bhimavaram seeks in-office support staff. Inter/Any Degree: English, Telugu, SQL, MS Office. ₹16,000/month. Bhimavaram candidates only. Contact: +91 8247317687

TOURS AND TRAVELS

జనవరి 20 రైలులో 15 రో, గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో॥ రామేశ్వరం, మార్చి 22, 16 రో॥ కాశీ, ఏప్రిల్ 20, 14 రో॥ ముక్తినాథ్, బో. ఒ. టీ. మల్లాది టూర్స్. ✆ 96488 28175.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సమర్పించిన లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనదారుల ప్రజల నుండి డబ్బులు వసూలు చేయడాన్ని లేదా మోసం చేసే ప్రకటన కర్తలు బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు లేదా అటువంటి ప్రకటనదారుల చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్రైస్ (ట్రేలో సరఫరా చేసే ధర గుడ్డు ధర) రూ. 6.20 పైసలు
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి కృష్ణ అర్హుడు

సినీ నటుడు సుమన్

విగ్రహానికి పూలమాల వేస్తున్న సుమన్

ఏలూరు (గ్రామీణ, వన్ టౌన్), న్యూస్‌టుడే: టాలీవుడ్ ఎవర్ గ్రీన్ హీరోల్లో సూపర్‌స్టార్ కృష్ణ ఒకరని.. ఆయన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు అన్నివిధాలా అర్హుడని సినీ నటుడు సుమన్ అన్నారు. నగరంలో సూపర్‌స్టార్ కృష్ణ మూడో వర్ధంతి కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. సుమన్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, ఆయనను సినీ నిర్మాత అంబికా కృష్ణ, ఉషా (గ్రూప్) అధినేత బాలకృష్ణ సన్మానించారు. సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట పురస్కారం ప్రదానం చేశారు. అంతకుముందు ఉద్యానం వద్దున్న కృష్ణ విగ్రహానికి సుమన్ పుష్పాంజలి ఘటించారు. అనంతరం దొండపాడులోని పరిపూర్ణ పాఠశాల పిల్లలతో సహపంక్తి భోజనం చేశారు.

విడిది కార్యాలయం సందర్శన : నగరంలోని జడ్పీ కార్యాలయంలోని ఛైర్‌పర్సన్ పద్మశ్రీ విడిది కార్యాలయాన్ని సుమన్ సందర్శించారు. ఆయన వెంట వివిధ సంఘాల నాయకులు ఏసురాజు, గోపాలరావు, అప్పన్న, హేమ, ప్రసాద్ తదితరులున్నారు.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/ తెలగ/ నాయుడు కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం

బాధ్యతలు స్వీకరిస్తున్న డీఎస్పీ రవిచంద్ర

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యమిస్తాను.. వారిపై నేరాలు, అఘాయిత్యాలు జరగకుండా అడ్డుకట్ట వేస్తామని ఉమ్మడి జిల్లా మహిళా పోలీస్‌స్టేషన్ నూతన డీఎస్పీ యు.రవిచంద్ర అన్నారు. స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడారు. మహిళా స్టేషన్‌కొచ్చే ప్రతి బాధితురాలికు న్యాయం చేస్తామన్నారు. భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చి, కుటుంబాల్లో కలహాలు తీరుస్తామన్నారు. అంతకుముందు ఆయన్ను మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ సుబ్బారావు, ఇతర సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

ఉత్తర్వులు అందజేసిన ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

జడ్పీలో 14 మందికి ఉద్యోగోన్నతులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా పరిషత్తు యాజమాన్యంలో విధులు నిర్వర్తిస్తున్న 14 మంది దిగువ శ్రేణి సిబ్బందికి ఎగువ శ్రేణి సహాయకులుగా ఉద్యోగోన్నతులు కల్పించారు. స్థానిక జడ్పీ విడిది కార్యాలయం ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ శనివారం వారికి ఉత్తర్వులు అందజేసి మాట్లాడారు. సిబ్బంది సేవలకు గుర్తింపుగా ఉద్యోగోన్నతులు రావడం సంతోషంగా ఉందన్నారు. అవకాశాన్ని వినియోగించుకొని బాధ్యతాయుతంగా పని చేయాలని ఆమె కోరారు. డిప్యూటీ సీఈవో కె.భీమేశ్వర్, ఏవో రాఘవులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

నెట్‌బాల్ పోటీలు ప్రారంభిస్తున్న డీఈవో శేఖర్‌బాబు

చింతలపూడి, న్యూస్‌టుడే: క్రీడల్లో మెరుగైన ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉన్నతమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు (ఆర్జేడీ) టి.శేఖర్‌బాబు అన్నారు. రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అండర్-19 నెట్‌బాల్ క్రీడా పోటీలను లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలోని ప్రైవేటు కళాశాల ప్రాంగణంలో శనివారం ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ పోటీల్లో 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొననున్నారు. ఆర్ఐవో యోహాను పాల్గొన్నారు.

విర్డ్ ఆసుపత్రిలో ఎముక క్యాన్సర్ వైద్య సేవలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల విర్డ్ ఆసుపత్రిలో అత్యాధునిక పద్ధతిలో ఎముక క్యాన్సర్ వైద్య సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు అన్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ అంకాలజీ సర్జన్ రాజీవ్ రెడ్డి(ఎముక క్యాన్సర్ నిపుణులు) ఆసుపత్రిని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఐదుగురు రోగులను పరీక్షించి ఇద్దరికి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. ఆయన నేతృత్వంలో వైద్యుల బృందం ఆధునిక విధానాలతో శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఇక నుంచి రాజీవ్ రెడ్డి సేవలు ఆసుపత్రికి అందుబాటులో ఉంటాయన్నారు. విర్డ్ ట్రస్టు సభ్యులు వి.నారాయణ మూర్తి, ఎస్‌వీఎస్ఎన్ నివృత్తరావు, దేవస్థానం ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి, వైద్యులు భవ్య చంద్, హమీద్, విజయ్, పీవీ నాగేంద్రప్రసాద్, సింధు, రమ్య, మహిత తదితరులు పాల్గొన్నారు.

శస్త్రచికిత్స చేస్తున్న రాజీవ్ రెడ్డి

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

మరుగుదొడ్లు శుభ్రం చేసిన సీఐ

స్వచ్ఛభారత్ స్ఫూర్తితో.. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర నినాదంతో.. ఓ ఎక్సైజ్ సీఐ సామాజిక సేవకు పూనుకున్నారు. ఏలూరు పాత బస్టాండ్, ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలోని సామాజిక మరుగుదొడ్లను ఎక్సైజ్ సీఐ కృష్ణదనరాజ్ తన సిబ్బందితో కలిసి శనివారం శుభ్రం చేశారు. ఆయనే స్వయంగా చీపురు పట్టుకొని.. ఫినాయిల్, నీరు పోసి కడిగారు. ఆయన్ను పలువురు అభినందించారు. - న్యూస్‌టుడే, ఏలూరు టూటౌన్

జనగణన ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించండి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని.. జనగణన ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్నేపల్లి తిరుపతి విజ్ఞప్తి చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ జనగణన, వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకెళ్లడం సరికాదన్నారు. బీసీల జనాభా ఆధారితంగా రిజర్వేషన్లు అమలు చేసి.. సామాజిక న్యాయం అందించాలని సంఘ గౌరవాధ్యక్షుడు త్రినాథరావు కోరారు. నాయకులు కేశవరావు, వెంకటేశ్, మనోజ్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ దాడులు.. గ్యాస్ సిలిండర్ల స్వాధీనం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న గృహ రాయితీ గ్యాస్ సిలిండర్ల విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారి కథనం మేరకు.. తాడేపల్లిగూడెం కొబ్బరితోటలోని ఓ క్యాటరింగ్ దుకాణంలో శనివారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. అక్రమ వినియోగిస్తున్న 10 రాయితీ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. క్యాటరింగ్ యజమాని వెంకటేశ్వరరావుపై కేసు నమోదు చేశారు.

వాహనం ఢీకొని వలస కూలీ మృతి


కృష్ణమూర్తి (పాత చిత్రం)

పెదపాడు, న్యూస్‌టుడే: పొట్టచేత పట్టుకొని.. వందలాది కిలోమీటర్లు వలస వచ్చాడు. పని దొరికితే హాయిగా బతకొచ్చని.. రోజు పూట గడిపేవారు. గుర్తుతెలియని వాహనం రూపంలో ఆయన్ను మృత్యువు కబళించింది. ఎస్సై కట్టా శారదాసతీశ్ కథనం మేరకు.. విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం కొండకెంగువకు చెందిన ఒద్దు కృష్ణమూర్తి(40), మరికొందరు కూలీలతో కలిసి పెదపాడు మండలం విజయరాయి గ్రామానికి కొన్నాళ్ల కిందట కూలి పనుల నిమిత్తం వచ్చారు. మిగతా కూలీలందరూ తమ స్వగ్రామాలకు వెళ్లిపోయినా ఆయన పంచాయతీ తాళ్ల మండి పరిసర ప్రాంతాల్లో విడి గానే పనులకెళ్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డుపై నడిచి వెళ్తుండగా.. గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన కృష్ణమూర్తి అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ దంగేటి వెంకట పద్మనాభం, తండ్రి : శ్రీ డి. చంద్ర శేఖర్, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.జి-4, సాగర్ అపార్ట్‌మెంట్, మొబర్లీ పేట, అమలాపురం, తూర్పుగోదావరిజిల్లా. మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.5-3-17, కూచిమంచి వారి అగ్రహారం, బసవ సింహాద్రి కాంప్లెక్స్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. శ్రీ నారగాని సూరిబాబు (హామీదారు), తండ్రి: శ్రీ నారగాని పకీరు (లేటు), డి.నెం.30-5-25, పడమర వీధి, వంగాయగూడెం సెంటర్ దగ్గర, కొబ్బరితోట, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534001. **డిమాండ్ నోటీసు తేది: 01-12-2021**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.30-11-2021 నాటికి రూ.7,03,28,364/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.10-11-2025 నాటికి రూ.13,03,16,817/- + తేది.11.11.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

ఐటమ్ నెం.1 : రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేదీ.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-16-48, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: **తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** పంట కాలువ, **పడమర :** బి షెడ్యూలులోని ఆస్తి (అనగా నారగాని నాగభూషణం గారికి చెందిన ఆస్తి), **ఉత్తరం :** మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర.
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.

ఐటమ్ నెం.2 : రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేదీ.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-11-75, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపున ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: **తూర్పు :** ఐటమ్ నెం.1 అనగా నారగాని సూరిబాబు గారి ఆస్తి, **దక్షిణం :** పంట కాలువ, **పడమర:** కాటూరి కోటేశ్వరరావు గారి భూమి, **ఉత్తరం :** మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర. **పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.**

ఐటమ్ నెం.1 & 2 రెండూ కలిపి మొత్తం విస్తీర్ణం 5372.40 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.3,76,00,000/-	ధరావత్తు : రూ.37,60,000/-	బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 22-12-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

అస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 17-11-2025 నుండి 21-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:10-11-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

సమర్థ సేవలందించండి: ఎస్పీ

సూచనలిస్తున్న సూర్యచంద్రరావు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులు సమర్థ సేవలందించాలని ఎస్పీ సూర్యచంద్రరావు సూచించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులతో శనివారం సమీక్షించి మాట్లాడారు. న్యాయస్థానాల్లో విచారణ దశలోని అపరిష్కృత కేసుల వేగవంతానికి చొరవ చూపాలన్నారు. సకాలంలో సాక్షులను న్యాయస్థానాల్లో ప్రవేశపెట్టి త్వరితంగా శిక్ష పడేలా చూడాలన్నారు. సెల్ ఏర్పాటుతో మంచి ఫలితాలు వస్తున్నాయని, వాటిని కొనసాగించాలని ఆయన సూచించారు.

'అపార్'లో అలసత్వం ఎందుకు?: సీఈవో

భోజనాన్ని రుచి చూస్తున్న శ్రీహరి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం పథక ఆహార పట్టికను విధిగా అమలు చేయాలని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి ఆదేశించారు. కైకరం ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను రుచి చూశారు. పదో తరగతి విద్యార్థుల్లో ఇంకా 20 మందికి అపార్ ఎందుకు నమోదు చేయలేదని, ఈ ప్రక్రియలో అలసత్వం ఎందుకని ఉపాధ్యాయులను ప్రశ్నించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

పెదపాడు, న్యూస్‌టుడే: ? ఏపూరులో పలుచోట్ల డ్రెయినేజీలు పూడిపోయాయి. దోమల బెడద భరించలేకున్నాం. - రమణారావు
✔ డ్రెయినేజీల్లో పూడిక తీయిస్తాం. దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం. - సిహెచ్‌వీ శివయ్య, పంచాయతీ కార్యదర్శి
నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: ? బాల వెంకటేశ్వరస్వామి ఆలయం, పాఠశాల వీధుల్లో చెత్త బండి రావడం లేదు. చెత్తను బయట పడేయాల్సి వస్తోంది. - శ్రీనివాసు
✔ సమస్య నా దృష్టికి రాలేదు. వాహనాలు పంపి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటాం. - స్వామి, ఈవోపీఆర్డీ
? అడవికొలనులో పలు చోట్ల డ్రెయినేజీలను శుభ్రం చేయడం లేదు. మురుగు కదలకపోవడంతో దుర్గంధం వస్తోంది. - సురేశ్
✔ కాలువలు శుభ్రం చేయిస్తాం. - సంజీవరావు, కార్యదర్శి

కాలువ తడారి.. చేను పాడిబారి!

★ యథేచ్ఛగా ఆక్రమణలు ★ సాగునీందరక రైతుల అవస్థలు

ఏలూరు నగర శివారు చాటపర్రులో ఓ వ్యక్తి పంట కాలువ పూడ్చేసి రెండతస్తుల భవనం నిర్మిస్తున్నారు. స్థానికులు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా, చర్యలు మాత్రం శూన్యం.

'చాటపర్రుకు చెందిన ఓ రైతు పంట కాలువ ఆక్రమణకు గురై పొలాలకు సాగునీరందడం లేదని జల వనరుల శాఖాధికారులకు ఫిర్యాదు చేశారు. వారు కాలువ తమ పరిధిలో లేదని ఏలూరు నగరపాలక సంస్థకు చెందినదని వారిపై తోసేశారు. కాలువ జలవనరుల శాఖదేనని.. తమకు సంబంధం లేదని నగరపాలక సంస్థ అధికారులు చెప్పడంతో.. ఆ రైతు దిక్కుతోచక మిన్నకుండిపోయారు.'

ఏలూరు సమీప మాదేపల్లి రోడ్డులో ఓ స్థిరాస్తి వ్యాపారి పంట కాలువను ఆక్రమించేసి.. తన ప్లాట్లలో కలిపేసుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా కాలువపై సిమెంటు పలకలు ఏర్పాటు చేయడం గమనార్హం.

చాటపర్రు(ఏలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ఏలూరు నగర శివారులోని పంట కాలువలు ఆక్రమణలకు గురవుతున్నాయి. కొందరు ఆక్రమార్కులు కాలువలను పూడ్చేసి భవనాలు నిర్మిస్తున్నారు. ఫలితంగా ఆయకట్టు భూముల సాగునీరందక రైతులు అవస్థలు పడుతున్నారు. ఏలూరు మండలం చాటపర్రు, మాదేపల్లి, కొమడవోలు రోడ్డు, పాండురంగ టాకీసు సమీప పంట కాలువల కింద సుమారు 8 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. కొందరు వీటిని యథేచ్ఛగా ఆక్రమించి గృహాలు, వాణిజ్య సముదాయాలు కట్టేస్తున్నారు. విషయాన్ని పలువురు రైతులు అధికారులకు ఫిర్యాదు చేసినా, కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

కనుమరుగవుతున్నా.. పట్టించుకోరా?

పాండురంగ టాకీసు సమీప పంట కాలువలను ఆక్రమించి గృహాలు నిర్మించారు.. అందులోకి మల, మూత్ర విసర్జన గొట్టాలు వదిలేస్తున్నారు. మాదేపల్లి, కొమడవోలు, చాటపర్రు రోడ్డు ప్రాంతాల్లోనూ ఇదే తంతే సాగుతోంది. ఫలితంగా కాలువలు కాలుష్య కాసారంగా మారుతున్నాయి. 'పంట కాలువల ఆక్రమణల విషయాన్ని దెందులూరు, నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మరోమారు వారితో మాట్లాడతాం. కాలువలపై ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం' అని జలవనరుల శాఖ ఏఈ ధర్మారావు తెలిపారు.

మహిళల్లో చైతన్యం తీసుకొస్తాం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో.. కైకరం విజ్ఞాన భారతి పాఠశాలలో సప్త శక్తి సంగమం కార్యక్రమం శనివారం నిర్వహించారు. భాజపా నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలు రాణించేలా చైతన్యం తీసుకురావడమే సప్త శక్తి సంగమం లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం పలువురు మహిళలను సత్కరించారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఆడపా శోభారాణి, చేబ్రోలు సర్పంచి రాంబే లక్ష్మీసునీత, వెంకట రమణమ్మ, శ్యామల పాల్గొన్నారు.

ఏలూరు సినిమా

అంబిక డీలక్స్	కాంతార-2
అంబిక మినీ	ప్రిడేటర్ బ్యాడ్‌ల్యాండ్స్
సాయిబాలాజీ	శివ
బాలాజీ	గత వైభవం
సత్యనారాయణ ప్లెక్స్ 1	కాంత
సత్యనారాయణ ప్లెక్స్ 2	గోపి గాళ్ల గోవా ట్రిప్
సత్యనారాయణ ప్లెక్స్ 3	మాస్ జాతర
విజయలక్ష్మి మీరాక్స్ 1	జిగ్రీస్
విజయలక్ష్మి మీరాక్స్ 2	సంతాన ప్రాప్తిరస్తు
విజయలక్ష్మి మీరాక్స్ 3	లవ్ ఓటీపీ
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	కాంత
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రిడేటర్ బ్యాడ్‌ల్యాండ్స్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	సంతాన ప్రాప్తిరస్తు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కాంత

రేపట్నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో సోమవారం నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. 17, 18 తేదీల్లో తోకలపల్లి, 19, 20 పెద నిండ్రకొలను, 21, 22 నిడమర్రు, 24, 25 ఆదికొలను, 26న బావాయిపాలెం సచివాలయాల్లో శిబిరాలుంటాయని శనివారం చెప్పారు.

ఇష్టపడి చదివితే సత్ఫలితాలు

కాగుపాడు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు ఇష్టపడి చదివితేనే సత్ఫలితాలు సాధించగలరని ఎంఈవో రాజమనోజ్ సూచించారు. కాగుపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. పదో తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలు ఎంచుకుని, వాటి సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయురాలు వెలిదెర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రానికి పెట్టుబడుల వరద: ఎమ్మెల్యే

అర్జీదారులతో మాట్లాడుతున్న చింతమనేని

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని విడిది కార్యాలయంలో శనివారం ఆయన్ను పలువురు కలిశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు. చింతమనేని మాట్లాడుతూ.. సమ్మిట్ ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా లక్షల మందికి ఉపాధి లభించనుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనా దక్షతపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి తరలివస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కృషి

గణపవరం: భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో లోవోల్టేజీ సమస్య ఉత్పన్నమవకుండా.. నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గోపాలపురం, తిమ్మయ్యపాలెం, తల్లాపురం, నారాయణపురం, సీతారామపురం, కొత్తగూడెం, ఉప్పాకాడు, కాకర్లమూడి, పొద్దాడ, కాగుపాడులో నూతనంగా ఏర్పాటు చేసిన 63 కేవీ-5, 100 కేవీ-5 విద్యుత్తు పరివర్తకాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈఈ అంబేడ్కర్ మాట్లాడుతూ.. మండలంలో సుమారు రూ.2 కోట్లతో 30 విద్యుత్తు పరివర్తకాలు ఏర్పాటు చేశామని తెలిపారు. డీఈలు భీమేశ్వరరావు, ఏఈలు శ్రీరామ్, వేణు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

గణపవరం: గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గణపవరంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న ప్రజారోగ్య కేంద్రానికి శనివారం భూమి పూజ చేసి మాట్లాడారు.

గణపవరం: 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'లో భాగంగా స్థానిక ప్రధాన కూడలిలో ఎమ్మెల్యే ధర్మరాజు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ, మానవహారం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో బీబీ శ్రీలక్ష్మి, తహసీల్దార్ అప్పారావు, నాయకులు శ్రీను, సురేంద్రకుమార్‌రాజు, సత్యప్రసాద్‌రాజు, సత్యనారాయణ, లేటయ్య పాల్గొన్నారు.

ప్రమాదమన్నా.. నిర్లక్ష్యమేనా!

ఏలూరు మండలంలో వట్లూరు వద్ద రైల్వే గేటు వద్ద నిర్మాణ పనులు చేస్తున్నారు. నాలుగు రోజులుగా గేటు మూసేయడంతో.. స్థానికులు దాని కింద నుంచి ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. కొందరైతే వైక్‌లు ఎత్తుకుని పట్టాలు దాటుతున్నారు. ప్రమాదమని తెలిసినా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు పెదవి విరుస్తున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

వ్యర్థాల మేట.. రైతులకేదీ ఊరట

భీమడోలు మండలం పూళ్ల పంచాయతీ పరిధిలో వడ్డ కాలువ పేరుకుపోయింది. వ్యర్థాలతో గుర్రపుడెక్క మొక్కలు పెరిగిపోయాయి. నైతులు ఆవేదన చెందుతున్నారు. కొందరు జలవనరుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా, ఎలాంటి చర్యలు తీసుకోలేదని సమీప రైతులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాలువను శుభ్రం చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, భీమడోలు

అంచున గొయ్యి.. జాగ్రత్తోయ్!

నిడమర్రు మండలం పెదనిండ్రకొలను సినిమా హాలు సమీప ప్రధాన రహదారి అంచున రెండు గొయ్యిలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. రాత్రివేళ రోడ్డు పక్కన నడిచి వెళ్లే వారు.. బైక్‌పై గొయ్యిలు గుర్తించకుండా పడిపోతున్నారు. వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా వాహనం నడిపినా, ప్రమాదం బారిన పడాల్సిందేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు

వేళకు రారు.. తాళం తీయరు!

గణపవరం మండలం అప్పన్నపేట సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. ఉదయం 9 గంటలకల్లా ఉద్యోగులు విధులకు హాజరు కావాల్సి ఉన్నా.. సమయానికి ఎవ్వరూ రావడం లేదు. దీంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి కార్యాలయ తాళాలు కూడా తీయడం లేదని ఆవేదన చెందుతున్నారు. విషయం తన దృష్టికి వచ్చిందని, సిబ్బంది సమయపాలన పాటించేలా చూస్తానని ఎంపీడీవో బీబీ శ్రీలక్ష్మి తెలిపారు. - న్యూస్‌టుడే, గణపవరం

కర్ర పట్టాల్సిందే.. కుక్కల్ని తరమాల్సిందే

నిడమర్రు మండలంలో కుక్కల బెడద రోజురోజుకూ ఎక్కువవుతోంది. ప్రతి వీధిలోనూ గుంపులుగా తిరుగుతూ.. పిల్లలు, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. గ్రామీణులు చేతిలో కర్రలు పట్టుకొని, వాటిని తరమాల్సి వస్తోంది. ఇటీవల నిడమర్రులో ద్విచక్ర వాహనదారుడిపై దాడి చేయడంతో.. ఆతడు ఆసుపత్రి పాలయ్యారు. మండలంలో కుక్కలను నియంత్రించాలని ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

రైతులకు మెరుగైన సేవలు

ఆక్వా ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రతినిధులు

భీమడోలు, న్యూస్‌టుడే: గుండుగొలనులో టీఏకే నెక్సజెన్ ఫీడ్, వాల్మిన్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో ఏపీడ్ పరిపాలనా కేంద్రం, ఆక్వా ల్యాబ్‌ను ఎండీ ఆడుసుమిల్లి వెంకటసుబ్రహ్మణ్యం శనివారం ప్రారంభించారు. ఆక్వా రైతులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఎం.వి.డి.మల్లేశ్వరరావు, ఏలూరు ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, రైతులు పాల్గొన్నారు.

చట్టబద్ధంగా దత్తత తీసుకుందాం

భీమడోలు, న్యూస్‌టుడే: పిల్లల్లేని దంపతులు చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవాలని సీడీపీవో సునీల్ రాజశేఖర్ అన్నారు. ఐసీడీఎస్ జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ఆధ్వర్యంలో.. పూళ్ల, కైకరం సెక్టార్లలో పిల్లల దత్తతపై శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వయకర్త వై.వి.రాజు మాట్లాడుతూ.. కిశోర బాలికల భద్రత, విద్య, స్వయం ఉపాధిపై అంగన్‌వాడీలు దృష్టి సారించాలన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

భీమడోలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ యోచనను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు డిమాండ్ చేశారు. వైకాపా ఆధ్వర్యాన చేపడుతున్న కోటి సంతకాల సేకరణను శనివారం రాత్రి ఆగడాలలంకలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: లింగారావుగూడేనికి చెందిన తునిమెల్లి మణికంఠ మండలంలోని పద్నాలుగేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి లోబరుచుకున్నాడు. విషయం బయటకు పొక్కడంతో బాలిక ఇటీవల మందు బిళ్లలు మింగి అస్వస్థతకు గురైంది. ఆమెను కుటుంబ సభ్యులు సర్వజన ఆసుపత్రిలో చేర్పించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు మణికంఠపై శనివారం పోక్సో కేసు నమోదు చేశారు.

జూదరుల అరెస్టు.. ఏలూరు నేరవార్తలు: తంగెళ్లమూడిలోని ఓ ప్రాంతంలో జూదమాడుతున్న వారిపై రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ తన సిబ్బందితో కలిసి శనివారం దాడి చేశారు. 11 మందిని అరెస్టు చేసి. . వారి వద్ద నుంచి రూ.1.19 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

ఉమ్మడి ఎల్‌పీఎంలకు మోక్షం!

★ రాచూరుకు రెండు సర్వే బృందాలు ★ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వేతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సమస్యలు ఎక్కువయ్యాయి. ఉంగుటూరు మండలం రాచూరులో చేపట్టిన రీ సర్వే ప్రక్రియ వివాదాస్పదంగా మారింది. గ్రామంలో గత సర్కారు రీ సర్వే చేపట్టింది. ఈ ప్రక్రియను త్వరితం పూర్తి చేయాలని అప్పట్లో ఉన్నతాధికారులు ఒత్తిడి చేశారు. ఫలితంగా స్థానిక అధికారులు రాళ్లు పాతకుండా రీ సర్వే పూర్తి చేశారు.

సంయుక్తంగా కేటాయించి.. రీ సర్వే పూర్తయ్యాక.. రైతులకు ఉమ్మడి ఎల్‌పీఎం నంబర్లు కేటాయించారు. దీంతో వెబ్‌ల్యాండ్‌లో రైతుల భూ విస్తీర్ణం వేర్వేరుగా కనిపించకుండా పోయింది. సుమారు 300 ఉమ్మడి ఎల్‌పీఎం నంబర్లు ఇవ్వడంతో వెబ్‌ల్యాండ్ నుంచి 1బీ, అడంగల్ పొందడం సమస్యగా మారింది. భూములపై తీసుకున్న రుణాలు నవీకరించలేక వడ్డీలు కట్టేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పాతకుండా వదిలేసిన రాళ్లు

ముందుకొచ్చిన సర్కారు.. సమస్య తీవ్రం కావడంతో.. దీన్ని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇందులో భాగంగా ఉమ్మడి ఎల్‌పీఎంను వ్యక్తిగత ఎల్‌పీఎంగా విభజించేందుకు రెండు సర్వే బృందాలను నియమించింది. ఈ బృందాలు గ్రామంలో పర్యటించి రైతులకు వ్యక్తిగతం ఎల్‌పీఎంలు కేటాయించనున్నారు. రైతులు అందుబాటులో ఉండి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి తహసీల్దారు వై.పూర్ణచంద్రప్రసాద్ తెలిపారు.

భోజన నాణ్యతలో రాజీ పడొద్దు: కలెక్టర్

విద్యార్థులతో మాట్లాడుతున్న వెట్రిసెల్వి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన నాణ్యత విషయంలో ఏజెన్సీలు, ఉపాధ్యాయులు రాజీ పడొద్దని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక అశోక్‌నగర్ కేపీడీటీ ఉన్నత పాఠశాలను శనివారం ఆమె తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యత, పిల్లల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించాకే, విద్యార్థులకు వడ్డించాలన్నారు. రుచి, శుచి తప్పనిసరిగా ఉండేలా బాధ్యత తీసుకోవాలన్నారు. కొందరు విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తీసుకురావడాన్ని గమనించిన కలెక్టర్.. వారిని పిలిచి కారణాలు తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎనిమిదో తరగతి విద్యార్థినులను కొన్ని ప్రశ్నలు వేశారు. ఆంగ్ల పాఠ్యాంశాలు చదవమని కోరగా.. కొందరు చదవలేకపోవడంపై ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వెంట డీఈవో వెంకట లక్ష్మమ్మ, ఎంఈవో వి.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం కార్యదర్శి రవి

బాబూరావు సేవలు చిరస్మరణీయం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాలకు చింతకాయల బాబూరావు చిరస్మరణీయ సేవలందించారని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు ఎ.రవి, ఎం.కృష్ణచైతన్య కొనియాడారు. స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన బాబూరావు సంస్మరణ సభలో వారు మాట్లాడారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు వెంకటేశ్వరరావు, నాగరాజు, రాజశేఖర్, వెంకటేశ్వరరావు, ప్రసాద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు ఎంపిక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఆదివారపు పేటలోని ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఇటీవల పెదవేగిలో నిర్వహించిన ఎంపికల్లో కె.ధనుశ్, జి.నవీన్ రెడ్డి, ఎన్.దావన్ తేజ, యశస్విని, పల్లవి, హాసిని, టి.వనిత విశేషంగా రాణించారు. ఈ నెల 21 నుంచి 23 వరకు పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు కాంతి జయకుమార్, వ్యాయామోపాధ్యాయులు శ్రీనివాస్ కుమార్, జోజిబాబు తదితరులు అభినందించారు.

భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

బాదంపూడి(ఉంగుటూరు), న్యూస్‌టుడే: బాదంపూడిలో పునర్నిర్మించిన భక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన చేశారు. ఎమ్మెల్యే ధర్మరాజు, తెదేపా నేత వలవల బాబ్జి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

అయ్యప్పస్వామి సన్నిధిలో.. ఏలూరు ఆధ్యాత్మికం: స్థానిక 12 డివిజన్‌లోని అయ్యప్పస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే చంటి సందర్శించారు. స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అయ్యప్ప మాలదారులకు భిక్ష వడ్డించారు.

ఘనంగా లక్ష తులసి దళార్చన.. నిడమర్రు: పెదనిండ్రకొలను వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం లక్ష తులసి దళార్చన నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఎమ్మెల్యే ధర్మరాజు స్వామివారిని దర్శించుకున్నారు. దేవరగోపవరంలో రామాలయానికి రెడ్డమ్మ సౌజన్యంతో చేయించిన రథాన్ని ధర్మరాజు ప్రారంభించారు.

విశాఖ సదస్సు బంపర్ హిట్: ఎంపీ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సు బంపర్ హిట్ అయ్యిందని ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ తెలిపారు. మొత్తం రూ.13 లక్షల కోట్లు విలువైన ఒప్పందాలు కుదరడం శుభపరిణామమని చెప్పారు. పరిశ్రమల స్థాపన, పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ చిరునామాగా నిలుస్తోందని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

మంగం శ్రీలక్ష్మి D/o మంగం రాజారావు, డి.నెం. 28-4-88, శాంతినగర్ 7వ రోడ్, శ్రీ భారతీ స్కూల్ ఎదురు, ఏలూరు అను నాకు గల పాస్‌పోర్ట్ నెం. Y518433 ను మా ఇంటి వద్ద నుండి జిరాక్స్ నిమిత్తం తీసుకుని వెళ్లుచుండగా పోయినది. కావునా దొరికిన వారు పై అడ్రస్‌లో గాని ఈ సెల్ నెంబరుకు గాని తెలియపరచగలరని మనవి చేస్తూ...

సెల్: 87903 28553

శ్రద్ధాంజలి

మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మా జీవితాలకు బంగారు బాటలు పరిచిన మా ఇంటిదైవం

శ్రీ ముళ్ళపూడి లీలావతి గారు

మమ్ములను వీడి స్వర్గస్తులైనారు. వారి పవిత్రాత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ...

కీ॥శే॥ ముళ్ళపూడి లీలావతి గారు
W/o. (లేటు) ముళ్ళపూడి ముత్తయ్యగారు
జననం: 05-10-1938 మరణం: 4-11-2025

కుమారులు: ముళ్ళపూడి రామప్రసాద్, ముళ్ళపూడి సీతారామయ్య
కోడళ్ళు: సాయిరత్నకుమారి, సత్యవాణి
కుమార్తె: కట్టా పుష్పావతి
అల్లుడు: కట్టా రవీంద్రబాబు
మనుమలు: K.సుశీల్ దీపక్ - ప్రియాంక
M.సాయిభరత్, M.రఘురామ్, M.చైతన్య ప్రసాద్
మనుమరాండ్రు: Y.ప్రవీణ్‌తేజ - శ్రీదివ్య
Ch.సాయి ప్రేమ్‌దీప్ - జ్ఞాన రిషిత
మునిమనుమలు: Y.మోహిత్ సుహాస్ ధోని, K.త్రిస్థ

పెద్దకార్యం: 16-11-2025 ఆదివారం తణుకు-పాతవూరు ముళ్ళపూడి వారి వీధిలో ఉన్న మా స్వగృహమునందు జరుగును.

స్వచ్ఛాంధ్రకు స్వచ్ఛందంగా కదులుదాం!

ఎమ్మెల్యేలు బడేటి, ప్రభాకర్ పిలుపు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రకు స్వచ్ఛందంగా కదలాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక 23వ డివిజన్ ఫిరంగుల దిబ్బ ప్రాంతంలో శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్‌తో కలిసి స్థానికులతో ఎమ్మెల్యే స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పారిశుద్ధ్య పనుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున చంటి తన సొంత నిధులు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం కాలనీలో మొక్కలు నాటి నీరు పోశారు.

పెదవేగి: మొక్క నాటుతున్న సత్యనారాయణ తదితరులు

దెందులూరు: గోపన్నపాలెంలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర'లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త కుప్పలు తొలగింపజేశారు. స్థానికులకు స్వచ్ఛత, శుభ్రతపై అవగాహన కల్పించారు.

భీమడోలు: పోలసానిపల్లిలో డీపీవో అనురాధ పర్యటించారు. సంపద కేంద్రాన్ని సందర్శించారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాఫీ తాగి, నూతన వస్త్రాలు అందజేసి సత్కరించారు. స్థానిక ఎంపీపీ-1 పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.

ఏలూరు నేరవార్తలు: స్థానిక ఏఆర్ క్వార్టర్స్ ప్రాంగణ పరిసరాలను ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఆర్ఐ సతీశ్, సిబ్బంది శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించి మొక్కలు నాటారు.

ఏలూరు నగరం: స్థానిక అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానాన్ని డీఎస్‌డీవో ఎస్.ఎ.అజీజ్, పలువురు క్రీడా శిక్షకులు, క్రీడాకారులు, వాకర్లు శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు.

పెదవేగి: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ తాతా సత్యనారాయణ, ఎంపీడీవో రవికుమార్ మొక్కలు నాటారు.

భీమడోలు: పిల్లలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీపీవో అనురాధ; ఏలూరు: సిబ్బందికి నగదు, జ్ఞాపికలు ఇస్తున్న చంటి, నూర్జహాన్

18వ వార్షికోత్సవ ఆహ్వానము
కమ్మవారి సేవా సమితి, ఏలూరు
కార్తీక వన సమారాధన - 2025
తేదీ: 16-11-2025, ఆదివారము
వేదిక: విజయ గార్డెన్స్ వద్ద జానంపేట
(లేటు) జాస్తి బాలగంగాధర రావు గారి తోట యందు
మన ఐక్యతకు దోహదపడే ఈ కార్యక్రమమునకు
మీరు, మీ కుటుంబసభ్యులు హాజరు కావలసినదిగా కోరుచూ..
పరస్పర పరిచయాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమము
ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ...
కార్యక్రమములు: ఉ॥ 7 గం॥ నుండి కార్తీక దామోధర పూజ
ఉ॥ 11 గం॥ల నుండి ఆహ్వానితుల ముఖ్యసందేశములు
పేద మరియు మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనముల పంపిణీ
మధ్యాహ్నం 1 గం॥ నుండి వన భోజనములు
మధ్యాహ్నం 2 గం॥ నుండి సాంస్కృతిక & క్రీడా కార్యక్రమములు జరుగును.
ఆహ్వానించువారు:
అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు
కమ్మవారి సేవా సమితి, ఏలూరు
సెల్: 94401 84345, 98481 56756

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

మద్ది ఆంజనేయుడి సేవలో తుమ్మల

మంత్రి నాగేశ్వరరావు దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న అధికారి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఉదయం మద్ది ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆయన స్వామి దర్శనానికి విచ్చేశారు. ఆలయ ఈవో ఆర్‌.వి.చందన, అర్చకులు, వేద పండితులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రాలు, జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలను ఈవో అందజేశారు. వేద పండితులు ఆశీర్వదించారు.

ఉప కారాగారంలో తనిఖీ

చింతలపూడి, న్యూస్‌టుడే: ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని చింతలపూడి న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్‌. మధుబాబు అన్నారు. స్థానిక ఉప కారాగారాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిందితులకు అందిస్తున్న ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాల్ని ఆరా తీశారు. వంటశాల, సరకుల నిల్వ గదులను తనిఖీ చేశారు. ఆయనతో పాటు జైలు సూపరింటెండెంట్ కృపానందం ఉన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న న్యాయమూర్తి మధుబాబు

భక్తితో గిరి ప్రదక్షిణ

పారిజాతగిరిపై శ్రీవారు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవారి క్షేత్రంలో శనివారం వేలాది మంది పర్వత పరిక్రమణ చేశారు. వేకువ జాము నుంచి సాయంత్రం వరకు 4 వేల మందికిపైగా భక్తులు ప్రదర్శన చేసి అనంతరం శ్రీవారిని దర్శించారు. వేంకటేశ్వరస్వామి అలంకారభూషితుడై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకుడు రవికుమారాచార్యులు, అర్చకులు రుషికేష్, కుమారాచార్యులు, రాఘవాచార్యులు పూజలు నిర్వహించారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. శనివారం ఒక్క రోజే పూజ టికెట్లు, విరాళాల ద్వారా రూ.2.50 లక్షల ఆదాయం సమకూరిందని ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ అల్లూరి రామకృష్ణ, పలువురు ధర్మకర్తలు, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి విశేష పూజలు

పోలవరం, న్యూస్‌టుడే: కొత్తనూతనగూడెం దత్త వేంకటేశ్వరస్వామి ఆలయంలో పంచామృతాలతో, 108 కలశాలతో అభిషేకాలు చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవిలతో స్వామివారి కల్యాణంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పట్టిసీమ, పాతపోలవరం, బోడిగూడెం శ్రీపారిజాతగిరిపై ఆలయాలను భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

పట్టిసీమ ఆలయానికి.. గోదావరి మధ్యలోని భద్రకాళీసమేత వీరేశ్వరస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. గుంజవరం సమీపంలోని ఉమాభోగలింగేశ్వరస్వామి ఆలయంలో తాళ్లపూడి గ్రామానికి చెందిన టి.రామకృష్ణశాస్త్రి ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన, రుద్రహోమం నిర్వహించారు.

భోగలింగేశ్వరుడికి ప్రత్యేక అలంకరణ

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం శివారులోని ఉమాసమేత భోగలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాల అనంతరం ద్రాక్షపండ్లతో శనివారం అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

బరిలో దిగితే పతకమే..

బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ రాష్ట్ర పోటీలకు గురుకులం విద్యార్థినులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం బాలికల గురుకులం విద్యార్థినులు బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు. తాజాగా 12 మంది విద్యార్థినులు ఈ క్రీడల్లో రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. పెదవేగిలో జరిగిన అండర్ 14, 17 విభాగాల్లో రాణించారు. పెదవేగిలోనే ఈ నెల 28 నుంచి జరగనున్న రాష్ట్ర పోటీల కోసం వీరంతా సిద్ధమవుతున్నారు. ఏక కాలంలో బేస్‌బాల్‌తోపాటు సాఫ్ట్‌బాల్‌కు ఎంపికవడం వీరి ప్రతిభకు నిదర్శనం

2024లో జాతీయస్థాయికి..

పదో తరగతి చదువుతున్నా. బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్‌లో రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాను. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన జాతీయ పోటీలకు ఎంపికై ఆడాను. ఈ క్రీడల్లో పిచ్చర్ (బౌలర్)గా నాది కీలక స్థానం. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవుతా. - **ప్రత్తిపాటి రేష్మ**

మొదటి ప్రయత్నంలోనే..

నేను గురుకులంలో 9వ తరగతి చదువుతున్నా. ఈ ఏడాది నుంచే బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ సాధన చేస్తున్నా. మొదటి ఏడాదే నేను రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యా. ఆనందంగా ఉంది. క్రీడల్లో బాగా రాణించి మంచి ఉద్యోగం సాధిస్తా. - **తానిగడప వైష్ణవి**

మా పీడీ స్ఫూర్తిగా..

పదో తరగతి చదువుతున్నా. రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యా. మా పీడీ విజయలక్ష్మి నాకు స్ఫూర్తి. ఈ పోటీల కోసం రోజూ సాధన చేస్తున్నా. రాష్ట్ర స్థాయిలో బాగా ఆడి గురుకులానికి పేరు తెస్తా. - **ఉప్పులూరి లిఖిత శ్రీ**

జాతీయ క్రీడాకారిణిగా..

పదో తరగతి చదువుతున్నా. ఈ ఏడాది సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యా. గత ఏడాది కూడా ఈ రెండు క్రీడల్లో ఎంపికై కర్నూలులో జరిగిన రాష్ట్ర పోటీల్లో పాల్గొన్నా. సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్‌లో జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం. - **లాగు ఐశ్వర్య**

అథ్లెటిక్స్‌లోనూ..

ఈ ఏడాది బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యా. వాటితోపాటు అథ్లెటిక్స్‌లోనూ రాణిస్తున్నా. 800 మీటర్ల పరుగు పందెంలో జిల్లా ప్రథమంలో నిలిచా. మంచి క్రీడాకారిణి అవుతా. గత ఏడాది గుంటూరులో జరిగిన సాఫ్ట్‌బాల్ రాష్ట్ర పోటీల్లోనూ ఆడాను. - **బొల్లిపాము ప్రీతిక**

10 AM to 1 PM మేమున్నాం మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? గ్రామంలో తాగునీటి పైపులైను పగిలి రోజుల తరబడి నీరు వృథాగా పోతోంది. దిగువ ప్రాంతాలకు తాగునీటి సరఫరాకు ఇబ్బంది కలుగుతోంది. - మద్దుకూరి నరేంద్ర, కన్నాయిగూడెం
✔ మరమ్మతులు చేయిస్తాం. - రుక్సానా బేగం, పంచాయతీ కార్యదర్శి పొంగుటూరు

స్పందించి.. దారి చూపించి

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: గోదావరి వరదల్లో మట్టి దారులు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 'ఈ దారుల్లో నడవలేం.. నరకం చూడలేం' శీర్షికన గత నెల 16న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నార్లవరం నుంచి కొర్రాజులగూడెం వరకూ రహదారి మరమ్మతులు చేస్తున్నారు.

శబరిమలకు సైకిల్ యాత్ర

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలం గవరవరం నుంచి శబరిమలకు నలుగురు అయ్యప్ప భక్తులు గురుస్వామి ఆకుల రాము, సుగ్గనబోయిన సత్తిపండు, ముద్దరబోయిన నాగప్రసాద్, చెల్లూరి పోశారావు శనివారం సైకిల్ యాత్ర చేపట్టారు. సుమారు 1400 కి.మీ.ల దూరాన్ని 13 రోజుల్లో ప్రయాణించి సన్నిధానం చేరుతామని గురుస్వామి రాము చెప్పారు. మూడేళ్లుగా సైకిల్‌యాత్ర నిర్వహిస్తున్నామని.. ఇది నాలుగో సారని తెలిపారు. గవరవరంలో ఇరుముడుల పూజల అనంతరం కొయ్యలగూడెం వినాయకుడి గుడి కూడలి నుంచి బయలుదేరిన భక్తులకు స్థానికులు వీడ్కోలు పలికారు.

ఘనంగా పల్లకీ సేవ

చింతలపూడి, న్యూస్‌టుడే: పోనుకుమాడులో అయ్యప్పస్వామి పల్లకీ సేవ శనివారం ఘనంగా నిర్వహించారు. స్వాములు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని చేతబూని ఇంటింటికీ తిరిగారు. మహిళలు మంగళ హారతులతో స్వామికి స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న స్వాములు భజన కీర్తనలతో గ్రామాన్ని హోరెత్తించారు. శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యుడు కొప్పెర్ల నాగరాజు పాల్గొన్నారు.

సంక్రాంతి నాటికి రహదారుల పనులు పూర్తి

చింతలపూడి, న్యూస్‌టుడే: వచ్చే సంక్రాంతికల్లా నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం పూర్తి కావాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. ఏలూరులోని ఆర్ అండ్ బీ సర్కిల్ కార్యాలయంలో ఆ శాఖ అధికారులు, గుత్తేదారులతో ఎమ్మెల్యే శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులున్నా పనుల్లో జాప్యం కొనసాగుతుందన్నారు. గుత్తేదారులు పనుల్లో వేగం పెంచాలన్నారు. ఏలూరు-జంగారెడ్డిగూడెం రహదారి ఆరు కి.మీ. మేర రూ.10.90 కోట్లతో సోమవారం నుంచి పనులు ప్రారంభిస్తామన్నారు. ఆడమిల్లి వంతెన పనులు రూ.20 లక్షలతో, రూ.ఆరు కోట్లతో చింతలపూడి నుంచి రావికంపాడు రహదారి పనులు వారం రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. చింతలపూడి-మేడిశెట్టివారిపాలెం రహదారి రూ.4.14 కోట్లు, చింతలపూడి-శామవరపుకోట రహదారి రూ.1.80 కోట్లతో పనులకు టెండర్లు పూర్తి చేసి త్వరలో ప్రారంభించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఆర్ అండ్ బీ ఎస్ఈ విజయ రత్నం, ఈఈ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

బిర్సా ముండా త్యాగాలు చిరస్మరణీయం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఆదివాసీ స్వాతంత్ర్య సమర యోధుడు బిర్సా ముండా త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద బిర్సా ముండా జయంతిని శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. బిర్సా ముండా, కుమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో విజేతలైన ఆశ్రమ, గురుకుల పాఠశాలల విద్యార్థులను ప్రశంసించి బహుమతులు ప్రదానం చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకించారు. శాప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి, గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ కన్నపరాజు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు జగన్నాథం, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో ఎమ్మెల్యే బాలరాజు

ఉపన్యాస పోటీల్లో సత్తా

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా స్థానిక ఎస్‌వీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల విద్యార్థుల్లో వస్తున్న మార్పులు అనే అంశంపై జరిగిన ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు చక్కని, అర్థవంతమైన ఉపన్యాసాలు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై తమకున్న అవగాహనను వివరించారు. ఈ పోటీల్లో కొడాలి నవ్యశ్రీ, బొల్లి ప్రతీక, కొంద్రు శ్రీవల్లి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వలవల శ్రీనివాసరావు, అధ్యాపకులు కె.లక్ష్మి, ఎం.స్వరూపరాణి, సీహెచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు

ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విశాఖలోని ఓ హోటల్లో విదేశీ ప్రతినిధులతో శుక్రవారం రాత్రి జరిగిన సమావేశంలో చంద్రబాబు బిజీగా ఉన్నప్పటికీ ఆయన్ను కలవడానికి మద్దిపాటి వెంకటరాజుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలవడంతో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందజేశారని ఎమ్మెల్యే తెలిపారు.

వెంకటరాజుతో ముఖ్యమంత్రి చంద్రబాబు

చిన తిరుపతి కిటకిట

క్యూ కాంప్లెక్స్‌లో భక్తులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కార్తిక మాసం నాలుగో శనివారం కావడంతో ద్వారకా తిరుమల శ్రీవారి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా వచ్చి స్వామిని దర్శించుకున్నారు. శ్రీవారి దర్శన క్యూలు, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం క్యూలు, కేశ ఖండన శాల భక్తులతో కిటకిటలాడాయి. క్యూకాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి సుమారు 3 గంటల సమయం పట్టింది. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూల ద్వారా దర్శనానికి అనుమతించారు. దేవస్థానం ఉచిత బస్సులు సైతం భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ క్రమంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దర్శనానంతరం భక్తులు శ్రీవకుళమాత అన్నదాన భవనంలో స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. మహిళా భక్తులు ఆలయానికి తూర్పు వైపున చెట్ల కింద కార్తిక దీపారాధనలు చేశారు.

దారి... దుమ్ముగా మారి

వేలేరుపాడు ప్రధాన రహదారి పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఐదు నెలల క్రితం రహదారి మరమ్మతుల కోసం కంకర పోసి వదిలేశారు. దీంతో వాహనాలు తిరుగుతున్న సమయంలో దుమ్ము లేచి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న దుకాణాలు ఆనవాళ్లు లేకుండా పోయాయి. త్వరితగతిన రహదారిపై తారు వేయించాలని కోరుకుంటున్నారు. రెండు వారాల్లో పనులు ప్రారంభిస్తామని జంగారెడ్డిగూడెం ర.భ. శాఖ డీఈ హరికృష్ణ తెలిపారు. - **న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ**

సర్వ జనులు సుఖంగా ఉండాలి

కామవరపుకోట, న్యూస్‌టుడే: అందరికీ మంచి జరగాలనే సంకల్పంతో కార్తికమాసం, ఏకాదశి శనివారం గ్రామ సంకీర్తన చేపట్టామని విశ్వహిందూపరిషత్ సభ్యుడు చెలికాని మాధవరావు తెలిపారు. ఆశన్నగూడెం రామాలయంలో పూజలు అనంతరం దైవ నామ సంకీర్తనతో భక్తులు ఊరేగింపు నిర్వహించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.

నగర సంకీర్తనలో పాల్గొనే భాగవతులు

శ్రీవారిని దర్శించుకున్న నాగ సాధువులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారిని మధ్య ప్రదేశ్‌కు చెందిన నలుగురు నాగ సాధువులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి ముందుగా ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వారికి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లకు రక్షణ కవచాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘంతో పాటు పరిసరాల్లోని బుట్టాయగూడెం, కామవరపుకోట, కొయ్యలగూడెం తదితర మండలాల్లోని 43 మంది సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లకు ప్రభుత్వం కిట్లు అందజేసిందని కమిషనర్ కేవీ రమణ తెలిపారు. పురపాలక కార్యాలయంలో కొందరు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లకు బూట్లు, కోటు, హెల్మెట్, కళ్లజోడు, మాస్క్ తదితర రక్షణ కవచాలను స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం సందర్భంగా శనివారం అందజేశారు. ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి పాల్గొన్నారు.

కాలానుగుణ తెగుళ్లపై అవగాహన అవసరం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కూరగాయల సాగులో కాలానుగుణంగా ఆశించే తెగుళ్లు, నివారణపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి షాజా నాయక్ రైతులకు సూచించారు. అచ్యుతాపురంలో పాదులకు శాశ్వత పందిళ్ల ఏర్పాటుకు అందిన దరఖాస్తుల వివరాలను శనివారం ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కాకర పాదులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆయన వెంట మండల ఉద్యానశాఖ అధికారి ధీరజ్ లక్ష్మణ్ ఉన్నారు.

విద్యార్థికి పరామర్శ

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి బాలుర గురుకుల పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థిపై తోటి విద్యార్థులు దాడి చేసినట్లు తెలియడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని ఎమ్మెల్యే రోషన్‌కుమార్, డీసీవో ఉమాకుమారి శనివారం వేర్వేరుగా పరామర్శించారు. విద్యార్థి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరస్పరం ఫిర్యాదు చేసుకునే క్రమంలో తోటి విద్యార్థులు కక్ష పెంచుకొని విద్యార్థిపై దాడి చేసినట్లు డీసీవో తెలిపారు. సామాజిక మాధ్యమాల ప్రభావం తీవ్ర పరిణామాలకు దారితీస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

జూదరుల అరెస్టు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: అప్పలరాజుగూడెంలో జూద స్థావరంపై పోలీసులు శనివారం రాత్రి దాడి చేశారు. నలుగుర్ని అరెస్టు చేసి, రూ.9,200 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం.జయబాబు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చింతలపూడి, న్యూస్‌టుడే: లింగపాలెం మండలం ధర్మాజీగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధర్మాజీగూడెంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు నిమ్మగడ్డ సుధాకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధర్మాజీగూడెంలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కూటమి నాయకులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొయ్యలగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దారు ఎన్.నాగరాజు శనివారం ప్రారంభించారు. మండల వ్యవసాయాధికారి కేవీఎన్ పోశారావు మాట్లాడుతూ రైతులు కొనుగోలు షెడ్యూల్ వివరాల కోసం 73373 59375 వాట్సాప్ నంబరుకు హాయ్ అని మెసేజ్ చేయొచ్చని చెప్పారు. సొసైటీ అధ్యక్షుడు దుగ్గిన శ్రీనివాస్, సర్పంచి ముప్పిడి విజయ కుమారి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల శుభ్రత నినాదంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని కొయ్యలగూడెంలోని పరింపూడిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం నుంచి మండల పరిషత్తు పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలల చేత చేతులు శుభ్రం చేయించారు. తెదేపా మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి, సర్పంచి ముప్పిడి విజయలక్ష్మి సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **DONEPUDI NAGA SESHAGIRI** , S/o **GOPALA KRISHNA** , Resident of D.No. 2-54, Nuthanagudem , polavarm Village Polavaram Panchayat, Polavarm Mandal, Eluru District. I have changed my Daughter name from **DONEPUDI MANJU SRI VEERA VENKATA SAI VARALAKSHMI** (Old Name) to **DONEPUDI MANJU SRI** (New Name) Hence my daughter is being called **DONIPUDI MANJU SRI** As per Affidavit dated 12.11.2025 for all Purposes DASARI RAMBABU Advocate - Notary , Rajamahendravarm.

పుస్తక ప్రదర్శనలు

జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం, న్యూస్‌టుడే : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయాల్లో నిర్వహించిన పుస్తక ప్రదర్శనల్ని ఎంపీడీవో కృష్ణప్రసాద్, తహసీల్దారు సత్యసాయిబాబా శనివారం ప్రారంభించారు. గ్రంథాలయ ఛైర్మన్ కొప్పాక శ్రీనివాసరావు, గ్రంథాలయాధికారి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ● సీఎస్‌టీఎస్ ప్రభుత్వ కళాశాలలోనూ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. ● లక్కవరం శాఖా గ్రంథాలయంలో పుస్తక పఠనం నిర్వహించారు. ఎంఈవో బి.రాములు పుస్తక ప్రదర్శన ప్రారంభించారు.

టి.నరసాపురం: విద్యార్థులతో తహసీల్దార్ సత్యసాయిబాబా

కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణప్రసాద్, గ్రంథాలయ ఛైర్మన్ కొప్పాక శ్రీనివాసరావు తదితరులు

జీలుగుమిల్లి(బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జీలుగుమిల్లి శాఖ గ్రంథాలయం వద్ద శనివారం నిర్వహించిన పుస్తక ప్రదర్శన అలరించింది. గ్రంథాలయాధికారిణి సోడెం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చౌక బియ్యం పట్టివేత

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నామని విజిలెన్స్ ఎస్సై రంజిత్‌కుమార్ శనివారం తెలిపారు. చింతలపూడి, లింగపాలెం మండలాల్లో ప్రజల నుంచి కొనుగోలు చేసిన చౌక బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడిచేసి రూ.1.40 లక్షల విలువైన బియ్యంతోపాటు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఇద్దరి బైండోవర్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గొలుసు దుకాణాలు, నాటుసారా స్థావరాలపై దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ శనివారం తెలిపారు. లింగపాలెం మండలం వేములపల్లికి చెందిన ఇద్దరు పాత నిందితులను లింగపాలెం తహసీల్దార్ ఎదుట హాజరుపరిచామన్నారు. ఈ నెలలో ఇప్పటి వరకు 11 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చింతలపూడి బ్రాంచ్ (01002), మెయిన్ రోడ్డు, చింతలపూడి, ఏలూరు జిల్లా, ఆం.ప్ర-534460

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సేట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (**SARFAESI చట్టం 2002** క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : శ్రీ దాసిరెడ్డి లక్ష్మణ కుమార్, తండ్రి : డి. రామారావు, డోర్ నెం.4-171, మారుతీ నగర్, చింతలపూడి, ఏలూరు జిల్లా-534460.
డిమాండ్ నోటీసు తేది: 06.12.2022 ప్రస్తుత బకాయి మొత్తం: తేది 05.12.2022 నాటికి రూ.13,09,386/- + భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.

తెలిసిన జంఝాటములతో గల స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా (ప్రస్తుతం ఏలూరు జిల్లా), చింతలపూడి సబ్-రిజిస్ట్రీ, చింతలపూడి గ్రామం & మండలం, హెచ్.పి. పెట్రోల్ బంక్ వెనుక, మారుతీ నగర్, డోర్ నెం.15-121 వద్ద ఆర్ ఎస్ నెం.725 నందు మొత్తం విస్తీర్ణం 1210 చ॥గ॥లు స్థలంలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 46.5 చ॥గ॥లు నందు "శ్రీ విజయ లక్ష్మి అపార్ట్‌మెంట్" రెండవ అంతస్తులోని విస్తీర్ణం 1200 చ॥అ॥లుతో (కామన్ ఏరియాతో కలిపి) ఆర్‌సీసీ రూఫ్డ్ రెసిడెన్షియల్ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.308 శ్రీ దాసిరెడ్డి లక్ష్మణ కుమార్, తండ్రి : డి. రామారావు గారికి చెందినది. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 2080/2018, తేది.26.04.2018 ప్రకారం) అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు, దక్షిణం: చలమల సత్యవతి బోస్ & ఇతరులు యొక్క ప్రహరీ గోడ, పడమర: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: పంచాయితీ రోడ్డు. ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: చింతకాయల రవి కుమార్ గారికి చెందిన ఫ్లాట్ నెం.307, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: చిదరాల రవి కుమార్ గారికి చెందిన ఫ్లాట్ నెం.309.

రిజర్వు ధర : రూ. 10,80,000/- ధరావత్తు : రూ. 1,08,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేది : 17-12-2025 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 17-11-2025 నుండి తేది 16-12-2025 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఆసక్తి గల బిడ్డర్లు ఏదైనా తనిఖీ మరియు అమ్మకం గురించి సందేహాల నివృత్తి కొరకు బ్రాంచ్ అధీకృత అధికారి, శ్రీ వి. వి. చలపతి రావు, మొబైల్ నెం. 94413 82100, ఇ-మెయిల్ ఐడి : sbi.01002@sbi.co.in వారిని సంప్రదించవచ్చును. మరియు బిడ్డర్లు బ్యాంకు వారి ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ M/s. శివ సొల్యూషన్స్, సెల్ నెం. 83415 66298 & 88854 38879 వారిని కూడా సంప్రదించవచ్చును.

గమనిక : ఇ-వేలం తేది ముందుగా ఈ పై బకాయిలు పూర్తిగా చెల్లించబడని ఎడల పైన చెప్పబడిన ఆస్తి ఇ-వేలం అమ్మకం జరుపబడునని తెలియచేయు నోటీసుగా కూడా ఋణగ్రహీత/హామీదారులు ఈ నోటీసు ద్వారా గమనించవలెను.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు దిగువున తెలుపబడినవి :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు M/s PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 15.11.2025, ప్రదేశం: చింతలపూడి సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహిస్తాం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు కట్టుదిట్టమైన భద్రత మధ్య పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల నిర్వహణ సంస్థ సహాయ కమిషనర్ ఆశ అన్నారు. మండలంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలైన ముదినేపల్లి, వడాలి, పెదగొన్నూరు జడ్పీ పాఠశాలలు, సహాయ మాత, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను పరిశీలించారు. వాటిలో మౌలిక సదుపాయాలు, ప్రహరీలు, ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్ల వసతులపై ఆరా తీశారు. శతశాతం ఉత్తీర్ణత సాధించేలా సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎంఈవో-1 డి.రామారావు, హెచ్ఎంలు విజయకుమార్, ప్రభుదాసు పాల్గొన్నారు.

తితిదేకు 12 టన్నుల కూరగాయలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లపల్లి రఘునాథస్వామి ఆలయం నుంచి శనివారం తిరుమల తిరుపతి దేవస్థానానికి 12 టన్నుల కూరగాయలను వితరణగా భక్తులు అందించారు. ఆలయం వద్ద వాహనానికి పూజలు నిర్వహించి పంపించారు. దేవాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నీలిమ, ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 13న లోక్ అదాలత్

మాట్లాడుతున్న న్యాయమూర్తి నాగశైలజ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో ముందస్తుగానే కక్షిదారులు చర్చించే అవకాశం లోక్ అదాలత్ ద్వారా కల్పిస్తామని నూజివీడు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.నాగశైలజ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజీకి వీలున్న అన్ని క్రిమినల్ కేసులు, బ్యాంకు రికవరీ, ఎక్సైజ్, చెక్‌బౌన్స్, యాక్సిడెంట్ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు:	80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు:	93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు:	73060 88555	మండవల్లి:	8106093008
కలిదిండి:	90594 84862	ముదినేపల్లి:	8008574693

స్పందనకు సందేశం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు తాలూకా కూడలిలో అల్పాహార హోటళ్ల సమీపంలో ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి దుర్గంధం వెదజల్లుతోందని స్థానికుడు రమేష్ 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో వై.ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పూడిక తీయించి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిచారు.

రైతు బజారుంటే ఈ భారం తప్పేదిగా..!

నూజివీడు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కూరగాయల పంటలకు నష్టం వాటిల్లింది. దిగుబడి లేకపోవడంతో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కార్తిక మాసంలో ఎక్కువ మంది శాకాహారానికే ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో ధరలు మరింత పైకి ఎగబాకుతున్నాయి. రైతు బజారు లేకపోవడంతో ఈ పరిస్థితి దళారులు సొమ్ము చేసుకుంటున్నారు.

దళారులదే రాజ్యం

నియోజకవర్గంలో నూజివీడు పట్టణంలో మినహా ఎక్కడా రైతు బజారు లేకపోవడంతో దళారులదే రాజ్యం. నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాల్లో 700 ఎకరాల్లో కూరగాయల సాగు జరుగుతోంది. వీటిని విజయవాడ హోల్‌సేల్ మార్కెట్లకు తరలిస్తారు. అక్కడ నుంచి చిల్లర దుకాణాలకు వీటిని చేరవేస్తారు. ఇలా నాలుగైదు చేతులు మారడంతో రైతు దగ్గర కొనుగోలు చేసిన కూరగాయలు..ఐదు రెట్లు పెంచి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారు. మండల కేంద్రాల్లో రైతు బజారు ఏర్పాటు చేస్తే చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది.

నూజివీడు రైతు బజారులో దుకాణాలు

ఆగిరిపల్లిలో ఏర్పాటుకు ప్రతిపాదనలు

ఆగిరిపల్లి మండలంలో పలు గ్రామాల రైతులు కూరగాయలను పండిస్తున్నారు. వాటిని విక్రయించడానికి విజయవాడకు వెళ్తున్నారు. ఆగిరిపల్లిలో ఏర్పాటు చేస్తే ఇటు ప్రజలకు, అటు రైతులకు మేలు జరుగుతుందని వివిధ నాయకులు మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు రైతు బజారు ఏర్పాటు ప్రతిపాదనలను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ కమిషనరుకు పంపామని నూజివీడు ఏఎంసీ కార్యదర్శి య.మహాలక్ష్మి తెలిపారు.

ధరలు (కిలో.రూ.ల్లో) ఇలా..

రకం	బయట మార్కెట్లో	రైతు బజారులో
పెద్ద చిక్కుళ్లు	160	120
బీర	80	54
దొండ	90	65
బెండ	80	52
వంకాయ	100	70
గోరుచిక్కుడు	90	62
టమాట	50	35
పచ్చిమిర్చి	80	40
దోసకాయ	60	35

కృత్రిమ కాళ్లు అమర్చిన వారితో వైద్యుల బృందం

కృత్రిమ అవయవాల అమరికతో ఆత్మవిశ్వాసం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: దివ్యాంగులు కృత్రిమ అవయవాల అమరికతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, సాధారణ జీవనం కొనసాగించడానికి అవకాశం ఉంటుందని గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ తెలిపారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ ప్యారడైజ్ ప్రాంగణంలో అమెరికాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు చావా రేణుశ్రీ, పొట్ల రామ్ మనోజ్, ప్రముఖ సంఘ సేవకుడు ముదునూరు మధుసూదనరావుల ఆర్థిక సహకారంతో సమకూర్చిన కృత్రిమ కాళ్లను తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన 15 మందికి శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది అనాథ బాలలకు ఉచిత వసతితో పాటు విద్య, అంధ విద్యార్థులకు బ్రెయిలీ లిపి, కంప్యూటర్ విద్య, సంగీత శిక్షణ అందించడంతో పాటు దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలను అందజేస్తున్న హీల్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో హీల్ సీఈవో కె.లలిత్ కుమార్, చిన్నమనేని వైద్య కళాశాల పూర్వ ప్రిన్సిపల్ సీహెచ్ మాధవరావు, వైద్యులు పుష్పావతి, చావా శైలజ, చలసాని విద్యాధరరావు, బసవపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీరు కలుషితం కాకుండా చర్యలు

ఈనాడు స్పందన

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలం ఈదర ప్రధాన రహదారిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో తాగునీటి కుళాయి చుట్టూ మురుగు నీరు ఉండటంతో 'తాగునీరు కలుషితం!' శీర్షికన ఈనెల 15న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్ బాబు స్పందించారు. ఆయన ఆదేశాలతో శనివారం పంచాయతీ కార్యదర్శి నిషాకలి తాగునీరు కలుషితం కాకుండా మురుగు తొలగించి పరిసరాలను శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

ముదినేపల్లి, కలిదిండి, నూజివీడు రూరల్, ఆగిరిపల్లి, మండవల్లి, చాట్రాయి, కైకలూరు, న్యూస్‌టుడే: పుస్తక పఠనం ఉత్తమ లక్షణమని, అది అందరూ అలవర్చుకోవాలని తహసీల్దారు లతీఫ్ పాషా, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ అన్నారు. స్థానిక గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన పుస్తక ప్రదర్శనను వారు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఆవరణలో మొక్కలు నాటారు. గ్రంథాలయాధికారి ఎం.శ్రీదేవి, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ★ కలిదిండిలో వ్యాస రచన పోటీలు, కోరుకొల్లులో పుస్తక పఠనం నిర్వహించారు. ఎంఈవో - 2 అనిశెట్టి శ్రీనివాస్, గ్రంథాలయాధికారులు జాజుల రమేశ్‌బాబు, రాచాకుల రాఘవులు పాల్గొన్నారు. ★ నూజివీడులో పుస్తక ప్రదర్శనను ఎస్ఆర్ఆర్.పాఠశాల ప్రధానోపాధ్యాయిని డీవీఎల్.పుష్పలత ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ★ ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం, ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఈజీ ఎస్‌వీ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ★ మండవల్లిలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో విశ్రాంత ఉపాధ్యాయులు బస్వరాజు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ★ చాట్రాయి మండలం చనుబండ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనలో ఎంఈవో-2 వీవీఎస్ బ్రహ్మచారి మాట్లాడారు. గ్రంథాలయాధికారి శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు. ★ కైకలూరు గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల పుస్తకాల ప్రదర్శన నిర్వహించారు. సాహితీమిత్రులు చింతపల్లి వెంకటనారాయణ, గ్రంథాలయ అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: మొక్క నాటుతున్న అధికారులు

నూజివీడు: పుస్తకాలను పరిశీలిస్తున్న అతిథులు

పరిశుభ్రతపై అవగాహన అవసరం

నూజివీడు రూరల్, ముసునూరు, కలిదిండి, న్యూస్‌టుడే: పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సబ్‌కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నూజివీడు పురపాలక సంఘం ఆధ్వర్యంలో బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. వివిధ పోటీల్లో విజేతలకు సబ్‌కలెక్టర్ బహుమతులు అందించారు. పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. మున్సిపల్ కార్మికులకు బహుమతులు ఇచ్చారు. విద్యార్థులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కమిషనర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ★ పరిసరాల పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని డీఎల్‌పీవో సుందరి, ఎంపీడీవో పిల్లి ఏసుబాబు అన్నారు. ముసునూరులో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ★ కలిదిండి మండలం సానారుద్రవరంలోని ప్రాథమిక బడిలో చిన్నారులతో కలిసి ర్యాలీలో తహసీల్దారు రామకృష్ణ పాల్గొన్నారు. చేతుల శుభ్రత విధానాన్ని వివరించారు.

విజేతకు బహుమతి అందిస్తున్న సబ్‌కలెక్టర్ వినూత్న

మట్టి రోడ్డుతో అవస్థలు

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం చిల్లబోయినపల్లి నుంచి బాపులపాడు మండలం మడిచర్ల వైపు వెళ్లే మార్గం మట్టి రోడ్డు కావడంతో దశాబ్దాల నుంచి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు నిర్మించండి మహాప్రభో అంటూ అయిదేళ్లు పాలకుల చుట్టూ ఆయా గ్రామ ప్రజలు తిరిగి వినతిపత్రాలు అందజేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కడికక్కడ పెద్ద పెద్ద గుంతలు, కంకర తేలి రాళ్లతో ప్రమాదకరంగా మారి అవస్థలు పాలవుతున్నామని వాపోతున్నారు. రైతులు పండించిన పంటలు, వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి అంచనాలు రూపొందించి నివేదిక ఉన్నతాధికారులకు అందించామన్నారు.

సినిమా

నూజివీడు పట్టణం	
సత్యనారాయణ	జటాధర
సత్యనారాయణ మినీ	జిగ్రీస్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	శివ
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	కాంత
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	......
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: విజయలక్ష్మి జీ3	ప్రిడేటర్
మాగంటి సినిమాస్	కాంత
శ్రీవెంకటరమణ సినిమాస్	శివ
ముదినేపల్లి: పూర్ణిమ	కాంత

కొల్లేరు గ్రామాల అభివృద్ధే లక్ష్యం

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కామినేని

మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరు గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. మండవల్లి మండలం పెనుమాకలంక-పెద ఎడ్లగాడి రోడ్డు మరమ్మతు పనులను శనివారం ప్రారంభించారు. ఈ రోడ్డు అటవీశాఖ పరిధిలో ఉండటంతో గత పదేళ్లలో ఒక్కసారి కూడా మరమ్మతులకు నోచుకోలేదన్నారు. గడిచిన రెండునెలల్లో దాదాపు నెలరోజుల పాటు రోడ్డు కొల్లేరు వరదనీటిలోనే ఉండటంతో 15 వేల మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అటవీశాఖ నిబంధనలకు లోబడి పాతరోడ్డు స్థాయి మార్చకుండా గ్రావెల్‌తో రోడ్డుకు మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. పెనుమాకలంక నుంచి ఇంగిలిపాకలంక వరకు రోడ్డు నిర్మించేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

కదలని మురుగు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలో ఓ థియేటర్ సమీపంలోని వీధిలో మురుగు కదలక ప్రజలు అవస్థలు పడుతున్నారు. దుర్వాసన వస్తోందని, వర్షం వస్తే మురుగు నీరు రహదారిపైకి చేరుతుండటంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూము ధ్వంసమైందని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బిర్సా సేవలు చిరస్మరణీయం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆదివాసీ స్వాతంత్ర్య సమర యోధుడు భగవాన్ బిర్సా ముండా ఒక స్ఫూర్తి శిఖరమని, ఆయన సేవలు చిరస్మరణీయమని భాజపా మండల బాధ్యుడు మాగంటి శ్రీనివాస్ తెలిపారు. ఆగిరిపల్లిలో శనివారం భాజపా ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సంగా రంగారావు, జె.శేషగిరిరావు, ఎస్.రామయ్య, ఆర్.రామారావు, ఎం.సూరిబాబు, కె.బాబురావు పాల్గొన్నారు.

అమ్మకు ఆసరా!
పీఎంఎంవీవైతో లబ్ధి

కలిదిండి, న్యూస్‌టుడే: అమ్మకు కేంద్ర ప్రభుత్వం ఆసరాగా నిలుస్తోంది. ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన (పీఎంఎంవీవై) ద్వారా గర్భిణులకు ఆర్థిక సాయంతో పాటు ఆరోగ్య సంరక్షణ బాధ్యత తీసుకుంటోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచడం, మాతా శిశు మరణాల రేటును తగ్గించడం దీని ప్రధాన లక్ష్యం. ఇంతకుముందు వైద్య, ఆరోగ్య శాఖలో నిర్వహించిన ఈ పథకాన్ని ఈ ఏడాది జూన్ నుంచి మహిళా శిశు సంక్షేమ శాఖకు అప్పగించారు.

కైకలూరు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు

కైకలూరు నియోజకవర్గంలో ఇలా..
మొత్తం అంగన్ వాడీ కేంద్రాలు : 311
గర్భిణులు : 1,084
2025 జూన్ నుంచి ఇప్పటి వరకు లబ్ధి పొందిన మహిళలు: 439

సాయం ఇలా.. తొలిసారి గర్భిణి అయిన మహిళ మూడు నెలల లోపు స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలి. తొలి కాన్పులో రూ.5 వేలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. రెండో కాన్పులో ఆడ బిడ్డ పుడితే రూ.6 వేలు అందిస్తారు. దీంతో పాటు పోషకాహారం అందజేస్తారు. గర్భిణిగా ఉన్న మహిళకు 18 ఏళ్లు నిండాలి. రేషన్, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా నంబరు తప్పనిసరిగా ఉండాలి.

అర్హులందరికీ.. తొలి కాన్పులో ఏ బిడ్డ పుట్టినా నగదు జమ అవుతుంది. రెండో కాన్పులో ఆడపిల్ల జన్మిస్తేనే పథకం వర్తిస్తుంది. ఇప్పటికే దీనిపై అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. స్వయంగా ఇంటికి వెళ్లి గర్భిణుల పేర్లు నమోదు చేస్తున్నాం. అర్హులందరికీ పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీడీపీవో దీప్తి వివరించారు.

ప్రధాన రహదారి.. ప్రమాదకరంగా మారి

కొవ్వాడలంకలో రోడ్డు మధ్యలో ఉన్న గుంతలో ప్రమాద సూచికగా ఉంచిన డ్రమ్ము

మండవల్లి, కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు- ఏలూరు రోడ్డు మండవల్లి మండలం లోకుమూడి నుంచి పెదఎడ్లగాడి వరకు అయిదు కి.మీ. మేర అధ్వానంగా మారింది. లోకుమూడి, కాకతీయనగర్, కొవ్వాడలంక, దెయ్యంపాడు, చింతపాడు, మనుగులూరు గ్రామాల వరకు రోడ్డు మధ్య, అంచుభాగాల్లో సుమారు రెండడుగుల పొడవు, అడుగున్నర లోతున గుంతలు దర్శనమిస్తున్నాయి.

నివారణ చర్యలు చేపట్టినా.. ఆర్టీసీ, పాఠశాలలు, కళాశాలల బస్సులు, ఆక్వా ఉత్పత్తులు రవాణా చేసే వందలాది వాహనాలు, వేలసంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోల రాకపోకలతో ఈ రోడ్డు నిరంతరం రద్దీగా ఉంటుంది. రాత్రి వేళలో వీధి దీపాల వెలుగులు అంతంతమాత్రంగానే ఉండటంతో గుంతలు కనిపించక ఇటీవల అనేకమంది వాహనదారులు ప్రమాదాల బారిన పడి ఆసుపత్రుల పాలయ్యారు. దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమై నాలుగు రోజులుగా ప్లాస్టిక్ డ్రమ్ములకు రేడియం స్టిక్కర్లు అంటించి 30కిపైగా గుంతల్లో ప్రమాద సూచికలుగా ఏర్పాటు చేశారు. కానీ కొందరు వాహనదారులు రాత్రివేళలో డ్రమ్ములను గుర్తించక ఢీకొట్టి వెళ్లిపోతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ డీఈఈ అనిల్‌కుమార్‌ను సంప్రదించగా గుంతలు పూడ్చి రోడ్డు మరమ్మతులు నిర్వహిస్తామన్నారు.

రైతుల అభ్యున్నతికి సహకారం

జెండా ఎగురవేస్తున్న గంగాధర్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతికి సహకార సంఘాలు తోడ్పడతాయని నూజివీడు సహకార అధికారి ఎం.రవి కుమార్, సంఘ ఛైర్‌పర్సన్ పల్లగాని గంగాధర్ తెలిపారు. అఖిల భారత సహకార సంఘాల వారోత్సవాల సందర్భంగా ఆగిరిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయంలో శనివారం సహకార జెండాను గంగాధర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సకాలంలో పంట రుణాలతో పాటు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందించడం ద్వారా సంఘం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని సహకార సంఘాల సీఈవోలు, కేడీసీసీ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవీంద్ర, పాల్గొన్న నాయకులు

ఐక్యతకు వనభోజనాలు దోహదం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కార్తిక వనభోజనాలతో ఐక్యత పెంపొందుతుందని, స్నేహపూరిత వాతావరణం నెలకొంటుందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, రాష్ట్ర నాయకుడు చిట్టూరి రవీంద్ర అన్నారు. ముదినేపల్లి రైసుమిల్లులో శనివారం భాజపా మండలశాఖ ఆధ్వర్యంలో కార్తిక వనసమారాధన నిర్వహించారు. మండలాధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి దంపతులు పీటలమీద కూర్చుని ఉసిరిచెట్టుకు పూజ చేశారు. అనంతరం బాలికలు నిర్వహించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో భాజపా, జనసేన నాయకులు వీరంకి వెంకయ్య, ఏఎన్.బాబు, పోసినపాండురంగారావు, జగన్మోహనరావు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో రద్దీ

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం వలసపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారిని అర్చకులు సాయిబాబు, అనంత సాయి ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు, తులసి మాలలతో గోత్ర నామార్చనలు, పుష్పార్చన నిర్వహించి పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కాలినడకన తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

సత్యనారాయణ నమోస్తుతే!

వ్రతం ఆచరిస్తున్న భక్తులు

కోరుకొల్లు (కలిదిండి), న్యూస్‌టుడే: కోరుకొల్లులో పద్మావతి, గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రమా సత్యనారాయణ స్వామి వ్రతం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజలో పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

స్వామివారి ఊరేగింపు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వాడవల్లి సచివాలయం వద్ద కన్నెస్వామి దూసనపూడి శరణ్‌స్వామి ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో గ్రామం మారుమోగ్రింది. గురుస్వామి పన్నాల కొండయ్య ఆధ్వర్యంలో 18 మెట్లు వెలిగించి స్వాములు ఉత్సాహంగా పేటతుల్లి ఆడారు. అంతకుముందు కనకడ పూలతో స్వామివారిని గ్రామవీధుల్లో ఊరేగించారు.

మహా ప్రాణదీపం.. శివం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి, దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి శివాలయాల్లో బహుళ ఏకాదశి శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పంచామృత, ఫలామృత అభిషేకాలను ఆలయ ఈవో సీహెచ్ సాయి పర్యవేక్షణలో అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి వైభవంగా నిర్వహించారు. ఆకాశ దీపం, శివలింగాకారంలో దీపాలు వెలిగించారు.

పార్వతీదేవికి లక్ష గాజుల అలంకరణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గురజలోని గంగాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి లక్ష గాజుల అలంకారం చేశారు. స్వామి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఏకాదశి సహస్రలింగార్చన చేశారు.

ఘనంగా కోటి దీపోత్సవం

మండవల్లి, న్యూస్‌టుడే: కార్తికమాసాన్ని పురస్కరించుకుని మండవల్లి భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో కోటి దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. రావి, తులసి, ఉసిరి చెట్లకు ప్రత్యేక పూజలు జరిపారు. మండవల్లిలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని శివ లింగం, శంఖుచక్రాల ఆకృతుల్లో దీపాలు వెలిగించారు.


మండవల్లి: జ్యోతిర్లింగార్చన

కైకలూరు, న్యూస్‌టుడే: కార్తిక మాసోత్సవాల్లో భాగంగా స్థానిక శ్యామలాంబ అమ్మవారి దేవస్థాన సముదాయంలోని రామలింగేశ్వర, రామేశ్వర, కనకలింగేశ్వరస్వామివార్ల దేవస్థానాల్లో శనివారం కోటి దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. కైకలూరు శ్యాంప్ డ్రెయిన్ సమీపంలో ఆనందేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు లింగాకారంలో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. గోనెపాడులో స్వయంభూ గంగా పార్వతీ సమేత జలలింగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తిక వనసమారాధన నిర్వహించారు.

వడాలిలో అగ్నిప్రమాదం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వడాలిలో శనివారం రాత్రి తాటాకింటికి మంటలు వ్యాపించిన ఘటనలో త్రుటిలో ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వడాలి శివారు తాటాకింటిలో నివాసం ఉంటున్న అనగాని రాఘవ పొయ్యి మీద బియ్యం పెట్టి స్నానానికి వెళ్లారు. ప్రమాదవశాత్తు మంటలు ఇంటికి వ్యాపించాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపకశాఖ అధికారులు స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు.

బెల్లపు ఊట ధ్వంసం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం లోపూడిలో నాటుసారా స్థావరంపై శనివారం దాడి చేసి బోట్ల కనకరావును అదుపులోకి తీసుకున్నామని జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సీహెచ్ అజయ్‌కుమార్ తెలిపారు. అతని నుంచి 5 లీటర్ల నాటుసారా, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని, 50 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని వివరించారు. కనకరావుతో పాటు బెల్లం కాసేందుకు వస్తున్న చింతలపూడికి చెందిన వజ్రపు సీతామహేశ్వరరావుపై కూడా కేసు నమోదు చేశామన్నారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సారా తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం మోపినట్లు ఎక్సైజ్ సీఐ ఎం.మస్తానయ్య స్పష్టం చేశారు. ఆగిరిపల్లి మండలం ఈదర శివారు అటవీ ప్రాంతంలో శనివారం దాడులు నిర్వహించి వల్లెపు తిరుపతిరావును అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అతనికి బెల్లం విక్రయించిన నెక్కలం గొల్లగూడెంకు చెందిన మాటూరి నాగమురళీ మోహనరావుపై, తయారైన సారాను విక్రయించడానికి ఒప్పందం చేసుకున్న ఈదర గ్రామానికి చెందిన ఆరేపల్లి సాంబశివరావులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కుటుంబ సభ్యులకు అప్పగింత

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ఎంఈవో-2గా విధులు నిర్వహిస్తున్న సంగెపు జమలయ్య అక్టోబర్ 3వ తేదీ నుంచి విధులకు గైర్హాజరయ్యారు. కుటుంబ సభ్యులకు దూరం కావడంతో వారు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో ఆయన బెంగళూరులో మకాం ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తించారు. శనివారం ఆయన్ని నూజివీడు తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబంలో కలతలు, ఇతర కారణాలతో జమలయ్య మనస్తాపం చెంది దూరంగా వెళ్లిపోయారని తెలిపారు. విద్యాశాఖ అధికారులు నిధుల వినియోగం, సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు కావడం తదితర అంశాలపై విచారణ చేశారు.

పీజీ సెంటర్‌లో సమస్యల తిష్ఠ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నూజివీడులో నిర్వహిస్తున్న డా.ఎమ్మార్.అప్పారావు పీజీ సెంటర్‌లో విద్యార్థులు అనేక సమస్యలతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా బాలికల వసతి గృహంలో కనీసం మరుగుదొడ్లు శుభ్రం చేసే వారు కనిపించడం లేదు. నీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. మరుగుదొడ్ల తలుపులు ఊడిపోయి దర్శనమిస్తున్నాయి. మోటారు చెడిపోయి పది రోజులవుతున్నా కనీసం మరమ్మతులు చేయించే పరిస్థితి లేదు. ఆవరణ మొత్తం పిచ్చిమొక్కలతో చిట్టడవిని తలపిస్తోంది. ఇక్కడ చదివేది పీజీ అయినా ప్రశ్నిస్తే ప్రయోగాల్లో మార్కుల కోత వేస్తారేమోనని ఆందోళన విద్యార్థులది. ప్రధాన గేటు రిపేరులో ఉండటంతో ఆవరణ మొత్తం కుక్కలకు ఆవాస ప్రాంతంగా తయారైంది. ఏ క్షణాన ఎవరిని కరుస్తాయోనని బిక్కుబిక్కు మంటూ ఉంటున్నారు. ఈ విషయమై యూనివర్సిటీ వీసీ కె.రాంజీ దృష్టికి తీసుకెళ్లగా ప్రిన్సిపల్‌కు ఆదేశాలు జారీ చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

విధిగా ఆహార పట్టిక అమలు

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం పథక ఆహార పట్టికను విధిగా అమలు చేయాలని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి ఆదేశించారు. కైకరం జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. వంటకాల నాణ్యతను రుచి చూశారు. భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థుల్లో ఇంకా 20 మందికి అపార్ ఎందుకు నమోదు చేయలేదని ఉపాధ్యాయులను ప్రశ్నించారు.

(c) eenadu

శివ.. శివా

కాకినాడ నగరానికి నడిబొడ్డున, బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వరస్వామి దేవి ఆలయానికి ఎదురుగా ఉన్న పిండాల చెరువు దుస్థితి ఇది. ఎంతో ప్రాశస్త్యం ఉన్న ఈ ప్రాంతంలో గతంలో పిండ ప్రదాన క్రతువులను నిర్వహించడంతో దీనికి ఆ పేరు వచ్చింది. అమ్మవారి కల్యాణోత్సవ సమయంలో నిర్వహించే తెప్పోత్సవం ఈ పుష్కరిణి లోనే నిర్వహిస్తారు. ఈ చెరువు నిర్వహణను నగరపాలక అధికారులు గాలి కొదిలేశారు. ప్రస్తుతం గుర్రపుడెక్క, తూటికాడ ఇతర వ్యర్థాలు పేరుకు పోయి దయనీయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు దీనిని బాగు చేయాలని భక్తులు కోరుతున్నారు.

– ఈనాడు, కాకినాడ

బాలిక.. భళా

ఈ చిత్రంలో కనిపిస్తున్న వారంతా తుని మండలం వి. కొత్తూరు పరిధిలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు. చదువుతో పాటు ఆటల్లో రాణిస్తున్నారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్కడా సత్తా చాటాలని సాధన చేస్తున్నారు. శిక్షణలో భాగంగా వారు చేసిన ప్రదర్శన ఇలా అలరించింది.

– న్యూస్‌టుడే, తుని గ్రామీణం

శుభ్రత.. ఆరోగ్య భద్రత

స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బిందుమాధవ్ ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు. ఆవరణలో పార్కింగ్ ప్రదేశాలు, మొక్కల చుట్టుపక్కల ప్రాంతాలు, చెత్తకుండీల ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, ఏఆర్ ఆర్ఐ వెంట్రావు, ఆర్ఎస్సైలు, సర్పవరం సీఐ పెద్దిరాజు, సీసీఎస్ సీఐ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

కొల్లగొట్టేస్తున్నారు

పోలవరం కాలువ గట్లు, చెరువులు.. చివరకు సత్రం భూములు.. ఎక్కడ గ్రావెల్ ఉన్నా తవ్వేస్తామంటూ అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. కళ్లెదుటే అంతా జరుగుతున్నా అటు రెవెన్యూ, ఇటు మైనింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో వారి ఆగడాలకు అడ్డులేకుండా పోతోంది.

– న్యూస్‌టుడే, గండేపల్లి

పైండా వారి సత్రంభూమిలో గ్రావెల్ తవ్వేశారిలా..

కన్నుపడితే.. అంతే

గండేపల్లి మండలం ఉప్పలపాడు రెవెన్యూ పరిధిలో కాకినాడకు చెందిన పైండా వెంకట చలపతి సత్రానికి సర్వే నంబరు 150లో సుమారు 50 ఎకరాల మెరక భూమి ఉంది. ఇక్కడ ఖాళీగా ఉన్న ప్రాంతంపై గ్రామానికి చెందిన కొందరు నాయకుల కన్నుపడింది. ఇక్కడ గ్రావెల్ కొల్లగొడుతూ రోడ్లకు ఇరువైపులా బెర్మ్‌లకు, ఖాళీ లేఔట్లకు, నర్సరీలు, ఇతర అవసరాలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

మెరక భూమి అయినప్పటికీ సత్రం భూమి ఎకరం సుమారు రూ.30 లక్షల వరకు పలుకుతోంది. గత రెండు నెలలుగా ఈ భూమిలో గ్రావెల్‌ను, మట్టిని తరలించేశారు. ప్రతి శని, ఆదివారాలు రాత్రి పూట ఎక్కువగా తవ్వకాలు జరుగుతున్నాయి. ఒక గ్రావెల్, మట్టి లారీ విలువ రూ.5 నుంచి రూ.10 వేల వరకు అమ్ముతున్నారు. రోజుకు 10 లారీల వరకు తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. దీనిపై తహసీల్దారు శ్రీనివాస్‌కు గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి సత్తిసోమరాజు ఫిర్యాదు చేయగా, తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు.

లారీ రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు

రహదారులూ శిథిలం..

మట్టి లారీల రాకపోకలతో రహదారులు శిథిలమవుతున్నాయి. గండేపల్లి మండలం ఉప్పలపాడు మీదుగా జగ్గంపేట మండలం రాజపూడి వరకు సుమారు 7.28 కి.మీ. మేర రహదారిని ఏడాది కిందట రూ.3.97 కోట్లతో నిర్మించారు. ప్రస్తుతం భారీ క్వారీలు, మట్టి లారీల రాకపోకలతో ఈ రోడ్డు ఛిద్రమవుతోంది. దీంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. అనుమతులు లేని తవ్వకాలపై, లారీల రాకపోకలపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మీనం బహురూపం

కాకినాడ తీర ప్రాంతంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల వలలకు పలు రకాల పసందైన చేపలు చిక్కాయి. వాటిని శనివారం స్థానిక కుంభాభిషేకం చేపల రేవుకు తరలించి విక్రయించారు. భారీ కొమ్ముకోణెం చేపలతోపాటు తెల్ల చందువాలు, నల్ల చందువాలు, టేకు చేపలు, సొర, టూనా, మట్ట చేపలున్నాయి. ఇటీవల తుపానుతో వారం రోజుల పాటు చేపల వేట నిలిచిపోయింది. అనంతరం వేటకు వెళ్లిన మత్స్యకారులకు పెద్ద ఎత్తున చేపలు చిక్కడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగు అడుగుల తోకతో టేకు చేప

కచిడీ @ రూ.28 వేలు

బంగారు వర్ణంలో ఉండే సుమారు 18 కిలోల బరువున్న ఆడ కచిడీ చేప రూ.28 వేలు పలికింది. ఇదే మగ కచిడీ చేప అయితే ధర లక్షల్లో పలుకుతుందని మత్స్యకారులు తెలిపారు. ఇక సుమారు 80 కిలోలకుపైగా బరువున్న సొర చేప రూ.20 వేలకు, టేకు చేపలు రూ.15 వేలు ధర పలికాయి.

–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

17న 5 కి.మీ. 'ఏక్తా దివస్' పాదయాత్ర

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల సందర్భంగా ఈ నెల 17న 5 కి.మీ. పాదయాత్ర నిర్వహించనున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక భానుగుడి కూడలి వద్ద పాదయాత్ర ప్రారంభమై, మధ్యాహ్నం 12 గంటలకు ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వద్ద ముగుస్తుందని తెలిపారు. 15-29 ఏళ్ల యువత పాదయాత్రలో భాగస్వాములు కావాలని కోరారు.

రిటైర్డ్ ఉద్యోగులు కావలెను
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగంలో మరియు ప్రైవేట్ సంస్థలలో రిటైర్ అయిన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను.
మీ అనుభవం..నకు మా చిరు గౌరవం
అభిజ్ఞ ల్యాండ్ డెవలపర్స్
S.P.ఆఫీస్ ఎదురు వీధి, SBI ప్రక్కన, కాకినాడ
7013694484, 7995843339

భీమేశ్వరా.. పాహిమాం

కార్తికమాసం శనివారం సామర్లకోట భీమేశ్వరస్వామికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకున్నారు. ఈవో నీలకంఠం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

– న్యూస్‌టుడే, సామర్లకోట

జగమంత కుటుంబం..!

ఆదివారం ప్రత్యేకం

స్ఫూర్తిదాయకంగా నాన్ రెసిడెంట్ ఇండియన్ పేరెంట్స్ అసోసియేషన్ సేవలు

కంటిపాపలు ఖండాంతరం దాటినా.. తల్లిదండ్రులు సొంతూరులోనే ఉంటూ.. శేషజీవితం గడిపేవారు కోకొల్లలు. అలాంటి వారందరూ సంఘంగా ఏర్పడాలన్న ఆలోచనకు బీజం వేశారు పాలడుగు సుబ్రహ్మణ్యం. 2022లో కాకినాడ నాన్ రెసిడెంట్ ఇండియన్ పేరెంట్స్ అసోసియేషన్ పేరిట ఒక్కటైన వారంతా ఒకరికొకరు తోడుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం ఇందులో 573 మంది సభ్యులున్నారు. - న్యూస్‌టుడే, సర్పవరం

కాకినాడలో సమావేశమైన ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు

'నేను, మా ఇద్దరి సోదరీమణులు విదేశాల్లో స్థిరపడ్డాం. అమ్మానాన్న మాత్రమే కాకినాడలో ఉంటున్నారు. తల్లిదండ్రులను దగ్గర ఉండి చూసుకోలేని పరిస్థితులలో సంఘం సభ్యులే అండగా ఉంటూ అన్నీ చూసుకుంటున్నారు.' అని అమెరికాలో ఉంటున్న శ్రీకాంత్ అన్నారు.

'సభ్యులందరూ 60 నుంచి 80 ఏళ్ల వయస్సు ఉన్న వారే కావడంతో క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తున్నాం. సామాజిక సేవల్లో భాగంగా విజయవాడ వరదలు సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.3.6 లక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందించాం.' అని సంఘం అధ్యక్షుడు పాలడుగు సుబ్రహ్మణ్యం తెలిపారు.

'అందరూ ఒక కుటుంబంగా కలిసి ఉంటున్నాం. తరచూ కలుసుకుని యోగక్షేమాలు తెలుసుకుంటున్నాం. విదేశాల్లో మా పిల్లలు కూడా ఐకమత్యంగా ఉంటున్నారు.' అని బాలంత్రపు సుచిత్రమూర్తి పేర్కొన్నారు..

ఏం చేస్తున్నారంటే

- విదేశాలలో ఉన్న పిల్లలకు, కాకినాడలో ఉన్న వారి తల్లిదండ్రులకు మేమున్నామనే భరోసా కల్పిస్తున్నారు.
- కాకినాడలోని వైద్య నిపుణులతో నెలవారీ వైద్య పరీక్షలు కోసం ఒప్పందం కుదుర్చుకున్నారు. వీరికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేశారు. వాటిని చూపగానే తక్షణ వైద్య సేవలు అందించడంతో పాటు వైద్యుఖర్చుల్లోనూ రాయితీ ఇస్తున్నారు.
- సభ్యులు విదేశాల్లోని పిల్లల దగ్గరకు వెళ్లినప్పుడు ఇక్కడ వారి గృహాల భద్రత, పర్యవేక్షణ బాధ్యతలు తీసుకుంటున్నారు.

18న కాకినాడలో ఉద్యోగ మేళా

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 18న జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ అధికారి జి. శ్రీనివాసరావు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, బీఎస్సీ (కెమిస్ట్రీ, సీబీజడ్), డిప్లొమా కెమికల్ ఇంజినీర్, మెకానికల్ ఇంజినీర్, డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ తదితర అర్హతల గల 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు గల అభ్యర్థులు అర్హులన్నారు. వివరాలకు 86398 46568 నంబరులో సంప్రదించాలని సూచించారు.

భారత ప్రభుత్వ ప్రోత్సాహంతో జాతీయ అభివృద్ధి సంస్థ
గోల్డ్ అప్రైజర్ శిక్షణా కార్యక్రమం
తేది: 22-11-2025 నుండి 29-11-2025 వరకు
సమయం: ఉ॥ 10 గం॥ నుండి మ॥ 2 గం॥ల వరకు
ప్రదేశం: గుండువారి వీధి, మార్కెండయస్వామి గుడి వెనుక, సువర్ణవర్తక సంఘం కళ్యాణ మండపం, రాజమండ్రి
కనీస అర్హత: వయోపరిమితి లేదు, స్త్రీలు, పురుషులు అర్హులు. బ్యాంకలలో, నగల షాపులలో ఉపాధి అవకాశాలు, తాకట్టు దుకాణాలు పెట్టవచ్చును.
● కోర్సులో పాల్గొన్న వారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిక సర్టిఫికెట్ ఇవ్వబడును.
ఫీజు మరియు తదితర వివరాలకు: సం॥ 81792 47780

సంద్రం.. జీవన బంధం

ప్రకృతిలో ఎన్నో అందాలు.. కొన్ని మనసును మైమరపింపజేస్తాయి. కాకినాడ సాగర తీరంలో శనివారం సూర్యోదయం వేళ ఆకాశం పసిడి వర్ణంలో కాంతులీనింది. అందులో ఒక వైపు వేటకు చేపలు వేటాడుతున్న మత్స్యకారులు, పక్కనే ఆహార అన్వేషణ సాగిస్తున్న పక్షులు, దూరంగా ఓడల రాకపోకలు ఇలా.. తెల్లవారుతూనే జీవుల దినచర్య ప్రారంభమైంది.

–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

పరికరాలిలా.. వ్యాయామమెలా?

ఆకర్షణీయ నగరంగా పేరుగాంచిన కాకినాడ వాసుల ఆహ్లాదానికి పర్లోవపేట టిడ్కో గృహాల సముదాయం వద్ద నగరపాలక అధికారులు గతంలో బహిరంగ వ్యాయామశాల ఏర్పాటు చేశారు.. అనంతరం అదే ప్రదేశంలోనే సిమెంటు రహదారి వేయటంతో వాటిని అక్కడ నుంచి తొలగించారు. ఆ పరికరాలను వేరే ప్రదేశంలో ఏర్పాటు చేయకుండా ఇలా ఓ మూలన పడేశారు. ఎంతో విలువైన ఆ వస్తువులు ఎందుకు పనికిరాకుండా తుప్పుపడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు వాటిని వినియోగంలోకి తెస్తే ఎంతో మందికి ఉపయోగపడతాయి.

– ఈనాడు, కాకినాడ

GREEN FIELD SCHOOL
INTERNATIONAL
Vakada, Kakinada, Kakinada Dist., A.P
NURSERY - XII
REQUIRED STAFF
Pre Primary Teachers
Primary Teachers (Grade I-V)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Secondary Teachers (Grade: VI - X)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Senior Secondary Teachers (Grade: XI & XII)
Mathematics, Physics, Biology, Chemistry, Computer Science, Accountancy, Business Studies, Economics, Physical Education
Experience in teaching foundation courses (IIT JEE & NEET)
Activity Teachers
Dance, Music, Art, Swimming Coach (Male / Female), Skating, PET (Male / Female)
Office
Admin Officer, DTP Operator, Receptionist, Floor Co-ordinator, Hostel Warden (Male / Female)
Accommodation & food will be provided to Residential Staff.
Eligibility: Minimum 3 to 5 Years Experience in CBSE Schools
Interested and eligible candidates are invited to send the application through mailbefore 6th December, 2025
CONTACT DETAILS
Email: gfskakinada@gmail.com, Cell: 93 973 67 888, 93 925 31 999

పూడ్చకుంటే కడగండ్లే

రబీ సాగుపై రైతుల్లో ఆందోళన

ఏలేరు వరదనీటి తాకిడికి అసలే అంతంతమాత్రంగా ఉన్న కాలువ గట్లు కొట్టుకుపోయాయి. పలు చోట్ల గండ్లు పడ్డాయి. సాగునీటి నిర్మాణాల వద్ద షట్టర్లు, స్లూయిస్‌లు ధ్వంసం కావడంతో నీటిని అదుపుచేసే పరిస్థితి లేదు. ప్రస్తుతం ఖరీఫ్ పంట మాసూళ్లు ప్రారంభమమయ్యాయి. రబీ పంట నారుమళ్లకు రైతులు సిద్ధమవుతున్నారు. ప్రాజెక్టు నుంచి వదిలిన నీరు పంట కాలువలకు పారాలంటే గండ్లను పూడ్చాలి. డిసెంబరు మొదటి వారానికల్లా ఈ పనులు పూర్తికాకపోతే రబీపంటకు నారుమళ్లు వేసేందుకు ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

– న్యూస్‌టుడే, కిర్లంపూడి

రాజుపాలెం వాలుకాలువ వద్ద కొట్టుకుపోయిన గట్లు

✦ పీబీసీ పరిధిలో 15 వేల ఎకరాలు, పంపా పరిధిలో ఏడు వేల ఎకరాలకు ఏలేరు ప్రాజెక్టు నుంచే సాగు నీరు ఇవ్వాలి. ప్రస్తుతం అధ్వానంగా మారిన కాలువల ద్వారా నీరు అందే పరిస్థితి లేదు.

ఏలేరు పరిధిలో..	మొత్తం మండలాలు 8	రబీ ఆయకట్టు: 35వేల ఎకరాలకు పైగా	ఇటీవల పడిన గండ్లు 44	అత్యవసరంగా పూడ్చాల్సినవి 30

అనుమతిచ్చారు.. పనులు చేపడతాం

గత ఏడాది సెప్టెంబరులో ఏలేరు వరదలు వల్ల ఏర్పడిన 201 గండ్లను రూ.10.69కోట్లతో తాత్కాలిక పద్ధతిపై పూడ్చేందుకు ప్రభుత్వం సాంకేతిక అనుమతి వచ్చింది. ప్రస్తుత వరదలు వల్ల మళ్లీ 44 చోట్ల గండ్లు పడ్డాయి. వాటిని అత్యవసర పనులుగా చేపట్టేందుకు రూ.2.38 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. వీటికి అనుమతి రావాల్సిఉంది. సాగునీటికి ఇబ్బంది లేకుండా పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- శేషగిరిరావు, ఈఈ, జలవనరులశాఖ, పెద్దాపురం

జిల్లాల వారీగానే ఐ.ఎ.బి. సమావేశాలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: రబీ సాగునీటి లభ్యతపై జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు గణన చేసి ఉన్నతాధికారులకు వివరాలు అందజేశారు. గోదావరి డెల్టా పరిధిలో నూరుశాతం ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు లెక్కలు కట్టిన విషయం తెలిసిందే. ఈ వివరాలను ఐ.ఎ.బి.(ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు(సాగునీటి సలహామండలి) సమావేశాలు ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో రైతులకు వెల్లడించాల్సి ఉంది. ఇందులో భాగంగా ఈ నెల 18న కాకినాడ, 20న అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారని జలవనరులశాఖ ధవళేశ్వరం సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు కె.గోపీనాథ్ వెల్లడించారు. తూర్పుగోదావరికి సంబంధించి తేదీ త్వరలో ప్రకటిస్తామని ఆయన శనివారం తెలిపారు.

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా గాల్‌బ్లాడర్ గర్భాశయం బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

భజగోవిందం.. జగదానందం

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి ఏడు శనివారాల నోము ఆచరించే భక్తజనంతో కిటకిటలాడింది. స్వామివారి మూల విరాట్టు, ఆరుబయట విమాన వేంకటేశ్వర స్వామి, క్షేత్రపాలకుడు విశ్వేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వివిధ రుసుముల ద్వారా రూ.60,26,448 ఆదాయం లభించిందని ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

ముందస్తు పరీక్ష.. క్యాన్సర్ నుంచి రక్ష

మహిళల్లో పెరుగుతున్న వ్యాధి బాధితులు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

జీవనశైలిలో మార్పులు రావడంతో అసంక్రమిత వ్యాధులు పెరుగుతున్నాయి. బీపీ, షుగర్‌తో పాటు క్యాన్సర్ కేసులు కూడా గణనీయంగా నమోదవుతున్నాయి. రోగులు ముందుగా గుర్తించకపోవడంతో అధిక మరణాలు సంభవిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 18 ఏళ్లు దాటిన ప్రతిమహిళకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని నిర్ణయించింది. ఇంటి వద్దకే వచ్చి ప్రభుత్వ వైద్య సిబ్బంది పరీక్షలు చేస్తున్నారు.

చాలామందికి తెలియదు..

సాధారణంగా క్యాన్సర్ లక్షణాలపై చాలామందికి అవగాహన ఉండడం లేదు. దీంతో వ్యాధి వచ్చినా తెలుసుకోలేక పోతున్నారు. బాగా ముదిరిన తర్వాత తెలిసి, చికిత్స పొందినా ఫలితం ఉండడం లేదు. ఈ నేపథ్యంలో జిల్లాలో గత సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లపై స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. వీరిలో కొంత మంది అనుమానితులుగా తేలారు. మరిన్ని పరీక్షలు నిర్వహించి, ప్రత్యేక చికిత్స అందించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మహిళలకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

- 2001 నుంచి కాకినాడ జీజీహెచ్‌లోని క్యాన్సర్ విభాగంలో బాధితులకు కోబాల్ట్ యంత్రంతోనే నేటికి రేడియేషన్ చికిత్స అందిస్తున్నారు. అత్యాధునిక యంత్రం వస్తే మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయి.

క్యాన్సర్ రకం	పరీక్షలు చేయించుకున్న వారి సంఖ్య	అనుమానితులు
సర్వైకల్	10004	04
నోటి క్యాన్సర్	13042	112
బ్రెస్ట్ క్యాన్సర్	13221	21

భయపడాల్సిన పనిలేదు..

క్యాన్సర్ కొందరికే వస్తుంది అనే అపోహలను వీడి 35 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. క్యాన్సర్ అంటే భయపడాల్సిన పని లేదు. ముందుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయగల వ్యాధి. బాధితులు వైద్యుల సూచనలు పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో జీవనం సాగించాలి. ఇది కొందరికే వస్తుందనే అపోహలు వద్దు. ముందస్తు పరీక్షలు చేయించుకోవాలి.

-డా.అరుణ, నోడల్ అధికారిణి, స్వస్థ్‌నారీ-సశక్త్ పరివార్ అభియాన్

RADHAKRISHNA DIAGNOSTIC CENTRE | STAR HOSPITALS Hyderabad
స్టార్ హాస్పిటల్, హైదరాబాద్ వారి కార్డియాలజిస్ట్ ని రాధాకృష్ణ డయాగ్నస్టిక్ సెంటర్‌లో
కాకినాడ లో సంప్రదించగలరు

స్పెషలిస్ట్ ఇన్
● ఛాతి నొప్పి ● స్పృహ కోల్పోవడం
● శ్వాస ఆడకపోవుట ● కాళ్ళ వాపు
● రాత్రిపూట దగ్గు ● తిమ్మిరి
● గుండె దడ ● మూర్ఛ
19 నవంబర్, 2025
(ప్రతి నెల 3వ బుధవారం అందుబాటులో కలరు)
ఉ॥ 10:00 - సా॥ 04:00
రాధాకృష్ణ డయాగ్నస్టిక్ సెంటర్, 2-32-15, మార్స్ స్పేసెస్, 1వ అంతస్తు, నేమనివారి వీధి, వినాయక కేఫ్ వెనుక, భానుగుడి, కాకినాడ
డా. అంజని ద్వారంపూడి
MBBS, MD (Internal Medicine), DM (Cardiology)
కన్సల్టెంట్ - కార్డియాలజిస్ట్
స్టార్ హాస్పిటల్స్ : నానక్‌రామ్‌గూడ : బంజారాహిల్స్
9133 836 457

AGRI BUSINESS

FOR SALE

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామనకు చేరువలో హైవేకి 2km దూరంలో వ్యవసాయ క్షేత్రంనందు 50 టేకు చెట్లు అమ్మకమునకు కలవు. ✆ 95536 61464

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 Nos. Bolero Neos, 1 No. Scorpio, 2 Nos. Tata Electric Cars & 1 No. Maruti Tours Car for Sale. M: 9293107575, 7386109141.

BUSINESS SERVICES

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 94933 38823.

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddy gudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

వాస్తు జ్యోతిష్యము, జాతక చక్రములు & బిల్డింగ్‌లకు ప్లాన్‌లు, అప్రూవల్స్ కాంట్రాక్ట్ పద్ధతిలో బిల్డింగులు కట్టించి ఇవ్వబడును. శ్రీపాద ఆర్కిటెక్చరర్స్ & వాస్తు జ్యోతిష్యాలయం, Rjy, ✆ 98669 13553

WOOD

50 సం||ల వయస్సుగల 650 టేకుచెట్లు అమ్మకమునకు కలవు చుట్టుకొలత 4 నుండి 6 అడుగులు Contact: Cell: 98484 70700. నూజివీడు.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

HOME TUITIONS

రాజమండ్రిలో హైస్కూల్ విద్యార్థికి ఇంటి వద్దకు వచ్చి బోధించుటకు తెలుగు పండిట్ కావలెను. Contact: Cell: ✆ 95150 53174.

FINANCIAL SERVICES

అన్ని రకముల లోన్స్ చేయించబడును నో CIBIL ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పించబడును. బంగారం విడిపించుకొనుటకు డబ్బులు ఇప్పించబడును. 96663 99944

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60 Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కువైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911

గురజనాపల్లిలో ఎ.1.20 సెంట్లు & జి.వేమవరంలో ఎ.1.20 సెంట్లు మామిడి తోటలు మరియు చిత్రాడలో 436గజాల జన చైతన్య స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94401 77026.

షాపింగ్ కాంప్లెక్స్ & హౌస్ అమ్మకమునకు కలవు
పెద్దాపురం మండలం, దివిలి మెయిన్ రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును
98660 22884

FLAT FOR SALE

AMALAPURAM

3BHK East & West SV Residency, Near Red bridge RDO Office, NTR Marg, Amalapuram Cont: ✆ 9849530316.

KAKINADA CITY

West facing 750 Sft. Flat with wood work and ceiling cost 28.00 Lakhs in Vijay towers, near Sagar Public School, Seven hills Road, Kkd. Cell: 88852 00052.

FLAT FOR SALE
3 BHK FLAT 301, 4th Floor With TEAK WOOD & ROSE WOOD Cup Boards, Doors and Windows
Sri Rangarayanim Residency, Bhanugudi Oppsit SP Office, Kakinada.
Cell: 97056 18777, 98497 31220

కాకినాడ, విద్యుత్తునగర్ చేర్చి రాజేశ్వరినగర్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 బెడ్రూమ్ తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మకం. Contact: ✆ 81067 06066.

రెడీటు ఆక్యూపై కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్‌స్ట్రీట్ 1800sft E&S ఫేసింగ్, సెమీ డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకం. ✆ 99890 32029, 96403 29999

కాకినాడ భానుగుడి దగ్గర కొండయ్య పాలెంలో 3BHK ఇండివిడ్యువల్, రెడీ టు ఆక్యుపై గ్రౌండ్ & 1st ఫ్లోర్ 2 ఫ్లాట్స్. సెమీ కమర్షియల్ అమ్మకమునకు కలవు. ✆ 99899 41785

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.6లో 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9లో 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. (రెడీ టు ఆక్యుపై). ✆ 89853 22233, 93973 22233.

రెడీటు ఆక్యూపై KKD, మధురా నగర్, గోకులం దగ్గరలో న్యూ 3BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430Sft (రెరా), 65L లోన్ సౌకర్యం. 9989095505, 8688650420

KKD, APSP 2nd గేట్ ఎదురుగా బాలాజీనగర్‌లో 3BHK & 2BHK N&S ఫేసింగ్ ఫ్లాట్స్ కార్ పార్కింగ్, లిఫ్ట్ మొ|| సౌకర్యాలతో అమ్మకం. ✆ 9848266054.

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్ బంక్ దగ్గర, వరలక్ష్మి రెసిడెన్సీలో 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలతో, అందుబాటు ధరల్లో, RERA అప్రూవ్డ్, రెడీ టు ఆక్యుపై. ✆ 77320 09999.

RAJAMAHENDRAVARAM CITY

2 BHK, 1100 Sft, East Facing Flat For sale. Lift, Car Parking, Beside GSL Medical College, Close to Highway. Ph: 9441467091

Spacious 2340 Sft 2BHK W/F New Flat Sale in Sangeetha Venkata reddy Street Jn., Road Rajah mundry. Ph: 9848291111.

★★★రాజమండ్రిలో 50 గజాల హౌస్ 26 లక్షలకే మరియు GSL బొమ్మూరులో గజం 12,499/-, ఎయిర్‌పోర్ట్ దగ్గర 9499/- మాత్రమే. ✆ 97044 25384

3 BHK ఫర్నిష్డ్, 1240Sft ఫ్లాట్. 3rd ఫ్లోర్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. RJY మోరంపూడి జంక్షన్, భవ్య ట్రినిటీ అపార్ట్‌మెంట్. ✆ 8639916991, 9154989444.

RJY, గాంధీపురం మేడూరి సత్యనారాయణ వీధిలో ఐశ్వర్య అపార్ట్‌మెంట్‌లో 2nd ఫ్లోర్‌లో 2 bhk N/F ఫ్లాట్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్, Ct. 8885019329

FLAT FOR SALE
READY TO MOVE
New 4 BHK 5220 Sft
EAST FACING 5th FLOOR
Model Colony, VI Puram Rajahmundry
95509 96143, 90302 47775

GENERAL

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

AVR Vihar, Flat 304, WF, 3rd Flr. Beside Harshavardhana School, Sambhunagar, RJY, Cont: 93470 77721, 81430 55661.

డబ్బులు వడ్డీలకు ఇచ్చి మోసపోకండి. 2 BHK ధరకే 3 BHK Flat అమ్మకం. నున్నరోడ్డులో అన్ని వసతులతో అమ్మకం. ✆ 81065 28668.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఉచిత నిర్మాణం
అతి సుందరంగా రూపుదిద్దుకుంటున్న NH-16 మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఉచితంగా 2BHK వ్యక్తిగత ఇల్లు అనకాపల్లి, కశింకోట నందు విశాఖ
Cont.: 9912201199

EENADU Classifieds

AMALAPURAM

HIG-16, 313.33 చ||గ||ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ & ఎర్రవంతెన మెయిన్‌రోడ్ ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ AP హౌసింగ్ బోర్డు కాలనీ, అమలాపురం నందు అమ్మకమునకు కలదు. ✆ 99630 66783.

KAKINADA CITY

కాకినాడ అశోక్‌నగర్ బ్యాంక్ కాలనీ వెనుక దుర్గా టెంపుల్ వీధిలో శ్రీనివాస నిలయంలో 200 గజముల ఇల్లు అమ్మకమునకు కలదు. ఫోన్ : 9502943464

కాకినాడ, వలసపాకల శుశ్రుత హాస్పిటల్ వీధిలో ఈస్ట్ ఫేసింగ్ 311 చ||గ||లు గల 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

కాకినాడ, గొడారిగుంట, దుర్గమ్మ తాడి, BC కాలనీలో D.No. 70-19-14, 80 గజాల్లో N/F హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 96521 34707

కాకినాడ అచ్చంపేట జంక్షన్ నన్నయ్య యూనివర్సిటీ 6 లైన్స్ రోడ్ ప్రైమ్ ఏరియాలో
గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్ నందు 183 చ||గ||లలో 2BHK బిల్డింగ్స్ & 3BHK విల్లాస్
80% బ్యాంక్ లోన్.
96767 17778
96031 94449

KAKINADA RURAL

కాకినాడ, రామేశ్వరం ఉపాకాయల లేఅవుట్‌నందు దక్షిణ ఫేసింగ్ 104 చ||గ||లో డూప్లెక్స్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 98484 84843, 7780745490.

KKD(R), కొవ్వాడ సెంటర్ దగ్గర 115 చ||గ|| N/F & 135 చ||గ|| E/Fలో మరియు 60 చ||గ||లలో ఇల్లులు అమ్మకానికి కలవు. ✆ 98490 15134, 90594 71096.

కాకినాడ రూరల్, గంగనాపల్లి, సత్యదేవ గార్డెన్స్, సత్తెమ్మతాడి దగ్గర 243 చ||గ||ల స్థలంలో గల గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ నార్త్ ఫేసింగ్ ఇల్లు అమ్మకము. ✆ 98494 20475.

ప్రపోజ్డ్ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ కారు పార్కింగ్‌తో
ఈస్ట్ ఫేసింగ్ 2 BHK 180 గజములలో,
నార్త్ ఫేసింగ్ 2 BHK 140 గజములలో.
శుభానికేతన్ స్కూల్ దగ్గరలో సర్పవరం, కాకినాడ
90108 87333

RAJAMAHENDRAVARAM CITY

★★★ రాజమండ్రి లాలాచెరువు హౌసింగ్‌బోర్డ్ కాలనీలో MIG NH5కి 1 Km 35x68=265 yards E/F old house sale. ✆ 90301 00536

E/F బిల్డింగ్ అమ్మకం. 62 చ||గల్లో 3 పోర్షన్‌లు, రాజమండ్రి స్టేడియం రోడ్, కోటక్ మహీంద్ర బ్యాంక్ పక్క వీధి, ధనలక్ష్మి సైకిల్ షాప్ పక్క సందులో బ్యాంక్‌లోన్ సౌకర్యం ✆ 98497 26896

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ||గ||ల్లో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలవు. Contact: ✆ 98492 45886.

GROUP HOUSE FOR SALE
రాజానగరానికి 1km దూరంలో ADB రోడ్ సాక్షి దగ్గర, భవాని గార్డెన్స్, వెంకన్నపేట నందు 3 East, 2 West ఫేసింగ్ 2 BHK గల గ్రూప్ హౌస్ అమ్మకమునకు కలదు. (Direct Parties Only)
Cell: 77990 81666

LAND FOR SALE

KAKINADA RURAL

1.15ఎ|| కాకినాడ, కరప, వేములవాడలో రామచంద్రపురం హైవేకు, లేఅవుట్‌నకు, ఇళ్లకు అనుకుని గల పొలం అమ్మకం నో బ్రోకర్స్ ✆ 93999 34499.

KOTHAPETA

పలివెల పరిధి ఖండ్రిగలో స.నెం.747/6, 748/10, 749/9 1.62 ఎ||లు, 749/5, 749/6లో 0.34 మాగాణి భూమి పూర్తి డాక్యుమెంట్‌తో అమ్మకం. ✆ 98482 80204

RAJAMAHENDRAVARAM RURAL

పుణ్యక్షేత్రం దగ్గర, జి.ఎర్రంపాలెం గ్రామంలో, ద్వారపూడికి వెళ్లే రోడ్డు దగ్గరలో నర్సరీకి ఎదురుగా 2 ఎకరాల 30 సెంట్లు గ్రామంలో పొలం అమ్మబడును. ✆ 81216 00573.

GENERAL

పొలం అమ్మబడును
7.44 ఎకరములు
బిల్లానందూరు గ్రామం కోటనందూరు మండలం (తుని దగ్గర) కాకినాడ జిల్లా ఈస్ట్ గోదావరి నందు అమ్మకానికి కలదు.
9866558846
9550783573

6400 sq.yards with 2 roads facing highway in Nidadavole for commercial purposes. Ph.no: 8978378537

450 ఎకరాల్లో ★ అవకాడో ★ పామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

నల్లజర్ల మం, గుండేపల్లి పరిధిలో క్లియర్‌టైటిల్ 3 బోర్ వెల్స్ నీటి వసతి 4 సం|| వయస్సు గల పామాయిల్ తోటభూమి 11.50ఎ|| & సం|| వయస్సు గల పామాయిల్ తోట భూమి 1.50ఎ మొత్తం 13ఎ|| అమ్మకం. ✆ 9908508858, 7382988232

స్థలం అమ్మకం
కాకినాడ జిల్లా, అన్నవరం బైపాస్ రోడ్, శ్రీ సత్యనారాయణస్వామి నమూనా ఆలయం దగ్గరలో 4 ఎకరముల భూమి అమ్మబడును.
Cont: 98491 22371
96031 10500

PLOT FOR SALE

KAKINADA CITY

321sq.yds 40x70 W/F Commercial property for Hospitals, Shops, Offices. Pratap Nagar, Kkd for Sale. No Brokers 93999 34499.

మన కాకినాడకు అతి చేరువలో మెడికవర్ హాస్పిటల్ దగ్గరలో
145 చ||గ||ల ఇంటి స్థలం కేవలం 9,90,000/- లకు మాత్రమే
కార్తికమాసం సందర్భంగా రిజిస్ట్రేషన్ ఛార్జెస్ ఫ్రీ
స్పాట్ రిజిస్ట్రేషన్
96031 94449

కాకినాడ, దేవాలయం వీధిలో అమృతా జ్యూయలరీ పక్కన, CMR జ్యూయలరీ మాల్ ఎదురుగా 330 చ||గ||ల ప్లాట్ 6 అడుగుల దారితో అమ్మకమునకు కలదు. సంప్ర: 99495 07969.

కాకినాడ, శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ దగ్గర S/F 200, E/F 360, తూరంగి కొవ్వూరు రోడ్ E/F 180, నడకుదురు పెట్రోల్ బంక్ Opp. వీధిలో DTCP W/F 205, E/F 245, N/F 245. ✆ 92466 93388.

కాకినాడ, జగన్నాథపురం, మామిడిపల్లి వారి వీధిలో సెయింట్ ఆన్స్ స్కూల్ వెనుక నార్త్‌ఫేసింగ్ 130 గజాలు స్థలం అమ్మకం. ✆ 98484 84753.

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD Road; Contact Cell: 9391711101

407 Sq.Yds. East Facing at Panasapadu (Vi) Nr. Sarpavaram. Brahmin Colony Nr. Vinayaka Temple Contact: 9848020990.

Shubham County Premium Layout 259 Sq.Yds West Facing Turangi Village Price @ 26K Per Sq.Yd Singa Infra ✆ 9100951269.

400 చ||గ|| సామర్లకోట డబుల్ రోడ్డుకు ఆనుకుని ఐడల్ కాలేజ్ ఇంద్రంపాలెం లాకుల వద్ద * ఇల్లు కూడా అమ్మకంనకు కలదు. ✆ 9490952819.

కాకినాడ, తిమ్మాపురం పోలీస్ స్టేషన్ దగ్గర్లో సతీష్‌చంద్ర మార్ట్ 4వ లైన్‌నందు 333 చ||గ|| W/F కాంపౌండ్ వాల్‌తో గల స్థలం అమ్మకం. ✆ 88977 67822

కాకినాడ - సర్పవరం భావనారాయణ స్వామి టెంపుల్ దగ్గర, పోస్టల్ కాలనీ 200 చ||గ|| స్థలం అమ్మకంనకు కలదు. సంప్ర|| 98665 16633.

PITAPURAM

PLOTS FOR SALE
చేబ్రోలు Y జం. 431 చ.గ & 464 చ.గ. (2 ప్లాట్స్) ఈస్ట్ ఫేసింగ్ , కాకినాడ - కత్తిపూడి NH 216 రోడ్ ఫేసింగ్
లొకేషన్: https://tinyurl.com/2nrdxyvk
✆ 9849137721
9849512534

RAJAMAHENDRAVARAM CITY

RJY, JN Road Facing Commercial South facing 400 syds Site for sale direct parties only. ✆ 9951015578

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర రెడీ టు కన్‌స్ట్రక్షన్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్, ✆ 73969 44459.

రాజమండ్రి కోరుకొండ రోడ్ P&T కాలని పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ||గ|| స్థలం & లక్ష్మివరపు పేటలో 3 BHK ఫ్లాట్ 1460 Sft అమ్మకము.Cont: 94942 33889

RJY, వెంకటేశ్వరనగర్ N/E 300 చ||గ||. మున్సిపల్ కోలనీ 266 చ||గ|| నార్త్/F స్థలం అమ్మకం. Contact Cell: 89776 17777.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో DBV.రాజు టౌన్‌షిప్‌లో ఈశాన్యం ఎంట్రన్స్ 20x7, E/W 40, S/N 53 = 250 గజాల స్థలం అమ్మకం. గజం: 18,000. ✆ 88974 05165.

రాజమండ్రి దివాన్‌చెరువు సువర్ణభూమి గేటెడ్ కమ్యూనిటీ లేఔట్ నియర్ BVC ఇంజినీరింగ్ కాలేజ్ N/W కార్నర్, 534 యార్డ్స్ అమ్మకం. ✆ 9491961844

రాజమండ్రి, బొమ్మూరు AMG దగ్గర్లో తక్షణ ఇంటి నిర్మాణం అనువుగా రుడా అప్రూవల్ ప్లాట్స్ అమ్మకం కలవు. లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 9640422999.

రాజమండ్రి, కొంతమూరు చందన రమేష్ లేఅవుట్‌లో 180 గజాల 34x49 కొలతలతో స్థలం అమ్మకం మరియు అద్దెకు డాబాపోర్షన్ కలదు. ✆ 90599 33495, 92480 99184

GENERAL

Rajahmundry Prakashnagar Nr. Mugdha Mall 940 Sq.Yds. E/S Corner Comml., 2)2.50 Acr Land Opp. GIET College. Ct.: 8106588099.

స్థలం అమ్మకం
కోనసీమ జిల్లా, అల్లవరం గ్రామం, దేవగుప్తం రోడ్డు, 3726.80 చ||గ||లు మరియు 5033.6 చ||గ||ల స్థలాలు వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

తాళ్ళపూడి, ఆంధ్రాబ్యాంక్ రోడ్ సూర్య ఇ.మీ. స్కూల్ ఎదురుగా 139/ 125.66/ 173.94/ 122.44/ 143.11 గ|| స్థలం అమ్మకం. ✆ 83090 25067.

స్థలము అమ్మబడును
రాజమండ్రి, జాంపేట, దానవాయిపేటరోడ్‌లో ఆనంద్ రీజెన్సీ హోటల్ పక్కన 2691.35 స్క్వేర్‌యార్డ్స్ స్థలము అమ్మకమునకు కలదు.
కమర్షియల్ కాంప్లెక్స్, రెసిడెన్షియల్ కాంప్లెక్స్, హాస్పిటల్స్, హోటల్స్‌కు అనువైన స్థలము అమ్మబడును.
సంప్రదించండి:
98494 89958
80084 61919

తూ||గో|| జిల్లా, తాళ్ళపూడి మండలం, ప్రక్కిలంక గ్రామంలో మెయిన్‌రోడ్డుని ఆనుకొని 308 చ||గ||లు E/F స్థలం అమ్మకం. Cont: 97049 20412, 97019 41083.

కాకినాడ, రాజారాంమోహన్‌నగర్ రోడ్ No.9లో న్యూ లైఫ్ పబ్లిక్ స్కూల్ దగ్గర N/F 200 చ||గ||లు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. Contact ✆ 98484 47789.

ఆర్థిక రాజధాని వైజాగ్ గూగుల్ వంటి కంపెనీలకు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర VMRDA అప్రూవ్డ్ వెంచర్స్ 70% లోన్ స్థలములు కలవు. ✆ 8328077728, 7780541116.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్డ్ 70% లోన్ 133 గ|| నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

VJA హరివిల్లు క్వాలిటీ డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంజాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీసేల్ ✆ 95427 56666.

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు దగ్గరలో 200 చ||గ|| మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ||గ|| స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

గోకవరం LIC ఆఫీసు ఎదురుగా వున్న టీచర్స్ కాలనీలోని రవీంద్రనాథ్ గారి ఇంటి వెనుక గల 251 గజాల స్థలము అమ్మబడును. ✆: 94409 22063.

266 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. 'ఆదిత్య గ్రీన్‌సిటీ' పెద్దాపురం, పాత పెద్దాపురం రోడ్, ప్లాట్‌నెం.159, E/F, 60 అడుగుల రోడ్ ఫ్రంట్, ఆసక్తి ఉన్నవారు సంప్ర: 99666 98999.

కాకినాడ, చిత్రాడ S.B. వెంచర్స్ నందు 300 చ||గ|| W/S కార్నర్ బిట్ పండూరు లక్ష్మీ వెంచర్స్‌లో డిటిసిపి లేఔట్‌లో 153 చ||గజాల W/N కార్నర్ స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర: 9866516633.

TO LET

TO-LET for 3 BHK Flat with Teak & Rose Wood Doors & Cup Boards Sri Rangarayanim Residency, Bhanugudi Opp. SP Office, Kkd. ✆ 97056 18777, 98488 36987.

రాజమండ్రి JNరోడ్ వార్కర్స్‌రోడ్ 1st వీధి JMK రెసిడెన్సీలో అద్దెకు. 3BHK లగ్జరీ ఫ్లాట్, పూజగది, లిఫ్ట్, జనరేటర్ మున్సిపల్ వాటర్ ✆ 93955 32032.

Kkd, భానుగుడి, శ్రీరామ్‌నగర్ పోస్టాఫీసు ప్రక్కన శ్రీ సూర్యా అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ అద్దెకు కలదు. వెజిటేరియన్స్‌కి మాత్రమే. ✆ 8688077994

కాకినాడ, నాగమల్లితోట జంక్షన్ S.V.రంగారావు విగ్రహం దగ్గర భాగ్యనగర్ గ్యాస్ ఆఫీస్ ఎదురుగా వెంకట్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్, 3 BHK Flat అద్దెకు కలదు. ✆ 92481 45599.

కాకినాడ, GGH పక్కన, క్రేగ్ చర్చి ఎదురుగా వెంపటవారి వీధి, డో.నెం. 23-2-4/3, గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్‌కి, 1st ఫ్లోర్ రెసిడెన్స్‌కి కలిపి బిల్డింగ్ అద్దెకు. Contact: 99634 08787.

COMMERCIAL

GANESH CHOWK, Tanuku 8000 sft Commercial space for Rent. Suitable for Banks, Showroom, Hospital, Play School. ✆ 91775 92229, 90146 52433.

Kakinada Mainroad Masjid Centre East facing G+2 (3 Floors) Shop for Rent. Cont. Cell: 98484 72442.

రాజమండ్రి, లలితానగర్, L.B.శాస్త్రి రోడ్‌లో 2 అంతస్తుల ఇండివిడ్యువల్ బిల్డింగ్, ఆఫీస్‌లు, డెంటల్ హాస్పిటల్, ప్రీ స్కూల్, కోచింగ్ సెంటర్లకు అనువైనది విశాల పార్కింగ్‌తో అద్దెకు. ✆ 7382981111.

హాస్పిటల్/కమర్షియల్‌కు Rjy, దానవాయిపేట, మున్సిపల్ కమిషనర్ గారి బంగ్లా ప్రక్కన, వకుళ చిల్డ్రన్స్ హాస్పిటల్ క్యాంపస్, II ఫ్లోర్, 3500 sft, BED Liftతో అద్దెకు కలదు. సెల్: 98481 83919.

Rjy, లాలాచెరువు, భారత్ పెట్రోల్ బంక్ ఎదుట వీధిలో ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్, 1st ఫ్లోర్, 3.5 BHK రెసిడెన్షియల్/ ఆఫీస్‌లకు అద్దెకు. ✆ 79896 43529.

కాకినాడ, విద్యుత్‌నగర్ వినాయకుని గుడి ఎదురుగా IVR Magnam నందు 1830x2=3660 Sft., 1st ఫ్లోర్ అద్దెకు కలదు. ఆఫీస్, ఎగ్జిక్యూటివ్స్ కొరకు, బ్యాంకులకు. Cont: I.సురేష్, 98495 32758.

రాజమండ్రికి 7 Km దూరంలో పుణ్యక్షేత్రం నుండి సంపతనగరం వెళ్ళే రోడ్‌లో E/F (86x65) 5600 చ||అ|| ఇండస్ట్రియల్ షెడ్ అద్దెకు కలదు. ✆ 93944 08899.

అమలాపురం, B.V.R's ఎస్టేట్స్, ఎర్రవంతెన నుండి చల్లపల్లి రోడ్‌కి 500 మీటర్ల దగ్గరలో కమర్షియల్ ఖాళీస్థలములు, గొడౌన్స్, షాపులు రెడీ టు ఆక్యుపై కలవు. ✆ 98495 30316, 98491 35558.

కాకినాడ, శాంతినగర్, పోస్టల్ కాలనీ దగ్గర 1st ఫ్లోర్ 4,500sft, 2వ ఫ్లోర్ 4,500 sftతో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 98484 84843.

కాకినాడ నరసన్ననగర్ కరణం గారి జం. విక్టరీబజార్ పైన ఫస్ట్‌ఫ్లోర్ 2,500sft. బాల్కనీతో కలిపి కమర్షియల్ స్పేస్ అద్దెకు. లొకేషన్: HDFC బ్యాంక్ఎదురుగా ✆ 88977 67822.

రాజమండ్రి హుకుంపేట జంక్షన్‌లో హైవేకి ఆనుకొని 2500 Sft. గల షోరూమ్ అద్దెకు ఇవ్వబడును. అన్ని సదుపాయాలతో. Cont. Cell: 72075 99660.

JOBS

WANTED TEACHERS to teach 1st to 10th all Subjects (E.M), Attractive Salary & PF. Attend the Interview on 17-11-2025 to 20-11-2025. Cont: Bala Manikanta EM School, Dwarapudi, Cell: 94946 56142.

WANTED STAFF Ravindra High School. Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

WANTED COMPUTER Operator female (MS Office, MS Excel) with speed Typing in English at Amalapuram. Salary upto 18K. ✆ 96184 66665.

Wanted Teachers and Office Assistants Hr Maths, Hr Hindi Graduates, Kakinada. ✆ 95428 61713.

Job Awarness Program Chiefguest TCS Manager Placement Assistance. Qua: 10th to PG ✆ 8885607242

Walk in interview
ORA MOTORS PVT LTD
2 Wheeler Sales Front Office (F) and Sales Executives (M) Mechanics and Water wash Boy
Qly: 10th and Above, Exp: 1yr Age: 18 to 45.
Interview Date
17.11.2025, 9 AM to 4 PM
Location: OPPSITE MAYURI THEATER, Suryanarayana Puram, Kakinada.
Ph: 9281043702, 7731929492

ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి అనుభవం కలిగిన Sr. Accountant (Tally, Gst) & Security Guard (Male) పెద్దాపురం, సామర్లకోట లోకల్ వారు కావలెను. Cont. Cell: 94923 07699.

రామకృష్ణ గ్రూప్, HYD, VJAకు అనుభవం కల్గిన బైక్ మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA, ✆ 94413 81122.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

మారేడుమిల్లిలో రిసార్ట్ నందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్, క్లీనింగ్, కుకింగ్, సూపర్‌వైజింగ్ సిబ్బంది కావలెను. భోజనం వసతి కలదు. సంప్ర: 8878123999.

కాకినాడలో బ్రాహ్మిన్స్ ఇంటిలో ఉంటూ వెజిటేరియన్ వంట, ఇంటిపని చేయు ఏ బాదరబందీ లేని 35 సం||లలోపు బ్రాహ్మిన్స్ స్త్రీ కావలెను. Cont. Cell: 98494 11285.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణీలకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్ ✆ 96035 93843

రామకృష్ణ గ్రూప్, VJA, HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA, ✆ 95736 91122.

రత్నగిరి డెవలపర్స్, కాకినాడ
నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు (M) కావలెను.
Property Manager - 10 No's
Property Advisors - 30 No's
జీతం: ఫిక్స్‌డ్ శాలరీ రూ.15,000/- నుండి 30,000 వరకు
అర్హత: ఏదైనా డిగ్రీ, వయస్సు: 21 సం|| నుండి 35 సం||, యువకులకు అవకాశం.
అడ్రస్: రత్నగిరి డెవలపర్స్ Opp: SP ఆఫీస్ ఎదురు వీధి, SBI ప్రక్కన, వెంకట పద్మ హైట్స్, 2వ అంతస్తు, మాధవనగర్ - కాకినాడ.
Resume Send What'sapp
72868 02999
72868 07999

రామకృష్ణ గ్రూప్, VJA. ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+ వ+ మంచి జీతం. ✆ 90631 72246, 82475 00792

హైదరాబాద్‌లో తెలుగు మాట్లాడే వాళ్ళు ఇంట్లో ఉండి వంట ఇంకా చిన్న పనులు చేయుటకు మనిషి కావలెను. హిందుస్ ప్రిఫర్డ్ శాలరీ: 23000. Contact Cell: 970 425 5514.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు కోఆపరేటివ్ అకౌంట్స్‌లో అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆ 99898 76799.

అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: 20,000 to 25,000 + ఇన్సెంటివ్, నో టార్గెట్స్, 2 వీలర్ మస్ట్. ✆ 73826 65577.

రాజమండ్రిలో BEPL సోలార్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & లైసోనింగ్ కొరకు 2 వీలర్ ఉన్నవారు కావలెను. ✆ 79935 94455, 76809 99871.

కాకినాడ, ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్/ ఇన్‌స్పెక్టర్‌గా పని చేయుటకు కనీసం 4-5 సం|| అనుభవం ఉన్నవారు కావలెను. మాజీ సైనిక ఉద్యోగులకు ప్రాధాన్యత. సంప్రదించండి సెల్: 80085 77055.

రాజమండ్రిలో మాఆఫీస్ నందు పనిచేయుటకు ఆఫీస్ బోయ్ కావలెను. Qualification: Min. 10th, Age: 18-22 Years. Contact Cell: 94949 13128.

రాజమండ్రి డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ శిక్షణ & ఉద్యోగావకాశాలు, ✆ 96661 20044.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు 10th చదివిన బోయ్స్ కావలెను. ESI + PF కూడా ఇవ్వబడును. Cont Cell: 94947 11544, 97017 30347.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

హైదరాబాద్‌లో ఇంట్లో 3 సం|| పాపని చూసుకొనుటకు ఆడ పని మనిషి కావలెను. సంప్ర: Contact: Cell: 79895 44021, 94906 82727.

కాకినాడలో జ్యూయలర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్‌బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం ✆ 88855 92495

కాకినాడ మరియు రాజమండ్రి ఏథర్ ఎలక్ట్రికల్ టూ వీలర్ షోరూంనందు సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. మెకానిక్స్ కూడా కావలెను. ✆ 8008884256.

రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆ 8125976176, 9966005533

యేరుకొండ సౌండ్ సిస్టమ్స్ (Rjy)లోకి సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్, సౌండ్ ఇంజినీర్, టెక్నీషియన్ కావలెను. అనుభవం ఉన్న వాళ్ళకి ప్రాధాన్యత: 9848832038

Male: టీమ్ లీడర్స్, మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు ప్రముఖ ఆక్వాకల్చర్ కంపెనీ కోసం కావలెను. మంచి జీతం+TA. ఫోన్: 7993273886

హెర్బల్ లైఫ్ ఆఫీస్‌నందు టెలికాలింగ్ చేయుటకు యువతులు కావలెను. వయస్సు: 20 to 50 జీతం: 10K to 15K. Q: 10th to డిగ్రీ ✆ 9505642689.

PACE Council వారి మోడల్ ఎంసెట్ మోడల్ నీట్ పరీక్షలు నిర్వహించుటకు మండలాల వారీగా కోఆర్డినేటర్లు కావలెను. ✆ 93901 47316, 89784 02238

తణుకు హోటల్‌లో క్యాషియర్ & సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు 10th క్లాస్ చదివిన స్త్రీ/పురుషులు (వయస్సు 20 సం. పైన) కావలెను. సెల్: 98665 36939.

తణుకులో షాపునందు గుమస్తాగా పనిచేయుటకు కావలెను. ఫ్యామిలీ (కుటుంబం)తో ఉండుటకు వసతి కలదు. 40 సం|| పైన వార్కి ప్రాధాన్యత. ✆ 98660 98144.

WANTED
A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES
AREA MANAGER
FOR SELLING MOTOR INSURANCE
CTC Rs.3.5-4.5 LACS/ANNUM
PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE.
LOCATION
AMALAPURAM, KAKINADA
send your RESUME to
resume@skiretail.in
✆ 9840335849
Ski Retail Capital limited
No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

KKD: Reputed Banksలో Managersగా. Salary, Incentives, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

కాకినాడ, అశోక్‌నగర్‌లో గల ఫంక్షన్ హాలు నందు పని చేయుటకు వాచ్‌మెన్ మరియు సూపర్‌వైజర్ కావలెను. ✆ 96429 20999, 99088 35100.

అన్నవరంలోగల పెట్రోల్‌బంక్ నందు క్లీనింగ్ చేయుటకు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆడ మనిషి కావలెను. ✆ 96429 20999, 99088 35100

కావలెను
రాజమండ్రిలో URHOM ప్రముఖ ఇంటీరియర్ షోరూమ్ నందు పనిచేయుటకు
✦ Tally మరియు అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్ -2
✦ డెకరేటివ్ లైటింగ్ సేల్స్‌లో అనుభవం గల అభ్యర్థులు
✦ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) (ఫర్నిచర్ సేల్స్‌లో 3 సం||లు అనుభవం కలిగి ఉండాలి)
✦ సూపర్‌వైజర్స్ (మాడ్యులర్ కప్‌బోర్డ్స్‌లో అనుభవం కలిగి ఉండాలి)
✦ డ్రైవర్స్
✦ హౌస్‌కీపింగ్ లేడీస్
✦ హెల్పర్స్ ✦ బాయ్స్
కావలెను.
Cont: 99496 69777

HYD, LB నగర్‌లో ప్రముఖ బ్యాంకునకు చెందిన కలెక్షన్ ఏజన్సీనందు టెలీకాలింగ్ చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 79934 77038.

విజయవాడలో ఇంట్లో వంటపని చేయుటకు 35 సం|| దాటిన ఆడ పనిమనిషి కావలెను వసతి & జీతము ఇవ్వబడును. Cont: 96429 62619.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ+ జీ. ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 96769 01122.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు ఆసక్తికల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ ఈస్ట్ గోదావరి లోకల్ & నాన్‌లోకల్ టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+పెట్రోలు అలవెన్సు. ✆ 90008 05659.

MARKETING/ SALES

ప్రముఖ MNC లో మేనేజర్‌గా పనిచేయుటకు డిగ్రీ బైక్ కలిగిన వారు సంప్రదించండి. +9191218 56488 రాజమండ్రి.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.15,000/-, 40 సంవత్సరాల లోపు వారు మాత్రమే. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

రాజమండ్రి, కాకినాడ పరిసర ప్రాంతములలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 16,000/-. Cont: 80990 93344, 93475 64858.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2 SL, 3 AC, 2 AC, 1 AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

జనవరి 20 రైలులో 15 రో, గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో|| రామేశ్వరం, మార్చి 22, 16 రో|| కాశీ, ఏప్రిల్ 20, 14 రో|| ముక్తినాథ్, భో, వ. తో. మల్లాడి టూర్స్. ✆ 98488 28175.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-20 పై
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గవర కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గవర కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గవర కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అమలాపురంలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, సంఘ నాయకులు

నేడు శెట్టిబలిజల వనసమారాధన

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కొంకాపల్లి సత్తెమ్మతల్లి ఆలయం దగ్గర ఆదివారం నిర్వహించబోయే శెట్టిబలిజల కార్తిక వనసమారాధనకు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కోరారు. శనివారం ఆలయం వద్ద మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, సంఘ నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సంఘీయుల ఉద్ధరణ కోసం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్(ఎస్ఏఫ్) స్థాపించామన్నారు. అట్టడుగున ఉన్న సంఘీయులను ఆదుకునేందుకు రూ. కోటి ప్రకటించినట్లు చెప్పారు. వచ్చే సోమవారం నాటికి ఎస్ఏఎఫ్ ఖాతాలో ఆ నగదు జమ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వచ్చిన వారందరూ క్రమశిక్షణతో మెలగాలని కోరారు. వాసంశెట్టి సత్యం, దొంగ శ్రీనివాస్, గుత్తుల సాయి, పలివెల శ్రీను, శెట్టిబలిజ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	111-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న శిక్షణ కలెక్టర్ మనీషా

బిర్సాముండా త్యాగం ప్రతి తరానికీ ఆదర్శం

శంఖవరం: గిరిజన హక్కుల యోధుడు బిర్సాముండా ప్రతి తరానికీ ఆదర్శంగా నిలుస్తాడని కాకినాడ జిల్లా ట్రైనీ కలెక్టర్ మనీషా అన్నారు. పెదమల్లాపురంలో శనివారం బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆదివాసీల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. 'మనభూమి- మన హక్కు' నినాదంతో పోరాడిన యోధుడన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంలో గిరిజన హక్కులను చట్టాలుగా మార్చేందుకు ఆయన చేసినకృషి అభినందనీయమన్నారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ.. ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో 5 మండలాల్లో ఉన్న 59 గిరిజన గ్రామాలను కలిసి పెదమల్లాపురం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని గిరిజనులు ఆమెకు అందజేశారు. గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం చేశారు. గిరిజనులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆమె తిలకించారు. డీటీడీవో నాగ మల్లేశ్వరరావు, బచ్చలగంగ, నాయకులు జర్తా ముసలయ్య, సింహాచలం, బాలరాజు, సర్పంచి నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ఈనాడు ప్రతిభ
https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో ఆహార పంటలే ముఖ్య పంటలు. వరి, గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలోనే దేశం ప్రధాన వాటాదారుగా ఉంది. వరితోపాటు సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పోషకాహార పంటల సాగులోనూ భారత్ మొదటి స్థానంలో ఉంది. ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడంతోపాటు ఎగుమతుల రూపంలో ఇతర దేశాల ఆకలిని తీరుస్తోంది. భిన్న వాతావరణ పరిస్థితులు, ప్రాంతాల వారీగా వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న దేశంలో ముఖ్య ఆహార పంటలు, వాటి సాగు అనుకూలతలు, నేలల రకాలు, ఉత్పత్తి పరిమాణాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సంబంధిత పరిశోధనా కేంద్రాల గురించి తెలుసుకోవాలి.

ఆకలిని గెలిచి.. అన్నపూర్ణగా నిలిచి!

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ

సజ్జ

వర్షపాతం తక్కువ ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తారు. 30-50 సెం.మీ.ల కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా సరిపోతుంది. ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు తట్టుకుంటుంది. సజ్జ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నిస్సార, తేలికపాటి, నల్లరేగడి నేలలు, మెట్ట ప్రాంతాల్లోని ఎర్రనేలలు ఈ పంటకు అనుకూలం. ఇది ఖరీఫ్ పంట, పంట కాలం నాలుగున్నర నెలలు.

రాగులు

వీటిలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రనేలలు, తేలిక రకం నల్లనేలలు, ఇసుక నేలల్లో పండిస్తారు. నీటిపారుదల ఉన్న మాగాణి నేలల్లోనూ పండిస్తారు. 2024-25లో 180 లక్షల టన్నుల ఉత్పత్తితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రాగులు పండిస్తారు. ఇది ఖరీఫ్ పంట. పంట కాలం మూడున్నర నెలలు.

ఆహార పంటలు

దేశవ్యాప్తంగా మూడు పంటకాలాల్లో రెండు రకాల పంటలు పండుతాయి. అవి ఆహార పంటలు, వాణిజ్య/ఆహారేతర పంటలు. స్వాతంత్ర్యానికి పూర్వం భారత్ ఆహారధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే స్థితి ఉండేది. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, పంచవర్ష ప్రణాళికల కారణంగా ఆకలి బాధలను దాటుకుని ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. అన్నపూర్ణగా నిలిచింది. 1951లో దేశ జనాభా 36 కోట్లు, సాగు యోగ్య భూమి 13 కోట్ల హెక్టార్లు ఉండగా, నేడు (2025 నాటికి) 146 కోట్ల జనాభా, సాగు యోగ్య భూమి సుమారు 11 కోట్ల హెక్టార్లుగా ఉంది. పారిశ్రామిక అవసరాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాల కోసం వ్యవసాయ భూములు తగ్గుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లు ఉన్నాయి. అందుకు అనుగుణంగా వివిధ రకాల ఆహార పంటలను పండిస్తున్నారు. ప్రధాన ఆహారపు పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న. వీటితో పాటు సిరిధాన్యాలుగా వ్యవహరించే జొన్న, రాగి, సజ్జ, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు పండిస్తున్నారు. సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు/ పోషక ధాన్యాలని అంటారు.

వరి

వరి పంట సమృద్ధిగా, విశేషంగా పండటానికి అనువైన శీతోష్ణస్థితి చాలా అవసరం. ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాలువలు మొదలైన నీటిపారుదల పద్ధతులు, వసతులు కల్పిస్తే వరి బాగా పండుతుంది. దేశంలో అధిక శాతం జనాభా ఆహారపంట వరి. దేశవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు. వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. పంట కాలం 120 రోజులు. వర్షపాతం 150 - 200 సెం.మీ.లు, ఉష్ణోగ్రత సగటున 25 డిగ్రీలు అవసరం. రేగడి, ఒండ్రు, ఇసుక పొర నేలలు అనుకూలం.

* వరి ఉత్పత్తిలో భారత్ గతంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉండేది. ప్రస్తుతం (2024-25) 150 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మొదటి స్థానంలో నిలిచింది. అదే సమయంలో చైనాలో 145.28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

జొన్న

దీన్ని వర్షాధార పంటగా చెప్పొచ్చు. వర్షపాతం 50 సెం.మీ.ల కన్నా తక్కువగా ఉన్నప్పటికీ, సగటు ఉష్ణోగ్రత 25-35 డిగ్రీలు కావాలి. దక్కన్ పీఠభూమిలోని ప్రజల ప్రధాన ఆహార పంట. జొన్న ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. పంటకాలం నాలుగున్నర నెలలు.

బార్లీ

ఎక్కువగా ఉత్తర భారతంలో, ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో పండుతుంది. గోధుమ కన్నా తక్కువ నీటివసతులున్న ప్రాంతాల్లో పండిస్తారు. వర్షపాతం 50-70 సెం.మీ., ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల వరకు అవసరం. ఇది భారతదేశ శీతాకాల పంట (రబీ). తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఈ పంటకు అనుకూలం. పంట కాలం ఐదు నెలలు.

ఓట్స్

ఈ పంటకు వర్షపాతం 80-100 సెం.మీ. వరకు, ఉష్ణోగ్రత 15-25 డిగ్రీల వరకు అవసరం. సాగుకు సారవంతమైన నేలలు కావాలి, ఉష్ణ ప్రాంతాలు అనుకూలం.

గోధుమ

ఇది సమశీతోష్ణ ప్రాంతపు పంట. రబీలో ఉత్తర భారతదేశ ప్రధాన పంట. సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీలు, వర్షపాతం 50-75 సెం.మీ. అవసరం. పంటకాలం ఐదు నెలలు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ 2024-25లో రెండో స్థానం(117.5 మి.మెట్రిక్ టన్నులు)లో ఉండగా, చైనా మొదటి స్థానం (140 మి.మెట్రిక్ టన్నులు)లో ఉంది.

మొక్కజొన్న

ఇది పేదల ఆహార పంట. ప్రధానంగా ఖరీఫ్‌లో సాగవుతుంది. పంట కాలం నాలుగు నెలలు. వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 18-27 డిగ్రీల వరకు అవసరం. ఇసుక రేగడి నేలలు అనుకూలం. నేల ఎంత మెత్తగా ఉంటే పంట దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. 2024-25లో దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 423 లక్షల మెట్రిక్ టన్నులు.

కొర్రలు

ఇవి జొన్నల మాదిరిగా ఉండి, గింజలు చిన్న పరిమాణంలో ఉంటాయి. వర్షాకాలంలో సాగు ప్రారంభిస్తారు. జొన్నలకన్నా తక్కువ వర్షపాతం సరిపోతుంది. 2024లో ప్రపంచ కొర్రల ఉత్పత్తిలో 15 మిలియన్ టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది (నైజీరియా, చైనాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి).

ముఖ్యాంశాలు



* ప్రస్తుతం దేశంలో సాగులో ఉన్న భూమి - 11 కోట్ల హెక్టార్లు.
* సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు, పోషక ధాన్యాలు అని కూడా అంటారు.
* ప్రపంచ వరి ఉత్పత్తిలో భారత్ స్థానం - ప్రథమ స్థానం.
* ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ స్థానం - ద్వితీయ స్థానం.
* పేదల ఆహార పంట - మొక్కజొన్న.
* జొన్న ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ స్థానం - 5వ స్థానం.
* ప్రపంచ సజ్జల ఉత్పత్తిలో భారత్ స్థానం - మొదటి స్థానం.
* రాగులు ఎక్కువగా పండించే రాష్ట్రం - కర్ణాటక.
* బార్లీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం - ఉత్తర్‌ప్రదేశ్.
* కేంద్ర వరి పరిశోధన కేంద్రం ఉన్న ప్రాంతం - కటక్ (ఒడిశా)
* హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో ఉన్న పరిశోధనా కేంద్రం గోధుమ, బార్లీలకు సంబంధించింది.
* అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023.

రచయిత: డాక్టర్ గోరుగంటి ఆనంద్

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

■ అంతర్జాతీయ టీ-20 క్రికెట్ పోటీల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (64 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు.) జ: అర్షదీప్ సింగ్

■ అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? జ: సెప్టెంబరు 18 (ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. 'ఎవిడెన్స్ ఈక్వల్ పే ఫర్ వర్క్ ఆఫ్ ఈక్వల్ వాల్యూ టు ఎన్ష్యూర్ ఉమెన్స్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్, సోషల్ జస్టిస్, అండ్ ఓవరాల్ ఎకనామిక్ గ్రోత్' అనేది 2025 థీమ్.)

■ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రాప్యతను పెంచడం, భారతదేశ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా వ్యవహరించడానికి ఇటీవల ఏ సంస్థకు ఆర్బీఐ తుది అనుమతి ఇచ్చింది? జ: ఫోన్ పే

■ నీరజ్ ఘెయ్వాన్ దర్శకత్వం వహించిన ఏ హిందీ చిత్రం 2026 ఆస్కార్ అవార్డులకు ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారత్ తరఫున అధికారిక ఎంట్రీగా ఎంపికైంది? జ: 'హోమ్ బౌండ్'

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ ఉద్యోగాలు (103)
చివరి తేదీ: 17 నవంబరు, 2025

☛ ఎన్ఈఈపీసీఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
చివరితేదీ: 17 నవంబరు, 2025

క్యాంపస్ కొలువు సాధనకో వ్యూహం! — జాబ్ స్కిల్స్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు వందలు, వేలల్లో విద్యార్థులు హాజరవుతుంటే ఎంపికయ్యేవారు మాత్రం పదుల సంఖ్యలోనే ఉంటున్నారు. ఆ కొద్దిమంది విజేతల్లో ఒకరుగా నిలవాలంటే ముందుగా సొంత బలాలు బలహీనతలను తెలుసుకోవాలి. అందుబాటులో ఉన్న అవకాశాలను అంచనా వేసుకోవాలి. దాంతోపాటు ఉద్యోగానికి తామే తగిన అభ్యర్థి అని ఇంటర్వ్యూ చేసే సంస్థకు నిరూపించుకోవాలి. దాని కోసం మంచి వ్యూహాన్ని అనుసరించాలి. గతంలో ఎంపికైనవారి అనుభవాలను సేకరించుకోవాలి. వాటి ఆధారంగా తమ నైపుణ్యాలకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అలాంటి స్కిల్స్‌ను పెంపొందించుకునే విధానాలనూ తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
జోనల్ ఆఫీస్-హైదరాబాద్: 3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ MLA క్వార్టర్స్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029. ఫోన్: 040-23287211 / 244 / 262.

లీజుకు ఆవరణ సేకరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్ చెరువు లో తమ బ్రాంచిను ఏర్పాటు చేయడానికి బ్యాంక్ అవసరాలకు అనుగుణంగా తగినంత విద్యుత్ సహా అన్ని సౌకర్యాలతో కూడిన, 1800-1930 చదరపు అడుగుల ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని భవనం కోసం యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల నుండి ఆఫర్లను బ్యాంక్ వారు ఆహ్వానిస్తున్నారు. ఈ ఆవరణలు వెంటనే లేదా మూడు నెలల లోపు స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఆసక్తి గలవారు తమ ఆఫర్లను "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని సూచించిన రెండు వేర్వేరు సీల్డ్ కవర్లలో పైన పేర్కొన్న చిరునామాకు ది.01.12.2025 లోపు పంపాలి. ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ విభాగాలకు చెందిన భవనాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పూర్తి వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ www.bankofbaroda.com లోని టెండర్స్ సెక్షన్‌ను సందర్శించండి. ఎటువంటి కారణం చెప్పకుండా ఏ ఆఫర్‌నైనా అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంక్‌కు ఉంది.
దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ & సమయం: 01.12.2025, మధ్యాహ్నం 03:00 గంటల వరకు.
తేది: 16-11-2025, స్థలం: హైదరాబాద్ — జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

లోవ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

తుని గ్రామీణం: తలుపులమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య, గోపీనాథ్ దంపతులు రూ.లక్ష విరాళం అందించారు. శనివారం ఆ మొత్తాన్ని చెక్కురూపంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరాజుకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయఅభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేద్దాం

ప్రదర్శనగా వస్తున్న నాయకులు, కార్యకర్తలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: అమరవీరుల స్ఫూర్తితో నియంతృత్వ, దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడదామని, వారి ఆశయ సాధనకు కృషి చేద్దామని ఏపీఆర్‌సీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. గోదావరిలోయ ప్రతిఘటన పోరాట ఉద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, ఏఐఎఫ్‌టీయూ, ప్రగతిశీల మహిళా సంఘం, పిడిఎస్‌యు(వి), ప్రజా సంఘాల ఉమ్మడి తూ.గో. జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శనివారం కచేరిపేట యూటీఎఫ్ హోంలో సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత బాలాజీచెరువు సెంటర్ నుంచి ఎర్రజెండాలతో ప్రదర్శన జరిగింది. అనంతరం ఏపీఆర్‌సీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు అధ్యక్షతన జరిగిన సభలో వీరాంజనేయులు మాట్లాడుతూ దోపిడీ, పీడన అసమానతలు లేని సమాజం కోసం అనేకమంది బూటకపు ఎన్‌కౌంటర్లలో అసువులు బాశారన్నారు. ప్రస్తుతం హక్కులకోసం పోరాడుతున్న వారిని అక్రమ నిర్బంధాలు, అరెస్టులతో అణచివేస్తున్నారని ఆరోపించారు. ఆయా సంఘాల నాయకులు కె.అంజిబాబు, మడికి సత్యం, నారాయణమూర్తి, కె.సతీష్, దుర్గాదేవి, రత్నం, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భావనారాయణస్వామికి టెలికం జీఎం పూజలు

సర్పవరం ఆలయంలో రాష్ట్ర టెలికం శాఖ జీఎం అమరేంద్రరెడ్డి

సర్పవరం, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి శనివారం కాకినాడ అర్బన్, గ్రామీణ మండలంలోని శివకేశవుల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పవరం భావనారాయణస్వామిని రాష్ట్ర టెలికం శాఖ జీఎం అమరేంద్రరెడ్డి దంపతులు దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ఈవో శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ దంగేటి వెంకట పద్మనాభం, తండ్రి : శ్రీ డి. చంద్ర శేఖర్, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.జి-4, సాగర్ అపార్ట్‌మెంట్, మోబర్లీ పేట, అమలాపురం, తూర్పుగోదావరిజిల్లా. మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.5-3-17, కూచిమంచి వారి అగ్రహారం, బసవ సింహాద్రి కాంప్లెక్స్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. శ్రీ నారగాని సూరిబాబు (హామీదారు), తండ్రి: శ్రీ నారగాని పకీరు (లేటు), డి.నెం.30-5-25, పడమర వీధి, వంగాయగూడెం సెంటర్ దగ్గర, కొబ్బరితోట, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534001. డిమాండ్ నోటీసు తేది: 01-12-2021
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.30-11-2021 నాటికి రూ.7,03,28,364/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.10-11-2025 నాటికి రూ.13,03,16,817/- + తేది.11.11.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఐటమ్ నెం.1 : రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-16-48, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : పంట కాలువ, పడమర : బి షెడ్యూలులోని ఆస్తి (అనగా నారగాని నాగభూషణం గారికి చెందిన ఆస్తి), ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర.
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.2 : రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-11-75, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపున ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఐటమ్ నెం.1 అనగా నారగాని సూరిబాబు గారి ఆస్తి, దక్షిణం : పంట కాలువ, పడమర: కాటూరి కోటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర. పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.1 & 2 రెండూ కలిపి మొత్తం విస్తీర్ణం 5372.40 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.3,76,00,000/- | ధరావత్తు : రూ.37,60,000/- | బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 22-12-2025 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 17-11-2025 నుండి 21-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) [illegible] www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices [illegible] M/s. PSB Alliance & M/s. Baanknet [illegible] https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com [illegible] Mail ID : support.baanknet@psballiance.com [illegible]
2) [illegible]
[illegible]
తేది: 10-11-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పరిశుభ్రతే ధ్యేయం

మానవహారం నిర్వహిస్తున్న ఉద్యోగులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. రెవెన్యూ, పౌరసరఫరాలు, వయోజనవిద్య శాఖల ఉద్యోగులు, వికాస సిబ్బంది చేతులు కడగడం, కలెక్టరేట్ ప్రాంగణంలో చెత్త తరలింపు, వ్యక్తిగత మరుగుదొడ్ల శుభ్రం చేయడం తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మానవహారం నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి సాధనా రామ్మోహన్, వికాస పీడీ కె.లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమణ

'కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలి'

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తుల రమణ కోరారు. జగన్నాథపురంలో శనివారం సంఘ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయాలని, ఆ తర్వాతే ఎన్నికలు జరపాలని సూచించారు. బీసీలకు రక్షణ చట్టాన్ని త్వరగా అమల్లోకి తేవాలని కోరారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నే నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు బడే వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లిపూడి శివాజీ, దారపు శిరీష, వంకా మాలతి, తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న డీఐవో డా.సుబ్బరాజు తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సుబ్బరాజు పేర్కొన్నారు. జాతీయ నవజాత శిశువుల వారోత్సవాల్లో భాగంగా శనివారం జీజీహెచ్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఐవో మాట్లాడుతూ బిడ్డ జననం తర్వాత తక్షణ సంరక్షణ, శరీరాన్ని పొడిగా తుడవడం, చర్మ స్పర్శ, గంటలోపు తల్లిపాలు పట్టడం ప్రారంభించాలన్నారు. మొదటి స్నానం 24 గంటల తర్వాత చేయించాలని, 6 నెలల వరకూ తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని పేర్కొన్నారు. పీడియాట్రిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వెంకటేశ్వర్లు, డా.అలీషా, డా.సుబ్రహ్మణ్యం, డా.స్వాతి, పీజీ వైద్యులు, జీజీహెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.

అనుబంధం XXVII హైపోథికేషన్ క్రింద స్వాధీనత ప్రకటన (చరాస్తి కొరకు)

కెనరా బ్యాంక్, కాకినాడ మెయిన్-I బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు హైపోథికేషన్ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: శ్రీ మల్లిశెట్టి శేఖర్ కుమార్, తండ్రి : మల్లిశెట్టి సత్యనారాయణ రావు వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ.6,07,676.62/- (అక్షరాల ఆరు లక్షల ఏడు వేల ఆరు వందల డెబ్బై ఆరు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) ఈ నోటీస్ అందిన తేది నుండి 15 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 06.10.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, మీరు/ మీ కంపెనీ/ సంస్థ/ LLP ద్వారా మా బ్యాంక్ ఒప్పంద ప్రకారం తేది 30.01.2019 నాటి హైపోథికేషన్ ఒప్పందం/ ఋణ ఒప్పందం పరంగా దాని హక్కును వినియోగించుకుని, ఈ దిగువ ఆస్తిని సంతకందారు అధికారి తేది.10.11.2025 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు హైపోథికేటెడ్ వాహనం/ P&M/ స్టాక్‌తో వ్యవహరించవద్దని మరియు చరాస్తులతో జరిగే ఏవైనా లావాదేవీలు అయిన కెనరా బ్యాంక్‌కు చెల్లించవలిసిన బకాయి రూ.10,00,000/- + వడ్డీ మొత్తమునకు లోబడివుంటాయి (హైపోథికేషన్/ప్లెడ్జ్).
హైపోథికేటెడ్ వాహనం/P&M/స్టాక్ యొక్క వివరములు: (హైపోథికేటెడ్ ఆస్తుల షెడ్యూల్)

Description of Vehicle	Regn No & Date	Engine No.	Chasis No	Colour
Mahindra Marazzo	AP39J7575 26.02.2019	ESJZK03558	MA1WA2ES1J2L48993	DESAT Silver

తేది: 10.11.2025, ప్రదేశం: కాకినాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పగలు రెక్కీ.. రాత్రి చోరీ

ఐదుగురి అరెస్టు

చోరీ సొత్తును పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఇళ్లల్లోకి చొరబడి చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను కాకినాడ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.42,60,000 విలువైన 331 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ బిందుమాధవ్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కేసు వివరాలు వెల్లడించారు. కాకినాడ వన్‌టౌన్, త్రీటౌన్, పోర్టు, ఇంద్రపాలెం, కరప తదితర పోలీసుస్టేషన్ల పరిధిలో జరిగిన 7 చోరీ ఘటనలకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా శనివారం స్థానిక చీడిగ వంతెన, పర్లోవపేట డంపింగ్ యార్డ్ వద్ద నిందితులను అరెస్ట్ చేశారు. వీరిలో కాకినాడ పరలోవపేటకి చెందిన సుంకర తేజ, సుంకర అచ్యుత వరప్రసాద్, బండి హారిక, కర్రి నాని, కార్తిక్ ఉన్నారు. మరో ఇద్దరు నిందితులు కర్రి దుర్గాప్రసాద్, కటకం పద్మరాజు పరారీలో ఉన్నారు. వీరిలో సుంకర తేజ తాళాలు వేసి ఉన్న ఇళ్లను పగలు రెక్కీ నిర్వహించి గుర్తిస్తాడు. తర్వాత బయట కిటికీల వద్ద, షూల్లో దాచిపెట్టిన తాళాలను వెతికి మిగిలిన వారితో కలిసి సొత్తు చోరీ చేస్తాడు. ఆభరణాలను అచ్యుత వరప్రసాద్‌కు దగ్గర బంధువైన కటకం పద్మరాజుకు అమ్ముతూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బయటకు వెళ్లినపుడు ఇళ్లకు తాళాలు కనబడేలా వేయొద్దని, తాళం చెవులను కిటికీల వద్ద, షూ స్టాండ్, ఇతర చోట్ల ఉంచొద్దని సూచించారు. ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, సీసీఎస్ సీఐ వి.కృష్ణ, పోర్టు సీఐ పి.సునీల్‌కుమార్, రూరల్ సీఐ చైతన్యకృష్ణ తదితరులున్నారు. నిందితుల అరెస్టుకు కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 24, 26, వంకాయలు- 50, 58, 78, బెండకాయలు- 60, పచ్చిమిర్చి- 36, 38, 58, కాకరకాయ- 50, బీర- 50, 58, కాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 38, క్యారెట్- 60, దొండకాయలు- 62, బంగాళాదుంపలు- 23, 27, చిక్కుళ్లు- 22, 28, గోరుచిక్కుళ్లు- 36, దోసకాయలు- 32, చిక్కుళ్లు- 66, 88, చేమదుంపలు- 30, 38, బీట్‌రూట్- 56, కీరదోస- 36, బీన్స్‌కాయలు- 80, అల్లం- 64, క్యాప్సికం- 86, బొబ్బర్లు- 56, చిలకడదుంపలు- 40, ఒకటి పొట్లకాయ ఆనపకాయ- 45, 50, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 6, 8, మునగ కాడ- 7, 10, మామిడికాయ- 12, 15, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- కాంత, ప్రిడేటర్, బాహుబలి ది ఎపిక్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- కాంత, ఆర్యన్, మాస్ జాతర, లక్ష్మీ- శివ, సత్యగౌరి -గత వైభవం, తిరుమల - సంతాన ప్రాప్తిరస్తు, సీఅండ్‌సీ 1- జటాధర, సీఅండ్‌సీ 2- జిగ్రిస్, శ్రీప్రియ - నువ్వొస్తానంటే నేనొద్దంటానా(ఉమ), మాస్ జాతర, పద్మప్రియ- దిగర్ల్‌ఫ్రెండ్, సూర్య1(వాకలపూడి) - మాస్ జాతర, సూర్య 2 -. జటాధర.

తుని.. బస్సులేవని?

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ ఆర్టీసీ బస్టాండు శనివారం ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడింది. తుని వైపు వెళ్లే మార్గంలో సమయానికి బస్సులు లేకపోవడంతో వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వీరితో పాటు కళాశాల విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ప్రతి 15, 20 నిమిషాలకో తుని బస్సు ఉందని అధికారులు చెబుతున్నా.. గంటకు పైగా నిరీక్షిస్తున్నా ఒక్క బస్సు రాలేదని పలువురు వాపోయారు. ఎట్టకేలకు ఒకటి రాగా, అది వెంటనే నిండుకోవడంతో మహిళా ప్రయాణికులు, వృద్ధులు ఎక్కలేకపోయారు. రద్దీ సమయంలో అయినా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

చదువుతోనే అభ్యున్నతి

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని కాకినాడ జగన్నాథపురంలో గల అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'అందరూ చదవాలి.. చదువుతోనే అభివృద్ధి సాధ్యం' అంటూ విద్యార్థినులు నినాదాలు చేశారు. ప్రిన్సిపల్ డా. వి. అనంతలక్ష్మి, లైబ్రరీ ఇన్‌ఛార్జి డా. ఎం. సులక్షణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం. వసంత లక్ష్మి, అకడమిక్ కోఆర్డినేటర్ సంజోత, డా. కె. యమున, ఎం. ప్రత్యూష, అధ్యాపకులు పాల్గొన్నారు.
–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

శబరిమలకు రైట్‌రైట్

కాకినాడ డిపో నుంచి శబరిమలకు బయల్దేరనున్న రెండు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులను శనివారం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ బస్సులు శ్రీశైలం, మహానంది, కాణిపాకం, అరుణాచలం, పళని, ఎరిమేలు మీదుగా పంబ చేరుకుంటాయన్నారు. తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి, త్రివేండ్రం, రామేశ్వరం, మధుర, శ్రీరంగం, కంచి, తిరుపతి, కాళహస్తి, విజయవాడ మీదుగా ఈ నెల 25న కాకినాడ వస్తాయని చెప్పారు. భక్తుల కోరిక మేరకు వారు ప్రాంతానికి ప్రత్యేక బస్సులను పంపిస్తామని పేర్కొన్నారు. అసిస్టెంట్ మేనేజర్ టి. బాలకృష్ణ, స్టేషన్ మేనేజర్ వి. ధర్మారావు, పీఆర్వో సిహెచ్. వెంకటరాజు, సిబ్బంది పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ॥ 10 - మ॥ 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

వీధిదీపం వెలిగింది..

స్పందనకు వందనం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జయేంద్రనగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన వీధిదీపం వెలగడం లేదు. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టడంతో దీపాలు వెలిగాయి.

కదలవు.. కదలనివ్వవు

రోడ్లపై పశువుల తిష్టతో పెరుగుతున్న ప్రమాదాలు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

✦ మూడు నెలల కిందట కాకినాడ చెందిన ఓ లెక్చరర్ ద్విచక్రవాహనంపై వెళ్తూ స్థానిక డీమార్ట్ సమీపంలో రహదారిపై బీఠాయించి ఉన్న ఆవు కనపడక పోవడంతో ఢీకొని పడిపోయారు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో ఉన్న ఆయనను జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతిచెందారు.

✦ గతేడాది స్థానిక జగన్నాథపురంలో ఓ వృద్ధుడు నడిచి వెళ్తుండగా ఓ ఆవు దాడి చేసింది. దాంతో ఆయన పక్కనే ఉన్న డ్రైనేజీలో పడిపోయారు. తీవ్రగాయాలతో జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ కొన్నిరోజులకు చనిపోయారు.

కాకినాడ నగరంలోని పలు ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద పశువుల సంచారం రోజురోజుకూ ఎక్కువవుతోంది. దాంతో ప్రజలు, వాహనదారులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అనేక కూడళ్ల వద్ద ఇవి అడ్డు రావడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్నిసార్లు అవి దాడులు చేస్తున్నాయి. గతంలో నగరపాలకసంస్థ అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి పశువుల సంచారాన్ని కొంత మేర అరికట్టారు. చాలాకాలంగా వీటిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారుతోంది.

గొడారిగుంట రోడ్డులో రోడ్డుకు అడ్డుగా పశువులు

ఈ ప్రాంతాల్లో ఎక్కువ..

కాకినాడ పెద్దమార్కెట్, డెయిరీఫాం సెంటర్, గొడారిగుంట, పల్లంరాజునగర్, శాంతినగర్, మెయిన్‌రోడ్డు, సినిమారోడ్డు, గాంధీనగర్, దుమ్ములపేట, సంజయ్‌నగర్, జగన్నాథపురం తదితర కూడళ్లు, ప్రధాన రహదారులపై నిత్యం పశువులు అడ్డుగా ఉంటున్నాయి. రాత్రిపూట మరింత ఎక్కువగా తిష్ట వేస్తున్నాయి. చీకట్లో అవి కనిపించక పలువురు వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు.

బయటకు వెళ్లాలంటే భయమేస్తోంది..

నగరంలో అనేక వీధుల్లో పశువులు ఇష్టారాజ్యంగా సంచరిస్తున్నాయి. దాంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వాహనాలపై వెళ్తున్న వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు ప్రమాదాలకు గురవుతున్నారు. బయటకు వెళ్లాలంటే భయమేస్తోంది. పిల్లలను ఆడుకునేందుకు పంపాలన్నా ఆందోళన చెందుతున్నాం. అధికారులు వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. – శివాజీ, గొడారిగుంట

నేడు ఏపీఎంఈడబ్ల్యూయూ సమావేశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ (ఏపీఎంఈడబ్ల్యూయూ) జిల్లా శాఖ సమావేశాన్ని ఆదివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక కొళాయిచెరువు ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి శంభూప్రసాద్ తెలిపారు. ఇంజినీరింగ్ వర్కర్స్ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పీఆర్ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఉన్నత విద్యాశాఖ షెడ్యూల్‌ను విడుదల చేసిందని కళాశాల ప్రిన్సిపల్ డా. కె. ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణ ప్రవేశాలు (స్పాట్ అడ్మిషన్ల) కోసం ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, ఎంపిక జాబితాను ఈనెల 21న కళాశాలలో ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. కళాశాలలో కోర్సుల ఖాళీల వివరాలకు prgc.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

విద్యా ప్రమాణాలు పెరగాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచాలని డీఈవో పిల్లి రమేష్ పేర్కొన్నారు. స్థానిక సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో శనివారం ఎంఈవోలతో ఆయన సమీక్ష నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ విద్యావనరుల కేంద్రాలకు వచ్చే నిధులను సక్రమంగా వినియోగించాలన్నారు. పరీక్షల్లో వచ్చిన మార్కులను పొందుపరిచి పిల్లలకు హోలిస్టిక్ ప్రోగ్రెసివ్ కార్డులను పంపిణీ చేయాలని డీఈవో ఆదేశించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా కమిటీ సమావేశాలు నిర్వహణపై చర్చించారు. సమగ్ర శిక్షా ఏఎంవో జగన్మోహన్, డీసీఈబీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రమేష్

పఠన సంస్కృతిని పెంపొందించుకోవాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: సమాజంలో పఠన సంస్కృతిని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకుని, పుస్తకాల పట్ల ప్రేమను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏదైనా విషయంలో తెలుసుకోవాలనే ఉత్సాహం ఉన్న వారికి గ్రంథాలయం ఒక విజ్ఞాన కూడలి అని పేర్కొన్నారు. జిల్లా అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ జి. సత్యనారాయణ, ఆడిట్ ఆఫీసర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్. సిహెచ్. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రాజాట్యాంకు పార్కు ఆవరణలోని గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శనను పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి. నాగమణి ప్రారంభించారు. రామకృష్ణారావుపేట, జగన్నాథపురం గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న డీఈవో రమేష్, విద్యార్థులు

గాంధీనగర్‌లో పుస్తకాలను పరిశీలిస్తున్న పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ నాగమణి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం ఎంతగా విస్తరిస్తున్నా అందుకు మార్గదర్శకంగా పుస్తకాలు నిలుస్తాయని ఐడియల్ గ్రూప్ ఇనిస్టిట్యూషన్స్ గవర్నింగ్ బాడీ సభ్యుడు జి. వి. కృష్ణంరాజు పేర్కొన్నారు. విద్యుత్‌నగర్‌లోని ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు తరలివచ్చి తిలకించారు. ప్రిన్సిపల్ టి. శ్రీకాంత్, ఏవో జీవీకే వర్మ, లైబ్రేరియన్ కె. సాయిబాబు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్' విజయవంతానికి పిలుపు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ఈ నెల 20న భవన నిర్మాణ కార్మికులు తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా కోశాధికారి ఓరుగంటి నందీశ్వరుడు పిలుపునిచ్చారు. శనివారం చేబ్రోలులో పోస్టర్ ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్‌లో క్లయిమ్‌లను సత్వరం పరిష్కరించి ఆర్థిక సాయం విడుదల చేయాలని, స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించాలని, 50 ఏళ్లు నిండిన వారికి పింఛను ఇవ్వాలని కోరారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమణ, రవిబాబు పాల్గొన్నారు.

ప్రజలను విభజించే చర్యలు తగవు

గాంధీనగర్: దేశభక్తి పేరుతో ప్రజలను విభజించే ఎత్తుగడలు వేస్తున్న కొందరి ఆగడాలను ప్రజలు వ్యతిరేకించాలని సీపీఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు పేర్కొన్నారు. శనివారం గాంధీనగర్ పార్కు వద్ద ఆయన మాట్లాడుతూ పార్కు దక్షిణం రోడ్డు పేరు మార్చడం సమంజసంగా లేదని నగరపాలక సంస్థ అధికారులకు విన్నవించామని పేర్కొన్నారు.

గుంతతో చింత..

కాకినాడ శ్రీనగర్ ప్రధాన రహదారిపై గుంత ప్రమాదకరంగా ఉంది. వర్షాలు పడినపుడు అందులో నీరు చేరి కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గుంతలతో ట్రాఫిక్‌కు సైతం అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

నిర్లక్ష్యం మానైంది..

నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగించే కాకినాడ నగరం జగన్నాథపురంలోని ఎన్టీఆర్ వారధి వద్ద పరిస్థితి ఇది.. వంతెన గోడపై ఓ రావి చెట్టు మొలిచి వంతెన కన్నా ఎత్తుగా పెరిగింది.. ఆదిలోనే పట్టించుకోవాల్సిన అధికారులు ఇన్నాళ్లు చూసి చూడనట్లు వ్యవహరించారు. దీంతో చెట్టు వేర్లు వంతెనలోకి చొరబడటంతో వారధిని బలహీనం చేస్తున్నాయి. ఇలానే వదిలేస్తే భవిష్యత్తులో వంతెనకు పెను ప్రమాదం వాటిల్లే అవకాశముంది. – ఈనాడు, కాకినాడ

చెత్త కుప్పలు ఇలా.. తొలగించకుంటే ఎలా

నగరంలోని సిద్ధార్థనగర్ రెండో వీధిలో చెత్త కుప్పలా పేరుకుపోయింది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు విరిగిన చెట్టు కొమ్మలు సైతం వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. నగర పాలక సంస్థ సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గాంధీనగర్

రోడ్డుపైకి మురుగు..

కాకినాడ 8వ డివిజన్ పరిధిలోని బాలవెంకట్‌నగర్ వాటర్ ట్యాంకుల వెనుక వైపు రహదారిలో కాలువ పూడుకుపోవడంతో మురుగంతా రోడ్డుపైకి చేరుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. తీవ్ర దుర్వాసనకు తోడు సాయంత్రం దోమల కాటుకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. SHRIRAM FINANCE LIMITED, DWARAKA NAGAR Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan **Mr. PASUPULETI MANOJ RAVI KANTH** S/o Late P James Herbert by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices, otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Erstwhile East Godavari District, presently Kakinada District, Tuni Sub-District, Sankhavaram Mandalam, Sankhavaram Gram panchayat and village accounts, zeriothy wet land covered by S. No.30-1 an extent of Ac.0.20 cents or 968 Sq. yards of vacant site is bounded by:

EAST: Puntha; **SOUTH:** Land of K Raja Rao; **WEST:** Land of Padala Venkata Rao; **NORTH:** Land of P Manoj Ravikanth

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
VISAKHAPATNAM Dt.13.11.2025.
Cell No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

పరిశుభ్రతే ధ్యేయం

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపల్ డా. ఆంజనేయులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సిబ్బందితో డీఎంహెచ్‌వో డా. నరసింహనాయక్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రం చేశారు. డీఎల్ఏటీసీవో డా. చలమయ్య, డీఐవో డా. సుబ్బరాజు, డా. ప్రభాకర్, డా. అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడ నగరం,: పరిసరాల పరిశుభ్రతతో పాటే వ్యక్తిగత శుభ్రత కూడా అవసరమేనని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆంజనేయులు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు సాసా థీమ్‌పై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులతో ప్రిన్సిపల్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అవగాహన ర్యాలీని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ సంజీవ్‌కుమార్, సాసా కన్వీనర్ పావని, పాల్గొన్నారు.

గాంధీనగర్: పరిశుభ్రత అనేది ఆరోగ్యానికి పునాదని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు, తన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని డాక్టర్ డి. వి. వి. సత్యనారాయణ అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా జేఎన్‌టీయూకే, యూసీఈకేలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జేఎన్‌టీయూకే ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి. శ్యామ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తిక ఏకాదశి పూజలు

ప్రత్యేక అలంకారంలో వేంకటేశ్వరస్వామి

శిరిడీసాయిబాబాకు అభిషేకాలు చేస్తున్న అర్చకులు, భక్తులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: పవిత్ర కార్తిక మాసం సందర్భంగా గొడారిగుంట మూడు గుళ్ల సెంటర్‌లో ప్రశాంత మందిర్‌లో కొలువైన శిర్డీ సాయిబాబా వారికి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆర్యవైశ్య శ్రీనివాస భక్తబృందం శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భూసమేత వేంకటేశ్వరస్వామికి విశేష అలంకారం చేశారు.

ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రయాణంలో పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: రైలు ప్రయాణ సమయంలో పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్. వెంకట్రావు సూచించారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ పీడీ సిహెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు జిల్లా బాలల, సంరక్షణ అధికారులు వెంకట్రావు, జె. విజయ, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్‌లో శనివారం ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాలల సంక్షేమంపై అందరూ బాధ్యత తీసుకోవాలని, పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలన్నారు. ఎవరైనా అపరిచితులు బాలలపై దాడులు చేస్తే వెంటనే చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నంబరు 1098కి సమాచారం అందించాలన్నారు. అనంతరం పిల్లల దత్తతపై అవగాహన కల్పించారు. శిశుగృహ మేనేజర్ రేవతి, కౌన్సెలర్ దుర్గారాణి, సోషల్ వర్కర్ చినబాబు, లక్ష్మి, దేవి, భవాని, రైల్వే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యానికి పొగబెడుతున్నారు

భానుగుడిసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఆకర్షణీయ నగరంగా పేరుగాంచిన కాకినాడలో ప్రధాన రహదారులతోపాటు కాలనీలు, ఉద్యానాల్లోనూ ఇష్టానుసారంగా చెత్తను తగలబెడుతుండటంతో ప్రజలు నిత్యం పొగతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సేకరించిన చెత్త నుంచి ఎరువు తయారు చేసి నగరపాలక సంస్థకు ఆదాయం సమకూర్చాలని రూ. లక్షలు వెచ్చిస్తున్నా సిబ్బంది తీరుతో అది అక్కరకు రాకుండా పోతోంది.

గొడారిగుంట సమీపంలోని ఉద్యానం స్థలం వద్ద ఇలా..

ఇదీ పరిస్థితి..

గొడారిగుంట మూడుగుళ్ల నుంచి దుమ్ములపేట బైపాస్ రహదారిలో 2 కి.మీ. మేర నిత్యం ఏదో ఒకచోట వ్యర్థాలను తగలబెడుతున్నారు. దీంతో సమీపంలో నివాసముంటున్న పల్లంరాజునగర్, లక్ష్మీనగర్ శాంతినగర్, గొడారిగుంట ప్రాంత వాసులు పొగతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పల్లంరాజునగర్ వద్ద ఓ పాఠశాల ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక అయోధ్యనగర్, సురేష్‌నగర్, సిద్ధార్థనగర్, జయేంద్రనగర్, శాంతినగర్, వెంకట్‌నగర్ తదితర ప్రాంతాల్లో సైతం వీధుల్లో, ఉద్యానాల్లో సేకరించిన చెత్తను, ఎండు ఆకులను కొందరు పారిశుద్ధ్య సిబ్బంది ఎక్కడికక్కడ పోగు వేసి కాల్చేస్తున్నారు. దీనిపై నగరపాలక అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు తీసుకోవాలి

నగరంలో రహదారుల వెంట, కాలనీ వీధుల్లో కొందరు పారిశుద్ధ్య సిబ్బంది చెత్త పోగు చేసి తగుల బెడుతున్నారు. దీనివల్ల శ్వాసకోస వ్యాధులు వచ్చే ప్రమాదముంది. కంటి చూపు కూడా దెబ్బతింటుంది. దీనిపై కాలుష్య నియంత్రణ మండలి, నగరపాలక అధికారులు చర్యలు తీసుకోవాలి.
- రమణరాజు, పౌర సంక్షేమ సంఘం కన్వీనర్

ఓటరు జాబితా సవరణపై అవగాహన

సర్పవరం, న్యూస్‌టుడే: ఓటరు జాబితా స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్‌పై ఆర్డీవో ఎస్. మల్లిబాబు శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సర్పవరం జంక్షన్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించాల్సిందిగా సూచించారు. సవరణకు సహకరించాలని కోరారు. తహసీల్దార్ కుమారి, డిప్యూటీ తహసీల్దార్లు కల్యాణచక్రవర్తి, సురేష్‌కుమార్, ఆర్ఐ భవాని పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ వేమన గోపాలరావు గారు
Rtd. Inspector of factories
జననం: 15-08-1941 మరణం:06-11-2025

మీ అకాల మరణం మాకు తీరని లోటు, మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, శోకతప్త హృదయాలతో...

కుమారులు:	V.శ్రీరామ్‌కుమార్	కోడళ్లు:	సుజాత
	V.V.S.S.D.ప్రసాద్		సత్యవేణి
	V.పరమేశ్వరరావు		బాబాజానీ (హేమశ్రీ)
సోదరులు:	V.వెంకటేశ్వరరావు	-	కనకశ్రీ
	V.తిరుమలరావు (లేటు)	-	పద్మ, మంగతాయారు
	V.దుర్గా శ్రీరామారావు	-	లక్ష్మి
	V.సీతారామాంజనేయులు	-	సూర్యకుమారి
	V.ఉమామహేశ్వరరావు	-	శ్రీవిజయలక్ష్మి

మనుమలు, మనుమరాండ్రు:
శ్యామ్‌కుమార్, అభిరామ్‌గోపాల్, లక్ష్మి అన్నపూర్ణ, మోహన్ సాయి శ్రేయ, ఈశ్వర్ గోపాల్

పెద్దకర్మ: 16-11-2025 ఆదివారం, D.No.3-16B-85/2, పోస్టల్ కాలనీ, శాంతి నగర్, మదర్ థెరిస్సా బొమ్మ దగ్గర మా స్వగృహమునందు జరుగును.

కాకినాడ గ్రామీణం
• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

సమాజ ప్రగతిలో సహకార పాత్ర ప్రత్యేకం

పిఠాపురం, న్యూస్‌టుడే: సమాజ ప్రగతిలో సహకార రంగం పాత్ర ప్రత్యేకమని మాజీ ఎమ్మెల్యే, ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ఛైర్మన్ మానం ఆంజనేయులు తెలిపారు. శనివారం జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా పిఠాపురం చెలికాని భావనరావు సభాసదన్‌లో జరిగిన విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సహకార సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 30 లక్షల సంఘాలు ఉన్నాయని, 100 కోట్ల మంది సభ్యులున్నారని చెప్పారు. పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. బ్రాంచి మేనేజర్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహా పాదయాత్ర నేడు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద విజయదుర్గమ్మ ఆలయం నుంచి అన్నవరం సత్యదేవుని సన్నిధి వరకూ మహాపాదయాత్ర ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు ప్రారంభమవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. అన్నవరం దేవస్థానానికి చెందిన సత్యదేవ రథంతో పాటు 40 కిలోమీటర్ల మేర జరిగే పాదయాత్రలో వందల సంఖ్యలో భక్తులు పాల్గొంటారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

స్పందనకు వందనం

సమస్య: పిఠాపురం రథాలపేటలోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - రమేష్
పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో కాలువలను శుభ్రం చేయించారు.
- న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: గొల్లప్రోలు ఈబీసీ కాలనీ కూడలిలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - స్థానికులు
పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్తను తీయించారు.
- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: వలసపాకల పంచాయతీ బీసీ కాలనీలో మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - నాగరాణి
పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి వెంకటరత్నం దృష్టికి తీసుకువెళ్లగా శుభ్రం చేయించారు.
- న్యూస్‌టుడే, సర్పవరం

సమస్య: వాకతిప్ప రహదారి వెంట ప్రదాన కాలువ పూడికతో నిండిపోయి రహదారిపైకి మురుగు చేరుతోంది. - స్థానికులు
పరిష్కారం: ఎంపీడీవో లక్ష్మీరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించి పూడికతీత పనులు చేపట్టారు.
- న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: కరప పీసుకొట్టువీధిలో కుళాయికి ట్యాప్ లేక తాగునీరు వృథాగా పోతోంది. - కృష్ణ
పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నిర్మలాదేవి దృష్టికి తీసుకెళ్లగా కుళాయికి ట్యాప్ ఏర్పాటు చేశారు.
- న్యూస్‌టుడే, కరప

సమస్య: పెద్దాపురం కొత్తపేటలో రహదారిపై చెత్తపోగులతో ఇబ్బంది పడుతున్నాం. - సత్యనారాయణ
పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలపగా చెత్త తొలగింపు చర్యలు తీసుకున్నారు.
- న్యూస్‌టుడే, పెద్దాపురం

పన్నులు.. లక్ష్యసాధనకు తిప్పలు

పిఠాపురం పురపాలక సంఘం తీరిదీ..

విస్తరిస్తున్న పిఠాపురం పట్టణం

న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురం పట్టణంలో ఇంటి, కుళాయి, ఖాళీ స్థలాల పన్నులు సకాలంలో వసూలు కాకపోవడంతో పురపాలకసంఘ ఆదాయానికి గండి పడుతోంది. గతంలో అధికారులు చేసిన తప్పిదాలతో పన్నులకు సంబంధించి ఎక్కువ మొత్తంలో బకాయిలు ఉన్నట్లు రికార్డులు చూపుతున్నాయి. ఇవి వసూలయ్యే అవకాశం లేక, పన్నుల వసూళ్ల లక్ష్యం చేరుకోక ఏటా ప్రభుత్వ ప్రోత్సాహం కూడా అందడం లేదు. 2022లో యజమానుల వివరాల్లేని ఖాళీ స్థలాలకు పన్నుల తొలగింపునకు అధికారులు కౌన్సిల్ ఆమోదానికి తీసుకురాగా కౌన్సిలర్లు ఆమోదించలేదు. గత నెలలో తాజాగా ఇంటి పన్నుల డబల్ ఎంట్రీల తొలగింపు అంశాన్ని తీసుకురాగా కౌన్సిల్ అడ్డుకుంది. దీనిపై లోతైన విచారణ జరిపి నిజమైనవి తొలగించి, డబల్ ఎంట్రీల పేరుతో అక్రమాలు జరిగితే బయటకు తీయాలని కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నారు. కుళాయిలు లేకున్నా పన్ను వేయడంతో చాలామంది పేదలు ప్రభుత్వ పథకాలను కోల్పోతున్నారు.

పట్టణం	విస్తీర్ణం	వార్డులు	అసెస్‌మెంట్లు	ఖాళీ స్థలాలు	కుళాయిలు	ఏటా ఆదాయం
పిఠాపురం	19.57 చ.కి.మీ	30	15,903	1,752	6,578	రూ.10.25 కోట్లు

బకాయిలుగా చూపిస్తున్న అంశాలివీ..

✦ జాతీయ రహదారి నిర్మాణంలో తొలగించిన ఇళ్ల పన్నులను రిజిస్టర్ల నుంచి తొలగించలేదు. ✦ పాత ఇంటిని కొనుగోలు చేసిన సందర్భంలో అప్పటి వరకు ఉన్న పన్నులను వసూలు చేయకుండా కొత్తగా పన్ను విధించారు. ఇలా రెండు పన్నులు (డబల్ ఎంట్రీ) ఉన్నవి 206 ఉన్నాయి. వీటిద్వారా గత 30 ఏళ్లగా రూ.88,27,555 బకాయి ఉంది. ✦ కుళాయిలు లేకున్నా 180 మందికి వేసిన పన్నులు రూ.2,16,000గా రికార్డుల్లో ఉంది.

✦ గుర్తించిన 180 ఖాళీ స్థలాలకు సంబంధించి పన్నులు రూ. 61 లక్షలు రావాల్సి ఉండగా, వాటి యజమానులు ఎవరో తెలియకపోవడంతో వసూలు కావడం లేదు.

✦ ఇవి వసూలయ్యే అవకాశం లేదని, 2025-26 పన్నుల డిమాండ్ నుంచి తొలగించాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. పన్ను డిమాండ్ తగ్గితే వసూళ్ల శాతం పెరిగి ప్రోత్సాహకాలు అందుతాయని అధికారులు చెబుతున్నారు.

విచారణ చేస్తాం..

గతంలో ఖాళీ స్థలాలు, ఇప్పుడు ఇంటి పన్నుల డబల్ ఎంట్రీలకు సంబంధించి పన్నుల తొలగింపు అంశాన్ని కౌన్సిల్ అడ్డుకుంది. దీనిపై సచివాలయాల వారీగా విచారణ చేసి పూర్తి ఆధారాలతో తొలగిస్తాం. - మోహనరంగ, ఆర్వో, పురపాలకసంఘం

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

పిఠాపురం: పట్టణంలోని రామా థియేటర్ సెంటర్‌లో నిర్మించిన ఆలయంలో పైడితల్లి అమ్మవారి విగ్రహాన్ని శనివారం ప్రతిష్ఠించారు. మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ కొత్తపల్లి పద్మ దంపతుల ఆధ్వర్యంలో హోమాలు, పూజలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు రూ.10 వేలు విరాళం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వర్మ, జనసేన నేతలు పూజల్లో పాల్గొని ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. కమిటీ సభ్యులు ఆనంద భూపతి వీరవెంకటరమణ, చింతాలు దుర్గాప్రసాద్, వనం ఏసు, సతీష్ పాల్గొన్నారు.

సత్యదేవుని సన్నిధికి పాదయాత్ర

తాళ్లరేవు: అన్నవరం సత్య దేవుని సన్నిధికి భక్త జనం పాదయాత్రతో తాళ్లరేవులో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది. కోలా మీరయ్య నాయకత్వంలో వేల మంది భక్తులు తాళ్లరేవు నుంచి కాకినాడ వరకు శనివారం పాదయాత్ర చేశారు. ఉదయం వ్యాపారి బొద్దు సత్యనారాయణ భక్తులకు అల్పాహారం, మధ్యాహ్నం పటవలలో చెక్కా అజయ్ వర్మ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ భక్తులు కాకినాడ మండలం పల్లం నుంచి పాదయాత్రగా బయలు దేరారు.

తాళ్లరేవులో పాదయాత్ర చేస్తున్న భక్తులు

ఆలయాల్లో పూజలు

పెద్దాపురం: తిరుపతి శృంగారవల్లభస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. రూ. 3.84 లక్షల ఆదాయం వచ్చిందని ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.
✦ కొత్తపల్లి: వాకతిప్పలో శ్రీకృష్ణ ఆలయ వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వర్మ పూజలు చేసి విరాళం అందించారు.
✦ తాళ్లరేవు: భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో తాళ్లరేవు అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యంలో లక్షపత్రి, లక్ష రుద్రాక్ష, కుంకుమార్చన జరిగాయి. మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, వ్యాపారి బొద్దు సత్యనారాయణను అగ్నికుల క్షత్రియులు సత్కరించారు. సమారాధన వన భోజనాలు చేశారు.
✦ తాళ్లరేవు: పాత కొరింగలో కురంగేశ్వరస్వామిని లక్ష రుద్రాక్ష మాలలతో అలంకరించారు. భక్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞాన సముపార్జన

వేళంగి ఉప గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

కరప: విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదపడతాయని, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పుస్తకాలు, దినపత్రికలు చదివి విజ్ఞానం పెంచుకోవాలని వేళంగి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వాణి సూచించారు. వేళంగిలోని ఉప గ్రంథాలయంలో శనివారం లైబ్రేరియన్ పి.వెంకటరమణ ఆధ్వర్యంలో ఆమె పుస్తక ప్రదర్శన ప్రారంభించారు.
పిఠాపురం: స్థానిక ప్రభుత్వ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, పోటీ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు పోటీల్లో విజేతలకు గ్రంథాలయ వారోత్సవాల చివరిరోజు బహుమతులు అందిస్తామని గ్రంథాలయ అధికారి వెంకట రామ తెలిపారు. పాదా విజన్ స్కూల్ చుక్కా శివాజీ పాల్గొన్నారు.
సామర్లకోట: స్థానిక గ్రంథాలయంలో అధికారిణి రత్నమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎంఈవో వై.శివరామకృష్ణయ్య ప్రారంభించారు.
పెద్దాపురం: స్థానిక శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనాన్ని విద్యా శాఖ ఉప సంచాలకుడు ఈరంకి ప్రభాకర శర్మ ప్రారంభించారు. గ్రంథాలయం అధికారి పాలంకి నాగరాజు, విశ్రాంత ఉపాధ్యాయుడు రాళ్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

పెదపూడి: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో బిర్సా ముండా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి, ఏఎంసీ ఛైర్మన్ సూర్యకుమారి, తహసీల్దార్ సీతాపతిరావు, ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, బీవీఆర్

గిట్టుబాటు ధరకే ధాన్యం కొనుగోలు

పిఠాపురం, న్యూస్‌టుడే: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. శనివారం పి. తిమ్మాపురంలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించి, రైతుల ఇబ్బందుల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా తక్కువకు రైతులు అమ్ముకోవద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వారం రోజుల్లో రైతుల ఖాతాలకు సొమ్ము జమ అవుతుందని తెలిపారు. వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ బర్ల అప్పారావు, తెదేపా మండలాధ్యక్షుడు సకుమళ్ల గంగాధర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

ఉద్యానం.. వర్షమొస్తే అధ్వానం

పిఠాపురంలో పశువుల సంత ఎదురుగా ఉన్న అగ్రహారం ప్రాంతంలో ఉద్యానం అధ్వానంగా ఉంది. పశువులు సంచరిస్తున్నాయి. చినుకుపడితే చెరువును తలపిస్తోంది. పిల్లలు ఆడుకునేందుకు, పెద్దలు సేదతీరేందుకు కనీస సదుపాయాల్లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏఈ అభిలాష్ మాట్లాడుతూ ఉద్యానం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

కాలువల్లేక.. రహదారిపైనే మురుగు

పెద్దాపురం నుంచి జగ్గంపేట వెళ్లే రహదారిలో రాజీవ్ కాలనీ వద్ద మురుగు నీరు పోయేందుకు కాలువ నిర్మించకపోవడంతో ప్రధాన రహదారిపై పారుతోంది. అక్కడ మురుగు నిల్వ కారణంగా రహదారి దెబ్బతినే ప్రమాదం పొంచి ఉంది. ఈ సమస్యను కమిషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

తుప్పల్లో నియంత్రిక

కొత్తపల్లి మండలం వాకతిప్పలో ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ తుప్పలు పెరిగిపోయాయి. గాలులు వీచే సమయంలో మంటలు వస్తున్నాయి. ఇటీవల మంటలు వ్యాపించి విద్యుత్తు తీగలు పడిపోవడంతో స్థానికులు భయాందోళనతో పరుగులు తీశారు. విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా తుప్పలను తొలగిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

కల్వర్టు నిర్మాణం ప్రారంభం

ఈనాడు కథనానికి స్పందన

గొల్లప్రోలు కమ్మరశాల వీధిలో కల్వర్టు నిర్మాణాన్ని ఎట్టకేలకు ప్రారంభించారు. 'కల్వర్టులు నిర్మించక కడగండ్లు' శీర్షికన గతనెల 15న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నిధులు మంజూరు కావడంతో నగర పంచాయతీ ఇన్‌ఛార్జి కమిషనర్ మహమ్మద్ అలీషా పనులు చేపట్టారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

బాలల హక్కులకు భంగం కలిగించొద్దు

సామర్లకోట: బాలల హక్కులకు ఎవరూ భంగం కలిగించరాదని, అలాచేస్తే కఠిన చర్యలు తప్పవని ఛైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు అన్నారు. బాలల హక్కులపై 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శనివారం సామర్లకోట రైల్వే స్టేషన్‌లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ఛైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సంయుక్తంగా బాలల పరిరక్షణ, హక్కులు, దత్తతపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కౌన్సిలర్ దుర్గరాణి, ఆర్పీఎఫ్ వి.వరప్రసాద్, జీవరత్నం, శిశుగృహ ఇన్‌ఛార్జి మేనేజర్ రేవతి, సోషల్ వర్కర్ చినబాబు, సిబ్బంది లక్ష్మి, దేవి, దుర్గాభవాని, జీఆర్పీ, సీఆర్‌పీఎఫ్ కుమారి, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పోషకాహారంతోనే రక్తహీనత నివారణ

గొల్లప్రోలు: పౌష్టికాహారంతోనే రక్తహీనత నివారణ, సుఖప్రసవం జరుగుతుందని వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణాధికారి అహ్మద్‌బాషా తెలిపారు. చినజగ్గంపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పోషకాహార సరకుల పంపిణీ తీరును శనివారం పరిశీలించారు.

విద్యా సామగ్రి పంపిణీ

పెదపూడి: పెదపూడి గాంధీ స్మారక ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులకు పెదపూడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం విద్యా సామగ్రి అందించారని ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆర్థిక అక్షరాస్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారన్నారు. మేనేజరు భాను, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

గొల్లప్రోలు: దుర్గాడకు చెందిన వివాహిత అదృశ్యంపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం పొలానికి వెళ్లి తిరిగిరాగా ఇంటి వద్ద భార్య కనిపించలేదని, గ్రామంలో, పరిసర ప్రాంతాల్లో వెదికినా ఆచూకీ లభించలేదని భర్త ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంపై ఆలస్యంగా...

ద్రాక్షారామ: వెల్ల వద్ద గత నెల 30న జరిగిన రోడ్డు ప్రమాదంపై ద్రాక్షారామ పోలీసులు శనివారం కేసు నమోదుచేశారు. కరప మండలం కొంగోడుకు చెందిన కోన వీరభద్రరావు రామచంద్రపురం వచ్చి తిరిగి వెళుతుండగా ఎదురుగా వచ్చిన మోటారుసైకిల్ ఢీకొట్టింది. ప్రమాదంలో ఆయనకు తీవ్రగాయాలు కావడంతో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందిన బాధితుడి ఫిర్యాదుతో ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ కేసు నమోదుచేశారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

పెద్దాపురంలో బస్టాండు కూడలిలో మానవహారం

పిఠాపురం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని మెప్మా సీఎంఎం వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం పిఠాపురం మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర-స్వర్ణఆంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏకేపీఎం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రత గురించి వివరించారు. మెప్మా సిబ్బంది ఉమే సల్మా, వీరలక్ష్మీ, శైలజ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంగనాపల్లిలో చేతులు శుభ్రం చేయిస్తున్న డీడీవో వాసుదేవరావు

పెద్దాపురం: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బస్టాండు కూడలిలో స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పురపాలకసంఘ ఇంజినీరింగ్ విభాగం డీఈఈ ప్రకాశరావు మానవహారాన్ని ప్రారంభించారు. మెప్మా సీఎంఎం భ్రమరాంబ, సీవోలు శ్రీదేవి, నర్గీస్, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సర్పవరం: గంగనాపల్లి పాఠశాలలో విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై డివిజన్ అభివృద్ధి అధికారి వాసుదేవరావు అవగాహన కల్పించారు. ఎంపీడీవో సతీష్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీరామాజంనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సర్పవరం: తిమ్మాపురంలోని ఆక్నూ కాకినాడ ఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి మాగంటి శ్రీదేవి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్' విజయవంతానికి పిలుపు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ఈ నెల 20న భవన నిర్మాణ కార్మికులు తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా కోశాధికారి ఓరుగంటి నందీశ్వరుడు పిలుపునిచ్చారు. శనివారం చేబ్రోలులో పోస్టర్ ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్‌లో క్లయిమ్‌లను సత్వరం పరిష్కరించి ఆర్థిక సాయం విడుదల చేయాలని, స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించాలని, 50 ఏళ్లు నిండిన వారికి పింఛను ఇవ్వాలని కోరారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమణ, రవిబాబు పాల్గొన్నారు.

అందుబాటులోకి మొబైల్ ల్యాబ్ సేవలు

తాళ్లరేవు: మొబైల్ ఆక్వా ల్యాబ్ శనివారం పటవలలో సేవలందించింది. ఆక్వా చెరువుల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను గురించి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారు. ఏడీ లావణ్య, మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారిణి అనురాధ, సిబ్బంది, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాలపై కొరడా

పురపాలక సంఘం	అనధికార కట్టడాలు
పెద్దాపురం	30
తుని	28
పిఠాపురం	54
సామర్లకోట	48
గొల్లప్రోలు	13

పెద్దాపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట, తుని పురపాలకసంఘాలు, గొల్లప్రోలు నగర పంచాయతీలో అనధికార నిర్మాణాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. వార్డు సచివాలయం సిబ్బంతో కలసి క్షేత్రస్థాయికి అక్రమ నిర్మాణాలను నిలిపివేస్తున్నారు. పట్టణాల్లో గృహ నిర్మాణానికి అనుమతులు తీసుకుని ప్లాన్లు తీసుకోకుండా అంతస్తులు వేస్తున్న వారిపై అధికారులు చర్యలు చేపట్టారు. ఇటువంటి భవనాలను అధికారులు గుర్తించి యజమానులకు నోటీసులు ఇచ్చారు.

అధికారులు నిలిపివేసిన అనధికార నిర్మాణం

క్రమబద్ధీకరించుకోండి

ఆమోదం తీసుకున్న ప్లానుకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన భవన యజమానులు క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఇందు కోసం జీవో జారీ చేసింది. భవన నిర్మాణదారులు ముందుకొచ్చి క్రమబద్ధీకరించుకోవాలి.
-కె.శ్రీకాంత్‌రెడ్డి, శ్రీవిద్య, కమిషనర్లు, పెద్దాపురం సామర్లకోట

ఓటరు జాబితా సవరణపై అవగాహన

సర్పవరం, న్యూస్‌టుడే: ఓటరు జాబితా స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్‌పై ఆర్డీవో ఎస్.మల్లిబాబు శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సర్పవరం జంక్షన్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి ఏజంట్లను నియమించాల్సిందిగా సూచించారు. తహసీల్దార్ కుమారి, డిప్యూటీ తహసీల్దార్లు కల్యాణచక్రవర్తి, సురేష్‌కుమార్, ఆర్ఐ భవాని పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. 9/25 in O.S. 33/2021
Between:
చింతా రవీంద్ర రెడ్డి, తండ్రి: సత్తిరెడ్డి, డోర్.నెం. 3-16B-35/2, పోస్టల్ కోలనీ, శాంతినగర్, కాకినాడ. ...డిక్రీ హోల్డర్
మరియు
1) గుద్దటి రాజేంద్రప్రసాద్, తండ్రి: (లేటు) సత్యనారాయణ, డో.నెం. 1-115, బంధనపూడి (v)కాజులూరు మండలం.
2) గుద్దటి దత్తు భగత్‌సింగ్, తండ్రి:(లేటు) సత్యనారాయణ, డో.నెం. 1-115, బంధనపూడి (v)కాజులూరు మండలం.
3) గుద్దటి ఉదయ భగత్‌సింగ్, తండ్రి:(లేటు) సత్యనారాయణ,డో.నెం.1-115, బంధనపూడి (v), కాజులూరు మండలం. ...జడ్జిమెంటు డెట్టారులు
పై నెంబరు అమలు గ్రంథంలో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం డిక్రీ హోల్డరు, జడ్జిమెంటు డెట్టారు తాలూకు స్థిరాస్తి వేలము కొరకు శ్రీ కోర్టువారు అనుమతితో ది. 11-12-2025 తేదీ ఉదయం 10 గంటలకు పై కోర్టువారి ఎదుట వేలం జరుగునని తెలియజేయడమైనది.
షెడ్యూలు: పూర్వపు తూ॥గో॥జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా తాళ్లరేవు సబ్ రిజిస్ట్రారు లో చేరిన కాజులూరు మండలం బంధనపూడి గ్రామ పంచాయతీ బంధనపూడి గ్రామ జిరాయతీ మెరక సర్వే నెం.16/1 పరిమితి య.0.24ట్లు లో దక్షిణంవైపు య.0.16ట్లు లేక 0.064 హెక్టార్లు లేక 774.4 చ॥గ॥ లేక 650.49 చ.మీటర్లు స్థలం అందలి పెంకిటి ఇల్లు డోరు.నెం.1-115 ప్లింత్ ఏరియా, మరియు 1645 చ॥అ, కిచెన్ ప్లింత్ ఏరియా 432 చ॥అ లో గల R.C.C. లేట్రీన్స్ మరియు బాత్‌రూము 88 చ॥అ కాంపౌండు వాలు మధ్య తూర్పు: తలారి రామయ్య స్థలం. పడమర: రోడ్డు. ఉత్తరం: గుద్దటి భగత్‌సింగ్ స్థలం దారి మార్గము. దక్షిణం: సలాది సుబ్బారావు స్థలం.
సదరు హద్దుల మధ్యస్థమైన 774.4 చ॥గ॥ స్థలం, డాబా ఇల్లు కిచెన్ మరియు R.C.C. లేట్రీన్స్ డోరు.నెం.1-115, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ కాంపౌండు వాలు యావత్తు యాజమాన్యం హక్కులతో సహా..
DHr Value : Rs. 5,00,000/-
Amina Value : Rs. 36,50,000/-
JDr Value : -Nil-
అవసరాల నాగరాజు, B.Sc., B.L.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ, ది.15-11-2025 డో.నెం. 8-13-9/23, Srya బిల్డింగ్, ప్రతాప్ నగర్, కాకినాడ. సెల్: 99128 41155

PUBLIC NOTICE
Under the instructions of my client M/s. SHRIRAM FINANCE LIMITED, DWARAKA NAGAR Branch, Visakhapatnam, I issue the following notice to general public. My client intends to grant loan Mr. PASUPULETI MANOJ RAVI KANTH S/o Late P James Herbert by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices, otherwise, later objections will not bind my client in this regard.
SCHEDULE OF THE PROPERTY
Erstwhile East Godavari District, presently Kakinada District, Tuni Sub-District, Sankhavaram Mandalam, Sankhavaram Gram panchayat and village accounts, zeriothy wet land covered by S. No.30-1 an extent of Ac.0.20 cents or 968 Sq. yards of vacant site is bounded by:
EAST: Puntha; SOUTH: Land of K Raja Rao; WEST: Land of Padala Venkata Rao; NORTH: Land of P Manoj Ravikanth
KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
VISAKHAPATNAM Cell No.9885166648
Dt.13.11.2025. Mail: sreenivaskoduri@gmail.com

లింక్ దస్తావేజులు పోయినవి
మా క్లయింటు కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, ఉప్పాడ శివారు, సుబ్బమ్మపేట గ్రామం, కాపురస్తులు శ్రీ మేరుగు సూర్యారావు గారి కుమారుడు మేరుగు భూషణం గారు మాకు ఇచ్చిన సంజాయిషిపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.
మా క్లయింటు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ది.06-04-2011వ తేదిన క్రియ దస్తావేజు రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం.1816/2011, రీత్యా కొనుగోలు చేసి ఉన్నారు.ఈ ఆస్తిని మా క్లయింటు కందాడ రంగనాయకి తరుపు స్వాధీన క్రయ అగ్రిమెంట్ తో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ కించి జగ్గారావు వద్దనుండి కొనుగోలు చేసియున్నారు అనగా స్వాధీన క్రయ అగ్రిమెంట్ తో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం.2594/2009, ది.25-06-2009వ.
ది.03-11-2025వ తేదిన ఉదయం 10.00 గంటల సమయంలో మా క్లయింటు మేరుగు భూషణం గారు క్రింది ఉదహరించి షెడ్యూలు తాలూకా ఒరిజినల్ దస్తావేజులు సంచిలో ఉంచుకొని ఫక్రుద్దీన్ పాలెం గ్రామం, పిఠాపురం మండలం, వారి యొక్క బంధువుల ఇంటికి వెళ్ళి అక్కడనుండి ఫక్రుద్దీన్ పాలెం మెయిన్ రోడ్ పైన గల జెరాక్స్ షాపు వద్దకు వారి యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజు అనగా స్వాధీన క్రయ అగ్రిమెంట్ తో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ లింక్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం.2594/2009 ది25-06-2009వ తీసుకుని వెళ్ళి జెరాక్స్ షాపు వద్ద సంచిలో చూడగా ఒరిజినల్ స్వాధీన క్రయ అగ్రిమెంట్ తో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ లింక్ నెం.2594/2009, ది.25-06-2009వ దస్తావేజు దారిలో ఎక్కడో పడిపోయినట్లు తెలియవచ్చినది.
కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా యొక్క లింక్ ఒరిజినల్ స్వాధీన క్రయ అగ్రిమెంట్ తో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు డాక్యుమెంట్ నెం.2594/2009, ది.25-06-2009వ ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తీసుకొనివచ్చి ఇచ్చిన యెడల మీకు తగిన పారితోషకం ఇవ్వబడును.
షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం, తుని సబ్ రిజిస్ట్రర్, రాఘవపట్నం పంచాయతీ, రాఘవపట్నం గ్రామం తాలూకు జిరాయతీ మెర్క సర్వే నెం.164 రులో య.0.88ట్లు లేక హె 0.355 ర్లు భూమికి హద్దులు వివరాలు: తూర్పు: రిజర్వుడు ఫారెస్ట్. పడమర: ఏటికాలువ. ఉత్తరం: రిజర్వుడు ఫారెస్ట్. దక్షిణం: జల్దాంకు వెళ్ళే కాలిబాట.
సదరు హద్దులు మధ్యస్థమైన య.0.88 ట్లు లేక హె 0.355 ర్లు భూమి అందలి నీటివనరులు, మార్గపు హక్కులు, వగైరా యావత్తు యాజమాన్యం హక్కులతో సర్వం సహా..
పలివెల వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#1-12-5, మిలటరీ రోడ్, భానుగుడి జంక్షన్ దగ్గర, కాకినాడ. సెల్: 98488 48152

इंडियन बैंक Indian Bank ALLAHABAD
కాకినాడ శాఖ
37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్:97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in
APPENDIX – IV {RULE-8(1)}
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ జిల్లాకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ సాయి బార్జ్ సప్లయిర్స్ రూ. 32,77,342/- (అక్షరాల ముప్పై రెండు లక్షల డబ్బై ఏడు వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలకు డిమాండు నోటీసు తేది. 27.05.2025 న జారీచేయబడినది.
బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.13-11-2025 న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందు మూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా రూ. 35,19,996/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.
"మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలకు మరియు సెక్యూరిటీలపై మీ విముక్తి హక్కులకు సంబంధించి రూపొందించబడిన నిబంధనలకు దృష్టి సారిస్తాము"
స్థిరాస్తి వివరములు
కాకినాడ జిల్లా, సామర్లకోట ఎస్ఆర్ఓ, కాకినాడ రూరల్ మండలం, హెచ్/ఓ: సూర్యారావుపేట పంచాయతీ, తమ్మవరం గ్రామం సర్వే నెం. 280/2, 268/17 నందు 1197.70 చ.గ.ల ఖాళీ స్థలము కింద 3 ఐటమ్స్ కింద ఉండటం.
1వ ఐటెం: మొత్తం 1020.94 చ.అ.ల విస్తీర్ణంలో 631.36 చ.అ.ల విస్తీర్ణం (ఉత్తరం వైపు): తూర్పు: 51'00": అనుసూరి వరలక్ష్మికి చెందిన స్థలము మరియు ఇల్లు, పడమర: 51'00": వల్లు రంగన్నకి చెందిన స్థలము మరియు ఇల్లు మరియు కె. సూర్యనారాయణ ఇల్లు, ఉత్తరం: 114'4": మట్టపర్తి సూర్యారావుకి చెందిన స్థలము మరియు ఇల్లు, దక్షిణం: 108'6": కొంతవరకు 2 వ ఐటం మరియు కొంతవరకు పెంకే విజయలక్ష్మి ఇల్లు.
2వ ఐటెం: మొత్తం 1020.94 చ.అ.ల విస్తీర్ణంలో 389.58 చ.అ.ల విస్తీర్ణం (దక్షిణం వైపు): : తూర్పు: 44'00": పెంకే విజయలక్ష్మికి చెందిన స్థలము మరియు ఇల్లు, పడమర: 41'00": 2వ ఐటెం కొంతవరకు మరియు స్థలం కొంతవరకు అనుసూరి అన్నవరంకు చెందినది, ఉత్తరం: 84'6": 1వ ఐటెం, దక్షిణం: 80'6": 10 అడుగుల వెడల్పు రోడ్డు.
3వ ఐటెం: ఆస్తి డాక్యుమెంట్ నెం. 9829/2013 : 176.76 చ.గ.ల మరియు సరిహద్దులు: తూర్పు: 35'0" : 1వ ఐటెం, పడమర: 34'2" : 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 45'0" : 10 అడుగులు వెడల్పు దారి, దక్షిణం: 47'0": అనుసూరి అన్నవరంకు చెందిన స్థలము.
పైన పేర్కొన్న సరిహద్దులు మరియు కొలతలలో, అన్ని సాధారణ మార్గాలు, జల మార్గాలు, సౌలభ్య హక్కులు మొదలైన వాటితో కూడిన 1197.70 చ.గ.ల ఖాళీ స్థలంలో మొత్తం రెండు డాక్యుమెంట్స్.
ప్రదేశం: హైదరాబాద్
తేది: 13.11.2025
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

రికార్డులు పరిశీలిస్తున్న జడ్జి గోపీనాథ్

సబ్ జైలులో న్యాయమూర్తి తనిఖీ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రత్తిపాడు సబ్ జైలును శనివారం జేఎఫ్‌సీఎం జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ ఎల్.గోపీనాథ్ సందర్శించారు. ఖైదీలకు ఇబ్బందులేమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. వసతులపై అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. దస్త్రాలను పరిశీలించి, వంటశాలను, ఖైదీలు ఉండే గదులను తనిఖీ చేశారు. ప్యానల్ అడ్వకేట్ బుగత శివన్నారాయణ వెంట ఉన్నారు.

రావికంపాడులో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో ఎమ్మెల్యే దివ్య

పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం

తొండంగి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే యనమల దివ్య సూచించారు. మండలంలోని రావికంపాడులో శనివారం స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆమె ఎంపీడీవో సాయిన వీన్, తహసీల్దార్ కాంతారావు, కార్యదర్శి రామారావులతో కలిసి పాల్గొన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు విద్యార్థులు, కార్యకర్తలు, అధికారులు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. రూ.32 లక్షలతో గ్రామంలో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.

సమయం గడిచింది.. సిబ్బందే రాలేదు

తొండంగిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ఖాళీగా ఇలా

తొండంగి పశువైద్యశాల శనివారం తెరిచే ఉంది. ఆస్పత్రి లోపలకు ప్రవేశిస్తే ఖాళీ కుర్చీలు కనిపించాయి. పాడిరైతులు పశువులను తీసుకుని ఆస్పత్రికి వచ్చి అక్కడ ఎవరూ లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఎవరూ లేరని పాడిరైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించాలని పాడిరైతులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, తొండంగి

ఆసక్తితోనే కొత్త ఆవిష్కరణలు

మాట్లాడుతున్న సుబ్బారావు

తుని పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల సృజనాత్మకత, ఆసక్తితోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని ఐఐటీ దిల్లీ, ప్రొఫెసర్ పీఎంవీ సుబ్బారావు అన్నారు. శ్రీప్రకాష్ అనుబంధ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఆయన శనివారం మాట్లాడారు. ప్రతి అంశంపైనా మరింత అవగాహన పెంచుకోవడానికి అధునాతన, ప్రత్యామ్నాయ పుస్తకాలు చదవాలన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సొసైటీ అధ్యక్షుడు డా.కంటిపూడి నరేంద్రబాబు, ప్రిన్సిపల్ డా.ఎ.రామకృష్ణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

చీకట్లు దూరం.. వెలుగులు నిరంతరం

ఆర్‌డీఎస్ఎస్ ద్వారా విద్యుత్తు సరఫరా

జగ్గంపేట గ్రామీణం, కిర్లంపూడి, న్యూస్‌టుడే: పట్టణాలతోపాటు పల్లెల్లోనూ నిరంతర విద్యుత్తు సరఫరా అందించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో 24గంటలూ కోతల్లేని నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్తు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. కేంద్ర ప్రభుత్వం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 60శాతం, 40శాతం రాష్ట్ర ప్రభుత్వం డిస్కంల నిధులతో ఆర్‌డీఎస్ఎస్ (రీవ్యాప్ట్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) అమలు చేస్తోంది. జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో సుమారు రూ.20కోట్లతో ఈ పనులు జరుగుతున్నాయి.

ప్రమాదాలకు ఆస్కారం లేకుండా..

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు, సింగిల్‌ఫేజ్ నియంత్రికలు, కండక్టర్లు చాలావరకు కాలం చెల్లినవే ఉన్నాయి. దీంతో విద్యుత్తు ప్రమాదాలు, సరఫరాకు అంతరాయం, నాణ్యమైన విద్యుత్తు సరఫరాలేక గృహోపకరణాలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలు పునరావృతం కాకుండా అవసరమైన ప్రాంతాల్లో కొత్త ఫీడర్లు ఏర్పాటు చేస్తున్నారు. జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల పరిధిలో మొత్తం 50ఫీడర్లు, అవసరమైన ప్రాంతాల్లో 97 నియంత్రికలు అమర్చేందుకు ప్రణాళిక చేపట్టగా.. ఇప్పటి వరకు 20ఫీడర్లు అమర్చారు. ఇప్పటికే జగ్గంపేట విద్యుత్తు సబ్‌డివిజన్ పరిధిలో 120 గ్రామాల్లో కొత్త లైన్లు ఏర్పాటు చేసి 24గంటల సరఫరా చేస్తున్నారు.

కోతలు ఉండవు

గతంలో అగ్రికల్చర్ ఫీడర్లకు అనుసంధానం చేస్తూ గృహాలకు విద్యుత్తు సరఫరా జరిగేది. ప్రస్తుతం ఆర్‌డీఎస్ఎస్ పథకం ద్వారా అగ్రికల్చర్, గృహాలకు అందించే లైన్లను విడివిడిగా ఏర్పాటు చేయడంతో కోతల్లేని విద్యుత్తును అందించనున్నారు. జగ్గంపేట పరిధిలో నరేంద్రపట్నం, మల్లేపల్లి, రామచంద్రపురం, తామరాడలోనూ, తుని పరిధిలో కోటనందూరు, పీహెచ్‌కోట, ఎల్‌డీపేట, తేటగుంటలోనూ, ప్రత్తిపాడు పరిధిలో ఒమ్మంగి, అన్నవరం గ్రామాల్లో ఫీడర్లు ఏర్పాటు చేసి అవసరమైన ప్రాంతాల్లో కొత్త నియంత్రికలు అమర్చుతున్నారు.

నరేంద్రపట్నంలో కొనసాగుతున్న పనులు

నియోజకవర్గం	ఫీడర్లు మంజూరు	నియంత్రికలు
జగ్గంపేట	19	37
ప్రత్తిపాడు	15	13
తుని	17	47

హెచ్చుతగ్గులు ఉండవు

గ్రామీణ ప్రాంతాల్లో 24గంటలు 7రోజులు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేయడం, విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించడం ఈ పథకం లక్ష్యం. జగ్గంపేట డివిజన్ పరిధిలో పనులు వేగంగా జరుగుతున్నాయి.

- కె.మలాకి, విద్యుత్తు శాఖ ఏడీఈ, జగ్గంపేట

PUBLIC NOTICE

Under instructions of my client Padala V.V.Surya Prasad, S/o Tatabbai resident of D No 1-344, Rajiv Nagar 2. Rayudupalem, Ramanayyapeta, Kakinada Rural mandal I Issue the following notice to the public at large:

That my client is absolute owner of landed property of an extent of Ac.02-30cents in S.No.161 of Yeleswaram in Yeleswaram mandal of Kakinada District, which he purchased under a Registered sale deed dated 23-10-2004 bearing Doc. No. 2271/2004 of Sub-Registrar, Prathipadu from Sidagam Venkata Nagamalli, W/o Pakeeru resident of Yeleswaram. As the things stood thus my client lost the original Registered sale deed bearing Doc. No.2271/2004 of Sub-Registrar, Prathipadu on 29-10-2025 and is not traced out Inspite of his best efforts. Said original Registered documents are lost beyond recovery. In this connection my client got lodged a complaint before S.H.O., Yeleswaram Police Station and said police also Issued a Non Tracing Certificate dated 06-11-2025. Hence in this regard if any body got any objection or claim over the property covered under the document referred supra are hereby directed to place objections on or before 24-11-2025 to my office address mentioned below. Subsequent objections will not be considered and does not bind my client.

DARA SRINIVAS, ADVOCATE.
D.No.5-138, Subash Street, Jaggampeta-533435

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : లింగంపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సహకార సంఘం ఛైర్మన్ పెంటకోట మోహన్ ప్రారంభించారు. కల్లాల వద్దకే వెళ్లి ధాన్యం కొనుగోలు చేసేలా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అధికారులు సక్రమంగా అమలు చేయాలన్నారు. ఏవో ఏవీ రాజేష్, తెదేపా నాయకులు పెంటకోట శ్రీధర్, నూకాలు ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

లింగంపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న సొసైటీ ఛైర్మన్

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ సూర్యప్రకాశరావు అన్నారు. మూడవ శనివారం సందర్భంగా లింగంపర్తిలోని పలు వీధుల్లో స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. శుభ్రతపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి ఎస్ఎస్ఎన్ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో ర్యాలీ ప్రారంభించిన మెప్మా సిబ్బంది. సంఘాల ప్రతినిధులు

తెదేపా సభ్యుల ప్రమాణస్వీకారం

గండేపల్లి, న్యూస్‌టుడే: జడ్.రాగంపేట పరిణయ ఫంక్షన్‌హాల్లో శనివారం నియోజకవర్గంలో తెదేపా పార్టీలో పదవులు పొందిన 2632 మందితో ప్రమాణస్వీకారణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తితిదేబోర్డు సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. మారుతున్న నేటి పరిస్థితులకు అనుగుణంగా ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని, తెదేపా పార్టీ ఇచ్చిన గుర్తింపును సామాన్య కార్యకర్తకు ఎమ్మెల్యే అంత సమానస్థాయి ఉంటుందన్నారు. రాజశేఖరం మాట్లాడుతూ.. బడుగుబలహీన వర్గాలవారు రాజ్యాధికారం పొందాలని ప్రారంభించిన పార్టీని, ప్రస్తుతం ఆదిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడిపిస్తున్నారన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రతీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, స్థానిక ఎన్నికల్లో గెలుపొందే విధంగా పనిచేయ్యాలన్నారు. అనంతరం మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ స్థాయి వరకు పదవులు పొందిన వారితో ప్రమాణస్వీకారం చేయించారు. నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ, ఎమ్మెల్సీ రాజశేఖరం, జ్యోతుల నవీన్,తెదేపా నాయకులు

స్వామిత్వ గ్రామసభకు పది అర్జీలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : గ్రామాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాల వివరాలను మరింత పారదర్శకంగా రూపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ అన్నారు. భద్రవరంలో స్వామిత్వ గ్రామ సభ శనివారం జరిగింది. సభలో స్థలాల వివరాలు, ఇంటి కొలతలు ఇంకోసారి సేకరించాలని కోరుతూ పది అర్జీలు వచ్చాయని ఆయన అన్నారు. నాయకులు సుబ్బారావు, కొప్పుల బాబ్జీ, జిగటావు సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి రజియా పాల్గొన్నారు.

ఏకాభిప్రాయంతో ఛాంబర్ కార్యవర్గాన్ని ఎన్నుకోవాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రత్యేక గుర్తింపు కలిగిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గాన్ని ఏకాభిప్రాయంతో నిర్ణయించాలని సభ్యులకు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. తేటగుంట పార్టీ కార్యాలయంలో సభ్యులు శనివారం ఆయన్ని కలిసి కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ.. స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారం జరుగుతున్నప్పుడే వృద్ధి సాధించగలమని ఆ దిశగా వ్యాపారుల సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, ఛాంబర్ మాజీ అధ్యక్షుడు పెనుగొండ కామరాజు, నాయకులు చింతంనీడి అబ్బాయి, యినుగంటి సత్యనారాయణ, మోతుకూరి వెంకటేష్, సూరంపూడి చంద్రశేఖర్, నార్ల రత్నాజీ, తటపర్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ సభ్యులతో చర్చిస్తున్న మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు



బస్సులు లేక భక్తుల అవస్థలు

అన్నవరం, తుని పట్టణం : రద్దీకి అనుగుణంగా బస్సులు నడపడంపై ఆర్టీసీ అధికారులు విఫలం కావడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కార్తికమాసం శనివారం ఏకాదశి పర్వదినం కావడంతో వేలాదిగా భక్తులు అన్నవరం వచ్చారు. రాకపోకలు సాగించేందుకు బస్సులు సరిపోకపోవడంతో అన్నవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రయాణికులతో కిక్కిరిసింది. దీంతో పాటు రాజమహేంద్రవరం, విశాఖపట్నం మార్గాల్లో బస్సులన్నీ భక్తులతో నిండిపోయాయి. విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులు దిగడం, ఎక్కే సమయాల్లో రద్దీ ఏర్పడడంతో కొంతమంది ప్రయాణికులు కిందపడ్డారు. ఈ మార్గంలోని 8 ఆర్టీసీ అద్దెబస్సులు నిలిపివేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని, త్వరలోనే అందుబాటులోకి వస్తాయని జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

అన్నవరంలో నిండిన బస్సులోకి ఎక్కడానికి ప్రయత్నిస్తున్న జనం, కింద పడిపోయిన ప్రయాణికురాలు

ఒరిగిన స్తంభం... పొంచిఉన్న ప్రమాదం

తుని గ్రామీణ మండలంలోని చామవరం సమీపంలో పత్తి పొలాల్లో విద్యుత్తు స్తంభాలు ఒరిగి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. దీంతో రోజూ పొలంలోకి వెళ్లే రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

రోడ్డుపైనే మురుగునీరు

కృష్ణవరం గ్రామంలో సిమెంటు రోడ్డుపై మురుగునీరు నిల్వ చేరడంతో సమీప నివాసితులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. రోడ్డు చెంతన ఉన్న మురుగుకాలువలో పూడిక పేరుకుపోవడంతో ఈ సమస్య ఏర్పడింది. దోమలు పెరిగిపోయి నిద్రపోలేకపోతున్నామని నివాసితులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కాలువల్లో పూడిక తొలగించి రోడ్లపై మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. – కిర్లంపూడి న్యూస్‌టుడే

రండి.. పుస్తక భాండాగారం చూసేద్దాం!

తుని, తొండంగి, కిర్లంపూడి, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. 23 వేల పుస్తకాలు భాండాగారంలో భద్రంగా ఉన్నాయి. పుస్తక పఠనంతో ఏకాగ్రత పెరుగుతుందని, విజ్ఞానం మరింత మెంపొందుతుందని ఎంఈవో పి.గీతాదేవి అన్నారు. వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ప్రతిభచూపారు. ● విద్యార్థి దశ నుంచే విద్యార్థులు పుస్తకపఠనం అలవర్చుకోవాలని కేపీపురం హెచ్ఎం చక్రాతి సత్యన్నారాయణ అన్నారు. శనివారం పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ● వీరవరం, గెద్దనాపల్లి, కిర్లంపూడి శాఖా గ్రంథాలయాల్లో వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ● గ్రంథాలయాలకు నిత్యం వచ్చి పఠనం చేసే వారికి అధిక ప్రయోజనాలు కలుగుతాయని ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకుడు కనకరాజు అన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు.

తుని: పుస్తక ప్రదర్శనలో ఎంఈవో, విద్యార్థులు

తొండంగి: పుస్తకాలతో విద్యార్థులు

ప్రత్తిపాడు సీహెచ్‌సీలో ఉన్నతాధికారుల విచారణ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉన్నతాధికారులు విచారణ నిర్వహించారు. నాడు ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేసిన సౌమ్య, డీసీహెచ్ స్వప్న ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ గతంలో ఫిర్యాదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏలూరు డీసీహెచ్ పాల్‌రాజ్ విచారణకు వచ్చారు. ఇరువురి వాదనలను విన్నతర్వాత ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందిని విచారించి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని ఆయన చెప్పారు.

సీహెచ్‌సీలో విచారణ జరుపుతున్న పాల్‌రాజ్

ప్రత్తిపాడు, ఏలేశ్వరం ఎన్జీవో కార్యవర్గం ఎన్నిక

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రత్తిపాడు ఏపీ ఎన్జీవో కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంఎన్ సత్యనారాయణ, జె.రాజా, అసోసియేట్ అధ్యక్షుడిగా అస్కర్ ఆలీ, ఉపాధ్యక్షులుగా జె.శ్రీనివాస్, పీఎస్ రామకృష్ణ, శైలజా రాణి, సహ కార్యదర్శులుగా సత్యనారాయణమూర్తి, కె.వీరభద్ర శ్రీనివాస్, మౌళి ప్రసాద్, పుష్యమి కీర్తి, కోశాధికారిగా ఎంవీ సురేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా టీవీవీ సత్యనారాయణ వ్యవహరించారు.

ఏలేశ్వరం,: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏపీ ఎన్జీవో ఏలేశ్వరం తాలూకా యూనిట్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంవీ రామరాజు వర్మ శనివారం ఎంపికయ్యారు. అధ్యక్షుడు (2)గా అవసరాల కిషోర్, ఉపాధ్యక్షునిగా ఎస్.పొన్నాలు, శేషురాజు, కార్యదర్శిగా సీహెచ్ కిరణ్, సహ కార్యదర్శిగా కుమార్‌రాజా, మహిళా విభాగం సంయుక్త కార్యదర్శిగా ఎస్.విజయలక్ష్మి, కోశాధికారిగా ఆర్ఎస్ఎన్ మూర్తి నియమితులయ్యారు. ఎన్నికల అధికారులుగా శ్రీకృష్ణ, పి.సురేష్, ఛార్లెస్ పాల్ వ్యవహరించారు.

‘చలో కలెక్టరేట్’ను విజయవంతం చేయాలి

ఏలేశ్వరం : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 20 చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీఐటీయూ మండల కార్యనిర్వాహక కమిటీ కన్వీనర్ ఉప్పలపు విజయకుమార్ రాజు చెప్పారు. గోడపత్రికలు, కరపత్రాలను శనివారం ఏలేశ్వరంలోని లారీ యూనియన్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. పాకలపాటి సోమరాజు, ఈశ్వరరావు, పిల్లా రాంబాబు, రాజులమ్మ, జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో గోడ పత్రికలు ప్రదర్శిస్తున్న కార్మిక నాయకులు

అవీ ఇవీ అన్నీ

మెరుగైన బ్యాంకింగ్ సేవలే లక్ష్యం

శంఖవరం: గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలందించడమే లక్ష్యంగా తమ నూతన శాఖలు ప్రారంభిస్తున్నామని కెనరా బ్యాంకు రీజనల్ మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని కత్తిపూడిలో శనివారం ఆమె కెనరా నూతన శాఖను ప్రారంభించి మాట్లాడారు. అసిస్టెంట్ జీఎం రమేష్, శాఖనిర్వాహకుడు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బిర్సా ముండా జయంతి వేడుకలు

జగ్గంపేట గ్రామీణం : స్వాతంత్ర్య సమర యోధుడు బిర్సాముండా 150వ జయంతి వేడుకలను భాజపా నాయకులు, గిరిజనులు గోవిందపురంలో శనివారం నిర్వహించారు. కాకినాడ జిల్లా కార్యదర్శి దాట్ల కృష్ణవర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యార్లగడ్డ రాంకుమార్, మట్ట మంగరాజు, కుండల సాయికుమార్, సత్తి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు చోరీ

తుని పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సమీపంలో ఈనెల 12న రెండు ద్విచక్ర వాహనాలు చోరీ అయ్యాయని హెడ్‌కానిస్టేబుళ్లు యాదవ్, సూరిబాబు తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లికి చెందిన పి.రాము, పాయకరావుపేటకు చెందిన పి.రాజు 11వ తేదీ రాత్రివేళ పార్కింగ్ చేసి వెళ్లారన్నారు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూసేసరికి వాహనాలు కనిపించలేదన్నారు. వాహనదారులు శనివారం ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేశామన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో పాము హల్‌చల్

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం పాము హల్‌చల్ చేసింది. ఉదయం కార్యాలయానికి వచ్చిన సిబ్బందికి మరుగుదొడ్డి వద్ద సుమారు ఏడు అడుగుల పాము పైపులైనులోకి దూరడం చూసిన సిబ్బంది.. దాన్ని కర్రతో బెదరించడంతో పక్కనే ఉన్న పొదల్లోకి జారుకోవడంతో సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.

గౌరీశంకరులకు ప్రత్యేక పూజలు


జగపతినగరంలోని గౌరీశంకరులు

కిర్లంపూడి, రౌతులపూడి, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, తుని గ్రామీణం : జగపతినగరం గ్రామంలోని గౌరీదేవి ఆలయంలో గౌరీశంకరులకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ● రాజవరం గ్రామంలో శనివారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ● ఏలేశ్వరంలోని పవిత్ర ఏలేరు నదీ తీరాన వేంచేసియున్న ఉమా కోటిలింగేశ్వరస్వామి ఆలయానికి శనివారం విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయంలో లక్ష బిల్వ పత్ర అర్చన జరిగింది. ● గంగను తలపై ధరించిన శివయ్య ఆలయం తుని మండలం చేపూరు గ్రామంలో గంగమ్మ ఒడిలో నిర్మించారు. కార్తికమాసం పర్వదినాలు కావడంతో ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించి నిత్యపూజలు చేస్తున్నారు.

ఏలేశ్వరం ఆలయంలో పూజలు

రాచపల్లిలో వైభవంగా శివపార్వతుల కల్యాణం

(c) eenadu

విద్యుత్తు బిల్లు యాప్‌లో చెల్లించొచ్చు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: హెచ్‌టీ (కర్మాగారాలు) విద్యుత్తు వినియోగదారుల కోసం ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్ అందుబాటులోకి వచ్చింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 773 మంది హెచ్‌టీ వినియోగదారులు ఉన్నారు. వీరు గతంలో చెక్కుల రూపంలో లేదా బ్యాంకులోని తమ ఖాతా నుంచి నిధులు బదిలీ చేస్తూ బిల్లులు చెల్లించేవారు.

డౌన్‌లోడ్ ఇలా..

వినియోగదారులు తమ చరవాణి నుంచి ప్లేస్టోర్‌లో ఏపీఎస్పీడీసీఎల్ హెచ్‌టీ కన్జ్యూమర్స్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఫోన్ నంబరు ఎంటర్ చేయాలి. ఆ తర్వాత సర్వీసు నంబరు తదితర వివరాలు అందిస్తే చాలు.

మరెన్నో సేవలు

- లావాదేవీలకు సంబంధించి పూర్తి వివరాలు ఉంటాయి.
- విద్యుత్తు వినియోగానికి సంబంధించి యూనిట్ల వివరాలు ఉంటాయి. ఏ నెలలో ఎంత వాడారు.. పెరిగిందా లేదా తగ్గిందా తదితర వివరాలు చూసుకోవచ్చు.
- వినియోగదారుడు తమ సమస్యలను నేరుగా చరవాణి ద్వారా సంస్థకు తెలియజేస్తే అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.
- వినియోగదారుడు తీసుకున్న సర్వీసు వివరాలు, సంస్థ వినియోగదారునికి అందించే సర్వీసు వివరాలను ఉంటాయి.
- వినియోగదారుడు తమ సర్వీసు నంబరు ద్వారా తమ బిల్లు తెలుసుకొని యాప్ ద్వారా క్విక్ బిల్ చెల్లింపులు చేయొచ్చు.

వృథా వంకచూడరు

కృష్ణగిరి మండలంలో చుంచుఎర్రగుడి- రేగలపాడు మధ్య వంక మీద నిర్మించిన వంతెనపై తాగునీటి పైపులైను దెబ్బతింది. దీని నుంచి నిత్యం పెద్దఎత్తున నీరు వృథాగా పోతోంది. ఈ పైపులైనును ఇటీవల గాజులదిన్నె నుంచి రేగలపాడుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ సరిగా లేకపోవడంతో తాగు నీరంతా వంకలో కలుస్తోంది.

– ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, కృష్ణగిరి

ఆన్‌లైన్‌లో అర్జీలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి అర్జీలు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లోనూ నమోదు చేయొచ్చని కలెక్టర్ డా.ఎ.సిరి శనివారం తెలిపారు. తమ సమస్య పరిష్కారం కాకున్నా.. పరిష్కారం ఏ దశలో ఉందో తెలుసుకోవాలన్నా కాల్ సెంటర్ నంబరు 1100కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ వివరించారు.

ఆహార శుద్ధి.. ఆర్థిక వృద్ధి

యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఎన్నో రాయితీలు ఇస్తోంది. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతోంది.. క్షేత్రస్థాయిలో అవగాహన కొరవడంతో అభివృద్ధి నెమ్మదించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తి, ఉల్లి, మిరప, మొక్కజొన్న, కొర్రలు, జొన్నలు, అరటి, మామిడి, టమాటా, పసుపు, మినుము, ఆముదాలు తదితరాలు విస్తారంగా పండుతాయి. వాటి ఆధారంగా పరిశ్రమల స్థాపనతో పెద్దఎత్తున స్వయం ఉపాధి పొందొచ్చు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం



1 అర్హులు ఎవరు

సూక్ష్మతరహా ఆహారశుద్ధి పరిశ్రమలు స్థాపించాలనుకునేవారు, ఇప్పటికే స్థాపించి విస్తరించాలనుకునేవారికి ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం ఒక వరం.

2 ఎవరిని సంప్రదించాలి

ఆసక్తి కలిగినవారు స్థానిక గ్రామ సచివాలయాల్లో ఉద్యాన సహాయకుడిని కలవొచ్చు. జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఈడీ 79950 87059, రిసోర్స్ పర్సన్లు కర్నూలు 87906 40108, వెల్దుర్తి 99855 49629, పత్తికొండ 99852 74264 నంబర్లను సంప్రదించొచ్చు.

3 పొదుపు మహిళల ముందంజ

ఉమ్మడి జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల పొదుపు మహిళలు యూనిట్ల స్థాపనకు ముందుకొస్తున్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం 30 యూనిట్లు మంజూరయ్యాయి. అందులో 20 వరకు పొదుపు సంఘాలోని సభ్యులు ఏర్పాటు చేసుకున్నవే కావడం విశేషం. నంద్యాల జిల్లాలో పది వరకు పొదుపు మహిళలు, మరో ఐదు నిరుద్యోగ యువతీయువకులు ఏర్పాటు చేసుకున్నారు.

4 ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తే..

పరిశ్రమ నిర్వహణ, అభివృద్ధికి కావాల్సిన శిక్షణ, యూనిట్ ఏర్పాటుకు సంబంధించి ఉద్యానశాఖ ఉప సంచాలకులు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. సదరు అధికారి పరిధిలో కర్నూలులో ఆరుగురు రిసోర్సు పర్సన్లు పనిచేస్తున్నారు. వీరు ఆహారశుద్ధి పరిశ్రమల స్థాపనపై అవగాహన కల్పించడంతోపాటు ఆశావహులను ప్రోత్సహించాల్సి ఉంది. ఔత్సాహికులు ముందుకొచ్చి యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తే రిసోర్సు పర్సన్లు పరిశీలించి జిల్లా కమిటీకి పంపుతారు. వారు పరిశీలించి కలెక్టర్‌కు పంపుతారు. అక్కడ ఆమోదం లభిస్తే యూనిట్ ఏర్పాటుకు అడుగులు పడుతాయి.

కోక కట్టిన కోటకొమ్ములు

వనితలు గద్వాల పట్టుచీర కట్టి పట్టే సుకోవాలని.. అందులో కోటకొమ్మల చీరలు అంటే మరింత మక్కువ కనబరుస్తారు. పేరు గద్వాల అయినప్పటికీ వాటిని నేసేది ఎమ్మిగనూరు వాసులే. చీర అంచుల్లో కోటకొమ్మల చిత్రాలు రూపొందించడంలో వీరు సిద్ధహస్తులు. ముందుగా కొంగు అచ్చును చేతితో అతికిస్తారు. అనంతరం ఇంటర్‌లాకింగ్ విధానం ద్వారా చీరకు అంచులు వేస్తారు. గద్వాల కోటను తలపించే డిజైన్లు వచ్చే విధంగా నేస్తారు. ఒక చీర నేసేందుకు కనీసం నాలుగు రోజులు పడుతుంది. ఒక్కో పోగు తెగినా.. చీరకు డిజైన్ సరిగా అతకదు. ఒక్కో పోగు అతికించుకుంటూ జాగ్రత్తగా నేస్తారు. నిత్యం 9 నుంచి 12 గంటలు మగ్గాలపై కార్మికులు పనిచేసి చీరలను తయారు చేస్తారు. కోటకొమ్ములు నేసే మగ్గాలు కేవలం ఆరు వేలు మాత్రమే ఉన్నాయి. ఏడాదికి 2,34,000 చీరలు ఉత్పత్తి చేస్తుంటారు. రూ.163 కోట్ల వ్యాపారం జరుగుతోంది. హైదరాబాదు, చెన్నై, విజయవాడ, బెంగళూరు, కోల్‌కతా, పుణె తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

అర్షద్ గెలుపు యాత్ర

పట్టుదల ఉంటే అంగవైకల్యాన్ని ఎదిరించొచ్చని నంద్యాల పట్టణానికి చెందిన 'అర్షద్' నిరూపిస్తున్నారు. ప్రమాదంలో కాలు పోగొట్టుకున్నా కుంగిపోలేదు. సైక్లింగ్‌లో ప్రతిభ కనబరుస్తున్నారు.. ఇటీవల బ్రెజిల్‌లో జరిగిన అంతర్జాతీయ సైక్లింగ్ ఛాంపియన్ షిప్‌లో పోటీల్లో పాల్గొని శెభాష్ అనిపించారు. త్వరలో జరిగే ఏషియన్, పారా ఒలింపిక్స్ పోటీలకు సిద్ధమవుతున్నారు. ఇందుకు అవసరమైన పాయింట్లు సాధించేందుకు బ్రెజిల్‌లో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. జనవరిలో జరిగే పోటీల్లో అర్హత సాధిస్తే ఏషియన్, కామన్‌వెల్త్ పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఇప్పటి వరకు పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని 12 బంగారు పతకాలు సాధించారు. నంద్యాల పట్టణంలోని రోజాకుంటకు చెందిన ఆయనకు చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఎనలేని మక్కువ. ఏడో తరగతి చదివే సమయంలో బంధువుల ఇంటికి వెళ్లి వస్తూ రహదారి ప్రమాదానికి గురయ్యారు. వైద్యులు చికిత్స చేసి మోకాలి వరకు తొలగించారు. సైక్లింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టిన అతను నిత్యం 10 గంటలపాటు శ్రమిస్తూ రాణిస్తున్నారు. –న్యూస్‌టుడే, నంద్యాల పాత పట్టణం

గురువు గుండెతడి

విజయకుమార్ (పాత చిత్రం)

అహర్నిశలు కష్టపడ్డారు.. సుదీర్ఘ సాధనతో గురువుగా 'కొలువు'దీరారు.. ఆనందం నిండిన ఆ ఇంట నెలరోజులకే విషాదం కమ్ముకొంది. అవుకు మండల కేంద్రానికి చెందిన డి.విజయకుమార్ (42) మెగా డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా కొలువు సాధించారు. పాణ్యంలోని గిరిజన గురుకుల పాఠశాలలో అక్టోబరు 30న ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ)గా బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం విధులు ముగిసిన తర్వాత ద్విచక్రవాహనానికి మరమ్మతులు చేయించేందుకు వెళ్లి అస్వస్థతకు గురికావడంతో స్థానికులు సపర్యలు చేయడంతో వాహనంపై ఇంటికొచ్చారు. మరోసారి అస్వస్థతకు గురికాగా కర్నూలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. – న్యూస్‌టుడే, అవుకు

చలిజ్వరం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో చలి పెరగడంతో జలుబు, దగ్గు, జ్వరాలు తీవ్రమవుతున్నాయి. వారం రోజుల నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రత 18 డిగ్రీలకు చేరుతుండటంతో బాధితుల సంఖ్య పెరుగుతోంది. ఇంటికి ఒకరిద్దరు వైరల్ జ్వరంతో పాటు జలుబు, దగ్గుతో బాధపడుతున్నారు. వీరిలో ఎక్కువమంది శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక శ్వాస సమస్యతో బాధపడే వారు, నిమోనియా, ఆస్తమా బాధితులు ఊపిరాడక అల్లాడిపోతున్నారు. చర్మ సంబంధిత రుగ్మతలు కూడా తీవ్రమయ్యాయి. చలి ప్రభావంతో తలెత్తే అనారోగ్య సమస్యల బారినపడి ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది.

తేదీ	పెద్దల ఓపీ	ఐపీ	పిల్లల ఓపీ	ఐపీ
11	402	35	234	11
12	365	46	238	12
13	311	42	174	18
14	290	45	100	21
15	262	30	205	15

జాగ్రత్తలు పాటించాలి

– డాక్టర్ రాజశేఖర్, ప్రొఫెసర్, జనరల్ ఫిజీషియన్, సర్వజన వైద్యశాల

- శీతాకాలంలో చలి తీవ్రత కారణంగా చిన్నారులు, పెద్దల్లో వైరల్ జ్వరాలు వస్తాయి. జలుబు, దగ్గుతో పాటు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. చర్మ సంబంధిత సమస్యలు సైతం అధికంగా ఉంటాయి.
- ఆస్తమా, సీవోపీడీ బాధితులు త్వరగా అనారోగ్యం బారినపడతారు. వీరు జాగ్రత్తగా ఉండాలి. మధుమేహం ఉన్నవారు నియంత్రణలో ఉండాలి. వీలైనంత వరకు ప్రయాణాలకు దూరంగా ఉండాలి.
- ఇంట్లో వేడిగా ఉన్న ఆహార పదార్థాలే తీసుకోవాలి. చిన్నారులను చల్లటి పదార్థాలకు దూరంగా ఉంచాలి. చలి అధికంగా ఉన్న సమయంలో బయట తిరగకుండా చూసుకోవాలి.
- కాచి వడబోసిన నీరు తాగడం మంచిది. జలుబు, జ్వరం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చర్మ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఒంటికి లోషన్లు రాసుకోవాలి.
- రాత్రివేళ స్వెటర్లు, మంకీ క్యాప్‌లు ధరించాలి. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఉన్నవారు నెబులైజర్, ఇన్‌హేలర్లను అందుబాటులో ఉంచుకోవాలి.

77 చెరువులు ఎత్తిపోయని లక్కసాగరం

చంద్రపల్లి వద్ద పైపులైనుకు మరమ్మతులు

ఈనాడు, కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన లక్కసాగరం ఎత్తిపోతల పథకం నిర్వహణ అధ్వానంగా ఉంది. ప్రాజెక్టును నిర్మించినప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు అవసరమైన సిబ్బంది లేరు. తరచూ పైపులైన్లు దెబ్బతింటుండటంతో చెరువులు నిండటం గగనంగా మారింది.

కావాల్సింది 40 మంది.. ఉన్నది సున్నా

- లక్కసాగరం ఎత్తిపోతల పథకం నుంచి డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల పరిధిలోని 77 చెరువులకు నీరందించేందుకు వీలుగా 200 కి.మీ. మేర పైపులైను వ్యవస్థ ఏర్పాటుచేశారు.
- ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒకరు చొప్పున 40 మందిని నియమించుకుని పైపులైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి. కానీ నేటికీ ఒక్కరిని కూడా నియమించలేదు.
- పది మందిని తాత్కాలికంగా నియమించుకుని వారితోనే నెట్టుకొస్తున్నారు. ఫలితంగా పైపులైన్లు లీకైనప్పుడు ఆయా మార్గాల్లోని చెరువులకు నీటి సరఫరా ఆపేయాల్సి వస్తోంది.

నిండిన నీటి శాతం	చెరువుల సంఖ్య
100	45
75	6
50	9
25	10
25 శాతం లోపు	7

లక్కసాగరం వద్ద ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్

- ఇటీవల జొన్నగిరి లైన్‌లో మూడుచోట్ల లీకైంది. తాజాగా చంద్రపల్లి దగ్గర పైపులైను మరమ్మతులు జరుగుతున్నాయి.

రూ.224 కోట్ల ఖర్చు

- హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్.ఎన్.ఎస్.ఎస్.) కాలువలో 3,850 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండడంతో తమ పొలాలకు నీరు సమృద్ధిగా అందుతుందని రైతులు భావించారు.
- 77 చెరువులకు నీరిచ్చేలా రూ.224 కోట్లతో ఏర్పాటుచేసిన లక్కసాగరం ఎత్తిపోతల ప్రాజెక్టు ఏర్పాటుచేశారు.
- కాలువకు నీరు విడుదలై మూడు నెలలు కావస్తున్నా నేటికీ 45 చెరువులు మాత్రమే పూర్తిగా నిండాయి. మిగిలినవి ఎప్పటికి నిండుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.
- నాయుని చెరువు, గుడిపాడు చెరువులకు సాంకేతిక కారణాల నేపథ్యంలో అసలు నీరే వెళ్లడంలేదు. అక్కడక్కడా పైపులైన్లు లీకవుతుండటంతో వాటి మరమ్మతులపైనే అధికారులు దృష్టి సారించాల్సి వస్తోంది.

10,130 ఎకరాల ఆయకట్టు

- లక్కసాగరం ప్రాజెక్టు పరిధిలో 10,130 ఎకరాల ఆయకట్టు ఉంది. వాటిని నింపేందుకు హెచ్.ఎన్.ఎస్.ఎస్. నుంచి 1.2 టీఎంసీల నీటిని కేటాయించారు.
- నిత్యం 130 క్యూసెక్కుల చొప్పున తీసుకుంటున్నా చెరువులు నిండడం కలగానే మారింది. వైకాపా హయాంలో ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే హడావుడిగా ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం పెండింగ్ పనులు పూర్తిచేసి గతేడాది నుంచి లక్కసాగరం ఎత్తిపోతల పథకం నుంచి పూర్తిస్థాయిలో నీరిచ్చే ఏర్పాట్లు చేసింది. పర్యవేక్షణకు సిబ్బందిని నియమించకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి.

చేతిలో శక్తి.. వేధింపుల నుంచి విముక్తి

విద్యార్థినులు, అతివలపై వేధింపులను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్‌ను రూపొందించింది. శక్తి వాట్సప్ నంబరు 7993485111ను కూడా అందుబాటులోకి తెచ్చింది. మహిళలు, యువతులు తమ చరవాణుల్లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే పోలీసు రక్షణ మీ వెంటే ఉన్నట్లే. ఆపదలో ఉన్న వారు ఈ యాప్ ద్వారా సందేశమిచ్చినా.. వాట్సప్ నంబరుకు కాల్ చేసినా వెంటనే శక్తి బృందం పోలీసులు అప్రమత్తమైన చరవాణి లొకేషన్ ఆధారంగా అక్కడికి చేరుకుని రక్షిస్తారు. కర్నూలు నగరంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో శనివారం కర్నూలు సబ్ డివిజన్ శక్తి బృందం పోలీసులు అవగాహన కల్పించారు.

– న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం

అనిశా జల్లెడ అక్రమార్కుల వణుకు 10లో

అలలపై ఐకానిక్



కృష్ణానదిపై ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణానికి చకచకా అడుగులు పడుతున్నాయి. భూ సేకరణ, టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ సమీపంలోని సోమశిల నుంచి జిల్లాలోని సిద్ధేశ్వరం గుట్టల మధ్య ఈ వంతెన నిర్మించనున్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి పనులు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఎక్కడ: కృష్ణానదిపై సోమశిల-సిద్ధేశ్వరం గుట్టల మధ్య

పొడవు : 1.77 కి.మీ.

నిర్మాణ శైలి: గుట్టల వైపు అడుగుభాగంలో 70 మీ. ఎత్తులో, నదీ ప్రవాహం పైన 100 మీ. ఎత్తులో పిల్లర్ల నిర్మాణం చేపడతారు.

ప్రత్యేకత: దేశంలోనే తొలి తీగల వంతెన. ప్రపంచంలో రెండోది కానుంది.

మూడో ప్యాకేజీ కింద పనులు

- కల్వకుర్తి-జమ్మలమడుగు 167కే జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఐకానిక్ వంతెన నిర్మాణ పనులను మూడో ప్యాకేజీ కింద చేపట్టనున్నారు. రూ.1,083 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో భాగంగా రెండు రాష్ట్రంలో 13 కి.మీల పొడవునా రూ.460 కోట్లతో అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టనున్నారు.
- ఇప్పటికే కల్వకుర్తి నుంచి సోమశిల వరకు శరవేగంగా పనులు జరుగుతున్నాయి. కొత్తపల్లి నుంచి నంద్యాల వరకు చేపట్టాల్సిన పనుల్లో భాగంగా భూసేకరణ పూర్తవగా.. నష్టపరిహారం పంపిణీ 80 శాతం పూర్తైంది.
- నంద్యాల నుంచి జమ్మలమడుగు మధ్య పనులు జరుగుతున్నాయి. నల్లకాల్వ నుంచి వెలుగోడు మధ్య పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక్కడ అటవీ భూములకు సంబంధించి అనుమతులు రాలేదు.

తగ్గనున్న దూరాభారం

- శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో 117 గ్రామాలు, లక్షలాది ఎకరాలు ముంపునకు గురయ్యాయి. రెండువైపులా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. పుట్టీలు, మర పడవలపై నదిని ప్రమాదకరంగా దాటుతూ చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. వంతెన పూర్తయితే మార్గం సుగమం కానుంది.
- ఆకర్షణీయంగా రూపుదిద్దుకోనున్న ఈ వంతెనతో పర్యాటక అభివృద్ధి చెందడమే కాకుండా హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లడానికి సుమారు 70 కి.మీ. దూరం తగ్గనుంది.

సమస్యల పథాన.. సాంకేతిక బోధన

ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాల నిర్వహణ ప్రశ్నార్థకం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ విద్యా బోధన ప్రశ్నార్థకంగా మారింది. వర్సిటీలో 2019లో ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించారు. కళాశాల ఏర్పడినప్పటి నుంచి సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి.

తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్య

☛ ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సుల్లో సుమారు 396 సీట్లు ఉన్నాయి. వీటిలో ఈ విద్యా సంవత్సరంలో 181 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. మొదటి విడత కౌన్సెలింగ్‌లో 250 మందికి పైగా విద్యార్థులు వచ్చినా.. రెండో విడతకు వచ్చేసరికి 181 మంది మిగలడం గమనార్హం.

☛ ప్రస్తుతం ప్రథమ సంవత్సరం బీటెక్‌లో 181 మంది, రెండో ఏడాదిలో 300, తృతీయ సంవత్సరం 230, నాలుగో ఏడాదిలో 230 మంది విద్యార్థులు చదువుతున్నారు.

బ్రాంచి	సీట్లు	భర్తీ
సివిల్	66	04
మెకానికల్	66	01
ఈసీఈ	66	51
సీఎస్ఈ	132	125
ఏఐ	66	00

ఆర్‌యూలోని కంప్యూటర్ ల్యాబ్

ప్రాక్టికల్స్ నిర్వహణకు పాట్లు

ఆర్‌యూకు చెందిన బీటెక్ విద్యార్థులు ఏటా జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ల్యాబ్ తరగతులతో పాటు ప్రాక్టికల్స్ చేసేందుకు వెళ్లేవారు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే మా ల్యాబ్‌లకు రండి.. లేదంటే వద్దని వారు స్పష్టం చేసినట్లు సమాచారం. అప్పటి నుంచి ఇప్పటి వరకు బీటెక్ విద్యార్థులకు ఒక్క ల్యాబ్ తరగతి కూడా నిర్వహించిన దాఖలాలు లేవు. నాలుగో ఏడాది విద్యార్థులకు ప్రాక్టికల్స్ జరగకపోయినా నిర్వహించినట్లు పత్రాలు మంజూరు చేయడంతో విమర్శలకు దారితీసింది. క్యాంపస్‌లో ఉన్న భవనంలోనే హడావుడిగా ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.

9 నెలలుగా ఇన్‌ఛార్జి పాలనే..

ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాలకు రిజిస్ట్రారే ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్నారు. గత ప్రిన్సిపల్‌పై ఒత్తిడి, అవినీతి ఆరోపణలు రావడంతో ఆయన ఫిబ్రవరిలో రాజీనామా చేసి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా రిజిస్ట్రారు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

అతిథి అధ్యాపకులే దిక్కు

ఇంజినీరింగ్ కళాశాల ఏర్పడినప్పటి నుంచి చాలావరకు అతిథి అధ్యాపకులతోనే నడిపిస్తున్నారు. ఐదు బ్రాంచ్‌లకు సుమారు 40 మంది అధ్యాపకులు అవసరం కాగా కేవలం 28 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో 16 మంది గెస్ట్ ఫ్యాకల్టీ, 12 మంది ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు.

కలగానే సొంత భవనం

జగన్నాథగట్టుపై ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాల భవనం నిర్మాణానికి రూసా కింద సుమారు రూ.10 కోట్ల నిధులు విడుదలై నాలుగేళ్లవుతోంది. నిధులు వినియోగం ఆలస్యం కావడంతో రూసా సొమ్మును ప్రభుత్వం తీసుకున్నట్లు క్యాంపస్‌లో చర్చ జరుగుతోంది.

అంతస్తులకు అనుమతులు

అనుమతుల్లేని భవన నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పురపాలికల పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించుకున్న గృహాలు, భవనాలు, అపార్టుమెంట్లను క్రమబద్ధీకరించేందుకు 'బీపీఎస్' (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్)ను అందుబాటులోకి తెచ్చింది.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం, ఆళ్లగడ్డ

అర్హులు: 1985 జనవరి 1వ తేదీ నుంచి ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ మధ్య అనధికారిక నిర్మాణాలు చేపట్టి ఉండటం.. అనుమతులు తీసుకున్నప్పటికీ దానిని అతిక్రమించి జరిగిన నిర్మాణదారులు.

చదరపు అడుగులు	డీవియేషన్ చేసిన భవనాల ఫీజు (రూ.వేలల్లో)	పూర్తిగా అనుమతుల్లేని భవనాలకు రుసుం (రూ.లలో)
600 లోపు	20	120
601- 1200	40	150
1201- 2000	60	180
2,000 ఆపై	80	200

దరఖాస్తు ఇలా: ప్రకటన విడుదలైన తేదీ నుంచి 120 రోజుల్లోగా www.gps.ap.gov.in వెబ్‌సైట్‌లో లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్ల ద్వారా దరఖాస్తు సమర్పించాలి.

జతచేయాల్సిన పత్రాలు : లింకు డాక్యుమెంట్లు, ప్రస్తుత మార్కెట్ విలువ పత్రం, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్, ఇండెమ్నిటీ బాండ్, యజమాని, ఇంటి చిత్రాలు తదితరాలతో పాటు రూ.10 వేల రుసుము చెల్లించాలి.

రాయితీ : డిసెంబరు 12, 1997 కంటే ముందుగా నిర్మించిన భవనాలకు 25 శాతం రాయితీ, మురికి వాడల్లోని నివాస భవనాలకు 50 శాతం రాయితీ, 50 చ.మీ. జీ ప్లస్ వన్ భవనాలకు పూర్తి మినహాయింపు ఉంటుంది. చట్టబద్ధంగా సక్రమంగా ఉంటేనే అనుమతులిచ్చి క్రమబద్ధీకరిస్తారు.

వీటికి వర్తించదు: ప్రభుత్వ భూములు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతం, మాస్టర్ ప్లాన్, రహదారి ప్లాన్ లైన్, తీర ప్రాంత నియంత్రణ జోన్, వివాదంలో ఉన్న భవనాలకు ఈ పథకం వర్తించదు.

ఎంత రుసుం : వ్యక్తిగతంగా నిర్మించిన నివాసాలు, వసతిగృహాలు, బహుళ అంతస్తు భవనాలు, వాణిజ్య భవనాలు, గోదాములు, కళాశాలలు, ఆస్పత్రులు, నర్సింగ్ హోంలు, క్లినిక్‌లు, ఛారిటబుల్ భవనాలు, మతపరమైన కట్టడాలు, ఫంక్షన్ హాళ్లు, లాడ్జీలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, ప్రైవేటు భవనాలకు 100 చ.మీ. నుంచి 1,000 చ.మీ. వరకు కనిష్ఠంగా ఒక చ.మీ.కు రూ.40 నుంచి గరిష్ఠంగా రూ.400 వరకు రుసుం ఉంటుంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

కొండ బండపై లక్ష్మీనారాయణుడు

దేవనకొండ నుంచి పత్తికొండ వెళ్లే మార్గంలో కొండ బండపై ఉన్న ఆలయం అందరినీ ఆకట్టుకుంటుంది. చుట్టూ పచ్చని చెట్లు.. బండరాళ్లపై చక్కటి గుడి ఉంది. కూకటికొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ గుడి ఆలయాన్ని నిర్మించారు. స్వామివారి దర్శనానికి వెళ్లేందుకుగాను బండరాళ్ల మధ్య సన్నని మెట్లమార్గం ఏర్పాటుచేశారు. శ్రావణమాసంలో పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారని గ్రామస్థులు తెలిపారు. - ఈనాడు, కర్నూలు

బాక్స్‌లో బౌండరీల మోత

క్రికెట్ ఆడాలంటే విశాలమైన మైదానం ఉండాలి. పిల్లలైతే పొలాలు, ఖాళీ స్థలాల్లో సరదాగా ఆడేస్తుంటారు. నగరాలు, పట్టణాల్లో స్థలాల కొరతతో గల్లీ క్రికెట్ ఆడే పరిస్థితి కూడా కరవైంది. దీన్ని గుర్తించిన కొందరు క్రికెట్ అభిమానులను ఆకట్టుకునేందుకు బాక్స్ స్టేడియాలను ఏర్పాటు చేస్తున్నారు. కర్నూలు నగరం, నంద్యాల పట్టణంలో ఇప్పటికే ఇలాంటి బాక్స్ స్టేడియాలు పలుచోట్ల ఏర్పాటు చేశారు. వాటిలో మైదానాలు, పిచ్‌లను తీర్చిదిద్దారు. రాత్రిళ్లు కూడా క్రికెట్ ఆడేందుకు వీలుగా ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. ఆటగాళ్లకు అవసరమైన స్నాక్స్, శీతలపానీయాలు అందుబాటులో ఉంచుతున్నారు. దీంతో పగలు తీరిక దొరకని ఉద్యోగులు, యువత వీటిలో క్రికెట్ ఆడేందుకు ఆసక్తి చూపుతున్నారు. శని, ఆదివారాల్లో ఈ బాక్స్ స్టేడియాల్లో బౌండరీలు బాదేస్తున్నారు. సిక్సర్ల మోత మోగిస్తున్నారు. కర్నూలు మహాల్ష్మినగర్ వంద అడుగుల రోడ్డులోని ఓ బాక్సు మైదానంలో శనివారం రాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుతురులో క్రికెట్ ఆడుతున్న యువతను చిత్రంలో చూడొచ్చు. - ఈనాడు, కర్నూలు

గంజాయి.. డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

● 23.5 కిలోల గంజాయి.. 1,620 డ్రగ్స్ మాత్రల స్వాధీనం

స్వాధీనం వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: యువతకు గంజాయి, డ్రగ్స్ మాత్రలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠాను కడప పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.15 లక్షల విలువ చేసే 23.5 కిలోల గంజాయి రూ.96 వేల విలువ చేసే 1620 డ్రగ్స్ (మత్తు) మాత్రలు జప్తు చేశారు. వీరందరికీ గ్యాంగ్ లీడర్ అయిన కడప చిన్నచౌకుకు చెందిన రౌడీషీటర్ సురభి మహేష్ కూడా ఉన్నారు. అరెస్టైన వారిని శనివారం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ సమావేశ మందిరంలో మీడియా ఎదుట హాజరుపరిచారు. కడప చిన్నచౌకుకు చెందిన సురభి మహేష్ జిల్లాలో పలు కేసులున్నాయి. అతనిపై చిన్నచౌక్ ఠాణాలో రౌడీషీట్ కూడా ఉంది. ఐదేళ్ల నుంచి సురభి మహేష్ అరెస్టైన కడప జైలుకు వెళ్లారు. జైల్లో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇంద్రజిత్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఒడిశా నుంచి గంజాయిని ఎలా సరఫరా చేయాలో అతని నుంచి తెలుసుకున్నాడు. ఈ నేపథ్యంలో సురభి మహేష్ బయటికి వచ్చాక కడప నిరంజన్ నగర్‌కు చెందిన కూనా శివకుమార్, సీకే దిన్నె మండలం, మద్దిమడుగుకు చెందిన షేక్ రహంతుల్లా, నల్లగామయ్యగారిపల్లెకు చెందిన సోమ శివ ప్రశాంత్, చిన్నచౌకుకు చెందిన షేక్ జుబేర్ రజాక్, ఎర్రముక్కపల్లెకు చెందిన పరిటాల మణికంఠ, బిలకొండరాకు చెందిన షేక్ అల్లాఫ్, అన్నమయ్య జిల్లాకు చెందిన పవన్ మన్మోహన్, కర్నూలు నగరం, సీతారామనగర్‌కు చెందిన సన్నితి నాగేంద్రలను కలుపుకొని వారికి డబ్బులు ఆశ చూపించి, విలాసవంతమైన జీవితం గడిపేందుకు వారితో గంజాయి, డ్రగ్స్ (మత్తు మాత్రల) వ్యాపారం ప్రారంభించారు. కర్నూలుకు చెందిన మండలం దుకాణ యజమాని నాగేంద్రతో చేతులు కలిపి తక్కువ ధర ఉన్న డ్రగ్స్ (మాత్రలను) ప్యాకెట్ రూ.350 ఉంటే రూ.5 వేలకు విక్రయించారు. ఒడిశా నుంచి గంజాయి రవాణా చేసి నగరంలో పలు ప్రాంతాల్లో ప్యాకెట్ల రూపంలో విక్రయించేవారు.

పక్కా సమాచారంతో దాడి

కడప రిమ్స్ ఠాణా పరిధిలో గంజాయి విక్రయాలు ఎక్కువగా ఉన్నాయని పోలీసులకు తెలియడంతో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై సూర్యచంద్రశేఖర్‌తో పాటు వారి సిబ్బంది నిఘా ఉంచారు. ఈ మేరకు కడప శివారులోని డీటీసీ వద్ద గంజాయి, మత్తు మాత్రలు విక్రయిస్తున్న సురభి మహేష్‌తో పాటు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.15 లక్షల విలువ చేసే 23.5 కిలోల గంజాయి, రూ.96 వేల విలువ చేసే 1,620 మత్తు మాత్రలను స్వాధీనపరుచుకున్నారు.

సురభి మహేష్‌పై పలు కేసులు

ఈ కేసులో ప్రధాన నిందితుడైన సురభి మహేష్‌పై పులివెందులలో హత్య కేసు, ప్రొద్దుటూరులో రెండు కార్ల దొంగతనం కేసులు, కిడ్నాప్ కేసులు, తిరుపతిలో దోపిడీ కేసు, దాదాపు ఐదు కేసులు, తాడిపత్రిలో హత్యాయత్నం కేసు, పెండ్లిమర్రిలో దొంగతనం, సిద్దవటంలో చోరీ కేసు, జమ్మలమడుగులో మరో చోరీ కేసు, కడప నగరంలో పాటు కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బళ్లాపూర్‌లో కూడా అతనిపై పలు కేసులున్నాయి. వీరి అస్తులను కూడా జప్తు చేస్తామని ఎస్పీ చెప్పారు. మత్తు మందులను ఉపయోగించేవారిని డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించనున్నారు.

అపరిష్కృత కేసులపై దృష్టి పెట్టండి

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది

కర్నూలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని కోర్టుల్లో అపరిష్కృతంగా ఉన్న కేసులపై దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది ఆదేశించారు. కర్నూలు నగరంలోని జిల్లా కోర్టులో శనివారం ఆయన అన్ని కోర్టుల న్యాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. పాత కేసులకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. కోర్టులో నమోదయ్యే ఎగ్జిక్యూటివ్ పిటిషన్లను ఆరు నెలల్లో పరిష్కరించాలన్నారు. నిర్మాణంలో ఉన్న కోర్టు భవనాల పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. జిల్లా కేంద్రంలో ఉండే జనం ఎవరైనా తెలియదని భావించొద్దని, అన్ని కోర్టుల్లోని న్యాయశాఖ సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ న్యాయం వెల్లడించాలని, కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలని లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో అదనపు జిల్లా జడ్జిలు పి.కమలాదేవి, పి.జె.సుధ, డి.అమ్మన్నరాజా, వి.లక్ష్మీరాజ్యం, ఎం.శోభారాణి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఇ.రాజేంద్రబాబు, శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి, ఇతర న్యాయమూర్తులు పాల్గొన్నారు.

అనిశా జల్లెడ.. అక్రమార్కుల వణుకు

● ఆరు మాసాల్లో ఏడు కేసులు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు రేంజ్ అవినీతి నిరోధకశాఖ(అనిశా) అధికారులు దూకుడు పెంచారు. ఫిర్యాదు అందగానే అధికారులపై వేట ముమ్మరం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అవినీతి ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నంబరు 1064 ఏర్పాటు చేసింది. అధికారులు లంచం అడిగితే బాధితులు అనిశాను ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో గడిచిన ఆరు మాసాల్లో ఏడుగురిని అరెస్టు చేసి జైలుకు పంపింది. విద్యుత్తు, పోలీసు, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అనిశాకు చిక్కిన వారిలో ఉన్నారు. విద్యుత్తుశాఖ డీఈఈ రవికాంత్ చౌదరిని అరెస్టు.. లంచం తీసుకున్న కేసులో పాటు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలపై మరో కేసు నమోదైంది. జడివల ఉక్కర్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేసిన అనిశా డీఎస్పీ సోమన్న ప్రభుత్వానికి నివేదిక పంపారు.

కర్నూలు అనిశా కార్యాలయం..

లంచం ఎందుకివ్వాలి..?

అవినీతి నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అనిశా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సేవల కోసం ప్రజలు ఎక్కువగా సంప్రదించే రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్, పోలీసు తదితర కార్యాలయ వద్ద గోడపత్రికలు అతికించారు. లంచం అడిగితే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇటీవల విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని పలు సంస్థలు నిర్వహించిన ప్రజలకు అవగాహన కల్పించారు. లంచం ఎందుకివ్వాలో ధైర్యంగా ప్రశ్నించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినా.. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫలితంగా ఇటీవల అనిశాకు ఫిర్యాదు చేసే వారి సంఖ్య పెరుగుతోంది.

సంప్రదించాల్సిన నంబర్లు

- టోల్ ఫ్రీ నంబరు-1064
- డీఎస్పీ సోమన్న-9440446178
- సీఐ కృష్ణయ్య-9491305629
- సీఐ రాజ ప్రభాకర్-9490611022
- సీఐ శ్రీనివాసులు-8333925623

పలువురు పట్టివేత..

- మే 16న ఆళ్లగడ్డలోని విద్యుత్తు శాఖ డీఈఈ డి.రవికాంత్‌చౌదరి రూ.30 వేల లంచంతో పట్టివేత.
- జూన్ 30న ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని మరో కేసు నమోదు.
- జూన్ 1న కర్నూలులో నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ సీఐ మధుసూదన్ గౌడ్, హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్ రూ.80 వేల లంచంతో అరెస్టు.
- జులై 31న ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఇమ్మానియేల్ రూ.40 వేలు లంచంతో పట్టివేత.
- సెప్టెంబరు 29న ఆళ్లగడ్డ పరిధిలోని ఆర్‌అండ్‌బీ ఏఈ దూదేకుల దస్తగిరి రూ.15 వేల లంచంతో అరెస్టు.
- అక్టోబరు 18న తుగ్గలి మండలం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మేడరి నరేష్ రూ.13 వేల లంచంతో పట్టివేత.
- నవంబరు 10న డోన్ పరిధిలోని డిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజు రూ.35 వేల లంచం తీసుకుంటూ అరెస్టు.

ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలి: డీఈవో

నందవరం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా విద్యాధికారి శామ్యూల్‌పాల్ పేర్కొన్నారు. శనివారం నందవరం జడ్పీ పాఠశాలను తనిఖీ చేసి, తరగతి గదుల్లో విద్యాబోధనను పరిశీలించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి శామ్యూల్‌పాల్

కుర్నూరు గాంధీ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం రుచికరమైన భోజనం అందిస్తుందని చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. బదిలీల సమస్యలను తక్షణమే పరిష్కారించాలని డీఈవోకు ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జీసీడీవో మేరీహిమతి, ఉపాధ్యాయులు రామకృష్ణరాజు, చంద్రశేఖర్, శివన్న, బసవరాజు, ఎల్లన్న, నర్స, విరుపాక్షి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కౌతాళం పట్టణం: పలు ఐఐటీ పాఠశాల్లో మంచి ఫలితాలు సాధించాలని డీఈవో శామ్యూల్ పాల్ అన్నారు. ఆదర్శ పాఠశాలను సందర్శించారు. త్వరలో హిందీ ఉపాధ్యాయుల నియామకం, పాఠశాలకు సంబంధించిన పనులు, రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

గిరిజన నేతల చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ డా.ఎ.సిరి పిలుపునిచ్చారు. కర్నూలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ భగవాన్ బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గంటం దొర, కుడుముల పెద్ద బయ్యన్న, హనుమంతప్ప, బోనంగి పండు పడాల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మల్లుదొర, తదితర గిరిజన నేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, గిరిజన సంక్షేమాధికారి డి. సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి, ట్రైబల్ వెల్ఫేర్ స్టూడెంట్స్ ఫెడరేషన్, ఎరుకల పోరాట సమితి, ఎస్టీఎఫ్ ఎంప్లాయీస్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నాయకులు కైలాష్‌నాయక్, యోగేష్ నాయక్, చంద్రప్ప, రాజు, రామునాయక్, మద్దిలేటి పాల్గొన్నారు.

పొగాకు రైతులతో ఒప్పందం చేసుకోండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రభుత్వం అనుమతించిన రకాల పొగాకు పంట సాగుకు సంబంధించి పొగాకు కంపెనీలు రైతులతో ఒప్పందం చేసుకోవాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీలు ఈనెల 30వ తేదీలోగా ఎంవోయూ చేసుకొని ఆ పత్రాలను రైతులకు అందజేయాలని చెప్పారు. రబీ 2025-26 సీజన్‌లో హెచ్‌డీ బీఆర్‌జీ, హెచ్‌డీ బర్లీ, బ్లాక్ బర్లీ రకాల పొగాకు పంట సాగును ప్రభుత్వం పూర్తిగా నిషేధించినట్లు వెల్లడించారు. అన్ని పొగాకు కంపెనీలు, ఎగుమతిదారులు ఈ నిషేధిత రకాల పొగాకు సాగు దిశగా రైతులను ప్రోత్సహించరాదని స్పష్టం చేశారు. వైట్ బర్లీ రకం పొగాకు పంట సాగుపై నియంత్రణ అమలులో ఉందన్నారు. రైతులు, కంపెనీలు తప్పనిసరిగా చట్టబద్ధమైన ఎంవోయూ కుదుర్చుకోవాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ హుసేన్‌పీరా, జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం పైనుంచి పడి యువకుడి దుర్మరణం

☛ దున్నపోతును తప్పించబోయి ప్రమాదం

రాజేశ్ (పాత చిత్రం)

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారిపై వెళుతున్న దున్నపోతును తప్పించబోయి యువకుడు మృతి చెందిన ఘటన ఢణాపురం గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదోని పట్టణం హనుమాన్‌నగర్‌కు చెందిన ఏకబోటే ప్రభాకర్, సరస్వతి దంపతులకు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు సంతానం. చిన్నకుమారుడు ఏకబోటే రాజేశ్.. వీడియోగ్రాఫర్‌గా పని చేస్తూ కుటుంబానికి అండగా ఉంటున్నాడు. రాజేశ్‌కు త్వరలో పెళ్లి చేయాలని కుటుంబ సభ్యులు నిశ్చయించారు. కాగా.. శుక్రవారం ఉదయం ఆలూరు నియోజకవర్గం హాలహర్విలో జరుగుతున్న ఓ పెళ్లి కార్యక్రమంలో వీడియో కవరేజీ కోసం రాజేశ్, సహాయకుడు కొంగే ఈరన్నలు కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. కార్యక్రమం ముగించుకొని సాయంత్రం తిరిగి వస్తుండగా.. ఢణాపురం సమీపంలో రహదారిపై వెళుతున్న దున్నపోతును తప్పించబోయి అదుపుతప్పి కిందపడ్డారు. రాజేశ్ తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు మెరుగైన వైద్యం కోసం ఆదోనిలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

బాలికకు ఓ యువ నేత వేధింపులు

☛ ఫిర్యాదు చేసేందుకు వెళ్తుండగా దాడి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన ఓ యువ నేత బాలికను వేధించాడు. ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధికి ఫిర్యాదు చేసేందుకు బాధితురాలితోపాటు ఆమె తల్లిదండ్రులు వెళ్తుండగా ఆయన ఇంటి ముందే శనివారం దాడి జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. పట్టణానికి చెందిన ఓ నాయకుడు గత కొద్ది రోజులుగా ఓ బాలిక వెంటపడుతూ వేధింపులకు గురిచేస్తున్నాడు. దీనిని తట్టుకోలేక ఓ ప్రజా ప్రతినిధికి సమస్య చెప్పేందుకు బయలుదేరారు. విషయం తెలుసుకున్న సదరు నాయకుడు, అతని కుటుంబ సభ్యులు బాలిక కుటుంబంపై దాడికి పాల్పడ్డారు. ఇరువర్గాల వారు పరస్పరం దాడి చేసుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ పంచాయితీ పోలీసు స్టేషన్‌కు చేరింది. సంబంధిత సీఐతో ఫోన్‌లో మాట్లాడేందుకు 'న్యూస్‌టుడే' ప్రతినిధి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

సమాజసేవకు అందరం కృషి చేద్దాం

జ్యోతి వెలిగిస్తున్న రాష్ట్ర కమ్మ సంఘం సభ్యులు ఉమాపతి నాయుడు, తదితరులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సమాజంలో విద్య, వైద్యం, ఇతర రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నవారి సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుండాలని రాష్ట్ర కమ్మ సంఘం సభ్యులు ఉమాపతి నాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని విశాల్ గార్డెన్‌లో శనివారం కమ్మ సంఘం వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఉమాపతి నాయుడు ప్రసంగిస్తూ సమాజాభివృద్ధి లక్ష్యంగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో తమ సంఘాన్ని అభివృద్ధి చేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావును ఎన్నటికీ మరవరాదన్నారు. కార్యక్రమంలో కమ్మ సంఘం కర్నూలు జిల్లా నాయకులు రమేష్, మేడసాని ద్వారకానాథ్, తెదేపా సీనియర్ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, సంఘం గౌరవ అధ్యక్షులు మహేంద్రబాబు, అధ్యక్షులు భాస్కర్, ఉపాధ్యక్షులు నరసింహారావు, రవిశేఖర్, వీరేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్) 9-35, కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ, ఆం.ప్ర.-520007, ఫోన్ నెం.: 0866-2428160 ఈ-మెయిల్: cs8332@pnb.co.in

అమ్మకపు ప్రకటన నోటీసు

టు
శ్రీ ఎస్ మురళీధర రెడ్డి, తండ్రి: చింతారెడ్డి,
1-65, పెద్ద కోటల, కళ్ళూరు, లక్ష్మీపురం పోలూరు, కర్నూలు, ఆం.ప్ర-518218
అయ్యా / అమ్మా

రిఫరెన్స్: లోన్ ఖాతా నెం.లు-057010PI00000442

పంజాబ్ నేషనల్ బ్యాంక్, కొత్తపేట, గుంటూరు వారు తేది.21.04.2025, 04.09.2025న జారీ చేసిన నోటీసులను దయచేసి పరిశీలించండి.

సెక్యూరిటీల వివరములు

శ్రీ ఎస్.మురళీధర రెడ్డి తండ్రి: చింతారెడ్డి గారి పేరున, రసీదు నంబర్: 210045593732, తేది.18-03-2023తో మరియు డిపాజిటర్ ఖాతా నంబర్: 2BNF0000074771తో ఉన్న ఎలక్ట్రానిక్ నెగోషియబుల్ వేర్‌హౌస్ రసీదు.

సరుకు:	మిరపకాయలు/ఎర్ర మిరపకాయలు (996)
సరుకు నాణ్యత / గ్రేడ్ మొదలైన వాటి వివరణ:	మిరపకాయలు / ఎర్ర మిరపకాయలు-QTL/STANDARD
ప్యాకేజీలు/సంచుల సంఖ్య:	356
నికర పరిమాణం మెట్రిక్‌టన్నులు/క్వింటాళ్లు/కేజీలలో:	142.4 క్వింటాళ్లు
డిపాజిట్ చేసేటప్పుడు మార్కెట్ విలువ:	రూ.21,36,000/-
గోడౌన్/స్టాక్/లాట్ నంబర్:	CHAMBER B 117/ED118/FE122FE

ఈ విషయంలో, మీరు రూ.12,57,456.30 పై. (తేది.30.09.2025 నాటికి పన్నెండు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల యాభై ఆరు రూపాయల ముప్పై పైసలు మాత్రమే) మొత్తం బకాయిలను, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో పాటు, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించాలని, అలాగే ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు తదనంతరం వాటిని సంరక్షించేటప్పుడు దిగువ సంతకందారు భరించిన ప్రస్తుత ఒప్పంద వడ్డీ మరియు ఖర్చులతో సహా, చెల్లించి, పైన పేర్కొన్న ఆస్తులను దిగువ సంతకం వారి నుండి విడుదల చేయించుకోవాలని మీకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది. మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్దేశిత గడువులోపు చెల్లించడంలో విఫలమైతే, బకాయిలను వసూలు చేసుకోవడానికి దిగువసంతకందారు పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించవలసి వస్తుంది.

కాపీ: జ్యోతి స్వరూప కోల్డ్ డివిజన్ ప్రైవేట్ లిమిటెడ్,
డి.నెం. 624, ఎస్‌హెచ్-5, అంకిరెడ్డిపాలెం, గుంటూరు, ఆం.ప్ర-522005.

తేది: 14-11-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్ : 79016 26759 & 99015 74353

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 10.12.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 10-12-2025, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 09.12.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత : శ్రీ ప్రహ్లాద రెడ్డి కె, మరణించినారు, ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఆయన యొక్క చట్టపరమైన వారసులు : i) శ్రీమతి కె. మల్లమ్మ, భర్త : కె. ప్రహ్లాద రెడ్డి, ii) శ్రీ కె. రాఘవ రెడ్డి, తండ్రి : కె. ప్రహ్లాద రెడ్డి, iii) శ్రీ కె. భీమ్ రెడ్డి, తండ్రి : కె. ప్రహ్లాద రెడ్డి, వీరందరి నివాసం : డి నెం.1/20, చిన్న హరివనం గ్రామం, ఆదోని మండలం, ఆదోని-518308. హామీదారు : శ్రీ కె. వీరేష్ రెడ్డి, తండ్రి : కె. అయ్యప్ప రెడ్డి, డి నెం.1/20, చిన్న హరివనం గ్రామం, ఆదోని మండలం, ఆదోని-518308.

బకాయి మొత్తం: తేది.31.10.2025 నాటికి రూ.27,56,157.19/- + తేది.01.11.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని మండలం, చిన్న హరివనం గ్రామం, సర్వే నెం.66/A నందు విస్తీర్ణం ఎ. 0.10 లోని ఇంటి ప్లాట్ వేయబడినది. హద్దులు: తూర్పు: రాస్తా, పడమర: గద్వల్ ఈరమ్మ గారికి చెందిన ఆస్తి, ఉత్తరం: కె. వీరేష్ రెడ్డి గారికి చెందిన ఆస్తి, దక్షిణం: కె. ప్రహ్లాద రెడ్డి గారికి చెందిన ఆస్తి. కొలతలు: తూర్పు నుండి పడమర ఉత్తరం వైపున: 95 అ॥లు లేదా 28.96 మీటర్లు, తూర్పు నుండి పడమర దక్షిణం వైపున : 99 అ॥లు లేదా 30.17 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 47.6 అ॥లు లేదా 14.48 మీటర్లు. మొత్తం ఏరియా : 511.94 చ॥గ॥లు, గ్రౌండ్ ఫ్లోర్ : 85.93 చ॥మీ॥లు, ఫస్ట్ ఫ్లోర్ : 85.93 చ॥మీ॥లు.

రిజర్వు ధర: రూ. 19,15,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 1,91,500/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 14.11.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

విజయవాడలోని ప్రముఖ హోల్‌సేల్ మెడికల్ (రన్నింగ్‌లో వున్న) డిస్ట్రిబ్యూటర్‌కు స్లీపింగ్ పార్ట్‌నర్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర. ✆ 94407 41128.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, సంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

2BHK 1150 Sft, 3BHK 1600 Sft, 5th floor, 1Sq.ft. 4,400/- only. 60 feet road Sri Indu Castle, Opp: Muncipal park, near Nandyal Checkpost, Sai Vaibav Nagar, Knl. 81420 27447.

LAND FOR SALE

పొలం అమ్మబడును
ఎమ్మిగనూరు తాలూకా ఎర్రకోట గ్రామం దగ్గరలో 16 ఎకరాల అగ్రికల్చర్ పొలం అమ్మకమునకు కలదు.
సంప్రదించండి 96631 21848 91089 46529

PLOT FOR SALE

Kurnool - Kallur: Plot for Sale 17 Cents (60 125), West Facing, Sri Venkateshwara Nagar, Ideal for House/ Investment. Amar: 80742 80611.

DHONE Venkatampally Road East Face Plot No.294, Size:350 Sq.Yd. For Sale. Contact: 88976 66933, 80084 89369.

నన్నూరు టోల్‌గేట్ దగ్గర రాగమయూరి ఎదురుగా మారుతి విల్లాస్ E-బ్లాక్ నందు సగం ధరకే ప్లాట్లు అమ్మబడును. సెంటు 1 లక్ష. కొద్ది ప్లాట్లు మాత్రమే త్వరపడండి. 63002 65849.

LEASE/ RENT

Ground Floor - 700 Sft, 1st Floor - 1200 Sft, 2nd Floor - 1200 Sft, 3rd Floor - 2400 Sft at Opp:Govt General Hospital (Exit Gate) Kurnool. ✆ 88857 33571, Suitable for Banks, Office's, Hospital's, Coaching Centre etc.

Kurnool Commercial Space for Lease in Kurnool Old Ajanta Hotel Ground Floor 1640 Sqft. First Floor - 1000 Sqft. ✆ 94402 25571, 98801 15720.

TO LET

3 BHK House Near NCC Canteen DD road Kurnool Rent: 12500/ month. Phone: 8105084843.

COMMERCIAL SHOP for Rent 12X60 feet with wash room@banglore road, beside Y.P.Crane Service, KNL. ✆94406 55348.

కర్నూలు నగరంలోని SV మోహన్ రెడ్డి ఇంటి దగ్గర గిప్సన్ కాలనీలో గ్రౌండ్‌ఫ్లోర్ 2 BHK అన్ని వసతులతో బాడుగకు కలదు. సంప్ర: 91779 51648.

VR కాలనీలో రూమ్స్ & ఉల్చాల రోడ్డులో రేడియో స్టేషన్ వెనుక మీ సేవ ఎదురుగా రోడ్డులో అంగడి బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 94406 01114.

JOBS

Wanted ICCU Nurses, Receptionist Lady Cathlab/ Echo Technician, Pharmacist Sri Vijaya Durga Cardiac Centre, Gayathri Estates, Kurnool. Cell: 95029 23838, 86986 05193.

Loanz360.com Looking For dynamic Telecallers / CRO (Female) Sal: 10k - 20 k + Incentives @ Kurnool. BDE's (Male) Sal: 15k - 25k + Incentives @ Hyderabad. ✆ 94947 95624.

Canva Graphic designer required for an Ed-Tech Company on project basis Salary negotiable. Cell: 96669 51919.

WANTED FEMALE Office Assistant Lakshmi Enterprises, Kurnool. 94403 64582.

ENGLISH & TELUGU Computer Operator required full time Job. Experience Candidate's preferable @ Balaji Xerox, Opp: S.T.B.C, Knl. ✆ 90000 69245.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబికేర్‌కు పర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలికాలర్స్ కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 10 to 15K +ఇన్సెంటివ్స్, నో టార్గెట్. ✆ 6305597809.

కోయిలకుంట్లలో ఆర్వీ రెసిడెన్సీ ఎ/సి లాడ్జి నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. ఆసక్తి గలవారు సంప్రదించండి. ✆ 99899 07171.

కర్నూలు - RTC Busstand Opp: గల హోటల్ నందు పనిచేయుటకు మంచి అనుభవం గల టిఫిన్ మాస్టర్ కావలెను. సంప్ర: 97019 47479.

కర్నూలు & నంద్యాలలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆసక్తి గలవారు సంప్ర: 93947 98843.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

కర్నూలులోని ప్రముఖ విద్యాసంస్థలో లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీతో పాటు MS-Excel తెలిసి 1 సం|| అనుభవం ఉండాలి. ✆ 70328 20850.

కర్నూలులోని ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు "లేడీ వార్డెన్స్" కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. సంప్ర: 83176 99283.

రాయలసీమ స్కూల్, కర్నూలు నందు 3rd to 7th వరకు ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్, సోషల్ బోధించుటకు టీచర్స్ కావలెను. ✆ 99498 04648, 9398252467.

కర్ణాటక కొప్పళ జిల్లాలో ఉన్న కోళ్ళ ఫారంలో పని చేయుటకు సూపర్‌వైజర్ మరియు ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఫోన్: 78299 28044.

కృష్ణసాయి మెడికల్ ఏజెన్సీలో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ / గర్ల్స్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. కర్నూలు. Cont: 94402 92965, 98664 51555

కర్నూలు జిల్లా జోహరాపురం నందు కిమ్స్ హాస్పిటల్‌లో పేషెంట్ దగ్గర హెల్పర్‌గా ఉండే వార్డ్‌బాయ్‌గా పనిచేయుటకు అబ్బాయిలకు 4, హౌస్‌కీపింగ్‌లో మహిళలకి 4 పోస్టులు కలవు. వార్డ్‌బాయ్స్‌కి చదువు అవసరం లేదు. జీతం 12వేలు/- చేతికి వచ్చును. యుగంధర్: 99499 66477.

కర్నూలు నగరంలో వ్యవసాయం అనుభవం కల్గిన డ్రైవర్స్ కావలెను. సంప్ర|| 79893 64351.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

ENGINEERING

We Are Hiring "Euroteck Environmental (P) Ltd (A Leading Water / Waste water treatment Equipment Manu facturer)" Location: Jadcherla Openings: Heavy Fabrication Fitters / TIG Welders / Turners /CNC Machine Operators / Laser cutting machine Operators Qualification: ITI / Diploma / Engineering / equivalent Contact HR: 99481 22063 Email: hr1@euroteckindia.com

SECURITY GUARDS

కర్నూలులోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ 10th+ఇంటర్ అర్హత, వయసు 30 సం||-50సం||లోపు స్త్రీ/పురుషులు కావలెను. సంప్ర: 97015 41899.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DIABETES

డా॥ బి.శ్రీదివ్య రెడ్డి MD,DM., ఎండోక్రైనాలజిస్ట్, షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయా డయగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆83046 88799, 97049 15534.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు ✆ 88970 87874.

ENT

డా॥ M.కృష్ణచైతన్య, M.S, ENT, చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ చైతన్య ENT కేర్ సెంటర్, Opp:ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీస్, N.R.పేట, కర్నూలు. ✆ 99595 84877.

PHYSICIAN

డా॥ G.కుషల్‌ప్రసాద్, M.D., Gen. ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణస్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 99669 25324.

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen.Med, IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్‌లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆88970 87874

EENADU THE Ec WAY CLASSIFIEDS
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకుడు శివ

ఆదోని జిల్లా కోసం ఉద్యమిద్దాం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం విద్యార్థులంతా కలిసికట్టుగా పోరాటం చేసేందుకు ముందుకు రావాలని డీఎస్ఎఫ్, పీడీఎస్‌వో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం పలు విద్యా సంస్థల్లో జిల్లా సాధనపై ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. వెనుకబడిన ఆదోని ప్రాంతాభివృద్ధికి జిల్లా సాధనే ఏకైక మార్గమని విద్యార్థి సంఘం నాయకులు శివ, నాగరాజు, అంబరీష్, వీరేష్ తదితరులు అన్నారు.

పత్తి రైతుల సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: పత్తి రైతుల సమస్యలపై చర్చించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ఆదోనిలో ఈ నెల 18, 19 తేదీల్లో చేపట్టనున్న రాష్ట్ర పత్తి రైతుల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. శనివారం ఆదోని పట్టణంలో సీపీఐ పట్టణ కార్యదర్శి టి.వీరేశ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: నంచెర్లలో రహదారుల వెంట చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది.
– శ్రీనివాసులు, స్థానికుడు
✔: సిబ్బందిని పంపించి రెండు రోజుల్లో పరిసరాలను శుభ్రం చేయిస్తాం. – భీమా, సర్పంచి, నంచెర్ల

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని మైనార్టీ కాలనీకి వెళ్లే టీజీకే నగర్ వైపు ప్రధాన రహదారి మట్టి దారి కావడంతో వర్షం వస్తే చిత్తడి మారుతోంది. – మహబుబ్‌బాషా, కాలనీవాసి
✔: నిధుల ప్రాధాన్య క్రమంలో రహదారులు నిర్మిస్తున్నాం. ఆ ప్రాంతంలో పర్యటించి, సమస్యను పరిష్కరింపజేస్తాం. – నాసీర్‌హుస్సేన్, ఇన్‌ఛార్జ్ కమిషనర్

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: మా గ్రామంలో సీసీ రహదారులు ఉన్నా ఇరువైపులా కాల్వలు లేకపోవడంతో మురుగునీరు రహదారిపైకి వచ్చి అపరిశుభ్రత నెలకొంటోంది. – రంగన్న, రాజు, హలిగేర
✔: గ్రామంలో నూతనంగా సీసీ రహదారులు నిర్మించాల్సి ఉంది. అందుకు అనుగుణంగా కాలువల నిర్మాణం చేపడతాం. – లింగమ్మ, సర్పంచి హలిగేర గ్రామం

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని రామనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మినీ ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతోంది. చర్యలు చేపట్టాలి. – బద్రి, మద్దికెర
✔: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.
– మయాంక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మద్దికెర

తెదేపాలో పలువురి చేరిక

వైకుంఠం జ్యోతితో ఖాజీపురం నాయకులు

చిప్పగిరి: గుమ్మనూరు, ఖాజీపురం నుంచి పలువురు వైకాపా నాయకులు శనివారం తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో వైకాపా నుంచి తెదేపాలోకి చేరారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి అదనపు నిధులు తెప్పించాలని ఆమెను కోరారు. ఖాజీపురం ఎస్ఎస్ ట్యాంకు నుంచి వచ్చే మట్టి వాసన వస్తున్నాయని.. కొత్త నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. నిధులు మంజూరుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

హాలహర్వి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పక్కా ప్రణాళికతో సిద్ధమైతే ఉత్తమ ఫలితాలు సాధ్యమని జిల్లా ఉప విద్యాధికారి వెంకటరమణరెడ్డి అన్నారు. హాలహర్విలో ఏర్పాటయ్యే పరీక్ష కేంద్రాలైన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, కేజీబీవీ, ఎస్‌జేవీపీ పాఠశాలలను శనివారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో పరీక్షల సన్నద్ధతపై సమావేశం నిర్వహించి, పలు సలహాలు, సూచనలు అందించారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఈవోలు ఈరన్న, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

హొళగుంద: పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యమని డిప్యూటీ డీఈవో వెంకటరమణా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పది పరీక్షా కేంద్రాలైన జడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బా విద్యాలయం, కన్నడ ప్రాథమిక పాఠశాల, సుళువాయి ఉన్నత పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

ఊరిస్తూ.. ఉసూరుమనిపిస్తూ

■ ఏళ్లుగా సాగుతున్న నగర డోణ రిజర్వాయర్ పనులు

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నగర డోణ రిజర్వాయర్ నిర్మాణం ఎన్నో ఏళ్లుగా రైతులను ఊరిస్తోంది. ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంతం సస్య శ్యామలం అవుతుందని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. 2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. తర్వాత 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి, నిర్మాణానికి టెండర్లు పిలిచింది. టెండర్‌ను గుత్తేదారు రూ.11 లక్షలకు దక్కించుకున్నారు. అనంతరం పనులు చేసేందుకు ముందుకు రాకపోవడంతో అలానే వెనుకబడిపోయింది.

మూడు మండలాలకు సాగునీరు

ప్రాజెక్టును పూర్తిచేస్తే చిప్పగిరి, ఆలూరు, హాలహర్వి మండలాలకు చెందిన రైతుల పంటలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు సైతం పెరుగుతాయని రైతులు చెబుతున్నారు. ప్రాజెక్టు కోసం అప్పట్లో తమ భూములను తక్కువ ధరకే అందించామంటున్నారు. ప్రస్తుతం భూముల ధరలు పెరిగిపోయాయి. త్వరగా ప్రాజెక్టును పూర్తి చేస్తే పంటలను పండించుకునే అవకాశం ఉంటుందన్న ఆశతో అన్నదాతలు ఎదురు చూస్తున్నారు.

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

వెనుకబడిన ప్రాంతమైన తమ నియోజకవర్గంలో అర్ధంతరంగా నిలిచిపోయిన ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని రైతన్నలు కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుకు రూ.53 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటించినా, నిధులు మంజూరు చేయకపోవడంతో గుత్తేదారు ముందుకు రావడం లేదు. కూటమి ప్రభుత్వమైనా దృష్టి సారించి పూర్తి చేయాలని కోరుతున్నారు.

నీటి నిల్వ ఉండాల్సిన చోట పెరిగిన కంపచెట్లు

టెండరు పిలిచారు.. నిధులు మరిచారు

గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.53 కోట్లతో నగరడోణ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు కింద దాదాపు 4,200 ఎకరాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో రూపకల్పన చేశారు. ఆలూరు బ్రాంచ్ కాల్వ(ఏబీసీ)కు అనుసంధానిస్తూ ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే పరిసర గ్రామాల రైతులకు సాగునీరు అందుతుంది. ఇందులో భాగంగా రిజర్వాయర్ పనులకు 2021లో వైకాపా శ్రీకారం చుట్టింది. 50 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. నేటికీ వారికి ఒక్క రూపాయి కూడా బిల్లులను ప్రభుత్వం చెల్లించలేదు. దీంతో గుత్తేదారుడు పనులను నిలిపివేశారు.

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధరలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పలికిన వివిధ పంట దిగుబడుల ధరలు. పత్తి క్వింటాలు కనిష్ఠంగా రూ.3980, గరిష్ఠంగా రూ.7330, మధ్య ధర రూ.7135. వేరుసెనగ రూ.3499-6190-5765, ఆముదాలు రూ.5190-5856-5856గా పలికాయి.

బోర్డులో మారని మెనూ

కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం'గా మార్చి అమలు చేస్తోంది. దీంతోపాటు మెనూలో సైతం మార్పులు, చేర్పులు చేపట్టింది. దీన్ని ప్రతి పాఠశాలలో ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉండగా.. సిద్ధాపురం పాఠశాలలో మాత్రం పాత మెనూ బోర్డులోనే పేరు మార్పు చేసి వదిలేశారు. ఎవరైనా మెనూ బోర్డు చూస్తే ఒకరకంగా, వంట మరో రకంగా ఉంటుంది. దీనిపై ఎంఈవో ఈరన్నను న్యూస్‌టుడే వివరణ కోరగా వెంటనే మెనూ బోర్డు మార్చుతామన్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

మట్టి రోడ్లు.. దుమ్ముతో అవస్థలు

గుత్తి- పత్తికొండ ప్రధాన రహదారిలో భారీ వాహనాల రాకపోకలకు భారీ ఎత్తున దుమ్ము, ధూళి లేచి జనం ఇబ్బంది పడుతున్నారు. తుగ్గలి, జొన్నగిరి, రాతన, జి.ఎర్రగుడి గ్రామాల్లో రహదారికి ఆనుకుని నివాసాలు ఉన్న ప్రజలు శ్వాస సంబంధమైన వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాలు రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. తారు రహదారులు దెబ్బతిని భారీ వాహనాలు వెళ్లినప్పుడు సమస్య తలెత్తుతోంది. దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుగ్గలి

అటు వెళితే.. గోతిలో పడ్డట్లే

వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని రైల్వే భూగర్భ వంతెన కింద రహదారి పూర్తిగా దెబ్బతినడంతో అటువైపు వెళ్లే వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. వీటితో పాటు వర్షం నీటి కారణంగా గుంతలు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో గుంతలు ఉండే మార్గంలో వాహనాలు వెళ్లకుండా స్థానిక యువకుడు తాత్కాలికంగా చెక్కలు, రాళ్లను అడ్డుగా పెట్టారు. ఇప్పటికైనా దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వెల్దుర్తి

పుస్తక పఠనంతో విజ్ఞానం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుంటే జ్ఞానాన్ని పొందడంతో పాటు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతోందని వైద్యులు డా.కిరణ్, డా.రేష్మా అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకుంటే ఉన్నత చదువులు, ఉద్యోగ సాధనకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న అతిథులు, పాఠకులు

దేవనకొండ, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే గ్రంథాలయంలో పుస్తక పఠనంతో మేదస్సు పెంచుకోవచ్చని డిప్యూటీ ఎంపీడీవో గోపాల్, గ్రంథాలయ సహాయకుడు శ్రీనివాసులు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం వివిధ రకాల పుస్తకాల ప్రదర్శన చేపట్టారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని గ్రంథాలయాధికారిణి తోటమ్మ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు.

ఆలూరు: విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవర్చుకోవాలని ఆలూరు, మొలగవల్లి గ్రంథాలయ అధికారి విజయభాస్కర్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఆయా గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కాత్రికి (ఆలూరు), న్యూస్‌టుడే: మండలంలోని కాత్రికి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి, రంగస్వామి ఆలయంలో శనివారం కార్తిక దీప మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ఆలయ ఆవరణలో వెలిగించిన కార్తిక దీపాలు

ఆలయ ఆవరణలో సాయంత్రం పలు ఆకారాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆలూరు, న్యూస్‌టుడే: కార్తిక మాసం శనివారాన్ని పురస్కరించుకుని ఆలూరు సమీపంలో నున్న బెళ్లిగుండు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న 55 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నిర్వాహకులు అన్నదానం చేపట్టారు.

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద శివారులోని అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ నేడు

కంబాలపాడు (కృష్ణగిరి): కంబాలపాడులో ఆదివారం గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, కేఈ జయన్న ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు పురోహితులు హోమం నిర్వహించారు.

గంగమ్మకు పురోహితుల పూజలు

స్వచ్ఛత.. ప్రతి ఒక్కరి బాధ్యత

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ప్రధాన కూడళ్లలో స్వచ్ఛతా ర్యాలీలు చేపట్టారు. ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛ ఆంధ్రకు పాటుపడదామని పిలుపునిచ్చారు.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం, ఆదోని ఎస్కేడీ కాలనీ, ఆలూరు, దేవనకొండ, ఆస్పరి, పత్తికొండ గ్రామీణం,

మాట్లాడుతున్న పురపాలక సంఘం ఇన్‌ఛార్జి కమిషనర్ నాసీర్‌హుస్సేన్

పత్తికొండ: ర్యాలీలో పాల్గొన్న డీఎల్‌పీవో తదితరులు

ఆస్పరి: సచివాలయం వద్ద మొక్క నాటుతున్న ఎంపీడీవో గీతావాణి, సీడీపీవో మద్దమ్మ తదితరులు

దేవనకొండ: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

'మా పరిస్థితి ఏంటి?'

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: వైకాపా నాయకులకు గ్రామాల్లో అధికారం ఇస్తే.. మీ గెలుపు కోసం కృషి చేసిన తెదేపా నాయకులు, కార్యకర్తల పరిస్థితి ఏంట'ని కురవ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఎమ్మెల్యేకు తమ ఆవేదన వినిపించారు. ఆదోనిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదోని కూటమి ప్రభుత్వంలో 30 గ్రూపులు ఉన్నాయని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొనడం సరికాదన్నారు. తెదేపాలో గ్రూపులు లేవని స్పష్టం చేశారు. తమ గ్రామం పెద్దహరివాణంలో ఎన్నికల సమయంలో వైకాపా ఏజెంట్‌గా కూర్చొన్న నాయకుడికి అధికారం ఇవ్వడం బాధాకరమన్నారు. కూటమి నాయకులందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. వైకాపా పాలనలో తెదేపా కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారని.. మళ్లీ ఇప్పుడు వారికే ప్రాధాన్యమిస్తే ఎలా అని ప్రశ్నించారు. సమావేశంలో తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు తిమ్మప్ప, శివప్ప, నాయకులు మదిరె వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

జొన్నగిరి(తుగ్గలి): జొన్నగిరి గ్రామంలో ఉన్న ఏళ్ల నాటి రామలింగేశ్వర దేవాలయం ఎదుట శనివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా వేద పండితులు పూజలు నిర్వహించి దేవాలయం ఆవరణలో మహాగణపతి, పార్వతీదేవి, నవగ్రహ, నాగులకట్టను ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్థులు దేవాలయంలో టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకొన్నారు. ఆడబిడ్డలకు నూతన వస్త్రాలు పెట్టి పసుపు కుంకమ కార్యక్రమంతో గ్రామంలో ఎక్కడ చూసినా సందడి నెలకొంది. కార్యక్రమాల్లో ధ్వజస్తంభం దాత జయరామిరెడ్డి, ఆలయ ధర్మకర్త గోపి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రామలింగేశ్వరస్వామికి పూలతో అలంకరణ, పాల్గొన్న గ్రామ పెద్దలు

కప్పట్రాళ్ల (దేవనకొండ), న్యూస్‌టుడే: కప్పట్రాళ్ల రక్షిత అడవుల్లో వెలసిన కౌలుట్ల చెన్నకేశవస్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ విగ్రహ ప్రతిష్ఠాపన పూజ శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఫెడరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

చిప్పగిరి: ఆలూరు ఉప కాల్వ (ఏబీసీ) చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నామని డీసీ ఛైర్మన్ నగరడోణ క్రిష్టప్ప తెలిపారు. ఏబీసీ కాల్వకు హంద్రీ కాల్వ ద్వారా శనివారం సాగునీరు విడుదల చేశారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ: ఆదోని-పెద్దహరివాణం ప్రధాన రహదారిపై గుంతలకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల నాయకులు తిక్కప్ప, లక్ష్మన్న, గర్జప్ప కోరారు. గుంతలుపడిన రహదారిని పార్టీ నాయకులు పరిశీలించారు.

ఆదోని పాతపట్టణం: దివ్యాంగుల పింఛన్ల పునః పరిశీలనలో అర్హులైన వారికి అన్యాయం జరగకుండా చూడాలని దివ్యాంగుల సాధికారత ఫోరం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణలో శనివారం దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల పునః పరిశీలన కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని భాజపా ఆదోని పట్టణ నాయకుడు నాగరాజుగౌడు విమర్శించడం సరికాదని.. తన స్థాయి తెలుసుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు దిలీప్ దోకా, పట్టణ అధ్యక్షుడు సాయినాథ్ అన్నారు. ఆదోనిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారిణులను సన్మానిస్తున్న కళాశాల నిర్వాహకులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థినులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాస్టర్ ట్రైనర్ డాక్టరు సంధ్యారాణి సూచించారు. స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థినులకు ఆరోగ్యం, పరిశుభ్రత, రుతుక్రమం వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్ల వాడకం గురించి వివరించారు. ఇటీవల చెన్నైలో నిర్వహించిన 23వ ఆసియా మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరచిన మాస్టర్ అథ్లెటిక్స్ వినీత మిరియాల, సీమ ఎలిగే, శ్వేతలను కళాశాల ప్రిన్సిపల్ బాలస్వామి ఘనంగా సన్మానించారు.

ఆలూరు సహకార సంఘాలకు కొత్త ఛైర్మన్ల ఎంపిక

ఆలూరు గ్రామీణ, చిప్పగిరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ఆరు సహకార సంఘాలకు కొత్త ఛైర్మన్లు రానున్నారు. త్వరలో ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపడతామని సహకార సంఘం నిర్వాహకులు శనివారం తెలిపారు. ఆలూరు తెదేపా ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి సూచనలకు మేరకు అధికారులు కమిటీలను ఎంపిక చేశారు. చిప్పగిరి మండలంలోని బెల్డోణ సహకార సంఘం ఛైర్మన్‌గా కొండా రామాంజని, రామదుర్గానికి ఎం.లక్ష్మీకాంత్, చింతకుంట సొసైటీకి ఎం.ప్రకాష్, హొళగుంద పి.విష్ణువర్ధన్ రెడ్డి, ఆలూరు ఎం.ఈరన్న, ఆస్పరి సొసైటీ ఛైర్మన్‌గా ఎం.రత్నమ్మలను ఎంపిక చేశారు. వీరు త్వరలో బాధ్యతలు చేపడతారని కేడీసీసీ బ్యాంకు అధికారులు తెలిపారు. వీరితోపాటు ఒక్కో సంఘానికి ఇద్దరు సభ్యులు ఉంటారు.

వ్యక్తి మృతి.. కేసు నమోదు

గుంటుపల్లి(వెల్దుర్తి), న్యూస్‌టుడే: మండలంలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన సుధాకర్(45) అప్పుల బాధతో మృతి చెందినట్లు భార్య శ్రీదేవి వెల్దుర్తి పోలీసులు ఫిర్యాదు చేశారు. వెల్దుర్తి సమీపంలోని లద్దగిరి రోడ్డులోని కందిపొలాల్లో శుక్రవారం అనుమానాస్పదంగా మృతి చెందడంపై పోలీసులు విచారణ చేపట్టారు. మృతుని భార్య శ్రీదేవి తెలిపిన వివరాల మేరకు.. సుధాకర్ కుటుంబం తమకున్న 2 ఎకరాల పొలం సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయ, కుటుంబ అవసరాల నిమిత్తం బ్యాంకులో రూ.3 లక్షలు, ప్రైవేటు వ్యక్తుల నుంచి రూ.6 లక్షల మేర అప్పులు చేశాడు. వాటిని చెల్లించే పరిస్థితి కనిపించకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ప్రాణాలు కోల్పోయినట్లుగా ఫిర్యాదులో మృతుని భార్య పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

కారులో పొగలు.. తప్పిన ప్రమాదం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: కర్నూలు నుంచి ధర్మవరానికి కారులో వెళ్తున్న ఒక కుటుంబానికి ప్రమాదం తప్పింది. కర్నూలుకు చెందిన నలుగురు ధర్మవరానికి కారులో బయలుదేరారు. వెల్దుర్తి సమీపంలోని అంజనేయస్వామి విగ్రహం వద్దకు చేరుకోగానే కారు ఇంజిన్ వేడెక్కి పొగలు వచ్చాయి. దీంతో వారు అప్రమత్తమై కిందకు దిగారు. ఇదే సమయంలో వాహనాల తనిఖీ చేపడుతున్న పోలీసులు ఆ వాహనాన్ని గుర్తించి రహదారి పక్కకు జరిపించారు. కారులోని వారిని బస్సులో వారి గమ్యస్థానానికి పంపారు.

మినీ బస్సుకు జరిమానా

అమకతాడు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: మండలంలోని 44వ నంబరు జాతీయ రహదారిపై అమకతాడు టోల్ ప్లాజా వద్ద శుక్రవారం డోన్ మోటారు వెహికల్ అధికారి క్రాంతికుమార్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా పన్ను చెల్లించకుండా నడుపుతున్న ఓ మినీ బస్సును గుర్తించి రూ.86,200 జరిమానా విధించారు. హైదరాబాదు నుంచి యాగంటి వెళ్తున్న ఆ బస్సును సీజ్ చేసినట్లు తెలిపారు.

ఆకాశ వంతెన పైనుంచి కిందపడి తీవ్రగాయాలు

ఆదోని నేరవార్తలు: పట్టణంలోని ఆకాశవంతెన పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి శాంతమ్మ అనే వృద్ధురాలు తీవ్రంగా గాయపడ్డారు. గుర్తించిన స్థానికులు ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. కల్లుబావి ప్రాంతానికి చెందిన శాంతమ్మ ఆస్పరిలో ఉంటున్న కూతురి వద్దకు వచ్చి ఇంటికి వంతెనపై నుంచి నడుచుకుంటూ వెళుతుండగా తల తిరిగి వంతెన పైనుంచి కింద ఉన్న రేకులషెడ్డుపై పడి, అక్కడి నుంచి కిందపడినట్లు ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీసులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలుకు తరలించారు.

క్రీడల్లోనూ ఆదర్శమే..

■ పలువురు విద్యార్థుల సత్తా ■ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో సత్తా చాటుతున్నారు. ఇటీవల పత్తికొండలో నిర్వహించిన జోనల్ పోటీల్లో తమ ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి 19 ఏళ్ల లోపు విభాగంలో ఎంపిక పోటీల్లో రాణించి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలన్న తపనతో నిత్యం సాధన చేస్తున్నారు.

బ్యాటింగ్‌తో పరుగుల వరద

సాధన చేస్తున్న శివకృష్ణ

ఇక్కడ బ్యాట్ పట్టుకొని సాధన చేస్తున్న ఈ క్రీడాకారుడి పేరు శివకృష్ణ. పత్తికొండ గాంధీనగర్‌కు చెందిన లక్ష్మి, మల్లేశ్ దంపతుల కుమారుడు. ఆరో తరగతి నుంచే క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. పాఠశాల విరామ సమయం, సెలవు రోజుల్లోనూ సాధన చేస్తున్నాడు. పలు మ్యాచ్‌లలో పరుగుల వరద పారించాడు. అతని ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎప్పటికైనా జాతీయ జట్టులో ఆడాలనే కృతనిశ్చయంతో సాధన చేస్తున్నాడు.

క్యారమ్స్‌లో సిద్ధార్థ భేష్

క్యారమ్స్ సాధన చేస్తున్న సాయి సిద్ధార్థ

పాఠశాలకు చెందిన సాయి సిద్ధార్థ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. స్వస్థలం పత్తికొండ. తల్లిదండ్రులు రమేశ్, సుధారాణి. సిద్ధార్థ తనకు ఎంతో ఇష్టమైన క్యారమ్స్‌లో నిత్యం సాధన చేస్తున్నాడు. ఐదో తరగతి నుంచే క్యారమ్స్ ఆడుతూ ఔరా అనిపిస్తున్నాడు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో తన సత్తా చాటి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నాడు. ఐపీఎస్ అధికారిగా దేశానికి సేవలందించాలనేది తన లక్ష్యమని చెబుతున్నాడు.

"స్కంధాన్ని" ఆదోని వారి ద్వారా బ్యాంకులు, NBFC ల లోన్లకై సంప్రదించండి.
బ్యాంకులు, NBFCల TIE UPలతో IFLS ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో హౌసింగ్ లోన్లు, అపార్ట్‌మెంట్‌లలో ఫ్లాట్‌ల కొనుగోలు, మార్ట్‌గేజ్ లోన్లు, క్రొత్తకారు/ సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు మరియు తదితర లోన్లు పొందుటకై గైడెన్స్ మరియు సహకారానికై, సరైన పత్రాలతో ప్రక్క అడ్రస్‌లో సంప్రదించండి.
★ పై లోన్‌లకు ఆయా సంస్థల షరతులు వర్తిస్తాయి.

D.Sunil Kumar
Rtd. LIC Development Officer

ధరణి సునీల్ కుమార్
స్కంధాన్ని ఫైనాన్షియల్ & ఇన్సూరెన్స్ కన్సల్టెంట్స్
పిరమిడ్ ఎదురుగా, అశ్రీత్ అపార్ట్‌మెంట్స్, 4 వ రోడ్డు, యస్.కె.డి. కాలనీ
ఆదోని - 518 301. కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
Cell No: 89 85 00 00 00

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

గ్రామ దేవత మంచాలమ్మకు హారతి ఇస్తున్న న్యాయమూర్తి జస్టిస్ సచిన్ శంకర్

శ్రీమఠంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

మంత్రాలయం, న్యూస్‌టుడే: కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సచిన్ శంకర్ శనివారం రాఘవేంద్ర స్వామి మూల బృందావన దర్శనార్థం మంత్రాలయం చేరుకున్నారు. వీరికి మఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని హారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు వీరికి జ్ఞాపిక, ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

సీజనల్ వసతి గృహాలు ప్రారంభించాలి

కోసిగి, న్యూస్‌టుడే: అక్టోబరులోనే వెనుకబడిన కోసిగి మండలంలో 16 సీజనల్ వసతి గృహాలు ప్రారంభించాలని జిల్లా అధికారుల ఆదేశాలు జారీ చేసినా ఇప్పటివరకు ప్రారంభించకపోవడం దారుణమని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఈరేష్ అన్నారు. కోసిగిలో శనివారం ఆయన మాట్లాడుతూ చదువు మానేసే విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి వలసలు వెళ్లిపోతున్నారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794 కోసిగి 9550434095

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని తారాపురం గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. దోమలు పెరిగి రోగాలు వచ్చే అవకాశం ఉంది. -గిడ్డయ్య, తారాపురం.

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. -ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ?: గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న తాగునీటి ట్యాంకు పైపు లీకేజీ అవుతోంది. దీంతో రహదారి బురదమయంగా మారింది. రాకపోకలకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. -శ్రీను, చిన్నమరివీడు.

✔: రెండు రోజుల్లో మరమ్మతులు చేపట్టి లీకేజీ అరికడతాం. -శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, గోనెగండ్ల.

?: గోనెగండ్లలో బస్టాండు ఆవరణంలో నీటి సరఫరా చేసే వాల్వు వద్ద తాగునీరు భారీ స్థాయిలో లీకేజీ అయి రోడ్డుపై ప్రవహిస్తోంది. -గోపాల్, గోనెగండ్ల.

✔: లీకేజీ నివారణకు చర్యలు తీసుకుంటాం. - సతీష్, పంచాయతీ కార్యదర్శి. గోనెగండ్ల.

నీటి పైపులకు మరమ్మతులు చేయాలి

సేవలపై రోగులను ఆరా తీస్తున్న ఎమ్మెల్యే దస్తగిరి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరులో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముమ్మరంగా తనిఖీలు చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి పైపులకు మరమ్మతులు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అత్యవసర వైద్యం, రోగులకు అందుతున్న సేవలు, ప్రయోగ పరీక్ష గది, ఎన్‌టీఆర్ వైద్య సేవలపై ఆరా తీశారు. గుండె నొప్పికి అత్యవసరంగా అందించే రూ.45వేల విలువ చేసే సూదిమందు ప్రశ్నించగా అందుబాటులో ఉందని వైద్యాధికారి డా.నాగరాజు తెలిపారు. జడ్పీ బాలికోన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: కోడుమూరు నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎమ్మెల్యే దస్తగిరి అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు.

వైభవంగా గోదాదేవి కల్యాణోత్సవం

గోదాదేవి రంగనాథస్వామి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో విశ్వశాంతి మహాయాగం సందర్భంగా శనివారం గోదాదేవి రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కృష్ణజ్యోతి స్వరూపానందస్వామి ఆధ్వర్యంలో పండితులు శాస్త్రోక్తంగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వర్కూరులో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా వైభవంగా పూజలు నిర్వహించారు. ఆలయంలో శనివారం వేదపండితులు మూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి పూజలు చేశారు. స్వామి కల్యాణాన్ని భక్తులు తిలకించారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: చిన్నకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామికి చివరి శనివారం సందర్భంగా కార్తిక పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయం ఆకుపూజ, కుంకుమార్చన, మహా మంగళ హారతి ఇచ్చారు. చిన్నతుంబళం గ్రామానికి చెందిన సుమారు వెయ్యి మంది భక్తులు ఒకే రోజు స్వామి వారికి ఆకు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి దూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త నల్లారెడ్డి తెలిపారు.

సాంకేతిక విపత్తి

సీసీఐ స్లాట్ బుకింగ్‌కు రైతులకు అవస్థలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: సీసీఐ ద్వారా పత్తి అమ్మేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. విక్రయించేందుకు నమోదు చేసుకున్న రైతుల్లో సగం మంది దిగుబడులను సీసీఐ కేంద్రానికి తేవడం లేదు. అమ్మాలని ఆత్రుత పడుతున్నా స్లాట్ నమోదు కాక రైతులు పడుతున్నారు. సీసీఐ ద్వారా రోజు వేల క్వింటాళ్లు కొనేందుకు అవకాశం ఉన్నా రైతులు అరకొరగా అమ్ముకుంటున్నారు. సీసీఐ ద్వారా మద్దతు ధర లభిస్తుందని ఆశిస్తున్న రైతులకు సాంకేతిక కారణాలు, కొర్రీలు శాపంగా మారాయి.

సీసీఐ కేంద్రానికి అమ్మకానికి తెచ్చిన పత్తి దిగుబడులు

9 వేల క్వింటాళ్లు కొనుగోలు

పట్టణంలో నాలుగు జిన్నింగ్ మిల్లుల ద్వారా సీసీఐ పత్తి కొంటుంది. రోజుకు 5వేల క్వింటాళ్లు కొనేందుకు అనుమతి ఉన్నా అక్టోబరు 29నుంచి నుంచి గురువారానికి 500మంది రైతుల నుంచి 9వేల క్వింటాళ్ల పత్తి కొన్నట్లు అధికారులు తెలిపారు. రైతుల వద్ద ఇంకా సగం మేర దిగుబడులు ఉన్నాయి. ఇలా కొంటే ఎన్నాళ్లు పడుతుందోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నమోదు చేసుకున్నా రైతులు రాక

రోజు 160మంది రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుంటున్నారు. కేటాయించిన తేదీల్లో సగం మంది రైతులు రావడంలేదని. దీనిపై సీసీఐ అధికారులు సంబంధిత రైతులకు ఫోన్ చేసి ఆరా తీస్తే అనేక కారణాలు చెబుతున్నారు. పత్తి తెచ్చేందుకు వాహనం దొరకలేదని, ప్రస్తుతం 60శాతం కొంటున్నందున మిగతా పత్తి తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని.. డిసెంబరు నుంచి ఎకరానికి పది క్వింటాళ్లు కొంటున్నందున అపుడు తీసుకొస్తామని రైతులు సమాధానం చెబుతున్నారు. కొందరు రైతులు రూ.వేల బాడుగ పెట్టి తెస్తే నాణ్యత లేదని తిరస్కరించడంతో సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. బుధవారం రెండు జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులు గొడవకు దిగారు.

నిరక్షరాస్యులు కావడంతో..

బయట పత్తి క్వింటా రూ.7వేల లోపే కొంటున్నారు. సీసీఐ కేంద్రంలో క్వింటాకు రూ.8110 లభిస్తుందని రైతులు ఇక్కడ విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు. సీఎం యాప్‌లో నమోదు ప్రక్రియ సులువుగా జరుగుతున్నా.. కపాస్ కిసాన్ యాప్‌లో రోజూ ఉదయం 10గంటలకు పరిమిత సంఖ్యలో స్లాట్లు ఉంచుతున్నారు. ఆన్‌లైన్లో ఉంచిన పావు, అర గంట లోపే స్లాట్లు అయిపోతున్నాయి. సెల్‌ఫోన్‌లో యాప్ ద్వారా నమోదు చేసుకునే వీలున్నా.. చాలా మంది రైతులు నిరక్షరాస్యులు కావడంతో తెలియక రైతు సేవా కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. అక్కడ సిబ్బంది తాపీగా ఉదయం 10.30గంటలకు హాజరవుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. వారు వచ్చే పాటికి స్లాట్ బుకింగ్ అయిపోతున్నాయని అంటున్నారు. రైతులు పనులు మానుకొని రైతు సేవా కేంద్రాలకు వెళ్లినా పని కావడంలేదు. దీంతో చాలా మంది రైతులు తక్కువ ధరకే మార్కెట్, జిన్నింగ్ మిల్లుల్లో అమ్ముకుంటున్నారు.

ఎన్డీయే విజయంపై భాజపా సంబరాలు

భాజపా కార్యాలయంలో కేకు కోస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడంపై శనివారం భాజపా కార్యాలయంలో కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. భాజపా జిల్లా కార్యదర్శి దయాసాగర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఎన్ ఈరన్న మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై ఎన్డీయే కూటమికి పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో నాయకులు బీఎల్ నారాయణ, శిల్పి భాస్కర్, కురువ బడేసాబ్, తిరుమల్, కాశీంనాయుడు, లోకేశ్, పద్మావతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠ భూమిని కాపాడండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గుడేకల్లు గ్రామంలో గ్రామ కంఠ భూమిని కాపాడాలని గుడేకల్లు గ్రామస్థులు ధర్నా చేపట్టారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలో ఏళ్లతరబడి ఉన్న భూమికి రక్షణ లేదన్నారు. తమకు స్థలాలు లేకపోవడంతో ఇక్కడ కొన్ని చోట్ల నివాసాలు ఉంటున్నట్లు వారు తెలిపారు. తమకు న్యాయం చేయాలని వినతి సమర్పించారు.

స్వచ్ఛ చేనేతపురిని చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ చేనేత పురిని చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి కోరారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పురపాలక సంఘం అధికారులు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. గంగిరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించామన్నారు. స్వచ్ఛ ఎమ్మిగనూరుగా తీర్చిదిద్దేందుకు అందరిలో చైతన్యం రావాలన్నారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రతోనే గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత సాధ్యమవుతుందని ఎంపీడీవో మణిమంజరి అన్నారు. మూడో శనివారం సందర్భంగా అల్వాల గ్రామంలో సర్పంచి బాషా, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ అనంతశయన, ఏపీవో మహబూబ్‌బాషా, సాగునీటి సంఘం అధ్యక్షుడు శ్రీనువాసులు పాల్గొన్నారు.

అల్వాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో, స్థానికులు

విద్యానగర్(మంత్రాలయం), న్యూస్‌టుడే: మన పరిసరాల స్వచ్ఛతతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. మండల పరిధిలోని విద్యానగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు రామాంజినేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యక్తిగత, పరిసరాలు పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె సూచించారు. అధ్యాపకులు లక్ష్మీకాంత్, కవిరాజు, జగదీష్, పంచాయతీ కార్యదర్శి సునీత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపీడీవో రాణెమ్మ పేర్కొన్నారు. సి.బెళగల్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ఆమె మాట్లాడారు. డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరీ మాట్లాడుతూ.. ఇంట్లో తడి పొడి చెత్త వేరు చేసి హరితరాయబారులకు అందించాలని సూచించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు

మానవహారంగా నిలబడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

పూడిక ఇలా.. మురుగు పారేదెలా..

మండలంలోని పెంచికలపాడు గ్రామంలో కోడుమూరుకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కాలువలో వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకు పోయి అధ్వానంగా మారింది. దాంతో మురుగు ముందుకు పారడం లేదు. అక్కడే నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, పెంచికలపాడు (గూడూరు గ్రామీణం)

నీటిశుద్ధి కేంద్రం నిరుపయోగం

కోడుమూరు పట్టణంలోని సుందరయ్య నగర్‌లోని శుద్ధి జల కేంద్రం నిరుపయోగంగా మారింది. వైకాపా హయాంలో ప్రజలకు మంచి నీటి అందించాలని ఏర్పాటు చేసినప్పటికీ ఇంత వరకు ప్రజలకు అందుబాటులోకి రాలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు సౌకర్యం ఉన్నప్పటికీ నీరు రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కాలనీలో సుమారు 400 వందల మంది కుటుంబాలు ఉన్నాయి. తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

మిగులు పనులకు మోక్షమెన్నడు?

మండలంలోని గవిగట్టు గ్రామంలో నిర్మిస్తున్న ఓహెచ్చార్ ట్యాంకు పనులు పూర్తి కావడం లేదు. నిధులు లేక గొట్టపు ద్వారాల పనులు నిలిచాయి. బోరు వేశారు. నీళ్లు పడ్డాయి. కానీ నిధుల లేక పనులు ముందుకు సాగడం లేదు. కూటమి ప్రభుత్వం చొరవ చూపి ట్యాంకును ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో సుమారు 3 వేల జనాభా నివసిస్తోంది. ప్రస్తుతం ఇక్కడ తీవ్ర తాగు నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది.

–న్యూస్‌టుడే, పెద్దకడబూరు

కంకర దారితో కష్టాలు

పట్టణంలోని న్యూఇందిరా నగర్‌లో సీసీ రహదారి నిర్మాణం కోసం కంకర వేసి వదిలేశారు. దాదాపు ఐదేళ్లు అయినా సీసీ రహదారి నిర్మించకపోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. కంకర పరిచి వదిలేయడంతో రాళ్లపై తిరిగేందుకు కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం వస్తే నీరు నిలిచి అవస్థలు పడుతున్నారు. సీసీ రహదారి నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు నేరవార్తలు

శ్రీమఠంలో కన్నడ సినీ నటులు

శ్రీమఠం ప్రాకారంలో నటుడు కిట్టు

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శనార్థం కన్నడ సినీ నటులు శ్రీనగర్ కిట్టు, హాస్య నటుడు చంద్రూ వేర్వేరు సమయాల్లో శనివారం మంత్రాలయం చేరుకున్నారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ప్రహ్లాదరాయల రథోత్సవంలో పాల్గొన్నారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు వీరికి శేష వస్త్రం, ఫల మంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

కుష్ఠు వ్యాధిపై ప్రజలకు అవగాహన

కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు

కోసిగి, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధి లక్షణాలు కనిపిస్తే పరీక్ష చేయించుకోవాలని ఆశా నోడల్ అధికారి కోటేశ్వరమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనువాసులు ఎల్లప్ప అన్నారు. శనివారం కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. చర్మంపై స్పర్శ లేక రాగి రంగు మచ్చలు, లావు నరాలు, కాళ్లు, చేతుల కండరాలలో బలహీనత, చేతులు, పాదాల్లో తిమ్మిర్లు, కళ్లు పూర్తిగా మూసుకోకపోవడం వంటి లక్షణాలు ఉంటే పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు ఇంటింటికి అవగాహన కల్పించాలన్నారు. సూపర్‌వైజర్లు జయమ్మ, రాముడు, మల్లికార్జున పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి తెదేపా కృషి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోసం తెదేపా కృషి చేసిందని, ఇమామ్‌లు, మౌజన్‌లకు రెండో విడుత కింద రూ.90 కోట్లు విడుదల చేసిందని ముస్లిం మైనార్టీ టౌన్ అధ్యక్షుడు మహేళ రహుమ్‌తుల్లా అన్నారు. గోనెగండ్ల తెదేపా కార్యాలయంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. వైకాపా హయాంలో ముస్లింలకు చేసింది శూన్యమన్నారు. కార్యక్రమంలో బేతాళ బడేసా, నజీర్‌సాహేబ్, మదీనా, అక్బర్ వలి, నూరుఅహ్మద్, ఫక్రుద్దీన్, డాక్టర్ మిన్నల్లా, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ విద్యావంతుల వేదికకు తరలిరండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, ఇతర సమస్యలపై పోరాటాలు చేసేందుకు రాయలసీమ విద్యావంతుల వేదికకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ గణేష్ పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరులో ఆదివారం జరిగే సభ పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ప్రజా సంఘాల నాయకులు నాగన్న, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

న్యాయవాదుల హక్కులపై పోరాటం చేద్దాం

సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: న్యాయవాదులపై దాడులు చేస్తున్నారని, హక్కుల కోసం పోరాటాలు చేద్దామని ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) రాష్ట్ర అధ్యక్షులు కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరులో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని అఖిల భారత న్యాయవాదుల సంఘానికి వినతులు సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు చార్లెస్, అధ్యక్షులు రషీదుల్లా, తిమ్మప్ప, ఉపాధ్యక్షులు అనిల్, రామమూర్తి, మల్లికార్జున, అజారొద్దిన్, సహాయ కార్యదర్శి జయచంద్ర, ఇర్షాద్ అహ్మద్, మధు, నబీరసూల్, కోశాధికారి దస్తగిరిబాషా, సభ్యులు పాల్గొన్నారు.

బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: బ్యాంకులో ఖాతాదారులు, ప్రజలకు అవసరమైన సేవలు అందిస్తున్న టౌన్ బ్యాంకు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని జిల్లా సహకార సంఘం అధికారి వెంకటకృష్ణ అన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా శనివారం టౌన్‌బ్యాంకులో సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. వెంకటకృష్ణ మాట్లాడుతూ.. బ్యాంకులో రుణాలపై పరిమితిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు ఉరుకుందయ్యశెట్టి, ఉపాధ్యక్షులు నరసప్ప, సభ్యులు భీమేష్, రవి, షాలేము, వెంకటగిరి, నరసింహులు, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు చేద్దాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలపై పోరాటాలు చేసి అమరులైన వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు సత్యన్న అన్నారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో బాలరాజు, రాముడు, జయరాజ్, మల్లేష్, రాజు, ఎల్లప్ప, మాబాషా, సుధీర్, వీరేంద్ర పాల్గొన్నారు.

రహదారి విస్తరించాలని ఆందోళన

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లో పీజీవై ఆర్ అండ్‌బీ రహదారి నిర్మాణం పనులు 40 అడుగులకు విస్తరించాలని సీపీఐ నాయకులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. విస్తరణ పనుల అంచనాలు సిద్ధం చేసి నివేదికలు పంపాలని ఆర్‌అండ్‌బీ ఈఈ సునీల్‌కుమార్ రెడ్డి, ఏఈ పీబాను జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు, సమితి సభ్యులు శ్రీరాములు నిలదీశారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవో రాణెమ్మకు వినతిపత్రం అందించారు. మండల కార్యదర్శి మల్లికార్జున, నాయకులు బి.నల్లన్న ఫక్కీరన్న, నాగన్న, రాముడు పాల్గొన్నారు.

అధికారులను నిలదీస్తున్న బి.రాజు తదితరులు

తిరుణాల ఉత్సవాలు ప్రారంభం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: లద్దగిరి శ్రీరామదాసు తాతా తిరుణాల ఉత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. స్వామిని శనివారం పూలమాలలతో అలంకరించి పూజలు చేశారు. ఈనెల 16న నందికోల సేవ, 17న రథోత్సవం, 18న పారువేట, 19న వసంతోత్సవం నిర్వహించనున్నారు. దర్శనానికి వచ్చిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి ఆశీర్వచనలు, తీర్థ, ప్రసాదాలను అందచేశారు.

పుస్తక పఠనంతో విజ్ఞానాభివృద్ధి

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని జీవీఆర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జే.రామచంద్రుడు సూచించారు. శనివారం కోడుమూరు పట్టణంలోని జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు గ్రంథాలయాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్థానిక గ్రంథాలయ అధికారి అశోక్, లైబ్రరీ అసిస్టెంట్ దండు కుమార్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలని గ్రంథాలయాధికారి కవితబాయి అన్నారు. జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల భాగంగా శనివారం విద్యార్థులకు పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన చేశారు. జూనియర్ బాలికల కళాశాల విద్యార్థినులు పుస్తకాలు చదివారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ లైబ్రేరియన్ హరికృష్ణ, అధ్యాపకుడు హరికుమార్ పాల్గొన్నారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతోనే విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందని గ్రంథాలయ అధికారిణి వసంత లక్ష్మీ తెలిపారు. మంత్రాలయం గ్రంథాలయంలో విద్యార్థులతో నీతి కథల పుస్తకాలు చదివించారు.

సంక్షిప్త సమాచారం

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఏకాదశి పురస్కరించుకొని ఆదివారం శ్రీమఠంలో నిత్య పూజలకు విరామం ఇస్తున్నట్లు శ్రీమఠం అధికారులు తెలిపారు. నిజ బృందావన రూపంలో భక్తులకు రాఘవేంద్ర స్వామి దర్శనం ఇవ్వనున్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శబరికి అయ్యప్పస్వామి భక్తులు తరలివెళ్లారు. నిర్మాణ దశలో ఉన్న శ్రీమణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాత్రకు వెళ్లారు.

కృష్ణదొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణదొడ్డిలో కొండపై వెలసిన కోన వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పురోహితుడు ఎర్రన్న ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం పూజలు ఘనంగా జరిపారు. గుండ్రేవుల గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు చేశారు.

గోనెగండ్ల,న్యూస్‌టుడే: మండలంలోని కైరవాడి గ్రామంలో ఆదివారం శ్రీదుర్గా భవాని దేవత గోమాత ఆరాధన మహోత్సవం జరుగుతున్నట్లు ఆలయకమిటీ సభ్యులు గ్రామ పెద్దలు శనివారం తెలిపారు. ఉదయం ఆలయంలో హోమం, సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పేదింటి బిడ్డలు.. చిచ్చర పిడుగులు

✦ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: రెక్కాడితే గానీ డొక్కాడని పేదరికంలో పెరిగినా.. చదువుతో పాటు, క్రీడల్లోనూ రాణిస్తూ చిచ్చర పిడుగుల్లా పతకాలు సాధిస్తున్నారు. పుట్‌బాల్, సెపక్ తక్రా క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారు. మంత్రాలయం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బాలికలు క్రీడల్లో రాణిస్తున్నారు.

☛ మంత్రాలయం రాఘవేంద్రపురానికి చెందిన రాధమ్మకు ఏడాది వయసు ఉన్నప్పుడే తండ్రి దుళ్లయ్య మృతి చెందారు. దీంతో అమ్మ మంగమ్మ కూలీ పనులు చేస్తూ.. అన్న హనుమంతును, తనను చదివిస్తోందని తెలిపింది. గతేడాది ఫుట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రాధమ్మ రెండో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది అక్టోబర్‌లో కర్నూలులో జరిగిన అండర్-19 సెపక్ తక్రా పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చూపింది. ఉరవకొండలో జరిగిన రాష్ట్రస్థాయి సెపక్ తక్రాలో అత్యుత్తమ ప్రదర్శనలతో జాతీయ జట్టుకు ఎంపికైంది.

☛ రామచంద్రనగర్‌కు చెందిన మురళీకృష్ణ, స్రవంతిల కుమార్తె ధనశ్రీ. తండ్రి మాధవరం స్టీల్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్‌లో కర్నూలులో జరిగిన అండర్-19 ఫుట్‌బాల్ క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన చూపారు. ఉరవకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంది.

విద్యార్థినులు రాధమ్మ, ధనశ్రీ, అఖిల, పీడీ రవీంద్ర, రుబిక, లలిత, షేక్ ముస్కాన్

☛ మంత్రాలయానికి చెందిన మల్లమ్మ, వీరేశ్‌లు కుమార్తె అఖిలను అమ్మమ్మ దగ్గర వదిలి.. హైదరాబాద్‌లో కూలీ పనులకు వలస వెళ్లారు. కర్నూలులో అక్టోబర్‌లో జరిగిన జిల్లా స్థాయి సెపక్ తక్రా పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంది.

☛ రుబిక తండ్రి చిన్న గోవిందు మృతి చెందగా, తల్లి సుజాత కూలీ పనులు చూస్తూ ఆమె ఇద్దరు అక్కలకు వివాహాలు చేసింది. రుబిక అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-19 సెపక్‌తక్రా క్రీడల్లో పాల్గొంది.

☛ మంత్రాలయానికి చెందిన వీరజనేత్ర, మహాదేవిల కుమార్తె లలిత ఎమ్మిగనూరులో జరిగిన జిల్లా స్థాయిలో ఉత్తమంగా రాణించింది. రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ క్రీడల్లో ఉత్తమ ప్రదర్శనతో ఆకట్టుకుంది.

☛ షేక్ ముస్కాన్ అమ్మ ముంతాజ్ బేగం కూలీ పనులు చేస్తూ.. నాన్న మహమ్మద్ ఆటో నడుపుతూ చదివిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-19 ఫుట్‌బాల్ క్రీడల్లో ప్రతిభ చూపింది.

☛ విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి రోజు శిక్షణ ఇస్తున్నామని వ్యాయమ ఉపాధ్యాయులు రవీంద్ర, నరసింహరాజు తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ఫుట్‌బాల్, సెపక్ తక్రా, కబడ్డీ, హైజంప్ క్రీడల్లో ప్రతిభ చాటారని చెప్పారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

గోనెగండ్లలో ఆర్ఐకి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

గోనెగండ్ల,న్యూస్‌టుడే: అధిక వర్షాల వల్ల సాగు చేసిన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ కాశింవలి డిమాండ్ చేశారు. శనివారం గోనెగండ్లలోని తహసీల్దారు కార్యాలయంలో ఆర్ఐ రామయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఎకరానికి రూ.30 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఉల్లి, మిరప, వేరుసెనగ, వరి పంటలకు మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని వెల్లడించారు. వలసలను నివారించి కూలీలకు ఉపాధి కల్పించాలని కోరారు. నాయకులు షబ్బీర్, కాశింవలి, షాకీర్ ,సోమన్న పాల్గొన్నారు.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడుతాం

ఆసుపత్రి పర్యవేక్షకుడికి సభ్యత్వ పత్రం అందిస్తున్న కాశన్న

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని ఎన్జీవో సంఘం నగర అధ్యక్షుడు ఎంసీ కాశన్న చెప్పారు. సర్వజన వైద్యశాలలో శనివారం సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, ఉద్యోగుల సభ్యత్వాన్ని నమోదు చేసి రసీదులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవో సంఘం నగర కార్యదర్శి రామకృష్ణ, నగర అసోసియేట్ అధ్యక్షుడు నాగకిషోర్, ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా అధ్యక్షులు లీలావతి, కార్యదర్శి బంగారి తదితరులు పాల్గొన్నారు.

ఎండుమిరప గరిష్ఠ ధర రూ.12,801

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శనివారం క్వింటా ఎండుమిరప గరిష్ఠ ధర రూ.12,801 పలికింది. వేరుసెనగ కాయలు రూ.6,909, పొద్దు తిరుగుడు విత్తనాలు రూ.4,800, ఆముదాలు రూ.5,769, మొక్కజొన్నలు రూ.1,750, ఉల్లి రూ.1,291, కందులు రూ.6,833, కొర్రలు రూ.2,697, సజ్జలను రూ.2,116తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ: ?: బుధవారపేటలో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. **- కృష్ణమోహన్**

?: నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని వీధుల్లో రహదారులపై మురుగునీరు ప్రవహిస్తోంది. దుర్వాసనతో పాటు దోమల బెడదతో ఇబ్బందిగా ఉంది. బి.తాండ్రపాడు వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. **- జయరామ్**

?: దేవనగర్‌లో సీసీరోడ్లు వేశారు. క్యూరింగ్ కోసం వేసిన మట్టిని నెలరోజులు దాటినా తొలగించడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. **- ఫక్కీర్‌రెడ్డి**

✔: సమస్యలు పరిష్కరిస్తాం. **- నగరపాలక అధికారులు**

కర్నూలు గ్రామీణం : ?: కర్నూలు- నందికొట్కూరు మధ్య జాతీయ రహదారి పనులు నత్తనడకన జరుగుతున్నాయి. దీంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. **- ఆదినారాయణశెట్టి, పసుపుల**

✔: పనులు జరుగుతున్నాయి. ఇబ్బందులున్న చోట తాత్కాలిక మరమ్మతులు చేయిస్తున్నాం. త్వరలో పనులు పూర్తిచేస్తాం. **- ఎన్‌హెచ్‌ఏ అధికారులు**

తెదేపాలో పనిచేసే వారికి గుర్తింపు

ఎల్వీ ప్రసాద్‌కు కేక్ తినిపిస్తున్న తిక్కారెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసే ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని పార్టీ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఉప్పర, సగర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ఎల్వీ ప్రసాద్‌ను నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, తెదేపా సీనియర్ నాయకులు పర్ల పెద్ద అమీన్, బసప్ప, మల్లెల పుల్లారెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశు సంవర్ధకశాఖ డీడీ బాధ్యతల స్వీకరణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు డివిజన్ పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకురాలిగా డా.వసంతలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధకశాఖ అధికారి డా.భవానీశంకర్‌రెడ్డి, జేడీ కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సొంతింటి కల.. నెరవేరిన వేళ

★ అసంపూర్తి గృహాలు పూర్తిచేయించిన కూటమి ప్రభుత్వం
★ నిరుపేద లబ్ధిదారుల హర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఇళ్లు.. కాదు ఊళ్లు నిర్మిస్తామంటూ.. గత వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో పేదలకు పక్కాగృహాలు మంజూరు చేసింది. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో.. నిర్మాణాలు పూర్తికాలేదు. దీంతో పేదల సొంతింటి కల నెరవేరలేదు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా మిగిలిపోయిన గృహాలను పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకుంది. లబ్ధిదారులకు అదనపు సాయం అందించింది. 17 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహాలను ప్రారంభించేలా పనులు వేగవంతం చేయించింది. ఈనెల 12న సీఎం చంద్రబాబు అన్నమయ్య జిల్లా రాయచోటిలో నూతన గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. అదేసమయంలో కర్నూలు నియోజకవర్గంలో 188, కల్లూరు, ఓర్వకల్లు మండలాల పరిధిలో 281, కోడుమూరు నియోజకవర్గ పరిధిలో 803 నిర్మాణాలు పూర్తిచేసి గృహ ప్రవేశాలు చేయించారు.

ఆదుకున్న అదనపు సాయం

గత ప్రభుత్వంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షల ఆర్థిక సాయం అందించింది. ఆ మొత్తం సరిపోకపోవడంతో చాలామంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం అలాంటి వారిని గుర్తించి అదనపు సాయం అందించింది. కర్నూలు అర్బన్‌లో 50 మంది ఎస్సీలు, 83 మంది బీసీలకు కలిపి మొత్తం 133 మందికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

35వ వార్డులో నూతన గృహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చరిత, జేసీ నూరుల్ ఖమర్

● పాణ్యం నియోజకవర్గంలో 42 మంది ఎస్సీలు, 115 మంది బీసీలకు రూ.50 వేలు, ఇద్దరు ఎస్టీలకు రూ.75 వేల చొప్పున మంజూరు చేశారు.

● కోడుమూరు నియోజకవర్గంలో 53 మంది ఎస్సీలు, 69 మంది బీసీలకు రూ.50 వేల చొప్పున ప్రభుత్వం అదనపు సాయాన్ని అందజేసింది.

మంజూరు పత్రాల పంపిణీ

పీఎంఏవై (అర్బన్) 2.0 పథకం కింద పట్టణ ప్రాంతాల్లో స్థలం కలిగిన వారికి 2024- 25 ఏడాదికి కర్నూలు అర్బన్‌లో 914, గూడూరు అర్బన్‌లో 298 ఇళ్లు మంజూరయ్యాయి. వీరికి గృహ నిర్మాణ సంస్థ అధికారులు ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ఇళ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష కలిపి మొత్తం రూ.2.50 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేశారు.

ఈనెల 30 వరకు గడువు పొడిగింపు

పీఎంఏవై గ్రామీణ్ 2.0 పథకం కింద నూతన గృహాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం గడువు పొడిగించింది. అర్హత కలిగిన వారు ఇళ్ల కోసం ఈనెల 30వ తేదీలోపు గ్రామ సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవచ్చు.

● ఈ పథకం కింద మంజూరు చేసే గృహాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1.59 లక్షల ఆర్థిక సాయం అందించనున్నాయి.

● ఇప్పటికే కర్నూలు రూరల్ 114, ఓర్వకల్లు 33, కల్లూరులో 87, గూడూరు రూరల్ 29, కోడుమూరులో 86 మంది దరఖాస్తుదారుల వివరాలను గృహ నిర్మాణ సంస్థ లాగిన్‌లో నమోదు చేశారు. వారిలో అర్హులను గుర్తించేందుకు ప్రస్తుతం సర్వే చేస్తున్నారు.

17 నుంచి డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : క్లస్టర్ వర్సిటీ పరిధిలోని కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించినట్లు రిజిస్ట్రార్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 22, 24 తేదీల్లో ధ్రువ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నగరపాలకలో అంతర్గత బదిలీలు

కర్నూలు నగరపాలక సంస్థ : నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న పలువురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లను అంతర్గత బదిలీ చేశారు. పరిపాలన సౌలభ్యం నిమిత్తం, మెరుగైన పారిశుద్ధ్యం కోసం వారికి డివిజన్లు మార్పు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయండి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి. పాల్గొన్న పోలీసు, రెవెన్యూ, ఐసీడీఎస్ అధికారులు, ఎన్జీవో ప్రతినిధులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాల్య వివాహాల నిర్మూలన, వరకట్న నిషేధం అంశంపై శనివారం ఆమె ఆర్డీవోలు, పోలీసు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. . బాల్య వివాహాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. విద్య, పోలీసు, స్త్రీ శిశు సంక్షేమశాఖలతో పాటు ఎన్జీవోలు ఈ అంశంలో కీలకంగా పనిచేయాలన్నారు. వరకట్న నిషేధ చట్టం-1961 కింద ఎక్కడెక్కడ కేసులు ఎక్కువగా నమోదయ్యాయని ప్రశ్నించారు. కర్నూలు మహిళా పోలీసు స్టేషన్, ఎమ్మిగనూరు, కర్నూలు తాలూకా స్టేషన్లలో ఎక్కువ కేసులు నమోదైనట్లు ఐసీడీఎస్ పీడీ విజయ వివరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ హుసేన్‌పీరా, కర్నూలు, ఆదోని ఆర్డీవోలు సందీప్‌కుమార్, అజయ్ కుమార్, వీడియో కాన్ఫరెన్సు ద్వారా పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహారం అందించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంచి పోషకాహారం అందించాలని కలెక్టర్ డా.ఎ.సిరి సీడీపీవోలను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్ నుంచి శనివారం మహిళా, శిశు సంక్షేమశాఖపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సీడీపీవోలతో సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. ఉదయం 9 గంటలకే కేంద్రాలను తెరవాలని, పిల్లలందరూ ప్రీస్కూలుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు వయసుకు, ఎత్తుకు తగ్గ బరువు ఉండాలా చూడాలని చెప్పారు. గర్భిణులకు టేక్ హోమ్ రేషన్ కింద అందిస్తున్న 11 రకాల వస్తువులను కచ్చితంగా పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఐసీడీఎస్ పీడీ విజయ, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అందరి ధ్యేయం.. స్వచ్ఛాంధ్ర సాకారం

కర్నూలు వెంకటరమణ కాలనీ : విద్యుత్తు భవన్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్‌ఈ ప్రదీప్‌కుమార్

కర్నూలు జడ్పీ : జడ్పీ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఈవో నాసరరెడ్డి

ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి పిలుపునిచ్చారు. కర్నూలు నగరంతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలు నిర్వహించారు. ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించిన అవగాహన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక పాఠశాలలో మొక్కలు నాటారు. చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జడ్పీ కార్యాలయంలో, విద్యుత్తు భవన్ ప్రాంగణంలో అధికారులు, సిబ్బంది పారిశుద్ధ్య పనుల్లో పాల్పంచుకున్నారు. నగరపాలక కమిషనర్ ఆధ్వర్యంలో విద్యార్థులు కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ చేశారు.
– న్యూస్‌టుడే, కర్నూలు బృందం

ఓర్వకల్లు : చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ డా.సిరి, సిబ్బంది

కర్నూలు నగరపాలక సంస్థ : ర్యాలీలో నగరపాలక కమిషనర్ విశ్వనాథ్, విద్యార్థులు

ఉపన్యాస పోటీలతో మేధో వికాసం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉపన్యాస పోటీలతో మేధోశక్తి పెంపొందుతుందని ప్రిన్సిపల్ నాగస్వామినాయక్ పేర్కొన్నారు. నగరంలోని బి.క్యాంపులో ఉన్న ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'కృత్రిమ మేధ- భవిష్యత్తులో వచ్చే మార్పులు' అన్న అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను పంచుకున్నారు. సమీర,

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఒకేషనల్ కళాశాల అధ్యాపకులు

సుజిత, బి.జె.వర్ధన్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే సాంకేతికతపై పట్టు సాధించాలని ప్రిన్సిపల్ సురేంద్రారెడ్డి సూచించారు. నగరంలోని అబ్బాస్‌నగర్‌లో ఉన్న సాయికృష్ణ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధ-భవిష్యత్తులో వచ్చే మార్పులు' అన్న అంశంపై శనివారం ఉపన్యాస పోటీలు జరిగాయి. ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన రోజ్ హని, హర్షిణి, ఆయేషా నస్రిన్‌కు ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

విజేతలతో సాయికృష్ణ కళాశాల అధ్యాపకులు

ఇస్కాన్ ఆలయంలో అలంకరణలో బలభద్ర, సుభద్ర, జగన్నాథుడు

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : కార్తికమాస ఏకాదశిని పురస్కరించుకుని శనివారం కర్నూలులోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాలు, వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో అభిషేకాలు చేశారు. ఇస్కాన్ ఆలయంలో బలభద్ర, సుభద్ర, జగన్నాథుల మూలవిరాట్టులకు ప్రత్యేక అలంకరణ చేశారు. గోశాల కేంద్రంలో గోమాతలకు పూజలు నిర్వహించి, దాణా అందజేశారు.

గోడపత్రాల ఆవిష్కరణ

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : కర్నూలు గీతా ప్రచార సంఘం ఆధ్వర్యంలో భగవద్గీత సూక్తులతో ముద్రించిన గోడపత్రాలను మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ శనివారం ఆవిష్కరించారు. భగవద్గీతపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం అధ్యక్షుడు డీవీ రమణ, గోరంట్ల రమణ, మహాబలేష్, జగన్నాథగుప్తా, రమేష్, రమణ పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు ఆతిథ్యం

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ నుంచి కాలినడకన శబరిమలకు వెళ్తున్న 300 మంది అయ్యప్ప భక్తులకు కర్నూలులోని సూర్యనారాయణ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆతిథ్యం ఇచ్చారు. ఆలయంలో పడి పూజ, భజన నిర్వహించారు. అనంతరం మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, మాతృమండలి సభ్యులు పాల్గొన్నారు.

పడిపూజ చేస్తున్న అయ్యప్ప మాలధారులు

తిరుమల చేరుకున్న భక్తి చైతన్యయాత్ర

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : భక్తి చైతన్యయాత్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీన కర్నూలులో పాదయాత్ర చేపట్టిన బృంద సభ్యులు శనివారం తిరుమల కొండపైకి చేరుకున్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనం చేరుకుని తిరుగు ప్రయాణమయ్యారు. దాతలు, కమిటీ సభ్యుల సహకారంతో యాత్ర విజయవంతమైనట్లు కమిటీ కార్యదర్శి మాదన్న తెలిపారు.

నేడు కార్తిక వనభోజనాలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కార్తికమాసం చివరి ఆదివారం సందర్భంగా వివిధ సామాజిక సంఘాల ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బలిజ సంఘం ఆధ్వర్యంలో నగర శివారులోని విజ్ఞానపీఠం పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం 11 గంటల నుంచి వనమహోత్సవం జరుగుతుందని సంఘం అధ్యక్షుడు గాండ్ల లక్ష్మన్న తెలిపారు.

● పాతబస్తీలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ఉదయం 11 గంటలకు మాలల కార్తిక వన భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు ఆర్య నరసింహులు, సభ్యులు తెలిపారు.

కళాక్షేత్రానికి రాష్ట్రస్థాయి గుర్తింపు తేవాలి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కర్నూలు టీజీవీ కళాక్షేత్రానికి రాష్ట్రస్థాయిలో సాంస్కృతిక నిలయంగా గుర్తింపు తీసుకురావాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ కోరారు. తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ద్వారా జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్న కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్యను శనివారం ఆయన తన కార్యాలయంలో సత్కరించారు. కార్యక్రమంలో సభ్యులు రామస్వామి, యాగంటీశ్వరప్ప, గాండ్ల లక్ష్మన్న, మహ్మద్‌మియ్యా, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE HIGH COURT OF AMARAVATHI
A.S.No.45/2019
S.Umar Ali and others - **Appellant**
-Vs-
Dr.S.Krishna Prasad & others - **Respondents**
SHOW CAUSE NOTICE TO THE RESPONDENT NO.11 IN THE ABOVE APPEAL
S.Shaikum Bee S/o Mohammad Ali, R/o H.No.68/36, Yerra Buruju, Old Post Office Road, Kurnool City.
Where the Appellants filed the above Appeal against the Judgement in O.S.No.121/2012, on the file of Prl. District Judge Court, Kurnool, dated 24-12-2010, against the Respondents you the Respondent No.11 is direct to appreance of before the Hon'ble High Court, on 30-11-2025 at 10.30 A.M., and to file your objections any otherwise you will be demand set exparte.
(BY ORDERS OF THE HON'BLE HIGH COURT)
Prabhala Rajasekhar, M.D.V.Jogaiah Sarma, K.Naga Bhavya,
Advocates for appellants,
Vijayawada, Kurnool. AP/1469/1989

నేడు తెలుగుతోటలో 'భువన విజయం'

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : స్థానిక మద్దూరు నగర్‌లోని తెలుగుతోటలో ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు 'భువన విజయం' నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు నంది పురస్కార గ్రహీత గుర్రపుశాల అంకయ్య తెలిపారు. కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, జేఎస్ఆర్‌కే శర్మ తదితరులతో కలిసి శనివారం తెలుగుతోటలో ఆహ్వానపత్రికలు విడుదల చేశారు.

టీజీవీలో సంగీత విభావరి

నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు 'గజ్జె కట్టిన పల్లెపాట' పేరుతో జానపద సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తెలిపారు. జిల్లాకు చెందిన పలువురు గాయకులు జానపద గేయాలు, పాటలు ఆలపిస్తారని వెల్లడించారు.

రెండోసారి పట్టుపడితే జరిమానా తప్పదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : మైనర్లు వాహనాలు నడుపుతూ రెండోసారి పట్టుపడితే రూ.5 వేల జరిమానా తప్పదని కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ హెచ్చరించారు. సిబ్బందితో కలిసి శనివారం సాయంత్రం రాజ్ విహార్ కూడలిలో వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనాలు నడుపుతున్న పలువురు మైనర్లను పట్టుకున్నారు. వారిని పోలీసుస్టేషన్‌కు తరలించి, తల్లిదండ్రులను పిలిపించి మంత్రణం చేశారు. మొదటిసారి మంత్రణంతో సరిపెడుతున్నామని, రెండోసారి జరిమానా విధిస్తామని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కలిగే అనర్థాలపై వీడియోలు చూపించి అవగాహన కల్పించారు.

వీడియో చూపిస్తూ అవగాహన కల్పిస్తున్న సీఐ మన్సూరుద్దీన్

675 మంది మైనర్లపై కేసులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ పట్టుపడిన మైనర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు వరకు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీల్లో పట్టుపడిన 675 మంది మైనర్లపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. మైనర్లు మొదటిసారి పట్టుపడితే మంత్రణం చేసి వదిలేస్తున్నామని, రెండోసారి దొరికితే రూ.5 వేల జరిమానా విధిస్తున్నట్లు వివరించారు. మైనర్లు మద్యం మత్తులో బండి నడుపుతూ పట్టుపడితే వారితో పాటు వాహన యజమానులపై కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నిధుల వ్యయం.. నిశీధిలోనే పయనం

★ నగరంలోని పలు మార్గాల్లో వెలగని వీధిదీపాలు
★ పట్టించుకోని నగర పాలక అధికారులు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో వీధిదీపాల నిర్వహణపై అధికారులు చేతులెత్తేశారు. చాలా కాలనీల్లో రాత్రివేళల్లో దీపాలు వెలగడం లేదు. నెలల తరబడి సమస్య వేధిస్తున్నా నగరపాలక యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. తమ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని అధికారులకు పలుమార్లు ప్రజలు సమస్య విన్నవించినా ఫలితం లేకుండాపోతోంది. ఆయా వార్డుల ప్రజాప్రతినిధులకు చెప్పినా స్పందన కరవైందని జనం వాపోతున్నారు. దీంతో గత్యంతరం లేక నగర ప్రజలు చీకటి దారుల్లోనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది.

➤ ఇది ధర్మపేట కేసీ కాలువ మీదుగా బాబు జగ్జీవన్‌రాం నగర్‌కు వెళ్లే దారి. ప్రజలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించే ఈ దారిలో వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రిళ్లు ఇటు వైపు వెళ్లేందుకు భయపడుతున్నారు.

➤ ఇది రాజ్‌విహార్ నుంచి ఆర్ఎస్ రోడ్డు కూడలికి వెళ్లే దారి. విభాగినుల మధ్యలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు దీపాలు వెలగకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రధాన రహదారుల్లోనూ అంధకారమే..

కర్నూలు నగరంలోని 52 వార్డుల పరిధిలో 28 వేలకు పైగా వీధిదీపాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీటిలో సగటున ప్రతిరోజు 6 వేల వరకు వెలగకపోవడం గమనార్హం. వీధి దీపాల నిర్వహణ, మరమ్మతులు, కొత్త వాటి ఏర్పాటు తదితర పనులు చేయడానికి 25 మందికి పైగా సిబ్బంది ఉన్నారు. ఇంతమంది ఉన్నాసరే వెలగని దీపాలను సకాలంలో బాగుచేయలేకపోతున్నారు. పాడైన దీపాలను గుర్తించి, మరమ్మతులు చేయకుండా వదిలేస్తున్నారు. శరీన్‌నగర్, కృష్ణానగర్, అబ్బాస్‌నగర్, వీకర్‌సెక్షన్ కాలనీ, పందిపాడు, లక్ష్మీపురం, గణేశ్‌నగర్, జొహరాపురం తదితర కాలనీల్లో సమస్య తీవ్రంగా ఉంది. నగరం నడిబొడ్డున ఉన్న రాజ్‌విహార్ కూడలి, ఆనంద్ థియేటర్ నుంచి ఈత కొలనుకు వెళ్లే దారి, ఆర్ఎస్ రోడ్డు, పాత ఈద్గా నుంచి కొత్త బస్టాండు మీదుగా వై.జంక్షన్ వరకు, చెన్నమ్మ కూడలి నుంచి కల్లూరు ఎస్టేట్ తదితర ప్రధాన రహదారుల్లో సైతం చాలావరకు దీపాలు వెలగడం లేదు.

దీపాల మన్నిక ప్రశ్నార్థకం

నగరపాలకలో వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. నగరంలో ఎన్ని వీధిదీపాలు ఉన్నాయి.. ఎన్ని పాడయ్యాయి.. కొత్తవి ఎన్ని అవసరం.. ఎక్కడెక్కడ ఎన్ని ఓల్టుల దీపాలు అమర్చాలనే విషయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. నాసిరకం దీపాలు వినియోగిస్తుండటంతో మన్నిక రావడం లేదని.. కొన్నాళ్లకే కాలిపోతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఒక కాలనీలో అమర్చేందుకు కేటాయించిన వీధి దీపాలను సిబ్బంది మరో ప్రాంతంలో అమర్చుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని కాలనీల్లో నెలల తరబడి అంధకారం నెలకొంటున్నా అక్కడ కొత్త దీపాలు ఏర్పాటు చేయడం లేదు. వీధిదీపాల నిర్వహణ, మరమ్మతుల పేరుతో భారీగా నిధులు పక్కదారి పడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

(c) eenadu

విద్యుత్తు బిల్లు యాప్‌లో చెల్లించొచ్చు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: హెచ్‌టీ (కర్మాగారాలు) విద్యుత్తు వినియోగదారుల కోసం ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్ అందుబాటులోకి వచ్చింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 773 మంది హెచ్‌టీ వినియోగదారులు ఉన్నారు. వీరు గతంలో చెక్కుల రూపంలో లేదా బ్యాంకులోని తమ ఖాతా నుంచి నిధులు బదిలీ చేస్తూ బిల్లులు చెల్లించేవారు.

డౌన్‌లోడ్ ఇలా..

వినియోగదారులు తమ చరవాణి నుంచి ప్లేస్టోర్‌లో ఏపీఎస్పీడీసీఎల్ హెచ్‌టీ కన్జ్యూమర్స్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఫోన్ నంబరు ఎంటర్ చేయాలి. ఆ తర్వాత సర్వీసు నంబరు తదితర వివరాలు అందిస్తే చాలు.

మరెన్నో సేవలు

- లావాదేవీలకు సంబంధించి పూర్తి వివరాలు ఉంటాయి.
- విద్యుత్తు వినియోగానికి సంబంధించి యూనిట్ల వివరాలు ఉంటాయి. ఏ నెలలో ఎంత వాడారు.. పెరిగిందా లేదా తగ్గిందా తదితర వివరాలు చూసుకోవచ్చు.
- వినియోగదారుడు తమ సమస్యలను నేరుగా చరవాణి ద్వారా సంస్థకు తెలియజేస్తే అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.
- వినియోగదారుడు తీసుకున్న సర్వీసు వివరాలు, సంస్థ వినియోగదారునికి అందించే సర్వీసు వివరాలను ఉంటాయి.
- వినియోగదారుడు తమ సర్వీసు నంబరు ద్వారా తమ బిల్లు తెలుసుకొని యాప్ ద్వారా క్విక్ బిల్ చెల్లింపులు చేయొచ్చు.

ఆళ్వార్ కోనేరు.. అందంగా మారేనా..

ప్రముఖ పుణ్యక్షేత్రం దిగువ అహోబిలంలో విజయనగర రాజుల కాలంలో లక్ష్మీవనం సమీపంలో కోనేరు నిర్మించారు. ఇక్కడ తిరుమంగై ఆళ్వార్ సన్నిధి ఉండటంతో ఆళ్వార్ కోనేరుగా పేరొందింది. పర్యవేక్షణ లేకపోవడంతో చెట్ల వ్యర్థాలు చేరి నీరు పచ్చగా మారింది. పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తుంటారు. ఆలయ నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో పుష్కరిణి రూపురేఖలు మారిపోయాయి. ఆలయానికి వచ్చే భక్తులు స్నానాలు ఆచరించేందుకు లేదా జల్లు స్నానం వంటివి ఏర్పాట్లు చేస్తే ఆకర్షణీయంగా ఉంటుందని భక్తులు పేర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణ

ఆహార శుద్ధి.. ఆర్థిక వృద్ధి

యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఎన్నో రాయితీలు ఇస్తోంది. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతోంది.. క్షేత్రస్థాయిలో అవగాహన కొరవడంతో అభివృద్ధి నెమ్మదించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తి, ఉల్లి, మిరప, మొక్కజొన్న, కొర్రలు, జొన్నలు, అరటి, మామిడి, టమాటా, పసుపు, మినుము, ఆముదాలు తదితరాలు విస్తారంగా పండుతాయి. వాటి ఆధారంగా పరిశ్రమల స్థాపనతో పెద్దఎత్తున స్వయం ఉపాధి పొందొచ్చు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

1 అర్హులు ఎవరు

సూక్ష్మతరహా ఆహారశుద్ధి పరిశ్రమలు స్థాపించాలనుకునేవారు, ఇప్పటికే స్థాపించి విస్తరించాలనుకునేవారికి ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం ఒక వరం.

2 ఎవరిని సంప్రదించాలి

ఆసక్తి కలిగినవారు స్థానిక గ్రామ సచివాలయాల్లో ఉద్యాన సహాయకుడిని కలవొచ్చు. జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఈడీ 79950 87059, రిసోర్స్ పర్సన్లు కర్నూలు 87906 40108, వెల్దుర్తి 99855 49629, పత్తికొండ 99852 74264 నంబర్లను సంప్రదించొచ్చు.

3 పొదుపు మహిళల ముందంజ

ఉమ్మడి జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల పొదుపు మహిళలు యూనిట్ల స్థాపనకు ముందుకొస్తున్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం 30 యూనిట్లు మంజూరవగా.. అందులో 20 వరకు పొదుపు సంఘాల్లోని సభ్యులు ఏర్పాటు చేసుకున్నవే కావడం విశేషం. నంద్యాల జిల్లాలో పది వరకు పొదుపు మహిళలు, మరో ఐదు నిరుద్యోగ యువతీయువకులు ఏర్పాటు చేసుకున్నారు.

4 ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తే..

పరిశ్రమ నిర్వహణ, అభివృద్ధికి కావాల్సిన శిక్షణ, యూనిట్ ఏర్పాటుకు సంబంధించి ఉద్యానశాఖ ఉప సంచాలకులే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. సదరు అధికారి పరిధిలో కర్నూలులో ఆరుగురు, నంద్యాలలో ఆరుగురు రిసోర్సు పర్సన్లు పనిచేస్తున్నారు. వీరు ఆహారశుద్ధి పరిశ్రమల స్థాపనపై అవగాహన కల్పించడంతోపాటు ఆశావహులను ప్రోత్సహించాల్సి ఉంది. ఔత్సాహితులు ముందుకొచ్చి యూనిట్‌కు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే రిసోర్సు పర్సన్లు పరిశీలించి జిల్లా కమిటీకి పంపుతారు. వారు పరిశీలించి కలెక్టర్‌కు పంపుతారు. అక్కడ ఆమోదం లభిస్తే యూనిట్ ఏర్పాటుకు అడుగులు పడుతాయి.

కోక కట్టిన కోటకొమ్మలు

వనితలు గద్వాల 'పట్టు'ను ఇట్టే పట్టేసుకొంటారు.. అందులో కోటకొమ్మల చీరలు అంటే మరింత మక్కువ కనబరుస్తారు. పేరు గద్వాల అయినప్పటికీ వాటిని నేసేది ఎమ్మిగనూరు వాసులే.. చీర అంచుల్లో కోటకొమ్మల చిత్రాలు రూపొందించడంలో వీరు సిద్ధహస్తులు. ముందుగా కొంగు అచ్చును చేతితో అతికిస్తారు. అనంతరం ఇంటర్‌లాకింగ్ విధానం ద్వారా చీరకు అంచులు వేస్తారు. గద్వాల కోటను తలపించే డిజైన్లు వచ్చే విధంగా నేస్తారు. ఒక చీర నేసేందుకు కనీసం నాలుగు రోజులు పడుతుంది. ఒక్క పోగు తెగినా.. చీరకు డిజైన్లు సరిగా అతకదు. ఒక్కో పోగు అతికించుకుంటూ జాగ్రత్తగా నేస్తారు. నిత్యం 9 నుంచి 12 గంటలు మగ్గాలపై కూర్చొని చీరలను తయారు చేస్తారు. కోటకొమ్మలు నేసే మగ్గాలు కేవలం ఆరు వేలు మాత్రమే ఉన్నాయి. ఏడాదికి 2,34,000 చీరలు ఉత్పత్తి చేస్తుంటారు. రూ.163 కోట్ల వ్యాపారం జరుగుతోంది. హైదరాబాదు, చెన్నై, విజయవాడ, బెంగళూరు, కోల్‌కతా, పుణె తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

చలిజ్వరం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో చలి పెరగడంతో జలుబు, దగ్గు, జ్వరాలు తీవ్రమవుతున్నాయి. వారం రోజుల నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రత 18 డిగ్రీలకు చేరుతుండటంతో బాధితుల సంఖ్య పెరుగుతోంది. ఇంటికి ఒకరిద్దరు వైరల్ జ్వరంతో పాటు జలుబు, దగ్గుతో బాధపడుతున్నారు. వీరిలో ఎక్కువమంది శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక శ్వాస సమస్యతో బాధపడే వారు, నిమోనియా, ఆస్తమా బాధితులు ఊపిరాడక అల్లాడిపోతున్నారు. చర్మ సంబంధిత రుగ్మతలు కూడా తీవ్రమయ్యాయి. చలి ప్రభావంతో తలెత్తే అనారోగ్య సమస్యల బారినపడి ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది.

తేదీ	పెద్దల ఓపీ	ఐపీ	పిల్లల ఓపీ	ఐపీ
11	402	35	234	11
12	365	46	238	12
13	311	42	174	18
14	290	45	100	21
15	262	30	205	15

జాగ్రత్తలు పాటించాలి

– డాక్టర్ రాజశేఖర్, ప్రొఫెసర్, జనరల్ ఫిజీషియన్, సర్వజన వైద్యశాల

- శీతాకాలంలో చలి తీవ్రత కారణంగా చిన్నారులు, పెద్దల్లో వైరల్ జ్వరాలు వస్తాయి. జలుబు, దగ్గుతో పాటు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. చర్మ సంబంధిత సమస్యలు సైతం అధికంగా ఉంటాయి.
- ఆస్తమా, సీవోపీడీ బాధితులు త్వరగా అనారోగ్యం బారినపడతారు. వీరు జాగ్రత్తగా ఉండాలి. మధుమేహం ఉన్నవారు నియంత్రణలో ఉండాలి. వీలైనంత వరకు ప్రయాణాలకు దూరంగా ఉండాలి.
- ఇంట్లో వేడిగా ఉన్న ఆహార పదార్థాలే తీసుకోవాలి. చిన్నారులను చల్లటి పదార్థాలకు దూరంగా ఉంచాలి. చలి అధికంగా ఉన్న సమయంలో బయట తిరగకుండా చూసుకోవాలి.
- కాచి వడబోసిన నీరు తాగడం మంచిది. జలుబు, జ్వరం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చర్మ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఒంటికి లోషన్లు రాసుకోవాలి.
- రాత్రివేళ స్వెటర్లు, మంకీ క్యాప్‌లు ధరించాలి. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఉన్నవారు నెబులైజర్, ఇన్‌హేలర్లను అందుబాటులో ఉంచుకోవాలి.

77 చెరువులు ఎత్తిపోయని లక్కసాగరం

చంద్రపల్లి వద్ద పైపులైనుకు మరమ్మతులు

ఈనాడు, కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన లక్కసాగరం ఎత్తిపోతల పథకం నిర్వహణ అధ్వానంగా ఉంది. ప్రాజెక్టును నిర్మించినప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు అవసరమైన సిబ్బంది లేరు. తరచూ పైపులైన్లు దెబ్బతింటుండటంతో చెరువులు నిండటం గగనంగా మారింది.

కావాల్సింది 40 మంది.. ఉన్నది సున్నా

- లక్కసాగరం ఎత్తిపోతల పథకం నుంచి డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల పరిధిలోని 77 చెరువులకు నీరందించేందుకు వీలుగా 200 కి.మీ. మేర పైపులైను వ్యవస్థ ఏర్పాటుచేశారు.
- ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒకరు చొప్పున 40 మందిని నియమించుకుని పైపులైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి. కానీ నేటికీ ఒక్కరిని కూడా నియమించలేదు.
- పది మందిని తాత్కాలికంగా నియమించుకుని వారితోనే నెట్టుకొస్తున్నారు. ఫలితంగా పైపులైన్లు లీకైనప్పుడు ఆయా మార్గాల్లోని చెరువులకు నీటి సరఫరా ఆపేయాల్సి వస్తోంది.

నిండిన నీటి శాతం	చెరువుల సంఖ్య
100	45
75	6
50	9
25	10
25 శాతం లోపు	7

లక్కసాగరం వద్ద ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్

- ఇటీవల జొన్నగిరి లైన్‌లో మూడుచోట్ల లీకైంది. తాజాగా చంద్రపల్లి దగ్గర పైపులైను మరమ్మతులు జరుగుతున్నాయి.

రూ.224 కోట్ల ఖర్చు

- హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్.ఎన్.ఎస్.ఎస్.) కాలువలో 3,850 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండడంతో తమ పొలాలకు నీరు సమృద్ధిగా అందుతుందని రైతులు భావించారు.
- 77 చెరువులకు నీరిచ్చేలా రూ.224 కోట్లతో ఏర్పాటుచేసిన లక్కసాగరం ఎత్తిపోతల ప్రాజెక్టు ఏర్పాటుచేశారు.
- కాలువకు నీరు విడుదలై మూడు నెలలు కావస్తున్నా నేటికీ 45 చెరువులు మాత్రమే పూర్తిగా నిండాయి. మిగిలినవి ఎప్పటికి నిండుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.
- నాయుని చెరువు, గుడిపాడు చెరువులకు సాంకేతిక కారణాల నేపథ్యంలో అసలు నీరే వెళ్లడంలేదు. అక్కడక్కడా పైపులైన్లు లీకవుతుండటంతో వాటి మరమ్మతులపైనే అధికారులు దృష్టి సారించాల్సి వస్తోంది.

10,130 ఎకరాల ఆయకట్టు

- లక్కసాగరం ప్రాజెక్టు పరిధిలో 10,130 ఎకరాల ఆయకట్టు ఉంది. వాటిని నింపేందుకు హెచ్.ఎన్.ఎస్.ఎస్. నుంచి 1.2 టీఎంసీల నీటిని కేటాయించారు.
- నిత్యం 130 క్యూసెక్కుల చొప్పున తీసుకుంటున్నా చెరువులు నిండడం కలగానే మారింది. వైకాపా హయాంలో ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే హడావుడిగా ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం పెండింగ్ పనులు పూర్తిచేసి గతేడాది నుంచి లక్కసాగరం ఎత్తిపోతల పథకం నుంచి పూర్తిస్థాయిలో నీరిచ్చే ఏర్పాట్లు చేసింది. పర్యవేక్షణకు సిబ్బందిని నియమించకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి.

అర్షద్ పట్టుదల

పట్టుదల ఉంటే అంగవైకల్యాన్ని ఎదిరించొచ్చని నంద్యాల పట్టణానికి చెందిన 'అర్షద్' నిరూపిస్తున్నారు. ప్రమాదంలో కాలు పోగొట్టుకున్నా కుంగిపోలేదు. సైక్లింగ్‌లో ప్రతిభ కనబరుస్తున్నారు.. ఇటీవల బ్రెజిల్‌లో జరిగిన అంతర్జాతీయ సైక్లింగ్ ఛాంపియన్ షిప్‌లో పోటీల్లో పాల్గొని శెభాష్ అనిపించారు. త్వరలో జరిగే ఏషియన్, పారా ఒలింపిక్స్ పోటీలకు సిద్ధమవుతున్నారు. ఇందుకు అవసరమైన పాయింట్లు సాధించేందుకు బ్రెజిల్‌లో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. జనవరిలో జరిగే పోటీల్లో అర్హత సాధిస్తే ఏషియన్, కామన్‌వెల్త్ పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఇప్పటి వరకు పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని 12 బంగారు పతకాలు సాధించారు. నంద్యాల పట్టణంలోని రోజాకుంటకు చెందిన ఆయనకు చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఎనలేని మక్కువ. ఏడో తరగతి చదివే సమయంలో బంధువుల ఇంటికి వెళ్లి వస్తూ రహదారి ప్రమాదానికి గురయ్యారు. వైద్యులు చికిత్స చేసి మోకాలి వరకు తొలగించారు. సైక్లింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టిన అతను నిత్యం 10 గంటలపాటు శ్రమిస్తూ రాణిస్తున్నారు. –న్యూస్‌టుడే, నంద్యాల పాత పట్టణం

గురువు గుండెతడి

విజయకుమార్ (పాత చిత్రం)

అహర్నిశలు కష్టపడ్డారు.. సుదీర్ఘ సాధనతో గురువుగా 'కొలువు'దీరారు.. ఆనందం నిండిన ఆ ఇంట నెలరోజులకే విషాదం కమ్ముకొంది. అవుకు మండల కేంద్రానికి చెందిన డి.విజయకుమార్ (42) మెగా డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా కొలువు సాధించారు. పాణ్యంలోని గిరిజన గురుకుల పాఠశాలలో అక్టోబరు 30న ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ)గా బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం విధులు ముగిసిన తర్వాత ద్విచక్రవాహనానికి మరమ్మతులు చేయించేందుకు వెళ్లి గుండెపోటుకు గురికావడంతో స్థానికులు సపర్యలు చేయడంతో వాహనంపై ఇంటికొచ్చారు. మరోసారి అస్వస్థతకు గురికాగా కర్నూలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. – న్యూస్‌టుడే, అవుకు

కర్షకులకు వారధి

దొర్నిపాడు మండలం రామచంద్రాపురం గ్రామంలో బీసీ కాలనీ.. పొలాల మధ్య కేసీ కాలువ పారుతోంది. కాలువ దాటి పొలాలకు వెళ్లేందుకు రైతులు, కూలీలు, గ్రామస్థులు అవస్థలు పడేవారు. గ్రామస్థుల వినతి మేరకు సమస్య పరిష్కరించేందుకు గ్రామానికి చెందిన పువ్వాడ వెంకటరమణ ముందుకొచ్చారు. దాదాపు రూ.5 లక్షల విరాళంతో 2023లో కేసీ కాలువపై 'జ్యోతి వారధి' పేరున వంతెన నిర్మించారు. వంతెన కష్టం తీరడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, దొర్నిపాడు

అనిశా జల్లెడ అక్రమార్కుల వణుకు 10లో

ఐకాన్.. కట్టదిట్టం

కృష్ణానదిపై ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణానికి చకచకా అడుగులు పడుతున్నాయి. భూ సేకరణ, టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ సమీపంలోని సోమశిల నుంచి జిల్లాలోని సిద్ధేశ్వరం గుట్టల మధ్య ఈ వంతెన నిర్మించనున్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి పనులు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఎక్కడ: కృష్ణానదిపై సోమశిల-సిద్ధేశ్వరం గుట్టల మధ్య

పొడవు : 1.77 కి.మీ.

నిర్మాణ శైలి: గుట్టల వైపు అడుగుభాగంలో 70 మీ. ఎత్తులో, నదీ ప్రవాహం పైన 100 మీ. ఎత్తులో పిల్లర్ల నిర్మాణం చేపడతారు.

ప్రత్యేకత: దేశంలోనే తొలి తీగల వంతెన. ప్రపంచంలో రెండోది కానుంది.

మూడో ప్యాకేజీ కింద పనులు

- కల్వకుర్తి-జమ్మలమడుగు 167కే జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఐకానిక్ వంతెన నిర్మాణ పనులను మూడో ప్యాకేజీ కింద చేపట్టనున్నారు. రూ.1,083 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో భాగంగా రెండు రాష్ట్రాల్లో 13 కి.మీల పొడవునా రూ.460 కోట్లతో అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టనున్నారు.
- ఇప్పటికే కల్వకుర్తి నుంచి సోమశిల వరకు శరవేగంగా పనులు జరుగుతున్నాయి. కొత్తపల్లి నుంచి నంద్యాల వరకు చేపట్టాల్సిన పనుల్లో భాగంగా భూసేకరణ పూర్తవగా.. నష్టపరిహారం పంపిణీ 80 శాతం పూర్తైంది.
- నంద్యాల నుంచి జమ్మలమడుగు మధ్య పనులు జరుగుతున్నాయి. నల్లకాల్వ నుంచి వెలుగోడు మధ్య పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక్కడ అటవీ భూములకు సంబంధించి అనుమతులు రాలేదు.

తగ్గనున్న దూరాభారం

- శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో 117 గ్రామాలు, లక్షలాది ఎకరాలు ముంపునకు గురయ్యాయి. రెండువైపులా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. పుట్టీలు, మర పడవలపై నదిని ప్రమాదకరంగా దాటుతూ చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. వంతెన పూర్తయితే మార్గం సుగమం కానుంది.
- ఆకర్షణీయంగా రూపుదిద్దుకోనున్న ఈ వంతెనతో పర్యాటక అభివృద్ధి చెందడమే కాకుండా హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లడానికి సుమారు 70 కి.మీ. దూరం తగ్గనుంది.

అడవి దారిలో హలో అనలేం

బైర్లూటిలో గూడెం చివర ఓ చెట్టు సమీపంలో పింఛన్ల పంపిణీ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రపంచీకరణ నేపథ్యంలో రోజురోజుకీ సాంకేతికత పెరిగిపోతోంది. ప్రపంచంలో ఏ మూలనుంచైనా జరిగే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునే పరిస్థితి వచ్చింది. నల్లమల అటవీ ప్రాంతం వెంట ఉన్న పలు గ్రామాల వాసులు 'హలో' అనడం లేదు. కర్నూలు-గుంటూరు మధ్య ఎన్‌హెచ్ 340సీ జాతీయ రహదారి నల్లమల గుండా వెళ్తోంది. రోజూ ఐదారు వందల వాహనాలు వెళ్తాయి. ఆత్మకూరు మండలం బైర్లూటి నుంచి దోర్నాల మధ్య దాదాపు 50 కి.మీ మేర చరవాణి మూగబోతుంది. బైర్లూటి నుంచి దాటగానే సంకేతాలు అందవు. దోర్నాల మండలం కొర్రప్రోలు సమీపంలోని కొత్తూరు వరకు గంటన్నర నుంచి రెండు గంటలు సెల్ సిగ్నల్స్ ఉండవు.

ఆపదొస్తే నరకమే

- నల్లమల ఘాట్ రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. కొండ ఎక్కలేక వాహనాలు మొరాయిస్తుంటాయి. అదుపు తప్పి దారికి అడ్డుగా పడిపోతుంటాయి. బురదలో ఇరుక్కుపోయి గంటలపాటు ట్రాఫిక్ జామ్ అవుతుంది. అలాంటి సమయంలో వీరి చరవాణి పనిచేయక అగచాట్లు తప్పవు. రోళ్లపెంట చెక్‌పోస్టు, బైర్లూటి చెక్‌పోస్టుల వద్ద మాత్రమే సమాచారం ఇచ్చేందుకు వీలుంటుంది. మధ్యలో ఎక్కడ జరిగినా ఇబ్బంది పడాల్సిందే.
- నంద్యాల-గిద్దలూరు మధ్య మహానంది మండలం గాజులపల్లె గ్రామం అంకిరెడ్డి చెరువు నుంచి ప్రకాశం జిల్లా దిగువమెట్ట వరకు కొండలు, లోయల మధ్య దాదాపు 25 కి.మీల మేర చరవాణికి సంకేతాలందవు. గంటన్నర ప్రయాణించాల్సి ఉంటుంది. ఈ మార్గంలోనూ తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి.

వైద్య సేవలకూ ఆటంకం

- బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విధి నిర్వహణలో వివరాలు నమోదు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. ముఖహాజరు, వివరాల నమోదుకు సిద్ధాపురం చెరువు కట్ట వద్దకు వచ్చి వివరాలు నమోదు చేస్తున్నారు.
- బైర్లూటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల హాజరుకు సిగ్నల్స్ అందట్లేదు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడాలన్నా, అత్యవసర వేళ సమాచారం ఇవ్వాలన్నా చరవాణికి సంకేతాలందక ఇబ్బందులు పడుతున్నారు. కిటికీ వద్ద అందీ అందని సిగ్నల్స్‌తో అగచాట్లు పడుతున్నారు.
- బైర్లూటి గూడెంలో సంకేతాలందక పింఛను పంపిణీకి అధికారులు ఇబ్బంది పడుతున్నారు. గూడెం చివర చింత చెట్టు వద్దకు వెళ్లి అక్కడ పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.
- నల్లమల అరణ్యంలో పెచ్చెర్వు గూడెం బ్రిటిష్ కాలంలో ఏర్పాటైంది. ఇక్కడ ఓ బండ వద్ద మాత్రమే సంకేతాలు అందుతాయి. గూడెం చెంచులు, అటవీ సిబ్బంది ఎవరితోనైనా మాట్లాడాలంటే అక్కడికి వచ్చి మాట్లాడి వెళ్తుంటారు.
- కొత్తపల్లి మండలం ముసలిమడుగు, ఎర్రమఠం, కపిలేశ్వరం గ్రామాల్లో చరవాణికి సంకేతాలందవు.

అంతస్తులకు అనుమతులు

అనుమతుల్లేని భవన నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పురపాలికల పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించుకున్న గృహాలు, భవనాలు, అపార్టుమెంట్లను క్రమబద్ధీకరించేందుకు 'బీపీఎస్' (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్)ను అందుబాటులోకి తెచ్చింది.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం, ఆళ్లగడ్డ

అర్హులు: 1985 జనవరి 1వ తేదీ నుంచి ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ మధ్య అనధికారిక నిర్మాణాలు చేపట్టి ఉండటం.. అనుమతులు తీసుకున్నప్పటికీ దానిని అతిక్రమించి జరిగిన నిర్మాణదారులు.

చదరపు అడుగులు	డీవియేషన్ చేసిన భవనాల ఫీజు (రూ.వేలల్లో)	పూర్తిగా అనుమతుల్లేని భవనాలకు రుసుం (రూ.లలో)
600 లోపు	20	120
601- 1200	40	150
1201- 2000	60	180
2,000 ఆపై	80	200

దరఖాస్తు ఇలా: ప్రకటన విడుదలైన తేదీ నుంచి 120 రోజుల్లోగా www.gps.ap.gov.in వెబ్‌సైట్‌లో లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్ల ద్వారా దరఖాస్తు సమర్పించాలి.

జతచేయాల్సిన పత్రాలు : లింకు డాక్యుమెంట్లు, ప్రస్తుత మార్కెట్ విలువ పత్రం, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్, ఇండెమ్నిటీ బాండ్, యజమాని, ఇంటి చిత్రాలు తదితరాలతో పాటు రూ.10 వేల రుసుము చెల్లించాలి.

రాయితీ : డిసెంబరు 12, 1997 కంటే ముందుగా నిర్మించిన భవనాలకు 25 శాతం రాయితీ, మురికి వాడల్లోని నివాస భవనాలకు 50 శాతం రాయితీ, 50 చ.మీ. జీ ప్లస్ వన్ భవనాలకు పూర్తి మినహాయింపు ఉంటుంది. చట్టబద్ధంగా సక్రమంగా ఉంటేనే అనుమతులిచ్చి క్రమబద్ధీకరిస్తారు.

వీటికి వర్తించదు

ప్రభుత్వ భూములు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతం, మాస్టర్ ప్లాన్, రహదారి ప్లాన్ లైన్, తీర ప్రాంత నియంత్రణ జోన్, వివాదంలో ఉన్న భవనాలకు ఈ పథకం వర్తించదు.

ఎంత రుసుం : వ్యక్తిగతంగా నిర్మించిన నివాసాలు, వసతిగృహాలు, బహుళ అంతస్తు భవనాలు, వాణిజ్య భవనాలు, గోదాములు, కళాశాలలు, ఆస్పత్రులు, నర్సింగ్ హోంలు, క్లినిక్‌లు, ఛారిటబుల్ భవనాలు, మతపరమైన కట్టడాలు, ఫంక్షన్ హాళ్లు, లాడ్జీలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, ప్రైవేటు భవనాలకు 100 చ.మీ. నుంచి 1,000 చ.మీ. వరకు కనిష్ఠంగా ఒక చ.మీ.కు రూ.40 నుంచి గరిష్ఠంగా రూ.400 వరకు రుసుం ఉంటుంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

కార్తికం.. ముక్తి సోపానం

ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి నరసింహ స్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. కార్తిక మాసం సందర్భంగా స్వామి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి నిర్వహించారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కార్తిక మాసం కావడంతో దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎగువ,దిగువ ఆలయాలతో పాటు నల్లమల అటవీ ప్రాంతంలోని మాలోల, వరాహ, జ్వాలా, పావన నృసింహస్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

బేతంచెర్ల: భక్తులతో కిక్కిరిసిన మద్దిలేటయ్య క్షేత్రం

ఆళ్లగడ్డ గ్రామీణం: అహోబిలంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

రాళ్లదారి.. గండాల మారి

బేతంచెర్ల పట్టణంలోని అల్లాబకాష్ దర్గా వెనుక కాలనీలో సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం దారిలో నడవలేని పరిస్థితి నెలకొంది. పలుమార్లు గత ప్రభుత్వాలకు, మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. వర్షాకాలంలో బురద దారిలో అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు పట్టించుకోక పోవడంతో చేసేదేమి లేక పరిశ్రమల నుంచి వచ్చే వృథా రాళ్లతో చదును చేసుకొని తాత్కాలిక రహదారిని నిర్మించుకుంటున్నామన్నారు. అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

క్రీడలు జీవితంలో భాగం కావాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: క్రీడలు యువత జీవితంలో భాగం కావాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రాయలసీమ విశ్వవిద్యాలయ ఇంటర్ కాలేజియేట్ స్థాయి ఆటల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన ఆలోచన విధానం పెంపొందుతాయన్నారు. భవిష్యత్తులో డోన్ నియోజకవర్గంలో మరిన్ని రాష్ట్ర, జాతీయస్థాయి ఆటల పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.భారతి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్, పీడీ శివకుమార్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, సీనియర్ నాయకుడు లక్కసాగరం లక్ష్మీరెడ్డి, తెదేపా నాయకులు టీఈ శేషఫణిగౌడ్, టీఈ పెద్దకేశవయ్యగౌడ్, శేషిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి

వరద నిర్వహణలో సిబ్బంది సేవలు అభినందనీయం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయానికి వచ్చిన వరదను సమర్థవంతంగా నిర్వహించడంలో ఆనకట్ట సిబ్బంది సేవలు అభినందనీయమని ముఖ్య ఇంజినీర్ షేక్ కబీర్‌బాషా అన్నారు. ఆనకట్ట వద్ద ఆయన ఆధ్వర్యంలో శనివారం ఎన్.ఎం.ఆర్, వర్క్‌చార్జ్‌డ్ సిబ్బందికి అభినందన సభ ఏర్పాటు చేశారు. సీఈ కబీర్‌బాషా 40 మంది నాల్గో తరగతి సిబ్బందిని అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ..ఈ ఏడాది ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలానికి రికార్డు స్థాయిలో 2,300 టీఎంసీల వరద వచ్చిందన్నారు. సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేసి ఆనకట్ట దిగువకు సురక్షితంగా విడుదల చేశారన్నారు. ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ఈఈ వేణుగోపాల్‌రెడ్డి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

శ్రీశైలం ఆనకట్ట సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేస్తున్న సీఈ కబీర్‌బాషా

మెరుగైన వైద్య సేవలు అందించండి

బేతంచెర్ల,న్యూస్‌టుడే: వైద్యులు, వైద్య సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, దస్త్రాలు, ఫార్మసీ గది, ల్యాబ్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని ఒకటో పట్టణ అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలు, సర్వేల గురించి అడిగి తెలుసుకొని సూచనలు సలహాలు ఇచ్చారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్లు అబ్దుల్ అలీం, మూర్తుజావలి, తస్లీమా, సీహెచ్‌వో జయప్రద పాల్గొన్నారు.

దస్త్రాలను పరిశీలిస్తున్న డాక్టర్ వెంకటరమణ

అనిశా జల్లెడ.. అక్రమార్కుల వణుకు

- ఆరు మాసాల్లో ఏడు కేసులు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు రేంజి అవినీతి నిరోధకశాఖ(అనిశా) అధికారులు దూకుడు పెంచారు. ఫిర్యాదు అందగానే అధికారులపై వేట ముమ్మరం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అనిశాకు ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నంబరు 1064 ఏర్పాటు చేసింది. అధికారులు లంచం అడిగితే బాధితులు అనిశాను ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో గడిచిన ఆరు మాసాల్లో ఏడుగురిని అరెస్టు చేసి జైలుకు పంపింది. విద్యుత్తు, పోలీసు, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అనిశాకు చిక్కిన వారిలో ఉన్నారు. విద్యుత్తు శాఖ డీఈఈ రవికాంత్ చౌదరిపై.. లంచం తీసుకున్న కేసుతో పాటు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలపై మరో కేసు నమోదైంది. ఇటీవల ఆళ్లగడ్డ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేసిన అనిశా డీఎస్పీ సోమన్న ప్రభుత్వానికి నివేదిక పంపారు.

కర్నూలు అనిశా కార్యాలయం..

సంప్రదించాల్సిన నంబర్లు

- టోల్ ఫ్రీ నంబరు-1064
- డీఎస్పీ సోమన్న-9440446178
- సీఐ కృష్ణయ్య-9491305629
- సీఐ రాజ ప్రభాకర్-9490611022
- సీఐ శ్రీనివాసులు-8333925623

లంచం ఎందుకివ్వాలి..?

అవినీతి నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సేవల కోసం ప్రజలు ఎక్కువగా సంప్రదించే రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్, పోలీసు తదితర కార్యాలయ వద్ద గోడపత్రికలు అతికించారు. లంచం అడిగితే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇటీవల విజిలెన్స్ వారోత్సవాలు పురస్కరించుకొని సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. లంచం ఎందుకివ్వాలో ధైర్యంగా ప్రశ్నించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినా.. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫలితంగా ఇటీవల అనిశాను ఆశ్రయించే వారి సంఖ్య పెరుగుతోంది.

పలువురి పట్టివేత..

- మే 16న ఆళ్లగడ్డలోని విద్యుత్తు శాఖ డీఈఈ డి. రవికాంత్‌చౌదరి రూ. 30 వేల లంచంతో పట్టివేత.
- జూన్ 30న ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని మరో కేసు నమోదు.
- జూన్ 1న కర్నూలులో నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ సీఐ మధుసూదన్ గౌడ్, హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్ రూ. 80వేల లంచంతో అరెస్టు.
- జులై 31న ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రమేష్ రూ. 40 లంచంతో పట్టివేత.
- సెప్టెంబరు 29న ఆళ్లగడ్డ పరిధిలోని ఆర్అండ్‌బీ ఏఈ దూదేకుల దస్తగిరి రూ. 15వేల లంచంతో అరెస్టు.
- అక్టోబరు 18న తుగ్గలి మండలం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మేదరి నరేష్ రూ. 13వేల లంచంతో పట్టివేత.
- నవంబరు 10న డోన్ పరిధిలోని డిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజు రూ. 35వేల లంచం తీసుకుంటూ అరెస్టు.

అహోబిలంలో రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో 69వ ఎస్‌జీఎఫ్ అండర్-17 బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ నాగేంద్ర తెలిపారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్దన్‌రెడ్డి క్రీడల ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ నెల 27వ తేదీ నుంచి 29వరకు జరిగే పోటీల్లో 13 జిల్లాల నుంచి 600 మంది క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా ఎంఐఎస్ కోఆర్డినేటర్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ పాల్గొన్నారు.

పనులు పర్యవేక్షిస్తున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ డా.బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ గురుకులంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై సెట్కూరు సీఈవో వేణుగోపాల్ అవగాహన కల్పించారు. శనివారం గురుకులంలో విద్యార్థులతో మాట్లాడుతూ అనుమానాస్పదంగా చరవాణులకు వచ్చే ఏపీకే ఫైల్స్‌తో జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు వీటిని చరవాణికి పంపించి వాటి ద్వారా చరవాణిని హ్యాక్ చేసి ఖాతాల్లో నగదును ఖాళీ చేస్తారన్నారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మహిళలపై నేరాలు జరిగితే పోలీసులకు, పెద్దల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంతరెడ్డి, ప్రిన్సిపల్ ఫిర్దౌస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

వసతి గృహాల్లో సౌకర్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. పీజీఆర్ఎస్ హాల్‌లో శనివారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలపై ఆమె సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ..విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, శుభ్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గతేడాది పదవ తరగతి పరీక్షలు రాసిన 25వేల మంది విద్యార్థుల్లో 82 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారని చెబుతూ.. ఈసారి వంద శాతం ఉత్తీర్ణత ఉండాలన్నారు. గృహాల నిర్వహణలో అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. అన్ని వసతి గృహాల్లో ఉదయం 5 నుంచి 9గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, డీఈవో జనార్దన్‌రెడ్డి, బీసీ సంక్షేమాధికారి జగ్గయ్య, సమగ్ర శిక్ష అభియాన్ సమన్వయకర్త ప్రేమనాథకుమార్, గురుకుల సమన్వయకర్త శ్రీదేవి, వివిధ వసతిగృహాల సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతను కర్తవ్యంగా భావించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పారిశుద్ధ్య చర్యలకు తోడ్పడాలని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా భావించాలన్నారు. కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో రామునాయక్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ పరిసరాలను శుభ్రం చేస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

విజిలెన్స్ వారోత్సవాల్లో 60 మంది రక్తదానం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఏపీజీబీ ప్రాంతీయ కార్యాలయంలో బ్యాంకు విజిలెన్స్ వారోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 60మంది రక్తదానం చేశారు. బ్యాంకు ఆవరణలో ప్రాంతీయ మేనేజర్ వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎస్పీ యుగంధర్‌బాబు హాజరయ్యారు. వెంకటరమణ మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటడం, క్విజ్ తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఏఎస్పీ యుగంధర్‌బాబు రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. బ్యాంకు విజిలెన్స్ అధికారి సలీం, లీడ్ బ్యాంకు మేనేజర్ రవీంద్రబాబు, సీనియర్ మేనేజర్లు అమిత్‌కుమార్, స్ఫూర్తి కిరణ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతకు ధ్రువపత్రం అందజేస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

నేరస్థులకు శిక్ష పడేలా ఆధారాలన్నీ సేకరించాలి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నేరం చేసిన వారికి శిక్ష పడాలంటే దర్యాప్తు అధికారి ముఖ్యపాత్ర పోషించి, అన్ని ఆధారాలు సేకరించి న్యాయస్థానంలో సమర్పించాలని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సరళాదేవి అన్నారు. రామకృష్ణ పీజీ కళాశాల సమావేశ భవనంలో నంద్యాల జిల్లా ప్రాసిక్యూటర్స్, పోలీసు అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సరళాదేవి మాట్లాడుతూ..నేరం చేసిన వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఏఎస్పీ ఎం.జావళి, డోన్ డీఎస్పీ శ్రీనివాస్, సీనియర్ సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసులు, మహేశ్వరి, అడిషనల్ ప్రాసిక్యూటర్ మోతీలాల్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీవీ శ్రీనివాసులు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సంస్థల్లో డేటా సైన్స్‌కు ప్రాధాన్యం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సంస్థల్లో డేటా సైన్స్‌కు ప్రాధాన్యం పెరుగుతుందని జర్మనీకి చెందిన ఎల్‌పీడీజీ సీఈవో మాథియాస్, ఇండియా డైరెక్టర్ రంజిత్ పేర్కొన్నారు. ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలను శనివారం సందర్శించి విద్యార్థులు, సిబ్బందితో మాట్లాడారు. డేటా సైన్స్ ప్రాధాన్యం, భవిష్యత్తు అవకాశాలు, పరిశ్రమల్లో పెరుగుతున్న అవసరం గురించి వివరించారు. ఎల్‌పీడీజీ శాస్త్రవేత్త కల్యాణ్‌కుమార్, ప్రిన్సిపల్ జయచంద్రప్రసాద్, విభాగాధిపతి భాస్కరరావు పాల్గొన్నారు.

కళాశాల సిబ్బంది, విద్యార్థులతో సీఈవో మాథియాస్

సాఫ్ట్‌వేర్ కోర్సులపై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువత సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోర్సులపై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. గ్రామీణ, పట్టణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కళాశాల స్కిల్ హబ్ సెంటర్‌లో నవంబర్ నుంచి ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు కళాశాలలో సంప్రదించాలన్నారు.

శాంతిరాం వైద్యశాలలో మెదడుకు పిన్‌హోల్ సర్జరీ

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: కోత కుట్లు లేకుండా మెదడుకు పిన్‌హోల్ సర్జరీ విజయవంతంగా నిర్వహించినట్లు రేడియాలజిస్టు నవీన్‌కుమార్, న్యూరో సర్జన్ శివరాంరెడ్డి తెలిపారు. శాంతిరాం వైద్యశాలలో శనివారం శస్త్రచికిత్స వివరాలు వెల్లడించారు. 63ఏళ్ల వయసున్న వ్యక్తి బ్రెయిన్ అన్యూరిజం(మెదడులోని రక్తనాళం ఉబ్బి పగలడం) కారణంగా తీవ్రమైన రక్తస్రావంతో, ప్రాణాపాయ స్థితిలో వచ్చారన్నారు. అత్యాధునిక ఎండో వాస్క్యులర్ కాయిల్ ఎంబోలైజేషన్ పద్ధతిలో చేసి ఎటువంటి కోత లేకుండా కేవలం తొడ భాగం నుంచి రక్తనాళం ద్వారా ప్రత్యేక గొట్టాన్ని పంపి మెదడులో పగిలిన రక్తనాళం వరకు చేర్చామన్నారు. అక్కడ ప్లాటినం కాయిల్స్ వేసి రక్తస్రావాన్ని తక్షణమే అదుపులోకి తెచ్చామన్నారు.

చికిత్స పొందిన వ్యక్తితో కలిసి వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని ముల్లాన్‌పేటకు చెందిన విద్యార్థి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ముల్లాన్‌పేటకు చెందిన ప్రవళిక, దినేష్ దంపతులకు కూతురు, కొడుకు ఉన్నారు. దినేష్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కుమారుడు ప్రజ్వల్(15) స్థానికంగా పదోతరగతి చదువుతున్నాడు. పాఠశాలలకు సరిగా వెళ్లకపోవడంతోపాటు పరీక్షలు దగ్గర పడుతున్నాయని ఆందోళన చెంది.. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉరేసుకొని యువకుడి బలవన్మరణం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని దాసరిపేటలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి శనివారం తెలిపారు. కాలనీకి చెందిన గణేష్ (22) పట్టణంలోని ఓ మార్ట్‌లో పనిచేసేవాడు. నెలరోజుల నుంచి అక్కడ పని మానేసి ఖాళీగా ఇంట్లోనే ఉంటున్నాడు. తల్లి సుజాత జ్యోతి పాఠశాలలో ఆయాగా పనిచేస్తుండటంతో ఎప్పటిలాగే విధులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి కొడుకు ఇంట్లో ఉరివేసుకొని వేలాడుతుండటంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అడవి జంతువును వేటాడిన కేసులో ముగ్గురి అరెస్టు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: అడవి పందిని వేటాడిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు మండల అటవీ క్షేత్రాధికారి నాసిర్‌ఝా తెలిపారు. మండలంలోని ఈర్నపాడు గ్రామ శివారులోని కేసీకెనాల్ వద్ద సెప్టెంబరు 26వ తేదీన గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అడవి పందిని వేటాడారన్నారు. సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా.. నిందితులు పారిపోయారన్నారు. అప్పటి నుంచి నిఘా ఉంచి శనివారం ముగ్గురు నిందితులు వెంకటరమణ, శ్రీనివాసులు, ఈశ్వరయ్యను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా వన్యప్రాణులను వేటాడినా, వాటి మాంసాన్ని విక్రయించినా, కొనుగోలు చేసినా ఏడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించడం జరుగుతుందని వివరించారు. అటవీ సిబ్బంది రామకృష్ణ, నాగేంద్రయ్య, పరమేశ్వరి, ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

15 కిలోల వెండి అపహరణ

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: డోన్ పట్టణ శివారు జాతీయ రహదారిలోని ఓ దాబా వద్ద ఆగి ఉన్న బస్సులో 15 కిలోల వెండిని దుండగులు అపహరించిన ఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరానికి చెందిన సంగ్రం అనే వ్యక్తి 15 కిలోల వెండి వస్తువులను తమిళనాడు రాష్ట్రంలోని సేలంలో కొని ఆరెంజ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నాడు. వెండిని తీసుకెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న నలుగురు దుండగులు కారులో బస్సును వెంబడించారు. ఈ క్రమంలో యు.కొత్తపల్లి దగ్గర ఉన్న భారత్ దాబా వద్ద డ్రైవర్ బస్సును ఆపగా సంగ్రం వాష్‌రూమ్‌కు వెళ్లాడు. ఇదే అదనుగా దుండగులు బస్సులోని బ్యాగును తీసుకెళ్లి పరారయ్యారు. బ్యాగు కనిపించకపోవడంతో బాధితుడు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

విజయవాడలోని ప్రముఖ హోల్‌సేల్ మెడికల్ (రన్నింగ్‌లో వున్న) డిస్ట్రిబ్యూటర్‌కు స్లీపింగ్ పార్ట్‌నర్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర. ✆ 94407 41128.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

PEOPLE CARE

OLD AGE HOME

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

2BHK 1150 Sft, 3BHK 1600 Sft, 5th floor, 1Sq.ft. 4,400/- only. 60 feet road Sri Indu Castle, Opp: Muncipal park, near Nandyal Checkpost, Sai Vaibav Nagar, Knl. 81420 27447.

LAND FOR SALE

పొలం అమ్మబడును

సంప్రదించండి 96631 21848 91089 46529

PLOT FOR SALE

Kurnool - Kallur: Plot for Sale 17 Cents (60 125), West Facing, Sri Venkateshwara Nagar, Ideal for House/ Investment. Amr: 80742 80611.

DHONE Venkatampally Road East Face Plot No.294, Size:350 Sq.Yd. For Sale. Contact: 88976 66933, 80084 89369.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DIABETES

ENT

PHYSICIAN

GYNAECOLOGY

LEASE/ RENT

Ground Floor - 700 Sft, 1st Floor - 1200 Sft, 2nd Floor - 1200 Sft, 3rd Floor - 2400 Sft at Opp:Govt General Hospital (Exit Gate) Kurnool. ✆ 88857 33571. Suitable for Banks, Office's, Hospital's, Coaching Centre etc.

Kurnool Commercial Space for Lease in Kurnool Old Ajanta Hotel Ground Floor 1640 Sqft. First Floor - 1000 Sqft. ✆ 94402 25571, 98801 15720.

TO LET

3 BHK House Near NCC Canteen DD road Kurnool Rent: 12500/ month. Phone: 8105084843.

COMMERCIAL SHOP for Rent 12X60 feet with wash room@banglore road, beside Y.P.Crane Service, KNL. ✆94406 55348.

JOBS

Wanted ICCU Nurses, Receptionist Lady Cathlab Echo Technician, Pharmacist Sri Vijaya Durga Cardiac Centre, Gayathri Estates, Kurnool. Cell: 95029 23838, 86986 05193.

Loanz360.com Looking For Telecallers / CRO (Female) Sal: 10k - 20 k + Incentives @ Kurnool. BDE's (Male) Sal: 15k - 25k + Incentives @ Hyderabad. ✆ 94947 95624.

Canva Graphic designer required for an Ed-Tech Company on project basis Salary negotiable. Cell: 96669 51919.

WANTED FEMALE Office Assistant Lakshmi Enterprises, Kurnool. 94403 64582.

ENGLISH & TELUGU Computer Operator required full time Job. Experience Candidate's is preferable @ Balaji Xerox. Opp: S.T.B.C. Knl. ✆ 90000 69245.

ENGINEERING

We Are Hiring "Euroteck Environmental (P) Ltd (A Leading Water / Waste water treatment Equipment Manu facturer)" Location: Jadcherla Openings: Heavy Fabrication Fitters / TIG Welders / Turners /CNC Machine Operators / Laser cutting machine Operators Qualification: ITI / Diploma / Engineering or equivalent Contact HR: 99481 22063 Email: hr1@euroteckindia.com

SECURITY GUARDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే. 99899 97628

గమనిక

సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

పగిడ్యాలలో ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

పగిడ్యాల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయమని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 కార్యక్రమంలో భాగంగా నిర్మాణం పూర్తిచేసిన గృహాలను ఎమ్మెల్యే శనివారం లబ్ధిదారులకు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి సొంతిళ్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ, మండల స్థాయి అధికారులు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు వేగంగా పరిష్కరించాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని నోడల్ అధికారి ప్రేమంతకుమార్ అన్నారు. తహసీల్దారు కార్యాలయంలో శనివారం ఆయన పీజీఆర్ఎస్‌లో తిరస్కరించిన అర్జీలను పరిశీలించారు. భూ సమస్యలపై వేగంగా విచారణ చేపట్టాలన్నారు. సీనియర్ సహాయకులు నరసింహులు, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని నౌమాన్‌నగర్‌లో ఉన్న అబ్దులా గ్రీన్‌సిటీలో కోతుల బెడద అధికమైంది. - సలాంఖాన్

?:ఎన్జీవోస్‌కాలనీలో కోతులతో ఇబ్బందులు పడుతున్నాం. - లలిత

?: విశ్వనగర్‌వీధిలో కుక్కల బెడద అధికమైంది. - నాయుడు

✔: త్వరలోనే కుక్కలను, కోతులను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. - లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మిడుతూరు, న్యూస్‌టుడే:?:మండల కేంద్రం మిడుతూరులో వీధి దీపాలు పగటి పూట వెలుగుతున్నాయి. చర్యలు తీసుకోవాలి. - రాముడు, మిడుతూరు

✔:అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. - కల్యాన్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే:?:రఘునాథ్ కేంద్రం నుంచి సంతమార్కెట్‌కు వెళ్లే మార్గంలో పైపులైను వాల్వు నుంచి నీరు అధికంగా లీకవుతుంది. రహదారి బురదమయమవుతోంది. - షాకీర్, స్థానికుడు.

✔:వాల్వునకు మరమ్మతులు చేయిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

?:ఇస్లాంపేటలో పెద్ద కమేళాకు వెళ్లే మార్గంలో ఉన్న వీధి దీపం వెలగటం లేదు. రాత్రి చీకటిగా ఉంది. - ముర్తుజా, వ్యాపారి.

✔: వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

వెలుగోడు: ?:వెలుగోడు పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న డ్రైనేజీ కాల్వలు పూడిపోయి మురుగు నిల్వ ఉంటుంది. బస్టాండు నుంచి గాంధీనగర్‌కు వెళ్లే దారిలో కల్వర్టు తక్కువ ఎత్తులో ఉండడంతో చెత్తాచెదారం అడ్డుపడి నిల్వ ఉంటుంది.- తడికెల రియాజుల్లా, వెలుగోడు

✔: మురుగును వెంటనే తొలగిస్తాం. - నరేంద్ర, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదరి,

?:పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. - మహేశ్వరీ, ప్రయాణికురాలు

✔: ఆర్టీసీ, పంచాయతీ అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టి మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకువస్తాం. - మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో

?:పట్టణంలోని కళాశాల బైపాస్ రోడ్డులో మురుగు నిల్వ ఉంటుంది. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - హుసేన్

✔:మురుగు నీటిని తొలగించి శుభ్రం చేస్తాం. - నరేంద్ర, పంచాయతీ కార్యదర్శి

పోటీలో పాల్గొని.. బహుమతి పొంది

మాట్లాడుతున్న విద్యార్థిని

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ బయటికి వస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు రఘురామాచారి పేర్కొన్నారు. కళాశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధతో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మాట్లాడారు. కె.యశస్వినీరెడ్డి, ఎంపీఎల్ ఖతీజ, శామ్‌సన్‌కుమార్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి రఘురామాచారి, ఉప ప్రధానాచార్యులు సురేష్‌కుమార్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేసిన అధ్యాపకులు

కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.శశికళ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాల కార్యాలయాన్ని వ్యక్తిగతంగా సంప్రదించాలని శనివారం పేర్కొన్నారు.

పారిశుద్ధ్య సేవలకు ఊతం

★ రూ.18 లక్షలతో ఆత్మకూరుకు రెండు ట్రాక్టర్లు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంగా మారినప్పటికీ పారిశుద్ధ్య విభాగంలో వాహనాలు, కార్మికుల కొరత అధికంగా ఉంది. పట్టణంలో చెత్తకుప్పలు, ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాలను డంపింగ్ యార్డుకు చేర్చడానికి అధికారులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కూటమి ప్రభుత్వం ఆత్మకూరు పురపాలక సంఘానికి స్వచ్ఛ భారత్ నిధులు రూ.18 లక్షలు వెచ్చించింది. వీటితో అధికారులు రెండు కొత్త ట్రాక్టర్లు కొనుగోలు చేశారు. వాటిని ఛైర్‌పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఇటీవల ప్రారంభించారు.

కొత్త ట్రాక్టర్లను పరిశీలిస్తున్న కమిషనరు రమేష్‌బాబు

పురపాలక సంఘం : ఆత్మకూరు	కార్మికుల సంఖ్య : 67
కంప్యాక్టర్లు : 02	మినీ జేసీబీ : 01
పాత ట్రాక్టర్లు : 02	కొత్తవి : 02
తోపుడు బండ్లు : 28	

పాతవాటికి నిత్యం మరమ్మతులు

పురపాలక సంఘంలో ఉన్న రెండు ట్రాక్టర్లతో ఇంటింటి చెత్త సేకరణ, చెత్తకుప్పలు తొలగించడం, వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించడం కష్టంగా మారింది. అవి పాతవి కావటంతో తరచూ మరమ్మతులకు గురవడంతో సేవలు నిలిచిపోయేవి. దీంతో కొత్త, శివారు కాలనీల్లో ఇంటింటి చెత్త సేకరణ చేయడం లేదు. నివాస ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాల్లో వ్యర్థాలు పడేస్తున్నారు. 28 తోపుడు బండ్ల ద్వారా ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను తోపుడు బండ్ల ద్వారా ఒక ప్రాంతంలో నిల్వ చేస్తున్నారు. రెండు ట్రాక్టర్ల ద్వారా రోజూ వ్యర్థాలు తీసుకెళ్లలేకపోవటంతో నిల్వ ఉంటున్నాయి. ప్రతి శనివారం వారాంతపు సంతను శుభ్రం చేస్తుండటంతో ఇతర పనులు వాయిదా వేయాల్సి వస్తోంది. ఖాళీ స్థలాలు, చెత్త కుప్పలు, రహదారుల పక్కన వేసిన వ్యర్థాలు తొలగించినా ఎత్తుకెళ్లడం లేదు. దీంతో చెత్తాచెదారం మళ్లీ కాల్వల్లోకి చేరుతోంది.

తోపుడు బండ్ల నుంచి నేరుగా..

పారిశుద్ధ్య విభాగంలో సరిపడా వాహనాలు లేకపోవడంతో లక్ష్యాలు చేరుకోలేకపోతున్నామని కమిషనరు రమేష్‌బాబు స్వచ్ఛభారత్ మిషన్ రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ప్రభుత్వం స్పందించి రూ.18 లక్షలు వెచ్చించి రెండు కొత్త ట్రాక్టర్లు సరఫరా చేసింది. దీంతో ఇంటింటి నుంచి తోపుడు బండ్ల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఒకచోట వేయకుండా నేరుగా ట్రాక్టర్లలోకి నింపనున్నారు. దీంతో ఏ రోజు చెత్త అదే రోజు డంపింగ్‌యార్డుకు చేరుతుంది. రెండు కొత్త ట్రాక్టర్లతో 15 వార్డుల్లోని పారిశుద్ధ్య పనులు నిర్వహించనున్నారు.

ఎప్పటికప్పుడు వ్యర్థాల తరలింపు

- రమేష్‌బాబు, కమిషనరు

పట్టణంలో పారిశుద్ధ్య విభాగంలో రెండు ట్రాక్టర్లు కావాలంటూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాము. స్వచ్ఛభారత్ నిధులు వెచ్చించి రెండు ట్రాక్టర్లు అందజేశారు. వీటితో ఇంటింటి చెత్త సేకరణ, ఎప్పటికప్పుడు వ్యర్థాల తరలింపు సాధ్యమవుతుంది.

రహదారిపై వాహనాలు.. రాకపోకలకు ఇక్కట్లు

పట్టణంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలోని మార్కెట్‌కు ఎదురుగా ద్విచక్రవాహనాలు, తోపుడు బండ్లు, ఆటోలు రహదారులపైనే నిలుపుతున్నారు. ఈ ప్రాంతంలో కూరగాయల మార్కెట్ ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. పోలీసు స్టేషన్ సమీపంలో ఉన్నప్పటికీ వాహనాలు రహదారులపై నిలుపుతున్నారు. పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల గాంధీచౌక్

పెచ్చులూడి.. ప్రమాదకరంగా మారి

నంద్యాల ఆర్టీసీ కొత్త బస్టాండులోని మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరాయి. పైకప్పు పెచ్చులూడి కడ్డీలు కనిపిస్తూ కుంగిపోయి కూలడానికి సిద్ధంగా ఉంది. ఎప్పుడు కూలిపోయి, ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయపడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి కొత్త మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

చింత చెట్టు.. కోల్పోతున్న పట్టు

పాత బస్టాండు-గౌడ కేంద్రం మార్గంలో చాలా ఏళ్ల క్రితం నాటి చింత చెట్టు ప్రమాదకరంగా మారింది. మొదట్లో నిటారుగా ఉన్న ఈ చెట్టు వేళ్లు బలహీనంగా మారి.. పట్టు కోల్పోతూ ఒకవైపు ఒరుగుతోంది. ఎత్తుగా ఉండటంతో బరువైన కొమ్మలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. ప్రధాన రహదారి కావటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. చెట్టు కింద విద్యుత్తు స్తంభాలు ఉండటంతో కూలిపోతే ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలి. - న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా

పగిడ్యాల నుంచి నందికొట్కూరుకు వెళ్లే రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ దారిలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గుంతల రోడ్డులో వెళ్లాలంటే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పగిడ్యాల

మురుగు నిలిచి రోగాలు

పౌర పాత్రికేయం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం జ్ఞానాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఖాళీ స్థలంలో మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. పదేళ్లుగా ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం. పిచ్చి మొక్కలు పెరిగి దోమలు ప్రబలి రోగాలబారిన పడుతున్నాం. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదు. వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలి.

భాస్కర్, జ్ఞానాపురం.

ఫొటోలు పంపండి: 95334 54249

సంక్షిప్త సమాచారం

నంద్యాల పాతపట్టణం: నంద్యాల పట్టణంలోని శాంతినికేతన్, శ్రీ సంకల్ప్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవ సుధాకర్ ది గ్లోబల్ ఫ్యాషన్ రామ్ పురస్కారాన్ని అందుకున్నారు. దుబాయ్‌లో ఈనెల 12న నిర్వహించిన ఫ్యూచర్ ఆఫ్ దుబాయ్ కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు శనివారం ఆయన తెలిపారు.

పాణ్యం గ్రామీణం: పదోతరగతి పరీక్ష కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రఘువీరారెడ్డి, ఎంఈవో 2 సుబ్రహ్మణ్యం పరిశీలించారు. పాణ్యం ప్రభుత్వ పాఠశాల, బీసీ, ఎస్సీ గురుకుల, బలపనూరు జడ్పీ పాఠశాలలో తనిఖీ చేశారు.

నందికొట్కూరు: నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి నిధుల నుంచి రూ. 2.7లక్షలు మంజూరు చేయడంతో నందికొట్కూరు శివారులోని శమీ వృక్షం సమీపాన బోరు వేయించినట్లు పురపాలక ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం పూజలు చేసిన అనంతరం బోరు వేయించారు.

నంద్యాల పట్టణం: విద్యార్థులకు సోమవారం నిర్వహించాల్సిన సమ్మెటివ్ అసెస్మెంట్ పరీక్షను వాయిదా వేసి మరో రోజు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర అకడమిక్ కమిటీ సభ్యుడు సాంబశివుడు డిమాండ్ చేశారు.

నందికొట్కూరు: రిలే నిరాహార దీక్షలు ఈనెల 17వ తేదీ నుంచి చేపడుతున్నట్లు వైకాపా నాయకులు గోడపత్రికలు విడుదల చేశారు. మొక్కజొన్న రైతులకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు.

పాణ్యం గ్రామీణం: పిన్నాపురం గ్రామ పరిధిలో పశువుల మేత, తాగునీటి, పొలం రస్తాల కోసం 53 ఎకరాలు కేటాయించినట్లు తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పిన్నాపురం గ్రామంలో శనివారం ఆయన పర్యటించి గ్రామ అవసరాల కోసం కేటాయించిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

మిడుతూరు: కడుమూరు ఉర్దూ పాఠశాలను పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మద్రి స్వామి, నాయకులు పరిశీలించారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేశారు.

కొలనుభారతిలో ఆధ్యాత్మిక సందడి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కొలనుభారతిలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి హోమలి జలంతో అభిషేకం, కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. కార్తీక శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

అలంకరణలో అమ్మవారు

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని చిత్తులూరి వారి వీధిలో ఉన్న శ్రీకృష్ణ భజన మందిరంలో ఏకాదశి పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాలస్వామికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు చేశారు. భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.

వేణుగోపాలకృష్ణ స్వామి

దత్తత ప్రక్రియపై అవగాహన అవసరం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: చట్టబద్ధమైన పిల్లల దత్తత ప్రక్రియపై అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని సీడీపీవో కోటేశ్వరమ్మ అన్నారు. దత్తత మాసోత్సవాల్లో భాగంగా పీడీ లీలావతి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి స్వప్నప్రియదర్శిని పర్యవేక్షణలో ఆత్మకూరులో ప్రాజెక్టు లెవెల్ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. దత్తత అంటే ఏమిటి, ఎవరు దత్తత చేసుకోవాలి, ఎవరు అర్హులు, ఏ వయసు వారిని ఎవరికి దత్తత ఇవ్వొచ్చు అనే విషయంలో అవగాహన కల్పించారు.

మైనర్లు వాహనాలు నడిపితే యజమానులపై చర్యలు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: 18 ఏళ్లలోపు పిల్లలు వాహనాలు నడిపితే ఆ వాహనం యజమానిపై చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా పేర్కొన్నారు. న్యూక్లియస్ కళాశాలలో శనివారం రహదారి ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

జయంతి వేడుకలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: గిరిజనులు భగవాన్ బిర్సా ముండా ఆదర్శాల్లో నడవాలని శ్రీశైల నియోజకవర్గ భాజపా జాతీయ కార్యవర్గ సభ్యురాలు పేర్కొన్నారు. జనజాతీయ గౌరవ దివస్‌ను పురస్కరించుకొని చెంచుగూడెంలో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం ఆలయం: శ్రీశైలంలోని మేకలబండ చెంచుకాలనీలో భాజపా మండల అధ్యక్షుడు చదువుల శ్రీను ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దేవస్థానం ఛైర్మన్ పి.రమేష్‌నాయుడు, ధర్మకర్త గుల్లగంగమ్మ హాజరై పూలమాలలతో నివాళి అర్పించారు.

నివాళి అర్పిస్తున్న ఛైర్మన్ రమేష్‌నాయుడు, నాయకులు

శివనందీశ్వర ఆలయం ఛైర్మన్‌గా పుష్పరాజు

కడమలకాల్వ(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: మండలంలోని కడమలకాల్వ గ్రామంలో వెలసిన శివనందీశ్వర స్వామి ఆలయ నూతన ఛైర్మన్‌గా మద్దిగారి పుష్పరాజును నియమించినట్లు ఈవో నాగప్రసాద్ తెలిపారు. ఆలయ నూతన ఛైర్మన్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని ఈవో ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పుష్పరాజు మాట్లాడుతూ.. శివనందీశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

పాలకవర్గ సభ్యులతో ఈవో నాగప్రసాద్

పరిసరాల శుభ్రత.. అందరి బాధ్యత

మిడుతూరు: మిడుతూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో దశరథరామయ్య, అధికారులు

నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం నియోజకవర్గాల్లో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆయా ప్రాంతాల్లో అధికారులు, నాయకులు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టారు. ర్యాలీలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. - న్యూస్‌టుడే బృందం

ఆత్మకూరు పట్టణం: ఆత్మకూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనరు రమేష్‌బాబు

నంద్యాల రైతునగరం: ఆర్టీసీ బస్టాండు పరిసరాలను శుభ్రం చేస్తున్న అధికారులు, విద్యార్థులు

సర్వజన నేస్తం పుస్తకం

నంద్యాల పట్టణం: గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: సర్వజనాలకు పుస్తకం నేస్తమని నంద్యాల ఎంఈవో శివరామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. వివిధ పోటీ పరీక్షలు, తదితర పుస్తకాలతోపాటు నంద్యాల కవులు రచించిన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

గడివేముల: గడివేముల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను తహసీల్దారు వెంకటరమణ శనివారం ప్రారంభించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపాలని సూచించారు. గ్రంథాలయ అధికారి వెంకటేశ్వరరెడ్డి, పాఠశాల ఏవో రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి రవి మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి పుస్తకాలను చదివినప్పుడే పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీదివ్య, మహిళా పోలీసు రేష్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

పాణ్యం గ్రామీణం: ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేఆర్ఆర్, గాయత్రీ పాఠశాలల విద్యార్థులు స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయాధికారిణి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గడివేముల: పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న తహసీల్దారు

ఖాళీ స్థలాలు.. చిట్టడవులు

★ జనావాసాల మధ్య విషపురుగుల సంచారం

నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ ప్రసార భారతి వద్ద పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు పెరగడంతోపాటు మురుగు, వర్షపు నీరు నిలిచింది. తాజాగా ఖాళీ స్థలం నుంచి తాచుపాము పాఠశాల మైదానం ఆవరణలోకి వచ్చింది. దాన్ని చూసి పిల్లలు భయపడి కేకలు వేశారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

బాలాజీ కాంప్లెక్స్‌లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో కంప చెట్లు విపరీతంగా పెరిగాయి. ఇటీవల మహిళలు సాయంత్రం రోడ్డుపై వాకింగ్ చేస్తుండగా ఖాళీ స్థలం నుంచి పాము ఎదురొచ్చింది. మహిళలు భయపడి వెనుదిరిగారు.

ఇవి కేవలం ఇటీవల జరిగిన ఉదాహరణలు మాత్రమే. ఇటువంటి సంఘటనలు నంద్యాల పట్టణంలో నిత్యకృత్యంగా మారాయి. దీనికి ప్రధాన కారణం ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు ఉండడమే. వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో పిచ్చిమొక్కలకు ఆవాసాలుగా మారి, కంప చెట్లు విపరీతంగా పెరిగి చిట్టడవులను తలపిస్తున్నాయి. వాటిలో నీరు నిలిచిపోయి దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.

చర్యలు చేపట్టని అధికారులు

పట్టణంలో దాదాపు 3వేల ఖాళీ స్థలాలు ఉన్నాయి. లెక్కలోకి రానివి మరికొన్ని ఉన్నాయి. వీటి యజమానులు ఎవరో కూడా అధికారులకు తెలియని పరిస్థితి. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే వారిపై జరిమానాలు విధించాల్సి ఉంది. కానీ, అధికారులు కేవలం కొందరికి నోటీసులిచ్చి చేతులు దులుపుకొంటున్నారు. పురపాలక అధికారులు ఆదాయంపై శ్రద్ధ చూపుతూ, ఖాళీ స్థలాల వల్ల ఎదురవుతున్న సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఈ ప్రాంతాల్లో..

నంద్యాల పట్టణంలోని ఎస్బీఐ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, బాలాజీ కాంప్లెక్స్, బర్మశాల, కాంతినగర్, వైఎస్సార్‌నగర్, జగజ్జననీనగర్, హనీఫ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి మురుగు నిలుస్తోంది. పట్టణంలో చాలా ప్రాంతాల్లో కాల్వలు లేవు. దీంతో ఇళ్లలోని వాడుకనీరు బయటికి వెళ్లేందుకు మార్గాలు లేక పరిసరాల్లోని ఖాళీ స్థలాల్లో చేరి నిలిచిపోతున్నాయి. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కల తొలగింపునకు అధికారులు చర్యలు చేపట్టాలని, నూతన కాల్వలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: తుపానుతో నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న అన్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలో రైతులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. లేదంటే ఆందోళనలు చేపడుతామన్నారు. రైతు సంఘం, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సోమన్న

సవరణ

నంద్యాల ఈనాడు దినపత్రికలో 12-11-2025 తేదీన ప్రచురితమైన జనరల్ నోటీసు నందు G.సుస్మిత బదులుగా G.సూరి గాను, (గార్డియన్)ను మైనరుగాను, మరియు (గార్డియన్)ను మైనరుగాను చదువుకొనగలరని మనవి. గమనించగలరు.
V.శరభయ్య
అర్జీదారు పరం అడ్వకేటు
నందికొట్కూరు. Cell: 94416 12848

గోమాతకు పూజలు చేయాలి

పగిడ్యాల: గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతారాధన చేసిన ఫలం లభిస్తుందని ఇస్కాన్ ధర్మ ప్రచారకుడు కీర్తిరాజదాస్, టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకుడు డా.మల్లు వెంకటరెడ్డి పేర్కొన్నారు. పడమర ప్రాతకోట గ్రామంలో శ్రీమోక్షేశ్వరస్వామి ఆలయంలో భక్తులు గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాన్ని తినిపించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

పూజలు చేస్తున్న గ్రామస్థులు

SRI SUDHA COLLEGE OF EDUCATION
(Recognised by the N.C.T.E, New Delhi and Affiliated to Rayalaseema University- Kurnool - A.P)
Dhone-518 222, Nandyal District, Andhra Pradesh

Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B and Cat -A / Left over seats (Spot Admissions) for the Academic Year 2025-26.

Category A Seats 75 + 10 (10% EWS)	Total Vacancies 110
Category B Seats 25	

Apply along with relevant certificates copies should submit in the college office on any working day by online in college website/post / mail on or before 17-11-2025 for selection of Candidates.
Note: Preference will be given to the A.P State Local Students.
Cell: 99597 10555, 83283 72162 Secretary & Correspondent

(c) eenadu

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

విద్యుత్తు సరఫరాలో నేడు అంతరాయం

వెంగళాంపల్లె(ప్యాపిలి),న్యూస్‌టుడే: మండలంలోని వెంగళాంపల్లె పీడర్‌లో నిర్వహణ సందర్భంగా 33-11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని వెంగళాంపల్లె, వెంకటాపల్లి, ఎన్.రంగాపురం గ్రామాల్లో ఆదివారం ఉదయం 10 నుంచి 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ విజయ్ కుమార్ తెలిపారు. అలాగే రైతులకు ఇచ్చే త్రీఫేజ్ విద్యుత్తు తెల్లవారుజామున 4 నుంచి ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు ఉంటుందని తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠశాల తనిఖీ

కోటకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: కోటకందుకూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మండల అధికారులు తనిఖీ చేశారు. మండల ప్రత్యేక అధికారి శ్రీహరిగోపాల్, ఎంపీడీవో నూర్జహాన్, తహసీల్దారు జ్యోతిరత్నకుమారి విద్యాలయంలో వసతులను పరిశీలించారు.

రక్షణ గోడలకు మరమ్మతులు

యాగంటి(బనగానపల్లి గ్రామీణం),న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి క్షేత్రం నుంచి మద్దిలేటిస్వామి క్షేత్రానికి వెళ్లే దారిలో మలుపుల్లో వాహనాలు ఢీకొనడంతో రక్షణ గోడలు పడిపోయాయి. దీంతో పలువురు ప్రమాదానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు దెబ్బతిన్న గోడలకు మరమ్మతులు చేస్తున్నారు. ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్ల నుంచి బనగానపల్లె దారిలో పశువైద్యశాల ప్రాంతంలో మురుగు కాల్వలు నిర్మించాలి. - నాగేంద్ర.
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని జమ్మలమడుగు మలుపు నుంచి అంకాలమ్మ దేవాలయానికి వెళ్లే మురుగు కాల్వలో పెద్దెత్తున నిండిపోయింది. - వెంకటేశ్వర్లు, స్థానికుడు.
✓: పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని కొలుములపల్లె గ్రామంలో వీధి దీపాలు ఆన్‌ఆఫ్ సౌకర్యం లేక పోవడంతో నిరంతరం వెలుగుతున్నాయి. - కొలుములపల్లె గ్రామస్థులు.
✓: వీధి దీపాలకు ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం. -నాగప్రసాద్, పంచాయతీ కార్యదర్శి.
?: మండలంలోని బలపాలపల్లె గ్రామంలో నెమ్మ మాను కాలనీలో కాల్వలకు ఇరువైపులా గడ్డి పెరిగి అసౌకర్యంగా మారింది. - బలపాలపల్లె గ్రామస్థులు.
✓: పారిశుద్ధ్య కార్మికులతో గడ్డిని తొలగిస్తాం. - నాగప్రసాద్, పంచాయతీ కార్యదర్శి.

ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల బీసీ కాలనీలో నీటి ట్యాంకు పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. - గుర్రప్ప, నల్లగట్ల.
✓: పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. -నూర్జహాన్, ఎంపీడీవో.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: ?: దొర్నిపాడు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం పక్కనున్న దారిలో మురుగు చేరి ఇబ్బందిగా మారింది. -రాముడు, దొర్నిపాడు.
✓: సమస్య పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటాం. -నాగార్జున, పంచాయతీ కార్యదర్శి, దొర్నిపాడు.

రుద్రవరం, న్యూస్‌టుడే: ?: రుద్రవరంలోని మెయిన్ బజార్‌లో వీధి దీపాలు మూడు రోజులుగా వెలగడం లేదు. రాత్రి సమయాల్లో బయటకి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. - రాజేష్, రుద్రవరం.
✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - రాజశేఖర్, విద్యుత్తు శాఖ ఏఈ.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

మహిళకు ఇంటి మంజూరు పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సచివాలయాల సిబ్బంది ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ అతిథి గృహంలో వివిధ శాఖల అధికారులతో, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల సిబ్బంది తమ బాధ్యతను అంకితభావంతో చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అందరికీ ఇళ్ల పథకంలో భాగంగా నూతన గృహాల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన లక్ష్మిప్రసన్న, తహసీల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజుల్‌రహిమాన్, డీఎల్‌డీవో నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అటకెక్కిన సుందరీకరణ

కళతప్పిన విభాగినులు

డోన్ పట్టణం, ఆళ్లగడ్డ, బేతంచెర్ల, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల పరిధిలో రహదారులు అందంగా కన్పించాలని.. వాటి మధ్యలో విభాగినులను నిర్మించారు. విభాగినులపై పూల మొక్కలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ లక్ష్యం. పురపాలిక యంత్రాంగం విభాగినుల నిర్వహణపై శ్రద్ధ చూపకపోవడంతో కళావిహీనంగా మారిపోయాయి. పట్టణాల్లో నిర్మించిన విభాగినుల పరిస్థితిపై కథనం.

రహదారిపైకి పెరిగిన కాగితంపూల చెట్ల కొమ్మలు

డోన్ మున్సిపాలిటీలో..

డోన్ మున్సిపాలిటీ పరిధిలో కర్నూలు రోడ్డు వైపు కొత్త ఎల్ఐసీ సమీపం నుంచి గాయత్రీ పీఠం వరకు, గుత్తిరోడ్డు వైపు అమ్మా హోటల్ సర్కిల్ నుంచి హైవే వరకు రెండు వరుసల రహదారిని నిర్మించారు. రహదారి మధ్యలో పలు చోట్ల విభాగినులను నిర్మించారు. వాటి మధ్యలో రూ.15 లక్షలతో బోగన్‌విలియా, రాయల్‌పాం మొక్కలను నాటించారు. నిత్యం నీటిని సరఫరా చేయడం లేదు. అలాగే పెరిగిన కొమ్మలను కత్తిరించడం లేదు. ఇప్పటికే కొన్ని మొక్కలు ఎండిపోయాయి. కొన్ని మొక్కల కొమ్మలు రహదారులపైకి చొచ్చుకొచ్చాయి.

పెరుగుతున్న ముళ్లచెట్లు

ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని టీబీ రోడ్డు మధ్యలో రూ. లక్షలు వెచ్చించి విభాగిని నిర్మించారు. ఈ విభాగిని సుందరీకరణ అంశాన్ని పట్టించుకోని అధికారులు తీర్చిదిద్దాల్సి ఉంది. కానీ ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోలేదు. పట్టణంలో దాదాపు 1.5 కి.మీ.ల పొడవునా విభాగినులను నిర్మించారు. విభాగినుల మధ్య ముళ్ల చెట్లు దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల ఎటువంటి మొక్కలు లేకుండా కళావిహీనంగా కన్పిస్తున్నాయి. అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో మొక్కలను పెంచాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో ఒక్క ఉద్యాన వనం లేకపోవడం విడ్డూరం.

బేతంచెర్ల పురపాలికలో..

బేతంచెర్ల పట్టణంలో అయ్యల చెరువు నుంచి కేజీబీవీ వరకు 7 కి.మీ., బేతంచెర్ల నుంచి బుగ్గానిపల్లె గ్రామం వరకు 2 కి.మీ., బేతంచెర్ల నుంచి హెచ్‌కొట్టాల వరకు 2.కి.మీ. వరకు దాదాపు రూ.25 కోట్లకు పైగా రెండు వరుసల రహదారిని నిర్మించారు. వాటి మధ్యలో విభాగినులను నిర్మించకుండా కేవలం సిమెంటు దిమ్మెలను ఏర్పాటు చేశారు. ఫలితంగా మొక్కలను నాటేందుకు వీలులేని పరిస్థితి నెలకొంది. ఆ దారుల్లో నిత్యం వాహనాల రాకపోకలతో ప్రమాదవశాత్తు వాహనాలు తగిలి అక్కడక్కడ దిమ్మెలు ధ్వంసమయ్యాయి.

సర్పంచి గదిలో విరిగిన కుర్చీలు

దొర్నిపాడులోని సచివాలయంలో సర్పంచి గది విరిగిన కుర్చీలతో దర్శనమిస్తోంది. కొన్ని నెలలుగా సచివాలయానికి సంబంధించిన పాత, విరిగిన వస్తువులు సర్పంచి ఉండే గదిలో వేశారని, తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని సంబంధిత సిబ్బందిపై గ్రామ సర్పంచి దేవమణి ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు సర్పంచి పదవిని అగౌరవ పరచారని ఆమె ఆరోపించారు. చర్యలు తీసుకోవాలని కోరారు

– న్యూస్‌టుడే, దొర్నిపాడు

అత్యవసరమైతే.. అవస్థలే

డోన్ ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కింద బస్టాండు ప్రాంగణంలో మహిళలు, పురుషులకు వేర్వేరుగా రూ.3 లక్షలతో శౌచాలయాలు నిర్మించారు. నీటి సౌకర్యం, నిర్వహణ లేక అధ్వాన స్థితికి చేరి వృథాగా మారింది. దుర్గంధం వస్తోందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మరమ్మతులు చేపట్టి నీటి సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం

రద్దీ పెరిగి.. నియంత్రణ కొరవడి

బనగానపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోయింది. ప్రధానంగా పెట్రోలు బంకు కూడలి, పాతబస్టాండు, కొండపేట ప్రాంతాల్లో వాహనాల రాకపోకల రద్దీ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ జనాభా పెరిగిపోవడం, అభివృద్ధి పనుల్లో భాగంగా సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు ముమ్మరంగా చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారింది. ప్రమాదాలు జరగక ముందే పోలీసుల ట్రాఫిక్‌పై ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, బనగానపల్లి

భవనం శిథిలం.. చర్యలు శూన్యం

ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో అంగన్‌వాడీ కేంద్రం వృథాగా మారింది. గతంలో తెదేపా పాలనలో అంగన్‌వాడీ కేంద్రాలను సుందరీకరించి ఆకట్టుకునేలా రూపొందించారు. ఇందు కోసం రూ.లక్షల ఖర్చు చేశారు. వైకాపా ప్రభుత్వ అధికారంలో కేంద్రాల నిర్వహణ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకున్నాయి. మరమ్మతులు చేయడమో లేదా కొత్త భవనాన్ని నిర్మించి వినియోగంలోకి తీసుకొచ్చేలా చేయాలని పుర ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

గుంతల పూడ్చివేత

దొర్నిపాడు, న్యూస్‌టుడే: దొర్నిపాడు మండలంలోని కొండాపురం-భాగ్యనగర్ గ్రామాల మధ్య ప్రధాన రహదారి అడుగు లోతు గుంతలు పడి అధ్వానంగా మారిందని 'ఈనాడు'లో ఈ నెల 5వ తేదీన 'రహదారి అధ్వానం.. ప్రయాణం నరకం' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గుంతలు పూడ్చివేసేలా చర్యలు తీసుకున్నారు.

అందుబాటులో తపాలా సేవలు

అవుకు, న్యూస్‌టుడే: పెరిగిన అవసరాలకు అనుగుణంగా తపాలా సేవలు విస్తరించినట్లు నంద్యాల డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ అప్పలస్వామి తెలిపారు. శనివారం ఆయన స్థానిక ఉప తపాలా కార్యాలయాన్ని సందర్శించి గ్రామీణ తపాలా సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పొదుపు ఖాతాలు, బీమా సౌకర్యాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని వివరించారు. ఇతర ఏ సంస్థల్లో లేని సౌకర్యాలను తపాలా శాఖ కల్పిస్తోందన్నారు. బనగానపల్లి ఐపీఓ సుధీర్, సిబ్బంది నాగలింగం, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ అధికారి మధు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తక ప్రదర్శనను విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సంక్షిప్త సమాచారం

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న రామ్‌కో సిమెంటు కర్మాగారంలో కార్మికుడిగా పనిచేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన గోపాల్ ఆచార్ (51) గుండెపోటుతో మృతి చెందినట్లు సీఐ రమేష్‌బాబు శనివారం చెప్పారు. కేసు నమోదు చేశామన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: పోక్సో కేసులో కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడికి కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంటు జారీ చేసిందని ఎస్సై మల్లికార్జునరెడ్డి శనివారం తెలిపారు. చాగలమర్రికి చెందిన బొంతల రాజకుమార్‌పై కోవెలకుంట్ల పోలీసు స్టేషన్‌లో 2022లో పోక్సో కేసు నమోదైంది.

డోన్, న్యూస్‌టుడే: ఆదివాసి పోరాట యోధుడు బిర్సాముండా స్ఫూర్తితో అడుగేయాలని ఎన్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగులరాముడు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో బిర్సాముండా జయంతిని నిర్వహించారు.

డోన్, న్యూస్‌టుడే: ఆదరణ పథకం కింద చేతి వృత్తిదారులందరికీ రాయితీ రుణాలు ఇవ్వాలని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. ఈ మేరకు శనివారం డోన్ ఆర్డీఓ నరసింహులుకు వినతిపత్రం అందజేశారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పురపాలిక విద్యుత్తు శాఖకు రూ.2.78 కోట్ల బకాయిలున్నట్లు విద్యుత్తు శాఖ ఈఆర్వో శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు ఆయన పుర కమిషనర్ పి.కిశోర్‌ను కలిసి తమకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని కోరారు.

అవుకు, న్యూస్‌టుడే: విజ్ఞానం పొందడానికి పుస్తక పఠనం అవసరమని స్థానిక శాఖా గ్రంథాలయాధికారి రామదాసు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ప్రాథమిక పాఠశాలలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని డ్రైవర్సు కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోటరీ క్లబ్ అధ్యక్షులు అశ్వర్థనారాయణ ఆధ్వర్యంలో విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్తు దీపాలకు మరమ్మతులు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ తెలిపారు. ఇంకా ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

స్వచ్ఛతతోనే సమాజాభివృద్ధి

బేతంచెర్ల: ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, అధికారులు

డోన్ పట్టణం: మాట్లాడుతున్న కమిషనర్ ప్రసాద్‌గౌడ్

స్వచ్ఛతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. శనివారం 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా పట్టణాలు, గ్రామాల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. పారిశుద్ధ్య పనులతో పాటు మొక్కలను నాటారు. చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి ఇచ్చి సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చి దిద్దేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయటంతో పాటు నిర్వహించిన ర్యాలీలో నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. బేతంచెర్లలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, కమిషనర్ హరిప్రసాద్, మెప్మా పీడీ వెంకటదాసు, డీఎల్‌డీవో నరసింహారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, డోన్ పట్టణం, బేతంచెర్ల, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, కొలిమిగుండ్ల, సంజామల, అవుకు, దొర్నిపాడు.

చాగలమర్రి: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

ఆళ్లగడ్డ: కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది

బనగానపల్లి: డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో..

యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో శనివారం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యోగ మేళాలో 134 మంది ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో జరిగిన జాబ్ మేళాలో 231 మంది అభ్యర్థులు ఉద్యోగాల కోసం హాజరయ్యారన్నారు. వారిలో 134 మంది ఉద్యోగాలు పొందారన్నారు. 10 కంపెనీలు అభ్యర్థులను ఎన్నుకున్నారు. ఆళ్లగడ్డ యువతకు ఉద్యోగం ఇప్పించే దిశగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వివరించారు.

ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులతో ఎమ్మెల్యే అఖిలప్రియ

ప్రైవేటీకరణతో తీవ్ర నష్టం

సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్యే బ్రిజేంద్రరెడ్డి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు కలిసి రావాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి అన్నారు. శనివారం చాగలమర్రిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాన్ని ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడడం ఆందోళనకరమన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు షేక్ బాబూలాల్, కుమార్‌రెడ్డి, చక్రం షబ్బీర్, గణేష్‌రెడ్డి, వెంకటరమణ, వైస్ ఎంపీపీ రఫి పాల్గొన్నారు.

భయం వీడితేనే పరీక్షల్లో విజయం

ఆళ్లగడ్డ గ్రామీణం,న్యూస్‌టుడే: విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అహోబిలం జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన శనివారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై భయం తొలగిపోయేలా సూచనలు చేశారు. సమాజంలో నైతిక విలువలు, జీవనంపై చదువు ప్రభావం వంటి విషయాలు తెలియజేశారు. ఎస్ఏ-1 పరీక్ష తరగతి గదులు పరిశీలించి విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాలు పరిశీలించారు. వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక శుభ్రతపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో శోభావివేకవతి పాల్గొన్నారు.

చిన్నారితో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

కోరుమానుపల్లెలో చోరీ

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కోరుమానుపల్లె గ్రామంలో ఎం.రాజారెడ్డి ఇంట్లో శనివారం పగటిపూట చోరీ జరిగింది. సీఐ రమేష్‌బాబు వివరాల మేరకు రాజారెడ్డి ఇంటికి తాళం వేసి దైవ దర్శనానికి వేరే గ్రామానికి వెళ్లారు. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ప్రవేశించి బీరువా పగులగొట్టి రెండు జతల బంగారు కమ్మలు, ఉంగరం, మాటీలు, రూ.6 వేల నగదు ఎత్తుకెళ్లిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

వన్యప్రాణిని చంపిన కేసులో నిందితుల అరెస్టు

ఆళ్లగడ్డ గ్రామీణం,న్యూస్‌టుడే: అహోబిలం అటవీ ప్రాంతంలో సమీపంలో విద్యుత్తు పెట్టి అడవి పందిని చంపిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు రుద్రవరం అటవీశాఖ రేంజర్ ముర్తుజావలి తెలిపారు. అహోబిలం గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రెడ్డి, ఓబులేసు పట్టుబడగా మరో ఇద్దరు పరారైనట్లు చెప్పారు. నిందితుల నుంచి ఆరు మచ్చు కత్తులు, అడవి పంది కళేబరం స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామన్నారు. ఎఫ్ఎస్‌వో మక్తర్‌బాషా, రాణెమ్మ, ఎన్.శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, ఎఫ్‌బీవోలు నాగహుశేనయ్య, జేమ్స్‌పాల్ ఉన్నారు.

విద్యార్థి బస్సు నడపాలని వినతి

బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు బనగానపల్లి నుంచి పలుకూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చందు కోరారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ వెంకటన్నకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ.. పేద విద్యార్థులు బస్సు సర్వీసు లేకపోవడంతో విద్యకు దూరం అవుతున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఇతర కోర్సులు చదువుకునే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, సంతోష్, నవీన్ పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

చాగలమర్రి, న్యూస్‌టుడే: గిరిజన నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ్ దివస్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య తెలిపారు. పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో జన్ జాతీయ గౌరవ్ దివస్ ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతోందన్నారు. అనంతరం చెంచుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో తాహీర్ హుశేన్, ఏవో రాజేంద్రప్రసాద్, ఈవో తారకేశ్వరి, హౌసింగ్ ఏఈ నవీన్ పాల్గొన్నారు.

పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలులో ఇటీవల నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పాతపేట జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం పద్మావతమ్మ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్న క్రీడాకారులను శనివారం పాఠశాలలో ఆమెతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి.వెంకటేష్, జి.అఖిల్, ఎస్.ఫయాజ్, ఎస్.మహమ్మద్‌యూసఫ్ అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. కార్యక్రమంలో పీడీ సుధాకర్, ఉపాధ్యాయులు మహేష్ పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ఆలయాల్లో ఘనంగా ఉత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆధ్యాత్మికం

హెచ్‌ఆర్ పల్లె(ప్యాపిలి)న్యూస్‌టుడే: మండలంలోని హెచ్‌ఆర్ పల్లె గ్రామంలో శ్రీకృష్ణ పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా గణపతి పూజ, గోపూజ, నవగ్రహ, వాస్తు తదితర పూజలను చేపట్టారు. శనివారం ఉదయం వేణుగోపాల స్వామి, గౌతమ బుద్ధుడి విగ్రహాల ప్రతిష్ఠ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కోరుమానుపల్లె గ్రామానికి సమీపంలోని గుండం ఆంజనేయస్వామి తిరునాల శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చెక్కభజన భక్తులను ఆకట్టుకుంది. కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

సంజామల, న్యూస్‌టుడే: పేరుసోముల గ్రామం సమీపంలోని పంచవటి అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకులో అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో ముగిసింది. ఆలయ నిర్వాహకుడు వెంకటరమణనాయక్ ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ఏర్పాటుతో పాటు అయ్యప్పస్వామి ఆలయ కలశాలను ప్రతిష్ఠించారు. ఆదివారం కార్తిక వనభోజనాలను ఏర్పాటు చేశారు.

నిధులు మెండుగా.. అభివృద్ధి పండగ

✦ పల్లెల్లో మౌలిక సౌకర్యాలకు రూ.10 కోట్ల మంజూరు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో పల్లెల ప్రగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండేది. మౌలిక సౌకర్యాలకు నిధులు లేక సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అప్పుల పాలు కావాల్సిన పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామ సభలను నిర్వహించి పల్లె ప్రగతికి నివేదికలను రూపొందించి నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితరాల నిర్మాణాలు చేపట్టనున్నారు.

మొత్తం 66 పనుల గుర్తింపు

★ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాలకు సంబంధించి పల్లె పండగ రెండో విడత 2.0 కార్యక్రమంలో భాగంగా రూ.10 కోట్లు మంజూరు చేయించారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి 66 పనులను గుర్తించి సదుపాయాలు సమకూర్చనున్నారు.

మండలం	పనులు	నిధుల కేటాయింపు (రూ.కోట్లలో)
బేతంచెర్ల	20	3
డోన్	20	3
ప్యాపిలి	26	4

★ బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లె, బలపాలపల్లె, రుద్రవరం, బుక్కాపురం, అంబాపురం, రంగాపురం, కొత్తపల్లె, తవిశికొండ, గూటుపల్లె, పెండేకల్లు, శంకలాపురం తదితర గ్రామాల్లో రహదారులు శిథిలమయ్యాయి. ఐదేళ్లుగా ఈ రోడ్లపై ప్రయాణం చేయలేకపోతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. రాత్రిళ్లు గుంతలు కనిపించక ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి సీసీరోడ్లు వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

★ ప్యాపిలి మండలంలోని మాధవరం, డోన్ మండలంలోని యూ.కొత్తపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. లక్ష్మంపల్లె గ్రామంలో రోడ్డు సరిగా లేక వర్షం వస్తే బురదమయంగా మారుతోంది.


కొలుములపల్లె గ్రామంలో మట్టి రహదారి

అవసరమైన చోట్ల నిర్మాణాలు

–ఫజుల్‌రహిమాన్, ఎంపీడీవో, బేతంచెర్ల

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇప్పటికే పనులను గుర్తించాం. త్వరలోనే ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డితో చర్చించి ఆయన ఆదేశాల మేరకు పనులు చేపడతాం.

గతంలో అవస్థలు పడ్డాం

–శ్రీనివాసులుయాదవ్, అంబాపురం సర్పంచి

ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామ పంచాయతీలకు నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేశారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం గ్రామ సభలు పెట్టి పనులను గుర్తించి అవసరమైన పనులకు నిధులు మంజూరు చేయడం అభినందనీయం. కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి అడుగులు పడనున్నాయి.

(c) eenadu

ఈనాడు పల్నాడు

ఆదివారం నవంబరు 16, 2025

అక్రమం.. సక్రమం చేసుకుందాం!

పర్యాటక రంగ అభివృద్ధికి సాస్కీ నిధులు

నరసరావుపేట అర్బన్: జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సాస్కీ (స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ కాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) నిధులు సాధించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం పర్యాటక శాఖ ప్రగతిపై సమీక్షించారు. అమరావతిలో నూనెగుండం చెరువు, కాలచక్ర మ్యూజియంను ఆధునికీకరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ డీఎం చైతన్య, జిల్లా అధికారి నాయుడమ్మ, డీఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించినప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయం నుంచి నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. శుభ్రత పాటిస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. భోజనానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ మన ఇల్లు, మన పరిసరాల్ని నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కళాశాల విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా సమాజ సేవ చేయాలన్నారు. పల్నాడు రోడ్డులోని అన్న క్యాంటీన్ వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, ఎంఈ రవికుమార్, డీఈ రఫీ, ఆర్వో శ్రీనివాసరావు, టీపీవో సాంబయ్య, ఏఈ జ్యోతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య, కృష్ణవేణి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మిరప మొక్కలకు డిమాండ్

వారం రోజుల్లో 50 పైసలకు పైగా పెరుగుదల

ఈనాడు – అమరావతి : జిల్లావ్యాప్తంగా మిరప మొక్కలకు డిమాండ్ పెరిగింది. మొంథా తుపాను తీవ్రతకు లేత దశలో ఉన్న మిరప బాగా దెబ్బ తినడంతో రైతులు నర్సరీలకు వస్తున్నారు. మొక్కల లభ్యత తక్కువగా ఉండడంతో ధరలు పెరుగుతున్నాయి. వారం క్రితం మొక్కను 80 పైసలకు విక్రయించిన నర్సరీ యజమానులు ఇప్పుడు రూ.1.25 నుంచి రూ.1.50లు వసూలు చేస్తున్నారు. బాగా డిమాండ్ ఉన్న రెండు రకాల మిర్చి మొక్కలనైతే రూ.2 చొప్పున విక్రయిస్తున్నారు. తుపానుకు పంట దెబ్బతినడం, ఎండు మిర్చి ధరలు క్రమంగా పెరుగుతుండడం, మొక్కజొన్న, అపరాల ధరలు పతనమవుతుండడం, ప్రధానంగా శనగ ధర నేలచూపు చూస్తుండడంతోపాటు కర్ణాటకలో వర్షాలకు మిర్చి పంట దెబ్బతిందన్న సమాచారంతో కొంతమంది రైతులు మిర్చిసాగు వైపు మళ్లుతున్నారు. తుపానుకు ముందు వరకు నర్సరీల్లోని మిర్చి నారుకు పెద్దగా డిమాండ్ లేదు. ఇప్పుడు ముదిరిన మొక్కలు సైతం తీసుకెళ్తున్నారని యజమాని ఒకరు తెలిపారు.

భూమి కావలెను

1 ఎకరం లీజుపై ఎటువంటి వివాదాలు లేని క్లియర్ టైటిల్ మరియు నీటి సౌకర్యం గల స్థలము, మెయిన్ రోడ్డుకు దగ్గరగా లేదా 40 అడుగుల అప్రోచ్ రోడ్డు కలిగినది, బిల్డింగ్ ప్రొడక్ట్స్ తయారీ సంస్థకు గుంటూరు జిల్లాలోని క్రింది ప్రాంతాలలో 10 సంవత్సరాల లీజుపై కావలెను.

1. వడ్డేశ్వరం - మంగళగిరి పరిసర ప్రాంతాలలో
2. మానససరోవర్ పార్క్ పరిసర ప్రాంతాలలో
3. నల్లపాడు రోడ్డు పరిసర ప్రాంతాలలో
4. గుంటూరు - తాడికొండ మధ్య
5. తెనాలి - పెదరావూరు పరిసర ప్రాంతాలలో

ఆసక్తికలవారు **98488 24184** నెంబరులో సంప్రదించగలరు.
Mail id.apparao@a-mix.in

దరఖాస్తుల ఆహ్వానం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో సివిల్ సర్వీసెస్ ప్రాథమిక, ప్రధాన పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ తరగతులుంటాయన్నారు. రూ.లక్షలోపు ఆదాయం కలిగిన కుటుంబాలకు చెందిన అభ్యర్థులు అర్హులన్నారు. వివరాలకు 90304 53891, 76609 37002 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

SBI RBO - IV, మేడపైన, రిలయన్స్ ట్రెండ్స్, పల్నాడు రోడ్, నరసరావుపేట. సెల్: 9966678666, 9052274275

అద్దెకు/లీజుకు భవనము కావలెను

మా బ్యాంకు యొక్క **అబ్బూరు శాఖ** బదిలీ కొరకు అబ్బూరు మెయిన్ రోడ్ పరిధిలో అద్దె/లీజు కొరకు 2000 చ॥అ॥ల నుండి 2500 చ॥అ॥లు గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ కావలయును. అబ్బూరు ప్రాంతంలో అసక్తి వున్నవారు ఇతర వివరముల కొరకు పైన తెలిపిన బ్యాంకు చిరునామా నందు సంప్రదించగలరు.

తేది: 14–11–2025 రీజనల్ మేనేజర్, ఆర్.బి.ఓ–IV, నరసరావుపేట.

శీతాకాలం.. న్యూమోనియాతో భద్రం

నరసరావుపేట, న్యూస్‌టుడే

ఎవరికైనా న్యూమోనియా రావచ్చు.. కాకుంటే పిల్లలకు ప్రాణాంతకంగా మారుతోంది. చలిపులి ముసిరే వేళ ఎక్కువ మంది దీని బారిన పడుతున్నారు. ఆదిలోనే లక్షణాలు గుర్తించి చికిత్స అందిస్తే ఎలాంటి సమస్య ఉండదు. న్యూమోనియాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం సాన్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఆచరణలోకి తెచ్చింది.

బాలల్లో లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ వద్దు

వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు ఈ నెల 13వ తేదీ నుంచి ఇంటింటికి వెళ్లి 0-5 ఏళ్లలోపు పిల్లల ఆరోగ్య పరిస్థితుల్ని ఆరా తీస్తున్నారు. న్యూమోనియా (ఊపిరితిత్తుల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్) లక్షణాలుంటే వెంటనే గుర్తించి చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సాన్స్ కొనసాగనుంది. జిల్లా వ్యాప్తంగా అయిదేళ్లలోపు పిల్లలు 1.60 లక్షల మంది ఉన్నారు. వారిని నిశితంగా పరిశీలిస్తున్నారు.

శిశువు ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న సిబ్బంది

ఇవీ లక్షణాలు.. ❖ జ్వరం ❖ అతివేగంగా శ్వాస తీసుకోవడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది.
❖ శ్వాస తీసుకునేటప్పుడు ఛాతి లోపలకు పోవడం.
❖ పాలు, ఆహారం తీసుకోలేకపోవడం. ఆకలి లేకపోవడం.

నివారించవచ్చు.. అవగాహన, టీకాలు, ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత చికిత్సతో న్యూమోనియాను నివారించి పిల్లల్ని కాపాడవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రాంబాబు చెప్పారు. శీతాకాలం నేపథ్యంలో న్యూమోనియా లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా 24 గంటల్లోగా వైద్య సేవలు పొందాలని సూచించారు.

సివిల్స్‌కు ఉచిత శిక్షణ

నరసరావుపేట, న్యూస్‌టుడే

జిల్లా నుంచి సివిల్స్‌కు ఎంతో మంది యువత సిద్ధమవుతుంటారు. ఇందుకు రూ.లక్షలు ఖర్చు చేసి కొందరు దిల్లీతో పాటు దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో శిక్షణ పొందుతున్నారు. ఆర్థిక స్థోమత లేని చాలామంది ఇంటి వద్దే సిద్ధమవుతున్నారు. ప్రతిభ కలిగిన నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం సదవకాశం కల్పిస్తోంది.

అఖిల భారత స్థాయిలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నారు. నాలుగు నెలలపాటు ఉచిత భోజనం, వసతి, సౌకర్యాలు కల్పించనున్నారు. డిగ్రీ పాసై కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షలలోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువకులు అర్హులు.

నిరుద్యోగ యువత

340 సీట్లు.. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తారు. మూడుచోట్ల కలిపి 340 సీట్లు (ఎస్సీలకు 240, ఎస్టీలకు 100) కేటాయించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉంటుంది. అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి రిజర్వేషన్ ప్రకారం అవకాశం కల్పిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు డిసెంబరు 10 నుంచి 2026 ఏప్రిల్ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

దరఖాస్తు ఇలా.. ఔత్సాహికులు ఏపీస్టడీసర్కిల్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పదో తరగతి, డిగ్రీ విద్యార్హత పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

26వ తేదీ వరకు గడువు.. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించేందుకు ఈ నెల 26వ తేదీ వరకు గడువు ఉంది. ఈ నెల 28న హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 30న అన్ని జిల్లా కేంద్రాల్లో స్క్రీనింగ్ టెస్టు నిర్వహిస్తారు. మరింత సమాచారం, సందేహాల నివృత్తికి అభ్యర్థులు 94933 43866 చరవాణి నంబర్లో సంప్రదించాలని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి రాజేశ్వరమ్మ సూచించారు.

ఆ కోర్సుల్లో అమ్మాయిలదే హవా!

ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడంలోనూ ముందంజ

ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో వ్యవసాయ, అనుబంధ కోర్సుల్లో అమ్మాయిల హవా కనిపిస్తోంది. మొత్తం సీట్లలో 60 నుంచి 70 శాతం సీట్లు వారే దక్కించుకుంటున్నారు. కష్టపడి కోర్సు పూర్తి చేసి ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ఏజీ బీఎస్సీ, ఏజీ ఇంజినీరింగ్, ఫుడ్‌సైన్స్ బీటెక్ కోర్సుల్లో విద్యార్థినులు రాణిస్తున్నారు. పరిశోధనల్లోనూ సత్తా చాటుతున్నారు.

న్యూస్‌టుడే, బాపట్ల

దక్షిణ భారతదేశంలో రెండో వ్యవసాయ కళాశాల బాపట్లలో 1945 జులై 14న ఏర్పాటైంది. దేశంలోని ప్రముఖ వ్యవసాయ కళాశాలల్లో ఒకటిగా నిలుస్తోంది. ప్రారంభంలో తరగతి గదిలో ఒక్క అమ్మాయి కూడా లేరు. 1950ల్లో ముగ్గురు, నలుగురు విద్యార్థినులే చేరేవారు. 2010 నుంచి అమ్మాయిలు ఎక్కువగా చేరడం ప్రారంభమైంది. క్రమంగా అబ్బాయిలను అధిగమించి 60 నుంచి 62 శాతం సీట్లను వారే దక్కించుకుంటున్నారు. గతేడాది ఏకంగా 70 శాతం సీట్లు వారే పొందారు. ఏజీ బీఎస్సీ తర్వాత ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ కోర్సుల్లోనూ అత్యధిక సీట్లు వారే సాధిస్తున్నారు. ఐసీఏఆర్ నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలో ప్రతిభచూపి అత్యధిక జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లు కైవసం చేసుకుంటున్నారు. కోర్సులు పూర్తి చేశాక బ్యాంకింగ్, బోధన, పరిశోధన, వ్యవసాయ రంగాల్లో కొలువులు సాధించి జీవితంలో స్థిరపడుతున్నారు.

ఏజీ బీఎస్సీ విద్యార్థినులు

వ్యవసాయ కళాశాలలో సీట్ల భర్తీ ఇలా..

సంవత్సరం	అమ్మాయిలు	అబ్బాయిలు	మొత్తం
2023	210	127	337
2024	245	101	346
2025 (ఇప్పటి వరకు)	169	79	248

☛ ఉమ్మడి ఏపీలో నాలుగు దశాబ్దాల క్రితం వ్యవసాయ ఇంజినీరింగ్, ఆహార విజ్ఞాన సాంకేతిక శాస్త్ర కళాశాలలు బాపట్లలో స్థాపించారు. ఏజీ బీటెక్, ఫుడ్‌సైన్స్ బీటెక్ కోర్సుల్లో ప్రస్తుతం 65 నుంచి 70 శాతం సీట్లు అమ్మాయిలే సాధించి తరగతుల్లోకి అడుగుపెడుతున్నారు. దశాబ్దం కిందటి వరకు తరగతిలో 30 శాతం ఆడపిల్లలే ఉండేవారు. వ్యవసాయ ఇంజినీర్లు, ఆహార సాంకేతిక నిపుణులుగా ఎదుగుతున్నారు. ఈఏపీసెట్‌లో మంచి ర్యాంకులు సాధించడం ద్వారా ఏజీ బీఎస్సీలో సింహభాగం సీట్లు, తర్వాత ఉపాధి అవకాశాల్ని అమ్మాయిలు అందిపుచ్చుకుంటున్నారని ఏజీ కళాశాల ఏడీ ప్రసూనరాణి తెలిపారు.

స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం

క్రేన్ రిలీజియస్ ట్రస్టు వారి
శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానము, సంపత్ నగర్, గుంటూరు.
ఫోన్ నెం.0863 - 2222558

శ్రీ గ్రంధి సుబ్బారావు ధర్మపత్ని లక్ష్మీనరసమ్మ గార్లు

ది.16-11-2025 నుండి ది.26-12-2025 వరకు స్వాములకు అన్న ప్రసాదము (భిక్ష) జరుగును.

ప్రతిరోజు అయ్యప్ప స్వామి, వెంకటేశ్వర స్వామి, శివ స్వామి, భవాని, ఆంజనేయ స్వామి వారి మాలధారణలు జరుగుచున్నవి.
ది.16-11-2025న తెల్లవారు జామున గం॥ 3.33 ని॥లకు స్వామి వారికి దీక్షా వస్త్రములు ఇవ్వబడును.

గమనిక : స్వామివార్ల, అమ్మవార్ల ఇరుముడులను సమర్పించుటకు ఏర్పాట్లు చేయడమైనది, కనుక భక్తులు ఇరుముడులు ఈ దేవాలయములో సమర్పించుకోవచ్చును.

ఇట్లు : ట్రస్టు ఛైర్మన్ G.V.S.L కాంతారావు, లక్ష్మీ హైమావతి

Space Sponsored by : క్రేన్ బెటల్ నట్ పౌడర్ వర్క్స్, గుంటూరు.

KALYANI ADS

స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం | స్వామియే శరణం

(c) eenadu

హత్య కేసులో బాల నేరస్థులకు రిమాండ్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: హత్యకేసులో ఇద్దరు బాల నేరస్థులకు కోర్టు 14రోజులు రిమాండ్ విధించింది. పట్టణంలోని లెనిన్‌నగర్ ప్రాంతానికి చెందిన కొమ్ము సంతోషరావు(36), మరో బాలుడు ఈనెల 5న రాత్రి బైపాస్‌రోడ్డు సమీపంలోని ఓ పాడుబడ్డ భవనం దగ్గరకు వెళ్లారు. అక్కడ ఇద్దరు మద్యం తాగారు. సంతోషరావు లైంగిక వేధింపులకు పాల్పడటంతో బాలుడు, సంతోషరావు గొడవపడి కొట్టుకున్నారు. బాలుడు ఫోన్ చేయటంతో అతని స్నేహితుడు వచ్చాడు. ఇద్దరు కలసి రాళ్లతో దాడిచేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మైనర్లు ఇద్దరూ నాల్గో సచివాలయం వీఆర్వో విష్ణువర్ధన్‌రెడ్డి దగ్గర లొంగిపోయారు. వారిని పట్టణ సీఐ ఎస్.వెంకట్రావు అరెస్టు చేసి గుంటూరు కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి వారికి 14 రోజులు రిమాండ్ విధించటంతో విజయవాడ జువైనల్ హోమ్‌కు తరలించారు.

ఇద్దరు యువకులపై పోక్సో కేసు

కనపర్రు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలంలోని ఓ గ్రామంలో బాలికకు మాయమాటలు చెప్పి బయటకుకు తీసుకెళ్లిన ఇద్దరు యువకులపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై పుల్లారావు శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన బాలిక నరసరావుపేటలోని ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. గ్రామంలో ఆమె ఇంటికి సమీపంలో ఉన్న చైతన్య అనే యువకుడి సూచనతో బాలిక ఫోన్‌లో ఇన్‌స్టాగ్రామ్ ఖాతా తెరిచింది. అందులో చైతన్య స్నేహితుడు బాలు ఆమెకు పరిచయం అయ్యాడు. ఈ నేపథ్యంలో గత నెలలో బాలికకు మాయమాటలు చెప్పి ఆ యువకులిద్దరూ బస్సులో పాఠశాలకు వెళ్తున్న ఆమె మార్గంమధ్యలో కేశానుపల్లి వద్ద దిగేలా ఒత్తిడి చేశారు. అనంతరం బాలికను తీసుకుని చీరాల బీచ్‌కు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చిన బాలికను తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె అదే రోజు అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఎట్టకేలకు పోలీసులు బాలికను పట్టుకుని తల్లికి అప్పగించారు. ఆమె ఫిర్యాదు మేరకు బాలు, చైతన్యపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పత్తి తీతకు వెళ్లి.. పాము కాటుకు బలి

కోదాన్ బి (పాత చిత్రం)

లింగంగుంట్ల(పెదకూరపాడు), న్యూస్‌టుడే: పత్తి తీతకు వెళ్లి పాముకాటుతో మహిళ మృతిచెందిన ఘటన పెదకూరపాడు మండలం లింగంగుంట్లలో శనివారం చోటు చేసుకుంది. షేక్ కోదాన్‌బి(44) తన పొలంలో పత్తి తీసేందుకు సహచర కూలీలతో వెళ్లారు. కూలీలకు మంచినీళ్లు ఇచ్చేందుకు గట్టు వద్దకు వచ్చిన కోదాన్‌ను పాము కాటువేయటంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. భర్త బాజ్జి, సహచర కూలీలు పెదకూరపాడులోని ప్రైవేటు వైద్యశాలకు, అక్కడి నుంచి సత్తెనపల్లి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందింది.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

AP07AQ9934 చేవ్రొలెట్ తవేరా కారు యథాతథా స్థితిలో (2008 మోడల్) అమ్మకానికి కలదు. ఆసక్తిగలవారు 25-11-2025 సాయంత్రం 5 గంటల లోపు, జేకేసీ కాలేజ్ రోడ్‌లోని JC లా కాలేజి ఆఫీస్ నందు తమ ఆఫర్‌ను, సీల్డ్ కొటేషన్ రు. 250 వాపసు రాని రుసుముతో చెల్లించగలరు. ✆: 91338 86604.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువెలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

వాటర్, సాఫ్ట్ డ్రింక్స్, మ్యాంగో, షోడా, ORS మొ॥ బెవరేజెస్, స్పైసెస్. ఉత్తరాంధ్ర మొత్తానికి సేల్స్ చేయడానికి సిద్ధముగా ఉన్నాము. మాకు ఎటువంటి ఎగ్జిక్యూటివ్స్ గాని/ ASM/ GSM గాని అవసరం లేదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే సంప్ర. 63054 50460.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

కర్రీస్ కౌంటర్, పెద్ద గ్రైండర్, పెద్ద ఇడ్లీ పాత్ర, పెద్ద పొయ్యిలు, లక్ష్మీ బ్రాతో ఒక్కొక్కటి వేరు వేరుగా 500/- రూపాయలతో పొందవచ్చు. 70139 39155.

BUILDING CONSTRUCTION

MARBLES & GRANITES

కోటి గ్రానైట్స్: న్యూస్టాక్, ఎక్స్‌పోర్ట్ ఫినిష్, బల్క్ స్టాక్ గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక డిస్కౌంట్ సాయిబాబా రోడ్, గుంటూరు. 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137,9642458892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2,6-1/2,7"&8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 9866222717, 9848183887.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

మీరు పదవ తరగతి మరియు ఇంటర్‌మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్లను పోగొట్టుకున్నారా? ప్రాజెక్ట్ రిపోర్ట్‌లు కావాలంటే సంప్ర : 7671947251.

HEALTH & CARE

చెన్నై, హైదరాబాద్ నగరముల నుండి గుండె, మెదడు, నరముల, ఎముకలు, కీళ్ల నొప్పులు వ్యాధులకు మరియు మానసిక సమస్యలకు ప్రముఖ వైద్యులు తేదీ 16-11-2025న ఆర్ డాక్టర్స్ హాస్పిటల్‌కు వచ్చుచున్నారు ముందుగా అపాయింట్మెంట్ తీసుకున్న వారికి మాత్రమే చూడబడును. 79814 50441 గుంటూరు.

ACUPUNCTURE

ఆక్యుపంక్చర్/ ప్రెషర్ ద్వారా నడుం, భుజం, మెడ, కీళ్ల అరుగుదలకు సత్వరచికిత్స. లోకల్ హోమ్ విజిట్స్ చేయబడును డిప్లొమా కోర్సులు నేర్పబడును. అమృత ఆక్యుపంక్చర్&హోమియో, చంద్రమౌళి నగర్, గుంటూరు. కాల్/ వాట్సప్. 9912892096.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

SP పెస్ట్ కంట్రోల్ సురక్షితమైన, వాసనలేని మందు మా ప్రత్యేకత. 2BHK / 3BHK /విల్లాలు ఉత్తమ ధరలు Same day service కోసం ఇప్పుడే సం: 63000 04112.

చెద పురుగుల నివారణ 10సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆: 9030509880, 7702127789.

INDUSTRY

MACHINERY FOR SALE

అతి తక్కువ వాడిన 2021 మోడల్ 80 టన్నుల వేబ్రిడ్జి అమ్మకమునకు కలదు. ✆ 89197 42868.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ల స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 8919562183.

కర్లపాలెం MRO ఆఫీసు మరియు పోలీస్‌స్టేషన్‌కి అతి చేరువలో (A) 242 చ॥గ॥లో డాబా ఇల్లు (తూర్పు) (B) 193 చ॥గ॥ నివేశన స్థలం (ఈశాన్యం) ఒక్కొటిగా లేదా విడివిడిగా అమ్మకమునకు కలవు. 94915 41758, 94913 35447.

శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥ &లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళినగర్ 7/2,ఎన్టీఆర్ స్టేడియం మెయిన్‌గేటు ఎదురు రోడ్డు. 9849038672, 8186946260.

అమరావతి-ధరణికోట పంచాయితీలో 2 ఎకరముల బిట్లు 4, 6 సెంట్లు, 4 సెంట్లు ఇళ్ళ స్థలములు అమ్మకమునకు కలదు. 91775 46316.

గుంటూరు-సత్తెనపల్లి హైవే, కొత్త 4 లైన్ల ORR ఆనుకొని, నలంద కాలేజి ఎదురు, గేటెడ్ కమ్యూనిటీలో ఇళ్ల ప్లాట్లు కలవు. 96447 77888, 7036722521.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

అమరావతి రోడ్డు KFC దగ్గర 1150Sft, W/F, 9 సంవత్సరాల పాత అపార్ట్మెంట్, 2nd Floor 45 లక్షలు 90308 07472.

BRODIPET

గుంటూరు, 6/18, బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ N/F 100% వాస్తు, ప్రతి ఫ్లోర్ 2000S.Ft. ఫుల్లీ ఫర్నిచర్డ్ 1st&5th ఫ్లోర్స్ అమ్మబడును. Ph:9396272999, 9248713999.

NALLAPADU ROAD

గుంటూరు నల్లపాడు ఏరియాలో టెంపుల్ ట్రీ పార్కు అపార్టుమెంట్ నందు అన్ని వసతులతో 1485 sft 3 BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు . ఫోన్ 9492955078

GENERAL

గుంటూరు స్తంభాలగరువు Licకాలనీ 2లైన్ శ్రీ రాధాకృష్ణటవర్స్ 2BHK Sft1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9491942233.

గుంటూరు మల్లికార్జునపురం హరిహర ఎన్‌క్లేవ్ నందు 3BHK (2900Sft) నార్త్ ఫేస్, ఫుల్ ఫినిష్, 5 ఫ్లోర్స్, 5 ఫ్లాట్స్, అమ్మకానికి కలవు. ✆: 93915 11135.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్ భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యూపై 3BHK(2300Sft) డ్యూప్లెక్స్, ఈస్ట్ ఫేసింగ్ అమ్మకానికి కలవు. ✆ 94909 60449.

గుంటూరు సిటీ, పట్టాభిపురం, SBI కాలనీ, పద్మావతి రెసిడెన్సీ, 3వ ఫ్లోర్లో 3BHK(EF), లిఫ్ట్ కారు పార్కింగ్ గల ఫ్లాటు అమ్మబడును. సం.89859 70681.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic టవర్స్ నందు 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 89854 09775, 96429 62619.

బ్రాడీపేట 2/17బాలకుటీర్ వద్ద R.V.టవర్స్ నందు 503 Flat, Fully Finished, పడమరఫేస్, Car పార్కింగ్‌తో అమ్మబడును. 99516 51629.

JKC కాలేజి రోడ్ (Opp) Orion హోటల్‌లైన్ రాగాఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ 3BHK (E&W) 1732 sft గ్రౌండ్,1,2,4 ఫ్లోర్‌లో అమ్మకమునకు కలవు. ✆: 9849082369, 9441902683.

Gnt, వెంకట రమణకాలనీ, 3వలైను ఎక్స్‌టెన్షన్ కృష్ణదీపిక ఎన్‌క్లేవ్‌లో 2 BHK-1040S.Ft. ఫ్లాట్-205, కార్&బైక్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 8688297269.

అమరావతి రోడ్డు BVR కన్వెన్షన్ ఎదురు ప్రశాంతి నగర్ 2వ లైనులో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK లగ్జరీ ఫ్లాట్ అమ్మబడును. ✆ 9493445666.

గుంటూరు, గోరంట్ల, అన్నపూర్ణ నగర్ 2వ లైన్ గిరిధారి గ్రాండ్ 3 ఫ్లోర్, 2 BHK, నార్త్ ఫేస్ 1125 S.Ft. ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 87905 06374.

మంగళగిరి NRI హాస్పిటల్ దగ్గర్లో 10 ఫ్లాట్స్ కలిగిన అపార్ట్‌మెంట్‌లో 3BHK (1900 S.Ft.) ఫ్లాట్ రీజనబుల్ ధరకే అమ్మబడును. ✆ 98480 82879.

డబ్బులు వడ్డీలకు ఇచ్చి మోసపోకండి. 2BHK ధరకే 3BHK Flat అమ్మకం. నున్నరోడ్డులో అన్ని వసతులతో అమ్మకం. ✆ 81065 28668.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల సాయిసౌధా అపార్ట్మెంట్ రోడ్డు 1400 Sft, 2bhk 215 చ॥గ॥ 2కార్ల పార్కింగ్ బ్యాంక్ లోన్ గృహప్రవేశానికి సిద్ధం. 98495 10021.

గుంటూరు,అమరావతిరోడ్, పోస్టల్ కాలని (పార్కుదగ్గర) 114చ॥గ॥ (18x57) తూర్పు ఫేస్ కరెంట్ గల రేకుల ఇల్లు అమ్మకం. ✆ 7032500800, 9849082369.

అమరావతి రోడ్, KFC దగ్గర, 133 గజాల N/F ఇల్లు 30అ//ల రోడ్, రెండు అంతస్తులు కోటి 35 లక్షలు. 90308 07472.

ARUNDELPETA

గుంటూరు, 16/2 అరండల్‌పేట, మెయిన్ రోడ్డుకి దగ్గరలో నార్త్ ఫేస్ 123 చ॥గ॥ (60' x 18.3) ఇల్లు అమ్మకమునకు కలదు. 98661 21632.

గుంటూరు, అరండల్‌పేట 17వ లైన్, మె॥రోడ్ దగ్గర, GF FF & Shop 166చ॥గ॥ N/F ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం.8639822627, 9948430214.

A.T.AGRAHARAM

AT అగ్రహారం, బోరింగ్ పంపు సెంటర్, రైతు బజార్ ఎదురు, సౌత్‌రోడ్డు, 275 to 280 చ॥గ॥ స్థలం పాత బిల్డింగ్ అమ్మకం. నోబ్రోకర్స్. 9848364240.

BRODIPET

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ॥గ॥, RCC G+F బిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ. 25,000/-. 63018 95461, 89787 51714.

CHUTTUGUNTA

గుంటూరు, చుట్టుగుంట, లక్ష్మీనగర్ 3వ లైన్‌లో 102 చ॥గ॥, 3 పోర్షన్స్, డాబా, ఈస్ట్ ఫేస్ ఇల్లు అమ్మకానికి కలదు. 85198 97706.

DONKA ROAD

గుంటూరు, డొంకరోడ్డు, ఓంకారం గుడి ప్రక్కన 230 చ॥గ॥, నెలకు 50,000/- అద్దెలు వచ్చే కమర్షియల్ బిల్డింగ్ (G+1 మెయిన్‌రోడ్ ఫేసింగ్) అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. నోబ్రోకర్స్. 83743 09436.

KOTHAPETA

కొత్తపేట, కుగ్లర్ హాస్పిటల్ రోడ్డు, లీలా కార్తికేయ ఎదురు 180 చ॥గ॥, నార్త్ ఈస్ట్ ఫేస్, పాత ఇల్లు అమ్మకం. 98669 10045, 92811 82204.

LAKSHMI PURAM

2000 sft, 3 bedroom ground floor sale, @ 6/2 Chandramouli Nagar, Guntur, Mr. Satish Ph no: 9959544744

NAGARAM PALEM

శ్రీనివాసరావుపేట 12/4 లైన్‌లో పాత డాబా ఇల్లు అమ్మబడును. మెయిన్ రోడ్‌కు దగ్గరగా 24 గంటలు ఆటో/బస్ సౌకర్యం కలదు. ఉద్యోగస్తులు ఇల్లు కట్టుకునేందుకు అన్ని విధాలా అనువైన స్థలం. ✆: 93844 94994.

PATNAM BAZAR

గుంటూరు పట్నంబజార్ 7గుండుల సందులో 2వ సందు చివర ఇల్లు, 500 గ॥స్థలంలో 8 గదుల ఈస్ట్‌ఫేసింగ్ డాబాఇల్లు అమ్మకానికి కలదు. 9959019201.

SATTENAPALLI

బిల్డింగ్ అమ్మకము

సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ॥గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.

Ph: 93971 66333 94402 01051 99660 78933

GENERAL

SVN Colony 8th Lane, Guntur D-64 North Face, Indipendent house (70X50) for sale. 99893 00250, 93475 36222.

గుంటూరు పండరీపురం 4వ లైన్‌లో 30 వేలు అద్దె వచ్చు మూడంతస్తుల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకునకు కలదు. వివరాలకు సం॥ సెల్. 89852 97643.

గుంటూరు లక్ష్మీపురం 3వలైన్ UBI దగ్గర 236 చ॥గ॥ 5ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్1856 చ॥అ॥ 3BHK) ఫ్లోర్ వైజ్ / పూర్తి బిల్డింగ్ అమ్మకము ✆ 88866 77515

వెంగళాయపాలెంలో సాయిబాబాగుడి వెనుక 203 చదరపు గజములలో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు ✆ 99660 27658, 80967 00746.

న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్. G+1 అప్రూవ్డ్ ప్లాన్, కో॥ 20X45, 30అ॥రోడ్డు, N/F, 100చ॥గ॥, ఫుల్ ఫర్నిష్డ్ 2A.C's, 2గీజర్స్, 5 ఫ్యాన్లు, చిమ్నీతో 65 లక్షలు. Ph: 98480 18386.

LAND FOR SALE

GENERAL

6.4 ఎకరాలు అమ్మకం. సంతగుడిపాడు, రొంపిచర్ల మండలం. ఎకరం 16 లక్షలు. Contact: 87903 01586 / 63009 92445

450ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★6 లక్షలకే ★5వసంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

బాపట్ల జిల్లా అమర్తలూరు గ్రామం/ మండలంలో 7.5 ఎకరాల మాగాణి పొలం అమ్మబడును. ✆: 8247335468.

పొన్నూరు, జీబీసీ రోడ్ వినాయకుడి గుడి రామా రైస్ మిల్ సమీపంలో ఒక ఎకరం పొలం అమ్మకమునకు కలదు. వివరాలకు Cont: 94415 48434.

గుంటూరు దగ్గరలో కాటూరి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ప్రక్కన NH16కి 450మీ. దూరంలో 5 ఎ॥ల కమర్షియల్ పొలము నీటివసతితో అమ్మకం. 94419 41717

PLOT FOR SALE

TADEPALLI

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976

AMARAVATHI ROAD

అమరావతి రోడ్, అన్నపూర్ణ నగర్ రోడ్‌కి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి వీలుగా E/F స్థలం 36X60 = 240 అమ్మకం గజం 47వేలు 90308 07472.

BRODIPET

165చ॥గ॥ తూర్పు ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. బ్రాడీపేట 1/19 వలైన్, గుంటూరు. Cont: 94402 41440.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. సరసమైన ధర. Ph: 9391032238.

MANGALAGIRI

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్‌గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి॥ & 70% లోన్ 97014 86924.

OLD GUNTUR

పాత గుంటూరు, బాలాజీ నగర్, 100అ॥ రోడ్‌లో ప్లాట్- 9 మెయిన్‌రోడ్ ఫేసింగ్ '0' లైనులో N/F 214-94చ॥గ॥(36.6x53) స్థలం అమ్మకము. ✆: 98482 18869, 99853 37361.

PATTABHIPURAM

పట్టాభిపురం రవీంద్రనగర్ '0' లైన్ 602.5చ॥గ॥లు స్థలము తూర్పు ఫేసింగ్ 33అ॥ల రోడ్డు 61.7X88 అపిల్‌టవర్స్ ఉత్తరంవైపు అమ్మకం. ✆ 7287001111

GENERAL

For sale of 40x60 rectangular 267 Sq Yards west facing cornor bit with South Road also at Venkataramana Colony, Guntur ✆ 9440074770

Guntur Satanapally Mainroad 2000yds P/yd: 38000/-& Vijayawada H/W, Opp.Kamineni Hospital 2900yds P/yd: 49,000/-.9849055557

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

ఫార్మ్‌ల్యాండ్ @ వినుకొండ గజం 1,333/- మాత్రమే. సెంటు భూమి కొనండి 3 మకాడమీయా మొక్కలు ఉచితంగా పొందండి. క్లియర్ టైటిల్ మరియు స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83675 22256.

గుంటూరు-కంకరగుంట గేటు వద్ద గాజుల వారి వీధి, సిమెంట్ వరల ప్రక్కన 100గజాల స్థలం(60x17) తూర్పు ఫేస్ అమ్మకమునకు కలదు. 99489 99895.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గుంటూరు ఈదులపాలెం N.H 5 దగ్గరశ్రీవారి బృందావనంలో 196 చ.గ తూ.ఫే స్థలము అమ్మకమునకు కలదు. ఫోన్: , 9440296077

LEASE/ RENT

GENERAL

Sankarvilas Centre 2500 Sqft. Ground floor & 1st & 2nd Floor for Lease or Sale. Call Dr. Ranga 94402 64541 & Sivaprasad 93465 73583.

LEASE/ SALE

GENERAL

బాపట్ల జిల్లా మార్టూరు హైవేకి 5 KM దూరంలో యద్దనపూడి తార్ రోడ్డు ఆనుకొని ఒక ఎకరం విస్తీర్ణంలో చుట్టూ ప్రహరీతో డీఎడ్ కాలేజ్ నడపబడిన 2 ఫ్లోర్స్ బిల్డింగు అన్ని వసతులతో అమ్మబడును. స్కూల్స్/ కాలేజీ/ డైరీ ఫామ్/ గోడౌన్స్ మొ॥ వాటికి పనికివచ్చును. 98483 71937.

TO LET

గుంటూరు, రాజేంద్రనగర్, 5వ లైను, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్-101, 3BHK-2600S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆: 99495 96999.

గుంటూరు కోరిటపాడు చైతన్యపురి కాలనీ 3 వీధిలో చైతన్య హోమ్స్‌లో 2nd ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ (SF1) సెమీ ఫర్నిష్డ్ ఫ్లాట్ రెంట్‌కి కలదు ✆ 9866532817

గుంటూరు, బ్రాడీపేట 1వ లైన్ 12-13 మధ్యరోడ్, న్యూహౌస్, 2nd ఫ్లోర్, 2BHK, అద్దెకు కలదు. కార్ పార్కింగ్ కలదు. 70133 00332, 98668 02988.

గుంటూరు అరండల్‌పేట 15/2-3లో ఫస్ట్‌ఫ్లోర్‌లో 3 పెద్దగదులు, 1 చిన్న గది, కిచెన్, అటాచ్డ్ బాత్‌రూమ్ ఫ్యామిలీస్ / ఆఫీసులకు అద్దెకు 98852 22462.

గుంటూరు చంద్రమౌళి నగర్ 5-6 లైన్ల మధ్య గల 2వ అంతస్తులో 2 BHK ఇల్లు అద్దెకు ఇవ్వబడును. అద్దె: 13000. లిఫ్ట్ సౌకర్యం లేదు. 9441420147.

చెరుకుపల్లి కోళి (గుళ్ళపల్లి) సెంటర్లో మెయిన్ రోడ్ (గంగరాజు సెంటర్)లో వున్న ఆంజనేయస్వామి గుడి ఎదుట 2500 S.Ft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 97042 62662.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, చైతన్య స్కూల్ వెనుక, ABటవర్స్, 1stఫ్లోర్, F.No.110, 3BHK, కార్‌పార్కింగ్ గలఫ్లాట్ అద్దెకు. 9949036838, 9866348838.

గుంటూరు, నగరాలు, హిమనీ నగర్ 5/2 వ లైన్ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ (ఫ్యామిలీ) & పెంట్ హౌస్ 1 రూమ్ అద్దెకు కలదు. 9701917849.

COMMERCIAL

గుంటూరు RTC ఆ బస్టాండ్ ఎదురు, 40అ॥లు రోడ్‌లో 6 ఫ్లోర్స్ గల బిల్డింగు 17,000 Sft, సెల్లార్ పార్కింగ్ సౌకర్యముతో ఫ్లోర్ వైజ్‌గా లేదా మొత్తముగా అద్దెకు ఇవ్వబడును. బ్యాంక్ / హాస్పిటల్స్ / కార్పొరేట్ ఆఫీసులకు / స్కూల్స్ / ఈ కామర్స్ సంస్థలకు అనుకూలం. ఫైర్ NOC, Pollution NOC కలదు. 85199 93945.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic Towers నందు Commercial Space అద్దెకు / లీజుకు ఇవ్వబడును. ✆ 89854 09775, 96429 62619

గుంటూరు జిల్లా, వట్టి చెరుకూరు గ్రామం, గ్యాస్ కంపెనీ రోడ్‌లో గల 2500 చ॥అ॥ గోడౌన్ (RCC)&600 చ॥గ॥ ఖాళీస్థలం అద్దెకు ఇవ్వబడును. 85004 50775.

గుంటూరు, అరండల్‌పేట, 11/1వలైను D.No:6-11-39, 1st Floor Backside Office / Residence అద్దెకు కలదు. Ph.No: 93983 26564, 73828 92714.

తెనాలి బోసు రోడ్డు శుభం గ్రాండ్ ఎదురు, గ్రౌండ్ ఫ్లోర్ 2000, ఫస్ట్ ఫ్లోర్ 1000 చ॥అ॥, పాత SBI-బోస్‌రోడ్ శాఖ ప్రాంగణం అద్దెకు. ✆: 9347307111.

మహాత్మా గాంధీ ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-1లో (2 రోడ్ కార్నర్ బిట్) 1st ఫ్లోర్ 2 షాప్స్ అద్దెకు ఇవ్వబడును. Just bake (పైన), గోరంట్ల. 8639356174.

మంగళగిరి (OPP) జనసేన ఆఫీసు హైవేఫేసింగ్‌తో 4ఫ్లోర్లు ఒక్కొక్కఫ్లోరు 2000SFt E/F సెల్లార్‌పార్కింగ్‌తో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు. ✆ 98485 20402.

TO.LET

విద్యా సంస్థలకు, ఆఫీసులకు 12000 వేలు చ॥అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును. దాసరి కమర్షియల్ కాంప్లెక్స్ జె.పి.రోడ్,భీమవరం-2

94408 70986 94403 56099

WANTED

గుంటూరు బ్రాడీపేటలో ఆఫీస్‌కి Rs.5000/- నుండి 10000/- లోపు అద్దెకు కావలెను. Ph No: 94402 61590, 90001 56451.

SECOND SALE

20 అ॥ల పాత షిప్పింగ్ కంటైనర్లు - 3 Nos ఆఫీస్/ గోడౌన్స్‌కు అనువైనవి మంచి కండిషన్‌తో విజయవాడలో అమ్మకం ✆ 94850 59999.

JOBS

Wanted Civil Engineer or architect, 1-3 years experience, walk in interview between time: 11am 1pm contact: 80089 96555, kskarch17yahoo.in

YEEZY EATS - Wanted Distributors and Marketing Executives for our instant food Premix Powders. Must have 2 + Years experience in food/ FMCG. Whatsapp - 98883 99919.

EXCELLANT English Speaking Professionals for us Tax filing Co.Knowledge in MS office, Excel, emails & ability to speak with USA Clients over phone. Shifts: 4AM-12PM or 11PM-7AM 1st. Salary: 13K PM Also Monthly bonus 5K-10K. Job: Lakshmipuram, Guntur. Send resumes to taxfiling@taxcooler.com. ✆ 7416532696/8977014334.

off Asst. Male 35Y. MS Off/ Excel/ Bank/ Exp-7Year. Field Staff -2 Exp 10Yrs 9.30 AM-9PM. Sal:18K, Arundelpet, Guntur. 9948084005.

Wanted Accounts Executive to work a reputed company at Guntur. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

Wanted MBA Marketing / Business Development/ Supply Chain management to work a reputed company at Guntur. mini 2 years experience. Contact: 91333 99257.

Wanted Lady Telecallers 1 year experienced. For a Reputed College at Tenali. Contact 98487 94262.

Urgent Requirement QC In-Charge, QC Technicians, Operations Manager, Site Supervisors for concrete Batching Units in Amaravati. Coordinate with MNC Clients for Prestigious projects.Sal: Industry Standards Q:Graduation, Diploma in Civil. ✆ 91601 10560.

Wanted Female J.L., Sub: J.L. in Maths/ Inter. Accommodation Provided. R.K. Jr. College, Guntur. Ph: 94402 08138.

HIRING Marketing Reps for Guntur & Vijayawada! Promote AI-Driven Molecular Diagnotics for infectious diseases. Experience in Sales/ Marketing preferred. Contact: 87902 29995/ 96406 19910.

CIVIL, ITI, Diploma or B.Tech, or any Related Candidates Required for Office & Site Work. Freshers also. ✆: 93473 07111.

LIC Required Part/ Full Time Employees. Earn upto 50K Per Month. Qualification S.S.C. Ph: 91770 43914.

URC NCC Guntur Invites Applications from Candidates Desirous of Serving in the Positions of Billing Operators, Sale Attendants and House Keeping. Kindly Submit the Applications at URC Guntur by 20 Nov 2025. Manager.

Req. Marketing Managers for a reputed Company. Exp. is Must. Attractive Salary + Incentives + TA & DA. 99663 84666.

Technician for Industrial Lifting Eqpts Engine and Mechanical Repairs ITI Preferred ✆ 9440066721/ 9247315197 sales@horizonhyd.com

Opportunity for everyone Marketing Teams/ Managers/ Team Leaders, Calling Operators, Promotors F/P/T Salary (or) Commission work at Narsaraopet, Chil.pet/ Guntur/ Sattenapalli, Pid ✆9398621767

గుంటూరు జిల్లాలోని ప్రముఖ హాస్పిటల్‌కు క్రింది పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు PROలు కావలెను. పర్చూరు, అద్దంకి, చీరాల, బాపట్ల, వేమూరు, రేపల్లె, నరసరావుపేట, వినుకొండ, మాచర్ల, సత్తెనపల్లి, గురజాల, పెద్దకూరపాడు, చిలకలూరిపేట పరిసర ప్రాంతాల్లో కావలెను. సంప్ర: 7796866666.

గుంటూరులో ప్రముఖ నిర్మాణ సంస్థకు అనుభవంగల సివిల్ టెక్నికల్ సూపర్వైజర్లు, అకౌంటెంట్, స్టోర్ కీపర్ కావలెను. లోకల్, బైక్ తప్పనిసరి. 7386333589.

గుంటూరు సిటీలో సెక్యూరిటీ ఆపరేషన్స్ చేసుకోవటానికి అనుభవము కలిగిన Ex-Service Man కావలెను. జీతం: 35K. ✆ 79933 22229.

సోలార్ కంపెనీలో పనిచేయుటకు విజయవాడ & గుంటూరు పరిధిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టెక్నీషియన్స్ కావలెను. పెట్రోల్ అలవెన్స్+ ఇన్సెంటివ్స్ కలవు. టూవీలర్ ఉండవలెను ✆ 7793933878

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియెన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

శ్రీ శివ డిజిటల్స్ నందు పనిచేయుటకు ఫొటోషాపు, DTPవచ్చిన సీనియర్స్ Male / Female కావలెను. ఉప్పుబజారు,తెనాలి. ✆: 96181 71384, 98496 20254.

కాకానిలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ & సూపర్‌వైజర్ కావలెను. 12 Hrs. DUTY. ఆసక్తిగలవారు సంప్ర: శ్రీనివాస్: 8830536175, రవి: 8099941234

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

కొత్తపేటలో హోల్‌సేల్ మెడికల్ షాపులో పనిచేయుటకు రిటైల్ మరియు హోల్సేల్ ఏదైనా అనుభవము కలిగిన స్టాఫ్ కావలెను. ఫ్రెషర్స్ Age: 30 Only gents: Guntur లోకల్ Only. ✆ 99490 20008.

గుంటూరు కొత్తపేటలోని యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ANM, GNM నర్సులు & వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా, భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. ✆: 80195 59657, 99491 25425, 91334 30333.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST&TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

మార్కెటింగ్ స్టాఫ్ : సతీష్ మాడ్యూలర్స్ కొత్తపేట తెనాలిలో మార్కెటింగ్ చేయుటకు టూ వీలర్ ఉన్నవారు సంప్ర. ✆ 73962 23698, 83280 59104.

ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మార్కెటింగ్ చేయుటకు జెంట్స్ స్టాఫ్ అర్హత: డిగ్రీ, జీతం: 12 to 15K & టెలికాలర్స్ మహిళలు కావలెను. అర్హత: ఇంటర్, జీతం: 8to12K 62815 33982, 96033 10994.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT/TGT) టీచర్స్ కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. 99085 20110.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్‌బాయ్స్ కావలెను. 81858 26270, 8309792186.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు "రిసెప్షనిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్" కావలెను. వివరాలకు ✆ 95056 68456.

ఇకపై మీ ఇంటి వద్దనే ఉండి హాస్పిటల్ సంబంధించి టెలికాలింగ్ ద్వారా work from home జాబ్ చెయ్యవచ్చు. గుంటూరు. 80193 43834.

గుంటూరు సిటీలోని ఫైన్స్ షాప్ నందు Whatsapp ద్వారా మార్కెటింగ్ చేయుటకు మగ మనిషి కావలెను. అర్హత డిగ్రీ. పనితనాన్ని బట్టి జీతం. 7702856599.

రాజశేఖర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరులో పనిచేయుటకు 1)ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT) 2సం॥ ఆటోమెటిడ్ మెషిన్ నందు అనుభవం. 2)PRO's 3)OT టెక్నీషియన్స్ (Min 2సం॥ అనుభవము) 4)నర్సింగ్ Male కావలెను. 94907 93946, 83749 99059.

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ ఆల్‌రౌండర్ మాస్టర్స్, వంటమాస్టర్స్, తందూరి అసిస్టెంట్స్, కటర్స్, రెస్టారెంట్ కెప్టెన్స్, చైనీస్ & ఇండియన్ అసిస్టెంట్స్, పార్సిల్ కౌంటర్ సిబ్బంది కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. 4/1, అరండల్‌పేట, గుంటూరు. 99490 77525.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గుంటూరు, లాడ్జి సెంటర్‌లో గల శ్రీనివాస ఫాన్సీ & జనరల్ స్టోర్స్ షాప్‌లో పనిచేయుటకు అనుభవమున్న యువతీ / యువకులు కావలెను. 92468 46815.

రాధాకృష్ణ హోమియో హాస్పిటల్, గుంటూరు, కొత్తపేట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 25yrs, ఇంటర్ చదివిన యువతి కావలెను. 94933 19791.

గుంటూరు ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్, 25 Yrs, రిసెప్షనిస్ట్ (F) మరియు కేఫ్ నందు పనిచేయుటకు గర్ల్స్ కావలెను. సం॥ 85200 01199.

వినుకొండ మాధవ హాస్పిటల్ నందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 99496 41630.

మల్టీమీడియా, యూట్యూబ్ వర్క్ చేయుటకు వీడియో ఎడిటింగ్ &MS Office తెలిసిన వ్యక్తి కావలెను. యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 8019559657, 9949125425, 9133430333.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్, క్లాసు ఇన్‌ఛార్జ్‌గా పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు: 22 నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి వుండాలి. ✆: 89784 80429.

శ్రీ మౌర్య క్యాటరర్స్ నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ (M/F) కావలెను. ✆ 90009 97781.

ప్రముఖ క్లాత్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు సేల్స్ హెల్పర్స్ (మగవారు మాత్రమే) కావలెను. సిటీ లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: 98494 14145.

మహానాడు మీడియా, గుంటూరు నందు పనిచేయుటకు 'వీడియో ఎడిటింగ్ లో అనుభవం ఉన్నవారు కావలెను. సంప్రదించండి. Ph: 73372 22004.

మంగళగిరి దగ్గర కన్‌స్ట్రక్షన్ సైట్‌లో సె.గార్డ్స్,సె. సూ.వైజర్స్-8 కావలెను. అర్హత: 10th, 12 గం. డ్యూటీ, మంచి జీతం. ఫ్రీ ఎకామిడేషన్. ✆ 93911 11702.

గుంటూరు సిటీలోని సత్యదయ అసోసియేట్స్ నందు జాబ్ చేయుటకు మండలాల వారిగా స్త్రీ/పురుషులు కావలెను. ✆: 99120 59165.

గుంటూరు పరిసర ప్రాంతాలలో ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు కలెక్షన్‌ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర. 99858 15314,63099 64251

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు టి మాస్టర్, వెయిటర్స్, క్యాషియర్, స్టాల్ మరియు క్లీనింగ్ పనివారు కావలెను. ✆ 63050 54647.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మార్కెటింగ్ ఎంప్లాయీస్ కావలెను. జీతం: 10,000 నుండి 15000+ఇన్సెంటివ్స్. ✆: 83282 68208, 70138 73164.

Hyd. LBనగర్‌లోప్రముఖ బ్యాంకునకు చెందిన కలెక్షన్ ఏజెన్సీనందు టెలికాలింగ్‌చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 63031 09095

గుంటూరు నారాకోడూరు ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్సు 8 గ. పది వేలు సె. సూపర్‌వైజర్స్ 8 గ. 13 వేలు, ప్రముఖ బట్టలషాపులో సెక్యూరిటీగా 12 గ. 12 వేలు వయస్సు 50 Y. లోపు, 10th. ✆: 8520977729, 8520977759.

ప్రముఖ కార్పొరేట్ కంపెనీ (హెల్త్ ఇన్సూరెన్స్)లో ఉద్యోగం చేయుటకు M/F సేల్స్ మేనేజర్స్ కావలెను. Salary: 20K టు 30K Qual: డిగ్రీ, 1Yr Sales Exp. పార్ట్ టైం కూడా కలదు. Q:10th, Inter సంప్ర॥ 91771 07663.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21) ఎంప్లాయిస్ కావలెను. ✆: 99083 10004.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు ఆసక్తి కల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ గుంటూరు లోకల్ & నాన్‌లోకల్. టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+పెట్రోలు అలవెన్స్ ✆ 90008 05659.

WANTED

CRDA & RERA అప్రూవల్ లేఅవుట్‌లో ప్లాట్స్ అమ్మటానికి అనుభవం కలిగిన మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. బెస్ట్ కమీషన్ + స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు.

CALIBER INFRA,GUNTUR ✆7799751199

WANTED

Lady Gynecologist MS (OBGY) Padmavathi Hospital Ramanagaram, CHALLAPALLI.

✆ 98850 51179 (9 Am - 4 Pm)

కావలెను

గుంటూరు లోని మా కంపెనీ గోలి సోడా మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.

సిటీలోని వారికి ప్రాధాన్యత ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.

7/4, అరండల్‌పేట, గుంటూరు. ✆7013786366

FACULTY/ TEACHERS

అనంతపురం టౌన్ రఘుసైనిక్ స్కూల్ నందు High School English & Spoken English అనుభవం కల్గిన టీచర్స్ కావలెను. ✆7981045257

ఉప్పుగుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కి VI to X ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. ✆ 7799988938

DRIVERS

గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు ఆటో గేర్ కార్లు నడుపుటకు అనుభవం గల పెళ్లి అయిన డ్రైవర్లు కావలెను. జీతం 17500. 90528 94234.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

జనవరి 20 రైలులో 15 రో, గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో॥ రామేశ్వరం, మార్చి 22, 16 రో॥ కాశీ, ఏప్రిల్ 20, 14 రో॥ ముక్తినాథ్, భో, వ. తో. మల్లాది టూర్స్. ✆ 98488 28175.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: **8008510541**

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు

భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో ఖాశిం

దుర్గి, న్యూస్‌టుడే: దుర్గిలోని ఉర్దూ పాఠశాలను శనివారం ఎంఈవో ఖాశిం సందర్శించి విద్యార్థులకు పెట్టే మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం రోజూ భోజనం అందజేస్తున్నారా అని ఆరాతీశారు. విద్యార్థులనుంచి ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. అనంతరం రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు తక్కువగా ఉండటంతో పెంచేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులు శ్యామ్‌కుమార్‌కు సూచించారు. ఉర్దూభాషకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చిన్నారులకు నేర్పించేందుకు కృషి చేయాలన్నారు.

ఆటల పోటీలు.. విద్యార్థులకు బహుమతులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని టీచర్ మస్కాన్ జేబీఐ కళాశాలలో శనివారం విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు శివరామకృష్ణ, తేజస్విని, సేవాసంస్థ బాధ్యుడు బుల్లిబాబు, జేబీఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థులు, వైద్యులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

కూటమి ప్రభుత్వంలో పారిశ్రామిక వెలుగులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, ఆస్తుల ఆక్రమించుకోవటం లాంటి అరాచకాలు రాజ్యమేలాయని, కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. శనివారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజనరీ లీడర్ ఉంటే రాష్ట్ర భవిష్యత్తు ఏలా ఉంటుందో విశాఖపట్నంలో జరిగే సీఐఐ సదస్సే నిదర్శనమన్నారు. పెద్ద ఎత్తున పారిశ్రామిక వేత్తలు తరలివచ్చారన్నారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని తితిదే ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణాన్ని డిసెంబర్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. • పట్టణంలోని లెనిన్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ కొత్త చిన సుబ్బారావు, కమిషనర్ ఐ.శ్రీనివాసులు, తహసీల్దార్ మధుబాబు, షేక్ బాజావలీ, పిల్లి చెన్నారావు, కామిశెట్టి రమేష్, వడ్డవల్లి సర్వేశ్వరరావులు పాల్గొన్నారు.

ప్రాణవాయువు అందేదెలా?

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

మూలకు చేరిన ఆక్సిజన్ ప్లాంట్లు
ప్రాంతీయ వైద్యశాలలో రోగుల అవస్థలు

వైద్యశాలలో నిరుపయోగంగా ప్లాంటు

చెంతనే ప్రాణవాయువు ఉన్నా వినియోగించుకోలేని దుస్థితి పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉంది. ఆసుపత్రిలో రెండు ఆక్సిజన్ ప్లాంట్లు నిర్మాణం చేపట్టగా ఒకటి కొవిడ్ సమయంలో సేవలందించి మరమ్మతులకు గురైంది. మరొకటి వాడకలోకి రాకముందే మూలన చేరింది. ఫలితంగా ప్రతినెలా డబ్బులు వెచ్చించి ఆక్సిజన్ సిలెండర్లు కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

రెండోవిడత కొవిడ్‌లో ప్రాణవాయువు అందక చాలామంది మృతి చెందారు. దీనికితోడు పెద్దాసుపత్రుల్లో ప్రతిరోజూ ఆక్సిజన్ అవసరం ఉంటుంది. ఐటీసీ సంస్థ సౌజన్యంతో ప్రతి నిమిషానికి 250 లీటర్ల ప్రాణవాయువును ఉత్పత్తిచేసే ఆక్సిజన్ ప్లాంట్‌ను నిర్మించారు. ప్రభుత్వ నిధులతో ప్రతి నిమిషానికి 500 లీటర్ల ప్రాణవాయువును ఉత్పత్తిచేసే మరో ప్లాంట్‌ను ఆసుపత్రి ఆవరణలో నిర్మించారు. ఐటీసీ సంస్థ సౌజన్యంతో నిర్మించిన ప్లాంట్‌కు సంబంధించి పైపులు ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణ సమయంలో దెబ్బతిన్నాయి. జనరేటర్ సమస్య ఏర్పడింది. రెండో ప్లాంట్‌కు కంప్రెషర్ సమస్య తలెత్తింది. ఇది వాడుకలోకి రాలేదు. ఆసుపత్రిలో 80 ఆక్సిజన్ సిలెండర్లు ఉన్నాయి. వీటిలో 30 నుంచి 40 సిలెండర్లను ప్రతి నెలా రీఫిల్ చేస్తున్నారు. ప్రతి మూడింటికి కాన్సన్ట్రేటర్ చొప్పున 50 నుంచి 60 వరకు ఉండగా అత్యవసరానికి ఆక్సిజన్ వినియోగిస్తున్నారు. ఆసుపత్రికి 450 నుంచి 500 మంది ఓపీకి వస్తున్నారు. ఐపీకి 100 నుంచి 120 మంది సేవలందుకుంటున్నారు. అత్యవసర వైద్యానికి ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్లు చెంతనే ఉన్నా అవి పనిచేయట్లేదు.

వినియోగంలోకి తెస్తాం

ఆసుపత్రిలో నిర్మించిన రెండు ఆక్సిజన్ ప్లాంట్లు వినియోగంలో లేవు. అయినా రోగులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. ప్లాంట్లకు అవసరమైన నిధుల కోసం ఏపీఎంఎస్ఐడీసీ ద్వారా ఉన్నతస్థాయి అధికారులకు నివేదించాం. ఆమేరకు మరమ్మతులు, ఇతర పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతాం.

–డాక్టర్ లక్ష్మణరావు, సూపరింటెండెంట్, ప్రాంతీయ వైద్యశాల

మురహరిరావు త్యాగం సజీవం

విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కన్నా, పార్టీ నేతలు

రెంటపాళ్ల (సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: సరైన సదుపాయాలు లేని రోజుల్లో విద్యాబుద్ధులు చెప్పిన మురహరిరావు త్యాగం సజీవంగా ఉంటుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాదాత మక్కిపాటి మురహరిరావు కాంస్య విగ్రహావిష్కరణ శనివారం జరిగింది. ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు మక్కిపాటి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సొంత ఆస్తులు కరిగిపోతున్నా ఉపాధ్యాయులకు వేతనాలిచ్చి, వసతి గృహాన్ని నిర్మించి, పాఠశాలకు స్థలమిచ్చి విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన త్యాగాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు, 20 మంది పేదలకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ మక్కిపాటి నరసింహారావు, యార్డు ఛైర్మన్ కోమటినేని శోభారాణి, దరువూరి నాగేశ్వరరావు, చెన్నమల్లు మోహన్‌బాబు, నాగరాజ చంద్రకుమారి, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటిద్దాం.. ఆరోగ్యంగా జీవిద్దాం

మానవహారంలో పాల్గొన్న మెప్మా, మున్సిపల్ ఉద్యోగులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : స్వచ్ఛత పాటిద్దాం.. ఆరోగ్యంగా జీవిద్దామని శానిటరి ఇన్‌స్పెక్టర్ విజయసారధి అన్నారు. పట్టణంలో స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. మెప్మా టీఎంసీ ఖాజా, సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి

పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్, యార్డు ఛైర్మన్ జరీనా జానీ, తెదేపా నేతలు

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. యార్డుకు తెచ్చిన పత్తిని పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో పత్తిసాగు అధికంగా ఉందని, రైతులు పట్ల సీసీఐ అధికారులు ఉదారంగా వ్యవహరించి కొనుగోలు చేయాలని కోరారు. స్లాట్‌బుకింగ్‌లో ఇబ్బందులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. యార్డు ఛైర్మన్ జరీనాజానీ, యార్డు ఉపాధ్యక్షుడు సాంబశివరావు, యార్డు మాజీ ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, మండల తెదేపా అధ్యక్షుడు మొగల్‌జాన్, యార్డుమాజీ ఛైర్మన్ కాంచ్రకాశయ్య, పెదకూరపాడు మండల తెదేపా అధ్యక్షుడు వై.బ్రహ్మయ్య, యార్డు డైరెక్టర్లు, యార్డు కార్యదర్శి ఈశ్వరయ్య, సీసీఐ బయ్యర్ ఉమామహేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు. *నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని సత్వరం పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రోసూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ప్రజలనుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అధికారులు అర్జీలను వెంటనే పరిష్కరించాలని కోరారు. *క్రోసూరు అమరావతి బస్టాండ్ కూడలిలోని బస్సుషెల్టర్ వద్ద సినీనటుడు స్వర్గీయ ఘట్టమనేని కృష్ణ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

పల్నాడుకు ఈ సన్నాలు బాగుంటాయ్

వరి పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : పల్నాడు జిల్లాలో భూమి, వాతావరణ పరిస్థితులనుబట్టి ఇక్కడ సాగుకు ఎన్ఎల్ఆర్ 3468, ఎంటీయూ 1426 సన్నాలు సాగుకు అనువుగా ఉంటాయని ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ శివనారాయణ అన్నారు. మండలంలో వరితోపాటు సాగులో ఉన్న వివిధ పంటలను శనివారం శాస్త్రవేత్తలు పరిశీలించారు. 125 నుంచి 135 రోజుల కాలపరిమితి కలిగి పురుగులు, తెగుళ్లను తట్టుకునే శక్తి ఈ రకాలకు ఉంటుందని, రైతులు సాగు చేయాలని శివనారాయణ సూచించారు. చాగంటివారిపాలెం, నార్నెపాడు గ్రామాల్లో ఉన్న బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. పల్నాడు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ నగేష్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సత్యగోపాల్ పాల్గొన్నారు.

శరీరంపై స్పర్శ లేకుంటే తెలపండి

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: శరీరం పై స్పర్శలేని మచ్చలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యులు మహమ్మద్ షాద్ కోరారు. శనివారం ఆయన క్రోసూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కుష్ఠువ్యాధి గుర్తించే కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరించారు. ఈనెల17నుంచి 30 వరకు వ్యాధిని గుర్తించేందుకు ఇంటింటా సర్వే జరుగుతోందని ఆరోగ్యవిస్తరణాధికారి శ్యాంసన్ తెలిపారు. ఆరోగ్యసిబ్బంది శివుడు, అంజమ్మ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: బాలల హక్కుల వారోత్సవాలను మాచర్ల మండలం కొప్పునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా మహిళా సంక్షేమ శాఖ, శిశు సంరక్షణ విభాగం అధికారి ఎన్.శైలజ విద్యార్థులకు, తల్లిదండ్రులకు బాలల హక్కుల గురించి అవగాహన కల్పించారు. పిల్లలకు శారీరకంగా, మానసికంగా, నైతికంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే హక్కు ఉందన్నారు. హెచ్ఎం నాగమణి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. బాలలు ఆపదలో సహాయం కోసం 1098 టోల్‌ఫ్రీ అందుబాటులో ఉందన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకించాలని, ఉన్నత చదువులు చదువుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, దుర్గి మండల సూపర్‌వైజర్ నాగేంద్రమ్మ, పి.రామకృష్ణారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, బోస్, నారాయణ, పీడీ ఆర్.బ్రహ్మయ్య పాల్గొన్నారు..

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : మాచర్ల పట్టణ పోలీసు స్టేషన్లో స్వచ్ఛంద్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని సీఐ వెంకట రమణ నేతృత్వంలో పోలీసులు శనివారం చేపట్టారు. స్టేషన్ పరిసరాలు, చుట్టుపక్కల రహదారులు, పార్కింగ్ స్థలాలను శుభ్రం చేశారు. సీఐ మాట్లాడుతూ స్వచ్ఛ కార్యక్రమాలను ప్రభుత్వమే చేయాల్సిన పని లేదని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకటరావు, అనంతకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఆత్మీయ కలయిక.. ఆనంద వీచిక

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 1983-84 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఉత్సాహంగా జరిగింది. బిగ్‌హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ షేక్ చాంద్‌పాషా మిత్రులందరినీ ఒక దగ్గరకు చేర్చారు. 41 సంవత్సరాల తర్వాత సుదూర ప్రాంతాల నుంచి వచ్చి కలుసుకున్నారు. ఆనందాలు పంచుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బాలునాయక్ సబ్‌ఇన్‌స్పెక్టర్, చాగంటి పద్మ ఉపాధ్యాయురాలు, డేనియల్ దయాకర్ ప్రొఫెసర్, జక్కి ప్రభాకర్ ఉపాధ్యాయులు, జి.వసంత, మహమ్మద్ ఇంజినీరు, రత్నకుమారి, హన్నాకుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చేతుల శుభ్రతతో ఆరోగ్యం


చేతులు శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

అచ్చంపేట, పెదకూరపాడు, న్యూస్‌టుడే: చేతులు పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన జీవితంతో పాటు పలురకాల అంటువ్యాధులు రాకుండా ఉంటాయని ఎంపీపీ స్వర్ణమ్మబాయి, ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక జడ్పీపాఠశాల ఆవరణలో స్వచ్ఛఆంధ్రస్వర్ణఆంధ్రలో భాగంగా చేతుల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంఈవో ప్రసాదరావు, పి.హెచ్.ఎన్ పార్వతి, ఆశా, అంగన్‌వాడికార్యకర్తలు పాల్గొన్నారు. • రక్తపోటు, మధుమేహంతోపాటు జీవనశైలి జబ్బులపై పెదకూరపాడు శ్రీకాకతీయ జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సేవా విభాగం విద్యార్థులు మండల పరిధిలోని లగడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో శనివారం సర్వే నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించారు.

అవీ ఇవీ

రక్త నమూనాల సేకరణ

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మైక్రో ఫైలేరియా రక్త నమూనాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం రాత్రి మాచర్ల మండలంలోని పోలేపల్లి గ్రామంలో అధికారులు, ఆరోగ్య సిబ్బంది సేకరించారు. గ్రామంలోని ప్రజల నుంచి రాత్రి వేళల్లో విస్తరించే ఫైలేరియా బ్యాక్టీరియా గుర్తింపు కోసం రక్తనమూనాలను సేకరిస్తున్నట్లు అధికారి లక్ష్మయ్య పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఈనెల 12 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నామన్నారు.

బొల్లవరంలో పోలీసు పికెట్

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : మండలంలోని బొల్లవరంలో రెండు సామాజికవర్గాల మధ్య గొడవ జరిగడంతో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. గురువారం గ్రామంలో జరిగిన గొడవ నేపథ్యంలో గ్రామస్థుడు రవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికుడు హరితోపాటు మరో నలుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసు వివరాలను సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు వెల్లడించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. సీఐ కిరణ్, ఎస్సై అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

తేరాలలో చెంచుల గృహప్రవేశం

దుర్గి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని తేరాల చెంచుకాలనీలో నిర్మాణం చేసిన గృహాల్లో శనివారం లబ్ధిదారులు గృహప్రవేశం చేశారు. ఎంపీడీవో సుగుణ పాల్గొని మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న మిగిలిన గృహాలను త్వరితగతిన పూర్తిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాణి, ఏలేషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాలువలో మొసలి సంచారం

అనుపాలెం(రాజుపాలెం), న్యూస్‌టుడే: అనుపాలెంలో సమీపంలో బెల్లంకొండ బ్రాంచి కాలువలో మొసలి సంచరిస్తుండటంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. రైలు పట్టాలు దాటిన తరువాత మొసలి రోజూ కాలువ నుంచి బయటకు వచ్చి వరి పొలాల్లో తిరుగుతోందని రైతులు వాపోయారు. జన సంచారం ఉన్నప్పుడు కాలువలోకి వెళ్లటం, ఎవరూ లేనపుడు పైకి వస్తోందన్నారు. అధికారులు మొసలిని పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్టేషనరీ సామగ్రి అందజేత

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పెదకూరపాడు నియోజకవర్గ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు గంగినేని వెంకటేశ్వర్లు(చిన్న) జన్మదినం సందర్భంగా శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెదకరపాడు సీహెచ్‌సీకి ఓపీ సీట్లు, స్టేషనరీ అందించారు. ఆసుపత్రిలోని ఇన్‌పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. లింగంగుంట్ల ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు రాతసామగ్రి అందించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్, నేతలు ఉన్నారు.

సంపద సృష్టికి కృషి

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : గ్రామాల్లో ఘనవ్యర్థాల నిర్వహణ మెరుగ్గా చేపట్టి వ్యర్థాలతో సంపద సృష్టికి సమష్టి కృషి చేయాలని ఎంపీడీవో రత్నం సూచించారు. అసిస్ట్, ఐటీసీల ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా చూడాలన్నారు. ఘనవ్యర్థాల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వీవోఏలు, సీఆర్‌పీలకు శిక్షణ ఇచ్చారు.

లఘుచిత్ర పోటీలో ప్రతిభ

నందిగామ(సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పోలీసుశాఖ నిర్వహించిన లఘుచిత్ర పోటీలో సత్తెనపల్లి మండలం నందిగామకు చెందిన యువకుడు నాగండ్ల వాసు గోవర్ధనాచారి (వన్స్‌మోర్ వాసు) ప్రతిభ కనబరిచాడు. తెలంగాణా డీజీపీ బి.శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రథమ బహుమతి, జ్ఞాపికను అందజేశారు. వాసును శనివారం గ్రామస్థులు అభినందించారు.

జయవర్ధనరెడ్డి విగ్రహం ఆవిష్కరణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఈఏడాది జూన్ 18న వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలో జరిగిన తొక్కిసలాటలో స్థానిక వైకాపా యువ నాయకుడు పాపసాని జయవర్ధనరెడ్డి మృతి చెందాడు. అతని విగ్రహాన్ని పట్టణంలోని 16వ వార్డులో వైఎస్సార్ విగ్రహం పక్కనే నూతనంగా ఏర్పాటు చేశారు. ఆ విగ్రహాన్ని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త సుధీర్‌భార్గవరెడ్డి శనివారం ప్రారంభించారు.

పుస్తక పఠనం.. విజయాలకు సోపానం


పుస్తకప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

న్యూస్‌టుడే, బృందం: పుస్తక పఠనం విజయాలకు సోపానం అవుతుందని విశ్రాంత గ్రంథాలయ అధికారిణి వాణి అన్నారు. పట్టణంలోని అమరావతి బస్టాండ్ కూడలిలోని గ్రంథాలయంలో వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. సత్తెనపల్లి, మాచర్ల, పెదకూరపాడు నియోజకవర్గాల్లోని గ్రంథాలయాల్లో శనివారం వారోత్సవాలను పురస్కరించుకుని పుస్తకప్రదర్శన నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నిత్య జీవితంలో ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని వక్తలు సూచించారు.

‘ట్రాక్’లో పెట్టారు.. చాకచక్యంగా పట్టారు!

పోలీసుల అదుపులో తప్పించుకు తిరుగుతున్న నిందితుడు

సింధియా, న్యూస్‌టుడే : ఆరేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతున్న ఓ నిందితుడు ఎట్టకేలకు శనివారం పోలీసులకు చిక్కాడు. దీనికి సంబంధించి మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లాకు చెందిన బి.జె.కబాసి లారీడ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. 2020 ఫిబ్రవరి 13న కోరమాండల్ కంపెనీలో లోడింగ్ కోసం సంస్థ నాలుగో గేటు వద్ద లారీని పెట్టాడు. కంపెనీ సెక్యూరిటీ గార్డులు లారీని తనిఖీ చేయగా 50 కేజీల గంజాయిని గుర్తించారు. మల్కాపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు రాక తెలుసుకున్న డ్రైవర్ కబాసి పరారయ్యాడు. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు ఒడిశాకు వెళ్లినా. ఆ సమయంలో స్థానిక పోలీసులు సహకరించకపోవడంతో నిందితుడిని పట్టుకోవడం సాధ్యం కాలేదు. ఇటీవల నగర సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో మన పోలీసులు మళ్లీ అక్కడకు వెళ్లగా.. నిందితుడు దొరకలేదు కానీ.. కుటుంబ సభ్యులు, స్థానికులతో మాట్లాడారు. దీనివల్ల కబాసీ పల్నాడు జిల్లా మాచర్లలో లారీడ్రైవర్‌గా పనిచేస్తున్నట్టు తెలిసింది. పోలీసులు తన కోసం గాలిస్తున్న విషయం తెలుసుకున్న నిందితుడు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తూ గాజువాక వచ్చాడు. శనివారం కోర్టు సమీపంలోకి రాగా.. అప్పటికే అతని చరవాణీని ట్రాక్‌లో ఉంచిన పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసుని సీఐ అప్పారావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

దుమ్ము దుమారం..!

ధూళి కళ్లల్లోపడి నిత్యం ప్రమాదాలు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే


తరచూ ప్రమాదాలు జరుగుతున్న మట్టిరోడ్డు ఇదే

లైమ్‌సిటీలోని జానపాడు రోడ్డులో రైల్వే పై వంతెన నిర్మాణ పనులు నెల నుంచి జరుగుతున్నాయి. వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.50.5 కోట్లు కేటాయించింది. అలానే రాష్ట్రం ప్రభుత్వం విద్యుత్తు స్తంభాలు పక్కకు మార్చటానికి రూ.96 లక్షలు, తాగునీటి పైపులైన్లు మార్చటానికి రూ.1.30 కోట్లు కేటాయించింది. ఒకవైపు మురుగునీరు పారుదల కాల్వలు రైల్వేగేటు నుంచి జానపాడువైపు వేస్తున్నారు. అటువైపు వంతెన పిల్లర్లు నిర్మాణానికి రోడ్డు మధ్యలో గోతులు తీసి పిల్లర్లు నిర్మాణం చేస్తున్నారు. మురుగునీరు కాల్వ నిర్మాణానికి తీసిన మట్టిని రోడ్డు మీద పోయటం వల్ల వాహనాలు వచ్చే పోయేటప్పుడు దుమ్మూధూళి లేస్తోంది. అటుగా వెళ్లే వాహనదారులు, ప్రజలు చాలా అసౌకర్యానికి గురవుతున్నారు. జానపాడు రోడ్డులోని రైల్వేగేటు నుంచి వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి గుడి వైపు పెద్ద వాహనాలు తిరగటం మూలంగా గోతులు పడ్డాయి. ద్విచక్ర వాహనదారులు పడి గాయపడుతున్నారు. వాహనదారుడు పడిపోయి వెన్నెముకకు గాయమైంది. మరో వ్యక్తి వాహనంపై నుంచి పడి గాయపడ్డారు. మాస్కులు పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, నీళ్లు అయినా చల్లించాలని, సర్వీసురోడ్డు నిర్మాణం చేయాలని వాహనదారులు కోరుతున్నారు. గతవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలోనూ ఇదే సమస్యపై సభ్యులు లేవనెత్తారు. సర్వీసురోడ్డు నిర్మాణం చేయించాలని కోరారు. ఇప్పటికైనా రోడ్లు భవనాలశాఖ అధికారులు సర్వీసురోడ్డును నిర్మాణం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గాంధీ సెంటర్ బ్రాంచ్-20491, సత్తెనపల్లి, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-522265

స్వాధీనత ప్రకటన
(APPENDIX-IV) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002
రూల్ 8(1) ననుసరించి (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీ సెంటర్ బ్రాంచ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.19.08.2025** నాటికి HTL A/c No.**43014603947** కు **రూ.11,46,529/-** (అక్షరాల పదకొండు లక్షల నలభై ఆరు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు HTL A/c No.**43115341250** కు **రూ.18,37,401/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల ఒక్క రూపాయి మాత్రమే) మరియు CC A/c No.**42549198630** కు **రూ.10,14,128/-** (అక్షరాల పది లక్షల పద్నాలుగు వేల నూట ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మూడు లోన్‌ల మొత్తం బకాయి **రూ.39,98,058/-** (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల తొంభై ఎనిమిది వేల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : 1) శ్రీమతి బచ్చు లక్ష్మి, భర్త : వెంకట ప్రవీణ్ గుప్తా**, డోర్ నెం. 21-1-18/A, గుండెపూడివారి వీధి, అచ్చంపేట రోడ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా-522403. **సహ-ఋణగ్రహీత : 2) శ్రీ బచ్చు వెంకట ప్రవీణ్ గుప్తా, తండ్రి : వెంకట లక్ష్మీ నరసింహం**, డోర్ నెం. 21-1-18/A, గుండెపూడివారి వీధి, అచ్చంపేట రోడ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా-522403. **3) M/s పవన్స్ మొబైల్ ప్లానెట్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి బచ్చు లక్ష్మి, భర్త : వెంకట ప్రవీణ్ గుప్తా**, డోర్ నెం.18-1-64, భవిరిశెట్టి వారి వీధి, గాంధీ చౌక్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా-522403. వారిని కోరుతూ **తేది.19.08.2025** న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 & 9 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **11.11.2025**న లాంఛనాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది.19.08.2025** నాటికి **రూ.39,98,058/-** (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల తొంభై ఎనిమిది వేల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీ సెంటర్ బ్రాంచ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్-జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, డి నెం.2-A3, 2-B1, 2-B3, 2-A1, ప్లాట్ నెంలు. 9,10,11,12,13,14, L.P No.23/2015/GNT/APCRDA నందు విస్తీర్ణం 14874.2 చ॥గ॥లు స్థలంతో పాటు "షణ్ముఖ్ రాయల్" అపార్ట్‌మెంట్ బ్లాక్ నెం.A,B,C,D,E,F,G,H,I మరియు J తో సమీప డోర్ నెం.1-1-134/2 నందు కలదు. హద్దులు : తూర్పు : ఓపెన్ స్పేస్ – 252'.9", దక్షిణం : ఇతరుల భూమి – 492'5", పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు – 310'.06", ఉత్తరం : 50 అ॥ల వెడల్పు రోడ్డు – 460'.0".

షెడ్యూల్-బి : 'ఎ' షెడ్యూల్ స్థలం నందు చెప్పబడిన విస్తీర్ణం 14874.2 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 58.00 చ॥గ॥లు లేదా 48.49 చ॥మీ॥లు స్థలంలోని "షణ్ముఖ్ రాయల్" గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లింత్ ఏరియా 1269.70 చ॥అ॥లుతో కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ నెం.15 తో కలిపి డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.102 తో కలదు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.**3731/2020**, తేది.**05.08.2020** ప్రకారం శ్రీమతి బచ్చు లక్ష్మి, భర్త : వెంకట ప్రవీణ్ గుప్తా గారికి చెందినది. హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : మెట్లు మరియు ఓపెన్ టు స్కై.

తేది : 11.11.2025
ప్రదేశం : సత్తెనపల్లి

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి వినతి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై గిరిజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీనునాయక్ కలెక్టర్ కృతిక శుక్లాను కలిసి వినతిపత్రం అందజేశారు. చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలోని గురుకుల పాఠశాల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి మండలంలోని కమ్మవారిపాలెం వద్ద స్థలం కేటాయించి రూ.4.36 కోట్ల నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టలేదన్నారు. ప్రస్తుత పాఠశాలలో మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. పట్టణంలో సుగాలీకాలనీలోని పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేవన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో ఆర్టీసీ కాలనీ పార్కు సమీపంలో పైప్‌లైన్ లీకై నీరు వృథాగా పోతోంది. - **శ్రీనివాస్.**
✔ మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికడతాం. - **మణికుమార్, పురపాలక సంఘ ఏఈ. - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

? మండల కేంద్రం యడ్లపాడు నుంచి లింగారావుపాలెం, జగ్గాపురం, కారుచోల, నాదెండ్ల గ్రామాలను కలిపే రోడ్డు అధ్వానంగా ఉన్నాయి. రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - **సంబూరి శ్రీనివాసరావు, కంకర క్వారీ యజమాని, యడ్లపాడు**
✔ యడ్లపాడు- లింగారావుపాలెం రోడ్డు మరమ్మతు పనులను త్వరలో ప్రారంభిస్తాం. మిగిలిన రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. - **సురేష్, జేఈ, ఆర్‌అండ్‌బీ. - న్యూస్‌టుడే, యడ్లపాడు**

? పట్టణంలో రైల్వేస్టేషన్ నుండి ప్రకాష్‌నగర్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఆర్‌యూబీ వంతెన కింద నిత్యం మురుగు నీరు నిలిచి ఉంటోంది. వంతెన శ్లాబ్ నుండి నీళ్లు కారుతూ వాహనచోదకులపై పడుతున్నాయి. దుర్వాసన వస్తోంది. - **మహేష్**
✔ ఆర్‌యూబీ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు సిబ్బందిచే శుభ్రం చేయిస్తాం. - **రమాదేవి, పారిశుద్ధ్య అధికారిణి**

– న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

కళ్లెదుటే నీళ్లున్నా.. గొంతు తడవదు

ఆరునెలలుగా ఇస్సపాలెం వాసుల ఇక్కట్లు



నిరుపయోగంగా మారిన చెరువు

ఇస్సపాలెం (నరసరావుపేట సెంట్రల్), న్యూస్‌టుడే

మండలంలో ఇస్సపాలెం గ్రామస్థులు తాగునీటి కోసం ఆరు నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి చెరువు, మంచినీటి ట్యాంక్ ఉన్నా ప్రజలకు మాత్రం నీరు అందని పరిస్థితి. దీంతో తాగునీటికి ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. పైప్‌లైన్ల నిర్మాణంలో తలెత్తిన ఇబ్బందుల కారణంగా తాగునీటి సరఫరా కష్టమైందని అధికారులు చెప్పటం విశేషం.

చేతిపంపులే ఆధారం.. గ్రామంలో తాగునీటి చెరువు నిండా నీటితో ఉన్నా నిరుపయోగంగా మారింది. చెరువు నుంచి నీరు రావటం లేదు. బోరు నుంచి ట్యాంకుకు నీరు ఎక్కించి సరఫరా చేసే వ్యవస్థ పడకేసింది. ప్రజలకు చేతిపంపులే ఆధారం అయ్యాయి. చేతి పంపుల నుంచి వచ్చే నీటిని వినియోగించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అవి లేక పోతే తమ పరిస్థితి మరింత అధ్వానంగా ఉండేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే మంచినీటి ట్యాంక్ వద్ద ఉండే ఫిల్టర్ బెడ్‌లు పాడై నిరుపయోగంగా మారాయి.

నత్తనడకన పైపులైన్ల పనులు.. జల్‌జీవన్ కింద ఇంటింటికీ పైపులైన్లు ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రూ.98 లక్షలు మంజూరయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకానికి నిధులు వచ్చినా పనులు ప్రారంభించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు ప్రారంభమయ్యాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా సమయం ఉందన్న నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ పనులు నత్తనడకన చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో, తమకు తాగునీరు ఎప్పుడు సరఫరా చేస్తారోనని ఎదురు చూస్తున్నారు.

గ్రామ జనాభా:	3975
పబ్లిక్ కుళాయిలు:	45
చేతి పంపులు:	33

త్వరలో నీరందిస్తాం.. జల్‌జీవన్ పనుల్లో భాగంగా వాటర్ ట్యాంక్, ప్రధాన పైప్‌లైన్ మధ్య అనుసంధానం తెగడంతో ప్రస్తుతం తాగునీటి సరఫరా ఆగిపోయిందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జానీబాషా తెలిపారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి నీరందిస్తామన్నారు. చెరువు నుంచి నీరు ఎందుకు సరఫరా చేయటం లేదన్న ప్రశ్నకు నీరు వాసన వస్తుందని, చెరువులో బెడ్ నిర్మాణం చేయాల్సి ఉందని, దానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.

ఫిల్టర్‌బెడ్లలో పెరిగిన పిచ్చిమొక్కలు

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు

మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు, పక్కన డ్వామా పీడీ సిద్దలింగమూర్తి

వినుకొండ, న్యూస్‌టుడే: సూపర్-6 పథకాలను అర్హులకు అందించేందుకు శ్రద్ధ పెట్టి పనిచేయాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పవద్దని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సూచించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డు సచివాలయాల్లో కొందరు సిబ్బంది ప్రజల నుంచి నగదు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది కొరత ఉన్న చోట పనులు కుంటుపడకుండా డిప్యుటేషన్‌పై నియమించాలని సచివాలయాల జిల్లా అధికారి వెంకటరెడ్డికి సూచించారు. డ్వామా పీడీ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సిద్దలింగమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనలకనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, మున్సిపల్ కౌన్సిలర్ షకీల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : అనారోగ్య సమస్యలు, ఆపదలో ఉన్న వారిని కూటమి ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకుంటుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. యడ్లపాడు, నాదెండ్ల మండలాల్లో 24 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.12.70 లక్షల విలువైన చెక్కులను చిలకలూరిపేట క్యాంప్ కార్యాలయంలో శనివారం అందజేశారు. పేదలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

నాణ్యతలో రాజీ వద్దు

రన్నింగ్ ట్రాక్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలో పనుల పూర్తిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు సూచించారు. స్టేడియంలో గడ్డి, పిచ్చి మొక్కల తొలగింపు, రన్నింగ్ ట్రాక్ మరమ్మతు పనుల పురోగతిపై ఆయన శనివారం సమీక్షించారు. అభివృద్ధి పనులు పూర్తయితే స్థానిక యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఇది మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్టేడియంలో పనులు చేస్తున్న కార్మికుల సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళాలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో పులుపులవారి వీధిలోని శ్రీవీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. పట్టణానికి చెందిన తిరుమలశెట్టి అమరనాథ్ ప్రోత్సాహంతో హైదరాబాద్‌కు చెందిన గుడికల్ విజయకుమార్, రాజ్యలక్ష్మి దంపతులు రూ.1,01,116 ఆలయ నిర్మాణానికి అందజేశారు. చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన జీఆర్ దత్తాత్రేయ రూ.11,116 ఆలయ కమిటీకి అందజేశారు. కమిటీ సభ్యులు వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, కోవూరి శివశ్రీనుబాబు, సబ్నివిసు వెంకటరమణారావు, బత్తుల విష్ణు ఉన్నారు.

దాతలతో ఆలయ కమిటీ సభ్యులు

స్లాట్ నమోదు కాక దివ్యాంగులకు అవస్థ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ల కోసం సదరం ధ్రువీకరణ పత్రాల జారీని శనివారం ప్రారంభించింది. మండలంలో అర్హులైన దివ్యాంగులు గ్రామ సచివాలయాల వద్దకు వెళ్లి స్లాట్లు బుక్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. ఇలా నమోదు చేసుకునే క్రమంలో ఓటీపీ వచ్చినప్పటికీ కొందరికి సబ్మిట్ కాకపోవడంతో పాటు స్లాట్ జీరోగా చూపిస్తుండటంతో వారు అయోమయానికి గురయ్యారు. రోజంతా ఇదే పరిస్థితి ఉందని దివ్యాంగులు వాపోయారు.

సైబర్ మోసాలపై అవగాహన అవసరం

బొప్పూడి(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలో బొప్పూడి పరిధిలోని స్పిన్నింగ్ మిల్లు కార్మికులకు సైబర్ మోసాలు, మత్తుపదార్థాల వినియోగంతో అనర్థాలు, మహిళల రక్షణపై గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నెంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించి, సమీప పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

నూజండ్ల, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు పనిచేస్తున్నాయని ఛైర్మన్ బచ్చు అంజిరెడ్డి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల జాతీయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నూజండ్ల సొసైటీలో పతాకావిష్కరణ అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. తక్కువ వడ్డీకే సొసైటీ ద్వారా రైతులకు రుణాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఈవో గంగినేని శ్రీనివాసరావు, సర్పంచి వెంకటస్వామి, డైరెక్టర్ గంగినేని బ్రహ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

21న మండల సర్వసభ్య సమావేశం

శావల్యాపురం, న్యూస్‌టుడే : శావల్యాపురం మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 21న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య తెలిపారు. ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని, అనిల్ కుమార్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల ఆమోదం, వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్ష, చేపడతామని, మండల స్థాయి అధికారులంతా హాజరుకావాలని కోరారు.

దిగుబడి అంచనాకు పంట కోత ప్రయోగాలు కీలకం: డీఏవో

మాట్లాడుతున్న జగ్గారావు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: పంట దిగుబడి అంచనా వేయడానికి, వ్యవసాయ ప్రణాళికకు, పంట బీమా నిర్ణయాలకు పంట కోత ప్రయోగాలు దోహదపడతాయని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు సంబంధించి పంట కోత ప్రయోగాలు, పంట కోత వివరాల సేకరణపై మండలస్థాయి అధికారులకు శనివారం జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది పంట దిగుబడులు అంచనా వేయాలన్నారు. డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారిణి డి.సూర్యకుమారి మాట్లాడుతూ జిల్లాలో 2025 ఖరీఫ్‌లో, 2025-26 రబీలో నిర్వహించాల్సిన పంటల వివరాలు, దిగుబడుల అంచనాలను ఏపీ సీఎఫ్‌ఎస్‌ఎస్, ఎన్‌సీఐపీ యాప్‌లలో ఎలా నమోదు చేయాలో అవగాహన కల్పించారు. గురజాల డివిజనల్ గణాంక అధికారి ఆయుబ్ దిగుబడి అంచనా గణించే విధానంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో గుంటూరు ఎన్ఎస్ఎస్ స్టాటిస్టికల్ అధికారి హనుమంతరావు, డీఏవో కార్యాలయ ఏడీఏ హనుమంతరావు, ఏడీఏలు, ఏవోలు, ఉద్యానశాఖ అధికారులు, బీమా కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మహిళలు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి అన్నారు. మండలంలోని ములకలూరు, రావిపాడు గ్రామాల్లో పీఎంఈజీపీ పథకం కింద మంజూరైన రెండు ఎంబ్రాయిడరీ యూనిట్‌లను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి మహిళ సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకునేందు ముందుకు రావాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవటమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించేలా ఎదగాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం డేవిడ్, ఏపీఎం భరత్, సీసీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

హత్యా రాజకీయాల్లో వైకాపాది అందెవేసిన చెయ్యి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : విశాఖ భాగస్వామ్య సదస్సు ఖ్యాతి రాష్ట్రానికి, చంద్రబాబుకు దక్కకూడదనే దురుద్దేశంతో హత్యానేరాల్లో ఆరితేరిన అవినీతి పరులు తితిదే మాజీ ఉద్యోగి సతీష్‌ను చంపేశారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో దోషులు ఎప్పటికీ తప్పించుకోలేరని, సతీష్‌ను చంపిన వారికి చట్టప్రకారం శిక్ష తప్పదన్నారు. చంద్రబాబు నాయకత్వ పటిమను చూసి వైకాపా నేతలు ఓర్వలేకపోతున్నారన్నారు. ఆ క్రమంలోనే అలజడులు, అశాంతి సృష్టించే కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

అయ్యప్పకు పుష్పయాగం

నేడు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: సత్తెనపల్లి రోడ్డులోని అయ్యప్పస్వామి దేవస్థానంలో మండలపూజ కార్యక్రమాల్లో భాగంగా స్వామి వారికి 27 రకాల పూలతో ఆదివారం యాగం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం నిత్యపూజల అనంతరం నక్షత్ర పుష్పయాగం, పూర్ణాహుతి ఉంటాయన్నారు. జనవరి 14వతేదీ వరకు దీక్షాపరులకు మధ్యాహ్నం సద్ది అందిస్తామని భక్తులు వినియోగించుకోవచ్చని తెలిపారు. సాయంత్రం పడిపూజ కార్యక్రమం ఉంటుందని భక్తులు హాజరు కావాలని కోరారు.

నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల.. శావల్యాపురం: శావల్యాపురంలో శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ మద్దినేని హరిబాబు, కేతేపల్లి వెంకటేష్ శనివారం తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి అమ్మవారి పుట్ట వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని, సాయంత్రం 4 గంటలకు నాగరాజ జెండా గ్రామోత్సవం నిర్వహిస్తామని, రాత్రికి దేవాలయం వద్ద అమ్మవారి జీవిత చరిత్రపై కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి దేవాలయం వద్ద ప్రత్యేక పుట్ట ఏర్పాటు చేసి శనివారం రాత్రి భజన చేపట్టారు.

మహా పంచభూత లింగేశ్వరుడి ప్రతిష్ఠ

రేపు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: పరమ శివుడిని మహా పంచభూత లింగేశ్వరస్వామి రూపంలో మార్కాపురం రోడ్డులోని డాలర్ సిటీ వద్ద ఈనెల 17న సోమవారం ప్రతిష్ఠించనున్నట్లు నిర్వాహకుడు యెండ్లూరి సతీష్ తెలిపారు. తిరుపతికి చెందిన పురోహితుడు రత్నాకరం సాయిమాధవాచార్యుల ఆధ్వర్యంలో తొలిరోజు శనివారం విఘ్నేశ్వరుడి పూజ ప్రారంభించారు. మూడ్రోజుల పాటు హోమాలు, పూజలు, అర్చనలు న్విహించనున్నట్లు పేర్కొన్నారు. 17న ఉదయం 9.12 నుండి 10.08 గంటల మధ్య పంచభూత లింగేశ్వరుడు, నందీశ్వరుడు, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ జరుగుతుందన్నారు.

ఆదివాసీల ఆరాధ్యుడికి ఘన నివాళి

వినుకొండ: భాజపా నాయకుల విజయోత్సవ ర్యాలీ

వినుకొండ, యడ్లపాడు, న్యూస్‌టుడే: ఆదివాసీల ఆరాధ్యదైవం బిర్సా ముండా అని భాజపా నాయకులు కొనియాడారు. ఆదివాసీ నాయకుడి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సేవలను స్మరించుకున్నారు. మండల, జిల్లా కమిటీలు ఏర్పాటైనందున ఎన్నికలకు ముందు ఏర్పాటు చేసిన నియోజకవర్గం, జిల్లా కన్వీనర్ల వ్యవస్థ రద్దు అయిందని భాజపా జిల్లా అధ్యక్షులు ఏలూరి శశికుమార్ వినుకొండలో తెలిపారు. బిహార్‌లో ఎన్డీఏ గెలుపు చారిత్రాత్మకమని పాకిస్థాన్‌పై భారత్ ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రజల మద్దతుగా ఉన్నట్లు తాము భావిస్తున్నామన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా స్తూపం సెంటర్‌కు చేరుకుని టపాసులు కాల్చి మిఠాయిలు పంచారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు, ఉపాధ్యక్షురాలు గొడవర్తి సుజాత, జిల్లా కార్యదర్శి జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. యడ్లపాడులో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎన్.ఈశ్వర్ రంజిత్, పార్టీ మండల అధ్యక్షుడు టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష నేర్చితే పరభాషలు సులువు

నరసరావుపేట అర్బన్, సంతగుడిపాడు(రొంపిచర్ల), చిలకలూరిపేట పట్టణం, చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, నూజండ్ల, ఈపూరు, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి ఉన్నతిలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని కవులు, వక్తలు, గ్రంథాలయాధికారులు అన్నారు. విద్యార్థులు మాతృభాషను నేర్చుకుంటే ఇతర భాషలు నేర్వడం సులువన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని శాఖా గ్రంథాలయాల్లో వారోత్సవాల సందర్భంగా పుస్తక పఠనం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పద్యాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, కథల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సంతగుడిపాడులో కవి సుబ్బారావు, యడ్లపాడులో యూనియన్ బ్యాంకు మేనేజర్ విజయ గవాష్కర్ పాల్గొన్నారు.

చిలకలూరిపేట: వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కారులో ప్రయాణిస్తూ వ్యక్తి అనుమానాస్పద మృతి

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

సురేష్‌బాబు (పాత చిత్రం)

యడ్లపాడు, న్యూస్‌టుడే: వ్యాపార భాగస్వాములతో కలిసి కారులో వెళుతున్న వ్యక్తి పురుగు మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు... బాపట్ల జిల్లా చినగంజాం మండలం గోసనపూడికి చెందిన పోదస్వాతి, సురేష్‌బాబు (45) దంపతులు కర్ణాటకలో పదేళ్లుగా ఎరువుల వ్యాపారం చేస్తున్నారు. సురేష్‌బాబు తల్లి లక్ష్మి గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో ఈమె బాగోగులు చూడటానికి నెల నుంచి అతను అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో తమ వ్యాపార సహచరులు సతీష్, గోవిందరెడ్డి మరో వ్యక్తి గిరీష్‌తో కలిసి ఈనెల 12న కారులో గుంటూరు నుంచి ఇంకొల్లు వెళుతూ సురేష్‌బాబు బోయపాలెం వద్ద అకస్మాత్తుగా పురుగు మందు తాగాడు. వెంటనే అతన్ని సహచారులు కేఎంసీ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. చికిత్స పొందుతూ అతను 13న మృతి చెందాడు. వ్యాపార సంబంధ ఆర్థిక వివాదాల కారణంగా కారులో ప్రయాణించిన వారు తన భర్తకు బలవంతంగా విషమిచ్చి ఉండొచ్చని మృతుడి భార్య స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు ఎస్సై శివరామకృష్ణ శనివారం తెలిపారు.

వ్యభిచార కేంద్రంపై దాడి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): పట్టణంలోని పల్నాడు రోడ్డులో ఎస్ఎస్ఎన్ కళాశాల పక్క సందులో ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారం మేరకు ఒకటో పట్టణ ఎస్సై అరుణ శనివారం దాడి చేశారు. అక్కడ ఓ మహిళతో నరసరావుపేట రామిరెడ్డిపేటకు చెందిన పవన్‌కుమార్, రొంపిచర్ల మండలం గోగులపాడుకు చెందిన ఇస్రాయేలు వ్యభిచారం నిర్వహిస్తున్నారని గుర్తించారు. ముగ్గురినీ అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు

అంతర్ రాష్ట్ర దొంగల అరెస్టు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలు అనాల శివ (రావిపాడు, నరసరావుపేట, పల్నాడు జిల్లా), నల్లమల ఎర్రబ్బాయి (కావూరు, చిలకలూరుపేట మండలం)ను శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాల వద్ద శనివారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ వేణుగోపాల్ తెలిపారు. ఈమేరకు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెట్రోలు బంకులో పనిచేస్తూ స్వైపింగ్ యంత్రం ద్వారా నగదు స్వాహా చేయడం వీరు తెలుసుకున్నారు. వీరితో పాటు నగదు సులువుగా సంపాదించాలనే ఆలోచనతో శ్రీనివాసులు, నరేంద్ర రెడ్డి, రవికుమార్, శౌరి అనే వారు వివిధ పెట్రోలు బంకుల్లోని స్వైపింగ్ యంత్రాలు, బైకులు అపహరించి నగదు స్వాహా చేస్తున్నారు. కర్నూలు, నంద్యాల, భీమవరం, నాగర్ కర్నూలు, మాచవరం, జలదంకి, సంగం ప్రాంతాల్లో వీరు చోరీలకు పాల్పడ్డారు. సీఐ గంగాధర్ ఏర్పాటు చేసిన స్పెషల్ టీం ద్వారా సమాచారం రావడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు.

టీఎస్ ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రొంపిచర్ల విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద రాష్ట్రీయ రహదారి దాటుతున్న ద్విచక్ర వాహన చోదకుడిని తెలంగాణ ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాదు నుంచి కందుకూరు వెళ్తున్న బస్సు అద్దంకి-నార్కెట్ పల్లి రాష్ట్రీయ రహదారి పరిధిలో రొంపిచర్ల వద్ద నరసరావుపేట నుంచి ఈపూరు మండలం బొగ్గరం వెళుతున్న వ్యక్తిని ఢీకొంది. తీవ్ర గాయాలైన అతన్ని పట్టణంలోని ఏరియా వైద్యశాలకు తరలించారు. బాధితుడు బొగ్గరం ఎస్టీ కాలనీ సమీపంలో ఓ కోళ్ల ఫారం వద్ద పనిచేసే కార్మికుడని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. బస్సులో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్సును కందుకూరు పంపి అదనపు డ్రైవర్‌ను పోలీసుస్టేషన్‌లో ఉంచారు.

శివుడికి నాగాభరణం

వినుకొండ: రుద్రాక్ష మండపంలో మూలవిరాట్

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో పాత మార్కెట్ వద్ద ప్రసన్న రామలింగేశ్వర స్వామికి శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు ఇత్తడి రుద్రాక్ష మండపం, మకర తోరణం, నాగాభరణాన్ని శనివారం సమర్పించారు. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అయ్యప్పకు పూజలు

చిలకలూరిపేట పట్టణం: చిలకలూరిపేట మార్కెట్ ప్రాంతంలో గురుస్వామి జొన్నలగడ్డ ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ, కలశ, అభిషేక పూజలను నిర్వహించారు. జై భక్తబృందం పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. అయ్యప్ప, భవాని, శివ మాలధారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

చిలకలూరిపేట పట్టణం, నరసరావుపేట సెంట్రల్, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), వినుకొండ, యడ్లపాడు, రొంపిచర్ల, శావల్యాపురం, ఈపూరు, నూజండ్ల, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం కోసం ప్రజలు మొక్కలు నాటాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో స్వచ్ఛ ర్యాలీలు నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లను శుభ్రం చేసుకోవడంతో పాటు ఆవరణలో చెత్త, పిచ్చిమొక్కలు తొలగించారు. గ్రామాల్లో మురుగు కాలువలు శుభ్రం చేయించారు. విద్యార్థులు చేతులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. చిలకలూరిపేట చైతన్య లిటిల్స్ పాఠశాలలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మొక్కలు నాటారు. వినుకొండ చైతన్య స్కూల్ విద్యార్థులకు పరిశుభ్రతపై శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు అవగాహన కల్పించారు. నరసరావుపేట మండలం పెద్దతురకపాలెంలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే అరవిందబాబు పాల్గొని విద్యార్థులతో చేతులు కడిగించి పరిశుభ్రత గురించి వివరించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆయా మండల కేంద్రాల్లో ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమాలు సాగాయి.

యడ్లపాడు: స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలో 25వ వార్డులోని జాగుపాలెంలో రోడ్డు నిర్మాణానికి పురపాలక సంఘ ఛైర్మన్ ఎస్‌కే రఫాని శనివారం శంకుస్థాప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.5 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్, వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి పాల్గొన్నారు.

సమన్వయం కొరవడి.. అక్రమంగా నిలబడి..

ఆర్డీవో కార్యాలయం ఎదుటే రోడ్డు పక్కన నిర్మిస్తున్న దిమ్మె

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: నరసరావుపేటలో శాఖల మధ్య సమన్వయం కొరవడి అక్రమ కట్టడాలు పెరిగిపోతున్నాయి. ఓ వైపు ఆక్రమణలు తొలగిస్తున్నామని అధికారులు చెబుతుంటే మరో పక్క మున్సిపల్ రోడ్డుపైనే అక్రమ కట్టడాలు వెలుస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఆర్డీవో కార్యాలయం ఎదుట మున్సిపల్ రోడ్డుపై ఓ ప్రైవేటు భవనానికి విద్యుత్తు సరఫరా కోసం ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె నిర్మించడమే దీనికి నిదర్శనం. ఈ మార్గంలో రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే మరో వాహనం ముందుకు కదలని పరిస్థితి. అలాంటి ప్రాంతంలో రోడ్డుపై దిమ్మె నిర్మిస్తున్నా మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడకపోవటం విశేషం. ఈ విషయాన్ని టీపీవో సాంబయ్య దృష్టికి తీసుకెళ్లగా దిమ్మె నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, వెంటనే తొలగిస్తామని చెప్పారు. ఆ ప్రాంత విద్యుత్తు శాఖ ఏఈ సురేంద్రను అడగ్గా మున్సిపల్ రోడ్డుపై నిర్మిస్తే ఏమీ ఇబ్బంది ఉండదన్నారు. నిర్మాణానికి మున్సిపల్ అనుమతులున్నాయా అని ప్రశ్నించగా మౌనం వహించడం కొసమెరుపు.

(c) eenadu

అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో ఆహార పంటలే ముఖ్య పంటలు. వరి, గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలోనే దేశం ప్రధాన వాటాదారుగా ఉంది. వరితోపాటు సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పోషకాహార పంటల సాగులోనూ భారత్ మొదటి స్థానంలో ఉంది. ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడంతోపాటు ఎగుమతుల రూపంలో ఇతర దేశాల ఆకలినీ తీరుస్తోంది. భిన్న వాతావరణ పరిస్థితులు, ప్రాంతాల వారీగా వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న దేశంలో ముఖ్య ఆహార పంటలు, వాటి సాగు అనుకూలతలు, నేలల రకాలు, ఉత్పత్తి పరిమాణాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సంబంధిత పరిశోధనా కేంద్రాల గురించి తెలుసుకోవాలి.

ఆకలిని గెలిచి.. అన్నపూర్ణగా నిలిచి!

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ

ఆహార పంటలు

దేశవ్యాప్తంగా మూడు పంటకాలాల్లో రెండు రకాల పంటలు పండుతాయి. అవి ఆహార పంటలు, వాణిజ్య/ఆహారేతర పంటలు. స్వాతంత్ర్యానికి పూర్వం భారత్ ఆహారధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే స్థితి ఉండేది. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, పంచవర్ష ప్రణాళికల కారణంగా ఆకలి బాధలను దాటుకుని ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. అన్నపూర్ణగా నిలిచింది. 1951లో దేశ జనాభా 36 కోట్లు, సాగు యోగ్య భూమి 13 కోట్ల హెక్టార్లు ఉండగా, నేడు (2025 నాటికి) 146 కోట్ల జనాభా, సాగు యోగ్య భూమి సుమారు 11 కోట్ల హెక్టార్లుగా ఉంది. పారిశ్రామిక అవసరాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాల కోసం వ్యవసాయ భూములు తగ్గుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లు ఉన్నాయి. అందుకు అనుగుణంగా వివిధ రకాల ఆహార పంటలను పండిస్తున్నారు. ప్రధాన ఆహారపు పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న. వీటితో పాటు సిరిధాన్యాలుగా వ్యవహరించే జొన్న, రాగి, సజ్జ, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు పండిస్తున్నారు. సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు/ పోషక ధాన్యాలనీ అంటారు.

వరి

వరి పంట సమృద్ధిగా, విశేషంగా పండాలంటే అనువైన శీతోష్ణస్థితి చాలా అవసరం. ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాలువలు మొదలైన నీటిపారుదల పద్ధతులు, వసతులు కల్పిస్తే వరి బాగా పండుతుంది. దేశంలో అధిక శాతం జనాభా ఆహారపంట వరి. దేశవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు. వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. పంట కాలం 120 రోజులు. వర్షపాతం 150 - 200 సెం.మీ.లు, ఉష్ణోగ్రత సగటున 25 డిగ్రీలు అవసరం. రేగడి, ఒండ్రు, ఇసుక పొర నేలలు అనుకూలం.

* వరి ఉత్పత్తిలో భారత్ గతంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉండేది. ప్రస్తుతం (2024-25) 150 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మొదటి స్థానంలోకి వచ్చింది. ఇదే సమయంలో చైనాలో 145.28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

జొన్న

దీన్ని వర్షాధార పంటగా చెప్పొచ్చు. వర్షపాతం 50 సెం.మీ.ల కన్నా తక్కువగా ఉన్నప్పటికీ, సగటు ఉష్ణోగ్రత 25-35 డిగ్రీలు కావాలి. దక్కన్ పీఠభూమిలోని ప్రజల ప్రధాన ఆహార పంట. జొన్న ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. పంటకాలం నాలుగున్నర నెలలు.

బార్లీ

ఎక్కువగా ఉత్తర భారత్‌లో, ముఖ్యంగా ఉత్తర్ ప్రదేశ్‌లో పండుతుంది. గోధుమ కన్నా తక్కువ నీటివసతులున్న ప్రాంతాల్లో పండిస్తారు. వర్షపాతం 50-70 సెం.మీ., ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల వరకు అవసరం. ఇది భారతదేశ శీతాకాల పంట (రబీ). తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఈ పంటకు అనుకూలం. పంట కాలం ఐదు నెలలు.

ఓట్స్

ఈ పంటకు వర్షపాతం 80-100 సెం.మీ. వరకు, ఉష్ణోగ్రత 15-25 డిగ్రీల వరకు అవసరం. సాగుకు సారవంతమైన నేలలు కావాలి, ఉష్ణ ప్రాంతాలు అనుకూలం.

సజ్జ

వర్షపాతం తక్కువ ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తారు. 30-50 సెం.మీల కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా సరిపోతుంది. ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు తట్టుకుంటుంది. సజ్జ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నిస్సార, తేలికపాటి, నల్లరేగడి నేలలు, మెట్ట ప్రాంతాల్లోని ఎర్రనేలలు ఈ పంటకు అనుకూలం. ఇది ఖరీఫ్ పంట, పంట కాలం నాలుగున్నర నెలలు.

రాగులు

వీటిలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రనేలలు, తేలిక రకం నల్లనేలలు, ఇసుక నేలల్లో పండిస్తారు. నీటిపారుదల ఉన్న మాగాణి నేలల్లోనూ పండిస్తారు. 2024-25కి 180 లక్షల టన్నుల ఉత్పత్తితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రాగులు పండిస్తారు. ఇది ఖరీఫ్ పంట. పంట కాలం మూడున్నర నెలలు.

గోధుమ

ఇది సమశీతోష్ణ ప్రాంతపు పంట. రబీలో ఉత్తర భారతదేశ ప్రధాన పంట. సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీలు, వర్షపాతం 50-75 సెం.మీ. అవసరం. పంటకాలం ఐదు నెలలు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ 2024-25కి రెండో స్థానం(117.5 మి.మెట్రిక్ టన్నులు)లో ఉండగా, చైనా మొదటి స్థానం (140 మి.మెట్రిక్ టన్నులు)లో ఉంది.

మొక్కజొన్న

ఇది పేదల ఆహార పంట. ప్రధానంగా ఖరీఫ్‌లో సాగవుతుంది. పంట కాలం నాలుగు నెలలు. వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 18-27 డిగ్రీల వరకు అవసరం. ఇసుక రేగడి నేలలు అనుకూలం. నేల ఎంత మెత్తగా ఉంటే పంట దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. 2024-25లో దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 423 లక్షల మెట్రిక్ టన్నులు.

కొర్రలు

ఇవి జొన్నల మాదిరిగా ఉండి, గింజలు చిన్న పరిమాణంలో ఉంటాయి. వర్షాకాలంలో సాగు ప్రారంభిస్తారు. జొన్నలకన్నా తక్కువ వర్షపాతం సరిపోతుంది. 2024లో ప్రపంచ కొర్రల ఉత్పత్తిలో 15 మిలియన్ టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది (నైజీరియా, చైనాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి).

ముఖ్యాంశాలు

* ప్రస్తుతం దేశంలో సాగులో ఉన్న భూమి - 11 కోట్ల హెక్టార్లు. * సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు, పోషక ధాన్యాలు అని కూడా అంటారు.



* ప్రపంచ వరి ఉత్పత్తిలో భారత్ స్థానం - ప్రథమ స్థానం. * ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ స్థానం - ద్వితీయ స్థానం. * పేదల ఆహార పంట - మొక్కజొన్న. * జొన్న ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ స్థానం - 5వ స్థానం. * ప్రపంచ సజ్జల ఉత్పత్తిలో భారత్ స్థానం - మొదటి స్థానం. * రాగులు ఎక్కువగా పండించే రాష్ట్రం - కర్ణాటక. * బార్లీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం - ఉత్తర్‌ప్రదేశ్. * కేంద్ర వరి పరిశోధనా కేంద్రం ఉన్న ప్రాంతం - కటక్ (ఒడిశా) * హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో ఉన్న పరిశోధనా కేంద్రం గోధుమ, బార్లీలకు సంబంధించింది. * అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023.

రచయిత:
డాక్టర్ గోపగోని ఆనంద్

కరెంట్ అఫైర్స్

■ అంతర్జాతీయ టీ-20 క్రికెట్ పోటీల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (64 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు.) జ: అర్ష్‌దీప్ సింగ్

■ అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? జ: సెప్టెంబరు 18 (ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది 'ఏచీవింగ్ ఈక్వల్ పే ఫర్ వర్క్ ఆఫ్ ఈక్వల్ వాల్యూ టూ ఎన్స్యూర్ ఉమెన్స్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్, సోషల్ జస్టిస్, అండ్ ఓవరాల్ ఎకనామిక్ గ్రోత్' అనేది 2025 థీమ్.)

మాదిరి ప్రశ్నలు

■ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రాప్యతను పెంచడం, భారతదేశ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా వ్యవహరించడానికి ఇటీవల ఏ సంస్థకు ఆర్‌బీఐ తుది అనుమతిని ఇచ్చింది? జ: ఫోన్ పే

■ నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన ఏ హిందీ చిత్రం 2026 ఆస్కార్ అవార్డులకు ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారత్ తరపున అధికారిక ఎంట్రీగా ఎంపికైంది? జ: 'హోమ్ బౌండ్'

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ ఉద్యోగాలు (103)
చివరి తేదీ: 17 నవంబరు, 2025

☛ ఎన్ఈఈపీసీఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
చివరితేదీ: 17 నవంబరు, 2025

క్యాంపస్ కొలువు సాధనకో వ్యూహం! — జాబ్ స్కిల్స్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు వందలు, వేలల్లో విద్యార్థులు హాజరవుతుంటే ఎంపికయ్యేవారు మాత్రం పదుల సంఖ్యలోనే ఉంటున్నారు. ఆ కొద్దిమంది విజేతల్లో ఒకరుగా నిలవాలంటే ముందుగా సొంత బలాలు బలహీనతలను తెలుసుకోవాలి. అందుబాటులో ఉన్న అవకాశాలను అంచనా వేసుకోవాలి. దాంతోపాటు ఉద్యోగానికి తామే తగిన అభ్యర్థి అని ఇంటర్వ్యూ చేసే సంస్థకు నిరూపించుకోవాలి. దాని కోసం మంచి వ్యూహాన్ని అనుసరించాలి. గతంలో ఎంపికైనవారి అనుభవాలను సేకరించుకోవాలి. వాటి ఆధారంగా తమ నైపుణ్యాలకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అలాంటి స్కిల్స్‌ను పెంపొందించుకునే విధానాలనూ తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

సామూహికంగా కదులుదాం.. విధ్వంసం అరికడదాం

మూషిక నిర్మూలనకు అదే మార్గం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో వరి పంట చేతికొచ్చే వరకు రైతులకు అష్టకష్టాలు తప్పడం లేదు. వాతావరణ మార్పులు, చీడ పీడలకు తోడు ఎలుకలు చేసే విధ్వంసం అంతా ఇంతా కాదు. దిగుబడిపైనా తీవ్ర ప్రభావం కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్‌లో 53,090 హెక్టార్లలో వరి సాగు చేశారు. ప్రస్తుతం స్వల్పకాలిక రకాలు ఈనిక, దీర్ఘకాలిక రకాలు చిరు పొట్ట దశలో ఉన్నాయి. ఈ సమయంలో పంటపై ఎలుకల దాడి మరింత పెరిగింది. పంట చేలు, ఖాళీ స్థలాలు, పొలాల్లోని రోడ్ల వెంట వీటి తాకిడి ఎక్కువగా ఉందని ఇప్పటికే వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. చిరుపొట్ట దశలో ఉన్న పిలకలను ఎలుకలు కొరకడం వల్ల చీడపీడలు ఆశించే అవకాశం ఉంటుందంటున్నారు. వీటి ప్రభావంతో ఎకరాకు సుమారు 3 నుంచి 4 బస్తాల దిగుబడి తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. అంటే ఎకరానికి రూ.6వేల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా. రబీ కంటే ఖరీఫ్ సీజన్‌లోనే వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎలుకల ఉద్ధృతి ఎక్కువగా ఉన్న మండలాలను ఎంపిక చేశారు.

విప్పర్లలో రైతులకు విషపు ఎర తయారీపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

472 కిలోల పంపిణీకి కార్యాచరణ..

జిల్లాలో వరి సాగు చేసిన ప్రాంతాల్లో 472 కిలోల బ్రోమోడయోలిన్ మందు పంపిణీకి వ్యవసాయశాఖ చర్యలు తీసుకుంది. వ్యవసాయ సిబ్బంది సాగుదారులతో కలిసి ఎలుకల బొరియలను గుర్తించి వాటిని మట్టితో మూయించే కార్యక్రమాలు చేపడుతున్నారు. తెరుచుకున్న బొరియల ఎదుట బ్రోమోడయోలిన్ విషపు ఎరను పెట్టి మూషికాలను సామూహికంగా నిర్మూలించాలని అవగాహన కల్పిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పంటను కాపాడుకోవచ్చని వివరించారు.

వినియోగంపై అవగాహన

బ్రోమోడలియోన్ మందు కలిపిన విషపు ఎర తయారీపై జిల్లా వ్యాప్తంగా రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు తెలిపారు. అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద ఆ మందు రైతులకు ఉచితంగా ఇచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. చిన్న పొట్లాలను బొరియల వద్ద ఉంచేలా రైతులకు అవగాహన కల్పించి వాటిని అందజేస్తున్నామన్నారు.

సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యం

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా, ఎస్పీ కృష్ణారావు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో వచ్చే ఏడాది మార్చి నాటికి రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. ఎస్పీ కృష్ణారావుతో కలిసి కలెక్టరేట్‌లో శనివారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాద ప్రాంతాలు, గతంలో జరిగిన ప్రమాదాలు వాటి తీరుతెన్నులను వివరించారు. రభశా ఈఈ గీతారాణి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం రోడ్ సేఫ్టీ సంస్థ నుంచి శిక్షణ పొందిన డ్రైవర్లకు సమవస్త్రాలను కలెక్టర్ అందజేశారు. ఆర్డీవో మధులత, ఆర్టీసీ డీఎం రజిత కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ, డీఎంహెచ్‌వో డాక్టర్ రవి తదితరులు ఉన్నారు.

రైతులు భూములిస్తే సౌర విద్యుత్తు ప్లాంటు

ఆర్డీఎస్ పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ విజయకుమార్

రెంటచింతల, న్యూస్‌టుడే: రైతులు భూములు లీజుకిస్తే సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసి ఉత్పత్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని జిల్లా విద్యుత్తు అధికారి విజయకుమార్ తెలిపారు. శనివారం మండలంలోని రెంటచింతల, పాలువాయి, మంచికల్లు, మాడుగుల, చర్లగుడిపాడు ఉపకేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్తు రాయితీ ప్రకటించటం వల్ల వినియోగదారులకు ఏడాదికి రూ.9.6 కోట్లు లబ్ధి కలుగుతోందని తెలిపారు. పల్నాడు జిల్లాలో 5.62 లక్షల వినియోగదారులున్నారని, యూనిట్‌కు రూ.13పైసలు చొప్పున తగ్గిందన్నారు. సౌర విద్యుత్తు ఉత్పత్తి కోసం మాచర్ల, దుర్గి, కారంపూడి, వెల్దుర్తి మండలాలను ఫేస్-1 కింద ఎంపిక చేశామని, ప్లాంటు ద్వారా 42 మెగావాట్ల విద్యుత్తు తయారవుతుందని తెలిపారు. పభుత్వ భూమి 99 ఎకరాలు, ప్రైవేటు భూమి 112 ఎకరాలు సేకరించామన్నారు. సూర్యఘర్ పథకంలో భాగంగా పల్నాడు జిల్లాలో 1162 గృహాలకు సౌరపలకలు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెలలో 990 మంది వినియోగదారులను ఈ పథకంలో చేర్చాలన్న లక్ష్యం ఉందని, ఇప్పటి వరకు 115 మందిని చేర్చామన్నారు. గురజాల డీఈఈ ఆనంద రావు, ఏఈ మస్తాన్‌వలి, శ్రీనివాసాచారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

1,920 గంజాయి చాక్లెట్లు స్వాధీనం

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట రైల్వేస్టేషన్‌లో చేపట్టిన తనిఖీల్లో ఓ రైలులో తరలిస్తున్న 1920 గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈగల్ టీం ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపిన వివరాలిలా.. భువనేశ్వర్ నుంచి బెంగళూరు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న రాత్రి నరసరావుపేట రైల్వేస్టేషన్‌కు వచ్చింది. ఈగల్ సిబ్బంది రైలు బోగీల్లో జాగిలాలతో తనిఖీ చేస్తుండగా ఓ బ్యాగు అనుమానాస్పదంగా కనిపించింది. దాన్ని తెరిచి చూడగా 48 ప్యాకెట్లలో (ప్యాకెట్‌కు 40) 1,920 గంజాయి చాక్లెట్లు దొరికాయి. వీటి విలువ సుమారు రూ.50 వేలకుపైగా ఉండొచ్చని ఎస్సై శామ్యూల్ తెలిపారు. బ్యాగ్‌కు సంబంధించిన వ్యక్తులు తెలియరాలేదన్నారు. తనిఖీల్లో రెండో పట్టణ ఎస్సై అశోక్, జీఆర్పీ ఎస్సై రాజమోహనరావు, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు ఢీకొని యువకుడి దుర్మరణం

వెంకటనాయుడు (పాత చిత్రం)

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న వాహనాన్ని దాటే వెళ్లే క్రమంలో ఎదురుగా వస్తున్న బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా ఒకరికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై నీలగంగవరం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. జాతీయ రహదారి సిబ్బంది, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం దూపాడు పంచాయతీ పరిధి హస్నాపురంనకు చెందిన యమ్మని వెంకటనాయుడు (36) ద్విచక్ర వాహనంపై వినుకొండలోని వైద్యశాలకు వెళ్తున్నాడు. నీలగంగవరం సమీపంలో ముందు వెళ్తున్న వాహనాన్ని దాటే వెళ్లే క్రమంలో ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. తీవ్ర గాయాలైన అతన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు అక్కడి నుంచి ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య సరస్వతి, ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు ప్రారంభం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల అండర్-19 స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీలు వినుకొండలో సందడిగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆటస్థలంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పోటీలను శనివారం ప్రారంభించారు. తొలుత జిల్లాల వారీగా క్రీడాకారులు వరుసలో మార్చ్‌ఫాస్ట్ చేసిన అనంతరం నాగులవరం జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు కోలాటం ప్రదర్శించారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ క్రీడాకారులను పరిచయం చేశారు. అనంతరం నిర్వహించిన స్నేహపూర్వక మ్యాచ్‌లో ఎమ్మెల్యే కొద్దిసేపు ఆడారు.

మూడు శాతం రిజర్వేషన్ పెంచాం.. క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఇందులో భాగంగానే క్రీడాకారులకు ఉద్యోగ రిజర్వేషన్ 3 శాతం చేసిందని ప్రభుత్వ చీఫ్‌విప్ ఆంజనేయులు తెలిపారు. ఇటీవల డీఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి ఆటలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. గత వైకాపా పాలనలో ఆడుదాం ఆంధ్ర పేరుతో రూ.కోట్లలో అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. కార్యక్రమంలో కబడ్డీ పోటీల రాష్ట్ర పరిశీలకురాలు అజిరా బేగం, జిల్లా క్రీడాధికారి నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్ర బోస్, ఎంఈవో జఫ్రుల్లా, మున్సిపల్ కౌన్సిలర్ షకీల, సాగునీటి సంఘాల డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవరావు, ఐడీసీ డైరెక్టర్ నాగేశ్వరరావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు రోశయ్య, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పత్తి పూర్ణచంద్రరావు, పీవీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

లీగ్ కం నాకౌట్ పద్ధతిలో.. రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లాల నుంచి 26జట్లు హాజరయ్యాయి. జట్లను ఏ, బీ, సీ, డీగా వర్గీకరించి మొదటి రోజు లీగ్ పద్ధతిలో ఆడించారు. రసవత్తరంగా సాగిన పోటీల్లో విజేతల వివరాలిలా.. బాలికల్లో గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు పశ్చిమగోదావరి, చిత్తూరు, విజయనగరం జట్లు గెలుపొందగా బాలుర విభాగంలో పశ్చిమగోదావరి, వైఎస్సార్ కడప, ప్రకాశం, గుంటూరు, కృష్ణా ప్రత్యర్థుల కన్నా ఎక్కువ పాయింట్లు సాధించినట్లు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సురేష్ ప్రకటించారు.

పళ్ళ సెట్టు వదులుగా ఉండటం,
పళ్ళు లేకపోవటంతో విసుగు చెందుతున్నారా??


వారం రోజుల్లో డెంటల్ ఇంప్లాంట్స్‌తో
శాశ్వత దంతాలు అమర్చబడును.
డా॥ రంజిత్ కుమార్ పెరవలి
MDS; ORAL & Maxillofacial surgeon
Follow of International Congress of oral Implantology
Masters & Teacher In International Implant foundation

కాన్ఫిడెంట్
డెంటల్ & ఇంప్లాంట్స్ సెంటర్
విద్యానగర్ మెయిన్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు.
09542 76777

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
ఇ టి నెం. 56,60/2025–2026, తేదీ. 14–11–2025
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫార్మ్ ద్వారా షార్ట్ టెండర్ పద్ధతిన రిజిస్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.
"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్ ఇ.టి.నెం 56,60/2025–2026

మొత్తం పనుల సంఖ్య	:	04
అంచనా మొత్తం	:	1,79,85,000./-
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండర్ బిడ్ కనపడు తేదీ	:	15.11.2025
టెండర్ బిడ్‌లను వేయుటకు ఆఖరు తేదీ	:	24.11.2025
టెండరు బిడ్‌లను తెరచు తేదీ	:	24.11.2025

Sd/- Superintending Engineer (FAC)
Guntur Municipal Corporation

(c) eenadu

ఈనాడు పార్వతీపురం మన్యం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కళింగవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం
నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కళింగవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ 'ఈనాడు' వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

వెలుగుల జ్యోతి.. ఆరిపోయింది

సత్యజ్యోతి (పాతచిత్రం)

బరువున్నావన్నా.. బాధపడలేదు
బాధ్యతలన్నా వెనక్కి తగ్గలేదు
భారమైనా భయపడలేదు..
ఇష్టమైన క్రీడలో కష్టపడి రాణించింది..
బరువులెత్తుతూనే భవితను తీర్చిదిద్దుకుంది..
పలు పోటీల్లో విజేతగా నిలిచింది..
వందల పతకాలతో మురిసింది..
ఉత్తమ వెయిట్ లిఫ్టర్‌గా మారింది..
క్రీడా కోటాలో కొలువుతో తానేంటో నిరూపించింది
ఇన్నింట్లో విజయం సాధించినా..
మృత్యువు చేతిలో మాత్రం ఓడిపోయింది
ఔత్సాహికులకు స్ఫూర్తి నింపి, వెలుగుపంచిన జ్యోతి..
రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి..
అర్ధాంతరంగా ఆటముగించింది – న్యూస్‌టుడే, నేరవార్తా విభాగం

ఆ లోపం.. శాపం కాకుండా

● పాఠశాలల విద్యార్థులకు నేత్ర పరీక్షలు

అవయవాలన్నింట్లో నయనం ప్రధానం అంటారు. అంతటి ప్రాధాన్యం ఉన్న కళ్లను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. మారిన ఆహారపు అలవాట్లు, పెరిగిన కాలుష్యం, చరవాణి వాడకం, విటమిన్లు, పోషకాహార లోపం తదితర కారణాలతో బాల్యంలోనే కొందరు చూపు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో నేత్ర సంబంధిత సమస్యలను తొలి దశలోనే గుర్తించి చికిత్స అందించాలనే ఉద్దేశంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ముందుకొచ్చింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు నుంచి 16 ఏళ్ల లోపు వయసుగల వారికి పరీక్షలు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 1447 విద్యాలయాలు ఉండగా.. వీటిల్లో 98 వేల మంది చదువుతున్నారు. ఇప్పటివరకు 84,560 మంది కళ్లను తనిఖీ చేశారు. ఇందులో 1994 మంది దృష్టి లోపంతో బాధపడుతున్నట్లు తేల్చారు. 15 బృందాల ఆధ్వర్యంలో ఈ శిబిరాలు జరిగాయని, లోపాలున్నవారికి త్వరలో అద్దాలు అందిస్తామని వైద్యాధికారి జె.నరేష్‌రెడ్డి తెలిపారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

నిలదొక్కుకునేందుకు.. ఉక్కులాంటి ఆధారం

● కెల్లలో రూ. 8,570 కోట్లతో పరిశ్రమ ● వేల మందికి ఉపాధి

ఈనాడు, విజయనగరం

ఒకప్పుడు వెనుకబడిన జిల్లాగా ఉండే విజయనగరం నేడు అన్నిరంగాల్లో దూసుకెళ్తోంది. ఫార్మా పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు నిలయంగా మారింది. ఎస్.కోట నియోజకవర్గానికి జిందాల్, పతంజలి సంస్థలు రానుండడంతో వేల ఉద్యోగాలు దక్కనున్నాయి. అరసాడలో బయోగ్యాస్ ప్లాంటు పూర్తయితే ఉమ్మడి జిల్లాలోని వందలాది మంది రైతులకు ఆధారంగా మారనుంది. తాజాగా మరో మణిహారం మన సిగలోకి రానుంది. గుర్ల మండలం కెల్ల గ్రామ పరిధిలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్(ఎస్ఎస్ఎల్) కంపెనీ ముందుకొచ్చింది.


గుర్ల మండలం కెల్ల పరిసరాల్లోని భూములు

పెట్టుబడి ఇలా..
ఫేజ్ I-ఎ: రూ.2,735 కోట్లు
ఫేజ్ I-బి: రూ.3,048 కోట్లు
ఫేజ్-2: రూ.2,786 కోట్లు

రెండు దశల్లో.. రెండు దశల్లో నిర్మించనున్నారు. టీఎంటి బార్లు, వైర్ రాడ్లు, స్ట్రక్చరల్, అల్లాయిస్, రోల్డ్ ప్రొడక్ట్స్‌తో కలిపి ఏడాదికి 2 మిలియన్ టన్నుల ఫినిష్డ్ ఉత్పత్తుల తయారీ లక్ష్యంగా నిర్ణయించారు. ఈమేరకు రూ.8,570 కోట్ల వ్యయంతో ప్లాంటు ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

32 ఎంఎల్‌డీల నీరు..
● 32 ఎంఎల్‌డీల నీరు అవసరం. తారకరామ తీర్థ సాగర్ లేదా ఇతర వనరుల నుంచి దశల వారీగా అందిస్తారు. ఈ మేరకు డైవర్షన్ కాలువ నిర్మించనున్నారు.
● 370 మెగావాట్ల విద్యుత్తు అవసరం కాగా.. సంస్థ 265 మెగావాట్ల ప్లాంటును నిర్మించనుంది. మరో 105 మెగావాట్లను గ్రిడ్ నుంచి కొనుగోలు చేయనుంది.
● నెల్లిమర్ల రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక లైను వేస్తారు. నెల్లిమర్ల, విజయనగరం మధ్య టౌన్‌షిప్ నిర్మిస్తారు.
● జాతీయ రహదారి- 16 నుంచి నాలుగు వరుసల రోడ్డు నిర్మిస్తారు. నెల్లిమర్ల- సతివాడ మార్గాన్ని విస్తరిస్తారు.

సిబ్బందికి ఇళ్లు..
● సిబ్బంది గృహ సముదాయాలతో టౌన్‌షిప్ నిర్మాణానికి రూ.200 కోట్లు వెచ్చించనుంది. కెల్ల, మణియారపు పేట, దమరసింగి గ్రామాల పరిధిలో 1,068 ఎకరాల భూములను ఇప్పటికే గుర్తించింది. ఈ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉపాధి దక్కనుంది.
● కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విద్య, వైద్యం, మహిళలకు ఉపాధి, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ వృత్తులపై నైపుణ్య శిక్షణ ఇస్తుంది.
● మూడేళ్లలో ఫేజ్ 1ఏ, ఆ తర్వాత ఆరు నెలల్లో ఫేజ్-1 బి, 2030 నుంచి 2032 నాటికి ఫేజ్- 2 ప్రక్రియ ముగుస్తుంది.

ఊరికి దారడిగితే.. క్వారీకి వేశారు..!

అనుమతి లేకుండా నిర్మాణం ● గత ప్రభుత్వ హయాంలో అధికారుల నిర్వాకం

న్యూస్‌టుడే, పార్వతీపురం, కొమరాడ

ఏదైనా గ్రామానికి రహదారి నిర్మించాలని కోరితే.. బోలెడు అనుమతులు.. నిధుల లేమి.. ఇతర సమస్యలను సాకుగా చెబుతూ తాత్సారం చేసే అధికారులు.. కొండలు, క్వారీలకు మాత్రం త్వరితగతిన వేస్తున్నారు. కొమరాడ మండలంలోని డంగభద్ర గ్రామం నుంచి ఓ క్వారీకి రైతుల భూముల మీదుగా దారేయడం ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. గత ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ అత్యుత్సాహానికి ఇదే నిదర్శనం. దీంతో తమకు న్యాయం చేయాలంటూ అన్నదాతలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

క్వారీకి వెళ్లేందుకు వేసిన రహదారి

ఫిర్యాదుతో వెలుగులోకి.. పార్వతీపురానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదుతో ఈ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. నిర్మిత ప్రాంతంలో సర్వే నంబరు 55-1లో కొందరు రైతులకు చెందిన 1.14 ఎకరాల భూమి ఉంది. అనుమతి లేకుండానే తమ పొలాల మీదుగా పనులు చేపట్టారని, న్యాయం చేయాలంటూ ఇటీవల పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. నిర్మాణంలో భాగంగా నాలుగు సెంట్ల జిరాయితీ స్థలాన్ని వినియోగించినట్లు రెవెన్యూ అధికారులు సర్వే చేసి నిర్ధారించారు. ఇదే విషయాన్ని తహసీల్దారు కలెక్టరు కార్యాలయానికి నివేదించారు.

నిర్మాణం వాస్తవమే.. డంగభద్ర మీదుగా రోడ్డు వేస్తున్న సమయంలో గ్రామస్థులు ఈ మార్గం అవసరాన్ని తెలియజేశారు. మేం పనులు ప్రారంభించినప్పుడు ప్రస్తుతం జిరాయితీ స్థలంగా ఉన్న చోట దారి ఉంది. నిర్మాణ సమయంలో ఎలాంటి అభ్యంతరాలూ లేవు. నాలుగు సెంట్ల జిరాయితీ భూమి మీదుగా పనులు జరగడం వాస్తవమే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.
– మణిరాజు, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు, పార్వతీపురం

రూ. 1.80 కోట్లతో నిర్మాణం.. డంగభద్ర నుంచి తమ్మందొరవలస వరకు 3 కి.మీ. రోడ్డు అధ్వానంగా ఉండడంతో అక్కడి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి నిర్మాణానికి పలుమార్లు వినతిపత్రాలు అందించారు. వైకాపా హయాంలో బీటీ వేసేందుకు ఉపాధి పథకం కింద రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి. గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం పనులు చేపట్టింది. అయితే డంగభద్రకు కాకుండా సమీపంలోని కొండకు వెళ్లే దారిలోని క్వారీ వైపు నిర్మించారు.

B.P.Ed
Management Seats, NALGONDA
Ph: 92931 33596, 98856 60300

డిసెంబరు 13న లోక్ అదాలత్

విజయనగరం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి ఎస్.దామోదరరావు తెలిపారు. కోర్టు హాలులో పోలీసు అధికారులతో మాట్లాడారు. అదాలత్‌లో కేసుల రాజీ నేపథ్యంలో అవసరమైన బందోబస్తు కల్పించాలన్నారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం కంటే.. సామరస్యంగా పరిష్కరించుకోవచ్చని, ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ-నారి చేసేయ్ సవారీ

వీరఘట్టం, న్యూస్‌టుడే

స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సంస్కరణలు చేపడుతోంది. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పలు పథకాలను తీసుకొస్తోంది. ఇందులో భాగంగా ఈ-నారీ వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. గ్రామాల్లో నివసించే యువతులకు జీవనోపాధి కల్పించేందుకు ఈ-నారీల అవకాశం కల్పిస్తోంది. పదో తరగతి అర్హత ఉన్నవారిని ఇప్పటికే ఎంపిక చేసి, శిక్షణ ఇచ్చారు.

శిక్షణలో వీవోఏలు, ఈ-నారీలు

మండల సమాఖ్యలు	14
గ్రామ సంఘాలు	567
స్వయం సహాయక సంఘాలు	19,860
సభ్యులు	2,19,186
నియమితులైన ఈ-నారీలు	1986

పారదర్శకంగా నడిపిస్తాం.. స్వయం సహాయక సంఘాలను వీరి సహకారంతో పారదర్శకంగా నడిపిస్తాం. అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ సభ్యులను ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటాం. – కె.లలితకుమారి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు

అతివల ఆర్థికాభివృద్ధికి.. ఇంతవరకు ఈ సంఘాలను క్లస్టర్ రిసోర్సు పర్సన్లు పర్యవేక్షించేవారు. ఇక నుంచి ఆ బాధ్యతలను ఈ-నారీలకు అప్పగిస్తారు. 10 సంఘాలకు ఒకరు చొప్పున నియమించారు. సభ్యుల పొదుపు, రుణ చెల్లింపులు, సంఘాల రికార్డుల పరిశీలన తదితర కార్యక్రమాలన్నీ నిర్వహించనున్నారు.

సంఘాల బలోపేతం.. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు ఈ వ్యవస్థ అమల్లోకి వచ్చింది. జిల్లాలో నియామకాల ప్రక్రియ పూర్తయింది. ఎంపికైన వారికి అవగాహన కల్పించాం. సభ్యులను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాం. – రామమోహనరావు, డీపీఎం(డీఆర్డీఏ), పార్వతీపురం

మనాలీకి మన కలెక్టర్

పార్వతీపురం, న్యూస్‌టుడే: కలెక్టర్ ప్రభాకర రెడ్డి హిమాచల్ ప్రదేశ్ వెళ్లనున్నారు. అక్కడి ప్రభుత్వం ఈనెల 20, 21వ తేదీల్లో మనాలీలో జాతీయ చర్చా కార్యక్రమాన్ని నిర్వహించనుంది. రాష్ట్ర భూపరిపాలన విభాగంలో జాయింట్ సెక్రటరీగా అనుభవం ఉన్నందున ఆయన మండలి సభ్యుడిగా జియోస్పేషియల్ మ్యాపింగ్, డ్రోన్ సర్వేలపై ప్యానెల్ చర్చలో పాల్గొననున్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సివిల్స్‌కు సిద్ధమవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి అప్పన్న తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్య, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్, పాన్ కార్డు, రెండు ఫొటోలను దరఖాస్తుకు జతచేసి ఈనెల 25లోగా జిల్లా కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలకు 85001 87124, 97017 86751, 91608 01497 నంబర్లను సంప్రదించాలన్నారు.

కదలని ఇళ్లు.. కదిలిన కన్నీళ్లు


బంగారమ్మ కాలనీ సమీపంలో మొండిగోడలతో ఇల్లు

ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా కొందరు పేదల సొంతింటి కల మాత్రం నెరవేరడం లేదు. నిధుల లేమి, సౌకర్యాలు కరవవడంతో ఏళ్లు గడుస్తున్నా వారు గూటికి చేరడం లేదు. చిత్రంలో కనిపిస్తున్న దృశ్యాలు ఈ పరిస్థితికి అద్దం పడుతున్నాయి. సాలూరు పట్టణంలోని బంగారమ్మకాలనీ సమీపంలో గతంలో 681 మంది పేదలకు ఇళ్లు మంజూరు చేశారు. అప్పట్లో అక్రమాలు చోటుచేసుకోవడంతో ఇప్పటికీ బిల్లులు మంజూరు కాలేదు. దీంతో చాలా నిర్మాణాలు పునాదుల దశలోనే ఆగిపోయాయి. ● మరోవైపు గత ప్రభుత్వం గుమడాంలోని 4, 5 లేఅవుట్లలో 1337 పట్టాలిచ్చింది. ఇప్పటి వరకు ఏడుగురు మాత్రమే పనులు పూర్తిచేశారు. గృహ ప్రవేశాల అనంతరం.. మౌలిక సదుపాయాలు లేవని కొన్ని రోజులకే ఖాళీ చేశారు. అక్కడే 600 మంది వరకు పునాదులేసి వదిలేశారు. వాటిల్లో పనికిరాని మొక్కలు పెరుగుతున్నాయి. గుమడాం వద్ద వేగావతి నది పక్కనున్న మరో లేఅవుట్‌లోనూ ఇదే దుస్థితి. 57 గృహాలు మంజూరు చేస్తే, ఏడుగురు మాత్రమే నిర్మించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు

గుమడాంలో దెబ్బతిన్న గోడ, పునాది

అన్నమాటకు కట్టుబడి..

40.75 లక్షల మంది కడుపు నింపి

– న్యూస్‌టుడే, రాజాం

అన్నక్యాంటీన్‌కు పేద, ధనిక తేడా లేదు. ఆకలి మాత్రమే చూస్తుంది. అల్పాహారమైనా.. భోజనమైనా రూ.5కే అందిస్తోంది. అందుకే ప్రతి పూటా వందల మంది బారులుదీరుతున్నారు. సంతృప్తిగా తింటున్నారు. ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో ఎనిమిది చోట్ల అందుబాటులోకి తీసుకురావడంతో ఇప్పటివరకు 40,75,221 మంది వినియోగించుకున్నారు. ప్రభుత్వం రూ.10.23 కోట్లను ఖర్చు చేసింది.

ఈనెల 14 వరకు తిన్నవారు

ప్రదేశం	క్యాంటీన్లు	లక్షల్లో..
బొబ్బిలి	1	4.23
విజయనగరం	3	22.63
పార్వతీపురం	1	3.73
నెల్లిమర్ల	1	2.08
రాజాం	1	4.76
పాలకొండ	1	3.29

రాజాంలోని అన్న క్యాంటీన్‌లో భోజనాలు చేస్తున్న దృశ్యం

వీరికి ఉపయోగం..

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, కార్మికులు, ఇతర అల్పాదాయ వర్గాలంతా సద్వినియోగం చేసుకుంటున్నారు. మధ్యతరగతి కుటుంబాల వారూ ఆసక్తి చూపుతున్నారు. స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చాక మహిళల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో నాణ్యతలో రాజీ లేకుండా అందించేందుకు కృషి చేస్తున్నామని క్యాంటీన్ల జోనల్ మేనేజర్ వీఎస్‌కే.శర్మ తెలిపారు.

మెనూ అమలు ఇలా..

● ఉదయం 7 నుంచి 10 గంటల వరకు: ఇడ్లీ- సాంబారు, పూరి- కూర, ఉప్మా- చట్నీ, సాంబారు, మిక్చర్ పొంగల్- సాంబారు, మిక్చర్, చట్నీ
● మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 3: అన్నం, పప్పు, సాంబారు, పెరుగు, ఊరగాయ
● రాత్రి 7 నుంచి 9: అన్నం, ఏదైనా కూర, సాంబారు, పెరుగు, ఊరగాయ
● బుధవారం, శనివారం రాత్రి వెజ్ బిర్యానీ

జేబు తేలికవుతున్నా.. సంచి బరువెక్కట్లే!

న్యూస్‌టుడే, బొబ్బిలి, రామభద్రపురం

ధరలు (కిలో రూ.లలో)

	గత నెల	ప్రస్తుతం
టమాటా	40	60
మిర్చి	60	120
దొండ	50	70
వంకాయ	60	100
బెండ	50	80
కాకర	50	70
బీర	50	80
అల్లం	80	120
క్యారెట్	60	80
బీట్‌రూట్	60	80
చిక్కుడు	50	70

ఉమ్మడి జిల్లాలో కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. రెండు, మూడు నెలలుగా ఇదే పరిస్థితి ఉంది. కార్తిక మాసం.. దీనికి తోడు మొంథా తుపాను.. తెగుళ్ల బెడదతో ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. రూ.వందల్లో ఖర్చు చేసినా సంచి నిండడం లేదని వాపోతున్నారు.

దిగుబడులు లేవు.. 'ఈ ఏడాది ఎకరా మేర సాగు చేశా. వర్షాలతో పంట దెబ్బతింది. అరకొరగా చేతికందగా వ్యాపారులకు అమ్మేశాం' అని రామభద్రపురానికి చెందిన రైతు కె.రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడులు తగ్గడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని, దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేస్తామని, ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని మార్కెటింగ్ శాఖ సహాయ కార్యదర్శి ఈశ్వరరావు వెల్లడించారు.

పెరుగుదలకు కారణాలివీ.. ● తీవ్ర వర్షాభావ పరిస్థితులు ● వరుస తుపాన్లు ● దళారుల ప్రమేయం ● మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణ లేమి ● చిల్లర వ్యాపారులు సిండికేట్ కావడం

నిలిచిన ఎగుమతులు.. ఉమ్మడి జిల్లాకు పెద్ద మార్కెట్ అయిన రామభద్రపురం నుంచి రోజూ 20 నుంచి 30 టన్నుల వరకు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాలతో పాటు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాలకు కూరగాయలు ఎగుమతి అవుతుండేవి. తెగుళ్ల సోకి దిగుబడులు తగ్గడంతో నిలిచిపోయాయి. ఉన్న కొద్దిపాటి పంటను దళారులు నచ్చిన ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడి మార్కెట్‌కు పలు ప్రాంతాల నుంచి నిత్యం 50 టన్నుల సరకు చేరుతుంది. కొన్ని రోజులుగా 10 టన్నులకు మించి రావడం లేదు. మరోవైపు పనులు చేసుకుంటూ జీవనం సాగించే 100 మంది కూలీలకు సైతం దెబ్బపడింది.

పెరిగిన కూరగాయల ధరలు

కొనలేకపోతున్నాం.. 'జులై నుంచి దాదాపు అవే ధరలున్నాయి. గత రెండు వారాల్లో మరింత పెరిగాయి. మార్కెట్‌కు వెళితే కొనలేని పరిస్థితి. దీంతో కిలోకు బదులు.. అరకిలో తీసుకుంటున్నాం' అని విశ్రాంత ఉద్యోగి సీహెచ్.రామినాయుడు తెలిపారు. వంకాయలు రూ.100 దాటి పలకడం తమ ప్రాంతంలో ఇదే తొలిసారని బొబ్బిలి వాసి తిరుపతిరావు వెల్లడించారు.

గిరిజనుల్లో ప్రత్యేక నైపుణ్యాలు

జన జాతీయ గౌరవ్ దివస్‌లో భాగంగా సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో ధర్తీ అబ భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఐటీఐ నుంచి ఐటీడీఏ వరకు విద్యార్థులతో కార్నివాల్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాని మోదీ ప్రత్యక్ష ప్రసంగాన్ని ఎల్ఈడీ తెరపై ప్రదర్శించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్యాలున్నాయని, వాటిని వెలికితీస్తే ఉజ్వల భవిత ఉంటుందన్నారు. తెదేపా పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి, సీతంపేట మండలాధ్యక్షుడు ఎస్.తోట ముఖలింగం, ఏపీవో గణేష్, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, సీతంపేట

వేదికపై నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ర్యాలీలో పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ తదితరులు

రేపటి నుంచే పత్తి కొనుగోళ్లు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సాలూరు, భామిని ప్రాంతాల్లో రెండు పత్తి కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించనున్నట్లు మార్కెటింగ్ శాఖ అధికారి యేసురాజు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర పొడుగు పింజ రకం క్వింటాకు రూ.8,110, పొట్టి పింజ అయితే రూ.7,710 చొప్పున ప్రకటించిందన్నారు.

ప్రమాణాలిలా.. తేమ శాతం 8- 12 మధ్య ఉండాలి. దాటితే పెరిగిన ప్రతి ఒక శాతానికి మద్దతు ధరలో ఒక శాతం చొప్పున తగ్గుతుంది. వివరాలకు 96766 08792(సాలూరు), 91823 61374(పాలకొండ), 95294 17114(సీసీఐ కొనుగోలుదారులు)ను సంప్రదించాలి.

ఇలా.. ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సుతో రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలి. వీఏఏలతో సీఎం యాప్(సీఎంఏపీపీ)లో నమోదు, కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. స్వయంగా చరవాణిలో కపాస్ కిసాన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవచ్చు.

SCHOLARSHIP TEST
COACHING FOR IIT-JEE & NEET
Date: 16th November, 2025
TEST CENTRE
PARVATHIPURAM
Suresh High School
Venkampeta, Parvathipuram.
Cell: 95737 64178 / 94945 75097
Exam Timings: 2.00 p.m. to 4.45 p.m.
ascent CLASSES
Focussing on IIT-JEE & NEET
Besides K.A. Paul Auditorium
Asilmetta, Vsp. Ph: 0891-2556015
97040 04847 / 99482 74565
63032 13908 / 83410 64067
10th Completed students can apply

ప్రారంభోత్సవ శుభాకాంక్షలు
AMMA Hospital
Dr. K. HARI PRASAD Dr. MARADA SWATHI
డా॥ కె. హరిప్రసాద్ MBBS, MD, (Pediatrics)
డా॥ మరడ స్వాతి MBBS, DGO, DNB (OBG) Obstetrician & Gynaecologist
Best Compliments From
AEONIAN BIOMEDICAL
BioMedical Equipments & Surgicals (SALES & SERVICE)
8639367744

amrutha FERTILITY & IVF
Sector-10 MVP Colony, Visakhapatnam
Dr. N.V. VASUDHA
MD (Andhra Medical College)
DRM (KIEL, Germany)
Fertility Specialist
Gynecologist
Laparoscopic Surgeon
www.amruthaivf.com
"అమృత ఫెర్టిలిటీ & ఐ.వి.ఎఫ్."
SERVICES AVAILABLE
OVULATION INDUCTION / IUI / IVF / ICSI / TESE / ICSI / SPERM / EGG / EMBRYO FREEZING / SPERM / EGG / EMBRYO DONATION / LASER ASSISTED HATCHING
ANDROLOGY / COMPUTER ASSISTED SEMEN ANALYSIS / SPERM DNA FRAGMENTATION / TESTICULAR BIOPSY / VARICOCELE SURGERY / HYSTEROSCOPY / LAPAROSCOPY
For Appointment: 9216969123 / 9000018618

(c) eenadu

వివాహిత మృతి కేసులో నలుగురి అరెస్టు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ అప్పలరాజు శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చోడవరం లక్ష్మీపురం రోడ్డులో కనక మహాలక్ష్మి లేఅవుట్‌లో పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం కుందరి తిరువాడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పోరెడ్డి ఉమామహేశ్వరరావు, భార్య వీణ నివాసం ఉంటున్నారు. భర్త, ఆయన కుటుంబసభ్యులు వీణను పదేపదే వరకట్న వేధింపులకు గురిచేయడంతో మనస్తాపానికి గురై.. తొమ్మిది పేజీల లేఖ రాసి ఈ నెల 12న ఏడు నెలల వయస్సున్న కుమారుడు వీనస్‌ను తలగాడతో ఊపిరాడకుండా చేసి. . తాను కూడా ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనం రేపింది. అదేరోజు సంఘటన స్థలికి చేరుకొని డీఎస్పీ శ్రావణి, సీఐ అప్పలరాజు, ఎస్సై నాగకార్తిక్ దర్యాప్తు చేపట్టారు. అప్పట్లో వీణ తల్లిదండ్రులు ఉమామహేశ్వరరావుకు కట్నకానుకల రూపంలో రూ.20 లక్షలు నగదు, అయిదు తులాల బంగారం ఇచ్చారు. ఉమామహేశ్వరరావుతోపాటు ఆయన బావ ముదిలి మణికంఠ, సోదరి దోమర రూపావతి, మణికంఠ తల్లి ఎం.విజయమ్మ వేధింపులకు గురిచేసినట్లు దర్యాప్తులో తేలింది. దీనిపై కేసు నమోదు చేసి ఈ నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ పేర్కొన్నారు.

నేత్రపర్వం.. కోటి దీపోత్సవం

సాలూరు, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి సందర్భంగా శనివారం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కోటి దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. 108 మంది దంపతులు నగరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోటి ఒత్తులు వెలిగించారు. హరికృష్ణమాచార్యులు, హేమంత్ కుమార్ భక్తులతో పూజా కార్యక్రమాలు జరిపించారు. వాసవీ మహిళా సమాజం, ఆర్యవైశ్య సంఘ సభ్యులు సేవలందించారు.

కోటి దీపోత్సవ పూజల్లో పాల్గొన్న భక్తులు

ఉత్సాహంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: యూత్, జూనియర్, బాలికల, మహిళ, పురుషుల రాష్ట్రస్థాయి 12వ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు కొండవెలగాడ గ్రామంలో రెండో రోజు ఉత్సాహంగా కొనసాగాయి. ఆదివారం వరకు పోటీలు జరగనున్నాయి. లీగ్ పోటీల్లో గెలుపొందిన వారికి నిర్వాహకులు పతకాలను అందజేశారు. జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. వీటిని తిలకించేందుకు క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

65 కిలోల కేటగిరీలో విజేతలు బి.కార్తిక్, బి.యోగేశ్వరరావు, టి.తలుపులనాయుడుతో నిర్వాహకులు

ఆ నలుగురూ ఉన్నా అంతులేని వేదన

పార్వతీపురం పట్టణంలోని పలు వార్డులకు చెందిన ప్రజలు శ్మశానానికి సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారు. శనివారం కుసుమగుడి వీధికి చెందిన ఎస్.వెంకటప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందారు. బంధువులు తుప్పలు, డొంకలు, వాగులు దాటి అతి కష్టంపై మృతదేహంతో చేరినా.. శ్మశానంలో సరైన స్థలం లేక ఇబ్బంది ఎదురైంది. 24, 25, 26, 29 వార్డు ప్రజలు ఎవరైనా చనిపోతే సమీపంలోని శ్మశానంలో దహనం చేసేవారు. కొన్నాళ్లుగా కొంత మంది పూడ్చిపెట్టడంతో స్థల సమస్య ఎదురవుతోందని ఆయా ప్రాంతాలకు చెందిన వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, పురపాలక

పంచాయతీ వార్డు సభ్యురాలి హత్య

● వియ్యంపేటలో గుర్తుతెలియని వ్యక్తుల ఘాతుకం

రాము (పాత చిత్రం)

కొత్తవలస, న్యూస్‌టుడే: పంచాయతీ వార్డు సభ్యురాలిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసిన ఘటన కొత్తవలస మండలం వియ్యంపేటలో శనివారం చోటుచేసుకుంది. సీఐ సీహెచ్.షణ్ముఖరావు, బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గ్రామ పంచాయతీలోని నాలుగో వార్డు సభ్యురాలు దూది రాము(59)కు కుమారుడు గౌరీ శంకరరావు, కుమార్తెలు సత్యవతి, దేవి ఉన్నారు. ఈమె భర్త సత్యం అయిదేళ్ల కిందట మృతిచెందారు. కుమార్తెలకు వివాహం కావడంతో వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. కుమారుడు ఎస్.కోట మండలం ముసిడిపల్లిలోని ఓ స్టీల్స్ సంస్థలో సూపర్‌వైజర్‌గా పని చేస్తూ అక్కడే ఉంటున్నారు. దీంతో రాము ఒంటరిగానే ఇంట్లో ఉంటోంది. ఇంట్లో బియ్యం నిండుకోవడంతో తేవాలని శుక్రవారం సాయంత్రం ఆమె కుమారుడికి ఫోన్‌లో చెప్పింది. రాత్రి ఇరుగుపొరుగు వారితో సరదాగా మాట్లాడింది. ఉదయాన్నే 6.15 గంటలకు ఎదురింట్లో ఉంటున్న కె.రమేష్ ఇంటి బయట మీ అమ్మ వరండాలో విగతజీవిగా పడి ఉందని, తలకు గాయమైందంటూ ఫోను చేయడంతో కుమారుడు, కుమార్తెలు వెంటనే ఇంటికి చేరుకున్నారు. కన్నీరుమున్నీరుగా విలపించారు. తల్లి హత్యకు గురైనట్టు కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తల్లి మెడలో మూడు తులాల బంగారు నగలు పోయావని అందులో పేర్కొన్నారు. దీనిపై సీఐ షణ్ముఖరావు కేసు నమోదు చేశారు. జాగిలాలతో క్లూస్ టీం దర్యాప్తు చేయగా చెవిదిద్దులు తప్ప, బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. ఒంటిపై ఎలాంటి గాయాలూ లేవని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఎటూ పాలు పోవడంలే..!

న్యూస్‌టుడే– రాజాం

జిల్లా జీడీపీలో పాడిపరిశ్రమ పాత్ర కీలకం. లక్షల మంది రైతులు ఈ రంగంపై ఆధారపడి నెట్టుకొస్తున్నారు. గత ప్రభుత్వం మూడేళ్లుగా రైతు సేవా కేంద్రాలకు మందులు సరఫరా చేయలేదు. పశువులకు ఏ జబ్బు చేసినా సమీపంలోని పశువైద్య కేంద్రాలకు పరుగులు తీయాల్సి వస్తోంది. అక్కడ సరిపడా మందుల్లేక ప్రైవేటు దుకాణాలను ఆశ్రయించాల్సిన దుస్థితి. జిల్లా కేంద్ర ఆసుపత్రితో పాటు ప్రాంతీయ పశువైద్యశాలలు 12, గ్రామీణం 40, డిస్పెన్సరీలు 65 ఉన్నాయి. ఆక్సిటెట్రాసైక్లిన్, పెన్సిలిన్, ఎన్రోఫ్లోక్ససిన్ వంటి యాంటీ బయోటిక్స్. మెలోక్సీకామ్, మేగ్లుమిన్ వంటి నొప్పి నివారణ మందులు.. అవిల్ వంటి ఎలర్జీ నివారణ మందులు.. గాయాలకు పూసే ఆయింట్‌మెంట్లు, జీర్ణశక్తి పెంపొందించే టానిక్స్, చూడి కట్టడానికి హర్మోన్స్ అవసరం. మొదట్లో ఆర్‌ఎస్‌కేల్లో ఇండెంట్ పెట్టుకునే అవకాశం ఇచ్చేవారు. మూడేళ్లుగా మందుల్లేవు. పశువైద్యశాలలకు రాష్ట్రస్థాయి నుంచి వచ్చిన జాబితాలో సూచించిన వాటికే ఇండెంట్ పెట్టుకునే అవకాశం ఉన్నట్టుంది.. ఆర్‌ఎస్‌కేల్లో లేకపోయినా.. పశువైద్యశాలల్లో అందుబాటులో ఉంచామని, బడ్జెట్ మేరకు మందులు సమకూర్చుతున్నామని పశుసంవర్ధక శాఖ జేడీ మురళీకృష్ణ తెలిపారు.

జిల్లాలో పశుసంపద..

● ఆవులు: 3,77,960 ● గేదెలు: 97,845
● గొర్రెలు: 4,48,154 ● మేకలు: 1,56,511
● పందులు: 2,585 ● కోళ్లు: 51,26,764
● పాలదిగుబడి రోజుకు: 6,25,668 లీటర్లు

వృద్ధ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత, తదితరులు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: వృద్ధులకు ఎటువంటి న్యాయపరమైన సలహాలు, సూచనలు ఇచ్చేందుకైనా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత చెప్పారు. సీనియర్ సిటిజన్స్‌కు పూల్‌బాగ్ కాలనీ ప్రేమసమాజంలో న్యాయ సహాయంపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి బి.హెచ్.వి.లక్ష్మీకుమారి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

సాలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర విభాగంలో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. పీజీతో పాటు నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 20లోగా దరఖాస్తు చేసి, 22న కళాశాలలో జరిగే మౌఖిక పరీక్షకు హాజరు కావాలని కోరారు.

ఉచిత శిక్షణ

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: జీఎంఆర్ వరలక్ష్మి ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో వచ్చే నెల 5 నుంచి అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా ప్రబంధకుడు జేడీ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 81868 84244, 95507 77695 నంబర్లను గానీ సంప్రదించాలన్నారు.

జనవరి తర్వాత పత్రాలే చెల్లుబాటు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పింఛనుదారులు నవంబరు, డిసెంబరు నెలలో సమర్పించిన లైఫ్ సర్టిఫికెట్ చెల్లవని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్ర పండా ఒక ప్రకటనలో తెలిపారు. 2026 జనవరి ఒకటి నుంచి ఫిబ్రవరి 28 మధ్య సమర్పించే ధ్రువపత్రాలు మాత్రమే చెల్లుబాటవుతాయని పేర్కొన్నారు. పింఛనుదారులు దీనిని గమనించాలని కోరారు.

వేధింపులపై జీరో ఎఫ్ఐఆర్

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మహిళను ప్రేమించి..పెళ్లి చేసుకుని వ్యభిచార కూపంలోకి దింపేసిన వ్యక్తిపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు సీఐ టి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి 'ఈనాడు'లో వచ్చిన వార్తపై రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించిన విషయం తెలిసిందే. బాధితురాలి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్న పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు గతంలో నివాసమున్న విశాఖపట్నంలోని మధురవాడ స్టేషన్‌కు దీన్ని బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం.. ఆనందం

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్యారోగ్య శాఖ ప్రాంగణంలో అదనపు డీఎంహెచ్‌వో కె.రాణి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యమంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పలువురు వైద్యాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగులు

106 కేజీల గంజాయి స్వాధీనం

భామిని, న్యూస్‌టుడే: ఒడిశా సరిహద్దుల్లో బత్తిలి చెక్‌పోస్టు మీదుగా కారులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బత్తిలి పోలీసులు అరెస్టు చేసినట్లు పాలకొండ డీఎస్పీ రాంబాబు తెలిపారు. విలేకరుల సమావేశంలో శనివారం వివరాలు వెల్లడించారు. వాహనం తనిఖీ చేయగా 53 ప్యాకెట్ల గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరు కేరళ రాష్ట్రానికి చెందిన వారని, సులభంగా డబ్బు సంపాదించాలని ఒడిశాలోని మునిగూడ, రాయగఢలో కొంత మంది ద్వారా 53 ప్యాకెట్ల గంజాయిని(సుమారు 106 కేజీలు) రూ.2 లక్షలకు కొనుగోలు చేశారని చెప్పారు. దీనిపై పాలకొండ సీఐ ప్రసాద్, బత్తిలి ఎస్సై అప్పారావు కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు వెల్లడించారు. నిందితుల నుంచి కారు, చరవాణి, రెండు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇంత భారీ గంజాయిని పట్టుకున్న బత్తిలి ఎస్సై అప్పారావు, పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

చికిత్స పొందుతూ రైల్వే ఉద్యోగి మృతి

కొత్తవలస, న్యూస్‌టుడే: గడ్డి మందు తాగి అస్వస్థతకు గురైన కాటకాపల్లికి చెందిన రైల్వే ఉద్యోగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు కొత్తవలస ఏఎస్సై యవరాజు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... నాగరాజు(56) అలమండ రైల్వేస్టేషన్ పరిధిలో ట్రాక్‌మెన్‌గా పనిచేస్తున్నారు. కొన్నాళ్లుగా వీపుపై కాయలు, దగ్గు సమస్యతో బాధపడుతున్నారు. ఈనెల 5న ఇంట్లో ఎవరూ లేని సమయంలో దగ్గు మందు అనుకుని గడ్డి మందు తాగడంతో అస్వస్థతకు గురయ్యాడు. అతన్ని విశాఖలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అతని కుమారుడు దుర్గారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	127	224	234

మాట కలిపారు.. నిలువునా ముంచారు..

సీతంపేట, న్యూస్‌టుడే: శ్రీకాకుళం బస్టాండ్‌లో నిరీక్షిస్తున్న సీతంపేట మండలం రేగులగూడకు చెందిన సవర వంశీ అనే గిరిజన యువకుడు ఆగంతుకుల చేతుల్లో చిక్కి చరవాణి, నగదు పోగొట్టుకున్నాడు. కుటుంబ సభ్యులు చెబుతున్న వివరాల ప్రకారం..

శ్రీకాకుళం బస్టాప్ వద్ద శుక్రవారం బేల చూపులు చూస్తూ కూర్చున్న వంశీ వద్దకు ఒక యువకుడు వచ్చి మాట కలిపాడు. సవర భాషలో మాట్లాడడం ప్రారంభించాడు. బస్సెక్కిస్తానని నమ్మబలికి తన ద్విచక్ర వాహనంపై విశాఖ తీసుకెళ్లిపోయాడు. అక్కడ మరో ఇద్దరు తోడై ఒక గదిని తీసుకుని భోజనాలు చేసి వంశీని బీచ్‌కు తీసుకెళ్లారు. వాళ్లు మోసగాళ్లనే విషయం తెలియక వారితో సరదాగా ఫొటో తీసుకుని విశాఖలో చదువుతున్న వరసకు సోదరి అయిన బాలికకు వంశీ పంపాడు. ఇంతలో ఫోన్ ఇమ్మని ఆ యువకులు అడగడంతో ఇచ్చాడు. రూ.23 వేలు విలువ గల ఫోన్, సుమారు రూ.రెండు వేల నగదు తీసుకుని ముగ్గురూ ఉడాయించారు. దీంతో చేసేదిలేక రాత్రంతా విశాఖలో ఆకలితో గడిపాడు. శనివారం వేరే వ్యక్తి ఫోన్ ద్వారా తండ్రికి విషయం చెప్పాడు. అప్పటికే కుమారుడి జాడ కోసం వెతుకుతున్న తండ్రి, కుటుంబ సభ్యులు విశాఖ వెళ్లి అతనిని ఇంటికి తీసుకొచ్చారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

పాకశాల!



పాక లోపల విద్యార్థులు

ఈ చిత్రంలో కనిపిస్తున్న పాకను చూశారా.. ఇదేదో పశువులు, మేకలనో ఉంచేందుకు కట్టారనుకుంటే పొరపాటే. గుమ్మలక్ష్మీపురం మండలం వంగర పంచాయతీ సందిగూడ పాఠశాల దుస్థితి ఇది. గ్రామంలో బడికి భవనం లేకపోవడంతో పదేళ్ల కిందట పాఠశాల భవనం మంజూరవడంతో పనులు ప్రారంభించారు. నేటికీ పునాది స్థాయిలోనే నిలిచిపోవడంతో స్థానికులు శ్రమదానంతో పునాదులపై కర్రలు, రేకులతో చిన్న పాక ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న ఐదుగురు విద్యార్థులకు అందులోనే పాఠాలు చెబుతున్నారు. భవనాలు లేని పాఠశాలలను గుర్తించి ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని, నిధులు మంజూరైతే నిర్మిస్తామని ఎంఈవో చంద్రశేఖర్ తెలిపారు.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

కర్రలతో ఏర్పాటు చేసిన రేకుల పాక

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years Warrantyతో వేయబడును. C: 8074323184.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

SVS old age Home VZM AC, Non AC రూమ్స్ డే&నైట్ ఆయా, నర్సింగ్ ఇంటి వద్దకే ఫిజియోథెరపీ సేవలు, రుచికరమైన భోజనం. ✆ 9440435006, 9347978375.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494432404.

FLATS FOR SALE
2 BHK 1125 SFT.
3 BHK 1750 SFT.
Deluxe Flats Near Kommadi jn., Highway facing. Paradesipalem, Opp. Audi Car Service Centre.
Club House & Swimming pool
FEW FLATS AVAILABLE No GST
9848948292
9908512090

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

విజయనగరం శ్రీనివాసనగర్ రింగ్ రోడ్డు దగ్గర్లో 2BHK 1160 Sft. కార్ పార్కింగ్‌తో 52 లక్షలు మాత్రమే. అర్జంట్ సేల్. Ct.: 8249601154.

HOUSE FOR SALE

House for sale located at Gundalavari street, D.No:18/3/24, Extent. 874 sq.y. (Negotiable) Direct Party. C:9441650941.

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. ✆ 9989831259

House Sale/Rent 2bh NW Face 222sy vuda Appr plots sale 267sy SW&NW face VT Agraharam. ✆ 8897096792

విజయనగరం-ప్రియనగర్ కాలనీ D-మార్ట్ దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. బ్యాంక్ లోన్ సౌకర్యం. సం||9441749727.

తోటపాలెం (బాలాజీనగర్) ముత్యాలమ్మగుడి ఎదురు ఏరియాలో RTC బస్టాండ్, కాలేజ్, స్కూల్స్‌కి దగ్గరలో 96 చ.గ. ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. Direct పర్సన్ సంప్ర ✆ 99854 14306.

LAND FOR SALE

ప్రైమ్ కమర్షియల్ ల్యాండ్ ఆరికతోట జంక్షన్, రామభద్రాపురం(బొబ్బిలి సమీపంలో)వద్ద జాతీయ రహదారికి ఆనుకొని 10ఎకరాల (N/F) కమర్షియల్ భూమి అమ్మకం. 9704298889, 7731955599

వైజాగ్, పద్మనాభం మం|| సింగవరం 9.63 ఎకరాలు లేఅవుట్ అనుకూలంగా యూకలిప్టస్ మొక్కలతో మెయిన్‌రోడ్ అప్రోచ్ ధరకు ఎకరం 1Cr. 6303838351

PLOT FOR SALE

33 ft X 66 ft Plot (Total: 242 Sq.Yards) Located at Bobbili Centre, behind 7th Day School. Bank Approved Property Price: Rs.35,000 per Sq.Yard Contact: 9052616313

విజయనగరం అయినాడ జం|| 5th బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చ||గ|| ఈస్ట్ ఫేసింగ్ ఇంటిస్థలం అమ్మకానికి కలవు. ✆ 9462555999.

280Sq.y. Plot No. 186 S.V.N.Nagar Layout Nr. Sarswati Temple, Vijianagaram W/F Plot Sale Ct : 9908483664, 9393101741.

Bhogapuram Highway facing VMRDA approved Layout 15 Lakhs. Clear Title Spot Reg. Bank Loan available. ✆ 9912474621.

Chipurapalli From Main Road 3KM Nr. Manasadevi Temple 30 Acers VUDA Layout Nr. by R.S. & Bus Stop. Govt Offices. 9912474621

Bheemili 600 Sq.Yds. Sea view Plot VLT Paid, Clear Title and Bank Loan eligible. Contact: 8074507091.

HOUSE PLOTS FOR SALE
Sq.Yard. Rs. 7000/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
9151318111
8919189884

ఇళ్ళ స్థలాలు అమ్మకం
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో 3జిల్లాల నడుమ ఇళ్ళ స్థలాలు కేవలం గజం 3999/- మాత్రమే (ఈ నెల వరకు మాత్రమే)
7095005999

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు దగ్గరలో 200 చ||గ|| మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ||గ|| స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్ట్& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

పంచాయితీ అప్రూవల్ 30x50 సైజు బిట్స్ చ||గ|| 5500 పార్వతీపురం మం|| నర్సిపురం గ్రామ పంచాయితీ కారాడవలసలో సైట్స్ సేల్ ✆ 8331852489.

గజం 5,500 రూ. మాత్రమే. 100 అడుగుల రోడ్‌ని ఆనుకొని NH16 రణస్థలంకి కేవలం 7KM 133 గజాలు 7,50,000 మాత్రమే. ✆ 8978679512.

WANTED

20 to 30 ఎకరాలు జిరాయితీ మెట్టు భూమి రహదారి కలిగి వివాదములు లేని జీడి, మామిడి తోటలకు అనుకూలమైన భూమి కావలెను. 9494113399.

CONSULTANCY

విజయనగరం జిల్లాలో ఇండ్ల స్థలాలు డెవలప్‌మెంట్‌కు మరియు కమర్షియల్ సైట్లు అప్రైజర్లకు ఇవ్వబడును. ✆ 7095641475, 9700280286.

TO LET

Fully Furnished Double Roomed portion with Car Parking available Nataraj Colony, Ring rd, VZM. C: 8328442639.

COMMERCIAL

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

Commercial Space 1st Floor, 1340 sq.ft. Mamilati Towers, Road Facing, Dasannapeta, Ring Road, VZM C:7396744396.

Commercial Space for Rent/ Lease Ground floor (1200 Sft) & 1st Floor (1700 Sft) at Pradeep Nagar, VZM. C: 8332991662.

JOBS

Wanted B.Tech. Mech. @ all Branches & Dip. Mech. & ITI Mechanical 2022 after Pass out candidates. ✆ 9985079629. Condi. Apply.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ|| 25 సం||లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ|| 15K to 45K. 9133309074

విజయనగరం పట్టణంలోగల ప్రముఖ స్పోకింగ్ ఇంగ్లీష్ సంస్థ నందు పర్క్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 8247380306.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (Male/ Female, లీడర్స్, LIC, అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 25K C: 9281073699.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీ అబి నోట్‌బుక్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హతః ఏదైనా డిగ్రీ టూవీలర్ మస్ట్. 9542430666.

VZM 90రోజులు ఉచితంగా Electronics & Hardware సెక్టార్‌లో ట్రైనింగ్‌తో పాటు ఉద్యోగం కల్పించబడును. SSC (పాస్), ఇంటర్, డిగ్రీ, ITI (పాస్ / ఫెయిల్) Age 18 to 35 Cont: 7036406699, 9493359472.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

తిరుపతి- పావని కన్స్ట్రక్షన్‌లో పనిచేయుటకు సైట్ ఇంజినీర్స్ కావలెను. Qul: బీటెక్/ డిప్లొమో/సివిల్ Sal: 25 to 35K &Unskilled Workers కావలెను. 94418 86594.

DCB బ్యాంకులో పని చేయుటకు స్త్రీ టెలికాలర్స్ ప్రోసెసింగ్ మేనేజర్స్ కావలెను. జీ|| 10 వేలు నుండి 15 వేలు. అర్హతః ఏదైనా డిగ్రీ. సెల్: 9985851441.

బ్యాంకింగ్, ఫార్మా కంపెనీ, సాఫ్ట్‌వేర్, జ్యూయలరీ షోరూం, షాపింగ్‌మాల్స్, హాస్పిటల్స్, గోల్డ్ లోన్ కంపెనీస్ స్టాఫ్ కావలెను. జీ: 15K to 40K Q: 10th to డిగ్రీ బీటెక్, డిప్లొమా, MBA ✆ 8179805919.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

FACULTY/ TEACHERS

విజ్ఞాన భారతి హైస్కూల్ రావాడ భోగాపురం నర్సరీ, LKG, UKG బోధించుటకు D.Ed, B.Ed అర్హత గలవారు కావలెను. జీ:10 to 12K ✆ 9703711164

A Private School is seeking applications from Qual., & Exp., candidates for the positions of Teacher and H.M ✆ 9391446385

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

అభివృద్ధి పనుల్లో వివక్ష సరికాదు

అధికారులను ప్రశ్నిస్తున్న సభ్యులు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ నగర పంచాయతీ శాసన సభ్యుల నిమ్మక జయకృష్ణ చొరవతో విడుదలైన షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక నిధులు రూ.2.50 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వివక్ష సరికాదంటూ పలువురు సభ్యులు అధికారులను నిలదీశారు. కమిషనర్ రత్నరాజ్ ఆధ్వర్యంలో పాలకవర్గ అత్యవసర సమావేశం శనివారం నిర్వహించారు. తమ ప్రాంతాల్లో షెడ్యూల్ కులాలు ఉన్నప్పటికీ నిధులు ఎందుకు వెచ్చించలేదని పలువురు కమిషన్ ను ప్రశ్నించారు. ఆయా వార్డుల్లో పనులు చేయాలని అందిస్తే నిధులు వెచ్చిస్తామని ఆయన వారికి బదులిచ్చారు. చెత్త తరలింపునకు ప్రతి నెల అద్దె ప్రాతిపదికన రూ.లక్ష నగర పంచాయతీ నిధులు వెచ్చించడానికి బదులు టెండర్లు ఆహ్వానిస్తే తక్కువ మొత్తానికి ట్రాక్టర్ సమకూరుతుందని, ఎందుకు ఇలా చేస్తున్నారని పలువురు నిలదీశారు. గత సమావేశంలో తాము తిరస్కరించిన అంశాన్ని తిరిగి ఎజెండాలో పొందుపరచడం సరికాదన్నారు. పీతలవాని బంద ఆక్రమణలు గుర్తిస్తున్నారు, చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. దీనిపై దృష్టి సారిస్తామని కమిషనర్ సభ్యులకు సమాధానమిచ్చారు.

పూజలందుకో పురాణ పురుష

తోటపల్లి వెంకన్న

పాలకొండ ప్రత్యేక అలంకరణలో సీతారాముల ఉత్సవమూర్తులు

గరుగుబిల్లి గ్రామీణం, సాలూరు, పాలకొండ గ్రామీణం, బలిజిపేట, సీతంపేట, పార్వతీపురం గ్రామీణం: కార్తిక బహుళ ఏకాదశి సందర్భంగా గరుగుబిల్లి తోటపల్లి వెంకటేశ్వర కోదండ రామాలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. మహిళలు నాగావళి నదిలో పుణ్యస్నానాలు చేసుకుని దీపాలు వదిలారు. పాలకొండలోని సీతారామ మందిరం, బలిజిపేటలోని వెంకటేశ్వరస్వామి, చిలకలపల్లిలోని వేణుగోపాలస్వామి, పార్వతీపురంలోని అభ్యుదేవ సత్యదేవుని ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. సాలూరు పంచముఖేశ్వర, కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. సీతంపేటలోని వెంకన్న గుడిలో మహిళలు 2 వేల దీపాలు వెలిగించారు.

సీతంపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో దీపారాధన

సాలూరులో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

వన భోజనం.. ఆనందమయం



మామిడిపల్లి గ్రామంలోని సరస్వతి శిశుమందిర్ విద్యార్థుల కార్తిక వన భోజనాలను శనివారం శాంతినగర సమీపంలోని బుద్ధిపు నారాయణమూర్తి మామిడితోటలో నిర్వహించారు. రోజంతా ఆట, పాటలతో ఆనందంగా గడిపారు. మధ్యాహ్నం సామూహిక భోజనాలు చేశారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

కుష్ఠుపై అపోహలు వద్దు

పార్వతీపురం, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధి నిర్మూలనకు అంతా కృషి చేయాలని, అపోహలు వీడి చికిత్స పొందాలని కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఈనెల 17న కుష్ఠు వ్యాధి గుర్తించే విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం డీఎంహెచ్‌వో భాస్కరరావు ఆధ్వర్యంలో గోడప్రతులను విడుదల చేశారు. కుష్ఠు వ్యాధిపై విద్యార్థులకు చిత్ర, కథల పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. డీఈవో రాజకుమార్, బీజీపీ పీడీ విజయగౌరి, మలేరియా పీవో జగన్మోహనరావు తదితరులు ఉన్నారు.

రోడ్లు నిర్మించండి.. తాగునీరు అందించండి

సమస్యలు వింటున్న డిప్యూటీ ఎంపీడీవో రమేష్‌బాబు

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

గ్రామీణ, గిరిజన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్యం, రహదారులు, వంతెనల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కురుపాం డిప్యూటీ ఎంపీడీవో జి.రమేష్‌బాబు అన్నారు. శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజల నుంచి వచ్చిన సమస్యలను విని, పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు. - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

సమస్య: శివన్నపేట గురుకుల పాఠశాలకు వెళ్లే మార్గం మట్టి రోడ్డు కావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే స్తంభాలకు విద్యుత్తు దీపాలు లేకపోవడంతో రాత్రిపూట అంధకారం నెలకొంటోంది. - నారాయణరావు

సమాధానం: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రహదారి నిర్మాణం చేపడతాం. పంచాయతీ అధికారులతో మాట్లాడి కొత్త దీపాలు ఏర్పాటు చేయిస్తాం.

? గొటివాడ పంచాయతీ పరిధిలోని పలు గిరిజన గ్రామాల్లో డ్రాప్‌అవుట్ విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారు. అలాగే నేరేడువలస, లండగ్రూడ గ్రామాల్లో ఉన్న ఎయిడెడ్ పాఠశాలలకు ఉపాధ్యాయులు సరిగ్గా రావడం లేదు. - చంద్రయ్య

★ విద్యా శాఖ అధికారులతో చర్చించి, ఆయా సమస్యలు పరిష్కరిస్తాం.

? నీలకంఠాపురం పంచాయతీ చింతమానుగూడ గ్రామంలో తాగునీటి సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో రూ.15 లక్షలతో సోలార్ పథకం నిర్మించారు. కానీ నీరు రావడం లేదు. కాలువలు పూర్తి స్థాయిలో లేవు. చెత్తాచెదారం రోడ్డుపైనే పడేస్తున్నారు. - వీరయ్య

★ తాగునీరు సరఫరా అయ్యేలా చూస్తాం. పారిశుద్ధ్య నిర్వహణపై కార్యదర్శితో మాట్లాడతాం.

? మొండెంఖల్లు నుంచి నీలకంఠాపురం వెళ్లే ప్రధాన రహదారిలోని కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. జయపురం రక్షణ గోడలు లేక రాత్రిపూట వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. - శ్రీనివాస్

★ దీనిపై ఆర్.అండ్.బి. శాఖ అధికారులతో చర్చిస్తాం.

? గుంజారాడ మీదుగా ఒడిశా పంచాయతీ కేంద్రానికి రోడ్డు నిర్మించాలని.. ఆర్కే కిండల తన్నేస్ వదిలేశారు. పాడి పంచాయతీ సంతోషపురం నుంచి మీగాడవ వెళ్లే రహదారి నిర్మాణం చేపడతామని గతంలో రాళ్లు వేసి వదిలేశారు. - రామకృష్ణ

★ రోడ్డు పూర్తికి బిటీపీఎ, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాం.

? తిత్తిరి పంచాయతీ పరిధి టొంపలపాడు గ్రామంలో వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదు. - గణపతి

★ పంచాయతీ అధికారులతో చెప్పి మరమ్మతులు చేయిస్తాం.

? గొటివాడ పంచాయతీ బండిగూడబొర్ర గ్రామానికి రహదారి లేదు. ఎక్కడా ఇబ్బంది పడుతున్నాం. - రాజు

★ పంచాయతీరాజ్ అధికారులతో చర్చించి, చర్యలు తీసుకుంటాం.

? వర్షం పడితే బియ్యం పంచాయతీ పరిధి దిమిడిగూడ గ్రామం పొలాల్లోకి వరద నీరు వచ్చేస్తోంది. రక్షణ గోడ నిర్మించాలి. - పువ్వల పత్తి

★ సంబంధిత అధికారులతో మాట్లాడతాం.

? శివన్నపేట కోటాలమ దేవీ కాలనీలోని మురుగు కాలువలు చాలా కాలంగా శుభ్రం చేయడం లేదు. - గోవిందరావు

★ పంచాయతీ అధికారులతో మాట్లాడి శుభ్రం చేయిస్తాం.

? శివన్నపేటలో పులి వీధి, రాజుల వీధి కాలువల్లో పూడిక తీయడం లేదు. - దివాకర్

★ పారిశుద్ధ్య కార్మికులు లేకుండా వెంటనే తొలగించాలని పంచాయతీ అధికారులకు చెబుతాం.

అన్నదాత.. కలవరింత

మొంథా తుపాను అన్నదాతల వెన్ను విరిచింది. వర్షంతోపాటు ఈదురు గాలులు వీయడంతో వరి పైరు నేలవాలింది. మడుల్లో పైరును నిలబెట్టేందుకు అన్నదాతలు తంటాలు పడ్డారు. గరుగుబిల్లి మండలం చినగుడ ప్రాంతాల్లో రెండు ఎకరాలు వాన నీటితోనే వరి ఉండటంతో శనివారం రైతులు ఆందోళన చెందారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు పంటను చూసి పరిహారం రాస్తారేమోనని ఆశగా ఎదురు చూసినా ఫలితం లేకపోయిందని విలపిస్తున్నారు. - న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

రూ.200 అద్దె చెల్లింపు

పాచిపెంట: ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల ఇళ్లపై సౌరశక్తి ఫలకల ఏర్పాటుకు నెలకు రూ.200 వరకు ప్రభుత్వం అద్దె చెల్లిస్తుందని జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ మల్లికార్జునరావు తెలిపారు. పాచిపెంట విద్యుత్తు ఉపకేంద్రాన్ని సందర్శించిన ఆయన మాట్లాడారు. ఈ పథకం కింద జిల్లాలో 35,333 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను గుర్తించామని, 8,312 మందికి ఆమోద పత్రాలు అందజేశామన్నారు. డీఈఈ ప్రసన్నకుమార్, జేఈ సింహాచలం ఉన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యార్థులు సక్రమంగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎక్సైజ్ ఎస్సై జె.రాజశేఖర్ అన్నారు. శనివారం కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, నాటుసారా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి విలువైన జీవితం నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ఎం.కుమారస్వామి, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

గిరిజనుల స్వేచ్ఛ.. బిర్సా పోరాట ఫలితమే

మాట్లాడుతున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యం

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. పార్వతీపురం ఐటీడీఏలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. బిర్సా ముండా ఆంగ్లేయులతో పోరాడి గిరిజనులకు స్వేచ్ఛ కల్పించారన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఏపీవో మురళీధర్, డీడీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. పార్వతీపురం గిరిజన భవన్‌లో ఆదివాసీ ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర నేత కె.దర్మారావు, ఐకాస నాయకులు బిర్సా చిత్రపటానికి నివాళులర్పించారు. ★ కురుపాం గ్రామీణం/గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి గ్రామీణం: కురుపాం మండలం మొండెంఖల్లు నవీవాయులు, గుమ్మలక్ష్మీపురం పోస్టుమెట్రిక్ బాలుర వసతి గృహంలో బిర్సా చిత్రపటానికి నివాళులర్పించారు. జియ్యమ్మవలస మండలం ఆర్‌ఆర్‌బీపురంలో గిరిజన అభ్యుదయ సంఘం, నాగూరులో రాష్ట్ర కోపల్ల వెలమ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదనరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. గరుగుబిల్లి మండలం మరింగి సీహెచ్‌సీ, ఆర్‌ఆర్‌బీపురం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు అందించారు. ★ సీతంపేట: ఆదివాసీ ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి.. రాజ్యాంగం కల్పించిన హక్కులు పొందాలని వెలుగు అసోసియేషన్ కార్యదర్శి బి.సంజీవరావు అన్నారు. దిగువకలువరాయిలో బిర్సా జయంతి సందర్భంగా మాట్లాడారు. ★ భామిని: మండలంలో ఎంఈవో భాస్కరరావు, ఏకలవ్య పాఠశాలలో ప్రిన్సిపల్ గంగాదేవి ఆధ్వర్యంలో బిర్సా జయంతి కార్యక్రమాలు జరిగాయి.

నాటుసారా స్వాధీనం

కురుపాం గ్రామీణం/జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జియ్యమ్మవలస మండలం కొత్తగూడ గ్రామంలో అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి, 20 లీటర్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. సరఫరా చేసిన బిళ్లమానుగూడ గ్రామానికి చెందిన సన్నాయిపై కూడా కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

బెల్లం ఊట ధ్వంసం.. : వీరఘట్టం, న్యూస్‌టుడే: చిన్నగోర గ్రామ సమీపంలో 1,400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ జి.శేఖర్ చెప్పారు.

బైండోవర్ కేసుల నమోదు

వీరఘట్టం, న్యూస్‌టుడే: గొలుసు దుకాణాల నిర్వహణపై గతంలో కేసులు ఉన్న 17 మంది వ్యక్తులపై శనివారం తహసీల్దార్ ఎ.కామేశ్వరరావు సమక్షంలో బైండోవర్ నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై ఏఈంద్రబాబు తెలిపారు. ఒక్కొక్కరి నుంచి రెండేళ్ల కాలపరిమితికి రూ.2 లక్షల విలువ చేసిన పూచీకత్తు బాండ్లను తీసుకున్నామని చెప్పారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రాణీ చెరువు సమీపంలో అనధికారికంగా నిర్మించిన భవనం గోడను పుర పట్టణ ప్రణాళిక అధికారి ఝాన్సీ ఆధ్వర్యంలో శనివారం కూల్చివేశారు. అలాగే పలు వీధుల్లో అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేస్తున్న యజమానులకు నోటీసులు జారీ చేశారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలో కాత్ర గుడ్డి సమీప గుట్ట వద్ద ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై వెంకట సురేశ్ శనివారం తెలిపారు. హరితరహదారి పనుల కోసం పశ్చిమబెంగాల్‌కు చెందిన రంజిత్‌రావు(34) వారం రోజుల క్రితం వచ్చారు. అప్పటినుంచి పని సక్రమంగా చేయకుండా, మతిస్థిమితం లేకుండా తిరుగుతూ చనిపోయినట్లు సమాచారం అందడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యా వ్యవస్థ అభివృద్ధికి చర్యలు

పూజతో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

కురుపాం గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం: విద్యా వ్యవస్థ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రాలలో సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో భాగంగా రూ.43 లక్షలతో మంజూరైన నూతన ఎమ్మార్సీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీఈ కె.రంగనాథరావు, ఎంఈవో సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

రూ.లక్ష వితరణ

నగదు అందిస్తున్న పార్వతమ్మ

పాలకొండ గ్రామీణం: పట్టణంలోని సత్యసాయి మందిరంలో బాబా శతజయంతి వేడుకల నిర్వహణకు విశ్రాంత ఉపాధ్యాయిని తెన్నేటి పార్వతమ్మ రూ.లక్ష వితరణ చేశారు. నిర్వాహకులు కె.సుధాకర్, ఆర్.కిశోర్‌కు ఆ మొత్తం అందించారు.

రైసు మిల్లుల తనిఖీ

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండలంలోని రెండు రైస్ మిల్లులను జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి బాల సరస్వతి శనివారం తనిఖీ చేశారు. శ్రీసాయిలక్ష్మి మోడ్రన్ రైసు మిల్లు సామర్థ్యం నాలుగు టన్నుల నుంచి ఆరు టన్నులకు పెంచాలని యాజమాన్యం ప్రభుత్వానికి ప్రతిపాదన చేసింది. ఈ మేరకు డీఎస్వో పరిశీలించారు. మిర్తివలసలోని సాయివినాయక రైసుమిల్లు పేరును సాయిగణపతిగా మార్చడానికి దరఖాస్తు చేసుకోగా తనిఖీ చేశారు. సీఎస్‌డీటీ భానుప్రసాద్ ఉన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రథమం

పాలకొండ గ్రామీణం: సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాలకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని **లావేటి రుషిత** ప్రథమ స్థానం సాధించినట్లు ఆ సంస్థ రాష్ట్ర ఐటీ విభాగ బాధ్యుడు ఆర్.కిశోర్ తెలిపారు. బాబా జయంతి రోజున పుట్టపర్తిలో విద్యార్థినికి బంగారు పతకం అందిస్తామన్నారు.

శుభ్రతతోనే ఆరోగ్యం

సాలూరులో పుర అధికారులు, కార్మికుల మానవహారం

పార్వతీపురం గ్రామీణం, కొమరాడ, సాలూరు, పాలకొండ గ్రామీణం, భామిని, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పిల్లలను శుభ్రంగా ఉంచితే ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ సుధారాణి సూచించారు. పార్వతీపురం మండలం కొత్తఊరులో అంగన్‌వాడీ పిల్లలకు చేతులు శుభ్రం చేసుకోవడంపై అవగాహన కల్పించారు. నర్సిపురం ఉన్నత పాఠశాల, వసతిగృహ పరిసరాల పరిశుభ్రతను జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ్‌కుమార్ పరిశీలించారు. ★ కురుపాం ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ ప్రభాకరరావు, ప్రభుత్వ విప్ జగదీశ్వరి పాల్గొని, మాట్లాడారు. కొంతమంది విద్యార్థులు పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రిన్సిపల్ వి.రామలక్ష్మి, ఎంఈవో సత్యనారాయణపై అసహనం వ్యక్తం చేశారు. ★ పాలకొండ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్యాంబాబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సాలూరులో కమిషనర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది మానవహారంగా ఏర్పడ్డారు. ★ కొమరాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఐఈవో నాగేశ్వరరావు, ఎంపీడీవో రమేష్, భామినిలో ఎంపీడీవో వసంతకుమారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

మోటార్ల చోరీ

భామిని: మండలంలోని అనంతగిరి సమీప పంట పొలాల్లోని మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన బెజ్జిపురపు ధర్మరావు తెలిపారు. ఇటీవల పంటల పొలాల్లో మోటార్లు చోరీకి గురవుతున్నాయని పలు గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై బత్తిలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పుస్తక పఠనంతో జ్ఞానం

గరుగుబిల్లి గురుకుల కళాశాలలో పుస్తక ప్రదర్శన

బలిజిపేట, గరుగుబిల్లి, పాచిపెంట, సీతంపేట, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం బలిజిపేట, పాచిపెంట, సీతంపేట శాఖా గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని పలు పుస్తకాలు చదివారు. పుస్తక పఠనంతో జ్ఞానం లభిస్తుందని గరుగుబిల్లి బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎ.రజనీకుమారి అన్నారు. గరుగుబిల్లి శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను విద్యార్థులు తిలకించారు.

పేదలందరికీ పక్కా ఇళ్లు

రిబ్బను కత్తిరిస్తున్న ధర్మచంద్రరెడ్డి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదలందరికీ పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ధర్మచంద్రరెడ్డి అన్నారు. పీఎంఏవై పథకంలో భాగంగా కురుపాం మండలం నేరేడువలస గ్రామంలో నిర్మించిన ఇళ్ల గృహ ప్రవేశాలను శనివారం నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి గృహాలను అందించడమే పథకం ఉద్దేశమన్నారు. ఏఈ జి.అచ్చయ్యమ్మ, ఎస్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ★ జియ్యమ్మవలస: అలమండ పంచాయతీ నిడగళ్లగూడలో ఏఈ ఎల్.ఉమామహేశ్వరరావు ఇళ్లను ప్రారంభించారు.

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన

సిబ్బందికి వివరిస్తున్న సత్యనారాయణ

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: బాలల హక్కులు, రక్షణ చట్టాల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ.సత్యనారాయణ తెలిపారు. అంతర్జాతీయ దత్తత మాసోత్సవాల్లో భాగంగా శనివారం కురుపాం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సిబ్బందికి అవగాహన కల్పించారు. పిల్లలు లేని తల్లిదండ్రులకు దత్తత ఏ విధంగా చేసుకోవాలో వివరించాలని వివరించారు. అనంతరం కురుపాం రెసిడెన్సీ పాఠశాలలో బాలల దినోత్సవం వారోత్సవాలు నిర్వహించారు. సీడీపీవో రజనీదుర్గ, జిల్లా బాలల సంరక్షణ లీగల్ అధికారి పి.శ్రీధర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, ఇ.నెం.5-9-76, 2వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్డు, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ - 500001. E-mail ID: team4samb.sec@sbi.co.in

అధీకృత అధికారి మొబైల్ నెం.లు : 90008 90579, 88852 58865
ఆస్తి తనిఖీ & వివరముల కొరకు శ్రీ ఎస్.వి. రమణ, మొబైల్ నెం.94415 30868

[See to rule 8 (6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వారికి **ఋణగ్రహీత: మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్,** ఖరసవలస గ్రామం, సాలూరు మండలం, విజయనగరం జిల్లా, **రిజిష్టర్డు ఆఫీస్** : డి.నెం.1-54-11, ఫ్లాట్ నెం.హెచ్‌ఐజి-51, సెక్టార్-1, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం - 530017 మరియు **1. శ్రీ నెక్కంటి అంజనేయ వర్మ,** తండ్రి : వెంకటనారాయణ, **మేనేజింగ్ డైరెక్టర్ : మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎపెక్స్ ఎన్‌కాన్ ప్రోజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్,** ఫ్లాట్ నెం.14/ఎ3, ఎఫ్ - బ్లాక్, అపర్ణ సరోవర్, నల్లగండ్ల, లింగంపల్లి, కెవి రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ - 500046. **2. శ్రీమతి నెక్కంటి పద్మావతి, లేటు ఎన్. రామారావు గారి లీగల్ ప్రతినిధి,** నెల్లిపర్తి గ్రామం, సాలూరు మండలం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 535591. **వేరొక చిరునామా: శ్రీమతి నెక్కంటి పద్మావతి,** భర్త : నెక్కంటి రామారావు, కేరాఫ్ : ప్రావీణ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెరైన్ ఇంజినీరింగ్ & మారిటైమ్ అకాడమీ, మోదలవలస, తగరపువలస, ఆంధ్రప్రదేశ్ - 531162. **3. శ్రీ నెక్కంటి వెంకట ఆంజనేయ వర్మ,** తండ్రి : లేటు వెంకన్న, **మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్,** 2-45, బుర్జివలస, కొట్టుపరువు గ్రామం, సాలూరు మండలం, విజయనగరం జిల్లా. **వేరొక చిరునామా: శ్రీ నెక్కంటి వెంకట అంజనేయ వర్మ,** ఇ.నెం.2-4, ఎన్‌ఆర్‌ఆర్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్, నెల్లిపర్తి, సాలూరు మండలం, పార్వతీపురం మణ్యం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 535591. **4. మెస్సర్స్ ఎపెక్స్ ఎన్‌కాన్ ప్రోజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న వారు తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు హైదరాబాద్‌లోని హై కోర్టు ఆఫ్ జ్యూడికేచర్ యొక్క లిక్విడేటర్ అధికారి, కార్పొరేట్ భవన్, 1వ ఫ్లోర్, బండ్లగూడ (నాగోలు), తట్టిఅన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500068. **5. శ్రీమతి ఎన్. పద్మావతి (మెస్సర్స్ ఎపెక్స్ ఎన్‌కాన్ ప్రోజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్)** కేరాఫ్ : ప్రావీణ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెరైన్ ఇంజినీరింగ్ & మారిటైమ్ అకాడమీ, మోదలవలస, తగరపువలస, ఆంధ్రప్రదేశ్ - 531162 వారి నుండి రావలసిన **తేది.30-09-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.102,28,36,732.40** పై (అక్షరాల నూట రెండు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల ఏడు వందల ముప్పై రెండు రూపాయల నలభై పైసలు మాత్రమే) **+ తేది.01.10.2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ఛార్జ్‌లో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది: 17-12-2025న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

ఇ-వేలం తేదీ : 17-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:17-11-2025 నుండి 17-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

షెడ్యూలు ఆస్తుల వివరములు:

ఐటమ్ నెం.1: (తేది.10.12.2009 నాటి రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం.4088/2009 ప్రకారం మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నకు చెందిన ఆస్తులు): విజయనగరం జిల్లా, సాలూరు మండలం, ఖరసవలస గ్రామం వద్ద సర్వే నెం.31-2 పార్ట్ లోని విస్తీర్ణం ఎ.2.00 సెంట్లు, సర్వే నెం.31-2 లోని విస్తీర్ణం ఎ.5.00 సెంట్లు, వెరశి మొత్తం 33880 చ॥గ॥లు లేదా 28459.20 చ॥మీ॥లు **(ఎ.7.00 సెంట్లు)** విస్తీర్ణం గల భూమి అందు గల బిల్డింగ్స్, పౌల్ట్రీ షెడ్స్, ఆఫీస్ రూమ్, జనరేటర్ రూమ్ మరియు ఇతర నిర్మాణాలతో గల యావత్తు ఆస్తి. **సర్వే నెం.31/2 (పార్ట్) - ఎ.2.00 సెంట్లుకు హద్దులు: తూర్పు** : ఐటమ్ నెం.2 లోని భూమి, **పడమర** : ఖరసవలస యొక్క దారి, **ఉత్తరం** : మోసైరు లచ్చయ్య గారి భూమి, **దక్షిణం** : పుల్లే శ్రీనివాస్ గారి భూమి. **సర్వే నెం.31/2 - ఎ.5.00 సెంట్లుకు హద్దులు: తూర్పు** : అప్పికొండ సూరినాయుడు గారి భూమి, **పడమర** : ఐటమ్ నెం.1 లోని భూమి, **ఉత్తరం** : మోసైరు లచ్చయ్య గారి భూమి, **దక్షిణం** : పుల్లే శ్రీనివాస్ గారి భూమి.

ఐటమ్ నెం.2: (తేది.10.12.2009 నాటి రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం.4090/2009 ప్రకారం మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నకు చెందిన ఆస్తులు): విజయనగరం జిల్లా, సాలూరు మండలం, ఖరసవలస గ్రామం వద్ద సర్వే నెం.23-1 లోని విస్తీర్ణం ఎ.2.74 సెంట్లు, సర్వే నెం.23-2 లోని విస్తీర్ణం ఎ.0.99 సెంట్లు, సర్వే నెం.23-4 లోని విస్తీర్ణం ఎ.1.20 సెంట్లు, సర్వే నెం.34-4 లోని విస్తీర్ణం ఎ.1.08 సెంట్లు, సర్వే నెం.34-8 లోని విస్తీర్ణం ఎ.1.00 సెంట్లు, సర్వే నెం.34-9 లోని విస్తీర్ణం ఎ.0.56 సెంట్లు, సర్వే నెం.34-10 లోని విస్తీర్ణం ఎ.1.64 సెంట్లు, సర్వే నెం.34-11 లోని విస్తీర్ణం ఎ.0.64 సెంట్లు, సర్వే నెం.23-2 లోని విస్తీర్ణం ఎ.0.99 సెంట్లు, సర్వే నెం.29-4 పార్ట్ లోని విస్తీర్ణం ఎ.0.50 సెంట్లు, వెరశి మొత్తం 54886 చ॥గ॥లు లేదా 46104.24 చ॥మీ॥లు **(ఎ.11.34 సెంట్లు)** విస్తీర్ణం గల భూమి అందు గల బిల్డింగ్స్, పౌల్ట్రీ షెడ్స్, ఆఫీస్ రూమ్, జనరేటర్ రూమ్ మరియు ఇతర నిర్మాణాలతో గల యావత్తు ఆస్తి. **సర్వే నెం.23/1 - ఎ.2.74 సెంట్లుకు హద్దులు: తూర్పు** : కొనుగోలుదారుని మెట్ట భూమి, **పడమర** : పేర్ల లక్ష్మోజీరావు గారి మెట్ట భూమి, **ఉత్తరం** : గెడ్డ, **దక్షిణం**: పేర్ల లక్ష్మోజీరావు గారి మెట్ట భూమి. **సర్వే నెం.23/2 - ఎ.0.99 సెంట్లుకు హద్దులు: తూర్పు** : పేర్ల విశ్వేశ్వరరావు గారి మెట్ట భూమి, **పడమర** : కొనుగోలుదారుని మెట్ట భూమి. **ఉత్తరం**: గెడ్డ, **దక్షిణం** : కొనుగోలుదారుని మెట్ట భూమి. **సర్వే నెం.23/4 - ఎ.1.20 సెంట్లుకు హద్దులు: తూర్పు** : గోర్జ, **పడమర** : బంజరు, **ఉత్తరం**: బంజరు, **దక్షిణం** : పేర్ల విశ్వేశ్వరరావు గారి మెట్ట భూమి. **సర్వే నెం.34/4, 8, 9, 10, 11 - ఎ.4.92 సెంట్లుకు హద్దులు: తూర్పు** : సయ్యద్ మన్సూర్ అలీ గారి మెట్ట భూమి, **పడమర** : నెక్కంటి అంజనేయ వర్మ గారి మెట్ట భూమి, **ఉత్తరం** : కొనుగోలుదారుని మెట్ట భూమి, **దక్షిణం** : ఇతరుల మెట్ట భూమి. **సర్వే నెం.23/2 - ఎ.0.99 సెంట్లుకు హద్దులు: తూర్పు**: కొనుగోలుదారుని మెట్ట భూమి, **పడమర** : కొనుగోలుదారుని మెట్ట భూమి, **ఉత్తరం** : పేర్ల విశ్వేశ్వరరావు గారి మెట్ట భూమి, **దక్షిణం** : కొనుగోలుదారుని మెట్ట భూమి. **సర్వే నెం.29/4 - ఎ.0.50 సెంట్లుకు హద్దులు: తూర్పు** : అప్పికొండ రమాదేవి గారి మెట్ట భూమి, **పడమర**: అప్పికొండ సూరమ్మ గారి మెట్ట భూమి, **ఉత్తరం** : కొనుగోలుదారుని మెట్ట భూమి, **దక్షిణం** : చిలుకూరి అశోక్ గారి మెట్ట భూమి.

ఐటమ్ నెం.3: (తేది.10.12.2009 నాటి రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం.4091/2009 ప్రకారం మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నకు చెందిన ఆస్తులు): విజయనగరం జిల్లా, సాలూరు మండలం, ఖరసవలస గ్రామం వద్ద సర్వే నెం. 36-1 లోని విస్తీర్ణం ఎ.1.92 సెంట్లు, సర్వే నెం.36-2 లోని విస్తీర్ణం ఎ.0.74 సెంట్లు, సర్వే నెం.36-3 లోని విస్తీర్ణం ఎ.0.30 సెంట్లు, సర్వే నెం.36-4 లోని విస్తీర్ణం ఎ.1.99 సెంట్లు, సర్వే నెం.29-3 లోని విస్తీర్ణం ఎ.0.64 సెంట్లు, సర్వే నెం.25-1 లోని విస్తీర్ణం ఎ.0.51 సెంట్లు, సర్వే నెం.25-2 లోని విస్తీర్ణం ఎ.0.74 సెంట్లు, సర్వే నెం.28-1 లోని విస్తీర్ణం ఎ.1.00 సెంట్లు, సర్వే నెం.34-3 లోని విస్తీర్ణం ఎ.0.43 సెంట్లు, వెరశి మొత్తం 40027 చ॥గ॥లు లేదా 33622.68 చ॥మీ॥లు **(ఎ.8.27 సెంట్లు)** విస్తీర్ణం గల భూమి అందు గల బిల్డింగ్స్, పౌల్ట్రీ షెడ్స్, ఆఫీస్ రూమ్, జనరేటర్ రూమ్ మరియు ఇతర నిర్మాణాలతో గల యావత్తు ఆస్తి. **సర్వే నెం.36/1, 2, 3, 4 - ఎ.4.95 సెంట్లుకు హద్దులు: తూర్పు** : గోర్జ, **పడమర** : బాసినాయుని వెంకటరావు గారి మెట్ట భూమి, **ఉత్తరం** : గోర్జ, **దక్షిణం** : గోర్జ. **సర్వే నెం.29/3 - ఎ.0.64 సెంట్లుకు హద్దులు: తూర్పు** : రోడ్డు, **పడమర** : హక్కుదారుల మెట్ట భూమి, **ఉత్తరం** : ఇతరుల మెట్ట భూమి, **దక్షిణం** : అప్పికొండ సూర్యనారాయణ గారి మెట్ట భూమి. **సర్వే నెం.25/1 - ఎ.0.51 సెంట్లుకు హద్దులు: తూర్పు** : కొనుగోలుదారుని మెట్ట భూమి, **పడమర**: కొనుగోలుదారుని మెట్ట భూమి, **ఉత్తరం** : ఇతరుల మెట్ట భూమి, **దక్షిణం** : అప్పికొండ సూరమ్మ గారి మెట్ట భూమి. **సర్వే నెం.25/2 - ఎ.0.74 సెంట్లుకు హద్దులు: తూర్పు** : చిలుకూరి అశోక్ గారి మెట్ట భూమి, **పడమర** : చిలుకూరి అశోక్ గారి మెట్ట భూమి, **ఉత్తరం**: అప్పికొండ సూరమ్మ గారి మెట్ట భూమి, **దక్షిణం** : పేర్ల లక్ష్మోజీరావు గారి మెట్ట భూమి. **సర్వే నెం.28/1 - ఎ.1.00 సెంట్లుకు హద్దులు: తూర్పు** : చిలుకూరి అశోక్ గారి మెట్ట భూమి, **పడమర** : చిలుకూరి అశోక్ గారి మెట్ట భూమి, **ఉత్తరం** : ఇతరుల మెట్ట భూమి, **దక్షిణం**: పేర్ల సూరకల గారి మెట్ట భూమి. **సర్వే నెం.34/3 - ఎ.0.43 సెంట్లుకు హద్దులు: తూర్పు** : కొనుగోలుదారుని మెట్ట భూమి, **పడమర** : అప్పికొండ సూర్యనారాయణ గారి మెట్ట భూమి, **ఉత్తరం** : ఇతరుల మెట్ట భూమి, **దక్షిణం** : గోర్జ.

ఐటమ్ నెం.4: (తేది.11.01.2010 నాటి రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం.50/2010 ప్రకారం మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నకు చెందిన ఆస్తులు): విజయనగరం జిల్లా, సాలూరు మండలం, ఖరసవలస గ్రామం వద్ద, పాస్ బుక్ నెం.512442, ఖాతా నెం.294, సర్వే నెం. 51-1 లోని మొత్తం 2517 చ॥గ॥లు లేదా 2114.28 చ॥మీ॥లు **(ఎ.0.52 సెంట్లు)** విస్తీర్ణం గల భూమి అందు గల బిల్డింగ్స్, పౌల్ట్రీ షెడ్స్, ఆఫీస్ రూమ్, జనరేటర్ రూమ్ మరియు ఇతర నిర్మాణాలతో గల యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : సయ్యద్ మన్సూర్ అలీ గారి భూమి, **పడమర**: కొత్తవలస నుండి ఖరసవలస నకు పోవు రోడ్డు, **ఉత్తరం** : కొనుగోలుదారుని మెట్ట భూమి, **దక్షిణం** : లక్ష్మణ సాగరం చెరువు.

ఐటమ్ నెం.5: (తేది.11.01.2010 నాటి రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం.51/2010 ప్రకారం మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నకు చెందిన ఆస్తులు): విజయనగరం జిల్లా, సాలూరు మండలం, ఖరసవలస గ్రామం వద్ద సర్వే నెం. 27-2 పార్ట్ లోని విస్తీర్ణం ఎ.2.84 సెంట్లు, సర్వే నెం.55-1 లోని విస్తీర్ణం ఎ.0.45 సెంట్లు, వెరశి మొత్తం 15924 చ॥గ॥లు లేదా 13376.16 చ॥మీ॥లు **(ఎ.3.29 సెంట్లు)** విస్తీర్ణం గల భూమి అందు గల బిల్డింగ్స్, పౌల్ట్రీ షెడ్స్, ఆఫీస్ రూమ్, జనరేటర్ రూమ్ మరియు ఇతర నిర్మాణాలతో గల యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : దారి, **పడమర** : చిలుకూరి అశోక్ గారి మెట్ట భూమి, **ఉత్తరం** : పశువుల గోర్జ, **దక్షిణం** : చెరువు.

ఐటమ్ నెం.6: (తేది.07.01.2010 నాటి రిజిష్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం.25/2010 ప్రకారం మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నకు చెందిన ఆస్తులు): విజయనగరం జిల్లా, సాలూరు మండలం, ఖరసవలస గ్రామం వద్ద, పాస్ బుక్ నెం.520978, ఖాతా నెం.217, సర్వే నెం.32-1, 32-2, 34-6 మరియు 55-1 లోని మొత్తం 35090 చ॥గ॥లు లేదా 29475.60 చ॥మీ॥లు **(ఎ.7.25 సెంట్లు)** విస్తీర్ణం గల భూమి అందు గల బిల్డింగ్స్, పౌల్ట్రీ షెడ్స్, ఆఫీస్ రూమ్, జనరేటర్ రూమ్ మరియు ఇతర నిర్మాణాలతో గల యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : గెడ్డ, నెక్కంటి అంజనేయ వర్మ గారి భూమి, **పడమర** : ఖరసవలస రోడ్డు, **ఉత్తరం** : మెస్సర్స్ ఉషా మాధురి ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ యొక్క భూమి, **దక్షిణం** : సయ్యద్ అలీ & టి. సంతోష్ కుమార్ గార్ల భూమి.

రిజర్వు ధర : రూ.9,99,00,000/- ధరావత్తు : రూ.99,90,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 13-11-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్, సికింద్రాబాద్

(c) eenadu

ఈనాడు ప్రకాశం
ఆదివారం 16 నవంబరు 2025

విలువిద్యలో మేఘవర్షం

–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఒంగోలు నగరానికి చెందిన కాట్రగడ్డ మేఘవర్ష జాతీయస్థాయి ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలు అండర్-14 విభాగంలో అత్యంత నైపుణ్యం కనబరిచి స్వర్ణపతకం కైవసం చేసుకుంది. వారణాసిలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. మేఘవర్ష ప్రస్తుతం నగరంలోని డీఆర్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. 72 డాట్స్ ఆర్చరీ అకాడమీ కోచ్ బి.గోపిచంద్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతోంది. బాలిక తండ్రి కె.సుధీర్ చక్రవర్తి ప్రైవేటు కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ పని చేస్తున్నారు.

గుడ్లప్పగించి చూస్తే.. కళ్లు తేలేయాల్సిందే!

- సామాజిక మాధ్యమాల్లో నగ్న వీడియోలు చూపుతూ దోపిడీ
- సైబర్ మోసాలపై మేల్కొంటే ముప్పే అంటున్న పోలీసులు

➾ పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఓ యువతి సామాజిక మాధ్యమాల్లో పరిచయమైంది. ఇద్దరం కలిసి వ్యాపారం చేద్దామంటూ మాటలు కలిపింది. కొద్ది రోజుల తరువాత వలపు వల విసిరింది. ఆపై నగ్నంగా వీడియో కాల్‌లో కనిపించి పలకరించింది. పరిచయం ఉన్న అమ్మాయి కదా. .అని కాల్ కొనసాగించారు. ఆ తరువాత చుక్కలు చూపించింది. తనతో నగ్నంగా మాట్లాడిన వీడియో రికార్డు చేశానని, డబ్బులు ఇవ్వకుంటూ ఆన్‌లైన్‌లో పెడతానని బెదిరించి రూ.కోటి మేర దోచేసింది.

➾ ఆయన జిల్లాకు చెందిన ఓ విశ్రాంత ఉద్యోగి.. ఒక రోజు ఫోన్‌కు రెండు నీలి చిత్రాలు వీడియోలు వచ్చాయి.. ఆయన చూసిన వెంటనే డిలీట్ చేశారు. మరుసటి రోజు ఆయనకు ఫోన్ చేసి నీలి చిత్రాలు చూసినదంతా అంతా రికార్డు అయిందని, డబ్బులు ఇవ్వకుంటే అరెస్టు తప్పదని బెదిరించారు. రూ.లక్షలు ముట్టజెప్పాల్సి వచ్చింది. -ఈనాడు, ఒంగోలు



మనుషుల్లో బలహీనతనే పెట్టుబడిగా చేసుకుని కొందరు రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. మత్తుపదార్థాలు విక్రయిస్తూ మీ పిల్లలు పట్టుబడ్డారని, డబ్బులు ఇవ్వకుంటే జైలు తప్పదని ఇప్పటికే డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలు జరుగుతుండగా, తాజాగా వాట్సప్ నుంచి 'న్యూడ్ వీడియో కాల్స్' భయపెడుతున్నాయి. పరువు పోతుందని పోలీసులను ఆశ్రయించలేక, చాలా మంది బయటకు చెప్పుకోలేకపోతున్నారు. సామాజిక మాధ్యమాల్లో ముందు ఏదొక పేరుతో చాటింగ్ మొదలు పెడుతున్నారు. ఆ వ్యక్తిలో బలహీనతను అంచనా వేసి ఆపై వలపు వల విసురుతున్నారు. వీడియో కాల్ చేసి నగ్నంగా ఉన్నట్లు చూపుతున్నారు. కొన్ని సందర్భాల్లో అవతలి వారితో దుస్తులు విప్పించి రికార్డు చేస్తున్నారు. ఆ తరువాత నుంచి వేర్వేరు ఫోన్ల నుంచి బెదిరింపులు మొదలుపెడుతున్నారు. అసలు వీడియో ఇవ్వాలంటే తమకు ఇన్ని రూ.లక్షలు ఇవ్వాల్సిందేనని బేరం పెడుతున్నారు. లేకుంటే ఆన్‌లైన్‌లో పెడతామని, కుటుంబసభ్యులకు పంపిస్తామని భయపెడుతున్నారు. కొంతవరకు డబ్బులు ఇచ్చిన తరువాత, ఆపై వేధింపులు ఆగకపోవడంతో చివరకు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. పరువు పోతుందని భయపడి అప్పటికే అప్పులు చేసి సమర్పించుకుంటున్నారు. ఇలా అన్ని విధాలా నష్టపోయి, ఏం అర్థం కాని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు

సైబర్ మోసాలపై ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఆన్‌లైన్ మోసాలపై సమావేశాలు నిర్వహిస్తున్నామని, వాట్సప్ గ్రూపుల్లోనూ ప్రచారం చేస్తున్నామంటున్నారు. అమ్మాయిలతో మాట్లాడించి హనీట్రాప్ చేయడం వంటివి జరుగుతున్నాయని, జనం వాటికి దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. డబ్బులు వస్తాయని ఎవరైనా ఆన్‌లైన్‌లో మాటలు కలిపినా ఎట్టి పరిస్థితుల్లో ఉచ్చుల్లో చిక్కుకోవద్దని సూచిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని, ఒక వేళ మోసపోయినా వెంటనే తేరుకుని ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబరుకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

నాడు పచ్చటి కోక... నేడు కన్నీటి మునక



గతంలో ఇక్కడ భూముల్లో బంగారం పండింది. ఏడాది పొడవునా.. పాడిపంటలతో కళకళలాడింది. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కాకర్ల వద్ద భారీ ఆనకట్టతో నల్లమల జలాశయం ఏర్పాటు చేశారు. ఇక్కడ నుంచే కడప, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు వెళ్లే తూర్పు ప్రధాన కాలువ ప్రవహించనుంది. ఇంతటి ప్రాధాన్యం గల ప్రాజెక్టు నిర్మాణంలో వందలాది ఎకరాలు ముంపునకు గురవుతున్నాయి. గతంలో ఏటేటా పంట పొలాల్లో పచ్చని పైర్లతో కళకళలాడిన ఈ ప్రాంతమంతా జలాశయానికి కేటాయించడంతో నేడు కంప చెట్లతో స్వరూపం కోల్పోయింది. –న్యూస్‌టుడే, అర్ధవీడు

ప్రకృతి ప్రతిబింబం

సూర్యోదయం వేళ ఒంగోలు నగరంలోని రంగారాయుడు చెరువు పరిసరాలు ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదం పంచాయి. శుక్రవారం అరుణోదయ సమయంలో సూర్యుడి వెలుగులు చెరువులోని ప్రతిబింబిస్తూ చూపరులను కనువిందు చేశాయి. నులివెచ్చని ఎండలో బంగారు వర్ణంలో భాసిల్లిన లేలేత కిరణాలు, ఆకాశంలోని రంగులు నగరవాసులను మంత్రముగ్ధుల్ని చేశాయి. –ఈనాడు, ఒంగోలు

డిగ్రీలో తక్షణ ప్రవేశాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలులోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి తక్షణ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ డి.కళ్యాణి పేర్కొన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. బీఏలో 6, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌లో 3, బీకాం హ్యూమన్ రిసోర్స్ ఆపరేషన్స్ 13, బీఎస్సీ మ్యాథ్స్ 6, కెమిస్ట్రీలో 12 సీట్లు ఉన్నాయన్నారు. ప్రవేశం పొందాలనుకునేవారు ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.

మొంథా ఫైటర్లకు ప్రశంసలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమగ్ర ప్రణాళిక, సమన్వయం, సమర్థ పర్యవేక్షణతో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనవచ్చునని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఇటీవల 'మొంథా' తుపాను సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలందించిన 427 మంది అధికారులు, సిబ్బంది (మొంథా ఫైటర్స్)కి స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో శనివారం ప్రశంసాపత్రాలు ప్రదానం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులందరూ పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు పనిచేయడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ, క్షేత్రస్థాయి ఉద్యోగులందరూ సకాలంలో స్పందించి పరిస్థితిని త్వరగా చక్కదిద్దినట్లు వివరించారు. కొండెపిలో ఎస్.ఐ. చురుకుగా వ్యవహరించి 121 మంది పొగాకు కూలీలను ఎన్డీఆర్ఎఫ్ బృందం సాయంతో సురక్షిత ప్రాంతానికి తరలించడాన్ని ప్రస్తావించారు. కార్యక్రమంలో జేసీ రోణంకి గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న జిల్లా అధికారులతో కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్ష వర్ధన్‌రాజు, జేసీ గోపాలకృష్ణ

వావ్ అనేలా!

నగరపాలక సంస్థ ఒంగోలు
డివిజన్లు 50 | గృహాలు 54 వేలు

- ఐటీసీ సంస్థ తోడ్పాటుతో ఒంగోలులో ప్రత్యేక కార్యక్రమం
- ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛ మిత్రులు

ఇళ్లలోని వ్యర్థాలను వీధుల్లో ఎక్కడబడితే అక్కడ పడేయడం.. తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోకపోవడం.. కాలువలను చెత్తతో నింపేయడం తదితర కారణాలతో జిల్లా కేంద్రమైన ఒంగోలు నగర వీధుల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. నగరవాసుల్లో సామాజిక స్పృహ పెంచేందుకు ఐటీసీ సహకారంతో నగర పాలక సంస్థ 'వావ్' (వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్) కార్యక్రమం చేపట్టింది. వీధుల్లో చెత్త కనిపించ కూడదనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. –ఈనాడు, ఒంగోలు

ఆచరిస్తే ఎంతో మేలు

నవంబరు 1వ తేదీ నుంచి ఐటీసీ సహకారంతో ఏజెన్సీ, సార్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇప్పటి వరకు 7 వేల ఇళ్లకు వెళ్లారు. ఇంటికి వెళ్లినప్పుడు తొలుత వినేందుకు ఆసక్తి చూపకపోయినా, వ్యర్థాల నిర్వహణ సరిగా చేపట్టకుంటే రోగాలొస్తాయని వివరించడంతో ఆసక్తి చూపుతున్నారు. తడి చెత్తను మొక్కలకు ఎలా వినియోగించుకోవచ్చో కొందరు స్వచ్ఛ మిత్రులను అడుగుతున్నారు. కొందరు రెండు చెత్త బుట్టలు కావాలని కోరుతున్నారు. ఇంటికి వెళ్లి కొంత సమయం కేటాయించి చెప్పడంతో వార్డుల్లో ప్రజలు ఆలోచించే ప్రయత్నం చేస్తున్నారు. సాధ్యమైనంత ఎక్కువ మందిలో సామాజిక స్పృహ పెంపొందించే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని ప్రాజెక్టు కో ఆర్డినేటర్ రాజశేఖర్ చెబుతున్నారు.

దత్తత గ్రామాలపై ఏదీ పర్యవేక్షణ?

చెత్తను పార్కుల్లో వేయాలనే లక్ష్యంగా చేపట్టిన 'వావ్' కార్యక్రమంలో 30 మంది స్వచ్ఛమిత్రులు వారికి కేటాయించిన డివిజన్లలో ప్రతి ఇంటికి వెళ్లి వ్యర్థాల నిర్వహణ ఎలా చేపట్టాలనే దానిపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా కూరగాయలు, పండ్ల వ్యర్థాలు వంటి తడి చెత్తను ఇంటి ఆవరణలో పెంచే మొక్కలకు ఎరువుగా ఎలా వినియోగించుకోవచ్చో వివరిస్తున్నారు. చెత్త సేకరణకు ఇంటింటికి వచ్చే హరిత రాయబారులకు తడి, పొడి చెత్త వేర్వేరుగా చేసి ఎలా ఇవ్వాలో చెబుతున్నారు. మూడు నెలల సమయంలో మూడుసార్లు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త నిర్వహణ బాగా చేపట్టేవిధంగా పర్యవేక్షించనున్నారు.

ఒంగోలు నగర ప్రజలకు అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

కదం తొక్కిన కార్మిక లోకం

ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) మహాసభలను పురస్కరించుకుని ఒంగోలు నగరంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఇది నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి చర్చి సెంటర్, ట్రంకురోడ్డు, పాత మార్కెట్, అద్దంకి బస్టాండు మీదుగా కొత్త మార్కెట్ వరకు సాగింది. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివచ్చారు.– న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

యోగామృతం

ఆసనాలు వేస్తున్న యోగా సాధకులు

ఆరోగ్యాన్ని పదిలపరచుకునేందుకు యోగాభ్యాసకులు సమష్టి కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. కార్తిక మాసం పురస్కరించుకుని ఒంగోలు నగరంలోని అంజయ్య రోడ్డులోని యోగా శిక్షణ కేంద్రంలో 41 రోజులపాటు ప్రతిరోజూ అమృతాహారం తయారు చేసుకుంటూ అక్కడే అందరూ కలిసి తినే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు. యోగా గురువు బత్తినేని సుబ్బారావు, సమన్వయకర్త చుండూరి శ్రీనివాసరావు నేతృత్వంలో యోగాభ్యాసం అనంతరం స్వయంగా అందరూ తలా చేయి వేసి 12 రకాల పచ్చి కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు, ఎండు ఫలాలు ఆర్గానిక్ బెల్లం, అల్లంతో తయారు చేసిన అమృతాహారాన్ని తీసుకుంటున్నారు. యోగా గురువు సుబ్బారావు మాట్లాడుతూ ప్రకృతి నుంచి లభించిన కూరగాయలు, ఆకుకూరలను నేరుగా తినడం ద్వారా రక్తశుద్ధి జరగడంతోపాటు సంపూర్ణ పోషకాలు లభిస్తాయన్నారు. ఈ ఆహారం తీసుకున్నవారు ఆ రోజు అల్పాహారం, మధ్యాహ్న భోజనం తీసుకోరని వివరించారు. –న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

అమృతాహారం తినేందుకు సిద్ధమవుతూ...

వైభవంగా వేణుగోపాలుడి తెప్పోత్సవం

తర్లుపాడులో శనివారం శ్రీరుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సతీసమేతంగా స్వామి వారిని పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్దసంఖ్యలో స్థానిక, పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చారు. –న్యూస్‌టుడే, తర్లుపాడు

అమృత్‌భారత్ పనులు మొదలెట్టండి

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండ రైలునిలయంలో నిలిచిపోయిన అమృత్ భారత్ పనులు వెంటనే మొదలుపెట్టాలని గుంటూరు రైల్వే డివిజినల్ మేనేజర్ సుదేష్ణసేన్ ఆదేశించారు. స్థానిక రైలు నిలయాన్ని శనివారం ఆయన అధికారులతో పరిశీలించారు. గత మూడేళ్లుగా పనులు నిలిచిపోయినా ఎందుకు పట్టించుకోలేదని అధికారులను ప్రశ్నించారు. వెంటనే గుత్తేదారులతో మాట్లాడి పనులు పూర్తిచేస్తేనే నిధులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. పనులకు గతంలో రూ.18.19 కోట్లు కేటాయించారని, అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు.

దొనకొండ రైల్వే స్టేషన్‌లో పరిశీలిస్తున్న డీఆర్ఎం సుదేష్ణసేన్, అధికారులు

సౌరశక్తి... మరణాలకు స్వస్తి

పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని పంటలకు అడవి పందుల బెడద అధికంగా ఉండడంతో రక్షణగా విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసేవారు. వీటిని తగిలి విద్యుదాఘాతానికి గురై రైతులు, అడవి పందులు మృతిచెందడం జరుగుతోంది. దీంతో ప్రత్యామ్నాయంగా రైతులు పొలానికి వేసిన కంచెను తాకినా మృత్యువాత పడకుండా ఉండే సౌరశక్తి కంచె ఏర్పాటుపై ఆసక్తి చూపుతున్నారు. అయిదెకరాల పొలానికి సౌరశక్తి ఏర్పాటు చేసేందుకు రూ.15 వేల వరకు ఖర్చవుతోంది. రబీలో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు తమ పంటలను అడవి పందుల నుంచి రక్షించు కునేందుకు ఇలా సౌరశక్తి పరికరాలు అమర్చుకుంటున్నారు. –న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

అక్కలరెడ్డిపల్లెలో ఓ పొలానికి అమర్చిన కంచె

భారతీయ స్టేట్ బ్యాంక్

రీజనల్ బిజినెస్ ఆఫీస్, కందుకూరు 2వలైన్
చిరునామా: డోర్ నెం: 11-1-5(1), (2) ఆర్డీవో బంగ్లా ఎదురుగా,
కందుకూరు- 523 105. చరవాణి నెం: 8330901146, 9347768650,

ఆవరణ కావలెను

ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని **యర్రగొండపాలెం శాఖ** యొక్క షిఫ్టింగ్ కొరకు ఆవరణను లీజుకు తీసుకునే నిమిత్తం ఎస్‌బిఐ వారిచే ఆఫర్లు కోరబడుతున్నవి. ఆవరణ సుమారు **3000 చ.అ.లు** గల కార్పెట్ ఏరియాతో ముఖభాగం ఆకట్టుకునే విధంగా ఉండాలి. అన్ని సౌకర్యాలతో వాహనాల కొరకు తగినంత పార్కింగ్ ప్రదేశం ఉండవలెను. ప్రస్తుతం ఉన్న బ్యాంక్ ఆవరణ నుండి 1 కిమీ. పరిధిలో గ్రౌండ్ ఫ్లోర్‌లో బ్యాంకుకు ఆవరణ కావలెను.

ఆసక్తిగలవారు ఎస్‌బిఐ వెబ్‌సైట్ **"https://bank.sbi/portal/web/home/ procurement-news"** నుండి టెక్నికల్ మరియు ప్రైస్‌బిడ్‌ల కొరకు నమూనాను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. మరియు తేదీ **17.11.2025 నుండి 16.12.2025 మ.గం. 3.00 లోగా** టెండరుదారుల పేరు మరియు చిరునామాతో "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్‌బిడ్" అని వీటిని విడివిడిగా సీల్డు కవర్లపై స్పష్టంగా ఉదహరించి సమర్పించవలెను.
ఏవిధమైన కారణములు తెలుపకుండానే ఏదేని/అన్ని ఆఫర్లు తిరస్కరించేందుకు బ్యాంకు వారికి హక్కు కలిగివుంది.

రీజనల్ బిజినెస్ ఆఫీస్ - కందుకూరు
తేది: 16.11.2025 సం/- **రీజనల్ మేనేజర్**

ఎంతో కాలంగా భవన నిర్మాణదారులు ఎదురుచూస్తున్న బీపీఎస్ జీవో జారీ కావడంతో పురపాలక, నగరపాలక, ఒడా కార్యాలయాల్లో సందడి మొదలైంది. అనధికార నిర్మాణాలతోపాటు నిబంధనలు అతిక్రమించి నిర్మించిన భవనాలను అపరాధ రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్ర పురపాలకశాఖ ఉత్తర్వులిచ్చింది. ప్రధానంగా అపార్ట్‌మెంట్ల బిల్డర్లు అక్రమాలు సక్రమం చేసుకుని అనధికారంగా నిర్మించిన అంతస్తులను విక్రయించుకోడానికి అవకాశం కలుగుతుంది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామీణ ప్రాంత అక్రమ కట్టడాలనూ క్రమబద్ధీకరించుకోవచ్చు. –న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

అక్రమం నుంచి సక్రమం!

నోటీసులు జారీ

భవన నిర్మాణాల క్రమబద్ధీకరణ ద్వారా ఒంగోలు నగరపాలక సంస్థకు రూ.20 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా. గతంలో జరిగిన క్రమబద్ధీకరణ ద్వారా రూ.10.5 కోట్లు ఆదాయం లభించింది. నగరంలో ఇప్పటివరకు 2,400 అనధికార నిర్మాణాలను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేశారు. తాజాగా తుది నోటీసులివ్వనున్నారు. బీపీఎస్ పథకంలో క్రమబద్ధీకరణకు రావాలని నోటీసుల ద్వారా కోరతారు. చేయించుకోకపోతే చర్యలు తీసుకుంటారు. ఖజానాకు ఆదాయం వచ్చే పథకం కావడంతో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రచారం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు రోజుల్లో బిల్డింగ్ లైసెన్స్‌డ్ ఇంజినీర్లు, బిల్డర్స్ అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

ఒంగోలు నగరంలోని అనధికార నిర్మాణాలను తొలగిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

అధికారులు గుర్తించిన అనధికార నిర్మాణాలు 2,400

బీపీఎస్ అమలుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు

బీపీఎస్‌కు అర్హులెవరు

జనవరి 1, 1985 నుంచి ఆగస్టు 31, 2025 మధ్య జరిగిన నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవచ్చు. ప్రభుత్వ, దేవాదాయ, ఎన్ఎస్పీ, నదులు, వాగులు ఆక్రమించి చేసిన నిర్మాణాలు, మాస్టర్ ప్లాన్‌లో రోడ్డు, పార్కుకు వినియోగించే స్థలంలో కట్టినవాటిని అనుమతించరు. గురువారం నుంచి వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చింది. ఈ రోజు నుంచి 120 రోజుల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి. ప్లాట్ సైజ్, అతిక్రమణ, భూమి రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా రుసుం చెల్లించాలి. దరఖాస్తు చేసే సమయంలో రూ.10 వేలు చెల్లించాలి. డిసెంబరు 31, 1997 లోపల ఇళ్లకు ఫీజులో 25 శాతం, మురికివాడల్లో నిర్మాణాలకు 50 శాతం రాయితీలిచ్చారు. ఒడా పరిధిలో అనధికార నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్ తెలిపారు. దీనిపై గురువారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోల సహకారంతో బీపీఎస్ అమలు చేస్తామన్నారు.

వైద్యశాలలో విరుల బంతి

ఒకప్పుడు పిచ్చి మొక్కలు, మందుబాబులు తాగి పడేసిన మద్యం సీసాలతో అధ్వానంగా కనిపించిన దర్శి మండలం చందలూరు ప్రాథమిక వైద్యశాల ఆవరణం ప్రస్తుతం అందమైన బంతి పూలతో సుందరంగా దర్శనమిస్తోంది. వైద్యులు బ్లెస్సీ, శ్రీనివాసులు, సురేఖ తమ సొంత నిధులతో వివిధ రకాల బంతి పూల మొక్కలు నాటి సంరక్షించడం ప్రారంభించారు. వీటికి నీరు అందించటానికి స్ప్రింకర్లు సైతం ఏర్పాటు చేశారు. మొక్కలు పెద్దవై పూలు పూస్తుండడంతో వైద్యశాల ఆవరణ పూలవనంలా మారింది. –న్యూస్‌టుడే, దర్శి

WANTED

INTERNATIONAL
DELHI PUBLIC SCHOOL
"A Unit of Delhi Public International School Organization"
SINGARAYAKONDA

- Front Office incharge ● Reception, Tele-Callers
- A.O.s & PROs & Business Manager
- P.E.Ts & Activity Teachers
- Ex-Army, Navy & Air Force Staff
- Tutors/ Warden ● Computer Operator/ Accountant
- Vice Principal / Coordinator ● Counsellor

INTERVIEW DATE :
17,18,19- NOV 2025 (10 A.M TO 4 P.M)

VENUE: ADMINISTRATIVE OFFICE
International
DELHI PUBLIC SCHOOL
Further Details contact:
90 55 11 9999, 90 55 22 9999
internationaldpssingarayakonda@gmail.com
Kandukur Rd, Md, Kanumalla,Singarayakonda, Andhra Pradesh

(c) eenadu

సమరశీల పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్ని ప్రభుత్వాలు మారినా ఉద్యోగ, కార్మిక, కర్షక జీవితాల్లో మార్పు రావడం లేదని ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసు క్రమబద్ధీకరణ, కనీస వేతనం అమలుకు ఏళ్లుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ కూడలిలో శనివారం నిర్వహించిన ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) 15వ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. [illegible] సమరశీల పోరాటాలతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. నరసింగరావు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను సమర్థంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.నాగభూషణం, నాయకులు కె.ఉమామహేశ్వరరావు, వీకేటి శ్రీనివాసరావు, ఎం.రమేష్, కాలం సుబ్బారావు, జీవీ.కొండారెడ్డి, జి.శ్రీనివాసులు, పి.కల్పన తదితరులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
MSME బ్రాంచ్, పోస్ట్ బాక్స్ నెం.21, విజయ కాంప్లెక్స్, ధారావారి తోట, 4వ లైన్, ఒంగోలు - 523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
Ph: 08592-233092, E-mail : vjongo@bankofbaroda.com, website : www.bankofbaroda.com
అధీకృత అధికారి పేరు : శ్రీ మార్నేని సుబ్రహ్మణ్యం (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.8977513023

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా వారు ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది. ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేదీ, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: M/s. శ్రీ వెంకటేశ్వర పాండ్స్ ఫుడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్: శ్రీ చిడిపోతు నరసింహారావు & శ్రీ గుడిపూడి నరసింహారావు, డి.నెం.13-199, ట్రంక్ రోడ్డు, టంగుటూరు పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523274. 1. శ్రీ చిడిపోతు నరసింహారావు, తండ్రి : చిడిపోతు వెంకయ్య, డి.నెం.4-109, చెల్లమ్మ తోట వీధి, టంగుటూరు పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523274. 2. శ్రీ గుడిపూడి నరసింహారావు, తండ్రి : గుడిపూడి రామయ్య, డి.నెం.1-305, రాజీవ్ నగర్, శివాలయం దగ్గర, టంగుటూరు పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523274. హామీదారులు : 1. శ్రీ చిడిపోతు నరసింహారావు, తండ్రి : చిడిపోతు వెంకయ్య, డి.నెం.4-109, చెల్లమ్మ తోట వీధి, టంగుటూరు పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523274. 2. శ్రీ గుడిపూడి నరసింహారావు, తండ్రి : గుడిపూడి రామయ్య, డి.నెం. 1-305, రాజీవ్ నగర్, శివాలయం దగ్గర, టంగుటూరు పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523274.

బ్యాంక్‌కు రావలసిన మొత్తం బకాయి: రూ.28,92,539.62 పై (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల తొంబై రెండు వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) + తేదీ.27.10.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక)

ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్ఆర్ఓ, టంగుటూరు గ్రామం, సర్వే నెం.1319 (సబ్ డివిజన్ తరువాత మరియు కన్వర్షన్ ఒంగోలు ఆర్‌డిఓ ద్వారా జె/792/2017, తేదీ.03.06.2017 డి.డి. (ప్రొసీడింగ్స్ ప్రకారం) కొత్త సర్వే నెం.1319/1సి లోని ఎ.0.21 సెంట్లు మరియు 195 లింకులు లేదా 1024.7 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ చిడిపోతు నరసింహారావు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు: ముప్పరాజు లక్ష్మీనారాయణ గారి ద్వారా అమ్మిన ఇతరుల వ్యవసాయ భూమి, పడమర : 2వ పార్టీ చిడిపోతు సుబ్బారావు గారి బి-షెడ్యూలు భూమి, ఉత్తరం : డొంక రోడ్డు, దక్షిణం : గూడూరి అంజయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ.22,99,500/- (అక్షరాల ఇరవై రెండు లక్షల తొంబై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.2,29,950/- (అక్షరాల రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది మరియు సమయం : 05-12-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ అటో ఎక్స్‌టెన్షన్ ఉండును.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

పై ఆస్తులను తేదీ.01-12-2025 నుండి 03-12-2025 వరకు ఉ॥11.00 నుండి సా॥ 05.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు (ముందస్తు అనుమతితో).

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com. లింక్‌ను రిఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క ఫోన్ నెం.08592-233092, మొబైల్: 8977513023 ను సంప్రదించగలరు.

తేది : 15-11-2025, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
MSME బ్రాంచ్, పోస్ట్ బాక్స్ నెం.21, విజయ కాంప్లెక్స్, ధారావారి తోట, 4వ లైన్, ఒంగోలు - 523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
Ph: 08592-233092, E-mail : vjongo@bankofbaroda.com, website : www.bankofbaroda.com
అధీకృత అధికారి పేరు : శ్రీ మార్నేని సుబ్రహ్మణ్యం (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.8977513918

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా వారు ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది. ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేదీ, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: ఋణగ్రహీత : M/s. వెంకట రమణ గ్రానైట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ దండె నాగేశ్వరరావు, సర్వే నెం.99/1, ప్లాట్ నెం.44, టొబాకో బోర్డ్ ఉత్తరం వైపు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523002.. శ్రీ దండె నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ దండె రామయ్య, M/s. వెంకట రమణ గ్రానైట్స్ యొక్క ప్రొప్రయిటర్, 7-13 (1), శ్రీనివాస కాలనీ, సాయిబాబా గుడి దగ్గర, ఒంగోలు, లాయర్‌పేట (ఓ), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523002. హామీదారు: శ్రీమతి దండె వెంకట రమణ కుమారి, భర్త : శ్రీ దండె నాగేశ్వరరావు, 7-13(1), శ్రీనివాస కాలనీ, సాయిబాబా గుడి దగ్గర, ఒంగోలు, లాయర్‌పేట (ఓ), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523002.

బ్యాంక్‌కు రావలసిన మొత్తం బకాయి: రూ.1,27,90,782/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల తొంభై వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) + తేదీ.23.05.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక)

ఐటమ్ నెం.1: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ డివిజన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.99/1, ప్లాట్ నెం.43 లోని 242.00 చ॥గ॥లు లేదా 2178 చ॥అ॥లు లేదా 201 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏరియా యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్డు - 33', పడమర : ప్లాట్ నెం.40 స్థలం - 33', దక్షిణం : ప్లాట్ నెం.44-66', ఉత్తరం : ప్లాట్ నెం.42 స్థలం -66'.

ఐటమ్ నెం.2: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ డివిజన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.99/1, ప్లాట్ నెం.44 లోని 242.00 చ॥గ॥లు లేదా 2178 చ॥అ॥లు లేదా 201 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏరియా యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.43 స్థలం - 66', పడమర : 30 అ॥ల వెడల్పు రోడు - 33', దక్షిణం : ప్లాట్ నెం.45 & 46 -66', ఉత్తరం : ప్లాట్ నెం.39 -33'.

రిజర్వు ధర : రూ.36,94,000/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల తొంబై నాలుగు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.3,69,400/- (అక్షరాల మూడు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది మరియు సమయం : 05-12-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ అటో ఎక్స్‌టెన్షన్ ఉండును.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

పై ఆస్తులను తేదీ.01-12-2025 నుండి 03-12-2025 వరకు ఉ॥11.00 నుండి సా॥ 05.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు (ముందస్తు అనుమతితో).

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com. లింక్‌ను రిఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క ఫోన్ నెం.08592-233092, మొబైల్: 8977513023 ను సంప్రదించగలరు.

తేది : 15-11-2025, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
MSME బ్రాంచ్, పోస్ట్ బాక్స్ నెం.21, విజయ కాంప్లెక్స్, ధారావారి తోట, 4వ లైన్, ఒంగోలు - 523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
Ph: 08592-233092, E-mail : vjongo@bankofbaroda.com, website : www.bankofbaroda.com
అధీకృత అధికారి పేరు : శ్రీ మార్నేని సుబ్రహ్మణ్యం (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.8977513918

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా వారు ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది. ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేదీ, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: M/s. ఎస్.ఎన్.ఆర్. ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్: శ్రీ చిడిపోతు సుబ్బారావు & శ్రీ గుడిపూడి నరసింహారావు, నివాసం : ప్లాట్ నెం.372, ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి పోస్ట్, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523211. 1. శ్రీ చిడిపోతు సుబ్బారావు, తండ్రి : చిడిపోతు వెంకయ్య, M/s. ఎస్.ఎన్.ఆర్. ఎంటర్‌ప్రైజెస్ యొక్క పార్ట్‌నర్, నివాసం : ఫ్లాట్ నెం.బి706, బికె ఎన్‌చాంటింగ్ ఎన్‌క్లేవ్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523001. 2. శ్రీ చిడిపోతు నరసింహారావు, తండ్రి : చిడిపోతు వెంకయ్య, M/s. ఎస్.ఎన్.ఆర్. ఎంటర్‌ప్రైజెస్ యొక్క పార్ట్‌నర్, నివాసం : డి.నెం.4-109, చెల్లమ్మతోట వీధి, శివాలయం దగ్గర, టంగుటూరు పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523274. వేరొక చిరునామా: విజిఎస్ మినర్వ జె 372, గురుస్వామి వీధి, నలంబూరు, మొగప్పెయిర్ ఈస్ట్, తిరువళ్ళూరు, చెన్నై – 600095. హామీదారు: శ్రీ రావి వెంకటేశ్వర్లు, తండ్రి: రావి రమణయ్య, నివాసం : డి.నెం.1-47, శివాలయం వీధి, టంగుటూరు పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523274.

బ్యాంక్‌కు రావలసిన మొత్తం బకాయి: రూ.30,81,843.04 పై (అక్షరాల ముప్పై లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల నలభై మూడు రూపాయల నాలుగు పైసలు మాత్రమే) + తేదీ.27.10.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక)

ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, అన్నంగి గ్రామం, సర్వే నెం.281, 282 & 289 వద్ద 2978.04 చ॥గ॥ల విస్తీర్ణంలో ప్లాట్ నెం.372తో గల భూమి మరియు భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు: 24 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : 30 మీ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం. 371, పడమర : ప్లాట్ నెం.373.

రిజర్వు ధర : రూ.54,00,000/- (అక్షరాల యాభై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.5,40,000/- (అక్షరాల ఐదు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది మరియు సమయం : 05-12-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ అటో ఎక్స్‌టెన్షన్ ఉండును.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

పై ఆస్తులను తేదీ.01-12-2025 నుండి 03-12-2025 వరకు ఉ॥11.00 నుండి సా॥ 05.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు (ముందస్తు అనుమతితో).

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com. లింక్‌ను రిఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క ఫోన్ నెం.08592-233092, మొబైల్: 8977513023 ను సంప్రదించగలరు.

తేది : 15-11-2025, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

న్యాయమూర్తి జస్టిస్ సుజాత, ఆమె కుటుంబ సభ్యులను సత్కరించిన ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది

భైరవకోనలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

సీఎస్‌పురం(కనిగిరి), న్యూస్‌టుడే: సీఎస్‌పురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భైరవ కోనను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజాత శనివారం కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా భైరవేశ్వర స్వామి, త్రిముఖ దుర్గాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆమెకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం [illegible] సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో వంశీకృష్ణారెడ్డి, తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్, అంబవరం మాజీ సర్పంచ్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రుణాల సద్వినియోగంతో ప్రయోజనం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సహకార సంఘాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని డీఆర్డీఏ పీడీ టి.నారాయణ తెలిపారు. సహకార వారోత్సవాల్లో భాగంగా 'సహకార విద్య సంస్కరణలు'పై ప్రగతి భవన్‌లో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. [illegible] బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా పరపతి పెంపొందించుకోవచ్చని వివరించారు. [illegible] సహకార అధికారి డి.శ్రీనివాసులు, సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ నీలకంఠారెడ్డి, ప్రాంతీయ విద్యాధికారి జి.శ్రీనివాసులు, సహాయ రిజిస్ట్రార్ తిరుమలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ టి.నారాయణ

నేడు జిల్లా సీనియర్ జూడో జట్ల ఎంపిక

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా సీనియర్ స్త్రీ, పురుషుల జూడో జట్ల ఎంపిక పోటీలు... ఈ నెల 16న ఒంగోలు రాజీవ్ నగర్‌లోని నారాయణ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఖాజా మస్తాన్, ఎ.రవి తెలిపారు. 15 ఏళ్ల పైబడి, వివిధ బరువుల విభాగాల్లో ఎంపికలు ఉంటాయన్నారు. ఎంపికైన జట్లు ఈ నెల 22, 23 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తాయని వివరించారు. ఆసక్తిగల వారు ఆధార్, పదో తరగతి మార్కుల పత్రం, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో హాజరుకావాలని సూచించారు. ఏవైనా సందేహాలుంటే 93988 17676, 99488 77412 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

అప్పు చెల్లించలేదని నిర్బంధం

మార్కాపురం అర్బన్: తీసుకున్న అప్పు చెల్లించలేదని ఓ వ్యక్తిని గదిలో బంధించిన ఘటన మార్కాపురం పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. జవహర్‌నగర్ కాలనీలో నివాసముండే హరిప్రసాద్ పట్టణానికి చెందిన యక్కలి శ్రీను, సురేష్‌కు సుమారు రూ.15 లక్షల వరకు అప్పు చెల్లించాల్సి ఉంది. సకాలంలో డబ్బులు ఇవ్వకపోవడంతో వారు శుక్రవారం రాత్రి హరిప్రసాద్ ఇంటికి వెళ్లి నిలదీయడంతో వారి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో యక్కలి శ్రీను, సురేష్‌లు హరిప్రసాద్‌ను బలవంతంగా వారి వెంట తీసుకెళ్లి ఓ గదిలో బంధించారు. విషయం తెలుసుకున్న హరిప్రసాద్ భార్య రోదిస్తూ శుక్రవారం అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆమె నుంచి వివరాలు తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి నిందితులిద్దరినీ స్టేషన్‌కు తీసుకొచ్చారు. దాదాపు రెండు గంటల పాటు వారు చిత్రహింసలకు గురిచేశారని తెలిసింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సైదుబాబు తెలిపారు.

కారు దొంగ కాలర్ పట్టుకుని..

☛ వెంటాడిన కానిస్టేబుల్‌కు గాయాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : చోరీ చేసిన కారులో దూసుకెళ్తున్న దొంగను ఓ కానిస్టేబుల్ సినీ ఫక్కీలో వెంటాడారు. అతని కాలర్ పట్టుకోవడంతో వాహనం కొంతదూరం ఈడ్చుకుపోగా కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. నిందితుడు కారు వదిలి పరారయ్యాడు. ఈ సంఘటన గిద్దలూరు పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో ఓ ఆగంతకుడు కారును చోరీ చేసి, అందులోనే గిద్దలూరు వైపునకు వస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న జిల్లా పోలీసు యంత్రాంగం గిద్దలూరు పోలీసులను అప్రమత్తం చేసింది. విధుల్లో ఉన్న కానిస్టేబుల్ రసూల్, హోంగార్డు ఖాజా గిద్దలూరులోని ఒంగోలు రహదారిపై శనివారం మధ్యాహ్నం కాపు కాశారు. వారు వాహనాన్ని ఆపగా, నిందితుడు వాహన వేగం తగ్గిస్తున్నట్లు నటించి.. ముందుకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో అప్రమత్తమైన కానిస్టేబుల్ రసూల్ పరుగు పరుగున నిందితుడి కాలర్ పట్టుకుని వదిలిపెట్టలేదు. దీంతో వాహనం దాదాపు వంద అడుగుల వరకూ ఈడ్చుకుపోవడంతో అక్కడ రోడ్డుపై పడిపోయారు. గాయాలు కావడంతో రసూల్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో దొంగ కారును వదిలేసి పరారయ్యాడు. పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న రసూల్

వర్సిటీ ఆవరణలో మొక్క నాటుతున్న వీసీ, సిబ్బంది

పచ్చదనం పెంపుతోనే మనుగడ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డీవీఆర్ మూర్తి పేర్కొన్నారు. 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'లో భాగంగా శనివారం వర్సిటీ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. [illegible] అందరూ అనుసరించాలని కోరారు. రిజిస్ట్రార్ బి.హరిబాబు, ప్రిన్సిపల్ నిర్మల మణి, ఎన్ఎస్ఎస్ అధికారి ఎం.హర్షవర్ధన్, డీన్ రాజమోహన్, సోమశేఖర, విద్యార్థులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

[illegible]

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, లైవ్ - 142, స్కిన్ లెస్ - 206, విత్ స్కిన్ - 234

పోలీసు స్టేషన్లలో శుభ్రత పనులు: ఒంగోలు నేరవిభాగం: జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీసులు పలుగు, పార, చీపుర్లు చేతపట్టారు. జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణతో పాటు జిల్లాలోని అన్ని స్టేషన్లలో పరిసరాలను శుభ్రం చేశారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
MSME బ్రాంచ్, పోస్ట్ బాక్స్ నెం.21, విజయ కాంప్లెక్స్, ధారావారి తోట, 4వ లైన్, ఒంగోలు - 523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
Ph: 08592-233092, E-mail : vjongo@bankofbaroda.com, website : www.bankofbaroda.com
అధీకృత అధికారి పేరు : శ్రీ మార్నేని సుబ్రహ్మణ్యం (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.8977513918

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా వారు ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది. ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేదీ, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: ఋణగ్రహీత : M/s. వెంకట రమణ ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు : శ్రీమతి దండె వెంకట రమణ కుమారి, 7-13-OPP, శ్రీనివాస కాలనీ, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523001. శ్రీమతి దండె వెంకట రమణ కుమారి, భర్త : శ్రీ దండె నాగేశ్వరరావు, M/s. వెంకట రమణ ఎక్స్‌పోర్ట్స్ యొక్క ప్రొప్రయిటర్, 7-13(1), శ్రీనివాస కాలనీ, లాయర్‌పేట (ఓ), ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523002. హామీదారు: శ్రీమతి దండె వెంకట రమణ కుమారి, భర్త : శ్రీ దండె నాగేశ్వరరావు, 7-13(1), శ్రీనివాస కాలనీ, సాయిబాబా గుడి దగ్గర, ఒంగోలు, లాయర్‌పేట (ఓ), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523002.

బ్యాంక్‌కు రావలసిన మొత్తం బకాయి: రూ.65,05,946.55 పై (అక్షరాల అరవై ఐదు లక్షల ఐదు వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) + తేదీ.24.09.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక)

ఐటమ్ నెం.1: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ డిస్ట్రిక్ట్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఒంగోలు రూరల్ గ్రామ సర్వే నెం.151/2, ఆంధ్ర కేసరి నగర్, ప్లాట్ నెం.112 లోని 242 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.137 స్థలం, పడమర : పబ్లిక్ రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.113 స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.111 స్థలం.

రిజర్వు ధర : రూ.54,90,000/- (అక్షరాల యాభై నాలుగు లక్షల తొంబై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.5,49,000/- (అక్షరాల ఐదు లక్షల నలభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలు మాత్రమే)

ఐటమ్ నెం.2: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు ఎస్ఆర్ఓ, సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట పంచాయితీ, ప్రస్తుతం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.99/1, ప్లాట్ నెం.42 లోని 242.00 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.41 స్థలం, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.43 స్థలం.

రిజర్వు ధర : రూ.22,91,000/- (అక్షరాల ఇరవై రెండు లక్షల తొంబై ఒక్క వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.2,29,100/- (అక్షరాల రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఒక వంద రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది మరియు సమయం : 05-12-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ అటో ఎక్స్‌టెన్షన్ ఉండును.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

పై ఆస్తులను తేదీ.01-12-2025 నుండి 03-12-2025 వరకు ఉ॥11.00 నుండి సా॥ 05.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు (ముందస్తు అనుమతితో).

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com. లింక్‌ను రిఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క ఫోన్ నెం.08592-233092, మొబైల్: 8977513023 ను సంప్రదించగలరు.

తేది : 15-11-2025, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

BUSINESS SERVICES
BUSINESS OFFER
IndiaStudent.Com AI-Ed-Tech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE
For Sale Running Briquette Plant Nr. Janga-reddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION
WATER PROOFING
బాత్‌రూమ్‌లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్,సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటిలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయ గలము. 80961 13137, 96424 58892.

EDUCATION
Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

మీరు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్లను పోగొట్టుకున్నారా? ప్రాజెక్ట్ రిపోర్ట్‌లు కావాలంటే సంప్ర : 7671947251.

HOME NEEDS
MOSQUITO SCREENS
మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEOPLE CARE
OLD AGE HOME
విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE
గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని,నంబూరు,కాజా,మంగళగిరి,తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 8919562183.

శ్రీ సాయి రియల్ ఎస్టేట్&కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లోఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥ &లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళినగర్ 7/2,ఎన్టీఆర్ స్టేడియం మెయిన్‌గేటు ఎదురు రోడ్డు. 9849038672, 8186946260.

FLAT FOR SALE
ఒంగోలు నడిబొడ్డున భాగ్యనగర్ 2వ వీధిలో ఇందిర హోమ్ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK ఫ్లాట్ (FlatNo.302) అమ్మబడును.9000890966

ఒంగోలు కర్నూల్ రోడ్డు, మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ దగ్గర గుప్తాస్ అపార్ట్మెంట్ 2BHK 5వ అంతస్తు పడమర ఫేస్ 1250Sft అమ్మబడును. కార్‌పార్కింగ్ కలదు. నో బ్రోకర్స్. సెల్: 9247131337.

HOUSE FOR SALE
గుంటూరు లక్ష్మీపురం 3వలైన్ UBI దగ్గర 236 చ॥గ॥ 5ఫ్లోర్ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్1856 చ॥అ॥ 3BHK) ఫ్లోర్ వైజ్ / పూర్తి బిల్డింగ్ అమ్మకము ✆ 88866 77515

LAND FOR SALE
450ఎకరాల్లో ★అవకాడో ★ఫామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★6 లక్షలకే ★5వసంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

PLOT FOR SALE
133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి॥ & 70% లోన్ 97014 86924.

TO LET
COMMERCIAL
ఒంగోలు, కర్నూలురోడ్డు బైపాస్ పాలబజార్ నందు గోడౌన్ /షాపు 1500Sft అద్దెకు ఇవ్వబడును. సెల్: 7013918438.

ఒంగోలు, ట్రంకురోడ్డులో 25వెడల్పుx30లోతు గల డూప్లెక్స్ A/c షోరూం (ఫర్నీచర్ కలదు) అద్దెకు ఇవ్వబడును. సెల్: 9247199009.

SECOND SALE
ఒంగోలు RTC బస్టాండ్ ఎదురు కీర్తి మెడికల్స్ ప్రక్కన బాలాజి లాడ్జిలో పాత బలార్షాటేకు దరవాజాలు, కిటికీలు, మంచాలు అమ్మకమునకు కలవు. 9010989289.

JOBS
Situation Vacant. 1) Ward Nurse (Male & Female) With Experience in Ward/ ICU/OT/Night Duties. 2) Pharmacist with Billing Exp. 3) Security Staff 9491666047, 9440942757.

Technician for Industrial Lifting Eqpts Engine and Mechanical Repairs ITI Preferred ✆ 9440066721/ 9247315197 sales@horizonhyd.com

గుంటూరు జిల్లాలోని ప్రముఖ హాస్పిటల్‌కు క్రింది పరిసరప్రాంతాలలో పనిచేయుటకు PROలు కావలెను. ఒంగోలు, గిద్దలూరు, దర్శి, పొదిలి, కనిగిరి. సంప్ర: 7796866666.

ఒంగోలు, త్రోవగుంట ఆటోనగర్ ఎదురు హీరోస్పేర్ పార్ట్స్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీసునందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ స్టాఫ్ కావలెను.. 9154882189, 9154882192.

ఒంగోలులోని చైతన్యహైస్కూల్ (E.M)లో నర్సరీ to X వరకు బోధించుటకు టీచర్లు, ఆయాలు, డ్రైవర్లు కావలెను. 9177014253, 7780779680.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

APSRTC కార్గో కౌంటర్ ఒంగోలు నందు పనిచేయుటకు పురుషులు కావలెను. మంచి జీతం కలదు. Ph: 9542867588, 9346350032.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

నెల్లూరులోని ప్రముఖ మాల్‌లో క్రింది సిబ్బంది కావలెను. లాండ్రీ సూపర్‌వైజర్: ఆటోమేటిక్ వాషింగ్ మిషన్‌లో యూనిఫామ్స్ వాషింగ్,ఇస్త్రీ చేయుటలో మంచి అనుభవము ఉండవలెను. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ :ఎత్తు 5'8 Ft (పురుషులు), 5.4 Ft. (స్త్రీలు) మంచి జీతం, PF, ESI, గ్రాట్యూటీ, వార్షిక బోనస్ ఇవ్వబడును. దూరప్రాంత అభ్యర్థులకు ఉచిత బ్యాచిలర్ వసతి, భోజనం కలదు. Cont: 79977 33000, 77949 99837

ఒంగోలు ప్రముఖ డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు అసిస్టెంట్స్ స్త్రీలు & PROS కావలెను. ఒంగోలు స్థానికులు మాత్రమే. సెల్: 9182484425.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

శ్రీరామ్ చిట్స్ ఒంగోలు బ్రాంచ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ:16వేలు+ఇన్సెంటీవ్స్. అ:ఏదైనా డిగ్రీ. టూవీలర్ తప్పనిసరి. వ:32సం॥లోపు. సంప్ర॥9849824191

కావలెను
ఒంగోలు లోని మా కంపెనీ గోలి సోడా మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
సిటీలోని వారికి ప్రాధాన్యత ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
7/4, అరండల్‌పేట, గుంటూరు. ✆ 7013786366

FACULTY/ TEACHERS
అనంతపురం టౌన్ రఘుసైనిక్ స్కూల్ నందు High School English & SpokenEnglishఅనుభవంకల్గినటీచర్స్‌కావలెను. ✆7981045257

ఉప్పుగుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కి VI to X ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. ✆ 7799988938

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటన కర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పాడిరైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పొదిలి: పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పొదిలి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ పి.వేణు అన్నారు. శనివారం ఆసుపత్రి ఆవరణలో రాయితీపై అందిస్తున్న దాణాను పశుపోషకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు ప్రతిరోజు కొంత మొత్తంలో దాణా వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పశుపోషకులకు దాణా పంపిణీచేస్తున్న ఏడీ వేణు.

మార్కాపురం

•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

సమర్థ సేవలకు గుర్తింపు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆపత్కాలంలో సమర్థ సేవలందించిన వారికి గుర్తింపు లభించింది. తుపాను సమయంలో అంకితభావంతో విధులు నిర్వర్తించిన ప్రభుత్వ సిబ్బందికి శనివారం ఒంగోలులో కలెక్టర్ పి.రాజాబాబు ఆధ్వర్యంలో సత్కరించారు. మార్కాపురం తహసీల్దార్ కె.చిరంజీవి, ఉప తహసీల్దార్ శ్రీనివాసులు, ఏవో కె.బుజ్జిబాయి, బోడపాడు, పెద్దనాగులవరం వీఆర్వోలు బాలవెంకటేశ్వర్లు, సి.కళ్యాణి, భూపతిపల్లి పంచాయతీ కార్యదర్శి ఎస్కే.ఖాశింలకు ప్రశంసాపత్రాలందజేశారు.

❖ గిద్దలూరు పట్టణం: పట్టణ కమిషనర్ రమణబాబుకు శనివారం కలెక్టర్ రాజాబాబు ప్రశంసా పత్రం అందజేశారు. ఆయన పురపాలక సిబ్బంది అభినందించారు.

రైతన్నలు ముసి..ముసి

పొదిలి మండలంలోని ముసివాగు నిండుగా ప్రవహిస్తుండటంతో రైతన్నల కళ్లలో ఆనందం కనపడుతోంది. ఇటీవల ఎగువ ప్రాంతంలో పడిన వర్షాలతో వాగుకు పెద్దఎత్తున నీరు చేరింది. అన్నవరం, ఏలూరు, ఉన్నగురవాయపాలెం, ఈగలపాడు, సల్లూరు గ్రామాల మీదుగా ఈ వాగు ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగాయి. పొదిలి - ఒంగోలు మార్గంలో ముసి వంతెన వద్ద వాగు ఉరకలెత్తుతుండటంతో పరివాహక ప్రాంతాల్లో రైతులు వరి నాట్లు ముమ్మరం చేశారు. - న్యూస్‌టుడే, పొదిలి

మూడేళ్లుగా కడిగే 'దారే' లేదు !

ఈ చిత్రంలో కనిపిస్తున్న నీటి ట్యాంకు పట్టణంలోని బ్రహ్మంగారి గుడి దగ్గరుంది. దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ట్యాంకులో సాగర్ నీరు నింపి పట్టణానికి సరఫరా చేస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ట్యాంకు కావడంతో పైకి ఎక్కేందుకు ఏర్పాటుచేసిన ఇనుప మెట్లు దెబ్బతిన్నాయి. మూడు నెలలకోసారి శుభ్రపరచాల్సి ఉండగా.. మూడేళ్లుగా ఆ పనే విస్మరించారు. ట్యాంకు లోపల పరిస్థితి ఏంటనేది ఆ దేవుడికే తెలియాలి మరి!

– న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

కంకర పరిచి..బాగు మరిచి..

సంగపేట వద్ద రహదారిని బాగు చేసేందుకు కంకర పరిచారు. అనంతరం బాగు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంభం నుంచి జేబీకే పురం, సంగపేట, సోమిదేవిపల్లి గ్రామాల మీదుగా వెళ్లే రోడ్డు కొంత భాగం సరిగా లేదు. దాంతో రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు గతంలో కంకర పరిచి చేతులు దులుపుకున్నారు. దీంతో ద్విచక్ర వాహనదారులు జారి కిందపడుతున్నారు. రోడ్డును బాగు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై తారు పోయించి బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రహదారులు భవనాల శాఖ డీఈ రాంబాబు తెలిపారు. - న్యూస్‌టుడే, రాచర్ల

ఆ మార్గంలో వెళ్లాలంటే ఒళ్లు హూనమే..

గిరిమినపెంట బస్టాండ్ సమీపంలో తారు రోడ్డు గుంతలు పడి శిథిలమైంది. కొద్ది పాటి వర్షం కురిసినా గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. ర.భ.శాఖ అధికారులు చొరవ తీసుకొని గుంతలు పూడ్చేందుకు చొరవ తీసుకోవాలని గ్రామస్థులు, ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొనకనమిట్ల

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

సమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తులు ఓంకార్, భరత్‌చంద్ర

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : డిసెంబరు 13న న్యాయస్థానం ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఎ.ఓంకార్ కోరారు. ఆయన శనివారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సివిల్, భరణం, గృహ హింస, చెక్‌బౌన్స్, రాజీపడదగిన క్రిమినల్ కేసుల్లోని కక్షిదారులు లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుని సత్వర న్యాయం పొందొచ్చన్నారు. కార్యక్రమంలో అదనపు కోర్టు న్యాయమూర్తి కె.భరత్ చంద్ర, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పి.శేషశయనా రెడ్డి, ఉపాధ్యక్షుడు బి.ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఎ.తిరుమల ప్రసాద్, గిద్దలూరు సీఐలు రామకోటయ్య, సురేష్, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీకి పాల్పడిన నిందితుల అరెస్టు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు - రాచర్ల రహదారిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన చోరీ కేసులో ప్రధాన నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు మార్కాపురం డీఎస్పీ నాగరాజు తెలిపారు. ఆయన శనివారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వివరాలు తెలిపారు. గుంటూరు జిల్లా అంకిరెడ్డిపల్లికి చెందిన పాత నేరస్థుడు వడ్డమాను శివారెడ్డి జైలు నుంచి విడుదలై గత నెల 23న గిద్దలూరు - రాచర్ల రహదారిలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు వచ్చి తాళం పగులగొట్టి పది కేజీల వెండి నగలు చోరీ చేశాడు. అనంతరం ఆ వెండి నగలతో పాటు వాటిని కరిగించే యంత్రాన్ని గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన జెట్టిబోయిన ప్రవీణ్, జెట్టిబోయిన ప్రదీప్‌లకు అందజేశాడు. వారు వెంటనే ఆ నగలలో కొన్నింటిని కరిగించారు. ఈ కేసు ఛేదించేందుకు ఒంగోలు సీసీఎస్ సీఐ సుధాకర్, ట్రాఫిక్ సీఐ జగదీష్, గిద్దలూరు సీఐ సురేష్ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు శివారెడ్డి కొత్తపల్లె వద్ద ఉండగా, అతని చరవాణి సిగ్నల్ ఆధారంగా పోలీసులు గుర్తించారు. సీఐ సురేష్ శనివారం స్వాయంత్రం సిబ్బందితో పాటు దాడిచేసి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జెట్టిబోయిన ప్రవీణ్, ప్రదీప్‌లను కూడా అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 8 కేజీల వెండి నగలు, 3 చరవాణులు, వెండిని కరిగించే యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు శివారెడ్డిపై తాడేపల్లి, పాతగుంటూరు, చీరాల, పత్తిపాడు, బాపట్ల, రేపల్లె, మేదరమెట్ల, బద్వేలు, రాచర్ల తదితర ప్రాంతాల్లో దాదాపు 50 కేసులు నమోదై ఉన్నాయని డీఎస్పీ నాగరాజు తెలిపారు. సమావేశంలో గిద్దలూరు సీఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మృతి

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.సద్గుణరావు శనివారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. శనివారం పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.

అంత్యక్రియల వేళా..ఆవేదనే!

న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్ :

ఆఖరి మజిలీకి అగచాట్లు తప్పడం లేదు. ఆప్తుని కోల్పోయి..విషాదంలో మునిగి..మరుభూమికి వచ్చిన వారికి అసౌకర్యాలు వేధిస్తున్నాయి. పశ్చిమ ప్రాంతానికి గుండెకాయగా ఉన్న మార్కాపురం పట్టణంలోనే ఈ దుస్థితి నెలకొనడం ఆవేదన కలిగిస్తోంది.

మార్కాపురంలోని సత్యహరిశ్చంద్ర హిందూ శ్మశానవాటిక పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఆవరణ లోపల.. బయటా చిల్లచెట్లు పెరిగిపోయాయి. దీంతో మృతదేహాన్ని పక్కన పెట్టి స్థలం బాగు చేసుకొని అంతిమ సంస్కారం నిర్వహించాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. మరుభూమికి వచ్చే రహదారి కూడా గుంతలమయంగా మారింది. పట్టణంలోని మురుగంతా శ్మశానవాటిక ఆవరణలోకి చేరి దుర్వాసన వ్యాపిస్తోంది. చుట్టూ ప్రహరీ లేకపోవడంతో స్థలం ఆక్రమణకు గురవుతోంది. పట్టణవాసుల్లో ఎక్కువ మంది అంత్యక్రియల నిర్వహణకు ఈ శ్మశాన వాటిక వద్దకే వస్తున్నారు.

పిచ్చి చెట్లతో శ్మశాన స్థలం

నిధులు వెచ్చిస్తే...

2011లో ఈ శ్మశాన వాటికకు 4.04 ఎకరాలు కేటాయించారు. నెలలో సుమారు ఇరవైమంది అంత్యక్రియలు ఇక్కడ నిర్వహిస్తుంటారు. ఈ రుద్రభూమి అభివృద్ధికి 2019-20లో పురపాలక సంఘం రూ.30 లక్షలు వెచ్చించింది. అయితే నాటి ప్రజాప్రతినిధుల కమీషన్ల కక్కుర్తితో అభివృద్ధి పనులు ముందుకు కదల్లేదు. ఇప్పుడు మళ్లీ నిధులు వెచ్చించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆవరణలోని పిచ్చి చెట్లు తొలగించి ప్రహరీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. లోపల నీడనిచ్చే మొక్కలు నాటి సంరక్షిస్తే ఆహ్లాదభరిత వాతావరణం నెలకొంటుందని పట్టణవాసులు సూచిస్తున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ సిబ్బందితో చెట్లు తొలగింపజేస్తామన్నారు. ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని, త్వరలో నిధులు వెచ్చించి మరిన్ని అభివృద్ధి పనులు చేయిస్తామని చెప్పారు.

వైభవంగా శాంతి కల్యాణం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారి శాంతి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూలవిరాట్టును ప్రత్యేకంగా అలంకరించి స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ మధ్యరంగంలో ఉంచి కల్యాణ క్రతువు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా పి.అశోక్‌కుమార్, జి.వెంకటేశ్వరరెడ్డి, బి.హరీష్, సి.నారాయణరావు, కె.ప్రసాద్, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్.చెన్నకేశవరెడ్డి, సి.చెన్నకేశవులు, ఆర్.ఈశ్వర్, సి.సతీష్‌కుమార్, సి.బాలమురళీకృష్ణారావు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం పట్టణం: స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం నాయకుడు రాజేష్

సమగ్ర కుల గణనతోనే బీసీలకు న్యాయం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు జనాభా దామాషా మేరకు సమగ్ర కుల గణన చేస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు అమలయ్యేలా ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా కుల గణన జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలవెంకటయ్య, నాగశ్రీనివాసులు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్త నాదెళ్లకు నివాళి

మార్కాపురం అర్బన్: మార్కాపురం పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్ఎస్ విద్యాసంస్థల అధినేత నాదెళ్ల సుబ్రహ్మణ్యం(77) అంత్యక్రియలు శనివారం సత్య హరిశ్చంద్ర శ్మశాన వాటికలో ముగిశాయి. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సికింద్రాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన ఎన్ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. శివారు ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. అనేక ఆలయాలకు ఉచితంగా స్థలాలు ఇవ్వడమే కాకుండా దేవాలయాలు కూడా నిర్మించారు. ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించేందుకు శనివారం స్థానికులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆయనకు భార్య నాగవేణి, కుమారుడు చంద్రమౌళి, ముగ్గురు కుమార్తెలున్నారు.

అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుమారుడు చంద్రమౌళి

ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు

యర్రగొండపాలెం పట్టణం: వై.పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కాపురం డివిజన్ సహకార కోఆపరేటివ్ అధికారి పి.రాజశేఖర్ సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పరపతి సంఘం ఛైర్మన్ యాపర్తి వీరయ్య, పీడీసీసీ బ్యాంకు మేనేజర్ షకీల్ అహమ్మద్, సూపర్‌వైజర్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివిజనల్ కోఆపరేటివ్ అధికారి రాజశేఖర్

రంగనాయకస్వామి అన్నదాన కమిటీ ఎన్నిక

రాచర్ల, న్యూస్‌టుడే : నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయ ప్రాంతంలోని గోపాలకృష్ణ యాదవ అన్నదాన సత్రం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సత్రం అధ్యక్షుడు వేల్పుల పెద్ద రాజయ్య అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా బొల్లవరం నారాయణయాదవ్, ప్రధాన కార్యదర్శిగా పాశం వెంకట నరసయ్య యాదవ్, కోశాధికారిగా వలసాని శ్రీనివాసులు యాదవ్, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు గురుప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, రాష్ట్ర యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పిచ్చయ్య, పాముల సుబ్బారాయుడు, మహేంద్ర, నరసింహ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిని సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

PUBLIC NOTICE

Under the instructions of my client, The Branch Manager, Shriram Finance Limited, **Giddalur** Branch of Prakasam District, I issued the following **PUBLIC NOTICE** to the General Public.

One, **BIJJAM NAGENDRA REDDY S/o HANUMANTHA REDDY,** Tripuranthakam Village & Mandal, Prakasam District **intended to borrow loan** and create Equitable Mortgage of their Schedule Properties in favour of my Client for the loan to be borrowed by them. As such if anyone has any claims, Charges, Mortgages, Sale Agreements, Court attachments, Court disputes etc., should be informed by them to me within Five days from the date of this Public Notice, Otherwise later objections will not bind my Client in this regard.

SCHEDULE: Prakasam District, Ongole Regd. Dist. Yerragondapalem Sub-Regd. Dist, Tripurantakam Mandal, Tripurantakam Grama Panchayat Village land limits, vacant site near D.No. 6-10 in Sy. No.492 an extent of Ac.0-14 Cents or 677.6 Sq.yrds or 569.18 Sq.mts, bounded by **East:** sites of Neelam Samuel Jhon, **South:** Site of others, **West:** Claimant (Bijjam Nagendra Reddy) site, **North:** Panta Kalva ie., admeasuring that Ac.0-14 Cents or 677.6 Sq.yrds or 569.18 Sq.mts vacant site.

Sd/- BODDU PRAKASH, M.Sc., M.Ed., L.L.B., ADVOCATE, Giddalur 523 357.
GIDDALUR, Date:15.11.2025 Cell: 93934 56730.

వైభవంగా సుదర్శన హోమం

రాచర్ల, న్యూస్‌టుడే : జేపీ చెరువు సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం సుదర్శన హోమం వైభవంగా నిర్వహించారు. స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఏపీ వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ రాకేష్, దీప్తి దంపతుల సహకారంతో హోమం చేశారు. స్వామివారి దర్శనానికి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో క్యూలైన్లు, ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో నాగయ్య తదితరులు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. లక్ష్మమ్మవనం సమీపంలో అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. నెమలిగుండ్ల జలపాతం భక్తులకు కనువిందు చేస్తోంది. పలు సామాజిక వర్గాల సత్రాల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను ఆలయ ఈవో పర్యవేక్షించారు.

హోమం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ రాకేష్, తదితరులు

హర హర..మహాదేవ..

మార్కాపురం పట్టణం: కార్తిక మాసం పురస్కరించుకొని శనివారం పట్టణంలోని మార్కండేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలువురు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం పట్టణం: ప్రత్యేక అలంకరణలో మార్కండేశ్వరస్వామి

వెలిగొండస్వామికి ప్రత్యేక పూజలు

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలిగొండ వేంకటేశ్వర స్వామికి, కొండపై కొలువుదీరిన లక్ష్మమ్మకు శనివారం అర్చకులు విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి అధికారులు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయకుంటే ఉద్యమం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా ఏర్పాటును కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమం తప్పదని జిల్లా సాధన సమితి నాయకులు ప్రకటించారు. జిల్లా ఏర్పాటుపై పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ ఎస్కే.సైదా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మార్కాపురం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, యువగళంలో మంత్రి లోకేశ్ దీనిపై ప్రకటన చేశారన్నారు. కో కన్వీనర్ అందె నాసరయ్య మాట్లాడుతూ జిల్లా ఏర్పాటుకు సానుకూలత ఉన్నప్పటికీ నాన్చుడి ధోరణి తగదన్నారు. జిల్లా చేయకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.సోమయ్య, రజాక్, సుదర్శన్, ఇమ్రాన్, బాలనాగయ్య, రూబెన్, జి.వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న సాధన సమితి నాయకులు

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఇ.పి. 37/2023 ఇన్ ఓ.ఎస్.నం. 161/2022 జె.సి.జె. కోర్టు, దర్శి

దామా నాగేశ్వరరావు ... డి.హెచ్.ఆర్/వాది
వర్సెస్
కసిరెడ్డి అచ్చిరెడ్డి ... జె.డి.ఆర్./ప్రతివాది.

వేలం యిస్తిహారు

ఈ నంబరు జె.డి.ఆర్. తాలుకూ ఇందు క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే.03-12-2025 దిన ఉదయం గం. 10.30 నిIIలకు పై కోర్టు వారి ఎదుట వేలము జరుగును. కావున పాటదారులు వచ్చి పాడుకొనవలయును.

వేలం షెడ్యూలు

ప్రకాశం జిల్లా - పూర్వం మార్కాపురం రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు - ప్రస్తుతం ఒంగోలు రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు - పొదిలి సబ్ రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు - పొదిలి మండలం - సూదనగుంట గ్రామం మరియు గ్రామ పంచాయతీ - సర్వే నంబరు 130/6 పూర్తి విస్తీర్ణము ఎ. 3-35 సెంట్లలో ఎ.1-67 సెంట్లు మెట్ట భూమికి హద్దులు. **తూర్పు:** కసిరెడ్డి ఓబులరెడ్డి భూమి, **దక్షిణం:** షేక్ పాచ్చా భూమి, **పడమర:** కసిరెడ్డి శ్రీను భూమి, **ఉత్తరం:** కసిరెడ్డి పెద వెంకటేశ్వర్లు భూమి. ఈ హద్దులలోని విస్తీర్ణము ఎ.1-67 సెంట్ల భూమి మరియు సాధారణ దారి హక్కులు.

వేలం తేది. 03-12-2025. తదుపరి విచారణ తేది. 18-12-2025
డి.హెచ్.ఆర్. విలువ రూ.2,00,000/-
అమీనా విలువ రూ.3,00,000/-
సబ్ రిజిస్ట్రారు మార్కెటు విలువ రూ. 3,84,100/-

సం/- యమ్.వి.రమణ కిషోరు, బి.కామ్.ఎల్.ఎల్.బి., అడ్వకేట్ మరియు నోటరీ, పొదిలి,
పొదిలి, తేది. 15-11-2025 ప్రకాశం జిల్లా. సెల్: 99481 39224.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిదలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

అర్ధవీడు, న్యూస్‌టుడే:

?:నాయినిచెరువు తూము వద్ద నీరు వృథాగా పోతోంది లీకేజీని అరికట్టాలి.
– ధన్‌రాజు, ఆయకట్టు రైతు, బొల్లుపల్లి.

✓: తూము పనులు చేసేందుకు ప్రతిపాదనలు పంపిచాం.నిధులు మంజూరైతే సమస్యను పరిష్కరిస్తాం. – నీటిపారుదల శాఖ జేఈ, శ్రీను నాయక్, అర్ధవీడు.

అచ్యుత్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

పెద్దదోర్నాల: అకస్మాత్తుగా మృతి చెందిన పెద్దదోర్నాల ఐటీడీపీ అధ్యక్షులు అన్నపురెడ్డి అచ్యుత్‌రెడ్డి కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. మండలంలోని చిన్నదోర్నాలలో అచ్యుత్‌రెడ్డి భౌతిక కాయానికి శనివారం ఆయన నివాళులర్పించారు. అచ్యుత్‌రెడ్డి పార్టీకి చేసిన ఎనలేని సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ షేక్ మాబు, కూటమి నాయకులు కాశయ్య, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం గిద్దలూరు పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో రూ.15 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రూ.2 కోట్లతో వాకింగ్ ట్రాక్, పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగర పంచాయతీ ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కమిషనర్ ఈ.వి.రమణబాబు, తహసీల్దారు ఎం.ఆంజనేయరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, పట్టణ తెదేపా అధ్యక్షుడు షానేషావలి, సహకార బ్యాంకు ఛైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారపేట: స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బేస్తవారపేటలోని స్థానిక సచివాలయం-1లో మార్కాపురం డీఎల్‌పీవో బి.సుబ్బారావు ఆధ్వర్యంలో వ్యక్తిగత, సామూహిక పరిశుభ్రత అనే అంశంపై అధికారులు, సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రంగనాయకులు, డిప్యూటీ ఎంపీడీవో జిలానీ బాషా, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు: పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

SANKAR REDDY B.P.Ed College
(Recognised by N.C.T.E, New Delhi and Affiliated to A.K.U., Ongole. A.P)
Salakalaveedu, Bestavaripeta, Prakasam Dt., 523370

Admission Notification for B.P.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat -A / Left over seats (Spot Admissions) for the Academic Year 2025 -2026

Category A Seats 75 + 10 (10% EWS)	Total Vacancies 110
Category B Seats 25	

Apply along with relevant certificates copies should submit in college office on any working day by online in college website/post / mail on or before 16.11.2025 for selection of Candidates.

Note: Preference will be given to the A.P State Candidates and left over seats will be allotted to the other State Candidates.

Cell: 8332801111 Principal

(c) eenadu

త్వరితగతిన కళాశాల భవన నిర్మాణం

అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రం హనుమంతునిపాడులో రూ.96 లక్షలతో నిర్మిస్తున్న కేజీబీవీ జూనియర్ కళాశాల భవనాన్ని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి శనివారం పరిశీలించారు. ఇందులో నాలుగు తరగతి గదులు ఏర్పాటు చేస్తుండగా.. నిర్మాణ పనులు జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవనం పైనుంచి ప్రధాన విద్యుత్తు తీగలు వెళ్తుండటంతో ఇబ్బందికరంగా మారిందని స్థానికులు తెలియజేయగా.. వెంటనే లైన్ మార్చాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ వద్ద నూతనంగా మంజూరైన ఎస్సీ వసతి గృహానికి అర ఎకరం భూమిని కేటాయించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. ఆయన వెంట మండల తెదేపా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఉడుముల సుబ్బారెడ్డి, డీఈ వెంకటరత్నం రావు, ఏఈ విజయేంద్ర ఉన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కనిగిరి, న్యూస్‌టుడే: స్థానిక అమరావతి మైదానంలో శనివారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జనని చారిటబుల్ ట్రస్ట్, శంకరనేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా ఉంటామన్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. డాక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో 168 మందికి నేత్ర పరీక్షలు చేయగా వారిలో 32 మందికి కంటి చికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు షేక్ ఫిరోజ్, కొండాళ్లరెడ్డి, షేక్ షరీఫ్, రవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే ముస్లింల అభ్యున్నతి

ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ముస్లిం సోదరులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ముస్లింల అభ్యున్నతి ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని తెదేపా మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సందానీబాషా తెలిపారు. సింగరాయకొండ షాదీఖానా వద్ద శనివారం సాయంత్రం ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇమామ్, మౌజన్‌లకు రెండో విడతగా రూ.90 కోట్ల నిధులు మంజూరు చేయడం సంతోషదాయకమన్నారు. షాదీఖానాల నిర్మాణం, రాయితీ రుణాల అందజేత మైనారిటీలకు సహకరిస్తున్నారని, ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు బ్రహ్మయ్య, యస్దాని, బాబు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో పోలీసుల విస్తృత సోదాలు

కనిగిరి, న్యూస్‌టుడే: ఇటీవల దిల్లీలో జరిగిన బాంబు పేలుడు సంఘటన నేపథ్యంలో కనిగిరి పట్టణంలో శనివారం సీఐ ఖాజావలి ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ డిపో, ఆవరణలో కార్ల స్టాండ్, పార్కింగ్ స్థలాలు, జన సంచారం ఉన్నచోట్ల డాగ్ స్క్వాడ్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ముందస్తు జాగ్రత్తగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. కొత్త వ్యక్తులు తారసపడినా తెలియజేయాలన్నారు. ఏఎస్సై శ్రీనివాసరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండులోని వాహనాల పార్కింగ్ షెడ్డులో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ ఖాజావలి, పోలీసు సిబ్బంది

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

1,501 పొగాకు బేళ్ల కొనుగోలు

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శనివారం కిలో గరిష్ఠ ధర రూ.340 పలికింది. పంగులూరిపాలెం, గొర్లమిట్ట, జమ్ములపాలెం, మట్టిపాడు గ్రామాలకు చెందిన రైతులు 922 బేళ్లను తీసుకురాగా.. 722 బేళ్లను కొనుగోలు చేశారు. 200 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. కనిష్ఠ ధర రూ.60, సరాసరి ధర రూ.200 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి ఆట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ▶ కొండపి గ్రామీణం: కొండపి పొగాకు వేలం కేంద్రంలో శనివారం 274 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కట్టవారిపాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు 1,053 బేళ్లను తీసుకురాగా.. 779 బేళ్లను వివిధ కంపెనీల ప్రతినిధులు కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర రూ.330, కనిష్ఠ ధర రూ.50, సరాసరి ధర రూ.148 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి సునీల్‌కుమార్ తెలిపారు.

గ్రామీణ బాలికలు.. మైదానంలో మెరికలు

• క్రీడా పోటీల్లో సత్తా చాటుతున్న విద్యార్థినులు

న్యూస్‌టుడే, కనిగిరి

గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలు ఓ పక్క చదువు, మరో పక్క ఆటల్లోనూ సత్తా చాటుతున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తున్నారు. కనిగిరి మండలంలోని విద్యార్థినులు ఇప్పటికే కబడ్డీ, ఖోఖో క్రీడల్లో రాణించి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు హజరత్‌రెడ్డి, బసవయ్య ఆధ్వర్యంలో మెలకువలు నేర్చుకుని ముందుకు సాగుతున్నారు. ప్రతి రోజూ పాఠశాలకు హాజరవుతూనే తరగతుల అనంతరం ప్రత్యేకంగా క్రీడా సాధన చేస్తున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహాయంతో పోటీలు ఎక్కడ జరిగినా హాజరవుతున్నారు. క్రీడాకారిణులుగా రాణించడమే తమ లక్ష్యమంటున్నారు. అందుకు వారు చేస్తున్న కృషి, ఇప్పటికే సాధించిన విజయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

కంచర్లవారిపల్లి పాఠశాలలో కబడ్డీ సాధన చేస్తూ..

జాతీయ స్థాయిలో రాణిస్తా..

నా పేరు అట్లా పురందేశ్వరి. కనిగిరి మండలంలోని నల్లగొండ్లపల్లి మా గ్రామం. కనిగిరిలోని ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. ఖోఖోపై నాకు ఉన్న ఇష్టాన్ని గుర్తించిన తల్లిదండ్రులు కనిగిరిలో శిక్షణ ఇప్పిస్తున్నారు. అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో పోటీల్లో తలపడ్డాను. మన రాష్ట్రంలో జరిగిన జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలతోపాటు, జాతీయ స్థాయిలో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కేరళ తదితర ప్రాంతాల్లో జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లోనూ పాల్గొన్నాను. జాతీయ స్థాయి ఖోఖో క్రీడాకారిణిగా రాణించడమే నా లక్ష్యం. అందుకు మరింత సాధన చేస్తాను.

అండర్-14 విభాగంలో..

నా పేరు ఎన్.పల్లవి. మాది కనిగిరి మండలం కంచర్లవారిపల్లి. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. ఓ పక్క నిత్యం పాఠశాలకు హాజరవుతూనే కబడ్డీ, ఖోఖో క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నాను. ఇప్పటికే అండర్-14 విభాగంలో మహారాష్ట్ర, కేరళ, అనంతపురం, కర్నూల్, విజయవాడ తదితర ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో పాల్గొన్నాను. జట్టు విజయంలో నా వంతు పాత్ర పోషించాను. రాష్ట్ర జట్టులో చోటును స్థిరపరుచుకున్నాను. క్రీడా కోటాలో ప్రభుత్వ కొలువు సాధించడమే నా లక్ష్యం.

గ్రామ సచివాలయాల తనిఖీ

దర్శి, న్యూస్‌టుడే: మండలంలోని చందలూరు, వెంకటాచలంపల్లి సచివాలయాలను కనిగిరి డీఎల్‌డీవో కె.శ్రీనివాసరెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు పట్టిక పరిశీలించి గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో కల్పనను ఆదేశించారు. జీఎస్‌డబ్ల్యూఎస్ సర్వేలపై ఉద్యోగులకు ఆయన తగు సూచనలు చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో వీవోలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులకు క్లీన్ అండ్ గ్రీన్‌పై మండలస్థాయి శిక్షణ నిర్వహించారు. జసిరెడ్డిపల్లిలో స్వామిత్వ ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ప్రజలు స్థలాలు, ఇళ్లకు ఆన్‌లైన్‌లోనే పన్నులు చెల్లించాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్, ఏపీఎం రజియా, సిబ్బంది పాల్గొన్నారు.

స్వాములకు అన్నదానం ప్రారంభం

పామూరు, న్యూస్‌టుడే: పామూరులోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని దేవస్థాన కమిటీ సభ్యులు ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 15 నుంచి జనవరి 15 వరకు మాలధరించిన స్వాములకు దాతల సహకారంతో దేవస్థానంలో అన్నసంతర్పణ చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కనిగిరి: ఆర్టీసీ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎం సయానాబేగం

పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత

కనిగిరి, న్యూస్‌టుడే: పరిశుభ్రతే ఆరోగ్యానికి మొదటి అడుగని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న వయసులోనే శుభ్రత అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. పరిశుభ్రతపై ప్రత్యేక డెమోతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీటి సంరక్షణను ప్రత్యక్షంగా వివరించారు. ఆర్టీసీ డిపోలో డీఎం సయానా బేగం ఉద్యోగులతో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి, డీడీవో శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్, కమిషనర్ పిల్లి కృష్ణమోహన్‌రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

▶ దర్శి: వ్యక్తిగత, సమాజ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు. ▶ పొదిలి: మన ఇంటి చుట్టుపక్కల వ్యర్థాలు వేయరాదని, పంచాయతీలు ఏర్పాటుచేసిన తొట్లలో వేయాలని ఎంపీడీవో వసంతరావునాయక్ సూచించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయకూడదని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞను వెలుగు వీవోలతో చేయించారు. ఏపీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ▶ తాళ్లూరు: ప్రజలంతా పూర్తిస్థాయిలో పరిశుభ్రతపై అవగాహన ఏర్పర్చుకోవాలని ఎంపీడీవో పి.అజిత కోరారు. దారంవారిపాలెం సచివాలయం వద్ద మొక్కలు నాటారు. సర్పంచి ఎం.వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో మల్లీశ్వరి, పంచాయతీ కార్యదర్శి మొలకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ▶ హనుమంతునిపాడు: వెలిగండ్ల ఐసీడీఎస్ సీడీపీవో ఎస్.ఆశియాబేగం హెచ్ఎంపాడులోని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద కార్యకర్తలు, తల్లులతో కలిసి మొక్కలు నాటారు. ▶ పీసీపల్లి: ఎంపీడీవో జీవీ.కృష్ణారావు స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పొదుపు సంఘాల వీవోఏలతో పచ్చని గ్రామంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల తెదేపా అధ్యక్షుడు రామయ్య, అధికారులు పాల్గొన్నారు.

తాళ్లూరు: దారంవారిపాలెంలో మొక్క నాటుతున్న ఎంపీడీవో అజిత, సర్పంచి వెంకటేశ్వర్లు

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

న్యూస్‌టుడే, మద్దిపూడి

?: మద్దిపూడి మండలంలోని వల్లాయిపాలెం ప్రధాన రహదారిని సీసీరోడ్డుగా వేసినా.. కాలువ లేక పోవడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. –సాంబయ్య, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి పారిశుద్ధ్యపనులు చేయిస్తాం. –జగదీష్, ఎంపీడీవో

సీసీ రోడ్డుకు మరమ్మతులు

మద్దిపూడి, న్యూస్‌టుడే: మండలంలోని కాకర్ల పంచాయతీ శివరాయునిపేట బస్టాండు కూడలిలో సీసీరోడ్డుపై గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యపై ఈ నెల 13న 'దారి కాచిన ప్రమాదం' అనే శీర్షికన 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై ఎంపీడీవో జగదీష్, డిప్యూటీ ఎంపీడీవో నాగూర్‌వలీ, పంచాయతీ కార్యదర్శి గాయత్రీ స్పందించారు. బస్టాండు కూడలిలో ప్రమాదకరంగా ఉన్న సీసీ రోడ్డును పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయించారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తీరాయి.

చారిత్రక బావి శుభ్రం

స్పందనకు వందనం

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని శివరాంపురం పంచాయతీ పరిధి గుంటిగంగ సమీపాన కొండల్లో దాదాపు 150 సంవత్సరాల క్రితం గొల్లమ్మ బావిని నిర్మించారు. ప్రస్తుతం ఆ నీరు నాచుపట్టి దుస్థితికి చేరింది. దీంతో భక్తులు స్నానాలు చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై 'ఈనాడు'లో శుక్రవారం 'చారిత్రక బావి...శుభ్రత మరిచి' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. ఆలయ ఈవో జి.వాసుబాబు స్పందించి ఆ బావిని తాత్కాలికంగా శుభ్రం చేయించి భక్తులు స్నానాలు చేసేందుకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. త్వరలో పూర్తిస్థాయిలో బాగుచేయిస్తామని ఆయన తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

ఇసుక రేవుకు వెళ్తున్న టిప్పర్ల స్వాధీనం

జరుగుమల్లి: మండలంలోని చతుకుపాడు ఇసుక రేవుకు లోడు కోసం వెళ్తున్న రెండు టిప్పర్లను అడ్డుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు శనివారం తరలించారు. మధ్యాహ్నం అక్రమంగా ఇసుక రవాణా చేయటానికి వెళ్తున్న ఈ వాహనాలను పోలీసుల సాయంతో అడ్డుకున్నట్లు తహసీల్దార్ పి.మురళి తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ధర్నా విజయవంతానికి విజ్ఞప్తి

దర్శి: పీఆర్సీ ప్రకటించాలని, కరవు భత్యం, పీఎఫ్, ఏపీజీఎల్ డబ్బులు చెల్లించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం గౌరవ సలహాదారుడు మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. దర్శిలో శనివారం యలమందారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు, పింఛనుదారులు పాల్గొన్నారు.

మొక్కజొన్న.. గిట్టుబాటు అయ్యేనా?

తాళ్లూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ఎంతో ఆశతో మొక్కజొన్న సాగు చేపట్టారు. కొందరు కోతలు కోస్తున్న సమయంలో మొంథా తుపాను వారిపాలిట శాపంగా మారింది. దీంతో పంట ఉత్పత్తిలో కొంత నాణ్యత తగ్గిపోయి గింజలు రంగు మారాయి. తుపానుకు ముందుగా కోతలు కోసిన రైతుల వద్ద వ్యాపారులు క్వింటాలుకు రూ.2,150 వరకు కొనుగోలు చేశారు. వర్షాల తరువాత నాణ్యత పేరుతో క్వింటా రూ.1700 నుంచి రూ.1800ల మధ్య కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2,350 ఉంది. ఆ ప్రకారం ధరలు దక్కేలా అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాలనైనా ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరలు కల్పించాలని వేడుకుంటున్నారు. ఈ చిత్రం మాధవరంలో ఆరబోసిన మొక్కజొన్నలుది. –న్యూస్‌టుడే, తాళ్లూరు

రహదారి.. మురుగునీరు పారి!

ముండ్లమూరు మండలంలోని మారెళ్ల గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక బజారులో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన కాలువలు లేకపోవడంతో ఇళ్లలో నుంచి వచ్చే నీరు రహదారిపైకి చేరుతోంది. ఈ కారణంగా సీసీ రోడ్డు జారుడుబల్లలా మారింది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్‌ను వివరణ కోరగా. . పంచాయతీ కార్యదర్శికి సూచించి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, ముండ్లమూరు

అదుపు తప్పి ట్యాంకర్ బోల్తా

ముండ్లమూరు: మండలంలోని పోలవరం సమీపంలో అద్దంకి-దర్శి ప్రధాన రహదారిలో శనివారం రాత్రి ఖాళీ పాల ట్యాంకర్ బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరులో మరమ్మతులు చేయించుకొని మండలంలోని పెద ఉల్లగల్లు గ్రామానికి ఈ వాహనం వస్తుంది. ప్రమాదవశాత్తు రోడ్డు మార్జిన్‌లో అదుపుతప్పి బోల్తా పడింది. పెదఉల్లగల్లుకు చెందిన చోదకుడు శ్రీనివాసరావుకు స్వల్ప గాయాలయ్యాయి.

పశువుల బీడు భూములు తీసుకోవద్దు

గ్రామసభ తీర్మానాన్ని వీఆర్వోకు అందజేస్తున్న స్థానికులు

పామూరు, న్యూస్‌టుడే: బయోగ్యాస్ ప్లాంటుకు తమ భూములు ఇవ్వబోమని నుచ్చుపొద, తిరగలదిన్నె, చిలకపాడు గ్రామస్థులు శనివారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నుచ్చుపొద గ్రామ సచివాలయంలో ఉపసర్పంచి గోళ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ.. కంపెనీ కోసం ప్రభుత్వ భూములు అవసరం ఉన్నట్లు వివరించారు. గ్రామస్థులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మూడు గ్రామాల్లో సుమారు 500 కుటుంబాలు పశువులు మేపుకొనేందుకు ఈ భూములపై ఆధార పడుతున్నారని తెలిపారు. భూమి తీసుకుంటే తమ జీవనోపాధి దెబ్బ తింటుందని, పశువుల మేతకు ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

కంది పంట పరిశీలనలో పాల్గొన్న ఏడీఏ బాలాజీ నాయక్, వ్యవసాయ సిబ్బంది, రైతులు

కురిచేడు, న్యూస్‌టుడే: సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు అనుసరించి రైతులు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడి సాధించవచ్చునని దర్శి ఏడీఏ బాలాజీ నాయక్ సూచించారు. శనివారం కురిచేడులోని కంది పంట క్షేత్రంలో మండల వ్యవసాయ సిబ్బంది నిర్వహించిన 'పొలంబడి' కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. పొలంబడి ముఖ్య ఉద్దేశం రసాయన ఎరువుల వాడకం తగ్గించి, ప్రత్యేక పద్ధతులను అనుసరించి అధిక ఉత్పత్తిని సాధించడమేనని ఆయన వివరించారు. అనంతరం కందిలో చేపట్టే సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పొలంబడిలో ప్రతి రైతు పాల్గొని వ్యవసాయ అధికారులు అందించే సమాచారాన్ని తప్పకుండా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు, పాఠకులు

దర్శి, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం దర్శిలోని శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన చేపట్టారు. ఇక్కడ ఉన్న పలు రకాల పుస్తకాలను విద్యార్థులు చదివేలా ఏర్పాట్లు చేశారు. బాలబాలికలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు విజయకుమారి, ఉపాధ్యాయులు గురవయ్య, కోటయ్య, గోపి, సుజాత, పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం చేసుకోండి

నిలిచిన ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న పీడీ శ్రీనివాసప్రసాద్

టంగుటూరు, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ పీడీ శ్రీనివాస ప్రసాద్ సూచించారు. మండలంలోని వల్లూరులో నిర్వహిస్తున్న ఆవాస్ ప్లస్ సర్వేను శనివారం ఆయన సందర్శించారు. గ్రామంలో పర్యటించి లబ్ధిదారులను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొంత స్థలం ఉన్న వారు ఇంటిని నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆసక్తి కలిగిన లబ్ధిదారులు గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ అవినాష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అభయం!

న్యూస్‌టుడే, కొండపి గ్రామీణం

కార్తికమాసంలో ఎక్కువ మంది అయ్యప్ప మాలలు వేసుకుని దీక్ష చేస్తారు. వీరికి చాలా చోట్ల భక్తులు భిక్ష ఏర్పాటు చేస్తారు. దీక్షలో ఉన్నన్ని రోజులూ అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం అందిస్తోంది కొండపిలోని అయ్యప్పస్వామి ఆలయ కమిటీ. 2012 నుంచి ఇక్కడ అన్నదానాన్ని కొనసాగిస్తున్నారు. నిత్యం సగటున 350 మంది అయ్యప్ప భక్తులకు 45 రోజుల పాటు మధ్యాహ్నం భిక్ష సమకూర్చుతున్నారు. కట్టవారిపాలెం గ్రామానికి చెందిన కొంత మంది ఆలయం నిర్మించేందుకు స్థలాన్ని దానం చేశారు. అప్పటి నుంచి ఆలయ కమిటీ సభ్యులుగా కొందరు ముందుకొచ్చి అంచెలంచెలుగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. అయ్యప్పలకు నిత్య అన్నదానం చేస్తుండడంతో చాలా మంది దాతలు సైతం విరాళాలు అందిస్తున్నారు. మరికొందరు ఒక్కరోజు ఖర్చు పెట్టుకొని భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. మాల ధరించిన అయ్యప్ప స్వాముల్లో వసతి లేని వారికి ఇరుముడి కార్యక్రమం వరకు ఆలయంలోనే ఉండేలా అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం నవంబర్ 16న ఆలయ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. స్థానిక భక్తులతోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన మాలధారులు ఎవరైనా ఇక్కడికి వస్తే వారికి సైతం భోజన ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యుడు రత్నాచారి చెబుతున్నారు. అయ్యప్ప స్వామికి ప్రీతిపాత్రమైన బుధవారంనాడు ఆలయంలో పడి పూజ చేస్తామని ప్రధాన గురుస్వామి దుగ్గి రామారావు తెలిపారు.

వార్షికోత్సవానికి ముస్తాబైన అయ్యప్పస్వామి ఆలయం

ఆలయ సన్నిధానంలో భిక్ష చేస్తున్న మాలధారులు

చెరువుల నిండా జలం.. సాగుకు బలం

న్యూస్‌టుడే, సింగరాయకొండ గ్రామీణం

సింగరాయకొండ మండలంలో సుమారు 25 పంట చెరువులు గత నెలలో మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు జలకళను సంతరించుకున్నాయి. గత కొన్నేళ్లుగా వర్షాభావంతో చెరువులకు నీరు చేరక రైతులు పంటలు పండించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రాంతంలో చెరువులపైనే ఆధారపడి అధిక శాతం మంది ప్రధాన పంటగా వరిని పండిస్తారు. అరకొర వర్షాలతో చెరువులకు సరిపడా నీరు చేరక మాగాణి భూములను సైతం బీళ్లుగా వదిలేశారు. రెండేళ్ల క్రితం కొందరు రైతులు వరి సాగుకు ప్రయత్నించినా సరిపడా నీరు లేక మధ్యలోనే పంట ఎండిపోవడంతో నష్టాలబాట పట్టారు. ఈ ఏడాది కురిసిన వర్షాలకు మండల పరిధిలో సుమారు 7 వేల ఎకరాలకు పైగా వరి పంట సాగుకు అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పాకల, బింగినపల్లి, ఊళ్లపాలెం తదితర గ్రామాల్లో భూములను సాగుకు సిద్ధం చేస్తున్నారు. మరికొందరు నారు పోసి నాట్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పంటల సాగుపై మండల వ్యవసాయ అధికారి పూర్ణచంద్రరావును వివరణ కోరగా.. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులను ఆయా గ్రామాల రైతుసేవా కేంద్రాల్లో పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించినట్లు వివరించారు.

నీటితో కళకళలాడుతున్న బింగినపల్లి చెరువు

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

స్వచ్ఛతకు పట్టం... ప్రగతికి ఊతం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని కలెక్టర్ రాజాబాబు తెలిపారు. సంతనూతలపాడు మండలం మద్దులూరులో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు పారబోయడంతో దోమల సమస్య పెరుగుతుందన్నారు. మనం చేసే చిన్న చిన్న తప్పిదాలతో పెద్ద సమస్యలు తలెత్తుతాయన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సిబ్బందికి అందజేయాలన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ తెలిపారు. సమాజంలో ఎస్సీ కాలనీని సందర్శించి... అందరూ మరుగుదొడ్లు వినియోగించాలని, తద్వారా ఆరోగ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆవరణలో మొక్కలు నాటారు. పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు... పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. డ్వామా పీడీ విజయ్‌భాస్కర్, డీపీవో వెంకటేశ్వరరావు, మెప్మా పీడీ పి.శ్రీహరి, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఎంపీడీవో సురేష్ బాబు, తహసీల్దార్ నారాయణరెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు మద్దినేని హరిబాబు, సర్పంచి శైలజ అమర్‌నాథ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాలనీ వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే విజయకుమార్, జిల్లా అధికారులు

గ్రామంలోని రొయ్యల ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాలతో తలెత్తుతున్న ఇబ్బందులను స్థానికులు తెలియజేశారు. కాలనీలో బస్ షెల్టర్, సామాజిక భవనం, ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మించాలని కోరారు. కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని ద్వారకానగర్, లింగారెడ్డి కుంట, మిల్క్ ప్రాజెక్ట్, పీర్లమాన్యం, అరుణోదయ కాలనీ, టీచర్స్ కాలనీ, జడ్పీ కాలనీ తదితర ప్రాంతాలకు... ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

కాపు కార్తిక వన మహోత్సవం

నేడు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కాపు సంఘం ఆధ్వర్యంలో దక్షిణ బైపాస్‌లోని డీ-6 ఎక్సోటికా ఫంక్షన్ హాలులో ఆదివారం కార్తిక వన భోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ తెలిపారు. సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రైతు బజార్లలో బియ్యం, కందిపప్పు

◆ ధరల నియంత్రణకు యంత్రాంగం కసరత్తు

◆ రేపు.. కూరగాయల రైతులతో సమావేశం

బహిరంగ మార్కెట్లో ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాల ధరలను అదుపులోకి తెచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఒంగోలు నగరంలోని మూడు రైతు బజార్లలో శనివారం నుంచి... తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు విక్రయాలు ప్రారంభించారు. - న్యూస్‌టుడే - ఒంగోలు నగరం

లాయర్‌పేట రైతు బజారులో బియ్యం విక్రయాలు ప్రారంభిస్తున్న జేసీ గోపాలకృష్ణ

ఉచితంగా దుకాణాల కేటాయింపు...

బయటి మార్కెట్లో కందిపప్పు కిలో రూ.110 పలుకుతోంది. మిల్లర్ల సంఘం సహకారంతో రైతు బజార్లలో రూ.100 చొప్పున విక్రయిస్తున్నారు. బీపీటీ (స్టీమ్) బియ్యం కిలో ధర బయట రూ.50 నుంచి రూ.55 ఉండగా... రూ.48కి అందుబాటులో ఉంచారు. ఈ విక్రయాల కోసం కొత్తపట్నం బస్టాండ్, దిబ్బలరోడ్డు, లాయర్‌పేట రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. వ్యాపారులకు ఉచితంగా దుకాణాలు కేటాయించారు. ధరలు తగ్గేవరకు ఇవి కొనసాగనున్నాయి. జేసీ గోపాలకృష్ణ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి వరలక్ష్మి వీటిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అన్నదాతలే అమ్ముకునేలా...

మొంథా తుపాను కారణంగా కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. దీంతో గత పక్షం రోజులుగా కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. ఒక్క టమాటా మాత్రమే కిలో రూ.50 లోపు లభిస్తోంది. సాధారణంగా కట్ట రూ.10కి దొరికే ఆకుకూరలు... ఇప్పుడు రూ.20 పలుకుతున్నాయి. ఈ నేపథ్యంలో దళారుల ప్రమేయం లేకుండా సాగుదారులనే రైతు బజార్లకు ఆహ్వానించి... తక్కువ ధరకు వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆ మేరకు సోమవారం... కొత్తపట్నం, సంతనూతలపాడు మండలాల్లోని కూరగాయల సాగు రైతులను మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు కలిసి మాట్లాడనున్నారు.

29న ఎన్జీవో సంఘం తాలూకా ఎన్నికలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 29న ఏపీ ఎన్జీవో హోమ్‌లో అసోసియేషన్ ఒంగోలు తాలుకా యూనిట్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి కె.శివకుమార్ తెలిపారు. అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. మొత్తం 16 పదవులకు ఈ నెల 22 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు.

రైతు సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య బలోపేతానికి ఉమ్మడి కృషి అవసరమని సహకార అధికారి డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సహకార వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. రైతులకు మెరుగైన సేవలందించడమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎండీ నర్రా సురేంద్రబాబు, జోనల్ అధికారి జి.శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి జి.హరనాథ్‌బాబు పాల్గొన్నారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతిభ చూపిన బాలలు

ఒంగోలు, న్యూస్‌టుడే: చదివింది ఎంత వరకు నేర్చుకున్నారు.. తరగతి గది పాఠాలు కాకుండా విద్యార్థులలో విషయ పరిజ్ఞానం ఎంతమేర ఉందన్న అంశాలపై నిర్వహించిన కార్యక్రమంలో బాలలు ప్రతిభ చూపారు. 'స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్' పేరిట అంజయ్య రోడ్డులోని నారాయణ పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమాన్ని ఏఎంసీ ఛైర్మన్ పెద్దిరెడ్డి ప్రారంభించారు. వివిధ అంశాల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రిన్సిపల్ జె.చందన, ఆర్మీ, పవన్ షష్టద్ పర్యవేక్షించారు.

చిత్రాలను గుర్తిస్తున్న విద్యార్థి

సంతనూతలపాడు శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన

పుస్తక పఠనంతో ప్రయోజనం

నాగులుప్పలపాడు, సంతనూతలపాడు, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం... నాగులుప్పలపాడు, సంతనూతలపాడు శాఖా గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. వక్తలు మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. పిల్లలు పాఠ్యపుస్తకాలతో పాటు విజ్ఞానం పంచేవి చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఉప్పుగుండూరులో 'యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకులు శ్రీనివాసులు, ధనమ్మ పర్యవేక్షించారు. పలు చోట్ల క్విజ్ పోటీలు నిర్వహించారు.

పోలీసుల అప్రమత్తతతో బాలికకు రక్షణ

ఒంగోలు నేర విభాగం,: గస్తీ సిబ్బంది అప్రమత్తతతో అదృశ్యమైన బాలిక తల్లిదండ్రుల చెంతకు చేరింది. వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఒంగోలు రైల్వే స్టేషన్ నుంచి క్లోపేట వైపు ఓ బాలిక, యువకుడు నడుచుకుంటూ వెళ్తున్నారు. సదరు బాలిక ముఖానికి మాస్క్ పెట్టుకుని స్కూల్ యూనిఫాంలో ఉండడంతో... అదే సమయంలో అటుగా వెళ్తున్న రెండోవ పట్టణ బ్లూకోట్స్ సిబ్బంది, ఏఎస్సై మురళి, హోంగార్డు ఏడుకొండలు అనుమానంతో ప్రశ్నించారు. సదరు యువకుడు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో వివరాలు ఆరా తీశారు. సదరు బాలిక అదృశ్యమైనట్లు బాపట్ల జిల్లా చెరుకుపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు తేలింది. విషయం ఉన్నతాధికారులకు తెలియజేసి... బాలిక తల్లిదండ్రులను చెరుకుపల్లి స్టేషన్‌కు పిలిపించి అప్పగించారు.

జలం... సంరక్షిద్దాం

గ్రామాల్లో జల సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు డ్వామా క్లస్టర్ ఏపీడీ సుబ్బారావు తెలిపారు. ఉపాధి పనుల ఎంపికకు చేజర్లలో శనివారం నిర్వహించిన సభలో మాట్లాడారు. గ్రామంలో నీటి వనరుల మ్యాప్‌ను ముగ్గు రూపంలో తీర్చిదిద్ది స్థానికులకు అవగాహన కల్పించారు. చెరువులు, కుంటలు, పంట కాలువలు, వాగుల అభివృద్ధికి రూ.25 లక్షలతో అంచనాలు రూపొందించారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

కమనీయం... రావి, వేప చెట్ల కల్యాణం

సంతనూతలపాడు మండలం మన్నంవారిపాలెంలో రావి, వేప చెట్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. పాడి పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలన్న లక్ష్యంతో పుష్కరం తరువాత ఈ వేడుక నిర్వహించినట్లు స్థానికులు తెలిపారు. జిల్లెలమూడి లక్ష్మీనారాయణ - అరుణకుమారి; గుర్రం కృష్ణారావు - వీరమ్మ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, సంతనూతలపాడు

మార్మోగిన మణికంఠుడి నామస్మరణ

పేర్నమిట్ట వారణాసి బజారులో శనివారం రాత్రి... అయ్యప్ప పడి భజన కనులపండువగా సాగింది. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మెట్ల మండపంపై స్వామివారిని కొలువుదీర్చి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. కొణకం శ్రీనివాసరెడ్డి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. శివ గురుస్వామి ఆలపించిన గీతాలు అలరించాయి. మణికంఠుడి నామస్మరణతో ఆ పరిసరాలు మార్మోగాయి. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు అర్బన్

స్వామిత్వ సర్వేతో హక్కుపత్రాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వే ద్వారా గ్రామ కంఠంలోని నివాసితులకు యాజమాన్య హక్కు పత్రాలు ఇవ్వనున్నట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఫేజ్-2 సర్వేకు సంబంధించి వలేటివారిపాలెంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో సర్వే చేసిన ఆస్తులకు సంబంధించిన వివరాలను నోటీసు బోర్డులో ఉంచినట్లు చెప్పారు. అభ్యంతరాలుంటే సదరు యజమానులు తెలియజేయాలని... మరోసారి కొలతలు నమోదు చేసి హక్కుపత్రాలు జారీ చేస్తామని వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు, తెదేపా నాయకులు వలేటి రాంబాబు, ఆంజనేయులు, నలమోతు ఆంజనేయులు పాల్గొన్నారు.

గ్రామసభలో అభ్యంతరాలు పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు

అలనాటి గీతాలు.. సాహితీ సుమాలు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: 'అఖిల భారత కళా రంగం, పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి' ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన సంగీత విభావరి ప్రేక్షకులను ఓలలాడించింది. ముఖ్య అతిథిగా భాజపా జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ... అలనాటి మధుర గీతాల్లో తెలుగు భాష తీయదనం తొణకిసలాడుతుందని, సాహితీ పరిమళం మనసును మైమరపిస్తుందని పేర్కొన్నారు. పిల్లలకు వాటిని వినిపించడం ద్వారా భాషపై మక్కువ పెరుగుతుందన్నారు. గాయినులు చల్లా నాగేశ్వరమ్మ, లక్ష్మీప్రసన్న తదితరులు హృద్యంగా గీతాలు ఆలపించి మెప్పించారు. నెమ్మాని సీతారామ్మూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వేడుకలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గీతాలు ఆలపిస్తున్న గాయకులు

కుష్ఠు బాధితుల గుర్తింపునకు సర్వే

మద్దిపాడు, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు శ్రవణ్‌కుమార్ తెలిపారు. కుష్ఠు బాధితుల గుర్తింపునకు సంబంధించి వైద్యశాలలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ నెల 17 నుంచి 30 వరకు బాధితుల గుర్తింపునకు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రాగి రంగు, స్పర్శలేని మచ్చలున్న వారిని గుర్తించి వైద్యశాలకు పంపాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రత్యేకంగా చికిత్స అందిస్తామన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చేతుల శుభ్రతపై ఉలిచి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అంతటా శుభ్రత మంత్రం

మూడో శనివారం... 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'లో భాగంగా కొత్తపట్నం, ఒంగోలు, సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల్లో వ్యక్తిగత, పరిసరాల శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. తడి-పొడి చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. పలుచోట్ల శుభ్రత పనులు చేపట్టారు. మొక్కలు నాటారు. ● మద్దిపాడులో నిర్వహించిన కార్యక్రమానికి జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీ) పర్యవేక్షకులు ప్రసాద్ హాజరయ్యారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు మంచి ఆహార అలవాట్లపై దృష్టి సారించాలన్నారు. ● చీమకుర్తి గురుకులం, ఒంగోలు మండలం ఉలిచి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య, ఆయా మండలాల ఎంపీడీవోలు రాజశేఖర్, జ్యోతి, రవికుమార్, అధికారులు, సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.- న్యూస్‌టుడే బృందం

సూపర్‌స్టార్ కృష్ణకు నివాళి

మద్దిపాడు, న్యూస్‌టుడే: సూపర్ స్టార్ కృష్ణ మూడో వర్ధంతి కార్యక్రమాన్ని మద్దిపాడు కళాకేంద్రంలో శనివారం నిర్వహించారు. తెలుగు సినిమాకు ఆధునిక హంగులద్దడంతో పాటు... రాజకీయాల్లోనూ రాణించి ప్రజలకు విశేష సేవలందించారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నట్టే సుబ్బారావు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, గురుబాబు, వెంకటరామిరెడ్డి, జజ్జర శరత్‌బాబు, అభిమానులు పాల్గొన్నారు. అన్న దానం చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

కృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

పథకాల పేరిట మోసం... నిందితుడికి రిమాండ్

ఒంగోలు నేరంవిభాగం, న్యూస్‌టుడే: పథకాల పేరిట మహిళలను మోసం చేస్తున్న గుంటూరుకు చెందిన చల్లగాలి సుబ్బరాజు అనే వ్యక్తిని ఒంగోలు సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. ప్రభుత్వ పథకాల కింద వాషింగ్ మెషిన్లు, ఫ్రిడ్జ్‌లు, టీవీలు మంజూరయ్యాయని... చీర, జాకెట్, డబ్బులు ఉంచిన ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తే అవి సొంతమవుతాయని చెప్పి నమిస్తున్నాడు. ఫొటోలు తీస్తున్నట్లుగా నటించి డబ్బుతో ఉడాయిస్తున్నాడు. రెండో పట్టణ పోలీసులు వలపన్ని నిందితుడిని పట్టుకున్నారు. సీఐ ఆధ్వర్యంలో కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్ విధించింది. చీరాల, తెనాలి, విజయవాడలోనూ ఈ తరహా చోరీలకు పాల్పడినట్లు సమాచారం.

స్పా సెంటర్‌పై పోలీసుల దాడి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలులోని స్పా సెంటర్‌పై పోలీసులు శనివారం దాడి చేశారు. విశ్వసనీయ సమాచారంతో గంటాపాలెంలో నిర్వహిస్తున్న ఈ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్, ఒకటో పట్టణ పోలీసులు కలిసి తనిఖీ చేశారు. ఓ వ్యక్తి, ఇద్దరు మహిళలు పట్టుబడ్డారు. వీరితో పాటు నిర్వాహకుడు పి.సురేష్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. నిర్వాహకుడు, విటుడిపై కేసు నమోదుచేసినట్లు సీఐ వై.నాగరాజు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **ఒంగోలు నగరం:** సంతపేటలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - **పవన్, వైద్యులు**

✓: వీధి కుక్కలను పట్టించి సంతాన నిరోధక ఆపరేషన్లు, వాక్సినేషన్ చేయిస్తున్నాం. త్వరలో ఆ ప్రాంతంలోనూ ఈ చర్యలు తీసుకుంటాం.

?: **ఒంగోలు నగరం:** కొప్పోలు సుందరయ్య బడి వీధిలో తాగు నీటి పైపులైను మూడు చోట్ల లీకవుతోంది. - **సుజాత**

✓: మూడు రోజుల్లో లీకులు అరికట్టి సమస్య లేకుండా చూస్తాం.

- **ఐసయ్య, మున్సిపల్ ఇంజినీర్**

?: **కొత్తపట్నం:** పాదర్తిలో పోలేరమ్మ ఆలయం ఎదుట రోడ్డులో వ్యర్థాలు పేరుకుపోయాయి.

- **ప్రసాద్**

✓: వెంటనే శుభ్రత పనులు చేయిస్తాం.

- **హుస్నారా బేగం, పంచాయతీ కార్యదర్శి**

?: **ఒంగోలు గ్రామీణం:** దశరాజుపల్లెలో రెండు వారాలుగా వీధి దీపాలు వెలగడం లేదు. - **మాలెంపాటి శ్రీనివాస్**

✓: పరిశీలించి... అవసరమైన చోట కొత్తవి వేయిస్తాం. - **రాజశేఖర్, ఎంపీడీవో**

చిత్రపటం వద్ద ఐక్యత చాటుతున్న గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు

బిర్సాముండా స్ఫూర్తితో అడుగులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గిరిజనుల న్యాయమైన హక్కుల కోసం ఐక్యంగా పోరాటం సాగించాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధి డాక్టర్ బాలాజీ నాయక్ పేర్కొన్నారు. సుందరయ్య భవన్ రోడ్డులోని బాలాజీ నర్సింగ్ హోంలో శనివారం నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. బిర్సాముండా 150వ జయంతి (జన జాతీయ గౌరవ దివస్) సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని అంతా ముందుకు సాగాలన్నారు. ఎంసీహెచ్ బాలూనాయక్, జిల్లా కార్యదర్శి జె.ప్రసాద్, బి.లక్ష్మానాయక్, రాజారావు, రాముడునాయక్, మంత్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాలి: సంతనూతలపాడు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవించడం మన బాధ్యతని జన శిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం సమన్వయకర్త శ్యామ్‌సునీల్ పేర్కొన్నారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా సంతనూతలపాడు ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన జన జాతీయ గౌరవ దివస్‌లో మాట్లాడారు. గిరిజనుల సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థ శిక్షకురాలు అనురాధ, అంగన్‌వాడీ కార్యకర్త రమాదేవి, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాలువ కట్టే మహా ప్రస్థానం!

• జేసీ చెప్పినా ఘడియపూడిలో కొలిక్కిరాని సమస్య

న్యూస్‌టుడే - మద్దిపాడు

ప్రజలందరికీ మేలు జరుగుతుందన్న ఉద్దేశంతో ఇళ్లు, భూములు త్యాగం చేశారు. ఊరిని వదిలి పునరావాసానికి తరలారు. ఇంతా చేస్తే అక్కడ తగిన వసతులు లేవు. ముఖ్యంగా శ్మశానవాటిక లేక ఎవరైనా కాలం చేస్తే అంత్యక్రియలకు చుక్కలు చూడాల్సి వస్తోంది. రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్య పరిష్కారానికి జిల్లా జేసీ చొరవ చూపినా... క్షేత్రస్థాయిలో అధికారులు ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ సమస్యను కొనసాగిస్తున్నారు.

ఇరవై ఏళ్లుగా అవస్థలు...

కందుల ఓబుల్‌రెడ్డి గుండ్లకమ్మ జలాశయం నిర్మాణ సమయంలో... ముంపు గ్రామమైన ఘడియాపూడిని తరలించి మద్దిపాడు సమీపంలో పునరావాసం కల్పించారు. ఇదంతా 2006లో జరిగింది. అప్పటి నుంచి శ్మశానవాటిక సమస్య కొనసాగుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి స్థానికులు సమస్య తీసుకెళ్తున్నా ఫలితం లేదు. ఎవరైనా చనిపోతే జలాశయ కుడి కాలువ కట్టపైనే అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తోంది. నిండా చిల్లచెట్లు పెరగడంతో అక్కడకు వెళ్లేందుకూ అవస్థలు తప్పడం లేదు.

శ్మశాన వాటికగా గ్రామస్థులు వినియోగిస్తున్న ప్రాంతం

క్షేత్రస్థాయిలో చొరవ లేక...

గత నెల 24న గ్రామాన్ని సందర్శించిన జేసీ గోపాలకృష్ణ దృష్టికి స్థానికులు సమస్య తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. వారంలోగా స్థలం కేటాయించి నివేదిక అందజేయాలని తహసీల్దారును ఆదేశించినా నేటికీ ఆ దిశగా కనీస చర్యలు లేవు. ఈ విషయమై రెవెన్యూ వారిని అడిగితే... పునరావాసకాలనీకి సంబంధించిన అంశాలన్నీ జలాశయం అధికారులే చూడాల్సి ఉంటుందని చెబుతున్నారు. వారిని సంప్రదిస్తే... ప్రభుత్వ భూముల వివరాలు రెవెన్యూ వారి వద్దే ఉంటాయని వారు సూచిస్తే స్థలం కేటాయింపునకు తాము చర్యలు తీసుకుంటామని అంటున్నారు. ఉన్నతాధికారులైనా చొరవ చూపి శ్మశాన కష్టాలు తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఘర్షణ... కేసు నమోదు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: బంధువులైన ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణకు సంబంధించి కొత్తపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపట్నంకు చెందిన తాడిబోయిన బ్రహ్మయ్య... శుక్రవారం పాదర్తిలో శుభకార్యానికి హాజరై తిరుగు పయనమయ్యారు. కాంత్రినగర్ కాలనీ సమీపంలో మూగ సాయికృష్ణ అనే వ్యక్తి... తన వాహనంపైకి బ్రహ్మయ్య వాహనం దూసుకొచ్చిందని గొడవపడి దాడి చేశాడు. గాయాలు కావడంతో బ్రహ్మయ్యను ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిద్దరూ వరుసకు మామా, అల్లుడు. పాత గొడవల నేపథ్యంలోనే ఘటన చోటుచేసుకున్నట్లు భావిస్తున్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, సీనియర్ డివిజన్ కోర్టులో

E.P No. 69/2020 in Dispute No 72/2018

M/s వెంకట తిరుమల చిట్ ఫండ్(ప్రై)లిమిటెడ్, నరసరావుపేట నరసరావుపేట -DHR

Vs

తోటకూర సదాశివలక్ష్మి - JDR2

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థి ఇందలి JDR2 అయిన తోటకూర సదాశివలక్ష్మి గారికి చెంది ఉన్నది. ఇందలి DHR కు రావలసిన EP వారెంట్ సొమ్మును రాబట్టుకొనుటకు ఇందలి JDR2 షెడ్యూలు ఆస్థిని ది. 10-12-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం జరుగుతుందని తెలియపరచటమైనది. కావున కావలసిన వారు ది. 10-12-2025వ తేదీన పై కోర్టు వారి ఎదుట హాజరు అయి బహిరంగ వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ : ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఒంగోలు టౌన్, సంతపేట సి.ఆర్.దాస్ రోడ్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, 6వ వార్డు, 16వ బ్లాకు టీ.ఎస్ నెం 674లో 1200 చ.గలు స్థలమునకు హద్దులు. **తూర్పు :** బుద్రి వెంకట రమణమ్మ గారి ఆస్థి - ఈ దిశ 120అ.లు, **దక్షిణం :** మున్సిపాలిటీ రోడ్డు - ఈ దిశ 90 అ.లు, **పడమర :** మున్సిపాలిటీ రోడ్డు (రాజవీధి) - ఈ దిశ 120 అ.లు, **ఉత్తరం :** అయినీడి పిచ్చయ్య, ఆంజనేయులు ప్రసాద్ వగైరాల ఆస్థి. - ఈ దిశ 90 అ.లు. ఈ హద్దులలోని 10,800 చ.అలు లేక 1200 చ.గలు స్థలములో సమిష్టిన అనిర్దిష్టపు అవిభాజ్యపు స్థలము 50 చదరపు గజములు స్థలమున్ను. షెడ్యూలు ఎ : పై స్థలములో మహాలక్ష్మి గోల్డెన్ టవర్స్ పేరుతో నిర్మాణం చేసియున్న అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లాట్ నెం.4 దాఖలా, యస్.సి. నెం. 4353309052230 గల ఆర్.సి.సి. ఫ్లాట్ కట్టుబడికి హద్దులు. **తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని 1495 చదరపు అడుగులు (ప్లింత్ ఏరియా 1295 చ.అ.) మరియు కామన్ ఏరియా 200 చ.అలు) ఆర్.సి.సి. ఫ్లాట్ సదరు ఫ్లాట్ తాలుకు అపార్ట్‌మెంట్ లోని స్టిల్ట్ ఫ్లోర్‌లోని 100 చదరపు అడుగులు పార్కింగ్ స్థలము. దస్తావేజు నెం. **5532/2015**

డిహెచ్‌ఆర్ విలువ - రూ. 24,42,000/-
అమీన విలువ - రూ. 26,00,000/-
మార్కెట్ విలువ - రూ. 39,61,750/-
వేలం తేది : 10-12-2025,
ఒంగోలు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో

ఇట్లు : డిహెచ్ ఆర్ తరుపున అడ్వకేట్, ఒంగోలు,
యం. వెంకటేశ్వర్లు చౌదరి, షేక్. జాకీర్ హుస్సేన్, వి. రామమూర్తి,
సెల్ నెం : 8125088116

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం నవంబరు 16, 2025

మీ చిత్రం.. మా పరిష్కారం

ఎన్‌ఎంసీ కమాండ్ కంట్రోల్ ద్వారా అవకాశం

నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్

ఫిర్యాదు చేయాలంటే...
టోల్‌ఫ్రీ: 1800 425 1113
వాట్సప్: 9494018118
హెల్ప్‌లైన్: 0861–2356777, 2316777
ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఫిర్యాదు చేయొచ్చు

ఈనాడు, నెల్లూరు: నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మీ ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదా? పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందా? కుళాయిల నుంచి నీరు వృథాగా పోతోందా? తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలు ఉన్నాయా? రహదారులపై ఏర్పడిన గుంతలు, గోతులతో ఇబ్బంది పడుతున్నారా? ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం నిండి అవస్థలు పడుతున్నారా? ఇలా సమస్య ఏదైనా మీరే పరిష్కారం చూపించొచ్చు. ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తే చాలు. నెల్లూరు నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో డిస్‌ప్లే అవుతుంది. అక్కడి సిబ్బంది వెంటనే సంబంధిత అధికారులకు పంపి.. పరిష్కారమయ్యే వరకు అనుశీలన చేయడం.. తర్వాత పురోగతిని ఉన్నతాధికారులకు నివేదించడం చేస్తారు. ఇక్కడ ఈ ప్రక్రియ ఎప్పటి నుంచో జరుగుతున్నా.. చాలా మందికి అవగాహన లేకపోవడంతో ఎన్‌ఎంసీ సేవలను అందుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ తెరపై.. సమస్య పరిష్కారమైతే పచ్చరంగు, అపరిష్కృతంగానే ఉంటే ఎరుపులో కనిపిస్తాయి.

● దీనిపై కమిషనర్ ఓబులేసు నందన్ మాట్లాడుతూ.. ప్రజలకు సత్వర సేవలందించేందుకు కమాండ్ కంట్రోల్ ఉపయోగపడుతుందన్నారు. ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

“నగరంలోని కూడళ్లు, పార్కులు, అన్న క్యాంటీన్లు, చెత్త పేరుకుపోయే బ్లాక్‌స్పాట్‌ల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటికి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి 24 గంటలు నిఘా పెట్టారు.”

“ఇప్పటి వరకు సామాజిక మాధ్యమాల ద్వారా 2,726 ఫిర్యాదులు అందగా.. 2,533 పరిష్కరించారు. వీటితో పాటు హెల్ప్‌లైన్, పీజీఆర్‌ఎస్, మంత్రికి వచ్చిన ఫిర్యాదులనూ పర్యవేక్షిస్తారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం ఉదయం 5.30 నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు షిఫ్టుల్లో ఉద్యోగులు పని చేస్తున్నారు.”

మహిళా కళాశాలలో నేరుగా ప్రవేశాలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.గిరి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ (ఆనర్స్) కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు చేపట్టామని ఆసక్తిగల విద్యార్థినులు కళాశాల కార్యాలయంలో కలిసి దరఖాస్తు ఫీజు రూ.500 చెల్లించి పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. హాస్టల్ వసతి కూడా ఉందని.. వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

నారసింహ క్షేత్రం.. శనివారమే దర్శనం

పచ్చందాల మధ్య మాలకొండపై స్వామి క్షేత్రం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఏ ఆలయమైనా.. నిర్ణీత వేళల్లో నిత్యం తెరిచే ఉంటుంది. అక్కడి మూల మూర్తులు ఏడు రోజులు భక్తులకు దర్శనమిస్తారు. అందుకు భిన్నంగా వారంలో ఒక్క రోజు మాత్రమే తెరిచే గుడిని చూశారా! ఒక్క శనివారం మాత్రమే దర్శనమిచ్చే స్వామి గురించి విన్నారా!! ఈ విశిష్టతను తెలుసుకోవాలంటే మీరు వలేటివారిపాలెం మండలంలోని మాలకొండకు వెళ్లాల్సిందే.. అంతకంటే ముందు చదవండి మరి.

ఆ ఒక్క రోజే ఎందుకంటే...

అగస్త్య మహాముని కోరిక మేరకు.. కలికాలంలో ప్రజల పాపాలు పటాపంచలు చేసి.. వారిని రక్షించేందుకు స్వామి ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకోగా.. మునులు, దేవతలు, యక్షులు, కింపురుషాదులు రోజూ స్వామిని దర్శించుకునేవారు. ఆ క్రమంలో వారు వారంలో ఒక్క రోజు.. అదీ శనివారం మానవులకు(భక్తులకు) దర్శనమిచ్చి.. మిగిలిన ఆరు రోజులు రుషి పూజలు అంగీకరించమని, అప్పుడు అటు దేవతలకు, మునులకు స్వామి దర్శనభాగ్యం కలుగుతుందని, మానవులు కూడా స్వామిని సేవించిన వారవుతారని వేడుకున్నారు. అందుకు స్వామి అంగీకరించినట్లు స్థల పురాణం. ఆ క్రమంలోనే వారంలో ఒక్క శనివారం మాత్రమే ఇక్కడ ఆలయం తెరుస్తారు. స్వామి దర్శనమిస్తారు. కాలక్రమంలో కొందరు రోజూ స్వామి దర్శనం కల్పించాలని ప్రయత్నించినా.. ఫలించలేదు. మాలకొండ ప్రకృతి శోభకు నిలయమై అలరారుతున్న ఏకశిలా పర్వతం కావడం గమనార్హం.

సోమశిలకు 7,626 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి 7,626 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 73.195 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 327.779 అడుగుల మేర నీటి మట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 560, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 100 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 290 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

పట్టు జారితే ప్రమాదమే

మండలంలోని రామానుజాపురం, కుంకువారిపాలెం గ్రామాల నుంచి కొప్పోలులోని పాఠశాలలకు అధిక సంఖ్యలో విద్యార్థులు వెళుతుంటారు. అప్పుడప్పుడు అటుగా వెళ్లే లోడు గల వాహనాలను ఆపి అందులో ప్రయాణం చేస్తుంటారు. ఈ క్రమంలో కమ్ముల మీద నిలబడి రాకపోకలు సాగిస్తున్నారు. కింద పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, కొండాపురం

మారుతారా.. మారస్తారా!

ఎన్‌హెచ్‌-16పై వేధిస్తున్న నిర్మాణ లోపాలు

ఈనాడు, నెల్లూరు: జిల్లాలో రద్దీగా ఉండే రహదారుల్లో చెన్నై- విజయవాడ(ఎన్‌హెచ్‌-16) ఒకటి కాగా- జిల్లాలోని ఆరు నియోజకవర్గాల మీదుగా సుమారు 128 కి.మీ. విస్తరించి ఉంది. ఇంతటి కీలకమైన ఈ రహదారి నిర్వహణపై నిర్లక్ష్యం.. నిర్మాణ లోపాలతో జరిగే ప్రమాదాలను పట్టించుకోకపోవడం.. గుర్తించిన వాటిని చక్కదిద్దే ప్రయత్నం చేయకపోవడం ప్రజల పాలిట శాపంగా మారుతోంది. ఇటీవల నెల్లూరు నగర పరిధిలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు చనిపోతే.. అప్పటికప్పుడు హడావుడి చేసి.. ఆ రహదారిని మూసివేసిన చేతులు దులుపుకొన్నారు అధికారులు.. శాశ్వత నివారణ చర్యలపై మాత్రం దృష్టి పెట్టడం లేదు. మూడు నెలలకు ఒకసారి జరిగే రహదారి భద్రతా కమిటీ సమావేశాల్లో చేసిన తీర్మానాలు.. క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు.

జిల్లాలో గడిచిన నాలుగేళ్లలో..

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2022	894	380	982
2023	894	433	1088
2024	822	447	897
2025 (అక్టోబరు వరకు)	766	442	735



“బారికేడ్లు, వేగ నియంత్రికలు, విద్యుత్తు దీపాలు, ప్రమాద హెచ్చరిక బోర్డులు, రోడ్డుకు ఇరువైపులా గ్రిల్స్ ఏర్పాటు. హైవే వెంట విస్తరించిన గ్రామాల్లో అండర్ పాస్, పై వంతెనలు.. జాతీయ రహదారి నుంచి గ్రామాలకు వెళ్లే చోట్ల పై జంక్షన్ల నిర్మాణం.. రోడ్లపై వాహనాలు ఆగకుండా జాగ్రత్తలు. మనుషులు, పశువులు ఎక్కడపడితే అక్కడ రోడ్డు దాటకుండా చర్యలు తీసుకోవాలి. ఇవన్నీ సక్రమంగా చేయకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో రోడ్డు భద్రతా కమిటీ గుర్తించింది. కానీ, ఆచరణపై దృష్టిపెట్టలేదు.”

● గొలగమూడి క్రాస్ రోడ్డు దగ్గర ఆటోనగర్‌కు వెళ్లే వాహనాలన్నీ సుమారు 100 మీటర్లు రాంగ్ రూట్‌లోనే వెళుతున్నాయి. నెల్లూరు నగరం నుంచి చెత్తను తీసుకు వెళ్లే లారీలదీ ఇదే పరిస్థితి.

● టపాతోపు సమీపంలో కూడలి ప్రమాదకరంగా మారింది. రహదారి వంపుగా ఉండటం.. నెల్లూరు నుంచి అటువైపు వెళ్లేవారు.. జాతీయ రహదారిపై వచ్చే వారు కర్వ్ వేగాన్ని అంచనా వేయలేకపోవడం సమస్యలు సృష్టిస్తోంది.

● చింతారెడ్డిపాలెం కూడలి దగ్గర వైన్ షాపు, బార్లు ఉండగా.. రోడ్డు పక్కనే వాహనాలు ఆపుతుండటం ప్రమాదాలకు ఆస్కారం ఇస్తోంది. జెన్‌కో నుంచి వచ్చే బల్కర్లు రాత్రి నగరంలో నుంచి వెళుతుండటం సమస్యగా మారింది.

● గుడ్లూరు మండలం మోచర్ల దగ్గర గ్రామం ఓవైపు.. పొలాలు మరో వైపు ఉండగా.. ప్రజలు నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో రోడ్డు దాటుతున్నారు. ఈ ప్రాంతంలో తరచూ మనుషులతో పాటు పశువులను వాహనాలు ఢీకొడుతున్నాయి.

శెభాష్.. నోమేష్

30 క్యూబ్స్‌తో రాష్ట్రపతి చిత్రం

కళ్లకు గంతలు కట్టుకుని రూబిక్ క్యూబ్స్ అమరుస్తున్న నోమేష్

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరులో ఓ బాలుడు రూబిక్ క్యూబ్‌లో ప్రతిభ కనబరుస్తూ ఔరా అనిపిస్తున్నాడు. కళ్లకు గంతలు కట్టుకుని అమర్చుతూ ప్రతిభకు వయసు అడ్డురాదని నిరూపిస్తున్నాడు. నగరంలోని బీవీనగర్‌లో ఏడో తరగతి చదువుతున్న అనుమల నోమేష్ చిల్డ్రన్స్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళ్లకు గంతలు కట్టుకుని 30 రూబీ క్యూబ్స్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫొటోను అమర్చాడు. 5నిమిషాల 24 సెకన్లలో చిత్రాన్ని అమర్చి ప్రశంసలు అందుకున్నాడు. గతంలో కలెక్టర్‌గా ఉన్న ఆనంద్ పర్యవేక్షణలో 16 క్యూబ్‌లతో దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను 13నిమిషాల 8సెకన్లలో పూర్తి చేసి శెభాష్ అనిపించుకున్నాడు. చదువులోనూ రాణిస్తూ క్యూబ్‌లతో ఆకట్టుకుంటున్న నోమేష్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

కడుపు తీపి తీరకనే.. కాటేసిన మృత్యువు

‘అమ్మా’ అన్న పిలుపు కోసం ఆమె తల్లడిల్లని రోజు లేదు..

అమ్మయ్యే భాగ్యం కోసం... ఎక్కని గుడిలేదు.. మొక్కని దేవుడు లేడు..

కొండ మీద స్వామి కరుణిస్తాడంటే.. వేకువనే కాలినడకన బయలుదేరింది.

ఆమె మొక్కులు తీర్చుకోకముందే.. ఆ దేవుడు.. ఆమె మొర ఆలకించకముందే

కారు మృత్యువు రూపంలో వచ్చి... ఆమెను అర్ధాంతరంగా తీసుకువెళ్లింది...

- ఈ హృదయ విదారక సంఘటన శనివారం మాలకొండ ఘాట్ రోడ్డు ముఖ ద్వారం సమీపంలో చోటు చేసుకుంది.

చుండి గ్రామానికి చెందిన ఇరపని దత్తు మణిశ్రీ(32), మాధవరావు దంపతులు. వీరికి తొమ్మిదేళ్ల కిందట వివాహం జరిగింది. సంతానం లేదు. కార్తిక మాసంలో ప్రతి శనివారం కాలినడకన మాలకొండకు చేరుకుని లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుంటే సంతానం కలుగుతుందని కొందరు పెద్దలు చెప్పారు. అందులో భాగంగానే నాలుగో శనివారం ఉదయమే మాలకొండకు వెళుతుండగా.. ఘాట్ రోడ్డు ముఖ ద్వారం సమీపంలో ఓ కారు అదుపు తప్పి మార్జిన్‌లో నడుస్తున్న దత్తు మణిశ్రీని ఢీకొంది. ప్రమాదంలో ఆమె తలకు, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో కందుకూరుకు తరలిస్తుండగా... మార్గం మధ్యలో మృతి చెందారు. వైఎస్‌ఆర్ కడప జిల్లా తొండూరుకు చెందిన లక్ష్మీనరసింహారెడ్డి కారులో కందుకూరు నుంచి పామూరు వైపు వెళుతుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మరిదినాయుడు తెలిపారు.

– న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

పుస్తకం.. డిజిటలీకరణతో జీవం

డిజిటలీకరణను వీక్షిస్తున్న జేవీవీ జాతీయ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి

వరికుంటపాడు, న్యూస్‌టుడే: కనుమరుగవుతున్న పత్రాలు, పుస్తకాలను సేకరించి డిజిటలీకరణతో జీవం పోయాలన్న ఆశయం ఎంతో గొప్పదని రచయిత, జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మారెడ్డి కొనియాడారు. అందుకు పూనుకున్న ‘మనసు ఫౌండేషన్’ అధినేతల కృషి మరువలేనిదన్నారు. కనియంపాడులో ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న డిజిటలీకరణ ప్రక్రియను శనివారం ఆయన పరిశీలించారు. ఇప్పటి వరకు సుమారు మూడు కోట్ల పేజీలను డిజిటలీకరణ చేసినట్లు తెలుసుకుని.. ఫౌండేషన్ అధినేతలు మన్నం వెంకటరాముడు, గోపీచంద్, చంద్రమౌళితో చరవాణి ద్వారా మాట్లాడారు. ఆయన వెంట జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, లాయర్, గౌరవ సలహాదారు శేషారెడ్డి, సర్పంచి దిలీప్‌కుమార్, మేధావుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కన్వీనరు వెంకట మోహన్ పాల్గొన్నారు.

ఘటిక సిద్ధేశ్వరంలో హైకోర్టు జడ్జి పూజలు

సీతారామపురం, న్యూస్‌టుడే: ప్రాచీన శైవక్షేత్రం ఘటిక సిద్ధేశ్వరంలో హైకోర్టు జడ్జి జస్టిస్ వి.సుజాత శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆమెకు.. పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం పరమశివుడు, ఇష్టకామేశ్వరీ దేవి, కాశినాయన ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయానికి వెళుతున్న హైకోర్టు జడ్జి జస్టిస్ వి.సుజాత

మోండెలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రై.లి.
ఫార్మర్లీ క్యాడ్‌బరీ ఇండియా లిమిటెడ్
Job Location: తడ, శ్రీసిటీ, తిరుపతి జిల్లా
Mondelēz International
TVS Training & Services
WALK - IN INTERVIEW
Date: 17-11-2025 TADA
అర్హత: ✔ టీమ్ మెంబర్ ట్రైనీ ✔ ఇంటర్, ITI, డిప్లమో, మొదటి ప్రయత్నంలో 50% కనీస మార్కులు
✔ కంపార్ట్‌మెంటల్, బి.టెక్, యం.బి.ఎ, పి.జి, డిగ్రీ చేసిన వారు అర్హులు కారు
✔ Manufacturing work నందు 1-2 సం॥ అనుభవం గల వారు అర్హులు
వయస్సు: 18-21 సం॥లు, ✔ స్త్రీలకు మాత్రమే
✔ సంవత్సరానికి రూ॥ 2,34,000/- CTC మరియు All Statutory benifits
✔ నెలకు 15,300/- జీతం (అన్ని కటింగ్స్ మినహాయించి)
✔ ఇంటర్వ్యూకు ఉ॥ 9.00 గం॥లకు అన్ని సర్టిఫికేట్స్‌తో రావలెను.
ఇంటర్వ్యూ జరుగు స్థలము: TVS TRANING & SERVICES
SRI ADITYA NAGAR, TADA, TIRUPATI DISTRICT, AP
(Land Mark: Beside Honda Showroom)
ఆపరేషన్ నైట్ షిఫ్ట్‌తో సహా 3 షిఫ్ట్‌లు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివశించే వారికే అర్హత,
గత 3 నెలల్లో ఇప్పటికే హాజరైన అభ్యర్థులు నియామక ప్రక్రియకు అర్హులు కాదు.
Required Documents: SSC, INTER, Aadhar Card, Pancard
సంప్రదించవలసినవారు: శ్రీకాంత్: 93848 43268

22 రాష్ట్రాలు.. 107 మంది శాస్త్రవేత్తలు

పొగాకు నారు పరిశీలిస్తున్న యువ శాస్త్రవేత్తలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: వారంతా యువ శాస్త్రవేత్తలు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న 41 విభాగాల్లో నూతనంగా విధుల్లో చేరినవారు.. భారత వ్యవసాయ పరిశోధనా మండలి తరపున భవిష్యత్తు తరాలకు సుస్థిర వ్యవసాయాన్ని అందించేందుకు అడుగులు వేస్తున్నవారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ పరిస్థితులు తెలుసుకోవడంతో పాటు శాస్త్రవేత్తలు- రైతులు- పరిశ్రమలు’ అనుసంధానంపై అవగాహన పెంచుకునేందుకు శనివారం పట్టణంలోని సీటీఆర్ఐ క్షేత్రానికి విచ్చేశారు. ఒకరిద్దరు కాదండోయ్.. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి 107 మంది.. ఐకార్ ద్వారా ఎంపికైన వీరు.. మూడు నెలల క్షేత్ర పర్యటన ముగిసిన అనంతరం కేటాయించిన చోట విధులు నిర్వహిస్తారని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్‌బాబు వెల్లడించారు.

సీటీఆర్ఐ సందర్శనలో నిమగ్నం

“వ్యవసాయశాస్త్రంతో పాటు కీటక, జన్యు, పశు చీడ పీడలు, అగ్రానమీ, అటవీ, విత్తన అభివృద్ధితో పాటు ఆహార, ఆక్వా, ప్లాంట్ పెథాలజీ విభాగాల్లో పరిశోధనలు చేయనున్నారు. ప్రస్తుతం ప్రయోగశాలలో ఉన్న నివేదికలను, క్షేత్రస్థాయిలోని పరిస్థితులతో పోల్చి చూడటంతో పాటు సీటీఆర్ఐలో సాగు చేసిన పంటలను పరిశీలించారు.”

సమన్వయంతోనే వ్యవసాయాభివృద్ధి

మాది తిరుపతి. వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎంపికై. . మూడు నెలల ఫౌండేషన్ కోర్సులో భాగంగా సీటీఆర్ఐలో క్షేత్ర పర్యటనకు వచ్చా. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ కాఫ్రి విభాగంలో పనిచేస్తున్నా. గత నెలలో మెదక్ జిల్లాలోని ఓ గ్రామాన్ని సమగ్రంగా పరిశీలించా. అక్కడి వ్యవసాయ పరిస్థితి.. రైతుల స్థితిగతులను అవగాహన చేసుకుని.. లాభసాటి వ్యవసాయం ఏ విధంగా చేయాలన్న దానిపై పూర్తి నివేదిక అందజేశా. ఆధునిక వ్యవసాయంలో పరిశ్రమలు, రైతులు, శాస్త్రవేత్తలు ముగ్గురు కలిసి సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుంది.

– డాక్టర్ జి.పి.సందీప్, యువ శాస్త్రవేత్త

WANTED
INTERNATIONAL DELHI PUBLIC SCHOOL
"A Unit of Delhi Public International School Organization"
SINGARAYAKONDA
● Front Office incharge ● Reception, Tele-Callers
● A.O.s & PROs & Business Manager
● P.E.Ts & Activity Teachers
● Ex-Army, Navy & Air Force Staff
● Tutors/ Warden ● Computer Operator/ Accountant
● Vice Principal / Coordinator ● Counsellor
INTERVIEW DATE : 17,18,19- NOV 2025 (10 A.M TO 4 P.M)
VENUE: ADMINISTRATIVE OFFICE
International DELHI PUBLIC SCHOOL
Further Details contact: 90 55 11 9999, 90 55 22 9999
internationaldpssingarayakonda@gmail.com
Kandukur Rd, Md, Kanumalla,Singarayakonda, Andhra Pradesh

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, పెద్దకర్మ, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

ఆధార్‌లో తప్పులు.. అపార్‌తో తిప్పలు

పదో తరగతి విద్యార్థుల ఆందోళన

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య): నూతన విద్యా విధానం అమలులో భాగంగా దేశ వ్యాప్తంగా విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమీ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్)ని కేంద్రం తీసుకొచ్చింది. ఆధార్ తరహాలో 12 అంకెల గుర్తింపు సంఖ్యను జారీ చేస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియ అన్ని పాఠశాలల్లో జరుగుతుండగా.. ప్రవేశాల సమయంలో రాయించిన సమాచారానికి, ఆధార్‌లో ఉన్న వివరాలకు వ్యత్యాసం కొత్త చిక్కులు తెస్తోంది. ముఖ్యంగా ఇంటి పేరు, పూర్తిపేరు, జనన తేదీ, నెల, సంవత్సరం, చిత్రంలో తేడాలు కనిపిస్తుండగా.. వీటిని సరిదిద్దుకోవాలని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సూచిస్తున్నారు.

పరీక్ష ఫీజు చెల్లింపునకు

పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజు చెల్లించడానికి అపార్ గుర్తింపు సంఖ్య కావాలని హెచ్ఎంలు ఒత్తిడి చేస్తున్నారు. అది ఉంటేనే చెల్లించేందుకు వీలుంటుందని చెబుతున్నారు. మరోవైపు మండల, డివిజన్, జిల్లాస్థాయి విద్యాశాఖ అధికారులు సమస్యపై దృష్టి సారించడం లేదు.

29,927 మంది హాజరు

గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు అందుబాటులో లేవు. నగర, పట్టణాల్లోని కేంద్రాల్లో సర్వర్ సమస్యలు వెన్నాడుతున్నాయి. పుట్టిన తేదీ మార్పు చేయాలంటే జనన ధ్రువీకరణ పత్రం అవసరం. సరైన అవగాహన లేక.. చాలా మంది గ్రామీణులు దాన్ని తీసుకోలేదు. ఏళ్ల తర్వాత ఇప్పుడు తీసుకోవాలంటే.. సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 1,045 ఉన్నత పాఠశాలల నుంచి 29,927 మంది హాజరుకానున్నారు. వీరిలో ఇప్పటి వరకు 60 శాతం మందికే అపార్ నమోదు జరిగింది. .

22వ వర్ధంతి
మీరు మమ్ములను ప్రగతి పథంలో నడిపించిన మా ఉన్నతికి దోహదపడిన మహనీయులు మా నుండి దూరమై 22 సం॥లు గడిచినా మీ ఆ మధుర స్మృతులు మా అందరి మదిలో పదిలంగా ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని మనసారా ఆ భగవంతుని ప్రార్థిస్తూ.. అనుక్షణం మిమ్ములనే స్మరిస్తూ.. మీరు చూపిన బాటలోనే పయనించుతూ.. మీ జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేము.

కీ.శే. N.S.బాబూరావు గారు
ప్రొ. నీలి శ్రీనివాసులు శెట్టి కాంప్లెక్స్, మండపాలవీధి, నెల్లూరు.
కుమారులు - కోడళ్లు కుమార్తెలు - అల్లుళ్లు
మనుమళ్లు - మనుమరాళ్లు

(c) eenadu

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఉద్దేశించిన అమ్మకపు ప్రకటన
తేదీ: 11.11.2025, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఇ-వేలం ద్వారా బస్ అమ్మకం (హైపోథికేషన్)

క్ర.సం	వాహనము నం.	కంపెనీ / మోడల్	మోడల్/కలర్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 VB 6885	ASHOK LEYLAND BUS/ VK2011.4T6R / DIESEL	2023 / WHITE & BLUE	Rs.19,00,000/-	Rs.1,90,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం : 27-11-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥04-00 గం॥ల వరకు
తేది : 15-11-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, SBI, SARB, విజయవాడ

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన
ఇ-వేలం తేదీ: 10.12.2025, ఉ॥ 10.30 గం॥ల నుండి ఉ॥ 11.30 గం॥ల వరకు
తేదీ: 14.11.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

- నగరానికి చెందిన ఓ యువతికి విశాఖపట్నంలో ఉండే యువకుడు పరిచయమయ్యాడు. ప్రేమిస్తున్నట్లు నమ్మబలికి.. ఆమె ఫొటోలను షేర్ చేయాలని కోరాడు. ఆమె పంపిన కొన్ని గంటల్లోనే వాటిని మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పెట్టాడు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది.
- తనతో సన్నిహితంగా ఉంటున్న సమయంలో తీసుకున్న చిత్రాలను ప్రస్తుతం చూపిస్తూ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఓ యువతి ఇటీవల జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పోలీసులకు ఫిర్యాదు చేసింది.
- జిల్లాలో ఇటీవల ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

మార్ఫింగ్ చిత్రాలతో మాయ!

జిల్లాలో నమోదైన కేసుల వివరాలు

సం॥	కేసులు
2023	23
2024	32
2025 (ఇప్పటి వరకు)	38

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

వ్యక్తిగతాన్ని పంచుకుని చిక్కుల్లో పడుతున్న యువతులు
జిల్లాలో పెరిగిన ఘటనలు

కొందరు యువకులు డబ్బు కోసమే.. స్నేహం చేస్తున్నట్లు నటిస్తూ యువతుల చిత్రాలు తీసుకుంటున్నారు. ఆ తరువాత వాటిని అడ్డుగా పెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తామంటూ డబ్బు వసూలు చేస్తున్నారు. ఇవ్వని వారి చిత్రాలు అప్‌లోడ్ చేస్తున్నారు. ఆగంతుకులు వాటిని అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి.. బెదిరించి.. డబ్బులు దండుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు కొన్ని పోలీసు స్టేషన్లకు వస్తున్నాయి. మరికొందరు బయటకు చెప్పుకోలేక మనోవేదనకు గురవుతున్నారు. ఇంకొందరు ప్రాణాలు తీసుకునేందుకు యత్నిస్తున్నారు.

ఏం చేయాలంటే.. బాధితులు నేరుగా పోలీసులను ఆశ్రయిస్తే.. వారు నిందితులను గుర్తించి క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. అనంతరం సామాజిక మాధ్యమాల్లో వచ్చిన మార్ఫింగ్ చిత్రాలను www.stopncii.org వెబ్‌సైట్‌కు పంపాలి. వాటితో పాటు ఇతర వివరాలు పొందుపరిస్తే మెటా డేటా ఆధారంగా ఆ చిత్రాలను తొలగిస్తారు.

పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలి

చిట్టెం కోటేశ్వరరావు, చిన్నబజారు ఇన్‌స్పెక్టర్.. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత చిత్రాలు డీపీ కింద పెట్టకూడదు. ప్రొఫైల్ చిత్రాలను ఇతరులు డౌన్‌లోడ్ చేసే వీలు లేకుండా లాక్ చేయాలి. అపరిచితుల నుంచి రిక్వెస్టులను ఆమోదించవద్దు. ముఖ్యంగా యువతులు జాగ్రత్తగా ఉండాలి. ఏదైనా ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేయాలి. తమ వివరాలు బయట పడతాయని భయపడకూడదు. తమ లాగా వేరే వారు సమస్యల్లో ఉండకూడదనే విషయాన్ని గుర్తించాలి. ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే ఆ నంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి.

గ్రావెల్ తవ్వకాలకు విఫల యత్నం

కొడవలూరు, న్యూస్‌టుడే: కొడవలూరు మండలం రేగడిచెలికలో గ్రావెల్ దోపిడీకి పలువురు నాయకులు తెరతీశారు. రెండు పొక్లెయిన్లు, ట్రాక్టర్లు తీసుకొచ్చి ఇఫ్కో కిసాన్‌సెజ్ గోడ పక్కన, దగదర్తి మండలం ఊచగుంటపాళెంకు వెళ్లే దారిలో గ్రావెల్ తవ్వేందుకు యత్నించారు. విషయం తెలియడంతో పలువురు అభ్యంతరం తెలిపారు. స్థానికులు, తెదేపా నాయకులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి సమాచారమిచ్చారు. ఆమె వెంటనే పోలీసులకు విషయం చెప్పడంతో సంఘటనా స్థలానికి వెళ్లి అడ్డుకున్నారు. బుచ్చి పురపాలక పరిధిలోని ఒక కౌన్సిలర్‌కు రేగడిచెలిక పక్కన ఉన్న స్థలం లెవలింగ్ కోసం వందల ట్రాక్టర్ల గ్రావెల్‌ను అక్రమంగా తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే స్పందించి ఎవరైనా తవ్వకాలు చేపడితే చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ప్రస్తుతానికి అడ్డుకట్ట పడింది.

గ్రావెల్ తవ్వేందుకు తీసుకొచ్చిన పొక్లెయిన్లు

కోనలో కల్యాణం

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెంచలకోనలో శనివారం స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. రాత్రి తిరుచ్చి ఉత్సవంతో పాటు సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులు పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లతో పాటు ఆంజనేయ స్వామి, గొల్లబోయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

హాజరైన భక్తులు



పోటీల్లో క్రీడాకారులు

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

నెల్లూరు(క్రీడా విభాగం): ఆంధ్ర రాష్ట్ర అండర్-16 జట్టు కోసం శనివారం నుంచి నెల్లూరులోని సీఏపీ క్రికెట్ అకాడమీలో క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సహకారంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలకు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిని ఏ, బీ, సీ, డీ జట్లుగా విభజించి పోటీలు నిర్వహించారు. ఇవి ఈ నెల 25వ తేదీ వరకు జరుగుతాయి. తొలిరోజు పోటీలను క్రికెట్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి కె.శ్రీనివాసులు, జీఎం భానుప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.

కలుజుపై ప్రయాణం.. కలవరం

నెల్లూరు నగరం నుంచి జొన్నవాడకు వెళ్లే మార్గంలో పొట్టేపాలెం కలుజు మధ్యలో రంధ్రం పడింది. రూ.30 లక్షలతో కలుజుపై సిమెంటు రోడ్డు నిర్మించారు. నాసిరకం పనుల కారణంగా రంధ్రం పడటంతో కార్లు, ఆటోలు తదితర వాహనాలకు ప్రమాదం పొంచి ఉంది. నెల్లూరు చెరువు నుంచి నీరు కలుజుపై ప్రవహిస్తుండటంతో గుంత కన్పించడం లేదు. స్థానికులు అక్కడ కొమ్మలు, రాళ్లు అడ్డుగా పెట్టి ప్రమాదాలు నివారిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

ఆదిదేవుడికి అభిషేకాలకు 1008 శంఖాలు

నెల్లూరు(జడ్పీ): నగరంలోని మూలాపేట శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం శంఖాలతో స్వామివారికి అభిషేకాలు చేయనున్నారు. ఇందుకోసంగా శనివారం రాత్రి నుంచే 1008 శంఖాలను సిద్ధం చేశారు. వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శంఖాలకు పూజలు చేస్తున్న అర్చకులు

గ్రామీణ ఈఈగా లక్ష్మీనారాయణ

నెల్లూరు(విద్యుత్తు) : విద్యుత్తుశాఖ నెల్లూరు గ్రామీణ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా లక్ష్మీనారాయణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేస్తున్న సోమశేఖర్‌రెడ్డిని ఉద్యోగోన్నతిపై అన్నమయ్య జిల్లా ఎస్ఈగా బదిలీ చేశారు. దీంతో జిల్లాలోని ఎంఆర్‌టీలో పనిచేస్తున్న లక్ష్మీనారాయణకు అదనపు బాధ్యతలు అప్పగించగా.. శనివారం ఎస్ఈ కె.రాఘవేంద్రాన్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఎస్ఈ రాఘవేంద్రాన్ని కలిసిన ఈఈ లక్ష్మీనారాయణ

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 11,809
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 94,472
వెండి గ్రాము :	రూ. 164.70

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	136
లేయర్	120
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

ఆయకట్టుకు నీటి విడుదల

నెల్లూరు (పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: నగరంలోని పెన్నా బ్యారేజీ నుంచి సర్వేపల్లి, జాఫర్ సాహెబ్ కాలువల ఆయకట్టుకు జలవనరులశాఖ ఎస్ఈ దేశినాయక్ ఆధ్వర్యంలో శనివారం పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. రెండు కాలువల పరిధిలో ఇందుకూరుపేట, ముత్తుకూరు, నెల్లూరు రూరల్, వెంకటాచలం మండలాలలో 97,500 ఎకరాల ఆయకట్టు ఉందని.. రోజుకు 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేస్తున్న ఎస్ఈ దేశినాయక్

అదృశ్యమైన విద్యార్థి.. విగత జీవిగా

నెల్లూరు(నేర విభాగం): రెండు రోజుల క్రితం ఇంటి నుంచి అదృశ్యమైన బాలుడు విగత జీవిగా కనిపించాడు. పోలీసుల కథనం మేరకు.. మూలాపేట వాకర్స్ రోడ్డులో మల్లికార్జున కుటుంబం నివాసం ఉంటోంది. ఆయన చిన్న కుమారుడు హర్షవర్ధన్(17) గంగవరంలోని ఓ కళాశాలలో డిప్లొమా చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 11న మధ్యాహ్నం కళాశాల నుంచి ఇంటికి వచ్చి నగరంలోకి వెళ్లాడు. అప్పటి నుంచి జాడ తెలియరాలేదు. తండ్రి గురువారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. కాగా శుక్రవారం పెన్నానది ఒడ్డున దెయ్యాల దిబ్బ కాలనీ వద్ద ఒడ్డున బాలుడి మృతదేహం కనిపించినట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు హర్షవర్ధన్ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పరిశీలించి తమ కుమారుడిదేనని గుర్తించి కన్నీరుమున్నీరయ్యారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

మాట్లాడుతున్న మహమ్మద్ అలీ

వక్ఫ్‌బోర్డు ఆస్తులు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలోని వక్ఫ్‌బోర్డు ఆస్తులను కేంద్ర ప్రభుత్వ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని వక్ఫ్‌బోర్డు రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి షేక్ మహమ్మద్ అలీ ముస్లిం మత పెద్దలకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముతవల్లీలు, ఇమామ్‌లు, ముస్లిం కమిటీల సభ్యులు, మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు ఆస్తులు, భూములు, స్థలాలను కేంద్ర ప్రభుత్వ పోర్టల్ ఉమ్మీద్‌లో సరైన పత్రాలతో అప్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం డిసెంబరు అయిదో తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. పోటీ పరీక్షలకు మైనార్టీ విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని, మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ కుదావన్ పాల్గొన్నారు.

వెంకటాచలం: కసుమూరు మస్తాన్‌వలీ దర్గాను వక్ఫ్‌బోర్డు సీఈవో మహమ్మద్ అలీ సందర్శించారు. దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. ముజావర్లు ఆయనకు స్వాగతం పలికారు. అభివృద్ధి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

బంగారు ఆభరణాల చోరీ

ఉదయగిరి : తాళం వేసిన ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి బంగారు నగలు, నగదు చోరీ చేసిన సంఘటన ఉదయగిరి లోని బీసీ కాలనీలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. బీసీ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులైన కంభాలపాటి రజనీకుమారి, యనమల తిరుపతి దంపతులు. వారి కుమార్తె జెస్సికాకు పీజీ కౌన్సెలింగ్ ఉండటంతో గురువారం రాత్రి గుంటూరు వెళ్లారు. అనంతరం విజయవాడలో ఉండే మరో కుమార్తె వద్దకెళ్లి శనివారం ఉదయం తిరిగి వచ్చారు. ఇంటి గేటు తాళాలు తీసి లోపలికి వెళ్లగానే ప్రధాన ద్వారం తలుపు తాళాలు ధ్వంసం చేసి ఉండటాన్ని గమనించారు. లోపలికి వెళ్లి చూడగా పడక గదిలో ఉండే బీరువా పగలుగొట్టి ఉండటాన్ని చూసి పోలీసులకు సమాచారమందించారు. సీఐ వెంకట్రావు, ఎస్సై ఇంద్రసేనారెడ్డిలు సిబ్బందితో కలిసి ఇంటిని పరిశీలించి వివరాలు సేకరించారు. క్లూస్‌టీం బృందం, డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేసింది. 39 సవర్ల విలువైన బంగారు ఆభరణాలతోపాటు రూ.5 వేల నగదు రెండు సెల్‌ఫోన్లు చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు. ఆ మేరకు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ వేణుగోపాల్ తెలిపారు. ఆత్మకూరులో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు... స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వద్ద అనాల శివ(రావిపాడు, నరసరావుపేట, పల్నాడు జిల్లా), నల్లమల ఎర్రబ్బాయి (కావూరు, చిలకలూరుపేట మండలం)లను అరెస్టు చేశారు. పెట్రోలు బంకులో పనిచేస్తూ స్వైపింగ్ యంత్రం ద్వారా నగదు స్వాహా చేయడం తెలుసుకున్నారు. వీరితో పాటు శ్రీనివాసులు, నరేంద్రరెడ్డి, రవికుమార్, శౌరి నగదు సులువుగా సంపాదించాలని పెట్రోలు బంకుల్లోని స్వైపింగ్ యంత్రాలు, బైకులు అపహరించి నగదు స్వాహా చేస్తున్నారు. కర్నూలు, నంద్యాల, భీమవరం, నాగర్ కర్నూలు, మాచవరం, జలదంకి, సంగం ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారు. శనివారం బద్వేల్ వెళ్లేందుకు ముంబయి రహదారిపై ఉన్న పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఉండడంతో ఆత్మకూరు సీఐ గంగాధర్ ఏర్పాటు చేసిన స్పెషల్ టీం ద్వారా సమాచారం రావడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారికోసం గాలిస్తున్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ వేణుగోపాల్, వెనుక నిందితులు

భర్త వేధింపులపై కేసు

నెల్లూరు(నేర విభాగం): ఓ మహిళ భర్తపై నెల్లూరుగ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారి కథనం మేరకు.. స్థానిక చింతారెడ్డిపాలెంకు చెందిన పి.రత్నకుమారి, రీగన్ బాబు 2010లో ప్రేమ వివాహం చేసుకున్నారు. కొంతకాలం సజావుగా సాగిన వీరి కాపురంలో కలతలు ప్రారంభమయ్యాయి. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను అవమానపరుస్తూ, అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని, ఆయన తండ్రి పి.పరంధామయ్య, బంధువులు శీనయ్య, జ్యోత్స్నలు సైతం వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేసింది.

విరాళం అందజేస్తున్న దాతలు

మండప నిర్మాణానికి వితరణ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక అంకమ్మతల్లి ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న అనివేటి మండప నిర్మాణానికి శనివారం పట్టణానికి చెందిన జొన్నలగడ్డ సత్యనారాయణ, కోటేశ్వరమ్మల కుమారుడు మురళీకృష్ణ, సౌజన్యలు రూ.1లక్ష.. మురారిశెట్టి బదరీనాథ్, సాయిసుధీర దంపతుల కుమారులు వెంకటరాకేష్, రాహుల్‌లు రూ. 25వేల విరాళం అందజేశారు. కమిటీ ప్రతినిధులు కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

లింగసముద్రం, న్యూస్‌టుడే: వివాహిత ఉరేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం చినపవనిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎం.శ్రీలత (28) అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఉరేసుకొని మృతి చెందినట్లు ఆమె తల్లి ఫిర్యాదు చేయడంతో ఆ మేరకు కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు ఎస్సై నారాయణ తెలిపారు. కాగా దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అత్తింటి వారి వేధింపులు తట్టుకోలేక ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు చర్చ నడుస్తోంది.

బాలిక మెడలో పసుపుతాడు కట్టి అత్యాచారం

నిందితుడి తల్లి, అమ్మమ్మ అరెస్టు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాలిక మెడలో బలవంతంగా పసుపుతాడు కట్టి అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి సహకరించిన తల్లి, అమ్మమ్మను గుంటూరు దక్షిణ డివిజన్ డీఎస్పీ భానోదయ అరెస్టు చేశారు. శనివారం డీఎస్పీ తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. గుంటూరు గ్రామీణం పరిధిలోని ఓ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని (16) గత మే నెలలో బంధువుల ఇంట్లో పెళ్లికి ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం వెళ్లింది. అదే వేడుకకు నెల్లూరు నుంచి వచ్చిన గంగపతి బన్నీ (20) ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఆమె ఫోన్ నంబరు సంపాదించి తరచూ ఫోన్ చేసి ప్రేమిస్తున్నానని చెప్పేవాడు. అక్టోబరు 10న సాయంత్రం అతను బాలిక చదువుకుంటున్న పాఠశాల వద్దకు స్నేహితుడితో కలిసి వచ్చాడు. ఆమెను బలవంతంగా నెల్లూరులోని తన ఇంటికి తీసుకెళ్లాడు. అక్టోబరు 15న ఆమె మెడలో పసుపుకొమ్ము తాడు కట్టడంతో భయపడిన ఆమె ఇంటికెళ్లిపోతానని చెప్పింది. మీ ఇద్దరికీ పెళ్లి అయ్యిందని చెప్పి బన్నీ తల్లి, అమ్మమ్మ ఆమెను అక్కడే ఉంచేశారు. ఆ రోజు రాత్రి బన్నీ అత్యాచారానికి పాల్పడ్డాడని బాలిక ఫిర్యాదులో పేర్కొంది. మర్నాడు అతడు బాలికను ఆమె ఇంటికి తీసుకొచ్చాడు. అప్పటికే కుమార్తె కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక తిరిగొచ్చాక సౌత్ డీఎస్పీ భానోదయకు మరోసారి ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసును పోక్సో కేసుగా మార్చి అక్టోబరు 20న బన్నీని అరెస్టు చేశారు. అత్యాచారానికి సహకరించిన అతని తల్లి, అమ్మమ్మలను శనివారం అరెస్టు చేశారు. నిందితుడి స్నేహితుడిని త్వరలో పట్టుకుంటామని పోలీసులు చెప్పారు.

మార్పునకు పునాది.. ఛాంపియన్ ఫార్మర్‌కు నాంది

రైతులను ప్రోత్సహించి, వారి విధానాలు మిగిలిన వారికి మార్గదర్శకంగా మలిచేందుకు కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆలోచనకు అనుగుణంగా వ్యవసాయశాఖ కార్యాచరణ రూపొందించింది. ఈ రబీ సీజన్‌లో 'ఛాంపియన్ ఫార్మర్' అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సమర్థవంతమైన నీటి వినియోగం, పంట మార్పిడి, మార్కెట్‌పై అవగాహన వంటి అంశాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులు ఈ గుర్తింపు పొందనున్నారు.

– న్యూస్‌టుడే, సంగం

750 మంది రైతులతో..

జిల్లాలో వరి, వేరుసెనగ, పత్తి, మొక్కజొన్న, పొగాకు, కూరగాయలు, పూలు, బొప్పాయి సాగుతోపాటు, పాడి, చేపల పెంపకం వంటివి సుమారు పది లక్షల ఎకరాల్లో జరుగుతుంది. ఇందుకు లక్షల మంది అన్నదాతలు భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. సన్నచిన్నకారు రైతులు అప్పులు చేసి మరీ సాగు చేస్తున్నారు. సరైన అవగాహన లేక పండించిన ఉత్పత్తులను విక్రయించడంలో మార్కెట్ మాయాజాలంతో ఏటా నష్టపోతున్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చాలనేదే ఛాంపియన్ ఫార్మర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రతి పంచాయతీ నుంచి ఒక రైతు చొప్పున 750 మందిని వ్యవసాయశాఖ ఎంపిక చేసింది.

నూతన పద్ధతులతో ముందడుగు.. సత్యవాణి జిల్లా వ్యవసాయాధికారిణి

ఛాంపియన్ ఫార్మర్ కార్యక్రమాన్ని కలెక్టర్ మార్గదర్శనంలో చేపట్టాం. ఇందుకు ఎంపికైన రైతులకు త్వరితగతిన ప్రభుత్వ రాయితీ పథకాలు వచ్చేలా చూస్తాం. వారితో వ్యవసాయ, అనుబంధ విభాగాల వారు నిరంతరం చర్చిస్తారు. మేలైన, నూతన పద్ధతులతో ముందడుగు వేసేలా ప్రోత్సహిస్తాం.

శిక్షణతో సమాయత్తం..

రైతులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సాగునీరు, రసాయన ఎరువులు, పురుగుమందుల తగ్గింపు, సేంద్రియ వ్యవసాయం, డ్రోన్, జీవన ఎరువుల వినియోగం, మిశ్రమ పంటల సాగు, బిందు, తుంపర సేద్యాలు, తక్కువ నీటితో సాగయ్యే మొక్కజొన్న వంటి పంటలు, పాడి పశువుల ఎంపిక, పాల ఉత్పత్తి పెంచడం, తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ చేపలు పెంచేందుకు వినూత్న విధానాల గురించి అవగాహన కల్పించారు. వారు రెట్టింపు రాబడి పొంది మిగిలిన రైతులకు ఆదర్శం కావాలనే యోచనతో వ్యవసాయ శాఖ వారితో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండనుంది. సాగులో ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకోనుంది.

(c) eenadu

కావలి

•కావలి • ఉదయగిరి • కందుకూరు

కావలి మున్సిపాలిటీలో సమస్యలా?

ఈనాడు మీతోడు

కావలి పురపాలక సంఘం పరిధిలో మురుగునీరు వల్లో పూడిక పేరుకుపోయిందా? పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందా? తాగునీటిసరఫరా సరిగాలేదా? దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారా? వీధి లైట్లు వెలగడం లేదా? వీటితోపాటు ఇతర సమస్యలు ఏమైనా ఉన్నా నేరుగా కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసుకురావచ్చు. 'ఈనాడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్ కార్యక్రమం నిర్వహిస్తాం. పురపాలక సంఘంలోని ప్రజానీకం తమ సమస్యలు, సందేహాలు, ఫిర్యాదులపై నేరుగా కమిషనర్‌తో మాట్లాడవచ్చు. మీరు దిగువ ఇచ్చిన నంబరుకు ఫోన్ చేసి తెలియజేయవచ్చు. - న్యూస్‌టుడే, కావలి

తేదీ : 17-11-2025 (సోమవారం)
సమయం : ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నంబరు : 98499 07342

పట్టణంలోని కళుగోళమ్మపేట ప్రాంతంలో ఉన్న నలంద ఒలింపియాడ్ పాఠశాలలో బాలబాలికలకు 'విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. బి.తేజశ్విని, బీవీఎస్ శ్రీహర్ష, బీఎస్ మైత్రేయ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి

ఉపన్యాసాల్లో అదరగొట్టి.. బహుమతులు సాధించి

కావలి, న్యూస్‌టుడే: కావలి పట్టణంలోని నలంద ఒలింపియాడ్ పాఠశాల, సాయికోఆపరేటివ్ జూనియర్ కళాశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు. పట్టణంలోని సాయికోఆపరేటివ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు జి.భావజ్ఞ, యు.లక్ష్మీప్రసన్న, టి.నవ్య శ్రీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి కళాశాల అధ్యాపకురాలు అరుణ బహుమతులు అందజేశారు.

విజేతలతో అధ్యాపకురాలు అరుణ

రెడ్‌క్రాస్ రాష్ట్ర సభ్యుడిగా రవిప్రకాశ్

రవిప్రకాశ్‌ను అభినందిస్తున్న రాష్ట్ర కమిటీ ప్రతినిధులు

కావలి, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ ఆఫ్ ఇండియా కావలి బ్రాంచి ఛైర్మన్ డాక్టరు రవి ప్రకాశ్ మూడోసారి రాష్ట్ర కమిటీలో కార్యవర్గ సభ్యునిగా నియమితులయ్యారు. శనివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర కమిటీ నియామకంలో భాగంగా ఎంపికచేశారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

మాలకొండ హుండీ ఆదాయం రూ.14.39 లక్షలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని పుణ్యక్షేత్రమైన మాలకొండ లక్ష్మీనృసింహస్వామికి వివిధ రూపాల్లో రూ.14,39,821 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. స్వామి వారిని దర్శించుకునేందుకు జిల్లా, ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 13 వేల మంది భక్తులు తరలి వచ్చారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

వంతెనలు.. ప్రమాద ఘంటికలు

ప్రధాన రహదారుల్లో ఉన్న లోచప్టాలు, వంతెనలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. గుంతలతో నిండిపోవడంతో ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది. వర్షాలు కురిసినప్పుడల్లా వాగులు పొంగి వాటిపై ప్రవహిస్తుండడంతో జనజీవనం స్తంభించిపోతోంది. అధికారులు, పాలకులు స్పందించి శిథిల వంతెనలను మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. కందుకూరు నియోజకవర్గంలో పరిస్థితులపై 'న్యూస్‌టుడే' కథనం.

గుంతలు పడడంతో

కందుకూరు గ్రామీణం: కేజేజే రహదారిలో మన్నేరుపై నిర్మించిన వంతెనపైన కాంక్రీటు లేచి పోయింది. ఇనుప చువ్వలు బయట పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎత్తు తక్కువగా ఉండటంతో తరచూ వర్షాలకు వరదలు వచ్చి రాకపోకలు నిలిచి పోతున్నాయి. రక్షణగోడలు కూడా లేకపోవటంతో వరదల సమయంలో వాహనదారులు భయాందోళనలకు గురి అవుతున్నారు.

కొట్టుకుపోయిన రాళ్లు

వలేటివారిపాలెం: మండలంలోని శాఖవరం-వీఆర్‌కోట గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ శాఖ రహదారిలో సాగునీటి చెరువుకు వచ్చే కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. ప్రవాహానికి కింద రాళ్లు కొట్టుకు పోగా వంతెన స్లాబు కింద పెచ్చులూడి ఇనుప కమ్మీలు బయట పడ్డాయి.

రక్షణ గోడలు లేక..

ఉలవపాడు: మండలంలోని జాతీయ రహదారి నుంచి సుబ్బరాయుడు సత్రం గ్రామానికి పోవు మార్గంలో నేల చప్టాకు ఒకవైపు రక్షణ గోడ లేదు. చుట్టూ గడ్డి పెరిగిపోయింది. ఇక్కడ మలుపు సైతం ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ చప్టాను ఎత్తు పెంచి రక్షణ గోడలు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

దెబ్బతిన్న చప్టా

గుడ్లూరు : గుడ్లూరు- తెట్టు ప్రధాన మార్గంలో చెమిడిపాడు వద్ద ఉన్న రాళ్లవాగు చప్టా ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాలు కురిసినప్పుడు దీని మీదుగా వరద ప్రవహించడంతో అంచుల్లోని సిమెంటు కాంక్రీటు తొలగిపోయింది. గుడ్లూరు- బసిరెడ్డిపాలెం మధ్య ఉప్పుటేరుపై వంతెన సైతం అధ్వానంగా మారింది.

చలో రాజధాని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా ఈనెల 20న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే చలో రాజధాని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు హజరత్తయ్య పేర్కొన్నారు. స్థానిక పూలే విగ్రహం సుందరయ్య భవనంలో శనివారం విద్యుత్తు ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. విద్యుత్తు రంగం ప్రైవేటుపరం కాకుండా ఉద్యమించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: రామనుజాపురం ఎస్సీ కాలనీలో వర్షం వస్తే నీరు ఇళ్లలోకి చేరుతుండటంతో ఇబ్బందిగా ఉంటోంది. - చంటిబాబు, కాలనీవాసి

సమాధానం: సమస్య నా దృష్టికి రాలేదు. చర్యలు తీసుకుంటాం. -శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో - న్యూస్‌టుడే, కొండాపురం

? కొండముడుసుపాలెంలో రహదారుల పక్షన చెత్తడెంపాలు వేస్తున్నారు. పారిశుద్ధ్యం మెరుగు పరచాలి. - శ్రీనివాసరావు, గ్రామస్థుడు

✓ వర్షాలు తగ్గగానే బ్లీచింగ్ చల్లించేలా కార్యదర్శులను ఆదేశిస్తాం. - రత్నజ్యోతి, ఎంపీడీవో - న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

? కావలి పట్టణం బుడమగుంటలో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. దీంతో మురుగు నీరు కదలక దుర్గంధం వెదజల్లుతోంది. - హనుమంతరావు, గ్రామస్థుడు

✓పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా విస్తృతం చేస్తాం. బుడమగుంట ప్రాంతాన్ని పరిశీలించి మురుగు నిలవకుండా చూస్తాం. - జి.శ్రావణ్‌కుమార్, కమిషనర్, పురపాలకం, కావలి

? నేకునాంపురం నుంచి జాతీయ రహదారి వరకు ఉన్న వీధి దీపాలలో కొన్ని వెలగడం లేదు. రాకపోకలు సాగించాలంటే అంధకారంతో ఇబ్బందిగా మారింది. - కోటయ్య, స్థానికుడు

✓కొత్త దీపాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. - నాగదుర్గ, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

కలెక్టర్‌ను కలిసిన కందుకూరు ఎమ్మెల్యే

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలిశారు. వ్యక్తిగత పనుల మీద కలిసినట్లు తెలిసింది. వివరాలు తెలిపేందుకు అధికారులు నిరాకరించారు.

బారులు తీరిన పొగాకు ట్రాక్టర్లు

పొగాకు వేలం చివరి దశకు రావడంతో రైతులు బేళ్లు అమ్ముకునేందుకు శనివారం పట్టణంలోని పామూరురోడ్డులో ఉన్న పొగాకు బోర్డు వద్ద బారులు తీరారు. బోర్డు పరిధిలోని ఏ క్లస్టర్ నుంచైనా పొగాకు తెచ్చి అమ్ముకోవచ్చని అధికారులు చెప్పడంతో రైతులు బేళ్లను ట్రాక్టర్లలో తెచ్చారు. 80 ట్రాక్టర్లు బారులు తీరాయి. **- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

ఘనంగా ఘటాభిషేకం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కనిగిరిరోడ్డులో ఉన్న దక్షిణముఖ వీరాంజనేయస్వామికి శనివారం ఏకాదశి సందర్భంగా ఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం సింధూర పూజ, ఆకు పూజ నిర్వహించారు.

ప్రమాదకరంగా మలుపులు

వెలుపోడు-కామినేనిపాలెం రహదారిలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. పిచ్చిచెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. రోడ్డు అంచులు వర్షాలకు కోసుకు పోవడంతో చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లును వివరణ కోరగా సంబంధిత అధికారులకు తెలిపి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. **- న్యూస్‌టుడే, దగదర్తి**

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే కాకర్ల

వింజమూరు, న్యూస్‌టుడే: విశాఖ పట్టణంలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్‌లో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్‌లను శనివారం కలిశారు. ఉదయగిరి అభివృద్ధిపై చర్చించినట్లు ప్రకటనలో ఎమ్మెల్యే తెలిపారు. ఉదయగిరి అభివృద్ధికి ఇద్దరు మంత్రులు సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

అల్లుకున్న తీగలు.. నిర్లక్ష్యానికి ఆనవాళ్లు

మనిషి విద్యుత్తు తీగలు లాగుతున్నట్లుగా కనిపిస్తోంది కదూ ఈ దృశ్యం. కడనూతలలో జాతీయ రహదారి పక్కన ఉన్న విద్యుత్తు స్తంభానికి పిచ్చిమొక్క తీగలు పూర్తిగా అల్లుకున్నాయి. అవి రెండు చేతులతో పట్టుకున్నట్లు కనిపిస్తున్నాయి. వాటిని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కందుకూరు**

హనుమాన్ చాలీసా పారాయణం

కందుకూరు గ్రామీణం : మాచవరం వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. దీక్షాపరులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ఉదయగిరి, వింజమూరు, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో వెంకటేశ్వర్లు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధుల బారినపడకుండా ఉంటామన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వింజమూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి విద్యార్థులకు అవగాహన కలిగించారు.

శిరస్త్రాణం తప్పనిసరి

బిట్రగుంట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని కావలి గ్రామీణ సీఐ పాపారావు అన్నారు. శనివారం బోగోలు మండలం ముంగమూరు తోటలు జాతీయ రహదారి వద్ద బిట్రగుంట ఎస్సై నక్కా ప్రభాకర్ ఆధ్వర్యంలో చోదకులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల మరణాలలో హెల్మెట్ లేని వారి సంఖ్య అధికంగా ఉందని గుర్తు చేశారు.

వాహనదారులకు సూచనలు ఇస్తున్న సీఐ పాపారావు

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

కావలి,న్యూస్‌టుడే: పట్టణంలో ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు పద్మావతి శ్రీదేవి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొన్నారు. పేదలకు వస్త్రాలు, చిరువ్యాపారులకు గొడుగులు అందజేశారు. తెదేపా నాయకులు ఆళ్ల శ్రీను, సిద్ధు, తదితరులు అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. 19వ వార్డులో నాయకులు ఏగూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. డీఎస్పీ శ్రీధర్, సీఐలు రాజేశ్వరరావు, గిరిబాబు, ఫిరోజ్‌లు తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, పురపాలక కమిషనర్ శ్రావణ్‌కుమార్ తదితరులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. **దగదర్తి, అల్లూరు, బిట్రగుంట:** దగదర్తిలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ కోసి శ్రేణులకు పంపిణీ చేశారు. అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. నాయకులు బీద గిరిధర్, ఎం.కృష్ణారెడ్డి, పి.శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. బోగోలులో పేదలకు దుస్తులు, భోజన సౌకర్యం కల్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో తెదేపా నాయకులు ఎం.నాగేశ్వరరావు, తిరుమలేష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

తెదేపా బలోపేతానికి చర్యలు

సీతారామపురం : మండలంలో తెలుగుదేశంపార్టీ బలోపేతానికి పటిష్ఠచర్యలు తీసుకోవాలని మండల తెదేపా అధ్యక్షుడు చింతల శ్రీనివాసులు అన్నారు. నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికవడంతో శనివారం విఠలేశ్వరస్వామి ఆలయం వద్ద మండల నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామాలవారీగా సమస్యలను అడిగితెలుసుకున్నారు. నాయకులు సుమన్, మాలకొండయ్య, వికాస్‌బాబు, సర్పంచి భాగ్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చింతల శ్రీనివాసులు

CHANGE OF NAME
I, ANEEL KUMAR CHUNDURU S/o. RAMANAIAH, in my Passport my mother name mentioned is CHUNDURU SUNITHA (Old Name), Resident of Gaddamvaripalli (Vi), Udayagiri (M), SPSR Nellore Dt., A.P. Here by declare that my mother correct name as CHUNDURU SUNEETHA (New Name)

ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయినది
పడిదపు శ్రీనివాసులు తండ్రి మాలకొండయ్య ఒంగోలు, భాగ్యనగర్, 3వలైను ప్రకాశం జిల్లా వారికి చెందిన నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టార్ ఆఫీసులో డాక్యుమెంట్ నెంబరు 313/1984గా రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ డాక్యుమెంట్ 15/05/2025న విప్పగుంట రోడ్డు, మార్కెట్ యార్డు దగ్గర నుండి పని పూర్తిచేసుకొని బైక్‌పై ఒంగోలు వచ్చే క్రమంలో కందుకూరు పోస్టాఫీస్ సెంటర్ వద్దకు వచ్చిన తరువాత డాక్యుమెంట్స్ కనిపించలేదు. వెదికిననూ దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.
సెల్: 94948 96589

పత్తిసాగుకు రైతులు సిద్ధం

కందుకూరు, న్యూస్‌టుడే: డివిజన్‌లోని రైతులు తెల్లబంగారం సాగుకు సిద్ధమవుతున్నారు. రాళ్లపాడు జలాశయం కుడికాలువ పరిధిలో వరిసాగుకు లింగసముద్రం మండలంలోని ఆయకట్టు రైతులు మొగ్గు చూపుతుండగా.. దిగువ ఆయకట్టు రైతులు మాత్రం పత్తి పంట వేసేందుకు సిద్ధమయ్యారు. గత రెండు సంవత్సరాలుగా క్వింటా పత్తి ధర రూ. 6000 నుంచి రూ. 8000 వరకు పలుకుతోంది. ఎకరాకు సుమారు 15 నుంచి ఇరవై క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. ఈ లెక్కన ఒక ఎకరాకు సుమారు రూ.లక్షా ఏభైవేల వరకు వస్తుంది. దీంతో గుడ్లూరు, వలేటివారిపాలెం, ఉలవపాడు మండలాల్లోని సుమారు పదిహేను వేల ఎకరాల్లో పత్తి పంట వేసేందుకు మొగ్గు చూపుతున్నారు. డిసెంబరు ప్రారంభంలో విత్తనాలు నాటడానికి ప్రస్తుతం పొలాలను సిద్ధం చేస్తున్నారు.

పూరేటిపల్లివద్ద పత్తి సాగుకు సిద్ధం చేస్తున్న పొలం

సాగునీటి విడుదలకు చర్యలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: పొన్నెబోయిన చెంచురామయ్య గండిపాళెం జలాశయ ఆయకట్టుకు డిసెంబరు అయిదు నుంచి నీటిని విడుదల చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు జలవనరుల శాఖ డీఈఈ చంద్రమౌళి, జలాశయ ఛైర్మన్ వెంకటసుబ్బయ్యలు అన్నారు. శనివారం ప్రాజెక్టు ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జలాశయంలో నీటిమట్టం 25 అడుగులకు చేరిందన్నారు. ప్రాజెక్టు పరిధిలో 16 వేల ఎకరాల ఆయకట్టు ఉందని.. ప్రస్తుతం 5,600 ఎకరాలకు నీరందే అవకాశముందన్నారు. కాలువల మరమ్మతులకు రూ. 74 లక్షలు మంజూరైందన్నారు. ఏఈలు వేణు, సురేష్, వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ వెంకటసుబ్బయ్య

గుంతల రోడ్డుతో ఇబ్బందులే

వింజమూరు - ఆత్మకూరు రహదారి పలు చోట్ల గుంతలతో అధ్వానంగా ఉంది. మార్జిన్లు కూడా ఛిద్రమై ఉండటంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సింగిల్ రోడ్డు కావడంతో ఎదురు వాహనాలను దాటడానికి కష్టంగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వింజమూరు**

పూజారి అదృశ్యం

ఉలవపాడు, న్యూస్‌టుడే: స్థానిక శివాలయం పూజారి మూలంరాజు హేమంత్ రెండు రోజుల నుంచి కనిపించడం లేదని ఆయన భార్య సంధ్యారాణి శనివారం స్థానిక పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఎస్సై అంకమ్మ అందించిన వివరాల ప్రకారం హేమంత్ ఈ నెల 13 తేదీ ఉదయం శివాలయంలో పూజా కార్యక్రమానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయల్దేరారు. సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. ఆచూకీ లభించకపోవడంతో ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

జూదస్థావరంపై దాడి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో జూదస్థావరంపై శనివారం రాత్రి దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు గ్రామీణ ఎస్సై బాలమహేంద్రనాయక్ తెలిపారు. ఓ ఇంటిలో జూదం అడుతున్నట్లుగా వచ్చిన సమాచారంతో దాడి చేశామన్నారు. వారి నుంచి రూ.10,970లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పుస్తకాలు.. మన నేస్తాలు

పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

గుడ్లూరు, న్యూస్‌టుడే: పుస్తకాలు మన నేస్తాలని వక్తలు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఎర్రాప్రగడ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని పాఠశాలల విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. గ్రంథపాలకుడు ప్రభాకర్‌రెడ్డి పుస్తకాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆవిష్కరణ

కలిగిరి : మండలంలోని పరికోట ప్రాథమిక పాఠశాలలో దాత వెన్నెలకంటి ప్రకాశం సమకూర్చిన పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లు హెచ్ఎం వెంకటరెడ్డి తెలిపారు. సాహిత్యంపై ఆయనకు ఉన్న మమకారంతో గ్రంథాలయం ఏర్పాటుకు ముందుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు ఆయనకు సన్మానం చేశారు. దాత ప్రకాశం మాట్లాడుతూ విద్యార్థులు తెలుగుతో పాటు ఇంగ్లిషు తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు.

సన్మానం అందుకున్న దాత వెన్నెలకంటి ప్రకాశం

అపరిశుభ్రత.. అంటువ్యాధుల భయం

లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారి అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు తాగునీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మంచి నీటి ట్యాంక్‌ల్లో క్లోరినేషన్‌తోపాటు పారిశుద్ధాన్ని మెరుగుపరచాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రోడ్లపైనే మురుగు

లింగసముద్రం, పెదపవని గ్రామాల్లో ఇళ్లలోని మురుగునీరు రోడ్లపైకి విడుదల చేస్తున్నారు. దీంతో రహదారుల వెంబడి దుర్గంధం వెదజల్లుతుంది. కొబ్బరి బొండాలను గుట్టలుగా పడేయడంతో వాటిలోకి వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తికి కారణమవుతుంది. అంతేకాకుండా గ్రామ శివార్లలో ఉండాల్సిన చికెన్ దుకాణాలు మధ్యలో ఉండటంతో వాటి నుంచి వచ్చే వ్యర్థాలతో పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొంది. ❖ మురుగు కాలువల్లో పూడికతీత తీయడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలు రహదారులు, ఖాళీ స్థలాల్లో నీరు చేరింది. దీంతో దోమలు అధికమైయ్యాయి. వాటి నివారణకు గ్రామాల్లో ఫాగింగ్ చేయాల్సి ఉన్నా.. అందుకు సంబంధించిన యంత్రాలు మండలంలోని ఒక్క పంచాయతీలో కూడా లేవు.

లింగసముద్రంలో గుట్టలుగా పడేసిన ఖాళీ కొబ్బరి బొండాలు

❖ ఈ విషయమై ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో కొన్ని పంచాయతీల్లో మురుగు కాలువల్లో బ్లీచింగ్ పిచికారీ చేయడం జరుగుతోందన్నారు. మిగతా పంచాయతీల్లో కూడా చేయిస్తామని దోమల నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఓలేటివారిపాలెం బ్రాంచ్-07535, కందుకూరు రీజినల్ బిజినెస్ ఆఫీస్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

స్వాధీనతా ప్రకటన Appendix - IV
Under the Act (Rule 8(1) and (2)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓలేటివారిపాలెం బ్రాంచ్, కందుకూరు రీజినల్ బిజినెస్ ఆఫీస్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: యూనిట్ చిరునామా : మెస్సర్స్ శ్రీ వినాయక టెంట్ హౌస్, ప్రొప్రయిటర్: శ్రీ గోసు నారయ్య, విశ్వనాథపురం గ్రామం, లింగసముద్రం మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. నివాస చిరునామా: శ్రీ గోసు నారయ్య, విశ్వనాథపురం గ్రామం, లింగసముద్రం మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. (SME లోను ఖాతా నెం.: 42372918990) వారు తేది.01.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.11,31,675/- (అక్షరాల పదకొండు లక్షల ముప్పై ఒక వేల ఆరు వందల డెబ్బై అయిదు రూపాయలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మీ ద్వారా ఏవైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును) కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.01.09.2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత మరియు హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు నందలి రూలు 8 & 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.10-11-2025న లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.01.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.11,31,675/- (అక్షరాల పదకొండు లక్షల ముప్పై ఒక వేల ఆరు వందల డెబ్బై అయిదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓలేటివారిపాలెం బ్రాంచ్, కందుకూరు రీజినల్ బిజినెస్ ఆఫీస్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్-రిజిస్టర్ ఆఫీసు, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్, దూబగుంట గ్రామం, కందుకూరు మున్సిపాలిటీ, సర్వే నెం.114/1, 114/2 లోని 244 చ॥గ॥ల ఓపెన్ ప్లాటు యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4657/2011, తేది.09.05.2011 ప్రకారం శ్రీ గోసు నారయ్య, తండ్రి: పెద రామయ్య గారికి చెందినది. హద్దులు: తూర్పు : ప్లాటు నెం.63, దక్షిణం : ప్లాటు నెం.47, పడమర: 20 అ॥ల రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.49.

తేది : 10-11-2025
ప్రదేశం : ఓలేటివారిపాలెం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఈనాడు ప్రతిభ

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

జనరల్ స్టడీస్ — ఇండియన్ జాగ్రఫీ

ఆకలిని గెలిచి.. అన్నపూర్ణగా నిలిచి!

అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో ఆహార పంటలే ముఖ్య పంటలు. వరి, గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలోనే దేశం ప్రధాన వాటాదారుగా ఉంది. వరితోపాటు సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పోషకాహార పంటల సాగులోనూ భారత్ మొదటి స్థానంలో ఉంది. ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడంతోపాటు ఎగుమతుల రూపంలో ఇతర దేశాల ఆకలినీ తీరుస్తోంది. భిన్న వాతావరణ పరిస్థితులు, ప్రాంతాల వారీగా వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న దేశంలో ముఖ్య ఆహార పంటలు, వాటి సాగు అనుకూలతలు, నేలల రకాలు, ఉత్పత్తి పరిమాణాలపై పోటీ పరీక్షార్థులు అవగాహన పెంచుకోవాలి. సంబంధిత పరిశోధనా కేంద్రాల గురించి తెలుసుకోవాలి.

ఆహార పంటలు

దేశవ్యాప్తంగా మూడు కాలాల్లో రెండు రకాల పంటలు పండుతాయి. అవి ఆహార పంటలు, వాణిజ్య/ఆహారేతర పంటలు. స్వాతంత్ర్యానికి పూర్వం భారత్ ఆహారధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే స్థితి ఉండేది. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, పంచవర్ష ప్రణాళికల కారణంగా ఆకలి బాధలను దాటుకుని ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. అన్నపూర్ణగా నిలిచింది. 1951లో దేశ జనాభా 36 కోట్లు, సాగు యోగ్య భూమి 13 కోట్ల హెక్టార్లు ఉండగా, నేడు (2025 నాటికి) 146 కోట్ల జనాభా, సాగు యోగ్య భూమి సుమారు 11 కోట్ల హెక్టార్లుగా ఉంది. పారిశ్రామిక అవసరాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాల కోసం వ్యవసాయ భూములు తగ్గుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లు ఉన్నాయి. అందుకు అనుగుణంగా వివిధ రకాల ఆహార పంటలను పండిస్తున్నారు. ప్రధాన ఆహారపు పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న. వీటితో పాటు సిరిధాన్యాలుగా వ్యవహరించే జొన్న, రాగి, సజ్జ, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు పండిస్తున్నారు. సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు/ పోషక ధాన్యాలనీ అంటారు.

వరి

వరి పంట సమృద్ధిగా, విశేషంగా పండాలంటే అనువైన శీతోష్ణస్థితి చాలా అవసరం. ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాలువల మొదలైన నీటిపారుదల పద్ధతుల ద్వారా, వసతులు కల్పిస్తే వరి బాగా పండుతుంది. దేశంలో అధిక శాతం జనాభా ఆహారపంట వరి. దేశవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు. వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. పంట కాలం 120 రోజులు. వర్షపాతం 150 - 200 సెం.మీ.లు, ఉష్ణోగ్రత సగటున 25 డిగ్రీలు అవసరం. రేగడి, ఒండ్రు, ఇసుక పొర నేలలు అనుకూలం.

* వరి ఉత్పత్తిలో భారత్ గతంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉండేది. ప్రస్తుతం (2024-25) 150 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మొదటి స్థానంలోకి వచ్చింది. ఇదే సమయంలో చైనాలో 145.28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

జొన్న

దీన్ని వర్షాధార పంటగా చెప్పొచ్చు. వర్షపాతం 50 సెం.మీ.ల కన్నా తక్కువగా ఉన్నప్పటికీ, సగటు ఉష్ణోగ్రత 25-35 డిగ్రీలు కావాలి. దక్కన్ పీఠభూమిలోని ప్రజల ప్రధాన ఆహార పంట. జొన్న ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. పంటకాలం నాలుగున్నర నెలలు.

సజ్జ

వర్షపాతం తక్కువ ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తారు. 30-50 సెం.మీల కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా సరిపోతుంది. ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు తట్టుకుంటుంది. సజ్జ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నిస్సార, తేలికపాటి, నల్లరేగడి నేలలు, మెట్ట ప్రాంతాల్లోని ఎర్రనేలలు ఈ పంటకు అనుకూలం. ఇది ఖరీఫ్ పంట, పంట కాలం నాలుగున్నర నెలలు.

రాగులు

వీటిలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రనేలలు, తేలిక రకం నల్లనేలలు, ఇసుక నేలల్లో పండిస్తారు. నీటిపారుదల ఉన్న మాగాణి నేలల్లోనూ పండిస్తారు. 2024-25కి 180 లక్షల టన్నుల ఉత్పత్తితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రాగులు పండిస్తారు. ఇది ఖరీఫ్ పంట. పంట కాలం మూడున్నర నెలలు.

బార్లీ

ఎక్కువగా ఉత్తర భారత్‌లో, ముఖ్యంగా ఉత్తర్ ప్రదేశ్‌లో పండుతుంది. గోధుమ కన్నా తక్కువ నీటివసతులున్న ప్రాంతాల్లో పండిస్తారు. వర్షపాతం 50-70 సెం.మీ., ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల వరకు అవసరం. ఇది భారతదేశ శీతాకాల పంట (రబీ). తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఈ పంటకు అనుకూలం. పంట కాలం ఐదు నెలలు.

ఓట్స్

ఈ పంటకు వర్షపాతం 80-100 సెం.మీ. వరకు, ఉష్ణోగ్రత 15-25 డిగ్రీల వరకు అవసరం. సాగుకు సారవంతమైన నేలలు కావాలి, ఉష్ణ ప్రాంతాలు అనుకూలం.

గోధుమ

ఇది సమశీతోష్ణ ప్రాంతపు పంట. రబీలో ఉత్తర భారతదేశ ప్రధాన పంట. సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీలు, వర్షపాతం 50-75 సెం.మీ. అవసరం. పంటకాలం ఐదు నెలలు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ 2024-25కి రెండో స్థానం(117.5 మి.మెట్రిక్ టన్నులు)లో ఉండగా, చైనా మొదటి స్థానం (140 మి.మెట్రిక్ టన్నులు)లో ఉంది.

మొక్కజొన్న

ఇది పేదల ఆహార పంట. ప్రధానంగా ఖరీఫ్‌లో సాగవుతుంది. పంట కాలం నాలుగు నెలలు. వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 18-27 డిగ్రీల వరకు అవసరం. ఇసుక రేగడి నేలలు అనుకూలం. నేల ఎంత మెత్తగా ఉంటే పంట దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. 2024-25లో దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 423 లక్షల మెట్రిక్ టన్నులు.

కొర్రలు

ఇవి జొన్నల మాదిరిగా ఉండి, గింజలు చిన్న పరిమాణంలో ఉంటాయి. వర్షాకాలంలో సాగు ప్రారంభిస్తారు. జొన్నలకన్నా తక్కువ వర్షపాతం సరిపోతుంది. 2024లో ప్రపంచ కొర్రల ఉత్పత్తిలో 15 మిలియన్ టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది (నైజీరియా, చైనాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి).

ముఖ్యాంశాలు



* ప్రస్తుతం దేశంలో సాగులో ఉన్న భూమి - 11 కోట్ల హెక్టార్లు. * సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు, పోషక ధాన్యాలు అని కూడా అంటారు. * ప్రపంచ వరి ఉత్పత్తిలో భారత్ స్థానం - ప్రథమ స్థానం. * ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ స్థానం - ద్వితీయ స్థానం. * పేదల ఆహార పంట - మొక్కజొన్న. * జొన్న ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ స్థానం - 5వ స్థానం. * ప్రపంచ సజ్జల ఉత్పత్తిలో భారత్ స్థానం - మొదటి స్థానం. * రాగులు ఎక్కువగా పండించే రాష్ట్రం - కర్ణాటక. * బార్లీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం - ఉత్తర్‌ప్రదేశ్. * కేంద్ర వరి పరిశోధనా కేంద్రం ఉన్న ప్రాంతం - కటక్ (ఒడిశా) * హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో ఉన్న పరిశోధనా కేంద్రం గోధుమ, బార్లీలకు సంబంధించింది. * అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023.

రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

■ అంతర్జాతీయ టీ-20 క్రికెట్ పోటీల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (64 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు.) జ: అర్ష్‌దీప్ సింగ్

■ అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? జ: సెప్టెంబరు 18 (ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది 'ఎచీవింగ్ ఈక్వల్ పే ఫర్ వర్క్ ఆఫ్ ఈక్వల్ వాల్యూ టూ ఎన్స్యూర్ ఉమెన్స్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్, సోషల్ జస్టిస్, అండ్ ఓవరాల్ ఎకనామిక్ గ్రోత్' అనేది 2025 థీమ్.)

■ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రాప్యతను పెంచడం, భారతదేశ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా వ్యవహరించడానికి ఇటీవల ఏ సంస్థకు ఆర్‌బీఐ తుది అనుమతిని ఇచ్చింది? జ: ఫోన్ పే

■ నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన ఏ హిందీ చిత్రం 2026 ఆస్కార్ అవార్డులకు ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారత్ తరఫున అధికారిక ఎంట్రీగా ఎంపికైంది? జ: 'హోమ్ బౌండ్'

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ ఉద్యోగాలు (103)
చివరి తేదీ: 17 నవంబరు, 2025

☛ ఎన్‌ఈఈపీసీఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
చివరితేదీ: 17 నవంబరు, 2025

క్యాంపస్ కొలువు సాధనకో వ్యూహం! — జాబ్ స్కిల్స్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు వందలు, వేలల్లో విద్యార్థులు హాజరవుతుంటే ఎంపికయ్యేవారు మాత్రం పదుల సంఖ్యలోనే ఉంటున్నారు. ఆ కొద్దిమంది విజేతల్లో ఒకరుగా నిలవాలంటే ముందుగా సొంత బలాలు బలహీనతలను తెలుసుకోవాలి. అందుబాటులో ఉన్న అవకాశాలను అంచనా వేసుకోవాలి. దాంతోపాటు ఉద్యోగానికి తామే తగిన అభ్యర్థి అని ఇంటర్వ్యూ చేసే సంస్థకు నిరూపించుకోవాలి. దాని కోసం మంచి వ్యూహాన్ని అనుసరించాలి. గతంలో ఎంపికైనవారి అనుభవాలను సేకరించుకోవాలి. వాటి ఆధారంగా తమ నైపుణ్యాలకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అలాంటి స్కిల్స్‌ను పెంపొందించుకునే విధానాలనూ తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేటి (నవంబరు 16, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఉత్తర కాలువకు సోమశిల జలాలు విడుదల

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో 73 టీఎంసీలు, కండలేరులో 55 టీఎంసీల నీరు ప్రస్తుతం నిల్వ ఉన్న నేపథ్యంలో సాగునీటికి ఢోకా లేదని ప్రాజెక్టు ఛైర్మన్ కేశవ చౌదరి అన్నారు. శనివారం సోమశిల జలాశయం నుంచి ఉత్తర కాలువకు నీటి విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఏబీ సమావేశ నిర్ణయం మేరకు ఉత్తర కాలువ నుంచి రాళ్లపాడుకు తొలి విడతగా 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. ఈఈ శ్రీనివాస్ కుమార్, డీఈఈలు రవీంద్ర ప్రసాద్, విజయ్ కుమార్, జేఈఈలు నిఖిల్, శరత్, పెద్దిరాజు, తెదేపా నాయకులు నారాయణ, రామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్నమ్మకు పూజలు చేస్తున్న సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్, అధికారులు

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Indusind Bank, Hyundai Venue 1.2 sx, Reg-AP40 CV8499, year-2024, Maruti Dzire vxi, Reg-AP39RV8970, Year 2022, Tata Tigor xz+1.2 reg-AP40BT2103, year 2024. ✆99899 68682

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddy gudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బ్యూటీస్ బ్యూటీపార్లర్ Opp: సండే మార్కెట్, పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

100 అం||ల కమర్షియల్ రోడ్డు బిట్స్, ద్వారకామాయి, ధనలక్ష్మీపురం, కాకుపల్లి దగ్గర అం|| 60వేలు నుండి 1 లక్ష ప్లాట్స్, ఫార్మ్‌హౌస్‌లు, అపార్ట్‌మెంట్స్ అమ్మ. 7702023359

NUDA అప్రూవ్డ్ ప్లాట్స్ నెల్లూరుకు అతి దగ్గరలో కలవు. కేవలం 7,49,000/- సంప్రదించండి. ✆99630 01803

FLAT FOR SALE

Spacious 2 BHK at T2 Arpita villa apartment, behind MG Mall, Dargamitta, Nellore. Area 1081 sq.ft (UDS 7.20 ankanams) west facing. Contact: 9341033001

నెల్లూరు హరినాధపురం 4వ లైనులో సాయిబాలాజీ ఎన్‌క్లేవ్ 2nd ఫ్లోరు నందు మొత్తం 1644 S.Ft 3BHK ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 96662 75999, 94903 66695.

Ready to Occupy FLATS FOR SALE
నెల్లూరు చిల్డ్రన్స్‌పార్క్ రోడ్ సాయిబాబా గుడి ఎదురు వీధిలో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
91777 51401 99892 92211

HOUSE FOR SALE

87 Ankanas, Duplex House For Sale at LIC Colony, Opposite AMIS School, B.V. Nagar, Nellore. ✆ 9246593399, 9985777633.

నెల్లూరు VRC సెంటర్ టౌన్‌హాలు ఎదురు రోడ్డుకు 2వ ఇల్లు తూర్పు 16 అం|| 8 స్టూడెంట్ రూములు, షాపు, నెలకు 28 వేలు అద్దె 1.1Cr సేల్. 9849144470

LAND FOR SALE

భూమి అమ్మకానికి
చెన్నై నుంచి కోల్‌కత్తా బైపాస్ రోడ్‌లో తడా రెవెన్యూ (మం), నెల్లూరు (జిల్లా). సుమారుగా 4 ఎకరాలు
సెల్ నెం. 8122487515

LAND FOR SALE
కోవూరు మండలం చెర్లోపాళెం గ్రామములో (6.62) 6 ఎకరాల 62 సెంట్ల మాగాణి భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి.
94419 10462 91777 51401

PLOT FOR SALE

Corner Plot, Srinagar Colony, Konda Balaram Reddy Layout, Damoro Showroom Backside. No Mediators. Ph: 8317516116

కొత్తూరులో పొదలకూరు రోడ్డుకు 4వ ప్లాట్ 55 అం|| వెస్ట్ ఫేస్ ప్లాట్ మొత్తం కాని సగం కానీ తక్షణ అవసరం కోసం అమ్మబడును. ✆ 9642218382

నెల్లూరు స్టోన్‌హౌస్ పేట, పప్పుల వీధి, వాటర్‌ట్యాంక్ ఎదురుగా శివాజీనగర్ వెళ్ళు రోడ్డులో 15 అం||ల దక్షిణముఖం ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 94404 02307.

కాకుపల్లిలో హైవేకి ఆనుకొని 35 అంకణముల స్థలము, ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 94901 25320

ప్లాటు అమ్మబడును
నెల్లూరు రామ్మూర్తినగర్ 1వ వీధి, కళ్యాణ్ జ్యువెలరి వెనుక వెస్ట్ ఫేసింగ్ గల 70 అం||లు (42X120) ప్లాటు అమ్మబడును.
ఇస్కాన్‌సిటీ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ గల 50 అం||లు (60x60) 2 ప్లాట్లు (100 అం||లు) అమ్మబడును.
99895 94569

ఆత్మకూరు బస్టాండ్ Opp: అల్లీపురం కొత్త కాల్వసెంటర్, 3వ మైలు, పొదలకూరు దగ్గర నుడా అప్రూవ్డ్ ప్లాట్స్, అం: లక్ష, స్పాట్ రిజి. బ్యాంకు లోన్. ✆ 9121459131

వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కాలేజి ఎదురుగా NUDA అప్రూవ్డ్ CV లేఅవుట్ నందు పడమర ఫేసింగ్ గల 22 అం||లు ప్లాటు అమ్మబడును. 9908879397

బాలాజీనగర్, అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ నుండి తూర్పునకు 3వ స్థలం మెయిన్‌రోడ్ 37 అం|| (45x65) అంకణం : 12 లక్షలు అమ్మబడును. ✆92464 36756

నెల్లూరు నవాబుపేట సెంటర్‌లో 75 అంకణముల కమర్షియల్ ప్లాట్ మొత్తంగాని, 46, 29 అం||లు విడివిడిగా గాని అమ్మబడును. సంప్ర. ✆97038 26786

LEASE

Acres 4.157Cents, Highway Facing Land Suitable For International Schools, Colleges and Ware Houses For Lease at Manubolu, Nellore to Chennai Highway, Nellore. Contact Numbers: 9246593399, 9985777633

LEASE/ SALE

వనంతోపు సెంటర్‌లో ఉన్న మా రాయల్ సూపర్‌మార్కెట్‌ను ఫ్రాంఛైజ్‌గా కానీ మీరుకోరిన విధంగా మీకు సేల్‌గా కానీ ఇవ్వబడును. కాంటాక్ట్ ✆98480 13463

TO LET

Rent/Lease
నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట, పప్పులవీధిలో ఈస్ట్ ఫేసింగ్ 6000 S.ft. (200 x 30) బ్యాంకులకు, సూపర్ మార్కెట్‌లకు ఇవ్వబడును.
83339 25464 94412 68367

నెల్లూరు విజయమహల్ గేట్ దగ్గర శ్రీనివాస అగ్రహారం దీప్తి టవర్స్ అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో 2 బెడ్‌రూమ్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 99630 14114.

నెల్లూరు టౌన్, RTC వెనుక, శోదన్‌నగర్, గ్రౌండ్‌ఫ్లోర్ & 2ndఫ్లోర్‌లో 2BHK Houses అద్దెకు కలవు. రెసిడెన్సీ/ ఆఫీసులకు. ✆ 93473 38769.

ఇస్కాన్ సిటీ సెంటర్ నందు స్కూలు, కాలేజ్, ఆఫీసు, గోడౌన్‌లకు అనువైన 10,000Sft కలిగిన రెడీ బిల్డింగ్ లిఫ్ట్ సౌకర్యంతో. (2000 Sft x5 Floors). ✆ 9989807560

హరనాథపురం 6th లైన్ టైల్స్ షాపు బ్యాక్ సైడ్ 3 BHK హౌస్ బాడుగకు కలదు. ఏజెన్సీలకు, ఆఫీసులకు బాడుగకు ఇవ్వబడును. ✆ 93471 53172

నెల్లూరు రామమూర్తినగర్, Srujana రెసిడెన్సీ నందు 2 BHK ఫ్లాట్స్ 3rd floor, 4th floor నందు అద్దెకు ఇవ్వబడును. ✆83339 35979

మైపాడు రోడ్డు 3వ మైలు రోడ్డుకి పక్కసందులో గ్రౌండ్ / 1st ఫ్లోర్ ఇల్లు, 4 బెడ్‌రూమ్స్, 6 బాత్‌రూమ్స్‌తో అద్దెకు కలదు. ✆ 9396280051, 9949073052

COMMERCIAL

గోడౌన్ లీజుకు : హరనాథపురం గోమతినగర్ మధ్యలో NH16 కి దగ్గర 3600 Sft. ఏ వస్తువులైన భద్రపరుచుటకు. ✆ 9848920567, 9490959859

SHOP FOR RENT: నెల్లూరు పొగతోటలో విశాలమైన షాపు గ్రౌండ్‌ఫ్లోర్ మెడికల్స్, ఫ్యాన్సీ, ల్యాబ్, ఎక్స్-రేలకు అనుకూలం. ✆ 83411 44605.

హరనాథపురం 2వ వీధి (మినిబైపాస్ దగ్గరలో) మరియు అల్లీపురం సిరిగార్డెన్స్ దగ్గర మీకు కావాల్సిన విధంగా 2000 s.ftలో గోడౌన్ కట్టి అద్దెకు ఇవ్వబడును. ✆ 87905 58330

నెల్లూరు మినీబైపాస్‌రోడ్ GPR కళ్యాణ మండపం ప్రక్కన కమర్షియల్ ఆఫీసులకు / షోరూంలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 9010559955, 7032088809

JOBS

Wanted Teachers to Teach 1to7th Hindi, English, Science, English Fluency is must. NGO Colony, B.V. Nagar, Nellore. ✆ 8074451164

Sales Consultant : 10, Sal: 14K to 20K, Fuel & Cug Sim and Incentives, Male. Qual: Any Degree, Kun Auto Company Private Limited (Hyundai Car Dealer) : 70933 33846, 81064 01818

WANTED
ENGLISH & EVS. HANDWRITING, TUTION TEACHERS AND WARDENS (F / M) for SRI NETAJI MSR PILOT HIGH SCHOOL
Interested Candidates can call or apply through WhatsApp or Mail
Cont: 85005 52203
E-mail: snphs@yahoo.com

వాటర్ ప్యూరిఫైర్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర దించవలసిన ✆ 9347158651, 9885858651

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో వేబ్రిడ్జ్ నందు పనిచేయుటకు 2 పోస్టులు Male/Female, జీతం:12,500 ఇల్లు ఇవ్వబడును. 9845088333, 9010559955

మా ఇస్కపల్లి షెడ్‌లో పనిచేయడానికి సూపర్‌వైజర్లు కావాలి. ✆ సంప్ర|| 7207203393, ఇమెయిల్: jobfinderhub.hr@gmail.com

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

4 సంవత్సరాల బాబును చూసుకోవడానికి, ఇంట్లో కొన్నిచిన్న పనులు చేయడానికి కేర్‌టేకర్ కావాలి. ఆహారం, వసతి ఉచితం. జీతం Rs.12,000/-. సంప్రదించండి: 9483722248

డిజిటల్ మార్కెటింగ్, ఫొటోషాప్ తెలిసిన స్టాఫ్ కావలెను. వివరాలకు Sent to Type DME ✆ 86393 30705

Future Fitness Gym నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, ట్రైనర్ కావలెను. B.V.నగర్, నెల్లూరు. Contact: 79819 00990

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

OP, రిసెప్షన్, ఫార్మసికి స్టాఫ్ కావలెను. పార్ట్‌టైం (6PM to 9.30PM) కస్తూరిబా హాస్పిటల్, సండేమార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. ✆94919 22489

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు Female Telecaller / Receptionist కావలెను. నెల్లూరు. Cont: Hari Mob: 91217 99547

మా ఆఫీస్‌నకు DTP, MS-Office తెలిసిన వారు కావలెను. Contact: 94405 15359

Roxy Brewery & కిచెన్ నందు పనిచేయుటకు అకౌంటెంట్స్, మేనేజర్సుగా, వీడియో ఎడిటర్ యువతీ/యువకులు కావలెను. 9100360606, 7099934999

భారతప్రభుత్వ గుర్తింపుతో 7 రాష్ట్రాలలో 200+ బ్రాంచీలతో 28 సం||లుగా నడుస్తున్న MSCS (కోర్ బ్యాంకింగ్) సంస్థలకు యువతీ/యువకులు కావలెను. 9182440586

నెల్లూరు రామలింగాపురంలోని HP గ్యాస్ ఏజెన్సీ ఆఫీసులో పనిచేయుటకు Tally&Excel తెలిసిన ఫుల్ టైం అకౌంటెంట్ (F/M) కావలెను. సంప్ర. 9502505780

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, స్టూడియోకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

రియల్ ఎస్టేట్స్ ఆఫీస్‌లో పనిచేయుటకు కొంత అనుభవం కలిగి కంప్యూటర్ తెలిసిన ఆకర్షణీయమైన యువతులు నలుగురు కావలెను. సంప్ర: 7207000444

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

రెడిమేడ్స్, శారీస్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్ హెల్పర్స్ కావలెను. ✆ 9704023331, 9000669510

అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సూపర్‌వైజర్స్, సేల్స్‌మెన్స్, టైలర్స్ కావలెను. ✆ 9398644232, 9392695940

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు ఆసక్తి కల్గిన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ నెల్లూరు లోకల్ & నాన్‌లోకల్ టూవీలర్ తప్పనిసరి. శాలరీ 15K+పెట్రోలు అలవెన్సు. ✆ 97041 02106.

FACULTY/ TEACHERS

Teachers 1st to 7th class. Freshers apply. Send resume to 8985583309 (whatsapp). Himalaya Schools (Mulapet, Nawabpet, Haranatha puram, Mypadu Road)

ఉప్పుగుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కి VI to X ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. ✆ 7799988938

DRIVERS

డ్రైవర్లు కావలెను: స్కూల్ బస్సులు నడుపుటకు అనుభవము మరియు హెవీ లైసెన్స్/బ్యాడ్జి కలిగిన డ్రైవర్లు కావలెను. 8985583309, 7207215555

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

ఇసుక లారీలు ఇలా.. రాకపోకలు ఎలా?

సంగం, న్యూస్‌టుడే: సంగం, బుచ్చిరెడ్డిపాళెం మండలాల పరిధిలోని పెన్నానదిలో ఇసుక రేవు వద్దకు లారీలు భారీగా తరలివస్తున్నాయి. అవన్నీ పొలాలకు రాకపోకలు సాగించే మార్గాలలోనే ఆగుతుండడంతో సాగుదారులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఆ రోడ్లలో ట్రాక్టర్లు వెళ్లాలంటే అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా రైతులు వెళ్లే మార్గాల్లో వాహనాలు నిలపకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు నూతన ఎస్సైగా ముత్యాలరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. వేదాయపాళెం పోలీసు స్టేషన్ నుంచి బదిలీపై వచ్చారు. అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రంగనాథ్ గౌడ్ కలికిరికి సెలవుపై వెళ్లినట్లు సమాచారం.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: పొదలకూరు మండలం నరసింహకొండ గ్రామ సమీపంలో తూముకు బిగించడంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్లక ఇళ్లను ముంచెత్తుతున్నాయి. అధికారులు స్పందించి నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. – భానుంద్, స్థానికుడు

సమాధానం: అధికారుల దృష్టికి తీసుకెళ్లి తూము పునరుద్ధరణకు తోలిగిస్తాం.–వినోద్,వీఆర్వో

? పొదలకూరు రూరల్ పరిధిలోని శాంతినగర్ గ్రామంలో పలు విద్యుత్తు దీపాలు ఇరవై రోజులుగా వెలగడం లేదు. – ప్రసాద్, స్థానికుడు

✓ పరిశీలించి సిబ్బందికి చెప్పి సరిచేయిస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో

? ఎఎస్‌పేటలో శునకాలతో నిత్యం ఆగచాట్లు పడుతున్నాం. ప్రధాన దర్గా రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ శునకాలు గుంపులుగా చేరుతున్నాయి. –రహంతుల్లా, గ్రామస్థుడు.

✓ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.-మురళీధర్, డిప్యూటీ ఎంపీడీవో

? మర్రిపాడు మండలం సింగనపల్లి బీసీ కాలనీ పడమటి వైపు వీధి దీపాలు సరిగా లేక అంధకారం నెలకొంది. కొత్త దీపాలు ఏర్పాటు చేయాలి. – రమణయ్య, స్థానికుడు

✓ పరిశీలించి కొత్తవి ఏర్పాటు చేస్తాం. – శారద, పంచాయతీ కార్యదర్శి

? సంగం మండలం గాంధీజనసంఘం వద్ద కనిగిరి జలాశయం ప్రధాన కాలువ రెగ్యులేటర్ వద్ద రక్షణ కోసం ఏర్పాటు చేసిన రెయిలింగ్ దెబ్బతినడంతో ప్రమాదకరంగా ఉంది. – మోహన్, గాంధీజనసంఘం

✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. –వినయ్‌కుమార్, జలవనరుల శాఖ ఏఈ

? అనంతసాగరం మండలం శంకర నగరం శివారులోని మూల మలుపు వద్ద ముళ్లచెట్లు పెరిగిపోయి రోడ్డు పైకి రావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయి. –పెంచలయ్య, గ్రామస్థుడు

✓ రోడ్డు పైకి వచ్చిన ముళ్లచెట్లను తొలగిస్తాం. –రమణారావు, పంచాయతీ కార్యదర్శి

రూ.20 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం

స్థలాన్ని పరిశీలిస్తున్న సోమిరెడ్డి

ముత్తుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని బ్రహ్మదేవం వద్ద రూ.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఎస్ఈఐఎల్ సంస్థ 50 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. నెల్లూరు-ముత్తుకూరు ప్రధాన రహదారి పక్కన జెన్‌కో క్రాస్ రోడ్డు వద్ద ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. తన వినతికి సానుకూలంగా స్పందించిన ఎస్ఈఐఎల్ సంస్థ ఇక్కడే నర్సింగ్ కళాశాల కూడా ఏర్పాటు చేసి, ఉచిత వైద్య సేవలందించనున్నట్లు పేర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు భేష్

వెంకటాచలం, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని వెంకటాచలం ఎంపీడీవో కల్పన కొనియాడారు. మండలంలోని ఎర్రగుంటలో వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ నాల్గో యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహించిన శిబిరం శనివారంతో ముగిసింది. ప్రోగ్రాం అధికారి ఆచార్య వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లు సామాజిక అభివృద్ధి దిశగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

కడలి తీరంలో కన్నీటి కెరటాలు

● మైపాడు బీచ్‌లో రెండు వారాల క్రితం ముగ్గురు యువకులు సముద్రంలో అలల తాకిడికి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది కాలంలో జిల్లాలోని సముద్ర తీరాల్లో పది మందికి పైగా మృత్యువాత పడ్డారు.

● నవంబరు నెలలో కావలి మండలం తుమ్మలపెంట బీచ్‌లో స్నేహితులతో కలిసి బోటులో సముద్రంలోకి షికారు వెళ్లిన ఇద్దరు యువకులు అలల తాకిడికి బోటు బోల్తా పడి మృతిచెందారు.

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, కొడవలూరు

మైపాడు బీచ్

ఎగిసిపడే సంద్రం.. ప్రతి క్షణం ఒడ్డుకు దూసుకొచ్చే అలలు.. నురుగుల వెదజల్లే నీటిలో స్నానమాడాలని ఉత్సాహపడడం సహజం.. కానీ తీరంలో లోతును అంచనా వేయకుండా వేస్తున్న అడుగులు నిండు ప్రాణాలను జల సమాధి చేస్తోంది.. బీచ్‌లలో నిఘా లేకపోవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు ఎలాంటి సౌకర్యాలు అందుబాటులో ఉండటం లేదు.

జిల్లాకు విశాలమైన తీరప్రాంతం ఒక వరం.. సెలవుల వేళ.. కార్తికమాసం, పర్వదినాల్లో జనసందోహన్ని తలపిస్తుంది. వారాంతాల్లో యువకుల కేరింతలు, తుళ్లింతలకు కొదవ లేదు. ఒక్కోసారి కెరటాల విషకౌగిలిలో చిక్కుకుని అనంత లోకాలకు పయనమవుతున్నారు. నిలువెత్తు నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమవుతోంది. లోతు తక్కువగా ఉందని లోపలికి వెళితే కెరటాలు మోసుకొచ్చిన నీటితో అమాంతం లోతు పెరిగిపోవడం చూస్తూనే ఉంటాం. అలలు తీరానికి చేరేటప్పుడు కింద నుంచి నీరు లోపలికి చేరుతుంది. దీనినే అండర్‌టో అని పిలుస్తారు. ఈ సమయంలో మన కాళ్లకింద ఉన్న ఇసుక కోతకు గురవుతుంది. అప్పుడే కింద నుంచి ప్రవహించే నీరు మనల్ని లాగడంతో అదుపుతప్పి పడిపోతున్నారు.

అప్రమత్తంగా లేకుంటే...

మద్యం మత్తులో ఈతకు దిగడం, మరికొన్ని ప్రమాదాల్లో నిర్లక్ష్యంగా కెరటాలకు ఎదురెళ్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. 15 నుంచి 35 ఏళ్లలోపు ఉన్న వారే ఎక్కువగా బీచ్‌లలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. వారిపై కుటుంబ సభ్యులు పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యేలా చేస్తున్నారు. జిల్లాలో కోడూరు, మైపాడు, కృష్ణపట్నం బీచ్‌లలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తం చేస్తున్నా అడ్డుకట్ట పడటం లేదు.

● తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు మాట్లాడుతూ... తీరప్రాంతాల్లో యువతకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గస్తీ నిర్వహిస్తున్నామని, సెలవులు, పండగ దినాల్లో బీచ్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. అత్యుత్సాహంతో సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

సాగు, తాగు నీటికి కొరత లేదు

నీటిని విడుదల చేస్తున్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని కండలేరు జలాశయ పరిధిలోని ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లా రైతులకు సాగు, తాగు నీటి అవసరాలకు ఎంత నీరైనా ఇస్తామని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం ఆయన కండలేరు ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కండలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఏర్పాటు చేసే విద్యుత్తు పవర్ ప్లాంట్ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కండలేరు జలాశయంలో ప్రస్తుతం 58 టీఎంసీల నీరున్నందున రెండు జిల్లాల ప్రజలకు ఎప్పుడు ఎంత నీరు కావాలన్నా ఇస్తామన్నారు. కార్యక్రమంలో సోమశిల సర్కిల్ ముఖ్య ఇంజినీర్ ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఈఈ గజేంద్రరెడ్డి, డీఈ నాగేంద్రబాబు, జేఈ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థుల క్షేత్ర పర్యటన

పల్లిపాలెం తీరంలో అధ్యాపకులు, విద్యార్థులు

విడవలూరు, న్యూస్‌టుడే: క్షేత్ర పర్యటనలతో విజ్ఞానం పెంపొందించుకోవచ్చని ప్రిన్సిపల్ సుజాత తెలిపారు. విడవలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ఊటుకూరు పల్లిపాలెంలో ఉన్న పెన్నా నది, బంగాళాఖాతం సంగమం ప్రాంతాన్ని శనివారం సందర్శించారు. మడ అడవులు, పక్షుల విడిది, చేపల వేట, టైడల్ విద్యుదుత్పత్తి తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులకు వివరించామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మధు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనుపూరు కాలువకు 400 క్యూసెక్కులు విడుదల

నీటిని విడుదల చేస్తున్న అధికారులు

పొదలకూరు, సంగం, న్యూస్‌టుడే: ఐఏబీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సంగం ఆనకట్ట సమీపంలోని కనుపూరు కాలువ హెడ్ రెగ్యులేటర్ నుంచి శనివారం 400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. అధికారులు, నాయకులు మాట్లాడుతూ కనుపూరు కాలువ పరిధిలోని పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం, నెల్లూరు గ్రామీణ మండలాల్లోని సుమారు 80 చెరువులకు నీరందుతుందన్నారు. సాగుదారులకు ఇబ్బందులు ఉండవన్నారు. ● సంగం బ్యారేజ్ వద్ద నుంచి దువ్వూరు, గాంధీజనసంఘం వద్ద కనిగిరి జలాశయం ప్రధాన కాలువ రెగ్యులేటరు నుంచి దువ్వూరు బ్రాంచి, గాంధీజనసంఘం, సిద్ధిపురం కాలువలకు సాగునీరు విడుదల చేశారు.

నేత్రదానం

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరు పంచాయతీ పరిధిలోని పేటకు చెందిన ఎల్లు అన్నమ్మ(80) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మనసేవా సంస్థ సహకారంతో ఆమె నేత్రాలను నెల్లూరు మోడరన్ కంటి వైద్యశాలకు కుటుంబ సభ్యులు దానం చేశారు. మృతురాలి కంటి కార్నియాను ఐ టెక్నీషియన్ నాగేశ్వరరావు సేకరించారు.

పార్సిల్ విభాగం పరిశీలన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక పరిధిలోని బస్టాండ్‌లోని ఆర్టీసీ పార్సిల్ విభాగాన్ని సీఐ గంగాధరరావు శనివారం పరిశీలించారు. ఢిల్లీ సంఘటన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన మాట్లాడుతూ నిశిత పరిశీలన ఉండాలన్నారు. అనుమానాస్పదంగా ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

గాంధీ విగ్రహం పునరుద్ధరణ

వేజర్ల, న్యూస్‌టుడే: వేజర్ల పంచాయతీ బస్టాండులో గాంధీ విగ్రహాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పునరుద్ధరించారు. నూతన గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని పంచాయతీ సిబ్బంది గతంలో ఉన్నది తొలగించడం వివాదాస్పదమైంది. నూతన విగ్రహం నిర్మించకుండా పాతది తొలగించడంపై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. డీపీవో ఆదేశం మేరకు ఎంపీడీవో తొలగించిన విగ్రహాన్ని తిరిగి ఆర్యవైశ్య సంఘానికి అప్పగించారు. శనివారం విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. తెదేపా మండల కన్వీనర్ సిరాజుద్దీన్, పీఏసీఎస్ అధ్యక్షులు వీరరామువర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి చైతన్య

కోవూరు, న్యూస్‌టుడే: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి చైతన్య తెలిపారు. కోవూరు పట్టణంలోని టీఎన్‌సీ జూనియర్ కళాశాలలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎక్కడైనా 14 ఏళ్ల లోపు పిల్లలతో పనిచేయిస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సికిందర్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, నామినేటెడ్ సభ్యుడు రాంబాబు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడండి

చెట్టు నాటి నీరు పోస్తున్న ఛైర్‌పర్సన్ సుప్రజ

బుచ్చిరెడ్డిపాళెం, ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రజలు పర్యావరణాన్ని కాపాడాలని ఛైర్‌పర్సన్ సుప్రజ తెలిపారు. బుచ్చి పురపాలక పరిధిలోని పెద్దూరు జడ్పీహెచ్ఎస్‌లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం జరిగింది. ఆమె మాట్లాడుతూ పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ బాలకృష్ణ, హెచ్ఎం సుజాత, కౌన్సిలర్లు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు. ● పరిసరాలు స్వచ్ఛంగా ఉండేలా కృషి చేయడం.. మనందరి బాధ్యత అని కమిషనర్ గంగాప్రసాద్ అన్నారు. శనివారం ఆత్మకూరు కూటమి నాయకులు అధికారులు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పురపాలక కాంప్లెక్స్, బస్టాండ్ ప్రాంతంలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.

అడుగుకో గుంత.. ప్రమాదాలతో చింత

ముత్తుకూరు నుంచి కృష్ణపట్నం బీచ్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉంది. మట్టి రోడ్డు కావడంతో నిత్యం భారీ వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతం రోడ్డు కుంగిపోయింది. బీచ్‌కు వచ్చే వారు గుంతల వద్ద అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి సిమెంట్ రోడ్డు వేయాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

పూడిక తీయరూ

ఇందుకూరుపేట మండలం గంగపట్నంలోని పంట కాలువ పూర్తిగా నిండిపోయింది. చివరి ఆయకట్టు వరకు నీరందక రైతులు, మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువ ద్వారా మరో వారం రోజుల్లో సాగుకు నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో కనీసం పూడిక తీయడం లేదు. ప్రస్తుతం గడ్డి, నాచు పెరిగి అధ్వానంగా ఉంది. అధికారులు స్పందించి పూడిక తీయాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, ఇందుకూరుపేట

మూడేళ్లుగా.. అసంపూర్తిగా

సైదాపురం మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయ నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. సైదాపురంతోపాటు చాగణం, రాజుపాళెం, కొమ్మిపాడు, కలిచేడు గ్రామాల్లో సచివాలయ భవనాల మూడేళ్ల క్రితం నిర్మాణ పనులు చేపట్టి వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, సైదాపురం, వెంకటాచలం

మందుబాబులకు అడ్డా

కోవూరు నుంచి ఇనమడుగు వెళ్లే మార్గంలో రైల్వేగేట్ సమీపంలో లక్ష్మీనగర్‌కు వెళ్లే వీధిలో శిథిల భవనం మందుబాబులకు అడ్డాగా మారింది. మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో కొందరు ఆకతాయిలు వీరంగం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు, పోలీసులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

అదుపుతప్పితే అంతే..

ముత్తుకూరు ప్రధాన రహదారి నుంచి మామిడిపూడి వెళ్లే రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ మార్గంలో వాహనదారులు అధిగమించి క్రమంలో వేగాన్ని నియంత్రించు కోలేక అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి గుంతలను తాత్కాలికంగా మట్టితోనైనా పూడ్చాలని విన్నవిస్తున్నారు. –న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, వెంకటాచలం

ఆర్థిక సాయం అందజేత

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పట్టణ పరిధిలో ఇటీవల మృతిచెందిన ఆరు మంది కుటుంబీకులకు రూ.60 వేల ఆర్థికసాయాన్ని సాంఘిక చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పరమేశ్వరరెడ్డి శనివారం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ట్రస్టు సభ్యులు ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో నలుగురికి గాయాలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం టోల్‌ప్లాజా సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు నుంచి చెన్నై వైపు వెళుతున్న కంటైనర్‌ను వెనుక వస్తున్న కారు ఢీకొంది. ప్రమాదంలో కారు కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. కారులో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మర్రిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని డీసీపల్లి పొగాకు బోర్డు సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై శనివారం ద్విచక్రవాహనదారుడు అదుపుతప్పి కిందపడడంతో గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం టోల్‌ప్లాజా అంబులెన్సులో ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డీసీపల్లి నుంచి సందవరం వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది.

తప్పిన ప్రమాదం

కొడవలూరు, న్యూస్‌టుడే: టపాతోపు క్రాస్ జాతీయ రహదారిపై భారీ ప్రమాదం తప్పింది.. స్థానికుల కథనం మేరకు..కావలి వైపు నుంచి నెల్లూరు వైపునకు వస్తున్న కారు ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది.. వద్ద లారీ అడ్డురావడంతో డ్రైవర్ దాటవేసే క్రమంలో పక్కకు తిప్పారు. కారులో ఉన్నవారు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

శిరస్త్రాణం ధరిస్తా.. నిబంధనలు పాటిస్తా

సంతకాలు పెడుతున్న ద్విచక్రవాహన చోదకులు

సంగం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల్లో మృతులు ఎక్కువగా ద్విచక్రవాహన చోదకులు ఉంటున్నారు. వాటిని నివారించేందుకు సంగం పోలీసులు వినూత్న కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సీఐ వేమారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముంబయి జాతీయరహదారి కూడలిలో శిరస్త్రాణం లేకుండా ద్విచక్రవాహనాలు నడుపుతున్న వారిని భారీగా ఆపారు. వారితో శిరస్త్రాణం ధరిస్తా.... రహదారి నిబంధనలు పాటిస్తానంటూ ప్రమాణం చేయించడంతో పాటు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై వారితో సంతకాలు చేయించి పంపుతుండడం విశేషం.

స్వామిత్వ గ్రామసభలు

మనుబోలు, న్యూస్‌టుడే: గ్రామకంఠాల్లోని ఆస్తులకు హక్కులు కల్పించేందుకు నిర్వహిస్తున్న స్వామిత్వ గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జనార్దన్ పేర్కొన్నారు. లక్ష్మీనరసింహపురంలో శనివారం గ్రామసభను నిర్వహించారు. సర్పంచి సునీల్, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు

అనంతసాగరంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

అనంతసాగరం, విడవలూరు, ఆత్మకూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువత చరవాణి అతి వినియోగం తగ్గించి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నరసింహులు అన్నారు. శనివారం అనంతసాగరంలోని గ్రంథాలయంలో జాతీయ వారోత్సవాల సందర్భంగా రెండో రోజు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయనతో పాటు జనవిజ్ఞాన వేదిక నాయకులు పెంచలయ్య, సుధాకర్ పాల్గొన్నారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక హుండీలో ముగ్గురు అతిథులు పుస్తకాలను బహూకరించారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నరసింహులు హామీ ఇచ్చారు. అనంతరం 6, 7 తరగతుల విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ● గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని.. పుస్తకాలు చిన్నతనం నుంచే చదవడం అలవరచుకోవాలని తహసీల్దారు చంద్రశేఖర్ పేర్కొన్నారు. విడవలూరులోని గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ● పుస్తక పఠనం ఉన్నతికి బాటలు వేస్తుందని వ్యాయామ ఉపాధ్యాయురాలు సృజన అన్నారు. ఆత్మకూరు పట్టణ పరిధిలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

ఆత్మకూరు గ్రంథాలయంలో...

పరిసరాల శుభ్రత పాటిద్దాం

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో వెంకటసుబ్బారావు

మనుబోలు, ఏఎస్‌పేట, కొడవలూరు, ముత్తుకూరు, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఆరోగ్యం చేకూరుతుందని మనుబోలు ఎంపీడీవో జలజాక్షి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక చండూరు వారి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. ● ఏఎస్‌పేట మండలం గుండావరిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో ప్రసన్నకుమారి పాఠశాల విద్యార్థులకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో మునిరత్నం, హెచ్ఎం సుబ్బయ్య, సచివాలయ, ఆరోగ్యకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు. ● గ్రంథాలయాలను వినియోగించుకుంటే అనంత విజ్ఞానం లభిస్తుందని ఎంపీడీవో వెంకటసుబ్బారావు తెలిపారు. కొడవలూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముత్తుకూరులో గ్రంథాలయ వారోత్సవాలతో పాటు స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలు జరిగాయి.

సోమశిలకు రాకపోకలు యథాతథం

న్యూస్‌టుడే, అనంతసాగరం

ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల మార్గం

ఎగువ ప్రాంతం నుంచి వరద కొనసాగుతున్న నేపథ్యంలో సుమారు రెండు నెలల పాటు క్రస్ట్‌గేట్ల ద్వారా పెన్నా డెల్టాకు నీటి సరఫరా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బస్సులు, ఇతర వాహనాల రాకపోకలు సోమశిల గ్రామానికి లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరద తాకిడి తగ్గడంతో క్రస్ట్‌గేట్లను నిలుపుదల చేసి రాకపోకలను ప్రాజెక్టు అధికారులు కొనసాగించారు. గతంలో క్రస్ట్‌గేట్లు ఎత్తి డైవర్షన్ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగించారు. గత ప్రభుత్వం తప్పిదాలతో క్రస్ట్‌గేట్లకు కనీస నిర్వహణ చేయకపోవడంతో కొన్ని గేట్లు లీకేజీ మరమ్మతులకు నోచుకోలేదు. ప్రాజెక్టు అధికారులు విడిలేని పరిస్థితుల్లో 6, 7, 8, 9 క్రస్ట్‌గేట్లను ఉపయోగించి నీటిని విడుదల చేయాల్సిన దుస్థితి నెలకొంది. సోమశిలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి క్రస్ట్ గేట్ల పరిశీలన త్వరితగతిన పునరుద్ధరించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని సర్వత్రా కోరుతున్నారు. ప్రాజెక్టు డీఈఈ మాట్లాడుతూ క్రస్ట్‌గేట్ల రోపులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు వ్యయ అంచనాలను పంపించామని త్వరలోనే పనులు చేపట్టనున్నామని పేర్కొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు మండలం ఇనమడుగులోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజ శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సునీల్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపు.. ప్రాంగణానికి ఇంపు

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, మనుబోలు

పంగిలిలో మొక్కలు నాటుతున్న కూలీలు

ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు పచ్చదనం సంతరించుకుంటున్నాయి. ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో ఖాళీ స్థలాలను గుర్తించి మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఉపాధి హామీ కార్యాలయం ఈ ప్రాంతంలో నాటడానికి సంకల్పించారు. మొక్కల కొనుగోలుకు అయ్యే ఖర్చును ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుంచి భరిస్తుంది. ఇటీవల జరిగిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో నివేదికను తయారు చేయాలని ఎంపీడీవో నరసింహారావు సూచించారు.

ముందుగా నమోదు చేసుకోవాలి..

పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులకు లేఖలు అందించాలి. వారు అనుమతిస్తేనే తరువాత ఉపాధి హామీ సిబ్బంది అక్కడి పరిసరాలను శుభ్రం చేయడం, గోతులు తీయడం, మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతలు చేపడతామని ఏపీడీ గాయత్రి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు మండలాల్లో జాబ్ కార్డులు కలిగిన కార్మికులకు ఈ-కేవైసీ కార్యక్రమం చురుగ్గా జరుగుతోంది. ప్రక్రియ పూర్తయిన తరువాత వార్షిక పని దినాలు, బడ్జెట్ ఆధారంగా అధికారులు ప్రణాళికలు రూపొందించనున్నారు.

రైతులకు ఊతం.. పర్యావరణ హితం

ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తారు. తద్వారా వేరేలా ఆదాయ మార్గాలను చూపడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తోంది.

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

నెల్లూరు(మార్కెట్ సెంటర్): విద్యార్థులు గ్రంథాలయాలను వెళ్లడం అలవాటు చేసుకుంటే విజ్ఞానం పెరుగుతుందని జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అరుదైన పుస్తకాలతోపాటు గాంధీజీ జీవిత చరిత్రకు సంబంధించిన అరుదైన చిత్రాలున్న పుస్తకాలు, భారత రాజ్యాంగం, బాలల కథలు, ప్రాచీన పుస్తకాలు ప్రదర్శనలో ఉంచారు. అధికారులు, విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో తహసీల్దార్ షఫీమాలిక్, గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజా పాల్గొన్నారు.

మధ్యవర్తులతో మోసపోవద్దు

మాట్లాడుతున్న సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ఎం గౌస్

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మధ్యవర్తుల బారినపడి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ఎం గౌస్ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు భక్తవత్సల నగర్‌లోని ఆ సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం, ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి సేవలందించేందుకు సంఘం అన్నివేళలా ముందుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల మీద చర్చించామని, బకాయిల నిరసన కార్యక్రమాల ద్వారా సాధించుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మూర్తి, కోశాధికారి హజరత్తయ్య, ఆత్మకూరు ప్రధాన కార్యదర్శి సుధాకర్, మాల్యాద్రి, వీరేంద్ర, ఎస్.జానరత్నం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తాం

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మద్రాసు బస్టాండ్ వద్దనున్న పండ్లు, కూరగాయల మార్కెట్‌లో దాదాపు రూ.50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తామని ప్రకటించారు. వ్యాపారుల సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, భానుశ్రీ, ఏఎంసీ ఛైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌పై బకాయిల భారం

పన్ను చెల్లించకుంటే కుళాయి కనెక్షన్ల తొలగింపు

● నెల్లూరు నగరంలో 37/2 రంగనగర్-2 సచివాలయం పరిధిలోని ఇంటి, కుళాయి పన్నులు చెల్లించకపోవడంతో నాలుగు ఇళ్లకు శుక్రవారం కుళాయి కనెక్షన్లు తొలగించారు.

● అధికారులు సర్వే చేసే ఇలాంటి కనెక్షన్లు పెద్దసంఖ్యలో వెలుగుచూసే అవకాశం ఉంది.

–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నెల్లూరు నగరపాలకసంస్థకు చెల్లించాల్సిన పన్ను బకాయిల విషయంలో నివాస, వాణిజ్య భవనాల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆస్తి, కుళాయి, డ్రైనేజీ పన్నులు భారీగా పేరుకుపోయాయి. ప్రభుత్వ స్థాయిలో పైరవీలు సాగించడం, అధికార పార్టీ నేతల ద్వారా అధికారులపై ఒత్తిడి చేయిస్తున్నారు. అటువంటి వారిపై కమిషనర్ వైఓ నందన్ చర్యలకు ఉపక్రమించారు.

కనెక్షన్ తొలగిస్తున్న సిబ్బంది

నగరంలో కుళాయి కనెక్షన్లు: 48వేలు

ఇంటి అసెస్‌మెంట్లు 1.40 లక్షలు

డిమాండ్ రూ.164.36 కోట్లు

నగరపాలకసంస్థకు ఆస్తి పన్ను కింద ఈ ఏడాది రూ.164.36 కోట్లు వసూలు కావాల్సి ఉంది. ఇప్పటి వరకు రూ.60కోట్లు కూడా వసూలు కాలేదు. వాణిజ్య భవనాల యజమానుల్లో ప్రజా ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, కొందరు వ్యాపారులు ఉన్నారు. నివాస గృహాల యజమానులు పన్నులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారు. నగరపాలకసంస్థ ఇంటి పన్నులు చెల్లించాలని రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించడం లేదు.

నగర ప్రజలు సహకరించాలి

నగరంలో పన్ను బకాయిలు ఉన్న భవనాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎంతటి వారైనా పన్నులు చెల్లించకుంటే కఠిన చర్యలు తప్పవు. బకాయిలు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ వైఓ నందన్ కోరారు.

ఉగ్రవాదులు అరికట్టాలి

గాంధీబొమ్మ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: మతోన్మాద ఉగ్రదాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవీ రమణ అన్నారు. దిల్లీలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా శనివారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్, డాక్టర్ రవి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, సీఐటీయూ నాయకులు కొండా ప్రసాద్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్, ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ, ఫయాజ్, చాన్ బాషా, నజీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(ఏసీ నగర్): ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని జైహో, జైభారత్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ ఎండీ రఫీ అన్నారు. నగరంలోని నెల్లూరు ట్రస్టు ఆసుపత్రిలో జైహో, జైభారత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి ఖదీరుల్లా లోకేనాథ్, జిల్లా కన్వీనర్ ప్రభుదాస్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, బీసీ, ఎస్సీ పోరాట వేదిక నాయకులు పాల్గొన్నారు.

తక్కువ బరువుతో పుట్టిన బిడ్డకు చికిత్స

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

నెల్లూరు(వేదాయపాలెం): తక్కువ బరువుతో పుట్టిన బిడ్డకు మెరుగైన చికిత్స అందించినట్లు పినాకినీ ఆసుపత్రి వైద్యులు ఆర్.గోకుల్ కృష్ణన్ తెలిపారు. శనివారం ఆసుపత్రిలో ఆయన మాట్లాడుతూ వివాహానంతరం కొన్ని సంవత్సరాల తర్వాత గర్భం దాల్చిన మహిళ ఆరోనెలలోనే ప్రసవించిందన్నారు. దాంతో బిడ్డ బరువు 710 గ్రాములు ఉండటంతో ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. అత్యాధునిక చికిత్స అందించి బిడ్డను పూర్తి ఆరోగ్యంతో ఇంటికి పంపడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో దంపతులు పాల్గొన్నారు.

తెదేపాలో చేరిక

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరు రూరల్ నియోజకవర్గం కసుమూరు, మొగళ్లపాలెంకు చెందిన పలువురు వైకాపా నాయకులు తెదేపాలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో నాయకులు కరిముల్లా, వెంకయ్య, దారా పవన్, సునీల్, మస్తాన్‌రెడ్డి, భాస్కర్ తమ అనుచరులతో కలిసి తెదేపాలో చేరగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, గంగాధర్, శ్రీనివాసులు, రవి, ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, ప్రదీప్, చంద్రశేఖర్, సుధాకర్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: కొండాయపాలెం నక్కలగుంట నాలుగో వీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. ఇబ్బందులు పడుతున్నాం. – లీలావతి

? నగరంలోని జిలగాళ్లమ్మ సంఘంలో కొన్ని కుళాయిలు మురుగు కాలువల పక్కనే ఉన్నాయి. కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి. –రమణమ్మ, స్థానికురాలు

సమాధానం: కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ చైతన్య, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

? నగరంలోని బాలాజీనగర్ మెయిన్‌రోడ్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ద్విచక్రవాహన చోదకులు, పాదచారుల వెంట పడుతున్నాయి. – సుబ్బారావు, స్థానికుడు

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

డివిజన్ ప్రగతికి కృషి

పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరునగర నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం 40వ డివిజన్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంతంలో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయ్యే నాటికి నగరంలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని మంత్రి నారాయణ దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నాని, అన్నంగి ప్రసాద్, గిరిజ నాగరాజు, రాజేశ్వరి, మామిడాల మధు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం

నెల్లూరు(విద్య): విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి.విక్రమ్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని రామచంద్రారెడ్డి భవన్‌లో ఎస్ఎఫ్ఐ నెల్లూరు నగర కమిటీ మహాసభలు జరిగాయి. అనంతరం నెల్లూరు నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ అక్రమ్, జి.విష్ణువర్ధన్, ఉపాధ్యక్షుడిగా వెంకట నాగేంద్ర, సహాయ కార్యదర్శులుగా నాగూర్, కమిటీ సభ్యులుగా సుమంత్, సుకుమార్, అజీజ్ ఎన్నికయ్యారు.

ఇమామ్ మౌజన్‌లకు గౌరవ వేతనం విడుదల

నెల్లూరు(మార్కెట్ సెంటర్): రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబుకు ముస్లింలపై ఉన్న నిబద్ధతతోనే ఇమామ్ మౌజన్లకు 12నెలల గౌరవ వేతనం విడుదల చేశారని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. గౌరవ వేతనం విడుదల చేయడంతో శనివారం నెల్లూరు హరనాథపురంలో అజీజ్‌ను వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు జాఫర్ షరీఫ్, ఇంతియాజ్, సమీ హుస్సేన్, నౌషాద్, కలీషా పాల్గొన్నారు.

సహ చట్టంపై అవగాహన సదస్సు

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: నగరంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో ఆర్టీఐ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. సదస్సుకు జిల్లాలోని వ్యవసాయ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK KALEEL BASHA, (Old Name) S/o. Shaik Khalesha Resident of D.No.27-3-2207, NTR Nagar, 3 Bit, Near 3 Flags Centre, Nellore, SPSR Nellore District, Andhra Pradesh. I have changed my Name as SHAIK KHALEEL BASHA (NEW NAME). Hence forth My name being called as SHAIK KHALEEL BASHA (NEW NAME) for all purposes.

రక్షణ గోడ లేక ప్రమాదం

నెల్లూరు నెక్లెస్‌రోడ్డు గణేశ్‌ఘాట్‌లో సిమెంటు రోడ్డుకు మలుపులో రక్షణ గోడ కూలి ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. చెరువులో పడిపోయే ప్రమాదం ఉంది. పర్యాటకులు, ఆడుకునేందుకు చిన్న పిల్లలు వస్తుంటారు. రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

గాలి వీస్తే కూలిపోతాయ్

నెల్లూరు- పొట్టేపాలెం మార్గంలో చెరువు గట్టుపై భారీ వృక్షాలు ఎండిపోయి ప్రమాదకరంగా మారాయి. ఈ మార్గంలో నిత్యం ఆటోలు, కార్లు, ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. అధికారులు చెట్లను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – న్యూస్‌టుడే, నెల్లూరు (పొదలకూరు రోడ్డు)

తొలగిన చెత్త గుట్టలు

నెల్లూరు ఇరుగాళమ్మ సంఘం ప్రాంతంలోని నవాబుపేట పోలేరమ్మ ఆలయ సమీపంలో కొందరు నగరంలోని చెత్త, భవన శిథిలాలను తీసుకొచ్చి గుట్టలుగా పోశారు. దీనిపై 'ఈనాడు'లో పలుమార్లు చిత్ర కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన నగరపాలకసంస్థ అధికారులు వ్యర్థాలను తొలగించారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలక సంస్థ)

రహదారిపైనే మురుగు పరుగు

నగరంలోని దర్గామిట్ట ప్రధాన రోడ్డు నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌కు వెళ్లే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వీధిలో నిత్యం రోడ్డుమీద మురుగునీరు పారుతోంది. ఇక్కడ రహదారికి ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించారు. గుత్తేదారు నిర్లక్ష్యంగా అడ్డదిడ్డంగా నిర్మాణం చేపట్టడంతో మురుగు రహదారి మీదకు వస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

Bank of India — బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోన్, కార్పొరేట్ సర్వీస్ డిపార్ట్‌మెంట్, #31-23-1ఎ, ఓ.ఎల్.డి. కాంప్లెక్స్, 1వ అంతస్తు, BSNL ఆఫీస్ ప్రక్కన, సత్యనారాయణపురం, విజయవాడ, ఎ.పి.-520004, ఫోన్: 0866-2467762, e-mail: Vijayawada.csd@bankofindia.bank.in

వేలంపాటలో బ్యాంక్ సొంత ప్రాంగణములో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్ మరియు పనులు మొ.లకు టెండర్ ప్రకటన

బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోన్, విజయవాడ బ్రాంచ్ నూతన ప్రాంగణములో ఇంటీరియర్ ఫర్నిషింగ్, ఎలక్ట్రికల్ లాంటి పనులకు ఎంప్యానెల్డ్ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానించడమైనది. వివరణాత్మక నోటిఫికేషన్ మా వెబ్‌సైట్ www.bankofindia.bank.in లో అందుబాటులో ఉన్నది. బిడ్ సమర్పించవలసిన చివరితేది: 24.11.2025.

ఏదైనా సవరణ / అనుబంధం / నోటిఫికేషన్ ఉంటే, అవి వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడును.

సం/- జోనల్ మేనేజర్, విజయవాడ జోన్

శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానము

రంగనాయకులపేట, నెల్లూరు నగరము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ప్రకటన నెం. ఎ.టి.ఆర్.ఎస్.టి/0063/2025, తేది : 15-11-2025

సీలు టెండరు కొరకు ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా, నెల్లూరు నగరము, రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానము నందు తేది 20-12-2025 నుండి తేది 01-01-2026 వరకు జరుగు వైకుంఠ ఏకాదశి ఉత్సవములు ఈ క్రింద చూపబడిన ఏర్పాట్లు చేయుటకు సీల్డు టెండర్లు కోరడమైనది. తేది 27-11-2025న మధ్యాహ్నం 12.00 గంటల వరకు టెండరు దాఖలు చేయవచ్చును. సాయంత్రం 5.00 గంటలకు టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు దేవస్థానం కార్యాలయము నందు తెలుసుకొనగలరు.

వ.సం.	టెండరు వివరములు	ప్రథమ ధరావత్తు
1.	విద్యుత్ దీపాలంకరణ చేయుట	25,000/-
2.	ఎలక్ట్రికల్ ఆర్చీలు ఏర్పాటుచేయుట	25,000/-
3.	క్యూలైన్లు ఏర్పాటుచేయుట	25,000/-
4.	వైట్ క్లాత్ పందిరి, షామియానాలు ఏర్పాటు చేయుట	25,000/-
5.	దేవస్థానములకు రంగులు వేయుట	5,000/-
6.	ఫోటోలు, వీడియో మరియు LED Screen ఏర్పాటు	5,000/-

కార్యనిర్వహణాధికారి

శివతత్వం మహోన్నతమైనది

నెల్లూరు(దూరామిట్ట): శివతత్వం మహోన్నతమైనదని ప్రముఖ ప్రవచకర్త బి.రాధాకృష్ణమూర్తి వివరించారు. శనివారం రాత్రి టౌన్‌హాలులో వర్ధమాన సమాజంలో చేపట్టిన కార్తీక సంస్థ ఆధ్వర్యంలో శివతత్వం, కార్తీక మాసం అనే అంశంపై ఆధ్యాత్మిక ఉపన్యాసం నిర్వహించారు. వై.శేషగిరిరావు అధ్యక్షత వహించారు.

17 నుంచి మండల పూజలు

నెల్లూరు(బారకాసు): వేదాయపాలెం అయ్యప్పస్వామి దేవస్థానంలో కేరళ సంప్రదాయ వార్షిక మండల పూజలు ఈనెల 17 నుంచి డిసెంబర్ 27 వరకు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు శనివారం విడుదల చేశారు.

సంక్షిప్త సమాచారం

ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలి: సోమిరెడ్డి

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరులో ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశారు. హైదరాబాద్‌లోని పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే తరహాలో అక్కడ రహదారి నిర్మించాలని ఆయన కోరారు. పెన్నానది నుంచి బుజబుజనెల్లూరు వరకు నిర్మిస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని, ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.

ప్రభుత్వాసుపత్రిలో సదస్సు

నెల్లూరు(జీజీహెచ్): వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులను దూరం చేయవచ్చని జిల్లా ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి అన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం జిల్లా ప్రభుత్వాస్పత్రి ఆవరణలో రోగుల బంధువులకు, స్థానికులకు వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు కళారాణి, వసంత, కవిత, ఇతర అధికారులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన బిర్సాముండా జయంతి ఉత్సవాలు

నెల్లూరు(విద్య): నగరంలోని గిరిజన భవన్‌లో జిల్లా ఐటీడీఏ (యానాదుల) శాఖ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న బిర్సాముండా జయంతి ఉత్సవాలు శనివారం ముగిశాయి. నగరంలోని వీఆర్‌సీ నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మల్లికార్జునరెడ్డి, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి ఆత్మహత్య

నెల్లూరు (నేర విభాగం): గుర్తుతెలియని వృద్ధుడు(60) రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకున్న ఘటన నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం కార్యాలయం వద్ద చోటు చేసుకుంది. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. తెలుపు రంగు హాఫ్ హ్యాండ్స్, తెలుపు రంగు పంచె కాఫీ రంగు శాలువా, చేతిలో కర్ర ఉన్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్సై ఎస్.హరిచందన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: బీవీ నగర్‌లో నివాసం ఉంటున్న ఓ మహిళ రోడ్డుపై వెళ్తుండగా శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న మూడు సవర్ల బంగారు సరుడును తెంపుకెళ్లాడు. ఆమె కేకలు వేయడంతో పరారయ్యాడు. సమాచారం అందుకున్న వేదాయపాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు.

వ్యక్తిపై దాడి

నెల్లూరు (నేర విభాగం): నగరంలోని రంగనాయకులపేటకు చెందిన రమణయ్య వంట పని చేస్తూ జీవిస్తున్నారు. అయిదు సంవత్సరాల క్రితం లక్ష్మి అనే యువతిని వివాహం చేసుకున్నారు. అనంతరం వారు హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. నెల క్రితం లక్ష్మి రూ.30వేలు తీసుకుని నెల్లూరుకు వచ్చేసింది. రమణయ్య ఆమె కోసం నెల్లూరుకు రాగా, ఏను అనే వ్యక్తితో కలిసి జీవిస్తోంది. ఎందుకు వచ్చేశావని లక్ష్మిని నిలదీయగా, తనకు అక్కడ ఉండటం ఇష్టం లేదని చెప్పింది. దాంతో రంగనాయకులపేట రైల్వేగేటు వద్ద ఇద్దరూ లీజు కుని కాపురం ఉంటున్నారు. శుక్రవారం రాత్రి ఆమె ఫోన్ చేసి ఆర్టీసీ బస్టాండు వద్దకు రావాలని చెప్పింది. అక్కడ రమణయ్య నిల్చొని ఉండగా ఆటోలో లక్ష్మి మరికొందరు అతన్ని ఎక్కించుకుని దాడికి పాల్పడ్డారు. బాధితుడు దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన అవసరం

విద్యార్థుల ప్రతిజ్ఞ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని మెప్మా పీడీ అంకయ్య తెలిపారు. శనివారం నవాబుపేట ఆర్ఎస్ఆర్ స్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లూరు(జడ్పీ): స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జడ్పీ కార్యాలయంలో ఉద్యోగులు శుభ్రత చేపట్టారు. సీఈఓ ఎల్.శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 15 పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రూరల్ పరిధిలోని 15 డివిజన్లలో 35 ప్రదేశాల్లో 2,370 మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. నెల్లూరు(కలెక్టరేట్): డీఆర్‌డీఏ కార్యాలయంలో సిబ్బందితో కలిసి పీడీ నాగరాజకుమారి పరిసరాలను శుభ్రం చేశారు. నెల్లూరు(టౌన్): కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏవో విజయకుమార్, ఉద్యోగులు, సిబ్బంది గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి చేతులు దులుపుకొన్నారు. పెద్దగా కార్యక్రమాలు నిర్వహించలేదు. నెల్లూరు(నగర): నగరంలోని 28వ డివిజన్ గాంధీనగర్, చైతన్యపురి కాలనీల్లో ప్రజలు, విద్యార్థులు పాల్గొని పరిశుభ్రత పనులు చేపట్టారు. కార్పొరేటర్ సాయిసునీల్, చెక్క, ఆహ్వా తదితరులు పాల్గొన్నారు. నెల్లూరు(ఏసీ నగర్): డికే ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆ కళాశాల ఆవరణ నుంచి ఎన్సీసీ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా!

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

ఆ వీధిలోకి ఎవరెవరు వస్తున్నారో.. తెలుసుకునేలా సీసీ కెమెరాలు అమర్చారు. నిత్యం గుర్తుతెలియని వ్యక్తులు.. యువతులు వీధిలోని ఇంటికి వస్తున్నారు. అక్కడ చీకటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇదెక్కడో మారుమూల ప్రాంతంలో కాదు.. పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో జరుగుతోంది. నగరంలోని వేదాయపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఆటో నగర్ నివాసాల ప్రాంతంలో పట్టపగలే జరుగుతున్నాయి.. పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి.

కొన్ని నెలలుగా..

నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని పెట్రోల్ బంకు పక్క వీధిలో ఓ ఇంట్లో గత కొన్ని నెలల నుంచి చీకటి కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ పదుల సంఖ్యలో వ్యక్తులు, యువతులు ఆ ఇంటికి రాకపోకలు సాగిస్తున్నారు. ఈ విషయంపై అక్కడివారు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఆ వీధి మొత్తం మీద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పెద్ద తెరపై వీక్షిస్తున్నారు. కొత్త వ్యక్తులు సంచరించినా వెంటనే అప్రమత్తమయ్యేందుకు వీటిని ఉపయోగిస్తున్నారు. ఇంటి ముందు నిత్యం ద్విచక్రవాహనాలు ఉంటాయి. ఇదిలా ఉండగా ఈ వ్యవహారం మొత్తం వాట్సాప్ ద్వారా జరుగుతోంది. ముందుగా ఫొటోలు పంపి అంగీకరిస్తే అనుమతిస్తున్నారు. అదే వీధిలో ఓ ఇంట్లో చిత్రాలను షేర్ చేస్తున్నారు.

సీసీ కెమెరాలతో నిఘా

చేస్తున్నారు. కావాల్సిన వారు నంబరుకు ఫోన్ చేసి వెంటనే ఈ తతంగం మొత్తం పూర్తవుతోంది.

ఫిర్యాదులు వస్తున్నాయి

ఈ విషయంపై 'న్యూస్‌టుడే' వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావును సంప్రదించగా చీకటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. స్థానికంగా వెళ్లి పరిశీలన చేశామని, అక్కడ ఎవరూ లేరన్నారు. మళ్లీ తనిఖీలు చేస్తామని చెప్పారు.

సినీ నటుడు కృష్ణకు నివాళి

నెల్లూరు (బారకాసు): ప్రముఖ సినీ నటుడు, సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతిని నెల్లూరు టౌన్‌హాలులోని వర్ధమాన సమాజం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సృజన సాహిత్య, సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ ఎం.సుధాకర్, రచయిత్రి పి.నాగేశ్వరమ్మ, ఎం.జయలక్ష్మి, సురభి ఉమాదేవి, మాజీ రెవెన్యూ అధికారి మల్లీశ్వరి, బీవీ ఉదయ్ కుమార్, సాయికుమార్ తదితరులను సత్కరించారు.

సత్కారం అందుకుంటున్న వివిధ రంగాల ప్రముఖులు

శిల్పారామం వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక గుడారాలు

అణువణువునా ఆధ్యాత్మిక శోభ

● భక్తుల రాకతో పుట్టపర్తిలో సందడి

ఈనాడు, పుట్టపర్తి: సత్యసాయి కొలువైన ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి భక్తులతో కిటకిటలాడుతోంది. శత జయంతి ఉత్సవ శోభ పట్టణంలో అణువణువునా కనిపిస్తోంది. మహాసమాధిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల భక్తులు వేల సంఖ్యలో ప్రశాంతి నిలయం బాట పడుతున్నారు. భారీ ఎత్తున జరిగే ఉత్సవాల్లో ఎలాంటి అవాంతరాలు, ఇబ్బందులు తలెత్తకుండా అటు సత్య సాయి సెంట్రల్ ట్రస్టు, ఇటు ప్రభుత్వ అధి కారులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ.. ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు.

> మనసుపై నియంత్రణ లేనివారు.. ఆత్మసాక్షాత్కారం పొందలేరు. గొప్పవారి జీవితం నిరాడంబరం, సహజసిద్ధం..
>
> శత వసంత సత్యసాయి

మెరుగైన రవాణా సదుపాయాలు

పుట్టపర్తికి వచ్చే భక్తుల కోసం 300 బస్సుల ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకున్నారు. యాత్రికుల రద్దీ పెరిగితే అందుకనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతామని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ చెబుతున్నారు.

● రైల్వేశాఖ 165 ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. పుట్టపర్తికి వచ్చే వారికి కోసం స్టేషన్ నుంచి ప్రశాంతి నిలయం వరకు ఉచిత బస్సులు సిద్ధం చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు మినీ బస్సుల ద్వారా రవాణా సదుపాయం కల్పిస్తున్నారు.

ఉచితంగా భోజన, వసతి

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, యాత్రికుల కోసం కర్ణాటక నాగేపల్లి, శిల్పారామం, మందిరం వెస్టు గేటు సమీపంలో, గణేశ్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో గుడారాలు, డేరాలు ఏర్పాటుచేసి వసతి కల్పించారు. అక్కడే భోజనం, తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు.

★ పార్కింగ్ స్థలాల్లో భోజన కేంద్రాలు ఏర్పాటు చేశారు.

★ ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 300 మంది కార్మికులను నియమించారు.

ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు

ఈనెల 19 నుంచి 23 వరకు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ఇతర ప్రముఖులు ఉత్సవాలకు వచ్చే అవకాశాలు ఉండటంతో వారి కోసం ప్రత్యేక మార్గాలు, సౌకర్యాలు కల్పిస్తున్నారు.

గణేశ్ సర్కిల్ సమీపంలోని వసతి కేంద్రంలో భక్తులు

ఎంతో మధురం.. సాయి నామం

ఆలపిస్తున్న దానా గిలాక్సీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రశాంతి నిలయంలో దానా గిలాక్సీ బృందం నిర్వహించిన సంగీత కచేరీ భక్తులను పరవశింపజేసింది. శనివారం సత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆమె ఎంతో మధురంగా సత్యసాయి కీర్తనలు, భక్తిగీతాలాపన చేశారు. సాయిని కీర్తిస్తూ శ్రావ్యంగా ఆలపించారు. అనంతరం దానా గిలాక్సీ బృందాన్ని ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ సతీమణి హిమవాహిని ఘనంగా సత్కరించారు. తరువాత వేలాది మంది భక్తులు మహాసమాధిని దర్శించుకున్నారు.

నేటి కార్యక్రమాలు: ఉదయం 8 గంటలకు వేద పఠనంతో ప్రారంభం, 9.30 గంటల నుంచి మహాసమాధి దర్శనం, సాయంత్రం 4.30 గంటలకు వేద పఠనం, 5 గంటలకు అమీద్ అలీఖాన్ సంగీత కచేరీ, 6 గంటల నుంచి మహాసమాధి దర్శనం చేసుకోవచ్చు.

చిన్నారులకు సత్యసాయి చిరకాల కానుక!

■ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు బృహత్తర పథకం

ఈనాడు, పుట్టపర్తి: సత్యసాయి శతజయంతి ఉత్సవాలు చిన్నారులకు ఎప్పటికీ గుర్తుండిపోనున్నాయి. సామాజిక అవసరాలను గుర్తించి.. ట్రస్టు ద్వారా పేద బతుకుల బాగుకు ఎన్నో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టి ప్రజల గుండెల్లో కొలువయ్యారు సత్యసాయి. ఆయన చూపిన బాటలోనే పయనిస్తూ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మరో బృహత్తర పథకానికి రూపకల్పన చేసింది.

● ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలికల వివరాలు ఇవ్వాలని మహిళల జాతీయ సేవా సమన్వయకర్త డాక్టర్ శశిబాల ఇటీవల శ్రీసత్యసాయి జిల్లా విద్యాధికారి కిష్టప్పకు లేఖ రాశారు. సెంట్రల్ ట్రస్టు, సత్యసాయి సేవా సంస్థలు శతజయంతి ఉత్సవాల సందర్భంగా విద్య, వైద్య, సామాజిక రంగాల్లో దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక చేస్తున్నాయని, ఇందులో భాగంగా బాలికల కోసం పథకాన్ని రూపకల్పన చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థిక భరోసా..

ఆడపిల్లల ఉత్తమ భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన అమలు చేస్తోంది. బాలికా విద్య, వివాహ ఖర్చులకు ఆర్థిక భద్రత కల్పించడమే పథకం లక్ష్యం. బాలికకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఉన్నత విద్య కోసం బ్యాలెన్స్‌లో 50 శాతం ఉపసంహరించుకోవచ్చు. 21 ఏళ్లు నిండిన తర్వాత పూర్తి మొత్తం వడ్డీతో సహా తీసుకోవచ్చు. ఒకేసారి డిపాజిట్ చేస్తే 18, లేదా 21 ఏళ్ల తర్వాత పెద్దమొత్తంలో చేతికి డబ్బు అందుతుందని సెంట్రల్ ట్రస్టు భావిస్తోంది.



ప్రధాని మోదీ ప్రకటించే అవకాశం!

శ్రీసత్యసాయి జిల్లాలో 3,811 మంది పదేళ్లలోపు బాలికలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు వారి వివరాలను ట్రస్టు నిర్వాహకులకు అందించారు. తపాలా అధికారులు ఆయా పోస్టాఫీసుల్లో బాలికల పేరిట ఖాతాలు తెరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మండల ప్రాతిపదికగా ఆయా పోస్టాఫీసుల్లో బాలికల పేరిట ఒకేసారి కొంత మొత్తాన్ని డిపాజిట్ చేయాలని యోచిస్తున్నారు. ఈ అంశాన్ని ఈనెల 19న పుట్టపర్తిలో జరిగే మహిళా దినోత్సవంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించనున్నట్లు సమాచారం. ఈ పథకం శ్రీసత్యసాయి జిల్లాకే పరిమితమా.. ఉమ్మడి అనంత జిల్లాకు కూడానా? లేదంటే రాయలసీమకు వర్తింపజేస్తారా? అన్న విషయం ఈనెల 19న తెలియనుంది.

ఎన్టీఆర్ వైద్యసేవ ఇన్‌ఛార్జి కోఆర్డినేటర్‌గా గంగాధర్‌రెడ్డి

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లెప్రసీ విభాగం మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న గంగాధర్‌రెడ్డికి ఎన్టీఆర్ వైద్యసేవ ఇన్‌ఛార్జి కోఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు అక్కడ పనిచేస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి ఫారిన్ సర్వీస్ గడువు ముగియటంతో ఆయన మాతృశాఖ డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు వెళ్లిపోయారు. ఈ క్రమంలో నూతనంగా ఎవరినీ నియమించకపోవటంతో కలెక్టర్ ఆనంద్ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా కలెక్టర్‌కు డీఎంహెచ్‌వో ఆయన ఒకరి పేరునే సూచించడంతో ఇన్‌ఛార్జిగా నియమించారు. ఈ పోస్టును తెచ్చుకోవటానికి ఎక్కువ మంది పోటీ పడుతుండటం గమనార్హం. డీఎంహెచ్‌వో శాఖలో పనిచేస్తున్న ఇతర వైద్యులపై మొగ్గుచూపకుండా ఆ వైద్యుడి ఒక్కపేరునే సిఫార్సు చేయటంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. డీఎంహెచ్‌వోను ఈ అంశంపై వివరణ కోరగా ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ ఫారిన్ సర్వీస్ కాలం పూర్తైందని ఈ క్రమంలో ఆయన కలెక్టర్‌కు విషయాన్ని నివేదించారని తెలిపారు. తాను చేస్తానని తెలుపుతూ గంగాధర్‌రెడ్డి లేఖ ఇచ్చారని అదే లేఖను తాను కలెక్టర్‌కు సిఫార్సు చేశానని తెలిపారు.

కొడికొండ వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించండి

■ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బాలకృష్ణ

హిందూపురం, చిలమత్తూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరవేస్తూ అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే బాలకృష్ణ సూచించారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే కొడికొండ సమీపంలోని హిల్స్‌గెస్ట్ హౌస్‌లో చిలమత్తూరు మండలానికి చెందిన అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ప్రధానంగా రెవెన్యూ పరంగా వచ్చే సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, గ్రామాల్లో విద్యుత్తు కోతలు లేకుండా చూడాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఎంత భూమి సేకరిస్తున్నారు. వారికి ఏమేరకు పరిష్కారం అందించారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకొన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా గ్రామ సచివాలయం, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కార్యదర్శి వీరయ్య, మండలంలోని అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావేదిక రద్దు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి శతజయంత్యుత్సవాల నేపథ్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులను సమర్పించేందుకు జిల్లా పోలీస్ కార్యాలయానికి రావద్దని ప్రకటనలో తెలిపారు.

పూర్తికాని పనులు.. ప్రయాణికులకు అగచాట్లు

■ రైల్వే ఉపరితల వంతెనకు గ్రహణం

చాకర్లపల్లి వద్ద అసంపూర్తిగా రైల్వే వంతెన

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లి మండలం చాకర్లపల్లి రైల్వే గేటు ఉపరితల వంతెన నిర్మాణ పనులు ఏడేళ్లుగా నత్తనడకన కొనసా..గుతూనే ఉన్నాయి. దీంతో రోజూ పెద్దఎత్తున వాహనాల చోదకులు, ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు నరకయాతన పడుతున్నారు. అయినా ఇక్కడి వంతెన నిర్మాణ పనుల గురించి పట్టించుకొనే వారే కరవయ్యారు.

వైకాపా ప్రభుత్వం నిధులివ్వక..

వంతెన నిర్మాణానికి 2019లో అప్పటి ఎమ్మెల్యే బీకే పార్థసారథి, రైల్వే, ర.భ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు భూమిపూజ చేశారు. రెండేళ్ల కరోనా మహమ్మారి విజృంభించడంతో పనులు నిలిచిపోగా, అనంతరం వంతెన నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగాయి. వైకాపా పాలనలో ప్రభుత్వం రూ.5 కోట్లు నిధులు విడుదల చేయకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం చొరవతీసుకొని నిధులు విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.

> వంతెన నిర్మాణ ప్రారంభం : 2019
> కేటాయింపు : రైల్వే శాఖ రూ.18 కోట్లు
> రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు

నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులే..

చాకర్లపల్లి మీదుగా వెళ్తున్న ప్రధాన ర.భ రహదారి కావడం, ఆపై రైల్వే లైన్ అనంతపురం-హిందూపురం, బెంగళూరు-హైదరాబాద్, ముంబయి, గుంతకల్లు, గుల్బర్గా రాకపోకలకు ఇది ముఖ్యమైన లైన్ కావడంతో ప్రతిరోజూ గంటల పాటు రైల్వే గేటు వేయాల్సి వస్తోంది. ప్రతి రోజూ 150 వరకు వివిధ రైళ్లు, గూడ్సులు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రతి అర గంటకు ఒకసారి కనీసం 10 నిమిషాల వరకు గేటు పడుతోంది.

రైల్వేశాఖ సహాయ మంత్రి హామీ నెరవేరేనా..?

ఈఏడాది జనవరిలో పెనుకొండ రైల్వే ఉపరితల వంతెన ప్రారంభోత్సవానికి హాజరైన రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న ఇక్కడి వంతెన నిర్మాణ పనులను ఎంపీ బీకే పార్థసారథితో కలసి పరిశీలించారు. మొత్తం రైల్వే శాఖ నిధులతోనే ఈఏడాది డిసెంబరులోపు పనులను తప్పక పూర్తి చేయిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అయినా వంతెన నిర్మాణ పనులు జోరందుకోవడం లేదు.

పాఠం వినేదెలా.. పాట్లు తప్పేదెలా?

తలుపుల మండలం వీరప్పగారిపల్లిలో ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో నాడు-నేడు కింద చేపట్టిన భవన నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదు. గత్యంతరం లేక అంగన్‌వాడీ కేంద్రంలో బడి నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒకే గదిలోనే18 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. అక్కడే తొమ్మిది చిన్నారులు, ఆయా ఉంటున్నారు. ఓ వైపు చిన్నారుల గోల.. మరోవైపు ఎవరి పాఠం వినాలో అర్థం కాక విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, తలుపుల**

పెద్ద కొలువులు.. చేయలేరు ప్రతిపాదనలు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం పురపాలక సంఘంలో ఒక మున్సిపల్ కార్యానిర్వాహక ఇంజినీర్(ఈఈ), ముగ్గురు డీఈలు, ముగ్గురు ఏఈలు, 40 మంది సచివాలయ ఇంజినీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వంద మందికి పైగా సిబ్బంది పని చేస్తున్నారు. వీరికి పట్టణంపై సమగ్ర అవగాహన ఉంది. మున్సిపల్ ఇంజినీర్ మొదలు కొని సచివాలయ ఇంజినీర్ల వరకు అందరూ ఆ విభాగంలో గ్రాడ్యుయేట్లే. వీరందరి జీతభత్యాలు ఏడాదికి రూ.5 కోట్ల పైమాటే. ప్రతి పట్టణంలోనూ పట్టణ పరిధిని బట్టి ఇదే స్థాయిలో ఇంజినీరింగ్ విభాగంలో అధికారులు, సిబ్బంది పని చేస్తుంటారు.

■ చిన్న పనికి సైతం కన్సల్టెంట్లకు అప్పగింత

★ హిందూపురం పట్టణంలో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసే కొలనును అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో అహుడా రూ.1.5 కోట్లు మంజూరు చేసింది. ఈ పనికి సంబంధించిన ప్రతిపాదనల తయారీకి కన్సల్టెంట్లను పిలుస్తూ ఓ ప్రధాన తెలుగు దిన పత్రికతో పాటు ఓ అగ్ర ఆంగ్ల పత్రికలో టెండర్లు పిలిచారు. మూడు సంస్థలు ముందుకురావడంతో వారిలో ఒకరిని ఎంపిక చేసి, ప్రతిపాదనల తయారీని అప్పగించారు. వీటన్నింటికీ కలిపి దాదాపు రూ.3 లక్షలు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ప్రతిపాదనలు తయారు చేసేవారు సమాచారాన్ని అంతా స్థానిక అధికారుల నుంచే సేకరించి చేస్తారు. ఇంతమంది ఇంజినీరింగ్ చదివినవారు ఉండి, చిన్న పనికి సైతం కన్సల్టెంట్లను పిలవడం విస్మయానికి గురి చేస్తోంది.

★ ఇది ఒక్కటే కాదు రూ.3 కోట్లతో నిర్మించే రహదారికి, రూ.5 కోట్లతో కట్టే నీటి ట్యాంక్‌కు ప్రతిపాదనల తయారీ కన్సల్టెంట్లతోనే. ప్రతిపాదనలు తయారు చేసే వారికి పని విలువలో ఒక్క శాతం ఇవ్వాల్సి వస్తోంది.

★ ఒక్క హిందూపురంలోనే కాదు.. అన్ని మున్సిపాల్టీల్లోనూ ఇదే తీరు. ఏటా కోట్లాది రూపాయలు జీతభత్యాలకు వెచ్చిస్తున్నా, బీటెక్, ఎంటెక్ చదివిన వారు ఉన్నా, చిన్నచిన్న పనులకు ప్రతిపాదనలు తయారు చేయకపోవడం వెనుక ఆంతర్యమేమిటో ఎవరికీ అర్థం కావడం లేదు.



విభిన్న ప్రయోజనం..

● ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనాలు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుస్తోంది. మొదటి నెల నుంచే పింఛన్ రూ.6 వేలకు పెంచారు. తాజాగా విభిన్న ప్రతిభావంతులు స్వశక్తితో ఎక్కడికైనా వెళ్లడానికి రూ.1.20 లక్షల నుంచి రూ.1.30 లక్షల విలువ చేసే మూడు చక్రాల మోటారు వాహనాలు ఉచితంగా అందజేయనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడానికి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అర్హులు ఎవరంటే..

■ 25 నవంబరు 2025 నాటికి 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు ఉండాలి.
■ 70 శాతం అంతకంటే ఎక్కువ అంగవైకల్యం
■ వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షలు
■ అనుకూల వాహనం నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు
■ ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల ద్వారా ఇప్పటికే మోటరైజ్డ్ వాహనం తన పేరు మీద ఉండకూడదు
■ సహాయ ఉపకరణాలతో నడవని వారు అర్హులు కాదు

ఇవీ జత చేయాలి

■ వికలాంగుల ధ్రువపత్రం, ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సి సర్టిఫికెట్, కుల (వర్తిస్తే), తాజా ఆదాయ ధ్రువపత్రం, విద్యార్థులు అయితే బోనఫైడ్ సర్టిఫికెట్, స్వయం ఉపాధి వారు అయితే ఉపాధి ధ్రువపత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ఇంతకు ముందు వాహనం పొందలేదని స్వయ ప్రకటన.

> **దరఖాస్తు చివరి తేది:** 25, నవంబరు 2025
> **దరఖాస్తు వెబ్‌సైట్:** www.apdascac.ap.gov.in
> **మంజూరు అయ్యే వాహనాలు:** 140
> **అనంతపురం:** 80
> **ఒక్కో నియోజకవర్గానికి:** 10
> **శ్రీసత్యసాయి:** 60
> **ఒక్కో నియోజకవర్గానికి:** 10

పారదర్శకంగా ప్రక్రియ

- అర్చన, సహాయ సంచాలకులు

ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉంటుంది. ప్రకటించిన నియమ నిబంధనలు తప్పనిసరి. జేసీ అధ్యక్షత వహించే జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తులు పరిశీలన, ఎంపిక పూర్తి చేస్తాం.

ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు బిర్సాముండా జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. శనివారం కలెక్టరేట్లో జన జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ సూర్యనారాయణ రెడ్డి, ఏవో వెంకటనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమాధికారి మోహన్‌రామ్, ఎస్‌డీసీ రామసుబ్బయ్య పాల్గొన్నారు.

(c) eenadu

ఈ-స్టాంపింగ్ ఏజెన్సీలు, వెండర్ల లావాదేవీలపై ఆరా

తపోవనం: ఈ-స్టాంపింగ్ అమ్మకాల్లో కళ్యాణదుర్గంలో చోటుచేసుకున్న అక్రమాల నేపథ్యంలో వెండర్లు, ఏజెన్సీలపై స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అధికారులు నిఘా పెట్టారు. కర్నూలు నుంచి వచ్చిన అధికారుల బృందం రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని ఏజెన్సీలు, వెండర్ల అమ్మకాలపై ఆరా తీశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోకి వచ్చే వెండర్ల అమ్మకాలను సబ్ రిజిస్ట్రార్లు నిశితంగా పరిశీలించారు. స్టాంపు కాగితాల నిల్వలు, అమ్మకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఏజెన్సీల లావాదేవీలను కూడా స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అధికారులు సమగ్రంగా పరిశీలించినట్లు తెలిసింది. ఆ కార్పొరేషన్ ద్వారానే ఈ-స్టాంపింగ్ కాగితాలు సరఫరా చేస్తారు. కళ్యాణదుర్గంలో ఏజెన్సీ నిర్వాహకుడు ఈ-స్టాంపింగ్ అమ్మకాల్లో భారీగా అక్రమాలకు పాల్పడటంతో ప్రత్యేక నిఘా పెట్టారు. అక్రమాలకు పాల్పడిన ఒక ఏజెన్సీని సీజ్ చేసినట్లు తెలిసింది.

తైక్వాండో తూటాలు..
కిక్ కొడితే పతకాలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: వారు కిక్ కొడితే చాలు.. ప్రత్యర్థులు చిత్తుకావాల్సిందే. పోటీలు ఏవైనా తలపడితే పతకాలు వారిని వెతుక్కుంటూ వస్తాయి. యుద్ధకళల్లో ఒక్కటైన తైక్వాండో క్రీడలో రాటుదేలుతున్నారు. ఆత్మరక్షణ కోసం అరంగేట్రం చేసిన ఆ ముగ్గురు క్రీడాకారులు తైక్వాండోలో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడల తైక్వాండో పోటీల్లో స్వర్ణమీనమై మెరిశారు. ఫలితంగా ముగ్గురిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

ఆత్మరక్షణకు తర్ఫీదు పొంది..

అనంతపురం నగరానికి చెందిన ఎం.శ్రీనివాస్‌నాయక్ కూతురు **తేజస్వి.** ప్రశాంతి పాఠశాలలో చదువుతూ తైక్వాండో క్రీడను ఆత్మరక్షణ కోసం తర్ఫీదు పొందింది. మూడేళ్లలో మూడు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటింది. పంజాబ్, హరియాణా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో జరిగిన జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించింది. గత ఏడాది అండర్-14 విభాగం పాఠశాల క్రీడల తైక్వాండో పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. అరుణాచల్‌ప్రదేశ్‌లో జరగనున్న జాతీయ పాఠశాల క్రీడలకు ఎంపికైంది.

తైక్వాండో పోటీల ప్రదర్శన

ఏడుసార్లు అర్హత

అనంతపురం నగరానికి చెందిన ఎల్.జనార్దన్‌రెడ్డి కుమారుడు **ఎల్.గౌతంకృష్ణారెడ్డి** వరుసగా ఏడోసారి జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు. మధ్యప్రదేశ్, ఔరంగాబాద్, ఉత్తర్‌ప్రదేశ్, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన జాతీయస్థాయి జూనియర్ తైక్వాండో పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడు. సబ్‌జూనియర్, జూనియర్ విభాగాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఏడుసార్లు బంగారు పతకాలు కైవసం చేసుకున్నాడు. అరుణాచల్‌ప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పాఠశాల క్రీడల తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు.

స్వర్ణాలు.. ప్రశంసలు

నగరానికి చెందిన **వి.హరిచరణ్‌తేజ్** వరుసగా మూడోసారి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. గతంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో జరిగిన జాతీయ జూనియర్ తైక్వాండో పోటీలకు ఎంపికై రాణించాడు. గత ఏడాది తిరుపతి, విజయనగరాల్లో జరిగిన పోటీల్లో కూడా స్వర్ణాలు సాధించి ప్రశంసలు అందుకున్నాడు. తాజాగా మరోసారి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ముగ్గురిని తైక్వాండో సంఘం సభ్యులు శాంతరాజ్, రామాంజనేయులు అభినందించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 16న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉదయం ఆరు గంటలకు స్వామివారి సాధారణ దర్శనం. ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య స్వర్ణకవచ, అభిషేక పూజలు చేస్తారు. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

వైభవంగా నేమకల్లులో రథోత్సవం

నేమకల్లు ఆంజనేయుడు

ఆలయంలో కార్తిక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

బొమ్మనహళ్, న్యూస్‌టుడే: నేమకల్లు ఆంజనేయస్వామి పూల రథోత్సవం శనివారం రాత్రి వైభవంగా సాగింది. భక్తులు స్వామివారికి ప్రత్యేక జలంతో అభిషేకం నిర్వహించారు. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్, సంతోష్‌కుమార్, ఆధ్వర్యంలో మహామంగళహారతి నిర్వహించారు. పూలరథోత్సవం గ్రామ బొడ్రాయి వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనాథ్, ఎంపీటీసీ చిక్కన్న, సర్పంచి పరమేష్, మాజీ ధర్మకర్తలు కాశీనాథ్, బసప్ప, శంతయ్య, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, చంద్రన్న పాల్గొన్నారు.

వైకాపా నాయకుడి కవ్వింపు మాటలు..

ఆగ్రహంతో కార్యాలయంపై తెదేపా కార్యకర్తల దాడి

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: నల్లై ఏళ్లుగా ఎవడికో... హైదరాబాద్‌లో నివాసం ఉండే వాడికి హిందూపురం ప్రజలు బానిసలుగా బతుకుతున్నారని, వాడు ఎలాంటి అభివృద్ధి చేయలేదంటూ, బానిస బతుకులు మార్చుకోవాలంటూ వైకాపా సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి ఎమ్మెల్యే బాలకృష్ణపై శనివారం మధ్యాహ్నం లేపాక్షి మండలం శిరివరంలో ఓ కార్యక్రమంలో అనుచిత వ్యాఖ్యలు చేయడం వివాదస్పదంగా మారింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడమేగాక, వాటిని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వంద కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన సమయంలో వైకాపా నేత కవ్వింపు మాటలు తెదేపా కార్యకర్తల్లో ఆగ్రహాన్ని రగిల్చాయి. దీంతో కొందరు నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని వైకాపా నియోజకవర్గ కార్యాలయం వద్దకు శనివారం సాయంకాలం వెళ్లారు. కార్యాలయం అద్దాలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న కొన్ని వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకొన్నారు. అక్కడ నుంచి ర్యాలీగా ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని బైఠాయించి, ఎమ్మెల్యే బాలకృష్ణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు ఇచ్చారు.

ధర్నా చేస్తున్న తెదేపా నాయకులు

తెదేపా నాయకుల నిరసన

ఎమ్మెల్యే బాలకృష్ణ నేతృత్వంలో హిందూపురం అభివృద్ధి చెందుతుంటే, జగ తమకు, పార్టీకి పుట్టగతులు ఉండవని, శంకుస్థాపనలపై ప్రజల్లో చర్చ జరుగుతుందని తప్పుదారి పట్టించేందుకు వైకాపా నాయకుడు వేణురెడ్డి కుట్రలు పన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని తెదేపా నాయకులు మండిపడ్డారు. బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, హిందూపురం ప్రజలను బానిసలు అంటూ మాట్లాడడాన్ని నిరసిస్తూ తెదేపా శ్రేణులు శనివారం రాత్రి అంబేడ్కర్ కూడలిలో నిరసన తెలిపారు. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వేణురెడ్డి గత చరిత్ర ఏమిటో తెలుసుకోవాలని, ఇసుక మాఫియా దందా మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. ఎవరి హయాంలో హిందూపురం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కవ్వింపు చర్యలకు దిగితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

పేదల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తాం

మేరీ వటమట్టమ్, బబ్లూ గంగూలి

దివ్యాంగులను సన్మానించిన టింబక్టు వ్యవస్థాపకులు మేరీ, బబ్లూ గంగూలి

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: టింబక్టు కలెక్టివ్ సంస్థ 35వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం ఉదయం ప్రారంభమైన వేడుకలు శనివారం ఉదయం వరకు కొనసాగాయి. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రముఖుల ప్రసంగాలు, స్టాళ్ల ప్రదర్శన, జానపద, సాంస్కృతిక కళల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు ప్రాచీన కళల ప్రదర్శన పౌరాణిక నాటక ప్రదర్శనలు, తోలు బొమ్మలాట ద్వారా రామాయణ ఘట్టం, చెక్కభజన, కోలాటం, కీలు గుర్రాల నృత్యప్రదర్శన, డప్పు ఉరుముల వాయిద్యాలతో వేడుక నిర్వహించారు. గ్రామంలో ప్రాచీన కళల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. సంస్థ అభ్యున్నతి కోసం పాటుపడిన వారిని టింబక్టు వ్యవస్థాపకులు మేరీ వటమట్టమ్, బబ్లూ గంగూలి ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. 35 ఏళ్ల వార్షికోత్సవ స్ఫూర్తితో సంస్థ అభివృద్ధికి, పేద ప్రజల ప్రగతికి కృషి చేయాలని కోరారు. టింబక్టు కార్యక్రమాల నిర్వహణ ప్రతినిధులు, సభ్యులు, కళల ప్రదర్శన తిలకించేందుకు మండలం నుంచేగాక వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

సంప్రదాయ నృత్య ప్రదర్శన

డి.ఫార్మసీలో ప్రవేశానికి 19న స్పాట్ అడ్మిషన్

హిందూపురం: స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డి.ఫార్మసి ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జీకేఎం నాయుడు తెలిపారు. ఈ నెల 17, 18 తేదీల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని, ఆసక్తి ఉన్న వారు ఇంటర్మీడియట్‌లో బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణత సాధించినవారు అర్హులన్నారు. విద్యార్థులు పదోతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఒరిజినల్ టీసీతో పాటు రెండు జతల నకలు పత్రాలు తీసుకొని స్పాట్ అడ్మిషన్‌కు హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 7799565711 నంబరుకు సంప్రదించాలన్నారు.

పుట్టపర్తి పురపాలక సంఘము

"ఇ" ప్రొక్యూర్‌మెంట్

టెండరు నోటీసు నెం. 64/2025/E1 తేది: 15-11-2025

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది.

పనిపేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తము
DMF నిధులు	1 నెం	46.00 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 17-11-2025 ఉ॥ 10-30 గం॥లకు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది : 19-11-2025 సా॥ 5-00 గం॥లకు

బిడ్ తెరిచే తేది : 19-11-2025 సా॥ 5-30 గం॥లకు

తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా:- కమిషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం. 9515133115

Note: Any Addendum/ Corrigendum / Bid Clarification/ Time Extension shall be issued on the website only. No separate process Notification shall be issued.

సం/- కమిషనర్, పుట్టపర్తి మునిసిపాలిటి

ఆశలు చిగురించి...

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో పది రోజులుగా టమాటా ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. నిత్యం 2 వేలు టన్నులు పైచిలుకు టమాటాలు మార్కెట్‌కు వస్తున్నాయి. ఇతర మార్కెట్లకు ఎగుమతులు పెరగడం, వ్యాపారులు రావడంతో ధరలు పెరుగుతున్నాయి. ఈనెల 7నుంచి ధరలు పెరుగుతూనే ఉండటం గమనార్హం.

15 కిలోల బాక్సు కనిష్ఠ, గరిష్ఠ ధర ఇలా...

ఈనెల 10న రూ.195-390, 11న రూ.180-420, 12న రూ.195-495, 13న రూ.300-600, 14న రూ.300-444, 15న రూ.360-660

- న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

ఆక్రమణ గుర్తించి..

రామగిరి మండల పరిధి ఆర్.కొత్తపల్లిలో గ్రామ కంఠం భూమి కబ్జాకు గురైందని గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో శనివారం సిబ్బంది సర్వే చేపట్టారు. సర్వే నంబరు 261లో 13.31 ఎకరాల భూమి ఉందని ఇందులో 1.5 ఎకరాల భూమిని గత ప్రభుత్వంలో స్థానిక వైకాపా నేత ఆక్రమించి, అప్పటి వీఆర్వో సహకారంతో ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారని గ్రామస్థులు సచివాలయ, రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో సర్వే చేపట్టినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆక్రమణకు గురైన గ్రామకంఠం భూమని స్వాధీనం చేసుకోవాలని వారు ఫిర్యాదు చేశారు. దీనిపై పరిశీలిస్తున్నామని, విచారణ చేసి చర్యలు చేపడుతామని తహసీల్దార్ రవికుమార్ పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, రామగిరి**

ఎరువుల అక్రమ నిల్వల నియంత్రణకు తనిఖీ బృందాలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో రబీ సీజన్‌లో రసాయన ఎరువుల అక్రమ నిల్వల నియంత్రణ, నాణ్యతను పరిశీలించేందుకు అంతర్గత తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఒక డివిజన్ ఏడీఏను మరో డివిజన్‌కు నియమించారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెలాఖరు వరకు తనిఖీలు చేసి, నివేదిక అందజేయాలని జేడీఏ ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా దుకాణాల్లో ఎరువుల నాణ్యత, నిల్వలు, అమ్మకాలు, రిజిస్టర్లు, బిల్లులు, ఇన్వాయిస్, ఇతర ప్రాంతాలకు ఎరువులు తరలించడం, ఎక్కువ ధరలకు అమ్ముకోవడం, అక్రమ నిల్వలు, రైతులకు కాకుండా ఇతర అవసరాలకు వాడకం, మిక్సింగ్ ప్లాంట్లకు తరలించడం, లైసెన్సులు, అక్రమంగా ఎరువులు తరలించడం, అనుమతి లేకుండా ఎరువుల అమ్మకం, బస్తా తూకాలు, డిమాండు లేకున్నా ఎరువులు అంటగట్టడం, తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు ఇవ్వాలని జేడీఏ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కళ్యాణదుర్గం వ్యవసాయ సబ్ డివిజన్‌కు తాడిపత్రి డివిజన్ ఏడీఏ రవి, అనంతపురం డివిజన్‌కు గుత్తి ఏడీఏ వెంకట్రాముడు, రాయదుర్గం డివిజన్‌కు ఉరవకొండ డివిజన్ ఏడీఏ సత్యనారాయణ, ఉరవకొండ డివిజన్‌కు కళ్యాణదుర్గం ఏడీఏ యల్లప్ప, తాడిపత్రి డివిజన్‌కు రాయదుర్గం డివిజన్ ఏడీఏ పద్మజ, గుత్తి డివిజన్‌కు అనంతపురం డివిజన్ ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ నియమించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి దుర్మరణం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గుడిపల్లి పారిశ్రామికవాడలో ఎస్ఎల్‌ఏపీ పరిశ్రమ ఎదుట జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని గోనిపేటతండాకు చెందిన ప్రభాకర్ నాయక్(40) శుక్రవారం రాత్రి దుర్మరణం పాలయ్యాడు. రామచంద్ర నాయక్ కుమారుడైన ఆయనకు కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదు. దీంతో ఇక్కడి రహదారి వెంబడి నడిచి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తల, ముఖానికి తీవ్ర గాయాలతో మృత్యువాత పడ్డారని ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు. మొదట గుర్తుతెలియని వ్యక్తిగా శనివారం సామాజిక మాధ్యమాల్లో అతని వివరాలను పోలీసులు ఉంచడంతో కుటుంబ సభ్యులు గుర్తించి, పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి చేరుకొని బోరున విలపించారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

చంద్రగిరి, న్యూస్‌టుడే: అంతరాష్ట్ర దొంగల ముఠాను చంద్రగిరి పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం నిందితులను అరెస్టు చూపి కేసు వివరాలను డీఎస్పీ బి.ప్రసాద్ మీడియాకు వివరించారు. సీఐ సురేష్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సైలు రవీంద్రనాథ్, అనిత, మురళి సిబ్బందితో బృందాలుగా ఏర్పడి రామిరెడ్డిపల్లి పంచాయతీ కేఎంఎం ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో తనిఖీలు నిర్వహించారు. తిరుపతి నుంచి పీలేరు వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న ముగ్గురిని పట్టుకుని విచారించడంతో చోరీల విషయం బహిర్గతమైంది. నిందితుల నుంచి తిరుపతి గ్రామీణ మండలంలోని ఓ ఇంట్లో దోచుకున్న రూ.7 లక్షలు విలువైన 50 గ్రాముల బంగారు, 1100 గ్రాముల వెండి వస్తువులు, నగదు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన ఆంజనేయులు, తిరుపతికి చెందిన సత్యసారథి, చాట్ల నరేంద్ర(26)గా గుర్తించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తలుపుల, న్యూస్‌టుడే: వేపమానిపేట పంచాయతీ గంజివారిపల్లి సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఏఎస్సై గుర్రప్ప కథనం ప్రకారం.. ఈదులకుంట్లపల్లికి చెందిన వెంకటనారాయణ(50) పని నిమిత్తం తలుపులకు వచ్చి తిరిగి వెళ్తుండగా గంజివారిపల్లి వద్ద మర్రిచెట్టు సమీపంలోకి రాగానే పులిగుండ్లపల్లి పంచాయతీ జ్యోతివాండ్లపల్లికి చెందిన వంశీ, పవన్, ఇద్దరు యువకులు ఎదురుగా ద్విచక్రవాహనంలో వచ్చి ఢీకొనడంతో మృత్యువాత పడ్డారు. యువకులిద్దరికీ స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

'ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై అనుచితంగా మాట్లాడితే ఊరుకోం'

ధర్మవరం, న్యూస్‌టుడే: అటవీ భూములను కబ్జా చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బాగోతాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బయటపెట్టడంతో జీర్ణించుకోలేక ఉప ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అటవీ భూములు కబ్జా చేయలేదని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిరూపించుకోవాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, ఇలాగే మాట్లాడితే జనసైనికులు తగిన బుద్ధి చెబుతారన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: ₹6L/Dist & Join Our Courses @22k, Learn, Refer, Earn-Life time. © 9908881464

HOUSE FOR SALE

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

PLOT FOR SALE

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

ATP Kadiri Rd., Vincent Depaul School Opp 3rd Bit AHUDA North 40ft West 30ft Corner 10 Cents Sale 9581196786.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CS - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

TO LET

FINANCIAL SERVICES

All type of funds: Mortgage (any prop, with/ without income) Projects, takeover, startup, Cheq bounce, Subsidy, fin for Busi/High Salary. Low int. Ct. 9019388175.

JOBS

PEOPLE CARE

OLD AGE HOME

REAL ESTATE

గమనిక

8008709784



ఈ-స్టాంపింగ్ ఏజెన్సీలు, వెండర్ల లావాదేవీలపై ఆరా

తపోవనం: ఈ-స్టాంపింగ్ అమ్మకాల్లో కళ్యాణదుర్గంలో చోటుచేసుకున్న అక్రమాల నేపథ్యంలో వెండర్లు, ఏజెన్సీలపై స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అధికారులు నిఘా పెట్టారు. కర్నూలు నుంచి వచ్చిన అధికారుల బృందం రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని ఏజెన్సీలు, వెండర్ల అమ్మకాలపై ఆరా తీశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోకి వచ్చే వెండర్ల అమ్మకాలను సబ్ రిజిస్ట్రార్లు నిశితంగా పరిశీలించారు. స్టాంపు కాగితాల నిల్వలు, అమ్మకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఏజెన్సీల లావాదేవీలను కూడా స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అధికారులు సమగ్రంగా పరిశీలించినట్లు తెలిసింది. ఆ కార్పొరేషన్ ద్వారానే ఈ-స్టాంపింగ్ కాగితాలు సరఫరా చేస్తారు. కళ్యాణదుర్గంలో ఏజెన్సీ నిర్వాహకుడు ఈ-స్టాంపింగ్ అమ్మకాల్లో భారీగా అక్రమాలకు పాల్పడటంతో ప్రత్యేక నిఘా పెట్టారు. అక్రమాలకు పాల్పడిన ఒక ఏజెన్సీని సీజ్ చేసినట్లు తెలిసింది.

తైక్వాండో తూటాలు..
కిక్ కొడితే పతకాలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: వారు కిక్ కొడితే చాలు.. ప్రత్యర్థులు చిత్తుకావాల్సిందే. పోటీలు ఏవైనా తలపడితే పతకాలు వారిని వెతుక్కుంటూ వస్తాయి. యుద్ధకళల్లో ఒక్కటైన తైక్వాండో క్రీడలో రాటుదేలుతున్నారు. ఆత్మరక్షణ కోసం అరంగేట్రం చేసిన ఆ ముగ్గురు క్రీడాకారులు తైక్వాండోలో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడల తైక్వాండో పోటీల్లో స్వర్ణమీనమై మెరిశారు. ఫలితంగా ముగ్గురిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

ఆత్మరక్షణకు తర్ఫీదు పొంది..

అనంతపురం నగరానికి చెందిన ఎం.శ్రీనివాస్‌నాయక్ కూతురు **తేజస్వి.** ప్రశాంతి పాఠశాలలో చదువుతూ తైక్వాండో క్రీడను ఆత్మరక్షణ కోసం తర్ఫీదు పొందింది. మూడేళ్లలో మూడు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటింది. పంజాబ్, హరియాణా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో జరిగిన జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించింది. గత ఏడాది అండర్-14 విభాగం పాఠశాల క్రీడల తైక్వాండో పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. అరుణాచల్‌ప్రదేశ్‌లో జరగనున్న జాతీయ పాఠశాల క్రీడలకు ఎంపికైంది.

తైక్వాండో పోటీల ప్రదర్శన

ఏడుసార్లు అర్హత

అనంతపురం నగరానికి చెందిన ఎల్.జనార్దన్‌రెడ్డి కుమారుడు **ఎల్.గౌతంకృష్ణారెడ్డి** వరుసగా ఏడోసారి జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు. మధ్యప్రదేశ్, ఔరంగాబాద్, ఉత్తర్‌ప్రదేశ్, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన జాతీయస్థాయి జూనియర్ తైక్వాండో పోటీల్లో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించాడు. సబ్‌జూనియర్, జూనియర్ విభాగాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఏడుసార్లు బంగారు పతకాలు కైవసం చేసుకున్నాడు. అరుణాచల్‌ప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పాఠశాల క్రీడల తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు.

స్వర్ణాలు.. ప్రశంసలు

నగరానికి చెందిన **వి.హరి చరణ్‌తేజ్** వరుసగా మూడోసారి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. గతంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో జరిగిన జాతీయ జూనియర్ తైక్వాండో పోటీలకు ఎంపికై రాణించాడు. గత ఏడాది తిరుపతి, విజయనగరాల్లో జరిగిన పోటీల్లో కూడా స్వర్ణాలు సాధించి ప్రశంసలు అందుకున్నాడు. తాజాగా మరోసారి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ముగ్గురిని తైక్వాండో సంఘం సభ్యులు శాంతరాజ్, రామాంజనేయులు అభినందించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 16న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైలను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫోటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను పోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉదయం ఆరు గంటలకు స్వామివారి సాధారణ దర్శనం. ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య స్వర్ణకవచ, అభిషేక పూజలు చేస్తారు. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

వైభవంగా నేమకల్లులో రథోత్సవం

నేమకల్లు ఆంజనేయుడు

ఆలయంలో కార్తిక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: నేమకల్లు ఆంజనేయస్వామి పూల రథోత్సవం శనివారం రాత్రి వైభవంగా సాగింది. భక్తులు స్వామివారికి ప్రత్యేక జలంతో అభిషేకం నిర్వహించారు. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్, సంతోష్‌కుమార్, ఆధ్వర్యంలో మహామంగళహారతి నిర్వహించారు. పూలరథోత్సవం గ్రామ బొడ్రాయి వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనాథ్, ఎంపీటీసీ చిక్కన్న, సర్పంచి పరమేష్, మాజీ ధర్మకర్తలు కాశీనాథ్, బసప్ప, శాంతయ్య, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, చంద్రన్న పాల్గొన్నారు.

వైకాపా నాయకుడి కవ్వింపు మాటలు..
ఆగ్రహంతో కార్యాలయంపై తెదేపా కార్యకర్తల దాడి

ధర్నా చేస్తున్న తెదేపా నాయకులు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: నలభై ఏళ్లుగా ఎవరికీ... 'హైదరాబాద్‌లో నివాసం ఉండేవాడికి హిందూపురం ప్రజలు బానిసలుగా బతుకుతున్నారు, వారు ఎలాంటి అభివృద్ధి చేయలేదంటూ, బానిస బతుకులు మార్చుకోవాలంటూ' వైకాపా సమన్వయకర్త దీపికా భర్త వేణురెడ్డి ఎమ్మెల్యే బాలకృష్ణపై శనివారం మధ్యాహ్నం లేపాక్షి మండలం శిరివరంలో ఓ కార్యక్రమంలో అనుచిత వ్యాఖ్యలు చేయడం వివాదస్పదంగా మారింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడమేగాక, వాటిని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వంద కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన సమయంలో వైకాపా నేత కవ్వింపు మాటలు తెదేపా కార్యకర్తల్లో ఆగ్రహాన్ని రగిల్చాయి. దీంతో కొందరు నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని వైకాపా నియోజకవర్గ కార్యాలయం వద్దకు ప్రదర్శనగా వెళ్లి శనివారం సాయంత్రం వెళ్లారు. కార్యాలయం అద్దాలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకొన్న వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకొన్నారు. అక్కడ నుంచి ర్యాలీగా ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని బైఠాయించి, ఎమ్మెల్యే బాలకృష్ణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు ఇచ్చారు.

తెదేపా నాయకుల నిరసన

ఎమ్మెల్యే బాలకృష్ణ నేతృత్వంలో హిందూపురం అభివృద్ధి చెందుతుంటే, ఇక తమకు, పార్టీకి భవిష్యత్తు ఉండదని, శంకుస్థాపనలపై ప్రజల్లో చర్చ జరుగుతుండగా తప్పుదారి పట్టించేందుకు వైకాపా నాయకుడు వేణురెడ్డి కుట్రలు పన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని తెదేపా నాయకులు మండిపడ్డారు. బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, హిందూపురం ప్రజలను బానిసలుగా అంటూ మాట్లాడటాన్ని నిరసిస్తూ తెదేపా శ్రేణులు శనివారం రాత్రి అంబేడ్కర్ కూడలిలో నిరసన తెలిపారు. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వేణురెడ్డి గత చరిత్ర ఏమిటో తెలుసుకోవాలని, ఇసుక మాఫియా దందా మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. ఎవరి హయాంలో హిందూపురం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కవ్వింపు చర్యలకు దిగితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

పేదల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తాం
మేరీ వటమట్టమ్, బబ్లూ గంగూలి

దివ్యాంగులను సన్మానించిన టింబక్టు వ్యవస్థాపకులు మేరీ, బబ్లూ గంగూలి

సంప్రదాయ నృత్య ప్రదర్శన

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: టింబక్టు కలెక్టివ్ సంస్థ 35వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం ఉదయం ప్రారంభమైన వేడుకలు శనివారం ఉదయం వరకు కొనసాగాయి. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రముఖుల ప్రసంగాలు, స్టాళ్ల ప్రదర్శన, జానపద, సాంస్కృతిక కళల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు ప్రాచీన కళల ప్రదర్శన పౌరాణిక నాటక ప్రదర్శనలు, తోలు బొమ్మలాట ద్వారా రామాయణ మహాభారతం, చెక్కభజన, కోలాటం, కీలు గుర్రాల నృత్యప్రదర్శన, డప్పు ఉరుముల వాయిద్యాలతో వేడుక నిర్వహించారు. గ్రామంలో ప్రాచీన కళల ప్రదర్శన చేయడం ఆనందంగా ఉంది. సంస్థ అభ్యున్నతి కోసం పాటుపడిన వారిని టింబక్టు వ్యవస్థాపకులు మేరీ వటమట్టమ్, బబ్లూ గంగూలి ఘనంగా సన్మానించారు. వారు సేవలను కొనియాడారు. 35 ఏళ్ల వార్షికోత్సవ స్ఫూర్తితో సంస్థ అభివృద్ధికి, పేద ప్రజల ప్రగతికి కృషి చేయాలని కోరారు. టింబక్టు కార్యక్రమాల నిర్వాహక ప్రతినిధులు, సభ్యులు, కళల ప్రదర్శన తిలకించేందుకు మండలం నుంచే కాక వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

డి.ఫార్మసీలో ప్రవేశానికి 19న స్పాట్ అడ్మిషన్

హిందూపురం: స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డి.ఫార్మసీ ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జీకేఎం నాయుడు తెలిపారు. ఈ నెల 17, 18 తేదీల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని, ఆసక్తి ఉన్న వారు ఇంటర్మీడియట్‌లో బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణత సాధించినవారు అర్హులన్నారు. విద్యార్థులు పదోతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఒరిజినల్ టీసీతో పాటు రెండు జతల నకలు పత్రాలు తీసుకొని స్పాట్ అడ్మిషన్‌కు హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 7799565711 నంబరుకు సంప్రదించాలన్నారు.

పుట్టపర్తి పురపాలక సంఘము

"ఇ" ప్రొక్యూర్‌మెంట్

టెండరు నోటీసు నెం. 64/2025/E1 తేదీ: 15-11-2025

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలువబడుచున్నవి.

పనిపేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తము
DMF నిధులు	1 నెం	46.00 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 17-11-2025 ఉ: 10-30 గం:లకు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది: 19-11-2025 సా: 5-00 గం:లకు

బిడ్ తెరచే తేదీ: 19-11-2025 సా: 5-30 గం:లకు

తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా:- కమిషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం. 9515133115

Note: Any Addendum/ Corrigendum / Bid Clarification/ Time Extension shall be issued on the website only. No separate process Notification shall be issued.

సం/- కమిషనర్, పుట్టపర్తి మునిసిపాలిటి

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: © 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! © 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

FINANCIAL SERVICES

All type of funds: Mortgage (any prop, with/ without income) Projects, subsidy, takeover, startup, Cheq fin for Busi/High Salary. Low int. Ct. 9019388175.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము © 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

HOUSE FOR SALE

ATP అనంతటౌన్ షిప్ Opp: శిల్పా లేపాక్షినగర్ నందు 2 BHK ఇల్లు అమ్మకమునకు కలదు. Cell: 8008538019

ATP టౌన్, విద్యుత్‌నగర్-2, హమాలీకాలని దగ్గర, ప్లాటు నెం.88, D.No: 12-5-243 నందుకల గ్రౌండ్ మరియు 1వ ఫ్లోరుతో నిర్మితమై, బోర్ మరియు మున్సిపల్ వాటర్ కనెక్షన్ కల్గిన ఇల్లు అమ్మబడును. Cell: 9441078762.

ఇల్లు అమ్మబడును సర్వేనెం. 212/2, డోర్ నెంబర్: 3-444, స్వార్‌స్టీల్స్ ప్రక్కన, సోమనాథ్‌నగర్, తపోవనం సర్కిల్ ATPలో పడమర ఫేస్ 5 సెంట్లలో గల ఇల్లు సెల్: 9441228059

PLOT FOR SALE

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNSగా రైంట్స్‌వెనుక LP No: 149/90, ప్లాట్ నంబర్ 10 తూర్పుఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 9440285259

ఏటీపీ To చెన్నైరోడ్, అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కాలేజి ఎదురుగా ఇటుకలపల్లి దగ్గరక మర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్రైవేటిట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 9440285259.

ATP Kadiri Rd., Vinsent Depaul School Opp రోడ్ నుంచి 3rd Bit AHUDA అప్రూవ్డ్, North 40ft West 30ft రోడ్, Corner 10 Cents Sale 9581196786.

ATP బైపాస్-హార్మోన్ సిటీ ఆనుకొని రెసిడెన్సియల్ ప్లాట్లు & సాక్షి ప్రెస్ బ్యాక్‌సైడ్ రోడ్డుకి, కమర్షియల్ సైట్ 21 సెంట్లు అమ్మబడును. వాట్సాప్‌కాల్ మాత్రమే. +91 6300772262.

TO LET

ATP కోర్టురోడ్ నందు యూనియన్ బ్యాంక్ వెనుక చైతన్య స్కూలు దగ్గర D.No.8/226. 2BHK Ground Floor తూర్పు వాకిలిగల ఇల్లు బాడుగకు కలదు. Ph No: 9491156796.

JOBS

కదిరి జి-డిజిటల్ షోరూంలో మేనేజర్‌గా పనిచేయుటకు 10 సం.ల సేల్స్ అనుభవం కలిగిన వ్యక్తులు కావలెను. జీతం: 15K+ ఇన్సెంటివ్ Ph:97058 26033.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

సత్య ఇన్‌స్టిట్యూషన్ (కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్) ATP నందు జిల్లా వ్యాప్తంగా PROలు కావలెను. శ్యాలరీ 18K to 25K PM © 9063995989, 9052482559.

కావలెను: M.G.B Mobiles (మహీంద్రా కార్ షోరూమ్) నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు డిగ్రీ పూర్తి చేసినవారు కావలెను. ఆటోమొబైల్ సేల్స్ నందు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొన్నవచ్చును. సంప్ర: 8333929186.

అనంతపురంలో కీర్తి సోలార్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర|| Cell: 84668 87348.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. © 85209 80099,85208 74499.

కర్ణాటక కొప్పళ జిల్లాలో ఉన్న కోళ్ళ ఫారంలో పని చేయుటకు సూపర్‌వైజర్ మరియు ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఫోన్: 7829928044

గౌస్ ఐరన్ మార్ట్ కమలానగర్, ATPలో పనిచేయుటకు Tally పరిజ్ఞానం & అనుభవం కల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సెల్: 9908989802, 9346588769.

అనంతపురం టౌన్‌లో ప్రముఖ కంపెనీ వస్తువులను డెలివరి చేయడానికి స్త్రీ/ పురుషులు అర్జెంటుగా కావలెను. సంప్రదించండి: 8919076891.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. © 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. © 95736 91122.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

సృజనాత్మకతను వెలికితీయడమే ధ్యేయం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిలో కలలు, ఆటలపై ఆసక్తి కనబర్చితే జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కల్యాణ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని రోటరీక్లబ్, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇంజినీర్ రంగారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలపై ఆసక్తికనబరిస్తే వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. అనంతరం చిన్నారుల వేషధారణ, నృత్యం, ఫ్యాషన్‌వాక్ చేయడం ఆకట్టుకుంది. క్లబ్ కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, జిల్లా సహాయ గవర్నర్ సుమంత్, మహిళా విభాగం రోటరీ అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి స్వాతి, సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు కల్యాణ్

లేపాక్షిలో పుస్తక ప్రదర్శన

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయాధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చరవాణులు, టీవీలకు దూరంగా ఉంటూ పుస్తకాలకు దగ్గరగా ఉండాలని సూచించారు. ప్రతిరోజూ గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంచుకోవాలని పేర్కొన్నారు.

లేపాక్షిలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

శరవేగంగా రహదారి పనులు

పుట్టపర్తి సాయిబాబా ప్రశత జయంతి పుట్టినరోజు వేడుకల్లో బాగంగా కోడూరు నుంచి పుట్టపర్తి వరకు రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొడికొండ చెక్‌పోస్టులో పంచాయతీ కార్యదర్శులు బాస్కర్, నాగరాజులు జాతీయ రహదారికి ఇరువైపులా చెత్తాచెదారాన్ని పంచాయతీ సిబ్బందితో తొలగించారు. వీఐపీ, వీవీఐపీలు పుట్టపర్తికి వస్తారని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. **-న్యూస్‌టుడే, చిలమత్తూరు**

రోడ్డు పనులను పరిశీలిస్తున్న అధికారులు

కారు బోల్తా.. ఇద్దరికి స్వల్ప గాయాలు

రొద్దం: పేరూరు - పెనుకొండ ప్రధాన రహదారి కోగిర సమీపంలో శుక్రవారం కారు బోల్తాపడింది. కర్ణాటకలోని పావగడలోని వెంకటమ్మపల్లి గ్రామానికి చెందిన మంజునాథ్ సొంత పనులమీద తిరమణి నుంచి కారులో పెనుకొండకు బయలుదేరారు. శనివారం రాత్రి తిరుగు ప్రయాణంలో కోగిర సమీపంలో కారు అదుపుతప్పి రహదారి పక్కనే గుంతలోకి బోల్తాపడింది. చోదకుడితో పాటు, మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సాయంతో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డ్రోన్‌తో పంటల ఛాయాచిత్రాలు

లేపాక్షి: మండలంలోని లేపాక్షి, చోళసముద్రంలో శనివారం కర్నూలు ట్రిపుల్ ఐటీ ఉపన్యాసకులు నరేష్‌బాబు, సత్యాబాబు, కృష్ణానాయక్‌ల ఆధ్వర్యంలో ఏఐ ద్వారా డ్రోన్‌తో కరవు ప్రభావిత పంటల ఛాయా చిత్రాలను తీసుకున్నారు. వారి వెంట వ్యవసాయాధికారిణి శ్రీలత, తదితరులు ఉన్నారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: ఆదివాసుల హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను నాగినాయనిచెరువు తండాలో శనివారం సర్పంచి ఆంజనేయులు నాయక్, మాజీ సర్పంచి బీలానాయక్, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, ఉప ఎంపీడీవో ప్రేమ్‌కుమార్, తండా వాసులు ఘనంగా జరుపుకొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అధికారులు శుభారాణి, విజయభారతి, కార్యదర్శి రమేశ్, తండావాసులు పాల్గొన్నారు.

మున్సిపల్ బడుల్లో ఉపాధ్యాయుల కొరత

హిందూపురం, న్యూస్‌టుడే: మున్సిపల్ పాఠశాలలను ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నతీకరించినా వీటికి ఉపాధ్యాయులను నియమించకపోవటంతో విద్యాలయాల్లో చదివే పేదవిద్యార్థులు నష్టపోతున్నారని రాష్ట్ర ఏపీఎంటీఎఫ్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సిద్ధగిరిశ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని పద్మశ్రీ కల్లూరుసుబ్బారావు మున్సిపల్ ఒరియంటల్ పాఠశాలలో ఏపీఎంటీఎఫ్ నాయకుల సమావేశం ఏర్పాటు చేసి పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా టీఎండీ అన్సర్‌అహ్మద్, ఉపాధ్యక్షుడు టి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.గోవర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా కేవిఎస్ సుదర్శన్‌రెడ్డితోపాటు జిల్లా కౌన్సిలర్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొంటేనే ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించవచ్చని ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, ఉప ఎంపీడీవో ప్రేమ్‌కుమార్ తెలిపారు. శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమందేపల్లి గ్రామ ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య కార్మికులు, పలు శాఖల సిబ్బంది, కార్యదర్శులు, నాయకులు కలిసి ప్రదర్శన నిర్వహించారు.

కార్మికులు, ఆశా కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ



(c) eenadu

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

ఎమ్మెల్యే బాలయ్యకు ఘనస్వాగతం

బాలకృష్ణకు పూలమాల వేస్తున్న తెదేపా నాయకుడు నాగరాజు యాదవ్

చిలమత్తూరు, న్యూస్‌టుడే : హిందూపురం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా బెంగళూరు నుంచి రోడ్డు మార్గంలో కొడికొండ చెక్‌పోస్టుకు శుక్రవారం ఎమ్మెల్యే బాలకృష్ణ చేరుకున్నారు. ఆయనకు జిల్లా తెదేపా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

పాఠశాల గేటుకు మరమ్మతులు

స్పందనకు వందనం

అగళి, న్యూస్‌టుడే: అగళి ప్రాథమిక పాఠశాల గేటుకు ఇనుప పట్టీలు తెగి ప్రమాదకరంగా మారింది. సమస్యను శుక్రవారం 'పడితే ప్రమాదమే' చిత్రవార్త ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ప్రధానోపాధ్యాయుడు ఓబులపతి స్పందించి సమస్యను పరిష్కరించారు. గేటుకు, ఇనుప పట్టీలకు వెల్డింగ్ పనులు చేయించారు.

కొత్త విద్యుత్తు స్తంభం ఏర్పాటు

మడకశిర గ్రామీణం : మెళవాయి గ్రామ సచివాలయం రోడ్డులో విద్యుత్తు స్తంభం కింది భాగం తుప్పుపట్టి కూలే స్థితిలో ఉండేది. ఈ సమస్యపై ఈనాడులో చిత్రకథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు అధికారులు, స్థానిక లైన్‌మెన్ బాలకృష్ణ పాత స్తంభం తొలగించి కొత్తది ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు 'ఈనాడు'కు, స్పందించిన బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

శిక్షణకు అందరం.. భవితకు సోపానం

బ్యూటీషియన్, క్రాఫ్ట్ తరగతులతో రాణిస్తున్న కస్తూర్బా విద్యార్థినులు

లేపాక్షి, హిందూపురం, న్యూస్‌టుడే: బాలికల్లో డ్రాపౌట్స్ లేకుండా చేయడంతో పాటు అక్షరాస్యత సాధించేందుకు ఏర్పాటు చేసిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు వారి భవిష్యత్తుకు ఉపాధి బాటలు వేస్తున్నాయి. ఈ పాఠశాలల్లో విద్యార్థినులకు చదువుతోపాటు స్వయం ఉపాధి పొందేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా వారిలో ఆత్మస్థైర్యం పెంచడంతో పాటు భవిష్యత్తులో తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తున్నారు. ప్రతి పాఠశాలకు ఇద్దరు వంతున ఒకేషనల్ ఉపాధ్యాయులను నియమించారు.

అందం.. ఆరోగ్యం : లేపాక్షి కస్తూర్బా పాఠశాలలో తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు బ్యూటీ, వెల్‌నెస్ (అందం, ఆరోగ్యం)లో, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు టైలరింగ్, కుట్లు, అల్లికల్లో శిక్షణ ఇస్తున్నారు. తర్ఫీదు పొందిన బాలికలకు ఏడాది చివరలో పరీక్ష సైతం నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వం నుంచి ధ్రువీకరణ పత్రాలు అందించనున్నట్లు పాఠశాల ఎస్‌వో నీలిమ తెలిపారు.

విద్యార్థి దశ నుంచే...

ఆరో తరగతి నుంచే స్వయం ఉపాధిపై విద్యార్థినుల్లో అవగాహన పెంచుతుండడంతో వారిలో చైతన్యం వస్తోంది. దీనికి తోడు ప్రతి తరగతికి వారానికి రెండు పీరియడ్లు కేటాయించడంతో ఏడాది పొడవునా పలు రకాలను నేర్చుకుంటున్నారు. ఉపాధ్యాయిని బ్యూటీ శిక్షణలో ఐబ్రోస్, ఫేస్‌వాష్, క్రీమ్, హెయిర్ స్టైల్, మెహందీ తదితర వాటిల్లో శిక్షణ ఇవ్వడంతో నేర్చుకున్న విద్యార్థినులు పరీక్షలు రాశారు. క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు హ్యాండ్ ఎంబ్రాయిడింగ్, కుట్లు అల్లికల్లో రంగురంగుల బుట్టలు అల్లడం, ఫ్లవర్‌వాజ్‌లు తయారు చేయడం, చేతితో చేసే పలు రకాల వాటిల్లో శిక్షణ ఇస్తున్నారు.

బ్యూటీపై శిక్షణ పొందుతూ..

చేతితో తయారు చేసే వాటిపై దృష్టి

పాఠశాలలో బాలికలకు సరిపడా స్వయం ఉపాధిలో శిక్షణ ఇవ్వడం మాకు వరమే. ఇప్పటివరకు కుట్లు, అల్లికల్లో అన్ని రకాలు నేర్చుకున్నా. భవిష్యత్తులో ఉద్యోగం లేకున్నా పాఠశాలలో నేర్చుకునే ఉపాధి శిక్షణ ఉపయోగపడుతుందనే నమ్మకం ఏర్పడింది. మరింత మందికి నేర్పిస్తా. **-ప్రియదర్శిని, ఎనిమిదో తరగతి**

పట్టు సాధించా..

ఐదేళ్ల పాటు కుట్లు, అల్లికల్లో అన్ని రకాలు నేర్చుకున్నా. ప్రస్తుతం బ్యూటీ అండ్ వెల్‌నెస్‌లో శిక్షణ తీసుకుంటున్నా. ప్రస్తుతం సమాజంలో దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇంటర్ పూర్తయ్యే నాటికి పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకుంటా. ఉద్యోగం రాకుంటే పాఠశాలలో తాను నేర్చుకున్న వాటితో పది మందికి ఉపాధి కల్పించే దిశగా పయనించాలనుంది. **-దివ్యభాయి, ఇంటర్ మొదటి సంవత్సరం**

పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

గోరంట్ల, న్యూస్‌టుడే: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో శనివారం నాలుగు సీసీ కెమెరాలు అమర్చినట్లు ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరప్రసాద్ తెలిపారు. పాఠశాల ఆస్తుల పరిరక్షణ నేపథ్యంలో పోలీసుల సూచనల మేరకు 2001- 02 పూర్వ విద్యార్థులు, భాజపా నాయకుడు చంద్రారెడ్డిల సహకారంతో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఉద్యోగమేళాలో 56 మంది ఎంపిక

మాట్లాడుతన్న ప్రిన్సిపల్ జయప్ప

పెనుకొండ, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో 56మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ జయప్ప పేర్కొన్నారు. జాబ్‌మేళాలో 10 కంపెనీలు పాల్గొనగా 95మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకోసారి నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగం పొందని వారు నిరుత్సాహపడకుండా మరో మూడు నెలల్లో నిర్వహించే జాబ్‌మేళాలలో ఉద్యోగం పొందే విధంగా నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలని కోరారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తేజకుమార్‌రెడ్డి, సమన్వయకర్త గణేశ్, ఐక్యూఏసీ సమన్వయకర్త యశోదరాణి, సీడాప్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'విగ్రహం ఏర్పాటులో నిబంధనలు మరిచారు'

హిందూపురం, న్యూస్‌టుడే: హైకోర్టు ఈనెల 12న స్టే ఇచ్చినా దానిని ఉల్లంఘించి పట్టణంలోని కంచికామాక్షి కల్యాణమండలం వద్ద జేఈ వెంకటస్వామి విగ్రహం ఏర్పాటు చేశారని సాధుచెట్టి సంఘం అధ్యక్షుడు మంగేశ్, కమిటీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విగ్రహం ఏర్పాటు చేసిన స్థలం జాతీయ రహదారిదన్నారు. విగ్రహం ఏర్పాటు విషయంలో కమిటీ ప్రతినిధులను సంప్రదించి ఉంటే తగిన నిర్ణయం తీసుకొనేవారమన్నారు. సమావేశంలో సంఘం నాయకులు శ్రీధర్, మునిరాజ్, బాచి, టి.నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం వడ్డించాలి

గుడిబండ : గుడిబండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నాభోజనం నాణ్యతగా వండి వడ్డించాలని ఉప తహసీల్దార్ రాంభూపాల్‌రెడ్డి, ఉప ఎంపీడీవో నాగరాజునాయక్‌లు సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం ఎస్ఎంసీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఏజెన్సీ నిర్వాహకులను వివరణ అడిగారు. 15 రోజులపాటు భోజన నాణ్యతను పరిశీలించి ఏజెన్సీ మార్పుపై పునరాలోచించుకోవచ్చని ఏజెన్సీ వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాద్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ యశ్వంత్‌కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందప్పలు పాల్గొన్నారు.

గోవిందనామ స్మరణతో ముందుకెళ్లండి

హిందూపురం అర్బన్: ప్రతి భక్తుడు పాదయాత్రలో ఇబ్బందులు ఏర్పడినప్పుడు గోవిందా అన్న నామ ఉచ్ఛరణతో ముందుకెళితే మనం చేరుకోవాల్సిన గమ్యాన్ని సునాయాసంగా చేరుకోగలుగుతారని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని బాలాజీనగర్‌లో ఉన్న శ్రీనివాస ఆలయంలో శనివారం శ్రీవారి తిరుమలపాదయాత్ర బృందం నిర్వాహకుడు పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో 522మంది భక్తులు కాలినడకన కలియుగ వైకుంఠ సన్నిధికి బయలుదేరారు. **సోమందేపల్లి :** మండలంలోని సోమందేపల్లి, ఇతర గ్రామాల నుంచి 200 మంది భక్తులు శనివారం తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఉదయం స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కమిటీ సభ్యులు సుధాకరయ్య, శ్రీనివాసులు, గ్రామ పెద్దలు కలిసి జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.

జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తున్న మున్సిపల్

మొక్కలను నాటి సంరక్షించాలి

మడకశిర గ్రామీణం: మండలంలోని మెళవాయి గ్రామంలో స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సీడీపీఓ నాగమల్లీశ్వరి హాజరై మొక్కలు నాటి నీరు పోశారు. నాటిన మొక్కను సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రీస్కూల్ పిల్లలతో ఆటలు, పాటలు ఆడించి ముచ్చటించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.83 కోట్లు

గోరంట్ల : మండలంలోని వివిధ గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ. 2. 83కోట్లు నిధులు మంజూరైనట్లు తెదేపా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి పేర్కొన్నారు. మంత్రి సవిత చొరవతో ఉపాధిహామీ పథకం అనుసంధానంగా ఈనిధులు మంజూరయ్యాయని త్వరలోనే మంత్రి చేతుల మీదుగా పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.





(c) eenadu

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

పుట్టపర్తిలో ఉచిత బస్సు సౌకర్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణాధి కారి టి.మధుసూదన్ పేర్కొన్నారు. శనివారం లాంఛ నంగా ప్రారంభించారు. రైలు మార్గం ద్వారా భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ నుంచి పుట్టపర్తి బస్టాండు వరకూ ప్రత్యేకంగా ఉచిత బస్సు సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. రైల్వే స్టేష న్‌కు రైళ్ల రాక సమయాలకు అనుగుణంగా బస్సులు నడుపుతామన్నారు. భక్తులు గుమికూడే ప్రాంతాల్లో తగిన పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ కోసం సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆదివాసీల చైతన్య స్ఫూర్తి బిర్సా ముండా

మాట్లాడుతున్న వక్తలు

తనకల్లు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో నీరు, అడవి, భూమి నినాదంతో ఆదివాసీ ప్రజల్లో చైతన్య స్ఫూర్తి రేకెత్తించిన గిరిజన నేత బిర్సా ముండా అని గిరిజన సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సీజీ ప్రాజెక్ట్ గిరిజన ప్రతిభా పాఠశాలలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, గిరిజన సంఘం నాయకులు కాలే నాయక్, రాంప్రసాద్ నాయక్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య : కదిరి మండలం అబ్బావాండ్లపల్లి రహదారి గుంతలమయం కావటంతో రాకపో కలకు ఇబ్బందిగా ఉంది.
- రామకృష్ణ, గ్రామస్థుడు.

సమాధానం : సీసీరోడ్డు నిర్మాణానికి నిధుల కోసం ప్రతిపాదనలు. మంజూరైన వెంటనే పనులు చేపట్టి సమస్య తీరుస్తాం.
- పోలప్ప, ఎంపీడీఓ

– న్యూస్‌టుడే, కదిరి

పరిహారం అందక.. నిర్మాణం సాగక
బాధితులు, చోదకుల అవస్థలు

ఒక వైపే నిర్మించిన రోడ్డు

తలుపుల, న్యూస్‌టుడే: రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయిన బాధితు లకు పరిహారం అందక పనులు నిలిచిపో యాయి. దీంతో బాధితులు, వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తలుపుల మండలం బి.కొత్తపల్లి నుంచి కొడికొండ చెక్ పోస్టు వరకు ఉన్న రెండు వరుసల రహదారిని 4 వరుసలుగా చేయడానికి ప్రభుత్వం రూ.436 కోట్లు కేటాయించింది. పనులు చాలా వరకు పూర్తి కావచ్చాయి. కుర్లి పంచాయతీ సిద్దుగూ ర్లిపల్లి హరిజనవాడ వద్ద 1.50 ఎకరాల విస్తీ ర్ణంలోని స్థలాలు, ఇళ్లకు సంబంధించి 38 మందికి పరిహారం రావాల్సి ఉంది. సదరు బాధితులకు పరిహారం అందకముందే రోడ్డు నిర్మించాలని సంబంధిత గుత్తే దారు ప్రయత్నించారు. పోలీసులను తీసుకొచ్చి నిర్మాణం కొనసాగించాలని చూశారు. గ్రామస్థులు అడ్డుకోవ డంతో పనులను ఆపేసి గుత్తేదారు వెనుదిరిగారు. రహదారి పనులు నిలిచిపోవడంతో ఇటు వాహనచోదకులకు, ఇటు లబ్ధిదారులకు ఇబ్బంది తప్పడం లేదు. ప్రభుత్వం స్పందించి బాధితులకు పరిహారం చెల్లించి రోడ్డును పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలని పలువురు కోరుతున్నారు.

త్వరలోనే పరిహారం అందుతుంది..
- రెడ్డిశేఖర్, తహసీల్దార్, తలుపుల

సిద్దుగూర్లిపల్లి హరిజనవాడలో 1.50 ఎకరాల విస్తీ ర్ణంలోని స్థలాలు, ఇళ్లను 38 మంది బాధితులు కోల్పో తున్నారు. వా రందరికీ కలిపి రూ.89.54 లక్షలు రావాల్సి ఉంది. ఆ నివేదికను కూడా గతంలోనే ప్రభుత్వానికి పంపించాం. త్వరలోనే వారందరికీ పరిహారం అందుతుంది.

పోలీసులను తీసుకొచ్చారు..
- కుళ్లాయప్ప, సిద్దుగూర్లిపల్లి, హరిజనవాడ

నా ఇళ్లు చాలా వరకు రోడ్డు విస్తరణలో పోయింది. ఇప్పటిదాకా పరిహారం అందించలేదు. చెల్లిస్తేనే ఇంటిని ఖాళీ చేస్తామని చెప్పాం. సంబంధిత గుత్తేదారు పోలీసులను తీసుకొచ్చి బలవంతంగా రోడ్డు వేయాలని ప్రయత్నించారు. మాకు పరిహారం వస్తుందో రాదో తెలియని గందరగోళం నెలకొంది. ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాం.

కదిరిలో యూనిటీ మార్చ్

యూనిటీ మార్చ్‌లో ఎమ్మెల్యే కందికుంట, విద్యార్థులు

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలో శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరిం చుకుని యూనిటీ మార్చ్‌ను నిర్వహించారు. ర్యాలీని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రదర్శనలో ఎన్ఎస్ ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఇతర వక్తలు మాట్లా డుతూ.. మార్చ్‌తో ఏకత్వ భావన, దేశభక్తి పటిష్ఠ అవుతుందన్నారు. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ స్వప్నంగా తీసుకున్న సంకల్పాన్ని ప్రజ ల్లోకి తీసుకెళ్లేందుకు కార్యక్రమాలు చేపడుతున్నా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, విద్యాశాఖ, పోలీసులు అధికారులు, కళాశాలలు, పాఠశాలల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ సూచించారు. కదిరిలోని కేజీబీవీలో శని వారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల శుభ్ర తను పాటించి, ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ దిల్షాదున్నిసా, స్వచ్ఛఆంధ్ర మిషన్ సభ్యురాలు ఫర్వీన్‌బాను, వైస్ ఛైర్మన్ రాజశేఖరాచారి, ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుళరెడ్డి, ప్రిన్సిపల్ శ్రీలక్ష్మీ, కౌన్సిలర్లు ముస్తఫా, రంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

● భగవద్గీత శ్లోకాలు జీవిత సారాంశాన్ని తెలుపుతాయని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఈనెల 23న కదిరిలోని ప్రసన్నఆంజేయస్వామి ఆవరణంలో నిర్వహిం చనున్న భగవద్గీత శ్లోకాల కంఠస్థ పఠన పోటీల గోడపత్రికలను ఆయన ఆవిష్కరిం చారు. ఈనెల 23న ఉదయం 9గంటలకు పోటీలు ఉంటాయన్నారు. అవకాశాన్ని విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని తి.తి.దే జిల్లా బాధ్యులు, ధర్మాచార్యులు శేషు, రామ్మో హన్, నాగరాజులు తెలిపారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో ఎంపీడీఓ

నల్లమాడ, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్ర మంలో నల్లమాడ మండల ఎంపీడీఓ గంధం శ్రీనివాసులు, మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యా లయ ప్రాంగణం చుట్టూ ఉన్న పిచ్చి మొక్క లను, చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగిం చారు. కార్యక్రమంలో ఏపీఓ రఘునాథ్‌రెడ్డి, దాదాసాహెబ్, డాక్టర్ నాగభూషణ నాయుడు, క్షేత్ర సహాయకుడు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

నంబులపూలకుంట, గాండ్లపెంట, న్యూస్‌టుడే : పరిశుభ్రత పాటించడంతోనే ఆరోగ్యంగా ఉండొచ్చని వైద్యులు మహేశ్వ రమూరితి, సీహెచ్‌ఓ నాగలక్ష్మి పేర్కొ న్నారు. గాండ్లపెంట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రదర్శన నిర్వహించారు. అపరిశుభ్రత నీటి నిల్వలు ఉన్న చోట వైద్య సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, విద్యాధికారి కృష్ణానాయక్, ప్రధా నోపాధ్యాయులు ప్రసాద్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బుక్కపట్నం, న్యూస్‌టుడే : పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు. బుక్కపట్నం డిగ్రీకళాశాలలో శనివారం స్వర్ణఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జరిపారు. ఆయన, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసులు విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. పరిసరాల శుభ్రత సామాజిక బాధ్యతగా పరిగణించాల న్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓబులేసు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత.. అందరి బాధ్యత

విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో పరిశు భ్రత విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత కీలకమని కలె క్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేసి, స్వచ్ఛాంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత సమాజ పరిశుభ్రతపై విద్యార్థు లకు దిశ, నిర్దేశం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి జరుగుతున్న శుభ్రత పనుల వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల వసతి గృహాలను సందర్శించి, వినియోగించే దుప్పట్లు గదుల శుభ్రత సక్రమంగా ఉందా లేదా అంటూ వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులతో కలిసి వ్యక్తిగత పరి శుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి సమత, డీఈఓ కిష్టప్ప పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పనుల తనిఖీలో కలెక్టర్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తి సత్యమ్మగుడి సమీపంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, మరు గుదొడ్ల పరిసరాలు, పరిశుభ్రతలను జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం రాత్రి 9.30 గంటల సమయంలో అక్కడికి చేరుకుని మున్సిపల్ కమిషనర్ క్రాంతితో సమస్యలపై ఆరా తీశారు. పరిశుభ్రత మెరుగు పరచడంలో ఎక్కడా రాజీ పడొద్దని కలెక్టర్ సూచించారు.

గ్రంథాలయాల్లో పుస్తకాల ప్రదర్శన

ధర్మవరంలోని గ్రంథాలయంలో..

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే : గ్రంథాలయాల్లో వారోత్సవాలు ఉత్సా హంగా జరుగుతున్నాయి. శనివారం వివిధ గ్రంథాలయాల్లో అధికారులు పుస్తకాల ప్రద ర్శన నిర్వహించారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో పాఠకులు భారీ సంఖ్యలో హాజరై పుస్తకాలను పరిశీలించారు. కార్యక్ర మంలో గ్రంథాలయాధికారులు శీనానాయక్, అంజలి, సౌభాగ్యవతి పాల్గొన్నారు.

పాఠశాల దశలోనే పోటీ పరీక్షల్లో పాల్గొనాలి

బీఎస్ఆర్ బాలికోన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పుస్తకాలతో విద్యార్థులు, తదితరులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ లోనే పోటీ పరీక్షల్లో పాల్గొంటే జనరల్ నాలెడ్జ్ పెరుగుతుం దని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆదిశేష తెలిపారు. శనివారం పట్టణంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఎనిమిదో తర గతి విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ పుస్తకా లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు మాట్లా డుతూ.. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.12,000 ఉపకార వేతనంగా నాలుగేళ్లపాటు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణనాయక్, బీఎస్ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీవరకుమారి, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీలకు మంచి చేసింది కూటమి ప్రభుత్వమే

ధర్మవరం, న్యూస్‌టుడే: ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. నియోజకవర్గంలో ఇమామ్, మౌజాన్‌లకు, 58 మసీదులకు రూ.1.04 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిం దని శ్రీరామ్ అన్నారు. సీఎం చంద్రబాబు చిత్రపటానికి ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి పరిటాల శ్రీరామ్ క్షీరాభిషేకం చేశారు. ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజాన్‌లకు రూ.5వేలు చొప్పున ఒక్కో మసీదుకు రూ.15వేలు ప్రభుత్వం అందిస్తోందని గుర్తు చేశారు. మైనా ర్టీలకు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పరిటాల శ్రీరామ్, మైనార్టీ నాయకులు

బిహార్‌లో భాజపా ఘనవిజయంపై సంబరాలు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : బిహార్‌లో భాజపా ఘనవిజయం సాధించడంపై శని వారం ముదిగుబ్బలోని పార్టీ కార్యాల యంలో భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ ఆదినారాయణయా దవ్ ఆధ్వర్యంలో కేక్‌కోశారు. మోదీ నాయ కత్వంలో దేశం అభివృద్ధి చెందుతోంద న్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా బండరాళ్లు

పట్టణంలోని శాంతినగర్‌లో కాలువ పైభాగంలో సిమెంట్‌తో కూడిన బండరాళ్లను ఏర్పాటు చేశారు. ఏళ్ల గడిచిపోవడంతో అవి బలహీనంగా మారాయి. ఒక రాయి ఊడిపోవడంతో అక్కడ పెద్ద గుంత ఏర్పడింది. వాహదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా కాలువలో పడే ప్రమాదముంది. దీనిపై పట్టణ పారిశుద్ధ్య అధికారి శ్యామ్‌సన్ దృష్టికి తీసుకెళ్లగా ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

మురుగుతో తిప్పలు

పట్టణంలోని పురపాలక శాఖ కార్యాలయం వద్ద ఉన్న డ్రైనేజీలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. కాలువను శుభ్రం చేయకపోవడంతో పరిసర ప్రాంతాలన్నీ దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో దోమలు ప్రబలుతు న్నాయని శారద, శాంతినగర్ వాసులు వాపోతున్నారు. దీనిపై పట్టణ శానిటేషన్ అధికారి శ్యామ్‌సన్ దృష్టికి తీసుకె ళ్లగా కార్మికులతో మాట్లాడి కాలువను శుభ్రం చేయిస్తామ న్నారు. – న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

విద్యార్థుల శ్రమదానం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : మన చుట్టూ ఉన్న పరిసరాలను మనమే బాగు చేసుకుంటే అందరికీ ఆరోగ్యం నిలుస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శని వారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా ర్థులు శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గంటల దారిలో మట్టి తొలి చదును చేశారు.

పదోతరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

అమడగూరు(ఓబులదేవరచెరువు), న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్ష కేంద్రాలు పరిశీలనకు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ లాజర్, పెనుకొండ డివిజన్ ఉప విద్యాధికారి జాన్‌రెడ్డిప్ప శనివారం అమడగూరు, ఓడీసీ మండలాల్లో పర్య టించారు. అమడగూరులో జడ్పీ ఉన్నత పాఠ శాల, ఆదర్శ పాఠశాలను, ఓడీసీలో జడ్పీ ఉన్నత పాఠశాల, వశిష్ఠ, విజ్ఞాన్, శ్రీవిజ్ఞాన్, జీవనజ్యోతి పాఠశాలలను పరిశీలించారు. అమడగూరు, ఓడీసీ ఎంఈఓలు జిలాన్‌బాషా, రమణ, ప్రధానో పాధ్యాయుడు రమణారెడ్డి, ఆదర్శ పాఠశాల ఇన్‌ ఛార్జి ప్రిన్సిపల్ బాబాఫకృద్దీన్ పాల్గొన్నారు.

భాజపా బలోపేతానికి కృషి చేయాలి

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలో భాజపాను సంస్థాగతంగా బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషిచేయాలని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ ఆధ్వర్యంలో పదాధికారుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. దయాకర్ మాట్లాడుతూ.. బూత్, మండల కమిటీల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో అమ లవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించా లని కోరారు. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి బాలకృష్ణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, జిల్లా కోశాధికారి సురేంద్ర బాబు, సీనియర్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల దుకాణంపైకి దూసుకెళ్లిన కారు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే : ఎన్పీకుంట మండల కేంద్రంలో కదిరి- రాయచోటి ప్రధాన రహదారికి పక్కనే ఉన్న ఖాదర్‌బాషా కూరగాయల దుకాణంలోకి ఇన్నోవా వాహనం దూసుకెళ్లిన సంఘ టన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గాలివీడు మండలం తూముకుంట సోలార్‌లో టాటా కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్న కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం భూపాలపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ఇన్నోవాలో కదిరికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కూరగాయల దుకాణంలోకి దూసుకెళ్లడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మూడు ద్విచక్ర వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గాయపడిన వారిని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని ఏఎస్ఐ కిశోర్‌రెడ్డి పరిశీలించి ఇన్నోవాను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న ఎంపీపీ

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లోని రైతులకు, ప్రజలకు అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజా ప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ అమ ర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కదిరి ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. అధికారులు తమ శాఖల పరిధిలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు రాధా బాయి, కార్యాలయ ఏవో భాగ్యలక్ష్మి, మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

'రప్పారప్పా అంటే ఇంటికి పంపిస్తారు'

మాట్లాడుతున్న ఎంపీపీ ఆదినారాయణయాదవ్, నాయకులు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మంత్రి సత్య కుమార్‌యాదవ్ కొత్తగా ధర్మవరానికి వచ్చినప్పుడు వీధులు తెలీదని కేతిరెడ్డి హేళన చేశారు.. అన్ని వీధులు తిరిగినా నీకెందుకు ఓట్లు వెయ్యలేదని ఎంపీపీ ఆదినారాయణయాదవ్ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం ముదిగుబ్బలోని భాజపా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ధర్మవరం ప్రజలను బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటంతో మొన్ననే ఓడించారు. మళ్లీ రప్పా రప్పా, 3.0 అంటే ఈసారి పూర్తిగా ఇంటికే పరిమితం చేస్తారన్నారు. కేతిరెడ్డి ట్రాప్‌లో ఎవరూపడొద్దని, ఇప్పుడు వాడుకుని అధికారం వచ్చాక వదిలేస్తారని విమర్శించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు నాగభూషణ, బిల్లుకుళ్లా యప్ప, చంద్ర, ప్రసాద్, ఫణి, రాజా, రమణ పాల్గొన్నారు.

కుక్కల గుంపు.. ప్రజలకు ముప్పు!

బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి

తాడిమర్రి, ముదిగుబ్బ న్యూస్‌టుడే: ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లో కుక్కల బెడద ఎక్కువైపోతోంది. వాటి అరుపులకు వీధుల్లోకి రావాలన్నా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అమాంతం వాహనాల వెంటపడుతున్నా యని చోదకులు వాపోతున్నారు. కొందరు వేరే ప్రాంతాల నుంచి వచ్చి కుక్కల్ని వదిలి వెళ్తుండ టంతో సంచారం అధికమవుతోందని వారు వాపోతున్నారు. పాఠశాల నుంచి తిరిగి ఇంటికొచ్చేటప్పుడు విద్యార్థులను వెంబడిస్తున్నా యని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాంస దుకాణాల వద్ద వ్యర్థాల కోసం కుక్కలు పోట్లాడుతూ ప్రజల మీదకు వస్తున్నాయి.

నెలకు 15కేసులు...

ముదిగుబ్బ ప్రభుత్వాసుపత్రిలో వారానికి ముగ్గురు నుంచి నలుగురు కుక్కకాటుకు గురై ఆసుపత్రుల పాల వ్వాల్సి వస్తోంది. ముదిగుబ్బతోపాటు చుట్టుపక్కల 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న పట్నం, నల్లమాడ, బుక్కపట్నం ప్రాంత్యాల నుంచి ఇక్కడికి వచ్చి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయించు కుంటున్నారు. నెలకు 15 కేసులు పైనే కుక్కకాటుకు గురైనవి వస్తు న్నట్లు వైద్యాధికారి రాజేంద్ర నిర్ధారించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎక్కు వగా చిన్నారులు వాటి బారిన పడి బాధపడుతున్నారు. పిల్లలు కనీసం ఇంటి నుంచి బయటకు వెళ్లలేని పరి స్థితులు నెలకొన్నాయి.

ముదిగుబ్బలో ఓ ఇంటిముందు గుంపుగా ఉన్న కుక్కలు

ఎన్జీఓ సంస్థలతో మాట్లాడుతున్నాం
- రంగారావు, ఎంపీడీఓ, తాడిమర్రి

వీధికుక్కలపై మాకు ఫిర్యాదులు అందుతున్నాయి. వాటిని నివారించేందుకు యానిమల్ ప్రొటెక్షన్ సంస్థలతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటాం.

నియంత్రణకు చర్యలు
- శకుంతల, ఎంపీడీవో, ముదిగుబ్బ

వీధికుక్కలు కరిస్తే ఏఆర్‌వీ డోస్‌లు తప్పనిసరిగా వేయిం చుకోవాలి. ఏప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయో గుర్తించా లని పంచాయతీ సిబ్బందికి సూచిస్తాం. శునకాల నియంత్ర ణకు తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

క్రైం కార్నర్

వేధింపులపై కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి రైల్వేస్టేషన్ పరిధి ప్రాంతానికి చెందిన వసీం పట్టణానికి చెందిన యువతిని ప్రేమపేరుతో వేధిస్తున్నాడని పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. కదిరి పట్ట ణానికి చెందిన యువతి ఇంటర్మీడియట్ పూర్తిచేసి ఇంటివద్దే ఉంటోంది. తనను ప్రేమించాలని వసీం కొంతకాలంగా ఆమె వెంటపడుతున్నాడు. ప్రేమను తిరస్కరిస్తే తాను ఆత్మహత్య చేసుకుంటానని, దానికి కారణం నువ్వేనని బెదిరిస్తున్నాడన్న యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

బాలిక అదృశ్యంపై..

బత్తలపల్లి న్యూస్‌టుడే: బాలిక అదృశ్యంపై బత్తలపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ బాలిక అనంతపురంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మూడు రోజుల కిందట అనారోగ్యంతో ఇంటికి వచ్చిందని, శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిందని ఆమె తండ్రి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ నల్లప్ప తెలిపారు.

దాడి ఘటనపై ఫిర్యాదు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: భార్యపై భర్తదాడిచేసి గాయపరిచిన ఘటనలో కదిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు.. కదిరి అడపాలవీధికి చెందిన అరుణకు విశ్వనాథ్‌తో 16 ఏళ్ల కిందట వివాహమైంది. వారి మధ్య మనస్పర్థలతో విశ్వనాథ్ ఏడాది నుంచి కుటుంబానికి దూరంగా పట్నంలో ఉంటున్నాడు. శనివారం సాయంత్రం బజారు నుంచి ఇంటికి వెళ్తున్న అరుణను గమనించిన ఆమె భర్త ద్విచక్ర వాహనంలో వెంటపడి ఆమెపై దాడి చేసి గాయపరిచాడన్న ఫిర్యాదు మేరకు విశ్వనాథ్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రస్తా విషయంలో..

కదిరి పట్టణం: అక్రమంగా పొలంలోకి ప్రవేశించి దాడిచేశారన్న బాధితుడి ఫిర్యాదుతో ఇద్దరిపై కదిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. కుటాగుళ్లకు చెందిన రమణ తమ పొలాన్ని కదిరికి చెందిన రామచంద్రకు 11 నెలల కిందట రూ. 14 లక్షలకు అమ్మారు. అప్పట్లో ఏడులక్షల రూపాయలు ఇచ్చారు. మొత్తం డబ్బు చెల్లించిన తరువాతే పొలం స్వాధీనం చేస్తామని బాధితుడు చెప్పగా.. కొనుగోలుదారుడు పొమ్ము చెల్లించకుండానే పొలం దున్నేందుకు సిద్ధమయ్యారు. అడ్డుకోబోయిన రమణను కొనుగోలుదారుడి కుమారులు నందు, వెంకటేష్ దాడిచేశారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

అక్రమ లేఅవుట్లు వేస్తే చర్యలు

కదిరి గ్రామీణం: మండల పరిధిలోని స్థిరాస్తి వ్యాపారులు, అధికారులు అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో పోలప్ప హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి, మొటుకుపల్లి, ముత్యాలచెరువు పంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్లను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్లాట్లు వేసిన భూ యజమానులకు నోటీసులు ఇవ్వడంతో పాటు, క్రయ విక్రయాలు జరపకుండా సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్ అధికారులకు తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

కుక్క దాడిలో వృద్ధురాలికి తీవ్రగాయాలు

ఓబులదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని రామిరెడ్డిపల్లికి చెందిన మస్తానమ్మ అనే వృద్ధురాలిపై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఆమె ఆవును మేత కోసం తీసుకెళ్తుండగా కుక్క ఉన్న ఫళంగా ఆమెపై దాడి చేసి కరిచింది. తీవ్రంగా గాయపడిన వృద్ధురాలిని 108 వాహనంలో కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కళింగవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం
నేడు 'పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన ఈనాడు 'పెళ్లిపందిరి', కళింగవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ 'ఈనాడు' వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు, 2025 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

ప్రయాణమే పాపం.. పీలిస్తే రోగం..!

చలికాలం ప్రారంభమైంది కదా అని.. ఈ చిత్రంలో కనిపిస్తోంది పొగ మంచు అనుకుంటే మీరు పొరబడినట్లే. బూర్జ మండలంలోని ప్రధాన రహదారిపై నీలాదేవిపురం కూడలి వద్ద వాహనాల రాకపోకలకు రేగుతున్న దుమ్ము ఇది. గుత్తావల్లి మార్గంలోనూ ఇదే పరిస్థితి. దారి పొడవునా గుంతలు ఏర్పడ్డాయి. దీనికి తోడు కంకర తేలి.. దూళి రేగుతుండటంతో వాహన చోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ జేఈ అంజనేయ నాయక్ మాట్లాడుతూ రహదారి మరమ్మతులకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, బూర్జ

ఈనాడు శ్రీకాకుళం
ఆదివారం నవంబరు 16, 2025

ఆదివారం ప్రత్యేకం: చిన్నా.. నేనున్నా..!

సర్వజనాసుపత్రిలో బుజ్జాయిలకు అత్యాధునిక సేవలు

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న చిన్నారి

చిన్నపిల్లలకు ఒంట్లో బాగోకపోతే ఏమీ తోచదు. ఏ ఆసుపత్రికి తీసుకెళ్తే బాగుంటుందని ఎంతో మదిని వాకబు చేస్తుంటాం. ఆ సమయంలో ప్రభుత్వాసుపత్రి సంగతి అసలు ఆలోచనకే రాదు. అక్కడ సేవలు సక్రమంగా అందవని.. పరికరాలు అందుబాటులో ఉండవని అనుకుంటాం. కానీ శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్తే కచ్చితంగా అభిప్రాయం మార్చుకుంటారు. జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఇక్కడ చంటిబిడ్డలకు అత్యాధునిక వైద్య సేవలందిస్తున్నారు. నవజాత శిశువుల ఆరోగ్యానికి సంపూర్ణ భరోసానిస్తున్నారు.

కామెర్లొచ్చినా బెంగ లేదు..

పుట్టుకతో కామెర్లు వచ్చిన బుజ్జాయిలకు కనీసం వారం రోజులు ఫొటోథెరపీ చేయాలి. ఆసుపత్రిలో డబుల్ సర్ఫేస్ 5, సింగల్ సర్ఫేస్ 15 ఫొటోథెరపీ పరికరాలున్నాయి. దీనికి బయట ఆసుపత్రుల్లో రోజుకు రూ.5 వేలు వసూలు చేస్తారు.

ఊపిరి నింపే సీ-పాప్..

ఆయాసం, ఊపిరి తీసుకోలేని పిల్లలకు ఒత్తిడితో కూడిన ఆక్సిజన్ గాలిని ముక్కు ద్వారా పంపించేందుకు ఈ పరికరాన్ని వినియోగిస్తారు. నెలలు నిండని చిన్నారులకు ఇది చాలా అవసరం. ఏడు సీ-పాప్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వారం నుంచి పది రోజుల పాటు దీని సేవలకు బయట రోజుకు రూ.10 వేల వరకు వసూలు చేస్తారు.

అత్యాధునిక వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన ఎస్ఎన్‌సీయూ వార్డు

అందుబాటులో వెంటిలేటర్లు..

పుట్టుకతోనే రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గినవారు, 30 వారాల కంటే తక్కువ సమయంలో పుట్టినవారు శ్వాస సరిగ్గా తీసుకోలేరు. వీరికి వెంటిలేటర్ సహాయంతో నేరుగా ఊపిరితిత్తులకు ప్రాణవాయువు అందించాలి. ఆ వెంటిలేటర్లు 10 వరకు అందుబాటులో ఉన్నాయి. వీటికి బయట రోజుకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తారు.

ఉచితంగా వెచ్చదనం..

నెలలు, బరువు తక్కువ, ఇన్‌ఫెక్షన్ వచ్చిన చిన్నారులను రేడియంట్ బేబీ వార్మర్లలో ఉంచుతారు. వారి జీవ ప్రక్రియకు అవసరమయ్యే విధంగా శరీర ఉష్ణోగ్రతలు అందించేందుకు అవసరమయ్యే ఈ పరికరాలు 36 ఉన్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో రోజుకు రూ.5 నుంచి రూ.6 వేలు వసూలు చేస్తారు.

■ ఆధునిక పల్స్ ఆక్సీమీటర్లు, మల్టీ పెరా మానిటర్లు, మొబైల్ ఎక్స్‌రే యూనిట్, సిరెంజ్ పంప్ వంటి వైద్య పరికరాలున్నాయి.

■ మూడు పీడియాట్రిక్ వార్డుల్లో 100 పడకల్లో వైద్య సేవలందిస్తున్నారు.

■ ఆసుపత్రిలోని చిన్న పిల్లల వైద్య విభాగంలో 20 పడకల ఎస్ఎన్‌సీయూ, 12 పడకల పీఐసీయూ, 10 పడకల పీఐసీయూలు ఉన్నాయి.

■ 'నవజాత శిశువు నుంచి 12 ఏళ్ల వయసు ఉన్న పిల్లలకు అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం. ఏ సమయంలో వచ్చినా సేవలందించేందుకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారు' అని చిన్నపిల్లల వైద్యవిభాగాధిపతి ప్రొఫెసర్ పి.రాము తెలిపారు.

మన విజయ్ మరోసారి..!

సిక్కోలు క్రీడాకారుడిని రిటైన్ చేసుకున్న దిల్లీ క్యాపిటల్స్

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం), టెక్కలి

సిక్కోలు యువ క్రికెట్ క్రీడాకారుడు త్రిపురాన విజయ్‌ను ఐపీఎల్‌లో దిల్లీ క్యాపిటల్స్(డీసీ) రూ.30 లక్షలు చెల్లించి రిటైన్ చేసుకున్నట్లు జట్టు యాజమాన్యం ప్రకటించింది. టెక్కలికి చెందిన విజయ్ గతేడాది తొలిసారి డీసీ తరఫున ప్రాతినిధ్యం వహించాడు. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో రాణిస్తూ త్రీడీ ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. గతంలో సయ్యద్ ముస్తాక్ అలీ సీనియర్స్ టీ-20, వినూమన్కడ్ వన్డే ట్రోఫీ, కల్నల్ సీకే నాయుడు టెస్ట్ క్రికెట్, ఆంధ్రా ప్రీమియర్ లీగ్, దులీప్ ట్రోఫీల్లో సత్తా చాటాడు. ప్రస్తుతం రంజీ మ్యాచ్‌ల్లో ఆడుతున్నాడు.

11 ఏళ్ల కష్టం...

2014-15లో జరిగిన అండర్-16 రాష్ట్రస్థాయి టెస్ట్ క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినా జట్టులో అవకాశం దక్కలేదు. నాటి నుంచి అలుపెరగకుండా కృషి చేస్తూనే ఉన్నాడు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది.. అనేక టోర్నీలకు ఎంపికయ్యాడు. ఆల్ రౌండర్‌గా ప్రతిభ చాటాడు.

◆ 2022-23 సీజన్‌లో రాంచీ వేదికగా జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో అందర్నీ మెప్పించి ఐపీఎల్ ట్రయల్స్‌కు వెళ్లాడు. ఆ తర్వాతి ఏడాది ఆంధ్ర జట్టుకు ఎంపికయ్యాడు. అప్పటి నుంచి విజయాల పరంపరను కొనసాగిస్తున్నాడు. 'అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ.. నిరంతరం సాధన చేస్తున్నాను. దిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకోవడం ఆనందంగా ఉంది. ఎప్పటికైనా దేశం తరఫున ఆడాలన్నదే నా లక్ష్యం' అని చెబుతున్నాడు విజయ్.

ఇంకెన్నాళ్లీ మీన మేషాలు..!

ఈనాడు ఈటీవీ ఆంధ్రప్రదేశ్ పరిశీలన

శీతల గిడ్డంగులు, జెట్టీలు లేక గంగపుత్రుల ఇక్కట్లు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ప్రభుత్వాలు మారుతున్నా గంగపుత్రుల బెంగ తీరడం లేదు. అసలే సముద్రంపై చేపల వేటకు సమయం అనుకూలించడం లేదు. మరోవైపు జెట్టీలు, కోల్డ్ స్టోరేజీలు వంటి సదుపాయాల్లేక మత్స్యకారులు నానా పాట్లు పడుతున్నారు. మార్కెటింగ్ సదుపాయమూ అంతంతమాత్రంగానే ఉండటంతో అవస్థలు తప్పట్లేదు.

ఇచ్ఛాపురం, సోంపేట, కవిటి, మందస, సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు, గార, పోలాకి, రణస్థలం, శ్రీకాకుళం మండలాల్లో మత్స్యకారులు ఎక్కువ మంది సముద్రంపై వేటకు వెళ్తుంటారు. తుపాన్లు, అల్పపీడనాల సమయాల్లో అలల ఉద్ధృతికి పడవలు మరమ్మతులకు గురికావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. జెట్టీలు నిర్మిస్తే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్న గంగపుత్రులకు ఎదురుచూపులే మిగులుతున్నాయి.

శీతల గిడ్డంగులు లేక దళారులకు విక్రయిస్తున్న మత్స్యసంపద

తక్కువ ధరకే అమ్మేస్తున్నారు..

జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాల్లో నిత్యం వందల టన్నుల మత్స్య సంపద లభిస్తుంది. వాటిని నిల్వ చేసే సదుపాయం లేకపోవడంతో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. మిగిలిన వాటిని కోల్డ్‌స్టోరేజీలు లేక ఎండబెట్టుకుంటున్నారు. తాజా చేపల ధర కిలో రూ.150 వరకు పలుకుతుండగా.. ఎండు చేపలకు కిలో రూ.30 కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వానికి నివేదించామని, పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా మత్స్యశాఖాధికారి సత్యనారాయణ చెబుతున్నారు.

ఏం చేయాలి...

★ తీర ప్రాంతాల్లో జెట్టీలు నిర్మించాలి. ★ కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలి. ★ సామాజిక భవనాల నిర్మాణం చేపట్టాలి. ★ మత్స్యసంపద తరలింపునకు రాయితీపై వాహనాలు, ట్రేలు, ఇతర సామగ్రిని అందజేయాలి.

ఆదాయం కోల్పోతున్నాం..

సదుపాయాల్లేక మత్స్యకారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వేటకు వెళ్లి తెచ్చిన సంపదను తీరంలోనే ఎండబెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండు చేపల ద్వారా ఆదాయం కోల్పోవాల్సి వస్తోంది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కోల్డ్‌స్టోరేజీలు, జెట్టీలు ఏర్పాటు చేయాలి.
– సీహెచ్ గురుమూర్తి, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు, డొంకూరు

జిల్లాలో వివరాలిలా..					
తీర ప్రాంత విస్తీర్ణం: 193 కిలోమీటర్లు	మండలాలు: 11 మత్స్యకార గ్రామాలు: 104	రిజిస్టర్ బోట్లు: 3,584	మత్స్యకారులు: 1.80 లక్షలు	చేపల వేటపై ఆధారపడినవారు: 80 వేలు	వలస మత్స్యకారులు: 35 వేల మంది

17 నుంచి కూరగాయల నారు పెంపకంపై శిక్షణ

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో కూరగాయల నారు పెంపకంపై రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.హరికుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు షేడ్ నెట్లలో తర్ఫీదు ఇస్తామన్నారు. ఆసక్తి గల గిరిజన యువత కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

B.P.Ed
Management Seats, NALGONDA
Ph: 92931 33596, 98856 60300

ముగ్గురు ఎస్సైల స్థానాల మార్పు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: శ్రీకాకుళం సబ్‌డివిజన్ పరిధిలో ముగ్గురు ఎస్సైలను తాత్కాలికంగా ఆయా స్టేషన్ బాధ్యతల నుంచి తప్పించి పక్క స్టేషన్లలో పని చేయాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. విధి నిర్వహణలో విఫలమయ్యారన్న విమర్శల నేపథ్యంలో ఈ మార్పు చేశారు. ఎచ్చెర్ల ఎస్సై సందీప్‌ను జి.సిగడాంకు, అక్కడ పని చేస్తున్న మధుసూదనరావును శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసుస్టేషన్‌కు, లావేరు ఎస్సై లక్ష్మణరావుకు అదనంగా ఎచ్చెర్ల స్టేషన్ బాధ్యతలు అప్పగించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆయా స్టేషన్ల పరిధిలో ఫిర్యాదులే ఎక్కువగా నమోదవుతుండటం..అక్కడి ఎస్సైలపై ఆరోపణలు వస్తుండటమే మార్పు చేయడానికి కారణాలని పోలీసు శాఖలో చర్చ సాగుతోంది.

SCHOLARSHIP TEST
COACHING FOR IIT-JEE & NEET
Date: 16th November, 2025
TEST CENTRE
SRIKAKULAM
Sun School
Indira Nagar Colony, Srikakulam.
Cell: 63032 13908 / 90638 01383
Exam Timings: 10.00 a.m. to 12.15 p.m.
ascent CLASSES
Focussing on IIT-JEE & NEET
Besides K.A. Paul Auditorium
Asilmetta, Vsp. Ph: 0891-2556015
97040 04847 / 99482 74565
63032 13908 / 83410 64067
10th Completed students can apply

బుద్ధుడి కొండ.. చూసొద్దామా..!

అసలే ఆదివారం.. అందులోనూ కార్తిక మాసం.. ఎక్కడికి వెళ్దాం అని ఆలోచిస్తున్నారా.. మీలాంటి వారందరికీ ఆహ్వానం పలుకుతోంది శాలిహుండంలోని బుద్ధుడి కొండ. గార మండలంలోని ఈ చారిత్రక ప్రదేశాన్ని సందర్శిస్తే ప్రకృతి అందాలు కనువిందు చేస్తాయి. ఈ కొండకు సుదీర్ఘ చరిత్ర ఉంది. ఇక్కడ వెలికితీసిన అవశేషాల ద్వారా ఈ ప్రదేశం క్రీ.పూ. 2వ శతాబ్దం నుంచి క్రీ.పూ. 7-8 శతాబ్దాల వరకు పురాతన బౌద్ధారామ స్థావరంగా విరాజిల్లినట్లు తెలిసింది. చైనీస్ యాత్రికుడు హియెన్-టి-సాంగ్ సైతం గతంలో ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఇక్కడి స్తూపాలు, చైత్య విహారాలు, ఇతర కట్టడాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. ఇంకెందుకు ఆలస్యం ఓ సారి చూసొచ్చేద్దాం రండి. – న్యూస్‌టుడే, గార(శాలిహుండం)

WAIK-IN INTERVIEW
1) PRO's: Experience in Medical Field for Marketing
2) Receptionist(Female): Qlf: Any Degree With Computer Skills.
3) Helpers(Female): Qlf: any Inter
4) Auto Drivers: with valid Driving License
Interviews on 18-11-2025 (Tuesday) from 11 AM to 4 PM
SATYA SCANS & DIAGNOSTICS
Near Dwaraka Hospital,Srikakulam
Cell: 9063413848

వాళ్ల నమ్మకం సండెమ్మే..!

నరసన్నపేట మండలం ఉర్లాం గ్రామంలోని వంశధార కాలువలో నాలుగు ముఖాలతో కొలువైన సండెమ్మ దేవత తరతరాలుగా పూజలందుకుంటోంది. నదికి ఏటా వరదలు వచ్చేటప్పుడు ఊరిని అమ్మవారే కాపాడుతోందని వారి ప్రగాఢ విశ్వాసం. 1980 సెప్టెంబరు 18న భారీ వరదలు వచ్చాయి. ఆ సమయంలో ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోయాయి. ఆ సమయంలో కూడా కాలువలో సండెమ్మ విగ్రహం నీట మునగలేదు. ఇప్పటికీ వరదల వేళ ప్రవాహ ఉద్ధృతి పెరగకుండా కొంక్యాన కుటుంబీకులు అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నేటికీ కాలువను సండెమ్మ బట్టీగానే పిలుస్తున్నారు.
– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

పరిశుభ్రతతోనే ఆరోగ్య జీవనం

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు, కూటమి నాయకులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ స్వీయ పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. నరసన్నపేట మండలం జమ్ము గ్రామంలో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలను పరిశీలించారు. ఉపాధి వేతనదారులు, మహిళా సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో అధికారులు, కూటమి నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. తరువాత ర్యాలీ చేపట్టారు. డీపీవో భారతీ సౌజన్య, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చన, డీపీఆర్సీ డీసీ నిశ్చల, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి, రాష్ట్ర పొందర కార్పొరేషన్ అధ్యక్షుడు దామోదర నర్సింహులు పాల్గొన్నారు.

ఛార్జిషీట్లలో లోపాలు లేకుండా చూడండి

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: కేసుల దర్యాప్తులో న్యాయస్థానాలకు సంబంధించిన వ్యవహారాలు, ఛార్జిషీట్లలో లోపాలు లేకుండా చూడాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం కోర్టు కానిస్టేబుళ్లు, పలువురు అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. కోర్టు సమన్లు, వారెంట్ల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని.. సకాలంలో వాటిని సంబంధిత పోలీసుస్టేషన్‌కు సమర్పించాలన్నారు. నిర్ణీత సమయంలో ఛార్జిషీట్లు దాఖలు చేసి సాక్షులు విచారణ సమయంలో తప్పక హాజరయ్యేలా కృషి చేయాలన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో సమన్వయం చేసుకుని పని చేయాలని ఆదేశించారు. డీసీఆర్బీ సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, డోర్ నెం.48-14-111, 3వ అంతస్తు, శ్రీ నిత్య కాంప్లెక్స్, రామాటాకీస్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-530016.
ఫోన్ : 0891-2567546, 2567547, ఇ-మెయిల్ : visakhapatnam-rogad@iob.in

లీజు ప్రాతిపదిక మీద ఆవరణ కావలెను

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, వారికి దిగువ తెలిపిన ప్రదేశం వద్ద కమర్షియల్ లీజు ప్రాతిపదికన గ్రౌండ్ ఫ్లోర్ హాల్ మాదిరిగా ఉన్నవాటికి ప్రాధాన్యతతో, వాటితో పాటు తగినంత విద్యుత్ సరఫరా, మంచి ముందు భాగం కలది అన్ని సౌకర్యాలు అనగా తగినంత పార్కింగ్ ప్రదేశంలో కూడిన కార్యాలయ ఆవరణ కావలెను. ప్రతిపాదిత ఆవరణకు చట్టబద్ధ అధికారుల నుండి అన్ని క్లియరెన్స్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలి. ఆవరణ 30 రోజులలోపుగా స్వాధీనం చేసుకొనుటకు సిద్ధంగా ఉండాలి. దిగువ సూచించిన ప్రదేశం వద్ద ఆవరణ కలిగిన ఆసక్తి గల యజమానులు కవర్ పైన తగు విధంగా ప్రదేశం మరియు జిల్లా తెలుపుతూ నిర్దేశిత నమూనాలో టెక్నికల్ బిడ్ మరియు ఫైనాన్షియల్ బిడ్‌లు సీల్డు కవర్‌లలో (వేర్వేరుగా) తమ ఆఫర్లను దాఖలు చేయవలెను.
నమూనా బ్యాంకు యొక్క వెబ్‌సైట్ : www.iob.in-tender లేదా పైన తెలిపిన కార్యాలయ చిరునామా వద్ద లభించును.

క్రమ సంఖ్య	ప్రదేశం	జిల్లా	అవసరమైన కార్పెట్ ఏరియా (చ॥అ॥లలో) (గ్రౌండ్ ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును)
1)	ఇచ్ఛాపురం	శ్రీకాకుళం జిల్లా	సుమారు 1500 నుండి 2000 చ॥అ॥లు వరకు

దరఖాస్తు నమూనా సరియైన పద్ధతిలో పూర్తిచేసి తేది.25.11.2025 సా॥ 5.00 గం॥ల లోపు దిగువ సంతకందారు పైన తెలిపిన చిరునామాకు పంపవలెను. ఎట్టి కారణం తెలుపకనే ఏదేని లేదా అన్ని ఆఫర్లను రద్దు చేయుట లేదా తిరస్కరించు హక్కు దిగువ సంతకందారుకు కలదు.
తేది : 16.11.2025 సం/- సీనియర్ రీజనల్ మేనేజర్

ఇటు చూడండి.. ఇసుక ఇక్కడే ఉంది

పొందూరు రహదారిలోని ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద ఇసుక

కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టినా క్షేత్రస్థాయిలో అమలు కావట్లేదు. దాన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. ఇష్టానుసారం ఇసుక తవ్వేసి యథేచ్ఛగా ఇతర ప్రాంతాలకు తరలించేస్తున్నారు. ఎచ్చెర్ల మండలంలో చిలకపాలెం, పొన్నాడ కేంద్రాలుగా నిత్యం ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా సమీపంలో, మునిపేట, అవనాపుపేట వద్ద తోటల్లో పగటి పూట నాగావళి నది నుంచి ఇసుక తీసుకొచ్చి నిల్వ చేస్తున్నారు. రాత్రి వేళ ట్రాక్టర్లు, లారీల్లో గుట్టుగా బయటకు పంపించేస్తున్నారు. రణస్థలం మండలం నారువ, అక్కయ్యపాలెం, మెంటాడ ప్రాంతాల్లో సముద్ర ఇసుక కల్తీ చేసి అమ్మేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. 'నియోజకవర్గంలో ఎక్కడా అధికారిక ర్యాంపులు లేవు. ఎక్కడైనా ఇసుక నిల్వ ఉంటే పరిశీలించి చర్యలు తీసుకుంటాం' అని తహసీల్దారు ఎస్.బాలకృష్ణ తెలిపారు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

చిత్తడి నేల.. రక్షించలేరా..?

ధ్వంసమవుతున్న నౌపడా తంపర భూములు

'నౌపడా తంపర భూములు 7,414 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల పరిధిలోని ఈ నేలలు 30 కిలోమీటర్ల మేర వ్యాపించి ఉన్నాయి. 145 రకాల పక్షిజాతులు, 236 రకాల మొక్కలతో ఈ ప్రాంతం జీవ వైవిధ్యానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ ప్రాంతాన్ని సంరక్షించడం అత్యంత ఆవశ్యం'
– కోయంబత్తూరుకు చెందిన సలీం అలీ సెంటర్ ఫర్ ఆర్నిథాలజీ అండ్ నేచురల్ హిస్టరీ సంస్థ జిల్లాలోని చిత్తడి నేలలపై 2012లో కేంద్ర ప్రభుత్వానికి నివేదించిన అంశమిది.

– న్యూస్‌టుడే, టెక్కలి

సిక్కోలు తీర ప్రాంతంలో అరుదైనవి సోంపేట బీలతో పాటు నౌపడా తంపర నేలలు. సోంపేట బీల భూములను సంరక్షించేందుకు ముందుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నౌపడా తంపర నేలలను మాత్రం గాలికొదిలేసింది. ఏళ్ల తరబడి ఇక్కడ జరుగుతున్న విధ్వంసంతో ఇక్కడి జీవవైవిధ్యం దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది.



నౌపడా చిత్తడి నేలలు

చర్యలు చేపడుతున్నాం..

నౌపడాలో 7 వేల ఎకరాల్లో తంపర నేలలు లేవు. 4,500 ఎకరాల మేర ఉప్పు భూములే ఉన్నాయి. క్రీక్ ప్రాంతాభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. సముద్రం నుంచి 10 కిలోమీటర్ల మేర 100 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేస్తాం. దీని వల్ల ముంపు సమస్య తీరుతుంది. జలచరాలు, ఔషధ మొక్కల పెంపకం సాధ్యమవుతుంది. బ్యాక్ వాటర్‌తో పర్యాటక రంగాభివృద్ధి జరుగుతుంది.
– ఎం.కృష్ణమూర్తి, ఆర్డీవో, టెక్కలి

ఏం జరుగుతోందంటే..

జిల్లాలోని తంపర, చిత్తడి నేలలను మూడు దశాబ్దాలుగా ధ్వంసం చేస్తూనే ఉన్నారు. రొయ్యల చెరువుల నిర్మాణంతో ఆక్రమణలు ప్రారంభమయ్యాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినా, హైకోర్టు ఆదేశించినా ఒక్క ఆక్రమణ కూడా తొలగలేదు. దీనికి తోడు పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు, అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదనలకు ఈ నేలలనే అధికారులు ప్రతిపాదిస్తుండటంపై పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శకాన్ నివేదికతో పాటు రాంసర్ ఒప్పందం పరిధిలోకి వచ్చే ఈ భూముల పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని జీవవైవిధ్య నిపుణులు కోరుతున్నారు.

amrutha FERTILITY & IVF
Sector-10 MVP Colony, Visakhapatnam
సంతాన సాఫల్యత మరియు గైనకాలజీలో 20 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన డా॥ N.V. వసుధ గారి ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతికతతో, ఉన్నత ప్రమాణాలతో స్థాపించిన
"అమృత ఫెర్టిలిటీ & ఐ.వి.ఎఫ్."
Dr. N.V. VASUDHA
MD (Andhra Medical College)
DRM (KIEL, Germany)
Fertility Specialist
Gynecologist
Laparoscopic Surgeon
www.amruthaivf.com
SERVICES AVAILABLE
♦ OVULATION INDUCTION
♦ IUI
♦ IVF / ICSI
♦ TESE / ICSI
♦ SPERM / EGG / EMBRYO FREEZING
♦ SPERM / EGG / EMBRYO DONATION
♦ LASER ASSISTED HATCHING
♦ ANDROLOGY
♦ COMPUTER ASSISTED SEMEN ANALYSIS
♦ SPERM DNA FRAGMENTATION
♦ TESTICULAR BIOPSY
♦ VARICOCELE SURGERY
HYSTEROSCOPY/ LAPAROSCOPY
For Appointment : 9216969123 / 9000018618

(c) eenadu

సంయుక్త కలెక్టర్‌ను అభినందించిన సీఎం

విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో సేవలందించిన సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌ను శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించి జ్ఞాపిక అందజేశారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

కవులు, కళాకారుల సమ్మేళనం.. పుస్తక మహోత్సవం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఓవైపు సాహిత్య సదస్సులు.. మరోవైపు సాంస్కృతిక ప్రదర్శనలు.. సైన్సు ప్రయోగాలు.. పుస్తక ప్రియులతో జిల్లా కేంద్రంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద నగరపాలకసంస్థ క్రీడా మైదానం కళకళలాడుతోంది. సిక్కోలు పుస్తక మహోత్సవానికి శనివారం విశేష స్పందన లభించింది. కారా మాస్టారు సాహిత్య వేదికపై నిర్వహించిన కళింగాంధ్ర కవిత సదస్సుకు ప్రసిద్ధ రచయిత అట్టాడ అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ శర్మ మాట్లాడుతూ కార్మిక ఉద్యమాలు, పోరాటాల్లో ఉత్తరాంధ్ర కవులే స్పందించారని తెలిపారు. సాహితీ స్రవంతి తరపున తిమిరాన్ని తరిమేస్తాం పుస్తకాన్ని ఆవిష్కరించారు. లండ సాంబమూర్తి రాసిన ఆమెకు మిగలని ఆమె పుస్తకాన్ని ఉదయ్‌కిరణ్.. పాయల మురళీకృష్ణ రాసిన గచ్చెం చెట్టుకి అటూ... ఇటూ కవితా సంపుటిని రచయిత లండ సాంబమూర్తి పరిచయం చేశారు. రచయిత చింతాడ తిరుమలరావు సిక్కోలు కవులు రాసిన రచనలు వివరించారు. పలువురు కవులు, రచయితలు తమ కవితలు చదవగా.. గాయకులు గానం చేశారు. గజల్ వాసుదేవాచారి గానం, గొర్లె వెంకటరావు బృందం ఎరుకుల పాట, జోష్ శివ బృందం నృత్య ప్రదర్శనలు అలరించాయి.

ప్రదర్శనలో పుస్తకాల్ని చూస్తున్న సందర్శకులు

ఎరుకుల పాట ఆలపిస్తున్న కళాకారులు

నరసన్నపేటలో బాలింత మృతి

- శస్త్రచికిత్స వికటించడమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ

శిమ్మ శ్రీవాణి (పాత చిత్రం)

సారవకోట, న్యూస్‌టుడే: నరసన్నపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సారవకోట మండలానికి చెందిన బాలింత మృతి చెందారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. బుడితికి చెందిన శిమ్మ సూర్యనారాయణకు, తర్రవానిపేటకు చెందిన శిమ్మ శ్రీవాణికి నాలుగేళ్ల కిందట వివాహమైంది. రెండేళ్ల కిందట మొదటి సంతానంగా కుమార్తె జన్మించింది. రెండోసారి గర్భం దాల్చిన శ్రీవాణి (23) కన్న వారింటికి వెళ్లారు. 2 నెలలుగా బుడితి సీహెచ్‌సీలోనే వైద్యసేవలు పొందారు. పురిటి నొప్పులతో ఈనెల 11న అక్కడ చేరారు. అదే రోజున శస్త్రచికిత్స చేయడంతో బిడ్డకు జన్మనిచ్చారు. ఈనెల 14న బాలింత ఆరోగ్యం క్షీణించడంతో నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ నుంచి నరసన్నపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత మృతి చెందారు. శస్త్రచికిత్స చేసిన తరువాత రక్తస్రావం కావడం వల్లే శ్రీవాణి మరణించిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బుడితి సీహెచ్‌సీలో 95శాతం ఆరోగ్యం క్షీణించిన తరువాత నరసన్నపేట రిఫర్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీవాణి మృతి చెందడంతో 5 రోజుల బాలుడు, 2 సంవత్సరాల కుమార్తె తల్లి లేని పిల్లలయ్యారని ఆత్మీయులు కంటతడి పెడుతున్నారు.

గతంలోనూ ఈ తరహా ఘటనలు

బుడితి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న జలుమూరు మండలానికి చెందిన ఇద్దరు బాలింతలు కొద్ది నెలల కిందట మృతిచెందిన విషయం తెలిసిందే. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. బాలింత మృతిపై వైద్యురాలు ప్రతిభా చైతన్య మాట్లాడుతూ.. శస్త్రచికిత్స చేయించిన 3వ రోజు ఆరోగ్య పరీక్షలు చేపట్టాం. రక్తం తక్కువగా ఉన్నట్లు గుర్తించి ఎక్కించే ప్రయత్నం చేశాం. శరీరం సహకరించక పోవడంతో నరసన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించాం. అక్కడ నుంచి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. రెండోసారి శస్త్ర చికిత్స చేశారు. కార్డియాక్ అరెస్టు కావడంతో కన్నుమూసినట్లు తెలిపారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని సారవకోట పోలీసులు తెలిపారు.

శవాగారం పరిశీలన

ఈనాడు కథనానికి స్పందన

శవాగారం ఆవరణ పరిశీలిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనుబాబు

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన శవాగారం అభివృద్ధికి అధికారులు చర్యలు ప్రారంభించారు. దయనీయంగా మారిన మార్చురీ తీరుపై ఈనెల 14న ఈనాడులో 'మరణానంతరం మరో వేదన' శీర్షికన కథనం వెలువడిన విషయం తెలిసిందే. ఈమేరకు వైద్య విధాన పరిషత్తు అధికారులు స్పందించి తక్షణ చర్యలకు ఆదేశించారు. దీంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనుబాబు సిబ్బందితో శనివారం శవాగారానికి చేరుకుని పరిసరాలను శుభ్రం చేయించారు. రెండు రోజుల్లో విద్యుత్తు సదుపాయం కల్పిస్తామన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రామలక్ష్మణ జంక్షన్ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా - 532001

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ ఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ మేకా శ్రీనివాస్, తండ్రి : లేటు ఆదినారాయణ, రిజిష్టర్డు ఆఫీస్ : డి.నెం. 55-8-30/7, ఫ్లాట్ నెం.డి-2, కెఆర్‌ఎమ్ కాలనీ, గగన్ విహార్, విశాఖపట్నం - 530012. ప్లాంట్ / ఫ్యాక్టరీ చిరునామా: ఆర్‌ఆర్ గోల్డెన్ ఫ్రైడ్, రామతీర్థాల రోడ్డు, రణస్థలం, శ్రీకాకుళం - 532440. (A/C.No.42507700801 Term Loan). హామీదారులు/పార్ట్‌నర్స్ : 1. శ్రీ మేకా శ్రీనివాస్, తండ్రి : లేటు ఆదినారాయణ, 12/90, ఎమ్ ఎస్ గెస్ట్ హౌస్, గవర్నమెంట్ హాస్పిటల్, జగన్నాథరాజపురం, శ్రీకాకుళం - 532407. 2. శ్రీ మేకా రోహిత్ చౌదరి, తండ్రి : మేకా శ్రీనివాస్, 12/90, ఎమ్ ఎస్ గెస్ట్ హౌస్, గవర్నమెంట్ హాస్పిటల్, జగన్నాథరాజపురం, శ్రీకాకుళం - 532407. 3. శ్రీ కలారి వీరయ్య చౌదరి, తండ్రి : కె. రామదాస్, 55-8-30/ఎస్, ఫ్లాట్ నెం.సి2, గగన్ విహార్ అపార్ట్‌మెంట్స్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామలక్ష్మణ జంక్షన్ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా యొక్క అధీకృత అధికారి తేది. 14-08-2025న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 13-08-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 1,67,84,818/- (అక్షరాల ఒక కోటి అరవై ఏడు లక్షల ఎనభై నాలుగు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) + తేది. 14.08.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 14.10.2025న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 19-10-2025న (సాక్షి (తెలుగు) మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది. 14-08-2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

చర మరియు స్థిరాస్తుల వివరములు

పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న మెస్సర్స్ ఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ యొక్క స్టాక్స్, బుక్ డెట్స్, రావలసిన బకాయిలు మొ॥నవి.

పార్ట్-2: 1. శ్రీకాకుళం జిల్లా, రణస్థలం ఎస్‌ఆర్‌ఓ పరిధిలో, రణస్థలం మండలం, జగన్నాథరాజపురం పంచాయితీ, జగన్నాథరాజపురం రెవెన్యూ గ్రామం, ఎస్.నెం.48/10, 48/20, 48/21 లోని మొత్తం 1877.84 చ॥గ॥లు (1570.11 చ॥మీ॥లు) భూమి విస్తీర్ణంలో ప్రతిపాదిత స్టిల్ట్, క్రింది, మొదటి, రెండు, మూడు మరియు నాల్గవ అంతస్తులతో కూడిన ఆర్‌సిసి స్లాబ్డ్ నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు: ఉత్తరం : రామతీర్థం రోడ్డుకు పోవు 30 అ॥ల రోడ్డు మరియు మేకా శ్రీనివాస్ మరియు మేకా రోహిత్ చౌదరి గార్ల పొడి భూమి, దక్షిణం : నజన శ్రీరామ్ గారి పొడి భూమి, తూర్పు : పిస్నింటి సూరమ్మ గారి పొడి భూమి, పడమర : పిస్నింటి సూరమ్మ గారి పొడి భూమి.

2. శ్రీకాకుళం జిల్లా, రణస్థలం ఎస్‌ఆర్‌ఓ పరిధిలో, రణస్థలం మండలం, జగన్నాథరాజపురం పంచాయితీ, జగన్నాథరాజపురం రెవెన్యూ గ్రామం, ఎస్.నెం.48/9, 48/10 లోని మొత్తం 436.15 చ॥గ॥లు (366.36 చ॥మీ॥లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం, దీనిలో 244.67 చ॥గ॥లు స్థలం పంచాయితీ రోడ్డు కొరకు బహుమతిగా ఇచ్చినారు. నికర స్థలం ఏరియా 191.48 చ॥గ॥లు. హద్దులు: ఉత్తరం : రణస్థలం నుండి రామతీర్థాలు పోవు రోడ్డు, దక్షిణం : మన్నే మంగమ్మ గారి ఖాళీ స్థలం, తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : మేకా శ్రీనివాస్ గారి ఖాళీ స్థలం.

3. శ్రీకాకుళం జిల్లా, రణస్థలం ఎస్‌ఆర్‌ఓ పరిధిలో, రణస్థలం మండలం, జగన్నాథరాజపురం పంచాయితీ, జగన్నాథరాజపురం రెవెన్యూ గ్రామం, ఎస్.నెం.48/5, 48/14 లోని మొత్తం 146.6 చ॥గ॥లు (123.14 చ॥మీ॥లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం : రణస్థలం నుండి రామతీర్థాలు పోవు రోడ్డు, దక్షిణం : మన్నే మంగమ్మ గారి ఖాళీ స్థలం, తూర్పు : మేకా శ్రీనివాస్ గారి ఖాళీ స్థలం, పడమర : మజ్జి కృష్ణ గారి ప్రహరీ గోడ.

4. శ్రీకాకుళం జిల్లా, రణస్థలం ఎస్‌ఆర్‌ఓ పరిధిలో, రణస్థలం మండలం, జగన్నాథరాజపురం పంచాయితీ, జగన్నాథరాజపురం రెవెన్యూ గ్రామం, ఎస్.నెం.48/6, 48/7 లోని మొత్తం 290.36 చ॥గ॥లు (243.9 చ॥మీ॥లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం : రణస్థలం నుండి రామతీర్థాలు పోవు రోడ్డు, దక్షిణం : మన్నే మంగమ్మ గారి ఖాళీ స్థలం, తూర్పు : మేకా రోహిత్ చౌదరి గారి ఖాళీ స్థలం, పడమర : మేకా శ్రీనివాస్ గారి ఖాళీ స్థలం.

తేది: 14-11-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: శ్రీకాకుళం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈ-నారీ.. నవ్యపథం!

స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధికి బాటలు

న్యూస్‌టుడే, పొందూరు, సరుబుజ్జిలి

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా వివిధ పథకాలు అమలు చేస్తోంది. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఇతర రుణాలు అందజేసి నిలదొక్కుకోవడానికి చేయూత అందిస్తోంది. ఇటీవల ఈ-నారీ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చింది. గ్రామాల్లో నివసించే యువతులు జీవనోపాధి పొందడానికి దోహదపడుతుంది. ప్రస్తుతం వెలుగు సిబ్బంది సంఘాల సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ-నారీలను ఎంపిక చేయడంలో నిమగ్నమయ్యారు. ఎంపికైన వారికి బ్యాంకింగ్, రికార్డుల నిర్వహణ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత వారు సంఘాల నిర్వహణ పక్కాగా ఉండేలా పర్యవేక్షిస్తారు.

- గ్రామాల్లో వెలుగు సంఘాలను ఇప్పటివరకు సీఎఫ్‌లు పర్యవేక్షించేవారు. ఇకపై ఈ-నారీగా ఎంపికైన వారు ఆ బాధ్యతలు చూస్తారు.
- 10 సంఘాలకు ఒకరిని ఎంపిక చేసి వారికి గౌరవ వేతనం ఇవ్వనున్నారు. ఎంపికైన మహిళ ఆ పరిధిలోని 10 సంఘాల బాధ్యత చూడాలి.
- సభ్యురాలు పొదుపు చేసేలా.. తీసుకున్న రుణం సకాలంలో చెల్లించడం, సంఘాల రికార్డులు నిర్వహించడం వంటి కార్యకలాపాలు చేపడతారు. ఈ-నారీగా ఎంపిక కావాలంటే పదో తరగతి ఉత్తీర్ణత సాధించాలి.

10 సంఘాలకు ఒకరు

సురుబుజ్జిలి వెలుగు కార్యాలయంలో ఈ-నారీలను ఎంపిక చేస్తున్న అధికారులు

ఎంపిక ప్రక్రియ పూర్తి: గ్రామైక్య సంఘాల నిర్వహణకు ఈ-నారీ వ్యవస్థ దోహదం చేస్తుంది. లావాదేవీలు పక్కాగా జరిగేలా పర్యవేక్షిస్తారు. ఈ-నారీల ఎంపిక ప్రక్రియ పూర్తయింది.

-కె.మోహనరావు, డీపీఎం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, శ్రీకాకుళం

- జిల్లాలో స్వయం సహాయక సంఘాలు: 48,569
- గ్రామైక్య సంఘాలు: 1,296
- ఈ-నారీల లక్ష్యం: 4,856

తోడుగా ఉంటానని.. సొత్తుతో ఉడాయించాడు

- యువతిని నమ్మించి.. బంగారంతో పరారీ
- పోలీసుల చొరవతో దొరికిన మోసగాడు

విజయవాడ (పటమట), న్యూస్‌టుడే: యువతిని పెళ్లి చేసుకుంటానని మభ్యపెట్టి ఆమె వద్ద బంగారం, నగదు తీసుకుని పరారైన వ్యక్తిని విజయవాడ కృష్ణలంక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళానికి చెందిన ఓ యువతి అదే ప్రాంతానికి చెందిన వేముల దుర్గారావును ప్రేమించింది. తల్లిదండ్రులు వివాహానికి ఒప్పుకోక పోవడంతో ఇద్దరూ కలిసి శ్రీకాకుళం నుంచి హైదరాబాద్‌కు బస్సులో బయలుదేరారు. ఈ నెల 14న రాత్రి విజయవాడ పీఎన్ బస్‌స్టేషన్‌లో బస్సు ఆగిన సమయంలో యువతి మరుగుదొడ్డికి వెళ్లగా.. బ్యాగ్ తీసుకుని దుర్గారావు పరారయ్యాడు. బ్యాగ్‌లో సుమారు 70 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.20 వేలు నగదు ఉంది. మోసపోయానని గ్రహించిన యువతి ఏడుస్తూ బస్టాండ్‌లో కూర్చుంది. ● విధుల్లో భాగంగా బస్‌స్టేషన్‌లో తిరుగుతున్న కృష్ణలంక ఎస్సై గిరిధర్ బాబు, కానిస్టేబుల్ నరేష్ ఆమెను గమనించారు. ఆమె వద్దకు వెళ్లి అడగ్గా తొలుత జరిగిన విషయం చెప్పలేదు. ఆమెను సముదాయించడంతో విషయం చెప్పింది. సీసీ కెమెరాల ఆధారంగా దుర్గారావు సమీపంలోని లాడ్జికి వెళ్లినట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లి అతన్ని అదుపులోకి తీసుకుని బంగారం, నగదు స్వాధీనం చేసుకుని కృష్ణలంక స్టేషన్‌కు తరలించారు. యువతి తల్లిదండ్రులకు సమాచారం అందించి.. వారు వచ్చాక ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అప్పగించారు.

చెరువులో మునిగి విద్యార్థి మృతి

హర్ష (పాత చిత్రం)

సోంపేట, న్యూస్‌టుడే: రుషికుద్ద గ్రామానికి చెందిన విద్యార్థి బొడ్డు హర్ష(16) చెరువులో మునిగి మృతి చెందాడు. సోంపేటలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి శనివారం స్నేహితులతో కలిసి రుషికుద్ద హెత్తాబందలో స్నానానికి దిగాడు. లోతైన ప్రాంతానికి వెళ్లి.. మునిగిపోయాడు. స్నేహితులు, స్థానికులు రక్షించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. సమాచారం అందుకున్న సోంపేట అగ్నిమాపకాధికారి కె.సూర్యారావు సిబ్బందితో వెళ్లి గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. తల్లిదండ్రులు ధర్మారావు, లక్ష్మీబాయి నిర్జీవంగా పడి ఉన్న కుమారుడిని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. సోంపేట ఎస్సై లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయితో ముగ్గురి అరెస్టు

నరసన్నపేట, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి బెంగళూరు, చెన్నైలకు 22 కిలోల గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు వేర్వేరు కేసుల్లో పట్టుబడ్డారు. నరసన్నపేట సీఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్ శనివారం ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మడపాం టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం రాత్రి ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా.. ఒడిశాలోని జోరాకుల గ్రామానికి చెందిన త్రిలోచన ముదిలి నుంచి 10.555 కిలోల గంజాయిని పట్టుకున్నారు. అదే రోజున ఒడిశాలోని బాదంపూర్ గ్రామానికి చెందిన తపన్‌కుమార్ మహంతి నుంచి 11.515 కిలోల గంజాయి పట్టుబడినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ మేరకు ఇద్దరిని అరెస్టు చేసి గంజాయితో పాటు రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ రెండు కేసుల్లో మరో నలుగురిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు. ● కాశీబుగ్గలో ఒడిశాకు చెందిన యువకుడిని గంజాయితో శనివారం అరెస్ట్ చేసినట్లు సీఐ సూర్యనారాయణ పేర్కొన్నారు. గజపతి జిల్లా తండిగూడకు చెందిన సాపాన్‌కుమార్ లగేజీ వ్యాన్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అధిక డబ్బులకు ఆశపడి పర్లాఖెముండి నుంచి మహారాష్ట్రలోని సోలాపూర్‌కు 13 కిలోల గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. రైలు ఎక్కేందుకు కాశీబుగ్గ రావడంతో తనిఖీ చేసి సరుకు గుర్తించి అరెస్ట్ చేసినట్లు సీఐ వెల్లడించారు.

ఫోర్జరీ పత్రాల జారీపై కేసు నమోదు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని హారిక కన్‌స్ట్రక్షన్స్ సంస్థలో పని చేసిన ఎస్.భార్గవ్ 11 మంది నుంచి రూ.12.80 లక్షలు తన ఖాతాలో జమ చేయించుకుని తప్పుడు పత్రాలు అందజేశాడని రెండో పట్టణ సీఐ పి.ఈశ్వరరావు తెలిపారు. 2024 ఆగస్టు నుంచి జారీ చేసిన ఆ పత్రాలపై నగరపాలక సంస్థ అధికారులను సంప్రదించగా ఫోర్జరీవని తేలిందన్నారు. నకిలీ పత్రాలు ఇచ్చి తన వ్యక్తిగత ఖాతాకు నగదు జమ చేయించుకున్నట్లు బాధితులతో సహా సంస్థ అధినేత హారికా ప్రసాద్ ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేశామని సీఐ చెప్పారు.

13 మంది బైండోవర్

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: డొంకూరులో జరిగిన ఇరువర్గాల కొట్లాట కేసులో 13 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పలాస ఆర్డీవో జి.వెంకటేష్, పలాస డీఎస్పీ డి.లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం రాత్రి జరిగిన కొట్లాటలో 8 మందికి తీవ్ర గాయాలు కాగా వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ చిన్నంనాయుడు తెలిపారు. శనివారం డొంకూరులో ఆర్డీవో, డీఎస్పీ పర్యటించి ఇరువర్గాలతో మాట్లాడి విచారణ చేపట్టారు. ఘర్షణలకు పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయని ఇరువర్గాలను హెచ్చరించారు.

శస్త్రచికిత్స చేయించుకుంటే ఉన్న చూపు పోయింది

బాధితుడు ఎర్రయ్య

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి జిల్లా ఆసుపత్రిలో ఎడమ కంటికి శస్త్రచికిత్స చేయించుకుంటే ఉన్న చూపు కూడా పోయిందని కోటబొమ్మాళి మండలం జర్జంగి గ్రామానికి చెందిన బాధితుడు జీరు ఎర్రయ్య ఆరోపించాడు. కుటుంబసభ్యులతో కలిసి శనివారం స్థానిక జిల్లా ఆసుపత్రికి చేరుకుని వైద్యుల తీరును నిరసిస్తూ సూపరింటెండెంట్ సూర్యారావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. సెప్టెంబరు నెలలో టెక్కలి జిల్లా ఆసుపత్రిలో సీనియర్ వైద్యుడు శ్రీరాములు పర్యవేక్షణలో శ్రీకాంత్ అనే వైద్యుడు రోగి ఎడమ కంటికి శస్త్రచికిత్స చేశారు. 22వ తేదీన కుట్లు విప్పిన అనంతరం చూపు మెరుగవక పోవడాన్ని గుర్తించి, 25న మరోసారి శస్త్రచికిత్స చేశారు. రక్తం గడ్డ కట్టిందని, త్వరలోనే చూపు వస్తుందని చెప్పినా పరిస్థితి మారలేదు. ఫలితం లేక విశాఖపట్నంలోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి చేరుకుని బాధితుడు పరీక్షలు చేయించుకున్నారు. కంటి నరాలు పూర్తిగా దెబ్బతినడంతో చూపు వచ్చే అవకాశం లేదని వారు చెప్పడంతో లబోదిబోమంటున్నారు. ఈ విషయమై శస్త్రచికిత్స చేసిన వైద్యుడు శ్రీకాంత్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా, కంటి సైజు చిన్నగా ఉండటంతో శస్త్రచికిత్స సమయంలో లెన్స్ వేయడం కుదరలేదని, ఆ విషయం రోగికి తాను ఆ సమయంలో చెప్పలేదన్నారు. కుట్లు విప్పే సమయంలో రక్తస్రావం జరిగి నష్టం కలిగిందన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల విలీనం తగదు

వినతిపత్రం అందజేస్తున్న జిల్లా అంగన్‌వాడీ కార్యకర్తల సంఘ అధ్యక్షురాలు కల్యాణి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయడం తగదని జిల్లా అంగన్‌వాడీ కార్యకర్తల సంఘ అధ్యక్షురాలు కె.కల్యాణి డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలో వార్డు సచివాలయాల వద్ద శనివారం నిరసన తెలిపి సమస్యలు పరిష్కరించాలంటూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రీ స్కూల్‌లో బాలల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకుని అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలన్నారు. మూడేళ్ల నుంచి ఆరేళ్ల బాలలను కేంద్రాల్లో తప్పనిసరిగా నమోదు చేసుకునేలా చూడాలని కోరారు. మెనూ మెరుగుపర్చాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేలా చూడాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యకర్తల సంఘం నాయకులు టి.రాజేశ్వరి, డి.ఇందుమతి, బి.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే సత్ఫలితాలు



గొంటి రైతు సేవా కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త డా.జీఎన్ రాయ్

గార (గొంటి), న్యూస్‌టుడే: పంటల సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఆశించిన దిగుబడులు సాధ్యమేనని వ్యవసాయ శాస్త్రవేత్త డా. జీఎన్ రాయ్ అన్నారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజనలో భాగంగా గార మండలం గొంటి, నిజామాబాద్ రైతు సేవా కేంద్రాల పరిధిలో శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రబీలో మొక్కజొన్న, పెసర, మినుము సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు. రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ సహాయకులు ఎల్.విజయ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుపై రైతులు ఆసక్తి చూపాలన్నారు. ఏడీ బగ్గు రజని, మండల వ్యవసాయాధికారి డి.పద్మావతి, వ్యవసాయ విస్తరణాధికారి బి.దుర్గాప్రసాద్, సర్పంచి చల్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు కోట రామారావు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

SVS old age Home VZM AC, Non AC రూమ్స్ డే&నైట్ ఆయా, నర్సింగ్ ఇంటి వద్దకే ఫిజియోథెరపీ సేవలు, రుచికరమైన భోజనం. ✆ 9440435006, 9347978375.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494432404.

FLATS FOR SALE 2 BHK 1125 SFT. 3 BHK 1750 SFT. Deluxe Flats Near Kommadi jn., Highway facing, Paradesipalem, Opp. Audi Car Service Centre. Club House & Swimming pool FEW FLATS AVAILABLE No GST ✆ 9848948292 9908512090

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

HOUSE FOR SALE

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. ✆ 9989831259

100 చదరపు గజాల ఇల్లు (15x60 కొలతలు) నరసన్నపేట, శ్రీరామ్‌నగర్ 3వ వీధినందు హైవేకు దగ్గరలో ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 9393006614.

LAND FOR SALE

వైజాగ్, పద్మనాభం మం॥ సింగవరం 9.63 ఎకరాలు లేఅవుట్ అనుకూలంగా యూకలిప్టస్ మొక్కలతో మెయిన్‌రోడ్ అప్రోచ్ ధరకు ఎకరం 1Cr. 6303838351

PLOT FOR SALE

Special offer: VUDA Plots Sq.Yd 11999/- Only. Near Savaravilli, Bhogapuram. Ph: 8309227118, 9291656288.

Bhogapuram Highway facing VMRDA approved Layout 15 Lakhs. Clear Title Spot Reg. Bank Loan available. ✆ 9912474621.

Bheemili 600 Sq.Yds. Sea view Plot VLT Paid, Clear Title and Bank Loan eligible. Contact: 8074507091.

ఇళ్ళ స్థలాలు అమ్మకం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో 3జిల్లాల నడుమ ఇళ్ళ స్థలాలు కేవలం గజం 3999/- మాత్రమే (ఈ నెల వరకు మాత్రమే) 7095005999

HOUSE PLOTS FOR SALE Sq.Yard. Rs. 7000/- 10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT. ✆ 9151318111 8919189884

భోగాపురం మరియు పరిసర ప్రాంతంలో కమర్షియల్ VMRDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 9666745855.

శ్రీకాకుళం, పాతబస్టాండ్ (రోడ్)లో కళింగ రోడ్, LBS కాలనీకి వెళ్లే రోడ్‌లో 2వ బిట్ 84x40 సైజ్ గల స్థలం అమ్మకానికు కలదు. ✆ 9959777355, 9959777359, 7330706580.

భోగాపురం ఎయిర్‌పోర్టు దగ్గరలో 200 చ॥గ॥ మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ॥గ॥ స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు దగ్గరలో VMRDA ప్లాట్స్ అమ్మకానికి కలవు. Bank Loan Available. ఫోన్ : 9348738659.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

WANTED

20 to 30 ఎకరాలు జిరాయితీ మెట్టు భూమి రహదారి కలిగి వివాదములు లేని జీడి, మామిడి తోటలకు అనుకూలమైన భూమి కావలెను. 9494113399.

CONSULTANCY

శ్రీకాకుళం జిల్లాలో స్థలాలు, ఇళ్ళు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, పొలాలు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: RK రియల్ ఎస్టేట్స్ ✆ 9963413944.

TO LET

శ్రీకాకుళం టౌన్ డగ్లస్ హై స్కూల్‌కు చేరువలో బ్యాచ్‌లర్స్‌కు రూమ్స్ అద్దెకు కలవు. కావలసినవారు సంప్రదించండి. ✆ 8466958781.

శ్రీకాకుళం డగ్లస్ స్కూల్ ఎదురుగా ఇందిరానగర్ కాలనీలో 3బెడ్ రూమ్ ఫ్లాట్ 1400 Sft, S/E ఫేసింగ్ 1st ఫ్లోర్ అద్దెకు కలదు. ✆ 7013683300.

COMMERCIAL

శ్రీకాకుళం టౌన్ RTC కాంప్లెక్స్‌దరి అంబేద్కర్ జంక్షన్ లైన్‌లో 5500 sftగల G+3 బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. C:9398873241, 9290163952

JOBS

Wanted B.Tech. Mech. @ all Branches & Dip. Mech. & ITI Mechanical 2022 after Pass out candidates. ✆ 9985079629. Condi. Apply.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

WALK IN INTERVIEW ORA MOTORS PVT LTD 2 & 3 - Wheeler Sales Front Ofc (F) TL (M) and Sales Executives (M) Qly : 10th and Above, Exp: 1yr Age: 18 to 45. INTERVIEW DATE: 17.11.2025, 9 AM to 4 PM Location: Pedapadu Road, Srikakulam. Ph: 8977744099, 9281043702

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (Male/ Female, లీడర్స్, LIC, ఆగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 25K C: 9281073699.

RK సోలార్ టెక్ సొల్యూషన్స్ (ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్), శ్రీకాకుళం నందు ఇంటి వద్దనే ఉండి నెలకు 30 వేలు రూ. పైబడి సంపాదించే అవకాశం కలదు. (మహిళలకు మాత్రమే) ✆ 8985834777, 8919884223, 7981829449.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీ అభి నోట్‌బుక్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ టూవీలర్ మస్ట్. 9542430666.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వరణ్ గ్రూప్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫోన్ : 7780354216.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

తిరుపతి- పావని కన్‌స్ట్రక్షన్‌లో పనిచేయుటకు సైట్ ఇంజినీర్స్ కావలెను. Qul: బీటెక్/ డిప్లొమో/సివిల్ Sal: 25 to 35K &Unskilled Workers కావలెను. 94418 86594.

బ్యాంకింగ్, ఫార్మా కంపెనీ, సాఫ్ట్‌వేర్, జ్యూయలరీ షోరూం, షాపింగ్‌మాల్స్, హాస్పిటల్స్, గోల్డ్ లోన్ కంపెనీస్ స్టాఫ్ కావలెను. జీ: 15K to 40K Q: 10th to డిగ్రీ, బీటెక్, డిప్లొమా, MBA ✆ 8179805919.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

FACULTY/ TEACHERS

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ

పలాస, న్యూస్‌టుడే: దివ్యాంగులకు అండగా నిలబడుతున్నామని చేతన వ్యవస్థాపకుడు కేశవకృష్ణ అన్నారు. పలాస రైల్వేకాలనీ సీతారామాలయంలో పలు సహాయ సంఘాల ఆధ్వర్యంలో 94 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, ఇతర ఉపకరణాలు శనివారం అందజేశారు. చేతన్ ఫౌండేషన్ సభ్యుడు సీతారాం, మదర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం సిద్ధం



వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ప్రజా ఆరోగ్య యూనిట్ కేంద్రం ప్రారంభానికి సిద్ధమైంది. కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం మెరుగు పరిచేందుకు సుమారు రూ. 50 లక్షల అంచనా వ్యయంతో పనులు పూర్తి చేసింది. ఎమ్మెల్యే గౌతు శిరీష త్వరలో ప్రారంభించనున్నారు.

లారీ బోల్తా

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస సమీపంలోని శాసనాం జాతీయ రహదారిపై శనివారం లారీ బోల్తా పడింది. జంషెడ్‌పూర్ నుంచి విశాఖపట్నం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సిబ్బంది సురక్షితంగా బయట పడ్డారు.

రాష్ట్ర పోటీలకు టెన్నికాయిట్ క్రీడాకారుల ఎంపిక

క్రీడాకారులతో అతిథులు

పలాస క్రీడలు, న్యూస్‌టుడే: పలాస ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో రాష్ట్ర స్థాయి అండర్-14 బాలబాలికల టెన్నికాయిట్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక శనివారం జరిగింది. బాలుర విభాగంలో కె. జయంత్, ఎస్. చరణ్‌రెడ్డి, కె. గౌతమ్, బి. జశ్వంత్, బాలికల విభాగంలో ఎన్. దివ్య, కె. బిందుమాధవి, కె. వసుంధర, టి. భువన ఎంపికయ్యారని రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ ఉపాధ్యక్షుడు పి. తవిటయ్య, జిల్లా సంఘ అధ్యక్షుడు మల్లా సంతోష్‌కుమార్ తెలిపారు. దామోదర్, దిలీప్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ నెల 21, 22 తేదీల్లో మందస మండలం సొండిపూడిలో రాష్ట్రపోటీలు జరగనున్నాయి.

కార్గో విమానాశ్రయం ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి

కర పత్రికలను ఆవిష్కరిస్తున్న పోరాట కమిటీ ప్రతినిధులు, రైతులు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కార్గో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు కొమర వాసు, కార్యదర్శి జోగి అప్పారావు కోరారు. మండలంలోని కొండపల్లిలో శనివారం కార్గో విమానాశ్రయం ఏర్పాటుకు వ్యతిరేకంగా ఈ నెల 18న పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టనున్న మహాధర్నా విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మేరకు కర పత్రాలను ఆవిష్కరించారు. పచ్చని ఉద్యాన తోటలను ధ్వంసం చేసి పర్యావరణానికి హాని కలిగించొద్దని హితవు పలికారు. కార్యక్రమంలో తిరుపతిరావు, భీమారావు, తుమ్మనాథం, కామేష్, సుందరరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

యువతకు అండగా.. భవితకు బాసటగా..!

వజ్రపుకొత్తూరు/గ్రామీణం, న్యూస్‌టుడే: డిగ్రీ పట్టా చేతిలో ఉన్నా.. సరైన సాధన లేక పోటీ పరీక్షల్లో నెగ్గలేకపోతున్నారు కొంతమంది యువత. ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఆర్థిక స్థోమత చాలదు. దీంతో పలు సంఘాల దాతలు ప్రోత్సాహంతో సొంత భవనాల్లో గ్రంథాలయాలు నిర్వహించి బాసటగా నిలుస్తున్నారు.

❖ సోంపేట మండలం డొంకలూరులో సంస్కృతి గ్రంథాలయం 2009లో స్థాపించారు. యువతకు ఉపయోగపడే దిన పత్రికలతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించి వందల రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. ఇదే మండలంలో గొల్లగండి, కవిటి మండలం ఇద్దివానిపాలెంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రంథాలయాలు నడుస్తున్నాయి.

❖ వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం-పెదవంక గ్రామాల ప్రోత్సాహంతో సుమారు 15 ఏళ్ల కిందట విశ్వకవి గ్రంథాలయం ఏర్పాటు చేశారు. పత్రికలు, వివిధ పోటీ పరీక్షలు, విజ్ఞాన పుస్తకాలు, సామాజిక స్పృహ కలిగించే నవలలు సద్వినియోగం చేసుకొని యువత ఆర్మీ, నేవీ, వివిధ ప్రైవేటు రంగాల ఉద్యోగాల సాధించి ముందుకు సాగుతున్నారు.

పూండిలోని గ్రంథాలయంలో చదువుతున్న యువకులు

❖ పూండిలోని దున్న రమేష్ తన కుమారుడి జ్ఞాపకార్థం 2015లో సందీప్ మెమోరియల్ గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఇక్కడ చదువుకున్న యువతలో ముగ్గురు ఉపాధ్యాయులు, మరి కొంత మంది సివిల్ పోలీసులు, సచివాలయ ఉద్యోగులు, ఆరుగురు రైల్వే, కోర్టు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

❖ మందస మండలం బహాడపల్లిలోని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గత మూడేళ్ల నుంచి అబ్దుల్‌కలాం గ్రంథాలయం నిర్వహిస్తున్నారు. ఎంతో మంది యువత ఉద్యోగ సాధనకు ఈ గ్రంథాలయం దోహదపడింది. 'స్థానిక గ్రంథాలయంలో యువత పోటీపరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలను ఏర్పాటు చేశాం. ఉద్దాన, తీర ప్రాంత యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోగలిగితే మంచి భవిష్యత్తు అందిపుచ్చుకోవచ్చు' అని పూండికి చెందిన గ్రంథాలయ అధ్యక్షుడు మెట్ట మోహనరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పలాస : 80085 74279

ఇచ్ఛాపురం : 90631 44707

?: పలాస మండలం మోదుగులపుట్టి వద్ద ప్రధాన రహదారిపై ఐదు వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. -గ్రామస్థులు

★ మూడు రోజుల్లో పరిష్కరిస్తాం - రవి, పంచాయతీ కార్యదర్శి, టెక్కలిపట్నం. - న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

?: పురపరిధి ఏఎస్‌పేట కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -ఎం.కృష్ణారెడ్డి, ఇచ్ఛాపురం

★ మరమ్మతులు చేయిస్తాం. -ఐ.కిశోర్, ఏఈ, ఇచ్ఛాపురం -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: కవిటి మండలం బి.గొనపపుట్టుగలో నిరంతరం వీధి దీపాలు వెలుగుతున్నాయి. -బి.గొరపపుట్టుగ గ్రామస్థులు

★ సమస్య పరిష్కరిస్తాం. - యు.శ్రీనివాసరావు, విద్యుత్తుశాఖ ఏఈ, కవిటి

పురపాలక సంఘం కమిషనర్‌గా శ్రీనివాసులు

పలాస, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కమిషనర్‌గా ఇ.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. పురపాలక సంఘంలో శనివారం సాయంత్రం ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులకు డీఈఈ కనకరాజు అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యాలయ ఉద్యోగులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి పరిచయం చేసుకున్నారు.

బురద.. బురద

ఇచ్ఛాపురం మండల పరిధి హరిపురం గ్రామంలోని ఓ వీధిలో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డుపై నీరు నిలిచి చెరువులా మారింది. స్థానికులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. దోమలు వృద్ధి చెందుతున్నాయని వాపోయారు. నీటిని అధికారులు తొలగించాలని కోరారు. పంచాయతీ ఏవో కె.రామారావు వివరణ కోరగా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

మృత్యు మలుపులు

వజ్రపుకొత్తూరు మండలం ఎన్‌హెచ్‌రోడ్డు నుంచి తామాడపేట మీదుగా కొత్తపేట వెళ్లే రహదారిలో అడుగడుగునా మలుపులు వాహనదారులను దడ పుట్టిస్తున్నాయి. చెట్ల కొమ్మలు, పొదలు పెరిగి రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. పీఎంపురం నుంచి రెయ్యిపాడు మీదుగా ఎంపీపేట మధ్య కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఆర్‌అండ్‌బీ జేఈ జగదీశ్ వద్ద ప్రస్తావించగా కొమ్మలను తొలగించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. -న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

నడిచేది ఎలా..?

ఇచ్ఛాపురం పురపాలకసంఘం కస్పా గౌడవీధి కూడలిలో రోడ్డుపై నీరు నిలిచిపోతోంది. కాలువ ఉన్నా.. రోడ్డుపై లోతుగా ఉండటంతో ఈ సమస్య ఎదురవుతోంది. సమాంతరంగా చేసి నీరు కాలువలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిధుల లభ్యత మేరకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రమేశ్ తెలిపారు. -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అలుముకున్న చీకట్లు...

కంచిలి మండల పరిధి మకరాంపురం కూడలి వద్ద జాతీయ రహదారికి ఇరువైపులా అమర్చిన విద్యుత్తు దీపాలు మరమ్మతులకు గురై వెలగడం లేదు. ప్రమాదాల కూడలి కావడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎన్‌హెచ్ఏఐ సీనియర్ ఇంజినీర్ పి.హరీశ్ కుమార్ వద్ద ప్రస్తావించగా కొత్త దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

కదిలిన మురుగు

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం పుర పరిధి సంతపేట రెండోవీధిలో రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పురపాలకుల దృష్టికి తీసుకురాగా స్పందించడంతో నీరు తొలగించి సమస్య పరిష్కరించారు. -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కేంద్రం.. శుభ్రం

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధి కేవీ నౌగాం పంచాయతీలో చెత్త సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది. సమస్యపై ఈ నెల 14న 'ఈ కేంద్రం పశువులకు నిలయం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రస్వామి కేంద్రాన్ని సిబ్బందితో శుభ్రం చేయించారు.

చట్టాలకు లోబడి విధులు నిర్వర్తించండి

మాట్లాడుతున్న ఆరో అదనపు జిల్లా జడ్జి కిశోర్‌బాబు

మందస, న్యూస్‌టుడే: ఉద్యోగులు తమ సమస్యలపై చట్టాలకు లోబడి విధులు నిర్వర్తించాలని మందస సోంపేట ఆరో అదనపు జిల్లా జడ్జి కె.కిశోర్‌బాబు అన్నారు. మందస మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి పాల్గొని 'పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ చట్టం'పై అవగాహన కలిగించారు. మహిళలతో గౌరవంగా వ్యవహరించాలని వేధింపులకు పాల్పడేవారికి కఠినంగా శిక్షిస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు జి.ఎస్.శైలేంద్ర, వై.కృష్ణమోహన్, తహసీల్దారు శ్రీకాంత్, ఎంపీడీవో వెంకటరమణ, పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

మునగ సాగుతో అదనపు ఆదాయం

మునగ విత్తనాలు అందజేస్తున్న అధికారులు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: రైతులకు మునగ సాగుపై అవగాహన కలిగి ఉండాలని మండల ఉద్యానాధికారి శంకరరావు అన్నారు. మండల కేంద్రమైన వెలుగు కార్యాలయంలో ఏపీఎం ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం మునగ సాగుపై రైతులకు శిక్షణ కల్పించారు. నారు పెంపకం, గుంతల తవ్వకం, కొమ్మలు కత్తిరింపు, ఎరువులు, పురుగు మందుల యాజమాన్య పద్ధతులపై వివరించారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం విత్తనాలు పంపిణీ చేశారు. జీడి, కొబ్బరి తోటల్లో అంతర పంటగా వేయడం వల్ల అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ఏఫ్‌పీవో అధ్యక్షురాలు సుజాత, సీసీలు రేణుక, వెంకటరావు, నీలవేణి, హరిప్రియ, సౌజన్య పాల్గొన్నారు.

మాతృత్వం వరం

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బాలల రక్షణ అధికారి లక్ష్మణరావు

మందస, న్యూస్‌టుడే: మాతృత్వం వరమని దత్తత మరో మార్గమని జిల్లా బాలల రక్షణ విభాగం లీగల్, ప్రొబేషన్ అధికారి టి.లక్ష్మణరావు అన్నారు. దత్తతపై మండలంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ వ్యవస్థ పటిష్ఠమైనదన్నారు. మానవ మనుగడకు సృష్టిలో స్త్రీలది ప్రత్యేక స్థానమని లక్ష్మణరావు పేర్కొన్నారు. పుట్టిన శిశువులను హతమార్చడం పాపమని, అలాంటి శిశువులను సమీప ఆరోగ్య కేంద్రాల వద్ద ఊయలలో వేయాలని సూచించారు. అవాంఛిత గర్భం దాల్చి పిల్లలను కన్నవారు బాలల రక్షణ గృహాలకు అప్పగించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. మిషన్ వాత్సల్య బాలల రక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీవో అరుణ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణతో చక్కని జీవనం

స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు

ఇచ్ఛాపురం, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కుటుంబమైనా, సంస్థలైనా ఆర్థిక క్రమశిక్షణ, చక్కటి ప్రణాళిక అవసరమని, తద్వారా సమాజంలో ఉన్నతంగా జీవనం సాగించవచ్చని ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రధాన ఆచార్యులు కె.శ్రీనివాసరావు అన్నారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ద్వారా ప్రత్యేక సేవా శిబిరాన్ని తేలుకుంచి గ్రామంలో నిర్వహిస్తున్నారు. ఆదాయంలో పొదుపు అవసరమని, దానిని సరైన విధానంలో బ్యాంకింగ్, పోస్టల్ తదితర సంస్థల్లో నిల్వ చేయడం ద్వారా భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు.

ముస్తాబవుతున్న క్రీడా మైదానం

మందస, న్యూస్‌టుడే: మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 20, 21 తేదీల్లో రాష్ట్రస్థాయి టెన్నీకాయిట్ పోటీలు జరగనున్నాయి. అందుకు మైదానాన్ని నిర్వాహకులు ముస్తాబు చేస్తున్నారు. క్రీడాకారులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా చదును చేస్తున్నారు. పనికిరాని మొక్కలు తొలగించి శుభ్రం చేస్తున్నారు.

ఎట్టకేలకు కూల్చివేత పనులు

ఈనాడు కథనానికి స్పందన

మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాలలోని శిథిల భవనాన్ని తొలగించారు. ఈ భవనంలో తరగతులు నడుస్తున్నప్పుడు పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. హెచ్ఎం సుందర్ సోలోమాన్ రోడ్లు, భవనాల శాఖాధికారుల నుంచి అనుమతి పొంది కొద్ది రోజుల క్రితం తొలగింపు పనులు చేపట్టారు. - న్యూస్‌టుడే, మందస

పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం

ఆరోగ్య పరిరక్షణతోనే స్వచ్ఛాంధ్రా, స్వర్ణాంధ్ర సాధ్యమని, వ్యక్తిగత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని సాధించ వచ్చని అధికారులు తెలిపారు. శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో, పాఠశాలలు, కళాశాలలో నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదామని ప్రతిజ్ఞ చేయించారు. –న్యూస్‌టుడే, బృందం

ఘనంగా వేంకటేశ్వర కల్యాణ వేడుకలు

వజ్రపుకొత్తూరు మండలం రిట్టపాడులో 29వ బ్రహ్మోత్సవంలో భాగంగా శనివారం గ్రామస్థుల ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. సాయంత్రం స్థానిక భజన బృందం నామసంకీర్తన భజనలు నిర్వహించింది. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

పలాస డిగ్రీ కళాశాలలో పుస్తకాలు పరిశీలిస్తున్న విద్యార్థులు

పలాస పట్టణం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విద్యార్థుల జ్ఞాన సముపార్జనలో ముఖ్యభూమిక పోషిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకొని భవితకు బంగారుబాటలు వేసుకోవాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.

గిరి గ్రామాల్లో గంపెడు సమస్యలు..!

మరమ్మతులకు గురై వృథాగా మారిన నువాగడ కాలనీలోని మినీ రక్షిత మంచినీటి పథకం

కంచిలి, న్యూస్‌టుడే: కంచిలి మండల పరిధిలోని గిరిజన పంచాయతీ నువాగడలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటంతో మౌలిక వసతులకు దూరమై ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి వనరులు పాడై నిరుపయోగంగా మారడం, వీధుల్లో దీపాలు వెలగక, రహదారులు ఛిద్రమై ఎటు చూసినా.. అవస్థలే కనిపిస్తున్నాయి.

❖ పంచాయతీ పరిధిలో సుమారు 14 గిరిజన తండాలుండగా 2 వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. రక్షిత మంచి నీటి పథకాలు మంచి నీటి పథకాలు పనిచేయక పోవడంతో 6 నెలలుగా తాగునీటికి ఇక్కట్లు తప్పడం లేదు. తిత్లీ తుపాను సమయంలో పాడైన విద్యుత్తు దీపాలు ఇప్పటికీ మార్చక పోవడంతో అంధకారం అలుముకుంది.

మరో వైపు ఐటీడీఏ పరిధిలోని తారు రోడ్లు దశాబ్దాలుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఛిద్రమై దారుల్లోనే రాకపోకలు సాగుతున్నాయి.

❖ సంబరమొర, తుట్టాసాయి, నువాగడకాలనీ, దొళాయిసాయి, అంబేడ్కర్‌నగర్, రాజశాంతినగర్ ప్రాంతాల్లో తాగునీటి పథకాలు పనిచేయక నీటి కాలువలు, బావులపై ఆధారపడుతున్నారు. వన్యప్రాణులు, పాముల బెడద ఎక్కువగా ఉందని భయాందోళనలు చెందుతున్నారు. అన్ని సమస్యలు ఒక్కసారి కాకపోయినా.. దశలవారీగా పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. 'సమస్యలు మా దృష్టికి వచ్చాయి. పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తాం. ఐటీడీఏ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.' అని కంచిలి, ఎంపీడీవో తిరుమలరావు తెలిపారు.



గ్రామాల్లో వెలగని విద్యుత్తు దీపాలు

గొలుసు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట సర్కిల్ పరిధిలో అనధికార మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ జి.వి.రమణ అన్నారు. ఇప్పటి వరకు 48 గొలుసు దుకాణాల నిర్వాహకులపై కేసులు నమోదు చేసి 90 లీటర్ల మద్యం సీజ్ చేశామన్నారు. సర్కిల్ పరిధిలోని సోంపేట, కంచిలి, మందస మండలాల్లో 63 మందిపై ఈ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

చిదంబరేశ్వరుని చెంత కొలువైన హనుమాన్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం రైల్వే ఉత్తరకేబిన్‌కు సమీపంలో పూజలందుకుంటున్న పురాతన శివాలయం చిదంబరేశ్వరుని చెంత చక్కటి రూపంతో హనుమాన్ కొలువుతీరారు. శివలింగానికి అభిషేకిస్తున్న భంగిమలో పూజలందుకున్నారు. ఇప్పటికే ఆలయ ముఖద్వారం, కొలనులో ధ్యానశంకరుని రూపాలను కొలువుతీర్చారు. తాజాగా భక్తుల సహకారంతో 18 అడుగుల హనుమాన్‌కు శనివారం శాస్త్రోక్తంగా పూజలు, అభిషేకాలు, శాంతి హోమాలు నిర్వహించి, ప్రాణప్రతిష్ఠ చేశారు. ఆలయ అర్చకులు విజయకుమార్ రౌళో ఆధ్వర్యంలో ఒడిశా వేద పండితులు పూర్ణచంద్ర పండా రుత్విక్కులు వైదిక కార్యక్రమాన్ని జరిపించారు. సమీప, ఒడిశా నుంచి కూడా భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించారు.

పరిసరాల అపరిశుభ్రతపై అసంతృప్తి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏవో శ్రీనివాస రెడ్డి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : పాఠశాల వద్ద మధ్యాహ్న భోజనం తయారు చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కవిటి ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో వర ప్రసాదరావులు అన్నారు. శనివారం కవిటి మండలం ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిని మందలించారు. పిల్లలకు పరిశుభ్రమైన వాతావరణంలో భోజనాలు పెట్టాలని సూచించారు.

పొదుపు మంచి అలవాటు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ నారాయణరావు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే పొదుపు అలవాటు చేసుకుంటే రేపటి అవసరాలకు ఆ పొదుపు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈదుపురం డీసీసీ బ్యాంక్ మేనేజర్ నారాయణరావు అన్నారు. 72వ సహకార వారోత్సవం సందర్భంగా బాలల దినోత్సవంగా ఈదుపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 9వ తరగతికి చెందిన విద్యార్థులు ప్రథమ బహుమతి పి. రేష్మ, ద్వితీయ బహుమతి ఎల్.చాందిని, తృతీయ బహుమతి శ్రీజలు సాధించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరావు, సూపర్‌వైజర్ జి.నవీన్ కుమార్, వినయ్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభకు సత్కారం

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు-ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలుగు, ఆంగ్ల భాషలో 'డ్యూటీ ఈజ్ గాడ్' అనే అంశంపై అక్టోబర్ నెలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పలాస మండలం రామకృష్ణాపురంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న కుమ్మరి విజయ్ తెలుగు భాషలో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించాడు. పదో తరగతి చదువుతున్న బళ్ల సిద్ధిక ఆంగ్ల భాషలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. విద్యార్థులను పాఠశాలలో ఉపాధ్యాయులు శనివారం అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నిరసనకు తరలి రండి

ఇంటర్‌సిటీ రైలులో గోడ పత్రిక ఆవిష్కరణ

కంచిలి గ్రామీణం,కంచిలి, న్యూస్‌టుడే: ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు కంచిలి రైలు నిలయం వద్ద ఇంటర్ సిటీ రైలులో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి కిరణ్‌కుమార్ శనివారం నిరసనకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ప్రయాణికులకు కరపత్రాలు పంచిపెట్టారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు తాము చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ నెల 21న విజయవాడలో ఏపీ ఎన్నికల కమిషన్ కార్యాలయం ఎదుట జరగబోయే నిరసన కార్యక్రమంలో యువత పాల్గొనాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలు శనివారం నిర్వహించారు. రెంటికోట పంచాయతీ కార్యదర్శి సద్గుణను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అమలకుడియా పంచాయతీ కార్యదర్శి రేవతీపతిని ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా తర్లాకోట పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎంపీడీవో వసంతకుమార్, డిప్యూటీ ఎంపీడీవో వైకుంఠరావు అభినందించారు.

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో వసంతకుమార్, వైకుంఠరావు

తల్లుల సహకారంతోనే ప్లాస్టిక్ నిర్మూలన

ప్లాస్టిక్ వినియోగంపై అనర్థాలను వివరిస్తున్న అధ్యక్షురాలు మోహినమ్మ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: మాతృమూర్తుల సహకారంతోనే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించగలమని తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు సూర్ని మోహినమ్మ అన్నారు. శనివారం భారతీయ విద్యా కేంద్రం వారి హర్షా విజ్ఞాన భారతి పాఠశాల ఆధ్వర్యంలో కొత్తపాలెంలో మాతృమూర్తుల సమ్మేళనం నిర్వహించారు. మాతృమూర్తులకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

పూజలందుకుంటున్న ఉత్సవ మూర్తులు

ఘనంగా గ్రామోత్సవం

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వరస్వామి గ్రామోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్తికమాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారు జామున సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపి ఆలయ ధర్మకర్త పేరున అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులతో ఊరేగింపు చేపట్టారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య గ్రామోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు ధూప, దీప నైవేద్యాలు సమర్పించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉందాం

జాతీయ స్థాయిలో గట్కా క్రీడలో తొలి స్థానం సాధించిన నరసన్నపేట క్రీడాకారులకు సామాజిక కార్యకర్త మార్పు విజయ్ క్రీడా సామగ్రి అందించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. ఆటగాళ్లకు అండగా ఉందామని పిలుపునిచ్చారు. శిక్షకులు ఖగేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట

స్వచ్ఛ గ్రామాల సాధనకు కృషి

కోటబొమ్మాళి: చేతుల శుభ్రం చేసుకుంటున్న బాలికలు

చల్లవానిపేటలో ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు, విద్యార్థులు

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పలు చోట్ల అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ స్వచ్ఛ గ్రామాల సాధనకు కృషి చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. ప్రదర్శనలు చేపడుతూ. . నినాదాలు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు చేతులు శుభ్రం చేసుకునే పద్ధతులపై చైతన్యం కల్పించారు. – న్యూస్‌టుడే బృందం

వైభవంగా లక్ష దీపోత్సవం

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట పట్టణంలోని సిద్ధాశ్రమంలో శనివారం రాత్రి లక్ష దీపోత్సవం వైభవంగా జరిగింది. గత 32 ఏళ్లుగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. పరిసర గ్రామాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

తాగునీటి సమస్య తీర్చండి

నరసన్నపేట, న్యూస్‌టుడే: తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జమ్ము గ్రామానికి చెందిన మహిళలు తెదేపా నియోజకవర్గ కన్వీనరు బగ్గు అర్చనకు తెలియజేశారు. శనివారం గ్రామానికి వచ్చిన ఆమెకు అవస్థలను వివరించారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్చన చెప్పారు.

వైభవంగా ఏకాదశి వేడుకలు

ఎల్‌ఎన్‌పేట: మండలంలోని పలు దేవాలయాల్లో ఏకాదశి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తాయిమాంబపురం శ్రీకోదండరామాలయంలో ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు.

కనికట్టు.. కనిపెట్టారు

టెక్కలిలో హద్దులు మార్చి ఆక్రమణలు

– న్యూస్‌టుడే, టెక్కలి, టెక్కలి పట్టణం

తవ్వేకొద్దీ టెక్కలిలో అక్రమాలు, ఆక్రమణలు వెలుగుచూస్తునే ఉన్నాయి. రెండు దశాబ్దాల నిర్లక్ష్యాల డొంక ఇప్పుడు కదులుతోంది. హద్దులు మార్చేసి ఏకంగా రహదారినే మాయం చేసి ఇళ్లను నిర్మించేసినా అధికారుల్లో మాత్రం చలనం లేదు. ఇలా ఒకటి కాదు రెండు కాదు మూడు రహదారులు మాయం చేసేశారు.

ఆక్రమణకు గురైన పాత కరెంటు ఆఫీసు మార్గంలో అక్రమ నిర్మాణాలు

వెలుగులోకి నిజాలు

పాత జాతీయ రహదారికి పడమర వైపున రోటరీనగర్, వెంకటేశ్వర కాలనీలు గత మూడు దశాబ్దాల్లో అభివృద్ధి చెందాయి. తెంబూరు రహదారి నుంచి పాల కేంద్రం మధ్య వెలసిన కాలనీల్లో అదను చూసి అంతర్గత రహదారులను కొందరు కప్పేశారు. మరికొందరు అమ్మేశారు. ఇళ్లు సైతం నిర్మించేశారు. ప్రధానంగా అత్యంత విలువైన స్థలం రోటరీనగర్- 3 నుంచి పాత కరెంటు ఆఫీసు వీధికి వెళ్లే మార్గం వివాదాస్పదంగా మారింది. 1990 నుంచి ఇప్పటివరకు రహదారిని కప్పేసిన వారి దస్తావేజులను సమాచార హక్కుచట్టం ద్వారా ఓ వ్యక్తి వెలుగులోకి తీసుకొచ్చారు. వీటిని నిశితంగా పరిశీలిస్తే 2003 నుంచి సరిహద్దులు కప్పేసి 10 అడుగుల మార్గాన్ని పూర్తిగా మాయం చేసేశారు.

కబ్జాల పరంపర

1993లో 662/1993 నంబర్‌తో కొన్న డాక్యుమెంట్‌కు తూర్పు హద్దు 10 అడుగుల రహదారిగా ఉంది. 1995లో మరో వ్యక్తి డాక్యుమెంట్ సంఖ్య 2372/1995తో కొన్న స్థలానికి పడమర హద్దుగా 10 అడుగుల రహదారి ఉంది. అయితే 1995లో కొన్న వ్యక్తి 2007లో ఆ స్థలాన్ని మరొకరికి 1069/2007తో రిజిస్ట్రేషన్ చేశారు. ఇందులో పడమర హద్దును రహదారిగా కాకుండా 1993లో కొన్న వ్యక్తి పేరున పేర్కొన్నారు. అక్కడి నుంచి తర్వాత జరిగిన రిజిస్ట్రేషన్లలో ప్రతి వ్యక్తి రహదారికి బదులుగా పడమర హద్దును 1993లో కొనుగోలుచేసిన వ్యక్తి ఇంటినే హద్దుగా చూపించారు. ఈ స్థలాన్ని కొంతభాగం 1993లో కొనుగోలు చేసిన వ్యక్తి ఆక్రమించగా, ఆయన్ను చూసి తర్వాత రిజిస్ట్రేషన్ పొందిన వారంతా హద్దులు మార్చేసి ఆక్రమించేశారు. దీంతో రోటరీనగర్- 3 నుంచి పాత కరెంటు ఆఫీస్ వీధికి వెళ్లే మార్గం మాయమైపోయింది. ఇన్నేళ్లు ఓ ప్రైవేటు స్థలాన్ని రాకపోకలకు వినియోగిస్తూ వచ్చారు. ప్రస్తుతం అది అమ్మకానికి పెట్టడంతో ఆ వీధికి రోడ్డు లేకుండా పోయింది. ఈ ప్రాంతంలో అడుగు రూ.13 లక్షల నుంచి రూ.15 లక్షల ధర పలుకుతోంది. కమర్షియల్‌గా భారీ షాపింగ్‌మాళ్ల నిర్మాణం జరిగాయి. ప్రస్తుతం కదలికలు రావడంతో ఏం చేయాలో పాలుపోక ఆక్రమణదారులంతా తలలు పట్టుకుంటున్నారు.

చర్యలు తీసుకుంటాం

పంచాయతీ ప్లాన్ ప్రకారం రోటరీనగర్- 3 నుంచి పాత కరెంటు ఆఫీస్ వీధి రహదారిని గుర్తించాం. ఆక్రమణలు తొలగించాలని నోటీసులిచ్చాం. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

– ఎ.వెంకటశ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, టెక్కలి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: గత ప్రభుత్వ హయాంలో స్థానిక వైకాపా నేతల ప్రోత్సాహంతో ఉద్దేశ పూర్వకంగా పింఛను నిలుపుదల చేయడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు స్పందించి, పునరుద్ధరించాలి. - **తారకేశ్వరరావు, సంతబొమ్మాళి** ● గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే, పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాస్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, సంతబొమ్మాళి**
– న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

?: నందిగాం మండలం కొత్తఅగ్రహారం సమీపంలో వంశధార ప్రధాన ఎడమ కాలువపై 1989లో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. దీంతో ప్రయాణికులు బిక్కు బిక్కుమంటూ రాకపోకలు చేస్తున్నారు. - **బర్ల కృష్ణమ్మ, కొత్తఅగ్రహారం** ● ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదలైతే పనులు చేపడతాం. - **శేఖరరావు, ఈఈ, వంశధార ప్రాజెక్టు, టెక్కలి** – న్యూస్‌టుడే, నందిగాం

ఎత్తు తక్కువ.. ప్రమాదం ఎక్కువ

జలుమూరు మండలం హెచ్చెర్లవానిపేటలో విద్యుత్తు నియంత్రిక వద్ద స్విచ్‌బోర్డు అడుగు ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. చుట్టూ పరిసరాల మొక్కలు పెరిగి పోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాలు తరచూ ప్రమాదానికి గురవుతున్నాయని, అధికారులు స్పందించాలని కోరుతున్నారు. దీనిపై సంబంధిత శాఖ ఏఈ సూర్యారావు మాట్లాడుతూ.. తక్షణమే చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, జలుమూరు

పుష్కర కాలమైనా.. పూర్తికాలేదు

సారవకోట మండలంలోని గొర్రిబంద ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న వంటగది నిర్మాణం 12 ఏళ్లుగా మొండి గోడలతో దర్శనమిస్తోంది. నిధులు విడుదలలో జాప్యంతో ఈ పరిస్థితి ఎదురైంది. దీంతో మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు ఇంటి వద్ద ఆహారం తయారుచేసి పాఠశాలకు తెస్తున్నారు. పనులు పూర్తిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంఈవో ఎం.వెంకటరమణ అన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

వాహనదారుల ఉక్కిరిబిక్కిరి..!

ఆంధ్రా- ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని ప్రధాన రహదారిలో మెళియాపుట్టి వద్ద వ్యర్థాలు కాలుస్తుండటం వల్ల వచ్చే పొగతో వాహనదారులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం లేకపోవడంతో సేకరించిన చెత్తను మహేంద్రతనయ నది వంతెన సమీపంలో వేస్తున్నారు. తరచూ ఇలాగే వ్యర్థాలు కాలుస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

నిధుల వృథా.. తీరని వ్యధ

ఎల్‌ఎన్‌పేట మండలం ముంగెన్నపాడు గ్రామంలో తలుపులు, నీటి సౌకర్యం లేక సామూహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో వీటి నిర్మాణం చేపట్టారు. ప్రారంభించకముందే శిథిలమయ్యాయి. అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరారు. ఈ విషయాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. పంచాయతీ సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట

ఎట్టకేలకు ప్రహరీ నిర్మాణం

స్పందనకు వందనం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి కేజీబీవీలో ఎట్టకేలకు ప్రహరీ నిర్మాణం పూర్తయింది. రక్షణ గోడ ఒక వైపు పడిపోవడంతో బాలికలు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడేవారు. రాత్రి సమయాల్లో బిక్కు బిక్కుమంటూ గడిపేవారు. సమస్యపై ఈ ఏడాది ఆగస్టు 4వ తేదీన 'గోడకూలి భయం..భయం' శీర్షికతో ఈనాడులో కథనం వెలువడింది. దీనిపై సమగ్ర శిక్ష అధికారులు స్పందించి, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

తాగునీటి ఇబ్బందులు తీరాయి

జలుమూరు, న్యూస్‌టుడే: జలుమూరు మండలం లింగాలవలస గ్రామానికి శ్రీముఖలింగం తాగునీటి ప్రాజెక్టు ద్వారా తాగునీటి సరఫరా నిలిచి పోవడంతో స్థానికులు ఇబ్బందులు పడేవారు. దీనిపై ఈనాడులో ఈనెల 8న 'లింగాలవలసలో దాహం కేకలు' శీర్షికతో వార్త వెలువడటంతో గ్రామీణ తాగునీటి విభాగం డీఈ జె.సుదర్శనరావు స్పందించారు. పైపులైన్లు మరమ్మతులు చేశారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

సదస్సుకు హాజరైన అధ్యాపకులు

టెక్కలి, న్యూస్‌టుడే: బోధనా రంగంలో ఉన్న వారు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు అన్నారు. టెక్కలి సమీపంలోని కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా వారం రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో శివశంకరరాజు, పవన్‌కుమార్, ఏఎస్ శ్రీనివాసరావు, శ్రీహరి, శ్రీరాములు పాల్గొన్నారు.

పంచాయతీ వ్యవహారంపై నివేదిక

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారంపై విజిలెన్స్ యంత్రాంగం ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక సమర్పించింది. అనుమతుల్లేని వాణిజ్య సముదాయాలు, గృహాల నిర్మాణాలు, 2021- 22, 2022- 23 సంవత్సరాలకు చెందిన పలు దస్త్రాల వివరాలు సమర్పించక పోవడం వంటి అవకతవకలపై ఈనాడులో పలుమార్లు కథనాలు వెలువడ్డాయి. విజిలెన్స్ ఐజీ ద్వారా పంచాయతీ ముఖ్య కార్యదర్శికి ఇటీవల నివేదిక అందింది.

బిర్సాముండా త్యాగం ఆదర్శనీయం

హిరమండలం, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ఆదివాసీల స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆంగ్లేయులపై వీరోచితంగా పోరాడిన యోధుడు బిర్సాముండా అని ఉప ఎంపీపీ సవర వైకుంఠరావు అన్నారు. బొండిగూడ గిరిజన గ్రామంలో ఆయన జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్తు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు హిరమండలంలో ర్యాలీ నిర్వహించారు.
★ గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి బిర్సాముండా అని ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ పండా అన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలన్నారు. మర్రిపాడు- సీ సచివాలయం ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీవో పాల్గొన్నారు.

బొండిగూడలో బిర్సాముండా జయంతి నిర్వహిస్తున్న గిరిజనులు

పుస్తక పఠనంతో అంతులేని విజ్ఞానం

టెక్కలి పట్టణం: పుస్తక పఠనంలో పాల్గొన్న ఎంఈవోలు, పాఠకులు

టెక్కలి పట్టణం, పాతపట్నం, కొత్తూరు, సంతబొమ్మాళి, నందిగాం, న్యూస్‌టుడే: టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా పలు గ్రంథాలయాల్లో వారోత్సవాల సందర్భంగా శనివారం పుస్తక ప్రదర్శన జరిగింది. పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుంటే అంతులేని విజ్ఞానం సొంతమవుతుందని వక్తలు పేర్కొన్నారు. గ్రంథాలయాల విశిష్టతను పాఠకులకు వివరించారు. పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

కొత్తూరు శాఖా గ్రంథాలయంలో..

ఆలయాల అభివృద్ధికి విరాళం

కొత్తూరు, న్యూస్‌టుడే: మాకవరం గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయంగా రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ పొత్రకొండ మోహనరావు రూ.50 వేలు విరాళం ప్రకటించారు. మాకవరం గ్రామంలోని సిరికొండ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.20 వేలు, శ్రీమల్లికార్జున స్వామి ఆలయానికి రూ.20 వేలు, శ్రీనీలకంఠేశ్వర ఆలయానికి రూ.10 వేల విరాళం చొప్పున ఆయా కమిటీ సభ్యులకు శనివారం నగదు అందించారు.

కమిటీ సభ్యులకు రూ.50 వేలు నగదు అందిస్తున్న మోహనరావు

సమగ్ర సమాచారం అందజేత

గ్రామంలోని ఇల్లు, స్థలాలు ఇతర వివరాలను స్వామిత్వ సర్వే ద్వారా గుర్తించినట్లు డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు అన్నారు. శనివారం కొండరాగోలు పంచాయతీలో సర్పంచి ఎం.చిన్నయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. నివేదికను సర్పంచి ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వై.నాగేశ్వరరావు, టి.సుధాకర్, ఎం.సింహాచలం పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ

కొత్తూరు, న్యూస్‌టుడే: శక్తియాప్ మహిళలకు రక్షణ కవచం వంటిదని డివిజన్ శక్తియాప్ ఇన్‌ఛార్జి గిరిధర్, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గేదెల కృష్ణారావు అన్నారు. మండలంలోని మహసింగిలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో శక్తి యాప్‌పై విద్యార్థినులకు శనివారం అవగాహన కల్పించారు.

అనువైన పనులు గుర్తించాలి

కొత్తూరు, న్యూస్‌టుడే: ఉపాధి వేతనదారులకు అనువైన పనులు గుర్తించాలని కొత్తూరు సర్పంచి పడాల కృష్ణవేణి, ఎంపీటీసీ ప్రతినిధి తిరుపతిరావు కోరారు. పంచాయతీ కార్యాలయంలో పనుల గుర్తింపునకు శనివారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి మునకాల అప్పలరాజు పాల్గొన్నారు.

డీవీఈవో ఆకస్మిక తనిఖీ

నందిగాం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీవీఈవో ఆర్.సురేష్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలు, మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. ప్రిన్సిపల్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అన్యాయం

నరసన్నపేట: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా శాంతియుతంగా ప్రదర్శన చేపడితే అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని వైకాపా నాయకులు ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పోలీసుల తీరును దుయ్యబట్టారు. బైరాగినాయుడు, రామారావు, అప్పన్న, శంకరరావు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై దృష్టి

నరసన్నపేట,న్యూస్‌టుడే: పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి సూచించారు. స్థానిక కోర్టు హాలులో శనివారం అధికారులు, న్యాయవాదులతో ఆమె సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించాలన్నారు. ఏపీపీ ఆర్.ఎస్.సంతోషి, సీఐ శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండలరావు పాల్గొన్నారు.

సర్వే విజయవంతం చేయండి

జలుమూరు, న్యూస్‌టుడే: ఎల్సీడీసీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జలుమూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎం.సంధ్యారాణి అన్నారు. పీహెచ్‌సీలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. ఈనెల 17 నుంచి 30 వరకు ఇంటింటా సర్వే నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య పర్యవేక్షకులు యు.చిన్నరాజులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

కొత్తూరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న గుడిమెట్ల ఉమశ్రీ సత్తాచాటారు. జిల్లా స్థాయి యువజనోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. ఈమేరకు కళాశాల ప్రిన్సిపల్ ధనంజయరావు, అధ్యాపక సిబ్బంది శనివారం అభినందించారు.

ప్రభుత్వ ప్రోత్సాహం.. అతివల ఉత్సాహం

నరసాపురంలో డిపార్ట్‌మెంటల్ స్టోర్ నిర్వహిస్తున్న ప్రమీల

– న్యూస్‌టుడే, పోలాకి

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ప్రభుత్వ ప్రోత్సహిస్తుండటంతో స్వయం శక్తి సంఘాల సభ్యులు ఆదాయం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని పలు రకాల వ్యాపారాలు చేస్తూ కుటుంబానికి చేయూతగా నిలుస్తున్నారు. సంఘాల్లో సభ్యులుగా చేరి పొదుపు చేసిన మొత్తాన్ని మదుపుగా పెట్టి కొందరు చిన్న చిన్న వ్యాపారాలు చేస్తుండగా.. మరికొందరు రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టి ఇతరులకు సైతం ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను చేరుకుంటున్నారు.

ఆర్థిక ఇబ్బందులు తీరాయి

పదేళ్లుగా శ్రీదేవి స్వయం శక్తి సంఘంలో సభ్యురాలిగా ఉంటున్నాను. కుటుంబ సభ్యుల సహకారంలో డిపార్ట్‌మెంటల్ స్టోర్ పెట్టాను. ఇందుకు రూ.3 లక్షల మేర రుణం తీసుకున్నాను. వ్యాపారం సజావుగా సాగుతోంది. రోజుకి రూ.5 వేల వరకు ఆదాయం వస్తోంది. ఆర్థిక ఇబ్బందులు తీరాయి. – జె.ప్రమీల, నరసాపురం

నరసన్నపేట నియోజకవర్గం వివరాలు

మండలం	వ్యాపారాలు చేస్తున్న మహిళలు	తీసుకున్న రుణాలు (రూ.కోట్లలో)
పోలాకి	372	31.26
జలుమూరు	353	25
నరసన్నపేట	1,200	50
సారవకోట	1,100	25

సకాలంలో చెల్లిస్తున్నారు

వెలుగు కార్యాలయం పరిధిలో స్వయం శక్తి సంఘాల సభ్యులు వ్యాపారాల కోసం తీసుకుంటున్న రుణాలు సకాలంలో చెల్లిస్తున్నారు. ఈ విషయాన్ని తరచూ జరిగే సమావేశాల్లో గుర్తు చేయడం వల్ల ఎక్కడా సమస్యలు రావడం లేదు. కొందరు రూ.లక్షకు పైగా మదుపులు పెట్టి వ్యాపారాలు చేస్తుండటం మిగిలిన వారికి ప్రోత్సాహంగా ఉంటోంది.
– ఎంటీ సుశీల, హేమసుందరరావు, శ్రీనివాసబాబా, ఏపీఎంలు

వ్యాపారం బాగా జరుగుతోంది

8 ఏళ్లుగా సంతోషిమాత స్వయం శక్తి సంఘంలో సభ్యురాలిగా ఉంటున్నాను. భర్త ఓ దుకాణంలో పని చేస్తున్నారు. ఆయన ద్వారా వచ్చే ఆదాయం చాలక, బ్యాంకు ద్వారా రూ.లక్ష మేర రుణం తీసుకుని ఫ్యాన్సీ స్టోర్ పెట్టాను. రోజుకి రూ.6 వేల వరకు ఆదాయం వస్తోంది. వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఇటీవల మరో రూ.50 వేలు రుణం తీసుకున్నాను. ప్రస్తుతం వ్యాపారం బాగానే జరుగుతోంది. – కె.వెంకటలక్ష్మి, పోలాకి

పోలాకిలో ఫ్యాన్సీ స్టోర్ నడుపుతున్న వెంకటలక్ష్మి

అలసత్వం వహిస్తే చర్యలు

జలుమూరు, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో చిన్నమ్మడు అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. తహసీల్దారు రామారావు పాల్గొన్నారు.

వనరుల కేంద్రం ప్రారంభం

సారవకోట: జిల్లాలో ఇప్పటివరకు ఏర్పాటు చేసిన 60 ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత శాఖ అదనపు డీపీఎం ఎన్.ధనంజయరావు కోరారు. బుడితి గ్రామంలో శనివారం వనరుల కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన మహా మృత్యుంజయ యాగం

కోటబొమ్మాళి: కొత్తమ్మతల్లి దేవస్థానంలో ఈనెల 13 నుంచి ప్రారంభమైన మహా మృత్యుంజయ యాగ మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన విశేష పూజల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

జననం 05-07-1954 మరణం 04-11-2025

కీ॥శే॥ శ్రీ కారిగి చంద్రయ్య గారు
Irrigation Dept. (Retired)
టెక్కలి

మా జీవితాలకు వెలుగులు అందించి, మమతానురాగాలతో పాటు మానవత్వ విలువలను మాకు ప్రసాదించి, తిరిగిరాని లోకాలకు మీరు వెళ్లిననూ మా హృదయాలలో సజీవంగా జీవించి ఉంటారు. మీ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాము. శోకతప్త హృదయాలతో అంజలి ఘటిస్తూ...

మీ భార్య: శ్రీమతి కారిగి లక్ష్మీ

అక్క : డొంకాన మహాలక్ష్మీ
బావ : డొంకాన కసవయ్య
కుమారులు : K. రవి B.Sc., B.Ed Welfare Educational Ast., K. సురేష్ MCA

కుమార్తెలు - అల్లుడు
K. జయలక్ష్మి B.Sc., B.Ed., Teacher - T. బాలయోగి M.Sc., B.Ed., School Asst. (Physical Science)
K. సుజాత B.Tech, Software Engineer

మేనల్లుళ్లు, మేనకోడళ్లు మరియు బంధుమిత్రులు మనుమలు & మనుమరాండ్రు

పెద్దకర్మ: తేది 16-11-2025 ఆదివారం టెక్కలిలో పాలకేంద్రం వెనుక వైపునున్న మా స్వగృహమునందు మధ్యాహ్నం 12గం॥ల నుండి జరుగును.

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

జూదరుల అరెస్టు..
శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలులో శనివారం జూద మాడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 13,140, మూడు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై కె. రాము తెలిపారు.

నగర వాసులూ..సమస్యలు వేధిస్తున్నాయా..?

శ్రీకాకుళం నగరంలో పౌర సేవలు అందడం లేదా? నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం క్షీణించిందా? వీధి దీపాలు వెలగడం లేదా? కుక్కల బెడద ఎక్కువగా ఉందా? తాగునీరు అందడం లేదా? చెత్త తొలగించడం లేదా? ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకెందుకు ఆలస్యం..మీ సమస్యను నేరుగా శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు దృష్టికి

రేపు డయల్ యువర్ కమిషనర్

తీసుకెళ్లే అవకాశం కల్పిస్తుంది 'ఈనాడు'. మీరు చేయాల్సిందల్లా కింద పేర్కొన్న వాట్సాప్ నంబరుకు సమస్యల చిత్రాలు పంపి ఫోన్ చేయడమే.
– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

తేదీ: 17.11.2025 (సోమవారం) ఫోన్ నంబరు: 98499 06969

(ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు); సమస్యల చిత్రాలు పంపాల్సిన వాట్సాప్ నంబరు: 94408 41047

పైడితల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు

అమ్మవారికి పూజలు చేస్తున్న న్యాయమూర్తులు జోత్స్న, ఫణికుమార్

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి. జ్యోత్స్న, జిల్లా నాలుగో అదనపు జడ్జి ఎస్ఎం ఫణికుమార్‌లు పట్టణంలో ఉన్న పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం పరిశీలించారు. తరువాత పొందూరు సివిల్ కోర్టును సందర్శించి పలు దస్త్రాలను పరిశీలించి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచి రేగిడి లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు అనకాపల్లి శివకుమార్, విజయకుమార్ మాస్టార్, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పెసలు అందిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు పట్టణంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేస్తామన్నారు. సీఎం చంద్రబాబు వ్యవసాయ రంగంలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. ఉచితంగా నల్లపెసలు, పచ్చ పెసలను అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు వి. మురళీ, తెదేపా మండల అధ్యక్షుడు సీహెచ్. రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం..ప్రహసనం

లావేరు మండలం బుడుమూరు సమీపంలో జాతీయ రహదారిపై శనివారం ఆర్టీసీ బస్సుకు విద్యార్థులు వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణించారు. బస్సులో ఖాళీ లేక పోవడంతో ఫుట్‌బోర్డుపై నిల్చుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణం చేస్తున్నామని తెలిపారు.
– న్యూస్‌టుడే, లావేరు

ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం కృష్ణాపురం(గారపేట) ఆనందాశ్రమంలో జరిగే సాధు పరిషత్ సమ్మేళనంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆనందాశ్రమంలో ఏర్పాట్లు పరిశీలించారు. కార్తిక మాస పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్‌కు చెందిన 100 మందికి పైగా స్వామీజీలు, వివిధ రాష్ట్రాల పీఠాధిపతులతో పాటు అనేక మంది రానున్నట్లు సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, తహసీల్దారు వెంకటేశ్ పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప ఆరాట్టు మహోత్సవం

శ్రీకాకుళం నగరంలోని బలగ అయ్యప్పస్వామి దేవస్థానంలో శనివారం ఆరాట్టు మహోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా నాగావళి నదిలో స్వామికి పంచామృతాభిషేకం, అవబృధ స్నానం నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని స్వాముల శరణుఘోష, మేళతాళాలతో నది వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు రెడ్డి చిరంజీవులు, దానేటి రాజారావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ఘనంగా ఆదిత్యుని కల్యాణం

కార్తిక ఏకాదశి సందర్భంగా అరసవల్లిలో శనివారం సూర్యనారాయణస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనివెట్టి మండపంలో ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో క్రతువు శాస్త్రోక్తంగా జరిగింది. భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

డాక్యుమెంటు పోయినది

నేను అనగా నెమ్మర కృష్ణసాయిప్రభ S/o లేటు కృష్ణ, జె.ఆర్.పురం గ్రామం, రణస్థలం మండలం నివాసిని. తేది: 12-11-2025 బుధవారం నాడు రణస్థలం నుండి శ్రీకాకుళం వెళ్ళే మార్గ మధ్యలో మా ఇంటి ఒరిజనల్ డాక్యుమెంట్ ద. నెం.2185/2025. పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలియపరచగలరు.
సెల్: 9581075204

పుస్తకం మంచి స్నేహితుడితో సమానం



చేతిలో పుస్తకం ఉంటే మంచి స్నేహితుడు తోడుగా ఉన్నట్లే అని.. ప్రతిఒక్కరూ పుస్తకాలు చదవడం అలవాటుగా మార్చుకోవాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ నగరపాలకోన్నత మైదానంలో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనను శనివారం ఆయన సందర్శించారు. విభిన్న పుస్తకాలను ఒక చోట ప్రదర్శించడం అభినందనీయమన్నారు. పుస్తక ప్రదర్శన నిర్వాహకులు కె. లక్ష్మయ్య, కె. శ్రీనివాస్, కిరణ్ సేవలను ప్రశంసించారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం

బహిరంగ ప్రకటన

నా క్లయింటయిన కోరాడ మణికుమారి, W/o లేటు కొండలరావు శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, కొయ్యాం పోస్టు, భగీరథపురం గ్రామ వాస్తవ్యులు ఇచ్చిన భోగట్టాపై ఈ ప్రకటన ఇవ్వడమైనది.

దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా ఆస్తికి నా క్లయింట్ మాత్రమే సంపూర్ణ హక్కు అనుభవం కలిగి ఉన్నారు. ఇట్లుండగా (1) కోడ పైడమ్మ W/o నిలేకరి, చిన్న కొచ్చెర్ల గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా (2) దుమ్ము గారయ్య S/o లేటు అప్పయ్య, (3) దుమ్ము సత్యం S/o లేటు అప్పయ్య, కె.మత్స్యలేశం గ్రామం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా. (4) పుక్కళ్ల సింహాచలం S/o లేటు అప్పయ్య డి.మత్స్యలేశం గ్రామం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా, (5) దుమ్ము శ్రీరాములు S/o గారయ్య కె.మత్స్యలేశం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం వాస్తవ్యులు సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తిని దౌర్జన్యంగా దురాక్రమణ చేయుటకు ప్రయత్నిస్తుండగా నా క్లయింటు గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, శ్రీకాకుళం వారి కోర్టులో **I.A. 451/25 in OS- 561/2025** అన్న దావాను వేయగా శ్రీ కోర్టు వారు నా క్లయింటుకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చియున్నారు. కావున సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తి విషయంలో ఎవ్వరు కూడా ఎటువంటి దురాక్రమణలు చేసినా, ఎట్టి అమ్మకాలు, కొనుగోళ్లు జరిపినా అట్టి లావాదేవీలు చట్టప్రకారం చెల్లనేరవనియూ మరియు అట్టి వారిపై నా క్లయింటు తగు చట్టపరమైన చర్యలు తీసుకొందురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరంలు

శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, పొందూరు సబ్‌రిజిస్ట్రార్ ధర్మవరం గ్రామ రెవిన్యూ లెక్క దాఖలాలో గల సర్వే నెం.519/8లో య. 0.54 సెంట్లు మెట్టు భూమికి **హద్దులు.**

తూర్పు: దోని రాముడు తాలూకా మెట్టు భూమి, దక్షిణ: కె.మణికుమారి గారి తాలూకా మెట్టు భూమి, పడమర: కె.మణికుమారి గారి తాలూకా మెట్టు భూమి, ఉత్తర: వడ్డి సూర్యారావు గారి తాలూకా మెట్టు భూమి.

పైడి విశ్వేశ్వరరావు, MSc, MBA, LLM
Advocate, (Ex Indian Navy), శ్రీకాకుళం. Cell: 9866557588

భాగస్వామ్య సదస్సులో ఎమ్మెల్యే శంకర్

విశాఖపట్నంలోని నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సుకు శనివారం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ హాజరయ్యారు. వివిధ నమూనాలను పరిశీలించారు. పర్యాటక శాఖ అధికారులతో సముద్ర తీరంలో అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

సక్రమంగా సర్వే చేయాలి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: సరుబుజ్జిలి మండలంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కుష్ఠు సర్వే సక్రమంగా నిర్వహించాలని సరుబుజ్జిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాహితీ ప్రియదర్శిని అన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆశాకార్యకర్తలు, వైద్య సిబ్బందికి శనివారం కుష్ఠు సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఈ నెల 17 నుంచి 30 వరకు ఇంటింటికీ వెళ్లి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

జీవనశైలిలో మార్పుతోనే మధుమేహ నియంత్రణ


రోగికి కిట్ అందజేస్తున్న డా.అన్నెపు శశిధర్

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మధుమేహం నివారణకు జీవనశైలిని మార్చు చేసుకోవాలని.. సమతుల ఆహారం, తగిన వ్యాయామంతో వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చని ప్రముఖ వైద్యుడు అన్నెపు శశిధర్ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా డాక్టర్ శశిధర్ హాస్పిటల్ ఆవరణలో చక్కెర వ్యాధిగ్రస్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పలువురిని పరీక్షించి ఉచితంగా కిట్లు అందజేశారు.

విద్యాధరి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్
LIC ఆఫీస్ ప్రక్కన, ఉమెన్స్ కాలేజ్ రోడ్, శ్రీకాకుళం
B.Ed. మేనేజ్‌మెంట్ సీట్లు & స్పాట్ అడ్మిషన్లు 2025-26
స్పాట్ అడ్మిషన్లు APSCHE & Ed.CET-2025 నిబంధనలు ప్రకారం ర్యాంక్ ఉన్న లేకున్న స్పాటు అడ్మిషన్‌కు అర్హులు.
EWSస్పాట్ అడ్మిషన్లు క్రింది మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీలో 50శాతం మార్కులతో పాటు OC అయి ఉండి EWS సర్టిఫికేట్ కలిగిన వారు ఎడ్ సెట్ 2025 ర్యాంక్ ఉన్న లేకున్నా అర్హులు.
25% మేనేజ్‌మెంట్ సీట్లు మేథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ సైన్స్, ఇంగ్లీషు మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీ/పోస్టుగ్రాడ్యుయేషన్‌లో మొత్తం 50% మార్కులు OCలకు, BC, SC, ST లకు 40% మార్కులు ఉన్న అభ్యర్థులు Ed.CET-2025 ర్యాంకు ఉన్నా లేకున్నా అర్హులు.
అర్హతగల విద్యార్థులు తమ అప్లికేషన్ ను 16-11-2025 తేదీలోపు కాలేజికి అందజేయవలెను.
- ప్రిన్సిపాల్ / కరస్పాండెంట్
సంప్రదించుట కొరకు ఫోన్ నెంబర్ : 08942 226465

M/s KVGMS LEX TERRAE
K.V.G.M.KRISHNA RAO
U.KALYANA CHAKRAVARTHI
T.SREE HARSHA,
P.SHASHIKANTH
Advocates, Solicitors
& Legal Consultants

Advocate

MIG-II-104, 9th Phase, K.P.H.B, HYD-72
3/14 Brodipet, Guntur-522 002.
City Plaza, Dwaraka Nagar, Visakhapatnam-530 016.

Mob: 8886884646, 8886255544, 7671836101

PUBLIC NOTICE

Under instructions from our client Vysyaraju Veera Venkata Satyanarayana Raju S/o.Suryanarayanaraju and Vysyaraju Sagar S/o. Vysyaraju Veera Venkata Satyanarayana Raju R/o.D.No.4-86, 3rd line, Visakha B colony, Srikakulam Town and District we are to inform the general public as follows:

1. One Jami Venkata Ramana is the resident of Srikakulam, and Smt.Indumathi is his wife. They were blessed with eight children i.e., 6 sons and 2 daughters. The sons are namely 1. J.Balaraju, 2.Surya Chandra Rao, 3. Bhimashankara Rao, 4. Jagadeeswara Rao, 5. J.Shivaji and 6.J.Gupta and while the daughters are Sarada and Janaki. The said Jami Venkata Ramana started transport business and other business and in fact the elder son J.Balaraju who was employed at as an engineer in BSNL, and stationed at Hyderabad used to support his father by sending money whenever required. The said Venkata Ramana was an Ex-Service man and his business was under the name and style as M/s.Tirumala Tirupathi Venkata Ramana Lorry Transport at Seven Road Junction, Srikakulam. The said Jami Venkata Ramana used to provide financial assistance to other sons except elder son Balaraju, who are all residing at Srikakulam and started other businesses with the help of their father Jami Venkata Ramana and Venkata Ramana used to finance the other businesses of their sons with the money and income derived from the joint family business of transport. The other sons except elder son Balaraju purchased properties in their own name or in the name of their children from out of the income of the their business which was funded by Jami Venkata Ramana. Therefore all the properties though standing in the name of the other sons except elder Balaraju, are all joint hindu family properties in which all the coparceners of Jami Venkata Ramana have got equal shares including the daughters of Jami Venkata Ramana. Jami Surya Chander Rao i.e., second son of Jami Venkata Ramana died in 23.07.2023 leaving behind his wife Nagamani, Son Chaitanya, daughters Sahithya and Sowjanya. Similarly 5th son of Jami Venkata Ramana namely J.Sivaji died on 10.12.2018 leaving behind his wife Renuka Devi, Son Harish, Daughter Sanjana. The younger daughter of Jami Venkata Ramana was given in marriage to VVV.Satyanarayana Raju and the said Sarada died on 08.01.2022 leaving behind her husband VVV.Satyanarayana Raju, son Sagar and daughter Santhoshi. After the death of Sarada who was coparcener along with other coparceners, her husband VVV.Satyanarayana Raju, and her son Sagar demanded for the partition of the entire joint family properties of Jami Venkata Ramana and as the other coparceners did not cooperate VVV.Satyanarayana Raju and his son V.Sagar filed suit against Jami Balaraju, Jami Nagamani, Jami Chaitanya, Jami Sahitya, Jami Sowjanya, Jami Bheemashankara Rao, Jami Jagadeeswara Rao, Jami Renuka, Jami Harish, Jami Sanjana, Jami Gupta, Potnuru Janaki and V.Santhoshi for partition of the properties mentioned in A & B schedules and for rendition of accounts in OS.No.27/2024 on the file of Hon'ble I Addl. District Judge at Srikakulam, and the same is pending trial. All the defendants therein filed their written statements and contesting the matter.

2. While so, VVV.Satyanarayana Raju and his son V.Sagar came to know that there are several other joint family properties which were not mentioned in the plaint but were later came to know and so the plaintiffs i.e., VVV.Satyanarayana Raju and his son V.Sagar filed a petition under Order VI, Rule 17 to include the properties which were mentioned in the Annexure in the said petition in IA. No.99 of 2025 in OS.No.27/2024, and the Hon'ble I Addl. District Judge at Srikakulam ordered notice to the defendants, and petitioners VVV.Satyanarayana Raju and his son V.Sagar also filed another application to implead as parties in the said suit as defendants and they are **1. Sri Sivani Educational Society rep by S.Srinivas Rao, 2. Sri Educational Society rep by J.Bhimashankara Rao, 3. Sri Sai Educational Society rep by its secretary D.Satyanarayana Reddy, 4. Sri Sai Hari padma Logistics pvt.ltd rep by its director A.Naresh, 5. M/s.Sri Surya Rise rep by A.Balaji** and Jami Jhansi W/o.Jami Gupta as defendants no.14 to 19 under Order 1 Rule 10 CPC in IA. No.96 of 2025 in OS.No.27/2024, and the notices were ordered by the Hon'ble Court. While so the said proposed parties in collusion with the defendant no.2 to 13 in the suit are now trying to create false documents and also trying to alienate the properties in favor of third parties having knowledge about the pendency of the applications stated above. Hence, the general public are informed that all the schedule mentioned properties in the plaint as well as the properties mentioned below which are the properties shown in the above interim applications for amendment, which are all joint family properties of Late.Jami Venkata Ramana in which our clients have equal share along with other coparceners and **any purchasers and general public are informed that any transaction with regard to said properties either by way of sale, mortgage or any other transfer or alienation is subjected to the result of the above numbered suit and they are hit by Lis Pendens.**

1. All that in Sy.No.15/8, 22/2, 21/4, 21/6, situated in chinaraopalle/chinaraopalle Etcherla Mandalam, SRO, Ponduru w-b: 0-0 of an extent of 7.34 acres dry land
2. All that in Sy.No.1/13 17/4, situated in chinaraopalle / chinaraopalle Etcherla Mandalam, SRO, Ponduru W-B: 0-0 of an extent of A.c.0.5, dry land
3. All that in Sy.No. 18/16, 17/3, 18/11, 18/9, 18/1, 18/4, 18/5, 18/7, 1/2, 1/5, 1/6, 1/7, 18/3, 18/2, 18/5 situated in chinaraopalle/chinaraopalle Etcherla Mandalam, SRO, Ponduru w-b: 0-0 of an extent of A.c.2.49 dry land
4. All that in Sy.No. 18/8, 17/1, 1/3, 1/4 ,18/12, 18/13, 18/10, 17/2 of an extent: 2.18 dry land situated in chinaraopalle/chinaraopalle Etcherla Mandalam, SRO, Ponduru
5. All that in Sy.No. 102/4, 102/13, 102/19, 132/1, 102/2, 102/6, 102/3, 102/5, 102/6, 102/14, 102/20, 102/8, 102/12, 102/21 of an extent of 3.22, dryland situated in chinaraopalle/chinaraopalle Etcherla Mandalam, SRO, Ponduru
6. All that in Sy.No.17/8 of an extent of A.c.0.38, dryland situated in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
7. All that in Sy.No.17/6 of an extent of A.c.0.24 dry land situated in All that in Sy.No.17/8 of an extent of A.c.0.38, dryland situated in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
8. All that in Sy.No.17/7 of an extent of A.c 0.28 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
9. All that in Sy.No.18/15 of an extent of A.c.0.56 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
10. All that in Sy.No.18/14 of an extent of A.c.0.71 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
11. All that in Sy.No.17/10 of an extent of A.c.0.33 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
12. All that in Sy.No.19/1 of an extent of A.c.0.59 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
13. All that in Sy.No.1/3, 1/4 of an extent of A.c.0.63 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
14. All that in Sy.No.18/3, 18/2, 18/5, 18/8 of an extent of A.c.0.45 dry land situated in in chinaraopalle / chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
15. All that in Sy.No.17/1, of an extent of A.c.0.26 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
16. All that in Sy.No.18/12, of an extent of A.c.0.4 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
17. All that in Sy.No.18/15, of an extent of A.c.0.28 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
18. All that in Sy.No.17/3, 18/11, 18/9, 18/1, 18/4, 18/5, 18/7, 18/15 of an extent of A.c.1.41 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
19. All that in Sy.No.1/2, 1/5, 1/6, 1/7, of an extent of A.c.0.8 dry land situated in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
20. All that in Sy.No.19/3 of an extent of A.c.0.38 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
21. All that in Sy.No.20/9P of an extent of A.c.0.26 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
22. All that in Sy.No.17/2 of an extent of A.c.0.15 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
23. All that in Sy.No.102/14 of an extent of A.c.0.4 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
24. All that in Sy.No.102/20 of an extent of A.c.0.84 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
25. All that in Sy.No.102/8 of an extent of A.c.0.13 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
26. All that in Sy.No.102/11, 102/9 of an extent of A.c.0.6 dry land situated in chinaraopalle / chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
27. All that in Sy.No.18/16, of an extent of A.c.0.11 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
28. All that in Sy.No.102/12, 102/21, 132/1P, 132/2, 102/22, 102/15, 102/16, 102/17, 102/7, 102/18, 102/10 of an extent of A.c.2.26 dry land situated in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
29. All that in Sy.No.18/19 of an extent of A.c.0.15 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
30. All that in Sy.No.18/13 of an extent of A.c.0.34 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
31. All that in Sy.No.20/8, 20/7P of an extent of A.c.1.26 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
32. All that in Sy.No.18/19, 19/5, 19/4 of an extent of A.c.0.54 dry land situated in chinaraopalle / chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
33. All that in Sy.No.20/15, 20/16, 20/17, 20/18 of an extent of A.c.1.39 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
34. All that in Sy.No.18/7 of an extent of A.c.0.27 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
35. All that in Sy.No.18/10 of an extent of A.c.0.27 dry land situated in in chinaraopalle/chinaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
36. All that in Sy.No.102/4 of an extent of A.c.0.42 dry land situated in in Chilakalapalem, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
37. All that in Sy.No.102/13 of an extent of A.c.0.26 dry land situated in Chilakalapalem, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
38. All that in Sy.No.102/19 of an extent of A.c.0.27 dry land situated in Chilakalapalem, Srikakulam District, Etcherla Mandalam, SRO
39. All that in Sy.No.132/1 of an extent of A.c.0.2 dry land situated in Chilakalapalem, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
40. All that in Sy.No.102/2 of an extent of A.c.0.25 dry land situated in Chilakalapalem, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
41. All that in Sy.No.102/6 of an extent of A.c.0.3 dry land situated in Chilakalapalem, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
42. All that in Sy.No.102/2, 102/3, 102/5, 102/6 of an extent of A.c.0.5 dry land situated in Chilakalapalem, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru bounded as
43. All that in Sy.No.102/11, 102/9, of an extent of A.c.0.6 dry land situated in Chilakalapalem, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
44. All that in Sy.No.18/16, of an extent of A.c.0.11 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
45. All that in Sy.No.20/6, of an extent of A.c.0.26 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
46. All that in Sy.No.20/7, of an extent of A.c.0.13 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
47. All that in Sy.No.20/8, of an extent of A.c.1.00 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
48. All that in Sy.No.20/9, of an extent of A.c.0.78 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru bounded as
49. All that in Sy.No.20/19 of an extent of A.c.2.12 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
50. All that in Sy.No.21/1, of an extent of A.c.0.78 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
51. All that in Sy.No.19/4, of an extent of A.c.0.25 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
52. All that in Sy.No.19/5, of an extent of A.c.0.1 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
53. All that in Sy.No.19/6, of an extent of A.c.0.58 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
54. All that in Sy.No.19/7, of an extent of A.c.0.17 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
55. All that in Sy.No.19/8, of an extent of A.c.0.25 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
56. All that in Sy.No.19/10, of an extent of A.c.1.65 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
57. All that in Sy.No.20/1, of an extent of A.c.0.54 dry land situated in Chinnaraopalle, Srikakulam District, Etcherla Mandalam, SRO Ponduru
58. All that in Sy.No.364/3, of an extent of A.c.1.09 dry land situated in Singupuram, Srikakulam District.
59. All that in Sy.No.364/8, of an extent of A.c.0.42 dry land situated in Singupuram, Srikakulam District.
60. All that in Sy.No.364/6, of an extent of A.c.0.26 dry land situated in Singupuram, Srikakulam District.
61. All that in Sy.No.364/4, of an extent of A.c.1.59 dry land situated in Singupuram, Srikakulam District.
62. All that in Sy.No.364/7, of an extent of A.c.0.39 dry land situated in Singupuram, Srikakulam District.
63. All that in Sy.No.364/9, of an extent of A.c.1.9 dry land situated in Singupuram, Srikakulam District.
64. All that in Sy.No.364/9, of an extent of A.c.1.36 dry land situated in Singupuram, Srikakulam District.
65. All that in Sy.No.364/11, of an extent of A.c.1.08 dry land situated in Singupuram, Srikakulam District.
66. All that in Sy.No.364/7, of an extent of A.c.0.71 dry land situated in Singupuram, Srikakulam District.
67. All that in Sy.No.364/6, of an extent of A.c.0.12 dry land situated in Singupuram, Srikakulam District.
68. All that in Sy.No.364/5, of an extent of A.c.1.36 dry land situated in Singupuram, Srikakulam District.
69. All that in Sy.No.157/9, of an extent of A.c.0.07 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
70. All that in Sy.No.160/19, of an extent of A.c.0.12 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
71. All that in Sy.No.160/20, of an extent of A.c.0.15 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
72. All that in Sy.No.160/21, of an extent of A.c.0.13 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
73. All that in Sy.No.160/4, of an extent of A.c.0.11 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
74. All that in Sy.No.157/9, of an extent of A.c.0.06 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
75. All that in Sy.No.160/1, of an extent of A.c.0.33 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
76. All that in Sy.No.160/2, of an extent of A.c.0.3 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
77. All that in Sy.No.160/3, of an extent of A.c.0.13 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
78. All that in Sy.No.160/4, of an extent of A.c.0.22 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
79. All that in Sy.No.161/1, of an extent of A.c.0.91 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
80. All that in Sy.No.161/1, of an extent of A.c.0.99 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
81. All that in Sy.No.161/1, of an extent of A.c.0.99 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
82. All that in Sy.No.174/1A, Built up house of an extent of 606.94 sq.yrds situated in Patruvanivalasa, Srikakulam District.
83. All that in Sy.No.161/1, of an extent of A.c.0.144 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
84. All that in Sy.No.161/1, of an extent of A.c.0.381 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
85. All that in Sy.No.161/1, of an extent of A.c.0.36 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
86. All that in Sy.No.161/1, of an extent of A.c.0.95 dry land situated in Patruvanivalasa, Srikakulam District.
87. All that in Sy.No.58/4, of an extent of A.c.7.00 dry land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District.
88. All that in Sy.No.61/9, 61/43A, 61/40A, 61/9, 61/41, 61/10A, 61/13B, 61/42A, 61/44A, 61/39, 61/39 of an extent of A.c.4.21 dry land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District.
89. All that in Sy.No.58/4, of an extent of A.c.0.5 wet land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District.
90. All that in Sy.No.61/36, 61/32, 61/35, 61/36, 61/37/A, 61/30 of an extent of A.c.8.08 dry land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District.
91. All that in Sy.No.62/9, 62/10A, 61/9, 61/43A, 61/40A, 61/39 of an extent of A.c.2.79 dry land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District.
92. All that in Sy.No.62/44A, 61/42A, 63/36, 61/35, 61/34, 61/32, 61/30, 61/13B of an extent of A.c.8.66 dry land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District.
93. All that in Sy.No.58/4 of an extent of A.c.0.15 Wet land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District.
94. All that in Sy.No.61/44A, 61/39, 61/9 of an extent of A.c.0.35 dry land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District,
95. All that in Sy.No.61/41, 61/37A, 61/36, 61/33, 61/32, 61/10A of an extent of A.c.5.54 dry land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District,
96. All that in Sy.No.58/4 of an extent of A.c.0.35 wet land situated in Singannpalem, Burja Mandalam, Srikakulam District,
97. All that in Sy.No.18 of an extent of A.c.0.14, H.No. 12-1-10 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
98. All that in Sy.No.18 of an extent of A.c.0.27, H.No. 12-1-10 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
99. All that in Sy.No.18 of an extent of A.c.0.12, H.No. 12-1-10 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
100. All that in Sy.No.18 of an extent of A.c.0.279, H.No.12-1-10 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District
101. All that in Plot No.5,6,7,8 in Sy.No.967/1, 141 of an extent of A.c.0.274 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
102. All that in Plot No.5,6,7,8 in Sy.No.967/1, 141 of an extent of A.c.0.002 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
103. All that in Plot No.5,6,7,8 in Sy.No.967/1, 141 of an extent of A.c.0.211 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
104. All that in Sy.No.967/1, 141 of an extent of A.c.0.006 H.No.12-1-10 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
105. All that in Sy.No.967/1 of an extent of A.c.0.032 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
106. All that in Sy.No.967/1 of an extent of A.c.0.275 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
107. All that in Sy.No.967/1 of an extent of A.c.0.0056 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
108. All that in Sy.No.967/1, 141 of an extent of A.c.0.168 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
109. All that in Plot No.5,6,7,8 in Sy.No.967/1, 141 of an extent of A.c.0.005 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District
110. All that in Sy.No.967/1, 141 of an extent of A.c.0.033 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
111. All that in Sy.No.967/1 of an extent of A.c.0.043 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
112. All that in Sy.No.967/1 of an extent of A.c.0.043 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
113. All that in Sy.No.967/1, 141, H.No.4-4-5/6, of an extent of A.c.0.199 situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
114. All that in Sy.No.53/5, 53/6p, 54/6, 54/7, 54/9, 54/10, 54/13, 53/4p of an extent of A.c.1.55 dry land situated in Thotapalem, Etcherla Mandalam, Srikakulam District,
115. All that in built up area in plot no.620RT, Sy.No.1/p, South-F Tower, in Block-II, Flat Mo.SG-07-6 admeasuring 2054 sq.ft situated in Yendada, Madhurawada, Vishakhapatnam District,
116. All that in Sy.No.57 of an extent of A.c.0.52 dry land situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
117. All that in Sy.No.57 of an extent of A.c.0.024 dry land situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
118. All that in Sy.No.114/1 of an extent of A.c.0.036 dry land situated in Patha Srikakulam, Srikakulam Mandalam, Srikakulam District,
119. All that in Sy.No.24/2 of an extent of A.c.0.27 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
120. All that in Sy.No.24/3 of an extent of A.c.0.29 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
121. All that in Sy.No.24/4 of an extent of A.c.0.12 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
122. All that in Sy.No.24/5 of an extent of A.c.0.1 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
123. All that in Sy.No.24/6 of an extent of A.c.0.12 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
124. All that in Sy.No.24/7 of an extent of A.c.0.15 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
125. All that in Sy.No.24/8 of an extent of A.c.0.87 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
126. All that in Sy.No.24/9 of an extent of A.c.0.3 dry land situated in Pishini, Ranasthalam Mandalam, All that in Sy.No.24/10 of an extent of A.c.0.27 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
127. All that in Sy.No.25/3 of an extent of A.c.0.34 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
128. All that in Sy.No.25/4 of an extent of A.c.1.37 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
129. All that in Sy.No.25/7 of an extent of A.c.0.42 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
130. All that in Sy.No.25/2 of an extent of A.c.0.39 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
131. All that in Sy.No.25/6 of an extent of A.c.0.32 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
132. All that in Sy.No.130/4 of an extent of A.c.0.25 dry land situated in Nelivada, Ranasthalam Mandalam,
133. All that in Sy.No.18/13 of an extent of A.c.0.17 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
134. All that in Sy.No.18/14 of an extent of A.c.1.01 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
135. All that in Sy.No.18/2 of an extent of A.c.1.39 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
136. All that in Sy.No.18/3 of an extent of A.c.0.1 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
137. All that in Sy.No.18/4 of an extent of A.c.0.1 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
138. All that in Sy.No.17/4 of an extent of A.c.0.31 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
139. All that in Sy.No.18/13, 18/14 of an extent of A.c.1.18 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
140. All that in Sy.No.18/2, 18/3, 18/4, 18/15, 18/11, 18/12 of an extent of A.c. 2.24 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
141. All that in Sy.No.17/4 of an extent of A.c.0.31 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
142. All that in Sy.No.15-23, 15-24, 15-25, 15-26, 15-27, 15-28, 15-29, 15-30, 15-31, 15-32, 15-33, 15-34 of an extent of A.c.1.39 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
143. All that in Sy.No.17-2B/B, 17-2B/A, 17-2B/C of an extent of A.c.0.67 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
144. All that in Sy.No.18/10 of an extent of A.c.0.8 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
145. All that in Sy.No.18/5 of an extent of A.c.0.2 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
146. All that in Sy.No.18/5, 18/6, 18/8, 18/7 of an extent of A.c.0.63 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
147. All that in Sy.No.15-22B, 15-22A of an extent of A.c.0.14 dry land situated in Pishini, Ranasthalam Mandalam
148. All that in Sy.No.18/9 of an extent of A.c.0.49 dry land situated in Pishini, Ranasthalam Mandalam,
149. All that in Sy.No.130/3 of an extent of A.c.0.58 dry land situated in Nelivada, Ranasthalam Mandalam
150. All that in Sy.No.130/4 of an extent of A.c.0.25 dry land situated in Nelivada, Ranasthalam Mandalam,
151. All that in Sy.No.198/17A, 198/18A, 198/19A of an extent of A.c.0.43 dry land situated in, Arinam village, Akkivalasa
152. All that in Sy.No.198/4 of an extent of A.c.0.24 dry land situated in, Arinam village, Akkivalasa
153. All that in Sy.No.198/3 of an extent of A.c.0.62 dry land situated in, Arinam village, Akkivalasa.

M/s. KVGMS LEX TERRAE
KVGM.KRISHNA RAO, Advocate
MIG-II-104, 9th PHASE, KPHB, KUKATPALLY, HYDERABAD-500085
Mob.No.8886884646, 7671836101

(c) eenadu

కళలన్నీ ఒక్కటై... చూడముచ్చటై

గుజరాత్ కళాకారుల నృత్య ప్రదర్శన

శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వేదికగా మూడురోజులుగా జరుగుతున్న 'నృత్యవాహిని' అంతర్జాతీయ కల్చరల్ ఎక్స్ఛేంజ్ డ్యాన్స్ ఫెస్టివల్ ముగిసింది. శనివారం రాత్రి వర్సిటీ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ దేశాల, రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు వారి ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. - న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ)

ఈనాడు తిరుపతి

సాంస్కృతిక వేదిక.. నృత్య వేడుక

'నృత్యవాహిని' పేరుతో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో 3 రోజుల పాటు నిర్వహించిన కల్చరల్ ఎక్స్ఛేంజ్ ఫెస్టివల్ విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. వివిధ దేశాల, రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించడం.. ప్రాముఖ్యతను వివరించడం.. నృత్యంలో శిక్షణ ఇస్తూ భిన్నత్వంలో ఏకత్వం చాటారు. ఈ సందర్భంగా వారి అనుభవాలను 'న్యూస్‌టుడే'తో ఇలా పంచుకున్నారు. - న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ)

తప్పనిసరిగా నేర్చుకోవాల్సిందే

థాయ్‌లాండ్‌లో పాఠశాల స్థాయి నుంచే సంప్రదాయ కళలు నేర్పుతారు. మా దేశంలో హిందూ పౌరాణిక కథలను ఎక్కువగా ఇష్టపడతారు. ఖోన్, లఖోన్, ఫోన్, రామ్‌థాయ్, రామ్‌దెప్ నృత్యాలను ప్రదర్శిస్తారు. ఖోన్ నృత్యాన్ని ఎక్కువగా ఆదరిస్తారు. నృత్యకళలు వినోదం కోసమే కాదు.. అవి మా దేశ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శిస్తాయి. భారతదేశంలో నాకు కూచిపూడి, భరతనాట్యం ఇష్టం. మహిళా వర్సిటీలో మూడురోజులపాటు జరిగే ఈ వర్క్‌షాప్‌లో ఈ కళలపై శిక్షణ తీసుకుంటా. - క్రైలాస్‌చిట్కుల్, థాయ్‌లాండ్

మంచి అవకాశం..

వర్సిటీలో నిర్వహించే ఈ కల్చరల్ ఫెస్టివల్ ద్వారా వివిధ దేశాల సంస్కృతి, సంప్రదాయ కళలను తెలుసుకునేందుకు మంచి అవకాశం వచ్చింది. ఇప్పటివరకు ఇలాంటి నృత్యాలను ప్రత్యక్షంగా చూడలేదు. శ్రీలంక కాండియన్ నృత్యం గురించి ఆ దేశ నృత్యకారులు చాలా చక్కగా వివరించారు. నేను మహిళా వర్సిటీలో ఎంపీఏ చేస్తూనే నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు చేస్తున్నా. - నీలవేణి, మహిళా వర్సిటీ

గర్బా నృత్యం గురించి వివరిస్తా..

గర్బా అనేది దుర్గాదేవికి అంకితమైన భక్తి నృత్యం. మహిషాసురమర్దని రూపంలో అమ్మవారు రాక్షసుడిని వధించిన సందర్భంగా నవరాత్రి ఉత్సవాల సమయంలో మేము ఈ నృత్యాన్ని రాత్రంతా ప్రదర్శిస్తాం. మహిళా వర్సిటీలో నిర్వహిస్తున్న ఈ ఫెస్ట్‌లో పాల్గొనడం ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నా. వివిధ దేశాల సంస్కృతి, సంప్రదాయ నృత్యాలు, వాటి ప్రాముఖ్యతను తెలుసుకునే వీలు కలిగింది. - ప్రణాళి దత్తాత్రేయపాండే, మహారాష్ట్ర

వారసత్వానికి ప్రతీక 'కాండియన్'

సంప్రదాయ నృత్యాలు మా దేశపు సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తాయి. ముఖ్యంగా కాండియన్, కంట్రి, సబరగముమ వంటి మూడు నృత్య రూపాలు శతాబ్దాలుగా శ్రీలంక ప్రజల జీవితంలో భాగమయ్యాయి. వివాహాలు, పండగలు, దేవాలయ ఉత్సవాల్లో ప్రదర్శిస్తారు. యువ కళాకారులను ప్రోత్సహించేందుకు మా దేశంలో శిక్షణా కేంద్రాలు, ప్రాంతీయ నృత్య పాఠశాలలు ఉన్నాయి. విదేశీ ప్రదర్శనలకు అవకాశం ఇస్తారు. నృత్య శిక్షణ తీసుకునే సమయంలో ఉపకార వేతనాలు ఇస్తారు. - కవీష, శ్రీలంక

గ్యాస్ సరఫరా ఎలా జరుగుతోంది..?

ఐవీఆర్ఎస్‌తో అభిప్రాయ సేకరణ

జిల్లాలో గ్యాస్ కనెక్షన్లు: 7.15 లక్షలు
గ్యాస్ ఏజెన్సీలు: 63

తిరుపతి (రెవెన్యూ), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల ఇళ్లకు గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించింది. సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులు, లోపాలు తెలుసుకోవడానికి ఐవీఆర్ఎస్ ద్వారా వినియోగదారులకు నేరుగా ఫోన్ చేసి అభిప్రాయాలు తెలుసుకుంటోంది.

● గత నెలలో నిర్వహించిన సర్వే ప్రకారం సిలిండర్ సరఫరా సేవలపై వినియోగదారులు చాలా అసంతృప్తితో ఉన్నట్లు తేలింది. ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారని పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. సర్వేపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్‌గౌర్ అధికారులు, గ్యాస్ కంపెనీల ప్రతినిధులు, ఏజెన్సీల నిర్వాహకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజల సంతృప్తి శాతాన్ని పెంచకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అడిగిన కీలక ప్రశ్నలివే..

■ సిలిండర్ల సరఫరాలో డెలివరీ బాయ్స్ అధిక నగదు వసూలు చేస్తున్నారా..? వారి ప్రవర్తన ఎలా ఉంది..? అనే అంశాలపై సర్వే నిర్వహించారు.

■ బాయ్స్ ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారని 70 శాతం మంది ఫిర్యాదు చేశారు.

■ వారి వ్యవహారశైలి, ప్రవర్తన పర్వాలేదని 75 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు.

■ అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేదని ఫిర్యాదులందాయి.

■ సంతృప్తి శాతం తక్కువ ఉన్న ప్రాంతాలపై నిఘా పెడతామని డీఎస్‌వో శేషాచలం రాజు తెలిపారు.

పెట్టుబడుల సంబరం.. ఉపాధికి అంబరం

విశాఖ సదస్సులో శ్రీసిటీకి అగ్రస్థానం

కొత్త పరిశ్రమల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

శ్రీసిటీ (వరదయ్యపాళెం), కుప్పం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాక నుంచీ ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిశ్రమలకు వేదికగా మారింది. ఇప్పటికే పలు కీలక పరిశ్రమలు తమ ఉత్పత్తులను ప్రారంభించగా.. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న భాగస్వామ్య సదస్సులో శ్రీసిటీకి అగ్రస్థానం లభించింది. శనివారం ఒక్కరోజే ఐదు పరిశ్రమలను ప్రారంభించగా.. 12 కొత్త కంపెనీలతో ఒప్పందాలు(ఎంవోయూ) కుదిరాయి. పరిశ్రమల స్థాపనకు గమ్యస్థానంగా శ్రీసిటీ నిలుస్తోంది. కొత్త పరిశ్రమలు, ఒప్పందాలతో 1.1 లక్షల ఉద్యోగాల సృష్టికి అవకాశాలు లభించాయి. శ్రీసిటీని దేశంలోనే ఉత్తమ పారిశ్రామిక నగరంగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు.

● 8 వేల ఎకరాల విస్తీర్ణంలో అతిపెద్ద ఏకీకృత వ్యాపార నగరంగా శ్రీసిటీ దాదాపు రూ.45 వేల కోట్ల పెట్టుబడులతో 31 దేశాలకు చెందిన 240 ప్రముఖ ప్రపంచ ప్రసిద్ధి పరిశ్రమలకు నిలయమైంది. 52 శాతం మహిళలకు ఉపాధి కల్పించడం ద్వారా స్త్రీ సిటీగా పేరు దక్కించుకుంది. శ్రీసిటీలో 50 దేశాలకు చెందిన 500 కంపెనీలతో 1.50 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా వృద్ధి చేసేందుకు కృషి చేయాలని శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డికి లక్ష్యాన్ని నిర్దేశించారు.

పాగురుపల్లె @ పరిశ్రమల ఖిల్లా..!

కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలం పొగురుపల్లె పరిసర ప్రాంతం పారిశ్రామిక ప్రగతికి వేదిక కానుంది. రూ. వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సీఎం ఆశయానికి అనుగుణంగా పరిశ్రమలు సాకారమైతే.. ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయి.

అవకాశాలు ఇలా..

ప్రత్యక్షంగా:	4,350 మందికి
పరోక్షంగా:	9,150 మందికి

ఏర్పాటు కానున్నవి..

శ్రీజ డెయిరీ: పాల ఉత్పత్తులు, క్యాటెల్ ప్లాంట్ల ఏర్పాటు
ఏస్ ఇంటర్నేషనల్: ఫుడ్, డెయిరీ
ఎస్‌వీఎఫ్ సోయా పరిశ్రమ: ఆయిల్ ప్రాసెసింగ్
కేటాయించినది: 140 ఎకరాలు
పెట్టుబడులు: రూ.1,130 కోట్లు

అనువైన ప్రాంతం కావడంతో..

● కుప్పం నుంచి పొగురుపల్లె పారిశ్రామికవాడ భూములను ఆనుకొని కర్ణాటక పరిధి కేజీఎఫ్‌కు అంతరాష్ట్ర డబుల్ రోడ్డు వసతి.
● కర్ణాటకలోని మారికుప్పం రైల్వేస్టేషన్ నుంచి పొగురుపల్లె, ద్రవిడ వర్సిటీ మీదుగా కుప్పం వరకు నూతన రైలు మార్గం నిర్మాణం జరుగుతోంది.
● పరిశ్రమల స్థాపనకు అనువైన భూములు ఉండటం.
● కేజీఎఫ్ సమీపంలోని చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే నుంచి పొగురుపల్లె మీదుగా తమిళనాడులోని హొసూరుకు నూతన హైవే నిర్మాణం ప్రభుత్వ పరిశీలనలో ఉండటం.

మోండెలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రై.లి.
ఫార్మర్లీ క్యాడ్‌బరీ ఇండియా లిమిటెడ్
Job Location: తడ, శ్రీసిటి, తిరుపతి జిల్లా
Mondelēz International
TVS Training & Services
WALK - IN INTERVIEW
Date: 17-11-2025 TADA
అర్హత: ✔ టీమ్ మెంబర్ ట్రైనీ ✔ ఇంటర్, ITI, డిప్లమో, మొదటి ప్రయత్నంలో 50% కనీస మార్కులు
✔ కంపార్ట్‌మెంటల్, బి.టెక్, యం.బి.ఎ, పి.జి, డిగ్రీ చేసిన వారు అర్హులు కారు
✔ Manufacturing work నందు 1-2 సం॥ అనుభవం గల వారు అర్హులు
వయస్సు: 18-21 సం॥లు, ✔ స్త్రీలకు మాత్రమే
✔ సంవత్సరానికి రూ॥ 2,34,000/- CTC మరియు All Statutory benifits
✔ నెలకు 15,300/- జీతం (అన్ని కటింగ్స్ మినహాయించి)
✔ ఇంటర్వ్యూకు ఉ॥ 9.00 గం॥లకు అన్ని సర్టిఫికేట్స్‌తో రావలెను.
ఇంటర్వ్యూ జరుగు స్థలము: TVS TRANING & SERVICES
SRI ADITYA NAGAR, TADA, TIRUPATI DISTRICT, AP
(Land Mark: Beside Honda Showroom)
ఆపరేషన్ నైట్ షిఫ్ట్‌తో సహా 3 షిఫ్ట్‌లు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివశించే వారికే అర్హత,
గత 3 నెలల్లో ఇప్పటికే హాజరైన అభ్యర్థులు నియామక ప్రక్రియకు అర్హులు కాదు.
Required Documents: SSC, INTER, Aadhar Card, Pancard
సంప్రదించవలసినవారు: శ్రీకాంత్: 93848 43268

మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై
ఆర్థో స్కోపి & మోకాలు రీప్లేస్‌మెంట్ క్లినిక్ @ చిత్తూరు
Apollo HOSPITALS CHENNAI
లక్షణాలు/పరిస్థితులు:
• మోకాలు & తుంటి కీలు సమస్యలు
• మోకాలు & తుంటి మార్పిడి శస్త్ర చికిత్సలో డాక్టర్ అభిప్రాయం కోరువారు
డా. మదన్ మోహన్ రెడ్డి
MS (Ortho), FRCS (UK), MD (France)
జాయింట్ రీప్లేస్‌మెంట్, ఆర్థోస్కోపి & రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు
చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్
అపోలో హాస్పిటల్స్, చెన్నై
గురువారం, 20 నవంబర్ 2025 ఉ.11.00 - మ.1.00 గం. వరకు
అపోలో హాస్పిటల్స్
అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జిల్లా)
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066 / 98854 15915

గ్రేటర్‌లోకి మరో 10 పంచాయతీలు

18న కౌన్సిల్ అత్యవసర సమావేశం



తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: గ్రేటర్ తిరుపతి పరిధిలో మరో పది గ్రామ పంచాయతీలను విలీనం చేయనున్నారు. ఈ నెల 18న నగరపాలక సంస్థ అధికారులు అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనలు ఆమోదించనున్నారు. అక్టోబర్ 24న తిరుపతి నగరపాలక సంస్థలో 63 గ్రామాలను విలీనం చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఆ 63 గ్రామాలు, హాబిటేషన్లను యూనిట్లుగా మార్చి అందులో 53 గ్రామ పంచాయతీలు మాత్రమే విలీనం కోసం నిర్ధారించారు. గ్రేటర్ తిరుపతికి అతి చేరువలో ఉన్న గ్రామాల ప్రజలు, రాజకీయ నాయకుల నుంచి వచ్చిన వినతులు దృష్టిలో ఉంచుకొని పట్టణ లక్షణాలు, భౌగోళిక స్వరూపం పరిగణనలోకి తీసుకొని విలీన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కొత్తగా విలీనమయ్యేవి..

తిరుపతి గ్రామీణ: బ్రాహ్మణపట్టు, కుంట్రపాకం, గాంధీపురం, పెరుమాళ్ళపల్లి, పుదిపట్ల
చంద్రగిరి: రాయలపురం, బుచ్చినాయుడు పల్లె, పిచ్చినాయుడు పల్లె
రేణిగుంట: అత్తూరు
రామచంద్రాపురం: సి.రామాపురం

గ్రామీణ మండలం పూర్తిగా...

తిరుపతి గ్రామీణ మండలం పూర్తిగా గ్రేటర్ పరిధిలో విలీనం కానుంది. గతంలో ఉన్న ప్రతిపాదనల్లో 5 పంచాయతీలు మాత్రమే మిగిలాయి. ప్రత్యేక మండలం కొనసాగింపు ఇబ్బందిగా మారనున్న నేపథ్యంలో గ్రామీణ మండలం మొత్తం గ్రేటర్‌లో విలీనం చేయనున్నారు. వైకాపా పార్టీ సర్పంచులు విలీనం ప్రతిపాదనలు తిరస్కరించి తీర్మానాలు చేస్తుండగా.. ఎక్కువ మంది గ్రామ సర్పంచులు ఆమోదం తెలిపారు.

యూపీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ కోసం బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమశాఖ అధికారి రబ్బానీబాషా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు విజయవాడలో శిక్షణ ఉంటుందని, అర్హత కలిగిన వారు ఈ నెల 17 నుంచి 25 లోగా కలెక్టరేట్‌లోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆయన సూచించారు. వివరాలకు 91774 29494 లేదా 85200 04646 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

నేటి నుంచి లాసెట్ కౌన్సెలింగ్

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఏపీ లాసెట్, పీజీఎల్‌సెట్-25 రెండవ విడత వెబ్ కౌన్సెలింగ్ ఆదివారం నుంచి ప్రారంభమవుతుందని లాసెట్ కన్వీనర్ సీతాకుమారి పేర్కొన్నారు. 16న నమోదు చేసుకోవాలని, 17నుంచి 21వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్, 19నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, 23న ఆప్షన్ల మార్పు, 25న సీట్ అలాట్‌మెంట్ ఉంటుందని చెప్పారు.

చెట్టు.. చీరకట్టు

పలమనేరు, న్యూస్‌టుడే: ఒకప్పుడు పల్లెల్లో చెట్లకు చీరలుకట్టి మొక్కులు తీర్చుకొనేవారు. ఆ చెట్టుకింద గ్రామ దేవతలు ఉంటారని.. చీరలు, సారెలు పెడితే వ్యాధులు ప్రబలకుండా చూస్తారని నమ్మకం. ఈ సంప్రదాయం ఇప్పటికీ యాదమరి మండలం చిల్లగుండ్లపల్లె గ్రామంలో కొనసాగుతోంది. సీజీజీఎం జీలకర్ర లేదా జామూన్ అనే శాస్త్రీయ నామం కలిగిన కృష్ణుడి చెట్టుకు చీరలు కట్టి గ్రామస్థులు పూజలు చేస్తున్నారు. బొంతల గంగమ్మ పేరిట చెట్టుకు మొక్కుకొని ఇంట్లో వాడుకొనే చీరను తీసుకొచ్చి కట్టి కోరికలు కోరుకుంటారు. అవి తీరాక కొబ్బరికాయ కొట్టి పూజలు చేస్తారు.

ప్రేమకు బందీ.. శునకాలకు సమాధి

చాలామంది శునకాలపై అమితమైన ప్రేమను పెంచుకుంటారు. అల్లారుముద్దుగా చూసుకుంటారు. అవి చనిపోతే కొన్ని రోజుల వరకు కోలుకోలేని వారూ ఉంటారు. అలాంటి వ్యక్తుల్లో ఒకరు తిరుపతికి చెందిన జంతు ప్రేమికుడు కరణం హిమ్మత్. మూగజీవాలకు ఆపదంటే వెంటనే స్పందించి ఆదుకుంటారు. ఇతని పెంపుడు శునకాలు సన్నీ, బ్రౌనీ వయసు మీరి కొన్నేళ్ల కిందట చనిపోయాయి. వాటితో జ్ఞాపకాలను మరిచిపోలేక.. తన స్వగ్రామం కార్వేటినగరంలోని తన వ్యవసాయ క్షేత్రంలో రూ.10 లక్షలతో సమాధి నిర్మించారు. ప్రతి నెలా అవి చనిపోయిన రోజు అక్కడికి వెళ్లి సమాధికి పుష్పాలంకరణ చేసి నివాళి అర్పిస్తుంటారు. ప్రస్తుతం తన వద్ద నాలుగు శునకాలు ఉన్నాయని, నిత్యం 10 వీధి శునకాలకు ఆహారం అందిస్తానని హిమ్మత్ తెలిపారు. - న్యూస్‌టుడే, తిరుపతి (నగరపాలిక)

ఆకస్మిక మరణం

కీ॥శే॥ గోనుగుంట్ల ఆదినారాయణ నాయుడు గారు
జననం : 04-05-1949 మరణం : 15-11-2025

మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మా అందరి హృదయాలలో నిండుగా వెలసిన కీ॥శే॥ గోనుగుంట్ల ఆదినారాయణ నాయుడు గారు 15-11-2025 తేది శనివారం స్వర్గస్తులైనారు.
తదుపరి 17-11-2025 వ తేది సోమవారం మధ్యాహ్నం 2.00 గం॥ లకు తిరుపతి, కరకంబాడి రోడ్డులోని గోవిందధామం నందు దహనక్రియలు జరుగునని తెలియజేయడమైనది.
వీరి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

ఇట్లు : కుటుంబ సభ్యులు

అడ్రస్సు : యం.కె.నాయుడు కాలనీ మొదటి క్రాస్, పద్మావతి హైస్కూల్ దగ్గర, తిరుపతి. సెల్ : 9542119107, 9885272095

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

అమ్మవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నేడు

ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన గజేంద్ర మోక్షం సైకత శిల్పం

తిరుచానూరు, న్యూస్‌టుడే: ఈ నెల 17 నుంచి 9 రోజుల పాటు జరిగే తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలకు తితిదే యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆదివారం 8 గంటలకు ఆలయం ప్రాంగణంలోని ముఖ మండపంలో లక్షకుంకుమార్చన నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి 8.30 గంటలకు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు.

పంచగవ్యం.. ఎంతో ప్రాశస్త్యం

తిరుపతి మహతి కళాక్షేత్రంలో శనివారం రెండోరోజూ పంచగవ్య జాతీయ వైద్య సదస్సు ఘనంగా జరిగింది. పంచగవ్య వైద్యం గొప్పతనాన్ని వక్తలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వైద్యులకు గౌరవ డాక్టరేట్లు, ధ్రువపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, తిరుపతి(జీవకోన, నగరం)

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

(c) eenadu

మేధోమథనం..

ఆవిష్కరణలకు బీజం

యువశాస్త్రవేత్తల మనోగతం

పరిశోధన గురించి వివరిస్తున్న యువశాస్త్రవేత్త

శ్రీకాళహస్తి, ఏర్పేడు, న్యూస్‌టుడే: సమాజ హితమైన శాస్త్రీయ విద్యను సుసంపన్నం చేయాలన్న దృఢ సంకల్పంతో యువ శాస్త్రవేత్తలు అడుగులు వేస్తున్నారు. జీవ వైవిధ్యానికి సంబంధించి మేధోమథనంతో శాస్త్రవేత్తలు శోధించిన విజ్ఞానాన్ని విస్తృతం చేసేందుకు ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ తనవంతు భాగస్వామ్యం అందిస్తోంది. 91వ వార్షిక సదస్సులకు తిరుపతి ఐసర్ వేదిక కావడం, ఇక్కడి వేడుకల్లో పాల్గొనేందుకు పలు ప్రాంతాల నుంచి వచ్చిన యువ శాస్త్రవేత్తలతో సందడి నెలకొంది. సదస్సుల ద్వారా పొందిన ఆనందం, పంచుకున్న విజ్ఞానం.. తదితర అంశాలు వారి మాటల్లోనే..

శాస్త్రీయ సమ్మేళనంతో సత్ఫలితం

కాలానుగుణంగా విజ్ఞానాన్ని పెంచుకోవాలి. అవసరమైన మెలకువలను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నిర్వహించే సదస్సుల ద్వారా పెంచుకోవచ్చు. భౌతిక, రసాయన, జీవ, గణిత శాస్త్రాల సమ్మేళనం ఇలాంటి సదస్సుల్లో వీలవుతుంది. భౌతికశాస్త్రం ద్వారా పరిశోధనలను గతేడాది తిరువనంతపురంలో చేశా. మళ్లీ ఈ వేదిక ద్వారా మరింత లోతైన పరిశోధన చేయగలనన్న నమ్మకం ఏర్పడింది.

- సుకన్య పోష్, సహాయ ఆచార్యులు, జమ్మూ కశ్మీర్

ఆలోచనలు అందిపుచ్చుకోవచ్చు

పరిశోధన అంటే ఒక్కరు చేసేది కాదు.. అంశం ఒక్కటైనా అందుకు సంబంధించి మరింత మందితో చర్చించాలి. ఒకరి ఆలోచనలు మరొకరు అందిపుచ్చుకున్నప్పుడే శాస్త్రీయతకు అర్థం ఉంటుంది. ఐసర్‌లో నిర్వహించిన సింపోసియాలు, సదస్సులకు భారీగా శాస్త్రవేత్తలు హాజరయ్యారు. నేను చేస్తున్న అంతరిక్ష పరిశోధన అంశాలను అందరితో చర్చించా. మిగిలిన వారి సలహాలు తీసుకోవడంతో మరింత ప్రయోజనకరంగా పరిశోధన తీర్చిదిద్దుకునే అవకాశం లభించింది.

- మౌమంటీ పుదీర్, ఐసర్, పుణె

హ్యూమన్ బ్రెయిన్ సూపర్ కంప్యూటర్

'న్యూరో మాఫి కంప్యూటర్' అనే అంశంపై పరిశోధన చేస్తున్నా. కంప్యూటర్ చేసే పనులన్నీ బ్రెయిన్ చేయగలదు. అందుకు కావాల్సిన సామర్థ్యాలు పెంపొందించుకోవడం, జీవ సంబంధ అంశాలకు అనుగుణంగా వాటిని మరల్చుకోవడం పరిశోధన ప్రధాన లక్ష్యం. ఇందుకోసం ఇక్కడ జరుగుతున్న వార్షిక సదస్సులకు రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

- సత్యప్రసాద్, సహాయ ఆచార్యులు, భువనేశ్వర్

విపత్తుల నుంచి అప్రమత్తతే లక్ష్యం

తుపాన్ల బీభత్సానికి ప్రాణ, ఆస్తి నష్టాలు అంచనాలకు మించిపోతున్నాయి. రాబోయే విపత్తుల నుంచి నష్టాలు వీలైనంత మేర తగ్గించడం ప్రధానాంశంగా పరిశోధనలు సాగిస్తున్నాం. ఇందుకోసం ఎన్ఏఆర్ఎల్ వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవడం, ఉపగ్రహాలతో విపత్తులను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడంపై పరిశోధనలు సాగిస్తున్నాం.

- సాయిప్రణతి, సహాయ ఆచార్యులు, తిరుపతి

ఐటీ పార్కు ఏర్పాటుకు ఒప్పందం

అనంతరాజు ఇండియా లిమిటెడ్ తరఫున ఒప్పంద పత్రాలు అందుకుంటున్న ప్రతినిధులు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: విశాఖపట్నంలో జరుగుతున్న పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో అమరావతిలో డేటా సెంటర్, ఐటీ పార్కు ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. ఈ పరస్పర అవగాహన ఒప్పందంలో అనంతరాజు ఇండియా లిమిటెడ్ తరఫున అనీష్ సెరీన్, గౌరవ్, పసుపులేటి శివప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ఒప్పంద పత్రాలను అందుకున్నారు.

ఎర్రచందనం స్వాధీనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని పాత పాపవినాశనం సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం ఎర్రచందనం దుంగలను కొట్టి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను అటవీశాఖ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పారిపోయారు. స్మగ్లర్లు తమిళనాడులోని సేలం జిల్లా యార్కాడుకు చెందిన రమేష్, అశోక్‌గా గుర్తించారు. వారి నుంచి 87 కిలోల 4 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామని అటవీ క్షేత్రాధికారి బి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ కే.టి.దేవాలయాల సముదాయం,
శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయం, తొండమాన్‌పురం

టెండరు ప్రకటన

తొండమాన్‌పురంలో గల శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు నిల్వ వుండని వస్తువులు అనగా పాలు, పెరుగు, అరటిపళ్ళు మరియు తమలపాకులు సరఫరా నిమిత్తం సీలు వేసిన టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు షెడ్యూలు జారీ చేయుటకు ప్రారంభ తేదీ: 13-11-2025 నుంచి మరియు టెండరు సమర్పణకు ఆఖరు తేదీ: 18-11-2025, ఉ॥ 11-00 గం॥లు. ఇతరత్రా వివరాల కొరకు టెండరుదారు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, శ్రీ కే.టి.దేవాలయాల సముదాయం, కపిలతీర్థం, తితిదే, తిరుపతి వారికి సంప్రదించవలెను. సంప్రదించవలసిన ఫోన్ నెం: 90004 88968 & 77940 33092.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.290), Dt: 15/11/2025 కార్యనిర్వహణాధికారి

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్, విశాఖపట్నం-530003.
మొబైల్ నెం.: 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 17-12-2025
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేదీ : 17.12.2025, మధ్యాహ్నం గం॥ 03.00ల లోపు
బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ యస్ వి అల్యూమినియం వర్క్స్ & మెస్సర్స్ యస్‌వి బయో బ్రిక్వెట్స్, (భాగస్వాములు : ఎ.లీలా మోహన్, యస్.శ్రీలక్ష్మి), ఖాతా నెం. మెస్సర్స్ యస్‌వి అల్యూమినియం : 110420870000021, 110420EG00000028, మెస్సర్స్ యస్‌వి బయో బ్రిక్వెట్స్ : 110420870000049, 110420EG00000046, 110420IB00000047

మెస్సర్స్ యస్‌వి అల్యూమినియం వర్క్స్, వర్క్ చిరునామా: నివాసం : డి.నెం.19-9-5సి/2, ఫ్లాట్ నెం.1, యస్ యల్ వై బిల్డింగ్స్, కెనెడి నగర్, తిరుపతి - 517501
ఫ్యాక్టరీ చిరునామా: మెస్సర్స్ యస్‌వి అల్యూమినియం వర్క్స్, సర్వే నెం.75/2, సొరకాయలపాలెం, రామచంద్రపురం, చిత్తూరు, తిరుపతి-517561
మెస్సర్స్ యస్‌వి బయో బ్రిక్వెట్స్, వర్క్ చిరునామా : డి.నెం.19-9-5సి/2, ఫ్లాట్ నెం.1, యస్ యల్ వై బిల్డింగ్స్, కెనెడి నగర్, తిరుపతి - 517501
ఫ్యాక్టరీ చిరునామా: సర్వే నెం 75/10, 75/11 సి, (పాత సర్వే నెం.75/11), 75/12 సి (పాత సర్వే 75/12) సొరకాయపాలెం గ్రామ ఖాతాలు మరియు గ్రామ పంచాయతీ, కట్టకింద, వెంకటాపురం గ్రూప్, రామచంద్రపురం మండలం, తిరుపతి రూరల్, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 517561
శ్రీమతి సలుబోలు శ్రీలక్ష్మి, భర్త : ఎ. లీలా మోహన్ (పార్టనర్), నివాసం: డి.నెం.19-9-5సి/2 , ఫ్లాటు నెం.1, యస్ యల్ వి బిల్డింగ్స్, కెనెడీ నగర్, తిరుపతి 517501
శ్రీ ఆరి లీలా మోహన్, (పార్టనర్), తండ్రి : ఆరి దొరస్వామి నాయుడు, నివాసం : డి.నెం.1, వెంకటరామపురం, కట్టకింద, చిత్తూరు-517501
బ్రాంచ్ ఆఫీస్ : (బాలాజీ నగర్ - 110420) డిమాండ్ నోటీసు తేది : 15-04-2025
బకాయి మొత్తం: తేది.09-04-2025 నాటికి బకాయి రూ.1,47,30,968.77 పై. + తేది.10-04-2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్వాధీనతా తేది: 11.07.2025 స్వాధీనతా స్వభావం: లాంఛనాత్మక స్వాధీనత
తనఖా చేసిన సెక్యూరిటీ / ఆస్తి వివరాలు / యజమాను(లు) పేరు (తనఖా చేసిన ఆస్తి(లు):
ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, రామచంద్రాపురం మండలం, వెంకటాపురం గ్రూప్, కట్టకింద, సొరకాయలపాలెం గ్రామ ఖాతాలు మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెంబర్ 75/10, 75/11సి (పాత సర్వే నెం.75/11) మరియు 75/12 (పాత సర్వే నెం.75/12) వద్ద ఎ.3-36 సెంట్లు విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ భూమి మరియు ఐరన్ ఫ్రేమ్డ్ నిర్మాణంతో గల షెడ్లు యావదాం చిత్తూరు జిల్లా, తిరుపతి రూరల్ పరిధిలోని క్రిందకు వచ్చు
1) సర్వే నెం.75/10 లోని ఎ.0.30సెంట్లు లేదా 0.121 హెక్టార్లు
2) సర్వే నెం.75/11 లోని ఎ.0.56సెంట్లు లేదా 0.226 హెక్టార్లు
3) సర్వే నెం.75/12 లోని ఎ.3.36సెంట్లు లేదా 1.360 హెక్టార్లు
మొత్తం ఎ.4.42 సెంట్లు లేదా 1.709 హెక్టార్లు విస్తీర్ణం గల భూమి ఈ దిగువ హద్దులలో
హద్దులు: తూర్పు: 30 అడుగులు రోడ్డు, పడమర : సర్వే నెం.75/8 మరియు 75/9 లలోని భూమి, ఉత్తరం : సర్వే నెం.118 లోని భూమి, దక్షిణం : మత్తలపాటి సుభద్రమ్మ గారి మామిడి తోట. వీటి మధ్య ఎ.0.86 సెంట్లు విస్తీర్ణం ఎ.లీలా మోహన్ గారు అతని భార్య యస్.శ్రీలక్ష్మి గారికి తేది.30-09-2020 న గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3497/2020తో కానుకగా ఇచ్చినారు, . ప్రస్తుతం ఎ.3-36 సెంట్లు విస్తీర్ణం శ్రీ ఎ.లీలా మోహన్ గారి పేరున కలదు.
సెక్యూర్డ్ ఋణదాతలకు తెలిసిన మేరకు గల ఋణ వివరాలు : బ్యాంకు వారి రికార్డుల ప్రకారం ఋణభారములు లేవు.

రిజర్వు ధర: రూ.270.00 లక్షలు ధరావత్తు : రూ.27.00 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https:// BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.17-12-2025, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https:// BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 12-11-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారులు

శ్రీవారి సేవలో ప్రముఖులు

మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీవీ తమిళ్‌సెల్వి, జస్టిస్ తిలగవతి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని శనివారం ఉదయం మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టీవీ తమిళ్ సెల్వి, జస్టిస్ తిలగవతి, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రకాష్ పడియా, కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కె.అశోక్, 18 మంది శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారులు, సినీనటుడు రవిప్రకాష్ దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: అంతర్రాష్ట్ర దొంగల ముఠాను చంద్రగిరి పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం నిందితులను అరెస్టు చూపి కేసు వివరాలను డీఎస్పీ బి.ప్రసాద్ మీడియాకు వివరించారు. సీఐ సురేష్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సైలు రవీంద్రనాథ్, అనిత, మురళి సిబ్బందితో బృందాలుగా ఏర్పడి రామిరెడ్డిపల్లి పంచాయతీ కేఎంఎం ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో తనిఖీలు నిర్వహించారు. తిరుపతి నుంచి పీలేరు వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురిని పట్టుకుని విచారించడంతో చోరీల విషయం బహిర్గతమైంది. నిందితుల నుంచి తిరుపతి గ్రామీణ మండలంలోని ఓ ఇంట్లో దోచుకున్న రూ.7 లక్షలు విలువైన 50 గ్రాముల బంగారు, 1100 గ్రాముల వెండి వస్తువులు, నగదు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అనంతపురం ధర్మవరానికి చెందిన ఆంజనేయులు, తిరుపతికి చెందిన సత్యసారథి, చాట్ల నరేంద్ర(26)గా గుర్తించారు. వీరు అనంతపురం, సత్యసాయి, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లోని పలు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. పోలీసు సిబ్బందికి డీఎస్పీ రివార్డులను ప్రకటించారు.

భార్య పుట్టింటికి వెళ్లిందని భర్త ఆత్మహత్య

ప్రశాంత్ (పాత చిత్రం)

తొట్టంబేడు, న్యూస్‌టుడే: భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపం చెందిన భర్త ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శ్రీకాళహస్తి సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని కాసాగార్డెన్ సమీపంలో నివాసముంటున్న ప్రశాంత్(32) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి పట్టణానికి చెందిన భార్గవితో ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. రెండు రోజుల క్రితం భార్య పుట్టింటికి వెళ్లింది. మానసిక వేదనకు గురైన ప్రశాంత్ శుక్రవారం రాత్రి తన భార్యకు వీడియో కాల్ చేసి తాను చనిపోతున్నట్లు తెలిపాడు. ఆమె వెంటనే విషయాన్ని ఫోన్‌లో ప్రశాంత్ కుటుంబ సభ్యులకు చేరవేయడంతో వారు హుటాహుటిన వెళ్లి ఇంటి తలుపులు బద్దలు కొట్టి చూసేసరికి వేలాడుతూ కనిపించాడు. అనంతరం అతడ్ని ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech. Franchise Offer: @ 5L/Dist & Join Our Courses @ 22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 70132 03996/ 70135 44075.

ఆరోగ్యము వ్యాపారము సంపాదన ఈ మూడింటిని అధికముగా గల మా సంస్థ నందు ఏలాంటి పెట్టుబడి లేకుండా పనిచేయుటకు వ్యాపార భాగస్వాములు కావలెను. Ph;79896 36905

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్ ఎస్టేట్, గోల్డ్ ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddy gudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

TUITIONS

TUTIONS తిరుపతిలో ఖాదీకాలనీ నుండి ఆన్‌లైన్ (ZOOM) ద్వారా పిల్లలకు హిందీ నేర్పించబడును. Cont: ✆ 94411 88043.

COACHING CENTRES

SRI ACADEMY Coaching for 10th and Inter Maths, Bhavani Nagar, Tirupati. Ph: 92480 03329, 63037 05015.

FINANCIAL SERVICES

All type of funds: Mortgage (any prop, with/ without income) Projects, subsidy, takeover, startup, Cheq fin for Busi/ High Salary. Low int. Ct. 9019388175.

PROFESSIONAL SERVICES

సొసైటీలు - NGOs ఎడ్యుకేషనల్ సొసైటీలు సేవా సంస్థలు గుడి, చర్చి, మసీదు కమిటీలు మహిళామండలి గ్రామసంఘాలు యూత్ అసోసియేషన్స్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్స్ వెల్ఫేర్‌సొసైటీలు సేవా ఫౌండేషన్స్ ట్రస్టులు కొత్తగా డాక్యుమెంటేషన్ రిజిస్ట్రేషన్స్ కొరకు పాతవి రెన్యువల్స్ మిని ట్స్ వ్రాయుటకు ఆడిట్‌ల IT రిటర్న్స్ FCRA ఆన్‌లైన్ సర్వీసులు చేయుటకు సలహ సూచనల కొరకు సంప్ర: శ్రీభాస్కర్ ఏజెన్సీస్ 9100037369

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 99517 51166, 95052 76677

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE
GENERAL

Ready to Occupy New 3 BHK, 2 BHK High Quality Flats. Postal Colony, 2nd Lane, 60 Meters to Main Road. ✆ 77020 86871.

FLAT No:101,1165Sq.ft Saptazaila Evenue, North Facing 3rd Cross, Railway Colony, Tirupati. Cont: ✆ 94900 13022, 89852 75338.

తిరుపతి సదరన్ స్పైస్ రెస్టారెంట్ దగ్గర నూతనముగా నిర్మించిన Serenity 7 Apartment లో 3 BHK ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 76740 81507, 90590 90909.

HOUSE FOR SALE
GENERAL

కూర్పు చంద్రపేట, రాయలు చెరువు రోడ్డు, తిరుపతి నందు 25 అంకణముల తూర్పు ముఖం గల రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 8790029759

తిరుపతి - తుమ్మలగుంట పంచాయతీఆఫీసు సమీపంలో 17అంకణముల రెండు అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 97056 88405, 91823 22151.

LAND FOR SALE
GENERAL

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 km, చెన్నై రోడ్. 9840037133, 9444174822, 7904825478

తిరుపతి, తుమ్మలగుంట, ఉప్పరపల్లి గ్రామం ఆనుకొని 50 సెంట్లు భూమి అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుకూలమైనది అమ్మబడును. ✆ 72078 78246.

PLOT FOR SALE
GENERAL

తిరుపతి, విద్యానగర్ కాలనీలోని తుడా అప్రూవ్డ్ కలిగిన రెండు ప్లాట్లు అమ్మకమునకు కలవు. కొనదలిచిన వారు వెంటనే సంప్రదించగలరు. ✆ 92471 52500.

తడలో నేషనల్ హైవేకి ఆనుకొని పద్మవతి గ్రీన్‌సిటీ లేఅవుట్ నందు ఒక్కొక్కటి 25 అంకనాలు గల 3 ప్లాట్స్ W/F లో అమ్మకం. సంప్ర॥ 8978890079.

తిరుపతి, మంగళం తుడా లేఅవుట్ ఫేస్1లో తూర్పు ముఖము MIG ప్లాట్ అమ్మకమునకు కలదు. Only direct parties. Cont: 91006 79196.

శ్రీకాళహస్తి, తొండమనాడు దగ్గర తుడ అప్రూవల్ ప్లాట్లు పూర్తి డెవలప్‌మెంట్‌తో అన్ని డాక్యుమెంట్లతో అమ్మబడును. Con: 95027 76981.

తిరుపతికి 12km దూరం నార్త్, ఈస్ట్ కార్నర్ TUDA ఫైనల్ అప్రూవల్ ప్లాట్స్ అం॥ తక్కువ ధరకే అమ్మబడును. ✆ 77991 81448, 94943 92069.

గాజులమండ్యం - చెన్నై బైపాస్ దగ్గర ఈస్ట్ ఫేస్ 30x40 & 30x65.33 అం॥టూ 70 అం॥ తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ ఉన్నవి. అం॥ Rs. 55,000/- డైరెక్ట్ ఓనర్ మాత్రమే. ✆ 63016 63544.

LEASE/ RENT
GENERAL

G+1, 1600 Sft, Commercial Space, Highway Facing, Available For Rent/ Lease, Suitable For Showrooms, at Ushodaya Colony, Near New Collectorate Office, Tirucharur, Tirupati. Contact: 9246593399, 9490966593

2.75 ACRES Comm Land Suitable for School or College or Warehouse, off NH205, 15 Mits from Tirupati. ✆ 94452 53860.

CONSULTANCY
GENERAL

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

TO LET

TIRUPATHI - Hare Krishna Road, Opp: SBI Bank, 1st Floor - 800 sqft. N/F Lift, Parking. Rent For Clinics, Office, Commercial. ✆ 63040 94712.

GROUND FLOOR Old Tiruchanur Road, Opp: Ele. DE Office, D.No.19-9-61, B1, Tirupati also 1 Bachelor Room, on the upstairs. ✆ 80742 82118.

TO-LET: 3 BHK Independent House with Car Parking Siripuram Colony, K.T.Road. Contact: ✆ 98490 84948.

తిరుపతి, LIC రోడ్డులోని Ist ఫ్లోర్‌లో 700 Sq.Ft, ఉత్తర ముఖం ఫ్లాట్‌ను కమర్షియల్ పర్పస్‌కు మరియు IIIrd ఫ్లోర్‌లో (హెడ్‌రూమ్) సింగల్ బెడ్‌రూంను బాడుగకు ఇవ్వబడును. 24hrs వాటర్, బాత్ రూం సౌకర్యం కలదు ✆ 91001 55254, 62815 61213.

తిరుపతి - విద్యానగర్ స్టాఫ్ క్వార్టర్స్ ఎదురుగా 1st ఫ్లోర్ 1700 sft సెల్లార్ 1200 sft ఆఫీస్, హాస్పిటల్/ కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. ✆ 99899 28608.

తిరుపతి పళని థియేటర్ రోడ్డు, మునిరెడ్డి కాంపౌండ్, ఎమినెంట్ స్కూల్ వెనుక 1st ఫ్లోర్ సుమిత్ర నిలయంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు బాడుగకు కలదు. ఫ్యామిలీస్ మాత్రమే. అద్దె: 12000. ✆ 98496 62674.

తిరుపతిలోని, M.R.పల్లి శాంతినగర్‌లో సింగిల్ బెడ్‌రూమ్, కిచెన్, హాలు అన్ని సౌకర్యములతో బ్యాచలర్స్‌కు, ఆఫీసు పర్పస్‌కు బాడుగకు ఇవ్వబడును. ✆ 99634 57272.

తిరుపతి బెంగుళూరు హైవేకి East Face 2 BHK Flat సురభి అపార్ట్‌మెంట్ Flat No. 519 ఫుల్లీ ఫర్నీచర్ ప్లాటు అద్దెకు ఇవ్వబడును. ✆ 91001 93309.

తిరుపతిలో వివాహ భోజనంబు హోటల్ దగ్గర చిన్న & మంచి కుటుంబాలకు మరియు ఎంప్లాయిస్‌కు 7000/-లకే బాడుగకు ఇవ్వబడును. సం|| 9177282549.

JOBS

Wanted Showroom incharge for Car Accessories Department in Harsha Toyata in Tirupati, more than 4years Experience in managing team send resume to harshaaccessorieshr@gmail.com, WhatsApp7330775454

MEDICAL REPRESENTATIVES & ASM in Chittoor/ Tirupati/ Madanapalli. B.Sc.,/ B.Pharm/ B.Com/ BA/ BCA, Freshers also. ✆ 99497 57303,80741 65820.

PRE-PRIMARY Teachers and Watchmen Fluency in English is must Salary up to 20K. Watchmen up to 15K RTS Olympiad School, Mangalam, TPT. ✆ 93923 22270, 78931 13557.

WANTED Faculty for Coaching Centre @ Tirupati 1. SSC Arithmetic, 2. English High & Grammar 3. General Studies. Ph: 83329 12328.

Wanted Managers/ Marketing Executives/ Receptionist/ Telecallers for a Reputed Company @ Tirupathi. ✆ 9949622043.

WANTD: Part Time English, Hindi Teachers for Higher and Full Time English Teacher for a Reputed School in Tirupati. Cont: ✆ 99084 98987.

WANTED: Spoken English Teacher and PET Master Add: Karakam badi, Renigunta, Tirupati. ✆ 91005 77855.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో వేబ్రిడ్జ్ నందు పనిచేయుటకు 2 పోస్టులు Male/ Female, జీతం: 12,500 ఇల్లు ఇవ్వబడును. 9845088333, 9010559955

LIC ఏజెంట్ల నియామకాలు: 10పాస్ మగ/ ఆడవారు అర్హులు. నెలవారి కమిషన్ & స్టైఫండ్ ఉంటుంది. Ph: 93986 66137, 94907 87807.

ప్రముఖ షేర్ మార్కెట్ కంపెనీ తిరుపతి & గూడూరు బ్రాంచిలలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (Male) కావలెను. అర్హత: ఫ్రెష్ డిగ్రీ ✆ 9848192066

తిరుపతి - శివజ్యోతి నగర్ ఇంటిలోనే ఉంటూ పనిచేయడానికి మహిళా పనిమనిషి కావలెను. జీతం, భోజనం, వసతి ఉంటుంది. Ph: 77098 91965.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+ వ+ మంచి జీతం 82475 00574, 92814 52838

గ్యాస్ స్టౌవ్ మరియు చిమ్నీల షోరూం నందు పనిచేయుటకు అనుభవము కలిగిన సేల్స్‌మెన్ లేడీ/ జెంట్ కావలెను. అన్నమయ్య సర్కిల్, తిరుపతి. ✆ 99494 17341

తిరుపతినందు ఆఫీసులో పని చేయుటకు Female Tele callers కావలెను (పార్ట్/ ఫుల్ టైం) Age: 22-30 yrs. అర్హత: ఏదైనా డిగ్రీ ✆ 8977615691

తిరుపతిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు పార్మసిస్ట్ B ఫార్మసి (Female) కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత సం॥ 92469 99901.

తిరుపతి, అబ్బన్నకాలనీ నందు ప్రముఖ సర్వీస్ సెంటర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన Front Office Receptionist కావలెను. M/F Q: Inter/ Any Degree ✆ 8686994389

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీ వసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

బెంగుళూరు వృద్ధాశ్రమునకు వంటమనిషి, ఆయా, వార్డ్ బాయ్ తక్షణమే కావలెను. భోజనము, వసతి ఉచితం. ఫోన్: 7619583088

గాయత్రి హస్పిటల్‌లోని ఇంట్లో పనిచేయుటకు పనిమనిషి కావలెను. D.No.484&485, వి.వి.మహల్ రోడ్డు, లలిత జ్యువెలరీ ప్రక్కన, తిరుపతి. 0877-2253714, 2228082, 78422 89558.

శ్రీచరిత్ హాస్పిటల్స్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (Male) కావలెను. రెడ్డి&రెడ్డి కాలనీ, ఆశాలత హాస్పిటల్ ఎదురుస్ట్రీట్, ICICI బ్యాంక్‌లైన్, తిరుపతి. ✆0877-2222177, 80083 75568.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీ కాలర్స్, కష్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95736 91122.

FACULTY/ TEACHERS

ఉప్పుగుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కి VI to X ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. ✆ 7799988938

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ
ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స
✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
✿ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్
✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
✿ వెంటిలేటర్ సదుపాయం
✿ 24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ
ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్
✿ పిల్లలు లేనివారికి చికిత్స
✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్
✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL
ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్
MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి
MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి
★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
★ నరములు, కండరముల జబ్బులు
★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
★ తల, కాళ్లు చేతులు వణుకుట
★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్
మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
డా॥ కె.కీర్తన
MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology
పుట్టిన బిడ్డల & చిన్న పిల్లల స్పెషలిస్ట్
✦ 24 గం॥ల అత్యవసర చికిత్స
✦ NICU ✦ PICU ✦ నెల తక్కువ, బరువు తక్కువ పిల్లలకు చికిత్స
✦ వెంటిలేటర్
✦ CPAP, SURFACTANT వేయుట
✦ అన్ని రకాల టీకాలు వేయబడును
6303553359

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గిరిజన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముగ్గురు గిరిజన విద్యార్థులకు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ చినబాబు చేతుల మీదుగా శనివారం సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు.

శ్రీచరణికి తితిదే ఛైర్మన్ అభినందన

తిరుమల, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన మహిళల ప్రపంచ కప్‌లో భారత్ జట్టు ఘన విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన క్రికెటర్ శ్రీచరణిని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అభినందించారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆమె శనివారం స్థానిక తితిదే ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఛైర్మన్ ఆమెను శాలువాతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తిరుపతి

●తిరుపతి ● చంద్రగిరి

భానుప్రకాష్‌రెడ్డికి భద్రత

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పరకామణి కేసు రాజీలో పెద్దల కుట్ర దాగుందని ఉద్యమిస్తూ హైకోర్టును ఆశ్రయించిన తితిదే పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డికి భద్రత కరవైంది. ఇటీవల గోదావరి జిల్లాలో పర్యటించినప్పుడు తనకు రక్షణ అవసరమని కోరడం, సీఐడీ విచారణ ప్రారంభమైన నేపథ్యంలో ఆయనకు ప్రభుత్వం 2 ప్లస్ 2 గన్‌మెన్లను కేటాయించింది.

బాధిత కుటుంబాలకు రూ.25 లక్షలు అందించాలి

తిరుచానూరు: కళత్తూరు వరద బాధిత కుటుంబాలకు ఐదు ఎకరాల భూమి, రూ.25 లక్షల వంతున పరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డా.వెంకటేశ్వర్‌ను అఖిలపక్షం నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

బాధితులకు చెక్కు అందజేస్తున్న పులివర్తి నాని

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు. స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.50 లక్షలు విలువైన చెక్కులను ఆరోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి ఆయన అందజేశారు.

పాఠశాలలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బాలికల కళాశాల, పాఠశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే నాని హాజరై విద్యార్థినులు, అధికారులు, నాయకులతో కలిసి పాఠశాల ఆవరణలో చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ● చంద్రగిరిలోని వెలుగు కార్యాలయం వద్ద మహిళా సంఘాలకు 34 యూనిట్లకు పెరటి కోడి పిల్లలను ఎమ్మెల్యే అందించారు.

జాతీయ రహదారిపై మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

పాకాల, న్యూస్‌టుడే: చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై మండలంలోని దామలచెరువు, పదిపుట్లబైలు పరిసరాల్లో రోడ్డుకిరువైపులా ముళ్లకంపలు కమ్ముకోవడం, గుంతలు పడటంతో ప్రయాణికుల అవస్థలను వివరిస్తూ 'జాతీయ రహదారి.. గుంతలు తేలి..' శీర్షికన ఈ నెల 9న ఈనాడులో కథనం ప్రచురితమైంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి గుంతలకు మరమ్మతులు చేశారు.

'హత్య చేసింది గొడ్డలి బ్యాచ్చే'

మాట్లాడుతున్న జనసేన నేత కిరణ్ రాయల్. చిత్రంలో నాయకులు

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: పరకామణి కేసులో కీలకమైన వ్యక్తి మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్‌ని హత్య చేసింది గొడ్డలి బ్యాచేనని జనసేన తిరుపతి నియోజకవర్గ బాధ్యుడు కిరణ్‌రాయల్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన నాయకులతో కలిసి మాట్లాడారు. 6వ తేదీ తిరుపతిలో విచారణకు హాజరైన సతీష్ కుమార్ విచారణలో జరిగిన అంశాలను పూర్తిగా ధర్మారెడ్డి, సుబ్బారెడ్డికి చేరవేసినట్లు అనుమానం కలుగుతోందన్నారు. ఈ కేసుకు సంబంధించిన మరో కీలకమైన వ్యక్తి రవికుమార్‌ను సురక్షితంగా విచారణ పూర్తయ్యేంతవరకు పోలీసు కస్టడీలో ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.

పంచగవ్య వినియోగం.. ఎంతో ఉపయోగం

ఈనాడు డిజిటల్, తిరుపతి; న్యూస్‌టుడే, తిరుపతి(జీవకోన, నగరం): పంచగవ్యాలుగా పిలిచే గో మూత్రం, పేడ, పాలు, పెరుగు, నెయ్యి రోజూ వినియోగిస్తే అనేక రుగ్మతలు తొలగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయని జాతీయ సంస్కృత యూనివర్సిటీ ప్రొఫెసర్ చక్రవర్తి రాఘవన్ పేర్కొన్నారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జాతీయ జరిగిన పంచగవ్య వైద్య మహాసమ్మేళన కార్యక్రమానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యాపీఠంలో పంచగవ్య వైద్య విజ్ఞానంలో అందిస్తున్న డిగ్రీ, పీజీ కోర్సులతోపాటు ఈ ఏడాది నుంచే విద్యావారధి పేరుతో పీహెచ్‌డీని కూడా ప్రవేశపెట్టామని పంచగవ్య విద్యాపీఠం వ్యవస్థాపకులు నిరంజన్ కె.వర్మ చెప్పారు. ఈ సందర్భంగా పలువురికి పీహెచ్‌డీ పట్టాలను, గౌరవ డాక్టరేట్లను అందజేశారు.

దీర్ఘకాలిక జబ్బులు నయం



పంచగవ్య చికిత్స ద్వారా దీర్ఘకాలిక జబ్బులను సైతం నయం చేయడం సాధ్యమైంది. వందలాది మంది తమ వద్ద చికిత్స పొందడం ద్వారా మంచి ఆరోగ్యవంతంగా మారారు. 25 ఏళ్ల క్రితం పంచగవ్యపై ఆసక్తితో శిక్షణ పొందాను. వరంగల్లులో పంచగవ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అనేక మందికి శిక్షణ ఇస్తున్నాం. వీరంతా క్షేత్రస్థాయిలో కేంద్రాలు ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు.

- సర్జన రమేష్, మహర్షి గోశాల, వరంగల్

అనారోగ్యాలు దూరం



పంచగవ్య వైద్యంతో అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మనిషి, గోవులకు కొన్ని వేల ఏళ్లుగా సత్సంబంధాలు ఉన్నాయి. ఇంగ్లిష్ వైద్యానికి తగ్గని జబ్బులు సైతం పంచగవ్య చికిత్స ద్వారా నయం చేసుకున్న ఘటనలు ఉన్నాయి. బృందావనంలో గోశాల ఉంది. తద్వారా దేశ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం.

- స్వామి శ్రీధర్ ఆచార్య, బృందావనం, ఉత్తరప్రదేశ్

ఎండీ చేసి వైద్య సేవలు అందిస్తున్నా



పంచగవ్యపై ఆసక్తితో ఎండీ చేసి వైద్యుడిగా స్థిరపడ్డాను. హైదరాబాదులో క్లినిక్, గురుకులం ఏర్పాటు చేసి అనేక మందికి వైద్యసేవలు అందిస్తున్నాం. దాదాపు 35 మంది యువకులను పంచగవ్యలో శిక్షణ అందించి ఉచితంగా సేవలు అందించేందుకు సిద్ధం చేశాం. రోగులు లేని దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా దేశ నలుమూలల సేవలందిస్తున్నా.

- డా.సుదర్శన్‌సింగ్, హైదరాబాద్

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: సమస్య: మధురానగర్‌లో కొంతమంది వ్యక్తులు రోడ్డును ఆక్రమించి కారు పార్కింగ్ కోసం నిర్మాణాలు చేపడుతున్నారు. ఆక్రమణల కారణంగా రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది. **- బాలాజీ, మధురానగర్**

సమాధానం: మధురానగర్‌లో ఆక్రమణలు పరిశీలించి తొలగింపు చర్యలు చేపడతాం.

- అమరయ్య, ఉప కమిషనర్, నగరపాలిక

సమస్య: ఎయిర్ బైపాస్ రోడ్‌లో మురుగునీటి వ్యవస్థ సక్రమంగా లేదు. చిన్న వర్షం పడినా కాలువల నుంచి నీరు పొంగి రోడ్డుపై పారుతోంది. **- ప్రసాద్**

సమాధానం: ఇటీవల ఈ తరహా సమస్యలను పరిష్కరించాం. పరిశీలించి ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరిస్తాం. **- శ్యాంసుందర్, ఎస్ఈ**

సమస్య: ఎం.ఆర్.పల్లి పాత పంచాయతీ ఆఫీస్ పరిసరాల్లో మురుగునీటి కాలువలను సిమెంట్ కాంక్రీటు, బండరాళ్లతో మూసేశారు. పారిశుద్ధ్య కార్మికులు కాలువలను శుభ్రం చేసేందుకు అవకాశం లేకుండా పోయింది. **- మునుస్వామి**

సమాధానం: కాలువపై పైకప్పులు తొలగించి శుభ్రం చేయించేందుకు చర్యలు చేపడతాం.

-డా.యువ అన్వేష్, వైద్యాధికారి నగరపాలిక

చంద్రగిరి, న్యూస్‌టుడే: సమస్య: శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం తూర్పు వైపున ప్రహరీ పక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది.

- పృథ్వీరాజ్, స్థానికుడు

సమాధానం: చెత్త నిల్వలు తొలగించి పరిశుభ్రత చర్యలు చేపడతాం. **-ఎన్.హారతి, మిట్టపాలెం పంచాయతీ కార్యదర్శి**

పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

తిరుమల, న్యూస్‌టుడే: ఇటీవల ఈనాడులో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. తిరుమలలోని గోగర్భం జలాశయం సమీపంలో ఉన్న శ్రీకృష్ణుని విగ్రహం చుట్టూ పరిసరాలను శుభ్రం చేశారు.

అమ్మో.. ఇంతమందా..!

తిరుమలలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనుల్లో పనిచేసే కార్మికుల తరలింపు ప్రమాదకరంగా జరుగుతోంది. ఒక ట్రాక్టర్ ట్రాలీలో కనీసం 20-30 నుంచి కార్మికులను ఉంచి వారిని పనిచేసే ప్రదేశానికి తీసుకెళ్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంత మందిని తరలిస్తున్న సమయంలో అనుకోని ఘటన జరిగితే బాధ్యత ఎవరిది? దీనిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, తిరుమల**

అప్రకటిత విద్యుత్తు కోత.. రోజంతా అవస్థ

పాకాల, న్యూస్‌టుడే: మండలంలోని దామలచెరువు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6.30గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ముందస్తు సమాచారం ఇవ్వకుండా 11 గంటల పాటు అప్రకటిత కోతతో దామలచెరువు టౌన్‌తో పాటు దామలచెరువు, పేరసానిపల్లి, పదిపుట్లబైలు, మొగరాల, టీటీపల్లి పంచాయతీల పరిధిలో వేలాది కుటుంబాల ప్రజలు అవస్థలు పడ్డారు. తాగునీటికి సైతం కష్టాలు తప్పలేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాపై ఆధారపడ్డ దుకాణదారులకు తీవ్ర నష్టం వాటిల్లింది. కార్మికులకు పని నిలిచిపోయి ఖాళీగా ఉండాల్సి వచ్చింది. గత శనివారం సైతం ఇలాగే రోజంతా కోత విధించారని, ఈ వారంలో రెండు రోజులు మధ్యాహ్నం వరకు ఆపేశారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఫోన్లు చేసినా సమాధానం ఇవ్వడం లేదని వారు ఆరోపిస్తున్నారు.

'కరుణాకర్‌రెడ్డిది విష ప్రచారం'

సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నాయకులు

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ హత్యపై తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసింది విష ప్రచారమేనని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పేర్కొన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణతో కలిసి ఆమె మాట్లాడారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయాలని చూస్తే ఎవరూ నమ్మరని అన్నారు. సతీష్‌కుమార్ మరణం వెనుక వైకాపా నేతల కుట్ర ఉందని, దీనిపై సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలను అరెస్ట్ చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

యువజన అధ్యక్షుడి నియామకం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: కాంగ్రెస్ తిరుపతి నగర యువజన విభాగం అధ్యక్షుడిగా లక్ష్మీపురానికి చెందిన వెంకటేష్ గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగం అధ్యక్షుడు లక్కరాజు రామారావు పంపించిన నియామక పత్రాన్ని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ చేతుల మీదుగా వెంకటేష్ గౌడ్ అందుకున్నారు. సీనియర్ నేత యార్లపల్లి గోపి గౌడ్, జిల్లా యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతామోహన్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న వెంకటేష్ గౌడ్

సదస్సులో పాల్గొన్న వైద్యులు

ఊపిరితిత్తుల క్యాన్సర్ నియంత్రణ అవసరం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: అధునాతన పద్ధతులతో ఊపిరితిత్తుల క్యాన్సర్ నియంత్రణ సాధ్యమని టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ డాక్టర్ కైలాష్ శర్మ, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కుమార్ నందులా, స్విమ్స్ సంచాలకుడు ఆర్వీ కుమార్, ఐఎస్ఎస్ఎల్‌సీ అధ్యక్షుడు దిగంబర్ బెహెరా పేర్కొన్నారు. స్వీకార్, టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ లంగ్ క్యాన్సర్ నిర్వహించే నాల్కాన్ - 2025 రెండు రోజుల 16వ వార్షిక సదస్సు స్థానిక ప్రైవేట్ హోటల్‌లో ప్రారంభమైంది. ఎంబీబీఎస్ కోర్సుల్లో ఊపిరితిత్తుల కాన్సర్ కేర్‌ను అనుసంధానించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. వైద్యులు దివ్య ఖోస్లా, నరేంద్ర హులికల్, లక్ష్మీ సాంధ్య, ప్రశాంత్ పెనుమాడు తదితరులు పాల్గొన్నారు.

వారే స్ఫూర్తి.. సాధిస్తాం కీర్తి

క్రికెట్‌లో బాలికల రాణింపు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: భారత మహిళా జట్టు ప్రపంచ కప్ కైవసం చేసుకోవడం యావత్ భారతదేశానికి స్ఫూర్తినిచ్చింది. పురుషులు మాత్రమే రాణించగలరు అనుకునే క్రికెట్‌లో మహిళలు సైతం దీటుగా ఆడటంపై మరింత మంది బాలికలు క్రికెట్‌లోకి అడుగుపెడుతున్నారు. ఇప్పటికే సాధనలో ఉన్న తిరుపతికి చెందిన పలువురు బాలికలు భారత మహిళా జట్టు స్ఫూర్తితో దూసుకెళ్తున్నారు.

ఆల్ రౌండర్‌గా..

ఈ చిన్నారి పేరు ఎం.దీక్షిత యాదవ్. తిరుపతిలోని నెహ్రూ నగర్‌లో నివాసం ఉంటున్న ఈ బాలిక ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు ఎం.భానుప్రియ, ఎం.సతీష్ యాదవ్. తండ్రి క్రికెటర్ కావడంతో ఆయన ప్రోత్సాహంతో ఈ ఏడాది నుంచి క్రికెట్ సాధన చేస్తోంది. తక్కువ సమయంలోనే రెండుసార్లు జిల్లా స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించి ఆల్‌రౌండర్‌గా గుర్తింపు తెచ్చుకుంది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

ఈ బాలిక పేరు డి.ఎస్.మనీషా. తిరుపతిలోని ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటోంది. అమ్మ పి.దుర్గా, నాన్న ఎస్.శేఖర్. ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి అభ్యసిస్తోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మూడేళ్లగా క్రికెట్ సాధన చేస్తోంది. అండర్-15 బాలికల జట్టులో రైట్ హ్యాండ్ ఓపెనింగ్ బ్యాటర్‌గా జిల్లా స్థాయిలో రాణిస్తోంది.

మీడియం పేస్ బౌలర్‌గా..

తిరుపతి మంగళం రోడ్డులోని వెంకటేశ్వర కాలనీకి చెందిన వై.మమత, వై.మహేష్ దంపతుల కుమార్తె వై.దీక్షా మాయి. తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ బాలిక అన్నయ్య స్ఫూర్తితో ఐదేళ్లుగా క్రికెట్ సాధన మొదలుపెట్టింది. అండర్-15 బాలికల జట్టులో మీడియం పేస్ బౌలర్‌గా రాణిస్తూ.. భళా బాలిక అనిపించుకుంటోంది.

రైట్ హ్యాండ్ ఓపెనర్‌గా..

తిరుపతికి చెందిన సదగుణ శేఖర్ నాయుడు, పుష్పావతి దంపతుల కుమార్తె ఇ.గేయ కీర్తన. ఎనిమిదో తరగతి చదువుతున్న ఈ బాలిక ఎనిమిదేళ్లుగా క్రికెట్ సాధన చేస్తోంది. అండర్-15 బాలికల జట్టులో రైట్ హ్యాండ్ ఓపెనింగ్ బ్యాటర్‌గా, కుడిచేతి లెగ్ స్పిన్నర్‌గా రాణిస్తూ జిల్లా స్థాయిలో ఉత్తమ క్రికెటర్‌గా ప్రశంసలు అందుకుంటోంది.

నగదు రహిత లావాదేవీలు చేయండి

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ జిల్లా పీడీ శోభన్‌బాబు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మహిళా సంఘాల సభ్యులు నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని డీఆర్‌డీఏ జిల్లా పీడీ శోభన్‌బాబు పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ మండలం వెలుగు కార్యాలయంలో శనివారం మండల సమాఖ్య సంఘ మిత్రలకు మన డబ్బులు మన లెక్కల యాప్‌పై అవగాహన కల్పించారు. ఏపీఎం నాగేశ్వరావు, దుర్వాసులునాయుడు, సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు మోహనకుమారి పాల్గొన్నారు.

వేదపండితులపై ద్వేషం ఎందుకు?

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: తితిదేలో వేద పండితులపై ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ద్వేషం ఎందుకని తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

నగదు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: డిసెంబర్ నెలాఖరులోపు డెఫ్ ఖాతాలో ఉండే నగదు సంబంధిత ఖాతాదారులకు చెల్లించేలా చర్యలు చేపట్టాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ జిల్లా అధికారి గిరిధర్ బెహరా ఆదేశించారు. అన్ని బ్యాంకులు, ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సహకారంతో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో డెఫ్ ఖాతాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పాల్గొన్న కురుబ సంఘం నాయకులు

నిర్విఘ్నంగా మండల పూజ పూర్తి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: శ్రీదాస శ్రేష్ఠ భక్త కనకదాసు మండల పూజ నిర్విఘ్నంగా పూర్తయినట్లు కురబ, కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డప్ప పేర్కొన్నారు. తిరుపతి బస్టాండ్ సమీపంలో అక్టోబర్ 5న ప్రభుత్వ సహకారంతో భక్త కనకదాసు విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు తెలిపారు. 41 రోజుల పాటు మండల పూజ నిర్వహించామని, శనివారంతో నిర్విఘ్నంగా పూర్తయిందని వివరించారు. నాయకులు పోతప్ప, నంజుండప్ప, రవీంద్ర, మల్లయ్య, రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌కు మృతదేహం వితరణ

డాక్టర్ శివాజీ (పాత చిత్రం)

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్-శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల అనాటమీ విభాగానికి మృతదేహం వితరణగా అందినట్లు ఎంఎస్ డాక్టర్ రామ్ ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతికి చెందిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కె.శివాజీ అనేక కార్పొరేట్ విద్యాసంస్థల్లో సీనియర్ అధ్యాపకులుగా సేవలు అందించారు. అనేక మందిని వైద్య వృత్తిలోకి నడిపించారు. పేద విద్యార్థులకు తోడ్పాటు అందించారు. కరకంబాడి రోడ్డులో కార్పొరేట్ విద్యాసంస్థను నెలకొల్పారు. శనివారం స్విమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. డాక్టర్ శివాజీ కోరిక మేరకు కుటుంబ సభ్యుల సమ్మతితో ఆయన భార్య తితిదే సూపరింటెండెంట్, తితిదే మహిళా సంఘం అధ్యక్షురాలు కట్టమంచి ఇందిర తన భర్త మృతదేహాన్ని వితరణగా స్విమ్స్‌కు అందజేశారు.

కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్యాయత్నం

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: కలెక్టరేట్ ఎదుట శ్రీకాళహస్తికి చెందిన ఓ కుటుంబం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించగా సిబ్బంది గుర్తించి తిరుచానూరు పోలీసులకు సమాచారం అందించారు. శనివారం శ్రీకాళహస్తికి చెందిన రాజేంద్రప్రసాద్, యోగానంద, ప్రకాష్, సిరిలు పురపాలక సిబ్బంది తమ ఇంటిని అన్యాయంగా కూల్చివేశారంటూ పెట్రోలు ముందు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. వారిని తిరుచానూరు పోలీసు స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

ఎస్సీ, ఎస్టీ చట్టంపై కార్యశాల

తిరుపతి(లీగల్), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ చట్టంపై డీఎస్పీలకు తిరుపతి అయిదో అదనపు జిల్లా సెషన్సు జడ్జి జి.రామగోపాల్ తిరుపతి కోర్టు ప్రాంగణంలో శనివారం కార్యశాల నిర్వహించారు.

ర్యాగింగ్ చట్టాలపై అవగాహన

తిరుపతి(ఎస్వీయూ): శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించారు. వీసీ నరసింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, ప్రిన్సిపల్ శ్రీనివాసులు పాల్గొన్నారు .

సకల కళావల్లభ అవార్డుకు ఎంపిక



ప్రవీణ్

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: సామాజికవేత్త, అనేక రంగాల్లో సేవలందిస్తున్న తిరుపతి చెందిన ఎలమంచిలి ప్రవీణ్ సకల కళావల్లభ అవార్డుకు ఎంపికయ్యారు. 30 సంవత్సరాలుగా వివిధ రంగాల్లో చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ నెల 17వ తేదీ విజయవాడ వేదికగా జరిగే అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య వారి 25వ వార్షికోత్సవంలో ప్రవీణ్‌కు ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు.

గ్రంథాలయాలు.. కల్పవృక్షాలు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికీ జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడే కల్పవృక్షాలని తిరుపతి అర్బన్ మండలం తహసీల్దార్ సురేష్ బాబు పేర్కొన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక అన్నమయ్య సర్కిల్‌లోని తిరుపతి గ్రేడ్-1 గ్రంథాలయంలో ఆయన పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● **చంద్రగిరి, న్యూస్‌టుడే:** చంద్రగిరిలోని శాఖా గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శనను విశ్రాంత గ్రంథాలయ అధికారి బాలసుబ్రహ్మణ్యంరెడ్డి ప్రారంభించారు. పుస్తకాలు, దినపత్రికలు చదవడం అలవాటుగా చేసుకోవాలని పాఠకులకు ఆయన సూచించారు. గ్రంథాలయంలో సీనియర్ పాఠకులను శాఖాగ్రంథాలయ అధికారిణి రెడ్డెమ్మ సత్కరించారు.

మహిళతో అసభ్య ప్రవర్తన

పాకాల, న్యూస్‌టుడే: మణిపిరెడ్డిపల్లిలో తనతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు గ్రామంలో అసత్య ప్రచారం చేశాడంటూ అదే గ్రామానికి చెందిన కె.గోపి అనే వ్యక్తిపై బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ సుదర్శనప్రసాద్ సూచన మేరకు ఎస్సై వెంకటరత్నం శనివారం కేసు నమోదు చేశారు.

తప్పిన పెను ప్రమాదం

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: భాకరాపేట కనుమ రహదారిలో శనివారం ఉదయం ఆటో 20 అడుగుల లోయలోకి పడిపోయింది. డ్రైవర్ తప్ప ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ ఉమర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

ఇరువర్గాల ఘర్షణ

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: ఇటీవల విడుదలైన 'ప్రేమిస్తున్నా' చిత్రం బృంద సభ్యులు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం వేర్వేరుగా ప్రెస్‌మీట్లు నిర్వహించారు. అనంతరం సినిమా విషయమై అంతర్గత కలహాల నేపథ్యంలో ఇరువర్గాల వారు కాంప్లెక్స్ ఆవరణలోనే ఘర్షణ పడ్డారు.

ఎర్రచందనం పట్టివేత: ఇద్దరి అరెస్టు

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: ఏపీ టాస్క్‌ఫోర్స్ ఆర్ఐ సాయి గిరిధర్, ఆర్ఎస్సై విష్ణువర్ధన్‌కు చెందిన సిబ్బంది బృందం చంద్రగిరి మండలం శ్రీవారిమెట్టు మార్గంలో శనివారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. కారులో అక్రమంగా తరలిస్తున్న 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. వీరు తమిళనాడులోని కృష్ణగిరి, ధర్మపురి జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు.



ఎర్రచందనం, స్మగ్లర్లను చూపుతున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా కలికిరి శాఖ
బ్రాహ్మణ వీధి, కలికిరి, అన్నమయ్య జిల్లా-517234

అనుబంధం-1, తేది: 14-11-2025
అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూతో రిజిస్టర్డ్ పోస్టుతో
పక్షపాతం లేకుండా

టు
మాచిరెడ్డి రమాదేవి, భర్త: మాచిరెడ్డి పాలకొండారెడ్డి,
ప్లాట్ నెం.19, వేణుగోపాల్ కాలని, తిరుపతి అర్బన్, మంగళం, తిరుపతి-517507.
అయ్యా/ అమ్మా,
విషయం: ఓవర్ డ్యూ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ నోటీసు

లోన్ ఖాతా నెం.	ఋణ స్వభావం	మంజూరు చేసిన మొత్తం	బకాయి మొత్తం	బకాయి మొత్తం	బకాయి తేది
16510600021571	కమర్షియల్ వాహనం(బస్సు)	23,75,000/-	18,65,495.85	2,54,955.23	10-06-2025

మీరు పొందిన రుణసదుపాయమును మేము గుర్తు చేస్తున్నాము మరియు మీ లోన్ అకౌంట్‌లో పైన తెలిపిన విధంగా ఓవర్‌డ్యూ ఉందని సమాచారము అందజేస్తున్నాము.
ఈ లేఖ అందుకున్న తేది నుంచి 15 రోజులలోగా ఓవర్‌డ్యూ సొమ్మును డిపాజిట్ చేయుట ద్వారా మీ అకౌంట్‌ను దయచేసి క్రమబద్ధీకరణ చేయవలసిందిగా మీకు విజ్ఞప్తి. ఈ లేఖ అందుకున్న తేది నుంచి 15 రోజులలోగా ఓవర్‌డ్యూ సొమ్మును చెల్లించని ఎడల, మాకు లోన్‌ను రికాల్ చేయుటకు హక్కు గలదు మరియు కుదువపెట్టిన వాహనాన్ని స్వాధీనం చేసుకొనుటకు ఎన్‌ఫోర్స్‌మెంట్/సీజర్ ఏజెన్సీని నియమించుట సహా తగిన చట్టపరమైన చర్యను చేపట్టుట తప్పకపోవచ్చును.

సం/- బ్రాంచ్ మేనేజర్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా కలికిరి శాఖ
బ్రాహ్మణ వీధి, కలికిరి, అన్నమయ్య జిల్లా-517234

అనుబంధం-1, తేది: 14-11-2025
అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూతో రిజిస్టర్డ్ పోస్టుతో
పక్షపాతం లేకుండా

టు
భీమవరం కళ్యాణ్, తండ్రి: బి. సిద్దయ్య,
4-78, భీమవరం హరిజనవాడ, చంద్రగిరి మండలం, తిరుపతి జిల్లా - 517102.
అయ్యా/ అమ్మా,
విషయం: ఓవర్ డ్యూ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ నోటీసు

లోన్ ఖాతా నెం.	ఋణ స్వభావం	మంజూరు చేసిన మొత్తం	బకాయి మొత్తం	బకాయి మొత్తం	బకాయి తేది
16510600020754	కమర్షియల్ వాహనం	24,19,000/-	20,64,182.37	3,05,264.76	10-05-2025

మీరు పొందిన రుణసదుపాయమును మేము గుర్తు చేస్తున్నాము మరియు మీ లోన్ అకౌంట్‌లో పైన తెలిపిన విధంగా ఓవర్ డ్యూ ఉందని సమాచారము అందజేస్తున్నాము.
ఈ లేఖ అందుకున్న తేది నుంచి 15 రోజులలోగా ఓవర్‌డ్యూ సొమ్మును డిపాజిట్ చేయుట ద్వారా మీ అకౌంట్‌ను దయచేసి క్రమబద్ధీకరణ చేయవలసిందిగా మీకు విజ్ఞప్తి. ఈ లేఖ అందుకున్న తేది నుంచి 15 రోజులలోగా ఓవర్‌డ్యూ సొమ్మును చెల్లించని ఎడల, మాకు లోన్‌ను రికాల్ చేయుటకు హక్కు గలదు మరియు కుదువపెట్టిన వాహనాన్ని స్వాధీనం చేసుకొనుటకు ఎన్‌ఫోర్స్‌మెంట్/సీజర్ ఏజెన్సీని నియమించుట సహా తగిన చట్టపరమైన చర్యను చేపట్టుట తప్పకపోవచ్చును.

సం/- బ్రాంచ్ మేనేజర్

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

డీకేటీ భూముల పరిశీలన

సత్యవేడు, న్యూస్‌టుడే: సాగు చేసుకుంటున్న తమ భూములను అటవీ అధికారులు తరచూ అడ్డుకుని బెదిరిస్తున్నారని కన్నావరానికి చెందిన రాధాకృష్ణయ్య ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు గత నెలలో ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ రాజశేఖర్, వీఆర్వో వినోద్ కన్నావరం గ్రామానికి చేరుకుని రైతులతో చర్చించారు. డీకేటీ భూములను పరిశీలించి నివేదిక పంపారు.

వంట సామగ్రి వితరణ

నారాయణవనం, న్యూస్‌టుడే: ఒకటో వార్డులోని అంగన్‌వాడీ కేంద్రానికి చెన్నైకి చెందిన జీవన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వంట సామగ్రిని అందించారు. శనివారం ట్రస్టు ఛైర్మన్ మాధవన్, సిబ్బంది సుమారు రూ.60 వేలు విలువైన విద్యాసామగ్రిని అందించారు.

ఏఏవోగా పదోన్నతి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని డిస్కం కార్యాలయంలో ఏఏవోగా పని చేస్తున్న నాగేశ్వరరావుకు ఏవోగా పదోన్నతి లభించింది. ఇక్కడ నుంచి ఆయన శనివారం తిరుపతిలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్తు శాఖ అధికారులతో పాటు స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సత్యవేడు, న్యూస్‌టుడే: **సమస్య:** మండలంలోని దాసుకుప్పం హైస్కూల్ సమీపంలో మురుగు కాలువ దెబ్బతిని సత్యవేడు-తిరుపతి ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తోంది. **- లోకయ్య**

సమాధానం: మురుగు కాలువల్లో పేరుకు పోయిన చెత్త తొలగించి, రోడ్డుపైకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటాం. **- రవిరెడ్డి, సర్పంచి**

నాగలాపురం, న్యూస్‌టుడే: **సమస్య:** నాగలాపురం బజారు వీధిలోని మురుగునీటి కాలువల్లో మురుగు పేరుకుని దుర్వాసన వెదజల్లుతుంది. **- పురుషోత్తం**

సమాధానం: రెండు రోజుల్లో సిబ్బందితో కాలువలను శుభ్రం చేయిస్తాం. **- చిన్నదురైసుధ, సర్పంచి**

తాగునీటి పైపులైనుకు మరమ్మతులు

స్పందనకు వందనం

నారాయణవనం, న్యూస్‌టుడే: ఇరికంబట్టు పంచాయితీ జంగాలపల్లిలో తాగునీటి పైపులైను లీకేజీ కారణంగా తాగునీరు కలుషితం అవుతున్న వైనంపై 'ఈనాడు'లో మేమున్నాం.. మీకుతోడుగాలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి హరిబాబు పైపులైనును బాగుచేయించి తాగునీరు లీకేజీ, కలుషితం కాకుండా చర్యలు తీసుకున్నారు.

'ఏక' వేదన.. క్లిష్ట బోధన

నియోజకవర్గంలో ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యాబోధన క్లిష్టంగా మారింది. ఒకే ఉపాధ్యాయుడు కారణంగా విద్యా ప్రమాణాలు మందగిస్తున్నట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
న్యూస్‌టుడే, వరదయ్యపాళెం


చిన్నపాండూరులో ఉపాధ్యాయుడు సెలవుతో ఖాళీగా కూర్చొన్న పిల్లలు(పాతచిత్రం)

సెలవుపెడితే అంతే

గురువు లేకనే విద్య నేర్చుకున్న ఏకలవ్యుడిలా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలలు విలీనం చేయడంతో, పలు పాఠశాలలను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొంది. పలుచోట్ల రెండు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, కొన్నిచోట్ల అయిదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు బోధిస్తుండటం గమనార్హం. ఒకే ఉపాధ్యాయుడు అన్ని సబ్జెక్టులను బోధించాల్సి రావడం మరింత క్లిష్టంగా మారింది. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఏదైనా అవసర పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు సెలవు పడితే.. ఆ రోజు పాఠాలు గోవిందా.. దీంతో బోధన గాడి తప్పుతోంది..

ఏకోపాధ్యాయ పాఠశాలల వివరాలు

మండలం	ఏకోపాధ్యాయ పాఠశాలలు	1-2 తరగతులు	5వ తరగతి వరకు
వరదయ్యపాళెం	24	20	4
నారాయణవనం	22	17	5
బీఎన్‌కండ్రిగ	33	32	1
సత్యవేడు	26	16	10
నాగలాపురం	9	7	2
కేవీబీపురం	26	21	5

విద్యా 'అవస్థ'

ఇదిలాఉండగా ఒకే ఉపాధ్యాయుడు ఉన్న కారణంగా అన్ని తరగతుల పిల్లలను ఒకే గదిలో కూర్చో పెట్టాల్సి వస్తోంది. ఫలితంగా అందరిపై దృష్టి సారించలేని పరిస్థితితో పిల్లల అభ్యసనా సామర్థ్యం అంతంత మాత్రంగానే ఉంటుంది. మరో గత్యంతరం లేక పైతరగతులకు పంపించేస్తున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు ఎంత వరకు అవగతమైందో, ఎంత వరకు సృజనాత్మకంగా ఆలోచిస్తున్నారో అనే విషయాలను విస్మరిస్తున్నారని తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు.

విరామం లేకుండా

'ఏక'పాఠశాలల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు విరామం లేకుండా ఒకేచోట బోధించాల్సి రావడంతో మానసికంగా ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నామని ఉపాధ్యాయులు మౌనవేదనకు గురవుతున్నారు. బోధనతోపాటు మధ్యాహ్న భోజనం అమలు, ఆన్‌లైన్ హాజరు వివరాల నమోదు, మరుగుదొడ్ల శుభ్రత ఫొటోలు అప్‌లోడ్ చేసేందుకే సమయం సరిపోతుంది.

శ్రీపరశురామేశ్వరస్వామి సేవలో రవిప్రకాష్

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లంలో వెలసిన శ్రీఆనందవల్లీదేవి సమేత శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయాన్ని సినీనటుడు రవిప్రకాష్ దర్శించుకున్నారు. శనివారం ఆలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణలో ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

దోషపూజలు చేయించిన రష్యన్లు

రాహు, కేతు పూజల్లో పాల్గొన్న విదేశీయులు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయానికి విదేశీ భక్తుల తాకిడి పెరుగుతోంది. తాజాగా శనివారం రష్యా దేశానికి చెందిన దాదాపు పాతిక మంది భక్తులు ఆలయంలో రాహు, కేతు సర్పదోష పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన భక్తులు ఇక్కడి ఆలయ శిల్ప సౌందర్యానికి మంత్రముగ్ధులయ్యారు.

కల్యాణ వెంకన్నకు ఏకాదశి ఉత్సవం

తిరుచ్చిపై కల్యాణవెంకన్న

నారాయణవనం, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామికి ఏకాదశి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయంలో మూలవర్లకు అభిషేకాల అనంతరం నిత్య కైంకర్య పూజలు చేపట్టారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చివాహనంపై ఊరేగించారు. భక్తులు టెంకాయ హారతులు సమర్పించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయాధికారి నాగరాజు, ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానాభివృద్ధి

రేణిగుంట: పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, అధికారులు

న్యూస్‌టుడే బృందం: గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని శ్రీకాళహస్తి ప్రథమశాఖ గ్రంథాలయాధికారిణి లావణ్య అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. రేణిగుంట, నాగలాపురం, తొట్టంబేడు మండలాల్లోని గ్రంథాలయాల్లోనూ కార్యక్రమాలను చేపట్టారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. శ్రీకాళహస్తిలో ఉపాధ్యాయులు రమేష్, రేణిగుంటలో గ్రంథాలయాధికారిణి నాగరాణి, నాగలాపురంలో గ్రంథాలయాధికారి హరిప్రసాద్, తొట్టంబేడులో ఎంఈవో-2 భాస్కర్, గ్రంథాలయాధికారి హరిక్రిష్ణ పాల్గొన్నారు.

నందీశ్వరుని సిగలో ఆదిత్యతేజం

నంది విగ్రహంపై ప్రకాశిస్తున్న సూర్యకిరణాలు

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలోని నందీశ్వరుని కొమ్ముల నడుమ సూర్యకిరణాలు శనివారం అలరించాయి. విగ్రహం కొమ్ముల చాటు నుంచి పరమేశ్వరుని చూచేలా ప్రకాశించిన ఆదిత్యతేజాలను భక్తులు సంభ్రమాశ్చర్యాలతో తిలకించారు. ఈ సుందర చిత్రాన్ని భక్తులు తమ చరవాణుల్లో బంధించారు.

ఈ-పంట నమోదును సరిచూసుకోవాలి

నారాయణవనం, న్యూస్‌టుడే: మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ 2025 ఈ-పంట నమోదు ముసాయిదా జాబితా రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు ఏవో శోభారాణి తెలిపారు. శనివారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో గ్రామసభ నిర్వహించి పంట నమోదు రైతుల వివరాలను తెలిపారు. రైతులు తమ వివరాలను జాగ్రత్తగా సరిచూసుకొని అభ్యంతరాలు ఉంటే ఈ నెల 17వ తేదీ లోపు తెలియజేయాలన్నారు. వడ్డీలేని పంట రుణాలు, బీమా, మద్దతు ధరకు పంట ఉత్పత్తుల అమ్మకాలకు, విపత్తులతో పంట నష్టపరిహారం పొందడానికి సాధ్యమవుతుందన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ రమ్య, రైతులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలిగితే సహించను

అధికారులకు సూచనలు ఇస్తున్న ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించనని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ సూచించారు. రద్దీ దృష్ట్యా శనివారం ఆలయంలోని మహద్వారం, రాహు, కేతు మండపాలు, లగేజీ కేంద్రాలను సందర్శించారు. క్యూలైన్లల్లో వెళ్లే సమయంలో భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలని, ఎక్కువ సమయం క్యూలైన్లల్లో నియంత్రించే అవకాశం లేకుండా అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అడ్డదారుల్లో అనుమతించవద్దు: అడ్డదారి దర్శనాలను పూర్తిగా నిలువరించాలని ఈవో బాపిరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం వారంతం సందర్భంగా ఆలయంలో క్యూలైన్లను పర్యవేక్షించారు. టికెట్ తీసుకోవాలని, నిర్దేశిత క్యూలైన్లల్లో వెళ్లే విధంగా భక్తులకు సూచనలు చేయాలని కోరారు.

ఇళంగోవన్‌రెడ్డికి షోకాజ్ నోటీసు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: పిచ్చాటూరుకు చెందిన తెదేపా సీనియర్ నేత, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డికి తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శనివారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. సత్యవేడు నియోజకవర్గంలో పార్టీ నియమనిబంధనలకు విరుద్ధంగా ఆయన వ్యవహరిస్తున్న తీరుపై వివరణ కోరుతూ ఈ నెల 18వ తేదీన తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ క్రమశిక్షణా కమిటీ ఎదుట హాజరు కావాలని అందులో పేర్కొన్నారు.

లక్ష్యంతోనే విజయం

ఏర్పేడు: పాఠశాలదశ నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని శ్రమించడంతో సులభతరంగా సత్ఫలితాలను సాధించవచ్చునని తిరుపతి ఐఐటీ కేంద్రీయ విద్యాలయ ఛైర్మన్ ప్రొఫెసర్ అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. అథ్లెటిక్స్‌తో పాటు వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ పోటీతత్వం అలవర్చుకుని చదువులు, క్రీడల్లో రాణించాలన్నారు. ప్రొఫెసర్ ఎన్.ఎన్.మూర్తి, కనగశేఖరన్, అయ్యప్పన్ పాల్గొన్నారు.

పతకాలు, ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ELECTROSTEEL CASTINGS LIMITED
Rachagunneri, Srikalahasti (M), Tirupati (Dist), Andhra Pradesh 517641
H.O: G.K. Tower, 19, Camac Street, Kolkata 700 017
Regd. Office: Rathod Colony, Rajgangpur, Odisha 770 017
Tel: (08578) 286650-55, 286 668 to 70, 71, 73, 76 **Fax:** 286688
CIN: L27310OR1955PLC000310
www.electrosteel.com

నోటీసు

ఈసిఎల్/ఐఆర్/2025 15-11-2025

శ్రీ కె. సత్యనారాయణ గారు,
ఉద్యోగ సంఖ్య: 924,
S/o ఫకీరయ్య గారి,
డి.నో.16-198-B-1, బాలాజీ నగర్,
పానగల్, శ్రీకాళహస్తి,
తిరుపతి జిల్లా - 517644,
సెల్ నంబర్: 7396842397,
9491461745.

స్థిర నివాసం:
శ్రీరామ నగర్,
వల్లభపురం (గ్రా & పం),
కొల్లిపార (మం), ఈమాని (Via),
గుంటూరు జిల్లా - 522308

శ్రీ సత్యనారాయణ గారికి,

మీరు 01-08-2008 నుండి ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ - శ్రీకాళహస్తి వర్క్స్‌లో DIP డివిజన్‌లోని మెయింట్. మెక్ (HZ) విభాగంలో జూనియర్ ఆపరేటర్ కమ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు.

డి.06-06-2025 న మీరు జనరల్ షిఫ్ట్‌లో పనిచేస్తున్నప్పుడు, ఉదయం సుమారు 09.45 గంటల సమయంలో మీరు శ్రీ సిహెచ్. వెంకట సుబ్బారెడ్డి (సిఎల్ ఐడి: 10701) విధులకు అంతరాయం కలిగించి అతనిపై దాడి చేశారని, "తీవ్ర పరిణామాలుంటాయని" అతనిని బెదిరించారని, మీ పని ప్రదేశానికి సమీపంలో ఉన్న కర్రతో అతని ముఖంపై కొట్టారని, ఫలితంగా శ్రీ సిహెచ్. వెంకట సుబ్బారెడ్డి పై పెదవికి తీవ్ర రక్తస్రావం జరిగిందని ఫిర్యాదు వచ్చింది. ఈ విషయం పై ప్రాథమిక విచారణ అనంతరం మీకు సస్పెన్షన్ ఆర్డర్ Ref: ECL/IR/2025 dt: 04-09-2025, జారీ చేయబడింది. మీరు ఆర్డర్ తీసుకోవడానికి నిరాకరించారని తెలియ వచ్చింది.

తదుపరి సస్పెన్షన్ ఆర్డర్ కు అనుబంధంగా డి.10-09-2025 మరియు డి.13-09-2025 గా గల చార్జ్ షీట్లను జారీచేసి మీ చిరునామాకు (మీరు మాకు తెలియజేసిన రికార్డుల ప్రకారం) రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా **"Addresee refused hence RTS"** అన్న రిమార్క్స్‌తో వాటిని మీరు నిరాకరించి తిప్పి పంపివేశారు. తదుపరి పంపిన రిమైండర్స్ Ref: ECL/IR/2025 dt: 01-10-2025, Ref: ECL/IR/2025 dt: 16-10-2025, కూడా మీరు తీసుకొనుటకు నిరాకరించి తిప్పి పంపేశారు.

ఇందుమూలంగా సహజ న్యాయ సూత్రాలననుసరించి యాజమాన్యం వారు మీకు సమాధానం ఇవ్వడానికి మరో అవకాశం కల్పించుటకు పేపరు ప్రకటన రూపంలో చార్జిషీటు ప్రకటించడం జరిగింది.

ఈ ప్రకటన ప్రచురితమైన 48 గంటల్లోపు మీపై తగిన క్రమశిక్షణా చర్య ఎందుకు తీసుకోకూడదో లిఖితపూర్వకంగా వివరించాలని మిమ్మల్ని కోరుతున్నాం.

మీరు పేర్కొన్న సమయంలోపు మీ వివరణను సమర్పించడంలో విఫలమైతే, మీపై తగిన క్రమశిక్షణా చర్య తీసుకోవడానికి యాజమాన్యానికి స్వేచ్ఛ ఉంటుందని తెలియపరుస్తున్నాము.

ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ కోసం
-Sd- దొరైరాజ్, సీనియర్ జనరల్ మేనేజర్ - ఐఆర్

ఇదేం విడ్డూరం..!

ముక్కంటి ఆలయానికి సంబంధించిన మండపాలు, ఆర్చిలు, ప్రదేశాలన్నీ పవిత్రంగా చూడాలి. అయితే ఇటీవల కాలంలో ఆలయ ఆర్చిలకు రాజకీయ ఫ్లెక్సీలు యథేచ్ఛగా కట్టేస్తున్నారు. తాజాగా కృష్ణారెడ్డి మండపం సమీపంలోని ఆర్చికి ఎంచక్కా మాంసాహార హోటల్‌కు సంబంధించి ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఇలాంటి వాటికి అవకాశం లేకుండా వాటి వద్ద సూచికలు ఏర్పాటు చేయడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే వాళ్లు మళ్లీ కట్టనీయకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

సాలీడు గీసిన చిత్రం

పచ్చటి దట్టమైన ఆకులపై సాలెపురుగు నిర్మించిన తెల్లటి అందమైన గూడు ఆహ్లాదకరంగా దర్శనమిస్తోంది. రెండు రోజులుగా మంచు కురుస్తుండటంతో తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో ఓ చెట్టుపై ఇలా మంచు తుంపర్లతో సాలెపురుగు తయారు చేసిన గూడును విద్యార్థులు కెమెరాల్లో బంధించారు. సిర్టోఫోరా సిట్రికోలా, ఔలా కోఫోరా ఇండికా, గెఫిరోటా గ్లౌకా వంటి కీటక జాతులను కెమెరాలతో గుర్తించడంతో పలువురి నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.
- న్యూస్‌టుడే, ఏర్పేడు

జాబ్‌మేళాలో 102 మందికి ఉద్యోగాలు

యువతికి నియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎంకేటీ మహల్ ఆవరణలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిడాప్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జాబ్‌మేళాను నిర్వహించారు. మేళాలో 15 బహుళజాతి కంపెనీలు పాల్గొని 212 మంది నిరుద్యోగులకు ముఖాముఖీ నిర్వహించారు. ఇందులో 102 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా మరో 21 మంది శిక్షణకు ఎంపికయ్యారు. అర్హులైన వారికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నియామక పత్రాలను అందించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోమారు నియోజకవర్గంలో జాబ్ మేళాలను నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, ఎంపీడీవో మహమ్మద్‌రఫీ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయండి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: తొలి నుంచి తెదేపాకు మద్దతిస్తున్న దేవాంగులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని డీవీఎంసీ సభ్యుడు, ఏపీ చేనేత అభ్యుదయ సంఘం రాష్ట్ర కన్వీనరు గుత్తి త్యాగరాజు ఏపీ మెడికల్ సర్వీసెస్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుకు విన్నవించారు. శనివారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన వినతి పత్రాన్ని అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో వైద్యసేవలను మెరుగుపరిచేలా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన చేనేత, జౌళిశాఖ జాయింట్ డైరెక్టరు గుత్తి రాజారావుతో ప్రత్యేకంగా సమావేశమైయ్యారు. మన్నెముద్దు శ్రీనివాసులు, కుమారస్వామి పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు ఆత్మస్థైర్యమే ఆయుధం

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నేటి సమాజంలో ఆడపిల్లలకు ఆత్మస్థైర్యమే అసలైన ఆయుధమని ప్రధానోపాధ్యాయుడు రవీంద్రారెడ్డి అన్నారు. సమగ్రశిక్షా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కారిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో బాలికలకు రూపేష్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఆత్మరక్షణపై శిక్షణ తరగతులను ప్రారంభించారు. కరాటేలో నవంబరు 15 నుంచి డిసెంబరు15వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. కరాటే మాస్టరు ఎన్.కన్నయ్య, ఉపాధ్యాయులు దుష్యంత్‌రెడ్డి, ఏడుకొండలు, మనోహర్, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, మోతీలాల్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి

ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు

రేణిగుంట, న్యూస్‌టుడే: ఎవరైనా ఎంపిక చేసుకున్న వృత్తిలో క్రమ శిక్షణగా వ్యవహరిస్తే ఎదుగుదల ఉంటుందని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. కేవీకేలో గత మూడు రోజులు పాటు నిర్వహించిన పుట్టగొడుగుల పెంపకం శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. శాస్త్రవేత్త దివ్య సుధా, 35 మంది రైతులు పాల్గొన్నారు.

ఆనందాల ఐఐటీ

పాఠశాల విద్యార్థులతో సందడిగా మారిన ప్రాంగణం

నిత్యం ఇళ్లు, పాఠశాలకే పరిమితయ్యే విద్యార్థులు ఐఐటీ నిర్వహించిన ఓపెన్‌స్కూల్‌డే కార్యక్రమంతో సందడి చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 200మంది విద్యార్థులు ఐఐటీకి చేరుకుని విశాలమైన అంతర్గత రోడ్లపై విహరిస్తూ అందాలను కనులారా వీక్షించారు. సెంట్రల్ ఏసీలతో కూడిన పెద్దతరగతి గదులు, పరిశోధన కేంద్రాల్లో కలివిడిగా తిరుగుతూ అణు అణువు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.
శ్రీకాళహస్తిగ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే

ఓపెన్ స్కూల్‌డేలో హాజరైన విద్యార్థులు

ప్రయోగశాలపై అవగాహన

ఐఐటీలోని ప్రయోగశాలలో ఏర్పాటు చేసిన యంత్రాల పనితీరును తెలుసుకున్నా. డ్రోన్‌లు, వెల్డింగ్, కంప్యూటర్ సాంకేతిక పరికరాల గురించి, నైపుణ్యాలను బయట ప్రాంతాల సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడం, వాటివల్ల కలిగే ప్రయోజనాలతో పాటు ఉద్యోగాలు సాధించే విధానంపై అవగాహన ఏర్పడింది.
- చరణ్య జయదీప్, ఎస్వీక్యాంపస్, తిరుపతి

గ్రంథాలయం ఆకట్టుకుంది

అతిపెద్ద గ్రంథాలయంలో పెద్దపెద్ద పుస్తకాలు, వాటిని ఐఐటీ విద్యార్థులు వినియోగించుకునే విధానం, పుస్తకాలపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్లు, గ్రంథాలయంలోని బెంచీలు, క్రమశిక్షణా విధానం ఎంతగానో నచ్చింది. ఇదేరీతిలో పాఠశాలలోనూ అందుబాటులోకి తీసుకొస్తే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని నా అభిప్రాయం.
- సుమలత, రాచగున్నేరి, జడ్పీ ఉన్నత పాఠశాల

ఎటుచూసినా ఆహ్లాదమే

ఐఐటీ ప్రాంగణం కనుచూపు మేర ఆహ్లాదకరంగా దర్శనమిస్తోంది. అంతర్గత రోడ్లు, వాటిపక్కన పచ్చదనం, ఆకర్షించేలా పుష్పాలు, మధ్యలో నీటి కొలనులు, ఎత్తైన భవనాలకు అల్లుకున్న పచ్చని తీగలు, వాటి మధ్యలోని వివిధ రకాల తోటలు ఉండటంతో ఎంతగానో ఆకట్టుకుంది. ఐఐటీలో విద్యనభ్యసించాలన్నది నా బలమైన కోరికగా మారింది.
- కీర్తన, శ్రీనివాసపురం, తిరుపతి

ఎన్ఎస్ఎస్ సేవలు ఆదర్శనీయం

పాఠశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నామమాత్రంగా నిర్వహిస్తుంటారు. అయితే ఐఐటీ విద్యార్థులు ఓవైపు చదువుతో పాటు వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శనీయంగా నిలుస్తున్నారు. ఐఐటీలో మాదిరిగానే పాఠశాల స్థాయిలోనూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు చేసేలా చర్యలు తీసుకోవడంతో చిన్నప్పటి నుంచే సేవా భావం అలవాటుగా మారుతుంది. **- శ్రీమన్నారాయణ, తిరుపతి**

రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా బాలసుబ్రహ్మణ్యం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: జాతీయ సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ పాఠశాల ఉపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ నాగభూషణం ప్రకటించినట్లు ఉపాధ్యాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని అరికడదాం

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

బీఎన్‌కండ్రిగ: ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని ఎంపీడీవో వెంకటరత్నమ్మ పిలుపు నిచ్చారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దారు శ్రీదేవితో కలిసి బీఎన్‌కండ్రిగ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఏపీఎం మునెయ్య, ఏపీవో దేవరి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి: రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈశ్వర్‌నాయక్(62) మృతి చెందాడు. గాజులమండ్యం పోలీసుల కథనం మేరకు... రేణిగుంటకు చెందిన ఈశ్వర్‌నాయక్ శుక్రవారం ద్విచక్ర వాహనంలో తిరుపతికి వెళుతుండగా ఎస్టేట్ సమీపంలో రోడ్డుపైకి అడ్డంగా వచ్చిన ఎనుమును ఢీకొనడంతో గాయపడ్డాడు. తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ELECTROSTEEL CASTINGS LIMITED
Rachagunneri, Srikalahasti (M), Tirupati (Dist), Andhra Pradesh 517641
H.O: G.K. Tower, 19, Camac Street, Kolkata 700 017
Regd. Office: Rathod Colony, Rajgangpur, Odisha 770 017
Tel: (08578) 286650-55, 286 668 to 70, 71, 73, 76 **Fax:** 286688
CIN: L27310OR1955PLC000310
www.electrosteel.com

నోటీసు

ఈసిఎల్/ఐఆర్/2025 13-09-2025

శ్రీ కె. సత్యనారాయణ గారు,
ఉద్యోగ సంఖ్య: 924,
S/o ఫకీరయ్య గారి,
డి.నో.16-198-B-1, బాలాజీ నగర్,
పానగల్, శ్రీకాళహస్తి,
తిరుపతి జిల్లా - 517644,
సెల్ నంబర్: 7396842397,
9491461745.

స్థిర నివాసం:
శ్రీరామ నగర్,
వల్లభపురం (గ్రా & పం),
కొల్లిపార (మం), ఈమాని (Via),
గుంటూరు జిల్లా - 522308

శ్రీ సత్యనారాయణ గారికి,

మీరు 01-08-2008 నుండి ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ - శ్రీకాళహస్తి వర్క్స్‌లో DIP డివిజన్‌లోని మెయింట్. మెక్ (HZ) విభాగంలో జూనియర్ ఆపరేటర్ కమ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు.

డి.06-06-2025 న మీరు జనరల్ షిఫ్ట్‌లో పనిచేస్తున్నప్పుడు, ఉదయం సుమారు 09.45 గంటల సమయంలో మీరు శ్రీ సిహెచ్. వెంకట సుబ్బారెడ్డి (సిఎల్ ఐడి: 10701) విధులకు అంతరాయం కలిగించి అతనిపై దాడి చేశారని, "తీవ్ర పరిణామాలుంటాయని" అతనిని బెదిరించారని, మీ పని ప్రదేశానికి సమీపంలో ఉన్న కర్రతో అతని ముఖంపై కొట్టారని, ఫలితంగా శ్రీ సిహెచ్. వెంకట సుబ్బారెడ్డి పై పెదవికి తీవ్ర రక్తస్రావం జరిగిందని ఫిర్యాదు వచ్చింది.

పైన పేర్కొన్న చర్యలు కంపెనీ సర్టిఫైడ్ స్టాండింగ్ ఆర్డర్స్ యొక్క SO నం. 42 ప్రకారం, స్వభావంలో తీవ్రమైనవి మరియు తీవ్రమైన దుష్ప్రవర్తనలు, ఇది క్రింద ఇవ్వబడింది.

S.O.No.42(10): "..............లేదా పనిని నిర్లక్ష్యం చేయడం".

S.O.No.42(38): "..............గొడవపడటం....లేదా సంస్థలో అసభ్యకరంగా ప్రవర్తించడం లేదా క్రమశిక్షణను ఉల్లంఘించే ఏదైనా చర్య".

S.O.No.42(45): "కంపెనీ ప్రాంగణంలో లేదా మరెక్కడైనా కంపెనీ యొక్క ఏదైనా ఆపరేటర్ లేదా ఇతర కార్మికులను బెదిరించడం లేదా భయపెట్టడం".

S.O.No.42(49): "సరిగ్గా తెలియజేయబడిన భద్రతా సూచనలను పాటించడంలో వైఫల్యం......"

పైన పేర్కొన్న చర్యల దృష్ట్యా, ఈ నోటీసు అందిన 48 గంటల్లోపు మీపై తగిన క్రమశిక్షణా చర్య ఎందుకు తీసుకోకూడదో లిఖితపూర్వకంగా వివరించాలని మిమ్మల్ని కోరుతున్నాం.

మీరు పైన పేర్కొన్న సమయంలోపు మీ వివరణను సమర్పించడంలో విఫలమైతే, మీపై ఉన్న ఆరోపణలు సరైనవని అంగీకరిస్తున్నారని మరియు మీకు వివరణ ఇవ్వడానికి ఎటువంటి వివరణ లేనట్లు భావించబడుతుంది. ఆ సందర్భంలో, తగిన క్రమశిక్షణా చర్య తీసుకోవడానికి యాజమాన్యానికి స్వేచ్ఛ ఉంటుంది.

ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ కోసం
-Sd- దొరైరాజ్, సీనియర్ జనరల్ మేనేజర్ - ఐఆర్

(c) eenadu

గూడూరు

• గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

సూళ్లూరుపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి స్థానికులు డి.అన్నపూర్ణ, భర్త దశయ్య రూ.లక్షను ఈవో ప్రసన్న లక్ష్మికి శనివారం విరాళంగా అందజేశారు.

విరాళం అందజేస్తున్న అన్నపూర్ణ

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 16 నుంచి రూ. 25 వరకు

రెండో రకం: కిలో రూ. 6 నుంచి రూ. 15 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	130
లేయర్	120
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

చెందోడులో మెగా రక్తదాన శిబిరం.. కోట, న్యూస్‌టుడే: చెందోడులో ఆదివారం ఎంవీరావ్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ లీలామోహన్‌కృష్ణ తెలిపారు. దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన కోరారు.

సంక్షేమం- అభివృద్ధి నిరంతరం కొనసాగుతాయి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సంక్షేమం- అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. 84 మంది లబ్ధిదారులకు రూ. 79,31,605 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. **దొరవారిసత్రం, న్యూస్‌టుడే:** రైతులందరికీ తగినంత యూరియాను అందించి సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం దొరవారిసత్రంలోని నెలబల్లి పీఏసీఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు మాధవ నాయుడు, సొసైటీ డైరెక్టర్లు విజయకుమార్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

చెరువులు, కాలువలే డంపింగ్ కేంద్రాలు

❖ పంచాయతీల్లో ఎక్కడపడితే అక్కడ పారబోస్తున్న చెత్త

కోట, న్యూస్‌టుడే: చెత్త సేకరణకు డంపింగ్ యార్డులు నిర్మించి అందులో వర్మీ కంపోస్టు తయారు చేసి పొలాలకు సేంద్రియ ఎరువుగా వాడేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఎన్ఆర్‌జీఎస్ కింద డంపింగ్ యార్డులు మంజూరు చేశారు. పంచాయతీల్లో అవసరమైన చోట వీటిని నిర్మించకుండా ఎక్కడో దూరంగా వీటిని ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల స్థలాలు లేవని నిర్మాణాలు చేపట్టక పోవడంతో టన్నుల కొద్ది చెత్తను కాలువలు, చెరువుల్లో డంపింగ్ చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి

✦ గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని 17 మండలాల్లోని 360 పంచాయతీలున్నాయి. అందులో 150 పంచాయతీల్లోనే డంపింగ్ యార్డులు నిర్మించారు. 50 పంచాయతీల్లో ఇప్పటికీ చెత్తను కాలువలు, చెరువుల వెంబడి వేస్తున్నారు. మరో 10 పంచాయతీల్లో డంపింగ్ యార్డులు నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. 5 పంచాయతీల్లో గ్రామాలకు 10- 15 కి.మీ దూరంలో నిర్మించడంతో వాహనాల ఇంధన ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. 30 పంచాయతీల్లో డంపింగ్ యార్డుల నిర్మాణాలు పూర్తి చేయలేదు.

✦ కోటలో నిత్యం 2 టన్నుల వరకు చెత్త సేకరిస్తున్నారు. డంపింగ్ యార్డు లేకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో పారిశుద్ధ్య కార్మికులు చల్లకాలువలో డంపింగ్ చేస్తున్నారు. దీంతో కాలువ కలుషితమవుతోంది. కోట పంచాయతీలో డంపింగ్ యార్డు నిర్మించాలని ప్రతిపాదనలు పంపుతున్నా నిధులు మంజూరు కావడం లేదు.

✦ చిట్టమూరులో ఆసుపత్రి, వసతిగృహం, ప్రభుత్వ కార్యాలయాలు ఉండే ప్రాంతంలో డంపింగ్ యార్డు నిర్మించారు. ఇక్కడ పోగైన చెత్తను టన్నుల కొద్దీ సమీపంలోని చెరువు వెంబడి వేస్తున్నారు. దీంతో కొత్తగుంట, చిట్టమూరు, పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

చల్లకాలువలో చెత్త

ప్రణాళికాబద్ధంగా నిర్మిస్తాం

2026 జనవరి నుంచి డంపింగ్ యార్డులను ప్రణాళికాబద్ధంగా నిర్మించి గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. ఇప్పటికే కొన్ని పంచాయతీల్లో వర్మీ కంపోస్టు తయారు చేస్తున్నారు. అన్ని పంచాయతీల్లో చేపట్టి పంచాయతీలకు లాభం చేకూరే విధంగా చేస్తాం. **- డీఎల్‌పీవో వాణిరెడ్డి**

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

? గూడూరు పట్టణంలోని వాలయానందపురం ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ ఇబ్బందులు పడుతున్నాం. **– వీరాస్వామి** ✓ వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **– వెంకటేశ్వర్లు, కమిషనర్**

? గూడూరు పట్టణంలోని సాధుపేట ప్రాంతంలో రోడ్డుపై చెత్తాచెదారాలు చేరడంతో దుర్వాసన వస్తోంది. **– సురేంద్ర, గూడూరు** ✓ చెత్తా చెదారాలను సిబ్బందితో వెంటనే తొలగిస్తాం. **– వెంకటేశ్వర్లు, కమిషనర్**

– న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

? గూడలి అరుంధతీవాడ పరిసరాల్లో రోడ్డు పక్కన చెత్త వేస్తున్నారు. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **- ధనూష్** ✓ చెత్త తొలగింపు చర్యలు చేపడతాం. – గ్రామకార్యదర్శి **- న్యూస్‌టుడే, కోట**

? తడకండ్రిగ శివాలయం సమీపంలోని డంపింగ్ యార్డు వద్ద చెత్త పేరుకుపోతోంది. **- చెల్లయ్య, స్థానికుడు** ✓ చెత్త నిల్వలు ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రత చర్యలు చేపడతాం. **– గాబ్రియేల్, తడకండ్రిగ పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే: తడ

స్పందనకు వందనం

కోట, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో సమస్యలపై 'ఈనాడు'లో వార్తలు ప్రచురితమయ్యాయి. అధికారులు స్పందించి పరిష్కారాలు చూపించారు.

❖ కోట ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్సులో మరుగుదొడ్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. తెదేపా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు జలీల్‌అహ్మద్, ఎంపీటీసీ షంషుద్దీన్, తహసీల్దారు జయజయరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్ మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ❖ గూడలి ఉన్నత పాఠశాల రోడ్డును ఆనుకొని ఉంది. ఇక్కడ వేగ నియంత్రికలు లేక ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని వార్త ప్రచురించగా వేగ నియంత్రిక ఏర్పాటు చేశారు. ❖ విద్యానగర్‌లో ర.భ.శాఖ రోడ్డు పక్కనున్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ కంచె లేదని వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేశారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఛైర్మన్ సతీష్

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని తమ్మినపట్నం శ్రీకోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఛైర్మన్‌గా కోట సతీష్‌తోపాటు సభ్యులు రామయ్య, మహాలక్ష్మి, సుబ్రహ్మణ్యం, లక్ష్మమ్మ, కోటేశ్వరమ్మ, రవి, రాజేశ్వరమ్మ, పోలయ్య, రత్నమ్మ, నిరంజన్‌రావుతో ఈవో గిరికృష్ణ ప్రమాణం చేయించారు.

'తాడేపల్లి ప్యాలెస్ నుంచే హత్యకు కుట్ర'

వెంకటగిరి, న్యూస్‌టుడే: తాడేపల్లి ప్యాలెస్‌లో పన్నిన కుట్రతోనే తితిదే మాజీ ఏవీఎస్‌వీ సతీష్‌కుమార్‌ను హత్య చేశారని తెదేపా పట్టణాధ్యక్షుడు అవ్వారు సత్యనారాయణ అన్నారు. తెదేపా కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైకాపా నేతలు తప్పుడు సంకేతాలు పంపుతున్నారని దుయ్యబట్టారు. దొంతుముని, చలపతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా పట్టణాధ్యక్షుడు సత్యనారాయణ

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం వ్యక్తిగత, సహజ పరిశుభ్రత కార్యక్రమం కమిషనర్ చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డుల్లో మొక్కలు నాటడం, కలుపు తొలగించడం వంటివి చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, పొదుపు సంఘాల సభ్యులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. **నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలు దూరం అవుతాయని పురపాలక సంఘం మేనేజరు ఉరుకుందమ్మ పేర్కొన్నారు. శనివారం పురపాలక సంఘం కార్యాలయం నుంచి బజారు వీధుల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన చేపట్టారు. సచివాలయాల సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు. **వాకాడు, న్యూస్‌టుడే:** వాకాడులో తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం 'స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించి తూపిలిపాలెంలోని 50 మంది గిరిజనులకు ఆధార్ సౌకర్యాన్ని కల్పించారు. తెదేపా మండలాధ్యక్షుడు మధురెడ్డి పాల్గొన్నారు.

నాయుడుపేట: పుర వీధుల్లో ప్రదర్శన చేస్తున్న మేనేజరు ఉరుకుందమ్మ, పొదుపు మహిళలు, సిబ్బంది

అనుమతి లేని భవనాలు క్రమబద్ధీకరించుకోవాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలో ఆగస్టు 2025 లోపు నిర్మించుకున్న భవనాలు బీపీఎస్ ద్వారా నిర్ణీత రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 12 లోపు అపరాధ రుసుంతో లైసెన్స్ సర్వేయర్, వ్యక్తిగతంగా సాంకేతిక సహకారంతో క్రమబద్ధీకరించుకోవాలని చెప్పారు. క్రమబద్ధీకరణ చేసుకోని వాటిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మోదీతోనే సుపరిపాలన

వెంకటగిరి, న్యూస్‌టుడే: దేశంలో సుపరిపాలన ప్రధాని నరేంద్ర మోదీతోనే సాధ్యమైందని భాజపా మాజీ కన్వీనర్ మణి అన్నారు. శనివారం కాశీపేట కూడలి వద్ద బిహార్ ఎన్నికల్లో విజయం సాధించడంతో సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచారు. గోపాల్ నాయుడు, యోగేశ్వర్ నాయుడు, దశయ్య పాల్గొన్నారు.

కాశీపేట కూడలి వద్ద సంబరాలు చేసుకుంటున్న భాజపా శ్రేణులు

ఘనంగా అయ్యప్పస్వామి నగరోత్సవం

వెంకటగిరి, న్యూస్‌టుడే: కుమ్మరిగుంట అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం రాత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలతో అలంకరించిన వాహనంలో ఉత్సవ మూర్తిని పులి వాహనంపై ప్రతిష్ఠించి పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయంలో పడిపూజ చేపట్టారు. ఆదివారం 108 కలశాలతో స్వామివారి అభిషేకాలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. **కోట, న్యూస్‌టుడే:** వెంకన్నపాళెం గురునాథస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం దాతల సహకారంతో రజక సంక్షేమ నాయకులు జగదీష్ తదితరుల ఆధ్వర్యాన 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. **సూళ్లూరుపేట, న్యూస్‌టుడే:** పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో సీఐ మురళీకృష్ణ శనివారం అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు అందించారు.

సమస్యలు పరిష్కరిస్తాం

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: కొత్తపల్లి ఎస్టీ కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏఎంసీ డైరెక్టర్ చిందేటి సుజాత పేర్కొన్నారు. శనివారం స్థానిక కాలనీ వాసులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు. రాధాకృష్ణయ్య నాయుడు, కెన్నమ్మ, సంపూర్ణమ్మ, ప్రమీలమ్మ పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన కట్టలు

సూళ్లూరుపేట మండలంలోని కమ్మకండ్రిగ వద్ద కాళంగినది నుంచి వస్తున్న నెర్రికాలువ సూళ్లూరుపేట ఆర్టీసీ బస్సు డిపో సమీపంలో కొట్టుకుపోయింది. ఏడాది అవుతున్నా మరమ్మతులు చేపట్టకపోవడంతో నీరు వృధాగా పోతోంది. వాట్టంబేడు, గోపాల్‌రెడ్డిపాలెం, సూళ్లూరుపేట రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

అయిదేళ్లుగా నరకప్రాయమే

వాకాడు నుంచి గొల్లపాలెం మీదుగా ముట్టెంబాక గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ శాఖ రోడ్డు అయిదేళ్లుగా అధ్వానంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా పొలాలు ఉండటంతో పాటు దారంతా గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రోడ్డు బాగు చేయాలని పలుమార్లు కోరినా ఎవరూ పట్టించుకోలేదని వాపోతున్నారు. – న్యూస్‌టుడే, వాకాడు

ఇసుక రవాణాకు గేటు ఎత్తారు

పట్టణంలోని తిమ్మాజీకండ్రిగ సమీపంలో స్వర్ణముఖి నదిలో గతంలో పురపాలిక ఇసుక తవ్వకాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన గేటును రెండు రోజుల క్రితం కొందరు తొలగించారు. నదిలోకి బాటను ఏర్పాటు చేసి, పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. గతంలో ఇక్కడ ఇసుక తవ్వకాల కోసం తీసిన గుంతల వల్ల ఈతకు దిగిన వారు మరణించిన సందర్భాలున్నాయి. దీనిపై కమిషనర్ ఫజులుల్లా వద్ద న్యూస్‌టుడే ప్రస్తావించగా పరిశీలించి గేటు మూసివేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, నాయుడుపేట

నాడు- నేడు.. కూరగాయల అమ్మకం చూడు

వైకాపా ప్రభుత్వ హయాంలో నిత్యావసర సరకులను పంపిణీ చేసిన వాహనాన్ని నేడు కూరగాయల అమ్మకానికి వినియోగిస్తున్నారు. కోట అల్లూరమ్మ గుడి వద్ద వాహనంలో వ్యాపారులు కూరగాయలను ఉంచి శనివారం విక్రయాలు సాగించారు. - న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

కావలిమిట్ట.. మురుగు మడుగు

పెరిమిడపట్టు పంచాయతీ కావలిమిట్టలో సడిలో రోడ్డుపై మురుగు నిలిచి మడుగును తలపిస్తోంది. దీంతో స్థానికులు మురుగులోనే రాకపోకలు సాగిస్తున్నారు. మురుగుకు తోడు వర్షపు నీరు నిలవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. దోమల విజృంభించడంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువ ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తడ

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణపై యువత అప్రమత్తంగా ఉండాలని విశ్రాంత డీటీసీ ఆదినారాయణ తెలిపారు. పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ కళాశాలలో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, జాగ్రత్తలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఏఎంవీఐ ప్రభాకర్‌రావు, క్లబ్ ప్రతినిధులు రాఘవరెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, కోదండయ్య, ప్రిన్సిపల్ సింహాద్రి, పీడీ నారాయణరాజు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

కోట, న్యూస్‌టుడే: కోట, తిమ్మానాయుడుపాళెం, కొక్కుపాడు డీలరు షాపులను శనివారం తహసీల్దారు జయజయరావు తనిఖీ చేశారు. రేషన్ అందుతున్న తీరును వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. తూకాలు తక్కువగా ఉంటే ఫిర్యాదు చేయాలని ఆయన వారికి సూచించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఉచిత నేత్రవైద్య శిబిరం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్ఆర్ఎల్ కల్యాణ మండపంలో శనివారం రేడియంట్ వరల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సహకారంతో సురేంద్ర ఐ ఆసుపత్రి వైద్యులు శిబిరంలో పరీక్షలు చేశారు. అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. రాజేశ్వరరావు, ఆనంద్ పలువురు నేతలు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

వనభోజన మహోత్సవం

కోట, న్యూస్‌టుడే: స్థానిక కోటమ్మ గుడి ప్రాంగణంలోని భవానీ శంకర ఆలయం వద్ద ఆదివారం షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యాన కార్తిక వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు అల్లం రమణయ్య, కోటమ్మ దేవత ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గోపూజ, భవానీ శంకరస్వామికి రుద్రాభిషేకాలు, అన్నాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాలిచర్లవారిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు అనసూయ శనివారం తెలిపారు. ఎస్‌జీఎఫ్ అండర్-14, 17 ఏళ్ల బాలికల విభాగంలో తమ పాఠశాలకు చెందిన ఆరుగురు రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు.

రేపటి నుంచి ఆధార్ శిబిరాలు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 17 నుంచి 26 వరకు ఉన్నత పాఠశాలల వద్ద ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో నారాయణ తెలిపారు. 5-15 ఏళ్లు పైబడిన విద్యార్థులు తప్పనిసరిగా బయోమెట్రిక్ నవీకరణ చేసుకోవాల్సిందిగా సూచించారు. నిడిగల్లు, పిగిలాం పాఠశాలల వద్ద వేర్వేరు బృందాలు సోమ, మంగళవారాల్లో అందుబాటులో ఉంటారని తర్వాత వెంగమాంబాపురం, జయంపు, బాలాయపల్లి, వెంగమాంబాపురం జూనియర్ కళాశాల వద్ద శిబిరాలు ఉంటాయన్నారు.

విద్యా సామగ్రి అందజేత

చిట్టమూరు, న్యూస్‌టుడే: రాఘవేంద్రపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రసాద్ దాతృత్వంతో శనివారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, టీఎంఆర్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రహంతుల్లా పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కల్గితే సహించను

శ్రీకాళహస్తి: వాయులింగేశ్వరుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించనని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ సూచించారు. రద్దీ దృష్ట్యా శనివారం ఆలయంలోని మహాద్వారం, రాహు, కేతు మండపాలు, లగేజీ కేంద్రాలను సందర్శించారు. క్యూలైన్లల్లో వెళ్లే సమయంలో భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలని, ఎక్కువ సమయం క్యూలైన్లల్లో నియంత్రించే అవకాశం లేకుండా అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అడ్డదారుల్లో అనుమతించవద్దు: అడ్డదారి దర్శనాలను పూర్తిగా నిలువరించాలని ఈవో బాపిరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం వారాంతం సందర్భంగా ఆలయంలో క్యూలైన్లను పర్యవేక్షించారు. టికెట్ తీసుకోవాలని, నిర్దేశిత క్యూలైన్లల్లో వెళ్లే విధంగా భక్తులకు సూచనలు చేయాలని కోరారు.

ఉచిత పశువైద్య శిబిరం

చిట్టమూరు, న్యూస్‌టుడే: కొక్కుపాళెంలో గోకులమిషన్ ద్వారా శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు నట్టల నివారణ, ఎదకు రాని పశువులకు, పాల శాతాన్ని పెంచేందుకు నిర్ధారణ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఏపీఎల్‌డీఏ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, వాకాడు ఏడీ మంజుల, చిట్టమూరు పశువైద్యులు సురేంద్ర బాబు పశువుల్లో వచ్చే వ్యాధులు, ఇతర అంశాలపై పాడి రైతులకు అవగాహన కల్పించారు.

అందుబాటులోకి ద్విచక్ర వాహన స్టాండు

తడ, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్లో ద్విచక్ర వాహన స్టాండు అందుబాటులోకి వచ్చింది. ఇటీవల కొద్దిరోజుల పాటు మూసేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. రైల్వే స్టేషన్ ముందు పార్కు చేసిన పలు వాహనాలు చోరీకి గురయ్యాయి. ఇకనైనా స్టేషన్ ఆవరణలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి చోరీలను అరికట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వారికి జరిమానా

వెంకటగిరి, న్యూస్‌టుడే: మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపిన వారికి న్యాయమూర్తి విష్ణువర్మ జరిమానా విధించారని ఎస్సై ఏడు కొండలు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ పోలీసుల తనిఖీ సమయంలో మద్యం తాగి వాహనం నడుపుతున్న నలుగురిపై కేసు నమోదు చేసి శనివారం న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి విచారించి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారని చెప్పారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న ముగ్గురికి రూ.1000 చొప్పున జరిమానా విధించినట్లు వివరించారు.

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పోలీసులు శనివారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 16 మందిని స్థానిక కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి మీనాక్షి సుందరి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు.

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: మద్యం సేవించి వాహనం నడిపిన ఏడు మందికి సూళ్లూరుపేట జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ది ఫస్ట్ క్లాస్ కోర్టు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు.

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలో పలు మార్గాల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న తొమ్మిది మందిని శనివారం ఎస్సై శ్రీకాంత్ కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు కోర్టు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

కబడ్డీ పోటీల్లో తడాఖా

✦ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

తడ, న్యూస్‌టుడే: కబడ్డీ అంటేనే తడ పేరు మారుమోగాల్సిందే. ఇక్కడ పాఠశాలలతో సంబంధం లేకుండా గ్రామాల వారీగా తరచూ పోటీలు జరుగుతుంటాయి. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అంతా కబడ్డీ వారసులనే చెప్పాలి. వారంతా మత్స్యకారులు, కార్మికుల పిల్లలు. చదువుతోపాటు క్రీడల్లో ఉత్సాహం చూపడంతో స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, వ్యాయామ ఉపాధ్యాయుడు రేవంత్ వారిని మరింత ప్రోత్సాహించి వెన్నుదన్నుగా నిలిచారు.

కూతకెళ్తే వణుకే

తడ పంచాయతీ తడకుప్పానికి చెందిన ఆర్ముగం కుమారుడు వి.గోకుల్. చిన్నప్పటి నుంచి కబడ్డీ అంటే ఆసక్తి. కూతకెళ్తే(రైడర్) ప్రత్యర్థి జట్టుకు వణుకు పుట్టాల్సిందే. మండల, జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సొంతం చేసుకున్నాడు. ఇటీవల నెల్లూరులో జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ చూపి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పోలీసు కావాలన్నదే ఆశయంగా చెబుతున్నాడు.

- వి.గోకుల్, ఎనిమిదో తరగతి

ఉత్తమ రైడర్‌గా గుర్తింపు

కాసింగాడుకుప్పానికి చెందిన పంజనాథన్, కల్యాణి దంపతుల కుమారుడు సీకే రుక్కు మస్తాన్. చిన్నప్పటి నుంచే కబడ్డీలో మంచి పట్టు సాధించాడు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నాడు. నెల్లూరులో నిర్వహించిన స్కూల్ గేమ్స్ కబడ్డీ పోటీల్లో మెరుగైన ఆట తీరుతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లాస్థాయిలో ఉత్తమ రైడర్‌గానూ గుర్తింపు పొందాడు.

- సీకే రుక్కు మస్తాన్, పదో తరగతి

ప్రత్యర్థికి పాయింట్లు దక్కనివ్వడు

పల్లిపాళెం గ్రామానికి చెందిన ప్రకాష్ నదియా దంపతుల కుమారుడు వి.శివనేష్. చిన్ననాటి నుంచి కబడ్డీపై ఆసక్తి. జట్టులో రైట్ కవర్‌గా నిలుస్తాడు. కూతకు వచ్చిన ప్రత్యర్థికి పాయింటు దక్కనివ్వడు. ఇటీవల నెల్లూరులో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ఆటతీరుతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఎస్సై కావాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

- వి.శివనేష్, పదో తరగతి

(c) eenadu

అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో ఆహార పంటలే ముఖ్య పంటలు. వరి, గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలోనే దేశం ప్రధాన వాటాదారుగా ఉంది. వరితోపాటు సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పోషకాహార పంటల సాగులోనూ భారత్ మొదటి స్థానంలో ఉంది. ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడంతోపాటు ఎగుమతుల రూపంలో ఇతర దేశాల ఆకలినీ తీరుస్తోంది. భిన్న వాతావరణ పరిస్థితులు, ప్రాంతాల వారీగా వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న దేశంలో ముఖ్య ఆహార పంటలు, వాటి సాగు అనుకూలతలు, నేలల రకాలు, ఉత్పత్తి పరిమాణాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సంబంధిత పరిశోధనా కేంద్రాల గురించి తెలుసుకోవాలి.

ఈనాడు ప్రతిభ

https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ఆకలిని గెలిచి.. అన్నపూర్ణగా నిలిచి!

జనరల్ స్టడీస్

ఇండియన్ జాగ్రఫీ

ఆహార పంటలు

దేశవ్యాప్తంగా మూడు పంటకాలాల్లో రెండు రకాల పంటలు పండుతాయి. అవి ఆహార పంటలు, వాణిజ్య/ఆహారేతర పంటలు. స్వాతంత్ర్యానికి పూర్వం భారత్ ఆహారధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే స్థితి ఉండేది. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, పంచవర్ష ప్రణాళికల కారణంగా ఆకలి బాధలను దాటుకుని ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. అన్నపూర్ణగా నిలిచింది. 1951లో దేశ జనాభా 36 కోట్లు, సాగు యోగ్య భూమి 13 కోట్ల హెక్టార్లు ఉండగా, నేడు (2025 నాటికి) 146 కోట్ల జనాభా, సాగు యోగ్య భూమి సుమారు 11 కోట్ల హెక్టార్లుగా ఉంది. పారిశ్రామిక అవసరాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాల కోసం వ్యవసాయ భూములు తగ్గుతున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లు ఉన్నాయి. అందుకు అనుగుణంగా వివిధ రకాల ఆహార పంటలను పండిస్తున్నారు. ప్రధాన ఆహారపు పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న. వీటితో పాటు సిరిధాన్యాలుగా వ్యవహరించే జొన్న, రాగి, సజ్జ, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు పండిస్తున్నారు. సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు/ పోషక ధాన్యాలనీ అంటారు.

వరి

వరి పంట సమృద్ధిగా, విశేషంగా పండాలంటే అనువైన శీతోష్ణస్థితి చాలా అవసరం. ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాలువలు మొదలైన నీటిపారుదల పద్ధతులు, వసతులు కల్పిస్తే వరి బాగా పండుతుంది. దేశంలో అధిక శాతం జనాభా ఆహారపంట వరి. దేశవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు. వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. పంట కాలం 120 రోజులు. వర్షపాతం 150 - 200 సెం.మీ.లు, ఉష్ణోగ్రత సగటున 25 డిగ్రీలు అవసరం. రేగడి, ఒండ్రు, ఇసుక పొర నేలలు అనుకూలం.

* వరి ఉత్పత్తిలో భారత్ గతంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉండేది. ప్రస్తుతం (2024-25) 150 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మొదటి స్థానంలోకి వచ్చింది. ఇదే సమయంలో చైనాలో 145.28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

జొన్న

దీన్ని వర్షాధార పంటగా చెప్పొచ్చు. వర్షపాతం 50 సెం.మీ.ల కన్నా తక్కువగా ఉన్న ప్పటికీ, సగటు ఉష్ణోగ్రత 25-35 డిగ్రీలు కావాలి. దక్కన్ పీఠభూమిలోని ప్రజల ప్రధాన ఆహార పంట. జొన్న ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. పంటకాలం నాలుగున్నర నెలలు.

బార్లీ

ఎక్కువగా ఉత్తర భారత్‌లో, ముఖ్యంగా ఉత్తర్ ప్రదేశ్‌లో పండుతుంది. గోధుమ కన్నా తక్కువ నీటివసతులున్న ప్రాంతాల్లో పండిస్తారు. వర్షపాతం 50-70 సెం.మీ., ఉష్ణోగ్రత 10-15 డిగ్రీల వరకు అవసరం. ఇది భారతదేశ శీతాకాల పంట (రబీ). తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఈ పంటకు అనుకూలం. పంట కాలం ఐదు నెలలు.

ఓట్స్

ఈ పంటకు వర్షపాతం 80-100 సెం.మీ. వరకు, ఉష్ణోగ్రత 15-25 డిగ్రీల వరకు అవసరం. సాగుకు సారవంతమైన నేలలు కావాలి, ఉష్ణ ప్రాంతాలు అనుకూలం.

సజ్జ

వర్షపాతం తక్కువ ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తారు. 30-50 సెం.మీల కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా సరిపోతుంది. ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు తట్టుకుంటుంది. సజ్జ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నిస్సార, తేలికపాటి, నల్లరేగడి నేలలు, మెట్ట ప్రాంతాల్లోని ఎర్రనేలలు ఈ పంటకు అనుకూలం. ఇది ఖరీఫ్ పంట, పంట కాలం నాలుగున్నర నెలలు.

రాగులు

వీటిలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రనేలలు, తేలిక రకం నల్లనేలలు, ఇసుక నేలల్లో పండిస్తారు. నీటిపారుదల ఉన్న మాగాణి నేలల్లోనూ పండిస్తారు. 2024-25కి 180 లక్షల టన్నుల ఉత్పత్తితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రాగులు పండిస్తారు. ఇది ఖరీఫ్ పంట. పంట కాలం మూడున్నర నెలలు.

గోధుమ

ఇది సమశీతోష్ణ ప్రాంతపు పంట. రబీలో ఉత్తర భారతదేశ ప్రధాన పంట. సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీలు, వర్షపాతం 50-75 సెం.మీ. అవసరం. పంటకాలం ఐదు నెలలు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ 2024-25కి రెండో స్థానం(117.5 మి.మెట్రిక్ టన్నులు)లో ఉండగా, చైనా మొదటి స్థానం (140 మి.మెట్రిక్ టన్నులు)లో ఉంది.

మొక్కజొన్న

ఇది పేదల ఆహార పంట. ప్రధానంగా ఖరీఫ్‌లో సాగవుతుంది. పంట కాలం నాలుగు నెలలు. వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 18-27 డిగ్రీల వరకు అవసరం. ఇసుక రేగడి నేలలు అనుకూలం. నేల ఎంత మెత్తగా ఉంటే పంట దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. 2024-25లో దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 423 లక్షల మెట్రిక్ టన్నులు.

కొర్రలు

ఇవి జొన్నల మాదిరిగా ఉండి, గింజలు చిన్న పరిమాణంలో ఉంటాయి. వర్షాకాలంలో సాగు ప్రారంభిస్తారు. జొన్నలకన్నా తక్కువ వర్షపాతం సరిపోతుంది. 2024లో ప్రపంచ కొర్రల ఉత్పత్తిలో 15 మిలియన్ టన్నులతో భారత్ మొదటి స్థానంలో ఉంది (నైజీరియా, చైనాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి).

ముఖ్యాంశాలు

* ప్రస్తుతం దేశంలో సాగులో ఉన్న భూమి - 11 కోట్ల హెక్టార్లు. * సిరిధాన్యాలనే ముతక ధాన్యాలు, పోషక ధాన్యాలు అని కూడా అంటారు.



* ప్రపంచ వరి ఉత్పత్తిలో భారత్ స్థానం - ప్రథమ స్థానం. * ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ స్థానం - ద్వితీయ స్థానం. * పేదల ఆహార పంట - మొక్కజొన్న. * జొన్న ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ స్థానం - 5వ స్థానం. * ప్రపంచ సజ్జల ఉత్పత్తిలో భారత్ స్థానం - మొదటి స్థానం. * రాగులు ఎక్కువగా పండించే రాష్ట్రం - కర్ణాటక. * బార్లీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం - ఉత్తర్‌ప్రదేశ్. * కేంద్ర వరి పరిశోధనా కేంద్రం ఉన్న ప్రాంతం - కటక్ (ఒడిశా) * హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో ఉన్న పరిశోధనా కేంద్రం గోధుమ, బార్లీలకు సంబంధించింది. * అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023.

రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

కరెంట్ అఫైర్స్

■ అంతర్జాతీయ టీ-20 క్రికెట్ పోటీల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (64 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు.) జ: అర్షదీప్ సింగ్

■ అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?

జ: సెప్టెంబరు 18 (ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. 'ఎఛీవింగ్ ఈక్వల్ పే ఫర్ వర్క్ ఆఫ్ ఈక్వల్ వాల్యూ టూ ఎన్స్యూర్ ఉమెన్స్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్, సోషల్ జస్టిస్, అండ్ ఓవరాల్ ఎకనామిక్ గ్రోత్' అనేది 2025 థీమ్.)

మాదిరి ప్రశ్నలు

■ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రాప్యతను పెంచడం, భారతదేశ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా వ్యవహరించడానికి ఇటీవల ఏ సంస్థకు ఆర్‌బీఐ తుది అనుమతిని ఇచ్చింది? జ: ఫోన్ పే

■ నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన ఏ హిందీ చిత్రం 2026 ఆస్కార్ అవార్డులకు ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారత్ తరఫున అధికారిక ఎంట్రీగా ఎంపికైంది?

జ: 'హోమ్ బౌండ్'

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ ఉద్యోగాలు (103)

చివరి తేదీ: 17 నవంబరు, 2025

☛ ఎన్ఈఈపీసీఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు

చివరితేదీ: 17 నవంబరు, 2025

క్యాంపస్ కొలువు సాధనకో వ్యూహం!

జాబ్ స్కిల్స్

క్యాంపస్ ఇంటర్వ్యూలకు వందలు, వేలల్లో విద్యార్థులు హాజరవుతుంటే ఎంపికయ్యేవారు మాత్రం పదుల సంఖ్యలోనే ఉంటున్నారు. ఆ కొద్దిమంది విజేతల్లో ఒకరుగా నిలవాలంటే ముందుగా సొంత బలాలు బలహీనతలను తెలుసుకోవాలి. అందుబాటులో ఉన్న అవకాశాలను అంచనా వేసుకోవాలి. దాంతోపాటు ఉద్యోగానికి తామే తగిన అభ్యర్థి అని ఇంటర్వ్యూ చేసే సంస్థకు నిరూపించుకోవాలి. దాని కోసం మంచి వ్యూహాన్ని అనుసరించాలి. గతంలో ఎంపికైనవారి అనుభవాలను సేకరించుకోవాలి. వాటి ఆధారంగా తమ నైపుణ్యాలకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అలాంటి స్కిల్స్‌ను పెంపొందించుకునే విధానాలనూ తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

సదస్సుకు వస్తున్న మహారాష్ట్ర మహిళలు

గోమాత బతికితేనే దేశం బాగుంటుంది

⏭ గోసేవను తల్లిదండ్రుల సేవగా చూడాలి ⏭ జగద్గురు పిపద్వారాచార్య బలరామ్ దేవాచార్య మహారాజ్ ⏭ తిరుపతిలో కొనసాగుతున్న 13వ పంచగవ్య వైద్య మహాసమ్మేళనం

ఈనాడు డిజిటల్, తిరుపతి; తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: 'భారత సనాతన ధర్మంలో భాగమైన గోమాత బతికితేనే దేశం బాగుంటుందన్న విషయాన్ని పాలకులు గుర్తుపెట్టుకోవాలని జగద్గురు పిపద్వారాచార్య బలరామ్ దేవాచార్య మహరాజ్ పేర్కొన్నారు. తల్లిదండ్రులను ఏ విధంగా చూసుకుంటున్నామో.. గోమాతలను సైతం అలాగే చూడాలని సూచించారు. పంచగవ్య విద్యాపీఠం, పంచగవ్య డాక్టర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న 13వ జాతీయ పంచగవ్య వైద్య మహాసమ్మేళనానికి శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'గోవు మన జీవన విధానమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. పంచగవ్య విద్యాపీఠంలో పీజీ, డాక్టరేట్లు చేస్తున్న వారందరూ గోసంరక్షణకు కృషి చేయాలి' అని పిపద్వార్చార్య బలరామ్ దేవాచార్య మహారాజ్ వివరించారు. సదస్సుకు అఖిల భారత గోసేవ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలకృష్ణగురుస్వామి, జాతీయ సమ్మేళనం సంయుక్త కార్యదర్శి గొంది ఝాన్సీలక్ష్మి, రాయలసీమ ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ డాక్టర్ వి.కృష్ణవేణి, మహారాష్ట్ర హైకోర్టు న్యాయవాది రాజు గుప్తా, పంచగవ్య విద్యాపీఠం వీసీ కపిల్ కుమార్, గురుకులపతి గవ్యసిద్ధాచార్య నిరంజన్ వర్మ, జాతీయ సాంస్కృతిక యూనివర్సిటీ ప్రొఫెసర్ చక్రవర్తి రాఘవన్, హైదరాబాద్ ప్రకృతి వైద్య నిపుణులు మురళీధరరావు, డాక్టర్ ముఖేష్ మీనా, గ్రాకా హాజరయ్యారు.

మాట్లాడుతున్న జగద్గురు పిపద్వారాచార్య బలరామ్ దేవాచార్య మహారాజ్

చట్టాలను సవరించాలి..



భారత్‌లో గోసంరక్షణలో పంచగవ్య విద్యాపీఠం కృషి ప్రశంసనీయం. వీరి ప్రభావంతో మాంసాహారం మానేసి శాఖాహారిగా మారా. వీరు అవలంబిస్తున్న వైద్యవిధానంపై పరిశోధన చేశా. హిందుస్థాన్‌లో గోవుల విషయంలో అనుసరిస్తున్న పద్ధతులు వేరుగా ఉన్నాయి. చట్టాలను సవరిస్తే 90 శాతం సమస్యలు పరిష్కారమవుతాయి. - **కపిల్ కుమార్, ప్రొ-వీసీ పంచగవ్య విద్యాపీఠం, బెల్జియం**

20 ఏళ్లుగా పరిశోధనలు

గో ఆధారిత పంచగవ్య విజ్ఞానం చాలా మెరుగైంది. మహర్షులు తమ జీవితాలను పణంగా పెట్టి అనుసరించిన వైద్యవిధానాలపై విద్యాపీఠం నిర్వాహకులు సుమారు 20 ఏళ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. భారతీయ వైద్యవిధానంలో కారణాలు తెలియని అనేక రుగ్మతలకు ఇది మార్గం చూపుతుంది.

- **డాక్టర్ వి.కృష్ణవేణి, రాయలసీమ ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్, ఏపీ**

శిక్షణ పొందుతున్నా..



పంచగవ్య వైద్యం గురించి తెలుసుకుని ఇందులో శిక్షణ పొందుతున్నా. శిక్షణ సమయంలో పంచగవ్య చికిత్స ద్వారా అనేక జబ్బులను దూరం చేయవచ్చని తెలుసుకున్నా. ఈ వైద్యాన్ని ఫ్రాన్స్ ప్రజలకు పరిచయం చేసేందుకు నా వంతు కృషి చేస్తా. భారతీయ ప్రజలు పంచగవ్య వైద్యం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందుతున్నట్లు తెలుసుకుని ఆనందపడ్డా. - **గ్రాకా, స్విట్జర్లాండ్**

అందరికీ పరిచయం చేస్తా..

ఆయుర్వేద వైద్యుడైన నేను పంచగవ్య గురించి తెలుసుకుని తిరుపతిలో జరుగుతున్న జాతీయ సదస్సుకు హాజరయ్యా. పంచగవ్య వైద్యం ద్వారా అనేక ప్రయోజనాలున్న విషయం అర్థమైంది. ఇకపై దీన్ని అందరికీ పరిచయం చేసేందుకు కృషి చేస్తా.

- **డాక్టర్ ముఖేష్ మీనా, స్విట్జర్లాండ్**

ప్రత్యేక పాలసీ ప్రకటించాలి

గోసంరక్షణకు దేశవ్యాప్తంగా ఒకే చట్టం ఉండేలా కేంద్రం ప్రత్యేక పాలసీని ప్రకటించాలి. గోవులను కాపాడేందుకు వివిధ రాష్ట్రాల్లో ఉన్న చట్టాల గురించి గోశాలల నిర్వాహకులకు, అధికారులకు సరిగా తెలియకపోవడం విచారకరం. దేశవ్యాప్తంగా అపహరణకు గురవుతున్న గోవుల అంశంలో విద్యాపీఠం కేంద్రంగా పోరాడుతున్నాం. - **రాజుగుప్తా, విద్యాపీఠం న్యాయ సలహాదారు, మహారాష్ట్ర హైకోర్టు న్యాయవాది**

జిల్లా వార్తలు

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 66,709 మంది దర్శించుకున్నారు. రూ.4.03 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

18 వేల టోకెన్ల జారీ .. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం 18 వేల టోకెన్లు జారీ చేశారు. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు ఇచ్చారు.

వరసిద్ధుడి దర్శనానికి నాలుగు గంటలు

కాణిపాకం, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయకస్వామి వారి దర్శనానికి భక్తులు ఆలయానికి శనివారం పోటెత్తారు. ఉదయం నుంచి క్యూలైన్లలో బారులు తీరారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులకు కావాల్సిన వసతులను ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పరిశోధనల ఫలితాల వేడుక

ప్రసంగిస్తున్న ఐఐటీ ప్రొఫెసర్ సురేష్ జైన్

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్(ఐఏఎస్ఈ) 91వ వార్షికోత్సవ వేడుకలు తిరుపతి ఐసర్ వేదికగా వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు శనివారం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐఐటీ, ఐసర్, ఎన్ఐఎస్ఈఆర్‌కు చెందిన ఆచార్యులు వివిధ రకాల పరిశోధనలను వివరించారు. గణితంలోని సవాళ్లుతోపాటు ఆటో మార్ఫింగ్ రూపాల అంచనాలు, ఖగోళ శాస్త్రం, గెలాక్సీ, వరదలు, వర్షపాతాలు, స్థిరమైన రవాణా వ్యవస్థ వంటి వాటిని సెమినార్లు రూపంలో తెలిపారు. న్యూరల్ సర్క్యూట్‌ల కోసం పొలరైజేషన్ ఇంజినీరింగ్ విభాగం అధిక ఉష్ణోగ్రత, ఎలక్ట్రానిక్ సహసంబంధం అయస్కాంతాలలో అసాధారణ నిర్మాణ, పునఃనిర్మాణం వంటి పరిశోధన ఫలితాలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, యువశాస్త్ర వేత్తలు, పరిశోధకులతో ఐసర్ ప్రాంగణం సందడిగా మారింది.

నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణం వద్దని మహిళల నిరసన

మద్యం దుకాణం వద్దని నిరసన తెలియజేస్తున్న మహిళలు

పుత్తూరు, న్యూస్‌టుడే: తిరుపతి-అరక్కోణం రోడ్డులో రామానాయుడు కాలనీలో ఏర్పాటు చేయనున్న మద్యం దుకాణం వద్దని, మరోచోటకు మార్చుకోవాలని స్థానిక మహిళలు శనివారం దుకాణం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ నిత్యం తమ పిల్లలను పాఠశాలలకు ఇక్కడే బస్సులు ఎక్కిస్తుంటామని, మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తప్పవన్నారు. డీఎస్పీ రవికుమార్, సీఐ శేఖర్‌రెడ్డి వచ్చి.. దుకాణానికి ప్రభుత్వం లైసెన్సు ఇచ్చిందని, మార్చుకునేందుకు జీవో ఇచ్చిందన్నారు. అడ్డుకోవడం తగదని నచ్చజెప్పే యత్నం చేసినా మహిళలు ససేమిరా అనడంతో విషయాన్ని ఎక్సైజ్ సీఐ మురళీమోహన్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చినా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ డీవీస్వామి వచ్చి మహిళలతో మాట్లాడారు. దుకాణం ఏర్పాటుకు మహిళలు నిరాకరించారు. దీంతో గౌడ సంఘ నాయకులతో మరోచోటకు మార్చుకోవడానికి అవకాశం ఇస్తామని, అందుకు తాను సిఫార్సు చేస్తానని, దస్త్రం సిద్ధం చేసుకోవాలని చెప్పారు. దీనిపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయండి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్న ప్రజలతో సఖ్యతగా మెలిగి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేయాలని జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు ఉద్యోగులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న జిల్లా, మండల పరిషత్ కార్యాలయాలు, జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని జూనియర్ అసిస్టెంట్లతో శనివారం ఆయన సమావేశమయ్యారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. సీనియారిటీ జాబితా, రోస్టర్ పాయింట్ల ఆధారంగా ఉద్యోగోన్నతులు కల్పిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలోని 65 మండలాల కార్యాలయాలు, జడ్పీలోని జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అటవీ భూముల కేసులో ముగ్గురి అరెస్టు

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని వానెల్లూరు రెవెన్యూలో అటవీ శాఖకు చెందిన 300 ఎకరాల భూములను అక్రమంగా కొందరికి కట్టబెట్టిన అప్పటి తహసీల్దార్ రామాంజనేయులు, ఏడుగురు రెవెన్యూ సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణను పుత్తూరు డీఎస్పీ రవికుమార్‌కు అప్పగించారు. అటవీ భూములను పొందిన చెన్నైకు చెందిన ఆశా సురేష్, శ్రీధరన్‌లను గురువారం అరెస్టు చేశామని, వేలూరుకు చెందిన విజయన్(జీపీఏ హోల్డర్)ను శుక్రవారం అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు పుత్తూరు డీఎస్పీ రవికుమార్ తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం రెండు బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు. త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు.

శ్రీవారి ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

సమావేశంలో ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాల కోసం భూసేకరణకు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఉత్తరాలు రాయాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పేర్కొన్నారు. తితిదే పరిపాలనా భవనంలో శనివారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. తిరుపతి రైల్వేస్టేషన్, బస్టాండ్‌ల నుంచి శ్రీవారి మెట్టుకు భక్తుల వెళ్లేందుకు ప్రైవేట్ వాహనదారులు భక్తుల నుంచి అధికంగా వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై చర్యలు చేపట్టాలని విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు. తిరుమలలో భక్తులు వివిధ ప్రాంతాలకు సకాలంలో చేరుకునేలా ఉచిత బస్సులను పెంచాలని సూచించారు. జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో కె.వి.మురళీకృష్ణ, ఎఫ్ఏఅండ్‌సీఏవో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొని విద్యార్థి దుర్మరణం

చంద్రగిరి: ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొని ఓ విద్యార్థి దుర్మరణం చెందిన సంఘటన పూతలపట్టు-నాయుడుపేట జాతీయమార్గం ఎం.కొత్తపల్లి వద్ద చోటుచేసుకుంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం అనుకూరపల్లి హరిజనవాడకు చెందిన లక్ష్మీకాంత్(20) తిరుపతిలోని తన చిన్నాన్న ఇంట్లో ఉంటూ వేము ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. శనివారం కళాశాలకు చేరుకుని పరీక్షలు రాసిన తర్వాత సాయంత్రం కళాశాల నుంచి తన ద్విచక్ర వాహనంపై తిరుపతికి వస్తున్నాడు. ఎం.కొత్తపల్లి వద్ద ముందు వెళ్తున్న లారీ అకస్మాత్తుగా రోడ్డుకు ఎడమ వైపునకు రావడంతో వెనుక వస్తున్న లక్ష్మీకాంత్ ఢీకొన్నారు. తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీఎస్ ఆర్టీసీకి సహకరించండి

చిత్తూరు (కొంగారెడ్డిపల్లి), న్యూస్‌టుడే: శబరిమల యాత్ర సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీకి సహకరించాలని ఆర్టీసీ అధికారులు శనివారం.. కేరళలోని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షులు ప్రశాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి ప్రసాదం అందించి విన్నవించారు. శబరిమలకు భక్తుల సంఖ్య పెరగనుందని భక్తులతో పాటు ఆర్టీసీకి సహకరించాలని కోరారు. తమ బస్సులకు పార్కింగ్ స్థలం కేటాయించాలని, సిబ్బందికి క్రూ రెస్ట్‌రూమ్‌ల విషయంలోనూ సహకరించాలన్నారు. దీనిపై దేవస్థానం బోర్డు అధ్యక్షులు సానుకూలంగా స్పందించడంతో ఆర్టీసీ అధికారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. చిత్తూరు డీపీటీవో రాము, ప్రధాన కార్యాలయ చీఫ్ మార్కెటింగ్ మేనేజరు విజయగీత, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరు జాన్ సుకుమార్, అన్నమయ్య డీటీపీవో కార్యాలయ ట్రాఫిక్ సహాయ మేనేజరు హరికృష్ణ పాల్గొన్నారు.

ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షులు ప్రశాంత్‌ను కలిసిన డీపీటీవో రాము, సీఎంఎం విజయగీత

(c) eenadu

రాజధాని అమరావతి నమూనాను తిలకిస్తున్న ఎమ్మెల్యేలు వెలగపూడి, గణబాబు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ తదితరులు



మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

ఈనాడు
విశాఖపట్నం
ఆదివారం 16 నవంబరు 2025

'పెట్టుబడుల' ఫలితం... సరికొత్త చరిత్ర లిఖితం!

రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు వివరించిన సీఎం చంద్రబాబు

'భాగస్వామ్య సదస్సు'లో భారీగా ఒప్పందాలు

న్యూస్‌టుడే, వన్‌టౌన్: పలు సంస్థల్లో ఉద్యోగాలు కుదిరాయి. రూ. లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. భారీ సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు మార్గం ఏర్పడింది. వీటన్నింటికి సీఐఐ భాగస్వామ్య సదస్సు కేంద్రంగా నిలిచింది. గత కొన్ని నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి ఫలితం కళ్లముందు కనిపించింది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో రెండు రోజులు పాటు సాగిన సదస్సుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు తరలివచ్చారు. దేశ, విదేశీ ప్రతినిధులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న వనరులపై ఆసక్తి చూపారు. మొత్తంగా రానున్న రోజుల్లో పారిశ్రామిక రంగంలో రాష్ట్రం దశ.. దిశ మారనుంది. రాష్ట్ర మంత్రులు పి.నారాయణ, కందుల దుర్గేష్, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, టీజీ.భరత్, పయ్యావుల కేశవ్ తదితరులు ప్లీనరీ సెషన్లతో పాటు ఒప్పందాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి కొలుసు పార్థసారథి మీడియా వ్యవహారాలను పర్యవేక్షించారు.

సదస్సును విజయవంతంగా నిర్వహించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీలను అభినందిస్తున్న సీఎం చంద్రబాబు

★ దేశ, విదేశాల నుంచి తరలివచ్చిన ప్రతినిధులు, అతిథులను సదస్సు ప్రాంగణంలో కళాకారులు తమ నృత్యాలతో సాదర స్వాగతం పలికారు. దేశ, విదేశీ విద్యా సంస్థల నుంచి ఎంపిక చేసిన 500 మంది విద్యార్థులకు సదస్సు ప్రాంగణంలో చర్చలు ఆలకించే అవకాశం కల్పించారు.

★ ఉదయం 9 గంటలకే ప్రతినిధులు, విద్యార్థులు, ఇతరులు చేరుకోవడంతో సభా ప్రాంగణం రద్దీగా మారింది. వివిధ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, మహిళా పారిశ్రామిక వేత్తలు పలు చర్చల్లో చురుగ్గా పాల్గొన్నారు

★ రెండో రోజు సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు ఆసక్తి చూపారు.

★ ఎంపీలు ఎం.శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో రోబోలు, ఇతర ఆధునిక యంత్రాల పనితీరును పలువురు ఆసక్తిగా తిలకించారు.

★ దేశ, విదేశాల నుంచి వచ్చిన వారికి రెండో రోజు రుచికరమైన ఆహార పదార్థాలు వండి వడ్డించారు. ప్రతినిధులు, అతిథులు ఒకేసారి భోజనాలకు రావడం, అదే సమయంలో విద్యార్థులు క్యూలో ఉండడంతో పలువురు నిరీక్షించాల్సి వచ్చింది.

★ దీంతో జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఇతర అధికారులు రద్దీని నియంత్రించారు. అతిథులకు, ప్రతినిధులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూశారు.

★ ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి వైవీఎస్ మూర్తి ఆడిటోరియం వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. దాదాపు 4 వేల మందికి పైగా భోజనాలు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మొదలైన భోజనాలు 3.30 గంటల వరకు కొనసాగాయి.

సదస్సుకు వస్తున్న మహిళా ప్రతినిధులు

★ రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు సజావుగా ముగియడంతో ప్రభుత్వ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ సదస్సుకు సుమారు రెండు నెలల నుంచి అధికారులు ఏర్పాట్లు చేయడంతో, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు.

★ సదస్సు కోసం కష్టపడి పని చేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది.. మొత్తం 120 మందిని సీఎం చంద్రబాబు సత్కరించి, అభినందనలు తెలిపారు.

★ పోర్టు అతిథి గృహంలో బస చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ కార్యాలయంలో బస చేసిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, వివిధ హోటళ్లలో బస చేసిన పలువురు మంత్రులు, విదేశీయులు ఉదయం 9.30 గంటలకు వేదిక వద్దకు వచ్చారు.

★ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సాయంత్రం వరకు వరుస చర్చల్లో పాల్గొన్నారు. ఓవైపు ప్లీనరీ సెషన్స్‌లో పాల్గొంటూనే, మరోవైపు వివిధ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. సీఎం చంద్రబాబు సదస్సు ప్రాంగణంలో బ్యాటరీ వాహనంలో కలియ తిరిగి, వివిధ స్టాల్స్‌ను సందర్శించారు.

ప్రాంగణం వద్ద యువత

21న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని 21న నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు కార్పొరేటర్లకు అజెండా కాపీలను అందజేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన 90 అంశాలను అధికారులు ప్రతిపాదించారు.

అర్జీలు స్వీకరించి.. భరోసా కల్పించి..!

ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి లోకేశ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం నగర తెదేపా కార్యాలయంలో 73వ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులను ఆప్యాయంగా పలకరించి, వినతులు స్వీకరించారు. ఆయా సమస్యల వివరాలు తెలుసుకుని, పరిష్కారానికి హామీ ఇచ్చారు. కొంతమంది వ్యక్తులు నకిలీ పత్రాలతో 5.64 ఎకరాల వ్యవసాయ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చిన నడిపల్లి గ్రామానికి చెందిన బి.శ్రీనివాసరావు మంత్రికి ఫిర్యాదు చేశారు. జీవీఎంసీలో ఉద్యోగ అవకాశం కల్పించాలని 'నీ తోడు సొసైటీ ఫర్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్' ప్రతినిధులు మంత్రికి విన్నవించారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తె వైద్య సేవలకు ఆర్థికసాయం చేయాలని నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన కె.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం మర్రిపాలెంలో 3.10 ఎకరాల వ్యవసాయ భూమిని ఆక్రమించారని విశాఖకు చెందిన ఎన్.నరసింహస్వామి వినతి అందించారు. ఇలా పలువురి సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

వివరాలు తెలుసుకుంటున్న మంత్రి నారా లోకేశ్

నగరంలో అందాల 'నిధి'

సినీ నటి నిధి అగర్వాల్ శనివారం విశాఖలో సందడి చేశారు. గాజువాకలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అందాల తారను చూసేందుకు అభిమానులు తరలివచ్చారు.

–న్యూస్‌టుడే, గాజువాక

ఆకట్టుకున్న లక్ష దీపోత్సవం

గంభీరం ఐఐఎం రోడ్డులో శ్రీరాధా మదన్ మోహన్ స్వామి ఆలయ ఆవరణలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన లక్ష దీపోత్సవం ఆకట్టుకుంది. –న్యూస్‌టుడే, ఆనందపురం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు బ్రాహ్మణ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' బ్రాహ్మణ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 16న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు **9154918858, 8008001616** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

AQJ DEGREE & PG COLLEGE
Affiliated to Andhra University
Gudilova, Anandapuram, Visakhapatnam- 531 173.
SPOT & B-CATEGORY ADMISSIONS-2025
DEGREE COURSES
❖ B.A. Honours (Journalism & Mass Communication)
❖ B.Com. General ❖ B.C.A. Honours ❖ B.B.A. Honours
❖ B.Sc. Honours (Animation, Microbiology, Mathematics, Chemistry, Botany, Data Science, Electronics, Physics, Artificial Intelligence, Biochemistry, Computer Science, Agriculture & Rural Development)
P.G. COURSES
✦ M.Sc. Microbiology ✦ M.Sc. Biochemistry
✦ M.Sc. Organic Chemistry ✦ M.Sc. Analytical Chemistry
Interested Candidates may visit the college to join under SPOT / B-CATEGORY with all Original Certificates & required fee on or before 21-11-2025. The Vacancies shall be filled as per the guidelines of APSCHE
For details 76749 35881, 9866173044 (or) Visit : www.aqjdegreeandpgcollege.org

GREEN FIELD SCHOOL
INTERNATIONAL
Vakada, Kakinada, Kakinada Dist., A.P
NURSERY - XII
REQUIRED STAFF
Pre Primary Teachers
Primary Teachers (Grade I-V)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Secondary Teachers (Grade: VI - X)
Maths, Science, Social, English, Telugu, Hindi, Computer Science
Senior Secondary Teachers (Grade: XI & XII)
Mathematics, Physics, Biology, Chemistry,Computer Science, Accountancy, Business Studies, Economics, Physical Education
Experience in teaching foundation courses (IIT JEE & NEET)
Activity Teachers
Dance, Music, Art, Swimming Coach (Male / Female), Skating, PET (Male / Female)
Office
Admin Officer, DTP Operator, Receptionist, Floor Co-ordinator, Hostel Warden (Male / Female)
Accommodation & food will be provided to Residential Staff.
Eligibility: Minimum 3 to 5 Years Experience in CBSE Schools
Interested and eligible candidates are invited to send the application through mailbefore 6th December, 2025
CONTACT DETAILS
Email: gfskakinada@gmail.com, Cell: 93 973 67 888, 93 925 31 999

WE ARE HIRING OFFICE STAFF & REAL ESTATE MARKETING TEAMS
YELLOW STONE INFRA
OFFICE STAFF REQUIREMENT
BDM -1
Salary 20K to 30K
(Experience Min. 2 years)
Telecallers -5
Salary 10K to 15K
Document Writer -1
Salary - 15K to 25K
Office Boy -1
Salary - 10K to 15K
Car Driver -1
Salary - 15K to 20K
REAL ESTATE MARKETING TEAMS
Team Heads - 5
Salary 25K to 40K
Minimum Team (30 to 50) Members Require
Sr. Managers - 5
Salary 18K to 25K
Minimum Teams - 20 to 30 Members
Sales Executives - 20
Salary 15K to 20K
Field Assistants - 10
Salary 10K to 15K
Yellow Stone Infra
D.No.10-1-9/1, Flat No.502, 5th Floor, Sampath Vinayaka Temple Road, Centro Upstairs, Opp: CMR Jewellery, Visakhapatnam, Cell: 97017 12999

TOYOTA
Walk-In-Interview
Lakshmi Toyota requires candidates with 1-2 years experience for VISAKHAPATNAM showroom.
SALES
• GENERAL MANAGER • TRAINER
• CONSULTANTS
SERVICE (Gneneral & Bodyshop)
• TECHNICIANS • JOB CONTROLER
DRIVERS
Walk-In-Interview on 17th to 19th Nov'25
Between 10 am to 5 pm (or) send your resume to mail Id: hrvza@lakshmitoyota.in
Plot No. B17, Kapparada Village, Industrial Estate, Visakhapatanam. Cell: 8977738138, 7331163684

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

WANTED TEACHERS
❖ 1st Std to 2nd Std: All Subjects
❖ 3rd, 4th & 5th Std.: Sub: English, Science Maths & Social
❖ DTP OPERATOR & CASHIER
Qualified & Experienced Teachers Preferred
SREE HARAGOPAL SCHOOL
KAILASAPURAM ROAD, VSP-24.
Cell: 9246673914, 9985689421

EMMANUEL COLLEGE OF PHARMACY
Affiliated to JNTU GV & Approved by PCI, New Delhi
Thagarapuvalasa, Bheemili, Visakhapatnam
ADMISSION NOTICE
Candidates interested to join
D.Pharm B.Pharm M.Pharm
Course in our Pharmacy college for 2025-2026 are advised to contact college office.
Candidates who wish to change their options to our college from other Pharmacy colleges may also contact.
Note: candidates with or without APEAPCET and APPGECET can contact for admissions
Principal: 9502784259,9491606933

WANTED ACCOUNTANT
Experience with tally, excel & word. Attractive salary
WALK IN INTERVIEW
from: 16-11-2025 to 30-11-2025.
between 11:00 AM to 04:00 PM.
Sri Prasunamba Logistics Private Limited
10-27-2/3, Sampath Nilayam, Facor layout, waltair uplands, Opp. Four Points Hotel, Near Life style mall, Visakhapatnam
9248020388, 9248030388.
E-mail: shipping@sriprasunamba.in

BOOST YOUR BUSINESS ONLINE !
❖ WEBSITES ❖ ADS
❖ SOCIAL MEDIA ❖ LEADS
❖ BULK WHATSAPP
❖ YOUTUBE MONETIZATION
GROW FASTER WITH:
• Professional Website Development
• Daily Digital Promotions
• Lead Generation for Any Business
• Google / Facebook / Insta Ads
• Bulk WhatsApp Marketing
• YouTube Promotion & Monetization Support
Call Now: 8985431644
Limited Slots. Fast Results.

WALK-IN INTERVIEW
A Reputed construction company requirs the following positions for Vizag & Vizianagaram
PROJECT MANAGER
12 years. Industrial Experience
CIVIL ENGINEERS
3-5 yers/freshers
ACCOUNTANT
Tally and GST Experience
Above 3-5 years Experience
CIVIL SUPERVISIONS (Experience)
Interview on 16 th & 17th Nov at 10am- 4pm
Email Id: nemalainfrastructure@gmail.com
NEMALA INFRASTRUCTURE PVT LTD
D.No- 1-308/1, Shanthi Tallent School (Land Mark), 2nd Road Lankilapalem Ph: 8688451953

amrutha FERTILITY & IVF
Sector-10 MVP Colony, Visakhapatnam
సంతాన సాఫల్యత మరియు గైనకాలజీలో 20 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన డా॥ N.V. వసుధ గారి ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతికతతో, ఉన్నత ప్రమాణాలతో స్థాపించిన
"అమృత ఫెర్టిలిటీ & ఐ.వి.ఎఫ్."

Dr. N.V. VASUDHA
MD (Andhra Medical College)
DRM (KIEL, Germany)
Fertility Specialist
Gynecologist
Laparoscopic Surgeon
www.amruthaivf.com
SERVICES AVAILABLE
♦ OVULATION INDUCTION
♦ IUI
♦ IVF / ICSI
♦ TESE / ICSI
♦ SPERM / EGG / EMBRYO FREEZING
♦ SPERM / EGG / EMBRYO DONATION
♦ LASER ASSISTED HATCHING
♦ ANDROLOGY
♦ COMPUTER ASSISTED SEMEN ANALYSIS
♦ SPERM DNA FRAGMENTATION
♦ TESTICULAR BIOPSY
♦ VARICOCELE SURGERY
HYSTEROSCOPY / LAPAROSCOPY
For Appointment : 9216969123 / 9000018618

GAYATRI VIDYA PARISHAD
COLLEGE FOR DEGREE AND PG COURSES
(AUTONOMOUS)
(Affiliated to Andhra University, Accredited by NAAC and A Grade)
Visakhapatnam-530 017. Ph: 0891-2783722 & 2955084-85
Spot & Category - B (Management Quota)
Admissions into Under Graduate Programmes
After finalization of III Phase allotments by OAMDC, 2025 few vacancies are available in various Under Graduate Programmes, to be filled by the College under Spot & Category - B (Management Quota) admissions.

SPOT ADMISSIONS	CATEGORY-B ADMISSIONS
Date: 19-11-2025 (Wednesday) Time: 11.00 A.M.	Date: 17-11-2025 to 21-11-2025

Programme	Vacant Seats	EWS Vacant Seats	Category-B	Programme	Vacant Seats	EWS Vacant Seats	Category-B
B.Com Honours - Computer Applications	01	2	18	B.Sc. Honours - Artificial Intelligence	0	0	18
B.Sc. Honours - Computer Science	0	1	81	B.Sc. Honours - Electronics	0	0	09
B.Sc. Honours - Bio-Chemistry	10	03	09	B.Sc. Honours - Chemistry	0	0	09
B.Sc. Honours - Mathematics	0	01	09	B.B.A. Honours -	1	0	36
B.Sc. Honours -	0	0	18	B.B.A. Honours - Digital Marketing	03	02	18
B.Sc. Honours - Statistics	0	01	09	B.C.A. Honours -	03	0	18
B.Sc. Honours - Physics	01	01	09	B.B.A. Honours - Logistics Management	02	01	18
B.Sc. Honours - Micro Biology	0	0	09	B.Sc. Honours - Health Care Management	26	06	18

Candidates who have not taken admission anywhere so far are eligible for Spot Admission. The left-out vacancies will be filled in merit order in the qualifying examination. Candidates admitted under **Spot Admissions are not eligible for fee reimbursement by the Government and will have to pay the prescribed Tuition fee in full on their own**. Eligible candidates may be present at the Principal's office along with all original certificates and processing fee of Rs.500/- and applicable Tuition fee. EWS seats will be filled with candidates belonging to EWS Category on production of valid EWS Certificate issued by Government of Andhra Pradesh.
Date: 15-11-2025 SECRETARY&CORRESPONDENT

NAREDCO
VIZAG PROPERTY Fest 2025
Under the aegis of the Ministry of Housing and Urban Affairs, Govt. of India
నేడే ఆఖరి రోజు, 16 నవంబర్ 2025
సమయం: ఉ॥ 9 గం॥ ల నుండి సా॥ 9 గం॥ ల వరకు
మీ సొంతింటి కల సాకారానికి ఏకైక గమ్యస్థానం!
నరెడ్కో ప్రోపర్టీ ఫెస్ట్
నేడే సందర్శించండి
గంట గంటకు లక్కీ డ్రా
బంపర్ డ్రా

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మరియు చుట్టు ప్రక్కన ప్రధాన పర్యాటక ప్రాజెక్టులు మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి యొక్క మౌళిక చిత్రాన్ని ప్రదర్శిస్తోంది.
అపార్టుమెంట్లు | ప్లాట్లు | విల్లాలు | ఫామ్‌లాండ్‌లు
బ్యాంకులు | ఇంటీరియర్లు & బిల్డింగ్ మెటీరియల్
SCAN ME
గాదిరాజు పేలస్, బీచ్‌రోడ్, విశాఖపట్నం.
ప్రవేశం ఉచితం
ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్లు
SPONSORED BY
THE VALLEY
SBI HOME LOANS
Jaquar BATH + LIGHT
MEDIA PARTNER
ఈనాడు

(c) eenadu

రుషికొండ వద్ద 'వీ హోటల్'

రూ.75 కోట్లతో పర్యాటక శాఖతో ఒప్పందం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖకు చెందిన 'వీ హోటల్స్' సంస్థ శనివారం రాష్ట్ర పర్యాటక శాఖతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. సంస్థ ఆధ్వర్యంలో రూ.75 కోట్ల ఖర్చుతో రుషికొండ వద్ద ఫోర్‌స్టార్ హోటలు, కన్వెన్షన్ సెంటర్ నిర్మించనున్నారు. ఈ మేరకు సంస్థ ఎండీ గూడపాటి వినయ్‌కుమార్, రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, పర్యాటక శాఖ సంచాలకురాలు ఆమ్రపాలి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. సీఐఐ సదస్సు ప్రాంగణంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బాలాజీ సమక్షంలో ఒప్పందాలు జరిగాయి. 120 గదుల హోటల్, వెయ్యి మంది సామర్థ్యంతో కూడిన కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంతో దాదాపు 400 మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఎండీ వినయ్‌కుమార్ తెలిపారు.

మంత్రి దుర్గేష్ సమక్షంలో ఒప్పంద పత్రాలు ప్రదర్శిస్తున్న వీ హోటల్స్ ఎండీ గూడపాటి వినయ్‌కుమార్

రూ.670 కోట్లతో 'క్రెడెన్స్' ఒప్పందాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖకు చెందిన క్రెడెన్స్ రియాల్టీ సంస్థ నగరంలోని ఆనందపురం వద్ద రూ.670 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. శనివారం సీఐఐ సదస్సు ప్రాంగణంలో రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ సమక్షంలో రెండు వేర్వేరు ఒప్పందాలు జరిగాయి. ఆరు ఎకరాల విస్తీర్ణంలో 130 గదులతో కూడిన స్టార్ హోటల్‌తో పాటు, పది లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్పేస్‌తో కూడిన ప్రాంగణాలు అందుబాటులోకి రానున్నాయని క్రెడెన్స్ సంస్థ యజమానులు మన్నె పవన్‌కుమార్, డి.కిషోర్‌కుమార్ తెలిపారు. దాదాపు 6500 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.

మంత్రి లోకేశ్ సమక్షంలో ఒప్పంద పత్రాలు చూపుతున్న క్రెడెన్స్ రియాల్టీ యజమానులు పవన్‌కుమార్, కిషోర్‌కుమార్

సీఎం అభినందన

సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతంగా నిర్వహించిన విశాఖ జేసీ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌లను అభినందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. – ఈనాడు, విశాఖపట్నం

చంద్రబాబు, లోకేశ్‌కు ఆత్మీయ వీడ్కోలు

ఎన్‌ఏడీ కూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : నగరంలో రెండు రోజులపాటు జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా, ఐటీ శాఖమంత్రి నారా లోకేశ్ శనివారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. శనివారం రాత్రి విశాఖపట్నం నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలతో వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి వీడ్కోలు పలుకుతున్న అధికారులు

కౌన్సిలర్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాఖ కేంద్ర కారాగారంలో నడుస్తున్న డీ-అడిక్షన్ సెంటర్‌లో తాత్కాలిక పద్ధతిలో పని చేయడానికి మనస్తత్వ వేత్త/కౌన్సిలర్ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు తెలిపారు. సైకాలజీలో పట్టభద్రులై ఉండి ఇంగ్లిష్, స్థానిక భాషలలో ప్రావీణ్యం కలిగి ఒకటి నుంచి రెండేళ్ల అనుభవం కలిగి ఉండాలన్నారు. వయసు 21 నుంచి 30ఏళ్ల లోపు ఉండాలన్నారు. గుర్తింపు పొందిన సంస్థ నుంచి డీ-అడిక్షన్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు 2025 డిసెంబరు 1వ తేదీ లోపు దరఖాస్తులు పంపించాలని సూచించారు.

ప్రకటన

మా క్లయింట్ విశాఖపట్నం బస్తీ, మెయిన్ రోడ్డు ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఉన్న అరిహంత్ టవర్స్ ఫ్లాట్ నెం.101రు నందు నివసించుచున్న తటవర్తి సత్యనారాయణ గారి కుమారుడు వెంకట సత్యమోహనరావు గారు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ ఆస్తి, విశాఖపట్నం బస్తీ బాలయ్య శాస్త్రి లేఅవుట్ విశాఖ ప్యారడైజ్, ఫ్లాట్ నెం. 402 కాపురస్తులు శనగపల్లి గురునాథరావు గారి కుమారుడు శ్రీనివాస్ ఈయన భార్య గిరిజ వార్ల దగ్గర నుండి క్రియము పొందుటకు నిశ్చయించుకున్నారు.

కావున లోకులు ఎవరికైనను సదరు క్రయముపైగాని షెడ్యూల్ ఆస్తిపైగాని ఏవిధమైన హక్కు, తనఖా, ఛార్జి, కోర్టు డిక్రీ వగైరా ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ లగాయితు వారం దినములలోగా దిగువ ఉదహరించిన అడ్రసుకు తెలియజేయగలరు. అట్లు కానియెడల లోకులకి ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి మా క్లయింట్ సదరాస్తిని క్రయము పొందెదరు. గడువు పిమ్మట వచ్చినటువంటి ఆక్షేపణలు మా క్లయింటును బంధింపజాలవు.

షెడ్యూల్ యొక్క వివరములు

విశాఖపట్నం బస్తీ, అల్లిపురం వార్డు సూర్యాబాగ్ ఏరియా, బ్లాక్ నెం. 47, టి.ఎస్.నెం.1678లో ఉన్న శ్రీ ప్రభాకర్ అవెన్యూ నందు యావత్తు గ్రౌండ్ ఫ్లోర్, యూనిట్ నెం.1, 2 మరియు ఫస్ట్ ఫ్లోర్ యూనిట్ నెం.3 సెల్లార్లోని కారు పార్కింగ్‌తో సహితం గల ఆస్తికి హద్దులు: తూర్పు: రత్తల వరహాలమ్మకు చెందిన ఆస్తి, దక్షిణం: 40 అడుగుల మున్సిపల్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.92, ఉత్తరం: దసపల్లా హోటల్.

ఇట్లు... యం.కె.యస్. అసోసియేట్స్
న్యాయవాదులు:
ఎం.ఎస్. వెంకటేష్, ఎం.కె. శ్రీనివాస్, ఎం.కె. మాధవి, ఎం. కౌశిక్
సుభద్ర కమర్షియల్ కాంప్లెక్స్, బౌద్ధారా రోడ్డు,
విశాఖపట్నం విశాఖపట్నం-530001.
తేదీ.: 15-11-2025 సెల్: 9866668494

స్థిరాస్తి రంగం అభివృద్ధికి పూర్తి సహకారం

- బిల్డర్లు అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణాలు చేపట్టాలి
- నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్‌లో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు

నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కె.రామ్మోహన్‌నాయుడు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. బీచ్‌రోడ్డు గాదిరాజు ప్యాలెస్‌లో జరుగుతున్న నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్-2025 రెండో రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు స్టాళ్లను సందర్శించారు. భోగాపురం విమానాశ్రయం స్టాల్‌ను చూసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సొంతింటి కల నెరవేర్చడానికి నరెడ్కో తన వంతు తోడ్పాటు అందిస్తోందన్నారు. విశాఖను ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. గూగుల్ వంటి సంస్థలు విశాఖకు రావడం చిన్న విషయం కాదన్నారు. గూగుల్ రాకతో ఉత్తరాంధ్ర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. విమానయానశాఖ మంత్రిగా అవసరమైన అనుమతులు, సహకారం అందించినట్లు చెప్పారు. బిల్డర్లు, రియల్ ఎస్టేట్ సంస్థలు అంతర్జాతీయస్థాయి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. పరిశ్రమలు, స్థిరాస్తి రంగానికి ముఖ్యమంత్రి పూర్తి సహకారం అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా నరెడ్కో ప్రతినిధులు కేంద్రమంత్రికి వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. కార్యక్రమంలో భాగంగా రియల్ అడ్వైజర్ పేరిట ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ జగన్ హయాంలో స్థిరాస్తి రంగం కుదేలైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పుంజుకుందని పేర్కొన్నారు.

★ స్థిరాస్తి రంగం అభివృద్ధికి నరెడ్కో చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. నరెడ్కో ప్రతినిధులు పలుమార్లు తనను కలిసి వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలపై నివేదిక ఇచ్చారన్నారు. తద్వారా రియల్‌ఎస్టేట్ రంగానికి ఉపశమనం కల్పించామన్నారు. ఫలితంగా ఈ రంగం అభివృద్ధి చెందుతోందన్నారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు స్టాల్స్‌ను సందర్శించారు.

కార్యక్రమంలో పి.గన్నవరం, నెల్లిమర్ల ఎమ్మెల్యేలు జి.సత్యనారాయణ, లోకం మాధవి, నరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్, ఉత్తరాంధ్ర అధ్యక్షుడు రమేష్‌బాబు, విశాఖ అధ్యక్షుడు రాజశేఖర్, నరెడ్కో ప్రతినిధులు సుబ్బారావు, వెంకన్నచౌదరి, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

నిర్వాహకులతో మాట్లాడుతున్న మంత్రి పి.నారాయణ

స్టాల్స్ వద్ద సందర్శకులు

ఆకాశ్ రూపొందించిన స్వచ్ఛభారత్ ప్రాజెక్టు

జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

ఆరిలోవ , న్యూస్‌టుడే : శ్రీకృష్ణాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి పి.ఆకాష్ (జూనియర్ ఇంటర్) రూపొందించిన 'యూజ్ ఆఫ్ మ్యాథమెటికల్ మోడలింగ్ ఇన్ స్వచ్ఛభారత్' ప్రాజెక్టు జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైందని ప్రిన్సిపల్ వి.రత్నకుమారి తెలిపారు. ఈనెల 18 నుంచి 23వ తేదీ వరకు భోపాల్‌లో ఈ ప్రదర్శన జరుగుతుందన్నారు. గత ఏడాది పుదుచ్చేరిలో జరిగిన దక్షిణభారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఈ ప్రాజెక్టు ఉత్తమ అవార్డుకు ఎంపికైందన్నారు. విద్యార్థి ఆకాశ్‌తోపాటు ప్రాజెక్టు తయారీకి సహకరించిన ఉపాధ్యాయుడు సంపతిరావు లక్ష్మణరావు జాతీయ ప్రదర్శనకు బయలుదేరి వెళ్లారని పేర్కొన్నారు.

త్వరలో అందుబాటులోకి ఆటోమేటిక్ ఫిట్‌నెస్ కేంద్రం

మాధవధార, ఆనందపురం, న్యూస్‌టుడే: గంభీరంలో జరుగుతున్న ఆటోమేటిక్ ఫిట్‌నెస్ కేంద్రం పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఫిట్‌నెస్ కేంద్రం, డ్రైవింగ్ ట్రాక్‌ను శనివారం ఆయన పరిశీలించారు. మిషనరీ పనులు మాత్రమే పెండింగులో ఉన్నాయని త్వరలోనే పూర్తి చేయనున్నట్లు రవాణా శాఖ అధికారులు మంత్రికి తెలియజేశారు. నూతనంగా ప్రారంభమైన అధునాతన డ్రైవింగ్ ట్రాక్‌పై సెన్సార్ల విధానం ఏ విధంగా అమలు జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ జేటీసీ ఎస్.వెంకటేశ్వరరావు, జిల్లా డీటీవో ఆర్.సి.హెచ్.శ్రీనివాస్‌తో పాటు పలువురు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోమేటిక్ ఫిట్‌నెస్ కేంద్ర ప్రాంగణంలో పరిశీలిస్తున్న మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డి, తదితరులు

ఘనంగా జన జాతీయ గౌరవ దివస్

ఏపీ గిరిజన సంక్షేమ శాఖ ట్రైబల్ కల్చరల్ అండ్ ట్రైనింగ్ మిషన్ (టీసీఆర్ అండ్ టీఎమ్) ఆధ్వర్యంలో రుషికొండలోని ఓ కన్వెన్షన్ హాల్లో జరిగిన జన జాతీయ గౌరవ దివస్ ముగింపు ఉత్సవాలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు. చిత్రంలో రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి, అధికారులు – న్యూస్‌టుడే, సాగర్‌నగర్

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION

Tender Notice No.16/APMSIDC/2025-26, Dt.14.11.2025

Tenders are invited for 4 Nos works (ECV 66.2 Lakhs), of submission Close date:24.11.2025 @5.30PM for further details please Contact Ph.No. 8978680793.

Technical Officer, APMSIDC Division, Visakhapatnam

నేడు రక్షణగిరిపై క్రీస్తు మహోత్సవం

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : నగరంలోని జ్ఞానాపురం రక్షణగిరి పుణ్యక్షేత్రంపై ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహించిన మహోత్సవ నవదిన, స్వస్థత ప్రార్థనలు శనివారంతో ముగిశాయి. ఆదివారం క్రీస్తు మహోత్సవం నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా నుంచి ఆర్‌సీఎం క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు. పునీత పేతురు ప్రధాన దేవాలయం విచారణ గురువులు, పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బైబిల్ ఉజ్జీవ సభ జరుగుతుంది. 4.30 గంటలకు క్రీస్తు ప్రభువు మహోత్సవ స్వరూప తేరుతో విశ్వాసులు పురవీధుల్లో ప్రదక్షిణ నిర్వహిస్తారు. విశాఖ అగ్రపీఠాధిపతులు డాక్టర్ ఉడుమల బాల మహోత్సవ సమష్టి దివ్యపూజబలిని అర్పిస్తారు.

క్రీస్తుప్రభువు స్వరూపం



విశ్వాసులు ప్రార్థనలు నిర్వహించే మండపం

ఈఎన్‌సీ టెక్నికల్ చీఫ్‌గా రియర్ అడ్మిరల్ గౌతమ్ మార్వాహ

సింధియా, న్యూస్‌టుడే : ఈస్టర్న్ నేవల్ కమాండ్‌కు చీఫ్ స్టాఫ్ (టెక్నికల్) అధికారిగా రియర్ అడ్మిరల్ గౌతమ్ మార్వాహ నియమితులయ్యారు. ఈయన 1992లో ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా నేవీలో చేరారు. ఐఎన్ఎస్ గోమతి, ఐఎన్ఎస్ నిర్ఘాత్, ఐఎన్ఎస్ త్రిశూల్, ఐఎన్ఎస్ తల్వార్ శ్రేణి నౌకల్లో సమర్థంగా విధులు నిర్వహించడంతో ఆయనకు 2021లో విశిష్ట సేవా పతకం కూడా దక్కింది.

పోర్టును సందర్శించిన విదేశీ బృందాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రష్యా, నేపాల్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలు శనివారం విశాఖ పోర్టు అథారిటీ(వీపీఏ)ని సందర్శించాయి. నేపాల్ బృందానికి ఆ దేశ పరిశ్రమలు, వాణిజ్యం, సరఫరాల శాఖ మంత్రి అనిల్‌కుమార్ సిన్హా నాయకత్వం వహించగా, బృందంలో ఆ దేశ పరిశ్రమలు, వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి బిపిన్ ఆచార్య, సరఫరాల మంత్రిత్వశాఖ ప్రతినిధి తరకరాజ్ భట్ట, తదితరులు ఉన్నారు. రష్యా నుంచి వచ్చిన మరో బృందంలో 11 మంది సభ్యులు ఉన్నారు. ఆయా బృందాలకు పోర్టు అధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. పోర్టులో సదుపాయాలు, మౌలిక వసతులు, యాంత్రీకరణ చర్యలు, సరకు ఎగుమతి, దిగుమతి, వ్యాపార కార్యకలాపాలు, పెట్టుబడి అవకాశాలు... తదితర అంశాలపై బృంద సభ్యులు ఆరా తీశారు.

పోర్టులో నేపాల్ ప్రతినిధులు

'ట్రాక్'లో పెట్టారు.. చాకచక్యంగా పట్టారు..

సింధియా, న్యూస్‌టుడే : ఆరేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతున్న ఓ నిందితుడు ఎట్టకేలకు శనివారం పోలీసులకు చిక్కాడు. దీనికి సంబంధించి మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లాకు చెందిన బి.జె. కబాసి లారీడ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. 2020 ఫిబ్రవరి 13న కోరమాండల్ కంపెనీలో లోడింగ్ కోసం సంస్థ నాలుగో గేటు వద్ద లారీని పెట్టాడు. కంపెనీ సెక్యూరిటీ గార్డులు లారీని తనిఖీ చేయగా 50 కేజీల గంజాయిని గుర్తించారు. మల్కాపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు రాక తెలుసుకున్న డ్రైవర్ కబాసి పరారయ్యాడు. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు ఒడిశాకు వెళ్లినా.. ఆ సమయంలో స్థానిక పోలీసులు సహకరించకపోవడంతో నిందితుడిని పట్టుకోవడం సాధ్యం కాలేదు. ఇటీవల నగర సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో మన పోలీసులు మళ్లీ అక్కడకు వెళ్లగా.. నిందితుడు దొరకలేదు కానీ.. కుటుంబ సభ్యులు, స్థానికులతో మాట్లాడారు. దీనివల్ల కబాసీ పల్నాడు జిల్లా మాచర్లలో లారీడ్రైవర్‌గా పనిచేస్తున్నట్టు తెలిసింది. పోలీసులు తన కోసం గాలిస్తున్న విషయం తెలుసుకున్న నిందితుడు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తూ గాజువాక వచ్చాడు. శనివారం కోర్టు సమీపంలోకి రాగా.. అప్పటికే అతని చరవాణిని ట్రాక్‌లో ఉంచిన పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసుని సీఐ అప్పారావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్డ్	199	224
స్కిన్‌లెస్	226	234

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రామలక్ష్మణ జంక్షన్ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా - 532001

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయబడినది.

[illegible]

తేదీ: 14-11-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: శ్రీకాకుళం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, ఇ.నెం.5-9-76, 2వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్డు, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ - 500001. E-mail ID: team4samb.sec@sbi.co.in

అధీకృత అధికారి మొబైల్ నెం.లు : 90008 90579, 88852 58865
ఆస్తి తనిఖీ & వివరముల కొరకు శ్రీ ఎస్.వి. రమణ, మొబైల్ నెం.94415 30868

[See to rule 8 (6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేదీ : 17-12-2025, సమయం : ఉ. 11.00 గంటల నుండి సా. 04.00 గంటల వరకు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : తేదీ:17-11-2025 నుండి 17-12-2025 వరకు ఉ.10.00 గంటల నుండి సా. 04.00 గంటల వరకు

[illegible]

రిజర్వు ధర : రూ.9,99,00,000/- ధరావత్తు : రూ.99,90,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

[illegible]

తేదీ: 13-11-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్, సికింద్రాబాద్

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
కాంత

స్క్రీన్-2
ది గర్ల్‌ఫ్రెండ్

పౌరగ్రంథాలయంలో నేడు సాహిత్య సదస్సు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి సినీయేతర సాహిత్యం పేరిట ఆదివారం సాయంత్రం పౌరగ్రంథాలయంలో ప్రత్యేక సాహితీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని విశాఖ రసజ్ఞ వేదిక అధ్యక్షులు డాక్టర్ గండికోట రఘురామారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో చెరుకువాడ సత్యనారాయణ ప్రసంగిస్తారని, సాహితీ ప్రియులు హాజరుకావాలని కోరారు.

సీఎంను కలిసిన వీఎంఆర్డీఏ కమిషనర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల ఆయన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న తేజ్‌భరత్

వాలిపోయిన స్తంభాలతో భయం.. భయం

ఏ క్షణం కూలిపోతాయోనని స్థానికుల ఆందోళన

వేపగుంట, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నేలకొరిగిన వృక్షాలు, స్తంభాలు తొలగించినా.. సగం వాలిపోయి పడిపోవడానికి సిద్ధంగా ఉన్న వాటిని మాత్రం పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

▮వేపగుంట, నరవ జడ్పీ పాఠశాలల వద్ద రెండు భారీ వృక్షాలు పక్కకు ఒరిగి ఉన్నాయి. అవి ఏ సమయంలో పడిపోతాయోనని విద్యార్థులు, తల్లిదండ్రులు భయపడుతున్నారు. వేపగుంట సమీపంలో ఓ చెట్టు పక్కనున్న షెడ్డు ఆధారంగా ఉంది. ఓ క్షణమైనా అది పడినట్లయితే సమీప వంటశాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని నిర్వాహకులు అంటున్నారు.

▮పాతగోశాల- గోపాలపట్నం, వేపగుంట-పురుషోత్తపురం రహదారుల్లో కొన్ని చెట్లు బాగా వాలిపోయి ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు వార్డుల్లో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.

▮లక్ష్మీనరసింహనగర్ గెడ్డ పక్కన ఓ విద్యుత్ స్తంభం ఏకంగా వాలిపోయి ఓ చెట్టు ఆధారంగా నిలబడి ఉంది. వేపగుంట-పినగాడి మార్గంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా మరొక విద్యుత్ స్తంభం సగం వరకు వాలిపోయి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు.

లక్ష్మీనరసింహనగర్ కాలనీ గెడ్డ వద్ద విద్యుత్ స్తంభం ఇలా..

పరిశీలించి చర్యలు తీసుకుంటాం : నేలకొరిగిన చెట్లు, స్తంభాలు తొలగించాం. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న వాటిపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో స్థానికులు కూడా సహకరించి సంబంధిత సమాచారం అందిస్తే ప్రమాదకరంగా ఉన్న వాటిని యుద్ధప్రాతిపదికన తొలగిస్తాం. విద్యుత్ స్తంభాల విషయంలో సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తాం. –శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలంలోని బల్జిపాలెం-నారపాడు రహదారిపై గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. –మామిడి శంకరరావు, బల్జిపాలెం, ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. –పి.పద్మజ, ఎంపీడీవో, సబ్బవరం

?: సబ్బవరం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు వెళ్లే మార్గంలో వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి పాదచారులు, వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. –కె.రామచంద్రరావు, సబ్బవరం, ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. –బి.సూర్యకుమారి, ఎంపీపీ, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: శ్రీనివాసనగర్‌లోని ప్రధాన కాలువలు శుభ్రతకు నోచుకోలేదు. –రాజారావు, శ్రీనివాసనగర్, ✓: కాలువలను వెంటనే శుభ్రం చేయిస్తాం. –వెంకటస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 95వ వార్డు పరిధిలోని రత్నగిరినగర్‌లో 25కు/1/3 స్తంభానికి ఉన్న వీధిదీపం పనిచేయక పోవడంతో రాత్రివేళలుగా వెలగక రాత్రివేళ కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. –డి.ఆనందరావు, రత్నగిరినగర్, ✓: మీ ప్రాంతంలో వెంటనే వీధిదీపానికి త్వరలో మరమ్మతు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. –సోమేశ్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 95వ వార్డు

వైకాపా నేత కొండారెడ్డి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

ఈనాడు – అమరావతి: ఎండీఎంఏ కేసు సమగ్ర దర్యాప్తునకు విజయవాడ పోలీసులు సిద్ధమయ్యారు. మధుసూదన్‌రెడ్డి అలియాస్ మ్యాడీ అరెస్టుతో వచ్చిన కీలక సమాచారం ఆధారంగా పోలీసులు ముందుకు వెళ్లనున్నారు. మూలాలు విశాఖలో ఉండడం, వైకాపా విద్యార్థి నేత కొండారెడ్డి పేరు వెలుగులోకి రావడంతో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వైకాపా నేతను నిందితుడిగా చేర్చారు.

నెల్లూరు కారాగారంలో లోహిత్ విచారణ...: విశాఖకు చెందిన లోహిత్ యాదవ్‌ను రెండు నెలల కిందట ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. లోహిత్ పుట్టినరోజున పార్టీలో వాడేందుకు ఎండీఎంఏ తీసుకెళ్తూ శ్రీవాత్సవ్, హవీలా విజయవాడలో పట్టుబడ్డారు. కొండారెడ్డి బృందంలో లోహిత్ కీలక వ్యక్తి. ఈ పార్టీకి వైకాపా నేత కూడా రావాల్సి ఉంది. విచారణలో మ్యాడీ వెల్లడించిన వివరాల ఆధారంగా నిందితులను మళ్లీ విచారించనున్నారు. ఈమేరకు లోహిత్‌ను నెల్లూరు జైలులో ఒక రోజు కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో సోమవారం విచారించనున్నారు. ఇప్పటికే నిందితుడి కాల్‌డేటా విశ్లేషించారు.

విశాఖలో మూలాలు...: ఈ కేసులో డ్రగ్ వినియోగించే వారంతా విశాఖ నగరం వారే. దీంతో విశాఖలో మూలాలు వెలికి తీసేందుకు ఇంటరాగేషన్‌లో లోహిత్ యాదవ్ చెప్పే వివరాలు కీలకం కానున్నాయి. నిందితుడి కాల్‌డేటాలో పలువురి నెంబర్లు ఉన్నాయి. వీటి గుట్టు బయటకు లాగనున్నారు. ఈ విచారణ ద్వారా మరికొందరి పేర్లు వస్తాయని భావిస్తున్నారు. విశాఖలో వీరి స్నేహితులు దాదాపు 20 మంది వరకు డ్రగ్స్ వాడేవాళ్లు ఉన్నారని అరెస్టు చేసిన అనంతరం విచారణలో వెల్లడించాడు. విశాఖకు చెందిన మరో స్నేహితుడు స్వరూప్ రాజ్.. మ్యాడీని పరిచయం చేశాడని ఇంటరాగేషన్‌లో చెప్పాడు. దీంతో స్వరూప్‌ను కూడా నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలోకి వెళ్లాడు.

బిర్సాముండా స్ఫూర్తి ప్రదాత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: జననాయక్ బిర్సాముండా జయంతిని ఏయూ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం ఆవరణలో బిర్సాముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. బ్రిటిష్ వారిపై ఆయన చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూలోని గిరిజన ఉద్యోగులు పాల్గొని బిర్సా ముండా ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు.

బిర్సాముండా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రెక్టార్ కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య రాంబాబు తదితరులు

18న మహిళల భద్రతపై సదస్సు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 18న 'మహిళల భద్రత సాధనలో పరిపాలన మార్గదర్శకం' అంశంపై ఉన్నత స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ.పల్లవి తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు శ్రీరామినేని కోదండరామయ్య సెమినార్ హాల్‌లో సదస్సు జరుగుతుందన్నారు. మహిళల భద్రతకు సంబంధించి జాతీయ వార్షిక నివేదిక సూచీలో విశాఖపట్నం దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం మహిళల భద్రత, పట్టణ పరిపాలనకు ఒక జాతీయ ప్రామాణికంగా నిలిచిందని పేర్కొన్నారు.

ఆచార్య ఎ.పల్లవి

దేవాదాయ శాఖ మంత్రికి ఆహ్వానం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి హాజరుకావాలని ఈఓ కె.శోభారాణి కోరారు. శనివారం ఆమె అమరావతిలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ఆహ్వానపత్రిక అందించి, ఉత్సవ ఏర్పాట్లపై వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు.

మంత్రి రామనారాయణరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఈఓ శోభారాణి

17న కోలాటం పోటీలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం లింగాల తిరుగుడు ఆలయంలో ఈనెల 17న శివునికి ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయని ఈవో మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న సమారాధన, ఉదయం 9 గంటల నుంచి కోలాటం పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు, ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

నూతన నియామకం

వేపగుంట, న్యూస్‌టుడే: 88వ వార్డు తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జిగా సత్తివానిపాలెనికి చెందిన ఒమ్మి సత్యం నియమితులయ్యారు. ఇటీవల జరిగిన గ్రామ, వార్డు కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, పార్టీ పరిశీలకులు కోరాడ రాజబాబు ఒమ్మి సత్యంకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యంను స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు శనివారం అభినందించారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

వేపగుంట, న్యూస్‌టుడే: బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న మోక్షిత అనే బాలికకు శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం రూ.13,500 ఆర్థిక సహాయం అందజేశారు. సంబంధిత మొత్తాన్ని కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు చేతులమీదుగా సంబంధిత కుటుంబానికి అందజేశారు.

సబ్బవరం మండలంలో ఆధార్ శిబిరాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో ఆధార్ క్యాంపుల షెడ్యూలును ఎంపీడీవో పి.పద్మజ వెల్లడించారు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు సబ్బవరం ఆర్కిడ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల, ప్రతిభా విద్యాలయం, గుల్లేపల్లి అక్షర పబ్లిక్ స్కూల్, సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో; 20 నుంచి 22 వరకు సబ్బవరం బ్రిడ్జ్ టిన్స్ విద్యా నికేతన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సన్‌రిడ్జ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, బోదువలస రిషి విద్యాలయం; 24 నుంచి 26 వరకు సబ్బవరం ఎస్.కె.ఎం.ఎల్.కళాశాల, గురుకుల పాఠశాల, కస్తూర్బా విద్యాలయం, మదర్ పబ్లిక్ స్కూల్లో ఈ శిబిరాలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు.

అలరించిన 'వినోదాల వల్లరి'

సీతంపేట, న్యూస్‌టుడే: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో క్రియేటివ్ కామెడీ క్లబ్ ఆధ్వర్యంలో 'ప్రత్యేక వినోద వల్లరి' పేరుతో లఘు నాటికలు ప్రదర్శించారు. ముందుగా గాయకులు కొనతా సురేశ్, టి.లక్ష్మీ ప్రసాద్, వి.రామ్‌కుమార్ భక్తి, పేరడి, హిందీ గీతాలు పాడి అలరించారు. మేడా మస్తాన్ రెడ్డి, సుప్రియ చేసిన రేలంగి-రాజసులోచన సినీ హాస్య గీత నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సత్యదేవుని వ్రతం.. సంకల్ప ఫలప్రదం

ఆలయాల్లో సామూహిక పూజలు

పెందుర్తి ప్రశాంతినగర్‌లో..

రాంపురంలో రమా సత్యనారాయణ స్వామి

పెందుర్తి రాజుచెరువు వద్ద హిమలింగం

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తిక మాసం పురస్కరించుకుని శనివారం పెందుర్తి మండలంలోని పలు దేవాలయాల్లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీలు ఏర్పాట్లు పర్యవేక్షించాయి. ▼ పెందుర్తి వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడి సన్నిధిలో ఈ వ్రతాలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యుల నేతృత్వంలో నిర్వహించిన ఈ వ్రత పూజను మేయర్ పీలా శ్రీనివాసరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు కార్తిక దీపారాధన చేశారు. అర్చకులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ▼ పెందుర్తి ప్రశాంతినగర్ స్వయంభూ లింగాల మల్లికార్జున స్వామి దేవాలయంలోనూ ఈ వ్రతాలు జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ▼ పెందుర్తి మండలం సాధూ మఠం సమీప శ్రీరమా సత్యనారాయణ స్వామి దేవాలయం ప్రధానార్చకులు మురళీశర్మ ఆధ్వర్యంలోనూ ఈ వ్రత పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. ▼ పెందుర్తి రాజుచెరువు ప్రాంతంలో జరుగుతున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో భాగంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ఘనంగా జరిగింది. తితిదేకు చెందిన పండితులు కేశవ రత్నాకర్ శర్మ కల్యాణం జరిపించారు.

వేంకటాద్రిపై భక్తుల దీపారాధన

జ్యోతి వెలిగించి వ్రత పూజ ప్రారంభిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

అన్నదాన సత్రం నిర్మాణానికి శంకుస్థాపన

కృష్ణానగర్ (వేపగుంట), న్యూస్‌టుడే: కృష్ణానగర్ దుర్గామల్లేశ్వర సహిత అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నపూర్ణేశ్వరి అన్నదాన సత్రం మూడంతస్థుల భవన నిర్మాణ పనులకు శనివారం భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు శనివారం శంకుస్థాపన చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు దొంతుకుర్తి పద్మనాభశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గణపతి పూజ, అనంతరం శంకుస్థాపన చేశారు. యర్రా నాగరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, ముమ్మన దేముడు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం కలిగట్ల సుమిత్రాదేవి, సబ్బవరపు ఈశ్వరరావు, నాగిశెట్టి అప్పారావు పర్యవేక్షణలో సుమారు వెయ్యి మందికి అన్నప్రసాద వితరణ చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఘనంగా అన్న సమారాధన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ గణేశ్‌నగర్‌లోని అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త రమణ ఆధ్వర్యంలో అర్చకులు మణికంఠుడికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం నిర్వహించిన అన్నసమారాధనను పెందుర్తి పీఏసీఎస్ అధ్యక్షుడు అయితి సింహాచలం నాయుడు ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

గాంధీనగర్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు సింహాచలంనాయుడు, తదితరులు

రంగోత్సవ్‌లో విద్యార్థుల ప్రతిభ

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: ముంబైకి చెందిన రంగోత్సవ్ సంస్థ ఆన్‌లైన్‌లో నిర్వహించిన జాతీయ రంగోత్సవ్ పోటీల్లో స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రధానోపాధ్యాయిని కవిత తెలిపారు. పాఠశాల నుంచి 330 మంది విద్యార్థులు పాల్గొనగా 89మంది అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డీన్ రమాదేవి సంబంధిత విద్యార్థులను అభినందించారు.

ప్రశంసాపత్రాలు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పెందుర్తి మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కార్యాలయ ఆవరణలో అధికారులు, సిబ్బంది పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో వ్యర్థాలు తొలగించాక అందరూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు.

పెందుర్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుభ్రత పనులు చేస్తున్న అధికారులు, సిబ్బంది

శ్రీనివాసుడికి తోమాల సేవ

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడి సన్నిధిలో శనివారం తోమాల సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు చేపట్టారు. వివిధ వర్ణాల పుష్పాలు, తులసిమాలలతో అలంకరించి సహస్రనామార్చన వేడుకగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కలియుగ దైవాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

విశేష పుష్పాలంకరణలో స్వామివారు

ఘనంగా ఏకాదశి పూజలు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తిక ఏకాదశి పూజలు శనివారం ఘనంగా జరిగాయి. అర్చకులు ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు, స్వర్ణపుష్పార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

పూజలందుకున్న కల్యాణవేంకటేశ్వరస్వామి

వేపగుంట శివాలయం మెట్టపై..

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట శివాలయం మెట్టపై గల ఉమామహేశ్వరస్వామి ఆలయంలో కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శివకల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గంట్ల దేముడు, అర్చకులు సోమేశ్వరశర్మ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

ఆలయ వార్షికోత్సవాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక శిర్డీ సాయి బాబా ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, తదితర నాయకులు బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం పోటీలను అతిథులు ప్రారంభించారు. నిర్వాహకులు మళ్ల కోటేశ్వరరావు విజేతలకు నగదు బహుమతులు అందించారు. అనంతరం ఊరేగింపు, హారతి కార్యక్రమాలు జరిగాయి.

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: లంకెలపాలెం మారుతీ కూడలిలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. తర్వాత వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఊరేగింపు చేపట్టారు. స్థానిక నాయకులు, కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకున్న ఆంజనేయస్వామి

వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రినాథుడి సన్నిధిలో శనివారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో సహస్ర నామార్చన చేపట్టారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పరవాడ, (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి శ్రీభూదేవి సమేత అభయ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన నాగ అప్పారావు, లోవకుమారి దంపతులు రూ. 10,116 విరాళంగా అందజేశారు. సంబంధిత మొత్తాన్ని చెక్కు రూపంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బి.రామ గోవిందరావు తదితరులకు అందించారు.

విరాళం అందిస్తున్న నాగఅప్పారావు, లోవకుమారి దంపతులు

23న సత్యసాయి జయంత్యుత్సవం

సబ్బవరం, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి జయంత్యుత్సవం ఈనెల 23న సాయినగర్ కాలనీలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆరోజు ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, జిల్లా సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు అప్పలనాయుడు అతిథులుగా హాజరవుతారన్నారు. నగర సంకీర్తన తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్రాల పంపిణీ, మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం ఊరేగింపు, మంగళహారతి జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

మురుగుతో సహవాసం.. పట్టించుకోని యంత్రాంగం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: రహదారిపై మురుగు నీరు చేరి పది రోజులైనా ఎవరూ పట్టించుకోలేదని జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి ఆరో లేఅవుట్‌లోని ప్రధాన రహదారిపై భూగర్భ మురుగు నీటి వ్యవస్థ మ్యాన్‌హోల్ మరమ్మతులకు గురైంది. అందులో నుంచి బయటకు వస్తున్న మురుగు నీరు రోడ్డుపైకి చేరి దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ▮జీవీఎంసీ 95వ వార్డు పాపయ్యరాజుపాలెం సమీప గొల్లవిల్లివానిపాలెం సాయిసౌధ నగర్-2 కాలనీలో మూడు నెలలుగా కాలువలు శుభ్రం చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీయకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. మట్టి, రాళ్లు పేరుకుపోయి మురుగు ముందుకు కదలక దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నట్లు నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రధాన రహదారిపై నిలిచిన యూజీడీ వ్యర్థ జలాలు

ఘనంగా సాహితీ సమ్మేళనం

పెందుర్తి గ్రంథాలయంలో సత్కారం పొందిన సాహితీవేత్తలతో అతిథులు, నిర్వాహకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం సాహితీ సమ్మేళనం ఘనంగా జరిగింది. గ్రంథాలయాధికారిణి బి.చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులు, రచయితలు రెడ్డి రామకృష్ణ, కోరాడ నరసింహారావు, కేవీఎస్ నరసింహంలను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు సత్కరించారు. తొలుత వారంతా తమ తమ అభిప్రాయాలు వెల్లడించారు. గ్రంథాలయాభివృద్ధి కమిటీ ప్రతినిధులు పి.భూలోకరావు, కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను మండల విద్యాశాఖాధికారి-1 ఎస్.లక్ష్మణరావు ప్రారంభించి పుస్తక పఠనం వల్ల లభించే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వరప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు, గ్రంథాలయాధికారిణి శిరీష, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పరవాడ(సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ శాఖాగ్రంథాలయంలోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. అతిథులు బాలబాలికలనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు సాయంత్రం పూట గ్రంథాలయంలో ఓ గంట సేపు పుస్తకాలు, దినపత్రికలు చదివితే జ్ఞాన సంపద పెరుగుతుందన్నారు. గ్రంథాలయాధికారి కేవీ లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న ఎంఈవో-I లక్ష్మణరావు, గ్రంథాలయాధికారిణి శిరీష, విద్యార్థులు

పరవాడ శాఖా గ్రంథాలయంలో..

ముగిసిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న అతిథులు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ ఐకాన్ స్పోర్ట్స్ హబ్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 బాల బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం ముగిశాయి. ఉమ్మడి విశాఖ జిల్లా డీఈఈవో ఉమారాణి అధ్యక్షతన గడచిన రెండు రోజులుగా జరిగిన ఈ పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభావంతులను ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున దిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అనకాపల్లి జిల్లా డీఈవో ఎం.వినోద్‌బాబు తదితర అతిథులు విజేతలకు బహుమతులు అందించి అభినందించారు.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

DRIVING SCHOOLS

Leo Lady Driving School. 2 & 4 Wheeler in easy tips. Professional Lady Instructor. Pickup & Drop Ph. 9866372668

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUSINESS OFFER

Start Export Business Without Investment, Earn Monthly Good Income. SMS/Whatsapp Address: 98421 16924.

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

Nanoflows AI Software Technologies Ph: 8019358855, 8019658855. Gen AI ఆటోమేషన్స్ ద్వారా మీ సోషల్ మీడియా,డిజిటల్ మార్కెటింగ్, వెబ్‌సైట్లు మరియు యాప్స్‌ను ఆటోమేట్ చేసుకోండి. AIతో 10X వేగంగా మీ గ్రోత్‌ను పెంచుకోండి.

క్లాత్, గుడ్డ సంచులు హోల్‌సేల్‌గా చాలా తక్కువ ధరకే అమ్మబడును. మార్కెటింగ్ చేసుకునేవారికి చాలా మంచిలాభాలు కలుగును. (ప్లాస్టిక్ నివారణ వలన) 8121760605.

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీ అభి నోట్‌బుక్స్ డీలర్‌షిప్ ప్రాంతాలవారిగా ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించండి. 9542430666.

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years Warrantyతో వేయబడును. C: 8074323184.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

SOLAR PRODUCTS

మీ ఇంటికి సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్ తక్కువ ధరకే! విద్యుత్ బిల్లులు తగ్గించండి – సబ్సిడీ లభ్యం. Contact: 8885555867, 7993538484

BUILDING CONSTRUCTION

LRS FRESH APPLICATIONS BPS AWARENESS LICENSED CIVIL ENGINEER N. SAMPATH REDDY (Regd.) ✆ 9908613579 9989966440

Premium Quality Constructions for Duplex, Villas Indp. Houses & Apartments with Modern Interiors. ✆ 9676762671.

AAvinash PROPERTIES
PREMIUM PLOTS AT PRIME LOCATIONS
R. TALLAVALASA Commercial VMRDA Approved Plotwith 80"ft road facing, behind SASI College 266 sq. yds.
TAGARAPUVALASA Y Jn. Commercial VMRDA Approved Plots, NH-5 facing 183 & 366 sq. yds.
Vzm Road NH facing plots Ready to construct useful for duplex, hostel, commercial purpose etc.
Ph: 9992273747, 9866844433

SRI SURYA CONSTRUCTIONS GATED COMMUNITY
@ CHINNAMUSHIDIWADA, VISAKHAPATNAM
2 BHK-1135 Sft, 3 BHK-1550, 1450 Sft FLATS
Ready to Move
3899/- PER SFT.
9652 33 4448 | 8358 88 5999

VIZAG TDR BPS
Contact for BPS PLAN APPROVALS
PILLA BRAHMAJI RAO
Rtd. BUILDING INSPECTOR
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

GAJANAND CEMENT PRODUCTS
❖ COMPOUND WALL (PRECAST)
❖ BENCHES ❖ COVER BLOCK
❖ MANHOLE COVERS
❖ DOOR & WINDOW FRAMES
❖ VENTILATORS
❖ BOUNDARY POLE
7382013413
8200236184

Sahithya Infras(R) an ISO Certi. Co. Indv. విల్లాస్, డూప్లెక్స్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్‌తో 1400/-PerSft. 9346843006.

BPS/ LRS Files Online చేసి approved చేయబడును. Smart City Service. Cont.: 7901087869, 9398934906.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

ARCHITECT & ENGINEERS

LRS & BPS of Plots & Buildings Undertaken Krishi Engineers having 35 Years of Exp. Call: 6300169329, 9848139088.

WATER PROOFING

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్‌: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర ఉన్న స్పెషల్ కెమికల్ ఫార్ములాతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

27 సం॥ Exp తో పాత, కొత్త వాల్ క్రాక్స్, చెమ్మలు, స్లాబ్, ట్యాంక్, బాత్‌రూమ్‌లీకేజ్, ప్రెజర్ గ్రౌంటింగ్, చెదలు, బొద్దింకలు, పెస్ట్‌కంట్రోల్, గ్యారంటీ 9676276693

శ్రీసాయి వాటర్ ప్రూఫ్ వర్క్స్ గ్యారెంటీతో మీ బాత్‌రూం లీక్స్, వాటర్ ట్యాంక్ లీక్స్, వాల్‌క్రాక్స్, స్లాబ్ లీక్స్ వర్క్ ఫెయిల్ అయితే డబ్బులు వాపస్. ✆ 9701107676.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

TUITIONS

Tuitions Expert Coaching 1)Maths, Phy. & Chem. VI-Xth in S'dhara 2)Inter Chem NEET Classes in Madhavadhara *Home Tuition also Ct. 9989096628, 9949150145, 9966611895.

HOME TUITIONS

Elite Home Tuitions CBSE/ ICSE/ State 1std to10th, Inter +1,+2 All Subjects& Polytechnic best faculty is Provided ✆9490769067

FINANCIAL SERVICES

Unsecured Business Loans, 100% Housing Mortgage Takeover, Dairy, Poultry, Industry, PMEGP, Private Finance on Buildings. ✆ 70324 93394.

All type of funds: Mortgage (any prop, with/without income) Projects, subsidy, takeover, startup, Cheq fin for Busi/High Salary. Low int. Ct. 9019388175.

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396 999 669.

WANTED

FINANCE INVESTMENT
Required Financial Investment Rs.5 to 6 Crores on Profit Sharing basis interested Persons may send a mail to our company
nsealingservices@gmail.com

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution, Safe & Genuine (Govt. Licenced) SPL. in Termite & Cockroach. Coastal Pest Control. ✆ 7416532121, 8121219307.

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ✆ 9246717108.

INDUSTRY

భారీపరిశ్రమలోని ఉపయోగించని/ పనికిరాని యంత్ర పరికరాలు కొనబడును. ఏదైనా పరిశ్రమ అమ్మాలని/ కొనాలని ఉన్నా సంప్ర॥ amaravati.hyd26@gmail.com ✆ 94403 78266.

PERSONAL INTEREST COURSES

MUSIC & DANCE CLASSES

కర్ణాటక సంగీతం గాత్రం, అన్నమాచార్య కీర్తనలు నేర్పబడును. పరీక్షలకు పంపబడును Sarada, NAD Ascent కాలేజీ ముందర. 9492456573

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

శ్రీవైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్, హాస్పిటల్, హోమ్ నర్సింగ్, బేబికేర్, ఫిజియోథెరపీ, A/C, Non A/C @ MVP/ సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M.పాలెం. నరసింహారెడ్డి: 9676000633

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ'వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9290635086, 9248445591

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసి రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. 8919106992, 9059595022

GVR హోంకేర్: వృద్ధులకు, పేషెంట్స్, బేబికేర్, ఇంటి, వంటపనికి 12గం. 24గం. సేవ చేయుటకు కేర్‌టేకర్స్‌ని మీ ఇంటి వద్దకు పంపగలము. ✆9963822123

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

REAL ESTATE

GENERAL

FLAT FOR SALE
2BHK 1125 sft East facing with all amenities Beside CID OFFICE, PINAPLECOLONY
Contact direct owner LORVEN INFRA
✆ 9849999852

Buy & Sell VMRDA Approved Plots & Lands in & Around Visakhapatnam. Ct: P. Suresh (RERA Authorized) ✆ 7288055558.

267/550/1300 Sy Yendada/ Madhurawada/Kapuluppada MVP-300 House 3BHK/4BHK (Sea View) Coml.Space Nr BWK. 95530 32796.

విశాలంతో ఫ్లాట్స్ చౌక్ కొనాలన్నా లేదా అమ్మాలన్నామరియు ఓపెన్ ప్లాట్స్ కావాలన్నా మా నిర్వహణలో సంప్ర AP RERA ఏజెంట్. 9948477979.

గుంటూరులోని, గరివిడి, లాం, ... ప్లాట్లు. 93999 55545.

వైజాగ్, భీమిలి, ఆనందపురం, తగరపువలస, ... ప్లాట్లు ... సంప్రదించండి. ✆ 9715971579.

వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్ లో ఎక్కడైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీవాన్, 9000339911

FLAT FOR SALE

AKKAYYAPALEM

2B/R 1060Sft, S, 1100, 2 B/R, E 1400, 3 B/R S @Seetammadhara, 1500, 3 B/R Akkayyapalem, 1100 2B/R Yendada. ✆ 7674909589, 8688926789.

1350, 1450, 1662 Sft. North & West facing Flats in Seethammadhara & Akkayyapalem. Contact: 8885926926, 9553894444.

3BHK 1350 Sft, 5 years old, Fully Furnished, 4th Flr with Car Park @ Akkayyapalem. Contact between 4PM-5PM. ✆ 9346842819.

1080 Sft, 2BHK Flat for Sale. Cupboards Ceiling, Car Parking. Abid Nagar, Akkayyapalem. Prakash. Contact: 9393123774.

Akkayyapalem 2BHK 1000 Sft 3 Floor, Ramnagar 1BHK 630 Sft, Beach road East Point Colony, 3bMVP, 3bVIP Road ✆ 9542162799.

New 3 BHK, E/N, 1600 Sft. Dlx. Flat, Woodwork, Ready to Occupy, Nr. GST, NGGO's Colony, Akkayyapalem. ✆ 9618418049, 9246638799.

2B/R 1234 Sft. నరసింహనగర్ రైతుబజార్ 30' Rd., అక్కయ్యపాలెం, 2) సింగిల్ Bed 550 Sft. బర్మాకాలని పంపుహౌస్. 9246677044.

ANAKAPALLI

2&3 BHK Deluxe Flats Car Parking, Lift, Generator @ New Colony, SR Hotel Backside, Anakapalli. Booking. 9885657999.

3BHK Dlx 100 Ft. Road Facing Flat Car Park, Lift, Gen. @ Ring Road Nr. Rly. Station, Anakapalli. Work in Progress. 9885657999.

BEACH ROAD

4BHK West UD 112 Sq.Yd. 10 Years Old, 3 Car Parking, 3rd Floor, Near Pandurangapuram Temple. 9652236957, 9030036857.

Premium 3 BHK E/F 1600 Sft Newly Renovated Main Road Opp. Panduranga Swamy Temple, Beach Area ✆ 9246812599, 9246925579.

FLATS FOR SALE
Ready to Occupy
2000 Sft
3 BHK
Chinna Waltair, Near Vuda Park, Beach Road
Cont: 8008153335

Under Construction Semi Commercial Flat for Sale. First Flr. 2000 Sft. East facing at Chinna Waltair Vizag. ✆ 8367413839

2 BHK, 985 Sft-53 Sq.yds UDS flat @ Kirlampudi Layout. Call: 9966451234, 9515285952.

www.hanureddyrealty.com

NRI 3BHK premium flat Nowroji-Rd, Urgent sale Excellent location 1900 sft, S.E. Facing, 100% vastu. ✆ 9666635454

FLAT FOR SALE
EAST POINT COLONY
4100 Sft 4BHK DUPLEX FLAT
3 Car Parkings
9849279035

DWARAKANAGAR

720 Sft. Flat S/F, 24 Yrs Old. UDS 30 Sft. in Rama Plaza Rajendranagar Nr. Reddy Hospital @ 50 Lakhs. Lift, Carparking. Contact: 8919698728.

2 BHK 1228 Sft. Premium Flats North Facing Ready to Occupy (No GST) Nr. BVK College, Dwarakanagar. ✆ 9542794669, 9492458777

New 950sft 2bhk EF 3bhk 1250 WF 700sft 1bhk EF with car park lift Gen. etc @ Maduranagr Nr, DWK. ✆ 9246622644, 9063703383

1350 Sft Flat 3rd Flr. Flat No: 301 Sitharama Enclave Opp. Ramatalkies Ladies Gate Srinagar, VSP. 9492214689, 9440614634.

GAJUWAKA

1350 Sft 3BHK Flat, East Facing in Srinagar, Gajuwaka, Beside NH-16 (Rs.50 Lakh) Owners/ Buyers only contact. ✆ 9866123690.

DELUX FLATS FOR SALE
ALL FLATS AS PER VASTU
3 BHK - 1330 Sft
2 BHK - 1135 Sft
@ Pantulu Gari Meda GAJUWAKA-Nr.NH Road
Work in Progress
91210 37765
89196 10262

FLATS FOR SALE
గాజువాకలో 3 బెడ్‌రూం ఫ్లాట్స్ కేవలం 38.49 లక్షలకే
కొన్ని ఫ్లాట్లు మాత్రమే గృహప్రవేశానికి సిద్ధంగా కలవు
✆ 77939 31000
70938 14153

2B/R 920 Sft. N/F, 2nd Floor with Cupboards, Lift, Car Parking @ Royal Shelters, Srinagar, Gajuwaka, Vizag. Ph: 8074180096.

3 BHK IN GAJUWAKA
READY TO MOVE
CHINNAGANTYADA
NEAR CMR CENTRAL
✆ 8977999861

శ్రీహరిపురం కోరమండల్ గేట్ దరి 1000 Sft 36 లక్షలు 6000 Sft గ్రూప్ హౌస్ మొత్తం 2.1Cr. Cell: 9441756359, 9989426554.

JAGADAMBA

3BHK 1420 Sft W/F Road Facing 2nd Floor Sai Lorven Towers Premasamajam Road, Dabagardens, Vizag. ✆ 9848267461.

KOMMADI

Om Enclve new 2BHK 1130 Sft E/W Facing Lift Car Park Ready to Occupy Back Side Vijaym School @ Kommadi. ✆ 8247227673.

FLATS FOR SALE
READY TO MOVE IN 2&3 BHK FLATS FOR SALE
@ KOMMADI, MARIKAVALASA
NO GST
✆ 9676854545

FLATS FOR SALE
2 BHK 1125 SFT.
3 BHK 1750 SFT.
Deluxe Flats Near Kommadi jn., Highway facing. Paradesipalem, Opp. Audi Car Service Centre.
Club House & Swimming pool
FEW FLATS AVAILABLE No GST
✆ 9848948292
9908512090

3BHK 1750 Sft West Facing Flat with Carpark, Club House at Paradesipalem Nr. Kommadi. ✆ 7659017599, 9705966966.

KURMANNAPALEM

READY TO OCCUPY
3BHK
East & West Facing Flats for Sale
@ AGANAMPUDI
99599 88825
95811 24093

1100 SFt. 2BHK W/F 3rd Floor Teekshan Enclave at Rajeevnagar, Old Sivalayam Kurmannapalem Flat for Sale. ✆ 9291516515.

2BHK 1100 SFt. E/F 4th Floor Cupboards, Lift, Generator Matrusrinagar Kurmannapalem 3 Yrs. Old. 9849272411, 9701347353.

1626 Sq. Feet East Facing, Flat No:511, Narmada Block, Ocean Green, Simonnagar, Kurmannapalem, VSP-46, Cont: 9000577473 with Furnitures also.

MADHURAWADA

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494432404.

3BHK 1775 Sft. S/F, 2BHK, 1125 Sft. S/F & 1065 Sft. N/F Flat Sale at MVV Highway Homes, Madhurawada Cont: 9502782988.

3 BHK - E/FACING
3 BHK, New, East Facing, 1640 Sft. FLAT FOR SALE
(NO OPPOSITE ROW FLATS)
3rd Floor, West Winds (Gated Community), Madhurawada, Club House, Gym, Generator.
9441072750, 8886718428

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY, ROAD OPPOSITE TO ICICI BANK MADHURAWADA.
3 BHK - 1420 TO 1515 SQ.FT.
NORTH / EAST / SOUTH FACINGS
NO GST - READY TO OCCUPY
OC ISSUED BY GVMC
LAST FEW FLATS
8822882828, 7075425471

2BHK 1000Sft+ 80Sft C.P. G/F 10Yrs. Old, N/F at P.M.Palem, 2nd Bus Stop. Close to Main Rd. Lift, CC Cameras, Generator 7702270515.

1850 Sft 3BHK Deluxe flats For Sale Mithilapuri VUDA Colony Each Floor 1 flat 100% Vasthu Nr. Main Raod. ✆ 8977391434.

3B/R N/F 2000 Sft. @ Annamraju Layout, Kommadi Ready to occupy & 307 Sq.Yds. in Annamraju Layout, North Road Sola. 9959409997.

3BHK, S/F, 4th Flr, 8 yrs Old, fully Furnished, Opp. P.M. Palem Cricket Stadium, Nr Highway, Madhurawada. ✆ 8328305699.

Visakhapatnam, Madurawada: 3BHK E/F, 1360 sft, interiors, amenities at Revallapalem for sale. Nr Srinivasa School, adj.Gayathri Engg.college. ✆ 9490755489/8247754600

Ready to occupy 1750 + 80 Sft 3 BHK Flat E/F Nr. NH-5 Midhilapuri VUDA Colony, Madhurawada. Contact: 9492959596, 9618427958.

FLATS FOR SALE
❖MADHURAWADA ❖KOMMADI ❖P.M. PALEM
❖ 2 BHK-1050 Sft. E/F
❖ 2 BHK-1240 Sft. E/F
❖ 2 BHK-1075 Sft. E/F
❖ 3 BHK-1615 Sft. S/F
❖ 2 BHK-1100 Sft. N/F
Handover Shortly | Direct Owner / Builder
✆ 6305272331

3BHK సౌత్ ఫేసింగ్ లగ్జరీ ఫ్లాట్ ఫర్ రీసేల్, 2355 sft, పి.ఎం పాలెం మెయిన్ రోడ్, కాల్: 8800771193, 8800771197 ఇమ్మీడియేట్ పొజిషన్.

2B/R 950 Sft. 3 ఫ్లాట్స్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. 1st ఫ్లోర్ E/F, 2nd ఫ్లోర్ W/F, 3rd ఫ్లోర్ E/F. 11 Years Old మిథిలాపురి, మధురవాడ 35L 7842270111.

MVP COLONY

Pedawaltair 3 BHK (1270 Sft. & 1490 Sft.) 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @MVP Sector-1. ✆ 9888859333.

3BHK 2025 Sft E/F DLX Flats 5 Floors Each Floor One Flat @ MVP colony Sec-6 Hand over in 3 Months 7999/- Sft. ✆ 9505026333, 9246671272.

950 Sft 2 BHK MVP Double Rd. Lift & Car Park 30 Yrs Old * 950 Sft 2 BHK G/House, No Lift & Car Park 30 Yrs Old. Siripuram. 9985030820, 7330877718.

FLATS FOR SALE
2100 Sft North East corner Flats For Sale in 60 feet Road,Opp. AUTOBAHN, Lawsons Bay Colony,Near Nandi Temple,Visakhapatnam.
Ph: 80080 14447

FLATS FOR SALE
READY TO OCCUPY
MVP COLONY
3 BHK each Flr. single Flat
2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG
9000922731
9866122731

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph: 9949292699

2BHK Premium Flats 1080 Sft, South & North Facing, Carpark @ Sec-11, MVP Double Road, MVP Colony. Ph: 9618630772

3BHK- 1825 Sft. Fully Furnished Flat with 2 carparking for sale @ MVP Colony, Visakhapatnam. Ph: 9885910896.

MADDILAPALEM

Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 SFt. North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.

New 3BHK with extraordinary Interior for Sale Opp: Krishna College Main Gate Maddilapalem Ph: 7702892529.

MURALINAGAR

2&3 BHK 1100, 1400 Sft. Deluxe Flat. 7 Yrs. Old Madhavadhara Main Road Facing Nr. More Birla Jn., ✆ 9966104129, 9032223911.

Nggos Colony nearby (Murali Nagar) 1650 Sft North Facing 1st Floor Full Interior, 4 Years Old. ✆ 7989319387.

1450 Sft. 3BHK S/F New Flat for sale (Lift, Car Park, Generator) @ Pattabhireddy Gardens, No GST. 9494774074/ 9848042661.

2BR Flat 1120 Sft. C.P, Lift, 1st Fl., W/F, 6Yr. Old Not Used, NewCupBoards, Ceiling, New Royal Paints, Madhavadhara Jn.,8330930708

2 BHK Used Flats for Sale 2nd Floor Lift, Car Parking, Generator, 1210 Sft Madhavadhara, Nr. Lansum Greens. ✆ 9966337778.

3 BHK Flat (1610 Sft) W/F, Lansum Greens, Gated Community, Madhavadhara. Contact: 9491387236 , +91 9704926182

FLAT for SALE
975 Sft - 2BHK, 3rd floor, North east facing, with single bathroom, deluxe flat with modern interior at VS PLAZA, with car parking - Nr Vuda Community Hall, MADHAVADHARA.
✆ 85689 66666
98661 92229

N A D

Vimannagar Lane10 Ram Kailash Apts 100'Rd. Frontage CCTV & C.P. 5Yrs. Old Not Rentedout 3BHK 1800 Sft. E/F, 2BHK 865 Sft. S/F & 820 Sft. N/F on Top Floor @ 4500. 9446139989.

Pre Booking Flat for Sale at NAD Santhinagar, 1700 Sft. East and West facing. Contact: 8367413839.

PENDURTHI

New 2 & 3 BHK Flats for Sale Prasanthinagar, Pendurthi, Lift, Car Parking Puttywalls, Ceiling, Genrator ✆ 9849243243.

3BHK (W/F) 1060Sft + 80Sq.Ft CP 5th Flr Furnished 3Yrs. Old, Nr. Saradapeetam, Chinamushidiwada, 54L (Neg.) 9502100987, 7680013962

New 3BHK 1225 Sft, E/F with Car Parking in Krantinagar Chinnamushidivada. Rs. 49 Lakhs. Contact: 8639398897

2BHK 1085 Sft. N&S Facing Flats at Ganababu Gari Layout Narava. Ready to occupy Per Sft. @ 2,999/- ✆ 9849137000.

పెందుర్తి చిన్నముషిడివాడ శారదాపీఠం BRTS రోడ్‌కి 1kmలో 1080sft, 4th ఫ్లోర్, W/F, 2BHK Flat కార్ పార్కింగ్‌తో అమ్మకం 32 లక్షలు Final ✆ 70755 53377

RLY. NEW COLONY

SALE
2000 Sft. Commercial space, 5th Floor, Opp. Mourya Hotel, Near Gokul Theatre. Suitable for Port related office. Rental income 60K PM.
✆ 9849427319
9848027042

RUSHIKONDA

FLATS FOR SALE
2 BHK-1150 & 3 BHK-1570 SFT
READY TO OCCUPY
NO GST
Available 2 BHK only
BRINDAVANAM
Beside ISKCON TEMPLE, SAGARNAGAR
Lansum Properties LLP
✆ 98488 55569

2625 Sft. E/F 3BHK each Floor Single Flat Opp. Radison Blue Hotel, Beach Road, Rushikonda. Cont.: 8977810236.

SIRIPURAM

Facor Layout 1590 Sft E/F 15Yr. @ 1.25 Cr. Dasp. Hills 1395 sft, 12yr. @ 99L Rly. New Colny 1159 Sft @ 74 L ✆ 9505054890.

FLAT FOR SALE
2BHK 1057 SFT.
South Facing 5th Floor Flat (30Yrs old) A BLOCK
SEASHELLS
Nr.NAVY HOUSE, back-side WALTAIR CLUB
PH :73495 72001

COMMERCIAL FLAT FOR SALE
2985 SFT LUXURIOUS COMMERCIAL FLAT FOR SALE at Siripuram with Ready Rental Income from Reputed Tenant
✆9849188822

4BHK 3500 SFt. Duplex Flat near VIP Road, Sea View. 3 Car Park. ✆ 6302836078.

3 B/R- 1630 sft. W/F 4th Flr. All Rooms Sea View with Cupboards, Lift, Carpark @ Seashell APTS., Siripuram. ✆ 8074180096.

SEETHAMMADHARA

Urgent sale 1975 sft, 3BHK, S/F, 4th flr, 5 yrs old, UDS: 70yrd, Cozy interiors @ TPT colony, nr. Laddu Gopal, Rate: 1.8 Cr, neg., Ct: 7416529693

DELUX FLATS FOR SALE
ALL FLATS AS PER VASTU
All 3 BHK Premium Flats
2200 SFt & 1850 Sft
@ Seethammadhara North Extention Layout
Work in Progress
91210 37765
89196 10262

FLATS FOR SALE
Ready to Occupy 1150 Sft.
New 2 BHK North & South Facing Flats For Sale
Behind Volo offiice, Nr. Children park Seethammadhara,Visakhapatnam
Contact: 91007 58261

FLATS FOR SALE
Ready to Occupy 1240 Sft.
New 2 BHK East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara,Visakhapatnam
Contact: 91007 58261

3 BHK New Delux Flat Sale (Cupboards & Car Park) 1600Sft. Ready to Occupy 5th Flr. E/F, Beautiful Park View, Opp. Sneeper Park, Seethammadhara (NE) ✆ 9849819191.

Sithammadara 3BHK Flat for sale E/F 1450 Sft individual Houses, Flats, Sites also available. Ph : 8121065888, 9014848128.

SUJATHANAGAR

FLATS FOR SALE
1130 SFT, 2 BHK
EAST / WEST FACING
READY TO MOVE 40 L Only
NO GST
AP RERA
VATSA SESHADRI
SESHADRI NAGAR, VEPAGUNTA
✆ 9885749849

New 2BHK Premium Luxury West Facing 1100 Sft. Flats Sale @ Sft. 3000/- Nr. Jogulamba Bus Stop, Chinamusidiwada. 8143872529.

Continued on Page No's 14 & 15

ULTRA LUXURY FLATS FOR SALE
3 BHK, 1740 Sft., Each Floor only 1 Flat, High end specifications / Fittings. Ready to move
OCCUPANCY CERTIFICATE RECEIVED
Beside Sanketika Engineering College, P.M.Palem, Vizag.
✆ 8897800181
9573533941

Jothee Royale 99
BOOK YOUR DREAM HOME BEFORE THE PRICES GET HIKE
AP RERA APPROVED
99 FLATS 10 FLOORS
1225 Sft to 2080 Sft
ALL 3 BHK LUXURY FLATS
EAST, NORTH AND SOUTH FACINGS AVAILABLE
SITE ADDRESS
JOTHEE THEATRE PREMISES
BESIDE DOLPHIN HOTEL
DABAGARDENS, VIZAG.
✆ 9290016616
SSR INFRA PROJECTS

VMRDA APPROVED | AP RERA APPROVED
ICONICA
భోగాపురం హైవే ఫేసింగ్ కు ఆనుకొని
గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కు దగ్గరలో
రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు
అందుబాటులో కలవు.
BOOK NOW : +91 81481 41616

Your Choice, Your Price ~~5999/-~~
Premium Corner Units ₹ 5499/- sft
Special Selective Units ₹ 4999/- sft
HURRY! Avail Limited Flats only
Premium Gated Community
•MVV• GREEN FIELD
LIVE THE PRIME LIFE
YENDADA
5 ACRES, 4 BLOCKS
2&3 BHK, 550 UNITS
1250 TO 2479 SFT
G+5 Floors Club House with Top Class Amenities
READY TO MOVE
NO GST
✆ 95179 91799

3 BHK FLAT@MADHURAWADA FOR THE PRICE OF 2 BHK@YENDADA
MVV&GV SUNRISE
Nearest to all upcoming IT companies, Malls,Star Hotels & Metro stations
SPECIAL OFFER READY TO OCCUPY NO GST ~~4999/-~~ ₹3799/- sft
Limited period offer! hurry
HURRY! LAST FEW FLATS AVAILABLE
3 BHK FLATS 1595 to 2258 Sft. RTC Colony, MADHURAWADA
✆ 99486 61600
RERA Regd. No.P03280031929

From the makers of Prestigious MVV City
MVVBUILDERS
MVV GV THE GRAND
Just Pay 10%* to BOOK
Company will pay your interest for 24 Months*
— Andhra's Mega Luxurious Gated Community —
Resort style Lifestyle
*t&c apply
~~5999/-~~ ₹5499/- sft
Block: 2,3,4,5 for Limited Flats Only!
~~6999/-~~ ₹6499/- sft
ICONIC Block-1 for Limited Flats Only!
✆ 99486 61600 / 98489 16600
NEAR CRICKET STADIUM, MADHURAWADA
9.5 Acres | 5 Blocks | Clubhouse 75000 sft | 2&3 BHK | 1390 sft to 2090 sft | 285 mtrs away from NH | 100 ft & 80 ft Road approach

Vaibhav Breeze
@ AGANAMPUDI Vizag.
Vaibhav Mithra Infra
2 & 3 BHK Flats Starting from 30 Lakhs
RENTAL GUARANTEE till the possession.
Flat Sizes:
2 BHK - 1050 Sft
3 BHK - 1305 Sft
For Details Contact Ph: 99889 62777, 81423 45687

EENADU Classifieds

FLAT FOR SALE

SUJATHANAGAR

3 BHK, 1800 Sft, East Facing, 3rd Floor, 3 Years Old furnished Teacher Layout, Sujathanagar. ✆ 8328305699

2, 3BHK Deluxe Flats with Car Parking near BRTS Main Road, Purusotapuram. Work in Progress Bank Loans ✆ 9052222246.

930 sft, 2BHK, 32 Lakhs only, Near 2km to Vepagunta Junction. 95th ward, Ground Floor. Ph: 7093550659, 9908851659.

SHEELANAGAR

Deluxe 2&3BHK Ready to Occupy Peaceful Residential Area @ Godavari VUDA Layout, Sheelanagar. ✆ 8297279999.

విశాఖపట్నం: శీలానగర్, వెంకటేశ్వర కాలనీ, రోడ్ నెం.5 1st ఫ్లోర్ 2BHK ఫ్లాట్ అమ్మబడును. Cell: 89889 89222, 98482 12612.

TAGARAPUVALASA

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

YENDADA

2BHK Flat For sale W/F 1010 Sft& Car Park 9Y Old MVV Builders. 40 Sq UDS Prime Location. Near NH Road @45L ✆ 98662 43026

Arilova Near to Health City Group House 1250 Sq.Ft. 3BHK Fully furnished, Car Parking Cont: 9642025007, 9290451372.

Yendada Vaisakhi Sky Park 1400 Sft. to 2100 Sft. 3BHK East West Facings Gated Community. Cont.: 9885744783.

2600 Sft 3 BHK Nr. MK-1 Yendada & 1350/1150, 3 & 2 BHK Flats Nr. Mithilapuri Colony, Madhurawada. ✆ 7989328864, 8498892222.

MK ONE @ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

1120 Sft 2 BHK Flats E&W Facing work in Progress. Nr. NH-5 Vivekanandhanagar, Yendada. ✆ 9492959596, 9618427958.

GENERAL

Resale of 3BHK Flat In Maharanipeta 1490 sft semifurnished marble floored 3sides open in fourth floor with Puja room, sea view, CC camera, security, lift & parking. Call:9051573038

2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapalle Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

2BHK Flat 1160 Sft. Including Parking 5th Floor 9 Years Old South Facing. Neelammavepachetu 52 Lakhs. Ph.: 6301310179.

FLATS FOR SALE
2 BHK, 1200 Sft., E/W FACING at RUSHIKONDA.
3 BHK 1800 Sft., N/F at MITHILAPURI COLONY
SIRI BUILDERS
✆ 9397667799 8464912345

FLATS FOR SALE
6 BHK, East Facing, Duplex House with Sea View and Pent House 3700 Sft (Undivided Share 90 Syds) @ Nowroji Road, Maharanipeta, Vizag.
COMMERCIAL
940 Sft (UDS 45 Syds) 4th Floor, East Facing, Kandarapa Complex, Dondaparthi, Dwarakanagar, Visakhapatnam
Sea View 4 BHK and Servent Made Room, 2 Car Parkings, 3028 Sft, Duplex (UDS 336.44 Syds) @ Sagarnagar, Vizag.
3 BHK, 1715 Sft, 2 Car Parkings (UDS 65 Syds), Ground Floor, Opp: Srikanya Theatre, Subbalakshmi Nagar, Dondaparthi, Vizag
90109 92666
89779 99159

FOR SALE
☛1810 Sft. 3 BHK, N/F at MADHAVADHARA
☛1600 Sft. 3 BHK, N/F at PATHA GOPALAPATNAM
☛12,000 Sft. Commercial Building at Dwarakanagar
✆ 8121051119 7416591119

ఫ్లాట్ అమ్మకం
మహారాణి పేట, ఆంథోని నగర్, వీనస్ క్యాజిల్ మూడవ అంతస్తులో 1240 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం.2 యొక్క రిజర్వు ధర రూ.44,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

3 BHK సీతమ్మధార TPT కోలనీ, సీతంపేట అక్కయ్యపాలెం, NAD కొత్తరోడ్ ఏరియాలలో క్రొత్త ఫ్లాట్స్ సేల్. ✆ 9948446705.

వైజాగ్ పెందుర్తి BRTS రోడ్ దగ్గర 5th ఫ్లోర్ నందు 2BHK Flat 850+80CP sfలో S/F విత్ కబోర్డ్స్‌తో (6Years Old) ఇప్పటివరకు Use చేయలేదు. 32 లక్షలకు అమ్మకమునకు కలదు ✆ 70755 53377

సుజాతనగర్ 80' రోడ్ సమీపంలో సిద్ధంగా ఉన్న 3BHK ఫ్లాట్ అమ్మకం. 1225 చదరపు అడుగులు ప్రతి అంతస్తులో ఒక్క ఫ్లాట్ మాత్రమే. 9848833623.

FLAT FOR SALE
FLAT No.G3, 3BHK, 1559 Sft. PRIME IMPERIA APARTMENT
H.No.31-58-56/2/4, Mathru Shri Nagar Near Dama Convention, Kurmannapalem Visakhapatnam
Cell: 98485 89947

HOUSE FOR SALE

BHEEMILI

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. ✆ 9989831259

భీమిలి నేరెళ్లవలసలో 220 గ॥లలో S/E కార్నర్ ఇళ్ళు, 182x81=1638 గ॥లు S/F స్థలం అమ్మకం. ✆ 7981188649, 9490375968.

DWARAKANAGAR

174 Sq.Yds. Commercial Stilt+G+2 New Building at Srinagar, Opp. RTC Complex Lane, Vizag. No Brokers. Ph: 8099228855.

GAJUWAKA

Gajuwaka Property for Sale: VUDA Colony, Vinayakanagar 442 Sq.Yards G+2 House (2.50 Cr.) Contact: 9392478947, 9100682263.

AP Housing Board Single Bed Room Houses for Sale Ground Floor & Upstair LIG 66 & 70 Pedagantyada Gajuwaka & Sabbavaram Village Gotivada Site for Sale 286 Sq.yrds. Ph: 9848338408.

గాజువాక శ్రీనగర్ ఏరియాలో 100 చ॥గ॥లో 3 Floors బిల్డింగ్ అమ్మకానికి కలదు. Cont: 9394521999.

JAGADAMBA

Property for sale in SBI Colony, 300SY with house. NW corner. No Agents. ✆ 9000537306, 9922965404

KOTHAVALASA

కొత్తవలస దేశపాత్రునిపాలెం N/F 121 గ.ల్లో కొత్తగా నిర్మించిన G+1 ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకం ✆ 9966218163, 9885223244.

MADHURAWADA

Individual House 66 Sq.Yds. W/F LIG Housing Board Colony, Near Ramalayam, P.M.Palem 2nd Bus Stop. Contact: 7702270515.

MVP COLONY

చినగదిలి Q1 హాస్పటల్ ఎదురుగా 90 చ॥గ॥ ఒక ఫ్లోర్‌కి 2B/R తో 3 ఫ్లోర్లు ఇండిపెండెంట్ ఇల్లు రిజిస్ట్రేషన్‌తో అమ్మకంనకు కలదు. 9440342636.

MURALINAGAR

3000 Sqyards G+1 Building for sale near Ramalayam Temple Two Road corner at Muralinagar. Contact: 9704012866, 7760232232.

N A D

Old House 100 Sqyds (15x60) S/F 15 Ft Rd 100 Mts to Main Rd Opp. Gopalapatnam CMR 75L, Negotiable. ✆ 8309494629, 9966633166

3BHK Independent House 372 Sq.Yds. for Sale or Long Lease at Susarla Colony, Nr. Baji Jn., NAD. 8790472432, 9989926928.

PENDURTHI

Pendurthi - Juthada G+1 & Dplx. Indp. House, N/F, E/N, N/W, W/F, W/S in 160, 100, 111, 85 Syd's Loans availble. ✆ 9440165171, 9398796679.

N/E కార్నర్ 92 Sq.Yds. 1800 Sft. 3BHK డూప్లెక్స్ ఇల్లు దేశపాత్రునిపాలెం BRTS రోడ్డు నుండి 200 మీ॥ 48 ల॥ రిజి. 8121359688.

పినగాడి, పెదగాడి, రాంపురంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు అమ్మబడును, కొనబడును. పెందుర్తి హైవేకి దగ్గరలో ఇళ్ల స్థలాలు కలవు. ✆ 7794988238, 6304405253

SEETHAMMADHARA

House for Sale 1500 Sft. 2 BHK Flat 2nd Floor, BS Layout, No Lift, East Facing & Group House. Ph: 9553512121.

333 Sq.Yds. 3 Floor Building for Sale. East Facing. Seethammadhara Nr. Alluri Seetharamaraju Statue. Ph.: 9848377289.

233 Sqyds North Facing 7 Bed Rooms, 4 Bath Rooms Independent 2 Stored House at Seethammadhara. Cont: 7207134455.

SUJATHANAGAR

HOUSE FOR SALE
సుజాతనగర్ బిఆర్‌టిఎస్ రోడ్డుకి 600 మీటర్లు దూరంలో మూడు ఫ్లోర్లు మరియు పెంట్‌హౌస్, Cupboard Worksతో 87 గజాలలో, North Facing, 2 years old, ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకమునకు కలదు.
✆ 9908855106 8309967256

Papayarajupalem Colony 2 B/R Dlx House 170 Sqyds W/F, Putty, Fully Furnished, 3 Face Power. ✆ 9177743699, 8985650140.

సుజాతనగర్ 3 ఫ్లోర్స్ బిల్డింగ్ 1600 Sft. N/F లిఫ్ట్‌తో ఫ్లోర్‌వైజ్ అమ్మకం. 1280 Sft. N/S/F ఫ్లాట్స్ పెందుర్తి అఖిలేశ్వరి హాస్పటల్ వెనుక. Ph.: 9392994998.

ఇండివిడ్యువల్ హౌస్ ఫర్ సేల్ రాంపురం పినగాడి 111 గ|| సైజ్ 24x40 నార్త్ & వెస్ట్ 2 రోడ్స్‌కార్నర్ వేపగుంట నుంచి 6KM పినగాడి 6 లైన్ నుంచి 1KM. 8332907708

SHEELANAGAR

167.8 Sq.Yds. (30x50) Independent House W/F, SriSatya Nagar (Dockyard Colony) Nr. Sattemmathalli Temple, VSEZ Backgate, Sheelanagar. ✆ 9885815445.

GENERAL

100 Sq.y 2 Floored Building East Facing 1050 Sft & 800 Sft Resale Flats for Sale. ✆ 9441939855.

2BHK 550 SFt. East Facing 1st Floor House for Sale at Golla Kancharapalem, Visakhapatnam. Contact: 9885356801.

రాజమండ్రిలో ఫుల్ కమర్షియల్ 500 గ||లలో బాలాజీపేట మెయిన్‌రోడ్‌కి చేర్చి రోడ్ ఫేసింగ్ 90అ.లు. లోతు 50అ.లు. W/F పెద్ద సైజ్ షోరూం, స్ట్రాంగ్ రెసిడెన్షియల్ బిల్డింగ్, ఖాళీస్థలంతో కలిపిఅమ్మకం ✆ 98852 95590

LAND FOR SALE

ANANDAPURAM

LAND FOR SALE
సింహాచలం - గండిగుండం చెక్ పోస్ట్ దగ్గరలో నేషనల్ హైవే నుంచి 3 కి.మీ. దూరంలో, కొత్తవలస వెళ్లే రోడ్డులో, రామవరం విలేజ్ వద్ద తారు రోడ్డుని ఆనుకొని ఈస్ట్ ఫేసింగ్ 1700 చ.గ భూమి అమ్మకం. గజం ధర 10,000/-
Negotiable
డైరెక్టర్ పార్టీలు మాత్రమే సంప్రదించండి
✆ 6309450722

ఆనందపురం హైవేకి 4KM దూరంలో Google Data Centre కి దగ్గరలో చందాక విలేజ్లో 17 ఎకరాలు అమ్మకానికి ఉంది. Cont.: 9392478947, 9100682263.

ఆనందపురం పూల మార్కెట్ జం॥ నుండి తర్లువాడ వెళ్ళే దారిలో 15సెంట్లు మామిడితోట అమ్మకం. సెంటు ధర:4.50ల|| 9866623569, 9985684795.

BHOGAPURAM

1 Acre 6 Cents Land for Sale. Road Facing, Suitable for Farm House Lingalavalasa, Gajapathinagaram. ✆ 9177737777.

Koperlla Highway Facing 1 Acr 75 Cents of Land for Sale Pass Book and Clear Title No Brokers @ 9246643146.

CHODAVARAM

చోడవరం సిటీ లక్ష్మీనగర్ కరెంట్ ఆఫీస్ పక్క మట్టి రోడ్ ఫేసింగ్, 1.71 ఎకరాల భూమి హౌసింగ్ డెవలప్‌మెంట్ & మార్కెటింగ్ చేయుటకు తగు ఆర్థిక కెపాసిటీ కలిగిన చోడవరం లోకల్ బిల్డర్స్ మాత్రమే. Ct: 9866323041

GAJUWAKA

Gajuwaka Pedagantyada Industrial Land 3600 Sq.Yds. for Sale with Power & 10 Feet wall. Contact: 9392478947, 9100682263.

MVP COLONY

Independent House / Land for Sale Sector 11, MVP Colony Plot Size: 288 Sq.Yds | Built-up: 2600 Sq.Ft (40 x 65) North Facing, 4th House from Main Road. Call: 99868 27897, 98801 56834

YELAMANCHILI

యలమంచిలి దరి కొక్కిరపల్లివిలేజ్‌లో 5 ఎకరాలు D-పట్టా కొబ్బరితోట సోలార్, చుట్టూ కంచె, ఒక రూమ్ అమ్మకంనకు కలదు. 9652820620/ 9951764681

GENERAL

For Sale 1000 Sq Yards of Land on MVP Double Road, Near Petrol Bunk (Back side of Main Road) Contact: 9448075652.

విజయనగరం జిల్లాలో భూమి అమ్మకము కలదు. సంప్రదించవలసిన నెంబర్స్ 9948486127, 9948096199.

ప్రైమ్ కమర్షియల్ ల్యాండ్ ఆరికతోట జంక్షన్, రామభద్రపురం(బొబ్బిలి సమీపంలో)వద్ద జాతీయ రహదారికి ఆనుకొని 10ఎకరాల (N/F) కమర్షియల్ భూమి అమ్మకం. 9704298889, 7731955599

NH:16 హైవేకి 300 మీటర్ల దూరంలో 8 ఎ, హైవేకి 1 1/2 కి.మీ. దూరంలో 8 ఎ 40 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. C: 9985843846.

వైజాగ్, పద్మనాభం మం॥ సింగవరం 9.63 ఎకరాలు లేఅవుట్ అనుకూలంగా యూకలిప్టస్ మొక్కలతో మెయిన్‌రోడ్ అప్రోచ్ ధరకు ఎకరం 1Cr. 6303838351

PLOT FOR SALE

ANANDAPURAM

Google Data Center, Nr. VMRDA Plots Anandapuram, Tagarapuvalasa & Bhogapuram Highway facing with Loan. ✆ 9494794937.

Google Data Center @Tarluvada (IT-HUB) Premium Plots 40&60 Ft Roads Meni-Rest & Swimming pool, Bank Loan. ✆ 8309646918.

VUDA Plots Nr. Google Data Center Golden investment E/F 166.66 Sq.yds 2 Plots only Rs. 10,000/- Per sqyds. ✆ 7207459199.

15 Cents Plot for sale (1,75,000/- pet Cent) at Pandrangi, Anandapuram. Near Google Data Centre 8639045966.

Anandapuram, Tallavalasa Legend Elite 228 Sq.Yd S/F, Harmony Venture 300 Sq. Yd, S & E corner 400 Sq. Yd E/F ✆ 9440849114.

VUDA 133, 200, 400, 450 SYds. E/W/N/F, 100Mtrs. from NH-16 Neelakundilu, Very close to Google Data Centre. Rs. 16K/Syd. 9502069015.

Anandapuram, Vizag, CMR HillSide, 200 Sq.Yards, East Facing VUDA Plot for Sale ✆ 8008002662, 9394489002.

ఆనందపురం తర్లువాడ డేటాసెంటర్ దగ్గర బాకూరుపాలెం VMRDA వెంచర్‌లో తక్కువ రేట్లకే ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజి. 9490489911, 7981749828

ANAKAPALLI

200 Sqyard Plot for sale at Anakapalli, Kasimkota, VMRDA, RERA, NH Facing. Contact: 9000562466, 6300043281.

ARAKU/PADERU

RESORT PLOTS Nr.LAMBASINGHI
100 ACRES LAYOUT
VMRDA Approved
650 to 800 Sq.yds &
20,000 Sq.yds Single
Large Plot in Same Venture
9347893977, 9866302039

ATCHYUTAPURAM

220 SY (36x55) North 40ft Rd DTCP Aprvd Ganesh Township Layout Somavaram 2km Before atchutapuram. ✆ 9502534907

DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact: 9923879631

Two adjacent West- Facing Plots 200 Sq. Yds. (each 36'x50') Location: Kranthi Paradise Phase-2, SEZ Rd, Achyutapuram. Serious Inquiries Only. Ph: 9440128283

BEACH ROAD

Pandurangapuram 500 Sq.Yds Plot S/F. 30' Road near to Beach for Sale (No Brokers) Cont: ✆ 9246643146.

BHEEMILI

PLOTS FOR SALE
⁕3388 Sq.yds N/W corner (VUDA Approved Plot)
⁕444.44 Sq.yds (80x50) N/F (LRS Applied Plot)
at INS KALINGA, BHEEMILI
Contact: 9989156587
98488 77544, 91606 78799

VUDA approved 180 Sq.Yds. (30x55) E/F Near INS Kalinga Bheemili is for Sale. Contact 8367233999, 7997170011.

Excellent Beach View GVMC Layout RERA/ Approval Villa Plots for sale. Bank Loan Available. Ph: 8886621110.

Vuda approved 487 sq.y beside Goldstar layout, Dorathota, Bhimili. Buyers only contact: 96766 84514.

Bheemili 600 Sq.Yds. Sea view Plot VLT Paid, Clear Title and Bank Loan eligible. Contact: 8074507091.

BHOGAPURAM

At Bhogapuram Prime Venture VUDA & RERA Approved Gated Community Project Launch Offer with Life Time Plot Maintainance. ✆ 9701467983.

DTCP PLOTS FOR SALE
ANNAVARAM - Near BHOGAPURAM AIRPORT 3KM
Beach Corridor-0.50 KM
Star Hotels - 0.50 KM
17Plots/ Part or Full
Rs.15000 Sqyd
✆ 9440189147

200 Sq.Yds. at Srikakulam Dist. Dharmavaram (Vill) VMRDA & RERA Gated Project Beach view Facing. 6300043281, 9000562466.

Bhogapuram Nr. Airport Gated Community VMRDA Plots & Villas with Swimming Pool, 100 Ft. Rd. Face 70% Bank Loan 8499911449.

E/F VUDA Plot 201 Sq.yds 5 KM from Highway Nr. Bhogapuram Intl. Airport Excellent VUDA Layout. ✆ 8885512568, 8309275698.

Special offer: VUDA Plots Sq.Yd 11999/- Only. Near Savaravilli, Bhogapuram. Ph: 8309227118, 9291656288.

VMRDA Approved Luxury Villa Plots with All Amenities are for Sale. Near Bhogapuram Highway. Contact: 9394143777.

Bhomata Talluri Township, Polipalli, Bhogapuram Highway Facing 200 S.Y. VUDA Plot # 146 E/F Ct : 9908483664, 9393101741.

Bhogapuram Highway facing VMRDA approved Layout 15 Lakhs. Clear Title Spot Reg. Bank Loan available. ✆ 9912474621.

Pydi Bheemavaram 1080 sq.Yds. VUDA Plot, 3Road Corner & 60 Ft Rd Facing @Brahmaputra Layout, 300 Mtrs to NH. ✆ 9246672533

ఇళ్ళ స్థలాలు అమ్మకం
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో 3జిల్లాల నడుమ ఇళ్ళ స్థలాలు కేవలం గజం 3999/- మాత్రమే
(ఈ నెల వరకు మాత్రమే)
7095005999

PLOT FOR SALE
SUNRAY BEACH FRONT
1111Sq. Yards South Facing
Measurement 100x100
at BHOGAPURAM
9849279035

Rs.15999/- చ||గ|| భోగాపురం ఎయిర్‌పోర్ట్, గమ్ సిటీ ఎదురుగా హైవే ఫేసింగ్ లేఔట్లో 208 చ||గ||లు N/W కార్నర్, అప్రూవ్డ్ ప్లాట్ (నో మీడియేటర్స్). ఫోన్: 7893653636

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర హైవే ఫేసింగ్‌తో ఉన్న 1 ఎకరం స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్ Ph: 9440255187, 9121454874.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

భోగాపురం అక్కివరం జం. 535 చ॥గ॥ 3 రోడ్లు కార్నర్ ప్లాట్ E/S/W నేషనల్ హైవేకి 3KM, ఉడా అప్రూవ్డ్, అర్జెంట్ సేల్. ✆ 7032871499.

CHODAVARAM

చోడవరం చావలివారివీధి సుబ్బారావు కళ్యాణ మండపం దగ్గర 390 చ.గ. సెమి కమర్షియల్ సైట్ అమ్మకం ఓనర్స్ మాత్రమే సం|| ✆ 9866768693

GAJUWAKA

SITE FOR SALE
GAJUWAKA
(Removed Old House), Shankar Nagar Rd No. 3, Mohini Theatre out Gate Opposite Road
133.33sq.yds. North Facing
Lakshmikanth Theatre side Road
Cont: 9959351846

KOTHAVALASA

100 sq.yards 6 Lakhs Get 25 Laks in 15 Years at Kothavalasa Limited Plots Available. Contact Lalita: 9494957609

కోహినూర్ హిల్స్ లేఅవుట్ కొత్తవలసలో 1200 గ॥ ప్లాటు (90x120) అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ కొరకు డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తిగల బిల్డర్స్ సంప్ర॥ 8885611779.

NAD కి 22KM కొత్తవలస జం॥కి 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డుని ఆనుకుని VMRDA లేఅవుట్‌లో గజం 10,999/- కే. 9885186146, 7093317983.

కొత్తవలస జం॥కి 1.5 KM లో & రాయపూర్ హైవేకి 500 మీ॥లో VMRDA అప్రూవల్‌తో వెంటనే కన్‌స్ట్రక్షన్ చేసుకునేలా ఇళ్ళ స్థలాలు 9652635807.

KURMANNAPALEM

స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్‌కి 1KM దూరంలో ఉన్న దేశపాత్రునిపాలెంలో 900గ. స్థలం మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్ అమ్మకం. 9849551282, 9963632244.

కూర్మన్నపాలెం ఉడా ఫేస్2 గ్లోరియా స్కూల్ వెనుక E/F107 S/Y32x30 డైరెక్ట్ పార్టీకు 44లక్షలకు స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 8977282848, 9848496317

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Nidigattu Vuda 400, 660, 1000, 1300 Syds. Private Plots for Sale. Contact: ✆ 8822909999.

167, 200, 267 Sq.Yds. Plots for Sale at Kapuluppada Near Beach & Near TCS. 75% Bank Loan available. 9494794937.

LANKELAPALEM

176 Sq.Yds. N/F in Residential area, Very Near to Lankelapalem Junction and NH-Way. Contact: 9441367511.

MADHURAWADA

167 sq yards, 30X50, north, VUDA, near SBI back, PM Palem for sale. I am owner. Ph: 9347493409

SITE FOR SALE
P.M.PALEM - I.T.PARK CENTERలో 1100 గజాలు అమ్మకంనకు కలదు.
Con: 8074219582
BOYIPALEMలో 1500 గజాలు అమ్మకంనకు కలదు.
WANTED 300 SQ.YDS SITE IN MVP COLONY

Midilapuri Colny 217 SqY. West Road Pottu VUDA Site Sale. 45K Mediator ki 2% Commission Isthamu. ✆ 9182565294.

604 Sq.Yds. E/F 60Ft. Road S/F 33 Ft. Road, 80x65 Iswarya Layout, Near RTC Colony, Madhurawada No Mediators ✆ 8897511222.

PM Palem VUDA Approved 267, 400 Yard (Midhilapuri VUDA Colony 200, 217 Yard) VUDA Site for sale. 8179369758.

PM Palem Commercial 80 Feet Road, 300 Sq., 300 Sq. 2 Bits, Kommadi 311 Sq. I.T. Jn., 630 Sq. Yendada, Nr. M.K. Gold Coast 700 Sq. Con: 9059488899.

Site For sale 191 Sqyards North West Corner Baba College Road Last Busstop, P.M.Palem. Contact: 7013157545, 9248606115.

Madhurawada VUDA Haritha Apartments Opp. 500, 600 Yard (IT SEZ Junction 622 Yard) Kapuluppada VUDA Layout Commercial Site 500 Yard. Con: 8328461652.

VUDA PLOT FOR SALE
☛NORTH EAST CORNER
☛383 SQ.YDS
☛LAKE VIEW LAYOUT
@MADHURAWADA, Near Registrar Office
✆ 9948333303

MVP COLONY

MVP Colony Sec 5, 167 Sq.yds (30Ftx50Ft), 30Ft Road, North Facing Plot. Watsapp or Call 7989350599 Direct Parties Only.

PENDURTHI

పెందుర్తి దగ్గరలో బస్ రూట్‌ని ఆనుకొని అన్ని సదుపాయాలతో 100 చ॥గ॥ కేవలం 14,00,000/- మాత్రమే. సంప్ర॥ 7386337633.

పెందుర్తి దగ్గర గండిగుండంలో 2 ప్లాట్స్ అమ్మకానికి కలవు. *363 చ॥గ॥ (46x71) *312చ॥గ॥ (40x70) W/F Wattsapp. 8500492109.

పురుషోత్తపురంలో టీచర్స్ లేఅవుట్ నందు తూర్పు ఫేసింగ్ 175 గజాల స్థలం అమ్మకానికి ఉన్నది. సెల్ 9703724446.

పెందుర్తి ప్రశాంతినగర్లో సాయిదివ్య ఉడా లేఅవుట్లో N/F 157 గ॥ 2 బిట్లు, సాయివాహినిలో 200 గ॥ ఉడా బిట్లు N/F, S/F అమ్మకం. Ct: 6281847972.

పెందుర్తి జంక్షన్‌కి 1KM దూరంలో VUDA 30x60=200 S/Yards W/F స్థలం కేవలం 35 లక్షలకే అమ్మబడును. ✆ 7981188649.

RUSHIKONDA

Rushikonda 770 Yds. Radisson Blu Resort Opp. (Tarakarama Layout 183, 600 Yds.) VUDA Site for sale. Ph: 7993756689.

SABBAVARAM

సబ్బవరం 'లా' యూనివర్శిటీ దగ్గర NADజం॥కు 23కి.మీ. పంచాయితీ అప్రూవ్ ల్యాండ్ కన్వర్షన్ బిట్లు E&W/F స్పాట్ రి.జి॥ స్పెషల్ ఆఫర్‌తో 9550666109.

సబ్బవరం మెయిన్ రోడ్, Nr.చిన్నయ్యపాలెం పెట్రోల్ బంక్ ప్రక్కన 302 గజాల సైట్ అమ్మకానికి కలదు. ఫోన్ : 9182117614, 8333843640

184 చ॥గ॥ ఉడా అప్రూవుడ్ ప్లాట్ (శ్రీలక్ష్మి శ్రీనివాసం) అమ్మకంకు కలదు. Nr. సబ్బవరం, గుల్లేపల్లి to కొత్తవలస రోడ్, మొగలిపురం ✆ 7012462472.

SEETHAMMADHARA

300 & 500 Sq.Yds. Semi Commercial E/F sites and 300 SqYds. Site with 3 Floors Building for immediate Sale. ✆ 9347997276.

SUJATHANAGAR

పెందుర్తి సుజాతానగర్ పార్క్ ఎదురుగా ఇల్లు (172.22 చ.గ) అమ్మకమునకు కలదు. మీడియేటర్స్ వద్దు. కొనుగోలు చేయువారు wats app 9490817394

SIMHACHALAM

VUDA Plot 269 Yds (39x62) West Facing 50 Ft Rd Padmavathinagar 100 Mts to BRTS Main Road. ✆ 8309494629, 9966633166.

Dabbanda VMRDA Plots Very Nr. to Adavivaram Jn., 1)1917 Sq.Yds. 2)2286 Sq.Yds. Full/ Part for well developed. 8106588099.

SHEELANAGAR

280 Sq.Yds. @ Sheelanagar, Near KIMS Hospital, East And South Facing Road. Direct Owner. Call: 9491387236

112 Sq.Yds. site sale Cost Rs. 21,000/- Per Sq.Yd & 2 BHK Independent House 49L. with 90% Bank Loan at Dockyard Colony, Nr. Sheelanagar. ✆ 9966722022.

TAGARAPUVALASA

Sale 400 Sq.Y, 770Sq.Y (VUDA approved), 3865 Sq.Y Surrounded by Residential Area Near Tagarapuvalsa. Mob: 9848426532.

Thagarapuvalasa Y Jn, NH facing plots Ready to construct useful for duplex, hostel, commercial etc. ✆ 9992273747

భీమిలి రోడ్డులో 50ఎ. VMRDA Duplex Villas/Plots(33x50) Year Ending Offer:1రూ. Down Payment 9701519395.

YENDADA

267 Sq.Yd. VUDA Plot Yendada East Facing 33 Ft. Road Daspalla Layout Nr. MVV Apartment Sale. Ct.: 9849841915, 9347317700.

Yendada Petrol Bunk Down 267, 534 Sq.d VUDA Approved Site for sale. Contact: 7993756689.

VZM ROAD

Vuda Plots Dakamarri (Nr. Fortune Hills) 167, 200 Syds. N/F, Bank Loan Govt. Value 11,000/- Syd. Selling 13,000/- Syd. ✆9502069015.

Swathi Promoters, MKR Layout Plot No.88. 202 Sqy. W/F Jonnada, Opp. Raghu Eng. College Ct: 9393923672, 9603143052.

GENERAL

House Plots for sale. Sq Yd 7000/- 10 KM to Bhogapuram Airport 2KM to Jonnada Ring Road, GVMC Limits, Bheemili Registration. Vizag District. Contact : 9151318111, 8919189884.

311 Sq.Yds (40'x70') East Facing Plot for Sale at Boyapalem VUDA approved Project. Contact: 9866073053, 9951529004.

VMRDA Approved Plots for Sale. Spot Registration Nr. Bhogapuram Anandapuram Bheemili Kothavalasa. Ph: 8333747577

VMRDA Approved Plots for Sale. Spot Registration Nr. Bhogapuram, Anandapuram, Bheemili, Kothavalasa. Ph: 8333747577.

HOUSE PLOTS FOR SALE
Sq. Yard. Rs. 7000/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
DIRECT OWNER ✆ 8009777977

Buy / Sell of Plots / Houses / Flats & Venture plots in Vizag. (8309534441)

306 yds East facing plot Lane 5 Viman nagar Visakhapatnam near national highway. Contact: 8800990254.

VUDA Plots for Sale. 300Sqyd. Sontaym- Anandapuram Per Sqyd.11999/-. *400 Sqyd. Bhogapuram PerSq.yd.12500/- B Srinivas 9059917267

Commercial Site for Sale. 950 Sq.Yards Visakha-Araku Road Srunavarapukota Town. Contact: 9866991890.

Investments at High Interests Finance Plots Sales at Cheaper Rates Contact: 9885410493.

Pithapuram Colony 500, 200 Sqyds, * Sivajipalem 247 Sqyds * East point Colony 500 Sqyd. Akkayyapalem 400 Sqyd. ✆ 9059006423, 9182788373.

VMRDA LP 38/2022 Duvvada Gollalapalem 133, 167, 200 S.Yds. Plots urgent sale. Govt. Bank Loan available. Owner 7729059999.

PLOTS FOR SALE
807.33 Syd. Plot No. 191 & 192, East Facing, VUDA Approved, Adjecent Road 100 Feet, Hindustan Shipyard Layout, Simhachalam, Vizag
282.22 Syd, Plot No. 96, VUDA Approved, Hindustan Shipyard Layout, Simhachalam, Visakhapatnam
510 Syds, South Facing, Adjecent BRTS Road, Darapalem, Mudasarlova, Visakhapatnam
90109 92666
89779 99159

ప్లాటు అమ్మకం
లంకెలపాలెం జంక్షన్ దగ్గరగా, సబ్బవరం రోడ్డు నందు, ఎల్.పి.నెం. 24/204 లోని 200 చ॥గ॥ల ఖాళీ స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.57 యొక్క కనీసపు ధర రూ.24,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

ఎండాడ, కొమ్మాది, మధురవాడ, బోయపాలెం, ఆనందపురం ఏరియాలలో కమర్షియల్ & నివాస ప్లాట్స్ కలవు. వుడా LP & ప్రైవేటు ప్లాట్స్. ✆ 9948446705.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

పినగాడికి 6KM లో మెయిన్‌రోడ్‌కి 400 Mts దూరంలో విలేజ్ ఆనుకొని ఇంటిస్థలం చ॥గ॥ 6 వేలకే ఇవ్వబడును. Contact: 8179735533.

పినగాడి దగ్గర్లో 100 Ft. రోడ్‌ని ఆనుకొని కమర్షియల్ ప్లాట్స్ కలవు & వెంటనే ఇల్లు కట్టుకొనుటకు తక్కువ ధరలో స్థలాలు. ✆ 9491884445.

భీమిలి మండలం నిడిగట్టు పంచాయితీ రామయోగి అగ్రహారంలో పడమర ఫేస్ 40 అ|| రోడ్డు గల 267 గ|| (60x40)స్థలం అమ్మకం. ✆: 8919610032.

తర్లువాడ IT హబ్ & గూగుల్ డేటా సెంటర్ దరి ఉడా స్థలాలు. గిడిజాలలో ఉడా N/F, 621, 1242, 2484గ॥ రామవరంలో 16 సెంట్లు. 9885166445

దేవరాపల్లి నుండి కొత్తవలస వెళ్ళే మెయిన్‌రోడ్డుకి 2 కి॥మీ॥ దగ్గర్లో లంకవానిపాలెంలో ప్లాట్లు అమ్మకంకు కలవు. చ॥గ॥ 1625/- మాత్రమే. ఫోన్: 9346842819

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు దగ్గరలో 200 చ||గ|| మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ||గ|| స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో ప్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. 9963077477.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

6 లక్షలకు GVMCపరిధి 107చ॥గ॥ స్టీల్‌ప్లాంట్‌కి 4 కి॥మీ॥లో న్యూలేఅవుట్ ప్రారంభంలో 15 బిట్లు ఆఫర్‌గా EMI సదుపాయం కలదు. 7386414017

NH-5 కి దగ్గర అగనంపూడి RHC డొంకాడ కాలనీలో ఉన్న 107 చ॥గ॥ సౌత్ /ఈస్ట్ కార్నర్ Plot. 53 లక్షలు. ✆ 9985341086.

పెందుర్తి to కొత్తవలస సాయిభారతి S/F 200 గ॥ & సాయిధరణి 220 గ॥ దేశపాత్రునిపాలెంలో వుడా L.P. సైట్స్ అమ్మకం. బాబాయ్ రియల్. 9704530187

Farm Plots 6 లక్షలు, VMRDA Plots 20 లక్షలు, Villas 1.4 Cr నుండి కొత్తవలస, భోగాపురంలో కలవు. సెల్: 97015 98389.

చ॥గ॥ UP to 11,999/- ఆనందపురం, భోగాపురం, అక్కివరం, సవరవిల్లి ఏరియాలో VMRDA లేఅవుట్‌లో ప్లాట్స్ & బ్యాంక్‌లోన్. 7995143119.

విశాఖలో ఓపెన్‌ప్లాట్స్ (అచ్యుతాపురం, ఆనందపురం, భోగాపురం) చ॥గ॥ 12వేలు స్టార్ట్ ఎర్రచందనం ప్లాంటేషన్ (భోగాపురం, కొత్తవలస చందనవనము 100చ॥గ॥ 3.5L స్టార్టింగ్) గమనిక: 23 వరకు ఎర్రచందనం ప్లాట్లు బుకింగ్‌పైన ప్రైసెస్ లభించును 8095087431.

స్థలం అమ్మకం
విశాఖపట్నం, వ్యాపగుంట లక్ష్మీపురంలో
150, 200 చ॥గ॥ల స్థలములు
వెస్ట్ ఫేసింగ్‌తో అమ్మకమునకు కలవు.
❖ స్విమ్మింగ్ పూల్
❖ క్లబ్ హౌస్
❖ గేటెడ్ కమ్యూనిటీ
మొదలగు సౌకర్యాలతో
74166 85566

☛ చ॥గ॥ 6,000/- నుండి 12,500/- & 13,000/- నుండి 20,000 వరకు ఉడా ప్లాట్లు కలవు గేటెడ్ కమ్యూనిటీ అన్ని డవలప్‌మెంట్ పూర్తిచేసి. 90% బ్యాంకు లోన్‌తో.. స్పాట్ రిజిస్ట్రేషన్ L.P. నెంబర్‌తో..☛ Nr. తగరపువలస, పోతినపల్లి హైవే ఫేస్, ఆనందపురం, భోగాపురం హైవే ఫేస్, పూసపాటిరేగ హైవే ఫేస్, రణస్థలం హైవే ఫేస్
96177 96999
92474 57590

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Space for Sale. 6750 Sft. each 1350 Sft. 5 Floors on 100' Rd. Suit for Hospitals & Showrooms, P.M.Palem. 9121088807.

Akkayyapalem Main Road 1800 Sft. E/F Office Space 4th Floor Opp. to More Super Market (Rate: 11,000/- Per Sft.) ✆ 9440304304.

Commercial Space 1200 & 2350 Sft. 3rd F/L for Sale. Style Union beside DMart Muralinagar, VSP. ✆ 9014171258, 9246622197.

2000 Sft. Ground Floor Commercial Space for Sale. Rental Income 90000 P/Mat Ramatalkies Road, Behind Nexashowroom. Ph.: 9440319804.

KP Infra Comml. Complex 1065 Sft. E/F 2Flr. Shop.306, Opp. M.K. Gold Coast, Yendada Main Road. Sale Ct: 9393923672, 9394639097.

Commercial Land Sale
1400 Sq. yards, N/F, 80 feet Road, Last Bus stop, PM Palem, VIZAG.
✆ 80740 05775

SHOP FOR SALE

GENERAL

Shop in prime area. Opposite Old Eenadu Press, Seethammadhara, Visakhapatnam, for sale. Contact: 7075346918.

LEASE

GENERAL

Commercial Space 2200 Sft for Lease KIMS Hospital Opposite Seethammadara, Vizag. ✆ 9030309030.

LEASE/ RENT

GENERAL

Commercial Space 2 Floors Each 2000 Sft. for Rent/ Lease Seethammadhara Opp. HDFC Bank for Office/ Clinics/ MNC/ Bank. ✆ 9014171258, 9246622197.

RENT / LEASE / SALE
GF 1500 Sft Commercial space for Offices @ Satya Apartments Opp Varun Bajaj, Dondaparthi Jn.
✆ 9949923818

LEASE / RENT
@ Madhurawada, KOMMADI
Highway Facing NorthEast Corner
3 Floors - Construction Each Floor - 1120 sq.ft.
2500 sft. Front vaccent site for parking.
Contact: 81251 72501

Commercial Space for Rent 1850 SFt. 3rd Floor Near Dwarakanagar, Vizag. ✆ 9550131313.

LEASE/ SALE

GENERAL

Restaurant For Sale/Lease Prime Location Siripuram Fully Equipped with Kitchen, AC, Furniture, Interiors and more. Ideal for immediate start of Operations. ✆ 8074464392

CONSULTANCY

GENERAL

Kalinga Properties we deal in clear titled lands in bulk for individual Investors, Companies, Societies, Sports, Trusts, mini Organization's Extra C: 8009777977.

TO LET

ANAKAPALLI

To-Let 2 Bed Room Portion Newly Renovated G/F Budda Surya Rao St, Nidamdoddi, D.No: 14-9-18, AKP. Cont: 8522899512/ 7032702868.

DWARAKANAGAR

2BHK 1st Floor Flat for Rent Near Diamond Park Dwarakanagar for Residential Purpose only. Ph: 9849557120.

GAJUWAKA

To-Let Commercial Building Sft. 7500 3Floors NH-16, Akkireddypalem, BHPV Post, Gajuwaka. ✆ 9848942554, 9849904098.

KURMANNAPALEM

To-Let: 3 BHK, Beside Annapurna Theatre, Kurmannapalem & 4 BHK, Greencity Heights @Vpl Greencity, Vadlapudi. 9848771300.

MVP COLONY

To-Let: 2&3BHK Flats (New) 1100 Sft. & 1650 Sft. Sector-12, MVP Colony. Contact for more details. 9866149975.

3 B/R E/F 2000 Sq.ft 1st Floor Independent House with Lift & Car Parking Sector -2, Main Road, MVP. ✆ 9849578586.

SIRIPURAM

3 BHK 2550 Sft. VIP Towers 4th Floor, Flat No.401, 2 Car Parkings, VIP Road, Siripuram, Vizag. Contact: 9182418680.

GENERAL

At Lawsons Bay Colony, Independent House, Ground Floor, 2 BHK, 1400 Sq.ft, Opp: Delhi Public School, available on rent for Residential/ Commercial. Tel: 9030953632.

3BHK Deluxe Flat at Seetampet, lift+ parking. 22000+1500 Adv 66000. Call: 9948195944

2 BHK Ground Floor in HB Colony for Rent for Brahmins only. Contact: 9818158258.

COMMERCIAL

AKKAYYAPALEM

400, 600, 1800 SqFt. Fully Furnished in B.K. Towers, Akkayyapalem Main Road near NH-5 (Jn.) for Offices, Banks, Real Estate. Contact: 9849166075.

AUTONAGAR

Ground- Floor 7500 Sft Opp: S.S. Parlour beside K.K.Towers Appt. & Part 2600 Sft+ 1400 sft Total: 4000 Sft Ground Floor at 'B'- Block, Autonagar nearby pydithallimma temple for Rent. Contact: 9704012866, 7760232232.

DWARAKANAGAR

3500 Sft. East Facing Commercial Building for Rent in Seethampeta Main Road. Open for Bankers also. Phone: 9494574674.

నూతన ప్రాజెక్టులతో 'ఆర్థిక' బలోపేతం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పెట్టుబడిదారులు, బ్యాంకులు ఆర్థికంగా ఏపీని ఆదుకోవాలని ఆర్థికశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ అన్నారు. రెండో రోజు శనివారంవిశాఖపట్నంలోని నొవాటెల్ హోటల్లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రీఇమేజనింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సదస్సులో ఆయన మాట్లాడారు. పెట్టుబడుల ద్వారా వివిధ రంగాలు మరింత బలోపేతమవుతాయన్నారు.

★ ఫైనాన్సింగ్ ద గ్రీన్ ఎనర్జీ- రీన్యూవబుల్, సస్టెనబుల్ అండ్ ఈక్విటబుల్ అంశంపై ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ అథారిటీ ఛైర్మన్ కె.రాజారాం, కేరళ ఆర్థికశాఖ అదనపు ముఖ్య కార్యదర్శి ఆర్.జ్యోతీలాల్ మాట్లాడారు. ★ అనంతరం ఇన్నోవేటివ్ ఫైనాన్సింగ్ మోడల్స్ ఫర్ పీపీపీస్ అంశంపై నిర్వహించిన చర్చలో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ మాట్లాడారు. స్థానిక సంస్థల్లో ప్రాజెక్టుల కోసం బాండ్లు వినియోగిస్తున్నామని, ప్రాజెక్టుల ద్వారా సమకూరిన నిధులతో రుణాలను తీరుస్తున్నామన్నారు. విశాఖలో పరిశ్రమలకు అవసరమైన నీటిని విస్కో (విశాఖపట్నం ఇండస్ట్రియల్ వాటర్ సప్లై కార్పొరేషన్) ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. రూ.450 కోట్ల నిధులను పరిశ్రమల ద్వారా సమకూర్చుకుని, పైపులైన్ల నిర్మాణం చేపట్టామన్నారు. నీటి విక్రయంతో వచ్చే నిధులతో రుణం తీరుస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టులకు ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.556 కోట్ల రుణం ఇవ్వడానికి ముందుకొచ్చిందని, ఆయా నిధులతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ప్రాజెక్టు చేపడతామన్నారు. ఇండియన్ ఇంటర్నేషనల్ బిలియన్ ఎక్స్ఛేంజ్ బిజినెస్ అండ్ ప్రొడక్ట్స్ డెవలప్‌మెంట్ (ఐఎఫ్ఎస్‌సీ) లిమిటెడ్ హెడ్ రంజిత్‌సింగ్, డీఎంఆర్‌సీ ఫైనాన్స్ జీఎం డీఆర్ పద్మనాభన్, ఈఅండ్‌వై ఎల్ఎల్‌పీ సీఈఓ రాజీవ్‌మీమాని, తదితరులు చర్చలో పాల్గొన్నారు. ★ ఇతర అంశాలపై రైతు సాధికార సమితి వైస్ ఛైర్మన్ టి.విజయకుమార్, యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యూఎన్‌డీపీ) ఇండియన్ హెడ్ ఏ.లుసిగి, ఫెడరేషన్ ఆఫ్ యూరోపియన్ బిజినెస్ ఇన్ ఇండియా సెక్రటరీ జనరల్ సోనియా, కేఎఫ్‌డబ్ల్యూ సీనియర్ అర్బన్ సెక్టార్ స్పెషలిస్ట్ కిరణ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. సదస్సులో పాల్గొన్న వారికి మంత్రి కేశవ్, కార్యదర్శి రోనాల్డ్ రోస్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు.



చర్చలో పాల్గొన్న సభ్యులతో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

పాఠ్యాంశంగా బిర్సా ముండా జీవిత చరిత్ర

నేడు పాడేరులో విగ్రహం ఆవిష్కరణ: మాధవ్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: భగవాన్ బిర్సా ముండా జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ తెలిపారు. గిరిజన నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను పురస్కరించుకొని లాసన్స్‌బే కాలనీ భాజపా కార్యాలయంలో శనివారం ఉదయం జాతీయ గౌరవ దివస్ పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాధవ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్‌వారిపై బిర్సాముండా చేసిన పోరాటాలు గిరిజనుల్లో చైతన్యం నింపాయన్నారు. ఆయన్ను కేవలం ఒక్క ప్రాంతానికే పరిమితం చేయకూడదని కేంద్ర ప్రభుత్వం భావించిందన్నారు. అందుకే దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఆదివారం పాడేరులో మహాసభ నిర్వహించి బిర్సా ముండా విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. అనంతరం మహాసభకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. మాజీ ఎంపీ జి.వి.ఎల్.నరసింహారావు, రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, శ్రీకాకుళం ఇన్‌ఛార్జి విజయానందరెడ్డి, భాజపా నాయకులు మురళీమోహన్ రాజు, పూజారి ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పార్టీ శ్రేణులు

స్క్రాప్ దుకాణం దగ్ధం

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెం ప్రాంతంలోని ఓ స్క్రాప్ దుకాణంలో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు రూ.3లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. వివరాలిలా.. ఇండస్ట్రియల్ ఏరియాలో మోహన్‌రెడ్డి అనే వ్యాపారి ఓ ఖాళీ స్థలాన్ని లీజుకు తీసుకుని కొన్నేళ్లుగా స్క్రాప్ వ్యాపారం చేస్తున్నాడు. ఉదయం 11.30 గంటల సమయంలో పనికిరాని కేబుళ్లను కూలీలు కాల్చి అందులోని కాపర్ తీగలను వేరు చేస్తుండగా అగ్గిరవ్వలు సమీప ప్లాస్టిక్ డ్రమ్ములతోపాటు వ్యర్థాలపై పడి మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు రాంకీ, అనకాపల్లి అగ్నిమాపక శకటాలు చేరుకుని మంటలను అదుపు చేశాయి. పరవాడ సీఐ మల్లికార్జునరావు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

గాజువాకలో పద్మమ్ సిల్వర్ జ్యువెలరీ ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే: సినీ నటి నిధి అగర్వాల్ శనివారం గాజువాకలో సందడి చేశారు. గాజువాకలోని సీఎంఆర్ సెంట్రల్‌లోని మొదటి అంతస్తులో నూతనంగా ఏర్పాటు చేసిన పద్మమ్ సిల్వర్ జ్యువెలరీ ప్రారంభోత్సవానికి ఆమె వచ్చారు. ఈ సందర్భంగా అభిమానులతో సెల్ఫీలు దిగుతూ ఉత్సాహంగా గడిపారు. నాణ్యమైన ఉత్పత్తులు, సరసమైన ధరలకు తమ దుకాణంలో అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, ప్రతినిధులు, కొనుగోలుదారులు, అభిమానులు పాల్గొన్నారు.

రిబ్బను కత్తిరించి ప్రారంభిస్తున్న సినీ నటి నిధి అగర్వాల్, చిత్రంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తదితరులు

రైళ్ల దారి మళ్లింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ముంబయి డివిజన్‌లో వంగని - బద్లాపూర్ స్టేషన్ల మధ్య ఆర్వోబీ పనుల నేపథ్యంలో పలు రైళ్లను దారి మళ్లించి నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 25 వరకు భువనేశ్వర్-సీఎస్‌టీ ముంబయి (11020) కోణార్క్, విశాఖ- లోకమాన్యతిలక్ టెర్మినల్ (18519) రైళ్లను కర్జాత్ జంక్షన్, పన్వేల్, దివా, థానే స్టేషన్ల మీదుగా దారి మళ్లించి నడపనున్నట్లు తెలిపారు. ★ ఈనెల 16 నుంచి 23 వరకు విశాఖ- కిరండూల్ (58501/02) రైళ్లు దంతెవాడ వరకే రాకపోకలు సాగిస్తాయని రైల్వే అధికారులు తెలిపారు.

భద్రత విధులపై ఆరా

జగదాంబకూడలి: సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో శనివారం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, సీపీ శంఖబ్రత బాగ్చీ కలిసి పోలీసుల భద్రత విధులపై ఆరా తీశారు. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

సదస్సు ప్రాంగణంలో డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా, సీపీ శంఖబ్రతబాగ్చీ

ధైర్య సాహసాలకు నిలువెత్తు నిదర్శనం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ధైర్య సాహసాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, భగవాన్ బిర్సా ముండా విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. వీటిని జనజాతీయ గౌరవ దివస్ సందర్భంగా శనివారం రుషికొండలోని ఓ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శించారు. రాష్ట్ర గిరిజనుల జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పే పరికరాలు, ఇతర పనిముట్లు ఆకర్షణీయంగా నిలిచాయి.

భగవాన్ బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు విగ్రహాలు

ఆర్టీసీ ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని రవాణా, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖల మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఆయన ద్వారకా బస్‌స్టేషన్‌లో ప్రయాణికులతో మాట్లాడారు. స్త్రీ శక్తి పథకంతో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? సమయానికి బస్సులు వస్తున్నాయా..? బస్‌స్టాండ్లలోని దుకాణాల్లో ఎంఆర్‌పీ ధరలకే విక్రయాలు జరుగుతున్నాయా..?.. ఇలా పలు అంశాలపై మంత్రి ఆరా తీశారు. దంత వైద్యుడు డాక్టర్ సంతోష్ రూ.3.20 లక్షల వ్యయంతో సమకూర్చిన 1620 ప్రథమ చికిత్స కిట్‌లను విజయనగరం జోన్ పరిధిలోని అన్ని బస్సుల్లో ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అర్హులైన 627 మందికి త్వరలోనే పదోన్నతులు కల్పిస్తామన్న మంత్రి, 37 మందికి పదోన్నతి పత్రాలు అందజేశారు. స్త్రీ శక్తి పథకం అమలులో విశాఖ జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఉచిత ప్రయాణ ఛార్జీల నిధులు రూ.400 కోట్లను ఆర్టీసీకి అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.బ్రహ్మానందరెడ్డి, ఆర్ఎం బి.అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ ఎ.గంగాధరరావు, ట్రాఫిక్ మేనేజర్ కె.గంగాధరరావు, వివిధ డిపోల మేనేజర్లు పాల్గొన్నారు.

ప్రయాణికులతో మాట్లాడుతున్న మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి

లక్ష్యాలను చేరుకుంటేనే పూర్తివేతనం

ఉక్కు యాజమాన్య ప్రకటనపై మండిపడుతున్న కార్మిక సంఘాలు

ఉక్కునగరం: విశాఖ ఉక్కు కర్మాగారంలో లక్ష్యాలు చేరుకుంటేనే పూర్తి వేతనం చెల్లించడం జరుగుతుందని శనివారం ఉక్కు యాజమాన్యం ఉత్తర్వులు జారీచేయడం సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. సెప్టెంబరు 2025 వరకూ ఉద్యోగులకు పూర్తివేతనం చెల్లించడం జరిగిందని.. నవంబరు నుంచి లక్ష్యాలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వటం జరుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొనడం ఇప్పుడు విమర్శలకు దారితీస్తోంది. సింటర్‌ప్లాంటు రోజుకు 24000 టన్నుల సింటర్, బ్లాస్ట్ ఫర్నేస్ రోజుకు 19000 టన్నుల హాట్ మెటల్, ఎస్ఎంఎస్ రోజుకు 125 హీట్లు, కోకోవెన్ రోజుకు 370 పుష్షింగ్స్, రోలింగ్ మిల్స్ 13,500 టన్నులు రెడీ ప్రొడక్ట్స్, మార్కెటింగ్ వారికి రోజుకు 15,000 టన్నుల అమ్మకాలు నిర్దేశిస్తూ ఉత్తర్వులు వచ్చాయి. దీనిపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. ఉద్యోగులపై యాజమాన్యం చేస్తున్న దాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చాయి. తక్షణం ఈ ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎయిర్ కార్గో సేవలు పునఃప్రారంభం

కార్గో సేవల ప్రారంభోత్సవంలో ఏజెన్సీ ప్రతినిధులు

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి రామ్మోహన్‌నాయుడు ఆదేశాల మేరకు విశాఖపట్నం విమానాశ్రయంలో అంతర్జాతీయ కార్గో సేవలను స్థానిక పాత టెర్మినల్ భవనంలో శనివారం పునఃప్రారంభించారు. పారిశ్రామిక హబ్‌గా పేరొందిన విశాఖ నుంచి భారీగా ఎగుమతులు, దిగుమతులు జరిగేవి. కొవిడ్ సమయం నుంచి కార్గో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. తిరిగి ఈనెల 17 నుంచి కార్గో సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలు పునఃప్రారంభంపై స్థానిక ఎయిర్‌పోర్టు అడ్వైజర్ కమిటీ సభ్యుడు ఒ.నరేశ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ శ్రీభరత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

EENADU e Classifieds

TO LET

COMMERCIAL

DWARAKANAGAR

2800Sft Commercial Space 2nd Flr Pavan Towers Road Facing Opp: Budhil Park Hotel Dwarakanagar. ✆ 9440305360.

GAJUWAKA

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

Rent:Shop 1300 sft, G/F, Sriharipuram on 100ft road, opp.Yarada Park for showrooms, service centre. ✆ 9246618518, 9246661818

KURMANNAPALEM

Commercial 2 Floors G+1 2200 Sft. Each For Rent Near Dama Convention Phase-7, VUDA Colony, Kurmannapalem. ✆ 7702232229.

MADHURAWADA

TO-LET COMMERCIAL BUILDING
Banks or Clinics or School any Purpose Ready to Occupy 3 Road Corner. Commercial Purpose. P.M.Palem Last Bus Stop. Sai Priya Double Road
Con: 7569615383, 9848147534

2600Sft- 8Rooms 2Flr. (Lift) individual/ Total Office/ Clinic/ Beauty Spas/ Any Comml. Madhurawada ✆ 9393101741, 9393923672.

3200 sft commercial space for rent in Ground & 1st floor in prime locality near NH16 Highway of P M Palem 80 feet road with lift and parking. Preferred for Office or Corporates Call or msg: 9059209162

RLY. NEW COLONY

Commercial Space for Rent/Sale 2000Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

GENERAL

Gopalapatnam, Ground Floor, Mainroad, 2000 Sft commercial space for Long Lease, Contact: 9948705849.

A Budget Economy Lodge (Dabagardens) (* 4.2 Rated) in full running condition for lease C: 8897955558, 9652222447.

Navaratna Trade Centre 1589 Sft. Commercial Shop for Rent Shop No.11, Beside Hotel Meghalaya, VSP. Contact: 9182418680.

42000 Sq.Ft Godown available for Rent in Telaprolu, 10kms from Vijayawada Airport Rs: 12 Per Sq.Ft. ✆ 63013 39091.

Commercial Space Ramanagar, Vizag Main Rd, beside Care Hospital. Each Shop 800, 500 Sft. Clinic, Retail Shops & Restaurant. 9963906847, 7093206706

Office Space available for IT, Shipping Companies at Beach Road. Contact: 9848640500.

COMMERCIAL SPACES RENT
IT & ITES, Ultra Dimensions Pvt.Ltd, Each Floor 11000 Sft, 2 & 3 Floor, Plot No. 28 & 3, IT-Gambheeram, IT SEZ, Backside of Tek Wissen Software, Anandapuram
Each Floor 3000 Sft, 1st Floor & 3rd Floor, Vandana Plaza, Main Road, Opp: Gurudwar Bus Stop, Visakhapatnam
3rd Floor, APIIC, Fakirtakya Village, Apparel Export Park, Gajuwaka,
90109 92666
89779 99159

SECOND SALE

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

మిదున్ ఏజెన్సీ కొనబడును. పాత A/Cలు, సెంట్రల్ A/Cలు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్స్, ఫర్నిచర్, ఆన్‌లైన్ UPSలు కొనబడును. ✆ 6309745364

JOBS

Wanted Graduates any Degree (Freshers) Female Receptionists & Van Drivers, Helpers Commeunityy Pvt. Ltd. ✆6304125392.

Wanted Staff: Front Office Manager, AC Mechanic, Electrician, Hotel Dwaraka Inn Railway Stn Rd Vsp. ✆ 9866302422

Wanted Technicians Electrical Plumbers & Delivery Boys for Handyman App attractive Salary + Incentive. ✆ 7989328864.

Wanted Wash Care Laundry & Dry Cleaning Pickup, Delivery, Marketing Boys, Muralinagar. ✆ 9494563814.

Civil CAD, Excel & Sketchup experienced Female Staff for Naqsha Interiors @ Vizag. Salary + PF. Ph: 8096910470 (Mr. Sheriff).

Design Engg & CAD Engg Req. Vizag Office 2 to 5 Yrs. Exp. (Diploma / B.Tech/ ITI) In Storm / Water / Sewerage Con : 9908175066.

Wanted Tata ACE Drivers & Heavy Vehicle Drivers for International Couriers @ Dwarakanagar. Ph: 9966052040

Wanted ITI (Electrical)Walk-in 17 NOV @ 10am to 7pm Contact : 0891-2794362, 2745335.

Wanted Marketing Executive (Male) for Outdoor Advertising Agency. Contact: 8500002116.

A well Established Organization Required the below Positions in Visakhapatnam Branch. (1) Manager / Manager trainees-5 Posts. (2) Pro's-3 Posts. (3) Backend Managers - 1 Posts. (4) Office Incharges-3 Posts. Eligibility : Working / Retired in Any Dept form any sector. Package : 50,000/- to 1,10,000/- per Month (Negotiable). The above Posts & Packages decide at the Time of Interview with your Previous Experience. Interview on 16-11-2025. ✆ 9573222999/ 6305090508.

Manager with 2-3 Yrs. Exp. in Hotel Industry @ Atchutapuram. Salary 15K to 20K. Food and Accommodation Free. 7702565000.

Wanted Indly CCTV Technicians (Min. 2 Yrs. Exp.), Female Telecallers (2 Yrs. Exp.) Sal+Incentive. ✆ 8985431644.

1.Duty Doctors- 2Nos, Exp-2 to 3Yrs 2.Nursing: GNM, BSC Nursing exp 2 to 3Yrs 3.Marketing Executives: 5Yrs 4.Pharmacist: 2 Nos 3Yrs 5.Billing Executive: -1No 3Yrs DOI: 18 & 19 Nov 25. Contact: 8374188974. VINS Multi Specialty Hospital

MVS Shrishty RMC Pendurti Marketing & Sales Opening (Any Degree) Timming- 9am- 6pm send your resume or Ph: 9956713789

We Want Talented & Passionate Individuals to join us: Models for Catalog Shoots Content Creators - Women's Designer wear Part Time & Full Time Roles. Cont : (Whats app): 6300427695.

Urgent Requirement QC In-Charge, QC Technicians, Operations Manager, Site Supervisors for concrete Batching Units in Amaravati. Coordinate with MNC Clients for Prestigious projects.Sal: Industry Standards Q:Graduation, Diploma in Civil. ✆ 91601 10560.

Security Guards- Must 10th Class Heavy Mechanical Foreman/ Supervisor with 10 Years Experience. Cont: 7036636670.

We are looking for an Account Assistant who has Solid Accounting Knoweldge and hands-on experience managing E-Commerce and Manufacturing Operations. ✆ 9959911173, 8008674318.

WANTED PRINCIPAL IDPS Defence Academy, Bapatla. Must have Defence Academy Experience Fluent in English & Telugu, Strong Knowledge of NDA, Indian Airforce, Navy & Army. ✆ 96033 10994.

Earn Extra Income Part/Full Time Looking For Young & Dynamic People.Contact. 81062 82856.

Vidya Vikas Jr. College Gajuwaka Wanted Marketing Agents and Telecallers Contact: 9912120699, 8884992255.

WANTED SALES EXECUTIVES FOR A TECHNOLOGY PRODUCTS DISTRIBUTOR. Any Graduate with 0-2 yrs Exp. Contact us on the below for Interview LAPIS TECHNOLOGIES LALITHA NAGAR, VIZAG vsp@lapistechnologies.in ✆7075766469, 7075766465

WANTED Jr. Recruiter / Documentation Work - Female Only. Bank based Company Offering Part Time / Full Time Employments. Age: above 30yrs. Qlf: 10th / Inter / Any Degree Salary : 30k to 50k. Job Location: Vizag. Kalyani, Nr NAD Kotha Road, Vizag. Contact HR between 10am to 7pm 83096 55089 / 77803 59852

WANTED Graphic Designer, Aaya (female), Office Boy, Hostel Wardens (M&F) VINEX 1st lane,Dwarakanagar,Vizag 9494153431,9848053431

WANTED Faculty Computer Science, Data Science, Political Science, Geography, History, Economics, Sociology VINEX DEGREE COLLEGE 1st lane,Dwarakanagar,Vizag 9494153431,9848053431

WANTED Novus Constructions, is looking for CHANNEL PARTNERS to market a ready to occupy Gated community apartments project in Gajuwaka Attractive Commissions Ph:92466 44 336

WALK IN INTERVIEW ORA MOTORS PVT LTD 2 Wheeler BM (M) TL (M) and Sales Exectivees (M) Front Ofc (F) Location: Vizag Qly : 10th and Above, Exp: 1yr Age: 18 to 45. INTERVIEW DATE: 17.11.2025, 9 AM to 4 PM Location: Vizag City, GWK, MDW, Siripuram, Visakhapatnam. Ph: 9281043702

WANTED ❖ OFFICE ASSISTANT (Female) With Computer Knowledge ❖ MARKETING EXECUTIVES (Male /Female) with 2 wheeler. walk in 9 am to12 noon N & N INTERIORS Opp. HDFC BANK, Seethammadhara ✆ 9333333435

WANTED Sales Manager (M/F) For Industrial Products Communication Skills, English, Telugu & Hindi Email ID: jayshriramenterprises5@gmail.com Jayshriram Enterprises 5th Line, Dwaraka Nagar, VISAKHAPATNAM Mob:7382094570, 9849292691

* RECEPTIONIST * SUPERVISOR * ACCOUNTANT 2 Years Experience must in Hotel / Hospitality Line Mr. Raju DABAGARDENS, Near Jyothi Theater, Vsp Call: 89892 79393

WANTED experienced *Accountant knowing tally. *Manager *Liaison Contact with bio on Monday Nov. 17th at 11.30 am. ISKCON, President, Sagar Nagar, Vizag.

WANTED ★ OFFICE ASST. Full Computer Knowledge with TALLY, min. 2 yrs Exp. Salary:-15000/- ★ DESIGNER Photoshop & Coraldraw with min. 2 yrs Exp. Salary:-18000/- ELITE SIGN MAKERS SEETHAMMAPETA, VSP-16 9848193924 thrinadharaoelite@gmail.com

WANTED IMMEDIATELY 1. BUSINESS DEVELOPMENT EXECUTIVE with 2-5 yrs. experience 2. ADMIN MANAGER with 5-10 yrs. experience Eligibility: Any Graduate Preferably BBA/MBA Languages: English, Telugu, Hindi Salary: 20K-30K + incentives NIFS, Dwaraka Nagar Send your resumes to: ceo@nifsindia.com www.nifsindia.net

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

పద్మనాభం, విజయనగరం దగ్గర కంపెనీ కోసం Male మెకానిక్, ఎలక్ట్రికల్ డిప్లమో హోల్డర్స్ కావలెను.SunRay Root Farms ✆ 7386268626.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (M/F) వయస్సు 30 సం॥లు పైబడినవారు. తెలుగు, హిందీ, ఇంగ్లీషు మాట్లాడేవారు కావలెను. 9246234599.

వైజాగ్‌లో ఇంటి పని, వంట పని చేయుటకు ఆడమనిషి కావలెను. జీతం 30 వేలు. సెల్ 9966622394.

ఇంట్లో అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 25 సం.లోపు పనిమనిషి కావలెను. టైమింగ్స్: ఉ.10:00- సా: 6:30. ఫోన్: 8977574803

అరకు వ్యాలీలో రిసార్ట్/ రెస్టారెంట్ కి సౌత్ ఇండియన్ బ్రేక్ ఫాస్ట్/ బిర్యాని/ పలావ్ చేసే వంటమనుషులు, వెయిటర్స్, బిల్లింగ్ స్టాఫ్ కావలెను. ఫోన్: 9440346269

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆8919123403.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ప్రారంభించబోవు M.V.P కాలనీ ఆఫీసు కొరకు టీం లీడర్లు మరియు మేనేజర్లు కావలెను. ✆ 9701598389.

లోన్ మేళా: ఇంటి స్థలం ఇంటిపై లోన్స్ టేక్ ఓవర్ & టాపప్ లోన్స్, బిల్డర్స్ సైట్ కొనడానికి/ కట్టడానికి లోన్స్ చేయించబడును. పార్ట్‌టైం జాబ్స్: వర్క్‌ఫ్రం హోమ్ కలవు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అకౌంటెంట్స్ కావలెను.

DTP ఆపరేటర్స్ కావలెను. పేజ్‌మేకర్, ఫోటోషాప్‌లో అనుభవం కలిగి, ప్రింటింగ్ ప్రెస్‌లో. Q:డిగ్రీ. ఇంగ్లీష్ టైపింగ్ వచ్చి. 9390726345, 7799888956.

Wanted Accounts Assistant (M), Qualification B.Com & Tally & Excel Experience: 0-1 Year. Cont: 8341919183.

Wanted Asst. Accountants (Male). Qlf: B.Com, Good Knowledge in Tally &GST. Working in Visakhapatnam Town.9848521547, 8333899670

MEDICAL

SECURITY GUARDS

FACULTY/ TEACHERS

TOURS AND TRAVELS

DRIVERS

ACCOUNTING

గమనిక

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- కాంత
రామలమ్మ- జిగిరీస్
తాతా- జటాధర
సప్తగిరి- మాస్ జాతర

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

భీమునిపట్నం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని భీమిలి గ్రేడ్-1 శాఖ గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన చేపట్టారు. పురాణ, సాహిత్య, నవలలు, విజ్ఞానదాయకమైన పుస్తకాలను ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఆసక్తిగా పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయాధికారి ఎస్. మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని సముపార్జించుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా అధికారిణి మాధవి, ఉపాధ్యాయులు

జిల్లా అధికారిణి పాఠశాల సందర్శన

ఆనందపురం, న్యూస్‌టుడే: గంభీరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా స్కూల్ హెల్త్ అండ్ హైజీన్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.మాధవి సందర్శించారు. ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరమన్నారు. ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, లలితాదేవి, శివగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, పద్మనాభం, న్యూస్‌టుడే: ?: మధురవాడ నుంచి న్యాయ కళాశాల వరకు కాంక్రీట్ వ్యర్థాలతో రోడ్డంతా గోతుల పడి ప్రమాదకరంగా మారింది. – రాకేష్, మధురవాడ, ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ

?: గొల్లల ఎండాడలో పందుల సంచారంతో ఇబ్బంది పడుతున్నాం. – అప్పలరాజు
✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: సిల్వర్‌ఓక్స్ (రుషికొండ) దారిలో విద్యుద్దీపాలు వెలగక విషసర్పాలు, వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది.– రుషికొండ వాసులు
✓: పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. – సాయిరాం, విద్యుత్ ఏఈ

?: ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారు. – ఆనందపురం వాసులు, ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. – ఆనందపురం ట్రాఫిక్ పోలీసులు

?: కొమ్మాది (మధురవాడ)కి వెళ్లే దారిలో మద్యం దుకాణం పరిసరాల్లో మందుబాబుల బెడద తీవ్రంగా ఉంది. – కొమ్మాది వాసులు
✓: పరిశీలించి మందుబాబులపై చర్యలు తీసుకుంటాం. – పీఎంపాలెం గస్తీ పోలీసులు

పందుల సంచారం.. తప్పని ఇక్కట్లు

మధురవాడ, న్యూస్‌టుడే

జీవీఎంసీ జోన్-2 పరిధిలోని మధురవాడ, పీఎంపాలెం ప్రాంతాల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. వీధులు, కాలువలు, ప్రధాన కూడళ్లలో గుంపులుగా తిరుగుతున్నాయి. స్థానిక బింద్రానగర్, షిప్‌యార్డు కాలనీ, మిధిలాపురి వుడా కాలనీ, రెవెన్యూ కాలనీ, హౌసింగ్‌బోర్డు, వాంబేకాలనీ, స్వతంత్రనగర్, చంద్రంపాలెం, ఎన్జీఓస్ కాలనీ, గాయత్రీనగర్ తదితర చోట్ల సంచరిస్తూ అపరిశుభ్రత వాతావరణం సృష్టిస్తున్నాయి. ఓ వైపు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇలాంటి సమయంలో పందులతో అంటు రోగాలు వచ్చే ప్రమాదం ఉందని కాలనీవాసులు భయపడుతున్నారు. గేట్లు తెరచి ఉంటే నేరుగా ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయని మహిళలు వాపోతున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసే సమయంలో పందులు గుంపులుగా వస్తున్నాయని, వాటిని తరిమేందుకు అవస్థలు పడుతున్నామని భోజన నిర్వాహకులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బింద్రానగర్ కాలనీలో గుంపులుగా సంచరిస్తున్న పందులు

■ ప్రజారోగ్య విభాగం నిర్లక్ష్యం: ఏడాది పెందుర్తి వరకు జోన్-2 పరిధిలో ఎక్కడ పందులు సంచరించినా ప్రజారోగ్య విభాగం అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టేవారు. పశుల్ల సాయంతో వాటిని నిరోధించేవారు. ఈ క్రమంలో పెంపకందారులను పలుమార్లు సమావేశపరచి నగర పరిధిలో వాటిని బహిరంగ పెంపకం చేయరాదని ఆదేశాలు జారీ చేశారు. నగర శివార్లలో నిర్మానుష్య ప్రాంతాలకు పందుల పెంపకం తరలించాలని హెచ్చరించారు. కానీ పెంపకందారులు అవేవీ పట్టనట్లు పలు కాలనీల్లో స్వైరంగా వదిలేస్తున్నారు. పందులను ఇష్టానుసారం పెంచుతున్నారు. దీనిపై కమిషనర్ స్పందించి కనిపిస్తే కాల్చి వేయాలని ఆదేశాలు జారీ చేస్తే వాటి సంచారం తగ్గుముఖం పడుతుందని ప్రాంతీయులు కోరుతున్నారు.

చందన సమర్పణకు విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి చందన సమర్పణ వినియోగానికి చందనం చెక్కల కొనుగోలుకు కోల్‌కతాకు చెందిన భక్తుడు ప్రవేశ్ దుదాని శనివారం రూ.2,00,001 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో ఆలయ ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు బి.సత్యశ్రీనివాస్‌కు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఏఈవో తిరుమలేశ్వరరావుకు విరాళం నగదు అందిస్తున్న దాత ప్రవేశ్ దుదాని

సింహగిరిపై భక్తుల రద్దీ

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామిని శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారాంతం కావడంతో నగరంతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు సింహగిరికి తరలివచ్చారు. సింహగిరి పరిసరాలు రద్దీగా మారాయి. సుమారు 25వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానానికి వివిధ విభాగాల ద్వారా రూ. 36.27 లక్షల ఆదాయం సమకూరింది.

సీఎంను కలిసిన వీఎంఆర్డీఏ కమిషనర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్. తేజ్‌భరత్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎక్కడికక్కడ గుంతలతో ఇక్కట్లు

ఆనందపురం, న్యూస్‌టుడే

సింహాచలం- విజయనగరం రహదారి నిర్వహణను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో కూటమి ప్రభుత్వం వచ్చాక మరమ్మతులు చేపట్టింది. అయితే మొంథా తుపాన్ కారణంగా ఈ మార్గం దెబ్బతింది. ప్రధానంగా ఆనందపురం పరిధిలో ముచ్చెర్ల గ్రామం నుంచి పద్మనాభం మండలం మద్ది గ్రామం వరకు వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారింది. విజయనగరం నుంచి అధిక సంఖ్యలో వాహనాలతో పాటు గ్రావెల్, నల్లరాయి, రాయి క్వారీలకు చెందిన భారీ లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇప్పటికైనా తాత్కాలికంగా కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని వాహనచోదకులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు విస్తరణ.. నిలిచిన నీటి సరఫరా

మధురవాడ, న్యూస్‌టుడే

నగరంపాలెం బృహత్తర ప్రణాళిక రోడ్డు విస్తరణ పనులతో పలు కాలనీలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. రెండు నెలల క్రితం రోడ్డు పనులు చేపట్టిన క్రమంలో భూగర్భంలో ఉన్న ప్రధాన తాగునీటి సరఫరా పైపులైన్లు పలుచోట్ల దెబ్బతిన్నాయి. దీంతో నిత్యం తాగునీరు వృథాగా పోతోందని సంబంధిత అధికారులు సరఫరాను పూర్తిగా నిలిపివేశారు. దీంతో ఆదిత్యనగర్, శ్రీనివాసనగర్, పోర్టు కాలనీ తదితర ప్రాంతాల ప్రజలు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వీరికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని భాజపా మధురవాడ మండలాధ్యక్షుడు ఎండ అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

నగరంపాలెం వద్ద దెబ్బతిన్న పైపులైన్

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆరో వార్డు పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక సచివాలయం వద్ద జీవీఎంసీ యూఎల్‌బీ విభాగం అందించిన దుస్తులను వార్డు తెదేపా, జనసేన వార్డు అధ్యక్షులు గరే గురునాథ్, జి. సంతోష్‌నాయుడు, రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. 34 మంది మహిళా కార్మికులకు 3 చీరలు, జాకెట్లు, 2 దుప్పట్లు.. 36 మంది మగ కార్మికులకు 3 జతల ఏకరూప దుస్తులు, కండువాలు, 2 దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ అధ్యక్షుడు గొల్లంగి ఆనందబాబు, బీసీసెల్ వార్డు అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, పి. నాగేశ్వరరావు, కె.రామకృష్ణ, ఉమాశంకర్, కె.బాబ్జి, ఎన్.రమణ, షేక్.సుభాని, అప్పలరెడ్డి, వార్డు ఇన్‌ఛార్జి శానిటరీ అధికారి సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు అందజేస్తున్న తెదేపా, జనసేన నాయకులు

తెలుగు పద్యాల పోటీల్లో ప్రతిభ

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: తెలుగు సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో రెండ్రోజుల కిందట నగరంలో జరిగిన తెలుగు పద్యాల పోటీల్లో స్థానిక శ్రీపద్మ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. విద్యార్థులు పి. రాజ్యలక్ష్మి, ఆర్. రమ్య, బి. ఉపాసాని, బి. ప్రవల్లిక, కె. పుణ్యవతిల బృందం వేమన పద్యాలను చక్కగా చెప్పి ప్రథమస్థానంలో నిలిచారు. కళాశాల కరస్పాండెంట్ బి. నర్సింగరావు విజేతలను, తెలుగు అధ్యాపకుడు నాగార్జునను అభినందించారు. ప్రిన్సిపల్ సతీశ్‌కుమార్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

విజేతలను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ నర్సింగరావు, తదితరులు

అనంత పద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు

పద్మనాభం, న్యూస్‌టుడే: ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పద్మనాభంలోని శ్రీఅనంత పద్మనాభ స్వామివారి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. వివిధ ప్రాంతాల భక్తులు అనంత పద్మనాభ స్వామి, కుంతీమాధవ స్వామిని దర్శించుకొని పూజలు చేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

సింహాచలం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏయూ విశ్రాంత ఆచార్యుడు కె. సోమశేఖర్ సూచించారు. అడివివరం శాఖ గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఉద్యమ నేతలు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి ఎన్.వి.నరసింహం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిథులు మాధవీలత, పి.మల్లేశ్వరరావు, పి. బంగారు చిట్టి, రాజు, కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయోద్యమ నాయకులకు నివాళి అర్పిస్తున్న సోమశేఖర్, తదితరులు

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రినాథుడి సన్నిధిలో శనివారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, YELAMANCHILI Branch, Yelamanchili, Anakapalli District,** I issue the following notice to general public. My client intends to grant loan **Mr. JAMI SURI BABU** S/o Late Jami Satyam by keeping the below mentioned schedule properties of **SMT. JAMI SATYAVENI** W/o Jami Suri Babu as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Visakhapatnam District, Visakhapatnam Rural Mandalam, Greater Visakhapatnam Municipal Corporation Area, Madhurawada Sub-District, Madhurawada village, Mallayapalem area, patta No.108, old S. No.199-A to E, as settlement registered correlation S. No.156-4E an extent of 80.88 Sq. yards or 67.626 Sq. meters of vacant site nearby D. No.26-17/1 is measured and bounded by: **EAST:** Road laid by donor - 26 feet or 7.925 meters; **SOUTH:** Site of G Hanumantha Rao -28 feet or 8.534 meters; **WEST:** Sitaram nagar layout Plot nos. 9 & 10 sites - 26 feet or 7.925 meters; **NORTH:** Road - 28 feet or 8.534 meters

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.13.11.2025. Mail: sreenivaskoduri@gmail.com

విదేశీ ప్రతినిధులు తొట్లకొండ సందర్శన

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: సీఐఐ భాగస్వామ్య సదస్సుకి విచ్చేసిన పలు దేశాల ప్రతినిధులు, అతిథులు బీచ్‌రోడ్డులోని తొట్లకొండను శనివారం సందర్శించారు. వెనిజులాకి చెందిన ఓ మంత్రి, స్పెయిన్, ఫ్రాన్స్ దేశాలకు చెందిన కొందరు ముఖ్య విదేశీ ప్రతినిధులు ఇక్కడికి వచ్చారు. కొండపై ఉన్న మహా స్తూపాన్ని, ఇతర కట్టడాలను తిలకించారు. పురావస్తుశాఖ సిబ్బంది ద్వారా తొట్లకొండ చరిత్ర, విశేషాలను తెలుసుకున్నారు. వీరి వెంట పురావస్తుశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫల్గుణరావు, ప్రొటోకాల్ సిబ్బంది, పోలీసుల బృందం ఉన్నారు.

మహాస్తూపం విశేషాలు తెలుసుకుంటున్న ఫ్రాన్స్ ప్రతినిధులు, తొట్లకొండ బౌద్ధారామం వద్ద స్పెయిన్ ప్రతినిధి


తొట్లకొండను తిలకిస్తున్న విదేశీ ప్రతినిధులు

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస పరిధి ఆదర్శనగర్‌లో నివాసముంటున్న వివాహిత (21) అదృశ్యంపై కేసు నమోదు చేశామని సీఐ తిరుమలరావు తెలిపారు. చిప్పాడలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న ఈమె భర్త శుక్రవారం రాత్రి పన్నెండుకి విధులు ముగించుకుని ఇంటికి వచ్చారు. భార్య ఇంట్లో లేకపోవడంతో చుట్టూ వాకబు చేశారు. ఆచూకీ లభించకపోవడంతో భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరిది పల్నాడు జిల్లా. ఉద్యోగ రీత్యా తగరపువలసలో ఉంటున్నారని పోలీసులు చెప్పారు. రెండేళ్ల కిందట పెళ్లయిన వీరికి ఓ బాబు ఉన్నారు. ఎస్ఐ భరత్‌కుమార్‌రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారని సీఐ చెప్పారు.

కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: తెదేపా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకులకు పార్టీ అధిష్ఠానం సముచిత గుర్తింపు ఇస్తుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టరుగా భీమిలికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు గాడు సన్యాసినాయుడును నియమించడం పట్ల స్థానిక నాగవంశం కులస్థులు హర్షం వ్యక్తంచేస్తూ శనివారం గంటాను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సన్యాసినాయుడును ఎమ్మెల్యే సత్కరించారు. రాష్ట్ర నాగవంశం సంఘం అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, నాయకులు కనకల అప్పలనాయుడు, సంకురుబోతు కొండబాబు, కనకల సన్నిబాబు పాల్గొన్నారు.

రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ గాడు సన్యాసినాయుడును సత్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Madhurawada Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. TENALI SUDHEER ERNEST PAUL** S/o T Stephen Paul Babu by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

All that site measuring 42.96 Sq. yards or 35.91 sq. meters being undivided and unspecified share out of total extent of 420 Sq. yards together with Flat No.302 in second floor with a built up area of 1100 SFT (including common areas, utility and balconies) and car parking 80 SFT in stilt floor of **NISHANTH** CASTLE constructed in Plot No.14 of Panchayat approved layout, covered by S. Nos.176-1 & 180-7 of Madhurawada village within the limits of Greater Visakhapatnam Municipal Corporation area, Madhurawada Sub-District, Visakhapatnam district is measured and bounded by: **East:**Government land - 57 feet or 17.37 meters; **South:** Others layout - 64 feet or 19.50 meters; **West:** Plot No.15 site - 63 feet or 19.20 meters; **North:** 30 feet wide road - 62 feet or 18.89 meters

Boundaries of Flat No.302 in second floor:
EAST: Open setback space; **SOUTH:** Open setback space; **WEST:** Common Corridor and Flat No.301; **NORTH:** Open setback space

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.13.11.2025. Mail: sreenivaskoduri@gmail.com

ఆకట్టుకున్న నృత్య రూపకం

ఆనందపురం, న్యూస్‌టుడే: గంభీరం ఐఐఎం రోడ్డులో శ్రీరాధా మదన్ మోహన్ స్వామి ఆలయ ఆవరణలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. దీని ప్రాముఖ్యతను ప్రవచన కర్తలు వివరించారు. అనంతరం శ్రీకాకుళం శివ శ్రీనృత్య కళానికేతన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన శ్రీకృష్ణలీలల నృత్యరూపకం ఆకట్టుకుంది. కార్యక్రమంలో యదురాజు దాస, అంబరీషదాస తదితరులు పాల్గొన్నారు.

నృత్య రూపక ప్రదర్శన

పరిశుభ్రతపై అవగాహన అవసరం

సింహగిరిపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఆలయ పరిశుభ్రతపై అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలని ఈవో ఎన్.సుజాత సూచించారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సింహగిరిపై ప్రత్యేక శుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈవో సుజాత అధికారులు, సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ సింగం రాధ, ఏఈవోలు తిరుమలేశ్వరరావు, రమణమూర్తి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.శ్రీవాణి మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. అనంతరం కొండపేట, కొత్తపేట కాలనీలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు.

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: పిల్లలకు పాఠశాల వయసు నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో విద్యార్థులతో ఎకోక్లబ్ ఏర్పాటు చేసినట్లు జీవీఎంసీ 98వ వార్డు సింహాచలనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గేదెల సన్యాసిరావు తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 40 మంది విద్యార్థులతో ఈ ఎకోక్లబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి ఇళ్ల వద్ద నాటి సంరక్షించాలని సూచించారు. ఉపాధ్యాయులు లక్ష్మీబాయి, రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, అధ్యాపకులు, విద్యార్థులు

మొక్కలతో బాలలు, ఉపాధ్యాయులు

13వ వర్ధంతి

శ్రీమతి & శ్రీ గుండు నారాయణ - నారాయణమ్మ గార్లు

1930, 16-11-2012   1940, 07-03-2000

పెద్దిపాలెం (గ్రామం)

పుట్టుక లేదు మరణం లేదు ఈ లోకాన్ని ఈ కాలం నందు సందర్శించారు.

శ్రేష్ఠుడైన వ్యక్తి ఎట్టి కార్యములను చేయునో వాటినే సామాన్యజనులు అనుసరింతురు. ఆదర్శవంతమైన కర్మ ద్వారా అతడు దేనిని ప్రమాణముగా నెలకొల్పునో దానినే లోకమంతయూ అనుసరించును.
– భగవద్గీత 3.21

ప్రేమతో... భక్తితో..
కుటుంబ సభ్యులు
మరియు బంధుమిత్రులు

విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో చిట్టివలస సమీప గుడివాడ గ్రామంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ మనస్వి, ఆప్తమాలజిస్టు గణపతి పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేసి ఉచితంగా మందులు, కళ్లద్దాలను అందించారు. కార్యక్రమంలో సర్పంచి చిల్ల జమున, దివీస్ సీఎస్ఆర్ అధికారులు డి.సురేశ్‌కుమార్, నర్సింహ, శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

గోశాల లేఅవుట్‌లో బంగారం చోరీ

వరుస ఘటనలతో ఆందోళన

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 98వ వార్డు పరిధిలోని సింహగిరి పునరావాస కాలనీ గోశాల లేఅవుట్‌లో వరుస చోరీలు కాలనీవాసులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా శుక్రవారం పట్టపగలే తాళం వేసిన ఇంట్లో దుండగులు బంగారం, నగదు దోచుకుపోయారు. ఇందుకు సంబంధించి బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాలనీకి చెందిన కోలపర్తి సురేశ్ సింహాచలం దేవస్థానంలో పొరుగు సేవల ఉద్యోగిగా పని చేస్తున్నాడు. భార్య, పిల్లలు, తల్లితో కలిసి నివాసముంటున్నాడు. శుక్రవారం ఉదయం భార్య, తల్లి బయటకు వెళ్లారు. సురేశ్ ఇంటికి తాళం వేసి బయట చెప్పుల స్టాండు బూటులో తాళం చెవి పెట్టి పిల్లలను బడికి తీసుకెళ్లాడు. అనంతరం ఆయన ఉద్యోగానికి వెళ్లి తిగిరి మధ్యాహ్నం 1.20 గంటలకు ఇంటికి వచ్చాడు. తాళం చెవి పెట్టిన చోట కాకుండా మరో చోట ఉండడం గమనించి అనుమానంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని సుమారు 6 తులాల బంగారం, రూ.20 వేలు నగదు మాయమైనట్లు గుర్తించాడు. గోపాలపట్నం నేర విభాగం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు, క్లూస్ బృందం వచ్చి ఆధారాలు సేకరించారు.

★ దర్యాప్తు కొలిక్కి వచ్చేనా..: గోశాల లేఅవుట్ కాలనీలో వరుస చోరీలు జరుగుతున్నా పోలీసులు చిత్తశుద్ధితో దర్యాప్తు చేయడం లేదని బాధితులు వాపోయారు. సెప్టెంబర్ 19, 20 తేదీల్లో వరుసగా రెండు ఇళ్లలో చోరీలు జరిగి బంగారం, నగదు దోపిడీ జరిగింది. ఆయా ఘటనలకు సంబంధించి పోలీసులు కనీసం కేసులు కూడా నమోదు చేయలేదని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేయకుంటే దర్యాప్తు ఎలా చేస్తారని ప్రశ్నిస్తున్నారు. వరుస ఘటనలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోకుంటే మరిన్ని చోరీలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

(c) eenadu

విశాఖ తూర్పు

సీఎంను కలిసిన వీఎంఆర్డీఏ కమిషనర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల ఆయన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తేజ్‌భరత్

వైకాపా నేత కొండారెడ్డి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

ఈనాడు - అమరావతి: ఎండీఎంఏ కేసు సమగ్ర దర్యాప్తునకు విజయవాడ పోలీసులు సిద్ధమయ్యారు. మధుసూదన్‌రెడ్డి అలియాస్ మ్యాడీ అరెస్టుతో వచ్చిన కీలక సమాచారం ఆధారంగా పోలీసులు ముందుకు వెళ్లనున్నారు. మూలాలు విశాఖలో ఉండడం, వైకాపా విద్యార్థి నేత కొండారెడ్డి పేరు వెలుగులోకి రావడంతో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వైకాపా నేతను నిందితుడిగా చేర్చారు.

నెల్లూరు కారాగారంలో లోహిత్ విచారణ...: విశాఖకు చెందిన లోహిత్ యాదవ్‌ను రెండు నెలల కిందట ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. లోహిత్ పుట్టినరోజున పార్టీలో వాడేందుకు ఎండీఎంఏ తీసుకెళ్తూ శ్రీవాత్సవ్, హవీలా విజయవాడలో పట్టుబడ్డారు. కొండారెడ్డి బృందంలో లోహిత్ కీలక వ్యక్తి. ఈ పార్టీకి వైకాపా నేత కూడా రావాల్సి ఉంది. విచారణలో మ్యాడీ వెల్లడించిన వివరాల ఆధారంగా నిందితులను మళ్లీ విచారించనున్నారు. ఈమేరకు లోహిత్‌ను నెల్లూరు జైలులో ఒక రోజు కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో సోమవారం విచారించనున్నారు. ఇప్పటికే నిందితుడి కాల్‌డేటా విశ్లేషించారు.

విశాఖలో మూలాలు...: ఈ కేసులో డ్రగ్ వినియోగించే వారంతా విశాఖ నగరం వారే. దీంతో విశాఖలో మూలాలు వెలికి తీసేందుకు ఇంటరాగేషన్‌లో లోహిత్ యాదవ్ చెప్పే వివరాలు కీలకం కానున్నాయి. నిందితుడి కాల్‌డేటాలో పలువురి నెంబర్లు ఉన్నాయి. వీటి గుట్టు బయటకు లాగనున్నారు. ఈ విచారణ ద్వారా మరికొందరి పేర్లు వస్తాయని భావిస్తున్నారు. విశాఖలో వీరి స్నేహితులు దాదాపు 20 మంది వరకు డ్రగ్స్ వాడేవారని అరెస్టు చేసిన అనంతరం విచారణలో వెల్లడించాడు. విశాఖకు చెందిన మరో స్నేహితుడు స్వరూప్ రాజ్.. మ్యాడీని పరిచయం చేశాడని ఇంటరాగేషన్‌లో చెప్పాడు. దీంతో స్వరూప్‌ను కూడా నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలోకి వెళ్లాడు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: ఎంవీపీ కాలనీ రోప్‌వేకు ఎదురుగా ఉన్న ప్రజా మరుగుదొడ్ల ప్రాంగణం అపరిశుభ్రంగా మారింది. పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. – కిలాని యాదవ్, విశాలాక్షినగర్.
✓: పరిశీలించి శుభ్రత మెరుగుపరుస్తాం. – బోయిన శ్రీనివాస్, శానిటరీ అధికారి

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు సుందర్‌నగర్, ఆదర్శనగర్‌లలో కుళాయిల నుంచి ధార సన్నగా వస్తోంది. అదీ తక్కువ సమయం ఇస్తున్నారు. – విశాలాక్షి, సుందర్‌నగర్. ✓: మీ ప్రాంతాల్లోని కుళాయిలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.– శ్రీనివాస్, ఏఈ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: పాండురంగాపురం రజకవీధిలో ఎక్కడ చూసినా చెత్త పోగులు కనిపిస్తున్నాయి. – రామయ్య, పాండురంగాపురం ✓: తక్షణమే సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. – గోవింద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 22వ వార్డు మంగాపురంకాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయి. ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నాం. – డి.ప్రసాదరావు, మంగాపురంకాలనీ. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: చినగదిలి దీనదయాళపురం, నేతాజీనగర్ కొండవాలు ప్రాంతంలో కొన్ని వీధి దీపాలు పది రోజులుగా వెలగడం లేదు. – పి.భరత్, నేతాజీనగర్ ✓: మీ ప్రాంతాల్లోని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – ఎం.రామకృష్ణ, వీధి దీపాల నిర్వాహకులు

‘గోల్’ దిశగా అడుగులు..!

ఫుట్‌బాల్‌లో రాణిస్తున్న విద్యార్థినులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

నగరానికి చెందిన ఈ విద్యార్థినులు ఫుట్‌బాల్ క్రీడలో సత్తా చాటుతున్నారు. శాయ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వీరు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారు. వీరంతా పేద కుటుంబం నుంచి వచ్చిన వారే. ఒక పక్క చదువుకుంటూ మరో పక్క క్రీడల్లో రాణిస్తూ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరుస్తున్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.

అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే..

లంకపల్లి బుల్లయ్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. తండ్రి గణరాజు, తల్లి లక్ష్మి. చిన్న పనులు చేసుకుంటూ నన్ను, చెల్లిని చదివిస్తున్నారు. తోటగరువు పాఠశాలలో 8వ తరగతి చదివే సమయంలో శాయ్ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ క్రీడలో శిక్షణ పొందడం ప్రారంభించా. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలలో పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చూపా. సెప్టెంబరులో నంద్యాలలో, గతేడాది ఆగస్టులో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచాం. 2024 అక్టోబరులో జమ్ముకశ్మీర్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రన్నరప్ సాధించాం.

★ రోజుకు రెండు, మూడు గంటలు ఫుట్‌బాల్ సాధన చేస్తున్నా. నా క్రీడా పోటీల కోసం అమ్మానాన్న తమ ఖర్చులు తగ్గించుకున్నారు. పోటీలకు వెళ్లేటప్పుడు అప్పుచేసి ఖర్చులకు డబ్బులు సమకూరుస్తున్నారు. జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా పేరుతెచ్చుకుని, క్రీడా కోటాలో ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో ఉన్నా. – రమ్య, హనుమంతువాక

దేశం తరఫున ఆడాలని ఉంది..

బుల్లయ్య కళాశాలలో ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. అమ్మానాన్నలు మురళి, లక్ష్మి. నాన్న కార్పెంటర్‌గా పనిచేస్తున్నారు. నేను తొమ్మిదో తరగతిలో ఉండగా ఫుట్‌బాల్ క్రీడలో సాధన ప్రారంభించా. నిత్యసాధనతో నైపుణ్యాలు పెంచుకున్నా.. సెప్టెంబరులో నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 పోటీలలో, 2024 ఆగస్టులో అనకాపల్లిలో జరిగిన అండర్-19 జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చాటా. 2024 నవంబరులో కర్నూలులో జరిగిన అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచాం. నిత్యం సాయంత్రం ఐదు నుంచి రాత్రి 7-8గంటల వరకు సాధన చేస్తున్నా. ఆర్థిక స్తోమత లేకున్నా అమ్మానాన్న నా క్రీడా సాధనకు, పోటీలకు డబ్బులు సమకూర్చి ప్రోత్సాహం అందిస్తున్నారు. ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా రాణించి దేశానికి ఆడాలని ఉంది. – కొండేటి శృతి, పెదగదిలి

సింహగిరిపై భక్తుల రద్దీ

సింహాచలం: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామిని శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారాంతం కావడంతో నగరంతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు సింహగిరికి తరలివచ్చారు. సింహగిరి పరిసరాలు రద్దీగా మారాయి. సుమారు 25వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానానికి వివిధ విభాగాల ద్వారా రూ.36.27 లక్షల ఆదాయం సమకూరింది.

గుంతలు తవ్వి.. రక్షణ మరచి..!

మూలపాలెంలో తవ్వి వదిలేసిన గుంత

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఎంవీపీకాలనీ అప్పూఘర్ భాగర్వ నీటి శుద్ధి కేంద్రం నుంచి డీఆర్‌డీఏ కార్యాలయానికి వెళ్లే మార్గంలో మూలపాలెం, తదితర ప్రాంతాల్లో ఇటీవల మంచినీటి పైపులైన్ల మరమ్మతుల కోసం గుంతలు తవ్వారు. వాటిపై ఎటువంటి రక్షణ ఏర్పాట్లు చేయలేదు. వారం రోజులుగా పనులు జరగకపోవడంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. రాత్రి వేళల్లో వృద్ధులు గుంతల్లో పడి గాయపడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. తక్షణం అధికారులు పనులు పూర్తి చేసి గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

వంతెన శిథిలం..కూలడానికి సిద్ధం..!

దర్పణం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పాండురంగాపురం రజకుల గెడ్డపై ఏర్పాటు చేసిన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ గెడ్డను ఆక్రమించి పలువురు నిర్మాణాలు చేపట్టారు. ఆ సమయంలో వంతెన దెబ్బతిన్నదని స్థానికులు తెలిపారు. భారీ వాహనాలు వెళితే పడిపోయే అవకాశం ఉందన్నారు. దీంతో అటువైపు వెళ్లాలంటే జోదకులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఏయూ గ్రంథాలయం సందర్శన

కార్యక్రమంలో పాల్గొన్న డిగ్రీ కళాశాల విద్యార్థినులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినులు శనివారం ఏయూ గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయంలో ఉన్న తాళపత్ర గ్రంథాలు, అరుదైన పుస్తకాలను పరిశీలించి, డిజిటల్ లైబ్రరీ సదుపాయాలపై ఆరా తీశారు. ఏయూ గ్రంథాలయాల విభాగాధిపతి ఎ.ధరణి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ‘వినోదాల వల్లరి’

సీతంపేట, న్యూస్‌టుడే: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో క్రియేటివ్ కామెడీ క్లబ్ ఆధ్వర్యంలో ‘ప్రత్యేక వినోద వల్లరి’ పేరుతో లఘు నాటికలు ప్రదర్శించారు. ముందుగా గాయకులు కొనతా సురేశ్, టి.లక్ష్మీప్రసాద్, వి.రామ్‌కుమార్ భక్తి, పేరడీ, హిందీ గీతాలు పాడి అలరించారు. మేడా మస్తాన్ రెడ్డి, సుప్రియ చేసిన రేలంగి-రాజసులోచన సినీ హాస్య గీత నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విశాఖ హ్యూమర్ క్లబ్, క్రియేటివ్ కామెడీ క్లబ్, ఫ్రెండ్స్ కామెడీ క్లబ్, లాఫ్టర్ ఫన్ క్లబ్, హాస్యప్రియ కామెడీ క్లబ్, హాస్య దర్బార్ సభ్యులు ప్రదర్శించిన లఘునాటికలు ప్రేక్షకులను అలరించాయి.

హాస్య లఘునాటికలోని ఓ సన్నివేశం

స్పందనకు వందనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు ఆదర్శనగర్, నేతాజీనగర్‌లో దోమలు విపరీతంగా వృద్ధి చెందాయని శనివారం ‘ఈనాడు’లో వార్త ప్రచురితమైంది. దీనికి మలేరియా అధికారి మంగరాజు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది కాలువల్లో ద్రావణం పిచికారీ చేయడంతో పాటు వీధులలో ఫాగింగ్ చేయించారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 15వ వార్డు పాతవెంకోజీపాలెం కాలువల్లో వ్యర్థాలు తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని శనివారం ‘ఈనాడు’లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. వెంటనే సిబ్బంది చేత పూడికలు తీయించారు.

ఒరిగిన చెట్టును తొలగించారు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు సుందర్‌నగర్ శివాలయం వీధిలో ఓ కానుగ చెట్టు ఇటీవలి తుపాను గాలులకు రోడ్డుపైకి వాలిపోయింది. దీనిపై శనివారం ‘ఈనాడు’లో ‘కూలిపోతున్నా... పట్టించుకోరా.?’ శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనికి జీవీఎంసీ ఉద్యాన విభాగ అధికారి డాక్టర్ దామోదర్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది చెట్టును తొలగించి ప్రమాదాన్ని తప్పించారు.

‘జీవన ధ్రువీకరణం’పై అవగాహన

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల జీవన ధ్రువీకరణ పత్రం పొందే ప్రక్రియను సులభతరం చేసేందుకు అందుబాటులోకి తీసుకొచ్చిన డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ వ్యవస్థపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వాల్తేర్ డివిజన్ అసిస్టెంట్ పర్సనల్ అధికారి డి.వి.అప్పారావు సూచించారు. ఇదే అంశంపై శనివారం డివిజన్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. విజయనగరంలో నిర్వహించిన కార్యక్రమంలో అప్పారావు పాల్గొన్నారు. శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ బీవీఎస్.మూర్తి పాల్గొని పలు అంశాలపై వివరించారు.

ప్రచార గోడపత్రికను పరిశీలిస్తున్న అప్పారావు, తదితరులు

పుస్తక పఠనంతో జ్ఞానసంపద వృద్ధి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగరంలోని సూర్యాబాగ్ సమీప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను శనివారం ఏయూ తెలుగు విభాగం ఆచార్యులు వెలమల సిమ్మన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని, చదువులో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. నిత్యం పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదతో పాటు, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అనంతరం పలు పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ జి.తిరుమలకుమారి, సభ్యులు కేవీఎస్.నరసింహం, రాజేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలను పరిశీలిస్తున్న ఆచార్య సిమ్మన్న, తదితరులు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

పెదవాల్తేరు: అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎంవీపీ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 2న సత్యంకూడలిలోని ఓ బార్ వద్ద గుర్తు తెలియిన వ్యక్తి పడిపోయి ఉండగా కొంతమంది వాహనదారులు 108 అంబులెన్స్‌లో కేజీహెచ్‌కు తరలించారు. అప్పటి నుంచి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న అతను శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి సంబంధించిన వివరాలు లభ్యం కాలేదు. హెచ్‌సీ దుర్గారావు గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు ఎంవీపీ పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

వేంకటేశ్వరస్వామికి తులసీ దళార్చన

ఆరిలోవ, న్యూస్‌టుడే: కార్తిక బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చినగదిలి రాధాకృష్ణనగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం తులసీ దళార్చన నిర్వహించారు. ఉదయం మేలుకొలుపు సేవ, నిత్య పూజల అనంతరం తులసీ దళాలతో స్వామివారికి అర్చనలు చేశామని ఆలయ ధర్మాధర్యులు పీవీ నరసింహాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

వేంకటేశ్వరస్వామికి తులసీ దళాలతో అలంకరణ

చందన సమర్పణకు రూ.2 లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారికి చందన సమర్పణకు వినియోగించే చందనం చెక్కల కొనుగోలుకు కోల్‌కతాకు చెందిన భక్తులు ప్రవేశ్ దుదాని శనివారం రూ.2,00,001 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో ఆలయ ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు బి.సత్యశ్రీనివాస్‌కు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

సగం మంది పిల్లలే హాజరు..!

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇదీ పరిస్థితి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం, వారికి సకాలంలో టీకాలు వేయించడం, గర్భిణులు, బాలింతలకు సేవలందించడం, పిల్లలకు ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించి పాఠశాలల్లో చేరేలా సన్నద్ధం చేయం..తదితర అవసరాల కోసం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవుతున్నాయి. పలు కేంద్రాలకు సగం మంది పిల్లలు మాత్రమే హాజరవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి.

అందిస్తున్న ఆహారం ఇలా..: ప్రతి రోజు ఉదయం ఉడికించిన గుడ్డు, 100 మి.లీ. పాలు, సోమవారం మధ్యాహ్నం అన్నం దోసకాయ పప్పు, మంగళవారం పులిహోర, టమోట పప్పు, బుధవారం అన్నం ఆకుకూర పప్పు, గురువారం అన్నం ఆకుకూర పప్పు, శుక్రవారం అన్నం, బీరకాయ లేదా సొరకాయ పప్పు, శనివారం వెజిటబుల్ రైస్, పాలకూర పప్పు పెడుతున్నారు.

ఎస్ఐజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

కారణాలు ఇవీ..: ఒక్కో కేంద్రంలో కనీసం 20 మంది చిన్నారులు ఉండాలి. చాలా కేంద్రాలలో పది మంది లోపే ఉంటున్నారు. నమోదైన చిన్నారుల తల్లిదండ్రులు గుడ్లు, పాలు తీసుకుంటున్నారు కానీ కేంద్రాలకు పంపించడానికి ఆసక్తి చూపించడం లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు చెబుతున్నారు. భవనాలు సరిగా లేకపోవడం, గదులు ఇరుకుగా ఉండటం, ఆంగ్ల విద్యపై మోజు, తదతర కారణాలతో ప్లేస్కూళ్లకు పంపిస్తున్నారని పేర్కొంటున్నారు.

తూర్పు నియోజకవర్గంలో ఇలా..

అంగన్‌వాడీ కేంద్రాలు	: 81
కార్యకర్తలు	: 80
సహాయకులు	: 76
విద్యార్థుల సంఖ్య	: 2341
హాజరవుతున్నది	: 50 శాతం
సొంత భవనాలు	: 10
అద్దె భవనాలు	: 33
ప్రభుత్వ భవనాలు	: 38

ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం: అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరేళ్ల లోపు పిల్లలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ మేరకు మురికివాడలలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నాం. పొదుపు సంఘాల మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటున్నాం. బడిబయట ఉన్న ప్రతి చిన్నారిని అంగన్‌వాడీకి పంపించాలని ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నాం.
- రామలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, YELAMANCHILI Branch, Yelamanchili, Anakapalli District,** I issue the following notice to general public. My client intends to grant loan **Mr. JAMI SURI BABU** S/o Late Jami Satyam by keeping the below mentioned schedule properties of **SMT. JAMI SATYAVENI** W/o Jami Suri Babu as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Visakhapatnam District, Visakhapatnam Rural Mandalam, Greater Visakhapatnam Municipal Corporation Area, Madhurawada Sub-District, Madhurawada village, Mallayapalem area, patta No.108, old S. No.199-A to E, as settlement registered correlation S. No.156-4E an extent of 80.88 Sq. yards or 67.626 Sq. meters of vacant site nearby D. No.26-17/1 is measured and bounded by: **EAST:** Road laid by donor - 26 feet or 7.925 meters; **SOUTH:** Site of G Hanumantha Rao -28 feet or 8.534 meters; **WEST:** Sitaram nagar layout Plot nos. 9 & 10 sites - 26 feet or 7.925 meters; **NORTH:** Road - 28 feet or 8.534 meters

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.13.11.2025. Mail: sreenivaskoduri@gmail.com

సమాజానికి ఉపయోగపడేలా ‘చైర్’లు పనిచేయాలి

సదస్సులో పాల్గొన్న అధికారులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: సమాజానికి ఉపయోగపడేలా దేశవ్యాప్తంగా ఉన్న అంబేడ్కర్ చైర్‌లు పనిచేయాలని అంబేడ్కర్ ఫౌండేషన్ సభ్య కార్యదర్శి వి.అప్పారావు సూచించారు. ఏయూలో అంబేడ్కర్ చైర్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ‘డాక్టర్ అంబేడ్కర్ మరియు భారత రాజ్యాంగం: న్యాయం, సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధి’ అంశంపై సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ చైర్‌లు సమాజంలో అణగారిన వర్గాల ప్రగతికి దోహదపడేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ ఫౌండేషన్ సంచాలకులు మనోజ్ తివారి, వి.డి.ఎం. ఇండియా ఛైర్మన్ అజిత్ ఆచార్య, ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. అతిథులను సత్కరించి జ్ఞాపికలు అందించారు. సదస్సులో పరిశోధనపత్రాలు సమర్పించిన వారికి ధ్రువపత్రాలు ప్రదానం చేశారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ‘స్వచ్ఛాంధ్ర’

చెత్తను ఊడుస్తున్న ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు తదితరులు

ఏయూ సమాచారం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) ఆధ్వర్యంలో శనివారం ‘స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమం నిర్వహించారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లతో కలిసి విశ్వవిద్యాలయం పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ఆచార్య ఎస్.హరనాథ్, ఆచార్య వి.ధనరాజు, సమన్వయకర్త డి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపిక

మురళీనగర్, న్యూస్‌టుడే: వైశాఖి స్పోర్ట్స్ పార్కులో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు ఈనెల 16న విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులు బి.తిక్షితరెడ్డి, కె.మురళి, కె.శ్యామ్, కె.జోషిత, బి.కేతన్‌మెహర్‌లను స్పోర్ట్స్ పార్కు అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వరప్రసాద్, కార్యదర్శి పి.వి.ఎస్.ఎన్.రాజు అభినందించారు. కోచ్ రామారావు ఆధ్వర్యంలో వీరు శిక్షణ తీసుకున్నట్లు కార్యవర్గ కమిటీ సభ్యులు ఎల్.వి.సుధాకర్, రోనంకి నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ఉత్తమ ప్రతిభకు గుర్తింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర కళాకారులు చిత్రీకరించిన ‘హ్యాట్సాఫ్ పోలీస్’ చిత్రానికి అవార్డు దక్కింది. ఇటీవల హైదరాబాద్ రవీంద్ర భారతిలో రెయిన్‌బో చిల్డ్రన్ ఫెస్టివల్‌లో భాగంగా షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహించారు. అందులో ‘హ్యాట్సాఫ్ పోలీస్’ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా జి.వి.త్రినాథ్, ఉత్తమ డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీగా ఉదయ్‌కు అవార్డులు దక్కాయి. అతిథులు చంద్రమహేష్, పద్మిని, శోభన్‌రాజన్ చేతులు మీదుగా వారు అవార్డులు అందుకున్నారు.

అతిథుల చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న త్రినాథ్, ఉదయ్

18న మహిళల భద్రతపై సదస్సు

ఆచార్య ఎ.పల్లవి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 18న ‘మహిళల భద్రత సాధనలో పరిపాలన మార్గదర్శకం’ అంశంపై ఉన్నత స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ.పల్లవి తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు శ్రీరామినేని కోదండరామయ్య సెమినార్ హాల్‌లో సదస్సు జరుగుతుందన్నారు. మహిళల భద్రతకు సంబంధించి జాతీయ వార్షిక నివేదిక సూచీలో విశాఖపట్నం దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం మహిళల భద్రత, పట్టణ పరిపాలనకు ఒక జాతీయ ప్రామాణికంగా నిలిచిందని పేర్కొన్నారు.

బిర్సా ముండా స్ఫూర్తి ప్రదాత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: జననాయక్ బిర్సా ముండా జయంతిని ఏయూ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం ఆవరణలో బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. బ్రిటిషు వారిపై ఆయన చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూలోని గిరిజన ఉద్యోగులు పాల్గొని బిర్సా ముండా ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు.

బిర్సాముండా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రెక్టార్ కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య రాంబాబు తదితరులు

నేడు సాహిత్య సదస్సు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి సినీయేతర సాహిత్యం పేరిట ఆదివారం సాయంత్రం పౌర గ్రంథాలయంలో ప్రత్యేక సాహితీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని విశాఖ రసజ్ఞ వేదిక అధ్యక్షులు డాక్టర్ గండికోట రఘురామారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో చెరుకువాడ సత్యనారాయణ ప్రసంగిస్తారని, సాహితీ ప్రియులు హాజరుకావాలని కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Madhurawada Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. TENALI SUDHEER ERNEST PAUL** S/o T Stephen Paul Babu by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

All that site measuring 42.96 Sq. yards or 35.91 sq. meters being undivided and unspecified share out of total extent of 420 Sq. yards together with Flat No.302 in second floor with a built up area of 1100 SFT (including common areas, utility and balconies) and car parking 80 SFT in stilt floor of **NISHANTH** CASTLE constructed in Plot No.14 of Panchayat approved layout, covered by S. Nos.176-1 & 180-7 of Madhurawada village within the limits of Greater Visakhapatnam Municipal Corporation area, Madhurawada Sub-District, Visakhapatnam district is measured and bounded by: **East:**Government land - 57 feet or 17.37 meters; **South:** Others layout - 64 feet or 19.50 meters; **West:** Plot No.15 site - 63 feet or 19.20 meters; **North:** 30 feet wide road - 62 feet or 18.89 meters

Boundaries of Flat No.302 in second floor:
EAST: Open setback space; **SOUTH:** Open setback space; **WEST:** Common Corridor and Flat No.301; **NORTH:** Open setback space

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.13.11.2025. Mail: sreenivaskoduri@gmail.com

(c) eenadu

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

సీసీ కెమెరాల చోరీ

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీలో హరగోపాల్ పాఠశాలలో భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఇటీవల పాఠశాల పక్కనున్న భవనాన్ని అద్దెకు తీసుకొని నర్సరీ, ఎల్‌కేజీ పిల్లలకు పాఠాలు బోధిస్తున్నారు. వీరి భద్రత కోసం సీసీ కెమెరాలు కొనుగోలు చేసి పాఠశాల ఆవరణమంతా అమర్చారు. వాటిని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. అదే సమయంలో అక్కడున్న ఓ ఆటో టైర్లు ఎత్తుకెళ్లారు. ఈ దృశ్యాలన్నీ పాఠశాలలోని సీసీ కెమెరాలకు అనుసంధానం చేసిన కంప్యూటర్లలో నమోదయ్యాయి. ఈ ఘటనలపై నాలుగో పట్టణ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ టి.శంకర్రావు నాయుడు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 30వ వార్డు సూపర్‌బజార్ ఎదురుగా భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూత రెండు అడుగుల కిందకు దిగిపోయింది. దీంతో రాకపోకలు సాగించే వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. –రాము, స్థానికుడు. ✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. – మల్లయ్యనాయుడు, జెడీ్స, జోన్–4.

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: గురుద్వారా మసీదు పక్క మార్గంలో పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణాలు కష్టతరంగా మారాయి. – రామకృష్ణ. ✓: గుంతలు పూడ్చే చర్యలు తీసుకుంటాం. – ఇంజినీరింగ్ విభాగం కార్యదర్శి, 24వ వార్డు

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు అంబేడ్కర్ కాలనీ ప్రధాన వీధిలో వ్యర్థాలు నిల్వ ఉన్నాయి. తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – ఏ.రాజు, స్థానికుడు. ✓: వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

దారుల్లోనే.. దుకాణాలు..!

ఎక్కడికక్కడ ఆక్రమణలతో అవస్థలు

జగదాంబకూడలి సమీప రోడ్డుపై విక్రయాలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఇటీవల 'ఆపరేషన్ లంగ్స్' పేరిట రెండు రోజుల పాటు హడావుడి చేసిన జీవీఎంసీ అధికారులు, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో రహదారులకు ఇరువైపులా, నడకమార్గాల్లో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. దీంతో రాకపోకలు సాగించే వాహన చోదకులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు.

ఇదీ పరిస్థితి..!

★ పాతనగరంలోని జగదాంబకూడలి ప్రాంతంలో సర్వీసు రహదారులకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు రోడ్డు మొత్తాన్ని ఆక్రమించేయడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ★ సాయంత్రమైతే చిరు వ్యాపారులు రోడ్డుపైనే ఆహార పదార్థాలు వండి, విక్రయిస్తున్నారు. ఆ సమయంలో పొగ మొత్తం స్థానిక పరిసరాల్లోకి వ్యాపిస్తుండడంతో పలువురికి ఇబ్బందులు తప్పడం లేదు. ★ ఈ సమస్యపై పలుమార్లు జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదులు అందినా... పట్టించుకోవడం లేదు. ★ 'ఆపరేషన్ లంగ్స్' కార్యక్రమంలో భాగంగా వ్యాపారులంతా దుకాణాల్లోనే కార్యకలాపాలు నిర్వహించుకోవాలని, రహదారులను ఆక్రమించొద్దని జీవీఎంసీ అధికారులు హెచ్చరించారు. ★ ఆ తర్వాత నాలుగు రోజుల పాటు దుకాణాల్లోనే కార్యకలాపాలు నిర్వహించుకున్న వ్యాపారులు.. మళ్లీ రహదారులపైకి వచ్చేస్తున్నారు. ★ కనీసం పాదచారులు నడిచి వెళ్లేందుకు వీల్లేకుండా ఉంటోంది. ద్విచక్ర వాహనాలు, కార్ల రాకపోకలకు మార్గం లేక తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది.

'ప్రత్యామ్నాయం' మరిచిపోయారు..!

★ జగదాంబకూడలి నుంచి పాతపోస్టాఫీసు, జిల్లా పరిషత్తు వైపు ఉన్న ఆసుపత్రులకు వెళ్లేందుకు వీలుగా జీవీఎంసీ ఆధ్వర్యంలో రూ.కోట్లు వెచ్చించి ప్రత్యామ్నాయ రహదారులను అందుబాటులోకి తీసుకొచ్చారు. కొన్నాళ్ల పాటు ఆయా రహదారులను వినియోగించడంతో, ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ తగ్గింది. ★ అయితే చిరువ్యాపారులు ఆక్రమణలతో ప్రత్యామ్నాయ రహదారులు నిండిపోవడంతో, వాహన చోదకులు అటువైపు వెళ్లడమే మరిచిపోయారు. దీంతో ప్రధాన రహదారిపై రద్దీ పెరుగుతోంది. ఇప్పటికైనా జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు, ట్రాఫిక్ పోలీసులు స్పందించి... తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

యువజన సేవా సంఘం భవనం ప్రారంభం

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన సమావేశ మందిరం, అతిథి గృహ భవనాలను శనివారం విశాఖ ఉత్తరం, దక్షిణం ఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బోర ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సారిపల్లి గంగరాజు, బోర వెంకటరమణ, నమ్మి వెంకట్ యాదవ్, గొంప అప్పారావు, సానబోయిన సురేష్, ఆవాల వెంకట్, సారిపల్లి సంతోష్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తదితరులు

కేజీహెచ్‌లో స్వచ్ఛ కార్యక్రమాలు

ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం కేజీహెచ్‌లో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి ఆధ్వర్యంలో ఉద్యోగులు, నర్సింగ్ సిబ్బంది, వైద్యులు స్వచ్ఛ ర్యాలీలో పాల్గొని, స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ వాసవీలత, డాక్టర్ చంద్రశేఖర్‌నాయుడు, డాక్టర్ బంగారయ్య, డాక్టర్ రాజేష్, నర్సింగ్ విభాగం పర్యవేక్షకులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పరిశుభ్రత అందరి బాధ్యత అని విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల అన్నారు. శనివారం కళాశాలలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అధ్యాపకురాలు నిర్మలకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభకు గుర్తింపు

అతిథుల చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న త్రినాథ్, ఉదయ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర కళాకారులు చిత్రీకరించిన 'హ్యాట్సాఫ్ పోలీస్' చిత్రానికి అవార్డు దక్కింది. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో రెయిన్‌బో చిల్డ్రన్ ఫెస్టివల్‌లో భాగంగా షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహించారు. అందులో 'హ్యాట్సాఫ్ పోలీస్' చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా జి.వి.త్రినాథ్, ఉత్తమ డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీగా ఉదయ్‌కు అవార్డులు దక్కాయి. అతిథులు చంద్రమహేష్, పద్మిని, శోభన్‌రాజన్ చేతుల మీదుగా వారు అవార్డులు అందుకున్నారు.

అవీ ఇవీ

పేదలకు వస్త్రాల అందజేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం స్వామి వివేకానంద సేవా సంస్థ ఆవరణలో శనివారం పేదలకు అన్న, వస్త్రదాన కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు సూరాడ అప్పారావు, వాసుపల్లి సత్తిబాబు, ఎల్లాజీ తదితరులు తెలిపారు.

నేడు సాహిత్య సదస్సు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి సినీగేయ సాహిత్యం పేరిట ఆదివారం సాయంత్రం పౌర గ్రంథాలయంలో ప్రత్యేక సాహితీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని విశాఖ రసజ్ఞ వేదిక అధ్యక్షుడు డాక్టర్ గండికోట రమణారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో చెరుకూరి సత్యనారాయణ ప్రసంగిస్తారని, సాహితీ ప్రియులు హాజరుకావాలని కోరారు.

రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపిక

మురళీనగర్, న్యూస్‌టుడే: వైశాలి స్పోర్ట్స్ పార్కులో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు ఈనెల 16న విజయవాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం క్రీడాకారులు బి.రెడ్డి, కె.మురళి, కె.శ్యామ్, కె.జోతిశ్, బి.శేషుమోహన్‌లను స్పోర్ట్స్ పార్కు అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వరప్రసాద్, కార్యదర్శి పి.వి.ఎస్.ఎన్.రాజు అభినందించారు. కోచ్ రామారావు ఆధ్వర్యంలో వీరు శిక్షణ తీసుకున్నట్లు కార్యవర్గ కమిటీ సభ్యులు ఎల్.వి.సుధాకర్, రోనంకి నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ఉత్సవ నిర్వాహకులకు సత్కారం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జగన్నాథపురంలోని మూడుగుడుల సముదాయం వద్ద అక్కయ్యపాలెం గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో గత నెలరోజులుగా నిర్వహించిన గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు విజయవంతమైనందున శనివారం అభినందన సభ నిర్వహించారు. ఉత్సవాలకు అన్నివిధాలా సహకరించిన వారిని సన్మానించారు. అర్బన్ జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు బొడ్డేటి మోహన్‌ను సంఘం అధ్యక్షుడు రాజగిరి అప్పలరాజు చేతులమీదుగా సన్మానించి స్వామిఅమ్మవార్ల చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో పొలమరశెట్టి ప్రసాద్, కొయిలాడ వేణుగోపాల్, మళ్ల త్రినాథ్, పొలమరశెట్టి ఈశ్వరఅప్పారావు, బాలు, పిళ్లా గోపి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ గొల్ల బాబూరావు

మాధవధార, న్యూస్‌టుడే: అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని కొంత మంది అడుగడుగునా విస్మరిస్తున్నారని ఆయన చెప్పిన విధంగా విద్య, వైద్య, ఆరోగ్య రంగాలను ప్రభుత్వ ఆధీనంలో నడపడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రయోజనం కలుగుతుందని ఎంపీ గొల్ల బాబూరావు అన్నారు. జీవీఎంసీ 51వ వార్డు మహత్ కాలనీలో డాక్టర్ భీమారావు ఎస్సీ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని శనివారం ఆయన ఆవిష్కరించి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ కార్యదర్శి జె.వి.ప్రభాకర్, ఎద్దు పైడిరాజు, పి.నాగమల్లేశ్వరితో సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొళాయిలకు మరమ్మతులు

స్పందనకు వందనం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 43వ వార్డు నందగిరినగర్ సమీపంలోని చెక్కుడురాయి భవనం వెనకాల వీధిలో గత రెండు వారాలుగా జీవీఎంసీ కొళాయి నుంచి మురుగు నీరు సరఫరా అవడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఇక్కడి సమస్యపై 'ఈనాడు'లో శనివారం 'కొళాయిల్లో మురుగు నీటి సరఫరా' శీర్షికతో ప్రచురించిన వార్తకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించారు. సిబ్బందితో మరమ్మతులు చేపట్టారు.

అలరించిన 'వినోదాల వల్లరి'

సీతంపేట, న్యూస్‌టుడే: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో క్రియేటివ్ కామెడీ క్లబ్ ఆధ్వర్యంలో 'ప్రత్యేక వినోద వల్లరి' పేరుతో లఘు నాటికలు ప్రదర్శించారు. ముందుగా గాయకులు కొనతా సురేశ్, టి.లక్ష్మీప్రసాద్, వి.రామ్‌కుమార్ భక్తి, పేరడి, హిందీ గీతాలు పాడి అలరించారు. మేడా మస్తాన్ రెడ్డి, సుప్రియ చేసిన రేలంగి-రాజసులోచన సినీ హాస్య గీత నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విశాఖ హ్యూమర్ క్లబ్, క్రియేటివ్ కామెడీ క్లబ్, ఫ్రెండ్స్ కామెడీ క్లబ్, లాఫ్టర్ ఫన్ క్లబ్, హాస్యప్రియ కామెడీ క్లబ్, హాస్య దర్బార్ సభ్యులు ప్రదర్శించిన లఘునాటికలు ప్రేక్షకులను అలరించాయి.

హాస్య లఘునాటికలో ఓ సన్నివేశం

పుస్తక ప్రదర్శన ప్రారంభం



పుస్తకాలను పరిశీలిస్తున్న ఆచార్య సిమ్మన్న, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగరంలోని సూర్యాబాగ్ సమీప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను శనివారం ఏయూ తెలుగు విభాగం ఆచార్యులు వెలమల సిమ్మన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని, చదువులో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. నిత్యం పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదతో పాటు, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అనంతరం పలు పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ జి.తిరుమలకుమారి, సభ్యులు కేవీఎస్.నరసింహం, రాజేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మురళీనగర్ శాఖా గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులు, పాఠకులు పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు కృత్రిమ మేధ వరమా? శాపమా? అనే అంశంపై 5 ,6, 7 తరగతి విద్యార్థులకు మొబైల్‌ఫోన్ ఉపయోగాలు, నిరుపయోగాలు అనే అంశాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు జి.వి.ఎస్.ఎన్. మూర్తి, రాజ్యలక్ష్మి, శశికళ, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రంథాలయాధికారిణి వై.పద్మజ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మురళీనగర్ శాఖా గ్రంథాలయంలో..

'జీవన ధ్రువీకరణం'పై అవగాహన

ప్రచార గోడపత్రిక పరిశీలిస్తున్న అప్పారావు, తదితరులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల జీవన ధ్రువీకరణ పత్రం పొందే ప్రక్రియను సులభతరం చేసేందుకు అందుబాటులోకి తీసుకొచ్చిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ వ్యవస్థపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వాల్తేర్ డివిజన్ అసిస్టెంట్ పర్సనల్ అధికారి డి.వి.అప్పారావు సూచించారు. ఇదే అంశంపై శనివారం డివిజన్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. విజయనగరంలో నిర్వహించిన కార్యక్రమంలో అప్పారావు పాల్గొన్నారు. శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ బీవీఎస్.మూర్తి పాల్గొని పలు అంశాలపై వివరించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మహారాణిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలివి. శనివారం సాయంత్రం జగదాంబకూడలి సమీప బస్‌స్టాప్ వద్ద ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడన్న స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతుడికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. మృతుడి బంధువులు ఎవరైనా ఉంటే స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

ఆధ్యాత్మికం

ఉత్సవాల నిర్వహణకు సింహాసనం వితరణ

సింహాసనంపై కొలువైన స్వామి అమ్మవార్లు

మురళీనగర్, న్యూస్‌టుడే: స్థానిక ఉమారామలింగేశ్వర ఆలయంలో కార్తిక బహుళ ఏకాదశి సందర్భంగా శనివారం సీతారాములకు సహస్ర తులసీ దళార్చన, సాయంత్రం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిపారు. స్వామివారి కల్యాణం జరిపేందుకు టేకు కర్రతో తయారు చేసిన సింహాసనాన్ని రాజన్న రాంబాబు, రాధ దంపతులు వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు టి.ఎన్.రెడ్డి, ఎస్.వి.ప్రసాద్, కమిటీసభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్జీజీఓస్‌కాలనీ కప్పరాడలోని వైభవ వేంకటేశ్వరుడి ఆలయంలో శనివారం శ్రీవారి సుప్రభాత సేవ, విశేష హోమం అనంతరం సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహించారు. మధ్యాహ్నం జరిపిన అన్న సమారాధనలో చుట్టుపక్కల నివాసితులంతా పాల్గొన్నారు. ఆదివారం శ్రీవారికి నిత్య సేవ, పవిత్ర అలంకృత ప్రభాత దర్శనం, స్నపన మహోత్సవం నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ తెలిపారు.

వైభవుడి ఆలయంలో..

భూసమేత విజయ వేంకటేశ్వరుడి సన్నిధిలో..

మాధవధార, న్యూస్‌టుడే: కార్తిక మాసం బహుళ సప్తమి సందర్భంగా జీవీఎంసీ 51వ వార్డులోని భూసమేత విజయ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిపారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు.

కమనీయం.. శ్రీనివాసుడి కల్యాణం..

ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న నివాసితులు

మురళీనగర్, న్యూస్‌టుడే: జాతీయ రహదారి పక్కనున్న కె.ఎస్.ఆర్ గ్రీన్‌వ్యాలీ బహుళ అంతస్తుల్లో శనివారం శ్రీనివాసుడి కల్యాణాన్ని కమనీయంగా జరిపారు. ముందుగా ఉత్సవమూర్తులను ఊరేగించారు. పి.రంగనాథాచార్యుల బృందం అన్నమాచార్య సంకీర్తనలు, వేదమంత్రాలతో కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక గురువు ఎం.వి.రాజశేఖర్ కల్యాణోత్సవం ఘట్టాలను భక్తులకు వివరించారు.

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా సుందరకాండ పారాయణం

సుందరకాండను వివరిస్తున్న పి.దుర్గారావు

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-3 వ్యాసం శ్రీరామ్మూర్తి ప్రశాంతి ఆధ్యాత్మిక ఉద్యానవనంలో శనివారం సాయంత్రం సుందరకాండ పారాయణం, కార్తిక దీపోత్సవం నిర్వహించారు. వ్యాఖ్యాత పి.దుర్గారావు సుందరకాండను అర్థవంతంగా వివరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్, ది మెంబర్స్ ఆఫ్ ప్రశాంతి పార్కు సంయుక్త నిర్వహణలో జరిగిన కార్యక్రమానికి పరిసర ప్రాంతీయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యదర్శి రఘురాం పండా, కార్యనిర్వాహక సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కనకమహాలక్ష్మికి తులసీదళార్చన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి శనివారం తులసీదళాలతో పూజాధికాలు నిర్వహించారు. పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
E.P. 102/2023 in O.S. 245/2017

Between :
Smt. Kandyana Sandhya ...D.Hr/Plaintiff
And :
Kulapaka Chandrasekhar ...J.Dr/Defendant

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ + వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని తేది: 03-12-2025న వేలం వేయుటకు మహారాజశ్రీ పై కోర్టు వారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేది: 03-12-2025 ఉదయం 10.30 నిమిషాల నుండి సా॥ 5.00 గంటల మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొన దలచిన ఆసక్తి గలవారు పై తేదీన, పై తెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని యిందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE PROPERTY

All that part and parcel of a site measuring an extent of 390 Sq. Yds or 326.090 Sq. Mts together with RCC slabbed house consisting of ground and first floors bearing D.No.45-35-11, Municipal Assessment No.56004, Municipal Water Tap Assessment No.53489, D.No. 45-35-11/1, Municipal Assessment No. 56589, Electricity Service Connection No. 24424 & 21623 with a plinth area of ground floor 900 Sft. and first floor 900 Sft. bearing Plot No.41in the layout of Ghosala Thota, covered by S.No.159 situated at Dondaparthy Village, Allipuram Ward, Visakhapatnam within the limits of G.V.M.C. and bounded by: **East:** Slabbed house of Gollapudi Srirama Murthy, bearing D.No. 45-35-10A, **South:** Property belongs to K. Samba Murthy, **West:** Slabbed house of Karri Chandrayya, bearing D.No.45-35-12, **North:** 33 feet wide Road.

DHR Value : Rs. 50,00,000/-
Amin Value : Rs.1,50,00,000/-
JDR Value : Not furnished

P. RAMJI & (P) M. HEMALATHA, Advocates
#58-1-245, NAD Kotha Road,
Visakhapatnam. Cell: **9848163349**

ఘనంగా ప్రెసిడెన్షియల్ పాఠశాల వార్షికోత్సవం

వేడుకల్లో పాల్గొన్న కమాండర్ అనిరుద్ రాయ్, పాఠశాల ప్రతినిధులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ప్రెసిడెన్షియల్ పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం అక్కయ్యపాలెంలోని పోర్టు కళావాణి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ అధికారి అనిరుద్ రాయ్, గౌరవ అతిథిగా సెంచూరియన్ వర్సిటీ కులపతి జి.ఎస్.ఎన్.రాజు, ప్రత్యేక అతిథిగా హిందుస్థాన్ షిప్‌యార్డ్ మాజీ సీఎండీ హేమంత్ ఖత్రీ పాల్గొని జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. పాఠశాల వార్షికోత్సవం పేరుతో చేస్తున్న సేవలను కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవాభావం అలవడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల డైరెక్టర్ డి.ఎస్.ఆనంద్, కార్యదర్శి ఆనంద్, గుర్వంశ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ మంత్రికి ఆహ్వానం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి హాజరుకావాలని ఈఓ కె.శోభారాణి కోరారు. శనివారం ఆమె అమరావతిలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ఆహ్వానపత్రిక అందించి, ఉత్సవ ఏర్పాట్లపై వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు.

మంత్రి రామనారాయణరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఈఓ శోభారాణి

వైకాపా నేత కొండారెడ్డి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

ఈనాడు – అమరావతి: ఎండీఎంఏ కేసు సమగ్ర దర్యాప్తునకు విజయవాడ పోలీసులు సిద్ధమయ్యారు. మధుసూదన్‌రెడ్డి అలియాస్ మ్యాడీ అరెస్టుతో వచ్చిన కీలక సమాచారం ఆధారంగా ముందుకు పోలీసులు ముందుకు వెళ్లనున్నారు. మూలాలు విశాఖలో ఉండడం, వైకాపా విద్యార్థి నేత కొండారెడ్డి పేరు వెలుగులోకి రావడంతో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వైకాపా నేతను నిందితుడిగా చేర్చారు.

నెల్లూరు కారాగారంలో లోహిత్ విచారణ: విశాఖకు చెందిన లోహిత్ యాదవ్‌ను రెండు నెలల కిందట ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. లోహిత్ పుట్టినరోజున పార్టీలో వాడేందుకు ఎండీఎంఏ తీసుకెళ్తూ శ్రీవాత్సవ్, హవీలా విజయవాడలో పట్టుబడ్డారు. కొండారెడ్డి బృందంలో లోహిత్ కీలక వ్యక్తి. ఈ పార్టీకి వైకాపా నేత కూడా రావాల్సి ఉంది. విచారణలో మ్యాడీ వెల్లడించిన వివరాల ఆధారంగా నిందితులను మళ్లీ విచారించనున్నారు. ఈమేరకు లోహిత్‌ను నెల్లూరు జైలులో ఒక రోజు కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో సోమవారం విచారించనున్నారు. ఇప్పటికే నిందితుడి కాల్‌డేటా విశ్లేషించారు.

విశాఖలో మూలాలు...!: ఈ కేసులో డ్రగ్ వినియోగించిన వారంతా విశాఖ నగరం వారే. దీంతో విశాఖలో మూలాలు వెలికి తీసేందుకు ఇంటరాగేషన్‌లో లోహిత్ యాదవ్ చెప్పే వివరాలు కీలకం కానున్నాయి. నిందితుడి కాల్‌డేటాలో పలువురి నెంబర్లు ఉన్నాయి. వీటి గుట్టు విప్పేయటకు లాగనున్నారు. ఈ విచారణ ద్వారా మరికొందరి పేర్లు వెలుగులోకి రావచ్చని... విశాఖలో వీరి స్నేహితులు దాదాపు 20 మంది వరకు డ్రగ్స్ వాడేవాళ్లమని అరెస్టు చేసిన సమయంలో చేసిన విచారణలో వెల్లడించాడు. విశాఖకు చెందిన మరో స్నేహితుడు స్వరూప్ రాజ్.. వంటి వారి పేర్లు కూడా ఇంటరాగేషన్‌లో చెప్పాడు. దీంతో స్వరూప్‌ను కూడా నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలోకి వెళ్లాడు.

ఉరేసుకుని బలవన్మరణం

మాధవధార, న్యూస్‌టుడే: గవర కంచరపాలెం వెలమ వీధి రైల్వే ట్రాక్ వద్దనున్న ఒక చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దుర్వాసన రావడంతో చుట్టుపక్కల ప్రజలు అక్కడకు వెళ్లి చూడగా ఓ వ్యక్తి ఉరేసుకొని కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. కంచరపాలెం పోలీసులు సంఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. శరీరం పూర్తిగా కుళ్లిపోయి ఉండటంతో ఉరేసుకొని నాలుగు రోజులై ఉంటుందని భావించారు. మృతుడి వయసు 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని, ఆరెంజ్ రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని కేజీహెచ్ తరలించారు.

ఏయూ గ్రంథాలయం సందర్శన

కార్యక్రమంలో పాల్గొన్న డిగ్రీ కళాశాల విద్యార్థులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థులు శనివారం ఏయూ గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయంలో ఉన్న తాళపత్ర గ్రంథాలు, అరుదైన పుస్తకాలను పరిశీలించి, డిజిటల్ లైబ్రరీ సదుపాయాలపై ఆరా తీశారు. ఏయూ గ్రంథాలయాల విభాగాధిపతి ఎ.ధరణి పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED GAJUWAKA Branch, Gajuwaka, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. PEDADA SATYAVATHI** W/o P Jagadeeswara Rao by keeping the below mentioned schedule property of **Mr. PEDADA JAGADEESWARA RAO** S/o P Narasinga Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Visakhapatnam District, Greater Visakhapatnam Municipal Corporation area, Dwaraka Nagar Sub-District, Madhavadhara Village accounts covered by S. No.41-1A (GEOCON-SURVEYS Madhavadhara, Visakhapatnam sketch) an extent of 177.55 Sq. yards or 148.45 Sq. meters of site together with ACC sheet shed with plinth area of 500 SFT bearing D. No.39-16-62/2/2, assessment no.1086511894 is measured and bounded by:
Measurements:
East wing : 34 feet or 10.36 meters; **West wing** : 34 feet or 10.36 meters; **South wing** : 47 feet or 14.32 meters ; **North wing** : 47 feet or 14.32 meters
Bounded by: **EAST:** Gedda; **SOUTH :** House of P Satyanarayanamma; **WEST:** House of Bantu Madhavi and Road ; **NORTH :** 5 feet passage and thereafter compound wall and house of Anadalamma

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Seethammadhara,
Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.**9885166648**
Dt.12.11.2025 Mail:sreenivaskoduri@gmail.com

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

ఆలయానికి ఆర్వోప్లాంట్ విరాళం

దాతను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలో వెలసిన రామకృష్ణ.. స్థానిక శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.2 లక్షల విలువ చేసే మంచినీటి ఆర్వో ప్లాంట్‌ను విరాళంగా అందజేశారు. ఈ మేరకు శనివారం స్థానిక వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్ చేతుల మీదుగా ఆర్వోప్లాంట్ ప్రారంభించారు. అనంతరం ఆలయ ధర్మకర్త పీవీ రమణ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విరాళదాతను ఘనంగా సత్కరించారు.

కార్మికులకు వస్త్రాల పంపిణీ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక 75వ వార్డులో పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను శనివారం వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి పంపిణీ చేశారు. జీవీఎంసీ క్రీడా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. మహిళ, పురుష కార్మికులకు అవసరమైన వస్త్రాలు అందించడంలో ప్రత్యేక కృషి అభినందనీయమన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నగేష్, భాజపా సభ్యుడు కల్లాని మునియయ్య తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాయి

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: గాజువాక 65వ వార్డు భానోజీతోట రోడ్డు నెంబర్-4లో పైపులైన్ లీక్ వల్ల తాగునీరు నేల పాలవుతోంది. అలాగే పెదగంట్యాడలో కాలువల్లో పైపులైన్లు ఉన్నాయి. -సీహెచ్ మోహన, భానోజీతోట, -శ్రీనివాస్, పెదగంట్యాడ ✓: పైపులైను మరమ్మతులు చేయిస్తాం. కాలువల్లో లైన్లు ఉంటే తొలగించేలా సిబ్బందిని ఆదేశించాం. -కేదార్‌నాథ్, ఏఈ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు చంద్రనగర్ ఎర్రచెరువువీధిలో సీసీ డ్రైనేజీలు శిథిలావస్థకు చేరుకున్నాయి. -సింహాచలం, చంద్రనగర్, ✓: మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. - వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ, ?: జీవీఎంసీ 91వ వార్డు ఎస్సీకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. - ఎం.రమేష్, ఎస్సీకాలనీ, ✓: వీధి దీపాల మరమ్మతులకు చర్యలు చేపడతాం. -గోవిందరావు, వీధిదీపాల నిర్వాహకులు

ఎల్ఈడీ దీపాలు మార్చారు

స్పందనకు వందనం

శ్రామికనగర్ (గాజువాక), న్యూస్‌టుడే: వెలుగులేక మొరాయించిన వీధి దీపాలను జీవీఎంసీ జోన్-6 సిబ్బంది శనివారం పునరుద్ధరించారు. 'ఈనాడు' 'మేమున్నాం మీకు తోడుగా'కు ప్రజలు వీధి దీపాల సమస్యను తీసుకెళ్లగా అదనపు సిబ్బందితో శ్రామికనగర్, శ్రీనగర్, కుంచుమాంబకాలనీలో ఎల్ఈడీ దీపాలను మార్చారు.

మరమ్మతులు చేయండి.. 'రెవెన్యూ'కు ఇవ్వండి..

నిరుపయోగంగా ఉన్న భవనం

న్యూస్‌టుడే, సింధియా: నగరం 50 వార్డులుగా ఉన్నప్పుడు జింక్ గేటు నుంచి సింధియా వరకు ఉన్న ఆరు వార్డుల వారు పన్నులు కట్టేందుకు ఎక్కడో నగరంలో ఉన్న పౌరసేవా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. ఈ ప్రాంత వాసులకు పౌర సేవలను చేరువ చేసేందుకు విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 2003 జూన్ 28న గుల్లలపాలెం [illegible] ఆవరణలో ప్రత్యేక భవనాన్ని అందుబాటులోకి తెచ్చారు.

★ తాగునీటి [illegible] కరెంటు బిల్లులు, ఇంటి పన్నులతో మొదలైన పౌర సేవలు క్రమేపీ మీ-సేవా కార్యాలయంగా మారడంతో మరిన్ని సేవలను అందుబాటులోకి వచ్చాయి.

వార్డు సచివాలయాలు వచ్చాక..: 2019లో వార్డు సచివాలయాల వ్యవస్థ వచ్చాక మీసేవా కార్యకలాపాలు ఆగిపోయాయి. అప్పటి నుంచి ఈ భవనానికి తాళాలు పడగా.. అయిదేళ్ల నుంచి కార్యాలయంలోని సామగ్రి సైతం దొంగలపాలైంది. విలువైన ఫ్యాన్లు, టచ్ స్క్రీన్ యంత్రం, పర్నిచర్, లైట్లు, డీజిల్ జనరేటర్, బ్యాటరీలు, తలుపులు, కిటికీలను మాయం చేసి కొన్ని నెలల క్రితం మొండి గోడలను మిగిల్చారు. నేడు ఈ బిల్ జంక్షన్ భవనం చుట్టూరా పొదలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి మద్యం, గంజాయి తాగే వారికి అడ్డాగా మారింది.

తహసీల్దారు కార్యాలయానికి శాశ్వత భవనం కరవు: ఈబిల్ జంక్షన్ భవనం దుర్వినియోగపర్చే కంటే ఒక దశలో ములగాడ హౌసింగ్ కాలనీలో ఉన్న ములగాడ తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ యంత్రాంగం ప్రతిపాదనలను రూపొందించింది. అయితే అదేదీ కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం ఉన్న తహసీల్దారు ఆఫీసు ములగాడ రైతుబజారులో మార్కెటింగ్ శాఖ ప్రాంగణంలో నడుస్తోంది. ఆ మెయిన్‌రోడ్డుకి అర కి.మీ దూరంలో ఉండటంతో అర్జీదారులు ఇబ్బంది పడుతున్నారు.

ఇక్కడకు వస్తే..: పౌరసేవల కోసం అందుబాటులోకి తెచ్చిన భవనాన్ని మరమ్మతులు చేసి కొండ ప్రాంతంలో ఉన్న ములగాడ తహసీల్దారు ఆఫీసును ఇక్కడకు మారిస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు. కోరమండల్ గేటు బస్‌స్టాప్ కూడా పక్కనే కావడం వల్ల రెవెన్యూ పౌరసేవలకు మరింత వెసులుబాటుగా ఉంటుందని పారిశ్రామిక ప్రాంత ఏడు వార్డుల ప్రజానీకం ఆకాంక్షగా ఉంది.

ఊడిపోతున్న భవనం గేటు

ఆలయ ముఖద్వారం ప్రారంభం

శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే పల్లా తదితరులు

వినాయకనగర్ (పెదగంట్యాడ), న్యూస్‌టుడే: వినాయకనగర్ పుడకకాలనీలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సుమారు రూ.15 లక్షలతో నిర్మించిన ముఖద్వారం మండపాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, ఆలయ కమిటీ ప్రతినిధులు గుడివాడ అమ్మన్న, కృష్ణారెడ్డి, వరహాలు, తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాటోత్సవం

ఎన్ఏడీకూడలి(కరాసనగర్): జీవీఎంసీ 52వ వార్డు ఎన్ఏడీకూడలి సమీపంలోని శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణోత్సవం ఈనెల 25న నిర్వహించనున్నారు. అందులోభాగంగా శనివారం స్థానిక ఆలయం వద్ద సంప్రదాయపద్ధతిలో కల్యాణ రాటోత్సవం నిర్వహించారు. పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జయ్యాని శ్రీధర్ దంపతులు, ఆలయ ధర్మకర్త మాణిక్యం, కమిటీ సభ్యులు సూర్యప్రకాశ్ శర్మ, చంద్రశేఖర్, సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసీకాలనీలో ఉన్న జేసెస్ హోమ్ శరణాలయంలో చదువుకుంటున్న 120 మంది పేద విద్యార్థులకు శ్రీహరిపురానికి చెందిన శ్రీ గణేష్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కోలింగ్ వైశ్య సేవా సంఘం అధ్యక్షులు తంగుడు రాజేష్‌కుమార్, తెదేపా రాష్ట్ర కోలింగ్ వైశ్య డైరెక్టర్ కోరాడ శ్రీనివాసరావు ప్రత్యేక వస్త్రాలు పంపిణీ చేశారు. కోలింగ్ వైశ్య సభ్యులు శశిభూషణరావు, అప్పిలి మన్మథరావు, పట్నాల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: జీవితంలో ఉత్తమ సేవలందించినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. శనివారం పెంటమాంబ ఆలయ సముదాయ నిర్మాణానికి తనవంతుగా రూ.1లక్ష విరాళం ప్రకటించిన సీనియర్ కార్మిక నాయకుడు గొండేశ మహేశ్వరరెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. నాయకులు గొండేశ అప్పలరెడ్డి, పులి రమణారెడ్డి, యెల్లేటి శ్రీను, కుంచారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరరెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

బిర్సాముండా జయంతి

ఉక్కునగరం(స్టీల్ సెక్టార్-3), న్యూస్‌టుడే: ఉక్కునగరంలో బిర్సాముండా జయంతి కార్యక్రమం జరిగింది. విశాఖ ఉక్కు మైన్స్ విభాగం హెచ్ఓడీ రవి చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని బిర్సాముండా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ లైజన్ అధికారులు ఎన్.సుందరం, బాబూనాయక్, సంఘ ప్రతినిధులు బి.తౌడన్న, బయ్యే మల్లయ్య, టిప్పో, మనోజ్ ఒరాన్, వరప్రసాద్, బి.డి.నాయక్, ఎన్ఎస్ఆర్ఎం.ప్రసాద్, చోటా నాగపూర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: భెల్ కర్మాగారంలో శనివారం బిర్సాముండా 150వ జయంతిని భెల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. భెల్ జీఎం గౌరీశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై బిర్సాముండా చిత్రపటానికి నివాళులు అర్పించారు. సంఘ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు, అధికారులు చంద్రశేఖర్, మధుసూదన్, కార్మిక నాయకులు శోభాకర్ సాహు, పీవీఎన్ రాజు, ప్రశాంత్‌కుమార్, రవీంద్రబాబు, కార్మికులు పాల్గొన్నారు.

బిర్సాముండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆసుపత్రిలో స్వచ్ఛత పనులు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ [illegible] కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోపీకృష్ణ ప్రారంభించారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డొక్కా రమేష్, కె.తాతారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మొక్కలు నాటుతున్న వైద్య సిబ్బంది

రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపిక

మురళీనగర్, న్యూస్‌టుడే: వైజాగ్ స్పోర్ట్స్ పార్కులో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు ఈనెల 16న విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులు బి.రిత్విక్‌రెడ్డి, కె.మురళీ, కె.శ్యామ్, కె.జోషిత, బి.రేణుమిహార్‌లను స్పోర్ట్స్ పార్కు అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వరప్రసాద్, పి.వి.ఎస్.ఎన్.రాజు అభినందించారు. కోచ్ రామారావు ఆధ్వర్యంలో వీరు శిక్షణ తీసుకున్నట్లు కార్యవర్గ కమిటీ సభ్యులు ఎల్.వి.సుధాకర్, లోలంకి నాగేశ్వరరావు పేర్కొన్నారు.

రెండు పూరిళ్లు దగ్ధం

సింధియా(ములగాడ), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం శాంతినగర్ కాలనీ కొండపై రెండు పూరిళ్లు దగ్ధం కాగా.. శనివారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు. ప్రైవేట్ పనులు చేసుకుంటున్న సత్తిబాబు, సూర్యవతి కల్లో నివాసం ఉంటున్నారు. విద్యుదాఘాతానికి గురై పూరిళ్లు కాలిపోయాయి. ఎమ్మెల్యే సందర్శించి బాధిత కుటుంబాలకు సహాయం అందించేందుకు కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ములగాడ ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, స్థానిక కూటమి పార్టీల కార్యకర్తలు ఉన్నారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గణబాబు

దారి పక్కన నిలిపిన వాహనాలు

ఈ వాహనాలు ఎవరివో..?!

గాజువాక, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే బీసీ రోడ్డు నుంచి నెహ్రూనగర్ వెళ్లే దారిలో ఏళ్లతరబడి గుర్తుతెలియని వాహనాలు తిష్టవేసి ఉన్నాయి. కార్లు, ఆటోలు ఎవరెవరో తెచ్చి దారిన ఉంచేశారు. అవి దుమ్ముపట్టి దిక్కులు చూస్తున్నాయి. మార్వెల్ స్కూలు పక్కన ఇరుకుదారిలో ఈ వాహనాల కారణంగా రోజువారీ శుభ్రత పనులు చేపట్టే పారిశుద్ధ్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై గాజువాక క్రైం పోలీసుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.

నిధుల్లేక ఆగిన పనులు

దర్పణం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నాడు, నేడు పథకం కింద [illegible] హైస్కూలు ఆవరణలో చేపట్టిన అదనపు తరగతి గదుల భవనం పనులు అసంపూర్తిగా మిగిలాయి. రూ.50 లక్షలతో పూర్తిచేయాల్సి ఉన్నా [illegible] వల్ల స్లాబ్ లెవల్ వరకు పనులు చేపట్టి చేతులు కడిగేసుకున్నారు. సుమారు 12 గదుల భవనం పూర్తయితే ఇక్కడి విద్యార్థుల వసతుల లోటు తీరుతుంది. దీనిపై పాఠశాల [illegible] జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. [illegible] కొంత నిధులు వెచ్చించి తాత్కాలికంగా గదుల [illegible]

అసంపూర్తిగా భవనం

పాఠాలే కాదు... ఆరోగ్యమూ ముఖ్యమే..

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే: విద్యార్థులకు పాఠాలతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమైనదని ప్రధాన స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం 59వ వార్డు ములగాడ కాలనీ స్కూల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో 442 మందికి వైద్య పరీక్షలు జరపగా 54 మందికి కళ్లు, 78 మందికి దంతాల విషయంలో లోపాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రిన్సిపల్ తోనంగి వెంకటరమణ, విద్యార్థుల తల్లిదండ్రులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

బయ్యారంలోని హెరిటేజ్ ఫుడ్స్ కంపెనీ వద్ద దువ్వాడ విజ్ఞాన్ ఎంబీఏ విద్యార్థులు

విజ్ఞాన్ కళాశాల విద్యార్థుల విజ్ఞాన యాత్ర

కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే: దువ్వాడ విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంబీఏ విద్యార్థులు శనివారం పారిశ్రామిక సందర్శనలో భాగంగా బయ్యారంలోని హెరిటేజ్ ఫుడ్స్ కంపెనీని సందర్శించారు. పరిశ్రమలో ఉత్పత్తి ప్రక్రియ, నాణ్యత, నియంత్రణ, మానవ వనరుల నిర్వహణకు సంబంధించిన అంశాలను కంపెనీ హెచ్ఆర్ ఎల్ఎన్ రాజు పాలిక వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్, ఎంబీఏ విభాగాధిపతి బి.చంద్ర, అధ్యాపకులు కేజీకే పట్నాయక్, ఎం.సుచిత్రలు పాల్గొన్నారు.

ఎస్టీబీఎల్‌లో సినిమాలు

స్క్రీన్-1: **సంతాన ప్రాప్తిరస్తు**, స్క్రీన్-2: **కాంతార**, స్క్రీన్-3: **శివ**, స్క్రీన్-4: **. ది గర్ల్‌ఫ్రెండ్**

గోపాలపట్నంలో..

శ్రీనరసింహ : **శివ**

నరసింహం : **జిగిరీస్**

మౌర్య : **కాంత**

భక్తిశ్రద్ధలతో సాము గరిడీ ఉత్సవం

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డు కొత్తనక్కవానిపాలెంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సాము గరిడీ ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. తోడపెద్దును పూజించి ప్రత్యేక భజనల ద్వారా సింహాద్రి అప్పన్న దేవస్థానానికి భక్తులంతా తరలివెళ్లారు. ముగింపు ఉత్సవంలో స్థానిక యాదవ సంక్షేమ సంఘ సభ్యులు, తెదేపా నాయకులు కోరాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొత్తనక్కవానిపాలెంలో సాముగరిడీ ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

నేడు పడిపూజా మహోత్సవం

ఉక్కునగరం, న్యూస్‌టుడే: దేవాలయాల మార్గంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజా మహోత్సవాల్లో భాగంగా స్వామివారికి మహా పడిపూజా కార్యక్రమం ఆదివారం సాయంత్రం 6.45కు ప్రారంభించనున్నట్టు ఆలయ నిర్వాహక కమిటీ ప్రతినిధులు కె.ఎస్.ఎన్.రావు తెలిపారు. పడిపూజా కార్యక్రమంలో భాగంగా స్వామివారి భక్తిగీతాలను ఆలపిస్తారన్నారు. భక్తులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైభవంగా లక్ష దీపోత్సవం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కార్తిక బహుళ ఏకాదశి సందర్భంగా ఆటోనగర్ సమీప గ్రీన్‌సిటీలో వేంచేసిన లక్ష్మీ ఆండాల్ సమేత వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం లక్ష దీపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. మాజీ ఎంపీ జీవీఎల్, వైజాగ్ ప్రొఫైల్స్ అధినేత బండి సురేష్‌కుమార్, డైరెక్టర్ వీవీ కృష్ణారావు, స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా డైరెక్టర్లు మోహిత్ సాయికుమార్, బండి వంశీధర్ ప్రత్యేక పూజలు చేశారు.

దేదీప్యమానంగా వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు పూర్ణకుంభంతో స్వాగతం

తిరుమల బాలాజీకి ప్రత్యేక పూజలు

అక్కిరెడ్డిపాలెం(షీలానగర్), న్యూస్‌టుడే: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం శ్రీవారికి విశిష్ట పూజలు జరిగాయి. బాలాజీకి సుప్రభాతసేవ, తోమాలసేవ, అభిషేకం, అర్చన అనంతరం అలంకరణ చేపట్టి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన జరిగింది. సాయంత్రం శ్రీవారి ఉత్సవ మూర్తులకు విశిష్ట అలంకరణ చేసి సహస్ర నామార్చన పూజ చేపట్టారు.

సదరం శిబిరాలు ఇక మనదగ్గరే..

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం పరిసర ప్రాంతాల ప్రజలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. దివ్యాంగులకు సదరం శిబిరాలు నిర్వహించినప్పుడల్లా పెందుర్తి, కేజీహెచ్, పాడేరు, అరకు, నక్కపల్లి తదితర సామాజిక, ప్రాంతీయ ఆసుపత్రులకు వెళ్లి దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు చేయించుకునేవారు. దీంతో వ్యయప్రయాసలకు గురయ్యేవారు. ఇప్పుడు ఆ సమస్య నుంచి బయటపడనున్నారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు విన్నపం మేరకు గోపాలపట్నం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో సదరం వైద్యశిబిరాలు నిర్వహించనున్నారు. ఈనెల 17న స్థానిక ఆసుపత్రిలో సదరం శిబిరాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆసుపత్రి పర్యవేక్షకురాలు సుజాత శనివారం పేర్కొన్నారు. స్థానిక ఆసుపత్రిలో 30 సదరం స్లాట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ప్రతి సోమవారం ఎముకల సంబంధ ఇబ్బందులు ఉన్నవారికి వైద్యులు వైకల్య శాతాన్ని పర్యవేక్షించి ధ్రువపత్రాలు మంజూరు చేస్తారన్నారు. అంతకుముందు గ్రామ, వార్డు సచివాలయాల్లో సదరం స్లాట్లకు దరఖాస్తులు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పలకలు పగిలే... పడితే దిగులే..!

ఫోకస్

గాజువాక, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ గాజువాక జోనల్ కార్యాలయం మార్గంలో ఫుట్‌పాత్‌లు ఎక్కడికక్కడ ధ్వంసమై పనుల్లో నాణ్యతా లోపాన్ని బయటపెట్టాయి. పగిలిపోయిన సిమెంటు పలకలు, దారి పొడుగునా గుంతలు, అంచులు తెగి పాదచారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. ఏళ్లతరబడి మన్నాల్సి ఉన్నా ఏడాదికే శిథిలావస్థకు చేరడంతో అటుగా వెళ్లాలంటేనే గుండెలు అరచేత్తో పట్టుకోవాల్సి వస్తోంది. మహావిశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) సాధారణ నిధుల నుంచి రూ.45 లక్షలు వెచ్చించి రహదారి, కాలిబాటలను పునరుద్ధరిస్తే అవి మూడునాళ్ల ముచ్చటగానే మిగిలింది.

రద్దీ దారి.. విసిగి వేసారి..

★ జాతీయ రహదారి చినగంట్యాడ పోలీసుస్టేషన్ కూడలి నుంచి జగ్గుసెంటర్‌కు వెళ్లే 1.05 కిలోమీటర్ల వందడుగుల మార్గంలో ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని రహదారి పునరుద్ధరణ, కాలిబాటల పనులను చేపట్టారు. ఇటు గంగవరం పోర్టు, ఆటోనగర్, స్టీల్ ప్లాంటు నుంచి లోడింగ్, అన్‌లోడింగ్‌కు వెళ్లే భారీ వాహనాలు, ఉక్కు ఉద్యోగులు, వందలాది కార్మికులు ఈ దారినే వినియోగించుకుంటారు. దారికి ఇరువైపులా జోనల్ కార్యాలయం, కోర్టు సముదాయం, పీహెచ్‌సీ, తహసీల్దార్ కార్యాలయం, సబ్‌స్టేషన్, పలు ట్రాన్స్‌పోర్టు కార్యాలయాలతో ఈ మార్గం నిత్యం ట్రాఫిక్‌తో కిక్కిరిసి ఉంటుంది.

పలకలు ఊడి ప్రమాదకరంగా..

ధ్వంసమైన ఫుట్‌పాత్

★ విశాలమైన కాలిబాటలు అందుబాటులోకి తెచ్చినా అవి నిరుపయోగం కావడం విస్మయం కలిగిస్తోంది. సిమెంటు పలకలు ఊడిపోయి, ఇటీవల వర్షాలకు గుంతలు పడి అధ్వానంగా మారాయి. ఎక్కడికక్కడ విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, గుబురు చెట్లతో ఇబ్బందులు ఉండనే ఉండగా ఇవి చాలదన్నట్లు కాలిబాటలను ఆనుకుని పలు దుకాణదారులు తమ వ్యాపార వ్యవహారాలన్నీ అక్కడే కొనసాగిస్తున్నారు.

★ మోటార్ మెకానిక్కులు అక్కడే తిష్ఠవేసి ప్రైవేటు యార్డుగా మార్చేస్తున్నారు. ఎవరైనా స్థానికేతరులు ఫుట్‌పాత్‌లే అనుకుని ముందుకు అడుగేశారో పగిలిన గుంతల్లో గాయాలపాలుగాక తప్పదు. జోనల్ అధికారులు రోజూ ఇటే కార్యాలయానికి వస్తున్నా ధ్వంసమైన కాలిబాటలు కంటపడకపోవడం విడ్డూరమే మరి. పెరుగుతున్న రద్దీ దృష్ట్యా కాలిబాటల్లో ఆక్రమణలు, అధ్వాన పరిస్థితిని చక్కదిద్దాలని పలువురు కోరుతున్నారు. దీనిపై జీవీఎంసీ జోనల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రిని సంప్రదిస్తే ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి ఫుట్‌పాత్‌ల సద్వినియోగానికి తగిన చర్యలు తీసుకుంటానన్నారు.

బొమ్మలు గీసి.. ప్రతిభను చాటి..

చిత్రలేఖనంలో పాల్గొన్న విద్యార్థులు

పుస్తక ప్రదర్శన పరిశీలిస్తున్న స్థానికులు

మల్కాపురం, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయం వారోత్సవాలను పురస్కరించుకొని 40వ వార్డు షిప్‌యార్డుకాలనీలో ఎయిడెడ్ షిప్‌యార్డు ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో ప్రతిభ చూపారు. గాంధీగ్రాం శాఖ గ్రంథాలయాధికారి బి.కనకరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుగణవతి పర్యవేక్షించారు.

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం గాజువాక, పెదగంట్యాడ శాఖ గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారులు రమణ, సూర్యకళ పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు స్థానికులు, పిల్లలు, సిబ్బంది పాల్గొన్నారు.

సింధియా (జవహర్‌నగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం శాఖా గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. పోటీ పరీక్షలకు గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలే ఎక్కువగా ఉపయోగపడతాయని జిల్లా నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు.

పెదగంట్యాడ గ్రంథాలయం ఆధ్వర్యంలో వారోత్సవాల ర్యాలీ

శ్రద్ధాంజలి

కీ॥శే॥ కాంసాని సాంబశివరావు గారు M.Sc Retd. HOD, Chemistry Dept. జననం: 30-10-1939 మరణం: 02-11-2025

మాకు అత్యంత ఆప్తులు, మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, గాజువాక బ్రాంచ్ Ex. మేనేజర్ శ్రీ కాంసాని వేంకటేశ్వరరావు గారి తండ్రి గారైన గాజువాక క్లబ్ మెంబర్ కీ॥శే॥ కాంసాని సాంబశివరావు గారు స్వర్గస్తులైనందుకు చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

THE GAJUWAKA CLUB MEMBERS

శ్రద్ధాంజలి


కీ॥శే॥ కాంసాని సాంబశివరావు M.Sc., Retd. HOD, Chemistry Dept. జననం: 30-10-1939 మరణం: 02-11-2025

అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి, ప్రేమానురాగాలు పంచి మాకు మంచి భవిష్యత్తును ప్రసాదించి, కుటుంబ ఉన్నతికి కృషిచేసిన మీ మరణం మాకు తీరనిలోటు.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..

భార్య: కాంసాని పుష్పావతి

తమ్ముడు: కాంసాని రత్నాకర్ రావు

మరదలు: కాంసాని దేవిమణి

కుమారుడు: కాంసాని వేంకటేశ్వరరావు (బాబు) Ex. మేనేజర్ మార్గదర్శి చిట్ ఫండ్ Pvt. Ltd., గాజువాక బ్రాంచ్

కోడలు: కాంసాని శ్రీలక్ష్మి

కుమార్తె: పాములపాటి శ్రీదేవి M.Sc.

అల్లుడు: పాములపాటి వేంకటేశ్వర్ (మున్నా) B.Tech., M.Tech., Ph.D., FIE., MIIChE., MISTE.

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది 16-11-2025 ఆదివారం, ఫ్లాట్ నెం. 105, R.L. గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్‌మెంట్, విజయవాడ క్లబ్ రోడ్, తాడేపల్లి నందు జరుగును.

(c) eenadu

ఈనాడు విజయనగరం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కళింగవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం
నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కళింగవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ 'ఈనాడు' వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

వెలుగుల జ్యోతి.. ఆరిపోయింది

సత్యజ్యోతి (పాతచిత్రం)

బరువున్నావన్నా.. బాధపడలేదు
బాధ్యతలన్నా వెనక్కి తగ్గలేదు
భారమైనా భయపడలేదు..
ఇష్టమైన క్రీడలో కష్టపడి రాణించింది..
బరువులెత్తుతూనే భవితను తీర్చిదిద్దుకుంది..
పలు పోటీల్లో విజేతగా మారింది..
వందల పతకాలతో మురిసింది..
ఉత్తమ వెయిట్ లిఫ్టర్‌గా నిలిచింది..
క్రీడా కోటాలో కొలువుతో తానేంటో నిరూపించింది
ఇన్నింట్లో విజయం సాధించినా..
మృత్యువు చేతిలో మాత్రం ఓడిపోయింది
ఔత్సాహికులకు స్ఫూర్తి నింపి, వెలుగుపంచిన జ్యోతి..
రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి..
అర్ధాంతరంగా ఆటముగించింది – న్యూస్‌టుడే, నేరవార్తా విభాగం

అక్రమానికి దారాదిలేశారు!!

ఈనాడు, విజయనగరం

వుడా నిర్మించిన రహదారిలో అడ్డంగా కట్టిన గోడ

అధికారంలో ఉండగా అడిగేవారే ఉండరనే ధీమాతో వైకాపా పాలనలో ఆ పార్టీ కీలక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, గెడ్డలు, కొండలను ఆక్రమించుకున్నారు. పట్టణాల్లో ఖాళీ స్థలాలు, పార్కులను సైతం కబ్జా చేశారు. విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో గత అయిదేళ్లలో ఈ తంతు ఎక్కువగా సాగింది. ఇప్పటికే అనేక ఫిర్యాదులు వచ్చాయి. తాజాగా మరొకటి వెలుగులోకి వచ్చింది.

ప్రైవేటు లేఅవుట్ కోసం రోడ్డు ఆక్రమణ

చదును చేసి రూ.కోట్లకు విక్రయం

డీనోటిపై చేసి..

విజయనగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు గతంలో మాస్టర్ ప్లాన్ రూపొందించారు. అందులో భాగంగా ఓ రోడ్డును నిర్మించారు. ధర్మపురి, జమ్మునారాయణపురం గ్రామాల మధ్య ఓ స్థిరాస్తి వ్యాపార యజమానికి లేఅవుట్‌కు గతంలో ఎల్పీ నం.19/2004తో విశాఖ నగరాభివృద్ధి సంస్థ(వుడా) అనుమతిచ్చింది. దీని మీదుగా మాస్టర్ ప్లాన్‌లో 80 అడుగుల రోడ్డు ఉంది. ఇది పట్టణాభివృద్ధి ప్రణాళికలో ప్రధాన రహదారి. నిర్వహణ బాధ్యతను నగరపాలక సంస్థకు అప్పగించింది. ఈక్రమంలో తమ లేఅవుట్‌కు ఈ మార్గం అడ్డంగా మారిందని వైకాపా హయాంలో సదరు యజమాని మామ చట్టసభల ప్రతినిధిగా, భార్య నగర పాలక సంస్థలో కీలక ప్రజాప్రతినిధిగా ఉండటంతో 80 అడుగుల దారిని 400 అడుగుల పొడవున ఆక్రమించుకున్నారు. అధికార అండతో చదును చేసేశారు. రూ.కోట్ల విలువైన భాగాన్ని డీనోటిపై చేయించారు. అటుగా ఎవరూ రాకుండా చేశారు.

భారీగా లబ్ధి..

ప్రైవేటు లేఅవుట్‌లో అప్పటికే వేడుకా మందిరం నిర్మించారు. దానికి ఆనుకుని రోడ్డు ప్రాంతం ఉండడం, చదును చేయడంతో భారీ ధర పలికింది. ఈ మార్గాన్ని అధికారిక దస్త్రాల నుంచి తొలగించి, కొంత మేర ఇతరులకు విక్రయించేశారు. ఈ విధంగా రూ.15 కోట్ల మేర లబ్ధిపొందారని ఆరోపణలు ఎదుర్కొన్నారు.

సీఎంకు ఫిర్యాదుతో కదలిక..

అప్పటి రహదారిని వెంటనే పునరుద్ధరించాలని నగరానికి చెందిన ఓ వ్యక్తి పలుమార్లు ఫిర్యాదు చేశారు. అప్పట్లో కదలిక లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రస్తుత ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించారు. సీఎంవో కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రెండు, మూడు రోజుల్లో దర్యాప్తు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనిపై పురపాలక శాఖ ఇన్‌ఛార్జి ప్రాంతీయ సంచాలకుడు, విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్యను 'ఈనాడు' వివరణ కోరగా దర్యాప్తు చేపట్టిన తర్వాత వివరాలు చెబుతామన్నారు. అప్పట్లో అధికారికంగానే రోడ్డును డీనోటిపై చేశారని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

నిలదొక్కుకునేందుకు.. ఉక్కులాంటి ఆధారం

● కెల్లలో రూ. 8,570 కోట్లతో పరిశ్రమ ● వేల మందికి ఉపాధి

ఈనాడు, విజయనగరం

ఒకప్పుడు వెనుకబడిన జిల్లాగా ఉండే విజయనగరం నేడు అన్నిరంగాల్లో దూసుకెళ్తోంది. ఫార్మా పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు నిలయంగా మారింది. ఎస్.కోట నియోజకవర్గానికి జిందాల్, పతంజలి సంస్థలు రానుండడంతో వేల ఉద్యోగాలు దక్కనున్నాయి. అరసాడలో బయోగ్యాస్ ప్లాంటు పూర్తయితే ఉమ్మడి జిల్లాలోని వందలాది మంది రైతులకు ఆధారంగా మారనుంది. తాజాగా మరో మణిహారం మన సిగలోకి రానుంది. గుర్ల మండలం కెల్ల గ్రామ పరిధిలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్(ఎస్ఎస్ఎల్) కంపెనీ ముందుకొచ్చింది.

గుర్ల మండలం కెల్ల పరిసరాల్లోని భూములు

పెట్టుబడి ఇలా..
ఫేజ్ I-ఎ: రూ.2,735 కోట్లు
ఫేజ్ I-బి: రూ.3,048 కోట్లు
ఫేజ్-2: రూ.2,786 కోట్లు

రెండు దశల్లో..

రెండు దశల్లో నిర్మించనున్నారు. టీఎంటి బార్లు, వైర్ రాడ్లు, స్ట్రక్చరల్, అల్లాయిస్, రోల్డ్ ప్రొడక్ట్స్‌తో కలిపి ఏడాదికి 2 మిలియన్ టన్నుల ఫినిష్డ్ ఉత్పత్తుల తయారీ లక్ష్యంగా నిర్ణయించారు. ఈమేరకు రూ.8,570 కోట్ల వ్యయంతో ప్లాంటు ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

సిబ్బందికి ఇళ్లు..

- సిబ్బంది గృహ సముదాయాలతో టౌన్‌షిప్ నిర్మాణానికి రూ.200 కోట్లు వెచ్చించనుంది. కెల్ల, మణియారుపేట, దమరసింగి గ్రామాల పరిధిలో 1,068 ఎకరాల భూములను ఇప్పటికే గుర్తించింది. ఈ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉపాధి దక్కనుంది.
- కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విద్య, వైద్యం, మహిళలకు ఉపాధి, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ వృత్తులపై నైపుణ్య శిక్షణ ఇస్తుంది.
- మూడేళ్లలో ఫేజ్ 1ఏ, ఆ తర్వాత ఆరు నెలల్లో ఫేజ్-1 బి, 2030 నుంచి 2032 నాటికి ఫేజ్- 2 ప్రక్రియ ముగుస్తుంది.

32 ఎంఎల్‌డీల నీరు..

- 32 ఎంఎల్‌డీల నీరు అవసరం. తారకరామ తీర్థ సాగర్ లేదా ఇతర వనరుల నుంచి దశల వారీగా అందిస్తారు. ఈ మేరకు డైవర్షన్ కాలువ నిర్మించనున్నారు.
- 370 మెగావాట్ల విద్యుత్తు అవసరం కాగా.. సంస్థ 265 మెగావాట్ల ప్లాంటును నిర్మించనుంది. మరో 105 మెగావాట్లను గ్రిడ్ నుంచి కొనుగోలు చేయనుంది.
- నెల్లిమర్ల రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక లైను వేస్తారు. నెల్లిమర్ల, విజయనగరం మధ్య టౌన్‌షిప్ నిర్మిస్తారు.
- జాతీయ రహదారి- 16 నుంచి నాలుగు వరుసల రోడ్డు నిర్మిస్తారు. నెల్లిమర్ల- సతివాడ మార్గాన్ని విస్తరిస్తారు.

మోగింది ఢమరుకం.. మనసంతా మహేశ్వరం


బొబ్బిలి పట్టణంలో శనివారం రాత్రి శివస్వాములు భస్మధారణలో భారీ శోభా యాత్ర నిర్వహించారు. పట్టణ పుర వీధుల్లో ఊరేగారు. వారిని చూసేందుకు భక్తులు తరలివచ్చారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

సివిల్స్‌కు ఉచిత శిక్షణ

పార్వతీపురం పట్టణం: సివిల్స్‌కు సిద్ధమవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి అప్పన్న తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈనెల 25వ తేదీ లోగా దరఖాస్తు చేయాలన్నారు.

B.P.Ed
Management Seats, NALGONDA
Ph: 92931 33596, 98856 60300

పుస్తకాలకూ ఉందో హుండీ!

ఆలయాల్లో హుండీలు చూస్తుంటాం. విజయనగరంలో గ్రంథాలయ వారోత్సవాల వేళ పుస్తకాల హుండీ ఏటా ఆకట్టుకుంటోంది. ప్రజల్లో పఠనాసక్తి పెంచడం కోసం ఈ కార్యక్రమం చేపడుతున్నారు. వీటిద్వారా ఓవైపు దాతల నుంచి పుస్తకాలు సేకరిస్తూనే.. మరోవైపు అవసరార్థులకు అందిస్తున్నారు. జిల్లా గ్రంథాలయ సేవా సంఘం సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కోట దగ్గర శనివారం పుస్తక హుండీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతల నుంచి 300 వరకు సేకరించారు. వీటిలో సాహిత్యం, పోటీ పరీక్షలు, అకడమిక్ తదితర రకాల పుస్తకాలున్నాయి. 40 వరకు పలువురు తీసుకున్నారు. మిగతావి నగరంలోని పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 18న ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొత్తలి ఎర్నాయుడు, వ్యవస్థాపకుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు కె.దయానంద్, కళాశాల ప్రధానాచారిణి కె.రేఖ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం మయూరి కూడలి, అర్బన్

వంద రోజుల ఉపాధి కల్పించాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల్లో భాగంగా రోజువారీ లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం ఉపాధి పనులపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పథక సంచాలకులు, ఏపీడీలు, ఎంపీడీవోలు, ఏపీవోలతో మండలాల వారీగా సమీక్షించారు. కనీస వేతనాలు, పనిదినాలపై ఆరా తీశారు. ప్రతి కుటుంబానికీ వంద రోజుల పాటు తప్పనిసరిగా పనులు కల్పించాలన్నారు. వెనుకబడితే మండలాధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి మండలంలో 1000 మందికి ఉపాధి దక్కేలా చూడాలన్నారు.

సాథీ.. మీరే సారథి

న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు

మీరు సామాజిక మాధ్యమాలను ఎక్కువగా వినియోగిస్తున్నారా.. సమాజానికి పనికొచ్చే వీడియోలను అందిస్తున్నారా.. యువతలో స్ఫూర్తి నింపే పోస్టులు పెడుతున్నారా.. అక్రమాలను అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నారా.. అయితే అవే వేదికలను సద్వినియోగం చేసుకుని తమకు సహకరించాలని కోరుతోంది విజయనగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్.. ఈమేరకు ఇటీవల సాథీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంను తీసుకొచ్చింది. 'సదా మీ సేవలో' అంటూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తోంది.

ఏం చేయొచ్చంటే..

నేరాల నియంత్రణ, ప్రజలు, ఆస్తులకు రక్షణ, ప్రమాదాలకు అడ్డుకట్ట, అక్రమ, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడమే పోలీసుల ప్రధాన విధులు. ఈ నేపథ్యంలో అవగాహన కల్పించడం, చైతన్యం తీసుకొచ్చేలా ర్యాలీలు, సదస్సులు నిర్వహించడం.. తదితర పనులు తప్పనిసరి. అయితే ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో చాలామంది పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో వారిని సైతం సామాజిక సేవలో భాగస్వామ్యం చేసేందుకు రంగం సిద్ధం చేసింది. యూట్యూబ్, వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, ఎక్స్.. తదితర వేదికల్లో సాథీ పేరుతో లింకులు, క్యూఆర్ కోడ్‌లు ఉంటాయి. ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో గోడప్రతులు, ఫ్లెక్సీలు, నేమ్‌బోర్డులు పెడతారు. స్కాన్ చేస్తే నేరుగా వెబ్‌సైట్‌లోకి వెళ్లొచ్చు.

సాథీ పోస్టర్

వారి వివరాలు గోప్యంగా..

పోలీసుల రోజువారీ కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలు, అవగాహన సదస్సులు, సమావేశాలు.. తదితర వివరాలన్నీ అందులో ఉంటాయి. కేవలం చూడటం, వినడమే కాకుండా మీ పరిధిలో ఉన్న ఏ సమస్యనైనా వారి దృష్టికి తీసుకెళ్లొచ్చు. ఏ వేదిక నుంచైనా ఆ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. వివరాలను గోప్యంగా ఉంచుతారు. సేవల డిజిటలైజేషన్, సమాచారాన్ని సకాలంలో చేరవేయడం, సమస్యల పరిష్కారం, నేరాల నియంత్రణలో భాగస్వాములను చేసేందుకే ఈ వెబ్‌సైట్‌ను తీసుకొచ్చినట్టు **రెండో పట్టణ సీఐ టి.శ్రీనివాసరావు** తెలిపారు.

SCHOLARSHIP TEST
COACHING FOR IIT-JEE & NEET
Date: 16th November, 2025
TEST CENTRES
VIZIANAGARAM
Gurajada Public School, VUDA Colony, Opp. Cantonment Zone, Vizianagaram.
Cell: 88973 42167 / 83410 64067
Exam Timings: 10.00 a.m. to 12.15 p.m.
RAJAM
R S Academy, 2 nd Floor, Sri Ramalingeswara Complex, Beside Sita Rama Theatre, Palakonda Road, Rajam.
Cell: 79898 66197 / 99482 74565
Exam Timings: 10.00 a.m. to 12.15 p.m.
ascent CLASSES
Focussing on IIT-JEE & NEET
Besides K.A. Paul Auditorium Asilmetta, Vsp. Ph: 0891-2556015
97040 04847 / 99482 74565
63032 13908 / 83410 64067
10th Completed students can apply

అన్నమాటకు కట్టుబడి..

40.75 లక్షల మంది కడుపు నింపి

– న్యూస్‌టుడే, రాజాం

ఈనెల 14 వరకు తిన్నవారు

ప్రదేశం	క్యాంటీన్లు	లక్షల్లో..
బొబ్బిలి	1	4.23
విజయనగరం	3	22.63
పార్వతీపురం	1	3.73
నెల్లిమర్ల	1	2.08
రాజాం	1	4.76
పాలకొండ	1	3.29

అన్న క్యాంటీన్‌కు పేద, ధనిక తేడా లేదు. ఆకలి మాత్రమే చూస్తుంది. అల్పాహారమైనా.. భోజనమైనా రూ.5కే అందిస్తోంది. అందుకే ప్రతి పూటా వందల మంది బారులు దీరుతున్నారు. సంతృప్తిగా తింటున్నారు. కూటమి ప్రభుత్వం విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఎనిమిది ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావడంతో ఇప్పటివరకు 40,75,221 మంది వినియోగించుకున్నారు. ప్రభుత్వం రూ.10.23 కోట్లను ఖర్చు చేసింది.

రాజాంలోని అన్న క్యాంటీన్‌లో భోజనాలు చేస్తున్న దృశ్యం

వీరికి ఉపయోగం..

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, కార్మికులు, ఇతర అల్పాదాయ వర్గాలంతా సద్వినియోగం చేసుకుంటున్నారు. మధ్యతరగతి కుటుంబాల వారూ ఆసక్తి చూపుతున్నారు. స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చాక మహిళల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో నాణ్యతలో రాజీ లేకుండా అందించేందుకు కృషి చేస్తున్నామని క్యాంటీన్ల జోనల్ మేనేజర్ వీఎస్‌కే.శర్మ తెలిపారు.

మెనూ అమలు ఇలా..

- ఉదయం 7 నుంచి 10 గంటల వరకు: ఇడ్లీ- సాంబారు, పూరి- కూర, ఉప్మా- చట్నీ, సాంబారు, మిక్చర్ పొంగల్- సాంబారు, మిక్చర్, చట్నీ
- మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 3: అన్నం, పప్పు, సాంబారు, పెరుగు, ఊరగాయ
- రాత్రి 7 నుంచి 9: అన్నం, ఏదైనా కూర, సాంబారు, పెరుగు, ఊరగాయ
- బుధవారం, శనివారం రాత్రి వెజ్ బిర్యానీ

జేబు తేలికవుతున్నా.. సంచి బరువెక్కట్లే!

న్యూస్‌టుడే, బొబ్బిలి, రామభద్రపురం



ధరలు (కిలో రూ.లలో)

	గత నెల	ప్రస్తుతం
టమాటా	40	60
మిర్చి	60	120
దొండ	50	70
వంకాయ	60	100
బెండ	50	80
కాకర	50	70
బీర	50	80
అల్లం	80	120
క్యారెట్	60	80
బీట్‌రూట్	60	80
చిక్కుడు	50	70

ఉమ్మడి జిల్లాలో కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. రెండు, మూడు నెలలుగా ఇదే పరిస్థితి ఉంది. కార్తిక మాసం.. దీనికి తోడు మొంథా తుపాను.. తెగుళ్ల బెడదతో ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. రూ.వందల్లో ఖర్చు చేసినా సంచి నిండడం లేదని వాపోతున్నారు.

దిగుబడులు లేవు..

'ఈ ఏడాది ఎకరా మేర సాగు చేశా. వర్షాలతో పంట దెబ్బతింది. అరకొరగా చేతికందగా వ్యాపారులకు అమ్మేశాం' అని రామభద్రపురానికి చెందిన రైతు కె.రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడులు తగ్గడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని, దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేస్తామని, ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని మార్కెటింగ్ శాఖ సహాయ కార్యదర్శి ఈశ్వరరావు వెల్లడించారు.

పెరుగుదలకు కారణాలివీ.. ● తీవ్ర వర్షాభావ పరిస్థితులు ● వరుస తుపాన్లు ● దళారుల ప్రమేయం ● మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణ లేమి ● చిల్లర వ్యాపారులు సిండికేట్ కావడం

నిలిచిన ఎగుమతులు..

ఉమ్మడి జిల్లాకు పెద్ద మార్కెట్ అయిన రామభద్రపురం నుంచి రోజూ 20 నుంచి 30 టన్నుల వరకు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాలతో పాటు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాలకు కూరగాయలు ఎగుమతి అవుతుండేవి. తెగుళ్లు సోకి దిగుబడులు తగ్గడంతో నిలిచిపోయాయి. ఉన్న కొద్దిపాటి పంటను దళారులు నచ్చిన ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడి మార్కెట్‌కు పలు ప్రాంతాల నుంచి నిత్యం 50 టన్నుల సరకు చేరుతుంది. కొన్ని రోజులుగా 10 టన్నులకు మించి రావడం లేదు. మరోవైపు పనులు చేసుకుంటూ జీవనం సాగించే 100 మంది కూలీలకు సైతం దెబ్బపడింది.

పెరిగిన కూరగాయల ధరలు

కొనలేకపోతున్నాం.. 'జులై నుంచి దాదాపు అవే ధరలున్నాయి. గత రెండు వారాల్లో మరింత పెరిగాయి. మార్కెట్‌కు వెళితే కొనలేని పరిస్థితి. దీంతో కిలోకు బదులు.. అరకిలో తీసుకుంటున్నాం' అని విశ్రాంత ఉద్యోగి సీహెచ్.రామినాయుడు తెలిపారు. వంకాయలు రూ.100 దాటి పలకడం తమ ప్రాంతంలో ఇదే తొలిసారని బొబ్బిలి వాసి తిరుపతిరావు వెల్లడించారు.

amrutha FERTILITY & IVF
Sector-10 MVP Colony, Visakhapatnam
సంతాన సాఫల్యత మరియు గైనకాలజీలో 20 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన డా॥ N.V. వసుధ గారి ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతికతతో, ఉన్నత ప్రమాణాలతో స్థాపించిన "అమృత ఫెర్టిలిటీ & ఐ.వి.ఎఫ్."

Dr. N.V. VASUDHA
MD (Andhra Medical College)
DRM (KIEL, Germany)
Fertility Specialist
Gynecologist
Laparoscopic Surgeon
www.amruthaivf.com
SERVICES AVAILABLE
♦ OVULATION INDUCTION
♦ IUI
♦ IVF / ICSI
♦ TESE / ICSI
♦ SPERM / EGG / EMBRYO FREEZING
♦ SPERM / EGG / EMBRYO DONATION
♦ LASER ASSISTED HATCHING
♦ ANDROLOGY
♦ COMPUTER ASSISTED SEMEN ANALYSIS
♦ SPERM DNA FRAGMENTATION
♦ TESTICULAR BIOPSY
♦ VARICOCELE SURGERY
HYSTEROSCOPY/ LAPAROSCOPY
For Appointment: 9216969123 / 9000018618

అధికారుల అండ.. తవ్వేద్దాం కొండ

తవ్వకాలతో వంగర సమీపంలో ఏర్పడిన గుంతలు

వంగర, మగ్గూరు గ్రామాల సమీపంలోని కొండలను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. గ్రావెల్‌ను యథేచ్ఛగా తవ్వి తరలించేస్తున్నారు. కొండలు రూపు కోల్పోయి.. పెద్ద పెద్ద గుంతలతో దర్శనమిస్తున్నాయి. పట్టపగలే యంత్రాలతో తవ్వుతున్నా.. అధికారులు కన్నెత్తి చూడటం లేదు. రహదారి పక్కనే ఉన్న మగ్గూరు కొండ అధికారులకు కనిపించడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుంటున్న అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. గృహనిర్మాణాలు, రహదారులు తదితర పనులకు గ్రావెల్‌కు డిమాండు ఉండడంతో సొమ్ము చేసుకుంటున్నారు. రెండు రోజులుగా రెండు గ్రామాల సమీపంలోని కొండల్లో విచ్చలవిడిగా తవ్వకాలు జరుగుతున్నాయి. దీనిపై రెవెన్యూ పరిశీలకుడు రామారావును వివరణ కోరగా.. తవ్వకాలకు అనుమతి లేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, వంగర

ఒప్పందం కుదిరింది

భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు

ఈనాడు- విజయనగరం

ఉమ్మడి విజయనగరం జిల్లా పారిశ్రామిక ముఖ చిత్రం త్వరలో మారనుంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కలగనుంది. రెండు రోజుల పాటు విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలు వివిధ పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకొచ్చారు. అంచనాలకు మించి పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. పలు సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోగా, వాటిలో కొన్నింటికి శుక్రవారం రెండో రోజు జీవోలు సైతం విడుదల చేసింది.



- శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో రూ.10 వేల కోట్ల పెట్టుబడితో బయోఫ్యూయల్ రిఫైనరీలు నెలకొల్పేందుకు ఏఎం గ్రీన్ (ఇండియా) ప్రైవేటు కంపెనీ లిమిటెడ్ ప్రభుత్వాన్ని సంప్రదించింది.
- ఎస్2ఇఎస్ రెన్యూవబుల్ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ విజయనగరం జిల్లాలో రూ.121 కోట్ల వ్యయంతో కంప్రెస్డ్ బయో గ్యాస్ పరిశ్రమను నెలకొల్పనుంది.
- పతంజలి ఫుడ్ అండ్ హెర్బల్ పార్కు కొత్తవలస మండలంలో రూ.370 కోట్ల పెట్టుబడితో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పనుంది.
- అన్నమి స్పేస్ కార్పొరేషన్ జిల్లాలోని మరుపల్లిలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ యూనిట్ ఏర్పాటుకు రూ.600 కోట్లు పెట్టుబడి పెట్టనుంది.
- ఈజీఎం ఎల్ఎల్‌పీ సంస్థ పార్వతీపురం మన్యం జిల్లాలో రూ.15 కోట్లతో హోటల్ నిర్మించనుంది.
- శ్రీవీరాంజనేయ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తాటిపూడి గ్రామ సమీపంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటును రూ.33 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

(c) eenadu

వివాహిత మృతి కేసులో నలుగురి అరెస్టు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ అప్పలరాజు శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చోడవరం లక్ష్మీపురం రోడ్డులో కనక మహాలక్ష్మి లేఅవుట్‌లో పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం కుందరి తిరువాడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పోరెడ్డి ఉమామహేశ్వరరావు, భార్య వీణ నివాసం ఉంటున్నారు. భర్త, ఆయన కుటుంబసభ్యులు వీణను పదేపదే వరకట్న వేధింపులకు గురిచేయడంతో మనస్తాపానికి గురై.. తొమ్మిది పేజీల లేఖ రాసి ఈ నెల 12న ఏడు నెలల వయస్సున్న కుమారుడు వీనస్‌ను తలగాడతో ఊపిరాడకుండా చేసి. . తాను కూడా ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనం రేపింది. అదేరోజు సంఘటన స్థలికి చేరుకొని డీఎస్పీ శ్రావణి, సీఐ అప్పలరాజు, ఎస్సై నాగకార్తిక్ దర్యాప్తు చేపట్టారు. అప్పట్లో వీణ తల్లిదండ్రులు ఉమామహేశ్వరరావుకు కట్నకానుకల రూపంలో రూ.20 లక్షలు నగదు, అయిదు తులాల బంగారం ఇచ్చారు. ఉమామహేశ్వరరావుతోపాటు ఆయన బావ ముదిలి మణికంఠ, సోదరి దోమర రూపావతి, మణికంఠ తల్లి ఎం.విజయమ్మ వేధింపులకు గురిచేసినట్లు దర్యాప్తులో తేలింది. దీనిపై కేసు నమోదు చేసి ఈ నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ పేర్కొన్నారు.

నేత్రపర్వం.. కోటి దీపోత్సవం

సాలూరు, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి సందర్భంగా శనివారం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కోటి దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. 108 మంది దంపతులు నగరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోటి ఒత్తులు వెలిగించారు. హరికృష్ణమాచార్యులు, హేమంత్ కుమార్ భక్తులతో పూజా కార్యక్రమాలు జరిపించారు. వాసవీ మహిళా సమాజం, ఆర్యవైశ్య సంఘ సభ్యులు సేవలందించారు.

కోటి దీపోత్సవ పూజల్లో పాల్గొన్న భక్తులు

ఉత్సాహంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: యూత్, జూనియర్, బాలికల, మహిళ, పురుషుల రాష్ట్రస్థాయి 12వ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు కొండవెలగాడ గ్రామంలో రెండో రోజు ఉత్సాహంగా కొనసాగాయి. ఆదివారం వరకు పోటీలు జరగనున్నాయి. లీగ్ పోటీల్లో గెలుపొందిన వారికి నిర్వాహకులు పతకాలను అందజేశారు. జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. వీటిని తిలకించేందుకు క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

65 కిలోల కేటగిరీలో విజేతలు బి.కార్తిక్, బి.యోగేశ్వరరావు, టి.తలుపులనాయుడుతో నిర్వాహకులు

ఆ నలుగురూ ఉన్నా అంతులేని వేదన

పార్వతీపురం పట్టణంలోని పలు వార్డులకు చెందిన ప్రజలు శ్మశానానికి సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారు. శనివారం కుసుమగుడి వీధికి చెందిన ఎస్.వెంకటప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందారు. బంధువులు తుప్పలు, డొంకలు, వాగులు దాటి అతి కష్టంపై మృతదేహంతో చేరినా.. శ్మశానంలో సరైన స్థలం లేక ఇబ్బంది ఎదురైంది. 24, 25, 26, 29 వార్డు ప్రజలు ఎవరైనా చనిపోతే సమీపంలోని శ్మశానంలో దహనం చేసేవారు. కొన్నాళ్లుగా కొంత మంది పూడ్చిపెట్టడంతో స్థల సమస్య ఎదురవుతోందని ఆయా ప్రాంతాలకు చెందిన వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, పురపాలక

పంచాయతీ వార్డు సభ్యురాలి హత్య

● వియ్యంపేటలో గుర్తుతెలియని వ్యక్తుల ఘాతుకం

రాము (పాత చిత్రం)

కొత్తవలస, న్యూస్‌టుడే: పంచాయతీ వార్డు సభ్యురాలిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసిన ఘటన కొత్తవలస మండలం వియ్యంపేటలో శనివారం చోటుచేసుకుంది. సీఐ సి.హెచ్. షణ్ముఖరావు, బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గ్రామ పంచాయతీలోని నాలుగో వార్డు సభ్యురాలు దూది రాము(59)కు కుమారుడు గౌరీ శంకరరావు, కుమార్తెలు సత్యవతి, దేవి ఉన్నారు. ఈమె భర్త సత్యం అయిదేళ్ల కిందట మృతిచెందారు. కుమార్తెలకు వివాహం కావడంతో వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. కుమారుడు ఎస్.కోట మండలం ముసిడిపల్లిలోని ఓ ప్రైవేటు సంస్థలో సూపర్‌వైజర్‌గా పని చేస్తూ అక్కడే ఉంటున్నారు. దీంతో రాము ఒంటరిగానే ఇంట్లో ఉంటోంది. ఇంట్లో బియ్యం నిండుకోవడంతో తేవాలని శుక్రవారం సాయంత్రం ఆమె కుమారుడికి ఫోన్లో చెప్పింది. రాత్రి ఇరుగుపొరుగు వారితో సరదాగా మాట్లాడింది. ఉదయాన్నే 6.15 గంటలకు ఎదురింట్లో ఉంటున్న కె.రమేష్ ఇంటి బయట బీ అమ్మ వరండాలో విగతజీవిగా పడి ఉండగా, తలకు గాయమైందంటూ ఫోను చేయడంతో కుమారుడు, కుమార్తెలు వెంటనే ఇంటికి చేరుకున్నారు. కన్నీరుమున్నీరుగా విలపించారు. తల్లి హత్యకు గురైనట్లు కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తల్లి మెడలో మూడు తులాల బంగారు నగలు పోయావని అందులో పేర్కొన్నారు. దీనిపై సీఐ షణ్ముఖరావు కేసు నమోదు చేశారు. జాగిలాలతో క్లూస్ టీం దర్యాప్తు చేయగా చెవిదిద్దులు తప్ప, బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. ఒంటిపై ఎలాంటి గాయాలూ లేవని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఎటూ పాలు పోవడంలే..!

న్యూస్‌టుడే– రాజాం

జిల్లా జీడీపీలో పాడిపరిశ్రమ పాత్ర కీలకం. లక్షల మంది రైతులు ఈ రంగంపై ఆధారపడి నెట్టుకొస్తున్నారు. గత ప్రభుత్వం మూడేళ్లుగా రైతు సేవా కేంద్రాలకు మందులు సరఫరా చేయలేదు. పశువులకు ఏ జబ్బు చేసినా సమీపంలోని పశువైద్య కేంద్రాలకు పరుగులు తీయాల్సి వస్తోంది. అక్కడ సరిపడా మందుల్లేక ప్రైవేటు దుకాణాలను ఆశ్రయించాల్సిన దుస్థితి. జిల్లా కేంద్ర ఆసుపత్రితో పాటు ప్రాంతీయ పశువైద్యశాలలు 12, గ్రామీణం 40, డిస్పెన్సరీలు 65 ఉన్నాయి. ఆక్సిటెట్రాసైక్లిన్, పెన్సిలిన్, ఎన్రోఫ్లోక్ససిన్ వంటి యాంటీ బయోటిక్స్.. మెలోక్సీకామ్, మేగ్లూమిన్ వంటి నొప్పి నివారణ మందులు.. అవిల్ వంటి ఎలర్జీ నివారణ మందులు.. గాయాలకు పూసే ఆయింట్‌మెంట్లు, జీర్ణశక్తి పెంపొందించే టానిక్స్, చూడి కట్టడానికి హార్మోన్స్ అవసరం. మొదట్లో ఆర్ఎస్‌కేల్లో ఇండెంట్ పెట్టుకునే అవకాశం ఇచ్చేవారు. మూడేళ్లుగా మందుల్లేవు. పశువైద్యశాలలకు రాష్ట్రస్థాయి నుంచి వచ్చిన జాబితాలో సూచించిన వాటికే ఇండెంట్ పెట్టుకునే అవకాశం ఉందన్నారు. ఆర్ఎస్‌కేల్లో లేకపోయినా.. పశువైద్యశాలల్లో అందుబాటులో ఉంటాయని, బడ్జెట్ మేరకు మందులు సమకూరుతున్నాయని పశుసంవర్ధక శాఖ జేడీ మురళీకృష్ణ తెలిపారు.

జిల్లాలో పశుసంపద..

● ఆవులు: 3,77,960 ● గేదెలు: 97,845
● గొర్రెలు: 4,48,154 ● మేకలు: 1,56,511
● పందులు: 2,585 ● కోళ్లు: 51,26,764
● పాలదిగుబడి రోజుకు: 6,25,668 లీటర్లు

వృద్ధ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత, తదితరులు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: వృద్ధులకు ఎటువంటి న్యాయపరమైన సలహాలు, సూచనలు ఇచ్చేందుకైనా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. బబిత చెప్పారు. సీనియర్ సిటిజన్స్‌కు పూల్‌బాగ్ కాలనీ ప్రేమసమాజంలో న్యాయ సలహాపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి బి. హెచ్. వి. లక్ష్మీ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

సాలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర విభాగంలో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. పీజీతో పాటు నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 20లోగా దరఖాస్తు చేసి, 22న కళాశాలలో జరిగే మౌఖిక పరీక్షకు హాజరు కావాలని కోరారు.

ఉచిత శిక్షణ

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: జీఎంఆర్ వరలక్ష్మి ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో వచ్చే నెల 5 నుంచి అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా ప్రబంధకుడు కేవీ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 81868 84244, 95507 77695 నంబర్లను గానీ సంప్రదించాలన్నారు.

జనవరి తర్వాత పత్రాలే చెల్లుబాటు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పింఛనుదారులు నవంబరు, డిసెంబరు నెలలో సమర్పించిన లైఫ్ సర్టిఫికెట్స్ చెల్లవని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్ర పండా ఒక ప్రకటనలో తెలిపారు. 2026 జనవరి ఒకటి నుంచి ఫిబ్రవరి 28 మధ్య సమర్పించే ధ్రువపత్రాలు మాత్రమే చెల్లుబాటవుతాయని పేర్కొన్నారు. పింఛనుదారులు దీనిని గమనించాలని కోరారు.

వేధింపులపై జీరో ఎఫ్ఐఆర్

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మహిళను ప్రేమించి.. పెళ్లి చేసుకుని వ్యభిచార కూపంలోకి దింపేసిన వ్యక్తిపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు సీఐ టి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి 'ఈనాడు'లో వచ్చిన వార్తపై రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించిన విషయం తెలిసిందే. బాధితురాలి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్న పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు గతంలో నివాసమున్న విశాఖపట్నంలోని మధురవాడ స్టేషన్‌కు దీన్ని బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం.. ఆనందం

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్యారోగ్య శాఖ ప్రాంగణంలో అదనపు డీఎంహెచ్‌వో కె.రాణి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యమంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పలువురు వైద్యాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగులు

106 కేజీల గంజాయి స్వాధీనం

భామిని, న్యూస్‌టుడే: ఒడిశా సరిహద్దుల్లో బత్తిలి చెక్‌పోస్టు మీదుగా కారులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బత్తిలి పోలీసులు అరెస్టు చేసినట్లు పాలకొండ డీఎస్పీ రాంబాబు తెలిపారు. విలేకరుల సమావేశంలో శనివారం వివరాలు వెల్లడించారు. వాహనం తనిఖీ చేయగా 53 ప్యాకెట్ల గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరు కేరళ రాష్ట్రానికి చెందిన వారని, సులభంగా డబ్బు సంపాదించాలని ఒడిశాలోని మునిగూడ, రాయగడలో కొంత మంది ద్వారా 53 ప్యాకెట్ల గంజాయిని(సుమారు 106 కేజీలు) రూ.2 లక్షలకు కొనుగోలు చేశారని చెప్పారు. దీనిపై పాలకొండ సీఐ ప్రసాద్, బత్తిలి ఎస్సై అప్పారావు కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు వెల్లడించారు. నిందితుల నుంచి కారు, చరవాణి, రెండు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇంత భారీ గంజాయిని పట్టుకున్న బత్తిలి ఎస్సై అప్పారావు, పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

మాట కలిపారు.. నిలువునా ముంచారు..

సీతంపేట, న్యూస్‌టుడే: శ్రీకాకుళం బస్టాండ్‌లో నిరీక్షిస్తున్న సీతంపేట మండలం రేగులగూడకు చెందిన సవర వంశీ అనే గిరిజన యువకుడు ఆగంతుకుల చేతుల్లో చిక్కి చరవాణి, నగదు పోగొట్టుకున్నాడు. కుటుంబ సభ్యులు చెబుతున్న వివరాల ప్రకారం..

శ్రీకాకుళం బస్టాప్ వద్ద శుక్రవారం బేల చూపులు చూస్తూ కూర్చున్న వంశీ వద్దకు ఒక యువకుడు వచ్చి మాట కలిపాడు. సవర భాషలో మాట్లాడడం ప్రారంభించాడు. బస్సెక్కిస్తానని నమ్మబలికి తన ద్విచక్ర వాహనంపై విశాఖ తీసుకెళ్లిపోయాడు. అక్కడ మరో ఇద్దరు తోడై ఒక గదిని తీసుకుని భోజనాలు చేసి వంశీని బీచ్‌కు తీసుకెళ్లారు. వాళ్లు మోసగాళ్లనే విషయం తెలియక వారితో సరదాగా ఫొటో తీసుకుని విశాఖలో చదువుతున్న వరసకు సోదరి అయిన బాలికకు వంశీ పంపాడు. ఇంతలో ఫోన్ ఇమ్మని ఆ యువకులు అడగడంతో ఇచ్చాడు. రూ.23 వేలు విలువ గల ఫోన్, సుమారు రూ. రెండు వేల నగదు తీసుకుని ముగ్గురూ ఉడాయించారు. దీంతో చేసేదిలేక రాత్రంతా విశాఖలో ఆకలితో గడిపాడు. శనివారం వేరే వ్యక్తి ఫోన్ ద్వారా తండ్రికి విషయం చెప్పాడు. అప్పటికే కుమారుడి జాడ కోసం వెతుకుతున్న తండ్రి, కుటుంబ సభ్యులు విశాఖ వెళ్లి అతనిని ఇంటికి తీసుకొచ్చారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

చికిత్స పొందుతూ రైల్వే ఉద్యోగి మృతి

కొత్తవలస, న్యూస్‌టుడే: గడ్డి మందు తాగి అస్వస్థతకు గురైన కాటకాపల్లికి చెందిన రైల్వే ఉద్యోగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు కొత్తవలస ఏఎస్సై యవరాజు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... నాగరాజు(56) అలమండ రైల్వేస్టేషన్ పరిధిలో ట్రాక్‌మెన్‌గా పనిచేస్తున్నారు. కొన్నాళ్లుగా వీపుపై కాయలు, దగ్గు సమస్యతో బాధపడుతున్నారు. ఈనెల 5న ఇంట్లో ఎవరూ లేని సమయంలో దగ్గు మందు అనుకుని గడ్డి మందు తాగడంతో అస్వస్థతకు గురయ్యాడు. అతన్ని విశాఖలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అతని కుమారుడు దుర్గారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్(లైవ్)	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	127	224	234

పాకశాల!



పాక లోపల విద్యార్థులు

ఈ చిత్రంలో కనిపిస్తున్న పాకను చూశారా.. ఇదేదో పశువులు, మేకలనో ఉంచేందుకు కట్టారనుకుంటే పొరపాటే. గుమ్మలక్ష్మీపురం మండలం వంగర పంచాయతీ సందిగూడ పాఠశాల దుస్థితి ఇది. గ్రామంలో బడికి భవనం లేకపోవడంతో పదేళ్ల కిందట పాఠశాల భవనం మంజూరవడంతో పనులు ప్రారంభించారు. నేటికీ పునాది స్థాయిలోనే నిలిచిపోవడంతో స్థానికులు శ్రమదానంతో పునాదులపై కర్రలు, రేకులతో చిన్న పాక ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న ఐదుగురు విద్యార్థులకు అందులోనే పాఠాలు చెబుతున్నారు. భవనాలు లేని పాఠశాలలను గుర్తించి ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని, నిధులు మంజూరైతే నిర్మిస్తామని ఎంఈవో చంద్రశేఖర్ తెలిపారు.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

కర్రలతో ఏర్పాటు చేసిన రేకుల పాక

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years Warrantyతో వేయబడును. C: 8074323184.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మా, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

SVS old age Home VZM AC, Non AC రూమ్స్ డే&నైట్ ఆయా, నర్సింగ్ ఇంటి వద్దకే ఫిజియోథెరపీ సేవలు, రుచికరమైన భోజనం. ✆ 9440435006, 9347978375.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494432404.

FLATS FOR SALE
2 BHK 1125 SFT.
3 BHK 1750 SFT.
Deluxe Flats Near Kommadi jn., Highway facing. Paradesipalem, Opp. Audi Car Service Centre.
Club House & Swimming pool
FEW FLATS AVAILABLE No GST
9848948292
9908512090

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

విజయనగరం శ్రీనివాసనగర్ రింగ్ రోడ్డు దగ్గర్లో 2BHK 1160 Sft. కార్ పార్కింగ్‌తో 52 లక్షలు మాత్రమే. అర్జంట్ సేల్. Ct.: 8249601154.

HOUSE FOR SALE

House for sale located at Gundalavari street, D.No:18/3/24, Extent. 874 sq.y. (Negotiable) Direct Party. C:9441650941.

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. ✆ 9989831259

House Sale/Rent 2bh NW Face 222sy vuda Appr plots sale 267sy SW&NW face VT Agraharam. ✆ 8897096792

విజయనగరం-ప్రియనగర్ కాలనీ D-మార్ట్ దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. బ్యాంక్ లోన్ సౌకర్యం. సం||9441749727.

తోటపాలెం (బాలాజీనగర్) ముత్యాలమ్మగుడి ఎదురు ఏరియాలో RTC బస్టాండ్, కాలేజ్, స్కూల్స్‌కి దగ్గరలో 96 చ.గ. ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. Direct పర్సన్ సంప్ర ✆ 99854 14306.

LAND FOR SALE

ప్రైమ్ కమర్షియల్ ల్యాండ్ ఆరికతోట జంక్షన్, రామభద్రాపురం(బొబ్బిలి సమీపంలో)వద్ద జాతీయ రహదారికి ఆనుకొని 10ఎకరాల (N/F) కమర్షియల్ భూమి అమ్మకం. 9704298889, 7731955599

వైజాగ్, పద్మనాభం మం|| సింగవరం 9.63 ఎకరాలు లేఅవుట్ అనుకూలంగా యూకలిప్టస్ మొక్కలతో మెయిన్‌రోడ్ అప్రోచ్ ధరకు ఎకరం 1Cr. 6303838351

PLOT FOR SALE

33 ft X 66 ft Plot (Total: 242 Sq.Yards) Located at Bobbili Centre, behind 7th Day School. Bank Approved Property Price: Rs.35,000 per Sq.Yard Contact: 9052616313

విజయనగరం అయినాడ జం|| 5th బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చు|| ఈస్ట్ ఫేసింగ్ ఇంటిస్థలం అమ్మకానికి కలవు. ✆ 9462555999.

280Sq.y. Plot No. 186 S.V.N.Nagar Layout Nr. Sarswati Temple, Vijianagaram W/F Plot Sale Ct : 9908483664, 9393101741.

Bhogapuram Highway facing VMRDA approved Layout 15 Lakhs. Clear Title Spot Reg. Bank Loan available. ✆ 9912474621.

Chipurapalli From Main Road 3KM Nr. Manasadevi Temple 30 Acers VUDA Layout Nr. by R.S. & Bus Stop. Govt Offices. 9912474621

Bheemili 600 Sq.Yds. Sea view Plot VLT Paid, Clear Title and Bank Loan eligible. Contact: 8074507091.

HOUSE PLOTS FOR SALE
Sq.Yard. Rs. 7000/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
9151318111
8919189884

ఇళ్ళ స్థలాలు అమ్మకం
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో 3జిల్లాల నడుమ ఇళ్ళ స్థలాలు
కేవలం గజం 3999/- మాత్రమే
(ఈ నెల వరకు మాత్రమే)
7095005999

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు దగ్గరలో 200 చ||గ|| మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ||గ|| స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్ట్& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

పంచాయితీ అప్రూవల్ 30x50 సైజు బిట్స్ చ||గ|| 5500 పార్వతీపురం మం|| నర్సిపురం గ్రామ పంచాయితీ కారాడవలసలో సైట్స్ సేల్ ✆ 8331852489.

గజం 5,500 రూ. మాత్రమే. 100 అడుగుల రోడ్‌ని ఆనుకొని NH16 రణస్థలంకి కేవలం 7KM 133 గజాలు 7,50,000 మాత్రమే. ✆ 8978679512.

WANTED

20 to 30 ఎకరాలు జిరాయితీ మెట్టు భూమి రహదారి కలిగి వివాదములు లేని జీడి, మామిడి తోటలకు అనుకూలమైన భూమి కావలెను. 9494113399.

CONSULTANCY

విజయనగరం జిల్లాలో ఇండ్ల స్థలాలు డెవలప్‌మెంట్‌కు మరియు కమర్షియల్ సైట్లు అపుట్రేట్లకు ఇవ్వబడును. ✆ 7095641475, 9700280286.

TO LET

Fully Furnished Double Roomed portion with Car Parking available Nataraj Colony, Ring rd, VZM. C: 8328442639.

COMMERCIAL

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

Commercial Space 1st Floor, 1340 sq.ft. Mamilati Towers, Road Facing, Dasannapeta, Ring Road, VZM C:7396744396.

Commercial Space for Rent/ Lease Ground floor (1200 Sft) & 1st Floor (1700 Sft) at Pradeep Nagar, VZM. C: 8332991662.

JOBS

Wanted B.Tech. Mech. @ all Branches & Dip. Mech. & ITI Mechanical 2022 after Pass out candidates. ✆ 9985079629. Condi. Apply.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ|| 25 సం||లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ|| 15K to 45K. 9133309074

విజయనగరం పట్టణంలోగల ప్రముఖ స్పోకెన్ ఇంగ్లీష్ సంస్థ నందు పర్క్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 8247380306.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (Male/ Female, లీడర్స్, LIC, అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 25K C: 9281073699.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీ ఆబి నోట్‌బుక్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ టూవీలర్ మస్ట్. 9542430666.

VZM 90రోజులు ఉచితంగా Electronics & Hardware సెక్టార్‌లో ట్రైనింగ్‌తో పాటు ఉద్యోగం కల్పించబడును. SSC (పాస్), ఇంటర్, డిగ్రీ, ITI (పాస్ / ఫెయిల్) Age 18 to 35 Cont: 7036406699, 9493359472.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రేవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

తిరుపతి- పావని కన్‌స్ట్రక్షన్‌లో పనిచేయుటకు సైట్ ఇంజినీర్స్ కావలెను. Qul: బీటెక్/ డిప్లొమా/సివిల్ Sal: 25 to 35K &Unskilled Workers కావలెను. 94418 86594.

DCB బ్యాంకులో పని చేయుటకు స్త్రీ టెలికాలర్స్ ప్రోసెసింగ్ మేనేజర్స్ కావలెను. జీ|| 10 వేలు నుండి 15 వేలు. అర్హత: ఏదైనా డిగ్రీ. సెల్: 9985851441.

బ్యాంకింగ్, ఫార్మా కంపెనీ, సాఫ్ట్‌వేర్, జ్యూయలరీ షోరూం, షాపింగ్‌మాల్స్, హాస్పిటల్స్, గోల్డ్ లోన్ కంపెనీస్ స్టాఫ్ కావలెను. జీ: 15K to 40K Q: 10th to డిగ్రీ బీటెక్, డిప్లొమా, MBA ✆ 8179805919.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

FACULTY/ TEACHERS

విజ్ఞాన భారతి హైస్కూల్ రావాడ భోగాపురం నర్సరీ, LKG, UKG బోధించుటకు D.Ed, B.Ed అర్హత గలవారు కావలెను. జీ:10 to 12K ✆ 9703711164

A Private School is seeking applications from Qual., & Exp., candidates for the positions of Teacher and H.M ✆ 9391446385

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? వీవీఆర్‌పేటలో తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. నెలరోజులుగా మరమ్మతులు చేపట్టడంలేదు. - **స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. ఇబ్బంది లేకుండా చూస్తాం. - **చిన్నమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ** – వంగర

? నందాం మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న కుళాయి నీటిలో వ్యర్థాలు వస్తున్నాయి. - **స్థానికులు** ★ క్లోరినేషన్ చేయించి, వ్యర్థాలు తొలగిస్తాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – గంట్యాడ గ్రామీణం

? సోంపురం గ్రామంలో ప్రధాన రహదారి మొత్తం రాళ్లు తేలింది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ★ నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తాం. - **నాయుడు, ఏఈ** – న్యూస్‌టుడే, రామభద్రపురం

రూ. 20 లక్షలతో ట్యాంకు నిర్మాణం

స్పందనకు వందనం

గంట్యాడ గ్రామీణం: గంట్యాడ మండలం పెదమజ్జిపాలెం గ్రామంలో పాత మంచినీటి ట్యాంకు సామర్థ్యం సరిపోక, పూర్తిస్థాయిలో సరఫరా కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీనిపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. 20 వేల లీటర్ల సామర్థ్యంతో ట్యాంకు, బోరు, మోటారు మంజూరు చేశారు. నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు గంట్యాడ ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నానిబాబు తెలిపారు.

17 నుంచి కుష్ఠు వ్యాధిగ్రస్థుల గుర్తింపు

సంతకవిటి: గ్రామాల్లో కుష్ఠు వ్యాధిగ్రస్థుల గుర్తింపు కార్యక్రమం ఈనెల 17 నుంచి 30 వరకు చేపడుతున్నట్లు సంతకవిటి పీహెచ్‌సీ వైద్యాధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం సంతకవిటిలో గోడప్రతులు ఆవిష్కరించారు. శరీరంపై స్పర్శలేని, రాగి రంగు మచ్చలు, కాళ్లు, చేతులు, పాదాల నరాల్లో తిమ్మిర్లు తదితర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, పరీక్షలు చేస్తారన్నారు. ఎంపీడీవో కె.సురేష్‌కుమార్, తహసీల్దార్ సుదర్శనరావు పాల్గొన్నారు.

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శనివారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో) ●టమాటా: 50 ●వంకాయలు: 60 ●దొండ: 58 ●బీర: 50 ●బెండ: 60 ●కాకర: 50 ●చిక్కుడు: 60 ●ఆనపకాయ (ఒకటి): 25 ●అరటి (జత): 20 ●మునగ: 70 ●ఉల్లి: 30 ●బంగాళదుంపలు: 30 ●అల్లం: 80 ●వెల్లుల్లి: 80 ●పచ్చిమిర్చి: 50 ●క్యాబేజీ: 40 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ సీతారామా: **శివ** ★ ఎస్వీసీ సీతారామా మినీ: **జిగిరిస్** ★ ఎస్వీసీ అప్సర: **కాంత** – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలిలో.. ★ లక్ష్మీ: **కాంత** ★ వాసవి: **జిగిరిస్** ★ టీబీఆర్ స్క్రీన్-1: **శివ** ★ టీబీఆర్ స్క్రీన్-2: **ది గర్ల్ ఫ్రెండ్** – న్యూస్‌టుడే, బొబ్బిలి

పట్టణాన్ని సరికొత్తగా తీర్చిదిద్దుతాం

న్యూస్‌టుడే– రాజాం

"రాజాం పట్టణంలోని సమస్యలన్నీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాం. ఇబ్బందులు తీరుస్తాం. అభివృద్ధి పనులు త్వరితగతిన చేపడతాం." అని ఇటీవల రాజాం పురపాలిక కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆకురాతి రామచంద్రరావు అన్నారు. పట్టణ అభివృద్ధి ప్రణాళికలపై 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

సిబ్బంది సమయానికి రావాల్సిందే..

పాలకొండ, చీపురుపల్లి రహదారులు అంధకారంలో ఉన్నాయి. విస్తరణ పనుల్లో భాగంగా సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి, అప్పగిస్తే నిర్వహణ చేపడతాం. వీధుల్లో ఎక్కడైనా దీపాల సమస్య ఉంటే వెంటనే పరిష్కరిస్తాం. 20 వాట్స్ లైట్లు 180 వరకు అందుబాటులో ఉన్నాయి. అవసరమైతే ఇంకా కొనుగోలు చేస్తాం. సిబ్బంది సమయానికి రావడం లేదని కొందరు చెప్పారు. నాతో సహా అందరం నిర్ణీత సమయానికి కార్యాలయానికి రావాల్సిందే. పురమిత్ర యాప్ సద్వినియోగం చేసుకుంటే ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు.

పారిశుద్ధ్యం కీలకం..

పారిశుద్ధ్యంలో మెరుగ్గా ఉంటే సగం సమస్యలు తీరినట్లే. పట్టణంలోని కీలక ప్రాంతాలన్నీ పర్యటించాను. తొలుత ప్రధాన రహదారుల ప్రాంతాలను పరిశుభ్రంగా మార్చుతాం. పొక్లెయిన్‌ను అద్దెకు తీసుకున్నాం. బొబ్బిలి రహదారిలో బాగా వ్యర్థాలు పేరుకుపోయాయి. వాటిని తొలగిస్తాం. ఇంటింట చెత్త సేకరణ పక్కాగా చేపడతాం. వార్డు పర్యటనలతో ప్రజల సమస్యలు వింటాం.

పచ్చదనం నింపుతాం..

ముఖాముఖి

పట్టణంలో సంపూర్ణంగా పాలిథిన్ వాడకాన్ని నిషేధిస్తాం. ఇందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు, ప్రముఖులతో సమావేశం నిర్వహించి సమన్వయం చేస్తాం. అందరి సహకారంతో ఈ సమస్యకు ముగింపు పలుకుతాం. పట్టణంలో 14 టన్నుల వరకు చెత్త ఉత్పత్తి అవుతుంటే పాలిథిన్ వ్యర్థాలే చాలావరకు ఉంటున్నాయి. రోడ్ల పక్కన చెత్త వేస్తే భారీగా జరిమానా విధిస్తాం. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తాం. ❖ విభాగినిల్లో పచ్చదనం నింపుతాం. ప్రస్తుతం మొక్కలు ఏపుగా పెరిగినా వాటి మధ్యలో చిన్నపాటి మొక్కలు నాటుతాం.

అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు..

పాలిథిన్ నిషేధంపై ప్రత్యేక దృష్టి

పురపాలికకు 15వ ఆర్థిక సంఘం నిధులు 2021-22, 2022-23లో రూ. 9,98,84,087 సమకూరాయి. ఇందులో రూ. 4,00,32,703 అభివృద్ధి పనులకు ఖర్చయ్యాయి. రూ. 5,98,51,384 మిగులు నిధులు ఉండడంతో వీటితో అభివృద్ధి పనులు ప్రతిపాదించాం. అన్నింటినీ పూర్తి చేస్తాం. సాధారణ నిధులు రూ. 6,19,59,723తో అవసరమైన పనులు చేపట్టేలా కార్యాచరణ అమలు చేస్తున్నాం. పురపాలికకు ఎన్నికలు జరగకపోవడంతో 2023-24 నుంచి ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి.

డిసెంబర్ 13న జాతీయ లోక్‌అదాలత్

రాజాం, న్యూస్‌టుడే: జాతీయ లోక్‌అదాలత్‌ను డిసెంబరు 13న నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు కె.శారదాంబ తెలిపారు. రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్, సివిల్ తదితర కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. శనివారం రాజాంలోని కోర్టులో న్యాయవాదులు, బ్యాంకర్లు, పోలీస్, రెవెన్యూ, మున్సిపాల్టీ అధికారులతో సమావేశం నిర్వహించారు. కేసులు పరిష్కరించుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కె.నైమిష, బార్ అసోసియేషన్ కార్యదర్శి తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి శారదాంబ

దొంగల పాలైన నిర్మాణ సామగ్రి

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలం చినమానాపురంలో రూ.లక్షలు విలువచేసే భవన నిర్మాణ సామగ్రి కనిపించకుండా పోయిందని గ్రామస్థులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలకు నూతన భవనాలు మంజూరు చేశారు. నిర్మాణాల కోసం గుత్తేదారు పాఠశాల ఆవరణలో ఇనుము, పిక్క, ఇటుకలు, సామగ్రి నిల్వ చేశారు. అవి ప్రస్తుతం కనిపించకుండా పోయాయని, అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. విషయం ఎంఈవో- 2 వెంకటరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, చర్యలు చేపడతామన్నారు.

రాకపోకలు ప్రారంభం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలం చంద్రంపేట మీదుగా ఆర్.వసంత, భీమసింగి రహదారిని ఇటీవల వర్షాల నేపథ్యంలో అధికారుల ఆదేశాల మేరకు తాత్కాలికంగా మూసేశారు. శనివారం నుంచి రాకపోకలు సాగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

కాలువలు లేవు.. మురుగు కదలదు

రాజాం మండలం లక్ష్మీపురంలో కాలువలు లేక మురుగు నీరు రహదారిపై ప్రవహిస్తోంది. ఇళ్ల వాడుకనీరు రోడ్డుపైకి వస్తుండడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో దోమల బెడద అధికంగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం ఎంపీడీవో ఆనందరావు వద్ద ప్రస్తావించగా.. కార్యదర్శితో మాట్లాడి, గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టిస్తాను, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

ఉద్యానం.. ఆహ్లాదం దూరం

రాజాం పట్టణంలోని చీపురుపల్లి రోడ్డులో ఉన్న ఎర్రచెరువు పార్కు అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది. రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పార్కు అందుబాటులోకి తీసుకురాకపోవడంతో ప్రజలు ఆహ్లాదానికి దూరమవుతున్నారు. ప్రైవేటు ఉద్యానాలకు వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. పార్కును అర్బన్ గ్రీన్ ఎనర్జీ వారు అభివృద్ధి చేస్తున్నారని, కొన్ని వివాదాల కారణంగా పనులు ఆగిపోయాయని కమిషనర్ రామచంద్రరావు తెలిపారు. వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

వసతుల కరవు.. సమస్యల నెలవు

బొండపల్లి మండలం బోడసింగిపేట గ్రామంలో జగనన్న కాలనీలో రోడ్లు, తాగునీరు, కాలువలు ఇతర మౌలిక వసతులు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో కనీసం వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేదని, రాత్రి వేళల్లో అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. అధికారులు, నాయకులు స్పందించి, వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం ఎంపీడీవో గిరిబాల వద్ద ప్రస్తావించగా.. వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బొండపల్లి

కల్వర్టుకు రంధ్రం.. పొంచివున్న ప్రమాదం

రాజాం పట్టణం పరిధిలోని రాణా వీధిలో వైఎస్ఆర్ పార్కు సమీపంలో రహదారిపై కల్వర్టు రంధ్రం పడి కూలిపోయింది. దానిలో రాళ్లు వేసి వదిలేశారు. ఈ దారిలో సారధి, గుయ్యానవలస, రామా నాజులపేట గ్రామాలకు, బాలికల ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం ఆర్ అండ్‌బీ జేఈ నాగభూషణం వద్ద ప్రస్తావించగా.. వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

షట్టర్లపై చెత్త.. నీరు నిలిచేదెట్టా..?

సంతకవిటి మండలం రంగరాయపురం వద్ద నారాయణపురం ఆనకట్ట షట్టర్లపై చెత్త పేరుకుపోయింది. ఇటీవల భారీ వర్షాలకు నదిలో వచ్చిన వరదతో వ్యర్థాలు కొట్టుకొచ్చాయి. షట్టర్లపై పేరుకుపోవడంతో నీరు నిల్వ ఉండకుండా వృథాగా పోతోంది. మొత్తం పోతే రబీలో ఇబ్బందులు ఎదురవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని నారాయణపురం ఆనకట్ట ప్రాజెక్టు ఏఈ రామశివ తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

పెట్టుబడుల రాష్ట్రంగా ఏపీ

ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే కళా

గరివిడి, న్యూస్‌టుడే: విశాఖలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సుతో ఆంధ్రప్రదేశ్ తలరాత మారనుందని తెదేపా పొలిట్‌ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. శనివారం సీఐఐ సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌ను కలిశారు. రెండో రోజు సదస్సులో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పెద్దఎత్తున పాల్గొని ఎంవోయూలు చేసుకున్నాయన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేబినాయన

రామభద్రపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారులు, తాగునీటి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. శనివారం రామభద్రపురంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. గ్రామీణ రహదారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా రక్షిత నీటి పథకాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రామభద్రపురం మేజర్ పంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. నాయకులు చింతల రామకృష్ణ, కరణం భాస్కరరావు పాల్గొన్నారు.

పశువైద్యానికి తప్పని పాట్లు

వైద్యం కోసం నిరీక్షిస్తున్న రైతు

వంగర, న్యూస్‌టుడే: వంగర మండల కేంద్రంలోని రైతులకు పశువైద్యం అందని ద్రాక్షలా మారింది. రెండేళ్లుగా పూర్తిస్థాయి వైద్యులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంతో పాటు రాజులగుమ్మడలోనూ వైద్యులు లేరు. కిందస్థాయి సిబ్బందితోనే నెట్టుకొస్తున్నారు. వంగరలో శనివారం ఉదయం పశువైద్య సహాయకుడు వచ్చి, గ్రామంలో పనిమీద వెళ్లారు. వైద్యం కోసం పశువులను తీసుకొచ్చిన రైతులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. విషయం పశు సంవర్ధకశాఖ ఏడీ చీకటి తిరుపతిరావు వద్ద ప్రస్తావించగా.. చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక బహుళ ఏకాదశి సందర్భంగా బొబ్బిలి మండలం గొర్లెసీతారాంపురంలోని భూసమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. బొబ్బిలి, రామభద్రపురం, బాడంగి మండలాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ధర్మకర్తలు గాడి ప్రసాదరావు, శారద దంపతులు తీర్థప్రసాదాలు అందించారు. దేవతామూర్తులను ప్రత్యేకంగా పట్టు వస్త్రాలతో అలంకరించారు.

సచివాలయంలో పీజీఆర్ఎస్.. తెర్లాం: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చే వినతులు పరిష్కరించకపోతే దరఖాస్తుదారులకు లిఖిత పూర్వకంగా కారణం తెలియజేయాలని మండల ప్రత్యేకాధికారి వీటీ రామారావు అన్నారు. శనివారం తెర్లాం సచివాలయంలో దరఖాస్తులను పరిశీలించి, ప్రజలతో మాట్లాడారు.

భవనాలు శిథిలం.. విధులకు ఆటంకం

దత్తిరాజేరు మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మండల పరిషత్తులో సమావేశ మందిరం, పలు గదులు కారిపోతున్నాయి. తహసీల్దారు కార్యాలయంలోనూ ఇదే పరిస్థితి. విద్యా వనరుల కేంద్రం ఎప్పుడు కూలుతుందో తెలియదు. సిబ్బంది దత్తిరాజేరు గ్రామ సచివాలయం పైన ఉన్న భవనంలో విధులు నిర్వర్తిస్తున్నారు. దత్తిరాజేరు, పెదనాపురం, మరడాం, కె.కొత్తవలస పశువైద్య కేంద్రాలు ప్రమాదకరంగా ఉన్నాయి. విషయం తహసీల్దారు హరికిరణ్ వద్ద ప్రస్తావించగా.. ఇటీవలే మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరిశీలించారని, త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారని చెప్పారు. – న్యూస్‌టుడే, దత్తిరాజేరు

కూలేందుకు సిద్ధంగా విద్యా వనరుల కేంద్రం

ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం దుస్థితి..

25న రెడ్‌క్రాస్ సమావేశం

చీపురుపల్లి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచి ఏర్పాటు చేయడానికి ఈ నెల 25న చీపురుపల్లి తహసీల్దారు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు సొసైటీ జిల్లా శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. చీపురుపల్లి మండలంలో ఉన్న రెడ్‌క్రాస్ సొసైటీ పేట్రన్స్, వైస్ పేట్రన్స్, శాశ్వత సభ్యులు హాజరుకావాలన్నారు.

మానవత్వం చాటుకున్నారు

బొబ్బిలి: బొబ్బిలిలో రెండు రోజుల క్రితం మతిస్థిమితం లేని వ్యక్తి విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. మృతదేహాన్ని సీహెచ్‌సీలో ఉంచారు. కుటుంబ సభ్యులు ఎవరూ రాకపోవడంతో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త క్లైవ్ క్లూపర్ శనివారం అంత్యక్రియలు నిర్వహించారు.

హద్దులు తప్పుగా గుర్తించారని ఫిర్యాదు

రేగిడి: తన భూమి హద్దులు అధికారులు తప్పుగా గుర్తించారని, భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని రేగిడి మండలం మజ్జిరాముడుపేటకు చెందిన అన్నపూర్ణ ఈనెల 13న అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కరించాలని కోరారు.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

గజపతినగరం: గజపతినగరం, పురిటిపెంట పంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని శనివారం సమ్మెకు దిగారు. రెండు పంచాయతీల కార్యదర్శిగా ఉన్న జనార్దనరావుతో సీఐటియూ నేత లక్ష్మి, కార్మికులు చర్చలు జరిపారు. ప్రస్తుతం పంచాయతీల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వేతనాల చెల్లింపునకు సమయమివ్వాలని కార్యదర్శి కోరడంతో సమ్మె బాట పట్టారు.

వాహనం ఢీకొని వలస కూలీ మృతి

పెదపాడు, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం కొండకెంగువకు చెందిన ఒడ్ల కృష్ణమూర్తి(40) కొందరు కూలీలతో కలిసి ఏలూరు జిల్లా పెదవేగి మండలం విజయరాయి గ్రామానికి కొన్నాళ్ల కిందట కూలి పనుల నిమిత్తం వెళ్లారు. మిగతా కూలీలను వదిలి, అప్పనవీడు పంచాయతీ తాళ్లమూడి పరిసర ప్రాంతాల్లో విడిగా పనులకు వెళ్తున్నారు. శనివారం తెల్లవారుజామున తాళ్లమూడి సమీప సర్వీసు రోడ్డుపై నడిచి వెళ్తుండగా.. గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన కృష్ణమూర్తి అక్కడికక్కడే మృతి చెందారు.

రుణాల లక్ష్యాలు చేరుకోవాలి

మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు, మహిళా సంఘాలకు బ్యాంకులు ఇవ్వాల్సిన రుణాల లక్ష్యాలను చేరుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణమూర్తి సూచించారు. బొబ్బిలి మండల పరిషత్తు కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, డీఆర్‌డీఏ, బ్యాంకు అధికారులతో శనివారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులకు ఎంతమేరకు రుణాలు అందించారో అడిగి తెలుసుకున్నారు. వెలుగు సంస్థలో 1,328 సంఘాలకు లక్ష్యం రూ. 64.81 కోట్లు చేరుకోవడం అభినందనీయమన్నారు. వ్యవసాయశాఖ ఏడీ మధుసూదనరావు, డీఆర్‌డీఏ డీపీఎం లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే సమస్యలు పరిష్కరిస్తాం

గంట్యాడ, న్యూస్‌టుడే: గంట్యాడ మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ పీరుబండి హైమావతి అధ్యక్షతన జరిగింది. 22 నెలలుగా ఎంపీటీసీలకు గౌరవవేతనం అందకపోవడం బాధాకరమని, త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. 2025-26 మిగులు బడ్జెట్, 2026-27 అంచనా బడ్జెట్‌లను సభలో ప్రవేశపెట్టగా.. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వేలో సమస్యలు పరిష్కరిస్తామని తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి అన్నారు. సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సమాధానాలిచ్చారు. ఎంపీడీవో ఆర్వీ రమణమూర్తి పాల్గొన్నారు.

సంఘాన్ని పటిష్టం చేయాలి.. బొబ్బిలి గ్రామీణం: ఏపీఎన్‌జీవో సంఘాన్ని పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని యూనిట్ ట్రెజరర్ చుక్క శ్రీనివాసరావు అన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా అందరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు. శనివారం జగన్నాథపురం, కోమటిపల్లి, కలవరాయి, చింతాడ, దిబ్బగుడివలస, గోపాలరాయుడుపేట సచివాలయాల్లో సభ్యత్వాలు నమోదు చేశారు. యూనిట్ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

బిర్సాముండా.. గిరిజనుల స్ఫూర్తిప్రదాత

తాటిపూడి (గంట్యాడ), న్యూస్‌టుడే: బిర్సా ముండా గిరిజనులకు గుర్తింపు తెచ్చిన మహానుభావుడని ఇన్‌ఛార్జి డీఎస్‌డీవో సంతోష్‌కుమార్ అన్నారు. బిర్సాముండా జయంతి సందర్భంగా జనజాతీయ గౌరవ దివస్ పేరిట శనివారం తాటిపూడి ఆశ్రమ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. బాలల థింసా నృత్యం, సంప్రదాయ వస్త్రధారణ ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ సత్యారావు తదితరులు ప్రసంగించారు. ● **గజపతినగరం:** బిర్సాముండా జయంతిని గజపతినగరం మండల భాజపా నాయకులు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

పరిసరాల శుభ్రతతో మేలు

బొబ్బిలిలో విద్యార్థుల ప్రతిజ్ఞ

న్యూస్‌టుడే బృందం: పరిసరాల శుభ్రతతో రోగాలు దూరమవుతాయని పలువురు అధికారులు పేర్కొన్నారు. బొబ్బిలి, రాజాం పురపాలక సంఘాల్లో కమిషనర్లు, అన్ని మండల కేంద్రాల్లో ఎంపీడీవోలు, తహసీల్దార్ల ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులతో చేతులను శుభ్రం చేయించి, ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన ర్యాలీలు చేపట్టారు.

మూడు కేంద్రాల్లో ఆధార్ సవరణలు.. దత్తిరాజేరు: దత్తిరాజేరు మండలం మరడాం ఉన్నత పాఠశాలలో ఈనెల 17న, దత్తిరాజేరులో 20న, రాజుల రామచంద్రపురంలో 24న ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కిశోర్ కుమార్ తెలిపారు.

ఉల్లాస్ వాలంటీర్లకు శిక్షణ.. బాడంగి, గుర్ల: బాడంగి, గుర్ల మండల పరిషత్తు కార్యాలయాల్లో ఉల్లాస్ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవోలు రామకృష్ణ, రవికుమార్ వాలంటీర్లకు పుస్తకాలు అందజేశారు. అక్షరాస్యత శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు.



విద్యార్థులకు అవగాహన

బాడంగి, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై జిల్లా ఈగల్ బృందం సభ్యులు శనివారం బాడంగి ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనమవుతాయని, బంగారు భవిష్యత్తు కోల్పోతారని చెప్పారు. ఎక్కడైనా గంజాయి లాంటివి విక్రయించినా.. తాగినా టోల్ ఫ్రీ నంబరు 1972కు సమాచారం ఇవ్వాలన్నారు. బృందం ఇన్‌ఛార్జి విజయ్‌కుమార్, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఈ-పంటపై సామాజిక తనిఖీ

కోడూరులో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

గరివిడి, న్యూస్‌టుడే: ఈ-పంట నమోదుపై అభ్యంతరాలు ఉంటే నివేదించాలని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు అన్నారు. శనివారం కోడూరులో ఈ-పంటపై నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. సచివాలయాల వద్ద జాబితాలను ఉంచుతున్నామని, సర్వే నంబరు, విస్తీర్ణం, పంటల సాగు, రైతుల పేర్లు తప్పులు ఉంటే తెలియజేయాలన్నారు. ● **తెర్లాం:** జిల్లా వ్యవసాయాధికారి తెర్లాం రైతుసేవా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తారన్నారు.

ఘనంగా గాయత్రీ మహాయజ్ఞం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి ఆర్య సమాజం 40వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం గాయత్రీ మహాయజ్ఞం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు. కార్తిక బహుళ ఏకాదశి విశిష్టతను పతంజలి యోగా మఠం అధ్యక్షుడు మాతా నిర్మలానంద యోగ భారతి, ఆచార్య మండల హేమలత వివరించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఉదయం ధ్వజారోహణ, ఊరేగింపు చేపట్టారు.

బోద నిర్ధారణ పరీక్షలు

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలంలోని పాలవలస, గూడేం గ్రామాల్లో బోద వ్యాధిగ్రస్థులను గుర్తించేందుకు శనివారం రాత్రి రక్త నమూనాలు సేకరించారు. రెండు గ్రామాల నుంచి 20 ఏళ్లు పైబడిన 600 మంది నుంచి నమూనాలు సేకరిస్తామని జిల్లా మలేరియా అధికారిణి వై.మణి అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విజయనగరం యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి గ్రంథాలయానికి మేమున్నాం స్వచ్ఛంద సంస్థ పోటీ పరీక్షల పుస్తకాలను శనివారం అందజేసింది. ప్రతినిధులకు గ్రంథాలయ అధికారిణి ఉషారాణి కృతజ్ఞతలు తెలిపారు. యువతకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

(c) eenadu

విజయనగరం

•విజయనగరం •నెల్లిమర్ల •ఎస్.కోట

లోకేశ్‌ను కలిసిన అదితి

విజయనగరం అర్బన్: విశాఖలో రెండు రోజులుగా జరుగుతున్న భాగస్వామ్య సదస్సులో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పాల్గొన్నారు. శనివారం మంత్రి నారా లోకేశ్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ప్రపంచంలో ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం సంతోషదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సాంస్కృతిక సౌరభం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భారతీ తీర్థ త్యాగరాజ సంగీత నృత్య కళానికేతన్ 'జీవితమే అద్భుతం' యూట్యూబ్ వీడియో సాంగ్ విడుదల కార్యక్రమం శనివారం రాత్రి గురజాడ కళాభారతిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళానికేతన్ చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

బాలికల నృత్య ప్రదర్శన

ఆధ్యాత్మిక వైభవం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని శనివారం స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి సన్నిధిలో శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస ప్రాంతానికి చెందిన కూన శ్రీలత చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

నృత్యం చేస్తున్న శ్రీలత

ఆటో మ్యుటేషన్.. పేరు మార్పు సులభతరం

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగర పాలక సంస్థల్లో ఇప్పుడు ఆస్తుల రిజిస్ట్రేషన్‌తో పాటు ఆటో మ్యుటేషన్ అమల్లోకి వచ్చింది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్‌తో పాటు ఆస్తి పన్నుపై పేరు బదలాయింపు జరుగుతోంది. ఈ విధానం ఈ ఏడాది ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చింది. తద్వారా నగరపాలక సంస్థకు సకాలంలో ఆస్తిపన్ను వసూలుతో ఆదాయం సమకూరుతోంది.

ఆస్తులు కొనుగోలు చేసినవారు కార్యాలయ చుట్టూ తిరగకుండా పేరు బదలాయింపు జరుగుతోంది. ఆటో మ్యుటేషన్ జరిగిన తర్వాత సచివాలయానికి నేరుగా పన్నులు వచ్చేస్తున్నాయి. ఆస్తిపన్ను పేరు మార్పు కోసం అదనపు వసూళ్లు ఆరోపణలకు ఈ విధానంతో చెక్ పెట్టినట్లయింది. అపార్టుమెంట్ ఫ్లాట్లు, ఖాళీ స్థలాలు కొనుగోలు చేసినవారికి ప్రస్తుత విధానంతో వెంటనే పేరు బదలాయింపు జరుగుతుంది.

అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ప్రచార హోర్డింగ్

నగరంలో ఇదీ పరిస్థితి

ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రైవేటు, ఖాళీ స్థలాలకు సంబంధించి నగర పరిధిలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరిగినవి మొత్తం 1056. వీటిలో గ్రామీణ ప్రాంతాలకు చెందినవి 615 రద్దు చేయగా, 269 ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇంకా తెరిచి ఉన్నవి 172 ఉన్నాయి. నగరపాలక సంస్థలో ఆటోమ్యుటేషన్ విధానం అమలు చేయడం వల్ల ఆస్తిపన్ను పేరు మార్పు సులభంగా జరుగుతోందని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

విజయనగరం పట్టణం: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని, దీనిపై విద్యార్థులు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ రామసుందర్‌రెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా వ్యక్తిగత-సామాజిక పరిశుభ్రతపై శనివారం బాబామెట్ట బాలికల ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేశారు. డీఈవో మాణిక్యం నాయుడు, సహాయ కమిషనరు కె.అప్పలరాజు పాల్గొన్నారు. ★ మయూరి కూడలి: డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ పాణి కార్యాలయంలో వెలుగు, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

మొక్క నాటి నీరు పోస్తున్న కలెక్టర్

బీసీల సమగ్ర కులగణన జరిపించాలి

మయూరి కూడలి: స్థానిక ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా కులగణన చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరావు డిమాండు చేశారు. శనివారం సంఘం జిల్లా కార్యాలయంలో మాట్లాడారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం..: ఎల్.కోట: మల్లివీడు ఉపకేంద్రం పరిధిలోని మల్లివీడు, కొత్త గంగుబూడి, గంగుబూడి కూడలి, ఉత్తరాపల్లి, చిన్నిపాలెం, గాంధీ నగర్, అప్పన్నపాలెం, నిమ్మలపాలెం కూడలికి ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఉండదని ఏఈ వెంకటసత్యారావు తెలిపారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.NO: 37/2023 O.S.NO: 62/2016
Between:
Pandranki Papayyamma ...DHR/Plaintiff
And
Ampolu Bhavani Prasad ...JDR/Defendant
డిక్రీ సొమ్ము JDR/Defendant నుండి వసూలు నిమిత్తం ఈ క్రింది ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పై కోర్టులో తేది. 03-12-2025 దిన ఉదయం 10.30 గం॥ నుంచి సాయంత్రం 5.00 గం॥ల వరకు పై కోర్టులో వేలం జరుగును. కావలసిన వారు పై కోర్టుకి హాజరై పాడుకొనవలెను.

SCHEDULE PROPERTY
District: Vizianagaram Sub-Registrar: Vizianagaram
Mandal: Vizianagaram Town: Vizianagaram
Vacant Site Situate in Kanapaka Madhura Ayyannapeta in S.No. 73/4, Measuring about: East to West:
Northern Side 21 Feet 6 Inches(6.55 Meters)
Southeran Side 20 Feet (6.10 Meters)
North to South:
Eastern Side 72 Feet (21.96 Meters)
Western Side 70 Feet (21.35 Meters)
Totally Measuring about 163.69 Square Yards (137.49 Square Metres)
BOUNDED BY: EAST: Vacant site of Bodha Anjalamma to some extent and Road to some extent SOUTH: Vacant Site of Yerra Srinivasarao WEST: House of Majji Krishna NORTH: Cement Road
DHR's Value of Rs. 10,00,000/-
Amini's Value of Rs. 15,00,000/-
JDR's Value Not furnished
Market Value Rs. 14,60,055/-
షరా: పై వేలంకు సంబంధించిన విషయములు, భోగట్టా కావలసినవారు DHR Advocate ఆఫీసునకు వచ్చి తెలుసుకొనవలెను.
A.N.V.Anjanikumar, Advocate, D.No. 5-1-15, Opp: Old Maharaja Hospital M.G. Road, Vizianagaram. Cell: 9440123159

దివ్యాంగులకు డిజిటల్ విద్య

ఎస్.కోట: రానున్న రోజుల్లో దివ్యాంగులకు డిజిటల్ విద్య విధానంలో బోధన ఉంటుందని సహిత విద్య జిల్లా సమన్వయకర్త ఎస్.సూర్యారావు శనివారం పేర్కొన్నారు. పట్టణంలోని భవిత కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల నిర్ధారణ శిబిరానికి హాజరై మాట్లాడారు. కేంద్రాల్లో ట్యాబ్‌ల సహకారంతో బోధిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 131 మంది ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంఈవోలు బి.నర్సింగరావు, కె.గంగరాజు, సహ సమన్వయకర్త ఎం.భారతి పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేయించుకుంటున్న చిన్నారుల తల్లిదండ్రులు

శివయ్యకు లక్ష బిల్వార్చన

ఎల్.కోట, జామి: ఎల్.కోటలోని నగరేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన శనివారం ఘనంగా నిర్వహించారు. దంతుకుర్తి సోమేశ్వర శర్మ ఆధ్వర్యంలో 11 మంది రుత్వికులతో ముందుగా రుద్రాభిషేకాలు నిర్వహించారు. ★ జామిలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి శివాలయాల్లో ఏకాదశి పూజలు నిర్వహించారు. భీమసింగి వెంకన్నను ప్రత్యేకంగా అలంకరించారు.

లక్ష బిల్వార్చన చేస్తున్న రుత్వికులు

జామి శివాలయంలో పురాతన శివలింగానికి క్షీరాభిషేకం

కుష్ఠు వ్యాధిపై పోరు

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధి నియంత్రణ కోసం ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కల్పించనున్నట్లు డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి తెలిపారు. అందులో భాగంగా శనివారం డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ప్రజలందరూ తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని, సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు.

పునాదులు దాటని నిర్మాణం

చింతలవలస వెళ్లే మార్గంలో బియ్యాలపేట ఆరోగ్య కేంద్రం, రైతు సేవా కేంద్రం నిర్మాణ పనులు నాలుగేళ్లుగా పునాదుల దశలోనే నిలిచిపోయాయి. పంట ఉత్పత్తులు నిల్వచేసుకోవడానికి సేవా కేంద్రం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను ఎంపీడీవో వెంకటరావు వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

మైదానం కాదు.. చెరువే!

ఈ చిత్రం చూసి ఇదేదో పచ్చని తివాచీ పరిచిన మైదానం అనుకుంటే పొరపాటు పడినట్లే.. కుమిలి నుంచి రామతీర్థం వెళ్లే మార్గంలో చెరువులో కనిపించిన దృశ్యమిది. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు పూర్తిగా నీటితో నిండి నాచు పేరుకుపోవడంతో ఇలా పచ్చని మైదానంలా కన్పిస్తోంది. ఆ దారిలో వెళ్లే వారికి ఈ దృశ్యం కనువిందు చేస్తోంది. – న్యూస్‌టుడే, డెంకాడ

అయిదింటికే గ్రంథాలయం మూత

వైద్య విభాగం: వైద్య విద్యార్థులు విద్యాభ్యాసంలో గ్రంథాలయం పాత్ర కీలకం. అందుకోసం ఉదయం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు గ్రంథాలయం తెరిచి ఉంచేలా అధికారులు ఏర్పాటు చేశారు. అయిదుగురు గ్రంథ పాలకులను సైతం నియమించారు. సాయంత్రం 5 గంటలకే గత కొన్ని రోజులుగా మూసేసి వెళ్లిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కళాశాల నుంచి వచ్చేసరికి అయిదు అవుతోందని, అప్పటికే మూసేస్తే ఎలాగని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కళాశాల కార్యాలయ వర్గాలను వివరణ కోరగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యతో వికాసం

కొత్తవలస, డెంకాడ, నెల్లిమర్ల, విజయనగరం గ్రామీణం: చదువురాని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వాలు ప్రత్యేకంగా 'ఉల్లాస్' పథకాన్ని అమలులోకి తెచ్చినట్లు ఎంపీడీవో రమణయ్య చెప్పారు. వలంటీర్లకు శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ★ డెంకాడలో ఏపీఎం వి.శ్రీనివాసరావు, నెల్లిమర్లలో ఎంపీడీవో కె.రామకృష్ణరాజు వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ★ విజయనగరం ఎంపీపీ అప్పలనాయుడు మండల పరిషత్తు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యతోనే వికాసం సాధ్యమన్నారు. ఎంఈఓ-2 సత్యవతి పాల్గొన్నారు.

నెల్లిమర్లలో మాట్లాడుతున్న ఎంపీడీవో

వేలం ప్రకటన

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. No: 27/2024 O.S. No: 397/2015
Between:
Majji Nagamani ...DHR/Plaintiff
And
Potharaju Venkata Ramana ...JDR/Defendant
డిక్రీ సొమ్ము JDR/Defendant నుండి వసూలు నిమిత్తం ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పై కోర్టులో తే. 08-12-2025ది ఉదయం 10.30 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు పై కోర్టులో వేలం జరుగును. కావలసినవారు పై కోర్టులో హాజరై పాడుకొనవలెను.

SCHEDULE PROPERTY
District: Vizianagaram Sub-Registrar : Vizianagaram
Mandal: Vizianagaram Town: Vizianagaram
Vacant site bearing S.No: 6/11 Situate at Duppada Village of Vizianagaram Mandal and District.
Total Extent Ac.0.16 Cents and Bounded by
East : Rain Water flouring Canal
South : Dry Lands of Pathivada Lakshmana Papayya and others
West : Dry Lands of Davala Papayya and Ramunaidu
North : Dry Lands of Kosara Ramulu and Bora Suri
DHRs Value of Rs. 7,00,000/-
Amine Value of Rs. 8,00,000/-
JDR's Value of Not Furnished
Market Value of Rs. 46,46,400/-
పై వేలంకు సంబంధించిన భోగట్టా కావలసిన వారు DHR అడ్వకేట్ ఆఫీసునకు వచ్చి తెలుసుకొనవలెను.
A.N.V. Anjani Kumar, Advocate
D.No: 5-1-15, Opp: Old Maharaja Hospital
M.G. Road, Vizianagaram, Phone No. 9440123159

అన్నదాతలూ.. అభ్యంతరాలుంటే చెప్పండి!

న్యూస్‌టుడే, కొత్తవలస, వేపాడ

'ఈ-పంట' నమోదులో సమస్యలపై 17న పరిష్కారం

ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన పంటలపై వ్యవసాయ శాఖ నమోదు చేసిన 'ఈ-పంట'పై సామాజిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా రైతు సేవా కేంద్రాల వారీగా అధికారులు జాబితాను శుక్రవారం ప్రకటించారు. ఈ వివరాలు నోటీసు బోర్డులో పొందుపర్చారు. వీటిలో ఎలాంటి తప్పులు, చేర్పులు, మార్పులు, అభ్యంతరాలుంటే చెప్పే అవకాశాన్ని అన్నదాతలకు కల్పించారు. 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అందిన అర్జీలపై ఆ రోజుకు సంబంధిత వ్యవసాయాధికారి, ఏడీఏ పరిశీలించి పరిష్కరిస్తారు. ఆ తర్వాత ధాన్యం కొనుగోలు చేపట్టనున్నారు.

కొత్తవలస సబ్ డివిజన్‌లో ఈ ఖరీఫ్‌లో 53,848.26 ఎకరాల్లో వరి, 490.82 ఎకరాల్లో చెరకు, 6.73 ఎకరాల్లో వేరుశనగ, 19.72 ఎకరాల్లో మినుము, 177.84 ఎకరాల్లో రాగి, 7.71 ఎకరాల్లో కొర్ర పంటలు వేసినట్లు 'ఈ-పంట'లో నమోదైంది.

వీరభద్రపురం ఆర్‌ఎస్‌కే వద్ద రైతుల సమక్షంలో జాబితా ప్రదర్శించిన వ్యవసాయ సహాయకురాలు

సమస్యలుంటే చెప్పండి

'ఈ-పంట' నమోదుపై ఎలాంటి అభ్యంతరాలున్నా ఆర్‌ఎస్‌కేలో తెలియజేయాలి. వీటిని పరిశీలించి పరిష్కరిస్తాం. ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈసారి దేవాలయ, ఇనాం భూముల్లో సాగైన పంటలనూ నమోదు చేశారు. ప్రతి రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేస్తాం. - వి.హరికృష్ణ, ఇన్‌ఛార్జి ఏడీఏ, కొత్తవలస

మండలాల వారీగా వరి వివరాలు (ఎకరాల్లో) ఇలా..

మండలం	కొత్తవలస	ఎల్.కోట	వేపాడ	ఎస్.కోట	జామి
వరి	2779	10262	11368	14115	15324

పుస్తక ప్రదర్శన

మయూరి కూడలి: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయ కార్యదర్శి లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు.

ఎల్.కోట, కొత్తవలస: ఎల్.కోటలో గ్రంథాలయాధికారిణి మేరీ నిర్మల, కొత్తవలసలో అధికారిణి ఎం.రామలక్ష్మి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ప్రదర్శనలో పుస్తకాలను చూస్తున్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పూసపాటిరేగ: జిల్లాస్థాయిలో నిర్వహించిన వృత్తి విద్య నైపుణ్య పోటీలో పూసపాటిరేగకు చెందిన 10వ తరగతి విద్యార్థులు ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో నీరు, రసాయనాలు, శ్రామిక వ్యయాల తగ్గించడంపై చేసిన ప్రాజెక్టుతో ఎంపికయ్యారు.

ప్రసంగంపై సత్కారం

విజయనగరం మయూరి కూడలి: ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సామాజిక అభివృద్ధి సదస్సులో పేదరికం, వివక్షపై మాట్లాడిన డీబీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి చిటిబాబును బాబామెట్ట దర్బార్‌లో ఏటీకే వెలుగు వృద్ధాశ్రమం అధ్యక్షుడు ఖలీల్‌బాబు సత్కరించారు.

మహనీయుడు బిర్సా ముండా

విజయనగరం కంటోన్మెంట్: భారత గిరిజన తెగల హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా అని భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ అన్నారు. పార్టీ కార్యాలయంలో జయంతి నిర్వహించారు.

వైద్య శిబిరంలో సేవలు

బాబామెట్ట: తిరుమల మెడికవర్ సౌజన్యంతో తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఉడాకాలనీలో శనివారం జరిగింది. షుగరు, బీపీ వంటి పరీక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

బాలల హక్కులపై అవగాహన

అయ్యన్నపేట: బాలల హక్కులపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని ఐసీడీఎస్ పీవో ప్రసన్న పిలుపునిచ్చారు. వారోత్సవాల్లో భాగంగా జొన్నగుడ్డి అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పించారు. చిన్నారులకు ఇబ్బందులు తలెత్తినా అంగన్‌వాడీ కార్యకర్తలు, 1098 హెల్ప్‌లైన్ నంబరును సంప్రదించాలన్నారు.

చట్టంపై చైతన్యం కలిగించండి

ఉడాకాలనీ: జిల్లాలో వరకట్న నిషేధ చట్టం-1961, గృహ హింస నుంచి మహిళలకు రక్షణ చట్టం-2005 పక్కాగా అమలు జరగాలని డీఆర్వో శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టం జిల్లా సలహా మండలి కమిటీ సభ్యులతో తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బోర్డులను పెట్టి అవగాహన కల్పించాలన్నారు. గృహ హింస రక్షణ చట్టం ద్వారా జిల్లాలో 880 పరిష్కరించామన్నారు. 71 వరకట్న వేధింపు కేసులకు గాను రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించారన్నారు. ఐసీడీఎస్ పీడీ విమలరాణి మాట్లాడారు.

గ్రామ సంఘాలు బలోపేతం కావాలి

ఎస్.కోట: గ్రామసంఘాలు బలోపేతం కావాలని విజయనగరం డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌పాణి శనివారం పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన మండల సమాఖ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. శ్రీనిధి ఉన్నతి సీఐఎఫ్ రికవరీ శతశాతం చేయాలని సూచించారు.

సామూహిక సత్య వ్రతాలు

కంటోన్మెంట్: ప్రముఖ భారతీయ తత్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరిగాయి. కార్తిక బహుళ ఏకాదశి సందర్భంగా అర్చకులు జరిపించారు.

కార్యవర్గం ఎన్నిక

ఎల్.కోట: ఎల్.కోటలో మత్స్యకార సంఘ ఎన్నికలు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కృష్ణ, సభ్యులుగా అప్పలరాజు, శివ, దేవుళ్లు, పద్మనాభం, దేముడు ఎన్నికైనట్లు ప్రకటించారు.

బైండోవర్ కేసులు నమోదు

నెల్లిమర్ల: అక్రమంగా మద్యం గొలుసు దుకాణాలు నిర్వహించిన 18 మందిపై అబ్కారీ అధికారులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. వీరికి రూ.2 లక్షల పూచీకత్తు వేసినట్లు తహసీల్దార్ కె.శ్రీకాంత్ తెలిపారు.

ST. ANN'S COLLEGE OF PHARMACY
(Approved by PCI, New Delhi, Affiliated to Andhra University
Near R&B Bungalow, Opp: to RCM Church, Cantonment, Vizianagaram – 535003.
website : www.stannspharmacycollege.com Email ID: stannspharmacycollege@gmail.com
SPOT AND CAT-B ADMISSION NOTIFICATION
EAPCET CODE: SAPV PGECET CODE: SAPV1
Applications are Invited from Eligible Candidates for admission into B.Pharm. and M.Pharm. (Pharmaceutical Technology) Course under Category B and Spot admission for the academic year 2025-2026.
Admissions shall be made as per the guidelines of APSCHE and Government of Andhra Pradesh. Applications are available at office during office hours and Fees Prescribed by Government of Andhra Pradesh.
Principal
Cell: 08922-230577,9959816063,9908500678

సమన్వయంతో సమగ్రాభివృద్ధి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: సమన్వయంతో పని చేస్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్సీ రఘురాజు పేర్కొన్నారు. శనివారం ఎల్.కోట మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీడీవో ఎస్.అప్పారావు పర్యవేక్షణలో ఎంపీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్థం ప్రజా ప్రతినిధులు, అధికారులు, పనిచేయాలన్నారు. చందులూరు ఎంపీటీసీ సభ్యుడు కిశోర్ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలపై స్పందించడం లేదని ఆరోపించగా, ఎంపీడీవో మాట్లాడుతూ ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభించేలా సభ్యులు సహకరించాలని ఏపీవో విజయలక్ష్మి కోరారు. ఉద్యాన, వ్యవసాయాధికారులు పద్మ, హరికృష్ణ రాయితీలు వినియోగించుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులు కొన్ని చోట్ల ఆపడం లేదని సభ్యులు సభ దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో కొత్తవలస ఏఎంసీ ఛైర్మన్ మల్లునాయుడు పాల్గొన్నారు

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు

క్రిష్ణాజీ గారికి జన్మదిన శుభాకాంక్షలు
నేడు మీ జన్మదిన శుభవేళ మీరు నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ..
కాంద్రేగుల వెంకటరావు, మేనేజరు
వారణాసి వెంకటరమణమూర్తి, అకౌంటెంట్
వాని సుధాకర్, ఎగ్జిక్యూటివ్
షేక్ రఫీ, ఎగ్జిక్యూటివ్
వి. బాలసుబ్రమణ్యం
జి. సురేష్ ఎస్. షాలిని
వి. శ్రావణి వి. సురేష్
గౌ॥శ్రీ దాసరి సుబ్బారావు (క్రిష్ణాజీ) గారు
ఛైర్మన్ - ప్రియన్ గ్రూప్స్
ప్రియన్ చిట్స్ (ఇండియా) ప్రై॥ లిమిటెడ్, విజయనగరం

గుత్తేదారుల సమ్మె విరమణ

డిమాండ్ పత్రాలతో అశోక్ తదితరులు

విజయనగరం పట్టణం: నగరపాలక సంస్థలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని కోరుతూ 13 రోజులుగా చేపట్టిన సమ్మె శనివారం విరమించినట్టు సబ్కా అసోసియేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఆర్ సాధూరావు, నగర పాలక సంస్థ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు పి.అశోక్‌లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి రాతపూర్వక హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిస్తున్నామన్నారు. జిల్లా గుత్తేదారుల సంఘ అధ్యక్షుడు చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

413 కిలోల నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలో వివిధ ప్రాంతాలలో ప్లాస్టిక్ దుకాణాలపై ప్రజారోగ్య అధికారుల బృందం శనివారం దాడులు చేపట్టింది. 413 కేజీల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకుంది. వీటిని జిందాల్ కంపెనీకి తరలించినట్లు కమిషనరు నల్లనయ్య తెలిపారు. ★ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనరు పి.నల్లనయ్య పరిశీలించారు.

స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్‌తో అధికారులు

డిజిటల్ ధ్రువపత్రాలపై ప్రచారం

గోడప్రతులతో అవగాహన కల్పిస్తున్న రైల్వే ఉద్యోగులు

నేరవార్తా విభాగం: రైల్వే పింఛనుదారులు జీవన ప్రమాణ పత్రాలు సమర్పించేందుకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్(డీఎల్‌సీ) విధానం అందుబాటులోకి వచ్చిందని రైల్వే విజయనగరం డివిజన్ ఏపీవో డీవీ అప్పారావు సూచించారు. ఈ మేరకు ఆయన శనివారం రైల్వే ప్రాంగణంలో, కార్మిక సంఘాల భవనాల వద్ద డీఎల్‌సీ ఉపయోగాలపై వివరించారు. బయోమెట్రిక్ ద్వారా సేవలు అందుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు. -

బీఎల్వోలతో అవగాహన సదస్సు

జామి: గజపతినగరం నియోజకవర్గ ఎన్నికల అధికారి ప్రమీలాగాంధీ జామి తహసీల్దారు కార్యాలయం సందర్శించారు. బీఎల్వోలతో సమావేశమయ్యారు. జాబితా సవరణను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 2,06,315 ఓటర్లు ఉండగా ఇందులో 70 వేల మంది 2002లో చేరారని వారి వివరాలు ఇంటింటికీ వెళ్లి తెలుసుకోవాలన్నారు. తహసీల్దారు కృష్ణంరాజు, బీఎల్వోలు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాలు పక్కనబెట్టారు

వేపాడ: మండలంలోని 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టారంటూ డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ శనివారం ఆరోపించారు. బోర్లు తవ్వడంలో నిబంధనలు పాటించకపోవడంతో బిల్లులు మంజూరు చేయలేదని అధికారులు స్పష్టంచేశారు. అయినా అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ ఎంపీపీ సత్యవంతుడు ఆరోపణలు తగవన్నారు.

ఉమ్మడి విజయనగరం జిల్లా పద్మశాలి బంధువుల కార్తీక వనమహోత్సవ ఆహ్వానము
తేది 16-11-2025 ఆదివారం ఉదయం 10 గం॥ల నుండి "విజయనగరం మన్యం జిల్లాల పద్మశాలి సంక్షేమ సంఘం" ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన "శ్రీ కళ్యాణ వెంకటేశ్వర కళ్యాణ మండపం చింతలవలస 5వ బెటాలియన్ వద్ద" జరుపబడును.
కావున బంధువులు అంతా పాల్గొని ఆనందించగలరు.
ఆహ్వానించువారు
విజయనగరం జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం
విజయనగరం జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం
H.No.56, బాలాజీనగర్, SBI కాలనీ, విజయనగరం

(c) eenadu

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. ఎంట్రీ పాసులు ఒక రోజు ముందుగా అంటే ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో పాలకొల్లు పట్టణంలోని కరిమెరక బాలనాగేశ్వరరావు గ్రౌండ్, రామచంద్ర కన్వెన్షన్ వెనుక, బ్రాడిపేట బైపాస్ రోడ్ వద్ద పంపిణీ చేస్తారు. పరిమిత సంఖ్యలోనే పాసులు ఉంటాయి. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

– ఈనాడు, పాలకొల్లు

రేపు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

సమయం: ఈ నెల 17న (సోమవారం) సాయంత్రం 5 గంటలకు

స్థలం: కరిమెరక బాలనాగేశ్వరరావు గ్రౌండ్, రామచంద్ర కన్వెన్షన్ వెనుక, బ్రాడిపేట బైపాస్ రోడ్, పాలకొల్లు

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 17న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

1.25 కోట్ల సంచులు అవసరం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలుకు 1.25 కోట్ల సంచులు అవసరమని, దానిలో 50 శాతం మిల్లర్ల నుంచి సేకరించి రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. గృహ నిర్మాణాలు, పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై అధికారులతో ఆయన శనివారం గూగుల్‌మీట్‌లో మాట్లాడారు.

ఓ అమ్మలా అక్కున చేర్చుకుంటాయ్

జిల్లాలో స్వయం సహాయక సంఘాలు - 30,093 | సభ్యులు 3 లక్షలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నిత్యం ఎక్కడో చోట మహిళలు వరకట్నం వేధింపులు, గృహ హింసకు గురవుతున్నారు. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతం అయ్యే వారెందరో ఉన్నారు. వాటిని ఎదుర్కొనేలా, వారికి అండగా నిలిచేలా మండలానికో జెండర్ రిసోర్సుసెంటర్ ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం తలచింది. ఆ దిశగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ముందడుగు వేస్తోంది.

జిల్లాలో ఇప్పటికే తణుకు, తాడేపల్లిగూడెం, ఆచంట, నరసాపురంలో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు కొత్తగా అత్తిలి, కాళ్ల, యలమంచిలి, పాలకోడేరు మండలాల్లో ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఏం చేస్తారు? ఒక్కో కేంద్రంలో రూ.లక్షల వ్యయంతో మౌలిక వసతులు కల్పిస్తారు. స్వయం సహాయక సంఘాల్లో విద్యావంతులు, చురుగ్గా ఉండే మహిళల్ని ఎంపిక చేసి శిక్షణ ఇస్తారు. మహిళల హక్కులు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పిస్తారు. దీనికి జడ్జిలు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల సహాయం తీసుకుంటారు. గ్రామ సమాఖ్యల నుంచి ముగ్గురు చొప్పున మహిళల్ని ఎంపిక చేసి వారితో సామాజిక యాక్షన్ కమిటీలను ఏర్పాటు చేశారు.

మహిళలకు అండగా జీఆర్పీ కేంద్రాలు

కమిటీలు ఏం చేస్తాయంటే?

బాధిత మహిళలకు వసతి కల్పించి వారిలో ధైర్యం నింపుతారు. గృహహింస, వేధింపులు వంటి సమస్యల్ని పరిష్కరిస్తారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా, బాల్య వివాహాలు జరగకుండా ఉండేలా అవగాహన కల్పిస్తారు.

● ఇప్పటికే ప్రారంభించిన కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాం. వాటి ద్వారా పల్లెల్లో బాధిత మహిళలకు అండగా నిలవాలన్నది ప్రభుత్వ లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్ తెలిపారు.

కోటి కాంతులోత్సవం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి సందర్భంగా గునుపూడి గ్రామదేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ సన్నిధిలో కోటి దీపోత్సవం నేత్రపర్వంగా శనివారం రాత్రి జరిగింది. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు సీతారామలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి పార్థసారథి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణ, సహస్ర నామార్చన చేశారు.

ఫలాలతో పరమశివుడు

కార్తిక ఏకాదశి సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామిని పండ్లతో అలంకరించారు.

రయ్.. రయ్.. బరిలో దిగితే గెలుపేనోయ్!

పాలకొల్లు, న్యూస్‌టుడే: కాళ్లకు చక్రాల బూట్లు తగిలించాడంటే ప్రత్యర్థులకు అందనంత వేగంగా దూసుకుపోయే బాలుడు జి.కారుణ్య యశ్వసిన్. ఇటీవల కాకినాడలో జరిగిన అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తలపడి 8-10 ఏళ్ల బాలుర విభాగంలో రెండో స్థానంలో నిలిచాడు. రింక్ వి1 (5ల్యాప్)లో ప్రతిభ కనబరిచి డిసెంబరు 5 నుంచి విశాఖలో జరగనున్న జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్‌కు ఎంపికయ్యాడు.



సాధనలో

● రోలర్ స్కేటింగ్‌లో రాణిస్తున్న బాలుడు
● జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

యశ్వసిన్‌ను అభినందిస్తున్న ఎస్పీ, డీఎస్పీ

7వ ఏట నుంచే రోలర్ స్కేటింగ్‌లో సాధన చేస్తున్న ఈ బాలుడు ప్రస్తుత పాలకొల్లు పట్టణ ఎస్సై జీజే ప్రసాద్ కుమారుడు. గత మూడేళ్లుగా సెలవుల్లో కాకినాడ వెళ్లి శిక్షణ పొందుతున్న యశ్వసిన్ గతేడాది కూడా 7- 9 ఏళ్ల విభాగంలో విజేతగా నిలిచి స్వర్ణ పతకం సాధించాడు. యశ్వసిన్ ప్రతిభను తెలుసుకున్న ఎస్పీ నయీమ్‌అస్మి, నరసాపురం డీఎస్పీ శ్రీవేద అతడిని ప్రత్యేకంగా అభినందించారు.

ఇరకాటం.. ప్రాణాలతో చెలగాటం!

● ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థుల తరలింపు
● మొక్కుబడి తనిఖీలతో సరిపెడుతున్న యంత్రాంగం

పెనుమంట్ర, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: చోదకుడికి ఇరువైపులా నలుగురు, లోపల సీట్లో ఆరుగురు.. చెక్కపై మరో నలుగురిని కూర్చోబెట్టి వేగంగా దూసుకెళ్లే బడి ఆటోలు అన్ని ప్రాంతాల్లోనూ దర్శనమిస్తున్నాయి. నిబంధనలు ఉన్నా అవన్నీ మాటలకే అన్నట్లు క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఉంది. రవాణా శాఖ అధికారులు అడపాదడపా తనిఖీలు చేసి కేసులు నమోదు చేయడం మినహా పూర్తి స్థాయి వీటిపై దృష్టి సారించడం లేదు.

◄ పెనుగొండ మండలం సిద్ధాంతం వద్ద బడి పిల్లలు ఇలా చోదకుడి పక్కన కూర్చొని ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణిస్తున్నారు. దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో పరిమితికి మించి విద్యార్థులతో పాటు, బరువుగా ఉండే వారి పుస్తకాల సంచులను ఆటోల్లో కుక్కి అతి వేగంగా తరలిస్తున్నారు.

జిల్లాలో ఇలా..

ప్రయాణికుల ఆటోలు- 7,711

బడి ఆటోలు (సుమారుగా)- 1,200

వ్యయం తగ్గుతుందని..

అన్ని ప్రాంతాలకు బస్సులు నడపడం భారంగా మారుతుందనే యోచనతో ఆయా ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠశాలల యాజమాన్యాలు అనధికారికంగా ఆటోలు ఏర్పాటు చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వీటి బాధ్యతను తల్లిదండ్రులకే అప్పగిస్తున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఒక ప్రాంతానికి చెందిన వారంతా తమ పిల్లలను ఆటోల్లోనే బడికి పంపుతున్నారు. ఈ క్రమంలోనే నిబంధనలను పూర్తిగా విస్మరిస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

ఇటీవల తణుకు సమీపాన తేతలిలో జాతీయ రహదారిపై బడి ఆటో ప్రమాదానికి గురికావడంతో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని తేలింది. ఆ సమయంలో ఇతర వాహనాలు వేగంగా రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది..

● కొద్దిరోజుల క్రితం నరసాపురంలో బడి ఆటో బోల్తా పడగా పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పెనుమంట్ర మండలంలోనూ మరో ఆటో రహదారి అంచులోకి దూసుకెళ్లి నిలిచిపోగా త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఆటో ఏ మాత్రం ముందుకు వచ్చినా స్తంభాన్ని ఢీకొట్టేది.

నిబంధనలు ఇవీ..

● అయిదో తరగతి లోపు విద్యార్థులైతే ఎనిమిది మందిని, పెద్ద పిల్లలైతే ఆరుగురిని మాత్రమే ఆటోలో ఎక్కించుకోవాలి.

● ఆటో వెనుక, చోదకుడి పక్క సీట్లో విద్యార్థులను కూర్చోబెట్ట కూడదు.

● చోదకుడికి కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉంటాలి. నిర్ణీత వేగంతో మాత్రమే పిల్లలను తరలించాలి. ● వెనుక వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా ఇరువైపులా అద్దాలు అమర్చుకోవాలి.

విల్లు ఎక్కుపెట్టిన జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

ఆటలతో మానసిక ఆరోగ్యం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఆర్చరీ విభాగంలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో బంగారు, వెండి పతకాలు సాధించిన పలువురు క్రీడాకారులు ఆయన్ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించి మాట్లాడారు. క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మోహన్‌దాస్, డీఈవో నారాయణ పాల్గొన్నారు.

కుమార్తెపై తండ్రి అకృత్యం 10లో

రాలేవి పైసలు కాదు...పెచ్చులు

● ఆదాయమార్గాలు పట్టని పురపాలికలు
● కనీస నిర్వహణకు నోచని దుకాణాలు

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలోని పురపాలిక సంఘాల వాణిజ్య సముదాయాల నిర్వహణ లోపాలమయంగా మారింది. మరమ్మతులకు గురైన వాటిని బాగు చేయకుండా వదిలేయడంతో శిథిలమవుతున్నాయి. చిన్నపాటి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొస్తే పురపాలికలకు ఆదాయం పెరిగే అవకాశమున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు.

భీమవరం బుధవారం మార్కెట్లోని పురపాలిక దుకాణాలు నిర్వహణ లేకపోవడంతో పెచ్చులూడుతూ...

మరమ్మతులకు గురైనా: తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం, పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లో 1,251 పురపాలక దుకాణాలకు 1,022 ద్వారా ఏటా రూ. 8.50 కోట్ల ఆదాయం వస్తోంది. నిర్వహణ లేకపోవడం, ఏళ్ల తరబడి మరమ్మతులు చేయకుండా వదిలేయడంతో శిథిలస్థితికి చేరాయి. భీమవరం బుధవారం మార్కెట్లోని కనీస నిర్వహణ లేకపోవడంతో పెచ్చులూడుతున్నాయి.

	దుకాణాలు	అద్దెకిచ్చినవి
తణుకు	291	270
తాడేపల్లిగూడెం	262	192
భీమవరం	146	97
పాలకొల్లు	281	231
నరసాపురం	271	232

ఆయా పట్టణాల పరిధిలో వందకి పైగా దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. తాడేపల్లిగూడెం పట్టణ పోలీసుస్టేషన్ పక్కనే ఉన్న పురపాలిక వాణిజ్య సముదాయంలో సుమారు అయిదు దుకాణాలు ఏడాదికి పైగా ఖాళీగా ఉన్నాయి. మొత్తంగా పురపాలికలు సుమారు రూ.50 లక్షల వరకు ఆదాయం కోల్పోవాల్సి వస్తోంది.

☛ తణుకులో నన్నయ్య కాంప్లెక్స్‌లోని కొన్ని దుకాణాలు ఏడాదిగా ఖాళీగా ఉన్నాయి. శ్లాబులు నీరుగారడంతో ఎవరూ రాని పరిస్థితి నెలకొంది. మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన అధికారులు చర్యలు చేపట్టడం లేదు.

కారణాలు అనేకం

పురపాలికల్లో మూడేళ్లకోసారి కనీసం 33 శాతం అద్దె పెరుగుతోంది. ఒకవేళ అంతకుమించి పెంచాలన్నా కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాలి. పదేళ్ల కిందట జీవోనెం.56 ప్రకారం ఆయా ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ విలువల ప్రకారం దుకాణాల అద్దెలు పెంచడం మొదలైంది. ఇంటి నెంబరు ప్రకారం పెంచుకుంటూ వెళ్లారు. దాంతో దుకాణాలు ఖాళీగా ఉంటున్నాయి. పురపాలిక సిబ్బంది దుకాణాలకు వేలంపాటలు నిర్వహించినా ఎవరూ రాని పరిస్థితి. ఇటీవల నరసాపురంలో 39 దుకాణాలకు మూడుసార్లు వేలం నిర్వహించగా 11 దుకాణాలకే వచ్చారు. దుకాణాల నిర్వహణతో పాటు ఖాళీవాటికి వేలం నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీ నాగ నరసింహారావు తెలిపారు.

తినమంటారా.. ఆరోగ్యమేనంటారా

యథేచ్ఛగా నిల్వ, గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయం

ఈనాడు-ఏలూరు: ఉభయ జిల్లాల్లో హోటళ్లు.. బేకరీలు, తినుబండారాల తయారీ యూనిట్లు, ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రాలు, పార్లర్లపై ఆహార తనిఖీ అధికారులకు పర్యవేక్షణ లోపించింది. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు గడువు ముగిసిన ఆహార పదార్థాలతో పాటు పాడైపోయినవి ప్రజలకు విక్రయిస్తున్నారు. ఇటీవల వట్లూరులో విజిలెన్స్ అధికారులు ఓ ఐస్‌క్రీం తయారీ కేంద్రంపై దాడి చేయగా పెద్దమొత్తంలో గడువు మీరిన నిల్వ ఐస్‌క్రీములు భారీగా పట్టుబడ్డాయి. కొన్నింటిపై తయారీ తేదీ లేదు. సరైన ప్యాకింగ్ లేదని గుర్తించారు. నిల్వ, వాడేసిన నూనెలతో చేసిన పదార్థాలు తిని వాంతులు, విరేచనాలు, గ్యాస్ట్రిక్ సమస్యలతో ఆసుపత్రి గుమ్మం తొక్కుతున్న కేసులు రోజూ ఉంటున్నాయని ఏలూరు బోధనాసుపత్రి వర్గాలు తెలిపాయి.

● ఏలూరు శివారు వట్లూరులో ఐస్‌క్రీం తయారీ కేంద్రంలో ఇటీవల నిర్వహించిన విజిలెన్స్ దాడుల్లో పెద్ద మొత్తంలో గడువు తీరిన ఐస్‌క్రీము నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.

● భీమవరంలో పలు రెస్టారెంట్లలో ఆహార తనిఖీ అధికారులు దాడులు చేయగా నిల్వ పదార్థాలు, వాడేసిన నూనెలను గుర్తించారు.

ఏ నూనె అయినా మితంగా వాడుకోవాలి.. ఎక్కువగా వినియోగిస్తే గుండె వ్యాధులు, రక్తపోటుతో పాటు నరాల రుగ్మతలకు దారితీస్తుంది. చిరుతిండ్లు, పిండి వంటల తయారీ కేంద్రాల్లో, హోటళ్లలో నూనె వినియోగం ఎక్కువ. అది మిగులుతుంది. అప్పటికే అందులోని పోషకాలు అయిపోతాయి. తిరిగి దాన్ని పదేపదే వినియోగిస్తే ఫ్రీ రాడికల్స్ ఉత్తత్తి అయి క్యాన్సర్ కారకాలుగా మారతాయి. మిగిలిన నూనెను రెండు సార్లు వాడాలి. అంతకు మించి వాడితే చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఆహార విషతుల్యంగా మారుతుంది. ఎక్కువ సార్లు వినియోగిస్తే నురగ వస్తుంది. జిగురుగా మారుతుంది.

సగటున ఆరేడు కేసులు చూస్తున్నాం..

'ఒకసారి వినియోగించిన నూనెను పదేపదే వాడకూడదు. పరిశ్రమల అవసరాలకు వినియోగించాలి. పదేపదే వినియోగిస్తే గుండె, పక్షవాతం, నరాల సంబంధిత వ్యాధులు వస్తాయి. రోగ నిరోధకశక్తి తగ్గుతుంది. కొందరు వీధి వ్యాపారులు వాడేసిన నూనె బాగా వినియోగిస్తారు. కడుపునొప్పి, గ్యాస్ట్రిక్ సమస్యలతో వస్తున్నవారిని అడిగితే బయట ఆహారం తీసుకున్నామని చెబుతున్న కేసులే ఎక్కువ. సాధ్యమైనంత వరకు స్ట్రీట్ ఫుడ్స్ తీసుకోవద్దు. ఐస్‌క్రీముల వినియోగ గడువు తర్వాత వాటిల్లో బ్యాక్టీరియా విడుదలై బూజు పడుతుంది. ఇవి తినడం ప్రమాదకరం' అని ఏలూరు జీజీహెచ్ జనరల్ మెడిసిన్ విభాగం వైద్యులు సికిందర్ మోహన్ తెలిపారు.

రాయితీ ఉంది త్వరపడదాం

అదనపు లోడు క్రమబద్ధీకరణకు డిసెంబరు 31 వరకు గడువు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గృహ వినియోగదారులు విద్యుత్తు లోడు పెంచుకునేందుకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. కిలోవాట్‌కు 50 శాతం రాయితీ ఇస్తోంది. ముందు మార్చి 1 నుంచి జూన్ 30 వరకు ఇవ్వగా.. పెద్దగా స్పందన లేకపోవడంతో డిసెంబరు 31 వరకు పొడిగించింది.

రాయితీ ఇలా..

అదనపు లోడు (కిలోవాట్లు)	అసలు	రాయితీ (రూ.లలో)
1	2,250	1,250
2	4,450	2,450
3	6,650	3,650
4	8,850	4,850
5	11,050	6,050

జిల్లాలో 6.11 లక్షల గృహ విద్యుత్తు సర్వీసులు ఉన్నాయి. వీటిలో 25 శాతానికిపైగా అదనపు లోడుకు దరఖాస్తు చేసుకోవాలి. తొలుత ఇచ్చిన గడువుకు కేవలం 3,596 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు 4,664 వచ్చాయి. తద్వారా విద్యుత్తు సంస్థకు రూ.72.82 లక్షల ఆదాయం వచ్చినట్లు ఎస్ఈ డి.ఉషారాణి తెలిపారు. క్రమబద్ధీకరణపై గ్రామాల్లో సభలు నిర్వహించి వినియోగదారులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించినట్లు ఆమె పేర్కొన్నారు.

చలి చంపేస్తోంది

కుక్కునూరు, న్యూస్‌టుడే: చలి పెరిగింది. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. రాత్రి 8 నుంచి ఉదయం 7 గంటల వరకూ చలి తీవ్రత కొనసాగుతోంది. చంటిపిల్లలు, వృద్ధులు చలివాతావరణానికి ఇబ్బందులు పడుతున్నారు. పగటిపూట 29 డిగ్రీలకు చేరుకుంటున్న ఉష్ణోగ్రతలు సాయంత్రం 5 అయితే 20 లోపునకు పడిపోతున్నాయి. జిల్లాలో కనిష్ఠంగా పోడూరు మండలం కేంద్రంలో 17.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చాలా మండలాల్లో 20 డిగ్రీల కంటే తక్కువ స్థాయిలో నమోదవుతున్నాయి.

శుక్రవారం ఉదయం 8.30-శనివారం ఉదయం 8.30 గంటల మధ్య అత్యల్ప ఉష్ణోగ్రతలు (డిగ్రీలలో) ఇలా

పోడూరు	17.8
వరదరాజపురం	18.2
పెనుగొండ	18.2
భీమవరం	18.4
గొల్లవానితిప్ప	19.2

ప్రమాదాల అనుసంధానం

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం సగంచెరువు వద్ద నరసాపురం- నిడదవోలు ప్రధాన కాలువపై వంతెన వద్ద రహదారి అంచులు ప్రమాదకరంగా మారాయి. ఈ మార్గం 216వ నంబరు జాతీయ రహదారికి అనుసంధానంగా ఉంటుంది. నిత్యం పలు గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. వంతెన వద్ద రక్షణ గోడ, రహదారిని సక్రమంగా అనుసంధానం చేయలేదు. ఈ సమస్యపై ఆర్అండ్‌బీ ఏఈ మూర్తి స్పందిస్తూ ఆ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖలో ఏం జరుగుతోంది?

భీమవరం అర్బన్, ఉండి, న్యూస్‌టుడే: ప్రభుత్వానికి ఏటా రూ. వందల కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టే శాఖల్లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కీలకమైంది. జిల్లాలో ఈ శాఖ చుక్కాని లేని నావలా తయారైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జిల్లా అధికారి ఉద్యోగ విరమణ చేశారు. నాటి నుంచి ఏలూరు డీఆర్‌కి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. తాజాగా విజయవాడలోని ఓ డీఆర్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆయన ఇక్కడ కార్యకలాపాలపై దృష్టి సారించే అవకాశాలు తక్కువ. ఇదే అదనుగా కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగులు చేతివాటం చూపుతున్నారు. అడ్డగోలు రిజిస్ట్రేషన్లు పెద్దఎత్తున చేస్తున్నారు.

కీలక కార్యాలయాలకు ఇన్‌ఛార్జులే దిక్కు

జిల్లాలోని 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా రూ.400 కోట్లకు పైగా వార్షికాదాయం వస్తోంది. చాలా కాలంగా పాలకొల్లు, మొగల్తూరు, వీరవాసరం, ఆచంట, ఉండి, తాడేపల్లిగూడెం కార్యాలయాలు ఇన్‌ఛార్జులతో నడుస్తున్నాయి. అక్కడ పర్యవేక్షణ కొరవడి సక్రమంగా సేవలందే పరిస్థితి లేకుండా పోయింది.

● కొన్ని నెలల కిందట జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఓ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ పని పూర్తి చేసేందుకు అక్కడున్న ఓ ఉద్యోగి లంచం డిమాండ్ చేయడం గొడవకు దారి తీసింది.

● తన భూమిని అక్రమ మ్యూటేషన్ చేసి ఉండిలో అక్రమ రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ చినగొల్లపాలెం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కొన్ని నెలలుగా ఆందోళన చేయడంతో పాటు ఉన్నతాధికారులకు, ప్రభుత్వ స్థాయిలో పెద్దలకు ఫిర్యాదు చేశాడు. ● తాజాగా గతంలో ఉండి సబ్ రిజిస్ట్రార్‌గా చేసిన సబ్‌రిజిస్ట్రార్ సుధారాణి, సీనియర్ సహాయకుడు షరాబందురాజులను సస్పెండ్ చేశారు.

ప్రక్షాళన చేస్తాం: ఆ శాఖ డీఐజీతో మాట్లాడి ఐదు రోజుల్లో కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం. ఉండి కార్యాలయం వ్యవహారం మా దృష్టికి వచ్చాక విచారణ చేయించాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు చెప్పాం. దానిలో భాగంగానే ఇద్దరిని సస్పెండ్ చేశారు. ఆ శాఖను ప్రక్షాళన చేసే దిశగా చర్యలుచేపడతాం.

-రాహుల్‌కుమార్‌రెడ్డి, జేసీ

అడ్డదారికి నిదర్శనం

బంధువులకు దగ్గర మార్గం..భక్తులకు దూరం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రొటోకాల్ ఉంటే తప్ప ఆలయ ప్రధాన ద్వారం నుంచి నేరుగా అంతరాలయ దర్శనానికి అనుమతించకూడదు. కానీ ద్వారకా తిరుమల దేవాలయంలో అధికారులు, సిబ్బందికి బంధువులు, స్నేహితులైతే చాలు ఎంత రద్దీ ఉన్నా నేరుగా అంతరాలయ దర్శనానికి పంపిస్తారు. సామాన్య భక్తులు ప్రశ్నిస్తే వారిపై అధికారులు దురుసుగా ప్రవర్తించడం పరిపాటిగా మారింది.

ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని నిత్యం వేలాది మంది దర్శిస్తారు. శని, ఆదివారాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో ఉన్నతాధికారుల, ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకు కొంత మందిని అంతరాలయ దర్శనానికి అనుమతిస్తున్నారు. ఆలయం వెనుక నుంచి పంపించి తూర్పు వైపు ద్వారం గుండా అంతరాలయంలోకి అనుమతిస్తున్నారు.

సామాన్య భక్తులను ఆపేసి వారి బంధువులను దక్షిణ మార్గం గుండా అంతరాలయంలోకి అనుమతిస్తున్న ఆలయ సిబ్బంది

● ప్రొటోకాల్ ఉన్న వీవీఐపీల(ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు)ను మాత్రం నేరుగా ప్రధాన ద్వారం(దక్షిణ ద్వారం) గుండా అనుమతిస్తారు. రూ.100, రూ.200 టికెట్లు తీసుకున్న భక్తులు సైతం సామాన్య భక్తులతో పాటు స్వామిని దర్శించుకుంటారు. ఆలయ అధికారులు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

నేరుగా అంతరాలయంలోకి..

సామాన్య భక్తులను పక్కన పెట్టి దేవస్థానం పొరుగు సేవల నుంచి ఏఈవో స్థాయి ఉద్యోగుల వరకు తమ బంధువులు, స్నేహితులు, అనుచరులను నేరుగా దక్షిణ ద్వారం గుండా అంతరాలయ దర్శనానికి పంపిస్తున్నారు. దీంతో సకాలంలో స్వామి దర్శనం అందక సామాన్య భక్తులు అవస్థలు పడుతున్నారు. ప్రొటోకాల్ విభాగం ఉన్నతాధికారి దగ్గరుండి ఇలాంటి దర్శనాలను ప్రోత్సహించడంపై పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై ఆలయ ఈఈ భాస్కర్ మాట్లాడుతూ ప్రొటోకాల్ ఉంటే తప్ప దక్షిణ ద్వారం గుండా దర్శనానికి అనుమతించకూడదని, ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

FOR SALE

దాళ్వా వరి విత్తనములు MTU 1293 PR126 మంచి వరి విత్తనములు అమ్మకమునకు కలవు. M. రాంబాబు, గోపన్నపాలెం. ✆ 94405 80759.

AUTO

VEHICLES FOR SALE

2022 Sep. Model 12 No.s Bolero Neos, 01 No. Scorpio, 02 No.s Tata Electric Cars & 01 No. Maruti Tours car for sale. M: 9293107575, 7386109141

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED DISTRIBUTORS
Milk Bread, Cream Buns, Sweet Buns, Biscuits, Plain Puffs, Cup Cakes, Instant Foods etc.
Attractive Margins upto 30%.
QUALIFICATION
Already having Line Distribution.
AREAS
West Godavari, Krishna & Guntur Districts.
MODEL DAIRY VIJAYAWADA.
95534 65896
95421 51122

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

మీసొంత స్థలములో అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయానికి ఇంజనీరింగ్ వాస్తు, నాణ్యత ప్రమాణాలతో ఇల్లు నిర్మించి ఇవ్వబడును. SP కన్‌స్ట్రక్షన్స్. ✆ 99488 47689.

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

WOOD

50 సం॥ల వయస్సుగల 650 టేకుచెట్లు అమ్మకమునకు కలవు చుట్టుకొలత 4నుండి 6అడుగులు Contact: 98484 70700. నూజివీడు.

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్‌కంట్రోల్ ★25సం॥ అనుభవం, 5 సం॥లు గ్యారంటీతో ★వాసనలేని ★ మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

PEOPLE CARE

OLD AGE HOME

ఏలూరు విజయ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులు, పేషెంట్స్, మంచంపై ఉన్నవారిని ఆశ్రమంలో చేర్చుకొబడును. వైద్య సదుపాయం కలదు. సంప్ర॥ 96033 38054.

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్స్‌సేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మున్సిపల్ ఏరియా దర్గా వీధిలో 400చ.గ. స్థలము అందలి G+1 Slab structure తో సహా మరియు నరసాపురం సబ్ డివిజన్, లక్ష్మణేశ్వరం, గ్రామ పంచాయతీ, గంట వారి మేరకలో 195 Sq.yds ఖాళీ స్థలము అమ్మబడును. 9391124928, 8309583917.

FLAT FOR SALE

2BHK Apt, with Car Parking, East Facing, Satyam Residency, Vamsi Krishna Nagar, Bhimavaram-2. Cont: 94901 10868.

ఏలూరు కట్టా సుబ్బారావుతోటలో 103-3BHK, 301-2BHK ఈస్ట్‌ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ 3 సైడ్ రోడ్స్, డికాలమ్ కబోర్డ్సుతో గృహప్రవేశానికి సిద్ధం. ✆ 84979 33999

ఏలూరుఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమేన్షన్‌లో 2BHK 1300SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94401 88188. 95539 66666

ఏలూరు ఆశ్రంహాస్పటల్ దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 9440188188, 9553966666

తంగెళ్లమూడిలో 1050 Sq ft E/F, 2BHK (10Yrs Old) 5వ ఫ్లోరు లిఫ్టు, కార్ పార్కింగ్ సౌ॥లతో అమ్మకం. 23 లక్షలు. ✆ 98407 45456.

డబ్బులు వడ్డీలకు ఇచ్చి మోసపోకండి. 2BHK ధరకే 3BHK Flat అమ్మకం. సున్నరోడ్డులో అన్ని వసతులతో అమ్మకం. ✆ 81065 28668.

HOUSE FOR SALE

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతిసమీపంలో నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ E, W ఫే. ✆ 95535 11126

ఏలూరు- తూర్పు వీధి యూసఫ్ డాక్టర్ గారి సందులో 812 చ॥గ॥లలోని బిల్డింగ్ ఖాళీ స్థలము అమ్మబడును. ✆ 80748 55616, 94929 16634.

డ్యూప్లెక్స్ బంగ్లా అమ్మకము
ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, చేబ్రోలు గ్రామంలో 2800 చ॥అ॥ విశాలమైన 3 బెడ్‌రూమ్‌లు, అటాచ్డ్ బాత్‌రూమ్స్, పెద్ద హాలు + కిచెన్, స్టోర్‌రూమ్, ఓపెన్ టెర్రస్, బాల్కనీలు, బెట్ హౌస్ ఉన్న అందమైన డూప్లెక్స్ బిల్డింగ్ (బొంబే బిల్డింగ్ అని పిలవబడే) అమ్మకమునకు కలదు. బిల్డింగ్ 8 సెంట్లు, స్థలం 12 సెంట్లు మొత్తం 20 సెంట్లు ఏక మొత్తంగా కాని, విడివిడిగా కాని అమ్మకమునకు కలదు. ఆసక్తిగల వారు సంప్రదించండి. నో బ్రోకర్స్.
Contact:
90598 77538
98202 81371

బిల్డింగ్ అమ్మకం
తణుకు- టీచర్స్ కాలనీలో (K.సావరం) 273 చ॥గ॥లో 3 అంతస్తులు ప్రతి ఫ్లోర్ 1250 చ॥అ॥లు విస్తీర్ణంతో 100% వాస్తు, మే 2025 ప్లాన్‌తో విశాలమైన 7 బెడ్‌రూమ్స్, 3 హాల్స్, 3 కిచెన్‌లు, హోమ్‌థియేటర్, అన్ని గదులు సీలింగ్, కబోర్డ్స్, 5 కార్లకు పార్కింగ్ సదుపాయాలతో ప్రతి ఫ్లోర్ విడివిడిగా గానీ లేదా బిల్డింగ్ మొత్తంగా అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు.
సెల్: **81061 70365**

LAND FOR SALE

పాలకొల్లు నర్సాపురం రోడ్డులో 3.16 ఎకరములు రొయ్యల చెరువు అమ్మకము. ఎకరం 80 లక్షలు కాంటాక్ట్: 98481 25992.

450ఎకరాల్లో ★అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★6 లక్షలకే ★5సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

నల్లజర్ల మం, గుండేపల్లి పరిధిలో క్లియర్‌టైటిల్ 3 బోర్ వెల్స్ నీటి వసతి 4 సం॥ వయస్సు గల పామాయిల్ తోటభూమి 11.50ఎ॥ & సం॥ వయస్సు గల పామాయిల్ తోట భూమి 1.50ఎ మొత్తం 13ఎ॥ అమ్మకం. ✆ 9908508858, 7382988232

ఉంగుటూరు మండలం, నాచుగుంటలో 216 జాతీయ రహదారికి 1 కి.మీ. దూరంలో రెండు బోరుబావులతో కూడిన 9 ఎకరాల వ్యవసాయ భూమి మొత్తంగా గాని, బిట్లుగా గాని అమ్మకానికి కలదు. ✆ 98480 43143

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మం॥ కాకర్లమూడిలో వరి పొలం ఎ. 1.88 సెం., రావులపర్రులో వరి పొలం ఎ. 1.70 సెం. భూమి అమ్మకం. ✆ 94916 64078.

PLOT FOR SALE

ప్లాటు/స్థలం అమ్మకం
1) ఏలూరు, కత్తెపు వీధిలో 170 చ॥గ॥ల ఖాళీ స్థలం.
2) ఏలూరు, స్వర్ణాంధ్రనగర్, వెంకటాపురం పంచాయితీ, ప్లాటు నెం.57తో గల 286 చ॥గ॥ల స్థలం వేలం ద్వారా అమ్మకం.
98482 49289
91609 49910

ఏలూరు సత్రంపాడు పంచాయతీ దగ్గర 445 చ॥ గజాలు తూర్పు ఫే॥ DTCP అప్రూవ్డ్ లేఅవుట్ కల్గిన స్థలం అమ్మకమునకు కలదు. ✆ 99123 49440.

ఏలూరు విద్యానగర్ సాయిబాబా గుడి దగ్గరలో తూర్పు ఉత్తరం కార్నర్ బిట్టు 100 చ॥ గ॥ స్థలము అమ్మబడును. కాంటాక్ట్: ✆ 77027 73330.

తాడేపల్లిగూడెం & పరిసర ప్రాంతములోని పెంటపాడు MPDO ఆఫీస్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకము. బ్యాంకు లోను సౌకర్యం. ✆ 85559 22234.

భీమవరం, కొవ్వాడపుంత తూర్పు 35X50 అడుగులు మరియు పడమర 30X63 కొలతలు గల రెండు స్థలములు అమ్మబడును. ఫోన్: 92475 86889.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్డ్ 70% లోన్ 133గ॥ నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

ఏలూరు శాంతినగర్ 4వ రోడ్డు ఆంధ్రాబ్యాంక్ కాలనీ ఎదురుగా 280 చ॥గ॥ ఉత్తరం ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98854 43551.

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీసేల్ ✆ 95427 56666.

ప.గో.జిల్లా వీరవాసరం మండలం రాయకుదురులో సర్వేనెం॥ 587/1, 587/2B, 587/6 లో 2.30 సెంట్లు అమ్మకం. ✆ 98480 34679, 85200 54506.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

ప॥గో॥ జిల్లా భీమవరం భీమనాధంవారి వీధిలో మినీ షిర్డీ సాయిబాబా గుడి దగ్గర తూర్పు, దక్షిణ ఫేసింగ్ గల 4.25 సెంట్లు, ఉత్తరం ఫేసింగ్ గల 3.4 సెంట్లు స్థలములు అమ్మకం కలవు ✆ 70759 45019.

ఏలూరు వెంకటాపురం బ్లాక్ II LP 83/86 ప్లాట్ No 17, 257 గ, తంగెళ్ళమూడి నోవా కాలేజ్ వెనుక తూర్పు 562 గ, పంపులచెరువుకి వెనుక ఉత్తరం 167 గ, కొత్తూరు జూట్‌మిల్ స్కూల్ దగ్గర తూర్పు 222 గ, కంద్రికగూడెం గ్యాస్ గొడౌన్ లైన్లో 269 గ DTCP లేఅవుట్‌లోని అమ్మకము. ✆ 94404 02257.

ఏలూరు రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర నేషనల్ హైవేకు ఆనుకొని DTCP లేఅవుట్‌లో N/E, E/W ఓపెన్ ప్లాట్లు అమ్మకము. ✆ 95814 43333.

TO LET

ఏలూరు పవర్‌పేట రైల్వేస్టేషన్స్, ఓల్డ్ బస్టాండ్, కాలేజీలకు దగ్గరలో కొత్తపేట, సబ్బవరపువారి వీధిలో 3BHK ఫ్లాట్స్ అద్దె 15 వేలు. ✆ 7386936789.

COMMERCIAL

GANESH CHOWK, Tanuku 8000 sft Commercial space for rent. Suitable for Banks, Showroom, Hospital, Play School. ✆ 91775 92229, 90146 52433.

BANK PREMISES For RENT/LEASE IN BHIMAVARAM- 534202 A.P.
(Kranthi Residency, Juvvalapalem road, near old bus stand)
Carpet Area: Ground/ 1st: 1500Sft + 1000 Sft Extn.
AMENITIES: Power 25KVW. Strong room (9'X 22.5') 24/7 Water & Common Generator
Contact
98491 33003
(5th floor: 1850 sft. Ideal for Offices Etc..)

TO.LET
విద్యా సంస్థలకు, ఆఫీసులకు
12000 వేలు చ॥అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును.
దాసరి కమర్షియల్ కాంప్లెక్సు
జె.పి.రోడ్,భీమవరం-2
94408 70986
94403 56099

JOBS

Wanted Service Field Executive Oly: Inter & above, EXP: 1Year+, Location at Arugolanu, ✆ 90103 90009. Hanuman Junction.

LADY Graduate Teacher with English Medium background to teach 5th class. Brilliant's E.M. School, Eastern Street, Eluru-1. ✆ 94407 11899.

Walk in interview
ORA MOTORS PVT LTD
2 Wheeler Sales Front Ofc (F)
TL (M) and Sales Executives (M)
Qly: 10th and Above, Exp: 1yr, Age: 18 to 45.
Interview date
17.11.2025, 9 AM to 4 PM
Location: Near ASR Stadium, OPP: Gokul TVS **ELURU**
Ph: 9281043702

ఏలూరు సాయిసుధా ఏజన్సీస్ నందు కోల్గేట్, Zydus కంపెనీలకు పని చేయుటకు సేల్స్‌మేన్ కావలెను. ✆ 94403 21333, 94401 85556.

ఏలూరు నగరంలో ప్రముఖ HP పెట్రోలు బంకులో పార్ట్‌టైమ్ మార్నింగ్/నైట్‌షిఫ్ట్ వర్క్‌చేయుటకు యువతీయువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 93921 80560

ప్రముఖ బ్యాంకింగ్ అనుబంధ సంస్థ యందు పనిచేయుటకు పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ ఉద్యోగస్తులు కావలెను. Q: 10th- PG., 25-65Y. ✆ 90001 43296.

ఏలూరు ఫైరోకేర్‌లో ఫుల్‌టైమ్ వర్క్ చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ (పురుష అభ్యర్థులు) కావలెను. సంప్రదించండి: ✆ 98485 85654, 70132 22910.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

భీమవరంలోని ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు ఫ్రంట్ ఆఫీస్ స్టాఫ్ కావలెను. Cont: 84988 44844.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం. ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషెంట్లసేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

PRo's మార్కెటింగ్ డెవలప్‌మెంట్ టీచర్స్ క్యాంపెయిన్ మేనేజర్స్ PET లు M/F కావలెను. అర్హత అనుభవం గల వార్కి ప్రాధాన్యత. సోమవారం- శనివారం వరకు స్వయంగా సంప్రదించండి. శ్రీశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీరామ్‌నగర్ 10 వ రోడ్, ఏలూరు, సెల్: 73968 36142, 80743 46345.

ఏలూరు తంగెళ్ళమూడి ఫంక్షన్ హాల్‌లో సూపర్‌వైజర్‌గా ఇంటర్ P/F 25లోపు స్త్రీ. ఉండిపోయి శుభ్రం కొరకు 30లోపు స్త్రీ. జీతం 10K. ✆ 95504 98997.

Male: టీమ్ లీడర్స్, మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు ప్రముఖ ఆక్వాకల్చర్ కంపెనీ కోసం కావలెను. మంచి జీతం+TA. ఫోన్: 7993273886

కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మన గ్రోమోర్ సెంటర్, పాలకొల్లు నందు (ఫీల్డ్ సేల్స్ అసోసియేట్) FSAగా ఉద్యోగ అవకాశాలు కలవు. ఇంటర్, డిగ్రీ అర్హత. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 97016 02106/107.

పత్రికా రంగంలో అనుభవం ఉండి తెలుగు టైపింగ్ వచ్చిన అభ్యర్థి (P.A). భీమవరం, నర్సాపురం, లక్ష్మీపురం నందు ఫీడ్ షాపుల్లో సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు తగిన అభ్యర్థులు కావలెను. ✆ 94935 27999.

తణుకు హోటల్‌లో క్యాషియర్ & సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు 10th క్లాస్ చదివిన స్త్రీ/పురుషులు (వయస్సు 20 సం. పైన) కావలెను. సెల్: 98665 36939.

తణుకులో షాపునందు గుమస్తాగా పనిచేయుటకు కావలెను. ఫ్యామిలీ (కుటుంబం)తో ఉండుటకు వసతి కలదు. 40 సం॥ పైన వార్కి ప్రాధాన్యత. ✆ 98660 98144.

Hyd, LBనగర్‌లో ప్రముఖ బ్యాంకునకు చెందిన కలెక్షన్ ఏజన్సీనందు టెలీకాలింగ్ చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను. వసతి కల్పించబడును. ✆ 7993477038

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

ఏలూరు నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్ నెంబర్ 93818 34436.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

భీమవరంలో గల ప్రముఖ రిటైల్ స్టోర్‌నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. Contact Cell: 91333 27092

FACULTY/ TEACHERS

WANTED LADY Teachers. Sub: Hindi, Mother Teachers, Q: D.Ed., B.Ed., P.G, Degree. Variant Primary School, R.R.Pet, Eluru. Contact: ✆ 97059 12338.

WEB DESIGNERS & DEVELOPER

Required: Full-Time Software Support Staff Software firm in Bhimavaram seeks in-office support staff. Inter/Any Degree: English, Telugu, SQL, MS Office. ₹16,000/month. Bhimavaram candidates only. Contact: +91 8247317687

TOURS AND TRAVELS

జనవరి 20 రైలులో 15 రో, గంగాసాగర్ యాత్ర, ఫిబ్రవరి 17, 15 రో॥ రామేశ్వరం, మార్చి 22, 16 రో॥ కాశీ, ఏప్రిల్ 20, 14 రో॥ ముక్తినాథ్, భో. వ. తో. మల్లాది టూర్స్. ✆ 98488 28175.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.20 పైII
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి కృష్ణ అర్హుడు

సినీ నటుడు సుమన్

విగ్రహానికి పూలమాల వేస్తున్న సుమన్

ఏలూరు గ్రామీణ, వన్ టౌన్, న్యూస్‌టుడే: టాలీవుడ్ ఎవర్ గ్రీన్ హీరోల్లో సూపర్‌స్టార్ కృష్ణ ఒకరని.. ఆయన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు అన్నివిధాలా అర్హుడని సినీ నటుడు సుమన్ అన్నారు. నగరంలో సూపర్‌స్టార్ కృష్ణ మూడో వర్ధంతి కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. సుమన్ ముఖ్య అతిధిగా హాజరు కాగా, ఆయన్ను సినీ నిర్మాత అంబికా కృష్ణ, ఉషా గ్రూప్స్ అధినేత బాలకృష్ణ సన్మానించారు. సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట పురస్కారం ప్రదానం చేశారు. అంతకుముందు జన్మభూమి ఉద్యానం వద్దనున్న కృష్ణ విగ్రహానికి సుమన్ పుష్పాంజలి ఘటించారు. అనంతరం దొండపాడులోని పరివర్తన పాఠశాల పిల్లలతో సహపంక్తి భోజనం చేశారు.

విడిది కార్యాలయం సందర్శన : నగరంలోని జడ్పీ కార్యాలయంలోని ఛైర్‌పర్సన్ పద్మశ్రీ విడిది కార్యాలయాన్ని సుమన్ సందర్శించారు. ఆయన వెంట వివిధ సంఘాల నాయకులు ఏసురాజు, గోపాలచారి, అప్పన్న, హేమ, ప్రసాద్ తదితరులున్నారు.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/ తెలగ/ నాయుడు కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

క్రీడాపోటీలు ప్రారంభం

నెట్‌బాల్ పోటీలు ప్రారంభిస్తున్న ఆర్జేడీ శేఖర్‌బాబు

చింతలపూడి, న్యూస్‌టుడే: క్రీడల్లో మెరుగైన ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉన్నతమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు (ఆర్జేడీ) టి.శేఖర్‌బాబు అన్నారు. రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అండర్-19 నెట్‌బాల్ క్రీడా పోటీలను లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలోని ప్రైవేటు కళాశాల ప్రాంగణంలో శనివారం ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ పోటీల్లో 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొననున్నారు. ఆర్ఐవో యోహాను పాల్గొన్నారు.

కుమార్తెపై తండ్రి అకృత్యం

● బెదిరిస్తూ మూడేళ్ల పాటు దురాగతం
● బాలిక గర్భం దాల్చడంతో వెలుగులోకి..

పెరవలి, న్యూస్‌టుడే: కన్న తండ్రే కుమార్తెపై అకృత్యానికి ఒడిగట్టిన దారుణ ఘటన తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలోని ఒక గ్రామంలో చోటు చేసుకుంది. లారీ చోదకుడిగా పనిచేస్తున్న వ్యక్తి 15 ఏళ్ల కుమార్తెను బెదిరిస్తూ సుమారు మూడేళ్లుగా ఈ దురాగతాన్ని కొనసాగించినట్లు సమాచారం. ఇటీవల ఆ బాలిక గర్భం దాల్చడంతో తల్లికి అసలు విషయం తెలిసి భర్తను నిలదీశారు. ఈ క్రమంలో వారి మధ్య వివాదం చోటు చేసుంది. దీంతో ఆమె కుమార్తెను వెంటబెట్టుకుని పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మార్టేరులో బంధువుల ఇంటికి చేరారు. బంధువుల సూచనల మేరకు ఆమె పెనుమంట్ర పోలీసులను ఆశ్రయించగా అక్కడ జీరో ఎఫ్ఆర్ఐ నమోదు చేసి కేసును పెరవలి స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ కేసు వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పెరవలి ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

శభాష్... దీపక్ సాయి


విద్యార్థిని అభినందిస్తున్న గోపాలకృష్ణ, నరేంద్ర

గణేశ్ నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెంలోని శశి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్‌లోని ఏఐఎంఎల్ విభాగానికి చెందిన నంబుల దీపక్ సాయి అమెజాన్ సంస్థలో వార్షిక ప్యాకేజ్ రూ. 33.75 లక్షలతో కొలువు సాధించారని కళాశాల ఛైర్మన్ బూరుగుపల్లి గోపాలకృష్ణ, వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర శనివారం తెలిపారు. ఈ సందర్భంగా దీపక్‌సాయిని ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లతో పాటు కళాశాల ప్రిన్సిపల్ మహ్మద్ ఇస్మాయిల్, సిబ్బంది అభినందించారు. వారు మాట్లాడుతూ ఈ కొలువు శశి విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుదని తెలిపారు.

విర్డ్ ఆసుపత్రిలో ఎముక క్యాన్సర్ వైద్య సేవలు

శస్త్రచికిత్స చేస్తున్న రాజీవ్ రెడ్డి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల విర్డ్ ఆసుపత్రిలో అత్యాధునిక పద్ధతిలో ఎముక క్యాన్సర్ వైద్య సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు అన్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ అంకాలజీ సర్జన్ రాజీవ్ రెడ్డి(ఎముక క్యాన్సర్ నిపుణులు) ఆసుపత్రిని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఐదుగురు రోగులను పరీక్షించి ఇద్దరికి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. ఆయన నేతృత్వంలో వైద్యుల బృందం ఆధునిక విధానాలతో శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఇక నుంచి రాజీవ్ రెడ్డి సేవలు ఆసుపత్రికి అందుబాటులో ఉంటాయన్నారు. విర్డ్ ట్రస్టు సభ్యులు వి.నారాయణ మూర్తి, ఎస్‌వీఎస్ఎన్ నివృతరావు, దేవస్థానం ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి, వైద్యులు భవ్య చంద్, హమీద్, బాలాజీ, పీవీ నాగేంద్రబాబు, సింధు, రమ్య, మహిత తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు హంసిని

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రకాశరావు పక్కన కోచ్

తణుకు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు పట్టణంలోని మాంటిస్సోరీ ఆంగ్ల మాధ్యమ పాఠశాల అండ్ జూనియర్ కళాశాల విద్యార్థిని నిట్టా హంసిని ఎంపికైనట్లు ఆ సంస్థ డైరెక్టర్ ప్రకాశరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7, 9 తేదీల్లో పాడేరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 విభాగంలో హంసిని ప్రతిభ చాటి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 5 నుంచి 11 వరకు రాంచీలో జరగబోయే జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనతో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. హంసిని, కోచ్ పార్వతి చకియాను అభినందించారు.

విజిలెన్స్ దాడులు..

గ్యాస్ సిలిండర్ల స్వాధీనం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న పది గృహ రాయితీ గ్యాస్ సిలిండర్ల విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాడేపల్లిగూడెం కొబ్బరితోటలోని ఓ క్యాటరింగ్ దుకాణాన్ని శనివారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. అక్కడ వినియోగిస్తున్న 10 రాయితీ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. క్యాటరింగ్ యజమాని వెంకటేశ్వరరావుపై కేసు నమోదు చేశారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

చరవాణి చూడొద్దన్నందుకు..

ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలుడు

నరసాపురం, న్యూస్‌టుడే: తల్లి చరవాణి చూడొద్దన్నందుకు అలిగిన బాలుడు ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన ఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు నరసాపురం పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. . పట్టణానికి చెందిన బాలుడు (11) తరచూ చరవాణి చూస్తుండటంతో అతడిని తల్లి మందలించారు. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన బాలుడు ఈ నెల 14న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లేకపోవడంతో అతడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ధ్వంసమైన వాహనాలు

దూసుకెళ్లిన కారు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణంలోని సత్యనారాయణ థియేటర్ కూడలిలో కారు అదుపు తప్పి దూసుకెళ్లింది. అంతర్వేది నుంచి వస్తున్న చోదకుడు కునుకుపాటు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. రహదారి పక్కన ఉంచిన ద్విచక్ర వాహనాలు, రిక్షాలపైకి వెళ్లడంతో అవి ధ్వంసమయ్యాయి. ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారని స్థానికులు తెలిపారు. సంఘటన వివరాలు సేకరిస్తున్నామని సీఐ జి. కాళీచరణ్ తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్‌డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ దంగేటి వెంకట పద్మనాభం, తండ్రి : శ్రీ డి. చంద్ర శేఖర్, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.జి-4, సాగర్ అపార్ట్‌మెంట్, మోబర్లీ పేట, అమలాపురం, తూర్పుగోదావరిజిల్లా. మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.5-3-17, కూచిమంచి వారి అగ్రహారం, బసవ సింహాద్రి కాంప్లెక్స్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. శ్రీ నారగాని సూరిబాబు (హామీదారు), తండ్రి: శ్రీ నారగాని పకీరు (లేటు), డి.నెం.30-5-25, పడమర వీధి, వంగాయగూడెం సెంటర్ దగ్గర, కొబ్బరితోట, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534001. డిమాండ్ నోటీసు తేది: 01-12-2021
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.30-11-2021 నాటికి రూ.7,03,28,364/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.10-11-2025 నాటికి రూ.13,03,16,817/- + తేది.11.11.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఐటమ్ నెం.1 : రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-16-48, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : పంట కాలువ, పడమర : బి షెడ్యూలులోని ఆస్తి (అనగా నారగాని నాగభూషణం గారికి చెందిన ఆస్తి), ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర.
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.2 : రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-11-75, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపున ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఐటమ్ నెం.1 అనగా నారగాని సూరిబాబు గారి ఆస్తి, దక్షిణం : పంట కాలువ, పడమర: కాటూరి కోటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర. పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.1 & 2 రెండూ కలిపి మొత్తం విస్తీర్ణం 5372.40 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.3,76,00,000/- ధరావత్తు : రూ.37,60,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 22-12-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 17-11-2025 నుండి 21-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డీను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:10-11-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భీమవరం

● భీమవరం ● ఉండి

పునాదుల్లోనే పక్కా గృహాలు

మూడున్నరేళ్లుగా ముందుకెళ్లని పనులు

ఉండి, న్యూస్‌టుడే: ఆ పేదలందరూ పక్కా ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులుగా దస్త్రాల్లో ఉన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం వారికిచ్చిన స్థలాల్లో మూడున్నరేళ్ల కిందట తీసిన పునాదులే కనిపిస్తూ వెక్కిరిస్తున్నాయి. ఆ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారంటే కచ్చితమైన సమాధానం లేదు.

గృహ నిర్మాణ శాఖ ఇచ్చే సహాయంతోనే 'ఆప్షన్ త్రీ' పేరిట గుత్తేదారుడితో ఇళ్లు నిర్మించేస్తున్నామని నాటి ప్రభుత్వం చేసిన ప్రకటనలు గాలిలో కలిసిపోయాయి. దీంతో ఆ పేదలంతా సొంతింటి కలకు దూరమయ్యారు.

ఆప్షన్ మార్చమంటూ వేడుకోలు..!.. ఉండి, తణుకు, నరసాపురంలో ప్రభుత్వ సహకారంతో సొంతంగా ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు రాని పేద లబ్ధిదారులను అప్పట్లో గుర్తించి ఆప్షన్ త్రీ జాబితాలో చేర్చారు. ఉండిలో రెండు లేఅవుట్లల్లో 114 మందిని గుర్తించారు. వైకాపా ప్రభుత్వంలో బడా గుత్తేదారుడితో అప్పట్లో పునాదులు వేశారు. వాటికి ఇనుము, సిమెంట్ ప్రభుత్వమే ఇచ్చింది. ఆ పనులకు బిల్లు ఆ గుత్తేదారుడి ఖాతాకు జమ చేసింది. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఆ మొత్తంతో ఇళ్లు నిర్మించలేనంటూ గుత్తేదారుడు చేతులెత్తేశాడు. ఆ దశలో నాటి ప్రభుత్వ పెద్దల ముందు నోరుమెదిపే పరిస్థితి లేక యంత్రాంగం మిన్నకుండిపోయింది. మరోవైపు ఇళ్లు కట్టుకోకపోతే స్థలాన్ని రద్దు చేస్తామనే అధికారుల హెచ్చరికలతో కంగుతిన్నారు. దొరికిన చోట అప్పులు చేసి మరో గుత్తేదారుడికి కొంతమొత్తాన్ని చెల్లించి 13 మంది నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని మిగిలిన లబ్ధిదారులు అలాగే ఉండిపోయారు.

ఈ అంశంపై గృహ నిర్మాణ శాఖ ఏఈ గౌస్ భాష స్పందిస్తూ గుత్తేదారుడు పునాదులేసి వదిలేశారని చెప్పారు. ఆప్షన్ త్రీ నుంచి ఆప్షన్ టూలోకి పేర్లు మార్చాలని కొందరు లబ్ధిదారులు కోరుతున్నారని, దీనిపై ప్రభుత్వ నిర్ణయం వెలువడాల్సి ఉందని వివరించారు.

దివ్యాంగులకు స్వామి దర్శనం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తికం సందర్భంగా పురోహితుడు ఘంటసాల సోమేశ్వరశర్మ ఆధ్వర్యంలో పట్టణంలో వేంకటేశ్వర బధిర పాఠశాల, రమణరాజు అంధ పాఠశాల విద్యార్థులు, దివ్యాంగులు సుమారు 300 మందికి సోమేశ్వరస్వామి దర్శనం చేయించారు. అనంతరం ఆలయ ఛైర్మన్ బంగార్రాజు, ఈవో రామకృష్ణంరాజు చేతుల మీదుగా క్రీడా సామగ్రి, మిఠాయిలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న ఛైర్మన్ బంగార్రాజు, ఈవో

ధాన్యం కొనుగోలు ఎప్పుడు

పంట మాసూళ్లు ప్రారంభం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఉండి, భీమవరం నియోజకవర్గాల్లో ఖరీఫ్ వరి పంట చేతికొస్తోంది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో కోతలు, మాసూళ్లు ప్రారంభమయ్యాయి. రెండు నియోజకవర్గాల్లో 26 కొనుగోలు కేంద్రాలను సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు. ఉండి నియోజకవర్గ పరిధిలోని ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల్లో కేంద్రాలు, గోనె సంచుల అంశంపై కొన్ని రోజులుగా మల్లగుల్లాలు పడుతున్నారు. దీనికి కారణం రెండేళ్ల నుంచి సంచుల తరలింపు (రవాణా) బాధ్యత, ఖర్చులు సహకార సంఘాలు పెట్టుకోవాలి అనే దానిపై సహకార సంఘాల త్రిసభ్య కమిటీ ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

గుమ్ములూరులో కోతకు వచ్చిన వరిచేలు

ఏ జిల్లాలో లేని విధంగా ఈ పద్ధతిని అనుసరించడం ఇబ్బందికరంగా ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై పలు దఫాలుగా చర్చలు జరిగాయి. చివరికి సంచుల రవాణా బాధ్యతను సహకార సంఘాలదే అని ఒప్పించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఒక పక్క వరికోతలు ప్రారంభమైనా సంచులు అందుబాటులోకి రాలేదు.

నియోజకవర్గాల్లో మండలాల వారీగా వరి సాగు (ఎకరాల్లో) ఇలా..	
ఆకివీడు	4,019
ఉండి	10,811
కాళ్ల	3,780
పాలకోడేరు	11,104
భీమవరం	5,914
వీరవాసరం	11,948

మరోపక్క వాతావరణం ఏ క్షణాన ఎలా ఉంటుందో, వర్షాలు కురిస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పౌర సరఫరాల సంస్థ డీఎం ఇబ్రహీం దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

ఒకవేళ వర్షం కురిస్తే రైతులకు అందుబాటులో ఉండేలా.. జిల్లాలోని సహకార సంఘాల్లో 3 వేల బరకాలు సిద్ధంగా ఉంచామన్నారు. మరో 2,900 అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు.

ముగిసిన వేంకన్న పవిత్రోత్సవాలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: జువ్వలపాలెం రోడ్డులోని డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల ముగింపు వేడుకలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ మంతెన రామ్‌కుమార్ రాజు, సభ్యులు, ఈవో ఎ.సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

పూర్ణాహుతిలో పాల్గొన్న ఎమ్మెల్యే రామాంజనేయులు

సత్యనారాయణస్వామి వ్రతం.. సీసలి (కాళ్ల), న్యూస్‌టుడే: సీసలిలో గోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో సామూహిక సత్యనారాయణ వ్రతం శనివారం జరిగింది. సుమారు 150 మంది దంపతులతో అర్చకులు వెంకట పవన్‌కుమార్ పూజలు చేయించారు. డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు, ఛైర్మన్ అన్నపూర్ణరామాంజనేయులు, హరిబాబు పాల్గొన్నారు.

భీమేశ్వరస్వామికి విశేష పూజలు.. పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లులో భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో కార్తీక సందర్భంగా స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

అభిషేక ప్రియుడు ఆంజనేయుడు.. భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తీక ఆఖరి శనివారం సందర్భంగా భీమవరం కళాశాల రోడ్డులో సువర్చలా వీరసంజీవ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామికి పంచామృతాలతో అభిషేకాలు, సాయంత్రం సహస్ర నామ పూజలు చేసి, విభూది, సింధూరం, గంధంతో నేత్రపర్వంగా అలంకరించారు.

శుభ్రతతో వ్యాధులు దూరం

భీమవరం: స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం చేసుకోవచ్చని భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకుడు లక్ష్మణ్ జీజాకాంత్ తెలిపారు. భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. డాక్టర్ మాధవి కల్యాణి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత కోసం పాటుపడాలని జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్ సూచించారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం భీమవరం ఆర్టీసీ బస్‌స్టాండ్ సముదాయం, డిపో ఆవరణను శుభ్రం చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేస్తామంటూ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు.

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భీమవరం జేపీఎల్ పాఠశాల ఆవరణలో వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత శనివారం నిర్వహించారు. జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అనంతరం అవగాహన ప్రదర్శనను పరిశీలించి పురపాలక అధికారులను అభినందించారు. ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, ఎం.ఇ పి.శ్రీనాథరావు, ఎంహెచ్‌వో సోమశేఖర్, ఆహార తనిఖీ అధికారి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత శుభ్రత పాటించడం, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో బాబూరావు, ఈవోపీఆర్డీ మార్కండేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలవాలి

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడం నాయకులుగా మన బాధ్యతని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు ఆధ్వర్యంలో తోకతిప్పలో పేదలకు బియ్యం, కూరగాయలు, దుప్పట్లు శనివారం పంపిణీ చేశారు. ఇటీవల వచ్చిన తుపాను వల్ల నష్టపోయిన గ్రామీణ ప్రజలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి, పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము, గోవింద్ పాల్గొన్నారు.

తోకతిప్పలో బియ్యం పంపిణీ చేస్తున్న సీతారామలక్ష్మి

కొత్త సంచులు ఇవ్వాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలుకు కొత్త సంచులు ఇవ్వాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉందుర్తి శ్రీనివాసరావు, మామిడిశెట్టి రామాంజనేయులు కోరారు. ఈ మేరకు వారు శనివారం జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. చిరిగిన సంచుల వల్ల ప్రతి సీజన్‌లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని జేసీకి వివరించారు. తూకాల్లో మోసాలు అరికట్టాలని, తేమశాతం నిబంధనలు సడలించి ధాన్యం కొనాలని కోరారు.

చిత్రపటం వద్ద నివాళులర్పించిన జేసీ, అధికారులు

ధైర్యశాలి బిర్సాముండా

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గిరిజనుల సమస్యలపై బ్రిటీష్ వారిపై పోరాటం చేసిన యోధుడిగా బిర్సాముండా చరిత్రలో నిలిచారని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో అతని చిత్రపటానికి జేసీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన పోరాటాలు గిరిజనుల్లో స్ఫూర్తి నింపాయన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఆర్వో శివన్నారాయణరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి పుష్పరాణి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

కోలనపల్లి (కాళ్ల), న్యూస్‌టుడే: ? కోలనపల్లి ఆర్అండ్‌బీ రహదారికి అంచు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. - ఎస్.కిశోర్

✔ ప్రస్తుతానికి రహదారి పనులు జరుగుతున్నాయి. పనులు పూర్తయిన తర్వాత అంచులు ఏర్పాటు చేయిస్తాం. - శ్రీహరిరాజు, ఏఈ

కాలువలో చెత్త వేస్తే జరిమానా

ఉండి, న్యూస్‌టుడే: ఉండి ప్రధాన పంట కాలువలో చెత్త చెదారాలు పడేయకుండా పంచాయతీ అధికారులు దుకాణదారులకు నోటీసులు అందజేశారు. 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 14న ప్రచురితమైన వార్తకు గ్రామ ఇన్‌ఛార్జి అభివృద్ధి అధికారి వి.అప్పారావు స్పందించి కాలువలో వ్యర్థాలు వేయొద్దని అవగాహన కల్పించారు. అతిక్రమిస్తే జరిమానా విధిస్తామన్నారు.

స్పందనకు వందనం

చెరువు గట్ల వెంబడి ప్రక్షాళన

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: మహదేవపట్నంలోని మందిరిపేట చెరువు గట్టు వెంబడి చెత్త ప్రక్షాళన చేపట్టారు. 'మేమున్నాం.. మీకు తోడుగా'లో శనివారం ప్రచురితమైన వార్తకు ఆ గ్రామ అభివృద్ధి అధికారి కేశిరెడ్డి గోపాలకృష్ణ స్పందించి చెరువు చుట్టూ పెరిగిన చెత్తాచెదారాన్ని కూలీలతో తీయించారు.

రహదారే డంపింగ్ యార్డు

వీరవాసరం, న్యూస్‌టుడే: 165 జాతీయ రహదారి వెంబడి స్థానిక వ్యాపారులు, పారిశుద్ధ్య కార్మికులు చెత్తను గుట్టలుగా పోస్తున్నారు. దానికి పక్కనే డంపింగ్ యార్డు ఉన్నా లోపలకు వెళ్లడం లేదు. దీంతో దుర్వాసనతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి మాట్లాడుతూ చెత్తకుప్పలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అల్లేసి.. సాగునీటిని ఆపేసి

ఉండి, న్యూస్‌టుడే: ఎన్నార్పీఅగ్రహారం - మహదేవపట్నం మధ్య ఉండి ప్రధాన పంట కాలువలో తూడు, పచ్చగడ్డి, వ్యర్థాలు సాగునీటి పారుదలకు అవరోధాలుగా తయారయ్యాయి. యండగండి నుంచి చెరుకువాడ శివారు వరకు ఉన్న కాలువలో రబీ సీజన్‌లో సాగునీరు దిగువనున్న ఉండి, కాళ్ల మండలాలకు సాఫీగా చేరాలంటే వీటిని తొలగించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. జలవనరులశాఖ ఉండి ఏఈ ఫణిశంకర్ మాట్లాడుతూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇట్లు.. మురుగులోనే అడుగు

భీమవరం, న్యూస్‌టుడే: భీమవరంలోని బలుసుమూడి పుంత రోడ్డు మురుగునీటితో నిండిపోయింది. రహదారి శివార్లో సీసీ రహదారి నిర్మాణం జరుగుతోంది. దీంతో మురుగు నీరు పారుదల లేక గత కొన్నిరోజులుగా ఆ ప్రాంత ప్రజలు మురుగులోనే రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి నీటిని మళ్లించాలని స్థానికులు కోరుతున్నారు.

జర్రున.. జారుకుంటూ వెళ్లాల్సిందే

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల శివారు గాంధీ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి బురదమయంగా మారింది. పక్కనున్న పంట కాలువ నీరు దారి పైకి చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని వాపోతున్నారు.

వంతెన.. ఇంకా అంతేనా

భీమవరం పట్టణ పరిధి గంగానమ్మ గుడి దగ్గర యనమదుర్రు కాలువపై నిర్మించిన వంతెన ఇది. దీనికి అప్రోచ్ నిర్మించాలి. అందుబాటులోకి వస్తే నరసాపురం, భీమవరం, మొగల్తూరు మండలాల ప్రయాణికులు, లోసరి, గొల్లవానితిప్ప మీదుగా వచ్చే వాహనాలు పట్టణంలోకి రావాల్సిన అవసరం ఉండదు. **- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం**

మహాసభలను విజయవంతం చేయాలి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: డిసెంబరు 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు జేఎన్‌వీ.గోపాలన్ కోరారు. శనివారం వీరవాసరం యూటీఎఫ్ కార్యాలయంలో కార్మిక సంఘాలు, ఒప్పంద కార్మికులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గోపాలన్

కళ్లజోళ్ల పంపిణీ

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం శ్రీ కొల్లా భాస్కరమ్మ, శ్రీ వీరరాఘవులు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 106 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ఇటీవల ఇక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కళ్లజోళ్లు అవసరమైన వారిని గుర్తించారు. ట్రస్ట్ సభ్యులు కొల్లా రాము, మద్దాల గోవిందమ్మ, పాల్గొన్నారు.

రోగులందరికీ అల్పాహారం, భోజనం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీలో చికిత్స పొందుతున్న వారికి మాత్రమే ప్రభుత్వం అల్పాహారం, భోజనం సదుపాయాన్ని కల్పిస్తుంది. ఇక నుంచి రోజూ ఆసుపత్రిలో చికిత్స పొందే రోగులందరికీ పెడతామని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదిలక్ష్మి తెలిపారు. శనివారం ఈ కార్యక్రమాన్ని వైద్యులు, ఆకివీడు పట్టణ తెదేపా అధ్యక్షుడు గంధం ఉమా, కౌన్సిలర్ గోపిశెట్టి సత్యవతి, వి.శివరామకృష్ణ, చల్లారావు ప్రారంభించారు.

మహిళకు భోజనం అందిస్తున్న వైద్యులు, నాయకులు

కార్తికం.. భక్తజన నీరాజనం

మామిడికుదురు, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి సందర్భంగా శనివారం అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయం వేలాది మంది భక్తజనంతో కిటకిటలాడింది. ఏడు ప్రదక్షిణలు చేసి దర్శనాలు చేసుకున్నారు. అర్చకులు స్వామివారి మూలవిరాట్టుకు విశేషార్చనలు చేసి నీరాజనం సమర్పించారు. గణపవరానికి చెందిన వాసిరెడ్డి శ్రీనివాస్, దుర్గాప్రసన్నకుమార్, మౌనిక భాగ్యలక్ష్మి, ఉండి మండలం కలిగొట్లకు చెందిన తోట రామకృష్ణ, రమాదేవి సమర్పించిన రూ.1.40 లక్షలతో అన్నదానం జరిగింది. దాతలకు ఏసీ ఎం.సత్యనారాయణరాజు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భద్రాచలానికి చెందిన పతకమూరి వెంకటసుబ్బారావు, కిరణ్మయి దంపతులు రూ.లక్ష నగదు శనివారం అందజేశారు. ఆలయాధికారి నగేష్ శేషవస్త్రం, ప్రసాదం, అమ్మవారి చిత్రపటం, రశీదు అందించారు.

ఆలయానికి మొదటి జీతం

పెదఅమిరం (కాళ్ల), న్యూస్‌టుడే: పెదఅమిరం గ్రామదేవత పల్లాలమ్మ దేవాలయం అభివృద్ధికి ఉపాధ్యాయుడు బురాడ వెంకట కృష్ణ శనివారం తన మొదటి జీతాన్ని అందజేశారు. ఇటీవల డీఎస్సీలో స్కూలు అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించిన ఆయన ఆలయ అభివృద్ధి కమిటీ పెద్ద కోరా రామ్మూర్తికి రూ.50,099 నగదును అందించారు.

మట్టి.. నిబంధనలు తొక్కిపెట్టి

ధ్వంసం అవుతున్న రోడ్లు

ఆకివీడు, న్యూస్‌టుడే: జిల్లాలోని డెల్టా, కొల్లేరు తీర ప్రాంతాల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా మట్టి రవాణా సాగుతోంది. ఇటీవల ప్రైవేటు లేఅవుట్‌లతో పాటు ఇళ్లు నిర్మించుకునే వారికి మట్టి అవసరం పెరిగింది. ఈ క్రమంలో డిమాండ్ పెరిగింది.

తరటావ రహదారిపై రవాణా

ఆక్వా చెరువులు మరమ్మతులు చేస్తున్న క్రమంలో వచ్చే మట్టిని సమీప గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాల పరిధిలోని పలు ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. ట్రాక్టర్లు, లారీల్లో తీసుకెళ్తున్న క్రమంలో రోడ్లపై పడి చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షం కురిసినప్పుడు నాని జారుడు బల్లల్లా మారుతున్నాయి. ఈ విషయాన్ని తహసీల్దార్ ఫరూక్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా నిబంధనలకు విరుద్ధంగా మట్టి రవాణా చేస్తున్న వాహనదారులు, చేయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని డీఎస్పీ ఆర్.జయసూర్య సూచించారు. స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఆయన ప్రారంభించారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రదర్శన తిలకిస్తున్న డీఎస్పీ జయసూర్య

పాలకోడేరు, న్యూస్‌టుడే: టీవీలు, చరవాణులకు కేటాయిస్తున్న సమయంలో సగం పుస్తక పఠనానికి పెడితే విజ్ఞానం పెంపొందుతుందని పాలకోడేరు ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పాలకోడేరు, గొల్లలకోడేరు గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఎంఈవో నాగరాజు, ఈవోపీఆర్డీ రామప్రసాద్, గ్రంథాలయాధికారులు కృష్ణమూర్తి, బాలరాజు పాల్గొన్నారు.

గొల్లలకోడేరు శాఖా గ్రంథాలయంలో..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పుస్తక పఠనం జీవితాన్ని మార్చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు వబిలిశెట్టి కనకరాజు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కేజీఆర్ఎల్ కళాశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

పోస్టుమార్టం భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పోస్టుమార్టం భవనం నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. తెదేపా నాయకుడు గొట్టుముక్కల వెంకటసత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఈ భవనం నిర్మించనున్నారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు గంధం ఉమా, కౌన్సిలర్ సత్యవతి, చిరంజీవి సత్యనారాయణ, బిలాల్ పాల్గొన్నారు.

రెస్టారెంట్లలో తనిఖీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రెస్టారెంట్లు, హోటళ్లను జిల్లా ఆహార భద్రత అధికారి సుందరరామరెడ్డి శనివారం తనిఖీ చేశారు. కొన్ని చోట్ల చికెన్ ఫ్రై, బిర్యానీలో అధిక రసాయనాలు కలిపి విక్రయించినట్లు అనుమానించి నమూనాలను ల్యాబ్‌కు పంపించామని ఒక ప్రకటనలో తెలిపారు.

యువతి అదృశ్యం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పెన్నాడలో డిగ్రీ చదివిన 24 ఏళ్ల యువతి ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగిరాకపోవడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.రవివర్మ తెలిపారు. తండ్రి ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వెలివర్రులో ప్రదర్శన

పారదర్శకత కోసమే యాప్

వెలివర్రు (ఉండి), న్యూస్‌టుడే: పొదుపు సంఘాల్లో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ తీసుకొచ్చిందని మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కర్రి జయలక్ష్మి తెలిపారు. వెలివర్రు ఉపసర్పంచి ముదునూరి శ్రీనివాసరాజు అధ్యక్షతన వెలివర్రులో 'మన డబ్బులు.. మన లెక్కలు' అనే అంశంపై పొదుపు సంఘాల్లోని మహిళలు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి అల్లూరి సాయిదుర్గరాజు, ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ జిల్లా కన్వీనర్ గాదిరాజు వెంకటేశ్వరరాజు, తెదేపా గ్రామ అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, వెలుగు సీసీ కుమారి పాల్గొన్నారు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

పరమేశ్వరుడికి పంచ హారతులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: కార్తిక మాసోత్సవాల్లో భాగంగా నరసాపురం పట్టణం లోని పార్వతీ విశ్వేశ్వర, కపిల మల్లేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం రుద్రాభిషేకాలు చేసి పంచ హారతులు ఇచ్చారు.

నందీశ్వరస్వామికి లక్ష పుష్పార్చన

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతంలో కొలువైన పార్వతీ సమేత నందీశ్వరస్వామికి శనివారం లక్ష పుష్పార్చన నేత్ర పర్వంగా నిర్వహించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ గజేశ్, సభ్యులు పూజల్లో పాల్గొన్నారు.

ఉప కారాగారంలో పరిశీలన

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని ఉప కారాగారాన్ని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న ఆహార నాణ్యత, సౌకర్యాలు పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న కేసులపై ఆరా తీశారు. సత్ప్రవర్తన అలవరుచుకోవాలని వారికి సూచించారు. మండల న్యాయసేవాధికార సంస్థ ద్వారా పేదలకు ఉచితంగా న్యాయసేవలు అందిస్తామన్నారు.

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న న్యాయమూర్తి రాజ్యలక్ష్మి

శ్రీవారికి ఏకాదశి పూజలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: కార్తికమాస ఏకాదశి సందర్భంగా నరసాపురం పట్టణ పరిధి వస్తాడు వారి వీధిలో కొలువైన భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఆదిశేష ఏకాదశి సందర్భంగా స్వామి ఆలయంలో సుప్రభాత పూజలు, అభిషేకాలు జరిగాయి. స్వామివారిని తులసి, పుష్పమాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

వేములదీవి పడమరలో వైభవ వేంకటేశ్వరస్వామి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వేములదీవి పడమర పరిధి కాపుల కొడపలో వైభవ వేంకటేశ్వరస్వామి విశేషాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం స్వామికి నైవేద్యాలు సమర్పించి భక్తులకు అన్న సమారాధన చేశారు.

వేడుకలో పాల్గొన్న భక్తులు

నేత్రపర్వం.. ఏకాంబరేశ్వరుడి కల్యాణం

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని కామాక్షీ సమేత ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో కల్యాణోత్సవం శనివారం నేత్రపర్వంగా జరిగింది. అర్చకులు కొండవీటి సూర్యనారాయణ మూర్తి భక్తులతో సామూహిక పూజలు చేయించారు. కామాక్షీ సేవా సంఘం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఘనంగా ప్రతిష్ఠాపనోత్సవం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: యర్రంశెట్టిపాలెంలో పునర్నిర్మించిన కోదండరామాలయంలో శిలా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఏఎంసీ మాజీ వైస్‌ఛైర్మన్ యర్రంశెట్టి బాబులు, సర్పంచి యర్రంశెట్టి నాగ ముత్యమాంబ, గ్రామస్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ముదునూరి ప్రసాదరాజు, కొత్తపల్లి జానకీరామ్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్తిక దీపాలు.. ఆధ్యాత్మిక కాంతులు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: కార్తికమాస ఏకాదశి సందర్భంగా పొలమూరులోని మార్కండేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం రాత్రి కార్తిక దీపోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. మహిళలు శివలింగం, గోమాత, ఓంకారం, స్వస్తిక్ ఆకృతుల్లో దీపాలు వెలిగించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హర హర మహాదేవ.. ఓం నమఃశివాయ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

గోమాత రూపంలో..

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	:80085 74504	ఆచంట	:90631 44737
పాలకొల్లు	:80085 74510	పెనుగొండ	:80085 74469
పోడూరు	:90631 44741	పెనుమంట్ర	:91212 29087

నరసాపురం, న్యూస్‌టుడే: ? మొగల్తూరు పరిధి పేరుపాలెం సమీపాన విద్యుత్తు పరివర్తకానికి పొదలు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. - ఏడుకొండలు, మొగల్తూరు

✔ చర్యలు తీసుకుంటాం. - ప్రభాకరరావు, ఇన్‌ఛార్జి ఏఈ

పెనుగొండ, న్యూస్‌టుడే: ? వెంకట్రామపురం పంచాయతీ కార్యాలయం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. - చంటి

✔ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. - టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? జోస్యుల వారి వీధిలో డ్రెయిన్‌లో పూడిక సక్రమంగా తొలగించడం లేదు. మురుగు నిలిచిపోతోంది. - ఎండీ సత్యనారాయణ, నరసాపురం

✔ చర్యలు తీసుకుంటాం. - ఎం. అంజయ్య, పురపాలక కమిషనర్

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం లంకలకోడేరు బీసీ కాలనీ, చర్చి వద్ద డ్రెయిన్లు పూడిపోయాయి. మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - రవి, సానికుడు

✔ డ్రెయిన్లలో పూడిక తీయిస్తాం. - రాజేశ్, పంచాయతీ కార్యదర్శి

వీధి దీపాలకు మరమ్మతులు

స్పందనకు సంతసం

పెనుగొండ, న్యూస్‌టుడే: చెరుకువాడ పరిధి మంగినవారి వీధిలో వీధిదీపాల సమస్యపై ఈ నెల 13న 'ఈనాడు-మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి నక్కా శ్యామలాసోని, ఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

ముంపు ముప్పు తప్పేలా..!

స్లూయిజ్‌ల నిర్మాణాలకు నిధుల కేటాయింపు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఏటా రూ.కోట్ల విలువైన పంట నష్టానికి కారణమవుతున్న ముంపు సమస్యకు త్వరలోనే విముక్తి లభించబోతోంది. శిథిలమైన స్లూయిజ్‌ల స్థానే కొత్త నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

కూలిపోయే స్థితికి చేరి.. నరసాపురం, యలమంచిలి మండలాల పరిధిలో ముంపు నీటిని వశిష్ఠ గోదావరి, సముద్రంలోకి మళ్లించేందుకు దాదాపు 80 ఏళ్ల కిందట నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు శిథిలావస్థకు చేరి కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటి షట్టర్లు, తలుపులు దెబ్బతినడంతో ఏటా వర్షాకాలంలో, వరద ఉద్ధృతి సమయంలో గోదావరి, సముద్రంలో నీరు ఎగదన్ని పంటపొలాలు ఎకరాల్లో వరి చేలు ముంపునకు గురవుతున్నాయి. దీంతో ఏటా రైతులకు నష్టాలు తప్పడం లేదు. ఈ సమస్యపై అన్నదాతలు పాలకులు, అధికారులకు ఏళ్ల తరబడి విన్నవిస్తున్నా పరిష్కారం లభించలేదు. తాజాగా ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించి నూతన స్లూయిజ్‌ల నిర్మాణానికి 9.04 కోట్లు మంజూరు చేసింది.

కూటమి సర్కారు చొరవతో.. నరసాపురం, పాలకొల్లు నియోజకవర్గాల పరిధిలోని నాలుగు శిథిల స్లూయిజ్‌ల పరిస్థితిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. పాలకొల్లు నియోజకవర్గ పరిధి యలమంచిలి మండలంలోని మడుగు తూము, కాజ అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు, నరసాపురం మండలంలో బియ్యపుతిప్ప సముద్రపాయను అనుకుని ఉన్న వెస్ట్ కుక్కిలేరు, నరసాపురం పట్టణ పరిధిలోని ముస్కెపాలెం అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల స్థానే కొత్త నిర్మాణాలు చేపట్టనున్నారు. వీటికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని ఏటిగట్ల పరిరక్షణ శాఖ నరసాపురం విభాగం సహాయ ఇంజినీరు జి.దుర్గా పవన్ తెలిపారు. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

శిథిల స్థితిలో వెస్ట్‌కుక్కిలేరు అవుట్ ఫాల్ స్లూయిజ్

పాలక మండలితో నాయకర్, నాయకులు

సమిష్టి కృషితో ఆలయాల ప్రగతి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆలయాల అభివృద్ధికి పాలక మండళ్లు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం పట్టణంలోని అమరేశ్వర స్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం జరిగింది. నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఛైర్మన్‌గా తిరుమాని గోవిందరాజు, సభ్యులుగా పోలిశెట్టి పుష్పలు నాయుడు, బస్వాల లక్ష్మీదీపిక, గన్నాబత్తుల శ్రీనివాసు, బొమ్మిడి రాజేశ్వరి, అలవల మంగతాయారు, రావిపాటి మణికంఠ, అయిలూరి వాసుదేవశర్మలతో ఈవో వీవీఎస్ రామచంద్రకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న జగన్: మంత్రి

పాలకొల్లు, యలమంచిలి, న్యూస్‌టుడే: అభివృద్ధి చేయడం తెలియని వైకాపా అధినేత వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. యలమంచిలి మండలం అబ్బిరాజుపాలెంలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.55 లక్షలతో చేపట్టనున్న పనులకు, వంతెన నిర్మాణానికి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ విధ్వంసానికి అలవాటు పడిన పేటీఎం బ్యాచ్ రాష్ట్రంలో అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతుందని ఆరోపించారు. 2029 నాటికి రాష్ట్రంలో 5 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని అన్నివేళలా ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మి, నాయకులు ఉన్నమట్ల కబర్ధి, మామిడిశెట్టి పెద్దిరాజు, వలవల బాబీ, గోపాలరావు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న రామానాయుడు

ఆక్వా రైతులకు న్యాయం చేయండి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ క్లబ్‌లో శనివారం ఆక్వా రైతుల సంఘ సమావేశం జరిగింది. జైభారత్ క్షీరా రామ ఆక్వా రైతుల సంఘం అధ్యక్షుడు గాంధీభగవాన్ మాట్లాడుతూ మేతల ధరలు తగ్గినప్పటికీ వాటి వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇన్‌వాయిస్‌లో మార్పు లేకుండా ఎంఆర్‌పీ తగ్గిస్తే రైతులకు ఉపయోగం ఉండదన్నారు. నాణ్యత లేని సీడ్, ఫీడ్ వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులకు మేలు జరిగేలా ఈ నెలాఖరు లోపు చర్యలు తీసుకోవాని కోరారు. లేదంటే డిసెంబరు 2న పూలపల్లి జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఎల్బీచర్ల: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో దాసి రాజు

స్వచ్ఛతతోనే సామాజిక వికాసం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇచ్చి సామాజిక వికాసానికి దోహదపడాలని నరసాపురం ఆర్డీవో దాసి రాజు సూచించారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ఎల్బీచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను శుభ్రం చేసే పనుల్లో అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు.

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాలిథిన్ వాడకాన్ని తగ్గించాలని విద్యుత్తుశాఖ ఏడీఈ సీహెచ్ రామకృష్ణ అన్నారు. పాలకొల్లు పంచాయతీ పరిధి యళ్లవానిగరువు ఉపకేంద్రం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆయన పాల్గొని ఆవరణలో పిచ్చిమొక్కలు, వ్యర్థాలు తొలగించారు.

ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ధర్మ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని ఆధ్యాత్మిక ప్రవచనకర్త గరికపాటి గురజాడ పేర్కొన్నారు.

సిద్ధాంతం: గురజాడ దంపతులను సత్కరిస్తున్న సమితి సభ్యులు

సిద్ధాంతంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్తికమాస విశిష్టతపై ఉపన్యసించారు. ఈ నెలలో దీపారాధన, శివారాధన, దానాలు, వ్రతాలు చేయడం ద్వారా కలిగే ఫలితాలను వివరించారు. అనంతరం సమితి సభ్యులు గురజాడ దంపతులను ఘనంగా సత్కరించారు.

డిజిటల్ చెల్లింపులతో అక్రమాల కట్టడి

పోడూరు, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళల పొదుపు ఖాతాల్లో నగదు, రుణ వాయిదాల సొమ్ము దుర్వినియోగం కాకుండా..

గుమ్మలూరు: చైతన్య ప్రదర్శనలో డ్వాక్రా మహిళలు

లావాదేవీలు డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగేలా ప్రభుత్వం 'మన సంఘం- మన లెక్కలు' పేరిట ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని ఏపీఎం సుభాషిణి పేర్కొన్నారు. గుమ్మలూరులో డ్వాక్రా మహిళలకు ఈ యాప్‌పై శనివారం అవగాహన కల్పించారు. అనంతరం మండల సమాఖ్య అధ్యక్షురాలు కడలి నాగలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

17న ఉచిత నేత్ర వైద్య శిబిరం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రులో స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు సొసైటీ అధ్యక్షుడు అందే నరేన్ తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పుట్టిన రోజు సందర్భంగా సొసైటీ కార్యాలయం వద్ద నిర్వహించే ఈ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి కళ్లజోళ్లను ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు.

అప్రమత్తతతో సైబర్ నేరాల నియంత్రణ

నరసాపురం, న్యూస్‌టుడే: అప్రమత్తంగా వ్యవహరిస్తే సైబర్ నేరాలను కట్టడి చేయవచ్చని ఆర్థిక అక్షరాస్యత నిపుణుడి ఎం.బాలకృష్ణ పేర్కొన్నారు. కేంద్ర సహకార కేంద్ర బ్యాంకు పట్టణ శాఖ మేనేజర్ పీబీ శ్రావణి అధ్యరంలో శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. డీసీసీబీ ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.

మాట్లాడుతున్న బాలకృష్ణ

తీర గ్రామాల్లో తాగునీటి సమస్య

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వేములదీవి తూర్పు గ్రామంలో వైఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా వాలంటీర్లు శనివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ పూర్తి స్థాయిలో తాగునీరు అందడం లేదని, రెండు, మూడు రోజులకు ఒకసారి కుళాయిల ద్వారా నీరు సరఫరా అవుతోందని తెలిపారు. కళాశాల పాలకవర్గ ప్రతినిధి పోలిశెట్టి రఘురామ్, కృష్ణవేణి అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత టి.రమేశ్ నాయుడు, ఎన్ఎస్ఎస్ యూనిట్ల పీవోలు ఎస్.యాకోబు, సీహెచ్ సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

గుంతతో తంటా..!

పోడూరు, న్యూస్‌టుడే: జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా తాగునీటి పైపులైను విస్తరణ కోసం పోడూరు పరిధి నల్ల వెంకయ్య రహదారిలో తవ్విన గుంత ఇది. మూడు నెలలు గడిచినా దీనిని పూడ్చలేదు. సమీపానే మలుపు ఉంది. రాత్రి వేళ వాహనదారులకు ఈ గుంత కనిపించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మార్గంలో పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. ఆసుపత్రి ఉద్యోగులు, రోగులు ఈ మార్గంలో రాకపోకలకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిషత్తు సమావేశంలో సర్పంచి సువర్ణరాజు ఈ సమస్యను ప్రస్తావించి గుంతను తక్షణం పూడ్చాలని కోరారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ అంశంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.బుజ్జేశ్వరరావును సంప్రదించగా సంబంధిత గుత్తేదారుడిని చరవాణిలో సంప్రదిస్తుంటే అందుబాటులోకి రావడం లేదన్నారు. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు.

తప్పుకొనే దారి లేక!

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రధాన రహదారుల మీదుగా పరిమితికి మించి భారీ లోడుతో వెళ్తున్న లారీలు, ట్రక్కులతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సిద్ధాంతం- ఆచంట, సిద్ధాంతం- పెనుగొండ మార్గాల్లో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఉదయం, సాయంత్రం వేళల్లోనూ భారీ లోడు వాహనాలు ఈ మార్గాల్లో ప్రయాణిస్తుండటంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ప్రజలు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నారు. భారీ వాహనాల తాకిడితో రహదారులు పాడైపోతున్నాయని, గోతులు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై పెనుగొండ ఎస్సై కె.గంగధరరావు స్పందిస్తూ కూడళ్లల్లో గస్తీ పెంచి భారీ వాహనాల రాకపోకల నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు.

సిద్ధాంతం- ఆచంట రహదారిలో నిలిచిన వాహనాలు

ఏపీకే ఫైళ్లు తెరవొద్దు

నరసాపురం, న్యూస్‌టుడే: చరవాణులకు వచ్చే ఏపీకే ఫైళ్లను తెరవొద్దని నరసాపురం పట్టణ సీఐ బి.యాదగిరి ప్రజలకు సూచించారు. వాహనానికి సంబంధించిన చలానా పెండింగ్ ఉన్నట్లు ఆయన చరవాణికి వచ్చిన ఏపీకే ఫైలు సందేశాన్ని ప్రజల అవగాహన నిమిత్తం సామాజిక మాధ్యమాల్లో అందుబాటులో ఉంచారు. అలాంటి ఫైళ్లను తెరిస్తే ఫోన్ హ్యాక్‌కు గురై సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాల వివరాలు, పాస్ వర్డ్‌లు చేరే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.



సీఐ చరవాణికి వచ్చిన సందేశం

పుస్తక పఠనంతో విజ్ఞానం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని పలువురు వక్తలు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రథమశ్రేణి గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వైద్యులు సాంబమూర్తి, చినిమిల్లి సత్యనారాయణరావు, విశ్రాంత శాస్త్రవేత్త రంగినీడి సుబ్బారావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ★ మొగల్తూరులోని చిరంజీవి గ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు.

నరసాపురం: ప్రదర్శనలో వైద్యులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.. మార్టేరు, న్యూస్‌టుడే: పెనుమంట్ర, మార్టేరు శాఖ గ్రంథాలయాల్లో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పెనుమంట్రలో తహసీల్దారు వై.రవికుమార్ పుస్తక ప్రదర్శన ప్రారంభించారు.

కోత దశలో సస్యరక్షణ చర్యలు వద్దు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: కోత దశకు వచ్చిన వరి చేలలో ఎలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టవద్దని ఉండిలోని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త ఎన్.మల్లికార్జునరావు రైతులకు సూచించారు. మండలంలోని సోమరాజు ఇల్లింద్రపర్రు గ్రామంలో శాస్త్రవేత్తల బృందం శనివారం క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. ఈ సందర్భంగా ఎండాకు తెగులు సోకిన వరి పైరును శాస్త్రవేత్తలు పరిశీలించి రైతులతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈనిక దశలో ఉన్న పంటకు మాత్రమే అవసరమైన మేర సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సీనియర్ శాస్త్రవేత్త భువనేశ్వరి, ఏడీఏ రమేశ్ పాల్గొన్నారు.

దాతల చేయూతతో అభ్యున్నతి

మార్టేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ అభ్యున్నతి సాధించాలని మార్టేరులో ఎస్వీజీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కట్టా మధుసూదనరావు సూచించారు. పాఠశాల పూర్వ విద్యార్థి బాలం వెంకట్రావు తన అమ్మమ్మ కేతా వెంకమ్మ జ్ఞాపకార్థం గత విద్యా సంవత్సరంలో గణితంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు శనివారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా దాత వెంకట్రావును ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు వన సమారాధనలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం పరిధి రుస్తుంబాదలోని గాంధీబొమ్మ కూడలి సమీపాన అభ్యాస్ పాఠశాల ఆవరణలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి వన సమారాధన జరుగుతుందని ఆ సంఘ నాయకులు తెలిపారు. ★ మొగల్తూరులో జాతీయ రహదారి పక్కన ఉన్న లేఅవుట్‌లో ఆదివారం శెట్టిబలిజ, గౌడ వనసమారాధన నిర్వహించనున్నట్లు ఆ సంఘ మండల అధ్యక్షుడు మామిడిశెట్టి సత్యనారాయణ తెలిపారు.

తెగుళ్లపై నిర్లక్ష్యం వద్దు

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఏడీఆర్ సహదేవరెడ్డి

మార్టేరు, న్యూస్‌టుడే: తుపాను తర్వాత వరి చేలను ఎండాకు, మానుకాయ తెగుళ్లు ఆశిస్తున్నాయని.. వీటి విషయంలో రైతులు నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఇన్‌ఛార్జి ఏడీఆర్ బి.సహదేవరెడ్డి సూచించారు. నెల వారీ శిక్షణ, సందర్శన కార్యక్రమం స్థానిక పరిశోధన స్థానంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు సంచి రకమైన ఎంటీయూ 1426 ఎండాకు, అగ్గి తెగులుతో పాటు చలి ప్రభావాన్ని తట్టుకుంటుందన్నారు. క్షేత్ర పరిశీలనకు ఈ రకం వంగడాన్ని రైతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంటీయూ 1121, ఎంటీయూ 3626 రకాలను ఈ నెలాఖారు నాటికి పరిశోధన స్థానంలో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లలితసుధ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం డివిజన్‌లో 13 వేల ఎకరాల్లో కోతలు పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో ఈ నెలాఖారుకు పంట కోతకు వస్తుందని చెప్పారు.

మెరుగైన సేవలే లక్ష్యం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యంగా ఏపీ ఈపీడీసీఎల్ కృషి చేస్తోందని నరసాపురం ఈఈ కె.మధుకుమార్ పేర్కొన్నారు. పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపాన ఉన్న ఉపకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీపీ యంత్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు సంస్థ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు ఈ యంత్రాన్ని ఉపయోగించవచ్చని తెలిపారు. ఏడీఈ సీహెచ్.రామకృష్ణ, ఏఈ షేక్ బాజ్జీ, ఏఏవో హరిప్రియ పాల్గొన్నారు.

యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఈఈ మధుకుమార్

చోరీ సొత్తు స్వాధీనం

పెనుగొండ, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: గొలుసు చోరీ కేసును మూడు రోజుల్లోనే ఛేదించినట్లు పెనుగొండ ఎస్సై కె.గంగధరరావు శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 11న అపరిచిత వ్యక్తి మోటారు సైకిల్‌పై ఇలపర్రు వచ్చి స్థానికురాలు చేకూరి బంగారమ్మను చిరునామా అడుగుతూ ఆమె మెడలో ఉన్న 3 కాసుల బంగారు తాడును లాక్కొని పరారయ్యాడు. దీనిపై ఆమె పెనుగొండ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఐ విజయకుమార్ ఆధ్వర్యంలో పెనుగొండ, ఆచంట ఎస్సైలు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేసి మూడు రోజుల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కండ్రికోపేటకు చెందిన వాసంశెట్టి వీరబాబు ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించి అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇతడిపై గతంలో ఆత్రేయపురం, ద్వారకాతిరుమల, దెందులూరు, నగరం, పెరవలి పోలీస్‌స్టేషన్లలో కేసులున్నాయన్నారు. ఈ కేసును ఛేదించిన పోలీసులను ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అభినందించి రివార్డులు ప్రకటించినట్లు చెప్పారు. చోరీకి గురైన బంగారు గొలుసును శనివారం భీమవరంలో ఎస్పీ కార్యాలయంలో బంగారమ్మకు అందించినట్లు వెల్లడించారు.

బాధితురాలికి బంగారం గొలుసు అందజేస్తున్న ఎస్పీ

పత్రాలు లేని వాహనాలు.. ఆచంట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు కచ్చితంగా యజమాని పేరిట రిజిస్ట్రేషన్ అయి ఉండాలని సీఐ విజయకుమార్ అన్నారు. శనివారం తెల్లవారుజామున ఆచంట మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు సామూహిక తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని 8 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, కొత్త వ్యక్తుల కదలికలు అనుమానాస్పదంగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎస్సైలు వెంకటరమణ, గంగాధరరావు, స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగుతో ఇబ్బందులు

ఆచంట, న్యూస్‌టుడే: వీధుల్లో మురుగు సమస్యతో ఆచంట వేమవరం గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ శనివారం గ్రామంలో సంతకాలు సేకరించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతి ప్రతం అందించారు.

పెట్రోలు బంకుల్లో తనిఖీలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరులోని పలు పెట్రోలు బంకుల్లో తహసీల్దారు కె.రాజకిశోర్ శనివారం తనిఖీలు చేశారు. మరుగుదొడ్ల నిర్వహణ, వాహన చోదకులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఆయన నిర్వాహకులను ఆరా తీశారు.

జూద శిబిరంపై దాడి

మొగల్తూరు, న్యూస్‌టుడే: తూర్పుతాళ్లులో జూద శిబిరంపై శనివారం దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. వారి నుంచి రూ.13,630, మూడు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, JALEM JAYA SEELA, W/o Jalem John Sanjeeva Rao, D.No. 15-3-151, NTR Colony, Narasapur PIN.534275, West Godavari Dist. A.P. I have Changed my Name from PEETALA JAYA SEELA (Old name) To JALEM JAYA SEELA (New name). Hence forth I am being called JALEM JAYA SEELA W/o. Jalem John Sanjeeva Rao, For all purposes.

(c) eenadu

తాడేపల్లిగూడెం
• తాడేపల్లిగూడెం • తణుకు

9 రోజుల పాటు ఆధార్ ప్రత్యేక శిబిరాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలంలో ఈ నెల 17 నుంచి 26 వరకు ప్రత్యేక ఆధార్ నమోదు, నవీకరణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో శామ్యూల్ తెలిపారు. 17 నుంచి 19 వరకు ఆరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, 17, 18 తేదీల్లో అత్తిలి మదర్ మెర్సిల్లా పాఠశాల, 19 నుంచి 21 వరకు బల్లిపాడు మదనగోపాల ఆంగ్ల మాధ్యమ పాఠశాల, 20, 21లో అత్తిలి జడ్పీ బాలికోన్నత పాఠశాల, 22న అత్తిలి యాపిల్ స్కూల్, బల్లిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో, 24 నుంచి 26 వరకు అత్తిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 24, 25 మంచిలి జడ్పీ ఉన్నత పాఠశాలలో, 26న అత్తిలి ఇండియన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఉంటాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

'స్త్రీ శక్తి'కి చేయూతనివ్వండి

నిరసన తెలుపుతున్న నాయకులు

తణుకు, న్యూస్‌టుడే: స్త్రీ శక్తి పథకం అమలుతో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించి చేయూతనివ్వాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. శనివారం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు తణుకు యూనిట్ ఆధ్వర్యంలో డిపో ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు టీవీఎస్ మూర్తి మాట్లాడుతూ.. ఈ పథకం కారణంగా కార్మికులపై పని భారం పెరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల అదనపు సిబ్బంది అవసరం ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. నాయకులు నూకరాజు, శ్రీనివాస్, రామకృష్ణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? స్థానిక పశువుల ఆసుపత్రి నుంచి మహాలక్ష్మీ నగర్‌కు వెళ్లే రహదారి అధ్వానంగా మారి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - రవి, స్థానికుడు
✔ చర్యలు చేపడతాం. - ఏసుబాబు, పురపాలక కమిషనర్.
? యాగర్లపల్లి నిరాశ్రయుల భవనం వెనుక రోడ్డులో మురుగు బోదె నిండుకుని దుర్వాసన వస్తోంది. - రాఘవ, స్థానికుడు
✔ మురుగు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం. - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్
తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: ? కొమరవరం గ్రామం లక్ష్మీగణేశ్‌నగర్‌లో అంతర్గత రోడ్లు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నాం. వర్షమొస్తే రోడ్లు బురదమయమవుతున్నాయి.- దుర్గారావు, స్థానికుడు
✔ చర్యలు తీసుకుంటాం. - ఎన్‌కేఎం చిట్టి, పంచాయతీ కార్యదర్శి.

మైదానాల్లేక.. ఆటలాడలేక!
వసతుల కల్పనలో విఫలం అవస్థలు పడుతున్న విద్యార్థులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా కాలంలో పాఠశాలలకు మహర్దశ అని చెప్పి మైదానాల నిర్వహణ పూర్తిగా గాలికొదిలేశారు. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా మైదానాలు ఛిద్రమవుతున్నాయి. దట్టంగా గడ్డి మొలిచి అధ్వానంగా మారిపోయాయి. దీంతో విద్యార్థులు ఆడుకునేందుకు రైల్వే స్థలాల్లో సొంత ఖర్చులతో పిచ్‌లు తయారు చేసుకొని సాధన చేస్తున్నారు. గత ప్రభుత్వ ఐదేళ్లలో కనీస అవసరాలు కల్పించకపోవడంతో క్రీడాకారులకు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం మైదానాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

అత్తిలిలో బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం ఇలా..

అత్తిలి మండలంలో బాలికోన్నత పాఠశాల ఒక్కటే కావడంతో చుట్టు పక్కల గ్రామాల నుంచి వస్తుంటారు. సుమారు 400 మంది విద్యార్థులు ఉంటారు. మైదానం లేకపోవడంతో ఎంతో మంది క్రీడాకారులు మరుగున పడుతున్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న క్రీడల్లో పలువురు విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో మండలానికి చెందిన వారు ప్రతిభ చూపుతున్నారు.

నిర్వహణ లేక.. ఐదేళ్ల కాలంలో పాఠశాలలకు నిధులు కేటాయించకపోవడంతో సరైన నిర్వహణ లేక మైదానాలు అధ్వానంగా తయారయ్యాయి. తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో 26 జడ్పీ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 12 వేలకు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇది ఇలా ఉంటే పలు పాఠశాలల్లో అసలు మైదానాలే లేకపోవడం గమనార్హం.

నియోజకవర్గంలో.. నియోజకవర్గంలో తణుకు మండలంలో 10, ఇరగవరంలో 7, అత్తిలిలో 9 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిలో కొన్నింటికి మాత్రమే మైదానాలున్నాయి. వాటికీ సరైన నిర్వహణ లేకపోవడంతో అధ్వానంగా మారిపోతున్నాయి. కూటమి ప్రభుత్వం మైదానాలను అభివృద్ధి చేయాలని విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు. మైదానాల అభివృద్ధికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం. అని అత్తిలి ఎంఈవోలు రమేష్, ప్రసాద్ తెలిపారు.

శ్రీవారికి అభిషేకాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈడూరులోని వరాల వేంకన్న, అత్తిలి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని శ్రీభూ సమేత వేంకటేశ్వరుడికి, ఉరదాళ్లపాలెంలో శ్రీభూ సమేత వేంకటేశ్వరుడికి శనివారం ఆలయ అర్చకులు శేఖరాచార్యులు, సత్యనారాయణాచార్యులు, హనుమంతాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని వేకువ జామునే సుప్రభాత సేవతో మేల్కొలిపి.. ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం రకరకాల పుష్పాలు, తులసి మాలలు, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

సామూహికంగా సత్యదేవుడి వ్రతం

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి వేణుగోపాల స్వామి ఆలయంలో కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు శనివారం నిర్వహించారు. 57మంది దంపతులు పాల్గొని పూజలు చేశారు. గ్రామానికి చెందిన చెన్నా గాంధీ దంపతులు అన్న సమారాధన చేశారు. ఈవో కొమ్మిరెడ్డి సూర్యనారాయణ, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ సత్యనారాయణ, కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొని సేవలందించారు.

వైద్య శిబిరానికి స్పందన

తణుకు, న్యూస్‌టుడే: స్థానిక మహిళా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గోటేరులో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం ముళ్లపూడి మెమోరియల్ ఆసుపత్రి సహకారంతో గైనిక్, ఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ వైద్యులు దొమ్మేటి కృష్ణ మధుకర్, గొల్లప్రోలు ప్రియాంక రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

డిసెంబర్ 13న జాతీయ లోక్‌అదాలత్

పాల్గొన్న జడ్జి సికిందర్ బాషా తదితరులు

తాలూకాఫీసు కూడలి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: డిసెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా పేర్కొన్నారు. స్థానిక అదనపు జిల్లా కోర్టులో జడ్జిల సమక్షంలో న్యాయవాదులతో సమావేశం అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. కేసుల రాజీకి కక్షిదారులు సహకరిస్తే సమయం, సొమ్ము ఆదా అవుతాయన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సూర్యకిరణ్‌శ్రీ, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.లలితాదేవి, రెండో అదనపు జిల్లా జడ్జి ఈ.అన్నామణి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంచుదాం

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: అందరిని చదివించాలన్నదే సమగ్ర శిక్షా లక్ష్యమని జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త పి.శ్యాంసుందర్ అన్నారు. పెంటపాడు పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగ పిల్లలను ప్రత్యేకంగా చూడొద్దని, మనోధైర్యాన్ని ఇస్తే వారు కూడా అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. దివ్యాంగ పిల్లలకు టీచింగ్, లెర్నింగ్ కిట్లు అందజేశారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి రఘునాథరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఎంఈవో రామకృష్ణ, ఎంపీడీవో ప్రసాద్, సహిత విద్యా సమన్వయకర్త శ్రీనివాసరావు, ప్లానింగ్ సమన్వయకర్త సుబ్రహ్మణ్యం, భవిత పాఠశాలల ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాలు అందుకున్న వారితో అధికారులు

పరిశ్రమలు.. ఉపాధికి చిహ్నాలు

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పరిశ్రమలు ఉపాధికి చిహ్నాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెదతాడేపల్లిలో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించిన తుషార్ జీటీ పప్పు పరిశ్రమను శనివారం ప్రారంభించారు. పరిశ్రమ వ్యవస్థాపకుడు బండారు బెనర్జీ బాబును అభినందించారు.

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీనివాస్

సొమ్ము రికవరీ

తణుకు, న్యూస్‌టుడే: 'అహర్నిశల కష్టం ఆర్జిత పాలు' శీర్షికన ఈ నెల 14న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. 19, 27 వార్డులకు సంబంధించి ఆరుబోయిన, వైఎస్ రాజీవ్ స్వయం సహాయక లావాదేవీలు సక్రమంగా లేనట్లు గుర్తించామన్నారు. ఇందులో భాగంగా ఒకరి నుంచి రూ. 1.50, మరొకరి నుంచి రూ. 2.10 లక్షలు రికవరీ చేశామని, మిగిలిన సొమ్ము త్వరితగతిన రికవరీ చేస్తామని.. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నామని సిటీ మిషన్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

కోతులు పట్టారు

కథనాలకు స్పందన

తణుకు, న్యూస్‌టుడే: 'తణుకు వానరాలతో వణుకు' శీర్షికన ఈ నెల 4న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం పైడిపర్రు, సజ్జాపురం ప్రాంతాల్లో కోతులను కొందరి సాయంతో పట్టుకుని.. అటవీ ప్రాంతాల్లో తీసుకెళ్లి విడిచి పెడతామన్నారు. సూర్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన

ఇరగవరం, న్యూస్‌టుడే: పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని ఇన్‌ఛార్జి ఎంపీడీవో రంగయ్య రెడ్డి అన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో భాగంగా ఇరగవరంలో శనివారం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం ర్యాలీ చేశారు.

ఇరగవరం: ర్యాలీ చేస్తున్న అధికారులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్: ప్రజల ఆరోగ్యమే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమ లక్ష్యమని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సోమేశ్వరరావు తెలిపారు. ఆరుగొలనులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజాశ్రీనివాస్, ఎమ్ఆర్‌సీ రవికిరణ్, వర్క్ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తణుకు: స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా తణుకులోని ఎస్సీఐఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఏడుకొండలు అధ్యక్షతన వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేస్తామని కళాశాల సిబ్బంది, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

సత్యనారాయణకు సత్కారం


సత్కరిస్తున్న బాబ్జీ, శ్రీధర్ తదితరులు

సుబ్బారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణం బుద్ధా కాలనీలో నందు బీసీల కళాక్షేత్రం వ్యవస్థాపకుడు బుద్దాల వెంకటరామారావు ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు చైర్మన్ ముత్యాల వీర వెంకట సత్యనారాయణను శుక్రవారం సత్కరించారు. ముఖ్య అతిథిగా భవన నిర్మాణ, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్నీవీసు కృష్ణమోహన్, ఆర్యవైశ్య సంఘ డైరెక్టర్ పద్మనాభుని మురళి, మండలాధ్యక్షుడు పరిమి రవికుమార్, నాయకులు బుర్ల వెంకన్న, కొల్లి రమావతి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు
H.M. OP 21/2023
Between:
Ravi Srinivasa Rao ...Petitioner
Ravi Kanaka Durga @ Achanta Kanaka Durga ...Respondent
To,
Ravi (Achanta) Kanaka Durga, W/o. Srinivasa Rao, D/o. Achanta Satyanarayana, Near Vinayaka Temple, End of Andhra Sagar Colony, Tanuku, W.G.Dist.,
పై నెంబరు పిటీషనరు విడాకులు నిమిత్తం దాఖలు చేసికొనియున్నారు. సదరు గ్రంథములో మీకు నోటీసు అమలు జరుగుటకు, ఎన్నిసార్లు Proces కట్టినను, తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నందున యీ ప్రకటన యివ్వడమైనది.
కావున మీరు ది.17-11-2025వ తేదీన, ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
సం/- మానుకొండ టోని
పిటీషనరు తరపు అడ్వకేట్
తణుకు, తణుకు. సెల్ : 98487 56813
ది.13-11-2025

పాల్గొన్న శ్రీదేవి, నాగబాబు తదితరులు

బిర్సా ముండాకు నివాళులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన పోరాట యోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా శనివారం కె.సముద్రపు గట్టులో భాజపా జిల్లా, మండలాధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి, మామిడిశెట్టి నాగబాబు ఆధ్వర్యంలో బిర్సాముండా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తోట త్రిమూర్తులు, రామిశెట్టి అయ్యప్ప, బండి సోమేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి డిప్యూటీ ఎంపీడీవోగా పని చేసిన ఉండ్రాజవరం మండలం చివటం పంచాయతీ కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ అత్తిలి ఎంపీడీవోగా ఉద్యోగోన్నతిపై శనివారం బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. కార్యదర్శులు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మండలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

కుష్ఠుపై అప్రమత్తత అవసరం

మాట్లాడుతున్న హర్ష

వెంకట్రామన్నగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సిబ్బందికి కుష్ఠు వ్యాధిపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని వైద్యాధికారి శ్రీహర్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి సర్వే నిర్వహించాలని, కేసులు గుర్తిస్తే ఆరోగ్య కేంద్రానికి పంపాలని ఆయన తెలిపారు. సీహెచ్‌వో సూర్యకాంతం, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ అధికారుల ప్రదర్శన

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

జగన్నాథపురం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మండలంలోని జగన్నాథపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బాలబాలికల హక్కులు, విద్యపై అవగాహన కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. విద్యార్థులకు చదువు ఆవశ్యకతను వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లోకి చొరబడి దాడి.. నలుగురిపై కేసు

కడియద్ద(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పాత గొడవల నేపథ్యంలో తాడేపల్లిగూడెం మండలం కడియద్దలో ఓ వ్యక్తి ఇంట్లో చొరబడి దాడి చేసిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేశామని తాడేపల్లిగూడెం పోలీసులు శనివారం తెలిపారు. బాధితుడు కోటిపల్లి సుబ్బారావు కథనం మేరకు.. పాత గొడవలు నేపథ్యంలో గ్రామానికి చెందిన కోటిపల్లి జోగేశ్వరరావు, పసుమర్తి బాలకృష్ణ, గుగ్గిలపు సురేశ్, కోటిపల్లి సురేశ్ దాడి చేశారన్నారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు హెచ్‌సీ ఎండీ జిలానీ కేసు నమోదు చేశారన్నారు.

అల్లుకుపోయిన నిర్లక్ష్యం

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: స్థానిక సత్యవతి నగర్ సమీపాన ప్రధాన రహదారి ఆనుకుని విద్యుత్తు స్తంభం చుట్టూ పిచ్చి మొక్కలు, తీగలు అల్లుకుపోయాయి. స్తంభంపై వరకు తీగలు పెరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తోన్నాయి. చిన్నపాటి వర్షం వచ్చినా, గాలి వీచినా విద్యుత్తు సరఫరా నిలిచి పోతుంది. మూగజీవాలు, చిన్న పిల్లలు అటుగా వెళ్తే ప్రమాదం చోటు చేసుకునే అవకాశముందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

హారికది ముమ్మాటికీ రాజకీయ హత్యే: తెదేపా

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో హత్యకు గురైన ముళ్లపూడి నాగహారిక కేసులో అప్పటి వైకాపా నేతల హస్తముందని, ముమ్మాటికీ ఇది రాజకీయ హత్య అని తెదేపా నేతలు ధ్వజమెత్తారు. శనివారం స్థానిక కూటమి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తేతలి సొసైటీ అధ్యక్షుడు మట్టా వెంకట్, హారిక బంధువు ముళ్లపూడి సతీష్ మాట్లాడారు. నాగ హారిక హత్య జరిగినప్పుడు అనుమానితులైన ముళ్లపూడి రూప, తండ్రి ముళ్లపూడి శ్రీనులు పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లిన అరగంటలోనే ఇంటికి పంపించేశారన్నారు. కేసును మాఫీ చేసేందుకు అప్పటి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు వెనుక ఉండి పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చారని ఆరోపించారు. ఇందుకు సంబంధించి సుమారు రూ.50 లక్షలు చేతులు మారాయన్నారు. పోస్టుమార్టం రిపోర్టు నివేదికలు వచ్చినప్పటికీ అప్పటి అధికార పార్టీ ప్రలోభాలతో బయట పెట్టనీయకుండా అడ్డుకున్నారని అన్నారు. సంఘటన జరిగిన తర్వాత దాదాపు రెండేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు ఈ కేసులో ఫోరెన్సిక్ నివేదిక బయట పెట్టలేదని ప్రశ్నించారు. అప్పట్లో వ్యవస్థలను ప్రలోభ పెట్టారు కనుకే ప్రస్తుతం హైకోర్టును ఆశ్రయించి పోస్టుమార్టం, ఫోరెన్సిక్ నివేదికలు బయట పెట్టడంతో హత్య కోణం బయటపడిందని అన్నారు.

మురికి కూపంలా.. డీఎస్ చెరువు..

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సుబ్బారావుపేట ఏరియాలోని డి.ఎస్. చెరువు చెత్త, చెదారం, పిచ్చి మొక్కలు, నాచుతో అధ్వానంగా తయారైంది. మున్సిపాలిటీ వారు చెరువును శుభ్రం పరిచి చుట్టూ కంచె వేసి చెత్త చెరువులో పడేయొద్దని హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేశారు. కానీ పరిసర ప్రాంత ప్రజలు ఇంట్లోని వ్యర్థాలను వేస్తూనే ఉన్నారు. ఈ ప్రాంతంలో సీసీ కెమెరాను ఏర్పాటు చేయాలని, చెత్త వేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. చెరువును మున్సిపల్ అధికారులు, దాతల సహకారంతో బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

హైదరాబాద్‌కు ఏసీ స్లీపర్ బస్సు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు నుంచి హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్‌కు రోజూ వెన్నెల ఏసీ స్లీపర్ నూతన సర్వీసును ఏర్పాటు చేసినట్లు తణుకు డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 4933 సర్వీసు నెంబరుతో రాత్రి 9:30 గంటలకు తణుకు నుంచి, 4934 సర్వీసు నెంబరుతో బీహెచ్‌ఈఎల్ నుంచి రాత్రి 9:45 గంటలకు బయలుదేరుతుందని తెలిపారు. టికెట్ ధర రూ.1430 అని పేర్కొన్నారు.

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)
E.P.No.12/2025 in O.S.No.149/16
బిట్వీన్ :
గుత్తుల శ్రీనివాసు .....D.H.R
And
కొండా వీరాస్వామి (Died) వగైరా ...J.D.R's
3వ J.D.R కొండా పోతురాజు S/o.(Late) వీరాస్వామి, D.No.16-146, పాతసబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసు ఎదురుగా, అత్తిలి (గ్రామం) ప.గో.జిల్లా.
D.H.R అయిన గుత్తుల శ్రీనివాసు జె.డి.ఆర్.లైన మీపై తనఖా బాకీ వసూలు నిమిత్తం E.P.12/2025 దాఖలు చేసియున్నారు. 3వ J.D.R అయిన మీరు కోర్టు వారి E.P. సమనులు అమలు జరుగుటకు ఎన్నిసార్లు ప్రాసెస్ కట్టిననూ మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా చేయుచున్నందున ఈ ప్రకటన యివ్వడమైనది.కావున మీరు శ్రీ పై కోర్టు వారి ఎదుట ది.21.11.2025వ తేదిన ఉ॥10.30 గం॥ల స్వయంగాగాని.ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది.
చింతపల్లి నాగేశ్వరరావు
D.H.R తరుపు అడ్వకేట్
తణుకు.సెల్ : 99494 76923

తణుకు, న్యూస్‌టుడే: పుస్తకాలు మన నేస్తాలని, పుస్తక పఠనం మనసుకు ఎంతో ఆనందం కలుగజేస్తుందని ప్రముఖ న్యాయవాది గుడిమెట్ల వీర్‌రెడ్డి అన్నారు. స్థానిక పురుషుల గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ★ పట్టణంలోని మహిళా శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు ఆలపాటి లక్ష్మీదేవి మాట్లాడారు.

తాడేపల్లిగూడెం: సత్యనారాయణకు జ్ఞాపిక అందజేస్తున్న శ్రీనివాసరావు

పుస్తకాలు మన నేస్తాలు

ఇరగవరం: రేలంగి, ఇరగవరం శాఖా గ్రంథాలయాల్లో శనివారం పత్రికలు, పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

తాడేపల్లిగూడెం వన్‌టౌన్: స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైనం సత్యనారాయణ పాల్గొని పుస్తక ప్రదర్శనను ఆవిష్కరించి మాట్లాడారు. ఆయనకు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు జ్ఞాపికను అందజేశారు. తాడేపల్లిగూడెం సీనియర్ జర్నలిస్టు యుద్ధనపూడి సూర్యనారాయణమూర్తి జయంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు, ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులను సత్కరించారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సహకార రంగం ద్వారా విశేష సేవలందించడం జరుగుతుందని సహకార సంఘం సబ్ డివిజనల్ అధికారి రామలక్ష్మి, ఏపీ స్టేట్ సహకార సంఘం, విజయవాడ డివిజన్ అధికారి రంగరాజు అన్నారు. శనివారం పాలూరు గ్రామంలోని సహకార సంఘ భవనంలో అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరణ చేశారు. సంఘ భవన స్థల దాతల విగ్రహాలకు పూలమాలలు నివాళులర్పించారు. ✧ ఆరవల్లి గ్రామ శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

తణుకు: పుస్తక పఠనంలో బాలబాలికలు

SRI VASAVI ENGINEERING COLLEGE
(An Autonomous Institute Permanently Affiliated to JNTUK, Kakinada)
(Approved by AICTE, New Delhi & Re-accredited by NAAC with 'A' Grade)
Pedatadepalli, TADEPALLIGUDEM-534 101. W.G. Dist. (A.P.) INDIA
Ph.Nos.: 08818-284355, 94400 72234 Web: www.srivasaviengg.ac.in
APPGECET SPOT & CAT 'B' ADMNS. NOTIFICATION (2025-26)
M.TECH. FULL TIME PROGRAMME IN EEE, MECH, ECE & CSE
A few left over seats in M.Tech. (Power Electronics & Power Systems / Thermal Engineering / Embedded Systems & VLSI / Computer Science) are available for institutional spot admissions & Category 'B' Admissions of APPGECET-2025.
Candidates who have not taken admission in where so far can attend for institutional spot admissions along with all original certificates & tuition fee amount on or before 18-11-2025. Admissions will be made as per the rules and guidelines given by the Convenor, APPGECET-2025 & APSCHE.
Ch.V.V.Subba Rao, B.Sc., Secretary & Correspondent

తణుకు అభివృద్ధికి మార్గదర్శి వైటీ రాజా

తణుకు, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే దివంగత వైటీ రాజా మార్గదర్శకత్వం చూపించారని రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) సభ్యుడు మంత్రిరావు వెంకటరత్నం అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో వైటీ రాజా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైటీ రాజా రాజకీయాల నుంచి వైదొలగుతూ మంచి విలువలున్న ఆరిమిల్లి రాధాకృష్ణను పరిచయం చేశారన్నారు. రాజకీయ పరంగా ఎంతో మందిని తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ★ తణుకు ప్రాంత ప్రజల హృదయాల్లో చెరిగిపోని ముద్ర వేసుకున్న నేత వైటీ రాజా అని రాష్ట్ర భాజపా అధికార ప్రతినిధి ముళ్లపూడి రేణుక అన్నారు. దివంగత వైటీ రాజా వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించి ఆమె మాట్లాడారు.

నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

వినూత్న ఆలోచనలపై దృష్టి

ఏపీనిట్ (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: విద్యార్థులు వినూత్న ఆలోచనలపై దృష్టి పెడితేనే కొత్త ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటాయని హైదరాబాద్ ఐఐటీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి చంద్రశేఖర్ శర్మ సూచించారు. నిట్‌లోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్రమ్ ఎర్త్ టు మార్స్ మైనీరింగ్ మెటల్ సీవోటు బ్యాటరీ సొల్యూషన్స్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం వాడుతున్న లిథియం అయాన్ బ్యాటరీకు ప్రత్యామ్నాయంగా మెటల్ సీవోటూ బ్యాటరీలపై పరిశోధనలు చేస్తున్నామన్నారు. అనంతరం చంద్రశేఖర్ శర్మను రిజిస్ట్రార్ పి. దినేశ్ శంకర్ రెడ్డి, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి వినోద్ కుమార్ సత్కరించారు. డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ రవికిరణ్ శాస్త్రి, సురేంద్ర, సుదర్శన దీప తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న చంద్రశేఖర్ శర్మ

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తాం: ఎమ్మెల్సీ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. శనివారం అత్తిలి రామన్నపేట పాఠశాలలో నిర్వహించిన మండల నూతన కౌన్సిల్ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న మండల ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు అప్పలరాజును అభినందించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయరామరాజు, రామభద్రం, జిల్లా కోశాధికారి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ అత్తిలి మండలం ఉపాధ్యాయ నూతన సంఘం అధ్యక్షుడిగా రమేశ్, ఉపాధ్యక్షుడిగా అప్పలరాజు, ప్రధాన కార్యదర్శిగా వెంకట్రావులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన సంఘ సభ్యులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అభినందనలు తెలిపారు.

కీ॥శే॥ ముళ్ళపూడి లీలావతి గారు
W/o. (లేటు) ముళ్లపూడి ముత్తయ్యగారు
జననం: 05-10-1938 మరణం: 4-11-2025

శ్రద్ధాంజలి
మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మా జీవితాలకు బంగారు బాటలు పరిచిన మా ఇంటిదైవం
శ్రీ ముళ్ళపూడి లీలావతి గారు
మమ్ములను వీడి స్వర్గస్తులైనారు.
వారి పవిత్రాత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ...
కుమారులు: ముళ్ళపూడి రామప్రసాద్, ముళ్ళపూడి సీతారామయ్య
కోడళ్ళు: సాయిరత్నకుమారి, సత్యవాణి
కుమార్తె: కట్టా పుష్పావతి
అల్లుడు: కట్టా రవీంద్రబాబు
మనుమలు: K.సుశీల్ దీపక్ - ప్రియాంక
M.సాయిభరత్, M.రఘురామ్, M.చైతన్య ప్రసాద్
మనుమరాండ్రు: Y.ప్రవీణ్‌తేజ - శ్రీదివ్య
Ch.సాయి ప్రేమ్‌దీప్ - జ్ఞాన రిషిత
మునిమనుమలు: Y.మోహిత్ సుహాస్ ధోని, K.త్రిస్థ
పెద్దకార్యం: 16-11-2025 ఆదివారం తణుకు-పాతవూరు ముళ్ళపూడి వారి వీధిలో ఉన్న మా స్వగృహమునందు జరుగును.

కాన్వాస్‌పై ఓ చిత్రకారుడి కుంచె నుంచి జాలువారిన చిత్రంలా కనిపిస్తున్నది ఆకాశం. కొండాపురం మండల కేంద్రం శివారులో శనివారం రంగులద్దుకుని ఇలా కనిపించింది. సూర్యుడు అస్తమిస్తుండగా.. ఎరుపు, నలుపు రంగులోకి మారిన పరిసరాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' తన కెమెరాలో బంధించింది.

- న్యూస్‌టుడే, కొండాపురం

కొసిరి తినిపిస్తే ఉపాధి

చిరు ధాన్యాల ఉత్పత్తుల తయారీపై శిక్షణ

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: ఒకప్పుడు జొన్నలు, రాగులు, కొర్రలు, అండు కొర్రలు, సామలు, ఊదలు, అరికలు, బరికెలే ప్రధాన ఆహార పదార్థాలు. ఆ తర్వాత పరిస్థితులతో పాటే తీసుకునే ఆహార పదార్థాలూ మారాయి. కొత్త రోగాలు పుట్టుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో చిరుధాన్యాల వినియోగం మళ్లీ పెరిగింది. వీటి ఉపయోగాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వమూ నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం ఐకార్ కింద నాబార్డ్ ఆర్థిక సాయంతో చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

- చిరుధాన్యాలను ఎలా ఉపయోగించుకోవచ్చు.. ఎలాంటి ఉత్పత్తులు(తినుబండారాలు) తయారు చేసుకోవచ్చనేది కేవీకేలో శిక్షణ ఇస్తారు. మూస పద్ధతిలో కాకుండా నేటి తరం అభిరుచులకు అనుగుణంగా తినుబండారాల తయారీ విధానం నేర్పిస్తారు. ప్రతి 15 రోజులకు 25 నుంచి 30 మంది చొప్పున దాదాపు పది బృందాలకు శిక్షణ ఇవ్వనున్నారు.
- 35 ఏళ్లలోపు నిరుద్యోగ యువత, గృహిణులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, ఎన్జీవోలు, రైతు ఉత్పత్తిదారు సంఘాల ప్రతినిధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు శిక్షణకు హాజరుకావచ్చు.
- వ్యాపారం చేసుకునే వారూ హాజరై మెలకువలు నేర్చుకోవచ్చు.
- శిక్షణ అనంతరం ఆర్థిక స్థోమత లేని వారికి సదరు కేంద్రంలో ఉన్న యంత్రాలపై ఉత్పత్తుల తయారీకి అవకాశం కల్పిస్తారు.

నేర్పుతాం.. మెలకువలు తెలుపుతాం..

చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం ఎదురుగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో ఇన్క్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే ముగ్గురు సిబ్బందిని ప్రభుత్వం నియమించింది. కొద్ది రోజుల్లో శిక్షణ ప్రారంభమవుతుంది. అనేక రకాల ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇస్తాం. మార్కెటింగ్‌పై మెలకువలు నేర్పుతాం.

- ప్రశాంతి, సామాజిక విజ్ఞాన విభాగ శాస్త్రవేత్త, కేవీకే, కడప

బుల్లిపెట్టెలో బూచోళ్లు

భయపెట్టి కొట్టేశారు రూ. కోట్లు

- వేంపల్లెకు చెందిన వీరారెడ్డి అనే విశ్రాంత ఎంఈవో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. ఓ కేసులో చిక్కుకున్నారంటూ భయపెట్టారు. ఆ తర్వాత అరెస్టు చేయకుండా ఉండాలంటే డబ్బు ఇవ్వాలన్నారు. ఫిబ్రవరి నుంచి సెప్టెంబరు వరకు రూ. 30 లక్షలు నగదు దోచారు. చివరికి అతను అసలు విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు.
- ప్రొద్దుటూరుకు చెందిన ఓ విశ్రాంత ఉద్యోగి డిజిటల్ అరెస్టుకు భయపడి రూ. 2 లక్షలు సమర్పించుకున్నారు. అయినా వేధింపులు ఆగకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడ్డారు.

పోలీసులు జప్తు చేసిన ఏటీఎం, పాన్‌కార్డులు, బ్యాంకు, పాస్‌పుస్తకాలు

నేరం	ఫిర్యాదులు	నష్టపోయిన నగదు
పెట్టుబడి	331	12,54,61,760
యూపీఐ–లింక్స్	204	2,11,17,041
నకిలీ రుణ యాప్‌లు	198	29,15,733
ఉద్యోగాల పేరుతో	180	1,00,98,517
క్రెడిట్, డెబిట్ కార్డుల ఓటీపీ చెప్పాలంటూ	122	56,41,475
ఏపీకే ఫైల్స్	101	43,48,753
హనీట్రాప్	65	18,73,253
డిజిటల్ అరెస్టులు	28	5,24,41,659
యాప్స్	28	3,20,200
ఇతరత్రా మోసాలు	586	4,52,90,765
	1,843	22,42,18,391

(2025 జనవరి నుంచి అక్టోబరు వరకు నమోదైన సైబర్ నేరాలు)

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానాన్ని నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. కొత్త తరహా నేరాలకు పాల్పడుతున్నారు. తాజాగా డిజిటల్ అరెస్టు పేరిట భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నకిలీ పోలీసులు, కార్యాలయాలను చూపించి బెంబేలెత్తిస్తున్నారు. నిజానికి డిజిటల్ అరెస్టులు అనేవి లేకున్నా.. ఫోన్లు చేసి కేసులంటూ బెదిరించి కాసులతో జేబులు నింపుకొంటున్నారు. ఈ తరహా నేరాల్లో జిల్లా వాసులు గణనీయంగా నష్టపోతున్నారు. ఈ విషయమై ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. ఎవరైనా ఫోన్లు చేసి భయపెడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలని, లేదంటే డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు.

రామణీయం.. శిల్పకళా చాతుర్యం

ఒంటిమిట్ట కోదండ రామాలయం అపురూప కళా వైభవానికీ తలమానికంగా నిలుస్తోంది. రామాయణ ఘట్టాలతో పాటు పలు ఉదంతాలను తెలుపుతూ ఇక్కడ అందంగా మలచిన శిల్పాలు అనేకం ఉన్నాయి. వీటిలో ప్రధాన ముఖ ద్వారం తూర్పు గోపురం నుంచి లోపలికి వెళ్లే భక్తులు ఎడమ చేతి వైపున ఉండే ఓ శిల్పాన్ని చూసి ఆశ్చర్యచకితులవుతుంటారు. చాతుర్యానికి ముగ్ధులవుతుంటారు. ఓ వైపు కీర్తికి.. మరోవైపు ఐశ్వర్యానికి ప్రతీకలుగా నిలిచే ఏనుగు, కామధేనువు విగ్రహాల తలలు ఒకదానినొకటి పెనవేసుకున్నట్లుంటుంది. చేతిని అడ్డు పెట్టి ఒకవైపు చూస్తే ఐరావతం., మరోవైపు అయితే కామధేనువు దర్శనమిస్తాయి. భక్తులు వీటిని తిలకిస్తూ స్వీయ చిత్రాలు తీసుకోవడానికి ఉత్సాహం చూపుతుంటారు.

- ఈనాడు, కడప, న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

కర్రసాములో చిచ్చర పిడుగులు

పట్టుమని పదేళ్లు కూడా లేని పలువురు చిన్నారులు తమకంటే ఎత్తున్న కర్రలతో విన్యాసాలు చేస్తూ కనిపిస్తున్న ఈ చిత్రం కడప నగరం పోలీసు మైదానంలోనిది. ఆత్మరక్షణకు ఉపయోగపడే కర్రసామును పిల్లలకు నేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. పిల్లలు కూడా పట్టుదలగా సాధన చేస్తున్నారు. జయచంద్ర అనే వ్యక్తి పురాతన ఆత్మ రక్షణ విద్యల్లో ఒకటైన కర్రసామును నేర్పుతూ చిన్నారులను నిష్ణాతులుగా మలిచేందుకు ప్రయత్నిస్తున్నారు.

- న్యూస్‌టుడే, కడప(చిన్నచౌకు)

రంగులద్దుకున్న ఊహలు

విద్యార్థులు గీచిన చిత్రాలను పరిశీలిస్తున్న వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య పద్మ



వైవీయూ(కడప), న్యూస్‌టుడే: 'ఇంక్ ఏ' పేరుతో కడప నగర సమీపంలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రింట్ మేకింగ్ వర్క్‌షాప్ వారం రోజులపాటు సందడిగా నిర్వహించారు. విద్యార్థులు చూడచక్కగా రూపొందించిన చిత్రాలను ఇందులో ప్రదర్శించారు. లలిత కళల శాఖ విభాగాధిపతి డాక్టర్ మృత్యుంజయరావు నేతృత్వంలో రంగులు మేళవించి తీర్చిదిద్దిన చిత్రాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనను వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్యులు కృష్ణారెడ్డి, ప్రముఖ ప్రింట్ మేకింగ్ నిపుణుడు చలపాక అప్పలాచారి, అధ్యాపకులు తదితరులు తిలకించారు.

వెండి తెరపై దసరా సంబరం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: బంగారం వ్యాపారంలో రెండో ముంబయిగా పేరొందిన ప్రొద్దుటూరు.. దసరా ఉత్సవాల నిర్వహణలో మైసూరుతో పోటీ పడుతుంటుంది. ఇక్కడ నిర్వహించే దసరా సంబరాలంటే ఎంతో ప్రసిద్ధి. మొత్తం పదకొండు రోజులపాటు కనులపండువగా నిర్వహిస్తుంటారు. ఈ విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని కొందరు యువకులు భావించారు. లఘు(డాక్యుమెంటరీ)చిత్రంగా రూపొందించి వెండి తెరపై ప్రదర్శనకు విడుదల చేశారు.

- ప్రొద్దుటూరుకు చెందిన వలపల ప్రేమ్‌కుమార్ అనే యువకుడు ఇక్కడ అంబరాన్నంటేలా నిర్వహించే నుంచి దసరా ఉత్సవాలను చిన్నప్పటి చూస్తూ పెరిగారు. తాను చూసిన దృశ్యాలు.. విన్న గాథలు ప్రపంచానికి చాటిచెప్పాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు మరికొందరు తోడయ్యారు. దర్శకుడిగా తుమ్మా కృష్ణమురళీ, సంగీత దర్శకుడి యశ్వంత్‌నాగ్ అనే వారి తోడ్పాటుతో 'ప్రొద్దుటూరు దసరా' అనే లఘుచిత్రాన్ని నటీనటుల సాయంతో చిత్రీకరించి థియేటర్లలో ప్రదర్శించారు.
- పదకొండు రోజుల పాటు అమ్మవారిశాలలోని కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో చేపట్టే పూజలు, అలంకరణల విశిష్టతను వివరించారు.
- పట్టణంలోని సంస్కృతి సంప్రదాయాలు, సందర్శించదగిన ప్రదేశాలు, వస్త్ర, బంగారు వ్యాపారాల వంటి విశేషాలను కళ్లకు కట్టినట్లు చూపారు. ప్రొద్దుటూరు పేరుతో ఓ పాటనూ చిత్రీకరించారు.
- దసరా అంటే ఒక పండగనే కాకుండా పట్టణ వాసుల ఐకత్యకు చిహ్నంగా చూపారు.

లఘు చిత్రాన్ని రూపొందించిన యువకులు.. నటీనటులు

గెలుపు పొందే వరకూ లేదు అలుపు

అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న యువకులు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: పరుగుల్లో జమైకా క్రీడా దిగ్గజం ఉసేన్ బోల్ట్ ఓ సంచలనం. ఒలింపిక్స్‌లో రికార్డులు అతనికి పాదాక్రాంతం. ఆ స్ఫూర్తితో మన జిల్లాకు చెందిన యువకులూ ఇప్పుడు పరుగులు తీస్తున్నారు. నాలుగేళ్లుగా సాధన చేస్తూ అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నారు. ఒక పక్క పేదరికంతో కష్టాలు ఎదురైనా.. .. మరోవైపు ప్రతిభతో అధిగమిస్తూ రాష్ట్రస్థాయిలో పతకాలు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఇటీవల బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

- ఆవుల సాయి ప్రశాంత్‌ది కడప నగరం ఎన్టీఆర్ నగర్. కమలాపురంలోని పీవీఎస్ఆర్ఎం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. నాన్న నారాయణ ఆటో డ్రైవర్. అమ్మ నారాయణమ్మ టైలర్. నాలుగేళ్లుగా కడపలోని డీఎస్ఏలో సాధన చేస్తున్నాడు. ఇప్పటికి రాష్ట్రస్థాయిలో జిల్లా తరఫున పదకొండు సార్లు ప్రాతినిధ్యం వహించాడు. ఎనిమిది పతకాలు సాధించాడు. మూడుసార్లు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకూ ప్రాతినిధ్యం వహించాడు. 2023 స్కూల్ గేమ్స్ అండర్-17 విభాగంలో జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం పొందాడు.

- బొంతా సాయిది అట్లూరు మండలం కమలకూరు గ్రామం. కమలాపురంలోని పీవీఎస్ఆర్ఎం కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. నాన్న శివయ్య. పదేళ్ల క్రితమే మరణించారు. అమ్మ సావిత్రమ్మ వ్యవసాయ కూలీ. నాలుగు సంవత్సరాలుగా పరుగు పోటీల్లో రాణిస్తున్నాడు. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో ఏడుసార్లు ప్రాతినిధ్యం వహించి 13 పతకాలు సాధించాడు. జాతీయ స్థాయిలో నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించి ఒక కాంస్య పతకం పొందాడు. భారతదేశం తరఫున ఒలింపిక్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తానని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. ఆ దిశగా శ్రమిస్తున్నాడు.

ముక్కంటి.. అక్రమాన్ని చూడకుంటివి!



ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు నడిబొడ్డున ఉన్న శివాలయం. జిల్లాలో గ్రేడ్-1 దేవాలయాల జాబితాలోని వాటిలో ఇదొకటి. ఈ దేవస్థానం ఆస్తులపై కొందరు కన్నేశారు. ఇష్టారీతిన వ్యవహరిస్తూ జేబులు నింపుకొంటున్నారు. కొందరు గదులను అద్దెకు తీసుకొని సబ్ లీజుకిచ్చి ఆదాయం పొందుతున్నారు. అదే సమయంలో దేవాలయానికి చెల్లించకుండా ఎగవేస్తున్నారు. మరికొందరు టెంకాయల పాట పాడి బకాయిలను ఎగ్గొడుతున్నారు. ఆలయ భూముల నుంచి ఆదాయం పొందుతూ శివునికి చెల్లించకుండా గండి కొడుతున్నారు. వైకాపా హయాంలో నియమించిన ఆలయ ఛైర్మన్ ఈ విషయంలో మరింత దారుణంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఆలయాభివృద్ధి పేరుతో రూ. లక్షలు వసూలు చేశారనే అభియోగాలూ ఎదుర్కొంటున్నారు.

- ఆలయానికి సంబంధించి మొత్తం 47 వరకు గదులున్నాయి. వీటికి డిమాండ్ ఎక్కువ. దక్కించుకున్న వారిలో కొందరు అద్దెలు చెల్లించడం లేదు. మాజీ కౌన్సిలర్ ఒకరు గదిని పొందారు. ఆ తర్వాత ఇతరులకు లీజుకిచ్చి ఆదాయం పొందుతున్నాడు. అదే సమయంలో దేవస్థానానికి బకాయిలు చెల్లించడం లేదు. ఈ మొత్తం రూ. 56 లక్షల వరకు ఉంది.
- పట్టణ శివారున ఆటోనగర్ ప్రాంతం వర్తక వాణిజ్యానికి కీలకం. ఇక్కడ భూములకు విలువ ఎక్కువ. ఆలయానికి చెందిన 1.37 ఎకరాల భూమి ఇక్కడ ఉంది. ఆలయ మాజీ ఛైర్మన్ కుటుంబసభ్యులు 2023-24 డిసెంబరున 11 ఏళ్ల పాటు లీజును ఏడాదికి రూ. 1,15,900 చెల్లించేలా పొందారు. ఏడాది నుంచి ఆ మొత్తం ఇచ్చింది లేదు. గత ఆలయ కార్యనిర్వాహక అధికారి నోటీసులు జారీ చేసినా స్పందించలేదు.
- కొత్తపల్లె పంచాయతీ కానపల్లె గ్రామంలో ఆలయ భూమి ఉంది. దీనికి కూడా సదరు వ్యక్తి రెండేళ్లుగా గుత్తను ఇవ్వడం లేదు.
- చాపాడు మండలంలోని అన్నవరం, తప్పటాయిపల్లె, మడూరు గ్రామాల్లో ఉన్న వ్యవసాయ భూములకు రావాల్సిన రూ. 1.60 లక్షల బకాయిల వసూలు అటకెక్కింది.

ఊట.. చేపల సాగుతో ఊరట

వృథా భూముల్లో పెంపునకు అడుగులు

ఈనాడు, కడప: ఆహార అవసరాలను తీర్చడంతోపాటు ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్న ఆక్వా కల్చర్ సాగు ప్రోత్సాహం దిశగా జిల్లా యంత్రాంగం ఆలోచిస్తోంది. జిల్లాలో 15 వరకు సాగునీటి ప్రాజెక్టులున్నాయి. వీటి వద్ద వచ్చే ఊటతో చాలా వరకు పొలాలు వృథాగా మారాయి. సాగు చేసిన పంటలు కూడా దెబ్బతింటున్నాయి. ఈ నేపథ్యంలో మొదటి దశలో పది వేల ఎకరాల్లో ఆక్వా సాగుకు చర్యలు తీసుకోవాలని ప్రణాళిక రచిస్తోంది.

ఇటు ఉద్యానం.. అటు ఆక్వా

ఎంపిక చేసిన రైతులతో వివిధ పథకాల కింద ఆక్వా సాగు చేయించాలని అధికారులు భావిస్తున్నారు. సాగులో శిక్షణ, నరేగా ద్వారా చేపల చెరువుల తవ్వకాలకు అవకాశం, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం, మార్కెటింగ్ సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. తద్వారా రైతులకు తోడ్పాటు ఇవ్వడంతో పాటు వృద్ధి రేటు సాధనకు కృషి చేయెచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఉద్యాన రంగంపై దృష్టి పెట్టిన జిల్లా యంత్రాంగం.. ఆ తర్వాత ఆక్వా రంగానికి ప్రాధాన్యమివ్వాలని సంకల్పించింది.

రైతులకు ఒనగూరనున్న లబ్ధి

ఆక్వాలో చిన్న స్థలంలోనే అధిక దిగుబడినిచ్చే ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. చేపలు, రొయ్యలకు స్థిరమైన ధర లభిస్తోంది. ఆహారపు అలవాట్లలోనూ ప్రజలు వీటికి అధిక ప్రాధాన్యమిస్తున్నారు. జిల్లాలోనూ ఆక్వా కల్చర్ పెద్దగా లేదు. ఈ నేపథ్యంలో రైతులను ఆ దిశగా ప్రోత్సహించడం ద్వారా లబ్ధి పొందేలా చేయొచ్చని వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు ఆలోచిస్తున్నారు. ఇందుకుగాను ఆయా ప్రాంతాల్లోని వృథా భూములు, ఊట సమస్యతో నిరుపయోగంగా ఉన్న పొలాలను ఎంపిక చేయనున్నారు.

బెదిరిస్తున్నా.. చూస్తూనే ఉంటారా!

పులివెందుల, న్యూస్‌టుడే: మాజీ మంత్రి వైఎస్. వివేకానంద రెడ్డి కుమార్తె సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి పులివెందుల డీఎస్పీ మురళీనాయక్‌ను శనివారం రాత్రి కలిశారు. లింగాల మండలానికి చెందిన కుళ్లాయప్పపై విశ్రాంత అదనపు ఎస్పీ రాజేశ్వరరెడ్డి, ఏఎస్సై రామకృష్ణారెడ్డి దాడి చేశారంటూ ఇటీవల కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో సునీత దంపతులు డీఎస్పీని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన తండ్రిని హత్య చేసిన వారికి శిక్ష పడేలా చేయకపోవడంపై సునీత అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. కుళ్లాయప్పను బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. నిందితులను శిక్షించకుంటే మరి కొందరిని బెదిరించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం.

కలెక్టరవుతారా! ఇదిగో శిక్షణ!!



జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: యూపీఎస్సీ(సివిల్స్)కు సన్నద్ధమయ్యే యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. జాతీయ స్థాయిలో అత్యంత కఠినమైనదిగా పేరొందిన ఈ పరీక్షలో నెగ్గేందుకు ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవచ్చు.

- శిక్షణార్థులకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాలుగు నెలల పాటు ఉచిత భోజనం, వసతిని ప్రభుత్వం కల్పిస్తుంది.
- డిగ్రీ ఉత్తీర్ణులై కుటుంబ ఆదాయం ఏడాదికి రూ. 8 లక్షల్లోపున్న వారు అర్హులు.
- ఆసక్తి కలిగిన వారు నవంబరు 25వ తేదీలోగా కడప పాత రిమ్స్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో దరఖాస్తులు అందించాలి.
- డిసెంబరు 5న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు. మెరిట్ ఆధారంగా బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక చేస్తారు. విజయవాడలో శిక్షణ ఉంటుంది.
- సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల దరఖాస్తు, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితాలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలను జతచేయాలి.
- ప్రతివారం పరీక్షలు, సన్నద్ధతా పర్యవేక్షణ, మానిటరింగ్ ఉంటుంది. స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తారు. మరిన్ని వివరాలకు 9849919221, 9703185382 నంబర్లలో సంప్రదించొచ్చని ఏపీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎం. అంజల తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

మృతుడు లావనూరు వాసిగా గుర్తింపు

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురం రైలు నిలయం శివారు ప్రాంతంలో శుక్రవారం మృతి చెందిన వ్యక్తి లావనూరు గ్రామానికి చెందిన మహేష్ (28)గా గుర్తించినట్లు ఎర్రగుంట్ల రైల్వే ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఎస్సై మాట్లాడుతూ లావనూరు గ్రామానికి చెందిన మహేష్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు వైద్యశాలకు తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

వ్యాపారిపై కౌన్సిలర్ దాడి

ప్రొద్దుటూరు నేరవార్తలు: పట్టణంలోని బంగారం వ్యాపారిపై తెదేపాకు చెందిన కౌన్సిలర్, అతని అనుచరులు దాడి చేశారు. బాధితుల వివరాల ప్రకారం.. కోనేటికాల్వ వీధికి చెందిన షేక్ షర్ఫుద్దీన్‌బాషా అలియాస్ కడ్డీల బాషా స్థానిక మోక్షగుండం వీధిలో బంగారం దుకాణం నిర్వహిస్తున్నారు. అతను దుకాణంలో ఉండగా శనివారం రాత్రి కౌన్సిలర్, అతని అనుచరులు అక్కడి వెళ్లి షాపు షట్టర్ మూసి వేసి దాడి చేశారు. దీంతో అతనికి గాయాలు అవ్వడంతో స్థానిక జిల్లా ఆసుపత్రిలో చేరారు. బాకీ డబ్బుల వ్యవహారంలోనే ఈ గొడవ జరిగినట్లు తెలుస్తోంది. తనపై దాడి చేసిన కౌన్సిలర్‌తో పాటు అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా బంగారం వ్యాపారి తమను కులంపేరుతో దూషించారని కౌన్సిలర్ అనుచరుడు సైతం పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఘటనపై ఒకటో పట్టణ ఠాణా పోలీసులు విచారణ చేస్తున్నారు.

విద్యుత్తు సంస్థలో ఉద్యోగోన్నతులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్తు సరఫరా సంస్థలో పనిచేసే ఇంజినీర్లు, జేఏవోలకు ఉద్యోగోన్నతి కల్పించారు. ఏఈల నుంచి డీఈఈలుగా., జేఏవోల నుంచి ఏఏవోలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఆ సంస్థ సీఎండీ ఆదేశాలు జారీ చేశారు.

● **ఇంజినీర్లు:** మైదుకూరులో ఏఈగా పనిచేసే జయప్రకాష్ నారాయణకు డీఈఈగా ఉద్యోగోన్నతి కల్పించి సత్యసాయి జిల్లాకు పంపారు. ఒంటిమిట్టలో విధులు నిర్వహించే ఉదయ్ కుమార్‌ను నంద్యాలకు, అట్లూరులో పనిచేసే విజయ్ కుమార్‌ను జిల్లా స్టోర్‌కు, ప్రొద్దుటూరు గ్రామీణలో విధులు నిర్వహించే నరసింహారెడ్డిని కడప టీఆర్ఈకి బదిలీ చేశారు. యర్రగుంట్లలో పనిచేసే ప్రియదర్శన్‌రెడ్డిని అన్నమయ్య జిల్లా కోడూరుకు, కడప ఎస్ఈ కార్యాలయం నుంచి అరుణను కడప మీటర్స్ విభాగానికి, కడప కన్‌స్ట్రక్షన్ నుంచి హరికృష్ణను అన్నమయ్య జిల్లా రాయచోటికి డీఈఈగా ఉద్యోగోన్నతి కల్పించారు.

● **జేఏవో నుంచి ఏఏవోగా..:** ఒంటిమిట్టలో జేఏవోగా పనిచేసే గంగయ్యకు ఏఏవోగా ఉద్యోగోన్నతి కల్పించి రాజంపేట పంపారు. రాజంపేట నుంచి రమేష్‌ను మదనపల్లెకు, కడప ఈఆర్‌వోలో విధులు నిర్వహించే శ్రీనివాసులును ఆళ్లగడ్డకు, కడప ఎంఆర్టీ నుంచి జయప్పకు ఏఏవోగా ఉద్యోగోన్నతి కల్పించి ఎస్ఈ కార్యాలయంలో నియమించారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దంత వైద్య నిపుణుడు డాక్టర్ సుబ్బరాయుడు

మారుతీనగర్, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక కొండాయపల్లెలోని జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఆకట్టుకుంది. ఇందులో అరుదైన పుస్తకాలు ప్రదర్శించారు. బయట ఎక్కడా దొరకని విలువైన పుస్తకాలు ఇక్కడ ప్రదర్శించడం ఆనందంగా ఉందని పలువురు విద్యార్థులు తెలిపారు. పోటీ పరీక్షల కోసం ఈ పుస్తకాలు వినియోగించుకోవాలని దంత వైద్య నిపుణుడు సుబ్బరాయుడు తెలిపారు. సాయంత్రం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు పుష్పరాజు, ప్రతాప్, మంజులవాణి వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మసీదు ఆస్తుల పరిరక్షణకు వినతి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పురాతనమైన గడ్డ మసీదుకు చెందిన విలువైన ఆస్తులను పలువురు ఆక్రమించుకున్నారని వాటిని పరిరక్షించాలని గడ్డ మసీదు అభివృద్ధి కమిటీ, యూత్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కోరారు. శనివారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో సాయిశ్రీని కలిసి వినతిపత్రం అందజేశారు. కో ఆప్షన్ సభ్యుడు ఫయాజ్, సభ్యులు జమీర్ బాషా, ఇంతియాజ్, హమీద్, మహమూద్ నూర్, తాజుద్దీన్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా గుట్టురట్టు

● 23.5 కిలోల గంజాయి.. 1,620 మత్తు మాత్రల స్వాధీనం

మాదక ద్రవ్యాలను పరిశీలిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: యువతకు గంజాయి, డ్రగ్స్ మాత్రలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠాను కడప పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.15 లక్షలు విలువ చేసే 23.5 కిలోల గంజాయి రూ.96 వేలు విలువ చేసే 1620 డ్రగ్స్ (మత్తు) మాత్రలు జప్తు చేశారు. వీరందరికీ గ్యాంగ్ లీడర్ అయిన కడప చిన్నచౌకుకు చెందిన రౌడీషీటర్ సురభి మహేష్ కూడా ఉన్నారు. అరెస్టైన వారిని శనివారం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ సమావేశ మందిరంలో మీడియా ఎదుట హాజరుపరిచారు. కడప చిన్నచౌకుకు చెందిన సురభి మహేష్‌పై జిల్లాలో పలు కేసులున్నాయి. అతనిపై చిన్నచౌకు ఠాణాలో రౌడీషీట్ కూడా ఉంది. ఇటీవల సురభి మహేష్ అరెస్టై కడప జైలుకు వెళ్లాడు. జైల్లో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇంద్రజిత్ అనే వ్యక్తితో పరిచయమైంది. ఒడిశా నుంచి గంజాయి ఎలా సరఫరా చేయాలో అతని నుంచి తెలుసుకున్నాడు. ఈ నేపథ్యంలో సురభి మహేష్ బయటికి వచ్చాక కడప నిరంజన్ నగర్‌కు చెందిన కాకాని శివకుమార్, సీకే దిన్నె మండలం, మద్దిమడుగుకు చెందిన షేక్ రహంతుల్లా, నర్సరామయ్యగారిపల్లెకు చెందిన సోము శివ ప్రశాంత్, చిన్నచౌకుకు చెందిన షేక్ అబ్దుల్ రజాక్, ఎర్రముక్కపల్లెకు చెందిన పులివీర మణికంఠ, తిలక్‌నగర్‌కు చెందిన షేక్ అల్తాఫ్, అన్నమయ్య కూడలికి చెందిన పఠాన్ మన్సూర్‌ఖాన్, కర్నూలు నగరం, సీతారామనగర్‌కు చెందిన సన్నితి నాగేంద్రలను కలుపుకొని వారికి డబ్బులు ఆశ చూపించి, విలాసవంతమైన జీవితం గడిపేందుకు వారితో గంజాయి, డ్రగ్స్ (మత్తు మాత్రల) వ్యాపారం ప్రారంభించారు. కర్నూలుకు చెందిన మందుల దుకాణ యజమాని నాగేంద్రతో చేతులు కలిపి తక్కువ ధర ఉన్న డ్రగ్స్ (మాత్రలను) ప్యాకెట్ రూ.350 ఉంటే రూ.5 వేలకు విక్రయించాడు. ఒడిశా నుంచి గంజాయి రవాణా చేసి నగరంలో పలు ప్రాంతాల్లో ప్యాకెట్ల రూపంలో విక్రయించేవారు.

పక్కా సమాచారంతో దాడి

కడప రిమ్స్ ఠాణా పరిధిలో గంజాయి విక్రయాలు ఎక్కువగా ఉన్నాయని పోలీసులకు తెలియడంతో డీఎస్పీ వెంకటేశ్వర్లు, రిమ్స్ సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై సుభాష్‌చంద్రబోస్‌తో పాటు వారి సిబ్బంది నిఘా ఉంచారు. ఈ మేరకు కడప శివారులోని డీటీసీ వద్ద గంజాయి, మత్తు మాత్రలు విక్రయిస్తున్న సురభి మహేష్‌తో పాటు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.15 లక్షలు విలువ చేసే 23.5 కిలోల గంజాయి, రూ.96 వేలు విలువ చేసే 1,620 మత్తు మాత్రలను స్వాధీనపరచుకున్నారు.

సురభి మహేష్‌పై పలు కేసులు

ఈ కేసులో ప్రధాన నిందితుడైన సురభి మహేష్‌పై పులివెందులలో హత్య కేసు, ప్రొద్దుటూరులో రెండు కార్ల దొంగతనం కేసులు, కిడ్నాప్ కేసులు, తిరుపతిలో దోపిడీ కేసు, చాపాడులో హత్యాయత్నం కేసు, పెండ్లిమర్రిలో దొంగతనం, సిద్దవటంలో లారీ చోరీ కేసు, జమ్మలమడుగులో మరో చోరీ కేసు, కడప నగరంతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బళ్లాపూర్‌లో కూడా అతనిపై పలు కేసులున్నాయి. వీరి ఆస్తులను కూడా జప్తు చేస్తామని ఎస్పీ చెప్పారు. మత్తు మందులను ఉపయోగించే వారిని డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించామన్నారు. కేసును ఛేదించిన కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, రిమ్స్ సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై సుభాష్‌చంద్రబోస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

అనధికార గనిపై దాడులు

● క్రేన్లు, డీజిల్ ఇంజిన్ల స్వాధీనం

తాళ్లపల్లె మైనింగ్ వద్ద ఉన్న క్రేన్‌లను ట్రాక్టర్‌లో తరలిస్తున్న మైనింగ్ అధికారులు

వేంపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని తాళ్లపల్లె సమీపంలో పర్యావరణ అనుమతులు, న్యాయస్థానం పరిధిలో ఉన్న మైనింగ్‌పై శనివారం రాత్రి కడప గనుల శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రెండు క్రేన్లు, డీజిల్ ఇంజిన్లు స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ముందుగా అందిన సమాచారం మేరకు కడప గనుల శాఖ విజిలెన్స్ ఏడీ కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యంలు తమ సిబ్బందితో కలిసి కడపకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తికి సంబంధించిన మైనింగ్‌పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంలో పలువురు దాడులకు అడ్డు తగిలారు. అక్కడ ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ వారు లెక్క చేయకుండా సదరు మైనింగ్‌లో ముగ్గురాయి తవ్వకాలు ఆపాలని నిర్ణయించారు. ఆ మేరకు ఆ మైనింగ్‌లో ఉన్న రెండు క్రేన్లు, డీజిల్ ఇంజిన్లను అక్కడి నుంచి తొలగించి ట్రాక్టర్లలో పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ దాడుల్లో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ఇన్‌స్పెక్టర్లు రామసుబ్రహ్మణ్యం, విమలమ్మ, అమ్మాణి, తహసీల్దార్ హరనాథరెడ్డి, ఎస్ఐ తిరుపాల్‌నాయక్ పాల్గొన్నారు.

అనుమానంతో అంతమొందించాడు

● హత్య కేసులో నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న పులివెందుల పట్టణ సీఐ సీతారామిరెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల మండలం చిన్నరంగాపురంలో శుక్రవారం రాత్రి జరిగిన హత్య కేసును పులివెందుల పోలీసులు ఛేదించారని సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన వంశీకృష్ణ (30) స్థానిక మహిళతో తరచూ మాట్లాడుతూ ఉండటాన్ని ఆమె భర్త రాఘవేంద్ర గమనించారు. వారి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుందేమోనని అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పాఠశాల వద్ద చరవాణి చూసుకుంటున్న వంశీకృష్ణపై ఒక్కసారిగా కొడవలితో తీవ్రంగా దాడి చేసి పరారయ్యాడు. స్థానికులు గుర్తించి వంశీకృష్ణను కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. అతని సోదరుడు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో పైన పేర్కొన్న విషయాలు వెలుగు చూశాయి. ముద్దనూరు రోడ్డులో నిందితుడు సంచరిస్తుండగా అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

నెమలిని వేటాడిన కేసులో ఒకరు...

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె అటవీ రేంజ్ పరిధిలోని చిలేకాంపల్లె బీట్ ప్రాంతంలో నెమలిని వేటాడి చంపిన కేసులో వేంపల్లె శ్రీరాంనగర్ కాలనీకి చెందిన మేదర గంగన్న అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు అటవీ డిప్యూటీ రేంజ్ అధికారి సుబ్బయ్య తెలిపారు. చిలేకాంపల్లె బీట్ ప్రాంతంలో దాడులు నిర్వహించగా ఇద్దరు కలిసి నెమలిని వేటాడి చంపడాన్ని గుర్తించామన్నారు. ఈ మేరకు నెమలి కళేబరంతో పాటు ఒకరిని అరెస్టు చేశామన్నారు. మరొకరు పరారీలో ఉన్నారని వివరించారు. అటవీ బీట్ అధికారి సుమలత పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాలు (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాలు (All Caste) వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాలు (All Caste) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబర్ 16న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

ఒంటిమిట్ట రామయ్య సేవలో శ్రీచరణి

మహిళా క్రికెటర్ శ్రీచరణితో అర్చకుడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని మహిళా క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి శనివారం సందర్శించారు. తల్లిదండ్రులు రేణుక, చంద్రశేఖర్ రెడ్డిలతో కలిసి ఆమె విచ్చేశారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణ మూర్తులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచ కప్ పోటీల్లో సత్తా చాటేందుకు కృషి చేసిన ఆమెను తితిదే సిబ్బంది అభినందించారు.

18న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: యువజన సర్వీసుల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో ఈ నెల 18న రాయచోటిలోని భాస్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-సైన్స్ కళాశాలలో అన్నమయ్య జిల్లాకు సంబంధించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్టెప్ సీఈవో విజయకుమార్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో జానపద నృత్యాలు, జానపద గేయాలు, కవిత్వం, కథారచన, పెయింటింగ్‌తో పాటు సైన్స్ మేళా ప్రదర్శనను చేపడుతున్నామన్నారు. ఆసక్తి గలవారు https:///tinyurl.com/dyfanmy2025 లింక్ ఓపెన్ చేసి వారికి ప్రావీణ్యం గల వాటిలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఒక పోటీలో మాత్రమే పాల్గొనాల్సి ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయిలో విజేతలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 98494 97045 నంబరును కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలన్నారు.

సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ అవసరం

మాట్లాడుతున్న విరజానంద స్వామి

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: హిందువులందరు ఒక్కటేనని తోట్లపల్లె అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానందస్వామి అన్నారు. శనివారం హిందూ కార్తిక వనవిహార్ కార్యక్రమాన్ని అచలానంద ఆశ్రమం వైభవంగా నిర్వహించింది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ వర్గాలు, పార్టీలకు అతీతంగా అందరం ఒకే కుటుంబమని ఈ సంస్కృతిని కాపాడుకుని సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని కోరారు. ఉదయం గోపూజతో ప్రారంభించారు. బిల్వార్చన, మహారుద్రాభిషేకం, భజన కార్యక్రమాలు, ప్రవచనాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బాధిత రైతులకు బాసటగా నిలుస్తాం

మాట్లాడుతున్న బీటెక్ రవి, చిత్రంలో నాయకులు

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: రైతు సేవా కేంద్రంలోని ఓ చిరుద్యోగి రైతులను నమ్మించి మోసం చేస్తే అది ప్రభుత్వం తప్పంటూ ఎంపీ అవినాష్‌రెడ్డి ఆరోపించడం విడ్డూరంగా ఉందని నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బీటెక్ రవి అన్నారు. అంకాళమ్మ గూడూరు సచివాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలోని రైతులకు పీవీసీ పైపులు రాయితీపై ఇస్తామంటూ సుమారు రూ.42 కోట్లు చెల్లించకుండా మోసం చేసింది ఎవరని ఆయన ప్రశ్నించారు. నష్టపోయిన అంకాళమ్మగూడూరులోని రైతులకు బాసటగా నిలుస్తామన్నారు. తన సొంత నిధులు రూ.15 లక్షలు ఇచ్చి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకరరెడ్డి, హెచ్ఎల్సీ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగర శివారులోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 17వ తేదీ నుంచి గ్రామీణ ప్రాంత మహిళలకు టైలరింగ్ (31 రోజులు), బ్యూటీపార్లర్ (35 రోజులు) రంగాల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఆరిఫ్ తెలిపారు. 18 నుంచి 45 సంవత్సరాలలోపు వయసు కలిగిన వారు అర్హులన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఇతర వివరాలకు 94409 05478, 99856 06866 మొబైల్ నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే మనుగడ

మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టిందని.. వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి అన్నారు. పెండ్లిమర్రి వెలుగు కార్యాలయంలో శనివారం జెండర్ రీసోర్స్ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. మండల సమాఖ్య వార్షిక మహాసభలో పాల్గొని ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ బ్యాంకు, గ్రామ సంఘాలు, ఇతర పథకాల నుంచి పొందిన రుణాలను వినియోగించుకుని జీవనోపాధిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం మండల సమాఖ్య నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలిగా స్వర్ణలత, ఉపాధ్యక్షురాలిగా నాగవేణి, కార్యదర్శి రేవతి, ఉప కార్యదర్శి భాగ్యమ్మ, కోశాధికారిగా లక్ష్మీకేశవలను ఎన్నుకున్నారు. ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీడీ ప్రసాద్, ఏపీఎంలు, సీసీలు, గ్రామ సంఘాల సభ్యులు, యానిమేటర్లు పాల్గొన్నారు.

ఫొటో కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, ఈనాడుతో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు ఫొటో కంట్రిబ్యూటర్లుగా పనిచేసేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: ఇంటర్మీడియట్ / ఏదైనా డిగ్రీ.

వయస్సు: 30 సంవత్సరాల లోపు.

అభిరుచి: ఫొటోల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, సృజనాత్మకత, కెమెరాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఫొటో కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

● కడప ● ప్రొద్దుటూరు

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన, సొంతంగా డిజిటల్ కెమెరా (డీఎస్ఎల్ఆర్), ద్విచక్ర వాహనం కలిగి ఉండాలి. ఆసక్తి గలవారు 16-11-2025 తేదీ (ఆదివారం) ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 9154991003 ఫోన్ నంబరులో సంప్రదించగలరు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o ఈనాడు కార్యాలయం

ఆలంఖాన్‌పల్లె, కడప. Cell: 8008551774.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

విజేతలతో డీఈవో షంషుద్దీన్, ఉపాధ్యాయులు

మైలవరం:: బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్స్ (బీఐఎస్) ఆధ్వర్యంలో జరిగిన పోటీలో మైలవరం మండలం దొమ్మర నంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఇంటర్నేషనల్ ఎలక్ట్రో టెక్నికల్ కమిషన్ (ఐఈసీ) ఎక్స్‌పోలో పతకాలు సాధించిన విద్యార్థులను, అలాగే వీవీఎం పోటీలో మొదటి స్థానం సాధించిన 11 మంది విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ అభినందించారు. శనివారం మండల పరిధిలోని దొమ్మరనంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఇటీవల న్యూ దిల్లీలో జీ20 దేశాల 59వ ఐఈసీ ఎక్స్‌పోలో 9వ తరగతి విద్యార్థిని నందిని రాష్ట్ర స్థాయిలో ప్రథమ, 9వ తరగతి విద్యార్థి కె.ముక్తేష్ ద్వితీయ స్థానాల్లో నిలిచి బహుమతులు సాధించారని పేర్కొన్నారు. హెచ్‌ఎం చిన్న నరసమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంకేతికంగా రాణిస్తేనే ఉజ్వల భవిత

వేంపల్లె: ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సాంకేతికంగా రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు సొంతమని డైరెక్టర్ కుమారస్వామిగుప్తా అన్నారు. ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ ఫౌండేషన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సాంకేతికపరంగా కొత్త విషయాలను తెలియజెప్పి వారిని ఉన్నత స్థానాలకు చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇదే లక్ష్యంతో 2013 కంపెనీస్ యాక్ట్ ప్రకారం ఈ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ఏవో రవికుమార్, ఆర్థికాధికారి రమేష్, సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech. Franchise Offer: @5L/Dist & Join Our Courses @22k, Learn, Reffer, Earn-Life time: ✆ 9908981464

స్త్రీ/ పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారంచేస్తూ ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఇన్వెస్టర్స్‌కి వివిధ రంగాల్లో రియల్‌ఎస్టేట్, గోల్డ్‌ట్రేడింగ్ FMCG, ఫార్మ, OTT) పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. 7659977788.

FOR SALE

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

BUILDING CONSTRUCTION

కడపలో రెసిడెన్షియల్, కమర్షియల్ నిర్మాణాలకు ఆసక్తి ఉన్నవారు నిర్మాణ రంగంలో 30 సం॥ అనుభవం Er. M.శ్రీనివాసులు AMIE, BSc, LCE Sr. సివిల్ ఇంజినీర్. 8297757827.

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

EDUCATION

Spot Admissions by 20/11: B.Sc AI/CSc - 5k, B.Com CA, BA Hist/ Sp Eng - 4k, PLNM Degree College, Opp: ANU, 9177408565.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770 కిడ్నీలో రాళ్లు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స. కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు. యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్. Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్. డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు 0877-2222606 7337556382

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్. డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st లైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఎటువంటి సంబంధం లేదు. [illegible]

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజీ) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, పిడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, ఫేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, వెంటిలేటర్ సదుపాయం. 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా॥ ఆర్. నిరుపమ, MBBS, D.G.O. (24 గం॥లు ఎమర్జెన్సీ, ICU, Cathlab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr.ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Type of Insurance Available. APSPDCL ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ మరియు మెటర్నిటీ హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877 - 2258183, 94901 09100.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్ ★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్ ★ తల, కాళ్లు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు 10-3-206/a2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ., పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రామచంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

LEASE/ RENT

2.75 ACRES Comm Land Suitable for School or College or Warehouse, off NH205, 15 Mits from Tirupati. ✆ 94452 53860.

CONSULTANCY

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

TO LET

COMMERCIAL

కడప పాలెంపాపయ్య వీధిలో మద్రాసు రోడ్డు నుండి 4వ బిల్డింగ్ కార్ పార్కింగ్, 24 గం॥లు నీటి సౌకర్యం కల్గిన G+1+2 ఫ్లోర్స్ (ఒక్కో ఫ్లోర్ 2100 Sqft) గల బిల్డింగ్, హాస్పిటల్స్, బ్యాంక్స్, ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్& కమర్షియల్ అవసరాలకు బాడుగకు ఇవ్వబడును. 9133232320

కడప, 13/110, B.K.M. వీధి, నార్త్ ఫేసింగ్, 51X10, ఏజెన్సీలకు షోరూంలకు అనువైనది. సంప్రదించండి. Ph: 9652505783.

కడప మారుతీనగర్ (నాగార్జున స్కూల్ ప్రక్కన) విద్యాసాగర్ హాస్పిటల్ దగ్గర 4000 Sft బిల్డింగును బాడుగకు గాని లేక అమ్మబడును. Cell :7702936190.

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

JOBS

ప్రొద్దుటూరులో పార్ట్‌టైం జాబ్ కలదు. కేవలం యువకులకు మాత్రమే అవకాశం. వివరాలకు: శివ శంకర్. సెల్: 9160854887.

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో వేబ్రిడ్జ్ నందు పనిచేయుటకు 2 పోస్టులు Male/Female, జీతం: 12,500 ఇల్లు ఇవ్వబడును. 9845088333, 9010559955

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

కడప మరియు చిత్తూరు జిల్లాలో పనిచేయుటకు Sales Person (Male) కావలెను. జీతం: 25-30K+TA, DA. సంప్ర: 83286 75684.

ప్రొద్దుటూరులోని శ్రీ సంగమేశ్వర హైస్కూల్ వారి చక్కటి వసతి కలిగిన హాస్టల్‌కు వార్డెన్స్ కావలెను. Cell : 9440729641, 9059585727.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీ వసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

బెంగుళూరు వృద్ధాశ్రమునకు వంట మనిషి, ఆయా, వార్డ్ బాయ్ తక్షణమే కావలెను. భోజనము , వసతి ఉచితం. ఫోన్: 7619583088

Wanted Lab-Technician / Male person, Kadapa Local / 10+2DMLT. Cell: 9440280997.

ప్రముఖ కార్పొరేట్ స్కూల్ నందు పని చేయుటకు హైస్కూల్ - ఇంగ్లీషు, బయలాజీ, మ్యాథ్స్ (6 to 10th class) టీచర్స్ కావలెను. సెల్: 8309372572.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యాపీలీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

APSRTC బస్టాండ్ కడప CCTVలో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ & టెక్నీషియన్ కావలెను.అనుభవం గల వారికి ప్రాధాన్యత. సం॥ 7569245777,6300831277

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

ఉద్యోగ మేళాకు స్పందన

ఎంపికైన విద్యార్థులతో కంపెనీ ప్రతినిధులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని ప్రిన్సిపల్ రామిరెడ్డి అన్నారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారుల సంయుక్తంగా ఈ మేళాను నిర్వహించారు. జిల్లాలో 12 కంపెనీల నుంచి ప్రతినిధులు రాగా 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 136 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ చెప్పారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ బద్వేలు కోఆర్డినేటర్ మోహన్‌కుమార్, కళాశాల అధ్యాపకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బ్రహ్మంసాగర్ నీటికి జల హారతి

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: స్థానిక బ్రహ్మంసాగర్‌లో శనివారం ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్, ఆర్డీవో చంద్రమోహన్ ప్రత్యేక పూజలు చేసి జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని, బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని చెరువులను నీటితో నింపామన్నారు. తాగు, సాగునీరు, మైదుకూరు, బద్వేల్ నియోజకవర్గాలకు ఇక ముందెల్లా ఇబ్బందులు ఉండవన్నారు. డీఈ మురళీమోహన్‌కు మార్, ఏఈ నాగేశ్వరరావు, తహసీల్దారు కార్తిక్, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, తెదేపా నాయకులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జలహారతి ఇస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఆర్డీవో చంద్రమోహన్

అవినీతి బురదలో దొర్లుతున్న రాచమల్లు



'ఈనాడు'లో వచ్చిన వార్తా కథనాన్ని చూపుతున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అవినీతి బురదలో దొర్లుతున్నారని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రొద్దుటూరు పురపాలికలో జరిగిన అవినీతిపై తన ఫిర్యాదు మేరకు ప్రభుత్వం విచారణ జరిపిస్తే 43 మందిపై చర్యలు తీసుకునేందుకు ఆదేశాలు వెలువడటమే దీనికి నిదర్శనమన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. విచ్చలవిడితనంతో రాచమల్లు పురపాలక నిధులు దోచుకుతిన్నారన్నారు. ఆయనతోపాటు అధికారులు, కౌన్సిలర్లకు దోచుకోవడం నేర్పారన్నారు. ఇదంతా అధికారుల విచారణలో తేలిందన్నారు. పురపాలక వైఎస్సార్‌సీపీ నామమాత్రంగా నియమించి పెత్తనమంతా రాచమల్లు, ఆయన బావమరిది చేపడుతున్నారని ఆరోపించారు. పాత మార్కెట్ పడగొట్టి కొత్త కూరగాయల మార్కెట్‌లో వ్యాపారుల వద్ద రూ.లక్షలు వసూలు చేశారన్నారు. నూతన మార్కెట్ నిర్మాణంలో కాంట్రాక్టరు వద్ద డబ్బులు తినేందుకే అనవసరంగా సుమారు 3 అడుగులు బేస్ కాంక్రీట్ నిర్మించారన్నారు. రాచమల్లు మాటలు విని అధికారులు అంతా సస్పెండ్ అయ్యే పరిస్థితికి వచ్చారన్నారు. ఇంత అవినీతి చేసి తిరిగి తనపై, తన కుమారుడిపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని అది నిరూపిస్తే రాజీనామా చేసేందుకు సిద్ధమన్నారు. వైకాపా అధికారంలోకి రావడం వారికి కలగా మిగిలిపోతుందన్నారు. తెదేపా నాయకులు ఆసం రఘురామిరెడ్డి, బాలుడు, వెంకటేశ్వర్లు, కమాల్‌బాషా, శ్రీనివాసులరెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం నిర్వహణపై అశ్రద్ధ వద్దు

ప్రొద్దుటూరు పట్టణం : పారిశుద్ధ్యం నిర్వహణపై అశ్రద్ధవహించొద్దని ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే పారిశుద్ధ్య అధికారులు, సచివాలయ వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, డీఈలు, రెవెన్యూ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగ సహాయక అధికారి తదితరులతో సమీక్షను నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్యం సక్రమంగా లేదని మురుగుకాలువల్లో పూడికలు సకాలంలో తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవిచంద్రారెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీబాగ్ ఒడంబడిక అమలుకు డిమాండ్

సమావేశంలో సీమ విద్యావంతుల వేదిక ప్రతినిధులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమకు కావాల్సిన నిధులు, హక్కులను వెంటనే చేపట్టాలని రాయలసీమ విద్యావంతుల వేదిక ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రొద్దుటూరులోని రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రతినిధులు మాట్లాడుతూ రాయలసీమకు నికర జలాలను కేటాయించడం ద్వారా రైతులు ఆర్థికంగా బలపడుతారన్నారు. గండికోట జలాశయం పూర్తి సామర్థ్యంతో నిండినా పంట కాలువలు లేకపోవడం వల్ల నీళ్లు పొలాలకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నదుల అనుసంధానం వల్ల ఉపయోగం లేదన్నారు. పంట కాలువలను వెంటనే నిర్మించడం, ఆధునికీకరించడంవంటివి చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యావంతుల వేదిక అధ్యక్షుడు మహమూద్, సంఘ సభ్యులు హమీద్, బషీర్, పద్మ, వరలక్ష్మి, జగదీష్, దర్బార్ పాల్గొన్నారు.

గొడవలకు దూరంగా ఉండండి

ఖాజీపేట, కలసపాడు, న్యూస్‌టుడే: ఖాజీపేట మండలం దుంపటగట్టు గ్రామంలో శనివారం రాత్రి సీఐ వంశీధర్ నేతృత్వంలో పల్లెనిద్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫ్యాక్షన్ వల్ల కలిగే అనర్థాలు, కుటుంబాలు పడే ఇబ్బందులను, ప్రజలకు వివరించారు. మహిళలపై నేరాలు, సైబర్‌క్రైమ్, శక్తి యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కలసపాడులోని చెన్నారెడ్డిపల్లెలో మహిళల భద్రతపై ఎస్సై తిమోతి ప్రజలకు అవగాహన కల్పించారు.

మైదుకూరు : మోటారు వాహన చట్టం నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని సీఐ కె.రమణారెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక అంకాలమ్మ ఆలయంలో ఆటో చోదకులకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, ఏక దుస్తులు ధరించాలని సూచించారు. చోదకుడి పక్కన అదనపు సీటు ఏర్పాటు చేసి ప్రయాణికులను కూర్చోబెట్టుకోవడం చేయరాదన్నారు. బీమా, ఫిట్‌నెస్ పత్రాలు విధిగా కలిగి ఉండాలన్నారు. నిబంధనలు పాటించకపోతే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పరిశ్రమతో ప్రజలకు ఇబ్బందులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఎర్రగుంట్ల సమీపంలో సిమెంటు పరిశ్రమల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. పరిశ్రమల వల్ల ప్రజలకు వస్తున్న సమస్యలపై శనివారం ఎర్రగుంట్ల తహసీల్దారు శోభన్‌బాబుకు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగుంట్ల పరిసర ప్రాంతాల్లోని జువారీ, భారతీ ఐసీఎల్ సిమెంటు పరిశ్రమలు విడుదల చేస్తున్న రసాయనాల వల్ల నీరు, గాలి, వాతావరణంలో కాలుష్యం ఏర్పడి కాన్సర్, శ్వాసకోశ, చర్మ వ్యాధులు, వ్యాపిస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా జువారీ పరిశ్రమ క్వారీలో జరుగుతున్న పేలుళ్ల వల్ల వలసపల్లె గ్రామంలో నివాసాలకు పగుళ్లు ఏర్పడ్డాయని వివరించారు. మట్టి మిద్దె కూలిపోయి ఇటీవల ఒక వృద్ధురాలు మృతి చెందారన్నారు. పరిశ్రమలు సమీప గ్రామాలను దత్తత తీసుకుని వారికి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్వేష్, రామ్మోహన్, పెద్దబయన్న, వలసపల్లె గ్రామస్థులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు పట్టణంలోని మైదుకూరురోడ్డులో ఎస్‌బీవీఆర్ విద్యాసంస్థల ఆవరణంలో బ్యాంక్ ఆఫ్ బరోడా బద్వేలు బ్రాంచిని శనివారం నూతన ప్రాంగణంలో ఆ బ్యాంక్ తిరుపతి రీజినల్ హెడ్ పి అమరనాథరెడ్డి బద్వేలు పురపాలిక కమిషనర్ నరసింహారెడ్డి, పట్టణ ఎస్సై సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ హెడ్ మాట్లాడుతూ బద్వేలు శాఖ 50 వేల మంది ఖాతాదారులకు బ్యాంకింగ్ సౌకర్యాలను అందిస్తూ, 30 సమీప గ్రామాలకు సేవలు అందిస్తుందన్నారు. ఖాతాదారులకు మరింత సేవలు అందించడానికి తమ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ హెడ్ ఏఈకే కిషోర్, చెముదురు శివప్రసాదు కడప, మైదుకూరు శాఖల సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

శాఖను ప్రారంభిస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా తిరుపతి రీజినల్ హెడ్ అమరనాథరెడ్డి, తదితరులు

బాలల బడికి భారం ఉండదిక!

❖ అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్తు పొయ్యిలు ❖ నెలకు రూ.500 కేటాయింపు

-న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా గ్యాస్ స్టవ్ స్థానంలో విద్యుత్తు స్టవ్ (ఇండక్షన్)ల సరఫరాకు శ్రీకారం చుట్టింది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే పంపిణీ చేశారు. జమ్మలమడుగు ప్రాజెక్టు పరిధిలో 54 కేంద్రాల్లో వీటిని వినియోగిస్తున్నారు. ప్రతి కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, పప్పు, అన్నం వండటానికి 5, 3 లీటర్ల పాత్రలు, కోడిగుడ్లు ఉడకబెట్టడానికి ఒక పాత్ర చొప్పున పంపిణీ చేశారు. కేంద్రానికి విద్యుత్తు బిల్లు రూ.500 వరకు ప్రభుత్వం చెల్లించేందుకు నిర్ణయించినట్లు సమాచారం.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఇచ్చిన వంట సామగ్రి

తగ్గనున్న వ్యయం

అంగన్‌వాడీ కేంద్రాల్లో 3-5 ఏళ్ల లోపు పిల్లలకు మధ్యాహ్నం పోషకాహారం వండి పెడుతున్నారు. గ్యాస్ ఖర్చును తగ్గించే ఉద్దేశంతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. ఇండక్షన్ స్టవ్‌తో పాటు గ్యాస్ స్టవ్ కూడా అందుబాటులో ఉంచుకోవాలని, విద్యుత్తు సరఫరా అంతరాయం ఏర్పడినప్పుడు వినియోగించేందుకు అవకాశం ఉంటుందని కార్యకర్తలకు అధికారులు నిర్దేశించారు.

జమ్మలమడుగు నియోజకవర్గం	
అంగన్‌వాడీ కేంద్రాలు	: 307
3–6 వయసున్న బాలలు	:3,553

క్షేత్రస్థాయిలో స్పందన బాగుంది...

ప్రతి డివిజన్ హెడ్‌క్వార్టర్‌లో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇండక్షన్ స్టవ్‌తోపాటు వంట పాత్రలను పంపిణీ చేశారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లో వీటిని వినియోగిస్తున్నారు. వీరి నుంచి అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వానికి అందిస్తున్నాం. క్షేత్రస్థాయిలో వీటి వినియోగం బాగుందని కార్యకర్తలు చెబుతున్నారు. **-జయమ్మ, సీడీపీవో, జమ్మలమడుగు**

విద్యార్థుల ప్రతిభకు పట్టం

మైదుకూరు, ప్రొద్దుటూరు విద్య, ఖాజీపేట, న్యూస్‌టుడే : 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం పలు పాఠశాలల్లో ప్రతిభా పోటీలు జరిగాయి. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో మైదుకూరు మేధ జూనియర్ కళాశాల విద్యార్థినులు కె.హంసీరా, ఎం.నాగత్రిలోక్య, సి.సమీర వరుస విజేతలుగా నిలిచారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శ్రీనివాసులు, అధ్యాపకుడు డి.ప్రతాప్ ప్రశంసాపత్రాలతోపాటు బహుమతులు అందజేశారు. ✶ ప్రొద్దుటూరులోని డీఏడబ్ల్యూ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు మల్లీశ్వరి, ఉషశ్వని, ఆలియ విజేతలుగా నిలిచారు. వీరికి కళాశాల కరస్పాండెంట్ వైష్ణవ్, ప్రిన్సిపల్ కరీముల్లా బహుమతులు అందించారు.✶ ప్రొద్దుటూరు పట్టణంలోని దీప్తి జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థినులు శ్రీహర్షిత, లావణ్య, నాగవనజ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రాణించారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్‌రెడ్డి, డైరెక్టర్ సునీల్‌బాబు బహుమతులు అందించారు. ✶ ఖాజీపేట మండలంలోని శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా కె.ప్రణవి (9వ తరగతి), ఆర్.వెంకటలక్ష్మి (8వ తరగతి), ఎమ్. నాగ మోహన్ స్వరూప్ (7వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, మహబూబ్ బాషా, జ్యోత్స్న, సుధ ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు.

మైదుకూరులో ప్రశంసాపత్రాలు అందుకున్న విజేతలతో కళాశాల అధ్యాపకులు

ప్రొద్దుటూరులోని డీఏడబ్ల్యూ కళాశాల విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కరస్పాండెంట్ వైష్ణవ్, ప్రిన్సిపల్ కరిముల్లా

బహుమతులు అందిస్తున్న ప్రొద్దుటూరు దీప్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్‌రెడ్డి, డైరెక్టర్ సునీల్‌బాబు

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న హెచ్‌ఎం శ్రీనివాసులు, పక్కన ఉపాధ్యాయులు

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

ఆలయంలో పూజకు హాజరైన భక్తులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఇటుకలపాడు శివాలయం అయ్యప్ప స్వామి పడిపూజను వైభవంగా నిర్వహించారు. అరటి బోదెలతో అయ్యప్పస్వామి గుడి కట్టి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ మండలాల నుంచి అయ్యప్ప మాలాధరులు ఈ పూజకు హాజరయ్యారు. 18 మెట్లు కట్టి అయ్యప్ప సంకీర్తనలతో గ్రామం మార్మోగింది.

నేత్రపర్వం.. కోటి దీపోత్సవం

బద్వేలు గ్రామీణ: బద్వేలు పురపాలిక పరిధిలోని వల్లెలవారిపల్లెలో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కార్తిక మాసం శనివారం సందర్భంగా కోటి దీపోత్సవ కార్యక్రమం నేత్రపర్వంగా జరిగింది.. స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

వల్లెలవారిపల్లెలో ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహ స్వామివారు

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

స్వచ్ఛ ఆంధ్ర సాధనకు చేయిచేయి కలిపి కలిసికట్టుగా ముందుకు సాగుదామని అధికారులు అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా కొండాపురం, ప్రొద్దుటూరు తదితర మండలాల్లో అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టి వాటి స్థానంలో పేపర్ బ్యాగులు వాడేలా చూడాలన్నారు.

-న్యూస్‌టుడే, కొండాపురం, ప్రొద్దుటూరు

కొండాపురం: చేతులు పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈవో ఓబులేసు

ప్రొద్దుటూరులో మొక్క నాటుతున్న 'ఆరోగ్య వర్సిటీ' సభ్యుడు డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ రవిశంకర్

తెదేపా నాయకుల మధ్య గొడవ?

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులోని తెదేపా ముఖ్య నేతకు చెందిన అనుచరుల మధ్య శనివారం గొడవ జరిగినట్లు తెలుస్తోంది. ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో వారి మధ్య కొన్నిరోజులుగా మనస్పర్థలు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో స్థానిక కొర్రపాడు రోడ్డులోని తెదేపా అనుచరుడిపై అదే పార్టీకి చెందిన మరికొందరు నాయకులు కలిసి దాడి చేసినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న ముఖ్య నేత వారిద్దరికీ సర్ది చెప్పినట్లు సమాచారం.

నిఘా.. దగా

❖ పోలీసులకు చెప్పినా నిర్లక్ష్యం
❖ అసాంఘిక కార్యక్రమాలకు నిలయం

-న్యూస్‌టుడే, బద్వేలు

ప్రభుత్వ కార్యాలయాల కూడలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే లోగిలిలా మారింది. జిల్లాలో ఏడు మండలాలతో అతిపెద్ద నియోజకవర్గంగా ప్రసిద్ధిచెందిన బద్వేలులో ఈ దుస్థితి నెలకొంది. పలు నేర సంఘటనలకు పురుడు పోసుకునే కేంద్రంగా ఈ ప్రాంతం ఉందని పట్టణ పోలీసులు దృష్టిపెట్టాలని మార్కెట్ యార్డు అధికారి ముందస్తుగా తెలిపినా కూడా పట్టించుకున్న పాపానపోవడం లేదు. దీంతో బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. వేళాపాలా లేకుండా నిత్యం మందుబాబులకు కేంద్రంగా తయారైంది. ఇక్కడ అతిగా మద్యం సేవించి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన కూడా ఇటీవల చోటుచేసుకుంది. సిద్దవటం రోడ్డులో ఇటీవల జరిగిన జంటహత్యల పథక వ్యూహరచన కూడా ఇక్కడే జరిగిందని పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. స్థిరాస్తి వ్యాపారానికి సంబంధించిన సంప్రదింపులు, ముఠాల చర్చలు ఈ పరిసర ప్రాంతాల్లోనే ఎక్కువగా జరుగుతున్నాయని తెలిసింది. పులిజూదంలాంటి ఆటలకు నిలయంగా పలువురు బాహటంగానే చెప్పుకొంటున్నారు. ఈ కార్యాలయానికి సమీపంలోనే ఎక్సైజ్ పోలీసుస్టేషన్ కూడా ఉంది. ఈ ప్రాంతంలో ఇన్ని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా ఆ పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. వ్యవసాయ ప్రయోగశాల, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, పౌరసరఫరాల గోదాము, రైతుబజారు, పళ్లేల తయారీ పరిశ్రమ యూనిట్లు ఉన్నాయి. మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రహరీ గోడ పడిపోయింది. దీంతో ఇక్కడి కార్యాలయాలకు పూర్తి భద్రత కొరవడింది. మార్కెట్ సిబ్బంది అక్కడ జరిగే అక్రమాలకు సంబంధించిన చర్యలపై అభ్యంతరం తెలిపినా మందు బాబులు దాడులకు దిగే పరిస్థితులు నెలకొంటున్నాయి. వారు భయపడి మిన్నకుండిపోతున్నారు. ఈ కార్యాలయం చుట్టూ నివాస గృహాలు ఉన్నాయి. ఇక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి పట్టణ పోలీసుస్టేషన్ దృష్టికి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మురళి తీసుకెళ్లారు. అయినా పరిస్థితి చక్కబడలేదు. దీంతో ఎవరికి చెప్పాలో అర్థంకాక స్థానిక ప్రజలు అయోమయంలో ఉంటున్నారు. ప్రతి రోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయం భయంగా బతుకుతున్నారు. ఈ సమస్యలను ఏఎంసీ కార్యదర్శి మురళి దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకుపోగా ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణ పోలీసుల దృష్టికి తీసుకుపోయామన్నారు.

కార్యాలయం ఆవరణలో మద్యం సీసాలు, గ్లాసులు

ప్రజలకు న్యాయం చేయడం పోలీసుల బాధ్యత

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ రాజేంద్రప్రసాద్, పక్కన సీఐ వంశీధర్

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండల పోలీస్‌స్టేషన్‌ను శనివారం డీఎస్పీ రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. రికార్డులు, కేసు వివరాల ఫైళ్లు చూసి సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు న్యాయం చేయడం తొలి బాధ్యతగా గుర్తించాలన్నారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ మహిళలపై నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడా జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని,. రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామాల పరిస్థితేంటో ముందుగా తెలుసుకుని, ఎలాంటి వివాదాలు తలెత్తకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సీఐ వంశీధర్, సిబ్బందికి ఆదేశించారు.

దువ్వూరు ఎస్సై బాధ్యతల స్వీకరణ

దువ్వూరు, న్యూస్‌టుడే : మండల ఎస్సైగా **ధనుంజయుడు** శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రొద్దుటూరు టు టౌన్ ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై దువ్వూరుకు వచ్చారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అరికట్టి శాంతిభద్రతలను పరిరక్షిస్తానన్నారు.

బైబిల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న రాయలసీమ డయాసిస్ ఉపాధ్యక్షుడు బెనహర్ బాబు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక సీఎస్ఐ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన బైబిల్ ఎగ్జిబిషన్‌ను రాయలసీమ డయాసిస్ ఉపాధ్యక్షుడు బెనహర్ బాబు ప్రారంభించారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై బైబిల్ ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ ఛైర్మన్ సొలోమోన్ బాబు, భాగ్యవేణి, సైమన్, స్వామిదాసు, చిన్న, సురేంద్ర, బిషప్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి కృషి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తామని డీఎం నిరంజన్ తెలిపారు. పోరుమామిళ్ల బస్టాండ్‌ను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ డిపోల నుంచి ఇక్కడికి అధిక సంఖ్యలో బస్సులు వస్తున్నాయని చెప్పారు. ప్రయాణికులకు అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. మూత్రశాల, మరుగుదొడ్లను నూతనంగా నిర్మిస్తామని చెప్పారు. బస్టాండ్ ఆవరణంలోకి ఇతర వాహనాలకు అనుమతులు లేవన్నారు. దుకాణాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీఎంఈ శ్రీనివాసవర్మ, కంట్రోలర్ జమాల్ పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడుతున్న డీఎం నిరంజన్

స్వచ్ఛత.. ఇలాగేనా.?

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జమ్మలమడుగు పట్టణాన్ని స్వచ్ఛతకు నిలయంగా తీర్చిదిద్దుతామన్న అధికారుల మాటలు క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడంలేదు. స్థానిక లక్ష్మీనగర్ కాలనీలో మురుగు కాలువలు అధ్వానంగా మారాయి. మురుగునీరు ముందుకు కదలని పరిస్థితి. దీనివల్ల దుర్వాసన వ్యాపించి దోమల వ్యాప్తి ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాలువల్లో పూడికతీసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగును చూపుతున్న స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు

విద్యుత్తు ఛార్జీల భారం మోపితే ప్రతిఘటిస్తాం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలపై కూటమి ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీల భారం మోపితే ప్రతిఘటిస్తామని సీపీఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం బద్వేలు పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్తు బిల్లులు చూపుతూ నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్తు సర్ ఛార్జీల పేరుతో రూ. 12,771 కోట్లు ప్రజలపై భారం మోపడానికి ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కరయ్య, రామరాజు, విజయరావు, చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

సుధ సూర్యకళ, భర్త సుధ రామమోహన్‌రెడ్డి, డి.నెం.2/119-సి, చౌటపల్లె గ్రామం, పెండ్లిమర్రి మండలం, వై.ఎస్.ఆర్. కడప జిల్లా వీరికి సంబంధించిన పొలం డాక్యుమెంట్ నెం. 1412/2021 పెండ్లిమర్రికి బైక్‌లో వెళుతుండగా పోయినది. దొరికిన వారు సంప్రదించండి. సెల్ : 9182062951

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

రాములోరి సేవలో క్రీడా శిక్షకుడు

రామాలయంలో భారత సాఫ్ట్‌బాల్ జట్టు శిక్షకుడు బద్రీ నారాయణ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని భారత సాఫ్ట్‌బాల్ జట్టు శిక్షకుడు బద్రీ నారాయణ శనివారం సందర్శించారు. ఆయనతో పాటు ఉమ్మడి కడప జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, తూర్పు గోదావరి జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం అధ్యక్షుడు సునీల్ విచ్చేసిన వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణమూర్తులను దర్శించారు.

నేత్రపర్వం.. కోదండరాముడి అభిషేకం

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ అభిషేకం క్రతువు ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. రాములోరి సన్నిధిలో శ్రీరామచంద్రమూర్తికి శనివారం సుప్రభాత సమయాన ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ వస్త్రాలు సమర్పించారు. గర్భాలయంలో కొలువైన సీతారామలక్ష్మణమూర్తులను అర్చకులు ఎ.శ్రావణ్‌కుమార్, ఎ.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పవిత్ర జలాలు, సుగంధ ద్రవ్యాలు, చందనం లేపనంతో శాస్త్రోక్తంగా అభిషేకించారు.

జగదభిరాముడికి వస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్

బీసీల సమగ్ర కుల గణన చేపట్టాలి

మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యా సుధాకర్

మారుతీనగర్, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీ జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా బీసీల సమగ్ర కులగణన జరపాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యా సుధాకర్ డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. బీసీ జనగణన, వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆరు నెలల వ్యవధిలో నిర్వహించుకునే వెలుసుబాటు ఉన్నందున మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్, నగర ప్రధాన కార్యదర్శి హరికుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

గానుగపెంట హనుమంతరావుకు సాహితీ పురస్కారం

మారుతీనగర్, న్యూస్‌టుడే: మహా కవయిత్రి మొల్లమాంబ సాహిత్య పీఠాన్ని స్థాపించి 20 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఈ నెల 22న తనకు సేవా పురస్కారం అందించనున్నట్లు కన్వీనర్ కమిలిశ్రీ, కార్యనిర్వాహక కార్యదర్శి చొప్ప రాఘవేంద్ర శేఖర్‌లు తమకు ఆహ్వానం పంపినట్లు పీఠం వ్యవస్థాపకుడు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గోపవరం మండలానికి మొల్ల పేరుతో నామకరణం చేయాలని, మొల్ల జన్మస్థలి రామాలయం, శ్రీకంఠ మల్లేశ్వరాలయాలను ప్రభుత్వం పునర్నిర్మించాలని.. జిల్లా కేంద్రంలో మొల్ల పేరుతో తెలుగు అకాడమీని ఏర్పాటు చేసి వైవీయూలో జాతీయ సదస్సును నిర్వహించాలని ఆయన ప్రభుత్వానికి కోరనున్నట్లు తెలిపారు.

ఆధార్ లేక.. అవస్థలు తీరక!

అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: 12 అంకెల దేశ విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఆధార్ అన్నింటికీ ఆధారమైంది. ప్రధానంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాల నుంచి అమ్మకాలు, కొనుగోలు, ఉద్యోగం, ఉపాధి, ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందాలన్నా ఇలా ఎక్కడికెళ్లినా ఇది తప్పనిసరయింది. అయితే.. పదేళ్ల కిందట ఈ వ్యవస్థ అందుబాటులోకి వచ్చినా ఇప్పటికీ ఎంతో మందికి ఈ పత్రం లేదంటే అతిశయోక్తి కాదు. జిల్లాలోని పేద, వలస జీవుల పిల్లలకు ఆధార్ పత్రం లేదు. పేదరికంతో పాటు సరైన అవగాహన లోపంతో చాలా మంది తీసుకోలేదు. వారంతా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

ఆధార్ పత్రాలు లేవని ఎంఈవో-2కు ఫిర్యాదు చేస్తున్న రాచగుడిపల్లె పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు

ఇదీ పరిస్థితి : కొందరు తమ పిల్లలను బడిలో చేర్పించాలంటే ఆధార్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవేళ ప్రవేశం కల్పించినా ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి పొందే మార్గం లేదు. పౌర సరఫరాల శాఖ ద్వారా రేషన్ బియ్యం, తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ఉపకార వేతనాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో భావి పౌరులు పౌష్టికాహారం, మరికొన్ని పథకాల ద్వారా ప్రయోజనాలు పొందలేని పరిస్థితి నెలకొంటోంది. కొన్ని పాఠశాలల్లో తాత్కాలికంగా సర్దుబాటు చేస్తూ నెట్టుకొస్తున్నారు.

జనన పత్రాలు లేక ఇబ్బందులు : ఒంటిమిట్ట మండలంలో 36 మంది విద్యార్థులకు ఆధార్ పత్రం లేదు. రాచగుడిపల్లె మెయిన్ ప్రాథమిక పాఠశాలలో 52 మంది పిల్లలు ఉంటే ఎనిమిది మందికి, పోలుబుచ్చయ్యగారిపల్లెలో 23 మందిగాను ముగ్గురికి లేనట్లు ఉపాధ్యాయులు గుర్తించారు. చింతరాజుపల్లె ఎస్సీ కాలనీలో 68 మందికిగాను ఆరుగురికి ఆధార్ లేదని గుర్తించారు. మరికొన్ని పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మరికొంత మంది పత్రాల్లో ఇంటి పేరు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, చిరునామాలో తప్పులున్నాయి. సవరణ చేయాలంటే జనన ధ్రువీకరణ పత్రం తప్పని సరి కావాలని సచివాలయ ఉద్యోగులు సూచిస్తున్నారు.

నవీకరణకు కష్టాలు : జిల్లాలో అయిదేళ్లలోపు, 15 సంవత్సరాల వయసు పైబడిన వారిలో కొందరు ఇంకా వేలిముద్రలు నవీకరణ చేసుకోలేదు. జిల్లా వ్యాప్తంగా 72,021 మంది బయోమెట్రిక్ చేసుకోవాల్సి ఉందని అధికారులు ఇటీవల గుర్తించారు. గత నెల చివరి నాటికి 4,883 చేసుకున్నారు. ఇంకా 67,138 మంది తప్పనిసరి బయోమెట్రిక్‌ను చేసుకోలేదు, ఇప్పటికే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నా చాలా మంది సద్వినియోగం చేసుకోలేదు. కొన్ని గ్రామ, వార్డు సచివాలయాలకు గతంలో ఆధార్ సేవల కోసం యంత్ర పరికరాలను సరఫరా చేశారు. సిబ్బంది బదిలీల తర్వాత చాలాచోట్ల మూతపడ్డాయి. వేలిముద్రలు నవీకరణ చేసుకోని వారు ఈ నెల 17 నుంచి 26 వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని రాష్ట్ర జీఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.శివప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసింది.

గండి క్షేత్రంలో భక్తులకు అన్నదానం

చక్రాయపేట : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గండి క్షేత్రంలోని వీరాంజనేయ స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు వ్యాపారి రామ్‌దిన్ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈయన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాగా పులివెందులలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం గండిక్షేత్రానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈవో వెంకటసుబ్బయ్య, ఆలయ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి పాల్గొన్నారు.

వరిగడ్డి దగ్ధం

కమలాపురం, న్యూస్‌టుడే: కమలాపురం పరిసర ప్రాంతాల నుంచి చినదండ్లూరుకు ట్రాక్టర్‌లో తరలిస్తున్న వరి గడ్డి దగ్ధమైందని ఎస్ఎఫ్‌వో శివశంకర్‌రెడ్డి అన్నారు. రైతులు తమ గ్రామానికి శనివారం సాయంత్రం వరిగడ్డిని తరలిస్తుండగా ప్రమాదవశాత్తు పైన ఉన్న విద్యుత్తు తీగలు తగులుకోవడంతో వరి గడ్డి దగ్ధమైంది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. సుమారు రూ.20 వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు.

డాక్యుమెంట్స్ పోయినవి

యం.పుల్లారెడ్డి, తండ్రి యం.రామిరెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ, మైదుకూరు మెయిన్ రోడ్, డి.నెం.8-3-84/3, నేను 16/9/2025 తేదీన పెనగలూరు నుండి రాజంపేటకు బస్సులో ప్రయాణించుచున్నప్పుడు నాకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ నెం.3963/2006, 876/1996, 875/1996 పోగొట్టుకున్నాను. దొరికిన వారు క్రింది ఫోన్ నెంబర్‌కి తెలియజేయగలరు.
7386164968

ఫార్మసీ ఎన్నికలపై వివక్ష

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు ఏకపక్షంగా సాగుతున్నాయని.. మరో వర్గంపై వివక్ష చూపుతోందని ఏపీ ఫార్మా ఐకాస నేతలు డాక్టర్ సుమన్, డాక్టర్ సురేష్‌లు ఆరోపించారు. కడపలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఫార్మసీ ఎన్నికల్లో అనర్హత కలిగిన ప్యానెల్, క్వాలిఫైడ్ ఫార్మసిస్టులు పోటీ పడుతున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు మాత్రం క్వాలిఫైడ్ ఫార్మసిస్టులపై వివక్ష చూపుతూ అడిగిన పత్రాలు ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. తక్షణమే ఎన్నికల అధికారి తమ ఆవేదనను ఆలకించి సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని డిమాండ్ చేశారు.

అన్న ప్రసాదం కేంద్రానికి వంట పాత్రల వితరణ

ఆలయ తనిఖీ అధికారికి వంట పాత్రలు అందజేస్తున్న దాతలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రాంగణంలో తితిదే నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కేంద్రానికి ఒంటిమిట్ట రైల్వేస్టేషన్ మేనేజర్ సి.సత్యనారాయణ, స్వర్ణలత దంపతులు వంట పాత్రలు, గ్యాస్ పొయ్యిలను శనివారం వితరణగా అందజేశారు. వీటి విలువ రూ.50 వేలు ఉంటుందని ఆలయ తనిఖీ అధికారి శ్రావణ్‌కుమార్, అన్నప్రసాద కేంద్ర పర్యవేక్షకుడు గుర్నాథం పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

ఉపన్యాసం చేస్తున్న విద్యార్థులు.. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ జ్యోతిర్మయి

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం రవీంద్రనగర్‌లోని శ్రీవేంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాసం (స్పీచ్) పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో జాహ్నవి (9వ తరగతి), ముస్కాన్ (9వ తరగతి), అన్‌జుమ్ (8వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ భాగ్యమ్మ, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సిద్దవటంలో వన మహోత్సవం

సిద్దవటం : సిద్దవటం, గొల్లపల్లె, చలమారెడ్డిపల్లె, ఎస్.రాజంపేట గ్రామాల్లో శనివారం అటవీ అధికారులు కార్తిక వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధ్య అటవీ అధికారి ఓబులేసు అటవీ చట్టాలు, పర్యావరణ, వన్యప్రాణి సంరక్షణ గురించి ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచి ఓబులయ్య, నలంద పాఠశాల ప్రతినిధి బాలుగారి వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వన మహోత్సవంలో అటవీ అధికారులు, విద్యార్థులు

డాక్యుమెంట్స్ పోయినవి

లంకంశ్రేష్ఠి నారాయణమ్మ, భర్త యల్.వెంకటరమణయ్య, డి.నెం.12/329, హనుమప్ప వీధి, కడప సిటీ, కడప జిల్లా వారికి సంబంధించి దస్తావేజు (డాక్యుమెంట్) నెం.4879/1994 సం॥, గూడూరు పొలం,
2) యల్.రాజేశ్వరి, భర్త యల్.వి.కృష్ణయ్య, కడప, డాక్యుమెంట్ నెం.9236/1985, అక్కాయపల్లె ఇంటి స్థలంకు సంబంధించిన డాక్యుమెంట్స్ కడప 7 రోడ్స్ వద్దకు జిరాక్స్‌కు వెళ్ళినపుడు పోయినవి. ఎవరికైనా దొరికిన ఈ క్రింది నంబర్‌కు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.
సెల్: 9849031821

ఎరువుల యాజమాన్యంతో అధిక లాభాలు

మాట్లాడుతున్న ఉద్యాన శాఖ డీడీహెచ్ వెంకటేశ్వరరెడ్డి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల్లో సరైన ఎరువుల యాజమాన్యం చేపట్టడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానశాఖ డీడీహెచ్ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శనివారం కార్యశాలతో పాటు ప్రభుత్వ పథకాలపై వీహెచ్ఏఎస్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయితో పాటు కూరగాయల పంటలు పసుపు నిమ్మ తోటలు ఎక్కువ స్థాయిలో సాగు చేస్తారని తెలిపారు. ఇందులో ఎరువులు వేసే విషయంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. ఏపీఎంఐపీ పీడీ సతీష్ సూక్ష్మ సేద్యం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

సాగులో విత్తనాల ఎంపిక కీలకం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బెంగళూరు ఐఐఎస్సీ ప్రొఫెసర్ రజనీకాంత్

వైవీయూ, న్యూస్‌టుడే: ప్లాస్మా ట్రీట్‌మెంట్ చేయడం ద్వారా పంటల దిగుబడిని పెంచవచ్చని బెంగళూరు ఐఐఎస్సీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రజనీకాంత్ అన్నారు. స్థానిక వైవీయూలో శనివారం విత్తనాల ట్రీట్‌మెంట్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉపన్యాసం ఇచ్చారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ పద్మ, పీఎం ఉష కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ప్రొఫెసర్ విజయరాఘవప్రసాద్ పాల్గొన్నారు.

సహకార రంగ బలోపేతానికి కృషి

సమావేశమైన డీసీవో వెంకటసుబ్బయ్య, డీసీఎంఎస్ ఛైర్మన్ జయప్రకాష్‌నారాయణబాబు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో సహకార రంగాన్ని బలోపేతం చేయాలని డీసీవో వెంకటసుబ్బయ్య, డీసీఎంఎస్ ఛైర్మన్ జయప్రకాష్‌నారాయణబాబు అన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా శనివారం డీసీఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారిద్దరూ పాల్గొని మాట్లాడారు. సహకార వ్యవస్థను బలోపేతం చేసి దాని ద్వారా సంస్థలూ ఆర్థికంగా ఎదిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సహకార జెండాను ఆవిష్కరించారు. జిల్లా సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ శ్రీనివాసులు, డీఎల్‌సీవో గోపీకృష్ణ, మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి పరిమళజ్యోతి, డీసీఎంఎస్ జిల్లా అధికారి ఖాదర్‌వలి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర సాధనకు సమష్టి కృషి అవసరం

ప్రదర్శనలో కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు, ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా, అధ్యాపకులు

పులివెందుల : ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న సిబ్బంది

కడప విద్య, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో శనివారం వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై విద్యార్థినుల ర్యాలీని ఆయన ప్రారంభించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల సమీపంలోని పలు వీధుల్లో, ప్రధాన రహదారిపై ప్రదర్శన నిర్వహించారు.

వేంపల్లె, పెండ్లిమర్రి, పులివెందుల : స్వర్ణాంధ్ర సాధనకు అందరూ కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి అన్నారు. వేంపల్లె, పెండ్లిమర్రి, పులివెందుల మండలాల్లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు.

జడ్పీ స్థలాల పరిరక్షణకు పోరాటం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు స్థలాల పరిరక్షణకు పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. విలువైన జడ్పీ స్థలాల్లో వాణిజ్య సముదాయాల పేరుతో లీజు పేరుతో కొందరు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. నాగరాజుపేట ఆహార భవన్ పక్కన ఉన్న రెండు ఎకరాల స్థలంలో కళాక్షేత్రం పక్కన ఉన్న ఏడు సెంట్ల స్థలంలో ఎవరైనా వాణిజ్య అవసరాల కోసం, కార్పొరేట్ విద్యాసంస్థల ఏర్పాటు కోసం వారు కోరిన విధంగా నిర్మించి ఇస్తామని గత నెలలో జడ్పీ అధికారులు ప్రకటించారని.. అనంతరం టెండర్లను అధికార పార్టీకి చెందిన వ్యక్తికి నిబంధనలకు విరుద్ధంగా కట్టబెట్టారని ఆరోపించారు.

18న మెప్మా కార్యాలయం ఎదుట ఆందోళన

మారుతీనగర్ : సీఆర్పీలు సభ్యులందరినీ మోసం చేసి లక్షల రూపాయలు దోచుకుంటున్నారని వారిని ఉద్యోగాలను తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయలసీమ మహిళా సంఘ జిల్లా ఉపాధ్యక్ష, కార్యదర్శులు తస్లీం, లక్ష్మిదేవి డిమాండు చేశారు. స్థానిక్ల కార్యాలయంలో శనివారం వారు మాట్లాడారు. అక్రమాలకు పాల్పడిన సీఆర్పీలపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 18న మెప్మా కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్నామన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 461/2025 / O.S.No. 53/2022

Akula Sreenivasulu, son of late Darbar, aged 40 years, Hindu, Business, residing at Door No. 1/54, B.C. Colony, Paidikalva Village, Vallur Mandal, YSR Kadapa District. - Petitioner/D3

Vs

1) Kamuri Shobha Rani, wife of late Jaya Sankar Reddy, aged 51 years, Hindu, Housemaker, 2) Kamuri Lakshmi Prasanna, D/o late Jaya Sankar Reddy, aged ... years, Hindu, Housemaker, 3) Kamuri Padmasri, D/o late Jaya Sankar Reddy, aged .... years, Hindu, Housemaker, No.1 to 3 are residing at Door No. 45/351-1, Road No. 1, Balaji Nagar, Kadapa City, Kadapa District, 4) Kamuri Vasantha Kumar Reddy, son of K.Venkata Subba Reddy, aged about 53 years, Hindu, Business, residing at Door No. 1/2692, APHB Colony, Kadapa City, YSR Kadapa District, 5) Kamuri Rama Lakshumma, wife of Kamuri Vasantha Kumar Reddy, aged about 50 years, residing at Door No. 1/2692, APHB Colony, Kadapa City, YSR Kadapa District.

- Respondents/Plaintiffs 1 to 3/Defendants 1&2

నోటీసు

పై నెంబరు గల పిటిషనరు/డి3 గౌరవ కోర్టు నందు ఎక్స్ పార్టీ డిక్రీని సెట్టసైడ్ చేయుటకు పిటిషన్ను దాఖలు చేసినాడు. పై తెలిపిన పిటిషన్లో రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనడం లేదు. కనుక పిటిషనరు/డి3 మీపైన రాజశ్రీ కోర్టు వారిని పేపరు ప్రకటన కోరియున్నాడు. కావున **19-11-2025** తారీఖున ఉదయం 10:30 గంIIలకు పై తెలిపిన కోర్టు యందు మీరు గానీ, మీ తరపున వకీలు గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెయును. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేదీ : 19-11-2025

//కోర్టు ఉత్తర్వుల మేరకు//

ఇట్లు: **S.Ameenuddin,**
Advocate, Kadapa City, Cell No. 9440246003.

హామీలు నెరవేర్చాలని డిమాండ్

మాట్లాడుతున్న మాజీ ఎంపీ తులసిరెడ్డి చిత్రంలో నాయకులు

వేంపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎంపీ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతున్నా సూపర్ సిక్స్ హామీలలో కొన్నింటిని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి కింద ఒక్కొక్కరికి నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి దాన్ని ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకే సామాజిక పింఛను హామీ అమలు చేయలేదని విమర్శించారు.

శిల్పారామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

మారుతీనగర్, న్యూస్‌టుడే: శిల్పారామంలోని బోటింగ్ పాండ్ మధ్యలో పచ్చదనాన్ని మెరుగుపరిచి చిన్నపాటి కార్యక్రమాలు చేసుకునేలా అందుబాటులోకి తీసుకు రావాలని శిల్పారామాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి స్వామినాయుడు శిల్పారామం పరిపాలనాధికారులు, ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక శిల్పారామంలో శనివారం ఆయన పర్యటించి ప్రధాన ఎంట్రీ గేట్, గేమ్స్ ఏరియా, బోటింగ్ పాండ్‌లను పరిశీలించారు. శిల్పారామానికి అధిక సంఖ్యలో సందర్శకులు వస్తున్నారని.. అందుకనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. త్వరలో హ్యాండీ క్రాఫ్ట్ మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి కృష్ణప్రసాద్, వెంకటసుబ్బయ్య, విజయవాడ అసిస్టెంట్ ఇంజినీర్ యశ్వంత్, సిబ్బంది పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలతోనే ప్రగతి

విద్యార్థులతో మాట్లాడుతున్న బెంగళూరు విశ్వవిద్యాలయ అడ్మిన్ రామ్‌కుమార్

వేంపల్లె, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటేనే ప్రగతి ఉంటుందని బెంగళూరు విశ్వవిద్యాలయం సీనియర్ అడ్మిన్ రామ్‌కుమార్ అన్నారు. ట్రిపుల్ ఐటీలో శనివారం సివిల్స్, గేట్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మనలోని నాయకుడిని వెలికితీయడం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. ప్రొఫెసర్ విష్ణు లక్ష్మణ్, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, ఏవో రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్ కైలాస్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 460/2025 / O.S.No. 53/2022

Akula Sreenivasulu, son of late Darbar, aged 40 years, Hindu, Business, residing at Door No. 1/54, B.C. Colony, Paidikalva Village, Vallur Mandal, YSR Kadapa District. - Petitioner/D3

Vs

1) Kamuri Shobha Rani, wife of late Jaya Sankar Reddy, aged 51 years, Hindu, Housemaker, 2) Kamuri Lakshmi Prasanna, D/o late Jaya Sankar Reddy, aged ... years, Hindu, Housemaker, 3) Kamuri Padmasri, D/o late Jaya Sankar Reddy, aged .... years, Hindu, Housemaker, No.1 to 3 are residing at Door No. 45/351-1, Road No. 1, Balaji Nagar, Kadapa City, Kadapa District, 4) Kamuri Vasantha Kumar Reddy, son of K.Venkata Subba Reddy, aged about 53 years, Hindu, Business, residing at Door No. 1/2692, APHB Colony, Kadapa City, YSR Kadapa District, 5) Kamuri Rama Lakshumma, wife of Kamuri Vasantha Kumar Reddy, aged about 50 years, residing at Door No. 1/2692, APHB Colony, Kadapa City, YSR Kadapa District.

- Respondents/Plaintiffs 1 to 3/Defendants 1&2

నోటీసు

పై నెంబరు గల పిటిషనరు/డి3 గౌరవ కోర్టు నందు కండోన్ డిలే పిటిషన్ను దాఖలు చేసినాడు. పై తెలిపిన పిటిషన్లో రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనడం లేదు. కనుక పిటిషనరు/డి3 మీపైన రాజశ్రీ కోర్టు వారిని పేపరు ప్రకటన కోరియున్నాడు. కావున **19-11-2025** తారీఖున ఉదయం 10:30 గంIIలకు పై తెలిపిన కోర్టు యందు మీరు గానీ, మీ తరపున వకీలు గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెయును. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేదీ : 19-11-2025

//కోర్టు ఉత్తర్వుల మేరకు//

ఇట్లు: **S.Ameenuddin,**
Advocate, Kadapa City, Cell No. 9440246003.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-45, క్యాబేజి-30, క్యారెట్-78, బీన్స్-50, బీట్‌రూట్-55, కీర-30, దోస-40, దొండకాయలు-58, ముల్లంగి-50, అల్లం-60, 80, కాలీఫ్లవర్-55, క్యాప్సికం-70, టమాట-18, 20, మిరపకాయలు 40, వంకాయలు-40, బెండకాయలు-40, బీర-50, కాకర- 50, మటిక్కాయ-50, చిక్కుడు-60, అలసందకాయలు-55, అనపకాయలు-60, ఉల్లిపాయలు-20, 25, మునగకాయలు-60.

కలెక్టరేట్ ప్రాంగణం.. చెత్తమయం

కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం చెత్తతో నిండిపోయింది. సీ బ్లాక్ నుంచి డీ బ్లాక్ వరకు వ్యర్థాలు పేరుకుపోయాయి. డీబ్లాక్ ఎదురుగా ఉన్న ప్రాంగణం పిచ్చిమొక్కలతో నిండింది. డీబ్లాక్‌లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న మరుగుదొడ్ల నుంచి నీరు కారుతుండటంతో ఆరుబయటకు నీరు వస్తూ దుర్వాసన వెదజల్లుతోంది. వివిధ పనులపై వస్తున్న ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోంది. **- న్యూస్‌టుడే, జిల్లా సచివాలయం**

ఎంబీఏ విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణ అవసరం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న లోకానందరెడ్డి

వైవీయూ, న్యూస్‌టుడే: సంస్థ ఆర్థిక పనితీరు కొలవడంలో ముందుచూపు, పాలన నైపుణ్యం ఎంతో అవసరమని హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ లోకానందరెడ్డి అన్నారు. వైవీయూలోని ఎంబీఏ శాఖలో శనివారం ఫైనాన్స్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఫైనాన్షియల్ అనలిటిక్స్ భావన, అనలిటిక్స్ రకాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కూల్ ఆఫ్ కామర్స్, లా అండ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ సుబ్బరాయుడు, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం హెచ్‌వోడీ సరిత పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

సమస్యల పరిష్కారంలో అలసత్వం వీడండి

సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ మురళీనాయక్

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించే విషయంలో అలసత్వం వీడాలని డీఎస్పీ మురళీనాయక్ సిబ్బందిని ఆదేశించారు. పులివెందులలోని సబ్ డివిజనల్ కార్యాలయ పరిధిలోని నేర కేసులపై ఆయన శనివారం సీఐలు, ఎస్.ఐ.లతో సమీక్ష నిర్వహించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో గ్రామాల్లో పటిష్ఠమైన నిఘా పెంచాలని సూచించారు. నేర చరిత్ర కలిగిన వారు సత్ప్రవర్తనతో ఎలా మెలగాలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల గ్రామీణ సీఐ ఎన్వీ రమణ, వేముల సీఐ ఉలసయ్య, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోన్, కార్పొరేట్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్,
#31-23-1ఎ, పి.వి.ఆర్. కాంప్లెక్స్, 1వ అంతస్తు, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ, ఎ.పి.-520004, ఫోన్: 0866-2467762. e-mail: Vijayawada.csd@bankofindia.bank.in
Bank of India — Relationship beyond banking

బ్యాంక్ ఆఫ్ ఇండియా, కడప బ్రాంచ్ కొరకు ప్రత్యామ్నాయ ప్రాంగణము కావలెను

బ్యాంక్ ఆఫ్ ఇండియా, లీజు ప్రాతిపదికన ప్రత్యామ్నాయ ప్రాంగణము కొరకు ఆఫర్లను ఆహ్వానిస్తుంది. వివరణాత్మక నోటిఫికేషన్ మా వెబ్‌సైట్ www.bankofindia.bank.in లో అందుబాటులో ఉన్నది. అప్లికేషన్స్ సమర్పించుటకు చివరితేదీ: 24.11.2025. ఏదైనా సవరణ / అనుబంధం / నోటిఫికేషన్ ఉంటే, అవి వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడతాయి.

సం/- జోనల్ మేనేజర్, విజయవాడ జోన్

(c) eenadu